నర్సీపట్నంలో ఈటీవీ కార్తిక దీపోత్సవం నేడు

వేదిక బాలికల జూనియర్ కళాశాల మైదానం

కార్తిక మాసం శివకేశవులిద్దరికీ ప్రీతికరమైంది. ఈ మాసంలో దీపారాధనకు విశేష ప్రాధాన్యముంది. ఇంతటి పవిత్రమైన నెలలో దీపారాధన చేస్తే తెలియక చేసిన పాపాలు కూడా నశిస్తాయని శాస్త్ర వచనం. అపార పుణ్య సముపార్జనకు ఇదొక మార్గమని భక్తుల విశ్వాసం. ఏజెన్సీ ముఖద్వారమైన నర్సీపట్నం - కృష్ణదేవిపేట రోడ్డులోని బాలికల జూనియర్ కళాశాల మైదానంలో నేటి (నవంబరు ఒకటి) సాయంత్రం 5 గంటలకు 'ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణా, ఈటీవీ లైఫ్ ఆధ్యాత్మిక ఛానళ్ల ఆధ్వర్యంలో కార్తిక దీపోత్సవం జరగనుంది. శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆతిథ్యంలో శివ్ ఫౌండేషన్ సహకారంతో జరుగుతున్న ఈ కార్తిక దీపోత్సవంలో ఆధ్యాత్మిక, జ్యోతిష్యవేత్త నిట్టల ఫణిభాస్కర్ ప్రవచనం ఉంటుంది. ఈ కార్యక్రమంలో మహిళలకు మాత్రమే దీపారాధనకు అవకాశం ఉంది. ఎంట్రీ పాస్‌ల పంపిణీ నేటి ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతుంది. ముందుగా వచ్చి పాసులను తీసుకోగలరు. ప్రవేశం, పూజా సామగ్రి ఉచితం.

– న్యూస్‌టుడే, నర్సీపట్నం అర్బన్

ఈటీవీ ఆంధ్ర ప్రదేశ్ | ఈటీవీ తెలంగాణ | ఈటీవీ Life

ఈ ఛానెళ్లలో ప్రత్యక్ష ప్రసారం సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు

క'న్నీటి' కష్టాలు

పెదబయలు మండలం బొంగరం పంచాయతీలోని మారుమూల పీవీటీజీ గ్రామం రాళ్లగొందిలో తాగునీటి కష్టాలకు నిదర్శనమీ చిత్రాలు. ఇక్కడ సుమారు 50 నుంచి 60 కుటుంబాలున్నాయి. వీరికి తాగునీటి సౌకర్యం లేక ఊరి చివరన ఉన్న ఊట నీటిని సేకరించి, కిలోమీటరుకు పైగా పొలాలు దాటుతూ గ్రామానికి మోసుకెళ్లాల్సిన పరిస్థితి. ప్రతి రోజూ ఈ కష్టాలు తప్పడం లేదని అక్కడి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి తమపై కరుణ చూపాలని వారంతా విన్నవిస్తున్నారు. – పెదబయలు, న్యూస్‌టుడే

గ్రామానికి చివరన ఊటనీటిని పట్టుకుంటున్న గ్రామస్థులు

మన్యానికి జ్వరమొచ్చింది

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే

మన్యంలో సీజనల్ జ్వరాలు చాపకింద నీరులా వ్యాప్తి చెందుతున్నాయి. వాతావరణంలో మార్పులు, తెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో గిరిజన గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపిస్తోంది. మొంథా తుపాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసి జనజీవనం స్తంభించింది. లోతట్టు ప్రాంతాలను వర్షపు నీరు ముురుగుతో ముంచెత్తడంతో వ్యాధికారక దోమల వ్యాప్తి అధికమైంది.

■ గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మలేరియా కేసులు అధికంగా నమోదవుతుండటం యంత్రాంగాన్ని కలవరపెడుతోంది. 2024, అక్టోబర్ 24 వరకు 7.62 లక్షల రక్తపూతలు సేకరిస్తే 410 మందికి పాజిటివ్‌గా ఫలితాలొచ్చాయి. ఈ ఏడాది 6.15 లక్షల రక్తపూతలు సేకరించగా.. 510 మందికి పాజిటివ్‌గా తేలింది. 22 డెంగీ కేసులు నమోదదయ్యాయి. గతేడాది అక్టోబరు నాటికి గన్యా కేసులు పది నమోదు కాగా.. ఈ ఏడాది 22 నమోదయ్యాయి. పాడేరు ఆసుపత్రిలో రోజుకు 400 నుంచి 500 వరకు ఓపీ నమోదవుతోంది.

మలేరియా కేసుల నమోదు

మలేరియాతో బాధపడుతున్న మేఘనను ఫీడర్ అంబులెన్స్‌లో తరలిస్తున్న ఆరోగ్య సిబ్బంది

■ వంట్లమామిడికి చెందిన మేఘన మలేరియా జ్వరంతో బాధపడుతుండటంతో ఫీడర్ అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. సిబ్బంది సకాలంలో స్పందించి ఆమెను ఆసుపత్రికి తరలించారు. జిల్లా వ్యాప్తంగా పదుల సంఖ్యలో మలేరియా, వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారు. ఆశా కార్యకర్తల వద్ద మలేరియా పరీక్షల కిట్లు కొంత వరకున్నా.. జ్వరం మాత్రలు మూడు, నాలుగుకు మించి ఉండటం లేదు. సీజన్‌లో మందుల నిల్వలు అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత వైద్యాధికారులపై ఉంది.

■ ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్య ఉత్పన్నం కాకుండా యంత్రాంగం ముమ్మర చర్యలు చేపట్టాల్సిన అవసరముంది. పేరుకుపోయిన వ్యర్థాలు, పూడికతో నిండిన కాలువలతో దోమల వ్యాప్తి అధికమవుతోంది. జిల్లా కేంద్రం పాడేరులో రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదు. వైద్యారోగ్య, పంచాయతీ శాఖల అధికారులు సమన్వయంతో గ్రామాల్లో జ్వరాల వ్యాప్తికి అడ్డుకట్ట వేయాల్సి ఉంది.

వంతెన.. నిర్మిస్తే సాంత్వన

చింతపల్లి మండలంలోని కిటుముల పంచాయతీ లక్ష్మీపురం వాగుపై వంతెన లేక అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాలకు వాగు పొంగి ప్రవహిస్తుండటంతో అవతలి ఒడ్డునున్న గ్రామాల ప్రజలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. మండల కేంద్రానికి, ఆసుపత్రులకు వెళ్లాలన్నా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గిరిజనులు చెబుతున్నారు. గత ప్రభుత్వం వాగుపై వంతెన నిర్మిస్తామని హామీ ఇచ్చినా కార్యరూపం దాల్చలేదు. కూటమి ప్రభుత్వం స్పందించాలని సర్పంచి సలిమితి లక్ష్మయ్య తదితరులు కోరుతున్నారు.

– చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

లక్ష్మీపురం వాగులో ప్రయాణికులతో వస్తున్న జీపు

గురువులకు పరీక్ష!

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: రెండు, మూడు దశాబ్దాలుగా బోధన చేస్తున్న ఉపాధ్యాయులకు సరికొత్త పరీక్ష ఎదురైంది. సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) ఉత్తీర్ణత తప్పనిసరి చేసిన నేపథ్యంలో.. పరీక్షల నిర్వహణకు ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 23 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇచ్చారు. డిసెంబరు 10న పరీక్ష ఉంటుంది. టెట్ రాయాల్సిన వారంతా కోచింగ్ సెంటర్లు, పుస్తకాలు, సన్నద్ధతపై ఆరా తీస్తున్నారు.

● 2012, 2014, 2018, 2025 సంవత్సరాల్లో టెట్ ఉత్తీర్ణులైన అభ్యర్థులతోనే డీఎస్సీ నిర్వహించారు. వాటిలో ఎంపికైన ఉపాధ్యాయులకు సమస్య లేదు. ఐదేళ్లలోపు ఉద్యోగ విరమణ చేయనున్న వారికి లకు మినహాయింపు ఇచ్చారు.

● 2011కు ముందు నిర్వహించిన డీఎస్సీల ద్వారా ఎంపికైన జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, ఎయిడెడ్, మోడల్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరూ ఇప్పుడు టెట్ రాయాల్సి ఉంటుంది. గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కూడా (గతంలో రాయని వారు) పరీక్షకు హాజరు కావాలి.

● ఇన్ సర్వీసు ఉపాధ్యాయులతోపాటు, గ్రేడ్-2 గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరుతున్నారు.

● జిల్లాలో ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో సుమారు ఐదువేల మందికి పైగా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వీరిలో సగం మంది టెట్ రాయాల్సి ఉంది. ఉపాధ్యాయ సంఘాల నాయకులు వినతులు ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం మినహాయింపు ఇస్తుందని ఎదురుచూస్తున్నారు.

వృత్తిపరమైన శిక్షణలో చింతపల్లి మండల ఉపాధ్యాయులు

గిరిజనానికి ఆవాసం

■ పీఎం జన్‌మన్‌లో 5,535 ఇళ్లు
■ కొత్తగా 11,106 మంజూరుకు ప్రతిపాదనలు

రంపచోడవరం, న్యూస్‌టుడే: మన్యంలో గిరిజనులందరికీ గూడు కల్పించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం 'ప్రధాన మంత్రి జన్‌మన్' పథకం ద్వారా పక్కా గృహాలు మంజూరు చేస్తోంది. మొదటి దశలో పీవీటీజీ గిరిజనులకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రంపచోడవరం డివిజన్‌లోని 11 మండలాల్లో 5,535 ఇళ్లు మంజూరు చేసింది. ఒక్కో లబ్ధిదారు ఇల్లు నిర్మించుకునేందుకు రూ. రెండు లక్షలతోపాటు ఉపాధిహామీ పథకం ద్వారా మరో రూ.39 వేలు కలిపి రూ.2.39 లక్షలు కేటాయించింది. ఇప్పటికే గృహ నిర్మాణ సంస్థ అధికారులు ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించారు. మంజూరైన ఇళ్లలో ఇప్పటివరకు 4,674 మంది నిర్మాణాలు ప్రారంభించారు. వీటిలో 1,452.. పునాదులు, 1,810.. గోడలు, 450.. స్లాబ్ దశల్లో ఉన్నాయి. 962 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. 861 మంది లబ్ధిదారులు పనులు మొదలుపెట్టాల్సి ఉంది.

★ ఏజెన్సీ ప్రాంతంలో కొండరెడ్డి తెగకు చెందిన గిరిజనులకు ఒక్కో ఇంటి నిర్మాణానికి కేంద్రం మంజూరుచేసిన రూ.2.39 లక్షలకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.లక్ష మంజూరు చేసింది. ఒక్కో ఇంటికి రూ.3.39 లక్షలు అందుతుండటంతో లబ్ధిదారులు నిర్మాణాల్లో నిమగ్నమవుతున్నారు.

★ తాజాగా 11,106 మందిని అర్హులుగా గుర్తించి 'పీఎం ఆవాస్ యోజన 2.0'లో ఇళ్ల మంజూరుకు ప్రతిపాదనలు పంపారు. దరఖాస్తు చేసిన వారు ఈ నెల 5లోగా సచివాలయాల్లో సంప్రదించాలి. ఆధార్, రేషన్ కార్డులతోపాటు ఇంటి పట్టా / నివాస, కుల ధ్రువపత్రాలతో నమోదు చేసుకోవాలని హౌసింగ్ ఈఈ రవికుమార్ సూచిస్తున్నారు.

దేవీపట్నం మండలం శరభవరంలో గృహ లబ్ధిదారుతో అధికారులు

స్వచ్ఛతతో గుర్తింపు

29 పాఠశాలలకు 5 స్టార్ రేటింగ్

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: స్వచ్ఛతకు పెద్ద పీట వేస్తున్న కేంద్ర ప్రభుత్వం పాఠశాల స్థాయి నుంచే ఆయా కార్యక్రమాలను ప్రోత్సహిస్తోంది. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల్లో పచ్చదనం, పరిశుభ్రత పెంచేందుకు స్టార్ రేటింగ్ విధానాన్ని ప్రవేశపెట్టింది. గతంలో ఉన్న స్వచ్ఛ విద్యాలయ పురస్కారాల మార్పులు చేసి ఆ స్థానంలో స్వచ్ఛ ఏవమ్ హరిత్ విద్యాలయ రేటింగ్ (ఎస్‌హెచ్‌వీఆర్)ను ప్రారంభించింది. ఆరు ప్రధాన అంశాలను పరిగణనలోకి తీసుకుని వాటిలో మెరుగ్గా ఉండే వాటికి వచ్చే మార్కుల ఆధారంగా ఎంపిక ప్రక్రియ చేపట్టింది.

● ప్రస్తుత విద్యా సంవత్సరంలో జిల్లాలో 2,719 ప్రభుత్వ (కళాశాలలతో కలిపి), 65 ప్రైవేటు పాఠశాలల్లో స్వీయ పరిశీలన చేపట్టి రేటింగ్‌లను ఆన్‌లైన్లో పొందుపరిచారు. మొదటి కేటగిరీలో 8వ తరగతి వరకు, రెండో కేటగిరీలో 9 నుంచి ఇంటర్మీడియట్ వరకు పాఠశాలలు, కళాశాలలను తీసుకున్నారు. 5, 4 స్టార్ రేటింగ్ పొందిన పాఠశాలలను జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీలు సందర్శించి వాటిల్లోని స్వచ్ఛత కార్యక్రమాలు, విద్యార్థులను పరిశీలిస్తాయి. 3 స్టార్ పొందిన వాటికి జిల్లా స్థాయి, 4 స్టార్ వచ్చిన వాటికి రాష్ట్ర స్థాయి, 5 స్టార్ వచ్చిన వాటికి జాతీయ స్థాయిలో ప్రోత్సాహకాలు అందిస్తారు.

● గ్రామీణ ప్రాంతంలో ఎలిమెంటరీ నుంచి 8వ తరగతి వరకు మూడు పాఠశాలలు, 9 నుంచి 12వ తరగతి వరకు మరో మూడు బదులుగా పరిగణనలోకి తీసుకుంటారు.

● ఆన్‌లైన్లో నమోదు చేసుకున్న పాఠశాలలను ప్రభుత్వం నియమించిన కమిటీ పరిశీలిస్తుంది. 60 ప్రశ్నలకు సంబంధించి ఆన్‌లైన్లో అప్‌లోడ్ చేసిన చిత్రాలను పరిశీలిస్తారు. ఎక్కువ మార్కులు వచ్చిన 8 పాఠశాలలను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తారు. వాటిని జిల్లా కమిటీ పరిశీలిస్తుంది.

● కమిటీలో డీఈవో, సమగ్ర శిక్షా ఏపీసీ, డైట్ ప్రిన్సిపల్, డీఎంహెచ్‌వో, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులు ఉంటారు. ఆయా పాఠశాలల్లో నీటి వసతి, మరుగుదొడ్లు, చేతులు శుభ్రం చేసుకోవడం, మొక్కల పెంపకం, పరిసరాలు, విద్యార్థుల నడత, సామర్థ్యాల పెంపు, ఇతర అంశాలను పరిశీలించి రూపొందించిన ప్రశ్నలకు ప్రధానోపాధ్యాయులు ఆన్‌లైన్లో జవాబులిస్తారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వాటిని జాతీయ స్థాయికి సిఫారసు చేస్తారు. ఎంపికైతే ఆయా పాఠశాలలకు రూ.లక్ష వరకు ప్రోత్సాహం అందుతుంది.

● జిల్లా వ్యాప్తంగా 2,719 ప్రభుత్వ, 65 ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల వివరాలను ఆన్‌లైన్లో నమోదు చేశారు. మొదటి విడత సర్వేను సమగ్రశిక్షా అధికారులు పూర్తి చేసి ఆన్‌లైన్లో రేటింగ్ ఇచ్చారు. రెండో విడతలో భాగంగా సీఆర్పీలు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఎంపిక చేసిన మదింపు అధికారులు మళ్లీ సర్వే చేసి మార్పులు, చేర్పులను నమోదు చేస్తారు. తర్వాత వీటిని రాష్ట్ర కమిటీ సభ్యులు సర్వే చేసి విజేతలను ఎంపిక చేస్తారు. సమగ్ర శిక్షా సీఎంవో ప్రకాష్ మాట్లాడుతూ వచ్చే ఏడాది ఫిబ్రవరిలో పురస్కారాలు అందించే అవకాశం ఉందన్నారు.

జిల్లాలో ఇలా..

నమోదైన విద్యా సంస్థలు	2,784
ప్రభుత్వ	2719
ప్రైవేటు	65
5 స్టార్	29
4 స్టార్	458
3 స్టార్	1238

స్వచ్ఛ ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

ముంపులో పొలాలు.. ఆందోళన వద్దు

కొద్దిపాటి జాగ్రత్తలతో నష్ట నివారణ

అనకాపల్లి, కొయ్యూరు, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు జిల్లా వ్యాప్తంగా పంట పొలాలు ముంపునకు గురయ్యాయి. అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు ఏడు బృందాలుగా ఏర్పడి పర్యటిస్తున్నారు. కొయ్యూరు మండల వ్యవసాయాధికారి రాజ్‌కుమార్ రైతులకు పలు సూచనలు చేశారు.

★ ప్రస్తుతం వరి పిలక, పూత, పాలు పోసుకునే, కోత దశల్లో ఉంది. పంట పడిపోతే పనలు నిలగట్టాలి. మడుల్లో నీటిని బయటకు పంపాలి. శ్రీకాకుళం సన్నాలు రకం పూత దశలో ఉంటే.. వర్షాలు తగ్గాక ఎండ ఎక్కువగా ఉంటే ఎండాకు, మానిపండు, మాగుడు తెగులు, ఆకుముడత, దోమపోటు పెరిగే ఆస్కారముంది.

★ ఎంటీయూ 1061, 1318, 1262, బీపీటి 5204 రకాలు పూత దశలో ఉంటే మానిపండు, మాగుడు తెగులు సోకవచ్చు.

స్వర్ణ, ఆర్‌జీఎల్ 15048 రకాలు పాలు పోసుకునే దశలో ఉన్నాయి. ఈ పంట ఎక్కువగా పడిపోతుంది. తెగుళ్ల సోకకుండా ఎకరాకు 200 మి.లీ. ప్రోపికొనాజోల్ ద్రావణం పిచికారీ చేయాలి. నిల్వ నీటిని బయటకు పంపిన తర్వాత ఎకరాకు 20 కేజీల యూరియా, 10 కేజీల పొటాష్ వేయాలి. గింజ గట్టి పడే దశలో ఉన్న పైరులో మొలకలు రావచ్చు. ఐదు శాతం ఉప్పు ద్రావణం పిచికారీ చేయాలి.

★ మిరప కొమ్మ ఎండు తెగులు ఆశించే ఆస్కారముంది. నివారణకు ఆక్సీ క్లోరైడ్ 30 గ్రాములు, స్ట్రెప్టోసైక్లిన్ 1 గ్రాము పది లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

పొలంలో రైతులతో మాట్లాడుతున్న ఏవో రాజ్‌కుమార్

★ అరటి తోటల్లో గెలలున్న చెట్లు పడిపోతే వాటిని కోసి మార్కెట్ చేసుకోవాలి. ఐదు నుంచి ఏడు నెలల వయసున్న తోటలు విరిగిపోతే పిలకలు ఉంచి మిగిలినవి తొలగించాలి. ప్రతి పిలకకు 25 రోజులకు ఒకసారి వంద గ్రాముల యూరియా, 80 గ్రాముల ఎంవోపీ వేయాలి.

★ మినుములో నీటిని తొలగించాలి. ఇనుము ధాతు లోప నివారణకు ఫెర్రస్ సల్ఫేట్ 5 గ్రాములు, సిట్రిక్ యాసిడ్ 0.5 గ్రాములు, 20 గ్రాముల యూరియా లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. వారం రోజుల తర్వాత 19.19.19 / పొటాషియం నైట్రేట్ 1 శాతాన్ని పిచికారీ చేయాలి. పత్తి పూత, కాయ దశలో ఉంది. పైపాటుగా యూరియా ఎకరాకు 30 కేజీలు, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ 15 కేజీలు వేయాలి.

పెదభీంపల్లిలో అపరాల పంటను పరిశీలిస్తున్న శిరీషాదేవి

బాధిత రైతులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే

దేవీపట్నం, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు పొలాలు ముంపునకు గురై నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే శిరీషాదేవి భరోసా ఇచ్చారు. దేవీపట్నం మండలంలో నీట మునిగిన పంటలను శుక్రవారం పరిశీలించారు. పెదభీంపల్లి, ఇందుకూరుపేటలో దెబ్బతిన్న అపరాలు, నేలకొరిగిన వరి పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. పీఏసీఎస్ అధ్యక్షుడు బాబూరావు, నాయకులు చంటిబాబు, రాంబాబు, శ్రీనివాస్‌కుమార్, సత్యనారాయణ, పోశమ్మ వెంట ఉన్నారు.

ఉత్సాహంగా ఐక్యతా పరుగు

పాడేరు, న్యూస్‌టుడే: భారతదేశ పౌరుల ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పాలనేది ఏక్తా దివస్ ఉద్దేశమని కలెక్టర్ దినేష్‌కుమార్ అన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండు కూడలి నుంచి ఐటీడీఏ వరకు నిర్వహించిన ఐక్యతా పరుగులో కలెక్టర్, ఎస్పీ అమిత్ బర్దార్, ఐటీడీఏ పీఓ శ్రీపూజ, సహాయ కలెక్టర్ సాహిత్, డీఎస్పీ షహబాజ్ అహ్మద్, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఎస్పీ కార్యాలయంలో స్పెషల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అంకితభావంతో పనిచేసిన పోలీసు సిబ్బందికి ఎస్పీ ప్రోత్సాహకాలు అందజేశారు. సీఐలు దీనబంధు, అప్పలనాయుడు, పోలీసులు, డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

పరుగులో కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ అమిత్ బర్దార్, ఐటీడీఏ పీఓ శ్రీపూజ, సహాయ కలెక్టర్ సాహిత్, డీఎస్పీ అహ్మద్ తదితరులు

నేటి నుంచి 'గౌరవ దివస్'

పాడేరు, న్యూస్‌టుడే: బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నేటి నుంచి 15వ తేదీ వరకు జనజాతీయ గౌరవ దివస్ మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీపూజ శుక్రవారం తెలిపారు. ఐటీడీఏ నుంచి కాఫీ హౌస్ వరకు శనివారం ఉదయం ర్యాలీ జరుగుతుందన్నారు. పాడేరు ఐటీడీఏ పరిధిలో 'డీఏ జుగా' కింద 200 గ్రామాలను గుర్తించి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. రూ.1624.61 కోట్లు అవసరమని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించమన్నారు. ఈ కార్యక్రమంలో 56,246 మంది గిరిజనులకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు.

ఘాట్‌రోడ్లో గుది'బండలు'

ఆంధ్రాకశ్మీర్‌గా పేరొందిన లంబసింగి ఘాట్‌రోడ్డులో ప్రయాణం భయంభయంగా సాగుతోంది. ఇటీవల భారీ వర్షాలకు కొన్నిచోట్ల కొండల పైనుంచి బండరాళ్లు, కొండచరియలు జారి పడుతున్నాయి. నర్సీపట్నం నుంచి లంబసింగి మీదుగా ఉన్న ఈ మార్గానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా రాష్ట్రాల్లోని వివిధ జిల్లాలను కలుపుతూ వెళ్లే అంతర్రాష్ట్ర అనుసంధాన రహదారిగా పేరుంది. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గం అభివృద్ధిని గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. రహదారిని విస్తరించకపోగా కనీసం మరమ్మతు చేపట్టలేదు.

■ జిల్లాల పునర్విభజనకు ముందు లంబసింగి.. చింతపల్లి మండలంలో ఉన్నప్పటికీ సరిహద్దుల పరంగా నర్సీపట్నం ఆర్అండ్‌బీ డివిజన్ పరిధిలో ఉండేది. అల్లూరి జిల్లాగా అవతరించిన నేపథ్యంలో లంబసింగి ఘాట్‌రోడ్డును పాడేరు డివిజన్‌లో కలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం.. రాష్ట్ర విపత్తుల నిర్వహణ (ఎస్‌డీఎంఎఫ్) కింద రూ.4.7 కోట్లు విడుదల చేసింది. ఆ నిధులతో కొయ్యూరు మండలం డౌనూరు నుంచి లంబసింగి వరకు 14 కిలోమీటర్ల మేర ఘాట్‌రోడ్లో పలుచోట్ల తారురోడ్డు పునర్నిర్మించారు. కొన్నిచోట్ల పూర్తిగా దెబ్బతిన్న రక్షణ గోడలను నిర్మించారు.

■ తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు కొండల పైనుంచి బండరాళ్లు జారిపడ్డాయి. లంబసింగి ఘాట్‌రోడ్లో 13 ప్రమాదకరమైన మలుపులున్నాయి. చాలాచోట్ల రక్షణ గోడలు, ఇనుప బారికేడ్లు దెబ్బతిన్నాయి. ఇరుకైన మార్గంలో వాహనాలు తప్పుకొనేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

■ రెండు గంటలపాటు భారీ వర్షం వస్తే చాలు.. డౌనూరు సమీపంలోని తురబాల గెడ్డ పొంగి ప్రవహిస్తోంది. వరద ఉద్ధృతికి కల్వర్టు పూర్తిగా నీట మునిగి వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. లంబసింగి ఘాట్‌రోడ్డులో దెబ్బతిన్న చోట్ల మరమ్మతులతోపాటు రక్షణ గోడల పునర్నిర్మాణం, ఇతర మరమ్మతులకు రూ. 3 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని, నిధులు విడుదలైతే పనులు పూర్తిచేస్తామని ఆర్అండ్‌బీ జేఈ జయరాజు పేర్కొన్నారు.

– న్యూస్‌టుడే, చింతపల్లి

లంబసింగి ఘాట్ రోడ్డుపై జారిపడిన బండరాళ్లు

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటిన మారేడుమిల్లికి చెందిన గిరిజన విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఇటీవల అనపర్తిలో జరిగన జిల్లా స్థాయి పోటీల్లో అండర్-17 విభాగంలో గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలికల పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థిని సాదల రామలక్ష్మి వాలీబాల్‌లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ పోటీలు తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో జరగనున్నాయి. విద్యార్థిని రామలక్ష్మిని ప్రధానోపాధ్యాయిని జ్యోతిలక్ష్మి, ఉపాధ్యాయులు, పీడీ వెంకటేష్, పీఈటీ వరలక్ష్మి అభినందించారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

రామలక్ష్మి

ఆసుపత్రికి వెళ్లలేని దైన్యం.. నిలవని వృద్ధుడి ప్రాణం

అనంతగిరి, న్యూస్‌టుడే: అనారోగ్యంతో ఉన్నా ఆసుపత్రికి వెళ్లే దారి లేక ఓ వృద్ధుడు మృతి చెందిన ఘటన అనంతగిరి మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. పెదకోట పంచాయతీ చింతలపాలెం గ్రామానికి చెందిన కన్నయ్య (55) కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆసుపత్రికి తీసుకెళ్లేలోపు మొంథా తుపాను రావడంతో ఎక్కడి వారు అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. ఈ గ్రామానికి చేరుకునేందుకు రహదారి లేదు. గెడ్డను దాటాలి. భారీ వర్షాలకు గెడ్డ ఉప్పొంగి ప్రవహించడంతో గ్రామం నుంచి బయటకు రాలేని పరిస్థితి. ఈ క్రమంలో కన్నయ్య ఆరోగ్యం మరింత క్షీణించి శుక్రవారం తెల్లవారుజామున ఇంటి వద్ద మృతి చెందినట్లు గ్రామస్థుడు సప్పి దేముడు తెలిపారు. అధికారులు, ప్రభుత్వం స్పందించి తమ గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు కోరారు.

కన్నయ్య (పాత చిత్రం)

ద్వితీయ వర్ధంతి

మంచికి మారుపేరుగా నిలిచి, మా అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసి, ఆకస్మికంగా మా నుండి దూరమై నేటికి (01-11-2025) 2 సం॥ గడిచినను మీ మధురస్మృతులు మరువలేకున్నాము. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ.శే. డా॥ P.S. సూర్యనారాయణ గారు MBBS
Rtd. DMHO, విశాఖపట్నం జిల్లా
రవి హాస్పిటల్ - అనకాపల్లి
మరణం: 01-11-2023

తమ్ముళ్లు
పతివాడ వెంకటవేణుగోపాలరావు
పతివాడ శ్రీరామ్
పతివాడ పార్థసారథి
చెల్లి: గంటా శ్రీదేవి
మరియు కుటుంబ సభ్యులు

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

(c) eenadu

గంజాయి రవాణా కట్టడికి కార్యాచరణ

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గంజాయి రవాణాను నియంత్రించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని ఎస్పీ అమిత్ బర్దార్ పేర్కొన్నారు. అన్నవరం పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మన్యం ప్రాంతంలో గంజాయి సాగును పూర్తిగా కట్టడి చేశామని, ఒడిశాలో ఈ సాగు జరుగుతోందన్నారు. వ్యాపారులు గంజాయిని అక్కడ కొనుగోలు చేసి.. మన్యం మీదుగా మైదాన ప్రాంతానికి రవాణా చేస్తున్నారన్నారు. దీనిపై పోలీసులను అప్రమత్తం చేస్తున్నామని పేర్కొన్నారు. గంజాయితో సంబంధాలు ఉన్న వారిపై కేసులు నమోదు చేసి.. వారి ఆస్తులు జప్తు చేస్తామని హెచ్చరించారు. ఆదివాసీలు గంజాయి సాగుకు దూరంగా ఉండాలని, ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. అనంతరం పోలీసుల నివాసగృహాలను పరిశీలించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రికార్డులు తనిఖీలు చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఏఎస్పీ నవజ్యోత్ మిశ్రా, సీఐ వినోద్‌బాబు, ఎస్సై వీరబాబు పాల్గొన్నారు.

రికార్డులు తనిఖీ చేస్తున్న ఎస్పీ అమిత్ బర్దార్

ప్రమాదాల నివారణకు చర్యలు

కొయ్యూరు, న్యూస్‌టుడే: డౌనూరు నుంచి చింతపల్లి వెళ్లే ఘాట్‌రోడ్డులో కొండచరియలు విరిగిపడే ప్రదేశాల్లో కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. వర్షాకాలంలో కొండచరియలు విరిగి పడే అవకాశం ఉన్నందున ఇక్కడ ఆగవద్దు, నెమ్మదిగా వాహనం నడపాలంటూ పేర్కొన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే 94409 04218, 94409 04241 నంబర్లకు సమాచారం అందించాలని పేర్కొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

ఫిర్యాదుల పరిష్కారంపై చొరవ అవసరం

పాడేరు, న్యూస్‌టుడే: మీ కోసంలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పరిష్కారానికి అధికారులు చొరవ చూపించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశించారు. పాడేరు ఐటీడీఏ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(మీకోసం)లో ఐటీడీఏ పీఓ తిరుమణి శ్రీపూజ, సహాయ కలెక్టర్ సాహిత్, ఇన్‌ఛార్జి ఆర్డీఓ లోకేశ్వరరావు, డీఆర్‌ఓ పద్మలతతో కలిసి అర్జీదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా 135 ఫిర్యాదులు అందాయి. ముందుగా సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. మొంథా తుపానుతో ఇల్లు కోల్పోయిన లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేయాలని ఎక్కువగా వినతులు అందాయి. ★ పెదబయలు మండలం బొంగరం పంచాయతీ దోసలబంద గ్రామస్థులు, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు మాధవరావు, సూరిపడాల్ తదితరులు గ్రామంలో పాఠశాల, తాగునీరు, రహదారి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ★ డుంబ్రిగుడ మండలం పోతంగి పంచాయతీ లివిటిపుట్టు గ్రామానికి చెందిన గణేష్, కొండబాబు, అప్పలస్వామి గ్రామంలో పాఠశాల భవనం పూర్తి చేయాలని విన్నవించారు. ★ హుకుంపేట మండలం ఓల్డా పంచాయతీ పోసలగరువు పెసా కమిటీ కార్యదర్శి బొంజుబాబు చెక్‌డ్యాంల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. ★ చింతపల్లి మండలం చౌడుపల్లి పంచాయతీ బౌర్తి గ్రామానికి చెందిన నాగేశ్వరరావు, స్వామి గ్రామంలో విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరారు. గిరిజన సంక్షేమ శాఖ డీడీ పరిమళ, డీపీఓ ఎస్.బి.ఎస్.నంద్, డీఆర్‌డీఏ పీడీ మురళి, రహదారుల భవనాల శాఖ ఈఈ బాలసుందరబాబు, సచివాలయ నోడల్ అధికారి పి.ఎస్.కుమార్ పాల్గొన్నారు.

అర్జీదారుల నుంచి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్, ఐటీడీఏ పీఓ, తదితరులు

ముంచుకొస్తేనే.. గుర్తొస్తుందా?

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

నదులు, గెడ్డలు అన్యాక్రాంతమవుతున్నాయి. వరదొస్తే సమీపంలోని గ్రామాలు, లోతట్టు ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడే అధికారులకు సహజ వనరులు గుర్తుకొస్తున్నాయి. జిల్లాలోని ప్రధాన జలాశయాల నుంచి గెడ్డ వెళ్తే నీటిని విడుదల చేస్తే.. శారదా నది ద్వారానే సముద్రంలో కలుస్తుంది. నది పొడవునా ఆక్రమణలతో గట్టు బలహీనంగా మారి తరచూ గండ్లు పడుతున్నాయి. నదిలో కలిసే ప్రధాన గెడ్డలు, వాగులను ఆక్రమార్కులు వదలడం లేదు. గట్టును తవ్వేస్తున్నారు.

★ అనకాపల్లి పట్టణానికి కూతవేటు దూరంలో ఉండటం, ఇక్కడి స్థలాలకు మార్కెట్ విలువ ఉండటంతో ఆక్రమార్కులు నది ఒడ్డును కొల్లగొడుతున్నారు. మునగపాక మండలం గణపర్తి, పెదరాచగిరి పాలెం పరిధిలో నదిలోనే సరుగుడు తోటలు సాగవుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారు. గత ప్రభుత్వంలో వైకాపాకు చెందిన ఓ నాయకుడు పప్పు, బెల్లాలు నది ఒడ్డును పంచేశారు.

అనకాపల్లి పట్టణానికి సమీపంలోని దొంగ గెడ్డ ఇది. శారద నదిలో కలుస్తుంది. ఈ గెడ్డకు ఇరువైపులా గట్టు వైకాపా ప్రభుత్వ హయాంలో కబ్జాకు గురయ్యాయి. ఇక్కడ దుకాణాలు ఏర్పాటయ్యాయి. మిగిలిన జాగాను ఆక్రమించేయడం గట్టును చదును చేస్తున్నారు.

శారదా నది పొడవునా కబ్జాలు

★ కొత్తూరు పంచాయతీలోని ముత్రాసు కాలనీ, సత్యనారాయణపురం, తుంపాల, వెంకుపాలెం, తగరంపూడిలో నది ఒడ్డును తొలిచేశారు. ముత్రాసు కాలనీలో పొలాలను ఆనుకుని ప్రైవేటు లేఅవుట్ రోడ్డు వేశారు. దేవీనగరం, ఇస్లాంపేట, మూలపేట సమీపంలో నది ఒడ్డు, తుంపాల, వెంకపాలెం, సీతానగరం, తగరంపూడిలో గట్లు ఆక్రమణకు గురయ్యాయి.

★ పరశురామపేట, నర్సింగరావుపేట, బర్మా కాలనీ, విజయరామరాజుపేట, గాంధీనగరం, గుండాలవీధి ప్రాంతాల్లో లెక్కకు మించి ఆక్రమణలున్నాయి. పదేళ్ల కిందట శారదా నది గట్ల వెంబడి ఆక్రమణలను తొలగించి బలోపేతం చేయాలన్న ప్రతిపాదనలు చేసినా.. ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ప్రజాప్రతినిధులు, కలెక్టర్ దృష్టిసారించి ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరముంది.

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

జి.మాడుగుల: పోరాటాలతోనే సమస్యల పరిష్కారం సాధ్యమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.పండుబాబు అన్నారు. జి.మాడుగులలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని జీసీసీ కళాసీల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. జీసీసీ కళాసీల సంఘం నాయకులు బాబూరావు, శ్రీనుబాబు పాల్గొన్నారు.

అడ్డతీగల, న్యూస్‌టుడే: జీసీసీ హమాలీలకు ప్రభుత్వం న్యాయం చేయాలని ఆ సంఘ అధ్యక్షుడు ఎం.రాజబాబు డిమాండ్ చేశారు. స్థానిక జీసీసీ గోదాం వద్ద ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించారు. సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

జి.మాడుగులలో జెండా ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ, కళాసీల సంఘం నాయకులు

కష్టకాలంలో గిరిజనులకు అండ

కూనవరం, న్యూస్‌టుడే: వరదలు, వర్షాలతో ఇబ్బంది పడుతున్న గిరిజనులకు ఏఎస్‌డీఎస్ సంస్థ అండగా నిలిచింది. బొజ్జరాయిగూడెం, రావిగూడెం, తాళ్లగూడెం, కోడేరు గ్రామాల్లోని 287 మంది గిరిజనులకు నిత్యావసరాల కిట్లు అందించారు. వీటిని చింతూరు ఐటీడీఏ పీవో శుభం నొఖ్వాల్ అధికారులకు అందించి మాట్లాడారు. సంస్థ డైరెక్టర్ గాంధీబాబును అభినందించారు. పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ వ్యాధులకు దూరంగా ఉండాలని సూచించారు. తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో జగన్నాథరావు, తెదేపా మండల అధ్యక్షుడు ఎడవల్లి భాస్కర్‌రావు, రాము, నాగిరెడ్డి, రవి, నాగమణి పాల్గొన్నారు.

గిరిజనులకు నిత్యావసరాలు అందిస్తున్న పీవో శుభంనొఖ్వాల్, సంస్థ డైరెక్టర్ గాంధీబాబు, అధికారులు

వంతెన నిర్మించండి

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: అన్నవరం వాగుపైన వంతెనలేక ప్రధానంగా విద్యార్థులు, రైతులు, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కొత్త వంతెన పనులు వెంటనే ప్రారంభించాలని జడ్పీటీసీ సభ్యులు వాళ్ల రంగారెడ్డి, తెదేపా మండల కార్యదర్శి బుదర కన్నారావు చింతూరు ఐటీడీఏ పీవో శుభం నొఖ్వాల్‌ను కోరారు. చింతూరు ఐటీడీఏలో శుక్రవారం పీవోని కలిసి వంతెన సమస్యను వివరించారు. శ్రీరామగిరి ఆలయ ఛైర్మన్ పెందుర్తి సుదర్శన్, కూనవరం మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కర్, ఆచంట శ్రీను, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన విద్యుత్తు సరఫరా

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు నుంచి డొంకరాయి వెళ్లే 33 కేవీ విద్యుత్తు లైన్‌పై వలసగెడ్డ అటవీప్రాంతంలో శుక్రవారం రెండు భారీ చెట్లు కూలిపోయాయి. దీంతో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. సిబ్బంది తక్షణమే స్పందించి కూలిన చెట్లు తొలగించి సరఫరా పునరుద్ధరించారు.

మరమ్మతు చేస్తున్న సిబ్బంది

✦ సంపంగిగొంది అటవీ ప్రాంతం వద్ద విద్యుత్తు లైన్లపై భారీ చెట్టు పడిపోయింది. దుప్పులవాడ, దారకొండ, గుమ్మిరేవుల, గాలికొండ పంచాయతీల పరిధిలో పలు గ్రామాలకు సరఫరా నిలిచిపోయింది. ఏఈఈ ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో లైన్‌మెన్లు కూలిన చెట్టు తొలగించి సరఫరా పునరుద్ధరించారు.

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: అరకులోయ పట్టణంలో శుక్రవారం సాయంత్రం నుంచి విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. జడ్పీకాలనీ, కొండవీధి, చేపలమార్కెట్, ప్రధాన రహదారి మార్కెట్ వ్యాపార సముదాయాలకు పూర్తిగా సరఫరా ఆగిపోయింది. పోలీసుస్టేషను సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు చేపడుతున్నారు. అదనపు ట్రాన్స్‌ఫార్మర్ లేకపోవడంతో సమస్య ఎదురైంది.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: పెదరుగు గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న వంతాల పాపారావు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. పాడేరులో నిర్వహించిన అండర్- 17 జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో విశేష ప్రతిభ చూపినట్లు హెచ్ఎం నారాయణ తెలిపారు. రంగబయలు పంచాయతీలోని జర్రెలపాడు గ్రామానికి చెందిన పాపారావు ఈనెలలో తాడేపల్లిగూడెంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటాడని పేర్కొన్నారు. విద్యార్థిని హెచ్ఎం సహా ఉపాధ్యాయులు విశ్వనాథ్, గజేంద్ర, గుండుపడాల్, జగన్నాథం, ప్రసాద్ అభినందించారు.

పాపారావుతో ఉపాధ్యాయులు

ఆముదాలబందలో వైద్య శిబిరం

గంగవరం, న్యూస్‌టుడే: పరిసరాల శుభ్రతతో దోమలు నియంత్రించి మలేరియా, డెంగీ వంటి రోగాలు నివారించవచ్చని వైద్యాధికారిణిలు భావన, శ్వేత అన్నారు. ఆముదాలబందలో శుక్రవారం 104 వాహనం ద్వారా వైద్య శిబిరం నిర్వహించి విద్యార్థులకు, రోగులకు వైద్యసేవలు అందించారు. గ్రామంలో ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని సూచించారు. సుమారు 50 మందికి పైగా 104 వాహనం ద్వారా వైద్యసేవలు అందించామని తెలిపారు. వైద్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యార్థులను పరీక్షిస్తున్న వైద్యాధికారిణి

ఆటో బోల్తా.. నలుగురికి గాయాలు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: అరకు- పాడేరు ప్రధాన రహదారిలోని గొందివలస వద్ద శుక్రవారం ఆటో బోల్తాపడి తుప్పల్లోకి దూసుకెళ్లింది. కొర్రా నుంచి అరుకు సంతకు ఆటో బయలుదేరింది. జాతీయ రహదారిలో గొందివలస వద్ద సాంకేతిక లోపంతో ఆటో తుప్పల్లో దూసుకెళ్లి బోల్తా పడింది. ఆటోలో ప్రయాణిస్తున్న నలురుగు స్వల్పగాయాలతో బయటపడ్డారు.

తుప్పల్లోకి దూసుకుపోయిన ఆటో

పొక్లెయిన్‌తో గండి పూడుస్తున్న సిబ్బంది

కల్వర్టు గండి పూడ్చివేత

అడ్డతీగల, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురవడంతో అడ్డతీగల - అనిగేరు గ్రామాల మధ్య కల్వర్టు కొట్టుకుపోయింది. ఎంపీడీవో ఏవీవీ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ, పంచాయతీ రాజ్ సిబ్బంది శనివారం కల్వర్టును పొక్లెయిన్‌తో పూడ్చివేశారు. రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవడంతో అనిగేరు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

దేవాలయాలకు నిధులు కేటాయించాలి

చింతూరు, న్యూస్‌టుడే: ఆదివాసీ ప్రాంతాల్లోని దేవాలయాలకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల ప్రధాన కార్యదర్శి రాఘవయ్య డిమాండ్ చేశారు. చింతూరులో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి షెడ్యూల్డ్ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఆదివాసీ గీత కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలని చెప్పారు. నాయకులు శ్రీను, ముత్తయ్య, శంకురమ్మ పాల్గొన్నారు.

సమావేశమైన ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు

పోలీసుల సాయంతో గర్భిణి ఆసుపత్రికి తరలింపు

కొయ్యూరు, న్యూస్‌టుడే: ప్రసవానికి ఆసుపత్రికి రానంటూ మొరాయించిన గర్భిణిని మంప పోలీసుల సాయంతో రాజేంద్రపాలెం పీహెచ్‌సీకి తరలించారు. బూదరాళ్ల పంచాయతీ లోయలపాలెం గ్రామానికి చెందిన నిండు గర్భిణి డిప్పల సంధ్యను ప్రసవానికి ఆసుపత్రికి రావాలని వైద్య సిబ్బంది ఎంత బతిమాలినా వినలేదు. దీంతో వైద్య సిబ్బంది మంప ఎస్సై శంకర్రావుకు ఈ విషయాన్ని చెప్పారు. ఎస్సై వెంటనే పోలీసులను పంపించి అంబులెన్స్ ఎక్కించి రాజేంద్రపాలెం ఆసుపత్రికి తీసుకొచ్చారు.

గర్భిణిని అంబులెన్స్ ఎక్కించిన సిబ్బంది

బాధ్యతగా విధుల నిర్వహణ

సీలేరు, న్యూస్‌టుడే: ఏపీ జెన్‌కో సెక్యూరిటీ, విజిలెన్స్ విభాగం ఆధ్వర్యంలో డివిజన్ కార్యాలయం వద్ద విజిలెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌ఛార్జి ఈఈ జయపాల్ మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ అవినీతికి తావులేకుండా, బాధ్యతగా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. సెక్యూరిటీ విజిలెన్స్ ఇన్‌ఛార్జి కోటేశ్వరరావు, ఏఏవో ఈవీవీ సత్యన్నారాయణ, జెన్‌కో అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

గోడప్రతులు అతికిస్తున్న సిబ్బంది

REAL ESTATE
PROPERTY FOR SALE
GENERAL
Urgent Sale Brand New 4 Star FC Hotel 27 Cr Tourism Hotspot Alleppey Kerala. ✆ 7034608000, 8848252330.
JOBS
శ్రీ తిరుమల ఆటో ఫైనాన్స్ (3 వీలర్)నందు పనిచేయుటకు బిజినెస్ & కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం: 15K+ పెట్రోల్ అలవెన్స్. జాబ్ లొకేషన్: పాడేరు. Ph: 9100960677.

ఇళ్ల నిర్మాణాలపై సమీక్ష

గంగవరం, న్యూస్‌టుడే: పీఎం ఆవాస్ యోజన, ఎన్టీఆర్ హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా పేదలకు నిర్మిస్తున్న ఇళ్లను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేధికారి కోటేశ్వరరావు హౌసింగ్ సిబ్బందికి సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యలయంలో శుక్రవారం ఎంపీడీవో లక్ష్మణరావు, తహసీల్దార్ చిన్నం శ్రీనివాసరావు, ఏపీవో ప్రకాశ్, హౌసింగ్ సిబ్బందితో మండలంలోని ఇళ్ల నిర్మాణాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణాలు ఏ దశల్లో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. వాటిని త్వరితగతిన పూర్తిచేయడానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధంచేయాలని సూచించారు. ఈవో పీఆర్డీ నర్సింగరావు, ఏవో విశ్వనాథ్, ఏఈ పద్మానాభం, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న ప్రత్యేకాధికారి కోటేశ్వరరావు

ప్రజా రక్షణే పోలీసుల లక్ష్యం

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: ప్రజల రక్షణే పోలీసుల లక్ష్యమని ఎస్సై పాపినాయుడు అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా శుక్రవారం డుంబ్రిగుడలో 2కే రన్ నిర్వహించారు. పోలీసు అమరుల త్యాగం మరువలేనిదన్నారు.

కొయ్యూరు, న్యూస్‌టుడే: రాజేంద్రపాలెంలో శుక్రవారం రాత్రి కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసులు ర్యాలీ నిర్వహించారు. దొడ్డవరం కూడలిలో మానవహారంగా ఏర్పడి నివాళులు అర్పించారు. ఎస్సైలు కిశోర్‌వర్మ, శంకర్రావు, పోలీసులు పాల్గొన్నారు. ★ జాతీయ ఐక్యతా దినోత్సవ ర్యాలీని కాకరపాడు జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి నిర్వహించారు.

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ముంచంగిపుట్టులో ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నాలుగు రోడ్ల కూడలి వద్ద అమరులకు నివాళి అర్పించారు. స్థానిక ఉద్యోగులు, వ్యాపారులు పాల్గొన్నారు.

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: అనంతగిరిలో అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పరుగు పందెం పోటీలు నిర్వహించారు. యువత, పోలీసు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఎస్సై శ్రీనివాసరావు, ఏఎస్సై రాజాంనాయుడు, గిరి, వైకుంఠం, దోంబు, రాజేంద్ర, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

అడ్డతీగల ర్యాలీలో సీఐ నరసింహమూర్తి, యువత

అడ్డతీగల, న్యూస్‌టుడే: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం సీఐ నరసింహమూర్తి, ఎస్సై వినోద్ కుమార్ ఆధ్వర్యంలో అడ్డతీగల శుక్రవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులకు నివాళులు అర్పిస్తూ పోలీస్ స్టేషన్ నుంచి సీతపల్లి కూడలి వరకు కొవ్వొత్తుల ర్యాలీ, మానవహారం నిర్వహించారు.

కొయ్యూరులో కొవ్వొత్తుల ర్యాలీలో సీఐ శ్రీనివాసరావు, ఎస్సైలు, పోలీసులు

అనంతగిరిలో..

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రాజవొమ్మంగిలో సీఐ గౌరీశంకర్, ఎస్సై శివకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు, విద్యార్థులు, గ్రామస్థులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అమర వీరుల త్యాగాలను మరచి పోకూడదని సీఐ పేర్కొన్నారు.

అంగన్‌వాడీ నిర్మించాలని వినతి

చింతూరు, న్యూస్‌టుడే: గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో అంగన్‌వాడీ కేంద్రం ఉండటం వల్ల గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని అల్లిగూడెం గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం నిర్మించాలని కోరుతూ ఐసీడీఎస్ సీడీపీవో విజయలక్ష్మికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. గ్రామస్థులు తునికి సత్యం, చంద్రయ్య, భద్రయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీడీపీవోకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

రంపచోడవరం జిల్లా ఏర్పాటుతో మేలు

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: గోదావరికి ఇరువైపులా ఉన్న పోలవరం ముంపు మండలాలను, రంపచోడవరం, చింతూరు డివిజన్‌లను కలుపుతూ ఏజెన్సీ జిల్లాగా ప్రభుత్వం ప్రకటించాలని సీపీఎం మండల కార్యదర్శి పులి సంతోశ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. చొక్కనపల్లిలో శుక్రవారం ఆపార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రంపచోడవరం జిల్లా కేంద్రంగా ఉంటే, నిర్వాసితుల సమస్యలతో పాటు, మిగిలిన మండలాల ప్రజలకు జిల్లా అధికారులు అందుబాటులో ఉంటారన్నారు.

సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రాజవొమ్మంగిలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్, కార్యదర్శివర్గ సభ్యులు నిర్మల, రామరాజు తదితరులు సమావేశమయ్యారు. వెంకట్ మాట్లాడుతూ.. ప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తోందని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాంబాబు, వెంకటలక్ష్మి, శ్రీను, వీరబాబు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 11వ అదనపు జిల్లా జడ్జి కం స్పెషల్ జడ్జి ఫర్ ఎస్.సి. & ఎస్.టి. కేసుల న్యాయస్థానము, విశాఖపట్నం
E.P.No.733/2024 IN O.S.No.173/2017
Between:
Sri Alla Panduranga Rao ... Decree Holder
And :
Sri Medisetty Venkata Maheswara Rao ... Judgement Debtor
బహిరంగ వేలం ప్రకటన
ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించిన షెడ్యూల్ దాఖలా ఆస్తిని శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము తేది. 17.11.2025 ఉదయం గం.10.30.ని.లకు బహిరంగంగా వేలం వేయుటకు జారీ చేసినందున వేలంలో పాల్గొనదలచినవారు పై కోర్టు వారి ముందు తేది. 17.11.2025 ఉదయం గం.10.30.ని.లకు మొదలుకొని సాయంత్రం గం.5.00.ని.ల మధ్య కాలంలో వేలం జరుగును. కావున ఆసక్తిగలవారు స్వయంగా హాజరై వేలంలో పాల్గొనవచ్చునని మనవి.
షెడ్యూలు వివరము: All that house site of an extent of 295.13 sq yds together with house covered by S.No.58/2, Patta No. 130 of Jayanthivari Agraharam, Kothavalasa Village, Bheemunipatnam Mandal, Anandapuram Sub-Registry limits Visakhapatnam District and bounded as follows: EAST: Land belongs to Narasinga rao; SOUTH: Land belongs to Bora Somayya; WEST: Road; NORTH: Basement of Muddada Rambabu
కోర్ట్ ఫీల్డ్ అసిస్టెంట్ గారి ఉజ్జాయింపు విలువ : ₹.60,26,950/-
డిక్రీ హోల్డర్ గారి ఉజ్జాయింపు విలువ : ₹ 50,00,000/-
జెడిఆర్ గారి ఉజ్జాయింపు విలువ : Nil
వేలం తేది: 17.11.2025
తదుపరి వాయిదా Hg: 01.12.2025
ఇంకను వివరములు తెలియవలసి ఉన్న క్రింద తెలిపిన డిక్రీ హోల్డర్ గారి న్యాయవాది గారిని కలిసి పూర్తి వివరములు తెలుసుకొనవచ్చును.
వేలం తేది : 17.11.2025 Hg: 01.12.2025
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
M.ARUNA SREE, ADVOCATE
Visakhapatnam. Cell: 9441356671
AP2152/95

గంజాయి కేసులో పదేళ్ల జైలు

చోడవరం, అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: గంజాయితో పోలీసులకు పట్టుబడిన నిందితుడు రాజుకు పదేళ్ల కారాగార శిక్షను విధిస్తూ స్థానిక తొమ్మిదో అదనపు జిల్లా కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. శిక్షతోపాటు రూ.లక్ష జరిమానాను విధించింది. జరిమానా చెల్లించకుంటే మరో ఏడాది జైలు శిక్ష అనుభవించాలని తొమ్మిదో అదనపు జిల్లా జడ్జి ఎం.హరినారాయణ తీర్పునిచ్చారు. అనంతగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఈ కేసుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. 2021లో అనంతగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో 650 కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. రణసింఘ్, రాజు అనే ఇద్దరిపై కేసు నమోదు చేశారు. రాజును అరెస్టు చేశారు. ప్రస్తుతం రాజు రిమాండు నిందితుడిగా ఉన్నారు. మరో నిందితుడు ఉత్తరప్రదేశ్ గాజియాబాద్‌కు చెందిన రణసింఘ్ పరారయ్యాడు. నేటికీ అతని జాడ తెలియరాలేదని అనంతగిరి ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.

మద్యం సీసాల స్వాధీనం

గంగవరం, న్యూస్‌టుడే: మద్యం గొలుసు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ శ్రీధర్ నిర్వాహకులను హెచ్చరించారు. గంగవరం మండలం పాతరామవరంలో శుక్రవారం తనిఖీలు నిర్వహించి ఎనిమిది మద్యం సీసాలతో ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.

భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే: ఆబ్కారీ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్సై శ్రీహరిరావు ఆధ్వర్యంలో భద్రాచలం బ్రిడ్జి పాయింట్‌లో తనిఖీలు నిర్వహిస్తుండగా 56 లీటర్ల నాటుసారా శుక్రవారం పట్టుబడింది. ఎటపాక మండలం ఏడుగురాళ్లపల్లి గ్రామం నుంచి పాల్వంచకు ద్విచక్ర వాహనంపై తరలిస్తుండగా తనిఖీల్లో వీరు పట్టుబడ్డారని వెల్లడించారు..

ఇందిరా గాంధీకి నివాళి

చింతూరు, అడ్డతీగల, న్యూస్‌టుడే: ఇందిరా గాంధీ వర్ధంతిని శుక్రవారం చింతూరులో కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు అహ్మద్‌అలీ, అక్బర్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు. అడ్డతీగల గాంధీబొమ్మ కూడలిలో పీసీసీ కార్యదర్శి దంగేటి సత్తిబాబు తదితరులు ఇందిర చిత్రపటం జ్యోతి వెలిగించి, నివాళులు అర్పించారు.

వీఆర్‌పురంలో నివాళి అర్పిస్తున్న నాయకులు

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: వీఆర్‌పురం హైస్కూల్ కూడలిలోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద శుక్రవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎ లీలాకృష్ణ నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ వర్ధంతి నిర్వహించారు. ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ఆనాడు ప్రధానమంత్రిగా ఆమె చేసిన పనులు గుర్తు చేసుకున్నారు. కుంజా రమేశ్, జానయ్య, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్లు ఎగరేస్తున్నవారిపై చర్యలేవీ?

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: హైడ్రోపవర్ ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా డ్రోన్లు ఎగురవేస్తున్నవారిపై జిల్లా అధికారులు చర్యలు ఎందుకు చేపట్టడం లేదని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలదేవ్, ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు అన్నారు. అరకులోయలో శుక్రవారం మాట్లాడారు. అరకులోయ, అనంతగిరి, హుకుంపేట మండలాల పరిధిలోని లోతేరు, వేంగడ, మజ్జివలస, పట్టాం ప్రాంతాల్లో రాత్రిపూట డ్రోన్లతో సర్వే చేపడుతున్నారన్నారు. బుజ్జిబాబు, రాము, కిల్లో బుజ్జిబాబు, బురిడి దశరథ్, జగన్నాథం, మగ్గన్న తదితరులు పాల్గొన్నారు.

నివేదికలు సమర్పించాలి: పీవో

దేవీపట్నం, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో రైతులు నష్టపోయిన పంటల వివరాలను అధికారులు సేకరించి త్వరితగతిన నివేదికలు సమర్పించాలని ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్ ఆదేశించారు. ఫజుల్లాబాద్‌లో వర్షాలకు నష్టపోయిన అపరాల పంటలను శుక్రవారం ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. నష్టపోయిన పంటల వివరాలను వ్యవసాయశాఖ అధికారులు ఆయనకు వివరించారు. తహసీల్దార్‌లు బాలాజీ, సత్యనారాయణ, వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రామోహన్‌రావు, ఎంపీడీవో సాల్మన్‌రాజ్, ఏవో వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరిహారం

పాడేరు, న్యూస్‌టుడే: తాడేపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో ఈహెచ్‌ఓగా విధులు నిర్వహిస్తూ మృతి చెందిన చైతన్యప్రియ కుటుంబానికి పరిహారం కింద రూ.3 లక్షలు మంజూరైంది. జిల్లా వైద్యాధికారి డి.కృష్ణమూర్తి నాయక్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి చెక్కు అందించారు. జిల్లా కుష్టు, ఎయిడ్స్, క్షయ నివారణ అధికారి డాక్టర్ ఎం.కిరణ్‌కుమార్, యాక్సిస్ బ్యాంకు నోడల్ అధికారి శ్యాంబాబు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	116	110
లైవ్	143	130
డ్రెస్డ్	207	230
స్కిన్‌లెస్	236	240

(c) eenadu

ఏకలవ్య పాఠశాలల కళా ఉత్సవ్ 3 నుంచి

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలలో నిర్వహించనున్న కళా ఉత్సవ్‌కు పక్కాగా ఏర్పాట్లు చేయాలని, ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్ సూచించారు. మారేడుమిల్లిలో శుక్రవారం ఆయన పర్యటించి, ఏకలవ్య పాఠశాలలో జరుగుతున్న ఏర్పాట్లు పరిశీలించారు. నవంబరు మూడు నుంచి ఐదు వరకు మూడు రోజుల పాటు, ఏకలవ్య పాఠశాలల విద్యార్థులకు ఉద్యావ్ కల్చరల్ అండ్ లిటరరీ ఫెస్ట్, కళాఉత్సవ్-2025ను మారేడుమిల్లిలో నిర్వహిస్తున్నారు.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న పీవో స్మరణ్‌రాజ్

ఈ ఉత్సవాలకు ప్రజా ప్రతినిధులతోపాటు, అధికారులు హాజరవుతారని తెలిపారు. ప్రిన్సిపల్ శంకర్‌ప్రసాద్, అదనపు వైద్యాధికారిణి సరిత, ఎంపీడీవోలు రవికిశోర్, బాపన్నదొర, తహసీల్దార్ బాలాజీ, ఎంఈవో ముత్యాలరావు పాల్గొన్నారు.

పరుగు పోటీల్లో బాలుడి ప్రతిభ

అనంతగిరి, న్యూస్‌టుడే: మేడపల్లి గ్రామానికి చెందిన గిరి బాలుడు పాడి శైలేష్ పరుగు పోటీల్లో రాణిస్తున్నాడు. ఈ బాలుడు తాళ్లవలస జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. గత నెల 16న తేదీన నిర్వహించిన మండలస్థాయి 100 మీటర్ల పరుగు పోటీలో ప్రథమస్థానంలో నిలిచి జిల్లాస్థాయికి ఎంపికయ్యాడు. 29న తేదీన ఆనందపురంలో నిర్వహించిన జిల్లా స్థాయి 200 మీటర్ల పరుగు పందెంలో ప్రథమస్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. శైలేష్‌ను పాఠశాల సిబ్బంది, తోటి విద్యార్థులు, అనంతగిరి మండలవాసులు అభినందించారు. ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలని విద్యార్థి తండ్రి కృష్ణ కోరారు.

అందుకున్న మెడల్, ప్రశంసాపత్రంతో శైలేష్

రహదారులపై తుపాను పంజా

పెదబయలు, న్యూస్‌టుడే: మొంథా తుపాను మన్యంలోని మారుమూల గ్రామాల రహదారులపై పంజా విసిరింది. ఎక్కడికక్కడ కోతకు గురయ్యాయి. పెదబయలు మండలంలోని రూడకోట, బూసిపుట్టు, లక్ష్మీపేట, కిముడుపల్లి పంచాయతీల్లోని పలు గ్రామాలకు వెళ్లే రహదారులు దారుణంగా తయారయ్యాయి. కిముడుపల్లి పంచాయతీ నుంచి గిన్నెలకోట, గుంజివాడ పంచాయతీలకు

కిముడుపల్లిలో కోతకు గురైన రహదారి

వెళ్లే మార్గం పూర్తిగా ధ్వంసమైంది. రూడకోటకు వెళ్లే మార్గంలో కుజుభంగి నుంచి ఛిద్రమైంది. దీంతో కనీసం ద్విచక్రవాహనాలు వెళ్లడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలువురు వాపోతున్నారు. బంగారుమెట్ట నుంచి పెదబయలు వరకు మూడు కిలోమీటర్ల రోడ్డు పూర్తిగా గోతులమయమైంది. అధికారులు స్పందించి మరమ్మతులు చేసి ఇబ్బందులు లేకుండా చూడాలని ఈప్రాంత ప్రజలు కోరుతున్నారు.

చినుకుపడితే చింత

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ముంచంగిపుట్టు నుంచి కిలమాళిపుట్టు మీదుగా రూడకోట, కుమడ ప్రాంతాలకు వెళ్లే రహదారిలో గుంతలు ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయి. కిలమాళిపుట్టు, నందిమెట్ట గ్రామాల మధ్య ఉన్న వంతెన రోడ్డుపై గుంత వర్షపునీటితో నిండి చెరువును తలపిస్తోంది. తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు ఇది మరింత దారుణంగా తయారైంది. దేగలపుట్టు, కిలమాళిపుట్టు గ్రామాల మధ్య గుంతలు వరదనీటితో నిండి వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. రెండు మండలాల్లోని సుమారు 120 గ్రామాలకు వెళ్లే రహదారిపై ఉన్న గుంతలు పూడ్చాలని, రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

నందిమెట్ట సమీపంలో గుంత

కనులపండువగా కల్యాణం

సీలేరు, న్యూస్‌టుడే: ధారకొండలో పోతురాజు వీరభద్రేశ్వర స్వామి కల్యాణం శుక్రవారం కనులపండువగా నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి అభిషేకం చేసి, ప్రత్యేక పూజలు చేశారు. భజన కార్యక్రమం ఏర్పాటుచేశారు. మధ్యాహ్నం అన్నదానం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ధారకొండలో కల్యాణ మహోత్సవంలో భక్తులు

వైభవంగా లలితాదేవి ఉత్సవం

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు సమీపంలోని చిత్రకొండలో లలితాదేవి ఉత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. సీలేరు పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు భారీగా పాల్గొన్నారు. లలితాదేవికి విశేష పూజలు చేశారు. మహిళలతో సామూహిక కుంకుమార్చనలు జరిపారు. ముందుగా అమ్మవారికి తిరువీధి మహోత్సవం నిర్వహించారు. సీలేరు మహిళల కోలాట నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.

నేటి నుంచి బస్సుల పునరుద్ధరణ

సీలేరు, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో ఐదు రోజులుగా రద్దు చేసిన బస్సులను పునరుద్ధరిస్తున్నట్లు ఏపీఎస్ఆర్టీసీ విశాఖ డిపో మేనేజర్ మాధురి శుక్రవారం తెలిపారు. విశాఖ నుంచి సీలేరు, భద్రాచలం వెళ్లే పగలు, రాత్రి బస్సు సర్వీసులతోపాటు విశాఖ- సీలేరు నైట్‌హాల్ట్ బస్సు సర్వీసులు శనివారం నుంచి నడుస్తాయని, రిజర్వేషన్ సదుపాయం కల్పించినట్లు పేర్కొన్నారు.

మంచు సోయగం

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రాజవొమ్మంగిలో శుక్రవారం ఉదయం 8 గంటల వరకు జాతీయ రహదారిపై దట్టమైన పొగమంచు కురిసింది. లైట్లు వెలిగించి వాహనదారులు రాకపోకలు సాగించారు. మూడు రోజులుగా వర్షాలు కురవగా అనంతరం మంచు కనువిందు చేసింది.

రాజవొమ్మంగిలో జాతీయ రహదారిపై..

ఇరగాయి బడి.. ఇక్కట్ల జడి!

అరకులోయ మండలంలోని ఇరగాయి ప్రభుత్వ పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. పాఠశాల భవనం నిర్మించి చాలా ఏళ్లు కావడంతో ఈ భవనం శిథిలమైంది. ఈ బడిలో సుమారు 20 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనన్న ఆందోళన తల్లిదండ్రుల్లో వ్యక్తమవుతోంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. – అరకులోయ, న్యూస్‌టుడే

నివాసగృహాలు పూర్తయ్యేనా?

ఇదివరకు సామాజిక ఆరోగ్య కేంద్రంగా కొనసాగిన చింతపల్లి ఆసుపత్రి స్థాయి పెరిగి ప్రాంతీయ ఆసుపత్రిగా మారింది. ప్రత్యేక వైద్యాధికారులు, సిబ్బందిని కేటాయించారు. గతంలోనే ఇక్కడ వైద్యులుండేందుకు నివాసగృహాలను నిర్మించాలని అప్పటి ప్రభుత్వం భావించింది. విద్య, మౌలిక వసతుల పథకం కింద మండల కేంద్రంలో నివాసగృహాలను నిర్మించారు. ఇవి చాలకపోవడంతో మరోచోట వైద్యుల నివాసగృహాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. బిల్లులు మంజూరు కాకపోవడంతో నిర్మాణాలు అసంపూర్తిగా ఆగిపోయాయి. గత ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం, ప్రస్తుత వ్యయం భారీగా పెరిగిపోవడం వంటి సాంకేతిక కారణాలతో ఇవి పూర్తికావడంలేదు. దీంతో వైద్యుల నివాసగృహాలు కలగానే మిగిలాయి. స్థానికంగా నివాసం ఉండేందుకు ఇళ్లు అందుబాటులో లేక వైద్యులు, ఇతర సిబ్బంది దూరప్రాంతాలనుంచి రాకపోకలు సాగించాల్సి వస్తోంది. అధికారులు స్పందించి ఈ పనులు పూర్తిచేయాలని పలువురు కోరుతున్నారు. – చింతపల్లి, న్యూస్‌టుడే

చింతపల్లిలో అసంపూర్తి వైద్యుల నివాసగృహాల సముదాయం

అంగన్‌వాడీల్లో అవస్థలు

మన్యంలో అంగన్‌వాడీలకు శాశ్వత భవనాలు లేకపోవడంతో బాలలకు ఇబ్బందులు తప్పడం లేదు. పలు పంచల ఈ కేంద్రాలు నిర్వహించాల్సి వస్తోంది. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇప్పటికీ అవస్థలు ఎదురవుతున్నాయి. కూటమి ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి చేయాలని గిరిజనులు కోరుతున్నారు. – డుంబ్రిగుడ, న్యూస్‌టుడే

పోతంగిలో ఆరుబయట పోషకాహారం తింటున్న చిన్నారులు

అవీ ఇవీ

వైద్యశాలలో ఖాళీలు భర్తీ చేయాలి

కూనవరం, న్యూస్‌టుడే: కూనవరం పీహెచ్‌సీలోని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మేకల నాగేశ్వరరావు కోరారు. వైద్యశాలను ఆయన నాయకులతో కలసి పరిశీలించారు. సిబ్బంది కొరత వల్ల వైద్యులపై అదనపు భారం పడుతోందన్నారు. వైద్యులు రాజీవ్, నవ్య, నాయకులు శ్రీనివాసరావు, ఈశ్వర్లు పాల్గొన్నారు.

కార్యదర్శిని నియమించాలి వినతి

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: కొర్రా పంచాయతీ పరిధిలోని గిరిజన గ్రామాల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని, పంచాయతీ కార్యదర్శిని నియమించాలని ఉప సర్పంచి మాలిక్ కోరారు. ఎంపీడీఓ ప్రేమ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. కితలంగి పంచాయతీ కార్యదర్శికి అదనపు బాధ్యతలు అప్పగించామని ఎంపీడీఓ తెలిపారని పేర్కొన్నారు.

విచారణాధికారి నియామకం

అనంతగిరి, న్యూస్‌టుడే: భీంపోలు పాఠశాలలో ఐదో తరగతి చదవుతున్న విద్యార్థిని అంజలి ఇటీవల మృతి చెందింది. దీనిపై పూర్తిస్థాయి విచారణ చేపట్టేందుకు విచారణ అధికారిగా అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్‌ను ఉన్నతాధికారులు నియమించినట్లు ఏటీడబ్ల్యూఓ వెంకటరమణ తెలిపారు.

పాపారావు మృతి తీరనిలోటు

ఎటపాక, న్యూస్‌టుడే: సీపీఐ నాయకులు బలుసు పాపారావు మృతి ఆ పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్, కల్లూరి వెంకటేశ్వర్లు, అల్లూరి జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ, చింతూరు డివిజన్ కార్యదర్శి గుజ్జా మోహన్‌రావు పేర్కొన్నారు. సీతాపురం గ్రామానికి చెందిన పాపారావు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందారు. ఆయన మృతదేహాన్ని సందర్శించిన ఆంధ్రా, తెలంగాణ సీపీఐ నాయకులు మృతదేహంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. స్థానిక నాయకులు కందుకూరి మంగరాజుతో కలిసి ఎన్నో ప్రజా సమస్యలపై పోరాటాలు చేశారని, తుది శ్వాస విడిచే వరకు పార్టీకోసం పాకులాడారన్నారు. ఎంపీటీసీ సభ్యుడు కంటె రాజు, సీపీఐ నాయకులు రాము, నాగరాజు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం 3న

జి.మాడుగుల, న్యూస్‌టుడే: మండల ప్రజా పరిషత్తు సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 3న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో డేవిడ్ రాజు తెలిపారు. మండలస్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు హాజరుకావాలన్నారు.

దేశ ఐక్యతకు పటేల్ కృషి

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పటేల్ చిత్రపటం వద్ద అధ్యాపకులు, విద్యార్థులు

కొయ్యూరు, సీలేరు, జి.మాడుగుల, న్యూస్‌టుడే: భారతదేశ ఐక్యతకు ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కృషి చేశారని వక్తలు కొనియాడారు. పటేల్ జయంతి సందర్భంగా దేశ సమైక్యతా దినోత్సవాన్ని శుక్రవారం జిల్లావ్యాప్తంగా నిర్వహించారు. మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పటేల్ చిత్రపటానికి ప్రిన్సిపల్ డాక్టర్ సుధ, అధ్యాపకులు నివాళులు అర్పించారు. అధ్యాపకులు ఎస్.వెంకటరమణ పాల్గొన్నారు. సీలేరులో ఎస్సై ఎండీ యాసీన్ మాట్లాడుతూ.. దేశ ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పాలనేదే ఏక్‌తా రన్ ముఖ్య ఉద్దేశమన్నారు. జి.మాడుగులలో ర్యాలీ చేపట్టారు. సీఐ శ్రీనివాసరావు, ఎస్సై షణ్ముఖరావు పాల్గొన్నారు.

పాడేరు, న్యూస్‌టుడే: భాజపా ఆధ్వర్యంలో పాడేరులో ఐక్యతా ర్యాలీ నిర్వహించారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టా ప్రసాద్, జిల్లా అధ్యక్షురాలు శాంతకుమారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి, చింతపల్లి గ్రామీణం, గంగవరం: జీకేవీధి కస్తూర్బా గాంధీ, గురుకుల కళాశాలలో విద్యార్థులకు ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రత్యేకాధికారిణి నాగలక్ష్మి, ప్రిన్సిపల్ వరలక్ష్మి పాల్గొన్నారు. చింతపల్లిలో ఏఎస్పీ నవజ్యోత్‌మిశ్రా ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. సీఐ వినోద్‌బాబు, ఎస్సైలు వెంకటరమణ, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. గంగవరంలో ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా ర్యాలీ నిర్వహించారు.

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: అరకులోయ ప్రభుత్వ డిగ్రీ, మహిళా డిగ్రీ కళాశాలల్లో పటేల్ జయంతిని నిర్వహించారు. ప్రిన్సిపల్స్ చలపతిరావు, భరత్‌కుమార్‌నాయక్ పాల్గొన్నారు.

రంపచోడవరం, రాజవొమ్మంగి, మారేడుమిల్లి, న్యూస్‌టుడే: రంపచోడవరంలో 2కె రన్ నిర్వహించారు. డీఎస్పీ సాయిప్రశాంత్, సీఐ సన్యాసినాయుడు, ఎస్సైలు వెంకటరావు, భూషణం పాల్గొన్నారు. సీఐ గౌరీశంకర్, ఎస్సైలు శివకుమార్, చినబాబుల ఆధ్వర్యంలో రాజవొమ్మంగి, జడ్డంగిలో రన్ ఫర్ యూనిటీ ర్యాలీ చేపట్టారు. మారేడుమిల్లిలో సీఐ గోపీ నరేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది.

ఎటపాక, చింతూరు, మోతుగూడెం, న్యూస్‌టుడే: ఎటపాక పోలీసులు, ఏపీఎస్పీ 16వ బెటాలియన్ ఆధ్వర్యంలో ఐక్యతా పరుగు నిర్వహించారు. సీఐ కన్నపరాజు, ఎస్ఐ అప్పలరాజు పాల్గొన్నారు.

★ దేశ రక్షణకు పోలీసులు వినియోగించే ఆయుధాలపై చింతూరు పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. సీఐ గోపాలకృష్ణ, ఎస్సై రమేష్, పాల్గొన్నారు. ★ పటేల్ చిత్రపటానికి పీవో శుభం నొఖ్వాల్ నివాళులు అర్పించారు. మోతుగూడెంలో ఎస్సై సాదిక్ ఆధ్వర్యంలో యూనిటీ రన్ నిర్వహించారు.

చింతపల్లి ర్యాలీలో ఏఎస్పీ, సీఐ తదితరులు

రంపచోడవరంలో 2కె రన్‌లో డీఎస్పీ సాయిప్రశాంత్ తదితరులు

అన్నవరంలో కంకులతో వరిపైరు

వరద తరువాత వేసిన వరి పొలం ఇలా..

అక్కడ కళకళ.. ఇక్కడ విలవిల

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: విలీన మండలాల్లో వరద ముంపునకు గురైన, ముంపు లేని ప్రాంతాల్లో వరి పంటలో తేడా స్పష్టంగా కన్పిస్తుంది. వరదలు, ముంపునకు దూరంగా ఉన్న అన్నవరం, ఉమ్మడివరం, పెద్దమట్టపల్లి, కుందులూరు, ములకనపల్లి పంచాయతీల్లోని కొన్ని గ్రామాల్లో వరి పంట కంకులతో కళకళలాడుతుంది. వచ్చే నెల చివరినాటికి అక్కడ వరికోతలు ప్రారంభం అవుతాయి. ఇక వడ్డిగూడెం, సీతంపేట, చింతరేవుపల్లి, శ్రీరామగిరి తదితర గ్రామాల్లో వరి పంట పదేపదే ముంపునకు గురైంది. కొన్నిచోట్ల నాట్లు వేయకుండా వరద నీరు ఎక్కువ కాలం పొలాలపై ఉండటంతో అక్టోబర్ మొదటి వారం తరువాత నాట్లు పడ్డాయి. తుపాను ప్రభావం వర్షాలతో చీడపీడలతో ఇబ్బందులకు గురవుతున్నారు. తోటలో ఆశించిన స్థాయిలో ఎదుగుదల లేదు. ఈ తోటలు ఎప్పుడు పెరుగుతాయి, ఎప్పుడు దిగుబడులు చేతికొస్తాయో..? వాతావరణం ఎంత సహకరిస్తుందోనని.? అన్నదాతలు మథన పడుతున్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

మోతుగూడెం, న్యూస్‌టుడే: విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా గత నెల 28న మోతుగూడెం డీఏవీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, డిబేట్, క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు శుక్రవారం సీలేరు కాంప్లెక్స్ సీఈ కేవీ రాజారావు, ఓఅండ్‌ఎం ఎస్ఈ చిన కామేశ్వరరావు, ప్లాంట్ మేనేజర్ బాలకృష్ణ బహుమతులు అందజేశారు. సెక్యూరిటీ ఇన్‌ఛార్జి ప్రసాద్‌బాబు, హెచ్ఎం రఘురాం పాల్గొన్నారు.

విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న సీఈ రాజారావు తదితరులు

కూలీని పరీక్షిస్తున్న వైద్యాధికారి కిషోర్

అప్రమత్తతతో వ్యాధుల కట్టడి

జి.మాడుగుల: అప్రమత్తతతో వ్యాధులను కట్టడి చేయవచ్చని వైద్యాధికారి కిషోర్ తెలిపారు. జి.మాడుగుల గురుకుల, ఏకలవ్య పాఠశాలల్లో శుక్రవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. జాతీయ రహదారి పనులుచేస్తున్న కూలీలు వ్యాధులతో బాధపడుతున్నట్లు తెలుసుకొని వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆరోగ్య విస్తరణాధికారి ప్రకాష్ పాల్గొన్నారు.

అంతటా కార్తిక వైభవం

మోతుగూడెంలో ఆకాశదీపానికి పూజలు

మోతుగూడెం, న్యూస్‌టుడే: లోయరు సీలేరు ప్రాజెక్టు పరిధిలోని శివాలయాల్లో కార్తిక మాస పూజలు కొనసాగుతున్నాయి. ధ్వజస్తంభానికి వేలాడదీస్తున్న ఆకాశదీపానికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అర్చకస్వాములు ఇత్తడి పాత్రలో నూనె పోసి వెలిగిస్తున్నారు. ఆకాశ దీపాన్ని వీక్షించి పూజించడం వల్ల శివ కేశవుల తేజస్సును జగత్తుకు అందిస్తుందని, పితృదేవతలకు మార్గం చూపిస్తుందని, పుణ్యం లభిస్తుందని భక్తులు నమ్ముతున్నారు.

ఒనకఢిల్లీలో నామసంకీర్తన

ముంచంగిపుట్టు గ్రామీణం, న్యూస్‌టుడే: ఒనకఢిల్లీలో శుక్రవారం హరేరామ హరేకృష్ణ నామస్మరణ మార్మోగింది. ఏటా కార్తిక మాసంలో నామ సంకీర్తన ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. కలహండి, బైరిపడ, బల్డా, అంబిలిపుట్, లమతపుట్, ముండగుడ, గోవిందపల్లి, తూబ తదితర ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

నామసంకీర్తనలో భక్తులు

సేవలతోనే గుర్తింపు


రవీంద్రను సత్కరిస్తున్న పోలీసులు, స్థానికులు

సీలేరు, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో అందించిన సేవలే గుర్తింపునిస్తాయని సీలేరు ఎస్సై ఎండీ యాసీన్ అన్నారు. బదిలీపై వెళ్తున్న ఎస్సై రవీంద్రకు శుక్రవారం వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. యాసీన్ మాట్లాడుతూ.. ఏడాది పాటు ఇక్కడ ఎస్సైగా పనిచేసిన రవీంద్ర మంచిపేరు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి మస్తాన్‌వలీ, సీఆర్పీఎఫ్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

నేడు దంత వైద్య శిబిరం

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: అరమ పంచాయతీ పూలుగుడలో శనివారం ఉచిత మెగా దంత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నామని పీఆర్‌టీయూ జిల్లా కార్యదర్శి, ఉపాధ్యక్షులు అప్పలరాజు, శ్రీనివాస్ తెలిపారు. పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో జరగనున్న ఈ శిబిరంలో దంత సమస్యలున్నవారు పరీక్షలు చేయించుకోవాలన్నారు.

ప్రాజెక్టుల పేరుతో బెదిరింపులు తగవు

చింతపల్లి, న్యూస్‌టుడే: హైడ్రోపవర్ ప్రాజెక్టుల పేరుతో మన్యంలో గిరిజనులను అధికారులు బెదిరించడం తగదని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు బోనంగి చిన్నయ్యపడాల్ అన్నారు. ఎర్రబొమ్మలు పంచాయతీ ఎర్నాపల్లిలో హైడ్రోపవర్ ప్రాజెక్టు ప్రభావిత ప్రాంత గిరిజనులతో గిరిజన సంఘం నాయకులు శుక్రవారం సమావేశమయ్యారు. అక్టోబరు 27న జిల్లా కేంద్రంలో హైడ్రోపవర్ ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాల గిరిజనులతో కలెక్టర్ సమావేశమయ్యారన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ పోరాటాలు చేసేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ప్రకటించడం తగదన్నారు. గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజై, సర్పంచి పండయ్య, ఉప సర్పంచి సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

సర్వే పత్రాలను చూపిస్తున్న గిరిజన సంఘం నాయకుడు చిన్నయ్యపడాల్

ఆదికర్మయోగిపై విస్తృత ప్రచారం

కూనవరం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆదికర్మయోగిపై గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని భాజపా జిల్లా కార్యదర్శి మోదుగ పెరమయ్య కార్యకర్తలకు సూచించారు. పెదార్కూరులో నిర్వహించిన డివిజన్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వదేశీ వస్తువుల వినియోగం పెరిగేలా ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు. కొన్ని పార్టీలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అనవర భూపోరాటాలు చేస్తున్నాయన్నారు. కూనవరం, వీఆర్‌పురం మండలాల భాజపా అధ్యక్షులు పవన్, రాంబాబు, పాయం వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

పతాకావిష్కరణ చేస్తున్న నాయకులు

పెదబయలు, న్యూస్‌టుడే: తురకలవలసలో అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ భవనాన్ని పూర్తిచేయాలి. అద్దె భవనంలో అంగన్‌వాడీ నిర్వహిస్తున్నారు. – రామరాజు, తురకలవలస, ✓: ఐసీడీఎస్ పీడీతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటా. – ప్రవంతి, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి, పెదబయలు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి నుంచి గుజ్జుమామిడివలస వెళ్లే దారిలో విద్యుత్తు స్తంభం ఓ పక్కకు ఒరిగి ప్రమాదకరంగా ఉంది. – గంగాధర్, జీఎంవలస, ✓: విద్యుత్తు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తాం. – ప్రదీప్, ఏఈ, ర.భ.శాఖ

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు	అరకులోయ: 63034 86346
89853 66570	రంపచోడవరం: 94908 77172

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: కిలగాడ కూడలి నుంచి దారెల, డీంగుడ, మురళిపుట్టు గ్రామాలకు వెళ్లే రహదారిలో కల్వర్టు పడిన గుంత ప్రమాదకరంగా ఉంది. – నాగేంద్ర, స్థానికుడు. ✓: గుంతలు పూడ్పిస్తాం. – పాండురంగస్వామి, సర్పంచి, దారెల

చింతపల్లి, న్యూస్‌టుడే: చింతపల్లి నుంచి పాడేరు వెళ్లే ప్రధాన మార్గంలో చౌడుపల్లి వద్ద కల్వర్టు ప్రమాదకరంగా మారింది. ఇక్కడ అగాధం ఏర్పడింది. అధికారులు చర్యలు తీసుకోవాలి. – కరుణానిధి, చౌడుపల్లి, ✓: కల్వర్టు వద్ద ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం. మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. – బాలకిషోర్, మండల ఇంజినీరింగ్ అధికారి, చింతపల్లి

రంపచోడవరం, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్ కార్యాలయ నివాస గృహాల వద్ద ఉన్న రహదారిలో వర్షపునీరు రోజుల తరబడి నిలిచిపోతుంది. దీంతో దోమలకు నిలయంగా మారి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. – గౌరిరెడ్డి, రంపచోడవరం, ✓: మండల పరిషత్ నివాస గృహాల వద్ద వర్షపునీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపడతాం. – రాజబాబు, ఎంపీడీవో, రంపచోడవరం

వంతెన పనులకు భూమిపూజ

కూనవరం, న్యూస్‌టుడే: ముల్లూరులో కొత్తగా మంజూరైన వంతెన పనులను సర్పంచి బొగ్గా వెంకమ్మ శుక్రవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ వంతెన నిర్మాణంతో రైతులు, గ్రామస్థులకు సమస్యలు తీరుతాయని సర్పంచి అన్నారు. పాయం సీతారామయ్య, కన్నారావు, నాగేశ్వరరావు, అనిత పాల్గొన్నారు.

పనుల ప్రారంభంలో నాయకులు, గ్రామస్థులు

రహదారిపై కూలిన చెట్టు తొలగింపు

దేవీపట్నం, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో ఆర్అండ్‌బీ రహదారిపై కూలిన చెట్టును స్థానికులు తొలగించారు. ఈదురు గాలులకు నాగలపల్లి - డి.రావిలంక గ్రామాల మధ్య రహదారిపై చెట్టు కూలిపోవడంతో రాకపోకలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. చెట్టు తొలగించడంతో శుక్రవారం వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. గండిపోశమ్మ ఆలయం వద్ద గోదావరిలో నీటి మట్టం క్రమంగా తగ్గుతోంది. వెలగపల్లి వద్ద సీతపల్లి వాగులో కొండవాగు ఉద్ధృతి తగ్గకపోవడంతో శుక్రవారం సైతం గుంపెనపల్లి, లక్ష్మీపురం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

చెట్టును తొలగిస్తున్న గ్రామస్థులు

బాధిత కుటుంబాలకు భరోసా

సీలేరు, న్యూస్‌టుడే: తుపాను ప్రభావిత కుటుంబాలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు, కూటమి నాయకులు నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. ధారకొండ, సప్పర్లలో బాధితులకు సరకులు అందించినట్లు తహసీల్దార్ అన్నాజీరావు తెలిపారు. ఒక్కో కుటుంబానికి 25 కేజీల బియ్యంతోపాటు పప్పు, పంచదార, నూనె, ఉల్లిపాయలు, బంగాళదుంపలు పంపిణీ చేశారు. ఆర్ఐ బాలన్నపడాల్, వీఆర్వో సత్యనారాయణ, కూటమి నాయకులు కృష్ణ, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట, న్యూస్‌టుడే: తుపాను బాధితులను ప్రభుత్వం ఆదుకుంటోందని ప్రత్యేకాధికారి చంద్రశేఖర్ పేర్కొన్నారు. జీకేమండ గ్రామంలో పునరావాస కేంద్రంలో ఉన్న గిరిజనులకు నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో రమాదేవి, పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జీకేమండ పునరావాస కేంద్రంలో..

వంట్లమామిడి గ్రామస్థులకు సరకులు అందిస్తున్న తహసీల్దార్, జడ్పీటీసీ సభ్యుడు

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: పునరావాస కేంద్రంలో ఉన్న చప్పాడి, వంట్లమామిడి గ్రామాలకు చెందిన గిరిజనులకు తహసీల్దార్ వీరభద్రాచారి, జడ్పీటీసీ సభ్యుడు గంగరాజు, బొర్రా సర్పంచి జన్ని అప్పారావు నిత్యావసర సరకులు అందజేశారు. మోడల్ కాలనీల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని గంగరాజు కోరారు. గుబ్బాయి రఘునాథ్, నవీన్, చిట్టం మురళీ, ఆనంద్, సురేష్‌బాబు, విజయమణి తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: మొంథా తుపానుతో కొర్రా పంచాయతీ పెదపాడు గ్రామానికి చెందిన గెమ్మెలి రాము పెంకుటిల్లు దెబ్బతింది. ఈ విషయాన్ని వైకాపా మండల ఉపాధ్యక్షుడు గణపతి ఎమ్మెల్యే మత్స్యలింగం దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం, నిత్యావసర సరకులు అందించారు. వార్డు సభ్యులు నాయుడు, కామయ్య, మాజీ ఉప సర్పంచి కామేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

పప్పీలకో వసతి గృహం!

సీసీ కెమెరాలతో పర్యవేక్షణ

షేక్ మక్బుల్

గుంటూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: అత్యవసరమై ఊళ్లేకపుడు పెంపుడు శునకాన్ని వెంట తీసుకెళ్లలేరు.. అలాగని ఇంట్లోనూ వదిలేయలేరు. జంతు ప్రేమికులకు తరచూ ఎదురయ్యే పెద్ద సమస్య ఇది. దీనికి పరిష్కారమే మా 'డాగ్స్ జోన్' అంటున్నారు గుంటూరు నగరానికి చెందిన షేక్ మక్బుల్. మీ పప్పీలను మా వద్ద వదిలేస్తే ఎన్ని రోజులైనా సంరక్షిస్తామంటున్నారు. షేక్ మక్బుల్‌కు తొలి నుంచి పెంపుడు జంతువులంటే చాలా మక్కువ. అరండల్‌పేటలో పెంపుడు జంతువులకు అవసరమైన ఆహారం, ఇతర ఉత్పత్తుల దుకాణం నిర్వహించారు. క్రమంగా పార్లర్ కూడా ప్రారంభించారు. తన వినియోగదారుల్లో కొందరు ఊర్లకెళ్లేప్పుడు వారి శునకాలను ఎక్కడ వదిలి వెళ్లాలో తెలియక ఇబ్బంది పడుతున్నట్లు గమనించారు. ఇలాంటి వారి కోసం ఈ ఏడాది ఉగాది నాడు అమరావతి రోడ్డులో డాగ్స్ జోన్ పేరిట శునకాల వసతి గృహాన్ని ప్రారంభించారు. ఎవరైనా శునకాలను అప్పగిస్తే వాటి వయసు, ఆహార అలవాట్లు, ఆరోగ్య వంటి పూర్తి వివరాలు తెలుసుకుంటారు.

గ్రిల్స్‌లో సకల సదుపాయాలు: ఒక్కో శునకానికి గ్రిల్స్‌తో చేసిన ప్రత్యేక ఆవాస కేటాయిస్తారు. పరుపు, ఆట వస్తువులు గదిలో ఏసీ, టీవీ కూడా ఉన్నాయి. శునకం అలవాట్ల ప్రకారంగా ఆహారం ఇస్తారు. వాకింగ్‌కు తీసుకెళ్తారు. యజమానులపై బెంగ పెట్టుకోకుండా ఆడిస్తారు. గంటల మొదలు ఎన్ని రోజులైనా చూసుకుంటారు. యోగక్షేమాలను ఎప్పటికప్పుడు యజమానులకు తెలియజేస్తారు. చూసుకునే సమయాన్ని బట్టి ఛార్జీలు వసూలు చేస్తారు. డిమాండు ఉండటంతో విస్తరణ చేసునున్నామని మక్బుల్ తెలిపారు.

పిడుగుపాటును హెచ్చరించే దామిని

తెనాలి టౌన్, న్యూస్‌టుడే

దేశవ్యాప్తంగా మబ్బులు బాగా పట్టిన సమయాల్లో, వర్షాలు పడేటప్పుడు పిడుగుపాటుకు గురై చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. వీరిలో ఎక్కువ మంది పొలాల్లో, బహిరంగ ప్రదేశాల్లో పనిచేస్తున్నవారే. ఉదాహరణకు గత నెల 22న గుంటూరు జిల్లా పొన్నూరులో పిడుగు పడి పొలంలో పని చేసుకుంటున్న ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోయారు. ఏటా రెండు వేల మందికి పైగా ఇలా పిడుగుపాటుకు గురై మృత్యువాత పడుతున్నారు. సాంకేతికతతో అభివృద్ధి చేసిన 'దామిని' యాప్ సాయంతో పిడుగుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ కొంత మేరకు నష్టాన్ని నివారించుకునే అవకాశం ఉంది.

ఇలా పని చేస్తుంది..: కేంద్ర భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియోరాలజీ సంయుక్తంగా 'దామిని లైట్నింగ్ అలర్ట్' యాప్ రూపొందించాయి. ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్న వారు గూగుల్ ప్లే స్టోర్ నుంచి, యాపిల్ ఫోన్ వాడేవారు యాపిల్ యాప్ స్టోర్ నుంచి ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. కావాల్సిన వివరాలను నమోదు చేస్తే పిడుగుల సమాచారం వ్యక్తిగతంగా నోటిఫికేషన్ల ద్వారా అందుతుంది. మనం ఉన్న ప్రాంతానికి 20 నుంచి 40కి.మీ. లోపల పిడుగులు పడే ప్రమాదం ఉంటే ఎప్పటికప్పుడు తెలుస్తుంది. ప్రస్తుతం 23 భాషల్లో అందుబాటులో ఉంది.

రంగుల ద్వారా : రానున్న 7 నిమిషాల్లో పిడుగు పడేలా ఉంటే ఎరుపు రంగుతో, 14 నిమిషాల్లో అయితే పసుపు రంగుతో, 21 నిమిషాల్లో అయితే నీలం రంగుతో పిడుగు పడుతుందని హెచ్చరిస్తుంది. వాటితో పాటు పరిస్థితులకు తగినట్లు ఎలాంటి సూచనలు పాటించాలనే సందేశాలూ అందుతాయి.

బాహ్య వలయ రహదారికి 4,793 ఎకరాలు

ఈనాడు, అమరావతి: అమరావతి నగరాన్ని బాహ్య వలయ రహదారి (ఓఆర్ఆర్) నిర్మాణంలో భాగంగా జిల్లాలో భూసేకరణకు వేగంగా అడుగులు పడుతున్నాయి. భూసేకరణ అధీకృత అధికారిగా నియమితులైన సంయుక్త కలెక్టర్ శ్రీవాస్తవ ఆధ్వర్యంలో కసరత్తు చేస్తున్నారు. 11 మండలాల్లో 40 గ్రామాల పరిధిలో 4,792.83 ఎకరాలు సేకరించాలని లెక్క తేల్చారు. కొల్లిపర, దుగ్గిరాల, తెనాలి, చేబ్రోలు, గుంటూరు తూర్పు, వట్టిచెరుకూరు, గుంటూరు పశ్చిమ, మేడికొండూరు, తాడికొండ, మంగళగిరి, పెదకాకాని మండలాల్లో భూసేకరణ చేయాల్సి ఉంది. ఆయా తహసీల్దార్లు భూసేకరణ ఎలైన్‌మెంట్ పెద్దన్నాలు తయారు చేయగా... ఎన్‌హెచ్ఏఐ, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి 7 మండలాలకు సంబంధించిన పూర్తి చేశారు. గుంటూరు పశ్చిమ, తూర్పు, మంగళగిరి, చేబ్రోలు మండలాల ఎలైన్‌మెంట్లపై పరిశీలన చేసి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇవన్నీ పూర్తయ్యాక తుది ఆమోదం పొందాక భూసేకరణ ప్రకటన ఇస్తారు. ఈ ప్రాజెక్టును ప్రాధాన్యత జాబితాలో పెట్టడంతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికారులు ముందుకెళ్తున్నారు.

పూడిక తీత... ఏటా మేత

గుంటూరులో చోద్యం

గుంటూరు నగరంలో ఏటా పూడిక తీతకు చేస్తున్న వ్యయం రూ. 50 లక్షలు...

ఈ ఏడాది చేపట్టిన పనుల విలువ అక్షరాలా రూ. 4 కోట్లు

ఐదేళ్ల కాలంలో కేవలం డ్రెయిన్లలో వ్యర్థాల తొలగింపునకే చేసిన వ్యయం రూ. 6 కోట్లు...

ఏమైనా పరిస్థితి మారిందా? నగరంలో ఎక్కడైనా ముంపునకు గురికాని ప్రాంతం ఉందా...

మరి ఈ డబ్బంతా ఎక్కడికి పోతోంది? ఎవరి జేబులు నిండుతున్నాయి?

మొంథా తుపాను దృష్ట్యా పీకలవాగులో పూడికతీత పనులు

ఈనాడు - అమరావతి

ఈ ఏడాది నగరం ఎన్నిసార్లు ముంపునకు గురైందో నగరవాసులందరికీ అనుభవమే. మురుగునాలువల్లో పూడికతీత తీత పేరు చెప్పి కొంతమంది బతికేస్తున్నారంటే నమ్మక తప్పదు. ఈ పనుల్ని జీవుల్లో కొంతమంది అధికారులు, మరికొంతమంది గుత్తేదారులు ఉన్నారు. ఏటా వారికిదే మేత. కష్టనష్టాలు మాత్రం ప్రజలకు. కాస్త వాన పడితే చాలు మురుగునీరు వెలుపలికి పొంగి పొర్లుతున్నాయి. డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడమే దీనికి కారణం.

పీకలవాగుకు అనేకచోట్ల రక్షణ గోడల్లేవు. ఏటీఅగ్రహారం సమీపంలో, కంకరగుంట ఆర్‌యూబీ పరిసరాల్లో గోడలు ధ్వంసమయ్యాయి. కొన్నిచోట్ల వ్యర్థాలతో పూడిపోయాయి. ఫలితంగా మురుగునీరంతా ఆక్కల్లోకి వస్తోంది. అమరావతి రోడ్డులోనూ ఇదే తీరు.

మచ్చుకు కొన్ని చూస్తే..

నల్లపాడు రోడ్డు వెంబడి ఉన్న డ్రెయిను కూడా మూసుకుపోయింది. చుట్టుగుంట కూడలి నుంచి అటు మిర్చియార్డు వరకు కెనిసరిస్థితి అలాగే ఉంది. చుట్టుగుంట రైతుబజార్, మురికిపేటను ముంచేస్తోంది. ఉద్యాన, మార్కెటింగ్‌శాఖ కార్యాలయం, స్టైసర్లలో, ఏపీసీసీ గోదాముల్లోకి నీరు చేరుతోంది. మురికిపేట పరిసరాల్లో కొంత వరకే కాంక్రీటు గోడ నిర్మించారు.

వర్షాలు మొదలైతే పూడిక తీత పేరుతో అధికారులు, గుత్తేదారులు పండగ చేసుకుంటున్నారు. ఏటా రూ.50 లక్షలు మింగేస్తున్నారు. గతేడాది విజయవాడలో బుడమేరు ముంపును దృష్టిలో పెట్టుకుని ఈసారి వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రూ.4 కోట్లకు టెండరు పెట్టారు. మూర్తి లోతే ప్రక్రియ ప్రారంభించినా.. జూలై వరకు పనుల్లో వేగం లేదు. వివిధ ఆగమేఘాలపై పనులు చేసినట్లు లెక్కలు చూపించారు. పూడిక తీయకుండానే బిల్లులు పెట్టినట్లు ఉన్నతాధికారుల తనిఖీల్లో బయటపడడం గమనార్హం. జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులుతో 'ఈనాడు' మాట్లాడగా.. నల్లపాడు డ్రెయిను మట్టుగుంట కూడలి వరకు సరాళ్లో రక్షణ గోడ నిర్మాణంపై దృష్టి పెడతామని చెప్పారు.

అంతా.. పేరుకే

33 శాతం మించి దెబ్బతింటేనే...

■ పంట నష్టం నమోదు ■ ప్రతీ పొలాన్ని పరిశీలిస్తున్న బృందాలు

ఈనాడు, అమరావతి: జిల్లాలో మొంథా తుపాను ప్రభావానికి ఎక్కడెక్కడ పంటలు దెబ్బతిన్నాయో క్షేత్రస్థాయిలో బృందాలు పరిశీలించి వివరాలు నమోదు చేస్తున్నాయి. గ్రామ వ్యవసాయ సహాయకులు, ఉద్యాన సహాయకులు, మండల వ్యవసాయాధికారులు, ఉద్యానశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రతీ పొలాన్ని పరిశీలించి నష్టాలను లెక్కిస్తున్నారు. సహాయ సంచాలకులు, ఉపసంచాలకులు కొన్ని ప్రాంతాల్లో పర్యటించి లెక్కింపు తీరును పరిశీలిస్తున్నారు.

మెట్ట పంటలకు నష్టం వాటిల్లిందని తొలుత భావించిన అధికారులు ఆ వివరాలు ప్రాథమిక నివేదికలో నమోదు చేశారు. రెండు రోజుల తరువాత క్షేత్రస్థాయిలో పరిశీలించి.. 33 శాతం కంటే ఎక్కువగా దెబ్బతిన్నవాటినే పరిగణనలోకి తీసుకుంటున్నారు. పంటను మార్పు దానికి వీలైనంత నష్టపోయిన వాటిని లెక్కిస్తున్నారు.

ఇప్పటివరకు ఏడు మండలాల పరిధిలో 49 గ్రామాల్లో 2,946 మంది రైతులకు చెందిన 2,589 హెక్టార్లలో పంటలు ధ్వంసమైనట్లు గుర్తించారు. కాకుమాను మండలంలో 1,326 హెక్టార్లు, పెదకాకానిలో 485, పెదనందిపాడులో 363, మంగళగిరిలో 265, తాడేపల్లిలో 92, ప్రత్తిపాడులో 70, చేబ్రోలులో 7 హెక్టార్లలో నష్టపోయినట్లుగా బృందాలు గుర్తించాయి. మిగిలిన మండలాల్లో సర్వే కొనసాగుతోంది.

మరోవైపు రోడ్లు, భవనాలు తదితర అంశాలకు సంబంధించి రూ.4.54 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు యంత్రాంగం ప్రాథమికంగా అంచనా వేసింది.

రీఅసెస్‌మెంట్‌కు దరఖాస్తు చేయనివారికీ పింఛన్లు

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: అర్హత లేకున్నా లబ్ధి పొందుతున్నారన్న ఆరోపణలతో పింఛన్లు రద్దు చేసిన దివ్యాంగులు, ఆరోగ్య పింఛన్‌దారుల్లో రీఅసెస్‌మెంటుకు దరఖాస్తు చేసుకోని 215 మందికి కూడా అక్టోబరు పింఛన్లు పంపిణీ చేయాలని సెర్ప్ సీఈవో వాకాటి కరుణ ఉత్తర్వులు జారీ చేశారు. నవంబరు 1న పింఛన్ల పంపిణీకి నిధులు విడుదల చేయడంతో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు బ్యాంకుల నుంచి నిధులు డ్రా చేసి సిబ్బందికి అందజేశారు. అర్హులందరితో పాటు పింఛన్లు రద్దు చేసిన వారికి కూడా సొమ్ము అందజేయనున్నారు.

యూరియా బస్తా... రూ.350

■ తుపాను దెబ్బకు పెరిగిన డిమాండ్ ■ అవసరాలకు అందక రైతుల ఇబ్బందులు

ఈనాడు-అమరావతి, న్యూస్‌టుడే-మేడికొండూరు

తుపాను దెబ్బకు వేలాది ఎకరాల్లో వరి, పత్తి, మిర్చి పంటలు నీట మునగడంతో ఒక్కసారిగా యూరియాకు డిమాండ్ పెరిగింది. వరద నీరు పోవాలి నుంచి లాగేశాక పంటలను కాపాడుకోవడానికి రైతులు కాళ్లరిగేలా తిరుగుతున్నారు. రబీలో మొక్కజొన్న వేసిన రైతులు ఎరువు యూరియా కోసం రైతు సేవా కేంద్రాలకు వస్తున్నా పరిమితంగానే విక్రయిస్తున్నారు. కొన్ని కేంద్రాల్లో నిల్వల్లేక రైతులు వెనుదిరగాల్సిన పరిస్థితి.

యూరియా బస్తా గరిష్ఠ చిల్లర ధర రూ.267.50

బహిరంగ మార్కెట్లో ప్రస్తుత ధర రూ.350

లెక్కలన్నవే... : చాలామంది 20 ఎకరాలకుపైగా కౌలుకు సాగు చేస్తుండడంతో ఒక్కొక్కరికి 15 బస్తాల వరకు అవసరం ఉంది. ఆర్ఎస్‌కేల్లో 4 బస్తాలకు మించి ఇవ్వడం లేదు.

మైవేటుగా అధిక ధర వసూలు చేసి లింకు ఉత్పత్తులను అంటగడుతున్నారు. ఫిరంగిపురం, తాడికొండ, వట్టిచెరుకూరు, పెదనందిపాడు, ప్రత్తిపాడులో దొరకడం లేదు.

అధికారుల లెక్కల ప్రకారం అందుబాటులో ఉన్న యూరియా 7,590 టన్నులు (ప్రైవేటు వ్యాపారుల వద్ద 5,375, రిటైల్ వ్యాపారుల వద్ద 2,215 టన్నులు)

రైతులు చెబుతున్న దాన్ని బట్టి కొన్ని ప్రాంతాల్లో దొరకడం లేదు.

కొంత మంది ప్రైవేటు డీలర్లు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు.

వీరు యూరియా విక్రయించాక ఆన్‌లైన్‌లో వెంటనే నమోదు చేయకపోవడంతో నిల్వ ల్లేకపోయినా ఉన్నట్టు ఆన్‌లైన్‌లో చూపుతోంది. అందుకే అధికారుల లెక్కల్లో తేడా వస్తోంది.

నాలుగు బస్తాలే ఇచ్చారు

పదెకరాల సొంత భూమితోపాటు మరో 20 ఎకరాలు కౌలుకు తీసుకుని వరి, పత్తి, మిర్చి సాగు చేశా. ఎకరాకు రూ.16 వేలు కౌలు చెల్లించా. భూమిలో తేమశాతం ఎక్కువగా ఉన్నందున యూరియా చల్లాలి. 15 బస్తాలు కావాలని వెళితే వ్యవసాయాధికారులు నాలుగే ఇచ్చారు. **- గాజుల శ్రీనివాసరావు, గరుడాచలపాలెం**

ఎప్పుడొస్తుందో తెలియడం లేదు

ఐదెకరాల్లో పత్తి సాగు చేశా. ఐదు బస్తాల యూరియా అవసరం. రైతుసేవాకేంద్రం వద్ద రద్దీగా ఉంది. కాసేపటికే పంపిణీ పూర్తయిందని, స్టాకు ఎప్పుడొస్తుందో తెలియదని చెప్పారు. బయట కొనాలన్నా దొరకడం లేదు.
- సింగంశెట్టి కోటేశ్వరావు, ఫిరంగిపురం మండలం

ప్రాణాలతో చెలగాటం

జీజీహెచ్ సెల్లార్లోకి వర్షం నీరు

సెల్లార్‌లో ఉన్న రికార్డ్ రూమ్‌లో నీటిని పట్టేందుకు పెట్టిన డబ్బాలు

ఈనాడు - అమరావతి

కాస్త వర్షం కురిస్తే చాలు.. అక్కడ నీరు చేరుతోంది. అడుగడుగునా చిత్తడిగా మారుతోంది. ఏళ్ల తరబడి సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు. గుంటూరు జీజీహెచ్‌లోని సెల్లార్‌లో ఉన్న స్టెరిలైజ్ యూనిట్, రికార్డ్ రూమ్‌ల్లో దుస్థితి ఇది.

జీజీహెచ్‌లో సుమారు వెయ్యి మంది వరకు ఇన్‌పేషెంట్లు ఉంటున్నా... కొన్ని విభాగాలకు వసతిపరంగా ఇబ్బందులున్నాయి. సెల్లార్‌లో నిర్వహిస్తున్న స్టెరిలైజేషన్ యూనిట్, రికార్డ్‌రూమ్‌ల్లో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. వర్షం పడినప్పుడు సెల్లార్‌లోకి చేరిన నీటిని యుద్ధ ప్రాతిపదికన తరలించడం తలనొప్పిగా మారింది. ఇక్కడి డ్రెయిన్ల నుంచి నీరు కొన్ని గదుల్లోకి ఎగజిమ్ముతోంది. స్టెరిలైజేషన్ యూనిట్ ప్రధాన గదిలో ఇది ఎక్కువగా ఉంటోంది.

దస్త్రాలు తడుస్తున్నా... : స్టెరిలైజేషన్ యూనిట్‌ను ఆనుకునే రికార్డ్ రూమ్ ఉంది. వర్షం కురిస్తే పైకప్పు నుంచీ నీరొచ్చి గది మడుగులా మారుతోంది. కేస్‌షీట్లు, ఓపీ రికార్డులు తడిచిపోతున్నాయి. ఇక్కడ సేవలు నిలిచిపోతే ఆ ప్రభావం జీజీహెచ్‌పై పడుతుంది. సిబ్బంది చిన్నపాటి బకెట్లను గదిలో పెట్టి నీటిని బయటకు తోడుతున్నారు. దస్త్రాలపై కవర్లు కప్పుతున్నారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ యశస్వి రమణ 'ఈనాడు'తో మాట్లాడుతూ.. సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు.

ఇబ్బంది ఇలా...

స్టెరిలైజేషన్ యూనిట్‌లో అధిక విద్యుత్తుతో పని చేసే మూడు ప్రధాన యంత్రాలున్నాయి. ఆపరేషన్ థియేటర్లు, కీలక విభాగాల శస్త్రచికిత్స సామగ్రి, దుప్పట్లు, బ్యాండేజి వస్త్రాలు... ఇలా అన్నీ వీటిలో శుద్ధి చేస్తుంటారు. వీటికి అతి సమీపంలోనే నీరు ఉబుకుతోంది. సిబ్బంది ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా.. విద్యుదాఘాతానికి అవకాశమెక్కువ.

యంత్రాలపై విద్యుత్తు తీగలు అనుసంధానమైనచోట ఫైడోర్లు లేవు. చిన్నపాటి కమ్మీలు ఉపయోగించి స్టెరిలైజ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే వర్షపునీరు సమస్యగా తయారైంది. దీంతో 15 మంది సిబ్బంది నిత్యం వణికిపోతున్నారు.

కాటన్ కత్తిరించే బ్లేడ్ అరిగిపోయి నెలలు గడుస్తున్నా.. ఇంతవరకు సమకూర్చలేదు.

సిబ్బంది కనీసం మరుగు సదుపాయం కూడా లేదు.

వారికి పునరావాసం కల్పించాల్సింది ప్రభుత్వమే

● పూర్తి వివరాలు సమర్పించండి ● రాయపూడి మహిళ పిటిషన్‌పై ప్రభుత్వం, సీఆర్‌డీఏకు హైకోర్టు ఆదేశం

ఈనాడు, అమరావతి: రాజధాని పరిధిలోని రాయపూడికి చెందిన నెల్లూరి శేషగిరమ్మ, ఆమె మనవరాలు శ్యామలకు పునరావాసం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని హైకోర్టు పేర్కొంది. మానసిక వైకల్యంతో బాధ పడుతున్న శ్యామల బాధ్యతలను ప్రభుత్వమే తీసుకోవాలని, వారికి ఆదాయ వనరు చూపించాల్సిందేనని స్పష్టంచేసింది. పూర్తి వివరాలను

నెల్లూరి శేషగిరమ్మ, శ్యామల

కోర్టుకు సమర్పించాలని ప్రభుత్వం, సీఆర్‌డీఏను ఆదేశిస్తూ శుక్రవారం న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ విచారణను వారం రోజులకు వాయిదా వేశారు. శేషగిరమ్మ (90), ఆమె కుమార్తె వెంకాయమ్మ, మనవరాలు శ్యామల హైకోర్టులో ఈ వ్యాజ్యం వేశారు. 'నిరక్షరాస్యత కారణంగా మా 5 సెంట్ల స్థలాన్ని పొరపాటున సీఆర్‌డీఏకు అప్పగించాం. ఉండేందుకు ఆ స్థలమే ఆధారం. తిరిగిచ్చేలా అధికారులను ఆదేశించండి. వీలు కాని పక్షంలో మాకు కారుణ్య మరణాన్ని ప్రసాదించండ'ని కోరారు.

మరోచోట భూమి ఇచ్చేలా చర్యలు : ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది ప్రణతి వాదనలు వినిపిస్తూ, 'వెంకాయమ్మకు 1.43 ఎకరాల భూమి ఉంది. అందులో 1.38 ఎకరాలు మరొకరికి విక్రయించారు. కొన్న వ్యక్తికి సీఆర్‌డీఏ రిటర్నబుల్ ప్లాట్ కేటాయించింది. మిగిలిన 5 సెంట్లను తండ్రి శేషగిరిరావు (శేషగిరమ్మ భర్త)కు రిజిస్టర్ చేశారు. ఆ 5 సెంట్లను భూసమీకరణ కింద ఇచ్చారు. 5 సెంట్ల భూమికి బదులుగా మరోచోట భూమి ఇచ్చేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నార'ని వివరించారు. పిటిషనర్ల తరఫు న్యాయవాది బి.బాల వాదిస్తూ, 'హైకోర్టులో ఈ వ్యాజ్యం దాఖలు చేశాక వెంకాయమ్మ చనిపోయారు. మిగతా పిటిషనర్లకు జీవనాధారం లేకుండా పోయింద'ని కోర్టు దృష్టికి తెచ్చారు.

ఏపీ- వీఐటీ 5వ స్నాతకోత్సవం నేడు

తుళ్లూరు: అమరావతిలోని ఏపీ-వీఐటీ యూనివర్సిటీ 5వ స్నాతకోత్సవం శనివారం నిర్వహించనున్నారు. ముఖ్యఅతిథిగా సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి రమణ, గౌరవ అతిథిగా శ్యాంసంగ్ ఎలక్ట్రానిక్స్ సీనియర్ డైరెక్టర్ రాజీవ్ వర్మ హాజరవుతారని వర్సిటీ యాజమాన్యం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఉదయం 9.15 గంటలకు ప్రారంభమయ్యే ఈ వేడుకలో విజయవంతంగా వివిధ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు డిగ్రీ పట్టాలు, పతకాలు అందించనున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India
కృష్ణా ప్లాజా, నగరంపాలెం, జిటి రోడ్డు, గుంటూరు-522004

కాంట్రాక్ట్ పద్ధతిన గుంటూరులో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలకు ఫైనాన్షియల్ లిటరసీ క్రెడిట్ కౌన్సెలర్ పోస్టు (1) భర్తీకి దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నాము

అర్హత ప్రమాణాలు:
1. వయస్సు – 35 సంవత్సరాల నుండి 64 సంవత్సరాల వరకు, 65 సంవత్సరాలు పూర్తయ్యేవరకు పనిచేయడానికి అనుమతి ఉంది.
2. విద్యార్హత–గ్రాడ్యుయేట్ మరియు ఆపైన
3. పదవీ విరమణ/స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన బ్యాంక్ ఉద్యోగులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. అయితే పదవీ విరమణ చేసిన బ్యాంక్ ఉద్యోగి అందుబాటులో లేకుంటే, బ్యాంకింగ్ మరియు ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో పరిజ్ఞానం ఉన్నవారు/సంబంధిత IIBF కోర్సులను పూర్తిచేసిన అభ్యర్థులు ప్రధానంగా పరిగణించబడతారు.
4. కంప్యూటర్ నందు కనీస పరిజ్ఞానము కలిగి ఉండి, ఇంటర్నెట్‌పై అవగాహన కూడా ఖచ్చితంగా ఉండాలి.
5. నియమితులైన ప్రాంతం యొక్క స్థానిక భాష యందు ఖచ్చితంగా అవగాహన ఉండాలి. నియామకం తొలుత ఒక సంవత్సరం పాటు కాంట్రాక్ట్ పద్ధతిన ఉంటుంది మరియు తదుపరి పొడిగింపబడవచ్చు.
అభ్యర్థులు దరఖాస్తుతో పాటు తిరిగి ఇవ్వబడని ఫీజు రూ. 1000.00లను డీడీ రూపంలో రీజినల్ ఆఫీస్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుంటూరు పేరు మీద సమర్పించాలి.

ఎంపికైన అభ్యర్థి తప్పనిసరిగా బ్యాంకు పేరుమీద చేసిన ఫిక్స్‌డ్ డిపాజిట్ రూ. 30000.00 రీఫండబుల్ సెక్యూరిటీగా అందించాలి. పారితోషకం నెలకు రూ. 20,000/- (స్థిరమైన) + షరతులు నెరవేర్చడంపై ఇతర భత్యాలు ఉంటాయి.
దరఖాస్తులు స్వీకరణకు చివరి తేదీ: 29.11.2025, తదుపరి వివరముల కొరకు సంప్రదించవలసిన మొబైల్ నెం.: 9491627970, 8801744133.
తేది: 01.11.2025 సం/- రీజనల్ హెడ్, ప్రాంతీయ కార్యాలయం, గుంటూరు.

డ్రైవర్లు, కండక్టర్ల కొరత

న్యూస్‌టుడే, పట్నంబజారు

ఆర్టీసీలో ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న డ్రైవర్లు, కండక్టర్ల పోస్టులు భర్తీ కావడం లేదు. జిల్లాలోని ఐదు డిపోల పరిధిలో 800 మంది డ్రైవర్లు అవసరం. ప్రస్తుతం 670 మందే ఉన్నారు. 750 మంది కండక్టర్లకుగాను 690 మందే పని చేస్తున్నారు. 130 డ్రైవర్ పోస్టులు, 60 కండక్టర్ల పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది. స్త్రీ శక్తి పథకం అమల్లోకి వచ్చిన నాటి నుంచి బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే మహిళల సంఖ్య గణనీయంగా పెరిగింది. 50 మంది ప్రయాణించాల్సి బసులో 80 మంది వరకు వెళ్తున్నారు. పెరిగిన పని భారంతో ప్రస్తుతం ఉన్న కండక్టర్లు, డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారు.

పూర్తిస్థాయిలో డ్రైవర్లు లేకపోవడంతో ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్నారు. ఆన్‌కాల్‌డ్రైవర్ పేరుతో హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్సులు ఉన్నవారిని తీసుకుని వెహికల్ టెస్ట్ నిర్వహించి, శిక్షణ ఇచ్చి తాత్కాలిక డ్రైవర్లుగా నియమిస్తున్నారు. వీరు డ్యూటీ దిగిన వెంటనే రూ.వెయ్యి చెల్లించాలన్నది ఒప్పందం. గుంటూరు-1, 2 డిపోలతోపాటు తెనాలి, పొన్నూరు, మంగళగిరి డిపోల్లో 150 మందికిపైగా ఆన్‌కాల్ డ్రైవర్లు పని చేస్తున్నారు. వీరికోసం నెలకు రూ.25 లక్షల వరకు చెల్లిస్తున్నారు.

పదేళ్ల కాలంలో ఆర్టీసీలో ఉద్యోగ విరమణ చేసిన డ్రైవర్లు, కండక్టర్లు ఎందరో. వీరి స్థానంలో కొత్తవారిని నియమించడం లేదు.

వచ్చే డిసెంబరులో పెద్ద సంఖ్యలో డ్రైవర్లు, కండక్టర్లు ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఆ పోస్టులు కూడా కలిపితే ఖాళీల సంఖ్య భారీగా పెరుగుతుంది.

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగోన్నతులకు అవకాశం ఇవ్వడంతో ఐదు డిపోల్లోని దాదాపు 60 మంది డ్రైవర్లు, కండక్టర్లు కంట్రోలర్లుగా వెళ్తున్నారు. తద్వారా 60 మంది డ్రైవర్లు, కండక్టర్ల పోస్టులు ఖాళీ అవుతాయి.

గుంటూరు రెవెన్యూ డివిజన్‌లోకి కాకుమాను

తెరపైకి ప్రతిపాదన

ఈనాడు, అమరావతి: జిల్లాల పునర్విభజన సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సుల మేరకు ఒక నియోజకవర్గం ఒకే రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉండాలని భావిస్తున్నందున కాకుమాను మండలాన్ని గుంటూరు డివిజన్‌లో కలపాలన్న ప్రతిపాదన తెరపైకి వచ్చింది. కాకుమాను మండలం మినహా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మిగిలినవి గుంటూరు డివిజన్‌లోనే ఉన్నాయి. ఆ మండలాన్ని కూడా ఇందులోనే కలపాలని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు కోరుతున్నారు. పొన్నూరు నియోజకవర్గంలోని చేబ్రోలు, పొన్నూరు... తెనాలి రెవెన్యూ డివిజన్‌లో ఉండగా పెదకాకాని మండలం గుంటూరు డివిజన్‌లో ఉంది. ఈ మండలం గుంటూరు నగరానికి సమీపంలో ఉండటం, జీఎంసీలో కొన్ని ప్రాంతాలు కలిసి ఉన్నందున తెనాలి డివిజన్‌లోకి కలిపే అంశంపై చర్చ నడుస్తోంది.

మైనార్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: సబ్ ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుల్, టెట్, డీఎస్సీ పోటీ పరీక్షలకు హాజరయ్యే మైనార్టీ అభ్యర్థులకు సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనారిటీల విభాగం ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా మైనార్టీల ఫైనాన్స్ కార్పొరేషన్ ఈడీ షేక్ సబీరా బేగం శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఆన్‌లైన్ పోర్టల్ https:///apcedmmwd.orgలో పేర్లు నమోదు చేసుకుని దరఖాస్తులు పంపాలన్నారు. వివరాలకు 0866-2970567 నంబరులో సంప్రదించవచ్చని సూచించారు.

ఒరిగిన మిరప... నానుతున్న వరి

న్యూస్‌టుడే-కాకుమాను, పెదనందిపాడు

వడలిపోయిన మిరప మొక్కలు.. నీటిలో నానుతున్న వరిని చూసి రైతు గుండె తరుక్కుపోతోంది. నల్లమడ వాగు ఉద్ధృతి శుక్రవారానికి పది అడుగుల మేర తగ్గింది. కాకుమాను, పెదనందిపాడు, ప్రత్తిపాడు మండలాల్లో వేలాది ఎకరాల్లో వరి ఇంకా వరద నీటిలోనే ఉంది. అనేకచోట్ల పచ్చటి పాచి పేరుకుపోయింది. మిరప, పత్తి పైర్లు దెబ్బతిన్నాయి.

ప్రత్తిపాడు: దెబ్బతిన్న మిరప చేను


కాకుమాను: కొండపాటూరులో నల్లమడ వాగుకు పడిన గండి

భారీగా గండ్లు : నల్లమడ వాగుకు కొండపాటూరు వద్ద చెరుకూరు వైపు గండి పడింది. వరి పొలాలన్నీ పూర్తిగా నీట మునిగాయి. పెదనందిపాడు ఆర్‌అండ్‌బీ వంతెన తూర్పు, పడమర వైపున గండ్లు పడ్డాయి. నాగులపాడు వద్ద మలుపులో కట్ట అంచులు విరిగిపడి ప్రమాదకరంగా తయారైంది. చాలా చోట్ల కట్టల మీద రాకపోకలకు వీల్లేని పరిస్థితి. కొన్నేళ్లుగా నిర్వహణను వదిలేయడంతో ఇన్‌లెట్లు ధ్వంసమయ్యాయి. వాగు మధ్యలో మట్టి దిబ్బలు, కంప చెట్లు ప్రవాహానికి అడ్డుగా ఉన్నాయి.

సర్కారు స్పందిస్తేనే...: నల్లమడ వాగు ప్రస్తుత వెడల్పు కేవలం 80 మీటర్లే ఉంది. దీనిని 140 మీటర్లకు పెంచితేనే ముంపు సమస్య పరిష్కారమవుతుంది. నల్లమడ రైతు సంఘ నాయకులు కొండపాటూరు, అప్పాపురం, జిల్లోమూడి ప్రాంతాల్లో వాగు, పొలాలను పరిశీలించారు. దశాబ్దాలు కోరుతున్నా వాగు అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు.

ప్రభుత్వమే ఆదుకోవాలి...

ఏటా నల్లమడ వాగు పొంగి నష్టపోతున్నాం. భారీ వర్షాలు కురిస్తే కట్టలు ఎక్కడ తెగుతాయో అర్థం కావడం లేదు. మూడు ఎకరాల్లో వరి పైరు వేశాను. పూర్తిగా మునిగింది. ప్రభుత్వమే ఆదుకోవాలి.
-వెంకట సాయి కృష్ణ, కొండపాటూరు

ఐదడుగుల నీరుంది...

ఈ ఏడాది 10 ఎకరాల్లో బీపీటీ రకం వరి పంట వేశాం. నల్లమడ పొంగి 5 అడుగుల మేర చేలో వరద నీరు చేరింది. భారీ వర్షం కురిస్తే పంట మీద ఆశ వదులుకోవాల్సి దుస్థితి ఎదురవుతోంది.
-హరిబాబు, కొండపాటూరు

(c) eenadu

ప్రత్యేక జాగ్రత్తలతో సురక్షిత తాగునీరు

హరిశ్చంద్రాపురం పీడబ్ల్యూఎస్ వద్ద తాగునీటిని పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కల్యాణ్ చక్రవర్తి

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలో మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు పీడబ్ల్యూఎస్, సీపీడబ్ల్యూఎస్ పథకాలు ఎక్కడా దెబ్బతినలేదు. అన్నీ సక్రమంగా ఉండడంతో గ్రామాల్లోని ప్రజలకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తాగునీటిని సరఫరా చేశారు. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో పీడబ్ల్యూఎస్, సీపీడబ్ల్యూఎస్ పథకాల నుంచి గ్రామాలకు సరఫరా చేస్తున్న తాగునీరు కలుషితమవకుండా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ★ సాధారణ రోజుల్లో తాగునీటి పథకాల, ఓహెచ్ఆర్ ఎస్ ట్యాంకుల్లోని తాగునీటికి క్లోరినేషన్ చేస్తారు. తుపాను అనంతరం వర్షపు నీరు కలిసే అవకాశం ఉండడంతో సూపర్ క్లోరినేషన్ చేస్తున్నారు. రెసిడ్యువల్ క్లోరిన్ లెవల్ 0.2 పీపీఎం తగ్గకుండా చూడాలని ఇంజినీర్లు, సిబ్బందిని ఆదేశించారు. దీనివల్ల తాగునీరు కలుషితమవదు. ★ జిల్లాలో 260 పీడబ్ల్యూఎస్, 9 సీపీడబ్ల్యూఎస్ పథకాల ద్వారా 324 గ్రామాల ప్రజలకు తాగునీటిని సరఫరా చేస్తున్నారు. ఆయా గ్రామ పంచాయతీలకు పీడబ్ల్యూఎస్, సీపీడబ్ల్యూఎస్ స్కీమ్‌ల అప్పజెప్పారు. నిర్వహణ బాధ్యతలు పంచాయతీల కార్యదర్శులు నిర్వహిస్తున్నారు. దాంతో సూపర్ క్లోరినేషన్ చేయించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు నోటీసులు ఇస్తున్నారు. నిర్వహణ నీటి పరీక్షల చేసి నివేదికల ప్రకారం రక్షణ చర్యలు తీసుకోవాలి. ఆయా పనులు చేసేందుకు పంచాయతీలు, మండల పరిషత్తుల ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సంఘం నిధులు ఖర్చు చేయాలి. ★ పీడబ్ల్యూఎస్, సీపీడబ్ల్యూఎస్ స్కీమ్‌ల వద్ద, ఓహెచ్‌ఆర్‌ఎస్ ట్యాంకుల పరిసరాలను శుభ్రం చేస్తున్నారు. పైపులైన్ల లీకేజీలు ఏర్పడితే వాటికి మరమ్మతులు చేస్తున్నారు. డ్రెయిన్ల వద్ద ఉన్న చోట పైపులైన్లు మురుగునీరు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేయడంతో అందుకు సుగుణంగా చర్యలు తీసుకున్నారు. ★ నీటి వనరుల సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, చెరువులను బాగు చేసి నిల్వలు సమర్థించాలని ఆదేశించారు.

క్షేత్ర స్థాయిలోనే అధికారులు

తుపాను వల్ల తాగునీటి పథకాలు దెబ్బతిన కుండా పర్యవేక్షించారు. ఈఈతో పాటు డీఈఈలు, ఏఈలు, సబ్ డివిజన్ డీఈలు, ఇతర సిబ్బంది తుపాను ప్రారంభమైన రెండు రోజుల ముందు నుంచే క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించారు. తాగునీరు కలుషితం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ పంచాయతీల కార్యదర్శులకు మండలాల ఏఈలు ఉత్తర్వులు జారీ చేశారు. తాగునీటి పరీక్షల నివేదికలను పీఆర్‌యాప్‌లో నమోదు చేయాలి. ప్రభుత్వ శాఖల అధికారులను సమన్వయం చేసుకోవడంతో పథకాలు ఎక్కడా మరమ్మతులకు గురి కాలేదు.

- కె.కల్యాణ్ చక్రవర్తి, జిల్లా ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ

ఉచిత శిక్షణతో.. ఉపాధికి భరోసా

నవంబరులో మూడు అంశాల్లో శిక్షణ

ఎస్వీఎన్‌కాలనీ, న్యూస్‌టుడే

తయారు చేసిన జనపనార సంచులను చూపుతున్న మహిళలు

పరిశ్రమల ఏర్పాటు, రోజువారీ అవసరాలే నేపథ్యంగా గ్రామీణ యువత, మహిళలకు స్వయం ఉపాధి చూపి, వారి కాళ్లపై వారు నిలబడేలా చేయడంలో యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్‌సెటీఐ) క్రియాశీల పాత్ర వహిస్తోంది. ముఖ్యంగా దారిద్య్రరేఖకు దిగువన ఉన్నవారికి ఉచిత శిక్షణ అందించడంతో పాటు వసతి, భోజన సదుపాయాలను సైతం అందిస్తున్న.. యువతకు ఆదరువుగా నిలుస్తున్న సంస్థ నవంబరులో నిర్వహిస్తున్న కోర్సులకు కావాల్సిన అర్హతలు, అవకాశాలను తెలుసుకుందాం.

ఎవరు.. ఎక్కడ.. ఎప్పుడు.. స్వయం ఉపాధి అభిరుచి ఎదగాలనుకునే గ్రామీణ యువతకు గుంటూరు కొత్తపేటలోని యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయ ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నవంబరులో మూడు అంశాల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. మహిళలకు నవంబరు 3 నుంచి 14 రోజుల పాటు నార వస్తువుల తయారీ, 17 నుంచి 31 రోజుల టైలరింగ్, యువతకు నవంబరు 3 నుంచి 30 రోజులు సెల్‌ఫోన్ రిపేర్, సర్వీస్‌లో తర్ఫీదు అందిస్తారు.

అర్హులు.. ఉచిత శిక్షణ పొందడానికి గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల మహిళలు, యువత అర్హులు.
- వయస్సు 19-45 సంవత్సరాలు
- తెల్లరేషన్, ఆధార్‌కార్డులు
- నాలుగు పాస్‌పోర్టు సైజు ఫొటోలు
- 10వ తరగతి ధ్రువపత్రం

ఎవరిని సంప్రదించాలంటే..
- యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ, 14-1-14, ఓల్డ్ బ్యాంక్ స్ట్రీట్, కొత్తపేట, గుంటూరు
- 0863-2336912, 97006 87696, 81253 97953, 99499 30155

ఉత్తమ అధ్యాపకులతో.. యూనియన్ ఆర్‌సెటీఐ సంస్థలో 6-45 రోజుల మధ్య ఉన్న కోర్సుల్లో శిక్షణ అందిస్తున్నాం. పూర్తి చేసినవారికి ధ్రువపత్రాలతో పాటు టూల్ కిట్లు ఇస్తాం. బ్యాంకు రుణాలకు అవసరమైన సహాయం, సహకారాలు అందిస్తాం. ఉత్తమ అధ్యాపకులతో శిక్షణ ఇప్పిస్తున్నాం. **- టి.సందీప్‌బాబు, డైరెక్టర్**

వెలకట్టలేని ప్రాణం.. వెలుగులు నింపిన త్యాగం

'బ్రెయిన్‌డెడ్' వ్యక్తి అవయవాల దానం

హరివిజయ్‌కుమార్ (పాతచిత్రం)

తాడేపల్లి, న్యూస్‌టుడే: అవయవ దానం ద్వారా నలుగురు జీవితాల్లో సిరిల్ ఇంజినీర్ వెలుగులు నింపి సజీవంగా నిలిచాడు. కృష్ణాజిల్లా గుడివాడకు చెందిన హరివిజయ్‌కుమార్(46) బ్రెయిన్ డెడ్ కావడంతో కుటుంబ సభ్యులు ఆయన అవయవాలను దానమిచ్చి ఆదర్శంగా నిలిచారు. మూత్రపిండం, కాలేయం మణిపాల్ వైద్యశాల అందజేయగా విజయవాడలో అవసరమైన వారికి అవయవ మార్పిడి నిర్వహించారు. మరో కిడ్నీ విజయవాడ కామినేని హాస్పటల్‌కు, నేత్రాలు ఎల్వీ ప్రసాద్ ఐ ఆసుపత్రి తరలించారు. **మెదడులో తీవ్ర రక్తస్రావమై..** హరివిజయ్ మార్ ఈ నెల 30న గుడివాడ నుంచి బ్యాంకు పని నిమిత్తం మంగళగిరి వచ్చారు. ఈ క్రమంలో ఆకస్మికంగా ఫిట్స్ రావడంతో స్థానిక వైద్యశాలకు తరలించారు. బ్రెయిన్‌లో తీవ్ర రక్తస్రావం అయ్యిందని గుర్తించి.. మెరుగైన వైద్యం కోసం మణిపాల్ వైద్యశాలకు తరలించారు. అక్కడి వైద్యులు అవసరమైన పరీక్షలు చేసి బ్రెయిన్‌డెడ్ నిర్ధారించారు. ఈ నేపథ్యంలో భార్య సూరిమాణిక్యమ్మ, కుటుంబ సభ్యుల అంగీకారంతో ఏపీ జీవన్‌దాన్ ఛైర్మన్ డాక్టర్ రాంబాబు, మణిపాల్ వైద్యశాల డైరెక్టర్ రామాంజనేయరెడ్డి పర్యవేక్షణలో శుక్రవారం అవయవదానం చేశారు. దాత కుటుంబానికి మణిపాల్ వైద్యశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

అసైన్డ్ రైతుల సమస్యలు పరిష్కరిస్తాం

రైతుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న నోడల్ అధికారి జయశ్రీ

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని నిర్మాణానికి ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇచ్చిన అసైన్డ్ రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరిస్తామని సీఆర్డీఏ (గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మేనేజ్‌మెంట్ సెల్) నోడల్ అధికారి పి.జయశ్రీ తెలిపారు. శుక్రవారం తుళ్లూరులోని సీఆర్డీఏ ప్రాంతీయ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. దీనికి హాజరైన జయశ్రీ ఆమె... రైతులు, రైతు కూలీల సమస్యలు తెలుసుకొని అర్జీలు స్వీకరించారు. ★ రాజధాని భూ సమీకరణకు సంబంధించిన సమస్యలపై 5, అసైన్డ్ రైతుల నుంచి 3, వార్షిక కౌలు జమ కాలేదంటూ 1, సామాజిక సంక్షేమం విభాగానికి సంబంధించి 1, ఇతర అంశాలపై మరో 2 చొప్పున మొత్తం 12 అర్జీలు వచ్చాయి. * ఈ కార్యక్రమంలో సీఆర్డీఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు, సామాజిక సంక్షేమం, అభివృద్ధి విభాగం అధికారులు, తహసీల్దార్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎం కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమం	ప్రసార వేళలు
ఉదయరాగం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజ్ స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

కూటమి ప్రభుత్వాన్ని అధికారులు అంగీకరించడంలేదా?

అసలు ప్రొటోకాల్ పాటించరా..?

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి

పట్టాభిపురం (గుంటూరు), న్యూస్‌టుడే: 'నేను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో నాకు తెలియకుండా అధికారులు కార్యక్రమం నిర్వహించారు. కనీసం ప్రొటోకాల్ పాటించలేదు. నియోజకవర్గంలో సమస్యలపై కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావిస్తున్నా అధికారులు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. ఇవన్నీ చూస్తుంటే.. కూటమి ప్రభుత్వాన్ని అధికారులు అంగీకరించడం లేదా.. అనే అనుమానం వస్తుంది..' అని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరులోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. 'మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాం. ఏటీ అగ్రహారంలో ఎక్కువ మంది బాధితులు ఉండడంతో ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేసి నిత్యావసరాలు అందజేశాం. ఇదే నియోజకవర్గంలో అంకమ్మనగర్‌లో వేరుగా అధికారులు నిత్యావసరాలు పంపిణీ చేశారు. నా నియోజకవర్గంలో నాకు తెలియకుండా కార్యక్రమం నిర్వహించడం చాలా బాధ కలిగించింది. కనీసం కార్యక్రమం బ్యానర్‌లో ఎంపీ, ఎమ్మెల్యే ఫొటోలు లేవు. గుంటూరు తూర్పులో ఒకే కార్యక్రమం నిర్వహించారు. అక్కడ మేయర్, ఎమ్మెల్యే, కమిషనర్ కలిసి పంపిణీ చేశారు. గుంటూరు పశ్చిమలో మాత్రం రెండు ప్రాంతాల్లో కార్యక్రమాలు చేపట్టారు. అధికారుల ఈ వ్యత్యాసం ఎందుకు పాటిస్తున్నారో సమాధానం చెప్పాలి. సోషల్ మీడియాలో చూసే వరకు అంకమ్మనగర్‌లో జరిగిన కార్యక్రమం గురించి తెలియదు. కనీసం ప్రొటోకాల్ పాటించాల్సిన బాధ్యత లేదా. విభజించు-పాలించు అనేలా అధికారుల ధోరణి ఉంది. ప్రజాప్రతినిధుల మధ్య విభేదాలొచ్చేలా అధికారులు రాజకీయం చేస్తున్నారు. వార్డు సచివాలయానికి ప్రజలు వెళ్తే సరిగా సమాధానం చెప్పడం లేదు. ఈ విధానం ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచేలా ఉంది. ప్రజల ఇబ్బందులు ఎందుకు పట్టించుకోరు. పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకపోతే ఎలా..? ప్రజలకు సేవ చేసేందుకు ఉన్నామన్న విషయాన్ని గుర్తుపెట్టుకుని మసలుకోవాలి'.. అని హితవు పలికారు.

ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్ వాహనాలతో ఉజ్వల భవిత

సదస్సులో పాల్గొన్న ఐఎన్‌సీవోఎస్ఈ అధ్యక్షుడు ప్రసన్నరామమూర్తి, మలినేని రాజయ్య, వెంకటేశ్వరరావు, రత్నప్రసాద్, శివాజీబాబు తదితరులు

కానూరు, న్యూస్‌టుడే: రానున్న రోజుల్లో ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్ వాహనాలతోనే ఉజ్వల భవిత సాకారమవుతుందని ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆన్ సిస్టమ్స్ ఇంజినీరింగ్ అధ్యక్షుడు ప్రసన్నరామమూర్తి అన్నారు. శుక్రవారం పీవీపీ సిద్ధార్థలో సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయం, పీవీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలు సంయుక్తంగా నిర్వహిస్తున్న రెండు రోజుల ఆటోమోటివ్, ఈవీ సదస్సు-2025లో ఆయన మాట్లాడారు. ఎలక్ట్రిక్ వాహనాలు ఉద్గారాల తగ్గింపునకు, శిలాజ ఇంధనాలపై ఆధార పడటాన్ని తగ్గించడానికి, ప్రజారోగ్యం మెరుగుకు దోహదపడతాయన్నారు. ఆర్థిక అభివృద్ధి, ఆవిష్కరణలు, జీడీపీ, ఉద్యోగ సృష్టికి ఆటోమోటివ్ రంగం సహాయ పడుతుందన్నారు. ఎఫ్‌ట్రానిక్స్ అధినేత డి.రామకృష్ణ మాట్లాడుతూ మౌలిక వసతులు, ఇంధనం, ఆరోగ్య సంరక్షణ, సాంకేతిక పరిష్కారాలు రూపొందించడం, అమలుకు నైపుణ్యం కలిగిన ఇంజినీర్లు కీలకమన్నారు. సీఐఐ పూర్వ ఛైర్మన్ జేఎస్ఆర్కే ప్రసాద్ మాట్లాడుతూ ఆటోమోటివ్, ఈవీ పరిశ్రమలకు గొప్ప భవిష్యత్తు ఉందన్నారు. ఈ అవకాశాన్ని యువ ఇంజినీర్లు ఉపయోగించుకొని.. ఆ రంగంలో దేశాన్ని ప్రపంచ శక్తిగా మార్చాలన్నారు. సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు మలినేని రాజయ్య మాట్లాడుతూ.. సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా రెండ్రోజుల పాటు జాతీయ స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిద్ధార్థ అకాడమీ ఉపాధ్యక్షుడు వి.నాగభూషణరావు, ఉపకులపతి పి.వెంకటేశ్వరరావు, ప్రోవైస్‌ఛాన్సలర్ ఏవీ రత్నప్రసాద్, ప్రిన్సిపల్ కొండపల్లి శివాజీబాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అందరికీ విద్య సీతారామయ్య ఆశయం

పాటిబండ్ల విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాలకొండయ్య, ద్వారకా తిరుమలరావు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: అందరికీ విద్య అందించాలన్నదే పాటిబండ్ల సీతారామయ్య ఆశయమని రాష్ట్ర మాజీ డీజీపీ డాక్టర్ ఎం.మాలకొండయ్య పేర్కొన్నారు. గుంటూరు లక్ష్మీపురంలోని పాటిబండ్ల సీతారామయ్య సీబీఎస్ఈ పాఠశాలలో సీతారామయ్య జయంత్యుత్సవాలు శుక్రవారం నిర్వహించారు. మాలకొండయ్యతో పాటు ఏపీఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు తదితరులు సీతారామయ్య విగ్రహానికి నివాళులర్పించారు. మాలకొండయ్య మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదివినవారు ఎంతో మంది ఐఏఎస్, ఐపీఎస్, వైద్యులు, ఇంజినీర్లు, ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలుగా స్థిరపడ్డారన్నారు. ఈ పాఠశాల విలువలతో కూడిన విద్య అందిస్తుందన్నారు. ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ తాను ఇక్కడే పాఠశాల విద్యను పూర్తి చేశానని, ఇక్కడ ప్రవేశం పొందడం చాలా కష్టమైన విషయమని, మళ్లీ ఇప్పుడు పూర్వ వైభవం సంతరించుకుందన్నారు. ఇందుకు కృషి చేస్తున్న పాఠశాల కార్యదర్శి పాటిబండ్ల విష్ణువర్ధన్‌తో పాటు పాలకవర్గ సభ్యుల్ని అభినందించారు. రచయిత, చారిత్రక పరిశోధకుడు ఆచార్య డాక్టర్ ముదిగొండ శివప్రసాద్, మాజీ హోంమంత్రి వసంత నాగేశ్వరరావు తదితరులు ఆయన సేవల్ని కొనియాడారు. జనరల్ సర్జన్ డాక్టర్ మద్దినేని గోపాలకృష్ణ, స్వధర్మ సేవా సంస్థ అధ్యక్షుడు లంకా సూర్యనారాయణరావు, దేవాదాయ శాఖ విశ్రాంత కమిషనర్ నర్రా నరసింహారావు, ఆదర్శ రైతు కొండా వీరారెడ్డి, ప్రగతి కళాపరిషత్ వ్యవస్థాపకుడు చాపరాల సూర్యప్రకాష్, లైబ్రేరియన్ నలజాల సుభాషిణిలను సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షుడు దేవినేని మల్లికార్జునరావు, ఉపాధ్యక్షుడు డాక్టర్ సూర్యదేవర హనుమంతరావు, సంయుక్త కార్యదర్శి వసంతం వీరరాఘవయ్య, కోశాధికారి చేకూరి రామకోటేశ్వరరావు, సభ్యులు మదమంచి రవీంద్ర, కొడాలి నాగమల్లేశ్వరరావు, బొల్లేపల్లి శ్రీనివాసరావు, గింజుపల్లి వరప్రసాదరావు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	29,634
అమ్మకాలు:	32,256
నిల్వలు:	5,059

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ..ల్లో)

334	10,000-15,200
నంబర్ 5	10,000-14,200
341	10,000-16,000
సూపర్ 10	10,000-14,500

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-15,000
బాడిగ	10,500-15,300
దేవనూరు డీలక్స్	10,000-14,700
ఆర్మూర్	10,000-12,500

ఏసీ కామన్ వెరైటీ

334	10,500-15,000
నంబర్ 5	10,000-14,400
341	10,000-16,000
సూపర్ 10	11,000-14,000

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-15,000
బాడిగ	10,000-15,300
దేవనూరు డీలక్స్	10,500-14,500
తాలు	5,300-8,000

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

ఆయేషా మీరా హత్య కేసులో..
పునర్విచారణ నివేదిక ఇచ్చేందుకు అంగీకరించిన సీబీఐ

ఈనాడు, అమరావతి: ఆయేషా మీరా హత్య కేసులో పునర్విచారణ నివేదిక ఇచ్చేందుకు సీబీఐ అంగీకరించింది. ఈ నివేదిక కోరుతూ మృతురాలి తల్లిదండ్రులు విజయవాడలోని సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై శుక్రవారం విచారణ జరిగింది. వారికి విచారణ నివేదిక అందజేయాలని సీబీఐని కోర్టు ఆదేశించింది. దీంతో వెంటనే పిటిషనర్లకు నివేదిక కాపీ అందజేస్తామని సీబీఐ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అది అందిన తర్వాత.. పరిశీలించి, తమ అభ్యంతరాలు చెబుతామని ఆయేషా తల్లిదండ్రుల తరఫు న్యాయవాది పిచ్చుక శ్రీనివాస్ కోర్టుకు తెలిపారు. దీంతో తదుపరి విచారణను నవంబరు 21వ తేదీకి కోర్టు వాయిదా వేసింది.

మాదక ద్రవ్యాల నియంత్రణకు కృషి

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, పక్కన ఎస్పీ వకుల్ జిందాల్, జేసీ అశుతోష్ శ్రీవాస్తవ

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు కృషి చేయాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా పిలుపు ఇచ్చారు. కలెక్టర్ కార్యాలయంలో మాదక ద్రవ్యాల నియంత్రణపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మత్తు, మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా గుంటూరును ఆవిష్కరించాలన్నారు. రవాణా వ్యవస్థ, విద్యా సంస్థలపై నిఘా ఉంచాలన్నారు. దుకాణాల్లో కొన్ని మందులను వైద్యుల సలహా మేరకు మాత్రమే వినియోగించాలని, నిబంధనలు ఉల్లంఘించే దుకాణాల లైసెన్స్‌లు రద్దు చేయాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ 2025 సంవత్సరంలో ఇప్పటి వరకు 65 కేసులు నమోదు చేసి.. 26 వాహనాలను సీజ్ చేశామన్నారు. ఏడుగురుపై పీడీ కేసులు నమోదు చేశామని వివరించారు. మత్తు, మాదక ద్రవ్యాల తయారీ, సరఫరా, వినియోగం, రవాణాలో ఎక్కువ సార్లు భాగస్వాములవుతున్న వ్యక్తులపై హిస్టరీ షీట్లు ప్రారంభిస్తున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టరు అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఖాజావలి, అదనపు ఎస్పీ రామకృష్ణ, జీజీహెచ్ సూపరింటెండెంట్ ఎస్ఎస్వీ రమణ, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కాబోయే దంపతులకు చంద్రబాబు శుభాకాంక్షలు

ఈనాడు, అమరావతి: భాజపా నేత పాతూరి నాగభూషణం కుమారుడి ప్రీవెడ్డింగ్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం పాల్గొన్నారు. కాబోయే దంపతులు సాయికృష్ణ, విరజలకు శుభాకాంక్షలు తెలిపారు.

ఆచార్య ఎన్‌జీ రంగా జయంతి ఉత్సవాలు 7న

పొన్నూరు: ఆచార్య ఎన్‌జీ రంగా జయంతి ఉత్సవాలను ఈ నెల 7న నిర్వహిస్తున్నామని ఎన్‌జీ రంగా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు రామినేని కిషోర్‌బాబు తెలిపారు. పొన్నూరు పరిధి నిడుబ్రోలులోని ఆచార్య ఎన్‌జీ రంగా స్వగృహంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. గుంటూరు లామ్ ఫాంలో జరిగే రంగా ఉత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు, వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు హాజరవుతారని వెల్లడించారు. ట్రస్ట్ సభ్యులు డాక్టర్ సజ్జా హేమలత, బొద్దులూరి రంగారావు, షేక్ యాసిన్ బాబా, గురుబాలు, ఆకుల జానకిబాబు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 124, రిటైల్ ధర - 151, చికెన్ విత్‌స్కిన్ - 219, చికెన్ స్కిన్‌లెస్ - 249.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 252 చికెన్ స్కిన్‌లెస్ - 262.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 575 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.96/-.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
గుంటూరు మెయిన్ బ్రాంచ్ (0605) హిందూ హైస్కూల్ క్యాంపస్ మెయిన్ రోడ్డు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522003. ఫోన్: 8331015700
అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, గుంటూరు మెయిన్-I బ్రాంచ్ వారికి ఋణగ్రహీత(లు): మెస్సర్స్ JLDM టెక్స్‌టైల్స్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జంపని కృష్ణ బాబు గారు చెల్లించవలిసిన బకాయి రూ.98,22,89,614/- (అక్షరాల తొంభై ఎనిమిది కోట్ల ఇరవై రెండు లక్షల ఎనభై తొమ్మిది వేల ఆరు వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే) మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, గుంటూరు మెయిన్-I బ్రాంచ్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది 20.11.2025 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత & హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 20.11.2025, మ॥ 12.00 గం.ల నుండి మ॥ 01.00 గం. వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 20.11.2025, ఉ॥ 11.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తి వివరములు:

ఆస్తి నెం.1: ఐటెం-1: గుంటూరు కార్పొరేషన్, వార్డు నెం. 15, బ్లాక్ నెం. 17, ఎన్-హెచ్ 16, తిరుమల గార్డెన్స్, సమీప డోర్.నెం. 15-17-250, డి.నెం.579, డాక్యుమెంట్ నెం. 462/2014 తేది.15.01.2014 ప్రకారం శ్రీమతి జంపాని జయలక్ష్మి భర్త: శ్రీ జంపాని కృష్ణబాబు (కంపెనీ డైరెక్టరు) పేరున గల 605 చ॥గ॥లు ఖాళీ స్థలం యావత్తు. హద్దులు: తూర్పు: కర్లపూడి శ్రీనివాసరావు గారి భూమి, దక్షిణం: తొలుచూరి ధనలక్ష్మి మరియు ఇతరుల భూమి, పడమర: రోడ్డు, ఉత్తరం: జంపాని జయలక్ష్మి గారి స్థలం.
ఐటెం-2: గుంటూరు కార్పొరేషన్, వార్డు నెం. 15, బ్లాక్ నెం. 17, సమీప ఎన్-హెచ్ 16, తిరుమల గార్డెన్స్, సమీప డోర్. నెం. 15-17-250, డి.నెం.579, డాక్యుమెంట్ నెం. 463/2014 తేది. 15.01.2014 ప్రకారం శ్రీమతి జంపాని జయలక్ష్మి పేరునగల 605 చ॥గ॥లు ఖాళీ స్థలం యావత్తు. హద్దులు: తూర్పు: కర్లపూడి శ్రీనివాసరావు భూమి, దక్షిణం: జంపాని జయలక్ష్మి గారి స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: జంపాని జయలక్ష్మి స్థలం
ఐటెం-3: గుంటూరు కార్పొరేషన్, వార్డు నెం. 15, బ్లాక్ నెం. 17, ఎన్-హెచ్ 16, తిరుమల గార్డెన్స్, సమీప డోర్.నెం. 15-17-250, డి.నెం.579, డాక్యుమెంట్ నెం. 464/2014 తేది. 15.01.2014 ప్రకారం శ్రీమతి జంపాని జయలక్ష్మి (కంపెనీ డైరెక్టరు) పేరునగల 605 చ॥గ॥లు ఖాళీ స్థలం యావత్తు. హద్దులు: తూర్పు: కర్లపూడి శ్రీనివాసరావుగారి భూమి, దక్షిణం: జంపాని జయలక్ష్మి భూమి, పడమర: రోడ్డు, ఉత్తరం: జంపాని జయలక్ష్మి భూమి. మొత్తం విస్తీర్ణం : 605 చ॥గ॥లు.
రిజర్వు ధర: రూ. 1,80,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 18,00,000/-

ఆస్తి నెం.2: గుంటూరు కార్పొరేషన్, సుధాపల్లి డొంక ఎక్స్‌టెన్షన్, ఎస్. నెం. 943/ఎ, 943/బి, సమీప డోర్ నెం. 19-16-199, సేల్ డీడ్ నెం. 9078/2013, తేది. 26.10.2013 ప్రకారం శ్రీ జంపాని కృష్ణబాబు పేరునగల 1113.22 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: బాదినేని సత్యనారాయణ గారి మిగతా ఆస్తి, దక్షిణం: మేకల భిక్షాలు & ఇతరుల ఆస్తి, పడమర: బాదినేని పున్నమ్మ & ఇతరుల ఆస్తి, ఉత్తరం: కొంతవరకు ప్లాట్ నెం. 90, కొంతవరకు 30 అ॥ల వెడల్పు రోడ్డు, కొంతవరకు ప్లాట్ నెం.లు 75,46, ప్లాట్ నెం 45 కొంతవరకు 30 అ॥ల వెడల్పు రోడ్డు. మొత్తం విస్తీర్ణం : 1113.22 చ॥గ॥లు.
రిజర్వు ధర: రూ. 77,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 7,70,000/-

ఆస్తి నెం.3: గుంటూరు జిల్లా, గుంటూరు, పౌదపరం, డి.నెం. 83/బి2సి, 83/డి1, సేల్‌డీడ్ నెం. 1516/2006, తేది. 08.06.2006 ప్రకారం శ్రీ జంపని కృష్ణబాబు పేరున గల 6292 చ॥గ॥ విస్తీర్ణం గల ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: యెమినేడి తిరుపతయ్య యొక్క ఆస్తి, దక్షిణం: శ్రీ రామస్వామి యొక్క ఆస్తి, పడమర: నాగార్జున సాగర్ కాలువ, ఉత్తరం: కేశం రామమూర్తి యొక్క ఆస్తి. మొత్తం విస్తీర్ణం : 6292 చ॥గ॥లు.
రిజర్వు ధర: రూ. 1,55,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 15,50,000/-

ఆస్తి నెం.4: గుంటూరు జిల్లా, పిడుగురాళ్ల, ఆమోదిత ప్లాన్ T.L.P. 38/20214/G నందు తెలుపబడిన, ప్లాట్ నెంబర్లు 55-92, డి నెం. 9/1 వద్ద విస్తీర్ణం ఎకరా 5.344 సెంట్లు (మొత్తం ఏరియా ఎకరా 8.24 సెంట్లులోని ఇందులో ఎకరా 2.896 సెంట్లు ఇంటర్నెల్ రోడ్డు మరియు ప్రజల ప్రయోజనాల కొరకు వినియోగించబడినది) (మొత్తం ఏరియా 11,138 చ॥గ॥లుతో 38 ఆమోదిత ప్లాట్లు) ఖాళీ స్థలం రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నెం.2807/2013, 5490/2013 ప్రకారం శ్రీ జంపాని కృష్ణబాబు గారి పేరున కలదు. డాక్యుమెంట్ నెం. 2807/2013, తేది.29.05.2013 ప్రకారం ఎకరా 3.00 సెంట్లు ఆస్తికు హద్దులు : తూర్పు: సనం వెంకటేశ్వర్లు గారి ఆస్తి దక్షిణం: గద్దం దేవయ్య గారి ఆస్తి, పడమర: కార్లపాడు - పిడుగురాళ్ల రోడ్డు, ఉత్తరం: చేలువాఆడి నారాయణ గారి ఆస్తి. డాక్యుమెంట్ నెం. 5490/2013, తేది.19.11.2013 ప్రకారం ఎకరా 5.24 సెంట్లు ఆస్తికు హద్దులు : తూర్పు: NSP కెనాల్, దక్షిణం: M/s. JLDM గార్డెన్స్ వారి ఆస్తి, పడమర: కార్లపాడు - పిడుగురాళ్ల రోడ్డు, ఉత్తరం: దాచినేని అంజనేయులు గారి ఆస్తి.
రిజర్వు ధర: రూ. 3,58,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 35,80,000/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింకును రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, గుంటూరు మెయిన్ బ్రాంచ్, ఛీఫ్ మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 83310 15700
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com/ హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com.
తేది: 30.10.2025, ప్రదేశం: గుంటూరు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

PEOPLE CARE
OLD AGE HOME

బాలాజీ గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9505141177.

REAL ESTATE
GENERAL

ఇల్లు, ఇళ్ళ స్థలాలు, పొలాలు, రాజధానిలో ప్లాట్స్, అపార్ట్‌మెంట్స్‌లో ఫ్లాట్స్ అమ్మాలన్నా కొనాలన్నా సంప్రదించగలరు. పవన్ చంద్ కన్సల్టెన్సీ, గుంటూరు. 89780 56257.

HOUSE FOR SALE
GENERAL

పొన్నూరు రోడ్డు, ఓల్డ్ గుంటూరు పోలీస్ స్టేషన్‌కు 200 మీ॥ దూరంలో ఈస్ట్‌ఫేస్ 100 అ॥ రోడ్డుతో 272 గ॥॥, 2 ఫ్లోర్ ఇల్లు అమ్మకం. అద్దె 45000 వచ్చును. 63027 27534.

PLOT FOR SALE
GENERAL

చీరాల ILTD కాలనీ, 148 చ॥గ॥ ప్లాట్, కళ్యాణ మండపం రోడ్డులో అమ్మకమునకు కలదు. పూర్తి వివరాల కొరకు సంప్రదించండి. మూర్తి. ✆ 9959226383.

PROPERTY FOR SALE
GENERAL

Urgent Sale Brand New 4 Star FC Hotel 27 Cr Tourism Hotspot Alleppey Kerala. ✆ 70346 08000, 8848252330.

TO LET

3 BHK House (1st) for Office/ Family(s) for Rent. 2/8 Sivalayam, Brodiepet, Guntur. Call: Lakshmi 9000235533.

COMMERCIAL

బాపట్ల జిల్లా, నగరం నందు శ్రీకృష్ణ మందిరం దగ్గర వ్యాపార సంస్థలకు దక్షిణముఖ 229 చ॥గ॥లో 2స్టేర్ హౌస్ (1300Sft) అద్దెకు. ✆ 94908 48822.

JOBS

Immediate openings for Customer Service Executive & Branch Manager Positions in Cherukuri Group, Located in Eluru, Tanuku, Guntur & Vijayawada. Qual: Min Inter. ✆ 9885206666, E-mail: hr@cherukurigroup.org.

Wanted English Teacher to teach up to VIII Class for a reputed School at Pattabhipuram, Guntur. ✆ 99489 89979.

నిరుద్యోగ యువత సువర్ణావకాశం. కమ్యూనికేషన్, సాఫ్ట్‌స్కిల్స్, కంప్యూటర్ కోర్సులో 58 రోజులు ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగం. 90638 17157.

M.S. ఆఫీస్ వర్క్ తెలిసిన ఆఫీస్ అసిస్టెంట్ (F) కావలెను. గుంటూరు లోకల్ ప్రాధాన్యత సంప్ర॥ 16/2, అరండల్‌పేట, గుంటూరు. ✆ 63038 55979.

రేపల్లె - సజ్జావారిపాలెం భారత్ పెట్రోల్ బంకులో పనిచేయుటకు 50 సంవత్సరాలవారు కావలెను. మంచి జీతం+ వసతి+ పని నేర్పించబడును. సెల్: 92461 64672.

చైతన్య సాయి పేపర్‌మిల్స్ గుంటూరు ఆఫీస్ నందు పనిచేయుటకు అనుభవమున్న సీనియర్ అకౌంటెంట్ మరియు యడవల్లి నందు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 90595 14555.

సెక్యూరిటీ గార్డులు చందోలులో పనిచేయుటకు కావలెను వ॥ 40Y, చదువు: 10th, డ్యూటీ : 12 గం॥, జీతం: 16,800/-. ✆ 95506 06916.

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ నందు PRO గా పనిచేయుటకు ఫెయిర్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన యువతులు కావలెను. ✆ 63055 13055.

ఒబెన్ ఎలక్ట్రిక్‌బైక్ షోరూమ్ గుంటూరులో పనిచేయుటకు ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ★టెక్నీషియన్స్ కావలెను. అనుభవం గలవారు సంప్రదించండి. ✆ 99516 66619.

హైదరాబాద్ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. వర్కర్స్‌ని పంపితే ప్రతినెలా 2వేలు కమీషన్. వర్కర్స్ జీ: 18k, ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 89775 47749.

పబ్లికేషన్స్ బుక్‌వర్క్‌లో 2 సం॥ల పైబడి అనుభవం కల్గిన పేజ్‌మేకర్, ఇన్ డిజైన్ వచ్చిన "ఆపరేటర్లు" కావలెను. అ॥ జీతం. ✆ 74169 52459.

DRIVERS

బెంజ్ మరియు ఫార్చ్యూనర్ కార్లు నడుపుటకు అనుభవం గల డ్రైవరు కావలెను. ✆ 99489 89979.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

పాడి రైతులకు రాయితీపై దాణా

తాడేపల్లి, న్యూస్‌టుడే: మొంథా తుపాన్ ప్రభావంతో పశువులకు మేత కొరత ఏర్పడింది. స్థానిక తెదేపా నాయకులు మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఆయన పశుసంవర్ధక శాఖ నుంచి రాయితీపై దాణా అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు తాడేపల్లి మండలం చిర్రావూరులో 20 టన్నుల పశువుల దాణాను రైతులకు పంపిణీ చేశారు. రూ.1120 విలువైన బస్తాను.. రాయితీపై రూ.555కి అందజేశారు. గ్రామ తెదేపా అధ్యక్షుడు కాసరగడ్డ శ్రీనివాసరావు, నియోజకవర్గ పార్టీ అధికార ప్రతినిధి నల్లి బోయిన శ్రీనివాసరావు, పశుసంవర్ధక అధికారి వెంకట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

స్పందనకు వందనం

తాడికొండ, న్యూస్‌టుడే: పొన్నెకల్లు గ్రామ శివారు ప్రధాన మురుగు కాలువలో పూడిక చేరింది. వర్షాలు అధికమైతే దోమలు, దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు 'మేమున్నాం... మీకు తోడుగా' ద్వారా గ్రామ కార్యదర్శి జానీ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన జేసీబీతో కాలువలో పూడిక తీయించి అడ్డంకి తొలగించారు.

అన్నదాతల అగచాట్లు

కాకుమాను: నీటిలో నానుతున్న వరి పైరు

కాకుమాను: నల్లమడ వాగును పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు, రైతులు

పెదనందిపాడు, కాకుమాను, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో ప్రత్తిపాడు నియోజకవర్గంలోని పెదనందిపాడు, కాకుమాను మండలాల రైతులు ఆందోళన చెందుతున్నారు. వరద ఉద్ధృతికి నల్లమడ వాగు కట్టలకు గండ్లు ఏర్పడి ఆరుగాలం కష్టపడి పండించిన పంట పాలైంది. ఉప్పలపాడు నుంచి నాగులపాడు మధ్యలో ఏడు చోట్ల కట్టలు తెగడం, గండ్లు పడడం జరిగిందని నీటిపారుదల శాఖ అధికారులు చెబుతున్నారు.

పెదనందిపాడు: నాగులపాడు సమీపంలో వాగు కట్టకు గండి

పెదనందిపాడు వంతెన వద్ద..

టిఫిన్ సెంటర్‌లో అగ్నిప్రమాదం

గ్యాస్ సిలిండర్ నుంచి ఎగసిపడిన మంటలు

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: నిత్యం రద్దీగా ఉండే మంగళగిరి అంబేడ్కర్ విగ్రహం కూడలిలో ఉన్న రాంబాబు టిఫిన్ సెంటర్‌లో శుక్రవారం అగ్నిప్రమాదం జరిగింది. సాయంత్రం వంటలు చేస్తుండగా హోటల్‌లో ఉన్న గ్యాస్ సిలిండర్ నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో కొనుగోలుదారులు, నిర్వాహకులు, దగ్గరలో ఉన్న ప్రజలు భయాందోళనతో పరుగులు తీశారు. ఆ సమయంలో దుకాణంలో నాలుగు సిలిండర్లు ఉండడంతో ఎవరూ మంటల ఆర్పే ప్రయత్నం చేయలేదు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా ప్రదేశానికి చేరుకుని ఎగసిపడుతున్న మంటలను అదుపు చేయడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పట్టణంలో ఇదే తరహాలో టీ, టిఫిన్ దుకాణాల్లో వంటగ్యాస్ సిలిండర్లను వినియోగిస్తూ ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోకపోవడంతో ఇలాంటి ఘటన చోటుచేసుకుందని స్థానికులు చెబుతున్నారు

తగలబడుతున్న దుకాణం

కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

తాడేపల్లి: కుంచనపల్లిలో శ్రీగంగా అన్నపూర్ణాదేవి సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి మంత్రి నారా లోకేశ్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. తొలుత ఆయనకు అభివృద్ధి కమిటీ నేతృత్వంలో గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా లోకేశ్ ఉత్సవ మూర్తులను దర్శించుకుని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అందరినీ ఆప్యాయంగా పలకరించారు. కొంతమంది మహిళలు తమ సమస్యలను వివరించగా.. పరిష్కారానికి భరోసా ఇచ్చారు. పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, తితిదే పాలకవర్గ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, తెదేపా మండల నాయకులు దాసరి కృష్ణ, కొమ్మారెడ్డి కిరణ్(నాని), కొల్లిశేషు, నియోజకవర్గ తెదేపా పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మార్కెట్ యార్డు ఛైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్, శ్రీశైలం దేవస్థానం పాలకవర్గ సభ్యుడు శంకరశెట్టి పిచ్చియ్య, జనసేన నాయకులు సామల నాగేశ్వరరావు, తిరుమలశెట్టి కొండలరావు, ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పూజ చేస్తున్న మంత్రి లోకేశ్

జాబ్ మేళాలో 141 మందికి ఉద్యోగాలు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో శుక్రవారం సీఆర్డీఏ ఆధ్వర్యంలో తుళ్లూరులో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. మొత్తం 141 మంది అభ్యర్థులకు ఉద్యోగాలు లభించాయి. వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 627 మంది హాజరయ్యారు. 43 మందిని ఉద్యోగాలు అందించే సంస్థలు పరిశీలనలో పెట్టాయి. ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు సీఆర్డీఏ సామాజిక విభాగం సంక్షేమ విభాగం డీసీడీవో బి.శ్రీనివాసరావు, జాబ్ మేళాలో పాల్గొన్న సంస్థల ప్రతినిధులతో కలిసి నియామక పత్రాలు అందించారు. జాబ్ మేళాలో ఆర్‌వీఆర్ ప్రాజెక్ట్స్, ఎఫ్ ట్రానిక్స్ సిస్టమ్స్, సీఐఈఎల్, దుర్గా ఏజెన్సీస్, మాత్రే హ్యూమన్ రిసోర్సెస్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్, టాటా ఎలక్ట్రానిక్స్, భవ్య హెల్త్ సర్వీసెస్ తదితర సంస్థలు పాల్గొన్నారు. ఏపీఎస్ఎస్‌డీసీ ప్లేస్‌మెంట్ అధికారిణి అరుణ కుమారి పర్యవేక్షించారు.

ఎంపికైన వారికి నియామక పత్రాలు అందిస్తున్న సీఆర్డీఏ అధికారులు

డెయిరీతో ఉపాధి కల్పిస్తాం

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు సహకారం అందజేస్తానని రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ డాక్టర్ కొమ్మిశెట్టి మురళీధర్ అన్నారు. గుంటూరులోని జిల్లాపరిషత్తు సమావేశ మందిరంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అధ్యక్షతన నియోజకవర్గంలోని ఎస్‌హెచ్‌జీల ద్వారా పాల ఉత్పత్తి రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పించడంపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. మురళీధర్ మాట్లాడుతూ డెయిరీల ఏర్పాటుతో పాటు పశువులను మహిళలకు రాయితీపై అందించేలా చూస్తామన్నారు. ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ మహిళలకు ఉపాధి కల్పించేందుకు పాడి పరిశ్రమపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు.

మానవతా దృక్పథంతో నష్టం అంచనా వేయాలి

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతులకు సంబంధించి నివేదికలు తయారు చేసేటపుడు మానవతా దృక్పథంతో నష్టం అంచనా వేయాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. గుంటూరులోని జిల్లాపరిషత్తు సమావేశ మందిరంలో ప్రత్తిపాడు నియోజకవర్గంలో తుపాను నష్టంపై అధికారులతో సమీక్షా సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తుపాను ప్రభావంతో జరిగిన నష్టానికి సంబంధించి నివేదికలు వెంటనే అందజేయాలని ఆదేశించారు. నియోజకవర్గంలో సుమారు 20 వేల ఎకరాల్లో నష్టం వాటిల్లిందన్నారు. అధికారులు, ఉద్యోగులు బాగా పని చేశారని అభినందించారు.

నామమాత్రంగా సర్వసభ్య సమావేశం

తాడికొండ, న్యూస్‌టుడే: తాడికొండ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తాళ్ల భాగ్యలక్ష్మీ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం తూతూమంత్రంగా సాగింది. మండలంలో 15 పంచాయతీలకు గాను ఓ జడ్పీటీసీ, 18 మంది ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు. వీరిలో ఎక్కువ మంది వైకాపాకు చెందిన వారే ఉన్నారు. వీరు సభకు హాజరయ్యేందుకు ఇష్టపడట్లేదు. దీంతో గ్రామాల్లో సమస్యలు అధికారుల దృష్టికి తెచ్చేవారు కరవయ్యారు. 11 గంటలకు మొదలు కావాల్సిన సమావేశం 12 తరువాత ప్రారంభమై. . 1 గంటలోపే ముగిసింది. కార్యక్రమంలో తహసీల్దార్ మెహర్ కుమార్, ఎంపీడీవో సమాతాణి, వ్యవసాయ అధికారి శ్రీనివాస్ నాయక్, పంచాయతీ సెక్రటరీలు రమణ, జానీలు పాల్గొన్నారు.

సవ్యంగా సాగేలా.. నవ్య రాజధానికి చేరేలా..

• మంగళగిరిలో 1.25 కిలోమీటర్ల పైవంతెన • మంత్రి లోకేశ్ చొరవ

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి అభివృద్ధికి మంత్రి నారా లోకేశ్ పెద్ద పీట వేస్తున్నారు. రాజధాని ముఖద్వారంగా ఉన్న మంగళగిరిలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముందు చూపుతో అడుగులు వేస్తున్నారు. పెరుగుతున్న జనాభాతోపాటు వాహన రద్దీ పెరుగుతుంది. దీంతో రహదారిపై ఎలాంటి అసౌకర్యం లేకుండా సాఫీగా సాగిపోయేందుకు అవసరమైన రహదారి మార్గాలకు శ్రీకారం చుట్టారు. ఇందుకోసం మరో ప్రాజెక్టును మంగళగిరిలో అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా చేపట్టారు. స్థానిక గౌతమ బుద్ధ రోడ్డుపై 1.25 కిలోమీటర్ల పైవంతెన నిర్మాణానికి రూ.200 కోట్లతో అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏడీసీ) టెండర్లు ఆహ్వానించగా 'మేఘా' ఇంజినీరింగ్ సంస్థ సొంతం చేసుకుంది. ఈ-15 రోడ్డుకు పైవంతెనను అనుసంధానం చేస్తూ పాతబస్టాండ్ కూడలిలో 'టీ' ఆకృతిలో వంతెన నిర్మిస్తారు. పాత బస్టాండ్ నుంచి గుంటూరు వైపు 600 మీటర్లు, ఆర్‌అండ్‌బీ బంగ్లా వరకు మరో 650 మీటర్లు వంతెన నిర్మించనున్నట్లు ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. ఇది విజయవాడ వైపునకు వెళ్లే వాహనాలకు ఉపయుక్తంగా ఉంటుంది. ◆అమరావతి టౌన్‌షిప్ వద్ద నుంచి నిడమర్రు రైల్వే లెవల్ క్రాసింగ్ (రైల్వేగేటు)పై నుంచి రైల్వేశాఖ ఆర్వోబీ (పైవంతెన) నిర్మిస్తుంది. ఇందుకు రైల్వేశాఖ రూ.129.18కోట్లు కేటాయించింది. నిధులు మంజూరు చేసింది. పూర్తిస్థాయిలో అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తారు. రైల్వేశాఖ లెవల్ క్రాసింగ్‌పై వంతెన నిర్మిస్తే దానికి అనుసంధానంగా ఏడీసీ ఆధ్వర్యంలో నాలుగు లైన్ల సర్వీసు రోడ్లను దీనికి అనుసంధానంగా ఏర్పాటు చేయనున్నారు. ఇందుకుగాను రూ.77 కోట్లతో టెండర్ల ప్రక్రియ పూర్తి చేశారు. ఇప్పటికే కురగల్లు వద్ద ఈ-15 రోడ్డు నిర్మాణానికి సంబంధించి జంగిల్ క్లియరెన్స్ పనులు నిర్వహిస్తున్నారు.

పైవోవర్ నిర్మాణం జరగనున్న గౌతమబుద్ధా రోడ్డు

వల్లభ్‌భాయ్ పటేల్ సేవలు ఎనలేనివి



దుగ్గిరాలలో తహసీల్దార్ సునీత, సిబ్బంది..

పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో..

తాడేపల్లి, దుగ్గిరాల, న్యూస్‌టుడే: దేశంలోని స్వతంత్ర సంస్థానాలను తన విశేష కృషి, అమోఘ దౌత్య నైపుణ్యంతో విలీనం చేసి దేశ ఐక్యతను కాపాడిన మహనీయుడు సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అని వక్తలు కొనియాడారు. ఆయన జయంతి సందర్భంగా శుక్రవారం నియోజకవర్గాల వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించి నివాళులర్పించారు. తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు కామమాల జోషిప్ప, దుగ్గిరాలలో తహసీల్దార్ సునీత, ఉప తహసీల్దార్ కనకదుర్గ, సిబ్బంది, పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రిన్సిపల్ వీరరాఘవయ్య, అధ్యాపకులు, మేడికొండూరు ఎన్‌ఎస్‌వీటీ కళాశాలలో, ఫిరంగిపురం మేయర్‌ఆప ఎంపీపీ పాఠశాలలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు పటేల్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు.

మేడికొండూరు: ఎన్‌ఎస్‌వీటీ కళాశాలలో జాతీయ జెండాల ప్రదర్శన

రన్ ఫర్ యూనిటీ..

జెండా ఊపి రన్‌ను ప్రారంభిస్తున్న అడిషినల్ కమాండెంట్ ఆశీర్వాదం

తాడేపల్లి: ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ జవాన్లు పటేల్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా రన్ ఫర్ యూనిటీ పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. దీన్ని బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ ఆశీర్వాదం జెండా ఊపి ప్రారంభించారు. అసిస్టెంట్ కమాండెంట్ హనుమంత్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

సమావేశంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు

మంగళగిరి గ్రామీణం: ఆర్యవైశ్యుల సమస్యలపై ఐక్యపోరాటం చేయాలని ప్రపంచ ఆర్యవైశ్య సంఘం అంతర్జాతీయ అధ్యక్షుడు టి.రామకృష్ణ పిలుపునిచ్చారు. యర్రబాలెం గ్రామంలోని డీవీఎన్ కల్యాణ మండపంలో శుక్రవారం ఆ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామకృష్ణ మాట్లాడుతూ సంఘీయులు తమ హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. సత్తెనపల్లి రీజియన్ చైర్మన్ త్రిపురమల్లు సతీష్ అధ్యక్షత వహించారు. ఆ సంఘం అధ్యక్షుడు రేవతి భువనార్జున్, మహిళా విభాగం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ జె.సుజాత, జూలకంటి శ్రీనివాసరావు, నేరెళ్ల మురళి, రఘునంద ప్రెసిడెంట్ సర్కిల్ సీహెచ్ వాసు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరకుల పంపిణీ

న్యూస్‌టుడే బృందం: తుపానులో ఉన్న వారిని ఆదుకునేందుకు వారితో పాటు ప్రజలకు మేలు చేసేలా కూటమి ప్రభుత్వమని నాయకులు పేర్కొన్నారు. దుగ్గిరాల, ఈమనిలోని పునరావాస కేంద్రాల్లోని బాధితులకు శుక్రవారం ఎంపీపీ షేక్ జబీన్, తెదేపా మండల అధ్యక్షులు కేసంనేని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఉన్నం రూత్, డిప్యూటీ ఎంపీడీఓ జవహర్‌లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. తాడేపల్లిలో తహసీల్దార్ సీతారామయ్య, స్థానిక తెదేపా అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, జనసేన నాయకుడు అంబటి తిరుపతిరావు, మేడికొండూరు, ఫిరంగిపురం పరిధిలో కూటమి నాయకులు, పెదనందిపాడు నల్లమడవాగు సమీపంలో నివాసితులకు తెదేపా నాయకులు సత్యహర్, ఖలీల్, దిలీప్, శ్రీనివాసరావు, నవీన్ తదితరులు బియ్యం తదితర సరకులు అందజేశారు.

పాఠశాలలో నమూనా ఎన్నికల సందడి

దుగ్గిరాల, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని శోభాదేవి ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాల విద్యార్థి సంఘ నమూనా ఎన్నికలు నిర్వహించారు. నామినేషన్లు వేయడం, గుర్తులు కేటాయించడం, ప్రచారం నిర్వహించడం, తర్వాత రహస్య ఓటు వేయడం పకడ్బందీగా నిర్వహించారు. ఓటు వేసే వ్యక్తికి వేలిమీద గుర్తు పెట్టడం, ఓటు వేసేందుకు బూత్ ఏర్పాటు చేయడం వంటివి చేశారు. టీచర్లు ఎన్నికల అధికారులుగా విధులు నిర్వహించారు. ఎన్నికైన విద్యార్థినిలతో ప్రమాణస్వీకారం చేయించారు.

రిటర్నింగ్ అధికారి వద్ద నామినేషన్లు వేస్తున్న బాలికలు

గండ్లు పూడ్చించండి మహాప్రభో..!

పెదనందిపాడు, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా నల్లమడ వాగు కట్టకు పడిన గండ్లను వెంటనే పూడ్చించాలని కోరుతూ శుక్రవారం నల్లమడ రైతు సంఘం నాయకులు, సభ్యులు, ఉప తహసీల్దార్ కోటిమల్లేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. పెదనందిపాడు వంతెన తూర్పు, పడమర వైపుల గండ్లు పడి ప్రమాదకరంగా తయారైందని, రాకపోకలకు అవరోధం ఏర్పడిందని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. 500 సీ వాల్యూ ప్రకారం నిపుణుల కమిటీ సూచనల మేరకు నల్లమడ డ్రెయిన్‌ను ఆధునికీకరించాలని డిమాండ్ చేశారు. నాయకులు, సభ్యులు రాజమోహనరావు, అంకమ్మచౌదరి, సీతారామయ్య, హనుమంతరావు, సుబ్బారావు, సాంబశివరావు పాల్గొన్నారు.

ఉపతహసీల్దార్ కోటిమల్లేశ్వరుకు వినతిపత్రం అందజేస్తున్న నల్లమడ రైతు సంఘ నాయకులు

శిథిల కట్టడాలు.. ప్రమాద ఘంటికలు

సిరిపురం శివారు దెబ్బతిన్న కల్వర్టు

విశదల అడ్డరోడ్డు వద్ద సగం రక్షణ గోడ కూలిపోయి..

మేడికొండూరు, న్యూస్‌టుడే: మేడికొండూరు మండలం పరిధిలోని కల్వర్టులు పూర్తిగా దెబ్బతిన్నాయి. సిమెంటు పెచ్చులూడి ఇనుప చువ్వలు బయటపడ్డాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయపడాల్సి వస్తోంది. ★ పేరేచర్ల పరిధిలోని గుంటూరు బ్రాంచ్ కెనాల్, పుస్తకాల తయారీ కేంద్రం వద్ద రక్షణ గోడలు ఎత్తు తక్కువగా ఉన్నాయి. దీనికి తోడు అక్కడ పిచ్చి చెట్లు దట్టంగా పెరిగాయి. ★ గుండ్లపాలెం అడ్డరోడ్డు వద్ద ఉన్న కల్వర్టును కొద్ది రోజుల కిందట లారీ ఢీకొట్టింది. దీంతో ఒక పక్క రక్షణ గోడ పూర్తిగా పడిపోయింది. ★ జంగంగుంట్లపాలెం వద్ద కల్వర్టు ఎత్తు తక్కువగా ఉండంతో కనిపించడం లేదు. 14వ మైలు వద్ద గల రక్షణ గోడలు రెండు వైపులా పూర్తిగా పడిపోయాయి. ★ భీమినేనివారిపాలెం, విశదల అడ్డరోడ్డు వద్ద రెండు చోట్ల ఒక పక్క రక్షణ గోడ సగభాగం పడిపోయింది. మందపాడు, సిరిపురం శివారు కల్వర్టులు సిమెంటు పెచ్చులూడి రూపుకోల్పోయాయి. వీటిని రాత్రి వేళ గుర్తించేందుకు ప్రమాద సూచికలు కూడా లేవు. సంబంధిత అధికారులు స్పందించి కల్వర్టులకు మరమ్మతులు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

అంగన్‌వాడీలకు కొత్త చరవాణులు ఇవ్వండి

దుగ్గిరాల: యాప్‌లన్నింటినీ నిర్వహించేందుకు అంగన్‌వాడీ కార్యకర్తలకు కొత్త చరవాణులు ఇవ్వాలని సీఐటీయూ మండల ఉపాధ్యక్షుడు జెట్టి బాలరాజు శుక్రవారం కోరారు. దుగ్గిరాలలో ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. సీఐటీయూ అఖిల భారత 18వ మహాసభలు డిసెంబర్ 31 నుంచి విశాఖపట్నంలో జరుగుతాయని, అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు.

పాఠశాలకు బీరువా వితరణ

మంచికలపూడి(దుగ్గిరాల): మంచికలపూడిలోని ప్రాథమికోన్నత పాఠశాలకు దుగ్గిరాల వన్ సేవా ట్రస్ట్ తరపున బీరువాను వితరణగా అందించారు. ఎంఈవో కాజ శ్రీనివాసరావు శుక్రవారం దీన్ని ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయుడు రాంబాబు, ఉపాధ్యాయులు ఉన్నారు.

నిషేధిత జాబితా నుంచి స్థలాలను తొలగించండి

తాడేపల్లి: మండలంలోని కొలనుకొండ వద్ద తమ స్థలాలపై విధించిన నిషేధాన్ని తొలగించాలని స్థల యజమానులు మంత్రి నారా లోకేశ్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేసినట్లు వేమూరి వీరరాఘవయ్య తెలిపారు. కుంచనపల్లిలో శుక్రవారం ఓ కార్యక్రమానికి వచ్చిన మంత్రికి తమ సమస్యను వివరించినట్లు ఆయన పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

తుళ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని వెంకటపాలెం సమీపంలో విజయవాడ వైపు నుంచి వస్తున్న కారును మంతెన సత్యనారాయణరాజు ఆశ్రమం వద్ద బైక్‌పై వెళుతున్న పవన్ అనే వ్యక్తి ఢీ కొట్టాడు. దీంతో పవన్‌కు గాయాలయ్యాయి. వెంటనే అతన్ని స్థానికులు తుళ్లూరు ప్రాథమిక వైద్యశాలకు తీసుకు వెళ్లి వైద్యం చేయించారు. ఆ కారు మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రొటోకాల్ వాహనం అని స్థానికులు చెబుతున్నారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

మంగళగిరి: మంగళగిరిలో ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని నాయకులు శుక్రవారం నిర్వహించారు. సీపీఐ కార్యాలయం, ఎయిమ్స్ వైద్యశాల గేటు, ఆర్టీసీ బస్టాండ్, ఎన్నారై ఆటో స్టాండ్, పాతబస్టాండ్ కూడలిలో ఏఐటీయూసీ పతాకాలను జిల్లా సహాయక కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, గండికోట దుర్గారావు, చిన్ని సత్యనారాయణ ఆవిష్కరించారు.

సామూహిక సత్య వ్రతాలు నేడు

వింజనంపాడు(వట్టిచెరుకూరు): వింజనంపాడు గ్రామంలో కోదండరామ స్వామి ఆలయంలో శనివారం సామూహిక సత్యనారాయణ స్వామివారి వ్రతాలు నిర్వహించనున్నారు. సాయంత్రం కార్తిక దీపారాధన కార్యక్రమం ఏర్పాటు చేశామని, మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ ఉంటుందని కోయి శేఖర్ తెలిపారు.

ఎంపీడీవో తనిఖీలు

మోరంపూడి(దుగ్గిరాల), న్యూస్‌టుడే: మోరంపూడిలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు కొనసాగుతున్నాయి. వీటిని శుక్రవారం ఎంపీడీవో శ్రీనివాసరావు తనిఖీ చేశారు. గ్రామంలోని పాఠశాలకు వెళ్లి మధ్యాహ్న భోజనంపై ఆరా తీశారు.

సరిహద్దు తగాదాపై కేసు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: వరగానికి చెందిన కట్టా దివ్యదీపిక తన ఇంటికి ప్రహరీ నిర్మాణం చేయిస్తుంటే.. పక్కనే నివాసం ఉండే విక్టోరియా మేనల్లుడు కోటేశ్వరరావు పనివాళ్లతో గొడవకు దిగారు. ఈ నేపథ్యంలో ప్రశ్నించేందుకు వెళ్లిన తనను తన చెల్లిల్ని దుర్భాషలాడి పక్కకు నెట్టాడని, దీంతో తాను కిందపడిపోగా కాలికి గాయమైందని దివ్యదీపిక పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఏఎస్సై శివకుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతిభ చూపి .. క్రీడల్లో మెరిసి..

ముట్లూరు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: ముట్లూరు జడ్పీ స్కూల్ విద్యార్థిని బి.ప్రవళిక బాలికల త్రోబాల్ నేషనల్ ఛాంపియన్ షిప్-2025లో ప్రతిభ చూపింది. ఇటీవల గుజరాత్‌లో జరిగిన టోర్నీలో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించి సత్తా చాటిందని ఉపాధ్యాయులు తెలిపారు. గతంలోనూ ఆమె రెండుసార్లు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారని చెప్పారు. ప్రధానోపాధ్యాయిని జ్యోస్‌మేరి, పీఈటీ ఆర్.కుమారి తదితరులు ఆమెను అభినందించారు.

ప్రవళికను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: నాగులపాడు శ్రీనివాస ఉన్నత పాఠశాలకు చెందిన ఎం.వరుణ్ ప్రకాష్ (10వ తరగతి) నంబూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-17 జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలో పాల్గొని రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ శాంతకుమారి తెలిపారు. ఈ సందర్భంగా అతడిని ఉపాధ్యాయులు అభినందించారు.

వరుణ్ ప్రకాష్

తాడేపల్లి, న్యూస్‌టుడే: నూతక్కి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన దాసరి కీర్తన అండర్-17 విభాగంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు రాజీవ్‌రత్న శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. పెదకాకాని మండలం నంబూరులో జరిగిన అండర్-17 వాలీబాల్ పోటీల ఎంపికలో కీర్తన రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు దాసరి భాస్కర్ తదితరులు బాలికను అభినందించారు.

రాష్ట్రస్థాయి వ్యాసరచన, వక్తృత్వ పోటీలకు ఎంపిక

మంగళగిరి, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళగిరి సీకే బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం నియోజకవర్గస్థాయిలో జరిగిన పోటీల్లో బీఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలకు చెందిన పుట్ల కనకమ్మ, వీవర్స్‌కాలనీ మున్సిపల్ ఉన్నత పాఠశాలకు చెందిన చేబ్రోలు పవిత్ర సత్తా చాటి వ్యాసరచన, వక్తృత్వ పోటీలకు ఎంపికైనట్లు డిప్యూటీ డీఈవో శాంతకుమారి తెలిపారు. క్విజ్ పోటీల్లో ఆత్మకూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ప్రథమ బహుమతులు సాధించారు. ఎంఈవో బాబు, బీఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు విద్యార్థులను అభినందించారు.

వాహనం ఢీకొని తాపీమేస్త్రికి తీవ్ర గాయాలు

తాడికొండ, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర రక్తగాయాలైన ఘటన తాడికొండ మండలం రావెల గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు. . పొన్నెకల్లు గ్రామానికి చెందిన షేక్ మౌలాలి తాపీమేస్త్రిగా జీవనం సాగిస్తున్నారు. మౌలాలికి భార్య అనూష బేగం, ఇద్దరు మగపిల్లలు. రావెల గ్రామంలో పని ముగించుకుని అక్టోబర్ 27న రాత్రి ఇంటికి బయలుదేరాడు. గ్రామ శివారు పెట్రోల్ బంక్ సమీపంలో వెనుక నుంచి అతి వేగంతో గుర్తుతెలియని వాహనం ఢీకొంది. దీంతో మౌలాలి తలకు తీవ్ర రక్తగాయాలయ్యాయి. స్థానికుల సహాయంతో చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన వారిపై తగు చర్యల తీసుకోవాలని భార్య షేక్ అనూష బేగం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కూలి పనులకు వెళ్లి.. పాము కాటుకు బలి

తాడికొండ, న్యూస్‌టుడే: పాము కాటు వేసి వ్యవసాయ కూలి మృతి చెందిన ఘటన తాడికొండ మండలం బండారుపల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బండారుపల్లి గ్రామానికి చెందిన మరిపూడి రమేష్(42) వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తున్నారు. తోటి వ్యవసాయ కూలీలతో కలిసి శుక్రవారం యథావిధిగా పొలానికి వెళ్లారు. అక్కడ పని చేస్తుండగా ఎడమ కాలికి పాము కాటు వేసింది. చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. వైద్యులు పరీక్షలు చేసి మార్గం మధ్యంలోనే మృతి చెందాడని నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కౌలు రైతులను ఆదుకోవాలి

పెదనందిపాడు: కౌలు రైతులను ఆదుకునేందుకు నూతన కౌలు చట్టాన్ని తీసుకురావాలని కౌలు రైతు సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు రామారావు అన్నారు. స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం నవంబర్ 3న కలెక్టర్ కార్యాలయం ముందు జరగనున్న ధర్నాకు సంబంధించి కరపత్రాలను నాయకులతో కలసి ఆయన ఆవిష్కరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. నాయకులు వెంకటశివరావు, వెంకటేశ్వర్లు, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

కృష్ణయ్య

గ్రామీణ సీఐగా బాధ్యతల స్వీకరణ

పొన్నూరు, న్యూస్‌టుడే : పొన్నూరు గ్రామీణ సీఐగా పి.కృష్ణయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో గుంటూరు దిశ పోలీస్ స్టేషన్‌లో సీఐగా పని చేశారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న కోటేశ్వరరావును పోలీసు ఉన్నతాధికారులు వీఆర్‌కు పంపించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు.

తెనాలి

•తెనాలి •పొన్నూరు

విధులకు సకాలంలో రావాలి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే : పారిశుద్ధ్య విధులకు సకాలంలో వచ్చి పనులు పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు కోరారు. ఆయన శుక్రవారం 7, 8 డివిజన్లలో నిర్వహించిన కార్మికుల సమావేశంలో మాట్లాడారు. సమాచారం ఇవ్వకుండా, సకాలంలో విధులకు హాజరుకాకుండా ఇబ్బంది కలిగించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ. (క్వింటా)

అత్యధికం	2,000
అత్యల్పం	1,100
సగటు	1,400

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

ఘనంగా గంగానమ్మ వార్షికోత్సవం

శలపాడు(చేబ్రోలు): మండలంలోని శలపాడులో గంగానమ్మ తల్లి 13వ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు చేయగా విశేష అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

మంచుకొండల అలంకారంలో స్వామి

కార్తిక మాసం సందర్భంగా తెనాలి మండలం సంగంజాగర్లమూడిలోని శ్రీసంగమేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం మంచుకొండల సమాన ప్రత్యేక అలంకారంలో స్వామి వారు భక్తుల దర్శనం ఇచ్చారు. - న్యూస్‌టుడే, తెనాలి టౌన్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? పొన్నూరు పరిధిలోని 4వ వార్డులో రహదారిపై ఏర్పడిన గొయ్యి ప్రమాదకరంగా మారింది. దానికి మరమ్మతులు చేయండి. - షేక్ బాజీ, 4వ వార్డు

✓ గుంతకు మరమ్మతులు చేయించి వెంటనే చర్యలు తీసుకుంటాం. - షేక్ హసీనా, పురపాలక సంఘం సహాయ ఇంజినీరు

? పొన్నూరు పరిధి విద్యానగర్‌లోని మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. - పి.రాజాబాబు, విద్యానగర్

✓ వాటిని తొలగించే విధంగా చర్యలు తీసుకుంటాం. - శ్రీనివాసులు, ప్రజారోగ్యశాఖాధికారి

? తెనాలి- బుర్రిపాలెం రోడ్డులోని ఖాళీ స్థలంలో పిచ్చి చెట్లు పెరిగి వాటి కొమ్మలు పక్కనున్న వ్యాపార సంస్థల్లోకి వస్తున్నాయి. - స్థానికులు

✓ సంబంధిత స్థల యజమానికి నోటీసులు ఇచ్చి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - రామ అప్పలనాయుడు, తెనాలి మున్సిపల్ కమిషనర్

స్పందనకు వందనం

➡ 'మేమున్నాం... మీకు తోడుగా' శీర్షిక ఈనాడులో ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. పట్టణ పరిధిలోని 20వ వార్డులో పేరుకుపోయిన చెత్తను కార్మికులతో తీయించారు. ➡ జేబీసీ రహదారిలో పాడైపోయిన వీధి దీపానికి మరమ్మతులు చేయించారు. – న్యూస్‌టుడే, పొన్నూరు

➡ తెనాలి పట్టణ పరిధి ఐతానగర్‌లో చెట్ల కొమ్మలు ప్రమాదకరంగా ఉన్నాయని స్థానికులు గత నెల 30న 'ఈనాడు' మేమున్నాం..మీకు తోడుగా ద్వారా మున్సిపల్ అధికారులకు తెలిపారు. దీనిపై స్పందించిన వన విభాగ సిబ్బంది వాటిని తొలగించారు.

➡ తెనాలి పట్టణంలోని పలు ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా మున్సిపల్ అధికారులకు తెలిపారు. స్పందించిన ఇంజినీరింగ్ విభాగ సిబ్బంది వాటికి మరమ్మతులు చేయించారు.

➡ తెనాలి పట్టణ చినరావూరు తోటలో రోడ్డు పక్కన వ్యర్థాల గుట్టలు పేరుకున్నాయని స్థానికులు 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా అధికారులకు తెలిపారు. దీనిపై వారు స్పందించి పారిశుద్ధ్య కార్మికులతో వాటిని తీయించి శుభ్రం చేయించారు. సమస్య పరిష్కరించారు. - న్యూస్‌టుడే, తెనాలి టౌన్

దీపాలు వెలగవు.. చీకట్లు తొలగవు

పొన్నూరు, న్యూస్‌టుడే

మొంథా తుపాను ప్రభావంతో వీచిన ఈదురుగాలులకు పొన్నూరు మండల పరిధి మాచవరం, పచ్చలతాడిపర్రు, దండమూడి, ఆరెమండ, మామిళ్లపల్లి, బ్రాహ్మణ కోడూరు, ములుకుదురు, దండమూడి, మన్నవ తదితర ప్రాంతాల్లోని వీధి దీపాలు వెలగడం లేదు. ఈ నేపథ్యంలో రాత్రి సమయంలో రాకపోకలు నిర్వహించడానికి స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారుల్లో అక్కడక్కడ గుంతలు పడ్డాయి. చీకట్లో అవి కనిపించక పోవడంతో వాటిల్లో పాదచారులు పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఆయా ప్రాంతాల్లోని శివారు కాలనీల్లో విష సర్పాలు కూడా సంచరిస్తున్నాయి. ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

✦ భయాందోళనలో ప్రజలు

ములుకుదురు ప్రధాన రహదారిలో పరిస్థితి

ఫిర్యాదు చేసినా పట్టించుకోరు..

కొన్ని దీపాలు లేకపోవడంతో ఖాళీ డోములు కన్పిస్తున్నాయి. దీంతో ఆయా ప్రాంతాలు చీకటి మయంగా మారుతుందని స్థానికులు వాపోతున్నారు. ఈ సమస్యపై సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదంటున్నారు. ఇప్పటికే గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. రాత్రి అయితే చాలు బయటకు రావాలంటేనే భయాందోళనకు గురవుతున్నారు. పంచాయతీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఈ సమస్య తీవ్రంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధిదీపాలు మరమ్మతులు చేయించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

✦ ఈ విషయమై పొన్నూరు మండల విస్తరణ అధికారి వేముల శ్రీనివాసరావును 'న్యూస్‌టుడే' సంప్రదించగా ఇలా స్పందించారు. తుపాను ప్రభావంతో పాడైపోయిన వీధి దీపాలను బాగు చేయిస్తామన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు.

కౌన్సిల్ సమావేశం గందరగోళం

సభలో మాట్లాడుతున్న 19వ వార్డు కౌన్సిలర్ త్రిమూర్తి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే : తెనాలి పురపాలక సంఘ అత్యవసర సమావేశం గందరగోళంగా మారింది. శుక్రవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాధిక అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అజెండాలోని అంశాలు చదువుతుండగా అయిదేళ్లుగా తాను ఆ పని చేశాను చెప్పుకోవడానికి తన వార్డులో ఒక్క పని చేయలేదని 2వ వార్డు కౌన్సిలర్ అధికారులను అభ్యర్థించారు. తెలిపారు. ఈ నోటీసులను నిలిపే అధికారం తనకు లేదని కమిషనర్ రామఅప్పలనాయుడు బదులు ఇచ్చి తాగునీరు పునరుద్ధరిస్తామన్నారు. తుపాన్ నేపథ్యంలో పునరావాస కేంద్రాల ఏర్పాటు గురించి చెప్పలేదని 19వ వార్డు కౌన్సిలర్ దృష్టికి తెచ్చారు. తదుపరి పలు అంశాలపై చర్చించారు.

బాధితురాలికి ఆర్థిక సాయం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : స్థానిక నందులపేటలోని ఇంటిలో అగ్నిప్రమాదం జరిగి నష్టపోయిన నాగేంద్రమ్మను తెదేపా తెనాలి నియోజకవర్గ విద్యార్థి విభాగ అధ్యక్షుడు పుట్టి వెంకట్ శుక్రవారం పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు శ్రీధర్, పాలడుగు ప్రణీత్, శ్రీను, నవీన్, హనీత్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు రుణాలతో మహిళల ఆర్థికాభివృద్ధి

ప్రసంగిస్తున్న విజయలక్ష్మి, వేదికపై అధికారులు

పెదకాకాని, న్యూస్‌టుడే : బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుని డ్వాక్రా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని డీఆర్‌డీఏ పీడీ విజయలక్ష్మి తెలిపారు. పెదకాకాని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి, ఉన్నతి, లైవ్‌స్టాక్, ఐబీ, సోలార్, లైవ్లీ హుడ్ వంటి అంశాలపై చర్చించారు. కూటమి ప్రభుత్వం మహిళల ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో మొదటగా గ్రామంలో పచ్చళ్ల తయారీ ప్రాజెక్ట్ పెట్టబోతున్నట్లు వెల్లడించారు. ఇందులో ఎక్కువ మహిళలే పని చేస్తారని చెప్పారు. డీఆర్‌డీఏ ఏపీఎం కిరణ్, డీపీఎం బ్యాంకు లింకేజీ అధికారి కేశవ, ఐబీ శివ ప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

తెనాలి : ఏక్తా దివస్ కార్యక్రమంలో డీఎస్పీ, సీఐలు, సిబ్బంది

తెనాలి రైల్వే పోలీస్ స్టేషన్‌లో..

ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు తెనాలిలో జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏక్తా దివస్ ర్యాలీని ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ ప్రారంభించారు. రెక్టార్ శివరామ్‌ప్రసాద్, రిజిస్ట్రార్ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌యూ: విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆచార్య గంగాధర్

ఇందిరా గాంధీకి నివాళి

పెదకాకాని: విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పెదకాకాని, న్యూస్‌టుడే : దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పెదకాకాని సెంటర్‌లోని ఆమె విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జొన్నల వెంకటరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. బ్యాంకులను జాతీయం చేయడం, 20 సూత్రాల పథకాలు ప్రవేశ పెట్టి బడుగు, బలహీన వర్గాల గుండెల్లో ఇందిరా గాంధీ చిరస్థాయిగా నిలిచినట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే : కాంగ్రెస్ పార్టీ తెనాలి శాఖ ఆధ్వర్యంలో బోసు రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ సాంబశివుడు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

తెనాలిలో నివాళులర్పిస్తూ..

కార్మికుల హక్కుల సాధనకు నిరంతర పోరాటం

పొన్నూరు, న్యూస్‌టుడే : కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేయనున్నట్లు ఏఐటీయూసీ పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షుడు ఆరేటి రామారావు పేర్కొన్నారు. ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పొన్నూరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆయన జెండా ఆవిష్కరించారు. ఏడుకొండలు, రత్నబాబు, బాబు రావు తదితరులు పాల్గొన్నారు.

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే : ఏఐటీయూసీ ఆవిర్భావ సభలను పట్టణంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు సంఘం పతాకాలు ఆవిష్కరించారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గురుబ్రహ్మం మాట్లాడుతూ ఏఐటీయూసీ సుదీర్ఘ పోరాటాలు, పరిష్కారాల గురించి విశదీకరించారు.

నిర్వహణ అధ్వానం.. సమస్యలు అధికం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే

వంతెన గోడపై పెరుగుతున్న చెట్టు

తెనాలిలో కీలకమైన నాలుగు వరుసల రోడ్డు నిర్వహణ అధ్వానంగా తయారయ్యింది. దీన్ని పట్టించుకునే వారు లేకపోవడంతో గోడలపై పిచ్చి మొక్కలు మొలిచి అవి చెట్లుగా మారుతున్నాయి. వాటి వేర్లు లోపలకు చొచ్చుకుపోతున్న క్రమంలో గోడలు దెబ్బతినే ప్రమాదం ఉంది. కొన్ని చోట్ల కింది భాగం నుంచే ఉన్నాయి. తెనాలి బస్టాండ్ నుంచి పెదరావూరు రోడ్డు వరకు దాదాపు రెండు కిలోమీటర్ల మేర ఈ పరిస్థితి దాపురించింది. ప్రధానంగా కొత్త వంతెన నుంచి పెదరావూరు వరకు సమస్యలు అధికంగా కనిపిస్తున్నాయి. వంతెన మధ్య భాగం, ఫుట్‌పాత్‌ల వెంబడి కూడా పిచ్చిమొక్కలు పెరుగుతున్నాయి. రహదారికి ఇరువైపులా ఇసుక మేట వేయడంతో వాహనాలు జారుతున్నాయి. కనీసం వారానికి ఒకసారి అయిన వంతెనపై పారిశుద్ధ్య పనులు చేపట్టినా ఇంతటి పరిస్థితి ఉండదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

కొత్త పైపులతో లీకేజీలకు అడ్డుకట్ట

వెనిగండ్ల (పెదకాకాని), న్యూస్‌టుడే : మండలంలోని వెనిగండ్ల గ్రామంలో స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు పంచాయతీ అధికారులు కృషి చేస్తున్నారు. గ్రామంలోని తాగునీటి పైపుల లీకేజీల కారణంగా మంచినీటి సరఫరాకు అంతరాయం కలగడంతో పాటు కలుషిత నీరు చేరుతోంది. దీన్ని అధిగమించేందుకు లీకేజీ ప్రాంతాలను గుర్తించారు. తొలుత ఎస్టీ కాలనీలో లీకులు ఉన్న పైపులను తొలగించి కొత్తవి వేస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ప్రారంభించిన పనులు శుక్రవారం సాయంత్రంతో ముగిశాయి. దీంతో గ్రామంలో నీటి సరఫరాకు అడ్డంకులు తొలగాయని, ఇదంతా బోర్డు సభ్యుల సహకారంతో జరిగినట్లు పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో తరచూ మరమ్మతులకు గురవుతున్న పైపులను తొలగించి కొత్తవి వేయనున్నట్లు తెలిపారు.

పనులు పరిశీలిస్తున్న వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి

గుంతలు.. ఎప్పుడు తీరేనో చింతలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే

ఆంధ్రాప్యారిస్ తెనాలిలోని రోడ్లపై గుంతల చింతలు కొనసాగుతున్నాయి. వీధులతో పాటు రద్దీ ప్రాంతాల్లో సమస్యలు వెన్నాడుతున్నాయి. వర్షాలు పడినప్పుడు వాటిల్లో నీరు చేరి గుంతలు కనిపించక ప్రమాదాలు చోటు చేసుకుని ప్రజలు గాయాలపాలవుతున్నారు. బుర్రిపాలెం రోడ్డులోని రైతుబజార్ ఎదురు డివైడర్ చెంతనే భారీ గుంత వల్ల వాహనాలు అదుపు తప్పుతున్నాయి. దీంతో స్థానికులు తమ వంతు ప్రయత్నంగా దానిలో ఒక కర్ర పాతి, దానికి ఎర్ర వస్త్రం కట్టారు. అనేక ప్రాంతాల్లో ఇలాంటి దృశ్యాలే కనిపిస్తున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

రైతు బజార్ ఎదురుగా పడిన గొయ్యి

'వైద్య కళాశాలల ప్రైవేటీకరణతో వైద్య విద్య దూరం'

అభివాదం చేస్తున్న నలరాజు, నాసర్

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే : రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం చేస్తామని ఏఐఎస్ఎఫ్ నాయకులు పేర్కొన్నారు. తెనాలిలో శుక్రవారం నిర్వహించిన బహిరంగ సభలో వీరు మాట్లాడారు. ఎన్నికల సమయంలో మంత్రి లోకేశ్ ఇచ్చిన హామీలు మరిచారని విమర్శించారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణతో పేదలు వైద్య విద్యకు శాశ్వతంగా దూరమవుతారని ఆందోళన చెందారు. సంఘ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వలరాజు, నాసర్ తదితరులు పాల్గొన్నారు.

సేవలు అభినందనీయం

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే : టౌన్ ప్లానింగ్ విభాగంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ తుమ్మల శివన్నారాయణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సర్వీసులో విశేషమైన సేవలందించారని పలువురు అధికారులు కొనియాడారు. ఆయన ఉద్యోగ విరమణ సందర్భంగా శుక్రవారం రాత్రి తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు సభలో వీరు మాట్లాడారు. అనంతరం పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పీవో సుబ్బారెడ్డి, సీఆర్‌డీఏ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ వెంకటసుబ్బయ్య, ఏపీసీఆర్డీఏ జేడీ దివ్యలత, గుంటూరు టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఆర్డీ మధుకుమార్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ జె.రామ అప్పలనాయుడు తదితరులు శివన్నారాయణ దంపతులను సత్కరించారు.

కార్యక్రమంలో వెంకటసుబ్బయ్య, రాధిక, రామ అప్పలనాయుడు

పోటీల్లో గెలుపోటములు సహజం

కొల్లిపర, న్యూస్‌టుడే : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించామని ఎంఈవో ఝాన్సీలత తెలిపారు. కొల్లిపర జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో ఆరు స్కూల్స్ విద్యార్థులు పాల్గొన్నారని చెప్పారు. వ్యాసరచనలో ఎస్.భార్గవి, జె.వర్షిణి, వై.యోగశ్రీ, వక్తృత్వంలో కె.అనూష, ఎ.యోగదీపిక, వి.యశ్వంత్ విజేతలుగా నిలిచారన్నారు. న్యాయ నిర్ణేతలుగా ఎ.డేవిడ్‌సన్, డి.సాంబశివరావు, సీహెచ్.శివకుమార్, లీలానందకుమార్ వ్యవహరించారన్నారు.

విజేతలతో ఎంఈవో, ఉపాధ్యాయులు

నివారణ చర్యలతో మిర్చి సంరక్షణ

మిర్చి పంటను పరిశీలిస్తున్న సీవీ రమణ తదితరులు

పెదకాకాని, న్యూస్‌టుడే : మొంథా తుపానుతో దెబ్బతిన్న మిర్చి పంటను నివారణ చర్యలతో సంరక్షించ వచ్చని గుంటూరు ఉద్యాన పరిశోధన కేంద్రం అధిపతి సీవీ రమణ తెలిపారు. పెదకాకానిలోని మిర్చి పొలాలను జిల్లా వ్యవసాయ అధికారి ఐత నాగేశ్వరరావుతో కలిసి ఆయన పరిశీలించి కొన్ని సూచనలు చేశారు. మండలంలో 900 ఎకరాల్లో మిరప దెబ్బతిన్నట్లు గుర్తించారు. ఏదైనా సమస్యలు ఉంటే ఉద్యాన పరిశోధనా కేంద్రాన్ని సంప్రదించాలని చెప్పారు. కార్యక్రమంలో ఏవో రమణ కుమార్, తెదేపా రైతు విభాగం నాయకుడు పెండ్యాల శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

కొల్లిపర, న్యూస్‌టుడే : పంట నష్టం నమోదు ప్రక్రియ తుది దశకు చేరుకుందని ఉద్యాన శాఖ అధికారిణి శ్రీనిధ్య తెలిపారు. మండల పరిధిలో అత్యధికంగా అరటికి నష్టం వాటిల్లిందని చెప్పారు. ప్రాథమిక అంచనా మేరకు 309 హెక్టార్లలో అరటి సాగు చేపట్టిన 525 మందికి నష్టం జరిగిందన్నారు.

బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం

పొన్నూరు, న్యూస్‌టుడే : తుపాను బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని పొన్నూరు వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ అధ్యక్షుడు మదాల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నండూరు, ఉప్పరపాలెం, చినఇటికంపాడు, ములుకుదురు, ఆరెమండ, మామిళ్లపల్లి తదితర గ్రామాల్లో తుపాను బాధితులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.

వక్ఫ్ ఆస్తులను ఉమీద్‌లో నమోదు చేసుకోండి

పెదకాకాని, న్యూస్‌టుడే : జిల్లాలో వక్ఫ్ బోర్డు పరిధిలోకి వచ్చే ఆస్తులను ఉమీద్‌లో ఆన్‌లైన్ చేసుకోవాలని గుంటూరు జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ ఖాజా మస్తాన్ తెలిపారు. శుక్రవారం పెదకాకాని బాజిబాబా దర్గాలోని వక్ఫ్ బోర్డు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని దర్గాలు, మసీదులు, వాటికి చెందిన భూముల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం 'ఉమీద్' అనే పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. తాజాగా రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ ఆదేశాలతో ఈ పోర్టల్‌లో వక్ఫ్ బోర్డు పరిధిలోకి వచ్చే ఆస్తులను నమోదు చేయాలని ఆదేశించారు. ప్రార్థనా మందిరాలు, స్థలాలు, పొలాలకు చెందిన హక్కు, సర్వే పత్రాలు తీసుకొని నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియ డిసెంబర్ 5వ తేదీలోగా పూర్తి చేయాలని కోరారు. ఎవరికైనా సందేహం ఉంటే 73311 57344 నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు.

అంగన్‌వాడీలకు కనీస వేతనం ఇవ్వాలి

అంగన్‌వాడీ కార్యకర్తలతో మాట్లాడుతున్న శివాజీ

ఉప్పలపాడు(పెదకాకాని), న్యూస్‌టుడే : అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఉప్పలపాడులో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల సమస్యలపై ఆయన సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అంగన్‌వాడీలకు ఏకరూప దుస్తులు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, వేసవి సెలవులు, తల్లికి వందనం వంటివి అమలు చేయాలని కోరారు. హెల్పర్లకు నెలకు రూ.7 వేలు ఇస్తూ ఆన్‌లైన్‌లో మాత్రం రూ.12 వేలు చూపించడం దేనికి నిదర్శనమని ప్రశ్నించారు. కొన్ని గ్రామాల్లో రాజకీయ నాయకులు అంగన్‌వాడీలను వేధిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆయా సమస్యలను పరిష్కరించాలి.

వినుకొండలో వృద్ధురాలి మృతి

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద బల్లపై ఓ వృద్ధురాలు మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బల్లపై పడుకున్న వృద్ధురాలు మృతి చెందినట్లు స్థానికులు సమాచారం ఇవ్వగా వెళ్లి పరిశీలించారు. ఆమె వద్ద ఉన్న ఆధార్‌కార్డు ఆధారంగా గంధం రాహేలమ్మ (64) పెదకాకాని, గుంటూరు జిల్లా వాసిగా గుర్తించామన్నారు. ఆమె ఆచూకీ తెలిసిన వారు పట్టణ పోలీసులను సంప్రదించవచ్చని తెలిపారు.

బాలిక అదృశ్యంపై ఫిర్యాదు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : బాలిక అదృశ్యంపై ఫిర్యాదు అందిందని తెనాలి త్రీ టౌన్ పోలీసులు శుక్రవారం తెలిపారు. మంగళగిరికి చెందిన 16 ఏళ్ల బాలిక తెనాలిలోని ఓ కళాశాలలో ఇంటర్ చదువుతూ వసతిగృహంలో ఉంటున్నారు. తుపాన్ సెలవుల నేపథ్యంలో విద్యార్థినులు వారి గ్రామాలకు వెళ్లారు. ఈ క్రమంలో ఆ బాలిక కూడా అక్కడికి వచ్చిన మహిళ వెంట వెళ్లిపోయారు. కాగా గురువారం కళాశాల పర్యవేక్షకులు మీ కుమార్తె కళాశాలకు రాలేదని కుటుంబీలకు ఫోన్ చేసి అడిగారు. వసతి గృహంలోనే ఉండాలి కదా? మేము తీసుకురాలేదని వారు సమాధానమిచ్చారు. దాంతో సీసీ కెమెరాలను పరిశీలించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : విద్యార్థి అదృశ్యంపై ఫిర్యాదు అందిందని తెనాలి రెండో పట్టణ పోలీసులు శుక్రవారం తెలిపారు. ఫిరంగిపురానికి చెందిన 19 ఏళ్ల వీరాస్వామి చింతలపూడి కళాశాలలో ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతూ తెనాలి ఐతానగర్‌లోని బంధువుల ఇంటి వద్ద ఉంటున్నాడు. తెనాలి బోస్‌రోడ్డులోని శిక్షణ కేంద్రంలో కంప్యూటర్ కోర్సులు కూడా నేర్చుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో అతను ఒక యువతితో సన్నిహితంగా మాట్లాడుతున్నాడని సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు అతడిని మందలించారు. దాంతో మనస్తాపం చెందిన వీరాస్వామి గురువారం సాయంత్రం తన తల్లికి ఫోన్ చేసి మాట్లాడి స్విచ్ఛాఫ్ చేశాడు. శుక్రవారం సాయంత్రం వరకు అతను తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఉద్యోగం ఇప్పిస్తానని మోసం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే : ఉద్యోగం ఇప్పిస్తానని నగదు తీసుకుని మోసం చేసినట్లు ఫిర్యాదు అందిందని రెండో పట్టణ పోలీసులు శుక్రవారం తెలిపారు. పట్టణంలోని ఐతానగర్‌కు చెందిన ప్రవీణ్ కుమార్ ఆటో చోదకుడు. ఈ నేపథ్యంలో రైల్వే ట్రాక్‌మెన్ అంటూ మరియదాసు అనే వ్యక్తి అతనికి పరిచయమయ్యారు. ఆయన ప్రవీణ్ కుమార్‌కు రైల్వే ట్రాక్‌మెన్‌గా ఉద్యోగం ఇప్పిస్తానని, అందుకు రూ.1.70 లక్షలు చెల్లించాలని చెప్పడంతో గతేడాది ఏప్రిల్‌లో ఆ మొత్తం చెల్లించారు. ఆనాటి నుంచి నేటి వరకు ఉద్యోగం ఊసే లేక పోవడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.



(c) eenadu

గుంటూరు పశ్చిమ

జీజీహెచ్ జనరల్ సర్జరీ హెచ్‌వోడీగా శ్రీనివాసరావు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: గుంటూరు సర్వజనాసుపత్రి జనరల్ సర్జరీ విభాగం అధిపతిగా ఆచార్య కట్టా శ్రీనివాసరావును నియమిస్తూ గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపల్ సుందరాచారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. క్లిష్టమైన శస్త్రచికిత్సలను విజయవంతం చేయడంలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. బోధనా నిపుణుడిగా పేరుంది. ఇప్పటి వరకు హెచ్‌వోడీగా ఉన్న కిరణ్‌కుమార్ ఉద్యోగ విరమణ చేయడంతో ఈ నియామకం అవసరమైంది.

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): టమాట 50, వంగ 42, బెండ 38, పచ్చిమిర్చి 24, కాకర 40, బీర 44, క్యాబేజి 27, క్యారెట్ 69, దొండ 38, బంగాళదుంప 32, ఉల్లిపాయలు 22, గోరుచిక్కుళ్లు 42, దోస 22, సొర 30, పొట్ల 30, అరటికాయ 7, పెద్దచిక్కుళ్లు 66, చామదుంప 24, మునగ 10, బీట్‌రూట్ 48, కీరదోసకాయ 29, బీన్స్ 72, క్యాప్సికమ్ 68 కొత్తిమీర 30, ఆకుకూరలు 15, నిమ్మకాయలు 28, అల్లం 80, వెల్లుల్లి 110.

- **న్యూస్‌టుడే, పట్టాభిపురం**

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80086 22566, 97042 53525, 80085 74897

? ఆకులవారితోటలో సైడ్ కాలువలు వ్యర్థాలతో పూడుకుపోవడంతో మురుగు ముందుకు కదలడంలేదు. **-స్థానికులు**

✔ పారిశుద్ధ్య సిబ్బందితో కాలువలను పూడిక తీయించే చర్యలు తీసుకుంటాం. **- అంగడి వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

వ్యర్థాల తొలగింపు: బ్రాడీపేటలో రహదారి వెంబడి చెత్తతో కూడిన వ్యర్థాలు ఎక్కువగా ఉండడంతో దోమలు వ్యాపిస్తున్నాయి. సమస్యను 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా జీఎంసీ శానిటరీ సూపర్‌వైజర్ ఎన్‌వీఎస్ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లాం. ఆయన స్పందించి పారిశుద్ధ్య సిబ్బందితో వ్యర్థాలు తొలగించేలా చర్యలు తీసుకున్నారు. **-న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం**

స్పందనకు వందనం

రైతుబజారులో రాయితీపై కందిపప్పు, బియ్యం విక్రయం

పట్నంబజారు, న్యూస్‌టుడే: బస్టాండు సెంటర్లోని ఎన్టీఆర్ రైతుబజారులో రాయితీ ధరలపై కందిపప్పు, బియ్యం విక్రయిస్తామని ఎస్టేట్ ఆఫీసర్ స్వప్న తెలిపారు. ఇక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటరులో కిలో కందిపప్పు రూ.110కు, కిసాన్ రకం బియ్యం కిలో రూ.47కు, కర్నూలు సోనా రకం బియ్యం కిలో రూ.46కు కొనుగోలు చేయవచ్చని తెలిపారు.

ఈదేస్తారు ఎంత దూరమైనా..!

జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ

నవభారత్‌నగర్, న్యూస్‌టుడే: చిన్నారులను ఇష్టమైన రంగంలో ప్రోత్సహిస్తే విజయాలు సొంతం చేసుకొని నలుగురిలో ప్రత్యేకంగా నిలుస్తారనడంలో సందేహం లేదు. నగరానికి చెందిన మేదరమెట్ల రచన, జరుబుల రుషి ఆ కోవలోకే వస్తారు. తల్లిదండ్రులు ప్రోత్సాహంతో అథ్లెటిక్స్‌లో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించి అందరి మన్ననలు అందుకుంటున్నారు. ఈత, పరుగు ప్రధానంగా సాగే బయాథ్లాన్ పోటీల్లో అదరగొడుతున్నారు. జాతీయ స్థాయిలో సత్తా చాటడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆ విద్యార్థుల గురించి తెలుసుకుందాం.

తొలిసారి జాతీయ స్థాయిలో..- మేదరమెట్ల రచన, శ్రీరామ్‌నగర్, ఇన్నర్‌రింగ్ రోడ్డు

నెక్స్ట్‌జెన్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న రచనకి చిన్నప్పటి నుంచి రన్నింగ్, స్విమ్మింగ్, సైక్లింగ్ అంటే ఆసక్తి ఎక్కువ. ఎనిమిదేళ్ల వయసు నుంచే ప్రతి ఆదివారం కృష్ణానది కరకట్టపై 5 కిలోమీటర్లు రన్నింగ్ చేసి కృష్ణానదిలో ఆక్వాడెవిల్స్ పాయింట్ నుంచి భవానీద్వీపం వరకు స్విమ్మింగ్ చేసి తిరిగి వచ్చేది. ఈ అలవాటు కొవిడ్ సమయంలో వచ్చింది. పలు ఈత పోటీల్లో రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతులు సొంతం చేసుకుంది. జాతీయ స్థాయి పోటీల్లో పతకానికి దూరంగా నిలిచినా పట్టు విడవకుండా సాధన చేసింది. ఈ ఏడాది కాకినాడలో జరిగిన రాష్ట్ర స్థాయి బయాథ్లే (స్విమ్మింగ్-రన్నింగ్-స్విమ్మింగ్) పోటీల్లో భాగంగా అండర్-15 విభాగంలో రెండో బహుమతి గెలుచుకొంది. ఇండోర్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో కాంస్య పతకం గెలుచుకుంది. తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల శిక్షణతో జాతీయ స్థాయిలో బంగారు పతకాల సాధనే లక్ష్యమని చెబుతోంది.

తండ్రి వద్దే శిక్షణ: - జరుబుల రుషి, అరండల్‌పేట

రుషి అరండల్‌పేటలో కెనడీ నెక్స్ట్‌జెన్ పాఠశాలలో 2వ తరగతి చదువుతున్నాడు. తండ్రి రాము స్ఫూర్తితో ఆక్వా డెవిల్స్ స్విమ్మింగ్ పోటీల్లో ఈ ఏడాది అండర్-9 విభాగంలో కనకదుర్గ ఘాట్ నుంచి లోటల్ హోటల్ వరకు నాలుగుసార్లు 6 కిలోమీటర్ల దూరాన్ని ఈది ప్రశంసలు అందుకున్నాడు. రోజూ ఉదయం ఈత, రన్నింగ్‌లో తండ్రి వద్ద శిక్షణ పొందుతున్నాడు. ఆత్రేయపురంలో జరిగిన రాష్ట్ర స్థాయి ఈత పోటీల్లో ఒక కిలోమీటర్ దూరాన్ని పూర్తి చేశాడు. సెప్టెంబరులో కాకినాడలో అండర్-9 విభాగంలో రాష్ట్ర స్థాయి బయాథ్లే పోటీల్లో తృతీయ స్థానం సాధించి ఇండోర్‌లో జరిగిన జాతీయ పోటీల్లో పాల్గొన్నాడు. ఈతలో జాతీయ స్థాయిలో పతకం సాధించడమే లక్ష్యమంటున్నాడు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని కలెక్టరు ఎ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. గుంటూరులోని కలెక్టర్ కార్యాలయంలో నగరపాలకసంస్థ, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, సంక్షేమ శాఖల జిల్లా అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించాలని తెలిపారు. శంకర్ విలాస్ ఆర్వోబీ పనులు, మానస సరోవరం ఉద్యానవనం, గోరంట్ల తాగునీటి పథకం, నాగ్ల ఆడిటోరియం, నల్లపాడు చెరువు, అంబేడ్కర్ భవన్ నిర్మాణం, పీవీకే నాయుడు మార్కెట్, యూజీడీ, ఇన్నర్ రింగ్ రోడ్డు మూడో దశ, సంక్షేమ వసతి గృహాల నవీకరణ పనులపై సమీక్షించారు. జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ మానస సరోవరం అభివృద్ధికి డీపీఆర్ తయారీకి కన్సల్టెంటుగా టిడ్కోను నియమించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. నగరంలో చేపట్టిన పనుల ప్రగతిని వివరించారు. సమావేశంలో ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ శ్రీనివాసమూర్తి, జీఎంసీ ఎస్‌ఈ సుందరరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రహదారులు బాగు చేయరూ..!

సరస్వతి కాలనీ రోడ్డుపై గుంతలో నిలిచిన వర్షపు నీరు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: గుంటూరు నగరపాలక సంస్థలో విలీనమైన రెడ్డిపాలెం గ్రామంలోని కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. బాలాజీనగర్, సరస్వతికాలనీల ప్రధాన రహదారులు ఇప్పటికీ మట్టి రోడ్లు కావడంతో ఎప్పుడూ గుంతలతోనే ఉంటున్నాయి. మొంథా తుపాను ప్రభావంతో మూడు రోజులు వర్షాలు కురవడంతో ఆ రెండు కాలనీల రోడ్లు జలమయం అయ్యాయి. వర్షాలు తగ్గినా గుంతల్లో నీరు అలాగే ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. స్థానికులు సైతం నడిచి వెళ్లేందుకు వీల్లేని పరిస్థితి నెలకొంది. ✤ గోరంట్ల ప్రభుత్వ జ్వరాల ఆసుపత్రి నుంచి ఇన్నర్ రింగ్ రోడ్డు వైపు వెళ్లేవారు వాహనాల్లో బాలాజీనగర్ మీదుగా వస్తున్నారు. రోడ్డు అధ్వానంగా తయారవడంతో వాహనాలు పాడవుతున్నాయని వాపోతున్నారు. స్థానికంగా నివాసం ఉంటున్న జనాలు దోమలు, ఈగలు, క్రిమికీటకాల బెడద ఎక్కువగా ఉంటున్నాయి. విలీన గ్రామంలోని కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

మైనార్టీల ఫైనాన్స్ కార్పొరేషన్ ఈడీగా ఫైజుద్దీన్

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లా మైనార్టీల ఫైనాన్స్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా షేక్ ఫైజుద్దీన్ బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టరు ఎ.తమీమ్ అన్సారియాను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన ఇప్పటి వరకు జిల్లాపరిషత్తు కార్యాలయంలో డిప్యుటేషన్‌పై ఏవోగా పని చేశారు.

కలెక్టరు తమీమ్ అన్సారియాకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఫైజుద్దీన్

విద్యార్థులకు క్రీడలు ఎంతో అవసరం

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లోనూ రాణించాలని నారాయణ విద్యా సంస్థల డీజీఎం చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఇటీవల కోటప్పకొండలో జరిగిన జిల్లా స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన ఇంటర్ విద్యార్థిని వలపర్ల ప్రవల్లిక రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ప్రతిభ కనబర్చిన ప్రవల్లికను శుక్రవారం అభినందించారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. ఉన్నత చదువుల్లో క్రీడాకారులకు క్రీడా కోటాలో సీట్లు కేటాయింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో డీన్ కోటేశ్వరరావు, ఏజీఎం రామారావు, ప్రిన్సిపల్ జానీ తదితరులు పాల్గొన్నారు.

ప్రవల్లికను అభినందిస్తున్న డీజీఎం చంద్రశేఖర్

నవభారత నిర్మాత వల్లభ్‌భాయ్ పటేల్

ప్రతిజ్ఞ చేస్తున్న మంత్రి సత్యకుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నవభారత నిర్మాణంలో వల్లభ్‌భాయ్ పటేల్ విశేష కృషి చేశారని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద జాతీయ సమైక్యత ర్యాలీని ఆయన ప్రారంభించారు. ర్యాలీ ప్రధాన వీధుల మీదుగా ప్రభుత్వ మహిళా కళాశాలకు చేరింది. కళాశాలలో మైభారత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పటేల్ జయంతి నిర్వహించారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ పటేల్ లేని మహానేతగా చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఆయన పోరాటం, ధైర్యం నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ధైర్యసాహసాలు నిండిన నాయకత్వంతో దేశ ఐక్యతకు చిహ్నంగా నిలిచారన్నారు. ఎమ్మెల్సీ నసీర్ మాట్లాడుతూ రైతులు, కార్మికులు, ప్రజల హక్కుల కోసం పోరాడిన గురు చేశారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ పటేల్ క్రమశిక్షణ, న్యాయం, ప్రజాస్వామ్య విలువలకు ప్రాధాన్యం ఇచ్చారన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. మేయర్ కోవెలమూడి రవీంద్ర, డిప్యూటీ మేయర్ సజీల, కమిషనర్ శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్‌వో ఖాజావలి, భాజపా నాయకులు నాగోతు రమేష్‌నాయుడు, బిట్రా శివన్నారాయణ, వల్లూరు జయప్రకాష్‌నారాయణ, పొగాకు బోర్డు ఛైర్మన్

నిర్మాణం పూర్తయినా ఉపయోగపడేనా..?

ఇష్టానుసారం వంపులు తిప్పుతూ కాలువల పనులు

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: నగరంలో అభివృద్ధి పనులు నాణ్యత, ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులు ఆదేశాలు ఇస్తున్నా.. ఏ ఒక్కరూ పాటిస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ లోపంతో పనులు నాసిరకంగా జరుగుతున్నాయి. మారుతీనగర్ నాలుగో లైన్‌లో నిర్మిస్తున్న కాలువలు వంపులు తిప్పుతూ నిర్మిస్తుండడమే దీనికి నిదర్శనం. ఈ నిర్మాణాలు పూర్తయ్యాక ఏ మేరకు ఉపయోగపడతాయో తెలియడంలేదని స్థానికులు పేర్కొంటున్నారు. రూ.లక్షలు వెచ్చించి చేపట్టిన పనులపై అధికారులు పర్యవేక్షణ పక్కాగా ఉండి.. ప్రమాణాలు పాటిస్తేనే ఉపయోగకరంగా ఉంటుంది. కాలువల నిర్మాణాలు ప్రమాణాల మేరకు చేస్తేనే మురుగు, వరదనీటి పారుదల సక్రమంగా ఉంటుందని, లేకపోతే సమస్యలు వచ్చే అవకాశముందంటున్నారు.

మారుతీనగర్ నాలుగో లైన్‌లో అడ్డదిడ్డంగా నిర్మిస్తున్న కాలువ

నేటి నుంచి బిలియర్డ్స్ పోటీలు

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: ఎక్సెల్ సన్స్ క్లబ్‌లో రాష్ట్ర బిలియర్డ్స్, స్నూకర్ ర్యాంకింగ్ పోటీలు తొమ్మిదో రోజు శుక్రవారం హోరాహోరీగా సాగాయి. ఎక్సెల్ క్లబ్‌కు చెందిన క్రీడాకారుడు శంకర్రావు ప్రత్యర్థులపై ఆధిక్యం కనబర్చి ముందంజలో ఉన్నారు. శంకర్రావు 3-0 స్కోర్‌తో అనిరుధ్‌పై, నాగరాజ్ 3-0 స్కోర్‌తో గోవిందరాజుపై, అనంత్ 3-1 స్కోర్‌తో ప్రవీణ్‌పై విజయం సాధించారు. శనివారం నుంచి బిలియర్డ్స్ విభాగంలో పోటీలు ప్రారంభమవుతాయని టోర్నమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి పులిపర్తి వెంకటేశ్వరరావు తెలిపారు.

స్నూకర్ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారుడు

దేశ సమగ్రతను కాపాడిన పటేల్

మాట్లాడుతున్న లక్ష్మణరెడ్డి

ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో..

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: దేశ సమగ్రతను, ఐక్యతను కాపాడిన సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చిరస్మరణీయులని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అన్నారు. వల్లభ్‌భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని కాసు శాయమ్మ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు కోట శ్రీనివాసరావు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు షేక్ జిలాని ప్రసంగించారు.

✤ ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవన్ లాంలో పటేల్ చిత్రపటానికి వీసీ ఆర్.శారద జయలక్ష్మీదేవి పూలమాల వేసి నివాళులర్పించారు. ✤ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

✤ జిల్లా పోలీసు కార్యాలయంలో జాతీయ ఐక్యతా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎస్పీ వకుల్ జిందాల్, ఏఎస్పీలు, డీఎస్పీలు సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పోలీసు కార్యాలయం నుంచి ఐక్యతా పరుగును ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు.

జిల్లాపరిషత్తు: సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌కు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో గుంటూరు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు నివాళులర్పించారు. కళాశాలలో పటేల్ చిత్ర పటానికి సీబీసీ సహాయ సంచాలకుడు ఆర్.రమేష్‌చంద్ర పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థినులు రంగులతో పటేల్ చిత్రాన్ని ఆవిష్కరించారు. నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వేమూరి వసుంధర, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంగ్రూ వీసీ శారద జయలక్ష్మీదేవి, విభాగాల అధిపతుల ప్రతిజ్ఞ

చిరస్థాయిలో నిలిచేలా సేవలందించారు

నాగరాజును సత్కరిస్తున్న జీఎస్టీ కమిషనర్ సుజిత్ మల్లిక్

పట్నంబజారు, న్యూస్‌టుడే: కస్టమ్స్ సెంట్రల్ ఎక్సైజ్ జీఎస్టీ శాఖలో ఐఆర్ఎస్ అధికారిగా నాగరాజు అందించిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని సెంట్రల్ జీఎస్టీ కమిషనర్ సుజిత్ మల్లిక్ చెప్పారు. పలకలూరురోడ్డులోని గుంటూరు క్లబ్‌లో శుక్రవారం జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ ఎం.నాగరాజు పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విశ్రాంత జీఎస్టీ చీఫ్ కమిషనర్ సి.పి.రావు అధ్యక్షత వహించారు. మల్లిక్ మాట్లాడుతూ నాగరాజు ఉద్యోగ సంఘ నేతగా ఉద్యోగుల సంక్షేమానికి సేవలు అందించారన్నారు. ఉద్యోగ విరమణ కాలంలో విశ్రాంతికే పరిమితం కాకుండా శాఖ అభివృద్ధికి సూచనలు ఇవ్వాలని కోరారు. సి.పి.రావు మాట్లాడుతూ విధి నిర్వహణలో దక్షత, సమర్థత, విశ్వసనీయత కలిగిన అధికారిగా నాగరాజు గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. జీఎస్టీ అడిషనల్ కమిషనర్ బి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నాగరాజు సేవలు ఉద్యోగులందరికి ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో జీఎస్టీ జాయింట్ కమిషనర్ దేవకుమార్, మాజీ ఎమ్మెల్సీ పి.రవీంద్రబాబు, గాదె శ్రీనివాసరెడ్డి, యుగంధర్‌కుమార్, గుమ్మడి సీతారామయ్యచౌదరి, నగేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మానవతా దృక్పథంతో నష్టం అంచనా వేయాలి

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతులకు సంబంధించి నివేదికలు తయారు చేసేటపుడు మానవతా దృక్పథంతో నష్టం అంచనా వేయాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. గుంటూరులోని జిల్లాపరిషత్తు సమావేశ మందిరంలో ప్రత్తిపాడు నియోజకవర్గంలో తుపాను నష్టంపై అధికారులతో సమీక్షా సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తుపాను ప్రభావంతో జరిగిన నష్టానికి సంబంధించి నివేదికలు వెంటనే అందజేయాలని ఆదేశించారు. నియోజకవర్గంలో సుమారు 20 వేల ఎకరాల్లో నష్టం వాటిల్లిందన్నారు. పాడైన రహదారులను రూ.కోటితో అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి తుపాను వల్ల ఎక్కువ నష్టం వాటిల్లకుండా చూశారన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసేలా చూడడంతో క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజలకు ధైర్యం కలిగించడంతో పాటు ఆపదలో ఉన్నవారిని పునరావాస కేంద్రాలకు తరలించినట్లు వివరించారు. అధికారులు, ఉద్యోగులు బాగా పని చేశారని అభినందించారు. సమావేశంలో జిల్లాపరిషత్తు సీఈవో, నియోజకవర్గ ప్రత్యేక అధికారి వి.జ్యోతిబసు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కొర్రపాటి నాగేశ్వరరావు, మండలాల ప్రత్యేక అధికారులు, మండలాల అధికారులు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు

Union Bank of India

గోరంట్ల బ్రాంచి-06961
డి.నెం.11-42, వెంకటేశ్వరస్వామి గుడి ఎదురు, అమరావతి ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరంట్ల, గుంటూరు, ఫోన్: 0863-2235001.

బంగారు నగల వేలము నోటీసు

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపినను దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించియుండలేదు మరియు ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున, సదరు బంగారునగలు డి.14-11-2025, శుక్రవారం సాయంత్రం 4.00 గం||లకు మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమకట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు డి.14-11-2025 మధ్యాహ్నం 2.00 గం||లలోపు తమ గుర్తింపుకార్డును చూపి రూ.5,000/-లు ధరావత్తుగా చెల్లించవలయును.ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా కూడా బకాయిలు రద్దుకాని యెడల మిగిలిన బకాయి మరియు ఇతర ఖర్చుల కొరకు వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించినయెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	మొత్తం తూకం గ్రాముల్లో
069616540001878	కొప్పరపు కోటేశ్వరరావు, తండ్రి: వెంకటేశ్వర్లు, డి.నెం.7-238, రైస్‌మిల్ బజారు, గోరంట్ల, గుంటూరు జిల్లా.	12

తేది: 31-10-2025, ప్రదేశం: గుంటూరు   సం/- అధీకృత అధికారి,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,గోరంట్ల బ్రాంచి, గుంటూరు.

మహా మనీషికి ఆత్మీయ నివాళి

LIC ఏజంట్ల పట్ల అంకితభావంతో లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, డివిజన్, జోనల్, ఆల్ ఇండియా స్థాయిలో విశేష సేవలందించిన పోరాట స్ఫూర్తి ప్రదాత, మార్గదర్శకులు, గురుతుల్యులు,

కీ.శే.బొప్పూడి స్టాలిన్ బాబు గారు
జననం: 19-03-1943 మరణం: 24-10-2025
CAB-706 GUNTUR

స్వర్గీయ శ్రీ బొప్పూడి స్టాలిన్ బాబు గారికి మా స్నేహపూర్వక నివాళి

PAVAN ADS

LIC CAB. Guntur - L.I.A.F.I. Friends

పి.నాగేశ్వరరావు సెంట్రల్ సెక్రటరియేట్ మెంబర్	పి.భావన్నారాయణ డివిజన్ వైస్ ప్రెసిడెంట్
సిహెచ్.వెంకటేశ్వరరావు సెంట్రల్ సెక్రటరియేట్ మెంబర్	కె.వి.సుబ్బయ్య Ex.జోనల్ సెక్రటరీ
పి.సుబ్బారావు ప్రెసిడెంట్, CAB గుంటూరు	పి.ఉగ్గయ్య Ex.ప్రెసిడెంట్, CAB గుంటూరు
యస్.జగదీష్ సెక్రటరీ, CAB గుంటూరు	జి.శ్రీనివాసరావు Ex.ప్రెసిడెంట్, CAB గుంటూరు
పి.కోటేశ్వరరావు Ex.సెక్రటరీ, CAB గుంటూరు	వి.చింపా రెడ్డి జాయింట్ సెక్రటరీ, CAB గుంటూరు
గార్లపాటి శ్రీనివాసరావు ట్రెజరర్, CAB గుంటూరు	యమ్.శ్రీనివాసరావు జాయింట్ సెక్రటరీ, CAB గుంటూరు

కారంపూడి, ముప్పాళ్ల ఎంపీపీల ఖాళీలపై నివేదిక

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లాలోని కారంపూడి, ముప్పాళ్ల ఎంపీపీలపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాలు ఆమోదించడంతో ఏర్పడిన ఖాళీల గురించి ప్రభుత్వానికి పల్నాడు జిల్లా కలెక్టరు కృతికా శుక్లా ద్వారా జిల్లాపరిషత్తు అధికారులు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శికి నివేదిక పంపినట్లు సమాచారం. అక్టోబరు 22న కారంపూడి ఎంపీపీ మేకల శారద, 28న ముప్పాళ్ల ఎంపీపీ మారూరి పద్మలపై ఎంపీటీసీ సభ్యులు అవిశ్వాస తీర్మానాలు ప్రవేశపెట్టడంతో వారు పదవులను కోల్పోయారు. దాంతో రెండు మండలాల్లో ఎంపీపీ పదవులకు ఖాళీలు ఏర్పడ్డాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపీపీలకు ఉప ఎన్నికలు నిర్వహించే వరకు ఇన్‌ఛార్జి ఎంపీపీలుగా ఆ రెండు మండలాలకు చెందిన వైస్ ఎంపీపీలను ఎంపిక చేయాల్సి ఉంది. వైకాపా ప్రభుత్వ హయాంలో మండల పరిషత్తులో రెండు వైస్ ఎంపీపీ పదవులను ఏర్పాటు చేసింది. దాంతో ఇద్దరిలో ఒకరిని ఇన్‌ఛార్జి ఎంపీపీగా నియమిస్తూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వ నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

పంటల సంరక్షణకు ఆదేశం

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: తుపానుతో కురిసిన వర్షాలకు పంట పొలాల్లో నిలిచిన నీటిని బయటకు పంపేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో జలవనరుల శాఖ అధికారులు, సాగునీటి వినియోగదారుల సంఘాల ప్రతినిధులతో కలెక్టర్ శుక్రవారం సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ పంటలను కాపాడాలని ముఖ్యమంత్రి ఆదేశించినందున తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. సమస్య శాశ్వత పరిష్కారానికి సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. జలవనరులు, వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పక్కాగా సమగ్ర ప్రణాళికలు తయారుచేయాలని స్పష్టం చేశారు. జిల్లా జలవనరుల శాఖ ఎస్ఈ వెంకటరత్నం మాట్లాడుతూ పెదనందిపాడు వద్ద నల్లమడ వాగుకు పర్చూరు, ఆలేరు వాగుల నుంచి నీరు చేరి 42,335 క్యూసెక్కుల నీరు ప్రవహించిందని.. దాంతో పంట పొలాల్లో బాగా నీరు చేరిందన్నారు. కొమ్మూరు కాలువకు గండి పడిందని తెలిపారు. కృష్ణా పశ్చిమ డెల్టా కింద 3,746 హెక్టార్లలో పంట నీట మునిగిందన్నారు. సాగునీటి వినియోగదారుల సంఘాల ప్రతినిధులు వారి పరిధిలోని పంటలు, కాలువల పరిస్థితిని వివరించారు. సమావేశంలో డీఆర్వో ఖాజావలి, అధికారులు పాల్గొన్నారు.

అక్రమ గ్యాస్ ఫిల్లింగ్

పట్టాభిపురం, న్యూస్‌టుడే: గ్యాస్ సిలిండర్లు నల్లబజారులో విక్రయిస్తున్న ఒక వ్యక్తిపై నల్లపాడు ఠాణాలో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. వడ్డే వెంకటరమణారెడ్డి దాసరిపాలెంలో విజయశ్రీ బిల్డింగ్ మెటీరియల్ దుకాణంలో ఇంటి అవసరాలకు వినియోగించే సిలిండర్లు డంప్ చేసి అనుమతుల్లేకుండా అయిదు కేజీల సిలిండర్లలోకి గ్యాస్‌తో నింపి విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న డిప్యూటీ తహసీల్దార్ వెంకట్రావు పోలీసులకు తెలిపారు. పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని 25 గ్యాస్ సిలిండర్లు, నాలుగు ఖాళీ గ్యాస్ బండలు స్వాధీనం చేసుకున్నారు.

కేంద్ర సంక్షేమ పథకాలపై ప్రచారం

నగరపాలక సంస్థ: జిల్లాలోని ప్రతి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ పేదలకు అందిస్తున్న సంక్షేమం గురించి తెలియజేయాలని భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జోనల్ ఇన్‌ఛార్జి నాగోతు రమేష్‌నాయుడు సూచించారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షతన పార్టీ మండల బాధ్యులతో నిర్వహించిన సమావేశంలో రమేష్‌నాయుడు మాట్లాడుతూ పార్టీని ప్రతి మండలంలో బలోపేతం చేసేందుకు నాయకులు కృషి చేయాలన్నారు. మండల పర్యటనలకు సంబంధించిన ఇన్‌ఛార్జిలను జిల్లా పార్టీ అధ్యక్షుడు తిరుపతిరావు ప్రకటించారు.

VIKAAS HOSPITALS
Caring with Compassion

మీ కుటుంబ సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ కోసం
వికాస్ క్లినిక్స్ ఇప్పుడు మీకు మరింత దగ్గరగా -
అమరావతి రోడ్డు, రాయల్ ఓక్ ఎదురుగా, గుంటూరు.

రూ.10/-కే O.P. కన్సల్టేషన్

నవంబర్ 1st, 2025
ఉదయం 10.30 గం లకు
గొప్ప ప్రారంభోత్సవం
వికాస్ క్లినిక్స్
AMARAVATHI ROAD, OPP: ROYAL OAK, GUNTUR.

O.P. కన్సల్టేషన్ | డయాగ్నోస్టిక్స్ | ఫార్మసీ
24/7 ఎమర్జెన్సీ కేర్ | అంబులెన్సు సర్వీస్

CONTACT: 7799 780 599 | 7799 783 599
WWW.VIKAASHOSPITALS.COM

(c) eenadu

గుంటూరు తూర్పు

గెలుపొందిన విద్యార్థులతో సెయింట్ లారెల్స్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల డైరెక్టర్ సాయి శ్రీకర్, ప్రధానోపాధ్యాయులు మీనాక్షి

చిత్రం బాగుంటే.. బహుమతి దక్కినట్లే

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: పాత గుంటూరు వీఆర్ హైస్కూల్ విద్యార్థులకు, ఆర్టీసీ కాలనీలోని సెయింట్ లారెల్స్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులకు 'ఈనాడు' ఆధ్వర్యంలో శుక్రవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

☛ పాతగుంటూరు వీఆర్ హైస్కూల్ విద్యార్థులైన పి.చరణ్ సాయి (9వ తరగతి), ఎస్‌కే సన (9వ తరగతి), ఎస్‌కే మొహమ్మద్ షాహిద్ (8వ తరగతి) వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు వి.వెంకటేశ్వరరావు విజేతలకు బహుమతులు అందజేశారు.

విజేతలతో పాతగుంటూరు వీఆర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు

☛ ఆర్టీసీ కాలనీలోని సెయింట్ లారెల్స్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులైన కె.హేమతేజ స్వరూప్ (9వ తరగతి), జె.ఐశ్వర్యనాయుడు (9వ తరగతి), ఎస్‌కే ప్యారిజాన్ (8వ తరగతి) వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి డైరెక్టర్ ఎం.సాయి శ్రీకర్, ప్రధానోపాధ్యాయిని కె.మీనాక్షి బహుమతులు అందజేశారు.

జీజీహెచ్ జనరల్ సర్జరీ హెచ్‌వోడీగా శ్రీనివాసరావు

నగరపాలక సంస్థ: గుంటూరు సర్వజనాసుపత్రి జనరల్ సర్జరీ విభాగం అధిపతిగా ఆచార్య కట్టా శ్రీనివాసరావును నియమిస్తూ గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపల్ సుందరాచారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. క్లిష్టమైన శస్త్రచికిత్సలను విజయవంతం చేయడంలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. బోధనా నిపుణుడిగా పేరుంది. ఇప్పటి వరకు హెచ్‌వోడీగా ఉన్న కిరణ్‌కుమార్ ఉద్యోగ విరమణ చేయడంతో ఈ నియామకం అవసరమైంది.

పనుల సాగదీత.. తప్పని వెతలు

బస్టాండ్ నుంచి గుంటూరువారితోట వెళ్లే రహదారిలో మురుగుకాలువల నిర్మాణ పనులు చేపట్టారు. అందుకోసం ఇక్కడ ముందు మట్టి తవ్వి నిర్మాణాలను పగులకొట్టారు. రోజులు గడుస్తున్నా పనులు ప్రారంభించకుండా వదిలేయడంతో తవ్వినచోట ప్రమాదకరంగా మారింది. నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

\- న్యూస్‌టుడే, గుంటూరు నేరవార్తలు

నిర్మాణాలకు పగలకొట్టిన ప్రాంతం

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేత

పట్నంబజారు, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు అరండల్‌పేటలోని పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరా నిలిపేస్తున్నట్లు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ షేక్ ముస్తాక్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. అరండల్‌పేట ఒకటో లైను నుంచి 6వ లైను వరకు, బ్రాడీపేట ఒకటో లైను నుంచి 4వ లైను వరకు సరఫరా ఉండదన్నారు.

పలు రూట్లలో బస్సులు నడపాలి

పట్నంబజారు, న్యూస్‌టుడే: వివిధ మార్గాల్లో బస్సులు నడపాలని డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమంలో ప్రయాణికులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం గుంటూరు-1 డిపోలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పలువురు స్పందించారు. డిపో మేనేజర్ ఎంవీఎస్ రామకృష్ణ సమాధానాలు ఇచ్చారు.

మినీలారీ స్టాండ్ తరలింపు పట్టదా?

న్యూస్‌టుడే – నగరపాలక సంస్థ

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు అధికారులు చెబుతున్నా... కొన్ని దీర్ఘకాలిక సమస్యలను మాత్రం వదిలేస్తున్నారు. తూర్పు నియోజకవర్గంలోని స్థానిక 14వ డివిజన్ పరిధిలో నల్లచెరువు వాకింగ్‌ట్రాక్ పక్క రహదారిలో మినీ లారీ స్టాండ్ కొనసాగుతోంది. చుట్టుపక్కల ప్రాంతాలు విస్తరించడం, నివాసాలు బాగా పెరగడంతో స్టాండ్ వల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. లారీ స్టాండ్ ఉన్న రహదారి ఏటుకూరు రోడ్డు, నల్లచెరువు ప్రధాన రహదార్లను అనుసంధానం చేసే ప్రధాన రహదారి. ఇక్కడ ఇష్టానుసారం లారీలను నిలిపి ఉంచడంతో ఇబ్బందులు వస్తున్నాయి. మినీలారీ స్టాండ్‌ను ఇక్కడి నుంచి నగరం బయట స్థలం కేటాయించి తరలించాలని పలుమార్లు స్థానికులు వినతులు ఇచ్చినా అధికారులు పట్టించుకోకుండా వదిలేస్తున్నారు. లారీ స్టాండ్ ప్రాంతంలో రాత్రి 7 గంటల తర్వాత ఎవరూ రాకపోకలు సాగించలేని పరిస్థితి ఉంటోంది. ఆకతాయిలకు అడ్డాగా మారడంతో మద్యం, మాదక ద్రవ్యాల మత్తులో కొంతమంది సంచరిస్తున్నారు. కొంతమంది జూదగాళ్లు స్థానికులను ఇబ్బంది పెడుతున్నారు.

నల్లచెరువు వద్ద లారీ స్టాండ్

వాకింగ్‌ట్రాక్ ద్వారం మూసివేత..

నల్లచెరువు వాకింగ్‌ట్రాక్ లారీ స్టాండ్ రోడ్డు వైపు నుంచి ద్వారం ఉంది. ఇక్కడ లారీలను అడ్డంగా నిలపడంతో అపారిశుద్ధ్యం రాజ్యమేలుతోంది. వాకింగ్ ట్రాక్ చేరువలో నల్లచెరువు, గాంధీనగర్, డీఎస్‌నగర్, వడ్డెర్‌కాలనీ, సూరికాలనీ ప్రాంతాలున్నాయి. ఈ రహదారి నుంచి రాకపోకలు సాగించలేని పరిస్థితి ఉంటోందని స్థానికులు వాపోతున్నారు. మినీలారీ స్టాండ్ ఉండటం వల్ల ఈ ప్రాంతం అభివృద్ధికి దూరంగా ఉంటోందని, ఊరు బయటకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానిక కార్పొరేటర్ జ్యోతిపద్మజ పలుమార్లు కౌన్సిల్ సమావేశాల్లో ప్రస్తావించారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి ఏటుకూరురోడ్డులో ఊరుబయటగా స్థలం కేటాయించి మినీలారీ స్టాండ్‌ను తరలించాలని ఇక్కడి వారు కోరుతున్నారు.

అక్రమ గ్యాస్ ఫిల్లింగ్‌పై కేసు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: అక్రమంగా గ్యాస్ నింపుతున్న దుకాణంపై శుక్రవారం విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడులు చేశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. దాసరిపాలెంలో వద్దే వెంకటరమణారెడ్డి గృహావసరాల గ్యాస్ సిలిండర్ల నుంచి అనుమతిలేకుండా చిన్న సిలిండర్లలోకి గ్యాస్ నింపుతున్నారు. దుకాణంలోని 29 సిలిండర్లు జప్తు చేసి, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో విజిలెన్స్ సీఐ చంద్రశేఖర్, తహసీల్దార్ లక్ష్మీమాధవి, డిప్యూటీ తహసీల్దార్ వెంకట్రావు పాల్గొన్నారు.

సైడు కాలువల్లో పూడికతీత

పట్నంబజారు, న్యూస్‌టుడే: పొత్తూరివారితోట 5వ లైనులో స్తంభించిన మురుగుకాలువల్లో వ్యర్థాలను జీఎంసీ సిబ్బంది శుక్రవారం తొలగించారు. 'ఈనాడు'లో ప్రచురితమైన 'కదలని మురుగు' కథనానికి అధికారులు స్పందించారు. శుక్రవారం ఉదయం సిబ్బందితో చేరుకొని కాలువల్లో పేరుకుపోయిన వ్యర్థాల్ని తొలగించారు. అనంతరం సెప్టిక్ ట్యాంక్ సాయంతో డ్రైయిన్లను శుభ్రపరిచారు.

చెట్టు వ్యర్థాల తొలగింపు

ఈనాడు స్పందన

నెహ్రూనగర్: కొత్తపేట ఆసుపత్రుల రోడ్డులో భారీ వృక్షాన్ని తొలగించి యంత్రాలతో కోసిన మొద్దులను రోడ్డుపై అడ్డంగా వేయడంతో ఇబ్బందులు పడుతున్న వైనంపై 'ఈనాడు'లో అక్టోబరు 19న 'అడ్డంగా వేస్తే వేటేదీ?' శీర్షికతో చిత్రవార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు సిబ్బందితో రోడ్డుపై అడ్డంగా ఉన్న చెట్టు మొద్దులను తొలగించారు.

లాలాపేట శ్రీవారి ఆలయ అభివృద్ధికి ప్రతిపాదనలు

అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

ఎన్టీఆర్ సర్కిల్: అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ సూచించారు. క్యాంప్ కార్యాలయంలో ఆయన దేవాదాయశాఖ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధిని బాధ్యతగా తీసుకోవాలన్నారు. లాలాపేటలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధికి రూ.3.6 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. రైలుపేటలోని ఆంజనేయస్వామి దేవాలయ పునర్నిర్మాణానికి అంచనాలు రూపొందించాలన్నారు. పాతగుంటూరులోని అగస్త్యేశ్వరస్వామి దేవాలయంలో నవగ్రహ మండపం, మరుగుదొడ్లు, సీతారామ సేవామండలి పైకప్పు, పునాది మరమ్మతులు చేపట్టాలన్నారు.

నవభారత నిర్మాత వల్లభ్‌భాయ్‌పటేల్

మహిళా కళాశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న మంత్రి సత్యకుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమర యోధుడిగానే కాకుండా.. నవభారత నిర్మాణంలో సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్ విశేష కృషి చేశారని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద జాతీయ సమైక్యత ర్యాలీని ఆయన ప్రారంభించారు. ర్యాలీ ప్రధాన వీధుల మీదుగా ప్రభుత్వ మహిళా కళాశాలకు చేరింది. కళాశాలలో మైభారత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వల్లభ్‌భాయ్‌పటేల్ పటేల్ జయంతి నిర్వహించారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ వల్లభ్‌భాయ్ పటేల్‌కు మహానేతగా చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ధైర్య సాహసాలు నిండిన నాయకత్వంతో దేశ ఐక్యతకు చిహ్నంగా వల్లభ్‌భాయ్‌పటేల్ పటేల్ నిలిచారన్నారు. ఎమ్మెల్యేలు నసీర్, మాధవి ప్రసంగించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. మేయర్ కోవెలమూడి రవీంద్ర, డిప్యూటీ మేయర్ సజీల, కమిషనర్ శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఖాజావలి, భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్రా శివన్నారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్‌నారాయణ, పొగాకు బోర్డు ఛైర్మన్ యశ్వంత్, జనసేన నాయకులు ఆళ్ల హరి, ప్రిన్సిపల్ జ్యోత్స్నకుమారి పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు

పోలీసు అధికారుల కొవ్వొత్తుల ర్యాలీ

ప్రదర్శనలో పోలీసు అధికారులు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: పోలీసు అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలతో శుక్రవారం రాత్రి నగరంలో పోలీసు అధికారులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నగరంపాలెంలోని అమరవీరుల స్థూపం వద్ద కొవ్వొత్తులు ఉంచి, పుష్పగుచ్ఛాలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎస్పీ హనుమంతు, డీఎస్పీలు బెల్లం శ్రీనివాసరావు, అబ్దుల్ అజీజ్, అరవింద్, సీఐలు అళహరి శ్రీనివాస్, వీరయ్యచౌదరి, సత్యనారాయణ, అశోక్, సింగయ్య, ఆర్ఐలు శ్రీహరిరెడ్డి, సురేష్, ఎస్సైలు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న అమరవీరుల కుటుంబ సభ్యులు

అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో అభివృద్ధి పనుల పర్యవేక్షణ విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని కమిషనర్ పులి శ్రీనివాసులు హెచ్చరించారు. శుక్రవారం ఆయన దుర్గానగర్, ఐపీడీ కాలనీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు, పారిశుద్ధ్యం పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ వార్డుల వారీగా పనులను నాణ్యత ప్రమాణాలతో గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఐపీడీ కాలనీలో పారిశుద్ధ్యం పరిశీలించి డంపింగ్ పాయింట్లు లేకుండా చూడాలన్నారు. పర్యటనలో ఈఈ విష్ణు, డీఈఈ శ్రీనివాస్, ఎస్ఎస్ అయూబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ★ పర్యటనలో భాగంగా కమిషనర్ శ్రీనివాసులు బస్టాండ్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ పరిశీలించారు.

అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ శ్రీనివాసులు

చిరస్థాయిలో నిలిచేలా సేవలందించారు

పట్నంబజారు, న్యూస్‌టుడే: కస్టమ్స్, సెంట్రల్ ఎక్సైజ్ జీఎస్టీ శాఖలో ఐఆర్ఎస్ అధికారిగా నాగరాజు అందించిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని సెంట్రల్ జీఎస్టీ కమిషనర్ సుజిత్ మల్లిక్ చెప్పారు. పలకలూరురోడ్డులోని గుంటూరు క్లబ్‌లో శుక్రవారం జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ ఎం.నాగరాజు పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విశ్రాంత జీఎస్టీ చీఫ్ కమిషనర్ సి.పి.రావు అధ్యక్షత వహించారు. మల్లిక్ మాట్లాడుతూ నాగరాజు ఉద్యోగ సంఘ నేతగా ఉద్యోగుల సంక్షేమానికి సేవలు అందించారన్నారు. ఉద్యోగ విరమణ కాలంలో విశ్రాంతికే పరిమితం కాకుండా శాఖ అభివృద్ధికి సూచనలు ఇవ్వాలని కోరారు. సి.పి.రావు మాట్లాడుతూ విధి నిర్వహణలో దక్షత, సమర్థత, విశ్వసనీయత కలిగిన అధికారిగా నాగరాజు గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. జీఎస్టీ అడిషనల్ కమిషనర్ బి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నాగరాజు సేవలు ఉద్యోగులందరికి ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో జీఎస్టీ జాయింట్ కమిషనర్ దేవకుమార్, మాజీ ఎమ్మెల్సీ పి.రవీంద్రబాబు, గాదె శ్రీనివాసరెడ్డి, యుగంధర్‌కుమార్, గుమ్మడి సీతారామయ్యచౌదరి, నగేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నాగరాజును సత్కరిస్తున్న జీఎస్టీ కమిషనర్ సుజిత్ మల్లిక్

ఉపాధ్యాయ ఖాళీలను విద్యా వాలంటీర్లతో భర్తీ చేయండి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: డీఎస్సీ 2025 నియామకాల తర్వాత మిగిలిన ఉపాధ్యాయ ఖాళీల్లో విద్యా వాలంటీర్లను నియమించి బోధనకు ఆటంకం లేకుండా చూడాలని ఏపీటీఎఫ్ జిల్లా నాయకులు కోరారు. శుక్రవారం సంఘం నాయకులు పాఠశాల విద్య ఆర్జేడీ లింగేశ్వరరెడ్డి, డీఈవో సీవీ రేణుకకు వినతిపత్రాలు అందజేశారు. జిల్లా అధ్యక్షుడు కె.బసవలింగారావు మాట్లాడుతూ జిల్లాలో ప్రాథమిక పాఠశాలల్లో వందకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ఉన్నందున సిలబస్ బోధించేందుకు అర్హత గల విద్యావాలంటీర్లను నియమించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖలీద్, జిల్లా కార్యదర్శి జి.దాసు, ఉపాధ్యక్షులు నాగశివన్నారాయణ, శివరామకృష్ణ, సయ్యద్ జహంగీర్, మునినాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్జేడీ లింగేశ్వరరెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

పోలీసు సేవలు అభినందనీయం

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మొంథా తుపాను సమయంలో జిల్లాలో పోలీసులు సాంకేతిక వినియోగంతో ప్రజలను అప్రమత్తం చేయడం అభినందనీయమని తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ అన్నారు. శుక్రవారం ఎస్పీ వకుల్ జిందాల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు.

ఎస్పీ వకుల్ జిందాల్‌కు మొక్కను అందిస్తున్న సాయికృష్ణ

ఎస్పీకి 16 వినతులు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పోలీసు కార్యాలయంలో శుక్రవారం పోలీసుల సమస్యలపై ఎస్పీ వకుల్ జిందాల్ వినతులు స్వీకరించారు. 16 మంది ఇచ్చిన అర్జీలను పరిశీలించిన ఎస్పీ వాటి పరిష్కారానికి ఆదేశించారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: నగరంలో శుక్రవారం ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కొత్తపేటలోని కార్యాలయం వద్ద ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వెలుగూరి రాధాకృష్ణమూర్తి జెండా ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకిటి అరుణ్‌కుమార్, మేడా హనుమంతరావు, నాయకులు మాల్యాద్రి శ్రీనివాసరావు, జగన్నాథం, చైతన్య, మొహిద్దీన్ పాల్గొన్నారు. ఏటుకూరురోడ్డులోని ముఠా కార్మికుల ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు చల్లా చినఆంజనేయులు జెండా ఆవిష్కరించారు. నాయకులు సురేష్‌బాబు, రావుల అంజిబాబు, వెంకటరెడ్డి, కొండయ్య, రాఘవ, శ్రీకాంత్ మరియదాసు పాల్గొన్నారు. జీజీహెచ్ వద్ద ఆటో డ్రైవర్లు, కార్మికుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు జంగాల అజయ్‌కుమార్ జెండా ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. నగర కార్యదర్శి మంగ శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరించిన వెలుగూరి రాధాకృష్ణమూర్తి, అరుణ్‌కుమార్, హనుమంతరావు, మాల్యాద్రి

సర్దార్ జయంతి సందర్భంగా ఐక్యతా పరుగు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జాతీయ ఐక్యతా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎస్పీ వకుల్ జిందాల్, ఏఎస్పీలు, డీఎస్పీలు సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పోలీసు కార్యాలయం నుంచి ఐక్యతా పరుగును ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎస్పీ హనుమంతు, డీఎస్పీలు శ్రీనివాసరెడ్డి, అబ్దుల్ అజీజ్, అరవింద్, బెల్లం శ్రీనివాసరావు, ఏడుకొండలరెడ్డి, సీఐలు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జెండా ఊపి పరుగు ప్రారంభిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

అవోపా కార్యాలయంలో...

పట్నంబజారు, న్యూస్‌టుడే: సమాజాభివృద్ధికి విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్ అని అవోపా అధ్యక్షుడు కేవీ బ్రహ్మం అన్నారు. పట్నంబజారులోని సంస్థ కార్యాలయంలో శుక్రవారం వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా పలువురు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహంకాళి శ్రీనివాసరావు, రాధాకృష్ణయ్య, వెంకట్రావు, అమర రమేష్, రాజేంద్రప్రసాద్, అవోపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాచపూడి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఇందిర, సర్దార్‌లకు నివాళి

పట్నంబజారు: ప్రపంచ దేశాల్లో భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత ఇందిరాగాంధీకే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్‌వలి అన్నారు. ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం 57వ డివిజన్‌లో ఆమె విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఇందిర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న షేక్ మస్తాన్‌వలి

పట్నంబజారు: పేద వర్గాల ఉన్నతికి పాటుపడిన ఇందిరాగాంధీ సేవలను ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బిళ్లా సునీల్ చెప్పారు. డీసీసీ అధ్యక్షుడు చిలకా విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం రాజీవ్‌గాంధీ భవన్‌లో ఇందిరాగాంధీ వర్ధంతి, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

టెట్‌పై స్పష్టత ఇవ్వండి

నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు టెట్ రాసే అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఫ్యాప్టో నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏపీ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) నాయకులు జిల్లా సంయుక్త పాలనాధికారి అశుతోష్ శ్రీవాస్తవ, డీఈవో సీవీ రేణుకకు వినతిపత్రాలు అందజేశారు. ఫ్యాప్టో జిల్లా ఛైర్మన్ కె.నరసింహారావు మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా బోధనలో ఉన్న ఉపాధ్యాయులు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం టెట్ రాయాలని విద్యాశాఖ చెప్పడం భావ్యం కాదన్నారు. కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి చట్టపరమైన మార్పులు చేయడం ద్వారా ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. ఫ్యాప్టో జిల్లా సెక్రటరీ జనరల్ కె.వీరాంజనేయులు, డిప్యూటీ సెక్రటరీ జనరల్ డీకే సుబ్బారెడ్డి, ఎండీ ఖలీద్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.కళాధర్, కె.బసవలింగారావు, ఫ్యాప్టో నాయకులు జి.వెంకటేశ్వరావు, దాసు తదితరులు పాల్గొన్నారు.

జేసీ అశుతోష్ శ్రీవాస్తవకు వినతిపత్రం ఇస్తున్న ఫ్యాప్టో నాయకులు

కేంద్ర సంక్షేమ పథకాలపై గ్రామస్థాయి ప్రచారం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రతి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ పేదలకు అందిస్తున్న సంక్షేమం గురించి తెలియజేయాలని భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జోనల్ ఇన్‌ఛార్జి నాగోతు రమేష్‌నాయుడు సూచించారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షతన పార్టీ మండల బాధ్యులతో నిర్వహించిన సమావేశంలో రమేష్‌నాయుడు మాట్లాడుతూ పార్టీని ప్రతి మండలంలో బలోపేతం చేసేందుకు నాయకులు కృషి చేయాలన్నారు. మండల పర్యటనలకు సంబంధించిన ఇన్‌ఛార్జిలను జిల్లా పార్టీ అధ్యక్షుడు తిరుపతిరావు ప్రకటించారు. కార్యక్రమంలో భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ, పొగాకు బోర్డు ఛైర్మన్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రమేష్‌నాయుడు

అవగాహన కల్పిస్తున్న డీఎంహెచ్‌వో విజయలక్ష్మి, రోహిణి రత్నవరప్రసాద్

ప్రతి శుక్రవారం తురకపాలేనికి స్పెషలిస్టు వైద్యులు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: ప్రతి శుక్రవారం జీజీహెచ్ నుంచి స్పెషలిస్టు వైద్యులు తురకపాలెంలో ప్రత్యేక సేవలు అందిస్తారని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి కె. విజయలక్ష్మి తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని తురకపాలెం ఆరోగ్య ఉపకేంద్రంలో వృద్ధులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ రోహిణి రత్న వరప్రసాద్, గిరిధర్ పాల్గొన్నారు.

ధర్మకర్తల మండళ్ల నియామకానికి జీవో జారీ

నెహ్రూనగర్: కొత్తపేట జగన్నాథస్వామి గ్రూపు ఆలయాలు, నాజ్‌కూడలిలోని ఆంజనేయస్వామి, లాలాపేట వెంకటేశ్వరస్వామి ఆలయాలకు ధర్మకర్తలమండళ్ల నియామక ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది.

దేశ ఐక్యతపై ప్రతిజ్ఞ

పట్నంబజారు, న్యూస్‌టుడే: దేశ ఐక్యతకు పాటుపడిన సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్ సేవలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని డీఆర్ఎం సుధేష్ణసేన్ అన్నారు. రైల్వే విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్రీయ ఏకతా దివస్‌ను రైల్వే మేనేజర్ కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో షహబాజ్ హనూర్, వినయ్‌కాంత్, శైలేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. తొలుత అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ ఎం.రమేష్‌కుమార్ సిబ్బందితో దేశ ఐక్యత గురించి ప్రతిజ్ఞ చేయించారు.

కార్యక్రమంలో పాల్గొన్న డీఆర్ఎం సుధేష్ణసేన్, రైల్వే సిబ్బంది

రైతుబజారులో రాయితీపై కందిపప్పు, బియ్యం విక్రయం

పట్నంబజారు: బస్టాండు సెంటర్లోని ఎన్టీఆర్ రైతుబజారులో రాయితీ ధరలపై కందిపప్పు, బియ్యం విక్రయిస్తామని ఎస్టేట్ ఆఫీసర్ స్వప్న తెలిపారు. ఇక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటరులో కిలో కందిపప్పు రూ.110కు, కిసాన్ రకం బియ్యం కిలో రూ.47కు, కర్నూలు సోనా రకం బియ్యం కిలో రూ.46కు కొనుగోలు చేయవచ్చని తెలిపారు.

ముగ్గురు ఎస్సైలను సత్కరించిన ఎస్పీ వకుల్ జిందాల్, ఏఎస్పీలు రమణమూర్తి, హనుమంతు

రిటైర్డ్ ఎస్సైలకు సత్కారం

గుంటూరు నేరవార్తలు: ఎస్సైలు టి.సుబ్బారావు, బి. జయరాణి, ఎస్వీ మల్లేశ్వరరావు శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా పోలీసు కార్యాలయంలో వారిని ఎస్పీ వకుల్ జిందాల్ సత్కరించారు.



మహో మనీషికి ఆత్మీయ నివాళి

LIC ఏజంట్ల పట్ల అంకితభావంతో లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, డివిజన్, జోనల్, ఆల్ ఇండియా స్థాయిలో విశేష సేవలందించిన పోరాట స్ఫూర్తి ప్రదాత, మార్గదర్శకులు, గురుతుల్యులు, స్వర్గీయ శ్రీ బొప్పూడి స్టాలిన్ బాబు గారికి మా స్నేహపూర్వక నివాళి

కీ.శే.బొప్పూడి స్టాలిన్ బాబు గారు
జననం: 19-03-1943 మరణం: 24-10-2025
CAB-706 GUNTUR

PAVAN ADS

LIC CAB. Guntur - L.I.A.F.I. Friends

పి.నాగేశ్వరరావు సెంట్రల్ సెక్రటరియేట్ మెంబర్	పి.భావన్నారాయణ డివిజన్ వైస్ ప్రెసిడెంట్
సిహెచ్.వెంకటేశ్వరరావు సెంట్రల్ సెక్రటరియేట్ మెంబర్	కె.వి.సుబ్బయ్య Ex.జోనల్ సెక్రటరీ
పి.సుబ్బారావు ప్రెసిడెంట్, CAB గుంటూరు	పి.ఉగ్గయ్య Ex.ప్రెసిడెంట్, CAB గుంటూరు
యస్.జగదీష్ సెక్రటరీ, CAB గుంటూరు	జి.శ్రీనివాసరావు Ex.ప్రెసిడెంట్, CAB గుంటూరు
పి.కోటేశ్వరరావు Ex.సెక్రటరీ, CAB గుంటూరు	వి.చింపా రెడ్డి జాయింట్ సెక్రటరీ, CAB గుంటూరు
గార్లపాటి శ్రీనివాసరావు ట్రెజరర్, CAB గుంటూరు	యమ్.శ్రీనివాసరావు జాయింట్ సెక్రటరీ, CAB గుంటూరు

(c) eenadu

పొలాల్లో నీరు బయటకు పంపేలా చర్యలు

బాలాజీ, కలెక్టర్

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: తుపాను కారణంగా కురిసిన వర్షాలతో ముంపు బారిన పడిన పొలాల్లో నీటిని తక్షణం బయటకు పంపేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బాలాజీ అధికారులను ఆదేశించారు. రియల్‌టైం గవర్నెన్స్, హెచ్‌ఓడీ కార్యదర్శి కాటంనేని భాస్కర్.. కలెక్టర్లతో శుక్రవారం నిర్వహించిన వీసీకి హాజరైన అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మురుగు కాలువల పరిస్థితి, పొలాల్లో నీరు పోయేందుకు తీసుకున్న చర్యలపై ఇంజినీరింగ్, వ్యవసాయశాఖ అధికారులతో సమీక్షించారు. ముంపు ప్రాంతాల సమాచారాన్ని తక్షణం ఇంజినీరింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. సాగు, మురుగు కాలువల్లో పేరుకున్న చెత్త, తూడులను వెంటనే తొలగించాలన్నారు. నీటి తొలగింపు ప్రాధాన్యం అంశంగా భావించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

నేటి నుంచి శైవ క్షేత్రాలకు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే: పంచారామాలు, అరుణాచలంకు జిల్లాలోని ఐదు డిపోల నుంచి ఆర్టీసీ సర్వీసులు నడపనున్నట్లు జిల్లా ప్రజారవాణా అధికారి కొడమంచిలి వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబరు 1, 2వ తేదీల్లో మచిలీపట్నం, అవనిగడ్డ, గుడివాడ, గన్నవరం, ఉయ్యూరు డిపోల నుంచి పంచారామాలకు, 3, 4 తేదీల్లో అరుణాచలంకు ప్రత్యేక సర్వీసులు నడపనున్నట్లు పేర్కొన్నారు. టికెట్లు కోసం సంబంధిత డిపో మేనేజర్లను సంప్రదించాలన్నారు. ఆన్‌లైన్ రిజర్వేషన్ సదుపాయం కూడా ఉందన్నారు. బృందంగా వెళ్లే వారికి ఊరి వద్దకే బస్సు పంపుతామని వెల్లడించారు.

ప్రతి శనివారం.. సైకిల్‌పైనే రండి..

ప్రతి శనివారం కలెక్టరేట్‌కు తనతో సహా అధికారులంతా సైకిల్ పైన.. లేదా కాలినడకన హాజరుకావాలని కలెక్టర్ బాలాజీ సూచించారు. ఇప్పటికే కలెక్టర్ కొన్ని వారాలుగా సైకిల్‌పైనే విధులకు హాజరవుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఆయన శబ్ద, వాయు కాలుష్య నివారణకు కృషి చేస్తున్నారు. మార్పు తన నుంచి.. తన కార్యాలయం నుంచి మొదలు కావాలని ఆచరించి చూపిస్తున్నారు. ఇక నుంచి ప్రతి శనివారం కలెక్టరేట్ ప్రాంగణంలోకి వాహనాలు అనుమతించరు. పర్యావరణంతో పాటు ఆరోగ్యానికి ప్రయోజనకరమైన ఈ నిర్ణయంపై పర్యావరణ ప్రేమికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత వారం జాయింట్ కలెక్టర్ నవీన్ సైతం ఇలాగే సైకిల్‌పైనే కార్యాలయానికి హాజరయ్యారు. దీంతో అధికారులు, సిబ్బంది సైకిల్‌పై వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారు. -ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

గండిగుంట.. మిగలకుండా!

- కబ్జా కోరల్లో.. కామన్ స్థలాలు
- పరిరక్షణలో అధికారులు విఫలం

ఈనాడు, అమరావతి - ఉయ్యూరు గ్రామీణం, న్యూస్‌టుడే

“కృష్ణా జిల్లాలోని పంచాయతీకి చెందిన కామన్ స్థలాలను (ఓపెన్ స్పేస్) అక్రమార్కులు యథేచ్ఛగా అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామపంచాయతీ పరిధిలో గతంలో వ్యవసాయ భూములను వ్యవసాయేతరగా మార్చేందుకు అనుమతులు తీసుకొన్నారు. ఈ భూములను వెంచర్లుగా మార్చేందుకు అనుమతులు తీసుకునే సమయంలో నిబంధనల ప్రకారం.. ప్లాట్ల మధ్యలో కొంత స్థలాన్ని కామన్ సైట్లుగా చూపించారు. ఈ స్థలాలను పార్కులు, ఇతర ప్రజోపయోగానికి పంచాయతీ వినియోగిస్తుంది. కానీ.. పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రస్తుతం ఈ స్థలాలన్నీ ఆక్రమణ చెరలో చిక్కుకున్నాయి. కొన్ని కామన్ స్థలాలను ఇప్పటికే అక్రమార్కులు దర్జాగా విక్రయించేసి రిజిస్ట్రేషన్లు కూడా చేసేశారు.”

ఉయ్యూరు మండలం గండిగుంట పరిధిలోని 219, 218, 228/1ఎ, 228/2ఎ, 228/2బీ, 228/2సీ, 226/3, 229/2 సర్వే నంబర్లలో 2005లో 18.02 ఎకరాల వ్యవసాయ భూమిని వ్యవసాయేతరంగా మార్చారు. గ్రామపంచాయతీ పాలకవర్గంలో తీర్మానం ప్రవేశపెట్టి మరీ.. ఈ భూమిని ఇళ్ల స్థలాలుగా మార్చేందుకు ఆమోద ముద్ర వేశారు. నిబంధనల ప్రకారం.. ఈ లే ఔట్‌లో 226/3 సర్వే నంబరులో 72 సెంట్లు, 228/1ఎలో మరో 75 సెంట్ల భూమిని కామన్ స్థలాలుగా చూపించారు. మొత్తం అన్ని ప్లాట్లను విక్రయించేశాక... ఈ కామన్ స్థలాలను కూడా 2014లో గుట్టుచప్పుడు కాకుండా వెంచర్ యజమానులు విక్రయించేసి రిజిస్ట్రేషన్ చేసేశారు. అయినా పంచాయతీ అధికారులు కళ్లు తెరవలేదు.

గండిగుంట పంచాయతీ కామన్ స్థలంలో వ్యవసాయం చేస్తున్నారిలా..

33 సెంట్ల అసైన్డ్ భూమి కబ్జా..

కామన్ స్థలాలను కొనుగోలు చేసిన వ్యక్తి.. దానిలో వ్యవసాయం ఆరంభించాడు. ఆ తర్వాత ఈ భూమికి పట్టాదారు పాసుపుస్తకం కూడా తీసుకున్నాడు. ఈ 18.02 ఎకరాల వెంచర్‌లో మరికొన్ని అక్రమాలు సైతం చోటుచేసుకున్న విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. 228/3 సర్వే నంబరులో 33సెంట్ల అసైన్డ్ భూమి ఉండగా.. దానిని కూడా ఈ లేఅవుట్ యజమానులు రహదారి కోసం వాడుకున్నారు.

★ ఇలాగే గండిగుంట పంచాయతీ పరిధిలోని కాటూరు రోడ్డులోనూ 3.29 ఎకరాల్లో వేసిన మరో లే ఔట్‌లోని 33సెంట్ల కామన్‌సైట్‌ను కూడా ఆక్రమించి ఒక వ్యక్తికి ఇటీవల విక్రయించి రిజిస్ట్రేషన్ చేసేశారు.

కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం..

– కుమార్, గండిగుంట గ్రామ కార్యదర్శి

సాగు భూమిని వ్యవసాయేతరంగా మార్చి లే ఔట్ వేసేటప్పుడు నిబంధనల ప్రకారం పంచాయతీకి కేటాయించిన స్థలాలను ఎట్టిపరిస్థితుల్లోనూ ఆక్రమించడానికి వీల్లేదు. కానీ.. గండిగుంట పరిధిలో 18.02 ఎకరాలలో 2005లో వేసిన లే ఔట్‌లో పంచాయతీకి కేటాయించిన కామన్ స్థలాలను అమ్ముకున్న విషయం మా దృష్టికి వచ్చింది. ఈ లేఔట్‌లో రోడ్లు, పార్కులు, ఆటస్థలాలు అన్నీ పంచాయతీ పరిధిలోకి వస్తాయి. వీటిపై అన్ని హక్కులు పంచాయతీకే ఉంటాయి. పంచాయతీ స్థలాల అన్యాక్రాంతంపై సిద్ధం చేసిన నివేదిక కలెక్టర్‌కు నివేదిస్తాం.

మానని గాయం.. కావాలి సాయం!

విపత్తులతో లంక రైతుల కుదేలు

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

“వరస వర్షాలు.. వరదలు.. తుపానులతో... చేతికి వచ్చిన పంట అన్నదాతల నోటికి అందకుండా పోతోంది. నిరుడు బుడమేరు, కృష్ణా నది వరదలకు లంకల్లో వేల ఎకరాల ఉద్యాన పంటలు ధ్వంసం అయ్యాయి. వేల హెక్టార్లలో వరి మునిగింది. ఆ కష్టాల కన్నీటిని తుడుచుకొని ఈసారైనా గట్టెక్కుదామని వడ్డీలకు తెచ్చి పంట సాగు చేస్తే వరస ప్రకృతి విపత్తులు మళ్లీ కుదేలు చేశాయి. వరదల కారణంగా పంటల దిగుబడి తగ్గిపోగా.. మొంథా తుపాను ప్రభావంతో ఈదురుగాలులకు పంటలన్నీ నేలకొరిగాయి.

ఎగువ నుంచి కృష్ణా నదికి వస్తున్న వరదతో ఉన్న కాస్తో కూస్తో పంట కూడా పోతుందని రైతులు ఆశలు వదిలేసుకున్నారు. మరోవైపు నష్టపోయిన రైతులకు ప్రభుత్వ సాయం అందించేందుకు అధికారులు పంట నష్టం వివరాలు సేకరిస్తున్నారు. 33 శాతానికి మించి నష్టం వాటిల్లితే పరిహారం వస్తుందని అధికారులు చెబుతున్నారు.”

ఆముదారులంకలో పడిపోయిన అరటి తోట

దెబ్బతిన్న పంటలు (హెక్టార్లలో)

ప్రాథమిక అంచనా	47,773
33 శాతానికి మించి నష్టం	4,908
33 శాతంలోపు	8,778

(ఇప్పటికి)

ఆదుకుంటేనే ఊరట..

నిరుడు జిల్లాలో వరదల ధాటికి దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించింది. అయితే క్షేత్రంలో పలువురు అధికారుల అవినీతి... కొందరు అసలైన అర్హులకు ప్రభుత్వ సాయాన్ని దక్కకుండా చేసింది. పంటలు సాగు చేయని వారి పేర్లను నష్ట జాబితాలో చేర్చి.. పరిహారం ఖాతాల్లో పడగానే మామూళ్లు పుచ్చుకున్నారు. అధికారుల నిర్లక్ష్యం.. చేతివాటం పనులతో నిరుడు పంటలు నష్టపోయిన కొందరు రైతులకు ఇంకా నష్టపరిహారం అందలేదు. ఈసారైనా సక్రమంగా వీఆర్వో, గ్రామ వ్యవసాయాధికారి సక్రమంగా జాబితాలు తయారు చేయాలని అన్నదాతలు కోరుతున్నారు.

★ పమిడిముక్కల మండలం సుగ్గన్నలంకలో సుమారు 30 మంది రైతులు... పొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయని.. ప్రభుత్వ సాయం అందలేదని పలుమార్లు కలెక్టరేట్‌లో అర్జీలు పెట్టుకున్నారు. ★ పెడన మండలంలో ఓ మండల స్థాయి అధికారి, ఇద్దరు గ్రామాధికారుల వక్రబుద్ధితో అసలైన అర్హులకు పరిహారం అందలేదు. దీనిపై విచారించిన అధికారులు బాధ్యులను సస్పెండ్ చేశారు.

వరదల్లో తడిసి వాడుపట్టిన పసుపు పంట

కోలుకోలేని దెబ్బ

రాజేశ్, ఆముదారులంక

అప్పు చేసి రెండు ఎకరాల్లో అరటి, రెండు ఎకరాల్లో కంద సాగుకు సుమారు రూ.3 లక్షలు పెట్టుబడి పెట్టా. ఈ ఏడాది వర్షాలు.. వరదలకు సగం దెబ్బతింది.. మందులు.. పిచికారీ పద్ధతులు పాటించి పంట కాపాడుకున్నా. కొద్ది రోజుల్లో కంద పంట కోతకు వచ్చేది. గెలల మీద ఉన్న అరటి తోట తుపాను కారణంగా నేల వాలిపోయి కోలుకోలేని దెబ్బతగిలింది.

పకడ్బందీగా అంచనాల రూపకల్పన

– బాలాజీ, కలెక్టర్

పంట నష్టం అంచనాలు పకడ్బందీగా తయారు చేస్తున్నాం. ఏపీఏఐఎమ్ఎస్ అనే యాప్‌లో వివరాలు అప్‌లోడ్ చేస్తున్నాం. పొలం వద్దకు వెళ్లి రైతు సమక్షంలోనే నష్ట వివరాలను సేకరిస్తున్నారు. ఎలాంటి మోసాలకు తావులేకుండా పక్కాగా చర్యలు చేపడుతున్నాం.

అన్న గారికి.. అచ్చొచ్చిన గది!

గాంధీనగర్‌లోని దుర్గా కళామందిర్ థియేటర్

ఈ గదిలోనే ఎన్టీఆర్ ఉండే వారు

విజయవాడలోని దుర్గాకళామందిరోలో ఆ గది అంటే ఎన్టీఆర్‌కు సెంటిమెంటు. 1934లో ఇదే థియేటర్‌లో నాటకాలు వేసేవారు. ఆయన నటించిన 300 పైచిలుకు సినిమాల్లో 175 వరకు ఇదే థియేటర్‌లో ప్రదర్శించారు. థియేటర్ పైన ఉన్న గది ఎన్టీఆర్‌కు కలిసి రావడంతో ఎప్పుడు విజయవాడ వచ్చినా హోటల్లో దిగకుండా ఈ గదిలోనే ఉండేవారు. విజయవాడ చుట్టుపక్కల ఎక్కడ షూటింగ్ జరిగినా.. నిర్మాతలు పెద్ద హోటల్స్ బుక్ చేసినా.. అక్కడ దిగకుండా దుర్గా కళామందిర్‌లోని ఈ గదిలోనే సేదతీరేవారు. తెలుగుదేశం పార్టీ పెట్టిన తర్వాత కార్యకలాపాలన్నీ అక్కడి నుంచే సాగేవి. అంతటి సెంటిమెంటు ఉండేది.. ఆ గదికి. ఉదయాన్నే లేచి థియేటర్ ప్రాంగణంలో వ్యాయామాలు చేసేవారు. అనంతరం గాంధీనగర్ బాబాయ్ హోటల్ నుంచి ఇడ్లీ, సాంబారు తెప్పించుకొని ఆరగించేవారు.

- ఈనాడు, అమరావతి - గాంధీనగర్, న్యూస్‌టుడే

6 నుంచి ప్రత్యేక పిల్లల శిబిరాలు

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే : జిల్లాలో ఈ నెల 6 నుంచి 13 వరకు వేర్వేరు ప్రాంతాల్లో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాల పంపిణీ, నిర్ధారణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఎస్ ఏపీసీ ఆర్ కుముదిని సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండేళ్ల కిందట ఉపకరణాలు తీసుకుని అవి పని చేస్తున్న వారు శిబిరానికి హాజరు కావల్సిన అవసరం లేదని చెప్పారు. ప్రత్యేక అవసరాల పిల్లలు తమ వైకల్యాన్ని చూపే రెండు ఫొటోలు, ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువపత్రం, తెల్లరేషన్ కార్డు, వైద్యులు ఇచ్చిన దివ్యాంగ ధ్రువపత్రం తీసుకుని ఆయా రోజుల్లో శిబిరానికి రావాలని సూచించారు.

పంట బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలి

నందిగామ: రాష్ట్రంలో పంటల బీమా పథకం ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య కోరారు. విపత్తుల సమయంలో పంటలు నష్టపోతే పంటల బీమా ద్వారా నష్టపరిహారం అన్నదాతలకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. శుక్రవారం నందిగామ వద్ద, నందిగామ మండలంలోని అంబారుపేటలో భారీ వర్షాలకు దెబ్బతిన్న పత్తి, వరి పైర్లను సీపీఐ నాయకులు, రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేతికి వచ్చిన పత్తి, వరి పంటలు వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్నట్లు చెప్పారు. హెక్టారుకు రూ.50 వేలు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. ఎకరాకు రూ.50 వేలు పెట్టుబడి పెట్టి అప్పుల పాలైనట్లు తెలిపారు. తడిసిన పత్తిని సీసీఐ నిబంధనలు సడలించి కొనాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చిగురించిన రూపం వికసించిన స్నేహం

చిగురించే స్నేహానికి వయసు సంబంధం లేదంటారు.. ఈ చెట్లను చూస్తే అలాగే అనిపిస్తుంది. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో కలిసి పెరుగుతున్న రావి, వేప చెట్లు ఇవి. రావి చెట్టు వయసు 70 కాగా, వేప చెట్టు వయసు 8 ఏళ్లు. రావి చెట్టు తొర్ర మధ్యలోంచి వేప చెట్టు బయటకు చొచ్చుకొచ్చి కనిపిస్తుంది. కలెక్టరేట్ ప్రాంగణంలో పెరుగుతున్న ప్రతి చెట్టు పేరుతో పాటు, వయసు వివరాలు తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేయడంతో అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. - ఈనాడు, అమరావతి

యువతకు విదేశాల్లో ఉద్యోగావకాశాలకు ఊతం

గుంటూరు: విదేశాల్లో ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకునేలా యువతను తీర్చిదిద్దడం కోసం చేపట్టిన ‘వసుధ’ ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం మరింత విస్తరించనుంది. ప్రభుత్వ కళాశాలల్లో పని చేస్తున్న 60 మంది భాషా పండితులకు మంత్రి లోకేశ్ సూచనల మేరకు జపనీస్, ఇటాలియన్, కొరియన్, జర్మన్ భాషల్లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో శిక్షణ ఇవ్వనున్నారు. వచ్చే ఏడాది నుంచి మొదలయ్యే ఈ శిక్షణ ఏడాది పాటు సాగుతుంది. శిక్షణ పొందిన భాషాపండితులు కళాశాలల్లోని విద్యార్థులకు ఆ భాషల్లో తర్ఫీదు ఇస్తారు. అలాగే సాంఘిక, గిరిజన సంక్షేమ వసతిగృహాల్లో ఉంటున్న 150 మంది విద్యార్థులకు జర్మన్ భాష నేర్పిస్తున్నారు. తర్వాత వారికి కొరియన్, జపనీస్, ఇటాలియన్ భాషలను కూడా నేర్పించనున్నారు. నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఆధ్వర్యంలో ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 13 నర్సింగ్ కళాశాలల్లోని 2,329 మంది నర్సింగ్ విద్యార్థులకు జర్మన్ భాషపై శిక్షణ ఇస్తున్నారు. అక్కడ ఒక్కో ఉద్యోగానికి నెలవారీ కనీస వేతనం రూ.2.30 లక్షలు. బీ2 (డిగ్రీ) లెవెల్ వరకు ఆ భాష నేర్చుకుంటే ఉద్యోగం కచ్చితంగా వస్తుందని అధికారులు వెల్లడించారు. తాజాగా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు ఏఎన్‌యూ రెక్టార్ ఆచార్య రామినేని శివరామ్‌ప్రసాద్‌తో సమావేశమయ్యారు.

శాంతించిన మునేరు

కాజ్‌వేపై రాకపోకల పునరుద్ధరణ

వరద తగ్గాక పెనుగంచిప్రోలు కాజ్‌వే

పెనుగంచిప్రోలు, నందిగామ(న్యూస్‌టుడే): తెలంగాణలో వర్షాలు లేకపోవడంతో మునేరు వరద క్రమంగా తగ్గుతోంది. గురువారం అర్ధరాత్రి నుంచి తగ్గుముఖం పట్టింది. ఒక దశలో 1.65 లక్షల క్యూసెక్కుల వరద ప్రమాదకర స్థాయిలో ప్రవహించడంతో విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపైకి వస్తుందని భావించారు. కలెక్టర్ లక్ష్మీశ, పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబు ఆదేశాలు మేరకు స్థానిక ఆర్డీవో బాలకృష్ణ, ఏసీపీ అప్పటికప్పుడు ఇతర మార్గాల్లో వాహనాలు మళ్లించేందుకు సిద్ధం చేశారు. మునేరుకు వరద క్రమంగా తగ్గుతుండటంతో అధికారులు ఆందోళన వీడారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు మునేరుకు 56,998 క్యూసెక్కుల నీరు వచ్చింది.

కృష్ణమ్మ ఉద్ధృతి.. అదే ఒరవడి

ఈనాడు, అమరావతి: మొంథా తుపాను ప్రభావంతో ఉగ్రరూపం దాల్చిన కృష్ణమ్మ.. ప్రవాహం కాస్త తగ్గినా రోజంతా అదే ఒరవడి కొనసాగింది. శుక్రవారం రాత్రి 8 గంటలకు ఇన్‌ఫ్లో 4,32,837 క్యూసెక్కులు నమోదు కాగా మొత్తం నీరు సముద్రం లోకి వదిలేశారు.

బ్యారేజీ దగ్గర వరద తీవ్రత క్యూసెక్కుల్లో

సమయం	రాక/పోక
ఉదయం-6	4,43,808
ఉదయం-9	4,22,004
మధ్యాహ్నం-12	4,32,837
మధ్యాహ్నం-3	4,38,288
సాయంత్రం-6	4,56,400
రాత్రి-8	4,32,837
రాత్రి-11	3,84,525

అజేయం.. అభయాంజనేయం..

చూడగానే ఆకట్టుకునే సుందర రూపం.. భక్తులకు కొండంత అభయమిచ్చే ఈ ఆంజనేయ విగ్రహానికి ఎంతో ప్రత్యేకత ఉంది. కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని విజయవాడ-హైదరాబాద్ రహదారి పక్కనే ఉన్న 135 అడుగుల ఈ విగ్రహం ఆసియాలోనే ఎత్తైన విగ్రహాల్లో ఒకటి. 11 నెలల పాటు 1.35లక్షల సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేసిన అనంతరం 2001లో శంకుస్థాపన చేశారు. 2003లో ప్రారంభించారు. అంతరాలయంలో స్వామి విగ్రహం విశేషంగా ఆకట్టుకుంటుంది. ఇంకా సీతారామచంద్రస్వామి, రేణుకామాత ఆలయం ఉన్నాయి. -కంచికచర్ల, న్యూస్‌టుడే

జితిన్ కోసం గోవాలో వేట

అక్కడ నకిలీ లేబుళ్ల ముద్రణకు ఆర్డర్ ఇచ్చిన జనార్దనరావు

మద్యం సీసాల మూతలు హైదరాబాద్‌లో తయారీ

ఈనాడు – అమరావతి

గోవా నుంచి స్పిరిట్‌ను సరఫరా చేసిన జితిన్ కోసం ఎక్సైజ్, సిట్ పోలీసులు వేట సాగిస్తున్నారు. రెండు రోజులుగా గోవాలో మకాం వేసి గాలిస్తున్నారు. ఫోన్ నెంబరు మినహా అతని గురించి పూర్తి వివరాలు లేకపోవడంతో ఆచూకీ దొరకడం లేదు. అతను ఉపయోగించే ఫోను కూడా స్విచాఫ్ చేశాడు. చివరి టవర్ లొకేషన్ ఆధారంగా గాలిస్తున్నారు. సొంతంగా డిస్టిలరీ ఉందని విచారణలో నిందితుడు బాలాజీ చెప్పాడు. జితిన్ దొరికితే కానీ పూర్తి వివరాలు బయటకు వచ్చే అవకాశం ఉంది.

ఎన్నికల్లో విచ్చలవిడిగా సరఫరా

2023 నుంచి ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం తయారీని ప్రారంభించిన జనార్దనరావు.. ఎన్నికల సమయంలో పలువురు వైకాపా నేతలకు సరకును సరఫరా చేసినట్లు దర్యాప్తులో తెలిసింది. జనార్దనరావు నుంచి నేతలు తీసుకుని, నకిలీ మద్యం సీసాలను ఎన్నికల ప్రచారంలో భాగంగా పంపిణీ చేసినట్లు సమాచారం. చాలా మంది వైకాపా నేతలు ఓటర్లకు, పార్టీ కార్యకర్తలకు పంచేందుకు ఆర్డర్లు ఇచ్చి సరకు తీసుకున్నట్లు గుర్తించారు. సీసాల మూతలను హైదరాబాద్‌లోని ఓ ఫ్యాక్టరీలో ప్రసాద్ తయారు చేసినట్లు గుర్తించారు. అక్కడి నుంచే ములకలచెరువు, ఇబ్రహీంపట్నం సరఫరా చేసినట్లు దర్యాప్తులో వెలుగుచూసింది. ఈ కేసులో జితిన్‌తో పాటు, ప్రసాద్, ప్రింటింగ్ ప్రెస్ యజమానిని కూడా నిందితులుగా చేర్చే అవకాశం ఉంది.

2021 నుంచే అక్రమ మద్యం వ్యాపారం...

‘గత ప్రభుత్వ హయాంలో ఏపీలో మద్యం ధరలు అధికంగా ఉండడం.. పైగా కోరుకున్న బ్రాండ్లు దొరకపోవడంతో హైదరాబాద్‌లో మద్యం కొని, క్యాన్లలో నింపి ఇబ్రహీంపట్నం పంపించేవాడినని’ నిందితుడు తిరుమలశెట్టి శ్రీనివాసరావు విచారణలో వెల్లడించినట్లు తెలిసింది. అక్కడ జనార్దనరావు.. వాటిని సీసాల్లోకి నింపి విక్రయించేవాడని చెప్పాడు. శుక్రవారం మధ్యాహ్నం ఎక్సైజ్, సిట్ అధికారులు కస్టడీకి తీసుకున్నారు. 3వ తేదీ వరకు కోర్టు కస్టడీకి ఇచ్చింది. ఈ నేపథ్యంలో నెల్లూరులోని కేంద్ర కారాగారం నుంచి అదుపులోకి తీసుకుని, అక్కడే వైద్య పరీక్షలు చేయించిన తర్వాత పోలీసులు విజయవాడకు తరలించారు. తాను గతంలో జగ్గయ్యపేటలో పేపర్ మిల్లు నడిపానని, వ్యాపారంలో నష్టాలు రావడంతో కుటుంబంతో సహా హైదరాబాద్‌కు మకాం మార్చానని వివరించాడు. తనకు పదేళ్లుగా అద్దేపల్లి జనార్దనరావు, అతని సోదరుడు జగన్మోహనరావులు పరిచయమని చెప్పాడు. ఆర్థికంగా కష్టాల్లో ఉన్న సమయంలో జనార్దనరావు తనకు రుణం ఇప్పించి సాయం చేశాడని, అందుకే ఎన్డీపీఎల్ రవాణా, లేబుళ్ల ముద్రణలో సాయం చేశానని విచారణలో వెల్లడించాడు.

తుపాన్‌ను కూటమి ప్రభుత్వం సమర్థంగా ఎదుర్కొంది

చోడవరంలో దెబ్బతిన్న వరి కంకులను పరిశీలిస్తున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

పెనమలూరు, న్యూస్‌టుడే: మొంథా తుపాన్‌ను కూటమి ప్రభుత్వం సమర్థంగా ఎదుర్కొందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. కృష్ణా జిల్లా పెనమలూరు మండలం చోడవరంలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా తుపాన్ తీవ్రతకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. వరిపంట నష్టాన్ని వ్యవసాయ శాఖ అధికారి శైలజ, గ్రామ రైతులు వివరించారు. కంకి దశలో తుపాన్ రావడంతో పంటకు 80 శాతం నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమను ఆదుకోవాలని కోరారు. అనంతరం మాధవ్ పెదపులిపాకలో భాజపా నాయకుడు వల్లూరి శ్రీమన్నారాయణ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా చర్యలు చేపట్టడంతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు.. అందరినీ అప్రమత్తం చేయడంతో ప్రాణ, ఆస్తి నష్టాలు తగ్గాయన్నారు. తుపాన్ తీవ్రతకు రైతులు, మత్స్యకారులు నష్టపోయారన్నారు. పంట నష్టం అంచనాలు అందగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాయం అందిస్తాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంటల బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కిలారు దిలీప్, తాతినేని శ్రీరామ్, మోర్లమహీధర్, గోపిశెట్టి దుర్గాప్రసాద్, ఏకుల విజయేంద్ర, శ్రీనివాస్, విజయ్, తాళ్ల నరేంద్ర, మారుపూడి ధనకోటేశ్వరరావు, కోయ ఆనంద్, అనుమోలు ప్రభాకరరావు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

వల్లభ్‌భాయ్ పటేల్ వ్యక్తిత్వాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్రీయ ఏక్తా దివస్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కోర్టు సెంటరు వద్ద రన్‌ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని, ఐక్యతా ర్యాలీని ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు ప్రారంభించారు. అనంతరం పరేడ్ మైదానంలో సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిబ్బందితో దేశ ఐక్యత, అంతర్గత భద్రతలకు కట్టుబడి ఉంటామంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సంస్థానాలుగా ఉన్న దేశాన్ని ఏకతాటిపైకి తీసుకొచ్చిన ఉక్కుమనిషి వల్లభ్ భాయ్‌పటేల్ జయంతిని ఏక్తా దివస్‌గా నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. హోంమంత్రిగా పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయడంలో ఆయన కృషి మరువలేనిదన్నారు. చరిత్ర పుటల్లో శాశ్వతంగా నిలిచిపోయే ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీలు వీవీ నాయుడు, సత్యనారాయణ, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంద్రకీలాద్రిపై భవానీ మండల దీక్షలు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం చేపట్టిన భవానీ మండల దీక్షల స్వీకరణ నవంబరు 1 నుంచి 5 వరకు మల్లికార్జున మహామండపంలో నిర్వహించనున్నట్లు ఈవో శీనానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. నవంబరు 21 నుంచి 25 వరకు భవానీ అర్ధమండల దీక్షల స్వీకరణ కార్యక్రమాన్ని వైదిక కమిటీ నిర్ణయించినట్లు పేర్కొన్నారు. డిసెంబరు 4న సత్యనారాయణపురంలోని శివరామకృష్ణ క్షేత్రంలో సాయంత్రం 5.30 గంటలకు భవానీ దీక్షాధారులతో కలశజ్యోతి ఊరేగింపు నిర్వహిస్తారని తెలిపారు. డిసెంబరు 11 నుంచి 15 వరకు ఇంద్రకీలాద్రిపై దీక్షల విరమణ కార్యక్రమం చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. డిసెంబరు 15తో భవానీ దీక్షల విరమణ పురస్కరించుకుని పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు.

దెబ్బతిన్న పంటల రక్షణపై కేవీకే శాస్త్రవేత్తతో ఫోన్‌ఇన్

మొంథా తుపాను పంటల్ని నిలువునా ముంచేసింది. దీనికి ముందు వర్షాలు చాలా వరకు దెబ్బతీశాయి. వరుస అల్పపీడనాలు, తుపాను నేపథ్యంలో ఉన్న పంటల్ని కాపాడుకోవాలని రైతు తాపత్రయ పడుతున్నారు. ఈనేపథ్యంలో వరి, మినుము, పెసర, తదితర ఉద్యాన పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతుల సందేహాలను నివృత్తి చేయడానికి 'ఈనాడు..మీతోడు' ఆధ్వర్యంలో ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) సమన్వయకర్త డి.సుధారాణితో ఫోన్‌ఇన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. రైతుల సమస్యలు, సందేహాలకు ఆమె సూచనలను ఇస్తారు. అన్నదాతలు దిగువనిచ్చిన సెల్ నంబరుకు ఫోన్ చేయవచ్చు. - ఘంటసాల, న్యూస్‌టుడే

డి.సుధారాణి

సెల్ నంబరు **8008 201253** తేదీ: 03-11-2025 సోమవారం ఉదయం: 11 నుంచి 12 గంటల వరకు

ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్ వాహనాలతో ఉజ్వల భవిత

సదస్సులో ఐఎన్‌సీఓఎస్‌ఈ అధ్యక్షుడు ప్రసన్నరామమూర్తి, రాజయ్య, వెంకటేశ్వరరావు, రత్నప్రసాద్, శివాజీబాబు తదితరులు

కానూరు: రానున్న రోజుల్లో ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్ వాహనాలతోనే ఉజ్వల భవిత సాకారమవుతుందని ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆన్ సిస్టమ్స్ ఇంజినీరింగ్ అధ్యక్షుడు ప్రసన్నరామమూర్తి అన్నారు. శుక్రవారం వీపీ సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయం, వీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలు సంయుక్తంగా నిర్వహిస్తున్న రెండు రోజుల ఆటోమోటివ్, ఈవీ సదస్సు-2025లో ఆయన మాట్లాడారు. ఎలక్ట్రిక్ వాహనాలు ఉద్గారాలు తగ్గించడానికి, శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి, ప్రజారోగ్యం మెరుగుకు దోహదపడతాయన్నారు. ఆర్థిక అభివృద్ధి, ఆవిష్కరణలు, జీడీపీ, ఉద్యోగ సృష్టికి ఆటోమోటివ్ రంగం సహాయపడుతుందన్నారు. ఎలక్ట్రానిక్ అధినేత డి.రామకృష్ణ మాట్లాడుతూ మౌలిక వసతులు, ఇంధనం, ఆరోగ్య సంరక్షణ, సాంకేతిక పరిష్కారాలు రూపొందించడం, అమలుకు నైపుణ్యం కలిగిన ఇంజినీర్లు కీలకమన్నారు. సీఐఐ పూర్వ ఛైర్మన్ జేఎస్ఆర్కే ప్రసాద్ మాట్లాడుతూ ఆటోమోటివ్, ఈవీ పరిశ్రమలకు గొప్ప భవిష్యత్తు ఉందన్నారు. సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు మలినేని రాజయ్య, సిద్ధార్థ అకాడమీ ఉపాధ్యక్షుడు వి.నాగభూషణరావు, ఉపకులపతి పి.వెంకటేశ్వరరావు, ప్రోవైస్‌ఛాన్సలర్ ఏవీ రత్నప్రసాద్, ప్రిన్సిపల్ కొండపల్లి శివాజీబాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ముఖ్యమంత్రి ఆశీర్వాదం

కంకిపాడు (గ్రామీణం, న్యూస్‌టుడే): కంకిపాడులో ఆయాన కన్వెన్షన్‌లో శుక్రవారం జరిగిన వివాహ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ముఖ్యమంత్రి నియోజకవర్గం కుప్పంనకు చెందిన డాక్టర్ చక్రపాణి మోహనరావు, మాధవీలత దంపతుల పెద్ద కుమారుడు డాక్టర్ సాయిసూర్యకిరణ్‌కు గుడ్లవల్లేరు మండలం అంగలూరుకు చెందిన అమరచరితను ఇచ్చి వివాహం చేశారు. ఈ శుభకార్యానికి చంద్రబాబు హాజరయ్యారు. మోహనరావు ముఖ్యమంత్రి సన్నిహితుడు. హెరిటేజ్ సంస్థలో వైద్యుడిగా పనిచేస్తున్నారు.

వధూవరులతో ముఖ్యమంత్రి చంద్రబాబు

ఉపముఖ్యమంత్రి చొరవతో శ్మశానవాటిక ప్రహరీకి నిధులు

గన్నవరం (గ్రామీణం, న్యూస్‌టుడే): గన్నవరం మండలం చిన్న పల్లిగాగిరిగూడెంలోని ఎస్సీ శ్మశానవాటిక సమస్యను ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చొరవతో వారంరోజుల్లో పరిష్కారం లభించింది. కొండపావులూరు ఎన్‌డీఎంఏ పర్యటనకు వచ్చిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి గ్రామంలో ఎస్సీ శ్మశాన వాటిక రక్షణ కరవైందని.. ప్రహరీ లేకపోవడంతో ఆక్రమణలు పెరిగి.. దహన సంస్కారాలకు ఇబ్బందులు పడుతున్నామంటూ గత 23న ప్రజలు వినతిపత్రం అందజేశారు. పరిశీలించిన పవన్‌కల్యాణ్ వెంటనే శ్మశానవాటికకు ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి చొరవతో శుక్రవారం ఎస్సీ శ్మశానవాటిక ప్రహరీ నిర్మాణ పనుల నిమిత్తం తొలి విడతగా రూ.10 లక్షలు విడుదల చేస్తూ ఉత్తర్వులు విడుదలయ్యాయి. ముస్తాబాద జడ్పీ హైస్కూల్ ప్రహరీ నిర్మాణానికి మరో రూ.10 లక్షలు విడుదల చేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి ఈ నిధులు మంజూరు చేశారు. వేగంగా స్పందించిన జిల్లా కలెక్టర్‌ను ఉప ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు.

లంక భూములు కృష్ణార్పణం

వరదలతో ఘొల్లుమంటున్న రైతులు

సీతాయిలంక వద్ద కోతకు గురవుతున్న పొలాలు

అవనిగడ్డ, న్యూస్‌టుడే

అంచలంచలుగా వరదలు రావడంతో లంక భూములు తీవ్రంగా కోతకు గురై తమ భూములు కృష్ణా నదిలో కలిసిపోతున్నాయని పలు గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కృష్ణానదికి వస్తున్న వరద నీటిని విడతలుగా దిగువకు వదలడం వలన నది గట్లు తడిచి కోతకు గురవుతున్నాయని వాపోతున్నారు. పులిగడ్డ, పెనుమూడి వారధి నిర్మించిన తర్వాత ఎడ్లంక గ్రామం, అవనిగడ్డ నాలుగో వార్డు దిగువన నది ఒడ్డున ఉన్న భూములు గతంలో కంటే ఎక్కువగా కోతకు గురై నదిలో కలసిపోతున్నాయని రైతులు చెబుతున్నారు. వరద నీటి ప్రవాహం వారధి దిమ్మలకు తగిలి అక్కడి నుంచి నేరుగా వచ్చి వేగంగా లంక భూముల గట్టును తాకడం వలన కోత పెరిగిందని అంటున్నారు. దీంతో అవనిగడ్డ మండలంలోని అవనిగడ్డ, పులిగడ్డ, బందలాయిచెరువు, ఎడ్లంక, దక్షిణచిరువోల్లంక, మోపిదేవి మండలంలో కె.కొత్తపాలెం, బొబ్బర్లంక, వార్పు, పోచిగానిలంక, నాగాయతిప్ప, మేళ్లమర్తిలంక, ఉత్తర చిరువోలులంక, అయోధ్య, పెదకళ్లేపల్లి గ్రామాలకు చెందిన రైతులు తీవ్ర నిర్వేదంతో ఉన్నారు. గత సంవత్సరం, ఈఏడాది వచ్చిన వరదలకు మరింత ఎక్కువగా భూములు కోతకు గురై నదిలో కలిసిపోతున్నాయని, ఎడ్లంక గ్రామంలో పలు గృహాలు నదిలో కొట్టుకుపోతున్నాయని ఆవేదన చెందుతున్నారు. కూటమి ప్రభుత్వం కృష్ణానది గట్టుకు రివిట్‌మెంటు చేయించి ఆదుకోవాలని కోరుతున్నారు.

నదిలోకి సీసీ రోడ్డు

పాతఎడ్లంక (అవనిగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: పాత ఎడ్లంకలో ఇప్పటికే 16 గృహాలు నదీ గర్భంలో కలిసిపోగా తాజాగా ఓ ఇంటి వెనుక వైపు నదిలో పడిపోయింది. పల్లెపాలెంలోని సీసీ రోడ్డు విరిగింది. మామిడితోటల్లోకి వరద నీరు ప్రవేశించింది. రెవెన్యూ శాఖ ఏర్పాటు చేసిన పడవపై గ్రామస్థులు రాకపోకలు సాగిస్తుండగా చమురు ఖర్చులు ఇవ్వడం లేదని సరంగు పేర్కొంటున్నారు.

పాత ఎడ్లంకలో ఓ ఇంటి వెనుక వైపు, సీసీ రోడ్డు విరిగి నదిలో పడిపోయిందిలా..

దివిసీమలో కృష్ణమ్మ పరవళ్లు

పులిగడ్డ అక్విడెక్టును తాకుతూ కడలి వైపు సాగిపోతున్న వరద నీరు

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: దివిసీమలో కృష్ణమ్మ వరద నీటితో పరవళ్లు తొక్కుతోంది. ఎగువ ప్రాంతాల్లో అధిక వానలకు విజయవాడ ప్రకాశం బ్యారేజీ నుంచి దిగువకు 5.87 లక్షల క్యూసెక్కుల నీటి విడుదలతో పులిగడ్డ అక్విడెక్టు వద్ద శుక్రవారం సాయంత్రానికి 17 అడుగుల వరద నీరు చేరింది. నదీ పరివాహక ప్రాంతాల ప్రజల్ని తహసీల్దారు కె.నాగమల్లేశ్వరరావు అప్రమత్తం చేశారు. వరద పెరిగితే లోతట్టు ప్రాంతాల ప్రజల్ని పునరావాస కేంద్రాలకు తరలిస్తామని చెప్పారు. ★ వరద నీటి ప్రవాహానికి పడవలు లంక భూముల వైపు కొట్టుకుపోయాయని పులిగడ్డ పల్లెపాలెంలోని మత్స్యకారులు పేర్కొంటున్నారు.

ప్రొఫెసర్ మండవకు డా.మురళీ మనోహర్ జోషీ టీచర్స్ అవార్డు

అవార్డు అందుకుంటున్న మండవ బసవేశ్వరరావు

మచిలీపట్నం రూరల్, నూజివీడు రూరల్: విద్య, పరిశోధన రంగాల్లో చేసిన కృషికి కృష్ణా యూనివర్సిటీ రెక్టార్ ప్రొ.మండవ వెంకట బసవేశ్వరరావుకు దేశంలో అత్యున్నత డాక్టర్ మురళీ మనోహర్ జోషీ ఉపాధ్యాయ పురస్కారం దక్కింది. ఫెడరేషన్ ఫర్ వరల్డ్ అకడమిక్స్(ఎఫ్‌డబ్ల్యూఏ) ఆధ్వర్యంలో డా.మురళీ మనోహర్ జోషి పేరు మీద ఈ అవార్డు ఏర్పాటు చేశారు. టెక్నాలజీ అండ్ టీచింగ్, లెర్నింగ్, చాలెంజెస్ అండ్ ఆపర్చునిటీస్ పేరుతో ఎఫ్‌డబ్ల్యూఏ యాన్యువల్ కాన్ఫరెన్స్- 2025ను నిర్వహించారు. ఇందులో పేరెన్నిక గన్న వంద మంది స్టార్టప్స్ ప్రతినిధులు, 50 మంది వైస్ ఛాన్సలర్లు, డైరెక్టర్, ప్రిన్సిపాళ్లు హాజరయ్యారు. గురువారం దిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో డా.మురళీ మనహోర్ జోషి నుంచి ప్రశంసాపత్రాన్ని, మెడల్‌ను వెంకట బసవేశ్వరరావు మండవ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పలు యూనివర్సిటీల ప్రొఫెసర్లు, మిత్రులు అభినందనలు తెలిపారు.

ఇంటి నుంచే విద్యుత్తు సేవలు

● అందుబాటులో ఏపీఎస్పీడీసీఎల్ యాప్

విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఏపీఎస్పీడీసీఎల్ ప్రత్యేక యాప్‌ను ప్రవేశపెట్టింది. ఆండ్రాయిడ్ చరవాణుల్లో ప్లేస్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీనిద్వారా వచ్చిన సమస్యలను విద్యుత్తు శాఖ అధికారులు పరిశీలించి సత్వరం పరిష్కరిస్తారు.
- న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

జిల్లా	ఎన్టీఆర్	కృష్ణా
కనెక్షన్లు	12,68,111	6,65,000
ప్రతినెలా బిల్లు (రూ. కోట్లు)	225	80

బిల్లు చెల్లించొచ్చు: విద్యుత్తు బిల్లులు చెల్లించేందుకు బిల్‌పే ద్వారా సర్వీసు నంబరు, చరవాణి నంబరు పొందుపరిస్తే సంబంధించిన వివరాలు ప్రత్యక్షమవుతాయి.

నూతన కనెక్షన్: నూతన కనెక్షన్ కోసం సమగ్ర వివరాలను యాప్‌లో పొందుపరచాల్సి ఉంటుంది. అధికారులు పరిశీలించి కనెక్షన్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటారు.

మొబైల్ లింకింగ్: విద్యుత్తు వినియోగదారులు తమ విద్యుత్తు కనెక్షన్‌కు సంబంధించి చరవాణి నంబరును అనుసంధానిస్తే విద్యుత్తు బిల్లుల సమాచారం చరవాణికి అందుతుంది.

ఎనర్జీ కాలిక్యులేటర్: ఏ ఉపకరణానికి ఎంత విద్యుత్తు ఖర్చవుతుందో దీని ద్వారా తెలుసుకోవచ్చు. నెలవారీ విద్యుత్తు వినియోగానికి సంబంధించిన మీటరు రీడింగ్ వివరాలు పొందుపరిస్తే బిల్లు సమాచారం కనిపిస్తుంది.

కస్టమర్ కేర్: వినియోగదారులు తమ సమస్యలను ఇందులో పొందుపరచొచ్చు. అందిన సప్లై వివరాలు, అవసరమైన అన్ని లింకులు ఇందులో పొందుపరిచి ఉంటాయి.

ఫీడ్ బ్యాక్: విద్యుత్తు శాఖ అందిస్తున్న సేవలపై అభిప్రాయాలు పంచుకోవచ్చు.

కన్‌జంప్షన్: వినియోగదారులు వాడిన యూనిట్లు.. చెల్లించాల్సిన నగదు.. బిల్ లెడ్జర్ వివరాలు అందుబాటులో ఉంటాయి.

పేమెంట్ హిస్టరీ: వినియోగదారులు నెలవారీగా చెల్లించిన విద్యుత్తు బిల్లుల సమాచారం ఇందులో ఉంటుంది.

ఎనర్జీ సేవింగ్స్ టిప్స్: విద్యుత్తు ఉపకరణాలు వాడుతున్నప్పుడు ఆచరించాల్సిన పొదుపు సూచనలు విపులంగా ఉంటాయి.

పే బిల్: సర్వీసు నంబరు నమోదు చేసుకుని నెలవారీ విద్యుత్తు బిల్లులకు సంబంధించిన నగదు చెల్లించొచ్చు.

అధికారుల వివరాలు: వినియోగదారుల పరిధిలోని అధికారుల ఫోన్ నంబర్లు లభ్యమవుతాయి. ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.

టారిఫ్: వినియోగదారులకు సంబంధించిన టారిఫ్ వివరాలు ఇందులో పొందుపరిచి ఉంటాయి.

క్విక్‌పే: సర్వీసు నంబరు, చరవాణి నంబరును నమోదు చేస్తే సంబంధిత బిల్లు వివరాలు వస్తాయి. అక్కడినుంచి బిల్లు చెల్లించొచ్చు.

విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ

స్పందనకు వందనం

మచిలీపట్నం కార్పొరేషన్: తుపాను ముప్పు తప్పి రోజులు గడిచినా మచిలీపట్నంతో పాటు వివిధ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా పునరుద్ధరించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రధానంగా జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో మూడు రోజుల పాటు సేవలు నిలిచిపోయాయి. కేంద్రీయ విద్యాలయానికి సెలవు ప్రకటించాల్సి వచ్చింది. ఇలా.. జిల్లా వ్యాప్తంగా విద్యుత్తు సరఫరా పునరుద్ధరణలో జరిగిన జాప్యంపై శుక్రవారం 'ఎక్కడుంది లోపం..ఎందుకింత జాప్యం' అనే శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఆయా ప్రాంతాల్లో అవసరమైన స్తంభాలు ఏర్పాటు చేయించి సరఫరా పునరుద్ధరించారు.

వెలకట్టలేని త్యాగం.. వెలుగులు నింపిన ప్రాణం

'బ్రెయిన్‌డెడ్' వ్యక్తి అవయవాల దానం

హరివిజయ్‌కుమార్ (పాతచిత్రం)

తాడేపల్లి, న్యూస్‌టుడే: అవయవ దానం ద్వారా నలుగురు జీవితాల్లో సివిల్ ఇంజినీర్ వెలుగులు నింపి సజీవంగా నిలిచారు. కృష్ణాజిల్లా గుడివాడకు చెందిన హరివిజయ్‌కుమార్(46) బ్రెయిన్‌డెడ్ కావడంతో కుటుంబ సభ్యులు ఆయన అవయవాలను దానమిచ్చి ఆదర్శంగా నిలిచారు. మూత్రపిండం, కాలేయం మణిపాల్ వైద్యశాలకు అందజేయగా విజయవాడలో అవసరమైన వారికి అవయవ మార్పిడి నిర్వహించారు. మరో కిడ్నీ విజయవాడ కామినేని హాస్పటల్‌కు, నేత్రాలు ఎల్‌వీ ప్రసాద్ ఐ ఆసుపత్రికి తరలించారు.

మొదట్లో తీవ్ర రక్తస్రావమై.. హరివిజయ్‌కుమార్ ఈ నెల 30న గుడివాడ నుంచి బ్యాంకు పని నిమిత్తం మంగళగిరి వచ్చారు. ఈ క్రమంలో ఆకస్మికంగా ఫిట్స్ రావడంతో స్థానిక వైద్యశాలకు తరలించారు. బ్రెయిన్‌లో తీవ్ర రక్తస్రావం అయ్యిందని గుర్తించి.. మెరుగైన వైద్యం కోసం మణిపాల్ వైద్యశాలకు తరలించారు. అక్కడి వైద్యులు అవసరమైన పరీక్షలు చేసి బ్రెయిన్‌డెడ్‌గా నిర్ధారించారు. ఈ నేపథ్యంలో భార్య యోగావిష్ణుప్రియ, కుటుంబ సభ్యుల అంగీకారంతో ఏపీ జీవన్‌దాన్ ఛైర్మన్ డాక్టర్ రాంబాబు, మణిపాల్ వైద్యశాల డైరెక్టర్ రామాంజనేయరెడ్డి పర్యవేక్షణలో శుక్రవారం అవయవదానం చేశారు. దాత కుటుంబానికి మణిపాల్ వైద్యశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

ఆందోళన వద్దు.. ఆదుకుంటాం

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: తుపాను కారణంగా పంటలు నష్టపోయిన రైతులు ఆందోళన చెందొద్దని.. ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం మండలంలోని పునాదిపాడులో ఆయన పర్యటించారు. దెబ్బతిన్న, పడిపోయిన, నీట మునిగిన పంటలను పరిశీలించారు. తుపాన్ రైతులకు పెద్ద ఎత్తున నష్టం కలిగించిందన్నారు. నివేదిక ఆధారంగా రైతులకు పరిహారం అందజేస్తామని చెప్పారు. త్వరితగతిన పంట నష్టాన్ని నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి పద్మావతి, పామర్రు డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ స్వర్ణలత, మండల వ్యవసాయాధికారి ఉషారాణి, వీఏఏలు పాల్గొన్నారు.

పునాదిపాడులో నేలకొరిగిన వరిపైరును పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 135, 144, 155 చికెన్ విత్ స్కిన్ - 260 చికెన్ స్కిన్‌లెస్ - 270.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 575 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.96/-.

మద్యం కేసులో బెయిల్ పిటిషన్లు దాఖలు చేసిన ముగ్గురు నిందితులు

ఈనాడు, అమరావతి మద్యం కుంభకోణం కేసులో ముగ్గురు నిందితులు ఏసీబీ కోర్టులో తాజాగా బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, బాలాజీకుమార్ యాదవ్, నవీన్ కృష్ణలు శుక్రవారం వేసిన బెయిల్ పిటిషన్లపై ప్రాసిక్యూషన్‌కు కౌంటర్లు దాఖలు చేసేందుకు ఈ నెల 4వ తేదీకి వాయిదా వేశారు. ఇటీవల వీరి బెయిల్ పిటిషన్లను కోర్టు కొట్టివేసింది. కారాగారంలో తనకు దోమతెర, బెడ్ కోసం అనుమతి ఇవ్వాలని నిందితుడు చాణక్య పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ నిమిత్తం 3వ తేదీకి వాయిదా పడింది. నడుము నొప్పి చికిత్స కోసం మంతెన సత్యనారాయణరాజు ఆశ్రమంలో చికిత్సకు అనుమతించాలని చెవిరెడ్డి మళ్లీ పిటిషన్ వేశారు. దీనిపై 3వ తేదీకి న్యాయాధికారి వాయిదా వేశారు.

శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానము **ప్రకటన**
శ్రీకాళహస్తి :: తిరుపతి జిల్లా

ఆర్.సి.నెం:rev59-సి1/C1/12/2025 తేది:31.10.2025

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానము, శ్రీకాళహస్తి హక్కు భుక్తములలో గల ఈ క్రింద తెలిపిన గ్రామములో ఉన్న దేవస్థానము భూములను స్వాధీనము చేసిన రోజు నుండి (3) సంవత్సరముల కాలమునకు అనగా 2025 నుండి 2028 వరకు కౌలుకు ఇచ్చుటకు బహిరంగ వేలము నిర్వహించబడుచున్నది. ఆసక్తి గల రైతులు తమ డిపాజిట్ చెల్లించి బహిరంగ వేలములో పాల్గొనవచ్చును.

క్ర. నెం	గ్రామం పేరు	విస్తీర్ణము	ధరావత్తు (డిపాజిట్)	తేది & సమయము
1	శేరిదింట కుర్రు	ఎ.1.50C ఎ.0.44C	రూ. 10,000/-	గ్రామపంచాయతీ కార్యాలయం /సచివాలయం శేరిదింట కుర్రు తేది: 13.11.2025 మ: 12.00గం.లకు

ఇతర వివరములకు ఈ దిగువ ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు. సెల్ నెం. 7013014433 / 9912652553 / 9866456141.

sd/- T.Bapi Reddy, కార్యనిర్వహణాధికారి.

వైకాపా నేత వేధింపులపై మహిళ సెల్ఫీ వీడియో

ఇప్పటికే కేసు నమోదు

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ మండలం మోటూరుకు చెందిన వైకాపా నాయకుడు శ్రీను వేధింపులకు గురి చేస్తున్నాడని ఓ మహిళ చేసిన సెల్ఫీ వీడియో ఆలస్యంగా వెలుగులోకి వచ్చి సామాజిక మాధ్యమాలలో హల్‌చల్ చేస్తోంది. సేకరించిన వివరాల ప్రకారం.. గుడివాడ మండలం మల్లాయపాలెం శివారు కాలనీకి చెందిన తనను పాత గొడవలను పురస్కరించుకుని వైకాపా నాయకుడు వేధింపులకు గురిచేస్తున్నాడని, తాను వ్యభిచారం చేస్తున్నానని తరచూ ఇంటికి పోలీసులను పంపుతున్నాడని ఆరోపించింది. తనకు చావు తప్ప వేరే దిక్కు లేదని రోదించింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్‌గా మారింది. అయితే ఈ విషయంపై గత నెల 15వ తేదీన తాలూకా పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎన్.చంటిబాబు తెలిపారు.

బాలిక అనుమానాస్పద మృతి

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడు జగనన్న కాలనీకి చెందిన ఓ బాలిక(14) అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు.. ఈ బాలిక విజయవాడలోని ఓ క్రైస్తవ మిషనరీ పాఠశాలలో 8వ తరగతి చదువుతూ.. అక్కడే వసతిగృహంలో ఉంటోంది. ఈ క్రమంలో దసరా సెలవులకు ఇంటికి రాగా.. వసతిగృహంలో ఉండేందుకు నామమాత్రంగా చెల్లించాల్సిన రుసుం చెల్లించకపోవడంతో అప్పట్నుంచి ఇంటి వద్దే ఉండిపోయింది. బాలిక తల్లిదండ్రులు, హోటళ్లలో, సోదరుడు కార్మికుడిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. తల్లి నాలుగు రోజుల కిందటే పని నిమిత్తం ఏలూరు వెళ్లగా, తండ్రి, సోదరుడు శుక్రవారం ఉదయం పనులకు వెళ్లిపోయారు. ఉదయం 8 గంటల సమయంలో కుమార్తె ఇంటికి రమ్మని ఫోన్ చేయడంతో తాను ఇంటికి వచ్చానని, అప్పటికే ఉరి వేసుకుని చనిపోయిందని తండ్రి చెబుతున్నాడు. ఇది నమ్మేలా లేదని కొందరు బంధువులు 112 నంబరు ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో గన్నవరం డీఎస్పీ చలసాని శ్రీనివాస్, హనుమాన్‌జంక్షన్ ఎస్సై వెలుగుల సురేష్ ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. బాలిక మృతదేహానికి శవ పరీక్షల నిమిత్తం గన్నవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాలిక నిజంగానే ఆత్మహత్యకు పాల్పడిందా, ఇంకేదైనా జరిగి ఉంటుందా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు.

భర్తతో గొడవ.. రైలు కిందపడి వివాహిత మృతి

గుడివాడ, న్యూస్‌టుడే: దంపతుల మధ్య తలెత్తిన వివాదంలో రైలు కింద పడి భార్య మరణించిన సంఘటన గుడివాడలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఆమె ఇద్దరు ఆడ పిల్లలూ గుండెలవిసేలా రోదించారు. గుడివాడ రైల్వే పోలీసుల కథనం ప్రకారం పట్టణంలోని గుడ్‌మెన్ పేటకు చెందిన వేమవరపు విజయ్ కుమార్, అనిత(34)లకు ఇద్దరు సంతానం. వీరు పురపాలక పాఠశాలలో 10, 8 తరగతులు చదువుతున్నారు. అనితకు ఆమె భర్తతో గురువారం రాత్రి చిన్న వివాదం జరిగింది. మళ్లీ ఇరువురు కలిసిపోయారు. ఎప్పటిలాగే రాత్రి అందరూ నిద్రించారు. కానీ అర్ధరాత్రి దాటాక విజయ్‌కుమార్ నిద్రలేచి చూడగా అనిత కనిపించలేదు. ఆమె పుట్టింటికి వెళ్లి ఉంటుందని మళ్లీ నిద్రించాడు. తెల్లవారగానే రైల్వే పోలీసులు భీమవరం రైల్వే లైనుపై లక్ష్మీనగర్ కాలనీ సమీపంలో రైలు కిందపడి మృతి చెందిన అనిత ఫొటోను స్థానికులకు చూపి అడ్రసు తెలుసుకుని సమాచారమిచ్చారు. భార్య లేని బతుకు వ్యర్థమంటూ విజయ్ కుమార్ ఆత్మహత్యకు యత్నించగా స్థానికులు, పోలీసులు కాపాడారు. మృతురాలి కుమార్తెల ఫిర్యాదు మేరకు గుడివాడ ప్రభుత్వ రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బెయిల్ షరతులు సడలించాలని వంశీ పిటిషన్

ఈనాడు, అమరావతి: సత్యవర్ధన్‌పై దాడి కేసులో బెయిల్ షరతులను సడలించాలని వైకాపా నేత వల్లభనేని వంశీ, ఎస్సీ, ఎస్టీ కోర్టులో శుక్రవారం పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ప్రతి నెలా రెండు, నాలుగో శనివారాలు పటమట స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వో ఎదుట హాజరవుతున్నారు. వీటిని తొలగించాలని, ఆరోగ్యరీత్యా ఇబ్బందులు పడుతున్నానని అందులో పేర్కొన్నారు. దీనిపై పోలీసులు కౌంటర్ దాఖలు చేశారు. ఈ కేసులో ఇంకా ఆరుగురు నిందితులను అరెస్టు చేయాల్సి ఉందని, ఈ దశలో బెయిల్ షరతులు సడలించొద్దని కోరారు. ఈ పిటిషన్‌పై విచారణ నిమిత్తం న్యాయాధికారి 3వ తేదీకి వాయిదా వేశారు.

91.9 FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166.

బంగారం కొనబడును. బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 81422 92071

FINANCIAL SERVICES

DMS **అసోసియేట్** కంపెనీ - ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ అంతటా అతితక్కువ వడ్డీరేటుకే లోన్స్ మరియు ముద్ర లోన్స్ ఇప్పించబడును. Cont. Cell: 63044 58737.

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/వంట, బేబీకేర్‌కు పర్కర్లను భారతదేశం అంతటాపంపగలము. ✆ 96038 53355, 95051 41177

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

REAL ESTATE

FLAT FOR SALE

KANURU

3BHK - 1470Sft North, 2BHK-1240Sft East, Ready to move at Srinivasa Residency, Near Sitapuram Colony, Aravapalli Purnaiah Veedi, Opp. Priya Foods, Poranki, VJA. (C) 77028 76445

కానూరు, మురళీనగర్, బల్లెంవారి వీధిలో, E/W, న్యూ 3BHK (1400 S.Ft) ఫ్లాట్స్ కబోర్డ్స్, కారు పార్కింగ్., 56 లక్షలు. ✆ 89195 70872/ 96428 47736.

TADIGADAPA

తాడిగడప డొంక, వాటర్ ట్యాంక్‌రోడ్ BSR Towers, 1st ఫ్లోర్, 2BHK (950 Sft) ఫ్లాట్ అమ్మకం. ✆ 99122 16465, 79930 95440.

LAND FOR SALE

గుడివాడ మండలం, కొమరవోలు శివారు తటివర్రు గ్రామము నందు 20 ఎకరముల మాగాణి పొలము అమ్మకం. సంప్ర: 93462 81147, 83676 38755.

PLOT FOR SALE

కంకిపాడు వద్ద నెప్పల్లిలో బందరు రోడ్డుకి ORRకి దగ్గరగా గేటెడ్ కమ్యూనిటి నందు ★ 183, 220 గ॥ CRDA ప్లాట్లు కలవు. ✆ 90322 12829.

హరివిల్లు వారి మెగాగేటెడ్ కమ్యూనిటీ గండిగుంట, ఆగిరిపల్లి, పరిటాల, మచిలీపట్నం వెంచర్లో కంపెనీ డైరెక్ట్ సేల్. ✆ 70368 25555.

హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీలో క్లబ్‌హౌస్, CC రోడ్లతో విల్లాస్ & విల్లాప్లాట్స్ పెనమలూరు, గండిగుంట, మచిలీపట్నం, ఆగిరిపల్లి, పరిటాలలో. ✆ 92473 90000.

PROPERTY FOR SALE

Urgent Sale Brand New 4 Star FC Hotel 27 Cr Tourism Hotspot Alleppey Kerala. ✆ 70346 08000, 88482 52330.

PRELEASED WAREHOUSE FOR SALE
Autonagar, Visakhapatnam
Land 2.63 Acres
A Grade
54,000 Sft
Attractive Price
92125 62223

TO LET

ప్రసాదంపాడు స్కోడా షోరూమ్ ఎదురుగా NH5 రమేష్ నిలయంనందు 4BHK (ఫుల్లీఫర్నిష్డ్) 1st ఫ్లోర్ 2 కార్ పార్కింగ్‌తో ఆఫీసులకు, గెస్ట్‌హౌస్‌లకు, రెసిడెన్స్‌లకు అద్దెకుఇవ్వబడును. ✆ 99666 99818, 99859 77818

COMMERCIAL

బెంజిసర్కిల్ దగ్గర G+3 బిల్డింగ్,730 గ.స్థలంలో G/F పార్క్,Each Floor 4000 SFt Total 12,000 SFt అద్దెకు. ✆ 92464 77680

విజయవాడ, బీసెంట్‌రోడ్డు సమీపాన ఏలూరురోడ్డు సౌత్‌ఇండియా షాపింగ్ మాల్‌కు అతిదగ్గర్లో 5 షాపులు అద్దెకు కలవు సంప్రదించండి. ✆ 63003 49570.

JOBS

Wanted Real Estate Marketing Executives and Female Telecallers. LIC Colony, Vijayawada. ✆ 94324 54545.

స్వగృహఫుడ్స్‌లో పని చేయుటకు సేల్స్ బాయ్స్, సేల్స్‌గరల్స్ కావలెను. అర్హత 10th, పార్ట్‌టైం/ ఫుల్‌టైం. 20 సం. -35సం.లోపు. MG రోడ్ VJA ✆ 81425 45000

Wanted Male/ Female Candidates For Data Entry & Marketing Executive. Good Salary For The Right Candidates @ Elite Grains, MG Complex, Gollapudi, Vijayawada. Contact: 97955 35352.

Immediate openings for Customer Service Executive & Branch Manager Positions in Cherukuri Group, Located in Eluru, Tanuku, Guntur & Vijayawada. Qual: Min Inter. ✆ 98852 06666, E-mail: hr@cherukurigroup.org.

ప్రి స్కూల్ చిన్నపిల్లల స్కూల్ నకు టీచర్స్ ఆయాలు కావలెను. రామవేంద్రకాలనీ ఇన్నర్‌రింగ్‌రోడ్డు రామవరప్పాడు VJA ✆ 93905 31935, 92460 41231.

SS సోలార్ సిస్టమ్స్ నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను యూనియన్ బ్యాంక్ ప్రక్కన, పోరంకి, విజయవాడ. 80191 51577.

సేల్స్ పర్సన్ కావలెను హోల్‌సేల్ డిస్ట్రిబ్యూషన్ కోసం. బైక్ తప్పనిసరి. జీతం: ₹15,000–₹20,000 + ఇన్సెంటివ్‌లు. ✆ 95057 60918 | బెంజ్ సర్కిల్.

కావలెను: మా పట్టు చీరల షోరూమ్‌నందు పనిచేయుటకు సిబ్బంది కావలెను. మేనేజర్, ఫ్లోర్ సూపర్‌వైజర్స్, సేల్స్‌మెన్, సేల్స్‌ఉమెన్, క్యాషియర్స్, రిసీవర్స్, ఫోల్డర్స్, హెల్పర్స్, ప్యాకింగ్, హౌస్‌కీపర్స్, ఎలక్ట్రీషియన్, డ్రైవర్స్. ★ అర్హత, అనుభవంబట్టి జీతం ★ PF, ESI సౌకర్యం ★ కొత్తవారికి అవకాశం. కాంచీపురం పెరుమాళ్ సిల్క్స్ ✆ 90142 16820

VJA, ఇబ్రహీంపట్నం దగ్గర మానుఫాక్చరింగ్ ఇండస్ట్రీలో పనిచేయుటకు ITI చదివిన ఎలక్ట్రీషియన్ కావలెను. జీతం: 18,000/- PF, ESI ✆ 99591 48326

ఆటోడ్రైవర్ (కారు కూడా నడిపే వారికి ప్రాధాన్యత) గోడౌన్ వర్కర్స్ (35 సం॥ల లోపు) మగవారు, విజయవాడలో పని చేయవలెను. సంప్రదించండి ✆ 93900 83900

రాయపూర్, ఛత్తీస్‌గఢ్‌లో ఒక హోటల్/ రెస్టారెంట్ కోసం అనుభవజ్ఞులైన సౌత్ ఇండియన్ వంట మాస్టర్ టిఫిన్స్, కాఫీ, టీ మొ॥ చేయుటకు కావలెను. మంచి జీతం కలదు. ఉచిత నివాసం, భోజన వసతి & వారి పిల్లలకు ఉచిత విద్య కలదు ✆: 94252 96305, 93290 27580

DRIVERS

డ్రైవర్స్ కావలెను. BENZ, BMW Cars నడుపుటకు అనుభవంగల డ్రైవర్స్ కావలెను. Age 30సం॥లనుండి 50 సం॥లోపు ✆ 99497 45000

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

(c) eenadu

ఆలయాల్లో కార్తిక మాస పూజలు

ఎస్ఎన్ గొల్లపాలెం (మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే: కార్తిక మాసం సందర్భంగా శుక్రవారం ఎస్ఎన్ గొల్లపాలెంలోని ఉమా సమేత సోమేశ్వరస్వామి మహన్యాస పూర్వక ఏక రుద్ర అభిషేకం, అర్చనలు, మంగినపూడిలో నగరేశ్వరస్వామికి, పోతేపల్లిలో విజయనరసింహ మల్లేశ్వరస్వామికి అర్చనలు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఎస్ఎన్ గొల్లపాలెంలో ఉమాసమేత సోమేశ్వరస్వామి

మచిలీపట్నం

• మచిలీపట్నం • పెడన

ధర వరలు

టమాట 31, వంగ 50, బెండ 44, పచ్చిమిర్చి 26, కాకర 36, క్యాబేజీ 30, క్యారెట్ 70, దొండ 35, బంగాళదుంప 30, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుడు 42, దోస 25, సొర 25,30, అరటి కాయ 6,7, చిక్కుడు 80, బీర 40, చామదుంప 30,ములగ 10/08, కంద 46, బీట్‌రూట్ 50, కీరదోస 40, బీన్స్ 90, క్యాప్సికం 78, అలసందలు 50, చిలకడదుంప 44, కొత్తిమీర 28/14, పుదీనా 15/5 శనివారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలు వర్తిస్తాయి. ఫిర్యాదులుంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తి, ఫోన్ 9182361295లో సంప్రదించవచ్చు.

సినిమాలు

రేవతి: బైసన్
సిరికృష్ణ: బాహుబలి
సిరివెంకట్: మాస్‌జాతర
- మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందన

✤ నగరంలోని ఈడేపల్లి పరిసర ప్రాంతాల్లో దోమల కారణంగా స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని ఆ ప్రాంత వాసులు 'మేమున్నాం.. మీకుతోడుగా' దృష్టికి తేగా.. నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు స్పందించారు. సిబ్బందిని పంపి ఫాగింగ్ చేయించారు.

✤ నగరంలోని జవ్వారుపేటలో రహదారి సమీపంలోని చెత్తను తొలగించకపోవడంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యను స్థానికులు 'మేమున్నాం.. మీకుతోడుగా' దృష్టికి తేగా.. అధికారులు స్పందించి పరిష్కరించారు.

- మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

తూడు తొలగాలి.. మురుగు పారాలి!

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే

వైకాపా ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో ప్రధాన డ్రెయిన్లు అధ్వానంగా తయారయ్యాయి. పూడిక తొలగించని కారణంగా బందరు, పెడన నియోజకవర్గాల్లో వేలాది ఎకరాల్లో పంటలు ముంపు బారినపడుతోంది. కూటమి ప్రభుత్వం వచ్చాక పూడిక తొలగింపు చేపట్టారు. ఇంకా వివిధ ప్రాంతాల్లో జమ్ము, గుర్రపు డెక్క పేరుకుపోవడంతో మురుగు పారక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పొంగి పొర్లుతూ..

మచిలీపట్నంలోని శివగంగ మేజర్ డ్రెయిన్ 11.5, లంకపల్లి కాలువ 7.8, మల్లవోలు 5.35, కుక్కలకోడు 4.9, బందరు-చల్లపల్లి రోడ్డు పక్కన డ్రెయిన్ 4.3 కి.మీ మేర విస్తరించి ఉన్నాయి. తాళ్లపాలెం బేసిన్‌లో తాళ్లపాలెం మేజర్ డ్రెయిన్ 15.1, పోతేపల్లి డ్రెయిన్ 6.6 కి.మీ ఉన్నాయి. ఇవే కాకుండా వడ్లమన్నాడు డ్రెయిన్ 17 కి.మీ మేర విస్తరించి ఉంది. వీటిలో చాలా వరకు ఖరీఫ్ సాగుకు ముందు, తరువాత తూడు, పూడిక తొలగింపుతో పాటు పలు చోట్ల రసాయనాలు పిచికారీ చేశారు. వైకాపా హయాంలో పెడన, గూడూరు మండలాల పరిధిలో 24.7 కిలోమీటర్ల మేర విస్తరించిన లజ్జబండ డ్రెయిన్‌లో సగం మేర మాత్రమే పూడిక తొలగించి వదిలేశారు. ఈ విషయమై అప్పట్లో వివిధ ప్రాంతాల రైతులు ఆందోళన వ్యక్తం చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో పలు చోట్ల సమస్య మళ్లీ పునరావృతం అవుతోందని వాపోతున్నారు. తుపానుతో పాటు అంతకు ముందు కురిసిన వర్షాలతో డ్రెయిన్లు పొంగి పొర్లుతున్నాయి.

గూడూరు మండలం మల్లవోలు పరిధిలో జమ్ముతో నిండిన లంకపల్లి డ్రెయిన్

కోతకు గురైన గట్లు

మచిలీపట్నం, పెడన నియోజకవర్గాల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో డ్రెయిన్ల గట్లు కోతకు గురయ్యాయి. గూడూరు, బందరు మండలాల పరిధిలోని లంకపల్లి మురుగు కాలువ కింద వేలాది ఎకరాల ఆయకట్టు ఉంది. వీటిని తవ్వి ఏళ్లు అవుతోంది. వైకాపా హయాంలోనే ఈ సమస్యను రైతులు వివరించినా స్పందన లేదు. ప్రస్తుతం డ్రెయిన్ పొడవునా జమ్ము దట్టంగా అల్లుకుపోయింది. వరి పంట పొట్ట దశలో ఉండటంతో దెబ్బతింటోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పెడన, బంటుమిల్లి మండలాల్లోని వివిధ ప్రాంతాల్లో మురుగు కాలువల్లో పూడిక పేరుకుపోయింది. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

పాండురంగస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధి గాంచిన చిలకలపూడి పాండురంగస్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. ఉత్సవాల ప్రారంభాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆయన సతీసమేతంగా స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మచిలీపట్నం పరిసర ప్రాంత వాసులే కాకుండా సుదూర ప్రాంత భక్తులు సైతం స్వామిని దర్శించుకుంటారన్నారు. ఈ నెల 5వ తేదీ వరకు ఉత్సవాలు కొనసాగుతాయన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ దిలీప్‌కుమార్, కమిషనర్ బాపిరాజు, కూటమి నాయకులు గోపీచంద్, బాబాప్రసాద్, మాదివాడ రాము తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

స్వామివారికి పట్టు వస్త్రాలు తీసుకువెళ్తున్న మంత్రి రవీంద్ర దంపతులు

చాగంటిని కలిసిన వివిధ సంస్థల ప్రతినిధులు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: ఆలయాల సందర్శనలో భాగంగా తన శిష్య బృందంతో శుక్రవారం సాయంత్రం మచిలీపట్నం వచ్చిన ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును.. స్థానిక ఐఎంఏ హాల్లో వైద్యులు శివప్రసాద్, సాయిప్రసాద్, బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు పీవీ ఫణికుమార్, మోపర్తి సుబ్రహ్మణ్యం తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.

సీకే నాయుడికి తగిన గుర్తింపు ఇవ్వాలి

విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బాలాజీ, పెద్దిరాజు

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే: భారత క్రికెట్ రంగ పితామహుడిగా పేరొందిన కల్నల్ సి.కె.నాయుడుకు తగిన గుర్తింపు ఇవ్వడంలో ప్రభుత్వాలు చొరవ చూపడం లేదని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ ఆవేదన వ్యక్తం చేశారు. సి.కె.నాయుడు జయంతిని శుక్రవారం మచిలీపట్నంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ మచిలీపట్నం వాసి అయిన సి.కె.నాయుడు భారతదేశ కీర్తిని ప్రపంచ దేశాలకు చాటారన్నారు. ఆయనకు ప్రభుత్వాలు తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజరు టి.పెద్దిరాజు, బడే ప్రభాకర్, కోసూరు మాధవ్, శ్రీనివాస్, మండలి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

స్ట్రాంగ్ రూం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే. పక్కన దాత అజయ్‌బాబు, వేణుగోపాల్ తదితరులు

పెడన, న్యూస్‌టుడే: స్థానిక శ్రీగంగా పార్వతీ సమేత అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు దాతలు సహకారం అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. ఈ దేవాలయంలో గర్భాలయ ప్రధాన ద్వారానికి భక్తుల ఆర్థిక సహకారంతో వెండి తాపడం చేయించారు. అలాగే ఆభరణాలను భద్రపర్చేందుకు ఏలూరు జిల్లా కలిదిండికి చెందిన పారిశ్రామికవేత్త లక్ష్మీపురపు అజయ్‌బాబు రూ.15 లక్షలు అందజేశారు. వీటితో స్ట్రాంగ్‌రూం, ఆలయ కార్యాలయ నిర్మాణం చేపట్టారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఈ రెండింటిని ఎమ్మెల్యే ప్రారంభించారు. బీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, ఆలయ ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ బళ్ల ప్రసాద్, ఈవో గోవాడ వెంకట కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

గూడూరు, న్యూస్‌టుడే : తుపానుతో పాటు అంతకు ముందు కురిసిన వర్షాలకు కలంకారీ షెడ్లు మూతపడ్డాయని, ఉపాధి కోల్పోయిన కార్మికులను ఆదుకోవాలని కప్పలదొడ్డి కలంకారీ ఆర్టిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నార్ని బసవయ్య, మెట్ల శ్యామలరావు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌తో పాటు తహసీల్దారు రాజ్యలక్ష్మికి వినతిపత్రాలు అందజేశారు.

పంట కోత ప్రయోగంతో దిగుబడి అంచనా

ప్రయోగాన్ని పరిశీలిస్తున్న అధికారులు

గోకవరం (మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే: మచిలీపట్నం ఉత్తర మండలం గోకవరం గ్రామంలో శుక్రవారం వేరుశనగ పంట కోత ప్రయోగం చేశారు. దిగుబడిని అంచనా వేశారు. కార్యక్రమంలో జిల్లా అర్థగణాంక అధికారి ఎస్.భీమరాజు, అధికారులు కె.పద్మజ, జి.విశ్వనాథం పాల్గొన్నారు.

ఈవీఎం గోదాముల పరిశీలన

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: కలెక్టరేట్ ప్రాంగణంలోని ఈవీఎం గోదాములను కలెక్టర్ డీకే బాలాజీ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దస్త్రాలను తనిఖీ చేశారు. భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరుపై ఆరా తీశారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం అధికారులు శ్యామ్‌నాథ్, సిబ్బంది ఉన్నారు.

దస్త్రాలను తనిఖీ చేస్తున్న కలెక్టర్ బాలాజీ

సమయపాలన పాటించకుంటే చర్యలు

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో యుగంధర్

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని, లేకుంటే చర్యలు ఉంటాయని జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి యుగంధర్ అన్నారు. శుక్రవారం మచిలీపట్నంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాఖాపరంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలుతో పాటు వివిధ అంశాలపై సమీక్షించి పలు సూచనలు చేశారు.

నియోజకవర్గ స్థాయి పోటీలకు అర్హత

గెలుపొందిన వారితో ఎంఈవోలు, ఉపాధ్యాయులు

బంటుమిల్లి, న్యూస్‌టుడే : స్థానిక ఎంఆర్సీ భవనంలో శుక్రవారం మండల స్థాయి వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఇందులో పెదతుమ్మిడి, బంటుమిల్లి, పెందుర్రు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు బొల్లా సువర్షిక, తిరుమాని చందన, మారుబోయిన హర్షిణిలు గెలుపొందడంతో పాటు నియోజకవర్గ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. వీరిని ఎంఈవోలు ముబీనా, వెంకటేశ్వరరావు అభినందించడంతో పాటు ప్రశంసాపత్రాలు అందించారు.

గూడూరు, న్యూస్‌టుడే : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో డివిజన్ స్థాయి ఖోఖో, యోగా జట్ల ఎంపికలు నిర్వహించారు. ఆయా పోటీల్లో డివిజన్ పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ చాటుకున్న వారితో జట్లు ఎంపిక చేసినట్లు ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి మత్తి అరుణ తెలిపారు. పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.

ఉత్తమ సేవలు అందించండి

చౌదరిని సత్కరిస్తున్న రామకృష్ణ, దిలీప్‌కుమార్ తదితరులు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: పదవి ఏదైనా బాధ్యతగా భావించి, ప్రజలు మన్ననలు పొందేలా సేవలు అందించాలని డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ అన్నారు. మచిలీపట్నం అర్బన్ బ్యాంకు వైస్ ఛైర్మన్‌గా వంపుగడల చౌదరి శుక్రవారం పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన రుణాలు అందించడంతో పాటు బ్యాంకు అభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. అనంతరం చౌదరిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఛైర్మన్ ఇమడాబత్తుల దిలీప్‌కుమార్, బ్యాంకు ముఖ్యకార్యదర్శి రాజ్‌కుమార్, నాయకులు గడ్డం రాజు, మహ్మద్‌సమీర్, గంపల భవానీ, మహ్మద్‌బాషి, పినిశెట్టి వేణు, శాయన శివయ్య తదితరులు పాల్గొన్నారు.

కృష్ణావర్సిటీలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపకులపతి రాంజీ, రిజిస్ట్రార్ ఉష తదితరులు

నివాళులు అర్పిస్తున్న భాజపా నాయకులు

అఖండ భారతంలో పటేల్‌ది ప్రత్యేక స్థానం

కృష్ణా విశ్వవిద్యాలయం (మచిలీపట్నం), న్యూస్‌టుడే: అఖండ భారతంలో సర్దార్‌వల్లభ్‌భాయ్ పటేల్‌ది ప్రత్యేక స్థానమని, కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి కె.రాంజీ అన్నారు. నగరంలోని వివిధ సంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపకులపతి మాట్లాడుతూ దేశంలోని సంస్థానాలను అన్నింటినీ ఒకేతాటిపైకి తీసుకొచ్చిన ఘనత పటేల్‌దన్నారు. ఉక్కు మనిషిగా ఎదిగిన విధానాన్ని విద్యార్థులకు వివరించారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని ధైర్యంగా ముందుకుసాగాలన్నారు. ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్.విజయకుమారి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు. అనంతరం పటేల్ 150వ జయంతి పోస్టర్‌ను రిజిస్ట్రార్ ఎన్.ఉష తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ✤ భాజపా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పంతం గజేంద్రరావు, అయోధ్య రామయ్య, పుప్పాల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల్లో ర్యాలీలు, సదస్సులు నిర్వహించారు.

బంటుమిల్లి : సర్దార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జగన్మోహనరావు తదితరులు

బంటుమిల్లి, న్యూస్‌టుడే : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జగన్మోహనరావు, అధ్యాపకులు, విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి పటేల్ చేసి సేవలను కొనియాడారు.

కృత్తివెన్ను, న్యూస్‌టుడే : పల్లెపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు టి.వి.ప్రసాద్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాడపాలెం, వాడగొయ్యి భూముల్లో క్షార గుణం

చౌడు భూముల్లో వరిపైరును పరిశీలిస్తున్న శాస్త్రవేత్త గిరిజారాణి

వాడపాలెం (మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే: చౌడు భూముల్లో ఎంసీఎం-125 రకం వరిని సాగుచేయాలని ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త ఎం.గిరిజారాణి సూచించారు. శుక్రవారం వాడపాలెం, వాడగొయ్యి గ్రామాల్లో శాస్త్రవేత్తల బృందం పర్యటించింది. ఈ సందర్భంగా గిరిజారాణి మాట్లాడుతూ ఆయా గ్రామాల్లోని వ్యవసాయ భూముల్లో క్షారగుణం ఎక్కువగా ఉందని, చౌడును తట్టుకునే ఎంసీఎం-125 రకాన్ని సాగు చేస్తే రైతులకు లాభసాటిగా ఉంటుందన్నారు. ప్రస్తుతం సాగవుతున్న ఎంటీయూ-1262, బీపీటీ-5204 వరి రకాలు పూలు, పాలు పోసుకునే దశలో ఉన్నాయన్నారు. పైరు నిలబడి ఉన్న పొలాల్లో గింజలు తాలుగా మారే అవకాశం ఉందన్నారు. మానిపండు, మాగుడు తెగుళ్ల వ్యాప్తి చెందే ప్రమాదం ఉందన్నారు. ఈ రకాల పైరు నేల వాలితే పొలంలో నీటిని అంతర్గత కాలువల ద్వారా తొలగించాలని సూచించారు.

వేరుశనగ రైతులను ఆదుకోండి

పాడైన పంటను చూపుతున్న రైతులు

తాళ్లపాలెం (మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే: మచిలీపట్నం ఉత్తర మండలం తాళ్లపాలెం పరిధిలోని వేరుశనగ పంట తుపానుకు దెబ్బతింది. కాయలు మొలకలు వస్తున్నాయని, కుళ్లిపోయాయని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం నష్ట పరిహారం అందజేయాలని కొనకళ్ల నాగరాజు తదితరులు కోరుతున్నారు.

వైభవంగా వార్షిక పవిత్రోత్సవాలు

క్రతువు వీక్షిస్తున్న భక్తులు

బంటుమిల్లి, న్యూస్‌టుడే : పాశ్చాపురం శ్రీసువర్చలా సమేత ఆంజనేయ స్వామి ఆలయంలో వార్షిక పవిత్రోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. అర్చకుడు వెంకట హనుమంతా చార్యుల పర్యవేక్షణలో తొలి రోజు సంపూర్ణ నవగ్రహ యజ్ఞం, గోపూజ, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు భక్తులు పాల్గొని స్వామివార్లను దర్శించుకుని పూజ క్రతువు వీక్షించారు.

బంటుమిల్లి, న్యూస్‌టుడే : కార్తిక మాసం సందర్భంగా శుక్రవారం మండలంలోని శివాలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. స్థానిక చంద్రమౌళేశ్వర స్వామి వారిని పంచామృతాలతో అభిషేకించారు. స్థానిక బస్టాండ్ వద్ద పూర సాంబమూర్తి అన్నపూర్ణ సీతారావమ్మ పేర్ల మీద వారి కుటుంబ సభ్యులు కార్తిక వనసమారాధన చేపట్టారు. తొలుత ఉసిరి చెట్టుకు పూజలు చేశారు.

ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

మల్లవోలు(గూడూరు): ఎల్.ఎన్.ఆర్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయమని మల్లవోలు పీఏసీఎస్ ఛైర్మన్ ముద్దినేని వెంకటేశ్వరరావు అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మల్లవోలు గ్రామంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. పడవల మోహన్ త్రినాథ్, ముంగర వీరబాబు, ప్రత్తిపాటి శివ, లింగినేని శివరామ్ పాల్గొన్నారు.

చెరుకుమిల్లి(కృత్తివెన్ను), న్యూస్‌టుడే : మండలంలోని చెరుకుమిల్లి పంచాయతీ ఉప్పులూరు గ్రామంలోని పలువురికి పెడన నియోజకవర్గ జనసేన నాయకుడు లింగం నాగేశ్వరరావు ఎల్‌బీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిష్యులు దుప్పట్లు అందజేశారు. పట్టపు భోగేశ్వరరావు, యర్రంశెట్టి శ్రీనివాసరావు, చంద్రాల వీరబాబు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ఖాతాదారులకు మెరుగైన సేవలు

రిబ్బను కత్తిరిస్తున్న విజయలక్ష్మి, పక్కన అధికారులు

పెడన, న్యూస్‌టుడే : కెనరా బ్యాంకు ద్వారా ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తామని విజయవాడ జనరల్ మేనేజర్, సర్కిల్ హెడ్ సీజే.విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం పెడన గ్రంథాలయం వీధిలో ఆ బ్యాంకు పెడన శాఖను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఎంపీడీవో ఎ.అరుణ కుమారి, బ్యాంకు రీజనల్ హెడ్ ఎ.రత్నాకరరావు, బ్రాంచి మేనేజర్ పరిశె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు బియ్యం అందజేత

కృత్తివెన్ను పల్లెపాలెం(కృత్తివెన్ను), న్యూస్‌టుడే : తుపాన్ బాధిత గ్రామాల్లోని మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా 50 కిలోల బియ్యం అందజేస్తుంది. ఈ కార్యక్రమాన్ని కృత్తివెన్ను పల్లెపాలెం గ్రామంలో శుక్రవారం ప్రారంభించారు. దేవస్థానం ఛైర్మన్ చేకూరి వెంకట్రావు, సర్పంచి తిరుమాని తిరుమాని రామతులసి, వీఆర్వో నాగమల్లేశ్వరరావు, గ్రామస్థులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

బంగారం దొంగకు జైలుశిక్ష, జరిమానా

కేతేపల్లి, న్యూస్‌టుడే: గేటుకు వేసిన తాళాన్ని పగులగొట్టి అక్రమంగా ఇంట్లోకి చొరబడి బీరువాలోని 16 తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లిన నిందితుడికి ఏడాది జైలుశిక్ష, రూ.2 వేల జరిమానా విధిస్తూ నకిరేకల్ జ్యుడీషియల్ మొదటిశ్రేణి న్యాయమూర్తి శుక్రవారం తీర్పుచెప్పారు. నల్గొండ జిల్లా కేతేపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామపంచాయతీ శివారుగ్రామమైన రాయపురంలో 2024 డిసెంబరు 31న జరిగిన ఘటనకు సంబంధించి పోలీసుల వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చిన్నబత్తిన లూర్థుమేరి ఇంటికి తాళం వేసి వెళ్లగా.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణా జిల్లా కృత్తివెన్ను మండలానికి చెందిన గంట రామారావు తాళం పగులగొట్టి బీరువాలోని బంగారం చోరీ చేశాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పట్లో పోలీసులు కేసునమోదు చేశారు. దర్యాప్తు అనంతరం నిందితుడిని గుర్తించిన పోలీసులు కోర్టులో రిమాండ్‌కు హాజరు పరిచారు. నేర నిర్ధారణ అవడంతో నకిరేకల్ జ్యుడీషియల్ మొదటిశ్రేణి నాయ్యమూర్తి నిందితునికి శిక్ష, జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారని కేతేపల్లి ఎస్సై యు.సతీష్ వివరించారు. పోలీసు కానిస్టేబుల్ జి.సురేష్‌ను ఎస్పీ శరత్‌చంద్రపవార్ అభినందించారు.

కొనసాగుతున్న సహాయక చర్యలు

పెడన, న్యూస్‌టుడే : తుపానుతో పెడన మండలంలో ప్రజాజీవనానికి పాక్షికంగా అవరోధం ఏర్పడింది. ఈ నేపథ్యంలో అధికారులు సహాయక చర్యలు వేగవంతం చేశారు. గ్రామాల్లోని రహదారులపై పడిన చెట్లను తొలగిస్తున్నారు. నందిగామలో ఒక గృహంపై భారీ వృక్షం కూలి ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. దీంతో ఆర్ అండ్‌బీ రోడ్డుపై ఉన్న దాన్ని డిప్యూటీ ఎంపీడీవో నాగిరెడ్డి పర్యవేక్షణలో శుక్రవారం తొలగించారు. ఇక విద్యుత్తు దాదాపు అన్ని గ్రామాలకు పునరుద్ధరించినా ఆ గ్రామాల్లోని కొన్ని ప్రాంతాలకు శుక్రవారం ఉదయం సరఫరా ఇచ్చారు.

నందిగామలో కూలిన వృక్షాన్ని తొలగిస్తున్న కార్మికులు

శుభ్రతతో వ్యాధుల దూరం

వన్నారుకానూరు (మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా వన్నారుకానూరులో పేరుకుపోయిన వ్యర్థాలను పంచాయతీ సిబ్బంది శుక్రవారం తొలగించారు. వీధుల్లో నిలిచిన వర్షపు నీటిని డ్రెయిన్లలోకి మళ్లించారు. వీధుల్లో బ్లీచింగ్ చల్లారు. కార్యక్రమాలను తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు గోపు సత్యనారాయణ పర్యవేక్షించారు. ప్రజలు వ్యక్తిగత శుభ్రత పాటిస్తే వ్యాధుల బారిన పడకుండా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో దివి మహేష్, చెక్క ఏడుకొండలు, పీత రాము, సేరు ఏసు తదితరులు పాల్గొన్నారు.

వన్నారుకానూరులో బ్లీచింగ్ చల్లుతున్న పంచాయతీ సిబ్బంది

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని డిప్యూటీ ఎంపీడీవో నాగిరెడ్డి తెలిపారు. బావులు, రక్షిత తాగునీటి ట్యాంకులు క్లోరినేషన్ చేయాలని సూచించారు. దోమలు అధికంగా ఉన్న గ్రామాల్లో ఫాగింగ్ చేయాలని కోరారు. నందిగామలో తుపానుకు కూలిన 90 ఏళ్ల భారీ వృక్షం తొలగింపు పనులు శుక్రవారంతో పూర్తి చేశామన్నారు. ఆర్అండ్‌బీ అధికారుల సహకారం అందించారని చెప్పారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన

బంటుమిల్లి, న్యూస్‌టుడే : తుపాను కారణంగా పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే పరిహారం అందించాలని వైకాపా పెడన నియోజకవర్గ సమన్వయకర్త ఉప్పాల రాము అన్నారు. ఆయన శుక్రవారం బంటుమిల్లి మండలంలోని కంచడం, ముంజులూరు తదితర గ్రామాల్లో పర్యటించి దెబ్బతిన్న వరి పొలాలను పరిశీలించారు.

బంటుమిల్లి, న్యూస్‌టుడే : తుపాన్ కారణంగా అర్తమూరు, ముంజులూరులో దెబ్బతిన్న వరి పొలాలను వ్యవసాయ శాస్త్రవేత్తలు గిరిజా రాణి, రాధిక, హరి సత్యనారాయణ, నాగేంద్రరావు, వెంకట లక్ష్మి, యశ్వంత్ పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఏడీఏ రమాదేవి, ఏవో అజయ్ తదితరులు పాల్గొన్నారు.

బంటుమిల్లి, న్యూస్‌టుడే : తుపాను కారణంగా దెబ్బతిన్న బంటుమిల్లి ప్రధాన కాలువ గట్లను నీటి పారుదల శాఖ ఏఈ రాజ్యలక్ష్మి, డీసీ ఛైర్మన్ బొర్రా కాశీ విశేశ్వరరావు శుక్రవారం పరిశీలించారు. దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించడంతో పాటు ఆయా వివరాలను సేకరించారు. నివేదికను ప్రభుత్వానికి అందిస్తామని, త్వరలో గట్లను పటిష్ఠం చేస్తామని కాశీ తెలిపారు.

ఉమ్మడి జిల్లాల క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం రాష్ట్రంలోనే ఉత్తమ క్రీడాకారులను అందించే కర్మాగారం అని ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్టేడియంలో నందమూరి తారక రామారావు మెమోరియల్ కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల ఓపెన్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించారు.

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

విద్యార్థినికి ఆర్థిక సాయం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: ఉంగుటూరు మండలం తరిగొప్పలకు చెందిన ఓ విద్యార్థిని ఉన్నత విద్యాభ్యాసానికి మానవత స్వచ్ఛంద సంస్థ చేయూతనిచ్చింది. మచిలీపట్నం పింగళి వెంకయ్య ప్రభుత్వ వైద్య కళాశాలలో రెండో సంవత్సరం చదువుతున్న బొకినాల గీతికకు రూ.15 వేలు సంస్థ తరఫున శుక్రవారం మానవత కార్యాలయంలో రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు ఈ మొత్తాన్ని అందజేశారు. సంస్థ ప్రతినిధులు సత్యనారాయణ, నరసింహారావు, గణేశ్, సూర్యనారాయణ, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తగ్గిన రామిలేరు ఉద్ధృతి

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడు మండలంలో రామిలేరు వాగు ప్రవాహం తగ్గింది. తుపాను కారణంగా కురిసిన వర్షాలకు తోడు, నూజివీడు మండలంలో తెగిన చెరువు కట్ట తెగడంతో వచ్చిన నీరు కారణంగా గురువారం ఒక్కసారిగా ఉద్ధృతి పెరిగింది. కాజ్‌వే పైనుంచి నీరు వెళ్లడంతో కొత్తపల్లి, బిళ్లనపల్లి వెళ్లే మార్గాల్లో రాకపోకలు ఆగిపోతాయన్న ఆందోళన వ్యక్తమైంది. అధికార్లు కూడా కాజ్‌వేల వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేశారు. శుక్రవారం ఉదయం నాటికి ప్రవాహం తగ్గడంతో ఎలాంటి ఇబ్బంది లేకుండాపోయింది.

కాజ్‌వేకు సమాంతరంగా ప్రవహిస్తున్న వాగు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందనకు వందనం

యనమలకుదురు హోసన్నా ప్రార్థనా మందిరం పక్క రోడ్డులో కొన్ని రోజులుగా మురుగు కాలువల్లో పూడిక తీయడం లేదు. ఈ సమస్యను స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. కమిషనర్ షేక్ నజీర్ స్పందించారు. సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించారు. ✦ పోరంకి శ్రీకృష్ణవేణి స్కూల్ రోడ్డులో కొన్ని రోజులుగా చెత్త తీయడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. శానిటరీ అధికారి సుధాకర్ స్పందించి సమస్య పరిష్కరించారు. -యనమలకుదురు, పోరంకి, న్యూస్‌టుడే

పురమిత్ర యాప్.. పరిష్కారం చూపు!

కానూరు, తాడిగడప, యనమలకుదురు, న్యూస్‌టుడే

పురపాలికల పరిధిలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం పురమిత్ర యాప్‌ను మార్చి 1న అందుబాటులోకి తెచ్చింది. దీన్ని తాడిగడప పురపాలికలోని నాలుగు సర్కిల్స్ ప్రజలు చక్కగా వినియోగించుకుంటున్నారు. మార్చి నుంచి అక్టోబరు 31 వరకు 650 సమస్యలను అధికారుల దృష్టికి తేగా వాటిని అధికారులు పరిష్కరించారు. మరో 250 మంది ఆస్తి పన్ను చెల్లించారు. చరవాణి నంబరు ద్వారా లాగిన్ అయి పురపాలికలోని ఎలాంటి సమస్యనైనా ఫొటో తీసి అప్‌లోడ్ చేస్తే.. అది సంబంధిత సచివాలయానికి వెళుతుంది. వారు తక్షణమే పరిష్కరించి ఆన్‌లైన్ పరిష్కారానికి సంబంధించిన ఫొటోలు అప్‌లోడ్ చేస్తారు.

ఉపయోగాలు ఇవీ..

★ ఫిర్యాదులు, సేవలు, చెల్లింపునకు యాప్‌ను వినియోగించుకోవచ్చు. ★ గత 8 నెలల్లో పారిశుద్ధ్యం, నీటి సరఫరా, పట్టణ ప్రణాళిక సంబంధిత, వీధి దీపాలు, ఇంజినీరింగ్ తదితర అంశాలపై వచ్చిన సమస్యలను అధికారులు పరిష్కరించారు. ★ ప్రజలు ఆన్‌లైన్‌లో సేవలు కూడా పొందవచ్చు. ఖాళీ స్థలాలు, నీటి పన్నులు, డ్రెయినేజీ కనెక్షన్‌తో పాటు ఇతర సేవలు పొందవచ్చు. ★ చెల్లింపుల విభాగం ద్వారా ఆస్తి పన్ను, పేరు మార్పు, మ్యూటేషన్ ఛార్జీలు, ప్రకటనల పన్నులు చెల్లించవచ్చు. ★ ఇంటింటి చెత్త సేకరణ, పరిసరాల్లో పారిశుద్ధ్య సమస్యలు వంటి అంశాలపై ప్రజలు తమ అభిప్రాయాలు తెలియజేయవచ్చు.

వివరాలు ఇలా..

పేరు : తాడిగడప పురపాలిక సంఘం
సర్కిల్స్: కానూరు, తాడిగడప, యనమలకుదురు, పోరంకి
జనాభా: 2,00,000
యాప్ వినియోగిస్తున్న వారు: 4660

మంచి స్పందన

పురమిత్ర యాప్‌నకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. ఇప్పటి వరకు డౌన్‌లోడ్ చేసుకోని వారు వెంటనే చేసుకొని.. తమ సమస్యలను మా దృష్టికి తేవచ్చు. వాటన్నింటినీ పరిష్కరిస్తాం.

–షేక్ నజీర్, కమిషనర్, తాడిగడప పురపాలక సంఘం

చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ

తాడిగడప జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ ఎన్.కనకదుర్గ తదితరులు

గన్నవరంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

పోరంకి, తాడిగడప, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా తాడిగడప జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై శుక్రవారం నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి స్థానాల్లో నిలిచిన ఎం.గోపిక, ఎం.సాయిదుర్గాభవానీ, ఎస్కే షాకీరాలకు.. ప్రిన్సిపల్ ఎన్.కనకదుర్గ, ఉపాధ్యాయులు పి.మల్లికార్జునరావు, విద్యా కమిటీ సభ్యుడు విజయ్‌కుమార్ బహుమతులు అందజేశారు.

పోరంకి శ్రీఉషోదయా హైస్కూల్‌లో..

పోరంకి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో..

★ 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా పోరంకి శ్రీఉషోదయ హైస్కూల్లో 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఎన్.వెంకటశృతి, మోనాశ్రీ, గౌతమ్‌కుమార్‌శ్రీలకు.. ప్రిన్సిపల్ ఏఎన్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పల్లవి, పద్మజలు బహుమతులు అందజేశారు.

★ పోరంకి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన బి.భవానీ, దుర్గాంబిక, వరలక్ష్మీలకు.. ప్రిన్సిపల్ ఎం.సుమలత, ఉపాధ్యాయురాలు కె.ఈశ్వరి బహుమతులు అందజేశారు.

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం బాలుర జడ్పీ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఎం.శ్రావణి, కె.షర్మిల, బి.ఐశ్వర్యలకు.. హెచ్ఎం సునీల.. ఉపాధ్యాయులతో కలిసి బహుమతులు అందజేశారు.

షటిల్ బ్యాడ్మింటన్ జట్ల ఎంపిక

క్రీడాకారులతో నిర్వాహకులు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం చింతలపేట కేవీఆర్ ఇండోర్ స్టేడియంలో శుక్రవారం పాఠశాల క్రీడా సమాఖ్య గుడివాడ డివిజన్ స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ అండర్-17 బాలురు, బాలికల ఎంపికలు నిర్వహించారు. ఎంపికలను గుడివాడ ఉప విద్యాశాఖ అధికారి కొండా రవికుమార్ ప్రారంభించారు. బాల, బాలికలకు పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని గుడివాడ డివిజన్ ఎంపిక చేశారు. ఎంఈఓ-2 ఎం.కమల, వార్డర్ అసోసియేషన్ అధ్యక్షులు కేవీఆర్.కిషోర్, పాఠశాల క్రీడా సమాఖ్య జిల్లా కార్యదర్శి జె.రాంబాబు, నియోజకవర్గ క్రీడా సమన్వయకర్త డి.నాగరాజు, విశ్రాంత ఎయిర్‌ఫోర్స్ డైరెక్టర్ ముక్కామల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి ట్యాంకు వితరణ

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: కొత్తరేమల్లె మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలకు అవనిజ గోపాలకృష్ణమూర్తి వెయ్యి లీటర్ల సామర్థ్యం గల మంచినీటి ట్యాంకును వితరణగా ఇచ్చారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వెలవర్తి రవిబాబుకు దీనిని అందజేశారు. వెంకటకృష్ణారావు, రంగారావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక అభివృద్ధి చేయాలని వినతి

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన కంకిపాడులోని హిందూ శ్మశాన వాటికను అభివృద్ధి చేయాలని తెదేపా సీనియర్ నాయకుడు యలమంచిలి కిషోర్‌బాబు.. పంచాయతీ అధికారులకు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్మశానంలో గోతులు పడటంతో పాటు పిచ్చిమొక్కలు పెరిగిపోయి పరిసరాలు అపరిశుభ్రంగా మారాయన్నారు.

నష్టం అంచనాలు తయారు చేయండి

సాయిపురంలో నేలవాలిన వరి పొలాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

ఉయ్యూరు గ్రామీణం, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంటల వివరాలను సేకరించి.. ప్రభుత్వానికి నివేదించాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్.. అధికారులను ఆదేశించారు. ఉయ్యూరు మండలం సాయిపురం, ముదునూరు, జబర్లపూడి, చిన ఓగిరాల గ్రామాల్లో దెబ్బతిన్న వరి పొలాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్న రైతులకు సాయం అందేలా కృషి చేస్తానని తెలిపారు. అధికారులు, రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అధికార ప్రతినిధిగా నియామకం

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉయ్యూరుకు చెందిన వెంట్రప్రగడ వీరాంజనేయులు నియమితులయ్యారు. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కోనా శ్రీనివాసరావు నియామక పత్రం అందజేశారు. ఫెడరేషన్ పరంగా తనవంతు సేవలందిస్తానని వీరాంజనేయులు చెప్పారు.

వెంట్రప్రగడ వీరాంజనేయులు

సామాజిక తనిఖీలపై ప్రజావేదిక

పనులపై చర్చిస్తున్న డ్వామా అధికారులు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: ఉంగుటూరు మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీలపై శుక్రవారం ప్రజావేదిక నిర్వహించారు. డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ శివప్రసాద్ అధ్యక్షతన 2024-25లో జరిగిన ఉపాధి హామీ పనులపై నిర్వహించిన సామాజిక తనిఖీ నివేదికలను గ్రామాల వారీగా డీఆర్‌పీలు చదివి వినిపించారు. 1,342 ఉపాధి హామీ పనులకు గాను రూ.13.34 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఈ పనుల్లో రూ.9,79,359 అవకతవకలు జరిగినట్లుగా గుర్తించి ఫీల్డ్ అసిస్టెంట్ల నుంచి రికవరీ చేసి వేతనదారులకు చెల్లించినట్లు సామాజిక తనిఖీ బృందం ఆదేశించింది. మరో రూ.1.67 లక్షలు ఉపాధి హామీ సిబ్బందిపై జరిమానాలు విధించడంతో పాటు ఎలుకపాడు సీనియర్ మేట్ ఆత్మారా గోపాని విధుల నుంచి తొలగించినట్లు తెలిపారు. ఎంపీపీ వద్దమాడి సరోజిని, ఎంపీడీఓ ఈ.సత్యకుమార్, పలువురు డ్వామా సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సామూహిక వ్రతాలు

హనుమాన్‌జంక్షన్: హనుమాన్‌జంక్షన్ శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పలువురు దంపతులు పాల్గొని శుక్రవారం సామూహిక వేంకటేశ్వరస్వామి వ్రతాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కాకాని బాబు, అరుణ దంపతులు భక్తులకు అవసరమైన పూజా సామగ్రిని ఉచితంగా అందించారు. అర్చకులు చక్రావధానుల సీతారామాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా పూజలు జరిపించారు.

అవినీతి రహిత సమాజ స్థాపనే లక్ష్యం

కానూరు: అవినీతి రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం పని చేస్తోందని డీఎస్పీ యు.బంగారు రాజు అన్నారు. శుక్రవారం వీ సిద్ధార్థ న్యాయ కళాశాలలో నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. అవినీతిపరులు ఎంతటి వారైనా తమ పరిధి నుంచి తప్పించుకోలేరన్నారు. విజిలెన్స్ ఏవో వి.కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య బలోపేతం, సమగ్రత, అవినీతి నిర్మూలన, పరిజ్ఞానం పెంచుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి అధికారి ప్రజలకు జవాబుదారీగా ఉండేలా చూడటం ముఖ్య విధి అని, అందుకు విజిలెన్స్ విభాగానికి అందరూ సహకరించాలన్నారు. ఈ సందర్భంగా అవినీతి నిర్మూలన, సుపరిపాలనను ప్రోత్సహించడంలో పౌరుల పాత్ర అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించినట్లు ప్రిన్సిపల్ చెన్నుపాటి దివాకర బాబు తెలిపారు. కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి కె.వెంకటేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎస్పీ బంగారురాజు, కళాశాల ప్రిన్సిపల్ దివాకరబాబు తదితరులు

ఆవిష్కరణాత్మక ఆలోచనలే దేశాభివృద్ధికి దోహదం

రామవరప్పాడు, న్యూస్‌టుడే: యువత, విద్యార్థులు ఆవిష్కరణాత్మక ఆలోచనలు పెంపొందించుకున్నప్పుడే దేశాభివృద్ధికి తోడ్పాటు లభిస్తుందని కేఎల్ యూనివర్సిటీ డైరెక్టర్ జె.శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం నిడమానూరులోని శ్రీచైతన్య మయూరి రామన్ భవన్-3, 4లో కేఎల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు "మన దేశం-మన రాష్ట్రం-మన ఆవిష్కరణలు" అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నేటి విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, దేశానికి అవసరమైన కొత్త పరిష్కారాలు ఆలోచించే సాంకేతిక సృజనకారులుగా ఎదగాలన్నారు. వైజాగ్‌కు వస్తున్న గూగుల్ డేటా సెంటర్ లాంటి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన అంతర్జాతీయ కంపెనీలతో మరింత ఉపాధి దొరుకుతుందన్నారు. చైతన్య కళాశాల ఎగ్జిక్యూటివ్ డీన్ శరత్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యావంతులను రాష్ట్రానికి అందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కేఎల్‌యూ ప్రొఫెసర్ బొబ్బిలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో ప్రసంగిస్తున్న జె.శ్రీనివాసరావు..

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా: నా క్లయింట్స్: యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ రూరల్ మండలం, రామవరప్పాడు కాపురస్తులు తెర్లి సురేష్‌గారి భార్య **బోకం భాను రేఖ** మరియు బోకం సోమేశ్వరరావు గారి కుమారుడు **బోకం దిలీప్‌కుమార్** అను వారు తెలంగాణ రాష్ట్రం, భీమగల్ నిజామాబాద్ కాపురస్తులు అయిన బంగారయ్య గారి నారాయణ గారి కుమారుడు **బంగారయ్యగారి చక్రపాణి** గారు మరియు యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ కరెన్సీనగర్ కాపురస్తులు అయిన పంచాంగం తారాచంద్ గారి కుమారుడు **పంచాంగం రమాకాంత్ భార్గవ్** గారల తాలూకు నున్న గ్రామ ఆర్.యస్.నెం. 811/6రు దాఖలా (చ.గ. 484.0లు + చ.గ. 484.0లు) చ.గ. 968.0లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమును నా క్లయింట్స్ కొనుగోలు చేయుటకు నిర్ణయించుకొనియున్నందున సదరు భూమి కొనుగోలు విషయమై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు వున్నచో వాటిని నాకు పది రోజులలోగా తెలియజేయవలసినదిగా ఈ ప్రకటన ద్వారా కోరుతున్నాను. సదరు పది రోజుల అనంతరము వచ్చిన ఏవిధమైన క్లయిములు వచ్చిననూ అంగీకరింపబడవు.

షెడ్యూలు: యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి పరిధిలోని నున్న సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ రూరల్ మండలం, నున్న గ్రామ పంచాయతీ ఏరియాలో చేరినటువంటి నున్న గ్రామ ఆర్.యస్.నెం. 811/6రు దాఖలా (చ.గ. 484.0లు + చ.గ. 484.0లు) చ.గ. 968.0లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు:** గుణదల డొంక రోడ్డు, **దక్షిణం:** అడుసుమల్లి విజయలక్ష్మి వగైరాల ఆస్తి, **పడమర:** గునిశెట్టి సుబ్బారావు వగైరాల ఆస్తి, **ఉత్తరం:** యితరుల దారి ఆస్తి.

పి. అనిల్ ముఖర్జీ, అడ్వకేట్,
డోరు నెం. 6-3-634, థర్డ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం. 301, గ్రీన్ ఛానెల్ అపార్టుమెంట్స్,
ఖైరతాబాద్, హైదరాబాద్-500 004,
ఫోన్ నెం. +91 98853 14234
తేదీ: 01-11-2025, విజయవాడ.

నియోజకవర్గ పోటీలకు ఎంపిక

ఉయ్యూరు, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర సచివాలయంలోని అసెంబ్లీలో ప్రభుత్వ నిర్వహించే మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొనేందుకు మండల స్థాయి ఎంపిక కార్యక్రమం శనివారం నిర్వహించారు. జడ్పీ పాఠశాలలో ఉయ్యూరు మండల స్థాయిలో వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించి.. నియోజకవర్గ స్థాయికి విద్యార్థుల్ని ఎంపిక చేశారు. విజేతలకు ఎంఈవో సుధారాణి బహుమతులు అందజేశారు. ప్రథమ స్థానంలో కె.థెరిస్సా(ఆకునూరు), ద్వితీయ యు.అక్షయ(ఉయ్యూరు), వి.రూప(కడవకొల్లు) తృతీయ స్థానంలో నిలిచారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.వి.నాగేశ్వరరావు, సుధాకర్, అనంతలక్ష్మి, కార్తిక్ పాల్గొన్నారు.



ఉయ్యూరులో విద్యార్థినికి బహుమతి ఇస్తున్న ఎంఈవో సుధారాణి

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని గన్నవరం నియోజకవర్గ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు శుక్రవారం వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. గుడివాడ డీవైఈవో కొండా రవి కుమార్ పర్యవేక్షణలో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గన్నవరం బాలికల జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన పోటీల్లో నిడమానూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పి.చరిత విజేతగా నిలిచింది. కార్యక్రమంలో ఎంఈవో కమల, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మరో 11 రోజులు కొనసాగనున్న అన్నదానం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: అయ్యప్ప దీక్ష ధారణ చేసిన భక్తుల సౌకర్యార్థం కొయ్యూరు శ్రీచంద్రశేఖరస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన శిబిరంలో ఈ ఏడాది ఇప్పటివరకు 10 వేల మందికి అన్నదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. మొత్తంగా గత ఎనిమిదేళ్ల వ్యవధిలో 1,64,300 మందికి భిక్ష సమకూర్చామన్నారు. అయ్యప్ప దీక్ష తీసుకున్న భక్తులకు ఏటా ఈ శిబిరంలో 41 రోజులు నిరంతరాయంగా అన్న ప్రసాదం వితరణ చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఈ ఏడాది దసరా రోజున శిబిరాన్ని ప్రారంభించగా, శుక్రవారానికి 30వ రోజుకు చేరుకుంది. మడిచర్లకు చెందిన చెరుకూరి శ్రీనివాస్ శుక్రవారం దాతగా వ్యవహరించారు. గ్రామస్థులు, అన్నదాన కమిటీ, బొమ్ములూరు దీపక్ నెక్సజెన్ పరిశ్రమ తోడ్పాటుతోనే అయ్యప్పలతో పాటు, భవానీ, శివ దీక్షలు చేపట్టిన వారికి ఆహారం అందిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. మరో 11 రోజుల పాటు పూర్తి స్థాయిలో ఈ శిబిరం కొనసాగుతుందని, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఘనంగా వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి

వీరవల్లి విజయ డెయిరీలో పటేల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, విద్యార్థులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్ జయంతిని శుక్రవారం పలు చోట్ల ఘనంగా నిర్వహించారు. వివిధ జడ్పీ ఉన్నత పాఠశాలల్లో పటేల్ చిత్రపటానికి నివాళులర్పించిన ఉపాధ్యాయులు, విద్యార్థులతో ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. వీరవల్లి విజయ డెయిరీ యూనిట్‌లో ఛైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో పటేల్‌కు నివాళులర్పించి, దేశ సమగ్రతకు ఆయన చేసిన కృషిని వివరించారు. కానుమోలు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. హనుమాన్‌జంక్షన్ మానవత కార్యాలయంలో కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు, వల్లభ్‌భాయ్‌పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేశారు.

పోరంకి, కానూరు: తాడిగడప పురపాలిక కమిషనర్ కార్యాలయంలో సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కమిషనర్ షేక్ నజీర్ తదితరులు పాల్గొన్నారు. ✦ కానూరు సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఐక్యతా మార్చ్ నిర్వహించి.. ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ ఎంవీ సాయిబాబు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శివరాంప్రసాద్ పాల్గొన్నారు.

గన్నవరం గ్రామీణం: సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతిని గన్నవరంలోని భాజపా కార్యాలయంలో పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కుమారస్వామి, మండలాధ్యక్షుడు అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

తాడిగడపలో నివాళులర్పిస్తున్న పురపాలక కమిషనర్ నజీర్ తదితరులు

తుపాను బాధితులకు నిత్యావసరాల పంపిణీ

పెనమలూరు, న్యూస్‌టుడే: మొంథా తుపాన్ బాధితులకు తహసీల్దారు గోపాలకృష్ణ, తెదేపా నాయకులు శుక్రవారం నిత్యావసరాలు అందజేశారు. పెనమలూరుకు చెందిన 29 నిరుపేద కుటుంబాలను ఇటీవల పునరావాస కేంద్రాలకు తరలించారు. వారంతా బుధవారం తిరిగి తమ నివాసాలకు చేరుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక్కో కుటుంబానికి 25 కేజీల బియ్యం, కిలో చొప్పున కందిపప్పు, నూనె, పంచదార, ఉల్లిపాయలు, బంగాళదుంపలు అందజేశారు.

పెనమలూరులో సరకులు అందజేస్తున్న తహసీల్దారు గోపాలకృష్ణ, తెదేపా నాయకులు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: కంకిపాడులో సరకుల పంపిణీ కార్యక్రమంలో ఉయ్యూరు ఆర్డీవో హేలాషారోన్, తహసీల్దార్ భావన్నారాయణ, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ఉయ్యూరు: ఉయ్యూరు 15వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్, పురపాలిక ఛైర్మన్ వల్లభనేని సత్యనారాయణ(నాని) పాల్గొని తుపాను బాధితులకు నిత్యవసరాలు పంపిణీ చేశారు.

నున్న, న్యూస్‌టుడే: మొంథా తుపాన్ కారణంగా నున్న పరిధిలోని ముంపు ప్రాంతాల నుంచి పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందిన 34 కుటుంబాలకు.. నున్న జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో విజయవాడ రూరల్ మండలం తహసీల్దార్ బి.సుగుణ నిత్యావసర సరకులను పంపిణీ చేశారు.

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: వీరవల్లి, ఉమామహేశ్వరపురం, ఎ.సీతారాంపురం, పెరికీడు గ్రామాల్లోని శిబిరాల్లో ఉన్న 69 మందికి రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ వైస్‌ఛైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ, తహసీల్దార్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో నిత్యావసరాలు అందజేశారు.

గుర్రపు డెక్క తొలగింపు

పనులను పర్యవేక్షిస్తున్న తెదేపా నాయకులు

నున్న, న్యూస్‌టుడే: ఇటీవల కురిసిన వర్షాలకు నున్న గ్రామంలోని పలు ప్రాంతాలు, ముస్తాబాద రోడ్డులోని కాలువల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్క, మురుగును తెదేపా నాయకులు శుక్రవారం జేసీబీతో తొలగింపజేశారు. గన్నవరం మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ గూడవల్లి నరసింహారావు, బాబూరావు, శ్రీదేవి, శ్రీనివాస్‌రెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనివాస్ యాదవ్ పనులు పర్యవేక్షించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

మృతదేహం గుర్తింపు

కంకిపాడు గ్రామీణం: కంకిపాడులోని అయానా కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం జరిగిన ఓ వివాహ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాజరుకానున్నట్లు అధికార సమాచారం రావడంతో పోలీసులు రహదారుల వెంబడి తనిఖీలు నిర్వహించారు. ఆ సమయంలో కన్వెన్షన్ సమీపంలోని ఫ్లైవోవర్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి కదలకుండా పడి ఉండటాన్ని గుర్తించి, లేపేందుకు ప్రయత్నించారు. ఎటువంటి చలనం లేకపోవడంతో నాడిని పరీక్షించారు. అప్పటికే అతడు మృతిచెందినట్లు తేలింది. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి, వారి ఆదేశాల మేరకు మృతదేహాన్ని అక్కడి నుంచి తరలించారు.

చౌక బియ్యం పట్టివేత

కంకిపాడు గ్రామీణం: కంకిపాడులో రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న డిపో నిర్వాహకుడిని స్థానికులు పట్టుకొని రెవెన్యూ అధికారులకు అప్పగించిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల మేరకు.. గ్రామంలోని ఆరో నంబరు దుకాణం నిర్వాహకుడు హరిప్రసాద్.. రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా.. స్థానికులు గుర్తించి.. డీటీ ప్రదాన్‌కు సమాచారం ఇచ్చారు. ఆయన వచ్చి బియ్యం నిల్వలను నిల్వను లెక్కించగా.. 250 కిలోల వ్యత్యాసం వచ్చింది. దీంతో నిందితుడిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు చెప్పారు. పట్టుబడిన బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

(c) eenadu

గుడివాడ
•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే : తుపాను కారణంగా పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా పేర్కొన్నారు. తోట్లవల్లూరు గ్రామంలో కృష్ణానదిలో కొనసాగుతున్న వరదను రైతులు, అధికారులతో కలిసి పరిశీలించారు. కొంతమంది రైతులు ఈదురు గాలులకు లంకల్లో సాగు చేసిన అరటితోటలు నేలవాలిపోయాయని, మినుము పంట కూడా దెబ్బతిందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మీ సమస్యను పై అధికారుల దృష్టిలో పెట్టి న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో పునరావాస కేంద్రంలో ఉన్న లబ్ధిదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. తహసీల్దార్ ఎం.కుసుమకుమారి, ఎంపీడీవో రవికాంత్, సీఐ వై.చిట్టిబాబు, ఏవో శ్రీదేవి, ఉద్యానశాఖాధికారిణి మానస, తెదేపా నేతలు గుత్తా రాము, లుక్కా రేణుకారావు తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంకు విజయోత్సవం

పామర్రు, న్యూస్‌టుడే: కెనరా బ్యాంకు 19 శాతం వృద్ధి సాధించిన నేపథ్యంలో పామర్రు కెనరా బ్యాంకులో శుక్రవారం విజయోత్సవం నిర్వహించారు. బ్యాంకు మేనేజర్ నవీన్ సిబ్బందితో కలిసి కెనరా బ్యాంకు వ్యవస్థాపకుడు సుబ్బారావుపాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

పీహెచ్‌సీ తనిఖీ

మోపిదేవి, న్యూస్‌టుడే: జిల్లా వైద్య ఆరోగ్య అధికారి యుగంధర్ మోపిదేవి పీహెచ్‌సీని శుక్రవారం తనిఖీ చేశారు. రోజువారీ వస్తున్న రోగుల సంఖ్య, వారికి ఇస్తున్న మందులు, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఆవాస పరిధిలో ఉప ఆరోగ్య కేంద్రాల పనితీరుని విశ్లేషణ చేశారు. నిధుల వినియోగంపై ఆరా తీశారు.

భారీ గోతులతో అవస్థల ప్రయాణం

నందివాడ మండలంలోని ఈ రహదారిలో ప్రయాణమంటే ఒకరకంగా సాహసమనే చెప్పాలి. గుడివాడ నుంచి రుద్రపాక శివారు గోపాలపురం వెళ్లే ఆర్అండ్‌బీ రహదారిని కొన్నేళ్ల కిందట గుడివాడ నుంచి తమిరిశ వరకూ అభివృద్ధి చేశారు. అక్కడ నుంచి గోపాలపురం వరకూ రహదారి అడుగడుగునా భారీ గోతులతో నిండి వర్షం వస్తే చెరువులను, కాల్వలను తలపిస్తోంది. దీంతో మండలంలోని తమిరిశ, దండిగానపూడి, గండేపూడి, పొనుకుమాడు, గొంగళ్లమూడి, అనమనపూడి, పోలుకొండ, గాజులపాడు, రుద్రపాక, శివారు గోపాలపురం వరకూ రహదారిలో భారీ గోతులు వర్షం నీటితో నిండి ప్రయాణికులకు నరకం చూపుతోంది.

అనమనపూడి సెంటర్ వద్ద చెరువులా..

పోలుకొండ వద్ద నిండా గోతులు

- నందివాడ(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే

సమస్యల వలయంలో సర్కారు బడి

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే

సర్కారు బడుల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. తరగతి గదుల కొరత, భవనాలు శిథిలావస్థలో ఉండటం, తాత్కాలిక భవనంలో తరగతుల నిర్వహణ, మరుగుదొడ్ల నిర్వహణ లోపం తదితర సమస్యలతో విద్యార్థులు సతమతం అవుతున్నారు. గుడివాడ పట్టణం ఆర్టీసీ కాలనీ ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకోగా రెండు విడతలుగా కూల్చివేశారు. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఉండగా 33 మంది విద్యార్థులకు ఇద్దరే ఉపాధ్యాయులు ఉండటంతో బోధన సరిగా సాగడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదనపు గదులు లేక ఇరుకుగా కూర్చొని చదువుకోవాల్సి వస్తుంది. ప్రస్తుతం ఒకే గదిని రెండు భాగాలుగా విభజించి విద్యా బోధన కొనసాగిస్తున్నారు. మధ్యాహ్న భోజనం చేసేందుకు కూడా స్థలం లేదు. మరుగుదొడ్లకు పైకప్పు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. విద్యాశాఖాధికారులు స్పందించి నూతన తరగతి గదులు నిర్మించాలని కోరుతున్నారు.

ప్రాథమిక పాఠశాల నిర్వహిస్తున్న భవనం

తరగతి గదుల నిర్మాణం విషయంపై 'న్యూస్‌టుడే' ఎంఈవో రజినిని వివరణ కోరగా అదనపు తరగతుల విషయంపై మునిసిపల్ కమిషనర్‌కు సమాచారం అందించామన్నారు. వ్యయ అంచనాలను సిద్ధం చేసి త్వరిత గతిన సమస్యను పరిష్కరిస్తామని చెప్పారన్నారు.

కేటీఆర్ మహిళ కళాశాలలో..

బేతవోలు పురపాలక ఉన్నత పాఠశాలలో..

సంప్రదాయాల పరిరక్షణకు ఈనాడు కృషి

గుడివాడ, న్యూస్‌టుడే: కనుమరుగైపోతున్న భారతీయ సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించడానికి ఈనాడు చేస్తున్న కృషి మరువలేనిదని కేటీఆర్ మహిళా కళాశాల సెక్రటరీ పర్వతనేని నిర్మల పేర్కొన్నారు. స్థానిక కేటీఆర్ మహిళా కళాశాలలో ఈనాడు ప్రతిభా పాటవ పోటీలలో భాగంగా 'మీకు ఇష్టమైన పండుగ' అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు శుక్రవారం నిర్వహించారు. విజేతలుగా టి.అర్చన, పి.లక్ష్మీ ప్రసన్న, ఎస్.సురేఖ నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సుప్పు, అధ్యాపకుడు పి.నాగాంజనేయులు బహుమతులు అందజేశారు. పాటిమీద గల త్రివేణి ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో జరిగిన పోటీలలో ఎల్.పరిమళ, కె.మోక్షిత్ సాయి, సీహెచ్.గాయత్రి తొలి మూడు స్థానాలు సొంతం చేసుకున్నారు. విజేతలకు పాఠశాల డైరెక్టర్ ఎన్.శివ శంకర్, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. బేతవోలులోని ఎస్‌జీవీఎస్‌జీ పురపాలక ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీలలో వై.అక్షయ, అంజలి, భువన సాయి విజేతలుగా నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు ఎస్.కృష్ణ శ్రీనివాస్ బహుమతులు అందజేశారు.

త్రివేణి ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో..

చిత్రలేఖనంలో ప్రతిభ

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ఈనాడు ఆధ్వర్యంలో 'మీకు ఇష్టమైన పండుగ' శీర్షికన స్థానిక నారాయణ పాఠశాలలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో లుక్కా యోగిత, తుటారం రేష్మికసాయి, నూరుభాషా సుహాని తొలి మూడు స్థానాలు సాధించారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ చందన బాబూరావు బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు కె.ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో ప్రిన్సిపల్ చందన బాబూరావు, తదితరులు

'చరవాణితో చిన్నారుల ప్రవర్తనలో మార్పులు'

గుడివాడ, న్యూస్‌టుడే: చరవాణి వినియోగం చిన్నారుల ప్రవర్తనపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోందని పాదర్ బియాంకీ ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాల సహ ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ భాగ్య పేర్కొన్నారు. యంగ్ స్టూడెంట్ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు సిస్టర్ ధర్మ, జ్యోత్స్నదేవి, విజయలక్ష్మి, అనిత, సింహాద్రి వాసు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌సీఎం పాఠశాల విద్యార్థుల ర్యాలీ

మత్స్యకారుల వేట నిలిచిపోయింది

కోడూరు (అవనిగడ్డ), న్యూస్‌టుడే: మత్స్యకారులు మరోసారి వేట నిలిపివేశారు. విశ్వనాథపల్లి, పిట్టలంక, పాలకాయతిప్ప గ్రామాల మత్స్యకారులు పడవలను ఒడ్డున లంగరు వేశారు. ఈ ఏడాది ఎక్కువ రోజులు వేటకు విరామం ఇచ్చినట్లు చెబుతున్నారు.

నాగాయలంక, న్యూస్‌టుడే: వరద నీటితో నాగాయలంక రేవులో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. మత్స్యకారులు పడవలను ఒడ్డుకు చేర్చి లంగర్లు వేశారు.

పాలకాయతిప్ప వద్ద లంగరు వేసిన మత్స్యకారుల పడవలు

వరదలో మోటారు సైకిళ్ల కోసం వెతుకులాట

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: పాత ఎడ్లంకకు చెందిన యువకులు పల్లెపాలెం నది ఒడ్డున తమ మోటారు సైకిళ్లను పెట్టుకుని పడవపై తమ నివాసాలకు చేరుకోవడం గత రెండు నెలలుగా సాగుతోంది. శుక్రవారం రాత్రి ఒక్కసారిగా వరదనీరు వచ్చి పడటంతో వారి మోటారు సైకిళ్లు నీటి ప్రవాహానికి కొట్టుకుపోయాయి. వాటి కోసం వెతుకులాట చేపట్టారు. వరద ప్రవాహం ఎక్కువగా ఉండటంతో చేసేదిలేక వెనుదిరిగారు.

నాగాయలంక పుష్కర్ ఘాట్‌లో వరద నీరు

పార్కు నిండా వ్యర్థాలు.. పిచ్చిమొక్కలు!

ప్రజలకు ఆహ్లాదం పంచాల్సిన ఉద్యానవనం నిర్వహణ లోపంతో దయనీయంగా మారింది. గుడివాడ ఆర్టీసీ కాలనీలోని పార్కు స్థలాన్ని అధికారులు పట్టించుకోకపోవడంతో పూర్తిగా పిచ్చిమొక్కలతో నిండిపోయింది. చెత్త, వ్యర్థాలు పేరుకుపోవడంతో కాలు పెట్టలేని పరిస్థితి నెలకొంది. సుమారు వెయ్యి గజాల విస్తీర్ణంలో ఉన్న పార్కు స్థలం నిర్వహణ విషయంలో అధికారులు తీరుపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్తచెదారం, నిర్మాణ వ్యర్థాలను ఈ పార్కులోనే పడవేయడంతో దుర్వాసనతో పాటు పందులకు ఆవాసంగా తయారైంది. సంబంధిత అధికారులు స్పందించి పార్కు నిర్మాణ పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. - గుడివాడ (సత్యనారాయణపురం), న్యూస్‌టుడే

ఉద్యానవనం ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలు

విద్యుత్తును పునరుద్ధరించాలంటూ నిరసన

నాగాయలంక, న్యూస్‌టుడే: నాగాయలంక 11వ వార్డులో విద్యుత్తును పునరుద్ధరించాలంటూ ఆ వార్డు మహిళలు నాగాయలంక విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు నిరసన వ్యక్తం చేశారు. విద్యుత్ లేకపోవడంతో వాడుకునేందుకు నీరులేక, దోమలతో ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. స్పందించిన ఏఈ జి.వెంకటరాజు ఆ కాలనీకి తాత్కాలిక విద్యుత్‌ను పునరుద్ధరించడంతో మహిళలు శాంతించారు.

నాగాయలంక సబ్‌స్టేషన్ ముందు నిరసన తెలుపుతున్న మహిళలు

ఇంకా అంధకారంలోనే గ్రామాలు

తుపాను కారణంగా మండలంలో విద్యుత్తు అంతరాయం ఏర్పడి నాలుగు రోజులు గడిచినా ఇంత వరకు పలు గ్రామాలలో పునరుద్ధరించలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయమై విద్యుత్ శాఖ ఏఈ వెంకటరాజును వివరణ కోరగా మండలంలో నాలుగు గ్రామాలలో విద్యుత్తు పునరుద్ధరించాల్సి ఉందన్నారు.

అకాల వర్షంతో వరిపంటకు నష్టం

చల్లపల్లి, న్యూస్‌టుడే: ఈదురు గాలులు, అకాల వర్షం కారణంగా వరిపంట గింజ పాలుపోసుకునే దశలో ఉండటంతో తాలు గింజలు ఏర్పడే అవకాశం ఉందని కేవీకే సమన్వయకర్త డాక్టర్ డి.సుధారాణి అన్నారు. శుక్రవారం చల్లపల్లి మండలం పాగోలులో ఘంటసాల శాస్త్రవేత్తల బృందం పర్యటించి రైతులకు సూచనలు చేశారు. ఈ వర్షాల వలన మానిపండు తెగులు ఆశించే ఆస్కారం ఉంటుందని తెలిపారు. నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. శాస్త్రవేత్త డాక్టర్ రేవతి, చల్లపల్లి ఏవో కె.మురళీకృష్ణ, వీఏఏ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

పాగోలులో రైతులకు సూచనలు చేస్తున్న శాస్త్రవేత్తలు సుధారాణి, ఏవో

పంట కాలువలో గుర్తు తెలియని మృతదేహం

కోడూరు (అవనిగడ్డ), న్యూస్‌టుడే: వక్కపట్లవారిపాలెం, మందపాకల ప్రధాన పంటకాలువలో పోటుమీద గ్రామం వద్ద గుర్తు తెలియని పురుష మృతదేహం చెత్త మధ్యలో ఉండటాన్ని గుర్తించిన గ్రామస్థులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహంపై నలుపు రంగు టి-షర్టు, గ్రీన్ కలర్ షార్ట్ ఉన్నట్లు ఎస్.ఐ చాణక్య తెలిపారు. మృతుని వయస్సు 30 నుంచి 35 ఉండవచ్చని చెప్పారు. మృతుని వివరాలు తెలిసిన వారు ఎస్.ఐ నెం.94407 96468, సీఐ నెం.94407 96466కు తెలియజేయమని కోరారు.

వైభవంగా ప్రతిష్ఠాపన

లంకపల్లి(ఘంటసాల), న్యూస్‌టుడే: లంకపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సువర్చల సమేత పంచముఖ ఆంజనేయస్వామి ప్రతిష్ఠాపన మహోత్సవం శుక్రవారం ఉదయం వైభవోపేతంగా జరిగింది. అడుసుమిల్లి లవకుమార్ బ్రహ్మత్వంలో పూజలు నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న రుత్వికులు

నేటినుంచి శ్రీగంగానమ్మ ఆలయ ప్రతిష్ఠోత్సవాలు

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: స్థానిక మంచినీటి చెరువు సమీపంలో పునఃనిర్మించిన శ్రీగంగానమ్మతల్లి ఆలయ ప్రతిష్ఠోత్సవాలు శనివారం నుంచి మూడు రోజులు పాటు నిర్వహించనున్నారు. రూ.45 లక్షల వ్యయంతో ఆలయాన్ని నిర్మించారు.

ఆలయానికి విరాళం

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: స్థానిక శ్రీరమా సహిత సత్యనారాయణస్వామి దేవస్థానంలో శుక్రవారం అగ్నిప్రతిష్ఠాపన తదితర పూజలు నిర్వహించారు. గుడ్లవల్లేరు రజక సంఘీయులు రూ.2.15 లక్షలు, సమ్మెట సాంబయ్య సోదరులు రూ.15 వేలు అందజేశారు.

విరాళాలు అందజేస్తున్న రజకసంఘం ప్రతినిధులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం రాష్ట్రంలోనే ఉత్తమ క్రీడాకారులను అందించే కర్మాగారం అని ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్టేడియంలో నందమూరి తారక రామారావు మెమోరియల్ కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల ఓపెన్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. స్టేడియం గుడివాడ ప్రజలకు అన్న ఇచ్చిన గొప్ప వరం అన్నారు. కార్యక్రమంలో స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్, సభ్యులు తిరుపతయ్య, లక్ష్మీ వరప్రసాద్, వెంకట రామయ్య, బి.వెంకటరావు, వి.మల్లేశ్వరరావు, మహ్మద్ సైదా, మారెళ్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు తదితరులు

బాధిత కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరకుల పొట్లాలు అందజేస్తున్న జేసీ నవీన్ తదితరులు

రైతులకు న్యాయం చేస్తా..

పులిగడ్డ (అవనిగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: తరచూ కృష్ణానదికి వచ్చే వరదలకు పులిగడ్డ పల్లెపాలెంలో నష్టపోయే రైతులకు సత్వరమే న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటానని జిల్లా సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్ చెప్పారు. గ్రామ సర్పంచి దాసరి విజయ్‌కుమార్, ఏఎంసీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, తహసీల్దారు నాగమల్లేశ్వరరావుతో కలిసి పంటలు దెబ్బతిన్న వైనాన్ని శుక్రవారం పరిశీలించారు. నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించి వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

● తుపాను సమయంలో వేట లేక ఇబ్బందిపడ్డ పులిగడ్డ పల్లెపాలెంలోని 240 మంది మత్స్యకారుల కుటుంబాలకు బియ్యం, నిత్యావసర వస్తువులను శుక్రవారం పంపిణీ చేశారు. ప్రభుత్వంతో పాటు దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ వీటిని సమకూర్చింది. జేసీ నవీన్, ఏఎంసీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు అధికారులు పాల్గొన్నారు.

ఊపందుకున్న పనులు

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ పట్టణంలో 11వ అదనపు జిల్లా కోర్టు భవనాల నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. రూ.46.50 కోట్లతో కోర్టు బహుళ అంతస్థుల భవనాల నిర్మాణం సెప్టెంబరు 1న ప్రారంభం అయ్యింది. మధ్యలో వర్షాల వల్ల పనులు ముందుకు సాగలేదు. ప్రస్తుతం పనుల్లో పురోగతి కనిపిస్తోంది. ఈ నిర్మాణానికి 400 పిల్లర్లు వేయాల్సి ఉండగా ఆ పనులను యంత్రాలతో డిగ్గింగ్ చేస్తూ కాంక్రీట్ మిక్సర్ ద్వారా పనులు ఊపందుకున్నాయి. 15 నెలల్లో నిర్మించి ఇస్తామన్న ఒప్పందం మేరకు నిర్ణీత సమయంలో పూర్తి చేయడానికి వేగంగా పనులు చేస్తున్నట్లు గుత్తేదారు చెబుతున్నారు. కొన్ని సంవత్సరాలుగా కోర్టును ఎంతో వ్యయం చేసి ఏలూరు రోడ్డులోని అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. దీంతో నూతన భవనం అందుబాటులోనికి వస్తే సమస్య తీరనుంది. 11వ అదనపు జిల్లా కోర్టుతో కలిసి మొత్తం 6 కోర్టులు ఒకే భవనంలో సమకూరనున్నాయి.

వరద బాధితులకు నిత్యావసర వస్తువుల పంపిణీ

పెదపారుపూడి, న్యూస్‌టుడే: పునరావాస కేంద్రంలో తలదాచుకున్న బాధితులకు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా శుక్రవారం నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అపార అనుభవంతో వారం రోజులు ముందుగానే అధికారులను, ప్రజలను అప్రమత్తం చేసి తుపాను వలన కలిగే నష్టాన్ని తగ్గించుకోగలిగామన్నారు. పెదపారుపూడి మండలంలో పునరావాస కేంద్రాలలో ఉన్న 78 కుటుంబాలకు నిత్యావసర వస్తువులతోపాటు ఒక్కో కుటుంబానికి 3వేల రూపాయలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి గురుమూర్తి, తహసీల్దారు శ్రీనునాయక్, ఎంపీడీవో విమాదేవి, వంగా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పమిడిముక్కల, న్యూస్‌టుడే: పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న వారి కుటుంబాలకు సంబంధిత రేషన్ డీలర్ల ద్వారా నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్నట్టు తహసిల్దారు కె.నవీన్ కుమార్ తెలిపారు. మండలంలో 17 కేంద్రాలను ఏర్పాటుచేసి 1272 మందికి ఆశ్రయం కల్పించామన్నారు. ఇళ్లకు చేరిన వీరికి సంబంధిత రేషను డీలరు ద్వారా సరుకులు పంపిణీ చేస్తున్నారు.

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: ఉరుటూరులో తుపాను బాధితులకు నిత్యావసర సరుకుల్ని ఎమ్మెల్యే పంపిణీ చేశారు. తెదేపా శ్రేణులు రవి, ప్రసాద్, చాట్ల రమేష్, పానుగంటి సందీప్, మంతెన రామాంజనేయులు పాల్గొన్నారు.

వెంట్రప్రగడలో నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా

గుడివాడ, న్యూస్‌టుడే: స్థానిక 32వ వార్డు, మండలంలోని లింగవరం గ్రామంలో కూటమి నేతలు, ఆర్డీవో జి.బాలసుబ్రహ్మణ్యంతో కలిసి తుపాను బాధితులకు శుక్రవారం నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, నేతలు వెనిగండ్ల రామకృష్ణ, బూరగడ్డ శ్రీకాంత్, తహసీల్దారు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దళితులకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు

పెదపారుపూడి, న్యూస్‌టుడే: దళితులకు అన్ని రంగాలలో సమాన అవకాశాలుండాలని తహసీల్దారు శ్రీనునాయక్ అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ పెదదళితవాడలో జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసులు ఆధారంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పౌర హక్కుల దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నివారణ చట్టం గురించి తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అప్పికట్ల ఆశాజ్యోతి, ఎంపీడీవో విమాదేవి, డిప్యూటీ ఎంపీడీవో వంగా శ్రీనివాసరావు, ఆర్.ఐ. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తెదేపా మండల అధ్యక్షుడు చలసానికి మాతృ వియోగం

పెదపారుపూడి, న్యూస్‌టుడే: తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి తల్లి చలసాని సరోజిని (80) అనారోగ్యంతో శుక్రవారం మరణించారు.

ఆమె మృతదేహాన్ని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా, రాష్ట్ర గౌడ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు కూచిపూడి సుబ్బయ్య, సూరపనేని వెంకట సత్యనారాయణ, మసిముక్కు రాంబాబు పాల్గొన్నారు.

ఘనంగా పటేల్ జయంతి

అవనిగడ్డ, కోడూరు, న్యూస్‌టుడే: భారత మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతిని కోడూరులో ఎస్.ఐ చాణక్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధాన రహదారి వెంట ర్యాలీ నిర్వహించారు. మెరైన్ ఎస్.ఐ పూర్ణ మాధురి, ట్రైనీ ఎస్.ఐ దివ్యప్రకాష్, భాజపా నాయకుడు కొండవీటి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లిలో జాతీయ ఐక్యతా దినోత్సవ ర్యాలీలో చల్లపల్లి సీఐ ఈశ్వరరావు, ఎస్ఐ సుబ్రహ్మణ్యం తదితరులు

బాపూజీ విగ్రహాన్ని పడగొట్టారు

పెదప్రోలు (మోపిదేవి): పెదప్రోలు కూడలిలో రామాలయం పక్కన రంగా విగ్రహం వద్ద దిమ్మెపై గతంలో ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మా గాంధీ బొమ్మను గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పడగొట్టారు. ఈ చర్య సోషల్ మీడియా ద్వారా వైరల్ అయింది. దీనిపై ఎస్పీ స్పందించి దర్యాప్తు చేసి, కారకులను గుర్తించాలని ఆదేశించారు. సంఘటన జరిగిన కూడలిలో ఉన్న సీసీ ఫుటేజ్‌ని ఎస్సై పరిశీలించారు. కారకులైన వారి వివరాలు సేకరిస్తున్నారు. గతంలో కూడా బాపూజీ ప్రతిమ ధ్వంసమైన ఘటన జరిగింది. ప్రతిమ పగలకపోవటంతో తిరిగి యథాస్థానంలో ఉంచి కట్టుదిట్టం చేశారు.

తగ్గిన రామిలేరు ఉద్ధృతి

హనుమాన్‌జంక్షన్: బాపులపాడు మండలంలో రామిలేరు వాగు ప్రవాహం తగ్గింది. తుపాను కారణంగా కురిసిన వర్షాలకు తోడు, నూజివీడు మండలంలో తెగిన చెరువు కట్ట తెగడంతో వచ్చిన నీరు కారణంగా గురువారం ఒక్కసారిగా ఉద్ధృతి పెరిగింది. కాజ్‌వే పైనుంచి నీరు వెళ్లడంతో కొత్తపల్లి, బిళ్లనపల్లి వెళ్లే మార్గాల్లో రాకపోకలు ఆగిపోతాయన్న ఆందోళన వ్యక్తమైంది.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

పమిడిముక్కల, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వ్యక్తి ఈ నెల 28న మంటాడ సెంటర్‌లో స్పృహ తప్పి పడిపోగా రెవెన్యూ సిబ్బంది ఉయ్యూరు గవర్నమెంటు హాస్పిటల్లో చేర్చారు. చికిత్స పొందుతూ 29 అర్ధరాత్రి మృతి చెందినట్లు ఎస్.ఐ బి.శ్రీను తెలిపారు. సుమారు 5 అడుగుల ఎత్తు, తెల్లటి గడ్డం, చొక్కా లుంగీతో ఉన్న ఈ వ్యక్తి ఆచూకీ తెలిసినవారు పమిడిముక్కల ఎస్.ఐ 9440627049, పోలీస్‌స్టేషన్ 08676 282233లకు సమాచారం ఇవ్వవలసిందిగా తెలిపారు.

సైకిల్‌పై నుంచి పడి వృద్ధుడు..

గుడివాడ, న్యూస్‌టుడే: మల్లాయపాలెం గ్రామానికి చెందిన ఇంటి మాణిక్యాలరావు (56) ఈ నెల 30న సైకిల్‌పై రైసు మిల్లుకు పనికి వెళ్తుండగా రోడ్డు దాటే క్రమంలో ముదినేపల్లి వైపు నుంచి గుడివాడకు వస్తున్న ఓ మోటార్ బైక్‌ను చూసి కంగారుతో కిందపడ్డాడు. గాయాల పాలైన అతడిని విజయవాడకు తరలించారు. గురువారం రాత్రి మృతి చెందాడు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

నిండుగా చైతన్యం.. మెండుగా ఆరోగ్యం

క్యాన్సర్‌పై ప్రజల్లో చైతన్యం నింపేందుకు ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో బీఆర్‌టీఎస్ రోడ్డు ఫుడ్ జంక్షన్ వద్ద శుక్రవారం ప్రదర్శనను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వరరావు – న్యూస్‌టుడే, పటమట

కలిసి సాగాలి.. ఒక్కటిగా నిలవాలి..

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా విజయవాడ ఐజీఎంసీ స్టేడియం నుంచి ప్రారంభమైన ఏక్తా ర్యాలీలో ఎంపీ కేశినేని శివనాథ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, యామినీశర్మ - న్యూస్‌టుడే, విజయవాడ క్రీడలు

చిగురించిన రూపం వికసించిన స్నేహం



చిగురించే స్నేహానికి వయసు సంబంధం లేదంటారు.. ఈ చెట్టును చూస్తే అలాగే అనిపిస్తుంది. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో కలిసి పెరుగుతున్న రావి, వేప చెట్టు ఇవి. రావి చెట్టు వయసు 70 కాగా, వేప చెట్టు వయసు 8 ఏళ్లు. రావి చెట్టు తొర్ర మధ్యలోంచి వేప చెట్టు బయటకు చొచ్చుకొచ్చి కనిపిస్తుంది. కలెక్టరేట్ ప్రాంగణంలో పెరుగుతున్న ప్రతి చెట్టు పేరుతో పాటు, వయసు వివరాలు తెలిపేలా బోర్డులు ఏర్పాటు చేయడంతో అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. - ఈనాడు, అమరావతి

బుద్ధిమాంద్యం విద్యార్థులు పది మార్కులు సాధిస్తే ఉత్తీర్ణత

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: బుద్ధిమాంద్యం కలిగిన విద్యార్థులు పదో తరగతిలో కేవలం పది మార్కులు సాధిస్తే ఉత్తీర్ణత చెందినట్లేనని సమగ్ర శిక్షా రాష్ట్ర కార్యాలయం ఐఈడీ కో-ఆర్డినేటర్ పి.వనజ అన్నారు. వినికిడి, దృష్టి లోపం ఉన్న వాళ్లు 20 మార్కులు సాధించాలని చెప్పారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లాలోని మండల విద్యాశాఖాధికారులకు శుక్రవారం బిషప్ అజరయ్య బాలికోన్నత పాఠశాలలో నిర్వహించారు.

చెరువును చెరబట్టి.. చేనులా చక్కబెట్టి..

- వైకాపా హయాంలో ఆక్రమణ
- రైతుల ఫిర్యాదులు పట్టవేం?

ఈనాడు, అమరావతి

జి.కొండూరు మండలం భీమవరప్పాడు గ్రామ చెరువులో నాలుగు ఎకరాలను గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఆక్రమణదారులు కబ్జా చేశారు. దశాబ్దాలుగా ఈ చెరువు నీటి పైనే ఆధారపడి రైతులు సాగు చేస్తుండగా వైకాపా నేతల కన్ను దీనిపై పడింది. అనుకున్నదే తడవుగా చెరువును కబ్జా చేసి మట్టితో పూడ్చేశారు. దానిలో దర్జాగా పామాయిల్ మొక్కలు వేసేశారు. రైతులు తీవ్రంగా వ్యతిరేకించినా, కలెక్టర్ సహా అధికారులందరికీ ఫిర్యాదు చేసినా కనీసం ఇటు వైపు కన్నెత్తి చూసింది లేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా అధికారులు ఈ కబ్జా పర్వంపై ఫిర్యాదులు చేసినా ఇప్పటివరకూ ఎలాంటి చర్యలు తీసుకున్నది లేదు.



నాలుగేళ్ల కిందట వేసిన పామాయిల్ మొక్కలు ఏపుగా పెరిగాయిలా..

రికార్డుల్లో స్పష్టంగా ఉన్నా..

భీమవరప్పాడులోని ఆర్ఎస్ నంబరు 18లో 25.68 ఎకరాల్లో చెరువు ఉన్నట్లు స్పష్టంగా రికార్డులున్నాయి. ఈ చెరువు నీటిపైనే ఆధారపడి ఖరీఫ్, రబీ సీజన్లలో రైతులు వరి సాగు చేస్తున్నారు. వైకాపా నేతలు నల్లబాపుల నారాయణ, ఆయన తమ్ముడు నాగేశ్వరరావు కన్ను 2021కి కిందట ఈ చెరువు పై పడింది. అప్పట్లో వీళ్లిద్దరూ కలిసి ఈ చెరువులో కొంత భాగాన్ని ఆక్రమించారు. రెవెన్యూ అధికారులు అండగా ఉన్నారు. దొంగ పత్రాలు సృష్టించి, తమ పేరుపైకి మార్చుకున్నారు. దీనిపై రైతులంతా కలిసి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.. అది గ్రామానికి చెందిన చెరువు కాబట్టి సంబంధించిన భూమే నంటూ తీర్పు వచ్చింది. దీంతో అన్నదమ్ములు ఆ భూమిని అప్పట్లో వదిలిపెట్టాల్సి వచ్చింది.

పక్కా ప్రణాళికతోనే సాగు..

నాలుగేళ్ల కిందట వేసిన పామాయిల్ మొక్కలు పెరిగి పెద్దవయ్యాయి. పైగా చెరువును కబ్జా చేసిన వ్యక్తికి పక్కనే మరో మూడెకరాల పొలం ఉంది. దీంతో చెరువుకు ప్రవాహం అధికంగా వచ్చే సమయంలో తన పంట పొలాల్లోకి నీరు రాకుండా అనేకసార్లు అర్ధరాత్రి వేళ తూము ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసి తమ సాగు దెబ్బతీశాడని పలువురు రైతులు వాపోయారు. తాజాగా మంగళగిరిలోని తెదేపా రాష్ట్ర కార్యాలయానికి సైతం వచ్చి రైతులు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే మండల స్థాయి అధికారులకు పంపిస్తున్నారని, వారు పట్టించుకోకుండా వదిలేస్తున్నారన్నారు.

నిలదీసినా లెక్కలేదంతే..

2019లో మళ్లీ వైకాపా అధికారంలోకి వచ్చాక ఈ చెరువులో సగం నల్లబాపుల నాగేశ్వరరావు ఆక్రమించాడు. సాగు ఆరంభించి పామాయిల్ మొక్కలు వేశాడు. రైతులు వచ్చి నిలదీస్తే దిక్కున్నచోట చెప్పుకోమన్నాడు.

అన్న గారికి.. అచ్చొచ్చిన గది!

గాంధీనగర్‌లోని దుర్గా కళామందిర్ థియేటర్

ఈ గదిలోనే ఎన్టీఆర్ ఉండే వారు

విజయవాడలోని దుర్గాకళామందిర్‌లో ఆ గది అంటే ఎన్టీఆర్‌కు సెంటిమెంటు. 1934లో ఇదే థియేటర్‌లో నాటకాలు వేసేవారు. ఆయన నటించిన 300 పైచిలుకు సినిమాల్లో 175 వరకు ఇదే థియేటర్‌లో ప్రదర్శించారు. థియేటర్ పైన ఉన్న గది ఎన్టీఆర్‌కు కలిసి రావడంతో ఎప్పుడు విజయవాడ వచ్చినా హోటల్లో దిగకుండా ఈ గదిలోనే ఉండేవారు. విజయవాడ చుట్టుపక్కల ఎక్కడ షూటింగ్ జరిగినా.. నిర్మాతలు పెద్ద హోటల్స్ బుక్ చేసినా.. అక్కడ దిగకుండా దుర్గా కళామందిర్‌లోని ఈ గదిలోనే సేదతీరేవారు. తెలుగుదేశం పార్టీ పెట్టిన తర్వాత కార్యకలాపాలన్నీ అక్కడి నుంచే సాగేవి. అంతటి సెంటిమెంటు ఉండేది... ఆ గదికి. ఉదయాన్నే లేచి థియేటర్ ప్రాంగణంలో వ్యాయామాలు చేసేవారు. అనంతరం గాంధీనగర్ బాబాయ్ హోటల్ నుంచి ఇడ్లీ, సాంబారు తెప్పించుకొని ఆరగించేవారు.

- ఈనాడు, అమరావతి - గాంధీనగర్, న్యూస్‌టుడే

'వికాస' సౌజన్యం.. ఉద్యోగ సోపానం

కలెక్టర్ ప్రోత్సాహంతో 1,741 మందికి ఉపాధి

విజయవాడకు చెందిన శ్రీదేవి 2024 డిసెంబరులో నిర్వహించిన జాబ్ మేళాలో రిలేషన్‌షిప్ మేనేజర్‌గా ఉద్యోగం సాధించారు. ఏడాదికి రూ.2.5లక్షల ప్యాకేజీకి ఎంపిక కాగా ప్రస్తుతం రూ.4లక్షల వరకు పెరిగింది. ఇదే ప్యాకేజీకి 10 మంది ఆ జాబ్ మేళాలో ఎంపికయ్యారు.

సంపత్‌కుమార్ ఇంటర్ వరకు చదువుకున్నారు. ఏ ఉద్యోగం లేక కూలి పనులు చేసుకునేవారు. తెలిసిన వారి ద్వారా ఎన్టీఆర్ వికాస పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 2024 డిసెంబరులో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో సేల్స్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. నెలకు రూ.15వేల జీతం ఇస్తున్నారు. వివిధ కంపెనీల్లో ఇదే ఉద్యోగానికి దాదాపు 40 మంది వరకు ఎంపికయ్యారు. వికాస వల్ల ప్రస్తుతం మంచి స్థితిలో ఉన్నారు.

ఉద్యోగాలు సాధించిన వారితో కలెక్టర్ లక్ష్మీశ

కాల వ్యవధి	జాబ్ మేళాలు	నమోదైన వారు	వచ్చిన ఉద్యోగాలు
2024 డిసెంబరు-మార్చి	6	5,628	1,200
2025 ఏప్రిల్-జూన్	3	444	250
జులై-అక్టోబర్	7	1,166	291
మొత్తం	16	7,238	1,741

ఈనాడు, అమరావతి

కలెక్టర్ లక్ష్మీశ ఆధ్వర్యంలో జిల్లాలో మొదలైన వికాస యువతకు ఉపాధి నేస్తంగా మారింది. తక్కువ చదువుకున్న వారి నుంచి ఉన్నత విద్యాభ్యాసం చేసిన వారి వరకు ఉద్యోగావకాశాలు సృష్టిస్తూ ప్రగతి పథంలో సాగుతోంది. ప్రారంభించిన ఏడాదిలోనే వందల మందికి ఉపాధి చూపి విజన్-2047 దిశగా దూసుకుపోతోంది. అవగాహన లేమితో చాలా మంది యువత వికాస వైపు దృష్టి సారించడం లేదు.

11 నెలల్లో 16 జాబ్ మేళాలు..

కలెక్టర్ లక్ష్మీశ ఛైర్మన్‌గా వికాసను 2024లో ప్రారంభించారు. అభ్యర్థులు వివరాల కోసం ఏర్పాటు చేసిన వికాస పోర్టల్‌లో ఉద్యోగార్థులు తమ వివరాలు, విద్యార్హతలు నమోదు చేసుకోవాలి. వీటిని పరిశీలించిన తర్వాత వారి విదార్హతలను బట్టి సంబంధిత కంపెనీలకు సమాచారం ఇస్తారు. అభ్యర్థులను సన్నద్ధం చేసేందుకు ఆన్‌లైన్ ద్వారా తరగతులు నిర్వహిస్తారు. సదరు కంపెనీవారు అభ్యర్థులకు అనుకూలమైన ప్రాంతాల్లో జాబ్‌మేళా నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక చేస్తారు. ఈ ఏడాది 16 జాబ్ మేళాల్లో 112 కంపెనీలు ఎంపికలు చేపట్టాయి. ఇందులో సాఫ్ట్‌వేర్ నుంచి సేల్స్ ఆఫీసర్, సపోర్టు ఇంజినీర్, స్టోర్ ఎగ్జిక్యూటివ్, ఫార్మసీ అసిస్టెంట్, టెక్నీషియన్లు వంటి అనేక ఉద్యోగాలున్నాయి. రూ.15వేల నుంచి రూ.35వేల వరకు జీతాలు తీసుకుంటున్న ఉద్యోగులున్నారు. ఐదేళ్లలో 5లక్షల కొలువులు సృష్టించాలన్న ప్రభుత్వ లక్ష్యంతో సాగుతున్నారు.

భాషా పండితులకు విదేశీ భాషల్లో శిక్షణ

న్యూస్‌టుడే – ఏఎన్‌యూ (గుంటూరు): విదేశాల్లో ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకునేలా యువతను తీర్చిదిద్దడం కోసం చేపట్టిన 'వసుధ' ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం మరింత విస్తరించనుంది. ప్రభుత్వ కళాశాలల్లో పని చేస్తున్న 60 మంది భాషా పండితులకు మంత్రి లోకేశ్ సూచనల మేరకు జపనీస్, ఇటాలియన్, కొరియన్, జర్మన్ భాషల్లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో శిక్షణ ఇవ్వనున్నారు. వచ్చే ఏడాది నుంచి మొదలయ్యే ఈ శిక్షణ ఏడాదిపాటు సాగుతుంది.

కొంటామండి.. కలవరింతలొద్దండి

నేటి నుంచి ధాన్యం కొనుగోళ్లు

ఈనాడు, అమరావతి

ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు శనివారం నుంచి పూర్తి స్థాయిలో మొదలు కానున్నాయి. అక్టోబరు 17న లాంఛనంగా ప్రారంభించినా ధాన్యం అందుబాటులోకి రాకపోవడం, తుపాను తాకిడితో కొనుగోళ్ల ఖాతా తెరవలేదు. అధికారులు కొనుగోలు కేంద్రాలతో పాటు సర్వం సిద్ధం చేశారు.

- ధాన్యం ఉత్పత్తి అంచనా (మె.టన్నుల్లో) : 3,59,733
- కొనుగోలు లక్ష్యం (మె.టన్నుల్లో) : 2,50,000
- జిల్లాలో కొనుగోలు కేంద్రాలు : 160
- ధాన్యం తరలించే మిల్లులు : 25
- కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది : 477
- అందుబాటులో గోనె సంచులు : 10లక్షలు

జిల్లాలో ఇప్పటికే వ్యవసాయశాఖ వంద శాతం ఈ-క్రాప్ నమోదు పూర్తి చేసింది. ముందుగా ధాన్యం వచ్చే తిరువూరు డివిజన్‌పై దృష్టి సారించారు. ఆయా కొనుగోలు కేంద్రాల్లో 3,77,500 గోనె సంచులను సిద్ధం చేశారు. మొత్తం 10లక్షలకు

సర్వం సిద్ధం..

పైగా సంచుల అవసరం ఉండగా ఇప్పటివరకు 5,08,600 సంచులను కేంద్రాలకు చేర్చగా మిగిలిన వాటిని నవంబరు మొదటి వారంలోగా చేరుస్తారు. ఒక్కో కేంద్రంలో సాంకేతిక సహాయకుడు, డేటా ఎంట్రీ ఆపరేటర్, సహాయకులు కలిపి ముగ్గురు సిబ్బంది ఉంటారు. 25 మిల్లుల్లో 19చోట్ల డ్రయర్లు ఉన్నాయి. 160 కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం కొలిచే యంత్రాలు అందుబాటులో ఉంచారు. వాటి పనితీరును ప్రయోగాత్మకంగా పరిశీలించారు.

వైకాపా సర్కారు ధాన్యం కొనుగోలు ప్రక్రియను భ్రష్టు పట్టించింది. కూటమి సర్కారు వచ్చాక కొనుగోలు ప్రక్రియనే కాక నగదు చెల్లింపు విధానాన్ని కూడా గాడిన పెట్టింది. ప్రభుత్వం వేగంగా నగదు జమ చేస్తున్నా రైతుల ఖాతాల్లో సాంకేతిక సమస్యలతో

రైతన్నా మేలుకో..

సొమ్ము చేతికందక ఇక్కట్లు పడుతున్నారు. ప్రధానంగా బ్యాంకు ఖాతాకు ఆధార్ అనుసంధానం కాకపోవడం, వినియోగంలో లేకపోవడం, నగదు జమ పరిమితి రూ.2లక్షలే ఉండడం, కేవైసీ అప్‌డేట్ చేయించుకోకపోవడం వంటి అనేక సమస్యలతో రైతులకు నగదు జమ కావడం లేదు. రైతులు ముందే అప్రమత్తమై అన్నీ సరి చూసుకుంటే ఇబ్బందులు తొలగుతాయి.

శాంతించిన మునేరు

కాజ్‌వేపై రాకపోకల పునరుద్ధరణ

వరద తగ్గాక పెనుగంచిప్రోలు కాజ్‌వే

పెనుగంచిప్రోలు, నందిగామ(న్యూస్‌టుడే): తెలంగాణలో వర్షాలు లేకపోవడంతో మునేరు వరద క్రమంగా తగ్గుతోంది. గురువారం అర్ధరాత్రి నుంచి తగ్గుముఖం పట్టింది. ఒక దశలో 1.65 లక్షల క్యూసెక్కుల వరద ప్రమాదకర స్థాయిలో ప్రవహించడంతో విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపైకి వస్తుందని భావించారు. కలెక్టర్ లక్ష్మీశ, పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబు ఆదేశాలు మేరకు స్థానిక ఆర్డీవో బాలకృష్ణ, ఏసీపీ అప్పటికప్పుడు ఇతర మార్గాల్లో వాహనాలు మళ్లించేందుకు సిద్ధం చేశారు. మునేరుకు వరద క్రమంగా తగ్గుతుండటంతో అధికారులు ఆందోళన వీడారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు మునేరుకు 56,998 క్యూసెక్కుల నీరు వచ్చింది.

కృష్ణమ్మ ఉద్ధృతి.. అదే ఒరవడి

ఈనాడు, అమరావతి: మొంథా తుపాను ప్రభావంతో ఉగ్రరూపం దాల్చిన కృష్ణమ్మ.. ప్రవాహం కాస్త తగ్గినా రోజంతా అదే ఒరవడి కొనసాగింది. శుక్రవారం రాత్రి 8 గంటలకు ఇన్‌ఫ్లో 4,32,837 క్యూసెక్కులు నమోదు కాగా మొత్తం నీరు సముద్రంలోకి వదిలేశారు.

బ్యారేజీ దగ్గర వరద తీవ్రత క్యూసెక్కుల్లో

సమయం	రాక/పోక
ఉదయం-6	4,43,808
ఉదయం-9	4,22,004
మధ్యాహ్నం-12	4,32,837
మధ్యాహ్నం-3	4,38,288
సాయంత్రం-6	4,56,400
రాత్రి-8	4,32,837
రాత్రి-11	3,84,525

అజేయం.. అభయాంజనేయం..

చూడగానే ఆకట్టుకునే సుందర రూపం.. భక్తులకు కొండంత అభయమిచ్చే ఈ ఆంజనేయ విగ్రహానికి ఎంతో ప్రత్యేకత ఉంది. కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని విజయవాడ-హైదరాబాద్ రహదారి పక్కనే ఉన్న 135 అడుగుల ఈ విగ్రహం ఆసియాలోనే ఎత్తైన విగ్రహాల్లో ఒకటి. 11 నెలల పాటు 1.35లక్షల సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేసిన అనంతరం 2001లో శంకుస్థాపన చేశారు. 2003లో ప్రారంభించారు. అంతరాలయంలో స్వామి విగ్రహం విశేషంగా ఆకట్టుకుంటుంది. ఇంకా సీతారామచంద్రస్వామి, రేణుకామాత ఆలయం ఉన్నాయి. -కంచికచర్ల, న్యూస్‌టుడే

జితిన్ కోసం గోవాలో వేట

అక్కడ నకిలీ లేబుళ్ల ముద్రణకు ఆర్డర్ ఇచ్చిన జనార్దనరావు

మద్యం సీసాల మూతలు హైదరాబాద్‌లో తయారీ

ఈనాడు – అమరావతి

గోవా నుంచి స్పిరిట్‌ను సరఫరా చేసిన జితిన్ కోసం ఎక్సైజ్, సిట్ పోలీసులు వేట సాగిస్తున్నారు. రెండు రోజులుగా గోవాలో మకాం వేసి గాలిస్తున్నారు. ఫోన్ నెంబరు మినహా అతని గురించి పూర్తి వివరాలు లేకపోవడంతో ఆచూకీ దొరకడం లేదు. అతను ఉపయోగించే ఫోను కూడా స్విచాఫ్ చేశాడు. చివరి టవర్ లొకేషన్ ఆధారంగా గాలిస్తున్నారు. సొంతంగా డిస్టిలరీ ఉందని విచారణలో నిందితుడు బాలాజీ చెప్పాడు. జితిన్ దొరికితే కానీ పూర్తి వివరాలు బయటకు వచ్చే అవకాశం ఉంది.

ఎన్నికల్లో విచ్చలవిడిగా సరఫరా

2023 నుంచి ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం తయారీని ప్రారంభించిన జనార్దనరావు.. ఎన్నికల సమయంలో పలువురు వైకాపా నేతలకు సరకును సరఫరా చేసినట్లు దర్యాప్తులో తెలిసింది. జనార్దనరావు నుంచి నేతలు తీసుకుని, నకిలీ మద్యం సీసాలను ఎన్నికల ప్రచారంలో భాగంగా పంపిణీ చేసినట్లు సమాచారం. చాలా మంది వైకాపా నేతలు ఓటర్లకు, పార్టీ కార్యకర్తలకు పంచేందుకు ఆర్డర్లు ఇచ్చి సరకు తీసుకున్నట్లు గుర్తించారు. సీసాల మూతలను హైదరాబాద్‌లోని ఓ ఫ్యాక్టరీలో ప్రసాద్ తయారు చేసినట్లు గుర్తించారు. అక్కడి నుంచే ములకలచెరువు, ఇబ్రహీంపట్నం సరఫరా చేసినట్లు దర్యాప్తులో వెలుగుచూసింది. ఈ కేసులో జితిన్‌తో పాటు, ప్రసాద్, ప్రింటింగ్ ప్రెస్ యజమానిని కూడా నిందితులుగా చేర్చే అవకాశం ఉంది.

2021 నుంచే అక్రమ మద్యం వ్యాపారం...

'గత ప్రభుత్వ హయాంలో ఏపీలో మద్యం ధరలు అధికంగా ఉండడం.. పైగా కోరుకున్న బ్రాండ్లు దొరక్కపోవడంతో హైదరాబాద్‌లో మద్యం కొని, క్యాన్లలో నింపి ఇబ్రహీంపట్నం పంపించేవాడినని' నిందితుడు తిరుమలశెట్టి శ్రీనివాసరావు విచారణలో వెల్లడించినట్లు తెలిసింది. అక్కడ జనార్దనరావు.. వాటిని సీసాల్లోకి నింపి విక్రయించేవాడని చెప్పాడు. శుక్రవారం మధ్యాహ్నం ఎక్సైజ్, సిట్ అధికారులు కస్టడీకి తీసుకున్నారు. 3వ తేదీ వరకు కోర్టు కస్టడీకి ఇచ్చింది. ఈ నేపథ్యంలో నెల్లూరులోని కేంద్ర కారాగారం నుంచి అదుపులోకి తీసుకుని, అక్కడే వైద్య పరీక్షలు చేయించిన తర్వాత పోలీసులు విజయవాడకు తరలించారు. తాను గతంలో జగ్గయ్యపేటలో పేపర్ మిల్లు నడిపానని, వ్యాపారంలో నష్టాలు రావడంతో కుటుంబంతో సహా హైదరాబాద్‌కు మకాం మార్చానని వివరించాడు. తనకు పదేళ్లుగా అద్దేపల్లి జనార్దనరావు, అతని సోదరుడు జగన్మోహనరావులు పరిచయమని చెప్పాడు. ఆర్థికంగా కష్టాల్లో ఉన్న సమయంలో జనార్దనరావు తనకు రుణం ఇప్పించి సాయం చేశాడని, అందుకే ఎన్డీపీఎల్ రవాణా, లేబుళ్ల ముద్రణలో సాయం చేశానని విచారణలో వెల్లడించాడు.

నేటి నుంచి ఇంద్రకీలాద్రిపై భవానీ మండల దీక్షలు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం చేపట్టిన భవానీ మండల దీక్షల స్వీకరణ నవంబరు 1 నుంచి 5 వరకు మల్లికార్జున మహామండపంలో నిర్వహించనున్నట్లు ఈవో శీనానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. నవంబరు 21 నుంచి 25 వరకు భవానీ అర్ధమండల దీక్షల స్వీకరణ కార్యక్రమాన్ని వైదిక కమిటీ నిర్ణయించినట్లు పేర్కొన్నారు. డిసెంబరు 4న సత్యనారాయణపురంలోని శివరామకృష్ణ క్షేత్రంలో సాయంత్రం 5.30 గంటలకు భవానీ దీక్షాధారులతో కలశజ్యోతి ఊరేగింపు నిర్వహిస్తారని తెలిపారు. డిసెంబరు 11 నుంచి 15 వరకు ఇంద్రకీలాద్రిపై దీక్షల విరమణ కార్యక్రమం చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. డిసెంబరు 15తో భవానీ దీక్షల విరమణ పురస్కరించుకుని పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు.

సౌరభానికి.. నిబంధనల గ్రహణం

- ఐదేళ్ల కిందటే... రూ.4.64 కోట్లతో ఏర్పాటు
- ఉత్పత్తి మొదలైనా దుర్గగుడికి బిల్లుల భారం

ఈనాడు, అమరావతి

'**ఇం**ద్రకీలాద్రిపై దుర్గామల్లేశ్వర దేవస్థానం, వసతి గృహాలు, ఇతర భవనాలకు. . ఏటా రూ.కోటిన్నర విద్యుత్తు బిల్లులు వస్తున్నాయి. ఈ భారం తీర్చేలా.. ఐదేళ్ల కిందట రూ.4.64 కోట్లతో ఒక మెగావాట్ సామర్థ్య భారీ సౌర విద్యుత్తు ప్లాంటు నెలకొల్పారు. దుర్గగుడికి చెందిన.. పాతపాడులోని 5.85 ఎకరాల్లో దీనిని నిర్మించారు. ఏడాదిలో నెలకొల్పాల్సిన ఈ ప్రాజెక్టు ఏర్పాటుకే సుదీర్ఘకాలం పట్టింది. గత తెదేపా ప్రభుత్వ హయాంలో శ్రీకారం చుట్టగా... ఆ తర్వాత వైకాపా గద్దెనెక్కాక.. మరింత కాలయాపన జరిగింది. ఎట్టకేలకు అడ్డంకులు వీడి విద్యుదుత్పత్తి జరిగినా.. ఫలాలు నేటికీ దుర్గమ్మ ఆలయానికి అందడం లేదు.'

ఏటా 16 లక్షల యూనిట్ల సౌర విద్యుత్తు.. ఈ ప్లాంట్‌లో ఉత్పత్తి అవుతోంది. ఐదేళ్ల కిందట ప్లాంట్ ఆరంభమైనప్పుడు దుర్గగుడికి విద్యుత్తు బిల్లు ఏటా రూ.కోటి వరకూ వచ్చేది. ఆ లెక్కన ప్లాంట్ ఏర్పాటుకైన వ్యయం.. నాలుగేళ్లలోనే ఆలయానికి వచ్చేస్తుంది. ఆ తర్వాత 20 ఏళ్లు ఈ ప్లాంట్ నిరంతరం సౌర విద్యుదుత్పత్తి చేస్తుంది. కానీ.. ఐదేళ్లుగా అధికారుల నిర్లక్ష్యంతో.. ఇక్కడ ఉత్పత్తి అవుతున్న విద్యుత్తు దుర్గమ్మకు చెందడం లేదు.

పాతపాడులోని సౌర విద్యుత్తు ప్లాంట్

ఇదెక్కడి కొర్రీ...

నెడ్‌క్యాప్ ఆధ్వర్యంలో ఈ ప్లాంట్ పెట్టేటప్పుడు ఏ అభ్యంతరాలు రాలేదు. కానీ.. ఉత్పత్తి ఆరంభించిన సమయానికి.. ఆలయాలకు 500 కిలోవాట్స్ సామర్థ్యం వరకే నెట్‌మీటరింగ్ ద్వారా అనుమతి ఉందని విద్యుత్తు అధికారులు కొర్రీ పెట్టారు. అంతే అప్పటి నుంచి వివాదం కొనసాగుతూనే ఉంది. ఉత్పత్తి అవుతున్న విద్యుత్తు.. సున్నలో గ్రిడ్‌కు వెళ్లిపోతోంది. నెట్‌మీటరింగ్ లేక ఏపీసీపీడీసీఎల్ నుంచి దుర్గగుడికి నెలవారీ బిల్లులు వచ్చేస్తున్నాయి. అప్పట్లో బిల్లు ఏటా రూ.కోటి ఉండగా.. ఈ ఏడేళ్లలో పెరిగిన విద్యుత్తు ఛార్జీల దెబ్బకు ఇప్పుడు రూ.కోటిన్నర వస్తోంది.

పరిష్కారానికి ముందడుగు...

ఏపీసీపీడీసీఎల్ సీఎండీ ఇటీవల ఆలయానికి వచ్చినప్పుడు.. సౌర విద్యుత్తు ప్లాంట్ గురించి ఈవో శీనానాయక్ వివరించారు. సమస్య పరిష్కరించాలని ఎన్టీఆర్ సర్కిల్ విద్యుత్తు అధికారులకు సీఎండీ సూచించారు. ఒక మెగావాట్ ప్లాంట్‌ను.. రెండుగా మార్చి.. 500 కిలోవాట్స్‌కు ఒక నెట్‌మీటరింగ్‌ను పెట్టాలని అధికారులు నిర్ణయించారు. రెండు శాఖల అధికారులు వీలైనంత త్వరగా సమస్య పరిష్కరిస్తే.. దుర్గమ్మకు సౌర వెలుగులు సొంతమవుతాయి. ఆలయ పరిధిలో ఏటా 13.50 లక్షల యూనిట్ల విద్యుత్తు వినియోగిస్తుండగా.. ప్లాంట్ ద్వారా 16 లక్షల యూనిట్లు ఉత్పత్తి అవుతోంది. ఆలయానికే 2.50 లక్షల యూనిట్లకు విద్యుత్తు శాఖ డబ్బు చెల్లించేలా అప్పట్లో ప్రణాళికలు వేశారు.

(c) eenadu

ఇంటి నుంచే విద్యుత్తు సేవలు

అందుబాటులో ఏపీఎస్పీడీసీఎల్ యాప్

విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఏపీఎస్పీడీసీఎల్ ప్రత్యేక యాప్‌ను ప్రవేశపెట్టింది. ఆండ్రాయిడ్ వరకూ ప్లేస్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీనిద్వారా వచ్చిన సమస్యలను విద్యుత్తు శాఖ అధికారులు పరిశీలించి సత్వరం పరిష్కరిస్తారు. - న్యూస్‌టుడే, సూర్యారావుపేట

జిల్లా	ఎన్టీఆర్	కృష్ణా
కనెక్షన్లు	12,68,111	6,65,000
ప్రతినెలా బిల్లు (రూ. కోట్లు)	225	80

బిల్లు చెల్లించొచ్చు: విద్యుత్తు బిల్లులు చెల్లించేందుకు బిల్‌పే ద్వారా సర్వీసు నంబరు, వర్గం వారీ నంబరు పొందుపరిస్తే సంబంధించిన వివరాలు ప్రత్యక్షమవుతాయి.

నూతన కనెక్షన్: నూతన కనెక్షన్ కోసం సమగ్ర వివరాలను యాప్‌లో పొందుపరచాల్సి ఉంటుంది. అధికారులు పరిశీలించి కనెక్షన్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటారు.

మొబైల్ లింకింగ్: విద్యుత్తు వినియోగదారులు తమ విద్యుత్తు కనెక్షన్‌కు సంబంధించిన సర్వీసు నంబరుకు మొబైల్ నంబరును అనుసంధానిస్తే విద్యుత్తు బిల్లుల సమాచారం వారికి అందుతుంది.

ఎనర్జీ కాలిక్యులేటర్: ఏపీ ఉపకరణానికి ఎంత విద్యుత్తు ఖర్చవుతుందో దీని ద్వారా తెలుసుకోవచ్చు. నెలవారీ విద్యుత్తు వినియోగానికి సంబంధించిన మీటరు రీడింగ్ వివరాలు పొందుపరిస్తే బిల్లు సమాచారం కనిపిస్తుంది.

కస్టమర్ కేర్: వినియోగదారులు తమ సమస్యలను ఇందులో పొందుపరచొచ్చు. అందిన సర్వీసు వివరాలు, అవసరమైన అన్ని లింకులు ఇందులో పొందుపరిచి ఉంటాయి.

ఫీడ్ బ్యాక్: విద్యుత్తు శాఖ అందిస్తున్న సేవలపై అభిప్రాయాలను పంపుకోవచ్చు.

కన్జంప్షన్: వినియోగదారులు వాడిన యూనిట్లు, చెల్లింపులు నగదు.. బిల్ లెడ్జర్ వివరాలు అందుబాటులో ఉంటాయి.

పేమెంట్ హిస్టరీ: వినియోగదారులు నెలవారీగా చెల్లించిన విద్యుత్తు బిల్లుల సమాచారం ఇందులో ఉంటుంది.

ఎనర్జీ సేవింగ్ టిప్స్: విద్యుత్తు ఉపకరణాలు వాడుతున్నప్పుడు ఆదరించాల్సిన పొదుపు సూచనలు విపులంగా ఉంటాయి.

పే బిల్: సర్వీసు నంబరు నమోదు చేసి నెలవారీ విద్యుత్తు బిల్లు ఆన్‌లైన్‌లో చెల్లించొచ్చు.

అధికారుల వివరాలు: వినియోగదారుల పరిధిలోని అధికారుల ఫోన్ నంబర్లు లభ్యమవుతాయి. ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.

టారిఫ్: వినియోగదారులకు సంబంధించిన టారిఫ్ వివరాలు ఇందులో పొందుపరిచి ఉంటాయి.

క్విక్‌పే: సర్వీసు నంబరు, వరదాని నంబరును నమోదు చేస్తే సంబంధిత బిల్లు వివరాలు వస్తాయి. అక్కడినుంచి బిల్లు చెల్లించొచ్చు.

దెబ్బతిన్న పంటల రక్షణపై కేవీకే శాస్త్రవేత్తతో ఫోన్‌ఇన్

డి.సుధారాణి

మొంథా తుపాను పంటల్ని నిలువునా ముంచేసింది. దీనికి ముందు వర్షాలు చాలా వరకు దెబ్బతీశాయి. వరిని ఆశించిన తెగుళ్లతో పంటలు దెబ్బతిని రైతు తాపత్రయ పడుతున్నారు. ఈ నేపథ్యంలో వరి, మినుము, పెసర, తదితర ఉద్యాన పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతుల సందేహాలను నివృత్తి చేయడానికి 'ఈనాడు- మీతోడు' ఆధ్వర్యంలో ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) సమన్వయకర్త డి.సుధారాణితో ఫోన్ ఇన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. రైతులు సమస్యలు, సందేహాలను ఆమె సూచించిన సమయంలో ఫోన్ చేసి తెలుసుకోవచ్చు. - ఘంటసాల, న్యూస్‌టుడే

సెల్ నెంబరు 8008 201253

తేదీ: 03-11-2025 సోమవారం ఉదయం: 11 నుంచి 12 గంటల వరకు

పటేల్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

విజయవాడ (క్రీడలు): ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పిలుపునిచ్చారు. కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఐజీఎంసీ స్టేడియం నుంచి బెంజి సర్కిల్ వరకు సాగిన ఏక్తా ర్యాలీని రాష్ట్ర భాజపా అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్య్రం వచ్చాక దేశ రక్షణ, సమగ్రతకు తొలి హోంమంత్రిగా పటేల్ కృషి చేశారని కొనియాడారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ స్వాతంత్య్రానంతరం దేశంలోని 560 సంస్థానాలను కలిపి భారతదేశం మొత్తం ఒక్కటే అని పటేల్ చాటారని గుర్తు చేశారు. నేటి యువతతో పాటు ప్రజలందరూ స్వదేశీ వస్తువులను వాడాలని ఆయన పిలుపునిచ్చారు. ముందుగా కేశినేని శివనాథ్, పీవీఎన్ మాధవ్, ఎన్టీఆర్ జిల్లా భాజపా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, కూటమి నాయకులు సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి, ప్రతిభ చూపిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రతినిధులు సోంత సంజయ్ వర్మ, కోరుమిల్లి, ఉపాసనలే శ్రీనివాస్ రాజు, పనతల సురేష్, సయ్యద్ బాషా, బాజీ, యామినీ శర్మ, కొల్లి నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరులకు ఘన నివాళి

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖర బాబు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం మహాత్మాగాంధీ రోడ్డులో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అక్టోబరు 21 నుంచి 31 వరకు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాల నేపథ్యంలో పలు రకాల కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అనంతరం బెంజ్‌సర్కిల్ వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. దీనికి ముందు కేఎస్ వ్యాస్ విగ్రహం ఎదుట నివాళులర్పించారు. డీసీపీలు సరిత, కె.తిరుమలేశ్వర్‌రెడ్డి, ఉదయరాణి, ఎస్‌వీడీ ప్రసాద్, ఏడీసీపీలు, ఏసీపీలు, సీఐలు, సీఐలు తదితరులు పాల్గొన్నారు.

కేఎస్ వ్యాస్ విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పిస్తున్న సీపీ రాజశేఖరబాబు, ఇతర అధికారులు

నూతన వధూవరులకు సీఎం ఆశీర్వాదం

వధూవరులతో ముఖ్యమంత్రి చంద్రబాబు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ఢిల్లీ ఏపీ భవన్ స్పెషల్ కమిషనర్ అర్జా శ్రీకాంత్ రెండో కుమారుడు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ సౌమ్య వివాహం అక్టోబరు 22న జరిగింది. శుక్రవారం రాత్రి ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు రామచంద్ర నగర్‌లోని నివాసానికి వచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతో కలిసిన వారిలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుడు గద్దె రామ్మోహన్, ఎన్టీఆర్ కలెక్టర్ లక్ష్మీశ, ఇతర అధికారులున్నారు. స్థానికులకు సీఎం చంద్రబాబు అభివాదం చేశారు. అనంతరం కంకిపాడులో జరిగే ఓ కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు. సీఎంను కలిసిన వారిలో మూడో డివిజన్ 7 కాలనీలకు చెందిన ప్రతినిధులు పి.సీతారామయ్య చౌదరి, జి.నారాయణరావు, వంగల కృష్ణ ప్రసాద్, జాస్తి శ్రీనివాస్, దాడి సుబ్బారావు, యలమంచిలి పండు, గద్దె రమేష్ కుమార్ ఉన్నారు.

పంటల బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలి

నందిగామ, నందిగామ గ్రామీణ: రాష్ట్రంలో పంటల బీమా పథకం ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య కోరారు. విపత్తుల సమయంలో పంటలు నష్టపోతే పంటల బీమా ద్వారా నష్టపరిహారం అన్నదాతలకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. శుక్రవారం నందిగామ వద్ద, నందిగామ మండలంలోని అంబారుపేటలో భారీ వర్షాలకు దెబ్బతిన్న పత్తి, వరి పైర్లను సీపీఐ నాయకులు, రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేతికి వచ్చిన పత్తి, వరి పంటలు వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్నట్లు చెప్పారు. హెక్టారుకు రూ.50 వేలు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. రాష్ట్రంలో 11.50 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిలో ఎన్టీఆర్, ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో ఐదు లక్షల ఎకరాల్లో పత్తి వేసి నష్టపోయారని చెప్పారు. ఎకరాకు రూ.50 వేలు పెట్టుబడి పెట్టి అప్పుల పాలైనట్లు తెలిపారు. తడిసిన పత్తిని సీసీఐ నిబంధనలు సడలించి కొనాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, నాయకులు పరుచూరి రాజేంద్రబాబు, జమలయ్య, చుండూరు వెంకట సుబ్బారావు, చామంతి, మన్నె హనుమంతరావు, రాయప్ప, లంకా గోవిందు పాల్గొన్నారు.

పత్తి పైరు పరిశీలిస్తున్న ఈశ్వరయ్య, శంకర్ తదితరులు

అంబేడ్కర్ స్మృతివనం పర్యాటకానికి మణిహారం కావాలి

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నగరంలోని బీఆర్ అంబేడ్కర్ స్మృతివనం పర్యాటకానికి మణిహారం కావాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ సూచించారు. విజయవాడలోని కలెక్టరేట్‌లో సమన్వయ శాఖల అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నగరానికి వచ్చిన ప్రతి ఒక్కరూ స్మృతివనాన్ని సందర్శించేలా, మహనీయుని ఆశయాల స్ఫూర్తిని, విజ్ఞాన వీచికలను భావితరాలకు అందించేలా అవగాహన కల్పించాలన్నారు. పర్యాటకుల సౌకర్యార్థం ఫుడ్‌కోర్టు, చిన్నారులకు ఆటస్థలం, ఆడిటోరియం, ఎక్స్‌పీరియన్స్ సెంటర్, మ్యూజియం తదితరాలకు సంబంధించిన పనులను పటిష్ఠ ప్రణాళికతో త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ.. జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, వీఎంసీ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ బాబ్జీ, డిప్యూటీ జోనల్ మేనేజర్ అబ్దుల్ రహీం, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణి ఎం.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అజయ్ జైన్, పక్కన కలెక్టర్ లక్ష్మీశ

ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్ వాహనాలతో ఉజ్వల భవిత

సదస్సులో ఐసీఎస్ఈ అధ్యక్షుడు ప్రసన్నరామమూర్తి, రాజయ్య, వెంకటేశ్వరరావు, రత్నప్రసాద్, శివాజీబాబు తదితరులు

కానూరు: రానున్న రోజుల్లో ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్ వాహనాలతోనే ఉజ్వల భవిత సాకారమవుతుందని ఇండస్ట్రీ కౌన్సిల్ ఆన్ సిస్టమ్స్ ఇంజినీరింగ్ అధ్యక్షుడు ప్రసన్నరామమూర్తి అన్నారు. శుక్రవారం పీవీపీ సిద్ధార్థలో సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయం, పీవీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలు సంయుక్తంగా నిర్వహిస్తున్న రెండు రోజుల ఆటోమోటివ్, ఈవీ సదస్సు-2025లో ఆయన మాట్లాడారు. ఎలక్ట్రిక్ వాహనాలు ఉద్గారాల తగ్గింపునకు, శిలాజ ఇంధనాలపై ఆధార పడటాన్ని తగ్గించడంలో, ప్రజారోగ్యం మెరుగుకు దోహదపడతాయన్నారు. ఆర్థిక అభివృద్ధి, ఆవిష్కరణలు, జీడీపీ, ఉద్యోగ సృష్టికి ఆటోమోటివ్ రంగం సహాయ పడుతుందన్నారు. ఏపీ ట్రాన్స్‌కో అధినేత డి.రామకృష్ణ మాట్లాడుతూ మౌలిక వసతులు, ఇంధనం, ఆరోగ్య సంరక్షణ, సాంకేతిక పరిష్కారాలు రూపొందించడం, అమలుకు నైపుణ్యం కలిగిన ఇంజినీర్లు కీలకమన్నారు. సీఐఐ పూర్వ ఛైర్మన్ జేఎస్ఆర్కే ప్రసాద్ మాట్లాడుతూ ఆటోమోటివ్, ఈవీ పరిశ్రమలకు గొప్ప భవిష్యత్తు ఉందన్నారు. సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు మలినేని రాజయ్య, సిద్ధార్థ అకాడమీ ఉపాధ్యక్షుడు వి.నాగభూషణరావు, ఉపకులపతి పి.వెంకటేశ్వరరావు, ప్రోవైస్‌ఛాన్సలర్ ఏవీ రత్నప్రసాద్, ప్రిన్సిపల్ కొండపల్లి శివాజీబాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

గాంధీనగర్, న్యూస్‌టుడే: కుల, మతాలకతీతంగా ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించేందుకు కాపు అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(కోపా) దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డి.కైలాసరావు, దుట్టా రమేష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ముత్యాలంపాడు సంఘ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సంఘం ఆధ్వర్యంలో గత 28 ఏళ్లుగా ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన మెరిట్ విద్యార్థులను గుర్తించి ఉపకార వేతనాలు అందిస్తున్నట్లు తెలిపారు. తమ వద్ద లబ్ధిపొందిన విద్యార్థులే దాతలుగా మారి సహకారం అందించడం సంతోషంగా ఉందన్నారు. ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్, డిప్లొమా కోర్సులు చదువుతున్న విద్యార్థులు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాల కోసం 94402 39989 నంబరుకు సంప్రదించాలని కోరారు.

డీఎస్‌డీవోగా కోటేశ్వరరావు బాధ్యతల స్వీకరణ

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : ఎన్టీఆర్ జిల్లా క్రీడాభివృద్ధి అధికారిగా కాకర్ల కోటేశ్వరరావు శుక్రవారం స్థానిక ఐజీఎంసీ స్టేడియంలోని ఎన్టీఆర్ డీఎస్ఏ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఇటీవల చేసిన సాధారణ బదిలీల్లో భాగంగా కోటేశ్వరరావు శాప్ ప్రధాన కార్యాలయంలో క్రీడాధికారిగా విధులు నిర్వర్తించి.. ప్రస్తుతం ఎన్టీఆర్ డీఎస్‌డీవోగా బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎన్టీఆర్ డీఎస్‌డీవోగా పని చేసిన ఎస్ఏ అజీజ్ ఏలూరు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ డీఎస్‌డీవోగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా పలువురు డీఎస్ఏ శిక్షకులు, కార్యాలయ సిబ్బంది, గ్రౌండ్స్‌మెన్లు ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు.

'టెట్' మినహాయింపుపై చట్ట సవరణ అవసరం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: టెట్ నుంచి సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు మినహాయింపు ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం.. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి చట్ట సవరణ చేయించాలని, కోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఫ్యాప్టో) జిల్లా శాఖ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నగరంలోని కలెక్టరేట్‌లో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహానికి శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. జిల్లా ఫ్యాప్టో ఛైర్మన్ ఎ.సుందరయ్య మాట్లాడుతూ ఎన్‌సీటీఈ నిబంధనల మేరకు ఉపాధ్యాయ వృత్తిలోకి రావాలంటే 2011 తర్వాత నియామకాల్లో డీఎస్సీతో పాటు, టెట్‌లో ఉత్తీర్ణత సాధించాలని ఆ ఏడాది జీవో నంబరు 51లో ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిపారు. ఆ ఉత్తర్వుల్లో అప్పటికే సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు అప్పటి ప్రభుత్వం మినహాయింపు ఇచ్చినట్టు పేర్కొన్నారు. సంఘ సెక్రటరీ జనరల్ ఇంటి రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయులకు అండగా నిలబడాలని కోరారు. డిప్యూటీ సెక్రటరీ జనరల్ సయ్యద్ ఖాశీం, సంఘ నేతలు జి.అనుగ్రహప్రసాద్, కె.శ్రీనివాసరావు, వి.రాధిక, జె.సుధానంద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌పై కేసు కొట్టివేత

పటమట, న్యూస్‌టుడే : గత వైకాపా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా తెదేపా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ చేపట్టిన ఆందోళనలపై వైకాపా ప్రభుత్వం నమోదు చేయించిన 27వ కేసును శుక్రవారం విజయవాడలోని ఎంపీ, ఎమ్మెల్యేల కేసులు విచారించే ప్రత్యేక కోర్టు కొట్టి వేసింది. ఈ సందర్భంగా గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అవలంబించిన అరాచక పాలన, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తెదేపా ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ఆందోళనలు నిర్వహించినట్లు తెలిపారు. ఆందోళన అణిచి వేయడానికి వైకాపా ప్రభుత్వం అక్రమంగా కేసులు నమోదు చేసిందని, వీటికి బెదరకుండా ప్రజలతో ఆందోళనలు చేసినట్లు పేర్కొన్నారు.

బెయిల్ షరతులు సడలించాలని వంశీ పిటిషన్

ఈనాడు, అమరావతి: సత్యవర్ధన్‌పై దాడి కేసులో బెయిల్ షరతులను సడలించాలని వైకాపా నేత వల్లభనేని వంశీ, ఎస్సీ, ఎస్టీ కోర్టులో శుక్రవారం పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ప్రతి నెలా రెండు, నాలుగో శనివారాలు పటమట స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వో ఎదుట హాజరవుతున్నారు. వీటిని తొలగించాలని, ఆరోగ్యరీత్యా ఇబ్బందులు పడుతున్నానని అందులో పేర్కొన్నారు. దీనిపై పోలీసులు కౌంటర్ దాఖలు చేశారు. ఈ కేసులో ఇంకా ఆరుగురు నిందితులను అరెస్టు చేయాల్సి ఉందని, ఈ దశలో బెయిల్ షరతులు సడలించొద్దని కోరారు. ఈ పిటిషన్‌పై విచారణ నిమిత్తం న్యాయాధికారి 3వ తేదీకి వాయిదా వేశారు.

మద్యం కేసులో బెయిల్ పిటిషన్లు దాఖలు చేసిన ముగ్గురు నిందితులు

ఈనాడు, అమరావతి: మద్యం కుంభకోణం కేసులో ముగ్గురు నిందితులు ఏసీబీ కోర్టులో తాజాగా బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, బాలాజీకుమార్ యాదవ్, నవీన్ కృష్ణలు శుక్రవారం వేసిన బెయిల్ పిటిషన్లపై ప్రాసిక్యూషన్‌కు కౌంటర్లు దాఖలు చేసేందుకు ఈ నెల 4వ తేదీకి వాయిదా వేశారు. ఇటీవల వీరి బెయిల్ పిటిషన్లను కోర్టు కొట్టివేసింది. కారాగారంలో తనకు దోమతెర, బెడ్ కోసం అనుమతి ఇవ్వాలని నిందితుడు చాణక్య పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ నిమిత్తం 3వ తేదీకి వాయిదా పడింది. నడుము నొప్పి చికిత్స కోసం మంతెన సత్యనారాయణరాజు ఆశ్రమంలో చికిత్సకు అనుమతించాలని చెవిరెడ్డి మళ్లీ పిటిషన్ వేశారు. దీనిపై 3వ తేదీకి న్యాయాధికారి వాయిదా వేశారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 135, 144, 155 చికెన్ విత్ స్కిన్ - 260 చికెన్ స్కిన్‌లెస్ - 270.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 575 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.96/-.

క్యాన్సర్‌ను తొలి దశలో గుర్తిస్తే చికిత్స సులభం

చుట్టుగుంట, న్యూస్‌టుడే: క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్స విజయవంతమయ్యే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. ఇన్నర్ వీల్‌క్లబ్ ఆధ్వర్యంలో కిమ్స్ చక్ర క్యాన్సర్ సెంటర్ సహకారంతో శుక్రవారం బీఆర్‌టీఎస్ రోడ్డు ఫుడ్ జంక్షన్ వద్ద నిర్వహించిన అవగాహన ర్యాలీని జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం అధునాతన సాంకేతిక పద్ధతులతో పలు రకాల క్యాన్సర్ల నివారణకు మందులు, వ్యాక్సిన్ కూడా వచ్చాయన్నారు. దీనిని సామాన్య ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెదేపా ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా బ్రెస్ట్ క్యాన్సర్‌తో పాటు సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తోందన్నారు. క్యాన్సర్ రహిత ఆంధ్రప్రదేశ్‌గా చూడాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లపై అవగాహన కల్పించడం అత్యవసరమన్నారు. ఇన్నర్ వీల్‌క్లబ్ వంటి సంస్థలు ఈ దిశగా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇన్నర్ వీల్ క్లబ్ జిల్లా ఛైర్మన్ అరుణశ్రీ, అధ్యక్షురాలు బొర్రా సత్య, కార్యదర్శి తేజస్వి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలు కొడాలి కవిత, కిమ్స్ చక్ర క్యాన్సర్ సెంటర్ ప్రతినిధి టి.మహితి, ఫణి, యశ్వంత్, అడుసుమిల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

హోటల్ కార్మికుడిపై ఎస్సై వీరంగం

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: హోటల్ కార్మికుడిపై ఎస్సై లాఠీ ఝుళిపించిన సంఘటన ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం రింగుకూడలిలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి సేకరించిన వివరాల ప్రకారం.. ఇబ్రహీంపట్నం రింగు పవిత్ర సంగమం రోడ్డులో అల్పాహార హోటల్‌ను స్థానిక కౌన్సిలర్ ఒకరు నిర్వహిస్తున్నారు. గురువారం రాత్రి 10.30లకు బీటు పోలీసులు దుకాణాలను మూసేయాలని హోటల్ సిబ్బందికి తెలిపారు. అదే సమయంలో కొండపల్లి సెక్టార్ ఎస్సై పురుషోత్తం అక్కడికి చేరుకొన్నారు. సమయం 11 అవుతున్నా దుకాణాలు ఎందుకు మూయలేదంటూ హోటల్‌లో సరకులు సర్దుతున్న కార్మికుడిని బలంగా కొట్టడంతో అతడికి వాతలు తేలాయి. అయితే సిబ్బందిని లాఠీతో కొట్టే అధికారం ఎవరు ఇచ్చారంటూ హోటల్ యజమాని ఎస్సైని ప్రశ్నించారు. తమకు సమాధానం ఇవ్వాలని కోరారు. దీంతో పోలీసులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ విషయాన్ని సీఐ చంద్రశేఖర్ దృష్టికి హోటల్ యజమాని తీసుకెళ్లారు. ఎస్సైపై చర్యలు తీసుకొంటామని సీఐ వారికి నచ్చజెప్పి పంపించారు. దీనిపై సీఐ మాట్లాడుతూ.. కొంతకాలంగా భవానీపురం స్వాతి థియేటర్ రోడ్డుతో పాటు ఇబ్రహీంపట్నం రింగుకూడలికి విజయవాడకు చెందిన యువకులు రాత్రి సమయంలో ద్విచక్ర వాహనాలు, కార్లలో టిఫిన్ చేయడానికి వస్తున్నారన్నారు. ఇలా రావడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. అందువల్లే హోటళ్లను మూయిస్తున్నామన్నారు.

ఎస్సై కొట్టడంతో వాత తేలిందిలా..

అయ్యప్ప దీక్షా వస్త్రాలతో పాఠశాలకు హాజరు

విద్యార్థిని అనుమతించని యాజమాన్యం

గొల్లపూడి, న్యూస్‌టుడే: అయ్యప్ప మాల ధరించి పాఠశాలకు వెళ్లిన విద్యార్థిని యాజమాన్యం అనుమతించని వైనంపై వివాదం తలెత్తింది. ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడిలోని జీఐజీ ఇంటర్నేషనల్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థి అయ్యప్ప దీక్ష తీసుకుని శుక్రవారం ఉదయం పాఠశాలకు వెళ్లాడు. ఈ క్రమంలో యాజమాన్యం ఆ బాలుడిని లోపలికి అనుమతించకుండా ఇంటికి పంపించింది. సమాచారం అందుకున్న అయ్యప్ప మాల ధరించిన భక్తులు, ఏబీవీపీ, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు పాఠశాల వద్దకు వెళ్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. మాల ధరించిన విద్యార్థిని పాఠశాలలోకి ఎందుకు అనుమతించరంటూ ప్రశ్నించారు. విషయం తెలిసిన భవానీపురం పోలీసులు వచ్చి వారికి సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. అయ్యప్ప దీక్షదారులంతా కలిసి ఈ విషయాన్ని డీఈవో యు.వి.సుబ్బారావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన పాఠశాల యాజమాన్యంతో మాట్లాడడంతో సమస్య సద్దుమణిగింది. జరిగిన సంఘటనపై అయ్యప్ప స్వాములకు క్షమాపణ చెప్పి విద్యార్థిని అనుమతిస్తామని చెప్పారు. ఇటీవల విద్యాధరపురంలోని బెజవాడ రాజారావు ఉన్నత పాఠశాలలో కూడా ఇలాంటి సంఘటన జరగడంతో వివాదం ఏర్పడింది.

పాఠశాల వద్ద ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్వాములు

జీఐజీ పాఠశాల యాజమాన్యానికి డీఈవో నోటీసులు

అయ్యప్ప మాల ధరించి పాఠశాలకు వచ్చిన ఐదో తరగతి విద్యార్థిని తరగతి గదిలోకి అనుమతించని గొల్లపూడిలోని జీఐజీ ఇంటర్నేషనల్ పాఠశాల యాజమాన్యానికి డీఈవో సుబ్బారావు శుక్రవారం నోటీసులు జారీ చేశారు. రెండు రోజుల్లో పాఠశాల యాజమాన్యం సంజాయిషీ ఇవ్వాలని పేర్కొన్నారు. అలాగే ఏదైనా ప్రైవేటు, ఎయిడెడ్, తదితర పాఠశాలల్లో చదివే విద్యార్థులు మాల ధరించి వస్తే వారికి అభ్యంతరం తెలపకుండా తరగతి గదిలోకి అనుమతించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పాఠశాల నిర్వాహకులు అభ్యంతరం తెలిపినా, అనుమతించకపోయినా యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. పాఠశాల గుర్తింపును రద్దు చేస్తామని హెచ్చరించారు.

91.9FM Vijayawada 91.9 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

Immediate openings for Customer Service Executive & Branch Manager Positions in Cherukuri Group, Located in Eluru, Tanuku, Guntur & Vijayawada. Qual: Min Inter. ✆ 98852 06666, E-mail: hr@cherukurigroup.org.

ప్రీ స్కూల్ చిన్నపిల్లల స్కూల్ నకు టీచర్స్ ఆయాలు కావలెను. రాఘవేంద్రకాలనీ ఇన్నర్‌రింగ్‌రోడ్డు రామవరప్పాడు VJA ✆ 93905 31935, 92460 41231.

SS సోలార్ సిస్టమ్స్ నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను యూనియన్ బ్యాంక్ ప్రక్కన, పోరంకి, విజయవాడ. 80191 51577.

సేల్స్ పర్సన్ కావలెను హోల్‌సేల్ డిస్ట్రిబ్యూషన్ కోసం. బైక్ తప్పనిసరి. జీతం: ₹15,000–₹20,000 + ఇన్సెంటివ్‌లు. ✆ 95057 60918 | బెంజ్ సర్కిల్.

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166.

బంగారం కొనబడును. బ్యాంకులలో ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 81422 92071

FINANCIAL SERVICES

DMS అసోసియేట్ కంపెనీ - ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ అంతటా అతితక్కువ వడ్డీరేటుకే లోన్స్ మరియు ముద్ర లోన్స్ ఇప్పించబడును. Cont. Cell: 63044 58737.

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/పంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటాపంపగలము. ✆ 96038 53355, 95051 41177

REAL ESTATE

FLAT FOR SALE

KANURU

3BHK - 1470Sft North, 2BHK-1240Sft East, Ready to move at Srinivasa Residency, Near Sitapuram Colony, Aravapalli Purnaiah Veedi, Opp. Priya Foods, Poranki, VJA. (C) 77028 76445

కానూరు, మురళీనగర్, బల్లెంవారి వీధిలో, E/W, న్యూ 3BHK (1400 S.Ft) ఫ్లాట్స్ కబోర్డ్స్, కారు పార్కింగ్., 56 లక్షలు. ✆ 89195 70872/ 96428 47736.

TADIGADAPA

తాడిగడప డొంక, వాటర్ ట్యాంక్‌రోడ్ BSR Towers, 1st ఫ్లోర్, 2BHK (950 Sft) ఫ్లాట్ అమ్మకం. ✆ 99122 16465, 79930 95440.

LAND FOR SALE

గుడివాడ మండలం, కొమరవోలు శివారు తటివర్రు గ్రామము నందు 20 ఎకరముల మాగాణి పొలము అమ్మకం. సంప్ర: 93462 81147, 83676 38755.

PLOT FOR SALE

కంకిపాడు వద్ద నెప్పల్లిలో బందరు రోడ్డుకి ORRకి దగ్గరగా గేటెడ్ కమ్యూనిటి నందు ★ 183, 220 గ॥ CRDA ప్లాట్లు కలవు. ✆ 90322 12829.

హరివిల్లు వారి మెగాగేటెడ్ కమ్యూనిటీ గండిగుంట, ఆగిరిపల్లి, పరిటాల, మచిలీపట్నం వెంచర్లో కంపెనీ డైరెక్ట్ సేల్. ✆ 70368 25555.

హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీలో క్లబ్‌హౌస్, CC రోడ్లతో విల్లాస్ & విల్లాప్లాట్స్ పెనమలూరు, గండిగుంట, మచిలీపట్నం, ఆగిరిపల్లి, పరిటాలలో. ✆ 92473 90000.

PROPERTY FOR SALE

Urgent Sale Brand New 4 Star FC Hotel 27 Cr Tourism Hotspot Alleppey Kerala. ✆ 70346 08000, 88482 52330.

PRELEASED WAREHOUSE FOR SALE Autonagar, Visakhapatnam Land 2.63 Acres A Grade 54,000 Sft Attractive Price 92125 62223

TO LET

ప్రసాదంపాడు స్కోడా షోరూమ్ ఎదురుగా NH5 రమేష్ నిలయంనందు 4BHK (ఫుల్లీఫర్నిచర్) 1st ఫ్లోర్ 2 కార్ పార్కింగ్‌తో ఆఫీసులకు, గెస్ట్‌హౌస్‌లకు, రెసిడెన్స్‌లకు అద్దెకుఇవ్వబడును. ✆ 99666 99818, 99859 77818

COMMERCIAL

బెంజిసర్కిల్ దగ్గర G+3 బిల్డింగ్,730 గ.స్థలంలో G/F పార్కి,Each Floor 4000 SFt Total 12,000 SFt అద్దెకు. ✆ 92464 77680

విజయవాడ, బీసెంట్‌రోడ్డు సమీపాన ఏలూరురోడ్డు సౌత్‌ఇండియా షాపింగ్ మాల్‌కు అతిదగ్గర్లో 5 షాపులు అద్దెకు కలవు సంప్రదించండి. ✆ 63003 49570.

JOBS

Wanted Real Estate Marketing Executives and Female Telecallers. LIC Colony, Vijayawada. ✆ 94324 54545.

స్వగృహఫుడ్స్‌లో పని చేయుటకు సేల్స్ బాయ్స్, సేల్స్‌గరల్స్ కావలెను. అర్హత 10th, పార్ట్‌టైం/ ఫుల్‌టైం. 20 సం. -35సం.లోపు. MG రోడ్ VJA ✆ 81425 45000

Wanted Male/ Female Candidates For Data Entry & Marketing Executive. Good Salary For The Right Candidates @ Elite Grains, MG Complex, Gollapudi, Vijayawada. Contact: 97955 35352.

కావలెను: మా పట్టు చీరల షోరూమ్‌నందు పనిచేయుటకు సిబ్బంది కావలెను. మేనేజర్, ఫ్లోర్ సూపర్‌వైజర్స్, సేల్స్‌మెన్, సేల్స్‌ఉమెన్, క్యాషియర్స్, రిసీవర్స్, షోల్డర్స్, హెల్పర్స్, ప్యాకింగ్, హౌస్‌కీపర్స్, ఎలక్ట్రీషియన్, డ్రైవర్స్. ★ అర్హత, అనుభవంబట్టి జీతం ★ PF, ESI సౌకర్యం ★ కొత్తవారికి అవకాశం. కాంచీపురం పెరుమాళ్ శిల్క్స్ ✆ 90142 16820

VJA, ఇబ్రహీంపట్నం దగ్గర మానుఫాక్చరింగ్ ఇండస్ట్రీలో పనిచేయుటకు ITI చదివిన ఎలక్ట్రీషియన్ కావలెను. జీతం: 18,000/- PF, ESI ✆ 99591 48326

ఆటోడ్రైవర్ (కారు కూడా నడిపే వారికి ప్రాధాన్యత) గోడౌన్ వర్కర్స్ (35 సం॥ల లోపు) మగవారు, విజయవాడలో పని చేయవలెను. సంప్రదించండి ✆ 93900 83900

రాయ్‌పూర్, ఛత్తీస్‌గఢ్‌లో ఒక హోటల్/రెస్టారెంట్ కోసం అనుభవజ్ఞులైన సౌత్ ఇండియన్ వంట మాస్టర్ టిఫిన్స్, కాఫీ, టీ మొ॥ చేయుటకు కావలెను. మంచి జీతం కలదు. ఉచిత నివాసం, భోజన వసతి & వారి పిల్లలకు ఉచిత విద్య కలదు ✆: 94252 96305, 93290 27580

DRIVERS

డ్రైవర్స్ కావలెను. BENZ, BMW Cars నడుపుటకు అనుభవంగల డ్రైవర్స్ కావలెను. Age 30సం॥లనుండి 50 సం॥లోపు ✆ 99497 45000

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తిరువూరు

• తిరువూరు • మైలవరం

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

? విస్సన్నపేట జిల్లా పరిషత్ హైస్కూల్ ఎదురుగా డ్రైయినేజీ నిర్మాణం చేపట్టి పనులు పూర్తయిన నిర్మాణ వ్యర్థాలను రహదారిపై వదిలేశారు. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - **గోపిటి లక్ష్మీ నరసింహారావు, విశ్రాంత ఉద్యోగి, విస్సన్నపేట**
✓ పనులు జరుగుతున్నాయి. స్కూల్ కమిటీ వారితో మాట్లాడి నిర్మాణ వ్యర్థాలను తొలగిస్తాం - కేశవ హరికృష్ణ కుమార్, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, విసన్నపేట

◆ స్థానిక పంచాయతీ పరిధి ఎస్సీ వాడలోని డ్రైనేజీలో పూడిక పేరుకుపోయి మురుగు ప్రవాహానికి ఆటంకం ఉందని స్థానికులు మేమున్నాం..మీకుతోడుగాకు తెలిపారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి ఎన్.రామారావు దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. శుక్రవారం పంచాయతీ సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు. - న్యూస్‌టుడే, రెడ్డిగూడెం

◆ పట్టణంలోని 17వ వార్డులోని కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు పారుదలకు ఇబ్బందిగా ఉందని స్థానికుడు ధనుంజయరావు చేసిన ఫిర్యాదుపై మున్సిపాలిటీ శానిటరీ అధికారులు స్పందించారు. పొక్లెయిన్ ఏర్పాటు చేయించి కాలువ పూడిక తీయించారు. పనులను మున్సిపల్ చైర్మన్ కె.నిర్మల పర్యవేక్షించారు.

◆ పట్టణంలోని 16 వ వార్డులోని కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు పారుదలకు ఆటంకంగా ఉందని స్థానికుడు కాంతారావు మేమున్నాం మీకు తోడుగాకు చేసిన ఫిర్యాదును శానిటరీ అధికారి సంతోష్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. సిబ్బందిని పంపి శుభ్రం చేయించి అనంతరం పొక్లెయిన్‌తో సిమెంట్ తూమును ఏర్పాటు చేయించారు. - న్యూస్‌టుడే, తిరువూరు టౌన్

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

గంపలగూడెం, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గంపలగూడెం, తోటమూలలో సరఫరా ఆపేస్తున్నట్లు డిస్కం ఏఈ సీహెచ్.శ్రీనివాసరావు తెలిపారు. విద్యుత్తు వినియోగదారులు సహకరించాలని కోరారు.

వాటర్ కూలర్ వితరణ

జి.కొండూరు, న్యూస్‌టుడే: స్థానిక జవిత పాఠశాలలోని దివ్యాంగ విద్యార్థులకు చెవుటూరు గ్రామానికి చెందిన పుప్పాల వీరాజు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు జగన్మోహన్‌రావు రూ.9 వేల విలువైన వాటర్ కూలర్‌ను శుక్రవారం బహూకరించారు. దాతను ఉపాధ్యాయురాలు రత్నకుమారి, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

మైలవరం, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఏపీ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ డైరెక్టర్ డి.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కీర్తిరాయునిగూడెంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు.

ఘనంగా జపమాలమాత మహోత్సవాలు

మైలవరం, న్యూస్‌టుడే: శాంతినగర్‌లోని ఆర్సీఎం విచారణ దేవాలయంలో జపమాల మాత మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ముగింపు ఉత్సవాల్లో భాగంగా శాంతినగర్, సుద్దిపేటలో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో విచారణ గురువు అనిల్ ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

చేతికొచ్చే తరుణం.. పట్టాలిస్తే అభయం

రాయితీ పరదాల కోసం అన్నదాతల ఎదురుచూపులు

ఇబ్రహీంపట్నం(గ్రామీణం)(గుంటుపల్లి), న్యూస్‌టుడే: భారీ వర్షాలు కురిసిన ప్రతి సారి రైతులు తమ పంట నష్టపోతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయంలో తుపాన్లు, వరదలు ముంచుకు వస్తున్నాయి. పంట నూర్పిడి చేసి పొలాల్లో, కల్లాల్లో ఆరబోసుకున్న దిగుబడులు తడిసి పోయి నష్టం వాటిల్లుతోంది. ఇలాంటి సందర్భాల్లో టార్పాలిన్(పట్టాలు) ఎంతగానో ఉపయోగపడుతాయి. తెదేపా ప్రభుత్వం జాతీయ ఆహార భద్రత మిషన్ కింద 50 శాతం రాయితీపై వీటిని అన్నదాతలకు అందించింది. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విస్మరించి క్రాప్ హైరింగ్ సెంటర్ల కింద గ్రూపుగా ఏర్పడిన వారికి మాత్రమే వ్యవసాయ పరికరాలను పంపిణీ చేసింది. వాటిలో రైతులకు అవసరమైన పట్టాలు లేకపోవడం గమనార్హం. దీంతో గత ఆయిదేళ్ల ఎన్నో అవస్థలు పడాల్సి వచ్చింది. ఫలితంగా ఆర్థిక భారమైనప్పటికీ మార్కెట్లో అధిక ధరలకు కొనుగోలు చేసుకుంటున్నారు. మరి కొందరు అవసరమైన సమయాల్లో అద్దెలకు తెచ్చుకుంటున్నారు.

◉ రోజుకు రూ.30 నుంచి రూ.50 వరకు

బహిరంగ మార్కెట్లో అధిక ధరలు పట్టాలు కొనుగోలు చేయలేక రైతులు ఇబ్బంది పడుతున్నారు. వ్యాపారుల సైజును బట్టి రూ.7 వేల నుంచి రూ.10 వేల వరకు విక్రయిస్తున్నారు. ఇప్పటికే వరి పంట కంకి, పొట్ట పోసుకునే దశకు చేరింది. మొక్కజొన్న కోతకు సిద్ధమైంది. తుపానుతో పాటు వర్షాలు ఎక్కువుటాం పట్టిన నేటి పరిస్థితుల్లో మరో పది పదిహేను రోజుల్లో నూర్పిడికి రైతులు సమాయత్తం అవుతున్నారు. ఈ తరుణంలో చేతికి వచ్చిన పంటను దక్కించుకునేందుకు యంత్రాల ద్వారా నూర్పిళ్లు చేయించుకునేన్నారు. ధాన్యం రాసులపై పట్టాలు కప్పి వాన, మంచుకు తడవకుండా చర్యలు చేపడతారు. కొందరు తమతమ అవసరాలను బట్టి వ్యాపారుల వద్ద రోజుకు రూ.30 నుంచి రూ.50 వరకు ఖర్చుపెట్టి అద్దె తెచ్చుకుంటున్నారు. వాతావరణంలో కనిపిస్తున్న మార్పులతో వరికుప్పలు, ధాన్యం రాశులపై కప్పేందుకు పట్టాలు ఎంతో అవసరం అని రైతులు వాపోతున్నారు.

ధాన్యం రాసులపై కప్పిన అద్దె పట్టాలు (పాతచిత్రం)

ప్రభుత్వానికి నివేదించాం: వై.రజని, మండల వ్యవసాయాధికారిణి

మైలవరం నియోజకవర్గంలోని నాలుగు మండలాలతోపాటు గొల్లపూడి, రాయనపాడు, పైడూరుపాడు గ్రామాల్లో సుమారు 18,900 ఎకరాల్లో 14 వేల మంది రైతులు వరి పంట తోపాటు ఇతర వాణిజ్య వ్యాపార పంటలు సాగు చేశారు. ఈ మేరకు పట్టాల అవసరాన్ని ప్రభుత్వానికి నివేదించాం. అనుమతులు వచ్చిన వెంటనే రాయితీపై అందిస్తాం.

జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఆటలకు ఎంపిక

విస్సన్నపేట, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సాపురంలో ఇటీవల జరిగిన డివిజన్ స్థాయి పటేల్ బ్యాడ్మింటన్ పోటీల్లో అండర్14, అండర్17 బాలుర, బాలికల విభాగాల్లో నరసాపురం హైస్కూల్ సంబంధించిన విద్యార్థులు ప్రతిభ చూపి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం ఎస్.శోభాలత, తెలిపారు. సీనియర్ విభాగంలో సీహెచ్.మున్న, ఎస్.కుమార్‌బాబు, ఎం.శరణ్య, ఎస్.కృష్ణవేణి, జూనియర్స్ విభాగంలో వి.చందు, కె.నాగ విష్ణువర్ధన్, ఎం.లావణ్య, ఎస్ చంద్రిక ఎంపికయ్యారు. శనివారం గన్నవరంలో జరిగే పోటీల్లో పాల్గొంటారని వివరించారు. తిరువూరు నియోజకవర్గ స్పోర్ట్స్ ఇన్‌ఛార్జి పి.రమేష్ వారిని అభినందించారు.

ప్రతిభచాటిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ప్రతిభా పాటవ పోటీల్లో సత్తా

విస్సన్నపేట, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా విద్యార్థులకు మాక్ అసెంబ్లీ నిర్వహణకు సంకల్పించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం క్విజ్ పోటీలను పాఠశాలల్లో నిర్వహించి గెలిచిన వారికి శుక్రవారం మండల స్థాయిలో విస్సన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోటీలు పెట్టారు. వారిలో నియోజక వర్గ స్థాయి పోటీలకు ముగ్గురిని ఎంపిక చేసినట్లు ఎంఈవో సుధాకర్ తెలిపారు. విస్సన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి పి.నాగ వెంకటేష్, నరసాపురంలోని అంబేడ్కర్ గురుకులంలో చదివే పదో తరగతి విద్యార్థినులు వి.హాసిని, పి.ప్రణీతలు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులను ఎంఈవో సుధాకర్, హెచ్ఎం ఆర్ శోభారాణి అభినందించారు

తుపాన్లపై మాట్లాడే హక్కు జగన్‌కు లేదు

గొల్లపూడి, న్యూస్‌టుడే: తుపాన్లపై మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. గొల్లపూడిలోని కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ..జగన్ అసత్య ప్రచారాల విష సంస్కృతిని మానుకోవాలన్నారు. విపత్తుల సమయంలో ప్రజల పట్ల బాధ్యత లేకుండా మాట్లాడడం తగదన్నారు. ప్రజల కోసం నిరంతర పర్యవేక్షణలో చంద్రబాబు, లోకేశ్ ఉన్నారని, అధికారులను ముందుండి నడిపించారన్నారు. ప్రభుత్వం చేపట్టిన సమర్థవంతమైన చర్యలను పొరుగు రాష్ట్రాల నాయకులు అభినందిస్తున్నారని వెల్లడించారు. ప్రతి రైతుకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. జగన్ పాలనలో ఐదేళ్ల పాటు ప్రజలు, రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని వెల్లడించారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి దేవినేని

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

చింతలపాడులో రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో మాధురి

గంపలగూడెం, తిరువూరు, న్యూస్‌టుడే: ఖరీఫ్ కాలంలో పండించిన ధాన్యాన్ని రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధరకు విక్రయించాలని ఆర్డీవో మాధురి సూచించారు. తిరువూరు మండలం చింతలపాడులో శుక్రవారం పర్యటించిన ఆమె వరి పంట నష్టం అంచనాపై స్థానిక రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా అప్పటికే ఒక రైతు నూర్పిడి చేసి ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించారు. పీపీసీలో విక్రయిస్తేనే పంటకు మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. రెవెన్యూ, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

కేజీవై రహదారి అభివృద్ధిపై విమర్శలు తగవు

జి.కొండూరు, న్యూస్‌టుడే: కందులపాడు గంగినేని ఎర్రుపాలెం(కేజీవై) ఆర్ అండ్‌బీ ప్రధాన రహదారి అభివృద్ధి పనులపై చౌకబారు విమర్శలు తగవని మండల తెదేపా నాయకులు సూచించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వైకాపా నాయకుల తీరుపై మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేజీవై రహదారి అభివృద్ధి పనులు దాదాపు 80 శాతం జరిగాయని మిగిలిన పనులు త్వరలోనే పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కృషి చేస్తున్నారన్నారు. ఐదేళ్లు వైకాపా ప్రభుత్వంలో స్థానికుడిని అని చెప్పుకున్న జోగి రమేష్‌కు మంత్రి పదవి ఉన్నప్పుడు కేజీవై రహదారి అభివృద్ధి చేయాలనిపించలేదా అని ప్రశ్నించారు. ఇప్పుడు లోయ గ్రామాల ప్రజలపై కపట ప్రేమ కురిపిస్తే నమ్మేందుకు ఎవరు సిద్ధంగా లేరన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తెదేపా నాయకులు

బాధితులకు సాయం అందజేత

మైలవరం, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో పునరావాస కేంద్రంలో వసతి పొందిన బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సాయాన్ని శుక్రవారం పునరావాస కేంద్రంలో అందజేశారు. ప్రభుత్వం కుటుంబానికి రూ.3 వేల చొప్పున, ఒక్కరుంటే రూ.1000 చొప్పున సాయాన్ని మంజూరు చేసినట్లు తహసీల్దార్ అబ్దుల్‌దరియా పేర్కొన్నారు. బాధితులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించి ఆదుకున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎస్సై సుధాకర్, తెదేపా నాయకులు లితీష్, గోపాలస్వామి, కరీం తదితరులు పాల్గొన్నారు.

ఊటుకూరు, అర్లపాడు(గంపలగూడెం), న్యూస్‌టుడే: మొంథా తుపాన్ కారణంగా పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న మండల పరిధిలోని ఊటుకూరు, అర్లపాడు, తోటమూల గ్రామాల్లో పల్లపు ప్రదేశాల్లో నివసిస్తున్న 57 కుటుంబాలకు బియ్యం, నిత్యావసరాలతో పాటు ప్రభుత్వ రూ.1.31లక్షల ఆర్థికసాయం కూడా అందించినట్లు తహసీల్దార్ వడ్డేశ్వరపు రాజకుమారి తెలిపారు. వాటిని మండలంలోని ఊటుకూరు, అర్లపాడులో పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం తీసుకున్న కుటుంబాలకు శుక్రవారం ఆమె పంపిణీ చేశారు. నాయకులు ఎస్‌కే.నాగుల్‌మీరా, వై.శ్రీనివాసరావు, కె.కిషోర్, వీఆర్వోలు రవి, స్వాతి పాల్గొన్నారు.

మైలవరం : సరకులు అందిస్తున్న తహసీల్దార్, నాయకులు

నష్ట నివారణ పద్ధతులు తప్పనిసరి

జి.కొండూరు, న్యూస్‌టుడే: మొంథా తుపాన్ ధాటికి పంట దెబ్బతిన్న రైతులు నష్ట నివారణ చర్యలు తప్పక పాటించాలని వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, జిల్లా వ్యవసాయ అధికారులు సూచించారు. మండలంలోని వెంకటాపురం, జి.కొండూరులో గ్రామాల్లో పత్తి పొలాలను శుక్రవారం సందర్శించి రైతులకు నష్ట నివారణకు చర్యలు వివరించారు. పల్లపు ప్రాంతాల్లో నిలిచిన నీటిని తొలగించాలని, తెగుళ్లు ఆశించకుండా డ్రోన్ సహాయంతో తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో మందులను పిచికారీ చేయాలని సూచించారు. 90 రోజుల పంటలో కాయ తెగులును నివారించేందుకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 600 గ్రా ఎకరాకు పిచికారీ చేయాలని తెలిపారు. శాస్త్రవేత్త డాక్టర్ ఎ.మనీడిన్, డాక్టర్ పీఎన్ శివప్రసాద్, డాక్టర్ ఎన్ రాజశేఖర్, జిల్లా వ్యవసాయాధికారిణి విజయకుమారి, మైలవరం ఏడీఏ శ్రీనివాస్, ఏవో సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

చీమలపాడు(ఎ.కొండూరు), న్యూస్‌టుడే: మండలంలోని చీమలపాడులో జిల్లా వ్యవసాయాధికారిణి డీఎంఎఫ్.విజయకుమారి, వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ ఎ.మనీడిన్, లాం, ఆంగ్రూ, రవికిషోర్, పీఎస్.శివప్రసాద్, ఎన్.రాజశేఖర్, ఏఈవో బి.నాగార్జున శుక్రవారం పర్యటించారు. తుపాన్ ప్రభావంతో దెబ్బతిన్న పత్తి, మినుము పంటలను బాధిత రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పత్తిలో నిల్వ ఉన్న నీటిని తొలగించి ఎండగా ఉన్నప్పుడు ఆకు మచ్చ, కాయ తెగులు నివారణకు పిచికారీ చేయాల్సిన మందులను వివరించారు. డ్రోన్ల సాయంతో మందులు పిచికారి చేయాలని, తద్వారా తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పిచికారి చేసి పంటను కాపాడుకోవచ్చున్నారు.

చెవుటూరులో పత్తి రైతులకు సూచనలిస్తూ..

తిరువూరు టౌన్ న్యూస్‌టుడే : మండలంలోని లక్ష్మీపురం, కాకర్ల గ్రామాల్లోనూ తుపాను ప్రభావంతో దెబ్బతిన్న వరి, ప్రత్తిపంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పొలంలో నీరు నిలవకుండా అంతర్గత కాలువలు తీసి నీటిని బయటకు పంపించాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి పద్మ తదితరులు వారి వెంట ఉన్నారు.

ఇబ్రహీంపట్నం(గ్రామీణం, న్యూస్‌టుడే: నదీ తీర గ్రామాల్లో తుపాను కారణంగా దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయాధికారిణి రజని శుక్రవారం పరిశీలించి పంట నష్టం అంచనాలను రైతును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దాములూరు సహకార సంఘం అధ్యక్షుడు అప్పారావులతో పాటు సాగుదారులు మాట్లాడుతూ రెండు సార్లు సాగుచేసిన పత్తి పంట పూర్తిగా దెబ్బతిన్నదని ఎకరాకు రూ.35 వేల వరకు ఖర్చు చేసినట్లు వివరించారు. నష్టం అంచనాలను పారదర్శకంగా నమోదుచేసి వేసి పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనల మేరకు పంట నష్టాలను నమోదు చేసి పరిహారం వచ్చేలా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.

చీమలపాడులో దెబ్బతిన్న మినుము పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

‘అక్రమాలపై చర్యలు ఎందుకు తీసుకోలేదు’

వాడీవేడిగా కౌన్సిల్ సమావేశం

కొండపల్లి, న్యూస్‌టుడే: మురుగు కాలువలో సిల్ట్ తొలగింపులో అక్రమాలు ప్రజలందరికీ తెలియాలని కొందరు కౌన్సిలర్లు చేసిన ఆరోపణలతో కౌన్సిల్ దద్దరిల్లింది. కొండపల్లి పురపాలిక కౌన్సిల్ సమావేశాన్ని పుర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గుంజా శ్రీను మాట్లాడుతూ.. గత సమావేశంలో సిల్ట్ తొలగింపులో అక్రమాలు జరిగాయని, దానిపై విజిలెన్స్ విచారణ కావాలని వైస్ ఛైర్మన్ శ్రీను కోరారని, దానిపై ఇంకా చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. దీంతో పాటు పాలకవర్గం వచ్చిన నాటి నుంచి కొన్ని డివిజన్లలోనే పనులు జరుగుతున్నాయని ఆరోపించారు. అనంతరం 16వ డివిజన్ కౌన్సిలర్ పురపాలికలో విచ్చలవిడిగా కుక్కలు ఉన్నాయని, దానిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వీటితో పాటు ఇబ్రహీంపట్నం ప్రాంతంలో విపరీతమైన ఆక్రమణలు చోటుచేసుకొన్నాయని చెప్పారు. దానిపై కూడా పాలకవర్గం, అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణపై మరి కొందరు కౌన్సిలర్లు ప్రశ్నలను లేవనెత్తారు. సిల్ట్‌లో అక్రమాలు జరగలేదని, పారిశుధ్య పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని ఛైర్మన్ చిట్టిబాబు, కమిషనర్ రమ్యకీర్తన వివరణ ఇచ్చారు.

ఛైర్మన్, కమిషనర్‌ను ప్రశ్నిస్తున్న కౌన్సిలర్ గుంజా శ్రీను

ఘనంగా ఐక్యతా దినోత్సవం

ఇబ్రహీంపట్నంగ్రామీణం, న్యూస్‌టుడే: జూపూడి నిమ్రా ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అక్బర్ ఖాన్ మాట్లాడుతూ..ప్రతి ఏటా సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతిని జాతీయ ఐక్యత దినోత్సవంగా నిర్వహించుకుంటున్నట్లు చెప్పారు. దేశ సమగ్రత, ఐక్యతకు ఆయన చేసిన కృషిని వివరించారు. అనంతరం గ్రామంలో విద్యార్థులంతా ప్రదర్శన నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారులు వెంకటేశ్వరరావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాల విద్యార్థుల ప్రదర్శన

తిరువూరు: పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో

తిరువూరు, గంపలగూడెం, న్యూస్‌టుడే: జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా తిరువూరు నగర పంచాయతీ ప్రధాన రహదారిలో పోలీసుల ఆధ్వర్యంలో ప్రదర్శన, ఫ్యాక్టరీ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. తొలుత పటేల్ చిత్రపటానికి నివాళులర్పించారు. మైలవరం ఏసీపీ ప్రసాదరావు, సీఐ గిరిబాబు, ఎస్సై సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

రక్షితనీటి ట్యాంకులకు క్లోరినేషన్

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: స్థానిక పంచాయతీలో రక్షితనీటి సరఫరా ట్యాంకుల లోపల కడిగించి క్లోరినేషన్ చేయించినట్లు పంచాయతీ కార్యదర్శి ఎస్.రామారావు తెలిపారు. ప్రజలకు సురక్షితమైన నీటిని సరఫరా చేసే నిమిత్తం సూపర్ క్లోరినేషన్ చేయిస్తున్నామన్నారు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

వంతులు వద్దండి.. సమస్య తీర్చండి

మండలంలోని లోయ గ్రామాల్లో రోజులుగా కృష్ణా జలాల సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు దాహం కేకలు పెడుతున్నారు. జి.కొండూరు సంపు నుంచి గడ్డమణుగు, చెరువుమాధవరం, మునగపాడు, సున్నంపాడు, తెల్లదేవరపాడు, గంగినేని, దుగ్గిరాలపాడు వరకు వెళ్లాల్సిన కృష్ణా జలాలు ఆగిపోయాయి. దీనికి ప్రధాన కారణం పైపులైన్ కేజీవై రహదారి వెంబడి ఉండడం, గడ్డమణుగు చెరువుమాధవరం గ్రామాల మధ్య పలు చోట్ల లీకులు కావడమేనని లోయ గ్రామాల ప్రజలు వాపోతున్నారు. కేజీవై రహదారి పనులు పూర్తయితేనే నూతనంగా పైపులైన్ వేస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చెపుతున్నారు. ఆర్అండ్‌బీ అధికారులు మాత్రం ముందు పైపులైన్ వేస్తే తర్వాత రహదారి నిర్మాణం చేపడతామంటూ ఒకరిపై ఒకరు వంతులు వేసుకుంటూ లోయ గ్రామాల ప్రజల నీళ్లు లేకుండా చేశారు. ఇప్పటికైనా అధికారులు అలసత్వం వీడి దాహార్తిని తీర్చాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, జి.కొండూరు

గడ్డమణుగు సమీపంలో నిత్యం లీకవుతున్న కృష్ణా జలాల పైపులైన్

గుంతనైనా పూడ్చించరూ...

మండలంలోని పెనుగొలనులో బొడ్డురాయి కూడలి వద్ద ఆర్ అండ్‌బీ రహదారిపై ఏర్పడిన గుంతలు ప్రమాదకరంగా మారాయి. వర్షం కురిసినప్పుడు వాటిల్లో నీరు నిలిచి ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రహదారి ధ్వంసమై నెలలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, మరమ్మతులు కూడా చేయడంలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి గుంతలు పూడ్చించాలని కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, పెనుగొలను(గంపలగూడెం)

మద్యం అక్రమ విక్రేతల అరెస్టు

జి.కొండూరు, న్యూస్‌టుడే: మండలంలోని హెచ్ ముత్యాలంపాడు గ్రామానికి చెందిన చిలపరపు బుజ్జి, వెలగలేరు గ్రామానికి చెందిన గజ్జల అనురాధలు అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించారు. వారి నుంచి మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు.

జూదరులపై కేసు నమోదు

జి.కొండూరు, న్యూస్‌టుడే: జి.కొండూరు శివారు కొండ పక్కన కోడి పందెం నిర్వహిస్తున్నారని సమాచారం అందుకున్న ఎస్సై కె సతీష్‌కుమార్ తన సిబ్బందితో శుక్రవారం మధ్యాహ్నం దాడి చేశారు. ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.900, కోడి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కొండపల్లి, న్యూస్‌టుడే: కొండపల్లి పారిశ్రామిక వాడ ఐవోసీ ఎదురుగా జాతీయ రహదారిపై ఉన్న గుంతలను తప్పించే క్రమంలో ద్విచక్ర వాహనదారుడు సాంబశివరావు వాహనం అదుపు తప్పింది. దీంతో ఆయన కిందపడి గాయాలపాలయ్యారు. ఈ సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు ఆయనను సమీపంలోని ఆసుపత్రికి తరలించి బంధువులకు సమాచారం ఇచ్చారు. కనీసం గుంతలైనా పూడ్చకపోవడంతోనే నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ప్రజలు వాపోతున్నారు.

క్రమశిక్షణతో సేవలందించాలి

తిరువూరు, గంపలగూడెం, న్యూస్‌టుడే: పోలీసులు తమ విధులను క్రమశిక్షణతో నిర్వహించాలని మైలవరం ఏసీపీ వై.ప్రసాదరావు ఆదేశించారు. తిరువూరు పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఆయన వార్షిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఠాణాలో ఫిర్యాదులు, కేసుల నమోదు దస్త్రాలను పరిశీలించారు. రాత్రి గస్తీ, రౌడీషీటర్లపై నిఘా, ప్రతి వారం కౌన్సెలింగ్ నిర్వహించడం, విజిబుల్ పోలీసింగ్, రహదారి ప్రమాదాల నియంత్రణ, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించి కట్టడి చేయడం, ఆస్తి సంబంధిత నేరాల నియంత్రణ తదితర అంశాలపై మాట్లాడారు. సీఐ గిరిబాబు, ఎస్సై సత్యనారాయణ పాల్గొన్నారు.

ఏఐటీయూసీతోనే కార్మిక చట్టాలు

గొల్లపూడి, న్యూస్‌టుడే: ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవాన్ని గొల్లపూడిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం నిర్వహించారు. స్థానిక ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయం వద్ద పతాకాన్ని జాతీయ కార్యదర్శి జి.ఓబులేసు ఎగరవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బ్రిటీషు పాలకులు కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకునేవారని, ఆ సమయంలో ఏఐటీయూసీ ఏర్పడి చేసిన పోరాటాల కారణంగా అనేక కార్మిక చట్టాలు, హక్కులను సాధించడం జరిగిందని తెలిపారు. అనంతరం కార్యాలయంలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి కంటి, గుండె, కిడ్నీ సంబంధిత పరీక్షలు చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు. ◆ గొల్లపూడిలోని ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ గోదాము వద్ద ఏఐటీయూసీ జెండాను రాష్ట్ర నాయకుడు వెంకటసుబ్బయ్య ఆవిష్కరించారు.

మాట్లాడుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్రనాథ్

పౌరహక్కులపై అవగాహన ఉండాలి

గంపలగూడెం, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని ఎస్సీవాడలో తహసీల్దార్ వి.రాజకుమారి ఆధ్వర్యంలో శుక్రవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీవాడ ప్రజలకు పౌరహక్కులపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులపై అవగాహనతో ఉండాలని, అవసరమైనప్పుడు హక్కులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సర్పంచి కె.పుల్లమ్మ పాల్గొన్నారు.

ఉక్కుమనిషికి ఘన నివాళి

మైలవరం, న్యూస్‌టుడే: ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కె.అప్పారావు పేర్కొన్నారు. పటేల్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఉప ప్రిన్సిపల్ రమేష్‌రెడ్డి, డీన్‌లు ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీఆర్‌సీఈలో నివాళులర్పిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

గంపలగూడెం, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో భాజపా నాయకులు కె.సూర్యప్రకాశ్, ఎన్.యుగంధర్, కె.నాగగోపాలకృష్ణ, వి.సుజాత, వి.సత్యవాణి ఆధ్వర్యంలో పటేల్ చిత్రపటానికి నివాళులర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు.

గంపలగూడెంలో భాజపా నాయకులు

తిరువూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని రాజీవ్ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పి.శ్రీనివాసరావు, బి.ప్రకాశ్‌రావు, యు.లక్ష్మీదాస్, డాక్టర్ కె.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ, వల్లభ్‌భాయ్ చిత్రపటాలకు నివాళులర్పించారు.

పెనుగొలను: పెనుగొలనులోనూ గ్రామస్థులు, చిన్నారులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.

తిరువూరు: కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో

ఇందిరాగాంధీకి...

కొండపల్లి: భారత తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని కొండపల్లిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బొర్రా కిరణ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అక్కల నాగేంద్రప్రసాద్, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

విజయవాడ తూర్పు

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

కృష్ణలంక, పటమట, న్యూస్‌టుడే : విద్యుత్తు లైన్ల మరమ్మతుల్లో భాగంగా కృష్ణలంక ఐండర్ ఉప కేంద్రం పరిధిలోని మసీదు వీధి, శంకరమఠం, పెద్దివారి వీధి, గుండు కోటయ్య వీధి, లాల్ బహదూర్ వీధి, బాబు రావు వీధి, బీచ్ రోడ్డు, కల్యాణ్ ప్రింట్స్ రోడ్డు, రెహమాన్ వీధి, వల్లూరు వారి వీధి, పప్పు మేడ బజారు, గుంటూరు వారి వీధి ప్రాంతాల్లో శనివారం ఉదయం 8 నుంచి 11 వరకు విద్యుత్తు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు టౌన్ ఈఈ పి.రవీంద్రబాబు శుక్రవారం తెలిపారు.

నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే లక్ష్యం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : విద్యార్థుల్లో నైపుణ్య వికాసం, కమ్యూనికేషన్, ప్రజంటేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే ప్రధాన ఉద్దేశమని నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ అలివేలు అన్నారు. నగరంలోని కరెన్సీనగర్ నారాయణ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన స్టూడెంట్ లీడ్ కార్యక్రమం ఆకట్టుకుంది. తమ పాఠ్యాంశాల్లోని చార్ట్, ప్రాజెక్టు వర్కుల రూపంలో చూపిస్తూ తల్లిదండ్రులు అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు వివరంగా సమాధానాలు చెప్పారు. కార్యక్రమంలో చాంప్స్ విభాగాధిపతి వాణి, సమన్వయకర్త లయోని, ఏజీఎం ముత్యాలరెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80085 74652

❖ మూడో డివిజన్ కరెన్సీనగర్ బాయిన బాబూజీ రహదారి వెంబడి ఉన్న పంట కాలువలో దోమలు ఎక్కువగా ఉన్నాయని స్థానిక నివాసి పందకర్ర బాలాజీ 'మేమున్నాం...మీకు తోడుగా' ద్వారా మలేరియా అధికారి హెచ్. శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో కాలువలో దోమల మందు చల్లించారు.

❖ 5వ డివిజన్ కామినేని నగర్‌లో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్ పొంగుతున్నాయని స్థానిక నివాసి బేగ్ 'మేమున్నాం...మీకు తోడుగా' ద్వారా ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన యంత్ర సాయంతో పూడిక తీయించారు. ❖ మూడో డివిజన్ కరెన్సీనగర్ జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు 3-14/193, 194 విద్యుత్తు స్తంభాలకున్న వీధి దీపాలు వెలగడం లేదని స్థానిక నివాసి పి.వి.వెంకటేశ్వరరావు ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాలు ఏర్పాటు చేయించారు. –న్యూస్‌టుడే, కరెన్సీనగర్

ఎట్టకేలకు గొయ్యి పూడ్చివేత

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : మూడో డివిజన్ కరెన్సీనగర్ కడియాల రామకృష్ణారావు వీధి చర్చి ఎదురుగా భూగర్భ డ్రైనేజీ పైపుల నిమిత్తం తవ్విన గొయ్యి పెద్దదిగా మారి రాకపోకలకు ఇబ్బందిగా ఉందని 'రోజూ గండమే' శీర్షికన 'ఈనాడు'లో శుక్రవారం వచ్చిన కథనంతో అధికారులు స్పందించారు. గొయ్యి పడ్డ ప్రాంతాన్ని శుభ్రం చేయించి అందులో తారు వేసి సరి చేయించారు. దీంతో ఎన్నాళ్ల నుంచో మరమ్మతులు చేయాలన్న స్థానికుల కోరిక తీరింది.

దేశభక్తి.. యువత స్ఫూర్తి

సైన్యంలో చేరడమే లక్ష్యంగా సాధన ❋ ఎన్‌సీసీలో నగర క్యాడెట్ల ప్రతిభ

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : విద్యార్థులు చదువుకే పరిమితం కావడం లేదు. తమకు ఇష్టమైన రంగాల్లోనూ రాణిస్తున్నారు. దేశానికి రక్షణగా నిలిచే సైనిక రంగంలోకి ప్రవేశించడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. అందుకు అనుగుణంగా ఎన్‌సీసీలో చేరారు. డ్రిల్, రైఫిల్, షూటింగ్, మ్యాప్ రీడింగ్, దేశభక్తి, దేశ రక్షణ, సాంస్కృతిక అంశాలపై శిక్షణ తీసుకుంటున్నారు. ఆయా అంశాల్లో నిర్వహించే వివిధ శిబిరాలకు వెళ్లి సత్తా చాటుతున్నారు నగరంలోని నలంద డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్లు ఇలా దూసుకెళుతున్నారు.

విజయం బాధ్యతను పెంచింది

పొంచి ఉన్న శత్రువులను కనిపెట్టి దాడి చేయడం, చక్కటి ఆలోచనలతో బృందాన్ని నడిపించి విజయాలను అందుకోవడం సైనిక రంగంలో ఎంతో కీలకం. ఆలాంటి నాయకత్వ లక్షణాలపై ఇటీవల కరీంనగర్‌లో నిర్వహించిన శిబిరంలో వివరించారు. సికింద్రాబాద్‌లో జరిగిన సైనిక అనుబంధ శిబిరంలో సైనిక జీవన విధానం, క్రమశిక్షణ, సేవా భావం గురించి తెలుసుకున్నా. ఆలాంటి జాతీయ శిబిరాల్లో విజయాలు సాధించడం బాధ్యతను మరింత పెంచింది. *- జి.దుర్గా భవాని, డేటా సైన్స్, తృతీయ సంవత్సరం*

మంచి గుర్తింపు లభించింది

ఎన్‌సీసీలో చేరడం వల్ల నాకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. భవిష్యత్తులో ఉద్యోగం సాధించడానికి ఇది ఎంతో దోహదపడుతుంది. ఈ ఏడాది నగరంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవం డ్రిల్‌లో పాల్గొన్నా. యోగేంద్ర- 2025లో పాల్గొని ప్రపంచ రికార్డు ధ్రువపత్రం సాధించాను. సికింద్రాబాద్‌లో జరిగిన సైనిక అనుబంధ శిబిరంలో పాల్గొన్నాను. ఫ్రీ పరేడ్‌కు ఎంపికయ్యాను. గతేడాది ప్రత్యేక జాతీయ ఏకాత శిబిరంలో డ్రిల్ బృందంలో ప్రదర్శన ఇచ్చాను. ఏడాది ఫిబ్రవరిలో వాయు కమాండర్ నర్సింగ్ సైలాని నుంచి ఉప డైరెక్టర్ జనరల్ పురస్కారాన్ని అందుకోవడం గర్వంగా భావిస్తున్నా. *-డి.నాని, డేటా సైన్స్, తృతీయ సంవత్సరం*

పట్టుదల, క్రమశిక్షణతో విజయాలు

సైనిక రంగంలోకి వెళ్లాలనే ఆలోచనతోనే ఎన్‌సీసీలో చేరాను. ప్రస్తుతం కళాశాలలో జూనియర్ అండర్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నా. కరీంనగర్‌లో నిర్వహించిన అధునాతన నాయకత్వ శిబిరం, తాడేపల్లిగూడెంలో నిర్వహించిన ఇంటర్ గ్రూప్ పోటీలకు ఎంపికై మెరుపుదాడిలో నిర్వహించిన శిబిరంలో ప్రతినిధిగా హాజరయ్యాను. ఫ్రీ ఆర్ డీసీ శిబిరానికి ఎంపికయ్యాను. ఇందులో మంచి విజయం సాధించి వచ్చే ఏడాది జనవరిలో న్యూదిల్లీలో గణతంత్ర దినోత్సవంలో నిర్వహించే పరేడ్‌లో పాల్గొనాలనేది లక్ష్యం. పట్టుదల, శ్రమ, క్రమశిక్షణ ఈ విజయాలకు కారణం. *- వై.వినోద్‌కుమార్, బీకాం, తృతీయ సంవత్సరం*

విజేతలతో కళాశాల ప్రతినిధులు

దేశాభివృద్ధిలో భాగస్వాములవ్వాలి

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : పెట్టుబడి, పారిశ్రామిక, వ్యాపారవేత్తలుగా మారి యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సైకాలజిస్ట్ పొవిమా తరణమ్ అన్నారు. సిద్ధార్థ మహిళా కళాశాల వాణిజ్య, మేనేజ్‌మెంట్ విభాగం, ఫిక్కీ ఫ్లో విజయవాడ చాప్టర్ ఆధ్వర్యంలో 'డిజిటల్ ప్రపంచంలో శక్తిని అన్‌లాక్ చేయడంలో మహిళల పాత్ర' అనే అంశంపై కార్యశాల శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓ లక్ష్యాన్ని ఎంచుకుని సాధించే వరకు కృషి చేయాలని కోరారు. ఆత్మవిశ్వాసంతో ఉంటేనే విజయాలు సొంతమవుతాయని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ వీపీఎస్ కుమార్, కామర్స్, మేనేజ్‌మెంట్ విభాగాధిపతి వి.సంధ్యలక్ష్మి, ఫిక్కీ ఫ్లో విజయవా చాప్టర్ ఛైర్‌పర్సన్ అమ్రిత కుమారి, సీనియర్ వైస్ ఛైర్‌పర్సన్ సుప్రియ మలినేని, అట్లూరి సుమ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. శక్తియాప్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా చేసిన ఘనత చంద్రబాబుదే

పటమట, న్యూస్‌టుడే : తుపాను రాబోతోందనే సమాచారాన్ని తెలుసుకున్న వెంటనే సీఎం చంద్రబాబు అధికారులను, ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణనష్టాన్ని లేకుండా చేశారని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. శుక్రవారం 2వ డివిజన్‌లోని మాచవరం డౌన్, వాణి స్కూల్‌లో మొంథా తుపాను బాధితులకు నిత్యావసర సరకులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధితులకు సాయం చేయడంపై వైకాపా నేతలు చేస్తున్న విమర్శలు సిగ్గు చేటన్నారు. ఆర్డీవో కె.చైతన్య, తహసీల్దార్ రోహిణి దేవి, పౌర సరఫరాల శాఖ ఏఎస్‌వో శ్రీనివాస్, నాయకులు దాసరి గాబ్రియేల్, సుఖసాని కృష్ణప్రసాద్, రత్నశ్రీ, ముత్యాల కృష్ణ, షేక్ షకీలా బేగం, శ్రీహరి, దుర్గారావు, వెలిశిల సురేష్ బాబు పాల్గొన్నారు.

సరకులు అందజేస్తున్న గద్దె రామ్మోహన్, చిత్రంలో ఆర్డీవో చైతన్య, తహసీల్దారు రోహిణి తదితరులు

అంతర్ జిల్లాల వాలీబాల్ పోటీలకు జిల్లా జట్లు పయనం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరులో 1 నుంచి మూడు రోజులు నిర్వహించే 69వ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల అండర్- 17 బాల, బాలికల వాలీబాల్ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి కృష్ణా జిల్లా జట్లు శుక్రవారం నగరం నుంచి పయనమయ్యాయని జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య కార్యదర్శులు టి.శ్రీలత, ఎం.అరుణ తెలిపారు. జిల్లా బాలుర జట్టు కోచ్‌గా ఎస్.రత్నం (ఎస్‌ఏ పీఈ, జడ్పీ బాలికోన్నత పాఠశాల, కొండపల్లి), మేనేజర్‌గా కె.సాంబశివరావు (పీఈటీ, జడ్పీ హెచ్ స్కూల్, భాస్కరరావుపేట), బాలికల జట్టు కోచ్‌గా దిలీప్ (జడ్పీ హెచ్ స్కూల్, రామవరప్పాడు), మేనేజరుగా వి.దుర్గ (జడ్పీ హెచ్ స్కూల్, రామన్నపేట) నియమితులైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులకు పలువురు పీఈటీలు వీడ్కోలు పలికారు.

జిల్లా బాల, బాలికల జట్లతో పీఈటీలు, శిక్షకులు

పారిశుద్ధ్య పనుల్లో లోపం లేకుండా చర్యలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరంలో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణలో లోపం లేకుండా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. బందరు రోడ్డు, ఆటోనగర్, పటమట, రామచంద్రనగర్, మహానాడు రోడ్డు, బెంజి సర్కిల్, కృష్ణలంక, జాతీయ రహదారి ప్రాంతాల్లో ఆయన శుక్రవారం పర్యటించి పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరాన్ని మరింత పరిశుభ్రంగా ఉంచాలని, రహదారులపై వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని వేగంగా తొలగించి అందంగా తీర్చిదిద్దాలని అన్నారు. సేకరించిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించాలని, పనుల్లో లోపం ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ ధ్యానచంద్ర

నగరంలో పలు రహదారులపై ఉన్న గుంతలను వేగంగా పూడ్చాలని తెలిపారు. ఆపై జాతీయ రహదారి వెంట ఉన్న అన్న క్యాంటీన్‌ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారుల సేవలు ప్రశంసనీయం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరపాలక సంస్థలో విధులు నిర్వహించిన పలువురు అధికారులు శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. ప్రధానంగా చీఫ్ ఇంజినీరు ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, కార్పొరేషన్లో అసిస్టెంట్ ఎగ్జామినర్ కె.నాగమణి ఉద్యోగ విరమణ చేశారు. వీరిని నగరపాలక సంస్థ ఉద్యోగులు ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందించారు. ఈ సందర్భంగా తోటి ఉద్యోగులు మాట్లాడుతూ అధికారులుగా ఎంతోకాలం పనిచేసి వీరు ఉద్యోగుల మన్ననలు పొందారని అన్నారు. వీరు తమ జీవితాన్ని ఆనందంగా గడపాలని కోరారు.

నేటి నుంచి రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ ఆర్చరీ ఛాంపియన్ షిప్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : స్థానిక ఐజీఎంసీ స్టేడియంలో ఒకటి నుంచి మూడు రోజులు 42వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాల, బాలికల ఆర్చరీ ఛాంపియన్ షిప్ నిర్వహిస్తామని రాష్ట్ర ఆర్చరీ సంఘం ఛైర్మన్ చెరుకూరి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బెవర వెంకటరమణ తెలిపారు. 1న బాల, బాలికలకు రికర్వ్, 2న కాంపౌండ్, 3న ఇండియన్ రౌండ్‌లో పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల నుంచి 200 మంది ఆర్చర్లు, 30 మంది కోచ్, మేనేజర్లు, 20 మంది టెక్నికల్ అధికారులు పాల్గొంటున్నట్లు చెప్పారు. ఈ పోటీల నుంచి ప్రతిభ గల ఆర్చర్లను రాష్ట్ర జట్లకు ఎంపిక చేస్తామన్నారు. ఎంపికైన వారు 22 నుంచి అరుణాచల్ ప్రదేశ్‌లోని ఇటానగర్‌లో జరిగే జాతీయ సబ్ జూనియర్ ఆర్చరీ ఛాంపియన్ షిప్‌లో రాష్ట్ర జట్లకు ప్రాతినిధ్యం వహిస్తారని ఆయన పేర్కొన్నారు.

అధ్యయన కేంద్రం సందర్శన

మాచవరం, న్యూస్‌టుడే: స్థానిక ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలోని డాక్టర్ అంబేడ్కర్ ఓపెన్ వర్సిటీ(డాక్టర్ బీఆర్ఏవోయూ) ప్రాంతీయ అధ్యయన కేంద్రాన్ని శుక్రవారం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్, వర్సిటీ ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.ఎస్.విజయభాస్కరరావు సందర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన నేపథ్యంలో గత ఏడాది వర్సిటీలో రాష్ట్ర అభ్యర్థులకు ప్రవేశాలు నిలిపి వేసింది. దీంతో రాష్ట్రంలో డాక్టర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం తగు చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా విశ్వవిద్యాలయ కేంద్రాన్ని తాత్కాలికంగా ప్రాంతీయ అధ్యయన కేంద్రంలో కొనసాగించేందుకు తగు సాధ్యాసాధ్యాలను ఆయన పరిశీలించారు.

కేంద్రంలో విజయభాస్కరరావు, చిత్రంలో జోషి, అజంతకుమార్ తదితరులు

ఆయనతో పాటు వర్సిటీ ఓఎస్‌డీ డాక్టర్ వెలగా జోషి, అధ్యయన కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ ఎం.అజంతకుమార్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

కార్మికవర్గం పోరాటాలకు సిద్ధం కావాలి

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే : కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని, అప్పుడే వారి హక్కులు సాధించుకున్న వారు అవుతారని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్ అన్నారు. శుక్రవారం కొత్త ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని సిద్ధార్థ వైద్య కళాశాల వద్ద ఏపీ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయన పతాకావిష్కరణ చేశారు. ఏపీ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పతాకావిష్కరణ చేస్తున్న రవీంద్రనాథ్ తదితరులు

వానొస్తే ఇంతే.. మురుగు పోదంతే

- ఆటోనగర్‌లో అటకెక్కిన పారిశుద్ధ్య చర్యలు
- పూడిక తీసేందుకు వీల్లేకుండా నిర్మాణాలు

ఆటోనగర్, న్యూస్‌టుడే

ఆటోనగర్‌లో కాలువల నిర్వహణ సక్రమంగా లేక చిన్నపాటి వర్షం పడినా ముంపునకు గురవుతోంది. మొంథా తుపానుతో లారీల షెడ్లలోకి నీరు చేరాయి. దీంతో నాలుగు రోజులు కార్మికులకు పని లేకుండా పోయింది. ఆటోనగర్‌లోని అగ్నిమాపక కేంద్రం రోడ్డు, వందడగుల రోడ్డు, ఈఎస్ఐ ఆసుపత్రి రోడ్లతో పాటు చాలా రోడ్లలో దుకాణదారులు కాలువలను మూసివేసి నిర్మాణాలు చేపట్టారు. కనీసం పూడిక తీసేందుకు ఇనుప గ్రిల్స్ కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో పూడిక తీసే అవకాశం లేకుండా పోయింది. పక్కా కాలువలు సైతం చెత్తాచెదారంతో ఉన్నాయి. ఫలితంగా వర్షం పడితే నీరు బయటకు వెళ్లే మార్గం లేక గమేళా బజారు, సన్‌లైట్ సెంటర్, కాట రోడ్డు, అగ్నిమాపక కేంద్రం రోడ్డు ప్రాంతాల్లో రహదారులపై పారుతోంది.

వర్షాలకు నిలిచిన వాననీరు

అగ్నిమాపక కేంద్రం రోడ్డులో కాలువలో వ్యర్థాలు

పూడిక తీయలేదు.. ఫాగింగ్ లేదు..

ఆటోనగర్‌లో ప్లాస్టిక్ వినియోగంపై అధికారుల పర్యవేక్షణ లేక వినియోగం అధికంగా ఉంది. దీంతో పక్కా కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు గుట్టలుగా పేరుకున్నాయి. కాలువల్లో నీరు పారక దోమల వ్యాప్తి ఎక్కువైంది. ఫాగింగ్ చేయక దోమల సమస్యతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు.

ప్రత్యేక చర్యలు చేపడితేనే

ఏపీఐఐసీ, ఐలా అధికారులు మురుగు, పారిశుద్ధ్య సమస్యలపై దృష్టి పెట్టి ప్రత్యేక చర్యలు చేపట్టాలి. కాలువలపై నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలు తొలగించాలి. పూడిక తీయించి కాలువల్లో నీరు పారేలా చర్యలు తీసుకుని.. దోమల వ్యాప్తిని అరికట్టాలని కార్మికులు కోరుతున్నారు.

దేశ ఐక్యతకు పటేల్ కృషి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జయంతి నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్లు ఎ.రవీంద్రరావు, డి.చంద్రశేఖర్ మాట్లాడుతూ పటేల్ జయంతిని ఏటా జాతీయ ఐక్యతా దినంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పలు సంస్థానాలను ఏకం చేసి.. భారతదేశాన్ని ఐక్యంగా ఉంచడంలో అయన కృషి మరువలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో అధికారులు బి.సత్యనారాయణ మూర్తి, పి.సత్యకుమారి, జె.శ్రీనివాస్, ప్రభావతి, ఉద్యోగులు పాల్గొన్నారు.

చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న అధికారులు, ఉద్యోగులు

జనశిక్షణ సంస్థాన్ కార్యాలయంలో విద్యాకన్నా, పూర్ణిమ తదితరులు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ) : దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికి అనేక రాజ సంస్థానాలు ఉండేవని, వాటిని విలీనం చేయడంలో వల్లభ్ భాయ్ పటేల్ చేసిన సేవలు మరువలేనివని జనశిక్షణ సంస్థాన్ ఛైర్‌పర్సన్ ఎన్.విద్యాకన్నా, డైరెక్టర్ ఎ.పూర్ణిమ అన్నారు. మాజీ హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతిని మొగల్రాజపురంలోని కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమాల అధికారి డి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సమస్యలు సృష్టించిన వారికి అపరాధ రుసుం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : సర్కిల్- 2 కార్యాలయంలో శుక్రవారం కార్పొరేషన్ ఆధ్వర్యంలో మొబైల్ న్యాయస్థానం నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారులపై చెత్తాచెదారం వేసిన వారితో పాటు, రోడ్లపై ఆవులు, పెంపుడు జంతువులను వదిలినవారు, డ్రెయిన్లలో వ్యర్థాలు వేసి మురుగు పారుదలకు ఆటంకం కలిగించేవారు, డీఅండ్ఓ ట్రేడ్ లైసెన్సు లేకుండా వ్యాపారం చేసేవారు, ఇలా 11 మందిపై అధికారులు కేసులు నమోదు చేసి జడ్జి జి.లెనిన్ బాబు ముందు హాజరు పరిచారు. విచారించిన ఆయన వారికి రూ.3,720 అపరాధ రుసుం విధించి వసూలు చేయించారు. అధికారులు బాబూ శ్రీనివాస్, సలీం, శివరామప్రసాద్, హేమంత్, బుజ్జిబాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మొబైల్ కోర్టు నిర్వహిస్తున్న జడ్జి లెనిన్‌బాబు, పక్కన అధికారులు

దోమల నివారణపై అవగాహన ర్యాలీ

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరంలో దోమలు వ్యాప్తి చెందకుండా ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ అధికారులు తెలిపారు. ఫ్రైడే- డ్రైడే సందర్భంగా తూర్పు, పశ్చిమ, మధ్య నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో శుక్రవారం అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజలు తమ ఇళ్లు, పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇళ్ల ప్రాంగణాల్లోని పలురకాల వస్తువుల్లో రోజుల తరబడి నిల్వ ఉన్న నీటిని పారబోయాలని తెలిపారు. పూలకుండీలు, పాత్రలు, వస్తు సామగ్రిలో నిల్వ నీటిని మార్చుకోవాలని సూచించారు. లార్వా దశలో దోమల నివారణకు ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకుని తమకు సహకరించాలని కోరారు. దోమల వ్యాప్తి వల్ల కలిగే వ్యాధులపై ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పలు ప్రాంతాల్లో లార్వాను గుర్తించి క్రిమి సంహారక మందులు, ఆయిల్ పిచికారీ చేయించారు. అధికారులు, మలేరియా సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రదర్శనలో అధికారులు, సిబ్బంది

నెల రోజులుగా సమ్మె చేస్తున్నా పట్టించుకోరేం?

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: డాక్టర్ అంబేడ్కర్ స్మృతివనంలో పనిచేసే ఒప్పంద కార్మికులకు బకాయిపడ్డ 9 నెలల జీతాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ, కేవీపీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కార్మికులకు మద్దతుగా శుక్రవారం స్మృతివనం వద్ద ధర్నా చేశారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు మాట్లాడుతూ నెల రోజుల నుంచి కార్మికులు సమ్మె చేస్తుంటే అధికారులు పట్టించుకోకుండా కార్మికులతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు సీఐటీయూ, కేవీపీఎస్, ఐద్వా అండగా ఉంటాయని జీతాలు ఇవ్వకపోతే రాబోయే రోజుల్లో స్మృతివనాన్ని బంద్ చేస్తామని హెచ్చరించారు. ఆంద్ర మాల్యాద్రి, కాజ సరోజ, క్రాంతికుమార్, ఎం.బాబూరావు, వై.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

❖ ఉదయం అంబేడ్కర్ స్మృతివనం సమావేశ మందిరంలో అధికారుల సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. దీనికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్, కలెక్టర్ లక్ష్మీశ, సాంస్కృతిక శాఖ సంచాలకులు మల్లికార్జునరావు తదితరులు హాజరు కావాల్సి ఉంది. ఈ సమావేశాన్ని కార్మికులు, సీఐటీయూ, కేవీపీఎస్ నాయకులు అడ్డుకున్నారు. దీంతో వారు సమావేశాన్ని కలెక్టరేట్‌కు మార్చుకున్నారు. గురువారం రాత్రి మున్సిపల్ కార్మికులతో స్మృతివనం పరిసరాలను శుభ్రం చేయించేందుకు అధికారులు ప్రయత్నించగా వారి ప్రయత్నాన్ని కూడా స్మృతివనంలో పనిచేసే కార్మికులు అడ్డుకున్నారు.

టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్‌లో ప్రతిభ

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ఇటీవల విశాఖపట్నంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీల్లో మొగల్రాజపురం శారదా విద్యా సంస్థల్లో జూనియర్ ఇంటర్ చదువుతున్న కె.వసుధ ప్రథమ స్థానంలో నిలిచిందని మేనేజింగ్ డైరెక్టర్ వై.శారదాదేవి, జీఎం జి.వి.రావు తెలిపారు. ఈ సందర్భంగా వసుధను శుక్రవారం కళాశాలలో అభినందనలు తెలిపి.. సత్కరించారు.

విజేతతో మేనేజింగ్ డైరెక్టర్ శారదాదేవి, జి.వి.రావు

తుపాన్లపై మాట్లాడే హక్కు జగన్‌కు లేదు

గొల్లపూడి, న్యూస్‌టుడే: తుపాన్లపై మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదని మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు పేర్కొన్నారు. గొల్లపూడిలోని కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జగన్ అసత్య ప్రచారాల విష సంస్కృతిని మానుకోవాలన్నారు. విపత్తుల సమయంలో ప్రజల పట్ల బాధ్యత లేకుండా మాట్లాడటం తగదన్నారు. ప్రజల కోసం నిరంతర పర్యవేక్షణలో చంద్రబాబు, లోకేశ్ ఉన్నారని, అధికారులను ముందుండి నడిపించారన్నారు. ప్రభుత్వం చేపట్టిన సమర్థవంతమైన చర్యలను పొరుగు రాష్ట్రాల నాయకులు అభినందిస్తున్నారని వెల్లడించారు. ప్రతి రైతుకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. జగన్ పాలనలో ఐదేళ్ల పాటు ప్రజలు, రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని వెల్లడించారు.

ఎంపీ శివనాథ్‌కు సన్మానం

పటమట, న్యూస్‌టుడే : బెజవాడ న్యాయవాదుల సంఘ భవనం ఆధునికీకరణకు ఇటీవల ఎంపీ కేశినేని శివనాథ్ తన నిధులను నుంచి రూ.30 లక్షలు కేటాయించారు. ఈ నేపథ్యంలో శనివారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో బెజవాడ న్యాయవాదులు ఆయన్ను ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదుల సంఘానికి తన సహకారం ఎప్పుడూ ఉంటుందని ఎంపీ పేర్కొన్నారు. ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు చలసాని అజయ్ కుమార్, బెజవాడ సంఘ అధ్యక్షుడు ఎస్.కె.బాషా, ప్రధాన కార్యదర్శి కె.వి.రంగారావు, న్యాయవాదులు యెర్నేని వేదవ్యాస్, స్నేహజైన్, ఆర్.రామకృష్ణ, చెన్నుపాటి ఉషారాణి పాల్గొన్నారు.

ఎంపీ శివనాథ్‌ను సన్మానిస్తున్న న్యాయవాదులు

సాంకేతిక పరిణామాలపై దృష్టి

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : మారుతున్న కాలానికి అనుగుణంగా వస్తున్న సాంకేతిక పరిణామాలు, ప్రాజెక్టు ప్రణాళికలపై విద్యార్థులు దృష్టి పెట్టాలని నిపుణుడు సీహెచ్ చంద్రశేఖర్ శ్రీనివాస్ అన్నారు. నగరంలోని ఆంధ్రా లయోల ఇంజినీరింగ్ కళాశాల సివిల్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాలలో అతిథి ఉపన్యాసం చేశారు. దీనికి హాజరైన ఆయన సివిల్ ఇంజినీరింగ్‌లో సవాళ్లు, అభివృద్ధిని పవర్ పాయింట్‌లో వివరించారు. కళా అబూళ డైరెక్టర్ జోజిరెడ్డి, ప్రిన్సిపల్ ఒ.మహేష్, సివిల్ విభాగాధిపతి సీహెచ్ నాగరాజు, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ సిస్టర్ క్యాండీ డికొన్హా పాల్గొన్నారు.

చంద్రశేఖర్‌ను అభినందిస్తున్న నాగరాజు, సిస్టర్ క్యాండీ తదితరులు

డాక్యుమెంట్స్ పోయినవి

విజయవాడ, బృందావన్ కాలనీ, D.No: 40-17-180, Flat No: 15లో నివసిస్తున్న కొటారు రంజిత్ కుమార్ గారి భార్య కొటారు వాణిశ్రీకు చెందిన స్థలం ఒరిజినల్ రిజిష్టర్డ్ డాక్యుమెంట్స్ నెం. 40/1989 గలది ది.12-10-2025న ఆటోనగర్, 100 అ॥ రోడ్డులో డాక్యుమెంట్స్ ఉన్న సంచి పోయినది. దొరికిన వారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

✆ 94409 62727

డాక్యుమెంట్స్ పోయినవి

NTR జిల్లా, విజయవాడ అయ్యప్పనగర్ లోని నా ఇంటి దగ్గర నుండి పటమట సెంటర్‌లోని జిరాక్స్ సెంటర్‌కు వెళ్ళు మార్గ మధ్యలో డాక్యుమెంట్స్ పోయినవి. దస్తావేజు లింకు డాక్యుమెంట్ నెం: 670/2019. ఎవరికైన డాక్యుమెంట్స్ దొరికినయెడల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు

లింగస్వామి వస్పరి

ప్లాట్ నెం. : A-G2, వర్టెక్స్ సిరిస్ అపార్ట్‌మెంట్, చౌదరిపేట రోడ్డు, అయ్యప్పనగర్, విజయవాడ. సెల్: 9866110896

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

(c) eenadu

నందిగామ

•నందిగామ •జగ్గయ్యపేట

సృజన చాటి.. విజేతగా నిలిచి

విజేతలతో కరస్పాండెంట్ సరిత

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట పట్టణంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో శుక్రవారం ఈనాడు, ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన బి.శ్రీ, ఎం.అనురాధ, ఆర్.మేఘనలకు ప్రిన్సిపల్ సురేష్, కరస్పాండెంట్ సరిత బహుమతులు అందించి అభినందించారు.

వర్షం ఆగినా.. ప్రవాహం తగ్గలేదు

మండలంలోని దాములూరు శివారు కూడలి వద్ద వైరా, కట్టలేరు వరద ప్రవాహం కొనసాగుతోంది. శుక్రవారం వరదనీరు తగ్గుముఖం పట్టింది. కూడలి- వల్లంపల్లి చప్టా మీదుగా వరదనీరు ప్రవహిస్తుండటంతో నందిగామ, వీరులపాడు మండలాలకు రాకపోకలు స్తంభించాయి. ద్విచక్ర వాహన చోదకులు అసౌకర్యానికి గురవుతున్నారు. - న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

మాగల్లు రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య

మాగల్లు (నందిగామ గ్రామీణం), పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: మొంథా తుపానుతో పంట నష్టపోయిన రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య తెలిపారు. శుక్రవారం మాగల్లు, పెనుగంచిప్రోలు వద్ద వరదకు మునిగిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనా వేయిస్తోంది.. ఐదు రోజుల్లో పరిహారం ప్రకటిస్తుందని చెప్పారు. తహసీల్దారు సురేష్‌బాబుకు ఫోన్ చేసి వరదకు మునిగిన వరి, పత్తి, మొక్కజొన్న తదితర పంటల వివరాలు నమోదు చేయించాలని ఆదేశించారు. మాగల్లు కూచివాగు రహదారిపై గ్రామంలోని వ్యర్థాలను గుట్టలుగా పోయడం వల్ల వరదకు అవి పంట పొలాల్లోకి చేరి మరో సమస్యగా మారిందని రైతులు చెరుకూరి హనుమంతరావు, శ్రీనివాసరావు ఎమ్మెల్యేకు విన్నవించారు. తెదేపా మండల ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు, విజయవాడ కనకదుర్గమ్మ దేవాలయ కమిటీ సభ్యులు మన్నె కళావతి, సొసైటీ అధ్యక్షుడు సూరంపల్లి అప్పారావు, నాయకులు చెరుకుమల్లి శేషగిరిరావు, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట గ్రామీణం: మండలంలోని బలుసుపాడు, అనుమంచిపల్లిలో ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య పర్యటించి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ప్రభుత్వం నుంచి తగిన నష్టపరిహారం మంజూరు చేయించి రైతులకు న్యాయం చేస్తామన్నారు. మండలంలోని తిరుమలగిరిలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. చిల్లకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఇటీవల నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న వీరాస్వామి, గ్రామస్థులు

కంచికచర్ల: ప్రతిజ్ఞ చేస్తున్న పోలీసు అధికారులు, విద్యార్థులు

దేశ సమైక్యతకు పటేల్ కృషి

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పాతకంచలలో శుక్రవారం స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జయంతిని ఘనంగా నిర్వహించారు. పటేల్ చిత్రపటానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరంకి వీరాస్వామి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. దేశ సమైక్యతకు ఆయన చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. తెదేపా నాయకులు రామిరెడ్డి సుబ్బారావు, శ్రీనివాసరావు, మందడపు వెంకట్రావు, మాదల సురేష్, చిన్న శ్రీనివాసరావు, చిన్న బ్రహ్మం, పెర్నా వేణు పాల్గొన్నారు.

నందిగామ: దేశ ఐక్యత, మనిషి, కేంద్ర మాజీ మంత్రి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి సందర్భంగా భాజపా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళి అర్పించారు. పార్టీ జిల్లా కార్యదర్శి పోరుగంటి నరసింహారావు, నాయకులు మున్నగంటి కామేశ్వరరావు, బండారు కేదారేశ్వర శర్మ, తొర్లికొండ సీతారామయ్య, పులిపాటి లక్ష్మణరావు, చిరుమామిళ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కంచికచర్ల, జగ్గయ్యపేట: మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని 'జాతీయ ఐక్యతా దినోత్సవం' కంచికచర్లలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థులతో పోలీసు శాఖ కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం ప్రధాన రహదారిలో ప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిథిగా నందిగామ ఏసీపీ బాల గంగాధర్ తిలక్ పాల్గొన్నారు. నందిగామ గ్రామీణ సీఐ డి.చవాన్, ఎస్సైలు పి.విశ్వనాథ్, జి.అనిల్, అభిమన్యు, విద్యార్థులు పాల్గొన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో బీసీ సంఘం నాయకులు జయంతి నిర్వహించారు. తూమాటి కృష్ణ, పద్మపాణి, నాగేశ్వరరావు యాదవ్, పోలం రెడ్డి రామ్, దేవరకొండ శ్రీను పాల్గొన్నారు.

వైకాపా కౌన్సిలర్ సస్పెన్షన్

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశం వాగ్వాదాలతో రసాభాసగా మారింది. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వైకాపా సభ్యుడు పట్టెం మనోహర్ చైర్మన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో 3 నెలలు సస్పెండ్ చేశారు. ఎజెండాలో గత దఫా ... ఎక్కడా జరగలేదని అనడంతో చైర్మన్ దానికి మద్దతు పలికారు. వాగ్వాదంతో చైర్మన్‌ను నీవు మాట్లాడే అర్హత లేదంటూ మనోహర్ అనడంతో.. తీవ్ర మనస్తాపానికి గురైన చైర్మన్ వెంటనే ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని సూచించారు. అయినా మనోహర్ తన మాటలను వెనక్కి తీసుకోలేదు.

వైకాపా సభ్యుడిని సస్పెండ్ చేయాలని కోరుతున్న తెదేపా కౌన్సిలర్లు

దిండి మరమ్మతులు, ఇతర నిర్వహణలకు రూ. 20 లక్షల వ్యయానికి ఆమోదాన్ని కోరడంతో పాటు ఆది నాలుగు అంశాలను పెట్టడాన్ని మనోహర్ తప్పు పట్టారు. ఇది అవినీతికి పాల్పడటానికే అని వ్యాఖ్యానించారు. దీనిపై తెదేపా సభ్యులు రామలక్ష్మి తదితరులు స్పందిస్తూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి ... నని చెప్పడంతో తెదేపా, జనసేన మహిళా సభ్యులు మనోహర్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయనను మూడు నెలలు సమావేశాల నుంచి బహిష్కరిస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు. వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హఫీజున్నీసా సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పోటీలు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ ఎమ్మార్సీ కార్యాలయంలో శుక్రవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. క్విజ్ పోటీల్లో సిరిచందన్ (ఐతవరం జడ్పీ), విష్ణుప్రియ (చందాపురం జడ్పీ), వర్షిణి (ఐతవరం జడ్పీ) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. త్వరలో నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహించి.. వీరిని ఏపీ అసెంబ్లీలో నిర్వహించే మాక్ అసెంబ్లీకి పంపుతామని ఎంఈవో-1 నాగలక్ష్మి తెలిపారు. న్యాయ నిర్ణేతలుగా జక్కనాచార్యులు, బి.వెంకటరమణ, అజయ్‌కుమార్, టి.పద్మావతి, వై.శివకుమార్ వ్యవహరించారు. సీఆర్పీలు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి నిధులివ్వండి

మంత్రి రామనారాయణరెడ్డితో మాజీ హోంమంత్రి నాగేశ్వరరావు తదితరులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని శుక్రవారం అమరావతి క్యాంపు కార్యాలయంలో మాజీ హోంమంత్రి వసంత నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. తన స్వగ్రామం ఐతవరంలో శిథిలావస్థలో ఉన్న ముత్యాలమ్మ దేవాలయ పునర్నిర్మాణానికి రూ.60 లక్షలు మంజూరు చేయాలని కోరగా ఆయన స్పందించినట్లు చెప్పారు. సమకాలీన రాజకీయాలపై వారు మాట్లాడుకున్నారు. నాయకులు రేపాల మోహనరావు, మద్దుకూరు రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

అధ్వాన దారిలో అవస్థల ప్రయాణం

కంచికచర్ల నుంచి మోగులూరు, మున్నలూరు తదితర గ్రామాలకు వెళ్లే రహదారి అడుగుకొక గుంతతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు రహదారిలో ప్రయాణించాలంటే వణికిపోతున్నారు. ఈ ఏడాది వర్షాలు అధికంగా కురవడంతో రహదారి దారుణంగా మారింది. ప్రభుత్వం స్పందించి దీన్ని అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కంచికచర్ల

చివరికి మిగిలింది కన్నీళ్లే

✤ వరద ధాటికి పంటలు నాశనం
✤ కోలుకోలేమని అన్నదాతల ఆవేదన

నందిగామ గ్రామీణం, పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే

మునేటి వరదనీరు వేల ఎకరాల్లో వరిపంటను ముంచడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం జిల్లాలో కురిసిన వర్షానికి మునేటికి భారీగా వరదనీరు చేరింది. శుక్రవారం తెల్లవారుజాము కల్లా మాగల్లు వద్ద మునేరు, కూచివాగు ఆయకట్టులోని 2 వేల ఎకరాల వరిపంటను వరదనీరు ముంచింది. వరదనీటిలో పంట పొలాలు సంద్రంగా మారాయి. కొద్దిరోజుల్లో చేతికందాల్సిన వరిపంటను వరదనీరు ముంచెత్తడంతో పంట దక్కదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మునిగిన పంట నీటిలో కుళ్లి చేతి కందకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వరదనీరు కూచివాగు వంతెనకు వెళ్లే సిమెంటు రహదారిని ముంచింది. సిమెంటు రహదారి వరదనీటితో కాలువగా మారింది. గత ఏడాది సెప్టెంబరు, ఈ ఏడాది అక్టోబరులో వరదకు వరిసాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇప్పటికే ఎకరాకు రూ.35 వేలు పెట్టుబడి పెట్టిన రైతులు పంట చేతికందే పరిస్థితి లేక ఆవేదనలో మునిగారు. అంబారుపేట, ఐతవరం, పాతకంచల గ్రామాల్లోనూ మునేటి వరదనీటితో వరిపంట మునిగి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

✦ తెలంగాణ నుంచి మునేరుకు వచ్చిన వరద వత్సవాయి మండలం ఆళ్లూరుపాడు, లింగాల, పాత వేమవరం, పెనుగంచిప్రోలు మండలంలోని పెనుగంచిప్రోలు, ముచ్చింతాల, అనిగండ్లపాడు పరిధిలోని ఏటి పట్టునున్న వరి పైర్లను ముంచెత్తింది.

మాగల్లు వద్ద మునేటి వరదకు మునిగిన వరి పొలాలు

దీంతో వందలాది ఎకరాలు వరద నీటిలో మునిగిపోయాయి.

ముంచిన తువ్వ కాలువ మైసమ్మ గండి..

గతేడాది మునేరు వరదలకు తువ్వ కాలువకు పలు చోట్ల గండ్లు పడ్డాయి. పాతవేమవరం సమీపంలో భారీ గండి పడటంతో అన్నదాతలు నష్టపోయారు. వీటికి మరమ్మతులు చేయలేదు. ఇప్పుడు అవే గండ్లు రైతులకు కడగండ్లు మిగిల్చాయి. దీనికి తోడు కూచి వాగు పొంగి ప్రవహించటం వల్ల మరింత నష్టం జరిగింది. వ్యవసాయ, రెవెన్యూ అధికారులు నష్టం అంచనాలు తయారు చేస్తున్నారు.

పదెకరాల్లో వరిపంట మునిగింది

తువ్వకాలువ ఆయకట్టులో పదెకరాల్లో వరిసాగు చేశా. కొద్దిరోజుల్లో పంట చేతికొచ్చే దశలో మునేరు వరదకు మునిగింది. సాగుకు ఎకరాకు రూ.35 వేలు పెట్టుబడి పెట్టా. పంట పొలాలు మునిగి సంద్రంగా మారాయి. ప్రభుత్వం పరిహారం ఇచ్చి ఆదుకోవాలి.-**చెరుకుమల్లి చంద్రశేఖర్**

చేతికొచ్చినది నీటిపాలు

రెండున్నర ఎకరాల్లో వరిపంట సాగు చేశా. కొద్దిరోజుల్లో చేతికందే పంట మునేరు వరదనీటిలో మునిగింది. నీటిలో పంట నాని కుళ్లిపోతోంది. దిగుబడి తగ్గుతుంది. ఎకరాకు రూ.35 వేలు పెట్టుబడి పెట్టా. వరదలతో తీవ్రంగా నష్టపోయా. ప్రభుత్వం పరిహారం ఇవ్వాలి. - **గంగిశెట్టి రాధాకృష్ణ**

కిలో ధాన్యం కూడా ఇంటికి రాదు

మరికొన్ని రోజులైతే వరి కోసేవాళ్లం. వరదలో పూర్తిగా మునిగింది. కిలో ధాన్యం కూడా ఇంటికి వచ్చేలా లేదు. ఇపుడేం చేయాలో తెలియడం లేదు. - **గింజుపల్లి నర్సయ్య**

ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు

పంటల నష్టం తీవ్రతను మంత్రి అచ్చెన్నాయుడికి చరవాణిలో వివరిస్తున్న ప్రభుత్వ విప్ సౌమ్య

చందర్లపాడు, న్యూస్‌టుడే: తుపానుకు దెబ్బతిన్న పత్తి, మిరప, వరి పంటలను తోటరావులపాడు, చింతలపాడు, కొడవటికల్లు, పొక్కునూరు గ్రామాల్లో ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య వ్యవసాయ శాఖ సిబ్బంది, కూటమి నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఏటూరు, విభరింతలపాడు, కాసరబాద, ఉస్తేపల్లిలో వరద బాధితులకు, మత్స్యకారులకు నిత్యావసర సరకుల కిట్లను పంపిణీ చేశారు. పంటలు తీవ్రంగా నష్టపోవటంతో సౌమ్య చరవాణిలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడి దృష్టికి తీసుకెళ్లారు. మా ప్రాంత రైతులకు న్యాయం చేయాలని కోరారు. ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు, తహసీల్దారు వాసిరెడ్డి రామకోటేశ్వరరావు, వాసిరెడ్డి ప్రసాద్, మేకల సుధాకర్, ఉన్నం నరసింహారావు, నాయకులు పాల్గొన్నారు.

తగ్గిన వరద.. సజావుగా రాకపోకలు

ఐతవరం వద్ద జాతీయ రహదారి వరకు వచ్చిన వరదనీరు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఐతవరం గ్రామం వద్ద మునేటి వరదనీరు తగ్గడంతో వాహనాల రాకపోకలు సజావుగా కొనసాగుతున్నాయి. మునేటికి వరదనీరు పెరగడంతో గురువారం రాత్రి జాతీయ రహదారి వరకు నీరు చేరింది. నందిగామ ఏసీపీ తిలక్, సీఐ వైవీఎల్ నాయుడు, వివిధ శాఖల అధికారులు జాతీయ రహదారిని పరిశీలించారు. ఆటోలో విద్యుద్దీపాలు ఏర్పాటు చేసి వరద పరిస్థితిని సమీక్షించారు. వరద వస్తే వాహనాల రాకపోకలు నిలువరించాలని చూశారు. శుక్రవారం ఉదయం నుంచి వరద తగ్గుముఖం పట్టగా రాకపోకలు సజావుగా కొనసాగుతున్నాయి. ఐతవరం గ్రామ సచివాలయ ఉద్యోగులు రాత్రి మొత్తం జాతీయ రహదారిపై పహారా కాశారు.

గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచాలి

నందిగామ, న్యూస్‌టుడే: తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ప్రసాదరావు కోరారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం పంచాయతీల కార్యదర్శులతో ఆయన సమావేశం నిర్వహించారు. వర్షపునీరు నిల్వ ఉన్నా, బురద, చెత్త, చెదారం ఉన్నా తొలగించి శుభ్రం చేయించాలని ఆదేశించారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని కోరారు.

సైబర్ నేరాలపై అవగాహన తప్పనిసరి

మాట్లాడుతున్న ఏసీపీ తిలక్, చిత్రంలో పోలీసు అధికారులు

కంచికచర్ల, న్యూస్‌టుడే: మీకు బహుమతులు వచ్చాయి.. లాటరీ వచ్చింది అంటూ వచ్చే మోసపూరిత కాల్స్‌పై జాగ్రత్తగా ఉండాలని నందిగామ ఏసీపీ బాల గంగాధర్ తిలక్ సూచించారు. స్థానిక మిక్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీపై శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు. సైబర్ నేరగాళ్ల వలలో పడొద్దని, పలు రకాల పేర్లతో వారు పంపే ఏపీకే ఫైళ్లను తెరవకూడదని అన్నారు. అపరిచితులకు బ్యాంకు ఖాతా నంబరు, ఓటీపీ చెప్పకూడదని సూచించారు. విద్యార్థులు సైబర్ నేరాలు జరిగే తీరుపై తమ పరిధిలోని ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని కోరారు. నందిగామ గ్రామీణ సీఐ డి.చవాన్, ఎస్సైలు ఎం.రవీంద్ర, రామాంజనేయులు, ఎస్సైలు పి.విశ్వనాథ్, జి.అనిల్, అభిమన్యు, కళాశాల ప్రిన్సిపల్ డా.టి.వంశీ కిరణ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా జంట నాగేంద్రుల విగ్రహ ప్రతిష్ఠ

కార్యక్రమంలో అర్చకులు, భక్తులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ కాకుళయ్యవీధిలోని వరసిద్ధి వినాయకుడి ఆలయ ఆవరణలో శుక్రవారం మహంకాళి రంగ, లక్ష్మీప్రసన్న దంపతుల ఆధ్వర్యంలో జంట నాగేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా నిర్వహించారు. వేదపండితుడు దండిభొట్ల కృష్ణమూర్తి (నాని) బృందం ప్రతిష్ఠ క్రతువులు, హోమం, పూర్ణాహుతి చేశారు. భక్తులు స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. అన్న ప్రసాదం వితరణ చేశారు. గోపు సుబ్రహ్మణ్యం, పబ్బతి నరేంద్ర, మొరిశెట్టి కృష్ణచైతన్య, గోపు చిన్న సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

శివాలయంలో ఎమ్మెల్యే పూజలు

నందిగామ గ్రామీణం: మండలంలోని మాగల్లు శివాలయాన్ని శుక్రవారం జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య సందర్శించారు. శివాలయంలో చంద్ర మౌళేశ్వరస్వామి, నరహరేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. తెదేపా నాయకులు తోట నాగమల్లేశ్వరరావు, మన్నె కళావతి, సూరంపల్లి అప్పారావు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు బహుమతులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని లింగాలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రపంచ చేతులు శుభ్రత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో జూనియర్, సీనియర్ విభాగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు విజయవాహిని ఛారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బహుమతులు, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. స్థానిక పీహెచ్‌సీ

అపీ ఇవీ

వైద్యురాలు ఎల్.గౌతమి, ప్రధానోపాధ్యాయుడు ఆళ్ల రాంబాబు, ఫౌండేషన్ కో- ఆర్డినేటర్ సీహెచ్ భాగ్యలక్ష్మి వీటిని అందజేశారు. ఎస్ఎంసీ ఛైర్మన్ షేక్ నాగుల్‌మీరా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చంద్రమౌళీశ్వరాలయం ఛైర్మన్‌గా జయప్రకాష్

జగ్గయ్యపేట: పట్టణంలోని పురాతన చంద్ర మౌళీశ్వరాలయం పాలకవర్గ ఛైర్మన్‌గా అన్నపూర్ణ సేవాసమితి వ్యవస్థాపకుడు మహంకాళి జయప్రకాష్‌ను నియమిస్తూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. పట్టణంలోని వరదరాజస్వామి ఆలయానికి ఛైర్‌పర్సన్‌గా భరతలక్ష్మి పద్మావతి నియమితులయ్యారు.

కోతి దాడిలో చిన్నారికి గాయాలు

పరిటాల (కంచికచర్ల): చిన్నారిని కోతి కరిచిన ఘటన పరిటాలలో శుక్రవారం జరిగింది. గ్రామానికి చెందిన బొజ్జగాని పావని (3) ఇంట్లో ఆడుకుంటుండగా కోతి ఇంట్లోకి ప్రవేశించి.. చిన్నారిని కరిచింది. చిన్నారి కేకలు విన్న తల్లిదండ్రులు వచ్చి కోతిని తరిమేశారు.

సహాయ మేనేజర్‌కు వీడ్కోలు

నందిగామ: కేడీసీసీ బ్యాంకు అభివృద్ధికి సహాయ మేనేజర్ సీతా మహాలక్ష్మి సేవలు మరువలేమని బ్యాంకు జనరల్ మేనేజర్ నన్నపునేని రంగబాబు కొనియాడారు. ఆమెను శుక్రవారం ఉద్యోగ విరమణ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ అంకితభావంతో రైతులకు, ఖాతాదారులకు సేవలందించారని, బ్యాంకు పురోభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. సహాయ జీఎం ఎన్.శ్రీదేవి, ఏడు శాఖల మేనేజర్లు పాల్గొన్నారు.

ప్రదర్శనలో డీఎంహెచ్‌వో సుహాసిని, వైద్య సిబ్బంది

పునరావాస కేంద్రం పరిశీలన

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పాతకంచలలో తుపాను బాధితుల పునరావాస కేంద్రాన్ని శుక్రవారం డీఎంహెచ్‌వో మాచర్ల సుహాసిని పరిశీలించారు. డ్రైడే, ఫ్రైడేపై అవగాహన ప్రదర్శన చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల బరువును చూశారు. పోషకాహారం నిల్వలు తనిఖీ చేసి సూచనలు చేశారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని కోరారు. వరదలు తగ్గినా కాచి చల్లార్చిన నీటిని తాగాలని చెప్పారు. అనారోగ్యంగా ఉంటే ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యం చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి బాలాజీనాయక్, లింగాలపాడు పీహెచ్‌సీ వైద్యురాలు ఎల్.గౌతమి, ఎంపీహెచ్ఈవో బిక్షాలు, సీహెచ్‌వోలు స్వాతి, దివ్యాంజలి, ఆరోగ్య కార్యకర్త సైదమ్మ, ఆశా కార్యకర్తలు సత్యవతి, మరియ సుందరి, వనజ పాల్గొన్నారు

సత్యవతి, చైతన్యకుమార్ దంపతులను సన్మానించిన ఉపాధ్యాయులు

ఉపాధ్యాయిని సేవలు స్ఫూర్తిదాయకం

నందిగామ గ్రామీణం: విద్యార్థుల భావి జీవితాలకు బాటలు వేసిన ఉపాధ్యాయిని డి.సత్యవతి సేవలు స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉద్యోగ విరమణ చేసిన జీవశాస్త్ర ఉపాధ్యాయిని డి.సత్యవతి, చైతన్యకుమార్ దంపతులను ఘనంగా సన్మానించారు. సభలో ప్రధానోపాధ్యాయిని పి.విజయలక్ష్మి మాట్లాడుతూ 37 ఏళ్ల ఉపాధ్యాయ వృత్తిని ఆమె అంకితభావంతో నిర్వహించారని, ఈ పాఠశాలలో తొమ్మిదేళ్లు పనిచేసి.. పేద విద్యార్థులకు ఆర్థికంగా తోడ్పాటు అందించారని కొనియాడారు. రుద్రవరం, భీమవరం జడ్పీ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బి.అరుణ కిశోర్, ఆర్.రాంబాబు నాయక్, ఉపాధ్యాయులు వీసం శ్రీధర్, ఆరుద్ర కొండ పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ సేవలు నిరుపమానం

కంచికచర్ల, జగ్గయ్యపేట: దేశఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింపజేసిన మాజీ ప్రధాని ఇందిరా గాంధీ నేటి తరానికి ఆదర్శప్రాయమని కాంగ్రెస్ పార్టీ నందిగామ బాధ్యుడు మందా వజ్రయ్య అన్నారు. ఇందిర వర్ధంతి సందర్భంగా కంచికచర్ల ప్రధాన రహదారిలో, జగ్గయ్యపేట వైవై కాలనీలోని విగ్రహాల వద్ద వద్ద నేతలు నివాళి అర్పించారు. దేశ ప్రగతిలో ఆమె సేవలు నిరుపమానమని పేర్కొన్నారు.

మునేరు కాజ్‌వేపై రాకపోకలకు చర్యలు

పెనుగంచిప్రోలు,: మునేరుకు వరద తగ్గడంతో పెనుగంచిప్రోలు వద్ద కాజ్‌వేపై రాకపోకలకు చర్యలు చేపట్టారు. శుక్రవారం ఉదయం కాజ్‌వేపై ప్రవాహం లేకపోవడంతో శుభ్రం చేయించేందుకు సర్పంచి వేల్పుల పద్మకుమారి, పంచాయతీ ఈవో శ్యాంకుమార్ ప్రత్యేకంగా చర్యలు చేపట్టారు.

కిట్ పంపిణీ చేస్తున్న ఛైర్‌పర్సన్ కృష్ణకుమారి, తహసీల్దారు సురేష్‌బాబు

తుపాను బాధితులకు సాయం

నందిగామ, న్యూస్‌టుడే: పట్టణంలో తుపాను బాధితులకు సరకులను మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి పంపిణీ చేశారు.

✦ రాష్ట్రంలో వరద బాధిత మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య తెలిపారు. స్థానిక డీవీఆర్ కాలనీలో శుక్రవారం పునరావాస కేంద్రంలోని మత్స్యకారులకు, వరద బాధితులు వంద మందికి నిత్యావసర సరకులు, 50 కిలోల బియ్యాన్ని ఆర్డీవో కె.బాలకృష్ణ, ఏసీపీ తిలక్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, కమిషనర్ లోవరాజుతో కలిసి పంపిణీ చేశారు. మున్సిపల్ కౌన్సిలర్లు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

గని ఆత్కూరు (కంచికచర్ల): గని ఆత్కూరులో శుక్రవారం 50 కిలోల బియ్యం, నూనె, పంచదార, కందిపప్పు గల కిట్లను గ్రామ రెవెన్యూ అధికారి సునందా రాణి 30 కుటుంబాలకు పంపిణీ చేశారు.

ప్రకటన

కమ్మ సంఘం
నందిగామ

ది. 2-11-2025 ఆదివారం సాయంత్రం 4.00 గం॥లకు
కమ్మ సంఘం-నందిగామ, **సర్వసభ్యసమావేశము**
కమ్మ కళ్యాణమండపము ప్రాంగణమునందు ఏర్పాటు చేయటమైనది.

ఎజెండా:
(1) కమ్మ కళ్యాణమండపం జమ, ఖర్చుల నివేదిక, అక్టోబరు-2025 వరకు.
(2) నిరుపేద కమ్మ విద్యార్థినీ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేయుట గురించి.
(3) 2025 సంవత్సరానికి కార్తీక వనసమారాధన జరుపుట గురించి -
కమ్మసంఘం సభ్యులు తప్పక హాజరు కాగలరు.

కమ్మసంఘం - నందిగామ

(c) eenadu

విజయవాడ పశ్చిమ

ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలి

ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఆర్‌ఎం మోహిత్ సొనాకియా

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌ను ఆదర్శంగా తీసుకుని రైల్వే ఉద్యోగులంతా అంకిత భావంతో పనిచేయాలని డీఆర్‌ఎం మోహిత్ సొనాకియా అన్నారు. పటేల్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం డీఆర్‌ఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు, సిబ్బందితో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. నిబద్ధతతో పని చేస్తూ పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. వేడుకల్లో భాగంగా రన్ ఫర్ యూనిటీ ర్యాలీ నిర్వహించారు. అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

దుర్గమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మను దర్శించుకునేందుకు భక్తులు శుక్రవారం పోటెత్తారు. దుర్గఘాట్ రోడ్డు మార్గం మూసివేయడంతో కనకదుర్గానగర్ మెట్ల మార్గం వాహనాలతో నిండిపోయింది. అమ్మవారిని దర్శించుకునేందుకు మూడు గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. 60 వేల మంది అమ్మవారిని దర్శించుకున్నారని అధికారులు అంచనా వేశారు. లిఫ్ట్ మార్గం వద్ద భక్తులను నియంత్రించేందుకు సెక్యూరిటీ సిబ్బంది తలకు మించిన భారంగా మారింది. భక్తులు తమ వాహనాలను కెనాల్ రోడ్డు రథం సెంటర్ నుంచి వినాయకుడి గుడి వరకు నిలిపి అమ్మవారి దర్శనానికి వచ్చారు. దూరప్రాంతాల నుంచి వచ్చిన వారు వాహనాలు నిలిపేందుకు ఇబ్బందులు పడ్డారు.

క్యూలైన్లో బారులుదీరి..

దుర్గాఘాట్‌లో నిలువు దోపిడీ..!

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే

దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం పరిధిలోని దుర్గాఘాట్ భక్తుల నిలువు దోపిడీ కేంద్రంగా మారింది. కార్తిక మాసం కావడంతో అయ్యప్ప, భవానీలు నిత్యం దుర్గాఘాట్‌లో స్నానాలు చేసి అమ్మవారి దర్శనం చేసుకుంటారు. గతంలో ఇక్కడ 40 మరుగుదొడ్లు ఉండేవి. కనకదుర్గ ఫ్లైఓవర్ నిర్మాణ పనుల నిమిత్తం వాటిని తొలగించారు. ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తయినప్పటికీ మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టకపోవడంతో తాత్కాలిక మరుగుదొడ్ల పేరుతో దేవస్థానం వేలాది రూపాయలు ఖర్చు చేస్తుంది. దీంతో ఘాట్ పరిసరాలు దుర్గంధ భరితంగా మారాయి. భక్తుల సెంటిమెంట్‌ను ఆసరా చేసుకుని హాకర్లు నిలువు దోపిడీ చేస్తున్నారు. పసుపు, కుంకుమ, చీరలు విక్రయించేవారు రూ.50 ఖరీదు చేయని కాటన్ చీరను రూ.200కు అంటగడుతున్నారు. తీరా వాటిని అమ్మవారికి సమర్పించాలంటే ఇది చీర కాదు ముక్క మాత్రమేనని దేవస్థానం సిబ్బంది వాపస్ పంపిస్తున్నారు. మరలా ఆ ముక్కలను తీసుకువచ్చి హాకర్లు విక్రయించి కొందరు సొమ్ము చేసుకుంటున్నారు. వీరిని నియంత్రించాల్సిన దేవస్థానం అధికారులు చోద్యం చూస్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు పక్కనే ఇలా..

అపరిశుభ్రంగా పరిసరాలు

దుర్గాఘాట్‌తో పాటు సమీపంలోని భవాని, పున్నమి ఘాట్ల వద్ద పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. వాటి గురించి పట్టించుకునే అధికారులు కరవయ్యారు. మెట్లపై పాకుడు పేరుకు పోయింది. వెంటనే పరిశుభ్రతపై సంబంధిత అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కార్తిక మాసంలో నిత్యం వేలాది మంది భక్తులు దుర్గాఘాట్‌లో పుణ్య స్నానాలు చేసేందుకు వస్తారు. దుర్గగుడి ఆదాయానికి గండి కొట్టే విధంగా ఏటా షవర్ల పేరుతో రూ.లక్షలాది రూపాయలు గత ఆరేళ్లుగా దేవస్థానం అధికారులు చేస్తున్నారు. నదీ స్నానం చేయాలని భావించే భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా దేవస్థానం అధికారులు జల్లు స్నానాలకే దుర్గాఘాట్‌ను పరిమితం చేశారు. దేవస్థానం పాలకమండలి, అధికారులు సమన్వయంతో నదీ స్నానానికి అనువుగా ఘాట్‌లో మౌలిక వసతులు అభివృద్ధి చేయాలని భక్తులు కోరుతున్నారు.

అధ్వానంగా పంటు నిలిపిన ప్రాంతం

కొండరాళ్ల తొలగింపు

పనులు పర్యవేక్షిస్తున్న దుర్గగుడి పాలక మండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు జారిపడిన కొండరాళ్లను దుర్గగుడి ఇంజినీరింగ్ అధికారులు శుక్రవారం తొలగించారు. మెట్ల ఘాట్ స్టాండ్ సమీపంలో పెద్ద కొండరాళ్లు మెష్‌ను తెంచుకొని రక్షణ గోడను తాకాయి. గత మూడు రోజులుగా ఘాట్ రోడ్డు మార్గాన్ని మూసివేయడంతో పెను ప్రమాదం తప్పింది. కొండరాళ్లు తొలగించేందుకు మార్గం సుగమం కావడంతో దుర్గగుడి పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ సూచనల మేరకు దేవస్థానం అధికారులు తొలగింపు ప్రక్రియను ప్రారంభించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా నాలుగు ట్రక్కులతో కొండరాళ్లను తరలించినట్లు ఇన్‌ఛార్జి ఈవో, దుర్గగుడి ఈఈ కోటేశ్వరరావు తెలిపారు.

నిత్యావసర సరకుల పంపిణీ

అందిస్తున్న జేసీ ఇలక్కియా

భవానీపురం, న్యూస్‌టుడే: తుపాను కారణంగా నిరాశ్రయులైన బాధితులకు సాయాన్ని జేసీ ఇలక్కియా శుక్రవారం అందజేశారు. భవానీపురం హెచ్‌బీకాలనీలోని కల్యాణమండపంలో ఆశ్రయం పొందిన బాధితులకు రూ.3 వేలు పరిహారం, బియ్యం, నిత్యావసర సరుకులను అందించారు. పశ్చిమ తహసీల్దార్ ఇంతియాజ్, మాజీ కార్పొరేటర్ రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు సాయం చేయండి

విద్యాధరపురం, న్యూస్‌టుడే: తుపాను కారణంగా కురిసిన భారీ వర్షాలతో కొండరాళ్లు జారిపడి నిరాశ్రయులైన బాధితులకు సాయం అందించాలని పశ్చిమ తహసీల్దార్ ఇంతియాజ్ పాషాకు 38వ డివిజన్ కార్పొరేటర్ రహంతున్నీసా శుక్రవారం వినతిపత్రం అందజేశారు. గతంలో కేటాయించిన విధంగా నిరాశ్రయులకు ఇళ్ల కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

? భవానీపురం ఐరన్ యార్డులో రాత్రిళ్లు మందుబాబుల హంగామా అధికంగా ఉంది. - **రామచంద్రరావు, స్థానికుడు**
✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **ఉమామహేశ్వరరావు, సీఐ, భవానీపురం**
? పున్నమిఘాట్ పక్కనే ఉన్న లోటస్ అపార్టుమెంట్ల వద్ద రోడ్డుపై చెత్త పేరుకుంది. - **రాకేష్, స్థానికుడు**
✔ పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. - **సురేంద్రనాథ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్**
? చిట్టినగర్ సంతోషిమాత ఆలయం రోడ్డు నుంచి టేనర్‌పేట పోలీసు మార్గంలో కుక్కల బెడద అధికంగా ఉంది. - **దీప్తి, స్థానికురాలు**
✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **సోమశేఖర్, అసిస్టెంట్ వెటర్నరీ విభాగం అధికారి**

స్పందనకు వందనం

✦ కటికల మస్తానయ్య వీధిలో రంగుమారిన మంచినీరు సరఫరా అవుతోందని స్థానికుల నుంచి అందిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించి.. ఆ ప్రాంతంలో మంచినీటి పరీక్షలు నిర్వహించారు. ✦ కొత్తపేట బ్రహ్మంగారి మఠం ప్రాంతంలో కుక్కల బెడద అధికంగా ఉందని అందిన ఫిర్యాదు మేరకు వెటర్నరీ విభాగం అధికారులు స్పందించి.. కుక్కలను పట్టారు.
✦ చిట్టినగర్ రైల్వే యార్డులో రాత్రిళ్లు పలువురు యువకులు కూర్చుని మద్యం తాగుతున్నారని అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు స్పందించారు. వారిని పట్టుకుని కౌన్సెలింగ్ ఇచ్చారు.

– న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

స్కేటింగ్ క్రీడాకారిణికి ప్రోత్సాహం

భవానీపురం, న్యూస్‌టుడే: స్కేటింగ్‌లో ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయిలో మూడు బంగారు పతకాలు సాధించిన క్రీడాకారిణి వైష్ణవిదేవికను పశ్చిమ శాసనసభ్యుడు సుజనాచౌదరి అభినందించారు. సుజనా ఫౌండేషన్ తరఫున ఆమెకు రూ.25 వేల నగదు బహుమతిని ప్రకటించారు. భవానీపురంలోని కార్యాలయంలో క్రీడాకారిణికి నగదును కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, నాయకులు శుక్రవారం అందజేశారు. ముమ్ముందు మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

పటేల్ కృషి ఎనలేనిది

చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, నాయకులు

భవానీపురం, న్యూస్‌టుడే: దేశం ఐక్యంగా ఉండేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి ఎనలేనిదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం పటేల్ జయంతిని నిర్వహించారు. మాధవ్ మాట్లాడుతూ.. పటేల్ ఆలోచనలను ప్రధాని మోదీ అమలు చేస్తున్నారని తెలిపారు. పటేల్ చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించారు. భాజపా జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం, నాయకులు శ్రీనివాసరాజు, షేక్.బాజీ, సయ్యద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

చిట్టినగర్, న్యూస్‌టుడే: విభిన్న మతాలు, ప్రాంతాలు, భాషల వైవిధ్యం కలిగిన దేశాన్ని ఒకే తాటిపైకి తీసుకువచ్చి.. ఐక్యం చేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్‌కే దక్కుతుందని కొత్తపేట పోలీస్‌స్టేషన్ సీఐ చిన కొండల రావు అన్నారు. కేబీఎన్ కళాశాలలో సర్దార్ వల్లబ్‌భాయ్‌పటేల్ 150వ జయంతి సందర్భంగా ఏక్తా ర్యాలీ కొత్తపేట పోలీస్‌స్టేషన్, కేబీఎన్ కళాశాల, ఎన్‌ఎస్‌ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పటేల్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని సూచించారు. యువత హైస్కూల్ కమిటీ ఏవో వి.నారాయణరావు మాట్లాడుతూ.. పటేల్ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని దేశం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి మాట్లాడుతూ.. బ్రిటిష్ వారిని అత్యంత చాకచక్యంగా ఎదుర్కొన్న ఉక్కుమనిషి పటేల్ అని కొనియాడారు. జాతి ఐక్యత కోసం ఆయన సేవలను యువతరం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ పలు ప్రాంతాల మీదుగా చిట్టినగర్, అక్కడ నుంచి కళాశాలకు చేరుకుంది. ఎస్సై పద్మారావు, ట్రైనీ ఎస్సైలు చక్రధర్, ఇందిర, కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ ఎం.వెంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

'బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం'

కిట్లు అందిస్తున్న బేగ్, శ్రీధర్, తదితరులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: మొంథా తుపాను బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.ఎస్.బేగ్ అన్నారు. కేఎల్‌రావునగర్, సింగ్‌నగర్ బ్యాంక్ కాలనీలోని రాజీవ్ పబ్లిక్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో బాధితులకు నగదు, సరకులు శుక్రవారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ తుపాను ఉద్ధృతిని ముందే ఊహించి సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నారని అన్నారు. క్షేత్ర స్థాయిలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తమై మొంథాను ఎదుర్కొన్నారని చెప్పారు. ప్రజలకు ఎప్పుడు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అనంతరం బాధితులకు బేగ్, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ చేతుల మీదుగా 25 కేజీల బియ్యం, రూ.1000 నగదు, రిలీఫ్ కిట్లు అందజేశారు. దుర్గగుడి పాలక మండలి సభ్యులు అవ్వారు బుల్లబ్బాయి, తెదేపా డివిజన్ నాయకులు ఎస్.ఏ.రామారావు, పి.లోకేష్, పశ్చిమ డిప్యూటీ తహసీల్దార్ రాణి, ఆర్ఐలు, సుజనామిత్ర సమన్వయకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన అవసరం

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: రొమ్ము క్యాన్సర్‌పై మహిళలు అవగాహన కలిగి ఉండాలని విజయవాడ రైల్వే ఆస్పత్రి చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏవీఎస్‌కే ప్రసాద్ పేర్కొన్నారు. రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం రైల్వే ఆస్పత్రిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 40 ఏళ్లు పైబడిన మహిళలు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముందుగా గుర్తించడం ద్వారా ప్రాణాలు కాపాడుకోవచ్చని తెలిపారు. డాక్టర్లు కె.లక్ష్మి ప్రియదర్శి, జైదీప్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రసాద్

వృథాగా తాగునీరు..

పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ డిపార్చర్ బ్లాక్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన తాగునీటి కుళాయిల నుంచి నీరు వృథాగా పోతోంది. నిత్యం లక్షలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే ప్రయాణ ప్రాంగణంలో కుళాయిల నుంచి నీరు వృథాగా పోతుండటంతో ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

- **న్యూస్‌టుడే, విజయవాడ బస్‌స్టేషన్**

అధ్వానంగా బస్‌స్టేషన్ పరిసరాలు

పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో పరిసరాలు అధ్వానంగా మారాయని ప్రయాణికులు వాపోతున్నారు. బస్‌స్టేషన్ ఆవరణలో ఎక్కడపడితే అక్కడ మురుగునీరు చేరి తీవ్ర దుర్వాసన వస్తుందని.. రాత్రిళ్లు దోమలు విజృంభిస్తున్నాయని.. కనీసం ప్లాట్‌ఫాం వద్ద వేచి ఉండాలంటేనే ముక్కు మూసుకోవాల్సి వస్తుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 1వ నంబరు ప్లాట్‌ఫాం నుంచి 7వ నంబరు ప్లాట్‌ఫాం వరకూ ఎదురుగా రంగుమారిన మురుగునీరు ఫ్లోరింగ్‌పై నిలిచిపోయిందని.. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, విజయవాడ బస్‌స్టేషన్**

దుకాణాల నిర్వాహకులకు అవస్థలు!

భవానీపురం రైతుబజారులోకి వస్తున్న ఆవులతో దుకాణాల నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు కూరగాయలు, ఆకుకూరలను తీసుకెళ్తున్నాయి. వారు కొద్దిసేపు బయటకు వెళ్లి వచ్చే లోపు కూరగాయలను లాగేసి బీభత్సం సృష్టిస్తున్నాయి. రైతుబజారు వద్ద కాపలాగా ఎవరు ఉండక పోవడంతో అవస్థలు పడుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, భవానీపురం**

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు 44వ డివిజన్ కార్పొరేటరు రత్నకుమారి అన్నారు. చెరువు సెంటరు సమీపంలోని నారిండి వారి వీధిలో రూ.5 లక్షల వ్యయంతో చేపట్టిన డ్రెయిన్, రోడ్డు నిర్మాణ పనులకు ఆమె శుక్రవారం శంకుస్థాపన చేశారు. నాయకులు దుర్గారావు, పెద్దబాబు, నాగరాజు, ఏఈ జనార్దన్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటరు రత్నకుమారి తదితరులు

ప్రకటన

నా క్లయింటు యన్.టి.ఆర్. జిల్లా విజయవాడ, కొత్త రాజరాజేశ్వరిపేట, ప్లాట్ నెం. 2066, నివాసితుడు కుంభ లేటు ధనంజయుడు గారి కుమారుడు కుంభ మన్యం గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా యన్.టి.ఆర్ జిల్లా. విజయవాడ కొత్తపేట, పోతిన అప్పన్న వీధి, డో.నెం. 9-20-36, నివాసితురాలు పోతిన లేటు రాము గారి భార్య పోతిన సంధ్యారాణి గారికి చెందినటువంటి చ॥గ॥ 194-0లు. ఈ దిగువ షెడ్యూలు ఆస్థిని నా క్లయింటు కొంత సొమ్మును బయానాగా చెల్లించి విక్రయ ఖరారు ఎగ్రిమెంటు పొందియున్నారు. కావున ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిపై ఎవరికైననూ ఏ విధమైన అభ్యంతరములు, క్లెయిములు, తనఖాలు, భాగలబ్ద తగాయిదాలు, కోర్టు వ్యవహారములు మరియు ఏ విధమైన లావాదేవీలు, ఉన్న ఎడల ఈ ప్రకటన తేది నుండి 15 రోజులలోగ, తగిన ఆధారములతో గానీ, లిఖిత పూర్వకముగా రిజిస్ట్రారు పోస్టు ద్వారా ఈ క్రింది తెలిపిన అడ్రస్‌కు పంపగలరు. గడువు లోపు ఏ విధమైన అభ్యంతరములు లేనియెడల షెడ్యూలు దాఖల ఆస్థిని నిర్వివాదమైన ఆస్థిగా భావించి మా క్లైంటు పేరున గాని, వారు కోరిన వారి పేరున రిజిస్ట్రేషన్ పొందగలరు, గడువు తరువాత వచ్చు ఎట్టి అభ్యంతరములు, మా క్లైంటును గాని షెడ్యూలు ఆస్థిని గాని బైండు చేయజాలవు.
షెడ్యూలు: యన్.టి.ఆర్. జిల్లా నున్న సబ్-రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ రూరల్ మండలం, అంబాపురం గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన, అంబాపురం గ్రామ ఆర్.ఎస్.నెం. 28/2రు దాఖలా ప్లాట్.నెం. 61రు దాఖలా 1 చ॥గ॥ 194-0.లు, స్థిరాస్థి ఖాళీ నివేసన స్థలమునకు **హద్దులు: తూర్పు:** అ.33-0 వెడల్పు గల రోడ్డు అ:33-0.లు, **ఉత్తరం:** అ.33-0 వెడల్పు గల రోడ్డు అ:53-0లు, **పడమర:** బీమన శంకరరావు గారు యితరులకు విక్రయించిన ఆస్థి అ:33-0లు, **దక్షిణం:** ప్లాట్ నెం.62రు దాఖలా ఆస్థి అ:53-0లు. ఈ నాలుగు హద్దుల మధ్య గల చ॥గ॥ 194-0రు స్థిరాస్థి ఖాళీ నివేశన స్థలము.

ఇట్లు
పిళ్లా సుధాకర్, అడ్వకేట్
డో.నెం. 9-3-117, కొత్తపేట, విజయవాడ.
సెల్: 9246464756, 9848146182

రిటైనింగ్ గోడ నిర్మాణానికి భూమి పూజ

పనులు ప్రారంభిస్తున్న సీపీఎం ఫ్లోర్ లీడర్ సత్యబాబు

చిట్టినగర్, న్యూస్‌టుడే: కొండ ప్రాంతంలో రిటైనింగ్ గోడ నిర్మాణానికి రూ.31 లక్షల నిధులు కేటాయించి పనులు ప్రారంభించినట్లు సీపీఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు తెలిపారు. 50వ డివిజన్ గొల్లపాలెంగట్టు, జెండా చెట్టు ప్రాంతంలోని లంకే సావిత్రమ్మ వీధి నుంచి పొనమాల సుబ్బారావు వీధి వరకు రిటైనింగ్ గోడ నిర్మించేందుకు భూమి పూజ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. మొంథా తుపాను కారణంగా కొండప్రాంతాల్లో ఇళ్ల ముందు ఉన్న గోడలు కూలిపోయాయని, చెట్లు విరిగి పడ్డాయని అన్నారు. ఈ నేపథ్యంలో కొండ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నగరపాలక సంస్థకు ప్రత్యేక నిధులు రూ.100 కోట్లు గ్రాంట్‌గా కేటాయించాలని అన్నారు. ఇప్పటి వరకు 50వ డివిజన్‌లోని గొల్లపాలెంగట్టు, మహంతిపురం ప్రాంతాల్లో రూ.5 కోట్లు విలువైన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశారని వివరించారు. ఆయా పనులను త్వరగా ప్రారంభించి నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని కోరారు. ఏఈ మార్క్, శానిటరీ అధికారి రవిశంకర్, స్థానికులు పాల్గొన్నారు.

భయం వీడి ఆంగ్లంపై పట్టు సాధించాలి



భాష గురించి వివరిస్తున్న విజయ్‌బాబు

చిట్టినగర్, న్యూస్‌టుడే: ఆంగ్లంపై భయాన్ని పోగొట్టుకుని పట్టు సాధించాలని ఆంగ్ల సాహితీవేత్త, విజ్ఞాన్ విశ్వవిద్యాలయ ఆంగ్ల విభాగం ప్రొఫెసర్ పి.విజయ్‌బాబు అన్నారు. కొత్తపేట కేబీఎన్ కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. నిరంతర సాధన, మైండ్‌సెట్‌లో మార్పు చేసుకోవడం, చురుకైన వినికిడి అలవాటు చేసుకోవడం వల్ల ఆత్మవిశ్వాసం పెంచుకోవచ్చని అన్నారు. తోటి విద్యార్థులతో సరళమైన పదాలతో ఆంగ్లంలో మాట్లాడటం చేస్తూ ఉండాలని సూచించారు. దినపత్రికలు చదవడం, వార్తలు వినడం వల్ల ఆంగ్లంలో పద సంపద పెంచుకోవచ్చని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి, ఆంగ్ల విభాగాధిపతి శాంతి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో కార్తికమాస పూజలు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: కార్తిక మాసాన్ని పురస్కరించుకొని ఇంద్రకీలాద్రిపై సహస్ర దీపాలంకృత స్టాండ్ వద్ద భక్తులు శుక్రవారం భక్తి శ్రద్ధలతో కార్తిక దీపాలు వెలిగించారు. మల్లేశ్వర స్వామికి సహస్ర లింగార్చన, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. ఛైర్మన్ దంపతులు కార్తిక దీపాన్ని వెలిగించారు.

దీపార్చనలో పాలక మండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ దంపతులు

గజలక్ష్మిగా భ్రమరాంబ... వన్‌టౌన్‌లోని భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానం (పాత శివాలయం)లో అమ్మవారిని గజలక్ష్మీదేవిగా అలంకరించారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి కుంకుమార్చన చేశారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

భవానీపురం, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా భవానీపురం సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ పి.రవీంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ వర్క్‌షాపు రోడ్డు, డాల్ఫిన్ బార్‌రోడ్డు, కోళ్లఫారం రోడ్డు, అరుణాచలం వీధి, చర్చి రోడ్డు, గాంధీబొమ్మ రోడ్డులో ఉదయం 8 నుంచి 10 గంటల వరకు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

ఆర్థిక స్వావలంబనకు డ్వాక్రా గ్రూపులు దోహదం

విద్యాధరపురం: మహిళల ఆర్థిక స్వావలంబనకు డ్వాక్రా గ్రూపులు దోహదపడతాయని ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ జిల్లా డీఈ విజయబాబు అన్నారు. పాతబస్తీలోని గాంధీజీ మున్సిపల్ స్కూల్ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో విజయబాబు పాల్గొని మాట్లాడారు. పవర్ గ్రిడ్ ట్రైనింగ్ ఇన్‌ఛార్జి సైదులు నాయక్, అధికారులు పవన్‌కుమార్, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి పత్తిపాటి శ్రీధర్ పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ఇలా చేస్తే ఎలా..?

కాలువల్లో చెత్త, వ్యర్థాలు, బాటిల్స్‌ను పడేయడం కొందరికి పరిపాటిగా మారింది. మరి కొందరు ఏకంగా వస్తువులను కూడా పడేస్తున్నారు. పరుపులు, ఇంట్లో వినియోగించని వస్తువులను తీసుకువచ్చి కాలువల్లో వేసేస్తున్నారు. ఆ విధంగా వేయడం వల్ల మురుగు పారుదలకు ఆటంకం ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో భవానీపురం పరిధిలోని అవుట్‌ఫాల్ డ్రెయిన్లు, కాలువల్లో వ్యర్థాలు పెద్ద ఎత్తున పేరుకుపోతున్నాయి. దీంతో చిన్నపాటి వర్షం కురిసినా ఆయా ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి. పారిశుద్ధ్య సిబ్బంది దృష్టి పెట్టకపోవడంతో కాలువలు వ్యర్థాలతో నిండిపోతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, భవానీపురం

వాలీబాల్ పోటీలకు జిల్లా జట్ల పయనం

విజయవాడ క్రీడలు: పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరులో 1 నుంచి మూడు రోజులు నిర్వహించే 69వ రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల అండర్- 17 బాల, బాలికల వాలీబాల్ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి కృష్ణా జిల్లా జట్లు శుక్రవారం నగరం నుంచి పయనమయ్యాయని జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య కార్యదర్శులు టి.శ్రీలత, ఎం.అరుణ తెలిపారు. జిల్లా బాలుర జట్టు కోచ్‌గా ఎస్.రత్నం (ఎస్‌ఏ పీఈ, జడ్పీ బాలికోన్నత పాఠశాల, కొండపల్లి), మేనేజర్‌గా కె.సాంబశివరావు (పీఈటీ, జడ్పీహెచ్ స్కూల్, భాస్కరరావుపేట), బాలికల జట్టు కోచ్‌గా దిలీప్ (జడ్పీహెచ్ స్కూల్, రామవరప్పాడు), మేనేజరుగా వి.దుర్గ (జడ్పీహెచ్ స్కూల్, రామన్నపేట) నియమితులైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులకు పలువురు పీఈటీలు వీడ్కోలు పలికారు.

జిల్లా బాల, బాలికల జట్టు

తుపాన్లపై మాట్లాడే హక్కు జగన్‌కు లేదు

గొల్లపూడి, న్యూస్‌టుడే: తుపాన్లపై మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. గొల్లపూడిలోని కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జగన్ అసత్య ప్రచారాల విష సంస్కృతిని సంస్కృతిని మానుకోవాలన్నారు. విపత్తుల సమయంలో ప్రజల పట్ల బాధ్యత లేకుండా మాట్లాడడం తగదన్నారు. ప్రజల కోసం నిరంతర పర్యవేక్షణలో చంద్రబాబు, లోకేశ్ ఉన్నారని, అధికారులను ముందుండి నడిపించారన్నారు. ప్రభుత్వం చేపట్టిన సమర్థవంతమైన చర్యలను పొరుగు రాష్ట్రాల నాయకులు అభినందిస్తున్నారని వెల్లడించారు. ప్రతి రైతుకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. జగన్ పాలనలో ఐదేళ్లపాటు ప్రజలు, రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని వెల్లడించారు.

ప్రకటన

నా క్లయింట్ కొత్త రామకృష్ణప్రసాద్ గారి కుమారుడు కొత్త శ్రీకాంత్ సూచన ప్రకారము తెలియజేయునది ఏమనగా.
దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తి వరదా వీరవెంకట సత్యనారాయణ గారి కుమారుడు మురళీకృష్ణ వారి స్వార్జితపు సొమ్ముతో వారి పేరున ది. 05-03-2018వ తేదీన కేతు మాల్యాద్రిరెడ్డి గారి భార్య కేతు మల్లేశ్వరి గారు క్రయమును పొంది వారి పేరుతో విక్రయ దస్తావేజు వ్రాయించుకొని, సదరు దస్తావేజును నున్న సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయములో నెం. 1018/2018రుగా రిజిస్టరు చేయించుకొన్నారు. విక్రయ దస్తావేజు రీత్యా వారికి సంక్రమించిన యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ టౌన్, భవానీపురం, కోళ్ళఫారం రోడ్డులో చ.గ. 150-6లు స్థిరాస్తి స్థలమును మరియు అందలి నిర్మించిన గ్రౌండు, ఫస్ట్, సెకండ్ ఫ్లోర్లుగా గల ఆర్.సి.సి. డాబా ఇంటితో సహా గల స్థిరాస్తిని వరదా మురళీకృష్ణగారు వారు స్వాధీనపరుచుకొని, వారి సర్వ సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములతో అనుభవించుచున్నారు. దరిమిలా వరదా మురళీకృష్ణగారు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని అమ్మ చూపగా మా క్లయింటు అయిన కొత్త శ్రీకాంత్‌గారు హెచ్చు ధరకు కొనుటకు సిద్ధపడగా, వరదా మురళీకృష్ణగారు అందులకు అంగీకరించి, నా క్లయింటు పేర విక్రయ అగ్రిమెంట్ వ్రాయుటకు సిద్ధపడగా, ఎవరికైనా అభ్యంతరము ఉన్న యెడల ఈ ప్రకటన చూసి వారం రోజులలోపు ఈక్రింది అడ్రసుకు రిజిస్టరు పోస్టు విత్ ఎక్నాలెడ్జ్‌మెంట్ తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరాలు, వగైరాలు నా క్లయింట్‌కు సదరు ఆస్తిని గాని బైండ్ చేయజాలవని యావన్మందికి తెలియజేయడమైనది.
షెడ్యూలు: కృష్ణాజిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ ఏరియాలో చేరిన శ్రీ జాయింటు సబ్-రిజిస్ట్రార్ విజయవాడ, గాంధీనగర్ వారి యిలాకా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన విజయవాడ టౌన్, భవానీపురం ఏరియా రీ.సర్వే నెం. 83/3, మున్సిపల్ వార్డు నెం.3, రెవెన్యూ వార్డు నెం. 27, చ.గ. 150-6లు స్థలము, పాత అసెస్‌మెంట్ నెం. 30004/90ఎ, దరిమిలా అసెస్‌మెంట్ నెం. 93748, ప్రస్తుత అసెస్‌మెంట్ నెం. 1073211677, పాత డోర్ నెం. 76-10/3-10, దరిమిలా కొత్త డోర్ నెం. 76-10/3-10ఎ/1రుగా గల గ్రౌండ్, ఫస్ట్ మరియు సెకండ్ ఫ్లోర్లుగా గల ఆర్.సి.సి. డాబా ఇంటికి **హద్దులు: తూర్పు:** అ. 15-0లు వెడల్పు గల రోడ్డు అ. 30-6లు, **దక్షిణం:** కొండా వెంకటరెడ్డి గారి ఆస్తి అ. 44-0లు, **పడమర:** అ. 15-0లు వెడల్పు గల రోడ్డు అ. 31-0లు, **ఉత్తరం:** కేతు మాల్యాద్రిరెడ్డి గారి ఆస్తి అ. 43-9లు.

బి.వి.యస్.ఆర్.ప్రసాద్ (BVSRP) B.Com, B.L. అడ్వకేట్
డోర్ నెం. 76-70-17/5, ఫ్లాట్ నెం. 5, MIGH2 కాలనీ, పోలీస్‌స్టేషన్ రోడ్డు, భవానీపురం, విజయవాడ. యన్.టి.ఆర్. జిల్లా-520 012.

(c) eenadu

విజయవాడ మధ్య

ఉత్సాహంగా చిత్రలేఖన పోటీలు

విజేతలతో మనోహరం, సుమలత

బొమ్మలు గీస్తున్న విద్యార్థులు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: అజిత్‌సింగ్‌నగర్ వాంబే కాలనీలోని జంధ్యాల దక్షిణామూర్తి మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కె.దస[illegible], ఎండీ సుహాన(8వ తరగతి), కె.దుర్గ(7వ తరగతి)లు వరుసగా విజేతలుగా నిలిచారు. వారికి ప్రిన్సిపల్ డి.మనోహరం, జి.సుమలతలు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సీతారాంపురం–63036 11232, పాయకాపురం– 90631 44761

స్పందనకు వందనం

◆ నందమూరినగర్ ఆరో వీధి, తోటవారి వీధి తొమ్మిది, పదో వీధుల్లో వర్షం నీరు రోడ్డుపై నిలిచి చెరువును తలపిస్తోందని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా తెలుపగా కార్పొరేషన్ అధికారులు స్పందించి నీటిని తోడివేయించారు. – **న్యూస్‌టుడే, పాయకాపురం**

? డిస్నీ ల్యాండ్ ఖాళీ స్థలాల్లో రాత్రివేళ పలువురు యువకులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. **- సౌమ్య, స్థానికురాలు** ✔ పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం. **- కృష్ణమోహన్, సీఐ, నున్న**

? సింగ్‌నగర్ ప్లైవంతెన కిందనున్న ఆర్‌యూబీలో వర్షం నీరు నిలిచి ఉన్న కారణంగా రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉంది. **- ఉమామహేష్, స్థానికుడు** ✔ ప్రజలకు ఇబ్బందిలేకుండా చర్యలు తీసుకుంటాం. **- బాబూ శ్రీనివాసన్, ఏఎంవోహెచ్, సర్కిల్-2 – న్యూస్‌టుడే, పాయకాపురం**

స్పందించిన విద్యుత్తు సిబ్బంది

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: భారతమాత కాలనీ 7వ లైనులో విద్యుత్తు స్తంభానికి పిచ్చి తీగలు అల్లుకొని ప్రమాదకరంగా మారిన వైనంపై 'అల్లుకున్న తీగలు' శీర్షికతో అక్టోబర్ 31వ తేదీన 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు ఆ శాఖ సిబ్బంది స్పందించి సమస్య పరిష్కరించారు.

నిబంధనలు బేఖాతర్

తీరని ట్రాఫిక్ చిక్కులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే

నగరంలో కీలక ప్రాంతమైన గవర్నర్‌పేటలో ట్రాఫిక్ సమస్యలు ఎక్కువయ్యాయి. బీసెంట్ రోడ్డు, రాజగోపాలాచారివీధి, అలీబేగ్ వీధి, గూడవల్లివారి వీధి, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్లలో ప్రభుత్వ కార్యాలయాలు, వస్త్ర వ్యాపారాలు, కిరాణా దుకాణాలు, ఫ్యాన్సీ తదితర దుకాణాలు కోకొల్లలు. ముఖ్యమైన ఎలక్ట్రానిక్ వ్యాపార కేంద్రంగా ఉన్న ఎన్టీఆర్ కాంప్లెక్సు నిత్యం రద్దీగా ఉంటుంది. ఉదయం వేళ లారీలు ఎక్కువగా వస్తుండడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇరుకు రహదారిలో ఒక పక్క లారీలు ఉంటే మిగిలిన సగం మార్గంలో ఎదురెదురు వాహనాలు వెళ్లాలి. ఏ మాత్రం రద్దీ పెరిగినా వెనుక వైపు వాహనాలు ఆగిపోతాయి.

గూడవల్లివారి వీధిలో నిలిపిన లారీ

దుకాణాల సంఖ్య:	7 వేలు
కొనుగోలుదారులు:	20 వేలు
రాకపోకలు సాగించే అన్ని రకాల వాహనాలు:	30 వేలు

బందరు లాకులు మీదుగా..

కృష్ణలంక జాతీయ రహదారి మీదుగా గవర్నర్‌పేటకు కిరాణా వస్తువులు, ప్లైవుడ్ లోడ్‌తో లారీలు నిత్యం వస్తుంటాయి. మధ్యలో బందరు లాకుల వద్ద పోలీస్ బీటు ఉంటుంది. అయినప్పటికీ లారీలు యథేచ్ఛగా వచ్చేస్తున్నాయి. అదేవిధంగా సరకు అన్‌లోడ్ చేసుకుని ఇదే మార్గంలో వెళుతుంటాయి. ఇక్కడ ట్రాఫిక్ పోలీసులున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు అంటున్నారు. పట్టపగలు రద్దీ సమయంలో లారీలు వస్తుండడంతో ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. భారీ వాహనాలను రాత్రి 9 గంటల తరువాతే గవర్నర్‌పేటలోకి అనుమతించాలని కోరుతున్నారు.

నేటి నుంచి రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ ఆర్చరీ ఛాంపియన్ షిప్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక ఐజీఎంసీ స్టేడియంలో 1 ఒకటి నుంచి మూడు రోజులు 42వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాల, బాలికల ఆర్చరీ ఛాంపియన్ షిప్ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఆర్చరీ సంఘం చైర్మన్ చెరుకూరి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చెవర వెంకటరమణ తెలిపారు. 1న బాల, బాలికలకు రికర్వ్, 2న కాంపౌండ్, 3న ఇండియన్ రౌండ్‌లో పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల నుంచి 200 మంది ఆర్చర్లు, 30 మంది కోచ్, మేనేజర్లు, 20 మంది టెక్నికల్ అధికారులు పాల్గొంటున్నారని చెప్పారు. ఈ పోటీల నుంచి ప్రతిభ గల ఆర్చర్లను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తామన్నారు. ఎంపికైన వారు 22 నుంచి అరుణాచల్ ప్రదేశ్‌లోని ఇటానగర్‌లో జరిగే జాతీయ సబ్ జూనియర్ ఆర్చరీ ఛాంపియన్ షిప్‌లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని ఆయన పేర్కొన్నారు.

అంతర్ జిల్లాల వాలీబాల్ పోటీలకు జిల్లా జట్లు పయనం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరులో 1 నుంచి మూడు రోజులు నిర్వహించే 69వ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల అండర్- 17 బాల, బాలికల వాలీబాల్ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి కృష్ణా జిల్లా జట్లు శుక్రవారం నగరం నుంచి పయనమయ్యాయని జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య కార్యదర్శులు టి.శ్రీలత, ఎం.అరుణ తెలిపారు. జిల్లా బాలుర జట్టు కోచ్‌గా ఎస్.రత్నం (ఎస్‌ఏ పీఈ, జడ్పీ బాలికోన్నత పాఠశాల, కొండపల్లి), మేనేజర్‌గా కె.సాంబశివరావు (పీఈటీ, జడ్పీహెచ్ స్కూల్, భాస్కరరావుపేట), బాలికల జట్టు కోచ్‌గా దిలీప్ (జడ్పీహెచ్ స్కూల్, రామవరప్పాడు), మేనేజరుగా వి.దుర్గ (జడ్పీహెచ్ స్కూల్, రామన్నపేట) నియమితులైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులకు పలువురు పీఈటీలు వీడ్కోలు పలికారు.

పారిశుద్ధ్య పనుల్లో లోపం లేకుండా చర్యలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరంలో పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణలో లోపం లేకుండా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. బందరు రోడ్డు, ఆటోనగర్, పటమట, రామచంద్రనగర్, మహానాడు రోడ్డు, బెంజి సర్కిల్, కృష్ణలంక, జాతీయ రహదారి ప్రాంతాల్లో ఆయన శుక్రవారం పర్యటించి పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరాన్ని మరింత పరిశుభ్రంగా ఉంచాలని, రహదారులపై వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని వేగంగా తొలగించి అందంగా తీర్చిదిద్దాలని అన్నారు. సేకరించిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించాలని, పనుల్లో లోపం ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరంలో పలు రహదారులపై ఉన్న గుంతలను వేగంగా పూడ్చాలని తెలిపారు. ఆపై జాతీయ రహదారి వెంట ఉన్న అన్న క్యాంటీన్‌ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దోమల నివారణపై దృష్టి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరంలో దోమలు వ్యాప్తి చెందకుండా ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ అధికారులు తెలిపారు. ఫ్రైడే- డ్రైడే సందర్భంగా తూర్పు, పశ్చిమ, మధ్య నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో శుక్రవారం అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజలు తమ ఇళ్లు, పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇళ్ల ప్రాంగణాల్లోని పలురకాల వస్తువుల్లో రోజుల తరబడి నిల్వ ఉన్న నీటిని పారబోయాలని తెలిపారు. పూలకుండీలు, పాత్రలు, వస్తు సామగ్రిలో నిల్వ నీటిని మార్చుకోవాలని సూచించారు. లార్వా దశలో దోమల నివారణకు ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకుని తమకు సహకరించాలని కోరారు. దోమల వ్యాప్తి వల్ల కలిగే వ్యాధులపై ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పలు ప్రాంతాల్లో లార్వాను గుర్తించి క్రిమి సంహారక మందులు, ఆయిల్ పిచికారీ చేయించారు. అధికారులు, మలేరియా సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అధ్యయన కేంద్రం సందర్శన

పరిశీలిస్తున్న ప్రొ.విజయభాస్కరరావు, చిత్రంలో ఓఎస్‌డీ జోషి, అజంతకుమార్ తదితరులు

మాచవరం, న్యూస్‌టుడే: స్థానిక ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలోని డాక్టర్ అంబేడ్కర్ ఓపెన్ వర్సిటీ(డాక్టర్ బీఆర్ఏవోయూ) ప్రాంతీయ అధ్యయన కేంద్రాన్ని శుక్రవారం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్, వర్సిటీ ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.ఎస్.విజయభాస్కరరావు సందర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన నేపథ్యంలో గత ఏడాది వర్సిటీలో రాష్ట్ర అభ్యర్థులకు ప్రవేశాలు నిలిపి వేసింది. దీంతో రాష్ట్రంలో డాక్టర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం తగు చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా విశ్వవిద్యాలయ కేంద్రాన్ని తాత్కాలికంగా ప్రాంతీయ అధ్యయన కేంద్రంలో కొనసాగించేందుకు తగు సాధ్యాసాధ్యాలను ఆయన పరిశీలించారు. ఆయనతో పాటు వర్సిటీ ఓఎస్‌డీ డాక్టర్ వెలగా జోషి, అధ్యయన కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ ఎం.అజంతకుమార్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

నెల రోజులుగా సమ్మె చేస్తున్నా పట్టించుకోరేం?

నిరసన తెలుపుతున్న సీఐటీయూ, కేవీపీఎస్, ఐద్వా నాయకులు, కార్మికులు

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: డాక్టర్ అంబేడ్కర్ స్మృతివనంలో పని చేసే ఒప్పంద కార్మికులకు బకాయిపడ్డ 9 నెలల జీతాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ, కేవీపీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కార్మికులకు మద్దతుగా శుక్రవారం స్మృతివనం వద్ద ధర్నా చేశారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు మాట్లాడుతూ గత నెల రోజుల నుంచి కార్మికులు సమ్మె చేస్తుంటే అధికారులు పట్టించుకోకుండా కార్మికులతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు సీఐటీయూ, కేవీపీఎస్, ఐద్వా అండగా ఉంటాయని జీతాలు ఇవ్వకపోతే రాబోయే రోజుల్లో స్మృతివనాన్ని బంద్ చేస్తామని హెచ్చరించారు. ఆంధ్ర మాల్యాద్రి, కాజ సరోజ, క్రాంతికుమార్, ఎం.బాబూరావు, వై.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ◆ ఉదయం అంబేడ్కర్ స్మృతివనం సమావేశ మందిరంలో అధికారుల సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. దీనికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్, కలెక్టర్ లక్ష్మీశ, సాంస్కృతిక శాఖ సంచాలకులు మల్లికార్జునరావు తదితరులు హాజరు కావాల్సి ఉంది. ఈ సమావేశాన్ని కార్మికులు, సీఐటీయూ, కేవీపీఎస్ నాయకులు అడ్డుకున్నారు. దీంతో వారు సమావేశాన్ని కలెక్టరేట్‌కు మార్చుకున్నారు. గురువారం రాత్రి మున్సిపల్ కార్మికులతో స్మృతివనం పరిసరాలను శుభ్రం చేయించేందుకు అధికారులు ప్రయత్నించగా వారి ప్రయత్నాన్ని కూడా స్మృతివనంలో పనిచేసే కార్మికులు అడ్డుకున్నారు.

ఉద్యోగాలిస్తే రాజధానికి తొలి జీతం విరాళం

మంత్రి అచ్చెన్నాయుడికి వినతి పత్రం అందజేస్తున్న డీఎస్సీ-98 క్వాలిఫైడ్ సంఘ నాయకులు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: డీఎస్సీ-98 క్వాలిఫైడ్ మిగులు అభ్యర్థులు 1,390 మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వాలని ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎ.వరప్రసాద్ యాదవ్, ఆ డీఎస్సీ అభ్యర్థుల రాష్ట్ర సంఘం అధ్యక్షుడు ఇ.శ్రీనివాస్‌లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వారు విజయవాడలోని విడిది కార్యాలయాల్లో ఉన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌లను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. వరప్రసాద్, శ్రీనివాస్‌లు మాట్లాడుతూ మిగులు అభ్యర్థులందరికీ ఉద్యోగాలివ్వాలని, ఈ క్రమంలో తొలి జీతాన్ని అమరావతి రాజధానికి విరాళంగా ఇవ్వడానికి ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయకుండా అన్యాయం చేసినట్టు మంత్రుల దృష్టికి తెచ్చారు. రిజర్వేషన్ రూల్‌తో పాటు, ఓపెన్ కేటగిరీలో మహిళలకూ న్యాయం చేయాలని విన్నవించారు. సీఎం చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్‌లు మానవతా దృక్పథంతో ఆలోచించి విధాన నిర్ణయం తీసుకోవాలని కోరారు. మంత్రులిద్దరూ సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ఓబీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.గోపీకృష్ణ, డీఎస్సీ అభ్యర్థులు సంజీవ్ కుమార్, రాజశేఖర్, శ్రీనివాసరావు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

వాకింగ్ ట్రాక్‌పై రాళ్ల తొలగింపునకు వినతి

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: అజిత్‌సింగ్‌నగర్ మాకినేని భసవపున్నయ్య స్టేడియంలోని వాకింగ్ ట్రాక్‌పై రాళ్లు ఉండడం వల్ల పాదచారులు, క్రీడాకారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటి తొలగింపునకు చర్యలు తీసుకోవాలని శుక్రవారం అజిత్‌సింగ్‌నగర్ తెదేపా కార్యాలయంలో సీపీఐ నగర కార్యదర్శి వర్గ సభ్యుడు కేవీ భాస్కరరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే.. రాళ్లను తొలగించాలంటూ అధికారులను ఆదేశించారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎం.గురునాథం, కంది ఆదినారాయణ, సీహెచ్ గురవయ్య పాల్గొన్నారు.

'తుపానుపై మాట్లాడే హక్కు జగన్‌కు లేదు'

గొల్లపూడి, న్యూస్‌టుడే: తుపానుపై మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. గొల్లపూడిలోని కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ..జగన్ అసత్య ప్రచారాల విష సంస్కృతిని మానుకోవాలన్నారు. విపత్తుల సమయంలో ప్రజల పట్ల బాధ్యత లేకుండా మాట్లాడడం తగదన్నారు. ప్రజల కోసం నిరంతర పర్యవేక్షణలో చంద్రబాబు, లోకేశ్ ఉన్నారని, అధికారులను ముందుండి నడిపించారన్నారు. ప్రభుత్వం చేపట్టిన సమర్థవంతమైన చర్యలను పొరుగు రాష్ట్రాల నాయకులు అభినందిస్తున్నారని వెల్లడించారు. ప్రతి రైతుకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. జగన్ పాలనలో ఐదేళ్లపాటు ప్రజలు, రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని వెల్లడించారు.

'ప్రభుత్వంపై విషం చిమ్మడం దారుణం'

గాంధీనగర్, న్యూస్‌టుడే: మొంథా తుపాను విపత్తుల సమయంలో జగన్ చేస్తున్న విమర్శలు అర్థరహితమని తెదేపా రాష్ట్ర కార్యదర్శి గన్నె వెంకటనారాయణప్రసాద్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగు రోజులుగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలంతా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ఎంతో శ్రమించారని గుర్తు చేశారు. జగన్ బెంగళూరులోని తన ప్యాలెస్ నుంచి ప్రభుత్వంపై విషం చిమ్మడం సరికాదన్నారు.

చర్చిని ఆక్రమించుకున్న కుమారుడిపై కేసు

మధురానగర్, న్యూస్‌టుడే: వృద్ధుడైన తండ్రి నిర్వహణలో ఉన్న చర్చిని ఆక్రమించుకున్న కుమారుడిపై అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. పైపుల రోడ్డుకు చెందిన నత్తా ఇశ్రాయిల్‌రాజు(80)కు పైపుల రోడ్డులో ప్రార్థనా మందిరం ఉంది. దాని నిర్వహణ బాధ్యతలను ఆయనే స్వయంగా చూసుకుంటూ ఉంటారు. అక్టోబరు 19న ఉదయం 9 గంటలకు ఇశ్రాయిల్ రాజు చిన్న కుమారుడు నత్తా చిన్నా.. ఆ మందిరాన్ని స్వాధీనం చేసుకుని తండ్రిని బయటకు పంపేశారు. దీనిపై ఇశ్రాయిల్ రాజు ఫిర్యాదు మేరకు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

యువకుడిపై దాడి

మధురానగర్, న్యూస్‌టుడే: తమ్ముడితో తిరగవద్దని సూచించిన ప్రశాంత్(25) అనే యువకుడిపై తమ్ముడి స్నేహితుడు దాడి చేసి గాయపరిచినట్లు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. న్యూఆర్ఆర్‌పేటకు చెందిన ప్రశాంత్ పెయింటింగ్ పనులు చేస్తుంటాడు. ఇతని తమ్ముడు సురేష్ పనులు చేయకుండా స్నేహితులతో కలిసి తిరుగుతుంటాడు. బుధవారం అర్ధరాత్రి దాటిన తరువాత న్యూరాజరాజేశ్వరీపేట కుమార్ టీస్టాల్ కూడలిలో సురేష్ తన స్నేహితుడు బుజ్జి అలియాస్ ప్రకాశ్‌రాజ్ మరికొందరితో కనిపించడంతో అతనిని మందలించారు. బుజ్జి జోక్యం చేసుకుని దుర్భాషలాడుతూ చంపుతానని బెదిరించాడు. కిందపడేసి కాళ్లతో తన్నాడు. ఖాళీ బీర్ సీసాతో ముఖంపై దాడి చేశాడు. దీనిపై ప్రశాంత్ అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

పటేల్, ఇందిరాగాంధీ సేవలు ఎనలేనివి

సమైక్యతా దినోత్సవంలో పోలీస్ అధికారులు, సిబ్బంది

సీపీ కార్యాలయంలో డీసీపీ సరిత

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి, ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా నగరంలో పలుచోట్ల వారికి ఘనంగా నివాళులర్పించారు. విజయవాడ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో అడ్మిన్ డీసీపీ కేజీవీ సరిత పాల్గొని పటేల్ చిత్రపటానికి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దేశ సమైక్యతకు, సమగ్రతకు పటేల్ చేసిన కృషిని వివరించారు. ❖ మహాత్మాగాంధీ రోడ్డులోని రామ్మోహన గ్రంథాలయంలో కమిటీ అధ్యక్షుడు చింతలపూడి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పటేల్‌కు నివాళులర్పించారు.

❖ ఆంధ్రరత్న భవన్‌లో పటేల్, ఇందిరాగాంధీలకు ఘనంగా నివాళులర్పించారు.

విజయవాడ నేరవార్తలు: ఎన్టీఆర్ జిల్లా పోలీసులు జాతీయ సమైక్యతా దినోత్సవం నిర్వహించారు. డీసీపీ ఎస్‌వీడీ ప్రసాద్, ఏఆర్ ఏడీసీపీ కె.కోటేశ్వరరావు సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ గ్రౌండ్స్‌లో పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వ్యాస్ కాంప్లెక్సు నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు సమైక్యతా పరుగు నిర్వహించారు. ఏఆర్ గ్రౌండ్స్‌లో దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడతామంటూ ప్రతిజ్ఞ చేశారు.

మాచవరం : స్థానిక ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతిశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ ఎల్‌హెచ్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్(మైలవరం) ఇళ్లా రవి, స్థానిక కళాశాల ప్రిన్సిపల్ కె.భాగ్యలక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు.

రామ్మోహన్ గ్రంథాలయంలో కమిటీ సభ్యుల నివాళి

ఆంధ్రరత్న భవన్‌లో కాంగ్రెస్ నాయకులు

వైద్య శిబిరానికి స్పందన

మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమా

పాయకాపురం, న్యూస్‌టుడే: నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో శుక్రవారం పాయకాపురం రాధానగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్థానిక ప్రజలకు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. వివిధ రక్తపరీక్షలు, బీపీ, షుగర్, దంత, గుండె తదితర సమస్యలున్న వారికి పరీక్షలు నిర్వహించారు. డా.పిన్నమనేని సిద్ధార్థ వైద్యశాల వైద్యులు సేవలందించారు. సుమారు 400 మంది వైద్యసేవలను సద్వినియోగం చేసుకున్నారు. నవజీవన్ బాలభవన్ అడ్మినిస్ట్రేటర్ ఎస్.మర్రెడ్డి, కార్పొరేటర్ మోదుగుల తిరుపతమ్మ, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ జె.సంధ్యామాధురి, స్థానిక తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్సైకి ఆత్మీయ వీడ్కోలు

రమణ దంపతులను సన్మానిస్తున్న అడ్మిన్ డీసీపీ సరిత

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలం ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన ఆర్ఎస్సై ఎంవీవీ రమణను డీసీపీ సరిత సత్కరించారు. పోలీస్ శాఖలో ఆయన ప్రజాసేవకే సమయం, శక్తి వినియోగించారంటూ కొనియాడారు. శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఆర్ఎస్సై రమణ దంపతులను సత్కరించారు. డీసీపీ ఎస్‌వీవీ ప్రసాద్, ఏఆర్‌ఏడీసీపీ కె.కోటేశ్వరరావు, పోలీసు అధికారుల సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఎం.సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలి

కార్యక్రమంలో నజర్, సాయి, కోటేశ్వరరావు, వలరాజు తదితరులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: విద్యారంగ సమస్యలు, పేదలకు విద్యను దూరం చేసే విధానాలపై ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి.వలరాజు, బి.నజర్‌జీ పిలుపునిచ్చారు. విద్యార్థుల సమస్యలు, కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా శుక్రవారం ధర్నాచౌక్‌లో నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడారు. కేంద్రంలో భాజపా ప్రభుత్వం విశ్వవిద్యాలయాలను కషాయీకరణ చేయడంతో పాటు ప్రైవేటు విశ్వవిద్యాలయాలను ప్రోత్సహిస్తోందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లిస్తామని చెప్పి కూటమి ప్రభుత్వం మాట తప్పడం సరికాదన్నారు. సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం వల్ల పేద, మధ్య తరగతి ప్రజలకు ఉచిత వైద్యం దూరం అవుతుందన్నారు. సమాఖ్య నాయకులు ఫణీంద్ర, నాగభూషణం, స్వామి, కార్తీక్, రంజిత్, జగదీష్, షణ్ముఖప్రియ, ప్రమోద తదితరులు పాల్గొన్నారు.

2న 'ఘంటసాల ది గ్రేట్ బయోపిక్' ప్రదర్శన

ఆహ్వాన పత్రిక ఆవిష్కరిస్తున్న వెంకటేశ్వరరెడ్డి, చిట్టిబాబు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: అమర గాయకుడు పద్మశ్రీ ఘంటసాల జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన 'ఘంటసాల ది గ్రేట్ బయోపిక్' చిత్రం నవంబర్ 2న విజయవాడ బెంజ్‌సర్కిల్ ట్రెండ్‌సెట్ మాల్‌లోని మల్టీప్లెక్సులో ఒక షో ప్రదర్శించనున్నారు. శుక్రవారం కౌతా పూర్ణానంద కళావేదికలో ఆహ్వాన సంఘం అధ్యక్షుడు కోట వెంకటేశ్వరరెడ్డి, తెలుగు కళావాహిని అధ్యక్షుడు చింతకాయల చిట్టిబాబు సంయుక్త ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రిక ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలందరూ ఈ చిత్రాన్ని వీక్షించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దర్శక, నిర్మాత సీహెచ్ రామారావు రూపొందించిన ఈ చిత్రం తెలుగు సినీ చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందన్నారు. బి.ఆంజనేయరాజు, మధుసూదన్‌రావు, పెండ్యాల శ్రీనివాసరావు, వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలు కనిపించడం లేదని ఫిర్యాదు

మధురానగర్: బంధువులను చూసేందుకు కాకినాడ నుంచి వచ్చిన ఏలూరు అప్పలరాజు(65) అనే వృద్ధురాలు కనిపించడం లేదంటూ అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. దేవీనగర్‌కు చెందిన అనిత తన ఇంట్లో పని చేస్తుండగా కిందపడి గాయపడ్డారు. ఆమెను చూసేందుకు ఏలూరు నుంచి లక్ష్మీ అనే బంధువు తన తల్లి అప్పలరాజుతో కలిసి వచ్చారు. అప్పలరాజుకు మతిస్థిమితం సరిగా ఉండదు. గురువారం సాయంత్రం 4.30 గంటల సమయంలో అప్పలరాజు ఇంట్లో నుంచి బయటకు వచ్చారు. ఆ తరువాత ఎక్కడా కనిపించకపోవడంతో గురువారం అర్ధరాత్రి అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ధర వరలు



వంకాయలు 46/50, టమాటా-30, బెండ-44, పచ్చిమిర్చి-26, కాకర-36, బీర-40/44, కాలీఫ్లవర్-25/20, క్యాబేజి-30, క్యారెట్-50/70 దొండ-34, బంగాళదుంప-30, ఉల్లిపాయలు-24, గోరుచిక్కుళ్లు-42, దోస-24, సొర-25/30, పొట్ల-20/25, అరటికాయ-7/6, చామదుంప-28, అల్లం-80, మునగ-10/8, ఆకుకూరలు(కట్ట)-4/10, కంద-46, బీట్ రూట్-50, కీరదోస-40, బీన్స్-80/90, క్యాప్సికమ్-78, చింతకాయలు-70, నిమ్మ(డజను)-26/30, కొత్తిమీర-13/26, పుదీనా-5/15, ముల్లంగి-10, పచ్చిమామిడి-13/15(నిన్నటివి). నగరంలోని రైతుబజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి.

- ఎన్టీఆర్ కలెక్టరేట్, విజయవాడ

ప్రధాన మంత్రి సూర్యఘర్‌పై అవగాహన

కరపత్రం చూపుతున్న సిద్ధార్థ, మహిళా నాయకులు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజనలో ఇంటింటికీ వెలుగులు నింపడంతో పాటు కరెంటు చార్జీలు తగ్గించుకోవచ్చని తెదేపా నాయకుడు బొండా సిద్ధార్థ అన్నారు. ఎమ్మెల్యే బొండా ఉమా ఆదేశాల మేరకు నియోజకవర్గ తెలుగు మహిళా కమిటీ మహిళా నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం అజిత్‌సింగ్‌నగర్ తెదేపా కార్యాలయంలో ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజనపై అవగాహన కల్పించారు. సిద్ధార్థ మాట్లాడుతూ ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా 100కు పైగా సోలార్ కనెక్షన్లు అమర్చడం అభినందనీయమని తెలిపారు. మధ్య నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయశ్రీ, మాజీ కార్పొరేటర్లు పిరియా జగదాంబ, శ్రావణిరామారావు, పైడి తులసి, ఎస్.కె.పర్వీన్, లబ్బా దుర్గ తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

మధురానగర్, న్యూస్‌టుడే: మధురానగర్‌కు చెందిన వివాహిత గత నెల 30 మధ్యాహ్నం నుంచి కనిపించడం లేదంటూ భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు గవర్నర్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. అక్టోబరు 14న ఇంట్లో నుంచి ఆమె ఒకసారి వెళ్లిపోగా పోలీసులు వెతికి అప్పగించారు. మళ్లీ 30వ తేదీ నుంచి కనిపించడం లేదు.

11న వైకాపా 'కోటి సంతకాల సేకరణ'

అజిత్‌సింగ్‌నగర్: వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నవంబర్ 11న ప్రదర్శన నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. శుక్రవారం వాంబే కాలనీలోని 'సీ' బ్లాక్ వద్ద వైకాపా నాయకుల ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైకాపా ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ నియోజకవర్గంలో ముమ్మరంగా సాగుతుందన్నారు.

మహారాజశ్రీ 14వ అదనపు జిల్లా జడ్జి, విజయవాడ వారి కోర్టులో

జి.డబ్ల్యు.ఒ.పి.నెం. 74/2025

బిట్వీన్:

పుల్లగోరు ప్రదీప్‌పాల్, తండ్రి (లేటు) ప్రభాకర్‌రావు, నివాసం: డోర్ నెం. 30-6-31, లిక్కి పుల్లయ్యవీధి, దుర్గా అగ్రహారం, విజయవాడ-2. **... పిటీషనర్**

మరియు

లేరు (నిల్) **... రెస్పాండెంట్**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు గల జి.డబ్ల్యు.ఒ.పి.నెం. 74/2025లో మైనర్ పుల్లగోరు ప్రద్యుమ్న ప్రభాకర్‌కు తండ్రి గారు అయిన (లేటు) పుల్లగోరు ప్రభాకర్‌రావు గారి ఫ్యామిలీ పెన్షన్ తీసుకోవటానికి సోదరుడు అయినటువంటి పుల్లగోరు ప్రదీప్‌పాల్‌కు గార్డియన్ షిప్ సర్టిఫికెట్ కొరకు కోర్టువారి అనుమతి పొందుటకు పిటిషన్ దాఖలు చేసియున్నారు. పైన ఉదహరించిన జి.డబ్ల్యు.ఒ.పి. 74/2025, ది. 17-11-2025న వాయిదా అయియున్నది. ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు ఉన్న యెడల స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని, కోర్టునందు హాజరు అయి ఏవిధమైన అభ్యంతరములు వున్న యెడల ది. 17-11-2025వ తేదీ ఉదయం 10.30 గం.లకు పై కోర్టు వారి ఎదుట తెలియజేయవలెను. లేనియెడల పిటీషనర్ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

బి. జవహర్‌లాల్ డేవిడ్

పిటీషనర్ తరపు న్యాయవాది

డోర్ నెం. 30-6-30, లిక్కిపుల్లయ్యవీధి, దుర్గాఅగ్రహారం, విజయవాడ-520 002, సెల్ నెం. 98498 03452

కార్తిక మాసం శివకేశవులిద్దరికీ ప్రీతికరమైంది. ఈ మాసంలో దీపారాధనకు విశేష ప్రాధాన్యముంది. ఇంతటి పవిత్రమైన నెలలో దీపారాధన చేస్తే తెలియక చేసిన పాపాలు కూడా నశిస్తాయని శాస్త్ర వచనం. అపార పుణ్య సముపార్జనకు ఇదొక మార్గమని భక్తుల విశ్వాసం. ఏజెన్సీ ముఖద్వారమైన నర్సీపట్నం - కృష్ణదేవిపేట రోడ్డులోని బాలికల జూనియర్ కళాశాల మైదానంలో నేటి (నవంబరు ఒకటి) సాయంత్రం 5 గంటలకు 'ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ, ఈటీవీ లైఫ్ ఆధ్యాత్మిక ఛానళ్ల ఆధ్వర్యంలో కార్తిక దీపోత్సవం జరగనుంది. శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆతిథ్యంలో శివ్ ఫౌండేషన్ సహకారంతో జరుగుతున్న ఈ కార్తిక దీపోత్సవంలో ఆధ్యాత్మిక, జోతిష్యవేత్త నిట్టల ఫణిభాస్కర్ ప్రవచనం ఉంటుంది. ఈ కార్యక్రమంలో మహిళలకు మాత్రమే దీపారాధనకు అవకాశం ఉంది. ఎంట్రీ పాస్‌లు పంపిణీ నేటి ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతుంది. ముందుగా వచ్చి పాసులను తీసుకోగలరు. ప్రవేశం, పూజా సామగ్రి ఉచితం.

– న్యూస్‌టుడే, నర్సీపట్నం అర్బన్

ఈటీవీ ఆంధ్ర ప్రదేశ్ | ఈటీవీ తెలంగాణ | ఈటీవీ Life

ఈ ఛానళ్లలో ప్రత్యక్ష ప్రసారం సాయంత్రం ఆరు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు

ఎలక్ట్రీషియన్లకు జర్మనీలో ఉద్యోగాలు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఎలక్ట్రికల్ ట్రేడ్‌లో ఐటీఐ / మూడేళ్ల డిప్లొమా పూర్తి చేసి రెండేళ్ల అనుభవమున్న వారికి జర్మనీలో ఉద్యోగ అవకాశాలున్నాయని నైపుణాభివృద్ధి కేంద్రం సమన్వయకర్త శ్రీనివాస్ తెలిపారు. నర్సీపట్నం ప్రభుత్వ ఐటీఐలో ఎలక్ట్రికల్ ట్రేడ్‌లో ఉన్నవారికి, చదువు పూర్తయి నిరుద్యోగులుగా ఉన్న వారికి శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపికైన వారికి నెలకు రూ.2.6 లక్షల నుంచి రూ.2.7 లక్షల వరకు వేతనం ఉంటుందన్నారు. రెండేళ్లపాటు ఉద్యోగంలో కొనసాగుతారన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 90107 93492 నంబరులో సంప్రదించవచ్చన్నారు.

పెద్దల తోడ్పాటుతో బాలలు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన నగరంలో శుక్రవారం జరిగింది. చిన్నారుల సృజనాత్మకతను పలువురు ప్రశంసించారు. ప్రముఖ యాంకర్ సుమ తిలకించారు.

ఉత్సాహంగా జిల్లా స్థాయి ఆర్చరీ పోటీలు

పరవాడ, న్యూస్‌టుడే : పరవాడ మండలం పి.భోనంగి సంస్కృతి గ్లోబల్ స్కూల్ మైదానంలో శుక్రవారం విశాఖ ఉమ్మడి జిల్లా ఆర్చరీ సంఘం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సబ్ జూనియర్ ఆర్చరీ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. సంఘం ప్రధాన కార్యదర్శి కె.నిశాంత్ మాట్లాడుతూ.. నేటి విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అనంతరం బాలబాలికలు వేర్వేరు విభాగాల్లో పోటీ పడ్డారు. ప్రతిభ చూపిన వారిని త్వరలో విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామని నిర్వాహకులు తెలిపారు. బాలికల విభాగంలో కె.సాయి మనస్వి, పి.హర్షిత, ఎన్.మోక్షిత, తాస్వి, కీర్తిమోదప్రియ, వి.కీర్తిక, వి.ఆద్య, బాలుర విభాగంలో కె.ఆశ్రిత్‌సాయికృష్ణ, డి.గౌతమ్, వి.లలిత్‌సాయి, పూర్వరాథోడ్, ప్రసాద్‌నాయుడు, మోహిత్‌సాయి, ఎం.మనోజ్‌కుమార్, సంతోష్ సత్తా చాటారు.

ముంచుకొస్తేనే.. గుర్తొస్తుందా?

శారదా నది పొడవునా కబ్జాలు

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

అనకాపల్లి పట్టణానికి సమీపంలోని దొంగ గెడ్డ ఇది. శారద నదిలో కలుస్తుంది. ఈ గెడ్డకు ఇరువైపులా గట్లు వైకాపా ప్రభుత్వ హయాంలో కబ్జాకు గురయ్యాయి. ఇళ్లు, దుకాణాలు ఏర్పాటయ్యాయి. మిగిలిన జాగాను ఆక్రమించేందుకు గట్టును చదును చేస్తున్నారు.

నదులు, గెడ్డలు అన్యాక్రాంతమవుతున్నాయి. వరదొస్తే సమీపంలోని గ్రామాలు, లోతట్టు ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడే అధికారులకు సహజ వనరులు గుర్తుకొస్తున్నాయి. జిల్లాలోని ప్రధాన జలాశయాల నుంచి గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తే.. శారదా నది ద్వారానే సముద్రంలో కలుస్తుంది. నది పొడవునా ఆక్రమణలతో గట్లు బలహీనంగా మారి తరచూ గండ్లు పడుతున్నాయి. నదిలో కలిసే ప్రధాన గెడ్డలు, వాగులనూ అక్రమార్కులు వదలడం లేదు. గట్లను తవ్వేస్తున్నారు.

★ అనకాపల్లి పట్టణానికి కూతవేటు దూరంలో ఉండటం, ఇక్కడి స్థలాలకు మార్కెట్ విలువ రూ.కోట్లలో ఉండటంతో అక్రమార్కులు నది ఒడ్డును కొల్లగొడుతున్నారు. మునగపాక మండలం గణపర్తి, పెదయాదగిరిపాలెం పరిధిలో నదిలోనే సరుగుడు తోటలు సాగవుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారు. గత ప్రభుత్వంలో వైకాపాకు చెందిన ఓ నాయకుడు పప్పు, బెల్లంలా నది ఒడ్డును పంచేశారు.

★ కొత్తూరు పంచాయతీలోని ముత్రాసు కాలనీ, సత్యనారాయణపురం, తుంపాల, వెంకుపాలెం, తగరంపూడిలో నది ఒడ్డును తొలిచేశారు. ముత్రాసు కాలనీలో పాఠశాలను ఆనుకుని ప్రైవేటు లేఅవుట్‌కు రోడ్డు వేశారు. దేవీనగరం, ఇస్లాంపేట, మూలపేట పరిధిలో నది ఒడ్డు, తుంపాల, వెంకుపాలెం, సీతానగరం, తగరంపూడిలో గట్లు ఆక్రమణకు గురయ్యాయి.

★ పరశురాముపేట, నర్సింగరావుపేట, బర్మా కాలనీ, విజయరామరాజుపేట, గాంధీనగరం, గుండాలవీధి ప్రాంతాల్లో లెక్కకు మించి ఆక్రమణలున్నాయి. పదేళ్ల కిందట శారదా నది గట్ల వెంబడి ఆక్రమణలను తొలగించి బలోపేతం చేయాలన్న ప్రతిపాదనలు చేసినా.. ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ప్రజాప్రతినిధులు, కలెక్టర్ దృష్టిసారించి ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరముంది.

తుపాను బాధితులందరికీ పరిహారం: మంత్రి

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: మొంథా తుపాను బాధితులందరికీ పరిహారం అందిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హోంమంత్రి అనిత చెప్పారు. బంగారమ్మపాలెంలో తుపాను ప్రభావిత ప్రాంతాలను శుక్రవారం పరిశీలించారు. మత్స్యకార కుటుంబాలకు 50 కేజీల బియ్యం, నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. ప్రధాన రహదారిపై బురద నీరు ఉండిపోవడంతో రోజుల తరబడి ఇబ్బందులు పడుతున్నామని, రోడ్డు నిర్మించాలని మహిళలు కోరారు. మురుగు తొలగింపు, రోడ్డు, డ్రెయిన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ అధికారులను మంత్రి ఆదేశించారు. బొంది మహేశ్వరి ఇల్లు రెండు నెలల కిందట దగ్ధమవగా పరిహారం అందలేదని, పెద పాలెం రామ్మ పూరిల్లు తుపానుకు కూలిపోయిందని మంత్రి దృష్టికి తెచ్చారు. వార్డుకు ఆర్థిక సాయం అందజేశారు. ఇళ్లను పరిశీలించి పరిహారం అందజేయాలని రెవెన్యూ అధికారులను సూచించారు. ఎన్ఏఓబీ గోడ వల్ల భారీ వర్షాలకు మైదానంలో నిల్వ నీరు బయటకు వెళ్లకుండా నిలిచిపోతోందని స్థానిక నేతలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్, ఎన్ఏఓబీ పీడీతో మాట్లాడి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. మత్స్యకార మహిళలు చేపలు ఎండబెట్టేందుకు సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేస్తామని, ఎండిన చేపలకు ప్రభుత్వమే మార్కెటింగ్ చేస్తుందన్నారు. రేవుపోలవరం - బంగారమ్మపాలెం రోడ్డు నిర్మాణానికి రూ.2.3 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. మత్స్యకార గ్రామాల్లో మిగతా సామాజిక వర్గాలకు చెందిన వారికి తుపాను సాయం అందజేస్తున్నారు. కాపుల వాతాడకు చెందిన దమ్ము శివ చెట్టుపై నుంచి పడి ఇటీవల మంచానికి పరిమితం కాగా.. ఆయనకు ఆర్థికసాయం అందించారు. 24 గంటల్లో వీల్‌ఛైర్ అందజేస్తానని హామీ ఇచ్చారు. డీఆర్‌డీఏ పీడీ శచీదేవి, తహసీల్దార్ రమేష్‌బాబు, ఎంపీడీవో మీనాకుమారి, డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ, సర్పంచి శ్రీను, కూటమి నాయకులు వినోద్‌రాజు, వెంకటేష్, అబద్ధం, నరసింహమూర్తి, సంజీవరావు పాల్గొన్నారు.

బంగారమ్మపాలెంలో దెబ్బతిన్న పూరింటిని పరిశీలిస్తున్న హోంమంత్రి అనిత

ముంపులో పొలాలు.. ఆందోళన వద్దు

కొద్దిపాటి జాగ్రత్తలతో నష్ట నివారణ

అనకాపల్లి, న్యూస్‌టుడే

మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు జిల్లా వ్యాప్తంగా పంట పొలాలు ముంపునకు గురయ్యాయి. ఖరీఫ్‌లో 1,54,905 ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతున్నాయి. వీటిలో 1,41,870 ఎకరాల్లో వరి వేయగా, 8,430 ఎకరాల్లో చెరకు పండిస్తున్నారు. వ్యవసాయ అధికారుల ప్రాథమిక అంచనా ప్రకారం వర్షాలకు 3,452 ఎకరాల్లో వరి, 160 ఎకరాల్లో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. ఎగువ నుంచి వరద పోటెత్తడంతో శారదా నది పరవళ్లు తొక్కుతోంది. దిగువ ప్రాంతాల్లోని పొలాలు ముంచెత్తడంతో పంట నష్టం మరింత పెరిగే ఆస్కారముందని అధికారులు అంచనా.

అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు ఏడు బృందాలుగా ఏర్పడి మూడు రోజులుగా పర్యటిస్తున్నారు. ముంపు ప్రాంతాల్లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పరిశోధన కేంద్రం ఏడీఆర్ డాక్టర్ సీహెచ్ ముకుంద రావు సూచిస్తున్నారు.

★ అరటి తోటల్లో గెలలున్న చెట్టు పడిపోతే వాటిని కోసి మార్కెట్ చేసుకోవాలి. ఏడు నెలల వయసున్న తోటలు విరిగిపోతే పిలకలు ఉంచి మిగిలినవి తొలగించాలి. ప్రతి పిలకకు 25 రోజులకు ఒకసారి వంద గ్రాముల యూరియా, 80 గ్రాముల ఎంవోపీ వేయాలి. ★ మిరపకు కొమ్మ ఎండు తెగులు ఆశించే ఆస్కారముంది. నివారణకు ఆక్సీక్లోరైడ్ 30 గ్రాములు, స్ట్రెప్టోసైక్లిన్ ఒక గ్రాము పది లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

★ వరి పిలక, పూత, పాలు పోసుకునే, కోత దశల్లో ఉంది. పంట పడిపోతే పనలు నిలగట్టాలి. మడుల్లో నీటిని తొలగించాలి. శ్రీకాకుళం సన్నాలు రకం పూత దశలో ఉంటే వర్షాలు తగ్గి ఎండ ఎక్కువగా ఉంటే ఎండాకు, మానిపండు, మాగుడు తెగులు, ఆకుముడత, దోమపోటు పెరిగే ఆస్కారముంది.

★ నీరు నిలిచిన తోటలకు తెల్లదోమ సోకే ప్రమాదముంది. నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రాములు / డైమిథోయేట్ 1.7 మి.లీ. మందు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. పక్వానికి వచ్చిన తోటలు పడిపోతే వీలైనంత త్వరగా బెల్లం తయారీ చేసుకోవాలి. ఎంటీయూ 1061, 1318, 1262, బీపీటీ 5204 రకాలు పూత దశలో ఉంటే మానిపండు, మాగుడు తెగులు సోకవచ్చు. స్వర్ణ, ఆర్‌జీఎల్ 15048 రకాలు పాలు పోసుకునే దశలో ఉన్నాయి. ఈ పంట ఎక్కువగా పడిపోయింది. తెగుళ్లు సోకకుండా ఎకరాకు 200 మి.లీ. ప్రొపికొనాజోల్ ద్రావణం పిచికారీ చేయాలి. నిల్వ నీటిని బయటకు పంపి ఎకరాకు 20 కేజీల యూరియా, 10 కేజీల పొటాష్ వేయాలి. గింజలు మొలకెత్తకుండా వంద శాతం ఉప్పు ద్రావణం పిచికారీ చేయాలి.

★ చెరకు తోటల్లో చేరిన నీటిని వీలైనంత వరకు తొలగించాలి. పడిపోయిన తోటలను నిలబెట్టాలి. ముదిరిన తోటలు త్వరగా కోలుకోవడానికి నీటిని తీసిన వెంటనే ఎకరాకు 25 కేజీల యూరియా, 25 కేజీల పొటాష్ వేసుకోవాలి. మొవ్వు కుళ్లు ఆశించే ఆస్కారం ఉంది. నివారణకు కార్బండిజమ్ ఒక గ్రాము / మ్యాంకోజెబ్ మూడు గ్రాములు లీటరు నీటిలో కలిపి జల్లాలి.

శారదా ప్రవాహానికి ప్రహరీనే అడ్డు!

నావికా స్థావరం ప్రాజెక్టుతో ముంపు సమస్య

రాంబిల్లి, న్యూస్‌టుడే

ఎస్.రాయవరం, రాంబిల్లి మండలాల పరిధిలో నిర్మాణంలోనున్న ప్రత్యామ్నాయ నావికా స్థావరం ప్రాజెక్టు మేజర్ శారదా నది పరివాహక గ్రామాలకు ముప్పుగా తయారైందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులో కలిసిపోయిన మేజర్ శారదా నదిపై రక్షణ శాఖ వంతెనలు నిర్మించిందని, వరద సముద్రంలోకి వెళ్లే క్రమంలో ఆటంకాలు ఎదురై గట్టుకు పడిందన్న వాదనలున్నాయి. ప్రాజెక్టు చుట్టూ 22 కి.మీ. దూరం సుమారు రూ.400 కోట్లతో ప్రహరీ నిర్మించారు. ఈ ప్రహరీ మేజర్, మైనర్ శారదా నదులకు అనుసంధానంగా ఉన్న పంట కాలువలను కలుపుతూ నిర్మితమైంది. కాలువలపై ప్రహరీ నిర్మాణంలో భాగంగా తూములు ఏర్పాటు చేశారు. పొలాల్లో వర్షపు నీరు, నదుల్లో వరద సముద్రంలోకి వెళ్లే దారులు ఇరుకుగా మారి గ్రామాలను ముంచెత్తుతోందని చెబుతున్నారు. ప్రహరీ నిర్మాణం వల్ల ఎదురయ్యే ఇబ్బందులను పట్టించుకోకపోవడం వల్లే ఇప్పుడీ పరిస్థితులు నెలకొన్నాయని కుమ్మరాపల్లి మాజీ సర్పంచి తేటకల సత్యనారాయణ పేర్కొన్నారు. జలవనరుల శాఖ అధికారులు నావికా స్థావరం ప్రహరీని పరిశీలిస్తే మరెన్నో విషయాలు వెలుగు చూస్తాయన్నారు.

నావికాస్థావరం ప్రాజెక్టు చుట్టూ నిర్మించిన ప్రహరీ

రూ.50 కోట్ల నష్టం

గండి పడటంతో రజాల అగ్రహారం పరిధిలో 240 ఎకరాల్లో రొయ్యల చెరువులు ముంపునకు గురయ్యాయి. సుమారు రూ.50 కోట్ల వరకు నష్టం వాటిల్లింది. గతంలో ఎప్పుడూ గండి పడలేదు. ప్రభుత్వమే ఆదుకోవాలి. – బద్ది ఈశ్వరరావు, వై.లోవ

గండితో తీవ్రంగా నష్టపోయాం

వై.లోవ గ్రామానికి సమీపంలో మేజర్ శారదా నదికి గండి పడింది. ఇటీవల రూ.లక్షల పెట్టుబడితో చెరువులో రొయ్యల పిల్లలు వేశాం. నదికి గండి పడటంతో వరద చెరువును ముంచెత్తింది. ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు కొట్టుకుపోయాయి. తీవ్రంగా నష్టపోయాం.

– బద్ది నారాయణరావు, మాజీ సర్పంచి

జిల్లాలో సగటు వర్షపాతం 158.2 మి.మీ.

అత్యధికం సబ్బవరం.. అత్యల్పం నాతవరం

మాకవరం సమీపంలో కల్వర్టు మీదుగా వరద ప్రవాహం

అనకాపల్లి, న్యూస్‌టుడే: తుపాను కారణంగా నాలుగు రోజులుగా జిల్లా అంతటా వర్షాలు పడ్డాయి. గత నెల 27న ఉదయం 8.30 గంటల నుంచి 31న ఉదయం 8.30 గంటల వరకు జిల్లాలో సరాసరి వర్షపాతం 158.2 మిల్లీమీటర్లుగా నమోదైనట్లు వాతావరణ విభాగం శాస్త్రవేత్తలు తెలిపారు. జిల్లాలో అత్యధిక వర్షపాతం సబ్బవరం మండలంలో నమోదు కాగా అతి తక్కువ వర్షం నాతవరంలో కురిసింది. ఏడు మండలాల్లో 200 మిల్లీమీటర్లు కంటే ఎక్కువ వర్షం పడింది. అత్యధికంగా సబ్బవరం మండలంలో 244.6 మి.మీ. నమోదు కాగా, అత్యల్పంగా నాతవరం మండలంలో 78.6 నమోదైంది. మండలాల వారీగా చోడవరంలో 229.2, మునగపాకలో 225.4, కె.కోటపాడులో 217.6, బుచ్చెయ్యపేటలో 206.4, రాంబిల్లి 204.8, పరవాడ 201.4 మి.మీ. వర్షపాతం నమోదైంది.

నేవీ ప్రాజెక్టు సందర్శన

రాంబిల్లి, ఎలమంచిలి, అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ప్రత్యామ్నాయ నావికా స్థావరం ప్రాజెక్టును హోం శాఖమంత్రి అనిత, కలెక్టర్ విజయకృష్ణన్, ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ శుక్రవారం సందర్శించారు. నావికా స్థావరం పరిధిలో శారదా నదిపై నిర్మించిన వంతెనల కారణంగానే వై.లోవ - రజాల గ్రామాల మధ్య మేజర్ శారదా నదికి గండి పడిందని ముంపు గ్రామాల రైతుల ఫిర్యాదు నేపథ్యంలో ప్రాజెక్టును పరిశీలించారు. వంతెనల వద్ద వరద ప్రవాహానికి అడ్డుగా ఉన్న వ్యర్థాలను తొలగించాలని నేవీ అధికారులకు సూచించినట్లు సమాచారం.

గండి పడిన ప్రదేశానికి వెళ్తున్న ఎమ్మెల్యే విజయ కుమార్, ఎంపీ సీఎం రమేశ్

భారీ గండితో ఆక్వాకు అధిక నష్టం

గండి పూడ్చివేత పనులు ప్రారంభం

నామరూపాల్లేకుండా పోయిన రొయ్యల చెరువులు

రాంబిల్లి, ఎలమంచిలి, అచ్యుతాపురం, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో ముంపునకు గురైన రాంబిల్లి మండలంలోని పలు గ్రామాలను ప్రజాప్రతినిధులు, అధికారులు, శుక్రవారం సందర్శించారు. ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్‌సిన్హా రాజాల నుంచి 3 కి.మీ. దూరం వరద గట్టు మీదుగా ద్విచక్ర వాహనాలపై గండి పడిన ప్రదేశానికి చేరుకున్నారు. 200 అడుగుల వరకు శారదా కుడి గట్టుకు గండిపడటంతో పూడ్చించేందుకు ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, కూలీలు ఇసుక బస్తాలను నదిలో వేశారు. ఈ పనులను కలెక్టర్, జలవనరుల శాఖ అధికారులు పర్యవేక్షించారు.

★ రాంబిల్లి మండలంలో ఆక్వాకు అధిక నష్టం వాటిల్లిందని మత్స్య అభివృద్ధి అధికారి రవితేజ చెప్పారు. మర్రిపాలెం, రాజాల అగ్రహారం పరిధిలో 350 ఎకరాల పరిధిలో ఆక్వా చెరువులు దెబ్బతిని రైతులకు నష్టం జరిగిందన్నారు. చెరువులను ఆనుకుని వేసిన విద్యుత్తు స్తంభాలు కూలిపోయాయని, నష్టపోయిన రైతుల వివరాలను ప్రభుత్వానికి నివేదించామన్నారు.

★ అందరి సమన్వయంతో తుపాను నష్టం పెద్దగా లేకుండా చేయగలిగామని ఎంపీ సీఎం రమేశ్ చెప్పారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. భారీగా పడిన గండిని పూడ్చడం కష్టంతో కూడుకున్న పనైనా త్వరితగతిన పూర్తి చేస్తామని ఎమ్మెల్యే విజయకుమార్ చెప్పారు.

పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్

14, 15 తేదీల్లో భాగస్వామ్య సదస్సు

విశాఖపట్నం, న్యూస్‌టుడే : వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాల సాధనలో భాగంగా 14, 15 తేదీల్లో ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించే భాగస్వామ్య సదస్సును విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ హరేంధిరప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్‌లో జీవీఎంసీ, రెవెన్యూ, పోలీసు అధికారులతో సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు, దేశ, విదేశాలకు చెందిన వివిధ సంస్థల ప్రతినిధులు దాదాపు 3 వేల మంది హాజరవుతారని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రముఖులకు ప్రొటోకాల్ పాటించాలని, ఎయిర్‌పోర్టు, రైల్వేస్టేషన్ల వద్ద ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలన్నారు. అతిథులకు సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలకాలన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ, డెలిగేట్స్‌కు కిట్ల అందజేత, పాసుల జారీ సజావుగా సాగాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న నగర సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సమావేశంలో జేసీ మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ తదితరులు పాల్గొన్నారు.

నిధులన్నీ వరదార్పణం

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే

పది కాలాలపాటు నిలిచేలా నిర్మాణాలు చేపట్టాల్సిన యంత్రాంగం తాత్కాలిక పనులతో నిధులు ఖర్చు చేస్తోంది. నెలలు తిరక్కుండానే మళ్లీ పనులు చేయాల్సి వస్తోంది. ఫలితంగా నిధుల వృథా మినహా పెద్దగా ప్రయోజనం ఉండటం లేదు. ఇందుకు బుచ్చెయ్యపేట మండలం విజయరామరాజుపేట సమీపంలోని కాజ్‌వే నిదర్శనం.

« భీమునిపట్నం - నర్సీపట్నం (బీఎన్) రోడ్డులో విజయరామరాజుపేట వద్ద తాచేరుపై కాజ్‌వే నిర్మాణాలు మూణ్నాళ్ల ముచ్చటగా మారుతున్నాయి. తాచేరుపై బ్రిటిష్ కాలంలో నిర్మించిన వంతెన 2023 డిసెంబరు 20న కూలిపోయింది. ఉమ్మడి విశాఖ జిల్లాలో రవాణా వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడింది. ఈ మార్గంలో రాకపోకలు నిలిచి వాహన చోదకులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మూడు వారాల తర్వాత కుప్పకూలిన వంతెన పక్కగా తాత్కాలికంగా కాజ్‌వే నిర్మించి రాకపోకలు పునరుద్ధరించారు. అప్పట్లో ఈ పనులకు రూ.10 లక్షల వరకు ఖర్చు చేశారు.

మూడుసార్లు కొట్టుకుపోయిన కాజ్‌వే

« 2024 సెప్టెంబరులో వచ్చిన వరదలకు కాజ్‌వే కొట్టుకుపోయింది. మళ్లీ రాకపోకలు నిలిచిపోవడంతో రూ.ఐదు లక్షలతో మరమ్మతు చేశారు. ఈ ఏడాది ఆగస్టు 17న కురిసిన భారీ వర్షాలకు మరోసారి కాజ్‌వే తుడిచిపెట్టుకుపోయింది. సుమారు 50 రోజులకు పైగా రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. తరచూ కాజ్‌వేలు కొట్టుకుపోతుండటంతో ఈసారి పూర్తిస్థాయిలో మరమ్మతు చేసేందుకు అధికారులు రూ.34 లక్షలతో ప్రతిపాదనలు పంపారు. ప్రభుత్వం రూ.17 లక్షలు మంజూరు చేసింది. ఈ నిధులు ఎటూ చాలకపోవడంతో తాత్కాలిక పనులతో సరిపెట్టారు. అక్టోబరు మొదటి వారంలో కాజ్‌వేను పునర్నిర్మించి రాకపోకలను పునరుద్ధరించారు.

బీఎన్ రోడ్డులో తాచేరుపై కొట్టుకుపోయిన కాజ్‌వే

« నెల రోజులు తిరక్కుండానే మొంథా తుపాను ప్రభావంతో మూడోసారి కాజ్‌వే కొట్టుకుపోయింది. ఈ మార్గంలో రాకపోకల పునరుద్ధరణకు మళ్లీ రూ.లక్షల్లో ఖర్చు చేయాల్సిన పరిస్థితి. తాత్కాలిక నిర్మాణాల పేరుతో ఇప్పటికి రూ.30 లక్షల వరకు ఖర్చు చేశారు. ఈ నిధులన్నీ గంగలో పోసినట్లయింది.

« తాచేరులో వరద తగ్గుముఖం పట్టి పనులు పూర్తి చేసేందుకు మరింత సమయం పట్టే ఆస్కారముంది. బీఎన్ రోడ్డులో రాకపోకలు సాగించే వారికి అప్పటివరకు వ్యయప్రయాసలు తప్పేలా లేవు. నెల రోజుల కిందటి వరకు ఈ మార్గంలో రాకపోకలు నిలిచిపోయి ఇబ్బందులు పడ్డారు. ఇరుకు మార్గాల్లో చుట్టూ తిరిగి వెళ్లాల్సి వచ్చేది.

« నర్సీపట్నం నుంచి చోడవరం మధ్య తిరిగే ఆర్టీసీ బస్సులను వడ్డాది దగ్గరే నిలిపివేసే వారు. ఆటోలు, కార్లు, ద్విచక్ర వాహనాలన్నీ గౌరీపట్నం రోడ్డులో తిరిగేవి. విశాఖపట్నం నుంచి పాడేరు వెళ్లే ఆర్టీసీ బస్సులు చీడికాడ, కేజేపురం రూట్లో తిప్పేవారు. ఈ మార్గాల్లో తరచూ ట్రాఫిక్ నిలిచిపోయి ఇబ్బందులు పడేవారు.

« వడ్డాది వద్ద పెద్దేరుపై నిర్మించిన కాజ్‌వే పదిలంగా ఉంది. కాంక్రీటు పునాదులపై తూములు వేసి సీసీ రోడ్డు నిర్మించారు. ఎన్నిసార్లు వరదొచ్చినా చెక్కుచెదరకుండా ఉంది. తాచేరులో పునాదులు లేకుండా నేరుగా తూములు పరిచి మట్టి రోడ్డు వేస్తుండటంతో వరద ఉద్ధృతికి కొట్టుకుపోతోంది.

« తాచేరుపై వంతెన నిర్మాణానికి రూ.20 కోట్లు ఖర్చవుతుందని అంచనా. నిధులు మంజూరై పనులు పూర్తయ్యేందుకు మూడు నుంచి నాలుగేళ్లకుపైగా సమయం పడుతుంది. అప్పటి వరకు ఇబ్బందులు లేకుండా కాజ్‌వే నిర్మాణమైనా పక్కాగా చేయాలని స్థానికులు కోరుతున్నారు.

(c) eenadu

తొలిపుస్తక మహోత్సవం ప్రారంభం

పుస్తక మహోత్సవాన్ని ప్రారంభిస్తున్న బుచ్చిరాజు, జిల్లా ఖజానా అధికారిణి సుభాషిణి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలోని ఎన్టీఆర్ క్రీడా మైదానంలో తొలి పుస్తక మహోత్సవం శుక్రవారం సాయంత్రం ప్రారంభమైంది. జిల్లా ఖజానా అధికారిణి సుభాషిణి, పట్టణానికి చెందిన కోరుకొండ బుచ్చిరాజు దీనిని ప్రారంభించారు. నవంబరు 7వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రదర్శన ఉంటుంది. లక్షకు పైగా పుస్తకాలు ప్రదర్శనలో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ధార్మిక. పోటీ పుస్తకాలు, కథలు, నవలలు. కవిత్వం, పరిశీలనాత్మక రచనలు, వామపక్ష సాహిత్యం, ఇతిహాసాలు, వేదాలు, వ్యక్తిత్వ వికాస పుస్తకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్నారు. పాఠశాల, కళాశాల విద్యార్థుల కోసం పోటీలు, సాహిత్య చర్చలు నిర్వహిస్తామన్నారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, జేవీవీ జిల్లా అధ్యక్షులు వర్మ, త్రిమూర్తులు రెడ్డి, అనకాపల్లి బుక్ పెయిర్ కన్వీనర్ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

ఈ క్రింది చిట్ గ్రూపులు మా అనకాపల్లి బ్రాంచి వద్ద లభించును

చిట్ గ్రూపు	వ్యవధి నెలల్లో	నెలవారీ వాయిదా	చిట్ విలువ
LT V	50	1,00,000	50,00,000
LT D	50	50,000	25,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
LT A	50	3,000	1,50,000
FT N	40	12,500	5,00,000

తదుపరి వివరాల కొరకు బ్రాంచి మేనేజర్ శ్రీ ఎం. సుధీర్ గారిని సంప్రదించగలరు. మొబైల్ నెం.లు 80082-46969, ల్యాండ్‌లైన్: 08924-224988

ఈనాడు–విశాఖపట్నం

విశాఖకు విశ్వ కళ!!

భాగస్వామ్య సదస్సుకు నగరం ముస్తాబు | జీవీఎంసీ పరిధిలో మారుతున్న రూపు రేఖలు

పెట్టుబడుల సదస్సు నేపథ్యంలో సాగర నగరాన్ని అందంగా ముస్తాబు చేస్తున్నారు. నవంబరు 14, 15 తేదీల్లో సీఐఐ ఆధ్వర్యంలో జరిగే సదస్సుకు ముప్పై దేశాల నుంచి ప్రతినిధులు హాజరుకానున్నారు. ఇక్కడికి వచ్చే వివిధ రంగాల ప్రతినిధుల మనసు కట్టిపడేసేలా నగరాన్ని అందంగా తీర్చిదిద్దుతున్నారు. జీవీఎంసీ పరిధిలో రూ. 42 కోట్ల అంచనాతో అభివృద్ధి పనులు చేపట్టారు. కూడళ్లలో సుందరీకరణ పనులు, డివైడర్లకు రంగులు, మధ్యలో పచ్చదనం, పలుచోట్ల గోడలపై సరికొత్తగా రంగులు వేస్తున్నారు.

నగర సుందరీకరణకు కమిటీ: ● మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ (ఎంఏ అండ్ యూడీ) ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్‌కుమార్ ఛైర్మన్‌గా విశాఖ నగర సుందరీకరణకు కమిటీ ఏర్పాటు చేశారు.

● ఇందులో ఉద్యాన శాఖ కమిషనర్ కె.శ్రీనివాసులు, జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్, వీఎంఆర్డీఏ కమిషనర్ హరేంధిర ప్రసాద్, ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్, ఆర్అండ్‌బీ సీఈలు వివేకానందరెడ్డి, మాధవీ సుకన్య, ఎన్‌హెచ్ సీఈ రామచంద్ర, ఏపీఐఐసీ ఈడీ రచన, సీఐఐ తరఫున ఇద్దరు ప్రతినిధులకు ఇందులో చోటు కల్పించారు.

● మ్యూరల్ ఆర్ట్స్‌కు రూ. 74 లక్షలు, బస్‌బేలకు రూ. 15 లక్షలు వ్యయం చేస్తున్నారు. మొత్తం 212 పనులు ఆరంభించారు.

నగరంలో చేసే కొన్ని పనుల వ్యయం (రూ.కోట్లలో)

పని	వ్యయం
తారు రోడ్లు (17 రహదారుల్లో 19 పనులు)	8.10
డివైడర్ల నిర్మాణం	4.90
ఫుట్‌పాత్‌లు	4.76
రహదారులపై సూచికలు,ఇతర	04
ట్రాఫిక్ కూడళ్ల అభివృద్ధి	2.02
ఎంఎస్ గ్రిల్స్ ఏర్పాటు	07
ఉద్యాన మొక్కలు, సుందరీకరణ	8.83
విద్యుత్	2.27

నాటేందుకు తెచ్చిన మొక్కలు

రహదారుల విస్తరణ: నగరం నుంచి భోగాపురం విమానాశ్రయానికి త్వరగా వెళ్లేందుకు కొన్ని రహదారుల విస్తరణపై దృష్టిపెట్టారు. ● భీమిలి రోడ్డును 30-40 అడుగుల నుంచి 80 అడుగులకు విస్తరించడానికి నిర్ణయించారు. ● భీమిలి పోలీస్‌స్టేషన్ నుంచి బంగ్లా మెట్ట జంక్షన్ (ఎన్‌హెచ్ 16) వరకు 5.90 కి.మీ. విస్తరించనున్నారు. దీనిని ఆర్అండ్‌బీ శాఖ చూస్తుండగా, మొదటి దశలో అంబేడ్కర్ కూడలి నుంచి జీరుపేట కూడలి వరకు 1.30 కి.మీ.లకు రూ.4కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. ● మిగిలిన 4.60 కి.మీ. పూర్తి చేయడానికి రెండో దశలో రూ.30కోట్లు అవసరమని ప్రతిపాదనలు చేశారు.

17 రహదారుల్లో... 64.64 కి.మీ. పరిధిలో

- తారు రోడ్ల మరమ్మతులు, పాతవాటిపై కొత్త లేయర్
- లేన్ మార్కింగ్, సూచికల ఏర్పాటు
- కొత్త ఫుట్‌పాత్‌ల నిర్మాణం, టైల్స్ మార్పులు
- డివైడర్లకు రంగులు, ఇనుప గ్రిల్స్ ఏర్పాటు
- గోడలపై జీవం ఉట్టిపడే కళాత్మక చిత్రాలు, పెట్టుబడి సదస్సు లోగోలు

ఏయూ మైదానంలో..: విశాఖ విమానాశ్రయం నుంచి ఏయూ మైదానానికి 13 కి.మీ. ఉంటుంది. ప్రధాన మైదానం 13 ఎకరాల్లో ఉండగా, పార్కింగ్‌కు మూడు ఎకరాల వరకు కేటాయించారు. ఇక్కడ 1,100 కార్లు నిలిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 300 మీటర్ల దూరంలో మూడు హెలిప్యాడ్‌లు అందుబాటులోకి తెస్తున్నారు. సదస్సు జరిగే ప్రాంగణానికి మూడు వైపులా ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు ఏర్పాటు చేయనున్నారు.

ఆక్రమిత స్థలం స్వాధీనం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: అమ్మకాలకు గురైన పంచాయతీ స్థలాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. 'ఈనాడు'లో గత నెల 13న 'పుంతరోడ్డులో ఆక్రమణలు' శీర్షికన కథనం ప్రచురితమైన విషయం తెల్సిందే. పాయకరావుపేటకు చెందిన ముక్కుడుపల్లి నాగరాజు, ఐఎన్ మూర్తి తదితరులు ఆక్రమణపై కలెక్టర్ విజయ్‌కృష్ణన్‌కు ఫిర్యాదు చేశారు. దీంతోపాటు పక్కనే ఉన్న 60 అడుగుల పుంత రోడ్డు కబ్జాకు గురైంది. దీనిపై కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. తహసీల్దార్ మహేశ్వరరావు పుంత రోడ్డుపై సర్వే చేపట్టారు. ఆక్రమణ వాస్తవమేనని తేల్చారు. దీంతోపాటు 520 గజాల పంచాయతీ స్థలంపై డిప్యూటీ ఎంపీడీఓ కె.డేవిడ్ విచారణ చేపట్టారు. అన్నీ వాస్తవాలని తేలడంతో శుక్రవారం ఆక్రమిత స్థలంలో బోర్డు ఏర్పాటు చేశారు.

బోర్డు ఏర్పాటు చేస్తున్న డిప్యూటీ ఎంపీడీఓ డేవిడ్

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

అనకాపల్లి బ్రాంచ్ (0393), జీవీఎంసీ ఎదురుగా, చోడవరం రోడ్డు, నెహ్రూ చౌక్ దగ్గర, అనకాపల్లి - 531001. ఫోన్: 8925950393, Email id: iob0393@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

[illegible]

https://baanknet.com

[illegible]

రిజర్వుడ్ ధర: రూ.30,06,000/- ధరావత్తు ధర: రూ.3,00,600/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

వేలం తేదీ మరియు సమయము: తేది.03-12-2025, ఉ॥ 10.30 గం॥ నుండి మ॥ 12.30 గం॥ వరకు

[illegible]

* చెల్లింపు బకాయిల కన్నా బ్యాంకు బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

[illegible] https://baanknet.com [illegible] www.iob.in [illegible] Email id: iob0393@iob.in [illegible] M/s. Bank Asset Auction Network (BAANKNET) [illegible] email: support.BAANKNET@psballiance.com

తేది : 27-10-2025, ప్రదేశం : అనకాపల్లి   సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

దేవాలయాలకు పాలకమండళ్ల నియామకం

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి): దేవాలయాలకు పాలకమండలి బోర్డులు నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. నూకాంబిక దేవస్థానం ట్రస్టు బోర్డు ఛైర్మన్ పీలా నాగశ్రీను, హిమగిరి సత్యనారాయణ స్వామి దేవస్థానం ఛైర్మన్- అప్పికొండ గణేష్, సుంకరమెట్ల సత్యనారాయణ స్వామి దేవాలయం ఛైర్మన్- బొడ్డేడ మురళి, జగన్నాథ స్వామి దేవాలయం- దాడి బుజ్జిలకు జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి భీమరశెట్టి రామకృష్ణ జనసేన కార్యాలయంలో శుక్రవారం నియామక పత్రాలు అందించి సత్కరించారు.

మహారాజశ్రీ 11వ అదనపు జిల్లా జడ్జి కం స్పెషల్ జడ్జి ఫర్ ఎస్.సి. & ఎస్.టి. కేసుల న్యాయస్థానము, విశాఖపట్నం

E.P.No.733/2024 IN O.S.No.173/2017

Between:
Sri Alla Panduranga Rao ... **Decree Holder**
And :
Sri Medisetty Venkata Maheswara Rao ... **Judgement Debtor**

బహిరంగ వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించిన షెడ్యూల్ దాఖలా ఆస్తిని శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము తేదీ. 17.11.2025 ఉదయం గం.10.30.ని.లకు బహిరంగంగా వేలం వేయుటకు జారీ చేసినందున వేలంలో పాల్గొనదలచినవారు పై కోర్టు వారి ముందు తేదీ. 17.11.2025 ఉదయం గం.10.30.ని.లకు మొదలుకొని సాయంత్రం గం.5.00.ని.ల మధ్య కాలంలో వేలం జరుగును. కావున ఆసక్తిగలవారు స్వయంగా హాజరై వేలంలో పాల్గొనవచ్చునని మనవి.

క్రయాస్తి వివరము: All that house site of an extent of 295.13 sq yds together with house covered by S.No.58/2, Patta No. 130 of Jayanthivari Agraharam, Kothavalasa Village, Bheemunipatnam Mandal, Anandapuram Sub-Registry limits Visakhapatnam District and bounded as follows: **EAST:** Land belongs to Narasinga rao; **SOUTH:** Land belongs to Bora Somayya; **WEST:** Road; **NORTH:** Basement of Muddada Rambabu

కోర్ట్ ఫీల్డ్ అసిస్టెంట్ గారి ఉజ్జాయింపు విలువ : ₹.**60,26,950/-**
డిక్రీ హోల్డర్ గారి ఉజ్జాయింపు విలువ : ₹.**50,00,000/-**
జెడిఆర్ గారి ఉజ్జాయింపు విలువ : Nil
వేలం తేదీ: 17.11.2025
తదుపరి వాయిదా Hg: 01.12.2025

ఇంకను వివరములు తెలియవలసి ఉన్న క్రింద తెలిపిన డిక్రీ హోల్డర్ గారి న్యాయవాది గారిని కలిసి పూర్తి వివరములు తెలుసుకొనవచ్చును.

వేలం తేదీ : 17.11.2025 Hg: 01.12.2025
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

M.ARUNA SREE, ADVOCATE
Visakhapatnam. Cell: **9441356671**
AP2152/95

పంట నష్టం రూ.10.21 కోట్లు

అనకాపల్లి, న్యూస్‌టుడే: తుపాను జిల్లాకు భారీ నష్టాన్నే మిగిల్చింది. నాలుగు రోజులు వర్షాలు, భారీ గాలులతో పంటలు నేలమట్టమయ్యాయి. జిల్లాలో వ్యవసాయ, ఉద్యాన పంటలు కలిపి రూ.10.21 కోట్లు నష్టం వాటిల్లినట్లు అంచనా. ఒక్క వరి పంటకే రూ.5.63 కోట్లు అన్నదాతలు నష్టపోయినట్లు అధికారులు చెబుతున్నారు. వ్యవసాయ, ఉద్యానశాఖ సిబ్బంది శుక్రవారం నుంచి జిల్లాలోని అన్ని ప్రాంతాలు పర్యటిస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలనతో వాస్తవ లెక్కలు తేల్చేపనిలో ఉన్నారు. ఉద్యాన పంటల రైతులు దాదాపు రూ. 4.58 కోట్లు నష్టపోయారు.

5,629 ఎకరాలలో వరికి నష్టం..: జిల్లాలో 1,41,748 ఎకరాలో వరి పంటను సాగు చేస్తున్నారు. ప్రస్తుతం పంట పొట్ట, పూత, గింజ దశలో ఉంది. వర్షం కారణంగా అనకాపల్లి ఆవఖండం, మునగపాక ఆవ ప్రాంతం, రాంబిల్లిలో ఎక్కువగా వరి పంటకు నష్టం ఎదురైంది. జిల్లాలో 5,629 ఎకరాల్లో వరి నీట మునిగిందని జిల్లా వ్యవసాయాధికారి మోహనరావు తెలిపారు. అనకాపల్లిలో వరి పంటకు ఎక్కువ నష్టం వచ్చింది. ఒక్క అనకాపల్లి మండలంలోనే 1,425 ఎకరాలు పంట నీటమునిగింది. రాంబిల్లిలో 1,065, మునగపాకలో 537, ఎస్.రాయవరంలో 487, చోడవరంలో 382, కశింకోటలో 267, నక్కపల్లిలో 250 ఎకరాల్లో పంటకు నష్టం వచ్చినట్టు ప్రాథమికంగా అంచనా వేశారు.

మార్టూరులో నీటి మునిగిన వరి పొలం

510 మంది రైతులకు నష్టం..: జిల్లాలో 373 ఎకరాల్లో ఉద్యాన పంటల నీట మునిగి రూ. 4.58 కోట్లు నష్టం వచ్చిందని ఉద్యాన శాఖ జిల్లా అధికారి ఎంఏ రహీం తెలిపారు. ముఖ్యంగా తమలపాకు తోటలు ఎక్కువగా దెబ్బతిన్నాయి. ఈపంట 198 ఎకరాల్లోను, అరటి 46, కూరగాయలు 43, బొప్పాయి 35 ఎకరాల్లో దెబ్బతిన్నాయి. రావికమతం, పాయకరావుపేట, నక్కపల్లి, మునగపాక, మాడుగుల, అచ్యుతాపురం, కోటవురట్ల మండలాల్లోని 510 మంది రైతులు నష్టపోయినట్లు ప్రాథమికంగా గుర్తించారు.

గంజాయి కేసులో పదేళ్ల జైలు

చోడవరం, న్యూస్‌టుడే: గంజాయితో పోలీసులకు పట్టుబడిన నిందితుడు రాజుకు పదేళ్ల కారాగార శిక్షను విధిస్తూ స్థానిక తొమ్మిదో అదనపు జిల్లా కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. శిక్షతోపాటు రూ. లక్ష జరిమానాను విధించింది. జరిమానా చెల్లించకుంటే మరో ఏడాది జైలు శిక్ష అనుభవించాలని తొమ్మిదో అదనపు జిల్లా జడ్జి ఎం. హరినారాయణ తీర్పునిచ్చారు. అనంతగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఈ కేసుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. 2021లో అనంతగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో 650 కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. రణసింఘ్, రాజు అనే ఇద్దరిపై కేసు నమోదు చేశారు. రాజును అరెస్టు చేశారు. ప్రస్తుతం రాజు రిమాండు నిందితుడిగా ఉన్నారు. మరో నిందితుడు ఉత్తరప్రదేశ్ గాజియాబాద్‌కు చెందిన రణసింఘ్ పరారయ్యాడు. నేటికీ అతని జాడ తెలియరాలేదు.

వివాహిత బలవన్మరణం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: వివాహమైన మూడు నెలలు పూర్తికాకముందే పుట్టింట్లో వివాహిత ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడటం కలకలం రేపింది. పట్టణ సీఐ జి.గోవిందరావు కథనం ప్రకారం.. పెద్దచెరువు శివాలయం సమీపంలోని గణేష్ నగర్‌కు చెందిన కర్రి లీలా షర్మిల (26)కి హైదరాబాద్‌కు చెందిన పైనా గురుమూర్తితో ఆగస్టు మొదటి వారంలో వివాహమైంది. వారం క్రితం ఆమె పుట్టింటికి వచ్చింది. గురువారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చున్నితో పంఖాకి ఉరి వేసుకుంది. పనులమీద బయటకు వెళ్లొచ్చిన తల్లి పద్మావతి ఉరికి వేలాడుతున్న షర్మిలను చూసి భయంతో చుట్టుపక్కల వారిని పిలిచింది. అందరు కలిసి కిందకు నుంచి దించి ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆమె మృతి చెందినట్లు ధ్రువీకరించారు. కడుపునొప్పితో తన కుమార్తె బాధపడుతోందని, అది తట్టుకోలేక బలవన్మరణానికి పాల్పడి ఉండొచ్చని తల్లి తెలియజేసినట్లు సీఐ వివరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు.

దాడికి పాల్పడిన వారిపై చర్యలకు డిమాండ్

నక్కపల్లి, న్యూస్‌టుడే: రాజయ్యపేట పంచాయతీ కార్యదర్శి కాకర సత్యంపై దౌర్జన్యానికి దిగిన వారిని తక్షణం అరెస్టు చేయాలని పలు ఎస్సీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. వీరంతా మండల పరిషత్తు కార్యాలయం అంబేడ్కర్ విగ్రహం ఎదుట శుక్రవారం ఆందోళన చేపట్టారు. తర్వాత సీఐ జె.మురళి, తహసీల్దార్ ఆర్.నరసింహమూర్తి, ఎంపీడీఓ డి.సీతారామరాజుకి వినతిపత్రం అందించారు. అ దీనిపై సీఐ మాట్లాడుతూ దాడిచేసిన వారిపై ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశామని, కేసును డీఎస్పీ దర్యాప్తు చేస్తున్నారన్నారు. ఆందోళనలో రాష్ట్ర నాటకరంగం డైరెక్టర్ పల్లా విలియం కేరీ, వేంపాడు ఎంపీటీసీ సభ్యుడు కుంచె మధు, గోరింట ఆశ, సీకోలు కొండబాబు, బోడపాటి శ్రీను, పిట్టా కృపానందం పాల్గొన్నారు.

సీఐ మురళికి వినతిపత్రం ఇస్తున్న ఎస్సీ సంఘం నాయకులు

70 కేజీల గంజాయి పట్టివేత

కశింకోట, న్యూస్‌టుడే: మన్యం నుంచి ఆటోలో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని కశింకోట పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. డీఎస్పీ శ్రావణి కథనం ప్రకారం.. సీఐ అల్లు స్వామినాయుడు ఆధ్వర్యంలో సిబ్బంది వాహనాలను తనిఖీ చేస్తుండగా ఆటోలో తరలిస్తున్న 35 ప్యాకెట్లలో ఉన్న 70 కేజీల గంజాయిని గుర్తించారు. ఇదే ఆటోలో ఉన్న ఆరుగురిని అరెస్ట్ చేశారు. వారి నుంచి ఏడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఆటోను సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ వివరించారు.

చికెన్ ధరలు (కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	116	110
లైవ్	143	130
డ్రెస్డ్	207	230
స్కిన్‌లెస్	236	240

EENADU Classifieds

BUSINESS SERVICES
లోన్స్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ [illegible] ☎ 9848486068, 7799223300.

PEOPLE CARE
OLD AGE HOME
[illegible] 9248415591
[illegible] 8919106992, 9059659022

REAL ESTATE
FLAT FOR SALE
GAJUWAKA
Flats for Sale Sramikanagar 2&3 BHK 1400 Sft. with Car Parking East & West Facing. Gajuwaka 9948700138, 8143251873.

KURMANNAPALEM
3 BHK 1223 Sft S/W Facing with Cupboards Lift Car Parking 3 Yrs old Vadlapudi Nr. Srivalayam VEPZ Road ☎ 9949701827.

MADDILAPALEM
3BHK 1450 Sft 2nd Flr Fully Furnished 1 Car Parking & Bike Parking Nr. Krishna College HB Colony Road. Cell: 9866223374.

PENDURTHI
2 BHK 1000 Sft & 3 BHK 1260 Sft, Near Police Station, Pendurthi Centre, Audio Backside. Contact: 8886216096, 9393108888.

SEETHAMMADHARA
Rs.6999/Sft Luxury 3BHK 2450 Sft. New Flat. North East Facing. 100% Vastu. Lift, Generator, 2 Parkings. Ph: 7893126804

GENERAL
MVP [illegible] 3BHK [illegible] 8666997700.

HOUSE FOR SALE
ATCHYUTAPURAM
North East Corner House for Sale (Cellar+G+1) in 121 SqYds can get 24K Rent Excellent Property at Atpm. ☎ 9885824528.

DWARAKANAGAR
HOUSE FOR SALE
Independent 3 Floor House for Sale at DWARAKANAGAR 1st Lane extension 80x48=426 Sqyds. North facing. Getting Rents> 1.5 Lakhs/M. Ph: 7981324370

MVP COLONY
Independent House for Sale - MVP Colony, Vizag Prime Area! 2 BHK x 2 (Back-to-Back), 280 Sq.Yds, North Facing, 5th House from Main Road, Near More Supermarket, Sector 11. Price Rs.1,45,000/Sq.Yd - negotiable. Ph: 99868 27897, 98801 56834

LAND FOR SALE
SIMHACHALAM
Fast appreciating Sonyam Regd layout plot 267 sqyd West facing NE corner Ex HPCL. ☎ 9985509640

PLOT FOR SALE
ANANDAPURAM
Google Data Center @ Taruluvada (IT-HUB) Premium Plots 40 & 60ft Roads Mem Rest & Swimming Pool Bank Loan ☎ 8309646918.
[illegible] 5KM [illegible] VUDA [illegible] 9951611123.

ATCHYUTAPURAM
[illegible] 244.44 [illegible] K.M.G. [illegible] 9849297148.

BEACH ROAD
167, 183, 200 SqYds E/F in New Layout -VUDA Approved the Golden Beach Phase-II, Very near to Beach Road. ☎ 7989142262.

BHOGAPURAM
గోల్డ్ ఆఫర్ [illegible] VMRDA [illegible] 500 [illegible] 7330811149

VMRDA [illegible] VSP-VZM [illegible] 7995105369.

KAPULUPPADA
Kapuluppada Chepaluppada Nr. Blue Marine Villas 400 & 534 VUDA, Nidigattu Harbcity Layout Nr. 500 & 580 Pvt. ☎ 8822909999.

RUSHIKONDA
PLOT FOR SALE OUT RIGHT 1280 Sq.Yards Two side Roads, N/W, Near SAGAR NAGAR Beach. No Mediators ☎ 9866672512, 9705614488

SABBAVARAM
[illegible] 9550666109.

GENERAL
584 Sq. Yds Site Main Road Facing (East Facing) Padmanabham mandalam Visakhapatnam. 9440210525, 8919005758.

[illegible] 94 [illegible] 846 [illegible] NH-16 [illegible] 9993097999
[illegible] 6KM [illegible] 5,999/- [illegible] Contact: 8465960148.

COMMERCIAL SPACE FOR SALE
GENERAL
5000 [illegible] 200ft [illegible] C:9848155578.

LEASE/ RENT
GENERAL
Rent/Lease @ MVP Colony, Sec-11, VSP. 6300 Sft & 16,500 Sft Suitable for Colleges, MNC Etc. Ph: 9849120130, 9848065402

PROPERTY FOR SALE
GENERAL
Urgent Sale Brand New 4 Star FC Hotel 27 Cr Tourism Hotspot Alleppey Kerala. ☎ 7034608000, 8848252330.

TO LET
BEACH ROAD
2BHK Independent House, 24Hrs water @ East point Colony, Chinnawaltair Rent ☎ 13000 PM (negotiable). Contact: 9290011379, 7093311469.
Rent: 4 B/R with attached bathrooms, sea view, 3,100 sft apt with 3 car parkings at Pandurangapuram. Ph: 9246675860

JAGADAMBA
3BHK, F.No:304, VishnuSurya Prabha Paradise KGH UpRoad, Nr. Jagadamba Mosque, Vizag. Residence Purpose 8945944287, 9908035477

SEETHAMMADHARA
1600Sft. 3BHK Flat, Lift, CP, Cupboards, asper Vastu, CCCameras, 24Hrs. Wtr. Power @ Main Rd. Sitammadara. 8897693206, 9290663125

COMMERCIAL
GENERAL
4600 sft Commercial Property for Long Lease Ground and First Floors (2300 sft Carpet Area each Floor) Opposite 3 Town PS, Peda Waltair Main Road. Cont: 9849688299

SECOND SALE
[illegible] Cont:6309745364

JOBS
Wanted Accounts Manager(M) Having Knowledge in Tally (People who Mailed before need not apply). E Mail: info@premcoals.in
Wanted Receptionist. Age: 35 Years below at the Advanced Dental Care Center, Lawsonsbay Colony, Beach Road, Near Waltair Depot. Ph. No: 9642544334, 0891-2564334.
Wanted Delivery boys (Part Time) for Dental Lab Service. Contact Ph: 9490123845 Visakhapatnam.
Wanted Technicians (Field Job) Qua: 10th + ITI. Ph: 9246613966.
Walk- In Interview. A well Reputed Company required * Chief Managers: M/F, Qlf. Retd. LIC/Railway, Banking Sector Persons. Yearly Package: 20 Lakhs. Client Supporting Managers: Only Female, Age: 35+, Any Degree, Yearly Package: 15 Lakhs. Int On: 1st & 2nd- Nov-25. Ph: 7330811149.

WANTED BTAH, Gajuwaka, Vizag.
1. ELECTRATION DC Experience : 5 years
2. KAMANI MESTRY Experience : 5 years
3. MECHANICS Experience : 5 years for dumpers
4. MECHANICS Experience : 5 years For Wheel Loaders & Excavators
5. WORK SHOP (Incharge) For Dumpers Experience : 5 years
6. SUPERVISORS Experience : 3 years
7. OPERATION INCHARGE Experience : 5 years
8. STORE INCHARGE Experience : 5 years
9966228132

WANTED COMPUTER OPERATORS (FEMALE ONLY) Qualification: Any Degree Interview Date : 02-11-2025 (Sunday) Timings: 9.30 AM to 6.00 PM Salary : Rs.18,000/- @ WELCARE PHARMA, D.No. 39-26-5/7, 1st Floor, Rajeev Nagar, Marripalem, Vizag. 88978 57239 96189 84239

[illegible] 9704480669.
[illegible] 9701719746.
[illegible] 7330799416.

33KV లైసెన్స్ ఉన్న డిప్లొమో, బీ.టెక్ అభ్యర్థులు 2 సం॥ ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ నందు అనుభవం ఉన్నవారు HPCL నందు కావలెను. ✆ 9676618389.
వాలెట్ డ్రైవర్స్ [illegible] 18,000/- [illegible] 9603216460/ 6301352727.
Restaurant Waiter Jobs [illegible] KGH [illegible] 9849581868
"MR సమోసా" [illegible] 7989548665.
ఫంక్షన్ వర్కర్స్, RO [illegible] 20K [illegible] 7675873076.
[illegible] 12K- 15K. ✆ 7981077332.
[illegible] 10th, 80% [illegible] 7989349476.
ఫైనాన్స్ కంపెనీలో [illegible] 8019250190, 8885066228

ఫైనాన్స్ రంగంలో అనుభవం గల వైజాగ్ బ్రాంచ్ కొరకు వైజాగ్‌సిటీ, అనకాపల్లి, గాజువాక, చోడవరం, నర్సీపట్నం ఏరియాలలో పనిచేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ [illegible] 7680880513, 9100902198, 9100980842

MARKETING/ SALES
Wanted B2B Field Sales Person / Exp 3yrs / Must Have Own Bike / Very Good Salary / Contact - 9133444292

SECURITY GUARDS
[illegible] 9440387815.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకునే క్లెయిమ్‌లకు ఈనాడు వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు నడుపుతున్న సంస్థలకు గానీ, వారి ద్వారా ప్రజలకు అందించే వస్తువులు గానీ, సేవలు గానీ బాధ్యత వహించదు. [illegible]

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

అర్హులందరికీ సీఎం సహాయ నిధి

లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న మంత్రి అనిత

నక్కపల్లి, న్యూస్‌టుడే: అర్హులందరికి ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు చేస్తామని హోం మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. నక్కపల్లి మండలం సారిపల్లిపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గానికి చెందిన పది మందికి సుమారు రూ. 5.50 లక్షల విలువైన నగదు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం చంద్రబాబు వేలాది మందికి బాసటగా నిలిచారన్నారు. కొప్పిశెట్టి వెంకటేష్, గింజాల లక్ష్మణరావు, కురందాసు నూకరాజు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా: **మాస్ జాతర,** సత్యనారాయణ స్క్రీన్2: **డ్యూడ్,** పర్తిసాయి: **కె-ర్యాంప్** షిర్డిసాయి: **బైసన్,** రామచంద్ర: **కర్మణ్యే వాధికారస్తే,** సత్యనారాయణ స్క్రీన్1: **బాహుబలి,** వెంకటేశ్వర: **కాంతార చాప్టర్1,**
అచ్యుతాపురం: ఎస్‌టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-1 **బాహుబలి** స్క్రీన్-2: **మాస్ జాతర**

ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఉద్యాన రైతులను తుపాను నిలువునా ముంచింది. అచ్యుతాపురంలో ఈదురు గాలులకు బొప్పాయి చెట్లు కూలిపోయాయి. టమాటా, మిరప, వంగ, బీర మొక్కల్లో నీరు నిల్వ ఉండిపోయింది. టమాటా తోటలు కుళ్లి పోతున్నాయి. కనీస పెట్టుబడులు కూడా దక్కని పరిస్థితి ఏర్పడిందని రామన్నపాలేనికి చెందిన రైతు ధర్మిరెడ్డి నర్సింగరావు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అర్హులకు టిడ్కో ఇళ్లు మంజూరు

అనకాపల్లి, న్యూస్‌టుడే: వచ్చే ఏడాదికి అనకాపల్లి జిల్లాకు గోదావరి నీళ్లు తీసుకువస్తామని మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నూరుశాతం అమలు చేస్తుందన్నారు. అర్హులకు టిడ్కో ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. నాయకులు కర్రి బాబీ, తలారి కాశీ నాయుడు, పొలరావు త్రినాథ్, షేక్ బాబర్, బీఎస్ఎంకే జోగినాయుడు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న పీలా

తుపాను వచ్చినా.. తాగునీటికి ఆటంకం లేకుండా..

తుపాను వస్తే గాలులు, వరదలకు ప్రధానంగా ప్రజలకు తాగునీటి ఇబ్బందులు ఏర్పడతాయి. తాజా మొంథా ప్రభావం జిల్లాలో తీవ్ర ప్రభావం చూపినా, ప్రజలకు దాదాపుగా తాగునీటి సమస్య రాలేదు. కూటమి ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో దాదాపు అన్నిచోట్లా ఈ సమస్య నుంచి గట్టెక్కించింది. - న్యూస్‌టుడే, నక్కపల్లి

ఉద్దండపురం పథకం వద్ద ఏర్పాటు చేసిన జనరేటర్

'పేట' నియోజకవర్గంలో సుమారు 100కుపైగా తాగునీటి పథకాలున్నాయి. ఇందులో నక్కపల్లి మండలం ఉద్దండపురం వద్ద మెగా తాగునీటి పథకం, పాయకరావుపేట, కోటవురట్ల మండలం గొట్టివాడ వద్ద పైలట్ ప్రాజెక్టులున్నాయి. వీటి ద్వారానే నాలుగు మండలాల్లో దాదాపు 70 గ్రామాల్లో తాగునీరందుతుండగా, సుమారు రెండు లక్షల మంది వరకు జనాభా ఆధారపడి ఉన్నారు. తుపానుతో విద్యుత్తు సరఫరా ఆగితే ఇంత మందికీ తాగునీటి కష్టాలు తప్పని పరిస్థితి. ఈసారి ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టగా, పథకాల వద్ద విద్యుత్తు సరఫరాకు ఆటంకం లేకుండా ముందు జాగ్రత్తగా భారీ జనరేటర్లు ఏర్పాటు చేశారు.

✦ మరోవైపు ఎక్కడా ఇబ్బంది తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలంటూ మంత్రి అనిత అధికారులు, నాయకులతోనూ ప్రత్యేకంగా టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. దీంతో పాయకరావుపేటలో 4, ఉపమాక, గొట్టివాడ, పెదబోదుగల్లం, నక్కపల్లి, చినగుమ్ములూరు, ఉప్పరాపల్లి, కోటవురట్ల తదితర చోట్ల ఒక్కోటి చొప్పున వీటిని అందుబాటులో ఉంచారు. ఫలితంగా తుపానులోనూ తాగునీరు యథావిధిగా పంపిణీ చేశారు.

✦ గతంలో తుపానులు వస్తే విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ జరిగేంత వరకు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ప్రస్తుతం ఇలాంటి పరిస్థితికి అడ్డుకట్ట వేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించగలిగారు.

సమర్థంగా అమలు చేశాం

మంత్రి అనిత ఆదేశాలు, ఉన్నతాధికారుల సూచనల మేరకు అత్యవసర పరిస్థితులున్నచోట్ల ముందుగానే జనరేటర్‌లు సిద్ధం చేశాం. విద్యుత్తు సరఫరా లేకపోయినా, ప్రజలకు ఏ ఆటంకం లేకుండా తాగునీటి సరఫరాను సమర్థవంతంగా అమలు చేశాం.
- వై.ఆనంద్, డీఈ, తాగునీటి సరఫరా విభాగం

చిత్రాలు భళా.. విద్యార్థుల ప్రతిభ

చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విజేతలతో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా అనకాపల్లిలోని హిమశేఖర జూనియర్ కళాశాలలో శుక్రవారం 'ప్రకృతి అందాలు' అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ఇంటర్ విద్యార్థులు ఆకట్టుకునే చిత్రాలు వేసి అబ్బురపరిచారు. వీరిలో కె.హర్షిణి, వి.వెంకట లక్ష్మి, ఎ.రమ్య బహుమతులు పొందారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ కేహెచ్‌వీ భాస్కర్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సూర్య, మౌనిక పాల్గొన్నారు.

పాయకరావుపేట, న్యూస్‌టుడే: చక్కటి చిత్రాలు గీసి విద్యార్థులు భళా అనిపించారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని మంగవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. దీనిలో సామాజిక అంశాలపై ఆకట్టుకునే చిత్రాలకు ప్రాణం పోశారు. సృజనాత్మకతకు పదును పెట్టి సత్తా చాటారు. వీరిలో టి.శ్రావణి, జి.మనీషా, ఎ.రమ్య బహుమతులు గెలుచుకున్నారు. ప్రధానోపాధ్యాయిని ఎన్‌జీవీ లక్ష్మి, ఇన్‌ఛార్జి బి.వర లక్ష్మి, డి.యోహాను తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేటలో..

గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ముంపులో వరి పొలాలు

అనకాపల్లిలో నీటిముంపులో వరి పొలాలు

పేటలో అరటితోట ఇలా..

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో వరి పొలాలు ఇంకా నీటి ముంపులోనే ఉన్నాయి. శంకరం, రేబాక, అనకాపల్లి నార్త్-2, బవులువాడ, తుమ్మపాల, కొప్పాక ఆవ ఖండం, చింతనిప్పుల అగ్రహారం తదితర గ్రామాల్లో వేల ఎకరాలు వరి పొలాల నుంచి నీరు బయటకు పోయే మార్గం లేకపోవడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. భట్లపూడి పంచాయతీ శివారు రాయుడుపేట వద్ద పులికాలువకు పడిన గండిని జలవనరుల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పూడ్చివేశారు.

ఎలమంచిలి, రాంబిల్లి, మునగపాక, న్యూస్‌టుడే: ఎలమంచిలి, న్యూస్‌టుడే: రాంబిల్లి మండలంలో ముంపునకు గురైన కొబ్బరి తోటలు వరదనీటిలోనే ఉన్నాయి. రొయ్యిల చెరువుల్లో నీరు బయటకు పోలేదు. నారాయణపురం వద్ద మైనర్ శారదా నది కుడిగట్టుకు పడిన గండితో కెనరా బ్యాంకు చుట్టూ నీరు చేరింది. గండ్లను పూడ్చడానికి లక్ష ఇసుక బస్తాలను సిద్ధం చేయిస్తున్నారు. డిపోల నుంచి ఇసుక రప్పించారు. ఇన్‌ఛార్జి ఆర్డీవో శ్రీనివాసరావు పర్యవేక్షణలో శుక్రవారం ఉదయం నుంచి ఇసుకను బస్తాలు నింపించే పనులు చేయిస్తున్నారు. దిమిలి, రజాల, మర్రిపాలెం, కుమ్మరాల్లి, కట్టుబోలు, మూలజంప, వెల్చూరు, పెదకలవలాపల్లి గ్రామాల్లో 905 ఎకరాల్లో వరి నీటి మునిగిందని ఏఓ సుమంత చెప్పారు.

✦ ఎలమంచిలి-గాజువాక మార్గంలో నారాయణపురం వద్ద వంతెనపై వరద నీరు తగ్గుముఖం పట్టడంతో రాకపోకలు సాగుతున్నాయి. అనకాపల్లి ఆవకాలువ గురువారం అర్ధ రాత్రి దాటిన తరవాత పొంగి ప్రవహించడంతో మునగపాక జలదిగ్బంధంలో చిక్కుకుంది. చీలప్పన్న చెరువుమీదుగా చెట్టిబలిజపేటను వరదనీరు ముంచెత్తి పూరిళ్లలోకి వరద నీరు చేరింది. ఎస్సీకాలనీ సమీపాన కాలువ రెగ్యులేటర్లను రాత్రి సమయంలోనే సర్పంచి అప్పారావు, రైతులు ఎత్తి వేయించారు. దీంతో వరదనీరంతా జగనన్న కాలనీని ముంచెత్తింది. వరిపైర్లు అన్ని నీటమునిగాయి. రైతుసంఘం నాయకులు తహసీల్దార్‌కు సమాచారం ఇవ్వడంతో సర్పంచి అప్పారావు పొక్లెయిన్‌ను రప్పించి కాలువలో తూటుతూమును తొలగించారు. మూలపేటవద్ద ఆవకాలువ కుడిగట్టుకు గండి పడే పరిస్థితి ఏర్పడింది. యుద్ధ ప్రాతిపదికన ఇసుకబస్తాలు వేయించారు. ముంపుప్రాంతాల్లో తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ ఉషారాణి పర్యటించి కాలువలో నీటిప్రవాహానికి అడ్డంగా చిక్కుకొన్న తూటితూమును తొలగించారు. కొండకర్ల ఆవ ఎగువ ప్రాంతంలో వందలాది ఎకరాల వరిపైర్లు నీటమునిగాయి.

అటు శారదానది, ఇటు రోలుగెడ్డ పరవళ్లతో వరదనీటిలో చిక్కుకున్న మెలిపాక శివారు పెద యాదగిరిపాలెం శుక్రవారం ముంపు నుంచి కొంతమేర తేరుకుంది. సాయంత్రానికి అడుగు నీరు మాత్రమే నిలవడంతో గ్రామస్థులె ఎవరి ఇళ్లకు వారు చేరుకున్నారు. అనకాపల్లి ఆవకాలువకు మూలపేట వద్ద గండి పడింది. సాగునీటి సంఘం అధ్యక్షుడు ఆడారి ఆనందసన్యాసినాయుడు ఆధ్వర్యంలో రైతులు ఇసుక బస్తాలతో గండి పూడ్చారు. కుమారపురం వద్ద రోలుగెడ్డకు గండిపడి పంటపొలాలను ముంచెత్తింది. దీనిని తెదేపా నాయకుడు దొడ్డి శ్రీనివాసరావు స్థానిక రైతులతో పూడ్చించారు.

పాయకరావుపేట, న్యూస్‌టుడే: తుపాను ముప్పు తొలగినా అన్నదాతను కష్టాలు వీడటం లేదు. గోపాలపట్నంలో అరటి, కొబ్బరి, వరి పొలాల్లోకి ఆవ నుంచి వచ్చే వరద నీరు చేరింది. మూడు రోజుల నుంచి నీటి ముంపులోనే ఉన్నాయి. పంటలు నష్టపోయే ప్రమాదముంది. పొలాల్లోని నీరు పోయే విధంగా చర్యలు చేపట్టాలని గోపాలపట్నంకు చెందిన బాబూరావు తదితరులు పేర్కొన్నారు. అధికారులు స్పందించి కాలువల్లో పిచ్చిమొక్కలు తొలగింపు చేయాల్సి ఉంది.

మునగపాకను ముంచెత్తుతున్న వరదనీరు

ఎలమంచిలిలో ఇసుక బస్తాలను సిద్ధం చేస్తూ..

నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ఆదుకుంటాం

కశింకోట, కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: తుపాను ప్రభావానికి నష్టపోయిన ప్రతి ఒక్కరినీ కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఎంపీ సీఎం రమేష్ అన్నారు. నర్సింగబిల్లిలో నిరాశ్రయులైన 30 కుటుంబాలకు శుక్రవారం నిత్యావసర సరకులను మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, భాజపా జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావుతో కలిసి ఆయన అందజేశారు. అనంతరం వల్లభ్ భాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, తెదేపా మండల అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు, నాయకులు పొన్నగంటి అప్పారావు, కర్రి సత్యనారాయణ, ఉగ్గిన రమణమూర్తి, మజ్జి నిరంజన్‌కుమార్ పాల్గొన్నారు. కొత్తూరులో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తుపాను బాధితులకు నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. పూడిమడకకు చెందిన మత్స్యకారులకు తెదేపా మత్స్యకార నాయకుడు మేరుగు బాపునాయుడు 50 కేజీల బియ్యం, కేజీ బంగాళాదుంపలు, కేజీ నూనె, కేజీ కందిపప్పు, కేజీ పంచదారను అందించారు. తహసీల్దార్ సత్యనారాయణ, హెచ్‌డీటీ శ్యామ్, సర్పంచి చేపల సుహాసిని పాల్గొన్నారు.

కోటవురట్ల, నక్కపల్లి, న్యూస్‌టుడే: తంగేడులో తుపాను బాధితులకు నిత్యావసర సరకులను సర్పంచి శివ, కూటమి నాయకులు, అధికారులు వీటిని అందజేశారు. నాయకులు సీతారామ్మూర్తి, రమణ తదితరులు పాల్గొన్నారు. పెదతీనార్ల, రాజయ్యపేటలో జిల్లా మత్స్యశాఖ అధికారిణి విజయ, తహసీల్దార్ ఆర్.నరసింహమూర్తి, తెదేపా మండలశాఖ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు తదితరులు కలిసి బియ్యం, పంచదార, పప్పు, బంగాళదుంపలు, నూనె అందించారు. కార్యక్రమాల్లో మేరుగు గోసల కాసులమ్మ, నాగేశ్వరరావు, గోసల చిన తాతారావు, పిక్కి అప్పలనర్స గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

పెదతీనార్లలో బియ్యం, నిత్యావసర సరకులు అందజేస్తున్న డీఎఫ్ఓ విజయ తదితరులు

బాధితులకు భరోసా

మునగపాక: అనకాపల్లి ఆవకాలువ ఉద్ధృతితో ముంపునకు గురైన మునగపాకలోని కాలనీలను శుక్రవారం రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, నాయకులు కర్రి సాయికృష్ణ, బీమరశెట్టి శ్రీనివాసరావు తదితరులు సందర్శించారు. పూరి గుడిసెల్లో వరదనీరు చేసి నిరాశ్రయులైన బాధితులతో మాట్లాడారు. ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. తోటాడ రెగ్యులేటరు వద్ద వరద ప్రవాహాన్ని తెదేపా నాయకుడు దాడి రత్నాకర్ పరిశీలించారు. ముంపునకు గురైన రైతులతో మాట్లాడారు.

మునగపాకలో ప్రగడ నాగేశ్వరరావు తదితరుల పర్యటన

ఐక్యతా స్ఫూర్తికి ఆదర్శం

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంపీ సీఎం రమేశ్

అనకాపల్లి పట్టణం, కలెక్టరేట్, కొత్తూరు, నక్కపల్లి, న్యూస్‌టుడే: ఐక్యతా స్ఫూర్తికి ఆదర్శం సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అని అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ అన్నారు. ఎంపీ కార్యాలయంలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ మైభారత్(నెహ్రూ యువ కేంద్రం) ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన పటేల్ జయంతి వేడుకల్లో భాగంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఎంపీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నెలరోజుల పాటు ఐక్యతామార్చ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవంబరు 4న అనకాపల్లిలో ఐక్యతా నడక చేపడతామన్నారు. డిప్యూటీ డైరక్టర్ గొర్లి మహేశ్వరరావు, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, భాజపా జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, ఉపాధ్యక్షులు పలకా రవి, ఐక్యతామార్చ్ కోఆర్డినేటర్ బొడ్డేడ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఎస్పీ కార్యాలయంలో కార్యాలయంలో పటేల్ చిత్రపటానికి అదనపు ఎస్పీలు దేవప్రసాద్, మోహనరావు, కలెక్టరేట్‌లో ప్రత్యేక ఉపకలెక్టర్ సుబ్బలక్ష్మి పటేల్ చిత్రపటాలకు ఘన నివాళులు అర్పించారు. సీపీవో రామారావు, ఏఓ విజయకుమార్, పాల్గొన్నారు. అనకాపల్లి ఏఎంఏఎల్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ గెల్లా జయబాబు పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు.

అ'పూర్వ' సమ్మేళనం.. ఆనంద వేడుక

కార్యక్రమంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే : అనకాపల్లి మర్చంట్స్ అసోసియేషన్ లింగమూర్తి(ఏఎంఏఎల్) కళాశాలలో 1971-74లో డిగ్రీ చదువుకున్న పూర్వ విద్యార్థులు శుక్రవారం విశాఖలో కలుసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని, నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. రూ. 80 లక్షల వరకు విరాళాలు సేకరించి, కళాశాల అభివృద్ధికి కృషి చేస్తామని వారు ప్రకటించారు. పూర్వవిద్యార్థులు ఎస్‌వీ.రమణ, సీహెచ్.వెంకట్రావు, చక్రపాణి, రామ్మోహన్‌రావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సేవలు ప్రశంసనీయం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పోలీస్ వృత్తిలో అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని జిల్లా అదనపు ఎస్పీలు మోహనరావు, దేవ ప్రసాద్ తెలిపారు. పదవీ విరమణ చేసిన ఏఎస్సై ఈతకోట అప్పారావు దంపతులను ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం సత్కరించారు. వీరు అందించిన సేవలను కొనియాడారు.

WANTED PHARMACIST
Wanted
PHARMACIST
to work in a
Hospital Located
at Atchutapuram
Cont: 9059946564

అందుబాటులో ప్రకృతి వ్యవసాయ కషాయాలు

మునగపాక, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన కషాయాల విక్రయ కేంద్రాలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని జిల్లా ప్రాజెక్టు మేనేజరు లచ్చన్న కోరారు. చూచుకొండలో ప్రకృతి వ్యవసాయ కషాయాల బయో రిసోర్సు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. సర్పంచి దొడ్డి సూరి అప్పారావు, ఎంపీటీసీ సభ్యుడు కాండ్రేగుల కిరణ్‌కుమార్, మారిశెట్టి వెంకటరమణ పాల్గొన్నారు.

ఎన్‌టీఏ అనకాపల్లి మండల శాఖ ఎన్నిక

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అనకాపల్లి జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఏర్పాటైంది. కమిటీ అధ్యక్షులు వీకేఎం సన్యాసిరావు, ప్రధాన కార్యదర్శిగా సీహెచ్ లక్ష్మణ్, కోశాధికారిగా ఎంవీ నూకేష్‌లను ఎన్నుకున్నారు.

దాడికి పాల్పడిన ఒకరి అరెస్టు

పాయకరావుపేట: కత్తితో దాడికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు సీఐ అప్పన్న తెలిపారు. మండలంలోని మాసాహెబ్‌పేటలో గురువారం బంటుపల్లి అయ్యారావుకు తిరంశెట్టి సత్యనారాయణ మధ్య ఇంటి దారి విషయంలో తగాదా పడ్డారు. ఇదే సమయంలో తిరంశెట్టి సత్యనారాయణ కత్తితో అయ్యారావుపై దాడికి పాల్పడ్డారు. దీనిపై బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. శుక్రవారం నిందితుడు సత్యనారాయణను అరెస్టు చేసి ఎలమంచిలి కోర్టుకు తరలించామని వివరించారు. నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధించారని, విశాఖ కేంద్ర కారాగారానికి తరలించామని సీఐ వివరించారు.

5న ఫణిగిరి ప్రదక్షిణ

రాంబిల్లి, న్యూస్‌టుడే: గురుపౌర్ణమి సందర్భంగా ఈ నెల 5న పంచదార్ల పుణ్యక్షేత్రం ఫణిగిరి ప్రదక్షిణకు శుక్రవారం ప్రచార రథాలను ప్రారంభించారు. మాజీ సర్పంచి అనకాపల్లి సరస్వతి ఈ రథాలను ఆలయప్రాంగణంలో ప్రారంభించారు. గిరి ప్రదక్షిణకు వచ్చే భక్తులకు కల్పించే సౌకర్యాలు, ఇతర అంశాలపై వివరిస్తూ జిల్లా వ్యాప్తంగా ప్రచార రథాలు తిరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ప్రసాద్, అనకాపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

చిన్నారుల్లో సృజనాత్మకత పెంచాలి

వివరిస్తున్న చిన్నారి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: చిన్నారుల్లో సృజనాత్మకతను పెంపొందించేలా నారాయణ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం ఆకట్టుకుంది. పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న చిన్నారులకు పాఠాల్లోని అంశాలను చార్ట్‌ల్లో వేసి ప్రదర్శించారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ యలమంచిలి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

E.P.No. 67/2023 O.S. No 273/2022
Between..
బుద్ధరాజు అన్నపూర్ణ - DHR
And 1. పినపాత్రుని రాజు
2. దంతులూరి గాంధీరాజు - JDR's

పై నెంబరు అమలులో DHR కి చెల్లించవలసిన డిక్రీ బాకీ వగైరాలు రాబట్టు నిమిత్తం ఈ ఒకటో JDR యొక్క దిగువ షెడ్యూలు స్థిరాస్తి వేలం నిమిత్తం తే॥ 11-11-2025 వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా రోజు ఉదయం సదరు పై కోర్టులో ఉ.10.30 ని॥ నుండి సాయంత్రం 5 గం॥ వరకు వేలం రాబడును. సదరు వేలంలో పాల్గొనదలచినవారు పాల్గొని వేలంపాట పాడుకొనవచ్చునని ఇందు మూలంగా యావన్మంది ప్రజలకు తెలియచేయడమైనది.

షెడ్యులు: విశాఖపట్నం జిల్లా ప్రస్తుతం అనకాపల్లి జిల్లా, నక్కపల్లి సబ్ రి॥ యస్. రాయవరం మండలం, పెదగుమ్ములూరు పంచాయతీ పెదగుమ్ములూరు గ్రామము R.C.C. స్లాబు ఇల్లు ఎసెస్‌మెంటు నెం. 357.

హద్దులు: తూర్పు: యలమంచిలి తాతబ్బాయి ఖాళీస్థలం, దక్షిణం: ఉమ్మడి ఖాళీస్థలం పినపాత్రునిరాజు వారి అన్నదమ్ముడు, పడమర: పినపాత్రుని బాబ్జీ ఖాళీస్థలం, ఉత్తరం: కుసుమంచి అప్పలరాజు ఖాళీస్థలం.

DHR విలువ- రూ॥ 1,50,000-00, ఆమీన్ విలువ- రూ॥ 14,00,000-00, మార్కెట్ విలువ- రూ॥ 6,98,000-00
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఈ ప్రకటన ఇవ్వడం అయినది)

N.R.S.T. ROY, Advocate
Yelamanchili, 9440787877

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎంఈఓ శ్రీనువాసరావు పేర్కొన్నారు. ఏటికొప్పాక జడ్పీ పాఠశాల హెచ్‌ఎం కేవీ సూర్యనారాయణ ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యార్థులను సమాజంలో ఉన్నత స్థానాలకు ఎదిగేలా కృషి చేయాలన్నారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ధర్మారావు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

హెచ్‌ఎం దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

డ్వాక్రా మహిళలకు వెనువెంటనే సమాచారం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: డ్వాక్రా మహిళల కోసం ప్రత్యేకంగా కూటమి ప్రభుత్వం 'మన డబ్బులు- లెక్కలు' యాప్‌ను తీసుకొచ్చిందని వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు తెలిపారు. మండల సమాఖ్య ఆధ్వర్యంలో వెలుగు కార్యాలయం వద్ద శుక్రవారం దీనిపై అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. పొదుపు, అప్పు వివరాలను క్షణాల్లో తెలుసుకునేలా సెల్‌ఫోన్ ద్వారా వీలు కలుగుతుందన్నారు. అధికారులు జీవీ రమణ, సీసీలు రమేష్, నాగరాజు, పద్మావతి పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న డ్వాక్రా మహిళలు, వెలుగు అధికారులు, సిబ్బంది

గిరిజనులకు నష్టపరిహారం ఇవ్వాలి

కోటవురట్ల, న్యూసటుడే: అణుకులో జీడి. మామిడి చెట్లు కూలిపోయి నష్టపోయిన గిరిజనులకు పరిహారం చెల్లించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఆ పార్టీ జిల్లా నాయకులు సత్యనారాయణ శుక్రవారం గ్రామంలో పర్యటించారు. గాలికి విరిగిన జీడి, మామిడి చెట్లును పరిశీలించారు.

1413 మంది బాధితుల గుర్తింపు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో అనకాపల్లి మండలంలో 1426 ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లిందని ఏఓ రంగాచారి పేర్కొన్నారు. శంకరం సచివాలయంలో శుక్రవారం పంట నష్టపోయిన రైతుల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1413 మంది రైతులను బాధితులుగా గుర్తించామన్నారు. పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి జాబితాను తయారు చేసి పరిహారానికి ప్రభుత్వానికి నివేదికను అందిస్తామన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో పంట పొలాల్లో నీరు తగ్గుతుందన్నారు.

ఎలమంచిలిలో 60 మంది..

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: భారీ వర్షాలకు మండలంలో సుమారు 30 ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లిందని ఏవో మోహనరావు పేర్కొన్నారు. తెరువుపల్లి, కట్టుపాలెం, జంపపాలెం సమీపంలో అధిక వర్షపాతం, శారదానదికి గండి పడటంతో ముంపునకు గురికావడంతో 69 మంది రైతులు పంటలను కోల్పోయారన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722 | పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726

అనకాపల్లి, న్యూస్‌టుడే: ?: గవరపాలెం పరమేశ్వరి ఉద్యానంలో నడక దారిలో నీరు నిలిచిపోతుంది. - పెంటకోట సుబ్రమణ్యం, అనకాపల్లి, ✓: నడకదారిని బాగు చేస్తాం. - ఎస్.శేఖర్, ఈఈ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ?: గాంధీ నగరంలో దోమల బెడద ఎక్కువగా ఉంది. - రమాకుమారి, అనకాపల్లి, ✓: దోమలను నియంత్రించేలా చర్యలు తీసుకుంటాం. - రవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ?: మోసయ్యపేటలో నీరు తొలగిపోయినా బురద ఉంది. దీని వల్ల అంటురోగులు ప్రబలే ప్రమాదం ఉంది. - విశ్వనాథరావు, మోసయ్యపేట, సమాధానం: బురదను తొలగించి బ్లీచింగ్ చల్లిస్తాం. - శ్రీను, పంచాయతీ కార్యదర్శి

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పాయకరావుపేటలోని సాయి ఆదర్శనగర్ రోడ్డు గుంతలతో నిండిపోయింది. రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోంది. - గోవింద్, స్థానికుడు, ✓: గుంతలు పూడ్చిస్తాం. పారిశుద్ధ్యం మెరుగుపరుస్తాం. - కె.డేవిడ్, ఈవో

పారిశుద్ధ్య పనుల పరిశీలన

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పేటలో పారిశుద్ధ్య పనులను డీపీఓ సందీప్ శుక్రవారం పరిశీలించారు. కాలనీల్లో పర్యటించి స్థానికులతో మాట్లాడారు. తాగునీటి పథకాల శుభ్రతలో రాజీ పడవద్దని సూచించారు. డిప్యూటీ ఎంపీడీఓ కె.డేవిడ్, పాల్గొన్నారు. ✦ పట్టణంలోని అంబేడ్కర్ కాలనీలోని కాలువలో పూడికతీత పనులు చేపట్టారు. కురిసిన వర్షాలకు కాలనీ ముంపుబారిన పడింది. హోంమంత్రి వంగలపూడి అనితకు ఫిర్యాదు అందడంతో ఎన్‌హెచ్ఏఐ అధికారులతో మాట్లాడారు. దీంతో పొక్లెయిన్‌తో పూడిక తీయించారు.

స్థానికులతో మాట్లాడుతున్న డీపీఓ సందీప్

"నీతిమంతులను జ్ఞాపకం చేసుకొనుట ఆశీర్వాదము" సామె-10:7

✝ పరలోక పిలుపు ✝

మా తండ్రిగారైన కీ॥శే॥ జల్లూరి సుదర్శనరావు గారు
మాజీ సర్పంచ్, PACS డైరెక్టర్, నక్కపల్లి మండల SC సెల్ అధ్యక్షులు, D.H.P.S. నాయకులు
ది. 23-10-2025 (గురువారం)నాడు ప్రభువునందు నిద్రించినారు.
ది. 2-11-2025వ తేదీ ఆదివారం "జ్ఞాపకార్థ కూడిక" జి.జగన్నాథపురం గ్రామంలో మా స్వగృహమునందు జరుగును. కావున తమకు తెలియజేయడమైనది. ఇట్లు

కుమార్తెలు : అల్లుళ్లు
అల్లు అనురాధ - సత్యనారాయణ
నెపా ప్రసన్నకుమారి - నాగార్జున
సారికి సునీత - ప్రకాష్
అదపాక ప్రవీణ - రాజు

కుమారుడు : కోడలు
జల్లూరి సతీష్‌కుమార్ - పద్మజ

భార్య: అచ్చిరాజు

మనుమలు: విజయ్, సంతోష్, రియాన్ అన్విత్, స్టీఫెన్ అలెక్స్
మనుమరాళ్ళు: జయరాణి, సుస్మిత, స్నేహిత, షెరిలిన్, సహాస

నర్సీపట్నం
• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

శిబిరాన్ని పర్యవేక్షిస్తున్న కమిషనర్ సురేంద్ర తదితరులు

ఉచిత వైద్య శిబిరాలతో సాంత్వన

నర్సీపట్నం అర్బన్ : సఖీ సురక్ష ఉచిత వైద్య శిబిరాలు మహిళలకు సాంత్వన కలిగించాయి. మధుమేహం, రక్తపోటు, గుండెజబ్బులు, వివిధ రకాల క్యాన్సరుకు పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చారు. గుర్తించిన వ్యాధులకు ఎప్పటికప్పుడు వైద్యుల ద్వారా చికిత్సలు అందేలా ఆరోగ్య కార్యకర్తలు పర్యవేక్షణ చేయనున్నారు. నర్సీపట్నం పాత మున్సిపల్ కార్యాలయం, పెదబొడ్డేపల్లి మెప్మా కార్యాలయాల్లో శిబిరాలను డాక్టర్ రాజ్యలక్ష్మి, మెప్మా పరిపాలనాధికారి ఆశాలత పర్యవేక్షించారు. కమిషనర్ జంపా సురేంద్ర, కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు పాల్గొన్నారు.

ఇంకా ముంపులోనే..

రావికమతం, న్యూస్‌టుడే: రావికమతం విద్యుత్తు ఉపకేంద్రం ఇంకా ముంపులోనే ఉంది. మొంథా తుపాను కారణంగా కురిసిన వర్షాలకు ఉపకేంద్రం జలమయమైంది. 33-11 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు ఉండే యార్డుతో పాటు సిబ్బంది పనిచేసే భవనంలోకి నీరు చేరడంతో లోపలికి వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారు. సబ్‌స్టేషన్‌లో చేరిన నీటిని మోటార్లతో తోడించినా ఇంకా ముంపు సమస్య వీడలేదు.

ముంపులో ట్రాన్స్‌ఫార్మర్లు

చిత్రాలతో సత్తాచాటారు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: ప్రకృతి అందాలను రమణీయంగా చిత్రించిన విద్యార్థులు అందరి నుంచి ప్రశంసలు అందుకున్నారు. స్థానిక ఏబీఎం జూనియర్ కళాశాలలో శుక్రవారం 'ఈనాడు' 'ఈటీవీ' ఆధ్వర్యంలో ఏర్పాటైన ప్రతిభా పాటవ పోటీలో ఇంటర్మీడియట్ విద్యార్థులు పాల్గొన్నారు. 'ప్రకృతి అందాలు' అనే అంశంపై గీసిన బొమ్మలు వీరి ప్రతిభను చాటాయి. న్యాయ నిర్ణేతలుగా అధ్యాపకులు వి.సింహాచలం, ఎ.కుమార్ వ్యవహరించారు. గెలుపొందిన బోళెం తులసి, ఊటాడ జాన్, ఈరెల్లి పరమేశ్‌లకు కళాశాల ప్రిన్సిపల్ పెట్ల సత్యనారాయణ ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు.

చిత్రాలు గీస్తున్న విద్యార్థులు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ పెట్ల సత్య నారాయణ

దిల్లీ విహారం.. విద్యార్థులకు విజ్ఞానం

జిల్లా నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపిక

విజ్ఞానశాస్త్రంలో ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహాన్ని అందిస్తోంది. వీరి ఆలోచనల్లో సృజనకు దోహదపడే విధంగా ఉచిత దిల్లీ పర్యటనను నజరానాగా ప్రకటించింది. 'దిల్లీ సైన్స్ ఎక్స్‌పోజర్ టూర్' గా చేపట్టనున్న దీనికి జిల్లా నుంచి ఇద్దరు విద్యార్థినులు ఎంపిక కావడం విశేషం. సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో ఈ నవంబరు నెల 6వ, తేదీ నుంచి 8వ, తేదీ వరకు ఈ వైజ్ఞానిక టూర్‌లో పాల్గొనేందుకు అవకాశం కల్పించింది.

నర్సీపట్నం, న్యూస్‌టుడే

విద్యార్థులు సందర్శించనున్న నెహ్రూ ప్లాంటోరియం

▸ సమగ్ర శిక్షా సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సౌజన్యంతో రాష్ట్రంలోని 52 ప్రభుత్వ పాఠశాలల నుంచి ఈ దిల్లీ పర్యటనకు విద్యార్థులను ఎంపిక చేశారు. జిల్లాలో గతనెల 17వ, తేదీన చేపట్టిన జిల్లా విజ్ఞానశాస్త్ర సెమినార్‌లో పలువురు పాల్గొన్నారు. వీరిలో మంచి ప్రతిభ కనబరిచిన 9వ, తరగతి విద్యార్థులైన కింతలికి చెందిన కోటారి లిఖిత, నక్కపల్లి నివాసి అయిన చందనగిరి రేణుకదేవి ఈ పర్యటనకు ఎంపికయ్యారు. వీరిని దిల్లీకి పంపేందుకు జిల్లా సైన్స్ అధికారి దాడి కాళిదాస్ ఏర్పాట్లు చేస్తున్నారు.

కోటారి లిఖిత రేణుక దేవి

▸ దిల్లీలోని వైజ్ఞానిక సదస్సులో ఈ విద్యార్థులు భాగస్వాములు కానున్నారు. అందులో నాసా ఇంజినీరు గీబితో ముఖాముఖాలోను, నాసాకు చెందిన విద్యార్థులతోనూ వీరు కలిసి విజ్ఞానశాస్త్ర విషయాలు చర్చించనున్నారు. సదస్సులు, వర్కుషాపులో పాల్గొనున్నారు. అక్కడి రష్యన్ సెంటర్ ఆఫ్ సైన్స్ అండ్ కల్చర్, నేషనల్ సైన్స్ మ్యూజియం, నెహ్రూ ప్లాంటోరియం తదితర వాటిని సందర్శించనున్నారు. ఆరుగురు ఉపాధ్యాయులతో కూడిన ప్రత్యేక ఎస్కార్ట్ బృందం పర్యవేక్షణలో వీరికి అన్ని సదుపాయాలు సమకూరనున్నాయి. తొలిసారి జరుగుతున్న ఈ వైజ్ఞానిక పర్యటన విద్యార్థులకు మంచి అవకాశమని జిల్లా విద్యాశాఖాధికారి అప్పారావు పేర్కొన్నారు. ఇది వీరిలో శాస్త్ర సాంకేతిక, విజ్ఞానం పట్ల మరింత అవగాహనను పెంపొందించి నూతన ఆవిష్కరణలకు దోహదపడుతుందని చెప్పారు.

అప్పారావు

తుపాను తెచ్చిన తంటాలు..
ధరలకు రెక్కలు

ఇంటి బడ్జెట్ తారుమారు

చోడవరం, న్యూస్‌టుడే: మొంథా తుపాను ఆస్తుల పై తీవ్రంగా ప్రభావం లేకపోయినా నిత్యావసర సరకులు, కూరగాయలపై పడింది. సరకులు మార్కెట్లో అంతంత మాత్రంగానే దొరుకుతున్నాయి. ధరలు పెరిగిపోవడంతో మార్కెట్లో అందుబాటులో ఉండటం లేదు. ప్రధానంగా కూరగాయలపై తీవ్ర ప్రభావం పడింది. మార్కెట్‌లో కూడా వివిధ రకాలు అందుబాటులో ఉండటం లేదు.

పెరిగిన ధరల వివరాలు ఇలా..

కూరగాయలు	ప్రస్తుతం	తుపానుకు ముందు
బీరకాయ	రూ.82	రూ.50
బంగాళదుంప	రూ.50	రూ.20
వంకాయ	రూ.80	రూ.30
బెండ కాయలు	రూ.55	రూ.35
దొండకాయలు	రూ.70	రూ.45
టమాటా	రూ.25	రూ.45
క్యాబేజీ	రూ.40	రూ.20
చిక్కుడు	రూ.100	రూ.55
అనపకాయ(ఒక్కటి)	రూ.30	రూ.12

అరటికాయలు మూడు రూ.30, ఇక క్యారెట్, బీట్, కాప్సకమ్ కిలో వంద పైనే.

▸ కూరగాయలు ధరలు గతంతో పరిశీలిస్తే అమాంతం కిలోపై రూ.ముప్పై నుంచి నలభై వరకు పెరుగుదల కనిపిస్తోంది. చోడవరంలో కూరగాయల వ్యాపారుల వద్ద సరకు కొరత నెలకొంది. రైతుల వద్ద పంట లేదు. రోజూ మార్కెట్‌కు మండలంలోని అడ్డూరు నుంచి పది మంది రైతులు వంకాయ బస్తాలతో ద్విచక్ర వాహనాలపై వచ్చే వారు. ఇప్పుడు ఒక్కరు మాత్రమే వస్తున్నారు. దీంతో గిరాకీ పెరిగిందని వ్యాపారులు చెబుతున్నారు.


ధరలు పెరగడంతో తగ్గిన కాయకూరలు

ఆర్థిక భారం పెరిగింది..: ప్రతి నెల మా కుటుంబానికి రూ.వెయ్యి వరకు ఖర్చయ్యేది. ఇప్పుడు అది రెట్టింపు అయ్యేలా ఉంది. ప్రస్తుతం మరోవెయ్యి అదనంగా ఖర్చుపెట్టాల్సి ఉంది. పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలు ఈ ధరతో ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం దీనిపై దృష్టి సారించాలి. – విస్సారపు నాగూర్, చోడవరం పంచాయతీ

5న చోడవరంలో జాబ్‌మేళా

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నవంబరు 5న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు పేర్కొన్నారు. యువతకు ఉద్యోగాల కల్పనలో భాగంగా రాష్ట్ర వృత్తి నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళాలో 15 కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయని తెలిపారు. 18 సంవత్సరాల నుంచి 35 వయసు కలిగిన యువత హాజరుకావాలని చెప్పారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లాధికారి డా.ఎన్ గోవిందరావు మాట్లాడుతూ ఇతర సమాచారం కోసం వెబ్‌సైట్‌ను పరిశీలించాలన్నారు.

మండల పరిషత్తు సమావేశం..

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరం మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఈ నెల 5న జరుగుతుందని ఎంపీడీఓ ఆంజనేయులు తెలిపారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ గాడి కాసు అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో వివిధ అంశాలపై చర్చ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. గత నెల 30న జరగాల్సిన సమావేశం తుపాను కారణంగా వాయిదా పడినట్లు తెలిపారు.

బాధిత కుటుంబాలను ఆదుకున్నాం

చోడవరం, న్యూస్‌టుడే: మొంథా తుపానుతో ఇబ్బందులకు గురైన ముంపు బాధితులను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు అన్నారు. పట్టణంలో ముంపు బాధితులకు చైతన్యనగర్‌లోని రేషన్ డిపో నెం.02 వద్ద శుక్రవారం నిత్యావసర సరకులను ఎమ్మెల్యే రాజు పంపిణీ చేశారు. తహసీల్దారు ఎ.రామారావు అధ్యక్షతన జరిగిన ఈ పంపిణీలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పప్పు, నూనె, బంగాళాదుంపలు, ఉల్లిపాయలు ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే ప్రభుత్వసాయం అందనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బండి నూకాలమ్మ, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనూరు మల్లునాయుడు, వార్డు సభ్యులు తానవరపు శ్రీను, ఎంపీటీసీ మాజీ సభ్యురాలు పొట్నూరి మణి, సకురు కోటేశ్వరరావు, తెదేపా పట్టణ శాఖ అధ్యక్షుడు చిన్న, బాలిబోయిన దేముళ్లు, బానేయ్య కొనేరు నివాసితుల సంఘ ప్రతినిధి జి.కనకం, పార్థ రాజు, గూనూరు కనకమహాలక్ష్మి, భాజపా నియోజక వర్గ సమన్వయకర్త కందర్ప రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరకులను అందజేసిన ఎమ్మెల్యే రాజు

వరద ప్రాంతాల్లో సరకుల పంపిణీ

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని నిత్యావసర సరకుల పంపిణీ నేపథ్యంలో డి.గొట్టివాడ గ్రామంలో నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి హాజరయ్యారు. అనంతరం డి.గొట్టివాడ, ఒకే శివరాంపురం గ్రామాలప్రజల వారి సమస్యల పరిష్కారానికి వినతులు నేరుగా అందజేశారు. వాటిని పరిష్కరించేందుకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ▼ వరద బాధితులకు సరకులు పంపిణీ కార్యక్రమాన్ని ఒకే శ్రీరాంపురం టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడు గుమ్మాల గోవింద, కొయ్యాన రమణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎంపీపీ తాళ్లపురెడ్డి రాజారాం, మార్కెట్‌కమిటీ ఛైర్మన్ పుప్పాల అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్షుడు నందారపు సన్యాసిరావు, కార్యదర్శి పుప్పాల రమేష్, సర్పంచి అప్పలనాయుడు, తహసీల్దారు రమాదేవి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

దేవరాపల్లి : తుపాను బాధితులకు సరకుల పంపిణీ కార్యక్రమాన్ని గిరిసింగిలో ఏర్పాటు చేశారు. మాడుగుల నియోజకవర్గంలో 381 తుపాను బాధిత కుటుంబాలను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మాడుగుల మండలంలో 28, చీడికాడ మండలంలో 59 మంది, దేవరాపల్లి మండలంలో 291 మంది, కె.కోటపాడు మండలంలో మూడు కుటుంబాలను అన్ని విధాలా సాయం అందించామన్నారు. సర్పంచి గూడెపు రాము, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కర రావు, రైవాడ జలాశయ ఛైర్మన్ పాత్రునాయుడు, కూటమి నాయకులు శరఖాన సూర్యనారాయణ, పెద్దాడ వెంకటరమణ, డీడీ నాయుడు, చల్లా నానాజీ, రామ్మూర్తినాయుడు, తహసీల్దారు పి.లక్ష్మీదేవి పాల్గొన్నారు.

గురువులేనిదే విద్యా సమాజం లేదు

రావికమతం, న్యూస్‌టుడే: గురువులేనిదే విద్యా..సమాజం లేదని వి.మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. మట్టవానిపాలెం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్.బి.లక్ష్మణరావు ఉద్యోగ విరమణ కార్యక్రమం శుక్రవారం రావికమతం సిద్దార్థ హైస్కూల్లో జరిగింది. ఈ కార్యక్రమంలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్‌రాజు, మాజీ టీచర్స్ ఎమ్మెల్సీ పి.రఘువర్మ, మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. లక్ష్మణరావు, పద్మావతి దంపతులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల రాజు, మాజీ ఎంపీపీ మహాలక్ష్మినాయుడు, బుచ్చెయ్యపేట జడ్పీటీసీ సభ్యుడు రాంబాబు, సర్పంచి మంగ మోదినాయుడు, ఎంపీటీసీ సభ్యులు వేపాడ లక్ష్మీ నాగేశ్వరరావు, సూర్యనారాయణ, మండల తెదేపా మాజీ అధ్యక్షుడు రాజాన కొండనాయుడు, ఉపాధ్యాయ యూనియన్ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణరావు దంపతులను శాలువాతో సత్కరిస్తున్న ఎమ్మెల్యే బండారు

నీరు బయటకు పోయేలా చేయాలి

రావికమతం: తుపాను కారణంగా మడుల్లో నిలిచిపోయిన నీటిని బయటకు పోయేలా చూడాలని కొండెంపూడి కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.రాజ్‌కుమార్ సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మత్స్యవానిపాలెంలో రైతులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిలో ఆకుముడత తెగులు నివారణకు కరోజన్ 60 మి.లీ, ప్రొపికొనజోల్ 250 మి.లీ ఎకరాకు సరిపడా నీటిలో కలుపుకొని పిచికారీ చేయాలన్నారు. వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ రైతులు అందరూ ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని తెలియజేశారు. వ్యవసాయ సమాచారం కొరకు రిలయన్స్ ఫౌండేషన్ టోల్‌ఫ్రీ నెంబరు.18004198800కు సంప్రదించాలన్నారు.

కాజ్‌వే మరమ్మతుకు చర్యలు

చోడవరం, న్యూస్‌టుడే: తాచేరు వద్ద దెబ్బతిన్న తాత్కాలిక కాజ్‌వే పనులు చేపట్టి రాకపోకలకు అనువుగా మార్చేలా చర్యలు చేపట్టనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు తెలిపారు. దెబ్బతిన్న కాజ్‌వే పునర్నిర్మాణ పనులు శనివారం నుంచి ప్రారంభిస్తున్నారు. రెండు రోజుల్లో పనులు పూర్తిచేసి రాకపోకలు జరిపేలా చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులకు చెప్పినట్టు ఎమ్మెల్యే తెలిపారు. తుపాను కారణంగా దెబ్బతిన్న రహదారులను పునరుద్ధరించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు పేర్కొన్నారు.

విఘ్నేశ్వర ఆలయ ప్రారంభోత్సవం నేడు

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో శనివారం విఘ్నేశ్వర ఆలయం ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. తితిదే, శ్రీవారి ట్రస్టు సహకారంతో సిద్ధి బుద్ధి సమేత సంతాన గణపతి ఆలయం ప్రతిష్ఠ, పీఠాధిపతుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. హోమాలు, పూజలతోపాటు మధ్యాహ్నం భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బాలగణపతి ఆలయ అభివృద్ధి సేవా సంఘం నిర్వాహకులు తెలిపారు.

శివపార్వతుల కల్యాణం..

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: కార్తిక శుద్ధ ఏకాదశి పురస్కరించుకుని బలిఘట్టం బ్రహ్మలింగేశ్వరస్వామి కల్యాణోత్సవం శనివారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉప ఆలయాలలో భద్రపరిచిన పంచలోహ విగ్రహాలను ఆలయానికి చేర్చి సంప్రోక్షణ క్రతువును అర్చకులు పూర్తి చేశారు. ఎదురు సంవాదం, తిరువీధి ఉత్సవం అనంతరం రామాలయ ఆవరణలో స్వామివారి కల్యాణం నిర్వహిస్తారు. ప్రధాన అర్చకుడు కొత్తలంక ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కల్యాణం జరుగుతుంది.

శాంతించిన శారద

దేవరాపల్లి, న్యూస్‌టుడే : తుపాను ప్రభావంతో ఉగ్ర రూపం దాల్చిన శారదానది శాంతించింది. మొంథా తుపాను కారణంగా రైవాడ జలాశయానికి ఎగువన ఉన్న వాగులు, గెడ్డలు ఉప్పొంగడంతో నీటిమట్టం ఒక్కసారిగా పెరిగింది. దీంతో 15 వేల క్యూసెక్కుల వరద విడుదల చేయడంతో నదిలో ప్రవాహం తీవ్రంగా మారడంతో పరీవాహక ప్రాంతాల ప్రజలు కంటిమీద కునుకులేకుండా పోయింది. వరద తగ్గినందున సిబ్బంది సహకారంతో గేట్లు మూయించినట్లు జలాశయ డీఈఈ సత్యనారాయణ తెలిపారు.

వసతులు కరవు.. సమస్యల నెలవు

రావికమతం, న్యూస్‌టుడే: రావికమతం ప్రాంతీయ పశువుల ఆసుపత్రి పరిధిలోని గ్రామీణ పశువైద్య కేంద్రాల్లో వసతులు కొరవడ్డాయి. దీంతో పశువైద్యులు, సిబ్బంది కొరతతో పశువైద్య సేవలు అందడంలేదు. తాగునీరు, మరుగుదొడ్ల సహా కనీస వసతులు లేక రోగులతో వచ్చే రైతులు ఇబ్బంది పడుతున్నారు. రావికమతం, రోలుగుంట, కొత్తకోట, తట్టబంద, బుచ్చెంపేట, కుసర్లపూడిలో గ్రామీణ పశువైద్య కేంద్రాలు, కొంతలంలో ఉపకేంద్రం ఉన్నాయి.

▼ గ్రామీణ పశువైద్య కేంద్రంలో వైద్యులు, వెటర్నరీ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్ సహాముగ్గురు ఉండాలి. తట్టబంద, కుసర్లపూడి, కొంతలంలో డాక్టర్లు లేరు. తట్టబంద మినహా మిగతా చోట్ల అటెండర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇక్కడ పశువైద్య కేంద్రంలో రెండేళ్లుగా వైద్యుడు లేడు. ఇక్కడ పనిచేసిన డాక్టర్ జగన్మోహనరావు రెండేళ్ల కిందట బదిలీపై వెళ్లిపోయారు. ఆయన స్థానంలో నేటికీ మరొకరిని నియమించలేదు.

శిథిలావస్థలో కొత్తకోటలోని పశువైద్య భవనం

▼ రోలుగుంట పశువైద్య కేంద్రం వైద్యుడు నూకేశ్వరరావు ఇక్కడ ఇన్‌ఛార్జిగా ఉన్నారు. విశాఖడెయిరీ పాల సంఘం భవనంలో నడుస్తోంది. చిన్నపాటి రెండు గదుల్లో ఒక దానిలో మందులు, మరొక దాంట్లో సిబ్బంది ఉంటున్నారు. వర్షాలకు కారిపోయి మందులు పాడవుతున్నాయి. కొత్తకోట పశువైద్య కేంద్రంలో ముగ్గురు ఉద్యోగులకు ఇద్దరే ఉన్నారు. డాక్టర్ బాలాజీ, వెటర్నరీ అసిస్టెంట్ అప్పలనాయుడు పనిచేస్తున్నారు. ఇక్కడి పశువైద్య భవనం గతంలో కూలిపోగా కొత్తది నిర్మించారు. అదీ కూడా శిథిలావస్థకు చేరింది. బుచ్చెంపేటలో సొంత భవనం లేదు. కుసర్లపూడిలో డాక్టర్, అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కొంతలంలోని సబ్ సెంటర్‌లో వెటర్నరీ అసిస్టెంట్ ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారు.

▼ ఈ ప్రాంతంలో పాడిపరిశ్రమపై ఆధారపడి నివసిస్తున్నవారు ఎందరో ఉన్నారు. పాలు ఇచ్చే ఆవులు, గేదెల సంఖ్య అధికంగా ఉంటుంది. చూడి పరీక్షలు సహా జబ్బు చేసినా, వ్యాధుల బారిన పడినా పశువులను పశువైద్య కేంద్రాలకు తీసుకొస్తారు. సిబ్బంది లేకపోవడంతో మూగజీవాలకు సకాలంలో వైద్యం అందడం లేదు.

గుంతలను పూడ్చిస్తున్న అధికారులు

శరవేగంగా పునరుద్ధరణ పనులు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: బీఎన్ రోడ్డులో వడ్డాది ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద పెద్ద గుంతలు పడ్డాయి. వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. దీంతో ఎంపీడీవో శివప్రసాద్, తహసీల్దార్ లక్ష్మీ స్పందించి గుంతలను పూడ్చించేందుకు చర్యలు తీసుకున్నారు.

కృష్ణదేవిపేట: పాతముల్లుపేటలో తుపాను ప్రభావం కారణంగా విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. ఈ విషయం సర్పంచి గెద్ద ఆదిలక్ష్మి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో కొత్తవి ఏర్పాటు చేశారు.

ప్రకృతి వ్యవసాయంతో సత్ఫలితాలు

మాకవరపాలెం, న్యూస్‌టుడే: తక్కువ పెట్టుబడులతో ప్రకృతి వ్యవసాయం మంచి ఫలితాలు ఇస్తోందని జిల్లా ప్రాజెక్టు అధికారి పి.అరుణ్‌కుమార్ రైతులకు వివరించారు. నారాయణరాజుపేటలో ప్రకృతి వ్యవసాయ మందుల దుకాణాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. రసాయన ఎరువులు వాడకం తగ్గిస్తే భూసారం పెరుగుతుందని ఎటువంటి పంటలు వేసుకున్నా మంచి దిగుబడులు వస్తాయన్నారు. ఈ దిశగా గ్రామాల్లో రైతులు దృష్టి సారించి సిబ్బంది సూచనలు పాటించడం ద్వారా తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు సాధించాలని అరుణ్‌కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సుదర్శన్, రైతులు పాల్గొన్నారు.

రసాయనాల వాడకంపై రైతులకు వివరిస్తున్న అరుణ్‌కుమార్

ఏఓ సుధాకర్‌ను సత్కరిస్తున్న ఆర్డీఓ రమణ

ఏఓ సేవలు ప్రశంసనీయం

నర్సీపట్నం, న్యూస్‌టుడే: స్థానిక సబ్ కలెక్టరేట్‌లో ఉద్యోగ విరమణ చేసిన కార్యాలయం పాలనాధికారి సుధాకర్ సేవలు ఆదర్శనీయమని ఆర్డీఓ రమణ ప్రశంసించారు. కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం ఆయనను ఘనంగా సత్కరించారు. పాలనాధికారి పదవికి పూర్తిన్యాయం చేకూర్చారని ఆర్డీఓ అన్నారు. డివిజన్లోని తహసీల్దార్లు, డీటీలు, రెవెన్యూ సిబ్బంది ఇందులో పాల్గొన్నారు. రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులు హాజరై సుధాకర్ దంపతులను సత్కరించారు.

భళా.. చిన్నారుల చిత్రకళ!

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: చిత్రకళలో వివిధ పాఠశాలల విద్యార్థులు సృజన చూపారు. ప్రకృతి, దేవతామూర్తులు, సామాజిక సమస్యలు ఇలా అనేక అంశాలపై ఆలోచింపచేసేలా బొమ్మలేసి రంగులద్దారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సీపట్నంలో పీఆర్‌టీయూ బాలల ప్రతిభాపాటవ పోటీలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా శుక్రవారం చిత్రకళ పోటీ నిర్వహించారు. రావికమతం, రోలుగుంట, కోటవురట్ల, నర్సీపట్నం, మాకవరపాలెం, గొలుగొండ, నాతవరం, మాకవరపాలెం మండలాల్లోని వివిధ పాఠశాలల నుంచి మూడు వందలకు పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర జ్యోతి వెలిగించి ప్రారంభించారు. రెండు దశాబ్దాలుగా బాలలకు వివిధ పోటీలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డీజీనాథ్, కల్చరల్ కమిటీ కన్వీనర్ రవిశంకర్ (బాబిమస్టారు) తదితరులు పాల్గొన్నారు.

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: మండల స్థాయిలో జరిగిన క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో బాలికలు ప్రతిభ కనబరిచి నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మండలం నుంచి 14 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి ముగ్గురు చొప్పున మొత్తం 42మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలను ఎంఈఓ సింహాచలం శుక్రవారం ప్రారంభించారు. విజేతలు హిమవర్షిణి, పూజిత, హర్షిణిలకు హెచ్ఎం రామిరెడ్డితో కలిసి ధ్రువపత్రాలను అందించారు.

చిత్రాలను చూపుతున్న విద్యార్థులు

దేవరాపల్లి: మండల స్థాయి వ్యాసరచన, వక్తృత్వ పోటీలు దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగాయి. ఎస్.వి.ఎస్ మేఘన, జి.వనజ, వర్షిణి గెలుపొందారు. వీరు ఈ నెల 3న నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొంటారు.

పాడిపశువుల ఆరోగ్యంపై అప్రమత్తం

గొలుగొండ: వాతావరణ పరిస్థితులు మారిన నేపథ్యంలో పాడిపశువుల ఆరోగ్యంపై రైతులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని పశువైద్యాధికారులు దుర్గాప్రసాద్, సురేష్, శిరీష అన్నారు. గుండుపాల, పాకలపాడు, చీడిగుమ్మలలో శుక్రవారం శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యం అందించారు. వర్షాల సమయంలో గేదెలు, ఆవులతోపాటు దూడల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సంచార వైద్యాధికారి హరిత పాల్గొన్నారు.

గల్లంతైన వ్యక్తి మృతదేహం గుర్తింపు

కె.కోటపాడు, న్యూస్‌టుడే : పెద్దగెడ్డలో గల్లంతైన బంటు అప్పలనాయుడు(40) మృతదేహం చిట్టిగెడ్డలో తేలింది. కె.కోటపాడు ఎస్ఐ ధనుంజయ తన సిబ్బందితో పాటు మృతుని కుటుంబసభ్యులు పెద్దగెడ్డ మొదలుకుని చిట్టిగెడ్డలో గాలింపు చేపట్టగా చెట్లలో చిక్కున్న మృతదేహాన్ని గుర్తించారు. పాడిపశువులను మేతకు తీసుకువెళ్లి గెడ్డలో వాటిని కడుగుతుండగా ప్రవాహం ఉద్ధృతికి కొట్టుకుపోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై పోలీసులు కేసును మోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

నర్సీపట్నం, న్యూస్‌టుడే: సమస్య: శారదానగర్‌లో నాగన్న లైన్‌లోని కాలువల్లో పూడిక తీయలేదు. దీనికి తోడు పిచ్చిమొక్కలు బలిసి దోమలు, పాములు ఎక్కువయ్యాయి.– **ఆనందరావు, ఉపాధ్యాయుడు, శారదానగర్** ✔: కాలువల్లో పూడికతో పాటు తుప్పలు తొలగించడానికి చర్యలు తీసుకుంటాం.– వి.చిట్టిబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, నర్సీపట్నం

తుప్పలు తొలగించారు

స్పందనకు వందనం

గొలుగొండ, న్యూస్‌టుడే: జోగుంపేట నుంచి అరకిలోమీటరు దూరంలోని జడ్పీ హైస్కూల్‌కు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఏపుగా తుప్పలు పెరిగిపోయాయి. ఈ దారిలో పాములు, తేళ్లు తిరుగుతుండటంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై గత నెల 11న 'మేమున్నాం. మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. సిబ్బంది స్పందించి తుప్పలు తొలగించారు.

ఖండివరం కల్వర్టు నిర్మాణానికి ప్రతిపాదనలు

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడ మండలం కోనాం-బీఎన్ రోడ్డులోని ఖండివరం అభయాంజనేయస్వామి ఆలయం వద్ద కల్వర్టు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తున్నట్లు ఆర్అండ్‌బీ ఏఈ శ్రీనివాసరావు చెప్పారు. ఇక్కడ కల్వర్టుకు రంధ్రం పడిన సమస్యపై గత నెల 25న 'రోడ్డు మధ్యలో గండం' శీర్షికన 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీంతోపాటు కూటమినాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఏఈ శ్రీనివాసరావు పరిశీలించి నిర్మాణం చేపట్టడానికి కొలతలు వేశారు. పూర్తిస్థాయిలో కల్వర్టు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు

ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం

రావికమతం, న్యూస్‌టుడే: పోలీస్ సర్కిల్ కేంద్రం కొత్తకోటలో శుక్రవారం సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్ జయంతి సందర్భంగా పోలీసులు 'రాష్ట్రీయ ఏక్తా దివస్- రన్ ఫర్ యూనిటీ ఫర్ ఇండియా' కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తకోట సీఐ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని రోలుగుంట, కొత్తకోట, రావికమతం, బుచ్చెయ్యపేట పోలీస్‌స్టేషన్ల ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, స్థానిక యువకులు 100మందితో 4కి.మీల పరుగు పూర్తిచేశారు.

కొత్తకోటలో పోలీసుల అవగాహన ర్యాలీ

మాడుగుల గ్రామీణం: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్ 150వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి విద్యార్థులు, అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ జయలక్ష్మి మాట్లాడుతూ పటేల్ సేవలను కొనియాడారు.

చోడవరం పట్టణం: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథంలో ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవం జరిపారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ సత్యవతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ సేవలు చిరస్మరణీయం

నర్సీపట్నం అర్బన్: దివంగత ప్రధాని ఇందిరాగాంధీ దేశానికి అందించిన సేవలు స్మరణీయమని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మీసాల సుబ్బన్న అన్నారు. ఆమె 41వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రామారావుపేటలోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నంగిన రమణ పాల్గొన్నారు. ★ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యత దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు చక్రవర్తి పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా శ్రీ ఎన్. పంకజ్ కుమార్, సర్వే నెంబరు. 30లో విస్తీర్ణం: 3.00 హెక్టార్లలో, మాకవరపాలెం గ్రామం, మాకవరపాలెం మండలం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్, పర్యావరణ అనుమతులు యొక్క అర్డర్ నెం: SEIAA/AP/MIN/EC/AK/09/2025/1809/273.10&273.08, తేది: 28.10.2025, రోడ్ మెటల్ & బిల్డింగ్ స్టోన్ తవ్వకం కోసం SEIAA, ఆంధ్రప్రదేశ్ నుండి పర్యావరణ అనుమతులు పొందియున్నారు. ఆ ప్రతులు పరివేష్ పోర్టల్, పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ (MoEF & CC) వెబ్‌సైట్ నందు లభించును.

ఇట్లు
శ్రీ ఎన్. పంకజ్ కుమార్

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ స్క్రీన్-1
మాస్ జాతర
స్క్రీన్-2
కె ర్యాంప్

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పెందుర్తి, న్యూస్‌టుడే: చినముషిడివాడ 33/11కేవీ ఉపకేంద్రం పరిధి 11కేవీ లక్ష్మీనగర్ ఫీడర్‌పై చేపట్టే మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుం దని జోన్-3 ఈఈ సింహాచలంనాయుడు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కిశోర్ లేఅవుట్, పీఎఫ్ కాలనీ, రిజిస్టర్ కార్యాలయం ప్రాంతం, ఎస్సీ, బీసీ కాలనీ, చాణక్య నగర్, కంపరవీధి, సావిత్రినగర్, తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే: ?: శనాతివాని పాలెం సుందరశ్యాం కాలనీలో 1బీ/6/1/2 స్తంభం వీధి దీపం రెండు నెలలుగా వెలగడం లేదు. - విశ్వేశ్వరరావు ✓: మరమ్మతులు చేయిస్తాం. - హరిబహదూర్, ఏఈ, జోన్-8

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ గ్రామంలో బస్ షెల్టర్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. - రమణ. ✓: సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. - మురళీధర్ పట్నాయక్, పంచాయతీ కార్యదర్శి, పరవాడ.

మ్యాన్‌హోల్‌పై పలక ఏర్పాటు

స్పందనకు వందనం



పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం గొర్లెవాని పాలెం జేఎన్ఎన్ యూఆర్ఎం కాలనీ భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్ మూత శిథిలమై, స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై 'ఈనాడు' లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. ఎంపీడీవో రమేశ్‌నాయుడు, పంచాయతీ కార్యదర్శి తరుణశ్రీ ఆధ్వ ర్యంలో మ్యాన్‌హోల్‌పై సిమెంట్ పలక ఏర్పాటు చేయించారు.

గోతుల్లో నీరు తొలగింపు

వి.జుత్తాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం వి.జుత్తాడ గ్రామ ప్రధాన రహదారిలోని గోతుల్లో వర్షం నీరు నిలిచిపోయి రాకపోకలకు ఇబ్బందులు తలె త్తిన నేపథ్యంలో శుక్రవారం ఈనాడులో 'ఈ నీళ్ల కింద గోతులున్నాయ్' శీర్షికన ప్రచురిత మైన వార్తకు అధికారులు స్పందించారు. పంచాయతీ కార్యదర్శి కూండ్రపు ప్రసాద్ చర్యలు చేపట్టారు. పారిశుద్ధ్య సిబ్బందితో కచ్చా కాలువ తవ్వించి గోతుల్లోని నీరు కాలువల్లోకి వెళ్లేలా చర్యలు చేపట్టారు.

తవ్వకాలు.. తాత్కాలిక పూడ్చివేతలు..!

అధ్వానంగా బీఆర్టీఎస్ సర్వీసు రోడ్లు
ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట నుంచి అటు పెందుర్తి, ఇటు గోపాలపట్నం వైపు వెళ్లే సర్వీసు రహ దారులు పూర్తిగా ఛిద్రమయ్యాయి. భూగర్భ విద్యుత్తు లైన్ల ఏర్పాటుకు, ప్రైవేటు సంస్థల కేబుల్స్ అమరిక కోసం భారీ గోతులు తవ్వారు. పనులు పూర్తి చేసిన తర్వాత, ఆయా గోతుల్ని పూర్తిస్థాయిలో పూడ్చకపోవ డంతో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లన్నీ అధ్వానంగా మారాయి. దీంతో ప్రయాణికులు రాకపోకలు సాగించేం దుకు ఇబ్బంది పడుతున్నారు.

★ ఇప్పుడు మళ్లీ కొన్ని చోట్ల పనులు జరుగుతు న్నాయి. పని ప్రదేశంలో ఒకటి, రెండు చోట్ల మినహా యిస్తే మిగిలిన చోట్ల ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ద్విచక్ర వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. రాత్రి సమయంలో పలువురు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు.

ఇటీవల వర్షాలకు ఛిద్రమైన రహదారి

ఆర్ఆర్ వెంకటాపురం సమీపంలో తవ్విన గొయ్యి వద్ద కానరాని హెచ్చరిక బోర్డు

గ్యాస్ పైపుల కోసం..

ఏడాది కిందట గ్యాస్ పైపు లైన్ల నిర్మాణానికి రోడ్డుపై తవ్వకాలు జరిపారు. ఆయా చోట్ల శాశ్వత పద్ధ తిలో గోతుల్ని పూడ్చకపోవ డంతో.. ప్రతి చోటా రహదారి కుంగిపోయింది. మరో ప్రైవేటు కేబుల్ సంస్థ చేపట్టిన పనుల ప్రాంతంలోనూ ప్ర స్తుతం గోతులు ఏర్పడ్డాయి.

★ ఈ సమస్యపై జీవీఎంసీ అధికా రులు స్పందించి.. రహదారికి పూర్తిస్థా యిలో మరమ్మతులు చేయించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

రహదారుల్లో ఏర్పడిన గోతుల్ని క్షేత్రస్థాయిలో పరి శీలిస్తాం. గతంలో తవ్వ కాలు చేపట్టిన సంస్థల యాజమాన్యాలతో మాట్లాడి, మరమ్మతులకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం విద్యుత్తు శాఖ ఆధ్వ ర్యంలో పనులు జరుగుతు న్నాయి. ఆయా గోతుల పూడ్చి వేత పనులను నాణ్యతా ప్రమా ణాలతో చేపట్టాలని గుత్తేదారుడికి ముందుగానే ఆదేశాలు జారీ చేస్తాం. -శంకర్రావు, జోనల్ కమిషనర్, జోన్-8

ఏడేళ్లు.. పూర్తికాని పనులు

తుప్పల మధ్య అసంపూర్తిగా ఉన్న ఈత కొలను

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే : జీవీ ఎంసీ 97వ వార్డు చినముషిడివాడ వుడా కాలనీలో 2018లో చేపట్టిన ఈతకొలను నిర్మాణ పనులు నేటికీ పూర్తి కాలేదు. ఏడేళ్ల కిందట రూ.2 కోట్ల వీఎంఆర్ డీఏ నిధులతో కొలను నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ప్రాథమిక పనులు చేపట్టి, ఆ తర్వాత అసంపూర్తిగా వదిలేశారు. అనంతరం వైకాపా ప్రభుత్వం అధికారంలో రావడంతో కొలను నిర్మాణాన్ని పట్టించుకున్న నాథుడే కనిపించ లేదు. ప్రస్తుతం నిర్మాణ ప్రదేశంలో తుప్పలు పెరిగిపోయి, విషపురు గులు సంచరిస్తున్నాయి. ● అయితే ఆదివారాలు, సెలవు రోజుల్లో స్థానిక పిల్లలు కొందరు అక్కడే ఆటలు ఆడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈత కొలను ప్రాంగణాన్ని క్రీడా ప్రాంగణంగా మార్చితే ప్రయోజనం ఉంటుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ సమస్యపై అధి కారులు, ప్రజా ప్రతినిధులు దృష్టి సారించా లని స్థానికులు కోరుతున్నారు.

బొగ్గు లారీ బోల్తా

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం కలపాక పంచాయతీ పరిధి స్వయంభూవరం దుర్గమాంబ ఆలయ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున బొగ్గు లారీ బోల్తా పడింది. స్థానికుల వివరాల మేరకు.. గంగవరం పోర్టు నుంచి పరవాడ మీదుగా పాలవలస హిందుజా పవర్‌ప్లాంట్‌కు వెళ్తున్న లారీ... ఎదురుగా వస్తున్న మరో లారీని తప్పించ బోయి బోల్తా పడింది. లారీడ్రైవర్ రంజిత్ కుమార్ సురక్షితంగా బయటపడ్డాడు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

ప్రశంసా పత్రం అందుకుంటున్న ప్రిన్సిపల్ చంద్రశేఖర్

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.చంద్రశేఖర్ సేవలకు గుర్తింపు దక్కింది. విద్యార్థుల ఉన్నతి, నైపుణ్యాభివృద్ధి సాధనలో ఆయన చేసిన కృషికి ఐబీఎం సంస్థ ప్రశంసిం చింది. శుక్రవారం దిల్లీలో ఐబీఎం సంస్థ నిర్వహించిన సీఎస్ఆర్ వార్షిక సమ్మిట్‌లో సంస్థ ప్రతినిధుల చేతుల మీదుగా చంద్రశేఖర్ ప్రశంసాపత్రం అందుకున్నారు. ఐబీఎం సంస్థ ద్వారా కళాశాలలో నిర్వహించిన స్కిల్‌బిల్డ్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంతో ఈ గౌరవం దక్కిందని ఆయన తెలిపారు.

సీఎం చొరవతో బాధితులకు సాయం

పెందుర్తి, న్యూస్‌టుడే: సాంకేతికత సాయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మొంథా తుపాను నష్టాన్ని తగ్గించే ప్రయత్నం చేశారని అన కాపల్లి ఎంపీ సీఎం రమేశ్ పేర్కొన్నారు. పెందుర్తిలో శుక్రవారం జరిగిన కార్యక్ర మంలో ఆయన పాల్గొని... తుపాను బాధి తులకు ఆర్థిక సాయం, నిత్యావసరాలు అందించారు. రాష్ట్రంలో ఎంపీలంతా కలిసి కేంద్రం నుంచి తుపాను సాయాన్ని తీసు కొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు చొరవతో పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందిన ప్రతి కుటుంబానికి రూ.3 వేలు, ఆరు రకాల నిత్యావసర సరకులు అందజేస్తు న్నామన్నారు. జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు, తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జి, రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి కార్పొ రేషన్ డైరెక్టర్ మడక పార్వతి, కార్పొరే టర్లు ముమ్మన దేముడు, బల్ల శ్రీనివాస రావు, రాపర్తి కన్నా, పెందుర్తి తహసీల్దార్ ఎ.వెంకట అప్పారావు, ఇన్‌ఛార్జి ఎంపీడీవో కొల్లి వెంకట రావు, జోన్-8 జెడ్సీ శంకరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందిస్తున్న ఎంపీ సీఎం రమేశ్, ప్రజాప్రతినిధులు, నాయకులు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం గొర్లెవాని పాలెం, గుల్లేపల్లి, మళ్లనాయుడు పాలెం, రాయపురం అగ్రహారం గ్రామాల్లో తుపాను బాధిత కుటుం బాలకు శుక్రవారం తహసీల్దార్ బి. చిన్నికృష్ణ ఆధ్వర్యంలో నిత్యావసర సరకులు అందజేశారు. ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం, కిలో చొప్పున కందిపప్పు, పప్పు, పంచదార, నూనె, బంగాళదుం పలు పంపిణీ చేశారు. కార్యక్ర మంలో సీఐ రామచంద్రరావు, ఆర్ఐ శ్రీనివాస్, సీఎస్‌డీటీ రాజేశ్వరి, వీరయ్య, వీఆర్వోలు కామరాజు, శేఖర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

గొర్లెవానిపాలెంలో సరకులు అందిస్తున్న తహసీల్దార్ చిన్నికృష్ణ

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

పరవాడ, న్యూస్‌టుడే: నిఘా వారో త్సవాల్లో భాగంగా ఉక్కు నగరం పవర్ గ్రిడ్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పరవాడ జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశా లలో 'నిఘా..అందరి బాధ్యత' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వ హించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సంస్థ చీఫ్ మేనేజర్ పి.రాజు మాట్లాడుతూ.. విద్యార్థులంతా నైతిక విలువలతో కూడిన విద్యను అభ్య సించి ఉన్నతస్థాయికి చేరుకోవాలని సూచించారు. అనంతరం విజేత లుగా నిలిచిన విద్యార్థులు టి. కారుణ్య, ఎన్.దీక్షిత, బి.పూజిత, దీక్షిత ప్రియ, దుర్గ, తదితరులకు బహుమతులు అందజేశారు. కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యిని రాజశ్రీ, సంస్థ ప్రతినిధులు సుబ్రహ్మణ్యం, పైలా అప్పారావు, సిబ్బంది నాగలక్ష్మి, కుమారి పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎంఈఓ-1 లక్ష్మణరావు ఆధ్వర్యంలో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వ హించారు. వ్యాసరచనలో మల్లునా యుడుపాలెం జడ్పీ ఉన్నత పాఠశా లకు చెందిన పి.హేమశ్రీ, వక్తృత్వ పోటీల్లో సబ్బవరం జీహెచ్ఎస్‌కి చెందిన కేస్తురావు, క్విజ్ పోటీల్లో ఏపీఎస్‌డబ్ల్యూఆర్(గురుకులం)కు చెందిన జె.నిస్సీ ప్రతిభ చూపారని ఎంఈఓ తెలిపారు. విజేతలు త్వరలో నియోజకవర్గస్థాయి పోటీల్లో పాల్గొం టారన్నారు. సబ్బవరం జీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు తిరుమలరావు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులతో పవర్‌గ్రిడ్ సంస్థ చీఫ్ మేనేజర్ పి.రాజు, తదితరులు

సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..

ఎట్టకేలకు పూడికతీత

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం టెక్కలిపాలెంలోని ఓ కల్వర్టు పూడి కతో నిండిపోయింది. దీంతో మురుగు నీరు ఎక్కడికక్కడ స్తంభిస్తుంది. ఈ సమస్యపై స్థానికుల ఫిర్యాదుతో తహసీల్దార్ స్పందిం చారు. శుక్రవారం పారిశుద్ధ్య సిబ్బందితో పూడి కతీత పనులు చేయించారు.

పాఠశాలకు సామగ్రి వితరణ

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం ఆరిపాక జడ్పీ పాఠశాలలో పని చేస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు రాళ్లపల్లి ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయుడు అబ్బాయి దొర రూ.8 వేలతో డ్రమ్స్ కొనుగోలు చేసి పాఠ శాలకు వితరణగా అందించారు. శుక్రవారం వారిని మండల విద్యాశాఖాధికారి-2 ఎంజే రవీం ద్రబాబు, పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మన్ మళ్ల యోగి, ఉపాధ్యాయులు అభినందించారు.

దాతలు అందించిన పరికరాలు

అన్నప్రసాద పథకానికి రూ.5 లక్షల విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకా నికి నగరంలోని చినవాల్తేర్ ప్రాంతానికి చెందిన డాక్టర్ ఆర్.వి.మణవాలయ్య శుక్రవారం రూ.5 లక్షలు భారీ విరాళం సమర్పించారు. విరాళాన్ని నగదు రూపంలో అన్నప్రసాద విభాగం పర్యవేక్ష కుడు పాలూరి నరసింగరావుకు అందజేశారు. అధికారులు దాతకు స్వామివారి దర్శనం కల్పిం చారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

దాత మణవాలయ్యకు విరాళం ధ్రువపత్రం అందిస్తున్న పర్యవేక్షకుడు నరసింగరావు

రాకపోకలకు ఇక్కట్లు

అనకాపల్లి-సబ్బవరం ప్రధాన రహదా రిలోని అసక పల్లి కొండ మలుపు వద్ద మురుగు నీరు నిలిచిపోతోంది. దీంతో నిత్యం రాకపోకలు సాగించే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక ఇరువాడ కాలనీ నుంచి మురుగు నీరు ప్రవహించేందుకు నిర్మించిన కాలువ పూడికతో నిండిపోయింది. దీంతో మురుగు ముందుకెళ్లే మార్గం లేక రహదారిపైకి చేరుతుంది. ఈ సమస్యపై అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవా లని పలువురు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, సబ్బవరం,

ప్రధాన కూడలిలో మురుగు ప్రవాహం

జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కూడలి వద్ద భూగర్భ మురుగు నీటి వ్యవస్థ మ్యాన్‌హోల్ నుంచి మురుగు, వర్షం నీరు ఉబికి వస్తోంది. ఇటీవల కురిసిన వర్షాలకు యూజీడీ పంపులు నిండిపో యాయి. వర్షాలు తగ్గినా ఈ ప్రాంతంలో గొట్టాలు పూడుకు పోయి మురుగు, వరద నీరు పొంగుతుంది. దీంతో ఈ ప్రాంతమంతా అపరిశుభ్రంగా మారింది. నిత్యం వందలాది మంది కూడలి మీదుగా రాకపోకలు సాగిస్తుంటారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరారు. -న్యూస్‌టుడే, పెందుర్తి

గోతులైనా పూడ్చండి సారూ..

జీవీఎంసీ 96వ వార్డు పెందుర్తి జనచైతన్య లేఅవు ట్ కాలనీ రహదారి లోని గోతులతో నిత్యం అవస్థలు తప్పడం లేదని నివాసితులు వాపోతున్నారు. కాలనీలోని పార్కు ప్రాంతంలో రహదారి ఛిద్రమైపోయింది. వర్షాలకు గోతుల్లో నీరు చేరి చెరువును తలపిస్తోంది. పెందుర్తి నుంచి చినముషిడివాడ వెళ్లేందుకు ప్రత్యామ్నాయంగా ఈ రహ దారిని పలువురు వినియోగిస్తున్నారు. గోతుల దారిలో ద్విచక్ర వాహనాలపై వెళ్లేందుకు సాహసం చేయాల్సి వస్తోందని వాపో తున్నారు. కనీసం గోతులైనా పూడ్చితే ఉపశమనంగా ఉంటుం దని పేర్కొన్నారు. అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవా లని కోరుతున్నారు. -న్యూస్‌టుడే, పెందుర్తి

రహదారులు బాగు చేయరూ..!

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ సినిమాహాల్ కూడలిలో శిథిలమైన రహదారికి మరమ్మతులు చేయాలని సిటూ నాయ కులు కోరారు. ఈ మేరకు వారు శుక్రవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. సిటూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గనిశెట్టి సత్యనారా యణ మాట్లాడుతూ.. పరవాడ నుంచి ఊటగెడ్డకూడలికి వెళ్లే మార్గం, ఎన్టీపీసీ, లంకెలపాలెం రహదారులు పూర్తిగా ధ్వంస మయ్యాయని, వెంటనే బాగు చేయాలని కోరారు.

నిరసన తెలుపుతున్న సీఐటీయూ ప్రతినిధులు

శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ఈ. భోనంగి ఫార్మాసిటీ పునరావాస కాలనీ కొండపై కొలు వైన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం కార్తిక మాసోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు, నిత్య సహస్రనామార్చన జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీహరికృష్ణమా చార్యుల ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి తద నంతరం నిత్య కల్యాణోత్సవాన్ని కనుల పండువగా జరిపించారు.

వేంకటాద్రిపై ముగిసిన పవిత్రోత్సవాలు

వేంకటాద్రిపై మహా పూర్ణాహుతి నిర్వహిస్తున్న అర్చకులు

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: వేంకటాద్రిపై శ్రీనివాసుడి సన్నిధిలో జరుగుతున్న వార్షిక పవిత్రో త్సవాలు శుక్రవారం సాయంత్రం మహా పూర్ణాహుతితో సంప్రదాయబద్ధంగా పరిసమాప్తమయ్యాయి. ఆలయ ప్రధా నార్చకులు మహర్తి రామానుజాచార్యుల నేతృత్వంలో అర్చకులు వేకువజా మున శ్రీవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు జరి పారు. నిత్యహోమం, సేవాకాలం నిర్వహించారు. ఈవో నీలిమ, భక్తులు వైదిక కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

కనకదుర్గమ్మకు పూజలు

ఎస్ఆర్‌పురం(పెందుర్తి), న్యూస్‌టుడే : పెందుర్తి మండలం ఎస్ఆర్‌పురంలో కొలువైన కనకదుర్గ అమ్మవారికి శుక్రవారం విశేష పూజలు జరిగాయి. ఆలయ ధర్మకర్త కాయితి ఎర్రిబాబు ఆధ్వర్యంలో అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలకరించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

ఉత్సాహంగా ఫ్రూట్ మిక్సింగ్ కార్యక్రమం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: గ్రామీణ తహసీల్దారు కార్యాలయం పక్కన గల ఫుడ్‌క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో శుక్రవారం క్రిస్మస్ కేక్ తయారీలో భాగంగా ఫ్రూట్ మిక్సింగ్ కార్యక్రమం నిర్వహించారు. పలురకాల ఎండు ఫలాలు, సుగంధ ద్రవ్యాలు కలిపిన మిశ్రమాన్ని నెల రోజులపాటు నిల్వ ఉంచి, తరువాత క్రిస్మస్ కేక్ తయారీలో ఉపయోగిస్తామని నిర్వాహకులు తెలిపారు. అలా తయారు చేసిన కేక్‌ను విద్యార్థులు, అధ్యాపకులకు పంపిణీ చేస్తామని ప్రధాన అధ్యాపకులు పార్థసారథి తెలిపారు. ముఖ్య అతిథిగా డాల్ఫిన్ హోటల్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ చెఫ్ వెంకటనాయుడు పాల్గొని కేక్ తయారీలో విద్యార్థులకు సూచనలు ఇచ్చారు

ఫ్రూట్ మిక్సింగ్‌లో పాల్గొన్న ఫుడ్‌క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులు, అధ్యాపకులు

ప్రణాళిక విభాగానికి 22 ఫిర్యాదులు

వినతులు స్వీకరిస్తున్న ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి ప్రభాకరరావు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మహా విశాఖ నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం ఆధ్వ ర్యంలో శుక్రవారం నిర్వ హించిన ఓపెన్ ఫోరానికి 22 ఫిర్యాదులు వచ్చాయి. జోన్-1కు ఒకటి, జోన్-2కు రెండు, జోన్-3కు 6, జోన్-5కు 6, జోన్-6కు 1, జోన్-8కు 6 చొప్పున వినతులు అందాయి. వాటిని ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి ప్రభాకరరావు స్వీకరించి, పరిష్కార చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

'ప్రకటన బోర్డుల ఆదాయం'పై ఆరా

కార్పొరేషన్, న్యూస్‌టుడే: నగరంలో ప్రకటనల బోర్డుల నుంచి ఎంత ఆదాయం వస్తుంది..? వాటిని గుత్త ప్రాతిప దికన ఏఏ సంస్థలకు కేటాయించారు..? తదితర అంశాలపై పూర్తిస్థాయి నివేదిక అందజేయాలని మేయర్ పీలా శ్రీనివా సరావు ఆదేశించారు. శుక్రవారం ఆయన ప్రణాళికాధికా రులు, హోర్డింగ్‌ల నిర్వాహకులతో సమావేశమయ్యారు. నామినేషన్ పద్ధతిలో ప్రకటనల బోర్డుల కేటాయింపు సరి కాదని, వాటిని రద్దు చేసి టెండర్ల ద్వారా ఏజెన్సీలకు అప్ప గించాలన్నారు. ప్రకటన బోర్డుల నిర్వాహకుల నుంచి రావా ల్సిన బకాయిలపై మేయర్ ఆరా తీశారు. సమావేశంలో ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి ప్రభాకరరావు, సహాయ ప్రణాళికాధికారి షబ్నన్‌శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో కొత్తగా 405 పింఛన్లు మంజూరు

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: జిల్లాలో 405 కొత్త పింఛన్లు మంజూరయ్యాయి. వీటి కింద లబ్ధిదారులకు మొత్తం రూ.22,52,500 పంపిణీ చేయనున్నారు. ఆనందపురంలో 13 మందికి, భీమిలి గ్రామీణంలో-11, పద్మనాభంలో-9, పెందుర్తిలో-11, జోన్-1 భీమిలి అర్బన్‌లో 23 మందికి, జోన్-2 మధురవాడలో-65, జోన్-3 ఆశీల్‌మెట్టలో-37, జోన్-4 సూర్యాబాగ్‌లో-34, జోన్-5 జ్ఞానాపురంలో-55, జోన్-6 గాజువాకలో-103 మందికి, జోన్-8 వేపగుంటలో-44 మందికి కొత్త పింఛన్లు మంజూరయ్యాయని అధికారులు చెప్పారు. వీటిని ఆయా ప్రాంతాల ఎమ్మెల్యేల చేతులమీదుగా లబ్ధిదారులకు అందించేందుకు యంత్రాంగం ఏర్పాట్లు చేసింది.

విద్యావేత్త ఆళ్వార్‌దాస్‌కు నివాళి

ఆళ్వార్‌దాస్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న భగవాన్, అధ్యాపకులు

వేపగుంట, న్యూస్‌టుడే : గోపాలపట్నం సమీప ఆర్.ఆర్. వెంకటాపురం ఆళ్వార్‌దాస్ కళా శాల ప్రాంగణంలో శుక్రవారం విద్యాసంస్థల వ్యవస్థాపకులు, విద్యావేత్త సుంకరి ఆళ్వార్‌దాస్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి కళాశాల కో-ఆర్డినేటర్ జీవీఎస్.భగవాన్, ప్రిన్సిపల్స్, అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ... ఎందరో విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు.

ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం

పతాకాన్ని ఆవిష్కరిస్తున్న రాంబాబు, తదితరులు

వేపగుంట, న్యూస్‌టుడే : ఏఐటీ యూసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని శుక్రవారం నాయుడుతోట, ప్రహ్లాద పురం ప్రాంతాల్లో నిర్వహించారు. ఆయా కార్యక్రమాలకు ముత్య మాంబ తోపుడుబళ్ల కార్మిక సంఘం అధ్యక్షులు వై.రాంబాబు ముఖ్యఅతి థిగా హాజరై ఏఐటీయూసీ పతా కాన్ని ఆవిష్కరించారు. కార్మిక చట్టా లపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. 93, 94 వార్డుల కమిటీల నాయకులు ఈశ్వరరావు, రాజు, దామో దర్, సోమేశ్వరరావు, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

'సర్దార్ పటేల్' స్ఫూర్తి.. దేశ ఐక్యతకు నాంది

పెందుర్తి, న్యూస్‌టుడే: సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చూపిన స్ఫూర్తి, దేశ ప్రజల ఐక్యతకు నాందిగా నిలిచిందని పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ అన్నారు. సర్దార్ పటేల్ జయంతి సంద ర్భంగా శుక్రవారం జాతీయ ఐక్యతా దినో త్సవంలో భాగంగా పెందుర్తి పోలీసులు వివిధ కార్యక్రమాలు చేపట్టారు. తొలుత సీఐ ఆధ్వర్యంలో సర్దార్ పటేల్ చిత్రపటా నికి నివాళి అర్పించి, అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు. పోలీసులు, విశాఖ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు చిన ముషిడివాడ కూడలి నుంచి పెందుర్తి కూడలి వరకు ఐక్యతా పరుగు చేపట్టారు. కార్యక్రమంలో ఎస్సైలు, సిబ్బంది, విద్యా ర్థులు పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం అమృతపురంలో నిర్వహించిన కార్యక్రమంలో భాజపా సీనియర్ నేత గొట్టివాడ సామ్రాట్‌కుమార్ పాల్గొని సర్దార్ పటేల్ చిత్రపటానికి నివాళి అర్పిం చారు. పెందుర్తి మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ రెడ్డి రామునాయుడు, జిల్లా ఓబీసీ మోర్చ ప్రధాన కార్యదర్శి అచ్చింనా యుడు, నాయకులు ఆకాశ్‌కుమార్, చిన్నారావు, రమేశ్, ఈశ్వరరావు తదిత రులు పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే : సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు శుక్ర వారం జాతీయ సమైక్యతా ర్యాలీ నిర్వ హించారు. కళాశాల ప్రిన్సిపల్ బి.శంకర్ ఆధ్వర్యంలో సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్క నాటిన సీఐ సతీశ్‌కుమార్, పోలీసులు

డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ లెక్కల గణేశ్ తదితరులు పాల్గొన్నారు. ★ సబ్బ వరం అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు తహసీ ల్దారు బి.చిన్నికృష్ణ, సీఐ రామచంద్రరావు అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ సీహెచ్.కేశవరావు, పలువురు ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

అమృతపురంలో భాజపా నాయకుల ఆధ్వర్యంలో..

ర్యాలీ పాల్గొన్న సబ్బవరం డిగ్రీ కళాశాల విద్యార్థులు

(c) eenadu

ఈనాడు
అనంతపురం
శనివారం నవంబరు 1, 2025

రూ.కోట్లతో భవనం.. సేవలు అధమం!

అసౌకర్యాలతో ఛాతి ఆసుపత్రి

వృథాగా రోగుల సహాయకుల షెడ్డు

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: వైకాపా పాలకుల నిర్వాకంతో ఆసుపత్రి నిర్వహించాల్సిన భవనంలో డీసీహెచ్ఎస్ కార్యాలయం కొనసాగుతోంది. కోట్లాది రూపాయలతో అనంతపురంలోని పాతూరులో ఛాతి వ్యాధుల వైద్యశాలను నిర్మించారు. 80శాతం పనులు పూర్తిచేసి హడావుడిగా 2023, సెప్టెంబరులో ప్రారంభించారు. సదరు భవనంలో ఎంఆర్ఐ, సిటీస్కాన్ తదితర పరీక్షలు నిర్వహించేందుకు ప్రత్యేక గదులను నిర్మించారు. ఎక్స్‌రే మినహా సిటీస్కాన్, ఎంఆర్ఐ యంత్రాలు అందుబాటులో లేని దుస్థితి. కాగా రక్త పరీక్షలు పూర్తిస్థాయిలో ఇప్పటికీ అందుబాటులో లేవు. ఆపరేషన్ థియేటర్ గది నిర్మించినా ఇప్పటి వరకు ప్రారంభించలేదు. కనీసం ఆసుపత్రి అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేయకపోవడం గమనార్హం.

సిటీ స్కాన్ గది

భవన నిర్మాణ వ్యయం:	రూ.11.02 కోట్లు
పడకలు :	60
ప్రస్తుతం అందుబాటులో ఉన్నవి:	30
రోజు వారీగా ఓపీ:	300 మందికిపైగా
ఐపీ సంఖ్య :	20

● వైద్యశాల నిర్వహణకు ఎలాంటి ప్రత్యేక బడ్జెట్ లేదు.

● ఎన్టీఆర్ వైద్యసేవ కింద రోగులకు చేసే చికిత్సకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసే నిధులతోనే నెట్టుకొస్తుండటం గమనార్హం.

పరికరాలు కేటాయించని పరిస్థితి. తగిన సదుపాయాలు లేకపోవడంతో సగం పడకలే అందుబాటులో ఉన్నాయి.

● రోగుల సహాయకులు ఉండేందుకు పెద్ద షెడ్, యోగా భవనాన్ని

● వైద్యసామగ్రికి రూ.50 లక్షలు కేటాయించినా ఇప్పటిదాకా సరఫరా చేయని దుస్థితి.

● రోగులకు సిటీ స్కాన్, ఎంఆర్ఐ అవసరమైతే సర్వజన వైద్యశాలకు పంపుతున్నారు.

● ప్రస్తుతం జనరల్ మెడిసిన్, పల్మనాలజి విభాగాలు మాత్రమే నిర్వహిస్తున్నారు.

● రెండు విభాగాల్లో మొత్తం తొమ్మిది మంది వైద్యులకుగాను ఏడుగురే ఉన్నారు.

● భవనంలోని సగ భాగం ఎలాంటి కార్యకలాపాలు సాగటం లేదు. కింది భాగంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త (డీసీహెచ్ఎస్) కార్యాలయం నిర్వహిస్తున్నారు. పైభాగంలోని గదులన్నీ ఖాళీగానే ఉన్నాయి.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

- డాక్టర్ నవీన్, వైద్యాధికారి

నిధుల కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. హెచ్‌డీఎస్ కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని నివేదించాం. రెండు విభాగాల ద్వారా రోగులకు సేవలు అందిస్తున్నాం.

పది శాతం పనులు చేయాల్సి ఉంది

- నవీన్, ఈఈ, ఏపీఎంఎస్ఐడీసీ

భవనానికి సంబంధిచి 90శాతం పనులు పూర్తయ్యాయి. అధికారులకు అప్పగించాం. వైద్యసామగ్రి రావాల్సి ఉంది. ప్రస్తుతం కొన్ని పనులే పెండింగ్ ఉన్నాయి.

ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం

సభాప్రాంగణం

తలుపుల, న్యూస్‌టుడే : మండలంలోని పెద్దన్నవారిపల్లిలో శనివారం సీఎం చంద్రబాబు పర్యటనకు సర్వం సిద్ధం చేశారు. హెలీప్యాడ్, వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేశారు. సభావేదికను ముస్తాబు చేస్తున్నారు. కదిరి డివిజన్‌లోని పది మండలాల పారిశుద్ధ్య కార్మికులను పెద్దన్నవారిపల్లికి తరలించి వీధులను శుభ్రపరిచారు. విద్యుత్తు స్తంభాలు, తీగలను మార్చారు. రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, సవిత, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, ఎస్పీ సతీష్‌కుమార్, జిల్లా తెదేపా అధ్యక్షుడు అంజినప్ప ఏర్పాట్లను పరిశీలించారు.

షెడ్యూల్ ఇలా: సీఎం ఉదయం 11.15 గంటలకు ఉండవల్లి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరి 12.45 గంటలకు తలుపుల మండలం పెద్దన్నవారిపల్లికి చేరుకుంటారు. 1.15 గంటలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేస్తారు. 1.35కు ప్రజావేదిక వద్దకు చేరుకుంటారు. 1.35 నుంచి 2 గంటల వరకు భోజన విరామం. 2 గంటల నుంచి సాయంత్రం 3.30 వరకు ప్రజావేదికలో పాల్గొని.. ప్రసంగిస్తారు. 3.30 నుంచి 5గంటల వరకు జిల్లా నాయకులు, పార్టీ శ్రేణులతో సమావేశమవుతారు. 5.10గంటలకు హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్తారు.

2,81,761 పింఛన్లు.. రూ.125.81 కోట్లు

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: అనంతపురం జిల్లాలో శనివారం (నేడు) ఉదయం 7 గంటలకే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ ప్రారంభం కానుంది. ఉదయాన్నే సంబంధిత సచివాలయం ఉద్యోగులు ఇళ్ల వద్దకు వెళ్లి సొమ్ము అందజేయనున్నారు. జిల్లాలో 26 కేటగిరీల్లో పింఛన్లు అందజేస్తున్నారు. దివ్యాంగ పింఛన్లకు సంబంధించి పరిశీలనకు హాజరు కాకున్నా తొలగించకుండా పంపిణీ చేయనున్నారు. 2,81,761మందికి రూ.125.81కోట్లు అందజేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

వృద్ధులు.. కారాదు అనాథపద్దులు!

● తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే ఆస్తులొదులుకోవాల్సిందే..
● సీనియర్ సిటిజన్ యాక్టుకు రెవెన్యూ అధికారుల పదును

ఆస్తిపత్రం చూపుతున్న గుంజర లక్ష్మమ్మ

ధర్మవరం కురుబవీధికి చెందిన గుంజర లక్ష్మమ్మ వయసు 87. వృద్ధాప్యంలో ఆలనాపాలన చేసుకుంటుందన్న ఉద్దేశంతో 2012 జులై 13న తన కుమార్తెకు 59 సెంట్ల స్థలాన్ని రాసిచ్చింది. తల్లి బాగోగులు చూసుకోకుండా ప్రస్తుతం ఆమె నివసిస్తున్న ఇల్లును ఖాళీ చేయాలని ఒత్తిడి చేసింది. దీంతో లక్ష్మమ్మ ఇటీవల ధర్మవరం ఆర్డీవో కార్యాలయంలో ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. ఇరువర్గాల వాదనలను విన్న ఆర్డీవో విచారణ చేపట్టారు. భూమి రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తూ తిరిగి లక్ష్మమ్మకు చెందేలా ఈనెల 25న తీర్పు చెప్పారు. 15 రోజుల్లోగా ఆమెకు అందేలా చూడాలని తహసీల్దారును ఆదేశించారు.

ఈనాడు, పుట్టపర్తి, న్యూస్‌టుడే, ధర్మవరం: గుచ్చుకున్నాకే తెలుస్తుంది.. నవ్వే గులాబీకీ ముళ్లుంటాయని. రెక్కలు ముక్కలు చేసుకుని అహర్నిశలు కంటికి రెప్పలా కాపాడుతూ పెంచి పెద్ద చేసిన పిల్లలు జీవిత చరమాంకంలో పట్టించుకోకపోతే ఆ తల్లిదండ్రుల మనోవేదన వర్ణనాతీతం. ఉన్నత స్థితికి ఎదిగాక ఆస్తులు అనుభవిస్తూ.. తల్లిదండ్రులను పట్టించుకోనివారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఇలాంటివారిపై తగిన చర్యలు తీసుకునేందుకు సీనియర్ సిటిజన్ చట్టం చక్కగా ఉపయోగపడుతోంది. చట్టాన్ని అమలు చేస్తున్నది తక్కువేనని చెప్పాలి. కానీ ధర్మవరం ఆర్డీఓ మహేశ్ ఇటీవల మూడు తీర్పులు ఇచ్చారు.

చట్టం ఏం చెబుతోంది..

● వృద్ధుల హక్కులు, భద్రత, పోషణకు సంబంధించి సీనియర్ సిటిజన్ చట్టం-2007 అమలులో ఉంది.

● తల్లిదండ్రులు లేదా వృద్ధులు తమ పిల్లలు లేదంటే వారసుల ద్వారా పోషణ పొందే హక్కు కలిగి ఉండటం.

● వృద్ధులను నిర్లక్ష్యం, దౌర్జన్యం, ఆర్థిక దోపిడీ నుంచి రక్షించడం.

● ట్రైబ్యునల్ నిర్ణయించిన ప్రకారం నెలకు గరిష్ఠంగా రూ.10 వేల వరకు పోషణ కోసం అందించాల్సి ఉంటుంది.

● పిల్లలు పట్టించుకోకపోతే తల్లిదండ్రులు తమ ఆస్తిని తిరిగి తీసుకునే హక్కు.

● బాధితుల వాదన నిజమైతే బాధ్యులకు రూ.5 వేల వరకు జరిమానా, మూడు నెలల జైలు శిక్ష విధించే అవకాశం.

● 60 లేదా అంతకంటే ఎక్కువ వయసున్నవారు సీనియర్ సిటిజన్లుగా పరిగణిస్తారు.

● సాయినగర్‌కు చెందిన అహోబిలప్ప వయసు 62. కుమార్తెల విద్య, వివాహాల కోసం పొదుపు సొమ్ము, బంగారం ఖర్చు చేసినా.. పట్టించుకోవడం లేదని ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. వృద్ధాప్య పింఛనుతో బతుకుతున్న తనకు నెలకు రూ.5 వేలు చొప్పున ఇద్దరు కుమార్తెల నుంచి నిర్వహణ ఖర్చులు ఇప్పించాలని కోరారు. ఇరువర్గాల వాదనలు, ఆధారాలు పరిశీలించిన ఆర్డీఓ రూ.5 వేలు చొప్పున నెలనెలా ఇవ్వాలని ఆదేశించారు.

అవగాహన కల్పిస్తున్నాం..

- మహేశ్, ధర్మవరం ఆర్డీఓ

తల్లిదండ్రులను పట్టించుకోనివారి సంఖ్య పెరుగుతోంది. బాధితులకు అవగాహన కల్పిస్తున్నాం. దరఖాస్తు చేసుకున్న 90 రోజుల్లోపు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. విచారణ చేసి బాధితులకు న్యాయం చేస్తున్నాం. ఇందుకోసం ప్రతి శనివారం సమయం కేటాయిస్తున్నాం.

సమైక్యతకు నాంది పలికిన పటేల్

అనంతలో ఘనంగా ఐక్యత ప్రదర్శన

ప్రదర్శనను ప్రారంభిస్తున్న కలెక్టర్, భాజపా నాయకులు

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: ఉక్కుమనిషిగా చరిత్ర కెక్కిన సర్దార్ వల్లభాయ్ పటేల్ సాహసోపేత నిర్ణయాలే దేశాన్ని ఐక్యం చేశాయని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం ఆర్ట్స్ కళాశాలలో పటేల్ జయంతిని పురస్కరించుకుని మేరా యువ భారత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా కలెక్టర్ ఓ.ఆనంద్, గౌరవ అతిథులుగా భాజపా అనుబంధ విభాగాల రాష్ట్ర కన్వీనరు కనుంపల్లి చిరంజీవిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు రాజేష్, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, భాజపా మైనార్టీ రాష్ట్ర నాయకుడు జి.మహమ్మద్ రఫీ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పద్మశ్రీ పాల్గొన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో తొలుత దేశభక్తి నృత్యాలు, యోగాసన ప్రదర్శనలు కమనీయంగా సాగాయి. కలెక్టర్ మాట్లాడుతూ.. భారత తొలి హోం మంత్రిగా పనిచేసిన పటేల్ 565 సంస్థానాలను దేశంలో విలీనం చేసిన గొప్ప నాయకుడని అభివర్ణించారు. నాయకులు కనుంపల్లి చిరంజీవిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడారు. ప్రదర్శన ఆర్ట్స్ కళాశాల నుంచి ప్రారంభమై గడియార స్తంభం, సప్తగిరి కూడలి, జడ్పీ కార్యాలయం, సర్వజన ఆసుపత్రి, కోర్టు రోడ్డు మీదుగా కొనసాగింది.

ఐదు రోజులపాటు తేలికపాటి వర్షాలు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: ఉమ్మడి అనంతపురం జిల్లాలో తేటికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని రేకులకుంట వాతావరణ కేంద్రం శాస్త్రవేత్తలు విజయ్‌శంకర్‌బాబు, నారాయణస్వామి తెలిపారు. వచ్చే ఐదు రోజులూ జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు 34.0 నుంచి 34.3 డిగ్రీలుగానూ, రాత్రి ఉష్ణోగ్రతలు 20.0 నుంచి 20.1 డిగ్రీలుగా నమోదయ్యే అవకాశం ఉందన్నారు. వాయువ్య దిశగా గాలులు గంటకు 7 కిలోమీటర్ల వేగంతో వీస్తాయన్నారు. ఉదయం పూట గాలిలో తేమ 82 శాతం, మధ్యాహ్నం 65 శాతం ఉంటుందని శాస్త్రవేత్తలు తెలిపారు.

ఇంటి నుంచే విద్యుత్తు సేవలు

● అందుబాటులో ఏపీఎస్పీడీసీఎల్ యాప్



విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఏపీఎస్పీడీసీఎల్ ప్రత్యేక యాప్‌ను ప్రవేశపెట్టింది. ఆండ్రాయిడ్ చరవాణుల్లో ప్లేస్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీనిద్వారా వచ్చిన సమస్యలను విద్యుత్తు శాఖ అధికారులు పరిశీలించి సత్వరం పరిష్కరిస్తారు.

- న్యూస్‌టుడే, అనంతపురం (విద్యుత్తు)

జిల్లా	కనెక్షన్లు	ప్రతినెలా బిల్లు (రూ. కోట్లు)
అనంతపురం	6,33,311	24.80
శ్రీసత్యసాయి	5,08,910	14.92

బిల్లు చెల్లించొచ్చు: విద్యుత్తు బిల్లులు చెల్లించేందుకు బిల్‌పే ద్వారా సర్వీసు నంబరు, చరవాణి నంబరు పొందుపరిస్తే సంబంధించిన వివరాలు ప్రత్యక్షమవుతాయి.

నూతన కనెక్షన్ : నూతన కనెక్షన్ కోసం సమగ్ర వివరాలను యాప్‌లో పొందుపరచాల్సి ఉంటుంది. అధికారులు పరిశీలించి కనెక్షన్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటారు.

మొబైల్ లింకింగ్ : విద్యుత్తు వినియోగదారులు తమ విద్యుత్తు కనెక్షన్‌కు సంబంధించి చరవాణి నంబరును అనుసంధానిస్తే విద్యుత్తు బిల్లుల సమాచారం చరవాణికి అందుతుంది.

ఎనర్జీ కాలిక్యులేటర్ : ఏపీ ఉపకరణానికి ఎంత విద్యుత్తు ఖర్చవుతుందో దీని ద్వారా తెలుసుకోవచ్చు. నెలవారీ విద్యుత్తు వినియోగానికి సంబంధించిన మీటరు రీడింగ్ వివరాలు పొందుపరిస్తే బిల్లు సమాచారం కనిపిస్తుంది.

కస్టమర్ కేర్: వినియోగదారులు తమ సమస్యలను ఇందులో పొందుపరచొచ్చు. అందిన సప్లై వివరాలు, అవసరమైన అన్ని లింకులు ఇందులో పొందుపరిచి ఉంటాయి.

ఫీడ్ బ్యాక్: విద్యుత్తు శాఖ అందిస్తున్న సేవలపై అభిప్రాయాలు పంచుకోవచ్చు.

కన్‌జంప్షన్: వినియోగదారులు వాడిన యూనిట్లు.. చెల్లించాల్సిన నగదు.. బిల్ లెడ్జర్ వివరాలు అందుబాటులో ఉంటాయి.

పేమెంట్ హిస్టరీ : వినియోగదారులు నెలవారీగా చెల్లించిన విద్యుత్తు బిల్లుల సమాచారం ఇందులో ఉంటుంది.

ఎనర్జీ సేవింగ్స్ టిప్స్ : విద్యుత్తు ఉపకరణాలు వాడుతున్నప్పుడు ఆచరించాల్సిన పొదుపు సూచనలు విపులంగా ఉంటాయి.

పే బిల్: సర్వీసు నంబరు నమోదు చేసుకుని నెలవారీ విద్యుత్తు బిల్లులకు సంబంధించిన నగదు చెల్లించొచ్చు.

అధికారుల వివరాలు : వినియోగదారుల పరిధిలోని అధికారుల ఫోన్ నంబర్లు లభ్యమవుతాయి. ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.

టారిఫ్ : వినియోగదారులకు సంబంధించిన టారిఫ్ వివరాలు ఇందులో పొందుపరిచి ఉంటాయి.

క్విక్‌పే : సర్వీసు నంబరు, చరవాణి నంబరును నమోదు చేస్తే సంబంధిత బిల్లు వివరాలు వస్తాయి. అక్కడినుంచి బిల్లు చెల్లించొచ్చు.

భూ దురాక్రమణ ప్రజాస్వామ్యానికి ముప్పు

బహిరంగ సభలో మాట్లాడుతున్న సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ

ఆర్కేనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: ప్రజల భూములను ఎమ్మెల్యేలు, అధికారుల దురాక్రమణ చేయడం ప్రజాస్వామ్యానికి ముప్పు అని సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. ఆయన నగరంలోని కళ్యాణదుర్గం రోడ్డు పాపంపేట వద్ద ఐరన్‌మార్ట్ సమీపంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. రామకృష్ణ అధికార పార్టీ నేతల భూకబ్జాలపై తీవ్ర విమర్శలు చేశారు. ఇప్పటిపాలనలో అధికార పార్టీ నేతల అహంకారం, అధికారుల భయభ్రాంతులు కలిసి ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నాయన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, తమ అనుచరుల చేత ప్రజల భూములను ఆక్రమింపజేస్తున్నారు. ఈ భూకబ్జాలు కేవలం అక్రమాలు మాత్రమే కావు.. ప్రజల న్యాయహక్కులపై నేరపూరిత దాడి అన్నారు. ఇది ప్రభుత్వ పాలనలో నైతిక పతనానికి నిదర్శనమన్నారు. పాపంపేట భూకబ్జాల పోరులో తమ పార్టీ అండగా ఉంటుందన్నారు. కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, బాధ్యులైన అధికారులను విధుల నుంచి తొలగించే వరకు పోరాటం ఆగదన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, సహాయ కార్యదర్శులు మల్లికార్జున, రాజారెడ్డి, నాయకులు శ్రీరాములు, సంతోశ్, పాపంపేట గ్రామ భూ పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చదరంగం పోటీల్లో నోబుల్ ప్రతిభ

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: అనంత నగరానికి చెందిన చదరంగం చిచ్చరపిడుగు శామ్యూల్ స్టీఫెన్ నోబుల్ అంతర్జాతీయ వేదికపై దేశ కీర్తిపతాకను రెపరెపలాడించాడు. మంగోలియాలో జరిగిన 19వ ఏషియన్ పాఠశాల చదరంగ పోటీల్లో రజత పతకం కైవసం చేసుకున్నాడు. గత ఏడాది చెస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పెద్దాపురంలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో మొదటిస్థానం సాధించాడు. జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించి అంతర్జాతీయ పోటీల్లో రజతం సాధించిన ఏకైక ఆటగాడిగా రికార్డు సాధించాడు.

రైతులను వంచించింది వైకాపానే

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే : ఐదేళ్లుగా రైతులను నిలువునా మోసం చేసింది వైకాపానేనని తెదేపా జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్ ధ్వజమెత్తారు. వర్షాలతో రాష్ట్రంలో రైతులు నష్టపోయింటే సాయం చేయాల్సింది పోయి వైసీపీ నాయకులు అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. శుక్రవారం అనంతపురం నగరం రాంనగర్‌లోని జిల్లా తెదేపా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం గురించి మాట్లాడే అర్హత వైసీపీకీ లేదన్నారు. కరవు అనంతపురం జిల్లాకు రాయితీ విత్తనాలతో పాటు పంటలనష్ట పరిహారం, పంటల బీమా అందించి ఆదుకున్నారన్నారు. గత వైకాపా ప్రభుత్వం 2023లో పంటల బీమా పథకం కింద ఖరీఫ్, రబీలో కలిపి రూ.18.95 కోట్లు అందిస్తే.. 2024 ఖరీఫ్‌లో రూ.77.50 కోట్లు నాలుగింతలు పెంచి కూటమి ప్రభుత్వం అందించిదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే హంద్రీనీవా కాలువ విస్తరణ పనులు చేపట్టి పూర్తి చేశామన్నారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పనులన్నీ పూర్తి చేయించారన్నారు.

పంటల కోతకు వాతావరణ పరిస్థితులే కీలకం

■ అప్రమత్తతతో నష్టాన్ని నివారించుకుందాం ■ 'ఈనాడు' ఫోన్‌ఇన్‌లో వ్యవసాయ శాస్త్రవేత్తలు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: ఖరీఫ్‌లో సాగైన వేలాది ఎకరాల్లో కొన్ని పంటలు కోత దశల్లో ఉన్నాయి. రైతులు అప్రమత్తంగా ఉండాలి. వర్షం వస్తే పంట పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా బయటకు వెళ్లే మార్గం ఏర్పాటు చేసుకోవాలి. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా కోతలు ప్రారంభించాలి. ఇప్పటికే పత్తి, వేరుసెనగ, మొక్కజొన్న కోతలు మొదలయ్యాయి. వేరుసెనగ కట్టె, కాయలను ఆరబెట్టుకుని పట్టలు కప్పుకోవాలి. నూర్పిడి చేసుకుని పంట ఉత్పత్తులను భద్ర పరుచుకోవాలి. నేలలో తేమశాతం అధికంగా ఉంది. కాయలు, గింజలు మొలకలొచ్చే అవకాశం ఉంది. పత్తి తడిస్తే నల్లగా మారుతుందని రేకులకుంట వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త **డాక్టర్ విజయశంకర్‌బాబు** పేర్కొన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోన్‌ఇన్ కార్యక్రమానికి చక్కటి స్పందన వచ్చింది. రైతులు ఫోన్ చేయగా శాస్త్రవేత్తలు నారాయణస్వామి, రాధాకుమారి, జాహ్నవి సమాధానాలు ఇచ్చారు. వాటిలో కొన్ని ఇలా.



? ఆరెకరాల్లో వేరుసెనగ సాగు చేశాం. పంట పక్వానికి వచ్చింది. ఆకులు పసుపుపచ్చగా మారి రాలిపోతున్నాయి. అక్కడక్కడ మొలకలొస్తున్నాయి. పంటకోత చేసుకోవచ్చా?

-గంగన్న(శింగనమల), గోవిందప్ప(కళ్యాణదుర్గం), నారాయణ(శెట్టూరు), శ్రీనివాసులు(బ్రహ్మసముద్రం), కుళ్లాయప్ప(నార్పల)

✔ వాతావరణ పరిస్థితులను బట్టి వేరుసెనగ తొలగించుకోవచ్చు. తొలగించిన వేరుసెనగ కట్టెను కుప్పలుగా వేయకుండా పలచగా అరబెట్టుకుంటే సరిపోతుంది.

? ఇటీవల కురిసిన వర్షంతో పదెకరాల్లో పప్పుసెనగ పంట ముంపునకు గురైంది. మొక్కలు వాడిపోతున్నాయి. నివారణ మార్గం ఏమిటి?



- రామకృష్ణ, నారాయణ, వెంకటేశులు (ఉరవకొండ)

✔ తక్షణమే పంట పొలం నుంచి నీటిని బయటకు పంపాలి. పంట కోలుకునేందుకు లీటరు నీటికి 19-19-19 మందును 5 గ్రాములు చొప్పున పిచికారీ చేయాలి.

? కంది పంట ఏపుగా పెరిగింది. వర్షానికి పూత రాలడంతో పాటు పురుగు ఉద్ధృతి ఎక్కువైంది. ఏమి చేయాలి?

-నాగప్ప(వజ్రకరూరు), వెంకటేశులు(ధర్మవరం), వీరనారప్ప(బత్తలపల్లి),పుల్లమ్మ, నారాయణ(నార్పల), సహదేవనాయక్(తాడిపత్రి)

✔ మబ్బులొచ్చినా, తేమ అధికంగా ఉన్నా కందిలో పూత రాలుతుంది. పురుగు ఉద్ధృతి పెరుగుతోంది. లీటరు నీటికి 19-19-19 మందును 5 గ్రాములు లేదా పోటాషియం నైట్రేట్ లీటరు నీటికి 5 గ్రాములు చొప్పున పిచికారీ చేయాలి. కొంతైన పూత నిలుస్తుంది.

? ఆముద పంట సాగు చేశాం. పంటంతా గెలలు వేసింది. మబ్బులు కారణంగా కాయలకు బూజు, నామాలపురుగు ఆశించింది. నివారణ చర్యలేమిటి?

- రవి(ధర్మవరం), రాజప్ప(శింగనమల), నారాయణ(కళ్యాణదుర్గం)

✔ మబ్బులొచ్చినా.. వర్షం కురిసినా ఆముదం గెలలకు నామాల పురుగు ఆశిస్తుంది. నివారణకు హెక్సాకొనజోల్ లీటరు నీటికి 2 ఎంఎల్ లేదా క్లోరోఫైరోపాస్ లీటరు నీటికి 2 ఎంఎల్ పిచికారీ చేసుకుంటే బూజు, పురుగు ఉద్ధృతి తగ్గుతుంది.

? ప్రస్తుత పరిస్థితుల్లో పప్పుసెనగ, వేరుసెనగ పంటలు వేసుకోవచ్చా?

- రాజన్న(శింగనమల), లక్ష్మీదేవి(బత్తలపల్లి), రామాంజినేయులు (పెద్దపప్పూరు)

✔ ఈనెలాఖరు వరకు పప్పుసెనగ, వేరుసెనగ, పెసర తదితర పంటలు వేసుకోవచ్చు. అయా పంటల విత్తనాలను ట్రైకోడెర్మావిరిడి పొడి మందుతో శుద్ధి చేసుకోవాలి. కిలో విత్తనానికి 10 గ్రాముల చొప్పున మందు పట్టించాలి. పంటలకు తెగుళ్ల ఆశించకుండా అరికడుతుంది.

ఉగ్రవాద సానుభూతిపరులకు ముగిసిన కస్టడీ

ధర్మవరం, న్యూస్‌టుడే: పాక్ ఉగ్రవాద సానుభూతిపరులు యూపీకి చెందిన సాజిద్‌హుసేన్, మహారాష్ట్రకు చెందిన తౌసిఫ్ షేక్ అస్లాంల మూడు రోజుల పోలీసు కస్టడీ ముగిసింది. శుక్రవారం వారిని ధర్మవరం నుంచి కడప కేంద్ర కారాగారానికి తరలించారు. అక్టోబర్ 18న ఇద్దరు పాక్ ఉగ్రవాద సానుభూతిపరులను ధర్మవరం పోలీసులు అరెస్టు చేసి కడప కారాగారానికి తరలించారు. వారిద్దరినీ విచారణ నిమిత్తం పోలీసు కస్టడీకి ఇవ్వాలని ధర్మవరం ఒకటో పట్టణ పోలీసులు కోర్టులో పిటీషన్ దాఖలు చేయడంతో మూడు రోజుల కస్టడీకి కోర్టు అనుమతించింది. మూడు రోజులపాటు వారిని వేర్వేరుగా పోలీసులు విచారించారు. యూపీకి చెందిన సాజిద్‌హుసేన్‌ను ఆ రాష్ట్రానికి చెందిన యాంటీ టెర్రరిస్ట్ బృందం అధికారులు ధర్మవరం వచ్చి విచారించారు. ఐబీ అధికారులు కూడా విచారణలో పాల్గొన్నారు. పాకిస్థాన్ ఉగ్రసంస్థలతో ఎప్పటి నుంచి సంబంధాలు కలిగి ఉన్నారు.

● యూపీ, మహారాష్ట్ర, ఏపీలో ఎవరితో సంబంధాలు కలిగి ఉన్నారనే విషయాలపై పోలీసు అధికారుల బృందాలు ఇద్దరు ఉగ్రవాద సానుభూతిపరులను ప్రశ్నించినట్లు సమాచారం. వాట్సాప్ గ్రూపులలో పాక్ ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ గ్రూపునకు పంపిన సందేశాలు, ఫొటోలపై కీలకంగా విచారణ చేసినట్లు తెలుస్తోంది. మూడు రోజుల పోలీసు కస్టడీ ముగియడంతో సాజిద్ హుసేన్, తౌసిఫ్ షేక్ అస్లాంకు ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యపరీక్షలు చేయించారు. ఆతర్వాత కోర్టులో హాజరుపరిచి ఇద్దరిని పోలీసు బందోబస్తు నడుమ కడప కేంద్ర కారాగారానికి తరలించారు.

అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి
మీ ఉన్నతికై శ్రమించిన, మీ కుటుంబ సభ్యుల/ఆత్మీయుల అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి ప్రకటనలు ఈనాడులో తక్కువ ఖర్చుతో ప్రకటనలు ప్రచురణ కొరకు
పూర్తి వివరములకు:
8008709784

(c) eenadu

ఆధ్యాత్మిక సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నేడు (శనివారం) ఉదయం ఆరుగంటల నుంచి ఆరగింపు భక్తులకు సాధారణ దర్శనం ఉంటుంది. 6.45 నుంచి 8.45 గంటల మధ్య అభిషేక, స్వర్ణకవచ సేవలు ఉంటాయి. తర్వాత తొమ్మిది నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు భక్తులకు సర్వదర్శనం ఉంటుంది. భక్తుల రద్దీని బట్టి దర్శన సమయాన్ని మరింత పొడిగిస్తారు.

కుస్తీమే సవాల్

ఆటలో దీటుగా రాణిస్తూ..

అత్యంత నిరుపేద కుటుంబంలో పుట్టిన ఆమెకు తల్లిదండ్రులు ఏ ఆశించి రాణి అని పెట్టారో గాని ఆటల్లో 'రాణి'స్తూ జాతీయ స్థాయికి ఎదిగింది. అనంతపురం నగర శివారులోని విరూపాక్షనగర్‌లో ఉంటున్న నాగన్న, అంజమ్మ దంపతుల చిన్న కుమార్తె జె.రాణి. తండ్రి పందుల కాపరిగా, తల్లి చిక్కు వెంట్రుకల వ్యాపారంతో జీవనం సాగిస్తున్నారు. ఆమె కస్తూర్బా నగరపాలక సంస్థ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది.

మూడు పసిడి పతకాలు..

53 కిలోల విభాగంలో వరుసగా మూడోసారి రాష్ట్ర స్థాయిలో పసిడి పతకం సాధించింది. విజయవాడలో ఇటీవల జరిగిన అండర్-19 విభాగం కుస్తీ పోటీల్లో మరోసారి స్వర్ణ మీనమై మెరిసింది. హరియాణాలో జరగనున్న జాతీయ పోటీలకు ఎంపికైంది. దాతలు ప్రోత్సాహం అంతర్జాతీయ స్థాయిలో 'రాణి'ంచాలనే ఆమె కల సాకారమవుతుంది.

నిరుపేద కుటుంబం నుంచి.. జాతీయ స్థాయికి

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: కులవృత్తులతో జీవన సమరం సాగిస్తున్న కుటుంబాల నుంచి క్రీడా ఆణిముత్యాలు పుట్టుకొచ్చారు. వరుసగా రెండోసారి జాతీయస్థాయి కుస్తీ పోటీలకు ఎంపికయ్యారు. ఆటాకింగ్‌లో కుస్తీలో మెరుపులు మెరిపిస్తున్న ఇద్దరూ నిరుపేద కుటుంబం నుంచి వచ్చినవారే కావడం గమనార్హం. నవంబరు ఒకటి నుంచి హరియాణాలో జరగనున్న పోటీల్లో తమ సత్తా చాటుతామంటున్నారు.

బరిలో శాంతించని శాంతూ

అనంతపురం నగరానికి చెందిన ప్రతాప్, అనూరాధ చిన్న వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నారు. వీరి కుమారుడు బొమ్మలాట శాంతూ ప్రభుత్వ వృత్తి విద్య కళాశాలలో రెండో సంవత్సరం చదువుతున్నాడు.

రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం

గత ఏడాది ఉత్తర్‌ప్రదేశ్‌లో జరిగిన జాతీయస్థాయి అండర్-19 కుస్తీ పోటీల్లో రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించాడు. రెండేళ్ల నుంచి రాష్ట్రస్థాయి పోటీల్లో వరుసగా స్వర్ణ పతకాలు సాధించాడు. రాష్ట్రస్థాయి ప్రథముడిగా నిలవడంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. హరియాణాలో జరగనున్న జాతీయ అండర్-19 పాఠశాల క్రీడల కుస్తీ పోటీల్లో పతకం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశాడు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా...

అన్ని కులాల (సాఫ్ట్‌వేర్) ఉద్యోగస్తుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు అన్ని కులాల (సాఫ్ట్‌వేర్) ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాల అత్యంత వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', అన్ని కులాల (సాఫ్ట్‌వేర్) ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (శనివారం, నవంబరు 01న), రేపు (ఆదివారం, నవంబరు 02న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099, 91547 72006** ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫోటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

కంటి సమస్యతో ఏ ఒక్కరూ బాధపడకూడదు

నీలకంఠాపురంలో ఎల్వీ ప్రసాద్ వైద్యశాల

సమావేశంలో మాట్లాడుతున్న రఘువీరారెడ్డి, పాల్గొన్న ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి అసోసియేట్ డైరెక్టర్ రాజశేఖర్ తదితరులు

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: కంటి చూపు సమస్యతో ఏ ఒక్క పేదవాడు బాధ పడకూడదనే ఉద్దేశంతో మారుమూల ప్రాంతమైన నీలకంఠాపురంలో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఏర్పాటు చేసినట్లు మాజీ మంత్రి ఎన్. రఘువీరారెడ్డి, ఆసుపత్రి అసోసియేట్ డైరెక్టర్ రాజశేఖర్ పేర్కొన్నారు. కంటి ఆసుపత్రి నిర్మాణానికి రఘువీరారెడ్డి కుటుంబీకులు శాంత, జయరామ్ రెండెకరాల స్థలాన్ని విరాళంగా ఇవ్వడంతో రూ.6 కోట్లతో అన్ని హంగులతో ఆసుపత్రి నిర్మించారు. నవంబరు 3న ప్రారంభోత్సవం సందర్భంగా శుక్రవారం నీలకంఠాపురంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. కంటిచూపు సమస్యతో సతమతమవుతున్న పేదవారికి ఉచితంగా, ఆర్థిక స్తోమత ఉన్నవారికి తక్కువ ధరకు కంటి వైద్య చికిత్సలు అందించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే కర్ణాటక, తెలంగాణ, ఒడిశా రాష్ట్రాల్లో ఎల్వీ ప్రసాద్ సంస్థ ఆధ్వర్యంలో 24 శాఖలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మడకశిర నియోజకవర్గంతో పాటు హిందూపురం, పెనుకొండ, కళ్యాణదుర్గం, సమీపాన ఉన్న పావగడ, మధుగిరి, శిర నియోజకవర్గాలలో 5 లక్షల మందికి కంటి చూపు సమస్య పరిష్కరించే దిశగా సేవ లందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.సుధాకర్, కేటీ శ్రీధర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా నెట్టికంటయ్య రాజగోపురాల కలశ ప్రతిష్ఠోత్సవం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయ రాజగోపురాలకు శిఖర కలశాల ప్రతిష్ఠాపన వైభవంగా జరిగింది. గోవిందా...గోవిందా... జై శ్రీరామ్... అంటూ భక్తుల నామస్మరణలతో కలశాలను ప్రతిష్ఠించారు. స్వామి సన్నిధిలో మూడు రోజులుగా కలశ ప్రతిష్ఠ మహోత్సవాలు, యాగాలతో విశేష పూజలు చేశారు. మూడోరోజు శుక్రవారం ఉదయం యాగాలలో హోమాలు, మహా పూర్ణాహుతి నిర్వహించారు. ఉదయం 11.11 గంటలకు వేదపండితులు, అర్చకుల సమక్షంలో ఉత్సవాలు కొనసాగాయి. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మంగళవాయిద్యాలతో యాగశాల నుంచి వెళ్లి తూర్పు రాజగోపురంపై కలశాన్ని ప్రతిష్ఠించారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ కాల్వ శ్రీనివాసులు, పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూరారెడ్డి, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆలయానికి చేరుకుని కలశాల ప్రతిష్ఠాపనలో పాల్గొని స్వామికి విశేష పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు కూచిపూడి నృత్యాలతో అలరించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ విజయరాజు, అధికారులు, సిబ్బంది, ప్రముఖులు పాల్గొన్నారు.

ఊరేగింపుగా కలశాలను తీసుకెళ్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గోపురంపై కలశ పూజలు

మాజీ సైనికుడిపై వైకాపా నాయకుల దాడి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: బుక్కరాయసముద్ర మండల పరిధిలోని బొల్లో కొత్తపల్లి గ్రామంలో ఓ మాజీ సైనికుడిపై గ్రామానికి చెందిన వైకాపా నాయకులు వేటకొడవలితో దాడి చేసి కాలు విరిచేశారు. గ్రామానికి చెందిన మాజీ సైనికుడు తిరుమలరెడ్డికి గ్రామంలో వైకాపా నాయకులతో భూ తగాదాలు ఉన్నాయి. ఈక్రమంలో తాజాగా వైకాపా నాయకులు నాగిరెడ్డి, రామకృష్ణారెడ్డి, వివేకానందరెడ్డి శుక్రవారం రాత్రి వేట కొడవలితో దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన బాధితుడిని బంధువులు చికిత్స కోసం అనంతపురం వైద్యశాలకు తరలించారు. గతంలోనే ఇలాంటి తరహా దాడులు చేశారని బాధితుడు వాపోతున్నారు. ఈఘటనపై బుక్కరాయసముద్రం సీఐ పుల్లయ్య విచారణ చేపట్టారు.

అధికారులు, సిబ్బందితో ప్రమాణం చేయిస్తున్న డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా

అందరం శాంతిని కోరుకుందాం : డీఆర్ఎం

గుంతకల్లు, న్యూస్‌టుడే: హింస, అలజడి, అశాంతి లేని సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా అన్నారు. డీఆర్ఎం కార్యాలయ ఆవరణలో శుక్రవారం మాజీ ప్రధాని దివంగత ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆయన ప్రసంగించారు. దేశ ఔన్నత్యం, పేదరిక నిర్మూలన కోసం ఇందిరమ్మ ఎంతో కృషిచేశారని చెప్పారు. సమాజంలో హింసకు తావులేకుండా అందరూ శాంతిని కోరుకోవాలని పిలుపునిచ్చారు. ఏడీఆర్ఎం సుధాకర్, డిప్యూటీ చీఫ్ పర్సనల్ అధికారి బాలమురళీధర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. తామంతా శాంతియుతంగా ఉంటామంటూ అధికారులు, సిబ్బందితో డీఆర్ఎం ప్రమాణం చేయించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

FOR SALE

మంచి రన్నింగ్‌లో గల She Needs లేడీస్‌వేర్ షాపు స్టాకు, ఫర్నిచర్‌తో కలిపి పాతవూరు, అనంతపురం నందు అమ్మకానికి కలదు. సెల్: 9642965474

EDUCATION

DMLT 2 సం॥ల కోర్సుకు అడ్మిషన్లు జరుగుచున్నవి. కొన్ని సీట్లు మాత్రమే కలవు. Q: ఇంటర్ (ఏదైనా గ్రూపు) SEEDS కాలేజ్, కమలానగర్, ATP. 9440255034.

REAL ESTATE

PROPERTY FOR SALE

Urgent Sale Brand New 4 Star FC Hotel 27 Cr Tourism Hotspot Alleppey Kerala. ✆ 7034608000, 8848252330.

TO LET

అనంతపురం, వేణుగోపాల్ నగర్, సాయిబాబాగుడి వెనుకవీధి, పెంట్‌హౌస్ (2nd Floor, 1BHK) ఉన్న పేయింగ్ బాడుగకు కలదు. సంప్రదించండి. 9493832318.

JOBS

బెంగుళూరులోని ప్రముఖ ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు. జీతం: 21,000, అర్హత: ఇంటర్, డిగ్రీ, బీటెక్, వివరాలకు: టీజీర్ ఇన్ఫో సొల్యూషన్స్, BTM లేఅవుట్ 1st స్టేజ్, బెంగుళూరు. Ph/ వాట్సాప్: 97392 11135, 95136 13535. ఇంటర్వ్యూకి ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్స్, పాన్‌కార్డ్, ఆధార్ 1 సెట్ జిరాక్స్ & 3 ఫోటోలతో రావాలి.

అకౌంటెంట్ కావలెను. అనంతపురము స్వచ్ఛంధసేవా సంస్థలో పనిచేయుటం కోసం అనుభవం కలిగిన వ్యక్తులు అకౌంటెంట్‌గా కావలెను. మూడు సంవత్సరాలు పనిచేసిన అనుభవం కలిగి ఉండాలి. అలాగే ట్యాలీ (Tally) పరిజ్ఞానం, కంప్యూటర్ పరిజ్ఞానం మరియు ఇంగ్లీష్ పరిజ్ఞానం మరియు క్వాలిఫికేషన్ B.Com లేదా ఏదైన డిగ్రీ తప్పనిసరిగా ఉండాలి. పనిచేయవలసిన స్థలము అనంతపురము. దరఖాస్తులు పై తెలిపిన పూర్తి వివరాలతో పంపవలసిన Mail Id: ngo.jobs.atp@gmail.com. Ph: 08554 242456.

ప్రముఖ కంపెనీలో స్పాన్సింగ్ కోసం అభ్యర్థులు అవసరం. అర్హత: ఇంటర్/ ఏదైనా, డిగ్రీ. ధర్మవరం. Ph: 7639430742.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించే సేవల విషయంలో తప్పు, ప్రకటన ద్వారా ప్రజల నుండి ఎలాంటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్ట్‌లో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU Classifieds 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి... అధిక స్పందనను పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు: 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

'తమాషాలు చేస్తే సస్పెండ్ చేస్తా'

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: 'అంగన్‌వాడీ కేంద్రాల్లో లబ్ధిదారుల సంఖ్యలో తేడాలొస్తే తీవ్రంగా పరిగణిస్తాం. భౌతిక సంఖ్య.. ఆన్‌లైన్ సంఖ్య ఒకటే ఉండాలి. ఈ గణాంకాల నమోదులో వ్యత్యాసం ఉన్నా.. తమాషాలు చేసినా సస్పెండ్ చేస్తాం' అని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి సత్వరమే ప్రకటన ఇవ్వండి. ఒత్తిళ్లకు తలొగ్గి కొన్నింటిని ఖాళీగా చూపించకపోవడం, రోస్టర్‌ను ఇష్టానుసారం మారిస్తే తాఖీదు ఇవ్వకుండానే ఇంటికి పంపిస్తామని చెప్పారు. పోషణ లోపంతో బాధపడే పిల్లల సంఖ్య 5 వేలమంది దాకా ఉండొచ్చు. వీరిని సూపర్‌వైజర్లు దత్తత తీసుకుని మూడు మాసాల్లోపు వారందరూ ఆరోగ్యంగా ఉండేలా చూడాలన్నారు. శుక్రవారం రెవెన్యూ భవన్‌లో ఐసీడీఎస్ సీడీపీఓ, సూపర్‌వైజర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఇక నుంచి కచ్చితంగా నమోదు చేయాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో 70 మంది సూపర్‌వైజర్లు ఉన్నారు. ఈ బరువు, ఎత్తు తక్కువ ఉన్న 5వేల మంది పిల్లలను వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలో ఆరు మాసాల క్రితం లబ్ధిదారులు 1.52లక్షలు ఉంటే.. ఇపుడు ఆ సంఖ్య 1.46లక్షలు ఉన్నట్లు చెబుతున్నారు. ఆరు వేల మంది తేడా కనిపిస్తోంది. ఈ సంఖ్యలో తేడా కనిపిస్తే సస్పెండ్ చేస్తామని కలెక్టర్ అన్నారు. కార్యకర్త, సహాయకులు వంటి పోస్టులు 104 ఖాళీగా ఉంటే ఎందుకు భర్తీ చేయలేదు. సత్వరమే నోటిఫికేషన్ ఇవ్వాలని ఆదేశించారు.

2 నెలల్లోనే 13 బాల్య వివాహాలా?: గడిచిన రెండు మాసాల్లోనే 13 బాల్య వివాహాలు జరిగాయా? అని కలెక్టర్ ఆనంద్ అన్నారు. ఎక్కడెక్కడ జరిగాయో వివరాలు తీసుకుని బైండోవర్ చేయించాలి. రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలు దాకా జరిమానా వసూలు చేయాలని తెలిపారు. శుక్రవారం రెవెన్యూ భవన్‌లో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సఖీ, చైల్డ్‌లైన్, పోలీసు, రెవెన్యూ, సచివాలయాల వ్యవస్థ.. కలిసి పని చేయాలి. ఆడ పిల్లలు పది రోజులు పాఠశాలకు రాకపోతే సత్వరమే హెచ్‌ఎం తగిన సమాచారం ఐసీడీఎస్‌కు పంపాలి. వెంటనే సంబంధిత సూపర్‌వైజర్, అంగన్‌వాడీ కార్యకర్త సదరు బాలిక ఇంటికివెళ్లి విచారించాలన్నారు.

49 ప్రైవేట్ ట్రావెల్ బస్సులపై కేసులు

లక్ష్మీనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: కర్నూలు వద్ద ఇటీవల జరిగిన బస్సు ప్రమాద సంఘటనలో పెద్దఎత్తున ప్రాణ నష్టం జరగటంతో రవాణాశాఖ అధికారులు ప్రైవేట్ ట్రావెల్ బస్సులపై కొరడా ఝులిపిస్తున్నారు. ఇందులో భాగంగా ఏడు రోజుల వ్యవధిలో అనంతపురం జిల్లా రవాణాశాఖ అధికారులు జిల్లావ్యాప్తంగా 114 ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేయగా వాటిలో నిబంధనలు పాటించని 49 బస్సులపై కేసులు నమోదు చేసినట్లు డీటీసీ వీర్రాజు వెల్లడించారు. రోడ్డు భద్రత నియామకాలకు విరుద్ధంగా నడుపుతున్న రెండు బస్సులను సీజ్ చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో సీట్ ఆల్ట్రేషన్స్, ఫైర్ డిటక్షన్ అలారమ్స్, అగ్నిప్రమాద నియంత్రణ పరికరాలు, ఎమర్జెన్సీ ఎగ్జిట్ పనితీరు సక్రమంగా పనిచేస్తోందా? లేదా? అనే అంశాలను పరిశీలించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వారం రోజుల తరువాత జిల్లావ్యాప్తంగా ఉన్న 680 ప్రైవేట్ స్కూల్ బస్సులను తనిఖీ చేస్తామని తెలుపుతూ సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేసామని డీటీసీ తెలిపారు.

ప్రసంగిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు

చట్టాలపై పట్టు సాధిస్తేనే న్యాయవిద్యార్థికి భవిత

ఎస్కేయూ, న్యూస్‌టుడే: ప్రతి న్యాయ విద్యార్థి చట్టాలపై పట్టు సాధించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు పేర్కొన్నారు. విజయనగర న్యాయ కళాశాలలో నూతన విద్యాసంవత్సరం ప్రారంభోత్సవం సందర్భంగా 'గేట్‌వే సెలబ్రేషన్స్ న్యూవేవ్' అనే పేరుతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ప్రసంగిస్తూ విషయ పరిజ్ఞానంతోపాటు భాషపై పట్టు ఉండాలన్నారు. ఎదుటి వ్యక్తికి అర్థమయ్యేలా ఎలా చెప్పాలో విద్యార్థులకు వివరించారు. న్యాయస్థానంలో వినియోగించే ప్రతి పదానికి అర్థాలు, నానార్థాలు తెలుసుకోవడంతోపాటు తమ జ్ఞానాన్ని ఏ సందర్భంలో వినియోగించాలో లౌక్యాన్ని తెలియజేశారు. అదనపు న్యాయమూర్తి సత్యవాణి, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుడు రామిరెడ్డి, కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ రాఘవేంద్రచార్ పాల్గొన్నారు.

కడపకు వెళ్లే క్రికెట్ జట్టుతో సంఘం సభ్యులు

ఎట్టకేలకు అండర్-14 క్రికెట్ జట్టు ఎంపిక

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: సౌత్‌జోన్ అంతర్ జిల్లా అండర్-14 క్రికెట్ పోటీల్లో పాల్గొనే జిల్లా క్రికెట్ జట్టుకు ఎట్టకేలకు ఎంపిక చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ జట్టు ఎంపిక ప్రక్రియ 3 నెలలు కొనసాగించడం పట్ల విమర్శలు వెల్లువెత్తాయి. స్పందించిన జిల్లా క్రికెట్ సంఘం సభ్యులు సెలెక్షన్ కమిటీపై ఒత్తిడి తెచ్చి ఎంపిక ప్రక్రియను పూర్తిచేశారు. సాధన పోటీల్లో చూపిన ప్రతిభ ఆధారంగా ఆచితూచి జట్టును ఎంపిక చేశారు. వివిధ వర్గాల నుంచి వచ్చిన సిఫార్సులను పక్కనబెట్టి నైపుణ్యానికే పెద్దపీట వేశారు. కొందరు తల్లిదండ్రులు అసంతృప్తి చెందినా సభ్యులు ఏం చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఎంపికైన జట్టు వివరాలను జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి భీమలింగారెడ్డి ప్రకటించారు.

జట్టు వివరాలు ఇలా...

యు.బురానుద్దీన్, మన్నన్, హేమచంద్రా నాయక్, ఆహిల్‌రాజా, ఎన్.ప్రణధీర్, పంకజ్ మీనా, మోక్షనతేజ్, వై.కుశ్వంత సాయికృష్ణ, కేబీ రాహిత్ రెడ్డి, వై.కార్తీక్‌సాయి, గౌతం ఆదిత్య, దేవస్కంద, బీవీ జశ్వంతసాయి, రోహితేశ్వర్ రాజ్, టెడ్రిక్ విక్రాంత్, కె.రోహిత్. జట్టుకు శిక్షకుడిగా అహ్మద్ రఫీని నియమించారు.

APSRTC

SHORT TENDER NOTICE పల్లె వెలుగు

Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for **1. Construction of Modern Bus Station at Amamlapuram, Dr. BR Ambedkar Konaseema District. (Civil Works). 2. Painting to Bus Station Building at Ananthapuramu, ATP. District**. For full Tender Notice please visit **"www.apsrtc.ap.gov.in"**. For Online participation please visit **"https://tender.apeprocurement.gov.in"**. **NOTE:** Bid Document download Start Date & Time: **11.11.2025, 4.00 PM**, Bid Submission Closing Date & Time : **26.11.2025, 4.00 PM.** Further details: Ph. No: 7095272225 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.

NIT NO. 19/CCE/APSRTC/2025-26, Dt.30.10.2025 — Chief Civil Engineer, APSRTC, Vijayawada

సీల్డు కొటేషన్ — ప్రకటన తేది: 31-10-2025

అనంతపురము జిల్లా, ఉరవకొండ మండలం, పెన్నహోబిలం గ్రామము నందు వెలసిన శ్రీ లక్ష్మి నరసింహ దేవస్థానమునకు సంబంధించిన ఈ క్రింది తెలిపిన వివిధ పనులు చేయుటకు సీల్డు కొటేషన్స్ కోరడమైనది. సదరు సీల్డు కొటేషన్స్ **15-11-2025వ తేదిన ఉదయం 10 గంటలకు** దేవస్థానము కార్యాలయము నందు ఉంచిన టెండరు బాక్స్ నందు సీల్డు కొటేషన్స్ వేయవలెను. సదరు సీల్డు కొటేషన్స్ శ్రీయుత ఉప కమిషనరు కార్యాలయము, కర్నూలు నుండి పర్యవేక్షణకు వచ్చు అధికారి సమక్షంలో మధ్యాహ్నం 02.00 గంటలకు సీల్డు కొటేషన్స్ తెరువబడును.

1. శ్రీ ఉధ్బవ లక్ష్మి అమ్మవారి ఆలయమునకు చుట్టూ ప్రక్కల ఉన్న రాతి సత్రములకు గల సున్నపు పూతలు తొలగించి శాండ్ బ్లాస్టింగ్ జరిపి, వార్నిష్ కోట్ వేయించి, సీలింగ్ రిపేర్లు పురాతన మెటీరియల్‌తో చేయుటకు సీల్డు కొటేషన్ కోరడమైనది.
2. దేవాంగ చింత లింగప్ప గారి, చంగలగేరీ సత్రం, నాలుగు కాళ్ళ మంటపము శాండ్ బ్లాస్టింగ్ చేయించి, సీలింగ్ రిపేరిలు చేసి ఒరిజినాలిటీ ఉండే విధముగా చేయుట సీల్డు కొటేషన్ కోరడమైనది.
3. దేవస్థానము నాలుగు వైపులా ఉన్నటువంటి గాలిగోపురములకు మరియు ప్రాకరాము చుట్టూ సున్నపు పూతలు శాండ్ బ్లాస్టింగ్ ద్వారా తొలగించి స్టోన్ వార్నిష్, స్టోన్ పెయింటింగ్ చేసి పురాతన లుక్ వచ్చే విధముగా చేయుట.
4. దేవస్థానము చరిత్ర కలిగిన శిలా శాసనము ఉన్న బోర్డులకు లైట్ శాండ్ బ్లాస్టింగ్ చేయించి నీటుగా శాసనము అక్షరములు కనిపించే విధముగా చేయుట. **ఇట్లు**

సం/- కార్యనిర్వహణాధికారి, శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానము, పెన్నహోబిలం

సామాజిక బాధ్యతగా పర్యావరణ పరిరక్షణ

ప్రచార పత్రాలను ఆవిష్కరిస్తున్న పీసీబీ ఛైర్మన్ కృష్ణయ్య, కలెక్టర్ ఆనంద్, డీఆర్ఓ మాలోల తదితరులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఏపీ కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) ఛైర్మన్ డాక్టర్ కృష్ణయ్య, కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం రెవెన్యూ భవన్‌లో సర్క్యులర్ ఎకనామి-వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ-4.0పై ప్రత్యేక అవగాహన సమావేశం జరిగింది. పారిశ్రామికవాడలను రీసైక్లింగ్ చేసేందుకు అన్ని రకాల చర్యలకు ప్రభుత్వం ఉపక్రమించిందని వారు అన్నారు. భావితరాలకు పచ్చని వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో వాతావరణ కాలుష్య నిర్మూలనకు ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. ప్రజల్లో చైతన్యం, అవగాహన కలిగినపుడే ఇది సాధ్యమన్నారు. చెత్త, రబ్బరు, ఔషధ వ్యర్థాల వల్ల పర్యావరణ కాలుష్యానికి ప్రధాన ఆటంకాలుగా ఉన్నాయని తెలిపారు. గ్రానైట్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేసి విలువ ఆధారిత ఆదాయ వనరులుగా మార్చుకోవాల్సి ఉందన్నారు. సీఎం దూర దృష్టితో పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించారని గుర్తు చేశారు. ఆ తర్వాత ప్రచార పత్రాలను ఆవిష్కరించారు. ఇదే అంశంపై పారిశ్రామికవేత్తలు, పరిశ్రమల ప్రతినిధులతో ప్రత్యేక అవగాహన కల్పించారు. పీసీబీ అధికారి కిశోర్‌రెడ్డి, ఏఈ కృష్ణారెడ్డి, డీఆర్‌డీఏ పీడీ శైలజ, డీఐసీ జీఎం శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ స్మార్ట్‌లే అవుట్లలో ఈ-వేలం

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: రాబోవు రోజుల్లో అహుడా పరిధిలోని ఎన్టీఆర్ స్మార్ట్ లే అవుట్లలో ఈ-వేలం ప్రక్రియ చేపట్టాలని నిర్ణయించామని అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్ పేర్కొన్నారు. శుక్రవారం అహుడా కార్యాలయంలో వైస్ ఛైర్మన్ శివనారాయణశర్మతో కలిసి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏ ప్రక్రియ అయినా పారదర్శకంగా నిర్వహించాలన్నారు. గతంలో ఒక కుటుంబానికి ఒక ప్లాట్ నిబంధనను తొలగిస్తామన్నారు. ఇందుకు సంబంధించిన వెబ్‌సైట్ రూపకల్పన సాగుతోందన్నారు. సెక్రటరీ రామకృష్ణారెడ్డి, ప్లానింగ్ ఆఫీసరు ఇషాక్ పాల్గొన్నారు.

సర్దార్ సేవలు అనిర్వచనీయం

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎస్పీ

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: దేశానికి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చేసిన సేవలు స్ఫూర్తిదాయకం, ప్రశంసనీయమని ఎస్పీ జగదీశ్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలోని పోలీసు అమరవీరుల స్తూపం వద్ద ప్రత్యేకంగా జాతీయ ఏకత్వ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎస్పీ సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సువిశాల భారతావనిని ఏకతాటిపై నడిపించిన సర్దార్ జీవితం మనకు ఆదర్శప్రాయమన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐక్యతా పరుగు కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఎస్పీతో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పరుగులో పాల్గొని ఉత్సాహాన్ని నింపారు. ఈనెల 21 నుంచి జిల్లాలో అమర వీరుల వారోత్సవాల్లో భాగంగా అనేక కార్యక్రమాలు చేపట్టారు. వీటిల్లో పోలీసు అధికారులు సిబ్బందికి, పోలీస్ పిల్లలకు వివిధ కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు పెట్టారు. విజేతలకు ఎస్పీ ప్రశంసాపత్రాలు, బహుమతులు ప్రదానం చేశారు.

బొలెరో వాహనం బోల్తా.. కూలీ దుర్మరణం

రాజన్న

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: నిత్యం కూలీకి వెళ్తే తప్ప కుటుంబం గడవని పరిస్థితి వారిది. రోజు మాదిరిగానే కూలికి వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో శెట్టూరుకు చెందిన రాజన్న(38) దుర్మరణం చెందాడు. శుక్రవారం శెట్టూరుకు చెందిన రాజన్న, సావిత్రి, మంజు, బ్రహ్మసముద్రం మండలం ఎర్రప్పదొడ్డి గ్రామానికి చెందిన శివకృష్ణ, గీత, జయమ్మలు కూలి పనికి బయలుదేరారు. గోళ్ల వద్దకు చేరుకోగానే వాహనం టైర్ పంక్చర్ కావడంతో అదుపుతప్పి రోడ్డు పక్కన గుంతలో బోల్తాపడింది. కూలీ రాజన్న అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఐదుగురు కూలీలతోపాటు డ్రైవర్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఇందులో మంజప్ప పరిస్థితి విషమంగా ఉంది. మెరుగైన చికిత్స నిమిత్తం డ్రైవర్ శంకర్, శివకృష్ణలను చికిత్స నిమిత్తం అనంతపురం తరలించారు. గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాక్టర్ ఢీకొని మహిళ మృతి

నాగలక్ష్మి

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం పట్టణంలోని గాంధీపార్కు వద్ద ప్రధాన రహదారిపై శుక్రవారం రాత్రి ట్రాక్టర్ ఢీకొని నాగలక్ష్మీ(65) అనే మహిళ మృతి చెందింది. బిల్వంపల్లికి చెందిన నాగలక్ష్మీ పని నిమిత్తం ధర్మవరం వచ్చింది. తిరిగి స్వగ్రామానికి వెళ్లేందుకు ఆటో కోసం మార్కెట్ ఆటో స్టాండ్ వద్దకు కాలినడకన వెళుతుండగా ట్రాక్టర్ వేగంగా వచ్చి ఢీకొంది. ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

గర్భం దాల్చిన బాలిక

గార్లదిన్నె, న్యూస్‌టుడే: గార్లదిన్నె మండలంలోని ఓ గ్రామంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న బాలిక గర్భం దాల్చింది. సమీప బంధువు బాలికను ప్రేమ పేరుతో మాయమాటలతో లోబర్చుకొన్నట్లు తెలిసింది. ఈవిషయం బయటకు పొక్కనీయకుండా అధికారులు గోప్యంగా ఉంచినట్లు సమాచారం. బాలిక అనంతపురంలోని ఓ కళాశాలలో చదువుతోంది. ఈవార్త శుక్రవారం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టింది. సమాచారం అందుకున్న పోలీసులు క్షేత్రస్థాయిలో దర్యాప్తు చేపట్టారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ఉరవకొండ, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలు, అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఉరవకొండ మండలంలో చోటుచేసుకుంది. నెరమెట్లకు చెందిన మంజునాథ్‌రెడ్డి(40) మూడు ఎకరాల సొంత పొలంతో పాటు మరింత కౌలుకు తీసుకుని మిరప సాగు చేశాడు. రెండు మూడేళ్లుగా వరుస నష్టాలు రావడంతో రూ.11 లక్షలు అప్పులు అయ్యాయి. దీనికితోడు ఇంట్లో కుటుంబ కలహాలు ఏర్పడ్డాయి. దీంతో మనోవేదనకు గురైన ఆయన గురువారం రాత్రి పొద్దుపోయిన తరువాత ఇంటిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం ఉదయం గుర్తించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుని తండ్రి ఆనంద్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పుట్టపర్తిలో రైల్వే ఉద్యోగి..

కొత్తచెరువు, న్యూస్‌టుడే: పుట్టపర్తి ప్రశాంతి రైల్వేస్టేషన్ క్వార్టర్స్‌లో రైల్వే ఉద్యోగి అనిల్‌కుమార్ నాయక్ (38) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పెనుకొండ మండలం మంగాపురం తండాకు చెందిన శ్రీరాములునాయక్ కుమారుడు అనిల్‌కుమార్ రైల్వే ట్రాక్‌మెన్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. స్టేషన్‌లోని క్వార్టర్‌లో భార్య అనితాబాయి, ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటున్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో భర్తతో గొడవపడిన భార్య రెండు రోజుల కిందట పుట్టింటికి వెళ్లింది. మనస్తాపం చెందిన అనిల్ రాత్రివేళ ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం ఉదయం విధుల్లోకి రాకపోవడంతో సహచర ఉద్యోగులు వెళ్లి చూడగా ఉరికి వేలాడుతూ కనిపించాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. రెండు రోజుల కిందట ఇదే క్వార్టర్స్‌లో ధనుంజయ్ అనే రైల్వే ఉద్యోగి మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రైల్వే క్వార్టర్స్‌లో వరుసగా బలవన్మరణాలకు పాల్పడటం చర్చనీయాంశంగా మారింది.

తల్లిదండ్రులు మందలించారని యువకుడు..

అనంత నేరవార్తలు: అనంతపురం గ్రామీణంలోని తాటిచెర్ల గ్రామానికి చెందిన సాయికుమార్ (22) ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతడు కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. తల్లి, తండ్రి పలుమార్లు మందలించినా తాగడం మానుకోలేదు. గురువారం కూడా మరోసారి మందలించారు. మనస్తాపానికి గురై పురుగుమందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. మృతుని శంకరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

(c) eenadu

రాయదుర్గం

• రాయదుర్గం • కళ్యాణదుర్గం • ఉరవకొండ

లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభ

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: నేమకల్లుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వచ్చిపోయి 11 నెలలు అయ్యాక గృహనిర్మాణ శాఖ అధికారులు లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభ నిర్వహిస్తే ఎలా అని ప్రజలు నిలదీశారు. శుక్రవారం ఆ శాఖ పీడీ శైలజ, తహసీల్దార్ మునివేలు, డీఈఈ రామ్మూర్తి, ఏఈఈ వాసంతి గ్రామంలో లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేశారు. పీడీ శైలజ మాట్లాడుతూ విచారణ చేసి అర్హులకు న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ సహాయకులు శ్రీకాంత్ వీఆర్ఓ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: లింగదీర్లపల్లి నుంచి శెట్టూరుకు వచ్చే రోడ్డు అధ్వానస్థితిలో కోతకు గురైంది బాగుచేయాలి. -మల్లన్న, బచ్చేహళ్లి

సమాధానం: ఇంజినీరుతో మాట్లాడి మరమ్మతులు చేయిస్తాం. - జిలాన్‌బాషా, ఎంపీడీవో

సమస్య: ములకలేడులో విద్యుత్తు స్తంభం విరిగి ప్రమాదానికి అవకాశం ఉంది.
- లింగప్ప, ములకలేడు

సమాధానం: ఏఈతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటాం.
-వెంకటపతి, లైన్‌ఇన్స్‌పెక్టర్
- న్యూస్‌టుడే, శెట్టూరు

స్త్రీనిధి రుణాలకు సంప్రదించండి

కుందుర్పి: మహిళా సంఘాల సభ్యులకు విరివిగా స్త్రీనిధి రుణాలు మంజూరు చేస్తున్నట్లు ఏపీఎం సర్దానప్ప తెలిపారు. మహిళా సంఘాల ఆర్థిక లావాదేవీల ఆధారంగా రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. సంఘాల క్రెడిట్ పరిమితి రూ.8 లక్షలు, ఒక్కో సభ్యురాలికి రూ.లక్ష వరకు స్త్రీనిధి రుణాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రుణ అవసరమైన వారు వెలుగు కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

విద్యుత్తు నియంత్రికలు ధ్వంసం

బెళుగుప్ప, న్యూస్‌టుడే: ఆవులెన్నలో రైతులు రామాంజినేయులు, విశ్వనాథ, నారాయణస్వామిల పొలాల్లోని విద్యుత్తు నియంత్రికను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన ఘటన గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. నియంత్రికల్లోని అయిల్, రాగి తీగలు చోరీచేసినట్లు వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

ఆక్రమణలతో అష్టకష్టాలు

● మురుగు కాల్వలపైనే నిర్మాణాలు ● వర్షానికి ముంపునకు గురవుతున్న కాలనీలు

న్యూస్‌టుడే, రాయదుర్గం

రాయదుర్గం పట్టణంలో మురుగు కాలువల ఆక్రమణలు పెరిగిపోయాయి. ఒకప్పటి ప్రధాన కాలవ ఇరువైపులా ఆక్రమణలతో పిల్ల కాలువగా మారింది. చిన్న వర్షం పడినా కాల్వలోని మురుగు, వరద పొంగి దారుల్లో ప్రవహించడంతోపాటు సమీప ఇళ్లు, దుకాణాల్లోకి చేరుతుండటంతో ఇబ్బందులు తప్పడం లేదు. ప్రధాన కాలవపై బండలు, సిమెంట్ కాంక్రీట్ వేసి మూసివేయటంతో ఈ ఇబ్బంది ఎదురవుతోంది. ప్రధాన కాల్వపై నిర్మించిన చిన్న గదులు, శౌచాలయాలు, ఇంటి పై భాగానికి వెళ్లే మెట్లవల్ల నీటి ప్రవాహం నిలిచిపోతోంది.

ఎక్కడెక్కడంటే?

రాయదుర్గం పట్టణంలోని రామస్వామి వీధి, 7వ వార్డు 10వ వార్డులోని పలు ప్రాంతాలు, రామ దాసపల్లి, శాంతినగర్, పార్వతినగర్, కృష్ణాశ్రమం, మదుటాకీస్ ఏరియా, బళ్లారిరోడ్డు, జిల్లాపరిషత్ ఏరియా తదితర ప్రాంతాల్లో ఆక్రమణలు ఉన్నాయి. గతంలో ఆక్రమణల తొలగింపునకు రెండుమార్లు నోటీసులు ఇచ్చినా మున్సిపల్ అధికారులు రాజకీయ జోక్యంతో చేతులెత్తేశారు. అనుమతులు లేకుండా పేదలు ఇళ్ల నిర్మాణాలకు పునాదులు వేస్తే అడ్డుకుంటున్న పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు ప్రధాన కాలవలపై ఉన్న ఆక్రమణలను పట్టించుకోవటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ముంపు ప్రాంతాలివే!

పట్టణంలోని అనంతపురం ప్రధాన రహదారి, కొలిమి వీధి, మీసేవ కేంద్రం, వడ్డెర కాలనీ, తారాజిన్నా, మదుటాకీస్ ఏరియా, కృష్ణాశ్రమం, శాంతినగర్, పార్వతినగర్ తదితర ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి. గతంలో భారీ వర్షాల సందర్భంగా వ్యాపార దుకాణాల్లోని వస్తువులు, ఇళ్లలోని నిత్యావసరాలు, గార్మెంట్స్ పరిశ్రమల్లోని దుస్తులు, చేనేత మగ్గాల్లోని పట్టు చీరలు తడవడంతో వ్యాపారులు రూ. లక్షల్లో నష్టపోయారు.

కాలవపై బండలు, మెట్లతో ఆక్రమణలు ఇలా..

ప్రధాన కాలువను వెడల్పు చేస్తాం

ప్రధాన కాలవపై ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం పట్టణంలో మౌలిక వసతుల ఏర్పాటుకు సర్వే నిర్వహిస్తున్నాం. ఆ తర్వాత ప్రధాన కాలవ పక్కన ఆక్రమణలు, రోడ్డుపైకి వచ్చిన కట్టడాలను కూల్చివేసేలా తగు చర్యలు తీసుకుంటాం.
- దివాకర్‌రెడ్డి, కమిషనర్, రాయదుర్గం

సహకారం, సమన్వయంతో ముందుకెళ్లాలి

పోలేపల్లి (బ్రహ్మసముద్రం), న్యూస్‌టుడే: పోలేపల్లి దళిత కాలనీలో శుక్రవారం పౌరహక్కులపై అవగాహన కార్యక్రమం కొనసాగింది. తహసీల్దార్ సుమతి, ఎంపీడీవో ఉమాదేవి మాట్లాడుతూ పౌర హక్కులపై అందరికి అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి మంజునాథ, డీప్యూటీ ఎంపీడీవో చంద్రశేఖర్, ఆర్ఐ నాగిరెడ్డి, వీఆర్వో అనుమేష్ పాల్గొన్నారు.

కంబదూరు: ప్రజలు సమన్వయంతో ఒకరినొకరు సహాయ సహకారాలతో జీవించాలని ఎంపీడీవో సూర్యనారాయణ, వార్డెన్ నాగరాజు, శిక్షణ ఎస్సై పేర్కొన్నారు. కుర్లపల్లిలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో వీఆర్‌వో సంజీవ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

కుల ధ్రువపత్రం జారీ

కుందుర్పి, న్యూస్‌టుడే: గురువారం 'ఈనాడు'లో ప్రచురితమైన 'రెవెన్యూ ధ్రువపత్రాలకు నిరీక్షణ!' అనే కథనానికి రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు స్పందించారు. ఆర్డీవో వసంత్‌బాబు ఆదేశాలతో స్థానిక రెవెన్యూ అధికారులు శుక్రవారం దాసరి నాగమణి ఇంటికెళ్లి కులం ధ్రువపత్రం అందజేశారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో ఎట్టకేలకు బాధిత మహిళకు.. కుల ధ్రువీకరణ పత్రం అందడంతో ఆమె సంతోషించారు. 'ఈనాడు'కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మాట్లాడుతున్న కేవీకే సమన్వయకర్తల చంద్రాయుడు

పటేల్ ఆశయాలు అనుసరణీయం

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ ప్రథమ హోంశాఖ మంత్రి సర్దార్ పటేల్ జయంతి కార్యక్రమాన్ని జిల్లాలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. -న్యూస్‌టుడే బృందం.

రాయదుర్గంలో ఎన్‌సీసీ విద్యార్థుల ర్యాలీ

అమ్మవారికి కార్తికమాస పూజలు

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: ఓబుళాపురం గ్రామ సమీపంలో వెలసిన శ్రీమహాలక్ష్మి ఆలయంలో కార్తిక మాసం సందర్భంగా అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆశ్రమాధిపతులు, ప్రధాన అర్చకులు రఘుస్వామి ఆధ్వర్యంలో వేకువజామున నుంచి అమ్మవారికి క్షీరాభిషేకం, కుంకుమార్చన, మహా మంగళహారతితో విశేషంగా పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం నిర్వహించారు.

శ్రీమహాలక్ష్మి అమ్మవారు

కుందుర్పి, న్యూస్‌టుడే: కుందుర్పి మండల కేంద్రంలో కొలువైన గ్రామ దేవత కుందుర్పమ్మ అమ్మవారికి.. కార్తిక మాసం శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు, గ్రామస్థులు అమ్మవారిక ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు, పలువురు గ్రామస్థులు మొక్కులు చెల్లించారు.

ప్రత్యేక అలంకరణలో గ్రామ దేవత కుందుర్పమ్మ..

నీటి సమస్య లేకుండా చేశాం: మంత్రి పయ్యావుల

మహిళలతో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ పట్టణంలో మరో పాతికేళ్ల నీటి సమస్య లేకుండా తాగునీటి పథకాలను అభివృద్ధి చేశామని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఇంటింటికి మంత్రి కార్యక్రమంలో భాగంగా ఆయన శుక్రవారం పట్టణంలోని ఇందిరానగర్, ఎన్జీవో కాలనీ, అంబేడ్కర్ నగర్, డ్రైవర్స్ కాలనీల్లో పర్యటించారు. ఇంటింటికి వెళ్తూ స్థానికులతో మాట్లాడారు. తాగునీటి సరఫరా అద్భుతంగా ఉందని ప్రతి కుటుంబం మంత్రికి చెప్పారు. నిర్మాణాత్మక ప్రణాళిక ద్వారా కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది లోపే పట్టణానికి ప్రత్యేక పైపులైన్ తీసుకొచ్చి నీటి సమస్యను పూర్తిగా నిర్మూలించామన్నారు. దానికితోడు స్వచ్ఛమైన నీటిని అందిస్తున్నామని చెప్పారు. అలాగే ఇటీవల కురిసిన కుండ పోత వర్షానికి నీట మునిగిన చేనేత మగ్గాలను ఆయన పరిశీలించారు. ఎక్కడికక్కడ స్థానిక మహిళలతో మాట్లాడారు. వారి నుంచి వినతులను స్వీకరించారు. కార్యక్రమంలో ఏపీఐడీసీ రాష్ట్ర మాజీ డైరెక్టర్ దేవినేని పురుషోత్తం, తెదేపా మండల కన్వీనరు విజయభాస్కర్, పట్టణ అధ్యక్షుడు రామాంజనేయులు, నాయకులు రహంతుల్లా, వీరేశ్, ప్యారం కేశవ, తిమ్మప్ప, పెద్దకోట్ల రాజేశ్, మోపిడి గోవిందు, వరప్రసాద్, రామాంజనేయులు పాల్గొన్నారు.

ర్యాలీలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, పోలీసులు

నేరాలపై అప్రమత్తత అవసరం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఆబ్కారీ సీఐ సోమశేఖర్, ప్రిన్సిపల్ హర్షలత, శిక్షణ ఎస్సై నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఎన్‌వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గోళ్ల, శీబాయి గ్రామాల్లో నిర్వహిస్తున్న శిబిరం శుక్రవారంతో ముగిసిన సందర్భంగా అతిథులు మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే సమాజ సేవలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎన్ఎస్ఎస్ అధికారులు శ్రీధర్, రవిశంకర్, అధ్యాపకులు, పోలీసులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

'సమస్యలు పట్టించుకున్నారా?'

కళ్యాణదుర్గం: నాలుగు నెలలుగా నీళ్లలేక ప్రజలు అవస్థలు పడుతున్నప్పుడు ఎక్కడికి వెళ్లాడు ఛైర్మన్? ఇప్పుడు అన్యాయం జరిగిందని ప్రెస్ మీట్లు పెట్టి చెబుతున్నారని తెదేపా కౌన్సిలర్లు రాధికా రాణి, అభి, పట్టణ కన్వీనర్ శర్మాశ్ ప్రశ్నించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కౌన్సిలర్లు ఫోన్లు చేసినా సమాధానం ఇవ్వని ఆయన ఇప్పుడు ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. తెదేపా సీనియర్ నాయకులు మురళి, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ రాజశేఖర్, సత్తి పాల్గొన్నారు.

'నల్లగట్టు అక్రమ మైనింగ్‌ను ఆపండి'

అనంతపురం(శ్రీనివాస్‌నగర్): పీఏబీఆర్ జలాశయానికి సమీపంలో ఉన్న నల్లగట్టు అక్రమ మైనింగ్ సత్వరమే ఆపాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి కలెక్టర్ ఆనంద్‌ను కోరారు. శుక్రవారం ఆయన కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి వినతి అందించారు. ఆ అక్రమ మైనింగ్‌మూలంగా ఆ జలాశయానికే ప్రమాదం ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. ఈ మైనింగ్ రెవెన్యూ, పోలీసు, ఇతర శాఖల అనుమతి లేదన్నారు. బ్రహ్మణపల్లి గ్రామ సర్వే నంబరు 93లో 136 ఎకరాల భూమి ఎవరికి చెందుతుందో సమగ్ర విచారించాలని కలెక్టర్‌కు చెప్పారు. అక్కడ నీటి పారుదల చెరువు ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. అక్కడ కొందరు గుడిసెలు వేసుకుంటే నిర్దాక్షిణ్యంగా తొలగించారు. ఆ భూమిని ఆక్రమించేందుకు కొందరు కుట్ర చేస్తున్నారని వివరించారు.

గొర్రెల సంత ప్రారంభం

కళ్యాణదుర్గం గ్రామీణం: రైతులు, కాపర్ల సౌకార్యర్థం మార్కెట్ యార్డులో గొర్రెల సంత ప్రారంభించినట్లు మార్కెట్ యార్డు ఛైర్ పర్సన్ లక్ష్మీదేవి, వైస్‌ఛైర్మన్ రాజశేఖర్ శుక్రవారం తెలిపారు. యార్డు కార్యదర్శి శ్రీనివాసులు, కమిషనర్ వంశీకృష్ణభార్గవ్, డైరెక్టర్లు, తెదేపా నాయకులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కోతకు గురైన రహదారికి మరమ్మతులు

వేపులపర్తి (బ్రహ్మసముద్రం), న్యూస్‌టుడే: ఇటీవల బీటీ ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువన వేదవతి హగరికి నీటిని వదలడంతో వేపులపర్తి సమీపంలో రాయదుర్గం- గుమ్మఘట్టకు దారి కోతకుగురైంది. వారం రోజుల నుంచి వాహన రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రస్తుతం నీటి ఉద్ధృతి తగ్గడంతో కోతకుగురైన రహదారికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సొంత నిధులతో మరమ్మతులు చేయించడంతో రాకపోకల ఇబ్బందులు తొలగిపోయాయి.

డీలరును తొలగించాలని ఫిర్యాదు

కుందుర్పి, న్యూస్‌టుడే: మందలపల్లిలో అర్హత లేని డీలరును వెంటనే తొలగించాలని కోరుతూ.. మండల తెదేపా అధ్యక్షుడు ధనుంజయ, అపిలేపల్లి గ్రామ కమిటీ తెదేపా అధ్యక్షుడు ఈరన్న ఆధ్వర్యంలో పలువురు శుక్రవారం తహసీల్దార్ ఓబులేష, సీఎస్‌డీటీ రాజశేఖర్‌లకు ఫిర్యాదు చేశారు.

'సస్పెన్షన్‌పై మళ్లీ విచారణ చేయించాలి'

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: గుమ్మఘట్ట ఎంఈవో-2 రామచంద్రను సస్పెండ్ చేసిన విషయంపై పునఃవిచారణ చేపట్టాలని ఎంఈవో-2 సంఘం నాయకులు కోరారు. డీఈవో ప్రసాద్‌బాబుకు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. బ్రహ్మసముద్రం మండలానికి చెందిన మరో ఎంఈవో-2 కృష్ణానాయక్‌కి నోటీసులు జారీ చేశారు. వాటిపై పునరాలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో గురుప్రసాద్, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

నీటి ట్యాంకుల శుభ్రత ఏదీ?

న్యూస్‌టుడే, బ్రహ్మసముద్రం

తాగునీటి పథకాల నిర్వహణకు ప్రభుత్వం ఏటా రూ.లక్షలు ఖర్చు చేస్తున్నప్పటికీ అధికారుల పర్యవేక్షణ కొరవడుతోంది. ట్యాంకుల శుభ్రతను గాలికి వదలేయడంతో ప్రజలకు కలుషిత నీరే గతవుతుంది. ఫలితంగా రోగాలతో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ప్రస్తుతం వైరల్ జ్వరాలు ప్రబలుతున్నా.. తాగునీటి శుభ్రతపై దృష్టి సారించడం లేదు. రక్షిత మంచినీటి ట్యాంకులను ప్రతి 15 రోజులకోసారి క్లోరినేషన్ చేయాల్సి ఉన్నా.. ఎక్కడా అమలు కావడం లేదు. ఎక్కడైనా వ్యాధులు వ్యాపిస్తే అధికారులు వచ్చి హడావుడిగా క్లోరినేషన్ చేస్తున్నారు.

అంతటా అదే పరిస్థితి

మండలంలోని 16 గ్రామ పంచాయతీల పరిధిలో 19 ట్యాంకులు, శ్రీరామిరెడ్డి పథకం సంబంధించి 49 ట్యాంకులు ఉన్నాయి. వీటి నుంచి సుమారు 40 వేల మంది జనాభాకు మంచినీరు అందిస్తున్నారు. ట్యాంకులను నెలలో రెండు సార్లు శుభ్రం చేయాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదు. ట్యాంకుల శుభ్రతకు పంచాయతీల నుంచి నిధులు కేటాయిస్తున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం పనులు చేయడం లేదు. దీంతో కలుషిత నీటిని తాగుతూ ప్రజలు వ్యాధులకు గురవుతున్నారు. వీటికితోడు నీటిని సరఫరా చేసే పైపులు తరుచూ మరమ్మతులకు గురవుతున్నాయి. ఎక్కడపడితే అక్కడ పడిన లీకులకు సకాలంలో మరమ్మతులు చేయకపోవడంతో స్వచ్ఛమైన తాగు కలుషితం అవుతుంది.

శుభ్రతకు చర్యలు తీసుకుంటాం

గ్రామాల్లో 15 రోజులకోసారి ట్యాంకులను శుభ్రం చేసి క్లోరినేషన్ చేసేలా తగు చర్యలు తీసుకుంటున్నాం. ట్యాంకులు శుభ్రం చేయని విషయాన్ని మా దృష్టికి తీసుకొస్తే వెంటనే తగు చర్యలు తీసుకుంటాం.
- ఉమాదేవి, ఎంపీడీవో

నాగిరెడ్డిపల్లిలో కొన్ని నెలలుగా శుభ్రం చేయని ట్యాంకులు

మూడు దారుల్లో.. ముప్పతిప్పలు!

కుందుర్పి, న్యూస్‌టుడే: కుందుర్పి మండలంలోని పలు మార్గాల్లో దారులు కంకర తేలి అధ్వానంగా మారాయి. 2021లో అప్పటి కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఉషశ్రీచరణ్ పనులు చేసేందుకు శంకుస్థాపనలు చేశాక.. పనులు కంకర వేశాక నిలిపివేశారు. దీంతో ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మందలపల్లి నుంచి అపిలేపల్లి గ్రామం మధ్య 2 కిలో మీటర్ల రోడ్డు కూడా అస్తవ్యస్తంగా మారింది. అత్యవసర పరిస్థితుల్లో గర్భిణులు, రోగులు, ప్రజలు కంకర దారిలో ప్రయాణించేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. బండమీదపల్లి నుంచి తమ్మయ్యదొడ్డి మీదుగా బొమ్మాజిపల్లి వరకు 8 కిలో మీటర్ల రోడ్డు పరిస్థితి ఇలాగే మారింది. అపిలేపల్లి నుంచి కరిగానిపల్లి వరకూ 6 కిలో మీటర్ల పంచాయితీరాజ్ దారిలోనూ కంకర తేలి పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఈ కంకరదారిపై మూడు గ్రామాల ప్రజలు అవస్థలు పడుతూ వెళ్తున్నారు.

కంకర పరిచి వదిలేసిన అపిలేపల్లి- మందలపల్లి రోడ్డు

కొత్తగా ప్రతిపాదనలు పంపాం

సకాలంలో పనులు పూర్తి చేయకపోవడంతో నిధులు వెనక్కి వెళ్లాయి. ప్రస్తుతం కొత్తగా మళ్లీ ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాం. అనుమతులు రాగానే మూడు రోడ్ల పనులు ప్రారంభిస్తాం.
- నాగేంద్రకుమార్, పీఆర్ డీఈ, కళ్యాణదుర్గం

తప్పిపోయిన బాలుడి అప్పగింత

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: గుమ్మఘట్ట మండలం గోనబావికి చెందిన వడ్డే మారెప్ప- ఈరక్క దంపతుల కుమారుడు వడ్డే ఆంజనేయులు(16) ఏడాది కిందట తప్పిపోగా... కుటుంబ సభ్యులు అప్పట్లో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆంజనేయులు కోసం ఆంధ్ర, కర్ణాటకలో పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి వెతకడం ప్రారంభించారు. తుదకు శుక్రవారం బెంగళూరు నగరంలో ఆంజనేయులును గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు. ఏడాది కిందట తప్పిపోయిన కుమారుడిని చూసుకుని వారు సంతోషంతో పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ వెంకటరమణ, ఎస్సై ఈశ్వరప్ప పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

ఉరవకొండ, న్యూస్‌టుడే: విస్తృతంగా మొక్కలను పెంచి, వాటిని సంరక్షించి చెట్లుగా మార్చడంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం అవుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆదినారాయణ, అటవీశాఖ సిబ్బంది పేర్కొన్నారు. కార్తీక వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం ఆ కళాశాలలో అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలను నాటిన సందర్భంగా ఆయన మాట్లాడారు.

ఉరవకొండలో మొక్కలు నాటుతున్న అధికారులు

భక్తిశ్రద్ధలతో కలశాల ప్రతిష్ఠాపన

కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి ఆలయ రాజగోపురాలకు శిఖర కలశాలు ప్రతిష్ఠాపన శుక్రవారం ఘనంగా జరిగింది. ఆయా కార్యక్రమాల్లో ఎంపీ, ఎమ్మెల్యేలు పాల్గొని కలశాలను దర్శించుకున్నారు.
- న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

కలశాల ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

టెట్ నుంచి మినహాయింపు ఇవ్వండి

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఇప్పటికే సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు టెట్ అర్హత సాధించాలన్న నిబంధన నుంచి మినహాయింపు కోరుతూ మంత్రి పయ్యావుల కేశవ్‌ను ఏపీటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వేణుగోపాల్, యేళ్ల భువనేశ్వర్ చౌదరి కోరారు. వారు శుక్రవారం మంత్రిని ఉరవకొండలో కలిసి వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు లోకేశ్, ఓబన్న, చంద్రశేఖర్, నారాయణ స్వామి, రాముడు, సురేశ్ పాల్గొన్నారు.

దారి.. ప్రమాదానికి హేతువు

రాయదుర్గం పట్టణం అనంతపురం ప్రధాన దారిలో ఏర్పడ్డ గుంతలు ప్రమాదకరంగా మారాయి. రైల్వే ట్రాక్, 74ఉడేగోళం సహకార బ్యాంకు, ఆంజనేయస్వామి దేవాలయం తదితర ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతలు గమనించకుండా వచ్చిన చోదకులు ఒక్కసారిగా బ్రేకులు వేస్తుండటంతో వెనుక వచ్చే వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు గుంతలు పూడ్చాలని కోరుతున్నారు. ఈ విషయమై ర.భ శాఖ డీఈ రవిశంకర్‌రెడ్డి 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ గుంతలు పూడ్చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. -న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం

చేతికందే ఎత్తులో నియంత్రిక!

బ్రహ్మసముద్రం మండలంలోని మామడూరులోని ఫాదర్ విగ్రహం సమీపంలో రోడ్డు పక్కన చేతికందే ఎత్తులో ఉన్న విద్యుత్తు నియంత్రిక వల్ల ప్రజలకు ప్రమాదం పొంచి ఉంది. ఫ్యూజులు బయటకు తేలి ఉన్నాయి. ఏమరుపాటుగా ప్రజలు అటువైపు వెళ్లితే... ప్రాణహాని తప్పదు. ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు గుర్తించి నియంత్రికను వేరేచోటికి మార్చాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, మామడూరు(బ్రహ్మసముద్రం)

సీటు కోసం.. తప్పని ఫీట్లు

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: కళ్యాణదుర్గం- బెస్తరపల్లికి వెళ్లే బస్సుకు ప్రయాణికుల తాకిడి తీవ్రంగా ఉంది. ప్రతిరోజూ సాయంత్రం 4.30 గంటలకు బస్టాండ్‌కు చేరుకునే బస్సుకు పెద్ద సంఖ్యలో ప్రయాణికులు పడిగాపులు కాస్తున్నారు. సీట్ల కోసం సర్కస్ ఫీట్లు చేస్తున్నారు. మహిళలు, విద్యార్థులు ఒకరినొకరు తోసుకుంటూ బస్సు ఎక్కుతున్నారు. పాఠశాలలు, కళాశాలలు ఇదే సమయానికి వదలడంతో విద్యార్థులు, పట్టణానికి వచ్చిన గ్రామీణులు ఇంటికి చేరుకుందామనే ఆత్రుతతో బస్సు ఎక్కడానికి ఎగబడుతున్నారు. ఈ బస్సు మిస్ అయితే రాత్రి 8 గంటల వరకు బస్సులు లేవు. బెస్తరపల్లి రూట్లో మరో బస్సు నడిపితే బాగుంటుందని ప్రయాణికులు కోరుతున్నారు.

ఫోర్జరీ కేసులో నిందితుల విచారణ!

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: మూడు నెలల కిందట కంబదూరు తహసీల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసి గ్రామకంఠం భూమి రిజిస్ట్రేషన్‌కు ప్రయత్నించిన కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. వారి నుంచి నేరం రుజువునకు సంబంధించిన ఆధారాలైన కంప్యూటర్, ప్రింటర్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు నిందితుల నుంచి రాబట్టుకుని తాఖీదులు ఇచ్చి పంపివేసినట్లు తెలిసింది.

నూతన భవన ఏర్పాటుకు కృషి

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులకు అనువైన చోట బ్యాంకు ఏర్పాటుకు కృషి చేస్తున్నామని ఏడీసీసీ సీఈవో సురేఖారాణి పేర్కొన్నారు. శుక్రవారం జూనియర్ కళాశాలకు వెళ్లే దారిలోని పాత పాల డెయిరీ భవన ప్రాంతాన్ని పరిశీలించిన సందర్భంగా మాట్లాడారు. తదుపరి ఆర్డీవో వసంత్‌బాబును కలిసి ఈమేరకు విన్నవించారు.

డీలర్ల సంఘం మండల కమిటీ ఎన్నిక

కుందుర్పి, న్యూస్‌టుడే: కుందుర్పి మండల చౌక డిపో డీలర్ల సంఘం మండల కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నాయకులు తెలిపారు. శుక్రవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో తహసీల్దార్ ఓబులేష, సీఎస్‌డీటీ రాజశేఖర్ ఆధ్వర్యంలో చౌక డీలర్ల సంఘం మండలాధ్యక్షుడిగా గిడ్డప్ప, ప్రధాన కార్యదర్శిగా సోమనాథ్, ఉపాధ్యక్షుడిగా బోయ మర్రిస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్త కార్యవర్గాన్ని తహసీల్దార్ అభినందించారు.

(c) eenadu

గుంతకల్లు
•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

ఘనంగా సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి

పటేల్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

పామిడి: భారత మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం టీసీ ప్రభుత్వోన్నత పాఠశాల ఎన్‌సీసీ యూనిట్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో ఐక్యత పరుగు కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ్‌కుమార్, ఎన్‌సీసీ అధికారి రామాంజనేయులు, స్కౌట్స్ మాస్టర్ రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరులకు నివాళి

కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న బెటాలియన్ అధికారులు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల త్యాగాలను వెలకట్టలేమని 14వ బెటాలియన్ అదనపు కమాండెంట్ కేశవరెడ్డి తెలిపారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా బుక్కరాయసముద్రంలో బెటాలియన్ అధికారులతో కలిసి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. బెటాలియన్ అధికారులు మహబూబ్‌బాషా ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడా మైదానాన్ని తీర్చిదిద్దండి : ఏడీఆర్ఎం

అధికారులు, సిబ్బందికి సూచనలిస్తున్న ఏడీఆర్ఎం సుధాకర్

గుంతకల్లు, న్యూస్‌టుడే : గుంతకల్లు డివిజన్‌లోని రైల్వే అంతర్ విభాగాల క్రీడా పోటీలు ప్రారంభమయ్యే లోగా రైల్వే క్రీడా మైదానాన్ని అందంగా తీర్చిదిద్దాలని ఏడీఆర్ఎం సుధాకర్ అన్నారు. క్రీడా పోటీలను నవంబరు 11 నుంచి ఆరు రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్, చదరంగం, క్యారమ్స్, టగ్ ఆఫ్ వార్, అథ్లెటిక్స్, టెన్నిస్, చిత్రలేఖనం తదితర పోటీలు జరగనున్నాయన్నారు. అనంతరం క్రీడాకారులు ఆడేందుకు మైదానం అన్ని విధాలా అనుకూలంగా ఉండేటట్లు చూడడానికి ఏడీఆర్ఎం అధికారులతో కలిసి శుక్రవారం మైదానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేషన్ శ్రీనివాస్, డివిజన్ క్రీడాధికారి శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

తాడిపత్రి, న్యూస్‌టుడే: ఈ నెల 1వ తేదీన విద్యుత్తు సరఫరాలో అంతరాయం తలెత్తుతుందని తాడిపత్రి ఏడీఈ ప్రభాకర్‌రావు తెలిపారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు తేరన్నపల్లి సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తాడిపత్రి పట్టణం, గ్రామీణం, యాడికిలో విద్యుత్తు ఉండదని ఆయన అన్నారు. వినియోగదారులు సహకరించాలని ఏడీఈ కోరారు.

చెరువు నీరు పంటల్ని ముంచెత్తింది!

లబోదిబోమంటున్న అన్నదాతలు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే : చెరువుకు నీరు తరలించే క్రమంలో పంట మునిగిపోతున్నాయని క్రిష్టిపాడు గ్రామానికి చెందిన రైతులు వాపోతున్నారు. సుమారు 50మంది రైతులకు సంబంధించి రాయలచెరువు పైభాగంలో 250 ఎకరాలు భూమి ఉంది. ఆభూమిలో ప్రస్తుతం పత్తి, మొక్కజొన్న, జొన్న, అరటి, తెల్లకుసుమ, కంది తదితర పంటలను సాగు చేశారు. చెరువు నీటితో పంటలన్నీ మునిగిపోతున్నాయి.

మునిగిపోయిన పత్తిపంట

హెచ్చెల్సీ కాలువ నీరు...

యాడికి మండలం రాయలచెరువుకు హెచ్చెల్సీ కాలువ నుంచి సాగునీటిని మళ్లించారు. ప్రస్తుతం చెరువు నిండి పొలాల్లోకి నీరు వెళ్తూ పంటలను ముంచెత్తుతోంది. ప్రధానంగా మొక్కజొన్న రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కనీసం పంటను నూర్పిడి చేసుకోవడానికి కూడా అవకాశం లేకుండా నీటమునిగిపోయిందని రైతులు వన్నూరు, మాబున్నీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది వరకు జనవరి, ఫిబ్రవరి మాసాల్లో చెరువుకు నీటిని తరలించేవారు, ఈఏడాది సెప్టెంబర్‌లోనే పనులు ప్రారంభించడంతో పంటలు నీటిమునిగాయి. తమకు అపార నష్టం వచ్చిందని వాపోతున్నారు. ఎన్నోమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులకు తెలియజేసినా స్పందన లేదని వాపోతున్నారు. తమబాధలు ఎవరూ పట్టించుకోరా అంటూ ఇక్కడి రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.

రూ.లక్షల్లో నష్టం...

సుమారు 50 మంది రైతులు వ్యవసాయ భూమిపై ఆధారపడి జీవిస్తుండగా ప్రస్తుతం చెరువుకు విడుదల చేసిన నీటితో పంటలు నీటమునిగి నష్టం జరుగుతోంది. రైతులు అధికారులు, ప్రజాప్రతినిధులపై మండిపడుతున్నారు. ప్రస్తుతం సాగు చేసిన పత్తి, మొక్కజొన్న, అరటి, తెల్లకుసుమ, కంది, తదితర పంటలు మునిగిపోయి రూ.లక్షల్లో నష్టం జరిగిందని వాపోతున్నారు. వన్నూరు అనే రైతుకు చెందిన తొమ్మిది ఎకరాల భూమి నీటి మునిగింది. ఈ ఏడాది రూ.లక్షల్లో దిగుబడులు కోల్పోయారు. ఇలాంటి పరిస్థితే రాజేంద్రప్రసాద్, మాబున్నీ, చిన్నహుసేనప్ప, ఫక్రుద్దీన్, కృష్ణారెడ్డి, రాజారెడ్డి తదితర రైతులది. దీనిపై మండల తహసీల్దారు ఉషారాణితో చర్చించగా శనివారం వీఆర్వోలను పంపి పరిశీలించి తగు చర్యలు తీసుకునేలా చూస్తామని చెప్పారు.

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో పటిష్టమైన వార్తా వ్యవస్థను కలిగి, తాజా వార్తలను సేకరించి, వాటిని **ఈనాడుతో** పాటు ఈనాడు.నెట్, ఈటీవీ, ఈటీవీ భారత్ వంటి సంస్థలకు అందిస్తున్న న్యూస్ ఏజెన్సీ 'న్యూస్‌టుడే'కు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా వార్తలు అందించేందుకు ఔత్సాహికులైన యువకులు కావలెను.
అర్హత: డిగ్రీ, **వయస్సు:** 30 సంవత్సరాల లోపు
అభిరుచి: వార్తల రూపంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన, స్థానికులై, పరిసర ప్రాంతాలపై అవగాహన, కనీస సామాజిక - రాజకీయ పరిజ్ఞానం, కలివిడిగా ఉండే తత్వం కలిగి ఉండాలి.
న్యూస్ కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతాలు

శింగనమల, నార్పల

సరళమైన తెలుగులో రాయగల నేర్పు, లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ-సామాజిక తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.

ఆసక్తిగలవారు 03-11-2025 తేదీన (సోమవారం) మధ్యాహ్నం 2 గం.లకు ఈ కింది చిరునామాలో రాతపరీక్షకు హాజరు కాగలరు.

గతంలో హాజరైనవారు తిరిగి ఈ పరీక్షకు రానవసరం లేదు.

న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్
C/o ఈనాడు కార్యాలయం, బెంగుళూరు రోడ్, రాప్తాడు, అనంతపురం జిల్లా

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: గుంతకల్లులో ఆలూరు రోడ్డు ఏరియాలో షికారీ కాలనీలో మురుగు రోడ్డుపై ప్రవహిస్తోంది. **-రామకృష్ణ, వాహన చోదకుడు**

సమస్య: గుంతకల్లులో ఆలూరు రోడ్డులో శ్మశాన వాటిక దగ్గర రోడ్డు పక్కన చెత్త, వ్యర్థాలు పేరుకుపోయాయి. పారిశుద్ధ్య కార్మికులు సక్రమంగా రావటం లేదు. **- బాషా**

సమాధానం: వ్యర్థాలను తొలగించి శుభ్రం చేయిస్తాం. **- వేణుగోపాల్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

-న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

పని చేయరు.. మర్యాద కావాలా?

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: పని చేయకున్నా మీకు మర్యాద, గౌరవం కావాలా అని గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గుత్తి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసీల్దార్, సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మొదట మండలంలోని బేతాపల్లి గ్రామంలో ఏర్పాటవుతున్న సౌర విద్యుత్తు కేంద్రానికి భూ సేకరణ సంబంధించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీంతో భూసేకరణను నిర్లక్ష్యం చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గుత్తి సమీపంలోని 5 కిలో మీటర్ల దూరంలో ప్రతి ప్రభుత్వ భూమికి సంబంధించిన దస్త్రాలు చూపించాలన్నారు. సిబ్బంది నోరు మెదపకపోవడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. రెండు నెలల నుంచి డంపింగ్ యార్డుకు సర్వే చేసి స్థలం చూపించాలని కలెక్టర్ ఆదేశించినా ఇంత నిర్లక్ష్యమా? అని నిలదీశారు. పని చేయకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. తహసీల్దార్ పుణ్యవతి, ఉప తహసీల్దార్ సూర్యనారాయణ, ఆర్ఐ హనుమ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్న గుంతకల్లు ఆర్డీవో

వైద్య సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలి

ఆసుపత్రి గేటు వద్ద ఆందోళన చేస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యసిబ్బంది కొరతతో రోగులకు సరైన వైద్యం అందటం లేదని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని శుక్రవారం ఆసుపత్రి గేటు దగ్గర డీవైఎఫ్ఐ నాయకులు నిరసన చేపట్టారు. డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు సురేంద్రబాబు, అవాజ్, కన్నయ్య ఆసుపత్రికి చేరుకుని గేటు వద్ద ఆందోళన నిర్వహించారు. ఆసుపత్రిలో స్టాఫ్‌నర్సుల సంఖ్య తక్కువగా ఉందన్నారు. సమస్యలను పరిష్కరించాలని సూపరింటెండెంట్ జయవర్ధన్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు.

ఆసుపత్రిలో స్వచ్ఛత పనులు

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే : గుత్తిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కొంత కాలంగా ముళ్ల పొదలు ఏపుగా పెరిగాయి. దీంతో రోగులు ఆసుపత్రికి రావాలన్నా, వైద్య సిబ్బంది విధులకు వెళ్లాలన్నా భయపడుతున్నారు. ఈ విషయాన్ని గుత్తి ఆసుపత్రి కమిటీ సభ్యుడు శ్రీనివాసులు యాదవ్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన శుక్రవారం ఉదయం పొక్లెయిన్‌తో ముళ్లపొదలు, వ్యర్థాలను తొలగించారు. ఆసుపత్రిలో సమస్యలు ఏమైనా ఉంటే రోగులు అధికారులు, ప్రజాప్రతినిధులకు తెలియజేయాలని కోరారు.

వరికి సస్యరక్షణ చర్యలు అవసరం

బుక్కరాయసముద్రం: మొంథా తుపాన్ ప్రభావంతో దెబ్బతిన్న వరిపంటల్లో సస్యరక్షణ చర్యలు అవసరమని రేకులకుంట వ్యవసాయ శాస్త్రవేత్త లక్ష్మణ్, నరసింహులు తెలిపారు. శుక్రవారం శాస్త్రవేత్తలు మండలంలో దెబ్బతిన్న వరి పంటలు పరిశీలించారు. వరిపంట తుపాన్ కారణంగా నేలకు ఒరిగి ఉంటే గింజలు రంగుమారి, నాణ్యత తగ్గుతుందన్నారు. రైతులు వెంటనే కార్బెండిజమ్ 2 గ్రాములు, మాంకోజెబ్ 2 మి.లీ, ప్రొపికోనజోల్ 1 మి.లీ చొప్పున లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. గింజ గట్టిపడే దశలో ఉప్పు ద్రావణం లీటరు నీటికి 5 శాతం కలిపి పిచికారీ చేస్తే నాణ్యత తగ్గకుండా ఉంటుందని శాస్త్రవేత్తలు తెలిపారు.

శతావధాని నాగఫణిశర్మకు సన్మానం

తాడిపత్రి, న్యూస్‌టుడే: ప్రముఖ శతావధాని నాగఫణి శర్మ శుక్రవారం తాడిపత్రికి రావడంతో పలువురు సన్మానం చేశారు. సోదరుడి స్వగృహానికి వచ్చిన ఆయన్ను పలువురు కలిశారు. శ్రీవాణి విద్యాసంస్థల చైర్మన్ గంగాధర్ నాగఫణిశర్మను శాలువాతో సత్కరించారు.

నాగఫణిశర్మను సన్మానిస్తున్న శ్రీవాణి విద్యాసంస్థల చైర్మన్ తదితరులు

క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం

తాడిపత్రి, న్యూస్‌టుడే: క్రమ శిక్షణతో కూడిన విద్యమాత్రమే ఉన్నతస్థాయికి చేరుస్తుందని తాడిపత్రి ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతివిద్యార్థి పెద్దలంటే గౌరవంతో మెలగాలని సూచించారు. ప్రధానంగా ర్యాగింగ్ వంటివాటికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రిన్సిపల్ శివరామకృష్ణ, సీఐ శివగంగాధర్‌రెడ్డి, ఎస్సై ధరణిబాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి

అభయాంజనేయస్వామి ఆలయం ప్రారంభం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులో హంపయ్య కాలనీలో శుక్రవారం నూతన అభయాంజనేయస్వామి ఆలయం, విగ్రహం, ధ్వజస్తంభం, కలశ ప్రతిష్ఠపన జరిగింది. పార్లమెంటు సభ్యుడు అంబిక లక్ష్మీనారాయణ, తెదేపా పట్టణ అధ్యక్షుడు గుమ్మనూరు నారాయణ స్వామి, డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షురాలు పత్తి హిమబిందు కార్యక్రమానికి హాజరయ్యారు. ఎంపీ, తెదేపా పట్టణ అధ్యక్షులను ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాసులు ఘనంగా సత్కరించారు.

ఎర్రమట్టిని తరలిస్తే క్రిమినల్ కేసు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : శింగనమల నియోజకవర్గ పరిధిలో రెవెన్యూ, గనుల శాఖ అధికారుల అనుమతులు లేకుండా ఎర్రమట్టిని తరలిస్తే సదరు వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు, టిప్పర్లు, ట్రాక్టర్లు జేసీబీలను సీజ్ చేస్తామని డీఎస్పీ వెంకటేశులు హెచ్చరించారు. శుక్రవారం రాత్రి బుక్కరాయసముద్రం పోలీస్‌స్టేషన్‌లో ఆయన సీఐలు పుల్లయ్య, కౌలుట్లయ్యతో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకూ 17 ట్రాక్టర్లు, 3 టిప్పర్లు, 3 జేసీబీలు, 4 ఇటాచీలు సీజ్ చేసి రూ.2.66 లక్షల జరిమానా విధించామన్నారు. ఇకపై గ్రామాల్లో ఎక్కడ మట్టి తవ్వినా ప్రజలు నేరుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని, ఎవరూ భయపడాల్సిన పనిలేదని డీఎస్పీ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్సై రాంప్రసాద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ వెంకటేశులు, సీఐ పుల్లయ్య, కౌలుట్లయ్య

విశ్రాంత ప్రధానోపాధ్యాయినికి సత్కారం

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే : దాదాపు 36 ఏళ్లు ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహించా. రేపటి నుంచి పాఠశాలకు రాలేనంటేనే కళ్లల్లో నీళ్లు తిరుగుతున్నాయని పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయిని నల్లపాటి సుధ కన్నీటి పర్యాంతమయ్యారు. గుత్తి మండలంలోని అబ్బేదొడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి రవినాయక్ మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయులు, బంధువులు సుధ ఆమె భర్త రాజగోపాల్ నాయుడు, కుమారుడు హరికృష్ణను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుంకన్న, ఉపాధ్యాయులు శ్రీధర్‌గౌడ్, ఆంజినేయులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నల్లపాటి సుధాను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, బంధువులు

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

నార్పల, న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదంలో మరణించిన గూగూడు గ్రామ తెదేపా నాయకుడు రాజన్న కుటుంబానికి అండగా నిలుస్తామని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నరసానాయుడు హామీ ఇచ్చారు. గూగూడులో రాజన్న మృతికి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. రాజన్నకు పార్టీ నుంచి రావాల్సిన ఆర్థిక సాయం త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవడంతో పాటు కుటుంబానికి వెన్నుదన్నుగా ఉంటామన్నారు. తెదేపా నాయకులు నాగార్జున, కుళ్లాయప్ప, జాఫర్, రామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ డివిజన్ జట్టుకు ఎంపిక

ఎంపికైన బాలబాలికలు

గుంతకల్లు, న్యూస్ టుడే : గుంతకల్లు డివిజన్ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీల్లో పోటీపడి విజయాలు సాధించాలని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ గుంతకల్లు మండల కన్వీనర్ సత్యనారాయణ, ఎంఈఓ మల్లికార్జున అన్నారు. జిల్లా పోటీల్లో పాల్గొనే డివిజన్ జట్ల ఎంపిక శుక్రవారం స్థానిక డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో జరిగాయి. వివిధ మండలాలకు చెందిన ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలు పోటీలకు హాజరై సత్తాచూపి కొందరు డివిజన్ జట్టుకు ఎంపికయ్యారు. కబడ్డీలో విడపనకల్లుకు చెందిన అండర్ - 14, అండర్ - 17 జట్ల పోటీల్లో విజయం సాధించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, వివిధ పాఠశాలలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విధుల్లో నిజాయతీతో రాణించాలి

గుంతకల్లు: ప్రభుత్వోద్యోగులు నిజాయతీతో విధులు నిర్వహించడం బాధ్యతగా భావించాలని అనంతపురంలోని అవినీతి నిరోధకశాఖకు చెందిన ఇన్‌స్పెక్టర్లు మోహన్ ప్రసాద్, జయమ్మ పేర్కొన్నారు. అవినీతి నిరోధక అవగాహనా వారోత్సవాల్లో భాగంగా వారు శుక్రవారం స్థానిక ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన అవగాహనా సదస్సును నిర్వహించారు. అనంతరం గోడపత్రాలు కళాశాల అధికారులతో కలిసి ఆవిష్కరించారు. కళాశాల ప్రధానాచార్యుడు లక్ష్మయ్య, అధ్యాపకులు నారాయణ, జమీలా బీబీ, రాఘవేంద్రప్రసాద్, దేవి, చైతన్య పాల్గొన్నారు.

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న అధికారులు

మరుగుదొడ్డికి వెళ్లే దారేదీ?

మండలంలోని లక్షుంపల్లి ప్రాథమిక, ఉన్నత పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ముందు భాగంలో ఉన్న మరుగుదొడ్లకు వెళ్లేందుకు నానా పాట్లుపడుతున్నారు. గత రెండు రోజుల కిందట కురిసిన వర్షాలకు నీరు ఎక్కడికీ వెళ్లలేని పరిస్థితి కొనసాగుతోంది. బురదనీటిలో వెళ్లలేక నానాతంటాలు పడుతున్నారు. ఈసమస్యను ఎప్పుడు అధికారులు పరిష్కరిస్తారోనని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్నారు.

-న్యూస్‌టుడే, పెద్దవడుగూరు

రాకపోకలకు కష్టంగా..

నార్పల మేజర్ పంచాయతీ కొండవంక దారిలో మురుగునీరు ప్రవహిస్తుండటంతో గ్రామస్థులు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొండవంక ప్రవహించే ప్రదేశంలో సీసీ రహదారి నిర్మించడం, వంతెన ఇరుకుగా ఏర్పాటు చేయడంతో ఇళ్లలోని మురుగంతా రహదారి పైనే ప్రవహిస్తోంది. పంచాయతీ అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది. దీనిపై గ్రామ కార్యదర్శి శ్యామలను వివరణ కోరగా పంచాయతీ సిబ్బందిని పంపి కొండవంక దారిలో పూడిక తీయిస్తామని తెలిపారు. **-న్యూస్‌టుడే, నార్పల**

పైపులైన్ పగిలింది!

మండలంలోని గార్లదిన్నె గ్రామంలో ప్రధాన రహదారిపై తాగునీటి పైపు పగిలి నీరు వృథాగా పోతోంది. కొన్ని రోజులుగా నీరు వృథాగా పోతుండడంతో రహదారిపై పారుతోంది. ఇదంతా మురుగుగా మారి దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు ప్రబలి జనం రోగాల బారిన పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పైపునకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, పెద్దపప్పూరు**

అనుమతుల్లేని నిర్మాణంపై ఫిర్యాదు

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలోని అంబేడ్కనగర్ నగర్ సచివాలయం వీధిలో ఎలాంటి అనుమతులు లేకుండా చర్చిని నిర్మిస్తున్నారని, ఆ నిర్మాణాన్ని వెంటనే ఆపేయాలని కాలనీవాసులు పేర్కొన్నారు. శుక్రవారం వారు మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ, తహసీల్దార్ సోమశేఖర్‌లకు వినతిపత్రం అందజేశారు. కాలనీవాసులు రంగనాథ, రామనాథ్, పెద్దక్క, పోతుల గంగాధర్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కూలీకి ఈకేవైసీ తప్పనిసరి

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే : ఉపాధి హామీ పథకంలో పనికి వస్తున్న ప్రతి కూలీ తప్పకుండా ఈకేవైసీ చేయించుకోవాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సలీం బాషా అన్నారు. మండల పరిధిలోని ఎంపీఆర్‌డ్యామ్, పెనకచెర్ల గ్రామాల్లోని కొండ ప్రాంతాల్లో జరుగుతున్న ఖండిత కందకాల పనులను శుక్రవారం ఆయన సందర్శించి పరిశీలించారు. కందకాల వల్ల భూగర్భజలాలు పెరిగి సమీపంలోని బోర్లలో నీళ్లు బాగా వస్తాయన్నారు. ఎంపీడీవో యోగానందరెడ్డి, ఈవోఆర్డీ దామోదరమ్మ, ఏపీవో ఓబన్న, టెక్నికల్ అసిస్టెంట్ రామాంజనేయులు, కూలీలు పాల్గొన్నారు.

రహదారుల సొగసు చూడతరమా!

గుంతకల్లు, న్యూస్‌టుడే : నిత్యం రద్దీగా ఉండే ఆర్‌అండ్‌బీకి చెందిన రోడ్లు ప్రస్తుతం దారుణంగా ఉన్నాయి. వాహనాలు రోడ్లలోని గుంతలు దాటే వరకు ప్రయాణికులు భయంభయంగా ప్రయాణించాల్సి వస్తోంది. నిమిషానికి వందకు పైన వాహనాలు వెళ్లే గుంతకల్లు-ఆదోని, గుంతకల్లు-బళ్లారి రోడ్లు పట్టణ శివారులో పాడైపోయాయి. ప్రధాన దారిలోనే వాహనాలు గుంతల్లో ఇరుక్కుపోతున్నాయంటే పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

గుంతకల్లు రోడ్డులో పోర్టర్‌లైన్ సమీపంలోని గుంతల మార్గంలో కష్టంగా వెళ్తున్న ద్విచక్రవాహనదారులు

అత్యంత దారుణ పరిస్థితి

ఈ రెండు రోడ్లలో ఆర్టీసీ బస్సులు కూడా ఎక్కువ సంఖ్యలో వెళుతుంటాయి. మూడు రోజుల కిందట ఆదోని రహదారిలో నాపబండలతో వెళ్లే ట్రాక్టరు గుంతలో ఇరుక్కుపోయింది. ఆ సమయంలో ప్రమాదం తప్పింది. బస్సులు గుంతల్లోకి వెళ్లే సమయంలో బస్సు వెనుక భాగాలు రోడ్డుకు తాకుతుంటే రాపిడికి నిప్పురవ్వలు వస్తున్నాయని ప్రయాణికులు చెబుతున్నారు. తరచూ జరుగుతున్న ప్రమాదాలతో చాలా మంది ఆసుపత్రుల పాలవుతున్నారు. ఒళ్లు హూనమవుతున్నా ఎవరికీ పట్టడం లేదని ప్రజలు వాపోతున్నారు.

తాత్కాలిక మరమ్మతులు చేయరూ!

రహదారులు అత్యంత దారుణంగా మారాయి. అధికారులు వీటికి కనీసం తాత్కాలికంగా మరమ్మతులు చేస్తున్న పాపానపోలేదని ప్రయాణికులు వాపోతున్నారు. ఆయా దారుల్లోని గుంతల కారణంగా వాహనాలు దెబ్బతిని యజమానులు నష్టపోతున్నారు. అధికారులు వెంటనే తాత్కాలిక పనులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని వాహనాల యజమానులు కోరుతున్నారు.

తాడిపత్రిని ప్రగతి బాట పట్టిద్దాం

తాడిపత్రి, న్యూస్‌టుడే : అందరం కలిసి నిత్యం వార్డులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ తాడిపత్రిని మరింత అభివృద్ధి చేసుకుందామని మున్సిపల్ వైస్‌ఛైర్మన్ షేక్షావలి పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిల్‌లో 18 అంశాలను ఏకగ్రీవంగా తీర్మానించారు. ప్రధానంగా భూగర్భమురుగునీటి వ్యవస్థ, తాగునీటి, సీసీ దారులు, మున్సిపల్ వాహనాలకు డ్రైవర్ల నియామకం పలు అంశాలను తీర్మానించారు. అనంతరం అనారోగ్యంతో మృతి చెందిన మాజీ వైస్‌ఛైర్మన్ సరస్వతికి నివాళి అర్పించారు. మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి సర్జరీ విజయవంతం అవడంతో సంతోషం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ, పలువురు అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కౌన్సిల్‌లో మాట్లాడుతున్న వైస్‌ఛైర్మన్ షేక్షావలి

విశ్రాంత ఏఎస్సైకు సన్మానం

గార్లదిన్నె, న్యూస్‌టుడే : పదవీ విరమణ పొందిన ఏఎస్సై మహబూబ్‌బాషాను స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఎస్సై గౌస్‌బాషా ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ కౌలుట్లయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఏఎస్సైగా మహబూబ్‌బాషా అందించిన సేవలు గురించి ప్రసంగించారు. ఆయన్ను శాలువాలతో సత్కరించారు.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda **బ్యాంక్ ఆఫ్ బరోడా** | జోనల్ ఆఫీస్ హైదరాబాద్
3-6-289, మొదటి అంతస్తు, కరీం మంజిల్, ఓల్డ్ ఎంఎల్ఎ క్వార్టర్స్ రోడ్, హైదర్‌గూడ, హైదరాబాద్, తెలంగాణా-500029, ఫోన్ : 040-23287211/244/262

లీజుపై ఆవరణ కొరకు ప్రకటన

బ్యాంక్ ఆఫ్ బరోడా, జోనల్ ఆఫీస్, హైదరాబాద్ వారు ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం జిల్లా, నేలగొండ సందు తమ బ్రాంచ్‌ను ఏర్పాటు చేయుటకు గ్రౌండ్ ఫ్లోర్ 1000 చ॥అ॥లు - 1330 చ॥అ॥లు కార్పెట్ ఏరియా కలిగిఉన్న యజమానులు / పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్స్ నుండి ఆఫర్లను ఆహ్వానిస్తున్నారు. అన్ని వసతులు మరియు తగిన విద్యుత్ సరఫరా గల ప్రాంగణం వెంటనే లేదా 3-6 నెలలలోపు స్వాధీనం చేయుటకు సిద్ధంగా ఉండాలి. ఉద్దేశించిన ఆఫర్లు పైన తెలిపిన చిరునామాకు తేదీ.21-11-2025 లోగా లేదా అంతకు ముందుగా "టెక్నికల్ బిడ్" మరియు "ప్రైస్ బిడ్" రెండు వేర్వేరు సీల్డు కవరులలో సమర్పించవలెను. పబ్లిక్ సెక్టార్ యూనిట్స్ / గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్స్‌కు చెందిన ప్రాంగణాలకు ప్రాధాన్యత ఇవ్వబడును. వివరముల కొరకు దయచేసి మా వెబ్‌సైట్ www.bankofbaroda.com లోని టెండర్ల విభాగంలో లాగిన్ అవ్వగలరు.
ఏటువంటి కారణాలను చూపకుండానే ఏదైనా ఆఫర్‌ను అంగీకరించడానికి లేదా తిరస్కరించే హక్కు బ్యాంకు వారికే కలదు.

ఆఫర్లు / బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేదీ & సమయం : 21-11-2025 మధ్యాహ్నం 3.00 గం॥ వరకు

సం/-జనరల్ మేనేజర్, జోనల్ ఆఫీస్, హైదరాబాద్

(c) eenadu

అనంతపురం

•అనంతపురం •రాప్తాడు

2న బలిజ సంఘం స్వర్ణోత్సవ సమావేశం

కమలానగర్ : రెండు జిల్లాల్లో ఉన్న బలిజలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు నవంబరు 2న బలిజ కాపునాడు సంఘం ఆధ్వర్యంలో బలిజ స్వర్ణోత్సవ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు నాగభూషణం, గౌరవాధ్యక్షుడు రంగనాయకులు, ఉపాధ్యక్షుడు నాగరాజు తెలిపారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా బలిజలు, కాపు, తెలగ, ఒంటరి కులస్థులుగా పిలుస్తున్నారన్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన హక్కులను చర్చించేందుకు అనంత నగరంలోని చలామారెడ్డి పంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన స్వర్ణోత్సవ సమావేశానికి రెండు జిల్లాలను బలిజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

అత్యవసర విభాగం విస్తరణపై నివేదిక ఇవ్వండి!

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: ఈనెల 26న 'ఈనాడు'లో ప్రచురితమైన 'రూ.8 లక్షలతో 8 పడకలా?' అత్యవసర విభాగంలో వైద్యులు, సిబ్బంది కొరత ఎక్కువ కథనంపై జిల్లా కలెక్టర్ ఆనంద్ స్పందించారు. ఈ కథనానికి సంబంధించి విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్యంను ఆదేశించారు. రోగులకు ఇబ్బంది లేకుండా పడకలను ఏర్పాటు చేయాల్సి ఉండగా వైద్యులు, సిబ్బందికి క్యాబిన్లు ఏర్పాటు చేయటంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నాలుగు ఆపరేషన్ థియేటర్లు పనిచేయకపోతే వాటిని త్వరగతిన మరమ్మతులు ఎందుకు చేయించి అందుబాటులోకి తీసుకురాలేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సూపరింటెండెంట్ ఆదేశాల మేరకే అత్యవసర విభాగం విస్తరణ చేపట్టామని ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ నవీన్ తెలిపారు. గతంలో ఆపరేషన్ థియేటర్లను తొలగించి వాటి స్థానంలో మొత్తంగా పడకలు ఏర్పాటు చేయాలని నివేదించామని అయితే సూపరింటెండెంట్ ప్రతిపాదనను తిరస్కరించి వైద్యులకు, సిబ్బందికి క్యాబిన్లు ఏర్పాటు చేయటంతోపాటు ఖాళీ స్థలంలో పడకలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పటంతో ఆ మేరకు నిర్మాణాలు చేపట్టినట్లు ఈఈ వెల్లడించారు. ప్రస్తుతం కలెక్టర్ విచారణ చేపట్టాలని చెప్పటంతో సంబంధిత అధికారుల్లో ఆందోళన మొదలైంది.

మేమున్నాం.. మీకు తోడుగా

అశోక్‌నగర్ : 8008573011
రాంనగర్: 8008573001
కమలానగర్: 7032975446

సమస్య: జీసస్‌నగర్ నారాయణ కళాశాల సమీపంలో చెత్త అంతా రోడ్డు మీద పడేస్తున్నారు. -ప్రకాష్
సమాధానం: చెత్తను తొలగిస్తాం.
సమస్య: ప్రశాంతి నర్సింగ్‌హోం సమీపంలో మురుగు కాలువలు శుభ్రం చేయడం లేదు. -విమల జాన్సన్
సమాధానం: వెంటనే కాలువలు శుభ్రం చేయిస్తాం
(పై ప్రశ్నలకు నగరపాలక ఇన్‌ఛార్జి ప్రజారోగ్య అధికారి నరసింహ సమాధానాలు ఇచ్చారు.) - న్యూస్‌టుడే, అశోక్‌నగర్
సమస్య: రాప్తాడు కేంద్రంలో వైన్‌షాపు వద్ద తాగిన గ్లాసులు, వాటర్ బాటిళ్లు అన్నీ రోడ్డు పక్కన వేస్తున్నారు. అవి కాలువలోకి పడి మురుగు ప్రవాహానికి అడ్డంగా పడి దుర్వాసన వస్తుంది. - తిరుపాల్, రాప్తాడు
సమాధానం: ప్లాస్టిక్ గ్లాసులు, బాటిల్స్ రోడ్డుపై వేయకుండా చూస్తాం.
- పంచాయతీ కార్యదర్శి, రాప్తాడు
– న్యూస్‌టుడే, రాప్తాడు

దారులన్నీ గుంతలే

అనంత నగరం సప్తగిరి కూడలి వద్ద రహదారిలో ఏర్పడిన గుంతలివి. ఎలాంటి వాహనాలైనా ఇక్కడ ప్రయాణించడానికి ఇబ్బంది పడాల్సిందే. నగర నడిబొడ్డున రోడ్డు ఇంత అధ్వానంగా ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు

ఉమానగర్ సమీపంలోని కృష్ణ థియేటర్ కూడలి వద్ద నడిరోడ్డుపై ఏర్పడిన గుంత ఇది. అర్ధఅడుగు లోతు ఉంది. ద్విచక్రవాహనాలు దిగితే పడిపోవాల్సిందే. ఆటోలు, కార్లు కూడా ఈ గుంతలో ప్రయాణించలేని పరిస్థితి.

ఉమానగర్ (జేఎన్‌టీయూ) న్యూస్‌టుడే: నగరంలోని ప్రధాన కూడళ్ల వద్ద రోడ్లు గుంతలమయంగా మారాయి. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లలో గుంతలు ఏర్పడ్డాయి. అయితే ప్రధాన రహదారులపైనే ఉన్నందున వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పగలు మాత్రమే కాదు, రాత్రిళ్లు కూడా ట్రాఫిక్ రద్దీగా ఉండే రహదారులివి. పగలు వాహనదారులు ఇబ్బందులు పడుతుండగా రాత్రిళ్లు మందుబాబులు వేగంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. నగరంలోనే ఇటీవల పలువురు వాహనదారులు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారు. వర్షాలు కురుస్తున్నాయని నిర్లక్ష్యం చేయకుండా గుంతలను పూడ్చాలి.

రెవెన్యూ క్రీడలు విజయవంతం చేద్దాం

బెలూన్‌ను ఎగర వేస్తున్న కలెక్టర్ ఆనంద్

జిల్లా సచివాలయం: ఈనెల 7, 8, 9 తేదీల్లో అనంత జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర స్థాయి 7వ రెవెన్యూ క్రీడా, సాంస్కృతిక ఉత్సవాలను విజయవంతం చేద్దామని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో క్రీడా ఉత్సవాల ప్రచార బెలూన్‌ను ఎగరవేశారు. ఆ తర్వాత ఆయన మాట్లాడుతూ అన్ని జిల్లాల నుంచి రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు పోటీల్లో పాల్గొంటారు. వారికి వసతులను సమకూర్చాలని సూచించారు. అటవీ సెటిల్మెంటు అధికారి జి.రామకృష్ణారెడ్డి, ఆర్డీఓ కేశవనాయుడు, ప్రత్యేక ఉపకలెక్టర్లు ఆనంద్, రామ్మోహన్, మల్లికార్జునరెడ్డి, రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

'పీపీపీ విధానంతో మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు దూరం'

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: పీపీపీ విధానంతో వైద్య విద్యలో మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు దూరం అయ్యే ప్రమాదం ఉందని మేయర్ వసీం పేర్కొన్నారు. శుక్రవారం పాతూరు మసీదు వద్ద మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ ఫయాజ్, వైకాపా మైనార్టీ నగర అధ్యక్షుడు మన్సూర్ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో మేయర్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16నెలలు అవుతున్నా మైనార్టీలకు ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. మెడికల్ కళాశాలలను పీపీపీ విధానంలో నిర్మాణం చేస్తే పేదలు వైద్య విద్యకు దూరం అవుతారన్నారు. తక్షణమే నిర్ణయం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

ఏపీటీఎఫ్ నగర కమిటీ ఎంపిక

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ఏపీటీఎఫ్ నగర అధ్యక్షుడిగా పి.శ్రీనివాసులు ఎంపికయ్యారు. స్థానిక రాజేంద్రనగర్ పాలకొన్నత పాఠశాలలో నగర నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా పట్నం శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్, ఉపాధ్యక్షులు విజయకుమారి, జిల్లా కౌన్సిలర్లు ఓబులేసు, సాయప్ప, నారాయణస్వాములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గీసిన చిత్రాలు ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న నారాయణ కళాశాల ప్రిన్సిపల్ హిమబిందు, అధ్యాపకులు

చిత్రలేఖనంతో సృజనాత్మక వికాసం

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: చిత్రలేఖన పోటీలు విద్యార్థుల్లో సృజనాత్మక వికాసాన్ని పెంపొందిస్తాయని నారాయణ కళాశాల ప్రిన్సిపల్ హిమబిందు పేర్కొన్నారు. ఈనాడు ఆధ్వర్యంలో శుక్రవారం నారాయణ బాలికల జూనియర్ కళాశాలలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. ఇందులో భాగంగా 'ప్రకృతి అందాలు' అనే అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థినులు సమీర ప్రథమ, భావన ద్వితీయ, తేజస్విని తృతీయ బహుమతులు దక్కించుకున్నారు. విజేతలకు ప్రిన్సిపల్ బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.

కలెక్టర్ చేతికి అక్రమ ఎరువుల తరలింపు దస్త్రం

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: అనంతపురం నగరం కళ్యాణదుర్గం రోడ్డులోని ఎస్ఆర్ ఫర్టిలైజర్ దుకాణదారుడు, వైకాపీ నాయకుడు నాగభూషణ్‌రెడ్డి ఆటోలో అక్రమంగా తరలిస్తున్న కాంప్లెక్స్ ఎరువులను వ్యవసాయాధికారులు పట్టుకున్నారు. అనుమతి లేకుండా తరలిస్తున్న బయోస్టిములెన్స్, కాంప్లెక్స్ ఎరువుల మొత్తం కలిపి రూ.24,04,309 విలువైన 40.74 మెట్రిక్ టన్నులు పట్టుబడి సీజ్ చేశారు. డీలరుపై 6ఏ కేసు నమోదు చేశారు. రూ.5 లక్షలపైబడి ఎరువులు, పురుగు మందులు సీజ్ చేస్తే జేసీకి, రూ.5 లక్షలుపైబడితే కలెక్టర్‌కు నివేదిస్తారు. రూ.24,04,309 విలువైన ఎరువులు, బయో మందులు దొరికాయి. వ్యవసాయశాఖ అధికారులు నివేదిక సిద్ధం చేసి, గురువారం కలెక్టర్‌కు అందజేసినట్లు సమాచారం. సదరు డీలరు జిల్లా అంతటికి అనుమతి లేకుండా బయోపురుగు మందులు కొన్నేళ్లుగా అమ్ముతున్నా వ్యవసాయశాఖ గాలికొదిలేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్టోబరు 30న వ్యవసాయాధికారులు కొంత పట్టుకుని డీలరు ఆదేశాలున్న ఆరోపణలు వ్యవసాయశాఖలో చర్చనీయాంశమైంది.

మానవహక్కుల సంఘం సలహాదారుడిగా విజయరాఘవన్

ఎస్కేయూ, న్యూస్‌టుడే: జాతీయ మానవ హక్కుల సంఘం ముఖ్య సలహాదారుడిగా విశ్రాంత తహసీల్దార్ విజయరాఘవన్ నియమితులయ్యారు. రాష్ట్ర, జోనల్, జిల్లా ప్రతినిధులు శుక్రవారం ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. రాష్ట్ర అధ్యక్షుడు సాయితేజ, జిల్లా న్యాయసలహాదారుడు ఓబుళపతి తదితరులు ఆయనను సన్మానించిన వారిలో ఉన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన అండర్-19 చెస్ క్రీడాకారులు

చెస్ పోటీలకు జిల్లా క్రీడాకారులు సిద్ధం

అనంతపురం (క్రీడలు): అంతర్ జిల్లా అండర్-19 పాఠశాల క్రీడల చెస్ పోటీల్లో పాల్గొనే జిల్లా క్రీడాకారులను శుక్రవారం ఎంపిక చేశారు. జిల్లా స్థాయి పోటీలు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆసక్తిగా జరిగాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ఈ పోటీల్లో ఉమ్మడి జిల్లాలోని వివిధ పాఠశాలలు, కళాశాలల నుంచి పలువురు క్రీడాకారులు హాజరయ్యారు. ఈ పోటీలు పాఠశాల క్రీడల సమాఖ్య జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఆర్బిటర్ హన్సెన్ ఖాన్, ఉదయ్‌కుమార్ నాయుడు, మల్లికార్జున, పీడీలు రామకృష్ణ, దేవమ్మల సమక్షంలో పోటీలు నిర్వహించారు.

ఎంపికైన వారి వివరాలు ఇలా..

బాలుర విభాగం: అచ్యుత రామరాజు, శర్వాణ్ తేజ, ఎస్.కృష్ణ సురేంద్ర, వినీత్, శ్రీధర్, **బాలికల విభాగం:** జి.అనన్య, జి.శ్రీహ, వై.లాలిత్య, సుచన్ ఖారా, లక్ష్మీప్రణతి

'వైకాపా నాయకులే పెద్ద మోసగాళ్లు'

రాంనగర్ (అనంతపురం) : భూకబ్జాలు, లిక్కర్, రేషన్ మాఫియాల్లో వైకాపా నాయకులే పెద్ద మోసగాళ్లని అనంతపురం అర్బన్ తెదేపా నాయకులు ఆరోపించారు. శుక్రవారం తెదేపా కార్యాలయంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకరయాదవ్ మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వంపై, ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్‌పై వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. 40 ఏళ్ల రాజకీయ చరిత్ర ఉన్న మీరు అనంతపురానికి ఏమి చేశారో చెప్పాలని వారు డిమాండు చేశారు. మీతో పాటు మీకుటుంబ సభ్యులకు ఎన్ని ఆస్తులున్నాయో బయటపెట్టాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఫిరోజ్, బాబా, బాలాంజినేయులు, నారాయణస్వామి, కంబాడేవి పాల్గొన్నారు.

పాపంపేట బాధితులకు మద్దతు

కమలానగర్, న్యూస్‌టుడే : పాపంపేట ప్రజలపై భూ కబ్జా కుట్రలను అడ్డుకునేందుకు పోరాటాలు చేస్తామని కుల ప్రజా సంఘాల నిజ నిర్ధారణ కమిటీ అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. శుక్రవారం పాపంపేట మైదానంలో శుక్రవారం కమిటీ నాయకులు సమావేశమై మాట్లాడారు. పాపంపేట ప్రజలకు అండగా నిలిచి, వారికి పూర్తి భద్రత కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కబ్జా కోరుల నుంచి పాపంపేటను రక్షించే దిశగా పోరాటం చేస్తామన్నారు.

అనంతవాసులకు రాష్ట్రస్థాయి పదవులు

అనంత సాంస్కృతికం: జాతీయ స్థాయిలో ఔత్సాహిక రచయితలకు ప్రోత్సాహక వేదికగా పేరుగాంచిన అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థ 'శ్రీశ్రీ కళావేదిక' రాష్ట్ర అధ్యక్షుడుగా గుత్తా హరిసర్వోత్తమ నాయుడు రెండోసారి సైతం అవకాశాన్ని దక్కించుకున్నారు. శుక్రవారం అంతర్జాతీయ ఛైర్మన్ కత్తిమండ ప్రతాప్ ఆమోదంతో జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం రాష్ట్ర నూతన కార్యవర్గ వివరాలను ప్రకటించారు. అన్ని జిల్లాలకు తగిన ప్రాతినిధ్యం కల్పిస్తూ తీసుకున్న నిర్ణయంలో పూర్తి కార్యవర్గాన్ని ప్రకటించారు. ప్రస్తుత జాతీయ ఉపాధ్యక్షుడు సర్వోత్తమనాయుడు రెండోసారి రాష్ట్ర అధ్యక్షుడుగా ఎంపికకాగా జాతీయ ఉపాధ్యక్షుడుగా కొనసాగుతారని ప్రకటించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ప్రముఖ విద్యావేత్త, అనువాదకులు డా.పి రమేశ్‌నారాయణ ఎంపికయ్యారు.

వనభోజన మహోత్సవం విజయవంతం చేద్దాం

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే : అఖిల భారత కాకతీయ ఉద్యోగుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 2న రాప్తాడు మండలం హంపాపురం వద్ద ఓ వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించే కార్తీక వనభోజనాల మహోత్సవ కార్యక్రమంలో కమ్మ కులస్థులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున పిలుపునిచ్చారు. ఆ కార్యక్రమం ఉదయం 6.30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విందు భోజనాలు, పూజా కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాలకు ప్రత్యేక కమిటీలు కూడా వేశామన్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కమిటీలు పర్యవేక్షించాలన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

కేకు కత్తిరిస్తున్న సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ

ఆర్కేనగర్: అనంతపురం నగరంలో ఏఐటీయూసీ అనుబంధ మెడికల్, మున్సిపల్, విద్యుత్, ఆర్టీసీ, హమాలీ యూనియన్లు, లారీ డ్రైవర్లు, గూడ్స్ కారు డ్రైవర్ల యూనియన్ల 32 చోట్ల జెండా విష్కరణ చేశారు. అనంతం సీపీఐ జిల్లా కార్యాలయంలో నాయకులు, కార్మికులతో కలిసి సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ కేకు కత్తిరించారు. ఆయన మాట్లాడుతూ.. భారత స్వాతంత్య్ర పోరాటంలో పాల్గొన్న ఏకైక కార్మిక సంఘం ఏఐటీయూసీ మాత్రమే అన్నారు. ఎన్నోత్యాగాలు చేసి పోరాటాలు నిర్వహించి కార్మిక హక్కులను కాపాడిందన్నారు. రానున్న రోజుల్లో కార్మిక సమస్యలపై పోరాటాలు నిర్వహించడానికి ఏఐటీయూసీ శ్రేణులు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి మాట్లాడుతూ.. అనేక కార్మిక సమస్యలపై ఏఐటీయూసీ పోరాటం సాగించిందన్నారు.

పొగతో ఉక్కిరిబిక్కిరి

అనంతపురం నుంచి బెంగళూరుకు వెళ్లే మార్గంలో స్థానిక టీవీ టవర్ వద్ద రోడ్డు పక్కన వేసిన చెత్తకు నిప్పు పెట్టడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెత్తకు నిప్పు పెట్టడంతో వచ్చే పొగతో ఆరోగ్యం దెబ్బతింటుందని ప్రజలు వాపోతున్నారు. పొగ వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, రాప్తాడు

ఆదమరిస్తే ప్రమాదమే

రహమత్‌నగర్ రైల్వే వంతెన సమీపంలో డ్రైనేజీ కాలువపై ఏర్పాటు చేసిన మ్యాన్‌హోల్ పైకప్పు తరగబడి ప్రమాదాలకు నిలయంగా మారింది. కార్పొరేషన్ అధికారులు తిరగబడిన మ్యాన్‌హోల్ పైకప్పు సక్రమంగా అమర్చేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనచోదకులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, రుద్రంపేట

కాలువ ధ్వంసం.. మురుగంతా రోడ్డుపైకి

అనంతపురం నగర శివారులోని గుత్తి రోడ్డు నుంచి మార్కెట్ యార్డు వైపు వెళ్లే దారిలో తడకలేరు వంక వరకు కాలువను అప్పట్లో నిర్మించారు. వంకలో కలిసే ముందు కొద్దిదూరంలో కాలువ ధ్వంసమైంది. పెద్ద ఎత్తున్న ప్రాంతంలో ప్రవహించే మురుగంతా అనంతపురం-గుత్తి రహదారిపై ప్రవహిస్తోంది. రోడ్డుపైన సగానికి పైగా మురుగు ఉంటోంది. వేగంగా వెళ్లే వాహనాలు జారి ప్రమాదాలకు గురవుతున్నాయి. బస్సులు, లారీలు వంటి పెద్ద వాహనాలు వెళ్లే క్రమంలో పక్కన వెళ్లే ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో గుత్తి వైపు నుంచి వాహనాలు జీవిల ప్రమాదాలకు గురయ్యాయి. అధికారులు స్పందించి మురుగు రోడ్డుపైకి రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, పాతూరు (అనంతపురం)

సర్దార్ పటేల్ సేవలు ఎనలేనివి

జేఎన్‌టీయూలో పటేల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వీసీ సుదర్శనరావు, రెక్టార్ కృష్ణయ్య తదితరులు

జేఎన్‌టీయూ: స్వాతంత్య్ర భారత మొదటి హోంమంత్రి సర్దార్ పటేల్ దేశానికి చేసిన సేవలు ఎనలేనివని జేఎన్‌టీయూ ఉపకులపతి సుదర్శనరావు పేర్కొన్నారు. పటేల్ జయంతి సందర్భంగా జేఎన్‌టీయూ పరిపాలన భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. వీసీ మాట్లాడుతూ దేశాన్ని ఒకతాటిపైకి నడిపించడానికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు. రిజిస్ట్రార్ కృష్ణయ్య, ఓఎస్‌డీ దేవన్న పాల్గొన్నారు. జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల, ఓటీపీఆర్ఐలో కూడా జయంతి నిర్వహించారు.
● ఎస్కేయూ ఇంజినీరింగ్ కళాశాలలో సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఇన్‌ఛార్జి ఉపకులపతి అనిత, రెక్టార్ వెంకటనాయుడు, రిజిస్ట్రార్ రమేష్‌బాబు పాల్గొన్నారు.

అనంత సంక్షేమం: సర్దార్ పటేల్ చేసిన సేవలు దేశానికే గర్వకారణం అని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పటేల్ జయంతిని నిర్వహించారు. దేశానికి ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. డిప్యూటీ లైబ్రేరియన్ కమ్మన్న, సహాయ గ్రంథాలయాధికారి గోవింద పాల్గొన్నారు.

డ్రైవర్ అదృశ్యం

అనంత నేరవార్తలు: అనంతపురం గ్రామీణంలోని బళ్లారి రోడ్డు ఇండస్ట్రియల్ ఎస్టేటులో నివాసముంటున్న గంగరాజు అదృశ్యమయ్యాడు. ఇతను డ్రైవరుగా పనిచేస్తూ జీవనం సాగిస్తుంటాడు. ఈనెల 25న ఇంటి నుంచి వెళ్లాడు. తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు పలుచోట్ల గాలించారు. ఆచూకీ లభించలేదు. శుక్రవారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

కిడ్నాప్, దాడి కేసులో నిందితుల అరెస్టు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ఈ నెల 29వ తేదీ సాయంత్రం రాంనగర్‌కు చెందిన శంకరయ్యను కొందరు కిడ్నాప్ చేసిన దాడి చేసిన ఘటనలో నలుగురిని నాలుగో పట్టణ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. సీఐ జగదీష్ తెలిపిన వివరాల మేరకు.. కనగానపల్లి మండలం కుర్లపల్లికి చెందిన శంకరయ్య అదే ప్రాంతానికి చెందిన ఓ వితంతువుతో సన్నిహితంగా ఉంటున్నాడు. వారు ప్రస్తుతం అనంతపురంలోని నగరంలోని రాంనగర్‌లో ఉంటున్నారు. సదరు వితంతువుకు మరో వివాహం చేయాలని బంధువులు నిర్ణయించుకుని, సమాచారం తెలుసుకుని ఆమెతో వివాహం చేసుకున్నారు. విషయం ఆమె బంధువులకు తెలియడంతో శంకరయ్యను నగరంలోని స్థానిక ఎస్‌బీఐ బ్యాంక్ కాలనీ వద్ద జనార్దన్‌రెడ్డి, మరో నలుగురు కలిసి కారులో ఎత్తుకెళ్లి పడియాపేట సమీప పొలాల్లో ఇనుప రాడ్లు, డ్రిప్ లేటర్లు, కట్టెలతో కొట్టారు. తీవ్రంగా గాయపడిన శంకరయ్య ప్రస్తుతం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కేసులో జనార్దన్‌రెడ్డి, అతని స్నేహితులు శరత్‌బాబు, మహమ్మద్ తౌఫిద్, హనుమంతరెడ్డిలను శుక్రవారం అరెస్టు చేశారు.

'ఇన్నాళ్లు కమ్యూనిస్టులు ఎక్కడున్నారు?'

అనంత నగరపాలక: భూ కబ్జాలు జరుగుతుంటే ఇన్నాళ్లు కమ్యూనిస్టు నాయకులు ఎక్కడకు వెళ్లారని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ భూములను కాజేసేందుకు అన్ని రకాల పరిటాల కుటుంబం ప్రయత్నాలు చేస్తోందని, ఖాళీ స్థలాల జోలికి మాత్రమే వెళ్తామని ఎలా అంటున్నారని ప్రశ్నించారు. పాపంపేటను కబ్జా చేసేందుకు పరిటాల కుటుంబం, రాచూరి వంశస్థులు ఎన్ని ప్రయత్నాలు చేశారన్నారు.

పప్పుసెనగకు వివరాలను నమోదు చేసుకోవాలి

ఆత్మకూరు: పప్పుసెనగ కావాల్సిన వారు రైతుసేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి జ్యోతి కుమార్ గురువారం పేర్కొన్నారు. మండలానికి 100 క్వింటాళ్ల విత్తనాన్ని కేటాయించామన్నారు. పప్పుసెనగ దర రూ.7800లు ఉండగా రైతు వాటా రూ.5850 చెల్లించాలని రూ.1950 ప్రభుత్వం రాయితీ ఇస్తోందన్నారు.

అవీ.. ఇవీ.. అన్నీ..

పొగాకుకు దూరంగా ఉండండి

అనంతపురం విద్య: యువత పొగాకు వాడకానికి దూరంగా ఉండాలని డీఈఓ ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. పొగాకు రహిత యువత అనే అంశంపై జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో శుక్రవారం ప్రతిజ్ఞ నిర్వహించారు. సిగరెట్టు, పొగాకు ఉత్పత్తులు అలవాటుకు దూరంగా ఉండాలన్నారు.

15 సంఘాలకు ఈ-నారీ

అనంత సంక్షేమం: 15 సంఘాలకు ఓ ఈ-నారీని ఎంపిక చేయాలని డీఆర్‌డీఏ ఇన్‌ఛార్జి ప్రాజెక్టు డైరెక్టర్ శైలజ పేర్కొన్నారు. శుక్రవారం ప్రశాంతి జిల్లా సమాఖ్యలో మన డబ్బులు-మన లెక్కలు (ఎంబీఎంఎల్)పై జిల్లాలోని ప్రతి మండలానికి ఓ సీసీకి ఒక రోజు శిక్షణ ఇచ్చారు. ఆండ్రాయిడ్ ఫోను ఉండి 45 సంవత్సరాల్లోపు ఉన్న ఎస్‌హెచ్‌జీ మహిళను ఈ-నారీగా ఎంపిక చేయాలని సూచించారు.

నేటి నుంచి గిరిజన స్వాభిమాన ఉత్సవాలు

అనంత సంక్షేమం: నవంబరు 1 నుంచి 15 వరకు కార్నివాల్ గిరిజన స్వాభిమాన ఉత్సవాలు నిర్వహించనున్నారని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం నగరంలోని నవోదయ కాలనీలో గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో కార్నివాల్ ప్రారంభిస్తామన్నారు.

ప్రాంగణ నియామకాల్లో 20 మంది ఎంపిక

జేఎన్‌టీయూ: జేఎన్‌టీయూ అనుబంధ ఓటీపీఆర్ఐలో శుక్రవారం ప్రాంగణ నియామకాల్లో 20మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. హైదరాబాద్‌కు చెందిన నందు దివిస్ లేబొరేటరీస్ సంస్థ నియామకాలు నిర్వహించింది.

రక్తదానం చేస్తున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు

త్యాగాలు శ్లాఘనీయం

రాప్తాడు: పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివని అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం ఇటుకలపల్లి పోలీస్‌స్టేషన్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. దేశ నిర్మాణంలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరులను సమాజం మర్చిపోదన్నారు. రక్తదానం చేసిన 178 మందికి కృతజ్ఞతలు తెలిపారు.

కలశాలను దర్శించుకుంటున్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



కలశ ప్రతిష్ఠోత్సవాలకు హాజరైన ఎమ్మెల్సీ పరిటాల సునీత తదితరులు

భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠాపన

కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయ రాజగోపురాలకు శిఖర కలశాల ప్రతిష్ఠాపన శుక్రవారం జరిగింది. ఎంపీ, ఎమ్మెల్సీలు పాల్గొని కలశాలను దర్శించుకున్నారు.
–న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

'ఓసీలను విస్మరిస్తే పన్నులు చెల్లించం'

రుద్రంపేట: ఓసీలను విస్మరిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నులు చెల్లించకుండా సహాయ నిరాకరణ చేపడతామని ఓసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఓసీ జాకిర్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం లలిత కళా పరిషత్‌లో జిల్లా అధ్యక్షుడు లక్ష్మీపతి ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థి యువజన సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అత్యధిక శాతం పన్నుల రూపంలో చెల్లించేది ఓసీ వర్గాలకు చెందిన వ్యాపార, పారిశ్రామిక వేత్తలే.. అయినా పేద ఓసీల అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం శోచనీయమన్నారు. రాజ్యాంగంలో అందరికీ సమాన అవకాశాలు సమన్యాయం అనే రాజ్యాంగ స్ఫూర్తిని విస్మరించి ప్రభుత్వాలు, రాజకీయ నాయకులు అన్ని వర్గాలు ఓసీలను అణగదొక్కుతున్నారన్నారు. ఇతర వర్గాల అభివృద్ధికి రూ.వేల కోట్ల రూపాయలు కేటాయిస్తున్న పాలకులు ఓసీల అభివృద్ధికి జాతీయ స్థాయిలో ఓసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.లక్ష కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

పోలీసు అమరులు.. నిజమైన వీరులు

శాంతి భద్రతల పరిరక్షణలో అసువులు బాసిన పోలీసు అమరులు నిజమైన వీరులని అధికారులు ఉద్ఘాటించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి జిల్లావ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. రాయచోటిలో జరిగిన ర్యాలీలో జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.వెంకటాద్రి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, సీఐలు బీవీ చలపతి, వరప్రసాద్, ఎస్సైలు పాల్గొన్నారు. రాయచోటిలో కవాతు చేస్తూ ర్యాలీ నిర్వహిస్తున్న చిత్రమిది. - న్యూస్‌టుడే, రాయచోటి

భక్తుడి చెంతకు భగవంతుడు

పద కవితార్చనతో ఆ దేవదేవుని ప్రసన్నం చేసుకున్న వాగ్గేయకారుడు అన్నమయ్య చెంతకు శ్రీవారు వేంచేశారు. అన్నమయ్య 108 అడుగుల విగ్రహం వద్ద తితిదే రూ.60 లక్షలతో నిర్మించిన శ్రీవారి ఆలయ ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం తితిదే అధికారులు, వేద పండితులు ఆలయం వద్దకు చేరుకుని అంకురార్పణ, వాస్తు హోమాలు, ప్రత్యేక పూజలు చేశారు. శ్రీవారి ఆలయం ప్రారంభోత్సవం సందర్భంగా అన్నమయ్య థీమ్ పార్కు విద్యుద్దీపాల వెలుగులతో కళకళలాడింది. - న్యూస్‌టుడే, రాజంపేట గ్రామీణ

ఉక్కు సంకల్పం.. ఆదర్శ శిఖరం



ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్, పక్కన ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

ఘనంగా ఏక్తా దివస్ ర్యాలీ

రాయచోటి, న్యూస్‌టుడే: ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్ పిలుపునిచ్చారు. సర్దార్ పటేల్ 150వ జయంతి సందర్భంగా శుక్రవారం రాయచోటిలో ఏక్తా దివస్ ర్యాలీని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లితో కలిసి ప్రారంభించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. దేశ సమైక్యత కోసం పటేల్ చేసిన సేవలను కొనియాడారు. స్వాతంత్ర్యానికి ముందు, తర్వాత దేశానికి ఆయన ఎనలేని సేవలు చేశారన్నారు. ఆయన నడిచిన బాటలోనే నేటి యువతరం ముందుకు నడవాల్సిన అవసరం ఉందన్నారు. దేశ సమైక్యత, రక్షణ, సమగ్రత కోసం పటేల్ ఎంతో కృషి చేశారని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపారు. అనంతరం పట్టణంలోని శివాలయం కూడలి నుంచి నేతాజీ కూడలి వరకు ఏక్తా దివస్ ర్యాలీని నిర్వహించారు. నేతాజీ కూడలిలో మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. పరుగు పందెంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.వెంకటాద్రి, ఆర్డీవో శ్రీనివాస్, కమిషనర్ జి.రవి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, స్కౌట్స్ అండ్ గైడ్ విద్యార్థులు పాల్గొన్నారు.

అద్దెరిపోయే దోపిడీ

బంగారు బాతులా కడప ఆర్కిటెక్చర్ వర్సిటీ

ఈనాడు, కడప: విభజిత రాష్ట్రంలోనూ ఆర్కిటెక్చర్, ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం ఉండాలంటూ 2020లో కడప కేంద్రంగా వైకాపా ప్రభుత్వం నెలకొల్పింది. ఈ విద్యాలయం విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడం కంటే ఆ పార్టీ నేతల దోపిడీకే ఎక్కువగా ఉపయోగపడింది. విశ్వవిద్యాలయం వేదికగా వైకాపా అగ్రనేతల బంధుగణానికి పదవులు పంచేశారు. భవనాల అద్దెల రూపంలో నిధులు దోచి పెట్టారు.

కడప సమీపంలోని గ్లోబల్ ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో ఉన్న ఆర్కిటెక్చర్ విశ్వవిద్యాలయం

● **ఇదీ విషయం:** కడప నగర సమీపంలో గ్లోబల్ ఇంజినీరింగ్ కళాశాల ఉంది. ఆ విద్యా సంస్థకు తలెత్తిన ఆర్థిక సమస్యలను ఆసరాగా చేసుకుని ఇందులోని కొంత భాగాన్ని వైకాపా నేతలు దౌర్జన్యంగా లాక్కున్నారు. ఆ తర్వాత ఆర్కిటెక్చర్ యూనివర్సిటీని అందులో ఏర్పాటు చేశారు. ప్రారంభంలో నెలకు రూ. 21,27,320 అద్దెగా ఖరారు చేసి 2021-22లో తరగతులు ప్రారంభించారు. క్రమంగా ఈ మొత్తాన్ని రూ. 24.86 లక్షల వరకు పెంచారు.

● **నాడు పట్టించుకోని పాలక గణం:** వాస్తవానికి కడప నగర సమీపంలోని యోగి వేమన విశ్వవిద్యాలయంలో ఖాళీ ప్రాంగణం ఉంది. ఇక్కడ ఆర్కిటెక్చర్ విశ్వవిద్యాలయం నిర్వహించే సౌలభ్యమూ ఉంది. అయినా అధికారులు పట్టించుకోలేదు. అప్పటి ముఖ్యమంత్రి జగన్ సమీప బంధువులకు ఆదాయం చేకూర్చడానికి అద్దెగా నడుపుతూ వచ్చారు.

● **తరలింపును అడ్డుకున్న వైనం:** వర్సిటీని ప్రైవేట్ భవనాల్లో కాకుండా యోగి వేమన విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న గురుకులంలో నిర్వహించాలని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో సామగ్రి తరలించే పనులు చేపట్టగా.. ప్రస్తుతం కొనసాగుతున్న భవన యాజమానులైన వైకాపా నేతలు అడ్డుకున్నారు. అద్దె బకాయిలు రూ. 3.64 కోట్లు, రానున్న మూడు నెలలకు రూ. 74,59,644 కలిపి మొత్తం రూ. 4.39 కోట్లు చెల్లించాలని వర్సిటీని కోరారు. వీటితో పాటు 2022 ఏప్రిల్ 1 నుంచి ఇప్పటి వరకు సౌకర్యాలకు మరో రూ. 5.62 కోట్లతో కలిపి మొత్తం రూ. 10.01 కోట్ల వరకు చెల్లించిన తర్వాత ఖాళీ చేయాలంటూ వైకాపా నేతలు నోటీసులిచ్చారు.

● **రేకుల షెడ్లకూ అదే ధరాఘాతం :** వర్సిటీ, వసతి గృహాల అద్దె ఒప్పందంలోనూ అక్రమాలు చోటు చేసుకున్నాయి. మౌలానా మైనార్టీస్ వెల్ఫేర్, ఎడ్యుకేషనల్ సొసైటీతో 2021 ఫిబ్రవరి 1న 35 వేల చదరపు అడుగులతో ఒప్పందం కుదిరింది. అద్దె మాత్రం 1,74,513 చ.అ. చెల్లిస్తూ వస్తున్నారు. చదరపు అడుగుకు రూ.10, సౌకర్యాల కల్పనకు రూ.7 చొప్పున చెల్లిస్తున్నారు. శాశ్వత భవనాలతో పాటు రేకుల షెడ్లకు కూడా ఒకే రకమైన చెల్లింపులు సాగిస్తున్నారు. అధికార యంత్రాంగం సమగ్రంగా విచారిస్తే అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

గలగలలు.. భూగర్భ సిరులు

రాయచోటి, రామాపురం, న్యూస్‌టుడే: భూగర్భ జలాల సంరక్షణకు ప్రభుత్వం చేపట్టిన కృషికి ఫలితం దక్కింది. వర్షాలు కురవడంతో జిల్లాలోని జలవనరులు జలకళను సంతరించుకున్నాయి. వాటర్‌షెడ్ ద్వారా ఊట చెరువులు, పంట కుంటలు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలు చేపట్టడంతో అవన్నీ జలకళతో కళకళలాడుతున్నాయి. ఇప్పటికే నీటి కుంటలు, చెక్‌డ్యాం పనులు 80 శాతం మేర పూర్తయ్యాయి. వాటిలో సమృద్ధిగా నీరు చేరి జలకళను సంతరించుకున్నాయి.

ఇదీ సంగతి — రామాపురంలో నీటికుంటలా ఊటచెరువు

వాటర్‌షెడ్ ప్రాజెక్టులు	ఎంపిక చేసిన మండలాలు	గ్రామ పంచాయతీలు
10	07	28

మంజూరైన నిధులు	చేపట్టిన పనులు	పూర్తి చేసినవి
రూ. 56 కోట్లు	5,600	2,204

జల సంరక్షణే లక్ష్యంగా పనులు

● జిల్లాలోని నీటి యాజమాన్య సంస్థ ద్వారా జల వనరులను సుస్థిరం చేయడానికి గతేడాది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2.0 ద్వారా వాటర్‌షెడ్ పనులు చేపట్టారు.

● వ్యవసాయ భూముల్లో కురిసే వర్షపు నీరు బయటకు వెళ్లకుండా అక్కడే ఇంకేలా లక్ష్యంతో కుంటలు, ఊట చెరువుల నిర్మాణం చేపట్టారు. భూగర్భంలోకి ఇంకటానికి అవకాశం ఉన్నచోట గుర్తించి అక్కడ పనులు చేయించారు.

● జిల్లావ్యాప్తంగా 10 ప్రాజెక్టుల్లో నీటి సంరక్షణ పనులు చేపట్టేందుకు ప్రభుత్వం రూ. 56 కోట్ల నిధులు మంజూరు చేసింది. 5,600 పనులు చేపట్టగా ఇప్పటి వరకు 2,204 పనులు పూర్తి చేశారు. ఈ పనులకు సుమారు రూ. 35.20 కోట్లు ఖర్చు చేశారు.

● వ్యవసాయ భూముల్లో నీటి పరవళ్లకు అడ్డుకట్ట వేసేందుకు ఈ పనులు తోడ్పడుతాయని జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారి మద్దిలేటి తెలిపారు.

గంజాయి విక్రయదారులపై ఉక్కుపాదం

రాయచోటి, మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లాలో గంజాయి విక్రయదారులపై పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. మదనపల్లె తాలూకా పోలీసు స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయం ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఒడిశా నుంచి గంజాయి సరఫరా చేస్తున్న జాఫర్ అలీతో పాటు మరో ఇద్దరిని అరెస్టు చేసి వారి నుంచి రూ. 6.30 లక్షల విలువైన 21.850 కిలోల గంజాయి, విక్రయానికి వినియోగిస్తున్న మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. కిలో గంజాయిని రూ. 31 వేలు చొప్పున విక్రయిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. గత వారం రోజుల్లో జరిపిన దాడుల్లో 55 కిలోల గంజాయితో పాటు 20 మంది నిందితులను అరెస్టు చేశామన్నారు. మరికొందరు ముఠా సభ్యులున్నారని త్వరలోనే వారిని కూడా పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటి వరకు పట్టుబడిన వారిలో ఒకరు అంతర్రాష్ట్ర గంజాయి రవాణాదారు, ముగ్గురు ప్రధాన ముఠా నాయకులుండగా మిగిలిన వారు చిల్లర వ్యాపారులని ఆయన వివరించారు. జిల్లాలో ఎక్కడా గంజాయి సాగు లేదన్నారు. ఒడిశా రాష్ట్రం నుంచి కొందరు సరఫరా చేస్తున్నట్లు తెలిసిందని అక్రమ రవాణాను అడ్డుకునేందుకు జిల్లాలో ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. రెగ్యులర్ పోలీసులకు వచ్చే సమాచారంతోనే ఇప్పటి వరకు దాడులు నిర్వహించారని ఆయన తెలియజేశారు. గంజాయి విక్రయదారులపై పీడీ యాక్టు కింద కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.వెంకటాద్రి, డీఎస్పీ మహేంద్ర, తాలూకా సీఐ కళా వెంకట రమణ, ఎస్సైలు అన్సర్, రహీం, దిలీప్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పట్టుబడిన నిందితులు, స్వాధీనం చేసుకున్న గంజాయి, వాహనాలతో ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.వెంకటాద్రి, పోలీసు అధికారులు

బాహుదాలో జలగలు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: జల వనరులు అంతంత మాత్రంగా ఉన్న ప్రాంతం మదనపల్లె, బాహుదా నది పారితే ఈ ప్రాంతం సస్యశ్యామలంగా ఉంటుంది. సాగు, తాగునీటికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. వర్షాకాలంలో ఈ నది పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తుంది. వర్షాకాలం ముగిసినా ఆరు నెలలు పాటు నదిలో నీరు ప్రవహించేది. అలాంటిది ఆక్రమణలతో కుంచించుకుపోయింది. పట్టణంలోని మురుగునంతా బాహుదాలోకి వదలడంతో పవిత్ర నది కాస్త అపవిత్రంగా మారింది.

మదనపల్లెలో మురుగు కాలువను తలపిస్తున్న బాహుదా నది

● **కర్ణాకటలో పుట్టి.. పెన్నాలో కలసి :** కర్ణాటక రాష్ట్రం చెయ్యేరు వద్ద బాహుదా ప్రారంభం అవుతోంది. ఇక్కడ నుంచి నది ప్రవహిస్తూ రాయలపాడు రిజర్వు అటవీ ప్రాంతంలో వివిధ వాగులు, వంకలను తనలో కలుపుకొని రాష్ట్ర సరిహద్దు చీకలబైలు వద్ద జిల్లాలో ప్రవేశించిన తర్వాత 12 కి.మీ. దూరంలో ఉన్న మదనపల్లెకు చేరుతుంది. పట్టణం మధ్యలో సాగుతూ నిమ్మనపల్లె వరకు ప్రవహిస్తోంది.

● **రూ.63.55 లక్షలతో నిర్మాణం :** మదనపల్లె, వాయల్పాడు తాలూకాల్లో సాగు, తాగునీటికి ప్రధాన ఆదరువు బాహుదా. ఈ నేపథ్యంలో కరవు నుంచి ఈ ప్రాంతాన్ని గట్టెక్కించడానికి చిత్తూరు ఫుడ్ కౌన్సిల్ బాహుదా ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపింది. 1956లో బాహుదా ప్రాజెక్టు నిర్మాణానికి అంచనాలు తయారు చేసి పంపారు. అప్పట్లో భారత ప్రభుత్వం రూ. 31 లక్షలు మంజూరు చేసింది. ఈ నిధులతో ప్రాజెక్టు నిర్మాణం అసాధ్యమని అంచనాలను రివైజ్ చేసి ప్రభుత్వానికి పంపారు. దీని ప్రకారం రూ. 63.55 లక్షలు మంజూరు కావడంతో 1966-67లో నిర్మాణ పనులు ప్రారంభించి 1974లో పూర్తి చేశారు. వర్షాకాలంలో వచ్చే వరద నీటితో జీవ నదిగా, మిగిలిన రోజుల్లో పట్టణంలోని మురుగుతో మురుగు కూపంగా మారిపోతుంది. మురుగు నదిలో కలువకుండా ప్రత్యేకంగా కాలువలు నిర్మిస్తేనే బాహుదాకు జీవ కళ సాధ్యమని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

1064..

లంచగొండుల భరతం పట్టండి

ప్రభుత్వ సేవలు పొందడానికి మిమ్మల్ని ఎవరైనా లంచం అడుగుతున్నారా..! అయితే 1064కు కాల్ చేయండి.. అవినీతి రహిత సమాజం కోసం ప్రభుత్వం కేటాయించిన టోల్ ఫ్రీ నంబరు ఇది. ప్రజలకు అవగాహన కల్పించే దిశగా రెవెన్యూ అధికారులు అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద గోడ పత్రాల ఏర్పాటును చేపట్టారు. శుక్రవారం అవినీతి నిరోధకశాఖ ఆధ్వర్యంలో మదనపల్లె తహసీల్దారు, సబ్‌రిజిస్ట్రార్, ఉపఖజానా ఇతర ప్రభుత్వశాఖల కార్యాలయాల ఎదుట గోడపత్రాలను అతికించారు. 0866-2428770, 9440440057 నంబర్లకు ఫిర్యాదు చేయవచ్చని అందులో పొందుపరిచారు. - న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణ

టోల్ గేటు.. సేవల రూటు

బండపల్లె వద్ద ఉన్న టోల్‌ప్లాజా

అనేక జాతీయ మార్గాలు జిల్లాలో ప్రవేశిస్తున్నాయి. వందల కిలోమీటర్లు ఈ దారులపై ప్రయాణించే సమయంలో వాహనాలు టోల్ గేట్ల వద్ద సేవా పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ప్రయాణ సమయంలో జాప్యం జరగకుండా ఫాస్ట్రాగ్ విధానం అమల్లోకి రావడంతో ఆటోమెటిక్‌గా టోల్ వసూలు జరుగుతోంది. డబ్బులు కట్టి ప్రయాణం చేసే మనకు టోల్ రుసుం వసూలు చేసే యాజమాన్యాలు కొన్ని సౌకర్యాలను కూడా కల్పించాలి. ఈ సేవలపై వాహనదారులకు అవగాహన ఉంటే అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకోవచ్చు. - న్యూస్‌టుడే, లక్కిరెడ్డిపల్లి, రాయచోటి

● ఉమ్మడి జిల్లాలోని టోల్‌గేట్ల నుంచి వెళ్లే వాహనాలు సంఖ్య : 55 వేలు (అంచనా)	ఉమ్మడి జిల్లాలో టోల్‌గేట్లు వివరాలు
	● రాయచోటి- కడవ(బండపల్లె)
	● పీలేరు - కడప(దుర్గంవారిపల్లె)
	● రాయచోటి - మదనపల్లె(ముదివేడు)
	● కడప - కర్నూలు(దుంపలగుట్ట)
	● మైదుకూరు - బద్వేల్(బసాపురం)

1033తో తక్షణ సాయం

జాతీయ రహదారులపై అకస్మాత్తుగా వాహనం ఆగితే, వాహనాన్ని లాగడం కోసం ఎక్కడి నుంచో ఎవరినో పిలవాల్సిన అవసరం ఉండదు. పెట్రోల్, డీజిల్ అయిపోయినా 1033కి కాల్ చేస్తే తక్షణ సాయం అందుతుంది. పోలీసు సేవల కోసం 112 నంబరును సంప్రదించాలి.

విశ్రాంతి సౌలభ్యం

వాహనాల పార్కింగ్‌కు, డ్రైవర్లు విశ్రాంతి తీసుకునేందుకు టోల్ గేట్ల వద్ద ప్రత్యేక స్థలాలు ఉండాలి. ఇంధన స్టేషన్లు, వాహన మరమ్మతుల దుకాణాలు సమీపంలోనే ఉండాలి. నగదు జమ, ఉపసంహరణకు ఏటీఎం యంత్రాలు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

ఎస్‌వోఎస్

జాతీయ రహదారిపై ప్రతి 2 నుంచి 3 కి.మీ మార్గంలో రోడ్డు పక్కన స్తంభాలకు ఈ ఎస్‌వోఎస్ పెట్టెలు ఉంటాయి. ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడు లేదా ఇతర అత్యవసర సమయాల్లో తక్షణ సాయం కావాలంటే ఈ పెట్టెపై ఉండే బటన్ నొక్కి మనం ఉండే ప్రదేశం గుర్తించి చెబితే వెంటనే టోల్ సిబ్బంది అక్కడికి చేరుకుని సాయం అందిస్తారు.

రివార్డులూ పొందొచ్చు



జాతీయ రహదారిపై వెళ్లే సమయంలో కనీస అవసరాలు తీర్చుకోవడానికి పురుషులు, మహిళలకు వేర్వేరుగా మరుగుదొడ్ల సౌకర్యాన్ని హైవే అధికారులు కల్పిస్తున్నారు. పైగా ఈ మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉంటే వాటిని ఫొటో తీసి రాజమార్గ యాత్ర యాప్‌లో అప్‌లోడ్ చేస్తే రివార్డులు సైతం ఇస్తున్నారు.

15 నిమిషాల్లో అత్యవసర సేవలు

ప్రయాణికులకు తాగునీరు ఇతరత్రా సేవలతో పాటూ ఏదైనా అనుకోని ప్రమాదాలు జరిగితే ప్రథమ చికిత్స అందించాలి. అలాగే ఘటనా స్థలానికి అంబులెన్స్‌ను కూడా పంపించాల్సి ఉంటుంది. ఇందుకోసం 1033 టోల్‌ఫ్రీ నంబరుకు కాల్ చేస్తే సమీపంలోని టోల్ ప్లాజాకు సమాచారం వెళ్తుంది. అక్కడ ఉన్న అంబులెన్స్ 15 నిమిషాల్లో ప్రమాద స్థలానికి చేరుకుంటుంది.

రాయచోటి వాసి దక్షతకు పురస్కారం

గుండాలరెడ్డి రాఘవేంద్ర, ఎస్పీ ఝార్సుగూడ, ఒడిశా

రాయచోటి, న్యూస్‌టుడే: నక్సల్స్ ఏరివేత ఆపరేషన్‌లో కీలకంగా వ్యవహరించిన ఒడిశా రాష్ట్రం ఝార్సుగూడ ఎస్పీ గుండాలరెడ్డి రాఘవేంద్రను పోలీసులకు అందించే ప్రతిష్ఠాత్మక 'దక్షత' అవార్డు వరించింది. రాయచోటికి చెందిన ఈయన 2019 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన వారు. ఒడిశా క్యాడర్ అధికారిగా పనిచేస్తున్నారు. నౌపాడా జిల్లాలో ఎస్పీగా పనిచేస్తున్న సమయంలో ఒడిశా-ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్లలో కీలకంగా వ్యవహించారు. ఈ ఎన్‌కౌంటర్ల ప్రణాళిక రూపకల్పన, అమలులో ఈయన కీలకంగా వ్యవహరించారు. ఎన్‌కౌంటర్లలో నక్సల్స్ కేంద్ర కమిటీ సభ్యులు రామచంద్రారెడ్డి అలియాస్ చలపతితో పాటు భారీగా నక్సల్స్‌ను మట్టుబెట్టారు. చలపతిది చిత్తూరు జిల్లా తవణంపల్లె మండలం మత్యం గ్రామం. సీఎం చంద్రబాబుపై అలిపిరిలో మందుపాతరలతో పేలుళ్లు జరిగిన ఘటనలో కీలక నిందితుడిగా ఉన్నాడు. రాఘవేంద్ర ప్రస్తుతం ఒడిశా రాష్ట్రంలోని ఝార్సుగూడ జిల్లా ఎస్పీగా పనిచేస్తున్నారు. త్వరలోనే ఆయన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేతుల మీదుగా దక్షత అవార్డు అందుకోనున్నారు. గతంతో ఒడిశా ప్రభుత్వం నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో బాగా పని చేసినందుకు 'డీజీపీ డిస్క్' పురస్కారం పొందారు. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతంలో రీ పోలింగ్‌కు అవకాశం ఇవ్వకుండా ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు కృషి చేసినందుకు కేంద్ర ఎన్నికల కమిషన్ నుంచి ప్రశంసా పత్రాలు అందుకోవడం విశేషం.

ఉద్యోగోన్నతులకు కౌన్సెలింగ్

కడప విద్య, న్యూస్‌టుడే: బోధనేతర సిబ్బంది ఉద్యోగోన్నతుల కౌన్సెలింగ్ ప్రక్రియను కడప నగరంలోని ఇంటర్మీడియట్ ప్రాంతీయ సంయుక్త సంచాలకుడు(ఆర్జేడీ) కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఆర్జేడీ సురేష్ ఆధ్వర్యంలో జోన్- 4 పరిధిలోని ఉమ్మడి కడప, అనంతపురం, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లోని ఉద్యోగులకు ఈ ప్రక్రియ చేపట్టారు. కడప జిల్లాలో ముగ్గురు, చిత్తూరులో 5, అనంతపురంలో 4, కర్నూలులో ఆరుగురు మొత్తంగా 18 మందికి ఉద్యోగోన్నతులు కల్పించారు. ప్రక్రియను ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారులు వెంకటేశ్వర్లు(కడప), రాజశేఖర్‌రెడ్డి(తిరుపతి), చెన్నకేశవప్రసాద్(సత్యసాయి) తదితరులు పర్యవేక్షించారు.

ట్రాన్స్‌కో ఎస్ఈగా ఈశ్వర్‌రెడ్డి

మదనపల్లె అర్బన్: విద్యుత్తుశాఖ ఇన్‌ఛార్జి ఎస్ఈగా ఎన్.ఈశ్వర్‌రెడ్డి నియమితులయ్యారు. ఆయన సర్కిల్ కార్యాలయంలో సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుగా పనిచేస్తుండగా ఇన్‌ఛార్జి ఎస్ఈగా నియమిస్తూ ఎస్పీడీసీఎల్ సీఎండీ ఎల్.శివశంకర్ శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఎస్ఈగా ఉన్న ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం ఉద్యోగ విరమణ చేస్తుండడంతో ఆయన్ను నియమించారు.

మ్యాజిక్ డ్రెయిన్.. మురుగు ఇంకున్!

జిల్లాలోని నాలుగు మండలాల్లో అమలు

వంద మీటర్ల చొప్పున పనుల పూర్తి

చిన్నమండెం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ కష్టంగా మారుతోంది. కాలువల నిర్మాణానికి రూ.లక్షలు వెచ్చించాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. ఈ తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం మురుగు సమస్యను మ్యాజిక్ డ్రెయిన్‌తో పరిష్కరించాలని నిర్ణయించింది. ఇందుకు జిల్లాలోని నాలుగు మండలాల పరిధిలోని నాలుగు గ్రామాల్లో ప్రత్యేకంగా ఎంపిక చేసుకుని వంద మీటర్ల వంతున వీటిని నిర్మించాలని ప్రతిపాదించి ఈ మేరకు పనులు ఉపాధి నిధులతో చేపట్టి పూర్తి చేశారు.

● **ఎక్కడెక్కడంటే..:** చిన్నమండెం మండలంలోని బెస్తపల్లెలో వంద మీటర్లను పూర్తి చేశారు. ఇక్కడ ప్రజలు కూడా తమ ఇళ్ల నుంచి వచ్చే నీటిని కాలువలోకి మళ్లించాలని అధికారులు తెలిపారు. చిట్వేలి, నిమ్మనపల్లె, నందలూరు మండలాల్లో కూడా పనులు పూర్తయ్యాయి.

● **ఖర్చు తక్కువ:** మ్యాజిక్ డ్రెయిన్ నిర్మాణానికి ఖర్చు తక్కువ వస్తుందని, ఉపయోగం ఎక్కువని అధికారులు చెబుతున్నారు. సాధారణ మురుగు కాలువ వంద మీటర్ల నిర్మాణానికి రూ. 4.5 లక్షలు అవసరం కాగా మ్యాజిక్ డ్రెయిన్‌కు అయితే కేవలం రూ. 70 వేల లోపే పూర్తి చేయవచ్చు.

● **మురుగు నిల్వ ఉండదు:** కాలువల్లో మురుగు నీరు నిల్వ ఉండదు. ఎప్పటికప్పుడు నీరు భూమిలోకి ఇంకిపోతుంది. దోమలు, దుర్వాసన, రోగాల బాధ ఉండదు. మురుగు నీరు కూడా వడకట్టబడి (ఫిల్టర్) భూమిలోకి ఇంకుతుంది.

● **నిర్మాణం ఇలా..:** మ్యాజిక్ డ్రెయిన్‌లో ఎక్కడి నీరు అక్కడే ఇంకిపోయేలా నిర్మాణం చేస్తారు. అరమీటరు వెడల్పు, 0.60 మీటర్ల లోతుతో కాలువ ఏర్పాటు చేస్తారు. 20 నుంచి 30 మీటర్లకు ఒకచోట మీటరు పైనే గుంత తవ్వుతారు. దీన్నే ఇంకుడుగుంతగా వ్యవహరిస్తారు. వంద మీటర్ల కాలువలో నాలుగు వరకు ఇలాంటివి నిర్మిస్తారు. కాలువకు రెండు వైపులా సిమెంటు పలకలు, లేదా కడప బండలు పెడతారు. మొత్తం మూడు వరుసలు అంటే 70, 40 నుంచి 60, పది నుంచి ఇరవై ఎంఎం కంకరను కాలువలో పరుస్తారు. దీనిపై వచ్చే ఏ నీరైనా అట్టే ఇంకిపోతుందని ఉపాధి హామీ అధికారులు చెబుతున్నారు. మధ్యలో ఉన్న ఇంకుడుగుంతలు నీటిని ఇంకింపజేసుకుంటాయని వివరిస్తున్నారు.

చిన్నమండెం మండలం బెస్తపల్లెలో నిర్మించిన మ్యాజిక్ డ్రెయిన్‌ను పరిశీలిస్తున్న డ్వామా పీడీ వెంకటరత్నం

నాలుగు మండలాల్లో పూర్తి

జిల్లాలోని నాలుగు మండలాల్లో చేపట్టిన మ్యాజిక్ డ్రెయిన్ పనులు పూర్తయ్యాయి. వీటిని ఆయా వీధుల్లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. వీటి ప్రయోజనాలను ప్రజలకు మా సిబ్బంది వివరిస్తున్నారు. త్వరలో జిల్లా వ్యాప్తంగా చేపట్టే అవకాశాలున్నాయి.

- వెంకటరత్నం, డ్వామా పీడీ, అన్నమయ్య జిల్లా

ధిర.. ధిర.. ధిర అందెల రవళి కన్నారా!

2025-26 బ్యాచ్‌కు చెందిన వైద్య విద్యార్థుల పరిచయ వేదిక కడప సర్వజన ఆసుపత్రిలో శుక్రవారం సందడిగా సాగింది. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి మంచి వైద్యులుగా పేరు తెచ్చుకోవాలని వక్తలు ఆకాంక్షించారు. - న్యూస్‌టుడే, సర్వజన ఆసుపత్రి(కడప)

కార్తిక సోమవారానికి ప్రత్యేక బస్సులు

కడప, చిన్నచౌకు, న్యూస్‌టుడే: కార్తిక సోమవారం సందర్భంగా కడప ఆర్టీసీ డిపో నుంచి శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పొలతల, నిత్యపూజకోనకు పాత బస్టాండ్ నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామన్నారు. పొలతలకు మూడో తేదీ ఉదయం 6.30, 9.00, 11.30, మధ్యాహ్నం 1.15, సాయంత్రం 3.45 నిమిషాలకు, నిత్యపూజకోనకు ఉదయం 6.30, 9.30, మధ్యాహ్నం 12.30, సాయంత్రం 3.30 గంటలకు బస్సులు బయలుదేరుతాయని చెప్పారు. శివభక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వివాహ ఆహ్వాన శుభాకాంక్షలు

బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు వివాహ శుభసమయంలో వినూత్న కానుక నవీన రీతిలో అందించండి.
ఆహ్వానాలు, శుభాకాంక్షలు, ధన్యవాదాలు
ఈనాడులో వివాహ ప్రకటన ద్వారా ప్రతిష్ఠ పెంచుకోండి.
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
మరిన్ని వివరాలకు సంప్రదించండి
కడప : 99899 97626
మదనపల్లి : 80080 01768

(c) eenadu

అమరవీరుల త్యాగాలు అజరామరం

కొవ్వొత్తులతో ప్రదర్శన చేస్తున్న డీఎస్పీ, పోలీసు సిబ్బంది

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : విధి నిర్వహణలో ప్రాణాలు త్యాగం చేసిన పోలీసు అమరవీరులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని మదనపల్లె డీఎస్పీ మహేంద్ర అన్నారు. శుక్రవారం రాత్రి పోలీసుల అమరవీరుల స్మారక వారోత్సవాల్లో భాగంగా మదనపల్లెలో సబ్ డివిజన్ పోలీసులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రజల మాన ప్రాణాలు రక్షించడంలో పోలీసులు పగలు, రాత్రి తేడా లేకుండా విధులు నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సీఐలు మహమ్మద్‌రఫీ, రాజారెడ్డి, కళా వెంకటరమణ, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, గోపాల్‌రెడ్డి, సబ్ డివిజన్‌లోని సీఐలు, ఎస్‌ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

రాజంపేట గ్రామీణ : పోలీసు అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా రాజంపేట పట్టణం రోడ్డు భవనాల శాఖ కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు శుక్రవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాధ్ హెగ్డే మాట్లాడుతూ.. పోలీసు విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసినవారు చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణకు నిత్యం పని చేస్తారన్నారు. కార్యక్రమంలో పట్టణ, మన్నూరు సీఐలు నాగార్జున, ప్రసాద్‌బాబా, ఎస్సైలు వెంకటేష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాజంపేట: కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు, విద్యార్థులు

గెలుపు కిక్కే వేరు

● ఫుట్‌బాల్ పోటీల్లో మదనపల్లె విద్యార్థుల సత్తా

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : ఫుట్‌బాల్ అంటే వారికి ఇష్టం. అదే వారిని జిల్లా నుంచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యేలా చేసింది. తల్లిదండ్రుల సహకారం.. శిక్షకుల ప్రోత్సాహం.. వారిని ఆటలో రాటుతేలేలా చేసింది. వారి ఆట తీరు గుర్తించిన నిర్వాహకులు రాష్ట్ర జట్టులో స్థానం కల్పించారు. త్వరలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటేందుకు శిక్షణ తీసుకుంటున్నారు. వారి ప్రస్థానమిది..

ఫుట్‌బాల్ ఆడుతున్న క్రీడాకారులు

క్రీడాకారుడిగా రాణిస్తా..

- రాజ్‌రోహన్‌రెడ్డి, 8వ తరగతి, మదనపల్లె

మేము ఉంటున్న ప్రాంతంలో మిషన్‌కాంపౌండ్ మైదానం ఉంది. ఇందులో రోజూ క్రీడాకారులు ఫుట్‌బాల్ ఆడుతారు. వారి ఆటను చేసి నేను నేర్చుకోవాలనుకున్నాను. అమ్మానాన్న మోహన్‌రెడ్డి, చంద్రకళ పూర్తి సహకారం అందించారు. వశిష్ట పాఠశాల పీడీ అంజనప్ప మెలకువలు నేర్పారు. అలాగే మిషన్‌కాంపౌండ్‌లో ఫుట్‌బాల్ శిక్షణ ఇచ్చే కోచ్‌లు కమలేశ్, అన్నమయ్య జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు దిలీప్‌కుమార్, మురళీధర్‌లు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. వారి శిక్షణతో ఇటీవల మదనపల్లెలోని జరిగిన జిల్లా స్థాయి, రాజమండ్రిలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటడంతో రాష్ట్ర జట్టులో స్థానం లభించింది. రెండు రోజులుగా ఛత్తీస్‌ఘడ్‌లో జరుగుతున్న జాతీయ స్థాయి అండర్-14 సబ్ జూనియర్స్ బాలుర ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొంటున్నాను. ఇందులో ప్రతిభ కనపరిచేందుకు కృషి చేస్తాను. జాతీయ స్థాయి క్రీడాకారుడిగా పేరు తెచ్చుకోవడంతో పాటు వైద్యుడినై ప్రజలకు సేవలందించాలనేది నా లక్ష్యం.

ఇష్టంతోనే నేర్చుకున్నా..

- తన్మయ, ఇంటర్ మొదటి సంవత్సరం, మదనపల్లె

చిన్నప్పటి నుంచి ఫుట్‌బాల్ అంటే ఇష్టం. అమ్మానాన్న మురళీమోహన్ రాజు, విజయలక్ష్మిలు ఫుట్‌బాల్ నేర్చుకునేందుకు అనుమతి ఇవ్వడంతో కోచ్‌లు మహేంద్ర, మురళీధర్, దిలీప్‌కుమార్‌ల వద్ద శిక్షణ తీసుకున్నాను. నారాయణ కళాశాలలో అధ్యాపకులు సహకారం అందిస్తున్నారు. 8 సంవత్సరాలుగా సాధన చేస్తూ.. నైపుణ్యం సాధించాను. అందరి సహకారం, ప్రోత్సాహంతో జిల్లా స్థాయి, నాయుడుపేటలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటాను. దీంతో రాష్ట్ర జట్టులో స్థానం లభించింది. ఈ నెల 7 నుంచి అనంతపురంలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో అండర్ -17 బాలికల విభాగంలో పాల్గొననుండటం సంతోషంగా ఉంది. ఆ పోటీల్లో కూడా రాణించేందుకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నాను. ఆటల్లో ప్రావీణ్యం సాధించడంతో పాటు ఇంజినీరు కావాలన్నదే నా లక్ష్యం.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

ఆర్యవైశ్య అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు ఆర్యవైశ్య అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' ఆర్యవైశ్య అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబసభ్యులు నేడు (శనివారం, నవంబర్ 01న), రేపు (ఆదివారం, నవంబర్ 02న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 9154366099 & 9154772006 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● వధూవరుల బయోడేటా & ఫోటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను పోందే యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

రాష్ట్ర స్థాయి సాఫ్ట్, బేస్‌బాల్ పోటీలకు విద్యార్థులు

పుల్లంపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి సాఫ్ట్, బేస్‌బాల్ పోటీలకు పుల్లంపేట ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులు ఎంపికైనట్లు పీడీ నీలకంఠేశ్వరరావు శుక్రవారం తెలిపారు. రాయచోటిలో నిర్వహించిన జిల్లా స్థాయి సాఫ్ట్, బేస్‌బాల్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారన్నారు. బేస్, సాఫ్ట్‌బాల్‌కు అండర్-14, 17 బాలుర విభాగంలో గోపికృష్ణ, సందీప్ వర్మ, పి. వర్ధన్‌యాదవ్, హర్ష, బాలికల విభాగంలో సుశాంతి, పుష్పలత, అఖిల ఎంపికైనట్లు ఆయన తెలిపారు.

ఎంపికైన క్రీడాకారులతో పీడీ నీలకంఠేశ్వరరావు

లేఅవుట్‌లు క్రమబద్ధీకరించుకోకుంటే నోటీసులు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : అనుమతి లేని లేఅవుట్‌లను క్రమబద్ధీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పీకేఎం పట్టణాభివృద్ధి సంస్థ ఏడీఎం సుదర్శన్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో అక్రమ లేఅవుట్‌లను గుర్తించి నివేదిక ఇవ్వాలన్నారు. సంబంధిత యజమానులతో చర్చించి లేఅవుట్‌లను క్రమబద్ధీకరించుకునేందుకు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో నోటీసులు జారీ చేయాలన్నారు. అనుమతి లేని ప్రాంతాల్లో స్థలాలు కొనుగోలుచేస్తే అలాంటి లేఅవుట్‌లలో పంచాయతీ, పట్టణాభివృద్ధి పనులు చేపట్టడంతో ఆటంకాలేర్పడుతున్నాయన్నారు. అనుమతులుంటేనే అభివృద్ధి జరుగుతుందన్నారు. అదే విధంగా ప్రభుత్వం నిర్దేశించిన యాప్ ద్వారా చేపట్టాల్సిన సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో తాజ్‌మసూర్ ఆదేశించారు. కార్యక్రమంలో కార్యదర్శులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పీకేఎం పట్టణ అభివృద్ధి సంస్థ ఏడీఎం సుదర్శన్, ఎంపీడీవో తాజ్‌మసూర్

పీలేరు ఆర్టీసీలో విజిలెన్స్ తనిఖీలు

గ్యారేజిలో రికార్డులను తనిఖీ చేస్తున్న సహాయ మేనేజరు పెద్దరాజు

పీలేరు, న్యూస్‌టుడే : పీలేరు ఆర్టీసీ డిపోలో గురు, శుక్రవారాల్లో కడప జోన్ విజిలెన్సు సహాయ మేనేజరు బి. పెద్దరాజు తనిఖీలు చేశారు. గురువారం బస్టాండులో సౌకర్యాలు, దుకాణాలను, కార్గో కార్యాలయాన్ని తనిఖీ చేశారు. కార్గో కార్యాలయంలో సరకుల డెలవరీ ఉన్న స్టాకును పరిశీలించారు. రికార్డుల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం గ్యారేజీలో బస్సులను, టైర్లు, విడిభాగాల విభాగాలను, ఆయిల్ నిల్వను, రికార్డులను తనిఖీ చేసి ఉన్న నిల్వలను రాసుకున్నారు. ఈ సందర్భంగా పెద్దరాజు మాట్లాడుతూ ఆర్టీసీలో బస్సు మధ్యలో చెడిపోయినా, ప్రమాదంలో ఎవరైనా మృతి చెందడం, క్షతగాత్రులు కావడం లాంటి విషయాల్లో తొలుత డిపో అధికారులు ప్రమాద స్థలానికి వెళ్లి ప్రమాదం జరిగిన తీరును ఇందులో డ్రైవరు తప్పు చేశారా? బస్సు లోపమా? రోడ్డు పరిస్థితి వలన జరిగిందా..? అని విచారించి ఉద్యోగిపై చర్యలు తీసుకుంటారు. అలాంటి చర్యలను కూడా విజిలెన్స్‌లో తనిఖీ చేసి గ్యారేజీ సిబ్బంది లోపం ఉన్న పక్షంలో షోకాజ్ ఇస్తామని దీంతో పాటు శాఖ పరంగా శిక్షణకు పంపుతామని డ్రైవరు తప్పని తేలితే అతన్ని కూడా శిక్షణకు పంపుతామన్నారు. కొన్ని సందర్భాల్లో ఉద్యోగికి ఇంక్రిమెంట్లు కూడా కోత పెడతామని వివరించారు. విజిలెన్సు తనిఖీలో గ్యారేజీ ఎంఎఫ్ హరినాథరెడ్డి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

అదృశ్యం కేసును ఛేదించిన పోలీసులు

గాలివీడు, న్యూస్‌టుడే: బాలికల అదృశ్యమైన కేసును ఛేదించిమాని లక్కిరెడ్డిపల్లె సీఐ కొండారెడ్డి శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు... గాలివీడు మండలంలోని ఓ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ఇద్దరు బాలికలు బుధవారం పాఠశాలకు వెళ్తున్నామని తల్లిదండ్రులకు చెప్పి ఇంటి నుంచి వెళ్లారు. ముందుగా వేసుకున్న ప్రణాళిక ప్రకారం పాఠశాలకు వెళ్లకుండా వారిద్దరు నెల్లూరుకు వెళ్లారు. సాయంత్రానికి వారు ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టి బాలికలు వాడిన చరవాణుల ఆధారంగా వారు నెల్లూరులో ఉన్నారని గుర్తించామన్నారు. అక్కడి పోలీసులతో మాట్లాడి వారిని అదుపులోకి తీసుకున్నామన్నాని సీఐ వివరించారు. ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాన్ని ఎలా అయినా ఆదుకోవాలని ఆ బాలికలు చదువుకు స్వస్తి పలికి పని కోసం నెల్లూరుకు వెళ్లినట్లు విచారణలో తేలిందన్నారు. కార్యక్రమంలో ఎస్సై రామకృష్ణ పాల్గొన్నారు.

అనుమతుల్లేకుండా క్వారీ నిర్వహిస్తే చర్యలు

క్వారీని తనిఖీ చేస్తున్న మైన్స్, పోలీసు అధికారులు

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : అనుమతులు లేకుండా మైనింగ్ నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని మైన్స్ ఏజీ శివప్రసాద్ హెచ్చరికలు చేశారు. మండలంలోని సాకిరేవుపల్లెలో అనుమతులు లేకుండా క్వారీ నిర్వహిస్తున్నట్లు ఫిర్యాదు అందడంతో శుక్రవారం రెవెన్యూ, పోలీసు, మైన్స్ అధికారులు సంయుక్తంగా తనిఖీ చేశారు. క్వారీ నిర్వహణపై విచారణ చేశారు. విచారణ అనంతరం ఏజీ శివప్రసాద్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా క్వారీ చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు చేశారు. క్వారీ నిర్వహణపై సమీప గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు.

మహారాజశ్రీ రాయచోటి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జీ వారి కోర్టులో

O.S.No. 75 of 2020

రాయపరం సిద్దారెడ్డి, తండ్రి, రాయవరం ఉత్తారెడ్డి, వయస్సు 52 సంll, హిందూ, చెన్నముక్కపల్లి గ్రామం, రాయచోటి మండలం, అన్నమయ్యజిల్లా. - పిటీషనరు

Vs

1. గాలివీటి శివరామిరెడ్డి, తండ్రి లేట్ నారాయణ రెడ్డి వయస్సు 50 సంll, హిందూ, కరస్పాండెంట్ & బిజినెస్, చెన్నముక్కపల్లి గ్రామం, రాయచోటి మండలం, అన్నమయ్యజిల్లా.
2. అయ్యలూరి రామనారాయణ, తండ్రి వెంకటేసు వయస్సు 57 సంll, హిందూ, బిజినెస్, బుడాన్‌సాబ్ వీధి, రాయచోటి టౌన్, పోస్ట్ మరియు మండలం, అన్నమయ్య జిల్లా.
3. యర్రపురెడ్డి జనార్దనరెడ్డి, తండ్రి రామిరెడ్డి వయస్సు 60 సంll, హిందూ, బిజినెస్ R/o. D.No: 51/85B కొత్తపేట, రాయచోటి టౌన్, పోస్ట్ మరియు మండలం, అన్నమయ్య జిల్లా.
4. నిమ్మనపల్లి రాజారెడ్డి, తండ్రి నారాయణ రెడ్డి, వయస్సు 63 సంll, హిందూ, బిజినెస్ R/o. D.No: 13/1 దిగువ కొత్తపల్లె యండపల్లె గ్రామం మరియు పోస్ట్, రాయచోటి మండలం, అన్నమయ్య జిల్లా.
5. ఎద్దల రెడ్డెయ్య నాయుడు, తండ్రి సుబ్బరామయ్య, వయస్సు 50 సంll, హిందూ, బిజినెస్ R/o, నర్రావాండ్లపల్లె, మోటుపల్లె వాండ్ల పల్లి కంభంవారిపల్లి గ్రామం, అన్నమయ్య జిల్లా.
6. చర్లపల్లి వెంకట రమణప్ప, తండ్రి సిద్దయ్య వయస్సు 54 సంll, హిందూ, బిజినెస్ R/o, D.No: 3-143, కె.చిడ్డిపల్లి, కలకడ గ్రామం, అన్నమయ్య జిల్లా.
7. వరదంశెట్టి గురుస్వామి, తండ్రి వి.లక్ష్మన్న, వయస్సు 54 సంll, హిందూ, బిజినెస్ R/o. గోపాలపురం, జి.కే.రోడ్డు, కె.దొడ్డిపల్లి, కలకడ మండలం, అన్నమయ్య జిల్లా. - రెస్పాండెంట్స్

నోటీసు ప్రకటన

పై నెంబరు దావాలో వాది, సీసైన మరియు ఇతర ప్రతివాదుల పైన పర్మనెంట్ ఇంజంక్షన్ కోరి I.A.No: 303 of 2020 మరియు I.A.No. 505 of 2022 రు పిటీషన్ను 3 to 7 ప్రతివాదులుగా చేర్చమని పిటీషన్ను మరియు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీరు 06.11.2025 ఉదయం 10 గంll 30 నిll లకు ఖుద్దున గానీ, వకీలు గారి ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనంతట పరోక్షంగా తీర్మానించబడును.

ఇట్లు: Sd/- Dr. G.S.B. Pavaneesh Reddy, DOCTOR OF PHARMACY., LL.B., పిటీషనరువరం అడ్వకేటు, రాయచోటి, అన్నమయ్య జిల్లా -516269. Cell: 9490929366.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

రామాపురం, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని బండపల్లె వద్ద కర్నూలు-చిత్తూరు జాతీయరహదారిలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... గ్రీన్ పార్కు రెస్టారెంట్‌లో పని చేస్తున్న ఆరిఫ్(40) మద్యం సేవించి జాతీయ రహదారిపై అటు ఇటు తిరుగుతుండగా గుర్తు తెలియని ఓ వాహనం ఢీకొట్టడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు లక్కిరెడ్డి పల్లె సీఐ కొండారెడ్డి తెలిపారు.

సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌కు నివాళి

చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న డీఆర్వో మధుసూదన్‌రావు

రాయచోటి, న్యూస్‌టుడే: సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సేవలను అందరూ గుర్తుంచుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్‌రావు తెలిపారు. శుక్రవారం పటేల్ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్‌లో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. తొలి ఉప ప్రధానిగా, హోంమంత్రిగా ఆయన దేశాభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగభూషణం, కలెక్టరేట్ ఏవో నాగభూషణం, సిబ్బంది పాల్గొన్నారు.

రుణాల పేరిట నిలువు దోపిడీ

గుర్రంకొండ, న్యూస్‌టుడే : పట్టణంలో మహిళా సంఘాలకు రుణం మంజూరు చేస్తామంటూ కడపకు చెందిన సంస్థ ప్రతినిధులుగా కొందరు వ్యక్తులు పరిచయమై మహిళల నుంచి పెద్ద ఎత్తున దోపిడీకి పాల్పడిన ఘటన శుక్రవారం వెలుగుచూసింది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రెండు నెలలుగా కడపకు చెందిన ఓ ప్రైవేటు ఫైనాన్స్ సంస్థ పేరట స్థానిక పట్టణంలోని బలిజగడ్డ, ఇందిరమ్మకాలనీ, తాళింవీధి, ఎల్లుట్ల గడ్డ, కొత్తపేటల్లో మహిళలకు మాయ మాటలు చెప్పి పెద్ద ఎత్తున సొమ్ము దోచుకున్నారు. నాలుగు రోజులుగా ఆ వ్యక్తి చరవాణి మూగబోవడంతో మహిళలు లబోదిబోమంటున్నారు. కొందరు వ్యక్తులు ఆగస్టు నెలల్లో స్థానికంగా కొంత మంది మహిళలను కలిశారు. రుణాలు ఇస్తామని, నెల నెలా చెల్లించాలని మాయమాటలు చెప్పారు. మహిళల నుంచి ఆధార్‌కార్డు, బ్యాంకు పాసు పుస్తకాలు, పాన్‌కార్డులు తీసుకున్నారు. రూ.50 వేలు రుణం తీసుకుంటే నెలకు రూ.1900, రూ.లక్ష తీసుకుంటే రూ.3,800ల ప్రకారం 30 నెలలు చెల్లించాలని నమ్మబలికారు. వందల మంది మహిళలు వారి పేర్లు నమోదు చేసుకున్నారు. లోన్ కావలసిన మహిళలు ఒక కంతు బీమా చెల్లించాలని పేర్కొన్నారు. ఎవరు తొలుత చెల్లిస్తే వారికి ముందు రుణం మంజూరవుతుందని చెప్పారు. పలువురు మహిళలు తమ ఇళ్లల్లో కూడా చెప్పకుండా పోటీ పడి వారి ఫోన్‌పే నంబరుకు సొమ్ము పంపారు. అక్టోబర్ 25వ తేదీ నుంచి మీ ఖాతాల్లో రుణం సొమ్ము జమవుతుందని నమ్మబలికారు. అయితే అక్టోబర్ 25 నుంచి వారి చరవాణులు పని చేయడంలేదు. ఐదు రోజులుగా వేచి చూసి తాము మోసపోయామంటూ ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. రూ.లక్షల్లో దోపిడీ జరిగి ఉంటుందని పలువురు మహిళలు అంటున్నారు. ఈ విషయంపై స్థానిక ఎస్‌ఐ రఘురాంను వివరణ కోరగా తమకు ఎవరూ మోస పోయామని ఫిర్యాదు చేయలేదన్నారు.

భద్రకాళీ నమోస్తుతే!

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటిలో వెలసిన భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో శుక్రవారం రాహుకాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన ఆలయంలోని వీరభద్రుడు, భద్రకాళీదేవి అమ్మవారికి అర్చనలు, అభిషేక పూజలు చేశారు. ఉదయం 10.30 గంటలకు భద్రకాళీదేవి ఆలయం ఎదుట అర్చకులు రాహుకాల పూజలు నిర్వహించారు. స్థానిక, కన్నడ మహిళలు అత్యధికంగా పాల్గొని పూజలు చేశారు. రాహుకాల పూజ విశిష్టతను తెలియచేసి అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకట రమణారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

అలంకారంలో అమ్మవారు

రాహుకాల పూజలు నిర్వహిస్తున్న మహిళలు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, వెబ్‌సైట్: www.shriramfinance.in.
బ్రాంచ్ కార్యాలయము : మదనపల్లి

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెస్ట్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్-13(2) క్రింద డిమాండ్ నోటీసు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పుసకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది.** బ్రాంచ్ కార్యాలయము: మదనపల్లి

ఈక్రింద పేర్కొన్న రుణగ్రహీత /సహరుణగ్రహీతలు / గ్యారంటీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) వారి వద్ద రుణ సౌకర్యము పొంది ఉన్నారు. రుణ సౌకర్యము పొందిన తర్వాత సదరు రుణగ్రహీతలు/ గ్యారంటీదారులు రుణము మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు.కావున సదరు అకౌంట్ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమ నిబంధనలు అనుసరించి నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినది. తదుపరి శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి గారు సెక్యూరిటీ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా చట్టం, 2002 నిబంధన క్రింద సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (సదరు యాక్ట్) మరియు దాని ద్వారా ఆపాదించబడిన అధికారాలను బట్టి రూలు 3తో చదువబడిన సెక్షన్ 13(2) ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాల (పేర్కొన్న నియమాలు) ను అనుసరించి ఋణగ్రహీత / గ్యారంటీదారులు /తనఖాదారులకు డిమాండ్ నోటీసును మరియు దానిపై అంగీకరింపబడిన వడ్డీ రేటుతో పాటు ఉత్పన్నమగు ఖర్చులు, ఇతర ఛార్జీలను నోటీసు అందుకున్న 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరి వున్నారు.

వారు చివరగా తెలిపిన అడ్రసుకు జారీ చేసిన సదరు నోటీసు వారికి చేరక రిటర్న్ అయినది. కావున ఇందుమూలముగా పబ్లిక్ నోటీసు ద్వారా వారికి సదరు విషయము తెలియజేయడమైనది. సదరు చట్టములో సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్(8) ద్వారా రుణగ్రహీతకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల అవకాశమును వారి దృష్టికి తీసుకురావడమైనది.

రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా

1) **ఎల్ శ్రీరాములురెడ్డి,** తండ్రి ఎల్ పెద్దగంగిరెడ్డి, నివాసం: డి.నెం.2-22-ఇ, అమినేని వీధి, మదనపల్లె, చిత్తూరుజిల్లా - 517325
2) **సి.మనోహర్‌రెడ్డి** తండ్రి సి.రామచంద్రారెడ్డి, డి.నెం.2-242-బి, కదిరి రోడ్డు, మదనపల్లి, చిత్తూరు జిల్లా- 517325

ఎన్‌పిఏ తేది: 31.01.2015 డిమాండ్ నోటీసు తేది: 19.09.2025
ఋణ మొత్తం రూ.15,00,000 (పదహైదు లక్షల రూపాయలు మాత్రమే)
అగ్రిమెంటు నెం: MNDPLTF1403170001
డిమాండ్ నోటీసు అమౌంట్: రూ. 55,79,337/- (యాభై ఐదు లక్షలడెబ్బై తొమ్మిది వేల మూడు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు

చిత్తూరు జిల్లా, మదనపల్లి సబ్‌జిల్లా, మదనపల్లి మండలం, మదనపల్లి టౌన్ మరియు మున్సిపాలిటీ, బండమీదకమ్మపల్లి గ్రామలెక్కదాఖలా అమినేని వీధి లేన్, సర్వేనెం.186/బి, డి.నెం.11-22-సి గల ఇల్లు హద్దులు: తూర్పు: ఎస్.ఆంజనేయులు ఇల్లు మరియు స్థలం పడమర : కొంకల రెడ్డెప్పరెడ్డి ఇల్లు మరియు స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఆవుల సీతారామరెడ్డి ఇల్లు.

ఈ హద్దుల మధ్య తూర్పునుండి పడమర: ఉత్తరం వైపు : 14 1/4అ. లేదా 4.348 1/2 మీ., దక్షిణం వైపు: 14 1/2అ. లేదా 4.42 మీ. ఉత్తరం నుండి దక్షిణం: ఇరువైపులా 34 1/2అ. లేదా 10.363మీ. వెరశి 55.10 చ.గ.ల స్థలం, మరియు ఇందున నిర్మించిన ఆర్.సి.సి బిల్డింగ్ యొక్క విస్తీర్ణం 374 చ.అ. అన్ని ఫిక్చర్లు మరియు అనుబంధ స్థలంలో సహా మరియు తూర్పువైపున్న గోడలో అర్ధభాగం హక్కుతో సహా.

ఈ పరిస్థితులలో రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు గ్యారంటీదారులకు తెలియజేయడమేనగా ఈ పత్రికా ప్రకటన వెలువడిన రోజు నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న ఋణ మొత్తము భవిష్యత్ వడ్డీతోపాటు మరియు ఇతర ఖర్చులను చెల్లించ వలెను. 60 రోజుల వ్యవధి దాటిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4)ను అనుసరించి రుణగ్రహీత, తనఖాదారుకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనపరచుకొనుటకు చర్యలు చేపట్టబడునని తెలియ జేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్13(13) ను అనుసరించి రుణగ్రహీతకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులపై మా సంస్థ ముందస్తు అనుమతి లేకుండా ఇతరులకు బదలాయించుట, అమ్మకము మరియు లీజుకు ఇవ్వడం ఇంకా ఏ ఇతర లావాదేవీలు చేయరాదని తెలియజేయడమైనది.

స్థలం: మదనపల్లి — సం/- అధీకృత అధికారి,
తేది: 31.10.2025 — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఫొటోగ్రఫీలో సృజనాత్మక దృక్పథం అవసరం

ఫొటోగ్రఫీపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దిల్లీకి చెందిన ప్రొఫెషనల్ ఫొటోగ్రఫీ మెంటార్ వీరంద్ర అధికారి

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : విద్యార్థులు ఫొటోగ్రఫీలో సృజనాత్మక దృక్పథాన్ని పెంపొందించుకోవాలని దిల్లీకి చెందిన ప్రొఫెషనల్ ఫొటోగ్రఫీ మెంటార్ వీరంద్రఅధికారి సూచించారు. శుక్రవారం మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయంలో ఫిల్మ్ మేకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రియేటివ్ ఫొటోగ్రఫీ అనే అంశంపై కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎంతో మంది విద్యార్థులకు ఫొటోగ్రఫీపై ఆసక్తి ఉన్నప్పటికీ సరైన అవగాహన లేకపోవడం రాణించలేకపోతున్నారన్నారు. మెలకువలు తెలుసుకుని, సాధన చేయడం ఎంతో అవసరం ఉంటుందన్నారు. ఫొటోగ్రఫీ ద్వారా తమ భావాలను, ఆలోచనలను చిత్రాల రూపంలో వ్యక్తీకరించగలరన్నారు. ఇది వారి వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుతుందన్నారు. చిత్రీకరించే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సూచనలిచ్చారు. స్మార్ట్ ఫోన్లు, ప్రొఫెషనల్ కెమెరాల ద్వారా తీసిన చిత్రాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి.రామనాథన్, సాక్ సమన్వయకర్త డాక్టర్ రెడ్డి హేమంత, ఫ్యాకల్టీ సమన్వయకర్త రియాజ్ ఆలీ, ఆర్ట్స్ అండ్ కల్చరల్ సమన్వయకర్త వై.ప్రదీప్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

అయాన్‌కు వైద్యం అందిస్తాం

● బాలుడి దీనస్థితిపై స్పందించిన మంత్రి లోకేశ్

బి.కొత్తకోట, న్యూస్‌టుడే : మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న బి.కొత్తకోటకు చెందిన తొమ్మిదేళ్ల బాలుడు అయాన్‌కు సత్వర వైద్యం అందించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న మంత్రి తన ఎక్స్ ఖాతాలో తన స్పందనను శుక్రవారం తెలిపారు. బి.కొత్తకోటకు చెందిన ఆటో డ్రైవరు షమీవుల్లా కుమారుడు అయాన్ ఇటీవల మిద్దెపై నుంచి పడి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ గాయాల ప్రభావం మూత్రపిండాలపై పడటంతో వాటి పనితీరు మందగించింది. శస్త్ర చికిత్స అత్యవసరంగా చేయాలని, లేదంటే ప్రాణాలకే ముప్పు కలుగుతుందని వైద్యులు స్పష్టం చేశారు. బాలుడి తండ్రి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో స్థానికంగా ఉన్న కొందరు దాతలు సాయం చేశారు. దీంతో కుటుంబ సభ్యులు బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో బాలుడిని చేర్పించారు. అయితే శస్త్ర చికిత్సకు అవసరమైన డబ్బులు లేకపోవడంతో బాలుడి తల్లిదండ్రులు దాతల సాయం కోసం ఎదురు చూస్తున్నారు. ఈ విషయంపై మానవతా దృక్పథంతో స్పందించిన మంత్రి అయాన్ వైద్యం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. బాలుడు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యవంతుడు కావాలని మంత్రి ఆకాంక్షించారు.

బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అయాన్

EENADU Classifieds

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

రవికిరణ్ ఎంటర్ ప్రైజెస్ పెన్నార్ మినరల్ వాటర్ బాటిల్స్ 1 లీటరు, Half లీటరు బాటిల్స్ జిల్లా వ్యాప్తంగా పంపిణి చేయుటకు డిస్ట్రిబ్యూటర్స్, డీలర్స్ కావలెను. సంప్ర: 94915 90112.

చిరంజీవ I.M.F. ప్రై||లి||లో లోన్స్, లైఫ్ ఇన్సూరెన్స్, జనరల్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్&చిట్‌ఫండ్ బిజినెస్ మార్కెటింగ్ చేయుటకు "బ్రాంచ్ మేనేజర్స్, సేల్స్ ఆఫీసర్స్, ఫ్రాంచైజ్"లు మండలాల వారిగా కావలెను. ✆ 72868 74417 & 78935 61565.

బెంగుళూరులోని ప్రముఖ ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు. జీతం: 21,000, అర్హత: ఇంటర్, డిగ్రీ, పీజీ, వివరాలకు: టీజీర్ ఇన్ఫో సొల్యూషన్స్, BTM లేఔట్ 1st స్టేజ్, బెంగుళూరు. Ph/ వాట్సాప్: 97392 11135, 95136 13535. ఇంటర్వ్యూకి ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్స్, పాన్‌కార్డ్, ఆధార్ 1 సెట్ జిరాక్స్ & 3 ఫోటోలతో రావాలి.

EDUCATION

కడప & ప్రొద్దుటూరులో గల కళాశాలలో మెడికల్, డిప్లొమా కోర్సులు DMLT, DOA, DOM, DECG, DRGA, DMST (ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్), DMIT-(CT / MRT టెక్నీషియన్), DMPHA (M) శానిటరి ఇన్‌స్పెక్టర్ అడ్మిషన్లు జరుగుచున్నవి. అర్హత: ఇంటర్ (ఏదీ గ్రూప్). Cell : 7416623777, 7416523777. అర్హత గల వారికి స్కాలర్‌షిప్ కలదు. చివరి తేదీ: 10-11-2025.

కడప ఆర్మీ ఇంగ్లీషు మీడియం స్కూల్ నందు ఫిజిక్స్, బయాలజీ ప్లేమరీ పిల్లలకు బోధించుటకు టీచర్లు & PET (మహిళ) కావలెను. సంప్ర|| 94933 71898, 83319 51098.

FACULTY/ TEACHERS

Wanted Teachers: Nursery, L.K.G. & Hindi Lady Teachers Nur to V Class. Cell: 7989909584, 8688394447. Ramanjaneyapuram, Kadapa.

REAL ESTATE

PROPERTY FOR SALE

Urgent Sale Brand New 4 Star FC Hotel 27 Cr Tourism Hotspot Alleppey Kerala. ✆ 7034608000, 8848252330.

JOBS

Wanted Accountant in our Madanapalli Branch. Qul: Any Degree with GST Tally Experience. Email: cjnhitechmotorsho@gmail.com Con: 88855 26899.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ|| 350/- మాత్రమే

Contact: KDP: 9989997626, 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

(c) eenadu

మదనపల్లె

•మదనపల్లె • పీలేరు • తంబళ్లపల్లె

ఉత్తమ ఉపాధ్యాయుడికి అభినందనలు

అవార్డు గ్రహీత నాదిర్షా వల్లిని అభినందిస్తున్న తహసీల్దారు తపస్విని, ఎంపీడీవో రమేశ్‌బాబు

నిమ్మనపల్లె : జాతీయ స్థాయిలో నిమ్మనపల్లె ఉర్దూ ఉపాధ్యాయులు అబ్దుల్ నాదిర్షావల్లికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించడం అభినందనీయమని తహసీల్దారు తపస్విని ఎంపీడీవో రమేశ్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఉర్దూ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునికి సన్మాన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబరు 26న దిల్లీలో అవార్డు, ప్రశంసా పత్రం తీసుకున్నారన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అపర్ణాదేవి, స్టేట్‌బ్యాంకు మేనేజరు కవిత, తెదేపా నాయకులు మల్లప్ప, ఫయాజ్‌ఖాన్ పాల్గొన్నారు.

అమలుకు నోచుకోని కేంద్ర మంత్రి గడ్కరీ ప్రకటన

కలికిరి, న్యూస్‌టుడే : 60 కిలోమీటర్ల పరిధిలో నివసించే ప్రజల నుంచి ఇప్పటికీ టోల్ ప్లాజాలలో ఛార్జీలు వసూలు చేస్తున్నారని మహారాష్ట్ర మాజీ ట్రాన్స్‌పోర్ట్ అసిస్టెంట్ కమిషనర్ **అఘామొహిద్దీన్** ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం కలికిరి మండలం గడిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏదైనా టోల్ ప్లాజా నుంచి 60 కిలోమీటర్ల పరిధిలో నివసించే వారు ఆధార్ వంటి సరైన చిరునామా రుజువుతో టోల్ ఛార్జీల నుంచి మినహాయింపు పొందుతారని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పార్లమెంటులో ప్రకటించారన్నారు. అది అమలు కావడంలేదన్నారు. కలికిరి పరిసర ప్రాంతాల్లోనే రెండు టోల్ ప్లాజాలు 15 కిలోమీటర్ల పరిధి లోపలే ఉన్నాయన్నారు. ఇక్కడి ప్రజల నుంచి వాటిల్లో ఛార్జీలు వసూలు చేస్తున్నారన్నారు. స్థానిక ప్రజలకు టోల్ మినహాయింపు వర్తింపజేయాలని డిమాండు చేశారు.

5న రామలింగేశ్వరస్వామి కల్యాణం

కలకడ, న్యూస్‌టుడే : మండలంలోని బాటవారిపల్లె పంచాయతీ పరిధిలోని శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో వెలిసిన శ్రీపార్వతి రామలింగేశ్వర స్వాముల కల్యాణం నవంబరు 5వ తేదీ రాత్రి 8 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త యల్లప్ప ఒక ప్రకటనలో తెలిపారు. కల్యాణ మహోత్సవానికి భక్తుల తరలి వచ్చి స్వామి కృపకు పాత్రులు కావాలని పేర్కొన్నారు. భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్న సంతర్పణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

విరూపాక్షేశ్వరాలయంలో లలితా హోమం

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే : కార్తిక మాసం సందర్భంగా పీటీఎం విరూపాక్షేశ్వరాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సేవకులు పట్టాభిరామయ్య ఆధ్వర్యంలో అమ్మ వారికి అభిషేకం, కుంకుమార్చన, సర్వమంగళ పూజలు నిర్వహించారు. వేదమంత్రాలతో అమ్మ వారికి లలితా హోమం నిర్వహించారు. భక్తులు అమ్మ వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

లలితా హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

మలుపులో గుంతలు.. ప్రమాదకరంగా రాకపోకలు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : మండల కేంద్రాల తోపాటు, గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే మార్గాలు ప్రమాదాలకు దారితీస్తున్నాయి. ఒకపక్క రహదారులపై గుంతలు. . మరోపక్క ముళ్లపొదలతో ప్రయాణికులను ప్రమాదాలబారిన పడేస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే మార్గాల్లోని మలుపు ప్రాంతాల్లో గుంతలే కాకుండా కల్వర్టులపై, రహదారుల ఇరువైపులా ముళ్లపొదలు ప్రమాదకరంగా మారాయి. మదనపల్లె నియోజకవర్గంలోని మూడు మండలాల్లోని రహదారుల నిర్వహణ లేకపోవడంతో పరిస్థితి అధ్వానంగా మారింది.

రహదారులకు ఇరువైపుల, కల్వర్టులపై పెరిగిన ముళ్లపొదలు

వేంపల్లె రహదారిలోని మలుపులో కనిపించని కల్వర్టు

మదనపల్లె మండలంలోని నిమ్మనపల్లె రహదారిలో రామాచర్లపల్లె వద్ద మలుపులో గుంతలు ఏర్పడ్డాయి. వర్షాల కారణంగా నీరు నిలబడి అధ్వానంగా మారగా రాత్రివేళ గుంతలు మలుపులో కనిపించక ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలబారిన పడుతున్నారు. గంగన్నగారిపల్లె వద్ద ఇరువైపులా చెట్లపొదలతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడంలేదు. మదనపల్లె నుంచి పోతబోలు పంచాయతీ కేంద్రానికి, నిమ్మనపల్లె మండలానికి వెళ్లే మార్గంలో మలుపులు ఎక్కువగా ఉన్నాయి. వేంపల్లె, తిప్పారెడ్డిగారిపల్లె, మేడిపల్లెకు వెళ్లే ఆర్‌అండ్‌బీ రహదారుల్లోని మలుపుల్లో బాహుదా నది కాలువపై కల్వర్టుల్లో ముళ్లపొదలతో కనిపించకపోవడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోంది. సీటీఎం గ్రామం సమీపంలోని కల్వర్టుల వద్ద ముళ్లపొదలతో వంక కనిపించడంలేదు. తిరుపతి మార్గంలోని గుడిసివారిపల్లె మలుపు వద్ద తెట్టువంక పిట్టగోడలు కూడా కనిపించని రీతిలో పిచ్చిమొక్కలు పెరిగాయి. సీటీఎం - కురబలకోట మండలంలోని అంగళ్లుకు వెళ్లే మార్గం పరిస్థితి కూడా ఇలానే ఉంది. రామసముద్రం మండల కేంద్రానికి వెళ్లే మార్గంలో అనేక మలుపులున్నాయి. కొత్తపల్లె, పెంచుపాడు, బొమ్మనచెరువు మండలంలోని మందబండ వద్ద రోడ్డుకు ఇరువైపులా నిర్వహణ లేక మొక్కలు, ముళ్లకంపలతోపాటు గుంతలకారణంగా ఎదురుగా వచ్చే వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. పాశంవారిపల్లె నుంచి మాలేపాడు మార్గంలో ప్రమాదకరంగా గుంతలున్నాయి.

నిమ్మనపల్లె రహదారిలోని మలుపులో ప్రమాదకరంగా ఉన్న గుంతలు

నిర్వహణ పనులు చేయిస్తాం

రహదారులు, భవనాల శాఖ పరిధిలోని మండల, గ్రామీణ ప్రాంతాల రహదార్లను, కల్వర్టుల ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి గుంతలను ప్రస్తుతం తాత్కాలికంగా పూడ్చి మరమ్మతులు చేయిస్తాం. శాశ్వత పనులకు చర్యలు తీసుకుంటాం. ముళ్లపొదలు లేకుండా నిర్వహణ పనులు చేయిస్తాం. **- బూరయ్య, ఏఈ, రహదార్లు, భవనాలశాఖ, మదనపల్లె**

నాణ్యమైన విద్యతో ఉత్తమ ఫలితాలు

ములకలచెరువు, న్యూస్‌టుడే : విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని తంబళ్లపల్లె కోర్టు న్యాయమూర్తి ఉమర్‌ఫరూక్ సూచించారు. శుక్రవారం తంబళ్లపల్లె గిరిజన గురుకుల పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, భోజన వసతి, బోధన సామర్థ్యంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలుంటే తమకు తెలపాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధించి ఫలితాల సాధనకు కృషి చేయాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట గురుకుల అధ్యాపక బృందం, కోర్టు సిబ్బంది ఉన్నారు.

ఆలయాభివృద్ధికి కృషి

ఆలయ నూతన కమిటీ ఛైర్మన్‌ను సన్మానిస్తున్న జనసేన పార్టీ రాయసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి, ఏఎంసీ ఛైర్మన్ జంగాలశివరాం తదితరులు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : శ్రీయోగభోగేశ్వరాలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సేవలందించేందుకు, ఆలయాభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరాం చినబాబు, జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్, మదనపల్లె ఇన్‌ఛార్జి రాందాస్‌చౌదరి, మదనపల్లె వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం అన్నారు. శుక్రవారం వేర్వేరుగా సన్మాన సభ నిర్వహించారు. కమ్మపల్లిలో జనసేన ఆధ్వర్యంలో మదనపల్లె శ్రీయోగభోగేశ్వర దేవాలయం (మహకయ్యల శివాలయం) నూతన కమిటీ చైర్మన్ కొప్పల వెంకటరమణ, సభ్యులు వరప్రసాద్, ప్రకాశ్‌నాయుడు, నరసింహులు, మల్లికార్జున, శివకుమార్‌లను సన్మానించారు. ఆదేవిధంగా శ్రీరాచినబాబును ఈ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని శాలువాతో సన్మానించారు. సమావేశం నిర్వహించారు. ఆలయాభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు, తెదేపా, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ సేవలు చిరస్మరణీయం

ఇందిరాగాంధీ విగ్రహం ఎదుట నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డిసాహెబ్ తదితరులు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రెడ్డిసాహెబ్ పేర్కొన్నారు. శుక్రవారం బెంగళూరు బస్టాండ్‌లో ఇందిరాగాంధీ వర్ధంతి నిర్వహించారు. బస్టాండ్ కూడలిలో ఇందిరా గాంధీ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత వ్యక్తిగా కొనియాడారు. దేశాభివృద్ధి కోసం ప్రణాళిక బద్ధంగా పనిచేశారని, పేదరిక నిర్మూలనకు ఎన్నో పథకాలు అమలులోకి తీసుకొచ్చిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మహిళా సీనియర్ నాయకురాలు మీనాకుమారి, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్‌కే బాషా, నిమ్మనపల్లె మండలాధ్యక్షుడు ముబారక్‌ఖాన్, నాయకులు సోమశేఖర్, శరత్‌కుమార్‌రెడ్డి, రవీంద్ర, ఈశ్వరమ్మ, మహమ్మద్‌ఆలీ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ రాజకీయాలకు తెదేపా అతీతం : ఎమ్మెల్యే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

రామసముద్రం, న్యూస్‌టుడే : తెదేపాలో గ్రూపు రాజకీయాలు చెల్లవని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా స్పష్టం చేశారు. కలిసికట్టుగా పని చేసి స్థానిక సంస్థలను కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. శుక్రవారం రామసముద్రం మండలంలో ఆయన పర్యటించారు. ఎరసానిపల్లె, రామసముద్రం, వడ్డెవారిపల్లెలోని బాధితులకు రూ.10 లక్షల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం రామసముద్రంలో ఏర్పాటు చేసిన తెదేపా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయని, గ్రూపు రాజకీయాలకు స్వస్తి పలకాలని శ్రేణులకు సూచించారు. గత వైకాపా పాలనలో అమ్మకం జరిగిన మద్యంతో ప్రజల ప్రాణాలు పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల కుటుంబాలు నకిలీ మద్యంతో రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల రక్తం పీల్చడం వైకాపా నైజమని దుయ్యబట్టారు. మదనపల్లె నియోజకవర్గంలో ప్రస్తుతం రూ.2.5 కోట్లతో సీసీ రోడ్లు మంజూరైనట్లు వివరించారు. అలాగే గ్రామీణ, ఆర్‌అండ్‌బీ రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు కానున్నట్లు తెలిపారు. పులుకుంటపల్లెలో ఇటీవల మృతి చెందిన తెదేపా నాయకుడు శ్రీనివాసులు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అనంతరం ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అజారుద్దీన్, ఎంపీడీవో లతీఫ్‌ఖాన్, తెదేపా మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్‌గౌడు, నాయకులు కృష్ణమరాజుయాదవ్, రూపేష్‌రెడ్డి, తిప్పన్న, సుధాకర్‌రెడ్డి, శివశంకర్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థిని

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు మదనపల్లె నారాయణ జూనియర్ కళాశాల ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని తన్మయ ఎంపికైనట్లు అన్నమయ్య జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు దిలీప్‌కుమార్, మురళీధర్ తెలిపారు. ఆ విద్యార్థిని ఇటీవల నాయుడుపేటలో జరిగిన రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో సత్తా చాటి రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించిందన్నారు. ఈ నెల 18న అనంతపురం ఆర్డీటీలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున పాల్గొంటోందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిని క్రీడాభారతి కార్యదర్శి నరేశ్‌బాబు, కోచ్ మహేంద్ర, అభిలాష్, ఉపాధ్యక్షుడు కమలేష్‌తో పాటు పలువురు అభినందించారు.

బాలికలను వేధిస్తే కఠిన చర్యలు

విద్యార్థులకు గుడ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పిస్తున్న సీఐ గోపాల్‌రెడ్డి

బి.కొత్తకోట, న్యూస్‌టుడే : బాలికలను వేధింపులకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని బి. కొత్తకోట సీఐ గోపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ఆదర్శ ప్రభుత్వ విద్యాలయంలో వివిధ అంశాలపై చిన్నారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ బాలికలు గుడ్, బ్యాడ్ టచ్ గురించి తెలుసుకోవాలని సూచించారు. బాలికలకు రక్షణ కల్పించే పోక్సో చట్టంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. రహదారి ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో రోడ్డు భద్రతా నియమాలు తెలుసుకుని వాహనాలు నడపాలన్నారు.

సాయం పట్టండయ్య బాబూ..!

పీలేరు ఆర్టీసీ బస్టాండులో శుక్రవారం 11.30 గంటలకు కలికిరి - తిరుపతి బస్సు కదలకుండా కొద్దిసేపు మొరాయించింది. ఏపీ03-5149 బస్సు గ్యారేజీ నుంచి వచ్చి బస్టాండులో నిలిచిన కొద్దిసేపటి తరువాత కలికిరికి వెళ్లేందుకు డ్రైవరు బటన్ నొక్కితే స్టార్ట్ కాలేదు. దీంతో కండక్టరు చేసేదిలేక బస్టాండులోని ప్రయాణికులను పిలిచి కొద్దిగా సాయం పట్టండి బాబు అని కోరారు. అందరూ కలిసి బస్సును వెనక్కు నెట్టిన తర్వాత అది స్టార్ట్ అయింది. ఈ బస్సు పీలేరుకు తొలిగా వచ్చి 14 ఏళ్లు అయింది. అందువలన ఇంజిన్ కొద్దిగా సమస్యలు ఉంటాయని సిబ్బంది అనడంతో అక్కడున్న ప్రయాణికులు.. ఇంత పాత బస్సు నడిపితే ఎలా అని పెదవి విరిచారు.

- న్యూస్‌టుడే, పీలేరు

దేశ ఐక్యతకు పటేల్ కృషి

భారతదేశ ఐక్యతకు కృషి చేసిన మహనీయుడు సర్దార్‌వల్లభ్‌భాయ్‌పటేల్ అని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం పటేల్ జయంతిని పురస్కరించుకుని ఏక్తాదివాస్ కార్యక్రమాన్ని మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ తొలి ఉపప్రధాని సర్దార్‌వల్లభ్‌భాయ్‌పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్నో సంస్థానాలను దేశంలో విలీనం చేసిన ఉక్కు మనిషి సర్దార్ అని కొనియాడారు. విద్యార్థులచే ర్యాలీలు నిర్వహించి.. ప్రతిజ్ఞ చేశారు. **- న్యూస్‌టుడే బృందం**

మదనపల్లె విద్య : పటేల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకులు

పీలేరు : జూనియర్ కళాశాల విద్యార్థుల ర్యాలీ

బి.కొత్తకోట : చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

జంగమ సత్రం నిర్మాణానికి స్థలం కేటాయించరూ..

కలికిరి, న్యూస్‌టుడే : శ్రీశైలంలో వీర శైవ జంగమ సత్రం నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఆ దేవస్థానం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ పోతుగుంట రమేశ్ నాయుడును రాష్ట్ర జంగమ సంక్షేమాభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ వాసునూరి చంద్రశేఖర్ కోరారు. శుక్రవారం శ్రీశైల దేవస్థానం ఛైర్మన్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వీరశైవ జంగములకు సంబంధించిన పలు సమస్యలు, అభివృద్ధి అంశాలను దేవస్థానం దృష్టికి తీసుకెళ్లారు.

కంప్యూటర్ పరిజ్ఞానంతో ఉద్యోగాలు

మదనపల్లె విద్య : విద్యార్థులు చిన్నప్పటి నుంచే కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని శ్రీగుడ్‌విల్ కంప్యూటర్స్ ఎండీ అజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు పారిశ్రామిక సందర్శన కార్యక్రమంలో భాగంగా ఆ కంప్యూటర్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినులకు కంప్యూటర్ నేర్చుకోవడం వల్ల ఎంతో మంది నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు. గురుకుల ప్రిన్సిపల్ మల్లీశ్వరి, ఉపాధ్యాయులు హరితకుమారి, స్వాతి, శారద, బేబి పాల్గొన్నారు.

హక్కుల సాధనకు పోరాటాలు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని తంబళ్లపల్లె సీపీఐ ప్రాంతీయ కార్యదర్శి మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం బి. కొత్తకోటలోని పెయింటర్లకాలనీలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ తెదేపా కూటమి ప్రభుత్వం పని గంటలను పెంచి కార్మికులకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. ఏఐటీయూసీ నాయకులు బషీర్‌ఖాన్, అష్ఫ్అలీ, నారాయణస్వామి, రామాంజులుతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

● బి.కొత్తకోటలోని దిగువ బస్టాండులో జరిగిన ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో జెండాను ఆవిష్కరించారు. సీపీఐ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి సలీంబాషా, నియోజకవర్గ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, మండల నాయకులు బాలకృష్ణ, ఎస్.గఫూర్‌లతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

పాఠశాల మరమ్మతులకు అంచనాలు సిద్ధం చేయండి

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే : మండలంలోని కొమ్మిరెడ్డిగారిపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల వర్షాలకు ఉరుస్తున్నందున మరమ్మతులకు అంచనాలు సిద్ధం చేయాలని ఎంపీడీవో రమేశ్‌బాబు ఇంజినీరింగ్ శాఖాధికారులకు ఆదేశాలిచ్చారు. శుక్రవారం ఎంపీడీవో కొమ్మిరెడ్డిగారిపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలను తనిఖీ చేస్తున్న తరుణంలో విద్యార్థులు తరగతి గదులు వర్షాలకు ఉరుస్తున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఎంపీడీవో పరిశీలించి సమగ్ర శిక్ష అభియాన్ ఏఈ నాగభూషణంను పిలిచి మరమ్మతులకు అంచనాలు తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయని శ్రీదేవి పాల్గొన్నారు.

పట్టపగలూ వెలుగులే!

రామసముద్రం మండలం తిరుమలరెడ్డిపల్లెలో వీధి దీపాలు పగటివేళ వెలుగుతున్నాయి. విద్యుత్తు వృథా జరుగుతోంది. దీపాల నిర్వహణ లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. దీపాలకు ఆన్‌అండ్‌ఆఫ్ స్విచ్చులు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయంపై గ్రామ కార్యదర్శి సాకమ్మను వివరణ కోరగా స్విచ్చుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. **- న్యూస్‌టుడే, రామసముద్రం**

సంపద తయారీ కేంద్రాల తనిఖీ

కలకడ, న్యూస్‌టుడే : మండలంలోని కలకడ, బాటవారిపల్లెలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను డీఎల్‌డీవో లక్ష్మీపతి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రాల్లో వర్మీకంపోస్టు తయారీ, తొట్లలో కూరగాయల, ఆకు కూరల మొక్కల పెంపకాన్ని పరిశీలించారు. ఈ విధానాన్ని అన్ని పంచాయతీలలో అమలు చేయాలని సూచించారు. బాటవారిపల్లెలో తాగునీటి ట్యాంకు వద్ద నీటిని పరీక్షించి, తాగడానికి అనుకూలంగా ఉన్నాయని పేర్కొన్నారు. పారిశుద్ధ్య పనులు పరిశీలించి ఇళ్ల వద్ద చెత్త సేకరించాలని సూచించారు. ఎంపీడీవో భానుప్రసాద్, కార్యదర్శులు శైలజ, నందిని, సర్పంచి నాగరత్న, సిబంది పాల్గొన్నారు.

కలకడలో చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎల్‌డీవో లక్ష్మీపతి

పారిశుద్ధ్యంపై దృష్టి సారించండి

కంభంవారిపల్లి : వర్షాలు కురిసిన నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని డీఎల్‌డీవో లక్ష్మీపతి సూచించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అభివృద్ధి కార్యక్రమాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. గ్రామాల్లో నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. మురుగు లేకుండా, దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సర్వేలు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్ బాబు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ట్రాక్టరు ఢీకొని వృద్ధుడికి గాయాలు

కంభంవారిపల్లి, న్యూస్‌టుడే : మండలంలోని సొరకాయలపేట పంచాయతీ మిన్నంరెడ్డిగారిపల్లె వద్ద శుక్రవారం ట్రాక్టరు ఢీకొని మిన్నంరెడ్డిగారిపల్లెకు చెందిన వృద్ధుడు పీరా సాహెబ్ గాయపడ్డాడు. పీలేరు నుంచి కంభంవారిపల్లెకు వస్తూ మార్గమధ్యంలో ట్రాక్టరు అదుపు తప్పి వృద్ధుడిని ఢీకొంది. గాయపడిన క్షతగాత్రుడిని 108 వాహనంలో పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేస్తున్నారు.

వసతిగృహ విద్యార్థి అదృశ్యం

తంబళ్లపల్లె, ములకలచెరువు, న్యూస్‌టుడే : తంబళ్లపల్లెలోని ఎస్టీ బాలుర గిరిజన గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువున్న విద్యార్థి జె.చరణ్ (14) శుక్రవారం తెల్లవారుజామున అదృశ్యమయ్యాడు. వివరాలు.. మదనపల్లె మండలం చీకలబైలుకు చెందిన శివ కుమారుడు చరణ్ ఎస్టీ గిరిజన గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. రోజులాగే శుక్రవారం కూడా చదువుకోవడానికి హాస్టల్ సిబ్బంది విద్యార్థులను నిద్రలేపారు. ఈ క్రమంలో చరణ్ మరుగుదొడ్డికి వెళ్లొస్తానని చెప్పి హాస్టల్ కంపౌండ్ దూకి పారిపోయాడు. సిబ్బంది తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. విద్యార్థి ఆచూకీ తెలియ రాకపోవడంతో తండ్రి శివ తంబళ్లపల్లె పోలీస్‌స్టేషన్‌లో అదృశ్యంపై ఫిర్యాదు చేశాడు.

క్రైం కార్నర్

వడ్డీ వ్యాపారి దురుసు ప్రవర్తన

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : ఓ వ్యక్తిపై వడ్డీ వ్యాపారి అతని అనుచరులు దాడి చేసి గాయపరిచిన ఘటన మదనపల్లె మండలంలో శుక్రవారం జరిగింది. మండలంలోని కొండామారిపల్లె పంచాయతీ ఇసుకనూతిపల్లెకు చెందిన శ్రీనివాసులు భార్య ప్రభావతి ఇదే ప్రాంతానికి చెందిన రవి వద్ద కొంత డబ్బు తీసుకుంది. అయితే సకాలంలో అప్పు తీర్చలేదని రవి ఆమెను అసభ్యకరంగా తిట్టాడు. దీంతో మనస్తాపానికి గురైన ఆమె గురువారం రాత్రి ఇంట్లో పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. ఆమెను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. తన భార్యను తిట్టిన రవిని శుక్రవారం ఉదయం శ్రీనివాసులు (45) నిలదీశాడు. దీంతో ఆగ్రహించిన అతను, అతని అనుచరులు దాడి చేసి కొట్టారు. ఈ దాడిలో శ్రీనివాసులు తలకు బలమైన గాయం కావడంతో కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉండటంతో తిరుపతికి రెఫర్ చేశారు. రూరల్ పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

స్థలం విషయమై గొడవ.. కేసు నమోదు

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే : ఇద్దరు వ్యక్తులు స్థలం విషయమై గొడవపడగా కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ. తిప్పేస్వామి తెలిపారు. నిమ్మనపల్లె మండలం కొండయ్యగారిపల్లె పంచాయతీ వెంకోజిగారిపల్లెకు చెందిన వెంకటరమణకు ఇదే గ్రామస్థుడు రెడ్డిశేఖర్ మధ్య చాలా కాలంగా స్థల వివాదం ఉంది. వివాద స్థలంలో వెంకటరమణ ఇటుకలు, రెడ్డిశేఖర్ మట్టి తోలారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య గొడవ జరగడంతో వెంకటరమణకు గాయాలయ్యాయి. వెంకటరమణ ఫిర్యాదు మేరకు రెడ్డిశేఖర్‌పై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్.ఐ. తెలిపారు.

ఆలయ హుండీ చోరీ

పెద్దమండ్యం, న్యూస్‌టుడే : పెద్దమండ్యం పంచాయతీ కురవపల్లెలోని మల్లారమ్మ ఆలయానికి చెందిన హుండీ చోరీకి గురైంది. ఇందులో భాగంగా గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రాత్రి హుండీని చోరీ చేసి, సమీపంలోని పొలాల్లో పడేశారు. ఈ విషయం తెలిసి గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందజేశారు.

హెడ్ కానిస్టేబుల్ దంపతులపై కత్తులతో దాడి

తీవ్రంగా గాయపడిన భువనేశ్వరి

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : హెడ్‌కానిస్టేబుల్ అతని భార్యపై ప్రత్యర్థులు కత్తితో దాడి చేసి గాయపరిచిన ఘటన నిమ్మనపల్లె మండలంలో శుక్రవారం రాత్రి జరిగింది. బాధితుల కథనం మేరకు.. మండలంలోని తవళం గ్రామానికి చెందిన శ్రీనివాసులు మదనపల్లె అగ్నిమాపక కేంద్రంలో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. అతని తండ్రి మూడేళ్ల కిందట, తల్లి ఆరు నెలల కిందట మృతి చెందారు. దీంతో గ్రామంలో తండ్రి పేరుతో ఉన్న పొలంలో బోరు వేసేందుకు శుక్రవారం రాత్రి వాహనం వచ్చేందుకు శ్రీనివాసులు, అతని భార్య దారి ఏర్పాటు చేస్తుండగా అదే గ్రామానికి చెందిన రెడ్డెప్ప, అతని కుమారుడు సతీశ్, కుటుంబ సభ్యులు అడ్డుకున్నారు. భూమి తమకు చెందుతుందని, అందులోకి వెళ్లకూడదని గొడవపెట్టుకున్నారు. ఈ గొడవలో రెడ్డెప్ప అతని కుటుంబ సభ్యులు కత్తితో దాడి చేసి హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు (38), భార్య భువనేశ్వరి (27)లను గాయపరిచారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన దంపతులను స్థానికులు 108 వాహనంలో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి అవుట్ పోస్టు సిబ్బంది సమాచారాన్ని నిమ్మనపల్లె పోలీసులకు తెలియజేశారు.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE : MADANAPALLE
O.E.P. No. 28/2016 IN O.S. No. 24/2014
Decree Holder : Nara Subramanyam
Judgement Debtor : D.Venkatramana Naidu
SALE NOTICE
పై తెలిపిన డిక్రీ హోల్డరు, డిక్రీ పైకము రాబట్టుటకు గాను క్రింద కనపరచిన షెడ్యూలు ఆస్తిపై OEP No. 28/2016 నందు వేలము [illegible] కోర్టు నందు 18-11-2025వ తారీఖున ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల లోపల [illegible] free from Encumbrances.
SCHEDULE
Annamayya District (previously Chittoor District), Madanapalle Sub-District, Madanapalle Mandal, Madanapalle Municipal Area, Ponnutipalem Village I-Ward, Nakkaladinne, S.No. 12 Dry Paiki Plot No. 30 & Total Vacant site in Plot No. 31. Bounded on: East : 30 feet road, West : Plot No. 12 & 13 part, North : Plot No. 32 land, South : Part in Plot No. 30 belongs to Narasimhulu Naik and Bimla Naik, within these boundaries.
East to West : Both sides 60 feet or 18.30 Mts.
North to South : Both sides 24½ feet or 7.396 Mts.
Total Ext. 1455 Sq. Feet Vacant site Paiki 1/2 share.
Field Asst. Value : Rs. 3,90,000/-
DHR Value : Rs. 4,00,000/-
(By order of the Court)
A.Phani, B.Sc., B.L., Advocate, Madanapalle, Annamayya District.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80080 01768
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

రాయచోటి

• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

రైతుబజార్‌ను పరిశీలిస్తున్న మార్కెట్ కమిటీ ఛైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్‌రెడ్డి, అధికారులు

రైతుబజార్ అభివృద్ధికి కృషి

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటిలో నిర్మించిన రైతు బజార్‌ను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని మార్కెట్ కమిటీ ఛైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన పట్టణంలోని రైతు బజార్‌లో ఖాళీగా ఉన్న వ్యాపార గదులను పరిశీలించారు. చిరు వ్యాపారులు రైతు బజార్‌లో వ్యాపారాలు చేసుకొనేందుకు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి త్యాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

చిట్వేలి(పుల్లంపేట), న్యూస్‌టుడే: సీఎం సహాయనిధి పేదలకు వరం అని ప్రభుత్వ విప్ అరవశ్రీధర్ అన్నారు. శుక్రవారం ఆయన చిట్వేలి మండల పరిధిలోని మైలపల్లె, గొల్లపల్లి గ్రామాల్లోని పలువురికి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద ప్రజలకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకురాలు వరలక్ష్మి, నాయకులు పాల్గొన్నారు.

బాధితుడికి చెక్కును అందిస్తున్న ప్రభుత్వ విప్

ప్రతిభ చూపి... ప్రత్యేకంగా నిలిచి

రాయచోటి గ్రామీణ,న్యూస్‌టుడే: రాయచోటి పట్టణంలోని శ్రీ విద్యా భారతీ హైస్కూల్‌లో 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు 'మీకు ఇష్టమైన పండుగ' అనే అంశంపై శుక్రవారం ప్రతిభా పాటవ పోటీలు (చిత్రలేఖనం) నిర్వహించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ పోటీలో పదోతరగతికి చెందిన విద్యార్థులు సంగీత, ఫహద్, సాధిక్ విజేతలుగా నిలిచారు. వారిని ఆ పాఠశాల కరస్పాండెంట్ వెంకటరామిరెడ్డి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ శేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోటీలో పాల్గొన్న విద్యార్థులు

ప్రశంసా పత్రాలు అందజేస్తున్న పాఠశాల కరస్పాండెంట్ వెంకటరామిరెడ్డి

ఈల వేశారని ఇరువర్గాల ఘర్షణ

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట మండలం పులపుత్తూరు గ్రామంలో ఇరువర్గాలు ఘర్షణ పడినట్లు మన్నూరు పోలీసులు శుక్రవారం తెలిపారు. పోలీసుల అందించిన వివరాలు మేరకు... స్థానిక గ్రామంలో నివాసం ఉంటున్న ఓ మహిళను చూసి అదే గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి ఈల వేశారు. దీంతో ఎందుకు ఈల వేశావని ఆ మహిళ కుటుంబ సభ్యులు ప్రశ్నించారు. తాను కుక్కను చూసి ఈల వేశానని బదులు చెప్పడంతో ఇరువర్గాలు మధ్య ఘర్షణ నెలకొంది. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

ధరలు మండి... కూర లేని తిండి

కిలో బీన్స్ రూ.120

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో భారీగా కురిసిన వర్షాలకు చాలా చోట్ల వరదలు సంభవించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ వర్షాలు వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం పడింది. చాలా వరకు కూరగాయలు, ఆకు కూరలు తడిచిపోయి పూర్తిగా పాడవుతున్నాయి. దీంతో జిల్లా వ్యాప్తంగా ఉద్యానపంటలు, కూరగాయాలు సాగు చేస్తున్న రైతులు నష్టపోయారు. రైల్వేకోడూరు, రాయచోటి, కడప, మైదుకూరు, మదనపల్లి, తదితర ప్రాంతాల నుంచి రాజంపేట మార్కెట్‌కు కూరగాయాలు వస్తూ ఉంటాయి.

● రాజంపేట పట్టణంలో రైతు బజారు లేకపోవడంతో రైతులు పండించిన కూరగాయలు మార్కెట్‌లో విక్రయించాల్సి వస్తోంది. స్థానికంగా పండించే కూరగాయలు కంటే ఎక్కువ శాతం ఇతర ప్రాంతాలు నుంచి రావాల్సి ఉండడంతో వర్షాకాలంలో ధరలు భారీగా పెరిగాయి.

● **డిమాండ్ పెరిగింది.. సరఫరా తగ్గింది:** రాజంపేట మార్కెట్‌లో గత నాలుగు రోజులుగా కూరగాయల ధరలు భారీగా పెరిగాయి. కూరగాయలు కోలార్,(బెంగళూరు) మదనపల్లి, కర్నూల్, ముద్దనూరు నుంచి రాజంపేట మార్కెట్‌కు వస్తాయి.

రాజంపేటలోని కూరగాయల మార్కెట్

మార్కెట్‌లో వారం రోజుల కిందట కిలో చిక్కుడు రూ.30, బీన్స్ రూ.40, కాకర రూ.40, క్యారెట్ రూ.40, బంగాళదుంప రూ.20లకు అమ్మేవారు. ఇతర ప్రాంతాల్లో కూడా పంట చేతికి రాకపోవడం, కూరగాయలు, ఆకు కూరల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. దీంతో సామాన్య మధ్యతరగతి ప్రజలు కూరగాయలు కొనుగోలు చేయాలంటే అదనపు భారం పడుతోందని చెబుతున్నారు. వాటి వివరాలు ఇలా ఉన్నాయి...

కూరగాయలు మార్కెట్లో నిన్నటి ధరలు (కిలో)	
వంకాయ	80
బెండ	80
పచ్చిమిర్చి	60
బీర	100
క్యారెట్	100
దోస	50
కాకర	90
చిక్కుడు	100
బీన్స్	120
బంగాళదుంప	90

హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీక ఉరుసు

నందలూరు,న్యూస్‌టుడే: హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకలు ఉరుసు మహోత్సవాలు అని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని నందలూరు గ్రామంలో నిర్వహించిన ఉరుసు మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీ మైనార్టీ నాయకుడు అజం బాష ఆధ్వర్యంలో ఆయనకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, మజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎద్దుల విజయ సాగర్, తెదేపా మండల అధ్యక్షుడు జంగం శెట్టి సుబ్బయ్య, నాయకులు పాల్గొన్నారు.

ప్రార్థనలో పాల్గొన్న జగన్‌మోహన్ రాజు

రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులపై సమీక్ష

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వ కేటాయించిన రూ.20 కోట్ల నిధులతో జరిగే అభివృద్ధి పనులపై స్థానిక ప్రజలు, ప్రయాణికులతో రైల్వే ఉన్నతాధికారులు సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు, ప్రయాణికుల నుంచి వివరాలు సేకరించారు. కార్యక్రమంలో రైల్వే ఉన్నతాధికారులు సీనియర్ డీసీఎన్ సుదర్శన్‌రెడ్డి, ఏడీఈఈ శ్రీనివాసులు పాల్గొన్నారు.

అవినీతి రహితంగా ఉపాధి పనులు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహించే పనులు అవినీతి రహితంగా, పారదర్శకంగా ఉండాలని జిల్లా డ్వామా పీడీ వెంకటరత్నం సూచించారు. కోడూరు మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం ఆయన కోడూరు, ఓబులవారిపల్లె, చిట్వేలి మండలాల అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. జాబ్ కార్డులున్న వారికి వంద శాతం ఈకేవైసీ చేయించాలన్నారు. **రాజంపేట గ్రామీణ:** ఉపాధి హామీ పథకంలో జరిగే పనులు అవినీతి రహితంగా జరగాలని జిల్లా ఉపాధి హామీ పీడీ వెంకటరత్నం తెలిపారు. రాజంపేట పట్టణం ఎంపీడీవో కార్యాలయంలో రాజంపేట, నందలూరు, పుల్లంపేట, పెనగలూరు మండలాల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.

మాట్లాడుతున్న డ్వామా పీడీ వెంకటరత్నం

పోలీసు విధులపై విద్యార్థులకు అవగాహన అవసరం

రాయచోటి, న్యూస్‌టుడే: పోలీసు విధులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ ధీరజ్ తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు, పోలీసుల పిల్లలు, పోలీసులకు శుక్రవారం ఆయన బహుమతులు అందజేశారు. విద్యార్థులు చదువులో రాణించాలన్నారు. పోలీసు సిబ్బంది వారి వృత్తిలో మరింత నైపుణ్యం పెంచుకొని అంకిత భావం చూపుతూ ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ(పరిపాలన) ఎం.వెంకటాద్రి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బహుమతులు అందుకొన్న విద్యార్థులతో ఎస్పీ ధీరజ్, అదనపు ఎస్పీ(పరిపాలన) ఎం.వెంకటాద్రి

మీ డబ్బు.. మీ హక్కు

రాయచోటి, న్యూస్‌టుడే: మీ డబ్బు.. మీ హక్కు కార్యక్రమం ద్వారా క్లైమ్ చేయని నగదుపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో లీడ్ బ్యాంకు వారు రూపొందించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎల్‌డీఎం ఆంజనేయులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

గోడ పత్రికలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

క్రమశిక్షణే భవితకు పునాది

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామ్‌నాథ్ హెగ్డే సూచించారు. పట్టణంలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో శుక్రవారం కొత్తగా చేరిన విద్యార్థులకు స్వాగత వేడుకలను నిర్వహించారు. ప్రిన్సిపల్ ముత్యాల పెంచలయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఏఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రులు, అధ్యాపకులు కీలకపాత్ర పోషించాలన్నారు. ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా యువత కృషి చేయాలని తెలిపారు. సీఐ హేమసుందర్‌రావు, కళాశాల డైరెక్టర్లు చంగల్రాజు, శ్రీనివాసులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అలరించిన విద్యార్థినుల నృత్య ప్రదర్శన

మాదక ద్రవ్యాల నివారణకు పోరాడుదాం

సుండుపల్లి, న్యూస్‌టుడే: మత్తు పదార్థాల వినియోగంతో ఎంతో మంది జీవితాలు నాశనం అవుతున్నాయని, అందుకే వాటికి దూరంగా ఉండాలని సుండుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం ర్యాలీ చేశారు. ఈ క్రమంలో ఉన్నత పాఠశాల నుంచి సుండుపల్లె- రాయచోటి ప్రధాన రహదారి వరకు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి మత్తు పదార్థ వినియోగంతో జరిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

శిక్షణ పొంది విపత్తును ఎదుర్కొందాం

రాయచోటి, న్యూస్‌టుడే: విపత్తులను ఎదుర్కొని నాయకులుగా ఎదిగేందుకు స్కౌట్ మాస్టర్లు, గైడ్ క్యాప్టెన్లకు శిక్షణ ఎంతో అవసరం అని డీఈవో సుబ్రహ్మణ్యం తెలిపారు. డైట్ కేంద్రంలో ఏడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించి ప్రపంచ స్థాయి పౌరులుగా ఎదగాలన్నారు. స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు స్కౌట్ విద్యార్థులు ముందుకు రావాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అవసరమైన రహదారులు, ఇతర సమస్యల పరిష్కారంపై శిక్షణలో అవగాహన కల్పించారన్నారు. శిక్షణ ద్వారా తెలుసుకున్న విషయాలను విధి నిర్వహణలో అమలు చేయాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసరాజు, కౌన్సిలర్ పి. మదన్‌మోహన్‌రెడ్డి, స్కౌట్ జిల్లా కార్యదర్శి ఎం. నరసింహారెడ్డి, అసిస్టెంట్ లీడర్ ట్రైనర్ రమణయ్య, హిమాలయన్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో సుబ్రహ్మణ్యం

జాతీయ రహదారికి తాత్కాలిక మరమ్మతులు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: వర్షాల కారణంగా దెబ్బతిన్న కడప - చెన్నై జాతీయ రహదారిపై తాత్కాలికంగా గుంతలు పూడ్చే పనులు శుక్రవారం చేపట్టారు. జాతీయ రహదారుల నిర్వహణ అధికారుల ఆధ్వర్యంలో ఈ పనులు జరుగుతున్నాయి. మండల పరిధిలోని ఉప్పరపల్లె వద్ద శుక్రవారం ప్రొక్లెయిన్‌తో గుంతలను పూడ్చారు. ఇవి తాత్కాలిక పనులని, వర్షాలు తగ్గాక శాశ్వత పరిష్కార చర్యలు చేపడతామని ఎన్‌హెచ్ డీఈ వెంకటేశ్వర్లు వివరించారు.

ఉప్పరపల్లె వద్ద జాతీయ రహదారిపై మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

గుంతలు కొలతలు తీస్తూ వినూత్న నిరసన

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: ఎంతో ప్రాధాన్యమైన కడప - చెన్నై జాతీయ రహదారి అధ్వానంగా మారినా ప్రస్తుత కూటమి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆరోపించారు. మండల పరిధిలోని ఉప్పరపల్లె నుంచి మాధవరం పోడు జ్యోతి కాలనీ వరకు ఉన్న గుంతలను శుక్రవారం కొలతలువేస్తూ నిరసన వ్యక్తం చేశారు. తిరుమల దైవదర్శనానికి, తిరుపతిలోని ఆసుపత్రులకు ప్రతిరోజు అనేకమంది ఈ రోడ్డు వెంట ప్రయాణిస్తుంటారని, ఇప్పుడు ఏర్పడిన గుంతలు వాహనదారులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలతో కలిసి జాతీయ రహదారిపై ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యకర్తలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కార్మిక ఉద్యమాలకు దిక్సూచి ఏఐటీయూసీ

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) కార్మికులు, కర్షకులు, బలహీన వర్గాల కోసం అలుపెరుగని పోరాటం చేస్తోందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాదరాజు గంగాధర్ అన్నారు. వారి ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాయచోటి గ్రామీణ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమాన్ని విస్మరించి, కార్పొరేట్ సంస్థలకు పెద్దపీట వేస్తున్నాయని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ అన్నారు. ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని స్థానిక పురపాలక కార్యాలయ ఆవరణలో ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. రాజంపేట గ్రామీణ: త్యాగాలతో కార్మికులు సాధించుకున్న హక్కులు, చట్టాలను కాపాడుకుందామని సీపీఐ జిల్లా కార్యదర్శి పి. మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా రాజంపేట పట్టణం ఎన్టీఆర్ సర్కిల్ సమీపంలోని ఏఐటీయూసీ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు.

రైల్వేకోడూరు: పాల్గొన్న ఏఐటీయూసీ నాయకులు

ఇందిరా గాంధీకి నివాళి

వీరబల్లి, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చేసిన సేవలు ఎనలేనివని కాంగ్రెస్ పార్టీ కిసాన్ జిల్లా అధ్యక్షుడు డి. సురేంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ జిల్లా జట్టు ఎంపిక

రాయచోటి, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాయచోటిలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా జట్టు ఎంపిక పోటీలు ఆసక్తిగా సాగాయి. మాసాపేటలోని జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన బేస్‌బాల్, సాఫ్ట్‌బాల్ అండర్-14, అండర్-17 పోటీలలో బాల, బాలికల జట్లు తలపడ్డాయి. అండర్-14 సాఫ్ట్‌బాల్ జట్టుకు 16 మంది బాలురు, 16 మంది బాలికలు ఎంపికయ్యారు. అండర్-17 విభాగంలో బాలుర జట్టుకు 16 మంది, బాలిక జట్టుకు 16 మంది చొప్పున ఎంపిక చేశారు. బేస్‌బాల్ అండర్-14 విభాగంలో బాలిక జట్టుకు 16 మంది, బాలుర జట్టుకు 16 మంది ఎంపికయ్యారు. అండర్-17 విభాగంలో బాలుర జట్టుకు 16, బాలికల జట్టుకు 16 మంది ఎంపికయ్యారని ఎస్జీఎఫ్ జిల్లా సెక్రటరీ శ్రీకాంత్‌రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరాంజనేయులు తెలిపారు. ఎంపికైన జట్టు సభ్యులు రైల్వేకోడూరు, పులివెందుల, నంద్యాల, చిత్తూరు, పశ్చిమగోదావరి జిల్లాలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు హాజరవుతారని వివరించారు. కార్యక్రమంలో ఏపీ పీఈటీల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, వ్యాయామ ఉపాధ్యాయులు జగదీశ్వరయ్య, మనోహర్‌రెడ్డి, లలితమ్మ, సుబ్రహ్మణ్యం, వేణుమాధవ్‌రాజు, రవీంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

అన్నమయ్య జలాశయం పునర్నిర్మించాలని డిమాండ్

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గంలోని పుల్లంపేట, రాజంపేట మండలాల ప్రజలకు సాగు, తాగు నీరందించే అన్నమయ్య జలాశయం తెగిపోయి నేటికి నాలుగేళ్లు పూర్తి చేసుకుందని మాజీ రాజ్య సభ సభ్యుడు తులసిరెడ్డి అన్నారు. పట్టణంలోని రోడ్లు భవనాల శాఖ కార్యాలయంలో శుక్రవారం ఆయన సమావేశం నిర్వహించారు. నాటి నుంచి జలాశయాన్ని పునర్నిర్మించడంలో వైకాపా, తెదేపా పార్టీల నిర్లక్ష్యం వహించిందన్నారు. కడప నుంచి రాజంపేట మీదుగా చెన్నై వెళ్లే జాతీయ రహదారి గుంతలు ఏర్పడి దారుణంగా ఉందన్నారు. దీంతో ఎంతో లాది మంది సామాన్య ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

నాడు వెలవెల... నేడు జలకళ

చిన్నమండెం, న్యూస్‌టుడే: నాలుగేళ్లుగా చుక్క నీరు లేకుండా ఎండిపోయిన చెరువులు కొన్ని రోజుల క్రితం కురిసిన వర్షాలతో వాగులు వంకలు పొంగి చెరువులన్నీ జలకళను సంతరించుకున్నాయి. వర్షాధార ప్రాంతమైన చిన్నమండెంలో ప్రధానమైన నదుల్లో మాండవ్యనది ఒకటి. ఇటీవల కురిసిన వర్షాలకు ఆ నది ప్రవహిస్తోంది. దీంతో సమీప గ్రామాల రైతుల చెరువులకు నది నుంచి నీరు మళ్లించడంతో అవి నిండి నిండుకుండలా మారి అలుగులు పారుతున్నాయి. దీంతో భూగర్భ జలాలు కళకళలాడుతున్నాయి. దీంతో పాటు రబీ సీజన్ ప్రారంభం అయిన నేపథ్యంలో రైతులంతా వరి సాగుకు సమాయత్తం అవుతున్నారు. ఈ నది పరివాహక ప్రాంతాల్లో దాదాపు 400 ఎకరాలకు పైగా సాగు చేసే అవకాశాలున్నాయి.

కాలువల ద్వారా చెరువులకు నీరు

నిండు కుండలా ఉన్న బ్రాహ్మణకుంట

మాండవ్యనది గుర్రంకొండ మండలం తుమ్మల గొంది అటవీ ప్రాంతంలో పుట్టి కేశాపురం గ్రామం దేవళంపేట సమీపంలో మండలంలోకి ప్రవేశిస్తుంది. ఈ నది చిన్నమండెం, మల్లూరు, వండాడి, రాయచోటి, వీరబల్లి మండలాల్లో ప్రవహిస్తుంది. చిన్నమండెం మండలంలో రెండు దశాబ్దాల కిందట నది నుంచి చెరువులకు నీరు వెళ్లేందుకు కట్టుకాలువలు నిర్మించారు. ఈ కాలువలే నేడు చెరువులను నింపాయి. కేశాపురం చెరువు, చింతలకుంట, పాలనాయుడు చెరువులకు రైతులు నదిలో నీరు మళ్లించడంతో నిండిపోయాయి. బ్రాహ్మణకుంట కాలువ అధ్వానంగా ఉండటంతో చిన్నమండెంకు చెందిన తెదేపా నాయకుడు అక్రంఖాన్ రూ.35 వేలు వెచ్చించి బాగు చేయించారు. దీంతో బ్రాహ్మణకుంట నిండి అలుగు రావడంతో కింద ఉన్న కానాచెరువు నిండిపోయింది. కత్తిపల్లె రైతులు జల్లావాండ్లపల్లె దగ్గర పాలికొండ కుంటకు నీరు మళ్లించడంతో నిండింది. గుండ్లసుకుంటకు నదిలో కట్టుకట్టించి కాలువను రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోదరుడు మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి కాలువను బాగు చేయించారు. దీంతో నది నీటితో కుంట అలుగు పారుతోంది.


కేశాపురం చెరువుకు కాలువ ద్వారా వెళ్తున్న నీరు

వరిసాగుకు సమాయత్తం

మాండవ్య నదితో నిండిన చెరువుల కింద వరి సాగు చేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. నాలుగేళ్ల నుంచి చెరువులు నిండకపోవడంతో పంటలు పండించలేకపోయారు. ఈ సారి చెరువులు నిండటంతో రైతులు సాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. అయితే రబీలో స్వల్పకాలిక వంగడాలనే సాగు చేయాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. బ్రాహ్మణకుంట, కానాచెరువుతో పరిధిలోని భూగర్భజలాలు పెరిగాయని రైతులు చెబుతున్నారు.

ఘనంగా సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి

భారత మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం పలువురు అధికారులు, నాయకులు పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశంలోని అనేక చిన్నచిన్న సంస్థానాలను ఏకం చేసి భారత సార్వభౌమత్వానికి ఆయన ఎనలేని కృషి చేశారని అనంతరాజుపేట ఉద్యాన కళాశాల ఇన్‌ఛార్జి అసోసియేట్ డీన్ డాక్టర్ శివప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏక్తా దివస్ ర్యాలీ నిర్వహించారు. రాజంపేట మన్నూరులోని జనసేన కార్యాలయంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి జనసేన రాజంపేట పార్లమెంట్ బాధ్యుడు యల్లటూరు శ్రీనివాసరాజు పూల మాల వేసి నివాళులర్పించారు. - న్యూస్‌టుడే, కోడూరు, రాజంపేట

రాజంపేట: ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, సిబ్బంది

కోడూరు: సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న భాజపా నాయకులు


రాజంపేట: నివాళులర్పిస్తున్న యల్లటూరు శ్రీనివాసరాజు, నాయకులు

ఉత్తమ సేవలందిస్తే గుర్తింపు

పుల్లంపేట, న్యూస్‌టుడే: సహాయ సాంఘిక సంక్షేమ శాఖాధికారిగా పదవీ విరమణ చేస్తున్న సానా శ్రీనివాసమూర్తి సేవలు అభినందనీయమని అన్నమయ్య జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి దామోదర్‌రెడ్డి అన్నారు. పుల్లంపేట సాంఘిక సంక్షేమ సమీకృత బాలుర వసతి గృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడారు. **ఓబులవారిపల్లె:** మండలంలోని చిన్నఓరంపాడు జూనియర్ కళాశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పదవీ విరమణ సన్మాన సభను శుక్రవారం ప్రిన్సిపల్ డి.హరిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ... వ్యాయామ ఉపాధ్యాయులుగా సుమారు 40 ఏళ్ల పాటు చేసిన సేవలు అభినందనీయమని శారదను ఏ విద్యార్థి మరిచిపోలేరన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

వరద గండ్లు

దెబ్బతిన్న సాగు, మురుగునీటి కాలువలు

న్యూస్‌టుడే, బాపట్ల

కొమ్మమూరు కాలువకు పడిన గండి

మొంథా తుపాను విధ్వంసానికి జలవనరులు ప్రభావితమయ్యాయి. కృష్ణా పశ్చిమ డెల్టాలో పంటలకు జీవనాధారమైన కొమ్మమూరు కాలువ తీవ్రంగా దెబ్బతింది. వాగులు, మురుగు కాలువల కట్టలు కొట్టుకుపోయి వందల సంఖ్యలో గండ్లు పడ్డాయి. అత్యవసర మరమ్మతులకు రూ.18 కోట్ల వరకు నిధులు కావాల్సి ఉంది. జరిగిన నష్టంపై ప్రాథమిక అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తున్నారు.

- 2023 డిసెంబరు 5న మిగ్‌జాం తుపాను ప్రభావానికి వరద పోటెత్తి కొమ్మమూరు కాలువకు 84కు పైగా గండ్లు పడ్డాయి. ఇసుక బస్తాలు వేసి తాత్కాలికంగా వాటిని పూడ్చారు. మొంథా తుపాను వల్ల భారీవర్షాలు కురిసి పర్చూరు, మొండి, నల్లమడ, ఆలేరు, నక్కల వాగు, రొంపేరు కాలువలు పొంగి కొమ్మమూరు కాలువపై వరద పడింది. నీటి ఉద్ధృతికి కాలువ కట్టలు తెగి పదుల సంఖ్యలో గండ్లు పడ్డాయి. వీటిని పూడ్చి మరమ్మతులు చేయటానికి రూ.7 కోట్లు కావాలని అంచనా వేశారు. పనులు అత్యవసరంగా చేపట్టాల్సి ఉంది. గండ్లు పూడ్చితేనే కాలువకు సాగునీరు విడుదల అవుతుంది.

భూసేకరణ త్వరగా పూర్తి చేస్తేనే..

వాగు విస్తరణ పనులకు గుంటూరు, బాపట్ల జిల్లాల్లో 436.47 ఎకరాలు అవసరం. ఇందులో ప్రభుత్వ భూమి 113.58 ఎకరాలు కాగా పట్టా భూమి 322.89 ఎకరాలు. భూసేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేసి వచ్చే ఏడాది మార్చి నుంచి పనులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. మొంథా తుపాను వరదకు పండిన గండ్లను అత్యవసరంగా పూడ్చాల్సి ఉంది. కట్టను పటిష్ఠం చేయాలి. పర్చూరు వాగు, మొండి, ఆలేరు, నక్కల, సాకి వాగులు, రొంపేరు కాలువల కట్టలు వరద నీటి ప్రవాహానికి కోతకు గురై గండ్లు పడ్డాయి. వీటిని తక్షణమే పూడ్చి వరదలను తట్టుకునేలా కట్టలను పటిష్ఠం చేయాల్సి ఉంది.

మంత్రివర్గం ఆమోదించినా..

- నల్లమడ వాగు గరిష్ఠ వరద ప్రవాహం 30 వేల కూసెక్కులు కాగా గత పన్నెండేళ్లలో ఇప్పటి వరకు మూడు సార్లు అంతకుమించి వరద ప్రవహించింది. వేల ఎకరాల్లో పంటలను ముంచింది. వాగు ఆధునికీకరణ పనులు పూర్తి చేస్తే వరద ప్రవాహ సామర్థ్యం 48 వేల క్యూసెక్కులకు పెరుగుతుంది. ప్రస్తుతం పనులు పూర్తి చేయటానికి రూ.460 కోట్లు అవసరం అవుతాయని అంచనా. పనులు చేపట్టడానికి గత జూన్‌లో రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది.

నల్లమడ వాగు ఆధునికీకరణ తప్పనిసరి

- నల్లమడ వాగులో 2013 అక్టోబరులో గరిష్ఠ వరద ప్రవాహం: 42,150 క్యూసెక్కులు
- 2016 సెప్టెంబరులో గరిష్ఠ వరద ప్రవాహం: 43 వేల క్యూసెక్కులు
- 2025 అక్టోబరులో గరిష్ఠ వరద ప్రవాహం: 42,500 క్యూసెక్కులు

నెర్రెలిచ్చి కుంగిన నల్లమడ వాగు కట్ట

వేగంగా ధాన్యం కొనుగోలు

బాపట్ల, న్యూస్‌టుడే: రైతులకు మేలు చేసేలా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగంగా నిర్వహిస్తామని జీసీఎంఎస్ ఛైర్మన్ వడ్లమాని హరిబాబు అన్నారు. శుక్రవారం ఖరీఫ్ ధాన్యం కొనుగోలుపై కలెక్టరేట్లో సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు పారదర్శకంగా చేపడతామన్నారు. ధాన్యం సేకరణకు తగినన్ని గోనె సంచులు సిద్ధం చేయాలన్నారు. సాగుదారులు ధాన్యం నమూనాలు ఆర్ఎస్‌కే వద్దకు తీసుకువస్తే తేమ శాతం నిర్ధారించి కొనుగోలు చేస్తారన్నారు. ఆర్డీవో గ్లోరియా, డీఎస్‌వో జబీర్‌బాషా, జీసీఎంఎస్ జిల్లా మేనేజర్ హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పంటలు ముంచి.. కన్నీరు మిగిల్చి

న్యూస్‌టుడే, బాపట్ల

ప్రతికూల పరిస్థితులు.. ప్రకృతి విపత్తులు.. సేద్యంలో ఇబ్బందులు.. మార్కెట్ మాయాజాలం.. రైతుకు ఏటా సవాలుగా మారుతున్నాయి. సేద్యం జూదంగా మారినా.. కాడి వదలక.. పంట పండిస్తుంటే రైతుకు చివరకు తిప్పలు.. అప్పులే మిగులుతున్నాయి. ఎన్నో కష్టాలను దాటి చిగురుస్తున్న పైరును ముందుకు 'సాగ'నీయకుండా ఓ పైపు అతివృష్టి, మరోవైపు అనావృష్టి పరిస్థితులు వెక్కిరిస్తున్నాయి. ఇటీవల వచ్చిన 'మొంథా' తుపాను దాటికి కృష్ణా పశ్చిమ డెల్టాలో పంటలు వరద గుండం అయ్యాయి. వాగులు, మురుగు కాలువలు పొంగి పొర్లటంతో మూడురోజులుగా వరి పంట నీటిలోనే ఉండి కుళ్లిపోతోంది. భారీ వర్షాల ధాటికి గత వాగుల పొంగటం వల్లే ఎక్కువ నష్టం జరుగుతోంది.

వరి కుళ్లి అన్నదాతలకు నష్టం

ఉరకెత్తిన వేరుసెనగ

చీరాల, కర్లపాలెం, పిట్లవానిపాలెం మండలాల్లో వేరుసెనగ కోత దశలో ఉరకెత్తి చనిపోతోంది. అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల్లో ఉద్యాన, మొక్కజొన్న పంటలు దెబ్బతిని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. అరటి రైతులు పెద్దఎత్తున నష్టపోయారు. పంట నష్ట వివరాల సేకరణకు 326 బృందాలను నియమించారు. నల్లమడ వాగు వరద వల్ల జిల్లెళ్లమూడి, మూలపాలెం పరిధిలో వరి పంట మునిగింది. సాగుదారులు పంటపై ఆశ వదిలేసుకున్నారు.

చెరువులను తలపిస్తూ..

ఉద్యానపంటల రైతులు రూ.లక్షల్లో నష్టపోయారు. పచ్చిమిర్చి, కూరగాయలు, అరటి, మొక్కజొన్న, ఉద్యాన, వేరుశనగ పంటలు తుడిచిపెట్టుకుపోయాయి. పర్చూరు వాగు, రొంపేరు పొంగటం వల్ల కారంచేడు, పర్చూరు, బాపట్ల, చీరాల మండలాల్లో వరి పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. కారంచేడు మండలంలో 7 వేల ఎకరాల్లో వరి పంట పూర్తిగా నీటమునిగింది. ఎకరాకు రూ.15 వేలకు పైగా రైతులు పెట్టుబడి పెట్టారు. అది కోల్పోయారు.

ఎకరాకు రూ.20 వేలకు పైగా..

బాపట్ల మండలం బేతపూడిలో కౌలురైతు **కుంచాల లక్ష్మారెడ్డి** పది ఎకరాలను కౌలుకు తీసుకుని వరి సాగు చేశారు. ఈనె దశ, కంకుల ఏర్పడుతున్న సమయంలో భారీ వర్షం కురవటం, నేలవాలటం వల్ల దిగుబడులు సగానికి పైగా పడిపోతాయని వాపోతున్నారు. వేమూరు, అమృతలూరు, చుండూరు, కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లో నేలవాలిన వరిని పైకి లేపి కట్ట కట్టడానికి ఎకరాకు అదనంగా రూ.నాలుగు వేలకు పైగా ఖర్చు చేయాల్సి వస్తోందని అన్నదాతలు చెబుతున్నారు. పంట ముంపు బారినపడి కుళ్లటం వల్ల ఎకరాకు రూ. 20వేలకు పైగా నష్టపోయారు.

బేతపూడిలో చెరువును తలపిస్తున్న వరి చేలు

20 వేల మందికి ఆర్థిక సాయం: కలెక్టర్

మాట్లాడుతున్న వినోద్‌కుమార్

బాపట్ల: పునరావాస కేంద్రాల్లో ఉన్న 20 వేల మందికి రూ.వెయ్యి చొప్పున ఆర్థిక సాయం చేయనున్నట్లు కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. కలెక్టరేట్లో శుక్రవారం ఆయన మాట్లాడారు. లబ్ధిదారులకు ఫోన్ నంబరు, బ్యాంకు ఖాతా, ఆధార్ నంబరు తప్పనిసరిగా ఉండాలన్నారు. బ్యాంకు ఖాతా లేనివారికి నగదు చేతికి ఇవ్వాలని సూచించారు. పునరావాస కేంద్రంలో ఎందరు ఉన్నా గరిష్ఠంగా కుటుంబానికి రూ.3 వేలు మాత్రమే అందుతుందన్నారు.

పంట నష్టం వివరాలు పారదర్శకంగా ఉండాలి

బాపట్ల, న్యూస్‌టుడే: మొంథా తుపాను వల్ల జిల్లాలో జరిగిన పంట నష్ట అంచనాలను పారదర్శకంగా రూపొందించాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ, మండల స్థాయి బృందాలు క్షేత్ర స్థాయిలో పర్యటించి వ్యవసాయ, ఉద్యాన పంటలకు జరిగిన నష్టం వివరాలు సేకరించాలన్నారు. వివరాలను గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శనగా ఉంచి సామాజిక తనిఖీలు చేసి పొరపాటున రైతుల పేర్లు నమోదు కాకుంటే గుర్తించి నమోదు చేయిస్తామన్నారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం పరిహారం అందజేసి ఆదుకుంటుందన్నారు. రానున్న 48 గంటల్లో పొంగుతున్న వాగులు, కాలువలు సాధారణ స్థితికి వస్తాయని తెలిపారు. డీఆర్వో గంగాధర్ గౌడ్, ఏవో మల్లికార్జునరావు పాల్గొన్నారు.

శాంతించిన కృష్ణమ్మ

దోనేపూడి చినరేవు చప్టాపై తగ్గిన వరద

కొల్లూరు, న్యూస్‌టుడే: తుపాను కారణంగా ఎగువన కురిసిన భారీ వర్షాలకు ఉగ్రరూపం దాల్చిన కృష్ణమ్మ శుక్రవారం శాంతించడంతో లంక గ్రామాల వాసులు, రైతులకు ఊరట లభించింది. ప్రకాశం బ్యారేజీ నుంచి గురువారం అర్ధరాత్రి నీటి విడుదల గరిష్ఠంగా 5,82,710 క్యూసెక్కులకు చేరుకుంది. కొద్దిసేపు నిలకడగా కొనసాగి శుక్రవారం వేకువకు తగ్గుముఖం పట్టింది. సాయంత్రానికి గణనీయంగా తగ్గి 4,56,400 క్యూసెక్కులకు చేరుకుంది. జలవనరుల శాఖ రెండో నంబరు ప్రమాద హెచ్చరికను ఉపసంహరించుకుంది.

అన్నదాతకు ఉపశమనం

బాపట్ల: జిల్లాలో వరద నీటి ప్రవాహ ఉద్ధృతి తగ్గింది. మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు నల్లమడ వాగులో గురువారం రికార్డు స్థాయిలో 42,500 క్యూసెక్కుల వరద ప్రవహించింది. శుక్రవారం ఉదయం నుంచి వరద తగ్గుముఖం పట్టింది. ఆరు అడుగుల మేర నీటి ప్రవాహం తగ్గటంతో రైతులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. శుక్రవారం సాయంత్రానికి నల్లమడ వాగులో 23 వేల క్యూసెక్కుల వరద ప్రవహిస్తోంది. పర్చూరు వాగు, మొండి వాగు, ఆలేరు, నక్కల వాగులు శాంతించాయి. వరి పొలాలు నెమ్మదిగా బయటపడుతున్నాయి. రొంపేరు లెఫ్ట్ ఆర్మ్, రైట్ ఆర్మ్, ఈపూరుపాలెం స్ట్రైట్‌కట్, పేరలి మురుగుకాలువల్లో నీటి ప్రవాహ ఉద్ధృతి కొనసాగింది. చినగంజాం మండలంలో వరుసగా మూడోరోజు వాగులు పొంగాయి. పెదగంజాంకు రాకపోకలు నిలిచాయి. పర్చూరు వాగులో నీటి ప్రవాహ ఉద్ధృతి కొనసాగటంతో వింజనంపాడు, చిలుకూరివారిపాలెం, పోలూరు, శ్యామలవారిపాలెం మధ్య మూడురోజులుగా రాకపోకలు నిలిచాయి.

కోరం లేక మున్సిపల్ సమావేశం వాయిదా

చీరాల అర్బన్: మున్సిపల్ అత్యవసర సమావేశం కోరం లేక శుక్రవారం వాయిదా పడింది. కౌన్సిల్ హాలులో ఉదయం 11 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా కేవలం ఏడుగురు కౌన్సిలర్లు మాత్రమే సభకు 11.30 గంటలకు వచ్చారు. ఆ తరువాత వచ్చిన ఛైర్మన్ సాంబశివరావు కోరం లేకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. తమ మద్దతుతో ఛైర్మన్‌గా ఎంపికైన వ్యక్తి ఏకపక్షంగా వ్యవహరించడమే కాకుండా నచ్చిన వారికే పనులు చేస్తున్నారు.. సమస్యలు చెబితే... చేద్దామని మా ముందు చెబుతూ మేం వెళ్లిన తరువాత చేయవద్దని అధికారులకు సూచిస్తున్నారని కౌన్సిలర్లు సత్యాల సత్యానందం, గుంటూరు ప్రభాకరరావులు మున్సిపల్ కార్యాలయం వద్ద మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కౌన్సిలర్లు సమావేశాన్ని బాయ్‌కాట్ చేశారన్నారు.

బాధిత రైతులను ఆదుకుంటాం: ఎంపీ

భట్టిప్రోలు, కొల్లూరు, న్యూస్‌టుడే : తుపాను, వరదలు కారణంగా లంక గ్రామాలైన చింతమోటు, పెదలంక, పెసర్లంక గ్రామాల్లో దెబ్బతిన్న వాణిజ్య పంటలను శుక్రవారం ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా వరుసగా వస్తున్న వరదలతో తీవ్రంగా నష్టపోయామని రైతులు పేర్కొన్నారు. నష్టపోయిన ప్రతి రైతుని ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసానిచ్చారు. తుపాను ప్రభావంతో ప్రాణ, ఆస్తినష్టం ఎక్కువగా జరగకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుందని తెలిపారు. అనంతరం కొల్లూరులో వేమూరు, రేపల్లె నియోజకవర్గాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. నష్టపోయిన పంటలను గుర్తించి సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

కొల్లూరులో అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎంపీ కృష్ణప్రసాద్

విద్యార్థుల సంఖ్య ఆధారంగా పరీక్ష కేంద్రాల ఏర్పాటు

సూచనలిస్తున్న సహాయ కమిషనర్ శివకుమార్

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: పదోతరగతి పరీక్షల నిర్వహణకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని ప్రభుత్వ పరీక్షల నిర్వహణ సహాయ కమిషనర్ శివకుమార్ తెలిపారు. రేపల్లె మండలం పేటేరు జిల్లా పరిషత్తు, రేపల్లె ప్రభుత్వ, పురపాలక, నేతాజీ, జాన్స్, ట్రిపుల్‌ఎస్, మాంట్‌ఫోర్ట్ ఉన్నత పాఠశాలలను శుక్రవారం ఆయన పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్తు, బెంచీలు, మరుగుదొడ్ల సదుపాయం తప్పనిసరిగా ఉండేలా దృష్టిసారించామన్నారు. కేంద్రాల్లోని తరగతి గదులు పరిశీలించి ప్రధానోపాధ్యాయులకు సూచనలు చేశారు. జిల్లా ఉప విద్యాశాఖాధికారి సురేష్, ప్రధానోపాధ్యాయుడు సుందరరావు, కేపీ నాయుడు, వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

ఇంటి నుంచే విద్యుత్తు సేవలు

- అందుబాటులో ఏపీఎస్పీడీసీఎల్ యాప్



విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఏపీఎస్పీడీసీఎల్ ప్రత్యేక యాప్‌ను ప్రవేశపెట్టింది. ఆండ్రాయిడ్ చరవాణుల్లో ప్లేస్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీనిద్వారా వచ్చిన సమస్యలను విద్యుత్తు శాఖ అధికారులు పరిశీలించి సత్వరం పరిష్కరిస్తారు.

- న్యూస్‌టుడే, బాపట్ల, వేమూరు

జిల్లా	బాపట్ల
కనెక్షన్లు	5,60,649
ప్రతినెలా బిల్లు (రూ. కోట్లు)	152

బిల్లు చెల్లించొచ్చు: విద్యుత్తు బిల్లులు చెల్లించేందుకు బిల్‌పే ద్వారా సర్వీసు నంబరు, చరవాణి నంబరు పొందుపరిస్తే సంబంధించిన వివరాలు ప్రత్యక్షమవుతాయి.

నూతన కనెక్షన్ : నూతన కనెక్షన్ కోసం సమగ్ర వివరాలను యాప్‌లో పొందుపరచాల్సి ఉంటుంది. అధికారులు పరిశీలించి కనెక్షన్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటారు.

మొబైల్ లింకింగ్ : విద్యుత్తు వినియోగదారులు తమ విద్యుత్తు కనెక్షన్‌కు సంబంధించి చరవాణి నంబరును అనుసంధానిస్తే విద్యుత్తు బిల్లుల సమాచారం చరవాణికి అందుతుంది.

ఎనర్జీ కాలిక్యులేటర్ : ఏపీ ఉపకరణానికి ఎంత విద్యుత్తు ఖర్చవుతుందో దీని ద్వారా తెలుసుకోవచ్చు. నెలవారీ విద్యుత్తు వినియోగానికి సంబంధించిన మీటరు రీడింగ్ వివరాలు పొందుపరిస్తే బిల్లు సమాచారం కనిపిస్తుంది.

కస్టమర్ కేర్: వినియోగదారులు తమ సమస్యలను ఇందులో పొందుపరచొచ్చు. అందిన సప్లై వివరాలు, అవసరమైన అన్ని లింకులు ఇందులో పొందుపరిచి ఉంటాయి.

ఫీడ్ బ్యాక్: విద్యుత్తు శాఖ అందిస్తున్న సేవలపై అభిప్రాయాలు పంచుకోవచ్చు.

కన్‌జంప్షన్: వినియోగదారులు వాడిన యూనిట్లు.. చెల్లించాల్సిన నగదు.. బిల్ లెడ్జర్ వివరాలు అందుబాటులో ఉంటాయి.

పేమెంట్ హిస్టరీ : వినియోగదారులు నెలవారీగా చెల్లించిన విద్యుత్తు బిల్లుల సమాచారం ఇందులో ఉంటుంది.

ఎనర్జీ సేవింగ్స్ టిప్స్ : విద్యుత్తు ఉపకరణాలు వాడుతున్నప్పుడు ఆచరించాల్సిన పొదుపు సూచనలు విపులంగా ఉంటాయి.

పే బిల్: సర్వీసు నంబరు నమోదు చేసుకుని నెలవారీ విద్యుత్తు బిల్లులకు సంబంధించిన నగదు చెల్లించొచ్చు.

అధికారుల వివరాలు : వినియోగదారుల పరిధిలోని అధికారుల ఫోన్ నంబర్లు లభ్యమవుతాయి. ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.

టారిఫ్ : వినియోగదారులకు సంబంధించిన టారిఫ్ వివరాలు ఇందులో పొందుపరిచి ఉంటాయి.

క్విక్‌పే : సర్వీసు నంబరు, చరవాణి నంబరును నమోదు చేస్తే సంబంధిత బిల్లు వివరాలు వస్తాయి. అక్కడినుంచి బిల్లు చెల్లించొచ్చు.

త్రికోటేశ్వరుడికి అరిసె నైవేద్యం

జిల్లాలో కోటప్పకొండపై శ్రీత్రికోటేశ్వరస్వామి దేవస్థానం పలు అంశాల్లో ప్రత్యేకత సంతరించుకుంది. స్వామి వారికి సమర్పించే నైవేద్యంలో అపూపం (అరిసె) ఉండటం అరుదైన విషయం. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అరిసె ప్రసాదంగా ఇవ్వడం మరెక్కడా లేదు. ఇది కోటప్పకొండకు మాత్రమే ప్రత్యేకం.

అరిసెల తయారీలో సిబ్బంది

తిరుపతి లడ్డూ ప్రసాదం అంటే భక్తులకు ఎంతో ప్రీతి. అదేవిధంగా కోటప్పకొండకు కూడా ప్రత్యేకత ఉండేలా ఒక నైవేద్యం ఉండాలని ఆలోచించి.. స్వామికి అరిసెలు నైవేద్యంగా సమర్పించాలని పెద్దలు నిర్ణయించారు. 90వ దశకంలో ఆలయ జీర్ణోద్ధరణ తర్వాత నుంచి అరిసె ప్రసాదాన్ని ప్రారంభించారు. ఇందుకు వినియోగించే వస్తువుల పరిమాణాన్ని కూడా దేవాదాయశాఖ నిపుణులు నిర్దేశించారు. ప్రతి 360 అరిసెల తయారీకి 12 కిలోల బియ్యం, 8 కిలోల బెల్లం, 5 కిలోల నెయ్యి, 100 గ్రాముల యాలకులు, 5 గ్రాముల పచ్చకర్పూరం వినియోగిస్తారు. ఆలయానికి సంబంధించిన వంటశాలలోనే ప్రసాదాల తయారీ జరుగుతుంది. సాధారణ రోజుల్లో వారానికి 2 వేల అరిసెలు తయారు చేస్తారు. కార్తిక మాసం, మహాశివరాత్రి సందర్భాల్లో 50 వేల నుంచి లక్ష వరకు అందుబాటులో ఉంచుతారు. వంటశాలలో తయారైన ప్రసాదాన్ని స్వామికి నివేదన చేసిన తర్వాతే భక్తులకు అందించేందుకు విక్రయ కేంద్రానికి పంపుతారు. కార్తిక మాసం సందర్భంగా 80 వేల అరిసెలు తయారు చేయిస్తున్నామని ఆలయ ఈవో దాసరి చంద్రశేఖరరావు తెలిపారు. అవసరమైతే మరిన్ని భక్తులకు అందుబాటులో ఉంచుతామని వివరించారు.

- న్యూస్‌టుడే, నరసరావుపేట అర్బన్

కొండ నుంచి జారిపడి.. దారిలేక తడబడి..



వినుకొండ, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు వినుకొండ ఘాట్ రోడ్డుపై కొండ రాళ్లు జారిపడటంతో రాకపోకలకు ఆటంకం కలిగింది. సుమారు మూడు కిలోమీటర్ల దారిలో దిగువ నుంచి ఎగువన కోనేరు వరకు అక్కడక్కడ కొండరాళ్లు విరిగిపడ్డాయి. త్వరలో రూ.4 కోట్లతో రహదారి పనులు చేపడతామని పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. రహదారిపై రాళ్లను తొలగిస్తామన్నారు.

సహిత విద్య బోధకులకు శుభవార్త!

సత్తెనపల్లి: ప్రత్యేక అవసరాల పిల్లల భవిత మార్చేందుకు పనిచేస్తున్న సహిత విద్య బోధకులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పబోతోందనే సంకేతాలు వస్తున్నాయి. మండలానికి ఒకటి చొప్పున భవిత కేంద్రం నడుస్తోంది. వాటిలో ఐఈఆర్‌పీ(ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్)లు పని చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,286 మంది కాంట్రాక్టు పద్ధతిలో 2001 నుంచి సేవలందిస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 112 మంది పని చేస్తున్నారు. మొదట్లో విధుల్లో చేరిన చాలామంది ఉద్యోగాలు క్రమబద్ధీకరణకు నోచుకోవట్లేదని మానేశారు. కొందరు అప్పటినుంచి పనిచేస్తున్నారు. తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని 2010లో సుప్రీంకోర్టుకు వెళ్లారు. ఇటీవల కోర్టు నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఐఈఆర్‌పీలను రెగ్యులరైజ్ చేసేందుకు విద్యార్హత ధ్రువపత్రాల పరిశీలన చేపట్టారు. ఎస్జీటీలతో సమానంగా వీరికి స్కేల్ ఇవ్వాలనే ఆలోచనను కూటమి ప్రభుత్వం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పాఠశాల పనిదినాల వరకే వారికి వేతనం ఇస్తున్నారు. నెలకు రూ.23 వేలు గౌరవ వేతనంగా ఇస్తున్నారు.

రక్తదానం సామాజిక బాధ్యత

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ ఉమామహేశ్వర్

బాపట్ల, న్యూస్‌టుడే: రక్తదానం చేయడం పౌరుల సామాజిక బాధ్యతని ఎస్పీ ఉమామహేశ్వర్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల ముగింపు సందర్భంగా రైల్వేస్టేషన్ వద్ద ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో పోలీసు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. రక్తదానం చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఏడాది కనీసం ఒకసారైనా రక్తదానం చేయటానికి యువత ముందుకు రావాలని పేర్కొన్నారు. చట్టాలను రక్షిస్తూ ప్రజలకు భద్రత కల్పించటానికి పోలీసు శాఖ పని చేస్తోందన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. అదనపు డీఎంహెచ్‌వో సోమ్లా నాయక్, డీఎస్పీలు రామాంజనేయులు, విజయసారథి, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ నారాయణ, పట్టణ సీఐ రాంబాబు, ఆర్ఐ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా బస్తా రూ.350

తుపాను ప్రభావంతో పెరిగిన డిమాండ్

ఈనాడు, బాపట్ల

మొంథా తుపాను ప్రభావంతో భారీ వర్షాలకు పత్తి, మిర్చి, వరి పంటలు నీటమునిగి నష్టం వాటిల్లింది. వరదనీరు పొలాల నుంచి బయటకు పంపిన తర్వాత పంటలు కాపాడుకోవడానికి రైతులకు యూరియా అవసరం. అదీగాక రబీ సీజన్ ప్రారంభం కావడంతో మొక్కజొన్న రైతులు యూరియా కోసం రైతు సేవా కేంద్రాలకు వస్తున్నారు. వారికి పరిమితంగా సరఫరా చేస్తుండటం, కొన్ని కేంద్రాల్లో నిల్వలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇదే అదునుగా ప్రైవేటు వ్యాపారులు బస్తా రూ.350కు విక్రయిస్తున్నారు. అధికారులు సరిపడా నిల్వలు ఉన్నాయని చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో అవసరాలకు అనుగుణంగా అందుబాటులో లేదని రైతులు చెబుతున్నారు. యూరియా బస్తా గరిష్ఠ చిల్లర ధర రూ.267.50 కాగా బహిరంగమార్కెట్లో ధర అధికంగా ఉంది. వ్యాపారులు యూరియా విక్రయించిన తర్వాత ఆన్‌లైన్‌లో వెంటనే నమోదు చేయకపోవడంతో వారి వద్ద నిల్వలు లేకపోయినా ఉన్నట్లు చూపుతుండటంతో సమస్య ఉంటోంది.

తుపాను తర్వాత మిర్చి, వరి, పత్తి, మొక్కజొన్న పంటలకు యూరియా అవసరాలు పెరిగాయి. రైతుసేవాకేంద్రాల్లో నాలుగు బస్తాలకు మించి ఇవ్వడం లేదు. దీంతో ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. అక్కడా నిల్వలు లేకపోవడంతో అధిక ధరతోపాటు లింకు ఉత్పత్తులు కొనుగోలు చేయాల్సి వస్తోంది. భూయజమానులు స్థానికంగా లేకపోవడం, కౌలుదారులు కొందరికే కౌలుకార్డులు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు ఆగి మూడు రోజులు కావడంతో రైతులంతా పంటలను కాపాడుకునే ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

ఎప్పుడొస్తుందో తెలియడం లేదు

ఐదెకరాల్లో పత్తి పంట సాగు చేశా. పొలంలో తేమ శాతం ఎక్కువగా ఉంది. ఎకరాకు ఒకటి చొప్పున 5 బస్తాలు యూరియా అవసరం. రైతు సేవాకేంద్రానికి వెళ్తే రైతులు బారులు తీరారు. కాసేపటికే పంపిణీ పూర్తయిందని మళ్లీ ఎప్పుడు వస్తుందో తెలియదన్నారు. బహిరంగ మార్కెట్లో కొందామంటే దొరకడం లేదు.

- సింగంశెట్టి కోటేశ్వరరావు, రైతు

(c) eenadu

తక్కువ ధరకు బంగారమంటూ.. మోసం

సినీ ఫక్కీలో రూ.25 లక్షలతో ఉడాయించిన నకిలీ పోలీసులు

ఈనాడు డిజిటల్, నరసరావుపేట, న్యూస్‌టుడే, నరసరావుపేట సెంట్రల్: పది గ్రాముల బంగారం రూ.75 వేల చొప్పున ఇస్తామని చెప్పి, రూ.25 లక్షలతో ఓ ముఠా ఉడాయించిన ఉదంతమిది. పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం కోటప్పకొండ వద్ద జరిగిన ఈ మోసంపై పోలీసుల కథనం.. హైదరాబాద్‌కు చెందిన శ్రీగణేశ్, నరేశ్ గోవాలో హోటల్ వ్యాపారం చేసేవారు. ఒకే ఊరి వారైనా ఇద్దరికీ అక్కడే పరిచయం ఏర్పడింది. కొంతకాలానికి నరేశ్‌కు వ్యాపారంలో నష్టాలు రావడంతో గోవా నుంచి హైదరాబాద్ వెళ్లిపోయాడు. ఇటీవల నరేశ్.. శ్రీగణేశ్‌కు ఫోన్ చేసి 'రూ.25 లక్షల విలువైన బంగారాన్ని తక్కువ ధరకు ఇస్తామని ఓ వ్యక్తి ఫోన్ చేశాడు, కొంటావా?' అని అడిగాడు. అతను బంగారం నాణ్యత తెలిసేదెలా అని అడగ్గా.. విక్రయదారుల తరఫు వ్యక్తి గుంటూరు వచ్చి బంగారం చూపిస్తాడని, నమ్మకం కుదిరితేనే కొనుక్కో అని నమ్మబలికాడు. దీంతో రెండ్రోజుల క్రితం గోవా నుంచి గుంటూరు వచ్చిన శ్రీగణేశ్‌కు అమ్మకందారు బంగారం శాంపిల్ చూపించగా, అతను సంతృప్తి చెందాడు. నరేశ్ సూచనతో శుక్రవారం డబ్బు తీసుకుని కోటప్పకొండ సమీపంలో యూటీ వద్దకు చేరాడు. అప్పటికే అక్కడ చేరుకున్న నరేశ్.. తొలుత దైవ దర్శనం చేసుకుందామంటూ శ్రీగణేశ్‌ను ఆలయానికి తీసుకెళ్లాడు. మధ్యాహ్నం ఇద్దరూ తిరిగి యూటీ వద్దకు రాగా, అప్పటికే అక్కడ పోలీసు దుస్తుల్లో 8 మంది ఉన్నారు. నరేశ్, శ్రీగణేశ్‌లను బెదిరించి వారి వద్ద ఉన్న రూ.25 లక్షల బ్యాగ్‌తో పరారయ్యారు. దీనిపై శ్రీగణేశ్ ఫిర్యాదు మేరకు గ్రామీణ రాణా సీఐ రామకృష్ణ, ఎస్సై కిశోర్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. 'మాకు పరిచయమైన వారి ద్వారా తక్కువ ధరకు బంగారం ఇస్తామంటే నమ్మి వచ్చాం. పోలీసు దుస్తుల్లో వారు ఉంటే నిజమైన పోలీసులనుకొని డబ్బు చూపించాం. ఇంతలో లాక్కొని వెళ్లిపోయార'ని శ్రీగణేశ్ వాపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసి, నరేశ్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. నిందితుల బృందంలో ఒకరు చెందిన నరేశేనా.. అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఈ ముఠాను వెదుళ్లపల్లికి చెందిన ముఠాగా అనుమానిస్తున్నామని, పోలీసు బృందాలను పంపించామని డీఎస్పీ హనుమంతరావు తెలిపారు.

కొమ్మమూరు కాలువ రైతుల పొట్టకొట్టొద్దు

కారంచేడు, న్యూస్‌టుడే: కొమ్మమూరు కాలువ చివరి ఆయకట్టు రైతుల పొట్ట కొట్టవద్దని కారంచేడు మండలం స్వర్ణ, కుంకలమర్రు, కారంచేడు గ్రామాలకు చెందిన రైతులు కోరారు. సుమారు 100 మంది శుక్రవారం గ్రామంలోని పంచాయతీ మందిర సమావేశ హాలులో సమావేశమయ్యారు. పంటలు గిట్టుబాటు ధర లేక తరచూ నీటి ఎద్దడి ఎదుర్కొని కొమ్మమూరు కాల్వ దిగువ ఆయకట్టు రైతులు ఎంతగానో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొందరు వ్యక్తులు అప్పాపురం మెయిన్‌చానల్ పరిధిలోని చివరి ఆయకట్టు పొలాలకు నీటిని తరలించాలనే ఉద్దేశంతో రూ.33 కోట్లతో కొమ్మమూరు కాలువపై ఎత్తిపోతల ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపారని, వెంటనే వాటిని నిలుపుదల చేయాలని కోరారు. వై.సుబ్బారావు, పోతిన నాగేశ్వరరావు, సీహెచ్ సాంబయ్య పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలి

పనులను పర్యవేక్షిస్తున్న డీపీవో ప్రభాకరరావు

పర్చూరు, న్యూస్‌టుడే: వరద ముంపునకు గురైన కాలనీలు, వార్డుల్లో పారిశుద్ధ్య పనులను వేగవంతం చేయాలని జిల్లా పంచాయతీ అధికారి కె.ఎల్ ప్రభాకరరావు సిబ్బందికి సూచించారు. శుక్రవారం పర్చూరులో వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టిన పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. వార్డుల్లో పర్యటించి, వరద ముంపునకు గురైన చోట వెంటనే కాలువలను శుభ్రపరిచి బ్లీచింగ్ చల్లాలని సూచించారు. ఇళ్లల్లోని చెత్తాచెదారం సేకరించి చెత్తసంపద కేంద్రాలకు తరలించాలన్నారు. ★ నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఎస్.లవన్న, ఎంపీడీవో వి.ప్రద్యుమ్నకుమార్, డిప్యూటీ ఎంపీడీవో హరిప్రసాద్‌లు పర్చూరులోని వరద ప్రభావిత ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను, గ్రామంలో రైతులు ఆరబెట్టుకున్న పొగాకును పరిశీలించారు. కార్యదర్శి ఎ.మస్తానరావు పాల్గొన్నారు.

గ్రానైట్ పరిశ్రమను ప్రభుత్వమే ఆదుకోవాలి

మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు ఏలూరి, విజయ్‌కుమార్‌తో పరిశ్రమల ప్రతినిధులు

మార్టూరు, న్యూస్‌టుడే: సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న గ్రానైట్ పరిశ్రమను ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపి ఆదుకోవాలని యజమానులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రాత్రి చిలకలూరిపేటలో రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్చూరు, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, బి.ఎన్.విజయకుమార్‌లతో ప్రస్తుతం తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరవు పెట్టారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మైనింగ్ విధానాలను సరళీకృతం చేయాలని, సింగిల్ బ్లేడ్ పరిశ్రమకు ఊరట కల్పించాలని యజమానులు మంత్రి, ఎమ్మెల్యేలను కోరారు. దీనికి స్పందించిన ప్రజాప్రతినిధులు గ్రానైట్ రంగ పరిశ్రమ అభివృద్ధికి చొరవ చూపుతామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్రతో చరవాణిలో మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యేలు ఏలూరి, విజయ్‌కుమార్ మాట్లాడారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఓ ప్రైవేట్ రంగ సంస్థ మైనింగ్ రాయిల్టీ వసూలును చేజిక్కించుకోవడంతో ఎదుర్కొంటున్న ఇబ్బందులను యజమానులు విన్నవించగా స్పందించిన వారు త్వరలో అమరావతిలో మైనింగ్ ఉన్నతాధికారులు, గ్రానైట్ యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. సమావేశంలో మార్టూరు, చీమకుర్తి, బల్లికురవ, గురిజేపల్లి ప్రాంతాల గ్రానైట్ యజమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి, ఉన్నతాధికారులు కలిసే సమయంలో సంబంధిత గ్రానైట్ సంక్షేమ సంఘ ముఖ్యనేతలు విచ్చేయాలని తెలిపారు.

ఇటు విలవిల.. అటు కళకళ

కారంచేడు, న్యూస్‌టుడే: ఆ రెండు గ్రామాలకు జాతీయ రహదారి కేవలం 300 మీటర్ల దూరం కూడా ఉండదు. కానీ ప్రకృతి పగబట్టినట్లు కారంచేడు మండలం కుంకలమర్రులోని వరి పొలాల్లో వరదనీరు చేరి విలయతాండవం చేస్తుండగా.. అదే దారిలోని చీరాల మండలం ఈపూరుపాలెంలోని మెరక చేలు పచ్చగా కళకళలాడుతున్నాయి. ఈ మార్గంలో ప్రయాణించే వారు ఈ దృశ్యాలను చూసి ఆశ్చర్యపోతున్నారు.

కుంకలమర్రు వైపు వరి పొలాల్లో వరద నీరు

ఈపూరుపాలెం మెరకలో పచ్చగా మాగాణి పైరు

వేద్దాం గాలం.. పడదాం మీనం

పర్చూరు, న్యూస్‌టుడే: పర్చూరు వాగుకు వరద నీరు పోటెత్తింది. ఎగువ నుంచి నీరు రెండ్రోజులుగా ఉద్ధృతంగా ప్రవహిస్తున్న వాగులో శుక్రవారం ఒరవడి తగ్గింది. దీంతో ఉప్పుటూరు వద్ద వాగులో స్థానిక యువత, జాలర్లు వరద నీటికి అడ్డుగా వలలు పెట్టి, మీనాలు పడుతున్నారు. పట్టిన చేపలను వాడరేవు-పిడుగురాళ్ల జాతీయ రహదారి వెంబడే విక్రయిస్తున్నారు.

పర్చూరు వాగులో చేపలు పడుతున్న జాలర్లు, స్థానిక యువత

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెభిసి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ కె.యస్.హెచ్.శాస్త్రి (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 89784 80704
ఆస్తి తనిఖీ కొరకు : 99204 59242

Appendix – IV –A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

[illegible]

స్థిరాస్తుల వివరములు

[illegible]

రిజర్వు ధర : రూ.1,54,00,000/-	ధరావత్తు : రూ.15,40,000/-	బిడ్ పెంపుదల : రూ.20,000/-

ఇ-వేలం తేదీ : 11-12-2025, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం: తేదీ:01-11-2025 నుండి 10-12-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) ... www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices ... M/s. PSB Alliance & M/s. Baanknet ... https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com ... +91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com ... [illegible]

2) [illegible] పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.

ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.

తేది: 31-10-2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

దేశ సమైక్యతను కాపాడుకుందాం

కొవ్వొత్తుల ప్రదర్శనలో ఎస్పీ ఉమామహేశ్వర్, పోలీసు అధికారులు

బాపట్ల: సర్దార్ వల్లభాయ్‌పటేల్ అందించిన స్ఫూర్తితో దేశ సమైక్యతను కాపాడుకుందామని ఎస్పీ ఉమామహేశ్వర్ అన్నారు. పటేల్ జయంతి సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సమైక్యతా దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

ముగిసిన పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

బాపట్ల, న్యూస్‌టుడే: పోలీసు అమరవీరుల త్యాగాలు సదా స్మరణీయమని ఎస్పీ ఉమామహేశ్వర్ అన్నారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు ముగింపు సందర్భంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన కొవ్వొత్తుల ప్రదర్శనను ఆయన ప్రారంభించి పాల్గొన్నారు. డీఎస్పీలు రామాంజనేయులు, విజయసారథి, సీఐలు రాంబాబు, హరికృష్ణ, శ్రీనివాసరావు, ఎస్సైలు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని ఆదుకోవాలని ప్రధానికి విజ్ఞప్తి

బాపట్ల: మొంథా తుపాను వల్ల రాష్ట్రంలో రూ.5 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ అన్నారు. కేంద్ర విపత్తు నిధి నుంచి ఉదారంగా సాయం చేసి ఏపీ ఆదుకోవాలని ప్రధాని నరేంద్రమోదికి విజ్ఞప్తి చేస్తూ ఎంపీ శుక్రవారం లేఖ రాశారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అధికారుల బృందాన్ని వెంటనే రాష్ట్రానికి పంపించి నష్టాన్ని అంచనా వేయించి తక్షణ ఆర్థిక సాయాన్ని విడుదల చేయాలని కోరారు.

అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

బాపట్ల: సమాచార పౌరసంబంధాల శాఖ అధికారులు, ఉద్యోగులు ప్రభుత్వ ఆలోచనలకనుగుణంగా బాధ్యతతో విధులు నిర్వర్తించాలని ఐఅండ్‌పీఆర్ ప్రాంతీయ సంయుక్త సంచాలకురాలు కస్తూరిబాయ్ అన్నారు. జిల్లా ఐఅండ్‌పీఆర్ కార్యాలయాన్ని ఆమె శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్‌జేడీ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఏడీ వెంకట రమణ, డీపీఆర్వో మోహనరాజు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

అండర్-14 క్రికెట్ జట్టు ఎంపిక

పమిడిపాడు (మేదరమెట్ల), న్యూస్‌టుడే: కొరిశపాడు మండలం పమిడిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి ప్రకాశం జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్-14 బాలుర క్రికెట్ జట్టును శుక్రవారం ఎంపిక చేశారు. పోటీలను ఎంఈవో-2 రాఘవరావు, సొసైటీ అధ్యక్షుడు జయకృష్ణలు ప్రారంభించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి 110 మంది విద్యార్థులు రాగా అందులో 22 మందిని ఎంపిక చేశారు. హెచ్ఎం అంజయ్య, పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

సాత్వికాహారం.. ఆరోగ్యకరం

నేడు ప్రపంచ శాకాహార దినోత్సవం

చీరాల, న్యూస్‌టుడే: మానవ జీవితం ఆరోగ్యంగా సాగడానికి శాకాహారం ఉపయోగపడుతుంది. కూరగాయలు, ఆకుకూరల్లో శరీర నిర్మాణానికి అవసరమైన ప్రొటీనులు, కార్బోహైడ్రేట్‌లు, కొవ్వు పదార్థాలు, లవణాలు మనిషి ఆరోగ్యకర జీవనానికి తోడ్పడతాయి. మాంసాహారం కంటే శాకాహారమే మనల్ని ఆరోగ్యంగా ఉంచుతుందని శాకాహారప్రియులు చెబుతుంటారు. మూగజీవాలపై మానవప్రేమను ప్రోత్సహించి పర్యావరణాన్ని, ఆరోగ్యాన్ని కాపాడే దిశగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రపంచ శాకాహార దినోత్సవాన్ని ఏటా నవంబరు 1న నిర్వహిస్తున్నారు. ప్రజల్లో దీనిపై అవగాహన కల్పించి, దీనివల్ల కలిగే ప్రయోజనాలు తెలియజెప్పడం, మూగజీవులను రక్షించడం దీని ముఖ్యఉద్దేశం. ❖ శాకాహారం తేలికగా జీర్ణం అవుతుంది. శరీరంలో వ్యర్థాలు తక్కువగా ఉంటాయి. గుండెజబ్బులు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులతో పాటు కొన్ని రకాల క్యాన్సర్లు, అధిక బరువు, కొలెస్ట్రాల్, రక్తపోటును నియంత్రించవచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనిలో ఫైబర్ అధికంగా ఉండటంతో పేగులు శుభ్రంగా ఉంటాయి. ఇది అనేక వ్యాధులను దూరంచేస్తుంది. శాకాహారులు మానసికంగా ఎంతో సంతోషంగా ఉంటారు. పర్యావరణానికి మేలు జరుగుతుంది.

❖ భగవంతుని దృష్టిలో అందరు సమానమేనని, మానవులకు ఎంత హక్కుందో జంతువులకు అంతే హక్కుందని జీవులను ఆహారం కోసం హింసిస్తే అదే దుఃఖాన్ని నీవు అనుభవిస్తావని, శాకాహారంతోనే శాంతి సాధ్యమని కొన్నిసంస్థలు ప్రచారం చేస్తున్నాయి. కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రదర్శనలు నిర్వహిస్తూ ప్రజల్లో శాకాహారంపై అవగాహన కల్పిస్తున్నాయి. సాత్వికాహారాన్ని ప్రోత్సహించే విధంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని పిరమిడ్ ధ్యానకేంద్రం చీరాల జోనల్ కన్వీనర్ గాంధీ తెలిపారు. ❖ జిల్లాలో శాకాహారాన్ని ప్రోత్సహించేవారు దాదాపు 30 వేల మంది ఉన్నారు.

'దళితుల వర్గీకరణ రాజకీయ కుట్ర'

బాపట్ల టౌన్: ఎస్సీ వర్గీకరణ దేశవ్యాప్తంగా జరిగే రాజకీయ కుట్ర అని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డా.ఆర్.ఎస్.రత్నాకర్ అన్నారు. పట్టణంలోని సాయి ప్యాలెస్ ఫంక్షన్ హాలులో శుక్రవారం ఆయన మాట్లాడారు. ఎస్సీల వర్గీకరణ దళితుల ఐక్యతను దెబ్బతీస్తోందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీల్లో 59, దేశవ్యాప్తంగా 1108 కులాలు ఉన్నట్లు ఆయన చెప్పారు. వీరందరి ఐక్యతను పీఎం మోదీ, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు విడదీస్తున్నట్లు విమర్శించారు.

మద్యానికి బానిసై యువకుడి బలవన్మరణం

బాపట్ల, న్యూస్‌టుడే: మద్యానికి బానిసై అల్లరచిల్లరగా తిరుగుతున్నాడని తల్లిదండ్రులు మందలించారని యువకుడు బలవన్మరణానికి పాల్పడిన ఘటన బాపట్లలో శుక్రవారం చోటు చేసుకుంది. పట్టణంలోని ఏడో వార్డు ఉప్పరపాలేనికి చెందిన రమేష్‌రెడ్డి(35) మద్యానికి బానిసై కుటుంబ బాధ్యతలు పట్టించుకోకుండా తిరుగుతున్నాడు. అతిగా మద్యం తాగొద్దని తల్లిదండ్రులు, బంధువులు చెప్పినా వినిపించుకోకుండా వారితో గొడవకు దిగాడు. ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. ఘటనపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/వంట, బేబికేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9505141177.

REAL ESTATE

GENERAL

ఇల్లు, ఇళ్ళ స్థలాలు, పొలాలు, రాజధానిలో ప్లాట్స్, అపార్ట్‌మెంట్స్‌లో ఫ్లాట్స్ అమ్మాలన్నా కొనాలన్నా సంప్రదించగలరు. పవన్ చంద్ కన్సల్టెన్సీ, గుంటూరు. 89780 56257.

HOUSE FOR SALE

GENERAL

పొన్నూరు రోడ్డు, ఓల్డ్ గుంటూరు పోలీస్ స్టేషన్‌కు 200 మీ॥ దూరంలో ఈస్ట్‌ఫేస్ 100 అ॥ రోడ్డుతో 272 గ॥ల, 2 ఫ్లోర్ ఇల్లు అమ్మకం. అద్దె 45000 వచ్చును. 63027 27534.

PLOT FOR SALE

GENERAL

చీరాల ILTD కాలనీ, 148 చ॥గ॥ ప్లాట్, కళ్యాణ మండపం రోడ్డులో అమ్మకమునకు కలదు. పూర్తి వివరాల కొరకు సంప్రదించండి. మూర్తి. ✆ 9959226383.

PROPERTY FOR SALE

GENERAL

Urgent Sale Brand New 4 Star FC Hotel 27 Cr Tourism Hotspot Alleppey Kerala. ✆ 70346 08000, 8848252330.

TO LET

3 BHK House (1st) for Office/ Family(s) for Rent. 2/8 Sivalayam, Brodiepet, Guntur. Call: Lakshmi 9000235533.

COMMERCIAL

బాపట్ల జిల్లా, నగరం నందు శ్రీకృష్ణ మందిరం దగ్గర వ్యాపార సంస్థలకు దక్షిణముఖ 229 చ॥గ॥లో 2స్టేర్ హౌస్ (1300Sft) అద్దెకు. ✆ 94908 48822.

JOBS

Immediate openings for Customer Service Executive & Branch Manager Positions in Cherukuri Group, Located in Eluru, Tanuku, Guntur & Vijayawada. Qual: Min Inter. ✆ 9885206666, E-mail: hr@cherukurigroup.org.

Wanted English Teacher to teach up to VIII Class for a reputed School at Pattabhipuram, Guntur. ✆ 99489 89979.

నిరుద్యోగ యువత సువర్ణవకాశం. కమ్యూనికేషన్, సాఫ్ట్‌స్కిల్స్, కంప్యూటర్ కోర్స్‌లో 58 రోజులు ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగం. 90638 17157.

M.S. ఆఫీస్ వర్క్ తెలిసిన ఆఫీస్ అసిస్టెంట్ (F) కావలెను. గుంటూరు లోకల్ ప్రాధాన్యత సంప్ర॥ 16/2, అరండల్‌పేట, గుంటూరు. ✆ 63038 55979.

రేపల్లె - సజ్జావారిపాలెం భారత్ పెట్రోల్ బంకులో పనిచేయుటకు 50 సంవత్సరాలవారు కావలెను. మంచి జీతం+ వసతి+ పని నేర్పించబడును. సెల్: 92461 64672.

చైతన్య సాయి పేపర్‌మిల్స్ గుంటూరు ఆఫీస్ నందు పనిచేయుటకు అనుభవమున్న సీనియర్ అకౌంటెంట్ మరియు యడవల్లి నందు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 90595 14555.

సెక్యూరిటీ గార్డులు చందోలులో పనిచేయుటకు కావలెను వ॥ 40Y, చదువు: 10th, డ్యూటి : 12 గం॥, జీతం: 16,800/-. ✆ 95506 06916.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ నందు PRO గా పనిచేయుటకు ఫెయిర్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన యువతులు కావలెను. ✆ 63055 13055.

ఒబెన్ ఎలక్ట్రిక్‌బైక్ షోరూమ్ గుంటూరులో పనిచేయుటకు ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ★టెక్నీషియన్స్ కావలెను. అనుభవం గలవారు సంప్రదించండి. ✆ 99516 66619.

హైదరాబాద్ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. వర్కర్స్‌ని పంపితే ప్రతినెలా 2వేలు కమీషన్. వర్కర్స్ జీ: 18k, ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 89775 47749.

పబ్లికేషన్స్ బుక్‌వర్క్‌లో 2 సం॥ల పైబడి అనుభవం కల్గిన పేజ్‌మేకర్, ఇన్ డిజైన్ వచ్చిన "ఆపరేటర్లు" కావలెను. ఆ॥ జీతం. ✆ 74169 52459.

DRIVERS

బెంజ్ మరియు ఫార్చ్యూనర్ కార్లు నడుపుటకు అనుభవం గల డ్రైవరు కావలెను. ✆ 99489 89979.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడులో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

నువ్వులేక నేను లేను

భర్త మృతి వార్త విని భార్య మరణం

ఆదిపూడి (కారంచేడు), న్యూస్‌టుడే: ఆ దంపతులిద్దరిదీ మరణంలోనూ విడదీయరాని బంధంగా మారింది. తీవ్ర అస్వస్థతకు గురైన భర్తను వైద్యశాలకు చికిత్స నిమిత్తం తీసుకెళ్లగా కొంతకాలంగా అనారోగ్యంతో మంచం పట్టిన భార్య ఇంటి వద్దనే ఉంది. ఇన్నాళ్లు తనకు తోడూనీడై నిలిచిన భర్త ఇక లేడని తెలిసి లోలోపల మదనపడుతూ మంచంపైనే రోదించింది. భర్త మృతదేహం ఇంటికి చేరిన కొద్ది గంటల్లోనే ఆమె మృత్యువాత పడటంతో కారంచేడు మండలం ఆదిపూడిలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన పగడాల సుబ్బారావు(80), సుబ్బులు(70) దంపతులు. వీరికి శ్రీనివాసరావు కుమారుడు ఉన్నాడు. వృద్ధాప్యం మీద పడటంతో కుమారుడి చెంతనే ఉంటున్నారు. తల్లిదండ్రులు అనారోగ్యానికి గురికావడంతో కుమారుడు వైద్యశాలకు తీసుకువెళ్లి వైద్య సేవలు అందిస్తున్నాడు. ఈ నేపథ్యంలో సుబ్బారావు గురువారం ఉదయం ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురికావడంతో తొలుత చీరాల, తర్వాత గుంటూరులోని వైద్యశాలకు తరలించారు. అక్కడ మధ్యాహ్నం మృతిచెందడంతో సాయంత్రం భౌతికకాయాన్ని స్వగ్రామానికి చేర్చారు. అప్పటి వరకు భర్తకు ఏమైందో తెలియని సుబ్బులు ఒకపక్క అనారోగ్యంతో బాధపడుతూనే ఇంతకాలం తనతో కలిసి జీవించిన భర్త మృతిచెందడంతో తీవ్ర శోకంతో కొద్ది గంటల్లోనే మరణించారు. దీంతో ఆ ఇంట తీవ్ర విషాదం నెలకొంది. భార్యాభర్తలిద్దరూ కొద్దిగంటల్లోనే కన్నుమూయడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ప్రమాదాల రూపంలో వెంటాడిన మృత్యువు

ఆటో- లారీ ఢీకొన్న సంఘటనలో దంపతుల దుర్మరణం

సంఘటన స్థలంలో పరిస్థితి

కారంచేడు, న్యూస్‌టుడే: ఎదురెదురుగా ఆటో-లారీ ఢీకొనడంతో భార్యాభర్తలు మృత్యువాత పడగా ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. కారంచేడు గ్యాస్ గోదాం వద్ద శుక్రవారం మధ్యాహ్నం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కారంచేడు పోలీసుల కథనం మేరకు.. పర్చూరు మండలం ఉప్పుటూరు గ్రామానికి చెందిన కొమ్మనబోయిన రాఘవయ్య(74), భార్య సింగమ్మ(70)తో పాటు అదే గ్రామానికి చెందిన నట్టువ భార్గవి, ఆమె తల్లి ఎస్.రమాదేవి, మేనల్లుడు హర్షవర్ధన్‌తో పాటు పోతుకట్ల గ్రామానికి చెందిన నాగూర్‌లు చీరాల వెళ్లేందుకు పర్చూరులో ఆటో ఎక్కారు. కారంచేడులోని గ్యాస్ గోదాం వద్ద ఆటోను చీరాల నుంచి పోతుకట్లకు పీడీఎస్ బియ్యం లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో రాఘవయ్య, సింగమ్మలు అక్కడికక్కడే మృతిచెందగా భార్గవి, రమాదేవి, నాగూర్‌లకు గాయాలు కాగా హర్షవర్ధన్ కాలి తుంటి భాగం విరిగింది. చీరాలకు చెందిన ఆటో డ్రైవర్ శివకుమార్‌కు ముఖభాగంలో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం క్షతగాత్రులను చీరాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. భార్యాభర్తల మృతదేహాలకు ఆసుపత్రిలో శవపరీక్షల అనంతరం, కుటుంబ సభ్యులకు అప్పగించామని కారంచేడు ఎస్సై ఖాదర్‌బాషా తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

రాఘవయ్య సింగమ్మ (పాత చిత్రాలు)

పదేళ్ల క్రితం కుమారులిద్దరూ..

కె.రాఘవయ్య, సింగమ్మలకు ముగ్గురు కుమారులు. పదేళ్ల క్రితం పెద్దకుమారులు వెంకటేశ్వరరావు, సురేష్‌లు రోడ్డు ప్రమాదంలోనే మరణించారు. ప్రస్తుతం వీరిద్దరూ చిన్న కుమారుడైన రవి వద్ద ఉంటున్నారు. ఆసుపత్రికి వెళ్లే క్రమంలో ఆటో ఎక్కగా రోడ్డు ప్రమాద రూపంలో భార్యాభర్తలిద్దరూ మృత్యువాత పడ్డారు. ఈ కుటుంబంలో ఇప్పటి వరకు నలుగురు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుని కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఏలూరి ఫోన్‌లో పరామర్శించి ధైర్యం చెప్పారు. రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి చెందడం బాధాకరమని తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో ‌కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 124, రిటైల్ ధర - 151, చికెన్ విత్‌స్కిన్ - 219, చికెన్ స్కిన్‌లెస్ - 249.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 252 చికెన్ స్కిన్‌లెస్ - 262.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 575 (వాణిజ్య & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.96/-.

91.9FM Vijayawada
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్‌ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

బైక్ పడిపోయిందని నటిస్తూ.. సాయం చేసే వ్యక్తి ఫోన్ చోరీ

గూడవల్లి (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: మనిషిలో ఉండే మానవత్వాన్ని దొంగలు తమకు అనుకూలంగా మార్చుకుని చేతివాటం చూపిస్తున్నారు. తీరంలోని చెరుకుపల్లి మండలం, గూడవల్లి సాయిబాబా ఆలయం వద్ద జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు యువకులు బైక్‌తో సహా కింద పడ్డారు. సమీపంలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న గ్రామానికి చెందిన గరికపాటి భాను ప్రకాష్ ద్విచక్ర వాహనాన్ని లేపే ప్రయత్నం చేశారు. అప్పటికే కింద పడిన యువకుల్లో ఒకడు పైకి లేచి చేతులతో దుస్తులు దులుపుకొంటూ భాను ప్రకాష్ వెనుకకు వెళ్లాడు. బైక్ లేపుతున్న సమయంలో అతడి ప్యాంటు జేబులోని ఫోన్ అపహరించాడు. వెంటనే మరొక యువకుడు బైక్‌ను స్టార్ట్ చేసి మెరుపు వేగంతో అక్కడి నుంచి చెరుకుపల్లి వైపు వెళ్లిపోయారు. తన జేబులో నుంచి ఏదో తీసినట్లు గమనించిన బాధితుడు ఫోన్ ఇవ్వాలని అరుస్తూ బైక్ వెంట కొద్ది దూరం వరకు పరిగెత్తాడు. కానీ ప్రయోజనం లేకుండా పోయింది. చెరుకుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

19 అంశాలు ఆమోదం

రేపల్లె అర్బన్: రేపల్లె పురపాలక సంఘం కౌన్సిల్ హాల్లో శుక్రవారం వైస్‌ఛైర్‌పర్సన్ కట్టా మంగ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. అజెండాలో పొందుపర్చిన 19 అంశాలను సిబ్బంది చదివి విని పించగా సభ్యులు ఆమోదించారు. వైస్‌ఛైర్మన్ ప్రశాంతకుమార్, కమిషనర్ సాంబశివరావు, డీఈ మధుసూదనరావు, ఏఈ శామ్యూల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామచంద్రరావు పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి సాయం

కొల్లూరు: పేదరికానికి తండ్రి అనారోగ్యం తోడవడంతో కొల్లూరు శివారు కేటీ కాలనీకి చెందిన తుపాకుల రజిని చదువు మధ్యలో ఆపేశారు. విషయం తెలుసుకున్న తెదేపా మండల కన్వీనర్ మైనేని మురళీకృష్ణ గృహలక్ష్మి కన్‌స్ట్రక్షన్స్ యజమాని తూమాటి శ్యాంబాబుకు తెలియజేశారు. ఆయన పెద్దమనసుతో ఎమ్మెల్యే ఆనందబాబు చేతుల మీదుగా శుక్రవారం రూ.30 వేలు విద్యార్థినికి అందజేశారు.

మున్సిపాలిటీలో సమస్యలపై కమిషనర్‌తో ఫోన్‌ఇన్ నేడు

ఈనాడు మీతోడు

రేపల్లె పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, వీధి దీపాలు వెలగకపోవడం, పారిశుద్ధ్యం, మురుగు కాలువల్లో పూడికతీత, దోమల బెడద, కుక్కలు, పందులు, ఆవుల సంచారం తదితర సమస్యలను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లే అవకాశాన్ని ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా ఈనాడు కల్పిస్తోంది. ప్రజలు వివరించే సమస్యలకు పురపాలక సంఘ కమిషనర్ కార్ల సాంబశివరావు సమాధానమిచ్చి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు. మీరు చేయాల్సిందల్లా కింది నంబర్లకు ఫోన్ చేయడమే. - రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే

ఫోన్ నంబర్లు: 98499 07936, 80085 73136
తేదీ: 01-11-2025 (శనివారం)
సమయం: ఉదయం 10 నుంచి 11 గంటల వరకు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

? కర్లపాలెం- బాపట్ల జాతీయ రహదారిలో పాతనందాయపాలెం వెళ్లే రోడ్డు సమీపంలో చెత్త, వ్యర్థాలు వేస్తున్నారు. - ప్రయాణికులు ✔ రహదారి పక్కన పారబోసిన చెత్త, వ్యర్థాలు తొలగించి వేయకుండా చర్యలు తీసుకుంటాం. - శ్రీనివాసరావు, ఎంపీడీవో -న్యూస్‌టుడే, కర్లపాలెం

? రేపల్లె 18వ వార్డు శివారు ఎన్టీఆర్ నగర్‌లో పలుచోట్ల వీధి దీపాలు వెలగడంలేదు. -సాంబశివరావు, స్థానికుడు. ✔ వెలగని దీపాలు గుర్తించి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం. -శామ్యూల్, మున్సిపల్ ఏఈ రేపల్లె -న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్

? భట్టిప్రోలు రథం సెంటరులో సాయంత్రం సమయంలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటోంది. నడిచి వెళ్లేవారికి ఇబ్బందికరంగా మారింది. రహదారిపై వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకోండి. - శ్రీనివాస్, భట్టిప్రోలు ✔ ఆ ప్రాంతంలో వాహనాలు రహదారిపై నిలిపితే అపరాధ రుసుం విధిస్తాం. - శివయ్య, ఎస్సై, భట్టిప్రోలు -న్యూస్‌టుడే, భట్టిప్రోలు

? ఖాజీపాలెం జూనియర్, డిగ్రీ కళాశాలకు వెళ్లే రోడ్డుపై కొద్దిపాటి వర్షానికే నీరు నిలుస్తున్నాయి. - వెంకట్రామయ్య, ఖాజీపాలెం ✔ పరిశీలించి నీరు నిల్వకుండా చర్యలు తీసుకుంటాం. - శివకుమార్, పంచాయతీ కార్యదర్శి, ఖాజీపాలెం -న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం

? గుళ్లపల్లి హైస్కూల్ వెనుక వీధిలో రాత్రి సమయంలో వీధి దీపాలు వెలగడం లేదు. -ప్రసాద్, గుళ్లపల్లి ✔ రెండు రోజుల్లో మరమ్మతులు చేయించి దీపాలు వెలిగిస్తాం. - శ్రీనివాసన్, ఈవోపీఆర్డీ, చెరుకుపల్లి - న్యూస్‌టుడే, గుళ్లపల్లి, (చెరుకుపల్లి గ్రామీణ)

నేలవాలింది.. నష్టాన్ని మిగిల్చింది

వేమూరు, కొల్లూరు, న్యూస్‌టుడే

ఉద్యాన పంటలకు మొంథా దెబ్బ

కొల్లూరు మండలం పోతార్లంకలో విరిగిపడిన అరటి తోట

కొల్లూరు మండలం పెసర్లంకకు చెందిన కమ్మెల వెంకటేశ్వరరావు ఎకరం రూ. 60వేల చొప్పున మూడు ఎకరాలు కౌలుకు తీసుకుని అరటి సాగుచేశారు. ప్రస్తుతం కాయలు తయారు అవుతున్నాయి. ఇప్పటి వరకు మూడు ఎకరాలకు కౌలు కాకుండా పెట్టుబడి రూ. 2లక్షలు అయ్యింది. ఇంకో నెలలో పంటను కోసి మార్కెట్లో విక్రయించి సొమ్ము చేసుకుందామనుకున్నాడు. ఇంతలో మొంథా తుపాను ప్రభావంతో మొత్తం నేల వాలింది. ప్రస్తుతం విరిగిపడిన అరటి చెట్లు తొలగించడానికి ఎకరాకు రూ.8వేల చొప్పున మూడు ఎకరాలకు రూ.24వేలు అవుతుంది. నియోజకవర్గంలో వందల మంది రైతులు ఇలాంటి పరిస్థితులతో విలవిలలాడుతున్నారు.

✤ ఉద్యానవన శాఖాధికారుల వివరాల ప్రకారం నియోజకవర్గంలో 13,400 ఎకరాల్లో రైతులు ఉద్యాన పంటలు సాగుచేస్తున్నారు. వీటిలో ప్రధానంగా అరటి 1600 ఎకరాలు, పసుపు 1400 ఎకరాల్లో మిగతా దానిలో కూరగాయలు, వివిధ వాణిజ్య పంటలు సాగవుతున్నాయి. రెండు నెలల క్రితం కృష్ణానది వరదలకు పసుపు నీట మునిగి దెబ్బతింది. అరటి రైతుల పరిస్థితి పర్వాలేదు అనుకుంటే తుపాను కారణంగా నేలవాలింది. కూరగాయల తోటలు, తమలపాకు, బొప్పాయి తదితర పంటలు కూడా దెబ్బతిన్నాయి.

వందల ఎకరాల్లో దెబ్బతింది

కొల్లూరు, భట్టిప్రోలు, అమృతలూరు, చుండూరు మండలాల్లో 918.2 హెక్టార్లలో అరటి దెబ్బతిన్నట్లు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. ఒక్క కొల్లూరు మండలంలో తమలపాకు 38 హెక్టార్లలో, కూరగాయలు 20 హెక్టార్లలో, బొప్పాయి 6 హెక్టార్లలో దెబ్బతింది.

ప్రభుత్వం ఆదుకోవాలి

నాకున్న మూడు ఎకరాల్లో నిమ్మతోటలో అంతర పంటగా అరటి వేశాను. ప్రస్తుతం అవి గెలలు వచ్చి, పక్వానికి తయారు అవుతున్నాయి. ఈ తుపాను దెబ్బకు చెట్లు పడిపోయాయి. ఈ విషయం ఉద్యానవన శాఖ అధికారులకు వివరిస్తే పట్టించుకోవడం లేదు. ఉన్నతాధికారులు చొరవ తీసుకుని అంతర పంట సాగు చేస్తూ నష్టపోయిన రైతులకు ప్రభుత్వ సాయం అందించేలా కృషి చేయాలి. - ఎ.మహేంద్రబాబు, రైతు యడ్లపల్లి

వివరాలు నమోదు చేస్తాం

నియోజకవర్గంలో ఉద్యానవన శాఖ పంటలకు సంబంధించి 977 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. దీనిపై ఉన్నతాధికారులకు ప్రాథమిక సమాచారం ఇచ్చాం. వారి ఆదేశాల మేరకు బాధిత రైతుల వివరాలు నమోదు చేస్తాం. - కల్యాణ్ చక్రవర్తి, ఉద్యాన వన శాఖాధికారి

ప్రతిభ చాటి.. బహుమతులు గెలిచి

బాపట్ల, న్యూస్‌టుడే: ఈనాడు ఆధ్వర్యంలో వివేక పాస్టర్ పాఠశాల, జమ్ములపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. చిత్రలేఖనం పోటీల్లో 8, 9, 10 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. వివేక పాస్టర్ పాఠశాలలో నిర్వహించిన పోటీలో వర్షిణి ప్రథమ, ఆశ్లేష ద్వితీయ, హిమబిందు తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ మోహన్ బహుమతులు ప్రదానం చేశారు. జమ్ములపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో సాయిమనోజ్ ప్రథమ, హెప్సిబా ద్వితీయ, రత్నం తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు పాఠశాల హెచ్ఎం కృష్ణారావు, పీడీ వీరచంద్ర, ఉపాధ్యాయిని విక్టోరియమ్మ బహుమతులు అందజేశారు.

వివేక పాస్టర్ పాఠశాలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న ప్రిన్సిపల్ మోహన్

జమ్ములపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న హెచ్ఎం కృష్ణారావు

ప్రదర్శనలో ఎమ్మెల్యే నరేంద్రవర్మ, భాజపా జిల్లా అధ్యక్షుడు బంగారుబాబు

2కె రన్‌లో డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు తదితరులు

ఉత్తమ సేవలు అందించండి

రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా అధికారులు

నగరం: గ్రామాల్లోని పేదలకు మెరుగైన సేవలు అందివ్వాలని జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు లోకేష్, లక్ష్మణ్, మల్లికార్జున్ అన్నారు. మండలంలోని పెదమట్లపూడిలోని ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్ర పరిసరాలను, రికార్డులను పరిశీలించారు. పనితీరు మరింత మెరుగు పరచుకోవాలని సిబ్బందికి సూచించారు.

బ్రహ్మం గారి గృహాన్ని పునర్నిర్మించాలి

బాపట్ల, న్యూస్‌టుడే: భారీ వర్షాలకు బ్రహ్మం గారి మఠంలో స్వామి గృహం పడిపోవటం బాధాకరమని విశ్వ బ్రాహ్మణుల సంఘం జిల్లా అధ్యక్షుడు జగదీష్ అన్నారు. పట్టణంలోని సంఘం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కూలిన ఇంటిని వెంటనే పునర్నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. నేతలు లక్ష్మణమూర్తి, సుధాకర్, అనిల్‌కుమార్, ప్రసాద్ పాల్గొన్నారు.

నష్ట తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

కొల్లూరు, వేమూరు, న్యూస్‌టుడే: లంక గ్రామాల్లో దెబ్బతిన్న ఉద్యానవన పంటల నష్టతీవ్రతను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే ఆనందబాబు తెలిపారు. తుపాను ప్రభావంతో కొల్లూరు మండలం గాజుల్లంక, పెసర్లంక, చింతలంకలో దెబ్బతిన్న అరటి, కూరగాయల పంటలను ఆయన పరిశీలించారు. అన్నదాతలను వివరాలడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కృష్ణానది వరద కారణంగా లంక గ్రామాల్లో పసుపు, కంద పంటలు దెబ్బతిన్నాయని, ఇప్పుడు తుపాను కారణంగా అరటి, బొప్పాయి, తమలపాకు తోటలు దెబ్బతిన్నాయని వివరించారు. తెదేపా నాయకులు పాల్గొన్నారు.

నేలవాలిన అరటి పొలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

సీఎం సహాయనిధి పేదల పాలిట వరం

చెక్కు అందజేస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరం లాంటిదని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. రేపల్లె తెదేపా కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 48 మందికి వైద్యం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 82.67 లక్షల చెక్కులు, మంజూరు పత్రాలు అందజేశారు. కూటమి నాయకులు మత్తి భాస్కరరావు, మేకా రామకృష్ణ, శివప్రసాద్, ధర్మజేత తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా ప్రభుత్వం

బాపట్ల, న్యూస్‌టుడే: అనారోగ్యానికి గురైన పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆసుపత్రుల బిల్లుల వల్ల ఆర్థిక భారం పడకుండా సీఎం సహాయ నిధి ద్వారా సీఎం చంద్రబాబు ఉదారంగా సాయం చేస్తూ అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. తెదేపా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో 84 మంది లబ్ధిదారులకు రూ. 46 లక్షల విలువైన సీఎం ఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.

దేశ సమైక్యతకు ప్రతీక పటేల్

బాపట్ల, న్యూస్‌టుడే: దేశ సమైక్యతకు సర్దార్ వల్లభాయ్‌పటేల్ ప్రతీకగా నిలిచారని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి సందర్భంగా పురపాలక ఉన్నత పాఠశాల నుంచి ఛత్రపతి శివాజీ స్మారక సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన ఐక్యతా ప్రదర్శనను ఆయన ప్రారంభించి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పటేల్ గొప్ప దేశభక్తుడన్నారు. భాజపా జిల్లా అధ్యక్షుడు బంగారుబాబు మాట్లాడుతూ పటేల్‌ను స్ఫూర్తిగా తీసుకుని యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. పురపాలక కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పటేల్ చిత్రపటానికి కమిషనర్ రఘునాథరెడ్డి, అధికారులు, ఉద్యోగులు పూలమాల వేసి నివాళి అర్పించారు.

రేపల్లె అర్బన్, అమృతలూరు, న్యూస్‌టుడే: దేశ సమైక్యత, సమగ్రతే గొప్పదని చాటిచెప్పిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్‌పటేల్ దేశభక్తి అందరికీ స్ఫూర్తిదాయకమని రేపల్లె డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు అన్నారు. సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతిని పురస్కరించుకుని పోలీసుశాఖ ఆధ్వర్యంలో పట్టణంలో శుక్రవారం 2కె రన్ నిర్వహించారు. సీఐ మల్లికార్జునరావు, సిబ్బంది పోతురాజు, పవన్, వీరాంజనేయులు తదితరులు 2కె రన్‌లో పాల్గొన్నారు. రేపల్లె అనగాని భగవంతరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పటేల్ దేశానికి చేసిన సేవలు విద్యార్థులకు వక్తలు వివరించారు. అనంతరం ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వాలంటీర్లు పట్టణంలో ఐక్యతా ర్యాలీ నిర్వహించారు. అమృతలూరు మండలంలోని పాఠశాలల్లో సర్దార్ వల్లభాయ్‌పటేల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

నగరం: సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి సందర్భంగా వెలగపూడి రామకృష్ణ కళాశాలలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం గ్రామ పుర వీధుల్లో ప్రదర్శనలు నిర్వహించారు. ప్రిన్సిపల్ అనగాని హరికృష్ణ, ఎన్ఎస్ఎస్ అధికారి మన్నెం శివయ్య, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

మలుపులో జాగ్రత్త సుమా

పిట్టలవానిపాలెం మండలంలో రహదారులకు ఇరువైపులా పిచ్చి మొక్కలు విపరీతంగా పెరగటంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. చందోలు నుంచి చోడిపాలెం వెళ్లే ప్రధాన రహదారికి నదీముల్లాయపాలెం మలుపు వద్ద పిచ్చి మొక్కలు పెరిగి ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. రహదారి అభివృద్ధి పనులతో పాటు, మలుపుల వద్ద పిచ్చి మొక్కలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం

నీళ్లు దాటితేనే బడికి

తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు ఆరుంబాక ఎంపీపీ పాఠశాల చుట్టూ నాలుగు రోజులుగా వర్షపు నీరు నిలిచింది. శుక్రవారం పాఠశాలకు వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు నీళ్లలో నడిచి బడిలోకి వెళ్లారు. నీరు పోయే పరిస్థితి లేకపోవడంతో బడికి వచ్చే విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని హెచ్ఎం బాపూజీ ఆవేదన వ్యక్తం చేశారు. బడి చుట్టూ నీరు చేరడం, పక్కనే పశువుల వ్యర్థాలు నీటిలో కలవడంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అధికారులు తక్షణమే స్పందించి నీటిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, ఆరుంబాక (చెరుకుపల్లి గ్రామీణ)

చివరి మజిలీకి చిక్కులే

మండలంలోని భవనం వారిపాలెం శ్మశానవాటికకు వెళ్లే మార్గం అధ్వానంగా మారింది. దారిలోని గుంతల్లో వర్షపునీరు నిల్వటంతో పాటు రహదారి పక్కన పిచ్చి మొక్కలు మొలవడంతో చివరి మజిలీకి చిక్కులు తప్పడం లేదని స్థానికులు వాపోతున్నారు. పాత రెడ్డిపాలెం, ఎస్సీ కాలనీ వాసులు ఇక్కడ అంతిమ సంస్కారాలు నిర్వహిస్తారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సీసీ రోడ్డు నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం

బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

జిల్లా పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో పాఠశాల సిబ్బంది

చెరుకుపల్లి, న్యూస్‌టుడే : చెరుకుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాల్ బ్యాడ్మింటన్ జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహించారు. ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు డివిజన్‌లోని పలు మండలాలకు చెందిన సుమారు 50 మంది క్రీడాకారులు 20మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అండర్ 14 బాలుర జట్టుకు రిహాన్, జుబేర్, యష్మిత్ అఖిల్, ఎస్ రోహిత్, ఎంపిక కాగా బాలికల జట్టులో ఎస్ చరిత, ఎస్‌డీ మెహరున్నీసా, అక్షయ, హేమకృష్ణ, సంయుత, ఎంపిక అయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాటూరి లక్ష్మీనారాయణ వారిని అభినందించారు.

భాజపా మండల కన్వీనర్‌గా గౌతమ్ సాయిరాం

చెరుకుపల్లి, న్యూస్‌టుడే : భాజపా మండల కన్వీనర్‌గా మండలానికి చెందిన పెసుమర్తి గౌతమ్ సాయిరాం నియమితులయ్యారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కొండమీది బంగారుబాబు ఈమేరకు గౌతమ్‌సాయిరాంకు నియామక పత్రం అందించారు. గౌతమ్‌సాయిరాం మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. జిల్లా పార్టీ ప్రధానకార్యదర్శి కె. వెంకటరామకృష్ణ, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

జెండా ఆవిష్కరించి నినాదాలు చేస్తున్న నాయకులు

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే : కార్మిక హక్కుల సాధనలో శతాబ్దం పైగా పోరాటాలు చేసిన ఘన చరిత్ర ఏఐటీయూసీకే దక్కుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అన్నారు. పట్టణంలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుక వారి కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరించారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లెలో శుక్రవారం ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం, ఆర్టీసీ బస్టాండ్ ఎదుట, ఇసుకపల్లి తదితర ప్రాంతాల్లో జెండా ఆవిష్కరించారు. నాయకులు భిక్షాలు, వాణిశ్రీ, రమేష్, శ్రీనివాసరావు, శివరామకృష్ణ, కనకారావు, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

137 కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ

బాధితులకు బియ్యం, నిత్యావసరాలు అందజేస్తున్న నాయకులు, అధికారులు

రేపల్లె అర్బన్: మండలంలోని పెనుమూడి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని శుక్రవారం తెదేపా నేతలు సందర్శించారు. వరద ప్రభావిత గ్రామం పల్లెపాలేనికి చెందిన 137 కుటుంబాలకు ఆహార పదార్థాలు వడ్డించారు. ప్రభుత్వం ప్రకటించిన మేరకు కుటుంబానికి 50 కిలోల బియ్యం, నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. పుష్కర ఘాట్ వద్ద కృష్ణానది వరద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. అనగాని శివప్రసాద్, పంతాని మురళీధరరావు, ఆర్డీవో రామలక్ష్మి, తహసీల్దారు శ్రీనివాసరావు, కరకట్ట పర్యవేక్షణ ఏఈ నాగేశ్వరనాయక్ పాల్గొన్నారు.

అంకితభావంతోనే గుర్తింపు

విలియం ఫ్రాన్సిప్ దంపతులను సన్మానిస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు

భట్టిప్రోలు, న్యూస్‌టుడే : అంకితభావంతో పనిచేసే ఉద్యోగులకు గుర్తింపు వస్తుందని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి కేసనశెట్టి సురేష్ అన్నారు. మండలంలోని కారుమూరు- పల్లెకోన జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు పమిడిపల్లి విలియం ఫ్రాన్సిస్ శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. పాఠశాల ఆవరణలో అభినందన సభ నిర్వహించి ఫ్రాన్సిస్ దంపతులను సన్మానించారు. దేశ పౌరులను తీర్చిదిద్దటంలో ఉపాధ్యాయ పాత్ర కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నీలం దేవరాజ్, ప్రధానోపాధ్యాయులు మాచర్ల మోహనరావు, రామకోటేశ్వరరావు, ఎం.అరుణకుమారి, చంద్రశేఖరవర్మ, శ్రీనివాసశర్మ, నల్లపాటి సాంబశివరావు, వైద్యులు ప్రబంధ, ప్రమోద, బ్యాంకు ఉద్యోగులు ప్రణయ, రాజేష్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల వివరాలు నమోదు చేస్తాం

వేమూరు, న్యూస్‌టుడే: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కనీసం 33 శాతం పంట దెబ్బతిన్న రైతుల వివరాలు నమోదు చేస్తామని మండల వ్యవసాయాధికారి ప్రేమ్‌సాగర్ తెలిపారు. మండలంలోని బూతుమల్లి, పెరవలి, వేమూరు తదితర ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో వరి పొలాలను పరిశీలించి బాధిత రైతుల వివరాలు నమోదు చేశామని చెప్పారు.

పింఛన్ల పంపిణీపై సమీక్ష

చెరుకుపల్లి, న్యూస్‌టుడే : పింఛన్ల పంపిణీ 1వ తేది ఉదయం 10 గంటలలోపు 90శాతం పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో షేక్ మహబూబ్ సుబానీ కోరారు. శుక్రవారం ఆయన పంపిణీకి నియమితులైన సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఉదయం 6 గంటలకు పంపిణీ ప్రారంభించాలని కోరారు.

మైక్రోస్కోప్‌లు అందజేత

పెదపూడి, (అమృతలూరు),: పెదపూడి జడ్పీ ఉన్నత పాఠశాలకు శుక్రవారం రెండు మైక్రోస్కోప్‌లను అందజేశారు. తురుమెళ్ల గ్రామంలోని కొడాలి దశరథ రామయ్య మెమోరియల్ జూనియర్ కళాశాల 18 ఏళ్ల క్రితం మూతపడింది. ఈ కళాశాలకు చెందిన పరికరాలను అప్పటి కమిటీ ప్రతినిధి భానుప్రసాద్ సహకారంతో అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు ప్రదీప్‌కుమార్ దాతకు కృతజ్ఞతలు తెలిపారు.

బాల్య వివాహాలు నేరం

చుండూరు, న్యూస్‌టుడే: బాలికలు గుడ్‌టచ్.. బ్యాడ్‌టచ్‌పై అవగాహన పెంచుకోవాలని హెచ్ఎం శ్రీనివాసరావు తెలిపారు. చుండూరు మండలం యడ్లపల్లి ఉన్నత పాఠశాలలో ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో బాలికలకు బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. సంస్థ కో-ఆర్డినేటర్ కె. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ మృతికి నివాళి

చుండూరు, న్యూస్‌టుడే: చుండూరు మండల పరిషత్తు మాజీ ఎంపీపీ ఉయ్యూరు జయలక్ష్మి(80) గుండెపోటుతో మరణించారు. ఈమెకు ఇద్దరు కుమారులు వారిలో పెద్ద కుమారుడు అప్పిరెడ్డి ప్రస్తుతం చుండూరు సర్పంచిగా పనిచేస్తున్నారు. అయితే ఆమె కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో 2006 నుంచి 2010 వరకు ఎంపీపీగా పనిచేశారు. ఈమె మృతి పట్ల పలువురు వైకాపా నాయకులు సంతాపం తెలిపారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

చందోలు(పిట్టలవానిపాలెం): ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని చందోలు ఎస్సై శివకుమార్ అన్నారు. జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలంలోని చందోలు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో శిక్షణ ఎస్సై రాజ్యలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపడాలి

బాపట్ల టౌన్: మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపడాలని ఎంపీడీవో బి.బాబురావు పంచాయతీ సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఆయన ఈస్ట్ పిన్నిబోయినవారిపాలెం గ్రామాన్ని సందర్శించి పనులను పర్యవేక్షించారు. ఆయన వెంట పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

ప్రకృతి విపత్తులపై అవగాహన ఉండాలి

పేటేరు(రేపల్లె అర్బన్), న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే ప్రకృతి విపత్తులపై అవగాహన పెంచుకోవాలని ఎన్‌డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ కమాండెంట్ ఈశ్వరరావు అన్నారు. రేపల్లె మండలం పేటేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. తుపాను, వరద, భూకంపం సంభవించిన వేళ ప్రజలకు సిబ్బంది చేసే సేవలను వివరించారు. వరద నీటిలో చిక్కుకున్న, ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే విధానాలపై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు బాబూజీ తదితరులు పాల్గొన్నారు.

7న చీరాలలో ధర్నా

కనగాల (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు గతేడాది చేనేత సదస్సులో ఇచ్చిన హామీలు ఇంత వరకు అమలు చేయలేదని ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని కనగాలలో నేత కార్మికులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ ఈనెల 7న చీరాలలోని చేనేత, జౌళి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తీరంలోని చేనేత కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మేరకు నేతలతో కలిసి ఆయన కరపత్రాలను ఆవిష్కరించారు.

శివాలయాల్లో ఆధ్యాత్మిక శోభ

ప్రత్యేక అలంకరణలో స్వామి

చెరుకుపల్లి, న్యూస్‌టుడే : మండలంలోని శివాలయాలు ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్నాయి. చెరుకుపల్లి బాలకోటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం స్వామికి పంచామృతాభిషేకం నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. మహిళలు పెద్దసంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. హోమం నిర్వహించారు. అనంతరం సమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు కొన్నిపాటి భాస్కరరావు, కార్యదర్శులు కాగిత దుర్గాప్రసాద్, తిరువీధులు ఆంజనేయులు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సీతారామ కల్యాణ వేదిక ప్రారంభం

భట్టిప్రోలు, న్యూస్‌టుడే : అద్దేపల్లిలో శ్రీరామ నామ క్షేత్రం నందు ఆధ్యాత్మిక కమిటీ ఆధ్వర్యంలో నిర్మించిన సీతారామ కల్యాణ వేదికను కృష్ణాజిల్లా మొవ్వ మండలం పెదముత్తేవి మహా పీఠాధిపతులు ముత్తేవి గౌరకృష్ణ గురువారం ప్రారంభించారు. ఉదయం 8 గంటలకు శ్రీమహాగణపతి పూజ, శ్రీలక్ష్మి గణపతి హోమం, సుదర్శన, సీతారామ విశేష, శ్రీఆంజనేయ- మన్యుసూక్త, నవగ్రహ, రుద్ర

యజ్ఞంలో పాల్గొన్న భక్తులు

అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ నేడు

నగరం, న్యూస్‌టుడే: నగరం శ్రీరామ మందిరంలో శనివారం ఉదయం పది గంటలకు శ్రీ అభయాంజనేయ స్వామి ఏకశిల విగ్రహ ప్రతిష్ఠ నిర్వహిస్తున్నట్లు శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకుని నాలుగు రోజులుగా పది మంది పురోహితులు, పదుల సంఖ్యలో దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విగ్రహ ప్రతిష్ఠ అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

ముంపు సమస్యతో అవస్థలు

ముత్తాయపాలెంలో జడ్పీ ఉన్నత పాఠశాల రోడ్డులో నిలిచిన నీరు

బాపట్ల, బాపట్ల వెస్ట్: ముత్తాయపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల రోడ్డులో నీరు నిలిచి రాకపోకలకు విద్యార్థులు, స్థానికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. రోడ్డుపై నిలిచిన నీటిని పంచాయతీ సిబ్బంది తొలగించకపోవడంతో నిల్వ ఉండి దుర్వాసన వస్తోంది. దోమల సమస్య పెరిగింది. పటేల్ నగర్‌లోని తపాలా కార్యాలయం చుట్టూ నీరు చేరింది. కార్యాలయానికి వస్తున్న ప్రజలు నీటిలో నుంచి వెళ్లటానికి అవస్థలు పడుతున్నారు. నిల్వ ఉన్న నీటిని తొలగించాలని కోరుతున్నారు.

ఇందిరాగాంధీకి నివాళి

అద్దంకి, న్యూస్‌టుడే: దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతిని రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఇందిరానగర్‌లోని ఆమె విగ్రహం వద్ద సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

(c) eenadu

చీరాల

• చీరాల • అద్దంకి • పర్చూరు

ఎస్సీ కుటుంబాలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు

దుద్దుకూరు (ఇంకొల్లు): దుద్దుకూరులోని ఎస్సీ కుటుంబాలకు గ్రామ వికాస్ సొసైటీ ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందజేసింది. ఎన్నారై రాయని నళిని రూ.75 వేలు అందజేయగా వాటితో 12 కుటుంబాలకు ఇండేన్ గ్యాస్ పొయ్యి, సిలిండర్లను శుక్రవారం సొసైటీ ప్రతినిధులు లబ్ధిదారులకు అందజేసినట్లు ప్రతినిధి చెన్నుపాటి జనార్దనరావు తెలిపారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

అద్దంకి: కొత్త విద్యుత్తు టవర్ల పైన తీగలు మార్చే నిమిత్తం శనివారం ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరాకు అంతరాయం కలుగుతుందని డీఈఈ దామోదరం తెలిపారు. కొత్త దామావారిపాలెం, హోండా షోరూం, ఏఎస్ రాణి పెట్రోలు బంకు, భవానీ కూడలి వరకు రోడ్డుకు తూర్పువైపు, శింగరకొండ ఫీడర్ పరిధిలోని ద్వారకానగర్, ఆటోనగర్, శింగరకొండ, శింగరకొండపాలెం తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదని చెప్పారు.

ట్యాంకర్లతో నీటి సరఫరా

అద్దంకి, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో అద్దంకి పురపాలక సంఘం పరిధిలో నీటి సరఫరా నిలిచింది. ఊటబావుల పై నుంచి నీరు ప్రవహిస్తుండటంతో మోటార్లు పనిచేయడం కష్టంగా మారింది. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మూడు రోజులుగా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. రెండు రోజుల అనంతరం కాకానిపాలెం, ఏఎంసీ కార్యాలయం పరిధిలోని రెండు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తామని ఏఈ జి.లోకేష్ తెలిపారు.

గుండ్లకమ్మ వంతెనపై మట్టి తొలగింపు

అద్దంకి, న్యూస్‌టుడే: గుండ్లకమ్మ వంతెనపై పేరుకున్న మట్టిని ర.భ.శాఖ సిబ్బంది రెండు రోజులుగా తొలగిస్తున్నారు. ఇటుక బట్టీలకు తరలించే మట్టి సుద్దలు వంతెనపై పడటంతో అవి కాస్తా అంచుల్లో పేరుకున్నాయి. వర్షపు నీరు రంధ్రాల్లో నుంచి దిగువకు వెళ్లేందుకు వీలుగా మహిళా సిబ్బంది మట్టిని తొలగిస్తున్నారు.

రూ.22.77 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం

మాట్లాడుతున్న తెదేపా కౌన్సిలర్లు రజని, జాకీరా

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి పురపాలక సంఘం సాధారణ సమావేశంలో రూ.22.77 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. శుక్రవారం పురపాలక సాధారణ సమావేశం చైర్‌పర్సన్ లక్ష్మీబాయి ఎస్తేరమ్మ అధ్యక్షతన నిర్వహించారు. మొత్తం 27 అంశాలను ఆర్ఓ అద్దనరావు చదివి వినిపించారు. దీనిలో రూ.15 కోట్లతో చేపట్టనున్న మినీ బైపాస్ నిర్మాణం, రూ.3.90 కోట్లతో అద్దంకి టౌన్‌హాల్ నిర్మాణం, ఎస్సీ ఉప ప్రణాళిక నిధులు రూ.మూడు కోట్లు, ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (గ్రాంటు) రూ.1.25 కోట్లతో అభివృద్ధి పనులు, సాధారణ నిధులతో 1, 18, 19 వార్డుల్లో చేపట్టనున్న సైడు కాలువలు, సిమెంటు రహదారుల నిర్మాణానికి ఏకగ్రీవంగా ఆమోదించారు.

అన్ని వార్డులకు సమాన అవకాశాలు ఇవ్వాలి..

పురపాలక సంఘం పరిధిలో మంజూరైన (గ్రాంట్లు) సాధారణ నిధులను అన్ని వార్డులకు సమానంగా ఇవ్వాలంటూ ఒకటో వార్డు కౌన్సిలర్ కొత్తగిరి వెంకట సుబ్బారావు(బాబు) కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి తెదేపా కౌన్సిలర్లు మాగులూరి తిరుపతమ్మ, కుపా రజని, రంగిశెట్టి సుభాషిణి, షేక్ జాకీరా, మొండితోక సీతమ్మ తదితరులు అభ్యంతరం వ్యక్తం చేశారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో తెదేపా కౌన్సిలర్ల వార్డుల్లో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని, ప్రస్తుతం అన్ని వార్డుల్లో సమానంగా అభివృద్ధి జరుగుతున్న సమయంలో వైకాపా కౌన్సిలర్లు ఇలా మాట్లాడటం సమంజసం కాదంటూ విరుచుకుపడ్డారు. ఇదే విషయమై చైర్‌పర్సన్ తెదేపా కౌన్సిలర్లను సమర్థిస్తూ మాట్లాడారు. దీంతో కొద్దిసేపు వైకాపా, తెదేపా కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కమిషనర్ బి.రవీంద్ర కల్పించుకుని ఇరుపక్షాల కౌన్సిలర్లను సంయమనం పాటించాలని సూచించారు. అన్ని వార్డుల్లో సమాన అభివృద్ధి జరుగుతుందని వెల్లడించారు.

రక్తదాన శిబిరం

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం సెయింట్ మార్క్ లూథరన్ చర్చి సామాజిక భవనంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పోలీసులతో పాటు పలువురు యువకులు రక్తదానం చేశారు. సీఐలు సుబ్బారావు, నాగభూషణం, శేషగిరిరావు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

మొంథా చేసిన కూరగాయాలు

పి.గుడిపాడు (మేదరమెట్ల), న్యూస్‌టుడే: మొంథా తుపాను కూరగాయలు సాగు చేస్తున్న రైతులను పూర్తిగా దెబ్బతీసింది. కొరిశపాడు మండలం పి.గుడిపాడులో ఈ సాగు అధికం. తుపాను కారణంగా వీచిన గాలుల తాకిడికి దొండ, కాకర, సొర పందిళ్లు పడిపోయాయి. వర్షపు నీరు పొలాల్లో నిలవడంతో వంగ, బెండ, చిక్కుడు, గుమ్మడి పంటలు పూర్తిగా పాడైపోయాయి. చిక్కుడు తోటలు నేలవాలాయి. గుమ్మడి తోట పూర్తిగా రంగు మారింది. కోతకు వచ్చిన పంటలు దెబ్బతినడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. శాశ్వత పందిళ్లు పడిపోవడం తుపాను తీవ్రతను తెలియజేస్తోంది.

నేలవాలిన చిక్కుడు తోట

నేల, పందిరి సాగు కలిపి గ్రామంలో 500 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు. ఇప్పటి వరకు సుమారు 270 ఎకరాలకు మాత్రమే ఈ క్రాప్ చేయించినట్లు అధికారుల అంచనా. పొలంలో మూడు రోజుల పాటు నీరు నిలిస్తే కూరగాయలు పూర్తిగా దెబ్బతింటాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యాన శాఖ అధికారులు గ్రామంలో పంట నష్టం వివరాలు నమోదు చేస్తున్నారు. ఇటీవల కొద్ది రోజులుగా కూరగాయల ధరలు పెరిగాయని సంతోషించే సమయంలోనే తుపానుతో నష్టపోయారు. పూత దశలో ఉన్న తోటలు పూర్తిగా దెబ్బతినగా, గాలుల వేగానికి పూత రాలిపోయింది. దీంతో రెండు విధాలా రైతులు దెబ్బతిన్నారు.

పందిరి పూర్తిగా పడిపోయింది

గాలుల వేగానికి పందిరి పడిపోయింది. దాంతో పాటు కాకర పంట పూర్తిగా దెబ్బతింది. పంట కోత సమయంలో ఈ విధంగా జరగడంతో పెట్టుబడి వచ్చే అవకాశం లేదు.
– మండా నాగేశ్వరరావు, రైతు

ప్రభుత్వం సాయమందించాలి

నేను 2.50 ఎకరాల్లో పందిరి దొండ సాగు చేస్తున్నాను. ఇప్పటికే రూ.లక్షకు పైగా పెట్టుబడి పెట్టాను. పంట చేతికి వచ్చే సమయానికి వర్షాలు దెబ్బతీశాయి. పది రోజుల నుంచి వర్షాలు కురవడంతో పాటు తుపాను కారణంగా తోట నీటిలో నాని పూర్తిగా దెబ్బతింది. ప్రభుత్వం ఆదుకుంటేనే తిరిగి సాగు చేయగలం.
– యర్రాకుల ఆంజనేయులు, రైతు

తగ్గని నీటి ఉద్ధృతి.. ఆగిన రాకపోకలు

చప్టాపై వరదతో పెదగంజాంకు స్తంభించిన రాకపోకలు

పోలూరు వద్ద వంతెనపై నుంచి ప్రజలు వెళ్లకుండా పోలీస్ పహారా

చినగంజాం, న్యూస్‌టుడే: మొంథా తుపానుతో కురిసిన వర్షాలకు పెదగంజాం మూడో రోజూ జల దిగ్బంధంలోనే ఉంది. ఎన్టీఆర్ వారధికి పెదగంజాంకు మధ్య గ్రావెల్ రోడ్డు చప్టాపై మోకాళ్ల లోతులో నీరు శుక్రవారం పొంగి పారింది. దీంతో రాకపోకలు స్తంభించాయి. ప్రజలు ఇబ్బంది పడ్డారు. తహసీల్దార్ ప్రభాకరరావు, ఎస్సై రమేష్‌లు పరిశీలించారు. సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఉప్పుగుండూరు రైల్వేస్టేషన్ వద్ద రైల్వే అండర్‌పాస్ కింద ఆరడుగుల లోతు మేర నీరు నిలిచింది. అక్కడ రాకపోకలు జరగకుండా చర్యలు చేపట్టినట్లు తహసీల్దార్ తెలిపారు. రాజమాత కాలనీలో వర్షపు నీరు ఉండటంతో బయటకు పంపినట్లు ఎంపీడీవో ధనలక్ష్మి తెలిపారు. బాపట్ల జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం డీపీఎం హుస్సేను చినగంజాంలో వరి పొలాలను పరిశీలించారు.

పోలూరు, చిలుకూరివారిపాలెం (యద్దనపూడి), న్యూస్‌టుడే: యద్దనపూడి మండలంలో పర్చూరు వాగు వరద మూడోరోజు ప్రవహిస్తోంది. మండల కేంద్రం యద్దనపూడికి పోలూరు, చిలుకూరివారిపాలెం, వింజనంపాడు, శ్యామలవారిపాలెం గ్రామాల నుంచి రాకపోకలు ఆగాయి. నీటి ప్రవాహం శుక్రవారం వంతెనలపై కొనసాగడంతో పోలీసు పహారా ఏర్పాటు చేశారు.

అశ్రుతాంజలి

మరణం
18-10-2025

కీ॥శే॥ కామేపల్లి వెంకటరమణయ్య గారు
ఇసుకదర్శి, మార్టూరు మండలం

" జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్య చ |
తస్మాదపరిహార్యే ఽర్థేన త్వం శోచితుమర్హసి || " భగవద్గీత 2-27

మా మేనమామ గారైన శ్రీ కామేపల్లి వెంకటరమణయ్య గారి అకాలమరణం మాకు ఎంతో తీరనిలోటు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ... అశ్రునయనాలతో...

మేనళ్ళుల్లు:
జాగర్లమూడి సురేష్ USA - లక్ష్మీప్రసన్న శరణ్యసాయి
జాగర్లమూడి దేవీప్రసాద్ USA - నాగవల్లి జతిన్, గీతిక
కల్లూరి సుబ్బరాయుడు - రేఖ రిషీ, రంగసాయి
మేనకోడళ్ళు:
చిమటా ఉదయలక్ష్మి - వెంకటరావు హారిక, USA
నంగినేని సుజాత - వినోద్ సంకల్ప్
కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు

పోటీల్లో రాణించారు... బహుమతులు సాధించారు

చీరాల: విజేతలతో కళాశాల ప్రతినిధులు

విద్యార్థినులకు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభా పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. శుక్రవారం శ్రీ మేధావి జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు 'ప్రకృతి అందాలు' అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను కె.ఉజ్వల, కె.ఇంద్రాణి, జి.మహేష్ సాయి కైవసం చేసుకున్నారు. వీరికి 'ఈనాడు' తరపున జ్ఞాపికలను కళాశాల డైరెక్టరు ఎంవీ.దుర్గాకుమార్ అందజేశారు. ఉప ప్రధానాచార్యుడు షేక్ అహ్మద్, ఏవో సీహెచ్ అవినాష్, అధ్యాపకుడు రాంబాబు పాల్గొన్నారు.

బొమ్మనంపాడు(అద్దంకి), న్యూస్‌టుడే: పోటీ పరీక్షల్లో ఎక్కువ మంది భాగస్వాములు కావాలని బొమ్మనంపాడు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీహెచ్.శ్రీనివాసమూర్తి అన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో చేపట్టిన చిత్రలేఖనం పోటీలు శుక్రవారం జరిగాయి. విద్యార్థులు తమకు నచ్చిన పండుగ విశేషాలతో చిత్రాలు గీశారు. విజేతలకు 'ఈనాడు' సమకూర్చిన బహుమతులు అందించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో మేడిద జెస్సీ, ఈమని లోకపావని, యర్రమోతు మోక్ష నిలిచారు. ఉపాధ్యాయులు జేఎస్ఎన్.మూర్తి, డి.నాగేశ్వరరావు, కేఎన్‌జీ.శ్రీనివాస్, కె.చక్రపాణి, పి.వెంకట్రావు, ఎం.శ్రీనివాసరావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.

మూత్రశాలలకు తాళాలు

ఏరియా వైద్యశాలకు నిత్యం అనేక మంది రోగులు, వారికి తోడుగా కుటుంబ సభ్యులు వస్తుంటారు. శుక్రవారం వైద్యశాలలో రక్తపరీక్షలు చేసే గదికి సమీపంలో ఉన్న పురుషులు, స్త్రీలు ఉపయోగించే రెండు మూత్రశాలలకు బయట తాళాలు వేశారు. దీంతో పరీక్షలకు వచ్చిన వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సమస్యను ఆసుపత్రి సూపరింటెండెంట్ దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా పురుషులు వినియోగించే దానిలో ఒకరు లెట్రిన్ సీటు తొలగించారు. దీంతో దాని వరకు తలుపు వేయాలని సిబ్బందికి సూచించాం. అన్నింటికి వేసిన విషయం తన దృష్టికి రాలేదన్నారు. **- న్యూస్‌టుడే, చీరాల అర్బన్**

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

? పర్చూరు సీహెచ్‌సీలోని చెత్తకుండీలో చెత్తాచెదారం తొలగించక దుర్వాసన వెదజల్లుతోంది. వెంటనే చెత్తాచెదారం తొలగించి, బ్లీచింగ్ చల్లించాలి. **- స్థానికుడు, పర్చూరు**

✔ పర్చూరులోని వార్డులోని పారిశుద్ధ్య పనులు చేపడుతున్నాం. శనివారం తొలగించి బ్లీచింగ్ చల్లిస్తాం. **- మస్తానరావు, పంచాయతీ కార్యదర్శి, పర్చూరు** – న్యూస్‌టుడే, పర్చూరు

నీరిలా.. చదువు సాగేదెలా!

పాఠశాల ఆవరణలో నీరు

వేటపాలెం, న్యూస్‌టుడే: మత్స్యకార గ్రామమైన కఠారిపాలెం జడ్పీ పాఠశాలలో ఇటీవల కురిసిన వర్షాలకు నీరు చేరింది. మోటార్ల ద్వారా గ్రామస్థులు తోడించినా గడిచిన రెండు రోజులుగా ఉద్ధృతి తగ్గలేదు. ఇప్పటికీ తరగతి గదుల్లో నీరు ఉండటంతో పై అంతస్తుల్లో తరగతులు పెడుతున్నారు. శుక్రవారం ఉపాధ్యాయులు సమస్యపై అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

ధాత్రి కుటుంబానికి ఏలూరి పరామర్శ

పూసపాడు (ఇంకొల్లు): కర్నూలు దగ్గర బస్సు ప్రమాదంలో మృతిచెందిన గన్నమనేని ధాత్రి చిత్రపటానికి శాసన సభ్యుడు ఏలూరి సాంబశివరావు పూలమాల వేసి నివాళులర్పించారు. శుక్రవారం పూసపాడులో ధాత్రి తల్లి వాణిని, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటానన్నారు. కాగా, ఇంకొల్లుకు చెందిన షేక్ షబానా అనారోగ్యంతో బాధపడుతుండటంతో అత్యవసర చికిత్సకోసం ఎల్‌వోసీ ద్వారా రూ.50 వేల చెక్కు అందజేశారు.

పంట నష్టం వివరాల సేకరణ

జె.పంగులూరు, న్యూస్‌టుడే: పంట నష్టం నమోదులో అలసత్వం వద్దని, కచ్చితత్వంతో నమోదు చేయాలని మండల వ్యవసాయాధికారి డి.సుబ్బారెడ్డి తెలిపారు. మొంథా తుపానుతో నష్టం జరిగిన మినుము, మొక్కజొన్న, పత్తి, మిరప పంటల నమోదును శుక్రవారం ప్రారంభించారు. ముప్పవరం, కోటపాడు, కొండమూరు గ్రామాల్లో ప్రక్రియను ఏవో పరిశీలించారు.

చీరాల అర్బన్: పంటలు దెబ్బతిన్న రైతుల వివరాలను శుక్రవారం నుంచి నమోదు చేస్తున్నట్లు చీరాల వ్యవసాయ సహాయ సంచాలకురాలు టి.రత్నకుమారి తెలిపారు.

కారంచేడు: కుంకలమర్రు, స్వర్ణ, కారంచేడు గ్రామాల్లో వరద ముంపునకు గురైన వరి పొలాలను శుక్రవారం ఏడీఏ ప్రవీణ సిబ్బందితో కలిసి పరిశీలించారు.

తహసీల్దార్ పర్యటన

దుద్దుకూరు (ఇంకొల్లు): తుపాను కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలను శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాస్ పరిశీలించారు. కొణికి ఊరవాగుపై వంతెన నిర్మాణం జరిగినప్పటికి ఉత్తరం వైపు రహదారి పైగా రెండడుగుల లోతు నీరు ప్రవహించి, రాకపోకలకు అంతరాయం కలిగినచోటు, దుద్దుకూరు సమీపంలో చిన్నవాగు ఉద్ధృతికి దెబ్బతిన్న ప్రదేశాలను పరిశీలించారు. కోతకు గురైన చెరువు కట్ట, కూలిన వృక్షాన్ని పరిశీలించారు.

నిత్యావసర సరకుల పంపిణీ

ప్రాసంగులపాడు (మేదరమెట్ల), న్యూస్‌టుడే: కొరిశపాడు మండలం ప్రాసంగులపాడులో తుపాను బాధితులకు తెదేపా ఆధ్వర్యంలో శుక్రవారం నిత్యావసర సరకులు పంపిణీ చేశారు.

పాఠశాలకు ఇన్వర్టర్ అందజేత

జె.పంగులూరు, న్యూస్‌టుడే: మండలంలోని బూదవాడ జడ్పీ పాఠశాల పూర్వ విద్యార్థిని పోలిశెట్టి అనంతలక్ష్మి శుక్రవారం పాఠశాల హెచ్ఎం రఘురామయ్యకు రూ.26 వేలు విలువైన ఇన్వర్టర్ అందజేశారు.

తప్పిన పెను ప్రమాదం

అద్దంకి: గుండ్లకమ్మ నీటిలో శుక్రవారం దుస్తులు ఉతుక్కుంటున్న బంధువు వద్దకు అన్నాచెల్లెళ్లు బయల్దేరారు. దాదాపు నాలుగు అడుగుల లోతు నీళ్లలో నుంచి ప్రయాణించే క్రమంలో చెల్లెలు నీటి ఉద్ధృతికి పట్టుతప్పింది. గమనించిన అన్న ఆమెను గట్టిగా పట్టుకుని ఒడ్డుకు చేర్చాడు. శిక్షణ ఎస్సై వెంకటేశ్వరరెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించి, వారిని అక్కడి నుంచి పంపారు.

గుండ్లకమ్మలో గాలింపు

అద్దంకి: పట్టణానికి చెందిన విశ్రాంత బ్యాంకు ఉద్యోగి ఆచూకీ కోసం గుండ్లకమ్మ నదిలో ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నారు. అద్దంకి పోలీస్‌స్టేషన్‌లో ఈయనపై అదృశ్యం కేసు నమోదైంది. గుండ్లకమ్మ వంతెన పైనుంచి ఓ వ్యక్తి దూకినట్లు సమాచారం అందుకున్న పోలీసులు ఆ దిశగా వెతుకులాట ప్రారంభించారు.

సస్యరక్షణ చర్యలు తీసుకోండి

మేదరమెట్ల: పంటలు పరిశీలిస్తున్న శాస్త్రవేత్త హరిత, అధికారులు

అద్దంకి, మేదరమెట్ల, న్యూస్‌టుడే: తుపానుతో పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో శుక్రవారం బాపట్ల వ్యవసాయ పరిశోధన సంస్థకు చెందిన శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు పర్యటించారు. అద్దంకి మండలం గోపాలపురంలో రెండు రోజులుగా నీళ్లలో ఉన్న మాగాణిని, చక్రాయపాలెంలో నేలకొరిగిన మొక్కజొన్న, చిన్నకొత్తపల్లి శివారు శాంతినగర్ వద్ద మినుము పంటలు పరిశీలించారు. అద్దంకి మండలంలో 3150 ఎకరాల్లో మొక్కజొన్న, 150 ఎకరాల్లో మినుము దెబ్బతిన్నట్లు గుర్తించారు. వరిలో ఉల్లికోడు తెగులు ఎక్కువగా ఉందని, నివారణకు పలు సూచనలు చేశారు. సహాయ వ్యవసాయ సంచాలకులు బి.ఎఫ్రాయిం, శాస్త్రవేత్త టి.హరిత, సమన్వయకర్త కె.అచ్యుతరాజు, ఏవో కొర్రపాటి వెంకటకృష్ణ పాల్గొన్నారు. కొరిశపాడు మండలంలోని పలు గ్రామాల్లో దెబ్బతిన్న పంట పొలాలను అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్త టి.హరిత పరిశీలించారు. మొక్కజొన్నలో నీరు తోడిన తరువాత పంటపై రెండు శాతం యూరియా, ఒక శాతం పొటాషియం నైట్రేట్ పిచికారీ చేయడంతో పంట కోలుకుంటుందని తెలిపారు. ఏవో రామ్మోహన్‌రెడ్డి, ఆత్మ అధికారి రామిరెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తాం

చీరాల, న్యూస్‌టుడే: తుపానుకు నష్టపోయిన ప్రతిఒక్కరికి న్యాయం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య తెలిపారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గంగపుత్రులకు ప్రభుత్వం ప్రకటించిన 50 కేజీల బియ్యం పంపిణీని ఎమ్మెల్యే వాడరేవులో ప్రారంభించారు. బోయినవారిపాలెం, కావూరివారిపాలెం, నక్కలవారిపాలెం దెబ్బతిన్న పంటలు పరిశీలించారు.

ధ్రువపత్రాలు అందజేయాలి

చీరాల: ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు తమ లైఫ్ సర్టిఫికెట్‌లను చీరాల డిపోలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయం వద్ద అందజేయాలని ఆ సంఘం కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు. నవంబరులో ఎస్ఆర్‌బీఎస్, పీఎఫ్ పింఛను కోసం ఆధార్, బ్యాంకు మొదటిపేజీ జిరాక్స్‌తో పాటు లైఫ్ సర్టిఫికెట్ అందజేయాలని చెప్పారు.

బాధితులకు అండగా నిలిచిన ప్రభుత్వం

మార్టూరులో బాధితులకు సరకులు పంపిణీ చేస్తున్న ఏలూరి, నాయకులు

మార్టూరు, న్యూస్‌టుడే: విపత్తు సమయాల్లో బాధితులకు ప్రభుత్వం అండగా నిలిచిందని, ముందస్తు సహాయ చర్యలతో ఆస్తి, ప్రాణనష్టం వాటిల్లకుండా అధికార యంత్రాంగం రేయింబవళ్లు శ్రమించేలా సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ చూపారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మండలంలోని ద్రోణాదుల, ఇసుకదర్శి, మార్టూరు ప్రాంతాల్లో శుక్రవారం పర్యటించారు. పంటల పరిస్థితిపై రైతులను అడిగి తెలుసుకున్నారు. మార్టూరులో పునరావాస బాధితులకు నిత్యావసర సరకులు పంపిణీచేశారు. పూనూరుకు చెందిన రోగికి ఎల్‌వోసీ పత్రం అందజేసి, బాధిత కార్యకర్త కుటుంబానికి నగదు సాయాన్ని యద్దనపూడి తెదేపా నాయకులతో కలిసి ఇచ్చారు. అనంతరం క్యాంప్ కార్యాలయంలో తెదేపా నాయకులతో సమావేశమయ్యారు.

సమైక్యత సారథి పటేల్

2కెరన్‌లో ఎమ్మెల్యే కొండయ్య, డీఎస్పీ, సీఐలు

చీరాల, మేదరమెట్ల, చినగంజాం, సంతమాగులూరు, పర్చూరు, యద్దనపూడి, న్యూస్‌టుడే: దేశాన్ని ఏకం చేసిన వ్యక్తి సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్ అని ఎమ్మెల్యే కొండయ్య పేర్కొన్నారు. ఏక్తాదివస్ లో భాగంగా శుక్రవారం వాడరేవులో నిర్వహించిన 2కె రన్‌ను ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. డీఎస్పీ మొయిన్, సీఐలు సుబ్బారావు, భూషణం, శేషగిరిరావు, ఎస్సైలు పాల్గొన్నారు. భాజపా కార్యాలయంలో నాయకులు పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాగేశ్వరరావు, భరణీరావు పాల్గొన్నారు. మేదరమెట్లలో విద్యార్థులతో కలిసి పోలీస్ సిబ్బంది పరుగు నిర్వహించారు. అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జునరావు, ఎస్సైలు మహమ్మద్ రఫీ, సురేష్‌బాబు పాల్గొన్నారు. సంతమాగులూరు మండలం పుట్టావారిపాలెం కూడలి నుంచి ఏల్చూరు టోల్ ప్లాజా వరకు సంతమాగులూరు సీఐ వెంకట్రావుతో పాటు ఎస్సై ఎం.పట్టాభిరామయ్య, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. చినగంజాంలో 10 కి.మీ పరుగు నిర్వహించారు. ఎస్సై శీలం రమేష్, శిక్షణ ఎస్సై అనూష, 'ఈనాడు' లక్ష్య కోచ్ అనంత్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. పర్చూరులో ఎస్సై జీవీ చౌదరి, యద్దనపూడిలో ఎస్సై రత్నకుమారి పాల్గొన్నారు.

అమృతమూర్తికి అశ్రునివాళి

కీ॥శే॥ శ్రీ కామేపల్లి వెంకట రమణయ్య గారు
ఇసుకదర్శి, మరణం: 18-10-2025

మంచి మనిషి, మా అందరి హృదయాలలో సుస్థిర స్థానాన్నిసంపాదించుకున్న మహోన్నత వ్యక్తి మా భవిష్యత్తుకి బంగారు బాటలు వేసిన కీ॥శే॥ కామేపల్లి వెంకటరమణయ్య గారి మరణానికి చింతిస్తూ... వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో...

భార్య: కామేపల్లి తిరుమలేశ్వరి
కుమారుడు: సురేంద్ర కోడలు: శిరీష
మనమరాళ్లు: వైష్ణవి సాయి - శ్రీహా సాయి
కుమార్తె: మద్దినేని సునీత అల్లుడు: వెంకట్రావు
మనమరాలు: హరిణ్మయి సాయి మనవడు: గణేష్ సాయి
అక్కలు - బావలు: కల్లూరి అంజమ్మ - యోగేశ్వరరావు
జాగర్లమూడి అనసూయ - పున్నారావు
కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు

పెద్దకర్మ: తేది.01-11-2025 శనివారం మార్టూరు మండలం ఇసుకదర్శిలోని మా స్వగృహము నందు జరుగును. కావున తెలియపరచడమైనది.

(c) eenadu

దోషులు

1. శ్రీరాం చంద్రశేఖర్ అలియాస్ చింటూ (55) ● చిత్తూరు నగరం, కన్నయ్య నాయుడు కాలనీ ● ముంబయి నావల్ డాక్ యార్డులో మెరైన్ ఇంజినీర్‌గా పనిచేశారు. ● కఠారి దంపతుల హత్యకు ముందు మాజీ ఎమ్మెల్యే సీకే బాబుపై జరిగిన రెండు హత్యాయత్నం కేసుల్లో నిందితుడని ఛార్జిషీట్‌లో పోలీసులు పేర్కొన్నారు. ● పోలీస్ అధికారిపై దాడి చేసిన మరో కేసులో కోర్టు చింటూకు మూడు నెలల సాధారణ జైలుశిక్ష, రూ.2 వేల జరిమానా విధించింది. ● చిత్తూరు రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో 2009 నుంచి రౌడీషీట్ (316) ఉండగా 2016లో దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో తెలిపారు.

2. వెంకటా చలపతి అలియాస్ రేజర్ వెంకటేష్ (61) ● కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా వెలగలం. నేరచరిత్ర నేపథ్యంలో కర్ణాటక ఆర్టీసీ డ్రైవర్‌గా కొన్నాళ్ల క్రితమే తొలగించారు.

3. జయప్రకాష్ రెడ్డి అలియాస్ జయారెడ్డి (28) ● చిత్తూరు నగరం గంగనపల్లి. ● చింటూ దగ్గర అటెండర్.

4. మంజునాథ్ అలియాస్ మంజు (37) ● గంగవరం మండలం మారేడుపల్లి ● మేస్త్రీగా పని చేసిన ఈయన తర్వాత చింటూ వద్ద పనికి చేరాడు.

5. ఎం.వెంకటేష్ అలియాస్ గంగనపల్లి వెంకటేష్ (49) ● చిత్తూరు నగరం గంగనపల్లి. ● 2009 నుంచి చింటూ డ్రైవర్‌గా ఉన్నాడు.

ఉరే సరి!

■ కఠారి అనురాధ, మోహన్‌ను అంతమొందించిన ఐదుగురికి మరణశిక్ష

■ ఒకే కేసులో రెండు మరణదండనలు

■ చిత్తూరు న్యాయస్థానం చరిత్రలో ఇది ఐదో ఉరిశిక్ష

ఈనాడు- చిత్తూరు, చిత్తూరు (న్యాయవిభాగం), న్యూస్‌టుడే: పదేళ్ల కిందట చిత్తూరు మేయర్ అనురాధ, మోహన్ దంపతులను నగర పాలక సంస్థ కార్యాలయంలో ఉద్యోగులు, ప్రజలు చూస్తుండగానే తుపాకులతో కాల్చి, కత్తులతో నరికి చంపిన ఘటన రాష్ట్రంలో సంచలనమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎట్టకేలకు శుక్రవారం ఉదయం 10.50 గంటలకు కఠారి అనురాధ, మోహన్ దంపతులను చంపిన ఐదుగురిని చనిపోయేంత వరకూ ఉరి తీయాలని ఆరో అదనపు జిల్లా సెషన్సు కోర్టు న్యాయమూర్తి శ్రీనివాసరావు ఇచ్చిన తీర్పుపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. నిందితులను కడప కేంద్ర కారాగారానికి తరలించారు.

ముసుగు తీసి 'నేనేరా' అంటూ..

హత్య జరిగిన తర్వాత గంట పాటు ఎవరీ ఘాతుకానికి పాల్పడ్డారన్నది పోలీసులకు అంతుపట్టలేదు. రెండో సాక్షిగా ఉన్న కఠారి మోహన్ బావమరిది కిషోర్.. చింటూనే హత్యకు కారణమని వివరించారు. బురఖాలో వస్తున్న చింటూను తాను ఆపి ఎవరని ప్రశ్నించగా 'నేనేరా' అని ముసుగు తీసి ముఖం చూపారని వెల్లడించారు. హంతకులు తమిళనాడు, కర్ణాటకతోపాటు పుంగనూరులోని దండుపాళెంలో తలదాచుకున్నారు. చింటూ ఆచూకీ చెబితే రూ.లక్ష రివార్డును ప్రభుత్వం ప్రకటించింది. చిత్తూరులో సీసీ కెమెరాలతో పోలీసులు నిఘా పెట్టినా వాటన్నింటినీ దాటుకుని నవంబరు 30న చింటూ నేరుగా కోర్టులో లొంగిపోవడం గమనార్హం.

ఫలించని కుట్రలు

హంతకుల కోసం పోలీసులు మూడు రాష్ట్రాల్లో జల్లెడ పట్టడంతో విధిలేని పరిస్థితుల్లో న్యాయస్థానంలో లొంగిపోయారు. మరికొందరిని పోలీసులు అరెస్టు చేశారు. కోర్టులో విచారణ ప్రక్రియను జాప్యం చేసేందుకు నిందితులు అనేక మార్గాలు అన్వేషించారు. సాక్షులతో తప్పుడు వాంగ్మూలాలు ఇప్పించి కుట్రలు పన్నినా ఫలించలేదు.

నవంబరు 12లోగా తేల్చాలన్న సుప్రీంకోర్టు

352 వాయిదాలు పడిన ఈ కేసు తీవ్ర జాప్యం జరుగుతున్న నేపథ్యంలో నవంబరు 12 లోగా తీర్పు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఎట్టకేలకు ఉరిశిక్ష పడింది.

కఠారి అభిమానుల సంబరాలు

కోర్టు తీర్పుపై చిత్తూరు నగరంలో కఠారి అభిమానులు సంబరాలు చేసుకున్నారు. కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో ఉన్న అనురాధ, మోహన్ దంపతుల విగ్రహాలకు పూలమాల వేశారు. విగ్రహం వద్ద పూలమాలలు వేశారు. విజయచంద్రారెడ్డి నిందితుల తరఫున వాదనలు వినిపించారు.

గతంలో ఇలా

● 1988లో తొలిసారిగా ఇద్దరిని హత్య చేసిన కేసులో నిందితుడికి ఉరిశిక్ష విధించారు. ● 1992లో ఓ హత్య ఘటనలోనూ ఉరి శిక్ష విధించారు. ● 2020 ఫిబ్రవరి 24న.. కురబలకోట మండలం అంగళ్లు వద్ద ఐదేళ్ల చిన్నారిని హత్యాచారం చేసిన మహ్మద్ రఫీని ఉరి తీయాలని తీర్పు వెలువడింది. ● 2023 ఆగస్టు 22: ఓ మహిళ, ఆమె తల్లిని దారుణంగా హత్య చేసిన కేసులో అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె మండలం గంగిరెడ్డిపల్లెకు చెందిన సయ్యద్ మౌలాలీకి ఉరిశిక్ష విధించారు. ● తాజాగా ఐదో సారి కఠారి దంపతుల హత్య కేసులో ఏకంగా ఐదుగురికి మరణ దండన పడింది.

■ దోషులను ప్రవేశపెడుతుండగా

మేయర్ దంపతులను హత్య చేస్తే ఆర్థిక సాయం చేస్తానని, కార్పొరేషన్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి మిగతా నలుగురు నిందితులను చింటూ హత్యలో భాగస్వాములను చేశాడు.

తప్పుడు సాక్ష్యాలిచ్చిన వారు వీరే

సీహెచ్.సురేష్‌కుమార్, జి.మల్లికార్జున, ఆర్.బాలకృష్ణ, ఆర్.పరంధామ చెట్టి, డి.ఆదాము, ఆర్.ఆనంద నాయుడు, ఎస్.మునిరత్నం, డి.ముద్దుకృష్ణ యాదవ్, ఎస్.దొరైరాజ్, ఎంకే త్యాగరాజన్, కె.కిరణ్ కుమార్, జీకే వాసు బాబు, జి.గోపీనాథ్, పి.ధనుంజయ.

హత్యకు కారణాలివే..

మేయర్ దంపతులను చింటూ అంతమొందించడానికి పోలీసులు ఛార్జిషీట్‌లో పేర్కొన్న అంశాలు.. ● బంగారుపాళ్యం మండలం కంతలచెరువు క్వారీ విషయంలో వివాదం. ● తక్కువ ధరకు అంటగట్టి చిత్తూరులో గేటు మహాల్లో నష్టం కలిగించారని. ● ఓ స్థలం దారి వ్యవహారంలో తరచూ గొడవలు ● కార్పొరేషన్ కాంట్రాక్టులు తనకు, అనుచరులకు ఇవ్వడంలేదనే కక్ష ● పాత కేసుల్లో మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, కఠారి మోహన్ రాజీ అవుతున్నారని నమ్మడం. ● రాజకీయ ఎదుగుదలకు కఠారి దంపతులు అడ్డుగా ఉన్నారని భావించడం.

పట్టుదలగా పోరాడిన కుటుంబం

మేయర్ దంపతుల హత్య కేసు వీగిపోకుండా కఠారి కుటుంబసభ్యులు పట్టుదలతో పోరాటం చేశారు. 2022 జూన్‌లో వైకాపా హయాంలో మేయర్ హత్య కేసులో సాక్షి అయిన పూర్ణ అనే వ్యక్తి ఇంట్లో గంజాయి దొరికిందని పేర్కొంటూ పోలీసులు అరెస్టు చేశారు. సాక్ష్యం చెప్పకుండా ఒత్తిడి చేసేందుకు ఇలాంటి చర్యలకు దిగారని మాజీ మేయర్ హేమలత పోలీసు జీపుకు అడ్డంగా కూర్చున్నారు. దాంతో ఆమె కాలిపై నుంచి వాహనాన్ని పోనిచ్చారు.

మాజీ మేయర్ కఠారి కుటుంబ సభ్యులు చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత. చిత్రంలో కిరణ్, లావణ్య, బంధువులు

» మాకు న్యాయం చేయాలని పదేళ్లుగా పోరాటం చేస్తున్నాం. ఈ క్రమంలో మాపై అక్రమంగా కేసులు నమోదు చేశారు. కష్టకాలంలో మాకు ఎందరో అండగా ఉన్నారు. వారందరికీ కృతజ్ఞతలు. న్యాయస్థానం తీర్పుతో అత్త, మామల ఆత్మకు శాంతి కలిగింది. - **కఠారి హేమలత, అనురాధ-మోహన్ కోడలు**

» విచారణలో మాకు సహకరించిన డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ షైక్ రామకోటేశ్వరరావు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ సాద ప్రకాష్, సీనియర్ అడ్వొకేట్లు జయరామ్, నాగరాజు, ఎం.బాలాజీ, పోలీసు అధికారులకు హృదయపూర్వక ధన్యవాదాలు. - **శైలజ, ప్రత్యేక పీపీ**

» హంతకుల్లో పరివర్తన రాదని భావించినప్పుడు మాత్రమే మరణశిక్ష వేయాలి. జిల్లా సెషన్సు కోర్టు తీర్పుపై 90 రోజుల్లో హైకోర్టును ఆశ్రయించే వెసులుబాటు ఉంది. మాకు పూర్తి ప్రతి రాగానే హైకోర్టును ఆశ్రయిస్తాం. - **విజయ చంద్రారెడ్డి, దోషుల తరఫు న్యాయవాది**

భక్తి.. భుక్తి

● తితిదే అనుబంధ ఆలయాల్లో అన్నప్రసాద వితరణకు ప్రణాళికలు

తిరుమల, న్యూస్‌టుడే: అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దర్శనానికి తిరుమలకు వచ్చే భక్తులకు తితిదే నిరంతరాయంగా అల్పాహారాలు, అన్నప్రసాదాల వితరణ చేస్తోంది. సీఎం చంద్రబాబు తితిదే పరిధిలోని ఆలయాల్లోనూ ఉచిత అన్నప్రసాదాలను అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడికి సూచించారు. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన బోర్డు సమావేశంలో ఈ తీర్మానాన్ని ఆమోదించారు.

అన్నప్రసాద వితరణ ప్రారంభం: **1985**

భక్తుడు ఎర్ర్ రామయ్య ఇచ్చిన రూ.**10** లక్షల విరాళంతో మొదలు

సర్వభోజన పథకానికి శ్రీకారం: **2008**

అన్నప్రసాదానికి రోజుకు చేస్తున్న ఖర్చు: రూ.**44** లక్షలు

నిత్యం అన్నప్రసాదం స్వీకరిస్తున్న వారు: **80** వేల నుంచి లక్ష (మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో)

తితిదే పరిధిలోని అనుబంధ ఆలయాలు: **60**

దశల వారీగా అమలు..

తితిదే పరిధిలో 60 వరకు అనుబంధ ఆలయాలున్నాయి. ఇప్పటికే కొన్ని చోట్ల అమలవుతోంది. మరికొన్ని చోట్ల వారానికి రెండు నుంచి ఐదు రోజుల వరకు దాతల సహకారంతో చేస్తున్నారు. ప్రస్తుతం 60 ఆలయాల్లోనూ దశల వారీగా నిత్యాన్నదానం ప్రారంభించేందుకు తితిదే సిద్ధమవుతోంది.

దాతల సహకారంతో..

అనుబంధ ఆలయాల్లో కిచెన్ ఏర్పాటు, అన్నప్రసాద వితరణకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తితిదే అన్నప్రసాదం, ఇంజినీరింగ్ విభాగాలతో అదనపు ఈవో వెంకయ్యచౌదరి సమావేశమై నట్లు సమాచారం. దాతల సహకారంతో వీటిని ఏర్పాటు చేయడంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.

పరుగెడదాం.. ఐక్యత చాటుదాం

- న్యూస్‌టుడే, చిత్తూరు (నేరవార్తలు)

సర్దార్ వల్లభ్ భాయ్ జయంతి, పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం చిత్తూరులో ఐక్యత పరుగు నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుషార్‌డూడి జెండా ఊపి పరుగును ప్రారంభించారు.

కందిపప్పు లేనట్టే

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: ఈ నెలలోనూ బియ్యం కార్డుదారులకు కందిపప్పు సరఫరా నిలిచిపోయింది. దీంతో పేదలకు పప్పన్నం దూరమైంది. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కందిపప్పుతో పాటు పామాయిల్, గోధుమలు, రాగులు, జొన్నల పంపిణీకి కూటమి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నా క్షేత్రస్థాయిలో కార్యాచరణకు నోచుకోవడం లేదు. గత ఏడు నెలలుగా పంపిణీ చేస్తామని అధికారులు చెబుతున్నా.. టెండర్ల ప్రక్రియలో జాప్యం జరుగుతోంది. జిల్లాలో 5.34 లక్షల బియ్యం కార్డులున్నాయి. వీరికి ప్రతి నెల 8,250 టన్నుల బియ్యం, 250 టన్నుల చక్కెర, 540 టన్నుల కందిపప్పు పంపిణీ చేయాలి. బహిరంగ మార్కెట్లో కందిపప్పు నాణ్యతను అనుసరించి కిలో రూ.100- 120 పలుకుతోంది. పేదలు కందిపప్పు కొనలేక అవస్థలు పడుతున్నారు. నవంబరు నెల రేషన్ ప్రక్రియ శనివారం నుంచి ప్రారంభమైందని, కందిపప్పు వస్తే అందజేస్తామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శంకరన్ తెలిపారు.

సప్తగిరులు.. సంకీర్తనల హోరు

తితిదే దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం శుక్రవారం తెల్లవారు జామున అలిపిరిలోని శ్రీవారి పాదాల మండపం వద్ద వైభవంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి 3,500 మందికి పైగా భజన మండళ్ల సభ్యులు భజనలు చేస్తూ, కీర్తనలు పాడుతూ తిరుమలకు చేరుకున్నారు. తితిదే పాలక మండలి సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, దాస సాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి ఆనందతీర్థాచార్యులు పాల్గొన్నారు. - **న్యూస్‌టుడే, తిరుపతి (తితిదే)**

ఇస్రోతో బీసీసీఎల్, సీఎంపీడీఎల్ ఒప్పందం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: ఉపగ్రహ ఆధారిత రిమోట్ సెన్సింగ్ పద్ధతులతో జార్ఖండ్‌లోని ఝరియా బొగ్గు క్షేత్రంలో ఉపరితల అగ్ని ప్రమాదాలు, భూమి క్షీణతను గుర్తించడంపై భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఎన్ఆర్ఎస్‌సీతో జార్ఖండ్ రాష్ట్రంలోని ధన్‌బాద్‌లో ఉన్న భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ (బీసీసీఎల్), రాంచీలోని సెంట్రల్ మైన్ ప్లానింగ్, డిజైన్ ఇన్‌స్టిట్యూట్ లిమిటెడ్ (సీఎంపీడీఎల్) మధ్య అవగాహన ఒప్పందం కుదిరినట్లు ఇస్రో పేర్కొంది. త్రైమాసిక ప్రాతిపదికన థర్మల్ ఇన్‌ఫ్రారెడ్, షార్ట్‌వేవ్ ఇన్‌ఫ్రారెడ్ రిమోట్ సెన్సింగ్ డేటాను ఉపయోగించి బొగ్గు మంటలను మ్యాప్ చేయడానికి, ఏఐ ఆధారిత పద్ధతులను ఉపయోగిస్తారు. అదనంగా నిస్సార్, సెంటినెల్-1 ఉపగ్రహాల నుంచి డేటాను ఉపయోగించి బొగ్గు క్షేత్రంలో భూమి క్షీణతను గుర్తించడానికి ఇంటర్ ఫెరో మెట్రిక్ సాంకేతికత వినియోగిస్తారు. ఉపగ్రహ ఆధారిత విశ్లేషణ ఫలితాలను ఉమ్మడిగా క్షేత్రస్థాయిలో ధ్రువీకరిస్తారు. తగిన నిర్వహణ కోసం బొగ్గు మంత్రిత్వ శాఖ ఝరియా మాస్టర్ ప్లాన్ అమలు, పర్యవేక్షణకు బీసీసీఎల్‌కు సహాయపడనున్నట్లు ఇస్రో పేర్కొంది.

ఈ రోజు పాఠం ప్రమాదం

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సోమల మండలం నంజంపేట-సూరయ్యగారిపల్లె మార్గంలోని తుగడంవారిపల్లె వద్ద ఉన్న దెళవాయిచెరువు ఉద్ధృతంగా ప్రవహించడంతో తాత్కాలిక వంతెన కొట్టుకుపోయింది. దీంతో తుగడంవారిపల్లె, ఎం.వడ్డిపల్లె, సి.వడ్డిపల్లె, పొదలకుంటపల్లె గ్రామాల ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. తాత్కాలిక దారి తెగిపోవడంతో 12 రోజులుగా విద్యార్థులు సుమారు 60 మంది నంజంపేట ఉన్నత పాఠశాలకు రావడం లేదు. నీటి ప్రవాహం కొంతమేర తగ్గడంతో శుక్రవారం విద్యార్థులు తల్లిదండ్రుల సాయంతో ఇలా పాఠశాలకు చేరుకోవాల్సి వచ్చింది. - **న్యూస్‌టుడే, సోమల**

వేగానికి వేద్దాం కళ్లెం

● జరిమానాలు లెక్కచేయని ట్రావెల్ బస్సుల నిర్వాహకులు

తిరుపతి (నేర విభాగం), న్యూస్‌టుడే: ప్రైవేట్ బస్సుల వేగం అనేక కుటుంబాల్లో అంధకారం నింపుతోంది. పెద్ద ఘటనలు జరిగి తనిఖీల హడావుడి నెలకొన్నప్పుడు దాక్కోవడం.. తరువాత ఉల్లంఘనలు కొనసాగించడం వాటి యాజమాన్యాలకు పరిపాటిగా మారింది. సాంకేతికత అభివృద్ధి చెందుతున్నప్పటికీ రవాణా శాఖాధికారులు నేరుగా పట్టుకుని కేసులు నమోదు చేయడంపైనే దృష్టి సారిస్తున్నారు.

● పుణ్యక్షేత్రం తిరుపతి నుంచి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, విజయవాడ, మదురై, కోయంబత్తూరుకు నిత్యం 50 - 60 ప్రైవేటు బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. వాటిలో సుమారు మూడువేల మంది ప్రయాణిస్తుంటారు. శ్రీవారి దర్శనార్థం భక్తులు, పర్యాటకులు, విద్యార్థులు, వ్యాపారులు వాటిపై ఎక్కువగా ఆధారపడుతున్నారు.

ప్రమాదాలప్పుడే పరిశీలన

తిరుపతి నుంచి విజయవాడ బయలుదేరిన బస్సు మేర్లపాక టోల్‌గేట్ వద్దకు ఎన్ని గంటలకు వెళ్లింది.. ఆ తర్వాత భూదానం టోల్‌ప్లాజా వద్దకు ఎన్ని గంటలకు వెళ్లిందనే సాంకేతికత ఆధారాలతో కేసులు నమోదు ప్రక్రియ అందుబాటులోకొస్తే అతివేగాన్ని నియంత్రించవచ్చు.

ఈ మార్పులు అవసరం

● టోల్‌గేట్లను మరింత ఆధునికీకరించడం. సాంకేతికత ఆధారంగా వేగం లెక్కించడం. ఉల్లంఘించిన వాహనాలను ఎక్కడికక్కడ అనుమతించకపోవడం.

● చెక్‌పోస్టుల్లో బ్రీత్ అనలైజర్లు ఏర్పాటు చేయడం.

● జాతీయ రహదారులపై స్పీడ్ లేజర్ గన్‌లతో నిఘా పెట్టడం. వాటిని కమాండ్ కంట్రోల్ ద్వారా అడ్డుకోవడం. ఆటోమేటిక్ ఎలక్ట్రానిక్ చెక్‌రిపోర్ట్ జనరేట్ చేసే వ్యవస్థను తీర్చిదిద్దడం.

మొక్కుబడిగా స్పీడ్ గన్‌ల వినియోగం

జిల్లాలో స్పీడ్ గన్‌ల వినియోగం సైతం మొక్కుబడిగా మారడంతో సాధారణ జరిమానాలు లెక్కచేయకుండా దూసుకెళ్తున్నారు.

కర్నూలు దుర్ఘటన తర్వాత కేసులు

బస్సుల సీజ్ : **14** జరిమానాలు : **52** జనవరి-సెప్టెంబరు వరకు : **650**

190 చెరువులు, కాలువలకు గండ్లు

☛ పునరుద్ధరణకు 44.70 కోట్లతో ప్రతిపాదనలు

చిత్తూరు (వ్యవసాయం), న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలతో జిల్లాలోని చెరువులు దెబ్బతిన్నాయి. సుమారు 1,560 చెరువులు పొంగి పొర్లుతున్నాయి. వరద ఉద్ధృతితో గంగవరం, గుడిపాల, ఐరాల, కార్వేటినగరం, బైరెడ్డిపల్లె, రొంపిచెర్ల, పెద్దపంజాణి, పెనుమూరు, యాదమరి, చిత్తూరు, బంగారుపాళ్యం, పూతలపట్టు, పులిచెర్ల, నగరి, విజయపురం మండలాల్లోని 190 చెరువులు, కాలువలకు గండ్లు పడ్డాయని జిల్లా జల వనరుల శాఖ ఎస్ఈ వెంకటేశ్వరరాజు తెలిపారు. దెబ్బతిన్న చెరువులు, కాలువల తాత్కాలిక మరమ్మతులకు రూ.4.70తో, శాశ్వత పనులకు రూ.40 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు చెప్పారు. నిధులు వచ్చిన వెంటనే పనులు చేపడతామన్నారు.

104FM Tirupati

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజి స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈఎఫ్ఎమ్ సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: స్త్రీనిధి రుణ వాయిదాల చెల్లింపులో అక్రమాలకు తావు లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గతంలో సంఘ మిత్రలు, పొదుపు సంఘాల లీడర్లు చేతివాటం ప్రదర్శించేవారు. వీటికి అడ్డుకట్ట వేసేందుకు కూటమి ప్రభుత్వం 'కాప్స్ రికవరీ' యాప్‌ను తెచ్చింది. సభ్యుల బ్యాంకు లింకేజీ, తీసుకున్న రుణం, జమ చేసింది, చెల్లించాల్సిన వివరాలు యాప్‌లో తెలుసుకోవచ్చు.

రుణ చెల్లింపుల్లో.. అక్రమాలకు అడ్డుకట్ట

● కాప్స్ రికవరీ యాప్‌తో నేరుగా చెల్లింపు

రూ.కోట్లలో పక్కదారి..

● 2014-24 మధ్య స్త్రీనిధి రుణం తీసుకొని డ్వాక్రా మహిళలు తిరిగి చెల్లించారు. ఈ మొత్తంలో రూ.3.5 కోట్లు పక్కదారి పట్టినట్లు గుర్తించారు. కొవిడ్ సమయంలో చిత్తూరు గ్రామీణ మండలం తాళంబేడు పంచాయతీలో వీవో1, 2 సంఘ మిత్రలు రూ.1.5 కోట్లు చొప్పున స్వాహా చేశారు. వీరిపై కేసులు పెట్టి రికవరీ చేసినా సంఘాల మహిళలకు నష్టం జరిగింది. ● రొంపిచర్ల మండలంలోని ఓ సంఘమిత్ర రూ.2 లక్షలు స్వాహా చేయగా, కుప్పంలో రూ.5 లక్షలు పక్కదారి పట్టించారు.

జిల్లాలో వివరాలు..

స్వయం సహాయక సంఘాలు: **35,643**

గ్రామ సమాఖ్యలు: **1,247**

సభ్యులు: **3,70,419** మంది

స్త్రీనిధి రుణం పొందిన వారు: **69,247** మంది

రుణం మంజూరు లక్ష్యం: రూ.**350** కోట్లు

పారదర్శకంగా సాగేలా..

ఇకపై ఫోన్‌పే, గూగుల్‌పే తదితర యాప్‌ల నుంచి వాయిదాలను చెల్లించాలి. గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల మహిళల్లో 70 శాతం మందికి డిజిటల్ లావాదేవీలపై అవగాహన లేదు. చాలా మంది చరవాణిలు, స్మార్ట్ ఫోన్లు వాడుతున్నా ఫోన్ పే, గూగుల్ పేల గురించి తెలియదు. రుణ వాయిదాలు చెల్లించాలంటే వారు సంఘమిత్రలు, సంఘ లీడర్లు, ఇతరులపై ఆధారపడాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో యాప్‌తో పారదర్శకంగా ప్రక్రియ జరగనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

(c) eenadu

రాయిపై రాయి.. పేర్చినట్టు అమరిందోయి

భాకరాపేట - యర్రవారిపాళెం మార్గంలో ఇల్లపాళెం గ్రామం వద్ద గుట్టపై రాయిపై రాయి ఎవరో పేర్చినట్లు బండరాళ్లు ఇలా వింతగా కన్పించాయి. ఇటుగా వెళ్లే సందర్శకులు, భక్తులు, ప్రజలు ఆసక్తిగా తిలకిస్తున్నారు.



– ఈనాడు, తిరుపతి

ఇంటి నుంచే విద్యుత్తు సేవలు

- అందుబాటులో ఏపీఎస్పీడీసీఎల్ యాప్

విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఏపీఎస్పీడీసీఎల్ ప్రత్యేక యాప్‌ను ప్రవేశపెట్టింది. ఆండ్రాయిడ్ చరవాణుల్లో ప్లేస్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీనిద్వారా వచ్చిన సమస్యలను విద్యుత్తు శాఖ అధికారులు పరిశీలించి సత్వరం పరిష్కరిస్తారు.

- న్యూస్‌టుడే, చిత్తూరు మిట్టూరు

జిల్లా	తిరుపతి	చిత్తూరు
కనెక్షన్లు	10.02 లక్షలు	8.25 లక్షలు
ప్రతినెలా బిల్లు (రూ. కోట్లు)	360	100

బిల్లు చెల్లించొచ్చు: విద్యుత్తు బిల్లులు చెల్లించేందుకు బిల్‌పే ద్వారా సర్వీసు నంబరు, చరవాణి నంబరు పొందుపరిస్తే సంబంధించిన వివరాలు ప్రత్యక్షమవుతాయి.

నూతన కనెక్షన్ : నూతన కనెక్షన్ కోసం సమగ్ర వివరాలను యాప్‌లో పొందుపరచాల్సి ఉంటుంది. అధికారులు పరిశీలించి కనెక్షన్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటారు.

మొబైల్ లింకింగ్ : విద్యుత్తు వినియోగదారులు తమ విద్యుత్తు కనెక్షన్‌కు సంబంధించి చరవాణి నంబరును అనుసంధానిస్తే విద్యుత్తు బిల్లుల సమాచారం చరవాణికి అందుతుంది.

ఎనర్జీ కాలిక్యులేటర్ : ఏ ఉపకరణానికి ఎంత విద్యుత్తు ఖర్చవుతుందో దీని ద్వారా తెలుసుకోవచ్చు. నెలవారీ విద్యుత్తు వినియోగానికి సంబంధించిన మీటరు రీడింగ్ వివరాలు పొందుపరిస్తే బిల్లు సమాచారం కనిపిస్తుంది.

కస్టమర్ కేర్: వినియోగదారులు తమ సమస్యలను ఇందులో పొందుపరచొచ్చు. అందిన సప్లై వివరాలు, అవసరమైన అన్ని లింకులు ఇందులో పొందుపరిచి ఉంటాయి.

ఫీడ్ బ్యాక్: విద్యుత్తు శాఖ అందిస్తున్న సేవలపై అభిప్రాయాలు పంచుకోవచ్చు.

కన్‌జంప్షన్: వినియోగదారులు వాడిన యూనిట్లు.. చెల్లించాల్సిన నగదు.. బిల్ లెడ్జర్ వివరాలు అందుబాటులో ఉంటాయి.

పేమెంట్ హిస్టరీ : వినియోగదారులు నెలవారీగా చెల్లించిన విద్యుత్తు బిల్లుల సమాచారం ఇందులో ఉంటుంది.

ఎనర్జీ సేవింగ్స్ టిప్స్ : విద్యుత్తు ఉపకరణాలు వాడుతున్నప్పుడు ఆచరించాల్సిన పొదుపు సూచనలు విపులంగా ఉంటాయి.

పే బిల్: సర్వీసు నంబరు నమోదు చేసుకుని నెలవారీ విద్యుత్తు బిల్లులకు సంబంధించిన నగదు చెల్లించొచ్చు.

అధికారుల వివరాలు : వినియోగదారుల పరిధిలోని అధికారుల ఫోన్ నంబర్లు లభ్యమవుతాయి. ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.

టారిఫ్ : వినియోగదారులకు సంబంధించిన టారిఫ్ వివరాలు ఇందులో పొందుపరిచి ఉంటాయి.

క్విక్‌పే : సర్వీసు నంబరు, చరవాణి నంబరును నమోదు చేస్తే సంబంధిత బిల్లు వివరాలు వస్తాయి. అక్కడినుంచి బిల్లు చెల్లించొచ్చు.

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు 10 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. గురువారం శ్రీవారిని 56,078 మంది భక్తులు దర్శించుకున్నారు. రూ.3.48 కోట్లు హుండీ కానుకలు లభించాయి.

22 వేల టోకెన్ల జారీ : శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద శుక్రవారం 22 వేల సర్వదర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి శనివారం వేకువజాము నుంచి రాత్రి 9 గంటల వరకు దర్శనం లభించనుంది. వారాంతంలో ఇంత పెద్దఎత్తున టోకెన్లు ఇవ్వడంపై భక్తుల నుంచి హర్షం వ్యక్తమైంది. మెట్టు మార్గంలోని భక్తులకు మరో మూడు వేల టోకెన్లు జారీ చేశారు.

300 మంది విద్యార్థినులకు అదనపు వసతి

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల వసతి గృహాల్లో అదనంగా మరో మూడువందల మందికి వసతి సదుపాయం కల్పించనున్నట్లు తితిదే పాలక మండలి సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి హామీ ఇచ్చారు. విద్యార్థినుల వసతి, తాగునీటి సమస్యలపై 'ఈనాడు'లో గత నెల ప్రచురితమైన కథనాలపై స్పందించిన పాలకమండలి సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి, పనబాక లక్ష్మి, తితిదే విద్యాశాఖాధికారులు, ఇంజినీరింగ్ అధికారులు శుక్రవారం తితిదే మహిళా కళాశాలలను సందర్శించి సూచనలు చేశారు. చదువుతోపాటు క్రీడలు, పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేలా శిక్షణ ఇవ్వాలన్నారు. తితిదే విద్యాశాఖాధికారి వెంకటసునీల్, ఇంజినీరింగ్ విభాగాధికారి మనోహర్, ప్రిన్సిపాళ్లు నారాయణమ్మ, భువనేశ్వరిదేవి తదితరులు పాల్గొన్నారు.

కళాశాలల ప్రిన్సిపాళ్లతో మాట్లాడుతున్న పాలక మండలి సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి, పనబాకలక్ష్మి

యువతులు.. క్రీడల్లో ముత్యాలు

- పలు ఆటల్లో రాణిస్తున్న విద్యార్థినులు
- దక్షిణాది టోర్నమెంట్లకు ప్రాతినిధ్యం

నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థినులు చదువులో రాణిస్తూనే.. క్రీడల్లో తమదైన ప్రతిభ చూపుతున్నారు. పాఠశాల దశలో ఆరంభించిన క్రీడల్లో నేటికీ సత్తా చాటుతూ పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలతో పాటు దక్షిణాది అంతర్ విశ్వవిద్యాలయాల టోర్నీల్లో తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం తరఫున ప్రాతినిధ్యం వహిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు.

- న్యూస్‌టుడే, తిరుపతి (క్రీడలు)

ఉచిత సీటు సాధించి

కవిత

ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం ఆలకూరపాడుకు చెందిన కోటేశ్వరరావు, జయలక్ష్మి దంపతుల కుమార్తె స్నేహ. ఎస్వీయూలో ఎంఏ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. రాష్ట్ర, జాతీయస్థాయి **వాలీబాల్ పోటీల్లో** సత్తాచాటింది. క్రీడా కోటాలో తిరుపతి ఎస్వీయూలో ఎంఏ ఆంగ్లం కోర్సులో ఉచిత సీటు సాధించింది. ఈ ఏడాదిలో జరగనున్న సీనియర్ నేషనల్స్‌లో ఆడాలన్నదే తన లక్ష్యమని చెబుతోంది స్నేహ.

8వ తరగతి నుంచే ప్రారంభం..

కవిత

కర్నూలు జిల్లా హెబ్బటం గ్రామానికి చెందిన ఈరన్న, సరోజమ్మ దంపతుల కుమార్తె కవిత. తిరుపతి ఎస్వీయూలో బీ.పీఈడీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. 8వ తరగతిలో **కబడ్డీ** ఆడటం ప్రారంభించి.. నేటికీ కొనసాగిస్తూ పోటీల్లో పాల్గొంటోంది. రాష్ట్ర స్థాయి పోటీలతో పాటు 2019లో జూనియర్ నేషనల్స్, పుణెలో జరిగిన ఖేలో ఇండియా, 2023లో పంజాబ్‌లో జరిగిన సీనియర్ నేషనల్స్, 2024లో చెన్నైలో జరిగిన దక్షిణాది అంతర్ విశ్వవిద్యాలయాల టోర్నమెంట్‌లో ప్రాతినిధ్యం వహించి ప్రశంసలు అందుకుంది.

క్రీడా ప్రోత్సాహానికి అర్హత

స్వాతి

ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడుకు చెందిన స్వాతి తిరుపతి శ్రీపద్మావతి డిగ్రీ కళాశాలలో బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతోంది. **బాస్కెట్‌బాల్**పై ఇష్టంతో రెండేళ్లపాటు శిక్షణ తీసుకుని జాతీయ స్థాయి పోటీలకు సన్నద్ధమైంది. గతేడాది బెంగళూరు, కేరళలో జరిగిన దక్షిణాది అంతర్ విశ్వవిద్యాలయాల టోర్నీల్లో ప్రతిభ కనబరిచింది. తన ప్రతిభ ఆధారంగా ఏటా రూ.6 వేలు చొప్పున క్రీడా ప్రోత్సాహకం అందుకుంటోంది.

సైన్యంలో కొలువు సాధిస్తా..

సాయి హారిక

అన్నమయ్య జిల్లా చెర్లోపల్లికి చెందిన సాయి హారిక శ్రీపద్మావతి డిగ్రీ కళాశాలలో బీకాం చదువుతోంది. జిల్లా, రాష్ట్ర స్థాయి **ఖోఖో** పోటీల్లో సత్తా చాటింది. గతేడాది దిల్లీ, మహారాష్ట్ర వేదికగా జరిగిన స్కూల్ గేమ్స్ జాతీయస్థాయి ఖోఖో పోటీల్లో రాష్ట్ర జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించి ప్రశంసలు అందుకుంది. ఆర్మీలో ఉద్యోగం సాధించడమే లక్ష్యమంటోంది.

రెండేళ్ల బాలుడు.. ప్రతిభావంతుడు

తడకు చెందిన హరీష్, మీనా దంపతుల కుమారుడు లిష్విత్(2) రెండేళ్లకే ప్రతిభ చాటాడు. ఏదైనా ఒక విషయం చెబితే అలాగే గుర్తు పెట్టుకోవడం బుడతడి గ్రాహక శక్తికి నిదర్శనం. ఒకసారి విన్న విషయాన్ని ఎప్పుడడిగినా తిరిగి చెప్పగలిగిన పరిపక్వత సాధించాడు. చిన్నారి గ్రాహక శక్తిని గమనించిన తల్లిదండ్రులు వస్తువులు, జంతువుల బొమ్మలు చూపించి వాటి పేర్లు నేర్పించి ప్రోత్సహించారు. బాలుడి ప్రతిభ గుర్తించిన చెన్నైకు చెందిన కలామ్స్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ ఇటీవల పురస్కారం అందజేసింది.

తల్లిదండ్రులతో కలిసి పురస్కారం అందుకుంటున్న లిష్విత్

పురస్కారం ఎందుకిచ్చారంటే.. 21 కూరగాయలు, 26 ఆంగ్ల అచ్చులు, 21 వన్య ప్రాణులు, 20 రకాల పండ్లు, 20 రవాణా సాధనాలు, 5 కీటకాలు, 21 పెంపుడు జంతువులు, 22 రకాల పక్షులు, 10 ఇంగ్లిషు నెలలు, 10 రకాల ఆహార పదార్థాలు, 40 రకాల సాధారణ పరికరాలు గుర్తించడమే కాకుండా వాటి పేర్లను సైతం తడుముకోకుండా ఠక్కుమని చెప్పేశాడు. దాంతో బాలుడి జ్ఞాపకశక్తికి మెచ్చి పురస్కారం ఇచ్చి అభినందించారు.

-న్యూస్‌టుడే, తడ

'వీఐటీ' కులపతికి పురస్కారం

దిల్లీలో శుక్రవారం జరిగిన 8వ యాన్యువల్ కాన్‌క్లేవ్ ఫెడరేషన్ ఆఫ్ వరల్డ్ అకడమిక్స్(ఎఫ్‌డబ్ల్యూఏ)లో కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ మురళీ మనోహర్ జోషి నుంచి జీవిత సాఫల్య పురస్కారం అందుకుంటున్న వీఐటీ(వేలూరు) విశ్వవిద్యాలయం కులపతి డాక్టర్ జి.విశ్వనాథన్.

-చెన్నై(వడపళని), న్యూస్‌టుడే

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగస్తుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (1 నవంబరు 2025, శనివారం), రేపు (2 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు

- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

నిత్యాన్నదాన సేవలకు త్వరలో అదనపు సిబ్బంది

తిరుమల, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా ఉన్న తితిదే ఆలయాల్లో నిత్యాన్నదానం చేసేందుకు తితిదే ధర్మకర్తల మండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని, తిరుమల అన్నప్రసాద కేంద్రంలో అదనపు సిబ్బందిని నియమించేందుకు ఆమోదం తెలిపినట్లు ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు. శుక్రవారం స్థానిక మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో జరిగిన ఆయుధపూజ కార్యక్రమంలో ఈవో పాల్గొన్నారు. స్వామివారి చిత్రపటాలతోపాటు అన్నప్రసాదాల తయారీకి వినియోగించే యంత్రాలు, పాత్రలకు పూజలు చేశారు. అనంతరం అన్నదాన సిబ్బందిని సన్మానించారు.

అన్నప్రసాద కేంద్రం అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికలు పరిశీలిస్తున్న తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్

ఆగమోక్తంగా పూర్ణాహుతి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వరదరాజ స్వామి ఆలయ ప్రాంగణంలో పూర్ణాహుతిని వైఖానస ఆగమోక్తంగా జరిపారు. శుక్రవారం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక యాగశాల వద్ద పూర్ణాహుతి కార్యక్రమాన్ని జరిపారు. అనంతరం బాలాలయంలో కొలువుదీరిన అత్తి వరదరాజస్వామిని పట్టువస్త్రాలతో పాటు విశేష ఆభరణాలు, బంగారు ఉడుపులతో అలంకరించారు. ధూప, దీప, నివేదనలు సమర్పించారు. ఈవో బాపిరెడ్డి, ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్ దంపతులు, ట్రస్టు బోర్డు సభ్యులు గురప్పశెట్టి, లక్ష్మమ్మ, మురళీ, కౌసల్యమ్మ, రాఘవయ్య, విజయమ్మ, ప్రత్యేక ఆహ్వానితులు శైలజ, ఏఈవో హేమమాలిని, తనిఖీ అధికారి లక్ష్మయ్య పాల్గొన్నారు.

విశేష అలంకరణలో అత్తి వరదరాజస్వామి

బంగారుకాసుల దండ వితరణ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయానికి హైదరాబాద్‌కు చెందిన ఇందిర, వారి కుటుంబీకులు బంగారు కాసుల దండ, వెండి బిందెను వితరణగా ఇచ్చారు. రూ.9.32 లక్షల విలువ చేసే వీటిని శుక్రవారం ఈవో బాపిరెడ్డికి అందజేశారు. వీరికి ఆలయం తరఫున ప్రత్యేక దర్శనంతో పాటు స్వామి, అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు.

బంగారుకాసుల దండను అందజేస్తున్న ఇందిర కుటుంబీకులు

నవభారత నిర్మాత సర్దార్ పటేల్

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: పోలీసు అమరవీరుల వారోత్సవాలు, సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం నగరంలో ఐక్యత పరుగు పోటీలను ఎస్పీ తుషార్ డూడీ ప్రారంభించారు. గాంధీ విగ్రహ కూడలి నుంచి పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు ర్యాలీ చేపట్టారు. పలువురు అధికారులు, క్రీడాకారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సర్దార్ పటేల్ దేశ రక్షణ, సమగ్రత కోసం కృషి చేశారని, నవ భారత నిర్మాత అని ఎస్పీ పేర్కొన్నారు. రాత్రి వేళ చిత్తూరులో పోలీసు అమర వీరులకు నివాళులు అర్పిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, ఏఎస్పీలు రాజశేఖర్‌రాజు, శివానందకిశోర్, డీఎస్పీలు చిన్నికృష్ణ, మహబూబ్‌బాషా, సాయినాథ్, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

3న ఆర్టీసీ డిస్పెన్సరీ ప్రారంభోత్సవం

తిరుపతి(ఆర్టీసీ), న్యూస్‌టుడే: అలిపిరికి సమీపంలో నూతనంగా నిర్మించిన ఆర్టీసీ జిల్లా డిస్పెన్సరీ, అతిథిగృహం ప్రారంభోత్సవం ఈనెల 3వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రజారవాణాధికారి జగదీష్ ఓ ప్రకటనలో తెలిపారు.

ఎస్వీ జూలోని వాలబీ మృతి

తిరుపతి (జీవకోన), న్యూస్‌టుడే: శ్రీవేంకటేశ్వర జూలాజికల్ పార్కులోని ఎర్ర మెడగల మగ వాలబీ అనారోగ్య కారణంతో గురువారం అర్ధరాత్రి మృతిచెందినట్లు జూపార్కు క్యూరేటర్ సి.సెల్వం శుక్రవారం ప్రకటనలో తెలిపారు. దీంతోపాటు మరో ఆడ వాలబీని గుజరాత్‌కు చెందిన రాధేకృష్ణ టెంపుల్ ఎలిఫెంట్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆగస్టు 27న జూపార్కుకు అందజేసింది. అనారోగ్యంతో ఆహారం తీసుకోకపోవడంతో జూపార్కు వైద్యులు ఐసీయూలో నిరంతరం పర్యవేక్షిస్తూ వచ్చారని, అయినా పరిస్థితి మెరుగుపడలేదని ఆయన వెల్లడించారు.

మొదటి ఘాట్‌లో గుంతలు

తిరుమల పరిధిలోని ఘాట్‌రోడ్డులో పలుచోట్ల ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు పడ్డాయి. ఇప్పటికే రెండో ఘాట్‌రోడ్డులో సీసీ నిర్మాణం చేపట్టిన తితిదే ఇంజినీరింగ్ అధికారులు ఇక్కడా వర్షాలు ఆగిన తరువాత పనులు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. అయితే అప్పటి వరకు తాత్కాలికంగానైనా గుంతలు పూడ్చాలని భక్తులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, తిరుమల

భూ కేటాయింపులపై చర్యలు

మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు కలెక్టరేట్: చిత్తూరు నగరం మంగసముద్రంలో కేంద్రీయ విద్యాలయం, గుడుపల్లె మండలంలోని లింగాపురందిన్నెలో పారిశ్రామిక పార్కుకు స్థల కేటాయింపునకు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. సీసీఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి సాయిప్రసాద్ శుక్రవారం జిల్లా అధికారులతో నిర్వహించిన దూరదృశ్య శ్రవణ సమావేశం నిర్వహించారు. రీసర్వే, పారిశ్రామిక అభివృద్ధికి భూసేకరణ తదితర అంశాలపై సమీక్షించారు.

వైద్యులు అప్రమత్తంగా ఉండండి

చిత్తూరు (వైద్యవిభాగం): జిల్లాలోని ప్రభుత్వాసుపత్రుల్లో సీఆర్ఎం బృందం సందర్శన ఉన్న నేపథ్యంలో వైద్యులు సిద్ధంగా ఉండాలని డీఎంహెచ్‌వో సుధారాణి సూచించారు. శుక్రవారం రాష్ట్రస్థాయి అధికారులతో జరిగిన జూమ్ సమావేశం అనంతరం వైద్యులతో చర్చించారు. కేంద్రం బృందం ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టనున్న నేపథ్యంలో వైద్యులు పూర్తిస్థాయి వివరాలతో అప్‌డేట్‌గా ఉండాలన్నారు. పరిశుభ్రత, వైద్య సేవలు, చికిత్సలు, మందుల నిల్వలు, పంపిణీ తదితర అంశాలను పర్యవేక్షించాలన్నారు.

వి.కోటలో భారీ చోరీ

వి.కోట, న్యూస్‌టుడే: మండలంలోని దానమయ్యగారిపల్లెలో ఓ ఇంట్లో చోరీ జరిగిన ఘటన శుక్రవారం వెలుగుచూసింది. గ్రామానికి చెందిన ఎంపీటీసీ మాజీ సభ్యుడు బాబు.. మూడు రోజుల కిందట ఆరోగ్యం బాగాలేక చికిత్స నిమిత్తం భార్యతో కలిసి బెంగళూరు వెళ్లారు. శుక్రవారం తిరిగి ఇంటికి వచ్చి చూసేసరికి తలుపులు తెరచి ఉన్నాయి. చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారు 510 గ్రాముల బంగారం, ఆరు కిలోల వెండి, రూ.7లక్షల నగదు దుండగులు తీసుకెళ్లినట్లు బాబు పోలీసుల ఫిర్యాదులో పేర్కొన్నారు. వీటి విలువ రూ.80లక్షలు ఉంటుందని వివరించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వైద్య విద్యార్థి ఆత్మహత్య

కుప్పం, న్యూస్‌టుడే: కుప్పం ప్రైవేటు వైద్య కళాశాలలో వైద్య విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. నంద్యాల జిల్లా డోన్‌కు చెందిన హర్షవర్ధన్(25) స్థానిక వైద్య కళాశాలలో పీజీ అనస్థీషియా మొదటి ఏడాది చదువుతున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం హాస్టల్ గదికి వెళ్లి ఎంతకూ రాకపోవడంతో సహచరులు వెళ్లగా హర్షవర్ధన్ మత్తు మందు ఎక్కువ మోతాదులో తీసుకొని అపస్మారక స్థితికి వెళ్లాడు. సహచర పీజీ వైద్యులు కాపాడేందుకు యత్నించినా ఫలితం లేకపోయింది.

విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

చిత్తూరు (నేరవార్తలు): తరగతి బయట నిల్చోమని అధ్యాపకురాలు చెప్పడంతో విద్యార్థిని మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన చిత్తూరులోని ఓ ప్రైవేటు పాఠశాలలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. జీడీ నెల్లూరు మండలానికి చెందిన యువతి మురకంబట్టులోని ఓ ప్రైవేటు కళాశాలలో చదువుతోంది. ల్యాబ్ రికార్డులు తీసుకురాకపోవడంతో అధ్యాపకురాలు బయట నిల్చోవాలని చెప్పడంతో విద్యార్థిని కళాశాల మూడో అంతస్తుపైకి వెళ్లి దూకేసింది. బలమైన గాయాలు కావడంతో సీఎంసీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. సీఐ నిత్యబాబు కేసు నమోదు చేశారు. సంబంధిత యాజమాన్యంపై చర్యలు చేపట్టాలని ఏబీవీపీ సంఘ నాయకులు డిమాండ్ చేశారు.

1650 మంది మామిడి రైతుల వినతులు

చిత్తూరు (వ్యవసాయం), న్యూస్‌టుడే: తోతాపురి మామిడి రైతుల నుంచి 1650 వినతులు స్వీకరించినట్లు జిల్లా ఉద్యాన శాఖ డీడీ మధుసూదనరెడ్డి తెలిపారు. గుజ్జు పరిశ్రమలకు తోతాపురి మామిడి కాయలు తరలించిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం కిలోకు రూ.4 ప్రోత్సాహక నగదు అందజేసింది. ఉమ్మడి జిల్లాలో 31,929 మందికి రూ.146.84 కోట్లు జమ చేశారు. కానీ బ్యాంకు ఖాతాల్లో తప్పులు, ఆధార్ అనుసంధానం కాకపోవడంతో పలువురికి ఖాతాల్లో జమకాలేదు. ఈ నేపథ్యంలో అలాంటి వారి నుంచి ప్రత్యేకంగా వినతులు స్వీకరించినట్లు డీడీ చెప్పారు. అర్హులకు న్యాయం చేస్తామన్నారు.

15 రోజుల్లో పరికరాల మంజూరు

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: బిందు సేద్యం పథకానికి డీడీలు చెల్లించిన రైతులకు 15 రోజుల్లో పరికరాలు అందజేయాలని డ్రిప్ కంపెనీలకు జిల్లా సూక్ష్మనీటి సాగు పథకం పీడీ రమణ ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు 2,950 మంది రైతులకు చెందిన 2,850 హెక్టార్లలో ఏర్పాటు చేసేందుకు రాయితీపై పరికరాలు మంజూరు చేసినట్లు చెప్పారు. సరఫరా, అమర్చడంలో జాప్యం చేస్తే కంపెనీలపై చర్యలు చేపడతామన్నారు.

న్యాయం చేయాలని నిరసన

కడప విద్య, న్యూస్‌టుడే: పులివెందుల మండలం నందనవనం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీనియర్ అసిస్టెంట్‌గా డిప్యుటేషన్‌పై పని చేస్తున్న మునిచంద్ర అనే ఉద్యోగి తనకు రెగ్యులర్‌గా కేటాయించిన స్థానమైన తిరుపతి ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కార్యాలయానికి పంపాలంటూ శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. కడప నగరంలోని ఆర్జేడీ కార్యాలయంలో జోన్-4 పరిధిలోని ఉమ్మడి కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల బోధనేతర ఉద్యోగుల ఉద్యోగోన్నతుల కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ ప్రక్రియలో ఓ ఉద్యోగికి నిబంధనలకు విరుద్ధంగా తనకు రెగ్యులర్‌గా కేటాయించిన తిరుపతి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ స్థానాన్ని ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని మునిచంద్ర ఆరోపించారు. ఉద్యోగిపై తాను ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని వాపోయారు. ఈ విషయమై ఇంటర్మీడియట్ ఆర్జేడీ సురేష్ మాట్లాడుతూ.. నిబంధనల ప్రకారం ఉద్యోగోన్నతుల కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామన్నారు.

ప్లకార్డులతో నిరసన తెలియజేస్తున్న మునిచంద్ర

EENADU Classifieds

EDUCATION

SPOKEN ENGLISH

SPOKEN ENGLISH Classes 3 pm to 6 pm English Skills, Life Skills, Job Interview Skills. Royal Nagar, TPT. ✆ 92906 27493.

PERSONAL CLASSIFIEDS

MISSING

DOCUMENT MISSING

✆ 82474 77329

REAL ESTATE

GENERAL

✆ 99639 86270, 88972 07066.

PLOT FOR SALE

GENERAL

INVESTMENT PLOTS/ Farm House Plots/ Villa Plots for Sale: Lucky Ventures (India's No-1 Real Estate Company). ✆ 91145 61456.

PROPERTY FOR SALE

GENERAL

Urgent Sale Brand New 4 Star FC Hotel 27 Cr Tourism Hotspot Alleppey Kerala. ✆ 7034608000, 8848252330.

JOBS

TELE CALLERS Female Qua: Any Degree & Basic System Knowledge. N. Sreenatha Reddy Recovery Agency, Bairagipatteda, Tirupati. ✆ 90328 01545.

DATA ENTRY Technician Required with Good Typing Speed, Computer Knowledge for a Reputed ITES Company in Tirupati. Any Graduate. ✆ 75695 10341.

Study Power (Education Loans) Branch & Relationship Managers ✆ 9154133491.

MARKETING/ SALES

Hyderabad based Tissue MFG Company Needs Sales Marketing Teams 9 No.s Includes PDM/ SE/ SO. M: 7997409995, mahesh@peaceforever.in

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే

అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు

80085 13290

రూ. 600 రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

చిత్తూరు

• చిత్తూరు • పూతలపట్టు • గంగాధరనెల్లూరు • నగరి

అపరిశుభ్ర పరిసరాలపై అసంతృప్తి

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మండలంలోని తుంబకుప్పంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ శుక్రవారం ఆకస్మిక పర్యటన చేశారు. వీధుల్లో వ్యర్థాలు ఉండటం, తాగునీటి ట్యాంకు శుభ్రంగా లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యదర్శి రామకృష్ణకు నోటీసులు ఇవ్వాలని డీపీఆర్వో సుధాకర్‌నాయుడును ఆదేశించారు. తుంబకుప్పం రోడ్డును పీఆర్ నుంచి ఆర్‌అండ్‌బీకి మార్చాలని, రోడ్డు బాగు చేయాలని ఎంపీపీ అమరావతి, పార్లమెంటరీ తెదేపా ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్ కోరారు.

కలెక్టర్ సుమిత్‌కుమార్‌తో మాట్లాడుతున్న ఎంపీపీ అమరావతి

వినాయకుని సేవలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి

కాణిపాకం, న్యూస్‌టుడే: కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామిని కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కేఎస్ ముదగల్ కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం దర్శించుకున్నారు. ఏఈవో రవీంద్రబాబు, అర్చకులు స్వాగతం పలికారు. మూలమూర్తి దర్శనం అనంతరం స్వామివారి శేషవస్త్రాలు, తీర్థ ప్రసాదాలను అందజేశారు. సూపరింటెండెంట్ కోదండపాణి, ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు ఉన్నారు.

జస్టిస్ ముదగల్‌కు జ్ఞాపిక ఇస్తున్న ఏఈవో రవీంద్రబాబు

ఉద్యోగ విరమణ పొందిన సిబ్బందిని సత్కరించిన ఎస్పీ

సేవలు అభినందనీయం

చిత్తూరు (నేరవార్తలు), బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: పోలీసు శాఖలో చేసిన సేవలు అభినందనీయమని ఎస్పీ తుషార్ డూడి అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన ఏఆర్ ఏఎస్పీ శివానందకిశోర్, ఏఆర్ ఎస్సై గౌస్‌బాషా, ట్రాఫిక్ హెచ్‌సీ బొబ్బిలిరాజును సత్కరించారు. ఏఎస్పీ రాజశేఖర్‌రాజు, ఏఆర్ డీఎస్పీ మహబూబ్‌బాషా, ఆర్‌ఐ చంద్రశేఖర్, సూపరింటెండెంట్ పుష్పరాజ్ పాల్గొన్నారు. ● ఉద్యోగ విరమణ పొందిన తహసీల్దారు బాబూ రాజేంద్రప్రసాద్‌ను పలమనేరు ఆర్డీవో భవాని, డీటీ కల్యాణి, సీఐ రాజేంద్రప్రసాద్, రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు సత్కరించారు.

కొత్త నీరు చేరింది.. గొంతు తడవనుంది!

❖ చిత్తూరులో తీరనున్న సమస్య

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: నగర పాలక పరిధిలో ఈ ఏడాది నీటి సమస్య నుంచి ప్రజలు గట్టెక్కినట్లే కనిపిస్తోంది. మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలతో ప్రధాన నీటి వనరు ఎన్టీఆర్ జలాశయం నిండు కుండలా మారింది. దీంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

నిండిన జలాశయం..

నగరంలో ఒక వ్యక్తికి రోజుకు 135 ఎల్‌పీసీడీల నీరు సరఫరా చేయాల్సి ఉండగా 100 ఎల్‌పీసీడీలు అందిస్తున్నారు. పెనుమూరు మండలంలోని కలవగుంటలో నిర్మించిన ఎన్టీఆర్ జలాశయం, పూనేపల్లె పాత పంపింగ్ స్టేషన్‌లోని నీటి వనరులు, అద్దె ట్యాంకర్ల నుంచి సరఫరా చేస్తున్నారు. ఇటీవల వర్షాలతో ఎన్టీఆర్ జలాశయానికి వరద చేరింది. నీటి నిల్వ సామర్థ్యం 110 ఎంసీఎఫ్‌టీలకు గాను పూర్తిగా నిండిపోయింది. దీంతో రోజూ 5 ఎంఎల్‌డీల నీటిని నగరంలోని వివిధ ప్రాంతాలకు పైపులైను ద్వారా సరఫరా చేస్తున్నారు.

తుప్పు పట్టి పగులుతున్నాయి..

మరోవైపు నగరంలో దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన పైపులైన్లు, వాల్వుల వద్ద లీకులు ఎక్కువగా ఉన్నాయి.

నిండు కుండలా మారిన ఎన్టీఆర్ జలాశయం

పైపులైన్లు తుప్పు పట్టి పగిలిపోతున్నాయి. దీంతో నీరు రోజుకు 3 శాతం వరకు వృథా అవుతోంది. నగరంలో సుమారు 450 వీధులు ఉండగా అన్ని చోట్లా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. మరోవైపు ఇళ్లకు కనెక్షన్లు ఏర్పాటు చేసే సందర్భాల్లోనూ తప్పిదాలు జరుగుతున్నాయి. ప్రధాన పైపులైను నుంచి ఇళ్లకు సరఫరా చేసేందుకు అంగుళం పరిమాణం ఉన్న గొట్టాలను కాలువల్లో ఏర్పాటు చేశారు. అవి దెబ్బతింటే మురుగు నీరు సరఫరా అవుతోంది. పట్టణంలో నీరు లీకవకుండా చర్యలు చేపడతామని అధికారులు చెబుతున్నారు.

ఇవీ వివరాలు..							
నగరపాలిక	చిత్తూరు	డివిజన్లు	50	రోజుకు కావాల్సిన నీరు	27 ఎంఎల్‌డీలు		
ప్రజలు	2.30 లక్షల మంది	సరఫరా చేస్తోంది	22 ఎంఎల్‌డీలు	పవర్ బోర్లు	421		

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

పుత్తూరు, న్యూస్‌టుడే: మండలంలోని గేటుపుత్తూరు తమిళ జడ్పీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు దీపిక, సంతోష్ రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. హెచ్‌ఎం స్వరూప వారిని అభినందించారు. ఈ నెల 8 నుంచి ఎన్టీఆర్ జిల్లాలో పోటీలు ఉంటాయని పీడీ గోపీకృష్ణ తెలిపారు. ❖ గొల్లపల్లి జడ్పీ పాఠశాలకు చెందిన అమృత- హ్యాండ్‌బాల్, లోకేశ్, యశ్విత- నెట్‌బాల్ విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు హెచ్‌ఎం శ్రీహరి తెలిపారు. పీడీ సుబ్రహ్మణ్యంతో కలిసి వారిని అభినందించారు. ❖ బంగారుపాళ్యం: రాగిమానుపెంట జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థి వాసు రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం నాగమణి తెలిపారు.

క్రీడలతో మెరుగైన అవకాశాలు

పుత్తూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే విద్య, ఉద్యోగాల్లో మెరుగైన అవకాశాలు ఉంటాయని సీడీటీఏ వ్యవస్థాపకుడు చంద్రశేఖర్ అన్నారు. పుత్తూరులో శుక్రవారం 69వ ఎస్‌జీఎఫ్‌ఐ ఉమ్మడి చిత్తూరు జిల్లా తైక్వాండో పోటీలు ప్రారంభించారు. పలు ప్రాంతాల క్రీడాకారులు పాల్గొన్నారు. సీడీటీఏ అధ్యక్షుడు ధనుంజయులు, గణేష్, కోచ్ శ్రీనివాసులు, సదాశివేశ్వరాలయం ఛైర్మన్ దిలీప్, తెదేపా పట్టణ కార్యదర్శి ధనపాల్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పరిసరాలు అధ్వానం.. సమస్యల సావాసం

ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు నిర్మించిన ఆరోగ్య కేంద్ర భవనం అధ్వాన స్థితికి చేరింది. పేయనపల్లె రైల్వేగేటు సమీపంలో నిర్మాణం ప్రారంభించి సగంలో వదిలేయడంతో చుట్టూ పనికిరాని మొక్కలు పెరిగాయి. భవనం లేక ప్రాథమిక పాఠశాలలో ఆరోగ్య కార్యకర్తలు ఉంటున్నారు. అవసరమైన సమయంలో అయిదు కిలోమీటర్ల దూరంలోని గుడిపాల పీహెచ్‌సీకి ప్రజలు వెళ్తున్నారు. - న్యూస్‌టుడే, గుడిపాల

అసంపూర్తి నిర్మాణంతో అవస్థలు

నింద్ర మండలంలోని కచ్చరవేడు ప్రాథమిక పాఠశాల ఆవరణలో నాలుగేళ్ల క్రితం చేపట్టిన అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులు ఆగిపోయాయి. గుత్తేదారు అసంపూర్తిగా వదిలేయడంతో చుట్టూ మొక్కలు పెరిగి పాములకు నిలయంగా మారింది. పాఠశాల ఆవరణలో ఇలా ఉండటంతో విద్యార్థులు భయపడుతున్నారు. పరిసరాలు శుభ్రం చేయిస్తామని ఎంపీడీవో శివప్రసాద్‌వర్మ తెలిపారు. - న్యూస్‌టుడే, నింద్ర

ప్రమాదం జరగకముందే పట్టించుకోండి

ఐరాల మండలం ఎగువ చవటపల్లె వద్ద విద్యుత్తు స్తంభానికి లతలు అల్లుకున్నాయి. వర్షాల సమయంలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతోందని గ్రామస్థులు వాపోతున్నారు. నిత్యం ఈ మార్గంలోనే ట్రాన్స్‌కో అధికారులు వెళ్తున్నా పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. ప్రమాదాలు జరగకముందే చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఐరాల

సర్దార్ పటేల్ అందరికీ ఆదర్శం

పుత్తూరు, న్యూస్‌టుడే: సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నవ భారత నిర్మాత అని పుత్తూరు డీఎస్పీ రవికుమార్ అన్నారు. పట్టణంలో పుర కమిషనర్ మంజునాథగౌడ్, సీఐ శేఖర్‌రెడ్డి, ఎస్సై ఓబయ్య, ఎంఈవో తిమ్మరాజు, అధికారులతో కలిసి సమైక్యత ర్యాలీ చేపట్టారు. డిగ్రీ, ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు ర్యాలీలు నిర్వహించారు. ప్రిన్సిపాళ్లు చంద్రమౌళి, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● నగరి, గుడిపాల, నింద్ర: నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి టవర్ క్లాక్ వరకు భాజపా జిల్లా అధ్యక్షుడు జగదీశ్వరనాయుడు, నాయకులు, విద్యార్థులు ర్యాలీ చేపట్టారు.

● గుడిపాల మండలంలోని సీఎన్ఆర్ డిగ్రీ కళాశాల వ్యవస్థాపకుడు లోకేశ్, ప్రిన్సిపల్ రామచంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అర్జున్ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది.

● నింద్రలో గ్రామీణ సీఐ భాస్కర్, ఎస్సై మల్లికార్జున ఆధ్వర్యంలో పోలీసులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

● పెనుమూరు, కార్వేటినగరం, బంగారుపాళ్యం: పెనుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శారద, జిల్లా డైట్ కళాశాలలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ దామోదరం, విశ్రాంత ప్రధానాచార్యులు చిట్టిబాబు, బంగారుపాళ్యంలోని పీవీఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ మురళీకృష్ణ, సీఐ శ్రీనివాసులు సర్దార్ పటేల్‌కు నివాళులర్పించారు.

డిగ్రీ కళాశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రిన్సిపల్ చంద్రమౌళి, సిబ్బంది

పెనుమూరు గాంధీ సర్కిల్ వద్ద విద్యార్థుల మానవ హారం

విజేతకు అభినందనలు

చిత్తూరు విద్య: రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని చిత్తూరులో నియోజకవర్గ స్థాయి క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని ప్రియదర్శిని విజేతగా నిలవగా డీవైఈవో ఇందిర బహుమతి అందించారు. ఈనెల 26న అమరావతిలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటుందని చెప్పారు. హెచ్‌ఎం హసాన్‌బాషా ఉన్నారు.

వేంకటేశ్వర ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ

పుత్తూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గ ప్రజలు సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ పేర్కొన్నారు. కేఎం అగ్రహారంలో నిర్మించిన వేంకటేశ్వర ఆలయంలో శిలాబింబ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని స్వామికి పూజలు చేశారు. తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

నగరి, చిత్తూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పుర కార్యాలయం ఎదురుగా శుక్రవారం పతాకావిష్కరణ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కోదండయ్య మాట్లాడుతూ.. 106 ఏళ్లుగా కార్మికుల సమస్యలపై పోరాటాలు చేస్తున్నట్లు చెప్పారు. పురాధ్యక్షుడు నీలమేఘం, ఉపాధ్యక్షుడు బాలన్, కమిషనర్ కృష్ణారెడ్డి, పాల్గొన్నారు. చిత్తూరులో సంఘ జిల్లా గౌరవాధ్యక్షుడు నాగరాజన్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు.

నదిపై వంతెన ఏర్పాటుకు కృషి

పెనుమూరు, న్యూస్‌టుడే: పెనుమూరు- పూతలపట్టు మండలాలను కలిపే భీమా నదిపై రూ.7 కోట్లతో వంతెన ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే థామస్ అన్నారు. ఎల్లంపల్లిలో శుక్రవారం రాత్రి 'మన ఊరికి మన థామస్' కార్యక్రమంలో భాగంగా పల్లెనిద్ర చేపట్టారు.

విజేతలతో బృందావన పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ప్రేమలత

రెయిన్‌బో పాఠశాలలో బహుమతులు ఇస్తున్న కరస్పాండెంట్ మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు

సృజనకు ప్రశంసలు

చిత్తూరు నగరంలోని రెయిన్‌బో, బృందావన పాఠశాలల్లో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు శుక్రవారం జరిగాయి. 'మీకు ఇష్టమైన పండగ' అంశంపై పలువురు విద్యార్థులు చిత్రాలు గీసి ఆకట్టుకున్నారు. రెయిన్‌బో పాఠశాలలో విజేతలుగా నిలిచిన మోక్షిత్‌రెడ్డి, జ్ఞానప్రియ, వేదికకు కరస్పాండెంట్ మోహన్‌రెడ్డి, బృందావన పాఠశాలలో తొలి మూడు స్థానాల్లో నిలిచిన డింపుల్‌శ్రీ, హనుష్య, రోషిణికి వైస్ ప్రిన్సిపల్ ప్రేమలత బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. - న్యూస్‌టుడే, చిత్తూరు విద్య

నియంత్రణ లోపం.. ప్రజలకు శాపం

● యథేచ్ఛగా ప్లాస్టిక్ వినియోగం

పుత్తూరు, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణానికి పెనుముప్పు వాటిల్లుతున్నా దీని నియంత్రణలో యంత్రాంగం విఫలమవుతోంది. క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ అంతంతమాత్రంగా ఉండటంతో దుకాణాల్లో యథేచ్ఛగా ప్లాస్టిక్ విక్రయాలు సాగుతున్నాయి.

పుత్తూరు, నగరి పట్టణాల్లో కూరగాయలు, పూలమార్కెట్లు, కిరాణా, హోల్‌సేల్, చికెన్, మటన్ దుకాణాలు, హోటళ్లలో ప్లాస్టిక్ కవర్లు విచ్చలవిడిగా వినియోగిస్తున్నారు. నియంత్రించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. పట్టణ పాలకవర్గాలు సైతం పలుమార్లు నిషేధాజ్ఞలకు తీర్మానాలు చేసినా ఫలితం కలిపించడం లేదు.

పుత్తూరులో దుకాణంలో తనిఖీ చేస్తున్న అధికారులు

పుత్తూరు, నగరిలో	
వార్డులు:	56
దుకాణాలు:	13,500
చెత్త ఉత్పత్తి:	50 టన్నులు
ప్లాస్టిక్ వ్యర్థాలు:	3 టన్నులు

● ఐదేళ్లలో రెండు మున్సిపాలిటీల్లో సుమారు 150 కేసులు నమోదు చేసి రూ.75వేల వరకు జరిమానా విధించినా ప్లాస్టిక్ వినియోగం మాత్రం తగ్గడంలేదు. పూర్తిగా నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామని పుత్తూరు కమిషనర్ మంజునాథగౌడ్ తెలిపారు.

వంట సిబ్బందికి శిక్షణ

చిత్తూరు (జిల్లా పంచాయతీ): జిల్లాలోని సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహాల్లో పని చేసే వంట సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు అధికారి విక్రమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గత నెల 27 నుంచి 31 మధ్య తిరుపతిలో 30 మందికి పోషకాహారంతో కూడిన ఆహార పదార్థాల తయారీపై శిక్షణ ఇచ్చామన్నారు.

మనోభావాలు దెబ్బతీయొద్దు

చిత్తూరు విద్య: హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా మడకశిర ఎమ్మెల్యే రాజు మాట్లాడటం సరికాదని విశ్వహిందూ పరిషత్తు జిల్లా అధ్యక్షుడు సురేంద్రరెడ్డి అన్నారు. భగవద్గీతపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని, తితిదే బోర్డు సభ్యుడి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

సరకుల పంపిణీ

నగరి, న్యూస్‌టుడే: తుపాను బాధితులకు నగరి కాపు సంఘం అధ్యక్షుడు ఎం.వి.బాబు ఆధ్వర్యంలో శుక్రవారం నిత్యావసర సరకులు, బియ్యం, కూరగాయలు అందజేశారు. టి.ఆర్.కండిగ, కీళ్లపట్టు, ఇందిరమ్మ కాలనీలో 60 కుటుంబాలకు పంపిణీ చేశారు. సభ్యులు అయ్యప్ప, వేలు, మల్లికార్జున, అరుల్, ముత్తు, మధు పాల్గొన్నారు.

రెండు లారీల ఢీ

పూతలపట్టు: చిత్తూరు- పీలేరు మార్గంలో రోడ్డుపై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి వచ్చిన తమిళనాడుకు చెందిన మరో లారీ ఢీకొంది. వాహనం ముందు భాగం దెబ్బతినగా, డ్రైవర్ అన్బుమణి కాలు విరిగింది. ఆయనను చిత్తూరు ప్రభుత్వ సుపత్రికి తరలించారు.

ఇందిరాగాంధీకి నివాళులు

పుత్తూరు, నగరి, న్యూస్‌టుడే: దివంగత ప్రధానమంత్రి ఇందిరా గాంధీ దేశం కోసం ప్రాణ త్యాగం చేశారని చిత్తూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోటుగారి భాస్కర్, నగరి అధ్యక్షుడు అల్లా పిచ్చె పేర్కొన్నారు. పుత్తూరు, నగరిలో ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నగరి కోఆర్డినేటర్ సీకే కార్తికేయన్, జిల్లా ఉపాధ్యక్షుడు దేశయ్య, మండలాధ్యక్షులు కేశవులు, పురుషోత్తమరెడ్డి, నాయకులు ఆర్.బాబు, చిరంజీవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిత్రపటం వద్ద నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రహరీ నిర్మాణంతో వివాదం

ఐరాల, న్యూస్‌టుడే: నాగంవాండ్లపల్లె గ్రామకంఠం భూమిలో అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి చేపట్టిన ప్రహరీ నిర్మాణాన్ని పృథ్వీ అనే వ్యక్తి అడ్డుకున్నారు. ఈ సమయంలో నిర్మాణదారు కుటుంబం దాడి చేయడంతో ఆయన గాయపడ్డాడు. ఇరువర్గాల వారు చేరడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. కల్లూరు, పూతలపట్టు సీఐలు జయరామ్‌నాయక్, కృష్ణమోహన్ చేరుకొని పరిస్థితి అదుపులోకి తెచ్చారు. పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేశారు.

IN THE COURT OF THE PRL. DISTRICT JUDGE OF CHITTOOR
O.E.P.NO. 07 OF 2022
O.S.NO. 1 OF 2016
Prl.District Judge: Chittoor

Between:
Chichili Ekambar Reddy ....Decree Holder
And:-
K.N.Purushotham ... Judgment Debtor

AUCTION NOTICE

The below mentioned property of the judgment debtor will be sold in public auction on **01-12-2025 from 10-30 a.m. to 5-00 p.m.** in the said court for realization of the decree amount. Those who intend to participate in the public auction may attend the court and participate in the auction.

SCHEDULE

Chittoor Sub District - Chittoor Sub District- G.D.Nellore Mandalam- Kotagaram Revenue village accounts -
1. Sy.No. 338/4- Wet - Ac. 1.01 cents,
Situated within the following boundaries
East: Sy.No. 335/1 of Allimuthu & others, West: Sy.No. 338/3 of G.Sathish Kumar & others, North: Sy.No. 336 of K.Anjineyulu Reddy and others, South: Sy.No.330/1 of Hemadri Babu and others
DHr Values :Rs. 5,00,000/- Field Assistant Values: Rs.10,00,000/- Market Values : Rs.2,47,450/-
2.Sy.No.338/2-Wet-Ac.0.13 cents
Situated within the following boundaries
East : Sy.No. 337 of J.Dr, West: Sy.No. 337 of J. Dr, North: Sy.No. 337 of J.Dr, South: Sy.No. 338-3 of G.Sathish Kumar
DHr Values :Rs.25,000/- Field Assistant Values: Rs.50,000/- Market Values: Rs.31,850/-
3. Sy.No.338/1-Wet-Ac. 0.49 cents
Situated within the following boundaries.
East : Sy.No. 337 of J.Dr and others, West: Sy.No. 339 of Raghupathi, North: Sy.No. 340-1A of G.Sathish Kumar, South: Sy.No.330/5 of G.Sathish Kumar
DHr Values :Rs. 2,00,000/- Field Assistant Values: Rs.4,00,000/- Market Values : Rs.1,20,050/-
4.Sy.No.337/2-Wet-Ac. 0.31 cents
Situated within the following boundaries
East :Sy.No. 337 of J.Dr, West: Sy.No. 337 of J.Dr, North: Sy.No. 337 of J.Dr, South: Sy.No. 338-3 of G.Sathish Kumar
DHr Values Rs. 1,00,000/- Field Assistant Values: Rs.2,00,000/- Market Values: : Rs. 75,950/-
5.Sy.No. 337/1-Wet- Ac.0.68 cents
Situated within the following boundaries
East: Sy.No. 336 of K.Anjineyulu Reddy, West : Sy.No. 338 of J.Dr, North: Sy.No. 340/2 of K.Vani Reddy, South: Sy.No. 338 of J.Dr
DHr Values Rs. 2,00,000/- Field Assistant Values: Rs.4,00,000/- Market Values: Rs.1,66,600/-
6.Sy.No. 335/1C-Wet-Ac.0.49 cents
Situated within the following boundaries
East: Sy.No. 335/2 of Government land, West: Sy.No. 338 of K.N.Purusotham Reddy North: Sy.No. 336 of K.Anjineyulu Reddy, South: Sy.No.334 /1, 2 and 3 of Allimuthu land
DHr Values: Rs. 2,00,000/- Field Assistant Values: Rs.4,00,000/- Market Values: Rs.1,20,050/-
E.C: NIL

Place:Chittoor Sd/- **V. RAMANARAYANA REDDY**
Date: 30-10-2025 Advocate for Decree-Holder

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

సభ్యులతో చర్చిస్తున్న ఛైర్మన్ నీలమేఘం

నగరి, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో చర్యలు చేపట్టాలని పుర అధ్యక్షుడు నీలమేఘం సూచించారు. నగరిలో శుక్రవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్య, పారిశుద్ధ్య శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో కాలువలు, వీధి దీపాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు సభ్యులు తెలిపారు. ఉపాధ్యక్షులు బాలన్, వెంకటరత్నం రెడ్డి, కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి, డీటీ మేఘవర్ణం తదితరులు పాల్గొన్నారు.

రూ.80 లక్షలతో 14 పనులకు ఆమోదం

పుత్తూరు, న్యూస్‌టుడే: పుత్తూరు పురపాలిక అజెండాలో పొందుపర్చిన మూడు అంశాల్లో ఒక్కదానినే ఆమోదించినట్లు అధ్యక్షుడు హరి పేర్కొన్నారు. శుక్రవారం పుర సాధారణ సమావేశం నిర్వహించారు. నాలుగున్నర ఏళ్లలో 27 వార్డుల్లో అభివృద్ధి పనులు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ రూ.2 కోట్లు మంజూరు చేయించారని, కౌన్సిలర్లకు తెలియకుండా సంబంధిత పనుల్లో తెదేపా నాయకులు చెప్పిన వారికి ప్రాధాన్యం ఇచ్చారన్నారు. అలాంటి 27 పనులు చేసేందుకు పెట్టిన తీర్మానం తిరస్కరిస్తున్నట్లు చెప్పారు. రూ.80 లక్షలతో చేస్తున్న 14 పనులకు ఆమోదం తెలిపామన్నారు. కమిషనర్ మంజునాథగౌడ్, డీఈఈ లోకేశ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు హరి

అంగన్‌వాడీ కార్యకర్తల కమిటీ ఎన్నిక

చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ సంఘం జిల్లా కమిటీని ఎన్నుకున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి గంగరాజు అన్నారు. జిల్లా అధ్యక్షురాలిగా లలిత, ప్రధాన కార్యదర్శిగా షకీలా, కోశాధికారిగా విజయ, ఉపాధ్యక్షురాలిగా షకీలా, లీలావతి, మమత, సుజని, కార్యదర్శులుగా పద్మ, ధనకోటి, అనితతో పాటు 15 మంది సభ్యులను ఎన్నుకున్నామన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచాలి

పెనుమూరు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని జడ్పీ సీఈవో రవికుమార్‌నాయుడు సూచించారు. శుక్రవారం మండలంలోని రాజాఇండ్లు, ఉగ్రాణంపల్లె అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. దస్త్రాలు, పౌష్టికాహార పదార్థాలు పరిశీలించారు. పిల్లలకు ఆటపాటలతో బోధించాలని సూచించారు. ఆవరణలో కూరగాయల మొక్కలు పెంచాలన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో రవికుమార్‌నాయుడు

సరకు, నిందితులను చూపిస్తున్న సీఐ విక్రమ్, ఎస్సై విజయ్‌నాయక్

పోలీసుల అదుపులో గంజాయి విక్రయదారులు

నగరి, న్యూస్‌టుడే: మండలంలోని తడుకుపేట సమీపంలో గంజాయి విక్రయిస్తున్న తడుకుపేట, నగరికి చెందిన సుమన్, దేవ, తరుణ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 1.5 కిలోల గంజాయి, రూ.30 వేలు, 2 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ విక్రమ్ తెలిపారు. గతంలోనూ వీరిపై చోరీ, గంజాయి విక్రయం చేస్తుండగా కేసులు నమోదు చేశారు. ఎస్సై విజయ్‌నాయక్, సిబ్బంది దాడుల్లో పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు

నగరి, న్యూస్‌టుడే: పోలీసుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో సత్రవాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థిని దేవీశ్రీ తృతీయ బహుమతి సాధించినట్లు డీఎస్పీ సయ్యద్ మహ్మద్ అజీజ్ తెలిపారు. పాఠశాలలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో నగరి డివిజన్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. సీఐ విక్రమ్, ఎంఈవో శ్రీదేవి, హెచ్‌ఎం గుణశేఖర్ పాల్గొన్నారు.

సత్రవాడలో బహుమతులు పొందిన విద్యార్థులు

(c) eenadu

పలమనేరు

•పలమనేరు •కుప్పం •పుంగనూరు

రాష్ట్రపతికి లేఖ

పుంగనూరు, న్యూస్‌టుడే: ఇన్‌సర్వీస్ టీచర్లను టెట్ నిబంధన నుంచి మినహాయించాలని కోరుతూ బీసీవైపీ జాతీయ అధ్యక్షుడు రామచంద్రయాదవ్ రాష్ట్రపతికి లేఖ రాసినట్లు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పిల్లల నియంత్రణపై శ్రద్ధ లేని, ఉపాధ్యాయుల అభ్యర్థనను పరిగణలోకి తీసుకోకుండా టెట్ నిర్వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

అనధికార లేఅవుట్లు క్రమబద్ధీకరించుకోవాలి

పలమనేరు, న్యూస్‌టుడే: అనధికార లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోవడానికి ప్రభుత్వం గడువు పెంచినట్లు కమిషనర్ ఎన్వీరమణారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన పట్టణంలోని పలు లేఅవుట్లను పరిశీలించారు. జూన్ 30 నాటికి రిజిస్టర్ చేసుకున్న లేఅవుట్లను 2026 జనవరి 23 వరకు క్రమబద్ధీకరించుకోవచ్చని వివరించారు.

పటేల్ సేవలు చిరస్మరణీయం

పుంగనూరు, బైరెడ్డిపల్లె: సర్దార్ వల్లభాయ్‌పటేల్ సేవలు చిరస్మరణీయమని పట్టణ భాజపా అధ్యక్షుడు జగదీశ్‌రాజు పేర్కొన్నారు. పటేల్ జయంతి సందర్భంగా పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. బైరెడ్డిపల్లెలో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా జరిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పుంగనూరు (గ్రామీణ, న్యూస్‌టుడే: సమస్య: నల్లగుట్ట పల్లె తండాలో రోడ్డుపై కంకర తేలి రాపోకలకు ఇబ్బందిగా ఉంది. మరమ్మతులు చేయాలి. – శీనా నాయక్
సమాధానం: సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పనులు చేపడతాం. – జీవిత, కార్యదర్శి

శాంతిపురం, న్యూస్‌టుడే: సమస్య: బెంగుళూరు పంచాయతీ సోగడబల్లలోని ఎస్సీ కాలనీ వీధుల్లో మురుగు నిల్వల వల్ల అసౌకర్యం ఎదురవుతోంది. – నరసింహులు
సమాధానం: మురుగును తొలగించి పారిశుద్ధ్యం మెరుగుపరుస్తాం. – ఈశ్వరన్ డిప్యూటీ ఎంపీడీవో

సోమల, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని ఇరికిపెంట పంచాయతీ పార్వతీనగర్‌లో నీటి సమస్య ఏర్పడింది. – గ్రామస్థులు
సమాధానం: పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. – రెడ్డెప్ప, సర్పంచి, ఇరికిపెంట

సోమల, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని 81.చిన్న ఉప్పరపల్లెలో నీటి సరఫరా బోరు మోటారు మరమ్మతులకు గురికావడంతో నాలుగు రోజులుగా నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. – స్థానికులు
సమాధానం: పరిశీలించి మోటారు మరమ్మతు చేస్తాం. – జయశంకర్, ఇన్‌ఛార్జి కార్యదర్శి

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: పట్టణం వారధి సమీపంలోని రోడ్డు మధ్యలో సూచిక బోర్డు ధ్వంసమైంది. – సోను, కుప్పం
సమాధానం: సూచికను బాగు చేయిస్తాం. – శ్రీనివాసరావు, కమిషనర్

పుంగనూరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని నక్కబండ కాలనీలో వీధిదీపాలు వెలగడం లేదు. – నౌషాద్, నక్కబండ
సమాధానం: దీపాలకు మరమ్మతు చేయిస్తాం. – మహేష్, డీఈఈ, పురపాలిక

సమస్య: పురపాలిక పరిధిలోని గౌడవీధి రోడ్డు, కుమ్మరవీధి, బజారువీధుల్లో కాలువల్లో పూడికతీత చేపట్టాలి. – వేణుగోపాల్, కుమ్మరవీధి
సమాధానం: ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పూడికతీత పనులు చేస్తాం. – మునివెంకటప్ప, శానిటరీ ఇన్‌స్పెక్టర్

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: కాకాతోపు ప్రాంతంలో దోమలు విపరీతంగా ఉన్నాయి. – సుశీల
సమాధానం: సిబ్బందిని పంపి ఫాగింగ్ చేయిస్తాం. – ఎన్వీరమణారెడ్డి, కమిషనర్

మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.7.50 లక్షలు

పుంగనూరు (గ్రామీణ, న్యూస్‌టుడే: పుంగనూరు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో మరుగుదొడ్లు, స్నానాల గదుల నిర్మాణానికి కలెక్టర్ సుమిత్‌కుమార్ రూ.7.50 లక్షలు మంజూరు చేసినట్లు గిరిజన సంక్షేమ జిల్లా అధికారి మూర్తి శుక్రవారం తెలిపారు. అక్టోబరు 30న 'ఈనాడు'లో '4-మరుగుదొడ్లు.. 105-మంది విద్యార్థులు' శీర్షికన వెలువడిన కథనానికి కలెక్టర్ స్పందించి నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు.

అధికారుల చొరవతో పరిష్కారం

స్పందనకు వందనం

పుంగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలను కమిషనర్ మధుసూదనరెడ్డి పరిష్కరించారు. 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా'లో ప్రచురితమైన వార్తకు ఆయన స్పందించి ఆయా ప్రాంతాల్లో శుభ్రత పనులు చేపట్టారు. ✦ కొత్తపేటలో రోడ్డుపై మట్టికుప్పలు ఉండటంతో పుర అధికారులు స్పందించి తొలగించారు. ✦ రహ్మత్‌నగర్‌లో వీధిదీపాలకు మరమ్మతు చేయించారు. ✦ తాటిమాకులపాళ్యం, నాగప్పాళ్యం ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు తీగలను సరిచేయడానికి ఏఈ ఉమామహేశ్వరరావు ఉన్నతాధికారులకు నివేదిక పంపారు. **పుంగనూరు గ్రామీణ:** మండల పరిధి పాలెంపల్లెలో మంచినీటి ట్యాంకును శుభ్రం చేసినట్లు కార్యదర్శి సురేంద్రరెడ్డి తెలిపారు. **పలమనేరు:** గాంధీనగర్‌లో ఎద్దుల చెరువు నీటిని నిలువరించేందుకు అడ్డుగా మట్టి పోశారు.

ఎక్కడైతే మాకేంటి..!

✦ పశుపరిశోధనా కేంద్రంలో ఇసుక తవ్వకాలు

పలమనేరు, న్యూస్‌టుడే: నదులు, చెరువులే కాకుండా ఇసుకాసురులు ఇప్పుడు ప్రభుత్వ స్థలాలపై కూడా కన్నేశారు. యథేచ్ఛగా తవ్వకాలు చేపడుతూ ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు ఎన్ని ఆంక్షలు, నిబంధనలు పెట్టినా లెక్క చేయడం లేదు. తవ్వడానికి ఎక్కడైతే మాకేంటి అన్న చందంగా ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు.

భారీ వృక్షాలు నేలకూల్చి..

కౌండిన్య నదికి అనుబంధంగా ఉన్న అటవీశాఖ నగరవనంలో ఇటీవల ఇసుక తవ్వకాలు చేపట్టారు. వనం చుట్టూ ఉన్న భారీ వృక్షాలను సైతం నేలకూల్చారు. అలాగే సమీపంలోని మున్సిపల్ పంప్‌హౌస్ వద్ద ఇసుకను తోడుతుంటే అధికారులు అడ్డుకున్నారు.

ప్రస్తుత పరిస్థితి..

కౌండిన్య నదిలో ప్రస్తుతం వర్షాల కారణంగా నీరు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ఇసుకాసురులు పలమనేరులోని క్యాటిల్‌ఫారం వద్ద పశు పరిశోధనా కేంద్రం స్థలంలో ఇసుకను తీయటం ప్రారంభించారు. అక్కడి అధికారులు ఎంత వారిస్తున్నా లెక్క చేయడం లేదు.

పరిశోధనా కేంద్రంలో ఇసుక తోడేసిన ప్రదేశం

చెక్‌డ్యామ్‌లు ఒక్కటి లేదు

నియోజకవర్గ పరిధిలోని పెద్దపంజాణి, గంగవరం, పలమనేరు మండలాల మీదుగా కౌండిన్య నది ప్రవహిస్తుంది. మూడు మండలాల పరిధిలో మొత్తం 35 చెక్‌డ్యామ్‌లు ఉండేవి. వర్షపు నీటిని ఇవి నిలువరిస్తుండటంతో నది పొడవునా దాదాపు 75 వేల ఎకరాల వ్యవసాయ భూమికి సాగునీరు అందేది. అయితే వైకాపా కాలంలో విచ్చలవిడిగా ఇసుకను తోడేయటంతో చెక్‌డ్యామ్‌లు శిథిలంగా మారాయి. అన్ని చెక్‌డ్యామ్‌లు కూలిపోయి దాని కింది భాగంలోని ఇసుకను తీసుకువెళ్లారు. ఫలితంగా చుక్క నీరు నిలిచే పరిస్థితి లేదు.

చర్యలు తీసుకుంటాం

దెబ్బతిన్న చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. అలాగే కౌండిన్య నదిలో ఇసుక తవ్వకాలను అడ్డుకుంటాం. రెవెన్యూ సిబ్బందిని పంపి తగు చర్యలు తీసుకుంటాం.
– భవాని, ఆర్డీవో, పలమనేరు

పంటలపై ఏనుగుల దాడులు

కల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని పాళెం పంచాయతీలోని జూపల్లెవారిపల్లె, కోటపల్లె వ్యవసాయ పొలాల్లో గురువారం రాత్రి 16 ఏనుగుల గుంపు పంట పొలాలపై నానా బీభత్సం సృష్టించాయి. జూపల్లెవారిపల్లెకు చెందిన కళావతమ్మ, వెంకట్రామయ్య, ఉదయ్‌కుమార్, లలితమ్మ, నాగరాజ, కోటపల్లె దాము, దామోదర్‌నాయుడు రైతుల మామిడి చెట్లను విరిచేశాయి. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

విద్యుత్తు లోడు క్రమబద్ధీకరణకు మరో అవకాశం

✦ డిసెంబరు 31 వరకు గడువు పొడిగింపు

పుంగనూరు, న్యూస్‌టుడే: ఇళ్లలో విద్యుత్తు వినియోగం మామూలు స్థాయి కంటే అధికంగా వాడితే బిల్లు మొత్తం పెరుగుతోంది. వివిధ అభివృద్ధి ఛార్జీల పేరిట అదనపు భారం పడుతోంది. దీనిపై చాలా మంది వినియోగదారులకు అవగాహన లేదు. దీని నుంచి ఉపశమనం పొందడానికి అదనపు లోడును క్రమబద్ధీకరించుకోవడమే మార్గమని విద్యుత్తుశాఖ అధికారులు చెబుతున్నారు. మార్చి నుంచి జూన్ 30 వరకు 50 శాతం రాయితీతో క్రమబద్ధీకరించుకునేందుకు అవకాశం కల్పించారు. దీంతో పలువురు వినియోగదారులు లోడు క్రమబద్ధీకరించుకున్నారు. ఇంకా మరింత ఎక్కువ మందికి లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో ఈ గడువును డిసెంబరు 31 వరకు పొడిగించినట్లు విద్యుత్తు శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

శ్రీనివాసమూర్తి, ఈఈ

రాయితీ ఇలా..

కిలో వాట్స్	సాధారణ ఛార్జీ	రాయితీ చెల్లించాల్సింది
1	2,250	1,250
2	4,450	2,450
3	6,650	3,650
4	8,850	4,850
5	11,050	6,050

పుంగనూరు డివిజన్‌లో

పుంగనూరు విద్యుత్తుశాఖ డివిజన్ పరిధిలోని పుంగనూరు, సదుం, పలమనేరు సబ్ డివిజన్లలో 1,70,139 గృహ విద్యుత్తు సర్వీసులు ఉన్నాయి. ప్రతి ఏఈ పరిధిలో ఈ అవకాశంపై అవగాహన కల్పిస్తున్నారు. వినియోగదారులకు శాఖాపరంగా సహకరిస్తూ ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు. ఇప్పటివరకు విద్యుత్తు సర్వీసుల అదనపు తోడు క్రమబద్ధీకరణతో రూ.55లక్షలు వచ్చిందని విద్యుత్తుశాఖ ఈఈ శ్రీనివాసమూర్తి తెలిపారు.

అన్ని వసతులతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

పలమనేరు: పట్టణానికి 3 కి.మీ దూరంలో ఎంపిక చేసిన 33 ఎకరాల స్థలంలో అన్ని వసతులతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కమిటీని త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నూతన పాలకవర్గం ఛైర్మన్‌గా కె.రాజన్న, వైస్‌ఛైర్మన్‌గా దిలీప్‌కుమార్, డైరెక్టర్లుగా శ్రావణి, హేమలత, వెంకటరమణ, జయమ్మ, శాంతమ్మ, ప్రియ, చంద్రమోహన్, సోమశేఖర్, మునిరత్నమ్మ, రఘు, రెడ్డెప్ప, నదీమ్, వెంకటరమణారెడ్డి, వెంకటమునిరెడ్డి, రుద్రమూర్తి చేత ఎమ్మెల్యే ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో నాయకులు పసుపులేటి హరిప్రసాద్, సీఆర్ రాజన్ పాల్గొన్నారు. **పెద్దపంజాణి:** వలసపల్లె వద్ద గండి పడిన ముద్దలపల్లె చెరువును వెంటనే బాగు చేయించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి ఆదేశించారు.

కొలువైన నూతన పాలకవర్గం

నూతన పాలకవర్గాన్ని సత్కరిస్తున్న పీఎస్ మునిరత్నం

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: కుప్పం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నూతన పాలకవర్గం శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆసుపత్రి వైస్ ఛైర్మన్‌గా భారతి త్రిలోక్, మరో నలుగురు పాలకవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం, పీకేఎం ఉడా ఛైర్మన్ డా.సురేష్ బాబు, రెస్కో ఛైర్మన్ ప్రతాప్, పుర ఛైర్మన్ సెల్వరాజ్ నూతన పాలకవర్గాన్ని సత్కరించారు.

బొమ్మలు గీసి.. బహుమతులు సాధించి

బహుమతులు అందుకున్న విద్యార్థులు

పలమనేరు, న్యూస్‌టుడే: గంగవరం మండలం కల్లుపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఈనాడు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. మీకు ఇష్టమైన పండుగ అంశంపై నిర్వహించిన చిత్రలేఖన పోటీలో వైష్ణవి(8వ తరగతి), ఉమ్మెఅయాన్(9వ తరగతి), ఉదారకీర్తి(9వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలచైతన్య బహుమతులు అందజేశారు.

నూతన కమిటీలు సమన్వయంతో పనిచేయాలి

రామకుప్పం, న్యూస్‌టుడే: నూతన కమిటీలు సమన్వయంతో పని చేయాలని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం, పీకేఎం ఉడా ఛైర్మన్ డా.సురేశ్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని బందార్లపల్లి, చెల్దిగానిపల్లి, పంద్యాలమడుగు యూనిట్ పరిధిలో నూతనంగా ఎంపిక చేసిన తెదేపా అనుబంధ సంఘ సభ్యులతో సమావేశం నిర్వహించారు. గ్రంథాలయ రాష్ట్ర సభ్యుడు మునస్వామి, మండల అధ్యక్షుడు వెంకటరమణ, రెస్కో వైస్ ఛైర్మన్ విశ్వనాథ్, నాయకులు పాల్గొన్నారు.

బంతిసాగులో మెలకువలు అవసరం

రైతులకు అవగాహన కల్పిస్తున్న ప్రతినిధులు

వి.కోట: రైతులు బంతి సాగులో తగిన మెలకువలు పాటిస్తే అధిక లాభాలు పొందవచ్చని అశోక సీడ్స్ బృందం సభ్యులు పేర్కొన్నారు. మండల పరిధిలోని మండల కుంట గ్రామంలో దాదాపు వంద మంది రైతులకు బంతిపూలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మేనేజర్ సిద్ధరామ్ పాల్గొన్నారు.

చెరువునూ వదల్లేదు

చౌడేపల్లె మండలం దిగువపల్లె రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 227లో గాజులవారిపల్లెకు సమీపంలోని యర్రగుంట కట్ట సగానికిపైగా చదును చేసి ఆక్రమించారు. ఏకంగా కుంట మధ్యలో మామిడి మొక్కలు పెంచడం గమనార్హం. ఒక మూలతో ప్రారంభమైన ఈ ఆక్రమణపై అధికారుల చర్యలు తీసుకోకపోతే కుంట మయామయ్యే అవకాశముంది. ఈ విషయంపై వీఆర్వో ఆశలతను వివరణ కోరగా... వెంటనే పరిశీలించి ఆక్రమిత స్థలాన్ని స్వాధీనం చేసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, చౌడేపల్లె

నేలవాలింది.. ఆశలు కూల్చింది

పులిచెర్ల మండలంలో సుమారు 171 హెక్టార్ల విస్తీర్ణంలో వరి పంట సాగైంది. ఇటీవల వర్షాలకు వరి నేలవాలింది. మండలంలోని మతుకువారిపల్లె, వెంకటదాసరిపల్లె, 102ఇ.రామిరెడ్డిగారిపల్లె, మంగళంపేట ప్రాంతాల్లో వరి ఈదురు గాలుల నేలవాలినట్లు మండల వ్యవసాయాధికారిణి లీలాకుమారి తెలిపారు. 102ఇ.రామిరెడ్డిగారిపల్లె పంచాయతీ చింతలవారిపల్లె, చిగురుమాకులపల్లెలో నేలవాలిన వరికి మొలకలు వచ్చాయి. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, కల్లూరు

బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థుల ధర్నా

రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న విద్యార్థులు

కల్లూరు, న్యూస్‌టుడే: బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ పులిచెర్ల మండలం కేకేపేట నందవనం ఇంటర్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు శుక్రవారం ధర్నా చేపట్టారు. విద్యార్థులకు స్థానిక తెదేపా నాయకులు మద్దతు తెలుపుతూ నిరసనలో పాల్గొన్నారు. రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు రామనాథంనాయుడు మాట్లాడుతూ.. కేకేపేట ప్రభుత్వ కళాశాలకు వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు వస్తుంటారని.. సాయంత్రం వేళ ఇంటికి వెళ్లేందుకు బస్సు లేక అవస్థలు పడుతున్నారన్నారు. తిరుగు ప్రయాణంలో బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. విద్యార్థులు, నాయకులు పీలేరు డిపో మేనేజరు ఎస్ఎండీ రోషన్‌కు వినతిపత్రం సమర్పించడంతో వారంలోగా బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

క్రీడలతో మానసికశక్తి

పలమనేరు, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్‌జీఎఫ్ అండర్-19 బాలబాలికల వాలీబాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. డీఎస్పీ ప్రభాకర్ పాల్గొని పోటీలు ప్రారంభించారు. ముఖ్య అతిథిగా ఎస్‌జీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భానుమూర్తిరాజు హాజరయ్యారు. మొదటి రోజు బాలుర విభాగంలో కృష్ణా జిల్లా, నెల్లూరు జిల్లాల విద్యార్థుల మధ్య పోటీ జరిగింది. ఇందులో కృష్ణా జిల్లా ఆటగాళ్లు విజయం సాధించారు. బాలికల విభాగంలో చిత్తూరు, శ్రీకాకుళం జిల్లా విద్యార్థినులు పోటీ పడగా.. చిత్తూరు గెలుపొందింది. ఈ పోటీలు మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక బసవరాజ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భారత రాజ్యాంగంపై విద్యార్థులకు నియోజవర్గ స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించినట్లు ఎంఈవో నటరాజరెడ్డి తెలిపారు. చౌడేపల్లె మండలం మర్రిమాకులపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని పూజ రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.

నూతన వధూవరులకు ముఖ్యమంత్రి ఆశీర్వాదం

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా కంకిపాడులోని ఓ కన్వెన్షన్‌లో శుక్రవారం జరిగిన వివాహ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కుప్పానికి చెందిన డాక్టర్ చుక్కపల్లి మోహనరావు, మాధవీలత దంపతుల పెద్ద కుమారుడు సాయిసూర్యకు.. కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలానికి చెందిన అమరచరితను ఇచ్చి వివాహం చేశారు. ఈ శుభకార్యానికి చంద్రబాబు హాజరయ్యారు. మోహనరావు ముఖ్యమంత్రికి సన్నిహితుడు. హెరిటేజ్ సంస్థలో వైద్యుడిగా పనిచేస్తున్నారు.

వధూవరులతో సీఎం చంద్రబాబు

ఆలయ నూతన కమిటీ..

పలమనేరు: పట్టణంలోని శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ నూతన కమిటీ సభ్యులతో ఎండోమెంట్ అధికారి కమలాకర్ ప్రమాణం చేయించారు. నూతన ఛైర్మన్‌గా మురళీకృష్ణ, వైస్ ఛైర్మన్‌గా మంజునాథ్, డైరెక్టర్లుగా సత్యవతిబాబు, వీరప్ప, మోహనమురళీకృష్ణ, ప్రసాద్, రెడ్డెప్ప, కుమారస్వామిగురుకుల్, సుజాత, మోహనప్రియ, భువనేశ్వరిమాధవ, సరితహరికృష్ణ ప్రమాణం చేశారు.

పనుల వేగవంతానికి చర్యలు

శాంతిపురం: రాళ్లబూదుగూరులో అభివృద్ధి పనుల వేగవంతానికి అధికారులు కృషి చేయాలని కడా పీడీ వికాస్ మర్మత్ ఆదేశించారు. పంచాయతీ కేంద్రంలో శుక్రవారం ఆయన పర్యటించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీకోదండ రామాలయ నిర్మాణం, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనులను పరిశీలించారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం

కుప్పం గ్రామీణ: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కుప్పం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జీఎం రాజు పేర్కొన్నారు. ఉర్లఓబనపల్లిలో శుక్రవారం రైతులకు ప్రభుత్వ రాయితీ, పంటల సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు.

సర్వే చేయకనే మొక్కల తొలగింపు

చౌడేపల్లె: సర్వే చేయకుండానే వంక పోరంబోకు స్థలం అంటూ పట్టా భూమిలో నాటిన మామిడి మొక్కలను అధికారులు తొలగించారని బాధితుడు గంగాధరం ఆవేదన వ్యక్తం చేశారు. కొండామర్రి రెవెన్యూలో పట్టా భూమిలో రెండేళ్ల కిందట మామిడి చెట్లు నాటామన్నారు. కొందరి మాటలు విని అధికారులు ఏకపక్షంగా వ్యవహరించి మామిడి మొక్కలు తొలగించారన్నారు. వీఆర్వో యశోదను వివరణ కోరగా.. సర్వే చేయడానికి నోటీసులు ఇచ్చామని సంబంధిత రైతులు స్పందించలేదని పేర్కొన్నారు.

మాదకద్రవ్యాలు ఆరోగ్యానికి హానికరం

బైరెడ్డిపల్లె: పొగాకు ఉత్పత్తులు, మాదకద్రవ్యాల వాడకం ఆరోగ్యానికి హానికరమని ఎంఈవో-1 జనార్దన్‌రెడ్డి అన్నారు. కమ్మనపల్లె గురుకుల బాలికల పాఠశాలలో శుక్రవారం విద్యార్థినులకు మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.

వసతిగృహాల అభివృద్ధికి చర్యలు

కుప్పం పట్టణం: పాతపేటలోని ఎస్సీ, బీసీ బాలుర వసతిగృహాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు కడా పీడీ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. అలాగే బాబునగర్‌లో దుస్థితిలోని ఇళ్లను పరిశీలించారు. రెస్కో ఛైర్మన్ వీజీ ప్రతాప్, పుర ఛైర్మన్ సెల్వరాజ్, నాయకులు పాల్గొన్నారు.

దూదేకుల సంక్షేమానికి కృషి

రొంపిచెర్ల: దూదేకుల కులస్తుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షుడు నూరేషా అన్నారు. శుక్రవారం రొంపిచెర్లలో ఆ కులస్తులతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

సోమల, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరిగేందుకు తనవంతు కృషి చేస్తానని పుంగనూరు నియోజకవర్గ తెదేపా నాయకుడు మధుసూదన్‌నాయుడు పేర్కొన్నారు. సోమల-నంజంపేట మార్గంలోని జీడిరేవులవంక తాత్కాలిక వంతెన వర్షాలకు తెగిపోయింది. విషయం తెలుసుకున్న మధుసూదన్‌నాయుడు సొంత నిధులతో తాత్కాలిక వంతెన పనులు చేపట్టారు. శుక్రవారం పనులను పరిశీలించిన ఏఎంసీ ఛైర్మన్ శ్రీనివాసులునాయుడు, బోయకొండ మాజీ ఛైర్మన్ ఎస్కే రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **పుంగనూరు:** నియోజకవర్గ పర్యటనలో పాల్గొన్న పుంగనూరు నియోజకవర్గ తెదేపా నాయకుడు మధుసూదననాయుడు స్థానిక విరూపాక్షి మారెమ్మ ఆలయంలో పూజలు చేశారు.

వంతెన మరమ్మతు పనులు పరిశీలిస్తున్న మధుసూదన్‌నాయుడు

అద్దె భవనాలు.. అరకొర వసతులు

✦ ఇబ్బందుల్లో సచివాలయ సిబ్బంది ✦ కొంత నిధులు వెచ్చిస్తే పూర్తి

పుంగనూరు, న్యూస్‌టుడే: ఏళ్ల తరబడి అద్దె భవనాల్లో నడుస్తున్న వార్డు సచివాలయాలతో పురపాలికలకు అద్దెల భారం వీడటం లేదు. వైకాపా ప్రభుత్వం ప్రజాసంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందించడానికి గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసింది. అయితే పురపాలికల పరిధిలో సొంత భవనాలు లేని చోట సిబ్బంది అద్దె భవనాల్లో విధులు నిర్వహించాల్సి వస్తోంది. కొంత నిధులు వెచ్చిస్తే అసంపూర్తి భవనాలు వినియోగంలోకి వచ్చే అవకాశముంది. అధికారులు స్పందించి ఆ దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరముంది.

పుంగనూరు, పలమనేరు, కుప్పం పురపాలికల్లో 82 వార్డుల్లో 40 సచివాలయాలు ఏర్పాటు చేశారు. సొంత భవనాలు లేని పురపాలికల్లో అద్దె భవనాల కోసం చదరపు అడుగుకు రూ.8 నుంచి రూ.12ల వరకు ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో వినతులు అధికసంఖ్యలో వస్తుండటంతో వాటిని వార్డు సచివాలయంలోనే సంబంధిత ఉద్యోగి సేకరించి ఉన్నతాధికారికి పంపే విధానంతో ప్రజలకు వ్యయ, ప్రయాసలు తగ్గాయి. క్షేత్రస్థాయిలో జవాబుదారీ పాలన సాగుతోంది. అయితే ప్రభుత్వానికి మాత్రం అద్దెల భారం తగ్గడం లేదు. పైగా అద్దె భవనాల్లో అరకొర వసతులు ఉండటంతో సిబ్బంది విధులు నిర్వర్తించేందుకు ఇబ్బందులు పడుతున్నారు.

పుంగనూరులో తేరువీధిలో అద్దె భవనంలో నిర్వహిస్తున్న సచివాలయం

వివరాలిలా..

పురపాలిక	వా	స	సొ	అ
పుంగనూరు	31	16	6	10
పలమనేరు	26	12	12	-
కుప్పం	25	12	9	3

వా–వార్డులు స–సచివాలయాలు సొ–సొంత భవనాలు అ– అద్దెవి

ట్రాక్టరు ఢీకొని వ్యక్తి మృతి

వి.కోట, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాన్ని.. ట్రాక్టరు ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. సీఐ సోమశేఖర్‌రెడ్డి వివరాల మేరకు.. తమిళనాడులోని పేర్నంబట్టుకు చెందిన అహ్మద్ అలీ కుటుంబంతో కలిసి ద్విచక్రవాహనంపై కర్ణాటకలోని కేజీఎఫ్‌కు వెళ్తుండగా.. వి.కోట మండలం రామతీర్థం సమీపంలో ట్రాక్టరు ఢీకొంది. ప్రమాదంలో అహ్మద్ తీవ్రంగా గాయపడటంతో చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కాగతిలో అగ్నిప్రమాదం

ఇంటి ఆవరణలో చెలరేగిన మంటలు

చౌడేపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని కాగతిలో శుక్రవారం సాయంత్రం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. వివరాల మేరకు.. గ్రామంలో శారదమ్మ అనే మహిళ ఇంటి వరండాలో పెట్రోలు, డీజిల్ విక్రయిస్తుంటారు. శుక్రవారం ఆమె కుమారుడు ఉదయ్‌కుమార్ ద్విచక్ర వాహనంలో పెట్రోలు పోస్తుండగా బాటిల్ చేజారి.. ఇంటి ఆవరణలో వెలిగించిన దీపంపై పడింది. దీంతో బైకు పెట్రోలు ట్యాంకు పేలడంతో మంటలు వేగంగా వ్యాపించాయి. భయాందోళనకు గురైన ఉదయ్ ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకున్నారు. గుర్తించిన స్థానికులు మంటలు ఆర్పి అతన్ని బయటకు తీసుకొచ్చారు. ఘటనలో ద్విచక్ర వాహనం పూర్తిగా దగ్ధమైంది.

ఆస్తి విషయమై ఘర్షణ

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక రూరల్ సీఐ కార్యాలయం వద్ద ఆస్తి విషయమై శుక్రవారం ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. 121-పెద్దూరుకు చెందిన చంద్రశేఖర్‌పై తుమ్మిసికి చెందిన అశోక్, రాజేంద్ర దాడి చేశారు. గాయపడిన చంద్రశేఖర్‌ను కుప్పం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని నలుగురికి తీవ్రగాయాలు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మదనపల్లె-కృష్ణగిరి జాతీయ రహదారిలో దేవదొడ్డి వద్ద శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనం ఢీకొని నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. దేవదొడ్డికి చెందిన కృష్ణప్ప, గణపతి రోడ్డుపై నడిచి వెళ్తుండగా రామకుప్పం మండలం వర్ధికుప్పానికి చెందిన భాస్కర్, గంటలప్ప ద్విచక్ర వాహనం వెళ్తూ వారిని ఢీకొన్నారు. ఘటనలో నలుగురూ తీవ్రంగా గాయపడ్డారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

క్రైం కార్నర్

బంగారం.. కాదు రేకు

చౌడేపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దకొండామర్రి పంచాయతీ కోటూరుకు చెందిన పశుకాపరులు మునస్వామి, చానుల్లాలు గురువారం గ్రామ సమీప అడవిలో మేతకు వెళ్లిన సమయంలో ఓ రేకు కాలికి తగలడంతో తవ్వి బయటకు తీశారు. అది బంగారమని ఇరువురి మధ్య వాటాల విషయంలో తగవు ఏర్పడింది. ఆ విషయం పోలీసుల దృష్టికి వెళ్లడంతో శుక్రవారం ఇద్దరూ స్టేషనుకు చేరుకున్నారు. పోలీసులు విచారించగా అది బంగారం కాదని. . చిత్రపటాలకు కట్టే రేకు అని నిర్ధారించారు.

లక్ష్మీనృసింహుడి తెప్పోత్సవం రేపు

అలంకరణలో ఉత్సవమూర్తులు

అంతర్వేది, న్యూస్‌టుడే: క్షీరాబ్ది ద్వాదశి సందర్భంగా నవంబరు 2న అంతర్వేది లక్ష్మీనరసింహస్వామివారి తెప్పోత్సవాన్ని పల్లిపాలెం అగ్నికులక్షత్రియుల ఆధ్వర్యంలో వశిష్ఠ గోదావరిలో వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మధ్యాహ్నం ఉత్సవమూర్తులను గరుడ పుష్పక వాహనంపై ఊరేగింపుగా పల్లిపాలెం పుష్కరాల రేవుకు తీసుకువెళ్తారు. అక్కడ ప్రత్యేకంగా అలంకరించిన హంస వాహనంపై కొలువుదీర్చి మూడు కిలోమీటర్ల దూరంలోని గొంది గ్రామం వరకు గోదావరిలో ఉత్సవం నిర్వహిస్తారు. భక్తుల దర్శనం అనంతరం తిరిగి సాగర సంగమం వరకు తీసుకెళ్తారు. అనంతరం ద్వాదశి మండపంలోకి తీసుకొచ్చి స్వామివారిని ఆశీనులను చేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తారు. సోమవారం తెల్లవారుజామున ఆలయం వద్దకు స్వామివారిని తీసుకురావడంతో ఉత్సవం ముగుస్తుంది. మొంథా తుపాను నష్టం కలగకుండా నృసింహుడే కాపాడాడన్న నమ్మకంతో ఉత్సవాన్ని వైభవంగా చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా శని, ఆదివారాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

సహాయక చర్యలపై పవన్‌కల్యాణ్ ఆరా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: తుపాను సందర్భంగా జిల్లాలో చేపట్టిన ప్రజల రక్షణ, భద్రత, సహాయ, పునరావాస చర్యలపై ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ శుక్రవారం అమరావతి నుంచి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ షాన్‌మోహన్, డీపీవో రవికుమార్, అధికారులు, మండలాలు, పురపాలక సంఘాల నుంచి అధికారులు హాజరయ్యారు. 21 మండలాల పరిధిలోని 68 గ్రామాలు, ఏడు పట్టణ స్థానిక సంస్థల్లో 434 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయగా, 97 చోట్ల 48,024 మందికి ఆవాసం కల్పించామని కలెక్టర్ చెప్పారు. నష్టాల ప్రాథమిక అంచనా ప్రకారం 42వేల కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలో ప్రజలకు ఏవిధమైన ఇబ్బంది లేకుండా పూర్తిస్థాయిలో సహాయక చర్యలు చేపట్టాలని ఉపముఖ్యమంత్రి సూచించారు.

నరకంలా మారింది.. యాతన తెచ్చింది

రాజోలు మండలం చింతలపల్లి కాళింగుల కూడలి నుంచి లక్కవరం వెళ్లే రోడ్డు సుమారు 15 సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోక దారుణంగా తయారైంది. పూర్తిగా గోతులతో నిండిపోయింది. వర్షం కురిస్తే గోతుల్లో నీరు నిలిచిపోయి ప్రయాణానికి వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. రోజూ ఈ మార్గంలో పాఠశాల విద్యార్థులు, రైతులతో పాటు ఆర్టీసీ బస్సులు, ద్విచక్ర వాహనాలు పెద్దఎత్తున రాకపోకలు సాగిస్తుంటాయి. ఎన్నిసార్లు అధికారులను కోరినా స్పందన కనిపించకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పట్టించుకోవాలని వేడుకుంటున్నారు. - న్యూస్‌టుడే, కోనసీమ

మనసుతో విందాం.. కంటిపాపలను కాపాడుదాం!

● తుని పట్టణ పరిధిలో ఇటీవల ఓ గురుకుల పాఠశాల విద్యార్థినిని తాతనంటూ ఓ వృద్ధుడు బయటకు తీసుకువెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు.

● ఐ.పోలవరం మండల పరిధిలో ఆరో తరగతి చదువుతున్న బాలికకు బంధువు వరసయ్యే వ్యక్తి చాక్లెట్లు ఇస్తూ, మాయమాటలు చెప్పి అత్యాచారానికి పాల్పడ్డాడు. తరచూ ఇటువంటి ఘటనలు ఎక్కడోచోట వెలుగులోకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇటు తల్లిదండ్రులు, అటు యంత్రాంగం అప్రమత్తం కావాల్సి ఉంది.

అల్లవరం పాఠశాలలో గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌పై అవగాహన

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 56 పోక్సో కేసులు నమోదయ్యాయి. నెలకు సరాసరి అయిదుగురు చిన్నారులపై అత్యాచార యత్నం, ఈవ్‌టీజింగ్ ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. సగం కేసుల్లో యువకులు నిందితులు కాగా మిగిలినవారు తండ్రి, తాతయ్య వయస్సు పెద్దవారే కావడం గమనార్హం.

విస్తృతంగా అవగాహన కల్పిస్తే..

ఇటీవల పోలీసుశాఖ ఆధ్వర్యంలో పాఠశాలల్లో గుడ్‌టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. పోక్సో చట్టం, నిందితులకు విధించే శిక్షలు, కేసుల నుంచి అప్రమత్తంగా ఉండడం తదితర అంశాలపై అన్ని విద్యాసంస్థల్లో చైతన్యం పొందించేయాలి.

ఆలస్యం చేయొద్దు

లైంగిక వేధింపులు, ఈవ్‌టీజింగ్‌కు సంబంధించి ఏ తరహా సంఘటనైనా తక్షణం బాధితులు కుటుంబ సభ్యులకు తెలపాలి. 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వొచ్చు. జాప్యం జరిగితే పరిస్థితి విషమించే అవకాశం ఉంటుంది. - రాహుల్ మీనా, ఎస్పీ

ఆప్యాయంగా మాట్లాడాలి

● ఇంట్లోని చిన్నారులతో తల్లిదండ్రులు ఆప్యాయంగా మాట్లాడాలి. అప్పుడే వారికి ఎదురవుతున్న ఇబ్బందులు నిర్భయంగా చెప్పగలుగుతారు.

● పరువు పోతుందని మిన్నకుండా తక్షణం పోలీసులకు ఫిర్యాదు చేయాలి.

● ప్రతి చిన్నారికి గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించాలి.

● పిల్లలను మంచి బడిలో చదివిస్తున్నాం, ట్యూషన్‌కు పంపిస్తున్నామని వదిలేయకుండా జాగ్రత్తగా కనిపెట్టడం తల్లిదండ్రుల బాధ్యత. ప్రవర్తనలో మార్పు వచ్చినా, తేడా కనిపించినా ఏం జరిగిందో తెలుసుకునే ప్రయత్నం చేయాలి. స్నేహపూర్వకంగా ఉంటూ వారికి మంచి చెడులు వివరించాలి.

● పాఠశాల నుంచి రాగానే ఈరోజు ఏం చెప్పారు, ఎలా గడిచిందో తెలుసుకోవాలి. వారు చెప్పేది ఏదైనా ప్రేమతో అర్థం చేసుకోవాలి. ఆత్మస్థైర్యం పెంపొందింపజేయాలి.

- డా.సౌమ్య, మానసిక వైద్యనిపుణురాలు, అమలాపురం ప్రాంతీయ ఆసుపత్రి

తీరం.. ఇసుకాసురుల పరం

అక్రమాలకు అడ్డాగా సోంపల్లి, దిండి, సఖినేటిపల్లి రేవులు

సోంపల్లిలో ఇసుక ఎగుమతి చేసుకుంటున్న ట్రాక్టర్లు

ఈనాడు పరిశీలన

న్యూస్‌టుడే, మామిడికుదురు, రాజోలు: అక్కడ వరదలు, తుపానులు వస్తేనే ఇసుక అక్రమ తవ్వకాలు ఆగుతాయి. లేదంటే అనుమతులతో పనిలేకుండా ఇష్టారీతిన తరలింపు పర్వం నిత్యకృత్యం. కనీసం అటువైపు అధికార యంత్రాంగం కన్నెత్తి చూడని పరిస్థితి. రాజోలు పరిధిలోని వశిష్ఠ నదీ తీరంలో ఈ దందా సాగుతోంది. సోంపల్లి, దిండి సహా కొత్తగా ఏర్పాటైన సఖినేటిపల్లి రీచ్‌లో అక్రమాలు నిరాటంకంగా సాగిపోతున్నాయి.

రోజూ 80 ట్రిప్పులు తరలింపు

రాజోలు, మామిడికుదురు పరిధిలోని గ్రామాలకు సోంపల్లి రీచ్ ద్వారా ఇసుక ట్రాక్టర్లు యథేచ్ఛగా తిరుగుతున్నాయి.

గత 15 రోజుల వ్యవధిలో సుమారు రూ.4.80 లక్షల మేర అక్రమార్కులు సొమ్ము చేసుకున్నారు.

ట్రాక్టర్‌కు రూ.450 చొప్పున దళారులు అదనంగా వసూలు చేస్తున్నారు. రోజూ ఇక్కడ్నుంచి 80 వరకు ట్రాక్టర్ల ఇసుక తరలిపోతుంది.

గత 12 రోజుల వ్యవధిలో రూ.5.04 లక్షల సొమ్ము దళారుల జేబుల్లోకి వెళ్లింది.

పెద్దఎత్తున వసూళ్లు

రోజుకు దిండిలో 60 ట్రాక్టర్లు, సఖినేటిపల్లి రేవులో 70 ట్రాక్టర్ల ఇసుక తరలిపోతోంది. సఖినేటిపల్లి రేవులో అదనంగా రూ.600 వరకు తీసుకుంటున్నారు. అక్కడ రోజుకు సుమారు రూ.42 వేల చొప్పున వసూలవుతోంది.

ఇక్కడి తీరం నుంచి ఇసుక రవాణా వాహనాలు ఏటిగట్టు దాటి జాతీయరహదారి మీదుగా వెళ్తున్నా అదుపు చేయాల్సిన గనులు, రెవెన్యూ, తదితర శాఖలు పట్టనట్లే ఉంటున్నాయి.

ప్రతి రీచ్ వద్ద నిఘా

అనుమతి లేనిచోట్ల ఇష్టారీతిన ఇసుక తరలిస్తూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై వెంటనే చర్యలు చేపడతాం. సంబంధిత మండలాల రెవెన్యూ అధికారులకు సమాచారం పంపించి నియంత్రిస్తాం. ప్రతి రీచ్ వద్ద సిబ్బందితో నిఘా పెడతాం. తరచూ ఇటువంటి దందాలకు పాల్పడుతున్న వారిపై ప్రత్యేకంగా దృష్టిపెట్టి చర్యలు తీసుకుంటాం. - కె.మాధవి, ఆర్డీవో, అమలాపురం

పోషకాల పొలం బడి..

పి.మల్లవరంలోని కృషిఅమృత్ గోపు ఆధారిత వ్యవసాయ క్షేత్రంలో ప్రతి గురువారం 'పొలం బడి' కార్యక్రమం జరుగుతుంది. సస్యరక్షణ, నీటి యాజమాన్యం, మిత్ర, శత్రు పురుగుల గుర్తింపు, ప్రకృతి వ్యవసాయంపై 30 మంది ఎంపిక చేసిన రైతులకు క్షేత్రస్థాయిలో శిక్షణ ఇస్తారు. అక్కడ సేంద్రియ విధానంలో పండించిన పంటలతో తయారు చేసిన అల్పాహార రుచులను ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహకుడు, రైతు ధూళిపూడి వెంకటరమణ అందిస్తున్నారు. గత 11 వారాలుగా రాగులు, సామలు, జొన్నలు, కొర్రలతో వండిన ఇడ్లీలు అందిస్తున్నారు. ప్రతిఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండటమే లక్ష్యమని వెంకటరమణ చెబుతున్నారు. - న్యూస్‌టుడే, తాళ్లరేవు

కాగితం వాడి పర్యావరణాన్ని కాపాడుదామంటున్న చిన్నారి

పచ్చదనం పెంచాలంటూ రక్షక భటుడిలా..

వేషం.. అద్భుత సందేశం

తుని పట్టణం, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా తుని పట్టణంలోని రోటరీ యువజనోత్సవాలు స్థానిక రోటరీ హాల్లో ఉత్సాహంగా జరిగాయి. 'ఫ్యాన్సీ డ్రెస్' పోటీల్లో చిన్నారులు పాల్గొని ఆకట్టుకున్నారు. ప్రత్యేక వేషధారణలో అలరించారు. వేదికపై నడుస్తూ, నృత్యాలు చేస్తూ అలరించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పి.నాగిరెడ్డి, ప్రసన్నకుమార్, న్యూజనరేషన్ మంత్ ఛైర్మన్ దండెం మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు మనిషి పటేల్

అమలాపురం పట్టణం: స్వాతంత్య్రం అనంతరం దేశంలో ఏర్పడిన అనిశ్చిత స్థితిని, అనైక్యతను భారత తొలి ఉపప్రధాని, హోంమంత్రి సర్దార్ పటేల్ పరిష్కరించి ఉక్కు మనిషిగా నిలిచారని ఎస్పీ రాహుల్ మీనా పేర్కొన్నారు. అమలాపురంలోని తన కార్యాలయంలో జాతీయ సమైక్యతా దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ముందుగా పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఏక్తా ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ ఏవీఆర్‌పీబీ ప్రసాద్, ఏఆర్‌డీఎస్పీ సుబ్బరాజు, ఆర్ఐ బ్రహ్మానందం, ఎస్బీ సీఐ పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

ఏక్తా ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎస్పీ రాహుల్ మీనా

3 నుంచి బ్యారేజీ వద్ద బురద తొలగింపు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: రబీకి సాగునీరు సక్రమంగా అందించాలన్న ఉద్దేశంతో నవంబరు 3 నుంచి 5 వరకు పూర్వ గోదావరి జిల్లాల డెల్టా ప్రధాన కాలువల చెంతన ఉన్న స్కవర్ స్లూయిస్ వద్ద ఫ్లషింగ్ ఆపరేషన్ నిర్వహించనున్నట్లు గోదావరి ప్రధాన పనుల విభాగం ఏఈ డి.రాధాకృష్ణ శుక్రవారం వెల్లడించారు. ధవళేశ్వరం బ్యారేజీ ఎగువన, పరిసరాల్లో నిలిచిన బురదను దిగువకు పంపేందుకు ఈ ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. 3న పశ్చిమ డెల్టా(విజ్జేశ్వరం), 4న మధ్యడెల్టా (బొబ్బర్లంక), 5న తూర్పుడెల్టా(ధవళేశ్వరం) స్కవర్ స్లూయిస్‌ల వద్ద ఫ్లషింగ్‌కు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఆ సమయంలో గోదావరి నుంచి నీరు అధిక వేగంతో ప్రవహిస్తుందని, మత్స్యకారులు, లంకల్లోకి వెళ్లే రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

రత్నగిరి.. ఆధ్యాత్మిక సిరి

5న అన్నవరంలో గిరిప్రదక్షిణ

న్యూస్‌టుడే, అన్నవరం

అన్నవరం.. త్రిమూర్త్యాత్మక స్వరూపుడు, మీసాల రాయుడు, కోర్కెలు నెరవేర్చే సత్యనారాయణ స్వామి క్షేత్రం. ప్రతిరోజూ ఎంతోమంది భక్తులు ఇక్కడ వ్రతమాచరిస్తారు. కార్తికమాసంలో ఈ ఆలయానికి లక్షలాది మంది భక్తులు వస్తారు. ఈ పవిత్రమాసంలో ఎంతో ప్రసిద్ధమైనది గిరిప్రదక్షిణ. పౌర్ణమి రోజున అశేష భక్తకోటి ఇందులో పాల్గొంటారు. దీని వల్ల దేవతామూర్తుల అనుగ్రహంతో పాటు.. కొండంతా నిండిన అనేక ఔషధ వృక్షాలు ఆరోగ్యభాగ్యాన్ని ప్రసాదిస్తాయని, శారీరక వ్యాయామంతో పాటు మానసిక ఉల్లాసం, శక్తి, జ్ఞానం, ఆనందం లభిస్తాయని ఆధ్యాత్మికవేత్తలు చెబుతారు. పావన పంపా సరోవరాన్ని, శిరసెత్తి చూసే గిరుల సౌందర్యాన్ని ఆస్వాదించవచ్చు. ఈ ఏడాది నవంబరు 5న గిరిప్రదక్షిణ జరగనుంది.

ప్రదక్షిణ ఇలా..
కి.మీ.: **11.5**
సమయం: మధ్యాహ్నం 2 గంటలకు సత్యరథం ప్రారంభమవుతుంది.

గిరిప్రదక్షిణ జరిగే మార్గం

నిత్యాన్నదానం

✦ నిత్యాన్నదానంలో భోజన సౌకర్యం ఉంటుంది. కార్తికంలో భక్తులకు పులిహోర, దద్దోజనం పంపిణీ చేస్తారు.

వసతి

✦ గదులు అందుబాటులో ఉన్నాయి. కొండపై సీఆర్వో కార్యాలయం వద్ద ఆధార్ కార్డు చూపించి గదులు పొందవచ్చు. ఉచిత డార్మెటరీలు కూడా ఉన్నాయి.

ఎలా సాగుతుందంటే..

తొలిపావంచాల (రత్నగిరి మెట్లమార్గం ప్రారంభం) వద్ద ప్రారంభమై గ్రామంలోని ప్రధానమార్గం, జాతీయ రహదారి, బెండపూడి గ్రామానికి ముందు పోలవరం కాలువ గట్టు మీదుగా ప్రదక్షిణ సాగుతుంది. పంపా సరోవరం చెంతనున్న పంపా ఘాట్ నుంచి (రత్న, సత్యగిరులను చుడుతూ) దిగువ ఘాట్ రోడ్డు మీదుగా పాత టోల్‌గేటు నుంచి తిరిగి తొలిపావంచాల వద్దకు చేరుకుంటుంది.

ఆలయానికి చేరుకోవాలంటే..

● రైలు, బస్సు మార్గాల ద్వారా అన్నవరం చేరుకోవచ్చు. అనేక రైళ్లు అన్నవరంలో నిలుస్తాయి. ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి దూర ప్రాంతాలకు బస్సులు ఉన్నాయి.

● రైల్వేస్టేషన్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా దేవస్థానం బస్సులు కొండపైకి తిరుగుతాయి. ఆటోలు అందుబాటులో ఉంటాయి. మెట్లమార్గం కూడా ఉంది. కేవలం 15 నిమిషాల్లోనే కొండపైకి చేరుకోవచ్చు.

విశేషాలివి..

● కార్తికమాసంలో తెల్లవారుజాము నుంచే వ్రతాలు ప్రారంభిస్తారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా టికెట్లు బుక్ చేసుకోవచ్చు. రూ.300, రూ.1,000, రూ.1,500, రూ.2,000 వ్రతాలు నిర్వహిస్తారు.

● రత్నగిరి పైఅంతస్తులో స్వామి, అమ్మవారు, పరమేశ్వరుల మూలవిరాట్ ఉంటుంది. దిగువ అంతస్తులో యంత్రం ఉంది.

● క్షేత్రపాలకులు సీతారాములు, క్షేత్ర రక్షకులు వనదుర్గ, కనకదుర్గ అమ్మవార్లను దర్శించుకోవచ్చు. ఇక్కడ నక్షత్రవనాన్ని తిలకించొచ్చు.

డొక్కా సీతమ్మ అక్విడక్టుకు మరమ్మతులు

40 రోజులపాటు నిలిచిపోనున్న రాకపోకలు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: వైనతేయ గోదావరి నదీపాయపై ఉన్న డొక్కాసీతమ్మ అక్విడక్టు-కం-రోడ్డు బ్రిడ్జికి రూ.49.03 లక్షలతో మరమ్మతులు చేసేందుకు గుత్తేదారుని ఖరారు చేశారు. ఈ మేరకు ఒప్పందం పూర్తయిందని జలవనరులశాఖ పి.గన్నవరం సబ్‌డివిజన్ డీఈఈ భూపతిరాజు రవిప్రసాద్ రాజు తెలిపారు. పనులు ఎప్పుడు మొదలుపెట్టేదీ త్వరలో వెల్లడిస్తామన్నారు. వంతెనపై గుంతలు, విద్యుద్దీపాల సమస్యలపై 'ఈనాడు'లో పలు కథనాలు ప్రచురితం కావడంతో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ స్పందించి ఓఎన్జీసీ నుంచి సీఎస్సార్ నిధులు రూ.61 లక్షలు మంజూరయ్యేలా కృషి చేశారు. నెల రోజుల క్రితం రూ.12.30 లక్షలతో వంతెనపై సౌర దీపాలు ఏర్పాటు చేశారు. ఇప్పుడు రూ.49.03 లక్షలతో మరమ్మతులు చేపట్టనున్నారు.

అక్విడక్టు రోడ్డు బ్రిడ్జి జాయింట్ వద్ద గుంతలు

ప్రత్యేక పరికరంతో..

వంతెనపై 7 మీటర్ల వెడల్పుతో ఉన్న 33 ఎక్స్‌పేన్షన్ జాయింట్లు దెబ్బతిన్నాయి. అక్కడ ఇనుపకడ్డీలతో తయారు చేసిన ప్రత్యేక పరికరం అమర్చుతారు. వీటి మధ్య రబ్బర్‌స్ట్రిప్‌తో సీలు ఏర్పాటు చేస్తామని డీఈఈ రవిప్రసాద్‌రాజు తెలిపారు. రోడ్డుపై దెబ్బతిన్న వేరింగ్‌కోట్‌ను సిమెంట్ కాంక్రీట్ మెటీరియల్‌తో మరమ్మతు చేసి పునరుద్ధరిస్తారు.

ప్రత్యామ్నాయ మార్గం..

డొక్కా సీతమ్మ అక్విడక్టు రోడ్డు బ్రిడ్జికి మరమ్మతులు చేపట్టేందుకు 20 రోజులు పడుతుంది. క్యూరింగ్‌కు మరో 20 రోజులు అవసరం. ప్రత్యామ్నాయంగా కాటన్ అక్విడక్టు రోడ్డు బ్రిడ్జిపై నుంచి రాకపోకలు కల్పిస్తామని డీఈఈ తెలిపారు.

తుపాను బాధితులకు ప్రభుత్వం అండ

ఎస్.యానాంలో నిత్యావసరాలు అందజేస్తున్న గోవిందరావు, జేసీ

ఉప్పలగుప్తం: మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన తీరప్రాంత వాసులకు చేయూత ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం వేగంగా సహాయక చర్యలు చేపట్టిందని రాష్ట్ర పౌరసరఫరాల సంచాలకులు గోవిందరావు తెలిపారు. శుక్రవారం ఎస్.యానాంలో నిత్యావసరాలు అందజేశారు. రేషన్ దుకాణాల ద్వారా 25 కిలోల బియ్యం, కిలో కందిపప్పు, కిలో బంగాళాదుంపలు, కిలో పంచదార, లీటరు పామాయిల్‌ను ప్రభుత్వం ఇస్తుందన్నారు. జేసీ టి.నిశాంతి, పౌరసరఫరాల అధికారి ఉదయభాస్కర్, తహసీల్దార్ దివాకర్ పాల్గొన్నారు.

చినుకే చిక్కు.. ధాన్యమెలా దక్కు..!

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

ఆరుగాలం కష్టపడి సేద్యం చేసే రైతన్న.. తాను పండించిన పంటను కాపాడుకోవడానికి ఓ టార్పాలిన్‌కు కూడా నోచుకోలేకపోతున్నాడు. ఖరీఫ్, రబీ సీజన్‌లతో సంబంధం లేకుండా మాసూళ్ల సమయంలో వర్షాలు కురుస్తున్నాయి. చేతికొచ్చిన పంటను కాపాడుకోవడానికి అందుబాటులో బరకాలు లేక తడిసిముద్దయ్యే పరిస్థితి నెలకొంటోంది.

జిల్లాలో 1.69 లక్షల ఎకరాల్లో వరి సాగవుతోంది. ఎకరా నుంచి రెండెకరాల వరి పొలంలో పంటను వర్షం నుంచి కాపాడుకోవడానికి ఒక్కోటి చొప్పున జిల్లాలో 1.20 లక్షల టార్పాలిన్‌లు అవసరమవుతాయి. ఎక్కువ విస్తీర్ణంలో సాగుచేసే రైతులు కొన్ని సమకూర్చుకున్నా.. ఇంకా జిల్లాలో సుమారు 70-80 వేలు కావాల్సిఉంది. గత వైకాపా ప్రభుత్వంలో రైతులకు ఒక్క బరకం కూడా అందించలేదు.

గత తెదేపా హయాంలో..

గతంలో తెదేపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులకు 50 శాతం రాయితీతో బరకాలు అందించింది. రూ.2 వేలు ఖరీదు చేసే టార్పాలిన్లు.. 50 శాతం రాయితీతో ఇచ్చింది. ఇలా సుమారు 20 వేల బరకాలు ఇచ్చారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో తమకు రాయితీపై బరకాలు పంపిణీ చేయాలని రైతులు కోరుతున్నారు.

అద్దెకు తెచ్చుకున్న బరకం కప్పుతున్న రైతులు

"రైతులకు రాయితీ బరకాలకు సంబంధించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది." - బోసుబాబు, జిల్లా వ్యవసాయాధికారి

వాటర్‌గ్రిడ్ పనుల్లో ఇబ్బందులు రానివ్వొద్దు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జల్‌జీవన్ మిషన్ పథకంలో చేపట్టిన వాటర్‌గ్రిడ్ పనులు రావులపాలెం నుంచి అమలాపురం వరకు ఉన్న జాతీయ రహదారి విస్తరణకు ఆటంకం లేకుండా చేపట్టాలని కలెక్టర్ మహేష్‌కుమార్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సమీక్ష చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్, జాతీయ రహదారులు అధికారుల సమన్వయంతో ఎక్కడా సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. జలవనరులశాఖ నుంచి పంటకాలువల వివరాలు తీసుకుని పనులకు సంబంధించి నివేదిక రూపొందించాలన్నారు. వాటర్‌గ్రిడ్ పథకం పూర్తిగా పైపులైన్ ద్వారానే అమలవుతున్న నేపథ్యంలో ప్రజల సహాయ సహకారాలు అవసరమన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

కాలువల్లో చెట్లు.. ఏం చేద్దాం ?

పి.గన్నవరం, న్యూస్‌టుడే: తుపానుకు వీచిన బలమైన గాలులకు అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో అనేకచెట్లు నేలకొరిగాయి. రహదారులపై పడిన చెట్లను ఎప్పటికప్పుడు తొలగించినప్పటికీ కాలువల్లో పడిన చెట్లను మాత్రం వదిలేశారు. తుపాను ప్రభావంతో అధిక వర్షాలు కురవటంతో డెల్టా ప్రాంతానికి అక్టోబరు 26 నుంచి సాగునీటి సరఫరా నిలుపుదల చేశారు. మళ్లీ నీరు విడుదల చేస్తే చెట్లను తొలగించడం కష్టసాధ్యమవుతుంది. చెట్లను తొలగించేందుకు ఖర్చు ఎక్కువ అవుతుండటంతో నిధుల సమస్యతో వీటిని పట్టించుకోవడం లేదు. అమలాపురం, పి.గన్నవరం, ముక్తేశ్వరం ప్రధాన పంట కాలువలు సుమారు 180 కిలోమీటర్ల మేర ఉన్నాయి. వీటికి అనుసంధానంగా వందలాది కిలోమీటర్ల మేర బ్రాంచి కాలువలు విస్తరించి ఉన్నాయి. జిల్లాలో 1.66 లక్షల ఎకరాల విస్తీర్ణంలో రైతులు ఖరీఫ్ వరిసాగు చేశారు. కాలువల్లో పడిపోయిన చెట్లను తొలగించకపోవటం వల్ల వ్యర్థాలు నిలిచిపోయి దుర్గంధం వ్యాపిస్తోందని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. "కాలువల్లో పడిపోయిన చెట్లను వెంటనే తొలగించేందుకు ఇంజినీరింగ్ అధికారులకు తెలియజేశాం. పూర్తిగా తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని ఎస్ఈ కె.గోపీనాథ్ తెలిపారు."

మొండెపులంక వద్ద పంట కాలువలో ఇలా..

శ్రద్ధాంజలి

జననం: 27-02-1981
మరణం: 21-10-2025
కీ॥శే॥ బొరుసు ప్రభు ప్రవీణ్ గారు
S/o నాగేశ్వరరావు (లేటు)
శ్రీ బొరుసు ప్రభు ప్రవీణ్ గారి అకాల మరణమునకు చింతిస్తూ, వారి పవిత్రాత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు
పెద్దకార్యం: ది.01-11-2025 శనివారం, D.No: 4-82/1, శ్రీనివాసనగర్, వాకలపూడి, కాకినాడలో మా స్వగృహమునందు జరుగును.

(c) eenadu

ఎన్టీఆర్ వైద్యసేవలు పునఃప్రారంభం

రాజమహేంద్రవరం వైద్యం, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ వైద్యసేవ పథకానికి సంబంధించి జిల్లాలోని అన్ని నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో సేవలు పునఃప్రారంభమయ్యాయని సమన్వయకర్త డాక్టర్ పి.ప్రియాంక శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వంతో ఆసుపత్రుల ప్రతినిధుల చర్చలు సఫలమవడంతో శనివారం నుంచి ఎన్టీఆర్ వైద్యసేవ చికిత్సలు యథాతథంగా కొనసాగుతున్నాయన్నారు. మరిన్ని వివరాలకు ఆయా ఆసుపత్రుల్లో వైద్య మిత్ర సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

నేటి నుంచి రాష్ట్రస్థాయి నాటిక పోటీలు

గాంధీనగర్: ఎస్వీ రంగారావు కళాస్రవంతి, కాకినాడ ఆధ్వర్యంలో నవంబర్ 1, 2 తేదీల్లో దంటు కళాక్షేత్రంలో ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు నిర్వహించనున్నట్లు కళాస్రవంతి ప్రధాన కార్యదర్శి పి.వెంకన్నబాబు తెలిపారు. శనివారం సాయంత్రం 5.30 గంటలకు గుంటూరు వారి నాన్న, అనంతరం అనకాపల్లి వారి వేదాంతం, తీతిక్షలు నాటికలు ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. కళాభిమానులు, కళాకారులు జయప్రదం చేయాలని కోరారు.

మోహిని భస్మాసుర.. ఆకట్టుకున్న ప్రదర్శన

ప్రత్తిపాడు మండలంలోని ధర్మవరంలో శ్రీగౌరీశంకరుల ఉత్సవాల్లో భాగంగా మోహినీ భస్మాసుర నాటక ఘట్టాన్ని శనివారం ప్రదర్శించారు. గ్రామంలోని పలు కూడళ్లలో ఈ ప్రదర్శన అలరించింది. విష్ణువు, శివుడు, భస్మాసురుడు, మోహిని, నారదుడు పాత్రలలో పలువురు గ్రామస్థుల ప్రశంసలు అందుకున్నారు. - న్యూస్‌టుడే, ప్రత్తిపాడు

వైకాపా నరికేసింది.. ప్రకృతి బతికించింది

2023 మేలో అప్పటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విశ్వేశ్వరాయపురంలో అప్పటి ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు కుమారుడి వివాహానికి హాజరైనపుడు హెలిప్యాడ్ సమీపంలోనేకాక ప్రధాన రహదారి పక్కన కనకదుర్గమ్మ ఆలయం సమీపంలోని పెద్ద చెట్టును మొదలకంటా నరికేశారు. రెండేళ్లకు ఇప్పుడు చిగురించడంతో స్థానిక ట్యాక్సీ స్టాండు సభ్యులతోపాటు ఆలయానికి వచ్చే భక్తులూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, మలికిపురం

ఏనుగంత ఎత్తు.. తీగలతో జట్టు

మండపేటలోని ఆలమూరురోడ్డులో గొడ్డుకావుల వంతెన నుంచి మేపరుమిల్లుకు వెళ్లే దారిలో హెచ్‌టీ విద్యుత్తు తీగలను పిచ్చిమొక్కలు, పాదులు పెనవేసుకున్నాయి. చిన్నదిగా ఉన్నప్పుడే తుంచకపోవడంతో ఏనుగంత ఎత్తుకు వ్యాపించాయి. విద్యుత్తు సరఫరా తీగతో పాటు ఎర్త్, న్యూట్రల్ తీగలను పూర్తిగా కమ్మేయడంతో పెను ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. స్తంభాలు, తీగలను అల్లుకున్న పాదులను వెంటనే తొలగిస్తామని విద్యుత్తు డీఈఈ సీహెచ్.శ్రీధర్ చెప్పారు. - న్యూస్‌టుడే, మండపేట

పుర కార్మికులకు ఆర్థిక భరోసా..

- ప్రభుత్వ నిర్ణయంతో సాంత్వన
- యాక్సిస్ బ్యాంకు ద్వారా జీతాలు, ప్రయోజనాలు

న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

పుర, నగర పాలక సంస్థల్లో పొరుగు సేవల విధానంలో పని చేస్తున్న కార్మికులకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోంది. ఆంధ్రప్రదేశ్ పొరుగు సేవల సంస్థ (ఆప్కాస్) పరిధిలో ఉన్న వారికి ప్రయోజనం చేకూర్చే కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. చాలీచాలని వేతనాలతో జీవిస్తున్న వారికి మరింత మేలు జరిగేలా యాక్సిస్ బ్యాంకు ముందుకొచ్చింది. ఈ ఒప్పందానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు పురపాలక శాఖ ఒప్పందం (ఎంఓయు) చేసుకోవడంతో జీతభత్యాలు తీసుకునే విధానంలో వివిధ బ్యాంకుల్లో ఉన్న ఖాతాలను యాక్సిస్ బ్యాంకు పరిధిలోకి తీసుకొచ్చే ప్రణాళిక దాదాపు పూర్తి కావచ్చింది. తాజా నిర్ణయంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 2,954 మంది కార్మికులు ఈ పరిధిలోకి రానున్నారు.

ఇప్పటికే 2,747 మంది ఖాతాల మార్పు..

ఇప్పటికే కాకినాడ నగర పాలక సంస్థలో 846 మంది కార్మికులకుగాను 845 మంది, రాజమహేంద్రవరం నగర పాలకంలో 970 మందికి 896 మందికి యాక్సిస్ ఖాతాలు తెరిచారు. మూడు జిల్లాల పరిధిలోని నగర పాలక, పురపాలక, నగర పంచాయతీల్లో ఇంకా 208 మందికి ఖాతాలు మార్చాల్సి ఉంది. కొందరికి సాంకేతిక లోపాలు, వేలిముద్రల సరి చూసే క్రమంలో ఈ ప్రక్రియ జాప్యమైంది.

పిల్లల చదువులకు తోడ్పాటు..

● పొరుగు సేవల కార్మికులు, ఉద్యోగులు సహజ మరణానికి గురైతే పురపాలిక రూ.2 లక్షలు ఇస్తోంది. ఇప్పుడు మరో రూ.2 లక్షలు అందనుంది. ● ఉద్యోగులు చనిపోయినపుడు వారి సంతానం చదువుతుంటే ఒక్కొక్కరికి రూ.4 లక్షలు చొప్పున ఇస్తారు. ఇద్దరు ఉంటే రూ.8 లక్షలు సమకూరుస్తారు. ● ప్రమాదవశాత్తూ మరణించినవారికి రూ.20 లక్షల పరిహారం అందనుంది. ● విమాన ప్రమాదంలో మరణిస్తే రూ.కోటి పరిహారం వస్తుంది. రూ.4 లక్షల వరకు రుణ సదుపాయం పొందవచ్చు.

ఉమ్మడి జిల్లాలో ఇలా..

జిల్లా	కార్మికులు	యాక్సిస్ బ్యాంకు ఖాతాలు
తూర్పు గోదావరి	1203	1080
అంబేడ్కర్ కోనసీమ	408	384
కాకినాడ	1343	1283

అవగాహన కల్పించాం..

కొత్త ఖాతాల ద్వారా చేకూరే లబ్ధి, ఇతర అంశాలపై పుర, నగర పాలక కార్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాం. వీరందరికీ జీతాలు యాక్సిస్ బ్యాంకు ద్వారా జమ కానున్నాయి. ప్రతి నెలా మూడో తేదీలోగా జీతాలు చెల్లింపులు చేసి ఒనగూరే ప్రయోజనాలను వర్తింపజేస్తారు.

- సీహెచ్ నాగనరసింహారావు, ప్రాంతీయ పురపాలక సంచాలకులు, రాజమహేంద్రవరం

ఒరిగిన చేలలో సస్యరక్షణే కీలకం

ఈనాడు మీ తోడు

'ఈనాడు' ఫోన్ ఇన్‌లో శాస్త్రవేత్తల సూచనలు

మార్టేరు, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో నేలకొరిగిన వరి చేలలో వీలైనంత త్వరగా సస్యరక్షణ చర్యలు చేపడితే నష్టాన్ని నివారించుకోవచ్చని మార్టేరులోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. భారీ వర్షాలకు వివిధ దశల్లో ఉన్న వరి చేలు దెబ్బతిన్న నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై 'ఈనాడు' ఆధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలతో శుక్రవారం నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమానికి రైతుల నుంచి విశేష స్పందన వచ్చింది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పరిధిలోని రైతులు పలు సమస్యలను శాస్త్రవేత్తల దృష్టికి తీసుకురాగా వారు పరిష్కార మార్గాలు చూపెల సూచనలు, సలహాలు ఇచ్చారు. పరిశోధన స్థానం సహ సంచాలకులు(ఏడీఆర్) టి.శ్రీనివాస్‌తో పాటు వివిధ విభాగాల శాస్త్రవేత్తలు వై.సునీత, ఎ.ఆనంద్ కుమార్, ఎన్.శ్రీనివాసరావు, సీహెచ్ శ్రీనివాస్, దయాకర్, పి.వి.రమేష్‌బాబు, వి.రోజా, ఎంవీ కృష్ణాజీ పాల్గొన్నారు.

ఫోన్ ఇన్ కార్యక్రమంలో ఏడీఆర్, శాస్త్రవేత్తలు

? ఈనిక దశ దాటిన 1318 రకం చేను తుపాను ప్రభావంతో నేలవాలింది. గింజ తొడుకుంటుందా లేదో తెలియజేయగలరు. - శంకరం, నరేంద్రపురం, తూర్పుగోదావరి

✓ వీలైనంత త్వరగా దుబ్బులను పైకిలేపి నిలగట్టాలి. మాగుడు, మాని పండు తెగుళ్ల వ్యాప్తి చెందకుండా లీటరు నీటికి 110 మి.లీ ప్రొపికొనజోల్ కలిపి పిచికారీ చేయాలి.

? సమస్య: గింజ గట్టి పడే దశలో వర్షాలు కురిశాయి. పంటకు ఏమైనా నష్టం ఉంటుందా? - ఆనందరావు, రాము, తూర్పుగోదావరి

✓ చేను పడిపోకుంటే నష్టం తక్కువ. పైరు మానిన గింజ మొలకెత్తే అవకాశం ఉంటే మాత్రం 5 శాతం ఉప్పు ద్రావణం పిచికారీ చేయాలి.

? సమస్య: ఎంటీయూ 1318 రకం వరి సాగు చేయగా వర్షాల తర్వాత కంకులు నల్లగా మారుతున్నాయి. - టి.రాజాబు, రావవరం, తూర్పుగోదావరి

✓ సమాధానం: వర్షాల కారణంగా గింజలపై మచ్చలు ఏర్పడి క్రమేపీ నల్లగా మారి బరువు, నాణ్యత తగ్గుతుంది. నివారణకు లీటరు నీటికి 1 మి.లీ ప్రొపికొనజోల్ మందు కలిపి పైరుపై పిచికారీ చేయాలి.

? సమస్య: తుపాను నేపథ్యంలో పంటను ఆశించే పురుగులు, తెగుళ్ల నివారణ చర్యలు వివరించండి. - నాగేశ్వరరావు, నాగరాజు, బాలాజీ, కోనసీమ జిల్లా

✓ సుడిదోమ, పాము పొడ తెగులు ఆశించే అవకాశం ఉంది. నివారణకు పైమెట్రోజిన్ 50 డబ్ల్యూజీ 0.6 గ్రాములు, ప్రొపికోనజోల్ 25 ఈసీ 1.0 మి.లీ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. పరిస్థితిని బట్టి స్థానిక శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖాధికారుల సూచనల మేరకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.

? వర్షాల తర్వాత బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఎక్కువగా ఆశిస్తోంది. నివారణ చర్యలు తెలియజేయండి. - వేణు, కోనసీమ జిల్లా, ఆనంద్, తూర్పుగోదావరి

✓ ఈ తెగులు నివారణకు ప్రస్తుతం మార్కెట్లో సరైన మందులు అందుబాటులో లేవు. తీవ్రతను కొంత మేర తగ్గించేందుకు లీటరు నీటికి 1.0 గ్రాము స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్, టెట్రాసైక్లిన్ హైడ్రోక్లోరైడ్ 2.0 గ్రాములు, కాపర్ హైడ్రాక్సైడ్ 53.8 డీఎఫ్ కలిపి పిచికారీ చేయాలి.

? ఎంటీయూ 1211 రకం సాగు చేశా. దుబ్బుకుళ్లు తెగులు వ్యాపించింది. నివారణ చర్యలు తెలియజేయండి. - శ్రీధరావు, కొవ్వూరు

✓ పొలంలో ఎప్పటికప్పుడు స్వచ్ఛమైన నీరు పెట్టాలి. ప్రారంభ దశలో గుర్తిస్తే లీటరు నీటికి 2.0 మి.లీ హెక్సాకొనజోల్ 5ఈసీ లేదా 10 మి.లీ ప్రొపికొనజోల్ 25 ఈసీ కలిపి మొక్క మొదళ్లకు తగిలేలా పిచికారీ చేయాలి.

వైభవంగా తిరునక్షత్ర ఉత్సవాలు

ఆత్రేయపురం: వాడపల్లి వేంకటేశ్వర ఆలయంలోని ఆళ్వారు సన్నిధిలో శుక్రవారం పుదత్తాళ్వార్ తిరునక్షత్ర ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ద్రవిడ వేదపారాయణం, సేవాకాలం, పల్లకీ సేవ తదితర కార్యక్రమాలను అర్చక స్వాములు కనుల పండువగా నిర్వహించారు. వెంకన్న సన్నిధిలో ఐశ్వర్య లక్ష్మీహోమం, అష్టోత్తర శతనామావళి, నిత్య కల్యాణం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

వాడపల్లిలో నేడు..

★ వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం వేకువజామున 3 గంటలకు అర్చన, ఐశ్వర్యలక్ష్మీ హోమం, సేవాకాలం, బాలభోగం, నివేదన. ★ 3.15 గంటలకు సుప్రభాత సేవ, తొలిహారతి, తీర్థప్రసాద వితరణ, 4 గంటలకు దర్శనాలు ప్రారంభం. ★ మధ్యాహ్నం 12.30 గంటలకు అర్చన, మహర్నివేదన అనంతరం యథావిధిగా దర్శనాలు. ★ సాయంత్రం 6 గంటలకు అర్చన, నివేదన, దర్శనాలు. ★ రాత్రి 9 గంటలకు పవళింపు సేవ.

APSRTC
పల్లె వెలుగు
SHORT TENDER NOTICE
Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1. Construction of Modern Bus Station at Amamlapuram, Dr. BR Ambedkar Konaseema District. (Civil Works). 2. Painting to Bus Station Building at Ananthapuramu, ATP. District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 11.11.2025, 4.00 PM, Bid Submission Closing Date & Time : 26.11.2025, 4.00 PM. Further details: Ph. No: 7095272225 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.
NIT NO. 19/CCE/APSRTC/2025-26, Dt.30.10.2025 Chief Civil Engineer, APSRTC, Vijayawada

సామాజిక సేవలోనూ ముందుంటాం: ఎస్పీ

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: పోలీస్ శాఖ శాంతిభద్రతల పరిరక్షణకే కాకుండా సామాజిక సేవలోనూ ముందుంటుందని ఎస్పీ రాహుల్ మీనా అన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రావులపాలెంలోని ఎం.కె.ఆర్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం డీఎస్పీ సుంకర మురళీమోహన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎస్పీతోపాటు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. పోలీసు అమలవీరుల ఆశయాల సాధనకు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళి అర్పించారు. తొలుత ఎస్పీ రాహుల్‌మీనా, అనంతరం సిబ్బంది, పలువురు రక్తదానం చేశారు.

రక్తదానం చేస్తున్న ఎస్పీ రాహుల్‌మీనా, చిత్రంలో ఎమ్మెల్యే బండారు, పోలీసు అధికారులు

ఎస్పీని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాస్ సత్కరించారు. తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, సీఐలు శేఖర్‌బాబు, విద్యాసాగర్, ఎస్సై సురేంద్ర, చంటి, రాము, నరేష్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి ఫలితాలపై ప్రత్యేక శ్రద్ధ

ఉపాధ్యాయులకు డీఈవో సూచన

పామర్రు, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంపుపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని కోనసీమ జిల్లా విద్యాశాఖాధికారి డా.షేక్ సలీంబాషా ఆదేశించారు. జిల్లాలో 19,632 మంది పరీక్షలు రాస్తారని, అంతా ఉన్నతశ్రేణిలో పాసయ్యేలా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరారు. శుక్రవారం కె.గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, ఎంఈవోలతో ఆయన సమావేశమయ్యారు. సబ్జెక్టు టీచర్లను వ్యక్తిగతంగా ప్రశ్నించి విద్యార్థుల ప్రగతిపై ఆరా తీశారు. అనంతరం పలు సూచనలు చేశారు. ఇప్పటికే జిల్లాలో వంద రోజుల ప్రణాళిక అమలవుతోందని, విద్యార్థుల స్థాయిని గుర్తించి బోధించాలని చెప్పారు. అన్ని పాఠశాలల్లోనూ ఉదయం 8 గంటలకే పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు బోధించాలని, సాయంత్రం మరో గంటన్నర సమయం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. తుపాను పరిస్థితులకు అనుగుణంగా ఉపాధ్యాయులు సామాజిక బాధ్యతగా తీసుకుని అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారని అభినందించారు. డీసీఈబీ జిల్లా కార్యదర్శి హనుమంతరావు, సమగ్ర శిక్షా సెక్టోరియల్ అధికారులు పి.రాంబాబు, ఎం.వి.వి.సత్యనారాయణ, డీఎస్‌వో జి.వి.సుబ్రహ్మణ్యం, ఎంఈవోలు ఎ.నాగరాజు, సీహెచ్.ఆంజనేయులు, కె.విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డీఈవో బాషా

గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న ఎంపీ హరీష్‌మాథుర్, భాజపా నాయకులు

సర్దార్ స్ఫూర్తితో పనిచేయాలి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఉక్కు మనిషి సర్దార్ పటేల్ స్ఫూర్తితో అందరూ పనిచేయాలని, రన్ ఫర్ యూనిటీతో ఐక్యత చాటాలని ఎంపీ హరీష్‌మాథుర్ పిలుపునిచ్చారు. అమలాపురం అశోక్‌నగర్ వేడుక మందిరంలో పటేల్ జయంతి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ హరీష్‌మాథుర్, భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్, జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణలు పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నవంబర్ 12న రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, స్థానిక ఎస్‌కేబీఆర్ కళాశాల నుంచి గడియార స్తంభం వరకు కొనసాగుతుందన్నారు. అనంతరం గోడపత్రికలను ఆవిష్కరించారు.

శివాలయం నిర్మాణానికి రూ.5 లక్షల విరాళం

మలికిపురం, న్యూస్‌టుడే: మేడిచర్లపాలెంలో దేవదేవ విశ్వేశ్వర ట్రస్టు ఆధ్వర్యంలో శివాలయం నిర్మాణానికి హైదరాబాద్‌కు చెందిన స్టోన్ క్రాఫ్ట్ గ్రూప్ కంపెనీ అధినేత చిలుకూరి కీర్తి రూ.5 లక్షల విరాళంగా సమకూర్చారు. ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో అందించినట్లు ట్రస్టు అధ్యక్షుడు మేళం మూర్తి శుక్రవారం చెప్పారు.

దాత కీర్తికి రసీదు అందిస్తున్న ట్రస్టు అధ్యక్షుడు మూర్తి

ఇద్దరు ఏవోలకు ఎంపీడీవోలుగా ఉద్యోగోన్నతి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్ కార్యాలయంలో పాలనాధికారులు (ఏవో)గా పనిచేస్తోన్న ఇద్దరికి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీవో)గా ఉద్యోగోన్నతి కల్పించారు. జేఎల్ఎన్ దీక్షితులను ముమ్మిడివరం, జె.శ్రీనివాస్‌ను కరప ఎంపీడీవోలుగా నియమించారు. వీరికి శుక్రవారం జడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి సీఈవో రామ్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	22,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	22,000-23,000
కొత్త (పచ్చి) కాయ	23,000-24,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	213-00
స్కిన్‌లెస్	243-00

నా కుటుంబాన్ని ఆదుకోండయ్యా..

కండక్టర్ మనోవేదన

సాంబమూర్తినగర్(కాకినాడ), మసీదుసెంటర్, న్యూస్‌టుడే: తనపై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు ఆర్థికసాయం అందజేసి తన కుటుంబాన్ని ఆదుకోవాలని రామచంద్రపురం ఆర్టీసీ డిపో కండక్టర్ కె.మంగేశ్వరరావు వేడుకుంటున్నారు. ఆయన శుక్రవారం మాట్లాడుతూ ఈనెల 23న రామచంద్రపురం-కోరుమిల్లి రూట్‌లో ఓ మహిళా ప్రయాణికురాలిని గుర్తింపు కార్డును చూపాలని అడగడంతో దుర్భాషలాడిందని చెప్పారు. తిరుగు ప్రయాణంలో చిన్నకోరుమిల్లి వద్ద ఆ మహిళ కుమారుడు, ఇతరులు తనపై దాడికి పాల్పడ్డారని తెలిపారు. తీవ్ర గాయాలవగా కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారని, కాలుకు శస్త్ర చికిత్స చేయాలని వైద్యులు సూచించారని తెలిపారు. తన తల్లి అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మరణించారని, కనీసం వెళ్లి చూడలేని దుస్థితిలో ఉన్నానని ఆవేదన వ్యక్తం చేశారు. తాను మంచాన పడటంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారిందని వాపోయారు. తాను కోలుకునేవరకు ఆన్‌డ్యూటీగా పరిగణించాలని, ఆర్థికసాయం అందజేసి ఆదుకోవాలని, తనపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అత్యాచార నిందితుడిపై కఠిన చర్యలకు డిమాండ్

ఐ.పోలవరం: కుమార్తె వయసున్న బాలికపై అత్యాచారానికి పాల్పడిన ఐ.పోలవరం మండలానికి చెందిన రాయపురెడ్డి వెంకటసత్యకృష్ణ(బాబీ)(52)పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ముమ్మిడివరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల బుచ్చిబాబు బాలిక ఇంటికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. నిందితుడికి శిక్ష పడేలా చూస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ బాధ్యుడు బండారు శ్రీనివాసరావు, ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకటసతీష్‌కుమార్, పి.బాలకృష్ణ, కాశి బాలమునికుమారి తదితరులు పరామర్శించారు. బాబీని కఠినంగా శిక్షించాలని, బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిందితుడు జనసేన పార్టీ సానుభూతిపరుడు అని వైకాపా నేతలు ఆరోపిస్తున్నారు. తమ పార్టీతో అతనికి ఎటువంటి సంబంధం లేదని కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ బాధ్యుడు బండారు శ్రీనివాస్ పేర్కొన్నారు. వైకాపా నేతలు అసత్య ప్రచారం చేయడం తగదన్నారు.

మృతురాలి కుటుంబానికి పరిహారం అందజేత

మామిడికుదురు, న్యూస్‌టుడే: తుపాను గాలులకు తాడిచెట్టు పడి మృతిచెందిన మామిడికుదురు మండలం మాకనపాలేనికి చెందిన గూడపల్లి వీరవేణి కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.4 లక్షల పరిహారం చెక్కును జిల్లా కలెక్టర్ మహేశ్‌కుమార్, పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ శుక్రవారం అందజేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్నివిధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అమలాపురం ఆర్డీవో కె.మాధవి, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ జిల్లా సభ్యుడు జాలెం శ్రీనివాసరాజా, తహసీల్దారు పి.సునీల్‌కుమార్, ఎంపీడీవో జి.భవానీ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి రూ.4 లక్షల చెక్కును అందజేస్తున్న కలెక్టర్ మహేశ్‌కుమార్, ఎమ్మెల్యే సత్యనారాయణ తదితరులు

రోడ్డు ప్రమాదంలో అయ్యప్ప మాలధారి మృతి

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: కాపవరం గ్రామానికి చెందిన గీసాల చంద్రరావు (67) రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్సపొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందారు. చంద్రరావు, ఆయన భార్య వెంకటరమణకుమారి ఇద్దరూ ఇటీవలే అయ్యప్ప దీక్ష స్వీకరించారు. ఏరుపల్లి గ్రామంలో అయ్యప్పపూజకు హాజరయ్యేందుకు గురువారం రాత్రి 8 గంటల సమయంలో మోటారుసైకిల్‌పై బయలుదేరారు. వెల్ల అంబేడ్కర్ విగ్రహం వద్ద కుక్క అడ్డురావడంతో ఇద్దరూ పడిపోయారు. తీవ్రగాయాలైన చంద్రరావును 108 వాహనంలో రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించి స్వల్ప గాయాలైన భార్యకు ప్రథమచికిత్స అనంతరం ఇంటికి పంపించారు. ఆయన పరిస్థితి విషమించడంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి అనంతరం ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మృతుని కుమారుడు వీరవెంకట సత్యనారాయణ ఫిర్యాదుపై ద్రాక్షారామ హెడ్ కానిస్టేబుల్ వి.జి.వి.ప్రసాద్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

చంద్రరావు (పాతచిత్రం)

EENADU e Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ దర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

FINANCIAL SERVICES
ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభవాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ. ✆ 73862 01191.

PERSONAL CLASSIFIEDS
CHANGE OF NAME
I Iskapatla Moses Prudhvi R/O 14-1-64/a, 3rd St, Anand Nagar, Mandapeta has changed my name as Moses Prudhvi Isukapatla, Sworn before Advocate & Notary M V Kumar Dt. 29.10.2025.

REAL ESTATE
FLAT FOR SALE
GENERAL
East facing 3 BHK flat 1486 Sq.Ft for sale. Opp to Aditya school Venkatnagar Kakinada. 24hrs CCTV security, gym, car parking, semi-furnished house (Modular Kitchen, Wardrobes). ✆ 95606 11118.

PLOT FOR SALE
GENERAL
రామేశ్వరం పేట ADB రోడ్‌కు అతి చేరువలో మరియు GSL మెడికల్ కాలేజ్ రాజమండ్రికి దగ్గరలో GUDA DTCP & AP RERA అప్రూవల్స్ కలిగిన ఇళ్ల స్థలాలు అందుబాటు ధరలలోకలవు. Ph: 81436 37878, 93555 58899.
విశాఖపట్నం VMRDA అప్రూవ్డ్ ప్లాట్లు NH పేసింగ్ భోగాపురం& తర్లువాడ గూగుల్ డేటాసెంటర్ దగ్గర్లో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, బ్యాంక్‌లోన్‌తో. ✆ 9949135149

EENADU for Advertisement Contact: 8008597607

PROPERTY FOR SALE
GENERAL
Urgent Sale. Brand New 4 Star FC Hotel 27 Cr Tourism Hotspot Alleppey Kerala. ✆ 70346 08000, 88482 52330.

TO LET
COMMERCIAL
రాజమండ్రి లాలాచెరువు సెంటర్, భారత్ పెట్రోల్ బంకు ఎదురుగా మీదిలో ఇండివిడ్యువల్ హౌస్ గ్రౌండ్ ఫ్లోర్ 3 BHK+1 & ఫస్ట్ ఫ్లోర్ 3 BHK+1 రెసి./ఆఫీస్ కొరకు అద్దెకు. ✆ 79896 43529.

JOBS
Dew Foams Pvt. Ltd, Mandapeta Invites applications for the Post of General Manager (GM) Minimum Exp: 8-10Years is a must. Experience in the manufacturing industry will be an added advantage. Email: hodewfoams@gmail.com. Contact: 78913 18373.
Immediate Openings for Customer Service Executive & Branch Manager Positions in Cherukuri Group, Located in Eluru, Tanuku, Guntur & Vijayawada. Qual: Min Inter. ✆ 9885206666, E-mail: hr@cherukurigroup.org.
Wanted Field Service Technicians - Visit Customer Places for Installation & Demo of Vacuum Cleaner & Air Purifier (Training Provided). 2 Wheeler Must & Driving License, 100% Willing to Travel Daily, ★ Sal.+ Inc.+ TA+ DA+ Accommodation. Job Location: HYD. Contact Cell: 92810 93875.
రాజమండ్రిలో ప్రముఖ ఫర్నిచర్ షోరూమ్ హోమ్ కంపర్ట్స్ నందు పనిచేయుటకు ★ అకౌంటెంట్ ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ★ గొడౌన్ సూపర్‌వైజర్స్ ★ నైట్ వాచ్‌మెన్ ★ హౌస్ కీపింగ్ లేడీస్ ★ గూడ్స్ ఆటో డ్రైవర్ కావలెను. 93470 23002.
రామకృష్ణ గ్రూప్ Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు ఇంటిపని, వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు కావలెను. బో+ వ+, జీతం: 16-18K. ✆ 97040 51122, 90106 80011.
రాజమండ్రిలో కాంట్రాక్టర్ వద్ద పని చేయుటకు B.Tech., కంప్యూటర్‌లో అనుభవం కలిగి హిందీ, ఇంగ్లీష్ మాట్లాడగలిగే యువకులు కావలెను. ✆ 78935 97577.
అకడమిక్ ఇన్‌ఛార్జ్ కావలెను. నిడదవోలు ఒక ప్రముఖ పాఠశాలలో పనిచేయుటకు అనుభవజ్ఞులైన వారు కావలెను. ✆ 63009 53243, కాల్ టైమింగ్స్: 9 am to 7 pm.
హైదరాబాద్ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. వర్కర్స్‌ని పంపితే ప్రతినెలా 2 వేలు కమీషన్. వర్కర్స్ జీ: 18k, ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 89775 47749.

SECURITY GUARDS
తుని, పాయకరావుపేట దగ్గర కాలేజీలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. జీతం: 13,500. Contact Cell: 96522 44848.

నెక్ సూచించిన కోడిగుడ్డ ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-80 పైII
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

92.7 FM Rajamahendravaram
ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉII 5 - ఉII 7
ఈ-మార్నింగ్స్	ఉII 7 - ఉII 11
నువ్వా నేనా	ఉII 11 - మII 2
సత్యభామ	మII 2 - సాII 5
కాలేజ్ స్టైల్	సాII 5 - రాII 9
EFM సరాగాలు	రాII 9 - రాII 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రాII 11 - ఉII 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

దాత సమకూర్చిన బల్లలపై కూర్చున్న విద్యార్థుల ఆనందం

పాఠశాలకు బల్లలు అందజేత

మామిడికుదురు, న్యూస్‌టుడే: మండలంలోని ఆదుర్రు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు హైదరాబాద్‌లో కొంపల్లికి చెందిన దాత ఉపాధ్యాయుల శివశంకర్ రూ.73 వేల వ్యయంతో 21 బల్లలను సమకూర్చారు. మాజీ సర్పంచి ఇరుకు రెడ్డిపంతులు, ఉపాధ్యాయుల రవికుమార్ ద్వారా శుక్రవారం వీటిని అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు జాన విద్యాసాగర్, ఎస్‌ఎంసీ ఛైర్మన్ రాయుడు నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: కాలానుగుణ వ్యాధులు వ్యాప్తి చెందకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కొత్తపేట ఆర్డీవో పి.శ్రీకర్ సూచించారు. ఆయన శుక్రవారం ఆత్రేయపురం పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసి మందుల నిల్వలు, దస్త్రాలను పరిశీలించారు. కుక్క, పాముకాటు మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆసుపత్రి ప్రసవాలను ప్రోత్సహించాలని తెలిపారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రతపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ ఉండాలన్నారు. రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తహసీల్దారు టీఆర్ రాజేశ్వరరావు, పీహెచ్‌సీ వైద్యాధికారి హైమశ్రీ, అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174
ఉ॥ 10 - మ॥ 1 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట: 90323 93884

దోమల నివారణకు చర్యలు

స్పందనకు వందనం

అయినవిల్లి, న్యూస్‌టుడే: నేదునూరులోని పలు కాలనీల్లో వర్షం నీరు నిలిచి పరిసరాలు అధ్వానంగా మారాయి. దోమల ఉద్ధృతితో నివాసితులు ఇబ్బంది పడుతున్న సమస్యను సర్పంచి గుమ్మడి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి అన్వర్‌కు తెలియజేయగా పెదపేట, చర్చిపేట ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లించి పారిశుద్ధ్య పనులు చేపట్టారు.

వ్యర్థాల తొలగింపు..: రావులపాలెం గ్రామీణం: రావులపాడులోని ప్రధాన రహదారి చెంతన వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోవడంతో దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమస్యను పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి దృష్టికి తీసుకువెళ్లగా సిబ్బందిని పంపించి దూరంగా తరలించారు.

ఉద్యాన రైతుల ఆశలు ఆవిరి

• ముంచేసిన మొంథా తుపాను

న్యూస్‌టుడే - రావులపాలెం పట్టణం

ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికందే దశలో మొంథా తుపాను కర్షకులను నిండా ముంచింది. తుపాను ప్రభావంతో వీచిన ఈదురు గాలులకు అరటి, కూరగాయలు, పువ్వులు తదితర ఉద్యాన పంటలు నేలనంటడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● కొత్తపేట నియోజకవర్గంలో రావులపాలెం, ఆత్రేయపురం, ఆలమూరు, కొత్తపేట మండలాల్లో ఉద్యాన పంటలు పండిస్తుంటారు. ఆలమూరు పువ్వులు, కూరగాయల సాగు, రావులపాలెం, ఆత్రేయపురం కొత్తపేట మండలాల్లో అరటి సాగు ఎక్కువగా చేస్తుంటారు. ఇటీవల తుపాను కారణంగా అరటి తోటలు పడిపోయాయి. పువ్వులు, కూరగాయలు, బొప్పాయి తోటల రైతులు నష్టపోయారు. నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో మొత్తం 1,495 ఎకరాల్లో నష్టం వాటిల్లిందని అధికారులు ప్రసుత్తానికి అంచనా వేశారు.

మండలాల వారీగా నష్టపోయిన ఉద్యాన పంటలు (ఎకరాల్లో)..

మండలం	దెబ్బతిన్న పంటలు
రావులపాలెం	400
ఆత్రేయపురం	540
ఆలమూరు	165
కొత్తపేట	390

రావులపాడులో నేలకొరిగిన అరటి చెట్లు

నష్టపోయిన రైతుల జాబితా సిద్ధం చేస్తున్నాం

తుపాను కారణంగా పాడైపోయిన పంట వివరాలను ప్రస్తుతం నమోదు చేశాం. తమ శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టపోయిన రైతుల వివరాలను సేకరిస్తున్నాం. రెండు, మూడు రోజుల్లో జాబితాలను సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిస్తాం.

- జి.కోటేశ్వరరావు, ఉద్యానశాఖ అధికారి, కొత్తపేట

ఉద్యాన పంటలను కాపాడుకోవాలి

అంబాజీపేట, న్యూస్‌టుడే: తుపాను ప్రభావిత ప్రాంతాల్లో దెబ్బతిన్న ఉద్యాన పంటలను తగిన జాగ్రత్తలు పాటించి కాపాడుకోవాలని అంబాజీపేట ఉద్యాన పరిశోధన కేంద్రం అధిపతి డాక్టర్ ముత్యాలనాయుడు సూచించారు. అంబాజీపేట, అయినవిల్లి మండలాల్లో మొంథా తుపానుకు దెబ్బతిన్న అరటి, కొబ్బరి, బొప్పాయి, ఇతర ఉద్యాన పంటలను శాస్త్రవేత్తల బృందంతో కలిసి శుక్రవారం ఆయన పరిశీలించారు. పంటల వారీ నష్ట తీవ్రతను బట్టి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఉద్యాన పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ బి.నీరజ, డాక్టర్ అనూష, ఉద్యానశాఖాధికారి ఎం.దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

ధర్మకర్తల మండలి నియామకానికి ఉత్తర్వులు

అయినవిల్లి, న్యూస్‌టుడే: సిద్ధివినాయకస్వామి ఆలయ నూతన ధర్మకర్తల మండలి నియామకానికి ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఆసక్తి గలవారు 20 రోజుల్లో దేవస్థానం కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఈవో సత్యనారాయణరాజు తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులతో కూటమి పార్టీ ఆశావహుల్లో సందడి నెలకొంది.

హృద్రోగి శస్త్రచికిత్సకు ఆర్థికసాయం

పూజితకు నగదు అందిస్తున్న భీమాల వెంకటేశ్వరరావు, దాతలు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: ముంగండ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన యువతి విత్తనాల పూజిత గుండె శస్త్రచికిత్సకు రూ.2.45 లక్షలు ఖర్చవుతుందని విజయవాడలోని ఆసుపత్రి వైద్యులు తెలపడంతో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ చొరవ తీసుకుని సీఎం సహాయ నిధి ద్వారా రూ.1.20 లక్షలు మంజూరు చేయించారు. ఇంకా రూ.1.25 లక్షలు అవసరం కావడంతో పి.గన్నవరానికి చెందిన అబ్దుల్‌కలాం చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ భీమాల వెంకటేశ్వరరావు స్పందించి ట్రస్టు ద్వారా రూ.25 వేలు సమకూర్చారు. ముంగండ మాజీ సర్పంచి నేదునూరి దుర్గారావు, గ్రామానికి చెందిన దాతలు కలిసి మరో రూ.25 వేలు ఏర్పాటు చేశారు. మొత్తం రూ.50 వేలు పి.గన్నవరంలో శుక్రవారం పూజితకు అందించారు. ఈ నెల 6లోగా శస్త్రచికిత్స చేయాల్సి ఉందని, ఇంకా రూ.75 వేలు దాతల ద్వారా అందించేందుకు కృషి చేస్తున్నామని వెంకటేశ్వరరావు తెలిపారు.

ఘనంగా పటేల్ జయంతి వేడుకలు

రావులపాలెం పట్టణం, అయినవిల్లి, కొత్తపేట, మలికిపురం, సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: రావులపాలెంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ అధికారి అడబాల ఆంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పటేల్ చిత్రపటానికి ప్రిన్సిపల్ శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళి అర్పించారు. ● ముక్కామల జడ్పీ ఉన్నత పాఠశాలలో పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ● కొత్తపేటలోని కేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్ టి.రమాదేవి ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. చర్చి సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ● లక్కవరంలోని ఎస్‌ఏపీఎం డిగ్రీ కళాశాల చేపట్టిన ఎన్‌ఎస్‌ఎస్ శిబిరంలో భాగంగా రెండో రోజు శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని కళాశాల నుంచి బట్టేలంక కూడలి వరకు ఐక్యతా ర్యాలీ నిర్వహించారు. ● సఖినేటిపల్లిలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి భాజపా శ్రేణులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

తుపాను నష్టాలను యుద్ధప్రాతిపదికన చక్కదిద్దాం

రాజోలులో నిత్యావసరాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్

తుపాను బాధితులకు సహాయం అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

మామిడికుదురు, న్యూస్‌టుడే: మొంథా తుపానుకు సంబంధించి తీసుకున్న ముందస్తు జాగ్రత్తలతో జిల్లాలో 99 శాతం వరకు నష్టాలను తగ్గించడంతోపాటు దెబ్బతిన్న విద్యుత్తు, రహదారులు, కాలువల వ్యవస్థలను యుద్ధప్రాతిపదికపై పునరుద్ధరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మహేశ్‌కుమార్ అన్నారు. పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణతో కలిసి మామిడికుదురు మండలం లూటుకుర్రు పంచాయతీ ఆవరణలో తుపాను బాధిత కుటుంబాలకు 25 కిలోలు, మత్స్యకారులకు 50 కిలోల బియ్యం, కిలో చొప్పున ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, కందిపప్పు, పంచదార, లీటరు వంటనూనె శుక్రవారం అందజేశారు. స్థానికంగా 14 కుటుంబాల వారికి రూ.3 వేలు చొప్పున ఆర్థిక సాయం అందించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 5 వేల విద్యుత్తు స్తంభాలు దెబ్బతిన్నాయని, సత్వరం సరఫరా పునరుద్ధరించినట్లు చెప్పారు. దాదాపు 75 కిలోమీటర్ల మేర రహదారులపై పడిన చెట్లను తొలగించామన్నారు. అమలాపురం ఆర్డీవో కె.మాధవి, జడ్పీ మాజీ ఛైర్మన్ నామన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

లూటుకుర్రులో సరకులు అందజేస్తున్న కలెక్టర్ మహేశ్‌కుమార్, ఎమ్మెల్యే సత్యనారాయణ

మత్స్యకార కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుంది

రావులపాలెం గ్రామీణం, కొత్తపేట, ఆత్రేయపురం: మత్స్యకార కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఊబలంకలో 270 మత్స్యకార కుటుంబాలకు నిత్యావసర సరకుల కిట్లను ఆయన అందించారు. ● మండపేట సచివాలయం, కొత్తపేట పంచాయతీ, తహసీల్దార్ కార్యాలయం వద్ద పునరావాస కేంద్రాల్లో చేరిన 28 కుటుంబాలకు ప్రభుత్వ సహాయాన్ని అందజేశారు. ● ఆత్రేయపురం మండలంలోని పునరావాస కేంద్రాల్లో ఉన్న 96 మందికి ఎమ్మెల్యే నిత్యావసర సరకులు పంపిణీ చేశారు.

రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి: రాజోలు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో మహాత్మా జ్యోతిరావు ఫూలే భవనంలో బాధితులకు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ నిత్యావసరాలు పంపిణీ చేశారు. ● కేశనపల్లి ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో తలదాచుకున్న 46 మందికి రూ.1.30 లక్షలతో సరుకులు, నిత్యావసర సరకులను ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అందజేశారు. ● కేశవదాసుపాలెంలో తుపాను బాధితులకు ఎమ్మెల్యే వరప్రసాద్, తెదేపా ఇన్‌ఛార్జి అమూల్య ఆధ్వర్యంలో నిత్యావసర సరకులు అందజేశారు.

పి.గన్నవరం, అంబాజీపేట: పి.గన్నవరం శివారు కట్టలపాలెంలో తుపాను బాధితులకు ఆర్థిక సహాయం, నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. ఎంపీడీవో, తహసీల్దార్ పి.శ్రీవల్లి పాల్గొన్నారు. ● అంబాజీపేట, న్యూస్‌టుడే: తుపాను కారణంగా పునరావాస కేంద్రాల్లో 853 మంది బాధితులకు ఎమ్మెల్యే గిడ్డి ఆర్థిక సాయం, బియ్యం పంపిణీ చేశారు.

పోలీసుల సేవలు అభినందనీయం

మలికిపురం ర్యాలీలో ఎమ్మెల్యే, రాజోలు సీఐ, ఎస్సైలు

మలికిపురం, న్యూస్‌టుడే: ఇరవై నాలుగు గంటలూ పోలీసు యంత్రాంగం పకడ్బందీగా అందిస్తున్న సేవలతోనే ప్రజలు హాయిగా జీవిస్తున్నారని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజోలు పోలీసు సర్కిల్ ఆధ్వర్యంలో శుక్రవారం మలికిపురంలో జరిగిన ర్యాలీ, సంస్మరణ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం పోలీసు అమరులకు నివాళి అర్పించారు. సీఐ టి.వి.నరేశ్ కుమార్, ఎస్సైలు పి.సురేశ్, శ్రీనివాస్, రాజోలు అదనపు ఎస్సై కె.నాగేశ్వరరావు, ఏఎస్సై బి.నరసింహారావు, నాయకులు పాల్గొన్నారు.

అంబాజీపేట: పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని పి.గన్నవరం సీఐ ఆర్.భీమరాజు అన్నారు. నాలుగు రహదారుల కూడలిలో శుక్రవారం ప్రదర్శన నిర్వహించారు. ఎస్సై కె.చిరంజీవి, సిబ్బంది పాల్గొన్నారు.

సంపూర్ణ అక్షరాస్యతతో చైతన్యం

కొమరాడలో ర్యాలీ చేస్తున్న దీప్తి డిగ్రీ కళాశాల విద్యార్థులు

మామిడికుదురు, న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రజలందరూ ప్రాథమిక, ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యతతో చైతన్యవంతులు కావాలని కోరుతూ కొమరాడపాలెం, కొమరాడ గ్రామాల్లో మామిడికుదురు దీప్తి డిగ్రీ, జూనియర్ కళాశాలలకు చెందిన జాతీయ సేవా పథకం విద్యార్థులు శుక్రవారం ర్యాలీలు నిర్వహించారు. జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా 2కే రన్ చేశారు. ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు వారం రోజులపాటు గ్రామాల్లో పలు సేవలందిస్తారని దీప్తి విద్యా సంస్థల ఛైర్మన్ డీవీవీ సత్యనారాయణ తెలిపారు.

విద్యార్థి చదువుకు ఆర్థికసాయం

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెనికి చెందిన మానుపాటి సత్య చదువు కోసం టీం నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు రూ.12,500 సమకూర్చారు. ఈ నగదును కొత్తపేట నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థినికి అందించారు. సంస్థ అధ్యక్షుడు అంబటి కిశోర్, సభ్యులు అభినందించారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో ఏడుగురు బాధితులకు సీఎం సహాయనిధి నుంచి రూ.10,50,829 మంజూరు కావడంతో రావులపాలెంలోని తెదేపా క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే సత్యానందరావు చెక్కులు అందించారు. ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి 99 మంది నుంచి అర్జీలు స్వీకరించారు.

వంగిన స్తంభం.. పొంచి ఉన్న ప్రమాదం

రాజోలు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా ఉంది. ఇటీవల వీచిన గాలులకు స్తంభం మధ్యలో వంగిపోయి కూలేందుకు సిద్ధంగా ఉంది. ఈ రహదారి నిత్యం పాఠశాల విద్యార్థులు, వాహనాలతో రద్దీగా ఉంటుంది. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఏఈ మల్లేశ్వరం వివరణ కోరగా పరిశీలించి కొత్త స్తంభం ఏర్పాటు చేస్తామన్నారు. - న్యూస్‌టుడే, రాజోలు

బొబ్బర్లంక రోడ్డు.. భక్తుల పాట్లు

బొబ్బర్లంక రాష్ట్రీయ రహదారి గోతులు, గొప్పులతో అధ్వానంగా మారి వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాడపల్లి వెంకటేశ్వరుడిని దర్శించుకునేందుకు రాజమహేంద్రవరం తదితర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు పడరాని పాట్లు పడుతున్నారు. ఇప్పటికైనా నిధులు మంజూరు చేసి రహదారిని అభివృద్ధి చేయాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని ర.భ డీఈ రాజేంద్ర వద్ద ప్రస్తావించగా ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపామన్నారు. - న్యూస్‌టుడే, ఆత్రేయపురం

నిధులు తుంగలో తొక్కారు..!

ఈదరాడలోని హళ్లికోడు చిన్నతరహా మురుగునీటి కాలువలో తుంగ, గుర్రపుడెక్కను తొలగించేందుకు మూడు నెలల క్రితం రసాయన మందు పిచికారీ చేశారు. మాడిపోయిన తుంగను పూర్తిగా బయటకు తీయకపోవడంతో మళ్లీ అవి చిగురించి అల్లుకుపోవడంతో సమస్య మొదటికొచ్చింది. ఈ విషయాన్ని సంబంధిత ఏఈఈ ఆనంద్‌కిరణ్ దృష్టికి తీసుకువెళ్లగా డ్రెయిన్‌లో పారుదలకు అడ్డంకులు లేకుండా చర్యలు చేపడతామన్నారు. - న్యూస్‌టుడే, మామిడికుదురు

పంటబోదె అధ్వానం

నేదునూరు ప్రధాన రహదారిలో ముదురు కాలువకు అనుసంధానంగా ఉన్న పంటబోదెలో తుప్పలు, డొంకలు పెరిగిపోయాయి. వరి చేలల్లో ముంపునీరు బయటకు దిగేందుకు ఆటంకాలు కలుగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటబోదెను పరిశీలించి ఉపాధి పనుల్లో భాగంగా తుప్పలు, డొంకలు తొలగించే విధంగా చర్యలు తీసుకుంటామని ఏపీఎం అనంతలక్ష్మి తెలిపారు. - న్యూస్‌టుడే, అయినవిల్లి

మాజీ ఎంపీపీ శ్రీనివాసరావు మృతి

పి.గన్నవరం: కాంగ్రెస్ నాయకుడు, పి.గన్నవరం మాజీ ఎంపీపీ పిల్లి శ్రీనివాసరావు(68) శుక్రవారం మృతిచెందారు. రాజులపాలెంలో ఆయన మృతదేహాన్ని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సందర్శించి నివాళి అర్పించారు. వైకాపా నాయకుడు శ్రీనివాసరావు, సర్పంచి ఏసుబాబు సంతాపం వ్యక్తం చేశారు.

ఇందిరాగాంధీ సేవలు మరువలేం

మామిడికుదురు: దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను మరువలేమని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఆమె వర్ధంతి సందర్భంగా మామిడికుదురు కూడలిలో విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు అప్పన శ్రీరామకృష్ణ, నాయకులు నీతిపూడి బాలసత్యనారాయణ, బత్తుల సురేష్ బాబు, వానరాశి దుర్గారావు, బొంతు గంగాచలం తదితరులు పాల్గొన్నారు.

అంతర్వేదిలో ఆర్డీవో పూజలు

అంతర్వేది: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామివారిని అమలాపురం ఆర్డీవో కె.మాధవి కుటుంబ సమేతంగా దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ అర్చకులు స్వాగతం పలికి వేదాశీర్వచనం అందించారు. స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను ఈవో నాగవరప్రసాద్ అందజేశారు. తహసీల్దార్ వెంకటేశ్వరరావు, రెవెన్యూ బృందం పాల్గొన్నారు.

తెదేపాలో వైకాపా కార్యకర్తల చేరిక

ఆత్రేయపురం: ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై ఆత్రేయపురంలో వివిధ సామాజిక వర్గాలకు చెందిన వైకాపా కార్యకర్తలు 300 మంది వాడపల్లి దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సమక్షంలో తెలుగు దేశం పార్టీలో చేరారు. వీరిని పార్టీలోకి ఆహ్వానించి కండువాలు కప్పారు. మండల పార్టీ అధ్యక్షుడు కూసంపూడి రామకృష్ణంరాజు, నాయకులు కరుటూరి నరసింహారావు, పీఎస్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

ముంగండలో కార్తిక వనసమారాధన

పూజలో అనంతకుమారి, జగదీశ్వరి, నామన తదితరులు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: ముంగండలో ముత్యాలమ్మ ఆలయం వద్ద శుక్రవారం కార్తిక వనసమారాధన నిర్వహించారు. ఉసిరిచెట్టు వద్ద పూజలు చేశారు. మాజీ ఎంపీపీ అంబటి భూలక్ష్మి, కోటేశ్వరరావు దంపతులు ఏర్పాటు చేసిన వనసమారాధనలో రాష్ట్ర బీసీ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ రెడ్డి అనంతకుమారి, మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి, నియోజకవర్గ తెదేపా కన్వీనర్ నామన రాంబాబు, తెదేపా రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

తెదేపా నాయకుల బాహాబాహీ

ఆత్రేయపురం: ఆత్రేయపురంలో తుపానుకు పునరావాసం పొందిన వారికి సహాయం పంపిణీ విషయంలో తెదేపా నాయకుల మధ్య ఘర్షణ తలెత్తి బాహాబాహీకి దిగారు. ముగ్గురికి సహాయం అందజేయకుండా రాజకీయంగా తప్పించడం భావ్యం కాదని విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సభ్యుడు పాలంగి రవిచంద్ర.. ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయం విన్న వాడపల్లి దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు మాట్లాడుతూ సహాయం పంపిణీ విషయంలో ఎవరిపట్ల వివక్ష చూపలేదన్నారు. దీనిపై ఇద్దరూ వాగ్వాదానికి దిగడంతో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. మిగతా కూటమి నాయకులు రంగప్రవేశం చేసి ఇద్దరినీ వారించి పరిస్థితిని చక్కదిద్దారు.

కళతప్పిన గంటి శివాలయం

• దూపదీప నైవేద్యాలూ కరవు • మూడేళ్లుగా అర్చకుడికి జీతాల్లేవు

న్యూస్‌టుడే - కొత్తపేట

కొత్తపేట మండలం గంటి గ్రామంలో పురాతన రామలింగేశ్వరస్వామి ఆలయానికి కళ తప్పింది. ఆలయంపై ఉన్న విగ్రహాలు శిథిలావస్థకు చేరాయి. ఆలయానికి రంగులు వేసి పుష్కర కాలం దాటుతోంది. స్వామివారికి సుమారు 15 ఎకరాల భూమి ఉన్నప్పటికీ దానిపై శిస్తు రాబట్టడంతో దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. వేలంపాట నిర్వహించకుండా కావాల్సిన వారికి కౌలు అప్పగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుత కార్తిక మాసంలో ఆలయానికి వచ్చే భక్తులకు సరైన సదుపాయాల్లేక ఇబ్బంది పడుతున్నారు. మూడేళ్లుగా జీతాలు అందక ఆలయ అర్చకుడు చంద్రమౌళి సత్యసాయిబాబా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2022వ సంవత్సరం నుంచి దీపారాధనకు నూనె ఖర్చులు కూడా ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి నుంచి బదిలీపై వేరే ఆలయానికి వెళ్లిన అటెండరు హరికి కూడా జీతం బకాయి ఉన్నట్లు తెలుస్తోంది. కార్తికమాసంలో లక్షపత్రి పూజ నిర్వహణకు సుమారు రూ.70 వేల వరకు ఖర్చు అవుతుందని, ఈసారి నిర్వహిస్తారా లేదా అనేది సందేహాత్మకంగా మారింది.

దీనావస్థలో గంటి శివాలయం

శిస్తు వసూలు చేసి బకాయిలు చెల్లిస్తాం..

రైతుల నుంచి శిస్తు వసూలు చేసి వెంటనే అర్చకుల జీతం జమ చేస్తాం. కార్తికమాసం పూజలకు ఏవిధమైన లోటు రాకుండా చర్యలు చేపడతాం. - సోమాల శివ, ఈవో

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రాజోలు బ్రాంచ్ (00910), రాజోలు, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

స్వాధీనతా ప్రకటన

(చర మరియు స్థిరాస్తుల కోసం)

సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13 (2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రాజోలు బ్రాంచ్ (00910), రాజోలు, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా యొక్క అధీకృత అధికారియగు దిగువ సంతకందారు 25-8-2025 తేదీ గల సంక్షిప్త డిమాండ్ నోటీసు జారీ చేసిన ఋణగ్రహీతలు : చట్టపరమైన వారసులు (లేటు) శ్రీ మొల్లేటి నాగేశ్వరరావు, (1) శ్రీమతి మొల్లేటి యేసు లక్ష్మి, భర్త: (లేటు) శ్రీ మొల్లేటి నాగేశ్వరరావు, డోర్‌నెం. 7-21, పోతుమట్ల, చింతలపల్లి, రాజోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా (2) శ్రీ మొల్లేటి వెంకట సూర్య మణికంఠ, తండ్రి : (లేటు) శ్రీ మొల్లేటి నాగేశ్వరరావు, డోర్‌నెం. 7-21, పోతుమట్ల, చింతలపల్లి, రాజోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా, (3) శ్రీమతి కట్టా సాయి శ్రావణి, భర్త : కృష్ణచైతన్య, డోర్‌నెం. 8-5-31/24, రోడ్‌నెం.4, శ్రీనిధి కాలనీ, బాలాజీ గుడి ఎదురుగా, కర్మన్‌ఘాట్, హైదరాబాద్, - 500079. సహ ఋణగ్రహీత : శ్రీమతి కట్టా రామకృష్ణ మంగతాయారు, భర్త : నాగేశ్వరరావు, తండ్రి : మహాలక్ష్మి, డోర్‌నెం. 1-39, బాలుర హైస్కూల్, రాజోలు, రాజోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా, (HTL, Suraksha, Home Topup, HTL, Suraksha, Home Topup A/c No. 31186378930, 37249526301, 37839182198, 39675085900, 39713268961, 43756433231) వారిని సదరు నోటీసులో తెలిపిన విధంగా 28-07-2025 తేది నాటికి మొత్తం రూ.28,10,340/- (ఇరవై ఎనిమిది లక్షల పది వేల మూడువందల నలభై రూపాయలు మాత్రమే) + వడ్డీ, వ్యయాలు, చార్జీలు మొ. వాటిని తనుగుణంగా చెల్లించిన మొత్తం తగ్గించి, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించాలని కోరారు.

ఋణగ్రహీత / హామీదారులు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8 మరియు 9తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు 27 అక్టోబర్ 2025న నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్నారని ముఖ్యంగా ఋణగ్రహీతకు / హామీదారునకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఎలాంటి వ్యవహారం జరపరాదని మరియు సదరు ఆస్తితో జరిపే ఏ వ్యవహారములైనా 28-07-2025 తేది నాటికి మొత్తం రూ.28,10,340/- (ఇరవై ఎనిమిది లక్షల పది వేల మూడువందల నలభై రూపాయలు మాత్రమే) + వడ్డీ, వ్యయాలు మరియు అనుషంగిక చార్జీలు మొ॥వి తదుపరిగా మీరు ఏమైనా చెల్లింపులు చేస్తే అవి తగ్గించి స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా చార్జీలకు లోబడి ఉంటాయని ముఖ్యంగా ఋణగ్రహీతను / హామీదారులను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

చర మరియు స్థిరాస్తుల వివరణ

శ్రీ మొల్లేటి నాగేశ్వరరావు, తండ్రి : వెంకటరత్నం, రిజిస్టర్డ్ గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1786/2007

తూర్పుగోదావరి జిల్లా, రాజోలు మండలం, చింతలపల్లి గ్రామం, రాజోలు ఎస్.ఆర్.వో లో ఆర్.ఎస్. నెం 129/10 జిరాయితీ డ్రైలో మొత్తం ఎ.0.11 సెంట్ల విస్తీర్ణం. అందులో ఎ.0.06 సెంట్లు (291 చ॥గ॥లు) విస్తీర్ణంలో డోర్‌నెం. 7-38 కలిగిన ఆర్.సి.సి. బిల్డింగుకు సరిహద్దులు : తూర్పు : రోడ్డు మరియు హక్కుదారుని యొక్క భూమి ఆర్.ఎస్. నెం. ఎ.0.05 సెంట్లు, దక్షిణం : భూమి మరియు మొల్లేటి త్రిమూర్తులుగారి పెంకుటిల్లు వాటా; పడమర : మొల్లేటి త్రిమూర్తులుగారి వాటా భూమి; ఉత్తరం : హక్కుదారుని భూమి.

తేది : 27-10-2025
ప్రదేశం : రాజోలు

అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పడిపూజ మహోత్సవ శుభాకాంక్షలు

36 సంవత్సరాలుగా అయ్యప్పస్వామి సేవలో ఉంటూ, మానేపల్లి గ్రామంలో 18 కలశముల పూజ (పడిపూజ) కార్యక్రమం నిర్వహిస్తున్న శ్రీ కారుకొండ వెంకట సూర్యప్రసాద్ (ప్రసాద్‌స్వామి) గారికి

శ్రీమతి పితాని చంద్రకళ నరసింహారావు, సర్పంచ్, మానేపల్లి	పెద్దింటి వెంకట సత్య నారాయణ (పెద్ద), మానేపల్లి	దేవళ్ళ శ్రీనివాస్, మానేపల్లి
శిరం (ఫైనాన్స్) & సన్స్, మానేపల్లి	వి.నాగేశ్వరరావు, 94402 04843	కుడుపూడి శ్రీనాథ్, టీచర్, మానేపల్లి
కడలి శ్రీనివాసరావు, టీచర్, మానేపల్లి	సంధ్యాల ప్రసాద్, మానేపల్లి	కాల సునీల్‌కుమార్, మానేపల్లి
దామిశెట్టి మల్లేశ్వరరావు (ముత్యాలు), మానేపల్లి	బొళ్ళ సత్యనారాయణ మూర్తి (చోటే), మానేపల్లి	గద్దే అనంతకుమార్ (బాస్), మానేపల్లి
మల్లిన వెంకటప్రసాద్ తమ్మిరాజు, మానేపల్లి	గన్నే నిత్యానారాయణ, Ex. VRO, మానేపల్లి	బోళ్ళ రమణస్వామి (బాబు), మానేపల్లి
చింతపల్లి రామ్మోహనరావు, జనసేనపార్టీ అధ్యక్షులు, మానేపల్లి	కోన రాంబాబు, మానేపల్లి	అరుమిల్లి హరినారాయణ (మాస్టారు) & బ్రదర్స్, మానేపల్లి
బోళ్ళ వీర్రాజు, మానేపల్లి	వేగుళ్ళ రాంబాబు, మానేపల్లి	పెద్దింటి సత్యనారాయణమూర్తి (సత్తిబాబు), మానేపల్లి
అంతిరి శివన్నారాయణ, హోటల్, మానేపల్లి	పితాని శ్యామలరావు, సాయిదుర్గా క్లినిక్, PMP, మానేపల్లి	కాలం హద్వితశ్రీనిరాశి, D/o పార్థసారథి, మానేపల్లి
శిరం వీరవెంకట సత్యనారాయణ, LIC ఏజెంట్, మానేపల్లి అంజనేయులు, పత్రం	ముక్కాల శేషసాయి యశ్వంత్, మానేపల్లి	వాడ్రేవు శంకరప్రసాద్, వాడ్రేవుపల్లి
కేశవస్వామి పీఠం, మానేపల్లి	గుమ్మడి సూర్యసత్య నారాయణమూర్తి, Retd. Teacher, మానేపల్లి	వాడ్రేవుపల్లి పీఠం స్వాములు
తోరం యువరాజుస్వామి, పెదపట్నం	కోన విఘ్నేష్‌స్వామి, పెదపట్నం	గుగ్గిళ్ళ ఫణిబాబు, A.C. మెకానిక్
బుసర్ల ముత్యాలరావు, బుసర్ల శ్రీనివాస్, M.గురుమూర్తి, ఈనాడు ఏజెంట్	శ్రీకాకోళపు బాపిరాజు, ఫ్యాన్సీ స్టోర్, మానేపల్లి	కోడేటి చిన్నా, కిరాణా వ్యాపారం, మానేపల్లి
కల్వకొలను వెంకట్రాజు (రాజు), ఫొటోస్టూడియో, మానేపల్లి	గూడూరి నాగేశ్వరరావు, మానేపల్లి	మురమళ్ళ అంజిబాబు, మాస్టారు, మానేపల్లి
పువ్వల రాజా, సైకిల్‌షాపు, మానేపల్లి	బోళ్ళ సుబ్బారావు (ఛోటే), మానేపల్లి	గెల్లి వెంకటరత్నం & సన్స్, కిరాణా & ఎలక్ట్రికల్స్, మానేపల్లి
గెల్లి సత్తిబాబు, కిరాణా వ్యాపారం, మానేపల్లి	శ్రీకాకోళపు వెంకటేశ్వరరావు, మానేపల్లి	శిరం గోపాలకృష్ణ మూర్తి & సన్స్, మానేపల్లి
శ్రీలక్ష్మి అన్నపూర్ణ మెడికల్ షాపు, ప్రొ: కొండ, మానేపల్లి	శ్రీ సాయిలక్ష్మి మెడికల్ షాపు, ప్రొ: నానాజీ, మానేపల్లి	చిట్టూరి బుజ్జి గురు భవానీ, భవానీనగర్, మానేపల్లి

ఆదిత్య ఆర్గానిక్ స్టోర్, ప్రొ: కోన శ్రీనివాసరావు, P.గన్నవరం, సెల్: 94917 77356

కోన తులసీరావు, మొల్లేటివారి మెరక, నగరం

యూనియన్ బ్యాంక్ మేనేజర్ & స్టాఫ్, మానేపల్లి

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

నాన్‌స్టాప్ సర్వీసు ప్రారంభం

అమలాపురం గ్రామీణం: అమలాపురం ఆర్టీసీ డిపో నుంచి రాజమహేంద్రవరానికి నాన్ స్టాప్ సర్వీసును ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు శుక్రవారం ప్రారంభించారు. ప్రయాణికుల అవసరాల మేరకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వెల్లడించారు. ఉదయం 6 గంటల నుంచి మొదలవుతుందని, ప్రతి రెండు గంటలకు ఒక సర్వీసు ఉంటుందన్నారు. రాజమహేంద్రవరం నుంచి 8 గంటలకు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, పెచ్చెట్టి విజయలక్ష్మి, జిల్లా ప్రజా రవాణా అధికారి ఎస్.టి.పి.రాఘవకుమార్, ఇన్‌ఛార్జి డిపో మేనేజర్ వై.వి.వి.ఎస్.కుమార్, గ్యారేజీ ఇన్‌ఛార్జి దేవి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాధికారులపై ఫిర్యాదు

యానాం: రైతుల సంక్షేమం కోసం కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నా వ్యవసాయ శాఖ, మార్కెట్ కమిటీ అధికారులు స్పందించడం లేదని వ్యవసాయ ఉత్పత్తుల సహకార సంఘం(ఎఫ్‌పీవో) అధ్యక్షుడు మాజేటి సత్యభాస్కర్ పరిపాలనాధికారి అంకిత్‌కుమార్‌కి శుక్రవారం ఫిర్యాదు చేశారు. మార్కెట్ కమిటీ ప్రాంగణంలో ఉన్న తమ గోదాము తలుపులు ఊడిపోయి రక్షణ కరవైందని ఫిర్యాదు చేసినా స్పందించడం లేదన్నారు. ట్రాక్టర్లు, పవర్‌టిల్లర్ల కోసం 50 శాతం వాటా నగదు మార్చిలో చెల్లించామని, ఇంతవరకు ట్రాక్టర్లు విడుదల చేయలేదన్నారు. యానాం బ్లాక్‌ఫార్మర్స్ అసోసియేషన్ తక్కువ ధరకు ఎరువులు, పురుగు మందులు అమ్మడానికి లైసెన్సు కోసం దరఖాస్తు చేసి నెలలు కావస్తున్నా అనుమతి ఇవ్వలేదన్నారు. శామ్యూల్, భాస్కర్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహిస్తున్న ఎస్పీ రాహుల్ మీనా, అధికారులు

కేసుల దర్యాప్తులో వేగం ఉండాలి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: దర్యాప్తులో నాణ్యత, వేగం ప్రాధాన్యతగా భావించి ప్రతి కేసును దశలవారీగా పర్యవేక్షించాలని ఎస్పీ రాహుల్ మీనా ఆదేశించారు. శుక్రవారం తన కార్యాలయంలో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. దర్యాప్తులో భౌతిక ఆధారాల సాధన కీలకమైన దశ అని, వృత్తిపరమైన నిబద్ధతతో వ్యవహరించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో, సైబర్ నేరాలపై, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. పలు అంశాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీసు అమరవీరుల దినోత్సవం పురస్కరించుకుని గడియారస్తంభం కూడలిలో కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏవీఆర్‌పీబీ ప్రసాద్, ఎస్బీ సీఐ పుల్లారావు, సీఐలు పాల్గొన్నారు.

22,514 మంది దూరం!

ఈకేవైసీ పట్టని ఉపాధిహామీ వేతనదారులు

న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

వేతనదారులు వలస వెళ్లకుండా స్థానికంగానే పనులు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని అమలు చేస్తోంది. ఇందులో లోటుపాట్లను ఆసరాగా తీసుకుని కొందరు సిబ్బంది దొంగ మస్తర్లు వేసి ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారు. దీన్ని నివారించడంతో పాటు పథకాన్ని మరింత పారదర్శకంగా నిర్వహించడానికి ఈకేవైసీని అమల్లోకి తీసుకొచ్చింది. అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాల్లో 20 వేల మందికి పైగానే దీనికి దూరంగా ఉండటం గమనార్హం.

అమలాపురంలో పనులు చేస్తూ..

స్పందన అంతంత మాత్రమే..

రెండు నియోజకవర్గాల్లో ఈకేవైసీ మొదలు పెట్టిన నాటి నుంచి స్పందన అంతంతమాత్రంగానే ఉంది. పథకం సిబ్బంది జాబ్ కార్డుదారులకు విన్నవిస్తున్నా పట్టించుకోని పరిస్థితి. కొంతమంది సిబ్బంది ఓ అడుగు ముందుకేసి ఇంటికెళ్లి మరీ ఈకేవైసీ చేయిస్తున్నారు. వంద శాతం లక్ష్యానికి చేరుకోవాలని ఉన్నతాధికారులు ఒత్తిడి చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో వేతనదారులు సహకరించకపోవడంతో అనుకున్న లక్ష్యానికి చేరుకోలేకపోతున్నారు. మొత్తం 95,428 మందికి గాను ఇప్పటివరకు 72,914 మంది పూర్తి చేసుకున్నారు.

వివరాలు ఇలా..

మండలం	వేతన దారులు	ఈకేవైసీ పూర్తి
అమలాపురం	14,557	11,264
ఉప్పలగుప్తం	17,762	13,995
అల్లవరం	13,768	11,119
ముమ్మిడివరం	13,595	10,695
ఐ.పోలవరం	17,546	14,242
కాట్రేనికోన	18,200	11,599

తప్పనిసరిగా చేయించుకోవాలి

సకాలంలో డబ్బులు పడాలంటే ఈకేవైసీ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి. అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాల పరిధిలో ఇంకా 22,514 మంది దూరంగా ఉన్నారు. వీరందరికీ అవగాహన కల్పించి నమోదు చేయించాలని ఇప్పటికే సిబ్బందికి సూచనలు చేశాం.

- డి.రాంబాబు, ఏపీడీ, అమలాపురం

15న కాపు వనసమారాధన

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురం గండువీధిలోని కాపు కల్యాణ మండపంలో నవంబర్ 15న కాపు వనసమారాధన నిర్వహిస్తున్నామని, అధిక సంఖ్యలో తరలి రావాలని నాయకులు పిలుపునిచ్చారు. అమలాపురంలోని మెట్ల రమణబాబు స్వగృహంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు ఇచ్చిన విరాళాలు, పలు అంశాలపై చర్చించారు. కల్వకొలను తాతాజీ, అల్లాడ స్వామినాయుడు, నల్లా విష్ణు, బొర్రా ఈశ్వరరావు, వలవల శివరావు, బోణం సత్యవరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కార్తిక పూజలు

అమలాపురం కామాక్షీ పీఠంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

అమలాపురం పట్టణం: కార్తిక శుక్రవారం సందర్భంగా అమలాపురంలోని పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని కె.అగ్రహారం కామాక్షీ పీఠంలో రాహుకాల దీపారాధనలు చేశారు. శివాలయాల్లో రుద్రాభిషేకాలు, అఖండ దీపాలు వెలిగించారు.

ప్రతిభ చూపేలా.. బహుమతులు గెలిచేలా..

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: అమలాపురం మండలం కామనగరువులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలను శుక్రవారం నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు జరిగాయి. 8, 9, 10 తరగతులు చదివే విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కొంకి రూప్మీప్రసన్న(9వ తరగతి), పుల్లి లోహిత్(8వ తరగతి), కొమ్ముంచిలి తనుశ్రీ రెడ్డి(7వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ప్రధానోపాధ్యాయుడు వి.చక్రధరరావు, ఉపాధ్యాయులు జి.శ్రీనివాసరావు, గణేష్, రత్నకుమార్, నరేంద్ర, మాకే బాలార్జున సత్యనారాయణ చేతులమీదుగా విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు.

విజేతలతో ప్రధానోపాధ్యాయుడు చక్రధరరావు, ఉపాధ్యాయులు

విజేతలతో ఛైర్మన్ ఆకుల బాపన్ననాయుడు, ప్రిన్సిపల్ మాధవి

అమలాపురం పట్టణం: పోటీ పరీక్షల ద్వారా విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకత పెంపొందుతుందని విద్యానిధి పాఠశాల ఛైర్మన్ ఆకుల బాపన్ననాయుడు అన్నారు. అమలాపురం విట్స్ పాఠశాలలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి మూడు స్థానాల్లో వరుసగా కె.పుండరీశ్వర్రి, కె.హసినీష, ఎం.మణికంఠ నిలిచారు. విజేతలకు 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను, ప్రశంసాపత్రాలను ఛైర్మన్ ఆకుల బాపన్ననాయుడు, ప్రిన్సిపల్ మాధవి అందజేశారు.

పోటీలో పాల్గొన్న విద్యార్థులు

చిత్రాలు గీస్తున్న అమలాపురం విట్స్ పాఠశాల విద్యార్థులు

తుపాను బాధితులకు అండగా ప్రభుత్వం

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో నష్టపోయిన వారికి కూటమి ప్రభుత్వం చేయూత అందిస్తుందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. శుక్రవారం ఉప్పలగుప్తం మండలం ఎస్.యానాంలో బాధిత కుటుంబాలకు నిత్యావసరాలు అందజేశారు. కార్యక్రమంలో లంకే భీమరాజు, దంగేటి చిట్టిబాబు, దేశంశెట్టి లక్ష్మీనారాయణ, అయితాబత్తుల రాజశేఖర్, ఉలిశెట్టి దొరబాబు, పినిశెట్టి నరసింహరావు పాల్గొన్నారు.

ఎస్.యానాంలో నిత్యావసరాలు అందిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

చింతపల్లిలంకలో ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు

కాట్రేనికోన: కాట్రేనికోన మండలం పల్లం గ్రామంలో తుపాను బాధితులకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ గోవిందరాజులు, జేసీ నిశాంతి నిత్యావసరాలను శుక్రవారం అందించారు. డీఎస్‌వో ఉదయ్‌భాస్కర్, ఓగూరి భాగ్యశ్రీ, నాగిడి నాగేశ్వరరావు, ఆకాశం శ్రీను పాల్గొన్నారు.

ముమ్మిడివరం: మొంథా తుపాను కారణంగా పునరావాస కేంద్రాల్లో తలదాచుకుని ఇళ్లకు వెళ్లిన మత్స్యకారులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బియ్యం, నిత్యావసర వస్తువుల పంపిణీకి ఆదేశాలు ఇచ్చారని ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. ముమ్మిడివరం మండలం లంక పల్లిలంకలో 455 మత్స్యకార కుటుంబాలకు సరకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుత్తుల సాయి, గొలకోటి దొరబాబు, అర్ధాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బోధనేతర పనులు వద్దు

ముమ్మిడివరం: ప్రభుత్వ పాఠశాలల్లో బోధనేతర పనులు చేపట్టబోమని ఫ్యాప్టో పిలుపు మేరకు ముమ్మిడివరం మండల విద్యాశాఖ అధికారి ఉదయభాస్కర్‌కు ఉపాధ్యాయ సంఘాలు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన పనులు మాత్రమే చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ 1938 జిల్లా అధ్యక్షుడు ఎస్.ఎన్.మునేశ్వరరావు, యూటీఎఫ్ నాయకులు శిలారపు శ్రీనివాసరావు, జె.భైరవ స్వామి, కె.ఉమామహేశ్వరావు, ఎస్టీయూ నాయకులు వీవీ సత్యనారాయణ, జె.శ్రీధర్ పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

ఐటీ కొలువులే ధ్యేయంగా మేళాలు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జాబ్ మేళాల ద్వారా ఐటీ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయమని కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. వికాస సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 4న మినీ ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఘనంగా పటేల్ జయంతి

యానాం: పటేల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పరిపాలనాధికారి అంకిత్‌కుమార్, ఎస్పీ వరదరాజన్ పిలుపునిచ్చారు. పటేల్ జయంతిని స్థానిక జీఎంసీ బాలయోగి స్టేడియంలో శుక్రవారం నిర్వహించారు. ఐక్యతా ర్యాలీని పరిపాలనాధికారి ప్రారంభించారు. అనంతరం ఎస్పీ నేతృత్వంలో పోలీసులు, ఎన్‌సీసీ దళాలతో ప్రతిజ్ఞ చేయించారు. పోలీసు నివాస సముదాయం వద్ద ఎస్పీ వరదరాజన్, సీఐ అడలరసన్, ఎస్సైలు పునీత్‌రాజ్, కట్టా సుబ్బరాజు, నూకరాజు, దుర్గాభవాని మొక్కలు నాటారు.

ఆయుధాలపై అవగాహన

కాట్రేనికోన: పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా కాట్రేనికోన జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు స్థానిక పోలీసుస్టేషను ఆవరణలో ఓపెన్ పోలీసు హౌస్‌ను ఎస్సై అవినాష్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. వారికి పోలీసు విధులు, ఆయుధ వినియోగం వివరించారు. ఏఎస్సై సత్యనారాయణ పాల్గొన్నారు.

వర్షాలకు పాడైన రోడ్లు

కాట్రేనికోన నుంచి నడవపల్లి వెళ్లే రోడ్డు ఎక్కడికక్కడ పాడైంది. దేవీ సెంటరు, కొత్తపాలెం, లచ్చిరాజుచెరువు తదితర చోట్ల గుంతలు పడటంతో ఎక్కడికక్కడ నీరు నిలిచింది. రాకపోకలు సాగించే వివిధ గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు రోడ్డు నిర్మాణానికి చొరవ చూపాలని వారు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కాట్రేనికోన

శిథిల భవనంలో విధులు

చల్లపల్లి-3 సచివాలయాన్ని చింతలచెరువులోని పురాతన తుపాను భవనంలో నిర్వహిస్తున్నారు. నిత్యం వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే గ్రామస్థుల్లో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ఆందోళన నెలకొంది. పై అంతస్తులో గోడలు, స్లాబు బీటలువారాయి. పలుచోట్ల మొక్కలు మొలుస్తున్నాయి. అధికారులు చొరవ చూపి నూతన భవన నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

పేరుకుపోయిన చెత్త

కాట్రేనికోనలోని తామరచెరువు నుంచి శ్మశానవాటికకు వెళ్లే రోడ్డుపక్కన చెత్త పేరుకుపోయింది. ఇక్కడ కొంతమంది చెత్త వేయడంతో పెద్దఎత్తున పేరుకుపోయింది. దుర్వాసన వస్తోంది. పంచాయతీ అధికారులు స్పందించి తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, కాట్రేనికోన

ఇందిరాగాంధీకి నివాళి

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాంధీ వర్ధంతిని ముమ్మిడివరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం నిర్వహించారు. స్థానిక పోలమ్మ చెరువుగట్టు వద్ద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులు కామన ప్రభాకరరావు, పి.ఉదయభాస్కరవర్మ, వడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిందితులను తక్షణం అరెస్టు చేయాలి

✦ హతుడు శ్రీనివాస్ భార్య డిమాండ్

అమలాపురం పట్టణం: అమలాపురంలోని కొంకాపల్లికి చెందిన కంచిపల్లి శ్రీనివాస్‌ను దారుణంగా హత్య చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఆయన భార్య లక్ష్మి వేడుకున్నారు. రాజకీయ నాయకుల అండదండలతో గంగుమళ్ల కాసుబాబు, అడబాల శంకర్‌లు ఈ దారుణానికి ఒడిగట్టారని ఆమె రోదిస్తున్న తీరు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లు తమకు న్యాయం చేయాలని కోరారు. పోస్టుమార్టం నివేదిక ఇంకా రాలేదని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పట్టణ సీఐ వీరబాబు తెలిపారు.

ఎమ్మెల్యేను దూషించిన వ్యక్తిపై కేసు నమోదు

యానాం: యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్‌ను అసభ్య పదజాలంతో దూషించి వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు యానాం పోలీసులు శుక్రవారం తెలిపారు. ఎమ్మెల్యే పీఏ శివనాయుడు ఫిర్యాదు మేరకు కాట్రేనికోన మండలం బలుసుతిప్ప గ్రామానికి చెందిన సంగాడి విజయకుమార్‌పై ఎస్సై కట్టా సుబ్బరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

జూద శిబిరంపై దాడి

అమలాపురం పట్టణం: ఎవరైనా జూదం ఆడినా, శిబిరాలు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ ప్రసాద్ హెచ్చరించారు. భూపయ్యఅగ్రహారం వడ్డిమానివారివీధి అపార్టుమెంటులో శుక్రవారం జూదం ఆడుతున్న 17 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరి నుంచి రూ.30,140 నగదు, 16 చరవాణులు, 5 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు.

నత్తగుల్ల అక్రమ రవాణాపై జరిమానా

తాళ్లరేవు: పోలేకుర్రు పంచాయతీ పరిధి బాపనపల్లి వద్ద నత్తగుల్లను తరలిస్తున్న లారీ, ట్రాక్టర్‌ను అక్టోబరు 25న అదుపులోకి తీసుకున్న విషయం విదితమే. డీఎఫ్‌వో ఎన్.రామచంద్రరావు ఆదేశాల మేరకు వీటిని స్వాధీనం చేసుకున్నారు. మొత్తం రూ.1.57 లక్షల అపరాధ రుసుము విధించి ప్రభుత్వ ఖజానాకు జమచేయాలని ఆయన ఆదేశించారు. దీంతో సామర్లకోటకు చెందిన లారీడ్రైవర్ దేగల వెంకటేశ్వరరావు, కాజులూరు మండలం పల్లిపాలేనికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ మడికి శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసి శుక్రవారం వాహనాలను విడుదల చేసినట్లు ఫారెస్ట్‌రేంజ్ ఆఫీసర్ ఎస్.ఎస్.ఆర్.వరప్రసాద్ తెలిపారు.

అంతర్వేదిలో ఆర్డీవో పూజలు

అంతర్వేది: అంతర్వేది లక్ష్మీనరసింహ స్వామివారిని అమలాపురం ఆర్డీవో కె.మాధవి కుటుంబ సమేతంగా దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ అర్చకులు స్వాగతం పలికి వేదాశీర్వచనం అందించారు. స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను ఈవో నాగవరప్రసాద్ అందజేశారు. తహసీల్దార్ వెంకటేశ్వరరావు, రెవెన్యూ బృందం పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

రావులపాలెం పట్టణం: రావులపాలేనికి చెందిన మానుపాటి సత్య చదువు కోసం టీం నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు రూ.12,500 సమకూర్చారు. ఈ నగదును కొత్తపేట నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థికి అందించారు. సంస్థ అధ్యక్షుడు అంబటి కిషోర్, సభ్యులను అభినందించారు.

యానాంలో పెరిగిన వినిమయ ఛార్జీలు

యానాం: పుదుచ్చేరి ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అథారిటీ అక్టోబరు నుంచి విద్యుత్తు వినిమయ ఛార్జీలను పెంచాలని చేసిన సిఫార్సును ప్రభుత్వం ఆమోదించి అమల్లోకి తెచ్చింది. గృహ వినియోగదారులకు ప్రతి యూనిట్‌కు 20 పైసలు పెరిగింది. 0-100 యూనిట్ల వరకు రూ.2.90, 201-300 వరకు రూ.4.20, 301-400 వరకు రూ.7.70, 400 దాటితే రూ.7.90 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. వాణిజ్య వినియోగదారులు 100 యూనిట్ల వరకు రూ.6.25, 101-200 వరకు రూ.7.30, ఆపైన రూ.8.05 చెల్లించాలి. హోటళ్లు, ఫాంహౌసులకు యూనిట్‌పై అదనంగా 5 పైసలు, హోర్డింగులకు రూ.9.55, ప్రభుత్వ కార్యాలయాలకు రూ.7.50, ప్రార్థనాలయాలకు రూ.2.90 చొప్పున చెల్లించాలి. అదనపు భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని పుదుచ్చేరి విద్యుత్‌శాఖ మంత్రి నమశ్శివాయం ప్రకటించారు.

వంగిన స్తంభం.. పొంచి ఉన్న ప్రమాదం

రాజోలు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా ఉంది. ఇటీవల వీచిన గాలులకు స్తంభం మధ్యలో వంగిపోయి కూలేందుకు సిద్ధంగా ఉంది. ఈ రహదారి నిత్యం పాఠశాల విద్యార్థులు, చోదకులతో రద్దీగా ఉంటుంది. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఏఈ మనోజ్ఞను వివరణ కోరగా పరిశీలించి కొత్త స్తంభం ఏర్పాటు చేస్తామన్నారు.

- న్యూస్‌టుడే, రాజోలు

విద్యుత్తు అధికారుల తీరుపై ఆగ్రహం

కాట్రేనికోన: మొంథా తుపాను తీరం దాటి నాలుగు రోజులు కావస్తున్నా కాట్రేనికోన మండలంలో చాలా గ్రామాలకు విద్యుత్తు సరఫరా పునరుద్ధరించకపోవడంపై ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొప్పిగుంట, సత్తెమ్మచెట్టు, మొల్లేటిమొగ సహా వివిధ ప్రాంతాలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే దృష్టికి సమస్యలను తీసుకువచ్చారు. స్పందించిన ఆయన శుక్రవారం కాట్రేనికోన ఉపకేంద్రానికి వచ్చారు. అవసరమైన సామగ్రి సమకూర్చినా సరఫరా పునరుద్ధరించడంతో ఎందుకు విఫలమయ్యారని అధికారులను నిలదీశారు. తక్షణ చర్యలు తీసుకోవాలని ఏడీఈ డి.శ్రీనివాస్, ఏఈ శ్రీనివాస్‌ను ఆదేశించారు.

పట్టణాభివృద్ధికి అందరం కృషి చేద్దాం

కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే ఆనందరావు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణ అభివృద్ధికి అధికారులు, కౌన్సిలర్లు సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు కోరారు. పురపాలక ఛైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్మశానవాటికలు, వీధి దీపాలు, రోడ్లు, వంతెనలు, డంపింగ్‌యార్డు సమస్యలను పరిష్కరించేలా చూడాలన్నారు. బండారులంక చెత్త గురించి వైకాపా నాయకులు ధర్నా చేయిస్తున్నారని, ఇక్కడి డంపింగ్‌యార్డులో వేస్తుంటే ఆ పార్టీ కౌన్సిలర్ అడ్డు పడుతున్నారని మండిపడ్డారు. దీనిపై ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ స్పందిస్తూ పార్టీల గురించి మాట్లాడొద్దని, సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అనడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. తెదేపా, జనసేన కౌన్సిలర్లు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఆ సమస్య ఉందని, అప్పుడు ఎందుకు పరిష్కరించలేదని ఎమ్మెల్సీపై మండిపడ్డారు. ప్రజలకు ఉపయోగపడే పనులు చేపట్టాలని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు సూచించారు. కమిషనర్ వి.నిర్మల్‌కుమార్ మాట్లాడుతూ వికాస సంస్థ ద్వారా పనిచేస్తున్న 76 మందికి జీతం ఇవ్వలేమని తెలిపారు. ఈ సందర్భంగా అజెండాలోని 64 అంశాలను, సాధారణ నిధులతో సుమారు రూ.2.50 కోట్ల అభివృద్ధి పనులకు సమావేశం ఆమోదించింది. కౌన్సిలర్లు యేడిద శ్రీను, పిండి అమరావతి, అబ్బిరెడ్డి చంటి, చిక్కాల రాంబాబు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

శుద్ధమైన తాగునీరు అందించలేరా?

ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయడం లేదని తెదేపా కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు ఆరోపించారు. ఎన్ని నిధులు వెచ్చించినా మంచినీటి సదుపాయం కల్పించట్లేదని, మురుగు కాలువల్లో పూడికలు తొలగట్లేదని సభ్యులు వాపోయారు. ఫాగింగ్ మిషను సుమారు రూ.4 లక్షలతో కొన్నారని, ట్రాక్టర్‌తో ఒకసారి మాత్రమే తిప్పారన్నారు. టిడ్కో లబ్ధిదారులకు రూ.27 లక్షలు ఇచ్చినప్పుడు తమను ఎందుకు పిలవలేదని తెదేపా కౌన్సిలర్లు ప్రశ్నించారు. కొంకాపల్లి ఎత్తురోడ్డు వద్ద ఉన్న వెంకటక్క స్తూపురం కాలనీలో 18 సెంట్ల మున్సిపాలిటీ స్థలం ఎందుకు తీసుకోవడం లేదని తిక్కా సత్యలక్ష్మి, పాత ఇనుప సామానుకు మీరు పెట్టిన డబ్బులకే గుత్తేదారుడు ఎలా పాడుకున్నాడని గొవ్వాల రాజేష్ ప్రశ్నించారు.



సమావేశంలో ఛైర్‌పర్సన్ సత్యనాగేంద్రమణి, కమిషనర్ నిర్మల్‌కుమార్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందరావు, ఎమ్మెల్సీలు బొమ్మి ఇజ్రాయిల్, కుడుపూడి సూర్యనారాయణరావు, కౌన్సిలర్లు

దోమల వ్యాప్తిపై అవగాహన

అల్లవరం, న్యూస్‌టుడే: దోమల వ్యాప్తిపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని మలేరియా నియంత్రణ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం గోడిలంక పీహెచ్‌సీ పరిధి గ్రామాల్లో ఆయన పర్యటించారు. నివాసాల వద్ద నిల్వ ఉన్న నీటిలో దోమల లార్వా ఏవిధంగా వృద్ధి చెందుతుందో ప్రజలకు వివరించారు.

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు

అల్లవరం, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు ముంపుబారిన పడిన ప్రాంతాల్లో శుక్రవారం ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. ఎటువంటి అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలన్న ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ప్రతి పంచాయతీ పరిధిలో పూర్తిస్థాయిలో పనులు చేపట్టారు. బోడసకుర్రు, అల్లవరం, ఓడలరేవు తదితర గ్రామాల్లో సిబ్బంది బ్లీచింగ్ చల్లించారు.

డెంగీపై అప్రమత్తంగా ఉండండి

తాళ్లరేవు, న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ డెంగీ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అసిస్టెంట్ మలేరియా అధికారి ప్రకాష్ అన్నారు. తాళ్లరేవు మండలం గాడిమొగ పంచాయతీ లక్ష్మీపతిపురంలో డెంగీ కేసు నమోదైన నేపథ్యంలో గ్రామంలో శుక్రవారం ఆయన పర్యటించారు. దోమల నిర్మూలన మందు పిచికారీ చేయించారు. గాడిమొగ పీహెచ్‌సీ వైద్యురాలు జయభార్గవి, హెల్త్ సూపర్‌వైజర్ రంజన్, ఎంపీహెచ్ఈవో బొడ్డు కుమార్ పాల్గొన్నారు.

సాయం అందించాలని వినతి

యానాం, న్యూస్‌టుడే: భారీ వర్షాలు, మొంథా తుపానుతో ఇక్కట్లు పడిన యానాం ప్రజలు, రైతులకు తగిన సాయం అందించాలని పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కె.కైలాష్‌నాథన్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేసినట్లు ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు తెలిపారు. యానాం ప్రాంతానికి సంబంధించిన పలు అంశాల గురించి మాట్లాడానన్నారు. కలెక్టర్ కుళోత్తుంగన్, స్వపరిపాలనశాఖాధికారి శక్తివేల్‌ను కలిసి వివిధ అంశాల గురించి చర్చించినట్లు తెలిపారు.

(c) eenadu

ఎన్టీఆర్ వైద్యసేవలు పునఃప్రారంభం

రాజమహేంద్రవరం వైద్యం, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ వైద్యసేవ పథకానికి సంబంధించి జిల్లాలోని అన్ని నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో సేవలు పునఃప్రారంభమయ్యామని సమన్వయకర్త డాక్టర్ పి.ప్రియాంక శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వంతో ఆసుపత్రుల ప్రతినిధుల చర్చలు సఫలమవడంతో శనివారం నుంచి ఎన్టీఆర్ వైద్యసేవ చికిత్సలు యథాతథంగా కొనసాగుతున్నాయన్నారు. మరిన్ని వివరాలకు ఆయా ఆసుపత్రుల్లో వైద్యమిత్ర సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

నేటి నుంచి రాష్ట్రస్థాయి నాటిక పోటీలు

గాంధీనగర్: ఎస్వీ రంగారావు కళాస్రవంతి, కాకినాడ ఆధ్వర్యంలో నవంబర్ 1, 2 తేదీల్లో దంటు కళాక్షేత్రంలో ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు నిర్వహించనున్నట్లు కళాస్రవంతి ప్రధాన కార్యదర్శి పి.వెంకన్నబాబు తెలిపారు. శనివారం సాయంత్రం 5.30 గంటలకు గుంటూరు వారి నాన్న, అనంతరం అనకాపల్లి వారి వేదాంతం, తీతిక్షలు నాటికలు ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. కళాభిమానులు, కళాకారులు జయప్రదం చేయాలని కోరారు.

మోహిని భస్మాసుర.. ఆకట్టుకున్న ప్రదర్శన

ప్రత్తిపాడు మండలంలోని ధర్మవరంలో శ్రీగౌరీశంకరుల ఉత్సవాల్లో భాగంగా మోహినీ భస్మాసుర నాటక పట్టాన్ని శనివారం ప్రదర్శించారు. గ్రామంలోని పలు కూడళ్లలో ఈ ప్రదర్శన అలరించింది. విష్ణువు, శివుడు, భస్మాసురుడు, మోహిని, నారదుడు పాత్రలలో పలువురు గ్రామస్థుల ప్రశంసలు అందుకున్నారు. – న్యూస్‌టుడే, ప్రత్తిపాడు

తెగ నరికినా.. తలెత్తుకు చిగురించనా..



2023 మేలో అప్పటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విశ్వేశ్వరాయపురంలో అప్పటి ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు కుమారుడి వివాహానికి హాజరైనపుడు హెలిప్యాడ్ సమీపంలోనేకాక ప్రధాన రహదారి పక్కన కనకదుర్గమ్మ ఆలయం సమీపంలోని పెద్ద చెట్టును మొదలకంటా నరికేశారు. రెండేళ్లకు ఇప్పుడు చిగురించడంతో స్థానిక ట్యాక్సీ స్టాండు సభ్యులతోపాటు ఆలయానికి వచ్చే భక్తులూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, మలికిపురం

ఏనుగంత ఎత్తు.. తీగలతో జట్టు



మండపేటలోని ఆలమూరురోడ్డులో గొడ్డుకావుల వంతెన నుంచి పేపరుమిల్లుకు వెళ్లే దారిలో హెచ్‌టీ విద్యుత్తు తీగలను పిచ్చిమొక్కలు, పాదులు పెనవేసుకున్నాయి. చిన్నదిగా ఉన్నప్పుడే తుంచకపోవడంతో ఏనుగంత ఎత్తుకు వ్యాపించాయి. విద్యుత్తు సరఫరా తీగతో పాటు ఎర్త్, న్యూట్రల్ తీగలను పూర్తిగా కమ్మేయడంతో పెను ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. స్తంభాలు, తీగలను అల్లుకున్న పాదులను వెంటనే తొలగిస్తామని విద్యుత్తు డీఈఈ సీహెచ్.శ్రీధర్ చెప్పారు. – న్యూస్‌టుడే, మండపేట

పుర కార్మికులకు ఆర్థిక భరోసా..

- ప్రభుత్వ నిర్ణయంతో సాంత్వన
- యాక్సిస్ బ్యాంకు ద్వారా జీతాలు, ప్రయోజనాలు

న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

పుర, నగర పాలక సంస్థల్లో పొరుగు సేవల విధానంలో పని చేస్తున్న కార్మికులకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పించనుంది. ఆంధ్రప్రదేశ్ పొరుగు సేవల సంస్థ (ఆప్కాస్) పరిధిలో ఉన్న వారికి ప్రయోజనం చేకూర్చే కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. చాలీచాలని వేతనాలతో జీవిస్తున్న వారికి మరింత మేలు జరిగేలా యాక్సిస్ బ్యాంకు ముందుకొచ్చింది. ఈ ఒప్పందాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు పురపాలక శాఖ ఒప్పందం (ఎంఓయు) చేసుకోవడంతో జీతభత్యాలు తీసుకునే విధానంలో వివిధ బ్యాంకుల్లో ఉన్న ఖాతాలను యాక్సిస్ బ్యాంకు పరిధిలోకి తీసుకొచ్చే ప్రణాళిక దాదాపు పూర్తి కావచ్చింది. తాజా నిర్ణయంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 2,954 మంది కార్మికులు ఈ పరిధిలోకి రానున్నారు.

ఇప్పటికే 2,747 మంది ఖాతాల మార్పు..

ఇప్పటికే కాకినాడ నగర పాలక సంస్థలో 846 మంది కార్మికులకుగాను 845 మంది, రాజమహేంద్రవరం నగర పాలకలో 970 మందికి 896 మందికి యాక్సిస్ ఖాతాలు తెరిచారు. మూడు జిల్లాల పరిధిలోని నగర పాలక, పురపాలక, నగర పంచాయతీల్లో ఇంకా 208 మందికి ఖాతాలు మార్చాల్సి ఉంది. కొందరికి సాంకేతిక లోపాలు, వేలిముద్రల సరి చూసే క్రమంలో ఈ ప్రక్రియ జాప్యమైంది.

పిల్లల చదువులకు తోడ్పడేలా..

● పొరుగు సేవల కార్మికులు, ఉద్యోగులు సహజ మరణానికి గురైతే పురపాలిక రూ.2 లక్షలు ఇస్తోంది. ఇప్పుడు మరో రూ.2 లక్షలు అందనుంది. ● ఉద్యోగులు చనిపోయినపుడు వారి సంతానం చదువుతుంటే ఒక్కొక్కరికి రూ.4 లక్షలు చొప్పున ఇస్తారు. ఇద్దరు ఉంటే రూ.8 లక్షలు సమకూరుస్తారు. ● ప్రమాదవశాత్తూ మరణించినట్లయితే వారికి రూ.20 లక్షల పరిహారం అందనుంది. ● విమాన ప్రమాదంలో మరణిస్తే రూ.కోటి పరిహారం వస్తుంది. రూ.4 లక్షల వరకు రుణ సదుపాయం పొందవచ్చు.

ఉమ్మడి జిల్లాలో ఇలా..

జిల్లా	కార్మికులు	యాక్సిస్ బ్యాంకు ఖాతాలు
తూర్పు గోదావరి	1203	1080
అంబేడ్కర్ కోనసీమ	408	384
కాకినాడ	1343	1283

అవగాహన కల్పించాం..

కొత్త ఖాతాల ద్వారా చేకూరే లబ్ధి, ఇతర అంశాలపై పుర, నగర పాలక కార్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వీరందరికీ జీతాలు యాక్సిస్ బ్యాంకు ద్వారా జమ కానున్నాయి. ప్రతి నెలా మూడో తేదీ లోగా జీతాలు చెల్లింపులు చేసి ఒనగూరే ప్రయోజనాలను వర్తింపజేస్తారు.

- సీహెచ్ నాగనరసింహారావు, ప్రాంతీయ పురపాలక సంచాలకులు, రాజమహేంద్రవరం

ఒరిగిన చేలలో సస్యరక్షణే కీలకం

ఈనాడు మీ తోడు

‘ఈనాడు’ ఫోన్ ఇన్‌లో శాస్త్రవేత్తల సూచనలు

ఫోన్ ఇన్ కార్యక్రమంలో ఏడీఆర్, శాస్త్రవేత్తలు

మార్టేరు, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో నేలకొరిగిన వరి చేలలో వీలైనంత త్వరగా సస్యరక్షణ చర్యలు చేపడితే నష్టాన్ని నివారించుకోవచ్చని మార్టేరులోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. భారీ వర్షాలకు వివిధ దశల్లో ఉన్న వరి చేలు దెబ్బతిన్న నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై ‘ఈనాడు’ ఆధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలతో శుక్రవారం నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమానికి రైతుల నుంచి విశేష స్పందన వచ్చింది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో రైతులు పలు సమస్యలను శాస్త్రవేత్తల దృష్టికి తీసుకురాగా వారు పరిష్కార మార్గాలు చూపేలా సూచనలు, సలహాలు ఇచ్చారు. పరిశోధన స్థానం సహ సంచాలకుడు(ఏడీఆర్) టి.శ్రీనివాస్‌తో పాటు వివిధ విభాగాల శాస్త్రవేత్తలు వై.సునీత, ఎ.ఆనంద్ కుమార్, ఎన్.శ్రీనివాసరావు, సీహెచ్ శ్రీనివాస్, దయాకర్, పీవీ రమేశ్‌బాబు, వి.రోజా, ఎంవీ కృష్ణాజీ పాల్గొన్నారు.

❓ సమస్య: ఎంటీయూ 1318 రకం వరి సాగు చేయగా వర్షాల తర్వాత కంకులు నల్లగా మారుతున్నాయి.

- టి.రాంబాబు, కాపవరం, తూర్పుగోదావరి

✅ సమాధానం: వర్షాల కారణంగా గింజలపై మచ్చలు ఏర్పడి క్రమేపీ నల్లగా మారి బరువు, నాణ్యత తగ్గుతుంది. నివారణకు లీటరు నీటికి 1 మి.లీ ప్రొపికొనజోల్ మందు కలిపి పైరుపై పిచికారీ చేయాలి.

❓ ఈనిక దశ దాటిన 1318 రకం చేను తుపాను ప్రభావంతో నేలవాలింది. గింజ తోడుకుంటుందో లేదో తెలియజేయగలరు. –శంకరం, నరేంద్రపురం, తూర్పుగోదావరి

✅ వీలైనంత త్వరగా దుబ్బులను పైకిలేపి నిలగట్టాలి. మాగుడు, మాని పండు తెగుళ్ల వ్యాప్తి చెందకుండా లీటరు నీటికి 110 మి.లీ ప్రొపికొనజోల్ కలిపి పిచికారీ చేయాలి.

❓ సమస్య: గింజ గట్టి పడే దశలో వర్షాలు కురిశాయి. పంటకు ఏమైనా నష్టం ఉంటుందా? - ఆనందరావు, రాము, తూర్పు గోదావరి

✅ చేను పడిపోకుంటే నష్టం తక్కువ. పైరు మునిగి గింజ మొలకెత్తే అవకాశం ఉంటే మాత్రం 5 శాతం ఉప్పు ద్రావణం పిచికారీ చేయాలి.

❓ సమస్య: తుపాను నేపథ్యంలో పంటను ఆశించే పురుగులు, తెగుళ్ల నివారణ చర్యలు వివరించండి. - నాగేశ్వరరావు, నాగరాజు, బాలాజీ, కోనసీమ జిల్లా

✅ సుడిదోమ, పాము పొడ తెగులు ఆశించే అవకాశం ఉంది. నివారణకు పైమెట్రోజిన్ 50 డబ్ల్యూజీ 0.6 గ్రాములు, ప్రొపికొనజోల్ 25 ఈసీ 1.0 మి.లీ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. పరిస్థితిని బట్టి స్థానిక శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖాధికారుల సూచనల మేరకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.

❓ వర్షాల తర్వాత బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఎక్కువగా ఆశిస్తోంది. నివారణ చర్యలు తెలియజేయండి. - వేణు, కోనసీమ జిల్లా, ఆనంద్, తూర్పుగోదావరి

✅ ఈ తెగులు నివారణకు ప్రస్తుతం మార్కెట్లో సరైన మందులు అందుబాటులో లేవు. తీవ్రతను కొంత మేర తగ్గించేందుకు లీటరు నీటికి 1.0 గ్రాముల స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్, టెట్రాసైక్లిన్ హైడ్రోక్లోరైడ్ 2.0 గ్రాములు, కాపర్ హైడ్రాక్సైడ్ 53.8 డీఎఫ్ కలిపి పిచికారీ చేయాలి.

❓ ఎంటీయూ 1211 రకం సాగు చేశా. దుబ్బుకుళ్లు తెగులు వ్యాపించింది. నివారణ చర్యలు తెలియజేయండి.

- భీమారావు, కొవ్వూరు

✅ పొలంలో ఎప్పటికప్పుడు స్వచ్ఛమైన నీరు పెట్టాలి. ప్రారంభ దశలో గుర్తిస్తే లీటరు నీటికి 2.0 మి.లీ హెక్సాకొనజోల్ 5ఈసీ లేదా 10 మి.లీ ప్రొపికొనజోల్ 25 ఈసీ కలిపి మొక్క మొదళ్లకు తగిలేలా పిచికారీ చేయాలి.

వైభవంగా తిరునక్షత్ర ఉత్సవాలు

ఆత్రేయపురం: వాడపల్లి వేంకటేశ్వర ఆలయంలోని ఆళ్వారు సన్నిధిలో శుక్రవారం పుదత్తాళ్వార్ తిరునక్షత్ర ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ద్రవిడ వేదపారాయణం, సేవాకాలం, పల్లకీ సేవ తదితర కార్యక్రమాలను అర్చక స్వాములు కనుల పండువగా నిర్వహించారు. వెంకన్న సన్నిధిలో ఐశ్వర్య లక్ష్మీహోమం, అష్టోత్తర శతనామావళి, నిత్య కల్యాణం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

వాడపల్లిలో నేడు..

★ వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం వేకువజామున 3 గంటలకు అర్చన, ఐశ్వర్యలక్ష్మీ హోమం, సేవాకాలం, బాలభోగం, నివేదన. ★ 3.15 గంటలకు సుప్రభాత సేవ, తొలిహారతి, తీర్థప్రసాద వితరణ, 4 గంటలకు దర్శనాలు ప్రారంభం. ★ మధ్యాహ్నం 12.30 గంటలకు అర్చన, మహానివేదన అనంతరం యథావిధిగా దర్శనాలు. ★ సాయంత్రం 6 గంటలకు అర్చన, నివేదన, దర్శనాలు. ★ రాత్రి 9 గంటలకు పవళింపు సేవ.

APSRTC
SHORT TENDER NOTICE
Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1. Construction of Modern Bus Station at Amamlapuram, Dr. BR Ambedkar Konaseema District. (Civil Works). 2. Painting to Bus Station Building at Ananthapuramu, ATP. District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: 11.11.2025, 4.00 PM, Bid Submission Closing Date & Time : 26.11.2025, 4.00 PM. Further details: Ph. No: 7095272225 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.
NIT NO. 19/CCE/APSRTC/2025-26, Dt.30.10.2025 Chief Civil Engineer, APSRTC, Vijayawada

సామాజిక సేవలోనూ ముందుంటాం: ఎస్పీ

రక్తదానం చేస్తున్న ఎస్పీ రాహుల్‌మీనా, చిత్రంలో ఎమ్మెల్యే బండారు, పోలీసు అధికారులు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: పోలీస్ శాఖ శాంతిభద్రతల పరిరక్షణకే కాకుండా సామాజిక సేవలోనూ ముందుంటుందని ఎస్పీ రాహుల్ మీనా అన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రావులపాలెంలోని ఎం.కె.ఆర్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం డీఎస్పీ సుంకర మురళీమోహన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎస్పీతోపాటు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. పోలీసు అమరవీరుల ఆశయాల సాధనకు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళి అర్పించారు. తొలుత ఎస్పీ రాహుల్‌మీనా, అనంతరం సిబ్బంది, పలువురు రక్తదానం చేశారు. ఎస్పీని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాస్ సత్కరించారు. తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, సీఐలు శేఖర్‌బాబు, విద్యాసాగర్, ఎస్సైలు సురేంద్ర, చంటి, రాము, నరేశ్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్రీయ ఏక్తా దివస్

మానవహారంలో సీఐ వెంకటనారాయణ, ఎస్సై నాగేశ్వరరావు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా నిర్వహించిన రాష్ట్రీయ ఏక్తా దివస్ పురస్కరించుకుని పట్టణంలో ర్యాలీలు, మానవహారాలు నిర్వహించారు. కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వై.వి.సుధాకర్ ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీని డీఎస్పీ బి.రఘువీర్ ప్రారంభించారు. సీఐ వెంకటనారాయణ, ఎస్సై నాగేశ్వరరావు, కె.గంగవరం ఎస్సై జానీబాషా, అధ్యాపకులు కృష్ణమూర్తి తదితరులు విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. రాజగోపాల్ సెంటర్ వరకు ర్యాలీగా వచ్చి మానవహారం నిర్వహించారు.

మండపేట గ్రామీణం: ద్వారపూడి జడ్పీ బాలికోన్నత పాఠశాలలో సర్దార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో విద్యా కమిటీ ఛైర్మన్ కంకటాల మురళీకృష్ణ, ఉపాధ్యాయులు నాగమణి, రమణాబాయి, రామలక్ష్మి, భ్రమరాంబ, నాగసుజాత, కె.సునీత, కృష్ణకుమారి, హైమావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయవరం: ఉక్కుమనిషి సర్దార్ పటేల్ అని భాజపా మండల అధ్యక్షుడు శాకా దుర్గా శ్రీనివాస్ అన్నారు. సోమేశ్వరంలో పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. పార్టీ నాయకులు ఈరెళ్ల కృష్ణమూర్తి, రాంబాబు, నిమ్మకాయల సాయిరాం ప్రసాద్, శాంతారావు, బొబ్బా సూర్యప్రకాశ్, మల్లేశ్, వెంకటేశ్వరరావు, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	22,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	22,000-23,000
కొత్త (పచ్చి) కాయ	23,000-24,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	213-00
స్కిన్‌లెస్	243-00

నెక్ సూచించిన కోడిగుడ్డు ధర
* For the Information of Trade & Industry
[illegible] 5-80 పై॥
[illegible] 08857-226908

92.7 FM Rajamahendravaram
ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

పదో తరగతి ఫలితాలపై ప్రత్యేక శ్రద్ధ

ఉపాధ్యాయులకు డీఈవో సూచన

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డీఈవో బాషా

పామర్రు, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంపుపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని కోనసీమ జిల్లా విద్యాశాఖాధికారి డా. షేక్ సలీంబాషా ఆదేశించారు. జిల్లాలో 19,632 మంది పరీక్షలు రాస్తారని, అంతా ఉన్నతశ్రేణిలో పాసయ్యేలా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరారు. శుక్రవారం కె.గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, ఎంఈవోలతో ఆయన సమావేశమయ్యారు. సబ్జెక్టు టీచర్లను వ్యక్తిగతంగా ప్రశ్నించి విద్యార్థుల ప్రగతిపై ఆరా తీశారు. అనంతరం పలు సూచనలు చేశారు. ఇప్పటికే జిల్లాలో వంద రోజుల ప్రణాళిక అమలవుతోందని, విద్యార్థుల స్థాయిని గుర్తించి బోధించాలని చెప్పారు. అన్ని పాఠశాలల్లోనూ ఉదయం 8 గంటలకే పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు బోధించాలని, సాయంత్రం మరో గంటన్నర సమయం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. తుపాను పరిస్థితులకు అనుగుణంగా ఉపాధ్యాయులు సామాజిక బాధ్యతగా తీసుకుని అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారని అభినందించారు. డీసీఈబీ జిల్లా కార్యదర్శి హనుమంతరావు, సమగ్ర శిక్షా సెక్టోరియల్ అధికారులు పి.రాంబాబు, ఎం.వి.వి.సత్యనారాయణ, డీఎస్‌వో జి.వి.సుబ్రహ్మణ్యం, ఎంఈవోలు ఎ.నాగరాజు, సీహెచ్.ఆంజనేయులు, కె.విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మార్మోగిన అయ్యప్ప శరణుఘోష

లక్ష బిల్వార్చనలో అయ్యప్ప స్వాములు

అంగర, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం మండలం కోరుమిల్లిలో అయ్యప్ప శరణుఘోష మార్మోగింది. ఏటిగట్టుపై కొలువైన అయ్యప్ప స్వామి ఆలయం వద్ద గురువారం రాత్రి లక్ష బిల్వార్చన వైభవంగా నిర్వహించారు. వింటి సత్తిబాబు గురుస్వామి 18వ పడి సందర్భంగా వేద పండితులు పెదపూడి సీతారామాచార్యులు ఆధ్వర్యంలో 18 కలశాల మహాపడిపూజను జరిపించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో స్వాములు పాల్గొన్నారు. అమలాపురానికి చెందిన ప్రముఖ భజన కళాకారుడు శేఖర్‌స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భజన భక్తులను ఆకట్టుకుంది.

విద్యార్థుల క్షేత్ర పర్యటన

అంగర, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం మండలం మాచర పీఎంశ్రీ ఉన్నత పాఠశాల విద్యార్థుల వృత్తి, విద్యా కోర్సులో భాగంగా శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. అంగరలోని చేనేత, కుటీర పరిశ్రమలను పదో తరగతి, ఇంటర్ విద్యార్థులు సందర్శించారు. నూలు పడుగులు, నేతమగ్గాలు, చేనేత కార్మికుల పనితీరును పరిశీలించి, వృత్తిపై అవగాహన పెంచుకున్నారు. అనంతరం సహకార సొసైటీలో చేనేత వస్త్రాలు పరిశీలించి తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఇన్‌ఛార్జి హెచ్‌ఎం ఎన్.వెంకటరావు, ఉపాధ్యాయుడు రామారావు, వృత్తివిద్యా శిక్షకురాలు లలిత పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావు ఆదర్శనీయుడు

పామర్రు: ఆదర్శ గణితోపాధ్యాయుడిగా 35 ఏళ్ల సర్వీసులో ఎన్నో అవార్డులు అందుకున్న పొడగట్లపల్లి వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులకు ఆదర్శనీయుడని జిల్లా విద్యాశాఖాధికారి డా.షేక్ సలీంబాషా అన్నారు. కె.గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా శుక్రవారం పదవీ విరమణ చేసిన వెంకటేశ్వరరావు, ఆయన సతీమణి పద్మావతి దంపతులను గ్రామస్థులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు సత్కరించారు. జిల్లా సైన్సు అధికారి గిరిజాల వెంకటసుబ్రహ్మణ్యం అధ్యక్షతన నిర్వహించిన సభలో డీఈవో మాట్లాడారు. కూటమి నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ ఛైర్మన్ అక్కల రిష్వంత్‌రాయ్, ఎంపీపీ పంపన నాగమణి, జిల్లా కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి పి.సుబ్రహ్మణ్యం, సమగ్ర శిక్ష ఏఎంవో పిల్లి రాంబాబు, జిల్లా సహిత విద్య సమన్వయకర్త ఎం.వి.వి.సత్యనారాయణ, ఉపవిద్యాశాఖాధికారి లక్ష్మణరావు, ఎంఈవోలు పాల్గొన్నారు.

రాష్ట్ర వాలీబాల్ జట్టుకు రాయవరం విద్యార్థి ఎంపిక



క్రీడాకారుడు భార్గవ్‌ను అభినందిస్తున్న హెచ్‌ఎం సునీత తదితరులు

రాయవరం, న్యూస్‌టుడే: రాయవరం శ్రీరామయ్య జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి పోలిశెట్టి భార్గవ్ జిల్లా వాలీబాల్ జట్టుకు ఎంపికైన సందర్భంగా శుక్రవారం హెచ్‌ఎం వి.శాంతి సునీత సత్కరించారు. అనపర్తిలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభతో రాష్ట్ర పోటీలకు అర్హత సాధించాడని వివరించారు. నవంబరు ఒకటి నుంచి తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహిస్తాడని పేర్కొన్నారు. రాయవరం గ్రామాభివృద్ధి కమిటీ ఛైర్మన్ వుండవిల్లి రాంబాబు, ఎస్‌ఎంసీ ఛైర్మన్ దేవిశెట్టి కోటేశ్వరరావు (చిన్ని), వ్యాయామ ఉపాధ్యాయులు చిక్కాల అజ్జిబాబు, కె.శ్రీనివాస్ అతన్ని అభినందించారు.

తుపాను బాధితులకు బియ్యం, నిత్యావసరాలు పంపిణీ

నిత్యావసరాలు అందిస్తున్న ఆర్డీవో అఖిల, సత్యం తదితరులు

రామచంద్రపురం, ద్రాక్షారామ, పామర్రు, న్యూస్‌టుడే: విపత్తు సమయంలో బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆర్డీవో అఖిల అన్నారు. మొంథా తుపాను పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న బాధితులకు శుక్రవారం బియ్యం, నిత్యావసర వస్తువులను ఆమె పంపిణీ చేశారు. నరసాపురపుపేట, కె.గంగవరం మండలంలోని దంగేరు, కోటిపల్లి గ్రామాల్లోని బాధితులకు నిత్యావసరాలు అందించారు. బాధితులకు 25 కేజీల బియ్యం, మత్స్యకారులు, చేనేత కార్మికులకు 50 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, లీటర్ పామాయిల్, కేజీ ఉల్లిపాయలు, కేజీ బంగాళాదుంపలు, కేజీ పంచదార చొప్పున అందజేశారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు సత్యం, జనసేన పార్టీ ఇన్‌ఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ ఛైర్మన్ అక్కల రిష్వంత్‌రాయ్, తహసీల్దార్లు మృత్యుంజయరావు, శ్రీరామ్, ఎంఎస్‌వో సోనీ ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో అయ్యప్ప మాలధారి మృతి

చంద్రరావు (పాతచిత్రం)

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: కాపవరం గ్రామానికి చెందిన గీసాల చంద్రరావు (67) రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్సపొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందారు. చంద్రరావు, ఆయన భార్య వెంకటరమణకుమారి ఇద్దరూ ఇటీవలే అయ్యప్ప దీక్ష స్వీకరించారు. ఏరుపల్లి గ్రామంలో అయ్యప్పపూజకు హాజరయ్యేందుకు గురువారం రాత్రి 8 గంటల సమయంలో మోటారుసైకిల్‌పై బయలుదేరారు. వెల్ల అంబేడ్కర్ విగ్రహం వద్ద కుక్క అడ్డురావడంతో ఇద్దరూ పడిపోయారు. తీవ్రగాయాలైన చంద్రరావును 108 వాహనంలో రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించి స్వల్ప గాయాలైన భార్యకు ప్రథమచికిత్స అనంతరం ఇంటికి పంపించారు. ఆయన పరిస్థితి విషమించడంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి అనంతరం ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. కుమారుడు వీరవెంకట సత్యనారాయణ ఫిర్యాదుపై ద్రాక్షారామ హెడ్ కానిస్టేబుల్ వి.జి.వి.ప్రసాద్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనుగోలు. Ph: 8142292071.

FINANCIAL SERVICES
ఆంధ్రప్రదేశ్ Govt. ఉద్యోగస్తులకు [illegible] Ⓒ 73862 01191.

PERSONAL CLASSIFIEDS
CHANGE OF NAME
I Iskapatla Moses Prudhvi R/O 14-1-64/a, 3rd St, Anand Nagar, Mandapeta has changed my name as Moses Prudhvi Iskapatla, Sworn before Advocate & Notary M V Kumar Dt. 29.10.2025.

REAL ESTATE
FLAT FOR SALE
GENERAL
East facing 3 BHK flat 1486 Sq.Ft for sale. Opp to Aditya school Venkatnagar Kakinada. 24hrs CCTV security, gym, car parking, semi-furnished house (Modular Kitchen, Wardrobes). Ⓒ 95606 11118.

PLOT FOR SALE
GENERAL
[illegible] ADB [illegible] GSL [illegible] GUDA DTCP & AP RERA [illegible] Ph: 81436 37878, 93555 58899.
[illegible] VMRDA [illegible] Ⓒ 9949135149

PROPERTY FOR SALE
GENERAL
Urgent Sale. Brand New 4 Star FC Hotel 27 Cr Tourism Hotspot Alleppey Kerala. Ⓒ 70346 08000, 88482 52330.

TO LET
COMMERCIAL
[illegible]

JOBS
రామకృష్ణ గ్రూప్ Hyd. [illegible] జీతం: 16-18K. Ⓒ 97040 51122, 90106 80011.
[illegible] Ⓒ 78935 97577.
[illegible] Ⓒ 63009 53243, [illegible] 9 am to 7 pm.
[illegible] Ⓒ 79896 43529.
[illegible] Ⓒ 89775 47749.

SECURITY GUARDS
తుని, పాయకరావుపేట [illegible] Cell: 96522 44848.

Dew Foams Pvt. Ltd. Mandapeta invites applications for the Post of General Manager (GM) Minimum Exp: 8-10Years is a must. Experience in the manufacturing industry will be an added advantage. Email: hodewfoams@gmail.com. Contact: 78913 18373.

Immediate Openings for Customer Service Executive & Branch Manager Positions in Cherukuri Group, Located in Eluru, Tanuku, Guntur & Vijayawada. Qual: Min Inter. Ⓒ 9885206666, E-mail: hr@cherukurigroup.org.

Wanted Field Service Technicians - Visit Customer Places for Installation & Demo of Vacuum Cleaner & Air Purifier (Training Provided). 2 Wheeler Must & Driving License. 100% Willing to Travel Daily. ★ Sal.+ Inc.+ TA+ DA+ Accommodation. Job Location: HYD. Contact Cell: 92810 93875.

[illegible] 93470 23002.

గమనిక
[illegible]

EENADU for Advertisement Contact: 8008597607

లక్ష్మీనృసింహుడి తెప్పోత్సవం రేపు

అంతర్వేది, న్యూస్‌టుడే: క్షీరాబ్ది ద్వాదశి సందర్భంగా నవంబరు 2న అంతర్వేది లక్ష్మీ నరసింహస్వామివారి తెప్పోత్సవాన్ని వశిష్ఠ గోదావరిలో వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం ఉభయనమూర్తులను గరుడ పుష్పక వాహనంపై ఊరేగింపుగా పల్లిపాలెం పుష్కరాల రేవుకు తీసుకువెళ్తారు. అక్కడ ప్రత్యేకంగా అలంకరించిన హంస వాహనంపై కొలువుదీర్చి మూడు కిలోమీటర్ల దూరంలోని గోంది గ్రామం వరకు గోదావరిలో ఉత్సవం నిర్వహిస్తారు. అక్కడ భక్తుల దర్శనం అనంతరం తిరిగి సాగర సంగమం వరకు తీసుకెళ్తారు. అనంతరం ద్వాదశి మండపంలోకి తీసుకొచ్చి స్వామివారిని ఆశీనులను చేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తారు.

3 నుంచి బ్యారేజీ వద్ద ప్రక్షాళన

ఆత్రేయపురం: నవంబరు 3 నుంచి 5 వరకు తూర్పుగోదావరి జిల్లా డెల్టా ప్రధాన కాలువల చెంతన ఉన్న స్కవర్ స్లూయిస్ వద్ద ఫ్లషింగ్ ఆపరేషన్ (బురద తొలగింపు) నిర్వహించనున్నట్లు గోదావరి ప్రధాన పనుల విభాగం ఈఈ డి.రామకృష్ణ వెల్లడించారు. గోదావరి బ్యారేజీ ఎగువన, పరిసరాల్లో నిలిచిన బురదను అధిక వేగంతో దిగువకు పంపేందుకు ఈ ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. 3న ఉదయం పశ్చిమ డెల్టా (విజ్జేశ్వరం), 4న మధ్యడెల్టా (బొబ్బర్లంక), 5న తూర్పుడెల్టా (ధవళేశ్వరం) స్కవర్ స్లూయిస్‌ల వద్ద ఫ్లషింగ్‌కు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

చూశారా సారథి.. స్పందిస్తారా మరి..!

నిడదవోలులో నిర్మాణంలో ఉన్న ఆర్వోబీ పనులను పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం పరిశీలించారు. ఈ ప్రాంతంలో నడిచేందుకు కనీస మార్గం లేదు. దీంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, స్థానికులు గత కొన్ని నెలలుగా అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అయినా అధికారులెవ్వరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో మంత్రి దుర్గేష్ కూడా పరిశీలన సమయంలో బురదలోనే వెళ్లాల్సి వచ్చింది. ఈ సందర్భంగా రోజూ తాము ఈ ప్రాంతంలో ప్రయాణానికి ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన ఎదుట ఏకరవు పెట్టారు. తాత్కాలికంగానైనా మరమ్మతులు చేయాలని విన్నవించారు.

-న్యూస్‌టుడే, నిడదవోలు

అమరులకు వందనం

పోలీసు అమరవీరుల వారోత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా పోలీసులు శుక్రవారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఎస్పీ డి.నరసింహకిశోర్ ఆధ్వర్యంలో ఏఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు రాజమహేంద్రవరంలోని మూడోపట్టణ పోలీసు స్టేషన్ నుంచి పుష్కర్‌ఘాట్ వరకు ప్రదర్శన చేసి, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరులకు నివాళి అర్పించారు. ఏఎస్పీలు ఎన్‌బీఎం మురళీకృష్ణ, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

-న్యూస్‌టుడే, కంబాలచెరువు (రాజమహేంద్రవరం)

గమ్యం చేర్చని మార్గాలు..!

పరిశీలన

ఈనాడు, రాజమహేంద్రవరం : సురక్షితంగా ప్రజలను గమ్యస్థానాలకు చేర్చాల్సిన రహదారులు ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. ప్రతి మూడు నెలలకు రహదారి భద్రత సమావేశాలు నిర్వహిస్తున్నా ప్రమాదకర ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ చర్యలు లేకపోవడంతో ప్రమాదాలు, మృతులు, క్షతగాత్రుల సంఖ్య ఏటా పెరుగుతూనే ఉంది. 2023తో పోల్చితే గతేడాది కొంత తగ్గినా ప్రస్తుత ఏడాదిలో పెరుగుదల అధికంగా ఉంది. అధిక శాతం జాతీయ రహదారులపైనే ప్రమాదాలు జరుగుతున్నా.. ఆయా ప్రాంతాల్లో సరైన రక్షణ చర్యలు చేపడుతున్న దాఖలాలు లేవు. అవసరమైన చోట కనీసం వీధి దీపాలు ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ నిలిపిన వాహనాలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి.



పెరుగుతున్న మృతుల సంఖ్య

గత మూడేళ్లలో సెప్టెంబరు వరకు 636 రోడ్డు ప్రమాద కేసులు నమోదైతే. 260 మంది దుర్మరణం చెందారు. 679 మంది క్షతగాత్రులయ్యారు. ఈ సంఖ్య గతేడాది ఇదే సమయంతో పోల్చితే ఎక్కువగా ఉంది.

2023లో యర్నగూడెం జాతీయ రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు

ఎక్కువగా రాజానగరం పోలీస్‌స్టేషన్ పరిధిలోనే..

రాజానగరం పోలీస్ స్టేషన్ పరిధిలో 171 ప్రమాదాలు జరిగితే 88 మంది మృతి చెందారు. బొమ్మూరు, రాజమహేంద్రవరం మూడో పట్టణం, దేవరపల్లి పరిధిలో 144,143, 125 చొప్పున ప్రమాదాలు జరిగాయి. నల్లజర్ల పరిధిలో 87 ప్రమాదాలకు గాను 51 మంది దుర్మరణం చెందారు. ● ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలు 33, ప్రమాదకరమైనవి 10 గుర్తించారు. వీటిలో జాతీయ రహదారులపైనే 26 ప్రాంతాలున్నాయి. కడియం పోలీస్టేషన్ పరిధిలో 4, ధవళేశ్వరం 1, బొమ్మూరు 10, రాజానగరం 6, కోరుకొండ 3, నల్లజర్ల, దేవరపల్లి 5, ఇతర చోట్ల ఒక్కో ప్రమాదకర ప్రాంతాన్ని గుర్తించారు.

గత మూడేళ్లలో జాతీయ రహదారులపై 277, రాష్ట్ర మార్గాలపై 359 ప్రమాదాలు జరిగాయి.

ఎక్కువ ఘటనలు మధ్యాహ్నం 12 నుంచి రాత్రి 9 గంటల్లోపే నమోదయ్యాయి.

ఉదయం 6 నుంచి 9 గంటల్లోపు	60	రాత్రి 9 వరకు	116
మధ్యాహ్నం 12 వరకు	97	అర్ధరాత్రి 12 వరకు	90
సాయంత్రం 3 వరకు	114	వేకువజాము 3 వరకు	26
సాయంత్రం 6 వరకు	103	ఉదయం 6 వరకు	30

కొనలేం.. తినలేం..!

భగ్గుమంటున్న కూరగాయల ధరలు

ఈనాడు, రాజమహేంద్రవరం : ఓ వైపు మొంథా.. మరోవైపు కార్తికమాసం కూరగాయల ధరలపై తీవ్ర ప్రభావం చూపాయి. తుపాను వల్ల జిల్లాలో దాదాపు 200 ఎకరాల్లో కూరగాయల పంటలకు నష్టం వాటిల్లింది. 15 రోజుల కిందట రూ.20 నుంచి రూ.30 వరకు ఉన్న ధరలు ఇప్పుడు రూ.60 నుంచి రూ.100 పలుకుతున్నాయి. రైతుబజార్లలో కంటే బహిరంగ మార్కెట్‌లో కిలోకు రూ.10 నుంచి రూ.30 వరకు అదనంగా విక్రయిస్తున్నారు.

రోజుకు 300 టన్నుల వినియోగం..

రాజమహేంద్రవరం నగరం, గ్రామీణం పరిధిలో 8 రైతు బజార్లలో రోజుకు సుమారు 100 మెట్రిక్ టన్నుల కూరగాయలు దిగుమతి అవుతున్నాయి. ఇతర బహిరంగ మార్కెట్‌లకు 200 టన్నుల మేర వస్తున్నాయి. బెంగళూరు, పశ్చిమ బంగ, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి వచ్చే సరకుల కంటే స్థానిక ఉత్పత్తుల ధరలే ఎక్కువగా ఉండటం గమనార్హం. బహిరంగ వ్యాపారులు నిర్ణయించే ధరపై ఎటువంటి నియంత్రణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా విక్రయిస్తున్నారు.

రైతుబజారు, బహిరంగ మార్కెట్ ధరల్లో వ్యత్యాసం (కిలో..రూ.లల్లో)

రకం	మార్కెట్	రైతుబజార్
బీర	60	42
దొండ	60	36
బెండ	60	42
వంకాయ	80	56
గోరుచిక్కుళ్లు	70	46
అరటికాయ	12	6

రైతు బజార్ల నుంచి టోకుగా మళ్లింపు..

కొందరు వ్యాపారులు, హోటళ్ల నిర్వాహకులు రైతుబజార్లలో విక్రయించే రైతులతో లోపాయికారీ ఒప్పందం చేసుకుంటున్నారు. గిరాకీ ఉన్న సరకులను టోకులో నిబంధనలకు విరుద్ధంగా కొంటున్నారు. రైతు బజారు ధరకు కొనుగోలు చేసి, రెండింతలు పెంచి విక్రయిస్తున్నారు. రైతుబజార్లలో ఎస్టేట్ అధికారులున్నా సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. 'రైతుబజార్ల నుంచి టోకుగా వర్తకులకు, హోటళ్లకు విక్రయించకూడదు. ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు, తనిఖీలు నిర్వహిస్తాం.' అని జిల్లా మార్కెటింగ్ అధికారి సునీల్ వినయ్ అన్నారు.

తుది దశలో శుద్ధి కేంద్రం

ఈనాడు మీ తోడు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : రాజమహేంద్రవరం ఆవ ప్రాంతంలో ఎస్టీపీ (మురుగునీటి శుద్ధి కేంద్రం) నిర్మాణ పనులు కొలిక్కి వచ్చాయి. కాంక్రీటు పనులు దాదాపు పూర్తయ్యాయి. దీనికి అనుబంధంగా చేపట్టిన ప్రధాన సంపుల నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇక యంత్రాలు మాత్రమే ఏర్పాటు చేయాలి . ఈ ఏడాది చివరి నాటికి నిర్మాణం పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

బేస్‌మెంటు పనులు పూర్తయిన అనంతరం

గోదావరి నది పరిరక్షణలో భాగంగా

గోదావరి పరిరక్షణ కింద ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ ప్రాజెక్టు చేపట్టింది. నదిలో మురుగునీరు కలవకుండా నేరుగా శుద్ధి కేంద్రానికి మళ్లించనున్నారు. వివిధ దశల్లో శుద్ధి చేసే ప్రక్రియలో సంపుల్లో నీటిని నిల్వ చేస్తారు. ఆ తర్వాత రసాయనిక ప్రక్రియలో నీటిని మళ్లిస్తారు. దీని కోసం ఏకకాలంలో నాలుగు సంపులను ఒకే సారి నిర్మాణం చేపట్టారు. అవి పూర్తయితే మొత్తం కాంక్రీటు పనులు పూర్తయినట్లే.

శుద్ధి చేసిన నీరు ఏం చేస్తారంటే

శుద్ధి చేసిన నీటిని ఓఎన్‌జీసీ, గెయిల్ వంటి సంస్థలకు, వివిధ పరిశ్రమలకు సరఫరా చేసేందుకు ఒప్పందం చేసుకున్నారు. సుమారు రూ 89 కోట్లతో ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదించారు. దీని పక్కనే అదనంగా మరో 5 ఎంఎల్‌డీ సామర్థ్యం ఉన్న ప్లాంట్ కూడా సిద్ధమవుతుంది. గతంలో ఆర్థిక సంఘం నిధులు రూ 7 కోట్లతో పనులు చేపట్టారు. ప్రస్తుతం ఇవి కూడా తుది దశకు చేరుకున్నాయి. రానున్న పుష్కరాలకు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. వీటి ద్వారా నదీ కాలుష్యానికి అడ్డుకట్ట పడుతుంది.

ఉపాధి వేదిక.. పారిశ్రామిక వీచిక..!

కలవచర్లలో పారిశ్రామికవాడ

రాజానగరం, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నియోజకవర్గానికో పారిశ్రామికవాడ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. 14 పారిశ్రామిక అభివృద్ధి ప్రాజెక్టుల్లో భాగంగా రాజానగరం మండలంలోని కలవచర్లలో ఎంఎస్ఎంఈ పార్కుకు శ్రీకారం చుట్టారు. ఇది అక్టోబర్ 30న ప్రారంభం కావాల్సి ఉండగా తుపాను నేపథ్యంలో వాయిదా పడినట్లు అధికారులు చెబుతున్నారు. 12 కల్వర్టులు, 16 రహదారులు నిర్మించారు. విద్యుత్తు సదుపాయం కల్పించారు. ఇందులో మొత్తం 390 ప్లాట్లు ఉండగా పారిశ్రామిక ప్లాట్లు 389 ఉన్నాయి. దీనికి మొత్తం రూ.20.65 కోట్లు కేటాయించారు.

ఖర్చు (రూ.కోట్లలో)

నీటి కాలువలు	3.89
రహదారులు	10.72
కల్వర్టులు	1.50
ఇతరాలు	0.14
విద్యుత్తుకు	2.50

ఏర్పాటు చేసే పరిశ్రమలు ఇవి

జీడిపప్పు ప్రాసెసింగ్, మిల్లెట్స్, ధాన్యాల ప్రాసెసింగ్, అరెకా లీఫ్ ప్లేట్లు, పప్పు మిల్లులు, తేనెటీగల పెంపకం-తేనె ప్రక్రియ, ఐస్ బ్లాక్ క్యూబ్స్, సిరామిక్ పరిశ్రమలు, టార్పాలిన్లు, యూపీవీసీ ఉత్పత్తులు తదితరాలకు కేటాయించారు. ప్రస్తుతానికి 35 దరఖాస్తులను ఆమోదించగా 5 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.

'ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 6,500 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. సుమారు రూ.650 కోట్ల టర్నోవర్ వస్తుందని భావిస్తున్నాం.' అని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు.

విస్తీర్ణం.. ఎకరాల్లో

మొత్తం లేఔట్:	104.098
రహదారులకు:	28.53
ఖాళీస్థలం:	10.49
జనరల్ పార్కింగ్‌కు:	05.20
కామన్ ఫెసిలిటీ సెంటర్‌కు:	4.19
ప్లాట్లుగా విభజించిన స్థలం:	55.68

వేషం.. సందేశం

కాకినాడ జిల్లా తుని పట్టణంలోని రోటరీ యువజనోత్సవాలు స్థానిక రోటరీ హాల్లో ఉత్సాహంగా జరిగాయి. 'ఫ్యాన్సీ డ్రెస్' పోటీల్లో చిన్నారులు పాల్గొని ఆకట్టుకున్నారు. ప్రత్యేక వేషధారణలో అలరించారు.

- న్యూస్‌టుడే, తుని పట్టణం

కాగితం వాడి పర్యావరణాన్ని కాపాడుదామంటున్న చిన్నారి

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి

Cell: 80085 97607

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80082 34669

రత్నగిరి.. ఆధ్యాత్మిక సిరి

5న అన్నవరంలో గిరిప్రదక్షిణ

న్యూస్‌టుడే, అన్నవరం

అన్నవరం.. త్రిమూర్త్యాత్మక స్వరూపుడు, మీసాల రాయుడు, కోర్కెలు నెరవేర్చే సత్యనారాయణ స్వామి క్షేత్రం. ప్రతిరోజూ ఎంతోమంది భక్తులు ఇక్కడ వ్రతమాచరిస్తారు. కార్తికమాసంలో ఈ ఆలయానికి లక్షలాది మంది భక్తులు వస్తారు. ఈ పవిత్రమాసంలో ఎంతో ప్రసిద్ధమైనది గిరిప్రదక్షిణ. పౌర్ణమి రోజున అశేష భక్తకోటి ఇందులో పాల్గొంటారు. దీని వల్ల దేవతా మూర్తుల అనుగ్రహంతో పాటు.. కొండంతా నిండిన అనేక ఔషధ వృక్షాలు ఆరోగ్యభాగ్యాన్ని ప్రసాదిస్తాయని, శారీరక వ్యాయామంతో పాటు మానసిక ఉల్లాసం, శక్తి, జ్ఞానం, ఆనందం లభిస్తాయని ఆధ్యాత్మికవేత్తలు చెబుతారు. పావన పంపా సరోవరాన్ని, శిరసెత్తి చూసే గిరుల సౌందర్యాన్ని ఆస్వాదించవచ్చు. ఈ ఏడాది నవంబరు 5న గిరిప్రదక్షిణ జరగనుంది.

మొత్తం కి.మీ.: **11.5**

సమయం: **మధ్యాహ్నం 2 గంటలకు**

హాజరయ్యే భక్తులు: **లక్షన్నర మందికి పైగా**

నిత్యాన్నదానం

✦ నిత్యాన్నదానంలో భోజన సౌకర్యం ఉంటుంది. కార్తికంలో భక్తులకు పులిహోర, దద్దోజనం పంపిణీ చేస్తారు.

వసతి

✦ గదులు అందుబాటులో ఉన్నాయి. కొండపై సీఆర్వో కార్యాలయం వద్ద ఆధార్ కార్డు చూపించి గదులు పొందవచ్చు. ఉచిత డార్మెటరీలు కూడా ఉన్నాయి.

గిరిప్రదక్షిణ జరిగే మార్గం

ఎలా సాగుతుందంటే..

తొలిపావంచాల (రత్నగిరి మెట్లమార్గం ప్రారంభం) వద్ద ప్రారంభమై గ్రామంలోని ప్రధానమార్గం, జాతీయ రహదారి, బెండపూడి గ్రామానికి ముందు పోలవరం కాలువ గట్టు మీదుగా ప్రదక్షిణ సాగుతుంది. పంపా సరోవరం చెంతనున్న పంపా ఘాట్ నుంచి (రత్న, సత్యగిరులను చుడుతూ) దిగువ ఘాట్ రోడ్డు మీదుగా పాత టోల్ గేటు నుంచి తిరిగి తొలిపావంచాల వద్దకు చేరుకుంటుంది.

ఆలయానికి చేరుకోవాలంటే..

● రైలు, బస్సు మార్గాల ద్వారా అన్నవరం చేరుకోవచ్చు. అనేక రైళ్లు అన్నవరంలో నిలుస్తాయి. ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి దూర ప్రాంతాలకు బస్సులు ఉన్నాయి.

● రైల్వేస్టేషన్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా దేవస్థానం బస్సులు కొండపైకి తిరుగుతాయి. ఆటోలు అందుబాటులో ఉంటాయి. మెట్లమార్గం కూడా ఉంది. కేవలం 15 నిమిషాల్లోనే కొండపైకి చేరుకోవచ్చు.

విశేషాలివి..

● కార్తికమాసంలో తెల్లవారుజాము నుంచే వ్రతాలు ప్రారంభిస్తారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా టికెట్లు బుక్ చేసుకోవచ్చు. రూ. 300, రూ.1,000, రూ.1,500, రూ.2,000 వ్రతాలు నిర్వహిస్తారు.

● రత్నగిరి పైఅంతస్తులో స్వామి, అమ్మవారు, పరమేశ్వరుల మూలవిరాట్ ఉంటుంది. దిగువ యంత్రాలయంలో గణపతి, సూర్యభగవానుడు, బాలత్రిపురసుందరి, ఈశ్వరుడు కొలువై ఉన్నారు.

● క్షేత్రపాలకులు సీతారాములు, క్షేత్ర రక్షకులు వనదుర్గ, కనకదుర్గ అమ్మవార్లనూ భక్తులు దర్శించుకోవచ్చు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

నేడు

కలెక్టరేట్(రాజమహేంద్రవరం): జిల్లా వ్యాప్తంగా నవంబరు నెలకు సంబంధించి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. సిబ్బంది గురువారం ఉదయం నుంచే ఆయా గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తారన్నారు. వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ, ఒంటరి మహిళ తదితర కేటగిరిల కింద జిల్లాలో మొత్తం 2,35,031 మంది లబ్ధిదారులకు రూ.103.17 కోట్ల మేర పింఛను సొమ్ము అందించనున్నట్లు తెలిపారు.

గిరిజన స్వాభిమాన ఉత్సవాలు

వి.ఎల్.పురం: భగవాన్ బిర్సా ముండా జయంతి పురస్కరించుకుని గిరిజన సమాజ చరిత్ర, వారసత్వం, సాంస్కృతిక విలువలు ప్రతిబింబించేలా ఈ నెల 1 నుంచి 15 వరకు గిరిజన స్వాభిమాన ఉత్సవాలు నిర్వహించనున్నట్లు గిరిజన సంక్షేమ, సాధికారత అధికారిణి కె.ఎన్.జ్యోతి తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల వద్ద ఉన్న గిరిజన బాలికల వసతిగృహ ప్రాంగణంలో మొక్కలు నాటతామన్నారు. అనంతరం వైజంక్షన్ వరకు ర్యాలీ ఉంటుందని పేర్కొన్నారు.

బడికొస్తే భత్యం

దూరప్రాంత విద్యార్థులకు ఊరట

సామర్లకోట పరిధిలోని పెద బ్రహ్మదేవంలోని పిల్లలు కొంతమంది సుమారు 5.8 కి.మీ.దూరంలో ఉన్న బిక్కవోలు జడ్పీ ఉన్నత పాఠశాలకు వస్తారు. వీరంతా ఆటో లేదా బస్సుల్లో ప్రయాణిస్తారు. వీరికి రవాణా భత్యం ఇవ్వనున్నారు.

బిక్కవోలు, న్యూస్‌టుడే: విద్యావ్యవస్థ బలోపేతానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. సమీపంలో బడి లేని విద్యార్థులు వేరే గ్రామాలకు వెళ్లి చదువుకుంటున్నారు. ఇకపై వారికి రవాణా భత్యం ఇవ్వాలని సర్కారు నిర్ణయించింది. అందుకు ఏ పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారో పరిశీలించి వివరాలు పంపాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఆ మేరకు ప్రధానోపాధ్యాయులు వివరాలు సేకరించి యాప్‌లో నమోదు చేశారు. ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి పంపారు. వడపోత అనంతరం తుది జాబితా వస్తుందని సమగ్ర శిక్ష అధికారులు చెబుతున్నారు.

మండలాలు:	19
పాఠశాలలు:	977
విద్యార్థులు:	97,997
ఎంపికైన బడులు:	169
అర్హులైన పిల్లలు:	3,352

(ప్రాథమికంగా గుర్తించింది)

చెల్లింపులు ఇలా..: ప్రాథమిక స్థాయిలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు కి.మీ. దూరం దాటితే రవాణా ఛార్జీలు ఇస్తారు. 6, 7, 8 తరగతులకు 3 కి.మీ, 9, 10 తరగతులకు 5 కి.మీ. దాటితే ఇవ్వనున్నారు.

ఎంతో ఉపయోగం..

దూరప్రాంతాల నుంచి పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగం. జాబితాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. త్వరలోనే వీటిపై నిర్ణయం తీసుకుంటారు. ఆపై నిధులు మంజూరు చేస్తారు. ప్రతి మూడు నెలలకు ఓసారి రవాణా ఛార్జీలు చెల్లించే విధంగా ప్రతిపాదనలు చేస్తున్నట్లు తెలుస్తుంది.

సుభాషిణి, ఏపీసీ, తూర్పుగోదావరి

పంటల అభివృద్ధి పరిశోధనలపై చర్చ

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే : రాజమహేంద్రవరంలోని జాతీయ వాణిజ్య వ్యవసాయ పరిశోధన సంస్థ (నిర్కా)లో మూడు రోజులపాటు జరిగే ఇనిస్టిట్యూట్ రీసెర్చ్ కౌన్సిల్(ఐఆర్‌సీ) సమావేశాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. పంటల అభివృద్ధి విభాగంలో పరిశోధనలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. శాస్త్రవేత్తలు కె.సరళ, పి.మణివేలు, కె.ప్రభాకర్‌రావు, సి.నంద, కె.గంగాధర, జె.జె.రాజప్ప, పార్థ తదితరులు ప్రయోగాల ఫలితాలు పరిశోధన కమిటీకు వివరించారు.

శ్రద్ధాంజలి

జననం: 27-02-1981

మరణం: 21-10-2025

కీ॥శే॥ బొరుసు ప్రభు ప్రవీణ్ గారు

S/o నాగేశ్వరరావు (లేటు)

శ్రీ బొరుసు ప్రభు ప్రవీణ్ గారి అకాల మరణమునకు చింతిస్తూ, వారి పవిత్రాత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు

పెద్దకార్యం: ది.01-11-2025 శనివారం, D.No: 4-82/1, శ్రీనివాసనగర్, వాకలపూడి, కాకినాడలో మా స్వగృహమునందు జరుగును.

పరదాలతో నష్టానికి తెర

పంపిణీకి సర్కారు చర్యలు

బిక్కవోలు, న్యూస్‌టుడే: పంట చేతికి వస్తున్న సమయంలో తుపానులు, వర్షాలతో అన్నదాతలు పంటను నష్టపోతున్నారు. ముఖ్యంగా చేతికొచ్చిన ధాన్యపురాశులు తడిస్తే ధర విపరీతంగా పడిపోతోంది. మిల్లర్లు కొనడానికి నిరాకరిస్తున్నారు. దీంతో దిక్కుతోచని స్థితితో రైతన్న అవస్థ పడుతున్నాడు. ఈ నేపథ్యంలో ధాన్యం తడవకుండా కాపాడుకోవడానికి కూటమి ప్రభుత్వం కర్షకులకు టార్పాలిన్లు అందజేయడానికి చర్యలు తీసుకుంటోంది. జిల్లాలో 40,000 టార్పాలిన్లు అవసరమని వ్యవసాయశాఖ ఇప్పటికే ప్రతిపాదనలు పంపింది.

సొసైటీలకు చేరుకున్న టార్పాలిన్లు

ఆరబెట్టడానికి వెతలు

ధాన్యం ఉత్పత్తి చేసే రైతులకు పంట చివరికాలంలో వర్షాలు వస్తే ఇక్కట్లు తప్పడం లేదు. ధాన్యం ఆరబెట్టడానికి సరైన ఖాళీ స్థలాలు లేక చాలా మంది రైతులకు రహదారులే దిక్కు అవుతున్నాయి. అదే టార్పాలిన్లు ఉంటే పంట పొలాల్లోనైనా ఆరబెట్టుకునే వీలుంటుంది. గతంలో తెదేపా ప్రభుత్వం రైతుల అవసరాలను గుర్తించి 50 శాతం రాయితీపై వాటిని అందించింది. గత వైకాపా ప్రభుత్వం వీటి గురించి పట్టించుకోలేదు. దీంతో కౌలు, సన్న, చిన్నకారు రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

వివరాలు (లక్షల ఎకరాలు, టన్నుల్లో)

ఏటా వరి సాగు విస్తీర్ణం	1.9
తొలకరిలో దిగుబడి	4.28
దాళ్వాలో..	6.41

సొసైటీల ద్వారా అందిస్తాం..

కోపరేటివ్ సొసైటీల ద్వారా రైతులకు అందిస్తాం. జిల్లాలో 107 సొసైటీలు ఉంటే ఒక్కోదానికి పది చొప్పున ఇప్పటికే అందించాం. వీటిని రైతులు ఉచితంగా వినియోగించుకోవచ్చు. ఎలాంటి అద్దె చెల్లించాల్సిన అవసరం లేదు. అవసరం తీరిన తరువాత తిరిగి సొసైటీకి అందిస్తే చాలు.

- వెంకటరమణ, జిల్లా కోపరేటివ్ అధికారి

(c) eenadu

ఎన్టీఆర్ వైద్యసేవలు పునఃప్రారంభం

రాజమహేంద్రవరం వైద్యం, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ వైద్యసేవ పథకానికి సంబంధించి జిల్లాలోని అన్ని నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో సేవలు పునఃప్రారంభమయ్యామని సమన్వయకర్త డాక్టర్ పి. ప్రియాంక శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వంతో ఆసుపత్రుల ప్రతినిధుల చర్చలు సఫలమవడంతో శనివారం నుంచి ఎన్టీఆర్ వైద్యసేవ చికిత్సలు యథాతథంగా కొనసాగుతున్నాయన్నారు. మరిన్ని వివరాలకు ఆయా ఆసుపత్రుల్లో వైద్యమిత్ర సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

నేటి నుంచి రాష్ట్రస్థాయి నాటికల పోటీలు

గాంధీనగర్: ఎస్వీ రంగారావు కళాస్రవంతి, కాకినాడ ఆధ్వర్యంలో నవంబర్ 1, 2 తేదీల్లో దంటు కళాక్షేత్రంలో ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు నిర్వహించనున్నట్లు కళాస్రవంతి ప్రధాన కార్యదర్శి పి.వెంకన్నబాబు తెలిపారు. శనివారం సాయంత్రం 5.30 గంటలకు గుంటూరు వారి నాన్న, అనంతరం అనకాపల్లి వారి వేదాంతం, తీతిక్షలు నాటికలు ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. కళాభిమానులు, కళాకారులు జయప్రదం చేయాలని కోరారు.

మోహిని భస్మాసుర.. ఆకట్టుకున్న ప్రదర్శన

ప్రత్తిపాడు మండలంలోని ధర్మవరంలో శ్రీగౌరీశంకరుల ఉత్సవాల్లో భాగంగా మోహినీ భస్మాసుర నాటక ఘట్టాన్ని శనివారం ప్రదర్శించారు. గ్రామంలోని పలు కూడళ్లలో ఈ ప్రదర్శన అలరించింది. విష్ణువు, శివుడు, భస్మాసురుడు, మోహిని, నారదుడు పాత్రలలో పలువురు గ్రామస్థుల ప్రశంసలు అందుకున్నారు. – న్యూస్‌టుడే, ప్రత్తిపాడు

వైకాపా నరికేసింది.. ప్రకృతి బతికించింది



2023 మేలో అప్పటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విశ్వేశ్వరాయపురంలో అప్పటి ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు కుమారుడి వివాహానికి హాజరైనపుడు హెలిప్యాడ్ సమీపంలోనేకాక ప్రధాన రహదారి పక్కన కనకదుర్గమ్మ ఆలయం సమీపంలోని పెద్ద చెట్టును మొదలకంటా నరికేశారు. రెండేళ్లకు ఇప్పుడు చిగురించడంతో స్థానిక ట్యాక్సీ స్టాండు సభ్యులతోపాటు ఆలయానికి వచ్చే భక్తులూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.
– న్యూస్‌టుడే, మలికిపురం

సామాజిక సేవలోనూ ముందుంటాం: ఎస్పీ

రక్తదానం చేస్తున్న ఎస్పీ రాహుల్‌మీనా, చిత్రంలో ఎమ్మెల్యే బండారు, పోలీసు అధికారులు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: పోలీస్ శాఖ శాంతిభద్రతల పరిరక్షణకే కాకుండా సామాజిక సేవలోనూ ముందుంటుందని ఎస్పీ రాహుల్‌మీనా అన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రావులపాలెంలోని ఎం.కె.ఆర్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం డీఎస్పీ సుంకర మురళీమోహన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎస్పీతోపాటు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. పోలీసు అమలవీరుల ఆశయాల సాధనకు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళి అర్పించారు. తొలుత ఎస్పీ రాహుల్‌మీనా, అనంతరం సిబ్బంది, పలువురు రక్తదానం చేశారు. ఎస్పీని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాస్ సత్కరించారు.

పుర కార్మికులకు ఆర్థిక భరోసా..

■ ప్రభుత్వ నిర్ణయంతో సాంత్వన
■ యాక్సిస్ బ్యాంకు ద్వారా జీతాలు, ప్రయోజనాలు

న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

పుర, నగర పాలక సంస్థల్లో పొరుగు సేవల విధానంలో పని చేస్తున్న కార్మికులకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పించనుంది. ఆంధ్రప్రదేశ్ పొరుగు సేవల సంస్థ (ఆప్కాస్) పరిధిలో ఉన్న వారికి ప్రయోజనం చేకూర్చే కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. చాలీచాలని వేతనాలతో జీవిస్తున్న వారికి మరింత మేలు జరిగేలా యాక్సిస్ బ్యాంకు ముందుకొచ్చింది. ఈ ఒప్పందాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు పురపాలక శాఖ ఒప్పందం (ఎంఓయు) చేసుకోవడంతో జీతభత్యాలు తీసుకునే విధానంలో వివిధ బ్యాంకుల్లో ఉన్న ఖాతాలను యాక్సిస్ బ్యాంకు పరిధిలోకి తీసుకొచ్చే ప్రణాళిక దాదాపు పూర్తి కావచ్చింది. తాజా నిర్ణయంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 2,954 మంది కార్మికులు ఈ పరిధిలోకి రానున్నారు.

ఇప్పటికే 2,747 మంది ఖాతాల మార్పు..

ఇప్పటికే కాకినాడ నగర పాలక సంస్థలో 846 మంది కార్మికులకుగాను 845 మంది, రాజమహేంద్రవరం నగర పాలకంలో 970 మందికి 896 మందికి యాక్సిస్ ఖాతాలు తెరిచారు. మూడు జిల్లాల పరిధిలోని నగర పాలక, పురపాలక, నగర పంచాయతీల్లో ఇంకా 208 మందికి ఖాతాలు మార్చాల్సి ఉంది. కొందరికి సాంకేతిక లోపాలు, వేలిముద్రల సరి చూసే క్రమంలో ఈ ప్రక్రియ జాప్యమైంది.

పిల్లల చదువులకు తోడ్పడేలా..

● పొరుగు సేవల కార్మికులు, ఉద్యోగులు సహజ మరణానికి గురైతే పురపాలిక రూ.2 లక్షలు ఇస్తోంది. ఇప్పుడు మరో రూ.2 లక్షలు అందనుంది. ● ఉద్యోగులు చనిపోయినపుడు వారి సంతానం చదువుతుంటే ఒక్కొక్కరికి రూ.4 లక్షలు చొప్పున ఇస్తారు. ఇద్దరు ఉంటే రూ.8 లక్షలు సమకూరుస్తారు. ● ప్రమాదవశాత్తూ మరణించినట్లయితే వారికి రూ.20 లక్షల పరిహారం అందనుంది. ● విమాన ప్రమాదంలో మరణిస్తే రూ.కోటి పరిహారం వస్తుంది. రూ.4 లక్షల వరకు రుణ సదుపాయం పొందవచ్చు.

అవగాహన కల్పించాం..

కొత్త ఖాతాల ద్వారా చేకూరే లబ్ధి, ఇతర అంశాలపై పుర, నగర పాలక కార్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాం. వీరందరికీ జీతాలు యాక్సిస్ బ్యాంకు ద్వారా జమ కానున్నాయి. ప్రతి నెలా మూడో తేదీలోగా జీతాల చెల్లింపులు చేసి ఒనగూరే ప్రయోజనాలను వర్తింపజేస్తారు.
- సీహెచ్ నాగనరసింహారావు, ప్రాంతీయ పురపాలక సంచాలకులు, రాజమహేంద్రవరం

ఉమ్మడి జిల్లాలో ఇలా..

జిల్లా	కార్మికులు	యాక్సిస్ బ్యాంకు ఖాతాలు
తూర్పు గోదావరి	1203	1080
అంబేడ్కర్ కోనసీమ	408	384
కాకినాడ	1343	1283

ఒరిగిన చేలలో సస్యరక్షణే కీలకం

ఈనాడు మీ తోడు

'ఈనాడు' ఫోన్ ఇన్‌లో శాస్త్రవేత్తల సూచనలు

ఫోన్ ఇన్ కార్యక్రమంలో ఏడీఆర్, శాస్త్రవేత్తలు

మార్టేరు, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో నేలకొరిగిన వరి చేలలో వీలైనంత త్వరగా సస్యరక్షణ చర్యలు చేపడితే నష్టాన్ని నివారించుకోవచ్చని మార్టేరులోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. భారీ వర్షాలకు వివిధ దశల్లో ఉన్న వరి చేలు దెబ్బతిన్న నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై 'ఈనాడు' ఆధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలతో శుక్రవారం నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమానికి రైతుల నుంచి విశేష స్పందన వచ్చింది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో రైతులు పలు సమస్యలను శాస్త్రవేత్తల దృష్టికి తీసుకురాగా వారు పరిష్కార మార్గాలు చూపేలా సూచనలు, సలహాలు ఇచ్చారు. పరిశోధన స్థానం సహ సంచాలకుడు(ఏడీఆర్) టి.శ్రీనివాస్‌తో పాటు వివిధ విభాగాల శాస్త్రవేత్తలు వై.సునీత, ఎ.ఆనంద్ కుమార్, ఎన్.శ్రీనివాసరావు, సీహెచ్ శ్రీనివాస్, దయాకర్, పీవీ రమేశ్‌బాబు, వి.రోజా, ఎంవీ కృష్ణాజీ పాల్గొన్నారు.

? సమస్య: ఎంటీయూ 1318 రకం వరి సాగు చేయగా వర్షాల తర్వాత కంకులు నల్లగా మారుతున్నాయి.
- టి.రాంబాబు, కాపవరం, తూర్పుగోదావరి

✓ సమాధానం: వర్షాల కారణంగా గింజలపై మచ్చలు ఏర్పడి క్రమేపీ నల్లగా మారి బరువు, నాణ్యత తగ్గుతుంది. నివారణకు లీటరు నీటికి 1 మి.లీ ప్రొపికొనజోల్ మందు కలిపి పైరుపై పిచికారీ చేయాలి.

? ఈనిక దశ దాటిన 1318 రకం చేను తుపాను ప్రభావంతో నేలవాలింది. గింజ తొడుకుంటుందో లేదో తెలియజేయగలరు. –శంకరం, నరేంద్రపురం, తూర్పుగోదావరి

✓ వీలైనంత త్వరగా దుబ్బులను పైకిలేపి నిలగట్టాలి. మాగుడు, మాని పండు తెగుళ్ల వ్యాప్తి చెందకుండా లీటరు నీటికి 110 మి.లీ ప్రొపికొనజోల్ కలిపి పిచికారీ చేయాలి.

? సమస్య: గింజ గట్టి పడే దశలో వర్షాలు కురిశాయి. పంటకు ఏమైనా నష్టం ఉంటుందా? - ఆనందరావు, రాము, తూర్పు గోదావరి

✓ చేను పడిపోకుంటే నష్టం తక్కువ. పైరు మునిగి గింజ మొలకెత్తే అవకాశం ఉంటే మాత్రం 5 శాతం ఉప్పు ద్రావణం పిచికారీ చేయాలి.

? సమస్య: తుపాను నేపథ్యంలో పంటను ఆశించే పురుగులు, తెగుళ్ల నివారణ చర్యలు వివరించండి. - నాగేశ్వరరావు, నాగరాజు, బాలాజీ, కోనసీమ జిల్లా

✓ సుడిదోమ, పాము పొడ తెగులు ఆశించే అవకాశం ఉంది. నివారణకు పైమెట్రోజిన్ 50 డబ్ల్యూజీ 0.6 గ్రాములు, ప్రొపికొనజోల్ 25 ఈసీ 1.0 మి.లీ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. పరిస్థితిని బట్టి స్థానిక శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖాధికారుల సూచనల మేరకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.

? వర్షాల తర్వాత బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఎక్కువగా ఆశిస్తోంది. నివారణ చర్యలు తెలియజేయండి. - వేణు, కోనసీమ జిల్లా, ఆనంద్, తూర్పుగోదావరి

✓ ఈ తెగులు నివారణకు ప్రస్తుతం మార్కెట్లో సరైన మందులు అందుబాటులో లేవు. తీవ్రతను కొంత మేర తగ్గించేందుకు లీటరు నీటికి 1.0 గ్రాముల స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్, టెట్రాసైక్లిన్ హైడ్రోక్లోరైడ్ 2.0 గ్రాములు, కాపర్ హైడ్రాక్సైడ్ 53.8 డీఎఫ్ కలిపి పిచికారీ చేయాలి.

? ఎంటీయూ 1211 రకం సాగు చేశా. దుబ్బుకుళ్లు తెగులు వ్యాపించింది. నివారణ చర్యలు తెలియజేయండి. - భీమారావు, కొవ్వూరు

✓ పొలంలో ఎప్పటికప్పుడు స్వచ్ఛమైన నీరు పెట్టాలి. ప్రారంభ దశలో గుర్తిస్తే లీటరు నీటికి 2.0 మి.లీ హెక్సాకొనజోల్ 5ఈసీ లేదా 10 మి.లీ ప్రొపికొనజోల్ 25 ఈసీ కలిపి మొక్క మొదళ్లకు తగిలేలా పిచికారీ చేయాలి.

'మొంథా' బాధితులకు అండగా ప్రభుత్వం

బాధితులకు నిత్యావసరాలు అందజేస్తున్న ఎమ్మెల్యే గోరంట్ల

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: మొంథా ప్రభావంతో నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాజమహేంద్రవరం గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పేర్కొన్నారు. ధవళేశ్వరం, హుకుంపేట, శాటిలైట్‌సిటీ, కాతేరులలో ఆర్డీవో కృష్ణనాయక్, అధికారులతో కలిసి బాధితులకు శుక్రవారం నిత్యావసరాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాలతో యంత్రాంగాన్ని ముందుగానే అప్రమత్తం చేయడంతో పెద్దఎత్తున నష్టాన్ని నివారించగలిగామన్నారు. పంట నష్టం జరిగినప్పటికీ ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఈదురు గాలులతో విద్యుత్తు స్తంభాలు కూలినా తక్షణమే పునరుద్ధరించామన్నారు. ధవళేశ్వరం పంచాయతీలో 251 మత్స్యకార కుటుంబాలకు 50 కిలోల బియ్యం, కందిపప్పు, పంచదార, పామాయిల్, ఉల్లిపాయలు, బంగాళదుంపలు పంపిణీ చేశారు. రాజమహేంద్రవరం గ్రామీణ పరిధిలో 173 కుటుంబాలకు నిత్యావసరాలతో పాటు రూ1.55లక్షల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి నిర్మలకుమారి, మండల ప్రత్యేకాధికారి జ్యోతి, ఏఎస్‌వో నాగాంజనేయులు, ఇన్‌ఛార్జి తహసీల్దారు శ్రీనివాసరావు, ఇన్‌ఛార్జి ఎంపీడీవో ఆర్మ్‌స్ట్రాంగ్ తదితరులు పాల్గొన్నారు.

నా కుటుంబాన్ని ఆదుకోండయ్యా..

● కండక్టర్ మనోవేదన

సాంబమూర్తినగర్(కాకినాడ), మసీదు సెంటర్, న్యూస్‌టుడే: తనపై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు ఆర్థికసాయం అందజేసి తన కుటుంబాన్ని ఆదుకోవాలని రామచంద్రపురం ఆర్టీసీ డిపో కండక్టర్ కె.మంగేశ్వరరావు వేడుకుంటున్నారు. ఆయన శుక్రవారం మాట్లాడుతూ ఈనెల 23న రామచంద్రపురం-కోరుమిల్లి రూట్‌లో ఓ మహిళా ప్రయాణికురాలిని గుర్తింపు కార్డును చూపాలని అడగడంతో దుర్భాషలాడిందని చెప్పారు. తిరుగు ప్రయాణంలో చిన్నకోరుమిల్లి వద్ద ఆ మహిళ కుమారుడు, ఇతరులు తనపై దాడికి పాల్పడ్డారని తెలిపారు. తీవ్ర గాయాలవగా కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారని, కాలుకు శస్త్రచికిత్స చేయాలని వైద్యులు సూచించారని తెలిపారు. తన తల్లి అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మరణించారని, కనీసం వెళ్లి చూడలేని దుస్థితిలో ఉన్నానని ఆవేదన వ్యక్తం చేశారు. తాను మంచాన పడటంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారిందని వాపోయారు. తాను కోలుకునేవరకు ఆన్‌డ్యూటీగా పరిగణించాలని, ఆర్థికసాయం అందజేసి ఆదుకోవాలని, తనపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

దెబ్బతిన్న రహదారులను బాగుచేస్తాం: మంత్రి దుర్గేష్

నిడదవోలు ఆర్వోబీ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న మంత్రి దుర్గేష్

నిడదవోలు, పెరవలి న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా నిడదవోలు నియోజకవర్గంలో దెబ్బతిన్న రహదారులను ప్రభుత్వ సహకారంతో బాగు చేస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శుక్రవారం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో నియోజకవర్గంలోని పలు రహదారులను పరిశీలించారు. తుపాను ధాటికి పాడైన కానూరు-ఉసులుమర్రు రహదారిని రూ.3 కోట్లతో సీసీ రహదారిగా నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. రూ.3.24 కోట్లతో చివటం, ఉండ్రాజవరం, తాడిపర్రు గ్రామాలను కలుపుతూ వడ్లూరు-తీపర్రు రహదారి పనులు ప్రారంభమై పురోగతిలో ఉన్నాయన్నారు. దమ్మెన్ను, మోర్త, ఉండ్రాజవరంలను కలుపుతూ కానూరు-లంకలకోడేరు రహదారికి రూ.4.20 కోట్లు మంజూరయ్యాయన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌లతో చర్చించి రహదారుల నిర్మాణానికి రూ.8.30 కోట్లు తీసుకువచ్చామన్నారు. ఆ నిధులతో ఐండవల్లి-ముక్కామల రహదారికి రూ.4.15 కోట్లు, దువ్వ, తేతలి, మునిపల్లి రోడ్డుకు రూ.4.15 కోట్లు కేటాయించామన్నారు.

ఆర్వోబీ పనులు పూర్తి చేయాలి

కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిడదవోలులో నిర్మాణంలో ఉన్న ఆర్వోబీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి దుర్గేష్ అధికారులను ఆదేశించారు. పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పనులు ఎంతవరకు పూర్తి చేశారని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

కొవ్వూరులో అంతర జిల్లాల వాలీబాల్ పోటీలు

నేటి నుంచి ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో ఛాంపియన్‌షిప్

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : కొవ్వూరులో అంతర జిల్లాల ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు శాప్ డైరెక్టర్ పేరం రవీంద్రనాథ్ తెలిపారు. ఇందుకు పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలోని అల్లూరి వెంకటేశ్వరరావు క్రీడా మైదానంలో చేసిన ఏర్పాట్లను విద్యాశాఖాధికారులు, వ్యాయామోపాధ్యాయులతో కలసి శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ నవంబరు 1 నుంచి 3వ తేదీ వరకు పోటీలు జరిపిస్తామన్నారు. శనివారం సాయంత్రం 4 గంటలకు వాలీబాల్ పోటీలు ప్రారంభం కానున్నాయని, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, ప్రముఖులు హాజరవుతారన్నారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో అండర్-17 బాలుర, బాలికల విభాగం నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి క్రీడాకారులు రానున్నారన్నారు. ప్రతిభ చూపిన క్రీడాకారులు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బరేలిలో జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు వెళ్లనున్నారన్నారు. ఎంఈవోలు కె.శ్రీదేవి, కె.రామకిషోర్, జిల్లా వ్యాయామోపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు నాగరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆర్.సురేష్, గౌతమి వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి కొయ్యల ప్రసాద్, వ్యాయామోపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థినుల ఎంపిక

విద్యార్థినితో ఉపాధ్యాయులు

రంగంపేట: రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొనేందుకు రంగంపేట మండలం జి.దొంతమూరుకు చెందిన జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని దుప్పలపూడి కామేశ్వరి అర్హత పొందింది. ఇటీవల అనపర్తిలో స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యాన నిర్వహించిన వాలీబాల్ పోటీలో కామేశ్వరి సత్తా చాటడంతో ఎంపికైంది. నవంబరు 1న కొవ్వూరులో జరగనున్న పోటీల్లో పాల్గొంటుందని ప్రధానోపాధ్యాయుడు కె.వి.రామారావు, పీడీ లక్ష్మి తెలిపారు.

■ సీతానగరం(కోరుకొండ), న్యూస్‌టుడే: సీతానగరం వెదుళ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి షేక్ నజీమా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. శుక్రవారం అనపర్తిలో జరిగిన పోటీల్లో ప్రతిభ చూపింది. ప్రధానోపాధ్యాయుడు ఎన్వీవీ సత్యనారాయణ, పీఈటీ పి.చింతాలబ్బాయి, ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు.



షేక్ నజీమా

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభవాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి. ✆ 73862 01191.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I Iskapatla Moses Prudhvi R/O 14-1-64/a, 3rd St, Anand Nagar, Mandapeta has changed my name as Moses Prudhvi Isukapatla, Sworn before Advocate & Notary M V Kumar Dt. 29.10.2025.

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

East facing 3 BHK flat 1486 Sq.Ft for sale. Opp to Aditya school Venkatnagar Kakinada. 24hrs CCTV security, gym, car parking, semi-furnished house (Modular Kitchen, Wardrobes). ✆ 95606 11118.

PLOT FOR SALE

GENERAL

రామేశ్వరం పేట ADB రోడ్‌కు అతి చేరువలో మరియు GSL మెడికల్ కాలేజ్ రాజమండ్రికి దగ్గరలో GUDA DTCP & AP RERA అప్రూవల్స్ కలిగిన ఇళ్ల స్థలాలు అందుబాటు ధరలలో కలవు. Ph: 81436 37878, 93555 58899.

విశాఖపట్నం VMRDA అప్రూవ్డ్ ప్లాట్లు NH ఫేసింగ్ భోగాపురం& తర్లువాడ గూగుల్ డేటాసెంటర్ దగ్గర్లో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, బ్యాంక్‌లోన్‌తో. ✆ 9949135149

EENADU for Advertisement Contact: 8008597607

EENADU eClassifieds

PROPERTY FOR SALE

GENERAL

Urgent Sale. Brand New 4 Star FC Hotel 27 Cr Tourism Hotspot Alleppey Kerala. ✆ 70346 08000, 88482 52330.

TO LET

COMMERCIAL

రాజమండ్రి, లాలాచెరువు సెంటర్, భారత్ పెట్రోల్ బంకు ఎదురుగా వీధిలో ఇండివిడ్యువల్ హౌస్ గ్రౌండ్ ఫ్లోర్ 3 BHK+1 & ఫస్ట్ ఫ్లోర్ 3 BHK+1 రెసి./ఆఫీస్ కొరకు అద్దెకు. ✆ 79896 43529.

JOBS

Dew Foams Pvt. Ltd, Mandapeta Invites applications for the Post of General Manager (GM) Minimum Exp: 8-10Years is a must. Experience in the manufacturing industry will be an added advantage. Email: hodewfoams@gmail.com. Contact: 78913 18373.

Immediate Openings for Customer Service Executive & Branch Manager Positions in Cherukuri Group, Located in Eluru, Tanuku, Guntur & Vijayawada. Qual: Min Inter. ✆ 9885206666, E-mail: hr@cherukurigroup.org.

Wanted Field Service Technicians - Visit Customer Places for Installation & Demo of Vacuum Cleaner & Air Purifier (Training Provided). 2 Wheeler Must & Driving License, 100% Willing to Travel Daily, ★ Sal.+ Inc.+ TA+ DA+ Accommodation. Job Location: HYD. Contact Cell: 92810 93875.

రాజమండ్రిలో ప్రముఖ ఫర్నిచర్ షోరూమ్ హోమ్ కంఫర్ట్స్ నందు పనిచేయుటకు ★ అకౌంటెంట్ ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ★ గొడౌన్ సూపర్‌వైజర్స్ ★ నైట్ వాచ్‌మెన్ ★ హౌస్ కీపింగ్ లేడీస్ ★ గూడ్స్ ఆటో డ్రైవర్ కావలెను. 93470 23002.

రామకృష్ణ గ్రూప్ Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు ఇంటిపని, వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు కావలెను. భో+ వ+, జీతం: 16-18K. ✆ 97040 51122, 90106 80011.

రాజమండ్రిలో కాంట్రాక్టర్ వద్ద పని చేయుటకు B.Tech., కంప్యూటర్‌లో అనుభవం కలిగి హిందీ, ఇంగ్లీష్ మాట్లాడగలిగే యువకులు కావలెను. ✆ 78935 97577.

అకడమిక్ ఇన్‌ఛార్జ్ కావలెను. నిడదవోలు ఒక ప్రముఖ పాఠశాలలో పనిచేయుటకు అనుభవజ్ఞులైన వారు కావలెను. ✆ 63009 53243, కాల్ టైమింగ్స్: 9 am to 7 pm.

హైదరాబాద్ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. వర్కర్స్‌ని పంపితే ప్రతినెలా 2 వేలు కమీషన్. వర్కర్స్ జీ: 18k, ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 89775 47749.

SECURITY GUARDS

తుని, పాయకరావుపేట దగ్గర కాలేజీలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. జీతం: 13,500. Contact Cell: 96522 44848.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-80 పైII
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	22,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	22,000-23,000
కొత్త (పచ్చి) కాయ	23,000-24,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లలో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	213-00
స్కిన్‌లెస్	243-00

గిరి ప్రదక్షిణకు పకడ్బందీ ఏర్పాట్లు

గిరిప్రదక్షిణ మార్గాన్ని పరిశీలిస్తున్న ఛైర్మన్, ఈవో, అధికారులు

అన్నవరం, న్యూస్‌టుడే: సత్యదేవుని గిరిప్రదక్షిణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. నవంబరు 5న మధ్యాహ్నం 2 గంటలకు ఈ ప్రదక్షిణ ప్రారంభమవుతుంది. ఛైర్మన్ ఐవీ రోహిత్, ఈవో సుబ్బారావు, ఇంజినీరింగ్, విద్యుత్తు, వైద్య, భద్రత, ఇతర విభాగాల అధికారులతో కలిసి ఏర్పాట్లపై శుక్రవారం పరిశీలించారు. గిరిప్రదక్షిణకు లక్షలాది భక్తులు వస్తారనే అంచనాతో దీనికి అనుగుణంగా ప్రణాళిక చేస్తున్నారు. బెండపూడి కూడలి నుంచి దిగువ ఘాట్‌రోడ్డు వరకు మట్టిరోడ్డు కావడంతో భక్తుల కాళ్లకు రాళ్లు గుచ్చుకోకుండా ఎండుగడ్డి వేయడం, మార్గాన్ని చదునుచేయడం వంటి పనులు చేస్తున్నారు. భక్తులకు పండ్లు, ప్రసాదం, తాగునీరు పంపిణీకి స్టాల్స్, వైద్య శిబిరాలు, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మార్గంలో విద్యుత్తు లైట్లు అమర్చుతున్నారు. అదే రోజు రాత్రి జరిగే పంపా హారతులు, జ్వాలాతోరణం కార్యక్రమాలపైనా సమీక్షించారు. నవంబరు 2న జరిగే తెప్పోత్సవానికి పంటుకు మరోసారి ట్రయల్‌రన్ నిర్వహించారు.

92.7 FM Rajamahendravaram
92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

45 అడుగుల ఆంజనేయుడి విగ్రహ ప్రతిష్ఠ నేడు

ప్రత్తిపాడు: మండలంలోని చినశంకర్లపూడి గ్రామంలో 45 అడుగుల అభయ ఆంజనేయస్వామి విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవం శనివారం నిర్వహించనున్నారు. సగరుల రామాలయం వద్ద ఈ విగ్రహాన్ని గతంలో ఏర్పాటు చేయగా గోపురాన్ని ఇటీవలే నిర్మించారు. గోపురంతో 65 అడుగల ఎత్తున ఊరి మధ్యలో వాయుపుత్రుని ప్రతిమ చినశంకర్లపూడికి భౌగోళిక గుర్తింపుగా నిలిచింది. నిత్య పూజలు చేసే విగ్రహ ప్రతిష్ఠతో పాటు విశేష పూజలు అన్నదానం జరుగుతుందని సగర పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

సప్తనదీ జలాభిషేకం పరిసమాప్తం

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురం శ్రీపాద వల్లభ మహాసంస్థానంలో మూడు రోజులుగా జరుగుతున్న సప్త నదీ జలాభిషేక మహోత్సవాలు శుక్రవారంతో ముగిశాయని ఈవో సౌజన్య తెలిపారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఆలయంలో నీరాజన మంత్రపుష్పం, సద్గురువు సజ్జనగడ రామస్వామి పాదుకలకు అభిషేకం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు జరిగాయి. భక్తులు గోపూజలో పాల్గొన్నారు. ప్రత్యేక అలంకరణలో స్వామివారిని దర్శించుకున్నారు.

ప్రత్యేక అలంకరణలో శ్రీపాద వల్లభుడు

పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

(c) eenadu

రాజమహేంద్రవరం

ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: కార్మిక హక్కులు, చట్టాల పరిరక్షణకు అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్(ఏఐటీయూసీ) నిరంతరం పోరాడుతోందని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు టి.మధు, జిల్లా కన్వీనర్ కె.రాంబాబు అన్నారు. శుక్రవారం నగరంలో పలుచోట్ల ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. జట్టు లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో పలుచోట్ల ఏఐటీయూసీ జెండాలను నాయకులు ఆవిష్కరించారు. ఏఐటీయూసీ నాయకులు రమణ, రామారావు, రెడ్డిరాజు, వెంకటేశ్వరరావు, దేముడుబాబు, తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో విధులు నిర్వహిస్తే గుర్తింపు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: అంకితభావంతో విధులు నిర్వర్తించే ఉద్యోగులకు ఎప్పటికీ గుర్తింపు ఉంటుందని, మండల వ్యవసాయాధికారిణి, సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరెడ్డి ఈ సర్వీసులో రైతులకు ఎనలేని సేవలు అందించారని ఏలూరు కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ చల్లా నరసింహారావు అన్నారు. ఉద్యోగ విరమణ చేసిన రాజమహేంద్రవరం ఏడీఏ శ్రీనివాసరెడ్డిని శుక్రవారం ఏడీఏ కార్యాలయంలో వ్యవసాయ అధికారులు, ఉద్యోగులు, వ్యవసాయ డీలర్లు ఘనంగా సత్కరించారు.

షాదీఖానాకు నూతన కమిటీ నియామకం

నూతన కమిటీ సభ్యులను అభినందిస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసరావు

టి.నగర్: వక్ఫ్ బోర్డు ద్వారా నగరంలో బిలాల్ మస్జిద్, షాదీ ఖానాకు 11 మందితో కమిటీని నియమించారు. నూతన కమిటీ వివరాలను అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శుక్రవారం ప్రకటించారు. కమిటీ అధ్యక్షుడిగా మహ్మద్ ఇమాముద్దీన్, ఉపాధ్యక్షులుగా అబ్దుల్ అజీమ్, కార్యదర్శిగా మహ్మద్ కలీముల్లా ఖాన్, కోశాధికారిగా అల్లాఉద్దీన్ షరీఫ్, సభ్యులుగా యూనస్ అమీర్, షేక్ రబ్బానీ, మహ్మద్ ఫిరోజ్ ఉస్సేన్, మహ్మద్ బషీర్ అహ్మద్, షేక్ అబ్దుల్ కరీమ్, సయ్యద్ రఫీ, మహ్మద్ అబ్బాస్ ను నియమించారు. ఈ కమిటీ రెండేళ్ల పాటు వక్ఫ్ బోర్డు ఆస్తుల సంరక్షణకు కృషి చేస్తుందన్నారు. తెదేపా, జనసేన, భాజపా నేతలు సంధానించి కమిటీలో వేయడం జరిగిందన్నారు.

ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్‌గా శివప్రసాద్

రాజమహేంద్రవరం వైద్యం: రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్‌గా డాక్టర్ కేవీ శివప్రసాద్ శుక్రవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ ప్రిన్సిపల్‌గా పనిచేసిన డాక్టర్ సౌభాగ్యలక్ష్మి ఉద్యోగ విరమణ చేయడంతో కళాశాలలోని ఫార్మకాలజీ ప్రొఫెసర్‌గా ఉన్న డాక్టర్ శివప్రసాద్ పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ వైద్య విద్య సంచాలకుడు(డీఎంఈ) డాక్టర్ రఘునందన్ గంభీర్ ఉత్తర్వులు జారీ చేశారు. కళాశాల అధికారులు, సిబ్బంది కొత్త ప్రిన్సిపల్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

స్ట్రాంగ్‌రూమ్‌ల భద్రతపై ఆరా

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరించి లాలాచెరువు సమీపంలోని గోదాముల ఆవరణలో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్‌రూమ్‌లను శుక్రవారం జిల్లా రెవెన్యూ అధికారి సీతారామమూర్తి, రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్.కృష్ణనాయక్ తనిఖీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్‌రూమ్‌లను సందర్శించి భద్రత ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, నిరంతర పర్యవేక్షణ తదితర అంశాలు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం రిజిస్టర్లలో డీఆర్వో సంతకాలు చేశారు. అర్బన్ తహసీల్దార్ పాపారావు, జనసేన పార్టీ ఎన్నికల ఇన్‌ఛార్జ్ నారాయణరావు, భాజపా సీనియర్ నాయకుడు రామచంద్రరావు, ఎన్నికల విభాగం సిబ్బంది, భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.

అవినీతిపై పోరాటం

గెయిల్ అధికారులు, విద్యార్థుల ప్రదర్శన

టి.నగర్, న్యూస్‌టుడే: గెయిల్ సంస్థ ఆధ్వర్యంలో విజిలెన్స్ ఎవేర్‌నెస్ వీక్-2025లో భాగంగా శుక్రవారం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. గెయిల్ అధికారులు, విద్యార్థులు కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. అవినీతికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆయా కళాశాలల్లో నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గెయిల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం వైద్యం

అమ్మకు అండగా..!

జీజీహెచ్ మాతాశిశు విభాగంలో మెరుగైన సేవలు

రాజమహేంద్రవరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మాతాశిశు విభాగంలో గర్భిణులు, బాలింతలకు అత్యాధునిక వసతులతో మెరుగైన వైద్య చికిత్స అందుతోంది. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి రూ.లక్షలు చెల్లించలేని వారిని ఆదుకుంటూ విలువైన సేవలందిస్తోంది. ఓపీ, ప్రసవాలు, గైనిక్ సంబంధిత శస్త్రచికిత్సలు వేల సంఖ్యలో చేస్తూ అభినందనలు అందుకుంటోంది. ప్రతి రోజు 15 వరకు ప్రసవాలు పోస్తూ నెలకు మూడు వేలకు పైగా ఓపీతో ప్రత్యేకత చాటుతోంది. ఈ నెల 27వ తేదీ నుంచి నెట్‌వర్క్ ఆసుపత్రుల సమ్మె కారణంగా మరింత ఓపీ, ఐపీ పెరిగినా ఎలాంటి ఇబ్బంది లేకుండా విస్తృత సేవలందిస్తున్నారు.

చికిత్స పొందుతున్న బాలింతలు

పెరిగిన ఓపీ, ఐపీ..

జీజీహెచ్‌లోని మాతాశిశు విభాగం 100 పడకలతో సేవలందిస్తోంది. ఆ విభాగ హెచ్‌వోడీ డాక్టర్ అక్కమాంబ ఆధ్వర్యంలో వైద్యులు అల్ట్రాసౌండ్ పరీక్షలు చేయడం, ప్రసవాలు పోయడం, ఇతర ప్రసూతి సంబంధిత ఇబ్బందులున్న వారికి శస్త్రచికిత్సలు మెరుగైన రీతిలో నిర్వహిస్తున్నారు. గత ఏడాది రోజుకు వందలోపు ఓపీ ఉంటే ప్రస్తుతం ఆ సంఖ్య 120-150 వరకు పెరిగింది. గతంలో ప్రసవాలు 300 లోపు జరిగితే ప్రస్తుతం 400 వరకు నిర్వహిస్తున్నారు. ప్రసూతి సంబంధిత ఇబ్బందులు, గర్భసంచిలో రాళ్లు, కొన్ని క్యాన్సర్ కేసులకు సైతం శస్త్రచికిత్సలు చేసి బాగా అనిపిస్తున్నారు.

మాతాశిశు విభాగంలో ఇలా..

ఏడాది	ఓపీ	ఐపీ	ప్రసవాలు	శస్త్రచికిత్సలు
2023	25,243	5,870	3,754	3,263
2024	31,035	6,076	3,666	3,264
2025	29,786	4,532	2,696	3,560

(అక్టోబర్ 27 వరకు)

సాధారణ ప్రసవాలకే మొగ్గు

సాధారణ ప్రసవాలతో మహిళలకు ఎన్నో ఉపయోగాలుంటాయి. ప్రైవేటు ఆసుపత్రుల్లో 85 శాతం ప్రసవాలు శస్త్రచికిత్సల ద్వారానే జరుగుతున్నాయి. జీజీహెచ్‌లోని మాతాశిశు విభాగంలో 50 శాతం ప్రసవాలన్నీ సాధారణమే. 2024లో 3,666 ప్రసవాలు జరిగితే అందులో 1,863 సాధారణ ప్రసవాలు పోశారు. 2025 అక్టోబరు 25 వరకు 2,700 ప్రసవాలు జరిగితే 1,300 మాత్రమే శస్త్రచికిత్స చేశారు. మిగిలినవన్నీ సాధారణ ప్రసవాలు పోశారు.

'జీజీహెచ్‌లోని మాతాశిశు విభాగంలో మెరుగైన సేవలందుతున్నాయి. అత్యాధునిక పరికరాలు, సుశిక్షితులైన వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారు. హెచ్‌డీయూ, వార్డుల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ఇటీవల మరింత ఓపీ, ఐపీ పెరిగింది. ప్రజలు సేవలను సద్వినియోగం చేసుకోవాలి.' అని సూపరింటెండెంట్ సౌభాగ్యలక్ష్మి అన్నారు.

2న వనసమారాధన

టి.నగర్: ఈ నెల 2న జంగారెడ్డిగూడెంలో శెట్టిబలిజ కార్తిక వన సమారాధన విజయవంతం చేయాలని శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కుడుపూడి సత్తిబాబు తెలిపారు. శుక్రవారం వెంకటేశ్వరనగర్‌లో శెట్టిబలిజ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

కిక్‌బాక్సింగ్ పోటీల్లో ప్రతిభ

శ్యామలాసెంటర్: జిల్లా కిక్ బాక్సింగ్ సంఘం ఆధ్వర్యంలో గత నెల 26న శ్రీమారుతి మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో జరిగిన కిక్‌బాక్సింగ్ రాష్ట్రస్థాయి పోటీల్లో ది ఫ్యూచర్‌కిడ్స్ పాఠశాల విద్యార్థిని సయ్యద్ సమ్లీనా సన బంగారు పతకం సాధించారని పీడీ విజయ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సమ్లీనా సనను పాఠశాల ప్రిన్సిపల్ శేషగిరి, అధ్యాపకులు, పీడీలు అభినందించారు.

ఇన్‌ఛార్జి ఏడీఏగా సూర్యరమేష్

వి.ఎల్.పురం: రాజమహేంద్రవరం ఇన్‌ఛార్జి సహాయ వ్యవసాయ సంచాలకులుగా శుక్రవారం కె.సూర్యరమేష్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఏడీఏగా పనిచేసిన శ్రీనివాసరెడ్డి ఉద్యోగ విరమణ పొందారు. ఇదే కార్యాలయంలో పీఏ టు ఏడీగా పనిచేస్తున్న సూర్యరమేష్‌కు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగిస్తూ వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు ఎన్జీవో సంఘ ఛైర్మన్ మీసాల మాధవరావు, ఏఈవో సంఘ అధ్యక్షుడు వేణుమాధవ్, వ్యవసాయ అధికారుల సంఘ అధ్యక్షుడు కృష్ణ తదితరులు అభినందనలు తెలిపారు.

ఇందిరాగాంధీ వర్ధంతి

దేవీచౌక్, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాంధీ అత్యంత బలమైన ప్రధానిగా గుర్తింపు తెచ్చుకున్నారని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. శుక్రవారం ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా, నగర కాంగ్రెస్ నాయకులు వేర్వేరుగా ఆమె విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో సీతంపేటలోని రాజీవ్ గాంధీ పార్కులో, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ ఆధ్వర్యంలో జాంపేట వంతెన వద్ద విగ్రహాలకు నివాళులర్పించారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

దేవీచౌక్, న్యూస్‌టుడే: అత్యవసర మరమ్మతులకు శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

సమయం: ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రాంతాలు: భాస్కర్‌నగర్, దుర్గానగర్, సుబ్రహ్మణ్యనగర్, సీటీఆర్ఐ రోడ్డు, ఆర్అండ్‌బీ అతిథి గృహం, అల్లు రామలింగయ్య హోమియోపతి కళాశాల ప్రాంతం.

సమయం: ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రాంతాలు: ఏపీ పేపరుమిల్లు రోడ్డు, లాల్ బహదూర్‌శాస్త్రి రోడ్డు, శ్రీరామ్‌నగర్, ఈఎస్ఐ ఆసుపత్రి వెనుక ప్రాంతం.

వ్యాసరచన.. మేధో వికాసానికి నిచ్చెన

● 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: స్థానిక శ్రీరామ్‌నగర్ ప్రగతి పాఠశాలలో శుక్రవారం ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎమ్‌డీ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ పోటీతత్వంతోనే విద్యార్థుల్లో ప్రతిభ గుర్తించవచ్చన్నారు. వ్యాసరచనతో విద్యార్థుల్లో సామర్థ్యాలు మెరుగుపడతాయన్నారు. ఆర్.ఇందు (8వ తరగతి), కె.జ్యోత్స్న సుందరి (9వ తరగతి), కె.తన్వి (8వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. అనంతరం ఈనాడు సమకూర్చిన బహుమతులను కరస్పాండెంట్ ఎన్.పూర్ణచంద్రరావు, అబ్దుల్ రెహమాన్ అందించారు. మార్గరేట్ బెన్ని, ఎ.నిర్మల న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

విజేతలతో ప్రగతి పాఠశాల యాజమాన్యం

వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు

శ్రీ సద్గురు విద్యాలయం పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. ఎం.జ్యోతిస్వరూప (9వ తరగతి), ఎస్.శరణ్య (9వ తరగతి), వై.భాగ్యశ్రీ (8వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు కరస్పాండెంట్ ఎం.వేదమని, ప్రిన్సిపల్ బి.చాముండేశ్వరి అందించారు. ఎన్.సునీత, ఎం.ఉషాదేవి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

విజేతలతో శ్రీసద్గురు పాఠశాల యాజమాన్యం

పోటీల్లో విద్యార్థులు

అవినీతి రహిత సమాజానికి కృషి

ర్యాలీ నిర్వహిస్తున్న అనిశా అధికారులు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: అవినీతి రహిత సమాజ స్థాపనకు కృషి చేయాలని అవినీతి నిరోధకశాఖ రాజమహేంద్రవరం డీఎస్పీ కిషోర్‌కుమార్ పిలుపునిచ్చారు. విజిలెన్సు అవగాహన వారోత్సవాలు పురస్కరించుకుని శుక్రవారం అనిశా అధికారులు రాజమహేంద్రవరంలో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే టోల్‌ఫ్రీ నంబరు 1064 లేదా 94404 46160 లేదా 94404 46161 నంబర్లకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఏకేజీ జూనియర్ కళాశాల, అక్షరశ్రీ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనిశా ఇన్‌స్పెక్టర్లు డి.వాసుకృష్ణ, వై.సతీష్, ఎస్సై విల్సన్‌బాబు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

భద్రతలేని ఫ్యూజ్ బాక్సులు

నగరంలోని విద్యుత్తు స్తంభాలకు ఫ్యూజ్ బాక్సులకు మూతలు లేకపోవడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. రాజమహేంద్రవరం గ్రామీణం భవానీపురంలో ఫ్యూజ్ బాక్స్ వెనుక భాగం పూర్తిగా తుప్పుపట్టి పాడైపోయింది. నెలకు మూడు సార్లు గంటల తరబడి విద్యుత్తు సరఫరా నిలిపివేసి నిర్వహణ పనులు చేపడుతున్న సిబ్బంది వీటిపై దృష్టి సారించి, కొత్తవి ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, దేవీచౌక్

చూడకుంటే అంతే

కృష్ణారావుపేటలోని రహదారిపై ఉన్న స్తంభం అడుగు భాగం ఇది. నగరంలో పలు ప్రాంతాల్లో రహదారికి మధ్య ఉన్న పాత ఇనుప విద్యుత్తు స్తంభాలను పూర్తిస్థాయిలో తొలగించకుండానే నూతన స్తంభాలు ఏర్పాటు చేశారు. స్తంభాల అడుగు భాగాలు రహదారిపై ప్రమాదకరంగా మారాయి. సంబంధిత అధికారులు స్పందించి ఇలాంటి స్తంభాలను పూర్తిగా తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

తవ్వారు.. వదిలేశారు

స్థానిక రామచంద్రరావుపేట వద్ద దేవీచౌక్-పేపరుమిల్లు రహదారిలో పైపులైను మరమ్మతులకు సీసీ రోడ్డును తవ్వేసి అలాగే వదిలివేయడంతో ప్రమాకరంగా మారింది. గత ఎన్నికల ముందే ఈ మార్గంలో సీసీ రోడ్డు నిర్మించారు. పక్కనే ఉన్న మురుగు కాలువల స్లాబులను కూడా సక్రమంగా వేయలేదు. తవ్వి ఎనిమిది నెలలైనా ఇంత వరకు తవ్విన రోడ్డు పూడ్చలేదని స్థానికులు విమర్శిస్తున్నారు. –న్యూస్‌టుడే, దేవీచౌక్

అపసవ్య దిశలో ప్రయాణం

మోరంపూడి కూడలి వద్ద నిత్యం వాహనాలు అడ్డదిడ్డంగా పయనిస్తున్నాయి. ట్రాఫిక్ అధికారులు అవగాహన కల్పిస్తున్నా.. కొందరు చోదకుల్లో మార్పు రావడం లేదు. ఇలాంటి ప్రయాణాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

పేపరుమిల్లు సిబ్బందిని బెదిరిస్తున్న వ్యక్తిపై కేసు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని పేపరుమిల్లు వెనుక కోటిలింగాలపేటకు ఆనుకుని గోడ నిర్మిస్తున్న సిబ్బందిని ఓ వ్యక్తి బెదిరించి దౌర్జన్యం చేశారని మూడోపట్టణ పోలీసుస్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదైంది. పేపరుమిల్లు సిబ్బంది కోటిలింగాల పేట సమీపంలో వారి స్థలంలో గోడ కడుతుండగా స్థానికుడు మర్రి పుష్పరాజు వారిని అడ్డుకుని దౌర్జన్యం చేశారని ఫిర్యాదు చేశారు. దీనిపై మూడోపట్టణ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేశారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): నగరంలోని దోబీఘాట్ వద్ద శుక్రవారం మధ్యాహ్నం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు రెండో పట్టణ పోలీసులు తెలిపారు. మృతుడి వయసు 30-40 ఏళ్ల మధ్య ఉంటుందని, మృతదేహం చూసేందుకు వీలులేని స్థితిలో ఉందన్నారు. స్థానిక వీఆర్వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

విద్యుదాఘాతంతో ముగ్గురికి గాయాలు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: విద్యుదాఘాతానికి ముగ్గురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. గోదావరి రైల్వేస్టేషన్ సమీపంలో రైల్వే ఆర్చ్ వంతెనపై శుక్రవారం మధ్యాహ్నం ఈ సంఘటన చోటు చేసుకుంది. రాజమహేంద్రవరం జీఆర్పీ సిబ్బంది తెలిపిన వివరాలు.. రైల్వే ఆర్చ్ వంతెనపై ఒక ప్రైవేటు సంస్థ చేపడుతున్న విద్యుత్తు లైన్ల మరమ్మతులు చేస్తుండగా పశ్చిమబంగాకు చెందిన వానడిసింగ్, విదేశీదోలయ్, లక్ష్మీరామ్‌హిమ్రాన్ ప్రమాదానికి గురయ్యారు. వీరిని చికిత్స నిమిత్తం నగరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. జీఆర్పీ సిబ్బంది కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఐక్యంగా అడుగులు..!

● పటేల్ సేవలు చిరస్మరణీయం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, కలెక్టరేట్, కంబాలచెరువు, దేవీచౌక్, శ్యామలాసెంటర్ న్యూస్‌టుడే : భారత తొలి హోంమంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా రాజమహేంద్రవరం కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ కళాశాల విద్యార్థినులు ఐక్యతా ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపల్ రాఘవ కుమారి తదితరులు పాల్గొన్నారు. ● ఆదిత్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఐక్యతా ర్యాలీ నిర్వహించారు ● కలెక్టరేట్ ఆవరణలో పటేల్ చిత్రపటానికి జేసీ కలెక్టర్ మేఘాస్వరూప్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ● దేశ సమైక్యతకు పాటుపడిన ఉక్కుమనిషి పటేల్ అని జిల్లా ఎస్పీ డి.నరసింహకిషోర్ పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలోని జిల్లా పోలీసు కార్యాలయం నుంచి లాలాచెరువు కూడలి వరకు రన్ ఫర్ యూనిటీ పేరిట ప్రదర్శన చేశారు. ● రాజమహేంద్రవరంలోని సీఆర్పీఎఫ్ 42వ బెటాలియన్ కమాండెంట్ ధర్మప్రకాశ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఐక్యత ర్యాలీ నిర్వహించారు. ● భాజపా ఆధ్వర్యంలో ఐక్యత ర్యాలీ నిర్వహించారు. అంతకు ముందు స్థానిక క్వారీ సెంటర్ సమీపంలో జిల్లా భాజపా కార్యాలయంలో పటేల్ చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలవేసి నివాళి అర్పించారు. ● డీఈవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డీఎస్ఈవో కె.వాసుదేవరావు మాట్లాడుతూ 560 సంస్థానాలను ఒక్కటిగా కలిపి దేశ ఐక్యతకు పటేల్ కృషి చేశారని పేర్కొన్నారు. ● రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర మాట్లాడారు. పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

నగరంలో విద్యార్థుల ప్రదర్శన

లాలాచెరువు కూడలి వద్ద ప్రదర్శన చేస్తున్న పోలీసులు, సీఆర్పీఎఫ్ జవాన్లు

మారని తీరు..

● ఆర్టీసీ కాంప్లెక్సులో పలు దుకాణాలపై కేసులు

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం:

స్థానిక ఆర్టీసీ కాంప్లెక్సులోని పలు దుకాణదారుల (స్టాల్స్) నిర్వాహకుల తీరు మారడం లేదు. నిబంధనల ఉల్లంఘనపై తరచూ కేసులు నమోదు చేసి అపరాధ రుసుం విధిస్తున్నా మార్పు కన్పించడం లేదు. ఇటీవలే తూనికల కొలతల అధికారుల తనిఖీలు నిర్వహించి ఒక స్టాల్‌పై కేసు నమోదు చేయడంతోపాటు నిబంధనలకు విరుద్ధంగా వివిధ ఉత్పత్తుల విక్రయాలు సాగించే స్టాల్ నిర్వాహకులపై చర్యలు తప్పవని హెచ్చరించినా యథావిధిగానే కొందరు నిబంధనలు ఉల్లంఘిస్తూ వ్యాపారాలు సాగిస్తున్నారు. లీజు ప్రాతిపదికన ఆర్టీసీ అధికారులు స్టాళ్లు కేటాయించే ముందు ఏ ఉత్పత్తులకు అనుమతించారో వాటినే విక్రయించాల్సి ఉంది.

కొందరు అనుమతి లేని ఉత్పత్తులను కూడా విక్రయిస్తుండటం, కొందరు ముద్రిత ధర కంటే అధిక ధరలు వసూలు చేస్తూ ప్రయాణికులను దోచుకుంటుండటంపై మళ్లీ ఫిర్యాదులు వస్తుండటంతో అధికారుల ఆదేశాల మేరకు ఆర్టీసీ భద్రత సిబ్బంది, బస్‌స్టేషన్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. నిబంధనలు ఉల్లంఘించే ఆరు దుకాణాలపై కేసులు నమోదు చేసి మొత్తం రూ.6 వేలు అపరాధరుసుం విధించారు.

అతిక్రమణ ఇలా..

● మిల్క్ డెయిరీ వ్యాపారానికి కేటాయించిన స్టాల్‌లో అనధికారికంగా హాట్‌చిప్స్, బేకరీ ఉత్పత్తులు విక్రయిస్తుండటంతో కేసు నమోదు చేశారు. ● పాప్ కార్న్ విక్రయాల స్టాల్ వద్ద ముద్రిత ధరల పట్టిక తారుమారు చేయడంపై కేసు నమోదు చేసి అపరాధ రుసుం విధించారు. ● పండ్లరసాల విక్రయాలకు కేటాయించిన స్టాల్‌లో బాదం మిల్క్ విక్రయిస్తుండటంపై కేసు నమోదు చేశారు. ● సోడా, శీతలపానీయాల విక్రయాలకు కేటాయించిన దుకాణంలో రూ.40 ధర ఉండే శీతలపానీయం బాటిల్‌ను రూ.45 చొప్పున ప్రయాణికులకు విక్రయించడాన్ని గుర్తించారు. ● మిల్క్ డెయిరీ వ్యాపారాలకు కేటాయించిన మరో స్టాల్‌లో అనధికారికంగా టీ విక్రయిస్తుండటంపై కేసు నమోదు చేశారు.

పల్లె వెలుగు ప్రాంగణం వద్ద బాదంమిల్క్‌ను సొంతంగా తయారు చేసి ఖాళీ సీసాల్లో నింపుతున్నారు ఇలా..

మరుగుదొడ్ల నిర్వాహకుల అక్రమ వసూళ్లు

బస్టాండ్‌లోని మరుగుదొడ్ల నిర్వాహకులు ప్రయాణికుల నుంచి అక్రమ వసూళ్లు చేస్తున్నారనే ఫిర్యాదు వస్తున్నాయి. మరుగుదొడ్ల నిర్వహణ లీజు ఒప్పందం ప్రకారం మలవిసర్జనకు మాత్రమే రూ.5 చొప్పున తీసుకోవాలి. మూత్ర విసర్జనకు డబ్బులు వసూలు చేయకూడదు. అయితే ఇక్కడి నిర్వాహకులు దీనికి కూడా రూ.10 చొప్పున అక్రమంగా వసూలు చేస్తుండటంతో కేసు నమోదు చేసి అపరాధరుసుం విధించారు. బస్టాండ్‌లోని స్టాళ్లు, మరుగుదొడ్ల నిర్వహణపై నిరంతరం తనిఖీలు కొనసాగిస్తామని, నిబంధనలు అతిక్రమించే వారిపై చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ డీఎం కె.మాధవ్ హెచ్చరించారు.

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE (SENIOR DIVISION) ELURU, W.G.DISTRICT
E.P.No. 14/2024 in O.S.No. 377/2015
Between:
Annamreddy Viswanadham ... D.Hr
And
Nakka Paul Krupavaram (Died) and others .. J.Drs
(J.Dr-2) Nakka Anuradha, W/o. (Late) Paul Krupavaram
(J.Dr-3) Nakka Spandana, D/o. (Late) Paul Krupavaram
(J.Dr-4) Nakka Kalpana, D/o. (Late) Paul Krupavaram
(J.Dr-5) Nakka Sindhuri, D/o. (Late) Paul Krupavaram
(J.Dr-6) Nakka Vamsi Krishna, S/o. (Late) Paul Krupavaram
All above parties R/o. D.No. 46-15-29/A, Danavaipeta, Rajahmundry City, E.G.Dist., JCJC
కోర్టు ప్రకటన
పై నెంబరు గల E.P.No. 14/2024, JDrs 2 to 5 కు ఎన్నిసార్లు కోర్టు నోటీసులు పంపించిన పుచ్చుకోకుండా కాలయాపన చేయుచున్నారు. శ్రీ కోర్టు వారు నోటీసులు అమలు నిమిత్తం Paper Publication కు Order వేసియున్నారు. కావున పై వారికి ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు ఎదుట ది. 10-11-2025వ తేదీన ఉదయం 10.30 నిమిషములకు స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరు కావలెను. లేనిచో మీ పరోక్షమున తీర్పు చెప్పబడును.
Be pleased to consider
Sd/- Nekkaraganti Narasimha Rao (N.N.R)
ఏలూరు Advocate, Eluru
తేది: 25-10-25 Cell: 98481 18984

India Khelo Football Scout On Wheels football selection trials
Boys and Girls born between 2008-2015
Talented players will be connected to ISL and I-League professional clubs and academies
Registration fees Boys 120/- and Girls free
2nd November, 2025
8 am reporting time
Venue - Government Arts College
https://maps.app.goo.gl/cWcTasM8F6oubTBM9
Players to bring water bottles and aadhar/date of birth certificates
Successfully completed the program in Visakhapatnam on 26th October and now moving to Rajahmundry
The program is supported by AP Tourism and AP Football Association
Please Contact : 86550 04448 for any Questions

అపోలో హాస్పిటల్స్ హైదరాబాద్
ప్రఖ్యాత పల్మనాలజీ వైద్య నిపుణులచే ఇప్పుడు రాజమండ్రిలో
Apollo HOSPITALS
పల్మనాలజీ క్లినిక్

డా గోగినేని రత్నాకర రావు
MD - General Medicine (AIIMS-New Delhi), DM - Pulmonary & Critical Care Medicine (PGIMER-Chandigarh)
సీనియర్ కన్సల్టెంట్ - పల్మనాలజిస్ట్
ప్రతి ఆదివారము (నవంబర్ 2025) | 9 am - 5 pm
గౌతమ్ యూరాలజీ & కిడ్నీ సెంటర్, టి.టి.డి. కళ్యాణ మండపం రోడ్డు, రాజమండ్రి.
• ఆయాసం • దగ్గు • కఫం పడుట (కఫం నందు రక్తం) • పిల్లి కూతలు • శ్వాసతీసుకొనుటలో శబ్దం రావుట • ఉబ్బసం • COPD • ఎంఫిసెమా • ఊపిరితిత్తులలో నీరు చేరుట
• ఊపిరితిత్తుల క్యాన్సర్ • ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ • క్షయ వ్యాధి • బ్రాంకీయెక్టాసిస్ • ఐ ఎల్ డి • శ్వాసకోశ వ్యాధులు • నిద్రలో గురక • నిద్ర సంబంధిత వ్యాధులు
• ఫ్లెక్సిబుల్ బ్రాంకోస్కోపీ • రిజిడ్ బ్రాంకోస్కోపీ • థొరాకోస్కోపీ • లినియార్ & రేడియల్ EBUS • శ్వాస మార్గములో ఏవైనా పదార్థములు తీసివేయుట
అపాయింట్మెంట్ కొరకు: 7416443331 / 8074936811

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

సీసీ కెమెరాల నిఘాతో చోరీల నియంత్రణ

బిక్కవోలు: బంగారం ధరలు విపరీతంగా పెరగడంతో దొంగతనాలు కూడా పెరిగాయని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని బిక్కవోలు ఎస్సై రవిచంద్రకుమార్ సూచించారు. కొంకుదురు సచివాలయంలో శుక్రవారం ఆయన గ్రామ పెద్దలతో కలసి మాట్లాడారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో దొంగతనాలకు అడ్డుకట్ట వేయొచ్చన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామ పెద్దలు కొవ్వూరి వేణుగోపాలరెడ్డి, సత్తి నాగిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి కర్రి సత్యనారాయణరెడ్డి తదితరులతో మాట్లాడారు. కొంకుదురు సావారం రోడ్డులో రెండు ఏర్పాటు చేశామని, కొంకుదురు వద్ద కూడా పెడితే బాగుంటుందన్నారు.

బాధ్యతల స్వీకరణ

వి.ఎల్.పురం: రాజమహేంద్రవరం ఇన్‌ఛార్జి సహాయ వ్యవసాయ సంచాలకులుగా శుక్రవారం కె.సూర్యరమేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు ఇక్కడ ఏడీఏగా పనిచేసిన శ్రీనివాసరెడ్డి ఉద్యోగ విరమణ పొందారు.

15న ఏపీఎన్జీవో ఎన్నికలు

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: ఏపీఎన్జీవో ధవళేశ్వరం యూనిట్ ఎన్నికలు ఈనెల 15న నిర్వహించనున్నట్లు జిల్లా అడహాక్ కమిటీ ఛైర్మన్ మీసాల మాధవరావు తెలిపారు. 2న ఓటర్ల నమోదు, 6న నామినేషన్, 15న ఎన్నికలు జరుగుతాయన్నారు. ఎన్నికల అధికారిగా నిడదవోలు యూనిట్ అధ్యక్షుడు నందీశ్వరరావు, సహాయ ఎన్నికల అధికారిగా కె.జయంత్, ఎన్నికల పర్యవేక్షణ అధికారిగా ఎస్ ప్రవీణ్‌కుమార్‌లను నియమించినట్లు తెలిపారు.

ప్రజారోగ్యంపై నిరంతర పర్యవేక్షణ

కోరుకొండ, న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రజల ఆరోగ్య భద్రత కోసం నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కె.వెంకటేశ్వరరావు సిబ్బందిని ఆదేశించారు. కోరుకొండ పీహెచ్‌సీతో పాటు శ్రీరంగపట్నంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. తుపాను తర్వాత చేపడుతున్న వైద్య చర్యలు, తాగునీటి నిల్వల పరిశుభ్రత, దోమల నివారణ చర్యలు, గృహ సర్వే కార్యక్రమాలపై సమీక్షించారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, చెత్త, మురుగునీటిని సకాలంలో తొలగించి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.

వివరాలు తెలుసుకుంటున్న డీఎంహెచ్‌వో

నిరుద్యోగ యువతకు శిక్షణ తరగతులు

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు ఆర్‌ఏఎంపీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పారిశ్రామిక అధికారి వాణిధర్‌రామర్ సూచించారు. అనపర్తి శ్రీసాయిమాధవి డిగ్రీ కళాశాలలో నిరుద్యోగ యువతకు శిక్షణ తరగతులు ప్రారంభించారు. గ్రామీణ యువతీ యువకులకు వివిధ అంశాలపై ఉచితంగా శిక్షణ ఇస్తామన్నారు. 20 రోజుల పాటు జరుగుతాయన్నారు. వివరాలకు 8008436326 నంబరులో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌టీఐ హెచ్ నోడల్ అధికారి సత్యప్రకాశ్, ప్రాజెక్టు కోఆర్డినేటర్ అహ్మద్ ఉస్మాన్, షేక్ షాహిన్, ప్రిన్సిపల్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పనిచేయని యంత్రం.. పగబట్టిన మశకం

బిక్కవోలు మండలంలో 8 ఫాగింగ్ యంత్రాలు ఇచ్చారు. వాటిని పంచాయతీలకు పంపిణీ చేశారు. ఎలా ఉపయోగించాలో తెలియక పక్కన పెట్టేశారు. కేవలం రెండు పంచాయతీల్లో మాత్రమే ఉపయోగించారు. అవి కూడా పాడై పోవడంతో పక్కన పెట్టేశారు. బిక్కవోలులోనే కాదు దాదాపు అన్ని మండలాల్లోనూ ఇదే పరిస్థితి.

మండలం	పంచాయతీలు	యంత్రాలు	వినియోగం
రా.గ్రామీణం	10	10	8
కడియం	11	11	6
రాజానగరం	27	24	11
కోరుకొండ	22	20	12
సీతానగరం	21	21	9
అనపర్తి	11	8	4
బిక్కవోలు	13	8	2
రంగంపేట	17	12	8

పరిశీలన

కడియం, న్యూస్‌టుడే: గత రెండు, మూడు నెలలుగా అడపాదడపా వర్షాలు పడుతూనే ఉన్నాయి. మొంథా ప్రభావంతో నాలుగు రోజుల క్రితం తీవ్రంగా పడ్డాయి. చాలా ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా జరగట్లేదు. ఎక్కడి వ్యర్థాలు అక్కడే నిలిచిపోయి దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయి. గత నెలలో విషజ్వరాల ప్రభావం ఎక్కువగా ఉండటంతో ఆసుపత్రులకు వెళ్లే వారి సంఖ్య పెరిగింది. గ్రామాల్లో ఫాగింగ్ జరగాల్సి ఉండగా పలుచోట్ల యంత్రాలు పనిచేయని పరిస్థితి. కొన్నిచోట్ల యంత్రాలు ఎలా ఉపయోగించాలో తెలియక వాడని పరిస్థితి ఉంటే, మరికొన్ని చోట్ల మరమ్మతులకు గురై మూలకు చేరాయి.

కడియంలో మూలకు చేరిన ఫాగింగ్ యంత్రం

సగం కూడా పనిచేయట్లేదు..

రాజమహేంద్రవరం గ్రామీణం, రాజానగరం, అనపర్తి నియోజకవర్గాల్లో 8 మండలాలు ఉన్నాయి. అందులో 132 పంచాయతీలు ఉండగా సుమారు 114 యంత్రాలు పంపిణీ చేశారు. అందులో 60 పని చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. అందులో కూడా కొన్ని పనిచేయట్లేదనే వాదన ఉంది. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే సగానికి పైగా పనిచేయట్లేదని కిందిస్థాయి సిబ్బంది చెబుతున్నారు.

నిర్వహణ భారంతో..

రెండేళ్ల క్రితం పంచాయతీలకు సుమారు రూ.38 వేల విలువైన యంత్రాలు అందించారు. ఈ మొత్తాన్ని ఆయా పంచాయతీల నుంచే వసూలు చేశారు. వీటి నిర్వహణ భారం సైతం వాటిపైనే ఉంది. లీటరు ఇంధనం పోస్తే 100 మీటర్ల వరకు పిచికారీ చేయొచ్చు. ఈ లెక్కన దాదాపు రూ.1,300 ఖర్చు అవుతుంది. ఆ మొత్తాన్ని పంచాయతీ నిధుల నుంచే ఖర్చు చేయాల్సి ఉంది. నిర్వహణ భారానికి తోడు పాడైతే ఇక్కడ మరమ్మతులు చేసే పరిస్థితి లేదు. వాటిని గుంటూరుకు పంపించాల్సి ఉంది. దీంతో చాలాచోట్ల వీటిని వినియోగించట్లేదు. కొన్ని పంచాయతీల్లో అట్టపెట్టెల్లోనే భద్రంగా ఉన్నాయి. ఇప్పటికైనా వీటిని పూర్తిస్థాయి వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

పందలపాకలో వైద్య శిబిరం

బిక్కవోలు, న్యూస్‌టుడే: పందలపాకలోని 16 ఎకరాల కాలనీలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. కొంకుదురు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారి విజయలక్ష్మి హాజరై ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. తుపాను తర్వాత వచ్చే వ్యాధులు, వాటి నివారణ గురించి వివరించారు. చేతుల శుభ్రతపై అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలకు సూచనలు చేసి, 52 మందికి మందులు పంపిణీ చేశారు.

పాఠశాలలో మాక్ పోలింగ్

బిక్కవోలు, న్యూస్‌టుడే: మెళ్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవాటు కావాలనే ధ్యేయంతో నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి తెలిపారు. శుక్రవారం ఉదయం ఎన్నికల ప్రచారం నిర్వహించి, అనంతరం ఓటింగ్ ప్రక్రియ నిర్వహించామన్నారు. దీని గురించి విద్యార్థులకు పూర్తిగా వివరించామన్నారు. సోషల్ ఉపాధ్యాయుడు రామారెడ్డి పర్యవేక్షించారు.

వేమగిరిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గోరంట్ల

కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి

కడియం, న్యూస్‌టుడే: రైతుల శ్రేయస్సుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పేర్కొన్నారు. వేమగిరి ప్రాథమిక సహకార సంఘం వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల వద్ద నష్టపరిహారానికి బాధిత రైతుల నుంచి వివరాలు సేకరిస్తున్నారన్నారు. ఏఎంసీ వెలుగుబంటి సత్యప్రసాద్, సహకార సంఘం ఛైర్మన్ డాక్టర్ వెలుగుబంటి వెంకటాచలం, తహసీల్దారు సునీల్‌కుమార్, ఎంపీడీవో రమేశ్, చెల్లుబోయిన శ్రీను, పితాని శివరామకృష్ణ వాసంశెట్టి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల అందజేత

మొంథా తుపాను ప్రభావంతో కడియంలో ఏర్పాటు చేసిన పునరావాసకేంద్రానికి వచ్చిన వేమగిరి, కడియం, పొట్టిలంక గ్రామాలకు చెందిన కుటుంబాలకు నిత్యావసరాలు ఇచ్చారు. వేమగిరిలో ఎమ్మెల్యే గోరంట్ల చేతుల మీదుగా అందజేశారు. ప్రభుత్వం తీసుకున్న ముందస్తు జాగ్రత్తలతో భారీ నష్టాల నుంచి కొంత ఉపశమనం దక్కిందన్నారు. ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పంపిణీ

సీతానగరం(కోరుకొండ), న్యూస్‌టుడే: సీతానగరం మండలంలోని ఆయా గ్రామాల్లో బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులను జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి శుక్రవారం పంపిణీ చేశారు. ముగ్గళ్లలో కూచిపూడి భానుమూర్తికి రూ.25 వేలు, నామాల వీరవెంకట సత్యనారాయణకు రూ.35 వేలు, సింగవరంలో బోయపూడి ప్రసాదరాజుకు రూ.22 వేలు, దేవుడులో బొమ్మిరెడ్డి సత్యనారాయణకు రూ.95 వేలు చొప్పున అందజేశారు.

అవినీతి రహిత సమాజానికి కృషి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): అవినీతి రహిత సమాజ స్థాపనకు కృషి చేయాలని అవినీతి నిరోధకశాఖ రాజమహేంద్రవరం డీఎస్పీ కిషోర్‌కుమార్ పిలుపునిచ్చారు. విజిలెన్సు అవగాహన వారోత్సవాల పురస్కరించుకుని శుక్రవారం అనిశా అధికారులు రాజమహేంద్రవరంలో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే టోల్‌ఫ్రీ నంబరు 1064 లేదా 94404 46160 లేదా 94404 46161 నంబర్లకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఏకేజీ జూనియర్ కళాశాల, అక్షరశ్రీ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనిశా ఇన్‌స్పెక్టర్లు డి.వాసుకృష్ణ, వై.సతీష్, ఎస్సై విల్సన్‌బాబు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

తుపాను బాధితులకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే బత్తుల

నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న అందజేస్తున్న ఎమ్మెల్యే

రాజానగరం, న్యూస్‌టుడే: తుపాను కారణంగా పునరావాస కేంద్రాలకు తరలించిన వరద ప్రభావిత ప్రాంత ప్రజలను ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ శుక్రవారం పలకరించారు. వారికి అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సమకూర్చిన 25 కిలోల బియ్యం, నిత్యావసరాలు అందజేశారు. కలవచర్లలో వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పంట పొలాలు, ఉద్యాన పంటలు నేలకొరిగి రైతన్నలకు తుఫాను భారీ నష్టం మిగిల్చిందన్నారు. మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, తహసీల్దారు జి.ఎ.ఎల్.ఎస్.దేవి, మండల వ్యవసాయ అధికారి సూర్యకుమార్, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాల్లో పర్యటన..

కోరుకొండ: మండలంలోని రాఘవపురంలో శుక్రవారం ఆయన పర్యటించారు. గ్రామంలో తుపానుకు దెబ్బతిన్న ఇళ్లను, పరసర ప్రాంతాల్లోని ఉద్యాన, వరి పంటలను, ముంపునకు గురైన వరికంకులను ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి గోడు విన్నారు. కూటమి ప్రభుత్వం పంట నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

బిక్కవోలులో ఇంటి నష్టాల అంచనా

బిక్కవోలు: తుపాను కారణంగా మండలంలో మొత్తం ఆరు గృహాలు దెబ్బతిన్నాయని తహసీల్దార్ కృష్ణ తెలిపారు. రంగాపురంలో రెండు ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని వాటికి రూ.35,000 నష్టం అంచనా వేసినట్లు చెప్పారు. బిక్కవోలులో రెండిళ్లు దెబ్బతిన్నాయన్నారు. ఒకటి పాక్షికంగా, మరొకటి పూర్తిగా దెబ్బతిందన్నారు. వీటికి రూ.60,000 అంచనా వేశామన్నారు. బలభద్రపురంలో ఒక ఇల్లు పూర్తిగా, ఆరికిరేవులలో మరో ఇల్లు పాక్షికంగా దెబ్బతిన్నాయన్నారు. పూర్తిగా దెబ్బతిన్న ఇంటికి రూ.45వేలు, మరోదానికి రూ.15వేలు అంచనా వేశామన్నారు.

మునిగిన పంటల పరిశీలన

బిక్కవోలు, అనపర్తి గ్రామీణం: మొంథా కారణంగా దెబ్బతిన్న వరి పొలాలను తెదేపా నాయకుడు నల్లమిల్లి మనోజ్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. శుక్రవారం కొమరిపాలెం, కొప్పవరంల్లోని పొలాలు పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం తప్పనిసరిగా ఆదుకుంటుందన్నారు. తెదేపా నేత కర్రి వెంకటరామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

గంగిపాముల బాలకృష్ణ, S/o సుబ్బారావు, D.No.6-374, 2వ వీధి, మల్లయ్యపేట, కాతేరు గ్రామం, రాజమండ్రి రూరల్ మండలం నందు నివశిస్తున్నారు. వీరికి సంబందించిన స్థలం తాలూకు డాక్యుమెంట్ నెం. 9928/2014 Dated 02-08-2014 of SRO, రాజమండ్రి. ఆ డాక్యుమెంట్‌ని మా ఇంటి వద్ద నుండి Xerox నిమిత్తం గోకవరం బస్టాండ్‌కి తీసుకొని వెళ్తుండగా మార్గమధ్యలో పడిపోయినది. పై డాక్యుమెంట్ దొరికినవారు తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.
If above site document found by you may please inform to me
99666 31371

క్రియ దస్తావేజు పోయినది

రావిపాటి వెంకటరాజు, S/o వీరబ్బాయి అనే వారియొక్క కోరుకొండ మండలం, కోటి రెవెన్యూ విలేజ్‌కు చెందిన సర్వే నెంబరు 53, డాక్యుమెంట్ నెంబరు 2927/1936 నాలుగు ఎకరాల 90 సెంట్లు ఒరిజినల్ క్రియ దస్తావేజు తీసుకుని కోటి గ్రామం నుంచి ఆటోపై బ్యాంకు పని నిమిత్తం కోరుకొండ వెళ్తుండగా మార్గ మధ్యలో ఏప్రిల్ 11వ తేదీన పడిపోయినవి. పై సర్వే నెంబరుపై వెదుళ్లపల్లి PACS నందు లోన్ కొరకు అప్లై చేసియున్నారు. కావున ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్ననూ 15 రోజుల్లోగా వెదుళ్లపల్లి PACS నందు సంప్రదించగలరు.
CEO: PACS, వెదుళ్లపల్లి
సెల్: 95738 69182

పెట్రోల్ బంకుల్లో తనిఖీలు

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: పెట్రోల్‌ద బంకుల్లో ఉచిత సేవల అందట్లేదు. దీనిపై 'ఈనాడు'లో శుక్రవారం 'ఉచిత సేవల ఊసేది' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనిపై జిల్లా సహాయ పౌరసరఫరాల అధికారి నాగాంజనేయులు స్పందించారు. రాజమహేంద్రవరంలో పలు పెట్రోలు బంకుల్లో తనిఖీలు చేశారు. మరుగుదొడ్లు, గాలి నింపే యంత్రాలు తదితరాలు పరిశీలించారు. నాణ్యత, సౌకర్యాలు పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు.

ఈనాడు కథనానికి స్పందన

మురుగుకూపాలు..

శాటిలైట్ సిటీ బి-బ్లాక్‌లోని ఇందిరమ్మ కాలనీలో మురుగు కాలువలు లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. గృహాల్లోని వాడకపు నీరు ఖాళీస్థలంలో చేరి మురుగుకూపంలా మారింది. గతంలో వేయించిన పైపు లైను వ్యవస్థ పాడై, నీరు కాలువలోకి ప్రవేశించకుండా అక్కడే నిలిచిపోతోంది. దోమల బెడద విపరీతంగా పెరుగుతోందని వాపోతున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మోరంపూడి

వెంటాడుతున్న పాముల భయం

శాటిలైట్ సిటీ బి-బ్లాక్‌లోని తాగునీటి ట్యాంక్ కింద తుప్పలు విపరీతంగా పెరిగాయి. రాత్రిపూట పాములు వస్తున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పరిసర ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి ఉందంటున్నారు. తాగునీటిలో నలకలు వస్తున్నాయని అంటున్నారు. ఇక్కడ వారానికి ఒకసారైనా శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మోరంపూడి

ఈవీఎంల భద్రతపై ఆరా

వి.ఎల్.పురం: కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరించి లాలాచెరువు సమీపంలోని గోదాముల ఆవరణలో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్‌రూమ్‌లను శుక్రవారం జిల్లా రెవెన్యూ అధికారి సీతారామమూర్తి, రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్.కృష్ణనాయక్ తనిఖీ చేశారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్‌ రూమ్‌ల భద్రతపై సమీక్షించారు.

India Khelo Football Scout On Wheels football selection trials
Boys and Girls born between 2008-2015
Talented players will be connected to ISL and I-League professional clubs and academies
Registration fees Boys 120/- and Girls free
2nd November, 2025
8 am reporting time
Venue - Government Arts College
https://maps.app.goo.gl/cWcTasM8F6oubTBM9
Players to bring water bottles and aadhar/date of birth certificates
Successfully completed the program in Visakhapatnam on 26th October and now moving to Rajahmundry
The program is supported by AP Tourism and AP Football Association
Please Contact : 86550 04448 for any Questions

సైబర్ నేరాలపై అప్రమత్తం

రాజానగరం, న్యూస్‌టుడే: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఉత్తర మండల డీఎస్పీ వై.శ్రీకాంత్ సూచించారు. కానవరంలోని గాయత్రీ విద్యాసంస్థలో సైబర్ క్రైమ్‌పై శుక్రవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. డీఎస్పీ మాట్లాడుతూ సైబర్ వలలో పడి విద్యార్థులు, యువకులు, వృద్ధులు మోసపోతున్నారని అన్నారు. అపరిచిత నంబర్ల నుంచి వచ్చే వాట్సాప్ సందేశాలు, ఫోన్లకు స్పందిచకూడదని సూచించారు. ఓటీపీలు ఎవరికీ చెప్పకూడదన్నారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో ఎలా పడతారో పీపీటీ ద్వారా వివరించారు. సీఐ ఎస్.వీరయ్య గౌడ్, కళాశాల కరస్పాండెంట్ వీవీఎస్ఎన్ మూర్తి, ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

రాజానగరం: దేశంలో విప్లవాత్మక సంస్కరణలు అమలు చేసిన దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ అని కాంగ్రెస్ పార్టీ రాజానగరం కోఆర్డినేటర్ డా.వై.శ్రీనివాస్ వడయార్, రాష్ట్ర ప్రసార కమిటీ ఛైర్మన్ డా.వై.ఎ.వడయార్ పేర్కొన్నారు. ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా రాజానగరం శివారు సూర్యారావుపేటలో ఇందిరాగాంధీ చిత్రపటానికి శుక్రవారం నివాళులర్పించారు. మిఠాయిలు, పండ్లు పంచి పెట్టారు. టి.కృపానందం, కె.నాగేశ్వరరావు, కె.రాహుల్, ఎం.రాజేష్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

గుప్తనిధులకు తవ్వకాలు.. అనపర్తి వాసిపై కేసు

గార్ల: మండలంలోని శేరిపురం, పినిరెడ్డిగూడెం సమీపంలోని ప్రాచీన కొండలమ్మ ఆలయంలో గుప్తనిధుల కోసం గురువారం రాత్రి తవ్వకాలు జరుపుతుండగా గ్రామస్థులు గమనించారు. సమాచారాన్ని పోలీసులకు అందజేశారు. ఎస్సై సాయికుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని అయిదుగురిని అదులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. అందులో అనపర్తికి చెందిన పెంకి సత్యనారాయణ ఉన్నారు. మొత్తంగా ఏడుగురిపై కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

'తార్‌మార్' తక్కెడ మార్

కిలో కొంటే..

బిక్కవోలులో ఇటీవల జరిగిన ఉత్సవాల్లో ఖర్జూరాలు కిలో చొప్పున విక్రయించారు. తీరా చూస్తే 850 గ్రాములు మాత్రమే ఉన్నాయి. బరువు ఎక్కువగా తూగేందుకు వాటిని తడపడంతో పాటు తూకాల్లో సైతం మతలబు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జరిగే వారపు సంతలు, సంబరాల్లో ఇలాంటి మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి.

బిక్కవోలు, న్యూస్‌టుడే: గ్రామాల్లోని పలు దుకాణాల్లో ఎలక్ట్రానిక్ తూనిక యంత్రాలు కాకుండా తూకాలే వినియోగిస్తున్నారు. అందులో గోల్‌మాల్ చేస్తున్నారు. కొన్నిచోట్ల ఎమ్మార్పీ ధరల కన్నా అధిక మొత్తానికి విక్రయిస్తున్నారు. అవగాహన లేకపోవడంతో పలువురు మోసపోతున్నారు. తూనికలు, కొలతల శాఖలో తగినంత సిబ్బంది లేకపోవడంతో తనిఖీలు జరగట్లేదు.

ఎనిమిదికి.. ముగ్గురే..

జిల్లాలో కనీసం 8 మంది సిబ్బంది ఉండాల్సింది ముగ్గురు మాత్రమే పని చేస్తున్నారు. తగినంత సిబ్బంది లేకపోవడంతో తనిఖీలు జరగట్లేదు. దీంతో కొంతమంది వ్యాపారులు యథేచ్ఛగా మోసాలకు పాల్పడుతున్నారు. జాతీయ వినియోగదారుల సహాయ కేంద్రానికి వచ్చిన ఫిర్యాదులకు మాత్రమే అధికారులు స్పందిస్తున్నారు. మిగిలిన వాటిని గురించి పట్టించుకోవట్లేదనే విమర్శలు ఉన్నాయి. నామమాత్రంగా పరిశీలించి, కేసులు నమోదు చేస్తున్నారు.

రూ.83.35 లక్షల జరిమానా..

రాజమహేంద్రవరం గ్రామీణం, రాజానగరం, అనపర్తి నియోజకవర్గాల పరిధిలో అధికారికంగా, అనధికారికంగా కలిపి దాదాపు 30వేల దుకాణాలు ఉన్నాయి. 2023-24లో రాజమహేంద్రవరం డివిజన్‌లో 589 కేసులు నమోదు చేసి రూ.34,98,500 జరిమానా వేశారు. 2024-25లో 593 కేసులు నమోదు చేసి, రూ.48,37,000 అపరాధ రుసుము విధించారు. అధికారులు తరచూ తనిఖీలు చేస్తే ఈ సంఖ్య రెట్టింపు అవుతుందనే వాదన ఉంది. ఇప్పటికైనా దీనిపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

బిక్కవోలులో తూనికల రాళ్లు తనిఖీ చేస్తున్న అధికారులు

దాడులు చేస్తున్నాం..

రోజూ వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ, ఎప్పటికప్పుడు తూకాలు తనిఖీ చేస్తున్నాం. ధాన్యం తూకాల్లో మోసాలు జరుగుతున్నాయని రైతుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. వెళ్లి వాటినీ పరిశీలించాం. రెండేళ్లల్లో 1,182 కేసులు నమోదు చేశాం.

- ఎస్.నాగేంద్రకుమార్, ఇన్‌స్పెక్టర్, తూనికలు కొలతలు శాఖ

అపోలో హాస్పిటల్స్ హైదరాబాద్
ప్రఖ్యాత పల్మనాలజీ వైద్య నిపుణులచే ఇప్పుడు రాజమండ్రిలో
Apollo HOSPITALS
పల్మనాలజీ క్లినిక్

డా గోగినేని రత్నాకర రావు
MD - General Medicine (AIIMS-New Delhi), DM - Pulmonary & Critical Care Medicine (PGIMER-Chandigarh)
సీనియర్ కన్సల్టెంట్ - పల్మనాలజిస్ట్
ప్రతి ఆదివారము (నవంబర్ 2025) | 9 am - 5 pm
గౌతమ్ యూరాలజీ & కిడ్నీ సెంటర్, టి.టి.డి. కళ్యాణ మండపం రోడ్డు, రాజమండ్రి.
• ఆయాసం • దగ్గు • కఫం పడుట (కఫం నందు రక్తం) • పిల్లి కూతలు • శ్వాసతీసుకొనుటలో శబ్దం రావుట • ఉబ్బసం • COPD • ఎంఫిసెమా • ఊపిరితిత్తులలో నీరు చేరుట
• ఊపిరితిత్తుల క్యాన్సర్ • ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్ • క్షయ వ్యాధి • బ్రాంకీయెక్టాసిస్ • ఐ ఎల్ డి • శ్వాసకోశ వ్యాధులు • నిద్రలో గురక • నిద్ర సంబంధిత వ్యాధులు
• ఫ్లెక్సిబుల్ బ్రాంకోస్కోపీ • రిజిడ్ బ్రాంకోస్కోపీ • థొరాకోస్కోపీ • లినియర్ & రేడియల్ EBUS • శ్వాస మార్గములో ఏవైనా పదార్థములు తీసివేయుట
అపాయింట్మెంట్ కొరకు: 7416443331 / 8074936811

పటేల్ స్ఫూర్తి యువతకు ఆదర్శం

నన్నయలో నివాళి అర్పిస్తున్న రిజిస్ట్రార్, అధికారులు

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: దేశ సమైక్యత కోసం పాటుపడిన వ్యక్తి సర్దార్ పటేల్ అని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పటేల్ జయంతి సందర్భంగా రామవరంలో పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన జీవితాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

రాజానగరం: ఉక్కు మనిషి సర్దార్ పటేల్ జాతీయ సమగ్రతకు నిలువెత్తు రూపమని నన్నయ రిజిస్ట్రార్ కేవీ స్వామి అన్నారు. విశ్వవిద్యాలయంలో సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆరు ఎన్ఎస్ఎస్ యూనిట్ల వాలంటీర్లతో రాష్ట్రీయ ఏక్తాదివస్ మార్చ్ ఫాస్ట్ రన్‌ను ప్రారంభించారు.

కడియం: కడియంలో మండల భాజపా అధ్యక్షుడు బోరుసు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. భాజపా గ్రామీణ నియోజకవర్గ సమన్వయకర్త ఆకుల శ్రీధర్ మాట్లాడారు.

రంగంపేట: రంగంపేటలోని ఆంజనేయస్వామి ఆలయంలో జరిగిన కార్యక్రమంలో అడబాల మరిడయ్య, గోలి దొరబాబు, గారపాటి కృష్ణ, వుండవిల్లి బాబూరావు, నూనె రాజు తదితరులు పాల్గొన్నారు. పటేల్ జీవితగాథ తెలిపేలా వారం పాటు ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు.

డివిజన్ పోటీలకు జట్టు ఎంపిక

అనపర్తి గ్రామీణం: అనపర్తి శ్రీరామారెడ్డి జడ్పీ ఉన్నతపాఠశాల మైదానంలో శుక్రవారం మండలస్థాయి అండర్ 14, 17 క్రీడా ఎంపిక పోటీలు నిర్వహించారు. ఖోఖో, కబడ్డీ, యోగా, చదరంగం, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. మండల స్థాయి జట్టును ఎంపిక చేశారు. నేడు రాజమహేంద్రవరంలో జరిగే డివిజన్ పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. డివిజనల్ కోఆర్డినేటర్ పి.శ్రీనివాసరెడ్డి, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

దేవీచౌక్: అత్యవసర మరమ్మతులకు శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఏపీ పేపరుమిల్లు రోడ్డు, లాల్ బహదూర్‌శాస్త్రి రోడ్డు, శ్రీరామ్ నగర్, ఈఎస్ఐ ఆసుపత్రి వెనుక ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు.

ప్రకటన

మా క్లయింటు రాజమహేంద్రవరం రూరల్, కాతేరు కాపురస్తులు M/s. Tirumala Educational Institutes represented by its Managing Partner Sri Nunna Tirumala Rao, S/o. Chandra Sekhar Rao గారు మాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా :

దిగువ షెడ్యూల్ ఆస్తిని క్రియం పొందుటకు మా క్లయింటు తూ.గో. జిల్లా, రాజానగరం మండలం, పాలచర్ల గ్రామ శివారు, దివాన్‌చెరువు గ్రామం, సాయిపేట, డోర్ నెం.1-404 కాపురస్తులు గంగి బ్రహ్మారాజు గారి కుమారుడు గంగి దుర్గాప్రసాద్ గారితో క్రయ అగ్రిమెంటు పొందుటకు ఏర్పాటు చేసుకొని ఉండగా సదరు గంగి దుర్గాప్రసాద్ గారు యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి తాలూకు ది.09.11.1940 న కోనేటి బాపయ్య గారు వగైరాలు వ్రాయించి రాజమండ్రి రిజిష్ట్రారు వారి ఆఫీసులో రిజిష్టరు చేయించిన దస్తావేజు నెం.3380/1940 ఒరిజినల్ దస్తావేజు కనబడుట లేదని చెప్పియున్నారు. కావున నా క్లయింటు సదరు విషయమును నమ్మి [illegible]

సం/- యమ్.ఆర్. సత్యసాయి, అడ్వకేట్, ... రాజమహేంద్రవరం.

వేంకటేశ్వరస్వామికి విశేష పూజలు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: వేలివెన్నులో కొలువైన భూదేవి, శ్రీదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షి కోత్సవం పురస్కరించుకుని స్వామి వార్ల కల్యాణోత్సవం వైభవంగా శుక్రవారం నిర్వహించారు. ● తాళ్లపూడి: కార్తిక మాసం ఏకాదశిని పురస్కరించుకొని మండలంలోని శివాలయాల్లో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు.

వేలివెన్నులో సామూహిక పూజల్లో మహిళలు

కొవ్వూరు

● కొవ్వూరు ● నిడదవోలు ● గోపాలపురం

రూ.290 కోట్లతో శాశ్వత పరిష్కారం

నిడదవోలు, న్యూస్‌టుడే: ఏ విపత్తు వచ్చినా నిడదవోలు నియోజకవర్గం సురక్షితంగా ఉండేందుకు రూ.290 కోట్ల అంచనా వ్యయంతో సీఎం చంద్రబాబుకు ఓ నివేదిక అందించామని, త్వరలోనే సానుకూల నిర్ణయం వస్తుందని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం పెండ్యాలలో పర్యటించిన ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎర్రకాలువ ఉప్పొంగినా, తుపాను, భారీ వర్షాలు, వరదలు వచ్చినా నిడదవోలు నియోజకవర్గం సురక్షితంగా ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. త్వరలో వీటన్నింటికి శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు.

చిత్రం గీసి.. బహుమతి సాధించి..

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పోటీలు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో వాడపల్లి ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వ హించారు. 'మీకు ఇష్టమైన పండుగ' అనే అంశంపై విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు ఆహ్లా దకర వాతావరణంలో జరిగాయి. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు పాల్గొని అందమైన చిత్రాలను గీసి అందరినీ ఆకట్టుకున్నారు. ఎస్.మల్లిక, బి.అశ్విని (10వ తరగతి), డి.వినోద్ సత్యదుర్గాప్రసాద్ (9వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై.యుగంధర్ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

విజేతలతో ప్రధానోపాధ్యాయుడు యుగంధర్, ఉపాధ్యాయులు

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

నీటిని ఇంకిద్దాం.. మొక్కను పెంచేద్దాం

డ్వామా పథకంలో జలసంరక్షణ, పండ్లను పండించేందుకు ప్రాధాన్యం

గోపాలపురం, న్యూస్‌టుడే: ఏటా వర్షాభావ పరిస్థితుల్లో మోస్తరు వర్షాలను నమ్ముకుని రైతులు పంటలు సాగు చేస్తున్నారు. తద్వారా ఆశించిన మేర దిగుబడులు రాక ఆర్థికంగా నష్టపోతున్నారు. ఏటా వేసవికి ముందే గ్రామాల్లోని బోరుబావులు, చెరువులు అడు గంటుతున్నాయి. తద్వారా ఏ పల్లె చూసినా తాగు, సాగునీటి సమస్య నెలకొంటోంది. ట్యాంకర్లతో తాగునీటి సరఫరాకు ప్రభుత్వం ఏటా రూ.కోట్లలో ఖర్చు చేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జలసంరక్షణ పనులకు అధిక ప్రాధాన్యమిస్తోంది. రానున్న ఆర్థిక సంవత్సరానికి ఈ తరహా పనులతోపాటు పండ్ల తోటల సాగును సైతం ప్రాధాన్యమివ్వాలని నిర్ణయించింది.

గోపాలపురం నర్సరీలో నాటేందుకు సిద్ధంగా ఉన్న మొక్కలు

జలసంరక్షణకు ప్రాధాన్యం

జలసంరక్షణలో భాగంగా కాలువలు, చెరువులు, చెక్‌డ్యాం, ఇతర వాటిలో పూడికతీత పనులతో పాటు, పొలంలో కందకాలు, పంట కుంటలు, ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలు, ప్రభుత్వ కార్యాలయ ఆవరణలోని భవనాలపై పడిన వర్షపు నీటిని భూమిలోకి ఇంకించడం తదితర పనులు చేపట్టనున్నారు. ప్రతి ఇంటి వద్ద తప్పక ఇంకుడు గుంత ఉండే విధంగా ప్రత్యేక ప్రణాళిక సైతం రూపొందించారు. ఇప్పటికే గోపాలపురం, కొవ్వూరు, నిడదవోలు నియోజకవర్గాలలో ఆయా మండలాల ఉపాధి హామీ పథకం ఏపీవో లతో పాటు, టీఏలు, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు కలిసి గ్రామసభలు నిర్వహిస్తున్నారు.

పండ్ల మొక్కల పెంపకం

2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సుమారు 60కి పైగా పనులు చేపట్టేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. కొత్త పనుల గుర్తింపు నిమిత్తం అక్టోబరు 2న గ్రామసభల నిర్వహణకు శ్రీకారం చుట్టారు. ప్రతి నియోజకవర్గంలో మూడు వందల ఎకరాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల మొక్కల పెంపకంతో పాటు ప్రభుత్వం, ప్రైవేటు కార్యాలయాలు, రోడ్డు పక్కన ఖాళీ స్థలాల్లో మొక్కలు పెంచాలని నిర్ణయించారు.

పనుల గుర్తింపు..

రానున్న ఆర్థిక సంవత్సరంలో చేపట్టనున్న పనులు గుర్తింపు నిమిత్తం నవంబరు 10వ తేదీ నాటికి అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తాం. పండ్ల మొక్కలు పెంచే రైతులను సైతం గ్రామసభలో గుర్తిస్తున్నాం.

– రమణ, ఏపీవో, గోపాలపురం

పటేల్ స్ఫూర్తి మహోన్నతం

కొవ్వూరు పట్టణం: దేశ సమైక్యత సంకల్పంతో సంస్థానాలను విలీనం చేసిన సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ స్ఫూర్తి మహోన్నతమని ఏబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్మోహన్ అన్నారు. కళాశాల జాతీయ సేవా పథకం, ఉన్నత భారత్ అభియాన్ ఆధ్వర్యంలో పటేల్ జయంతిని శుక్రవారం నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులతో సమైక్యత ప్రతిజ్ఞ చేయించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వై.రమేష్, ఎన్ఎస్ఎస్ పీవో వై.రవీంద్ర, అధ్యాపకులు సీహెచ్ దయాకర్, డి.రామలింగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

దేవరపల్లి, న్యూస్‌టుడే: దేవరపల్లి విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని 11కేవీ మార్కెట్ ఫీడర్ మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ నారాయణ అప్పారావు ప్రకటనలో తెలిపారు. దేవరపల్లి బస్‌స్టాండ్, చైతన్య పాఠశాల, యాదవోలు, పల్లంట్ల, జడ్పీ ఉన్నత పాఠశాల రోడ్డు, కడియాలమ్మ గుడి ప్రాంతాల ప్రజలు గమనించాలన్నారు.

తుపాను నష్టాలపై అధ్యయనం చేయండి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: తుపాన్ నష్టాలపై త్వరితగతిన అధ్యయనం చేయాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక తెదేపా కార్యాలయంలో వ్యవసాయ, ఉద్యాన, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్తు, గృహనిర్మాణ సంస్థ, మత్స్య తదితర శాఖల అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా తుపాన్ ప్రభావం, చేపట్టిన పనులు, నష్టాలపై ఆరా తీశారు. నియోజకవర్గం పరిధిలో ప్రాథమికంగా 1050 ఎకరాల వరి, 25 ఎకరాల్లో మినుము, ఉద్యాన పంటలు 760 ఎకరాల్లో దెబ్బతిన్నట్లు గుర్తించామన్నారు. ● సకాలంలో ప్రజలకు సేవలు అందించి క్షేత్రస్థాయి సమస్యలను పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. వీధి దీపాలు, పాఠశాలలో తరగతి గదుల నిర్మాణం, సంక్షేమ పథకాలకు అర్హత, భూ సమస్యలపై 9 మంది అర్జీలు అందించారు.

పొగాకు రైతులకు నష్టాల ఘాటు

● అమ్మకాల చివరి దశలో ధర తగ్గుముఖం
● లోగ్రేడ్ కిలో పొగాకు రూ.60 మాత్రమే

గోపాలపురం, దేవరపల్లి, న్యూస్‌టుడే: గోపాలపురం నియోజకవర్గ పరిధిలో ఉన్న దేవరపల్లి, గోపాలపురం వేలం కేంద్రాల్లో వర్జీనియా పొగాకు అమ్మకాలు చివరి దశకు చేరాయి. ఈ క్రమంలో ధరలు తగ్గుముఖం పట్టడంతో నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాగుకు పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితి నెలకొందని వాపోతున్నారు.



గోపాలపురం వేలం కేంద్రంలో అమ్మకాలకు వచ్చిన పొగాకు బేళ్లు

గతంలో రూ.200 పలికి..

గడిచిన 15 రోజుల నుంచి లోగ్రేడ్ ధర దిగజారిపోయింది. వ్యాపారులు రైతుల నుంచి మీడియం, లోగ్రేడ్ రకాల పొగాకు ధరలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. లోగ్రేడ్ గతంలో కిలో రూ.200కు కొనుగోలు చేశారు. ప్రస్తుతం రూ.60 మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. నాణ్యమైన పొగాకు ధర బాగానే ఉన్నా, దీని వల్ల సరాసరి ధర పడిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రెండు వేలం కేంద్రాల్లో నాణ్యత కలిగిన పొగాకు రూ.425 పలుకుతుంటే లోగ్రేడ్ రూ.60 మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. దీంతో గతంలో సరాసరి ధర రూ.371 పలకగా, ఇప్పుడు రూ.300 మాత్రమే ఉంది. రెండు వేలం కేంద్రాల పరిధిలో ఇప్పటి వరకు సుమారు 27.37 మిలియన్ కిలోల అమ్మకాలు జరిగాయి. గతంలో అత్యధికంగా 130 రోజులు మాత్రమే అమ్మకాలు జరిగాయి. ఈ ఏడాది నాటికి అమ్మకాలు ప్రారంభం అయ్యి 176 రోజులు అవుతోంది.

ఇటు అమ్మకాలు.. అటు నాట్లు..

ప్రస్తుతం విస్తారంగా వర్షాలు కురుస్తున్నా.. దేవరపల్లి, గోపాలపురం మండలాల పరిధిలో పలువురు రైతులు పొగాకు నాట్లు వేసే పనిలో నిమగ్నమయ్యారు. మరో పది రోజుల్లో రెండు వేలం కేంద్రాల పరిధిలో వేలాది ఎకరాల్లో నాట్లు పూర్తి కానున్నాయి. వచ్చే సీజన్‌కు బోర్డు అనుమతి మేరకు మాత్రమే సాగు చేయాలని అధికారులు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నారు. రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవాలని, అనుమతికి మించి పొగాకు సాగు చేయవద్దని సూచిస్తున్నారు.

బాధితులకు కూటమి ప్రభుత్వం అండ

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు మండలం పెండ్యాలలో తుపాను బారిన పడిన 44 బాధిత కుటుంబాలకు మంత్రి దుర్గేష్ చేతుల మీదుగా శుక్రవారం నిత్యావసర సరకులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తు ప్రణాళికతో మొంథా తుపాను దాటికి ప్రాణ, ఆస్తి నష్టం కట్టడి చేయడంలో, తుపాను తీవ్రతను తగ్గించడంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేష్ వ్యవహరించిన తీరు స్ఫూర్తిదాయకమన్నారు. మత్స్యకారులు, చేనేత కార్మికులకు అదనంగా 50 కిలోల బియ్యం అందించినట్లు తెలిపారు. కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, తహసీల్దారు బి.నాగరాజునాయక్, ఎంపీటీసీ వాకా ఇంద్ర, తదితరులు పాల్గొన్నారు. అందజేశారు. పునరావాస కేంద్రంలో ఉన్న కుటుంబాలకు 25 కేజీల బియ్యం, కందిపప్పు, నూనె, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు కిలో చొప్పున ప్రభుత్వం అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాణి సుస్మిత, ఎంపీపీ కాకర్ల సత్యనారాయణ, సూరపనేని చిన్ని, సర్పంచి ఉప్పులూరి మునిరాజేంద్ర పాల్గొన్నారు.

పెండ్యాలలో సరకులు అందిస్తున్న మంత్రి దుర్గేష్

ఫలించిన ముందస్తు ప్రణాళిక

కొవ్వూరు పట్టణం, తాళ్లపూడి, న్యూస్‌టుడే: తుపానును ఎదుర్కొనడంలో ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక ఫలితాన్నిచ్చిందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మద్దూరు పునరావాస కేంద్రంలో చిగురులంక, పల్లిపాలేనికి చెందిన 15 మత్స్యకార, కొవ్వూరు శ్రీనివాసపురానికి చెందిన 38 కుటుంబాలకు శుక్రవారం నిత్యావసరాల కిట్లు

మద్దూరులో నిత్యావసరాల కిట్ల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముప్పిడి. చిత్రంలో ఆర్డీవో రాణి సుస్మిత, ప్రజాప్రతినిధులు

తాళ్లపూడి: అన్నదేవరపేట, ప్రక్కిలంక పునరావాస కేంద్రాల్లోని సుమారు 31 కుటుంబాలకు 25 కిలోల చొప్పున బియ్యం, నిత్యావసరాల కిట్లు, తాళ్లపూడిలోని సుమారు 71 మత్స్యకారుల కుటుంబాలకు 50 కిలోల చొప్పున బియ్యం, నిత్యావసరాల కిట్లను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు శుక్రవారం సాయంత్రం అందజేశారు.

అచ్చన్నపాలెంలో..

నల్లజర్ల, న్యూస్‌టుడే: అచ్చన్నపాలెం పునరావాస కేంద్రంలో ఉన్న 19 కుటుంబాల వారికి ఆ గ్రామపార్టీ అధ్యక్షుడు పాతూరి రమేష్ ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం, పంచదార, వంటనూనె, ఉల్లిపాయలు తదితర నిత్యావసర సరకులను శుక్రవారం అందజేశారు. తహసీల్దార్ నాయుడు, సొసైటీ ఛైర్మన్ రావూరి రమణ తదితరులు పాల్గొన్నారు.

దేవరపల్లి: మండలంలోని దేవరపల్లి, బంధపురం, గౌరీపట్నం, యర్నగూడెం, యాదవోలు గ్రామాల్లో ఉన్న 59 మంది సభ్యులకు చౌకడిపో నిత్యావసరాలను అందజేశారు.

పండితులకు సత్కారం

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు పట్టణంలోని చిన్నకాశీరేవులో వేంచేసియున్న శ్రీ యాజ్ఞవల్క్య, ఆంజనేయ స్వామి సద్గురు మందిరంలో శ్రీ యాజ్ఞవల్క్య జయంతి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాణ్వశాఖ ప్రవర్ధక సమితి అధ్యక్షులు పొన్నా కృష్ణబాబు దంపతులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. గురుపూజ నమస్కారాలు, రుద్రాభిషేకం, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు.

చెరువు కాదు.. పంట పొలాలే..

గోపాలపురం మండల పరిధిలో ఉన్న కొవ్వాడ కాలువ ఉద్ధృతిగా ప్రవహిస్తుంది. ఆ నీటి కారణంగా చిట్యాల, వెంకటాయపాలెం, గౌరీపట్నం గ్రామాలకు చెందిన వరి, చెరకు, ఉద్యాన పంటలు నీటి ముంపునకు గురయ్యాయి. దీంతో పంటనష్టం వచ్చే ప్రమాదముందని రైతులు ఆవేదన చెందుతున్నారు. - న్యూస్‌టుడే, గోపాలపురం

సిద్ధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: తుపాను వల్ల పాడైన పంట నష్టం వివరాలను త్వరితగతిన పూర్తిచేయాలని కొవ్వూరు వ్యవసాయ సహాయ సంచాలకులు సీహెచ్ శ్రీనివాసు అన్నారు. మండలంలోని వేలివెన్ను తదితర గ్రామాల్లో బృందంగా పర్యటించి నేలకూలిన వరిచేలను శుక్రవారం పరిశీలించారు. మండలంలో 12 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయటంతో పాటు గోనె సంచులు సిద్ధంగా ఉంచామన్నారు. ఏవో బి.రాజారావు, రైతులు పాల్గొన్నారు.

వరిపైరు పరిశీలిస్తున్న ఏడీఏ శ్రీనివాసు

పతాకాన్ని ఆవిష్కరించిన రేఖా భాస్కరరావు, నాయకులు

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నిడదవోలు: నిడదవోలులో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద వెంకటేశ్వర జట్ల సంఘం ఆధ్వర్యంలో ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు భాస్కరరావు ఏఐటీయూసీ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య పోరాటంలో ఏఐటీయూసీ కీలకపాత్ర పోషించిందన్నారు. నాగేంద్రవరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రహదారికి మరమ్మతులు

ఈనాడు కథనానికి స్పందన

నిడదవోలు: సమిశ్రగూడెం నుంచి పెరవలి వెళ్లే రహదారిలో సమిశ్రగూడెం నుంచి డి.ముప్పవరం మధ్య అధికారులు రహదారిపై గోతులకు తాత్కాలిక మరమ్మతులు చేశారు. ఈనెల 29న ఈనాడులో 'రహదారులకు వర్షం దెబ్బ' శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు రహదారిపై నీటిని తొలగించడంతో పాటు, గోతులను పూడ్చారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1	మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తాళ్లపూడి: 80085 74498
ఉండ్రాజవరం: 80085 74503, నల్లజర్ల: 97011 37112	

సమస్య: వాదాలకుంట నుంచి బుచ్చియ్యపాలెం, అచ్చియ్యపాలెం వెళ్లు రోడ్డు గోతులు పడి అధ్వానంగా ఉన్నాయి. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నాం. -జగదీశ్వరరావు, ఉపాధ్యాయుడు

సమాధానం: వాదాలకుంట నుంచి కొంతమేర బుచ్చియ్యపాలెం, అచ్చియ్యపాలెంకు సీసీ రోడ్లు వేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తాం. నిధులు వచ్చిన వెంటనే రోడ్డు వేయడం జరుగుతుంది. -రాజ్‌మనోహర్, ఎంపీడీవో, గోపాలపురం.

- న్యూస్‌టుడే, గోపాలపురం

ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానం

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: కార్తిక మాసం పురస్కరించుకుని పాలంగిలోని కమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో అక్టోబరు 9న ఆత్మీయ సమ్మేళనం, వన సమారాధన నిర్వహించనున్నట్లు ప్రతినిధులు శుక్రవారం తెలిపారు. ఈ మేరకు పలు ప్రాంతాలలో పెద్దలతో పాటు వేలివెన్నులో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావుకు శుక్రవారం ఆహ్వానపత్రిక అందజేశారు.

ఇందిరాగాంధీకి ఘన నివాళి

నిడదవోలు: దేశ నిర్మాణంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ నిర్మాణాత్మక పాత్ర పోషించారని కాంగ్రెస్ పార్టీ నిడదవోలు నియోజకవర్గ సమన్వయకర్త మేడవరపు భద్రం దొర అన్నారు. నిడదవోలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఇందిరాగాంధీ వర్ధంతిని నిర్వహించారు. చిత్రపటానికి నివాళి అర్పించారు.

పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులు

తాళ్లపూడి, న్యూస్‌టుడే: మండలంలోని అన్ని పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులు చేపడుతున్నట్లు ఈవోపీఆర్డీ వీరన్న తెలిపారు. నిల్వ ఉన్న నీటిని బయటకు పంపేలా చర్యలు తీసుకుంటున్నామని, రోగాల బారిన పడకుండా బ్లీచింగ్ చల్లుతున్నారన్నారు.

మార్కెట్ కమిటీ పాలక వర్గం ప్రమాణస్వీకారం

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం శనివారం ప్రమాణస్వీకారం చేయనున్నట్లు తెదేపా నిడదవోలు పట్టణ అధ్యక్షుడు కొమ్మిన వెంకటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. పట్టణంలోని కాపు కల్యాణ మండపంలో ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమంలో పాలకవర్గ అధ్యక్షుడిగా గాలింకి జిన్నాబాబు ఇతర పాలకవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేస్తారన్నారు.

వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు

నల్లజర్ల: కాలానుగుణ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరమని పోతవరం పీహెచ్‌సీ వైద్యాధికారిణి శైలజ పేర్కొన్నారు. శుక్రవారం పోతవరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. శైలజ మాట్లాడుతూ మొంథా తుపాను కారణంగా ఆయా గ్రామాల్లోని ప్రజలకు జ్వరాలు, డయేరియా, వాంతులు తదితర వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. జయప్రకాశ్, సంకీర్తన, ప్రశాంతి తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ చేస్తున్న చిత్రం

కుమార్తెలు కనిపించక తల్లిదండ్రుల ఆందోళన

బంధువుల ఇంటివద్ద గుర్తించి అప్పగించిన పోలీసులు

కొవ్వూరు పట్టణం: పూసలు అమ్మడానికి రాజమహేంద్రవరం వెళ్లిన కుమార్తెలు తిరిగి ఇంటికి చేరుకోకపోవడం.. వెదికినా ఆచూకీ దొరకకపోవడంతో ఆ తల్లిదండ్రులు తల్లడిల్లారు. బంధువుల ఇంటి వద్ద ఉన్నట్లు పోలీసులు గుర్తించి, క్షేమంగా అప్పగించి సాంత్వన కల్పించారు. వివరాల ప్రకారం వాడపల్లికి చెందిన ఆవల అన్నవరం పూసలు అమ్ముకుని జీవిస్తుంటారు. ఆయన కుమార్తెలు కీర్తి (15), నవ్య (14) గురువారం ఉదయం 10 గంటలకు పూసలు అమ్మేందుకు ఆటోలో రాజమహేంద్రవరం వెళ్లారు. సాయంత్రం 6 గంటలైనా తిరిగి ఇంటికి చేరుకోకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. తండ్రి రాజమహేంద్రవరం వెళ్లి గాలించినా ఆచూకీ లభించకపోడడంతో అర్ధరాత్రి 12 గంటలకు కొవ్వూరు పట్టణ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కేసు నమోదు చేశారు. శుక్రవారం పట్టణ సీఐ పి.విశ్వం రాజమహేంద్రవరం కోటిపల్లి బస్టాండు వద్దకు వెళ్లి దర్యాప్తు చేయగా ఆ బాలికలిద్దరు ఓ ఆటో డ్రైవర్ వద్ద చరవాణి తీసుకుని మాట్లాడినట్లు తెలిసింది. ఆ నంబరు ఆధారంగా విచారణ చేపట్టగా జంగారెడ్డిగూడేనికి చెందిన బంధువులతో మాట్లాడి అక్కడికి వెళ్లినట్లు తేలింది. అక్కడికి వెళ్లి వారిని తీసుకొచ్చి తల్లితండ్రులకు అప్పగించారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ శ్రీమతి పొలూరి వీర వెంకటలక్ష్మి, W/o. రవి, నల్లజర్ల మండలం, ప్రకాశరావుపాలెం, తూర్పుగోదావరి జిల్లా, వారు వీరి తాలూకు ఒరిజినల్ దస్తావేజు యొక్క లింకు డాక్యుమెంట్ నెం. 477/2000, ది. 11-4-2000 యొక్క ఒరిజినల్ పోయినదని పేపరు పబ్లికేషన్ ఇచ్చి పోలీసు Non availability Certificate పొందియున్నారు.

ఇప్పుడు సదరు డాక్యుమెంట్ ద్వారా ICICI Home Finance ద్వారా లోన్ పొందుటకు అప్లికేషన్ పెట్టియున్నారు. సదరు దస్తావేజు యొక్క లోన్‌కు సంబంధించిన విషయమై ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్న యెడల 7 రోజులలోపు ఈ క్రింది అడ్రసుకు స్వయంగా గాని, ఫోన్ ద్వారా గాని సంప్రదించగలరు.

Sd/- M.SUSEELA, B.A., B.L.
Eluru Advocate
Dt. 31-10-2025 Eluru, Cell: 85209 78581

ప్రకటన

మహా రాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
EP 23/2024
OS 262/2018

Between :
శ్రీ చందా రవీంద్రనాథ్
శ్రీ మండా సుందరయ్య ...DHr's
And
శ్రీ మన్నే వెంకట్రావు, S/o. అచ్యుతరామయ్య, ...JDr's
H. M. 65 సం.లు, వ్యాపారం, D.No.3-147, రాజేశ్వరి కాన్వెంట్ వద్ద, చాగల్లు, చాగల్లు మండలం.

యీ నెంబరు డిక్రీ వసూలు గాను దిగువ షెడ్యూలు దాఖలా సిరాస్తి ది.24-11-2025 తేదీన ఉ.10-30 ని.లగాయితు శ్రీ కోర్టు వారి ఎదుట వేలం వేయబడును. ఆసక్తిగల పాటదారులు ఎవరైనా వేలం పాటలో పాల్గొనవలసినదిగా ఈ ప్రచురణ ద్వారా తెలియజేయడమైనది.

షెడ్యూలు

పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలం కొవ్వూరు సబ్ రిజిష్ట్రీ దేచర్ల గ్రామ తాలూకు RS No.217, LPM No.842 లోని య.3-06 సెంట్లు భూమిలోని పడమర వైపు య.0-50 సెంట్లు మెరక భూమికి హద్దులు : తూర్పు : JDr తాలూకు మిగిలిన భూమి, దక్షిణం : పుంత, పడమర : మన్నే నాగేశ్వర రావు గారి భూమి, ఉత్తరం : మన్నే చినవెంకట్రావు గారి భూమి. యీ హద్దుల మధ్య య.0-50 సెంట్లు మెరక భూమి మరియు యావత్తు యాజమాన్యపు హక్కులతో సహా.

DHr Value : Rs.7,00,000/-
Amina Value : Rs.12,00,000/-
JDr Value : ఏమియున్నూ యిచ్చియుండలేదు

వేలం షరతులు గురించి పాటదారులు DHr's తరపు అడ్వకేట్ గారి ఆఫీసులో గాని, కోర్టు వారి సజారత్ నందు గాని అడిగి వివరములు తెలుసుకొనగలరు.

ఇట్లు
గంధం నరసింహారావు
వి.(జి.) బంగారు లక్ష్మి
DHr's తరపు న్యాయవాదులు
కొవ్వూరు, (తూ.గో.జిల్లా)
స్థలం : కొవ్వూరు
తేది.16-10-2025 సెల్ నెం. : 94403 82780

బీరు సీసాల స్వాధీనం : ఇద్దరిపై కేసు

చాగల్లు: కొవ్వూరు మండలం మద్దూరు లంక గ్రామ శివారులో ఈనెల 29న ద్విచక్ర వాహన చోదకుడిని ఢీకొట్టిన కారును శుక్రవారం రవాణాశాఖ అధికారులు తనిఖీ చేయగా 24 బీరు సీసాలు లభ్యమైనట్లు గ్రామీణ ఎస్సై కె.శ్రీహరి తెలిపారు. నిడదవోలుకు చెందిన డి.సాయినితిష్, జి.భానుప్రకాష్ యానాంలో మద్యం కొనుగోలు చేసి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందన్నారు. అనుమతులు లేకుండా మద్యం తరలిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రసీదులు లేకుండా ఇసుక తరలిస్తున్న లారీల సీజ్

కొవ్వూరు పట్టణం: మండలంలోని ఆరికిరేవుల, వాడపల్లి ర్యాంపుల నుంచి వెళుతున్న రెండు లారీలను భూగర్భ గనుల శాఖ ఏడీ ఫణిభూషణ్‌రెడ్డి, జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం గురువారం తనిఖీ చేసి, రశీదులు లేకుండా ఇసుక తీసుకెళుతున్నట్లు గుర్తించారు. వాటిని పట్టణ స్టేషన్‌కు తరలించి మైనింగ్ ఏడీ శుక్రవారం ఫిర్యాదు చేశారు. దీంతో లారీ డ్రైవర్లు, ఇసుక బుక్ చేసిన వారిపై పట్టణ ఎస్సై విజయ్‌కుమార్ కేసు నమోదు చేశారు. పట్టుకున్న రెండు లారీలు గతంలో రాష్ట్రంలో పలు ప్రాంతాల నుంచి ఇసుక సత్తుపల్లి మీదుగ తెలంగాణ తరలిస్తుండగా ఇబ్రహింపట్నంలో మైనింగ్ అధికారులు పట్టుకున్నట్లు ఫణిభూషణ్‌రెడ్డి తెలిపారు. ఏపీఎస్ఎంఎస్ పోర్టల్‌లో ఈ వాహనాలను బ్లాక్ చేయడంతోపాటు జరిమానాలు విధించి ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారని, అయినా సంబంధిత యజమానులు తిరిగి బిల్లు లేకుండా అక్రమ రవాణా చేస్తున్నారన్నారు.

చెత్త, వ్యర్థాలతో నింపేస్తున్నారు

సమావేశంలో కౌన్సిల్ సభ్యులు

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు పురపాలక సంఘ సాధారణ సమావేశాన్ని శుక్రవారం పురపాలక సంఘ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశంలో వార్డు కౌన్సిలర్ సభ్యులు మాట్లాడారు. నిడదవోలు పట్టణంలో ఎస్టీపీకి సంబంధించిన స్థలంలో మెరక చేసేందుకు రూ.లక్షలు కేటాయించి చివరకు అక్కడే చెత్త వ్యర్థాలతో నింపుతున్నారని ఇదెక్కడి న్యాయమంటూ 21వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి వెంకట సత్యనారాయణ ప్రశ్నించారు. 27వ వార్డు తెదేపా కౌన్సిలర్ కారింకి సూర్యచంద్ర సత్య నాగేశ్వరరావు మాట్లాడుతూ తన వార్డులో ఎక్కడ చూసినా పిచ్చి మొక్కలు పెరిగి భయానక వాతావరణం నెలకొందని, అధికారుల దృష్టికి తీసుకువచ్చినా ఇంతవరకు ప్రయోజనం లేదన్నారు. పెరిగిన పిచ్చిమొక్కల చిత్రాలతో కూడిన ఫొటోలను సమావేశంలో ప్రదర్శించారు. 28వ వార్డు కౌన్సిలర్ ఆకుల ముకుందరావు మాట్లాడుతూ గతంలో నామినేషన్ పనులు కేటాయించిన గుత్తేదారులు పట్టణంలో చేయని పనులు చాలా వరకు ఉన్నాయని, మళ్లీ వారికే నామినేషన్ పనులు కేటాయించడం వల్ల పట్టణంలో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదన్నారు. వైస్‌ఛైర్మన్ యలగడ బాలరాజు, ఛైర్మన్ ఆదినారాయణ మాట్లాడారు. కౌన్సిలర్లు తెలిపిన సమస్యలపై పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని కమిషనర్ తోట కృష్ణవేణి తెలిపారు.

సమస్యలపై ప్రశ్నిస్తున్న తెదేపా కౌన్సిలర్ నాగేశ్వరరావు (అంతరచిత్రం) మాట్లాడుతున్న ఛైర్మన్ ఆదినారాయణ

ముగిసిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలు

దేవరపల్లి, న్యూస్‌టుడే: దేవరపల్లి అంబటి సత్యనారాయణరావు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా బాలబాలికల సెపక్ తక్రా జిల్లా జట్లు ఎంపిక పోటీలు శుక్రవారం నిర్వహించామని ప్రధానోపాధ్యాయులు ఐ.వి.సూర్యనారాయణరావు తెలిపారు. అండర్ 14, 17 విభాగంలో 200 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. అండర్-14 విభాగంలో ఎంపికైన క్రీడాకారులు నవంబరు 2, 3 తేదీల్లో అనంతపురం జిల్లా ఉరవకొండ, అండర్-17 విభాగంలో క్రీడాకారులు 6,7 తేదీలో దేవరపల్లి మండలం దుద్దుకూరులో పాల్గొంటారని తెలిపారు.

దేవరపల్లిలో జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

రాష్ట్రస్థాయి పోటీలకు చిట్యాల విద్యార్థులు

గోపాలపురం: రాష్ట్రస్థాయిలో జరిగే వాలీబాల్ పోటీలకు చిట్యాల ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు వైఎస్ఎన్.మూర్తి తెలిపారు. కొవ్వూరులో జరిగిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ వాలీబాల్ పోటీలో ధనుష్, ఆర్యానంద్ ప్రతిభ చూపి అండర్ 14 విభాగంలో రాష్ట్రస్థాయిలో పాల్గొంటారన్నారు. శిక్షణ ఇచ్చిన వ్యాయామోపాధ్యాయుడు సతీష్‌ను ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.

డివిజన్‌స్థాయికి..

కొవ్వూరు పట్టణం: కొవ్వూరు డివిజన్‌స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ షటిల్ బ్యాడ్మింటన్ క్రీడా ఎంపిక పోటీలు శుక్రవారం నిర్వహించారు. పట్టణంలోని అల్లూరి వెంకటేశ్వరరావు బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియంలో జరిగిన పోటీల్లో మండలస్థాయిలో ప్రతిభ కనబర్చిన 9 మండలాల నుంచి సుమారు 100 మంది క్రీడాకారులు పాల్గొని సత్తా చాటారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు నవంబరు 1న తణుకులో జరిగే జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని కొవ్వూరు జోన్ కార్యదర్శి సౌజన్య తెలిపారు. జిల్లా వ్యాయామోపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు ఎస్.నాగరాజు, వ్యాయామోపాధ్యాయులు పోటీలను పర్యవేక్షించారు.

(c) eenadu

కరుణించమ్మా.. గంగానమ్మ!

ముగ్గుతో తీర్చిదిద్దిన అమ్మవారి ప్రతిమ

ఘనంగా జాతర ముడుపు మహోత్సవం

ఏలూరు తూర్పువీధిలో గంగానమ్మ జాతర మహోత్సవానికి శుక్రవారం శాస్త్రోక్తంగా ముడుపుకట్టి శ్రీకారం చుట్టారు. ఆపై రాటోత్సవం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో వేసిన అమ్మవారి భారీ ముగ్గు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులు గంగానమ్మకు నైవేద్యాలు సమర్పించారు. ఎమ్మెల్యే బడేటి చంటి, మీనా దంపతులు, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, నగర మేయర్ షేక్ నూర్జహాన్, పెదబాబు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యేలు ఆకాంక్షించారు. ఆర్టీసీ విజయవాడ జోనల్ ఛైర్మన్ అప్పలనాయుడు, ఇడా ఛైర్మన్ శివప్రసాద్, ఏఎంసీ ఛైర్మన్ పార్థసారథి తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, ఏలూరు ఆధ్యాత్మికం

ఆలయం వద్ద పూజలు చేస్తున్న భక్తులు

రవాణా.. రయ్‌మంటున్న ఖజానా!

- భారీగా పెరిగిన వాహన విక్రయాలు
- గతంతో పోలిస్తే 9.05 శాతం వృద్ధి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే

రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చడంలో రవాణా శాఖ కీలక పాత్ర పోషిస్తోంది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో పన్నుల బాదుడు.. ప్రజా వ్యతిరేక సంస్కరణలతో రవాణా రంగం తీవ్ర సంక్షోభం ఎదుర్కొంది. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చాక.. ఆ రంగం పుంజుకుంది. ఆదాయం గణనీయంగా పెరిగింది. గత ఆర్థిక సంవత్సరం కంటే ఈ ఏడాది త్రైమాసిక, జీవిత, సేవా పన్నుల వసూళ్లతో పాటు వాహన తనిఖీల్లో లక్ష్యానికి మించి ఆదాయం రాబట్టింది.

కలిసొచ్చిన జీఎస్టీ తగ్గింపు

జీఎస్టీ తగ్గింపుతో వాహనదారులకు అదృష్టం కలిసొచ్చింది. సెప్టెంబరు 1 నుంచి 21 వరకు జిల్లాలో 726 వాహనాలు విక్రయించగా.. రవాణా శాఖకు జీవిత పన్ను రూపేణా రూ. 2.50 కోట్లు వచ్చింది. కొత్త జీఎస్టీ అమల్లోకి వచ్చాక సెప్టెంబరు 22 నుంచి అక్టోబర్ 21 వరకు 9,118 వాహనాలు అమ్ముడయ్యాయి. తద్వారా రూ. 19.04 కోట్లు ఆదాయం వసూలైంది.

నాలుగు నెలల (ఏప్రిల్-ఆగస్టు) ఆదాయమిలా

ఆర్థిక సంవత్సరం	ఆదాయం (రూ.కోట్లలో)
2024-25	61.21
2025-26	66.75
వృద్ధి	9.05 శాతం

వంద శాతం లక్ష్య సాధన

పన్ను చెల్లింపులు, తనిఖీల్లో ఎన్నడూ లేనివిధంగా వంద శాతం ఆదాయ లక్ష్యాన్ని అధిగమించింది. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు రూ. 5.10 కోట్లు లక్ష్యం కాగా, రూ. 70 లక్షలు అధికంగా వసూలు చేసి 114 శాతం లక్ష్యం సాధించింది. జిల్లాలో మోటారు వాహన తనిఖీ అధికారుల సమష్టి కృషితో శత శాతం లక్ష్యాలు అధిగమించినట్లు జిల్లా రవాణా శాఖ ఉప కమిషనర్ షేక్ కరీమ్ తెలిపారు.

పరిహారం పండగ

నేడు రూ.71.06 కోట్ల పంపిణీ

కుక్కునూరు, న్యూస్‌టుడే

పోలవరం నిర్వాసిత కుటుంబాలకు పరిహారం అందించే శుభ ఘడియ వచ్చింది. ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 1100 కోట్లలో జిల్లాలో 781 కుటుంబాలకు పునరావాస ప్యాకేజీ కింద రూ. 71.06 కోట్లు చెల్లించనున్నారు. మొంథా తుపాను లేకుంటే గురువారం కుక్కునూరులో పరిహారం పంపిణీ జరగాల్సి ఉంది. శనివారం వేలేరుపాడు మండలంలో ఇవ్వనున్నారు.

పోలవరం నిర్వాసితులకు వైకాపా సర్కారు పెద్దగా చేసింది లేదు. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన ఆరు నెలలకే 2025 జనవరిలో సంక్రాంతికి ముందు రూ. వెయ్యి కోట్ల పరిహారం విడుదల చేసింది. అందులో రూ. 105 కోట్లు కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని నిర్వాసితుల ఖాతాలో జమయ్యాయి. రాత్రికి రాత్రి ఒక్కో నిర్వాసితుడు ఖాతాల్లో రూ. లక్షలు జమ కావడం చూసి అంతా ఆశ్చర్యపోయారు.

పరిహారం చెల్లింపు కోసం నిర్వాసితుల ఇంటి కొలతలు వేస్తున్న అధికారులు (పాత చిత్రం)

మండలం	కుటుంబాలు	చెల్లింపులు జరిగిన కుటుంబాలు	చెల్లించిన నగదు రూ.కోట్లలో	మిగిలిన కుటుంబాలు	చెల్లించాల్సిన పరిహారం
వేలేరుపాడు	4076	3727	98.89	349	13.69
కుక్కునూరు	2944	2785	70.07	159	5.52

మొదటి ప్రాధాన్యత గ్రామాలకు చెల్లించాల్సింది ఇలా...

మండలం	గ్రామాలు	కుటుంబాలు	పరిహారం (రూ.కోట్లలో)
వేలేరుపాడు	14	1351	92.56
కుక్కునూరు	01	174	11.94

ఈసారి ఘనంగా.. వేడుకలా..

తాజాగా మరో రూ. 1100 కోట్లు మంజూరయ్యాయి. జనవరిలో నిలిచిపోయిన నిర్వాసితులతో పాటు 41.15 కాంటూరు పరిధిలోని మరికొన్ని గ్రామాల నిర్వాసితులకు పరిహారం పంపిణీ చేయనున్నారు. ఈ దఫా పండగలా నిర్వహించే ఈ కార్యక్రమానికి జల వనరుల శాఖ మంత్రి రామానాయుడు ముఖ్యఅతిథిగా వస్తున్నారు. కలెక్టర్, ఇతర అధికారులు, జిల్లాలోని ప్రజాప్రతినిధులు హాజరవుతున్నారు.

వరి కంకులను పరిశీలిస్తున్న వెట్రిసెల్వి, ఎమ్మెల్యే ధర్మరాజు

ఆందోళన చెందొద్దు.. ఆదుకుంటాం: కలెక్టర్

ఉంగుటూరు, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో వరి పంట నష్టపోయిన రైతులు ఆందోళన చెందొద్దని.. ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని కలెక్టర్ వెట్రిసెల్వి భరోసానిచ్చారు. నాచుగుంట, ఉంగుటూరు, నారాయణపురంలో నేలకొరిగిన వరి చేలను ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజుతో కలిసి శుక్రవారం ఆమె పరిశీలించి మాట్లాడారు. ఎకరాకు రూ. 10 వేలు నష్టపరిహారం నేరుగా రైతుల ఖాతాల్లో జమవుతుందని చెప్పారు. అనంతరం నిడమర్రు మండలం ఛానమిల్లి, క్రొవ్విడి, బావాయిపాలెం రైతులు కలెక్టర్‌ను కలిశారు. తమ పరిధిలో మురుగు కాలువలు పూడిపోవడంతో ఏటా వరి పంట ముంపునకు గురై ఆర్థికంగా నష్టపోతున్నామని వాపోయారు. ఆమె స్పందిస్తూ.. కాలువల్లో పూడిక తీయించి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీఏవో హబీబ్‌బాషా, ఆర్డీవో అచ్యుత్ అంబరీశ్, తహసీల్దార్ పూర్ణచంద్రప్రసాద్, ఎంపీడీవో రాజ్‌మనోజ్, భాజపా నియోజకవర్గ కన్వీనర్ మాలతీరాణి తదితరులు పాల్గొన్నారు.

మడుగులో దారుంది
అడుగులో అడుగేయమంది

ఏలూరు రాజీవ్ గృహాల నుంచి వంగాయగూడెం క్యాన్సర్ ఆసుపత్రి వరకున్న ప్రధాన రోడ్డు అడుగడుగునా గోతులతో నిండిపోయింది. తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు గుంతల్లో నీరు చేరింది. ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు దారి వెతుకొని ముందుకు సాగాల్సి వస్తోంది. రాత్రివేళ ద్విచక్ర వాహనదారులు దారి కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నారు. - **న్యూస్‌టుడే, ఏలూరు**

ఒరిగిన చేలలో సస్యరక్షణే కీలకం
6లో
ఈనాడు ఫోన్‌ఇన్‌లో శాస్త్రవేత్తల సూచనలు

ఎముకల విభాగంలో గమ్మత్తుగా వైద్యం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం ప్రాంతీయ ఆసుపత్రి ఆర్థో విభాగంలో వైద్య సేవల తీరు గమ్మత్తుగా ఉంటోంది. ఆసుపత్రిలో ఎముకల వైద్యుడు ఉన్నప్పటికీ ఆయన ఇప్పటివరకు సదరం, క్యాజువాలిటీ విధులకే పరిమితమయ్యారు. ఎముకల వైద్యుడు ప్రశాంత్ ఆర్థో ఓపీకి చాలా ఏళ్లుగా హాజరు కావడం లేదు. దీంతో ఫిజియోథెరపీ నిపుణులు శ్రీనివాస్, జగదీశ్వరి అందిస్తున్న సేవలే రోగులకు దిక్కయ్యాయి. నిత్యం ఆసుపత్రికి వచ్చే ఆర్థో సంబంధమైన కేసులు 60 నుంచి 80కు తగ్గకుండా ఉంటాయి. దాదాపు ఈ కేసులన్నీ ఈ ఫిజియోథెరపిస్టులే చూస్తున్నారు. నెలలో 2 వేల మంది వరకు రోగులు వచ్చే కీలకమైన ఎముకల విభాగాన్ని చాలా ఏళ్లుగా ఆసుపత్రి అధికారులు పట్టించుకోలేదు.

దీర్ఘకాలిక సెలవు

కొద్ది రోజుల కిందట ఎముకల వైద్యుడు ప్రశాంత్ అనారోగ్యం కారణంగా సెలవుపై వెళ్లారు. ఆయన స్థానంలో ఇంత వరకు ఎవరినీ నియమించలేదు. ఓపీ విధులకు హాజరయ్యే ఎముకల వైద్యుడిని నియమించి రోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

గాలిలో దీపంలా ఆక్వా

- ఆక్సిజన్ అందక తేలుతున్న రొయ్యలు
- నీటి వ్యర్థాలతో బ్యాక్టీరియా వ్యాధులు

ఉండి, కాళ్ల, భీమవరం అర్బన్, న్యూస్‌టుడే

నిలకడ లేని వాతావరణంతో ఉభయ జిల్లాల్లో ఆక్వా రంగం విలవిలలాడుతోంది. నిన్నటి వరకూ కురిసిన వర్షాలతో చెరువుల్లో నీటిమట్టాలు బాగా పెరిగి నాణ్యత దెబ్బతింది. సేంద్రియ వ్యర్థాలు పేరుకుపోయిన చోట్ల చేపలు.. రొయ్యలు బ్యాక్టీరియా వ్యాధులకు గురవుతున్నాయి.

అక్కడక్కడా తేలుతున్న ప్రాంతాల్లో హడావుడిగా పట్టుబడులు జరుపుకొంటున్నారు.

తేలిపోయిన రొయ్యలను పట్టిన రైతులు

ఉభయ జిల్లాల్లో 2,82,331 ఎకరాల్లో ఆక్వా చెరువులున్నాయి. వీటిలో సుమారు 1.10 లక్షల ఎకరాల్లో రొయ్యలు, మిగిలిన విస్తీర్ణంలో చేపల పెంపకం జరుగుతోంది. నాలుగు నెలలుగా విజృంభించిన వైరస్ వ్యాధులు అధిక చోట్ల చెరువుల్లో ఆక్వా సాగు ముందుకెళ్లకుండా చేశాయి. ట్రంప్ పెంచిన టారిఫ్‌లు తీవ్ర ప్రతిబంధకాలు సృష్టించింది. దీనికితోడు ఇటీవల వర్షాలతో పలుచోట్ల చెరువు అడుగు భాగంలో సేంద్రియ వ్యర్థ పదార్థాలు పెరిగిపోతున్నాయి. అవి ఆక్వా ఉత్పత్తులపై దాడి చేసి బ్యాక్టీరియా వ్యాధులను పెంచుతున్నాయని మత్స్య శాస్త్రవేత్త ఎన్. వీరభద్రరావు తెలిపారు. గత రెండ్రోజుల నుంచి పొడి వాతావరణం నెలకొనడంతో రైతులు నష్టనివారణ చర్యలు చేపడుతున్నారు. చెరువుల్లో వ్యవసాయ సున్నం (అగ్రికల్చర్ లైమ్) 75 కిలోలు, మినరల్ మిక్చర్ 5-10 కిలోల చొప్పున చల్లుతున్నారు. అమ్మోనియా తలెత్తిన చోట్ల జియోలైట్ 25 కిలోలు, నైట్రేట్ నివారణకు ఎకరాకు 70 కిలోల చొప్పున ఉప్పు చల్లిస్తున్నారు. వీటికి ఎకరాకు రూ. 3-4 వేలు అవుతుందని రైతులు తెలిపారు.

జనరేటర్ ఖర్చు రూ.25 వేలు

అయిదెకరాల చెరువు లీజుకు తీసుకున్నా. 55 రోజుల కిందట సీడ్ వేయగా అది 120-130 కౌంట్‌కు చేరింది. రెండు రోజులుగా పెరుగుతున్న ఎండలు.. రాత్రివేళ కురుస్తోన్న మంచుతో చెరువులో నీటి ఉష్ణోగ్రతల హెచ్చుతగ్గుల సమస్య తలెత్తుతోంది. విద్యుత్తు సరఫరాకు ఆటంకం ఏర్పడిన చెరువుల్లో ఏరియేటర్లు ఆగినా రొయ్యకు ఊపిరిపోయే పరిస్థితి తలెత్తుతోంది. ఇటీవల ఈదురు గాలులతో 24 గంటలు అంతరాయం తలెత్తి జనరేటర్‌కు రూ. 25 వేలకు పైగా అయింది. - **కంచి వర్ధనరాయుడు, మహాదేవపట్నం**

రండి.. పరిశ్రమలు స్థాపించండి!

నూజివీడు, న్యూస్‌టుడే

వ్యవసాయేతర రంగంలో కొత్తగా పరిశ్రమలు స్థాపించాలనుకునే ఔత్సాహికులకు కేంద్రం భరోసా కల్పిస్తోంది. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం(పీఎంఈజీపీ) ద్వారా బ్యాంకు రుణంతో పాటు ప్రభుత్వం రాయితీ అందిస్తుంది.

అర్హతలు ఇవీ..

✦ 18 ఏళ్లు దాటిన వారెవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. ఇప్పటికే నడుస్తున్న యూనిట్లు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రాయితీ సదుపాయం ఉపయోగించుకున్న వారు అనర్హులు.

✦ యూనిట్ ధర ఉత్పత్తి రంగంలో గరిష్ఠంగా రూ. 25 లక్షల వరకు, సేవా రంగంలో రూ. 10 లక్షల వరకు ఉండొచ్చు.

✦ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ, మహిళలు, ట్రాన్స్‌జెండర్లు, మాజీ సైనికులు, దివ్యాంగులు తదితరుల్ని ప్రత్యేక కేటగిరిలో చేర్చారు. సాధారణ కేటగిరిలో ప్రాజెక్టు ధరలో 10 శాతం, ప్రత్యేక కేటగిరిలో 5 శాతం సొంతంగా పెట్టుకోవాలి.

✦ దరఖాస్తు ఆమోదం పొందితే ప్రభుత్వ రంగ, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, సహకార, ఆర్బీఐ అనుమతి పొందిన ప్రైవేటు బ్యాంకులు రుణం ఇస్తాయి.

దరఖాస్తు ఇలా..

అభ్యర్థులు https://www.kviconline.gov.in/pmegpeportal వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. వీటిని జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు పరిశీలించి, ఉన్నతాధికారులకు పంపిస్తారు.

చక్కని అవకాశం..

పీఎంఈజీపీ పారిశ్రామికవేత్తలుగా రాణించాలనుకునే వారికి చక్కని అవకాశం. దీనిని సద్వినియోగం చేసుకుని పరిశ్రమలు స్థాపించి, ఎంతో మందికి ఉపాధిని కల్పించవచ్చని ఏలూరు డీపీసీ మేనేజరు సుబ్రమణ్యేశ్వరరావు, పీఎంఈజీపీ నోడల్ అధికారి జె. అప్పారావులు తెలిపారు.

స్వదేశీ సంస్థానాల విలీనంలో పటేల్‌ది కీలకపాత్ర: ఎస్పీ

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: స్వదేశీ సంస్థానాలను దేశంలో విలీనం చేయడంలో వల్లభ్‌భాయ్ పటేల్ కీలకపాత్ర పోషించారని ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ కొనియాడారు. పోలీసు మైదానంలో పటేల్ జయంతి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు శాఖ ఆధ్వర్యాన రన్‌ఫర్ యూనిటీ ప్రదర్శన ఆమర ప్రారంభించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

జెండా చూపి ప్రదర్శనను ప్రారంభిస్తున్న ప్రతాప్ శివకిశోర్

ప్రయోగాలకు పాల్‌పోశారు!

- విద్యార్థుల్లో అభ్యసనాభివృద్ధికి దోహదం
- జిల్లాలో 14 పాఠశాలల ఎంపిక

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే

విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక విధానాన్ని అమలు చేస్తోంది. పర్సనలైజ్ అడాప్టివ్ లెర్నింగ్(పాల్) పేరుతో పీఎంశ్రీ పాఠశాలల్లో ప్రయోగశాలల నిర్వహణతో సత్ఫలితాలు రాబట్టవచ్చన్నది కార్యక్రమ ముఖ్యోద్దేశం. జిల్లాలో ఇప్పటికే 32 బడుల్లో పీఏఎల్ ప్రయోగశాలలు నిర్వహిస్తుండగా.. ఈ విద్యా సంవత్సరం కొత్తగా 14 పాఠశాలలను ఎంపిక చేశారు. ఇక్కడి ప్రయోగశాలల్లో విద్యుత్తు పరికరాల మరమ్మతులకు రూ. 23 వేలు చొప్పున మంజూరు చేశారు.

జిల్లాలో ఎంపికైన బడులివి

గ్రామం	మండలం
అడవికొలను	ఆగిరిపల్లి
చిన్నంపేట	చాట్రాయి
చింతలపూడి	చింతలపూడి
గణపవరం	గణపవరం
జీలుగుమిల్లి	జీలుగుమిల్లి
కామవరపుకోట	కామవరపుకోట
తడికలపూడి	కామవరపుకోట
కోరుకొల్లు	కలిదిండి
రాఘవాపురం	లింగపాలెం
ముదినేపల్లి	ముదినేపల్లి
పెదనింద్రకొలను	నిడమర్రు
గూటాల	పోలవరం
పెదవేగి	పెదవేగి
వట్లూరు	పెదపాడు

30 చొప్పున ట్యాబ్‌లు

జిల్లాలో 'పాల్' కింద ఎంపికైన ప్రతి పాఠశాలకు 30 చొప్పున ట్యాబ్‌లు అందజేస్తారు. వీటిలో 6 నుంచి 9 తరగతుల విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం, గణితం పాఠ్యాంశాలను పొందుపరుస్తారు. ఆయా సబ్జెక్టులను బోధించే ఉపాధ్యాయులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పాల్ ప్రయోగశాలల నిర్వహణపై శిక్షణనిస్తారు. మొత్తం 14 బడులకు పదింటికి ట్యాబ్‌లు సరఫరా చేశారు. మరో 4 పాఠశాలలకు రావాల్సి ఉంది. ఆయా బడుల విద్యార్థులకు వ్యక్తిగత ఐడీ, పాస్‌వర్డ్‌లు కేటాయిస్తారు. ఉపాధ్యాయుల సహకారంతో పిల్లలు ట్యాబ్‌లను తెరచి పాఠ్యాంశాలు నేర్చుకోవచ్చు.

కొండల నడుమ నిండు కుండ.. కొవ్వాడ

పోలవరం, న్యూస్‌టుడే: ఈ ఏడాది కొవ్వాడ జలాశయం నిండుతుందో లేదో అన్న సందేహం కలిగింది. ఇంతలో మొంథా తుపాను పుణ్యమా అని జలకళను సంతరించుకుంది. ఐదు రోజుల కిందట గేటు ఎత్తి 500 క్యూసెక్కులు విడుదల చేసి 89 మీటర్లకు పరిమితం చేశారు. రెండు రోజులుగా 90.10 మీటర్లకు పెరగడంతో గురువారం రాత్రి నుంచి 160 క్యూసెక్కులు వదులుతున్నారు. 90 మీటర్లకు నీటి మట్టం పరిమితం చేస్తామని పర్యవేక్షణ ఏఈ రాహుల్‌భాస్కర్ చెప్పారు. రెండేళ్ల తర్వాత గేటు ఎత్తి నీరు దిగువకు విడుదల చేస్తున్నామన్నారు.

కొవ్వాడ జలాశయం ఒక గేటు ద్వారా దిగువకు ప్రవాహం

శిక్షణనిచ్చి.. ఉపాధి నిచ్చెనెక్కించి!

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే:

యువతలో దాగున్న సృజనను వెలికితీసి.. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ కృషి చేస్తోంది. వ్యాపార దక్షత పెంచేలా వివిధ వృత్తివిద్య కోర్సుల్లో ఉచిత శిక్షణనిస్తోంది. బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించి.. సొంతంగా యూనిట్లు స్థాపించేలా ప్రోత్సహిస్తోంది. ఏలూరు సమీప సత్రంపాడులోని సంస్థ సేవలపై కథనం.

నేర్పించే కోర్సులివి

ఏసీ మెకానిజం, డీటీపీ, టైలరింగ్, ఎల్ఎంవీ, ఫోన్లు, సీసీ టీవీ కెమెరాల మరమ్మతు, బ్యూటీషియన్, జనపనార సంచుల తయారీలో శిక్షణనిస్తున్నారు. ఆయా కోర్సులు 10 నుంచి 45 రోజుల పాటు కొనసాగుతున్నాయి. ఒక్కో బ్యాచ్‌లో 35 మంది ఉంటారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనం, వసతి సదుపాయం కల్పిస్తారు.

అర్హులు ఎవరంటే?

ఉమ్మడి జిల్లాకు చెందిన వారై.. 19-45 ఏళ్ల వయసు ఉండాలి. పురుషులకు కనీస విద్యార్హత 7, మహిళలకు 5వ తరగతి ఉండాలి. తెలుగు రాయడం, చదవడం రావాలి. కంప్యూటర్ కోర్సులకు పదో తరగతి చదివి, తెలుగు, ఆంగ్లం టైపింగ్ తెలిసి ఉండాలి.

నమోదు ఇలా:

ఔత్సాహికులు 95330 79471, 90140 40780 నంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవచ్చు. Rabrseti.eluru@gmail.com మెయిల్ ఐడీకి అభ్యర్థుల వివరాలను పంపి పేర్లు నమోదు చేయించుకోవచ్చు.

నమ్మకం ఏర్పడింది

నా పేరు షేక్ మున్నీ. మాది ఏలూరు మండలం శనివారపుపేట. బీఈడీ పూర్తి చేశా. ఉద్యోగం రాకపోవడంతో.. సంస్థలో చేరి డీటీపీ నేర్చుకుంటున్నా. ఇక్కడికొచ్చాక నా కాళ్లపై నిలబడగలనన్న నమ్మకం ఏర్పడింది. శిక్షణ పూర్తయ్యాక సొంతంగా ఫొటోషాపీ వ్యాపారం ప్రారంభిస్తా.

మరిన్ని ప్రారంభిస్తాం

యువతకు త్వరలోనే మరిన్ని కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నాం. నవంబరు 14 నుంచి టైలరింగ్, 28 నుంచి మగ్గం వర్క్, డిసెంబరు మొదటి వారంలో ఎల్ఎంవీ, చరవాణి, సీసీ టీవీ కెమెరా మరమ్మతుల్లో శిక్షణ ప్రారంభిస్తాం. శిక్షణ పూర్తిచేసుకునే వారికి బ్యాంకుల నుంచి 'ముద్ర' రుణ సదుపాయం కల్పించడం ద్వారా సొంతంగా యూనిట్ స్థాపించుకునేలా ప్రోత్సహిస్తాం.

\- ఎం.ఫణికిశోర్, సంస్థ సంచాలకుడు

మీకే కాదు.. నాకూ లేదు వెళ్లే దారి

జిల్లా కేంద్రం ఏలూరులోని అల్లూరి సీతారామరాజు స్టేడియం నుంచి వ్యవసాయ మార్కెట్ యార్డుకు వెళ్లే రోడ్డులో మురుగు పోటెత్తుతోంది. ఇరువైపులా ఉన్న కాలువలు పూడుకుపోవడం, లోతట్టు ప్రాంతం కావడంతో ముందుకు ప్రవహించడం లేదు. దీంతో నగర ప్రజలకు ఎలా వెళ్లాలో తెలియడం లేదు.

\- ఈనాడు, ఏలూరు

(c) eenadu

శివం.. జ్యోతి స్వరూపం!

ఆచంట క్షేత్రంలో ఆధ్యాత్మిక వైభవం

ఉమారామేశ్వర స్వామి

కార్తికం.. దర్శనీయం

ఆచంట, న్యూస్‌టుడే: పశ్చిమలో ప్రసిద్ధ శైవక్షేత్రాల్లో ఒకటైన ఆచంట ఉమా రామేశ్వరస్వామి ఆలయం కార్తికమాసంలో ఆధ్యాత్మిక వైభవంతో అలరారుతోంది. కాశీ, శ్రీశైలం క్షేత్రాల తరహాలో ఇక్కడ కార్తిక పౌర్ణమి రోజున 'కృత్తిక నక్షత్ర హోమ సహిత అఖండ జ్యోతిని వెలిగిస్తారు. ఇది సంక్రాంతి వరకు నిరంతరాయంగా వెలుగుతూనే ఉంటుంది. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు తరలివచ్చి అఖండ జ్యోతిని దర్శించుకొని ఆవునెయ్యి సమర్పిస్తారు. క్షీరాబ్ధి ద్వాదశి రోజున (ఈ ఏడాది నవంబరు 2వ తేదీ) ఉదయం గ్రామోత్సవం, రాత్రి రామ గుండం చెరువులో తెప్పోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తారు.

స్వయంభువుగా.. స్థల పురాణం ప్రకారం పూర్వం ఈ ప్రాంతాన్ని మార్కండేయపురంగా పిలిచేవారు. శాపగ్రస్థులైన ముని దంపతులు వేర్వేరు ప్రాంతాల్లో ఒడయనంబి, పరమనాచిలుగా జన్మిస్తారు. శాపవిమోచన అనంతరం వీరు తీర్థయాత్రలు చేస్తూ ఈ ప్రాంతానికి చేరుకుంటారు. మహాశివరాత్రి రోజున వీరు సుఖనిద్రకు లోనవుతారు. కొద్దిసేపటికి ఒడయనంబి హఠాత్తుగా మేల్కొని పరమనాచి స్తనాన్ని శివలింగంగా భావించి పూజించగా శివుడు ప్రత్యక్షమై వారిని అనుగ్రహిస్తారు. స్తనాగ్రభాగం నుంచి స్వామి ఉద్భవించడంతో ఈ ప్రాంతం ఆచంటీశ్వర క్షేత్రంగా మారింది.

ఇలా చేరుకోవచ్చు.. తాడేపల్లిగూడెం నుంచి ప్రతి గంటకు ఆర్టీసీ బస్సులు ఉన్నాయి. పాలకొల్లు, భీమవరం పట్టణాల నుంచి రోడ్డు మార్గం ఉంది. రాజమహేంద్రవరం వైపు నుంచి వచ్చేవారు సిద్ధాంతం మీదుగా ఇక్కడికి చేరుకోవచ్చు.

సరస్వతీ పుత్రులకు లక్ష్మీ కటాక్షం

చింతలపూడి, న్యూస్‌టుడే

చింతలపూడి పట్టణానికి చెందిన సీహెచ్ వినిత అమెరికాలో పీజీ చేసేందుకు స్థానిక ఎస్‌బీఐలో విద్యాలక్ష్మి పథకం ద్వారా బ్యాంకు రుణం కోసం గతేడాది దరఖాస్తు చేశారు. కొద్ది రోజుల్లోనే రూ.20 లక్షలకు పైగా రుణాన్ని బ్యాంకు మంజూరు చేయడంతో ప్రస్తుతం ఆమె అమెరికాలో చదువుకుంటున్నారు.

పేద, మధ్యతరగతి వర్గాలకు ఉన్నత విద్య చేరువ చేయాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం 'ప్రధాన మంత్రి విద్యాలక్ష్మి' పథకాన్ని అమలు చేస్తోంది. దీని ద్వారా బ్యాంకులు ఇచ్చే రుణాలు స్వదేశీ, విదేశీ విద్యకు అండగా నిలుస్తున్నాయి. కేంద్ర ఆర్థిక, ఉన్నత విద్య, మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖలు, ఇండియన్ బ్యాంక్ అసోసియేషన్(ఏబీఏ)లు సంయుక్తంగా విద్యాలక్ష్మి పోర్టల్‌ను రూపొందించారు. ఇందులో 38 బ్యాంకులు నమోదై ఉన్నాయి. 86 రకాల విద్యా రుణాలను అందిస్తున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.124 కోట్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

దేశ, విదేశాల్లో చదువులకు రుణాలు

ఏయే కోర్సులకు.. ఇంటర్మీడియట్, గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్, ఇంజినీరింగ్, మెడిసిన్, పీజీ డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కోర్సెస్, ఛార్టర్డ్ ఎకౌంటెంట్, ఐఐఎం మేనేజ్‌మెంట్, ఐఐటీ, వృత్తి విద్యా కోర్సులకు రుణాలిస్తారు. ● యూజీసీ, ఏఐసీటీఈ, ఎంసీఐ, ఇతర ప్రభుత్వ అధీకృత సంస్థలు, విశ్వవిద్యాలయాల్లో చదువుకునే వారికి.

నిబంధనలివీ.. చదువుతో ఉద్యోగం వస్తుందన్న నమ్మకం ఉండాలి. ● కుటుంబ వార్షికాదాయం ఏడాదికి రూ.7.5 లక్షలకు మించకూడదు. ● వార్షికాదాయం రూ.7.5 లక్షలు దాటినవారు మార్ట్‌గేజ్ చేయాలి.

మంజూరు ఇలా..

సంవత్సరం	లక్ష్యం	ఇచ్చిన రుణం (రూ.కోట్లలో)
2023-24	69	135
2024-25	91	117

ప్రతిబంధకాలు.. తల్లిదండ్రుల్లో ఒకరు రుణాలు తీసుకుని బకాయిలు చెల్లించకపోవడం. ● విద్యార్థులు చరవాణి, ఇతరత్రా పరికరాల కొనుగోలు కోసం కొన్ని సంస్థల నుంచి రుణాలు తీసుకుని చెల్లించకపోవడం.

ప్రవేశం తప్పనిసరి

'అభ్యర్థులు ఏ బ్యాంకునైనా సంప్రదించవచ్చు. ముందుగా కళాశాలలో ప్రవేశం పొంది ఉండాలి. చదువుకయ్యే వ్యయం వివరాలను కళాశాల నుంచి రాతపూర్వకంగా తీసుకుని బ్యాంకుకు అందజేస్తే రుణాలు మంజూరు చేస్తారు' అని లీడ్ బ్యాంకు మేనేజర్ నీలాద్రి తెలిపారు.

జీసీసీ గిడ్డంగులు పౌర సరఫరాల శాఖకు అప్పగింత

సరుకులు అప్పగిస్తున్న సిబ్బంది

బుట్టాయగూడెం, కుక్కునూరు, న్యూస్‌టుడే: మన్యంలో ఇంతవరకు గిరిజన సహకార సంస్థ (జీసీసీ) పర్యవేక్షణలో నిర్వహించిన మండల స్థాయి నిత్యావసరాల నిల్వ గిడ్డంగులను ఇక నుంచి పౌరసరఫరాల శాఖ నిర్వహించనుంది. ఈ మేరకు వాటిని తాజాగా ఆ శాఖకు అప్పగించి సంబంధిత అధికారులకు నిర్వహణ బాధ్యతలను అప్పగించారు. కేఆర్‌పురం, కుక్కునూరులో గిడ్డంగి పరిధిలోని మండలాల సహకార సంఘాల పరిధిలో ఒక్కొక్క గిడ్డంగి ఉన్నాయి. వీటి నుంచి జీసీసీ పర్యవేక్షణలో ఆయా మండలాల్లోని రేషన్ దుకాణాలు, జీసీసీ డిపోలకు లబ్ధిదారులకు పంపిణీ చేసే బియ్యం, ఇతర నిత్యావసరాలను సరఫరా చేసే వారు. ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాలకు బియ్యం వీటి నుంచే సరఫరా చేసే వారు. అయితే జీసీసీకి పౌర సరఫరాల శాఖ కమీషన్ చెల్లించడంతో ఆదాయం వచ్చేది. ఇక నుంచి ఆ ప్రక్రియను నేరుగా పౌర సరఫరాల శాఖ పర్యవేక్షణలో నిర్వహిస్తారు. అందుకు సంబంధించి జీసీసీకి, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు రావడంతో కేఆర్‌పురం, కుక్కునూరు గిడ్డంగులను స్థానిక రెవెన్యూ అధికారులకు అప్పగించారు. కేఆర్‌పురంలోని గిడ్డంగిని పౌర సరఫరాల శాఖ సిబ్బందికి అప్పగించినట్లు జీసీసీ కేఆర్‌పురం శాఖ ఇన్‌ఛార్జి మేనేజర్ సీహెచ్ రాజయోగి తెలిపారు.

గిడ్డంగి	పరిధిలోని మండలాలు	రేషన్ దుకాణాలు	జీసీసీ డిపోలు
కేఆర్‌పురం	బుట్టాయగూడెం, పోలవరం, జీలుగుమిల్లి	54	26
కుక్కునూరు	కుక్కునూరు, వేలేరుపాడు	24	10

సమస్య: 1318 రకం సాగు చేశా. ఈనిక దశ దాటి పది రోజులైంది. తుపాను గాలులకు చేను పడిపోయింది. నష్ట నివారణ చర్యలు సూచించండి.
- ఎన్.సత్యనారాయణ, నత్తారామేశ్వరం, భూషణ్, పోడూరు

సమాధానం: ఈనిక దశ దాటిన తర్వాత చేను పడిపోయినా గింజ తోడుకుంటుంది. వీలైనంత త్వరగా దుబ్బులను పైకిలేపి నిలబెట్టాలి. మగుడు, మానిపండు తెగుళ్ల వ్యాప్తి చెందే అవకాశాలు ఎక్కువ. వీటి నివారణకు లీటరు నీటికి 1.0 మి.లీ ప్రొపికొనజోల్ కలిపి పిచికారీ చేయాలి.

ఎంటీయూ 1121 రకం సాగు చేశాం. దుబ్బు కుళ్లు తెగులు వచ్చింది. నివారణ చర్యలు తెలియజేయండి.
- శ్రీనివాసరావు, ఏలూరు జిల్లా

కాండం, దుబ్బు కుళ్లు ఆశిస్తే పొలంలో ఎప్పటికప్పుడు స్వల్పంగా నీరు పెట్టాలి. ప్రారంభ దశలో గుర్తిస్తే లీటరు నీటికి 2.0 మి.లీ హెక్సాకొనజోల్ లేదా 1.0మి.లీ ప్రొపికొనజోల్ 25శాతం కలిపి మొక్క మొదళ్లకు తగిలేలా పిచికారీ చేయాలి.

ఆలస్యంగా నాట్లు వేశాం. చేను పిలకలు కట్టే దశలో ఉండి ముంపునకు గురైంది. నష్ట నివారణ చర్యలు తెలియజేయండి.
- రాజు, పాలమూరు, మూర్తి, పెదపాడు

ముంపు నీటిని బయటకు మళ్లించాక పైపాటుగా ఎకరాకు 20 కిలోల యూరియా, 20 కిలోల పొటాష్ బూస్టర్ డోస్‌గా వేయాలి. మొక్కలు కోలుకున్న తర్వాత తెగుళ్లు రాకుండా లీటరు నీటికి ఒక గ్రాము కార్బెండజిం కలిపి పిచికారీ చేయాలి.

ఒరిగిన చేలలో సస్యరక్షణే కీలకం

● వీలైనంత త్వరగా చేపడితే మేలు ● 'ఈనాడు' ఫోన్ ఇన్‌లో శాస్త్రవేత్తల సూచనలు

మార్టేరు, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో నేలకొరిగిన వరి చేలలో వీలైనంత త్వరగా సస్యరక్షణ చర్యలు చేపడితే నష్టాన్ని నివారించుకోవచ్చని మార్టేరులోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. భారీ వర్షాలకు వివిధ దశల్లో ఉన్న వరి చేలు దెబ్బతిన్న నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై 'ఈనాడు' ఆధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలతో శుక్రవారం నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమానికి రైతుల నుంచి విశేష స్పందన వచ్చింది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో రైతులు పలు సమస్యలను శాస్త్రవేత్తల దృష్టికి తీసుకురాగా వారు పరిష్కార మార్గాలు చూపేలా సూచనలు, సలహాలు ఇచ్చారు. పరిశోధన స్థానం సహ సంచాలకుడు(ఏడీఆర్) టి.శ్రీనివాస్‌తో పాటు వివిధ విభాగాల శాస్త్రవేత్తలు వై.సునీత, ఎ.ఆనంద్‌కుమార్, ఎన్.శ్రీనివాసరావు, సీహెచ్ శ్రీనివాస్, దయాకర్, పీవీ రమేశ్‌బాబు, వి.రోజా, ఎంవీ కృష్ణాజీ పాల్గొన్నారు.

కార్యక్రమంలో ఏడీఆర్, శాస్త్రవేత్తలు

చేను గింజ గట్టిపడే దశలో తుపాను ప్రభావంతో నేలకొరిగింది. దిగుబడిపై ప్రభావం ఉంటుందా? - ఆనందరావు, ఏలూరు జిల్లా, రాము, పశ్చిమగోదావరి

చేను పడిపోకపోతే నష్టం తక్కువగా ఉంటుంది. పైరు మునిగి మొలక వచ్చే అవకాశం ఉంటే 5 శాతం ఉప్పు ద్రావణం పిచికారీ చేయాలి.

వర్షాలు తగ్గిన తర్వాత చేను బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఆశించింది. - బాబు, పశ్చిమగోదావరి, రాజు, ఏలూరు జిల్లా

పొలం గట్లపై కలుపు మొక్కలు తొలగించాలి. ఈ తెగులు నివారణకు సరైన మందులు అందుబాటులో లేవు. కొంత మేర తగ్గించడానికి లీటరు నీటికి 1.0 గ్రాముల స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్, టెట్రాసైక్లిన్ హైడ్రోక్లోరైడ్, 2.0 గ్రాముల కాపర్ హైడ్రాక్సైడ్ 53.8 డీఎఫ్ కలిపి పిచికారీ చేయాలి.

పర్యాటకుల సందర్శనకు వీలుగా రోడ్డు అభివృద్ధి: సీసీఎఫ్

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం మండలం కొరుటూరు వద్ద నిర్మించిన కాటేజ్‌లకు పర్యాటకులు వచ్చే విధంగా దాసన్ రోడ్డును మరమ్మతులు చేయించాలని రాజమహేంద్రవరం అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ బీఎన్ఎన్ మూర్తి సూచించారు. ఏలూరు జిల్లా అటవీశాఖాధికారి సతీష్‌రెడ్డితో కలిసి శుక్రవారం అటవీశాఖ బోటుపై కొరుటూరు వెళ్లారు. అక్కడ నిర్మించిన కాటేజీలను, పర్యాటకుల కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. కాటేజీలకు రోడ్డు మార్గంలో వచ్చే వారి కోసం దెబ్బతిన్న రహదారిని బాగు చేయించాలన్నారు. అనంతరం పాపికొండల జాతీయ పార్కులో పర్యటించి వన్యప్రాణుల సంరక్షణతోపాటు వాటి కోసం అటవీ ప్రాంతంలో గడ్డి బయళ్ల అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట సబ్ డీఎఫ్‌వో వెంకటసుబ్బయ్య, పోలవరం అటవీశాఖాధికారి ఎస్కే వలీ తదితరులు పాల్గొన్నారు.

'పది'లో ఉత్తీర్ణత పెరిగేలా ప్రణాళిక

ఏలూరు టౌన్, న్యూస్‌టుడే: ప్రస్తుత విద్యా సంవత్సరంలో పది తరగతి ఉత్తీర్ణత శాతం పెరిగేలా పటిష్ఠ ప్రణాళిక రూపొందించాలని జిల్లా విద్యాశాఖాధికారి వెంకట లక్ష్మమ్మ ఆదేశించారు. స్థానిక డీఈవో కార్యాలయంలో శుక్రవారం విద్యా శాఖాధికారులతో ఆమె సమావేశమయ్యారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను సమీక్షించి మాట్లాడారు. ఈ ఏడాది జిల్లా ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెంచాలన్నారు. తరగతుల్లో బోధన నాణ్యత పెంచాలని, పునశ్చరణ తరగతులు నిర్వహించాలని, మానిటరింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని, తల్లిదండ్రులతో సమావేశమై వారి పిల్లల సామర్థ్యాలను తెలియజేయాలన్నారు. విజయకేతనం పుస్తకాలను వీలైనంత త్వరగా విద్యార్థులకు పంపిణీ చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

ఈత క్రీడాకారుల ఎంపికలు రేపు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: స్థానిక ఎస్ఎస్ఆర్ మైదానం సమీప బిశ్వనాథ భర్తియా ఈత కొలనులో ఆదివారం ఉమ్మడి జిల్లా జూనియర్ స్థాయి ఈత పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా స్విమ్మింగ్ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.శ్రీనివాసరావు ఐ.మల్లికార్జున్ తెలిపారు. సబ్ జూనియర్, జూనియర్ విభాగాల్లో బాలబాలికల ఎంపికలుంటాయని చెప్పారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో ఎంపికైన వారు ఈ నెల 22, 23 తేదీల్లో విశాఖ వేదికగా నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఔత్సాహికులు 94403 37313 నంబరును సంప్రదించాలని వారు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రక్తదాతలు ముందుకు రావాలి

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: తలసీమియా బాధిత పిల్లలకు ప్రాణదానం చేసేందుకు రక్తదాతలు ముందుకురావాలని రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ డాక్టర్ మాగంటి ప్రసాద్ అన్నారు. స్థానిక సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని తలసీమియా రెడ్‌క్రాస్ చికిత్స భవనంలో 15 మంది బాధితులకు శుక్రవారం రక్త మార్పిడి చేశారు. అనంతరం చిన్నారులు, వారి కుటుంబ సభ్యులకు భోజన ఏర్పాట్లు చేశారు.

ఆస్తులు తిరిగి పొందేందుకు అవకాశం: కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పౌరులు క్లెయిమ్ చేయని ఆర్థిక ఆస్తులను తిరిగి పొందేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. 'మీ డబ్బు- మీ హక్కు' నినాదంతో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా మూణ్నెల్లపాటు నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంపై ముద్రించిన గోడపత్రాలను శుక్రవారం కలెక్టరేట్‌లో ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. బ్యాంకుల్లో డిపాజిట్ చేసిన డబ్బు, షేర్లు, మ్యూచువల్ ఫండ్స్, బీమా పాలసీలు కొన్ని సందర్భాల్లో లబ్ధిదారులకు చేరకపోవడానికి అనేక కారణాలుంటాయన్నారు. సరైన పత్రాలు సమర్పించి తిరిగి పొందవచ్చన్నారు.

ప్రోత్సాహకం జమ కాలేదా.. రూ.10 వేలు కొట్టండి

నూజివీడు, న్యూస్‌టుడే: ప్రభుత్వం పరిశ్రమలకు ప్రోత్సాహకాలు విడుదల చేసింది.. మీకు జమ అయ్యాయా?... లేదంటే మాకు రూ.10 వేలు ఇవ్వండి.. రాయితీ సొమ్ము మీ ఖాతాలో జమయ్యేలా చూస్తామంటూ.. నూజివీడు ప్రాంతంలో కొందరు వ్యక్తులు ముఠాగా ఏర్పడి మోసం చేస్తున్న ఘటనలు తమ దృష్టికి వచ్చాయని ఏలూరు జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజరు పి.సుబ్రహ్మణ్యేశ్వర రావు శుక్రవారం తెలిపారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు నమ్మి మోసపోవద్దని ఆయన కోరారు. ప్రోత్సాహకాల జాబితాలు ప్రభుత్వం వద్ద ఉన్నాయని, మార్గదర్శకాల మేరకు క్రమపద్ధతిలో నగదు జమ అవుతుందని, ఆందోళన చెంది మోసపోవద్దని సూచించారు. ఇలా మోసాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని, జిల్లా ఎస్పీ కార్యాలయానికి ఈ మేరకు సమాచారం ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD

ఇండియన్ బ్యాంక్, భాస్కరరావుపేట బ్రాంచి
మూలలంక, భాస్కరరావుపేట, కలిదిండి మండలం, ఏలూరు జిల్లా-521344.

APPENDIX-IV-A [See Provision to rule 6(2), 8(6) & 8(9)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2), 8(6) & 8(9) తో చదువుకునే నిబంధన క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. బకాయి మొత్తము వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరచుకోబడిన బ్యాంక్ తనఖా / ఆధీనంలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా ఉంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతిపై విక్రయించబడునని ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకాన్ని మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత (లు)ను మరియు హామీదారు (లు)ను సూచించడమైనది. సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కి చెల్లించాల్సిన బకాయిలు, తదుపరి వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మరియు వాటిపై ఖర్చులతో పాటు ప్రతి ఖాతాకు చెల్లించాల్సిన మొత్తాన్ని రికవరీ చేయడానికి ఆధారం.

ఇ-వేలం తేదీ మరియు సమయం: 19-11-2025
ఉ. 11.00 గం.ల నుండి సా॥ 05.00 గం.ల వరకు

నోడల్ బ్యాంక్ అకౌంట్ నెం. మరియు అకౌంట్ పేరు : 6125500634, ఈ-ఆక్షన్ ఇ.యం.డి. అకౌంట్
బ్రాంచి పేరు మరియు ఐ.ఎఫ్.ఎస్.కోడ్ : ఇండియన్ బ్యాంక్, గాంధీనగర్, IFSC: IDIB000G001

ఆస్తులను మరియు సంబంధిత డాక్యుమెంట్స్‌ను తనిఖీ చేయు తేది మరియు సమయం:
03-11-2025 నుండి 18-11-2025 ఉ॥ 10.00 గం. నుండి సా॥ 4.00 గం. వరకు

టెండర్ ఫామ్ తో పాటు కె.వై.సి. డాక్యుమెంట్లు సమర్పించుటకు తేది మరియు సమయం:
01-11-2025 నుండి 18-11-2025 ఉ॥ 10.00 గం. నుండి రా॥ 7.00 గం. వరకు

ఇ.యం.డి. సొమ్మును గ్లోబల్ ఇ.యం.డి వాలెట్‌లో ట్రాన్స్‌ఫర్ చేయుటకు చివరి తేది: 19-11-2025

1 ఋణగ్రహీత/హామీదారు యొక్క పేరు మరియు చిరునామా: 1) శ్రీ అందె నెహ్రూ (సదుపాయాలు 1&2 లకు ఋణగ్రహీత & తనఖాదారు), తండ్రి: నరసింహమూర్తి, డి.నెం.2-34, రామాలయం దగ్గర, మూలలంక గ్రామము, కలిదిండి మండలం, ఏలూరు జిల్లా-521344. 2) శ్రీ అందె నరసింహమూర్తి (సదుపాయం 1 కి ఋణగ్రహీత), డి.నెం. 2-34, రామాలయం దగ్గర, మూలలంక గ్రామము, కలిదిండి మండలం, ఏలూరు జిల్లా-521344. 3) శ్రీమతి అందె మహాలక్ష్మి (సదుపాయం 1 కి ఋణగ్రహీత), భర్త: నరసింహమూర్తి, డి.నెం.2-34, రామాలయం దగ్గర, మూలలంక గ్రామము, కలిదిండి మండలం, ఏలూరు జిల్లా-521344. 4) శ్రీమతి అందె విజయకుమారి (సదుపాయం 1 కి ఋణగ్రహీత), భర్త: నెహ్రూ, డి.నెం.2-34, రామాలయం దగ్గర, మూలలంక గ్రామము, కలిదిండి మండలం, ఏలూరు జిల్లా-521344. 5) శ్రీ గొర్రెల లక్ష్మణరావు (సదుపాయం 1 కి హామీదారు & తనఖాదారు), తండ్రి: వెంకన్న, హెచ్.నెం.6-8, కొత్తపేట, రామాలయం దగ్గర, చిన అమిరం-534204, భీమవరం మండలం. 6) శ్రీ గద్దం దాను (సదుపాయం 2 కి హామీదారు), తండ్రి: సరస్వతీ, డి.నెం. 3-114/1, మూల ఉప్పరగూడెం గ్రామము, కలిదిండి మండలం-521344, ఏలూరు జిల్లా. 7) శ్రీ జమాను బాలకృష్ణ (సదుపాయం 2 కి హామీదారు & తనఖాదారు), తండ్రి: అచ్చన్న, డి.నెం.8-6-18, బ్రాడీపేట, వార్డు-1, 4వ స్ట్రీట్, పాలకొల్లు-534260, పశ్చిమ గోదావరి జిల్లా.

బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తం: ది.31.10.2025 నాటికి రూ.88,31,730/- (అక్షరాల ఎనభై ఎనిమిది లక్షల ముప్పై ఒక్క వేల ఏడు వందల ముప్పై రూపాయలు) మరియు ది.01.11.2025 తేది నుండి తదుపరి వడ్డీ & ఖర్చు మరియు ఇతర ఛార్జీలు

సవివరమైన ఆస్తుల వివరాలు:

ఆస్తి నెం.1: పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, అనకోడేరు గ్రామము, సమీప డి.నెం.2-213, ఆర్.యస్.నెం.323, 326/1 నందు 375.66 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం.50 ఖాళీస్థలము స్థిరాస్తికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.55; దక్షిణం: ఉమ్మడి నడక మార్గము; పడమర: ఉమ్మడి నడక మార్గము; ఉత్తరం: కూరెళ్ళ పరశురామయ్య మరియు దాసరి సత్యం మరియు ఇతరుల యొక్క స్థలము.

రిజర్వు ధర:	స్వాధీనత రకం:	బిడ్ పెంపుదల:	ఆస్తి ఐడి నెం.	ఇ.యం.డి.:
రూ.10.11 లక్షలు	భౌతికంగా	రూ.10,000/-	IDIB 6487756311	రూ.1.00 లక్షలు

ఆస్తి నెం.2: పశ్చిమ గోదావరి జిల్లా, వీరవాసరం మండలం, పంజా వేమవరం గ్రామము, ఆర్.యస్.నెం.1/3 నందు య॥ 0.13 సెంట్లు లేదా 629.20 చ॥గ॥ విస్తీర్ణము గల ఖాళీస్థలము స్థిరాస్తికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: పంట బోదె; దక్షిణం: కౌరు రామన్న; పడమర: మన్నె వెంకట్రాయుడు; ఉత్తరం: పంట బోదె.

రిజర్వు ధర:	స్వాధీనత రకం:	బిడ్ పెంపుదల:	ఆస్తి ఐడి నెం.	ఇ.యం.డి.:
రూ.28.88 లక్షలు	భౌతికంగా	రూ.10,000/-	IDIB 6487756311A	రూ.2.89 లక్షలు

ఆస్తి నెం.3: ఏలూరు జిల్లా, కలిదిండి మండలం, మూల ఉప్పరగూడెం పంచాయతీ ఏరియా, పెదలంక గ్రామము, ఆర్.యస్.నెం.569/1 నందు య॥ 0.05 సెంట్లు లేదా 242 చ॥గ॥ విస్తీర్ణము గల ఖాళీస్థలము స్థిరాస్తికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు; దక్షిణం: పంట బోదె; పడమర: బొమ్మిశెట్టి శివ పాండురంగారావు యొక్క స్థలము & ఇల్లు; ఉత్తరం: పోలమూరి రాఘవులు యొక్క స్థలము & ఇల్లు.

రిజర్వు ధర:	స్వాధీనత రకం:	బిడ్ పెంపుదల:	ఆస్తి ఐడి నెం.	ఇ.యం.డి.:
రూ.18.77 లక్షలు	భౌతికంగా	రూ.10,000/-	IDIB 6487756311B	రూ.1.88 లక్షలు

ఆస్తి నెం.4: పశ్చిమ గోదావరి జిల్లా, వీరవాసరం మండలం, పంజా వేమవరం గ్రామము, సమీప డి.నెం.1-170, ఆర్.యస్. నెం.1-2A-1, 1-2A-2, 1-2B నందు 266.20 చ॥గ॥ విస్తీర్ణము గల ఖాళీ ఇంటి స్థలము స్థిరాస్తికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: పట్టికూటి కోయదొర; దక్షిణం: 20 అ॥ ఉమ్మడి నడక మార్గము; పడమర: బండి జె.కేశవరావు స్థలము; ఉత్తరం: పంట బోదె.

రిజర్వు ధర:	స్వాధీనత రకం:	బిడ్ పెంపుదల:	ఆస్తి ఐడి నెం.	ఇ.యం.డి.:
రూ.20.37 లక్షలు	భౌతికంగా	రూ.10,000/-	IDIB 6487756311C	రూ.2.04 లక్షలు

ఆస్తి నెం.5: పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు, బ్రాడీపేట, ప్రస్తుత డి.నెం.8-6-18, అసెస్‌మెంట్ నెం. 3093, ఆర్.యస్. నెం.210 నందు 63.70 చ॥గ॥ విస్తీర్ణము గల స్థలము మరియు అందులో గ్రౌండ్, ఫస్ట్ మరియు సెకండ్ ఫ్లోర్స్ కలిగిన ఆర్‌సిసి భవనము స్థిరాస్తికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: నరసింహమూర్తి యొక్క స్థలము; దక్షిణం: రాజా వీధి; పడమర: జమాను బాలకృష్ణ యొక్క ఇల్లు; ఉత్తరం: జమాను బాలకృష్ణ యొక్క స్థలము.

రిజర్వు ధర:	స్వాధీనత రకం:	బిడ్ పెంపుదల:	ఆస్తి ఐడి నెం.	ఇ.యం.డి.:
రూ.41.83 లక్షలు	సింబాలిక్	రూ.10,000/-	IDIB 6487756311D	రూ.4.18 లక్షలు

బిడ్డర్లు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (https://baanknet.com) ను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్ హెల్ప్‌డెస్క్ నెంబర్ 8291220220, email ID: support.baanknet@psballiance.com కు మరియు సర్వీస్ ప్రొవైడర్స్ హెల్ప్‌డెస్క్‌లో లభించే ఇతర హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ చేయండి PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్‌తో రిజిస్ట్రేషన్ స్థితి కోసం మరియు EMD స్థితి కోసం దయచేసి support.baanknet@psballiance.com ను సంప్రదించండి. ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతులకోసం దయచేసి https://baanknet.com ను సందర్శించండి. ఈ పోర్టల్‌కు సంబంధించిన స్పష్టీకరణల కోసం, దయచేసి హెల్ప్‌లైన్ నెంబర్ 8291220220ను సంప్రదించండి. https://baanknet.com వెబ్‌సైట్స్‌లో ఆస్తి కోసం పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు శోధించవలసినదిగా సలహా ఇవ్వడమైనది.

తేది: 31.10.2025, ప్రదేశం: భాస్కరరావుపేట సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

లేదు ఎరువు.. చుట్టూ చెరువు

లింగపాలెం, న్యూస్‌టుడే: లింగపాలెం మండలంలోని పలు చెత్త సేకరణ కేంద్రాలు నిరుపయోగంగా మారాయి. చెత్త నుంచి సేంద్రియ ఎరువులు తయారు చేసి వాటి అమ్మకాల ద్వారా పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూర్చాలని ప్రభుత్వం చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. ములగలంపాడు, కలరాయనగూడెం, అయ్యప్పరాజుగూడెం, రంగాపురం తదితర గ్రామాల్లో రూ.లక్షలు వెచ్చించి సంపద కేంద్రాలు ఏర్పాటు చేశారు. ములగలంపాడు సేకరణ కేంద్రాన్ని సినిమా హాలు సమీప చెరువులో నిర్మించడంతో చిన్నపాటి వర్షం కురిసినా ముంపునకు గురవుతుంది. దీంతో సిబ్బంది కేంద్రానికి వెళ్లలేక రహదారి పక్కనే డంపింగ్ చేస్తున్నారు.

ఆచార్య మండవకు పురస్కారం

అవార్డు అందుకుంటున్న బసవేశ్వరరావు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: విద్య, పరిశోధన రంగాల్లో చేసిన కృషికి కృష్ణా యూనివర్సిటీ రెక్టార్ ఆచార్య మండవ వెంకట బసవేశ్వరరావుకు దేశంలో అత్యున్నత డాక్టర్ మురళీ మనోహర్ జోషీ ఉపాధ్యాయ పురస్కారం దక్కింది. ఫెడరేషన్ ఫర్ వరల్డ్ అకడమిక్స్(ఎఫ్‌డబ్ల్యూఏ) ఆధ్వర్యంలో డా.మురళీ మనోహర్ జోషి పేరు మీద ఈ అవార్డు ఏర్పాటు చేశారు. టెక్నాలజీ అండ్ టీచింగ్, లెర్నింగ్, ఛాలెంజెస్ అండ్ ఆపర్చునిటీస్ పేరుతో ఎఫ్‌డబ్ల్యూఏ యాన్యువల్ కాన్ఫరెన్స్- 2025ను నిర్వహించారు. ఇందులో పేరెన్నిక గన్న వంద మంది స్టార్టప్స్ ప్రతినిధులు, 50 మంది వైస్ ఛాన్సలర్లు, డైరెక్టర్, ప్రిన్సిపాళ్లు హాజరయ్యారు. గురువారం దిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో డా.మురళీ మనహోర్ జోషి నుంచి ప్రశంసాపత్రాన్ని, మెడల్‌ను వెంకట బసవేశ్వరరావు మండవ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలు యూనివర్సిటీల ప్రొఫెసర్లు, మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

రహదారుల అభివృద్ధి సంస్థ సంచాలకుడిగా వెంకటరత్నం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏపీ రహదారుల అభివృద్ధి సంస్థ సంచాలకుడిగా ఏలూరుకు చెందిన చోడే వెంకటరత్నం నియమితులయ్యారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 16 మందిని సంచాలకులుగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ జాబితాలో వెంకటరత్నం చోటు దక్కించుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి మృతి

భీమడోలు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై మదీనాబాషా కథనం మేరకు.. కొండ్రెడ్డినగర్‌కు చెందిన గూడవల్లి సత్తెమ్మ(60) గ్రామ సమీపంలో శుక్రవారం జాతీయ రహదారి దాటుతున్నారు. ఆమెను రాజమహేంద్రవరం నుంచి విజయవాడ వైపు వెళ్తున్న కారు ఢీకొంది. ఈ ఘటనలో సత్తెమ్మ తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రురాల్ని స్థానికులు ఏలూరు ఆశ్రం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతురాలి కుటుంబ సభ్యుడు గూడవల్లి వెంకటేశ్వరరావు ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తల్లిని కడతేర్చిన తనయుడికి జీవిత ఖైదు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: కన్నతల్లిని కుమారుడు హత్య చేసిన కేసును త్వరితం విచారించిన న్యాయస్థానం.. అనతి కాలంలోనే జీవిత ఖైదు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. అధికారుల కథనం మేరకు.. ఏలూరు ఒకటో పట్టణం దొంగల మండపం పడమర వీధికి చెందిన డొక్కు కృష్ణవేణి మద్యానికి డబ్బులు ఇవ్వడం లేదని కుమారుడు హరికృష్ణ 2024 మే 1న కర్రతో తలపై కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేశారు. కేసు విచారణను స్పీడ్ ట్రయల్ రన్ విధానం ద్వారా వేగవంతం చేశారు. కేసు తుది విచారణను శుక్రవారం జిల్లా అయిదో అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఆర్‌వీవీఎస్ మురళీకృష్ణ చేపట్టారు. నేరం రుజువైనందున నిందితుడికి జీవిత ఖైదు, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 135, 144, 155 చికెన్ విత్ స్కిన్ - 260 చికెన్ స్కిన్‌లెస్ - 270.

మహిళలను తొంగి చూసిన ఆకతాయి

దేహశుద్ధి చేసిన ఆలయ సెక్యూరిటీ సిబ్బంది

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి కేశఖండనశాల గదుల్లో మహిళా భక్తులు దుస్తులు మార్చుకుంటుండగా గదుల వెంటిలేటర్ నుంచి తొంగి చూస్తున్న ఓ ఆకతాయిని దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది పట్టుకుని దేహశుద్ధి చేశారు. అనంతరం అతడిని తీసుకెళ్లి పోలీసులకు అప్పగించారు. విజయనగరం జిల్లా తెర్లాం మండలం పెరుమాలికి చెందిన మైలపల్లి పైడిరాజు గత కొన్ని రోజులుగా శ్రీవారి కేశఖండనశాల వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్నాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం అతడు ఈ దుశ్చర్యకు పాల్పడ్డాడు. దేవస్థానం చీఫ్ సెక్యూరిటీ అధికారి పైడేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధీర్ తెలిపారు.

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

REAL ESTATE

HOUSE FOR SALE
ఏలూరు కొత్తపేట అడపావారి వీదిలో ఈస్ట్, వెస్ట్ ఫేస్ 125 గ॥ల్లో RCC బిల్డింగ్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 81850 62325.

LAND FOR SALE
తణుకు, పైడిపర్రు జం., NH రోడ్ సమీపం 41 సెం. (2000 గ॥) అమ్మకం. ఫ్యాక్టరీలకు, గోడౌన్స్, హాస్పిటల్స్, చర్చి, హోటల్స్, ఇండోర్ స్టేడియం, కల్యాణ మండపాలకు అనువైనది. ✆ 94403 37281, 90145 26077

PLOT FOR SALE
ఏలూరు షైవేకు అనుకొని, రామచంద్ర కాలేజ్ ఎదురు వెంచర్‌లో మా స్వంత & కార్నర్ ప్లాట్స్ 180 చ॥గజాలు అమ్మబడును. ✆ 98858 97799.

PROPERTY FOR SALE
Urgent Sale Brand New 4 Star FC Hotel 27 Cr Tourism Hotspot Alleppey Kerala. ✆ 7034608000, 8848252330.

TO LET

COMMERCIAL
ఏలూరు R.R. పేట మెయిన్ రోడ్‌లో బట్టల షాప్స్, రెడీమేడ్ షాప్స్‌కు, సెల్‌ఫోన్ షాప్స్‌కు అనువైనది. 1000 చ॥అ॥ల విస్తీర్ణం గల షాపును ఏకంగా/విడిగా గానీ అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి. ✆ 98485 50449.

JOBS
Wanted Primary Teachers Salary 10k. High School Teachers all Subjects. Salary 15k. Q: B.Ed/P.G. ✆ 83097 09043, Veeravasaram

Immediate openings for Customer Service Executive & Branch Manager Positions in Cherukuri Group, Located in Eluru, Tanuku, Guntur & Vijayawada. Qual: Min Inter. ✆ 9885206666, E-mail: hr@cherukurigroup.org.

వామకుంట గ్రామం తిరువూరు (M) ఖమ్మం దగ్గర DTCP అప్రూవ్డ్ ప్లాట్స్ మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. లేడీస్ & జెంట్స్. 9642223242.

హైదరాబాద్ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. వర్కర్స్‌ని పంపితే ప్రతినెలా 2వేలు కమీషన్. వర్కర్స్ జీ: 18k, శ్రీ వసతి, ఫుడ్. ✆ 89775 47749.

రామ్‌రాజ్ కాటన్ షోరూమ్, భీమవరం నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్, బాయ్స్ కావలెను. మరియు క్లాత్ కౌంటర్‌లో పనిచేయుటకు బాయ్స్ కావలెను. Age: 18 to 35. Ph: 99635 34374.

రామకృష్ణ గ్రూప్ Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/పేషెంట్ల సేవకు ఇంటిపని, వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు కావలెను. భో+వ+ జీతం: 16-18K ✆ 9704051122, 9010680011.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల్లో ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.80 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS

ఏలూరు

● ఏలూరు ● దెందులూరు ● ఉంగుటూరు

సృజన వెలికితీతకు ప్రాజెక్టులు దోహదం

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగున్న సృజనను వెలికితీసేందుకు సైన్స్ ప్రాజెక్టులు దోహదపడతాయని ఇస్రో శాస్త్రవేత్త ఎం.జాన్‌కుమార్ అన్నారు. స్థానిక సీఆర్ఆర్ పీజీ కళాశాలలో శుక్రవారం కెరీర్ గైడెన్స్‌పై నిర్వహించిన అతిథి ఉపన్యాసానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కరస్పాండెంట్లు విష్ణుమోహన్, శ్రీనివాసరావు, ప్రధానాచార్యుడు రామరాజు తదితరులు పాల్గొన్నారు. ● సీఆర్ఆర్ మహిళా కళాశాలలో యాంటీ ర్యాగింగ్‌పై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ పోలీసుస్టేషన్ ఎస్సై జి.దాసు పాల్గొని విద్యార్థినులకు సూచనలు చేశారు. ఎస్సై వల్లీపద్మ, ఇన్‌ఛార్జి కరస్పాండెంట్ భానుప్రకాశ్, ప్రధానాచార్యురాలు జి.సరళ తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రతకు 'శక్తి' యాప్: ఏఎస్పీ

విద్యార్థినులకు సూచనలిస్తున్న సూర్యచంద్రరావు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: మహిళలు, యువతులు విద్యార్థినుల భద్రతకు ప్రభుత్వం శక్తి యాప్ తీసుకొచ్చిందని ఏఎస్పీ సూర్యచంద్రరావు అన్నారు. స్థానిక సెయింట్ థెరిసా పాఠశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యాన శుక్రవారం విద్యార్థినులకు 'శక్తి' యాప్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. మహిళలు, యువతులు తమ ఫోన్లలో యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. తద్వారా అత్యవసర పరిస్థితుల్లో తమను తాము రక్షించుకోవచ్చన్నారు. విద్యార్థినులు చదువుతోపాటు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఆయన సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

పెదపాడు, న్యూస్‌టుడే: ? ఏపూరులోని డానియల్ పాఠశాల వెనుక భాగంలో డ్రెయినేజీ పూడిపోయింది. చిన్నపాటి వర్షానికే నీరు, మురుగు రహదారిపైకి చేరుతోంది. ఈ మార్గంలో రాకపోకలు సాగించేందుకు ఇబ్బంది పడుతున్నాం. **- శ్రీకర్, స్థానికుడు**

✔ డ్రెయినేజీలో పేరుకుపోయిన పూడిక, ఇతర వ్యర్థాలను తొలగింపజేస్తాం. మురుగునీరు ముందుకెళ్లేలా చర్యలు తీసుకుంటాం. **- సీహెచ్‌వీ శివయ్య, పంచాయతీ కార్యదర్శి**

కరదీపిక.. ప్రగతి వీచిక!

● 498 పాఠశాలలకు పుస్తకాల అందజేత
● సత్ఫలితాలు తీసుకొస్తున్న సంస్కరణలు

ఏలూరు ఆర్ఆర్‌పేట, ఉంగుటూరు- న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తోంది. నూతన సంస్కరణలతో సత్ఫలితాలు తీసుకొస్తోంది. సర్కారు బడుల్లో చేపడుతున్న మార్పులు విద్యాభివృద్ధికి దోహదపడుతున్నాయి. తొలిసారిగా ఉపాధ్యాయులకు కరదీపిక(హ్యాండ్ బుక్) పేరిట పుస్తకాలు అందజేసింది. ఎస్సీఈఆర్టీ సహకారంతో సమగ్ర శిక్షా ద్వారా 'సామర్థ్య ఆధారిత బోధన- అభ్యసన ఉపాధ్యాయ వనరు' పేరుతో రూపొందించింది. బోధనలో కొత్తదనాన్ని ప్రోత్సహించేలా, మూస విధానానికి స్వస్తి పలికేలా వీటిని రూపుదిద్దింది.

సబ్జెక్టుల వారీగా.. ఏలూరు, ఉంగుటూరు, దెందులూరు నియోజకవర్గాల్లో 498 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. మొత్తం 40,444 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు సబ్జెక్టుల వారీగా కరదీపికలు రూపొందించారు. ఒక్కో ఉపాధ్యాయుడు వారి తరగతులు ఆధారంగా మూడు నుంచి అయిదు చొప్పున అందజేశారు. ప్రతి పీరియడ్‌లోనూ బోధన సమయం, ఉపయోగించిన టీఎల్ఎం, అభ్యసన కృత్యాలు రిమార్కులను వీటిలో ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. అకడమిక్ క్యాలెండర్‌లోని పని దినాలతో దీన్ని అనుసంధానం చేశారు. ఏ రోజు ఏయే సబ్జెక్టులు, అంశాలు ఎలా చెప్పాలో వీటిలో తేదీలతో సహా వివరించారు. విద్యా పురోగతికి కరదీపికలు ఎంతో దోహదపడతాయని ఏపీసీ పంకజ్ కుమార్ తెలిపారు.

మండలం	పాఠశాలలు	విద్యార్థులు
ఉంగుటూరు	65	4,486
భీమడోలు	40	3,605
నిడమర్రు	39	2,387
గణపవరం	55	3,534
ఏలూరు	120	13,618
దెందులూరు	53	3,493
పెదవేగి	74	5,515
పెదపాడు	52	3,806

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: ఇటీవల ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-19 టెన్నిస్ పోటీల్లో సర్ సీఆర్ రెడ్డి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థి కె.సాయి ధనుష్ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. అతడిని కళాశాల కార్యదర్శి ఎంబీఎస్ ప్రసాద్, కరస్పాండెంట్ తాతాజీ, ప్రధానాచార్యుడు సతీశ్‌బాబు తదితరులు శుక్రవారం అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ రాణించాలని వారు ఆకాంక్షించారు.

శాస్త్రోక్తంగా రాట మహోత్సవం

ముడుపు తీసుకొస్తున్న ఎమ్మెల్యే చంటి

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: స్థానిక దక్షిణపువీధి గంగానమ్మ జాతర సందర్భంగా శుక్రవారం ముడుపు, రాట మహోత్సవాలు నిర్వహించారు. తొలి ఘట్టంగా ముడుపు కట్టి క్రతువును ప్రారంభించారు. ఎమ్మెల్యే బడేటి చంటి, మీనా దంపతులు పాల్గొని అమ్మవారి ప్రత్యేక పూజలు చేశారు. చంటి మాట్లాడుతూ.. ప్రజలంతా సమష్టిగా జాతరను జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం మార్కండేయస్వామి ఆలయ సమీపంలో రాట మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి.. ఆయా కార్యక్రమాలను తిలకించారు.

నేత్రపర్వంగా పాండురంగడి కల్యాణం

చేబ్రోలు(ఉంగుటూరు), న్యూస్‌టుడే: చేబ్రోలులోని రుక్మిణి సమేత పాండురంగ స్వామి ఆలయంలో కార్తిక మాసోత్సవం నేత్రపర్వంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా స్వామి, అమ్మవార్ల కల్యాణ మహోత్సవం నిర్వహించారు. తొలుత స్వామి, అమ్మవారిని నూతన వధూవరులుగా అలంకరించారు. ఆపై పండితుల వేద మంత్రోచ్చారణ, భాజాభజంత్రీలు, గోవింద నామస్మరణ నడుమ కనులపండువగా పరిణయోత్సవం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని క్రతువును తిలకించారు.

గోదావరికి పంచ హారతులు

నిడమర్రు, న్యూస్‌టుడే: కార్తిక శుక్రవారం సందర్భంగా మందలపర్రులోని ఉమా నీలకంఠేశ్వరస్వామి పంచాయతన క్షేత్రంలో గోదావరి మాతకు పంచ హారతులిచ్చారు. అంతకుముందు కార్తిక దీపోత్సవం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు తరలివచ్చి దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.

అన్నదాతలకు అండగా నిలుస్తాం: గన్ని

వరి కుంకులు పరిశీలిస్తున్న వీరాంజనేయులు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: తుపానుతో పంట నష్టపోయిన అన్నదాతలకు అన్నివిధాలా అండగా నిలుస్తామని ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. కాగుపాడు, బొమ్మిడి, కాకర్లమూడి, వీపీపురం, దొంతవరం, పొట్టిపాడు గ్రామాల్లో నేలకొరిగిన వరి చేలను శుక్రవారం ఆయన పరిశీలించారు. రైతుల ఇబ్బందులు తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. పంట నష్టం తీవ్రతను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. రబీలో 126 వరి వంగడాన్ని సాగు చేస్తామని పలువురు రైతులు కోరగా.. ఏడీఏ ఉషారాజకుమారి స్పందించారు. ఈ రకాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని, ప్రత్యామ్నాయంపై దృష్టి సారించాలని ఆమె సూచించారు. ఏవో ప్రవీణ్‌కుమార్, సొసైటీ ఛైర్మన్ కడియాల రవిశంకర్, నాయకులు సుధీర్, ప్రసాద్ తదితరులున్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం: చింతమనేని

దుగ్గిరాలలో అర్జీ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

దుగ్గిరాల (పెదవేగి), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. దుగ్గిరాలలో విడిది కార్యాలయంలో ఎమ్మెల్యేను శుక్రవారం పలువురు కలిసి తమ సమస్యలు పరిష్కరించాలంటూ అర్జీలు సమర్పించారు. ఆయన మాట్లాడుతూ.. కూటమి సర్కారు ప్రజల నమ్మకాన్ని నిలబెడుతూ.. అన్నివర్గాల అభ్యున్నతికి చేయూతనిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల వ్యధలు తీర్చేందుకు అధికారులు చొరవ చూపాలని ఆయన సూచించారు.

నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: నగరంలో ఆర్యవైశ్య మహిళా మండలి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం శుక్రవారం అట్టహాసంగా నిర్వహించారు. మండలి అధ్యక్షురాలిగా సత్యవాణి, కార్యదర్శిగా ప్రియంవద, కోశాధికారిగా మానేపల్లి సత్య, సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మహిళలకు మట్టి గాజుల పోటీ నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

పటేల్ కృషి ఎనలేనిది

ఏలూరు: నివాళులర్పిస్తున్న పునరావాస కేంద్రం సిబ్బంది

భీమడోలు: చిత్రపటానికి నమస్కరిస్తున్న విద్యార్థులు

గణపవరం, న్యూస్‌టుడే: భారత జాతిని సంఘటితం చేయడంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఎనలేని కృషి చేశారని ప్రధానాచార్యురాలు పి.నిర్మలకుమారి కొనియాడారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ ఐక్యత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సమైక్యతా ప్రతిజ్ఞ చేశారు. గణపవరం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కళాశాల నుంచి పంచాయతీ కార్యాలయం వరకు ప్రదర్శన చేపట్టారు. అక్కడ పటేల్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. సీఐ రజనీకుమార్, ఎస్సై మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

భీమడోలు: పాతూరు ఎంపీపీ పాఠశాలలో శుక్రవారం జాతీయ ఐక్యతా దినోత్సవం నిర్వహించారు. వల్లభ్‌భాయ్ పటేల్ చిత్రపటానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు నివాళి అర్పించారు.

ఏలూరు గ్రామీణ: దొండపాడులోని పరివర్తన్ పాఠశాలలో జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం ఆధ్వర్యాన పటేల్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి సిబ్బంది పుష్పాంజలి ఘటించారు.

గుప్తా ఫౌండేషన్ సేవలు అద్వితీయం

కృత్రిమ కాలు అందజేస్తున్న గుప్తా తదితరులు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సమాజ, కళా, సాంస్కృతిక రంగాల్లో గుప్తా ఫౌండేషన్ అద్వితీయ సేవలందిస్తోందని పలువురు కొనియాడారు. ఫౌండేషన్ అధినేత మదుపల్లి మోహనగుప్తా పుట్టిన రోజు సందర్భంగా స్థానిక నేరెళ్ల రాజా కల్యాణ మండపంలో శుక్రవారం వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు కృత్రిమ కాళ్లు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ, పారిశ్రామికవేత్తలు లునాని సోదరులు పాల్గొని గుప్తాకు పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

పాల్గొన్న విద్యార్థులు

భళా.. బాలల చిత్రకళ

'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీ

విజేతలతో ఉపాధ్యాయులు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక సంతోషి నగర్‌లోని శర్వాణి పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యాన శుక్రవారం ప్రతిభా పాటవ పోటీ నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండగ'పై నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తమలో దాగున్న ప్రతిభను వెలికితీసి ఔరా అనిపించారు. ఎన్.హయగ్రీవ, ఎల్.ప్రవల్లిక, పి.దన్విమహాలక్ష్మి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వారికి పాఠశాల సంచాలకుడు కె.మదన్‌మోహన్‌రాజు, ప్రధానోపాధ్యాయిని సత్యశారద బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు ఎస్.సత్యనారాయణ, పి.శైలజ పర్యవేక్షించారు.

ఆక్రమణల తొలగింపు

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: నగరంలో రోడ్లు ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తున్న వారిపై నగరపాలక సంస్థ కొరడా ఝుళిపించింది. ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్, మురుగు పారుదలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టింది. నగర కమిషనర్ భానుప్రతాప్ ఆదేశానుసారం పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు ఎక్కడికక్కడ రోడ్ల పక్కన ఆక్రమణలను యుద్ధప్రాతిపదికన తొలగిస్తున్నారు. శుక్రవారం పలు ప్రాంతాల్లో పొక్లెయిన్ సాయంతో పనులు కొనసాగించారు.

నడవమంటారా.. పడమంటారా

గణపవరం మండలం సరిపల్లె- కొత్తపల్లి ర.భ.శా. రహదారి అధ్వానంగా మారింది. చిన్నపాటి వర్షానికే రోడ్డంతా చిత్తడిగా మారుతోంది. కొత్తపల్లి నుంచి గణపవరం ఉన్నత పాఠశాలకు విద్యార్థులు సైకిళ్లపై వస్తుంటారు. బురద కయ్యగా రోడ్డు ఉండటంతో పడి గాయపడుతున్నారు. ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రయాణికులు నరకం చూస్తున్నారు. **- న్యూస్‌టుడే, గణపవరం**

రక్షణ.. నిర్లక్ష్యపుటంచున!

ఏలూరు నగరం న్యూ అశోకనగర్ నుంచి గవరవరంలోని హేలాపురి లయన్స్ క్లబ్‌కు వెళ్లే మార్గంలో విద్యుత్తు ఫ్యూజు బాక్సులు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. వీటికి రక్షణగా తలుపులు ఏర్పాటు చేయకపోవడంతో.. అటు వైపు వెళ్లేందుకు స్థానికులు భయాందోళన వ్యక్తం

చేస్తున్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని లేదని వారు వాపోతున్నారు. **- న్యూస్‌టుడే, ఏలూరు**

కోమటిలంక.. ఎన్నాళ్లింకా!

తుపాను కారణంగా భారీ వర్షాలకు ఏలూరు మండలం కోమటిలంక గ్రామానికి బయట ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ఎగువన కురిసిన వర్షాలకు దిగువనున్న కొల్లేరుకు వరద ఉద్ధృతి పెరగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. స్థానికులు పడవల సాయంతో గ్రామానికెళ్తున్నారు. పాఠశాల, కళాశాలల విద్యార్థులు పడవల్లో ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. **- న్యూస్‌టుడే, ఏలూరు గ్రామీణ**

సరిచేస్తారా.. ఉంచేస్తారా

ఏలూరు నగరంలోని పాత బస్టాండు నుంచి క్రీడా మైదానానికి వెళ్లే మార్గంలో పైవంతెనపై రోడ్డు దెబ్బతింది. పలుచోట్ల గోతులు ఏర్పడి.. ఇనుప చువ్వలు

బయటకు కనిపిస్తున్నాయి. ఫలితంగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళ గుంతలు తప్పించబోయి చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. **- ఈనాడు, ఏలూరు**

దారిలా.. నడిచేదెలా!

ఏలూరు చాటపర్రు రోడ్డు వినాయక నగర్ సమీప ప్రధాన రహదారి కాలువపై వంతెనకిరువైపులా పాదచారుల బాట దెబ్బతింది. సిమెంట్ బల్లలు కొన్నిచోట్ల దెబ్బతిన్నాయి. మరికొన్ని చోట్ల సిమెంట్ కుండీలను అడ్డదిట్టంగా వదిలేశారు. దీనికితోడు చెత్తాచెదారం పేరుకుపోయి గడ్డి మొలిచింది. రాకపోకలు సాగించేందుకు పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. **- న్యూస్‌టుడే, ఏలూరు నగరం**

హక్కుల పరిరక్షణకు ఉద్యమం: ఇఫ్టూ

ప్రదర్శన చేపడుతున్న నాయకులు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలే కార్మిక వర్గ హక్కులు హరిస్తున్నాయని.. చట్టాల రక్షణకు సమరశీల ఉద్యమాలు చేపట్టనున్నట్లు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. ఏలూరు శ్రీసీతారామ భర్తియా కల్యాణ మండపంలో నిర్వహించనున్న ఇఫ్టూ రాష్ట్ర శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరుతూ నగరంలో శుక్రవారం ర్యాలీ చేపట్టారు. సంఘ నాయకులు వెంకటేశ్వరరావు, వెంకట్రావు, బి.సోమయ్య, శ్రీనివాసరావు, రమణ, విజయ లక్ష్మీనాయుడు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

● ఇఫ్టూ రాజకీయ శిక్షణ తరగతులకు హాజరయ్యే శ్రేణుల భోజనాలకు ఏపీ ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు లింగమల్లు శ్రీనివాసరావు రెండు క్వింటాల బియ్యం వితరణ చేశారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక సర్వజన, ఆశ్రం ఆసుపత్రులతోపాటు నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో శుక్రవారం సంబరాలు చేసుకున్నారు. ఆశ్రం ఆసుపత్రి వద్ద మెడికల్ ఎంప్లాయీస్ కాంట్రాక్టు అండ్ అవుట్ సోర్సింగ్ యూనియన్ ఆధ్వర్యంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కృష్ణచైతన్య ఏఐటీయూసీ స్తూపం ఆవిష్కరించారు. సర్వజన ఆసుపత్రి వద్ద సంఘ జిల్లా అధ్యక్షుడు కృష్ణమాచార్యులు జెండావిష్కరించారు. నాయకులు దత్తాత్రేయ, ప్రభాకర్, కిశోర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు సినిమాలు

అంబిక డీలక్స్	బాహుబలి ఎపిక్
అంబిక మినీ	కాంతార - 2
సాయిబాలాజీ	తెలుసు కదా
బాలాజీ	బాహుబలి ఎపిక్
సత్యనారాయణ స్క్రీన్ 1	ధామా
సత్యనారాయణ స్క్రీన్ 2	డ్యూడ్
సత్యనారాయణ స్క్రీన్ 3	మాస్ జాతర
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	విద్రోహి
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	మైసన్
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	కర్మణ్యే వాధికారస్తే
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	మాస్ జాతర
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	తెలుసు కదా
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	మిత్ర మండలి
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 4	బాహుబలి ఎపిక్

గొలుసు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు

భీమడోలు, న్యూస్‌టుడే: మండలంలో ఎక్కడైనా మద్యం గొలుసు దుకాణాలు నిర్వహించినా, అక్రమంగా నిల్వలు ఉంచినా చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ ఎన్.కల్యాణి హెచ్చరించారు. అధిక ధరలకు మద్యం విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని ఆమె శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

పెదవేగి: మండలంలో విస్తృతంగా పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారు. గ్రామాల్లోని డ్రెయినేజీలు శుభ్రం చేసి దోమల నివారణ మందులు పిచికారీ చేస్తున్నారు. తాగునీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేపడుతున్నారు. పనులను ఎంపీడీవో రవికుమార్ పర్యవేక్షించారు.

నిబంధనలు సడలించండి

దెందులూరు: పంట నష్టం నమోదులో నిబంధనలు సడలించాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

అవి ఇవి అన్నీ

కొవ్వలిలో తుపానుకు దెబ్బతిన్న వరి పంటలను సంఘ నాయకులతో కలిసి శుక్రవారం ఆయన పరిశీలించారు.

పంట పొలాల పరిశీలన

పెదపాడు: తుపాను ప్రభావంతో పాతముప్పర్రు, వీరమ్మకుంట, కొత్తముప్పర్రు గ్రామాల్లో నేలవాలిన వరి చేలను తహసీల్దారు ఎ.కృష్ణజ్యోతి శుక్రవారం పరిశీలించారు. పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి పరిహారానికి ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పారు.

వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ

వసంతవాడ(పెదపాడు): చదువులో వెనుకబడిన పదో తరగతి విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంఈవో-1 సబ్బితి నరసింహమూర్తి ఆదేశించారు. వసంతవాడ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. పదో తరగతి విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించారు. సబ్జెక్టువారీగా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు.

వైద్య కళాశాలలను ప్రైవేటీకరించొద్దు

ఏలూరు టూటౌన్: వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయొద్దని వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి మామిళ్లపల్లి జయప్రకాశ్ పేర్కొన్నారు. ప్రైవేటీకరణను వ్యతిరేకంగా స్థానిక పత్తేబాదలో వైకాపా నాయకులు శుక్రవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. పలువురు నాయకులతో సంతకాలు చేయించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రైవేటీకరణను అడ్డుకొని ప్రభుత్వానికి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

ఇందిరాగాంధీకి నివాళి

భీమడోలు: స్థానిక సంత మార్కెట్లో దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఏడుకొండలు, నాయకులు పుష్పాంజలి ఘటించారు.

బంగారు గొలుసు అపహరణ

భీమడోలు, న్యూస్‌టుడే: ఉంగుటూరు మండలం కైకరానికి చెందిన మూగండి కుమారి తన భర్తతో కలిసి ద్విచక్ర వాహనంపై శుక్రవారం భీమడోలు వచ్చారు. తిరిగి సొంతూరు వెళ్తుండగా.. మార్గం మధ్యలోని కురెళ్లగూడెం కొండాలమ్మ గుడి సమీపంలో వెనుక నుంచి గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనంలో వెంబడించారు. మహిళ మెడలోని అయిదు కాసుల బంగారు నానుతాడు, నల్లపూసల గొలుసు లాక్కొని పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మదీనాబాషా తెలిపారు.

తండ్రీకుమార్తెలకు గాయాలు

ఉంగుటూరు: పెంటపాడు మండలం ఉమామహేశ్వరానికి చెందిన ఓలేటి ఆనందరాజు, ఆయన కుమార్తె వరలక్ష్మి ఉంగుటూరు మండలం నీలాద్రిపురంలో ఓ వేడుకకు హాజరయ్యారు. తిరిగి ద్విచక్ర వాహనంలో ఇంటికి బయల్దేరారు. మార్గం మధ్యలోని ఉంగుటూరు ఎర్ర చెరువు వద్దకొచ్చే సరికి ట్రాక్టర్‌ను తప్పించే క్రమంలో వాహనం అదుపు తప్పింది. ప్రమాదంలో వరలక్ష్మి కాలికి తీవ్ర, ఆనందరాజుకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో తాడేపల్లిగూడెం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.

ఆందోళన వద్దు.. సస్యరక్షణ ముద్దు

● నేలకొరిగిన ఉద్యాన పంటలు ● క్షేత్రస్థాయిలో శాస్త్రవేత్తల సందర్శన

వంగతోటను పరిశీలిస్తున్న సుశీల, ఉద్యాన అధికారులు

పెదవేగి, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. పెదవేగి మండలంలోనే సుమారు 59.82 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఈ మేరకు ఆ శాఖాధికారులు ప్రాథమిక అంచనాలు సిద్ధం చేశారు. విజయరాయి, కొప్పాక, పెదకడిమి, అమ్మపాలెం, రామసింగవరం, పెదకడిమి తదితర గ్రామాల్లో దెబ్బతిన్న అరటి, బొప్పాయి, కూరగాయల తోటలను విజయరాయిలోని మొక్కజొన్న పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త సుశీల, ఉద్యాన శాఖ ఏడీహెచ్ సంతోష్‌కుమార్, హెచ్‌వో రత్నమాల శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. తోటల్లో నిలిచిన నీటిని బయటకు పంపి.. సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు.

కూరగాయలు: కూరగాయల తోటల్లో 200 లీటర్ల నీటిలో బ్లిటోక్స్ 600 గ్రా॥, ప్లాంటోమైసిన్ 100 గ్రా॥ కలిపి మొక్కల మొదళ్లలో పిచికారీ చేయాలి. వారం నుంచి పది రోజుల మధ్య పది లీటర్ల నీటిలో ప్లానోఫిక్స్ 2.5 మి.లీ., ముల్టీకె 100 గ్రా॥ కలిపి రెండోసారి పిచికారీ చేయాలి.

కోకో: కోకో తోటల్లో పిందె మాడిపోకుండా, కాయకుళ్లు తెగులు సోకకుండా కాపర్ ఆక్సీక్లోరైడ్ 5 గ్రా॥ మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి.

పూలు: చామంతి, బంతి తోటల్లో ఆకుమచ్చ తెగులు నివారణకు కార్బన్‌డిజమ్ ఒక గ్రాము మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి. వేరుకుళ్ల నివారణకు కార్బన్‌డిజమ్ ఒక గ్రాము మందును లీటరు నీటిలో కలిపి మొక్కల మొదళ్లలో పోయాలి.

పల్లె దారి.. ఛిద్రంగా మారి!

వర్షాలకు మరింత దెబ్బతిన్న రోడ్లు

భీమడోలు మండలం గుండుగొలను నుంచి భోగాపురం వెళ్లే రహదారి అధ్వానంగా మారిన దృశ్యమిది. సుమారు 3 కి.మీ. మేర రోడ్డు ఛిద్రంగా తయారైంది. కొన్నిచోట్ల కోతకు గురవడంతో వాహనదారులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు.

గుండుగొలను (భీమడోలు), న్యూస్‌టుడే: భీమడోలు మండలంలోని గ్రామీణ ప్రాంతాలకెళ్లే అధ్వానంగా మారాయి. మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు మరింత ఛిద్రమయ్యాయి. ప్రధానంగా అనుసంధాన మార్గాలు అడుగుకో గుంత చందాన మారడంతో.. ఆయా రహదారుల్లో రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రయాణికులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా భోగాపురం, కొల్లేరు లంక గ్రామాలకెళ్లే రోడ్డు నరకం చూపుతోంది.

ఇదే శరణ్యం..

మండలంలోని వందలాది ఎకరాల వ్యవసాయ క్షేత్రాలు, చేపల చెరువులకు వెళ్లేందుకు ఈ రోడ్డే ఆధారం. దీన్ని బాగు చేసేందుకు పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు గతంలో రూ.95 లక్షల అంచనా వ్యయంతో మూడుసార్లు టెండర్లు పిలిచినా గుత్తేదారులెవరూ ముందుకు రాలేదు. గుండుగొలను నుంచి కొరుకొల్లుకు వెళ్లే రహదారి సైతం 5.5 కి.మీ. మేర దుస్థితి చేరింది. అధికారులు స్పందించి రహదారులకు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. 'గుండుగొలను- భోగాపురం రహదారి అభివృద్ధికి ఎమ్మెల్యే ధర్మరాజు ద్వారా ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కాగానే బీటీ రోడ్డుగా అభివృద్ధి చేస్తాం' అని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం డీఈ వేణుగోపాల్ తెలిపారు.

గుండుగొలనులోని పూల వీధి బురదమయంగా తయారైన చిత్రమిది. అడుగుకో గుంత ఏర్పడటంతో పాదచారులు నడిచేందుకు ఇబ్బంది పడుతున్నారు. పలువురు బురదలో జారి పడిన ఘటనలు కోకొల్లలు.

(c) eenadu

పోలవరం

•పోలవరం •చింతలపూడి

శాస్త్రోక్తంగా మహాపూర్ణాహుతి

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం మహాపూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా జరిగిన ఈ క్రతువుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

చిత్తశుద్ధితో చెత్త సేకరించాలి: జడ్పీ సీఈవో

లింగపాలెం, న్యూస్‌టుడే: చెత్త సేకరణలో చిత్తశుద్ధి చూపాలని ఏలూరు జడ్పీ సీఈవో ఎం.శ్రీహరి సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు మండలంలోని ధర్మాజీగూడెంలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు తడి, పొడి చెత్త సేకరణ సమయంలోనే వేరు చేసేలా సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. తుపాన్ నేపథ్యంలో గ్రామాల్లో శానిటేషన్ పనులు శరవేగంగా చేయాలని సూచించారు. ఆయన వెంట డిప్యూటీ ఎంపీడీవో సుందర్ ఉన్నారు.

పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న శ్రీహరి

అభయ గణపతి విగ్రహ ప్రతిష్ఠ

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల ఆశ్రమం వీధిలో నూతనంగా నిర్మించిన ఆలయంలో అభయ గణపతి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం శుక్రవారం మనోహరంగా చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం గణపతి పూజ, గణపతి హోమం నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన తెదేపా నేత ఇమ్మడి రత్నాజీ అందజేసిన అభయ గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం భారీ అన్నదానం జరిగింది.

కమనీయం.. శ్రీనివాస కల్యాణం

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కార్తిక మాసం సందర్భంగా యర్రంపేట ఉమారామలింగేశ్వర ఆలయం వద్ద నిర్వహించిన శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరుడి కల్యాణం శుక్రవారం కనుల పండువగా జరిగింది. ముళ్లపూడి ప్రసాద్ దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటైన ఆధ్యాత్మిక కార్యక్రమం భక్తులను అలరించింది. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. అంకాలగూడెం ఉమాసహిత భోగలింగేశ్వర ఆలయంలో శివలింగాన్ని అర్చకులు శుక్రవారం నెమలి పింఛాలతో అలంకరించారు.

చూస్తే గుండె చెరువు

గత ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యం

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే

గత వైకాపా పాలనలో చెరువులు, జలాశయాలు, కాలువలు ఇలా అన్నింటినీ నిర్లక్ష్యం చేశారు. దీంతో ప్రస్తుత భారీ వర్షాల నేపథ్యంలో చెరువుల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల పరిధిలో సింహభాగం చెరువులు సమస్యల వలయంలో చిక్కుకున్నాయి. కొన్నింటికి కళింగలు దెబ్బతింటే మరికొన్ని టిగండ్లు పడటం, కాలువలు, తూములు దెబ్బతిన్నాయి. కట్టలు బలహీనపడి, పిచ్చిమొక్కలు పెరిగి అధ్వాన స్థితిలో ఉన్నాయి. కొన్ని ఆక్రమణలకు గురవుతున్నాయి.

మూడు మండలాల్లో..13 ..

జంగారెడ్డిగూడెం మండలం ఎ.పోలవరం గ్రామంలో రెండేళ్ల కిందట మిగ్‌జాం తుపాను దాటికి చిన్నాపెద్ద చెరువు చెక్‌డ్యాంకు గండి పడింది. 130 మీటర్ల మేర నిర్మించిన చెక్‌డ్యాంలో సుమారు 80 మీటర్ల మేర కాంక్రీటు గోడలు నీటి ప్రవాహానికి కొట్టుకుపోయాయి. మిగతా 50 మీటర్ల డ్యాం శిథిలావస్థకు చేరింది. 101 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువు ద్వారా 500 ఎకరాలకు సాగు నీరు అందేది. అయితే గత రెండేళ్లుగా చెరువులో ఒక్క చుక్క నీరు కూడా నిలవడం లేదు. తిరుమలాపురంలోని తామర చెరువు తూములు, పంటకాలువలు బాగుచేయాలి. తాడువాయిలోని సాంబశివుని చెరువు కళింగ, తూము కూలి ఏళ్లు గడుస్తోంది. కేతవరంలోని దేవళ్ల చెరువు కళింగ శిథిలస్థితికి చేరి కొట్టుకుపోయేలా ఉంది. అక్కంపేటలోని పానకాల చెరువు కాలువలు అభివృద్ధి చేయడంతో పాటు గట్టు ఎత్తు పెంచాల్సి ఉంది. అమ్మపాలెం రాజుచెరువుకు సంబంధించి లక్కవరం పొలాలకు వెళ్లే మార్గంలో చెక్‌డ్యాం కొట్టుకుపోయింది. టి.నరసాపురం, కామవరపుకోట మండలాల్లోని జమ్మిచెరువు, నందమూరి విద్యాసాగర్ చెరువు, అప్పగరాజుగూడెం చెరువు, కామవరపుకోట మండలంలోని చంద్రమ్మ, కోమటి చెరువులతోపాటు కంఢ్రిగ, జగన్నాయక్ చెరువులు క్రమేపీ శిథిలస్థితికి చేరుతున్నాయి. వీటిల్లో కొన్ని చెక్‌డ్యాంలు కొట్టుకుపోగా మరికొన్నింటిని ఆధునికీకరించాల్సి అవసరం అవసరం ఉంది.

ఎ.పోలవరంలో కొట్టుకుపోయిన చెక్‌డ్యాం

జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్‌లో

మండలాలు	చెరువులు	జలాశయం	ఆయకట్టు (ఎకరాల్లో)
జంగారెడ్డిగూడెం	42	1	19215
టి.నరసాపురం	88	-	5444
కామవరపుకోట	165	-	2533

ప్రతిపాదనలు పంపాం..

'జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ పరిధిలోని పలు చెరువుల ఆధునికీకరణకు సుమారు రూ.40 కోట్లు అంచనాలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు నివేదించాం.' జలవనరులశాఖ డీఈ కె.సునీత తెలిపారు.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ? కాలంగల పేటలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేదు. పారిశుద్ధ్య కార్మికులు రోజుల తరబడి రాకపోవడంతో ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోతోంది.దోమలు పెరుగుతున్నాయి. **- కోటేశ్వరావు, న్యాయవాది, కొయ్యలగూడెం**
✔ సమస్య పరిష్కరిస్తాం. **- కె.సురేశ్, పంచాయతీ కార్యదర్శి, కొయ్యలగూడెం**

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ? చింతలపూడి పోస్టాఫీసు సమీపంలో మురుగునీరు నిలిచి భరించలేని దుర్వాసన వస్తోంది. **- దుర్గారావు, స్థానికుడు**
✔ మురుగు నిల్వకుండా డ్రైనులో పూడికతీస్తాం. వ్యర్థాలను దూరంగా తరలించి సమస్య పరిష్కరిస్తాం. **- రాంబాబు, నగర పంచాయతీ కమిషనర్.**

లింగపాలెం, న్యూస్‌టుడే: ? ఏలూరు-చింతలపూడి ప్రధాన రహదారి మఠంగూడెంలో పెద్ద, పెద్ద గుంతలు పడి వాహన చోదకులు, స్థానికులు ప్రమాదాలకు గురవుతున్నారు. **- వెంకట సుబ్బారావు, స్థానికుడు.**
✔ రహదారి మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాం. **- ఎస్.సుందరరావు, ఆర్‌అండ్‌బీ ఏఈ.**

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ?చింతలపూడి కొప్పులవారిపేటలో దోమల బెడద ఎక్కువగా ఉంది. రాత్రి వేళల్లో నిద్రకు దూరమవుతున్నాం. **- ప్రవీణ్‌కుమార్, స్థానికుడు.**
✔దోమల నివారణకు మందు పిచికారీ చేసి సమస్య పరిష్కరిస్తాం. **- రాంబాబు, నగర పంచాయతీ కమిషనర్.**

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ? పరింపూడిలో వీధికుక్కల బెడద ఎక్కువగా ఉంది. చిన్న పిల్లలపై దాడులు చేస్తూ భయాందోళనలకు గురి చేస్తున్నాయి. **- మధుబాబు, కొయ్యలగూడెం.**
✔ చర్యలు తీసుకుంటాం. **- కె.సురేశ్, పంచాయతీ కార్యదర్శి**

నేడు మంత్రి నిమ్మల పర్యటన

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నేడు పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో జంగారెడ్డిగూడెం ఆర్డీవో రమణ, ఐటీడీఏ పీవో రాముల నాయక్ వేలేరుపాడు జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న కార్యక్రమం పనులను శుక్రవారం పరిశీలించారు. అధికారులతో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. రమణ మాట్లాడుతూ పోలవరం పరిహారం చెక్కులను లబ్ధిదారులకు మంత్రి అందించనున్నట్లు తెలిపారు. పునరావాస సమస్యలు, తదితర అంశాలపై నిర్వాసితులతో చర్చించే అవకాశముంది. నేటి కార్యక్రమంలో కలెక్టర్ వెట్రి సెల్వి, ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి పాల్గొంటారు.

వేలేరుపాడులో ఏర్పాట్లను పరిశీలిస్తున్న రమణ

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

చింతలపూడి పట్టణం, టి.నరసాపురం, న్యూస్‌టుడే: చింతలపూడి మండలం శుంకుచక్రపురం, ప్రగడవరం, సీతానగరం, విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ అహ్మద్‌ఖాన్ శుక్రవారం తెలిపారు.● టి.నరసాపురం, మక్కినవారిగూడెం విద్యుత్తు ఉపకేంద్రాల్లో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ ఒక ప్రకటనలో తెలిపారు.

అన్నదాతలను ఆదుకుంటాం : ఎమ్మెల్యే

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: తుపాను దాటికి నష్టపోయిన అన్నదాతలను అన్ని విధాలా ఆదుకుంటామని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ అన్నారు. జంగారెడ్డిగూడెం మండలం పేరంపేట గ్రామంలో నేలవాలిన వరి చేలను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీనాథ్ శ్యాంచంద్రశేషు, నాయకులు కొండ్రెడ్డి కిశోర్, రావూరి కృష్ణ, పరిమి సత్తిపండు తదితరులు పాల్గొన్నారు.

పేరంపేటలో రైతులతో మాట్లాడుతున్న రోషన్‌కుమార్

నష్టపోయిన రైతులకు భరోసా: చిర్రి

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: తుపాను, భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. కొయ్యలగూడెం పరిధిలోని పరింపూడిలో వర్షాలకు దెబ్బతిన్న వరి చేలను శుక్రవారం ఆయన పరిశీలించారు. పంట నష్టం జరిగిన తీరును రైతులు ఆయనకు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో 1700హెక్టార్లలో వరితోపాటు పలు రకాల పంటలు దెబ్బతిన్నాయని వెల్లడించారు. పంట నష్టం వివరాల సేకరణ ఇప్పటికే చేపట్టినట్లు ఏడీఏ బుజ్జిబాబు ఎమ్మెల్యేకు వివరించారు. మురుగునీటిని ఎస్సీ శ్మశానవాటిక మీదుగా మళ్లించడంతో అంత్యక్రియలకు ఇబ్బందులు పడుతున్నామని, హిందూ శ్మశానవాటికకు రహదారి లేక అవస్థలు పడుతున్నామని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. కాకి లక్ష్మి, పి.రమాదేవి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న వరి చేలను పరిశీలిస్తున్న బాలరాజు

టి.నరసాపురం, జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: బోర్రంపాలెం పునరావాస కేంద్రంలో ఉన్న 29 మత్స్యకార కుటుంబాల వారికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నగదు, నిత్యావసర వస్తువులను అందజేశారు. భర్త కోల్పోయి, ముగ్గురు పిల్లలతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పాకలగూడేనికి చెందిన తెల్లం స్వాతికి చిర్రి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రూ.30 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ఒకటో వార్డులో ఒక్క పనీ పూర్తి చేయలేదు

మున్సిపల్ కౌన్సిలర్ ఆవేదన

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: పదవీ కాలం ముగిసే సమయం దగ్గర పడినా.. తన వార్డులో ఒక్క పనీ జరగలేదని ఒకటో వార్డు కౌన్సిలర్ ముప్పిడి రమణ పురపాలక సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. పురపాలక సమావేశం వైస్ ఛైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రమణ తన వార్డులో అభివృద్ధి లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. 4వ వార్డులో ప్రధాన డ్రైనేజీ నిర్మాణం చేయాలని కౌన్సిలర్ వలవల తాతాజీ కోరారు. వార్డు పరిధిలో రోడ్లు వేసి, శిలాఫలకాలు వేయడం లేదని 24 వార్డు కౌన్సిలర్ దొంతు మాధవరావు పేర్కొన్నారు. ఎస్సీ కాలనీలో శ్మశాన వాటిక అభివృద్ధి చేయాలని కౌన్సిలర్లు నేదూరి కిశోర్, తన లక్ష్మి కోరారు. డస్ట్‌బిన్ కొనడానికి రూ.10 లక్షలు ప్రతిపాదించారు. సభ్యుల ప్రశ్నలకు కమిషనర్ కేవీ రమణ సమాధానమిచ్చారు.

పురపాలక సమావేశంలో పాల్గొన్న సభ్యులు

సమైక్యతను పెంపొందించడమే లక్ష్యం: డీఎస్పీ

జంగారెడ్డిగూడెం పట్టణం, చింతలపూడి, బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, కామవరపుకోట, పోలవరం, కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రజలందరిలో సమైక్యతను పెంపొందించడమే ఏక్తా దివస్ లక్ష్యమని జంగారెడ్డిగూడెం డీఎస్పీ యు.రవిచంద్ర తెలిపారు. దేశ ప్రథమ హోంమంత్రి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జంగారెడ్డిగూడెం పట్టణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ బోసుబొమ్మ కూడలి వరకూ సాగింది. అనంతరం విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. పోలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇన్‌ఛార్జి ఎంఈవో సత్యనారాయణ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ✦ ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆధ్వర్యంలో చింతలపూడిలో 'సమైక్యత పరుగు' నిర్వహించారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో సీఐ క్రాంతికుమార్ మాట్లాడారు. ✦ బుట్టాయగూడెంలో భాజపా ఎస్పీ మోర్చా జిల్లా అధ్యక్షురాలు సరోజ కాంచనమాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. కొయ్యలగూడెం, జీలుగుమిల్లిలో పోలీసులు ఏక్తా రన్ నిర్వహించారు.

జంగారెడ్డిగూడెం: పరుగు పెడుతున్న రవిచంద్ర తదితరులు

ఏఎంసీ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతల స్వీకరణ

చింతలపూడి, న్యూస్‌టుడే: చింతలపూడి ఏఎంసీ ఛైర్‌పర్సన్‌గా జనసేనకు చెందిన చీదరాల దుర్గా పార్వతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏఎంసీని అభివృద్ధి బాటలో నడిపిస్తానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్, జనసేన మండల అధ్యక్షుడు చీదరాల మధుబాబు సమక్షంలో ఆమె ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు.

కోతకు గురై.. ప్రమాదకరంగా మారి..

భోగోలు (లింగపాలెం, న్యూస్‌టుడే): తుపాను కారణంగా మండలంలోని పలు గ్రామాల్లో రహదారులు కోతకు గురై, ప్రమాదకరంగా మారాయి. రంగాపురం నుంచి భోగోలు, కలరాయనగూడెం మీదుగా ఏలూరు వెళ్లే రహదారి ఎర్రావారిగూడెం సమీపంలో కోతకు గురై ప్రమాదకరంగా ఉంది. ఈ రహదారి గుండా నిత్యం వందల వాహనదారులు ప్రయాణాలు సాగిస్తుంటారు. రాత్రి సమయంలో ప్రమాదాల బారిన పడుతున్నామని వాపోతున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈ జగన్నాథరావు మాట్లాడుతూ పరిశీలించి, మరమ్మతులు చేపడతామని చెప్పారు.

క్యాన్సర్‌పై అవగాహన అవసరం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉంటే మంచిదని జంగారెడ్డిగూడెం డీఎస్పీ యు.రవిచంద్ర తెలిపారు. లయన్స్ క్లబ్, విద్యావికాస్ విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం విద్యావికాస్ కళాశాల ప్రాంగణంలో క్యాన్సర్ నిర్ధరణ పరీక్షలు జరిగాయి. బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో ఉచిత పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని డీఎస్పీ రవిచంద్ర ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ శిబిరంలో తొలి రోజు 200 మందికి పరీక్షలు జరిగాయి. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దాసరి శేషుకుమార్ మాట్లాడుతూ బుట్టాయగూడెంలోని విద్యారోహిణి పాఠశాలలో ఈ నెల 2న, కొయ్యలగూడెం వీఎస్ఎన్ కళాశాలలో ఈ నెల 3న ఉచిత క్యాన్సర్ నిర్ధరణ పరీక్షల శిబిరం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. విద్యావికాస్ డైరెక్టర్ శ్రీనివాస్, లయన్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అత్తింటిలో కోడలు గృహనిర్బంధం

కుటుంబసభ్యులు విడిపించిన అనంతరం ఇంటి ముందు బైఠాయింపు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: కన్న కూతురులా చూసుకోవాల్సిన కోడలిని అసభ్య ప్రవర్తన, వేధింపులతో చిత్రహింసలకు గురిచేసిన ఘటన జంగారెడ్డిగూడెం పట్టణంలో శుక్రవారం చోటుచేసుకుంది. బాధితురాలు, ఆమె కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...పోలవరానికి చెందిన అమృతవల్లికి జంగారెడ్డిగూడెంకు చెందిన చిన్ని రంజిత్‌కుమార్‌తో రెండేళ్ల కిందట వివాహమైంది. వీరికి ఓ ఏడాది బాబు ఉన్నాడు. రంజిత్‌కుమార్ సోదరుడికి ఎనిమిదేళ్ల కిందట వివాహమైనా సంతానం లేరు. దీంతో అతడితో కాపురం చేసి పిల్లలను కనాలని బలవంతం పెట్టేవారని, వినకపోవడంతో చిత్రహింసలకు గురిచేయడంతో అమృతవల్లి కుటుంబ సభ్యులకు విషయాన్ని చెప్పింది. దీంతో పుట్టింటి వారు వచ్చి సదరు విషయమై జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్‌లో కొద్ది రోజుల కిందట ఫిర్యాదు చేశారు. కాగా అత్తింటి వారికి పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చి పంపారు. అయినా అత్తింటి వారు పద్ధతి మార్చుకోకుండా చంటి బిడ్డతో ఉన్న తనను 15 రోజులుగా ఇంట్లోని ఓ గదిలో నిర్బంధించి, ఆహారం పెట్టకుండా వేధించారని అమృతవల్లి ఆరోపించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కుటుంబసభ్యులు అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర వైస్ ఛైర్‌పర్సన్ ఎం.లక్ష్మి సహకారంతో జంగారెడ్డిగూడెంలోని అత్తింటికి శుక్రవారం చేరుకున్నారు. పోలీసుల సమక్షంలో గేటు తాళాలు తీసుకుని బాధితురాలి వద్దకు చేరుకున్నారు. అనంతరం అమృతవల్లి అత్తమామ చిన్ని నాగేశ్వరరావు, చంద్రకళ ఇతర కుటుంబసభ్యులను స్టేషన్‌కు తరలించారు. కాగా బాధితురాలు తన చంటి బిడ్డతో ఇంటి ముందు తనకు న్యాయం చేయాలని ధర్నా చేశారు. అయితే భర్త రంజిత్‌కుమార్ మాట్లాడుతూ..తన భార్యను కాపురానికి రావాలని పలుమార్లు నోటీసులు పంపించినా రాలేదని, తన భార్యతో పాటు ఆమె తల్లి సైతం గదిలో ఉన్నారని నిర్బంధించడం అవాస్తవమని, అకారణంగా తన కుటుంబ సభ్యులపై నిందలు వేస్తున్నారని ఆరోపించారు. దీనిపై పోలీసులు, ఐసీడీఎస్ అధికారులు బాధితురాలు, ఆమె భర్త నుంచి వివరాలు సేకరిస్తున్నారు.

కుటుంబ కలహాలతో ఆత్మహత్య

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కుటుంబ కలహాల నేపథ్యంలో కలుపు మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ శుక్రవారం మరణించాడు. వేదాంతపురంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి ఎస్సై చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నూజేటి రాజు(38) చెడు వ్యసనాలకు అలవాటు పడ్డాడు. ఈ నేపథ్యంలో మద్యం తాగి భార్య, పిల్లలను తిట్టడం, కొట్టడం చేస్తున్నాడు. నిత్యం మాదిరిగానే ఈ నెల 30న రాత్రి మద్యం తాగి రావడంతో మందలించిన భార్యతో గొడవ పడి భోజనం చేసి పడుకున్నాడు. శుక్రవారం ఉదయం పొలం వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిపోయాడు. కాసేపటికి పక్కింటి వ్యక్తి వచ్చి రాజు పొలంలో కలుపు మందు తాగి వాంతులు చేసుకుంటున్నాడని భార్య రమాదేవితో చెప్పడంతో బంధువుల సాయంతో అతడిని జంగారెడ్డిగూడెం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించాడని తెలిపారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

ఆటపైనే ధ్యాస.. విజయమే శ్వాస..

వాలీబాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థినులు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 వాలీబాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు జంగారెడ్డిగూడెం విద్యార్థినులు ఎంపికయ్యారు. ఏలూరు జిల్లా మహిళా జట్టులో 12 మంది క్రీడాకారిణులు ఉంటే వీరిలో నలుగురు పట్టణ విద్యార్థినులే. కొవ్వూరులో జరిగిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో వీరు ఎంపికయ్యారు. కొవ్వూరులోనే నవంబరు 2న జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారు.

నాలుగో సారి..

నేను ఇప్పటి వరకు మూడు సార్లు రాష్ట్ర, రెండు సార్లు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నా. ప్రస్తుతం ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నా. నాలుగో సారి ఎస్‌జీఎఫ్ రాష్ట్ర పోటీలకు ఎంపికవ్వడం ఆనందంగా ఉంది. ప్రతిభ చూపి జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షిస్తున్నా. ఏడో తరగతి నుంచి వాలీబాల్ సాధన ప్రారంభించా. **- మాణికల సుధారాణి**

గుర్తింపు తెస్తా..

వాలీబాల్ అండర్ 17 జిల్లా జట్టుకు ఎంపికయ్యా. ఈ పోటీల్లో బాగా ఆడి జిల్లాకు మంచి గుర్తింపు తీసుకొస్తా. జట్టులో ఎటాకర్‌గా నాది కీలక స్థానం. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నా. ఇప్పటి వరకు రెండుసార్లు రాష్ట్ర పోటీల్లో పాల్గొన్నా. ఇది మూడో సారి. క్రీడాకారిణిగా మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నది నా ఆశయం. **- మాధవరపు కోమలి**

నేవీకి ఎంపికవుతా..

నేను 6వ తరగతి నుంచి వాలీబాల్ ఆడుతున్నా. ప్రస్తుతం జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నా. అండర్ 17 ఎస్‌జీఎఫ్ రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యా. జాతీయ జట్టులో స్థానంతో పాటు నేవీకి ఎంపికవ్వాలని కోరుకుంటున్నా. మా కోచ్ విశ్రాంత పీడీ నరసింహరాజు శిక్షణలో సాధన చేస్తున్నా. **- మాణికల మహాలక్ష్మి**

భారత జట్టుకు..

వాలీబాల్‌లో భారత జట్టు క్రీడాకారిణి కావాలని కోరుకుంటున్నా. చదువుతోపాటు ప్రతి రోజు సాధన చేస్తున్నా. కొవ్వూరులో జరగనున్న రాష్ట్ర పోటీలకు ఎంపికవ్వడం, జిల్లా జట్టులో స్థానం సాధించడం ఆనందంగా ఉంది. ఉన్నత పాఠశాలలో మా పీఈటీ వెంకటలక్ష్మి నాకు స్ఫూర్తి. నేను జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నా. **- మాధవరపు దుర్గాభవాని**

ఆలయాలను పరిశీలించిన ఇంజినీర్లు

పోలవరం, న్యూస్‌టుడే: గోదావరి పుష్కరాలు వస్తుండటంతో పోలవరం మండలంలోని దేవాదాయ శాఖకు సంబంధించిన ఆలయాలను ఇంజినీరింగ్ విభాగానికి చెందిన డీఈ జి.శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. స్థపతి సతీష్, ఏఈ టి.నాగేంద్రకుమార్‌లను వెంటబెట్టుకు వచ్చి మండలంలోని గూటాల లక్ష్మీనరసింహస్వామి, పోలవరంలోని సీతారామస్వామి, కడెమ్మ, మహానందిశ్వరస్వామి, పట్టిసీమలోని భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయాలను పరిశీలించి కొలతలు తీసుకున్నారు. స్థానికులు ఇంజినీర్లను కలిసి ఆలయాల దుస్థితిని వివరించారు. ఈ సందర్భంగా డీఈ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఆలయాల పరిస్థితిని పరిశీలించేందుకు కొవ్వూరు వరకు వచ్చామని, పోలవరం మండలం దగ్గరగా ఉండటంతో వీటిని పరిశీలించామన్నారు. పుష్కరాల ఏర్పాట్లపై సమావేశం ఏర్పాటు చేసినప్పుడు పైఅధికారులకు ఆలయాల పరిస్థితి, వాటికి ఏమి చేయాలి అన్నది వివరించేందుకు సేకరించిన సమాచారం ఉపయోగపడుతుందన్నారు. గూటాలలో నూతనంగా నిర్మించిన ఆలయానికి రంగులు వేయాల్సి ఉందని, సీతారామస్వామి ఆలయం రోడ్డు దిగువకు ఉండటంతోపాటు, గోడలు బీటలు వారినట్లు గుర్తించామన్నారు. కడెమ్మ ఆలయం పూర్తిగా దెబ్బతిందని పునర్నిర్మించాల్సి ఉందని గ్రామస్థులు బాలకృష్ణ, వెంకటరమణ, నారాయణరావు, రాంబాబు, సుబ్బారావు, వీరన్నలు వివరించారు.

సీతారామస్వామి ఆలయంలో పరిశీలిస్తున్న డీఈ, ఏఈలు

తప్పిన పెను ప్రమాదం

చింతలపూడి, న్యూస్‌టుడే: టి.నరసాపురం నుంచి చింతలపూడి వైపు వస్తున్న ఇసుక లారీ తీగలవంచ సమీపంలో శుక్రవారం బోల్తా పడింది. ఆ ప్రాంతంలో ప్రమాదకర స్థాయిలో గోతులు ఉండటంతో ఇసుక లారీ బోల్తా పడినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటనలో డ్రైవర్, క్లీనర్ సురక్షితంగా బయటపడటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

బోల్తాపడిన ఇసుక లారీ

మద్యం సీసాల పట్టివేత

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి మండలం నామవరంలో మద్యం సీసాలు పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ అశోక్ శుక్రవారం తెలిపారు. గ్రామంలో గొలుసు దుకాణం ఉన్నట్లు సమాచారం రావడంతో దాడిచేసి గోపాలరావు అనే వ్యక్తిని అరెస్టు చేశామన్నారు. అతడి నుంచి 5 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

అవి ఇవి అన్నీ

రూ.1.10 లక్షల జరిమానా.. **జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే:** మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలతోపాటు భారీ జరిమానాలు తప్పవని జంగారెడ్డిగూడెం ట్రాఫిక్ ఎస్సై కుటుంబరావు అన్నారు. జంగారెడ్డిగూడెం పరిసర ప్రాంతాల్లో ఇటీవల వాహన తనిఖీలు నిర్వహించగా.. 11 మంది మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారు పట్టుపడ్డారని శుక్రవారం ఆయన తెలిపారు. వీరిని జంగారెడ్డిగూడెం న్యాయస్థానంలో శుక్రవారం హాజరుపరచగా.. న్యాయమూర్తి ఒక్కొక్కరికీ రూ.10వేలు చొప్పున మొత్తం రూ.1,10,000 జరిమానా విధించినట్లు ఆయన వెల్లడించారు.

నిలిచిన పంట నష్టం సర్వే.. **పోలవరం, న్యూస్‌టుడే:** మొంథా తుపాను ప్రభావంతో కురిసిన కుండపోత వర్షానికి పంటలు దెబ్బతినడంతో తక్షణం సర్వే చేసి పంట నష్టం అంచనా ప్రతిపాదనలు శుక్రవారం సాయంత్రానికి సమర్పించాలని వ్యవసాయ, రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులను మండల అధికారులు ఆదేశించారు. వారంతా క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించే పనిలో ఉండగా మధ్యాహ్నం నుంచి పింఛన్ల సొమ్ము తీసుకోవడానికి రావాలని అధికారుల నుంచి ఆదేశాలు రావడంతో సర్వేకు అడ్డుకట్ట పడింది. వీరంతా శనివారం పింఛన్లు పంపిణీ చేసి ఎవరైనా మిగిలిపోతే వారికి సోమవారం సొమ్ము అందజేయాల్సి ఉంది. ఆదివారం సెలవు కావడంతో పంట నష్టం సర్వే తిరిగి మంగళవారం నుంచి ప్రారంభించే పరిస్థితి కనిపించడం లేదు. అప్పటికి చేలల్లో నీరు పూర్తిగా తగ్గిపోతే తమ పరిస్థితి ఏమిటని రైతులు వాపోతున్నారు.

నీట మునిగిన పొలాల పరిశీలన.. **చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే:** తుపానుతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంత కృష్ణ కోరారు. చింతలపూడి మండలంలో నీటమునిగిన పంట పొలాలను ఆ సంఘం నాయకులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

నష్టపరిహారం అందించాలని వినతి.. **వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే:** తుపాను ప్రభావంతో పంటలు దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం అందించాలని సీపీఐ మండల కార్యదర్శి బాడిశ రాము కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జంగారెడ్డిగూడెం ఆర్డీవో రమణకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారు.

పెసా కమిటీ తీర్మానం లేకుండా భూసేకరణ తగదు.. **బుట్టాయగూడెం, న్యూస్‌టుడే:** పోలవరం నిర్వాసితులకు బుట్టాయగూడెం పంచాయతీ పరిధిలో పెసా కమిటీ తీర్మానం లేకుండా భూసేకరణ చేయడం తగదని సర్పంచి తెల్లం వెంకాయమ్మ, తూర్పురేగులకుంట, విప్పలపాడు పెసా కమిటీల ఉపాధ్యక్షులు, కార్యదర్శులు వాపోయారు. బుట్టాయగూడెంలో శుక్రవారం వీరు మాట్లాడుతూ తీర్మానం లేకుండా ఆమోదం అయినట్లు దస్త్రాలు సృష్టించి కొంతమంది ఈ వ్యవహారాన్ని నడుపుతున్నారని ఆరోపించారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం.. **న్యూస్‌టుడే బృందం:** జంగారెడ్డిగూడెం సీపీఐ కార్యాలయంలో శుక్రవారం ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ పతాకాన్ని మండల కార్యదర్శి కుంచె వసంతరావు ఆవిష్కరించారు. పోలవరం, చింతలపూడి నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు.

దస్తావేజు పోయినది

నంబూరి ఝాన్సీ, W/o. P.సత్యనారాయణ, డోర్ నెం. 8-296/1, ఫ్లాట్ నెం. 101, కిడ్స్ కాన్వెంట్ దగ్గర, ఏలూరు రోడ్, అరుణ రెసిడెన్సీ, జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా, A.P. నాకు చింతలపూడి మండలం/గ్రామంలో R.S.No. 175లో 248 చ॥గ॥ స్థలమునకు సంబంధించిన ఒరిజినల్ సేల్ డీడ్ జంగారెడ్డిగూడెం SROలో నమోదు కాబడినది 1329/2000. ఈ డాక్యుమెంట్‌ను ది. 27-10-2025 తేదీన జంగారెడ్డిగూడెం బస్టాండ్ సెంటర్‌లో ప్రియాంక స్టూడియో & జిరాక్స్ సెంటర్‌కు వెళ్ళి జిరాక్స్ తీసుకుని వస్తుండగా పోయినది. దొరికినవారు క్రింది నెంబరుకు తెలియజేయగలరు.

90105 94446

నూజివీడు

• నూజివీడు • కైకలూరు

13న జాతీయ లోక్‌అదాలత్

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మండల న్యాయ సేవాధికార సంస్థ నూజివీడు ఆధ్వ ర్యంలో డిసెంబరు 13న రెండో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, 15వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎ.నాగ శైలజ తెలిపారు. శుక్రవారం పాత్రికేయులతో మాట్లా డుతూ కేసుల పరిష్కారానికి సుముఖంగా ఉన్న కక్షిదారులు తమ న్యాయవాది ద్వారా హాజరై రాజీ కుదుర్చుకుని ఖర్చు, సమయం ఆదా చేసుకోవచ్చని వివరించారు. ఈ లోక్ అదాలత్‌లో అన్ని క్రిమినల్ కేసులు, బ్యాంకు, ఎక్సైజ్, చెక్కు బౌన్స్, మోటారు ప్రమాదాల కేసులు పరిష్కరించుకోవచ్చని చెప్పారు. ఇతర వివరాలకు మండల న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని కోరారు.

వైభవంగా శోభనాచలుడి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఆగిరి పల్లిలో శోభనగిరిపై వెలసిన శోభనాచల వ్యాఘ్రలక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు, కృత్తిక దీపోత్సవ కార్యక్రమాలు శుక్రవారం రాత్రి అంకురార్పణతో వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు కార్యక్రమంలో భాగంగా స్వామివారికి విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, నవ కలశ పంచామృత స్నపన, పూర్ణాహుతి నిర్వ హించారు. ఈవో సాయి పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆలయ వంశ పారంపర్య ధర్మకర్తల పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

మాట్లాడుతున్న సీడీపీవో విజయకుమారి

చాట్రాయి, న్యూస్‌టుడే: బాల్య వివాహా లను నిరోధించ డంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని సీడీపీవో విజయకుమారి కోరారు. చాట్రా యిలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లా డుతూ తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతోనే వీటిని నిరోధిం చడం సాధ్యమవుతుందన్నారు. బాల్యంలో వివాహాల వల్ల అనా రోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. గ్రామ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి శుక్ర, శనివారాల్లో సమావేశాలను నిర్వహిస్తామని ఆమె తెలిపారు. సదస్సులో ఎంపీడీవో బీపీ సత్య నారాయణ, ఎంఈవో-1 మాసగిరి శ్రీనివాస్, ఎంఈవో-2 వీవీవీ బ్రహ్మచారి, ఈవోఆర్డీ విజయలక్ష్మి, ఏఎస్ఐ మాధవరెడ్డి, సూపర్‌వై జర్ గాయత్రి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మిరపలో సస్యరక్షణ పాటించాలి

పంటను పరిశీలిస్తున్న అధికారులు

ముసునూరు, న్యూస్‌టుడే: అధిక వర్షాలకు దెబ్బతిన్న మిరప పంటలో సస్య రక్షణ చర్యలు పాటిం చాలని శాస్త్రవేత్త రాధా రాణి, ఇన్‌ఛార్జి ఉద్యాన వన శాఖ అధికారిణి ఆర్.హేమ అన్నారు. వర్షానికి దెబ్బతిన్న మిరప పంటలను శుక్రవారం ముసునూరు మండలం వలసపల్లిలో క్షేత్ర స్థాయిలో తెదేపా నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా హేమ మాట్లాడుతూ.. మిరప పంట ముంపునకు గురై పూర్తిగా పంటకు నష్టం వాటిల్లినప్పుడు పంటను తీసేసి ప్రత్యామ్నాయంగా మరో పంట సాగు చేసుకోవాలని సూచించారు. పొలంలో అధికంగా ఉన్న నీటిని వెంటనే బయటకు పంపించే ఏర్పాట్లు చేయాలన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు గద్దె రఘు,సురేంద్ర, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పొలాల్లోని నీరు బయటకు పంపండి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో నిలిచిన నీటిని బయటకు పంపాలని ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఎస్.ఫణికు మార్ సూచించారు. వణుదుర్రులోని వరి పొలాలను శుక్రవారం ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. పొలాల్లో మురుగు నీరు నిల్వ ఉంటే దుబ్బు కుళ్లు తెగులు సోకేందుకు అవకాశం ఉందని తెలి పారు. నీటిని బయటకు పంపిన వెంటనే వాలిడామైసిన్ మందును లీటరు నీటికి రెండు మిల్లీ లీటర్లు చొప్పున దుబ్బులు బాగా తడిచే టట్లు పిచికారీ చేసుకోవాలని సూచించారు.

మండవల్లి, న్యూస్‌టుడే: తుపాను కారణంగా పడిపోయిన పంటను కాపాడుకోవడానికి రైతులు ప్రత్యేక చర్యలు పాటించా లని శాస్త్రవేత్త డాక్టర్ ఫణికుమార్ పేర్కొన్నారు. మండవల్లి మండలం గన్నవరం, అల్లీనగరం గ్రామాల్లో పడిపోయిన వరిని శుక్రవారం పరిశీలించారు. ముంపులో ఉన్న పొలాల్లో నీటిని బయటకు తీసి వేరు కుళ్లు, కాండం తొలిచే పురుగులను పరిశీ లించాలన్నారు. ఇప్పుడు తీసుకునే రక్షణ చర్యలపైనే దిగుబడి ఆధారపడి ఉంటుందన్నారు. ఇందులో ఏడీఏ వెంకట మణి, ఏవో శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

ట్రూ డౌన్.. తగ్గనున్న విద్యుత్తు భారం

నేటి నుంచి అమలు

నూజివీడు, న్యూస్‌టుడే: గత వైకాపా పాల నలో వివిధ రకాల పేర్లతో విద్యుత్తు బిల్లుల భారం పెంచడంతో వినియోగదారులు ఇబ్బం దులు పడ్డారు. ట్రూ అప్, ఇతర ఛార్జీల పేరుతో అన్ని వర్గాల ప్రజలపై భారం మోపారు. ఈ నేపథ్యంలో వినియోగదారులకు ఊరట కలిగిం చేలా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ట్రూ డౌన్ పేరుతో విద్యుత్తు బిల్లుల భారం తగ్గించనుంది. అన్ని తరగతుల ప్రజ లకు ప్రయోజనం కానుంది.

తగ్గింపు ఇలా...

నూజివీడు నియోజ కవర్గంలో 1,32,158 విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. 2024-25 ఆర్థిక సంవత్స రంలో 28.8 మిలియన్ యూనిట్ల విద్యుత్తు వినియోగం జరిగింది. విద్యుత్తు కొనుగోళ్లు, సరఫరా, పంపిణీ, నష్టాలు ఇతర వ్యయాలు కలిపి ఎఫ్‌పీపీసీఏ కింద ట్రూ అప్ పేరిట యూనిట్‌కు 40 పైసలు చొప్పున అదనంగా వసూలు చేస్తు న్నారు. ఈ నేపథ్యంలో గతే డాది కొనుగోళ్ల.. వాస్తవ లెక్క లపై సమీక్షించిన కూటమి ప్రభుత్వం అదనంగా వసూలు చేసిన మొత్తంలో కొంత వినియోగదా రులకు తిరిగి ఇవ్వాలని నిర్ణయించింది. 2024 ఏప్రిల్ నుంచి 2025 ఏప్రిల్ వరకు జరిగిన విద్యుత్తు వినియోగం ఆధారంగా యూనిట్‌కు 13 పైసలు చొప్పున.. నవం బర్ నుంచి అక్టో బర్ 2026 వరకు తగ్గించనున్నారని, ట్రూడౌన్ ద్వారా నియోజకవర్గంలో వినియోగదారు లకు లబ్ధి చేకూర నుందని విద్యుత్తు శాఖ ఈఈ సత్యనారాయణ తెలిపారు.

ఈ నెల నుంచే..

గత ప్రభుత్వంలో 36 నెలలు ట్రూ అప్ ఛార్జీల పేరుతో విని యోగదారులపై భారం మోపారు. నవంబరు నుంచి కూటమి ప్రభుత్వం ఏడాదిపాటు ట్రూ డౌన్ పేరిట విద్యుత్తు బిల్లులు తగ్గించ నుంది. విద్యుత్తు ఛార్జీలు పెంచబోమని, అవసరమైతే తగ్గిస్తామని ఎన్నికల సమయంలో ముఖ్య మంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ఈ చర్యలు తీసుకున్నారు.

నియోజకవర్గ వివరాలు ఇలా..

విభాగం	కనెక్షన్లు
గృహ	88,368
వాణిజ్య	10,079
పరిశ్రమలు	426
ప్రభుత్వ కార్యాలయాలు	2,846
వ్యవసాయ	30,439

నేడు నరసింహారావుపాలెంలో మంత్రి పర్యటన

చాట్రాయి, న్యూస్‌టుడే: నరసింహారావుపాలెంలో శని వారం మంత్రి కొలుసు పార్థ సారథి పర్యటిస్తున్నట్లు తెదేపా మండల అధ్యక్షుడు ఇజ్జగాని వెంకటేశ్వరరావు తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు నగదు పంపిణీ, సిమెంటు రహదారుల ప్రారం భోత్సవాలు, శంకుస్థాపన, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొంటారని ఆయన తెలి పారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యక ర్తలు పాల్గొనాలని కోరారు.

సందడిగా కార్తిక పూజలు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: కార్తిక మాస శుక్ల దశమి సందర్భంగా శుక్రవారం ఆగిరిపల్లిలోని గంగా అన్న పూర్ణ సమేత శివాల యంలో, కనకదుర్గమ్మ ఆలయంలో, దుర్గా పార్వతీ సమేత మల్లికార్జున స్వామి శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. పంచా మృత, ఫలామృత అభిషేకాలను ఆలయ ఈవో సీహెచ్ సాయి పర్యవేక్షణలో అర్చకులు దేవులపల్లి శ్రీనివాసమూర్తి వైభవంగా నిర్వహించారు.

సహాయక చర్యలతో నష్ట నివారణ

కలిదిండి, న్యూస్‌టుడే : తుపాను నేపథ్యంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన ముందస్తు చర్యల కారణంగా నష్టం గణనీయంగా తగ్గిందని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తెలిపారు. తుపాను సమయంలో కలిదిండి పునరావాస కేంద్రంలో తలదాచుకున్న బాధితులకు నగదు, బియ్యం, సర కులు శుక్రవారం అందించారు. ముంపు ప్రాంతా లను పరిశీలించి పరిస్థితి సమీక్షించారు.

చెడుగుడు విజేత విజయవాడ జట్టు

ముసునూరు, న్యూస్‌టుడే: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ముసునూరు మండలం గోగులం పాడులో వరుసగా 70వ ఏట నిర్వహించిన రాష్ట్ర స్థాయి చెడుగుడు పోటీలు గురువారం రాత్రితో ముగిశాయి. సీనియర్ విభాగంలో విజయవాడ, ముసునూరు మండలం గోగులంపాడు జట్లు ఫైనల్లో తలపడగా విజయవాడ జట్టు విజేతగా నిలి చింది. మొదటి స్థానంలో నిలిచిన విజయవాడ జట్టుకు మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు రూ.25 వేలు, ద్వితీయ స్థానంలో నిలి చిన గోగులంపాడు జట్టుకు రూ.20 వేలు అంద జేశారు. ★ జూనియర్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన గోగులంపాడు జట్టుకు తాడిశెట్టి శ్రీనివా సరావు రూ.5 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన గోగులంపాడు-2 జట్టుకు తాడిశెట్టి శ్రీనివాసరావు రూ.3 వేలు అందజేశారు. సర్పంచి సత్యనారాయణ, సూర్య, నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

పోలీసుల సేవలు వెలకట్టలేనివి

కైకలూరు, న్యూస్‌టుడే: శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మ రణ వారోత్సవాలను పురస్కరించుకొని పోలీసుల ఆధ్వ ర్యంలో స్థానిక సీతారామ కల్యాణ మండపంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే రక్తదాన శిబిరాన్ని ప్రారంభిం చారు. పోలీసు అధికారులు, సిబ్బంది, కళాశాలల విద్యా ర్థులు, యువత.. మొత్తం 110 మంది రక్తదానం చేశారు. డీఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసేందుకు అన్ని వేళలా సిద్ధంగా ఉంటామని, ఫ్రెండ్లీ పోలీస్ విధానానికి అందరి సహకారం అవసరమన్నారు. సీఐలు రామకృష్ణ, రవికుమార్, ఎస్సైలు వెంకట్ కుమార్, శ్రీనివాస్, రాంబాబు, రామచంద్రరావు, వెంకటేశ్వరరావు, వీరభద్ర రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గురజాడ ఉదయ్‌శం కర్, కూటమి నాయకులు పాల్గొన్నారు

కానిస్టేబుల్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్, డీఎస్పీ శ్రావణ్‌కుమార్

అధికారులతో రక్తదానం చేసిన ఐటీఐ విద్యార్థులు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా కైకలూరులో శని వారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో ముదినేపల్లి ఐటీఐ కళాశాల విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. సుమారు 30 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానానికి తరలివెళ్లారు. ఇంతటి మంచి కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించి రక్తదానం చేసేలా ప్రోత్స హించడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపల్ కూనప రెడ్డి సత్యనారాయణ అన్నారు. యువత ఇటువంటి కార్య క్రమాల్లో పాల్గొనాల్సిన అవసరం ఉందన్నారు.

నీటిని రోడ్లపై వదిలితే చర్యలు తప్పవు: కామినేని

కైకలూరు, న్యూస్‌టుడే: ఆక్వా రైతులు చెరువుల నీటిని రోడ్లపై విడుదల చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే కామి నేని శ్రీనివాస్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని నీట మునిగిన వరహాపట్నం, సీతనపల్లి, దొడ్డిపట్ల ప్రధాన రోడ్డు మార్గాన్ని అధికార యంత్రాంగంతో కలిసి పరిశీలించారు. కొందరు రైతులు ఆక్వా చెరువుల వద్ద మురుగు, నీటి బోదెలను పూడ్చి వేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బయటకు నీరు తోడాలంటే మురుగు డ్రెయినేజీకి అనుసంధానంగా తూములు ఏర్పాటు చేసు కోవాలన్నారు. గ్రామాల్లో నీటిని రోడ్లపై తోడటం నేరమని, ఇటు వంటి చర్యలు చేసేది ఏ చెరువు కౌలు రైతులైనా కేసులు నమోదు చేయాలని పోలీసు అధికారులను ఆదేశిం చారు. సీతనపల్లి ప్రధాన రహదారి వెంబడి ప్రమాదకరంగా మోడువారిన వృక్షాన్ని తొలగించాలన్నారు. రజకుల చెరువు మర మ్మతులకు అనుమతులు ఇవ్వాలని తహసీల్దార్‌కు సూచించారు.

రాజ్యాంగ దినోత్సవంపై వ్యాసరచన పోటీలు

పర్యవేక్షిస్తున్న శ్రీనివాస్

చాట్రాయి, న్యూస్‌టుడే: రాజ్యాంగ దినోత్స వంపై శుక్రవారం చాట్రాయి మానవ వనరుల కేంద్రంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలుగా మాటూరి పోసిని-మర్ర పాలెం, బూబత్తుల వారణాసి-చిన్నంపేట, తగుల రమ్యశ్రీ-పోలవరం నిలిచినట్లు ఎంఈవో-1 మాసగిరి శ్రీనివాస్ తెలి పారు. ఎంఈవో-2 బ్రహ్మాచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞకు ద్వితీయ బహుమతి.. నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పోలీసు శాఖ నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో జిల్లా స్థాయిలో నూజివీడు వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థిని టి.ప్రతిజ్ఞకు ద్వితీయ బహుమతి దక్కినట్లు కరస్పాండెంట్ ఎన్‌వీ నాగమల్లేశ్వరరావు, ప్రిన్సిపల్ షరీఫ్‌లు తెలిపారు. ఎస్పీ ప్రతాప్ శివ కిశోర్ చేతుల మీదుగా బహుమతి అందుకున్నట్లు తెలిపారు.

నాణ్యమైన విద్య, ఆహారం అందించడమే లక్ష్యం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారం అందించి వారి ఉన్నతికి తోడ్పడటమే ప్రభుత్వ లక్ష్యమని ఎంఈవో-2 కె.ఆనంద్ కుమార్ తెలిపారు. ఆగిరిపల్లి మండలం బొద్దనపల్లిలోని మోడల్ ప్రాథమిక పాఠశాలను ఆయన శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పరిశీలిం చారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని, బోధనోపక రణాలతో విద్యార్థులకు పాఠాలు చెప్పాలని, ఉపాధ్యాయులు అంకిత భావంతో బోధించా లని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు ఎండీ జహీరుద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం అమలును పరిశీలిస్తున్న ఆనంద్ కుమార్

పాము కాటుతో మహిళ మృతి

సిద్ధాబత్తుల విజయ (పాతచిత్రం)

కలిదిండి, న్యూస్‌టుడే : పాము కాటుతో మహిళ మృతి చెందినట్లు ఎస్సై వెంకటేశ్వర రావు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. కలిదిండి పంచాయతీ పరిధిలోని ఇందిరా కాలనీకి చెందిన సిద్ధాబత్తుల దుర్గారావు మొయినింగ్ పని చేస్తుండగా, ఆయన భార్య విజయ ఇంటి వద్ద బడ్డీ కొట్టు నడుపుతున్నారు. ఈ నెల 30న సాయంత్రం 4.30 గంటల సమ యంలో సరుకుల కోసం వినియోగదారులు వచ్చిన దుకాణంలోకి వెళ్లగా, ఫ్రిజ్ కింద దాగి ఉన్న పాము ఒక్కసారిగా బయటకు వచ్చి ఆమెను కాటు వేసినట్లు చెప్పారు. వైద్యం నిమిత్తం కైక లూరు, ఆ తరవాత ఏలూరు తరలించారన్నారు. అక్కడ చికిత్స పొందుతున్న విజయ తెల్లవారు జామున మరణించినట్లు ఎస్సై వివరించారు. దుర్గారావు, విజయ దంపతులకు ఒక కుమా రుడు, కుమార్తె ఉన్నారు. ఈ దుర్ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.

కాలువలో దూకిన వృద్ధుడు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: క్యాన్సర్‌తో బాధపడుతున్న ఒక వృద్ధుడు భీమవరం పట్టణం లోని చిన్న వంతెనపై నుంచి యనమదుర్రుకాలువ లోకి దూకినట్లు పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. కలిదిండి మండలం పెదపుట్లపూడి గ్రామానికి చెందిన నడికుదిటి దేశింగిరాజు(65) కొంత కాలం నుంచి క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. అతని కుమార్తె లక్ష్మీపార్వతిని తీసుకుని నాలుగు రోజుల కిందట భీమవరం ప్రాంతీయ ఆసుపత్రికి వచ్చి చికిత్సకోసం చేరారు.. శుక్రవారం ఉదయం భోజనం తీసుకొచ్చేందుకు అతని కుమార్తె ఇంటికె ళ్లిన సమయంలో బ్యాగు తీసుకుని యనమదుర్రు కాలువ వంతెనపైకి వచ్చి.. పాదరక్షలు, బ్యాగు వదిలి కాలువలోకి దూకినట్లు కుమార్తె భీమవరం రెండోపట్టణ పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు హెడ్‌కానిస్టేబుల్ భూషణం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధురాలి మెడలో నానుతాడు చోరీ

ముదినేపల్లి, న్యూస్‌టుడే: కూరగాయలు కొను క్కుని ఇంటికి వెళ్తున్న వృద్ధురాలి మెడలోని బంగా రపు నాను తాడును గుర్తు తెలియని దుండగులు చోరీ చేసిన సంఘటన ఇది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయంలో వడాలికి చెందిన నక్కా సత్య వతి ప్రధాన రహదారిపై ఉన్న కూరగాయల దుకాణం వద్దకు వెళ్లి వస్తుండగా.. గుర్తు తెలియని దుండగులు ఇద్దరు ద్విచక్ర వాహనంపై వచ్చి మెడ లోని రెండు కాసుల నానుతాడు తెంపుకొని వెళ్లిపో యారు. దీంతో ఆమె రహదారిపై పడిపోవడంతో గాయాలయ్యాయి. స్థానికులు ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించారు. అనంతరం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై వీరభద్ర రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలి పారు. ఏడు గంటల సమయంలో పెయ్యేరు వద్ద ద్విచక్రవాహనంపై వెళ్తున్న దాకరానికి చెందిన మహిళ మెడలో తాడు చోరీకి ఇద్దరు యత్నించారు. పసుపు తాడు కావడంతో బంగారపు సూత్రాలు మహిళ చేతిలోనే ఉండిపోయినట్లు సమాచారం.

మొంథా ప్రతాపం.. అన్నదాత విలాపం

పక్కా లెక్కలు తేల్చే పనిలో అధికారులు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: మొంథా తుపాను మూడు రోజుల పాటు అతలాకుతలం చేసింది. అన్నదాతల ఆశలను ఆవిరి చేసింది. ఆరుగాలం పండించిన పంట చేతికి వచ్చే వేళ ముంచేసింది. కైకలూరు, నూజి వీడు నియోజకవర్గాల్లో వరితో పాటు మినుముకు భారీగా, పత్తికి స్వల్పంగా నష్టం వాటిల్లింది. కైక లూరు నియోజకవర్గంలో వరిసాగు స్వల్పకాలిక రకాలు సాగు చేసినవి కోత దశకు చేరగా, మిగిలినవి ఈనిక దశ నుంచి పాలు పోసుకునే దశలో ఉన్నాయి. నూజివీడు నియోజకవర్గంలో వరి కోతలు పూర్తికావడంతో మినుము సాగు మొదలెట్టారు. వరి ఎక్కడికక్కడ వాలి పోవడంతో కుళ్లి పోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారు. అధికా రుల బృందం క్షేత్రస్థాయిలో పంట నష్ట సర్వే ముమ్మరంగా నిర్వహిస్తున్నారు.

పెదగొన్నూరులో కుళ్లిన వరి పైరు చూపుతున్న రైతులు

లాల్వ కాలువపై వంతెన నిర్మిస్తాం

కలిదిండి, న్యూస్‌టుడే : కలిదిండిలోని లాల్వ కాలు వపై వంతెన నిర్మాణానికి పటిష్ఠ చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తెలిపారు. ఇటీవల లాల్వ కాలువపై వారధి కూలిపోయిన నేపథ్యంలో శుక్రవారం పరిశీలించారు. రాకపోకలు సవ్యంగా జరిగేందుకు తక్షణ చర్యగా తూములు పెట్టి.. పైన రోడ్డు పోయిస్తామన్నారు. ఇందులో భాగంగా ఆర్అండ్‌బీ డీఈ అనిల్‌కుమార్ ఆధ్వ ర్యంలో పనులు ప్రారంభించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరవాత కాలువల్లోని తూడు, కిక్కిస, ఇతర వ్యర్థాలు తొలగించామన్నారు. దీనివల్ల ఇటీవల కురిసిన వర్షాలకు నీటి ప్రవాహం వేగంగా ఉండటంతో గతంలో పెట్టిన తూములు కొట్టుకుపోయినట్లు చెప్పారు. కూటమి నేతలు పోకల జోగిరాజు, వల్లభనేని నాని, చుట్టూరి రవీంద్ర, లంకా రత్నారావు తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిల్ సూచనలు అధికారులు పట్టించుకోరా!

ప్రత్యేక సమావేశంలో సభ్యులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పురపాలక సంఘం అధికారులు కౌన్సిల్ సూచనలను పట్టించుకోరా.. కేవలం పై అధికారులు ఇచ్చే ఆదేశాలను మాత్రమే అమలు చేస్తారా అంటూ మున్సిపల్ వైస్ ఛైర్మన్ పగడాల సత్యనారాయణ ప్రశ్నించారు. శుక్రవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఆర్టీవీ దుర్గ అధ్యక్షతన పుర పాలక సంఘ ప్రత్యేక సమావేశం జరిగింది. ఇందులో సత్యనారాయణ మాట్లాడుతూ బీటీ రహ దారి ప్యాచ్ వర్క్‌లు చేసి నెల గడవక ముందే గోతులు పడటం ఏమిటని నిలదీశారు. నేటికీ అవ సరమైన డస్ట్‌బిన్‌లు కొనుగోలు చేయలేదన్నారు. రామన్నగూడెం రోడ్డులో శ్మశానం వరకు డ్రెయిన్ తవ్వకాన్ని కౌన్సిలర్ శీలం రాము ప్రశ్నించారు. బాపునగర్ మీదకు నీళ్లు మళ్లించడాన్ని కె.రాంబాబు తప్పుపట్టారు.

ఎల్ఆర్ఎస్ ఫైళ్ల క్లియరెన్స్ ఎప్పుడు?..

లేఅవుట్లు, నాన్ లేఅవుట్ ప్లాట్లకు అనుమతి ఇవ్వడంలో జాప్యం ఎందుకని మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొమ్ము వెంకటేశ్వరరావు నిలదీశారు. ఎల్ ఆర్ఎస్ ఫైల్స్‌ను కమిషనర్ ఎప్పుడు క్లియర్ చేస్తారని ప్రశ్నించారు. ఎప్పటిలానే పారిశుద్ధ్య సమస్యలు చర్చకు వచ్చాయి. గతంలో మాదిరి గానే వివిధ అభివృద్ధి పనులకు సభ్యులు ఆమోద ముద్ర వేశారు. నవంబరు నెలాఖరుకు మళ్లీ కలు సుకుందామని సమావేశం ముగించారు.

సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌కు ఘన నివాళులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతిని శుక్రవారం పలు పాఠశా లల్లో ఘనంగా నిర్వహించారు. అన్నవరం జడ్పీ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యిని విజయకుమారి విద్యార్థులకు సర్దార్ విశిష్టత ను వివరించారు. ఉప ప్రధానిగా, హోంమంత్రిగా పదవులకు వన్నె తెచ్చారన్నారు. ● మద్దాయికుంట జడ్పీ ఉన్నత పాఠశాలలోనూ ఈ కార్యక్రమం జరి గింది. ప్రధానోపాధ్యాయుడు దారపురెడ్డి భాస్కర రావు పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ముదినేపల్లి, న్యూస్‌టుడే: చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించాలని 'చేయూత' వ్యవస్థాపకుడు బేతాళ రాజేంద్రప్రసాద్ అన్నారు. పెయ్యేరు పాఠశాలలో శుక్రవారం జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటలు, వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు.

మద్దాయికుంటలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ట్రిపుల్ ఐటీ నుంచి నూజివీడు గాంధీ నగర్‌లోని గాంధీ మండపం వరకు ప్రదర్శన నిర్వహించారు. డైరె క్టర్ ఎస్.అమరేంద్రకుమార్ ఈ కార్యక్రమానికి జెండా ఊపి ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

● భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి, మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతిని శుక్రవారం నూజివీడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎం.కృష్ణ, రవికుమార్, పరిమి సాగర్‌కు మార్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకతతోనే అద్భుతాల ఆవిష్కరణ

కలిదిండి, న్యూస్‌టుడే : బాల్యం నుంచి సృజనాత్మకతను పెంపొందించు కోవడం ద్వారా పెద్దయ్యాక అద్భుతాలు ఆవిష్కరించవచ్చని హెచ్ఎం ఎన్ రాము విద్యార్థులకు సూచించారు. వృత్తి కోర్సుల అవగాహనలో భాగంగా కోరుకొల్లు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు కలిదిండిలోని ప్రభుత్వ, ప్రైవేటు పరిశ్రమలను శుక్రవారం సంద ర్శించారు. వీటికి సంబంధించి తయారీ, విక్రయం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఒకేష నల్ ఉపాధ్యాయులు రాంప్రసాద్, కిరణ్‌బాబు, తేజ గౌతమ్, సీఆర్పీ సీహెచ్ నాగరాజు పాల్గొన్నారు.

సందర్శనకు బయల్దేరిన విద్యార్థినులు, ఉపాధ్యాయులు

CHANGE OF NAME

I, MANKU PATTABI RAMAIAH S/o. Ganapathi, Resident of D.No.1-153/1, Main Road, Padamatipalem, Kalidindi mandal, Eluru District. -521 344, A.P. have changed my Name from MANKU PATTABI RAMAYYA (OLD NAME) to MANKU PATTABI RAMAIAH (NEW NAME) Hence forth I am being called as MANKU PATTABI RAMAIAH (NEW NAME) for all purposes.

'పీపీపీ విధానంతో ఉచిత వైద్య సేవలు దూరం'.. **చాట్రాయి, న్యూస్‌టుడే:** ప్రభుత్వం నిర్వహించాల్సిన వైద్య కళాశాలలను ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయాలనే నిర్ణయం దారుణమని మాజీ శాసనసభ్యుడు ప్రతాప్ అప్పారావు అన్నారు. చాట్రాయిలో శుక్రవారం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ పీపీపీ విధానంలో కళాశాలలు, ఆసుపత్రులు నిర్మిస్తే భవిష్యత్తులో పేదలకు ఉచిత వైద్య సేవలు దూరమవుతాయన్నారు. వైకాపా సీని యర్ నాయకులు దేశిరెడ్డి రాఘవరెడ్డి, చెలికాని బాబ్జీ, మండల వైకాపా అధ్యక్షుడు పుచ్చకాయల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రన్ ఫర్ యూనిటీ .. **నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** నూజివీడు పోలీసులు శుక్రవారం రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని జాతీయ ఐక్యత దినో త్సవం పురస్కరించుకుని డీఎస్పీ కేవీఎన్‌వీ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. టౌన్ ఇన్‌స్పెక్టర్ సత్య శ్రీనివాస్, ఎస్.ఐ.లు నాగేశ్వరరావు, జ్యోతి బాసు, శుభశేఖర్, రామకృష్ణలు పాల్గొన్నారు.

అవి ఇవి అన్నీ

పేదల సాగు భూములను పరిశీలించాలి.. **ముసునూరు, న్యూస్‌టుడే:** ఏళ్ల తరబడి పేదలు సాగు చేస్తున్న భూములను క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులు పరిశీలన చేయకపోవడం వల్ల భూములకు పట్టాలు మంజూరు చేయడం లేదని సీపీఐఎంఎల్ లిబరే షన్ మండల కార్యదర్శి వేముల బక్కయ్య అన్నారు. శుక్రవారం ముసునూరు మండలం రమణక్కపేటలో ఆ పార్టీ సమావేశం నిర్వహిం చారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం.. **నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** ఏఐటీయూసీ ఆవిర్భావ దినో త్సవం శుక్రవారం నూజివీడులోని పెద్దగాంధీ బొమ్మ సెంటరులో నిర్వహించారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని రామారావు జెండా ఎగురవేశారు. నూజి వీడు నియోజకవర్గ ఏఐటీయూసీ అధ్యక్షుడు అక్కినేని రాజా, నియోజకవర్గ కార్యదర్శి చాట్ల పుల్లారావు, నియోజకవర్గ కార్యదర్శి నిమ్మగడ్డ నరసింహ, హెచ్‌పీ గ్యాస్ వర్కర్స్ కార్యదర్శి కె.వేణుగోపాలరావు, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.రాంబాబు, నాగేశ్వరరావు, సివిల్ సప్లైస్ యూనియన్ నాయ కులు క్రాంతి, రాంబాబు, సుబ్బారావులు పాల్గొన్నారు.

మహిళల నిరసన

మురుగు తొలగించండి.. **కలిదిండి, న్యూస్‌టుడే:** ఇటీవల కురిసిన వర్షాలకు కోరుకొల్లులోని మూడో వార్డు ముంపునకు గురైంది. మూడు రోజులుగా రహదారిపై మురుగు నిలిచిపోవడంతో స్థానికులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. నివాసాల మధ్య నిల్వ నీటిని వెంటనే తొలగించా లని కోరుతూ మహిళలు మురుగులో నిలబడి నినాదాలు చేశారు. దీనిపై కార్యదర్శి రాఘవేంద్ర రావు స్పందిస్తూ.. సర్పంచి లీలాకనకదుర్గ ఆధ్వ ర్యంలో గ్రామంలో పారిశుద్ధ్య మెరుగుకు ముమ్మర చర్యలు చేపట్టినట్లు చెప్పారు. మూడో వార్డులో డ్రెయినేజీ బాగు చేయించి నీరు నిలబ డకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

జీతాలు చెల్లించాలని వినతి.. **కైకలూరు, న్యూస్‌టుడే:** ఎని మిది నెలలుగా జీతాలు లేక కుటుంబాలకు పోషించుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని కైకలూరు పంచాయతీ పారి శుద్ధ్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు స్థానిక పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఈవో వై.ప్రసాద్‌కు వినతి పత్రం అందించారు. పంచాయతీలో నెలకొన్న వివాదాలకు తమను బలి చేయడం సరికాదని, ఉన్నతాధికారులు నాన్చుడు ధోరణి అవలంబిస్తున్నారని కార్మికులు ఆరోపిం చారు. ప్రభుత్వం తమపై దయచూపి పూర్తి జీతాలను చెల్లించి ఆదుకోవాలని కోరారు.

ఈవోకు వినతిపత్రం అందిస్తున్న పంచాయతీ కార్మికులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం :: దేవదాయ - ధర్మదాయ శాఖ

శ్రీ శ్యామలాంబ అమ్మవారి దేవస్థానము - శ్రీ కనకలింగేశ్వర స్వామి వారి దేవస్థానము

కైకలూరు గ్రామం మరియు మండలం, ఏలూరు జిల్లా

చేపల చెరువు నందు చేపలు పెంచుకొను లైసెన్స్ హక్కునకు లైసెన్స్ టెండర్ - కం - బహిరంగ వేలం పాట ప్రకటన

ఏలూరు జిల్లా, కైకలూరు మండలం మరియు గ్రామంలో వేంచేసియున్న శ్రీ శ్యామలాంబ అమ్మవారి దేవస్థానము, శ్రీ కనకలింగేశ్వర స్వామివారి దేవస్థానము నకు చెందిన మండవల్లి మండలం చింతపాడు గ్రామం, కొవ్వాడలంక గ్రామంలో ఈ క్రింది పేర్కొన్న షెడ్యూలు నందు పేర్కొనబడిన దేవాలయములకు సంబంధించిన చేపల చెరువుల నందు చేపలు పెంచుకొనే లైసెన్స్ హక్కునకు 3 సంవత్సరములు కాలపరిమితికి అనగా 2025-26 సం॥ నుండి 2027-28 సం॥ వరకు టెండర్ - కం - బహిరంగ వేలం పాట G.O.MS. No. 426, Revenue (Endowments) డిపార్ట్‌మెంట్, తేది. 9-11-2015 అనుసరించి దేవదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో సంస్థ కార్యనిర్వహణాధికారిచే నిర్వహించబడును.

వ. నెం.	దేవస్థానము పేరు గ్రామము, మండలం	భూములు ఉన్న గ్రామం	రీ.సర్వే నెం.	విస్తీర్ణం	ధరావతు రూ.	బహిరంగ వేలం జరుగు తేదీ, సమయం మరియు ప్రదేశం
1	శ్రీ శ్యామలాంబ అమ్మ వారి దేవస్థానము, కైకలూరు	చింతపాడు (V) మండవల్లి (M)	64 58/2	13.82 2.38 16.20	1,00,000/-	ది. 7-11-2025 తేదీ శుక్రవారము మధ్యాహ్నం గం. 2.30 ని॥లకు శ్రీ శ్యామలాంబ ఆలయ ప్రాంగణము, కైకలూరు వద్ద
2	శ్రీ కనకలింగేశ్వరస్వామి వారి దేవస్థానము, కైకలూరు	చింతపాడు (V) మండవల్లి (M)	63	23.13	1,00,000/-	
3	శ్రీ శ్యామలాంబ అమ్మ వారి దేవస్థానము, కైకలూరు	కొవ్వాడలంక (V) మండవల్లి (M)	236/7	0.46	2,000/-	

ఇతర వివరముల కొరకు, టెండర్ అప్లికేషన్ మొదలగు వివరముల కొరకు కైకలూరు, శ్రీ శ్యామలాంబ అమ్మవారి దేవస్థానము కార్యాలయము వద్ద కార్యాలయం పని చేయు వేళలలో సంప్రదించగలరు.

కైకలూరు, ది. 30-10-2025 సం/- **వి.ఎస్.కె.శేఖర్,** కార్యనిర్వహణాధికారి, ఫోన్: 98668 99304

(c) eenadu

ధాన్యపు పాత్రలో.. ఒదిగిన పట్టు

మీకు తెలుసా?

చేబ్రోలు మార్కెట్లో పట్టు గూళ్లు

భారత దేశ ధాన్యపు పాత్రగా పేరుగాంచిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనే ప్రథమంగా 1980లో కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలంలోని చేబ్రోలులో పట్టు పురుగుల పెంపకం ప్రారంభించారు. ఆయుధగురు రైతులు చేపట్టిన మల్బరీ సాగు ప్రస్తుతం 700 మంది రైతులతో వెయ్యి ఎకరాలకు విస్తరించింది. రోజుకు రెండు టన్నుల పట్టు గూళ్ల దిగుబడులు లభిస్తున్నాయి. ఆధునిక పద్ధతులతో వేసవిలోనూ పట్టు పురుగులను పెంచుతూ ఏడాదికి 8 నుంచి 10 పంటలు సాధిస్తున్నారు. మల్బరీ తోటలు ఒకే గ్రామంలో అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్న జాబితాలో దేశంలోనే రెండో స్థానం దక్కింది. పట్టుగూళ్ల విక్రయాల్లో చేబ్రోలు మార్కెట్ రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచింది. ఆకు నుంచి వస్త్రం(ఫామ్ టు ఫ్యాబ్రిక్) దశలన్నీ చేబ్రోలులో జరిగేలా సిల్క్ హబ్‌గా అభివృద్ధి చేయనున్నారు. మల్బరీ సాగు విస్తరణ పెంచేలా రైతులను ప్రోత్సహిస్తున్నామని పట్టు పరిశ్రమ కేంద్రం అధికారి సత్యనారాయణ తెలిపారు. - న్యూస్‌టుడే, గొల్లప్రోలు

ఆకట్టుకునేలా సందేశం

బాలిక.. పర్యావరణ గీతిక

బాలుడు.. పచ్చదనానికి రక్షక భటుడు

కాంతార.. మెరిసేరా..

తుని పట్టణంలోని రోటరీ యువజనోత్సవాలు స్థానిక రోటరీ హాల్లో ఉత్సాహంగా జరిగాయి. 'ఫ్యాన్సీ డ్రెస్' పోటీల్లో చిన్నారులు పాల్గొని ఆకట్టుకున్నారు. ప్రత్యేక వేషధారణలో అలరించారు. పర్యావరణ స్పృహను కలిగిస్తూ ఆకట్టుకున్నారు. వేదికపై నమస్తే నృత్యాలు చేస్తూ అలరించారు. - న్యూస్‌టుడే, తుని పట్టణం

ఆక్రమణల భూతం వదిలిద్దాం

నగరం..

- కాకినాడలో పురపాలక ఆస్తుల సంరక్షణపై దృష్టి
- పీపీపీ విధానంలో ఖాళీ స్థలాలు, భవనాల అభివృద్ధి

ఈనాడు, కాకినాడ

కాకినాడ నగరంలో పురపాలక శాఖకు చెందిన విలువైన స్థలాలు, భవనాల్లో కొన్నింటిని గత ప్రభుత్వంలో వైకాపా నేతలు చెరబట్టారు. ఇంకొన్ని నిరుపయోగంగా ఉన్నాయి. ఇప్పుడు వాటిని ఆక్రమణదారుల నుంచి కాపాడుకునేందుకు కొందరు పావులు కదుపుతున్నారు. ఈ క్రమంలో ఉన్నవాటిని రక్షించుకోవడంతో పాటు ఆదాయం పొందడానికి ఉన్న అవకాశాలపై నగరపాలక సంస్థ (కేఎంసీ) దృష్టి పెట్టింది.

ఖజానా ఖాళీ..

ప్రత్యేకాధికారి హోదాలో ఇటీవల కలెక్టర్ షాన్‌మోహన్ కేఎంసీ ఆస్తులు, రుణాలపై సమీక్షించారు. ఖజానా పూర్తిగా ఖాళీ కావడంతో ఏ అభివృద్ధి పని చేయలేకపోతున్నట్లు గుర్తించారు. ప్రతి పనికి ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వయం సమృద్ధి ద్వారానే ఆదాయం సమకూర్చుకుని సమస్యలు పరిష్కరించుకోవాలని నిర్ణయించారు. ఆ దిశగా కార్యాచరణ తయారు చేస్తున్నారు.

పార్కులతో మొదలు..

గతంలో కాకినాడ స్మార్ట్ సిటీ మిషన్‌లో భాగంగా నగరంలో పలు పార్కులు, ఉద్యానవనాలు అభివృద్ధి చేశారు. వాటిని నిత్యం శుభ్రం చేస్తూ ఆహ్లాదకరంగా ఉంచేలా చూడాలి. ఆర్థిక సమస్యలతో కేఎంసీకి వీటి నిర్వహణ భారంగా మారింది. దీంతో కార్పొరేట్, స్వచ్ఛంద సంస్థలకు అప్పగించనున్నారు. పార్కులు, ఉద్యానవనాల్లోని ఖాళీ స్థలాల్లో ఎమ్యూజ్‌మెంట్ రైడ్స్, నెట్ క్రికెట్, ఆహారశాలలు, ప్రదర్శనలు ఏర్పాటుచేస్తారు. వాటితో వచ్చే ఆదాయంలో కొంత పార్కుల నిర్వహణ, మరికొంత నగరపాలక సంస్థకు చెల్లించడానికి ముందుకు వచ్చేవారికి ఇవ్వాలని చూస్తున్నారు.

కలెక్టరేట్ ఆనుకుని నిరుపయోగంగా ఉన్న నగరపాలక సంస్థకు చెందిన విలువైన ఆస్తి

బీవోటీకి కొన్ని స్థలాలు..

కేఎంసీకి చెందిన 14 ఖాళీ స్థలాలు, భవనాలను గుర్తించి ఆదాయ వనరులుగా మార్చే మార్గాలను అన్వేషిస్తున్నారు. కన్వెన్షన్ హాళ్లు, హోటళ్లు, రిక్రియేషన్ కేంద్రాల ఏర్పాటుకు ఆసక్తిచూపేవారికి నిర్మించు, నిర్వహించు, బదలాయించు (బీవోటీ) పద్ధతిలో అప్పగిస్తారు.

- కలెక్టరేట్‌ను ఆనుకుని ఉన్న విలువైన స్థలంతో పాటు నిరుపయోగ భవనాన్ని ఓ ప్రముఖ హోటల్‌కు లీజుకు ఇచ్చేందుకు చర్చిస్తున్నారు.
- చీడీలపొర ప్రాంతంలోని ఖాళీ స్థలాల్లో వాణిజ్య సముదాయాలు నిర్మించే ఆలోచన ఉంది. గతంలో ఇక్కడ స్థలానికి నకిలీ పట్టాలు సృష్టించి ఆక్రమించాలని చూశారు.
- కమిషనర్ బంగ్లాను ఆధునికీరించి ఆదాయవనరుగా మార్చనున్నారు.
- వార్ఫురోడ్డులో ఆహారవీధి (ఈట్ స్ట్రీట్) ఏర్పాటుకు ప్రణాళిక ఉంది.

ఆస్తులను కాపాడుతాం

ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవడంపై దృష్టిపెట్టాం. తద్వారా నగరపాలక సంస్థకు ఆదాయం కూడా రానుందని భావిస్తున్నాము.

-సుధాకర్, కేఎంసీ ఇన్‌ఛార్జి కమిషనర్

అయ్యో.. కర్షక

గొల్లప్రోలు శివారు బైపాస్ రోడ్డుకు ఆనుకుని ఉన్న ఏలేరు కాలువ ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. గట్టు తెగి నీరు పొలాల్లోకి చేరేలా ఉండడంతో అన్నదాతలు ఆందోళన చెందారు. వరి పంటను రక్షించుకునేందుకు గురువారం రాత్రి నుంచి గట్టుపై ఇసుక బస్తాలు వేస్తున్నారు. శుక్రవారం 20 మంది ప్రయత్నం ఇసుక బస్తాలు పనులు కొనసాగించారు. - న్యూస్‌టుడే, గొల్లప్రోలు

ఐక్యత.. మరవక

భారత దేశ మొదటి ఉప ప్రధాన మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీసు సిబ్బంది ఐక్యత పరుగు(యూనిటీ రన్) కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎస్పీ బిందుమాధవ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన స్వయంగా పరుగులో పాల్గొన్నారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయం వద్ద వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి ఎస్పీ నివాళులర్పించారు. - న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

వారు కొట్టేస్తున్నారు.. వీరు పట్టేస్తున్నారు..

రూ.4 కోట్ల విలువైన చరవాణులు అందజేత

మొబైల్ ఫోన్లు రికవరీ చేస్తున్న పోలీసులు

న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

సెల్‌ఫోన్.. ప్రతి ఒక్కరికీ నిత్యావసరమైంది. కేవలం మాట్లాడుకోవడానికే కాకుండా.. ఇది లేకపోతే ఏ పనీ జరగని పరిస్థితి. ఇదే సమయంలో దొంగలు వాటిపై కన్నేస్తున్నారు. వేలాది రూపాయలు విలువైన వాటిని చోరీ చేస్తున్నారు. ఫోన్ కంటే అందులో విలువైన సమాచారం పోవడంపై బాధితులు ఆందోళన చెందుతున్నారు. గతంలో పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం ఉండేది కాదు. ఇప్పుడు ఆధునిక పద్ధతుల్లో చోరీ అయిన ఫోన్ ఎక్కడుంతో కనిపెట్టేస్తున్నారు. వాటిని రికవరీ చేసి బాధితులకు అందజేయడంలో జిల్లా పోలీసులు ముందుంటున్నారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న చరవాణులు

ఏడాది	ఫిర్యాదులు	రికవరీ చేసినవి
2023	2124	1080
2024-25 (ఇప్పటివరకూ)	2757	2142

ఫిర్యాదు ఎలా చేయాలంటే..

పోగొట్టుకున్న చరవాణులను తిరిగి పొందడానికి జిల్లా పోలీసులు 2023 ఫిబ్రవరిలో మొబి ట్రాక్ సేవలు ప్రారంభించారు.

* బాధితులు 9490617852 నంబర్ వాట్సాప్‌కు హాయ్ లేదా హలో అని ఏదైనా మెసేజ్ పెట్టాలి. తర్వాత వచ్చిన లింక్‌ని క్లిక్ చేసి వివరాలు నమోదు చేయాలి.

* కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని http://www.ceir.gov.in వెబ్‌సైట్‌లో కూడా ఫిర్యాదు చేయొచ్చు.

* దొంగిలించిన వ్యక్తులు ఆ ఫోన్ ఆన్ చేసిన వెంటనే మొబి ట్రాక్‌ను సమాచారం వస్తుంది. వెంటనే పోలీసులు అది ఎక్కడ ఉందో గుర్తించి, వెంటనే పట్టుకుంటున్నారు.

ఫిబ్రవరి-2023లో 90 చరవాణులు, ఏప్రిల్‌లో 249, జూన్‌లో 231, సెప్టెంబర్‌లో 275, నవంబర్‌లో 235, ఫిబ్రవరి-2024లో 250, జూన్‌లో 167, నవంబర్‌లో 600, 2025 ఏప్రిల్‌లో 454 మొత్తం తొమ్మిది విడతల్లో కలిపి 2551 చరవాణులను రికవరీ చేసి బాధితులకు అందజేశారు. వీటి మొత్తం విలువ సుమారు రూ. 4 కోట్లు ఉంటుందని పోలీసులు తెలిపారు.

సద్వినియోగం చేసుకోండి

చరవాణులు పోగొట్టుకున్న వారు వెంటనే పోలీసుస్టేషన్‌లో తెలియజేయాలి. మొబిట్రాక్ యాప్‌లో వివరాలు నమోదు చేసుకోవాలి. మొబైల్‌కి సంబంధించిన బిల్లు, బాక్సు తదితర అన్నింటినీ జాగ్రత్తగా ఉంచుకోవాలి. ఐఎంఈఐ నెంబర్ ద్వారా ఫోన్‌ను ట్రాక్ చేయవచ్చు. ఇప్పటివరకు చాలావాటిని రికవరీ చేశాం. దీనిని బాధితులు సద్వినియోగం చేసుకోవాలి.

- బిందుమాధవ్, ఎస్పీ

ఉద్యానతోటలు రైతులకు కన్నీళ్లు

668 హెక్టార్లలో దెబ్బతిన్న పంటలు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో దెబ్బతిన్న ఉద్యాన పంట నష్టాల గణన చివరి దశకు చేరింది. 16 మండలాల పరిధిలోని 76 గ్రామాల్లో 668.1 హెక్టార్లలో అరటి, బొప్పాయి, కాయగూరలు, పూలతోటలు, తమలపాకు, దుంపతోటలు దెబ్బతిన్నట్లు గుర్తించారు. 1,201 మంది రైతు నష్టపోయినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. 76 బృందాలు ద్వారా గత మూడు ఉద్యాన పంట నష్టాల లెక్కింపు ప్రక్రియ చేపట్టారు. ఇప్పటికి 500 హెక్టార్లలో గణన పూర్తయింది. శనివారం నాటికి నూరుశాతం గణన పూర్తవుతుందని జిల్లా ఉద్యాన అధికారి టీవీ సిరిల్ న్యూస్‌టుడేకు చెప్పారు. అరటి హెక్టారుకు రూ.35 వేలు, పూలతోటలు, బొప్పాయి, కూరగాయలకు రూ.25 వేలు, దుంపతోటలు రూ.10వేలు, తమలపాకు తోటకు రూ.75వేలు చొప్పున పరిహారం చెల్లించనున్నారు.

నష్టం ప్రాథమిక అంచనా (హెక్టార్లలో)

అరటి	291
బొప్పాయి	65.4
కాయగూరలు	280.2
పూలతోటలు	18.7
తమలపాకులు	1.61
దుంపతోటలు	10.8

దుర్గాడలో రైతులతో చర్చిస్తున్న ఉద్యాన అధికారులు

సహాయక చర్యలపై పవన్‌కల్యాణ్ ఆరా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: తుపాను సందర్భంగా జిల్లాలో చేపట్టిన ప్రజల రక్షణ, భద్రత, సహాయ, పునరావాస చర్యలపై ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ శుక్రవారం అమరావతి నుంచి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ షాన్‌మోహన్, డీపీవో రవికుమార్, అధికారులు, మండలాలు, పురపాలక సంఘాల నుంచి అధికారులు హాజరయ్యారు. 21 మండలాల పరిధిలోని 68 గ్రామాలు, ఏడు పట్టణ స్థానిక సంస్థల్లో 434 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయగా, 97 చోట్ల 48,024 మందికి ఆవాసం కల్పించామని కలెక్టర్ చెప్పారు. నష్టాల ప్రాథమిక అంచనా ప్రకారం 42వేల కుటుంబాలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలో ప్రజలకు ఏవిధమైన ఇబ్బంది లేకుండా పూర్తిస్థాయిలో సహాయక చర్యలు చేపట్టాలని ఉపముఖ్యమంత్రి సూచించారు.

పరిశ్రమల ఏర్పాటుకు సత్వర అనుమతులు

కాకినాడ కలెక్టరేట్: జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ఏకగవాక్ష విధానంలో సత్వర అనుమతులు జారీ చేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. గత త్రైమాసికంలో జిల్లాలో పరిశ్రమల స్థాపనకు 1,259 దరఖాస్తులు రాగా, వీటిలో 1,082 పరిశ్రమలకు అనుమతులు జారీ చేశామన్నారు. పెట్టుబడి రాయితీ, పావలా వడ్డీ, విద్యుత్తు, ఇతర రాయితీలు కింద ఉత్పాదన, సేవా రంగాల్లోని 25 యూనిట్లకు రూ.5.75 కోట్ల ప్రయోజనాల జారీకి కమిటీ ఆమోదం తెలిపింది. జిల్లా పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్. గణపతి, ఏడీ ఎస్.విజయ్‌కుమార్, జిల్లా రవాణా అధికారి జీవీ శివారెడ్డి, ఏపీఐఐసీ జోనల్ మేనేజరు ఎ.రమణారెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జీవీవీ నారాయణ, ఎల్‌డీఎం సీహెచ్‌ఎస్‌వీ ప్రసాద్, భూగర్భజల శాఖ డీడీ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రత్నగిరి.. ఆధ్యాత్మిక సిరి

5న అన్నవరంలో గిరిప్రదక్షిణ

మొత్తం కి.మీ.: 11.5
సమయం: మధ్యాహ్నం 2 గంటలకు
హాజరయ్యే భక్తులు: లక్షన్నర మందికి పైగా

న్యూస్‌టుడే, అన్నవరం

అన్నవరం.. త్రిమూర్త్యాత్మక స్వరూపుడు, మీసాల రాయుడు, కోర్కెలు నెరవేర్చే సత్యనారాయణ స్వామి క్షేత్రం. ప్రతిరోజూ ఎంతోమంది భక్తులు ఇక్కడ వ్రతమాచరిస్తారు. కార్తికమాసంలో ఈ ఆలయానికి లక్షలాది మంది భక్తులు వస్తారు. ఈ పవిత్రమాసంలో ఎంతో ప్రసిద్ధమైనది గిరిప్రదక్షిణ. పౌర్ణమి రోజున అశేష భక్తకోటి ఇందులో పాల్గొంటారు. దీని వల్ల దేవతామూర్తుల అనుగ్రహంతో పాటు.. కొండంతా నిండిన అనేక ఔషధ వృక్షాలు ఆరోగ్యభాగ్యాన్ని ప్రసాదిస్తాయని, శారీరక వ్యాయామంతో పాటు మానసిక ఉల్లాసం, శక్తి, జ్ఞానం, ఆనందం లభిస్తాయని ఆధ్యాత్మికవేత్తలు చెబుతారు. పావన పంపా సరోవరాన్ని, శిరసెత్తి చూసే గిరుల సౌందర్యాన్ని ఆస్వాదించవచ్చు. ఈ ఏడాది నవంబరు 5న గిరిప్రదక్షిణ జరగనుంది.

నిత్యాన్నదానం

✦ నిత్యాన్నదానంలో భోజన సౌకర్యం ఉంటుంది. కార్తికంలో భక్తులకు పులిహోర, దద్దోజనం పంపిణీ చేస్తారు.

వసతి

✦ గదులు అందుబాటులో ఉన్నాయి. కొండపై సీఆర్వో కార్యాలయం వద్ద ఆధార్ కార్డు చూపించి గదులు పొందవచ్చు. ఉచిత డార్మెటరీలు కూడా ఉన్నాయి.

గిరిప్రదక్షిణ జరిగే మార్గం

ఎలా సాగుతుందంటే..

తొలిపావంచాల (రత్నగిరి మెట్లమార్గం ప్రారంభం) వద్ద ప్రారంభమై గ్రామంలోని ప్రధానమార్గం, జాతీయ రహదారి, బెండపూడి గ్రామానికి ముందు పోలవరం కాలువ గట్టు మీదుగా ప్రదక్షిణ సాగుతుంది. పంపా సరోవరం చెంతనున్న పంపా ఘాట్ నుంచి (రత్న, సత్యగిరులను చుడుతూ) దిగువ ఘాట్ రోడ్డు మీదుగా పాత టోల్‌గేటు నుంచి తిరిగి తొలిపావంచాల వద్దకు చేరుకుంటుంది.

ఆలయానికి చేరుకోవాలంటే..

- రైలు, బస్సు మార్గాల ద్వారా అన్నవరం చేరుకోవచ్చు. అనేక రైళ్లు అన్నవరంలో నిలుస్తాయి. ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి దూర ప్రాంతాలకు బస్సులు ఉన్నాయి.
- రైల్వేస్టేషన్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా దేవస్థానం బస్సులు కొండపైకి తిరుగుతాయి. ఆటోలు అందుబాటులో ఉంటాయి. మెట్లమార్గం కూడా ఉంది. కేవలం 15 నిమిషాల్లోనే కొండపైకి చేరుకోవచ్చు.

విశేషాలివి..

- కార్తికమాసంలో తెల్లవారుజాము నుంచే వ్రతాలు ప్రారంభిస్తారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా టికెట్లు బుక్ చేసుకోవచ్చు. రూ. 300, రూ.1,000, రూ.1,500, రూ.2,000 వ్రతాలు నిర్వహిస్తారు.
- రత్నగిరి పైఅంతస్తులో స్వామి, అమ్మవారు, పరమేశ్వరుల మూలవిరాట్ ఉంటుంది. దిగువ యంత్రాలయంలో గణపతి, సూర్యభగవానుడు, బాలత్రిపురసుందరి, ఈశ్వరుడు కొలువై ఉన్నారు.
- క్షేత్రపాలకులు సీతారాములు, క్షేత్ర రక్షకులు వనదుర్గ, కనకదుర్గ అమ్మవార్లనూ భక్తులు దర్శించుకోవచ్చు.

ఉదయం నెమ్మదించి.. మధ్యాహ్నానికి పెరిగి

ఏలేరుకు వచ్చి చేరుతున్న జలాలు

ఏలేశ్వరం: ఏలేశ్వరంలోని ఏలేరు ప్రాజెక్టుకు శుక్రవారం ఎగువ నుంచి ప్రవాహం వస్తూనే ఉంది. ఉదయం ఏడు గంటల నుంచి 12 గంటల వరకు 3,200 క్యూసెక్కుల వంతున నీరు చేరింది. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం అయిదు గంటల మధ్య క్యాచ్‌మెంట్ ఏరియా నుంచి 6,175 క్యూసెక్కుల వంతున జలాలు వస్తూనే ఉన్నాయి. ఇన్‌ఫ్లో పెరగడంతో దిగువకు 6,000 క్యూసెక్కుల వంతున వదులుతున్నారు. రిజర్వాయర్ సామర్థ్యం 24.11 టీఎంసీలు కాగా ప్రస్తుతం 22.38 టీఎంసీలు ఉన్నాయని అధికారులు తెలిపారు.

శ్రద్ధాంజలి

జననం: 27-02-1981
మరణం: 21-10-2025
కీ॥శే॥ బొరుసు ప్రభు ప్రవీణ్ గారు
S/o నాగేశ్వరరావు (లేటు)
శ్రీ బొరుసు ప్రభు ప్రవీణ్ గారి అకాల మరణమునకు చింతిస్తూ, వారి పవిత్రాత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు
పెద్దకార్యం: ది.01-11-2025 శనివారం, D.No: 4-82/1, శ్రీనివాసనగర్, వాకలపూడి, కాకినాడలో మా స్వగృహమునందు జరుగును.

ఈ-పౌరసరఫరాల యాప్ రేషన్ అక్రమాలకు చెక్

చౌకదుకాణాలు 1,060
కార్డులు: 6,41,136

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

చౌక దుకాణంలో విక్రయించిన సరకులకు.. అక్కడి వాస్తవ నిల్వలకు తీవ్ర వ్యత్యాసాలుంటున్నాయి. లబ్ధిదారులకు కొందరు డీలర్లు సరకుల బదులు నగదు ఇచ్చి.. ఆ తర్వాత నల్లబజారుకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. జిల్లాలో 21 మండలాలు ఉండగా, పౌరసరఫరాల ఉప తహసీల్దారు(సీఎస్‌డీటీ) క్షేత్రస్థాయిలో ఎనిమిది మందే ఉన్నారు. దీంతో వారు ప్రతి నెలా అన్ని చౌక దుకాణాలను తనిఖీ చేసే అవకాశం ఉండటం లేదు. కొన్నిచోట్ల సీఎస్‌డీటీలు మామూళ్ల మత్తులో డీలర్ల జోలికి వెళ్లడం లేదు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం రేషన్ సరకుల పంపిణీలో అక్రమాల నివారణకు చర్యలు చేపట్టింది. సరకుల తనిఖీకి ఈ-పౌరసరఫరాల యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. అధికారులు తనిఖీలో ముగ్గురు కార్డుదారుల అభిప్రాయాలను తీసుకుంటారు. తూకం సక్రమంగా ఉందా..? నిర్ధేశించిన ధరలనే తీసుకుంటున్నారా..? సకాలంలో దుకాణాలు తెరుస్తున్నారా..? అనే అంశాలపై ఆరా తీస్తారు. లోపాలు నిర్ధారణ అయితే ఆ డీలరుపై 6ఏ కేసు నమోదు చేస్తున్నారు.

గొల్లప్రోలులోని చౌక దుకాణంలో తనిఖీ చేస్తున్న ఏఎస్‌వో ప్రసన్నలక్ష్మీదేవి

కనిపెట్టేదిలా..

చౌక దుకాణ తనిఖీకి వెళ్లే అధికారి ఈ-పౌరసరఫరాల యాప్‌లో తన సీఎఫ్‌ఎంఎస్ ఐడీతో లాగిన్ అవుతారు. సదరు దుకాణం నంబరు నమోదు చేస్తారు. ఆన్‌లైన్‌లో ఇక్కడకు ఎంత సరకు ఎంఎల్‌ఎస్ పాయింట్ నుంచి సరఫరా అయ్యింది.. ఎంత విక్రయించారు.. ఇంకా ఎంత నిల్వలు ఉండాలి అనే అంశాలను స్క్రీన్‌పై సూచిస్తుంది. డీలరు ఈ-పోస్ యంత్రాన్ని పరిశీలించి, యాప్‌లో వివరాలకు వీటికి సరిపోల్చుతారు. దుకాణంలో ఉన్న నిల్వలను లెక్కిస్తారు. ఇందులో వ్యత్యాసాలు గుర్తిస్తే డీలరుపై తదుపరి చర్యలు తీసుకుంటారు.

సకాలంలో పింఛన్లు అందించండి

కాకినాడ కలెక్టరేట్: ఎన్టీఆర్ భరోసా పింఛన్లను సకాలంలో అందజేయాలని శనివారం ఒక్కరోజులోనే నూరుశాతం పంపిణీ పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశించారు. అధికారులతో శుక్రవారం ఆయన వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

1,052 బాధిత కుటుంబాలకు నిత్యావసరాలు

కాకినాడ కలెక్టరేట్: తుపాను బాధిత కుటుంబాలకు నిత్యావసర సరకుల పంపిణీని అధికారులు వేగవంతం చేశారు. జిల్లాలోని యు.కొత్తపల్లి, కాకినాడ గ్రామీణం, కాకినాడ నగరం, తాళ్లరేవు, కరప, తొండంగి, పెద్దాపురం, తుని, ఏలేశ్వరం మండలాల పరిధిలో 41,932 కుటుంబాలను గుర్తించారు. శుక్రవారం సాయంత్రం 5 గంటల వరకు 1,052 కుటుంబాలకు 44.4 టన్నుల బియ్యం, 1,052 కిలోల పంచదార, 554 కిలోల కందిపప్పు, 554 లీటర్ల వంటనూనెను పంపిణీ చేశారు. బంగాళాదుంపలు, టమాటాలు జిల్లాకు చేరాల్సి ఉంది. ఉప్పాడలో శుక్రవారం పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ ఆర్.గోవిందరావు, డీఎస్‌వో సత్యనారాయణరాజు, డీఎం దేవులనాయక్ ప్రక్రియను పర్యవేక్షించారు.

ఉప్పాడలో సరకులు అందజేస్తున్న పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ గోవిందరావు

అమృతమూర్తికి అశ్రునివాళి

కీ॥శే॥ శ్రీమతి యార్లగడ్డ వీరరాఘవమ్మ గారు
మరణం: 29-10-2025
ప్రేమ, ఆప్యాయతానురాగాలు పంచిన మహోన్నత వ్యక్తి, కుటుంబ ఉన్నతికి అహర్నిశలు పరితపించిన ప్రేమమూర్తి శ్రీమతి యార్లగడ్డ వీరరాఘవమ్మ గారు స్వర్గస్తులైనందుకు చింతిస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
భర్త: డా॥ యార్లగడ్డ రామారావు (లేటు)
కుమారుడు: డా॥ యార్లగడ్డ సత్యనారాయణ
కోడలు: యార్లగడ్డ శ్రీరంగనాయకమ్మ
కుమార్తె: కంటిపూడి జయలక్ష్మి
అల్లుడు: కంటిపూడి కృష్ణారావు
మనుమలు: కంటిపూడి పృథ్వీరామ్
డా॥ కంటిపూడి గిరీష్ చంద్ర
యార్లగడ్డ రామ్‌వికాస్
యార్లగడ్డ రాహుల్
పెద్దకార్యం: ది. 8-11-2025 శనివారం, సామర్లకోటలోని మా స్వగృహము నందు జరుగును.

(c) eenadu

ఎన్టీఆర్ వైద్యసేవలు పునఃప్రారంభం

రాజమహేంద్రవరం వైద్యం, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ వైద్యసేవ పథకానికి సంబంధించి జిల్లాలోని అన్ని నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో సేవలు పునఃప్రారంభమయ్యాయని ఎన్టీఆర్ వైద్యసేవ సమన్వయ కర్త డాక్టర్ పి.ప్రియాంక శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వంతో ఆసుపత్రుల ప్రతినిధుల చర్చలు సఫలమవడంతో శనివారం నుంచి ఎన్టీఆర్ వైద్యసేవ చికిత్సలు యథాతథంగా కొనసాగుతున్నాయన్నారు. మరిన్ని వివరాలకు ఆయా ఆసుపత్రుల్లో వైద్య మిత్ర సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

నేటి నుంచి రాష్ట్రస్థాయి నాటికల పోటీలు

గాంధీనగర్: ఎన్వీ రంగారావు కళాపరిషత్, కాకినాడ ఆధ్వర్యంలో నవంబర్ 1, 2 తేదీల్లో దంటు కళాక్షేత్రంలో ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు నిర్వహించనున్నట్లు కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి పి.వెంకన్నబాబు తెలిపారు. శనివారం సాయంత్రం 5.30 గంటలకు గుంటూరు వారి నాని, ... అనంతరం అనకాపల్లి వారి వేదాంతం, తీతీక్షలు నాటికలు ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. కళాభిమానులు, కళాకారులు జయప్రదం చేయాలని కోరారు.

మోహిని భస్మాసుర.. ఆకట్టుకున్న ప్రదర్శన

ప్రత్తిపాడు మండలంలోని ధర్మవరంలో శ్రీగౌరీశంకరుల ఉత్సవాల్లో భాగంగా మోహిని భస్మాసుర నాటక పట్టాన్ని శనివారం ప్రదర్శించారు. గ్రామంలోని పలు వీధుల్లో ఈ ప్రదర్శన అలరించింది. విష్ణువు, శివుడు, భస్మాసురుడు, మోహిని, నారదుడు పాత్రలతో పలువురు గ్రామస్థుల ప్రశంసలు అందుకున్నారు. - న్యూస్‌టుడే, ప్రత్తిపాడు

వైకాపా నరికేసింది.. ప్రకృతి బతికించింది

2023 మేలో అప్పటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విశ్వేశ్వరరాయపురంలో అప్పటి ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు కుమారుడి వివాహానికి హాజరైనప్పుడు హెలిప్యాడ్ సమీపంలోనేకాక ప్రధాన రహదారి పక్కన కనకదుర్గమ్మ ఆలయ సమీపంలోని పెద్ద చెట్టును మొదలకంటా నరికారు. రెండేళ్లకు ఇప్పుడు చిగురించడంతో స్థానిక ట్యాక్సీ స్టాండ్ సభ్యులతోపాటు ఆలయానికి వచ్చే భక్తులూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, మలికిపురం

ఏనుగంత ఎత్తు.. తీగలతో జట్టు

మండపేటలోని అలమూరురోడ్డులో గొల్లపుంత వంతెన నుంచి మేడపల్లి కు వెళ్లే దారిలో హెచ్‌టీ విద్యుత్తు తీగలను పిచ్చిమొక్కలు, పాదులు పెనవేసుకున్నాయి. చిన్నదిగా ఉన్నప్పుడే తుంచకపోవడంతో ఏనుగంత ఎత్తుకు వ్యాపించాయి. విద్యుత్తు సరఫరా తీగలతో పాటు ఎర్త్, న్యూట్రల్ తీగలను పూర్తిగా కమ్మేయడంతో పెను ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. స్తంభాలు, తీగలను అల్లుకున్న పాదులను వెంటనే తొలగిస్తామని విద్యుత్తు డీఈఈ సీహెచ్.శ్రీధర్ చెప్పారు. - న్యూస్‌టుడే, మండపేట

కౌలు రైతులను ఆదుకోవాలని ఆందోళన

కాకినాడ కలెక్టరేట్: తుపాను ప్రభావంతో పంటలు నష్టపోయిన కౌలు రైతులకు నష్టపరిహారాన్ని వర్తింపజేయాలని కోరుతూ శుక్రవారం కలెక్టరేట్ వద్ద ఆంధ్రప్రదేశ్ కౌలురైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. దెబ్బతిన్న వరి పంట దుబ్బులతో నిరసన తెలిపారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు మాట్లాడుతూ తుపానుతో పంట నష్టపోయిన వారందరినీ ఆదుకోవాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకం తొలివిడత సాయాన్ని కౌలురైతులకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భూ యజమానితో సంబంధం లేకుండా గుర్తింపుకార్డులు జారీ చేయాలని పేర్కొన్నారు. పంట నష్టం కింద ఎకరానికి రూ.25వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్‌లో, జేడీఏ విజయకుమార్‌కు వినతి పత్రం అందజేశారు. సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మోర్త రాజశేఖర్, వల్లు రాజబాబు, దల్లా సంతోష్‌కుమార్, యడ్ల కృష్ణార్జున తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద వరికంకులతో నిరసన తెలుపుతున్న కౌలురైతులు

పుర కార్మికులకు ఆర్థిక భరోసా..

- ప్రభుత్వ నిర్ణయంతో సాంత్వన
- యాక్సిస్ బ్యాంకు ద్వారా జీతాలు, ప్రయోజనాలు

న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

పుర, నగర పాలక సంస్థల్లో పొరుగు సేవల విధానంలో పని చేస్తున్న కార్మికులకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పించనుంది. ఆంధ్రప్రదేశ్ పొరుగు సేవల సంస్థ (ఆప్కాస్) పరిధిలో ఉన్న వారికి ప్రయోజనం చేకూర్చే కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. చాలీచాలని వేతనాలతో జీవిస్తున్న వారికి మరింత మేలు జరిగేలా యాక్సిస్ బ్యాంకు ముందుకొచ్చింది. ఈ ఒప్పందాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు పురపాలక శాఖ ఒప్పందం (ఎంఓయు) చేసుకోవడంతో జీతభత్యాలు తీసుకునే విధానంలో వివిధ బ్యాంకుల్లో ఉన్న ఖాతాలను యాక్సిస్ బ్యాంకు పరిధిలోకి తీసుకొచ్చే ప్రణాళిక దాదాపు పూర్తి కావచ్చింది. తాజా నిర్ణయంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 2,954 మంది కార్మికులు ఈ పరిధిలోకి రానున్నారు.

ఇప్పటికే 2,747 మంది ఖాతాల మార్పు..

ఇప్పటికే కాకినాడ నగర పాలక సంస్థలో 846 మంది కార్మికులకుగాను 845 మంది, రాజమహేంద్రవరం నగర పాలకలో 970 మందికి 896 మందికి యాక్సిస్ ఖాతాలు తెరిచారు. మూడు జిల్లాల పరిధిలోని నగర పాలక, పురపాలక, నగర పంచాయతీల్లో ఇంకా 208 మందికి ఖాతాలు మార్చాల్సి ఉంది. కొందరికి సాంకేతిక లోపాలు, వేలిముద్రలు సరి చూసే క్రమంలో ఈ ప్రక్రియ జాప్యమైంది.

పిల్లల చదువులకు తోడ్పడేలా..

● పొరుగు సేవల కార్మికులు, ఉద్యోగులు సహజ మరణానికి గురైతే పురపాలిక రూ.2 లక్షలు ఇస్తోంది. ఇప్పుడు మరో రూ.2 లక్షలు అందనుంది. ● ఉద్యోగులు చనిపోయినపుడు వారి సంతానం చదువుతుంటే ఒక్కొక్కరికి రూ.4 లక్షలు చొప్పున ఇస్తారు. ఇద్దరు ఉంటే రూ.8 లక్షలు సమకూరుస్తారు. ● ప్రమాదవశాత్తు మరణించినవారికి రూ.20 లక్షల పరిహారం అందనుంది. ● విమాన ప్రమాదంలో మరణిస్తే రూ.కోటి పరిహారం వస్తుంది. రూ.4 లక్షల వరకు రుణ సదుపాయం పొందవచ్చు.

ఉమ్మడి జిల్లాలో ఇలా..

జిల్లా	కార్మికులు	యాక్సిస్ బ్యాంకు ఖాతాలు
తూర్పు గోదావరి	1203	1080
అంబేడ్కర్ కోనసీమ	408	384
కాకినాడ	1343	1283

అవగాహన కల్పించాం..

కొత్త ఖాతాల ద్వారా చేకూరే లబ్ధి, ఇతర అంశాలపై పుర, నగర పాలక కార్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాం. వీరందరికీ జీతాలు యాక్సిస్ బ్యాంకు ద్వారా జమ కానున్నాయి. ప్రతి నెల మూడో తేదీ లోగా జీతాల చెల్లింపులు చేసి ఒనగూరే ప్రయోజనాలను వర్తింపజేస్తారు.

- సీహెచ్ నాగనరసింహారావు, ప్రాంతీయ పురపాలక సంచాలకులు, రాజమహేంద్రవరం

2న సామర్లకోటలో కబడ్డీ జట్ల ఎంపిక

సామర్లకోట, న్యూస్‌టుడే: సామర్లకోట బచ్చు ఫౌండేషన్ పురపాలిక ఉన్నత పాఠశాల మైదానంలో నవంబర్ 2న సబ్ జూనియర్ కబడ్డీ జిల్లా జట్లకు ఎంపికలు జరుగుతాయని కబడ్డీ జిల్లా అసోసియేషన్ కార్యదర్శి కొండపల్లి శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. ఆదివారం కాకినాడ పీఆర్ ప్రభుత్వ కళాశాలలో జరగాల్సిన 35వ సబ్ జూనియర్ బాలుర, బాలికల జిల్లా జట్ల ఎంపిక అనివార్య కారణాలతో సామర్లకోటకు మార్చామన్నారు. క్రీడాకారులు బాలురు 60 కేజీల లోపు, బాలికలు 55 కేజీల లోపు, వయసు 16 సంవత్సరాలుపైగా ఉండాలని, 2009 డిసెంబరు 1 తరువాత జన్మించినవారు అర్హులన్నారు. మ్యాట్ షూ, ఒరిజినల్ ఆధార్‌కార్డు వెంట తీసుకురావాలన్నారు. ఎంపికైన జట్లు నవంబరు 7 నుంచి 9వ తేదీవరకు కర్నూలులో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు.

3న ఉద్యోగ మేళా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కలెక్టరేట్ లోని వికాస కార్యాలయంలో ఈ నెల 3న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు వికాస పీడీ కె.లచ్చారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కంపెనీల్లో టెక్నీషియన్, మొబైల్ ఆపరేటర్, టెలీసేల్స్ రిప్రెజెంటేటివ్, ప్యాకింగ్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, టీం మేనేజరు పోస్టులకు ముఖాముఖి నిర్వహించనున్నట్లు తెలిపారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, ఐటీఐ, బీటెక్, ఎంబీఏ ఉత్తీర్ణులైన 35 ఏళ్లలోపు అభ్యర్థులు అర్హులని చెప్పారు. ఆసక్తి ఉన్నవారు సోమవారం ఉదయం 9 గంటలకు విద్యార్హత పత్రాలతో హాజరుకావాలని సూచించారు.

రెడ్‌క్రాస్ క్యాన్సర్ బ్లాక్ నిర్మాణానికి వితరణ

గాంధీనగర్: కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ద్వారా అత్యాధునిక క్యాన్సర్ వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వ ఐటీఐ వెనుక రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రూ.7.8 కోట్లతో క్యాన్సర్ బ్లాక్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. దీనికి రాష్ట్ర రెడ్‌క్రాస్ ఛైర్మన్ వై.డి.రామారావు కుటుంబ సభ్యులు రూ.10 లక్షల విరాళం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. డిసెంబర్ 16న చెక్కును జిల్లా కలెక్టర్‌కు అందజేయనున్నట్లు వారు తెలిపారు.

ఇద్దరు ఏవోలకు ఎంపీడీవోలుగా ఉద్యోగోన్నతి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్ కార్యాలయంలో పాలనాధికారులు (ఏవో)గా పనిచేస్తోన్న ఇద్దరికి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీవో)గా ఉద్యోగోన్నతి కల్పించారు. జేఎల్ఎన్ దీక్షితులను ముమ్మిడివరం, జె.శ్రీనివాస్‌ను కరప ఎంపీడీవోలుగా నియమించారు. వీరికి శుక్రవారం జడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి సీఈవో రామ్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలికసదుపాయాల సంస్థ
(ఆం.ప్ర.ప్రభుత్వ రంగ సంస్థ)
ఇంజనీర్-ఇన్-ఛీఫ్ కార్యాలయము, ఎపిఐఐసి లిమిటెడ్, 9వ అంతస్తు, ఎపిఐఐసి టవర్-I, ఆటోనగర్, ఐటి పార్క్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. web:www.apiic.in

ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు

టెండరు నోటీసు నం.06/GM(ELEC)/APIIC/2025-26, DT.31.10.2025.

సంక్షిప్త టెండరు నోటీసు నం.06: "ఇండస్ట్రియల్ పార్క్, మరియు ఆటోనగర్, సర్పవరం, కాకినాడ జిల్లాలో 25-26 సంవత్సరానికి IALA నిధులతో పోల్స్‌కు పెయింటింగ్ చేయడం, పాడైన జంక్షన్ బాక్సులను కొత్త వానితో మార్చుట సహా ప్రస్తుత 11.0ఎం ఎంఎస్ పోల్స్‌పై గల 31 సం.ల 150 W SV వీధి దీపాలను 60 W ఎల్ఇడి వీధి దీపాలతో మార్చుట మరియు సరఫరాచేయుట". అంచనా వ్యయం: రూ.4,97,312/-.

టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడ్ ప్రారంభం	: 31.10.2025 రాత్రి 8.00గం. టెండరు
దాఖలుఆఖరి తేది	: 06.11.2025 మ.3.00గం.
టెక్నికల్ బిడ్ తెరుచుట	: 06.11.2025 సా.3.30గం.
ప్రైస్‌బిడ్ తెరుచుట	: 07.11.2025 సా.6.00గం.

టెండరు నోటీసు వివరాలు మరియు బిడ్ డాక్యుమెంట్లను వెబ్‌సైట్ www.apeprocurement.gov.in or https://tender.apeprocur ment.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.
సం/- జనరల్ మేనేజర్ (ఎలక్ట్రిక్), ఎపిఐఐసి లిమిటెడ్, మంగళగిరి.

గిరి ప్రదక్షిణకు పకడ్బందీ ఏర్పాట్లు

అన్నవరం, న్యూస్‌టుడే: సత్యదేవుని గిరి ప్రదక్షిణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. నవంబరు 5న మధ్యాహ్నం 2 గంటలకు ఈ ప్రదక్షిణ ప్రారంభమవుతుంది. ఛైర్మన్ ఐవీ రోహిత్, ఈవో సుబ్బారావు, ఇంజినీరింగ్, విద్యుత్తు, వైద్య, భద్రత, ఇతర విభాగాల అధికారులతో కలిసి ఏర్పాట్లపై శుక్రవారం పరిశీలించారు. గిరిప్రదక్షిణకు లక్షలాది భక్తులు వస్తారనే అంచనాతో దీనికి అనుగుణంగా ప్రణాళిక చేస్తున్నారు. బెండపూడి కూడలి నుంచి దిగువ ఘాట్‌రోడ్డు వరకు మట్టిరోడ్డు కావడంతో భక్తుల కాళ్లకు రాళ్లు గుచ్చుకోకుండా ఎండుగడ్డి వేయడం, మార్గాన్ని చదునుచేయడం వంటి పనులు చేస్తున్నారు. భక్తులకు పండ్లు, ప్రసాదం, తాగునీరు పంపిణీకి స్టాల్స్, వైద్య శిబిరాలు, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మార్గంలో విద్యుత్తు లైట్లు అమర్చుతున్నారు. అదే రోజు రాత్రి జరిగే పంపా హారతులు, జ్వాలాతోరణం కార్యక్రమాలపైనా సమీక్షించారు. నవంబరు 2న జరిగే తెప్పోత్సవానికి పంటుకు మరోసారి ట్రయల్‌రన్ నిర్వహించారు.

గిరిప్రదక్షిణ మార్గాన్ని పరిశీలిస్తున్న ఛైర్మన్, ఈవో, అధికారులు

నా కుటుంబాన్ని ఆదుకోండయ్యా..

● కండక్టర్ మనోవేదన

సాంబమూర్తినగర్(కాకినాడ), మసీదు సెంటర్, న్యూస్‌టుడే: తనపై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు ఆర్థికసాయం అందజేసి తన కుటుంబాన్ని ఆదుకోవాలని రామచంద్రపురం ఆర్టీసీ డిపో కండక్టర్ కె.మంగేశ్వరరావు వేడుకుంటున్నారు. ఆయన శుక్రవారం మాట్లాడుతూ ఈనెల 23న రామచంద్రపురం-కోరుమిల్లి రూట్‌లో ఓ మహిళా ప్రయాణికురాలిని గుర్తింపు కార్డును చూపాలని అడగడంతో దుర్భాషలాడిందని చెప్పారు. తిరుగు ప్రయాణంలో చిన్నకోరుమిల్లి వద్ద ఆ మహిళ కుమారుడు, ఇతరులు తనపై దాడికి పాల్పడ్డారని తెలిపారు. తీవ్ర గాయాలవగా కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారని, కాలుకు శస్త్ర చికిత్స చేయాలని వైద్యులు సూచించారని తెలిపారు. తన తల్లి అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మరణించారని, కనీసం వెళ్లి చూడలేని దుస్థితిలో ఉన్నానని ఆవేదన వ్యక్తం చేశారు. తాను మంచాన పడటంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారిందని వాపోయారు. తాను కోలుకునేవరకు ఆన్‌డ్యూటీగా పరిగణించాలని, ఆర్థికసాయం అందజేసి ఆదుకోవాలని, తనపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అన్నవరం: అన్నవరం

సత్యదేవుని దర్శించుకున్న గరికపాటి

సత్యనారాయణ స్వామిని ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు శుక్రవారం దర్శించుకున్నారు. కుటుంబసభ్యులతో కలిసి వచ్చిన ఆయనకు ఈవో సుబ్బారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి ప్రసాదం అందించారు.

పూజలు నిర్వహిస్తున్న గరికపాటి

45 అడుగుల ఆంజనేయుడి విగ్రహ ప్రతిష్ఠ నేడు

ప్రత్తిపాడు: మండలంలోని చిన శంకర్లపూడి గ్రామంలో 45 అడుగుల అభయ ఆంజనేయస్వామి విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవం శనివారం నిర్వహించనున్నారు. సగరుల రామాలయం వద్ద ఈ విగ్రహాన్ని గతంలో ఏర్పాటు చేయగా గోపురాన్ని ఇటీవలే నిర్మించారు. గోపురంతో 65 అడుగల ఎత్తున ఊరి మధ్యలో వాయుపుత్రుని ప్రతిమ చినశంకర్లపూడికి భౌగోళిక గుర్తింపుగా నిలిచింది. నిత్య పూజలు చేసే విగ్రహ ప్రతిష్ఠతో పాటు విశేష పూజలు అన్నదానం జరుగుతుందని సగర పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

సప్తనదీ జలాభిషేకం పరిసమాప్తం

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురం శ్రీపాద వల్లభ మహాసంస్థానంలో మూడు రోజులుగా జరుగుతున్న సప్తనదీ జలాభిషేక మహోత్సవాలు శుక్రవారంతో ముగిశాయని ఈవో సౌజన్య తెలిపారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఆలయంలో నీరాజన మంత్రపుష్పం, సద్గురువు సజ్జనగడ రామస్వామి పాదుకలకు అభిషేకం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు జరిగాయి. భక్తులు గోపూజలో పాల్గొన్నారు. ప్రత్యేక అలంకరణలో స్వామివారిని దర్శించుకున్నారు.

ప్రత్యేక అలంకరణలో శ్రీపాద వల్లభుడు

పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

ఒరిగిన చేలలో సస్యరక్షణే కీలకం

● 'ఈనాడు' ఫోన్ ఇన్‌లో శాస్త్రవేత్తల సూచనలు

ఈనాడు మీ తోడు

మార్టేరు, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో నేలకొరిగిన వరి చేలలో వీలైనంత త్వరగా సస్యరక్షణ చర్యలు చేపడితే నష్టాన్ని నివారించుకోవచ్చని మార్టేరులోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. భారీ వర్షాలకు వివిధ దశల్లో ఉన్న వరి చేలు దెబ్బతిన్న నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై 'ఈనాడు' ఆధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలతో శుక్రవారం నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమానికి రైతుల నుంచి విశేష స్పందన వచ్చింది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో రైతులు పలు సమస్యలను శాస్త్రవేత్తల దృష్టికి తీసుకురాగా వారు పరిష్కార మార్గాలు చూపేలా సూచనలు, సలహాలు ఇచ్చారు. పరిశోధన స్థానం సహ సంచాలకుడు(ఏడీఆర్) టి.శ్రీనివాస్‌తో పాటు వివిధ విభాగాల శాస్త్రవేత్తలు వై.సునీత, ఎ.ఆనంద్‌కుమార్, ఎన్.శ్రీనివాసరావు, సీహెచ్ శ్రీనివాస్, దయాకర్, పీవీ రమేశ్ బాబు, వి.రోజా, ఎంవీ కృష్ణాజీ పాల్గొన్నారు.

? సమస్య: ఎంటీయూ 1318 రకం వరి సాగు చేయగా వర్షాల తర్వాత కంకులు నల్లగా మారుతున్నాయి.
- టి.రాంబాబు, కాపవరం, తూర్పుగోదావరి

✓ సమాధానం: వర్షాల కారణంగా గింజలపై మచ్చలు ఏర్పడి క్రమేపీ నల్లగా మారి బరువు, నాణ్యత తగ్గుతుంది. నివారణకు లీటరు నీటికి 1 మి.లీ ప్రొపికొనజోల్ మందు కలిపి పైరుపై పిచికారీ చేయాలి.

? సమస్య: ఈనిక దశ దాటిన 1318 రకం చేను తుపాను ప్రభావంతో నేలవాలింది. గింజ తోడుకుంటుందో లేదో తెలియజేయగలరు. -శంకరం, నరేంద్రపురం, తూర్పుగోదావరి

✓ సమాధానం: వీలైనంత త్వరగా దుబ్బులను పైకిలేపి నిలగట్టాలి. మాగుడు, మానిపండు తెగుళ్లు వ్యాప్తి చెందకుండా లీటరు నీటికి 110 మి.లీ ప్రొపికొనజోల్ కలిపి పిచికారీ చేయాలి.

? సమస్య: గింజ గట్టి పడే దశలో వర్షాలు కురిశాయి. పంటకు ఏమైనా నష్టం ఉంటుందా? - ఆనందరావు, రాము, తూర్పుగోదావరి

✓ సమాధానం: చేను పడిపోకుంటే నష్టం తక్కువ. పైరు మునిగి గింజ మొలకెత్తే అవకాశం ఉంటే మాత్రం 5 శాతం ఉప్పు ద్రావణం పిచికారీ చేయాలి.

? సమస్య: తుపాను నేపథ్యంలో పంటను ఆశించే పురుగులు, తెగుళ్ల నివారణ చర్యలు వివరించండి.
- నాగేశ్వరరావు, నాగరాజు, బాలాజీ, కోనసీమ జిల్లా

✓ సమాధానం: సుడిదోమ, పాము పొడ తెగులు ఆశించే అవకాశం ఉంది. నివారణకు పైమెట్రోజిన్ 50 డబ్ల్యూజీ 0.6 గ్రాములు, ప్రొపికోనజోల్ 25 ఈసీ 1.0 మి.లీ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. పరిస్థితిని బట్టి స్థానిక శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖాధికారుల సూచనల మేరకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.

? సమస్య: వర్షాల తర్వాత బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఎక్కువగా ఆశిస్తోంది. నివారణ చర్యలు తెలియజేయండి. - వేణు, కోనసీమ జిల్లా, ఆనంద్, తూర్పుగోదావరి

✓ సమాధానం: ఈ తెగులు నివారణకు ప్రస్తుతం మార్కెట్లో సరైన మందులు అందుబాటులో లేవు. తీవ్రతను కొంత మేర తగ్గించేందుకు లీటరు నీటికి 1.0 గ్రాముల స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్, టెట్రాసైక్లిన్ హైడ్రోక్లోరైడ్ 2.0 గ్రాములు, కాపర్ హైడ్రాక్సైడ్ 53.8 డీఎఫ్ కలిపి పిచికారీ చేయాలి.

? సమస్య: ఎంటీయూ 1211 రకం సాగు చేశాం. దుబ్బుకుళ్లు తెగులు వ్యాపించింది. నివారణ చర్యలు తెలియజేయండి. - భీమారావు, కొవ్వూరు

✓ సమాధానం: పొలంలో ఎప్పటికప్పుడు స్వచ్ఛమైన నీరు పెట్టాలి. ప్రారంభ దశలో గుర్తిస్తే లీటరు నీటికి 2.0 మి.లీ హెక్సాకొనజోల్ 5ఈసీ లేదా 10 మి.లీ ప్రొపికొనజోల్ 25 ఈసీ కలిపి మొక్క మొదళ్లకు తగిలేలా పిచికారీ చేయాలి.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	22,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	22,000-23,000
కొత్త (పచ్చి) కాయ	23,000-24,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రస్డ్	213-00
స్కిన్‌లెస్	243-00

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభవాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ. ✆ 73862 01191.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I Iskapatla Moses Prudhvi R/O 14-1-64/a, 3rd St, Anand Nagar, Mandapeta has changed my name as Moses Prudhvi Isukapatla, Sworn before Advocate & Notary M V Kumar Dt. 29.10.2025.

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

East facing 3 BHK flat 1486 Sq.Ft for sale. Opp to Aditya school Venkatnagar Kakinada. 24hrs CCTV security, gym, car parking, semi-furnished house (Modular Kitchen, Wardrobes). ✆ 95606 11118.

PLOT FOR SALE

GENERAL

రామేశ్వరం పేట ADB రోడ్‌కు అతి చేరువలో మరియు GSL మెడికల్ కాలేజ్ రాజమండ్రికి దగ్గరలో GUDA DTCP & AP RERA అప్రూవల్స్ కలిగిన ఇళ్ల స్థలాలు అందుబాటు ధరలలోకలవు. Ph: 81436 37878, 93555 58899.

విశాఖపట్నం VMRDA అప్రూవ్డ్ ప్లాట్లు NH ఫేసింగ్ భోగాపురం& తర్లువాడ గూగుల్ డేటాసెంటర్ దగ్గర్లో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, బ్యాంక్‌లోన్‌తో. ✆ 9949135149

EENADU for Advertisement Contact: 8008597607

EENADU eClassifieds

PROPERTY FOR SALE

GENERAL

Urgent Sale. Brand New 4 Star FC Hotel 27 Cr Tourism Hotspot Alleppey Kerala. ✆ 70346 08000, 88482 52330.

TO LET

COMMERCIAL

రాజమండ్రి, లాలాచెరువు సెంటర్, భారత్ పెట్రోల్ బంకు ఎదురుగా వీధిలో ఇండివిడ్యువల్ హౌస్ గ్రౌండ్ ఫ్లోర్ 3 BHK+1 & ఫస్ట్ ఫ్లోర్ 3 BHK+1 రెసి./ఆఫీస్ కొరకు అద్దెకు. ✆ 79896 43529.

JOBS

Dew Foams Pvt. Ltd, Mandapeta Invites applications for the Post of General Manager (GM) Minimum Exp: 8-10Years is a must. Experience in the manufacturing industry will be an added advantage. Email: hodewfoams@gmail.com. Contact: 78913 18373.

Immediate Openings for Customer Service Executive & Branch Manager Positions in Cherukuri Group, Located in Eluru, Tanuku, Guntur & Vijayawada. Qual: Min Inter. ✆ 9885206666, E-mail: hr@cherukurigroup.org.

Wanted Field Service Technicians - Visit Customer Places for Installation & Demo of Vacuum Cleaner & Air Purifier (Training Provided). 2 Wheeler Must & Driving License, 100% Willing to Travel Daily, ★ Sal.+ Inc.+ TA+ DA+ Accommodation. Job Location: HYD. Contact Cell: 92810 93875.

రాజమండ్రిలో ప్రముఖ ఫర్నిచర్ షోరూమ్ హోమ్ కంఫర్ట్స్ నందు పనిచేయుటకు ★ అకౌంటెంట్ ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ★ గొడౌన్ సూపర్‌వైజర్స్ ★ నైట్ వాచ్‌మెన్ ★ హౌస్ కీపింగ్ లేడీస్ ★ గూడ్స్ ఆటో డ్రైవర్ కావలెను. 93470 23002.

రామకృష్ణ గ్రూప్ Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు ఇంటిపని, వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు కావలెను. భో+ వ+, జీతం: 16-18K. ✆ 97040 51122, 90106 80011.

రాజమండ్రిలో కాంట్రాక్టర్ వద్ద పని చేయుటకు B.Tech., కంప్యూటర్‌లో అనుభవం కలిగి హిందీ, ఇంగ్లీష్ మాట్లాడగలిగే యువకులు కావలెను. ✆ 78935 97577.

అకడమిక్ ఇన్‌ఛార్జ్ కావలెను. నిడదవోలు ఒక ప్రముఖ పాఠశాలలో పనిచేయుటకు అనుభవజ్ఞులైన వారు కావలెను. ✆ 63009 53243, కాల్ టైమింగ్స్: 9 am to 7 pm.

హైదరాబాద్ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. వర్కర్స్‌ని పంపితే ప్రతినెలా 2 వేలు కమీషన్. వర్కర్స్ జీ: 18k, ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 89775 47749.

SECURITY GUARDS

తుని, పాయకరావుపేట దగ్గర కాలేజీలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. జీతం: 13,500. Contact Cell: 96522 44848.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-80 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

92.7 FM Rajamahendravaram
ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

4 వేల మందికి నిత్యావసరాలు

సర్పవరం: తుపాను బాధిత రైతులు, మత్స్యకారులు, ప్రజలను ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని, గ్రామీణ మండలంలో సుమారు 4 వేల మందికి నిత్యావసర సరుకుల కిట్లు అందిస్తున్నామని ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, ఎమ్మెల్యే పంతం నానాజీ తెలిపారు. కాకినాడ గ్రామీణం నేమాం, సూర్యారావుపేట తదితర గ్రామాల్లో శుక్రవారం తహసీల్దార్ కుమారి ఆధ్వర్యంలో వారు మత్స్యకారులకు బియ్యం తదితరాలు అందించారు. అధికారులు సతీష్, శ్రీరామాంజనేయులు, శ్రీనివాస్, భవానీ, డా.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేమాంలో కిట్లు అందిస్తున్న ఎమ్మెల్యే నానాజీ, ఎమ్మెల్సీ పద్మశ్రీ

టెట్ నుంచి ఉపాధ్యాయులకు మినహాయింపునివ్వాలి

కాకినాడ నగరం: సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) కోరింది. ఈ విషయంలో త్వరితగతిన ప్రభుత్వం కోర్టులో రివ్యూ పిటిషన్‌ను దాఖలు చేయాలని ఫ్యాప్టో ఛైర్మన్ కూచిమంచి కాశీవిశ్వనాథ్, కార్యదర్శి సీహెచ్ సూరిబాబు పేర్కొన్నారు. దీనినూ శుక్రవారం కలెక్టర్ కార్యాలయ ఏవో రామ్మోహన్‌రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం డీఈవో పిల్లి రమేష్‌కు ఆయన కార్యాలయంలో కలిసి విన్నవించారు. సంఘ నాయకులు బొజ్జా శరత్, మోర్త శ్రీనివాస్, నగేష్, రాజబాబు, పి.రామకృష్ణ, బి.మహేష్, మహ్మద్ క్వాజా, శిష్టి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో వినతిపత్రాన్ని అందజేస్తున్న ఫ్యాప్టో సంఘ నాయకులు

డీఎస్‌డీవోగా సతీశ్‌కుమార్ బాధ్యతల స్వీకరణ

కాకినాడ కలెక్టరేట్: జిల్లా క్రీడా అభివృద్ధి అధికారిగా వి.సతీశ్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థలో వెయిట్ లిఫ్టింగ్ కోచ్‌గా పనిచేస్తున్న ఆయన ఉద్యోగోన్నతిపై డీఎస్‌డీవోగా నియమితులయ్యారు. అనంతరం ఆయన కలెక్టర్ షాన్‌మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. క్రీడాభివృద్ధిలో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని కలెక్టర్ సూచించారు.

కలెక్టర్ షాన్‌మోహన్‌ను కలిసిన డీఎస్‌డీవో సతీశ్‌కుమార్

కాకినాడ

పరిశుభ్ర నగరానికి సహకరించండి

కాకినాడ నగరం: పరిశుభ్ర నగరానికి అందరూ సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ కేటీ సుధాకర్ కోరారు. నగరానికి చెందిన సామాజిక మాధ్యమ (సోషల్ మీడియా)ప్రతినిధులతో ఆయన శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. నగరాన్ని గ్రీన్ సిటీ, క్లీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థ చర్యలు చేపట్టిందన్నారు. ఇందుకు ప్రజలతో పాటు సామాజిక మాధ్యమ ప్రతినిధులు తమ వంతు సహకారాన్ని అందించాలని సూచించారు. ఉప కమిషనర్ కె.శ్రీనివాస్, ఎస్ఈ పి.వెంకట్రావు, ఎంహెచ్‌వో డా.పృథ్వీచరణ్, టీసీపీ కృష్ణారావు, టీపీఆర్‌వో తైజల, తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులకు నివాళి

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: పోలీసు అమరవీరుల స్మారకోత్సవాల్లో భాగంగా ఎస్పీ బిందుమాధవ్ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయం నుంచి అమరవీరుల స్తూపం, భానుగుడి కూడలి వరకు క్యాండిల్ ర్యాలీ శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. అనంతరం భానుగుడి కూడలిలో మానవహారంగా ఏర్పడి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఏఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్, ఏఆర్ ఏఎస్పీ శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ శ్రీహరిరావు, పట్టణ, రూరల్ సీఐలు, పోలీసు అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం.. ప్రాణదానం

ఆరోగ్యవంతమైన ప్రతివ్యక్తీ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి, ప్రాణదాతలుగా మారాలని కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. శుక్రవారం కాకినాడ పోలీసు కన్వెన్షన్‌హాల్‌లో అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎస్పీ, ఏఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ స్వయంగా రక్తదానం చేశారు. ఏఆర్ ఏఎస్పీ శ్రీనివాసరావు, సీఐలు, ఎస్సైలు, యువసేన, రోటరీ రక్తనిధి ప్రతినిధులు, ఆరోగ్య శాఖల విద్యార్థులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

గుడ్లు వలుచుకోండి.. బల్లలు మోసుకోండి

గుడ్డు పెంకులు వలిచేందుకు అవస్థలు పడుతున్న చిన్నారులు

జగన్నాథపురంలోని యాళ్లవారిగరువులో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నగరపాలకసంస్థ పాఠశాలలో దృశ్యాలివి. ఇక్కడ ఒక వైపు భవనంలో ప్రాథమిక పాఠశాల ఉండగా.. మరో వైపు భవనంలో హైస్కూల్ కొనసాగుతోంది. మధ్యాహ్నం భోజన మెనూ ప్రకారం.. శుక్రవారం అన్నం, ఆకుకూరతో పప్పు, గుడ్డు పై అందించాల్సి ఉంది. ఇక్కడ ఆకుకూర పప్పు వడ్డించిన అది సాంబారులా ఉంది. గుడ్లను పై పొట్టు తీయకుండా ఇస్తున్నారు. చిన్నారులు అన్నం పక్కన పెట్టి వాటిని వలుచుకోవడానికి నానా తంటాలు పడుతున్నారు. ఓ బకెట్ గుడ్డు నీటి వెల్లుల్లి పడిపోయింది. మరోవైపు హైస్కూల్‌లో బెంచీలను ఒక భవనం నుంచి వేరే భవనానికి మార్చే క్రమంలో విద్యార్థులే మోసుకెళ్లాల్సి వచ్చింది. అది బరువుగా ఉండడంతో నానా అవస్థలు పడ్డారు. - న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

బెంచీని మోసుకుంటూ తీసుకెళ్తున్న బాలురు

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో సముద్రంలో గల్లంతై మరణించిన దుమ్ములపేటవాసి గద్దిపల్లి సాయిరామ్ కుటుంబాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని మత్స్యకార సంక్షేమ సంఘం ప్రతినిధులు కోరారు. దీనిపై శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ షాన్‌మోహన్‌కు సంఘం అధ్యక్షుడు, కాకినాడ సూపర్‌బజార్ ఛైర్మన్ సెంగని ఆదినారాయణ, ప్రతినిధులు కొల్లెంగ్ల గంగరాజు, అకుల ప్రమోద్‌కుమార్, తిరుదు యల్లమ్మ, పాలెపు శ్రీలక్ష్మి వినతిపత్రాన్ని అందజేశారు. బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని, సాయిరాం భార్యకు ప్రభుత్వ ఉద్యోగం, కుమారుడి చదువు బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అన్ని విధాలా ఆదుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సంఘం ప్రతినిధులు

ప్రమాణస్వీకారం

ఎం.ఎస్.ఎన్. చారిటీస్ ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా వంశపారంపర్య ధర్మకర్త మల్లాడి కార్తిక్ నాయకర్, సభ్యులుగా నలుబర్ల శ్రీసత్యసాయి, ముగ చిన్న, శ్రీయర్లప్రసాద్, రాళ్లపల్లి ప్రకాష్, వీర్ల లక్ష్మీప్రసన్న, అరదారి భవాని, ఒలేటి దుర్గ, మండపాక ప్రతోష్, డి.సూర్యకాంతం శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ఈవో, అసిస్టెంట్ కమిషనర్ ఎక్స్ నీలకంఠ తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, గాంధీనగర్

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వద్దు

కాకినాడ నగరం: వైద్య కళాశాలలను పీపీపీ విధానం పేరుతో ప్రైవేటీకరించే ఆలోచనను వెనక్కి తీసుకోవాలని జన విజ్ఞాన వేదిక (జేవీవీ) జిల్లా అధ్యక్షుడు కేఎంఎంఆర్ ప్రసాద్ కోరారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వద్దని కోరుతూ జన విజ్ఞాన వేదిక పూర్వ అధ్యక్షుడు డా.గేయానంద్ రాసిన పుస్తకాన్ని స్థానిక యూటీఎఫ్ హోమ్‌లో శుక్రవారం యూటీఎఫ్ నాయకులు జి.ప్రభాకరవర్మ, కె.సత్తిరాజు ఆవిష్కరించారు. ప్రసాద్ మాట్లాడుతూ వైద్య విద్య ప్రభుత్వ రంగంలో ఉంటే అందరికీ ప్రయోజనకరమన్నారు. యూటీఎఫ్ నాయకులు సీహెచ్ సూరిబాబు, జేవీవీ ప్రతినిధులు ఎన్‌వీ పద్మావతి, యూఎస్ఎన్ రెడ్డి, కె.ఈశ్వరరావు, సతీష్, సునీత తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్, జేవీవీ ప్రతినిధులు

పింఛను సొమ్ము విడుదల

కాకినాడ కలెక్టరేట్: జిల్లాలో దివ్యాంగ పింఛనుదారులకు గతంలో నిర్వహించిన సదరమ్ రీ-అసెస్‌మెంట్‌లో 41 శాతం కన్నా తక్కువ వైకల్యం గుర్తించిన వారికి ఇటీవల ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. వీరికి అప్పీల్ చేసే అవకాశం కల్పించింది. అప్పీల్ చేసుకున్న 1,400 మంది పింఛను రద్దు చేస్తూ అక్టోబర్‌లో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నోటీసులు ఇవ్వాలని ఆదేశించగా, 254 మందికే అందాయి. వీరికి నవంబరు పింఛను రద్దు చేస్తూ సెర్ప్ అధికారులు ఆదేశాలిచ్చారు. తాజాగా ఆ 254 మందికి ఈ నెల పింఛను సొమ్మును శుక్రవారం విడుదల చేస్తూ ఉత్తర్వులిచ్చారు. శనివారం ఉదయం 7 గంటల నుంచి లబ్ధిదారులకు పింఛను అందజేయనున్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం ప్రారంభం

సాంబమూర్తినగర్(కాకినాడ): కాకినాడ, శశికాంత్‌నగర్ బైపాస్ రహదారిలోని పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-1 ఏడు రోజుల ప్రత్యేక శిబిరాన్ని శుక్రవారం ప్రిన్సిపల్ వి.సింధు, ప్రోగ్రాం అధికారి ఈశ్వర్‌కృష్ణ ప్రారంభించారు. విద్యార్థినులు దత్తత గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి సందర్శించి జనాభా వివరాలు తదితర అంశాలపై సర్వే చేశారు.

వృద్ధురాలి అదృశ్యం

మధురానగర్: బంధువును చూసేందుకు కాకినాడ నుంచి వచ్చిన ఏలూరు అప్పలరాజు(65) అనే వృద్ధురాలు కనిపించడం లేదంటూ విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. దేవీనగర్‌కు చెందిన అనిత తన ఇంట్లో పని చేస్తుండగా కిందపడి గాయపడగా.. ఆమెను చూసేందుకు ఏలూరు నుంచి లక్ష్మీ అనే బంధువు తన తల్లి అప్పలరాజుతో కలిసి వచ్చారు. అప్పలరాజుకు మతిస్థిమితం సరిగా ఉండదు. గురువారం సాయంత్రం 4.30 గంటల సమయంలో అప్పలరాజు ఇంట్లో నుంచి బయటకు వచ్చారు. ఆ తరువాత ఎక్కడా కనిపించకపోవడంతో అదే రోజు అర్ధరాత్రి అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఆభరణాల ప్రదర్శనకు స్పందన

గాంధీనగర్, న్యూస్‌టుడే: రెడ్ కార్పెట్ బిగ్గెస్ట్ జ్యువెలరీ ఎగ్జిబిషన్‌ను శుక్రవారం కాకినాడ ద్వారంపూడి భాస్కర్‌రెడ్డి ఫంక్షన్ హాల్లో ప్రారంభించినట్టు నిర్వాహకులు ఆర్.కె.నాయుడు, తైజరామ్ తెలిపారు. కాకినాడ నగర ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని వారు పేర్కొన్నారు. గోల్డ్, డైమండ్, పోల్కి, జెమ్స్‌కు సంబంధించిన 30కిపైగా స్టాల్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. శనివారం, ఆదివారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8గంటల వరకూ ఈ ఎగ్జిబిషన్ ఉంటుందన్నారు.

ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న తైజరామ్ తదితరులు

శెట్టిబలిజ వన సమారాధనను జయప్రదం చేయాలి

కాకినాడ నగరం: ఈ నెల 16న అమలాపురం ఎస్‌కేబీఆర్ కళాశాల రోడ్డులోని కొంకాపల్లి సత్తెమ్మ తల్లి గుడి వద్ద జరగనున్న ఉభయ రాష్ట్రాల శెట్టిబలిజ కార్తిక మాస వనసమారాధన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర బీసీ సంఘం కార్యానిర్వాహక అధ్యక్షుడు, మాజీ ఏపీఎంఐడీసీ ఛైర్మన్ యనమదల రవి పిలుపునిచ్చారు. కార్యక్రమ ఆహ్వానపత్రికను సంఘ ప్రతినిధులు శుక్రవారం రవికి అందజేశారు. దొంగ శ్రీనివాస్, పెంకే రాజు, కొండా వినాయక్, అనసూరి సతీష్, వాసంశెట్టి మహేష్, పెంకే శివ తదితరులు పాల్గొన్నారు.

చిత్రాలు గీస్తున్న విద్యార్థులు

పోటీలో పాల్గొన్న నారాయణ పాఠశాల విద్యార్థులు

సృజనతో మెరిశారు

విజేతలతో సీఈవో ఎం.భానుప్రియాంక

సాంబమూర్తినగర్ (కాకినాడ): కాకినాడ జగన్నాథపురంలోని దుర్గాప్రసాద్ స్కూల్‌లో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో శుక్రవారం 'మీకు ఇష్టమైన పండగ' అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో విద్యార్థులు గీసిన చిత్రాలు ఆకట్టుకున్నాయి. ఎస్.దీపిక శ్రీదుర్గ(9వ తరగతి) ప్రథమ, జె.పూజిత(9వ తరగతి) ద్వితీయ, వై.యశ్వంత్‌కుమార్(8వ తరగతి) తృతీయ బహుమతులు సాధించారు. విజేతలకు స్కూల్ సీఈవో ఎం.భానుప్రియాంక బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు. ఎండీ ఎం.సంతోష్, అకడమిక్ హెడ్ వి.శంకర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభ చాటారు

విజేతలతో ఏజీఎం రాఘవేంద్రరావు, ప్రిన్సిపల్ షర్మిల తదితరులు

సాంబమూర్తినగర్ (కాకినాడ): ప్రతిభా పోటీలతో విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందుతుందని నారాయణ పాఠశాలల ఏజీఎం కె.రాఘవేంద్రరావు అన్నారు. రామారావుపేటలోని ఇ టెక్నో స్కూల్‌లో శుక్రవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో 'మీకు ఇష్టమైన పండగ' అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులను పాల్గొని చక్కని చిత్రాలు గీశారు. ఐ.లాస్యశ్రీ(8వ తరగతి) ప్రథమ, ఎన్.ఆరాధ్య(7వ తరగతి) ద్వితీయ, బి.రక్షిత(7వ తరగతి) తృతీయ బహుమతులు సాధించారు. ప్రిన్సిపల్ షర్మిల, అకడమిక్ డీన్ రమణారావు, ఏఓ రామకృష్ణ, పీఈటీ సతీష్, కాంచన, పాల్గొన్నారు.

నైపుణ్యాలను పెంచుకోవాలి

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: విద్యార్థినులు తమలో ఉన్న నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.వి.అనంతలక్ష్మి అన్నారు. కళాశాల జవహర్ నాలెడ్జ్ సెంటర్, ట్రస్ట్ ఆన్ రిటైల్ అసోసియేట్స్ అండ్ అసోసియేషన్స్ ఇన్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో బీకామ్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినులకు 'రిటైల్, కమ్యూనికేషన్, సాఫ్ట్‌స్కిల్స్' సర్టిఫికెట్ కోర్సును శుక్రవారం ప్రారంభించారు.

ఉద్యోగ విరమణ చేసిన పోలీసులకు సత్కారం

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘ కాలం ఉద్యోగ విధులు నిర్వర్తించి రిటైర్ అయిన ఏఆర్ఎస్సై కొండలరావు, కాకినాడ త్రీటౌన్ హెడ్‌కానిస్టేబుల్ వి.సత్యనారాయణను జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ బిందుమాధవ్, వారి కుటుంబసభ్యులు సమక్షంలో శుక్రవారం ఆత్మీయ సత్కారం చేసి అభినందించారు.

పబ్లిక్ నోటీస్

మా క్లయింట్ హైదరాబాద్, KPHB ఫేజ్4, కూకట్‌పల్లి D.No.15-31-LHC-6B-2200 Lodha Brezza Apartment, కాపురస్తులు **1) శ్రీ శ్యామల గోవింద స్వామి గారి కుమారుడు S.మధు కుమార్ మరియు 2) శ్యామల మధు కుమార్ గారి భార్య S.అరుణ ఇరువురు సంజాయిషీ మేరకు,** తెలియచేయునది ఏమనగా.

1) శ్రీ S.మధు కుమార్ గారు చిత్తూరు జిల్లా, తిరుపతి మండలం, C.మల్లవరం శివారు, కల్లూరు గ్రామం లో, 1408 sq.yds గల లేఅవుట్ ప్లాట్ నెం.9,11,12,13,14 నంబర్లలో స.నం.63/3C, 63/4C, 63/5A/B, 63/5A/4, 63/6B గల స్థలమును చిన్నక్క గారి శ్రీనివాస్ కుమార్ గారి నుండి రిజిస్టర్డ్ క్రయ దస్తావేజు ది.30-08-2003 తేదీ దస్తావేజు నెం.2150/2003 ద్వారా చంద్రగిరి సబ్ రిజిస్ట్రీ కార్యాలయం నుండి పొందినటువంటిన్నీ, **2.(i)** 2వ ఆసామి, సదరు గ్రామంలో ప్లాట్ నం.22 పార్ట్, 23, 24లలో 485 1/2 చ.గ. ఖాళీ స్థలం రిజిస్టర్డ్ క్రయదస్తావేజు ది.30-08-2023 తేదీ 2153/2003 నం. ద్వారాను మరియు ii)సదరు కల్లూరు గ్రామం లోనే C. మల్లవరం శివారు, య.0-12 సెంట్లు లేక 581 చ.గ. ఖాళీ స్థలమును C.శ్రీనివాస కుమార్ నుండి రిజిస్టర్డ్ క్రయదస్తావేజు ది.11-05-2005 తేదీ నెం.1584/2005 ద్వారా చంద్రగిరి సబ్ రిజిస్ట్రీ కార్యాలయంలో క్రయం పొంది సంపూర్ణ హక్కులు కలిగి ఉన్నారు.

సదరు ఆస్తికి సంబంధించిన మూడు ఒరిజినల్ దస్తావేజులు మరియు లింక్ దస్తావేజులు లోన్ నిమిత్తం కాకినాడ తీసుకుని వెళ్ళగా ది.20-10-2025 తేదీన జిరాక్స్ తీయు నిమిత్తం కాకినాడ మెయిన్ రోడ్డులో గల Xerox Shop కు తీసుకుని వెళ్ళగా దారిలో కవరు లో ఉన్న దస్తావేజులు తో సహా అన్నిపోయినవి. సదరు దస్తావేజులు పోయిన సంగతి గమనించిన వెంటనే, ఎంత వెతికినా దొరకలేదు. సదరు దస్తావేజులు ఎవరికైనను దొరికిన యెడల పైన తెలిపిన అడ్రస్ లో కానీ, క్రింద ఉన్న అడ్రస్ వారికి గానీ తెలియపరచి అందజేయు ప్రార్థన.

సదరు దస్తావేజులను అక్రమ లబ్ధికి వాడుకొనరాదని, అట్లు చేసిన యెడల, మా క్లయింట్స్ వారిపై సివిల్ మరియు క్రిమినల్ చర్యలు గైకొనగలరని తెలియపరచడమైనది.

K.V.S. రమణమూర్తి, అడ్వకేట్
డో.నెం. 7-8-12, రామారావుపేట,కాకినాడ. సెల్: 98485 02492

వీడని ముంపు

నగరంలో మొంథా తుపాను వీడి రెండు రోజులైనా పలు ప్రాంతాల్లో రహదారులు ముంపులో ఉన్నాయి. శాంతినగర్, పల్లంరాజునగర్, సురేష్‌నగర్, శశికాంత్‌నగర్, అయోధ్యనగర్ తదితర ప్రాంతాల్లోని రహదారులపై నీరు తిష్ఠ వేసింది. సంబంధిత అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, మసీదు సెంటర్

ఇలా ఉంటే.. ప్రమాదాలు జరగవా?

కాకినాడ 20వ డివిజన్ పరిధిలోని జగన్నాథపురం శివారు యాళ్ల వారిగరువు ప్రధాన రహదారి మధ్యలో ఏర్పాటు చేసిన విభాగినులు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. సిమెంటు దిమ్మెలు రోడ్డు మధ్యలో అడ్డదిడ్డంగా పడి ఉన్నాయి. దీంతో రాత్రి సమయంలో అటు రాకపోకలు సాగించే ద్విచక్రవాహన చోదకులు, పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

పట్టుతప్పితే..

పరిమితికి మించి స్కూల్ పిల్లలను ఆటోల్లో ఎక్కించరాదని చెబుతున్నా అటు చోదకుల్లో, ఇటు తల్లిదండ్రులు పట్టించుకోవడం లేదు. ఆరు నుంచి ఎనిమిది మంది విద్యార్థులు ఎక్కాల్సిన ఆటోలో ముందు వెనుక కలిపి సుమారు 10-15 మంది వరకూ ఎక్కించి తరలిస్తున్నారు. కాకినాడ శాంతినగర్ మథర్‌థెరిస్సా కూడలి సమీపంలో ఓ ఆటోలో ఓ విద్యార్థులు వెనుక ఇలా కూర్చున్నారు. కాళ్లు కిందకు వేలాడుతూ వెళుతున్నారు. పట్టుతప్పితే పెను ప్రమాదం తప్పదు. పోలీసులు ప్రత్యేక దృష్టిసారించి వీటికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. – న్యూస్‌టుడే, మసీదు సెంటర్

పొగతో ఉక్కిరిబిక్కిరి..

కాకినాడ పెద్దిరెడ్డివారివీధిలో రహదారి పక్కన చెత్తను నిప్పు పెట్టడంతో దట్టమైన పొగ వ్యాపించింది. దీంతో రోడ్డు కనిపించని పరిస్థితి నెలకొంది. తరచూ కొందరు వ్యక్తులు, పారిశుద్ధ్య కార్మికులు ఇలా చేయడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు, స్థానికులు ఉక్కిరిబిక్కిరయ్యారు. ఇటువంటివి పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తిచేస్తున్నారు. – న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

బహిరంగ ప్రకటన

నా క్లయింటు, కాకినాడ జిల్లా, కాకినాడ రైల్వే స్టేషన్‌కు ఉత్తరం వైపున గల శ్రీరామ్‌నగర్, డో.నెం.1-9-17రు వాస్తవ్యులు కసిరెడ్డి అప్పారావు గారి కుమారుడు **నరసింహారావు** గారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికీ తెలియజేయునది ఏమనగా,

కాకినాడ రూరల్ మండలంలోని పండూరు గ్రామం తాలూకు సర్వే నెం.252/1, 251, 252/2బి, 252/1, 252/2ఎ, 252/2లోని మొత్తం య.4.53 సెంట్లు, కాకినాడ రూరల్ మండలం పండూరు కాపురస్తులు (1) గుంటుముక్కల కోటేశ్వరరావు గారి భార్య వరలక్ష్మి, (2) కోన నాగేశ్వరరావు గారి భార్య ..., (3) ... (4) ... (5) ... (6) ... (7) ... (8) ... (9) ... (10) ... (11) ... కాపురస్తులు దాట్ల సూర్యనారాయణ రాజు గారి కుమారుడు దాట్ల భాస్కర వెంకట సుబ్బరాజు, (12) కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం, సతీష్ చంద్రనగర్ కాపురస్తులు దాట్ల సూర్యనారాయణ రాజు గారి కుమారుడు దాట్ల రామకృష్ణ వెంకట నరసింహవర్మ, (13) సామర్లకోట మండలం గొంచాల కాపురస్తులు చలపల శివ రామకృష్ణ గారి భార్య వీరవెంకట లక్ష్మి, (14) సామర్లకోట మండలం, పండూరు కాపురస్తులు పలపల మాణిక్యం గారి కుమారుడు సూరన్న గార్ల తాలూకు భూమి అయివున్నది. సదరు 14 మంది కలిపి ది.18-03-2024వ తేదీన (1) కాకినాడ, మధురానగర్ కాపురస్తులు వెలుగుబంట్ల వీర్రాజు గారి కుమారుడుసూర్యనారాయణ గార్కి మరియు (2) కాకినాడ గైగోలుపాడు కాపురస్తులు పండు నారాయణ మూర్తి గారి కుమారుడు పండు వెంకట సుబ్రహ్మణ్యం గార్లకు ఇదివరకు విక్రయించుటకు నిర్ణయించుకొని ది.18-03-2023వ తేదీని రూ.6,76,80,000/- విక్రయించుటకు అంగీకరించి అగ్రిమెంటు వ్రాసి యున్నారు.

దరిమిలా వెలుగుబంట్ల సూర్యనారాయణ గారు, పండు వెంకట సుబ్రహ్మణ్యం గారు కలిపి, నా క్లయింటుకు, సదరు య.4.53 సెంట్లులో సుమారు య.3.50 సెంట్లు మాత్రమే Development చేసి, లే-అవుట్ నిమిత్తం ఒక Development Agreement ది.18-03-2023న వ్రాయించి ఇచ్చియున్నారు. సదరు Development Agreementను పురస్కరించుకొని, నా క్లయింటు, తన స్వంత సొమ్ము వినియోగించి ల్యాండ్ ఓనర్సు వద్ద నుంచి సంతకములు తీసుకొని, రైతులకు ఇచ్చిన అడ్వాన్సుతో కలిపి సుమారు రూ.3,50,00,000/- ఖర్చుపెట్టి Land Conversion చేయించి L.P. No.50/2023/1104 KAUDA లే-అవుట్ చేసినారు.

దరిమిలా సదరు 14 మంది భూమి హక్కుదారులు, వెలుగుబంట్ల సూర్యనారాయణ, పండు వెంకట సుబ్రహ్మణ్యం గార్లకు ఒక MOU ది.18-03-2023 తేదీన వ్రాయించి ఇచ్చియున్నారు. ఆ MOUలో నా క్లయింటుకు 40 శాతం భూమిని రిజిస్ట్రీ చేయవలసి ఉన్నదని అంగీకరించినారు. కాని సదరు ల్యాండ్ ఓనర్సు 14 మందికి అగ్రిమెంటు హోల్డర్స్‌కి ఇరువురికి బేదాభిప్రాయాలు వచ్చుటచే సదరు ల్యాండ్ ఓనర్సు పైన ఉదహరించిన సర్వే నెంబర్లలో భూమిని ఇతరులకు విక్రయించుటకు ప్రయత్నించుచున్నారని నా క్లయింటుకు తెలియవచ్చినది. ఈ ప్రకటన నా క్లయింటు యొక్క హక్కులకు భంగం కలగకుండా జారీ చేసియున్నారు.

కావున సదరు భూమిని పైన ఉదహరించిన 14 మంది ల్యాండ్‌లార్డ్స్ వద్ద నుండి ఎవరైనను క్రియం పొందినచో నష్టపోవుదురని మరియు చట్టరీత్యా నా క్లయింటు తీసుకొనబోవు చర్యలకు బాధ్యులగుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

మళ్ల నరసింహారావు
P.జానకీ రాణి, R.V.భాస్కర్
అడ్వకేట్స్, డో.నెం.1-9-7, M.A. శాస్త్రి వీధి
శ్రీరామ్‌నగర్, కాకినాడ, సెల్: 9848277373

స్థలం: కాకినాడ
తేది: 31-10-2025

కొట్లాట కేసుల్లో జరిమానా

మసీదు సెంటర్, న్యూస్‌టుడే: కొట్లాట కేసుల్లో పలువురు వ్యక్తులకు జరిమానా విధిస్తూ కాకినాడ మూడో అదనపు జేఎఫ్‌సీఎం న్యాయమూర్తి డి.శ్రీదేవి తీర్పు చెప్పినట్లు శుక్రవారం వన్‌టౌన్ సీఐ నాగదుర్గారావు తెలిపారు. సత్తి సూర్యనారాయణరెడ్డిని గొల్లప్రోలుకి చెందిన మురళీశ్రీనివాస్ కొట్టినందుకు 2023 నవంబర్ 26న పోలీసులు కేసు నమోదు చేశారు. వాదోపవాదనలు అనంతరం నిందితుడికి రూ.8వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. మరో కేసుల సామర్లకోటకు చెందిన పండు సత్యానందంపై కొవ్వూరు వాసి బి.మణికుమార్, రాజశేఖర్‌లు దాడి చేశారు. దీనిపై 2024 జూన్ 11న కేసు నమోదు చేశారు. వాదోపవాదనలు అనంతరం నిందితులకు ఒక్కొక్కరికీ రూ.1500 చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

ఐదు కిలోల గంజాయి స్వాధీనం

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి, వారి నుంచి 5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు కాకినాడ రెండో పట్టణ పోలీసులు శుక్రవారం తెలిపారు. కాకినాడ అచ్యుతాపురం రైల్వేగేటుకు చెందిన పిట్టా రాజు అలియాస్ రిస్కీ బాయ్(23), గాంధీనగర్, గొల్లపేటకి చెందిన మలకాల వెంకటరమణ(36), అచ్యుతాపురానికి చెందిన మోర్తా వికాస్(25), గొల్లపేటకి చెందిన కొల్లి రాజేష్(25), రామకృష్ణారావుపేటకి చెందిన యన్నంరెడ్డి గణేష్(21)లు స్థానిక కొత్తకాకినాడ వద్ద ఖాళీస్థలంలో గంజాయి పంచుకుంటున్నారు. పోలీసులకు అందిన సమాచారంతో సంఘటనా స్థలానికి వెళ్లి, వారిని అరెస్ట్ చేసి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని శుక్రవారం అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అశోక్‌నగర్ వీర్‌కమల్ థియేటర్ వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరై, మున్సిపల్, భవన నిర్మాణ కార్మిక సంఘాల నాయకుల మధ్య కేక్ కోసి వేడుకలు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగుల కోసం నిరంతరాయంగా పోరాడుతున్నామని చెప్పారు.

మసీదు సెంటర్ (కాకినాడ): ఏపీ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్, జీజీహెచ్ శాఖ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం జీజీహెచ్ ఆవరణలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. యూనియన్ గౌరవ అధ్యక్షుడు, రాష్ట్ర ఏఐటీయూసీ నాయకులు కిర్ల కృష్ణారావు, బి.స్వామిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, నగర కార్యదర్శి టి.అన్నవరం జెండా ఆవిష్కరణ చేశారు.

ఉద్యానం.. సమస్యలతో సతమతం

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: నగరంలోని పలు ప్రాంతాల్లోని నగరపాలక సంస్థ ఉద్యానాలు సమస్యలతో సతమతమవుతున్నాయి. ఎటువంటి సౌకర్యాలు లేకపోవడంతో ఖాళీగా పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్నాయి. నగరంలో సుమారు 70 వరకూ నగరపాలకసంస్థ ఉద్యానాలు ఉన్నాయి. కొన్ని తప్ప మిగిలినవి అభివృద్ధికి నోచుకోలేదు. స్థానిక పల్లంరాజునగర్‌లోని రాజారామ్‌మోహన్ పార్కులో పలు సమస్యలు వెంటాడుతున్నాయి. ఆవరణలో గడ్డి, పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. దాంతో పాములు, క్రిమికీటకాలు వచ్చే అవకాశం ఉందని సందర్శకులు భయాందోళనకు గురవుతున్నారు. పార్కు ఆవరణలోని ట్రాక్ సమీపంలో ఓ చెట్టు ఇటీవల వీచిన గాలుల కారణంగా నేలకొరిగింది. సిబ్బంది తొలగించినా వాటి కొమ్మలను తరలించకుండా వదిలేయడంతో సందర్శకులు ఇబ్బందులకు గురవతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై ఉద్యానశాఖాధికారిని సిరిల్ మాట్లాడుతూ ఒరిగిపోయిన చెట్టును తొలగించి, పెరిగిన గడ్డి, పిచ్చిమొక్కల లేకుండా చూస్తాం. మిగిలిన సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

రాజారామ్‌మోహన్ పార్కులో పెరిగిన పిచ్చిమొక్కలు

నిరుపయోగంగా క్రీడాపరికరాలు

నడకకు ఇబ్బంది..

ఉద్యానంలో వాకింగ్ ట్రాక్ పక్కన ఓ చెట్టు గాలి, వర్షాల కారణంగా ట్రాక్ మీదుగా ఓ చెట్టు పడిపోయింది. దాన్ని తొలగించినా కొమ్మలు అక్కడే వదిలేయడంతో ఇబ్బందులకు గురవుతున్నాం. పెరిగిపోయిన గడ్డిని సైతం తొలగించాలి. -మోహన్, స్థానికుడు

నవభారత రూపకర్త సర్దార్ పటేల్

సాంబమూర్తినగర్, గాంధీనగర్, కాకినాడ నగరం, న్యూస్‌టుడే: దేశస్వాతంత్ర్యం అనంతరం 584 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ దేశ చరిత్రలో 'నవభారత దేశ రూపకర్త'గా నిలిచిపోయారని పలువురు కొనియాడారు. పటేల్ 150వ జయంతిని శుక్రవారం కాకినాడ లో ఘనంగా నిర్వహించారు. ఆయన ఆశయ సాధనకు అందరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఏకతా పరుగు నిర్వహించారు.

పటేల్ జయంతి కార్యక్రమంలో ఉపాధ్యాయులు



పూలమాల వేస్తున్న విశ్వేశ్వరరావు, మాలకొండయ్య తదితరులు

జేఎన్‌టీయూకేలో చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వీసీ ప్రసాద్

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

రూ.10 కోట్లతో అభివృద్ధి పనులు: ఎమ్మెల్యే చినరాజప్ప

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చినరాజప్ప

సామర్లకోట: సామర్లకోట పట్టణంలో రూ.10 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే చినరాజప్ప పేర్కొన్నారు. శుక్రవారం సామర్లకోటలోని కాపు కల్యాణ మండపం అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. వైకాపా హయాంలో పట్టణంలో ప్రగతి శూన్యమన్నారు. ఛైర్‌పర్సన్ అరుణ, కమిషనర్ శ్రీవిద్య, డీఈ శశిధర్, నాయకులు కుమారస్వామి, శ్రీకాంత్, జగదీష్‌మోహన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విన్నపాలు వినవలె...

సామర్లకోట, న్యూస్‌టుడే: సామర్లకోట గోదావరి కాలువలో కలుస్తున్న కలుషిత జలాలపై తక్షణం చర్యలు తీసుకోవాలని రైతు సంఘం నాయకులు తదితరులు శుక్రవారం ఎమ్మెల్యే చినరాజప్పకు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం పట్టణంలోని తెదేపా కార్యాలయంలో బడుగు శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. జగదీష్‌మోహన్, రవిచంద్రప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

✦ **పిఠాపురం:** పేదల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎమ్మెల్యే వర్మ అన్నారు. పిఠాపురం తెదేపా కార్యాలయంలో 'కార్యకర్తే అధినేత' కార్యక్రమంలో ప్రజాసమస్యలపై అర్జీలు స్వీకరించారు. సతీష్, ప్రకాష్, ప్రసాద్, సత్యనారాయణ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మురిసె మాధవుడు..

పిఠాపురం: పిఠాపురంలోని రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి వార్షిక కల్యాణోత్సవాలు శుక్రవారం ఆలయంలో ప్రారంభమయ్యాయి. ప్రధాన అర్చకుడు విజయ జనార్దనాచార్యుల ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, సహస్రనామార్చన తదితర పూజాదికాలు వైభవంగా నిర్వహించారు.

యువతకు మేలు..

సర్పవరం: యువత కుటీర, చిన్న, సూక్ష్మ తరహా పరిశ్రమలతో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు డైరెక్టర్ శిరంగు శ్రీనివాసరావు తెలిపారు. రమణయ్యపేట జిల్లా ఖాదీగ్రామీణ పరిశ్రమల కార్యాలయంలో ఏడీ రహమతుల్లా ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన్ను సత్కరించారు. నాయకులు రాజు, వీరబాబు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

చదువుకు తోడు

కరప: దాతలు అందిస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థినులు మెరుగైన ఫలితాలు సాధించాలని సామాజిక సేవావేత్త పోలిశెట్టి నారాయణ సూచించారు. కరప జడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు 2003-04 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు సమకూర్చిన విద్యా మెటీరియల్‌ను శుక్రవారం అందజేశారు.

అనాథకు గూడు

తాళ్లరేవు: తాళ్లరేవు జిల్లావారిపేటకు చెందిన దివ్యాంగుడు నేరుపల్లి ఏడుకొండలుకు కొత్తిల్లు చేకూరింది. పాకలో ఉంటున్న తల్లిని కోల్పోయిన అతనికి పల్లిపాలు లయన్స్ ట్రస్ట్, లయన్స్‌క్లబ్, దాతల సాయంతో రూ.2.50 లక్షలతో కొత్తగా ఇల్లు నిర్మించారు.

కోవెలకు కమిటీ

పెదపూడి: పెదపూడి లక్ష్మీజనార్దనస్వామి ఆలయ నూతన కమిటీ అధ్యక్షుడిగా తంగెళ్ల వీరవెంకటసత్యప్రసాద్(శ్రీను), ఎనిమిది మంది సభ్యులు శుక్రవారం ఈవో సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. గంగాధరచౌదరి, రామన్నచౌదరి, వాసు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఓయ్.. బండి తీసెయ్..!

– న్యూస్‌టుడే, పిఠాపురం

పిఠాపురంలోని 55 వేల మందికి పట్టణంలోని రెండింటిలో చిన్నమాంబ పార్కు ప్రధానమైంది. దాదాపు నడక వ్యాయామం, ఆటలకు వేదికగా ఉంటోంది. ఈ పార్కు చుట్టూ ఆక్రమణలు పెరిగిపోతున్నాయని పట్టణవాసులు వాపోతున్నారు. గతంలో ఓ సారి ఆక్రమణలు తొలగించినా మళ్లీ కొందరు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకుల అండతో పలు దుకాణాలు వెలిశాయి. దందాపై ఇటీవల మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్ అల్లవరపు నగేష్ అధికారులను నిలదీయడం గమనార్హం. ఇదే సందర్భంలో ఇన్‌ఛార్జి కమిషనర్ పి.రాజు.. ఇటీవల తన వాహనాన్ని పార్కువద్ద

పార్కు వద్ద ఓ పక్క పార్కింగ్ వాహనాల స్టాండు

ఇన్‌ఛార్జి కమిషనర్‌కు ఆక్రమణదారు బెదిరింపు

ఆపుతుంటే.. తీసేయమని ఆక్రమణదారు అన్నారనగానే.. కౌన్సిల్ సభ్యులు అవాక్కయ్యారు.

ముఖద్వారానికి ఇరువైపులా వ్యాపారాలు

గతం నుంచీ అదే తీరు..

ఉద్యానం చుట్టూ పండ్లు, పూలు, టీ దుకాణాలు, ఇతర చిరు వ్యాపారులు ఆక్రమించుకుని ఆదాయం పొందుతున్నారు. గతంలో పార్కు ఆధునికీకరణలో భాగంగా అక్కడ ఆలయం నిర్మించాలని కొందరు ఉద్యమం నడిపారు. కొందరు పెద్దలు పార్కు గోడను ఆనుకుని వ్యాపారాలు మొదలుపెట్టారు. మరికొందరు మాత్రం ఆక్రమించుకున్న స్థలాలను రోజు, నెలవారీ అద్దెకు ఇచ్చుకోవడం గమనార్హం. నెలకు రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

ఇది వరకు గోడ కూల్చి..

పార్కు నుంచి రైల్వేస్టేషన్ వెళ్లే మార్గంలో గోడను 2020లో కూల్చేశారు. తరువాత వెనక్కి కట్టారు. ఇప్పుడు ఆ స్థలాన్ని వాహన స్టాండుగా వాడుకుంటున్నారు. మరోపక్క వన్‌వే రోడ్డు నుంచి శివదుర్గా థియేటర్‌వైపు వచ్చే మార్గంలో గోడకు చేర్చి వైకాపా హయాంలో మరుగుదొడ్డి కట్టారు. దానిపక్కనే అనధికారికంగా హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు ఏర్పాటయ్యాయి. ఎదురుగా రెండు మద్యం దుకాణాలు రావడంతో పార్కు గోడపైనే గ్లాసులు, మందుసీసాలు పెట్టి బహిరంగంగా తాగుతున్నారు.

పార్కు విస్తీర్ణం:	60 సెంట్లు
మద్యం దుకాణాలవైపు నుంచి రైల్వేస్టేషన్‌కు:	80 మీటర్లు
వివేకనంద విగ్రహం నుంచి మెయిన్‌రోడ్డుకు:	28 మీటర్లు
ఉప్పాడ సెంటర్ నుంచి రైల్వేగేటువైపు:	40 మీటర్లు
ఉప్పాడ సెంటర్ నుంచి సినిమా బస్‌షెల్టర్ వైపు:	85 మీటర్లు
మొత్తం దుకాణాలు:	30

విచారణ చేస్తాం..

ఉద్యాన స్థలం ఆక్రమణలపై విచారణ చేయిస్తాం. అద్దెలు వసూలు చేస్తున్న విషయంపై ఆరా తీస్తాం. ఉన్నతాధికారులకు తెలిపి తగిన చర్యలు తీసుకుంటాం. - పి.రాజు, ఇన్‌ఛార్జి కమిషనర్

ఆపద తప్పించారు.. ఆదుకుని మెప్పించారు..!

కొత్తపల్లి, న్యూస్‌టుడే: మొంథా తుపాను బాధితులు తమను కూటమి ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా అధికారులు తమకు పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించారని, తుపాను తీరం దాటాక కూడా తమకు నిత్యావసరాల కిట్లు అందించారని సంతోషంగా చెప్పారు.

గతంలో ఎన్నడూ చూడలేదు



నాకు తెలిసి అనేక తుపానులు వచ్చాయి. ఆ సమయంలో అందరూ వచ్చి చూసి వెళ్లిపోవడం తప్ప, ఎవరూ పట్టించుకోలేదు. ఇప్పుడు మాత్రం అధికారులు ముందుండి సొంత బిడ్డల్లా మాకు సహాయసహకారాలు అందించారు. ఇలాంటి సేవలు గతంలో ఎన్నడూ నేను చూడలేదు.
- ఉమ్మిడి భూలోకు, మాయపట్నం

మంచి భోజనం పెట్టారు..

ప్రమాదకర ప్రాంతాల్లో ఉన్న మమ్మల్ని పునరావాస కేంద్రాలకు తరలించి మూడు పూటలా వేడివేడిగా టిఫిన్, మంచి భోజనం పెట్టారు. తుపాను అంతా చీకటిలోనే ఉన్నా.. మాకు మాత్రం విద్యుత్తు సౌకర్యం కల్పించారు. గతంలో ఏనాడూ ప్రభుత్వాలు ఇలా స్పందించలేదు. - సూరాడ అప్పారావు, సూరాడపేట

రానన్నా.. బతిమాలి తీసుకెళ్లారు

సొంతిల్లు వదిలేసి వెళ్లేందుకు రానన్నా. అధికారులు కోపం తెచ్చుకోకుండా చేతులు జోడించి బతిమాలి తీసుకెళ్లారు. వారు అలా అడిగేసరికి కాదనలేక వారిని అనుసరించాను. పునరావాస కేంద్రంలో వదిలేస్తారని, పట్టించుకోరని అనుకున్నా. బంధువుల ఇంట్లో జరిగినట్లు మాకు గౌరవంగా భోజనాలు తదితరాలు అందించారు. - మేరుగు భూలోకమ్మ, మాయపట్నం

బాధితులకు సరకుల పంపిణీ

పిఠాపురం: మొంథా తుపాను కారణంగా ఇబ్బందులు పడుతున్న పేదలకు జనసేన పార్టీ అండగా ఉంటుందని అర్బన్ సొసైటీ బ్యాంకు మాజీ ఛైర్మన్ బాలిపల్లి రాంబాబు అన్నారు. శుక్రవారం జగ్గయ్యచెరువులో బాధితులకు నిత్యావసర సరకులు ఆయన అందజేశారు.

క్రీడా పోటీల్లో ప్రతిభ

నేమాంలో సత్తాచాటిన విద్యార్థులు

కరప: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిత చేకూరుతుందని పీడీ చంద్రశేఖర్ సూచించారు. వేళంగి జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్కూల్ గేమ్స్ పోటీల్లో భాగంగా అండర్-14, 17 విభాగంలో బాలబాలికల మండల స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు నిర్వహించారు. విజేతలను అభినందించారు. పీడీలు శ్రీనివాసరావు, వేణు, సత్యనారాయణ, కృష్ణ, భానుప్రకాష్, సుబ్బారావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. ✦ **సర్పవరం:** కాకినాడ గ్రామీణ మండల స్థాయి బ్యాడ్మింటన్, యోగా, చదరంగం పోటీలు నిర్వహించారు. 48 మందిని డివిజన్ స్థాయి క్రీడలకు ఎంపిక చేశామని ఎంఈవో రంగారావు తెలిపారు. హరిబాబు, ప్రసాద్, శ్రీనివాస్, చార్లెస్, హసన్, త్రిమూర్తులు, జయలక్ష్మి, రాజు పాల్గొన్నారు.

కరప గ్రామీణంలో ఎంపికైన క్రీడాకారులతో వ్యాయామోపాధ్యాయులు

రక్తదానం.. స్ఫూర్తి

పెద్దాపురం: పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా పెద్దాపురం పట్టణంలో మదర్ నాగమణి, ఆదినారాయణ రోటరీ బ్లడ్ బ్యాంకులో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. డీఎస్పీ శ్రీహరిరాజు ప్రారంభించారు. 25 మంది రక్తదానం చేశారు. సీఐలు విజయ్‌శంకర్, కృష్ణభగవాన్, ఎస్సై మౌనిక, డాక్టర్ శేఖర్, సత్యనారాయణ, చౌదరి తదితరులు పాల్గొన్నారు.

అమరత్వం.. కీర్తి

సర్పవరం: అమరవీరుల త్యాగాలు మరువలేనివని ఏపీఎస్పీ 3వ బెటాలియన్ కమాండెంట్ నాగేంద్రరావు తెలిపారు. రమణయ్యపేట బెటాలియన్‌లో శుక్రవారం అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. మురళీకుమార్, మస్తాన్‌రావు, మోహన్‌రావు, గంగరాజు పాల్గొన్నారు.

క్యాండిల్ ర్యాలీలో కమాండెంట్ నాగేంద్రరావు తదితరులు

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భోజనాలు

పెదపూడి: వర్షాలకు పనులు లేని 400 మందికి జి.మామిడాడకు చెందిన లయన్స్ క్లబ్ శ్రీసూర్య ఆధ్వర్యంలో శుక్రవారం భోజనాలు అందించామని అడ్మిన్ రాజారెడ్డి తెలిపారు.

డెంగీ జ్వరాలు అప్రమత్తం

తాళ్లరేవు: ప్రతిఒక్కరూ డెంగీ జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని ఆస్పత్రి మలేరియా అధికారి ప్రకాష్ అన్నారు. లక్ష్మీపతిపురంలో శుక్రవారం ఆయన పర్యటించారు.

నత్తగుల్ల అక్రమ రవాణాపై జరిమానా

తాళ్లరేవు: బాపనపల్లి వద్ద గతనెల 25న నత్తగుల్లలతో వెళ్తున్న వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ట్రాక్టర్ చోదకులకు రూ.1.57 లక్షల జరిమానా విధించాలని డీఎఫ్‌వో రామచంద్రరావు శుక్రవారం ఆదేశించారు. చోదకులు వెంకటేశ్వరరావు, శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లు రేంజ్ ఆఫీసర్ వరప్రసాద్ తెలిపారు.

ఎంపీ కార్యాలయంలో ప్రజాదర్బార్

సామర్లకోట గ్రామీణం: కొప్పవరంలోని ఎంపీ సానా సతీష్‌బాబు కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. పలువురు అర్జీలు ఇచ్చారని కార్యాలయ ఇన్‌ఛార్జి లక్ష్మణమూర్తి తెలిపారు. తెదేపా నాయకులు వెంకటేశ్వరరావు, ఆనంద్, అనిల్, బాబి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: 80085 74325
ఉ॥ 10 - మ॥ 1 పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

గుంతలతో యాతన

తూరంగి నుంచి జాతీయ రహదారి 214 వరకు సీసీ రహదారులు గుంతలుపడి అధ్వానంగా ఉన్నాయి. కనీసం మరమ్మతులు కూడా చేయడం లేదని స్థానికులు రమణమూర్తి 'ఈనాడు-మేమున్నాం మీతోడు' దృష్టికి తీసుకువచ్చారు. పంచాయతీ కార్యదర్శి ఫణీంద్రకు సమస్య తెలుపగా రహదారిని పరిశీలించి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.

తాగునీరు ఏదీ..?

గంగనాపల్లి పంచాయతీ చైతన్యనగర్ వీధిలో పైపులైన్లు ఏర్పాటు చేసి ఇంటికి తాగునీటి కనెక్షన్ ఇవ్వలేదు. దాంతో ఆర్వో ప్లాంట్లపై ఆధారపడుతున్నామని గ్రామస్థులు రాజు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌ను అడగ్గా ఉన్నతాధికారులకు తెలిపి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

వాహనాలతో తిప్పలు

ఇంద్రపాలెం మీదుగా భారీ వాహనాల రాకపోకలతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారని స్థానిక నివాసితులు రామలింగేశ్వరరావు 'ఈనాడు' దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై అడగ్గా ఇంద్రపాలెం ఎస్సై వీరబాబు చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, సర్పవరం

సుద్దగెడ్డ నెమ్మదించె..

గొల్లప్రోలు నుంచి సూరంపేటకు వరద నీటిలోనే రాకపోకలు

గొల్లప్రోలు: ఏలేరు రాజర్వాయర్ నుంచి విడుదలయ్యే అదనపు నీటితో కాలువలు ఉద్ధృతంగా ప్రవహిస్తూ గట్లకు గండ్లుపడి పంట పొలాలను ముంచెత్తుతున్నాయి. ఏలేరు ముంపుతో పొలాలు జలాశయంలా మారాయి. సుద్దగెడ్డ వరద తగ్గింది. ఏలేరు కాలువ గట్టుపైనుంచి వరద ప్రాంతాలను తహసీల్దార్ రామ్‌కుమార్, ఎస్సై రామకృష్ణ, ఏఈ ప్రసన్నకుమార్ పరిశీలించారు.

పిఠాపురం: ఏలేరు ప్రాజెక్టు నుంచి వచ్చే నీటి వరద క్రమంగా పెరుగుతోంది. ఉద్ధృతికి రాపర్తి, జములపల్లి, పిడిందొడ్డి, మంగితుర్తి ప్రాంతాల్లో కాలువలకు గండ్లు పడుతున్నాయి. ఇసుక బస్తాలు వేస్తున్నామని, పొలాలు ముంపునకు గురికాకుండా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు చెప్పారు.

రాపర్తి-జములపల్లి మార్గంలో గట్టు కోత

వరద ఉద్ధృతి తగ్గాక కాలువ గట్ల బాగు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: ఏలేరు వరద ఉద్ధృతి తగ్గిన వెంటనే కోతకు గురైన కాలువ గట్లు, గండ్లు పరిశీలించి పనులకు ప్రతిపాదనలు రూపొందించాలని జలవనరులశాఖ ధవళేశ్వరం సర్కిల్ ఎస్ఈ గోపీనాథ్ అధికారులను ఆదేశించారు. గొల్లప్రోలు పరిధి పిడిందొడ్డి దగ్గర ఏలేరు వరద ఉద్ధృతిని ఈస్టర్న్ గోదావరి డెల్టా ఛైర్మన్ సునీల్‌కుమార్, ఏలేరు ప్రాజెక్టు కమిటీ వైస్‌ఛైర్మన్ నానిబాబుతో కలిసి శుక్రవారం ఆయన పరిశీలించారు. కోతకుగురైన ప్రాంతాలను, నీటి ప్రవాహ మ్యాప్‌ను చూశారు. డీఈఈ సంతోష్‌కుమార్, ఏఈలు ప్రసన్నకుమార్, పద్మజ, సిబ్బంది పాల్గొన్నారు.

గొల్లప్రోలులో పిడిందొడ్డి దగ్గర ఏలేరు మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎస్ఈ గోపీనాథ్

పెద్దాపురం: వడ్లమూరు వద్ద నీటి ఉద్ధృతికి పంట పొలాల్లోకి వరద చేరి చెరువులను తలపించాయి. ఏడాది క్రితం ఈ ప్రాంతంలోని పంట పొలాలు ముంపునకు లోనయ్యాయి. ఇరువై రోజుల్లో చేతికి అందే పంట నీట మునగడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు.

వడ్లమూరు వంతెన కింద మునిగిన పొలాలు

ఆందోళన చెందొద్దు..

పెద్దాపురం: పెద్దాపురం మండలంలోని ఏలేరు పరివాహక గ్రామాల్లోని కాలువల్లో నీటి ఉద్ధృతిని శుక్రవారం కాండ్రకోట దబ్బ కాలువ వద్ద ఎమ్మెల్యే చినరాజప్ప పరిశీలించారు. డీఈఈ హరికుమార్ మాట్లాడుతూ రైతులు భయాందోళన చెందనవసరం లేదన్నారు. ఎస్సై మౌనిక, నాయకులు నాని తదితరులు పాల్గొన్నారు.

ఆధునికీకరణ పనులకు చర్యలు..

సామర్లకోట: ఏలేరు కాలువ ఆధునికీకరణకు చర్యలు తీసుకుని ప్రభుత్వానికి నివేదిక పంపామని ఎస్ఈ గోపీనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం ఏలేరు కాలువలో ప్రవహిస్తున్న వరద ఉద్ధృతిని పరిశీలించేందుకు ఆయన సామర్లకోట వచ్చారు. సామర్లకోట-పిఠాపురం రోడ్డులోని ఏలేరు కాలువ వంతెన వద్ద కాలువ గట్లు, లాకులను పరిశీలించారు. సునీల్‌కుమార్, శేషగిరిరావు, చంద్రశేఖర్‌రెడ్డి, సంతోష్‌కుమార్, భవానీ, పద్మజ తదితరులు వెంట ఉన్నారు.

గండ్లు పూడ్చిస్తారు..

గొల్లప్రోలు: ఏలేరు రిజర్వాయర్ నుంచి అధికంగా వచ్చిన వరద నీటితో ఏర్పడిన పంట కాలువల గండ్లు పూడ్చివేత పనులు త్వరలో పూర్తి చేస్తారని మాజీ ఎమ్మెల్యే వర్మ తెలిపారు. గొల్లప్రోలు శివారు టోల్‌ప్లాజా దగ్గర ఏలేరు గొర్రిఖండి కాలువకు పడిన గండ్లను తెదేపా నాయకులు, రైతులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. సన్యాసిరావు, మూర్తి వెంట ఉన్నారు.

గొర్రిఖండి దగ్గర ఏలేరు వరదను చూస్తున్న వర్మ

తాగునీటి సరఫరా ఖర్చుపై అభ్యంతరం

గొల్లప్రోలు: గొల్లప్రోలు సూరంపేటలో నివసిస్తున్న 221 కుటుంబాలకు వేసవిలో 128 రోజులు ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరాకు రూ.5 లక్షల ఖర్చు అంశంపై పలువురు కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. నగర పంచాయతీ పాలకవర్గ సాధారణ సమావేశం ఛైర్‌పర్సన్ మంగతాయారు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. నీటి సరఫరా ట్రిప్పులపై కౌన్సిలర్లు గుళ్ల సుబ్బారావు, మైనం భవానీరాజా, మొగలి దుర్గానందరావు ప్రశ్నించారు. ఇంకుడు గుంతల అంశంపైనా అభ్యంతరం తెలిపారు. పలు అంశాలపై కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. దుర్గానందరావు, నాగేశ్వరరావు, నవీన్ చంద్ర, నీలిమాదీప్తి పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి కమిషనర్ అలీషాను ప్రశ్నిస్తున్న కౌన్సిలర్లు

పురపాలిక సమావేశం వాయిదా..

సామర్లకోట: సామర్లకోట పురపాలిక కౌన్సిల్ సమావేశ మందిరంలో కమిషనర్ శ్రీవిద్య ఆధ్వర్యంలో శుక్రవారం ఛైర్‌పర్సన్ అరుణ అధ్యక్షతన జరగాల్సిన కౌన్సిల్ సమావేశం 29కి ముగ్గురే హాజరుకావడంతో కోరం లేక వాయిదా వేశారు. అనంతరం ఛైర్‌పర్సన్ అరుణ మాట్లాడుతూ పట్టణాభివృద్ధికి రూ.1.45 కోట్లతో వార్డుల్లో పనులు నిర్వహించేందుకు అజెండాలో అంశాలు చర్చకు తీసుకువచ్చామన్నారు. సభ్యులు సమావేశానికి రాకుండా పట్టణాభివృద్ధిని అడ్డుకోవడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. అవిశ్వాస తీర్మానం పెట్టినా పోరాడతామన్నారు.

2న యాదవ సంఘ వనసమారాధన

పిఠాపురం: పిఠాపురం నియోజకవర్గ యాదవ సంఘ కార్తిక వన సమారాధన ఈ నెల 2న జరుగుతుందని సంఘ ప్రతినిధులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నరసింగపురం రోడ్డులోని దంగేటి వారి మామిడితోటలో వన భోజనాలు జరుగుతాయని, సాంస్కృతిక ప్రదర్శనలు, ఆటల పోటీలు ఉంటాయని, యాదవులంతా కుటుంబ సమేతంగా పాల్గొనాలని కోరారు.

పెట్టుబడి రాయితీ చెల్లించాలి

సర్పవరం: క్షేత్ర స్థాయిలో పరిశీలించకుండానే తుపాను పంట నష్టం వేశారని మాజీ మంత్రి కన్నబాబు ఆరోపించారు. కాకినాడలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ కేవలం శాటిలైట్, డ్రోన్ టెక్నాలజీ ద్వారా నష్టం జరిగినట్లు అంచనా వేయడం తగదన్నారు. ప్రభుత్వం పెట్టుబడి రాయితీ చెల్లించాలన్నారు.

మునిగిన పొలాల పరిశీలన

తాళ్లరేవు: పటవల ఈబీసీకాలనీ, మంజేరు కాలువగట్టును ఆనుకుని నీట మునిగిన వరి పొలాలను నీటి సంఘం అధ్యక్షుడు కాశీఈశ్వరుడు, నాయకులు సత్తిబాబు, అన్వేష్, శ్రీనివాస్ శుక్రవారం పరిశీలించారు.

ఉపాధ్యాయురాలి చేరికపై అభ్యంతరం

తాళ్లరేవు: ఇంజరం జడ్పీ ఉన్నత పాఠశాలకు కొత్తగా నియమించిన ఓ ఉపాధ్యాయిని తమకు వద్దని గ్రామస్థులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. డీవైఈవో సత్యనారాయణకు వినతిపత్రం ఇచ్చారు. సదరు ఉపాధ్యాయిని గతంలో పనిచేసిన పాఠశాలలో వ్యవహరించిన తీరుపై ప్రస్తావించారు. డీఈవోకు నివేదిస్తానని డీవైఈవో వారికి చెప్పారు. సర్పంచి వెంకటశివరామప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు కిరణ్‌కుమారి, విద్యాకమిటీ ఛైర్మన్ దేవి పాల్గొన్నారు.

దేశ సమగ్రతే ధ్యేయంగా పటేల్ సేవలు

కరప: దేశ సమైక్యతకు, సమగ్రతకు ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ దేశానికి సేవలందించారని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీరప్రసాద్‌గాంధీ అన్నారు. కరపలో శుక్రవారం నాయకులు పటేల్ జయంతి సందర్భంగా నివాళి అర్పించారు. పద్మావతి, వీరబాబు, గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

కరపలో నివాళి అర్పిస్తున్న భాజపా నేత వీరప్రసాద్‌గాంధీ

● **పిఠాపురం:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ కేశవరావు, కాశీ విశ్వనాథం, శారద, లక్ష్మీనారాయణ నివాళి అర్పించారు. ● **పెద్దాపురం:** నవోదయ విద్యాలయలో ఎన్‌సీసీ అధికారి సత్యనారాయణ, లక్ష్మణరావు పాల్గొన్నారు. ● **సర్పవరం:** అక్నూ పీజీ క్యాంపస్‌లో శ్రీదేవి, డా.హరిబాబు, ప్రిన్సిపల్ ప్రొ.ప్రశాంతిశ్రీ ఐక్యతా దివస్ ప్రతిజ్ఞ చేశారు.

రక్షకుడు.. సాయం

రహదారులు గుంతలతో వాహనదారులకు నరకం చూపిస్తున్నా.. రహదారులు భవనాల శాఖ పట్టించుకోవడం లేదని పలువురు కొన్నాళ్లుగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చివరికి సామర్లకోట ట్రాఫిక్ ఎస్సై గరగారావు, పోలీసు సిబ్బంది స్పందించారు. సామర్లకోటలోని టీటీడీసీ నుంచి ప్రసన్నాంజనేయస్వామి ఆలయం వరకు గుంతలు పూడ్చారు.
– న్యూస్‌టుడే, సామర్లకోట

సముద్రుడు.. శాంతం

మొంథా తుపాను నేపథ్యంలో వారం రోజులుగా ఉప్పాడ తీరంలో అల్లకల్లోలంగా మారిన సముద్రం శుక్రవారం ఉదయం నుంచి శాంతించింది. తుపాను తీరం దాటినప్పటికీ రెండు రోజులుగా కెరటాల ఉద్ధృతి తగ్గలేదు. నేరుగా రాకాసి అలలు గ్రామాలపైకి దూసుకురావడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం హమ్మయ్య అనుకుంటున్నారు.
– న్యూస్‌టుడే, కొత్తపల్లి

బహిరంగ ప్రకటన

నా క్లయింటు, కాకినాడ జిల్లా, కాకినాడ రైల్వే స్టేషన్‌కు ఉత్తరం వైపున గల శ్రీరామ్‌నగర్, డో.నెం.1-9-17రు వాస్తవ్యులు కసిరెడ్డి అప్పారావు గారి కుమారుడు నరసింహారావు గారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

కాకినాడ రూరల్ మండలంలోని పండూరు గ్రామం తాలూకు సర్వే నెం.252/1, 251, 252/2బి, 252/1, 252/2ఎ, 252/2లోని మొత్తం య.4.53 సెంట్లు, కాకినాడ రూరల్ మండలం పండూరు కాపురస్తులు (1) గుంటముక్కల జోగిరాజు గారి భార్య వరలక్ష్మి, (2) కోన నాగేశ్వరరావు గారి భార్య అమ్మాజీ, (3) కోలా అప్పారావు గారి కుమారుడు కోలా పద్మ భాస్కరరావు, (4) గుంటముక్కల జోగిరాజు గారి భార్య వరలక్ష్మి, (5) కొప్పిశెట్టి శ్రీనివాసు గారి భార్య చల్లాశ్రీ @ శైలజ, (6) బావిశెట్టి పకీరు గారి కుమారుడు సూకరాజు, (7) బామిశెట్టి ఏసుబాబు గారి భార్య వరలక్ష్మి, (8) గరగా మాచరరావు గారి కుమారుడు చంద్రరావు, (9) కొండపల్లి శ్రీధర్ గారి భార్య గంగా నాగవేణి, (10) బైర వీరవెంకట సత్యనారాయణ గారి భార్య మాధవి, (11) కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురంలోని సతీష్ చంద్ర నగర్ కాపురస్తులు దాట్ల సూర్యనారాయణ రాజు గారి కుమారుడు దాట్ల భాస్కర వెంకట సుబ్బరాజు, (12) కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం, సతీష్ చంద్రనగర్ కాపురస్తులు దాట్ల సూర్యనారాయణ రాజు గారి కుమారుడు దాట్ల రామకృష్ణ వెంకట నరసింహవర్మ, (13) సామర్లకోట మండలం గొంచాల కాపురస్తులు చలవల శివ రామకృష్ణ గారి భార్య వీరవెంకట లక్ష్మి, (14) సామర్లకోట మండలం, పండూరు కాపురస్తులు పలపల మాణిక్యం గారి కుమారుడు సూరన్న గార్ల తాలూకు భూమి అయివున్నది. సదరు 14 మంది కలిసి ది.18-03-2024వ తేదీన (1) కాకినాడ, మధురానగర్ కాపురస్తులు వెలుగుబంట్ల వీర్రాజు గారి కుమారుడుసూర్యనారాయణ గార్కి మరియు (2) కాకినాడ గైగోలుపాడు కాపురస్తులు పండు నారాయణ మూర్తి గారి కుమారుడు పండు వెంకట సుబ్రహ్మణ్యం గార్లకు ఇదివరకు విక్రయించుటకు నిర్ణయించుకొని ది.18-03-2023వ తేదిని రూ.6,76,80,000/- విక్రయించుటకు అంగీకరించి అగ్రిమెంటు వ్రాసి యున్నారు.

దరిమిలా వెలుగుబంట్ల సూర్యనారాయణ గారు, పండు వెంకట సుబ్రహ్మణ్యం గారు కలిసి, నా క్లయింటుకు, సదరు య.4.53 సెంట్లులో సుమారు య.3.50 సెంట్లు మాత్రమే Development చేసి, లే-అవుట్ నిమిత్తం ఒక Development Agreement ది.18-03-2023న వ్రాయించి ఇచ్చియున్నారు. సదరు Development Agreementను పురస్కరించుకొని, నా క్లయింటు, తన స్వంత సొమ్ము వినియోగించి ల్యాండ్ ఓనర్సు వద్ద నుంచి సంతకములు తీసుకొని, రైతులకు ఇచ్చిన అడ్వాన్సుతో కలిపి సుమారు రూ.3,50,00,000/- ఖర్చుపెట్టి Land Conversion చేయించి L.P. No.50/2023/1104 KAUDA లే-అవుట్ చేసినారు.

దరిమిలా సదరు 14 మంది భూమి హక్కుదారులు, వెలుగుబంట్ల సూర్యనారాయణ, పండు వెంకట సుబ్రహ్మణ్యం గార్లకు ఒక MOU ది.18-03-2023 తేదీన వ్రాయించి ఇచ్చియున్నారు. ఆ MOUలో నా క్లయింటుకు 40 శాతం భూమిని రిజిష్ట్రీ చేయవలసి ఉన్నదని అంగీకరించినారు. కాని సదరు ల్యాండ్ ఓనర్సు 14 మందికి అగ్రిమెంటు హోల్డర్స్‌కి ఇరువురికి బేధాభిప్రాయాలు వచ్చుటచే సదరు ల్యాండ్ ఓనర్సు పైన ఉదహరించిన సర్వే నెంబర్లలో భూమిని ఇతరులకు విక్రయించుటకు ప్రయత్నించుచున్నారని నా క్లయింటుకు తెలియవచ్చినది. ఈ ప్రకటన నా క్లయింటు యొక్క హక్కులకు భంగం కలగకుండా జారీ చేసియున్నారు.

కావున సదరు భూమిని పైన ఉదహరించిన 14 మంది ల్యాండ్‌లార్డ్స్ వద్ద నుండి ఎవరైనను క్రియం పొందినచో నష్టపోవుదురని మరియు చట్టరిత్యా నా క్లయింటు తీసుకొనబోవు చర్యలకు బాధ్యులగుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

మర్ల నరసింహారావు
P.జానకి రాణి, R.V.భాస్కర్
అడ్వకేట్స్, డో.నెం.1-9-7, M.A. శాస్త్రి వీధి
శ్రీరామ్‌నగర్, కాకినాడ, సెల్: 9848277373

స్థలం: కాకినాడ
తేది: 31-10-2025

తుని

•తుని •ప్రత్తిపాడు •జగ్గంపేట

పూర్ణాహుతి నిర్వహిస్తున్న వైదిక బృందం

వనదుర్గ ఆలయంలో చండీహోమం

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం సత్యదేవుని క్షేత్ర రక్షకులుగా కొలిచే వనదుర్గ అమ్మవారి ఆలయంలో చండీ హోమం శుక్రవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రతి వారం నిర్వహించే హోమంలో భాగంగా వైదిక బృందం ఆధ్వర్యంలో చండీహోమం, పూర్ణాహుతి నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

మంచినీటి పథకాలపై నిర్లక్ష్యం వద్దు

జగ్గంపేట గ్రామీణం: గ్రామాల్లో మంచినీటి పథకాల నిర్వహణపై అలసత్వం వద్దని ఎంపీడీవో ఏవీఎస్ చంద్రశేఖర్ అన్నారు. ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ క్లోరినేషన్ చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. కాండ్రేగుల, గుర్రంపాలెం, గొల్లలగుంటలో శుక్రవారం పర్యటించి మంచినీటి పథకాలను తనిఖీ చేశారు. గ్రామ సర్పంచి బొదిరెడ్డి చక్రరావు, కార్యదర్శి నూకరాజు పాల్గొన్నారు.

పంచారామాలకు ప్రత్యేక బస్సు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: ఏలేశ్వరం నుంచి పంచారామాలకు ప్రత్యేక బస్సు సర్వీసు నిర్వహిస్తున్నామని ఆర్టీసీ డీఎం జీవీ సత్యనారాయణ శుక్రవారం తెలిపారు. రెండో సోమవారం పురస్కరించుకుని అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామ, సామర్లకోటలకు సర్వీసు బయలుదేరుతుందన్నారు. ఆదివారం రాత్రి ఏడు గంటలకు డిపోలో బస్సు బయల్దేరుతుందని, సోమవారం పుణ్యక్షేత్రాలకు తీసుకెళ్తుతుందన్నారు. టిక్కెట్ వెల రూ.1050 లుగా నిర్ణయించామని, వివరాలకు 9959225532, 7382910054 నంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవాలన్నారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఉత్సాహంగా.. చిత్రలేఖనం

'ఈనాడు, ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

తుని, న్యూస్‌టుడే: 'ఈనాడు, ఈటీవీ' ఆధ్వర్యంలో పట్టణంలోని కొత్తపేటలో ఉన్న లయోలా ఇంగ్లీషు మీడియం స్కూల్లో శుక్రవారం ప్రతిభాపాటవ పోటీలు జరిగాయి. 'మీకు ఇష్టమైన పండుగ' అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రంగుల చిత్రాలు వేశారు. స్కూలు ఉపాధ్యాయులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి విజేతలను ఎంపిక చేశారు. ఈ పోటీల్లో కె.సత్యగౌరి (9వ తరగతి), ఎ.గ్రీష్మిత (8వ తరగతి), కె.కాంచన (7వ తరగతి) వరుసగా మూడు స్థానాలు కైవశం చేసుకున్నారు. విజేతలకు సీబీఎస్ఈ ప్రిన్సిపల్ డి.కృష్ణ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు. స్కూలు స్టేట్ క్యాంపస్ ప్రిన్సిపల్ డీవీ రామచంద్రరావు, ఉపాధ్యాయులు పి.లోవరాజు, టి.రజని, ఎస్‌కె పర్వీన్ విజేతలైన విద్యార్థులను అభినందించారు.

బహుమతులు, ప్రశంసాపత్రాలతో విజేతలు

నష్టపరిహారం పెంచి.. అండగా నిలిచి

తుని గ్రామీణం, గండేపల్లి, న్యూస్‌టుడే: ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్లు తదితర వాటితో నష్టపోతున్న రైతన్నలకు పంట నష్టపరిహారం పెంచి కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. ప్రస్తుతం మొంథా తుపాన్ బీభత్సానికి వరి, మినుము, అరటి, మొక్కజొన్న, ప్రత్తి, మునగ తదితర రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూశారు. వీరికి అండగా ఉండేందుకు ప్రభుత్వం నష్ట పరిహారాన్ని పెంచింది. తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతులందరికి పెంచిన జీవో ప్రకారం నష్ట పరిహారం వర్తిస్తుందని గండేపల్లి మండల వ్యవసాయ అధికారి లక్ష్మి తెలిపారు. గతంతో పోల్చుకుంటే హెక్టారుకు రూ.7వేలు నుంచి రూ.10వేల వరకు పంట ఆధారంగా అదనంగా పెరిగిందన్నారు.

తిమ్మాపురం సమీపంలో పంపా వరదతో ముంపునకు గురవుతున్న వరి

వరి, పత్తిపంటకు అపార నష్టం

తుని నియోజకవర్గంలోని మూడు మండలాల పరిధిలో 1,080 ఎకరాల విస్తీర్ణంలో వరి, పత్తిపంటకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేశామని తుని సబ్‌డివిజన్ వ్యవసాయాధికారులు తెలిపారు.

నిర్వాసితులకు నిత్యావసర సరకులు..

తుని నియోజకవర్గంలోని తుని, తొండంగి మండల పరిధిలో సుమారు 10,966 కుటుంబాలు తుపాను కారణంగా నిర్వాసితులు కాగా వారికి ప్రభుత్వం నుంచి రూ.3 వేలు ఆర్థిక సహాయం అందించనున్నారు. దీంతోపాటు నిత్యావసర సరకులైన 25 కిలోల బియ్యం, కిలో చొప్పున కందిపప్పు, నూనె, పంచదార పంపిణీ చేసేందుకు అధికారులు నిర్వాసితుల జాబితాను గుర్తించారు.

56 ఇళ్లు నేలమట్టం..

తుని మండల పరిధిలో 11, తొండంగి మండల పరిధిలో 33, కోటనందూరు మండల పరిధిలో 12 తాటాకు, పెంకిటిళ్లు నేలమట్టమెయ్యాయని రెవెన్యూ అధికారులు గుర్తించారు. సుమారు రూ.30 లక్షలకు పైబడి నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు.

పంట నష్టపరిహారం ఇలా (హెక్టారుల్లో..)

పంట	గతంలో	ప్రస్తుతం
వరి	17,000	25,000
ప్రత్తి	17,000	25,000
మినుము	10,000	15,000
వేరుశనగ	17,000	25,000
నువ్వులు	8,500	15,000
అరటి	25,000	35,000
కూరగాయలు	17,000	25,000
మిర్చి	17,000	35,000
బొప్పాయి	17,000	25,000

విద్యార్థులకు పోటీలు

గండేపల్లి, రౌతులపూడి, న్యూస్‌టుడే: గండేపల్లి మండలం సూరంపాలెం పవర్‌గ్రిడ్ ఆధ్వర్యంలో విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు నిజాయతీ, నైతికతపై పోటీలు నిర్వహించామని డీజీఎం పవన్‌కుమార్ తెలిపారు. ● రౌతులపూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలస్థాయి పోటీలు నిర్వహించారు. వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీలో విద్యార్థులు పాల్గొన్నారు. ఎంఈవోలు సతీష్‌బాబు, కొండబాబు, ప్రధానోపాధ్యాయుడు రాంబాబు పాల్గొన్నారు.

కాలువల వ్యవస్థను ఆధునికీకరిస్తాం

తుని పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో డ్రెయినేజీ వ్యవస్థ మరింత ఆధునికీకరించడానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. పట్టణంలోని బాలాజీరోడ్డు, వీరవరపుపేట తదితర ప్రాంతాల్లో శుక్రవారం ఆమె కాలువలు పరిశీలించారు. పెరిగిన జనాభా, ఉత్పత్తి అవుతున్న చెత్త, మురుగు దృష్టిలో పెట్టుకుని ఆయా ప్రాంతాల్లో కాలువలను మెరుగుపరచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఛైర్‌పర్సన్ నార్ల భువన సుందరి, కమిషనర్ ఎ.వెంకట్రావు నాయకులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకుంటాం

గోనేడలో అరటి తోటలను పరిశీలిస్తున్న భాజపా నాయకులు

కిర్లంపూడి: మొంథా తుపాను ప్రభావంతో నేలవాలిన అరటి పంటను భాజపా నాయకులు శుక్రవారం పరిశీలించారు. మండలంలోని గోనేడ, తామరాడ, పాలెం, సోమరాయణింపేట తదితర గ్రామాల్లో మండల ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు అల్లు శివరామకృష్ణ, మండల భాజపా అధ్యక్షుడు శరకణం రాజబాబు తదితర నాయకులు పర్యటించారు. ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట

తుని, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. పట్టణంలోని 11-15 వార్డులకు గాంధీసత్రంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు తమకు కొత్తగా పింఛను, రేషన్‌కార్డు, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తూ దరఖాస్తులు అందించారు. తమ ప్రాంతాల్లో కాలువలు, రహదారుల వ్యవస్థ మెరుగుపరచాలని, విద్యుత్తు స్తంభాలు సరిచేయాలని పలువురు కోరారు. మొత్తం 283 వినతులు స్వీకరించగా, 180 సమస్యల పరిష్కారం జరిగినట్లు అధికారులు తెలిపారు. పురపాలక ఛైర్‌పర్సన్ భువన సుందరి, వైస్‌ఛైర్‌పర్సన్ రూపాదేవి, నాయకులు శోభారాణి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే దివ్య

వరద బాధితులకు నిత్యావసరాలు

తుని గ్రామీణం, ఏలేశ్వరం, న్యూస్‌టుడే: వరద బాధితులకు అన్ని విధాల అండగా ఉంటామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. జిల్లేడుపాడులో తుపాను నిర్వాసితులకు నిత్యావసర సరకుల పంపిణీలో ఆమె పాల్గొన్నారు. 150 మంది నిర్వాసితులకు సరకులు పంపిణీ చేశారు. నాయకులు చింతనీని అబ్బాయి, యనమల రాజేష్, తహసీల్దార్ ప్రసాద్, డీటీ ప్రదీప్, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ● మొంథా తీవ్రతతో ఉపాధి కోల్పోయిన 300 మత్స్యకార కుటుంబాలకు నిత్యాసరాలు, ఏభై కిలోల బియ్యాన్ని శుక్రవారం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఏలేశ్వరంలో జరిగిన సమావేశంలో అందజేశారు. ఏలేరులో చేపల వేటకు అనుమతి పొందిన వారందరికి ఈ తరహాలో కూటమి ప్రభుత్వం సాయాన్ని ప్రకటించిందన్నారు. కౌన్సిలర్లు, మండల తెదేపా అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు పాల్గొన్నారు. ● ప్రత్తిపాడులోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో తహసీల్దార్ సూర్యప్రభ, ఎంపీడీవో కుమార్‌బాబు, ఏపీఈపీడీసీఎల్ ఏడీఈ రాజశేఖరం, వ్యవసాయాధికారులు జోకా అమృత, అప్పసాని రాజేశ్ వివిధ శాఖల అధికారులను, క్షేత్రస్థాయి సిబ్బందిని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సన్మానించారు. తుపాను సమయంలో సమన్వయంతో పనిచేసి ప్రజలకు చేదోడుగా నిలిచారని కొనియాడారు.

కాట్రావులపల్లిలో శాస్త్రవేత్తల పర్యటన

జగ్గంపేట గ్రామీణం: కాట్రావులపల్లి, సీతానగరం గ్రామాల్లో తుపానుకు దెబ్బతిన్న మిర్చి, ఇతర పంటలను శాస్త్రవేత్తలు, ఉద్యానశాఖ అధికారులు శుక్రవారం పరిశీలించారు. అధిక వర్షాలతో మిరప పంటకు నష్టం వాటిల్లుతుందన్నారు. నీటిని తొలగించే చర్యలు చేపట్టాలన్నారు. శాస్త్రవేత్తలు సునీత, జానకి, పుష్ప, ఆంజనేయులు, ఉద్యానశాఖాధికారిణి శ్రీవల్లి పాల్గొన్నారు.

మిర్చి రైతులకు సూచనలిస్తున్న శాస్త్రవేత్తలు

పత్తి తోటల పరిశీలన

ప్రత్తిపాడు: ధర్మవరం గ్రామంలో పత్తి క్షేత్రాలను ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, పెద్దాపురం పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు రామభద్రరాజు, సుధీర్, జగ్గంపేట ఏడీఏ శ్రీనివాస్, ఏవో జె.అమృత పరిశీలించారు. పత్తి కాయలు దెబ్బతినడం, దూదిలో మొలకలు రావడం గుర్తించారు. పంట రక్షణకు చేపట్టాల్సిన చర్యలను రైతులకు సూచించారు.

పంపాలో తగ్గిన నీటిమట్టం

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం గ్రామంలోని పంపా రిజర్వాయర్‌లో నీటిమట్టం 103 అడుగుల సామర్థ్యానికి గాను శుక్రవారం సాయంత్రానికి 99.6 అడుగులకు చేరింది. ఎగువ ప్రాంతాల నుంచి వెయ్యి క్యూసెక్కుల నీరు రిజర్వాయర్‌లోకి చేరుతుండగా 2వ నంబరు వరదగేటు ద్వారా వెయ్యి క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

గ్రోయిన్ల నిర్మాణంతో వరద సమస్యకు పరిష్కారం: నెహ్రూ

కిర్లంపూడి, న్యూస్‌టుడే: ఏలేరు ఆధారిత ఆయకట్టులో పంట, వరద కాలువలు ఒక్కటే కావడంతో ఏటా వరద ముంపుతో రైతులు, ప్రభుత్వం భారీగా మూల్యం చెల్లించాల్సి వస్తోందని జగ్గంపేట ఎమ్మెల్యే, తితిదే పాలక వర్గ సభ్యుడు జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. కిర్లంపూడి మండలంలో ఏలేరు వరద ప్రభావిత గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే నెహ్రూ, పెద్దాపురం ఆర్డీవో శ్రీరమణి, జలవనరులశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. కృష్ణవరంలో కొట్టుకుపోయిన గ్రోయిన్, శృంగరాయునిపాలెంలో బెడ్‌రెగ్యులేటరు పైన ప్రధాన కాలువకు పడ్డ గండిని, రాజుపాలెం వాలుకాలువకు పడ్డ గండ్లను పరిశీలించి శాశ్వత పనులుచేపట్టి గ్రామానికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ముక్కొల్లు రెగ్యులేటరు వద్ద వరదకు కొట్టుకు పోయిన సాగునీటి నిర్మాణాలను అత్యవసరంగా పునఃనిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. దీనిపై అంచనాలు సిద్ధంచేయాలని జలవనరులశాఖ డీఈఈ రవికుమార్, ఏఈఈ శ్రీనివాసరావుకు సూచించారు. ఏలేరు ప్రాజెక్టు కమిటీ ఛైర్మను బస్వా వీరబాబు, ఎంపీపీ తోట రవి, మండల పార్టీ అధ్యక్షుడు వీరంరెడ్డి కాశిబాబు, సొసైటీ ఛైర్మను గాంధీ, ఎంపీడీవో హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముక్కొల్లు రెగ్యులేటరు వద్ద గట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నెహ్రూ

సమర్థత ఉన్న నాయకుడు చంద్రబాబు

కిర్లంపూడి: సమర్థతగల నాయకుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటే విపత్తులనుంచి ఆస్తి, ప్రాణనష్టాలు జరగకుండా కాపాడవచ్చని చంద్రబాబు నిరూపించారని ఎమ్మెల్యే నెహ్రూ పేర్కొన్నారు. ముక్కొల్లు గ్రామంలోని ఏలేరు రెగ్యులేటరు వద్ద ఎమ్మెల్యే నెహ్రూ రెవెన్యూ, జలవనరులశాఖ అధికారులతో కలిసి మాట్లాడారు. తుపాను ప్రభావ పరిస్థితుల ఒత్తిడిలోనూ ఏలేరు ప్రాజెక్టు, ఆయకట్టు పరిస్థితులపై ముఖ్యమంత్రి ఆరాతీయడం గొప్పవిషయమన్నారు.

మూర్తిని సత్కరిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపక బృందం

డిగ్రీ కళాశాల అభివృద్ధికి మండలి ఏర్పాటు

జగ్గంపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ చెన్నారావు అధ్యక్షతన నూతన కళాశాల ప్రణాళిక, అభివృద్ధి మండలిని శుక్రవారం ఏర్పాటు చేశారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధిలో స్థానికులు, నిపుణుల ప్రమేయాన్ని ప్రోత్సహించడానికి కమిటీని ఏర్పాటు చేశామన్నారు. అధ్యక్షులుగా దేవరపల్లి మూర్తి, సభ్యులుగా పి.సురేష్, దాట్ల కృష్ణవర్మ, ఎం.రాజేష్, వై.వీరనాగేశ్వరరావు, కె.పార్వతి, జి.వీరబాబులు నియమితులయ్యారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబును కళాశాల తరపున సత్కరించారు.

లోవ దారి.. అధ్వానంగా మారి

తలుపులమ్మ అమ్మవారి లోవ దేవస్థానానికి వెళ్లే మార్గం అధ్వానంగా మారింది. గత నాలుగేళ్లుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారి నుంచి లోవకొత్తూరు మీదుగా మార్గ మధ్యలోని ఈ రహదారి తటాకాలను తలపిస్తోందని వాపోతున్నారు. రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని వాహనచోదకులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, తుని గ్రామీణం



నీరు ఇలా.. తాగేదెలా?

రావికంపాడులో గ్రామస్థులకు అందించే తాగునీరు బురద రంగులో వస్తోంది. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు పట్టించుకోకపోవడంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వంట కూడా చేసుకోలేని పరిస్థితి ఉందని మహిళలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు సమస్యపై దృష్టి సారించి పరిష్కరించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, తొండంగి

20 ఊళ్ల కూడలి.. బురదతో తడబడి

ఒమ్మంగి ప్రధాన రహదారి మట్టి రోడ్డులా దర్శనమిస్తోంది. వర్షాలకు జారుడుబల్లలా మారిపోతుంది. ఉత్తరకంచి, శరభవరం, ప్రత్తిపాడు తదితర 20 గ్రామాలకు ఈ కూడలి నుంచే వెళ్లాల్సి ఉంటుంది. రహదారి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని చెపుతున్నా పనులు జరగడం లేదు. వానొస్తే ఎర్రని బురద, ఎండకాస్తే దుమ్ము రేగుతుండటంతో వెళ్లే వారికి, సమీప దుకాణదారులకు ఇబ్బంది పెడుతుంది. - న్యూస్‌టుడే, ప్రత్తిపాడు



గట్టు జారిపోతోంది

తుని మండలంలోని లోవకొత్తూరు సమీపంలో పోలవరం కాలువకు ఇటీవలే నిర్మించిన సీసీ లైనింగ్ వర్షాల కారణంగా పగుళ్లు వచ్చి జారిపోతుంది. వర్షాలు కురుస్తున్నా పనులు చేపట్టడంతో ఈ పరిస్థితి నెలకుంది. సంబంధిత అధికారులు పనుల నాణ్యత ప్రమాణాల పాటించడంపై ప్రత్యేక దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అంటున్నారు. - నూస్‌టుడే, తుని గ్రామీణం

జాతి వైరాన్ని మరచి.. స్నేహంతో మురిసి

తొండంగి గాంధీ సెంటర్‌లో శుక్రవారం ఓ శునకం, పిల్లి జాతి వైరాన్ని మరిచి స్నేహంగా కలిసి మెలసి తిరుగుతూ అక్కడి వారిని ఆకట్టుకున్నాయి. ఒకదానికొకటి కలిసి ఒకే చోట ఉంటూ సాగుతుండటంతో అటుగా వెళ్లేవారంతా ఆసక్తిగా తిలకించారు. - న్యూస్‌టుడే, తొండంగి

రాజుపాలెం వాలు కాలువకు గండి

కిర్లంపూడి, న్యూస్‌టుడే: ఏలేరు ప్రాజెక్టు నుంచి దిగువకు భారీగా వరద నీరు వదలడంతో కిర్లంపూడి మండలం రాజుపాలెం గ్రామంలోని వాలు కాలువ కుడిగట్టుకు శుక్రవారం తెల్లవారుజామున రెండుచోట్ల గండ్లు పడ్డాయి. దీంతో వరదనీరు పొలాల్లోకి చేరుతోంది. గండిపడ్డ ప్రాంత పరిధిలోని రైతులు పంట పూర్తిగా తయారుకాకుండానే యంత్రంతో పంటను కోయించే పనులు చేపట్టారు. పెద్దాపురం ఆర్డీవో శ్రీరమణి, తెదేపా జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ ఆ ప్రాంతాన్ని పరిశీలించి రైతులకు ధైర్యంచెప్పి, ప్రాజెక్టు నుంచి దిగువకు వదిలే నీటిని తగ్గించాలని అధికారులకు సూచించారు. దీంతో అప్పటికప్పుడు వరదనీటి విడుదలను 8,500 క్యూసెక్కుల నుంచి 6 వేలకు తగ్గించారు. ఇసుక బస్తాలతో గండి పూడ్చే పనులను పర్యవేక్షించారు. ప్రభుత్వం అన్నివిధాల ఆదుకుంటుందని హామీఇచ్చారు. వాలుకాలువ గండిని జగ్గంపేట నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జి, మాజీమంత్రి తోట నరసింహం, జనసేనపార్టీ ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్ తదితరులు పరిశీలించారు. రాజుపాలెం వాలుకాలువగట్టుకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామానికిచెందిన రైతులు అధికారులను, నాయకులను కోరారు.

రాజుపాలెం వాలు కాలువ వద్ద పంటపొలాల్లోకి చేరుతున్న వరద

వైకాపా నుంచి తెదేపాలో చేరిక

లింగంపర్తిలో తెదేపాలో చేరిన వారితో ఎమ్మెల్యే సత్యప్రభ

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: మండలంలోని లింగంపర్తి గ్రామంలో వైకాపాకు చెందిన పలువురు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సమక్షంలో తెదేపాలో చేరారు. మాజీ ఎంపీటీసీ సభ్యుడు జి.రాఘవ, కె.త్రిమూర్తులు, బి.రాంబాబు ఆధ్వర్యంలో పెద్దసంఖ్యలో పార్టీ కండువాలు వేసుకున్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నచ్చాయని చేరినవారు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

చెత్తను తొలగించాలి

సమస్య: తూర్పులక్ష్మీపురంలో మురుగు కాలువల్లో చెత్త నిలిచిపోతోంది. దీంతో దోమల బెడద అధికమైంది.

- రాజేష్, తూర్పులక్ష్మీపురం

సమాధానం: కాలువలను పరిశీలించి శుభ్రం చేయిస్తాం.

- రామరాజు వర్మ, డిప్యూటీ ఎంపీడీవో

– న్యూస్‌టుడే, ఏలేశ్వరం

✆ ఉ॥ 10 - మ॥ 1

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

పేదల పెన్నిధి ఇందిర

ప్రత్తిపాడు: స్థానిక అంబేడ్కర్ కళామందిర్ వద్ద దివంగత ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతిని కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ధరణాలకోట శ్రీను, దాసరి సత్తిబాబు తదితరులు నివాళులర్పించారు.

అదృశ్యమైన వారిని సాంకేతికత సాయంతో గుర్తింపు

కిర్లంపూడి: కిర్లంపూడి మండలంలోని రాజుపాలెం, వీరవరం గ్రామాలకు చెందిన బాలిక, తల్లీబిడ్డా కనబడకుండా పోవడంతో సాంకేతిక సాయంతో హైదరాబాద్‌లో గుర్తించామని జగ్గంపేట సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. రాజుపాలెం గ్రామానికి చెందిన 17 ఏళ్ల బాలిక అదృశ్యమైనట్లు అక్టోబరు 28న కిర్లంపూడి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదుచేశారు. వీరవరం గ్రామానికి చెందిన మహిళ, తన నాలుగేళ్ల బిడ్డతో అదే నెల 17న కనిపించడంలేదని ఫిర్యాదు అందింది. వీరి వద్ద సెల్‌ఫోన్‌ల ఆధారంగా హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో బాలిక, మెహిదీపట్నంలో తల్లీబిడ్డా ఉన్నట్లు గుర్తించారు. కిర్లంపూడి పోలీసులు వెళ్లి వారిని సురక్షితంగా తీసుకువచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

మద్యం తాగడంపై ప్రశ్నించడంతో దాడి

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: బహిరంగ ప్రదేశంలో మద్యం తాగడాన్ని ప్రశ్నించిన వ్యక్తిపై కొందరు యువకులు దాడికి తెగపడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి. ప్రత్తిపాడుకు చెందిన అంబటి నాగేశ్వరరావు గ్రామంలోని హైస్కూల్ వైపు వెళ్తుండగా రహదారి పక్కనే కొందరు యువకులు మద్యం తాగుతూ కనిపించారు. వారిని తప్పించుకుని వెళ్తూ ఇదేంపని ప్రశ్నించడంతో వారిలో ఒకరు ద్విచక్రవాహనంపై వచ్చి నాగేశ్వరరావును ఢీకొట్టాడు. దీంతో అతని కాలుకు గాయం కావడంతో ప్రత్తిపాడు సీహెచ్‌సీలో చికిత్స పొందుతున్నారు. దీనిపై ఫిర్యాదు అందడంతో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

దుకాణాల లీజు పునరుద్ధరిస్తూ నిర్ణయం

తుని, న్యూస్‌టుడే: పురపాలక సంఘ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ నార్ల భువన సుందరి అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశం శుక్రవారం నిర్వహించారు. అజెండాలోని అంశాలపై చర్చించిన సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న 110 పురపాలక దుకాణాల కాల పరిమితి ముగుస్తుండటంతో నిబంధనల ప్రకారం పునరుద్ధరించడానికి నిర్ణయం తీసుకున్నారు. పారిశుద్ధ్య విభాగానికి సంబంధించి రూ.4.98 లక్షలతో ముగ్గు, బ్లీచింగ్ కొనుగోలుకు, ఎస్‌ఏరోడ్డులో గుంతలకు సీసీ ప్యాచ్‌వర్క్ చేయడానికి రూ.94 వేలు కేటాయించారు. వైస్‌ఛైర్‌పర్సన్ కుచ్చర్లపాటి రూపాదేవి, కమిషనర్ ఎ.వెంకట్రావు, డీఈ చల్లకొండ నాగ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ పురోభివృద్ధికి సూచనలివ్వాలి

ఏలేశ్వరం: ఉద్యోగ విరమణ పొందిన వారంతా తాము పనిచేసిన సంస్థ పురోభివృద్ధికి విలువైన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఏలేశ్వరం ఆర్టీసీ డీఎం జీవీ సత్యనారాయణ, ఎంప్లాయీస్ యూనియన్ డిపో కార్యదర్శి యూబీఎం కుమార్ అన్నారు. ఏలేశ్వరం డిపోలో 37 ఏళ్లు కండక్టర్‌గా సేవలు అందించిన రామిశెట్టి బుజ్జి ఉద్యోగ విరమణ సందర్భంగా శుక్రవారం ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బీవీ రావు, నానిబాబు, కృష్ణ, రామారావు పాల్గొన్నారు.

అళ్వార్‌దాస్‌కు నివాళి

జగ్గంపేట: వాకర్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు ఎస్. అళ్వార్‌దాస్ 95వ జయంతిని జగ్గంపేటలో శుక్రవారం నిర్వహించారు. స్థానిక ఆర్యవైశ్య కల్యాణమండపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాకర్స్ డిస్ట్రిక్ట్ పాస్ట్ గవర్నర్ కొత్త కొండబాబు మాట్లాడుతూ సామాజిక సేవ, వినోదం అందించడం, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం వంటి సేవా కార్యక్రమాల ద్వారా పేద ప్రజలకు సహాయం అందిస్తున్నామన్నారు.

నాటు సారా కేసులో ముగ్గురి అరెస్టు

శంఖవరం: నాటు సారా తరలిస్తుండగా ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు శుక్రవారం తెలిపారు. గురువారం రాత్రి చేసిన దాడుల్లో మండపం సెంటర్ వద్ద ఆటోలో తరలిస్తున్న 72 లీటర్ల నాటు సారా, నాలుగు బస్తాల నల్లబెల్లం స్వాధీనం చేసుకుని విచారించామన్నారు. పెదమల్లాపురం పంచాయతీ పరిధి పోలవరం గ్రామంలోని తయారీ కేంద్రం వద్ద దాడులు నిర్వహించి 1500 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి సారా తయారీకి ఉపయోగించే గ్యాస్ సిలిండర్, వంటసామగ్రి, గ్యాస్ పొయ్యిని స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించారన్నారు. సీఐ సూర్యఅప్పారావు, అన్నవరం ఎస్సై శ్రీహరిబాబు, సిబ్బంది దాడుల్లో పాల్గొన్నారన్నారు.

దేశ సమైక్యతకు సర్దార్ కృషి

ఏలేశ్వరంలో పటేల్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

ఏలేశ్వరం, జగ్గంపేట, ప్రత్తిపాడు, తొండంగి, న్యూస్‌టుడే: దేశ సమైక్యతకు, అణగారిన వర్గాల అభ్యున్నతకి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ శ్రమించారని ఏలేశ్వరం విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు అలమండ దుర్గాప్రసాద్ అన్నారు. శుక్రవారం ఏలేశ్వరంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ● జగ్గంపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డి.చెన్నారావు ఆధ్వర్యంలో సర్దార్ జయంతిని నిర్వహించారు. ● ప్రత్తిపాడులో భాజపా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు సింగిలిదేవి సత్తిరాజు, జిల్లా ఉపాధ్యక్షురాలు తేజోమూర్తుల ఉషారాణి తదితరులు సర్దార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ● పెరుమాళ్లపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ మెహర్ ఆధ్వర్యంలో పటేల్ జయంతి నిర్వహించారు.

సంపద కేంద్రం.. వినూత్న పద్ధతులతో లాభం

గండేపల్లి, న్యూస్‌టుడే: చెత్త సంపద కేంద్రం అంటే దుర్వాసన వచ్చే వ్యర్థాలు, అపరిశుభ్రంగా ఉన్న ప్రాంగణాలు మనం చూస్తుంటాం. గండేపల్లి మండల పంచాయతీలోని సంపద కేంద్రం రకరకాల పండ్లు, కూరగాయల మొక్కలు, అరుదైన పాదులతో సుందరంగా దర్శనమిస్తోంది. ఇవే కాకుండా వివిధ రకాల కోళ్ల పెంపకంతో చూడ ముచ్చటగా ఉంటూ పంచాయతీకి ఆదాయం సమకూరుస్తోంది.

టర్కీ, గిన్నెకోళ్లకు మేతగా టమాటాలు వేస్తున్న కార్యదర్శి

వినూత్నంగా ఆలోచిస్తూ..

ఈ కేంద్రంలో వివిధ రకాల కూరగాయలతోపాటు పాటు బాతులు, టర్కీ, గిన్నికోళ్లు, పావురాలు, పిచుకలు మొదలైన వాటని పెంచుతున్నారు. గత ఎనిమిది నెలల్లో సేంద్రీయ ఎరువుల నుంచి, గ్రామం నుంచి వచ్చిన ప్లాస్టిక్ వ్యర్థాలను విక్రయించి రూ.37 వేలు ఆదాయాన్ని ఆర్జించారు.

ఆదాయం పెంచాం..

గండేపల్లి కార్యదర్శిగా విధులు చేపట్టి ఎనిమిది నెలలు అవుతుంది. గతంలో రూ.7.30 లక్షల ఉన్న ఆదాయాన్ని రూ.12 లక్షలకు పెంచాం.

- ఫణీంద్ర, కార్యదర్శి, గండేపల్లి

(c) eenadu

పండి పోయింది : ఈసారి.. నష్టాలకేనేమో టమాట రైతుల పరిస్థితి. చిక్కమగళూరు, చిక్కబళ్లాపుర, కోలారు జిల్లాల్లో ఇబ్బడి ముబ్బడిగా సాగైన ఈ పంటకు కనీస గిట్టుబాటు, మద్దతుధర దక్కని పరిస్థితి. విపణికి తరలించినా విక్రయించే దారిలేక.. చివరకు చిక్కమగళూరు శివార్లలో గుట్టలుగా పోసిన టమాటాను దిబ్బలకు తరలిస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది (న్యూస్‌టుడే, చిక్కమగళూరు)

అర్చకుడి ఇంట మృత్యుఘంట

ఇద్దరి మృతి.. మరో ఇద్దరు ఆస్పత్రిపాలు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : ఒకే కుటుంబానికి చెందిన నలుగురు బలవన్మరణానికి ప్రయత్నించిన ఘటన దేవనహళ్లి తాలూకా హెగ్గనహళ్లిలో దిగ్భ్రాంతి కలిగించింది. కుటుంబ పెద్ద కుమారప్ప (60) ఉరి వేసుకుని మరణించగా.. ఆయన కుమారుడు అరుణ్ (30) విషం తాగి గురువారం రాత్రి కన్నుమూశాడు. అదే సమయంలో విషం తాగిన కుమారప్ప భార్య రమా, కుమారుడు అక్షయ్‌ను చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించారు. వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. కుమారప్ప వృత్తి రీత్యా అర్చకుడు. గత వారాంతంలో తమ ఇంట్లో ఉన్న ఆవులను విక్రయించారు. ఆర్థిక సమస్యల్లోనే దుడుకు నిర్ణయాన్ని తీసుకుని ఉంటారని అనుమానిస్తున్నారు. విశ్వనాథపుర ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

పశుపోషకులను కడతేర్చిన ఏనుగు

'కెరెమనె'లో ఇద్దరి మృతి

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : శృంగేరి తాలూకా కెరెకట్టె సమీపంలోని కెరెమనె గ్రామంలో ఏనుగు దాడిలో హరీశ్, ఉమేశ్ అనే వ్యక్తులు శుక్రవారం ఉదయం మరణించారు. తమ పశువులకు గడ్డి తీసుకువచ్చేందుకు వెళుతున్న సమయంలో వారిద్దరిపై ఒకరి అనంతరం మరొకరిపై ఏనుగు దాడి చేసి చంపి వెళ్లిపోయింది. కుదురెముఖ జాతీయ ఉద్యానవనం పరిధి కార్యకలాపం అటవీ విభాగం నుంచి ఏనుగు వచ్చిందని గుర్తించారు. మృతుల కుటుంబాలను పరామర్శించేందుకు వచ్చిన శాసనసభ్యుడు జీవరాజ్ స్థానికుల ఆగ్రహాన్ని ఎదుర్కొన్నారు. మృతుల కుటుంబాలకు నిబంధనల ప్రకారం పరిహారం చెల్లిస్తామని జిల్లాధికారి మీనా నాగరాజ్, ఎస్పీ విక్రం అమటెలు స్థానికుల ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వన్యప్రాణులు తమ గ్రామంలోకి వస్తున్నాయని పలుసార్లు ఫిర్యాదు చేసినా ఒక్కసారి కూడా చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు ఆక్రోశించారు.

రైతుపై పులి పంజా

మైసూరు, న్యూస్‌టుడే : పులి దాడిలో సరగూరు తాలూకా కుర్ణేగ్రామ గ్రామ శివార్లలో దొడ్డనియంగయ్య (65) అనే రైతు మరణించారు. కూడగి గ్రామానికి చెందిన ఆయన మేకలు కాసేందుకు శుక్రవారం మరో ఇద్దరు రైతులతో కలిసి వెళ్లారు. ఆ సమయంలో పులి దాడి చేసి, దొడ్డనింగయ్యను నోట కరచుకుని వెళ్లింది. ఇద్దరు రైతులు పెద్దగా కేకలు వేయడంతో కొంత దూరం తీసుకువెళ్లిన దేహాన్ని వదిలి వెళ్లిపోయింది. అక్కడికి వెళ్లి చూసేసరికి ఆయన మరణించారు. సరగూరు పరిధిలో ఒక ఆడ పులిని పట్టుకోగా, మరో రెండు పులులు తిరుగుతున్నాయి. వాటిని బంధించేందుకు అటవీశాఖ సిబ్బంది శుక్రవారం నాడూ వేట కొనసాగించారు.

నీట మునిగి.. సోదరుల విషాదాంతం

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : ఆడుకుంటూ చెరువులో దిగిన ఆ అన్నదమ్ములు ఇద్దరి జీవితం విషాదాంతమైంది. ఈ ఘటన స్థానిక విశ్వేశ్వరయ్య లేఅవుట్‌లో చోటు చేసుకుంది. గురువారం రాత్రి నీట మునుగుతున్న వారిని స్థానికులు రక్షించి ఒడ్డుకు తీసుకువచ్చేలోగా సంజయ్ (6) అనే బాలుడు మరణించాడు. చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించగా, అతని అన్న జగన్నాథ్ (10) శుక్రవారం వేకువ జామున మరణించాడు. జ్ఞానభారతి ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఉళ్లాల ఉపనగరకు చెందిన సుబ్రహ్మణ్యం వీరి తండ్రి. ఆయన భవన నిర్మాణ పనులు చేస్తుండగా, తల్లి హౌస్‌కీపింగ్ ఉద్యోగిని. ట్యూషన్ ముగించుకుని గురువారం రాత్రి 8.30కి ఇంటికి వస్తున్న సమయంలో చెరువు వద్ద నీటిలో దిగి మునిగిపోయారు. వారితో కలిసి వస్తున్న ఒక బాలుడు కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అక్కడకు వచ్చి బాలల్ని బయటకు తీసినా, చివరకు ప్రయోజనం దక్కలేదు.

విశ్రాంత ఆచార్యుడి వికృతచేష్ట

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : ఓ మహిళ (37)ను లైంగికంగా వేధించిన ఆరోపణలపై బెంగళూరు విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యుడు బీసీ మైలారప్పను బసవేశ్వరనగర ఠాణా పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. పదవీ విరమణ అనంతరం ఆయన ఓ సేవా సంఘాన్ని ప్రారంభించారు. ఆ సంఘంలో పని చేసేందుకు ఆ మహిళ 2022లో చేరి 2024 మే వరకు కొనసాగింది. ఆమె భర్త 2024 చివరిలో కన్నుమూశారు. తన కుమారుని చావుకు నువ్వే కారణమంటూ అత్త ఆ మహిళపై మహాలక్ష్మి లేఅవుట్ ఠాణాలో ఫిర్యాదు చేసింది. ఆ సమయంలో నీకు మద్దతుగా ఉంటానని వచ్చిన మైలారప్ప తదుపరి కాలంలో తనపై అనుచితంగా ప్రవర్తించారని బాధిత మహిళ ఆరోపించింది. అతని కోర్కె తీర్చలేదని రహదారిపై అందరి ముందు దూషించి, జుట్టు పట్టుకుని కొట్టారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో వివరించింది. మైలారప్పను అరెస్టు చేసిన పోలీసులు విచారణ తీవ్రం చేశారు.

తిలకం పెట్టుకున్నాడని..

బెంగళూరు (గ్రామీణం): నెలమంగల సమీపంలోని ఇస్లాంపురలో ఒక వివాహానికి హాజరైన రాజు అనే వ్యక్తి భోజనానికి కూర్చున్న సమయంలో ఆహారాన్ని వడ్డించేందుకు నిరాకరించారు. వధువు తరపు బంధువులు పిలిచిన వివాహానికి ఆయన తిలకాన్ని (కుంకుమ) పెట్టుకుని వెళ్లారు. ముస్లింల వివాహానికి నుదుట సిందూరాన్ని పెట్టుకుని ఎలా వస్తావంటూ వరుడు తరపు వ్యక్తులు నిలదీశారు. భోజనం తినేందుకు కూర్చున్న వ్యక్తిని లేపవద్దని ఇతరులు సూచించినా.. వారు పట్టించుకోకుండా రాజును బయటకు పంపించిన ఘట్టం.. వీడియో స్థానికంగా వైరల్‌గా మారింది.

వైద్య విద్య పంట పండింది

ప్రభుత్వ కళాశాలల్లో సదుపాయాలే తీసికట్టు

వైద్య కోర్సుల్లో పెరిగిన ప్రవేశాలు

ప్రయోగ సదుపాయాలు అంతంతమాత్రమే

ఈనాడు, బెంగళూరు : కర్ణాటక వైద్య కళాశాలల్లో ఈ ఏడాది సీట్ల పంట పండింది. యూజీ, పీజీ స్థాయిలో ఈ ఏడాది జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) కేటాయించిన దేశవ్యాప్త సీట్లలో కర్ణాటకకు సింహభాగం దక్కింది. అదే సమయంలో ప్రభుత్వ కళాశాలల్లో సదుపాయాల లేమిని ఎన్ఎంసీ గుర్తించి చీవాట్లు పెట్టింది. మరో వైపు కౌన్సెలింగ్, సీట్ల కేటాయింపుల్లో తలెత్తే పాటించని విధానాలు విద్యార్థులను తీవ్ర అసహనానికి గురి చేయగా కోర్టు సైతం ఇందులో జోక్యం చేసుకుంది. మొత్తంగా 2025-26 ఏడాదిలో రాష్ట్రానికి వేలాది సీట్లు అదనంగా దక్కటంతో వైద్య కోర్సులు చేయాలన్న విద్యార్థుల ఆశయాలు కొంతైనా నెరవేరే అవకాశం ఉంది.

● అక్టోబరు 31 నాటికి రాష్ట్రంలో వైద్య కోర్సుల కౌన్సెలింగ్ చివరి విడత ప్రక్రియ ముగిసింది. ఈ ఏడాదికి మొత్తం 74 యూజీ వైద్య కళాశాలల్లో (24 ప్రభుత్వ, 47 ప్రైవేటు) మొత్తం వైద్య సీట్ల సంఖ్య 13,595కు పెరిగా గతేడాది కంటే 1200 సీట్లు అదనం. ఈ ఏడాది ఎన్ఎంసీ దేశవ్యాప్తంగా 5,794 సీట్లను వివిధ రాష్ట్రాలకు కేటాయించగా ఒక్క కర్ణాటకకు వెయ్యి సీట్లు దక్కాయి. పీజీ స్థాయిలోనూ రాష్ట్రానికి ఈ ఏడాది 422 సీట్లు అదనంగా కేటాయించారు. వీటితో ఈ ఏడాది పీజీ సీట్ల సంఖ్య 2,116కు చేరుకుంది. అటు యూజీ, పీజీ స్థాయిలో 1,700 అదనపు సీట్లను భర్తీ చేసే అవకాశం కర్ణాటక వైద్య కళాశాలలకు దక్కింది. వచ్చే నాలుగేళ్లలో మరో 75 వేల సీట్లను దేశవ్యాప్తంగా కేటాయించాలని ఎన్ఎంసీ ప్రణాళిక సిద్ధం చేసుకోగా రాష్ట్రానికి ఇందులో మెరుగైన సంఖ్యలో వాటా దక్కే అవకాశాలున్నాయి.

సదుపాయాలు అంతంతే..

సీట్లు పెరిగాయన్న సంతోషం ఉన్నా.. అది ప్రైవేటుకే ఎక్కువగా ఉపకరిస్తుంది. రాష్ట్రంలోని 24 ప్రభుత్వ కళాశాలల్లో సదుపాయాలు మెరుగుపడలేదని ఎన్ఎంసీ పేర్కొంది. ఈ కారణంతో ప్రభుత్వ కళాశాలల్లో సీట్ల పెంపునకు అవకాశం ఇవ్వలేదు. రానున్న రోజుల్లో సదుపాయాలు మెరుగుపరుచుకుంటే సీట్ల పెంపునకు అవకాశం కల్పిస్తామని ఎన్ఎంసీ హామీ ఇచ్చింది. పీజీ స్థాయిలోనూ రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 572 సీట్లను పెంచాలని మనవి చేసినా కళాశాలల్లో సిబ్బంది, ప్రయోగశాలల కొరత కారణంగా అదనపు సీట్ల సంఖ్యను 422కు మాత్రమే పరిమితం చేసింది. ఈ ఏడాది రామనగర, బాగల్‌కోటెల్లో కొత్త కళాశాలలు ప్రారంభించేందుకు సర్కారు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందుకు రూ.450 కోట్లను బడ్జెట్‌లో కేటాయించారు. మరోవైపు ప్రైవేటు భాగస్వామ్యంతో కోలారు, తుమకూరుల్లోనూ కళాశాలలు ప్రారంభించేందుకు కసరత్తు జరుగుతోంది.

వారి సీటుపైనే ఆసక్తి..

ఈ ఏడాది కౌన్సెలింగ్‌లో ఇటీవల ముగిసిన మూడో విడత ప్రవేశాల్లో అనుసరించిన విధానంపై విద్యార్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తొలి రెండు కౌన్సెలింగ్‌లలో సీట్లు పొందిన వాటిని పరిగణించకుండా మలివిడతలో సీటు కేటాయించటంపై విద్యార్థులు కోర్టును ఆశ్రయించారు. పైగా తొలిసారిగా ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 15శాతం సీట్లు ఎన్ఆర్ఐ కోటాగా కేటాయించటం, ఆ ఫీజు రూ.లక్ష నుంచి రూ.6 లక్షలకు, గరిష్ఠ ఫీజు రూ.45 లక్షలకు పెంచటంపై విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అర్హులైన సిబ్బంది, ఇతర సదుపాయాలు పెంచిన తర్వాతనే ఫీజు పెంపుపై దృష్టి సారిస్తామని వైద్య విద్యాశాఖ మంత్రి శరణప్రకాశ్ పాటిల్ వివరించారు.

పసుపు పచ్చ మార్గంలో పరుగులు తీసే పైలెట్ రహిత రైలు

మెట్రో.. మరో ముందడుగు!

బెంగళూరు (ఆడుగోడి), న్యూస్‌టుడే : భారతీయుల సిలికాన్‌వ్యాలీలో విస్తరించిన ఐటీ, బీటీ నడవాలను కలిపే బొమ్మసంద్ర-ఆర్‌వీ రోడ్డు మధ్య 19 కిలోమీటర్ల మెట్రో పసుపుపచ్చ మార్గంలో మరో పైలెట్‌రహిత రైలు శనివారం నుంచి పరుగులు తీయనుంది. ఇప్పటి వరకు నాలుగు రైళ్లు నిత్యం ఆ మార్గంలో సేవలందిస్తున్నాయి. వాటికి ఆగస్టులోనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ పచ్చజెండా ఊపడం తెలిసిందే. నిత్యం ఈ దారిలో 85 వేల నుంచి లక్ష మంది ప్రయాణిస్తున్నారు. ప్రతి ప్రాంగణంలో 15 నిమిషాలకు ఒక రైలు అందుబాటులో ఉంటోంది. ఐదో రైలు సంచారం ప్రారంభిస్తే.. పది నిమిషాలకు ఓ రైలు అందుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ ఏడాది ఆఖరుకల్లా మరో రెండు రైళ్లు సమకూరుతాయి.

పుస్తకప్రియుడి నిప్పుల వర్షం

పురస్కారాలు పరశురామ ప్రీతి

కోలారు, న్యూస్‌టుడే : అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న తనకు ప్రభుత్వం సాయం చేయలేదన్న బాధతో 'పుస్తక ప్రియ'గా గుర్తింపు పొందిన సాహితీవేత్త హరిహర ప్రియ తనకు వచ్చిన పుస్తకాలు, పురస్కారాలకు నిప్పు పెట్టి కాల్చివేశారు. మాలూరులో ఉంటున్న ఆయన గుండెపోటుకు గురై ఇటీవలే ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి తిరిగి వెళ్లారు. తన ఆర్థిక పరిస్థితి దిగజారిపోయిందని, వైద్య ఖర్చులకు సాయం చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, సాంస్కృతిక శాఖ మంత్రి శివరాజ్ తంగడగికి లేఖలు రాశారు. కోలారు జిల్లా పాలనా యంత్రాంగం సహకారంతో ప్రభుత్వానికి లేఖలు రాసినా ఏడాది నుంచి స్పందన కరవైంది. దీంతో ఆవేదనకు గురై రాజ్యోత్సవ పురస్కారం (1999), రాష్ట్రకవి కువెంపు మొదటి పురస్కారం (2000), కెంపేగౌడ పురస్కారం (2011), గౌరవ డాక్టరేట్, కర్ణాటక సాంస్కృతిక రాయబారి అవార్డు(2016)తో పాటు వివిధ సంఘ సంస్థలు ప్రదానం చేసిన పురస్కారాలు, ప్రమాణ పత్రాలు, తాను రచించిన పుస్తకాలను మంటల్లో వేసి కాల్చి వేశారు. తనకు సాయం చేసేందుకు ప్రభుత్వానికి మనసే రాలేదని, వైద్య చికిత్సలకు రూ.4.5 లక్షలను అప్పు చేయవలసి వచ్చిందని చెప్పారు. ఇదే బాధతో పుస్తకాలను, పురస్కారాలను కాల్చివేశానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

కాలిపోతున్న పురస్కారాలు, పుస్తకాలు

హరిహర ప్రియ సాధనలకు ప్రతిరూపాలు..

జయహో.. కన్నడ మాతా!

చందనవనంలో రాజ్యోత్సవ రాజసం!

.బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : ఒకప్పటి మైసూరు సంస్థానంతో పాటు పలు జిల్లాలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చి విశాల కర్ణాటకను ఏర్పాటు చేయాలని కన్నడ కుల పురోహితునిగా గుర్తింపు పొందిన ఆలూరు వెంకట రాయరు 1905లో పోరాటాన్ని ప్రారంభించి విజయం సాధించిన వేళ.. ఆవిర్భవించిన కన్నడ రాజ్యోత్సవం ఏయేటికాయేడు కొత్తకాంతులీనుతోంది. అప్పట్లోనే రాష్ట్ర పోరాటం కోసం పసుపు, ఎరుపు వర్ణాల్లో పతాకాన్ని రూపొందించారు. దేశంలో జమ్ము కశ్మీరు, కర్ణాటకలకే ప్రత్యేక పతాకాలు ఉన్నాయి. తమ పతాకానికి గుర్తింపు ఇవ్వాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి కర్ణాటక పంపిన వినతిని ఇప్పటి వరకు పరిష్కరించలేదు. స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం, గణతంత్రదేశంగా ప్రకటించేంత వరకు కర్ణాటక రాష్ట్ర ఏర్పాటును కోరుతూ పోరాటాలు కొనసాగాయి. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా 1956 నవంబరు 1న కొత్త రాష్ట్రం 'కర్ణాటక' ఏర్పడింది. ఆ సమయంలో కోలారు, బళ్లారి, బెళగావి, దక్షిణ కన్నడ జిల్లాలోని కొన్ని ప్రాంతాలు పొరుగు రాష్ట్రాలకు వెళ్లగా, మరికొన్ని కర్ణాటకలో వచ్చి చేరాయి. మైసూరు సంస్థానం, బాంబే, హైదరాబాద్, మద్రాసు ప్రెసిడెన్సీల్లో కన్నడ మాట్లాడే ప్రాంతాలను ఒక్కటి చేసి కర్ణాటక రాష్ట్రాన్ని ప్రకటించారు. బెళగావిలో ఈసారి యువత రాజ్యోత్సవాలను ఆచరించేందుకు ప్రత్యేక టీషర్టులు రూపొందించుకుని, ఉత్సవాలను ఘనంగా ఆచరించుకునేందుకు యువత, ఇంజినీరింగ్ విద్యార్థులు సిద్ధమయ్యారు. ఎంఈఎస్ ప్రతినిధులు జాతాలు, నిరసనలు వ్యక్తం చేయకుండా జిల్లాధికారి మహ్మద్ రోషన్ నిషేధాన్ని విధించారు.

బెళగావి: కిత్తూరు రాణి విగ్రహం వద్ద యువత

● కన్నడిగులకు భాషాభిమానం, సాహిత్యాభిమానం మెండు. ఎనిమిది మందికి జ్ఞానపీఠ పురస్కారాలు దక్కడమే ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. కువెంపు రచించిన 'జయ భారత జననియ తనుజాతె, జయహే కర్ణాటక మాతె...' గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించుకున్నారు. ప్రాచీన భాషా హోదాను దక్కించుకున్న అనంతరం కన్నడ విశ్వ విద్యాలయంలో ప్రత్యేక పీఠాన్ని ఏర్పాటు చేసుకున్నారు. విధానసౌధ ఆవరణలో కన్నడ మాత భువనేశ్వరిదేవి విగ్రహాన్ని ఆవిష్కరణకు సిద్ధం చేసుకున్నారు. ఈ ఏడాది 70 మందికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కన్నడ రాజ్యోత్సవ పురస్కారాలు ప్రదానం చేయనున్నారు. ఇది కన్నడిగులు ఆచరించుకునే పెద్ద పండగ అని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

జీవంలేని సిద్ధు సర్కారు

మండిపడిన శోభ కరంద్లాజె

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : ప్రజలకు అండగా ఉండవలసిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాణం లేదనే పరిస్థితి ఎదురవుతోందని కేంద్ర మంత్రి శోభా కరంద్లాజె వ్యాఖ్యానించారు. మహిళలపై నిరంతరం దౌర్జన్యాలకు పాల్పడే వారి సంఖ్య పెరుగుతోందని ఆక్రోశించారు. భాజపా ప్రధాన కార్యాలయం జగన్నాథ భవన్‌లో 'కిల్లర్ కాంగ్రెస్' పేరిట రూపొందించిన గోడ పత్రికను శుక్రవారం ఆమె విడుదల చేసి మాట్లాడారు. ఈ రెండేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా 1800కు పైగా మహిళలు, యువతులు, బాలికలపై లైంగిక దౌర్జన్యాలు, దాష్టీకాలు జరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. హుబ్బళ్లిలో నేహా హిరేమఠ్ హత్య, బెళగావి శాసనసభ సమావేశాల సమయంలో ఒక మహిళను వివస్త్రగా చేసి అవమానించడం, మూడుబిదిరెలో ఓ లెక్చరర్ అక్కడి విద్యార్థిని బెంగళూరుకు తీసుకువచ్చి అత్యాచారానికి పాల్పడడం, మైసూరులో బెలూన్లు విక్రయించేందుకు వచ్చిన బాలిక హత్యాచారానికి గురికావడం.. తదితర కేసుల్లో నిందితులకు కఠిన శిక్ష పడేలా చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ముఖ్యమంత్రి ఎవరు.. ఉప ముఖ్యమంత్రి ఎవరు? అనే అంశంలో నాయకుల మధ్య పోటీ తీవ్రమైందని ఎద్దేవా చేశారు. గత రెండున్నరేళ్లలో 20 మందికి పైగా అధికారులు ఆత్మహత్య చేసుకున్నారని, కులగణన చేయలేక ఆరుగురు గుండెపోటుకు గురి కాగా, బిల్లులు రాలేదని 15 మంది గుత్తేదారులు ఆత్మహత్య చేసుకొన్నారని వాపోయారు. కారుణ్య మరణానికి అవకాశం ఇవ్వాలని మరో గుత్తేదారు అర్జీ వేసుకున్న విషయాన్ని ప్రస్తావించారు. బెంగళూరులోని రహదారులు గుంతలమయమై.. వాహనదారుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నా ప్రభుత్వంలో స్పందన కరవైందని నిప్పులు చెరిగారు. బిహారులో కాంగ్రెస్ అభ్యర్థులకు నగదు సమకూర్చేందుకు కాంగ్రెస్ నాయకులు పోటీ పడుతున్నారని ఆరోపించారు. సమావేశంలో పార్టీ నాయకురాళ్లు భారతి శెట్టి, హేమలతా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న శోభా కరంద్లాజె

కుందానగరిలో నిర్వహించిన నిరసన ప్రదర్శనలో మహిళలు, గ్రామస్థులు

సారాసుర సంహారానికి పోరు

బెళగావి, న్యూస్‌టుడే : సారాయిపై నిషేధాన్ని విధించాలని కోరుతూ పలు గ్రామాల నుంచి కుందానగరికి వచ్చిన గ్రామస్థులు నిరసన జాతాను నిర్వహించారు. 'మద్య నిషేధ ఆందోళన' జిల్లా సంఘటనకు వేర్వేరు మహిళా సంఘాల ప్రతినిధులు సహకారాన్ని అందించారు. రాణి చెన్నమ్మ కూడలి నుంచి 500కు పైగా మహిళలు ప్రదర్శన నిర్వహించి, రాస్తారోకోకు దిగారు. ఆందోళనకారులకు కొందరు పురుషులూ మద్దతుగా నిలిచారు. పాన్, కిరాణా దుకాణాల్లోనూ సారాయి విక్రయిస్తున్నారని ఫిర్యాదులు చేస్తున్నా ప్రభుత్వం స్పందించలేదని పోరాటంలో పాల్గొన్న ఉద్యమకారిణి అనితా బెళగావకర్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇదే నినాదంతో తాము బెళగావి నుంచి బెంగళూరు వరకు పాదయాత్ర చేశామని గుర్తు చేశారు. సారాయిపై ప్రభుత్వం నిషేధాన్ని విధించి, చర్యలు తీసుకోకపోతే నవంబరు 25 నుంచి బెంగళూరు స్వాతంత్ర్య ఉద్యానంలో నిరవధిక దీక్షలు ప్రారంభిస్తామని ఆమె హెచ్చరించారు.

నాజూకు ఫోన్ స్థానే.. పాలరాయి

ఈనాడు, బెంగళూరు : పండగ రోజుల్లో మంచి డిస్కౌంట్ దొరికిందని ఓ స్మార్ట్ ఫోను బుక్ చేసిన బెంగళూరు టెక్కీ నిలువునా మోసపోయాడు. అమెజాన్ యాప్‌లో రూ.1.87 లక్షల విలువ చేసే సామ్‌సంగ్ స్మార్ట్ ఫోనును క్రెడిట్ కార్డు ఉపయోగించి మొత్తం సొమ్ము చెల్లించి బుక్ చేశాడు. నాలుగు రోజుల తర్వాత ఇంటికొచ్చిన ఆర్డర్ బాక్స్‌ను విప్పి చూసి.. అవాక్కయ్యాడు. ఆ బాక్స్‌లో వచ్చింది తెల్లటి పాలరాయి. ఈ ఆర్డర్ బాక్స్‌ను విప్పే తతంగాన్ని వీడియో తీసి వెంటనే ఆ కంపెనీకి ఫిర్యాదు చేశాడు. అంతటితో ఊరుకోక తనకొచ్చిన రాయి ముక్కను తీసుకుని కుమారస్వామి లేఅవుట్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఆ కేసును నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్(ఎన్‌సీఆర్‌పీ)లో నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మరోవైపు వినియోగదారుడి ఫిర్యాదు మేరకు చెల్లించిన మొత్తాన్ని తిరిగి పంపిన అమెజాన్ సంస్థ కూడా విచారణ చేపట్టింది.

అమెజాన్ బాక్స్‌లో కనిపించిన పాలరాయి

'దేశానికి సంఘ్‌పరివార్ చేసిందేమిటి?'

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : స్వాతంత్ర్య పోరాటంలో ఎలాంటి పాత్రలేని ఆర్‌ఎస్‌ఎస్, సంఘపరివార్ నేతలు ఇప్పుడు దేశభక్తులుగా మారిపోయారని, వారందరూ నకిలీ దేశభక్తులని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మండిపడ్డారు. మాజీ ప్రధానమంత్రి దివంగత ఇందిరాగాంధీ వర్ధంతి, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం బెంగళూరులోని కాంగ్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇద్దరి చిత్రపటాలకు ఆయన పుష్పార్చన చేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌ఎస్‌ఎస్‌ను పటేల్ నిషేధించారని గుర్తు చేశారు. దేశస్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్ తప్ప ఇతరులెవరూ త్యాగాలు చేయలేదన్నారు. దేశ సమగ్రత, ఐక్యత కోసం ఇందిరా గాంధీ తన ప్రాణాలు అర్పించారని గుర్తు చేశారు. దేశం కోసం ఇప్పటి వరకు ఆర్‌ఎస్‌ఎస్ నేతలు ప్రాణాలు అర్పించిన చరిత్ర ఉందా? అని ప్రశ్నించారు. బంగ్లాదేశ్ విముక్తి సమయంలో ఇందిరాగాంధీని దుర్గాదేవిగా వాజ్‌పేయీ కీర్తించారని గుర్తు చేశారు. ఇందిరా, పటేల్ ఆదర్శాలను ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మంత్రి డాక్టర్ మహదేవప్ప, మాజీ మంత్రి హెచ్.ఎం.రేవణ్ణ, కేపీసీసీ కార్యాధ్యక్షుడు చంద్రశేఖర్, ఎమ్మెల్సీ సలీం తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ, పటేల్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న సిద్ధరామయ్య

రక్షణకు సిద్ధం

మైసూరు జ్యోతినగరలోని పోలీసు శిక్షణ పాఠశాలలో తొమ్మిదో బ్యాచ్ మహిళా సివిల్ కానిస్టేబుళ్ల నుంచి శిక్షణ విభాగం ఏడీజీపీ అలోక్ కుమార్ శుక్రవారం గౌరవ వందనాన్ని స్వీకరించారు. శిక్షణ సమయంలో ప్రతిభ చూపించిన సిబ్బందికి ట్రోఫీలు, పతకాలను ప్రదానం చేస్తున్న దృశ్యం

– న్యూస్‌టుడే, మైసూరు

ఆ అడవి దున్న మృతి

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : వన్యప్రాణుల మార్పిడి పథకంలో భాగంగా హైదరాబాద్‌లోని నెహ్రూ జంతు ప్రదర్శనశాల నుంచి తీసుకువస్తున్న అడవి దున్న శుక్రవారం ఉదయం 11 గంటలకు మరణించింది. హైదరాబాద్ నుంచి బన్నేరుఘట్ట ఉద్యానవనానికి తీసుకువచ్చిన కొంత సమయానికే అది మరణించింది. మరణానికి కారణాన్ని గుర్తించవలసి ఉందని అధికారులు తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

లంబాడీ రాజసం.. వరించె రాజ్యోత్సవ కిరీటం

- ప్రత్యేక దుస్తుల తయారీతో ఖ్యాతి
- గిరిజన మహిళ శాంతిబాయి ప్రస్థానం

హస్తకళ లంబాడీ దుస్తులకు ఎంబ్రాయిడింగ్ చేస్తున్న శాంతిబాయి

బళ్లారి, న్యూస్‌టుడే: మారుమూల కుగ్రామంలో జన్మించిన ఓ గిరిజన మగువ అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతినార్జించారు.. తన శ్రమ, కళానైపుణ్యంతో గ్రామీణ ప్రాంతం నుంచి ఎదిగి దేశాధ్యక్షుడి చేతులమీదుగా సత్కారం అందుకునే ఘనత సాధించి ఆ సముదాయానికి కీర్తిప్రతిష్ఠలు ఆర్జించి పెట్టారు. . తాజాగా కర్ణాటక రాజ్యోత్సవ పురస్కారమూ ఆమెను వరించింది.. ఈ నేపథ్యంలో ఆమె ప్రస్థానంపై ప్రత్యేక కథనం. సండూరు తాలూకా సుశీలనగరలో నిరక్షరాస్యులైన కల్లళ్లి పీరానాయక్, సీతాబాయిల చివరి కుమార్తె శాంతిబాయి. కూలికెళ్తేనే ముద్ద నోట్లోకి పోయే పరిస్థితి వారిది. స్వగ్రామంలోనే 3వ తరగతి వరకు చదివి వంశపారంపర్యంగా వస్తున్న హస్తకళలైన లంబాడీ దుస్తులకు ఎంబ్రాయిడింగ్, రంగులు వేయడంపై ఆమె శిక్షణ పొంది దర్జీగా సంపాదించారు.. ఆమె తయారు చేసిన లంబాడీ దుస్తులను దేశ, విదేశాల్లో పరిచయం చేశారు. శాంతిబాయి సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి తాజాగా కర్ణాటక రాజ్యోత్సవ పురస్కారానికి ఎంపిక చేసింది.

ప్రతిభ ఒకరి సొత్తుకాదు

నాటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం చేతులమీదుగా పురస్కారం అందుకుంటూ..

శాంతిబాయి ప్రతిభ ఒకరి సొత్తు కాదని నిరూపించారు. తమ సంప్రదాయ దుస్తుల తయారీలో సిద్ధహస్తురాలుగా పేరొందారు. 2000లలో రాష్ట్రీయ బంజార వాల్ హ్యాంగింగ్ బైమినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ గుర్తింపు పొందారు. 2002లో నాటి రాష్ట్రపతి ఎ.పి.జె.అబ్దుల్ కలాం చేతులమీదుగా జాతీయ పురస్కారం అందుకున్నారు. దివంగత ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజపేయీ చేతులమీదుగా సత్కారం పొందారు. 2004 నుంచి 2012 వరకు స్వీడన్, స్పెయిన్, చైనా, స్విట్జర్లాండ్, తదితర దేశాల్లో హస్తకళ లంబాడీ ఎంబ్రాయిడింగ్ దుస్తుల ప్రదర్శన నిర్వహించి, విదేశీయులకు లంబాడీ దుస్తులను పరిచయం చేశారు. ఆమె హస్త కళాఖండాలు 2004 నుంచి 2012 వరకు యునెస్కో సీల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను పురస్కారాన్ని తెప్పించాయి. జెనీవాలో జరిగిన మేక్ ఇన్ ఇండియా- జియోగ్రాఫికల్ ఇండికేషన్స్ కార్యక్రమంలో శాంతిబాయి భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించడం విశేషం.

సంస్థ ప్రోత్సాహంతోనే గుర్తింపు

మగ్గంలో దుస్తులను తయారు చేస్తున్న శాంతిబాయి

నాకు ఈ రోజు రాజ్యోత్సవం పురస్కారం రావడం.. అప్పటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం, దివంగత ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయీల చేతులమీదుగా పురస్కారాలు అందుకోవడం, ఎనిమిది దేశాల్లో హస్తకళా లంబాడీ దుస్తులు ప్రదర్శించడానికి ఎం.వై.ఘోర్పడే స్థాపించిన కుశల కళా కేంద్రమే కారణం.. నేను 3వ తరగతి వరకే చదువుకున్నా. నాలో ప్రతిభను గుర్తించి వెన్ను తట్టి ప్రోత్సహించడంతోనే సాధ్యమైంది. మహిళలు సొంత కాళ్లపై నిలబడి స్వావలంబన జీవనం సాగించాలనేదే నా లక్ష్యం.

- **శాంతిబాయి, రాజ్యోత్సవ పురస్కార గ్రహీత సండూరు**

చరిత శోధన.. ఖ్యాతి సాధన

బళ్లారి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ప్రకటించిన కర్ణాటక రాజ్యోత్సవ పురస్కారానికి బళ్లారికి చెందిన ఆచార్య రవీంద్ర కోరిశెట్టర్ ఎంపికయ్యారు. ప్రస్తుతం ధార్వాడలో ఆయన విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రస్థానంపై ప్రత్యేక కథనం. బళ్లారి నగరంలో దక్షిణ భారతదేశ చరిత్రను కనుగొన్న వ్యక్తిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన చరిత్ర పరిశోధనలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది రాజ్యోత్సవ పురస్కారానికి ఎంపిక చేసింది. బళ్లారికి చెందిన రవీంద్ర కోరి శెట్టర్ కర్ణాటక విశ్వవిద్యాలయంలో పురావస్తుశాస్త్ర విభాగంలో ఆచార్యులుగా విధులు నిర్వహించి విశ్రాంతి పొందారు. భారతదేశంలోని ప్రముఖ పురాతత్వ చరిత్రకారుల్లో ఈయన ఒకరు.

సంగనకల్లు పురావస్తుశాలను సందర్శించిన గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్‌కు వివరిస్తున్న ఆచార్య రవీంద్ర కోరి సెట్టర్

పలు అంశాల వెలికితీత

ఆచార్య రవీంద్ర కోరిశెట్టర్

మహారాష్ట్రలోని టోబా అగ్నిపర్వతం (74,000 సంవత్సరాల పురాతనమైంది) బూడిదను కనుగొన్న ఆయన భారతీయ భౌగోళిక పురావస్తు శాస్త్ర పరిశోధనలు చేయడంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లాలోని జ్వాలాపురంలో అగ్నిపర్వత బూడిదను ఆయన కనుగొన్నారు. బళ్లారి సమీపంలోని సంగనకల్లులో కొండ, చుట్టుపక్కల ప్రాంతాల్లో అత్యంత ముఖ్యమైన తవ్వకాలను నిర్వహించారు. శిలాయుగంలో ప్రజలు సంగనకల్లు కొండలో జీవనం సాగించినట్లు తెలిపే ఆధారాలైన రాతితో తయారు చేసిన పరికరాలు, మట్టి కుండలు లభించాయి. కుడతిని సమీపంలోని బూదిగుప్ప వద్ద తవ్వకాలు చేసే సమయంలో మట్టితో చేసిన శవపేటిక లభించింది. వేర్వేరు ప్రాంతాల్లో లభించిన వస్తువుల కోసం బళ్లారి నగరం డా.రాజ్‌కుమార్ రహదారిలోని కన్నడ సముచ్ఛయ భవనం ఆవరణలో రాబర్ట్ బ్రూస్ ఫూట్ పురావస్తు శాలను స్థాపించడంలో ప్రాముఖ పాత్ర పోషించారు. భారతదేశంలో ఏకైక చారిత్రక పూర్వ మ్యూజియంగా గుర్తింపు పొందింది. రాయలసీమలో ఆయన చేసిన అధ్యయనాలు 3000 బీసీ కాలంలో దక్షిణ భారతదేశంలో వ్యవసాయం స్వతంత్రంగా అభివృద్ధి చెందిందని నిరూపించారు. మలప్రభ బేసిన్, కర్నూలు జిల్లాలో గుహల్లో చేసిన పరిశోధన ప్రారంభ మానవ వలసలు, రాతియుగం సంస్కృతులపై కీలకమైన ఆధారాలు లభించాయి. పదవీ విరమణ తర్వాతా ఆయన వారసత్వ అవగాహన, అంతర్ విభాగం పురావస్తు పరిశోధనలను కొనసాగిస్తుండటం విశేషం.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా...

అన్నికులాల (సాఫ్ట్‌వేర్) ఉద్యోగస్తుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు అన్ని కులాల (సాఫ్ట్‌వేర్) ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', అన్ని కులాల (సాఫ్ట్‌వేర్) ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (శనివారం, నవంబరు 01న), రేపు (ఆదివారం, నవంబరు 02న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099, 91547 72006 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

హుబ్బళ్లి-గుంతకల్లు నడుమ మెము రైలు ప్రారంభం

హొసపేటె, న్యూస్‌టుడే: రాష్ట్ర రాజధానిలో మాత్రమే సంచరిస్తున్న మెము (మెయిన్‌లైన్ ఎలక్ట్రికల్ మల్టిపుల్ యూనిట్) రైలు శుక్రవారం నుంచి ఉత్తర కర్ణాటకలోనూ అందుబాటులోకి వచ్చింది. నైరుతి రైల్వే హుబ్బళ్లి విభాగం వారు హుబ్బళ్లి-గుంతకల్లు నడుమ మెము రైలును నడుపుతున్నారు. ఇంతకు ముందు ఈ ప్రాంతాల నడుమ సాధారణ రైలు రాకపోకలు సాగించేది. ప్రస్తుతం ఆరంభించిన రైలు కేవలం విద్యుత్తుతోనే నడుస్తోంది. దీనికి మూడు ఇంజిన్లు ఉండటం ప్రత్యేకం. ఇందులో జీపీఎస్ సౌకర్యం ఉండటంతో ముందు వచ్చే స్టేషన్ వివరాలపై ప్రయాణికులకు సమాచారమూ అందుతుంది. హుబ్బళ్లి నుంచి ఉదయం 7.45కి బయల్దేరి 11 గంటలకు హొసపేటె వస్తుంది, ఇక్కడి నుంచి బయల్దేరి బళ్లారి గుండా మధ్యాహ్నం 2.30 గంటలకు గుంతకల్లు చేరుకుంటుంది. 3.30 గంటలకు గుంతకల్లు నుంచి బయల్దేరి సాయంత్రం 6.30 గంటలకు హొసపేటె, 10.30 గంటలకు హుబ్బళ్లి చేరుకుంటుంది. హొసపేటె నుంచి హుబ్బళ్లికి రూ.35, బళ్లారికి-రూ.20, గుంతకల్లు-రూ.30 టికెట్ ధర ఖరారు చేశారు. ఈ ప్రాంతాల నడుమ మెము రైలు నడపాలని ఏడాది నుంచి అధికారులపై ఒత్తిడి తేవడంతో ఈ రైలు సేవలు ప్రారంభమయ్యాయని విజయనగర రైల్వే వినియోగదారుల సలహా సమితి ముఖ్యులు వై.యమునేశ్, కుడతిని మహేశ్ తెలిపారు.

హుబ్బళి-గుంతకల్లు నడుమ ప్రారంభమైన మెము రైలు

న్యాయస్థానాలు పవిత్ర మందిరాలు

రాష్ట్ర ఉప లోకాయుక్త వీరప్పను సత్కరిస్తున్న కొప్పళ న్యాయవాదులు

గంగావతి,న్యూస్‌టుడే: న్యాయస్థానాలను పవిత్ర మందిరాలుగా రాష్ట్ర ఉప లోకాయుక్త న్యాయమూర్తి బి.వీరప్ప వర్ణించారు. కొప్పళలో న్యాయవాదుల సంఘం నిర్వహించిన సార్వజనిక పరిపాలన, లోకాయుక్త చట్టంలో న్యాయవాదుల పాత్ర అనే ఉపన్యాస కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. న్యాయస్థానాలకు కులమతాల భేదం లేదన్నారు. దీనికి ప్రతి ఒక్కరూ తలొంచాల్సి ఉంటుందన్నారు. న్యాయంకోసం ప్రజలు దీన్ని ఆశ్రయిస్తారన్నారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు, ఇక్కడ పనిచేసే సిబ్బంది అందరి సంకల్పం న్యాయం ఇవ్వడమే అన్నారు. ఇక్కడ కేసుల పరిష్కారానికి న్యాయవాదుల పాత్ర కీలకం అంటూ సామాజిక జీవితంలో కష్టాలకు లోనైన వారికి న్యాయం కల్పించాలన్నారు. న్యాయమూర్తులు సి.చంద్రశేఖర్, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఏవీ కణవి, రాయచూరు లోకాయుక్త ఎస్పీ సతీశ్ చిట్టాగుబికబ పాల్గొన్నారు.

'సెమీకండక్టర్' వ్యవస్థ బలోపేతం

ఒప్పందపత్రాలు ప్రదర్శిస్తున్న ఇరు సంస్థల ప్రతినిధులు

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : భారత్‌లో సెమీ కండక్టర్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయాలని ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్ అసోసియేషన్, గ్లోబల్ సెమీ కండక్టర్ అలయెన్స్ సంస్థల ప్రతినిధులు పంకజ్ మహీంద్రూ, జోడి షెల్టర్ పేర్కొన్నారు. ఆయా రాష్ట్రాల్లో పారిశ్రామిక విధానాలకు అనుగుణంగా సెమీకండెక్టర్ విభాగంలో పెట్టుబడులు వెల్లువెత్తుతున్నట్లు తెలిపారు. నగరంలో నిర్వహించిన సెమీకండక్టర్ లీడర్‌షిప్ సదస్సులో పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు సంతకాలు చేసిన ఒప్పందపత్రాలను వారు మార్చుకున్నారు. జాతీయ, అంతర్జాతీయ అవసరాలకు అనుగుణంగా బహుళ జాతీయ సంస్థలు కర్ణాటకతో పాటు, ఇతర రాష్ట్రాల్లో పరిశ్రమలను నెలకొల్పుతున్నాయని పంకజ్ మహీంద్రూ గుర్తు చేశారు. ఆటోమోటివ్, వినియోగదారుల ఎలక్ట్రానిక్స్, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా దేశీయ సిలికాన్ వినియోగాన్ని పెంచేందుకు ఉన్న అవకాశాలను గుర్తించే దిశగా కేంద్ర ప్రభుత్వం రూ.76 వేల కోట్లను ఖర్చు చేస్తోందని తెలిపారు. సదస్సులో కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార శాఖ అదనపు కార్యదర్శి అమితేశ్ కుమార్ సిన్హా, ఫోరం అధ్యక్షుడు డాక్టర్ రణధీర్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

బీఐటీఎంసీ కళాశాల విద్యార్థుల ఐక్యతా ప్రదర్శన

నగరంలో ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

బళ్లారి, న్యూస్‌టుడే: ఉపప్రధాని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా బీఐటీఎం కళాశాల విద్యార్థులు బళ్లారి నగరంలో శుక్రవారం ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక సుధాక్రాస్ నుంచి కనక దాసు కూడలి వరకు ఈ ప్రదర్శన కొనసాగింది. అధ్యాపకులు అశోక్, లక్ష్మీరెడ్డి, స్నేహ, పంపనగౌడ, దత్తాత్రేయ, బసవరాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

వాతలు తేలేలా కొట్టింది..

శివమొగ్గ, న్యూస్‌టుడే : పక్కనే కూర్చున్న ఉన్న సహాధ్యాయిని కొరికిన మూడున్నరేళ్ల బాలుడ్ని అంగన్‌వాడీ సహాయకి హేమమ్మ ఒళ్లంతా వాతలు తేలేలా కొట్టింది. అది చాలదన్నట్లు చాకును నిప్పులో కాల్చి రెండు చోట్ల వాతలు పెట్టింది. సొరబ తాలూకా చిక్కకసవి గ్రామంలో ఈ ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. బాలుడు ఏడుస్తూ ఇంటికి వెళ్లిపోవడంతో ఆమె అంగన్‌వాడీ నుంచి పరారైంది.

ఆలయ ఆవరణలో అర్చకుల సందడి

మేలుకోటెలో అష్ట తీర్థోత్సవం


శ్రీదేవి, భూదేవితో చెలువనారాయణ స్వామి

మండ్య, న్యూస్‌టుడే : మేలుకోటె చెలువ నారాయణ స్వామి వారికి అష్ట తీర్థోత్సవాన్ని నిర్వహించారు. రాజముడి కిరీటాన్ని ధరించిన స్వామివారి ఉత్సవమూర్తిని శ్రీదేవి, భూదేవిలతో ఆలయం వీధిలో ఊరేగించారు. సంతానాన్ని కోరుకుంటున్న భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు. వేద పుష్కరిణి, ధనుష్కోటి, యాదవ తీర్థం, దర్భ తీర్థం, పలాశరతీర్థం, పద్మతీర్థం, నరసింహ తీర్థం, నారాయణ తీర్థం, వైకుంఠ గంగల్లో స్వామివారి పాదాలకు అభిషేకం చేసిన అనంతరం భక్తులు ఆయా తీర్థాల్లో పవిత్ర స్నానాలు చేశారు. ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని ఆయా తీర్థాలకు వెళ్లే మార్గాల్లో ఉన్న తేనెతుట్టెలను ముందు జాగ్రత్తగా తొలగించారు. యతిరాజ దాసర గురుపీఠంలో పూజల అనంతరం భక్తులకు పాటు, పండ్లు వితరణ చేశారు. స్థానాచార్యుడు శ్రీనివాస నరసింహన్, పార్థసారథి ధార్మిక కైంకర్యాలను నిర్వహించారు.

సాహిత్య పుష్ప విలాసం!

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే


కన్నడ పుస్తక ప్రాధికార నుంచి సన్మానం స్వీకరిస్తూ..

కన్నడ కవయిత్రి, నాటక రచయిత్రి, సాహిత్య విమర్శకురాలు, సాహిత్య పరిశోధకురాలు, కర్ణాటక రచయిత్రుల సంఘం అధ్యక్షురాలు డా. హెచ్.ఎల్.పుష్ప ప్రతిష్ఠాత్మక ప్రభుత్వ రాజ్యోత్సవ అవార్డుకు ఎంపిక కావడంపై అమిత ఆనందం వ్యక్తం చేశారు. ఈ అవార్డు అంతకుమించి బాధ్యత కూడా పెంచిందని ఆమె ప్రతిస్పందించారు. కన్నడ సాహిత్య రంగానికి తనదైన బాణిలో సేవలందించి పాఠకుల మనసుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.

జననం: 1962లో దొడ్డబళాపుర-హొసహళ్లి

తల్లిదండ్రులు: కమలమ్మ, లక్ష్మేగౌడ

విద్య: బెంగళూరు విశ్వవిద్యాలయం నుంచి స్నాతకోత్తర డిగ్రీ (కన్నడ భాష)

పీహెచ్‌డీ: హంపీ విశ్వవిద్యాలయం నుంచి కన్నడ నాటకగళల్లి మై మనస్సుగళ (అంశం)

తొలిరచన: అమృతమతి స్వగత అనే కృతి.

వృత్తి: 1984 నుంచి కన్నడ ఉపన్యాసకురాలిగా(లెక్చరర్), ప్రిన్సిపల్‌గా సేవలందించి పదవీ విరమణ.

సంపాదకత్వం: ఆమె భర్త ఆర్.జి.హళ్లినాగరాజ్ నిర్వహిస్తున్న అన్వేషణ అనే సాహిత్య పత్రికకు గౌరవ సంపాదకురాలిగా విధులు.

అపూర్వ రచనలు..

అమృత మతియ స్వగత, గాజుగోళ, లోహదకణ్ణు, సోలాబరస్ హుడుగరు హాగూ ఎక్కదబీజ తదితర కవనాలు కన్నడనాట ఆమెకు కీర్తిని సంపాదించి పెట్టాయి. అలాగే భూమియల్ల ఇవళు, స్యాఫో ఒందునీలాగ్ని(ఒక గ్రీకు కవయిత్రి జీవితాన్ని గురించిన నాటకం), గెల్లలార్కుమే మృత్యురాజనం, మహాపర్వ తదితర నాటకరచనలు, వచన సాహిత్య హాగూ స్త్రీత్వద కల్పనే, గంధగాళి, స్త్రీ అందరే అష్టే సాకే, తదితర విమర్శనాకృతులు

పురస్కారాలెన్నెన్నో..

సాహిత్య రంగంలో ఆమెను వరించిన ప్రశస్తులు, బిరుదులకు లెక్కేలేదు. ఆర్యభట్ట(1992), మతోశ్రీ రత్నమ్మ హెగ్గడే ప్రశస్తి, ధార్వాడ విద్యావర్ధక సంఘం ప్రశస్తి, ఉదయభారతి జాతీయ ప్రశస్తి, ఒడిశా, కేంద్ర ప్రభుత్వ సంయుక్తంగా 'రాత్రిరాణి' అనే కవన సంకలనానికి ప్రశస్తి. కర్ణాటక సాహిత్య అకాడమీ ప్రశస్తి, (2004, 2009) దినకర దేశాయ్ కావ్య ప్రశస్తి, సాహిత్య శ్రీ ప్రశస్తి, ఆఫ్రికాకు చెందిన ప్రసిద్ధ కవయిత్రి మాయా ఎంజులో పేర ప్రశస్తి ఇలా అనేకానేకం ఆమెను వరించాయి.

పాఠ్యాంశాలుగా..

ఆమె రచించిన అమృతమతి స్వగత కవన సంకలనం బెళగావి, శివమొగ్గ విశ్వవిద్యాలయం డిగ్రీ తరగతికి పాఠ్యపుస్తకం. అలాగే గెల్లలార్కుమే మృత్యురాజనం అనే నాటక కృతి బెంగళూరు విశ్వవిద్యాలయంలో ఐదేళ్ల పాటు పాఠ్యపుస్తకంగా ఉంది. వివిధ సాహిత్య వేదికలపై విద్యాలయాల్లో ఆమె ప్రసంగాలు సాహిత్యాభిమానులు, విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా నిలిచాయి. డా.పుష్ప కీర్తికిరీటంలో ఈ రాజ్యోత్సవ అవార్డు మరో కలికితురాయి..

దర్శన్ విచారణ వాయిదా

బెంగళూరు (గాంధీనగర): చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామి హత్య కేసులో అభియోగపత్రానికి అనుగుణంగా విచారణను సోమవారం (నవంబరు 3) నుంచి ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని 57వ సీసీహెచ్ న్యాయస్థానం శుక్రవారం ప్రకటించింది. ఈ కేసులో చిత్రరంగ నటులు దర్శన్, పవిత్రాగౌడతో పాటు మరో నలుగురు నిందితులను వీడియో కాన్ఫరెన్సు ద్వారా విచారణకు హాజరు పరిచారు. తన కక్షిదారుడిని నేరుగా న్యాయస్థానం ముందు హాజరు పరచాలని, అభియోగపత్రానికి అనుగుణంగా రెగ్యులర్ విచారణకు కనీసం రెండు వారాల సమయం ఇవ్వాలని దర్శన్ తరపు న్యాయవాది సునీల్ కోరారు. అంతసమయం ఇవ్వడం సాధ్యం కాదని స్పష్టం చేసిన న్యాయస్థానం, తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది. మీ కక్షిదారునితో భేటీ కావాలంటే కారాగారానికి వెళ్లి అధికారుల వద్ద అర్జీ వేసుకోవాలని సునీల్‌కు సూచించింది. దర్శన్‌తో న్యాయవాదుల భేటీకి అవకాశం కల్పించాలని కారాగారం అధికారులను న్యాయస్థానం ఆదేశించింది.

పులి వేట తీవ్రం

మైసూరు, న్యూస్‌టుడే : సరగూరు తాలూకా బెణగెరె గ్రామంలో రాజశేఖర అనే రైతును కడతేర్చిన పులిని బంధించేందుకు అటవీశాఖ సిబ్బంది బరిలోకి దిగారు. భీమ, మహేంద్ర అనే ఏనుగులతో పాటు 130 మంది అటవీశాఖ సిబ్బంది పులి కోసం గాలింపు తీవ్రం చేశారు. ఒక ఆడపులిని బంధించిన సిబ్బంది, మరో రెండు పులుల కోసం చుట్టుపక్కల గ్రామాల్లో కూంబింగ్ కొనసాగించారు.

EENADU Classifieds

REAL ESTATE

FLAT FOR SALE

KR మార్కెట్‌కు దగ్గరలోని సీగేహళ్లిలో 1230 Sqft. వెస్ట్ ఫేసింగ్, ఉడ్ వర్క్, కార్ పార్కింగ్‌తో DB ఫ్లాట్ అమ్మబడును. Cell: 81791 42938.

PROPERTY FOR SALE

Urgent Sale Brand New 4 Star FC Hotel 27 Cr Tourism Hotspot Alleppey Kerala. ✆ 7034608000, 8848252330.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

వయనాడుపై మమకారమేలనో?

విపక్షనేత అశోక్

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : కర్ణాటకలో పర్యాటక ప్రాంతాలను ప్రోత్సహించవలసిన రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ (కేఎస్‌టీడీసీ) కేరళలోని వయనాడుకు ప్రత్యేక ప్యాకేజ్‌లను వేస్తోందని విపక్ష నేత ఆర్.అశోక్ అభ్యంతరం తెలిపారు. గతంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్, ఇప్పుడు ప్రియాంక అక్కడి నుంచి గెల్చారన్న ఉద్దేశంతో ప్రత్యేక ప్యాకేజ్‌లను వేసి, పర్యాటకులు అక్కడకు వెళ్లేలా ప్రభుత్వం ఒత్తిడి చేస్తోందని ధ్వజమెత్తారు. నకిలీ గాంధీలను మెప్పించేందుకు ఇతర ప్రాంతాలకు ప్యాకేజ్‌లను తగ్గించి, వయనాడుకు ఎందుకు ప్రాధాన్యం ఇస్తున్నారని ప్రశ్నించారు. వయనాడు జిల్లాకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య 'ఫండ్ రైజర్'గా వ్యవహరిస్తున్నారని నిప్పులు చెరిగారు. గతంలో ఏనుగు దాడిలో ఒక మలయాళీ చనిపోతే, కర్ణాటక ప్రభుత్వం రూ.15 లక్షల పరిహారాన్ని ఇచ్చిందని గుర్తు చేశారు. వయనాడులో విపత్తు సంభవించిన సమయంలో రూ.15 కోట్లతో వంద ఇళ్లను నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కర్ణాటకలో వరదతో ఆస్తి, ప్రాణ నష్టానికి గురైన వారికి పరిహారాన్ని అందించేందుకు మనసు రావడం లేదని ట్వీట్ చేసి విమర్శలు గుప్పించారు.

సంపులో పడి బాలుడు మృతి

కోలారు, న్యూస్‌టుడే : మాలూరు తాలూకా కడదనహళ్లి గ్రామంలోని పాఠశాల నీటి సంపులో పడి నాలుగో తరగతి విద్యార్థి సురేంద్ర (9) మరణించాడు. గురువారం మధ్యాహ్నం పాఠశాలలో భోజనం చేసిన అనంతరం చేయి కడుక్కునేందుకు వెళుతున్న సమయంలో మూత తెరచి ఉన్న సంపులో పడి మరణించాడు. ప్రధానోపాధ్యాయుడు శేఖర్ బాబు, వంట సహాయకురాలు వసంతమ్మ నిర్లక్ష్యంతోనే తన కుమారుడు మరణించాడని మృతుని తల్లి గీత ఇచ్చిన ఫిర్యాదుతో మాలూరు ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఎమ్మెల్యే కేవై నంజేగౌడ, తహసీల్దారు ఎంవీ రూప, తాలూకా పంచాయతి ఈఓ వి కృష్ణప్ప, బీఈఓ బీపీ కెంపయ్య తదితరులు సురేంద్ర కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

బళ్లారి: పరుగు తీస్తున్న యువత, మాదక ద్రవ్యాల నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనలపై ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్పీ, జడ్పీ సీఈవో, ఏఎస్పీ తదితరులు

గనినాడులో ఐక్యతా పరుగు

బళ్లారి, న్యూస్‌టుడే: భారతదేశం భిన్నత్వంలో ఐక్యతను ప్రకటించిన దేశం. ప్రపంచంలో జాతీయ ఐక్యతను ప్రకటించిన దేశమని జిల్లా పోలీస్ అధికారి డా.వి.జె.శోభారాణి పేర్కొన్నారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పోలీస్ క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు సమైక్యతా నిర్మాత సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి, జాతీయ ఐక్యతా దినోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన మారథాన్‌ను ఎస్పీ ప్రారంభించి మాట్లాడారు. భారతదేశం ఏకీకరణకు నాయకత్వం వహించిన ఉక్కు మనిషిగా పేరుపొందిన పటేల్ అపారమైన కృషి చేశారన్నారు. సర్దార్ ఉక్కులాంటి దృఢత్వమే దేశ ఐక్యతకు కారణమైందన్నారు. ప్రజలు ఆన్‌లైన్ మోసాలకు ఎక్కువ బలవుతున్నారు. ఎవరైనా వ్యక్తి ఫోన్ చేసి వ్యక్తిగత సమాచారం అడిగితే సమాధానం ఇవ్వకూడదన్నారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. జిల్లా పంచాయతీ సీఈవో మహమ్మద్ హ్యారీస్ సుమైర్ మాట్లాడారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ.. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తరలివచ్చిన వారితో ప్రతిజ్ఞ చేయించారు.

విజేతలు వీరే: మారథాన్‌లో పురుషుల విభాగంలో పురుషోత్తమ (ప్రథమ), శివానంద్(ద్వితీయ), సునీల్ బెళగావి(తృతీయ) నిలిచారు. మహిళల విభాగంలో షాహీన్ హుబ్బళ్లి (ప్రథమ), శిరీష బళ్లారి (ద్వితీయ), విజయలక్ష్మి ధార్వాడ (తృతీయ) స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రథమ రూ.10వేలు, ద్వితీయ రూ.5వేలు, తృతీయ రూ.3వేలు నగదు, ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో బసవరాజ్, ఏఎస్పీ నవీన్‌కుమార్, డీఎస్పీలు నందారెడ్డి, ప్రసాద్ గోఖలె, మాలతేష కోనబేవు, తిప్పేస్వామి, సంతోష్ చౌవ్హాణ్, సీఐలు అయ్యనగౌడ పాటీల్, రవీచంద్ర, హనుమంతప్ప, చందనగోపాల్, జిల్లా హోంగార్డ్ కమాండర్ షేక్‌సాబ్ పాల్గొన్నారు.

(c) eenadu

బళ్లారి

● బళ్లారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

కార్యక్రమంలో పాల్గొన్న రైతులు, అధికారులు

సేద్యంలో యంత్రాల వినియోగంపై అవగాహన

కంప్లి, న్యూస్‌టుడే: తాలూకాలోని చిక్క జాయిగనూరులో సేద్యంలో యంత్రాల వినియోగంపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కంప్లి రైతు సంపర్క కేంద్రం, ధర్మస్థల గ్రామాభివృద్ధి యోజన సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించాయి. వ్యవసాయ శాఖ అధికారిణి నాజనిన్ నదాఫ్ మాట్లాడుతూ యంత్రాల ద్వారా నాటే విధానాన్ని వివరించారు. యోజన కృషి అధికారి సంజు కుమార్ కలుపు తీయడం, వరి కోత విధానాన్ని తెలిపారు. జీపీ అధ్యక్షురాలు కవిత, కృషి అధికారిణి జ్యోతి, రేణుక రాజ్, రైతులు పాల్గొన్నారు.

రెండో పంటకు నీటిని విడుదల చేయాలి

బళ్లారి, న్యూస్‌టుడే: రెండో పంట రబీకి తుంగభద్ర జలాశయం నుంచి నీటిని విడుదల చేయకపోతే ఆందోళన చేస్తామని తుంగభద్ర రైతు సంఘం అధ్యక్షుడు పురుషోత్తమ గౌడ తెలిపారు. శుక్రవారం పత్రికాభవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తుంగభద్ర జలాశయంలో ఆశించిన స్థాయిలో వరదనీరు ఉంది. వృథగా నదికి విడుదల చేయకుండా తుంగభద్ర జలాశయంలో నిల్వ చేసుకుని రెండో పంటకు నీటిని విడుదల చేయాలని కోరారు. ఈ ఏడాది మంచి వర్షాలు కురుస్తున్నాయి. రెండో పంటకు శాస్త్రీయంగా నీటిని విడుదల చేయవచ్చని సలహా ఇచ్చారు. శనివారం నుంచి రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా బాధ్యమంత్రులకు వినతిపత్రాలు అందజేస్తామని తెలిపారు. నాయకులు వీరభద్రయ్య, భీమణ్ణ, శివయ్య, గోవిందప్ప, దాసప్ప, వీరనగౌడ, రాజగౌడ, శ్రీధర్ పాల్గొన్నారు.

నేడు మంత్రి రహీంఖాన్ రాక



మంత్రి రహీంఖాన్

బళ్లారి, న్యూస్‌టుడే: మంత్రి రహీంఖాన్ శనివారం ఉదయం 9 గంటలకు స్థానిక రాజ్‌కుమార్ రహదారిలోని ప్రభుత్వ మున్సిపల్ పదవీ పూర్వ కళాశాల క్రీడామైదానంలో నిర్వహించే కర్ణాటక రాజ్యోత్సవం కార్యక్రమంలో పాల్గొని జెండా ఎగురవేస్తారు. వివిధ కార్యక్రమాల్లో మంత్రి పాల్గొంటారని వ్యక్తిగత కార్యదర్శి మురళీధర తెలిపారు.

ప్రభుత్వమే మొక్కజొన్న కొనాలని నిరసన

డీసీ కార్యాలయ ఆవరణలో నిరసన తెలియజేస్తున్న సంఘం అధ్యక్షుడు, సభ్యులు, రైతులు

బళ్లారి, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని కోరుతూ అఖిల భారత రైతు కృషి కార్మికర సంఘం (ఏ.ఐ.కె.కె.ఎం.ఎస్.) ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పాలనాధికారి కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు గోవింద్ మాట్లాడుతూ మిరప, వరి పంటలకు మద్దతు ధర లేకపోవడంతో ఎక్కువ మంది రైతులు మొక్కజొన్నను సాగు చేశారన్నారు. మొక్కజొన్నను కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయడానికి కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యదర్శి గురళ్లి రాజ మాట్లాడుతూ ఇటీవల కాలంలో కురిసిన వర్షాలకు మొక్కజొన్న విత్తనాలు తడిచిపోయి నాణ్యత తగ్గుముఖం పట్టిందని, ప్రభుత్వం వాటినీ కొనుగోలు చేయాలన్నారు. వరి కోత యంత్రాలకు గంటకు రూ.2వేలకు పైగా అద్దె తీసుకుంటున్నారు. ఈ అద్దెను తగ్గించాలని డిమాండ్ చేశారు. సభ్యులు బసవరాజ్, పంపాపతి, హొన్నూరప్ప, మల్లికార్జున, మాబుసాబ్, మల్లప్ప, హాలుగప్ప, పంపనగౌడ, దానప్ప, కాళింగప్ప, గంగణ్ణ, కేశవ, మహాలింగప్ప పాల్గొన్నారు.

వానజడి.. మిరపపై తెగుళ్ల దాడి

● రైతుల ఆందోళన

తేమ శాతం ఎక్కువై తెగుళ్లబారిన పడిన పంట

తెగులు సోకిన పంటను పరిశీలిస్తున్న ఉద్యానవనశాఖాధికారులు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి, కురుగోడు తాలూకాల్లో తుంగభద్ర ఆయకట్టు కింద సాగు చేసిన పంటల్లో మిరప ప్రధాన పంట. రెండేళ్లుగా మిరపకు తెగుళ్ల వ్యాపించడం.. రైతులు క్రిమిసంహారక ఔషధాలను ఉపయోగించి కష్ట దిగుబడి సాధించినా.. ధర పాతాళానికి పడిపోవడంతో తీవ్రంగా నష్టపోయారు. ఈ ఏడాదీ రైతులు తక్కువ విస్తీర్ణంలో మిరపను సాగు చేశారు. ఇటీవల వరుసగా కురిసిన వర్షాలకు పొలాల్లో వాననీరు నిలిచి తేమశాతం పెరిగి తెగుళ్ల వ్యాపించాయి. ఉద్యానవనశాఖాధికారులు పొలాలను పరిశీలించి తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను రైతులకు వివరిస్తున్నారు. కోళూరు, బైలూరు, సిద్ధమ్మనహళ్లి, బాదనహట్టి, యరంగలి, లక్ష్మీనగర క్యాంపు, వక్రేణిక్యాంపు తదితర ప్రాంతాల్లో థ్రిప్స్, వేరుకుళ్ల, ఆకుముడత తెగుళ్ల వ్యాపించాయి. ఉద్యానవనశాఖ సహాయక డైరెక్టర్ శంకరప్ప, ఉద్యానవనశాఖాధికారి కిరణ్ చౌరాడ్, సిబ్బంది మారుతి తదితరులు కోళూరు, బైలూరు గ్రామల్లో సాగు చేసిన మిరప పంటను పరిశీలించారు. ఈ తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎరువుల ఉపయోగాలను వివరించారు. పొలాల్లో వర్షపునీరు నిలబడకుండా మళ్లించాలి. తేమశాతం తగ్గించాలని సూచించారు. మిరప సాగు చేసిన పొలం చుట్టూ అంతర పంటలైన సజ్జ, జొన్న, కంది వంటి పంటలు సాగు చేయాలని, గాలి వెలుతురు వచ్చే విధంగా విశాలంగా నాట్లు వేసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. పంట మధ్యలో బంతిపూలు మొక్కలను సాగు చేస్తే అనుకూలంగా ఉంటుందని వివరించారు. శాస్త్రవేత్తల సలహాలతో మందులు పిచికారీ చేసుకోవాలి. మరిన్ని సలహాలకు ఉద్యానవనశాఖాధికారులను సంప్రదించాలని వారు సూచించారు.

అధిష్ఠానానిదే మేయర్ ఎంపిక బాధ్యత

ఇంటింటికీ కిచెన్ కిట్లను అందిస్తున్న ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి

బళ్లారి, న్యూస్‌టుడే: పార్టీ అధిష్ఠానం, రాష్ట్ర, జిల్లా నేతలు చర్చించి మేయర్ అభ్యర్థిని ఎంపిక చేస్తారని బళ్లారి నగర ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం 23వ వార్డులో ఇంటింటికీ భరత్- సలాం బళ్లారి అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలకు అవకాశం లేదు. పార్టీ అధిష్ఠానం తీర్మానం ప్రకారం ముందుకు వెళ్తున్నాం. అల్పసంఖ్యాక వర్గం కార్పొరేటర్లు మేయర్ స్థానం కేటాయించాలని కోరడంలో ఎలాంటి తప్పు లేదన్నారు. నాకు, పార్టీ నాయకుల మధ్య భిన్నాభిప్రాయాలు లేవు. ఇప్పటికే ప్రకటించిన దానికి అనుగుణంగా ఇంటింటికీ అభియాన్ నిర్వహిస్తున్నామని చెప్పారు. తన జన్మదినోత్సవం సందర్భంగా బళ్లారిలో 1.10 లక్షల కుటుంబాలకు కిచెన్ కిట్లను వితరణ చేస్తున్నట్లు తెలిపారు. కార్పొరేటర్లు గాదెప్ప, రాజేశ్వరి, ప్రభంజన్‌కుమార్, కుబేర, రామాంజినేయులు, నూర్ మోహమ్మద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభిలాష్, పాల్గొన్నారు.

ఆలమట్టి, నారాయణపురలో గరిష్ఠ నీటినిల్వలు

రాయచూరు: కృష్ణా నదీ పరీవాహక పరిధిలోని ఆలమట్టి, నారాయణపుర ఆనకట్టల్లో జలకళ తొణికిసలాడుతోంది. శుక్రవారం ఉదయం ఆలమట్టిలో 123.081 టీఎంసీల(పూర్తి సామర్థ్యం 123.081)తో నిండుకుండగా మారింది. 7110 క్యూసెక్కుల ఇన్ ఫ్లో, ఎనిమిది వేల క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదైంది. క్రితం రోజు గణాంకాలను గమనిస్తే ప్రవాహం పెరిగింది. నారాయణపురలో 33.315 (మొత్తం సామర్థ్యం 33.313) టీఎంసీ నీటి నిల్వ ఉంది. కొద్ది రోజుల తర్వాత గరిష్ఠ నిల్వకు చేరుకుంది. ఇన్ ఫ్లో 8045 క్యూసెక్కులుగా నమోదైంది. నదికి అవుట్ ఫ్లో నిలిపివేత కొనసాగుతోంది.

కర్మాగారాల విస్తరణకు వ్యతిరేకంగా దీక్ష

కొప్పళలో ఉక్కు కర్మాగారాల విస్తరణకు వ్యతిరేకంగా దీక్ష చేస్తున్న సంయుక్త క్రియాసమితి కార్యకర్తలు

గంగావతి, న్యూస్‌టుడే: కొప్పళ పరిసరాల్లోని ఉక్కు కర్మాగారాల విస్తరణకు వ్యతిరేకంగా సంయుక్త క్రియా సమితి నిరవధిక దీక్ష చేపట్టింది. పలు ఉక్కు పరిశ్రమలు ఈ ప్రాంతంలో స్థాపించారన్నారు. బల్డోటా కర్మాగార విస్తరణపై ఇటీవల ఆందోళన నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. కొప్పళ గవిమఠం స్వామీజీ దీనికి నేతృత్వం వహించి స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వం నుంచి విస్తరణ రద్దు ఆదేశం పొందాలని సూచించారన్నారు. ముఖ్యమంత్రి కొప్పళ పర్యటన సమయంలో ఈ కేసు న్యాయస్థానం విచారణలో ఉందని, కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారన్నారు. ఇది విస్తరణ రద్దుపై వెనుకంజ వేయడాన్ని సూచిస్తోందన్నారు. ప్రభుత్వం తీరు కర్మాగార బాధితులను నొప్పించిందన్నారు. దీనిపై ప్రభుత్వ నిర్ణయం వెలువడేదాకా నిరవధిక దీక్ష చేస్తున్నట్లు చెప్పారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగేంద్ర బడగలపుర, చామరస మాలీపాటిల్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి గొండబాళ, అల్లమప్రభు బెట్టదూరు, ఏఎం మదరి, కేబీ గోనాళ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న గ్రామస్థులు

శ్రీరామనగర, న్యూస్‌టుడే: శ్రీరామనగర్‌లో విఘ్నేశ్వర సమేత రాజద్వార ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమం శుక్రవారం జరిగింది. హైదరాబాద్ రామచంద్ర సిద్ధాంతి మంత్రోచ్ఛరణల మధ్య పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు, మహిళలు, రైతులు, యువకులు పాల్గొన్నారు.

నేడు పంచ గ్యారంటీల ఉత్సవం

హొసపేటె, న్యూస్‌టుడే: జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శనివారం పట్టణ శివారు సాయిలీలా రంగమందిరంలో పంచగ్యారంటీల ఉత్సవాన్ని ఏర్పాటు చేశామని జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమాన్ని జిల్లా బాధ్యమంత్రి జమీర్ అహ్మద్‌ఖాన్ ప్రారంభిస్తారు. బళ్లారి ఎంపీ తుకారామ్, రెండు జిల్లాల ఎమ్మెల్యేలు పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి ముందు మంత్రి జిల్లా క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన రాజ్యోత్సవ వేడుకల్లో పాల్గొంటారని చెప్పారు.

ఘనంగా జ్ఞాన వికాస కేంద్రం వార్షికోత్సవం

కార్యక్రమంలో పాల్గొన్న మహిళా స్వసహాయ సంఘాల సభ్యులు

కారటగి, న్యూస్‌టుడే: కారటగి తాలూకా బూదగుంప గ్రామంలో జ్ఞాన వికాస కేంద్రం వార్షికోత్సవం శుక్రవారం జరిగింది. ధర్మస్థల గ్రామాభివృద్ధి యోజన తాలూకా నిర్దేశకుడు నింగప్ప అగసర కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని సూచించారు. గ్రామాభివృద్ధి యోజన సుజ్ఞాన నిధి, విద్యా వేతనం, అనాథలకు పింఛన్, ప్రగతి నిధి, జలకళ తదితరాలను వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు ఇలియాజ్ అహ్మద్ వివిధ వ్యాధులు - ఆరోగ్య సంరక్షణపై సలహాలు ఇచ్చారు. సమాఖ్య అధ్యక్షురాలు కవిత, సమన్వయ అధికారిణి మంజుళ, శీల, స్వసహాయ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

బళ్లారి: జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా నగరంలో ప్రదర్శన

కారటగి: ఐక్యతా యాత్రలో పాల్గొన్న పోలీసు అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు



బళ్లారి: పటేల్ జయంతి, ఇందిరాగాంధీ చిత్రపటాలకు నివాళి అర్పిస్తున్న పార్టీ నేతలు

కారటగి: జయంతిలో పాల్గొన్న భాజపా నాయకులు

దేశాభివృద్ధికి ఇందిరా, పటేల్ ఎనలేని కృషి

బళ్లారి, న్యూస్‌టుడే: సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ భారతదేశ ఏకీకరణ పితామహుడు. ఆయన జయంతిని ఏటా అక్టోబరు 31న జాతీయ ఐక్యతాదినోత్సవంగా జరుపుకొంటున్నట్లు ప్రధానాచార్యుడు ధూపం సతీష్ తెలిపారు. అల్లం సుమంగళమ్మ మహిళా కళాశాల, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగం, రాష్ట్ర న్యాయశాఖ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఐక్యతా దినోత్సవం సందర్భంగా ఐక్యతా ప్రదర్శన నిర్వహించారు. అధికారులు రామకృష్ణ, అధ్యాపకులు సౌమ్య, షేక్ యాస్మిన్, పూర్ణిమ, డా.సైదా తన్వీర్, సుందర మూర్తి, రామలింగ పాల్గొన్నారు.

బళ్లారి: జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మాజీ ఉపప్రధాని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు అల్లం వీరభద్రప్ప, పార్టీ నేతలు కలకంబ పంపాపతి, ఎల్.మారెణ్ణ, వెంకటస్వామి, వీరసేనా రెడ్డి, హుమయూన్‌ఖాన్, విష్ణు భోయపాటి, వెంకటేశ్ హెగ్డె, తదితరులు పటేల్, ఇందిరాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కారటగి: కారటగి భాజపా కార్యాలయంలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతిని శుక్రవారం ఆచరించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పూజలు జరిపారు. భాజపా మండల అధ్యక్షుడు మంజునాథ మస్కి, టీపీ మాజీ సభ్యుడు తిప్పణ్ణ నాయక్ పటేల్ జీవితాన్ని క్లుప్తంగా వివరిస్తూ ఆయన జీవితం యువతకు ఆదర్శమన్నారు. నాయకులు దేవరాజ్ నాయక్, బూది వెంకటేశ్, శరణబసవ దేవరమని, ఎం.శశి తదితరులు పాల్గొన్నారు.

హుబ్బళ్లి (కారటగి): సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఏకతా దినోత్సవాన్ని పురస్కరించుకుని హుబ్బళ్లిలో శుక్రవారం 'రన్ ఫర్ యూనిటీ' నినాదంతో ర్యాలీ నిర్వహించారు. కేశవపుర పోలీసు ఠాణా నుంచి ప్రారంభమైన ర్యాలీ నవీన్ పార్కు, కసుగల్ రోడ్డు, మధుర కాలనీ క్రాస్, సర్వోదయ కూడలి గుండా తిరిగి కేశవపుర ఠాణా వరకు సాగింది. పోలీసు ఇన్‌స్పెక్టర్ కె.ఎస్.హట్టి, సబ్ ఇన్‌స్పెక్టర్ శివానంద బన్నికొప్ప, స్వర్ణ గ్రూపు సంస్థల అధిపతి డాక్టర్ సి.హెచ్.వి.ఎస్.వి.ప్రసాద్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గంగావతి: ఇందిరాగాంధీ 41వ వర్ధంతి పురస్కరించుకుని కొప్పళ కాంగ్రెస్ కార్యాలయంలో ఆమెకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆమె సేవలను స్మరించారు. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి గొండబాళ, కిశోరి బూదనూరు, మంజునాథ్ గొండబాళ, కృష్ణా ఇట్టంగి, అక్బర్ పాశా, బసయ్య హిరేమఠ పాల్గొన్నారు.

హొసపేటె: సర్దార్ పటేల్ పాలన అందరికీ ఆదర్శమని భారతీయ జనతాపార్టీ జిల్లాధ్యక్షుడు సుగ్గళ్లి సంజీవరెడ్డి పేర్కొన్నారు. పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఇక్కడ ఏర్పాటు చేసిన ఐక్యతా దినోత్సవంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ పటేల్ పాలనను ఎంతగానో మెచ్చుకున్నారు. ఆయన ప్రతిమను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. పార్టీలకతీతంగా దేశాన్ని ముందుకు నడిపేవారిని ప్రజలు కలకాలం గుర్తుపెట్టుకుంటారని స్పష్టం చేశారు. పార్టీ కార్యాలయం నుంచి అంబేడ్కర్ కూడలి వరకూ ఊరేగింపు నిర్వహించారు. యువమోర్చా జిల్లాధ్యక్షుడు కిచిడి కొట్రేశ్, మండలాధ్యక్షుడు శంకర్‌మేటి పాల్గొన్నారు.

జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో: జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో పునీత్‌రాజ్‌కుమార్ కూడలిలో ఏర్పాటు చేసిన ఐక్యతా దినోత్సవాన్ని జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి ప్రారంభించారు. ఎస్పీ ఎస్.జాహ్నవి, జడ్పీ సీఈవో మహ్మదలి అక్రం షా, అదనపు ఎస్పీ మంజునాథ్, డీఎస్పీ డాక్టర్ మంజునాథ్ హాజరయ్యారు.

హొసపేటె: పునీత్‌రాజ్‌కుమార్ కూడలిలో ఏర్పాటు చేసిన జాతీయ ఐక్యతా దినోత్సవంలో పాల్గొన్న అధికారులు, తదితరులు

హొసపేటె: అంబేడ్కర్ కూడలిలో ఏర్పాటు చేసిన సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతిలో పాల్గొన్న భాజపా కార్యకర్తలు

గంగావతి: కొప్పళ కాంగ్రెస్ కార్యాలయంలో ఇందిరాగాంధీకి నివాళులర్పిస్తు న్న కార్యకర్తలు

కాలుబెట్ట వీలులేదు.. కదిలే దారిలేదు

బళ్లారి నగర పాలికె వ్యాప్తిలోని గ్రామీణ నియోజకవర్గ వ్యాప్తిలోకి వచ్చే రేడియో పార్కులోని రెండో రైల్వే గేటు నుంచి అటవీశాఖ, ప్రభుత్వ ఐటీఐ కళాశాలకు వెళ్లే రహదారి ఇది. ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా పాడైపోయింది. చాలాచోట్ల మోకాలు లోతు గుంతలు పడ్డాయి. ఈ వాహనాలు వెళ్తే ఒక పక్కకు పడిపోయినట్లు వాలిపోతున్నాయి. నగర పాలికె పడిన గుంతల్లోకి కనీసం తట్టెడు మట్టి వేయాలని వాహనదారులు కోరుతున్నారు. **- బళ్లారి, న్యూస్‌టుడే**

పటేల్ చొరవతోనే అఖండ భారత్

రాయచూరు, న్యూస్‌టుడే: బీఆర్‌బీ వాణిజ్య కళాశాలలో ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. సీపీ దవాల్ జోబన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అఖండ భారత్ స్థాపన కీర్తి పటేల్‌కు దక్కుతుందన్నారు. హైదరాబాద్- కర్ణాటక ప్రాంతాన్ని నిజాం పాలన నుంచి విముక్తి కల్పించిన ఆయనను ఈ ప్రాంత ప్రజలు ఏనాటికి విస్మరించబోరన్నారు. నేతాజీ నగర్ ఠాణా ఎస్సై బసవరాజ్ నాయక్ ప్రసంగిస్తూ ఏకతకు, ఐక్యతకు పటేల్ సంకేతమని తెలిపారు. ఆయన దేశభక్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. రోటరీ క్లబ్ ప్రతినిధి పవన్ పాటిల్ మాట్లాడుతూ ఉక్కు మనిషి ధైర్య సాహసాల స్ఫూర్తితో స్వాతంత్ర్య యోధులు రాయచూరులోని సాత్ కచేరిపై జాతీయ జెండాను ఆవిష్కరించారని తెలిపారు. ఈ సందర్భంగా దేశ సమైక్యతకు కృషి చేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

31-10-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1626.06	1632.00
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	12,606	13,468
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	12,248	13,168
నీటి నిల్వ (టి.ఎం.సి)	80.003	101.773

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

రామాయణ కావ్యం.. ఆదర్శవంతం

రాయచూరు: జిల్లాలోని మస్కి తాలూకా పామనకల్లూరు గ్రామంలో శుక్రవారం వాల్మీకి జయంతిని ఆచరించారు. లింగసూగూరు- రాయచూరు రహదారికి దగ్గర్లోని వాల్మీకి కూడలి వద్ద చిత్రపటానికి పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖుడు మల్లికార్జున నాల్వర్ మాట్లాడుతూ వాల్మీకి రచించిన రామాయణం ప్రపంచంలో గొప్ప గ్రంథమని పేర్కొన్నారు. మనిషి జీవన విధానం, రాజ్య పాలన, అన్నదమ్ముల అనుబంధం గురించి ఆదర్శవంతంగా చెప్పారని కొనియాడారు. వాల్మీకి గ్రంథాన్ని చదివితే అపార జ్ఞానం కల్గుతుందని చెప్పారు. గ్రామ పెద్దలు అమరయ్య తాత, అయ్యప్ప, మల్లప్ప, శరణప్ప తదితరులు హాజరయ్యారు.

నేడు రాయచూరుకు జిల్లా బాధ్య మంత్రి

రాయచూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర వైద్య విద్యా శాఖ, జిల్లా బాధ్య మంత్రి డాక్టర్ శరణ ప్రకాష్ పాటిల్ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో పాల్గొనేందుకు శనివారం రాయచూరుకు విచ్చేస్తున్నారు. ఉదయం 9 గంటలకు మంత్రి మహాత్మాగాంధీ మైదానంలో పతాకావిష్కరణ చేస్తారు.

నగరంలో కాషాయం రెపరెపలు

జెండాలతో నిండిపోయిన ఓ కూడలి

రాయచూరు, న్యూస్‌టుడే: నగరం మొత్తం కాషాయమయమైంది. ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద ఓంకారం జెండాలు రెపరెపలాడుతున్నాయి. భాజపా కౌన్సిలర్లు, కార్యకర్తలు స్వాగతం తెలిపే బ్యానర్లు వెలిశాయి. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్‌ఎస్‌ఎస్) శతమానోత్సవ వేడుకలు సందర్భంగా శనివారం నగరంలో కవాతు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయి. గద్వాల్ రహదారికి దగ్గర్లోని వీరాంజనేయ మున్నూరు కాపు కల్యాణ మండపం వద్ద పథ సంచలనం సాయంత్రం 4.15 గంటలకు మొదలవుతుంది. ప్రముఖ రహదారుల మీదుగా సంచరించి ఆరు గంటలకు బసవేశ్వర కూడలికి దగ్గర్లోని వాల్కాట్ మైదానానికి చేరుకుంటుంది. భాజపా నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, సంఘ్ పరివార్ శ్రేణులు ఆర్‌ఎస్‌ఎస్ సమవస్త్రాలు, నల్ల టోపీలు ధరించి ముందుకు నడుస్తారు. సుమారు 2 వేల మంది కవాతుకు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. మైదానంలో జరిగే సభలో ఉత్తర కర్ణాటక ఆర్‌ఎస్‌ఎస్ ప్రముఖుడు కృష్ణా జోషి కీలకోపన్యాసం చేస్తారు. ముఖ్య అతిథిగా డాక్టర్ ఎం.ఆర్.రామకృష్ణ హాజరుకానున్నారు. ప్రతి ఏటా దసరా పండగ వేళ కవాతు జరుపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వ స్థలాల్లో కార్యకలాపాలపై నిషేధం విధించిన నేపథ్యంలో పథ సంచలనానికి ప్రాధాన్యం పెరిగింది. గతం కంటే ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పోలీసుశాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేసింది.

ఆయా రంగాల్లో కృషీవలురకు పురస్కారాలు

రాయచూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయా రంగాల్లో జిల్లా పురస్కారాలకు ఎంపికైన వారి పేర్లను జిల్లా పాలనాధికారి నితీష్ వెల్లడించారు. బాబు బండారిగల్(సాహిత్యం, రాయచూరు), శివమూర్తి హీరేమఠ(పత్రికా రంగం, రాయచూరు), డాక్టర్ రమేశ్ సాగర్(వైద్యం, రాయచూరు ఒపెక్ ఆసుపత్రి ప్రత్యేకాధికారి), సురక్షా ట్రస్ట్, కళా సంకుల సంస్థ(సేవా రంగం, రాయచూరు)లను ప్రశస్తులకు ఎంపిక చేశారు. చంద్రశేఖర్ పాటిల్(సమాజ సేవ)ఎంపికయ్యారు.

ఉత్తర కర్ణాటకను ప్రత్యేక రాష్ట్రం చేయండి

మాట్లాడుతున్న సమితి ప్రధాన కార్యదర్శి నాగేశ్ గోలహట్టి, చిత్రంలో గంగిరెడ్డి, విజయకుమార్

బళ్లారి, న్యూస్‌టుడే: ప్రత్యేక ఉత్తర కర్ణాటక రాష్ట్రం కోసం కోటి సంతకాలు సేకరించాం. ఇక ముందు ఈ ప్రాంత ప్రజాప్రతినిధుల నుంచి సంతకాలు సేకరిస్తామని ఉత్తర కర్ణాటక పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేశ్ గోలశెట్టి తెలిపారు. శుక్రవారం పత్రికాభవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్యాణ కర్ణాటక, కిత్తూరు కర్ణాటకలోని 15 జిల్లాలను కలిపి ఉత్తర కర్ణాటకగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రాంత అభివృద్ధిపై ముఖ్యమంత్రి తదితర ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. కర్ణాటక రాజ్యోత్సవం సందర్భంగా ఈ ఏడాది ప్రకటించిన పురస్కారాల్లో ఈ ప్రాంత వాసులకు 24 మాత్రమే అవి దక్కాయన్నారు. మాధ్యమ క్షేత్రంలో ఉత్తర కర్ణాటక నుంచి నలుగురు పేర్లు ప్రస్తావించగా ఒక్కరికీ పురస్కారానికి ఎంపిక చేయలేదన్నారు. కర్ణాటక ఏకీకరణ పోరాటానికి ఈ ప్రాంతంలోనే బీజం పడిందని, ఇలాంటి ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రంగా చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతినిధులు గంగిరెడ్డి, విజయకుమార్ పాల్గొన్నారు.

ఫ్యాషన్ & లైఫ్ స్టైల్
ఎగ్జిబిషన్ కమ్ సేల్
01 నుంచి 12 నవంబర్ 2025
సమయం: ఉ॥ 10.00 గం॥ నుంచి రాత్రి 10.00 గం॥
Wrangler VanHeusen Raymond KILLER Levi's Soch PARK AVENUE integriti CRIMSOUNE
మొదటిసారి బళ్లారిలో బాంబే ఫ్యాషన్ వారి అమ్మకం మొబైల్: 62002 08022.
ధరలు ప్రారంభం రూ. 99/- నుంచి
అన్ని రకాల కొత్త బ్రాండ్ల 100% కొత్త స్టాకు ఎంఆర్‌పిపై 70% వరకు తగ్గింపుపై అమ్మబడతాయి
బ్రాండెడ్ దుస్తులు, షూస్ & మహిళల కుర్తీలను ఇక్కడే ఆన్‌లైన్ ధరలకన్నా అతి తక్కువ ధరలకు కొనండి.
లీకూపర్, వుడ్‌లాండ్, అడిడాస్, ఫార్మల్ షూస్ & చప్పల్ తగ్గింపు ధరలకే లభిస్తాయి.
ప్యూమా షూస్ ఎంఆర్‌పిపై పూర్తి 60% తగ్గింపుపై
పురుషుల ఫార్మల్ షర్ట్స్ ప్యాంట్, బ్రాండెడ్ జీన్స్, పుల్‌ఓవర్ లెగ్గింగ్స్, కుర్తీలు & టాప్స్ పురుషులు & మహిళల అన్ని రకాల లోదుస్తులు
టాంక్ టాప్ రూ.100/- ఆపైన
కుర్తీలు రూ.250/- ఆపైన
టిషర్ట్స్ రూ.250/- ఆపైన
షర్ట్స్ రూ.400/- ఆపైన
స్థలం హోటల్ పోలా ప్యారడైజ్ న్యూ ట్రంక్ బండ్ రోడ్, కంటోన్మెంట్, బళ్లారి. మొబైల్: 62002 08022 కార్ పార్కింగ్ ఉన్నది.

(c) eenadu

దేశ సమగ్రతకే పెద్దపీట

సర్దార్ పటేల్ చిత్ర పటానికి పుష్పార్చన చేసి, నివాళులర్పిస్తున్న సిద్ధరామయ్య

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : కేంద్ర మాజీ హోం శాఖ మంత్రి దివంగత సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం బెంగళూరు విధానసౌధలో రాష్ట్రీయ ఏకతా దివస్‌ను నిర్వహించారు. పటేల్ చిత్రపటానికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పుష్పార్చన చేసి నివాళులర్పించారు. అనంతరం ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులతో దేశ ఐక్యత, సమగ్రత సాధనకు ప్రతిజ్ఞ చేయించారు. దేశ సమగ్రత సాధన మనందరి కర్తవ్యమని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మంత్రి హెచ్.ఎం.రేవణ్ణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ శాలిని రజనీశ్, పంచ గ్యారంటీ పథకాల అమలు శాఖ చైర్మన్ రేవణ్ణ తదితరులు పాల్గొన్నారు.

దేశ సమగ్రత, ఐక్యత కోసం ఉన్నతాధికారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ముఖ్యమంత్రి

చరిత శోధన.. ఖ్యాతి సాధన

రవీంద్ర కోరి శెట్టర్

బళ్లారి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ప్రకటించిన కర్ణాటక రాజ్యోత్సవ పురస్కారానికి బళ్లారికి చెందిన ఆచార్య రవీంద్ర కోరిశెట్టర్ ఎంపికయ్యారు. ప్రస్తుతం ధార్వాడలో ఆయన విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రస్థానంపై ప్రత్యేక కథనం. బళ్లారి నగరంలో దక్షిణ భారతదేశ చరిత్రను కనుగొన్న వ్యక్తిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన చరిత్ర పరిశోధనలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది రాజ్యోత్సవ పురస్కారానికి ఎంపిక చేసింది. బళ్లారికి చెందిన రవీంద్ర కోరి శెట్టర్ కర్ణాటక విశ్వవిద్యాలయంలో పురావస్తుశాస్త్రం విభాగంలో ఆచార్యులుగా విధులు నిర్వహించి విశ్రాంతి పొందారు. భారతదేశంలోని ప్రముఖ పురాతత్వ చరిత్రకారుల్లో ఈయన ఒకరు. మహారాష్ట్రలోని టోబా అగ్నిపర్వతం (74,000 సంవత్సరాల పురాతనమైంది) బూడిదను కనుగొన్న ఆయన భారతీయ భౌగోళిక పురావస్తు శాస్త్ర పరిశోధనలు చేయడంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లాలోని జ్వాలాపురంలో అగ్నిపర్వత బూడిదను ఆయన కనుగొన్నారు. బళ్లారి సమీపంలోని సంగనకల్లులో కొండ, చుట్టుపక్కల ప్రాంతాల్లో అత్యంత ముఖ్యమైన తవ్వకాలను నిర్వహించారు. శిలాయుగంలో ప్రజలు సంగనకల్లు కొండలో జీవనం సాగించినట్లు తెలిపే ఆధారాలైన రాతితో తయారు చేసిన పరికరాలు, మట్టి కుండలు లభించాయి. కుడితిని సమీపంలోని బూదిగుప్ప వద్ద తవ్వకాలు చేసే సమయంలో మట్టితో చేసిన శవపేటిక లభించింది. వేర్వేరు ప్రాంతాల్లో లభించిన వస్తువుల కోసం బళ్లారి నగరం డా.రాజ్‌కుమార్ రహదారిలోని కన్నడ సముచ్ఛయ భవనం ఆవరణలో రాబర్ట్ బ్రూస్‌ఫూట్ పురావస్తు శాలను స్థాపించడంలో ప్రాముఖ పాత్ర పోషించారు.

దర్శన్ విచారణ వాయిదా

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామి హత్య కేసులో అభియోగపత్రానికి అనుగుణంగా విచారణను సోమవారం (నవంబరు 3) నుంచి ప్రారంభించేందుకు తేదీ ఖరారు చేసినట్లు 57వ సీసీహెచ్ న్యాయస్థానం శుక్రవారం ప్రకటించింది. ఈ కేసులో చిత్రరంగ నటులు దర్శన్, పవిత్రాగౌడతో పాటు మరో నలుగురు నిందితులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరు పరిచారు. తన కక్షిదారుడిని నేరుగా న్యాయస్థానం ముందు హాజరు పరచాలని, అభియోగపత్రానికి అనుగుణంగా రెగ్యులర్ విచారణకు కనీసం రెండు వారాల సమయం ఇవ్వాలని దర్శన్ తరపు న్యాయవాది సునీల్ కోరారు. అంతసమయం ఇవ్వడం సాధ్యం కాదని స్పష్టం చేసిన న్యాయస్థానం, తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది. మీ కక్షిదారునితో భేటీ కావాలంటే కారాగారానికి వెళ్లి అధికారుల వద్ద అర్జీ వేసుకోవాలని సునీల్‌కు సూచించింది. దర్శన్‌తో న్యాయవాదుల భేటీకి అవకాశం కల్పించాలని కారాగార అధికారులను న్యాయస్థానం ఆదేశించింది.

వాతలు తేలేలా కొట్టింది..

శివమొగ్గ, న్యూస్‌టుడే : పక్కనే కూర్చున్న ఉన్న సహాధ్యాయిని కొరికిన కారణంగా మూడున్నరేళ్ల బాలుడ్ని అంగన్‌వాడీ సహాయకి హేమమ్మ ఒళ్లంతా వాతలు తేలేలా కొట్టింది. అది చాలదన్నట్లు చాకును నిప్పులో కాల్చి రెండు చోట్ల వాతలు పెట్టింది. సొరబ తాలూకా చిక్కకసవి గ్రామంలో ఈ ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. బాలుడు ఏడుస్తూ ఇంటికి వెళ్లిపోవడంతో ఆమె అంగన్‌వాడీ నుంచి పరారైంది. బాధితుని తల్లిదండ్రులు నందిని, చంద్రప్పలు అతన్ని చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించి, సొరబ గ్రామీణ ఠాణాలో ఫిర్యాదు చేశారు.

మరింత అర్థవంతంగా న్యాయవిద్య

ఉదయ్ హోళ్లాను సత్కరిస్తున్న ఆచార్యులు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : న్యాయకళాశాలల విద్యార్థులు తమ విద్యాభ్యాసం పూర్తయ్యేలోగా కార్పొరేట్ సంస్థలు, న్యాయస్థానాల్లోని కేసుల సమగ్రతను అర్థం చేసుకోవాలని కర్ణాటక రాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్, సీనియర్ న్యాయవాది ఉదయ్ హొళ్ల పిలుపునిచ్చారు. చట్టాలను అర్థం చేసుకుని, అణగారిన వర్గాలకు న్యాయాన్ని అందించడం ఒక సేవగా భావించాలని పేర్కొన్నారు. ప్రెసిడెన్సీ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లా ఆవరణలో శుక్రవారం నిర్వహించిన ప్రెసిడెన్సీ లీగల్ ఇండస్ట్రీ ఇంటర్‌ఫేస్ సమ్మిట్-2025ను ప్రారంభించి మాట్లాడారు. ప్రతి న్యాయవాది పారదర్శకత, నిజాయతీ, దృఢమైన విలువలను పాటిస్తూ జ్ఞానాన్ని సంపాదించాలని తపన ఉండాలని పేర్కొన్నారు. ప్రారంభ దశలోనే నగదు సంపాదనే లక్ష్యంగా పెట్టుకుంటే వృత్తి జీవితంలో ఎదుగుదలకు అవకాశం ఉండదన్నారు. కార్పొరేట్ సంస్థల అవసరాలకు అనుగుణంగా, ఆ చట్టాలను అధ్యయనం చేసేందుకు విశ్వ విద్యాలయాలు సహకారాన్ని మరింత విస్తృతం చేయాలని సూచించారు. న్యాయ విభాగంలో ఉన్న డిమాండ్‌ను కేపీఎంజీలో జాతీయ నాయకుడు నారాయణన్ రామస్వామి సదస్సులో వివరించారు. ఉదయ్ హొళ్లా, నారాయణన్, డీన్ డాక్టర్ సరోజ్ శర్మలను వర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ నిసార్ అహ్మద్, ఆచార్యులతో కలిసి సత్కరించారు.

కళాకారుడికి సమున్నత గుర్తింపు

ఎం.తోపన్న

ముళబాగిలు, న్యూస్‌టుడే : కోలారు జిల్లా జానపద కళాకారుడు ఎం.తోపన్నకు రాష్ట్ర స్థాయి కన్నడ రాజ్యోత్సవ అవార్డు లభించింది. ఇతను యాభై ఏళ్లుగా గుర్రపు బండి నృత్యకళ, తోలుబొమ్మలాట కళలో గుర్తింపు పొందారు. కోలారు తాలూకా వేమగల్ హొబళి మంచండహళ్లి కురుగల్ ఆయన స్వస్థలం. 63 ఏళ్ల ఈయన జిల్లా, రాష్ట్రంతో పాటు ఇతర ప్రాంతాల్లో సైతం ప్రదర్శన ఇచ్చారు. మైసూరు దసరా, హంపీ ఉత్సవాలు, కేరళ, ఆంధ్రప్రదేశ్, దిల్లీ ప్రాంతాల్లోని పలు ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఇప్పటి వరకు ముప్పై మందికి శిక్షణ ఇచ్చారు. శనివారం బెంగళూరులోని రవీంద్ర కళాక్షేత్రంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ప్రముఖులతో పురస్కారం అందుకోనున్నారు. రాజ్యోత్సవ ప్రశస్తి కింద బంగారు ఫలకం జ్ఞాపిక, రూ.5 లక్షల నగదు బహుమతి ఉంటుంది.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	65
క్యారెట్-	70
బీరకాయలు-	50
క్యాబేజి-	25
క్యాలీఫ్లవర్(ఒక్కొటి)-	20
సొరకాయ-	40
దొండకాయలు-	35
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	165
కాకర కాయలు-	50
టమాటా(సాధారణ)-	25
టమాటా-	20
గుమ్మడి-	25
ఆలుగడ్డ-	30
ఉల్లి(మేలురకం)-	25
ఉల్లి(సాధారణ)-	20
వెల్లుల్లి-	150
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	45
వంకాయలు-	60
బెండకాయలు-	35
ముల్లంగి-	55
నిమ్మకాయ-	180

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	375
సిమ్లా ఆపిల్-	125
గ్రీన్ ఆపిల్-	315
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	55
బొప్పాయి-	35
ఆరంజి-	65
బత్తాయి-	55

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

ఆలయ ఆవరణలో అర్చకుల సందడి

మేలుకోటెలో అష్ట తీర్థోత్సవం

శ్రీదేవి, భూదేవితో చెలువనారాయణ స్వామి

మండ్య, న్యూస్‌టుడే : మేలుకోటె చెలువ నారాయణ స్వామి వారికి అష్ట తీర్థోత్సవాన్ని నిర్వహించారు. రాజముడి కిరీటాన్ని ధరించిన స్వామివారి ఉత్సవమూర్తిని శ్రీదేవి, భూదేవిలతో ఆలయం వీధిలో ఊరేగించారు. సంతానాన్ని కోరుకుంటున్న భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు. వేద పుష్కరిణి, ధనుష్కోటి, యాదవ తీర్థం, దర్భ తీర్థం, పలాశరతీర్థం, పద్మతీర్థం, నరసింహ తీర్థం, నారాయణ తీర్థం, వైకుంఠ గంగల్లో స్వామివారి పాదాలకు అభిషేకం చేసిన అనంతరం భక్తులు ఆయా తీర్థాల్లో పవిత్ర స్నానాలు చేశారు. ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని ఆయా తీర్థాలకు వెళ్లే మార్గాల్లో ఉన్న తేనెతుట్టెలను ముందు జాగ్రత్తగా తొలగించారు. యతిరాజ దాసర గురుపీఠంలో పూజల అనంతరం భక్తులకు పాటు, పండ్లు వితరణ చేశారు. స్థానాచార్యుడు శ్రీనివాస నరసింహన్, పార్థసారథి ధార్మిక కైంకర్యాలను నిర్వహించారు.

సాహిత్య పుష్ప విలాసం!

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే

కన్నడ కవయిత్రి, నాటక రచయిత్రి, సాహిత్య విమర్శకురాలు, సాహిత్య పరిశోధకురాలు, కర్ణాటక రచయిత్రుల సంఘం అధ్యక్షురాలు డా. హెచ్.ఎల్.పుష్ప ప్రతిష్ఠాత్మక ప్రభుత్వ రాజ్యోత్సవ అవార్డుకు ఎంపిక కావడంపై అమిత ఆనందం వ్యక్తం చేశారు. ఈ అవార్డు అంతకుమించి బాధ్యత కూడా పెంచిందని ఆమె ప్రతిస్పందించారు. కన్నడ సాహిత్య రంగానికి తనదైన బాణిలో సేవలందించి పాఠకుల మనసుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.

జననం: 1962లో దొడ్డబళాపుర-హొసహళ్లి

తల్లిదండ్రులు: కమలమ్మ, లక్ష్మేగౌడ

విద్య: బెంగళూరు విశ్వవిద్యాలయం నుంచి స్నాతకోత్తర డిగ్రీ (కన్నడ భాష)

పీహెచ్‌డీ: హంపీ విశ్వవిద్యాలయం నుంచి కన్నడ నాటకగళల్లి మై మనస్సుగళ (అంశం)

తొలిరచన: అమృతమతి స్వగత అనే కృతి.

వృత్తి: 1984 నుంచి కన్నడ ఉపన్యాసకురాలిగా(లెక్చరర్), ప్రిన్సిపల్‌గా సేవలందించి పదవీ విరమణ.

సంపాదకత్వం: ఆమె భర్త ఆర్.జి.హళ్లినాగరాజ్ నిర్వహిస్తున్న అన్వేషణ అనే సాహిత్య పత్రికకు గౌరవ సంపాదకురాలిగా విధులు.



కన్నడ పుస్తక ప్రాధికార నుంచి సన్మానం స్వీకరిస్తూ..

అపూర్వ రచనలు..

అమృత మతియ స్వగత, గాజుగోళ, లోహదకణ్ణు, సోలాబరస్ హుడుగరు హాగూ ఎక్కదబీజ తదితర కవనాలు కన్నడనాట ఆమెకు కీర్తిని సంపాదించి పెట్టాయి. అలాగే భూమియల్ల ఇవళు, స్యాఫో ఒందునీలాగ్ని(ఒక గ్రీకు కవయిత్రి జీవితాన్ని గురించిన నాటకం), గెల్లలార్కుమే మృత్యురాజనం, మహాపర్వ తదితర నాటకరచనలు, వచన సాహిత్య హాగూ స్త్రీత్వద కల్పనే, గంధగాళి, స్త్రీ అందరే అష్టే సాకే, తదితర విమర్శనాకృతులు

పురస్కారాలెన్నెన్నో..

సాహిత్య రంగంలో ఆమెను వరించిన ప్రశస్తులు, బిరుదులకు లెక్కేలేదు. ఆర్యభట్ట(1992), మతోశ్రీ రత్నమ్మ హెగ్గడే ప్రశస్తి, ధార్వాడ విద్యావర్ధక సంఘం ప్రశస్తి, ఉదయభారతి జాతీయ ప్రశస్తి, ఒడిశా, కేంద్ర ప్రభుత్వ సంయుక్తంగా 'రాత్రిరాణి' అనే కవన సంకలనానికి ప్రశస్తి. కర్ణాటక సాహిత్య అకాడమీ ప్రశస్తి, (2004, 2009) దినకర దేశాయ్ కావ్య ప్రశస్తి, సాహిత్య శ్రీ ప్రశస్తి, ఆఫ్రికాకు చెందిన ప్రసిద్ధ కవయిత్రి మాయా ఎంజులో పేర ప్రశస్తి ఇలా అనేకానేకం ఆమెను వరించాయి.

పాఠ్యాంశాలుగా..

ఆమె రచించిన అమృతమతి స్వగత కవన సంకలనం బెళగావి, శివమొగ్గ విశ్వవిద్యాలయం డిగ్రీ తరగతికి పాఠ్యపుస్తకం. అలాగే గెల్లలరార్కుమే మృత్యురాజనం అనే నాటక కృతి బెంగళూరు విశ్వవిద్యాలయంలో ఐదేళ్ల పాటు పాఠ్యపుస్తకంగా ఉంది. వివిధ సాహిత్య వేదికలపై విద్యాలయాల్లో ఆమె ప్రసంగాలు సాహిత్యాభిమానులు, విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా నిలిచాయి. డా.పుష్ప కీర్తికిరీటంలో ఈ రాజ్యోత్సవ అవార్డు మరో కలికితురాయి..

సంపులో పడి బాలుడు మృతి

కోలారు, న్యూస్‌టుడే : మాలూరు తాలూకా కడదనహళ్లి గ్రామంలోని పాఠశాల నీటి సంపులో పడి నాలుగో తరగతి విద్యార్థి సురేంద్ర (9) మరణించాడు. గురువారం మధ్యాహ్నం పాఠశాలలో భోజనం చేసిన అనంతరం చేయి కడుక్కునేందుకు వెళుతున్న సమయంలో మూత తెరచి ఉన్న సంపులో పడి మరణించాడు. ప్రధానోపాధ్యాయుడు శేఖర్ బాబు, వంట సహాయకురాలు వసంతమ్మ నిర్లక్ష్యంతోనే తన కుమారుడు మరణించాడని మృతుని తల్లి గీత ఇచ్చిన ఫిర్యాదుతో మాలూరు ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఎమ్మెల్యే కేవై నంజేగౌడ, తహసీల్దారు ఎంవీ రూప, తాలూకా పంచాయతి ఈఓ వి కృష్ణప్ప, బీఈఓ బీపీ కెంపయ్య తదితరులు సురేంద్ర కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

పులి వేట తీవ్రం

మైసూరు, న్యూస్‌టుడే : సరగూరు తాలూకా బెణగెరె గ్రామంలో రాజశేఖర అనే రైతును కడతేర్చిన పులిని బంధించేందుకు అటవీశాఖ సిబ్బంది బరిలోకి దిగారు. భీమ, మహేంద్ర అనే ఏనుగులతో పాటు 130 మంది అటవీ శాఖ సిబ్బంది పులి కోసం గాలింపు తీవ్రం చేశారు. ఒక ఆడపులిని బంధించిన సిబ్బంది, మరో రెండు పులుల కోసం చుట్టుపక్కల గ్రామాల్లో కూంబింగ్ కొనసాగించారు.

వయనాడుపై మమకారమేలనో?

విపక్షనేత అశోక్

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : కర్ణాటకలో పర్యాటక ప్రాంతాలను ప్రోత్సహించవలసిన రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ (కేఎస్‌టీడీసీ) కేరళలోని వయనాడుకు ప్రత్యేక ప్యాకేజ్‌లను వేస్తోందని విపక్ష నేత ఆర్.అశోక్ అభ్యంతరం తెలిపారు. గతంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్, ఇప్పుడు ప్రియాంక అక్కడి నుంచి గెల్చారన్న ఉద్దేశంతో ప్రత్యేక ప్యాకేజ్‌లను వేసి, పర్యాటకులు అక్కడకు వెళ్లేలా ప్రభుత్వం ఒత్తిడి చేస్తోందని ధ్వజమెత్తారు. నకిలీ గాంధీలను మెప్పించేందుకు ఇతర ప్రాంతాలకు ప్యాకేజ్‌లను తగ్గించి, వయనాడుకు ఎందుకు ప్రాధాన్యం ఇస్తున్నారని ప్రశ్నించారు. వయనాడు జిల్లాకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య 'ఫండ్ రైజర్'గా వ్యవహరిస్తున్నారని నిప్పులు చెరిగారు. గతంలో ఏనుగు దాడిలో ఒక మలయాళీ చనిపోతే, కర్ణాటక ప్రభుత్వం రూ.15 లక్షల పరిహారాన్ని ఇచ్చిందని గుర్తు చేశారు. వయనాడులో విపత్తు సంభవించిన సమయంలో రూ.15 కోట్లతో వంద ఇళ్లను నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కర్ణాటకలో వరదతో ఆస్తి, ప్రాణ నష్టానికి గురైన వారికి పరిహారాన్ని అందించేందుకు మనసు రావడం లేదని ట్వీట్ చేసి విమర్శలు గుప్పించారు.

మంజీరనాదాల 'మాతృవందనం'

నృత్య విహారిణి రూపా కిరణ్

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : కన్నడ రాజ్యోత్సవాలను పురస్కరించుకుని రాజధానిలోని జయనగర యువపథ ఆడిటోరియంలో ఆదివారం సాయంత్రం 'మాతృ వందన' పేరిట ప్రత్యేక సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని సహజ యోగ సంస్థ ప్రకటించింది. ప్రముఖ గీత రచయిత, హాస్య సంభాషణా చతురుడు ఎంఎస్ నరసింహమూర్తి అధ్యక్షత వహించే ఈ కార్యక్రమంలో ఇమాన్ దాస్, డాక్టర్ రాజేశ్ మధుర భక్తి గీతాలు, కళాకారిణి డీఎస్ స్నిగ్ధ కథక్ ప్రదర్శన, మరో కళాకారిణి రూపా కిరణ్‌తో పాటు వేర్వేరు కళాకారులు ప్రదర్శనలు ఇస్తారని సంస్థ ప్రతినిధులు తెలిపారు. మాతాజీ నిర్మలాదేవి గత ఐదున్నర దశాబ్దాల కిందట ప్రారంభించిన మాతృవందన సంస్థ వందకు పైగా దేశాల్లో సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, యోగాభ్యాసంలో శిక్షణ ఇస్తున్నాయని ది లైఫ్ ఎటర్నల్ ట్రస్టు బెంగళూరు అధ్యక్షుడు డాక్టర్ మనోజ్ కుమార్ గుర్తు చేశారు.

పండిత్ ఇమాన్ దాస్

కథక్ కళాకారిణి స్నిగ్ధ

EENADU Classifieds

REAL ESTATE

FLAT FOR SALE

KR మార్కెట్‌కు దగ్గరలోని సీగేహళ్లిలో 1230 Sqft, వెస్ట్ ఫేసింగ్, ఉడ్ వర్క్, కార్ పార్కింగ్‌తో DB ఫ్లాట్ అమ్మబడును. Cell: 81791 42938.

PROPERTY FOR SALE

Urgent Sale Brand New 4 Star FC Hotel 27 Cr Tourism Hotspot Alleppey Kerala. ✆ 7034608000, 8848252330.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

రంగుల చిందు.. చిత్రకళా విందు!



చిగుళ్లు వేస్తున్న మోడు చిత్రం

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : అబ్బురగొలిపే చిత్రరాజాల వేదిక అది! 'ఫార్మ్స్ అండ్ ఫీలింగ్స్' పేరిట బెంగళూరులోని ప్రభుత్వ చిత్ర కళాపరిషత్తులో ఏర్పాటు చేసిన ఆధునిక చిత్రకళ (మోడరన్ ఆర్ట్స్) ప్రదర్శన ఔత్సాహికులను ఆకట్టుకుంటోంది. అరుణా కేశవ్ క్యూరేటర్‌గా వ్యవహరించిన ఈ ప్రదర్శనకు రోటరీ బెంగళూరు స్కైవే సహకారాన్ని అందించింది. డీఎం ప్రదీప్ కుమార్, కె.ఐశ్వర్యన్, అలకా రావు, అనవి ముల్లిక్, అనికా జైన్, జీఎస్ భవానీ, గణేశ్ దొడ్డమణి, లలితా శంకర్, మోహిత్ మహతో, ప్రవీణ్ కుమార్, రఘు కొండూరు, సంకేత్ బరాస్కర్, శృతి గోయల్, పి సుచీందర్, విక్రాంత్ కనో తాము గీచిన అబ్సర్డ్, రియలిస్టిక్, సర్రియలిస్టిక్, జల, తైల వర్ణ చిత్రాలను ప్రదర్శనలో ఉంచారు. శుక్రవారం ఈ ప్రదర్శన వీక్షణ వేళ కళాకారులంతా వారివారి చిత్రాల భావాలను వివరించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ప్రదర్శనలో చిత్రాలు, తమ కళలను ప్రదర్శించిన కళాకారులు

ప్రదర్శనలో చిత్రాలను వీక్షిస్తున్న సందర్శకులు

హుబ్బళ్లి- గుంతకల్లు నడుమ మెము రైలు ప్రారంభం

హొసపేటె, న్యూస్‌టుడే: రాష్ట్ర రాజధానిలో మాత్రమే సంచరిస్తున్న మెము (మెయిన్‌లైన్ ఎలక్ట్రికల్ మల్టిపుల్ యూనిట్) రైలు సేవలు శుక్రవారం నుంచి ఉత్తర కర్ణాటకలోనూ అందుబాటులోకి వచ్చింది. నైరుతి రైల్వే హుబ్బళ్లి విభాగంవారు హుబ్బళ్లి-గుంతకల్లు నడుమ మెము రైలును నడుపుతున్నారు. ఇంతకు ముందు ఈ ప్రాంతాల నడుమ సాధారణ రైలు రాకపోకలు చేసేది. ప్రస్తుతం ఆరంభించిన రైలు కేవలం విద్యుత్తుతోనే నడుస్తోంది. దీనికి మూడు ఇంజిన్లు ఉండటం ప్రత్యేకం. ఇందులో జీపీఎస్ సౌకర్యం ఉండటంతో ముందు వచ్చే స్టేషన్ గురించి ప్రయాణికులకు సమాచారమూ అందుతుంది. హుబ్బళ్లి నుంచి ఉదయం 7.45కి బయల్దేరి 11 గంటలకు హొసపేటె వస్తుంది, ఇక్కడి నుంచి బయల్దేరి బళ్లారి గుండా మధ్యాహ్నం 2.30 గంటలకు గుంతకల్లు చేరుకుంటుంది. 3.30 గంటలకు గుంతకల్లు నుంచి బయల్దేరి సాయంత్రం 6.30 గంటలకు హొసపేటె, 10.30 గంటలకు హుబ్బళ్లి చేరుకుంటుంది. హొసపేటె నుంచి హుబ్బళ్లికి రూ.35, బళ్లారికి-రూ.20, గుంతకల్లు-రూ.30 టికెట్ ధర ఖరారు చేశారు.

'సెమీకండక్టర్' వ్యవస్థ బలోపేతం

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : భారత్‌లో సెమీ కండక్టర్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయాలని ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్ అసోసియేషన్, గ్లోబల్ సెమీ కండక్టర్ అలయెన్స్ సంస్థల ప్రతినిధులు పంకజ్ మహీంద్రూ, జోడి షెల్టర్ పేర్కొన్నారు. ఆయా రాష్ట్రాల్లో పారిశ్రామిక విధానాలకు అనుగుణంగా సెమీకండక్టర్ విభాగంలో పెట్టుబడులు వెల్లువెత్తుతున్నట్లు తెలిపారు. నగరంలో నిర్వహించిన సెమికండక్టర్ లీడర్‌షిప్ సదస్సులో పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు సంతకాలు చేసిన ఒప్పంద పత్రాలను వారు మార్చుకున్నారు. జాతీయ, అంతర్జాతీయ అవసరాలకు అనుగుణంగా బహుళ జాతీయ సంస్థలు కర్ణాటకతో పాటు, ఇతర రాష్ట్రాల్లో పరిశ్రమలను నెలకొల్పుతున్నాయని పంకజ్ మహీంద్రూ గుర్తు చేశారు. ఆటోమోటివ్, వినియోగదారుల ఎలక్ట్రానిక్స్, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా దేశీయ సిలికాన్ వినియోగాన్ని పెంచేందుకు ఉన్న అవకాశాలను గుర్తించే దిశగా కేంద్ర ప్రభుత్వం రూ.76 వేల కోట్లను ఖర్చు చేస్తోందని తెలిపారు. సదస్సులో కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార శాఖ అదనపు కార్యదర్శి అమితేశ్ కుమార్ సిన్హా, ఫోరం అధ్యక్షుడు డాక్టర్ రణధీర్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.



ఒప్పందపత్రాలు ప్రదర్శిస్తున్న ఇరు సంస్థల ప్రతినిధులు

లంబాడీ రాజసమే కీర్తి కిరీటం

బళ్లారి, న్యూస్‌టుడే: మారుమూల కుగ్రామంలో జన్మించిన ఓ గిరిజన మగువ అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతినార్జించారు.. తన శ్రమ, కళానైపుణ్యంతో గ్రామీణ ప్రాంతం నుంచి ఎదిగి దేశాధ్యక్షుడి చేతులు మీదుగా సత్కారం అందుకునే ఘనత సాధించి ఆ సముదాయానికి కీర్తిప్రతిష్ఠలు ఆర్జించి పెట్టారు.. తాజాగా కర్ణాటక రాజ్యోత్సవ పురస్కారమూ ఆమెను వరించింది.. ఈ నేపథ్యంలో ఆమె ప్రస్థానంపై ప్రత్యేక కథనం. సండూరు తాలూకా సుశీలనగరలో నిరక్షరాస్యులైన కల్లప్పి పీరానాయక్, సీతాబాయిల చివరి కుమార్తె శాంతిబాయి. కూలికెళ్తేనే ముద్ద నోట్లోకి పోయే పరిస్థితి వారిది. గ్రామంలోనే 3వ తరగతి వరకు చదివి వంశపారంపర్యంగా వస్తున్న హస్తకళలైన లంబాడీ దుస్తులకు ఎంబ్రాయిడింగ్, రంగులు వేయడంపై ఆమె శిక్షణ పొంది దర్జీగా సంపాదించారు.. ఆమె తయారు చేసిన లంబాడీ దుస్తులను దేశ, విదేశాల్లో పరిచయం చేశారు. శాంతిబాయి సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి తాజాగా కర్ణాటక రాజ్యోత్సవ పురస్కారానికి ఎంపిక చేసింది.

కుశల కళా కేంద్రంలో శిక్షణ

గ్రామీణ నిరుద్యోగ మహిళలకు లంబాడీ దుస్తుల ఎంబ్రాయిడరీ, కుట్టులో శిక్షణ ఇవ్వడానికి రాజవంశస్థులైన దివంగత ఎం.వై.ఘోర్పడే తన తల్లి సుశీలాదేవి ఘోర్పడే ప్రేరణతో సండూరు పట్టణంలో విశాలమైన ప్రాంతంలో కుశల కళా కేంద్రాన్ని 1988లో ప్రారంభించారు. ఈ కేంద్రంలో శాంతిబాయి చేరి ఆరు నెలల పాటు శిక్షణ పొందారు. అక్కడే హస్తకళ లంబాడీ ఎంబ్రాయిడింగ్, టైలరింగ్ చేశారు. ఆమె శ్రమ, ఎంతో నైపుణ్యంతో వేసిన లంబాడీ దుస్తులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందాయి.

ప్రతిభ ఒకరి సొత్తుకాదు

శాంతిబాయి ప్రతిభ ఒకరి సొత్తు కాదని నిరూపించారు. తమ సంప్రదాయ దుస్తుల తయారీలో సిద్ధహస్తురాలుగా పేరొందారు. 2000లలో రాష్ట్రీయ బంజార వాల్ హ్యాంగింగ్ మినిస్టరీ ఆఫ్ టెక్స్‌టైల్స్ గుర్తింపు పొందారు. 2002లో నాటి రాష్ట్రపతి ఎ.పి.జె. అబ్దుల్ కలాం చేతులమీదుగా జాతీయ పురస్కారం అందుకున్నారు. దివంగత ప్రధాన మంత్రి వాజపేయి చేతులు మీదుగా సత్కారం పొందారు. 2004 నుంచి 2012 వరకు స్వీడన్, స్పెయిన్, చైనా, స్విట్జర్లాండ్, యునైటెడ్ దేశాల్లో హస్తకళ లంబాడీ ఎంబ్రాయిడింగ్ దుస్తుల ప్రదర్శన నిర్వహించి, విదేశీయులకు లంబాడీ దుస్తులను పరిచయం చేశారు.

హస్తకళ లంబాడీ దుస్తులకు ఎంబ్రాయిడింగ్ చేస్తున్న శాంతిబాయి

(c) eenadu

అవని భట్

మనసులను దోచిన సంగీత కచేరీ

బెంగళూరు (సాంస్కృతికం) : జయనగర్ ఐదో బ్లాకు నంజన్‌గూడు రాఘవేంద్రస్వామి మఠంలో ఆర్.కె.వాదీంద్రాచార్య నేతృత్వంలో సంగీత కచేరీ జరిగింది. గాయని అవనీభట్ తన సుశ్రావ్య కంఠం నుంచి జాలువార్చిన పురందరదాసుల శరణుబెనకనే అనే గణేశ కృతితో కచేరీ ప్రారంభించింది. భక్తికృతులను అవలీలగా గానం చేసి సభను ఆకట్టుకుంది. టి.ఎస్.రమేశ్ (కీబోర్డు), ఎన్.మోహన్ (తబలా) వాద్య సహకారం మరింత రక్తిని చేకూర్చాయి. ఆరో తరగతి చదువుతున్న ఈ బాలిక మూడేళ్ల నుంచే తల్లి వద్ద సంగీత సాధనకు శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం విద్వాన్ ఈశ్వరభట్, కాంచనల వద్ద ఉన్నత సంగీతాభ్యాసం చేస్తోంది.

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

పశువుల సంరక్షణకు అభియాన్

గోడ పత్రికలను ఆవిష్కరిస్తున్న అదనపు జిల్లాధికారి తిప్పేస్వామి, తదితరులు

తుమకూరు, న్యూస్‌టుడే : జిల్లా వ్యాప్తంగా జాతీయ పశు సంవర్ధక రోగ నియంత్రణా కార్యక్రమం కింద నవంబర్ 3 నుంచి డిసెంబర్ 2 వరకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల అభియాన్ చేపట్టనున్నట్లు జిల్లాధికారి తిప్పేస్వామి తెలిపారు. జిల్లాధికారి కార్యాలయంలో శుక్రవారం పశసంవర్ధకశాఖ అధికారులతో కలిసి అభియాన్ గోడ పత్రికలను ఆవిష్కరించారు. పశువులకు రోగనిరోధక టీకాలు వేయించాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ డిప్యూటి డైరెక్టర్ శివప్రసాద్, జిల్లా మిల్క్ యూనియన్ అధికారులు, పశు వైద్యాధికారులు పాల్గొన్నారు.

హోసూరు కబుర్లు

రోడ్డు విస్తరణ పనులకు భూమిపూజ

పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

డెంకణీకోట, న్యూస్‌టుడే : డెంకణీకోట తేరుపేట నుంచి దర్మపురి జిల్లా పంజపల్లి వరకు సింగిల్ రోడ్డును రెండు వరుసలుగా మార్చాలని చాలా ఏళ్ల నుంచి డిమాండ్ ఉంది. జిల్లా యంత్రాంగం దర్మపురి జిల్లా అధికారులతో మాట్లాడి రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టారు. రూ.8.80 కోట్లతో చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులకు శుక్రవారం తళి ఎమ్మెల్యే రామచంద్రన్ భూమి పూజ చేశారు. కార్యక్రమంలో నాయకులు లగుమయ్య, మారప్ప, ప్రశాంత్, శామరాజు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

గుండె పోటుతో కార్మికుడి మృతి

కెలమంగలం (డెంకణీకోట) న్యూస్‌టుడే : కెలమంగలం శివారు దొడ్డగానపల్లి గ్రామానికి చెందిన కట్టడ కార్మికుడు నాగరాజు అణ్ణయప్ప (55) గుండె పోటుతో మృతి చెందాడు. శుక్రవారం పనికి వెళ్లిని ఆయన మధ్యాహ్నం ఇంటికొచ్చాడు. ఇంట్లో భోజనం చేసి కెలమంగలం బస్టాండ్‌లో కూర్చొని ఉండగా ఒక్కసారిగా గుండె పట్టుకొని కుప్పకూలిపోయాడు. కెలమంగలం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాతకక్షలతో హత్యాయత్నం

డెంకణీకోట, న్యూస్‌టుడే : గోరీపాళ్యం గ్రామానికి చెందిన మాదేశ్ తన చెల్లెలు కవితను పెన్నాగరంకు చెందిన ప్రభుతో కొన్నేళ్ల కిందట పెళ్లి చేశారు. భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా కవిత, పిల్లలను మాదేశ్ తన ఇంటికి తీసుకొచ్చాడు. మాదేశ్‌పై కోపం పెంచుకున్న ప్రభు, తన మిత్రుడు శివరాజుతో కలిసి గురువారం రాత్రి ఇంటి వద్ద భోజనం చేస్తున్న మాదేశ్‌పై వేటకొడవలిలో దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన మాదేశ్‌ను స్థానిక ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం కృష్ణగిరి ఆసుపత్రికి తరలించారు. అంచెట్టి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శరవేగంగా రహదారి మరమ్మతులు

బెళ్లందూరులో రహదారిని పరిశీలిస్తున్న చీఫ్ కమిషనర్, తదితరులు

రోడ్డుపై మట్టి తొలగిస్తున్న సిబ్బంది

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : నగరంలోని ఐటీబీటీ ప్రాంతాల్లో రహదారుల మరమ్మతు పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ పనులను శుక్రవారం గ్రేటర్ బెంగళూరు ప్రాధికార చీఫ్ కమిషనర్ మహేశ్వర్‌రావు పరిశీలించారు. బెళ్లందూరు, సర్జాపుర, మహదేవపుర, దొడ్డగుబ్బి, హెబ్బగోడి తదితర ప్రాంతాల్లో మరమ్మతు పనులు జరుగుతున్నాయి. గుంతలు పడిన రహదారులను గుర్తించి వాటికి పూర్తి స్థాయిలో కంకర, తారు మిశ్రమాన్ని వేస్తున్నారు. కొద్ది కాలం గుంతలు పడకుండా పనులు చేపట్టారు. పనుల్లో నాణ్యతను చీఫ్ కమిషనర్ పరిశీలించారు. రహదారికి ఇరువైపులా ఉన్న దెబ్బతిన్న పాదచారి మార్గాలను సరిచేస్తున్నారు. బెళ్లందూరు ప్రాంతంలో ముంపునకు కారణమైన రాజకాలువ మరమ్మతులు పనులు చేపట్టారు. కాలువ పనులను యుద్ధప్రాతిపధికన త్వరగా పూర్తి చేయాలని చీఫ్ కమిషనర్ సూచించారు. ఐటీబీటీ కంపెనీ ఉద్యోగులు రాకపోకలు సాగించే విధంగా రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. పాడైన రహదారుల విషయంలో ఆయా కంపెనీల యజమానులు ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు. అందుకు స్పందించిన పాలకులు ఆయా ప్రాంతాల రహదారులపై దృష్టిసారించారు.

జీవన ప్రమాణాల మెరుగుకే కృత్రిమ మేధ

ప్రారంభ వేదికలో శశిశేఖర్ వెంపటి, సురేష్, తదితరులు

బెంగళూరు, న్యూస్‌టుడే (కెంగేరి) : కృత్రిమమేధ (ఏఐ) సాంకేతిక ఆవిష్కరణలకే కాదని, సామాన్య ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే సాధనమని కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ అపెక్స్ కమిటీ అధ్యక్షుడు శశిశేఖర్ వెంపటి పేర్కొన్నారు. బెంగళూరులో జరిగిన ఎన్ఎంఐటీ రజతోత్సవాల్లో ఆయన మాట్లాడుతూ కృత్రిమమేధపై సాంకేతిక రంగంలో కొన్ని అపోహలున్నాయని, మానవ వనరుల అవసరాన్ని తగ్గిస్తుందన్న భావన సరికాదన్నారు. కార్యక్రమంలో గ్లోబల్ మీడియా ఎడ్యుకేషన్ కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ కె.జి.సురేశ్, ఉపకులపతి ఎం.ఎస్.మూడిత్తాయ, ప్రిన్సిపల్ హెచ్.సి.నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి రూ.3.5 లక్షల విరాళం

నందవరం (బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: నంద్యాల జిల్లా బనగానపల్లి మండలం నందవరం గ్రామంలోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయ అభివృద్ధికి బెంగళూరుకు చెందిన కేఎస్ రమేష్ కుటుంబ సభ్యులు రూ.3,50,000 విరాళాన్ని శుక్రవారం ఆలయ అర్చకులకు అందజేశారు. అంతకుముందు దాతలు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

సమగ్రత, ఐక్యత సాధనకు పటేల్ కృషి

బెంగళూరు (యలహంక) : విగ్రహానికి పూలమాల వేసిన పీసీ మోహన్, తదితరులు

తుమకూరు : ఏకతా యాత్రలో సోమణ్ణ, ఎమ్మెల్యేలు సురేశ్‌గౌడ, జ్యోతిగణేశ్ తదితరులు

కోలారు : ప్రమాణం చేస్తున్న పోలీసులు

బెంగళూరు (గాంధీనగర) : మొక్క నాటి నీరు పోస్తున్న పోలీసులు

బెంగళూరు (యలహంక) : స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశ సమగ్రత, ఐక్యత కోసం సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ శ్రమించారని లోక్‌సభసభ్యుడు పీసీ మోహన్ తెలిపారు. శుక్రవారం ఇక్కడ గుజరాత్ భవన్ ఆవరణలోని పటేల్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన చర్య తీసుకోకపోతే దేశం ముక్కలుగా ఉండేదన్నారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న సంస్థానాలను దేశంలో విలీనం చేశారని గుర్తు చేశారు. నిత్యం దేశ ఐక్యత కోసం శ్రమించడం వల్ల ఆయన ఉక్కు మనిషిగా ఖ్యాతి పొందారని పేర్కొన్నారు. యలహంకలోని జ్ఞాన భారతి పాఠశాలలో విద్యార్థులు, పోలీసులు మొక్కలు నాటి రాష్ట్రీయ ఐక్యతా దినోత్సవాన్ని ఆచరించారు. దేశ ఐక్యతతో పాటు పరిసరాలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఇన్‌స్పెక్టర్ ఎం.ఎల్.కృష్ణ మూర్తి తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై కె.ప్రకాశ్, ప్రిన్సిపల్ వి.అశోక్ తదితరులు హాజరయ్యారు.

బెంగళూరు (గాంధీనగర) : సర్దార్ వల్లభ్‌భాయి జయంతి సందర్భంగా ఉప్పారపేట పోలీసులు మంగళవారం చేపట్టిన జాగృతి శుక్రవారం సాయంత్రం ముగిసింది. . ఠాణా పరిధిలోని స్వతంత్ర్య మైదానం, ప్రభుత్వ కళాశాలల ఆవరణ, మైదానాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలను స్థానికులు, యువతకు అప్పగించారు. కొన్ని మొక్కలను కాపాడే బాధ్యత ఠాణాలోని సిబ్బంది తీసుకున్నారు. జాతీయ ఐక్యత దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు పోలీసు అధికారులు మార్గదర్శనం చేశారు.

తుమకూరు : పటేల్‌ను గుర్తు చేసుకొనే కార్యక్రమంలో తుమకూరు జిల్లా అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై కేంద్ర జలశక్తి, రైల్వే సహాయ మంత్రి వి.సోమణ్ణ మండిపడ్డారు. నగరంలో ఏకతా యాత్రలో పాల్గొన్న మంత్రి సోమణ్ణ మీడియాతో మాట్లాడుతూ జిల్లా పాలనా అధికారులకు నేనే స్వయంగా ఏకతా యాత్రలో పాల్గొనాలని చెప్పినప్పటికి పాల్గొనలేదని, అధికారులు ప్రభుత్వాలకు కీలుబొమ్మలు కాకూడదన్నారు. ప్రధాని పిలుపు మేరకే ఈ కార్యక్రమం జరిగిందని గుర్తు చేశారు. తుమకూరు విశ్వవిద్యాలయం ఆవరణంలో ఏకతా యాత్రను ప్రారంభించారు. యాత్రలో నగర ఎమ్మెల్యే జ్యోతిగణేశ్, రూరల్ ఎమ్మెల్యే సురేశ్‌గౌడ, బాజపా నాయకులు, విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

చిక్కబళ్లాపుర : సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ జయంతి సందర్భంగా చిక్కబళ్లాపురలో నవంబరు 15న ఏక్తా పాదయాత్ర నిర్వహిస్తామని ఎంపీ సుధాకర్ తెలిపారు. జిల్లాలో మూడు చోట్ల ఏక్తా పాదయాత్రలతో పాటు వారం పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

కోలారు : ఉక్కుమనిషి పటేల్ జయంతిని పురస్కరించుకుని కేజీఎఫ్ ఎస్పీ కార్యాలయంలో జాతీయ ఏకతా దినోత్సవ ప్రతిజ్ఞా విధిని ఎస్పీ శివాంశు రాజపూత్ బోధించారు. కులం, మతం, ప్రాంతం, భాష తదితర భావాలు లేకుండా దేశంలోని ప్రజలందరితో కలిసి జీవిస్తానని సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. కేజీఎఫ్, బంగారపేట, కామసముద్రం, బేతమంగల పోలీసు అధికారులు, సిబ్బంది యాత్రలో పాల్గొన్నారు.

బెంగళూరు (కెంగేరి) : పటేల్ జయంతి సందర్భంగా బెంగళూరు నగర విశ్వవిద్యాలయంలో జాతీయ ఏకతా దినోత్సవాన్ని నిర్వహించారు. సెంట్రల్ కళాశాలలో ఉపకులపతి బి.రమేశ్ ప్రతిజ్ఞా విధిని బోధించారు. రిజిస్ట్రార్ నవీన్‌జోసెఫ్, అధ్యాపకులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చిక్కబళ్లాపుర : మాట్లాడుతున్న ఎంపీ సుధాకర్

బెంగళూరు (కెంగేరి) : ప్రతిజ్ఞా విధిలో రమేష్, నవీన్‌జోసెఫ్, విద్యార్థులు

కక్ష సాధింపులు మాని..అభివృద్ధి చేయండి

మాట్లాడుతున్న జేడీఎస్ నాయకులు

పావగడ, న్యూస్‌టుడే : ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేశ్ అధికారం చేపట్టినప్పటి నుంచి ప్రతిపక్ష నాయకులపై అణచివేత ధోరణి కొనసాగిస్తున్నారని, ఇప్పటికైనా కక్ష సాధింపులు మాని అభివృద్ధికి కృషి చేయాలని జేడీఎస్ నాయకులు హితవు పలికారు. పట్టణంలోని విశ్రాంతి భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మను మహేశ్, గంగాధర నాయుడు, కావలగేరి రామాంజినేయులు, మంజునాథ చౌదరి, సురేంద్ర, ఈరణ్ణగౌడ మాట్లాడారు. కాంగ్రెస్ నాయకుల అన్యాయాలు, అక్రమాలను ప్రశ్నిస్తే.. కుల వేధింపులు (అట్రాసిటి) కేసులు పెట్టించి ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. తాలూకా పోలీసులు కాంగ్రెస్ నాయకులు చెప్పినట్లు చేస్తూ కీలు బొమ్మలుగా మారారని విమర్శించారు. కక్ష సాధింపులు మానక పోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఒలింపియన్ ఫ్రెడ్రిక్స్ కన్నుమూత

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : మాజీ ఒలింపియన్ హాకీ క్రీడాకారుడు మాన్యువల్ ఫ్రెడ్రిక్స్-80 శనివారం ఉదయం అనారోగ్యంతో ఆస్టర్ ఆసుపత్రిలో మృతి చెందారు. కేరళకు చెందిన మ్యాన్యువల్ బెంగళూరులో స్థిరపడ్డారు. ఆర్మీ సర్వీస్ క్రాప్స్ సెంటర్ జట్టు తరపున అనేక పోటీల్లో పాల్గొన్న ఆయన ఆలిండియా హాకీ పోటీలో జట్టు నాయకుడిగా బాధ్యతలు చేపట్టారు. 1972 మునీచ్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకాన్ని సాధించిన భారత హాకీ జట్టులో మ్యాన్యువల్ పాల్గొన్నారు. 1982 జాతీయ హాకీ పోటీలో కర్ణాటక తరపున పాల్గొన్న ఇతను డీవైఈఎస్ జట్టుకు శిక్షణ నిచ్చారు. మాన్యువల్ సతీమణి రెండు నెలల క్రితం మృతి చెందారు. ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మాన్యువల్ కన్నుమూతకు కర్ణాటక హాకీ సంఘం అధికారులు, సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్సీ సి.టి.రవి క్షమాపణలు చెప్పాలి

నిరసన ప్రదర్శనలో సవితా సమాజం ప్రతినిధులు

తుమకూరు, న్యూస్‌టుడే : విధాన పరిషత్ సభ్యుడు సి.టి.రవి.. సవితా సమాజంపై చులకనగా మాట్లాడి అవమానం చేశారని జిల్లా సవితా సమాజం ప్రతినిధులు ఖండించారు. శుక్రవారం నగరంలోని జిల్లాధికార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం జిల్లాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమాజం జిల్లా అధ్యక్షుడు మంజేశ్ గాంధీ మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో తన సమాజాన్ని కించ పరుస్తూ వ్యాఖ్యలు చేశారని, సి.టి.రవి ఎమ్మెల్సీ పదవిని రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో సవితా సమాజం రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథ్, నాయకులు నారాయణస్వామి, పార్థసారథి, శాంతరాజు, మేలాక్షప్ప, నాగేంద్ర, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ పోటీల లోగో ఆవిష్కరణ

లోగో ఆవిష్కరిస్తున్న ప్రభాకర్, లక్ష్మీనారాయణ, తదితరులు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : ప్రజాప్రతినిధులు, అధికారులు, మాధ్యమ, సినిమా, వైద్య రంగాల వారి కోసం 9 డ్రీమ్జ్ సంస్థ నిర్వహించే సీఎం కప్-2026 క్రికెట్, బ్యాడ్మింటన్ పోటీల లోగోను ముఖ్యమంత్రి మాధ్యమ సలహాదారుడు కె.వి.ప్రభాకర్ ఆవిష్కరించారు. శనివారం విధానసౌధలో జరిగిన కార్యక్రమంలో మంత్రి జమీర్‌అహమ్మద్ ఖాన్ మాధ్యమ సలహాదారుడు లక్ష్మీనారాయణ్, ప్రెస్ క్లబ్ కార్యదర్శి, రాష్ట్ర ఖోఖో సంఘం ఉపాధ్యక్షుడు జి.వై.మంజునాథ్, సినీనటి జయశ్రీ, డాన్స్‌మాస్టర్ నటుడు మయూర్, కళాకారుడు అలకనంద, క్రీడా శిక్షకుడు ఆశీక్ పాల్గొన్నారు. ఈ పోటీలో పది జట్లు పాల్గొనే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు.

శివపుర చెరువు అభివృద్ధి పనులకు శ్రీకారం

పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మునిరాజు, తదితరులు

బెంగళూరు (పీణ్యాదాసరహళ్లి): నెలగరదనహళ్లి సమీపంలోని శివపుర చెరువు అభివృద్ధితో స్థానికులకు ఉపయోగం ఉంటుందని దాసరహళ్లి ఎమ్మెల్యే ఎస్.మునిరాజు తెలిపారు. శుక్రవారం శివపుర చెరువు అభివృద్ధి పనులకు ఆయన భూమిపూజ చేసి ప్రాంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువలు, వర్షం నీరు వెళ్లడానికి ప్రత్యేక కాలువలు నిర్మించాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో భాజపా నాయకులు సోమశేఖర్, నిసర్గ కెంపరాజు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

లంచం తీసుకుంటే కఠిన చర్యలు

బెంగళూరు (యశ్వంతపుర) న్యూస్‌టుడే : భారత్ పెట్రోలియం కంపెనీ మాజీ సీఈవో శివకుమార్ కుమారై మృతదేహం వైద్యపరీక్షలు, అంతక్రియాలు సందర్భంగా కొందరు లంచం తీసుకున్న సంఘటనను తాము తీవ్రంగా పరిగణించామని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే ఎస్సై, కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసినట్లు హోంశాఖ మంత్రి డాక్టర్ జి.పరమేశ్వర్ తెలిపారు. శుక్రవారం ఇక్కడ ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు లంచం తీసుకోవడాన్ని సహించబోమని హెచ్చరించారు. లంచం తీసుకున్నట్లు ఫిర్యాదు వచ్చిన వెంటనే సంబంధిత ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామని గుర్తు చేశారు. ఎస్సీ కులాల రిజర్వేషన్ వర్గీకరణ అమలుకు ఆదేశాలు జారీ చేసే బదులు రానున్న శాసనసభ సమావేశంలో ముసాయిదా ప్రవేశపెట్టి ఆమోదించి చట్టం తెస్తామన్నారు.

పక్షవాతంపై ప్రత్యేక జనజాగృతి

బెంగళూరు (న్యూతిప్పసంద్ర) న్యూస్‌టుడే : సమాజంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, దినచర్యలు, తీవ్ర ఒత్తిళ్లు తదితర కారణాలతో చాలా మంది పక్షవాతానికి గురవుతున్నారని, ప్రజలను చైతన్యం చేసేందుకు మణిపాల్ ఆసుపత్రి వైద్యులు ప్రత్యేక అభియాన్‌ను చేపట్టారు. శుక్రవారం ఇక్కడ నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వైద్యులు డాక్టర్లు ఉల్లాస్ ఆచార్య, అభావర్మ, అభిషేక్ మాట్లాడారు. ఇటీవల కాలంలో వయస్సుతో సంబంధం లేకుండా పలువురు పక్షవాతానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రత్యేక అభియాన్ నిర్వహిస్తున్నట్లు వివరించారు.

కీ॥శే॥ ఎమ్.వి.నరేంద్ర గారు
S/o Late వెంకటస్వామినాయుడు
మీరు మా నుండి దూరమై నేటికి 15 సంవత్సరాలు గడిచిననూ
మీ గతస్మృతులు ఎల్లప్పుడు శాశ్వతంగా మా మదిలో ఉంటాయి.
15వ వర్ధంతి సందర్భంగా మిమ్మల్ని స్మరించుకుంటూ..
బాలాజి ఎంటర్‌ప్రైజెస్, పి.ఎన్. నెట్‌వర్క్స్
భార్య: రేణుకా, కొడుకు: బాలాజీ, కూతురు: పూజ, అల్లుడు: వరుణ్.L,
బ్రదర్: ఎమ్.వి.ప్రసాద్‌బాబు (కబడ్డిబాబు)
ఉత్తరహళ్ళి, బెంగళూరు

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

ఆయా రంగాల్లో కృషీవలురకు పురస్కారాలు

రాయచూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయా రంగాల్లో జిల్లా పురస్కారాలకు ఎంపికైన వారి పేర్లను జిల్లా పాలనాధికారి నితీష్ వెల్లడించారు. బాబు బండారిగల్(సాహిత్యం, రాయచూరు), శివమూర్తి హిరేమఠ(పత్రికా రంగం, రాయచూరు), డాక్టర్ రమేశ్ సాగర్(వైద్యం, రాయచూరు ఒపెక్ ఆసుపత్రి ప్రత్యేకాధికారి), సురక్షా ట్రస్ట్, కళా సంకుల సంస్థ(సేవా రంగం, రాయచూరు)లను ప్రశస్తులకు ఎంపిక చేశారు. చంద్రశేఖర్ పాటిల్(సమాజ సేవ, మిర్జాపూరు, రాయచూరు తాలూకా), నారాయణప్ప మాడ శిరివార(కళా రంగం, సుక్కాలపేట, సింధనూరు), హనుమరెడ్డి(వ్యవసాయ క్షేత్రం, పల్కందొడ్డి, రాయచూరు తాలూకా)ఎంపికయ్యారు. రాయచూరులోని మహాత్మాగాంధీ మైదానంలో శనివారం నిర్వహిస్తున్న రాజ్యోత్సవ వేడుకల్లో జిల్లా బాధ్య మంత్రి శరణ ప్రకాష్ పాటిల్ పురస్కారాలను ప్రదానం చేస్తారు.

ఉద్యోగ పరీక్షకు ఉచిత శిక్షణ

రాయచూరు, న్యూస్‌టుడే: జిల్లా యువత సివిల్స్ (ఐఏఎస్, ఐపీఎస్), కేఏఎస్ ఉద్యోగాలు పొందేందుకు 30 రోజుల శిక్షణ ఇస్తామని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి, నోడల్ అధికారి ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. జిల్లా పాలనా యంత్రాంగం ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం నిర్వహణపై చర్చించేందుకు నగరంలోని గ్రంథాలయం సభా భవనంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ప్రవీణ్ మాట్లాడుతూ శిక్షణకు ఎంపిక చేయటానికి నవంబరు 12న బాలికల జూనియర్ కళాశాలలో రాత పరీక్ష నిర్వహించి, అత్యధిక మార్కులు సాధించిన 100 మందిని ఎంపిక చేస్తామని వెల్లడించారు. పరీక్ష రాసేందుకు నవంబరు 8 లోపు పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. తహసీల్దార్ సురేష్ వర్మ, ప్రచార సమితి ప్రతినిధి గవి సిద్ధప్ప హొసమని, యువజన క్రీడా శాఖ అధికారి వీరేశ్ నాయక్, గ్రంథాలయం అధికారి నిర్మలా పాల్గొన్నారు.

పేదల పక్షపాతి ఇందిరమ్మ

మహానేతలు ఇందిరాగాంధీ, సర్దార్ పటేల్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

రాయచూరు, న్యూస్‌టుడే: జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాంధీ వర్ధంతిని, మాజీ ఉప ప్రధాని దివంగత సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్ జయంతిని నిర్వహించారు. వీరి చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్సీ వసంతకుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ పేదల సంక్షేమం కోసం గరీబీ హఠావో, వృద్ధాప్య పింఛను, పక్కాగృహాల నిర్మాణం, 20 అంశాల కార్యక్రమాలను అమలు చేశారని, వెట్టి చాకిరీ పద్ధతిని నిర్మూలించారని, రాజభరణాలను రద్దు చేశారని వివరించారు. సర్దార్ పటేల్ సాహసోపేత నిర్ణయం వల్లే సమగ్ర భారత్ ఏర్పడిందని తెలిపారు. రాయచూరు గ్రామీణ ఎమ్మెల్యే బసనగౌడ మాట్లాడుతూ చివరి రక్తబిందువును దేశం కోసం అర్పించిన ఇందిర గొప్ప దేశభక్తురాలని కొనియాడారు. స్వాతంత్ర్యానికి ముందు తర్వాత పటేల్ దేశానికి ఎనలేని సేవలు చేశారని కీర్తించారు. కేపీసీసీ ప్రధాన కార్యదర్శి కె. శాంతప్ప ప్రసంగిస్తూ ఇందిరమ్మ హయాంలోనే కాంగ్రెస్ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు విస్తరించిందని తెలిపారు.

పటేల్ చొరవతోనే అఖండ భారత్

ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రముఖులు

రాయచూరు, న్యూస్‌టుడే: బీఆర్‌బీ వాణిజ్య కళాశాలలో ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. సీపీ దవాల్ జోబన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అఖండ భారత్ స్థాపన కీర్తి పటేల్‌కు దక్కుతుందన్నారు. హైదరాబాద్- కర్ణాటక ప్రాంతాన్ని నిజాం పాలన నుంచి విముక్తి కల్పించిన ఆయనను ఈ ప్రాంత ప్రజలు ఏనాటికి విస్మరించబోరన్నారు. నేతాజీ నగర్ ఠాణా ఎస్సై బసవరాజ్ నాయక్ ప్రసంగిస్తూ ఏకతకు, ఐక్యతకు పటేల్ సంకేతమని తెలిపారు. ఆయన దేశభక్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. రోటరీ క్లబ్ ప్రతినిధి పవన్ పాటిల్ మాట్లాడుతూ ఉక్కు మనిషి ధైర్య సాహసాల స్ఫూర్తితో స్వాతంత్ర్య యోధులు రాయచూరులోని సాత్ కచేరిపై జాతీయ జెండాను ఆవిష్కరించారని తెలిపారు. ఈ సందర్భంగా దేశ సమైక్యతకు కృషి చేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

నేడు రాయచూరుకు జిల్లా బాధ్య మంత్రి

శరణ ప్రకాష్

రాయచూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర వైద్య విద్యా శాఖ, జిల్లా బాధ్య మంత్రి డాక్టర్ శరణ ప్రకాష్ పాటిల్ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో పాల్గొనేందుకు శనివారం రాయచూరుకు విచ్చేస్తున్నారు. ఉదయం 9 గంటలకు మంత్రి మహాత్మాగాంధీ మైదానంలో పతాకావిష్కరణ చేస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు సేడంకు రహదారి మార్గంలో బయలుదేరతారని మంత్రి వ్యక్తిగత కార్యదర్శి కృష్ణగౌడ తాయన్న తెలిపారు. రాజ్యోత్సవం సందర్భంగా ఉదయం 7.30 గంటలకు కర్ణాటక సంఘం భవనం వద్ద భువనేశ్వరి చిత్రపటం ఊరేగింపును నగర పాలక సంస్థ అధ్యక్షురాలు నరసమ్మ ప్రారంభిస్తారు. ప్రముఖ వీధుల మీదుగా సంచరిస్తూ మహాత్మాగాంధీ మైదానాన్ని చేరుకుంటుంది.

రామాయణ కావ్యం.. ఆదర్శవంతం

జయంతి కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు

రాయచూరు, న్యూస్‌టుడే: జిల్లాలోని మస్కి తాలూకా పామనకల్లూరు గ్రామంలో శుక్రవారం వాల్మీకి జయంతిని ఆచరించారు. లింగసూగూరు-రాయచూరు రహదారికి దగ్గర్లోని వాల్మీకి కూడలి వద్ద చిత్రపటానికి పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖుడు మల్లికార్జున నాల్వకర్ మాట్లాడుతూ వాల్మీకి రచించిన రామాయణం ప్రపంచంలో గొప్ప గ్రంథమని పేర్కొన్నారు. మనిషి జీవన విధానం, రాజ్య పాలన, అన్నదమ్ముల అనుబంధం గురించి ఆదర్శవంతంగా చెప్పారని కొనియాడారు. వాల్మీకి గ్రంథాన్ని చదివితే అపార జ్ఞానం కల్గుతుందని చెప్పారు. గ్రామ పెద్దలు అమరయ్య తాత, అయ్యప్ప, మల్లప్ప, శరణప్ప తదితరులు హాజరయ్యారు.

రైతుపై పులి పంజా

మైసూరు, న్యూస్‌టుడే: పులి దాడిలో సరగూరు తాలూకా కుర్ణేగ్రామ గ్రామ శివార్లలో దొడ్డనియంగయ్య (65) అనే రైతు మరణించారు. కూడగి గ్రామానికి చెందిన ఆయన మేకలు కాసేందుకు శుక్రవారం మరో ఇద్దరు రైతులతో కలిసి వెళ్లారు. ఆ సమయంలో పులి దాడి చేసి, దొడ్డనింగయ్యను నోట కరచుకుని వెళ్లింది. ఇద్దరు రైతులు పెద్దగా కేకలు వేయడంతో కొంత దూరం తీసుకువెళ్లిన దేహాన్ని వదలి వెళ్లిపోయింది. అక్కడికి వెళ్లి చూసేసరికి ఆయన మరణించారు. సరగూరు పరిధిలో ఒక ఆడ పులిని పట్టుకోగా, మరో రెండు పులులు తిరుగుతున్నాయి. వాటిని బంధించేందుకు అటవీశాఖ సిబ్బంది శుక్రవారం నాడూ వేట కొనసాగించారు.

బీదర్‌లో కంపించిన భూమి

బీదర్, న్యూస్‌టుడే: హుమ్నాబాద్ తాలూకా ముద్నాళ్ గ్రామం, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో శుక్రవారం భూమి కంపించింది. తాలూకాలోని ఇటగా గ్రామం నుంచి 5.1 కి.మీ. పశ్చిమంలో, చిటగుప్పె తాలూకా కొడంబల్ గ్రామం నుంచి 7.3 కి.మీ. దూరంలో భూకంప కేంద్రం ఉందని గుర్తించారు. రిక్టరు మాపనంపై 3గా నమోదైందని విపత్తు నిర్వహణ దళం అధికారులు తెలిపారు.

ఆలమట్టి, నారాయణపురలో గరిష్ఠ నిల్వలు

రాయచూరు, న్యూస్‌టుడే: కృష్ణా నదీ పరీవాహక పరిధిలోని ఆలమట్టి, నారాయణపుర ఆనకట్టల్లో జలకళ తొణికిసలాడుతోంది. శుక్రవారం ఉదయం ఆలమట్టిలో 123.081 టీఎంసీల(పూర్తి సామర్థ్యం 123.081)తో నిండుకుండలా మారింది. 7110 క్యూసెక్కుల ఇన్ ఫ్లో, ఎనిమిది వేల క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదైంది. క్రితం రోజు గణాంకాలను గమనిస్తే ప్రవాహం పెరిగింది. నారాయణపురలో 33.315 (మొత్తం సామర్థ్యం 33.313) టీఎంసీల నీటి నిల్వ ఉంది. కొద్ది రోజుల తర్వాత గరిష్ఠ నిల్వకు చేరుకుంది. ఇన్ ఫ్లో 8045 క్యూసెక్కులు నమోదైంది. నదికి అవుట్ ఫ్లో నిలిపివేత కొనసాగుతోంది. జలాశయం నుంచి వివిధ కాల్వలకు నాలుగు వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

31-10-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1626.06	1632.00
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	12,606	13,468
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	12,248	13,167
నీటి నిల్వ (టి.ఎం.సి)	80.003	101.773

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

సాహిత్య పుష్ప విలాసం!



కన్నడ పుస్తక ప్రాధికార నుంచి సన్మానం స్వీకరిస్తూ..

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే

కన్నడ కవయిత్రి, నాటక రచయిత్రి, సాహిత్య విమర్శకురాలు, సాహిత్య పరిశోధకురాలు, కర్ణాటక రచయిత్రుల సంఘం అధ్యక్షురాలు డా. హెచ్. ఎల్. పుష్ప ప్రతిష్ఠాత్మక ప్రభుత్వ రాజ్యోత్సవ అవార్డుకు ఎంపిక కావడంపై అమిత ఆనందం వ్యక్తం చేశారు. ఈ అవార్డు అంతకుమించి బాధ్యత కూడా పెంచిందని ఆమె ప్రతిస్పందించారు. కన్నడ సాహిత్య రంగానికి తనదైన బాణిలో సేవలందించి పాఠకుల మనసుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.

జననం: 1962లో దొడ్డబళాపుర-హొసహళ్లి

తల్లిదండ్రులు: కమలమ్మ, లక్ష్మీగౌడ

విద్య: బెంగళూరు విశ్వవిద్యాలయం నుంచి స్నాతకోత్తర డిగ్రీ (కన్నడ భాష)

పీహెచ్‌డీ: హంపీ విశ్వవిద్యాలయం నుంచి కన్నడ నాటకగళల్లి మై మనస్సుగళ (అంశం)

తొలిరచన: అమృతమతి స్వగత అనే కృతి.

వృత్తి: 1984 నుంచి కన్నడ ఉపన్యాసకురాలిగా(లెక్చరర్), ప్రిన్సిపల్‌గా సేవలందించి పదవీ విరమణ.

సంపాదకత్వం: ఆమె భర్త ఆర్. జి. హళ్లినాగరాజ్ నిర్వహిస్తున్న అన్వేషణ అనే సాహిత్య పత్రికకు గౌరవ సంపాదకురాలిగా విధులు.

అపూర్వ రచనలు..

అమృత మతియ స్వగత, గాజుగోళ, లోహదకణ్ణు, సోలాబరస్ హుడుగరు హాగూ ఎక్కదబీజ తదితర కవనాలు కన్నడనాట ఆమెకు కీర్తిని సంపాదించి పెట్టాయి. అలాగే భూమియల్ల ఇవళు, స్యాఫో ఒందునీలాగ్ని(ఒక గ్రీకు కవయిత్రి జీవితాన్ని గురించిన నాటకం), గెల్లలార్కుమే మృత్యురాజనం, మహాపర్వ తదితర నాటకరచనలు, వచన సాహిత్య హాగూ స్త్రీత్వద కల్పనె, గంధగాళి, స్త్రీ అందరే అష్టే సాకె, తదితర విమర్శనాకృతులు

పురస్కారాలెన్నెన్నో..

సాహిత్య రంగంలో ఆమెను వరించిన ప్రశస్తులు, బిరుదులకు లెక్కేలేదు. ఆర్యభట్ట(1992), మతోశ్రీ రత్నమ్మ హెగ్గడే ప్రశస్తి, ధార్వాడ విద్యావర్ధక సంఘం ప్రశస్తి, ఉదయభారతి జాతీయ ప్రశస్తి, ఒడిశా, కేంద్ర ప్రభుత్వ సంయుక్తంగా 'రాత్రిరాణి' అనే కవన సంకలనానికి ప్రశస్తి. కర్ణాటక సాహిత్య అకాడమీ ప్రశస్తి, (2004, 2009) దినకర దేశాయ్ కావ్య ప్రశస్తి, సాహిత్య శ్రీ ప్రశస్తి, ఆఫ్రికాకు చెందిన ప్రసిద్ధ కవయిత్రి మాయా ఎంజిలో పేర ప్రశస్తి ఇలా అనేకానేకం ఆమెను వరించాయి.

పాఠ్యాంశాలుగా..

ఆమె రచించిన అమృతమతి స్వగత కవన సంకలనం బెళగావి, శివమొగ్గ విశ్వవిద్యాలయం డిగ్రీ తరగతికి పాఠ్యపుస్తకం. అలాగే గెల్లలార్కుమే మృత్యురాజనం అనే నాటక కృతి బెంగళూరు విశ్వవిద్యాలయంలో ఐదేళ్ల పాటు పాఠ్యపుస్తకంగా ఉంది. వివిధ సాహిత్య వేదికలపై విద్యాలయాల్లో ఆమె ప్రసంగాలు సాహిత్యాభిమానులు, విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా నిలిచాయి. డా. పుష్ప కీర్తికిరీటంలో ఈ రాజ్యోత్సవ అవార్డు మరో కలికితురాయి..

మెట్రో.. మరో ముందడుగు

పసుపు పచ్చ మార్గంలో పరుగులు తీసే పైలెట్ రహిత రైలు

బెంగళూరు (ఆడుగోడి), న్యూస్‌టుడే: భారతీయుల సిలికాన్‌వ్యాలీలో విస్తరించిన ఐటీ, బీటీ నడవాలను కలిపే బొమ్మసంద్ర- ఆర్‌వీ రోడ్డు మధ్య 19 కిలోమీటర్ల మెట్రో పసుపుపచ్చ మార్గంలో మరో పైలెట్‌రహిత రైలు శనివారం నుంచి పరుగులు తీయనుంది. ఇప్పటి వరకు నాలుగు రైళ్లు నిత్యం ఆ మార్గంలో సేవలందిస్తున్నాయి. వాటికి ఆగస్టులోనే ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రారంభించిన విషయం తెలిసిందే. నిత్యం ఈ దారిలో 85 వేల నుంచి లక్ష మంది ప్రయాణిస్తున్నారు. ప్రతి ప్రాంగంలో 15 నిమిషాలకు ఒక రైలు అందుబాటులో ఉంటోంది. ఐదో రైలు సంచారం ప్రారంభిస్తే.. పది నిమిషాలకు ఒక రైలు అందుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ ఏడాది ఆఖరుకల్లా మరో రెండు రైళ్లు సమకూరుతాయి.

ఆలయ ఆవరణలో అర్చకుల సందడి

శృంగేరిలో కార్తిక వైభవం

చిక్కమగళూరు, న్యూస్‌టుడే: కార్తిక మాసాన్ని పురస్కరించుకుని శృంగేరి శ్రీవాణి మలహానికరేశ్వర స్వామి ఆలయంలో శనివారం నుంచి నవంబరు 5వ తేదీ వరకు ఉత్సవాలను నిర్వహించనున్నారు. సోమవారం సోమ ప్రదోశ, భస్మార్చన, బుధవారం కార్తిక పౌర్ణమి రోజు మధ్యాహ్నం మహా రుద్రయాగం పూర్ణాహుతి, సాయంత్రం నాలుగు గంటలకు లక్ష బిల్వార్చన, సాయంత్రం 6.30కు మహా మంగళహారతి, రాత్రి 7.30కు జ్వాలాతోరణం- లక్ష దీపోత్సవం, రాత్రి 9.30కి తుంగా నదిలో తెప్పోత్సవాన్ని నిర్వహించనున్నారు. దీపోత్సవాలు, రుద్రాభిషేకం, భస్మార్చన, బిల్వార్చన తదితర పూజలు, కార్యక్రమాలకు భక్తుల నుంచి విరాళాలు స్వీకరిస్తామని ఆలయం ప్రతినిధులు తెలిపారు.

మేలుకోటెలో అష్ట తీర్థోత్సవం

శ్రీదేవి, భూదేవిలతో చెలువనారాయణ స్వామి

మండ్య, న్యూస్‌టుడే : మేలుకోటె చెలువ నారాయణ స్వామి వారికి అష్ట తీర్థోత్సవాన్ని నిర్వహించారు. రాజముడి కిరీటాన్ని ధరించిన స్వామివారి ఉత్సవ మూర్తిని శ్రీదేవి, భూదేవీలతో ఆలయం వీధిలో ఊరేగించారు. సంతానాన్ని కోరుకుంటున్న భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు. వేద పుష్కరిణి, ధనుష్కోటి, యాదవ తీర్థం, దర్భ తీర్థం, పలాశరతీర్థం, పద్మతీర్థం, నరసింహ తీర్థం, నారాయణ తీర్థం, వైకుంఠ గంగల్లో స్వామివారి పాదాలకు అభిషేకం చేసిన అనంతరం భక్తులు ఆయా తీర్థాల్లో పవిత్ర స్నానాలు చేశారు. ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని ఆయా తీర్థాలకు వెళ్లే మార్గాల్లో ఉన్న తేనెతుట్టెలను ముందు జాగ్రత్తగా తొలగించారు. యతిరాజదాసర గురుపీఠంలో పూజల అనంతరం భక్తులకు పాటు, పండ్లు వితరణ చేశారు. స్థానాచార్యుడు శ్రీనివాస నరసింహన్, పార్థసారథి ధార్మిక కైంకర్యాలను నిర్వహించారు.

మరింత అర్థవంతంగా న్యాయవిద్య

ఉదయ్ హొళ్లాను సత్కరిస్తున్న ఆచార్యులు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : న్యాయకళాశాలల విద్యార్థులు తమ విద్యాభ్యాసం పూర్తయ్యేలోగా కార్పొరేట్ సంస్థలు, న్యాయస్థానాల్లోని కేసుల సమగ్రతను అర్థం చేసుకోవాలని కర్ణాటక రాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్, సీనియరు న్యాయవాది ఉదయ్ హొళ్లా పిలుపునిచ్చారు. చట్టాలను అర్థం చేసుకుని, అణగారిన వర్గాలకు న్యాయాన్ని అందించడం ఒక సేవగా భావించాలని పేర్కొన్నారు. ప్రెసిడెన్సీ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లా ఆవరణలో శుక్రవారం నిర్వహించిన ప్రెసిడెన్సీ లీగల్ ఇండస్ట్రీ ఇంటర్‌ఫేస్ సమ్మిట్-2025ను ప్రారంభించి మాట్లాడారు. ప్రతి న్యాయవాది పారదర్శకత, నిజాయతీ, దృఢమైన విలువలను పాటిస్తూ జ్ఞానాన్ని సంపాదించాలనే తపన ఉండాలని పేర్కొన్నారు. ప్రారంభ దశలోనే నగదు సంపాదనే లక్ష్యంగా పెట్టుకుంటే వృత్తి జీవితంలో ఎదుగుదలకు అవకాశం ఉండదన్నారు. కార్పొరేట్ సంస్థల అవసరాలకు అనుగుణంగా, ఆ చట్టాలను అధ్యయనం చేసేందుకు విశ్వ విద్యాలయాలు సహకారాన్ని మరింత విస్తృతం చేయాలని సూచించారు. న్యాయ విభాగంలో ఉన్న డిమాండ్‌ను కేపీఎంజీలో జాతీయ నాయకుడు నారాయణన్ రామస్వామి సదస్సులో వివరించారు. ఉదయ్ హొళ్లా, నారాయణన్, డీన్ డాక్టర్ సరోజ్ శర్మలను వర్సిటీ ఛాన్స్‌లర్ డాక్టర్ నిసార్ అహ్మద్, ఆచార్యులతో కలిసి సత్కరించారు.

కళాకారుడికి సమున్నత గుర్తింపు

తోపన్న

ముళబాగిలు, న్యూస్‌టుడే : కోలారు జిల్లా జానపద కళాకారుడు ఎం. తోపన్నకు రాష్ట్ర స్థాయి కన్నడ రాజ్యోత్సవ అవార్డు లభించింది. ఇతను యాభై ఏళ్లుగా గుర్రపు బండి నృత్యకళ, తోలు బొమ్మలాట కళలో గుర్తింపు పొందారు. కోలారు తాలూకా వేమగల్ హొబళి మంచండహళ్లి కురుగల్ ఆయన స్వస్థలం. 63 ఏళ్ల ఈయన జిల్లా, రాష్ట్రంతో పాటు ఇతర ప్రాంతాల్లో సైతం ప్రదర్శన ఇచ్చారు. మైసూరు దసరా, హంపీ ఉత్సవాలు, కేరళ, ఆంధ్రప్రదేశ్, ఢిల్లీ ప్రాంతాల్లోని పలు ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఇప్పటి వరకు ముప్పై మందికి శిక్షణ ఇచ్చారు. శనివారం బెంగళూరులోని రవీంద్ర కళాక్షేత్రంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ప్రముఖులతో పురస్కారం అందుకోనున్నారు. రాజ్యోత్సవ ప్రశస్తి కింద బంగారు ఫలకం జ్ఞాపిక, రూ.5 లక్షల నగదు బహుమతి ఉంటుంది.

సారాసుర ఆటకట్టు ఎన్నడు?

నిరసన ప్రదర్శనలో మహిళలు, గ్రామస్థులు

బెళగావి: సారాయిపై నిషేధాన్ని విధించాలని కోరుతూ పలు గ్రామాల నుంచి కుందానగరికి వచ్చిన గ్రామస్థులు నిరసన జాతాను నిర్వహించారు. 'మద్య నిషేధ ఆందోళన' జిల్లా సంఘటనకు వివిధ మహిళా సంఘాలు సహకారాన్ని అందించారు. రాణి చెన్నమ్మ కూడలి నుంచి 500మందికి పైగా మహిళలు ఊరేగింపు నిర్వహించి, రాస్తారోకోకు దిగారు. ఉద్యమకారిణి అనితా బెళగావకర్ మాట్లాడుతూ గతంలో బెళగావి నుంచి బెంగళూరు వరకు పాదయాత్ర చేశామని గుర్తు చేశారు. ప్రభుత్వం సారాయిపై నిషేధాన్ని విధించి, చర్యలు తీసుకోకపోతే నవంబరు 25 నుంచి బెంగళూరు స్వాతంత్ర్య ఉద్యానంలో నిరవధిక దీక్షలు ప్రారంభిస్తామని ఆమె హెచ్చరించారు.

నగరంలో కాషాయం రెపరెపలు

జెండాలతో నిండిపోయిన ఓ కూడలి

రాయచూరు, న్యూస్‌టుడే: నగరం మొత్తం కాషాయమయమైంది. ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద ఓంకారం జెండాలు రెపరెపలాడుతున్నాయి. భాజపా కౌన్సిలర్లు, కార్యకర్తలు స్వాగతం తెలిపే బ్యానర్లు వెలిశాయి. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) శతమానోత్సవ వేడుకలు సందర్భంగా శనివారం నగరంలో కవాతు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయి. గద్వాల్ రహదారికి దగ్గర్లోని వీరాంజనేయ మున్నూరు కాపు కల్యాణ మండపం వద్ద పథ సంచలనం సాయంత్రం 4.15 గంటలకు మొదలవుతుంది. ప్రముఖ రహదారులు మీదుగా సంచరించి ఆరు గంటలకు బసవేశ్వర కూడలికి దగ్గర్లోని వాల్కాట్ మైదానానికి చేరుకుంటుంది. భాజపా నాయకులు, పార్టీ ప్రజాప్రతినిధులు, సంఘ్ పరివార్ శ్రేణులు ఆర్ఎస్ఎస్ సమవస్త్రాలు, నల్ల టోపీలు ధరించి ముందుకు నడుస్తారు. సుమారు 2 వేల మంది కవాతుకు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. మైదానంలో జరిగే సభలో ఉత్తర కర్ణాటక ఆర్ఎస్ఎస్ ప్రముఖుడు కృష్ణా జోషి కీలకోపన్యాసం చేస్తారు. ముఖ్య అతిథిగా డాక్టర్ ఎం. ఆర్. రామకృష్ణ హాజరుకానున్నారు. ప్రతి ఏటా దసరా పండగ వేళ కవాతు జరుపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వ స్థలాల్లో కార్యకలాపాలపై నిషేధం విధించిన నేపథ్యంలో పథ సంచలనానికి ప్రాధాన్యం పెరిగింది. గతం కంటే ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పోలీసుశాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేసింది.

అర్చకుడి కుటుంబం ఆత్మహత్యాయత్నం

ఇద్దరి మృతి.. మరో ఇద్దరు ఆస్పత్రిపాలు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే: ఒకే కుటుంబానికి చెందిన నలుగురు బలవన్మరణానికి ప్రయత్నించిన ఘటన దేవనహళ్లి తాలూకా హెగ్గనహళ్లిలో దిగ్భ్రాంతి కలిగించింది. కుటుంబ పెద్ద కుమారప్ప (60) ఉరి వేసుకుని మరణించగా.. ఆయన కుమారుడు అరుణ్ (30) విషం తాగి గురువారం రాత్రి కన్నుమూశాడు. అదే సమయంలో విషం తాగిన కుమారప్ప భార్య రమ, కుమారుడు అక్షయ్‌ను చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించారు. వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. కుమారప్ప వృత్తిరీత్యా అర్చకుడు. గత వారాంతంలో తమ ఇంట్లో ఉన్న ఆవులను విక్రయించారు. ఆర్థిక సమస్యలోనే దుడుకు నిర్ణయాన్ని తీసుకుని ఉంటారని అనుమానిస్తున్నారు. చిక్కజాల ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

నీట మునిగి సోదరుల విషాదాంతం

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : ఆడుకుంటూ చెరువులో దిగిన ఆ అన్నదమ్ములు ఇద్దరి జీవితం విషాదాంతమైంది. ఈ ఘటన స్థానిక విశ్వేశ్వరయ్య లేఅవుట్‌లో చోటు చేసుకుంది. గురువారం రాత్రి నీట మునుగుతున్న వారిని స్థానికులు రక్షించి ఒడ్డుకు తీసుకువచ్చేలోగా సంజయ్ (6) అనే బాలుడు మరణించాడు. చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించగా, అతని అన్న జగన్నాథ్ (10) శుక్రవారం వేకువ జామున మరణించాడు. జ్ఞానభారతి ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఉళ్లాల ఉపనగరకు చెందిన సుబ్రహ్మణ్యం వీరి తండ్రి. ఆయన భవన నిర్మాణ పనులు చేస్తుండగా, తల్లి హౌస్‌కీపింగ్ ఉద్యోగిని. ట్యూషన్ ముగించుకుని గురువారం రాత్రి 8.30కి ఇంటికి వస్తున్న సమయంలో చెరువు వద్ద నీటిలో దిగి మునిగిపోయారు. వారితో కలిసి వస్తున్న ఒక బాలుడు కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అక్కడకు వచ్చి బాలల్ని బయటకు తీసినా, చివరకు ప్రయోజనం దక్కలేదు.

మాజీ ఆచార్యుడి వికృతచేష్ట

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే: ఓ మహిళ (37)ను లైంగికంగా వేధించిన ఆరోపణలపై బెంగళూరు విశ్వవిద్యాలయం మాజీ డైరెక్టర్, ఆచార్యుడు బీసీ మైలారప్పను బసవేశ్వరనగర ఠాణా పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. పదవీ విరమణ అనంతరం ఆయన ఓ సేవక సంఘాన్ని ప్రారంభించారు. ఆ సంఘంలో పని చేసేందుకు ఆ మహిళ 2022లో చేరి 2024 మే వరకు కొనసాగింది. ఆమె భర్త 2024 చివరిలో కన్నుమూశారు. తన కుమారుని చావుకు నువ్వే కారణమంటూ అత్త ఆ మహిళపై మహాలక్ష్మి లేఅవుట్ ఠాణాలో ఫిర్యాదు చేసింది. ఆ సమయంలో నీకు మద్దతుగా ఉంటానని వచ్చిన మైలారప్ప తదుపరి కాలంలో తనపై అనుచితంగా ప్రవర్తించారని బాధిత మహిళ ఆరోపించింది. తన కోర్కె తీర్చలేదని రహదారిపై అందరి ముందు దూషించి, జుట్టు పట్టుకుని కొట్టారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో వివరించింది. మైలారప్పను అరెస్టు చేసిన పోలీసులు విచారణ తీవ్రం చేశారు.

దర్శన్ విచారణ వాయిదా

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామి హత్య కేసులో అభియోగపత్రానికి అనుగుణంగా విచారణను సోమవారం (నవంబరు 3) నుంచి ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని 57వ సీసీహెచ్ న్యాయస్థానం శుక్రవారం ప్రకటించింది. ఈ కేసులో చిత్రరంగ నటులు దర్శన్, పవిత్రాగౌడతో పాటు మరో నలుగురు నిందితులను వీడియో కాన్ఫరెన్సు ద్వారా విచారణకు హాజరు పరిచారు. తన కక్షిదారుడిని నేరుగా న్యాయస్థానం ముందు హాజరు పరచాలని, అభియోగపత్రానికి అనుగుణంగా రెగ్యులర్ విచారణకు కనీసం రెండు వారాల సమయం ఇవ్వాలని దర్శన్ తరఫు న్యాయవాది సునీల్ కోరారు. అంతసమయం ఇవ్వడం సాధ్యం కాదని స్పష్టం చేసిన న్యాయస్థానం, తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది. మీ కక్షిదారునితో భేటీ కావాలంటే కారాగారానికి వెళ్లి అధికారుల వద్ద అర్జీ వేసుకోవాలని సునీల్‌కు సూచించింది. దర్శన్‌తో న్యాయవాదుల భేటీకి అవకాశం కల్పించాలని కారాగారం అధికారులను న్యాయస్థానం ఆదేశించింది.

పశుపోషకులను కడతేర్చిన ఏనుగు

కెరెమనెలో ఇద్దరి మృతి

చిక్కమగళూరు, న్యూస్‌టుడే: శృంగేరి తాలేకా కెరెకట్టె సమీపంలోని కెరెమనె గ్రామంలో ఏనుగు దాడిలో హరీశ్, ఉమేశ్ అనే వ్యక్తులు శుక్రవారం ఉదయం మరణించారు. తమ పశువులకు గడ్డి తీసుకువచ్చేందుకు వెళుతున్న సమయంలో వారిద్దరిపై ఒకరి అనంతరం మరొకరిపై ఏనుగుదాడి చేసి చంపి వెళ్లిపోయింది. కుదురెముఖ జాతీయ ఉద్యానవనం పరిధి కార్కళ అటవీ విభాగం నుంచి ఏనుగు వచ్చిందని గుర్తించారు. మృతుల కుటుంబాలని పరామర్శించేందుకు వస్తున్న తహసీల్దారు జీపును స్థానికులు అడ్డుకుని వెనక్కు పంపించారు. మృతుల నివాసాలకు వచ్చిన జిల్లాధికారి మీనా నాగరాజ్, ఎస్పీ విక్రం అమటెలపై స్థానికులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వన్యప్రాణులు తమ గ్రామంలోకి వస్తున్నాయని పలుసార్లు ఫిర్యాదు చేసినా ఒక్కసారి కూడా చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు ఆక్రోశించారు.

సంపులో పడి బాలుడు..

కోలారు, న్యూస్‌టుడే : మాలూరు తాలూకా కడదనహళ్లి గ్రామంలోని పాఠశాల నీటి సంపులో పడి నాలుగో తరగతి విద్యార్థి సురేంద్ర (9) మరణించాడు. గురువారం మధ్యాహ్నం పాఠశాలలో భోజనం చేసిన అనంతరం చేయి కడుక్కునేందుకు వెళుతున్న సమయంలో మూత తెరచి ఉన్న సంపులో పడి మరణించాడు. ప్రధానోపాధ్యాయుడు శేఖర్ బాబు, వంట సహాయకురాలు వసంతమ్మ నిర్లక్ష్యంతోనే తన కుమారుడు మరణించాడని మృతుని తల్లి గీత ఇచ్చిన ఫిర్యాదుతో మాలూరు ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఎమ్మెల్యే కేవై నంజేగౌడ, తహసీల్దారు ఎంవీ రూప, తాలూకా పంచాయతి ఈఓ వి కృష్ణప్ప, బీఈఓ బీపీ కెంపయ్య తదితరులు సురేంద్ర కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

(c) eenadu

ఈనాడు కర్నూలు

శనివారం నవంబరు 1, 2025



నాట్య నాదీమణులు

కర్నూలు వైద్య కళాశాలలో శుక్రవారం స్వాగతోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. కేఎంసీ ఆడిటోరియంలో విహాన్-2025 పేరుతో జరిపిన కార్యక్రమంలో విద్యార్థులు సందడి చేశారు. పలువురు సంప్రదాయ దుస్తులు ధరించి ఆకట్టుకున్నారు. వివిధ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేశారు.
– ఈనాడు, కర్నూలు

శిరసావహిద్దాం

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాలకు ఎన్నో విలువైన ప్రాణాలు బలవుతున్నాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ది అన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడంలో భాగంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లీలావెంకటశేషాద్రి, న్యాయవాదులతో కలిసి శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు శిరస్త్రాణాలు ధరించి న్యాయసేవా సదన్ నుంచి కొండారెడ్డి బురుజు వరకు ద్విచక్ర వాహనాలను నడిపారు. ప్రతిఒక్కరూ శిరస్త్రాణం ధరించాలని చెప్పారు.

రూసా రూకలకు రెక్కలు

■ ఆర్‌యూలో అడ్డగోలుగా నిధుల వ్యయం

నిఘా నేత్రం

డైనింగ్ హాల్ నిర్మాణానికి రూ.40 లక్షలు వెచ్చిస్తున్నారు. ఈ భవన నిర్మాణం అవసరం లేకపోయినా ప్రభుత్వ ఇంజినీరు చెప్పినట్లుగా పట్టించుకోలేదు.

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : రాయలసీమ విశ్వవిద్యాలయం నిధులు పక్కదారి పట్టిస్తున్నారు. రూసా కింద ఆర్‌యూ అభివృద్ధికి రూ.20 కోట్లు విడుదలయ్యాయి. వీటి స్వాహాకు ఓ ప్రొఫెసర్ బోధనేతర ఉద్యోగితో కలిసి ప్రణాళిక రచించారు. దాని ప్రకారం వృథా ఖర్చులకు నిధులు వెచ్చిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

రూ.25 లక్షలు ఏమైనట్లు?

ఆర్‌యూ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్లు, యూపీఎస్‌ల కొనుగోలు కోసం రూ.25 లక్షలు ఖర్చు చేశారు. దీనిపై ఆరోపణలు రావడంతో అప్పటి వీసీ.. విచారణ కోసం కర్నూలు ట్రిపుల్ ఐటీ నుంచి ఇద్దరు ప్రొఫెసర్లను నియమించారు. ఆ విచారణ ఆతీగతీ లేకుండాపోయింది. మళ్లీ కొత్తగా కంప్యూటర్ల కొనుగోలు చేసేందుకు రూసా నిధుల్లో రూ.2 కోట్లు వెచ్చించినట్లు సమాచారం. రెండేళ్ల కిందట కంప్యూటర్ల కోసం ఖర్చు చేసిన నిధులపై నిగ్గు తేల్చాల్సిన అధికారులు.. దాన్ని కప్పిపెట్టి కొత్తవి కొనుగోలు చేయాలని చూస్తుండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 'రూసా నిధుల పక్కదారి అంశం మా దృష్టికి రాలేదు.. విచారణ చేస్తామని" వీసీ ప్రొఫెసర్ వెంకటబసవ రావు తెలిపారు.

బాగున్న వాటినీ మార్చేస్తున్నారు

ఎక్కడైనా పాడైన వస్తువులను మారుస్తుంటారు. ఆర్‌యూలో మాత్రం బాగున్న విద్యుత్తు ఉపకరణాల స్థానంలో కొత్తవి అమరుస్తుండటం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. క్యాంపస్‌లో ఉన్న తరగతి గదులు, అధికారుల గదుల్లో ఫ్యాన్లు, విద్యుత్తు బల్బులు, స్విచ్ బోర్డుల మరమ్మతుల పేరుతో రూ.లక్షలు పక్కదారి పట్టించినట్లు తెలుస్తోంది. బల్బులు, ఫ్యాన్లు బాగానే ఉన్నప్పటికీ వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తుండటం గమనార్హం. భవనాలకు రంగుల పేరుతో కూడా నిధులు దుర్వినియోగం చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రూ.20 కోట్లు ఖర్చు చేసేయ్యాలని..

- రాయలసీమ విశ్వవిద్యాలయం అభివృద్ధికి మూడేళ్ల కిందట రూసా కింద రూ.20 కోట్లు వచ్చాయి. గతంలో పనిచేసిన వీసీలు వీటిని పట్టించుకోలేదు. రెగ్యులర్ వీసీగా వెంకటబసవరావు వచ్చినప్పటి నుంచి రూసా నిధులు ఖర్చు చేయాలంటూ పరిపాలన భవనంలోని ఓ బోధనేతర ఉద్యోగి, ఓ ప్రొఫెసర్ కలిసి ప్రణాళిక రచించారు. రూ.20 కోట్లలో రూ.10 కోట్లను జగన్నాథ గట్టుపై ఆర్‌యూ ఇంజినీరింగ్ కళాశాల భవన నిర్మాణానికి కేటాయించారు.
- ఆర్‌యూ క్యాంపస్‌లో కొత్తగా నిర్మించనున్న డైనింగ్ హాల్‌కు రూ.40 లక్షలు, విద్యుత్తు మరమ్మతుల కోసం రూ.40 లక్షలు, బాలికల వసతిగృహం, పాత, కొత్త గ్రంథాలయాల్లో మరుగుదొడ్ల మరమ్మతులకు రూ.40 లక్షలు, జగన్నాథ గట్టుపై నిర్మించనున్న ఇంజినీరింగ్ కళాశాల భవనం వద్ద గ్రావెల్ రోడ్డుతో పాటు ఓహెచ్‌ఆర్ఎస్ ట్యాంక్, బోర్, ఆర్వో ప్లాంట్ నిర్మాణానికి రూ.40 లక్షలు ఖర్చు చేయాలని నిర్ణయించారు.
- ఆర్‌యూ క్యాంపస్‌లో ఉన్న ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ ల్యాబ్‌లో కంప్యూటర్ల కొనుగోలు నిమిత్తం రూ.2 కోట్లు వెచ్చించారు. మిగిలిన రూ.6.40 కోట్ల నిధులు ఎలా ఖర్చు చేయాలా అని మల్లగుల్లాలు పడుతున్నట్లు సమాచారం.

ఘన చరిత.. కీర్తి పతాక

● నేటి నుంచి కర్నూలు ఉత్సవ్

కర్నూలు నగరం, న్యూస్‌టుడే: 'సీమ' గుమ్మం.. కళలు, సాహిత్యం, ఆధ్యాత్మిక రంగాల 'ఘన' చరిత్ర ఉన్న నేల.. కందనవోలు కీర్తిని భావితరానికి అందించాలన్న ఉద్దేశంతో శనివారం నుంచి కర్నూలు వేడుకగా ఉత్సవాలు నిర్వహించనున్నారు. రాష్ట్ర సాంస్కృతిక శాఖ, నాటక అకాడమీ, టీజీవీ కళాక్షేత్రం సంయుక్తంగా 'కర్నూలు ఉత్సవ్'ను నవంబరు 1 నుంచి 7వ తేదీ వరకు నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో జరగనున్నాయి. మూడోసారి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకోవడానికి సన్నద్ధం అవుతోంది. ఉమ్మడి జిల్లాకు చెందిన కళాకారులు, సాహితీవేత్తలు, కవులు, రచయితలు, వివిధ రంగాల్లో నిష్ణాతులైనవారిని నిత్యం సత్కరించనున్నట్లు.. ఏడు రోజులపాటు ఉదయం నుంచి రాత్రి వరకు వివిధ కార్యక్రమాలను వైభవంగా నిర్వహిస్తామని కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య చెప్పారు.

లెక్క చెప్పరు.. బదులివ్వరు

■ రూ.52.28 కోట్లు ఏమైనట్లు

కర్నూలు జెడ్పీ, న్యూస్‌టుడే : పంచాయతీ నిధుల ఖర్చులో లెక్క తప్పింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 973 గ్రామ పంచాయతీలున్నాయి. గత ఐదేళ్ల వైకాపా కాలంలో పంచాయతీ పాలకవర్గాలు, అధికారులు ఇష్టానుసారంగా నిధులు ఖర్చు చేశారు. 2019-20 నుంచి 2023-24 వరకు వెచ్చించిన నిధులకు సంబంధించి ఆడిట్ అధికారులు తనిఖీలు చేశారు. 44,050 అభ్యంతరాలు వెలుగులోకి వచ్చాయి. రూ.52.28 కోట్లకు లెక్కలు లేవు. సమాధానాలు చెప్పాలని పంచాయతీ పాలకవర్గాలు, కార్యదర్శులకు లేఖలు రాసినా స్పందించడం లేదు.

అభ్యంతరాలను పట్టించుకోక..

- పత్తికొండ మేజరు పంచాయతీకి ఏటా రూ.కోటి ఆదాయం సమకూరుతుంది. గత మూడేళ్లలో 104 ఆడిట్ అభ్యంతరాలున్నాయి. రూ.2.09 కోట్ల సొమ్ముకు లెక్కలు తేలడం లేదు.
- మంచిరి పంచాయతీలో 86 అభ్యంతరాలకు సంబంధించి రూ.1.30 కోట్లకు లెక్కలు చెప్పడం లేదు.
- మద్దికెర పంచాయతీలో 75 అభ్యంతరాలు వచ్చాయి. రూ.64 లక్షలకు లెక్క చెప్పాల్సి ఉంది.

లేఖలన్నీ బుట్టదాఖలు

- ఉమ్మడి జిల్లాలోని 973 పంచాయతీల్లో అధికశాతం వైకాపా మద్దతుదారుల పాలకవర్గాలు కొనసాగుతున్నాయి. పలువురు నేతలు పెద్దఎత్తున నిధులు పక్కదారి పట్టించారన్న ఆరోపణలున్నాయి. ఆడిట్ అభ్యంతరాలకు సమాధానాలు ఇవ్వడంలేదు.
- ఆడిట్ అభ్యంతరాలపై ప్రతి మూడు నెలలకోసారి సంబంధిత అధికారులతో డీఎల్ఓ (జిల్లా స్థాయి సమావేశం) నిర్వహించాల్సి ఉంది. ఏళ్ల తరబడి జరగడం లేదు.
- కొందరు ఆడిట్ అధికారులు ముక్కుపిండి తనిఖీ చేసి కొంత సొమ్ము నొక్కుతూ అక్రమాలను కప్పిపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్న విమర్శలున్నాయి.

ఏడాది	వచ్చిన నిధులు (రూ.కోట్లు)	వసూలైన పన్నులు (రూ.కోట్లు)
2020–21	152	21.10
2021–22	148	22.76
2022–23	79	19.15
2023–24	123	18.95
2024–25	61	19.60

కృష్ణవేణి.. త్రివర్ణ తరంగిణి

శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. ఒక్క గేటును 10 అడుగుల మేర పైకెత్తి 27,937 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

కృష్ణమ్మకు జలహారతి

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో కార్తిక మాసోత్సవాలు కనులపండువగా జరుగుతున్నాయి. రెండో కార్తిక శుక్రవారాన్ని పురస్కరించుకొని సాయంత్రం పాతాళగంగ వద్ద విశేష కార్యక్రమాలు జరిగాయి. స్నానఘాట్ల వద్ద ఉన్న కృష్ణవేణి నదీమతల్లికి దేవస్థానం అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. ఉత్సవాన్ని పురస్కరించుకొని పాతాళగంగ వద్ద తెప్పను వివిధ వర్ణాల పుష్పాలతో, విద్యుద్దీపకాంతులతో అలంకరించారు. శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవ మూర్తులను వేదికపై కొలువుదీర్చి విశేష పూజలు నిర్వహించారు. కృష్ణవేణి నదీమతల్లికి పంచహారతులు, కర్పూర హారతులు సమర్పించారు. ఈవో ఎం.శ్రీనివాసరావు దంపతులు నదీమతల్లికి సారె, గాజులు, పసుపు, కుంకుమలు సమర్పించారు.

పాతాళగంగ వద్ద కృష్ణవేణి నదీమతల్లికి సారె సమర్పిస్తున్న ఈవో శ్రీనివాసరావు దంపతులు

మొలకను ముంచిన మొంథా

■ శనగ సాగుపై తీవ్ర ప్రభావం

పత్తికొండ, ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే : శనగ రైతులను మొంథా తుపాను నిలువునా ముంచింది. జిల్లాలో 59,608 హెక్టార్లు సాధారణ సాగు కాగా.. ప్రస్తుతం 4,500 హెక్టార్లకుపైగా శనగ సాగైంది. జిల్లాలో ఆదోని, పత్తికొండ రెవెన్యూ డివిజన్ల పరిధిలోని మద్దికెర, తుగ్గలి, పత్తికొండ, వెల్దుర్తి, కృష్ణగిరి, చిప్పగిరి, దేవనకొండ, ఆలూరు, ఆస్పరి, హాలహర్వి తదితర ప్రాంతాల్లో సాగు చేశారు. ఎకరాకు రూ.20 వేల వరకు ఖర్చు చేశారు. పిచికారీ చేసిన ప్రతిసారి ఎకరాకు కూలీ రూ.250 వెచ్చిస్తున్నారు. అవసరమైన నీటిని తరలించేందుకు ట్యాంకర్లు ఏర్పాటు చేసుకోవాలి. ఈ అదనపు ఖర్చులన్నీ భరించాల్సి ఉంది. ఇటీవల కురిసిన వర్షాలు మొలక దశలోనే కుళ్లిపోయేలా చేశాయి.

'' అధిక వర్షాల నేపథ్యంలో శనగను వేరుకుళ్లు ఆశిస్తుంది. వేర్లు నల్లగా మారి కుళ్లిపోతుంది. దీని నివారణకు లీటరు నీటిలో మూడు గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ కలిపి మొక్క మొదళ్లు తడిసేలా పిచికారీ చేయాలి. లేదా రెండు కిలోల ట్రైకోడర్మావిరిడి.. 20 కిలోల సేంద్రియ పదార్థంతో కలిపి పొలంపై చల్లుకోవాలి" అని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం రాఘవేంద్రచౌదరి తెలిపారు.

రెండు వేల ఎకరాల్లో నష్టం

మద్దికెర మండల పరిధిలో 18 వేల ఎకరాల్లో రైతులు శనగ పంట సాగు చేపట్టారు. మొంథా తుపాను కారణంగా రెండు వేలకుపైగా ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు అంచనా వేశారు. గతేడాది అధిక వర్షాలతో కాలర్ రాట్ తెగులు సోకి మద్దికెర, బురుజుల, అగ్రహారం, హంప తదితర గ్రామాల్లో పంట పూర్తిగా దెబ్బతింది. ఈసారి ఆరంభంలోనే నష్టాన్ని చవిచూడాల్సి వచ్చిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కోడుమూరు అమ్మాయిలు
సిక్సర్లు కొడుతున్నారు

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: అమ్మాయిలు క్రికెట్‌లో అదరగొడుతున్నారు.. ప్రస్తుతం జరుగుతున్న ప్రపంచ కప్ పోటీల్లో హర్మన్‌ప్రీత్ బృందం 339 లక్ష్యాన్ని ఛేదించి కంగారులను మట్టి కరిపించింది.. ఫైనల్‌లో అడుగు పెట్టి శెభాష్ అనిపించారు.. అమ్మాయిలు అద్భుతం అంటూ దేశవ్యాప్తంగా ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.. కరవుకు నిలయమైన జిల్లా పశ్చిమ ప్రాంతంలోనూ అమ్మాయిలు క్రికెట్‌లో సిక్సర్లు కొడుతున్నారు.

అనూష

నిత్య సాధన

మహిళ క్రికెటర్లకు కోడుమూరులో ప్రత్యేక స్థానం ఉంది. క్రికెట్‌పై మక్కువతో డా.రఘురామిరెడ్డి చొరవ చూపి కోడుమూరు తాలూకా క్రికెట్ సంఘాన్ని 2003లో ఏర్పాటుచేశారు. తన సొంత భూమిలో మైదానం ఏర్పాటు చేసి అమ్మాయిలకు శిక్షణ ఇస్తున్నారు. ఆయన కృషిని గుర్తించి బీసీసీఐ, ఆంధ్ర క్రికెట్ సంఘం.. ప్రత్యేకంగా కోచ్‌ను సైతం ఏర్పాటు చేసింది. ఇక్కడ శిక్షణ తీసుకొని క్రీడా కోటా కింద వివిధ శాఖల్లో ఉద్యోగాలు సాధిస్తున్నారు. పాఠశాల స్థాయి మొదలు ఏపీఎల్, ఇంటర్ రైల్వే క్రికెట్ పోటీల్లో సత్తా చాటుతూ జిల్లాకు మంచి పేరు తెస్తున్నారు. ' ' రెండు దశాబ్దాలుగా ఉచిత శిక్షణ ఇస్తున్నా.. క్రికెట్ బంతులు ఏసీఏ ఇస్తుంది. మైదానం సిద్ధం చేసేందుకు, ఏకరూప వస్త్రాలు, బ్యాట్లు, షూలు తదితరాలకు సొంతంగా ఖర్చు పెడుతున్నట్లు" డా.రఘురామిరెడ్డి తెలిపారు.

పేదింట పుట్టి.. సారథిగా ఎదిగి

వెంకటేష్ టీ కొట్టు పెట్టుకొని కుటుంబాన్ని పోషిస్తున్నారు. తన కుమార్తె నీరుగట్టి అనూషకు శిక్షణ ఇప్పించారు. పదేళ్ల వయసు నుంచే అన్ని పాఠశాల స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి జాతీయ, ఏపీ జట్టు తరఫున బ్యాటింగ్‌లో సత్తా చాటుతోంది. క్రీడా కోట కింద ఉద్యోగం సాధించి దిల్లీలో కమర్షియల్ శాఖలో విధులు నిర్వర్తిస్తోంది. అండర్-19లో కెప్టెన్‌గా ఉండి ట్రోఫీ సాధించారు. అండర్-23లో కెప్టెన్‌గా ప్రతిభ కనబరిచారు. ప్రస్తుతం ఆంధ్ర క్రికెట్ సంఘం తరఫున సీనియర్ జట్టులో, ఇంటర్ రైల్వేలో క్రికెట్ పోటీల్లో అసాధారణ ప్రతిభ కనబరుస్తూ అంతర్జాతీయ క్రికెట్‌లో అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. ఆంధ్ర తరఫున ఇండియా గ్రీన్, బ్లూ, రెడ్‌లో ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌గా సత్తాచాటారు. గతేడాది ఇంటర్ రైల్వేలో జట్టు విజయానికి, ఈ ఏడాది రెండో స్థానంలో నిలబెట్టడంలో సాటి లేరని నిరూపించారు. గతంలో భారత్ సెలక్షన్ కమిటీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ చేతుల మీదుగా కెప్టెన్‌గా అండర్-19 ట్రోఫీ అందుకున్నారు. మహిళల అండర్-23 ఛాలెంజర్ ట్రోఫీ టీ-20ని కైవసం చేసుకున్నారు.

కార్మికునికో కార్డు

అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందడుగు వేస్తున్నాయి. ఈ-శ్రమ్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. కార్మికుల గుర్తింపునకు ఈ పోర్టల్‌లో ఉచిత నమోదుకు అవకాశం కల్పిస్తోంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 11,57,280 మంది కార్మికులు వివిధ రంగాల్లో పనిచేస్తున్నారు. ఇప్పటికీ సుమారు 6.50 లక్షల మందే ఈ-శ్రమ్ కార్డులు పొందారు.
–న్యూస్‌టుడే, కర్నూలు వెంకటరమణ కాలనీ

ఎవరు అర్హులు

● 18-59 ఏళ్ల వయసు ఉన్న కార్మికులు ఈ కార్డులకు అర్హులు. అసంఘటిత రంగ కార్మికులు వీటిని పొందడం ద్వారా సామాజిక భద్రత లభిస్తుంది. ఇప్పటివరకు కొన్ని పథకాలు కుటుంబంలో ఒక్కరికే వర్తించేవి. ఫలితంగా కుటుంబంలో ఒకరిద్దరు కార్మికులుంటే నష్టపోయే పరిస్థితి. ఈ-శ్రమ్‌తో ప్రతి అసంఘటిత కార్మికుడికి సామాజిక భద్రతతోపాటు వివిధ పథకాలు అందుతాయి.

దరఖాస్తు ఇలా

● ఈ-శ్రమ్ గుర్తింపు కార్డు కోసం చరవాణిలో గూగుల్ ద్వారా సొంతంగా దరఖాస్తు చేసుకోవచ్చు.
● కార్మిక శాఖ కార్యాలయాలు, సీఎస్ఈ కేంద్రాల ద్వారానూ దరఖాస్తు చేసుకోవచ్చు.

కార్డు	కర్నూలు	నంద్యాల
ఈ-శ్రమ్	3,43,023	3,26,218
పీఎం ఎస్‌వైఎం	8,215	6,514

ఆర్థిక ప్రయోజనం

● ఈ-శ్రమ్‌తో ప్రతి అసంఘటిత రంగ కార్మికుడికి ఏడాదిపాటు సురక్షా బీమా యోజన ద్వారా రూ.2 లక్షల ప్రమాద మరణ, అంగవైకల్య బీమా ఉచితంగా వర్తిస్తుంది.
● వలస కార్మికులను ఎక్కడున్నారో గుర్తించి వారికి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటారు.
● కార్మికుడు ప్రమాదవశాత్తు చనిపోతే చంద్రన్న బీమా సాయం కింద రూ.5 లక్షలు అందజేస్తారు.
● కార్మికుడి కుమార్తె, కార్మికురాలి వివాహ సందర్భంగా రూ.20 వేలను మూడేళ్ల తర్వాత ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో అందజేస్తారు.

మాన్‌ధనం

● పీఎం-శ్రమ యోగి మాన్ ధన్ (ఎస్‌వైఎం) పథకానికి 18-40 ఏళ్ల వయస్సు కార్మికులు అర్హులు.
● కార్మికులు వయస్సు ప్రకారం కొంత నగదు చెల్లిస్తే అందుకు సరిపడా డబ్బును ప్రభుత్వాలు చెల్లిస్తాయి.
● 61 ఏళ్లు దాటిన తర్వాత కార్మికులకు పింఛను వస్తుంది.
● తక్కువగా రూ.55, ఎక్కువగా రూ.200 చెల్లించాల్సి ఉంటుంది.

పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

మీ కోసం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో టెట్, ఎస్ఐ, కానిస్టేబుల్, డీఎస్సీ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువతకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు మైనారిటీ సంక్షేమ శాఖ కర్నూలు జిల్లా అధికారిణి సబిహా పర్వీన్ తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న ముస్లింలు, దూదేకులు, క్రైస్తవులు, జైనులు, సిక్కులు, బౌద్ధులు, పారశీకుల వర్గానికి చెందిన యువత apcedmmwd.org వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు 0866 2970567 నంబరుకు సంప్రదించాలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కర్నూలు వైద్యాలయం : కర్నూలు వైద్య కళాశాలలో డిప్లొమో పారా మెడికల్ కోర్సుల్లో సీట్లు భర్తీ చేయనున్నామని, 7వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ డా.చిట్టినరసమ్మ తెలిపారు.

న్యూరోసర్జరీ వార్డులో బాధితుడికి అందుతున్న వైద్యంపై ఆరా తీస్తున్న కలెక్టర్ డా.సిరి

రోగులకు మెరుగైన సేవలందించాలి

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: రోగులకు ఉత్తమ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి ఆదేశించారు. కర్నూలు సర్వజన వైద్యశాలలోని పలు వార్డులను శుక్రవారం తనిఖీ చేశారు. సూపర్ స్పెషాలిటీ విభాగంలో న్యూరో సర్జరీ, యూరాలజీ ఓటీ నిర్మాణాలను పరిశీలించారు. పనుల్లో జాప్యం నెలకొనడంతో ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ చిరంజీవిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

పుర గొంతులో గరళగంగ

ఒక నగరపాలకం.. తొమ్మిది పురపాలికలు.. 18 లక్షల మంది నివాసం.. వీరికి నిత్యం 240-250 ఎంఎల్‌డీల నీరు అందించాల్సి ఉండగా 220 ఎంఎల్‌డీలు సరఫరా చేస్తున్నారు.. నిర్వహణకు ఏటా రూ.కోట్లు వెచ్చిస్తున్నారు.. శుద్ధి పేరిట నిధులు మింగేస్తున్నారు.. 'ప్ర'జల' గొంతులో గరళం నింపుతున్నారు.
–న్యూస్‌టుడే, కర్నూలు, నంద్యాల పురపాలిక బృందం

లీటరుకు రూ.6 ఖర్చు

- ఉమ్మడి కర్నూలు జిల్లాలోని మున్సిపాలిటీల్లో 1,87,398 కుళాయి కనెక్షన్లు ఉన్నాయి. నీటి పన్ను ద్వారా ఏటా రూ.22 కోట్ల వరకు మున్సిపాలిటీలకు ఆదాయం సమకూరుతోంది.
- నీటి సరఫరా నిర్వహణకు రూ.38 కోట్లు వెచ్చిస్తున్నారు. ఒక్క ఎం.ఎల్. నీటిని శుద్ధి చేసేందుకు.. క్లోరినేషన్ (200 ఎం.ఎల్. నీటికి 900 కిలోల క్లోరిన్ సిలిండర్ అవసరం.. దీని విలువ రూ.23 వేలు).
- ప్రతి లక్ష మంది జనాభాకు సరాసరిన 13-14 ఎం.ఎల్. (ఒక ఎం.ఎల్. = పది లక్షల లీటర్లు) నీరు అవసరం.

పరిశీలన

ఈ చిత్రం శరీన్‌నగర్ పరిధిలోనిది. మంచినీరు సరఫరా చేసినప్పుడు మొదట్లో నీరు కలుషితంగా వస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. మట్టితో కూడిన నీరు వస్తోందని ఆవేదన చెందుతున్నారు. నీరు సైతం దుర్వాసన వస్తోందని.. శుద్ధజలం అందించాలని కోరుతున్నారు.

ప్రాంతం	కుళాయిలు
కర్నూలు	80,000
ఆదోని	24,500
గూడూరు	2,300
ఎమ్మిగనూరు	14,955
నంద్యాల	32,400
డోన్	9,182

రూ.కోట్లు పక్కదారి

- కర్నూలు నగరపాలక సంస్థతోపాటు పురపాలక సంఘాల్లో నీటి శుద్ధి పేరుతో ఏటా రూ.40 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారు.
- ఆలమ్, విద్యుత్తు తదితరాలు కలిపి రూ.34 వేల వరకు ఖర్చవుతుంది. ఒక లీటరు నీటిని శుద్ధి చేసేందుకు రూ.5-6 వరకు వ్యయమవుతుంది. ఆలమ్, క్లోరిన్ సిలిండర్లు, బ్లీచింగ్ తదితరాల పేరుతో రూ.లక్షలు ఖర్చు చేస్తున్నట్లు లెక్కలు రాసుకొంటున్నారు.
- పురపాలక సంఘాల్లో 500 కి.మీ.కుపైగా ప్రధాన నీటి సరఫరా గొట్టాలు విస్తరించి ఉన్నాయి. దశాబ్దాల కిందట వేసిన పైపులైన్లు కావడం.. కాలం తీరినా మార్చకపోవడంతో దెబ్బతిని లీకేజీలు ఏర్పడుతున్నాయి. లీకేజీల నివారణ పేరుతో రూ.కోటికిపైగా ఖర్చు చేస్తున్నారు.

కనిపించని చిత్త'శుద్ధి'

ప్రధానంగా పురపాలికల సంఘాల పరిధిలో నీటి శుద్ధి చేసే ప్లాంట్లదే కీలకపాత్ర. ఏటా వీటిని శుభ్రం చేయాల్సి ఉంటుంది. కుంటలోని ఇసుకను తొలగించి రెండు.. మూడు రోజులపాటు ఆరబెట్టాలి. తర్వాత కొత్త ఇసుకతో నింపాలి. ఆదోని లాంటి పురపాలక సంఘాల పరిధిలో రూ.30 లక్షల వరకు ఖర్చవుతుంది. కర్నూలులో రూ.50 లక్షలు.. నంద్యాలలో రూ.40 లక్షల పైమాటే.. చాలాచోట్ల వీటిని సవ్యంగా చేయడం లేదు. పైపై పనులు చేసి నిధులంతా పెద్దఎత్తున స్వాహా చేస్తున్నారు.

జ్ఞాపకాల మదిలో...

జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృత్యస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి

మీరు చూపిన ఆత్మీయత ..
అనురాగం మా అభివృద్ధికి వేసిన బాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోను మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో నివేదించడం తప్ప

స్మృతి, వర్ధంతి, జయంతి
ప్రకటనల వివరాలకు
కర్నూలు: 99899 97628
80080 12489
నంద్యాల: 90007 66039, ఆదోని: 80087 09793

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

అన్ని కులాల(సాఫ్ట్‌వేర్) ఉద్యోగస్తుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు అన్ని కులాల (సాఫ్ట్‌వేర్) ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి అన్ని కులాల(సాఫ్ట్‌వేర్) ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, నవంబరు 1న), రేపు(ఆదివారం, నవంబరు 2న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099 & 91547 72006**

ప్రతి వారం మండలాల్లో పర్యటించాలి

మాట్లాడుతున్న కలెక్టర్ డా.ఎ.సిరి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : నియోజకవర్గ, మండల ప్రత్యేకాధికారులు ప్రతి వారం తప్పనిసరిగా మండలాలకు వెళ్లాలని కలెక్టర్ డా.ఎ.సిరి ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో శుక్రవారం సమీక్షించారు. మండలాలకు వెళ్లే ప్రత్యేకాధికారులు ఆసుపత్రులు, పాఠశాలలు, హాస్టళ్లు తదితరాలను తనిఖీ చేయడంతోపాటు అక్కడ అందుతున్న సేవలపై తీయాలన్నారు. సంక్షేమ వసతిగృహాలను ప్రతి 15 రోజులకోసారి వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు సందర్శించి విద్యార్థులకు వైద్య సేవలందించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని హాస్టళ్లలో స్వచ్ఛ భారత్ మిషన్ కింద మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని, అర్బన్ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లకు పంపాలని పేర్కొన్నారు. హాస్టళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఏపీఈడబ్ల్యూఐడీసీ అధికారులను ఆదేశించారు. వైద్య, ఆరోగ్యం, విద్య, సంక్షేమ హాస్టళ్లు, మహిళా శిశు సంక్షేమ శాఖ, శానిటేషన్ సమస్యలు తదితరాలకు సంబంధించి ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ టోల్‌ఫ్రీ నంబరు 1800 425 4299ను హాస్టళ్లలో ప్రదర్శించాలని చెప్పారు. ఈ సమావేశంలో డీఆర్వో వెంకట నారాయణమ్మ, సీపీవో భారతి, హౌసింగ్ పీడీ చిరంజీవి, జడ్పీ సీఈవో నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలతో పంటలకు రక్షణ

'ఈనాడు' ఫోన్ ఇన్‌లో కేవీకే శాస్త్రవేత్తలు

ఎమ్మిగనూరు వ్యవసాయం, ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో భారీగా పంటలు దెబ్బతిన్నాయి. రైతుల సమస్యలు, సందేహాల నివృత్తికి 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో కేవీకే శాస్త్రవేత్తలతో 'ఫోన్ ఇన్' కార్యక్రమం నిర్వహించారు. కేవీకే సమన్వయకర్త డాక్టర్ రాఘవేంద్రచౌదరి, డాక్టర్ మౌనిక, డాక్టర్ నిరంజన్‌రెడ్డి, మట్టి పరీక్ష నిపుణుడు తేజకుమార్ రైతుల సందేహాలకు సమాధానమిచ్చారు.

?: కందిలో శనగపచ్చ, కాయ తొలుచు పురుగులు ఆశించాయి. నివారణ చర్యలు చెప్పగలరు.

– రంగన్న, అల్వాల, రాజ్‌కుమార్, ఎర్రకోట, వీరేశ్, కౌతాళం

✔: శనగపచ్చ, కాయ తొలుచు పురుగులు పూత, కాయ దశల్లో ఆశించి కాయలకు రంధ్రాలు చేసి గింజలు తింటాయి. ఒక కాయ నుంచి మరొక కాయకు ఆశిస్తాయి. నివారణకు 10 వేల పీపీఎం వేపనూనె 1 మి.లీ. లీటరు నీటికి లేదా బ్యాసిల్లస్ తురాంజిఎన్సెస్ 1.5 మి.లీ. లేదా 200 లార్వాలకు సమానమైన ఎన్‌పీవీ ద్రావణాన్ని పిచికారీ చేయాలి. ఉధృతి ఉన్నపుడు క్లోరోపైరిఫాస్ 2.5 మి.లీ. లేదా లివ్ ఫెనోరాన్ 1 మి.లీ. లేదా ఇండాక్సాకార్బ్ 1 మి.లీ. లేదా డెల్టామెత్రిన్ 1 మి.లీ. మార్చి మార్చి పిచికారీ చేయాలి.

?: వర్షాల కారణంగా గొర్రెలు జబ్బులబారిన పడుతున్నాయి.

– సుధాకర్, గోనెగండ్ల, వీరన్న, విరుపాపురం

✔: వర్షాలు అధికమై గొర్రెల్లో గిట్టలకు పుండ్లు ఏర్పడతాయి. అలాంటప్పుడు పొటాషియం పర్మాంగనేట్ లేదా పదిశాతం ఫార్మలిన్ లేదా కాపర్ సల్ఫేట్ ద్రావణంతో గిట్టలను శుభ్రం చేయాలి. తర్వాత పెన్సిలిన్ ఇంజెక్షన్లు, నొప్పి నివారణ ఇంజెక్షన్లు మూడు రోజుల పాటు క్రమం తప్పకుండా వేయాలి.

?: అధిక వర్షాలకు గొర్రె, మేక పిల్లలు ఎక్కువగా చనిపోతున్నాయి.

– రామాంజనేయులు, గవిగట్టు, మూకన్న, చిన్నకడబూరు

✔: అధిక వర్షాలకు పారుడు రోగం సోకుతుంది. నివారణకు మూడు నెలలు దాటిన గొర్రె, మేక పిల్లలకు క్రమం తప్పకుండా పీపీఆర్ టీకాలు వేయించాలి. దీంతో మందలోని ఇతర జీవాలకు వ్యాప్తి చెందకుండా ఉంటుంది.

?: కందిలో గూడు పురుగు ఎక్కువగా ఆశించింది. నివారణ చర్యలు చెప్పగలరు.

– ఓబులేశ్, పెరవలి, కృష్ణనాయక్, పెండ్లిమాన్‌తండా, రంగస్వామి, చిన్నమర్రివీడు

✔: దీన్ని గూడు పురుగు లేదా మారుకా మచ్చల పురుగు అంటారు. కాయల్లోని గుజ్జును తిని డొల్లగా చేస్తుంది. నివారణకు 10 వేల పీపీఎం వేపనూనె 1 మి.లీ. లేదా 3 వేల పీపీఎం 3 మి.లీ. లేదా 1500 పీపీఎం 5 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారీ చేస్తే గుడ్లను అరికట్టవచ్చు. తీవ్రత ఎక్కువగా ఉంటే ఎమామెక్టిన్‌బెంజోయేట్ 0.5 గ్రాములు లేదా ల్యామ్డాసైహలోత్రిన్ 1 మి.లీ. లేదా క్లోరాంత్రినిప్రోల్ 0.3 మి.లీ. లీటరు నీటికి కలిపి మార్చి మార్చి పిచికారీ చేయాలి.

?: టమాటాలో గజ్జి మచ్చ ఆశించి కాయల నాణ్యత తగ్గుతోంది.

– రమణాచారి, పత్తికొండ, ఎర్రిస్వామి, కైరుప్పల

✔: అధిక వర్షాలకు కాయలపై నీరు నిల్వ ఉండటంతో బాక్టీరియా ఆశించి గజ్జి మచ్చ తెగులు వస్తోంది. నివారణకు కాపర్‌ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు+ ప్లాంటోమైసిన్ 0.2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. లేదా ట్రైకోడెర్మావిరిడి 5 గ్రాములు+సూడోమోనస్ 5 గ్రాములు లీటరు నీటిలో కలిపి కాయలు తడిచే విధంగా పిచికారీ చేసుకోవాలి.

?: కందిలో పూత రాలుతోంది. నివారణ చర్యలు చెప్పగలరు.

– బజారప్ప, చిన్నమర్రివీడు, రామాంజనేయులు, కులుమాల

✔: అధిక వర్షాలు, వాతావరణ మార్పులకు కందిలో పూత రాలుతుంది. నివారణకు నాప్తలిన్ అసిటిక్ యాసిడ్ (ప్లానోఫిక్స్) 0.2 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి.

?: మిరపలో వేరుకుళ్లు తెగులు ఆశించింది. మొక్కలు వడలిపోయి చనిపోతున్నాయి.

– మోజెస్, హాలహర్వి, ప్రభాకర్‌రెడ్డి, కులుమాల, నరసింహులు, జాలవాడి

✔: పొలంలో నీరు నిల్వకుండా చూసుకోవాలి. తెగులు అధికంగా సోకిన మొక్కలను వెంటనే నాశనం చేయాలి. కాపర్‌ఆక్సిక్లోరైడ్ 3 గ్రా లీటరు నీటికి కలిపి మొక్క వేరు వ్యవస్థ తడిచే విధంగా పిచికారీ చేయాలి. 2 కిలోల ట్రైకోడెర్మావిరిడి జీవ శిలీంద్రాలను 20 కిలోల సేంద్రియ ఎరువుతో కలిపి చల్లుకోవాలి.

వల్లభ్‌భాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయం

చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎంపీ బస్తిపాటి నాగరాజు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ స్థానం చిరస్మరణీయమని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు కొనియాడారు. జిల్లా యువజన సంక్షేమ శాఖ.. సెట్కూరు ఆధ్వర్యంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతిని శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి ఎంపీతోపాటు జేసీ నూరుల్ ఖమర్, డీఆర్వో వెంకటనారాయణమ్మ, జిల్లా అధికారులు నివాళి అర్పించారు. యూనిటీ మార్చ్ గోడపత్రాలను ఆవిష్కరించారు. జేసీ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం తర్వాత పలు సంస్థానాలను దేశంలో విలీనం చేయడంలో పటేల్ కీలకపాత్ర పోషించారన్నారు. సెట్కూరు సీఈవో వేణుగోపాల్ మాట్లాడుతూ పటేల్ జయంతి సందర్భంగా ఏటా అక్టోబరు 31 నుంచి నవంబరు 25 వరకు యువతకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యువమోర్చా నేత సునీల్‌రెడ్డి మాట్లాడుతూ.. యూనిటీ మార్చ్‌లో యువతను భాగస్వామ్యం చేసే లక్ష్యంతో ప్రతి నియోజకవర్గం నుంచి ఎంపిక చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వెంకటనారాయణమ్మ, మై భారత్ సెంటర్ జిల్లా యువజన అధికారి రాహుల్ రెడ్డి, సీపీవో భారతి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధమవ్వాలి

మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధమవ్వాలని, ఇందుకోసం ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ సూచించారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం జిల్లా నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో చిన్నపాటి గొడవలు జరిగినా సహించేది లేదన్నారు. సమస్యాత్మక వ్యక్తులకు మంత్రణం చేయాలని, అవసరమైతే పీడీ చట్టం కింద కేసు నమోదు చేయాలని ఆదేశించారు. రహదారి ప్రమాదాలు అరికట్టే లక్ష్యంతో పనిచేయాలని, డ్రంక్ అండ్ డ్రైవ్‌తోపాటు బహిరంగ మద్యపానంపై పెద్దఎత్తున తనిఖీలు నిర్వహించాలన్నారు. దోపిడీలు, దొంగతనాల కేసుల్లో రికవరీ పెంచాలని చెప్పారు. కేసుల దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేసి పరిష్కరించాలని పేర్కొన్నారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే ప్రత్యేక బృందాలతో దాడులు చేయిస్తామని హెచ్చరించారు. ప్రధానమంత్రి పర్యటన ప్రశాంతంగా జరిగేందుకు కృషి చేసిన పోలీసు అధికారులను ఎస్పీ అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈగల్ టీం క్యూఆర్ కోడ్ గోడపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు హుస్సేన్‌పీరా, కృష్ణమోహన్, న్యాయ సలహాదారు మల్లికార్జున, డీఎస్పీలు బాబూప్రసాద్, వెంకట్రామయ్య, ఉపేంద్రబాబు, భార్గవి, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

అధ్యయనంతోనే వైద్య విద్యలో రాణింపు

మాట్లాడుతున్న డాక్టర్ సుధాకర్

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: ప్రస్తుత కాలంలో రోగులు, వైద్యులకు ఉన్న ఉన్న అనుబంధం తగ్గిపోతోందని. . రోగుల బాధలు, సమస్యలను ఓపిగ్గా విని వైద్య సేవలతో అనుబంధాన్ని పెంచాలని విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ సూచించారు. కర్నూలు వైద్య కళాశాలలోని న్యూ ఆడిటోరియంలో శుక్రవారం విహాన్- 2025 పేరుతో స్వాగత కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా డా.సుధాకర్ మాట్లాడుతూ రోగుల సమస్యలు పూర్తిస్థాయిలో తెలుసుకోవడం ద్వారానే వారికి కచ్చితమైన వైద్యం అందించగలమని తెలిపారు. వైద్య విద్యార్థులు క్లినికల్ ప్రక్రియపై ఎక్కువ సమయం కేటాయించాలని సూచించారు. కేఎంసీ వైద్య విద్యార్థులు వైద్యరంగంలో ప్రపంచ వ్యాప్తంగా కీర్తి ప్రతిష్ఠలు సంపాదించారని.. అమెరికాలో స్థిరపడిన ఆంకాలజిస్ట్ డా. నోరి దత్తాత్రేయ, డా.నాగేశ్వరరెడ్డి ఇక్కడ చదువుకున్నవారే అని గుర్తుచేశారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.చిట్టినరసమ్మ మాట్లాడుతూ..విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని కోరారు. ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ వెంకటేశ్వర్లు, ప్రాంతీయ కంటి ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, వైస్ ప్రిన్సిపాళ్లు డా.సాయిసుధీర్, డా.హరిచరణ్, డా.విజయానంద్‌బాబు, డా.రేణుకాదేవి, డా.సింధియా శుభప్రద తదితరులు పాల్గొన్నారు.

వర్షం కురిస్తే ప్రహరీ భయం

కర్నూలు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రహరీ కూలింది. విద్యార్థుల వసతి గృహాల ఆవరణలో కొంతభాగం ఇటీవల వర్షాలకు నాని కూలిపోయింది. ప్రహరీకి ఇవతల పక్క స్వామినగర్ ప్రాంతంలో కొందరి నివాసాలు ఉన్నాయి. మధ్యలో మురుగు కాలువ ఉంది. గతంలోనూ ప్రహరీ కూలి శిథిలాలు కాలువలో, ఇళ్లవైపు పడగా.. కూలిన చోట తాత్కాలికంగా చెక్కలను అడ్డుగా పెట్టుకున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు మరికొంత భాగం కూలిపోయింది. అధికారులు స్పందించి శిథిలాలను తొలగించడంతో పాటు కాలువపై మూతలు ఏర్పాటు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే ప్రహరీని తిరిగి నిర్మించాల్సి ఉంది. – ఈనాడు, కర్నూలు

కర్నూలు లోక్‌సభ నియోజకవర్గ వైకాపా సమన్వయకర్తగా బుట్టా రేణుక

ఈనాడు, అమరావతి: కర్నూలు లోక్‌సభ నియోజకవర్గ వైకాపా సమన్వయకర్తగా మాజీ ఎంపీ బుట్టా రేణుకను నియమించినట్లు ఆ పార్టీ శుక్రవారం ప్రకటించింది. గతేడాది కర్నూలు లోక్‌సభ టికెట్ ఆశించినప్పటికీ ఆమెను ఎమ్మిగనూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయించారు. దాంట్లో ఓడిపోయిన ఆమెను ఇప్పుడు కర్నూలు లోక్‌సభ నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించారు. ఎమ్మిగనూరు సమన్వయర్తగా మాజీ ఎమ్మెల్యే కడిమెట్ల చెన్నకేశవ రెడ్డి మనవడు రాజీవ్‌రెడ్డిని నియమించారు.

గుణంపల్లి పుల్లారెడ్డి ఛారిటీస్ ట్రస్ట్, కర్నూలు

ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ (ప్రొఫెషనల్ కోర్సులతో సహా) మొదటి సంవత్సరము చదువుతున్న విద్యార్థులకు

ఉపకార వేతనములు (SCHOLARSHIPS)

దరఖాస్తుల స్వీకరణ

ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ప్రభుత్వ లేక జిల్లా పరిషత్ పాఠశాలలో చదివి ఎటువంటి ఆర్థిక సహాయము పొందని ప్రతిభ గల ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ (ప్రొఫెషనల్ కోర్సులతో సహా) విద్యార్థిని, విద్యార్థులకు కొన్ని ఉపకార వేతనాలు ట్రస్ట్ ఇవ్వనున్నది. పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తు ఫారములను వ్యక్తిగతంగా లేదా పోస్టు ద్వారా ఉచితంగా ఈ క్రింది అడ్రస్సు నుంచి 01-11-2025 నుంచి పొందవచ్చును.

Scholarships of GPR Charities Trust
G.Pulla Reddy Engineering College, Kurnool - 518007

ఆసక్తి గల అర్హులైన ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన విద్యార్థులు పూర్తి చేసిన దరఖాస్తులను పై అడ్రస్సుకు 15/11/2025 తేదీలోగా చేరునట్లు పంపవలెను. 2025-2026 విద్యా సంవత్సరములో ఇంటర్మీడియట్/డిగ్రీ/ప్రొఫెషనల్ కోర్సు మొదటి సంవత్సరము చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు మాత్రమే పరిగణింపబడుదురు.

ప్రథమ పరిశీలనలో ఎంపిక కాబడిన అభ్యర్థులు, మౌఖిక పరీక్షకు (Personal Interview) జి.పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల, కర్నూలు నందు హాజరు కావలసి ఉంటుంది.

MANAGING TRUSTEE G.P.R. CHARITIES TRUST

240 నూతన పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదనలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : 1,200 మందికంటే ఎక్కువ ఓటర్లు ఉన్న కేంద్రాలను హేతుబద్ధీకరించాలన్న కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలమేరకు జిల్లాలో కొత్తగా 240 పోలింగ్ కేంద్రాలను ప్రతిపాదించినట్లు కలెక్టర్ డా.ఎ.సిరి తెలిపారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్సు హాలులో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే 2,203 పోలింగ్ కేంద్రాలున్నాయని, కొత్తగా ప్రతిపాదించిన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి ఏమైనా సూచనలుంటే తెలపాలని కోరారు. ఈ సమావేశంలో డీఆర్వో వెంకట నారాయణమ్మ, బీఎస్పీ, భాజపా నాయకులు అరుణ్ కుమార్, పి.టి.సాయి ప్రదీప్, కాంగ్రెస్ పార్టీ నుంచి బజారన్న, తెదేపా నేతలు ఎల్వీ ప్రసాద్, మదన్ మోహన్, నాగేశ్వరరెడ్డి, రామకృష్ణ, వైకాపా నేత పుల్లారెడ్డి, జనసేన నేత మంజునాథ్, ఎన్నికల విభాగం సూపరింటెండెంటు మురళి తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరులకు నివాళి

కొవ్వొత్తుల ర్యాలీలో అదనపు ఎస్పీలు హుస్సేన్‌పీరా, కృష్ణమోహన్ తదితరులు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయమని అదనపు ఎస్పీ హుస్సేన్‌పీరా అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ ముగింపు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నగరంలోని పాత బస్టాండు వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలోని అమరవీరుల స్తూపం వద్ద కొవ్వొత్తులను ఉంచి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కృష్ణమోహన్, ఏపీఎస్పీ రెండో పటాలం సహాయ దళాధిపతులు మహబూబ్ బాషా, రవికిరణ్, వెంకటశివుడు, వెంకటరమణ, సీఐలు, ఆర్ఐలు, ఆర్ఎస్సైలు, ఎస్సైలు పాల్గొన్నారు.

'చంద్రబాబును విమర్శించే అర్హత జగన్‌కు లేదు'

మాట్లాడుతున్న తిక్కారెడ్డి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: అనునిత్యం శవ రాజకీయాలు చేసే జగన్‌మోహన్ రెడ్డికి.. తుపాను తీరం దాటిపోయిన తర్వాత రాష్ట్ర ప్రజలు గుర్తుకొచ్చి మొసలి కన్నీరు కారుస్తున్నారని కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి విమర్శించారు. ఆయన శుక్రవారం మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల సమయంలో గడప దాటని జగన్ చంద్రబాబును విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగాన్ని, ప్రజలను ముఖ్యమంత్రి చంద్రబాబు అప్రమత్తం చేసి ప్రాణనష్టం జరగకుండా చూశారన్నారు. తుపాను వంటి విపత్కర ఘటన నుంచి ప్రజలను కాపాడగలిగారని ఎందరో ప్రశంసలు కురిపిస్తున్నారన్నారు. జగన్‌కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే వరద బాధిత ప్రాంతాల ప్రజలను ఆదుకునేందుకు తన వంతు కృషి చేయాలని సూచించారు.

కానిస్టేబుల్ అభ్యర్థుల శిక్షణకు రంగం సిద్ధం

కర్నూలు నేరవిభాగం: 2022 రాష్ట్ర పోలీసు నియామకానికి సంబంధించి ఏపీఎస్పీ కానిస్టేబుళ్లుగా ఎంపికైన అభ్యర్థుల శిక్షణకు రంగం సిద్ధమవుతోంది. ఉమ్మడి జిల్లా నుంచి ఎంపికైన 334మందిని వేర్వేరు శిక్షణ కేంద్రాలకు కేటాయించారు. కాకినాడ 3 పటాలము-38, రాజమహేంద్రవరం 4- 38, విజయనగరం 5- 41, మంగళగిరి 6- 38, వెంకటగిరి 9- 38, కడప 11- 44, అనంతపురం 14- 41, విజయనగరం డీటీసీ-56 మందిని పంపనున్నారు. 12 జిల్లాలకు సంబంధించి 450 మందిని ఏపీఎస్పీ రెండో పటాలానికి, 8 జిల్లాలకు చెందిన 219 మందిని కర్నూలు పోలీసు శిక్షణ కేంద్రానికి కేటాయించారు.



ఆ వృద్ధులకు ఏం కష్టమొచ్చిందో..!

◆ గూడ్స్ రైలు కిందపడి ఇద్దరి బలవన్మరణం

లాడ్జిలో సీసీ కెమెరాలో నమోదైన దృశ్యం

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: తమిళనాడు రాష్ట్రం మధురైకి చెందిన విబో శంకరన్(75), నాగలక్ష్మి(65) ఆదోని రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలోని నగరూరు సమీపంలో గూడ్స్ రైలు కింద పడి బలవన్మరణానికి పాల్పడిన ఘటన శుక్రవారం జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఆస్పరి మండలం నగరూరు రైల్వేస్టేషన్ సమీపంలో ఇద్దరు వృద్ధులు గూడ్స్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే పోలీసులకు సమాచారం అందింది. ఘటనా స్థలానికి చేరుకొన్న వారు మృతదేహాలను పరిశీలించారు. అక్కడ చించేసిన ఆధార్ కార్డుల ఆధారంగా వివరాలు సేకరించారు. మృతులు తమిళనాడు రాష్ట్రం మధురైకు చెందిన విబో శంకరన్, నాగలక్ష్మిలుగా గుర్తించారు. వీరి వద్ద ఆదోని నుంచి కాట్‌పాడీకి వెళ్లే రైల్వే టికెట్ ఉంది. నగరూరు రైల్వేస్టేషన్ వద్ద గూడ్స్ రైలు కిందపడి బలవన్మరణానికి పాల్పడ్డారన్నారు. ఆదోని రైల్వే స్టేషన్ నుంచి నగరూరు ఎలా వెళ్లారో.. విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు. వీరు గురువారం ఉదయం 10.30 గంటల సమయంలో పట్టణంలోని ఓ లాడ్జిలో దిగారని.. శుక్రవారం ఉదయం 7.30గంటల సమయంలో లాడ్జి ఖాళీ చేసి వెళ్లారని పోలీసు విచారణలో తేలిందన్నారు. వీరు దంపతులా? కాదా? అనేది తెలియాల్సి ఉందన్నారు. మృతుల ఫోన్ నెంబర్ల ఆధారంగా విచారణ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్సై గోపాల్ తెలిపారు.

'బెల్టుషాపు అనుమతికి రూ.50వేలు తీసుకున్నారు'

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణానికి చెందిన ఓ భాజపా నాయకుడు. . వైకాపా నాయకుడి నుంచి రూ.50వేలు తీసుకొని మద్యం బెల్టుషాపు ఏర్పాటుకు అనుమతిచ్చారని ఆరోపిస్తూ.. అదే పార్టీకి చెందిన ఓ వ్యక్తి మాట్లాడిన వీడియో సామాజిక మాధ్యమంలో చక్కర్లు కొడుతోంది. ఎన్నికల తర్వాత వైకాపాకు చెందిన ఓ కౌన్సిలర్ భర్త భాజపాలో చేరారని, భాజపా కోసం పనిచేసిన కార్యకర్తలను పక్కనబెట్టి అమరావతినగర్‌లో ఉంటున్న ఓ వైకాపా నాయకుడి నుంచి రూ.50వేలు లంచం తీసుకొని మద్యం బెల్టుషాపు పెట్టించారని.. ఇది ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేసిన వీడియో హల్‌చల్ చేస్తోంది.

వైద్య విద్యార్థి ఆత్మహత్య

కుప్పం, న్యూస్‌టుడే: చిత్తూరు జిల్లా కుప్పం ప్రైవేటు వైద్య కళాశాలలో వైద్య విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. నంద్యాల జిల్లా డోన్‌కు చెందిన హర్షవర్ధన్(25) స్థానిక వైద్య కళాశాలలో పీజీ అనస్థీషియా మొదటి ఏడాది చదువుతున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం కళాశాల నుంచి హాస్టల్‌కు వచ్చాడు. గదిలోకి వెళ్లి ఎంతకూ రాకపోవడంతో సహచరులు వెళ్లి పరిశీలించారు. హర్షవర్ధన్ అప్పటికే మత్తు మందు ఎక్కువ మోతాదులో తీసుకొని అపస్మారక స్థితికి వెళ్లాడు. సహచర పీజీ వైద్యులు కాపాడేందుకు యత్నించినా ఫలితం లేకపోయింది. కళాశాల యాజమాన్యం సమాచారం మేరకు.. గుడుపల్లె పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. విద్యార్థి ఆత్మహత్యకు కారణాలు దర్యాప్తులో తేలాల్సి ఉందని పోలీసులు వెల్లడించారు.

ద్విచక్ర వాహనం ఢీకొని మహిళ మృతి

నందవరం, మంత్రాలయం, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనం ఢీకొని మహిళ మృతి చెందిన ఘటన మండల పరిధిలోని హాలహర్వి-చిలకలడోన గ్రామం శివారులో జరిగింది. స్థానికులు, నందవరం ఎస్సై తిమ్మారెడ్డి తెలిపిన వివరాల మేరకు.. మంత్రాలయం మండలం చిలకలడోన గ్రామానికి చెందిన బోయ లక్ష్మి(35) భర్త బోయ మహానంది శుక్రవారం పొలం నుంచి ఇంటికి వస్తున్నారు. బూదూరు గ్రామానికి చెందిన గోవిందు, కాంతప్పలు వెనుక నుంచి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన లక్ష్మిని 108 వాహనంలో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా. . మార్గం మధ్యలో మృతి చెందింది. లక్ష్మికి ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. భర్త మహానంది ఫిర్యాదు మేరకు ఎస్సై తిమ్మారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమ మద్యం కేసులో ఇద్దరికి రిమాండ్

నందవరం, న్యూస్‌టుడే: అక్రమ మద్యం కేసులో ఇద్దరు నిందితులకు 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్సై తిమ్మారెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక ఎస్సై తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని కనకవీడు గ్రామానికి చెందిన బోయ పరమేష్, ఈడిగ మునెప్ప అనే వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా ఆటో స్టాండ్ సమీపంలో అక్రమ మద్యం విక్రయిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపర్చగా రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై తిమ్మారెడ్డి సూచించారు. అక్రమ మద్యం విక్రయిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

పొలం వద్ద రైతుపై దాడి

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మల్కాపురంలో శుక్రవారం పొలం వద్ద విద్యుత్తు నియంత్రిక విషయంలో పెద్దయంకన్నపై లక్ష్మన్న, నరసింహులు మరో నలుగురు దాడి చేసినట్లు గ్రామీణ పోలీసులు తెలిపారు. పెద్దయంకన్న ఆయన కుమారుడు పొలం వద్ద ఉండగా లక్ష్మన్న, నరసింహులు మరో నలుగురు దాడి చేశారు. దాడి నుంచి పెద్దయంకన్న కుమారుడు తప్పించుకొని పారిపోగా పెద్దయంకన్నను పార ఇతర వాటితో దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దాయాదులైన పెద్దయంకన్న, లక్ష్మన్న కుటుంబాల మధ్య పొలం విషయంలో గొడవలు ఉన్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ మేరకు ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు గ్రామీణ పోలీసులు చెప్పారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

రవికిరణ్ ఎంటర్ ప్రైజెస్ పెన్నార్ మినరల్ వాటర్ బాటిల్స్ 1 లీటరు, Half లీటరు బాటిల్స్ జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేయుటకు డిస్ట్రిబ్యూటర్స్, డీలర్స్ కావలెను. సంప్ర: 94915 90112.

EDUCATION

కడప & ప్రొద్దుటూరులో గల కళాశాలలో మెడికల్, డిప్లొమా కోర్సులు DMLT, DOA, DOM, DECG, DRGA, DMST (ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్), DMIT- (CT/MRT టెక్నీషియన్), DMPHA (M) శానిటరి ఇన్‌స్పెక్టర్ అడ్మిషన్లు జరుగుచున్నవి. అర్హత: ఇంటర్ (ఏదీ గ్రూప్). Cell : 74166 23777, 74165 23777. అర్హత గల వారికి స్కాలర్‌షిప్ కలదు. చివరి తేదీః 10-11-2025.

REAL ESTATE

LEASE

కర్నూలు వాల్‌మార్ట్ పక్కన జగదీష్ మాల్ నందు 4th ఫ్లోర్‌లో 2100 Sft. కమర్షియల్ షాప్ నెం.401 లీజుకు ఇవ్వబడును. ✆ 94402 44704.

PROPERTY FOR SALE

Urgent Sale Brand New 4 Star FC Hotel 27 Cr Tourism Hotspot Alleppey Kerala. ✆ 7034608000, 8848252330.

TO LET

కర్నూలులో నంద్యాల చెక్ పోస్ట్ దగ్గర విశ్వసాయి రెసిడెన్సి ఎ-బ్లాక్ లో ఆధునిక వసతులతో 3 BHK ఫ్లాట్ బాడుగకు కలదు. సంప్ర: 94402 92702.

JOBS

బెంగుళూరులోని ప్రముఖ ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు. జీతం: 21,000, అర్హత: ఇంటర్, డిగ్రీ, పీజీ, వివరాలకు: టీజీఆర్ ఇన్ఫో సొల్యూషన్స్, BTM లేఔట్ 1st స్టేజ్, బెంగుళూరు. Ph/వాట్సాప్: 97392 11135, 95136 13535. ఇంటర్వ్యూకి ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్స్, పాన్ కార్డ్, ఆధార్ 1 సెట్ జిరాక్స్ & 3 ఫోటోలతో రావాలి.

కర్నూలులో కీర్తి సోలార్ నందు పనిచేయుటకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర॥ Cell: 84668 87348.

కర్నూలు నందు కన్‌స్ట్రక్షన్ పర్క్ చేయుటకు డిప్లొమా ఇన్ సివిల్ చేసి కన్‌స్ట్రక్షన్ నందు 2 సం॥ అనుభవం గల వారు కావలెను. ✆ 98858 88313.

కర్నూలులోని ఇంటర్నేషనల్ క్లాసిక్ హోమియోపతి హాస్పిటల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (F) కావలెను. జీతంః 5 వేలు. సంప్ర: 91600 08833.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పౌరసరఫరాల అధికారిపై ఫిర్యాదు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని మండల పౌరసరఫరాల ఉప తహసీల్దార్ రుద్రగౌడ్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కురవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దేవేంద్రప్ప అన్నారు. శుక్రవారం ఆదోని ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్‌ను కలిసి ఫిర్యాదు చేశారు.

ఆలయంలో చోరీ

హొళగుంద, న్యూస్‌టుడే: వందవాగిలిలో రుక్మిణీ పాండురంగ ఆలయంలో గురువారం అర్ధరాత్రి చోరీ జరిగింది. అమ్మవారి రూ.50 వేలు విలువైన రెండు మంగళ సూత్రాలు, రెండు కంచు గంటలను దొంగిలించారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

సీసీఐ ఇబ్బందులపై ఫిర్యాదు చేయండి

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలో సీసీఐ పత్తి కొనుగోళ్లలో అక్రమాలు జరిగితే రైతులు తమకు ఫిర్యాదు చేయాలని మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ విజయకృష్ణ తెలిపారు. శివారులోని కొనుగోళ్ల కేంద్రం వద్ద శుక్రవారం రైతులతో మాట్లాడారు.

ఆదోని

•ఆదోని •ఆలూరు •పత్తికొండ

పాఠశాల కూల్చివేతపై విచారణ

దేవనకొండ, న్యూస్‌టుడే: మండలంలోని బెలగల్ బండ గ్రామంలో అనుమతులు లేకుండా శిథిలావస్థలో ఉన్న ప్రాథమిక పాఠశాలను గ్రామస్థులు కూల్చివేయడంపై ఎంఈవో తిమ్మారెడ్డి, విజయ నిర్మలాదేవి విచారణ చేపట్టారు. శుక్రవారం గ్రామానికి వెళ్లి కూల్చివేసిన పాఠశాలను పరిశీలించారు. నిరుపయోగంగా ఉందని కూల్చివేసినట్లు ఉన్నతాధికారులకు సమాచారం అందించామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఆదోని: 77996 66004 ఆలూరు: 80085 62277 పత్తికొండ: 80085 73822

ఆస్పరి, న్యూస్‌టుడే: ?: తొగలగల్లు గ్రామం నుంచి యాటకల్లు వరకు ఉన్న గ్రామీణ రహదారి అధ్వానంగా మారింది. ప్రయాణం ఇబ్బందిగా ఉంది.
– రంగస్వామి, ఓబులేసు, తొగలగల్లు
✓: రహదారి వర్షానికి దెబ్బతింది. అధికారుల దృష్టికి తీసుకెళ్లాను. త్వరలో పరిష్కరిస్తాం.
– అంజనయ్య, సర్పంచి, తొగలగల్లు

మద్దికెర, న్యూస్‌టుడే: ?: మద్దికెరలో పలు చోట్ల నీటి పథకాల నిర్వహణ కోసం గుంతలు తవ్వారు. రాకపోకలకు ఇబ్బందిగా మారింది. – లింగప్ప, మద్దికెర
✓: పరిశీలించి వెంటనే పూడ్చివేసేందుకు చర్యలు చేపడతాం. – శివకుమార్, పంచాయతీ కార్యదర్శి, మద్దికెర

దేవనకొండ, న్యూస్‌టుడే: ?: తెర్నేకల్ గ్రామంలో మురుగు కాల్వల్లో పూడిక పేరుకుపోయింది. వర్షం వస్తే.. మురుగంతా వీధుల్లోకి చేరి నిలుస్తోంది. – రంగన్న, తెర్నేకల్
✓: సిబ్బంది మురుగు తొలగించేలా చర్యలు చేపడతాం. క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన పనులు చేసేలా చూస్తాం. – గ్రామ కార్యదర్శి

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణంలోని రహదారులు గుంతలు పడ్డాయి. 40 అడుగుల రహదారిలో పది అడుగులు ఆక్రమించి అపార్ట్‌మెంట్లు నిర్మిస్తున్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. – శ్రీనివాసులు, కూరగాయల వ్యాపారి, ఆదోని
✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్య పరిష్కరిస్తాం. – కృష్ణ, పురపాలక కమిషనర్, ఆదోని

ఆస్పరి, న్యూస్‌టుడే: ?: ములుగుండం గ్రామంలో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. రాత్రిళ్లు ఇబ్బందులు పడుతున్నాం. చర్యలు చేపట్టాలి.
– దస్తగిరియ్య, గ్రామస్థుడు
✓: రెండ్రోజుల్లో గ్రామంలో విద్యుత్తు దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం.
– పెద్దయ్య, పంచాయతీ కార్యదర్శి ములుగుండం

పట్టణ వాసుల గొంతులో గరళం

■ కలుషితమవుతున్న తాగునీరు ■ దృష్టిసారించని పాలకులు, అధికారులు

రోగాల బారిన పడుతున్న జనం

పట్టణం: ఆదోని
వార్డులు: 42
కుళాయిల సంఖ్య: 24,500
అవసరమైన నీరు: 24 ఎం.ఎల్.డీ
నిర్వహణ విద్యుత్తు బిల్లు: రూ.40 లక్షలు
శుద్ధత ఖర్చు: రూ.33 వేలు
నీటి పన్ను: రూ.3.50 కోట్లు

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో పైపులైన్ లీకేజీ కారణంగా నీరు కలుషితమవుతోంది. స్పెషల్ గ్రేడ్ పురపాలక సంఘంలో నేటికీ పాత కాలం పైపులనే వినియోగిస్తున్నారు. ప్రధానంగా రాజుల నుంచి వచ్చే నీటి సరఫరాలో ఈ సమస్యలు అధికంగా ఉంటున్నాయి. కుళాయిల నుంచి నీటి సరఫరా సమయంలో కొంత మురుగు వస్తుందని పురవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఎస్కేడీ కాలనీలో ఇలాంటి పరిస్థితి ఎదురైంది. పట్టణ ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.

పాత ఆకాశవంతెన మార్గంలో మరమ్మతులు

తాగునీటి పైపులైన్లు తరుచూ లీకేజీలకు గురవుతున్నాయి. దీనికి తోడు ఇటీవల కురిసిన వర్షాలకు నీరు కలుషితమవుతోంది. దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. పైపులైన్లు మురుగు కాల్వల్లో ఉండటం వల్ల వర్షం నీటి ప్రవాహానికి మురుగు పైపుల్లోకి చేరుతోంది. కుళాయిల్లో రంగు మారిన నీరు వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా.. పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఆదోని, ఆలూరు, పత్తికొండ పట్టణాల్లోని పలు కాలనీలను 'ఈనాడు-ఈటీవీ' పరిశీలించింది.

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని ఆయా కాలనీల్లో మూడు రోజుల కిందట కొంత రంగుమారిన నీరు వచ్చినట్లు ప్రజలు ఆరోపించారు. శుక్రవారం బాగానే వచ్చినట్లు తెలిపారు. ఇంటి కుళాయిలకు వచ్చే నీరు సుమారు 65శాతం మంది తాగేందుకు వినియోగించడంలేదు. ఇతర అవసరాలకు వాడుతున్నారు. తాగేందుకు శుద్ధ జలం కొనుగోలు చేస్తున్నారు.

పట్టణం: పత్తికొండ
పరిశీలించిన ప్రాంతాలు: కొండగేరి వీధి, నరసింహారెడ్డి నగర్, టీచర్స్ కాలనీ.
పట్టణ జనాభా: 40వేలు
పట్టణంలోని మొత్తం కుళాయి కనెక్షన్లు: 5,200
పబ్లిక్ కుళాయిలు: 300
అవసరమైన నీరు: రోజుకు రూ.20లక్షల లీటర్లు
నీటి పన్ను: రూ.3,7500 (5,200 కనెక్షన్లు)
ఏటా శుద్ధతకు ఖర్చు: రూ.1.50లక్షలు
అవసరమయ్యే బ్లీచింగ్: రోజూ 200 గ్రాములు (40వేల లీటర్ల ట్యాంకుకు)

ఆలూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గ కేంద్రమైన ఆలూరులో 15 రోజులకోసారి తాగునీరు సరఫరా చేస్తున్నారు. సుమారు 15 కి.మీ. దూరంలోని హాలహర్వి మండలం బాపురం రక్షిత మంచి నీటి పథకం నుంచి ఆలూరుకు పైపులైన్ ఏర్పాటు చేశారు. తరుచూ పైపులు పగులుతుండటంతో నీటి సరఫరాకు ఆటంకాలతో పాటు నీరు కలుషితమవుతోందని ఆందోళన చెందుతున్నారు. బాపురం, అగ్రహారం గ్రామాల్లోని పైపులు పగలడం, మోటార్లు చెడిపోవడం వంటి కారణాలతో నీటి సరఫరాకు ఇక్కట్లు తప్పడం లేదు.

పట్టణం: ఆలూరు
నివాస గృహాలు: 4వేలు
జనాభా: 20 వేలు
నీటి వనరు: బాపురం జలాశయం
సరఫరా: 15 నుంచి 20 రోజులకు ఒక సారి
కుళాయిల సంఖ్య: 2,500
ఏటా నీటి పన్ను: రూ.1.50లక్షలు
ఏటా శుద్ధతకు ఖర్చు: రూ.15 లక్షలు
రోజూ అవసరమైన నీరు: 7.41 లక్షల లీటర్లు
సరఫరా అవుతున్నది: 13.95 లక్షల లీటర్లు

ఆందోళన చేస్తే.. అరగంట ఆలస్యమే

ఆదోని పట్టణంలోని ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సమస్య ఏర్పడితే గంటల పాటు వాహనాలు నిలిచిపోవాల్సిందే. వాహనచోదకులు అల్లాడిపోవాల్సిందే. తాజాగా స్థానిక పోలీసు కంట్రోల్ రూమ్ వద్ద విద్యార్థులు రహదారిపై ఆందోళన చేపట్టడంతో సుమారు గంటపాటు వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను అదుపు చేశారు. అధికారులు ట్రాఫిక్ సమస్య చెక్ పెట్టాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఆదోని నేరవార్తలు

కల్వర్టు కుంగింది.. ప్రమాదం పొంచి ఉంది

ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో అంతర్గత రహదారిపై రంధ్రం ఏర్పడింది. రహదారి కింద ఉన్న మురుగు కాలువపై వేసిన కల్వర్టు కుంగడంతో పెద్ద రంధ్రం ఏర్పడింది. దీంతో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు ఎండిన మొక్కను సూచికగా ఉంచారు. సీజన్ సమయం కావడంతో అధిక లోడులతో వాహనాలు వస్తుంటాయి. అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఆదోని పాతపట్టణం

గదుల్లేక..ఇబ్బందులు తీరక

నాడు-నేడు పనుల్లో భాగంగా కరివేముల సమీపంలోని పంట పొల్లాలో రూ.130 లక్షలతో నిర్మించ తలపెట్టిన ఉన్నత పాఠశాల పనులు రెండేళ్ల నుంచి ముందుకు సాగడం లేదు. పరిసరాలు ముళ్లపొదలతో దర్శనమిస్తున్నాయి. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. ఫలితంగా ఉన్నత పాఠశాలకు చెందిన 224 మంది విద్యార్థులు ప్రాథమిక పాఠశాలలోనే అరకొర వసతుల మధ్య చదువుకుంటున్నారు. దేవనకొండ మండలంలో చాలా చోట్ల బడులు, ఆరోగ్య కేంద్రాలు నిర్మాణ దశలోనే ఆగిపోయాయి.
– న్యూస్‌టుడే కరివేముల(దేవనకొండ)

మళ్లీ అదే పాఠం

హాలహర్వి మండలం శిరగాపురం ప్రాథమిక పాఠశాలలో 33 మంది విద్యార్థులు చదువుతున్నారు. నిత్యం 25 నుంచి 30 మంది విద్యార్థులు పాఠశాలకు వస్తున్నారు. ఇటీవల ఓ ఉపాధ్యాయుడు విధుల్లో చేరారు. అయితే ఆయన కొన్ని అనివార్య కారణాలతో సెలవుపై వెళ్లారు. విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా ఉండేందుకు సీఆర్పీతోనే విద్యా బోధన చేయిస్తున్నారు. సీఆర్పీతో బోధన చేయించరాదనే నిబంధన ఉంది. అది పాటించడం లేదనే విమర్శలు లేకపోలేదు. – న్యూస్‌టుడే, హాలహర్వి

వంతెనకు రక్షణ గోడ

తుగ్గలి, న్యూస్‌టుడే: గిరిగెట్ల గ్రామ సమీపంలోని లింగాలవాగుపై ఉన్న వంతెన రక్షణ గోడ నిర్మాణ పనులు చేపట్టారు. మరమ్మతుల నిమిత్తం సుమారు రూ.60వేలు వెచ్చిస్తున్నారు. వంతెనపై లారీ వెళ్లే సమయంలో గోడను ఢీ కొట్టడంతో కూలిన సంగతి తెలిసిందే. దీనిపై 'ఈనాడు'లో ఈ నెల 23న ప్రచురితమైన 'వాగుపై వంతెన.. తీరని చింతేనా' అనే కథనానికి రహదారులు భవనాల శాఖ అధికారులు స్పందించారు. కూలిన చోట కొత్తగా రక్షణ గోడ నిర్మించడంతో వాహనచోదకులు ఊపిరి పీల్చుకొన్నారు.

స్పందనకు వందనం

భక్తి ఉన్న చోట భయం ఉండదు

చిప్పగిరి, న్యూస్‌టుడే: భక్తి ఉన్న చోట భయం ఉండదని విజయదాసు వంశీయులు

చిప్పగిరి విజయదాసు కట్టలో మాట్లాడుతున్న వంశీయులు సీహెచ్ వెంకోబదాసు

సీహెచ్ వెంకోబదాసు అన్నారు. చిప్పగిరిలో విజయదాసు ఆరాధనోత్సవాల్లో భాగంగా భక్తులను ఉద్దేశించి శుక్రవారం ఆయన ప్రసంగించారు.

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని లంగరబావివీధిలో మంత్రాలయం గురు రాఘవేంద్రస్వామి అనుబంధ ఆలయమైన విజయదాసు కట్ట ఆలయంలో శుక్రవారం విజయదాసుల ఆరాధనోత్సవాలు వైభవంగా నిర్వహించారు.

దేవరగట్టు ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

హొళగుంద, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన దేవరగట్టు మాళమల్లేశ్వరస్వామి ఆలయ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం శుక్రవారం నిర్వహించారు. నెరణికి, నెరణికి తండా, కొత్తపేట గ్రామస్థులు, పెద్దల సమక్షంలో కమిటీ ఛైర్మన్‌గా కురవ వీరనాగప్ప, వైస్ ఛైర్మన్‌గా లోక్యానాయక్, వారితో పాటు 13 మంది కమిటీ సభ్యులుగా ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో దేవరగట్టు వేదపండితులు రవిశాస్త్రి ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఆలూరు తెదేపా ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ హొళగుంద మండల కన్వీనర్ తిప్పయ్య, ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ బిల్లేకల్లు వెంకటేష్, కురవ జయరాం, గోవింద గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, మూడు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

వైకుంఠం జ్యోతి దంపతులను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ఐక్యతతోనే గెలుపు బాటలు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: ఐక్యతతోనే విజయానికి బాటలు వేయాలని పలువురు వక్తలు అన్నారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి నిర్వహించారు.

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తికొండలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం 2కే రన్ నిర్వహించారు. అనంతరం పోలీసు స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సీఐ జయన్న, సమీకృత వసతిగృహ అధికారి నాగరాజు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆలూరు, న్యూస్‌టుడే: ఆలూరు వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం నుంచి జాతీయ జెండాలతో ప్రదర్శన నిర్వహించారు. ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, భాజపా జిల్లా అధ్యక్షుడు అక్కంతోట రామకృష్ణ, తెదేపా, భాజపా నియోజకవర్గ ఇన్‌ఛార్జులు వైకుంఠం జ్యోతి, ఆస్పరి వెంకటరాముడు పాల్గొన్నారు.

పత్తికొండలో మొక్కనాటుతున్న సీఐ జయన్న తదితరులు

ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆవరణలో జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఆలూరులో జాతీయ జెండాలతో ప్రదర్శన నిర్వహిస్తున్న తెదేపా, భాజపా, జనసేన నాయకులు

నిబంధనలు పాటిస్తే.. ప్రమాదాలు దూరం

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే.. రహదారి ప్రమాదాలు నివారించవచ్చని ఆదోని రెండో అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ, సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞనారాయణ అన్నారు. ఆదోని పట్టణంలో మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం రహదారి ప్రమాదాల నివారణ, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనార్థల గురించి వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అర్చన, రెండో అదనపు సివిల్ జడ్జి ఎ.వి.ఎస్.శ్రీవల్లి, ఆదోని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి జీవన్‌సింగ్, ఎంవీఐ అవేజ్, ఈగల్ టీం హెడ్ కానిస్టేబుల్ ఎలిషా తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడిపి ప్రజల ప్రాణాలు బలితీసుకోవద్దని పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి జ్యోత్స్నదేవి అన్నారు. న్యాయవాదులతో కలిసి పత్తికొండలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. నాలుగు స్తంభాల కూడలిలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మధుబాబు, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: వాహనదారులు నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రాణం మీదకి తెచ్చుకోవద్దని ఆలూరు బార్ అసోసియేషన్ కార్యదర్శి షాకీర్, సీనియర్ న్యాయవాది వీరన్ననాయుడు అన్నారు. ఆలూరులోని కోర్టు ఆవరణ నుంచి న్యాయవాదులు, జూనియర్ కళాశాల విద్యార్థులు పట్టణంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో న్యాయవాదలు శ్రీధర్, విజయభాస్కర్, చంద్రశేఖర్, జూనియర్ కళాశాల అధ్యాపకులు పాండు, సుమన్, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

ఆదోని: ర్యాలీలో పాల్గొన్న న్యాయమూర్తులు పి.జె.సుధ, యజ్ఞనారాయణ, తదితరులు

పత్తికొండలో మాట్లాడుతున్న న్యాయమూర్తి జ్యోత్స్నదేవి

ఆలూరులో ర్యాలీ నిర్వహిస్తున్న న్యాయవాదులు, జూనియర్ కళాశాల విద్యార్థులు

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

ఆలూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని తెదేపా ఆలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి పేర్కొన్నారు. మండలంలోని అరికెర గ్రామ సమీపంలో వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంటలను శుక్రవారం ఆమె పరిశీలించారు. జ్యోతి మాట్లాడుతూ.. పంట నష్టం వివరాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సహాయం అందేలా తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వెల్దుర్తిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న కోరారు. నవంబరు 10న కర్నూలులో నిర్వహిస్తున్న బస్సుజాతా సదస్సుకు సంబంధించిన గోడ పత్రికలను వెల్దుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం విడుదల చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు శ్రావణ్, అభిరాం, గోపి, వంశీ, చరణ్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి బస్సు సమయానికి నడపాలి

ఆదోని విద్య, న్యూస్‌టుడే: ఆదోని మండలం కడితోట, జి.హోసల్లి, బదినేహాలు, కుంటనహాలు, ఉప్పరహాల్ గారమాలకు సమయానికి బస్సులు నడపాలని డీఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు ఆర్టీసీ బస్టాండు ఎదురుగా రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు. డీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఢణాపురం ఉదయ్, నాయకులు బాలు మాట్లాడారు. అనంతరం ఎస్సై రాంనాథ్, పోలీసులు విద్యార్థులతో మాట్లాడి ఆర్టీసీ డిపో అధికారుల వద్దకు తీసుకెళ్లారు. సమయానికి బస్సు నడుపుతామని అధికారులు చెప్పడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో నాయకులు రహమాన్, ప్రతాప్‌రెడ్డి, అభిషేక్, విజయ్, సాఫియాబేగం, రజనీ, తేజశ్విని, శివకుమారి పాల్గొన్నారు.

పంట పొలాల్లో తుపాను

☛ నష్టాల ఊబిలో అన్నదాతలు ☛ చేతికొచ్చిన పంట తడిసింది

పత్తికొండ, మద్దికెర, న్యూస్‌టుడే: మొంథా తుపాను రైతులను నిలువునా ముంచేసింది. అధిక వర్షాలతో పత్తి, శనగ, మొక్కజొన్న రైతులు కుదేలయ్యారు. ఆరంభం నుంచి ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలు పత్తి పంటను పూర్తిగా దెబ్బతీశాయి. మద్దికెర మండలంలోని మద్దికెర, పెరవలి, అగ్రహారం, హంప తదితర గ్రామాల్లో 560 ఎకరాల్లో పత్తి సాగు చేశారు. ఒక్క కోత కూడా అందకుండానే చెట్టుపైనే పత్తికాయలు దెబ్బతిన్నాయి. వర్షానికి తడవడంతో కొనుగోలు చేసే పరిస్థితి లేదు.

ఆస్పరి, న్యూస్‌టుడే: మండలంలో గత ఏడాది కంటే ఈసారి అధికంగా పత్తి సాగు చేశారు. సాధారణంగా రైతులు 32 వేల ఎకరాల పత్తి సాగవుతుంది. ఈ ఏడాది ఖరీఫ్‌లో 42,400 ఎకరాల్లో సాగు చేశారు. ఆగస్టులో సాధారణంగా వర్షపాతం 104.0 మి.మీ. నమోదు కావాల్సి ఉండగా 202.0 మి.మీ. నమోదైంది. సెప్టెంబరులో సాధారణంగా 111.0 మి.మీ. నమోదుకావాల్సివుండగా 196.0 మి.మీ. నమోదైంది. అక్టోబరులో 95.0 మి.మీ. సాధారణం కాగా.. ఇప్పటి వరకు 104.6 మీ.మీ. నమోదైనట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు. అధిక వర్షం తో కావడంతో పత్తి పంట పూర్తిగా దెబ్బతింది. దీంతో రైతులు పొలాల్లోనే వదిలేశారు. హంద్రీ వాగు సమీపంలోని ముత్తుకూరు, కైరుప్పల తదితర గ్రామాల్లో పత్తి పంట నష్టం జరిగిందని వ్యవసాయాధికారులు జిల్లా ఉన్నతాధికారులకు నివేదికలు పంపారు.

వర్షానికి తడిసి, దెబ్బతిన్న పత్తి

మద్దికెరకు చెందిన రైతు వెంకటేశ్వర్లు 20 ఎకరాలు కౌలుకు తీసుకొని పత్తి సాగు చేశారు. ఎకరాకు రూ.14 వేల చొప్పున కౌలు చెల్లించారు. పెట్టుబడి ఖర్చు కింద ఎకరాకు రూ.60వేలు అయింది. పంట చేతికందకుండానే పూర్తిగా దెబ్బతింది. పరిస్థితి ఇలా మారడంతో ఆ రైతుకు కోలుకోలేని దెబ్బ తగిలింది.

కొక్కరచేడులో మొక్కజొన్న తడకుండా రైతుల పాట్లు

మొక్కజొన్న దక్కేనా!

హాలహర్వి, న్యూస్‌టుడే: పంట చేతికందే సమయంలో మొంథా తుఫాను రూపంలో తీవ్ర నష్టం తెచ్చిపెట్టింది. ఆలూరు నియోజకవర్గంలో నీటి వసతి ఉన్న చోట ఈసారి మొక్కజొన్న అధికంగా సాగు చేశారు. దిగుబడి చేతికందుతున్న తరుణంలో వరుణుడి ప్రభావంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఆలూరు నియోజకవర్గంలో వెయ్యి హెక్టార్లలో మొక్కజొన్న సాగు చేశారు. ఈ సారి ఎల్లెల్సీ కింద రెండో పంటకు నీటి విడుదల ఉండదని టీబీ బోర్డు అధికారులు ప్రకటించడంతో మిరపకు ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న సాగు చేశారు. రెండో పంటగా పప్పుశనగ, సజ్జ, వేరుసెనగ సాగుకు రైతుల ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. పంట చేతికందే సమయంలో మొంథా తుపాను దెబ్బతీసింది. ఇప్పటికే కొన్ని పొలాల్లో పంట తడిసి కంకులపై మొలకలు వస్తున్నాయి. రైతులు పంట కోసి రహదారులపై దిగుబడి ఆరబెట్టారు. వాటిని కాపాడుకొనేందుకు నానా అవస్థలు పడుతున్నారు.

గో పూజలో ప్రతిజ్ఞ చేస్తున్న భక్తులు

గోవును రక్షించండి.. సంస్కృతిని కాపాడండి

ఆలూరు, న్యూస్‌టుడే: గోసంపదను రక్షించుకుంటే, మన సంస్కృతిని కాపాడుకున్న వారమవుతామని ఇస్కాన్ ధర్మ ప్రచారకులు కీర్తి రాజదాస్ స్వామి పేర్కొన్నారు. ఆలూరు సాయిబాబా మందిరంలో తితిదే, హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఆధ్వర్యంలో చేపట్టిన ధార్మిక కార్యక్రమాలు శుక్రవారంతో ముగిశాయి. మందిరం ఆవరణలో గో పూజ నిర్వహించారు. సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, వీరభద్రగౌడ్, రామాంజనేయరెడ్డి, జె.మల్లికార్జున పాల్గొన్నారు.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా | జోనల్ ఆఫీస్ హైదరాబాద్
3-6-289, మొదటి అంతస్తు, కరీం మంజిల్, ఓల్డ్ ఎంఎల్ఎ క్వార్టర్స్ రోడ్, హైదర్‌గూడ, హైదరాబాద్, తెలంగాణా-500029, ఫోన్ : 040-23287211/244/262

లీజుపై ఆవరణ కొరకు ప్రకటన

బ్యాంక్ ఆఫ్ బరోడా, జోనల్ ఆఫీస్, హైదరాబాద్ వారు ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు జిల్లా, గుండ్లకొండ నందు తమ బ్రాంచ్‌ను ఏర్పాటు చేయుటకు గ్రౌండ్ ఫ్లోర్ 1000 చ॥అ॥లు - 1330 చ॥అ॥లు కార్పెట్ ఏరియా కలిగిఉన్న యజమానులు / పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్స్ నుండి ఆఫర్లను ఆహ్వానిస్తున్నారు. అన్ని వసతులు మరియు తగిన విద్యుత్ సరఫరా గల ప్రాంగణం వెంటనే లేదా 3-6 నెలలలోపు స్వాధీనం చేయుటకు సిద్ధంగా ఉండాలి. ఉద్దేశించిన ఆఫర్లు పైన తెలిపిన చిరునామాకు తేది.21-11-2025 లోగా లేదా అంతకు ముందుగా "టెక్నికల్ బిడ్" మరియు "ప్రైస్ బిడ్" రెండు వేర్వేరు సీల్డు కవరులలో సమర్పించవలెను. పబ్లిక్ సెక్టార్ యూనిట్స్ / గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్స్‌కు చెందిన ప్రాంగణాలకు ప్రాధాన్యత ఇవ్వబడును. వివరముల కొరకు దయచేసి మా వెబ్‌సైట్ www.bankofbaroda.com లోని టెండర్ల విభాగంలో లాగిన్ అవ్వగలరు.
ఏటువంటి కారణాలను చూపకుండానే ఏదైనా ఆఫర్‌ను అంగీకరించడానికి లేదా తిరస్కరించే హక్కు బ్యాంకు వారికి కలదు.

ఆఫర్లు / బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది & సమయం: 21-11-2025 మధ్యాహ్నం 3.00 గం॥ వరకు

సం/-జనరల్ మేనేజర్, జోనల్ ఆఫీస్, హైదరాబాద్

(c) eenadu

టెక్స్‌టైల్ పార్కు స్థలాన్ని పరిశీలించిన జేసీ

అధికారులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని బనవాసిఫారం వద్ద టెక్స్‌టైల్‌కు కేటాయించిన స్థలాన్ని, జరుగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం జాయింట్ కలెక్టర్ నూర్ ఉల్ ఖామర్ పరిశీలించారు. టెక్స్‌టైల్ పార్కులో జరుగుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎంఐజీ లేఅవుట్‌ను పరిశీలించారు. వెంట ఇన్‌ఛార్జ్ సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్, తహసీల్దారు శేషఫణి ఉన్నారు.

ఎమ్మిగనూరు
• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

అన్ని వర్గాలకు బీమాతో ఉపయోగం

గూడూరు గ్రామీణం,న్యూస్‌టుడే: పేద, ధనిక తారతమ్యం లేకుండా అందరికీ ఉపయోగపడేలా కేంద్రప్రభుత్వం బీమా సదుపాయం తెచ్చిందని కేడీసీసీ సొసైటీ చైర్మన్ బొజ్జగు దానమయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలో కేడీసీసీ బ్రాంచ్ మేనేజర్ మధు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మేనేజర్ మధు మాట్లాడుతూ.. రూ.20, రూ.436తో బీమా సదుపాయం చేసుకుంటే కలిగే ప్రయోజనాలను వివరించారు.

ఘనంగా శివలింగం ఊరేగింపు

కౌతాళం, న్యూస్‌టుడే: కౌతాళం మండల కేంద్రంలో నూతనంగా రామలింగేశ్వర ఆలయాన్ని నిర్మించారు. ఆలయంలో ప్రతిష్ఠించడానికి నూతన శివలింగాన్ని తీసుకొచ్చారు. ఈ శివ

కౌతాళం: ఊరేగింపులో పాల్గొన్న గ్రామస్థులు

లింగాన్ని శుక్రవారం గ్రామ పురవీధుల్లో మహిళల కలశాలు, మేళతాళాలతో గ్రామస్థులు ఘనంగా ఊరేగించారు. ఈ శివలింగాన్ని నవంబరు 3వ తేదీన ప్రతిష్ఠించనున్నారు.

వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ.5,730

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ.5,730 మధ్యస్థ ధర రూ.5,270 కనిష్ఠ ధర రూ.3,480లకు వ్యాపారులు కొన్నారు. ఆముదాలు క్వింటా గరిష్ఠ ధర రూ5,930 మధ్యస్థ ధర రూ.5,651 కనిష్ఠ ధర రూ.5,109 పలికింది.

కలుషిత నీటితో కష్టాలు

క్లోరినేషన్ చేయకుండా సరఫరా

పరిశీలన

కోడుమూరు, ఎమ్మిగనూరు, గూడూరు, న్యూస్‌టుడే: పట్టణాల్లో తాగునీటికి ఇబ్బందులు తప్పడం లేదు. ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో నీరు శుభ్రంగా రావడంలేదు. క్లోరినేషన్ కూడా చేయకుండా తాగు నీటిని సరఫరా చేస్తున్నారు. ఏటా ప్రజలు తాగు నీటికి పన్నులు చెల్లిస్తున్నా.. శుభ్రమైన నీరు సరఫరా చేయడం లేదు. దీంతో ప్రైవేటు శుద్ధ జల కేంద్రాలను ఆశ్రయించి తాగు నీరు తెచ్చుకోవాల్సి వస్తోంది. పట్టణాల్లో తాగునీటి సరఫరాపై 'న్యూస్‌టుడే' పరిశీలన వెలుగు చూసిన విషయాలు..

కొన్నిసార్లు పురుగులు వస్తున్నాయి

ఎమ్మిగనూరు పట్టణంలోని అబ్బాస్ కాలనీలో తాగునీరు శుభ్రంగా రావడంలేదని స్థానికులు ఆరోపించారు. నాలుగు లైన్లలో పది కుళాయిలను పరిశీలించగా శుభ్రమైన నీరు రావ

తాగునీటిలో బురద వస్తుందంటున్న మారెమ్మ

డంలేదు. మొదట రంగుమారిన నీరు వస్తోందని మారెమ్మ అనే మహిళ తెలిపారు. ముగతిపేటలో నాలుగు, బడిలైన్‌లో శారదమ్మ, ఈరమ్మ కృష్ణ కుళాయిలను పరిశీలించగా మొదట ఎరుపు రంగులో నీరు వస్తోందని తెలిపారు. కొన్నిసార్లు పురుగులు వస్తున్నాయని వాపోయారు. అందువల్లే జాలీ పెట్టి నీరు వడపోసుకోవాల్సి వస్తోందని తెలిపారు. మూడు కాలనీల్లో 38 కుళాయిలను పరిశీలించగా తాగునీరు సక్రమంగా రావడం లేదని, వచ్చిన క్లోరినేషన్ సరిగా చేయడం లేదని కాలనీ ప్రజలు వివరించారు.

ఇవి.. తాగేదెలా..!

కోడుమూరు పట్టణంలో దాదాపు 45వేల జనాభా నివాసం ఉంటున్నారు. 20 వార్డులు 3 ఓహెచ్ ట్యాంకులు ఉన్నాయి. ఒక్కో ఓహెచ్‌ఆర్ ట్యాంకు నీటి నిల్వ సామర్థ్యం 65వేల లీటర్లు. పేరుకే మేజరు గ్రామ పంచాయతీ కానీ సౌకర్యాల కల్పనలో వెనకబడి ఉంది. పట్టణంలో అధికారులు స్వచ్ఛమైన తాగునీటిని అందించకపోవడంతో ప్రజలు ప్రైవేటు శుద్ధజల కేంద్రాల వద్దకు వెళ్లి తాగు నీటిని తెచ్చుకుంటున్నారు.

శ్రీమహాలక్ష్మి కాలనీలో కుళాయిల నుంచి సరఫరా అవుతున్న నీరు

తాగునీటి కుళాయిలకు విద్యుత్ మోటార్లు బిగించి నీటిని లాగుతున్నారు. గత రెండేళ్లుగా తాగునీటి పన్ను రెట్టింపు చేశారు. కానీ నీటి సరఫరాపై దృష్టి సారించడం లేదు. ఓహెచ్‌ఆర్ ట్యాంకుల ద్వారా బురద, మట్టితో కూడిన నీళ్లు సరఫరా చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్లోరినేషన్ చేయకుండా కలుషిత నీటిని పంపింగ్ చేస్తున్నారు. ట్యాంకుల శుభ్రత పట్టడం లేదు. ఆర్‌డబ్ల్యూఎస్, గ్రామ పంచాయతీ పట్టించుకోవడం లేదని అన్నారు.

గరళం లాంటివి సరఫరా

తుంగభద్ర నదిపై నిర్మించిన సుంకేసుల జలాశయంలో నిల్వ ఉన్న నీటిని మోటార్ల ద్వారా నగర పంచాయతీలోని పదమూర బీసీ కాలనీలో ఉన్న భూగర్భ ట్యాంకులోకి పంప్ చేస్తారు. ఇక్కడ నుంచి నీటిని శుద్ధి చేయకుండా కాలనీలకు సరఫరా చేస్తున్నారు. ఈ గరళం నీటిని రెండ్రోజుల ఒకసారి సరఫరా చేస్తున్నారు. నగర పంచాయతీ సరఫరా చేసే నీటిని ప్రజలు అవసరాలకు వినియోగించుకుంటున్నారు. తాగునీటి కోసం ప్రైవేటు శుద్ధజల కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. తాగునీటికి నెలకు ఒక్కో కుటుంబం రూ. వెయ్యి నుంచి రూ.15 వందలు ఖర్చు చేస్తున్నారు. అపరిశుభ్రత గరళం నీటిని కూడా ట్యాంకర్ల ద్వారా కొనుగోలు చేస్తున్నారు. వేసవిలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉంటుంది.

భూగర్భ ట్యాంకులో ఇలా..

ప్రతిభ పోటీల్లో రాణిస్తే భవిష్యత్తు

విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న ప్రిన్సిపల్ శారద

చిత్రాలు గీస్తున్న విద్యార్థులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు ప్రతిభ పోటీల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని మాచాని సోమప్ప ఇంగ్లీషు మీడియం స్కూల్ ప్రిన్సిపల్ శారద అన్నారు. పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభ పోటీల్లో భాగంగా చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శారద మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకతకు ఈ పోటీలు దోహదపడతాయన్నారు. భవిష్యత్తులో ఎదిగేందుకు పోటీలు కీలకమన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన నవీన్‌కుమార్, లిఖిత, హేమలతకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణయ్య, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వశాంతి మహాయోగ మహోత్సవం ప్రారంభం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: విశ్వశాంతి కోసం చేస్తున్న మహాయాగమును, భక్తులు నిత్యం కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. వీవర్స్‌కాలనీ మైదానంలో 87వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవాన్ని శుక్రవారం ఎమ్మెల్యే బీవీ కుటుంబ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ అతిరుద్రహోమం చేస్తే ఎంతో మంచిదని శ్రీకృష్ణజ్యోతి స్వరూపానంద స్వామీజీ

పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బీవీ, స్వామిజీ

ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించే ఏర్పాట్లు చేశారన్నారు. యజ్ఞాలు, హోమాలు ఎమ్మిగనూరులో జరగడం పండగ వాతావరణాన్ని తలపిస్తోందన్నారు. మహోత్సవాలు ఈనెల నుంచి ప్రారంభమవుతున్నాయి. ప్రతి రోజు ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటల వరకు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. నాయకులు శేఖర్, మాచాని శివకుమార్, మహేష్, మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల పని గంటలు తగ్గించాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పని గంటలను పెంచాయని.. దీనికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తున్నట్లు ఏఐటీయూసీ నాయకులు వీరేష్ అన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మిగనూరు పట్టణంలో సమావేశాన్ని నిర్వహించారు. కార్మికులకు కనీస మౌలిక వసతులు కల్పించడం లేదన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు తిమ్మగురుడు, విజేయంద్ర, రంగన్న, పంపన్నగౌడ్, దాదావలి, జబ్బార్, శివ, వీరాంజిగౌడ్, శ్రీరాములు, భీమేష్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు గ్రామీణం: 80085 73794
కోసిగి: 9550434095

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ?: క్లబ్‌ఏరియా కాలనీకి వెళ్లే దారిలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. త్వరగా కల్వర్టు పనులు పూర్తి చేయండి **-తాయప్ప, కాలనీవాసి**

✔: గుత్తేదారులతో పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం **-గంగిరెడ్డి, పురపాలక కమిషనర్**

?: గాంధీనగర్ కాలనీలో మూడోలైన్‌లో మురుగు కాల్వలను శుభ్రం చేయడం లేదు-లక్ష్మన్న కాలనీవాసి

✔: సిబ్బందిని పంపించి శుభ్రం చేయిస్తాం **-శ్రీనివాసులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

సి.బెళగల్ గ్రామంలో రంగస్వామి దేవాలయం నుంచి రహదారికి ఎడమవైపు పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగించాలి. **- మద్దిలేటి, సి.బెళగల్**

✔: సర్పంచి దృష్టికి తీసుకెళ్లి తక్షణమే చర్యలు తీసుకుంటాం. **- మహేశ్వరి, డిప్యూటీ ఎంపీడీవో, సి.బెళగల్ .**

కౌతాళం, న్యూస్‌టుడే: ?: కౌతాళం మండలంలోని ఉప్పరహాల్ గ్రామానికి తుంగభద్ర ఎల్లెల్సీ కాల్వ ద్వారా సాగునీరు పూర్తి స్థాయిలో అందకపోవడంతో రైతులు పంటలు పండించడానికి వర్షాధారంపైనే ఆధారపడాల్సి వస్తోంది. ఎల్లెల్సీ నీరు పూర్తిస్థాయిలో అందేలా చూడాలి. **-సాయిబాబా రైతు, ఉప్పరహాల్**

✔: ప్రస్తుతం ఎల్లెల్సీ నీరు సమృద్ధిగా ఉంది. నీరు ఎక్కువగా దిగువకు, వాగులు వంకలకు మళ్లిస్తున్నాం. ఆయకట్టు రైతులు కోరిన మేరకు ఆయా గ్రామాలకు కాల్వల ద్వారా సాగునీటిని అందజేస్తాం. **-మహమ్మద్ షఫీ ఉల్లా, ఎల్లెల్సీ డీఈ.**

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ?: దొరబావికి వెళ్లే ప్రధాన దారి, పొలాలకు వెళ్లే దారులు అధ్వానంగా మారాయి. మురుగునీరు పారుతుండటంతో ఇబ్బందులు పడుతున్నాం. **-రాఘవేంద్ర, ప్యాలకుర్తి**

✔: పల్లె పండగ కింద దారి వేసేందుకు ప్రతిపాదనలు పంపాం. ఇదివరకే మట్టి వేసి గుంతలు పూడ్చాం. వర్షం రావటంతో ఆ పరిస్థితి నెలకొంది. మరమ్మతులు చేయిస్తాం. **-మురళీధర్, పంచాయతీ కార్యదర్శి.**

గూడూరు గ్రామీణం,న్యూస్‌టుడే:?: పట్టణంలోని రాజవీధిలోని మురుగు కాల్వల్లో చెత్త చెదారం పేరుకుపోవడంతో ఇళ్ల ముందు దుర్వాసన వస్తోంది. **-స్వాతి, స్థానికులు**

✔: పారిశుద్ధ్య కార్మికులను పంపి చెత్త తొలగించేలా చర్యలు చేపడతాం. **-రాఘవేంద్ర,శానిటరీ ఇన్‌స్పెక్టర్**

?: పట్టణంలోని గొల్లవీధిలో బీరప్ప స్వామి ఆలయం పక్కన రహదారిపైనే చెత్తచెదారం వేయడంతో, కాలనీలో దోమలు పెరిగి రోగాలబారిన పడుతున్నాం. వెంటనే పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలి. **-రమేష్,స్థానికుడు**

✔: పారిశుద్ధ్య సిబ్బందికి సూచించి, చెత్తను డంపు యార్డుకు తరలించేలా ఆదేశిస్తాం. **-రాఘవేంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: మండల పరిధిలోని కంబదహాళ్ గ్రామంలో చాలా రోజుల నుంచి మురుగు కాల్వలు శుభ్రం చేయడం లేదు. దీంతో కాల్వలు నిండి అపరిశుభ్రత నెలకొంది. **-మునెప్ప, కంబదహాళ్.**

✔: గ్రామంలో నెలకొన్న అపరిశుభ్రత సమస్యను గ్రామ కార్యదర్శి, సర్పంచి దృష్టికి తీసుకెళ్తాం. పంచాయతీ నిధులు అనుసరించి చర్యలు చేపడతాం. **-ప్రభావతీదేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు.**

కోసిగి, న్యూస్‌టుడే: ?: కోసిగి మండల కేంద్రం స్థానిక సాయిబాబా కాలనీలో జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి కుళాయి కోసం పైపులైను ఏర్పాటు చేసి నీటి సరఫరా చేయలేదు. **-ప్రదీప్ కుమార్, స్థానికుడు**

✔: త్వరలోనే ఇంటింటికి నీరు సరఫరా చేయిస్తాం. **-తిమ్మారాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, కోసిగి**

నందవరం, న్యూస్‌టుడే: ?: నదికైరవాడి గ్రామంలో కలుషితమైన తాగునీరు సరఫరా చేస్తున్నారు. శుద్ధి చేసిన తాగునీరు సరఫరా చేయండి. **-మహబూబ్ బాషా, నదికైరవాడి గ్రామం**

✔: రోజువారీగా శుద్ధి చేసిన తాగునీరు సరఫరా చేయిస్తాం. **-పుల్లయ్య, ఎంపీడీవో నందవరం**

మురుగు దారిలో నడిచేదెలా..

కౌతాళం మండలంలోని హల్వి గ్రామంలో వాడి నుంచి మారెమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లే రహదారిలో మురుగునీరు పారుతోంది. మురుగు కాల్వలు నిండిపోయాయి. దీంతో నీరంతా రహదారిపై పారుతోంది. ఈ మార్గంలో నడిచి వెళ్లాలన్నా మురుగు నీటిలో అడుగేసి వెళ్లాల్సిందే. పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. **-న్యూస్‌టుడే, కౌతాళం**

చెరువుకు జలకళ

పలుకుదొడ్డి (సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని పలుకుదొడ్డి గ్రామంలో ఐడెవాన్ చెరువు 550 ఎకరాల్లో విస్తీర్ణంలో ఉంది. గత ఐదేళ్లలో చెరువు నిండలేదు. గత నెల నుంచి అధిక వర్షాలు, ఇటీవల కురిసిన తుపానుతో ఎగువ ప్రాంతం నుంచి వంకలు, వాగులు పొంగి ప్రవహించి చెరువుకు నీరు వచ్చి చేరింది. దీంతో రైతులు రబీలో వరి సాగు చేసేందుకు సన్నద్ధం అవుతున్నారు. ఈ చెరువు కింద 300 ఎకరాల్లో వరి సాగవుతుంది. త్వరలో తూములు, కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలని రైతులు తెలిపారు.

పాలకులు పట్టించుకోక.. నిరుపయోగం

గోనెగండ్లలో ముస్లింల సౌలభ్యం కోసం 20 ఏళ్ల క్రితం తెదేపా పాలనలో షాదీఖాన భవనం నిర్మించారు. అప్పటి నుంచి ఈ భవనం నిరుపయోగంగా మారింది. దీంతో నిరుపేద ముస్లిం ప్రజలు పెళ్లిళ్లు జరిపించేందుకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ భవనం వినియోగంలోకి తీసుకొస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మత పెద్దలు కోరుతున్నారు. ఈ సమస్యపై ప్రతిసారి పాలకులకు విన్నవిస్తున్నా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. నిరుపయోగంగా ఉన్న భవనానికి నిధులు విడుదల చేయాలని కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, గోనెగండ్ల**

అధ్వాన దారితో అవస్థలు

నందవరం కిందగేరి సమీపంలో రహదారులపై మురుగు నీరు ప్రవహిస్తుండటంతో పాదచారులు అవస్థలు పడుతున్నారు. రహదారిపై వెళ్తుంటే దుర్వాసన వస్తోంది. నందవరం కిందగేరి సమీపంలో రహదారి నిర్మించేందుకు ఇప్పటికే పలుమార్లు సీసీ రహదారికి భూమి పూజ చేశారు. కాలువలు లేక రహదారిపై మురుగునీరు నిలుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో దోమల బెడద అధికంగా ఉందని స్థానిక ప్రజలు చెబుతున్నారు. పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరుకుంటున్నారు. **-న్యూస్‌టుడే, నందవరం**

కోసిగి: ర్యాలీలో ఎస్సై హనుమంతురెడ్డి, శిక్షణ ఎస్సై ఈశ్వరరావు, పోలీసులు

దేశ సమైక్యవాది సర్దార్ పటేల్

ఎమ్మిగనూరు, ఎమ్మిగనూరు గ్రామీణం, కోడుమూరు, మంత్రాలయం, న్యూస్‌టుడే: దేశ సమైక్యవాది సర్దార్ పటేల్ అని భాజపా నాయకులు దయాసాగర్, లలిత్‌కుమార్‌జైన్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని భాజపా కార్యాలయంలో పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జాతీయ సమైక్య దినోత్సవాన్ని శుక్రవారం ఎర్రకోట సెయింట్ జాన్స్ ఫార్మసీ కళాశాలలో నిర్వహించారు. కోడుమూరు పోలీసు స్టేషన్‌లో జాతీయ ఐక్యతా దినోత్సవం నిర్వహించారు. పాతబస్టాండు కూడలి నుంచి టుకే రన్ నిర్వహించారు. మంత్రాలయంలోని విద్యానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్న డివిజన్ స్థాయి క్రీడా పోటీలను సింగిల్ విండో ఛైర్మన్ రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. అధ్యాపకులు, తెదేపా నాయకులతో కలిసి సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మంత్రాలయంలో విద్యార్థులు, పోలీసు సిబ్బందితో కలసి ఎస్సై శివాంజల్ రన్నింగ్ చేశారు.


ఎమ్మిగనూరు: సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న భాజపా నాయకులు

సంక్షిప్త సమాచారం

గూడూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కె.నాగలాపురంలో ఉన్న గౌతమ్ విద్యానికేతన్ పాఠశాలను ఎంఈవో సునీలమ్మ శుక్రవారం తనిఖీ చేశారు. మౌలిక వసతులు లేవని విద్యార్థి సంఘాలు డీఈవోకు ఫిర్యాదు చేయడంతో తనిఖీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు. నివేదికను డీఈవోకు సమర్పిస్తామన్నారు.

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు వైకాపా నియోజకవర్గ సమన్వయకర్తగా మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మనవడు రాజీవ్‌రెడ్డిని నియమిస్తూ శుక్రవారం వైకాపా కేంద్ర పార్టీ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.

మంత్రాలయం, న్యూస్‌టుడే: మోదీ పర్యటన సందర్భంగా ఉత్తమ పని తీరుకు ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతులు మీదుగా మంత్రాలయం సీఐ రామానుజులు ప్రశంసా పత్రం అందుకున్నారు.

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: కొండపై వెలసిన శ్రీజ్ఞానసరస్వతి దేవి శిఖర కలశ స్థాపన కార్యక్రమం సోమవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి తెలిపారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఏక్తాదివాస్ కార్యక్రమాన్ని సీఐ తబ్రెజ్, ఎస్సై ఎర్రిస్వామిలు ఘనంగా నిర్వహించారు. కోట్ల కూడలిలో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గోరంట్లలో ఇళ్ల నిర్మాణాలను ఎంపీడీవో రాముడు పరిశీలించారు. ఇళ్ల నిర్మాణాలు మధ్యలోనే నిలిపివేసిన లబ్ధిదారులు త్వరగా పూర్తి చేయాలన్నారు.

గోనెగండ్ల,న్యూస్‌టుడే: గోనెగండ్లలో పెట్రోల్ బంకు సమీపంలో ప్రమాదకర పరిస్థితుల్లో నడుపుతున్న జీనియస్ గ్లోబల్ పాఠశాలను సీజ్ చేయాలని రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ నాయకులు నాగరాజు, రహ్మతుల్లా, వేణుగోపాల్ డిమాండ్ చేశారు. తహసీల్దారు కార్యాలయంలో ఉపతహసీల్దారు రఘువీరకు వినతి పత్రం సమర్పించారు.

ఐటీ రంగంలో మెరుగైన అవకాశాలు

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులకు భవిష్యత్తులో ఐటీ రంగంలో మెరుగైన అవకాశాలు ఉంటాయని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఆశా జ్యోతి పేర్కొన్నారు. వృత్తి విద్య కోర్సుల్లో భాగంగా ఆదర్శ పాఠశాలకు చెందిన ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఐటీ రంగంపై పరిశీలన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శుక్రవారం కోడుమూరులోని గ్రామ సచివాలయంలో పంచాయతీ సెక్రటరీ రుబీనా, సెక్రటరీ గ్రేడ్6 (డిజిటల్ అసిస్టెంట్) రమేష్‌లు విద్యార్థులకు సచివాలయంలో నిర్వహించే వివిధ రకాల సర్వీసుల గురించి వివరించారు. ఈ అవగాహనకు మొత్తం 64 మంది విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో అధ్యాపకులు వరుణ్, నలిని తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బాలల శాసనసభకు విద్యార్థి ఎంపిక

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర శాసనసభలో బాలల శాసనసభకు దైవందిన్నె విద్యార్థి నవనీత్‌కుమార్ ఎంపిక కావడం ఎంతో గర్వకారణమని ఎంఈవో-2 మధుసూదన్ రాజు అన్నారు. రాజ్యాంగం దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన పోటీ పరీక్షల్లో ఎంపికైన నవనీత్‌కుమార్‌ను శుక్రవారం సన్మానించారు. ఎంఈవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో విద్యార్థుల్లో చైతన్యం

విద్యార్థిని అభినందిస్తున్న ఎంఈవో, ఉపాధ్యాయులు

వస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గౌరమ్మ, ఉపాధ్యాయులు మాదన్న, దాదాబాషా, సపంత్‌కుమార్, అల్లయ్యగౌడ్, సుంకన్న, లింగమూర్తి, జఫరున్నీసా, పద్మ తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో రాణిస్తే భవితకు పునాది

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివితే అనుకున్న లక్ష్యాలు సాధిస్తారని ఆర్టీసీ డిపో మేనేజర్ మద్దిలేటి నాయుడు పేర్కొన్నారు. మహాయోగి లక్ష్మమ్మ అవ్వ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలను శుక్రవారం నిర్వహించారు. మద్దిలేటి నాయుడు మాట్లాడుతూ.. తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారని.. వారి ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా సాధన చేయాలన్నారు. చిన్నారులు భరత

కళాశాల ఉత్సవంలో ప్రసంగిస్తున్న ఆర్టీసీ డిపో మేనేజర్ మద్దిలేటినాయుడు

నాట్యం, కూచిపూడి ప్రదర్శనలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మహబూబ్‌బాషా, వైస్ ప్రిన్సిపల్ సుశీలమ్మ, ఐక్యూ ఏసీ కోర్డినేటర్ క్రాంతికుమార్, దేవదానం, మద్దిలేటి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

మానవ హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు

సి.బెళగల్, న్యూస్‌టుడే: గ్రామాల్లో కులవివక్ష చూపి మానవహక్కులకు భంగం కల్గిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దారు వెంకటక్ష్మీ పేర్కొన్నారు. సి.బెళగల్‌లో ఎస్సీకాలనీలో శుక్రవారం సాంఘిక సంక్షేమశాఖ ఎస్సీ వసతి గృహం సంక్షేమాధికారి భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన మానవ హక్కుల దినోత్సవం సభలో పాల్గొని ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మారెప్ప, భీమన్న ,ఏఎస్సై తిమ్మప్ప, సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దారు వెంకటలక్ష్మీ తదితరులు

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం

సి.బెళగల్, న్యూస్‌టుడే: సి.బెళగల్‌లో శుక్రవారం ఏఐటీయూసీ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జెండా ఆవిష్కరించారు. రాజు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించారన్నారు. కార్యక్రమంలో గూడూరు సీపీఐ మండల కార్యదర్శి పెద్ద నాగన్న ,చిన్న నాగన్న, ఫక్కీరప్ప, దుబ్బన్న, మల్లికార్జునపాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

కంబదహల్ (సి.బెళగల్), న్యూస్‌టుడే: కంబదహల్ గ్రామంలో లేఅవుట్‌లో అసంపూర్తి గృహ నిర్మాణాల లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ఎంపీడీవో రాణెమ్మ పేర్కొన్నారు. మండలంలోని కంబదహల్ గ్రామంలో శుక్రవారం హౌసింగ్‌శాఖ ఏఈ సుమంత్ సిబ్బందితో పర్యటించి లబ్ధిదారులతో మాట్లాడారు. వివిధ దశల్లో ఉన్న 21 ఇళ్ల నిర్మాణాలపై అవగాహన కల్పించారు. వర్క్ ఇన్‌స్పెక్టరు రంగన్న. ఇంజినీరింగ్ అసిస్టెంట్ శివాజీ, గ్రామ పంచాయతీ కార్యదర్శి అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె పిడుగులు.. క్రీడా ఆణిముత్యాలు

ఎమ్మిగనూరు, గోనెగండ్ల, న్యూస్‌టుడే: వారంతా గ్రామీణ విద్యార్థులే. అందరిదీ వ్యవసాయ కుటుంబ నేపథ్యమే. చదువుతో పాటు ఆటలపైనా ఆసక్తి పెంచుకున్నారు. వారి అభిరుచికి ఉపాధ్యాయుల శిక్షణ తోడైయింది. పాఠశాల స్థాయిలో పోటీల్లో సత్తా చాటి జాతీయస్థాయికి ఎంపికయ్యారు. విద్యార్థులకు తల్లిదండ్రులు మంచి ప్రోత్సాహం అందిస్తున్నారు. గోనెగండ్ల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయురాలు కల్యాణి, ప్రిన్సిపల్ విద్యావతి ప్రోత్సహిస్తున్నారు. ఎమ్మిగనూరు మండల పరిధిలోని కె.తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలు రెండేళ్లుగా సాధన చేశారు.

జాతీయ జట్టుకు ఆడాలన్నదే లక్ష్యం

- జి.రాజేశ్వరి, రాళ్లదొడ్డి, ఇంటరు ద్వితీయ

మాది నిరుపేద కుటుంబం. తల్లిదండ్రులు శ్రీరాములు, మునేశ్వరిలు. వ్యవసాయ కూలీ పనులే ఆధారం. క్రీడలంటే ఇష్టం. తల్లిదండ్రుల ప్రోత్సాహం వ్యాయామ ఉపాధ్యాయురాలి సలహాలు..సూచనలతో అండర్-19 విభాగంలో ప్రతిభ చూపాను. గతేడాది మహారాష్ట్రలో జరిగిన బేస్‌బాల్ జట్టులో ఆడాను. జట్టుకు ప్రాతినిధ్యం వహించా. ప్రతిభ చూపి జట్టు విజయానికి కృషి చేశా. పాఠశాల స్థాయి నుంచి ఇప్పటి వరకు పది సార్లు జాతీయ స్థాయికి ఎంపికయ్యాను. జాతీయ జట్టుకు ఆడాలని లక్ష్యంగా పెట్టుకున్నా.

తల్లిదండ్రుల ప్రోత్సాహంతో..

-శ్యామల, పెద్దనెలటూరు, ఇంటరు ద్వితీయ

తల్లిదండ్రులు వ్యవసాయ పనులు చేస్తారు. చదువుతో పాటు ఆటల్లో రాణిస్తున్నాను. జాతీయ స్థాయికి ఎంపికయ్యేందుకు కృషి చేస్తున్నా. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాఠశాల స్థాయి నుంచి సాఫ్ట్‌బాల్ క్రీడలో ప్రతిభ చూపి రెండు సార్లు జాతీయ స్థాయికి ఎంపికయ్యా. గతేడాదిలో కర్ణాటక రాష్ట్రంలో జాతీయ స్థాయిలో జరిగిన సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపాను. ఇటీవలే అండర్-19 బాలికల విభాగంలో స్కూల్ గేమ్స్‌లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యా. ఈనెల 7వ తేదీన కడపలో జరిగే పోటీల్లో ప్రతిభ చూపి జాతీయ స్థాయికి ఎంపికయ్యేలా సాధన చేస్తున్నా.

మూడేళ్లుగా సాధన

- రూప, 9వ తరగతి, తిమ్మాపురం

హాకీ పోటీలంటే ఎంతో ఇష్టం. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావాలని మూడేళ్లుగా సాధన చేశా. అమ్మానాన్నలు శ్రీనివాసులు, మహాలక్ష్మి ఎంతో ప్రోత్సహిస్తున్నారు. హాకీ క్రీడలకు అవసరమైన సామగ్రిని సమకూర్చారు. రైట్ డిఫెన్స్ క్రీడాకారిణిగా రాణించాను. గోల్స్ వేసేందుకు వచ్చిన క్రీడాకారిణిని అడ్డుకొని బంతిని తీసుకొని గోల్స్ సాధించడమే నా లక్ష్యం. ఎమ్మిగనూరు, కర్నూలులో జరిగిన వాటిలో రెండింటిలో ప్రదర్శనలు ఇచ్చా. ఒక గోల్ సాధించి ప్రతిభ పురస్కారం తీసుకున్నా. అండర్-17 విభాగంలో పులివెందుల్లో వచ్చే నెల 27వ తేదీన జరిగే పోటీల్లో సత్తాచాటి రాష్ట్ర, జాతీయ స్థాయి లక్ష్యంగా కృషి చేస్తా.

రేషన్ డీలర్‌పై చర్యలు తీసుకోండి

కోసిగి, న్యూస్‌టుడే: ప్రతి నెలా కార్డుదారులకు మాయ మాటలు చెప్పి బియ్యం, సరకు స్వాహా చేస్తున్న రేషన్ డీలర్ ఆవుల మారెప్పపై చర్యలు తీసుకోవాలంటూ కోల్మాన్‌పేట గ్రామస్థులు డిమాండ్ చేశారు. కోసిగి మండలం కోల్మాన్‌పేట గ్రామంలో శుక్రవారం రేషన్ కార్డుదారులు పెద్ద లక్ష్మయ్య, హుసేని, సురేష్, ఎల్లమ్మ, ఫాతిమా, వీరారెడ్డి, లక్ష్మయ్య, నర్సయ్య, కృష్ణ, లక్ష్మి, గుడిసె వీరారెడ్డి, జ్ఞానేష్‌లు మాట్లాడుతూ.. బయోమెట్రిక్ తీసుకొని రేషన్ బియ్యం, కందిపప్పు, చక్కెర, జొన్నలు వంటి సరకులు ఇవ్వడం లేదని ఆరోపించారు. సరకులు ఎందుకు పంపిణీ చేయడం లేదని అడిగితే.. ఇక్కడి నుంచి వెళ్తారా లేదా ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టమంటారా? అని కార్డుదారులను బెదిరిస్తున్నాడని, రేషన్ డీలర్ మారెప్పను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో తహసీల్దార్ విచారణలో అక్రమాలు తేలడంతో ఆదోని సబ్ కలెక్టర్ రెండు సార్లు సస్పెండ్ చేసినట్లు తెలిపారు. సరకులు పంపిణీ చేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరించిన ఆర్ఐను కూడా డీలర్ బెదిరించాడని చెప్పారు.

మాట్లాడుతున్న రేషన్ కార్డుదారులు

భార్య కాపురానికి రాలేదని సెల్‌టవర్ ఎక్కిన భర్త

మంత్రాలయం, న్యూస్‌టుడే: భార్య కాపురానికి రాలేదని భర్త సెల్‌టవర్ ఎక్కి హల్చల్ చేసిన ఘటన మంత్రాలయంలో శుక్రవారం జరిగింది. రామచంద్రనగర్‌కు చెందిన మోహన్ తన భార్య స్నేహ కాపురానికి రాలేదని కాలనీలో ఉన్న సెల్‌టవర్ ఎక్కాడు. ఘటన స్థలానికి చేరుకున్న హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, పోలీసు సిబ్బంది, కాలనీ వాసులు ఎంత చెప్పినా దిగిరాలేదు. దీంతో భార్య స్నేహను ఘటన స్థలానికి తీసుకువచ్చిన పోలీసులు భర్త మోహన్‌తో మైకులో, ఫోన్లో మాట్లాడించారు. కొంత సేపు వాగ్వాదం తరువాత పోలీసులు నచ్చజెప్పడంతో కిందకు దిగాడు. ఇతడు సెల్ టవర్ ఎక్కి హల్చల్ చేయడం, సర్దిచెప్పడం రెండోసారని పోలీసులు తెలిపారు.

వాహనం అదుపుతప్పి వ్యక్తికి గాయాలు

కోసిగి, న్యూస్‌టుడే: ఆదోని మండలం కుప్పగల్ గ్రామానికి చెందిన తిమ్మయ్య ద్విచక్ర వాహనంపై శుక్రవారం కౌతాళం మండలం హల్వి గ్రామంలో బంధువుల ఇంటికి వెళ్తున్నాడు. కోసిగి మండలం దుద్ది గ్రామ సమీపంలో వాహనం అదుపుతప్పి కిందపడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గుర్తించి తిమ్మయ్యను కోసిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం ఆదోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

(c) eenadu

కర్నూలు

•కర్నూలు •పాణ్యం

పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివి

దుస్తులు అందజేస్తున్న మంత్రి టీజీ భరత్

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: నగరంలో పారిశుద్ధ్య కార్మికులు అందించే సేవలు ఎనలేనివని మంత్రి టీజీ భరత్ అన్నారు. 15వ వార్డు దామోదరం సంజీవయ్య ఉద్యానవనంలో ఆ వార్డు తెదేపా ఇన్‌ఛార్జి పామన్న ఆధ్వర్యంలో శుక్రవారం పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరాభివృద్ధికి పారిశుద్ధ్య కార్మికులు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శివమ్మ, అబ్బాస్, జేమ్స్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వేరుసెనగ గరిష్ఠ ధర రూ.6,771

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే: కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం మార్కెట్‌కు 270 క్వింటాళ్ల ఉల్లి దిగుబడులు రాగా క్వింటా కనిష్ఠ ధర రూ.435, మధ్యస్థ ధర రూ.700, గరిష్ఠ ధర రూ.1,185 పలికింది. వేరుసెనగ, క్వింటా గరిష్ఠం రూ.6,771, పూల విత్తనాలు రూ.6,200, ఆముదాలు రూ.5,690, మొక్కజొన్నలు రూ.1,709కు వ్యాపారులు తీసుకున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
కర్నూలు : 80085 52632,
కర్నూలు గ్రామీణం : 85010 05408
ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే : ?: బాలాజీనగర్ ఇన్విటేట్ కాలనీలో రహదారులు అధ్వానంగా మారాయి. వర్షానికి రోడ్లపై నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. - ఇబ్రహీం, స్థానికుడు

?: గణేష్‌నగర్ వీధుల్లో రాత్రి వేళల్లో వీధి దీపాలు వెలగడం లేదు. రాకపోకలకు సమస్యగా ఉంది. - ప్రసన్న

✔:రోడ్లపై నీరు నిలవకుండా చర్యలు చేపడతాం. వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. -నగరపాలక అధికారులు

అవసరమైన సదుపాయాలు కల్పించాలి

వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ డా.సిరి

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: రోగులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ డా.ఎ.సిరి ఆదేశించారు. ఆమె శుక్రవారం కర్నూలు సర్వజన వైద్యశాలను తనిఖీ చేశారు. ఇటీవల బస్సు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గుణసాయితో మాట్లాడారు. ఆయన ఆరోగ్యం మెరుగుపడినట్లు వైద్యులు కలెక్టర్‌కు వివరించారు. శుశ్రుత భవన్‌లో మరుగుదొడ్లకు తలుపులు లేకపోవడాన్ని గుర్తించి వెంటనే ఏర్పాటుచేయాలని ఈఈని ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణలోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. ఆస్పత్రి ఆవరణ శుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ఆస్పత్రి అధికారులకు పలు సూచనలు చేశారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

టీజీవీ కళాక్షేత్రంలో వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు

కర్నూలు నగరం, న్యూస్‌టుడే: కర్నూలు ఉత్సవ్ పురస్కరించుకొని స్థానిక టీజీవీ కళాక్షేత్రంలో శుక్రవారం 'ఉమ్మడి కర్నూలు జిల్లా వైభవం' పై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో 63 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఉత్సవ్ కార్యక్రమంలో బహుమతులు అందచేస్తారు. గురుమూర్తి, మహ్మద్‌మియ్యా, చంద్రకంటి మద్దయ్య పరిశీలకులుగా వ్యవహరించారు.

రూ.కోట్ల వ్యయం.. మురుగు జలం

• ప్రజలకు నిత్యం కలుషిత నీరే దిక్కు

నగరంలో ప్రజలకు శుద్ధ జలం సక్రమంగా అందడం లేదు. నీటిని శుద్ధి చేయడానికి ఏటా రూ.కోట్లు ఖర్చు చేస్తున్నా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందడం లేదు. నగరపాలక పరిధిలోని ఏదో ఒక కాలనీలో నిత్యం తాగునీరు కలుషితమవుతోంది. నీటి శుద్ధి కోసం భారీగా నిధులు వెచ్చిస్తున్నా అవి పక్కదారి పడుతున్నాయనే ఆరోపణలున్నాయి. నగరంలోని ట్యాంకులను కూడా సకాలంలో శుభ్రం చేయడం లేదు. ఫలితంగా ప్రజలు మలినాలున్న నీటిని తాగి రోగాల బారిన పడుతున్నారు.
– న్యూస్‌టుడే, కర్నూలు నగరపాలకసంస్థ

బుధవారపేటలోని పలు వీధులకు నగరపాలక అధికారులు నిత్యం సరఫరా చేస్తున్న నీరిది. ఈ ప్రాంతంలో పైపులైన్లు మురుగునీటి కాలువల్లో ఉన్నాయి. ఫలితంగా కలుషితమైన, మలినమైన నీటిని ప్రజలు తాగాల్సిన దుస్థితి నెలకొంది.

నిధులు పక్కదారి

కర్నూలు నగరపాలక పరిధిలో దాదాపు 80 వేల వరకు కుళాయి కనెక్షన్లు ఉన్నాయి. రోజూ 120 ఎంఎల్‌డీకి పైగా నీటిని సరఫరా చేయాల్సి ఉండగా 95 ఎంఎల్‌డీ వరకే సరఫరా చేస్తున్నారు. డిస్ట్రిబ్యూషన్ లైన్లు 703 కి.మీ.లు, 33 ఓహెచ్‌ఆర్ఎస్ ట్యాంకులున్నాయి. నీటి శుద్ధి, పైప్‌లైన్ మరమ్మతులు, మోటార్ల మరమ్మతులు, ఇతరత్రా వాటి కోసం ఏటా రూ.3 కోట్ల వరకు నిధులను ఖర్చు చేస్తున్నట్లు సమాచారం. వాటిని పక్కదారి పట్టిస్తున్నారనే ఆరోపణలున్నాయి. దీంతో ప్రజలకు రంగుమారిన నీరే దిక్కవుతోంది.

పరీక్షలుండవు

నగరంలో ఏళ్ల తరబడి పైపు లైన్లు మురుగు కాలువల్లో ఉండటంతో ప్రజలకు కలుషిత నీరు సరఫరా అవుతోంది. ప్రజలకు శుద్ధజలం అందించేందుకు వార్డు సచివాలయ సిబ్బంది వారి పరిధిలో రోజూ నీటి నమూనాలు పరీక్షించాల్సి ఉండగా ఆ ఊసే ఉండటం లేదు. అలాగే నీటి పరీక్షా విభాగం సిబ్బంది నెలలో రెండు సార్లు నీటి నమూనాలు పరీక్షించాలి ఉండగా అమలవడం లేదు. నగరంలో నీటి సరఫరాలో సమయపాలన ఉండటం లేదని స్థానికులు చెబుతున్నారు. పాలకులు స్పందించి స్వచ్ఛమైన తాగునీరు అందించాలని కోరుతున్నారు.

పురపాలిక	కర్నూలు
కుళాయిల సంఖ్య	దాదాపు 80 వేలు
ఏటా నీటి పన్ను వసూళ్లు	దాదాపు రూ. 10 కోట్లు
రోజూ ఎంత నీరు అవసరం	120 ఎంఎల్‌డీ
రోజూ సరఫరా చేస్తున్న నీరు	95 ఎంఎల్‌డీ
ఏటా నీటిశుద్ధికి కేటాయిస్తున్న నిధులు	రూ. 3 కోట్లు

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక చర్యలు

నమూనాను ఎస్పీ విక్రాంత్‌పాటిల్‌కు వివరిస్తున్న సీఐ మన్సూరుద్దీన్

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: కర్నూలులో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ సూచించారు. కామినేని ఆసుపత్రి, కిమ్స్ ఆసుపత్రి, బాలాజీ ఆయిల్స్, వస్త్రాలయ షాపింగ్‌మాల్ సంస్థల నిర్వాహకులు కర్నూలులో ట్రాఫిక్ నియంత్రణకు 80 ఆధునాతన బారికేడ్‌లను కర్నూలు ట్రాఫిక్ పోలీసులకు ఇచ్చారు. వాటిని శుక్రవారం పాతబస్టాండు వద్ద జిల్లా ఎస్పీ ప్రారంభించి దాతలను అభినందించారు. ఈ సందర్భంగా ప్రజలకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన నమూనాను ఆవిష్కరించారు. ఎస్పీ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కిమ్స్ ఆసుపత్రి సీఈఓ డాక్టర్ సునీల్‌కుమార్, జిమ్ కేర్ కామినేని ఆసుపత్రి సీఈఓ డాక్టర్ చంద్రశేఖర్, బాలాజీ ఆయిల్స్ అధినేత ఎస్.సత్యదేవ, వస్త్రాలయ షాపింగ్ మాల్ అధినేత వేణుగోపాల్‌రెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

మురుగు.. వేయక తప్పదు అడుగు

నగరంలోని స్థానిక కృష్ణానగర్ సమీపంలోని తారక రామనగర్ రైల్వే వంతెన కింద మురుగు నిలిచింది. వాహనాలు అందులో నుంచే రాకపోకలు సాగుతున్నాయి. వర్షపు నీటితో పాటు కాలువల నుంచి మురుగు ఇక్కడ చేరుతోంది. మురుగు వెళ్లే దారి లేక ఏదారి పోవడమే ఇదే పరిస్థితి. అధికారుల నుంచి కనీస స్పందన కరవయిందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా నగరపాలక యంత్రాంగం చొరవ తీసుకొని వంతెన కింద ప్రధాన రహదారిలో మురుగు నిల్వ ఉండకుండా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

ఉదాసీనత వీడితేనే శుభ్రత

నగరంలో స్థానిక విఠల్ నగర్‌లో ఇళ్ల మధ్య ఖాళీ స్థలాలు ముళ్ల పొదలతో నిండిపోయింది. ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్థల యజమానులను నుంచి అధికారులు పన్ను వసూలు చేయాల్సి ఉంది. ఇంతే వారి ఉదాసీనత వైఖరితో ఇళ్ల మధ్య అపరిశుభ్ర వాతావరణం నెలకొంటోంది. నగరపాలక యంత్రాంగం చొరవ తీసుకొని ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని ఆయా కాలనీల ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

నీటి శుద్ధి.. ఒట్టి మాట!

కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద ఉన్న నగరపాలక మంచి నీటి ఓవర్‌హెడ్ ట్యాంకు ఆవరణలో మురుగునీరు పేరుకు పోయింది. చాన్నాళ్లుగా ఇలానే ఉండటంతో దోమలు పెరిగిపోతున్నాయి. సురక్షితమైన మంచినీటి సరఫరా చేయాల్సిన చోట ఇంత అధ్వానంగా ఉంది. నగరవాసులకు శుద్ధ జలాలు ఎలా అందుతాయని జనం ప్రశ్నిస్తున్నారు. దీని వల్ల వ్యాధులు ప్రబలే అవకాశముందని అంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయాలని కోరుతున్నారు.
– ఈనాడు, కర్నూలు

రాజధానికి రైళ్లను నడపాలి...

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: కర్నూలు నుంచి అమరావతికి ప్రత్యేక రైళ్లను నడపాలని సీపీఎం నగర కార్యదర్శులు రాజశేఖర్, రాముడు శుక్రవారం డిమాండ్ చేశారు. కర్నూలు నుంచి అమరావతికి ప్రత్యేక రైళ్లు నడపాలని కోరుతూ నవంబర్ 1, 2వ తేదీల్లో దీక్షలు, 3వ తేదీన మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కత్తితో విద్యార్థి హల్‌చల్

కర్నూలు విద్య : రాయలసీమ విశ్వవిద్యాలయం పరిధిలో ఇంజినీరింగ్ చదువుతున్న ఓ విద్యార్థి అక్టోబరు 30వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో కత్తి పట్టుకొని క్యాంపస్‌లో తిరగడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. కత్తితో హల్‌చల్ చేయడంతో పరుగులు తీశారు. విషయం తెలుసుకున్న అధికారులు కర్నూలు తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం అందించారు.

సమస్యలు పరిష్కరించాలి

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని హోటల్, బేకరి కార్మికుల సంఘం నగర కార్యదర్శి రామాంజనేయులు డిమాండ్ చేశారు. స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం రక్తదాన శిబిరం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మునెప్ప ప్రారంభించారు. 50మంది హోటల్ కార్మికులు రక్తదానం చేశారు. నాయకులు మాట్లాడుతూ.. హోటల్ మరియు బేకరిలలో పనిచేసే కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఏఐటీయూసీ నగర అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్, వెంకటేష్, కృష్ణారెడ్డి, హోటల్ కార్మికుల సంఘం ఉపాధ్యక్షుడు నాగేంద్ర, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణోత్సవం

కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

కర్నూలు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: స్థానిక పాత బస్టాండ్ లలితాపీఠంలో శుక్రవారం సాయంత్రం లలితా సుందరేశ్వరుల పీఠాధిపతి గురు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో వేదపండితులు కల్యాణోత్సవం నిర్వహించారు. స్థానిక పాతబస్తీ పేట రామాలయంలో విజయదాసు ఆరాధన ఉత్సవం జరిగింది. పండిత గోవర్ధన ఆచార్యులు ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. కార్యక్రమంలో మాణిగి హనుమేశాచార్యులు, వ్యాజరాజ్, జ్యోతి, మీరాబాయి, తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ ఎస్సైకి సత్కారం

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: జిల్లా పోలీసు శాఖ కోర్టు మానిటరింగ్ విభాగంలో పనిచేస్తున్న ఎస్సై ఎ.మహబూబ్ బాషా పదవి విమరణ పొందిన సందర్భంగా శుక్రవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ సత్కరించి అభినందించారు. మిగిలిన జీవితం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ హుస్సేన్‌పీరా, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, ఎస్సై కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు

డీసీఎంఎస్ అభివృద్ధికి కృషి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: సహకార మార్కెటింగ్ సొసైటీ రైతులకు ప్రయోజనానికి మధ్య వారధిగా పని చేయాలని.. డీసీఎంఎస్ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పేర్కొన్నారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా శుక్రవారం స్థానిక జిల్లా పశు వైద్యశాల ప్రాంగణంలోని డీసీసీబీ సమావేశ మందిరంలో డీసీఎంఎస్ అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు యాదవ్ అధ్యక్షతన సహకార వారోత్సవాలు నిర్వహించారు. సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీ నివాళి అర్పించారు. ఈ వర్క్‌షాప్‌లో ఉమ్మడి గ్రోథిం సహకార ఫెడరేషన్ ఛైర్మన్ శ్రీనివాసులు, డీసీవో వెంకటకృష్ణ, జిల్లా సహకార ఆడిట్ అధికారి చెన్నయ్య, రాష్ట్ర సహకార కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, డీసీసీబీ నాగరాజు, సహకార పరపతి సంఘాల సీఈవోలు, డీసీఎంఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

చిన్నారుల ప్రతిభను గుర్తించాలి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని హరి జోన్స్ ఇంటర్నేషనల్ ప్లే స్కూల్ ఛైర్మన్ ప్రదీప్ కుమార్ పేర్కొన్నారు. నగరంలో ఉన్న పాఠశాలలో 'హలో వీన్స్' వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలను పుస్తకాలకే పరిమితం చేయకుండా ఆటలు ఆడిస్తే వారిలో ఉత్సాహం పెరుగుతుందన్నారు. దీంతోపాటు పోటీల్లో రాణించేందుకు ఆసక్తి చూపుతారన్నారు. చిన్నారుల వేషధారణ ఆకట్టుకుంది. కార్యక్రమంలో డైరెక్టర్ పావని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ట్రావెల్స్ యాజమాన్యంపై చర్యలకు డిమాండ్

కొవ్వొత్తుల ప్రదర్శనలో న్యాయ విద్యార్థులు

కర్నూలు వి.క్యాంపు, న్యూస్‌టుడే: చిన్నటేకూరు గ్రామ శివారులో 24వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన 19 మందికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని లా కళాశాల విద్యార్థులు డిమాండ్ చేశారు. ప్రమాదానికి కారణమైన వి కావేరి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని కొవ్వొత్తులతో మృతి చెందిన వారికి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రమాదంపై దర్యాప్తు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో న్యాయ కళాశాల విద్యార్థులు, మోహన్‌కృష్ణ, బంగి సుధీర్, న్యాయ విద్యార్థులు పాల్గొన్నారు.

రిజిస్ట్రార్ పదవి స్థానికులకే ఇవ్వాలి

సమావేశమైన విద్యార్థి సంఘాల నాయకులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: రాయలసీమ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ పదవిని స్థానికంగా ఉన్న ప్రొఫెసర్లకే ఇవ్వాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆర్‌యూలో ఏఐఎస్ఎఫ్, ఏఐఎస్ఏ, ఆర్‌పీఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగార్జున మాట్లాడుతూ.. రిజిస్ట్రార్ పదవీకాలం ముగిసినా కొనసాగడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే అర్హులైన యోగ్యమైన వ్యక్తికి పదవిని కేటాయించాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఏ జిల్లా అధ్యక్షుడు శరత్ కుమార్, ఆర్‌పీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, నాయకులు కిరణ్, అలీ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ సేవలు ప్రశంసనీయం

దంపతులకు జ్ఞాపికను అందిస్తున్న కలెక్టర్ డా.ఎ.సిరి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లా పశుసంవర్ధకశాఖ జేడీగా పనిచేసిన డా.జి శ్రీనివాస్ సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పశుసంవర్ధక శాఖ అధికారుల ఆధ్వర్యంలో పదవీ విరమణ పొందిన డా.జి శ్రీనివాస్ దంపతులను కలెక్టర్ శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపికను అందజేసి సన్మానించారు. సీపీవో భరత్, డీఏహెచ్‌వో, ఆర్‌జేడీ తదితరులు పాల్గొన్నారు.

● పశుసంవర్ధకశాఖ జేడీ డా.జి శ్రీనివాస్ పదవీ విరమణ సందర్భంగా ప్రకాశ్ నగర్ సమీపంలోని టెలికాం క్వార్టర్స్ ఎదురుగా ఆవోపా కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. రాజ్యసభ మాజీ సభ్యులు టి.జి వెంకటేష్ వారి సేవలను కొనియాడారు.

సాగునీటి వనరులు అభివృద్ధి చేయాలి


ఇంజినీర్లతో సమావేశమైన ఎస్ఈ బాలచంద్రారెడ్డి

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలో సాగునీటి వనరులు అభివృద్ధి చేసి, అదనపు ఆయకట్టు పెంచేందుకు సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇరిగేషన్ కర్నూలు సర్కిల్ ఎస్ఈ బి.బాలచంద్రారెడ్డి సూచించారు. కర్నూలులోని జలమండలి కార్యాలయంలో ఎల్లెల్సీ ఇంజినీర్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. పులికనుమ జలాశయం నుంచి వాటర్ గ్రిడ్‌కు నీటిని వినియోగించడం ద్వారా సాగునీటికి ఇబ్బందులు ఎదురవుతాయనే అంశం చర్చకు వచ్చింది. తుంగభద్ర జలాలపై ఆధారపడిన ఈ జలాశయానికి అదనపు నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని ఎస్ఈ ఆదేశించారు.

అవకతవకలపై విచారణ..!

ఎస్‌ఆర్‌బీసీ ప్రాజెక్టు పరిధిలోని 36 ప్యాకేజి పనుల్లో గతంలో చేసిన పనుల్లో జరిగిన అవకతవకలకు బాధ్యులైన ఏడుగురు ఇంజినీర్లపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. విచారణ అధికారిగా కడప క్వాలిటీ కంట్రోల్ సీఈ కిరణ్‌కుమార్‌ను నియమిస్తూ జలవనరుల శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

జిల్లాస్థాయి ఈత పోటీల్లో ప్రతిభ

నాగచైతన్యను అభినందిస్తున్న ప్రతినిధులు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: గార్గేయపురం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎ.నాగచైతన్య ఎస్‌జీఎఫ్ఐ అండర్-17 జిల్లా స్థాయి ఈత పోటీల్లో 500 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో వెండి పతకం సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట రాముడు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు పాల్ విజయ్‌కుమార్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పటేల్ జీవితం.. యువతకు ఆదర్శనీయం

కల్లూరు గ్రామీణం: పటేల్ చిత్రపటానికి ఎమ్మెల్యే గౌరు చరిత నివాళి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ జయంతి, పోలీసు అమర వీరులసంస్మరణ దినోత్సవాలను పురస్కరించుకుని జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పాత బస్టాండు వద్ద జాతీయ సమైక్యత పరుగు కార్యక్రమం నిర్వహించారు. పాత బస్టాండు నుంచి రాజ్‌విహార్ వరకు నిర్వహించిన ర్యాలీలో సివిల్, ఏఆర్, ఏపీఎస్పీ పోలీసులు, హోంగార్డులు, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు. పరుగులో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి అదనపు ఎస్పీ హుస్సేన్‌పీరా బహుమతులు ప్రదానం చేశారు.

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ దేశ సమైక్యత కోసం పాటుపడిన నాయయుడని భాజపా నాయకుడు వేల్పుల గోపాల్ అన్నారు. నగరంలోని బాలాజీనగర్‌లో నివాళులర్పించారు. నాయకులు బెస్త ఈరన్న, ఆదినారాయణ, రాఘవ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకుని ఏపీఎస్పీ రెండో పటాలం పోలీసులు శుక్రవారం కర్నూలులో రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సహాయ దళాధిపతి మహబూబ్ బాషా పటాలము ముఖద్వారం వద్ద జెండా ఊపి జాతీయ సమైఖ్యత ర్యాలీని ప్రారంభించారు.

● పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ముగింపు కార్యక్రమాన్ని పురస్కరించుకుని పటాలము నుంచి జిల్లా పోలీసు కార్యాలయంలో అమరవీరుల స్మారక స్థూపం వరకు కొవ్వొత్తులతో ప్రదర్శన చేపట్టారు. సహాయ దళాధిపతులు రవికిరణ్, డి.వి.రమణ, వెంకటశివుడు, ఆర్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న సహాయ దళాధిపతి మహబూబ్ బాషా

జట్టు కట్టి.. పతకాలు పట్టి

• షూటింగ్ బాల్‌లో ప్రతిభ చాటుతున్న క్రీడాకారులు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: షూటింగ్‌బాల్ పోటీల్లో జిల్లా యువ క్రీడాకారులు ప్రతిభ చాటుతున్నారు. ఈ ఏడాది జరిగిన జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లోనే గాక జాతీయ స్థాయిలోనూ మెరుగైన ప్రదర్శనతో భళా అనిపిస్తున్నారు. జాతీయ స్థాయిలో రాష్ట్ర జట్టును విజేతగా నిలిపేందుకు సన్నద్ధమవుతున్నారు.

మధుసూదన్ దూకుడుకు కళ్లెం లేదు

నగరంలోని ప్రైవేట్ పాఠశాల వసతి గృహంలో ఉంటున్న గొల్ల మధుసూదన్ తొమ్మిదో తరగతి చదువుతున్నారు. తల్లిదండ్రులు మహాలక్ష్మి, లక్ష్మన్న. కొంగనపాడు స్వగ్రామం. ఇతను 2024 జూన్ 21వ తేదీ ధ్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా నిర్వహించిన నగర అంతర్ పాఠశాలల షూటింగ్‌బాల్ పోటీల్లో జట్టును విజేతగా నిలిపారు. ఈ ఏడాది జులై 29వ తేదీన విఠల్‌నగర్‌లోని గుడ్‌సెఫర్డ్ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి అంతర్ పాఠశాలల పోటీల్లో ప్రతిభ చాటి స్వర్ణం సాధించారు. అలాగే సెప్టెంబర్ 24 నుంచి 25వ తేదీ వరకు కర్నూలు శివారులోని ఆదర్శ విద్యా మందిర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి సబ్‌జూనియర్ పోటీల్లో ఉత్తమ క్రీడాకారుడు అవార్డు అందుకున్నారు.

విజయంలో సురేష్ కీలకం

నగరంలోని ప్రైవేట్ పాఠశాల వసతి గృహంలో ఉంటున్న చాకలి సురేష్ పదో తరగతి చదువుతున్నారు. తల్లిదండ్రులు సుజాత, బలరాం. బొల్లవరం గ్రామం. ఇతను 2024 జూన్ 21వ తేదీ ధ్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా నిర్వహించిన నగర అంతర్ పాఠశాలల షూటింగ్‌బాల్ పోటీల్లో జట్టును విజేతగా నిలిపారు. ఈ ఏడాది జులై 29న విఠల్‌నగర్‌లోని గుడ్ సెఫర్డ్ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి అంతర్ పాఠశాలల షూటింగ్ బాల్ పోటీల్లో ప్రతిభ చాటి స్వర్ణం సాధించారు. 2025 సెప్టెంబర్ 24, 25 తేదీల్లో కర్నూలు శివారులోని ఆదర్శ విద్యా మందిర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ షూట్‌బాల్ పోటీల్లో వ్యక్తిగత ప్రతిభతో ఉత్తమ క్రీడాకారుడు అవార్డును సొంతం చేసుకొని జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఘజియాబాద్‌లో జరిగే జాతీయస్థాయి సబ్ జూనియన్ పోటీల్లో పాల్గొననున్నారు.

వైద్య సేవలు కొనసాగించాలి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: ఆరోగ్యశ్రీ వైద్య సేవలు అందుబాటులో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ సీనియర్ నాయకుడు కే.జగన్నాథం అన్నారు. ఆరోగ్య శ్రీ వైద్య సేవలు కొనసాగించాలంటూ... శుక్రవారం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ఆయన మాట్లాడుతూ.. వైద్య సేవలు నిలిచి పోయి.. 20 రోజులవుతున్నా.. ప్రభుత్వం స్పందిచడం లేదన్నారు. నాయకులు నాగరాజు, బిసన్న, అన్వర్, సోమన్న, శ్రీనివాసులు, ఆశోక్, ప్రసాద్, రాఉడు, కరీముని, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జీతాలు చెల్లించాలని వినతి

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సాంకేతిక సహాయకుల సమస్యలను పరిష్కరించాలని కర్నూలు జిల్లా టెక్నికల్ అసిస్టెంట్ అసోసియేషన్ నాయకులు కోరారు. నాయకులు శుక్రవారం డ్వామా పీడీ వెంకట రమణయ్యను కలిసి వినతిపత్రం ఇచ్చారు. అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమలేష్ మాట్లాడుతూ.. గత కొన్ని నెలలుగా జీతాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. కార్యక్రమంలో నాగ మల్లేశ్వరి, శ్యామల, రామాంజనేయులు, ఆనంద్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

ఈనాడు నంద్యాల

కృష్ణవేణి.. త్రివర్ణ తరంగిణి



శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. ఒక్క గేటును 10 అడుగుల మేర పైకెత్తి 27,937 క్యూసెక్కులు, కుడి, ఎడమగట్టు జలవిద్యుత్తు కేంద్రాల్లో విద్యుదుత్పత్తి చేస్తూ.. 62,356 క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు. జలాశయం నీటిమట్టం శుక్రవారం సాయంత్రం 6 గంటలకు 884.60 అడుగులు, నీటినిల్వ 213.4011 టీఎంసీలుగా ఉంది.

– న్యూస్‌టుడే, సున్నిపెంట సర్కిల్

వరద పాఠాలు

కొత్తపల్లి మండలం దుద్యాల ప్రాథమికోన్నత పాఠశాల చుట్టూ వరద నీరు చేరింది. ఇక్కడ 1-8 తరగతుల్లో 40మంది విద్యార్థులు చదువుతున్నారు. మోకాలి లోతు నీటిలో నడుస్తూ వెళ్లాల్సిన దుస్థితి. పాఠశాల ముందు కాల్వ ఉండటంతో భారీ వర్షాలు కురిస్తే ఇలా మునుగుతుందని వాపోయారు.

– న్యూస్‌టుడే, ఆత్మకూరు

ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించాలి

వినతులు స్వీకరిస్తున్న మంత్రి ఫరూక్

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించాలని మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. స్థానిక తన క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఆయన ప్రజా దర్బారు నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కొన్ని వినతులపై సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడారు. కొన్ని సమస్యలను వెంటనే, మరికొన్నింటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. వాటిపై తనకు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని సూచించారు.

గొట్టాల్లో గరళం.. తాగాలంటే భయం

పరిశీలన

ఒక నగరపాలకం.. తొమ్మిది పురపాలికలు.. 18 లక్షల మంది నివాసం.. వీరికి నిత్యం 240-250 ఎంఎల్‌డీల నీరు అందించాల్సి ఉండగా 220 ఎంఎల్‌డీలు సరఫరా చేస్తున్నారు.. నిర్వహణకు ఏటా రూ. కోట్లు వెచ్చిస్తున్నారు.. శుద్ధి పేరిట నిధులు మింగేస్తున్నారు.. ప్ర'జల' గొంతులో గరళం నింపుతున్నారు. 'న్యూస్‌టుడే' బృందం పట్టణాల్లో పరిశీలన చేయగా పలు అంశాలు వెలుగులోకి వచ్చాయి. వార్డులవారీగా నీటి పరీక్షలు చేసి వాటిలో ఉండాల్సిన పీపీఎం స్థాయి నిల్వలను ఎప్పటికప్పుడు బహిరంగ పర్చాలి. ఈ పరీక్షలు కానరావడం లేదు. ప్రభుత్వం కిట్లు పంపిణీ చేసినా వాటిని మూలనపడేశారు.

– న్యూస్‌టుడే, కర్నూలు, నంద్యాల పురపాలిక బృందం

డోన్ : శ్రీనివాసనగర్‌లో మురుగు కాల్వలో పైపులైను

ప్రాంతం	కుళాయిలు
నంద్యాల	32,400
డోన్	9,182
ఆళ్లగడ్డ	7,232
నందికొట్కూరు	7,200
ఆత్మకూరు	5,320
బేతంచెర్ల	4,309

లీటరుకు రూ.6 ఖర్చు

- ఉమ్మడి కర్నూలు జిల్లాలోని మున్సిపాలిటీల్లో 1,87,398 కుళాయి కనెక్షన్లు ఉన్నాయి. నీటి పన్ను ద్వారా ఏటా రూ. 22 కోట్ల వరకు మున్సిపాలిటీలకు ఆదాయం సమకూరుతోంది.
- నీటి సరఫరా నిర్వహణకు రూ. 38 కోట్లు వెచ్చిస్తున్నారు. ఒక్క ఎం.ఎల్. నీటిని శుద్ధి చేసేందుకు.. క్లోరినేషన్ (200 ఎం.ఎల్. నీటికి 900 కిలోల క్లోరిన్ సిలిండర్ అవసరం.. దీని విలువ రూ. 23 వేలు).
- ప్రతి లక్ష మంది జనాభాకు సరాసరిన 13-14 ఎం.ఎల్. (ఒక ఎం.ఎల్. = పది లక్షల లీటర్లు) నీరు అవసరం.

రూ.కోట్లు పక్కదారి

- కర్నూలు నగరపాలక సంస్థతోపాటు పురపాలక సంఘాల్లో నీటి శుద్ధి పేరుతో ఏటా రూ. 40 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారు.
- ఆలమ్, విద్యుత్తు తదితరాలు కలిపి రూ. 34 వేల వరకు ఖర్చవుతుంది. ఒక లీటరు నీటిని శుద్ధి చేసేందుకు రూ. 5-6 వరకు వ్యయమవుతుంది. ఆలమ్, క్లోరిన్ సిలిండర్లు, బ్లీచింగ్ తదితరాల పేరుతో రూ. లక్షలు ఖర్చు చేస్తున్నట్లు లెక్కలు రాసుకొంటున్నారు.
- పురపాలక సంఘాల్లో 500 కి.మీ.కుపైగా ప్రధాన నీటి సరఫరా గొట్టాలు విస్తరించి ఉన్నాయి. దశాబ్దాల కిందట వేసిన పైపులైన్లు కావడం.. కాలం తీరినప్పటికీ వాటిని మార్చకపోవడంతో దెబ్బతిని లీకేజీలు ఏర్పడుతున్నాయి. ఫలితంగా తాగునీరంతా కలుషితమవుతోంది. లీకేజీల నివారణ పేరుతో రూ. కోటికిపైగా నిధులు ఖర్చు చేస్తున్నారు.

కనిపించని చిత్తశుద్ధి

ప్రధానంగా పురపాలికల సంఘాల పరిధిలో నీటి శుద్ధి చేసే ప్లాంట్లదే కీలకపాత్ర. ఏటా వీటిని శుభ్రం చేయాల్సి ఉంటుంది. కుంటలోని ఇసుకను తొలగించి రెండు.. మూడు రోజులపాటు ఆరబెట్టాలి. అనంతరం కొత్త ఇసుకతో నింపాలి. ఆదోని లాంటి పురపాలక సంఘాల పరిధిలో రూ. 30 లక్షల వరకు ఖర్చవుతుంది. కర్నూలులో రూ. 50 లక్షలు.. నంద్యాలలో రూ. 40 లక్షల పైమాటే.. చాలాచోట్ల వీటిని సవ్యంగా చేయడం లేదు. పైపై పనులు చేసి నిధులంతా స్వాహా చేస్తున్నారు.

ఘన చరిత.. కీర్తి పతాక

● నేటి నుంచి కర్నూలు ఉత్సవ్

కర్నూలు నగరం, న్యూస్‌టుడే: 'సీమ' గుమ్మం.. కళలు, సాహిత్యం, ఆధ్యాత్మిక రంగాల 'ఘన' చరిత్ర ఉన్న నేల.. కందనవోలు కీర్తిని భావితరానికి అందించాలన్న ఉద్దేశంతో శనివారం నుంచి కర్నూలు వేదికగా ఉత్సవాలు నిర్వహించనున్నారు. రాష్ట్ర సాంస్కృతిక శాఖ, నాటక అకాడమీ, టీజీవీ కళాక్షేత్రం సంయుక్తంగా 'కర్నూలు ఉత్సవ్'ను నవంబరు 1 నుంచి 7వ తేదీ వరకు నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో జరగనున్నాయి. మూడోసారి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకోవడానికి సన్నద్ధం అవుతోంది. ఉమ్మడి జిల్లాకు చెందిన కళాకారులు, సాహితీవేత్తలు, కవులు, రచయితలు, వివిధ రంగాల్లో నిష్ణాతులైనవారిని నిత్యం సత్కరించనున్నట్లు.. ఏడు రోజులపాటు ఉదయం నుంచి రాత్రి వరకు వివిధ కార్యక్రమాలను వైభవంగా నిర్వహిస్తామని కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య చెప్పారు.

లెక్క చెప్పరు.. బదులివ్వరు

■ రూ.52.28 కోట్లు ఏమైనట్లు

కర్నూలు జడ్పీ, న్యూస్‌టుడే : పంచాయతీ నిధుల ఖర్చులో లెక్క తప్పింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 973 గ్రామ పంచాయతీలున్నాయి. గత ఐదేళ్ల వైకాపా కాలంలో పంచాయతీ పాలకవర్గాలు, అధికారులు ఇష్టానుసారంగా నిధులు ఖర్చు చేశారు. 2019-20 నుంచి 2023-24 వరకు వెచ్చించిన నిధులకు సంబంధించి ఆడిట్ అధికారులు తనిఖీలు చేశారు. 44,050 అభ్యంతరాలు వెలుగులోకి వచ్చాయి. రూ. 52.28 కోట్లకు లెక్కలు లేవు. సమాధానాలు చెప్పాలని పంచాయతీ పాలకవర్గాలు, కార్యదర్శులకు లేఖలు రాసినా స్పందించడం లేదు.

అభ్యంతరాలను పట్టించుకోక..

- పత్తికొండ మేజరు పంచాయతీకి ఏటా రూ. కోటి ఆదాయం సమకూరుతుంది. గత మూడేళ్లుగా 104 ఆడిట్ అభ్యంతరాలున్నాయి. రూ. 2.09 కోట్ల సొమ్ముకు లెక్కలు తేలడం లేదు.
- మండగిరి పంచాయతీలో 86 అభ్యంతరాలకు సంబంధించి రూ. 1.30 కోట్లకు లెక్కలు చెప్పడం లేదు.
- మద్దికెర పంచాయతీలో 75 అభ్యంతరాలు వచ్చాయి. రూ. 64 లక్షలకు లెక్క చెప్పాల్సి ఉంది.

లేఖలన్నీ బుట్టదాఖలు

- ఉమ్మడి జిల్లాలోని 973 పంచాయతీల్లో అధికశాతం వైకాపా మద్దతుదారుల పాలకవర్గాలు కొనసాగుతున్నాయి. పలువురు నేతలు పెద్దఎత్తున నిధులు పక్కదారి పట్టించారన్న ఆరోపణలున్నాయి. ఆడిట్ అభ్యంతరాలకు సమాధానాలు ఇవ్వడంలేదు.
- ఆడిట్ అభ్యంతరాలపై ప్రతి మూడు నెలలకోసారి సంబంధిత అధికారులతో డీఎల్‌సీ (జిల్లా స్థాయి సమావేశం) నిర్వహించాల్సి ఉంది. ఏళ్ల తరబడి జరగడం లేదు.
- కొందరు ఆడిట్ అధికారులు మొక్కుబడిగా తనిఖీ చేసి కొంత సొమ్ము నొక్కుతూ అక్రమాలను కప్పిపుచ్చే ప్రయత్నాలు చేస్తున్నారన్న విమర్శలున్నాయి.

ఏడాది	వచ్చిన నిధులు (రూ.కోట్లు)	వసూలైన పన్నులు (రూ.కోట్లు)
2020–21	152	21.10
2021–22	148	22.76
2022–23	79	19.15
2023–24	123	18.95
2024–25	61	19.60

పోలీసుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు ఎస్పీ సునీల్ షొరాణ్ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు.

- న్యూస్‌టుడే, నంద్యాల నేరవిభాగం

కృష్ణమ్మకు జలహారతి

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో కార్తిక మాసోత్సవాలు కనులపండువగా జరుగుతున్నాయి. రెండో కార్తిక శుక్రవారాన్ని పురస్కరించుకొని సాయంత్రం పాతాళగంగ వద్ద విశేష కార్యక్రమాలు జరిగాయి. స్నానఘాట్ల వద్ద ఉన్న కృష్ణవేణి నదీమతల్లికి దేవస్థానం అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. ఉత్సవాన్ని పురస్కరించుకొని పాతాళగంగ వద్ద తెప్పను వివిధ వర్ణాల పుష్పాలతో, విద్యుద్దీపకాంతులతో అలంకరించారు. శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవ మూర్తులను వేదికపై కొలువుదీర్చి విశేష పూజలు నిర్వహించారు. కృష్ణవేణి నదీమతల్లికి పంచహారతులు, కర్పూర హారతులు సమర్పించారు. ఈవో ఎం.శ్రీనివాసరావు దంపతులు నదీమతల్లికి సారె, గాజులు, పసుపు, కుంకుమలు సమర్పించారు.

పాతాళగంగ వద్ద కృష్ణవేణి నదీమతల్లికి సారె సమర్పిస్తున్న ఈవో శ్రీనివాసరావు దంపతులు

కోడుమూరు అమ్మాయిలు సిక్సర్లు కొడుతున్నారు

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: అమ్మాయిలు క్రికెట్‌లో అదరగొడుతున్నారు.. ప్రస్తుతం జరుగుతున్న ప్రపంచ కప్ పోటీల్లో హర్మన్‌ప్రీత్ బృందం 339 లక్ష్యాన్ని ఛేదించి కంగారులను మట్టి కరిపించింది.. ఫైనల్‌లో అడుగుపెట్టి శభాష్ అనిపించారు.. అమ్మాయిలు అద్భుతం అంటూ దేశవ్యాప్తంగా ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.. కరవుకు నిలయమైన జిల్లా పశ్చిమ ప్రాంతంలోనూ అమ్మాయిలు క్రికెట్‌లో సిక్సర్లు కొడుతున్నారు.

అనూష

నిత్య సాధన

మహిళా క్రికెటర్లకు కోడుమూరులో ప్రత్యేక స్థానం ఉంది. క్రికెట్‌పై మక్కువతో డా. రఘురామిరెడ్డి చొరవ చూపి కోడుమూరు తాలూకా క్రికెట్ సంఘాన్ని 2003లో ఏర్పాటుచేశారు. తన సొంత భూమిలో మైదానం ఏర్పాటు చేసి అమ్మాయిలకు శిక్షణ ఇస్తున్నారు. ఆయన కృషిని గుర్తించి బీసీసీఐ, ఆంధ్ర క్రికెట్ సంఘం.. ప్రత్యేకంగా కోచ్‌ను సైతం ఏర్పాటు చేసింది. ఇక్కడ శిక్షణ తీసుకొని క్రీడా కోటా కింద వివిధ శాఖల్లో ఉద్యోగాలు సాధిస్తున్నారు. పాఠశాల స్థాయి మొదలు ఏపీఎల్, ఇంటర్ రైల్వే క్రికెట్ పోటీల్లో సత్తా చాటుతూ జిల్లాకు మంచి పేరు తెస్తున్నారు. 'రెండు దశాబ్దాలుగా ఉచిత శిక్షణ ఇస్తున్నా.. క్రికెట్ బంతులు ఏసీఏ ఇస్తుంది. మైదానం సిద్ధం చేసేందుకు, ఏకరూప వస్త్రాలు, బ్యాట్లు, షూలు తదితరాలకు సొంతంగా ఖర్చు పెడుతున్నట్లు" డా. రఘురామిరెడ్డి తెలిపారు.

పేదింట పుట్టి.. సారథిగా ఎదిగి

వెంకటేష్ టీ కొట్టు పెట్టుకొని కుటుంబాన్ని పోషిస్తున్నారు. తన కుమార్తె నీరుగట్టి అనూషకు శిక్షణ ఇప్పించారు. పదేళ్ల వయసు నుంచే అన్ని పాఠశాల స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి జాతీయ, ఏపీ జట్టు తరఫున బ్యాటింగ్‌లో సత్తా చాటుతోంది. క్రీడా కోట కింద ఉద్యోగం సాధించి దిల్లీలో కమర్షియల్ శాఖలో విధులు నిర్వర్తిస్తోంది. అండర్-19లో కెప్టెన్‌గా ఉండి ట్రోఫీ సాధించారు. అండర్-23లో కెప్టెన్‌గా ప్రతిభ కనబరిచారు. ప్రస్తుతం ఆంధ్ర క్రికెట్ సంఘం తరఫున సీనియర్ జట్టులో, ఇంటర్ రైల్వేలో క్రికెట్ పోటీల్లో అసాధారణ ప్రతిభ కనబరుస్తూ అంతర్జాతీయ క్రికెట్‌లో అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు. ఆంధ్ర తరఫున ఇండియా గ్రీన్, బ్లూ, రెడ్‌లో ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌గా సత్తాచాటారు. గతేడాది ఇంటర్ రైల్వేలో జట్టు విజయానికి, ఈ ఏడాది రెండో స్థానంలో నిలబెట్టడంలో సాటి లేరని నిరూపించారు. గతంలో భారత్ సెలక్షన్ కమిటీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ చేతుల మీదుగా కెప్టెన్‌గా అండర్-19 ట్రోఫీ అందుకున్నారు. మహిళల అండర్-23 ఛాలెంజర్ ట్రోఫీ టీ-20ని కైవసం చేసుకున్నారు.

ఎప్పటికి పూర్తిసేతురో

1 సమస్య: మూడురోజుల కిందట మొంథా నంద్యాలను చుట్టుముట్టింది.. వరద ప్రభావంతో జిల్లా కేంద్రం నుంచి నంద్యాల, నందికొట్కూరు, పాణ్యం నియోజకవర్గాలకు రాకపోకలు ఆగిపోయాయి. చిన్నపాటి వర్షం వచ్చినా ఇదే పరిస్థితి ఉంటోంది. వరద పోటెత్తి కాలనీలనూ ముంచుతోంది.

పాత వంతెనపై ప్రవహిస్తున్న వరద నీరు

2 ఎందుకొస్తుంది: నంద్యాల పట్టణ శివారులో కుందూ నదిపై ఏళ్ల కిందట లోలెవల్ వంతెన నిర్మించారు. అది శిథిలావస్థకు చేరింది.. ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఎత్తు తక్కువగా ఉండటంతో చిన్నపాటి వర్షం వచ్చినా రాకపోకలు ఆగిపోతున్నాయి.

3 ప్రణాళిక: కొత్త వంతెన నిర్మాణానికి ఎనిమిదేళ్ల కిందట పునాది వేశారు. రూ. 7.08 కోట్లు కేటాయించారు. 500 మీటర్ల పొడవునా రెండు వరుసలుగా చేపట్టిన పనుల్లో 200 మీటర్ల మేర నిర్మించారు.

4 వదిలేసిన వైకాపా: గత వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. గుత్తేదారుకు బిల్లు ఇవ్వలేదు. భూసేకరణపైనా దృష్టి సారించలేదు.

5 ఇప్పుడేంటి పరిస్థితి: "కొంత భూసేకరణ చేయాల్సి ఉంది.. ఇందుకు రూ. 8.25 కోట్లకు ప్రతిపాదించాం.. గుత్తేదారుడికి చెల్లించాల్సిన రూ. 3 కోట్ల విలువైన బిల్లులను అప్‌లోడ్ చేశాం.. నిధులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామని" కలెక్టర్ రాజకుమారి తెలిపారు.

– న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

కార్మికునికో కార్డు

అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందడుగు వేస్తున్నాయి. ఈ-శ్రమ్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. కార్మికుల గుర్తింపునకు ఈ పోర్టల్‌లో ఉచిత నమోదుకు అవకాశం కల్పిస్తోంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 11,57,280 మంది కార్మికులు వివిధ రంగాల్లో పనిచేస్తున్నారు. ఇప్పటికీ సుమారు 6.50 లక్షల మందే ఈ-శ్రమ్ కార్డులు పొందారు.

–న్యూస్‌టుడే, కర్నూలు వెంకటరమణ కాలనీ

ఎవరు అర్హులు

- 18-59 ఏళ్ల వయసు ఉన్న కార్మికులు ఈ కార్డులకు అర్హులు. అసంఘటిత రంగ కార్మికులు వీటిని పొందడం ద్వారా సామాజిక భద్రత లభిస్తుంది. ఇప్పటివరకు కొన్ని పథకాలు కుటుంబంలో ఒక్కరికే వర్తించేవి. ఫలితంగా కుటుంబంలో ఒకరిద్దరు కార్మికులుంటే నష్టపోయే పరిస్థితి. ఈ-శ్రమ్‌తో ప్రతి అసంఘటిత కార్మికుడికి సామాజిక భద్రతతోపాటు వివిధ పథకాలు అందుతాయి.

దరఖాస్తు ఇలా

- ఈ-శ్రమ్ గుర్తింపు కార్డు కోసం చరవాణిలో గూగుల్ ద్వారా సొంతంగా దరఖాస్తు చేసుకోవచ్చు.
- కార్మిక శాఖ కార్యాలయాలు, సీఎస్‌ఈ కేంద్రాల ద్వారానూ దరఖాస్తు చేసుకోవచ్చు.

కార్డు	కర్నూలు	నంద్యాల
ఈ-శ్రమ్	3,43,023	3,26,218
పీఎం ఎస్‌వైఎం	8,215	6,514

ఆర్థిక ప్రయోజనం

- ఈ-శ్రమ్‌తో ప్రతి అసంఘటిత రంగ కార్మికుడికి ఏడాదిపాటు సురక్షా బీమా యోజన ద్వారా రూ. 2 లక్షల ప్రమాద మరణ, అంగవైకల్య బీమా ఉచితంగా వర్తిస్తుంది.
- వలస కార్మికులను ఎక్కడున్నారో గుర్తించి వారికి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటారు.
- కార్మికుడు ప్రమాదవశాత్తు చనిపోతే చంద్రన్న బీమా సాయం కింద రూ. 5 లక్షలు అందజేస్తారు.
- కార్మికుడి కుమార్తె, కార్మికురాలి వివాహ సందర్భంగా రూ. 20 వేలను మూడేళ్ల తర్వాత ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో అందజేస్తారు.

మాన్‌ధనం

- పీఎం-శ్రమ యోగి మాన్ ధన్ (ఎస్ వైఎం) పథకానికి 18-40 ఏళ్ల వయస్సు కార్మికులు అర్హులు.
- కార్మికులు వయస్సు ప్రకారం కొంత నగదు చెల్లిస్తే అందుకు సరిపడా డబ్బును ప్రభుత్వాలు చెల్లిస్తాయి.
- 61 ఏళ్లు దాటిన తర్వాత కార్మికులకు పింఛను వస్తుంది.
- తక్కువగా రూ. 55, ఎక్కువగా రూ. 200 చెల్లించాల్సి ఉంటుంది.

పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

మీ కోసం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో టెట్, ఎస్‌ఐ, కానిస్టేబుల్, డీఎస్సీ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువతకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు మైనారిటీ సంక్షేమ శాఖ కర్నూలు జిల్లా అధికారిణి సబిహా పర్వీన్ తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న ముస్లింలు, దూదేకులు, క్రైస్తవులు, జైనులు, సిక్కులు, బౌద్ధులు, పారశీకుల వర్గానికి చెందిన యువత apcedmmwd.org వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు 0866 2970567 నంబరుకు సంప్రదించాలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కర్నూలు వైద్యాలయం : కర్నూలు వైద్య కళాశాలలో డిప్లొమా పారా మెడికల్ కోర్సుల్లో సీట్లు భర్తీ చేయనున్నామని, 7వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ డా. చిట్టినరసమ్మ తెలిపారు.

మొంథా విషజ్వరాల మోత

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో పలు ప్రాంతాలపై మొంథా తుపాను ప్రభావం పడింది. అధిక వర్షాలతో చాలా గ్రామాల్లో వరద పోటెత్తింది. నీరు నిల్వ ఉండటంతో దోమలు వ్యాప్తి చెంది డెంగీ, మలేరియా జ్వరాలు వచ్చే ప్రమాదం ఉంది. ఆహారం, తాగునీటి కలుషితంతో డయేరియా, టైఫాయిడ్, వాతావరణంలో మార్పులతో వైరల్ ఇన్‌ఫెక్షన్లు పెరగనున్నాయి. జలుబు, దగ్గు, గొంతునొప్పి, అలసట, తక్కువస్థాయి జ్వరాలు పిల్లలు, వృద్ధుల్లో ఎక్కువగా రానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

- ఇంటి పరిసరాలు, డబ్బాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. నిల్వ ఉంటే వాటిలో కిరోసిన్ లేదా ఆయిల్ వేయాలి.
- దోమల నివారణకు దోమతెరలు వాడాలి. లిక్విడ్ ఉపయోగించాలి. పిల్లలు నిద్రించే చోట రక్షణ కల్పించాలి.

బయటి ఆహారం తినడం తగ్గించి, ఇంట్లో వండిన వేడి ఆహారమే తినాలి. పండ్లు, కూరగాయాలు శుభ్రంగా కడగాలి.

లింగాపురం గ్రామంలో బ్లీచింగ్ చల్లుతున్న పారిశుద్ధ్య కార్మికుడు

- శుభ్రమైన, వేడి చేసిన గోరువెచ్చని నీటిని తాగాలి. వర్షంలో తడిస్తే వెంటనే తుడుచుకొని వేడి టీ లేదా సూప్ తీసుకోవడం మంచిది.
- విటమిన్ సీ, ప్రొటీన్ అధికంగా ఉన్న ఆహారం తీసుకోవాలి. నిమ్మరసం, పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి.
- జ్వరం వచ్చిన వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. డెంగీ, మలేరియా అనుమానం ఉంటే రక్త పరీక్షలు చేయించుకోవాలి.

శివభాష్యం పొంగింది.. భవనాశి ముంచింది

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు డివిజన్ రైతులను భవనాశి నిండా ముంచింది.. నల్లమల ప్రాంతంలో కురిసిన వర్షానికి వరద ఉద్ధృతి పెరిగింది.. దీంతో శివభాష్యం సాగర్ మూడు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు. ఆ నీరంతా భవనాశి వాగులో ప్రవహించి పంటలను ఊడ్చేసింది.

మండలం	పంట నష్టం (హెక్టార్లు)
ఆత్మకూరు	3,500
పాములపాడు	1,946
కొత్తపల్లి	1,350
వెలుగోడు	500

"రెండు నెలల కిందట నాలుగు ఎకరాల్లో పొగాకు సాగు చేశా. పెట్టుబడి రూ. 2 లక్షలైంది. పైరు బాగా పచ్చగా ఉంది. 'మొంథా' ప్రభావంతో వరదొచ్చి పంట మునిగింది. పైరు కింద పడి, కాండం కుళ్లి ఎండిపోయింది. గతేడాది దెబ్బతిన్నా ఈ ఏడాది లాభాలు వస్తాయనుకుంటే పూర్తిగా నష్టపోయానని" వడ్ల రామాపురానికి చెందిన గోవర్ధన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

ఊరు ఏరైంది

- కురుకుంద, వడ్లరామాపురం, ఆత్మకూరులోని వాగులు ఉద్ధృతంగా ప్రవహించాయి. పంట పొలాలను ముంచెత్తుతూ దుద్యాల రస్తాలోని వాగుల్లో ప్రవహించి ఇస్కాల వైపు పారాయి.
- లింగమయ్య కాల్వ ద్వారా పాలెం చెరువు, నందికుంట, బావాపురం, లింగాల, గోకవరం, ఎదురుపాడు, జెడ్ వారిపల్లె గ్రామాల్లోని పొలాల్లో నీరు పారింది.
- మరో కాల్వ ద్వారా శివపురం, సింగరాజుపల్లె, ముసలిమడుగు, ఎర్రమఠం, వీరాపురం గ్రామాల మీదుగా సంగమేశ్వరంలో కలిశాయి.
- గువ్వల కుంట్ల, వీరాపురం, కొత్తపల్లి మండలంలోని పంట పొలాలను నీట ముంచాయి.

జ్ఞాపకాల మదిలో..
జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృత్యస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో నివేదించడం తప్ప
స్మృతి, వర్ధంతి, జయంతి
ప్రకటనల వివరాలకు
కర్నూలు: 99899 97628
80080 12489
నంద్యాల: 90007 66039, ఆదోని: 80087 09793

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

అన్ని కులాల(సాఫ్ట్‌వేర్) ఉద్యోగస్తుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు అన్ని కులాల (సాఫ్ట్‌వేర్) ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' అన్ని కులాల(సాఫ్ట్‌వేర్) ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, నవంబరు 1న), రేపు(ఆదివారం, నవంబరు 2న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099 & 91547 72006**

శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పనిచేయండి

నంద్యాల నేరవిభాగం: జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పనిచేయాలని ఎస్పీ సునీల్ షొరాణ్ ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం నంద్యాల సబ్ డివిజన్ పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై సలహాలు, సూచనలు తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరాలను నియంత్రిస్తూ, నేరస్థులను పట్టుకోవాలన్నారు. ఏఎస్పీ మంద జావళి, యుగంధర్ బాబు, సబ్ డివిజన్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

నంద్యాల నేరవిభాగం: సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం ఎస్పీ సునీల్ షొరాణ్ చిత్రపటానికి నివాళి అర్పించారు. అనంతరం పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఎస్పీజీ మైదానంలో 250మంది యువత, పోలీసు అధికారులు, సిబ్బందితో ఐక్యతా పరుగును ప్రారంభించారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన యువతకు ఏఎస్పీ మంద జావళి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

పరుగును ప్రారంభిస్తున్న ఎస్పీ సునీల్ షొరాణ్

సస్యరక్షణ చర్యలతో పంటలకు రక్షణ

☛ 'ఈనాడు' ఫోన్ ఇన్‌లో కేవీకే శాస్త్రవేత్తలు

ఎమ్మిగనూరు వ్యవసాయం, ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో భారీగా పంటలు దెబ్బతిన్నాయి. రైతుల సమస్యలు, సందేహాల నివృత్తికి 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో కేవీకే శాస్త్రవేత్తలతో 'ఫోన్ ఇన్' కార్యక్రమం నిర్వహించారు. కేవీకే సమన్వయకర్త డాక్టర్ రామేశ్వరచారి, డాక్టర్ మౌనిక, డాక్టర్ నిరంజన్‌రెడ్డి, మట్టి పరీక్ష నిపుణుడు తేజకుమార్ రైతుల సందేహాలకు సమాధానమిచ్చారు.

?: కందిలో శనగపచ్చ, కాయ తొలుచు పురుగులు ఆశించాయి. నివారణ చర్యలు చెప్పగలరు.
– రంగస్వామి, ఆల్వాల, రాజ్‌కుమార్, ఎర్రకోట, వీరేశ్, కోతాల

✔: శనగపచ్చ, కాయ తొలుచు పురుగులు పూత, కాయ దశల్లో ఆశించి కాయలకు రంధ్రాలు చేసి గింజలు తింటాయి. ఒక కాయ నుంచి మరొక కాయకు ఆశిస్తాయి. నివారణకు 10 వేల పీపీఎం వేప నూనె 1 మి.లీ. లీటరు నీటికి కలిపి [illegible] పిచికారీ చేయాలి.

?: వర్షాల కారణంగా గొర్రెలు జబ్బుబారిన పడుతున్నాయి.
– సుధాకర్, గోనెగండ్ల, వీరన్న, నిడుమూరు

✔: వర్షాలు అధికమై గొర్రెల్లో గిట్టలకు పుండ్లు ఏర్పడతాయి. [illegible] పిచికారీ చేయాలి.

?: అధిక వర్షాలకు గొర్రె, మేక పిల్లలు ఎక్కువగా చనిపోతున్నాయి.
– రామాంజనేయులు, గనిగట్టు, మూకన్న, చిన్నకడబూరు

✔: అధిక వర్షాలకు పారుదు రోగం సోకుతుంది. నివారణకు మూడు నెలలు దాటిన గొర్రె, మేక పిల్లలకు క్రమం తప్పకుండా పీపీఆర్ టీకాలు వేయించాలి. దీంతో మందలోని ఇతర జీవాలకు వ్యాప్తి చెందకుండా ఉంటుంది.

?: కందిలో గూడు పురుగు ఎక్కువగా ఆశించింది. నివారణ చర్యలు చెప్పండి.
– ఓబులేశ్, పెరవలి, కృష్ణనాయక్, పెండ్లిమానితండా, రంగస్వామి, చిన్నమరివీడు

✔: దీన్ని గూడు పురుగు లేదా మారుకా మచ్చల పురుగు అంటారు. కాయలోని గుజ్జును తిని డొల్లగా చేస్తుంది. నివారణకు 10 వేల పీపీఎం వేపనూనె 1 మి.లీ. లేదా 3 వేల పీపీఎం 3 మి.లీ. లేదా 1500 పీపీఎం 5 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారీ చేస్తే గుడ్లను అరికట్టవచ్చు. [illegible] ఎమామెక్టిన్‌బెంజోయేట్ 0.5 గ్రాములు లేదా ల్యామ్డాసైహాలోత్రిన్ 1 మి.లీ. లేదా క్లోరాంట్రినిప్రోల్ 0.3 మి.లీ. లీటరు నీటికి కలిపి మార్చి మార్చి పిచికారీ చేయాలి.

?: టమాటాలో గజ్జి మచ్చ ఆశించి కాయల నాణ్యత తగ్గింది.
– రమణాచారి, పత్తికొండ, ఎర్రిస్వామి, కైరుప్పల

✔: అధిక వర్షాలకు కాయలపై నీరు నిల్వ ఉండటంతో బ్యాక్టీరియా ఆశించి గజ్జి మచ్చ తెగులు వస్తోంది. నివారణకు కాపర్‌ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు+ ప్లాంటోమైసిన్ 0.2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. లేదా ట్రైకోడెర్మావిరిడి 5 గ్రాములు+సూడోమోనస్ 5 గ్రాములు లీటరు నీటిలో కలిపి కాయలు తడిసే విధంగా పిచికారీ చేసుకోవాలి.

?: కందిలో పూత రాలుతోంది. నివారణ చర్యలు చెప్పగలరు.
– బజారప్ప, చిన్నమర్రివీడు, రామాంజనేయులు, కులుమాల

✔: అధిక వర్షాలు, వాతావరణ మార్పులకు కందిలో పూత రాలుతుంది. నివారణకు నాఫ్తలిన్ అసిటిక్ యాసిడ్ (ప్లానోఫిక్స్) 0.2 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

?: మిరపలో వేరుకుళ్లు తెగులు ఆశించింది. మొక్కలు వడలిపోయి చనిపోతున్నాయి.
– మోహన్, హాలహర్వి, ప్రభాకర్‌రెడ్డి, కులుమాల, నరసింహులు, జాలవాడి

✔: పొలంలో నీరు నిల్వకుండా చూసుకోవాలి. తెగులు అధికంగా సోకిన మొక్కలను వెంటనే నాశనం చేయాలి. కాపర్‌ఆక్సీక్లోరైడ్ 3 గ్రా లీటరు నీటికి కలిపి మొక్క వేరు వ్యవస్థ తడిచే విధంగా పిచికారీ చేయాలి. 2 కిలోల ట్రైకోడెర్మావిరిడి జీవ శిలీంధ్రాలను 20 కిలోల సేంద్రియ ఎరువుతో కలిపి చల్లుకోవాలి.

వైభవంగా భ్రమరాంబాదేవికి ఊయలసేవ

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో కార్తిక రెండో శుక్రవారం సందర్భంగా శ్రీభ్రమరాంబాదేవికి వైభవంగా ఊయలసేవ జరిగింది. ఆలయ ప్రాంగణంలో విశేష పుష్పాలంకరణలతో శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ఊయలపై కొలువుదీర్చారు. అనంతరం విశేష పుష్పార్చనలు నిర్వహించి మంగళహారతులు సమర్పించారు.

యువతపైనే దేశ భవిష్యత్తు

ర్యాలీలో పాల్గొన్న న్యాయమూర్తులు, పోలీసు అధికారులు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా 5వ అదనపు న్యాయమూర్తి డి. అమ్మన్న రాజా పేర్కొన్నారు. రహదారి నిబంధనలు, మత్తు పదార్థాలు, వాటి అనర్థాలు తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని కోర్టు నుంచి ప్రారంభమైన ర్యాలీలో న్యాయమూర్తి మాట్లాడుతూ.. మత్తుకు బానిసైన యువత తమ జీవితాలను నాశనం చేసుకోవడమే కాకుండా [illegible] కాదన్నారు. యువత సరైన మార్గంలో నడిస్తే దేశ భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు. వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీటు బెల్టు ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ సివిల్ న్యాయమూర్తులు ఎస్.శైలజ, టి.భాస్కర్, డీఎస్పీ కె.ప్రమోద్‌కుమార్, సీఐ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

మహానందీశునికి పల్లకి సేవ

పల్లకి సేవలో పండితులు, భక్తులు, అధికారులు

మహానంది, న్యూస్‌టుడే: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం మహానందిలో శుక్రవారం రాత్రి గంగా కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివార్లకు ఘనంగా పల్లకిసేవోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం అలంకార మండపంలో ఉత్సవమూర్తులకు పండితులు, అర్చకులు పూజలు చేశారు. [illegible] ముందు నడుస్తుండగా.. వెనుక స్వామివారి పల్లకిని భక్తులు శివ పంచాక్షరీ మంత్రంతో అంతర ప్రాకారోత్సవం చేశారు. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా పల్లకోత్సవం

నందవరం(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లి మండలం నందవరం గ్రామంలోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం నేత్రపర్వంగా పల్లకి ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పల్లకీతో ప్రాకార ఉత్సవం గావించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఉత్సవంలో పాల్గొన్న అర్చకులు, భక్తులు

గుణంపల్లి పుల్లారెడ్డి ఛారిటీస్ ట్రస్ట్, కర్నూలు

ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ (ప్రొఫెషనల్ కోర్సులతో సహా) మొదటి సంవత్సరము చదువుతున్న విద్యార్థులకు

ఉపకార వేతనములు (SCHOLARSHIPS)

దరఖాస్తుల స్వీకరణ

ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ప్రభుత్వ లేక జిల్లా పరిషత్ పాఠశాలలో చదివి ఎటువంటి ఆర్థిక సహాయము పొందని ప్రతిభ గల ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ (ప్రొఫెషనల్ కోర్సులతో సహా) విద్యార్థిని, విద్యార్థులకు కొన్ని ఉపకార వేతనాలు ట్రస్ట్ ఇవ్వనున్నది. పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తు ఫారములను వ్యక్తిగతంగా లేదా పోస్టు ద్వారా ఉచితంగా ఈ క్రింది అడ్రస్సు నుంచి 01-11-2025 నుంచి పొందవచ్చును.

Scholarships of GPR Charities Trust
G.Pulla Reddy Engineering College, Kurnool - 518007

ఆసక్తి గల అర్హులైన ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన విద్యార్థులు పూర్తి చేసిన దరఖాస్తులను పై అడ్రస్సుకు 15/11/2025 తేదీలోగా చేరునట్లు పంపవలెను. 2025-2026 విద్యా సంవత్సరములో ఇంటర్మీడియట్/డిగ్రీ/ప్రొఫెషనల్ కోర్సు మొదటి సంవత్సరము చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు మాత్రమే పరిగణింపబడుదురు.

ప్రథమ పరిశీలనలో ఎంపిక కాబడిన అభ్యర్థులు, మౌఖిక పరీక్షకు (Personal Interview) జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల, కర్నూలు నందు హాజరు కావలసి ఉంటుంది.

MANAGING TRUSTEE G.P.R. CHARITIES TRUST




వ్యవసాయ మార్కెట్ కమిటీ, నంద్యాల, నంద్యాల జిల్లా.
రైతు సోదరులకు విజ్ఞప్తి

ప్రభుత్వ ఆదేశముల మేరకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సి.సి.ఐ) వారు 2025-26 సీజన్‌లో రైతులు పండించిన ప్రత్తి పంటను క్వింటా ఒక్కింటికి రూ. 8,110/-లకు చొప్పున కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయుటకు కొనుగోలు కేంద్రంను శ్రీ మురారి పవన్ అగ్రోటెక్, విజయ మిల్క్ డైరి వెనుక, పొన్నాపురం, నంద్యాల నందు 3-11-2025వ తేది (సోమవారం) నుండి ప్రారంభించుచున్నారు. కావున రైతులు ప్రత్తిని తెచ్చి అమ్ముకొని ప్రభుత్వము ప్రకటించిన మద్దతు ధరను పొందవలసినదిగా కోరుచున్నాము. రైతులు ముందుగా కాటన్ కార్పొరేషన్ వారు రూపొందించిన కాపాస్ కిసాన్ (KAPAS KISAN) మొబైల్ యాప్ డౌన్లోడ్ చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవలెను.

రైతులు సి.సి.ఐకి ప్రత్తిని అమ్మకానికి తెచ్చుకునే వారు ముందుగా (KAPAS KISAN Mobile App Google Play Store లో Download) చేసుకొని తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవలెను. రైతు సేవా కేంద్రం (RSK) వద్ద ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవలెను. 1) ఆధార్ జిరాక్స్ 2) పట్టాదార్ పాస్‌బుక్ జిరాక్స్ 3) బ్యాంక్ అకౌంట్ మొదటి పేజ జిరాక్స్ తేవలెను.

కనీస మద్దతు ధర - బన్నిబ్రాహ్మీ పింజ రకం ప్రతి క్వింటా ఒక్కింటికి రూ. 8110/-లు

తేమ శాతం	మద్దతు ధర
8%	8,110-00
9%	8,028-90
10%	7,947-80
11%	7,866-70
12%	7,785-60

తేమ శాతం 12% మించి ఉన్న ప్రత్తిని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సి.సి.ఐ) వారు కొనుగోలు చేయరు. ప్రతి కొనుగోలు కేంద్రంనకు తీసుకొని వచ్చు వారు ఈ దిగువ నాణ్యత ప్రమాణాలు పాటించవలెను.

1) నిజమైన ప్రత్తి పండించిన రైతులు/ కౌలు రైతులు మాత్రమే ప్రత్తి కొనుగోలు కేంద్రమునకు తీసుకురావలయును, అట్లు కాని వారు తెచ్చిన యెడల వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయబడును.
2) ప్రత్తిని బాగా ఆరబెట్టి శుభ్రపరిచిన ప్రత్తిని మాత్రమే కొనుగోలు కేంద్రమునకు తీసుకురావలయును.
3) తేమ శాతం 8% వరకు ఉండవలెను. 8% కంటే ఎక్కువ ఉన్నచో ప్రతి ఒక్క 1% నకు రూ. 81.10 పైసలు చొప్పున ధర తగ్గును. మరియు 12% కంటే మించి ఉన్న ప్రత్తిని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సి.సి.ఐ) వారు కొనుగోలు చేయరు.
4) ప్రత్తి పింజ పొడవు 29.50 ఎం.ఎం. నుండి 30.50 ఎం.ఎం. వరకు ఉండవలెను.
5) చెత్త చెదారము లేకుండా చూడవలెను.
6) గుడ్డి ప్రత్తి, రంగు మారిన ప్రత్తి, కాయ ప్రత్తి, పురుగు పట్టిన ప్రత్తి కొనుగోలు చేయరు.
7) నీళ్లు చల్లిన ప్రత్తి, వర్షంలో తడిసిన ప్రత్తి కొనుగోలు చేయరు.
8) రైతులు కొనుగోలు కేంద్రంనకు గాని జిన్నింగ్ మిల్లుకు గాని ప్రత్తిని తీసుకొనివచ్చినప్పుడు లూజుగా తీసుకురావచ్చును.

గమనిక: మార్కెట్లో ప్రత్తి రేటు మద్దతు ధర కంటే తక్కువగా ఉన్నంత కాలము సి.సి.ఐ వారు కొనుగోలు చేయుదురు.

శ్రీమతి యం.కల్పన, బి.యస్.సి.(అగ్రి)
ఉప మార్కెటింగ్ సంచాలకులు, ఆన్.ఓ.డి.
ఎంపిక శ్రేణి కార్యదర్శి,
వ్యవసాయ మార్కెట్ కమిటి, నంద్యాల.

గుంటుపల్లి హరిబాబు
అధ్యక్షులు
వ్యవసాయ మార్కెట్ కమిటి, నంద్యాల.

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ వైద్య సేవలు

బనగానపల్లి, న్యూస్‌టుడే: ప్రైవేటుకు దీటుగా సర్కారు ఆసుపత్రుల్లో వైద్యసేవలు అందించాలని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి వైద్యులకు సూచించారు. శుక్రవారం ప్రాంతీయ ఆసుపత్రిలో రూ.13 లక్షల విలువ చేసే కంప్యూటర్ ఆన్‌లైన్ సేవలను మంత్రి బీసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ సేవల ద్వారా ప్రతి రోగి పూర్తి వివరాలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆధార్ కార్డు అనుసంధానం చేస్తే ఇక్కడ పొందిన వైద్యసేవలు ఎప్పుడైనా చూసుకునే అవకాశం ఉంటుందన్నారు. రూ.కోటి వ్యయంతో ఆసుపత్రికి అవసరమైన సామగ్రి త్వరలోనే అందుబాటులోకి వస్తుందన్నారు. రోగులకు వైద్యులు అందుబాటులో ఉండి సేవ చేయాలని సూచించారు. ఆసుపత్రికి ఎలాంటి సాయం కావాలన్నా తాను అందుబాటులో ఉంటామని అన్నారు. ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌తో మాట్లాడి అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు టంగుటూరి శీనయ్య, సయ్యద్ హుసేన్, అహమ్మద్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ సేవలను ప్రారంభిస్తున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

బాధితులకు న్యాయం చేస్తాం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: హెల్త్ అండ్ వెల్త్ ఫైనాన్స్ సొల్యూషన్ బాధితులకు న్యాయం చేస్తామని కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. ఉద్యోగాల పేరుతో మోసం చేసిన ఘటనపై బాధితులకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పీజీఆర్ఎస్ హాల్‌లో దొర్నిపాడు మండలంలో బాధితులతో శుక్రవారం ఎస్పీ సునీల్ షొరాణ్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ..బాధితులు జిల్లా యంత్రాంగానికి సహకరిస్తే త్వరగా న్యాయం జరుగుతుందన్నారు. ఎస్పీ మాట్లాడుతూ..అధికారికంగా ఎఫ్ఐఆర్ నమోదు చేశామని, ఆధారాలు సేకరించిన తర్వాత ఆస్తులను సీజ్ చేసి న్యాయస్థానానికి అప్పగించి, న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.

సమావేశంలో కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్

నాణేల సేకరణకు.. 30 ఏళ్లు

అరుదైన, అపురూప వస్తువులను సేకరించడమే అభిరుచిగా కొందరు గుర్తింపు పొందుతుంటారు. అలాంటి వ్యక్తుల్లో చాగలమర్రి పట్టణానికి చెందిన విశ్రాంత అధ్యాపకుడు అన్నా సత్యనారాయణ ఒకరు. ఇతను 30 ఏళ్లుగా కరెన్సీ నోట్లు, పురాతన నాణేలు సేకరిస్తున్నారు. ఇలా ఇతని దగ్గర 60 దేశాలకు చెందిన కరెన్సీ నోట్లు, రెండు వేల నాణేలు ఉన్నాయి. వివిధ దేశాల్లో తన మిత్రులు, బంధువులతో మాట్లాడి వీటిని సేకరిస్తున్నారు. భారత ప్రభుత్వం ప్రత్యేక సందర్భాల్లో విడుదల చేసిన తొమ్మిది వెండి నాణేలు ఇతని వద్ద ఉన్నాయి. నోట్లు, నాణేల సేకరణకు ఇప్పటి వరకు రూ.2 లక్షలకు పైగా ఖర్చు చేశారు. ఉద్యోగంలో పదవీ విరమణ పొందినా నాణేల సేకరణలో మాత్రం విశ్రాంతి పొందలేదని పలువురు ప్రశంసిస్తున్నారు. – న్యూస్‌టుడే, చాగలమర్రి

వన్యప్రాణుల సంరక్షణకు ప్రాధాన్యం

నర్సరీని పరిశీలిస్తున్న విజయ్‌కుమార్

రుద్రవరం, న్యూస్‌టుడే: రుద్రవరంలోని అటవీ కార్యాలయాన్ని ఫీల్డ్ డైరెక్టర్ ప్రాజెక్టు టైగర్ (ఎఫ్‌డీపీటీ) విజయ్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వన్యప్రాణులకు, వృక్ష సంపదకు నిలయంగా రుద్రవరం రేంజ్ నిలిచిందన్నారు. ఇక్కడ రక్షణ చర్యలు మెరుగుపరచాలన్నారు. దీని కోసం క్షేత్రస్థాయి అధికారుల నుంచి డిప్యూటీ డైరెక్టర్ వరకు అందరినీ సమన్వయం చేయాలని తెలిపారు. ఇందుకు అధునాతన పద్ధతులను అవలంబిస్తున్నామన్నారు. వన్యప్రాణులకు ఎవరైనా హాని తలపెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొండ ప్రాంతాల్లో సాయుధ దళాలను రంగంలోకి దించుతామన్నారు. ఎటువంటి నేరాలు జరిగినా తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అడవులు, వన్యప్రాణుల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు.

తెదేపా కార్యాలయానికి భూమి బదలాయింపుపై వాగ్వాదం

☛ అంశాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ తెదేపా కౌన్సిలర్ల వాకౌట్

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా కార్యాలయానికి భూమి బదలాయింపుపై మున్సిపల్ కౌన్సిల్‌లో వాగ్వాదం జరిగింది. ఛైర్‌పర్సన్ మాబున్నిసా అధ్యక్షతన శుక్రవారం మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం కమిషనర్ శేషన్న నిర్వహించారు. తెదేపా కార్యాలయానికి భూమి బదలాయింపు అంశాన్ని వైకాపా కౌన్సిలర్లు వ్యతిరేకించారు. వైస్ ఛైర్మన్ పాంషావలి, వైకాపా కౌన్సిలర్లు మాట్లాడుతూ..వైకాపా కార్యాలయం వీఎల్టీ ఏ దశలో ఉందో చెప్పాలని కోరారు. ఇరువర్గాల మధ్య వాదోపవాదాలు జరుగుతుండగానే.. మెజార్టీ మేరకు ఈ అంశాన్ని రద్దు చేస్తున్నట్లు ఛైర్‌పర్సన్ ప్రకటించారు. దీంతో తెదేపా కౌన్సిలర్లు వాకౌట్ చేశారు. మున్సిపల్ దుకాణాలకు అద్దె పెంపు నిర్ణయంపై కమిషనర్‌కు, వైకాపా కౌన్సిలర్ల మధ్య చర్చ నడిచింది. బొమ్మలసత్రం ఓవర్‌బ్రిడ్జి కింద పచ్చదనం పెంచడంతోపాటు సుందరీకరణ పనులను ప్రైవేట్ సంస్థకు ఏ ప్రాతిపదికన ఇస్తున్నారో తెలపాలని మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు పడకండ సుబ్రహ్మణ్యం ప్రశ్నించారు. నిధులు లేకపోవడంతో పనులు చేపట్టలేకపోతున్నామని కమిషనర్ చెప్పడాన్ని కౌన్సిలర్ కృష్ణమోహన్ తప్పుపట్టారు. కుందూ వంతెన నుంచి నందమూరినగర్ క్రాస్ రోడ్డు వరకు, వివిధ ప్రాంతాల్లో బీటీ రహదారుల నిర్మాణానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. గతంలో ఆగిపోయిన పనులకు రీటెండర్లు పిలువాలని కౌన్సిల్ తీర్మానించింది.

నిరసన తెలుపుతున్న ఫ్లోర్ లీడర్ మహబూబ్‌వలి, తెదేపా కౌన్సిలర్లు

వైద్య విద్యార్థి ఆత్మహత్య

కుప్పం, న్యూస్‌టుడే: చిత్తూరు జిల్లా కుప్పం ప్రైవేటు వైద్య కళాశాలలో వైద్య విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. నంద్యాల జిల్లా డోన్‌కు చెందిన హర్షవర్ధన్(25) స్థానిక వైద్య కళాశాలలో పీజీ అనస్థీషియా మొదటి ఏడాది చదువుతున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం కళాశాల నుంచి హాస్టల్‌కు వచ్చాడు. గదిలోకి వెళ్లి ఎంతకూ రాకపోవడంతో సహచరులు వెళ్లి పరిశీలించారు. హర్షవర్ధన్ అప్పటికే మత్తు మందు ఎక్కువ మోతాదులో తీసుకొని అపస్మారక స్థితికి వెళ్లాడు. సహచర పీజీ వైద్యులు కాపాడేందుకు యత్నించినా ఫలితం లేకపోయింది. కళాశాల యాజమాన్యం సమాచారం మేరకు.. గుడుపల్లె పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. విద్యార్థి ఆత్మహత్యకు కారణాలు దర్యాప్తులో తేలాల్సి ఉందని పోలీసులు వెల్లడించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బత్తలూరు(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ మండలంలోని బత్తలూరు గ్రామం వద్ద 40వ జాతీయ రహదారిపై శుక్రవారం కారు డివైడర్‌ను ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృత్యువాతపడ్డారు. వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన వెంకటరమణారెడ్డి(60), రఘు వినయ్‌కుమార్ ఇరువురు సొంత పనుల నిమిత్తం కర్నూలుకు కారులో బయలుదేరారు. మార్గ మధ్యలో బత్తలూరు సమీపంలో కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి పల్టీలు కొడుతూ సుదూరాన పడింది. ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన వెంకటరమణారెడ్డిని నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. రఘువినయ్‌కుమార్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వరప్రసాద్ తెలిపారు.

ప్రమాదవశాత్తు రైతు..

ముత్యాలపాడు(చాగలమర్రి), న్యూస్‌టుడే: మండలంలోని ముత్యాలపాడు గ్రామ సమీపంలోని మంగమ్మ బరకలు సమీపంలో భవనాశి వాగు నుంచి ముత్యాలపాడు చెరువుకు నీటిని అనుసంధానం చేసే స్లూయిస్‌కు అడ్డుకట్ట వేసే క్రమంలో ప్రమాదవశాత్తు రైతు రంగయ్య(61) మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు.. ముత్యాలపాడు గ్రామం నుంచి మంగమ్మ బరకలు ప్రాంత సమీపంలో భవనాశి వాగు నుంచి ముత్యాలపాడు చెరువును నీటిని తరలించేందుకు స్లూయిస్‌ను ఏర్పాటు చేశారు. శుక్రవారం అక్కడ నీటి ప్రవాహాన్ని నియంత్రించే క్రమంలో గేట్ కింద రంగయ్య ఇరుక్కుపోయి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్సై సురేష్ ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గల్లంతైన వ్యక్తి.. మృతదేహం లభ్యం

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పాములపాడు మండలంలోని చెలిమిల్ల దారిలో భవనాసి వాగు ఉద్ధృతికి జెల్ల నాగేశ్వరయ్య గల్లంతైన విషయం తెలిసిందే. మృత దేహం శుక్రవారం సాయంత్రం లభ్యమయ్యింది. ఎస్డీఆర్ఎస్, స్థానిక పోలీసులు, ప్రజలు గాలింపు చర్యలు చేపట్టగా.. సంఘటన స్థలం నుంచి 2 కి.మీ మేర నాగేశ్వరయ్య మృతదేహాన్ని గుర్తించారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. వారిలో శోకసంద్రం నెలకొంది. మృతుడికి భార్య లక్ష్మీదేవి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేశ్‌బాబు తెలిపారు.

స్వదేశాగమన శుభాకాంక్షలు



Ewha Womans University in Seoul, South Korea నందు Shoulder (ORTHOPAEDICS) Training విజయవంతంగా పూర్తి చేసుకొని స్వదేశానికి విచ్చేయుచున్న

Dr. N.Tilak Mahesh
(M.S., Ortho) గారికి మరియు
Dr. R.Sravya Rajasekhar,
M.S., OBG, FRM, FFM గారికి

RIYA FERTILITY & TEST TUBE BABY CENTRE

స్వాగతం... సుస్వాగతం.

C.N HOSPITALS
RIYA FERTILITY & TEST TUBE BABY CENTRE
Birla Compound, B.Camp, Kurnool. Ph : 08518-230377 / 233377

EENADU Classifieds

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

రవికిరణ్ ఎంటర్ ప్రైజెస్ పెన్నార్ మినరల్ వాటర్ బాటిల్స్ 1 లీటరు, Half లీటరు బాటిల్స్ జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేయుటకు డిస్ట్రిబ్యూటర్స్, డీలర్స్ కావలెను. సంప్ర: 94915 90112.

EDUCATION

కడప & ప్రొద్దుటూరులో గల కళాశాలలో మెడికల్, డిప్లొమా కోర్సులు DMLT, DOA, DOM, DECG, DRGA, DMST (ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్), DMIT- (CT/MRT టెక్నీషియన్), DMPHA (M) శానిటరి ఇన్‌స్పెక్టర్ అడ్మిషన్లు జరుగుచున్నవి. అర్హత: ఇంటర్ (ఏదీ గ్రూప్). Cell : 74166 23777, 74165 23777. అర్హత గల వారికి స్కాలర్‌షిప్ కలదు. చివరి తేది: 10-11-2025.

REAL ESTATE

LEASE

కర్నూలు వాల్‌మార్ట్ పక్కన జగదీష్ మాల్ నందు 4th ఫ్లోర్‌లో 2100 Sft. కమర్షియల్ షాప్ నెం.401 లీజుకు ఇవ్వబడును. ✆ 94402 44704.

PROPERTY FOR SALE

Urgent Sale Brand New 4 Star FC Hotel 27 Cr Tourism Hotspot Alleppey Kerala. ✆ 7034608000, 8848252330.

TO LET

కర్నూలులో నంద్యాల చెక్ పోస్ట్ దగ్గర విశ్వసాయి రెసిడెన్సి ఎ-బ్లాక్ లో ఆధునిక వసతులతో 3 BHK ఫ్లాట్ బాడుగకు కలదు. సంప్ర: 94402 92702.

JOBS

బెంగుళూరులోని ప్రముఖ ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు. జీతం: 21,000, అర్హత: ఇంటర్, డిగ్రీ, పీజీ, వివరాలకు: టీజీర్ ఇన్ఫో సొల్యూషన్స్, BTM లేఔట్ 1st స్టేజ్, బెంగుళూరు. Ph/ వాట్సాప్: 97392 11135, 95136 13535. ఇంటర్వ్యూకి ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్స్, పాన్ కార్డ్, ఆధార్ 1 సెట్ జిరాక్స్ & 3 ఫోటోలతో రావాలి.

కర్నూలులో కీర్తి సోలార్ నందు పనిచేయుటకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర॥ Cell: 84668 87348.

కర్నూలు నందు కన్‌స్ట్రక్షన్ వర్క్ చేయుటకు డిప్లొమా ఇన్ సివిల్ చేసి కన్‌స్ట్రక్షన్ నందు 2 సం॥ అనుభవం గల వారు కావలెను. ✆ 98858 88313.

కర్నూలులోని ఇంటర్నేషనల్ క్లాసిక్ హోమియోపతి హాస్పిటల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (F) కావలెను. జీతం: 5 వేలు. సంప్ర: 91600 08833.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

వరద సమస్యలు పరిష్కరిస్తాం

◆ 'ఈనాడు' ఆధ్వర్యంలో వాక్ విత్ కమిషనర్

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆత్మకూరు పురపాలక సంఘంలో వరదతో తలెత్తిన సమస్యలు పరిష్కరిస్తామని కమిషనర్ రమేష్‌బాబు స్పష్టం చేశారు. రెండు రోజుల క్రితం సంభవించిన తుపాను వల్ల వరద ముంపునకు గురైన కాలనీల్లో 'ఈనాడు' ఆధ్వర్యంలో వాక్ విత్ కమిషనర్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ముంపు కాలనీలైన ఇందిరానగర్, గరీబ్‌నగర్, ఏకలవ్యనగర్, లక్ష్మీనగర్, ఆర్టీటీకాలనీ, ఎస్సీజీ, ఏబీఎంపాలెంలో పర్యటించి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.

కమిషనర్ రమేష్‌బాబుకు వర్షపు నీటిని చూపుతున్న మహిళ

?: ఇందిరానగర్‌లో వరద నీరు ప్రవహిస్తూనే ఉంది. సమస్యపై శాశ్వత పరిష్కారం చేపట్టాలి. - కేశవులు, ఇందిరానగర్.

✔: మురుగు కాల్వల నిర్మాణం చేపడతాం.

?: ఎస్సీజీపాలెం పాఠశాల పక్కన ఉన్న కల్వర్టు వద్ద వరదకు కొట్టుకొచ్చిన వ్యర్థాలు పేరుకుపోయాయి. దుర్వాసన వెదజల్లుతోంది. - దేవిడ్, ఎస్సీజీపాలెం.

✔: సిబ్బందిని పంపి వ్యర్థాలను వెంటనే తొలగిస్తాం.

?: ఆర్టీటీకాలనీలో అంతర్గత రహదారి లేదు. మట్టి రోడ్డుపై నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. - లక్ష్మీదేవి, ఆర్టీటీకాలనీ.

✔: సిమెంటు రహదారి నిర్మాణంపై పరిశీలిస్తాం.

?: దుద్యాల రస్తా లేఅవుట్‌లో మోకాళ్ల లోతులో వరద నీళ్లు నిలిచి ఉన్నాయి. రాత్రి పాములు సంచరిస్తున్నాయి. వీధి దీపాలు ఏర్పాటు చేయాలి. - షేక్ అబ్దుల్లా, దుద్యాల రస్తా.

✔: వీధి దీపాలు అమర్చుతాం.

?: పోలీసు స్టేషను, గౌడు కేంద్రంలో నీరు అధికంగా నిలుస్తుంది. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - మహబూబ్, వ్యాపారి.

✔: తాత్కాలికంగా కాల్వలు తవ్వి వర్షపు నీటిని తొలగిస్తాం.

?: గరీబ్‌నగర్, వెంకటేశ్వరస్వామి దేవాలయం ప్రాంతాల్లో ఖాళీ స్థలాల్లో నీరు నిలిచింది. - ఖాజా, గరీబ్‌నగర్.

✔: ఖాళీ స్థలం యజమానులకు నోటీసులు జారీ చేస్తాం.

?: రహ్మత్‌నగర్‌లో అంతర్గత రహదారి అసంపూర్తిగా ఉంది. రాకపోకలు ఇబ్బందిగా ఉంది. - బాషా, రహ్మత్‌నగర్.

✔: సిమెంటు రహదారి నిర్మాణం పూర్తి చేస్తాం.

?: ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా కాల్వకు అడ్డుగా సిమెంటు పైపు అమర్చారు. దీంతో నీటి ప్రవాహ వేగం తగ్గిపోయి వరద పెరుగుతుంది. - సుబ్బయ్య, అర్బన్‌కాలనీ.

✔: సిమెంటు పైపు తొలగిస్తాం.

?: ఏకలవ్యనగర్‌లో వరద నీరు తొలగిన తర్వాత పారిశుద్ధ్యం లోపించింది. రోగాలు వచ్చే అవకాశం ఉంది. - నరేష్, ఏకలవ్యనగర్.

✔: గుండ్లకమ్మవాగు వెంబడి బ్లీచింగ్ పొడరు చల్లిస్తాం. వర్షపు నీటిని తొలగిస్తాం: రమేష్‌బాబు, కమిషనరు పట్టణంలోని లోతట్టు, ముంపు ప్రాంతాల్లోని వర్షపు నీటిని యుద్ధప్రాతిపదికన తొలగిస్తాం. పదిమంది పురపాలక కార్మికులతో ఒక బృందం ఏర్పాటు చేశాం. నిల్వ నీరు, కాల్వల్లో పూడిక, మట్టికుప్పలు, రాళ్లు తొలగిస్తూ వరద నీటిని బయటకు పంపుతున్నాము. వర్షపు నీరు నిలిచిన ప్రాంతాల్లో బ్లీచింగు పొడరు, వేస్ట్ ఆయిల్ చల్లించి వ్యాధులు రాకుండా చూస్తున్నాం.

నంద్యాల

•నంద్యాల •నందికొట్కూరు •శ్రీశైలం •పాణ్యం

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

నందికొట్కూరు, న్యూస్‌టుడే: ట్రాఫిక్ నిబంధనలపై అందరికీ అవగాహన ఉండాలని కళాశాల ప్రధానాచార్యులు రవి పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలు ఉపకరిస్తాయన్నారు. సీఐ ప్రవీణ్‌కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుస్మిత, ప్యానల్ న్యాయవాదులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కలుషిత జలం.. తాగితే రోగం

◆ వరద ప్రభావంతో ప్రజలకు ఇబ్బందులు

పరిశీలన

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలో నీటిశుద్ధి ప్రక్రియ అస్తవ్యస్తంగా మారింది. ఫిల్టరేషన్ చేసిన తర్వాత నీటిని సరఫరా చేయాల్సి... చేయడం లేదని విమర్శలున్నాయి. నీటి ట్యాంకులను శుభ్రం చేయకపోయినా చేసినట్లు రాస్తున్నారు. చాలా ప్రాంతాల్లో నీరు రంగుమారి, వాసన వస్తోంది.

◆ శ్యాంనగర్‌లో సుమారు వేయి మంది జనాభా ఉన్నారు. శ్యాంనగర్ ప్రాంతాన్ని వరద ముంచెత్తింది. మూడు రోజుల నుంచి తాగునీరు వాసన వస్తుందని స్థానికులు చెబుతున్నారు.

◆ చాంద్‌బాడలో 2,500 మంది నివసిస్తున్నారు. మూడు రోజులుగా నీరు రంగుమారి వస్తోందని స్థానికులు చెబుతున్నారు. ఈ నీటిని తాగడంతో రోగాల బారిన పడే అవకాశం ఉందని వాపోతున్నారు.

పైపులైను గుంతల్లో మలినం

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆత్మకూరు పట్టణంలో పాత పైపులైన్లకు తరచూ రంధ్రాలు ఏర్పడుతుండటంతో మరమ్మతుల కోసం గుంతలు తవ్వి వదిలేశారు. ఈ గుంతల్లో నీరు నిలిచి కలుషితమై కుళాయిల ద్వారా సరఫరా అవుతున్నాయి. అధికారులు వెంగళరెడ్డినగర్, రహ్మత్‌నగర్, చెంచుకాలనీల్లో ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్నారు.

◆ రహ్మత్‌నగర్‌లో టింబర్ డిపో వద్ద పైపులైను మరమ్మతుల కోసం గుంత తవ్వారు. దానిలో నీళ్లు నిలిచి, మలినమవుతున్నాయి. రంగుమారిన, దుర్వాసనతో కూడిన నీటి సరఫరా జరుగుతోంది.

◆ వెంగళరెడ్డినగర్‌లో పైపులైను మరమ్మతుల కోసం తవ్విన గుంతల్లో నీరు నిలుస్తుంది. తాగునీరు కలుషితమై సరఫరా కావడంతో కాలనీవాసులకు చర్మ సంబంధమైన రుగ్మతలు వస్తున్నాయి.

ఆత్మకూరులో గుంతలో నిలిచిన వర్షపు నీరు

రెండు రోజులు మురుగే..

నందికొట్కూరు, న్యూస్‌టుడే: నందికొట్కూరు పురపాలక సంఘంలో కుళాయిల ద్వారా రెండు రోజులు మురుగు నీరు సరఫరా అయ్యింది. మల్లాల ట్యాంకు నుంచి వచ్చే నీరు బురదగా వస్తోంది. రెండు రోజులు ఆయా కాలనీ వాసులు ఇబ్బందులు పడ్డారు. దీంతో వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకున్నారు. ఫిల్టరేషన్, బ్లీచింగ్ చేసి సరఫరా చేస్తున్నారు. మొదట నీళ్లు బురదగా వచ్చాయని, నేడు శుభ్రంగా వస్తున్నాయని ఏఈ, సీవేజ్ పాలెంకు చెందిన కాలనీ వాసులు తెలిపారు.

నీరు వాసన వస్తోంది: బషీరున్, శ్యాంనగర్

మూడు రోజులుగా తాగునీరు వాసన వస్తోంది. అధికారులు శుద్ధి చేయకుండా వదులుతున్నారు. ఈ నీటిని తాగితే రోగాల బారిన పడే ప్రమాదముంది.

రంగుమారి సరఫరా: జబీవుల్లా, చాంద్‌బాడ

నీరు రంగుమారి వస్తోంది. దీంతో కొద్దిసేపు నీటిని వదిలిన తర్వాత వడగట్టి పట్టుకుంటున్నాం. అధికారులు శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలి.

మేమున్నాం.. మీకు తోడుగా..
(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

మిడుతూరు, న్యూస్‌టుడే: ?: మిడుతూరులో రాత్రి పూట విద్యుత్తు సమస్య వస్తే పరిష్కరించేందుకు లైన్‌మెన్ లేడు. - ఉమాపతి, మిడుతూరు.

?: మిడుతూరు సహకార సంఘం మలుపు వద్ద విద్యుత్తు నియంత్రికకు కంచె ఏర్పాటు చేయలేదు. - నాయుడు, బీసీ కాలనీ, మిడుతూరు.

✔: ప్రభుత్వ అనుమతితో లైన్‌మెన్‌ను అందుబాటులో ఉంచుతాం. త్వరలోనే కంచె ఏర్పాటు చేస్తాం. - క్రాంతి కుమార్, విద్యుత్తు శాఖ ఏఈ, మిడుతూరు మండలం.

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: కప్పలకుంట-ఆదర్శ నర్సింగ్ హోం రహదారిలోని దేవాలయం వద్ద చేతిపంపు పని చేయటం లేదు. - శ్రీను, వ్యాపారి.

సమాధానం: చేతిపంపునకు మరమ్మతులు చేయిస్తాం. - షాహీర్ బాషా, ఏఈ.

?: సాయిబాబానగర్‌లో దేవాలయం వెనుక వీధి దీపం వెలగడం లేదు. - వెంకటరమణ, స్థానికుడు.

✔: వీధి దీపానికి మరమ్మతులు చేయిస్తాం. - రమేష్‌బాబు, కమిషనర్.

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని ఫాతిమనగర్, కోటవీధిలో కాల్వల్లో మురుగు పేరుకుపోయింది. - సుబ్బయ్య, వెంకటరాజు, స్థానికులు.

?: పట్టణంలోని రంగరాజు వీధిలో కుక్కల బెడద అధికమైంది. - సునీల్, స్థానికుడు.

✔: కాల్వలు శుభ్రం చేయిస్తాం. త్వరలోనే కుక్కలు పట్టిస్తాం. - లక్ష్మీనారాయణశర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ?: మండలంలోని ఎస్ కొత్తూరు గ్రామంలో దోమల బెడద అధికమైంది. - బాలు, స్థానికుడు

✔: దోమల నివారణకు చర్యలు చేపడుతాం. - వెంకటేశ్వర్లు, ఈవోఆర్డీ, పాణ్యం

యాజమాన్య పద్ధతులతో పంటలను కాపాడుకోండి

పసుపు పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త డాక్టర్ రాగూర్‌నాయక్

మహానంది, న్యూస్‌టుడే: యాజమాన్య పద్ధతులు పాటించి పంటలను కాపాడుకోవాలని మహానంది ఫారంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన పరిశోధనా స్థానం అధిపతి డాక్టర్ సీహెచ్ కిశోర్‌కుమార్ పేర్కొన్నారు. మహానంది మండలంలోని గోపవరం, గాజులపల్లె, బుక్కాపురం, తమడపల్లె గ్రామాల్లోని రైతులు సాగుచేస్తున్న అరటి, పసుపు, బొప్పాయి వంటి పంటలను శాస్త్రవేత్తలు డాక్టర్ రాగూర్‌నాయక్, డాక్టర్ హేమాద్రి, డాక్టర్ దీప్తిలతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. పొలాల్లో నిలిచిన నీటిని బయటకు పంపాలన్నారు. అరటిలో ఒరిగిపోయిన మొక్కలను మట్టి ఎగతోసి నిలపాలన్నారు. సిగటోకా మచ్చతెగులు రాకుండా ప్రొపికొనజోల్ 1 మి.లి. లీటర్ల నీటికి జిగురు కలిపి పిచికారీ చేయాలన్నారు. పసుపులో దుంపకుళ్లు ఆశించకుండా ఆక్సిక్లోరైడ్ 3 గ్రా. లీ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు.

ఒరిగిన స్తంభాలు... భయాందోళనలో జనాలు

ఆత్మకూరు-దుద్యాల మధ్య భవనాశి వాగు ఉంది. ఆ వాగు వంతెన వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు ఒరిగాయి. తీగలు వంతెనపై కిందికి వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. వాహనదారులు వాటి అంచున వెళ్లాల్సి వస్తోంది. ఆ మార్గంలో నిత్యం చాలా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. అక్కడ ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకముందే అధికారులు మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, ఆత్మకూరు

ఆరబెట్టి విక్రయాలు

రెండు రోజులుగా వర్షం తెరిపినివ్వడంతో రైతులు తడిసిన ధాన్యాన్ని ఆరబెడుతున్నారు. ఎండిన ధాన్యాన్ని వ్యాపారులు కొనుగోలు చేస్తుండటంతో విక్రయాలు జోరందుకున్నాయి. మద్దతు ధర పతనం కావడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ఓ రకం వడ్లు రూ.1350, మొక్కజొన్న రూ.1700లకు విక్రయించారు. - న్యూస్‌టుడే, ఆత్మకూరు

మద్యం డిపోను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణ శివారులోని ఏపీ ఎస్‌బీసీఎల్, ఐఎంఎఫ్ఎల్ మద్యం డిపోను జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డిపోలో ఉన్న మద్యం నిల్వలను అడిగి తెలుసుకున్నారు. ప్లాట్లను పరిశీలించి ఓపెనింగ్ బ్యాలెన్స్ తెలుసుకున్నారు. డిపోలోని దస్త్రాలను తనిఖీ చేసిన ఆయన డిపో సేల్స్, ఏపీ సురక్ష యాప్ గురించి అడిగి తెలుసుకున్నారు. డిపో మేనేజరు నాగేష్‌కుమార్, సూపర్‌వైజర్ కోటిరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల స్ఫూర్తితో పనిచేయాలి

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: పోలీసు అమరవీరుల స్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని డీఎస్పీ రామాంజి నాయక్ పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా శుక్రవారం పోలీసు స్టేషన్ల ఆవరణలో ప్రతిజ్ఞ నిర్వహించి ర్యాలీ చేపట్టారు. డీఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు శాంతి భద్రతలు కల్పించటంలో పోలీసుల పాత్ర ప్రాముఖ్యమైందన్నారు. కార్యక్రమంలో సీఐలు రాము, సురేష్ కుమార్‌రెడ్డి, ఎస్సై నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న డీఎస్పీ రామాంజినాయక్

సంక్షిప్త సమాచారం

నందికొట్కూరు: బ్రాహ్మణకొట్కూరు పంచాయతీ కార్యదర్శి శాంతయ్య డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి పొందినట్లు ఎంపీడీవో సుబ్రహ్మణ్య శర్మ తెలిపారు. ఈ సందర్భంగా శాంతయ్యను వారు అభినందించారు.

పాణ్యం గ్రామీణం: పాణ్యం పరిధిలో శుక్రవారం తహసీల్దారు నరేంద్రనాథ్‌రెడ్డి పంట నమోదు వివరాలను పరిశీలించారు.

నంద్యాల గ్రామీణం: మండలంలోని చాపిరేవుల గ్రామంలో క్రైస్తవ సోదరులు జపమాల రాణి పండగ శుక్రవారం నిర్వహించారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

గడివేముల: గడిగరేవుల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదవీవిరమణ చేసిన ఉపాధ్యాయురాలు దారా పుష్పకుమారిని శుక్రవారం సన్మానించారు. జిల్లా విద్యాధికారి జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

నంద్యాల రైతునగరం: చామకాల్వ, కుందూనది, మద్దిలేరువాగుల వెంట రక్షణ గోడలు నిర్మించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ డిమాండు చేశారు.

నంద్యాల రైతునగరం: ఐఎంఏ నంద్యాల జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన డా.మహమ్మద్ రఫీని దివ్యాంగ సంఘాల నాయకులు సన్మానించారు.

శ్రీశైలం ఆలయం: శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లను సినీ నటుడు(ఛత్రపతి చిత్రం) శేఖర్ దర్శించుకున్నారు.

నంద్యాల పట్టణం: రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మనియార్ ఖలీల్‌ను తెదేపా కార్యకర్తలు సన్మానించారు.

నంద్యాల పట్టణం: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వీసీహెచ్.ప్రసాదరావు ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా అధ్యాపకులు, సిబ్బంది సన్మానించారు.

సున్నిపెంట సర్కిల్: మహాత్మా గాంధీ జ్యోతిరావు పులే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల గురుకుల సంక్షేమ పాఠశాలలో తొమ్మిది, పది తరగతిలో వృత్తి విద్యలో భాగంగా ఎలక్ట్రానిక్స్ చదివే విద్యార్థులను స్థానిక పాలిటెక్నికల్ కళాశాలలో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ల్యాబ్‌లు, పరికరాలపై పాలిటెక్నికల్ అధ్యాపకుడు మహమ్మద్ ఇర్షాద్ శుక్రవారం అవగాహన కల్పించారు.

ఆత్మకూరు: వడ్లరామాపురం గ్రామం మంల్లెలమ్మ చెరువుకు మరోమారు గండి పడింది. రెండు రోజుల క్రితం గండి పడింది. మళ్లీ శుక్రవారం పడటంతో రైతులు పూడ్చివేశారు. సీఐ రాము, రెవెన్యూ అధికారులు పరిశీలించారు.

పగిడ్యాల: నెహ్రూనగర్ గ్రామంలో మండల వ్యవసాయ అధికారి మురళీధర్ పొలం బడి కార్యక్రమం నిర్వహించి రైతులకు ఇండిగ్యాప్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

నంద్యాల పట్టణం: వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ రవీంద్రనాథరెడ్డి ఉద్యోగులను దూషించారని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కోశాధికారులు కె. నాగేంద్రప్ప, శ్రీనివాసులు నిరసన చేపట్టారు.

నంద్యాల రైతునగరం: అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.20 వేలు ఇవ్వాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ డిమాండు చేశారు. పట్టణంలోని నరసింహయ్య భవన్‌లో శుక్రవారం ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు మార్కు అధ్యక్షతన నిర్వహించారు.

శ్రీశైలం ఆలయం: శ్రీశైలంలో నిర్మించిన బి.టి.రోడ్లను శుక్రవారం అధికారులు తనిఖీ చేశారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం సీఎంఆర్ఎఫ్ ద్వారా 32 మందికి రూ.12,57,504ల చెక్కులు పంపిణీ చేశారు.

లబ్ధిదారులతో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు.

మహానంది: సీఎం సహాయ నిధి కింద రూ.12.57 లక్షలు మంజూరు అవ్వగా.. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, సర్పంచి అస్లాంబాషాలు శుక్రవారం ఆత్మకూరులోని తెదేపా కార్యాలయంలో ఓబులేస్‌కు రూ.1,40,000ల చెక్కును అందజేశారు.

పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

నంద్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఆదేశాల మేరకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేస్తున్నట్లు నంద్యాల మార్కెట్‌యార్డు ఛైర్మన్ హరిబాబు అన్నారు. నంద్యాలలో ఛైర్మన్ హరిబాబుతోపాటు జిల్లా ట్రేడ్ మార్కెటింగ్ అధికారి రెహమాన్, ఉప మార్కెట్ సంచాలకులు కల్పన, అధికారులు మురారి పవన్ ఆగ్రోటెక్ మిల్లులో శుక్రవారం పత్తి కొనుగోలను ప్రారంభించారు. ఈనెల 3వ తేదీ నుంచి రైతులు పత్తి పంటను తీసుకురావాలన్నారు. మార్కెట్‌యార్డు సిబ్బంది శేషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవంలో ఛైర్మన్ హరిబాబు, మార్కెట్‌యార్డు అధికారులు

రహదారులకు మరమ్మతు చేయాలి

నందికొట్కూరు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాలను కలిపే రహదారులు దెబ్బతిన్నాయని, వాటికి వెంటనే మరమ్మతులు చేపట్టి సమస్య లేకుండా చూడాలని పీఆర్ అధికారులకు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య సూచించారు. స్థానిక మార్కెట్ యార్డులోని ఛైర్మన్ ఛాంబర్‌లో ఎమ్మెల్యే పీఆర్ అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. మొంథా తుపాను వల్ల రహదారులపై నీరు ప్రవహించడంతో భారీగా గోతులు ఏర్పడ్డాయన్నారు. వాటికి వెంటనే మరమ్మతులు చేపట్టాన్నారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని సాయిబాబానగర్ సమీపంలోని సీపీఐ కార్యాలయం వద్ద శుక్రవారం ఏఐటీయూసీ నాయకులు జెండాను ఆవిష్కరించారు.

కార్యక్రమంలో నాయకులు

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య మాట్లాడుతూ..భవిష్యత్ పోరాటాల కోసం నవంబర్ 9న నంద్యాలలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించి కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. బాబాఫక్రుద్దీన్, నాగరాముడు, బి. శ్రీనివాసులు, డి. శ్రీనివాసులు, సుశీలమ్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

భారత హాకీ శతాబ్ది ఉత్సవాలు 7న

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: భారత జాతీయ హాకీ శతాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని ఎస్పీజీ పాఠశాల మైదానంలో ఈనెల 7వ తేదీన నంద్యాల హాకీ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు హాకీ రాష్ట్ర అధ్యక్షుడు చాణిక్యరాజు అన్నారు. క్రీడా సమాఖ్య కార్యాలయంలో సమావేశమై మాట్లాడారు. భారత హాకీ శతాబ్ది ఉత్సవాల నిర్వహణలో భాగంగా గిన్నిస్ బుక్ రికార్డులో నమోదు కోసం దేశవ్యాప్తంగా ఈనెల 7వ తేదీన వేయి హాకీ మ్యాచ్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డా.రవికృష్ణ, సభ్యులు పాల్ రాజారావు, ముత్యంరాజు, దివాకర్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

జనాభా లెక్కల పైలెట్ ప్రాజెక్టుగా మహానంది మండలం ఎంపిక

మహానంది, న్యూస్‌టుడే: జనాభా లెక్కల పైలెట్ ప్రాజెక్టుగా మహానంది మండలాన్ని ఎంపిక చేసినట్లు తహసీల్దార్ పీ రమాదేవి స్పష్టం చేశారు. రెవెన్యూ కార్యాలయంలో సిబ్బందితో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ఈ పైలెట్ ప్రాజెక్టులో హౌస్‌లిస్టింగ్ బ్లాక్ 65, ఎన్యూమరేటర్లుగా 67మంది, సూపర్‌వైజర్లుగా 11 మందిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. వీరికి నవంబర్ 4, 5, 6 తేదీల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.

మహానందీశునికి ఐఎఫ్ఎస్ పూజలు

మహానంది, న్యూస్‌టుడే: మహానంది పుణ్యక్షేత్రానికి ప్రకాశం జిల్లా గిద్దలూరు ఐఎఫ్ఎస్ అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్టు టైగర్ నిషాకుమారి కుటుంబ సభ్యులతో కలిసి వచ్చారు. శుక్రవారం రాత్రి ఆలయ పర్యవేక్షకులు పసుపుల సుబ్బారెడ్డి స్వాగతం పలికారు. గంగా కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివార్లను అభిషేకించి, అర్చించారు. అలంకార మండపంలో వేదపండితులు సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

కుటుంబసభ్యులతో ఆశీర్వాదం పొందుతున్న నిషాకుమారి

పంట పొలాలు చూపించండి

గడివేముల, న్యూస్‌టుడే: మొంథా తుపానుతో నష్టపోయిన రైతులు పంట నష్టపరిహారం కోసం దెబ్బతిన్న పంటలను చూపించాలని వ్యవసాయాధికారి పవన్‌కుమార్ తెలిపారు. గడివేములలో శుక్రవారం ఎంపీపీ నాగమద్దమ్మ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య

మాట్లాడుతున్న ఎంపీడీవో వాసుదేవగుప్తా

సమావేశంలో ఆయన మాట్లాడుతూ..గ్రామాల్లో వ్యవసాయ సిబ్బందికి పంటపొలాలను చూపించాలని సూచించారు. వచ్చేనెలలో అన్నదాత సుఖీభవ నిధులు విడుదలవుతాయన్నారు. ఎంపీడీవో వాసుదేవగుప్తా మాట్లాడుతూ ఎంపీటీసీ సభ్యులకు గౌరవవేతనం జూన్ వరకు ఇస్తామన్నారు. మార్కెట్‌యార్డు ఛైర్మన్ అంగజాల గీత, తహసీల్దారు వెంకటరమణ పాల్గొన్నారు.

పటేల్ జీవితం స్ఫూర్తిదాయకం

నందికొట్కూరులో విగ్రహానికి పూలమాల వేస్తున్న పురపాలక ఛైర్మన్ బేబీ

సర్దార్ వల్లభ్‌భాయి జయంతి వేడుకలను నంద్యాల, నందికొట్కూరు, పాణ్యం, శ్రీశైలం నియోజకవర్గాల్లో శుక్రవారం నిర్వహించారు. ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వక్తలు మాట్లాడుతూ.. పటేల్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని ఆయన సేవలను కొనియాడారు. – న్యూస్‌టుడే బృందం

శ్రీశైలాన్ని మార్కాపురం జిల్లాలో కలపాలి

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: శ్రీశైలం మండలాన్ని కొత్తగా ఏర్పడే మార్కాపురం జిల్లాలో కలపాలని శ్రీశైలం మండల ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి, సీపీఐ పార్టీ ప్రధాన కార్యదర్శి పులిరాజులు పేర్కొన్నారు. సున్నిపెంటలోని స్వామిరెడ్డి భవనం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు శుక్రవారం ర్యాలీగా వెళ్లి అక్కడ నిరసన తెలిపారు. రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు.

◆ సున్నిపెంటలోని స్వామిరెడ్డి భవనంలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ నంద్యాల ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు
S.O.P.No 9/2025
షేక్ జరీనా బేగం మరియు ఇతరులు ..పిటీషనర్లు
వర్సెస్
సూపరింటెండింగ్ ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్, కర్నూలు ... రెస్పాండెంటు
రెస్పాండెంటుకు నోటీసు
ప్రతివాది: సూపరింటెండింగ్ ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్, (I & CAD) కర్నూలు పోస్టు & జిల్లా.
పై నెంబరు గల సక్సేషన్ పిటిషన్ నందు 1, 2వ వాదులకు భర్త మరియు ఇతర వాదులకు తండ్రి అయిన లేట్ S.Md.ఇబ్రహీం బాష గారు, మీ కార్యాలయం నందు ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేస్తూ ఉద్యోగంలో ఉండగానే చనిపోయినందున, వారికి డెత్ బెనిఫిట్స్ రూపాన రావలసిన గ్రాట్యుటీ, సెలవు జీతము, G.P.F. వగైరాల మొత్తం 18,53,140-00 రూపాయలు రాబట్టు కొనుటకుగాను రెస్పాండెంటు అయిన మీపై పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు. కావున ఈ పిటిషన్ నందు మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు నందు స్వయముగా కానీ, లాయర్ ద్వారా కానీ 17-11-2025వ తేదీన ఉదయం 10-30 గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ యందు ఏకపక్షంగా తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.
కోర్టువారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేదీ: 17-11-2025
సం/- షేక్ నూమన్ బాషా/సయ్యద్ సర్దార్
పిటిషనర్ పరం న్యాయవాదులు, నంద్యాల.
సెల్: 93926 14888.

ముంచేసిన మునగ

నందికొట్కూరు గ్రామీణం, నంద్యాల వ్యవసాయం న్యూస్‌టుడే: వేల పెట్టుబడి పెట్టి సాగు చేసిన మునగ చెట్లు మొంథా తుపాను తీవ్రతకు నేలకు కూలడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పెద్దగైన చెట్లు ఒక్కసారిగా నేలకు వాలాయి. దాంతోపాటు ఏరు కుల్లు తెగులు సోకి చెట్లు చనిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నంద్యాల జిల్లాలో 650 ఎకరాల్లో మునగ తోటలు సాగు చేశారు. అత్యధికంగా కొత్తపల్లి 280, మహానంది 150, శిరివెళ్ల 80 ఎకరాల్లో సాగు చేశారు. చెట్లు వేపుగా పెరిగి పూత దశలో ఉన్నాయి. వర్షాలకు పూత, ఆకు రాలిపోతున్నాయని రైతులు చెబుతున్నారు. మొక్క దశ నుంచి మందులు పిచికారీ చేసి కాపాడుకోగా.. కాపు దశలో నేలకు వాలడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు రూ.50వేల వరకు ఖర్చు పెట్టామని, నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.


నేలకూలిన మునగ చెట్లు

400 చెట్లు కులాయి


ముర్తుజావలి, ముసలిమడుగు రైతు

ఎనిమిది ఎకరాల్లో మునగ సాగు చేశాను. ఎకరాకు రూ.4లక్షలు పెట్టుబడి పెట్టాను. పంట పూత దశలో ఉంది. వర్షాలకు 400చెట్లపైనే నేలకు ఒరిగాయి. కాపు దశలో చెట్లు కూలడంతో తీవ్రనష్టం వాటిల్లుతుంది. మిగతా చెట్లకు ఆకు, పూత రాలిపోతుంది. మునగ నష్టాలతో ముంచేసేలా ఉంది. ప్రభుత్వం ఆదుకోవాలి.

రైతులకు పరిహారం అందేలా చూస్తాం

మహానంది, న్యూస్‌టుడే: మొంథా తుపానుతో నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందేలా చూస్తామని మండల వ్యవసాయాధికారి బీ నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. మహానంది మండలంలోని ఆయా గ్రామాల్లో పడిపోయిన వరి పంటలను పరిశీలించారు. ప్రభుత్వానికి నివేదికలు పంపి సాయం అందజేయడానికి కృషిచేస్తామన్నారు. ఏఈవో శ్రీనివాసరెడ్డి, వీఏఏ మంజులతోపాటు రైతులు పాల్గొన్నారు.

బండిఆత్మకూరు: నీటమునిగిన పంటలను మండల తాత్కాలిక వ్యవసాయాధికారి లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఆయా రైతుసేవా సిబ్బంది పరిశీలించి, పంటనష్టాన్ని అంచనా వేశారు.

నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలి

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: పంటలు నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని పాణ్యం, తొగర్చేడు, మద్దూరు, ఎస్ కొత్తూరు, అనుపూరు గ్రామాల్లో పర్యటించి దెబ్బతిన్న పంటలను శుక్రవారం పరిశీలించి రైతులతో

పంటలను పరిశీలిస్తున్న రాంభూపాల్‌రెడ్డి

మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

కొత్తపల్లి: ముసలిమడు, పెద్దగుమ్మడాపురం గ్రామాల్లో మునగ తోటలను ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ పరిశీలించారు. ప్రభుత్వం ఆదుకోకుంటే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

నంద్యాల గ్రామీణం: కానాల, తొగడ్చేడు, పుసులూరు, మిట్నాల, తెల్లపురి తదితర గ్రామాల్లో పంటలను మాలమహానాడు జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి పరిశీలించారు. నష్టపోయిన రైతులందరికీ నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశాడు.

పత్రికా ప్రకటన
ఇందుమూలముగా ఆత్మకూరు యావత్ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లైయింట్ అయినటువంటి తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి మండలం, కొప్పవరం గ్రామ కాపురస్తులు కర్రి సూర్యనారాయణ రెడ్డి గారి కుమారుడు కర్రి హరివెంకటకృష్ణా రెడ్డి గారు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా:
మా క్లయింట్లు నంద్యాల జిల్లా, ఆత్మకూరు మండలము మరియు గ్రామ కాపురస్తులు అయినటువంటి 1.మోమిన్ అబ్దుల్ సలాం, 2.మోమిన్ ముస్తఫా, 3.మోమిన్ షాబీర్ హుస్సేన్, 4.MAK జిలాని మరియు 5.మోమిన్ ఇస్మాయిల్ వారు వారి యొక్క తండ్రి కీర్తిశేషులు మోమిన్ ముర్తుజా సాహెబ్ గారి వద్ద నుండి వారసత్వంగా సంక్రమించినటువంటి క్రింద కనపరచిన వ్యవసాయ భూమిని కొనుగోలు చేయుటకు ఒప్పందం చేసుకునియున్నారు. సదరు క్రయమునకు ఎవరికైనను ఏ విధమైన అభ్యంతరములు ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి 10 రోజులలో లిఖితపూర్వకముగా ఈ దిగువ కనపరిచినటువంటి చిరునామాకు తెలియజేయవలెను. అట్లు ఏవిధమైన అభ్యంతరములు గడువు లోపున రానియెడల, మా క్లయింట్లు షెడ్యూలు ఆస్తిని రిజిస్టరు చేయించుకోగలరని తదుపరి వచ్చు అభ్యంతరములు ఏమినీ మా క్లయింట్లకు బైండు చేయవని తెలియజేయడమైనది.
షెడ్యూలు
నంద్యాల జిల్లా, ఆత్మకూరు మండలము మరియు ఆత్మకూరు సబ్ రిజిస్ట్రీ, సిద్దాపురం గ్రామములోని సర్వే నెంబరు: 103/1B లో 4.64 ఎకరాలు మరియు సర్వే నెంబర్ 105లో 10.36 ఎకరాలు వెరసి మొత్తం 15 ఎకరాలు.
Sd/- RAMAVATHA BALARAM NAIK
M.A., LL.M., Advocate
H.No.1-34-55/3, Swaraj Nagar
Atmakur Town and Mandal, Nandyal Dist.
Cell No: 98858 58608.

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

కార్తిక వనభోజనం 2న

బనగానపల్లి, న్యూస్‌టుడే: శాలివాహన (కుమ్మరి) సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నవంబరు 2న కార్తిక వన భోజనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు సురేష్ తెలిపారు. ఇందుకు సంబంధించిన గోడ పత్రికలను ఆయన సంఘం నాయకులతో కలిసి శుక్రవారం విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ..ఆళ్లగడ్డ రోడ్డులోని సాయిబాబా ఆలయం పక్కన కార్తిక వనభోజనం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

నాణ్యత లేకపోతే చర్యలు

గొర్లగుట్ట(బేతంచెర్ల), న్యూస్‌టుడే: సిమెంట్ రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే చర్యలు తప్పవని క్వాలిటీ కంట్రోల్ ఏఈ కె.భాస్కర్ అన్నారు. గొర్లగుట్ట, రుద్రవరం, బేతంచెర్ల, సిమెంట్‌నగర్ గ్రామాల్లో పల్లె పండగ పథకం కింద రూ.40 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను క్వాలిటీ కంట్రోల్ అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు.

అంతర్జాతీయ క్రీడా పోటీలకు ఎంపిక

సంజామల, న్యూస్‌టుడే: సంజామల ప్రభుత్వ ఉన్నత పాఠశాల పీడీ బాషా అంతర్జాతీయ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు షబ్బీర్ హుసేన్ తెలిపారు. హెచ్ఎం మాట్లాడుతూ.. ఈ ఏడాది మార్చిలో బెంగళూరులో జరిగిన 45వ జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో బాషా 40 ప్లస్ కేటగిరీ హైజంప్, షాట్‌పుట్ క్రీడల్లో ప్రతిభ కనబరిచారన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574316
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లి: 80085 73763

?: బేతంచెర్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో కోవెలకుంట్ల కోఆపరేటివ్ బ్యాంకు సమీపంలో వీధి దీపం వెలగడం లేదు. - కాలనీ వాసులు.
✓: సిబ్బందితో మరమ్మతులు చేయిస్తాం. - మధుసూదన్‌రెడ్డి, ఏఈ.

?: పట్టణంలోని హనుమాన్‌నగర్ కాలనీలో కల్వర్టుపైన ముళ్లపొదలు పెరిగాయి. - కాలనీ వాసులు.
✓: సిబ్బందితో ముళ్లపొదలు తొలగించి శుభ్రం చేయిస్తాం. - హరిప్రసాద్, కమిషనర్.

చాగలమర్రి: ?: చాగలమర్రి పట్టణంలోని డిగ్రీ కళాశాల సమీపంలో వర్షపు నీరు నిలిచి ప్రమాదకరంగా మారింది. - బాషా, కాలనీ వాసి.
✓: పారిశుద్ధ్య మెరుగుకు చర్యలు చేపడతాం. - ఆరోకేశ్వరి, ఈవో.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: యర్రగుంట్ల ఇస్లామ్ కాలనీలో తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు చేయాలి. - రమణయ్య.
✓: నూతన పైపులైన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాం. - అశ్విన్‌కుమార్, ఇన్‌ఛార్జి ఈవో, యర్రగుంట్ల.

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: ?: అంకిరెడ్డిపల్లె గ్రామం ఎస్సీ కాలనీలో దోమల బెడద అధికంగా ఉంది. - వెంకటేష్, కాలనీవాసి.
✓: దోమల నివారణకు చర్యలు చేపడతాం. - చంద్రమౌళేశ్వర్‌గౌడ్, డిప్యూటీ ఎంపీడీవో.

?: కొలిమిగుండ్లలోని ప్రధాన కాల్వలో మురుగు పారడం లేదు. - గంగయ్య, గ్రామస్థుడు.
✓: కాల్వను శుభ్రం చేయిస్తాం. - చంద్రమౌళేశ్వర్‌గౌడ్, డిప్యూటీ ఎంపీడీవో.

చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

బొమ్మలు గీసి.. బహుమతులు సాధించి

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ప్రతిభా పాటవ పోటీలు సృజనకు ప్రతిబింబాలని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి అన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో శుక్రవారం హనుమాన్‌నగర్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రణీద్విప(ఏడో తరగతి), కె.సుకన్య (పదో తరగతి), ఎస్.మదుచందన (పదో తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయులు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్‌రెడ్డి, మణిబాబు, ఇందుమతి, సురేంద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి

పర్యవేక్షణ లోపం.. తాగునీరు కలుషితం

పరిశీలన

పల్లెలు, పట్టణాలని తేడా లేకుండా కలుషితమైన తాగునీరే సరఫరా అవుతోంది. పైపులైన్ల లీకేజీలు, వాల్వుల వద్ద గుంతలతో నీటి వనరులు మురికిగా మారుతున్నాయి. వర్షాల నేపథ్యంలో మరింత సమస్యగా మారుతోంది. నెలలు, ఏళ్లు గడుస్తున్నా ఈ సమస్య పరిష్కారం కావడం లేదు. ఈ నీరు తాగి ప్రజలు జ్వరాన బారిన పడుతున్నారు. గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో నీటి సరఫరా పరిస్థితిపై కథనం.

ఐదు రోజులకు ఒకసారి సరఫరా

బేతంచెర్ల, న్యూస్‌టుడే: బేతంచెర్ల పట్టణంలో కొత్త బస్టాండు సమీపంలో, శేషారెడ్డి ఉన్నత పాఠశాల, పోలీసు స్టేషన్ ప్రాంతం, ముద్దవరం సత్రం సమీపంలో ప్రధాన రహదారి పక్కన ఉన్న తాగునీటి గొట్టాలు తరచూ లీకేజీకి గురవుతోంది. దీంతో వివిధ కాలనీల్లో రోజు విడిచి రోజు నీరు సరఫరా చేయాల్సి ఉండగా ఐదు రోజులకు ఒకసారి నీరు సరఫరా చేస్తుండటంతో కాలనీ వాసులు ఇబ్బందులకు గురవుతున్నారు.

◆ కొన్ని కాలనీల్లో నీటి తొట్టెలను శుభ్రం చేయడం లేదని కోటపేట, హనుమాన్‌నగర్ కాలనీవాసులు పేర్కొంటున్నారు. క్లోరినేషన్, బ్లీచింగ్ పనులు చేయడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు.

లీకేజీకి గురైనా చర్యలు శూన్యం

కేవీఎస్ కాలనీలో మురుగు కాల్వ వద్ద నీటి గొట్టాలు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: డోన్ పట్టణంలో పలు ప్రాంతాల్లో నీటి గొట్టాలు లీకేజీకి గురవుతూ నీరు వృథాగా పోతోంది. శ్రీనివాసనగర్‌లో ప్రధాన రహదారి పక్కన ప్రధాన మురుగు కాల్వలో రెండు చోట్ల ప్రధాన నీటి గొట్టాలను ఏర్పాటు చేశారు.

◆ తారకరామానగర్, కేవీఎస్ కాలనీ, ఇందిరానగర్, శ్రీరామానగర్, పాతపేట, కొండపేట తదితర కాలనీల్లో కాల్వల వద్ద నీటి గొట్టాలు దర్శనమిస్తున్నాయి. వైఎస్ఆర్ నగర్‌లో జీడీపీ నీటి గొట్టం లీకేజీకి గురైంది. రోజూ వేల లీటర్ల శుద్ధి నీరు వృథా అవుతుంది. రూ.లక్షలు ఖర్చు చేసి మరమ్మతులు చేయించినా ఫలితం లేకుండా పోతోంది.

కానరాని క్లోరినేషన్

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డలో రోజుకు 30 లక్షల లీటర్ల తాగు నీటిని ప్రజలకు సరఫరా చేస్తున్నారు. డైరెక్టు పంపింగ్ ద్వారా అందిస్తున్న నీటిని శుద్ధి చేయక పోవడం గమనార్హం. గతేడాది డయేరియా ప్రబలి నలుగురు మృతి చెందినప్పుడు కంటి తుడుపు చర్యగా డైరెక్టు పంపింగ్ బోర్లకు ఆటోమేటిక్ క్లోరినేషన్ యంత్రాలను ఏర్పాటు చేశారు. తర్వాత వాటి నిర్వహణ అటకెక్కింది.

◆ క్లోరినేషన్ లేకుండానే 65శాతం డైరెక్టు పంపింగ్ ద్వారానే పంపిణీ అవుతోంది. మరోవైపు 40 ఏళ్ల క్రితం వేసిన నీటి గొట్టపు మార్గాలు తుప్పు పట్టి ఉన్నాయి. మరోవైపు 6 లక్షల నీటి సామర్థ్యం ఉన్న రెండు నీటి తొట్టెలు కూడా 35 ఏళ్ల కిందటే నిర్మించారు. ఇవి శిథిలావస్థకు చేరుకోవడంతో పైకెక్కి ట్యాంకులను శుభ్రం చేసే పరిస్థితి లేదు.

నేడు అవుకులో మంత్రి పర్యటన

అవుకు, న్యూస్‌టుడే: మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అవుకులో శనివారం పర్యటించనున్నట్లు తెదేపా మండల శాఖ అధ్యక్షుడు ఉగ్రసేనారెడ్డి వెల్లడించారు. గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తారన్నారు. అనంతరం స్థానిక తెదేపా కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తారన్నారు.

పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఆళ్లగడ్డ క్రీడాకారులు ఎంపికైనట్లు శిక్షకుడు సుబ్బరాయుడు తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో భాగంగా సాఫ్ట్‌బాల్ క్రికెట్ పోటీలు నెల్లూరులో జరిగాయి. పోటీల్లో ఆళ్లగడ్డకు చెందిన అండర్-17 విభాగంలో రిత్విహర్షిణి, మధువర్షిణి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పట్టణానికి చెందిన హేమంత్ నాయక్ అండర్-14 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

రుద్రవరం, న్యూస్‌టుడే: రుద్రవరంలోని ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ నాగేశ్వర్‌రావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల విజయవాడలో జరిగిన కుస్తీ పోటీల్లో మహేశ్వరి ప్రతిభ చూపి కాంస్య పతకం సాధించిందన్నారు.

మొంథా మిగిల్చిన గాయం

మొంథా తుపాను రైతులకు చేదు గాయాల్ని మిగిల్చింది. అధిక వర్షాలతో ఎక్కడికక్కడ భవనాసి, వక్కిలేరు వాగులు ఉప్పొంగి ప్రవహించాయి. మండలంలో కురిసిన, ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు అధికంగా వరద ప్రవాహం చేరింది. ఫలితంగా వరద ప్రవాహానికి వాగుల సమీప పొలాలు పూర్తిగా నీటమునిగాయి. తేరుకున్నాక చూస్తే కొన్ని చోట్ల పంటలు బురదమయంగా మారిపోయాయి. మరికొన్ని చోట్ల ఇలా పంట కనిపించనంతగా బురదతోట్టుకుని కనిపిస్తున్నాయి. – న్యూస్‌టుడే, చాగలమర్రి

సూచికలు సరే.. దీపాలేవీ?

డోన్ నుంచి కర్నూలుకు వెళ్లే జాతీయ రహదారిలో పలుచోట్ల మలుపులను సూచించే బోర్డుల్లో లైట్లు వెలగడం లేదు. ఇవి కేవలం అలంకార ప్రాయంగానే ఉన్నాయి. సూచికలు ఉన్నా వాటిలో దీపాలు వెలగకపోవటంతో ఇవి ఉండి లాభమేంటో అనేది అర్థం కాని ప్రశ్నగా మారుతోంది. డోన్ పట్టణంలోకి వచ్చే మలుపు వద్ద ఏర్పాటు చేసిన సిగ్నల్ లైట్లు వెలగటంలేదు. మరమ్మతులు చేయించాలని వాహనదారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, డోన్

మూత లేని తాగునీటి ట్యాంకు

ఆళ్లగడ్డ మండలంలోని యాదవాడ గ్రామంలో 40 వేల లీటర్ల సామర్థ్యం ట్యాంకు ఉంది. గ్రామంలోని 901 మంది జనాభాకు ఈ ట్యాంకు నీరు సరఫరా అవుతోంది. ట్యాంకు శుభ్రత మాత్రం ప్రశ్నార్థకంగా మారింది. ట్యాంకు పైభాగంలో రంధ్రం ఉండటంతో పక్షులు, వానరాలు సులువుగా ట్యాంకులో దిగేందుకు అవకాశం ఉంది. ఫలితంగా నీరు కలుషితమయ్యే ప్రమాదముంది. ట్యాంకు రంధ్రానికి మూత ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉంది. – న్యూస్‌టుడే, బత్తలూరు(ఆళ్లగడ్డ గ్రామీణం)

గర్భాశయ క్యాన్సర్‌పై అవగాహన

ప్యాపిలి, న్యూస్‌టుడే: మహిళల పునరుత్పత్తి అవయవాలను ప్రభావితం చేసే ఐదు రకాల క్యాన్సర్లలో గర్భాశయ క్యాన్సర్ ఒకటని గైనకాలజిస్టు డా.సుంకన్న పేర్కొన్నారు. ప్యాపిలి మండలంలోని సీతమ్మతండా గ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో డోన్‌లోని యశోద ఆసుపత్రి, జనసేన నాయకురాలు రేణుకాగౌడ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఉప ఖజానాశాఖ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణనాయక్, సుబ్బురాయుడ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్న గైనకాలజిస్టు డా.సుంకన్న

సంక్షిప్త సమాచారం

చాగలమర్రి, న్యూస్‌టుడే: శెట్టివీడు గ్రామంలో ఎంపీపీఏ తాహీర్‌హుసేన్, పంచాయతీ కార్యదర్శి ఆదినారాయణ ఆధ్వర్యంలో స్థానిక కాలనీలో నిలిచిన మురుగును తొలగించే చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు నరసింహారెడ్డి పాల్గొన్నారు.

డోన్ పట్టణం, ప్యాపిలి, కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ డోన్, ప్యాపిలి, కోవెలకుంట్ల పట్టణాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వైకాపా నాయకులు శుక్రవారం నిర్వహించారు.

డోన్, న్యూస్‌టుడే: వైదిక ఆధ్యాత్మిక భావాలు, దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని రామకృష్ణ సేవాసంఘ కమిటీ అధ్యక్షులు అన్నారు. శుక్రవారం కొండపేటలో రామకృష్ణ సేవాసమితి కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ఆదర్శ పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఎస్ఎస్ కుమార్ సొంత ఖర్చులతో వాష్‌బేసిన్, కుళాయిలను ఏర్పాటు చేయించారు.

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: ఆదర్శ పాఠశాలలో ప్రత్యేక ఆధార్ శిబిరాన్ని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు నేతృత్వంలో నిర్వహించారు.

ఆళ్లగడ్డ (గ్రామీణం), ఆళ్లగడ్డ: కోటకందుకూరు గ్రామానికి చెందిన గడికార్ హుసేన్‌బాషా ప్రమాదంలో మృతి చెందడంతో భవన నిర్మాణ కార్మికుల సంఘం తరపున ఆయన కుటుంబానికి రూ.15 వేల ఆర్థిక సహాయం అందించారు.

కోవెలకుంట్ల గ్రామీణం, న్యూస్‌టుడే: అమడాల గ్రామం బెస్తపేటలో జి.బాలవెంకటమ్మ మట్టి ఇల్లు కూలింది. ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

సంజామల, న్యూస్‌టుడే: వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే రోగాలు దరిచేరవని సంజామల వైద్యుడు శివశంకరుడు సూచించారు. ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహంలో శుక్రవారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్ల ఎక్సైజ్ పోలీసు స్టేషన్ పరిధిలోని గొలుసు దుకాణాలపై దాడులు నిర్వహించినట్లు ఎస్సై సందీప్ శుక్రవారం తెలిపారు. వల్లంపాడు గ్రామంలో 22 మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని ఇద్దరిని అరెస్టు చేశామన్నారు.

బేతంచెర్ల,న్యూస్‌టుడే: బేతంచెర్ల పట్టణంలో ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకులు ఉదయ్, బాలు, ప్రదీప్, గోపి, ధనుంజయ, ఏసన్న తదితరులు పాల్గొన్నారు.

డోన్, న్యూస్‌టుడే: కార్మిక, కర్షకుల కోసం ముందుండి పోరాడేది ఏఐటీయూసీనే అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామాంజనేయులు, లెనిన్‌బాలు అన్నారు. శుక్రవారం సీపీఐ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించారు.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పాతపేటలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఇండస్ట్రియల్ విజిట్‌పై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: బాచేపల్లె గ్రామంలో మస్తాన్ హోటల్‌లో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ లీకేజీ ఏర్పడి మంటలు వ్యాపించాయి. స్థానికులు మంటలను అదుపు చేశారు.

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: తుపాను కారణంగా మండల వ్యాప్తంగా 237 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లినట్లు ఏవో శ్రీనివాసరెడ్డి శుక్రవారం తెలిపారు.

ప్రైవేటు చెక్‌పోస్టులు తీసేయాలని వినతి

మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న గనుల యజమానులు

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: నాపరాతి గనులకు సంబంధించి ప్రైవేటు చెక్‌పోస్టులు తీసేయాలని గనుల యజమానులు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. బెలుం గుహల సమీపంలో నాపరాళ్ల గనులు, ట్రాక్టర్ల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యజమానులు మాట్లాడుతూ.. నాపరాతి గనులపై ఆధారపడి ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలమంది ఆధారపడి జీవిస్తున్నారన్నారు. రాయల్టీ వసూళ్ల ప్రైవేటు సంస్థకు అప్పగించడంవల్ల కార్మికులు, యజమానులు నష్టపోతారన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు రామేశ్వరరెడ్డి, గనుల యజమానులు వెంకటకృష్ణారెడ్డి, నంద్యాల నారాయణరెడ్డి, రామచంద్రారెడ్డి, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

బాలికలకు దుప్పట్లు అందిస్తున్న కోట్ల సుజాతమ్మ

బేతంచెర్ల, న్యూస్‌టుడే: విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పేర్కొన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు దుప్పట్ల కొరత ఉందని ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి దృష్టికి విద్యార్థులు తీసుకెళ్లారు. విద్యార్థులకు అవసరమైన దుప్పట్లను అందజేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. హామీ మేరకు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ 280 మంది విద్యార్థులకు దుప్పట్లను అందజేశారు. కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ ఉన్నం ఎల్లనాగయ్య, పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి, భీమేష్‌రెడ్డి, ఎంఈవో అబ్రహం పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి రూ.3.5 లక్షల విరాళం

అర్చకులకు విరాళం అందజేస్తున్న దాతలు

నందవరం (బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లి మండలం నందవరం గ్రామంలోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయ అభివృద్ధికి బెంగళూరుకు చెందిన కేఎస్ రమేష్ కుటుంబ సభ్యులు రూ.3,50,000 విరాళాన్ని శుక్రవారం ఆలయ అర్చకులకు అందజేశారు. అంతకుముందు దాతలు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠ

చెర్లోకొత్తూరు (బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లి మండలం చెర్లోకొత్తూరు గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గణపతి, ఈశ్వర, పార్వతి, నంది, సీతారామాంజనేయ తదితర విగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దీంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బంధువుల రాకతో వీధులన్నీ కళకళలాడాయి. బనగానపల్లి మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, కాటసాని రమాకాంత్‌రెడ్డి, తిరుపాల్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు.

నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం

డోన్: ర్యాలీ నిర్వహిస్తున్న న్యాయమూర్తి దివాకర్ తదితరులు

డోన్, న్యూస్‌టుడే: ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సీనియర్ సివిల్ జడ్జి దివాకర్ అన్నారు. శుక్రవారం స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నుంచి ట్రాఫిక్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిపోతున్న ట్రాఫిక్‌తో ఎప్పటికప్పుడు ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ వాడాలన్నారు. అనంతరం డోన్‌లోని సబ్‌జైలును ఆయన తనిఖీ చేశారు. ఖైదీలకు అందుతున్న సేవలను అడిగితెలుసుకున్నారు.

బనగానపల్లి, న్యూస్‌టుడే: రహదారి నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే ప్రమాదాలు చాలావరకు తగ్గించవచ్చని మండల లీగల్‌సెల్ కమిటీ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, మహిళా న్యాయవాది తులశీశ్వరమ్మ పేర్కొన్నారు. ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ ఆదేశాల మేరకు సివిల్ జడ్జి కోర్టు నుంచి పెట్రోలుబంకు కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు.


బనగానపల్లి: కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాదులు

ఖైదీల హక్కులను గౌరవించాలి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఉప కారాగారంలో రిమాండ్ ఖైదీల హక్కులకు భంగం కలిగించకుండా వ్యవహరించాలని 5వ అదనపు జిల్లా న్యాయమూర్తి డి.అమ్మన్న రాజా పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఆళ్లగడ్డ ఉప కారాగారాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిమాండ్ ఖైదీలు ఆర్థిక స్తోమతలేని ఖైదీలకు ఉచితంగా న్యాయ సహాయం అందించే ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ న్యాయవాది ఎల్.మోహన్, షాహీన బేగం, డా.లిఖితరెడ్డి పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

జి.జంబులదిన్నె(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: సీజనల్ వ్యాధుల నివారణకు ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అహోబిలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి వెంకటరమణ పేర్కొన్నారు. మండలంలోని జి.జంబులదిన్నె గ్రామంలో ఆయన శుక్రవారం 'డ్రై డే.. ఫ్రైడే' కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఇంటింటికి తిరిగి వర్షం నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల నివారణ మందులు చల్లించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నందీశ్వరయ్య, హెల్త్ కార్యదర్శి హేమలత, ఆశా సిబ్బంది ధనలక్ష్మి, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

వరాహాలు తరలించకుంటే చర్యలు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: పట్టణంలో 15 రోజుల్లోగా పట్టణానికి దూరంగా పందులను తరలించాలని లేకపోతే సంబంధిత యజమానులపై చర్యలు తీసుకుంటామని నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్ హెచ్చరించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో పందుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో యథేచ్ఛగా పందులు సంచరిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ మేనేజర్ సువర్ణలక్ష్మి, మల్లికార్జున, మధుకుమార్, రమణ, కిరణ్ పాల్గొన్నారు.

డోన్ రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీకాంత్‌రెడ్డి

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: అమృత్ భారత్ కింద రూ.8.64 కోట్లతో డోన్ రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు గుంతకల్లు రైల్వే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రైల్వేస్టేషన్‌లోని ప్రయాణికులు, ఎన్జీవోస్‌తో సమావేశాన్ని నిర్వహించారు. రైల్వే స్టేషన్‌లో రైళ్ల రాకపోకలు, సౌకర్యాలు తదితర విషయాలను ప్రయాణికులు, ఎన్జీవోస్‌తో చర్చించారు. ఈ సందర్భంగా పలువురు స్టేషన్‌లో నెలకొన్న సమస్యలు, రైళ్ల స్టాపింగ్ తదితర విషయాలను శ్రీకాంత్‌రెడ్డి దృష్టికి తీసుకురాగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

ఉల్లాస్‌ను విజయవంతం చేయాలి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: 'ఉల్లాస్-అక్షర ఆంధ్ర' కార్యక్రమం విజయవంతం చేయాల్సిన బాధ్యత స్వచ్ఛంద బోధకుల(వీటీ)పై ఉందని ఉల్లాస్ కార్యక్రమ నోడల్ అధికారి భాస్కర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వెలుగు కార్యాలయంలో 'ఉల్లాస్-అక్షర ఆంధ్ర' కార్యక్రమంపై వీటీలకు ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరినీ అక్షరాస్యులుగా మార్చే ఉద్దేశంతోనే ఈ పథకాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు.

విద్యార్థులకు ఉత్తమ బోధన అందించాలి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఏపీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాల్లో చేరిన వారికి సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏపీయూఎస్ నాయకుడు రామకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో చేరడం ఎంతో అదృష్టమన్నారు. విద్యార్థులకు చక్కటి బోధన అందిస్తూ వారిని క్రమశిక్షణతో ముందుకు సాగేలా ప్రోత్సహించాలన్నారు. నూతన ఉపాధ్యాయులు అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. కార్యక్రమంలో ఏపీయూఎస్ నాయకులు సంజీవరాయుడు, శ్రీపతి, బుచ్చిబాబు, తిమ్మారెడ్డి, భాస్కర్‌రెడ్డి, హరినారాయణ, రామాంజనేయులు పాల్గొన్నారు.

సన్మానం అందుకున్న నూతన ఉపాధ్యాయులు

సమైక్యతా శిల్పి.. సర్దార్ పటేల్

ఆళ్లగడ్డ: పటేల్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న విద్యార్థులు

దేశ సమైక్యత కోసం పాటుపడిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అని పలువురు ఉపాధ్యాయులు, విద్యావేత్తలు పేర్కొన్నారు. పట్టణాలు, గ్రామాల్లోని విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో శుక్రవారం సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆళ్లగడ్డలో కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ కార్యదర్శి అమీర్‌బాషా, కరస్పాండెంట్ సి.శ్రీనాథరెడ్డి పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, డోన్, కోవెలకుంట్ల, ఆళ్లగడ్డ, శిరివెళ్ల, ప్యాపిలి, ఉయ్యాలవాడ, బనగానపల్లి, అవుకు, చాగలమర్రి.

నాణ్యత లేమితో తక్కువ ధర

● నంద్యాల జిల్లాలో 5,305 హెక్టార్లలో మొక్కజొన్న సాగు చేశారు. సుమారు 2 వేల హెక్టార్లలో కోత కోసి రహదారులపై ఆరేశారు. ఈ క్రమంలో తుపాను ధాటికి మక్కలు తడిసిపోయాయి. ప్రధానంగా ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఆరేసిన మొక్కజొన్నలు పూర్తిగా నీటిలో తడిసి ముద్దయ్యాయి. ఆళ్లగడ్డ ప్రాంతంలో తెలుగుగంగ పంట కాల్వలు, అహోబిలం అటవీ ప్రాంతంలో నుంచి నీరు రోడ్డుపై పారడంతో దిగుబడులు నీటమునిగాయి.

● నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో గింజలు సైతం కొట్టుకునిపోయాయి. తడిసిన గింజలకు మొలకలు రాగా, మరికొన్ని రంగు మారాయి. వాటిని వ్యాపారులు కొనుగోలు చేయడం లేదని, నాణ్యత లేమితో తక్కువ ధరలకు అడుగుతున్నారని రైతులు చెబుతున్నారు. మొన్నటి వరకు క్వింటా రూ.1800కు పైనే పలుకుతుండగా ఇపుడు రూ.1700, రూ.1600 పలుకుతోందని వాపోతున్నారు.

మక్కలకు మొలకలు.. అన్నదాతల అవస్థలు

వాన నీటికి తడిసి దెబ్బతిన్న గింజలు

ఆళ్లగడ్డ గ్రామీణం, ఆళ్లగడ్డ, చాగలమర్రి, న్యూస్‌టుడే: మొక్కజొన్న రైతుల కష్టం అంతా ఇంతా కాదు. నాటు వేసినప్పటి నుంచి కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన పంటను చివరకు వరుణుడి రూపంలో దెబ్బ తీసింది. వానలకు మొక్కజొన్న గింజలు తడిసి మొలకలెత్తడంతో రైతన్నలు ఆవేదన చెందుతున్నారు. నాణ్యత లేమితో గింజలు సరైన ధరకు అమ్ముడుపోవని, పెట్టుబడి రాని దుస్థితి నెలకొందని వాపోతున్నారు.

పెరిగిన పెట్టుబడి..

మొక్కజొన్న సాగు చేసిన రైతులు ఎకరాకు రూ.30 వేలు ఖర్చు చేశారు. వానలకు పంట నేలవాలడంతో కోత కోయడానికి కూలీలకు మరింత వ్యయం వెచ్చించక తప్పడం లేదు. యంత్రంతో పోలిస్తే కూలీలకు అదనంగా రూ.1000 వరకు ఖర్చు అవుతోంది. కంకులను ట్రాక్టర్లలో తరలించి ఎండకు ఆరేసి మళ్లీ యంత్రంలో వేసి గింజలు తీయడానికి ఖర్చు భరించక తప్పడం లేదని రైతులు వాపోతున్నారు.

కష్టమంతా నీటి పాలైంది – సుధాకర్‌రెడ్డి, రైతు, నాగిరెడ్డిపల్లె

నేను 20 ఎకరాల్లో కౌలుకు రూ.25 వేలు వెచ్చించి మొక్కజొన్న వేశాను. ఎకరానికి రూ.30 వేలు ఖర్చు చేశాను. కోత కోసే సమయానికి వర్షాలు పడటంతో పంట నేలవాలింది. యంత్రంతో కోయడానికి వీలుపడక కూలీలతో కోయించాను. వాటిని ఆరేసి మళ్లీ యంత్రంలో ఆడించేందుకు ఖర్చు మరింత పెరిగింది. దిగుబడులు కూడా ఆశించినంతగా రాలేదు.

ప్రభుత్వం ఆదుకోవాలి – దస్తగిరి, రైతు, ముత్యాలపాడు

నేను ఐదెకరాల సొంత పొలంతో పాటు మరో పదెకరాలను కౌలుకు తీసుకుని మొక్కజొన్న సాగు చేశాడు. ఎకరానికి రూ.35 వేల మేర ఖర్చు పెట్టాను. తీరా పంట చేతికొచ్చాక అనుకోకుండా వచ్చిన తుపానుతో నాశనమైంది. రహదారిపై ఆరబెట్టుకున్న ధాన్యమంతా తడిసి ముద్దైంది. మొలకలు వచ్చిన గింజలను కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ఆసక్తి చూపడం లేదు.

(c) eenadu

తాడే తోడు.. వినండి గోడు..!

గజపతి జిల్లా రాయగడ సమితి జొల్లంగ్ పంచాయతీ పరిధిలోని బలియా సాహి గ్రామానికి రోడ్డు మార్గం లేదు. వేరే ప్రాంతానికి వెళ్లాలంటే ఊరి మీదుగా ప్రవహిస్తున్న కాలువ దాటాలి. వర్షాలు పడి ఎగువ నుంచి నీటి తాకిడి ఎక్కువగా ఉంటే బాహ్యప్రపంచంతో వీరికి సంబంధాలు ఉండవు. ఉద్ధృతి అధికంగా ఉన్న సమయంలో అవతలి ఒడ్డున ఉన్న చెట్టుకు తాడు కట్టి.. జాగ్రత్తగా వెళ్తారు. పట్టు తప్పితే ఆ రోజే చివరి రోజు అవుతుందని గ్రామస్థులు తెలిపారు. అధికారులకు తమ గోడు పలుమార్లు చెప్పుకున్నా.. స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో మంది కాలువ దాటే క్రమంలో చనిపోయిన వాపోయారు. ఇప్పటికైనా తమ దుస్థితిని చూసి..చర్యలు తీసుకోవాలని, వంతెన నిర్మించాలని కోరారు. – న్యూస్‌టుడే, పర్లాఖెముండి

చిన్నారిపై లైంగిక దాడి కేసులో ఆర్మీ ఉద్యోగులకు యావజ్జీవ శిక్ష

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా గోపాల్‌పూర్ ఠాణా పరిధిలో ఈ ఏడాది జనవరిలో పాఠశాల బస్సులో నాలుగేళ్ల బాలికపై లైంగిక దాడి కేసు విచారించిన బ్రహ్మపురలోని పోక్సో న్యాయస్థానం ప్రత్యేక జడ్జి ప్రణతి పట్నాయక్ శుక్రవారం తీర్పును వెలువరించారు. నిందితులు గుజరాత్‌కు చెందిన భటేదియా జయేష్ కుమార్ (30), ఒడిశా దేవ్‌గఢ్ జిల్లాకు చెందిన హెసేల్దార్ ముండా (37)లకు యావజ్జీవ శిక్ష, రూ.10 వేల చొప్పున జరిమానా విధించినట్లు ఆ తీర్పులో పేర్కొన్నారని పోక్సో న్యాయస్థానం ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ నారాయణ పండా సాయంత్రం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. బాధితురాలికి రూ.10.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని తెలిపారు. జయేష్ కుమార్ గోపాలపుర ఆర్మీ ఏడీ కళాశాలలో హవల్దారుగా పనిచేస్తుండగా, ముండా అదే కళాశాలలో ఏడీఎం రెజిమెంట్‌లో నాయక్‌గా పని చేస్తున్నారు. ఓ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో నర్సరీ చదువుతున్న బాలికను నిందితులు బెదిరించి, జనవరి 2న బస్సులో లైంగిక దాడికి పాల్పడ్డారు. బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, జయేష్, ముండాలను అదే నెల 4న అరెస్టు చేసి న్యాయస్థానానికి తరలించారు.

ఎస్పీ రాఘవేంద్ర రెడ్డికి కేంద్ర పురస్కారం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: కేంద్ర హోం మంత్రిత్వ శాఖ శుక్రవారం 'కేంద్రీయ గృహమంత్రి దక్షతా పతకాలు-2025' అవార్డు గ్రహీతల జాబితాను ప్రకటించింది. ప్రత్యేక ఆపరేషన్లు, దర్యాప్తు, నిఘా, ఫోరెన్సిక్ సైన్స్ తదితరాల్లో దేశవ్యాప్తంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసులు, ఆర్మ్, కేంద్ర బలగాలు ఇతరత్రా పోలీసు సంస్థలకు చెందిన 1,466 మందికి ఈ అవార్డులు ఇవ్వనున్నట్లు పేర్కొంది. ఈ అవార్డుల జాబితాలో యువ ఐపీఎస్ అధికారి, రాయగడ జిల్లా ఎస్పీ రాఘవేంద్ర రెడ్డి కూడా ఉన్నారు. ప్రత్యేక ఆపరేషన్లలో ఆయనకు పురస్కారం ప్రకటించారు.

ఫుల్బాణీ కారాగారానికి పింటూ దాస్ తరలింపు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: భాజపా నేత, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు పితబాస పండా హత్య కేసులో బ్రహ్మపుర మండల కారాగారంలో ఉన్న బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఎంసీ) మాజీ మేయరు శివ శంకర దాస్ అలియాస్ పింటూ దాస్‌ను కారాగార యంత్రాంగం శుక్రవారం కొంధమాల్ జిల్లా కేంద్రం ఫుల్బాణిలోని జిల్లా కారాగారానికి తరలించింది. పింటూ దాస్‌పై గతంలో పలుమార్లు హత్యాయత్నాలకు పాల్పడిన నిందితులు ప్రస్తుతం బ్రహ్మపుర మండల కారాగారంలో ఉండగా, ఆయన భద్రతపై పలు అనుమానాలొచ్చాయి. దీంతో కారాగార యంత్రాంగం స్థానిక ఎస్‌డీజేఎం న్యాయస్థానంలో పింటూ దాస్ స్థానాంతరంపై పిటిషన్ దాఖలు చేయగా, విచారించిన న్యాయస్థానం అనుమతిచ్చింది. పితబాస పండా హత్య కేసులో మొత్తం 14 మంది నిందితులు బ్రహ్మపుర మండల కారాగారంలో ఉన్నారు. వీరిలో బ్రహ్మపుర మాజీ ఎమ్మెల్యే, బిజద గంజాం జిల్లా అధ్యక్షుడు బిక్రం కుమార్ పండా కూడా ఉండటం గమనార్హం. బిక్రం, పింటులిద్దరూ ఈ కేసులో కుట్రదారులుగా పోలీసులు పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ నెల 6న రాత్రి స్థానిక బి.ఎన్.పూర్ ఠాణా పరిధిలో వైకుంఠనగర్‌లోని ఇంటికి ద్విచక్ర వాహనంపై వస్తున్న పితబాసపై మరో ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు నిందితుల్లో ఒకరు అతడ్ని దగ్గరగా పిస్తోలుతో కాల్చి చంపిన సంగతి విదితమే. మరోవైపు పితబాస హత్య కేసును న్యాయస్థానంలో వాదించేందుకు ఇద్దరు ప్రత్యేక న్యాయవాదుల్ని నియమించాలంటూ క్రైంబ్రాంచి డైరెక్టర్ జనరల్‌కు బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ లేఖ రాసినట్లు తెలిసింది.

వంతెన కల సాకారం

సేతువు నిర్మాణం జరిగే ప్రాంతం

సిమిలిగుడ, న్యూస్‌టుడే

సిమిలిగుడ సమితి చారంగుల్ పంచాయతీ పరిధిలో లెంజిగుడ నది ఘాట్ వద్ద వంతెన నిర్మాణానికి ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది. కొలాబ్ నదితో పంచాయతీ పరిధిలో లెంజిగుడ, పొడగుడ, కల్పడి, మచిల్లిగుడ, నువ్వాగుడ, గుమల్‌గుడ గ్రామాలు ముంపు గ్రామాలుగా గుర్తింపు పొందాయి. దశాబ్దాలుగా వీరంతా నాటు పడవలపై రాకపోకలు సాగిస్తున్నారు. అందులో చిన్నారులు పాఠశాల వెళ్లేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. వంతెన నిర్మించాలని 6 గ్రామాల ప్రజలు చాలాకాలంగా డిమాండ్ చేస్తూ వస్తున్నారు. అనేక సార్లు ఆందోళన సైతం చేశారు. ఆయా గ్రామాల ప్రజలు రోడ్డు మార్గంలో సునాబెడ, సిమిలిగుడలకు చేరుకోవాలంటే 20 కిలోమీటర్లు ప్రయాణం చేయాలి. అదే నది మార్గంలో వంతెన నిర్మాణం అయితే కేవలం 5 కిలోమీటర్లు ప్రయాణం చేస్తే జంట పట్టణాలకు చేరుకోవచ్చు. నదిపై వంతెన నిర్మించాలని కొన్ని దశాబ్దాలుగా ఆ ప్రాంతీయులు డిమాండ్ చేస్తూ వస్తున్నా జిల్లా యంత్రాంగం ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు.

నదిలో ప్రమాదకరంగా రాకపోకలు

పొట్టంగి ఎమ్మెల్యే కృషితో

2024 లో ఆరు గ్రామాల ప్రజలు భారీ ఆందోళన చేపట్టారు. పొట్టంగి ఎమ్మెల్యే రామ్‌చంద్ర కడంకు వినతి పత్రాన్ని అందజేశారు. ఆయన స్పందించి ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంతో ఇప్పటికి గ్రామీణ అభివృద్ధి సంస్థ నుంచి వంతెన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. సంబంధిత విభాగం కార్యదర్శి సర్వేశ్వర్ సింగ్ ఇక్కడ వంతెన నిర్మాణానికి రూ.ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్ల మంగళవారం వెల్లడించారు. మంజూరు పత్రాన్ని జిల్లా యంత్రాంగానికి పంపించారు. ఇన్నాళ్లకు జదగూడ-లెంజిగుడల మధ్యలో వంతెన నిర్మాణం కల సాకారం కావడంతో ఆ ప్రాంతీయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

92 పైవారధుల నిర్మాణానికి కేంద్రం అంగీకారం

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో 92పై వంతెనల(ఆర్‌ఓబి) నిర్మాణానికి కేంద్రం అంగీకారం తెలిపింది. గతంలో వీటి నిర్మాణానికయ్యే వ్యయాన్ని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు 50:50 నిష్పత్తి ప్రాతిపదికన భరించేవి. ఆర్వోబీ నిర్మాణాల మొత్తం వ్యయం కేంద్రం భరించాలని ఇటీవల రాష్ట్ర సర్కారు చేసిన ప్రతిపాదనలను రైల్వే మంత్రిత్వశాఖ ఆమోదించింది. దీంతో ఆయాచోట్ల ఉన్న లెవెల్ క్రాసింగ్‌ల వద్ద వాహన చోదకులకు ఎదురవుతున్న ఇబ్బందులకు ఇకపై కాలం చెల్లనుంది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కార్యాలయం(సీఎంఓ) వెల్లడిస్తూ వివరాలను పేర్కొంది. మొత్తం 92 వంతెనల్లో ఖుర్ధా జిల్లాలో అధికంగా 35 ఆర్వోబీలకు ఆమోదం లభించగా, రాయగడ జిల్లాలో రెండింటికి అవకాశం దక్కింది. కేంద్ర సర్కారు నిర్ణయంతో ఆయా మార్గాల్లో రాకపోకలు సాగిస్తున్న చోదకుల కష్టాలు తీరనున్నట్లు సీఎంవో పేర్కొంది. ఈ ప్రాజెక్టుతో రైలు, రోడ్డు రవాణా సమగ్రత మెరుగై సురక్షిత ప్రయాణానికి వీలుంటుందన్న ఆశాభావాన్ని సీఎంవో వ్యక్తం చేసింది.

ఆమోదం లభించిన ఆర్వోబీల వివరాలు

జిల్లా	ఆర్వోబీలు
ఖుర్ధా	35
గంజాం	21
జాజ్‌పూర్	13
కటక్	10
భద్రక్	3
రాయగడ	2
ఢెంకనాల్	2
ఝార్సుగుడ	2
అనుగుల్	2
బరగఢ్	2

భక్తిశ్రద్ధలతో 'ఒవలా నవమి' పూజలు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: పవిత్ర 'ఒవలా నవమి' సందర్భంగా బ్రహ్మపురలోని వివిధ మందిరాల్లో శుక్రవారం రోజంతా విశేష కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలోని జగన్నాథ స్వామి మందిరాల్లో దేవతామూర్తుల్ని అవతారాలతో అలంకరించి, భక్తులు సమర్పించిన ఉసిరికాయల మాలల్ని వేసి పూజలు జరిపారు. వివిధ రాధాకృష్ణ మందిరాల్లో రాధమ్మ నిజ పాద దర్శన సేవ జరిగింది. ఏడాదికోసారి రాధమ్మ నిజ పాద దర్శనానికి భక్తులు వేచి ఉంటారు. మహిళలు తల్లి పాదాలను స్పృశించి, కుంకుమలు అద్ది, గాజులు ఇతరత్రా పూజలు జరిపారు. అలాగే పలు మందిరాల్లో మహిళలు ఉసిరి చెట్లు, మొక్కల వద్ద నియమ, నిష్ఠలతో పూజలు చేపట్టారు. స్థానిక గుసానినువాగాంలోని జగన్నాథ మందిరం, గోకుల ధామ్‌లు భక్తులతో కిటకిటలాడాయి.

రాధాకృష్ణ మందిరంలో రాధమ్మ నిజ పాద దర్శనం

శక్తిపీఠాలు కళకళ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఒవలా నవమి పర్వదినం పురస్కరించుకుని శుక్రవారం రాష్ట్రంలోని ప్రముఖశక్తిపీఠాలు కళకళలాడాయి. తల్లుల దివ్య దర్శనం కోసం భక్తుల రద్దీ కనిపించింది. కటక్ చండీ, జాజ్‌పూర్ బిరజా, కాకట్‌పూర్ మంగళా, బాణపూర్ భగవతి, సంబల్‌పూర్ శామలాయి, ఘటగామ్ తారిణి అమ్మవార్ల పీఠాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి.

గోపీనాథుడి క్షేత్రానికి భక్తుల తాకిడి

గోపాలపూర్, న్యూస్‌టుడే: రాధా, మాధవం, కేశవం, దామోదరం, రామనారాయణం భజే అన్న ప్రార్థనలతో సాక్షిగోపాల్‌లోని గోపినాథుని క్షేత్రం శుక్రవారం మార్మోగింది. పవిత్ర ఒవలా నవమి పర్వదినం పురస్కరించుకుని రాధమ్మ పాద దర్శనానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారు 5 గంటల నుంచే బారులు దీరిన భక్తులు దర్శనాలు చేసుకున్నారు, రాత్రి వరకు కొనసాగాయి. పూరీ జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది.

సాక్షిగోపినాథ్ ఆలయం వద్ద పూరీ ఎంపీ సంబిత్ పాత్ర్ పూజలు

నేడు వేంకటేశ్వరుడి నిజపాద దర్శనం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపురలోని పురాతన శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో 67వ వార్షిక అష్టోత్తర శత సహస్ర నామార్చనా మహోత్సవాలు శుక్రవారం సాయంత్రం విశేష పూజలు, అంకురారోపణంతో ప్రారంభమయ్యాయి. శనివారం (నేడు) నుంచి స్వామి నిజ పాద దర్శన సేవ మొదలవుతుంది. 5 నుంచి కార్తిక పౌర్ణమి వరకూ ఉదయం 5.30 నుంచి 7 గంటల వరకూ పాద దర్శనం ఉంటుందని దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త ఆత్మకూరి అప్పల నరసయ్య శ్రేష్ఠి శుక్రవారం తెలిపారు.

శ్రీభూ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి

అంధులే.. మైదానంలో మెరికలు

- క్రికెట్‌లో సత్తా చాటుతున్న మహిళలు

– న్యూస్‌టుడే, బ్రహ్మపుర క్రీడలు

వారంతా అంధులు.. అడుగు వేయాలంటే ఎవరో ఒకరు సాయం ఉండాలని అనుకుంటే తప్పులో కాలేసినట్లే. క్రికెట్‌లో మెరుపులు మెరిపిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో బ్యాట్‌తో పరుగుల వరద పారిస్తున్నారు. బౌలింగ్‌లో వికెట్లను రాబడుతున్నారు. ఈ స్థాయికి రావడం వెనక క్రికెట్ అసోసియేషన్ ఫర్ ది విజువల్లీ ఇంపెయిర్డ్ (సీఏవీఐ) సంఘం కృషి ఉంది. కష్టతరమైనా.. అంధులకు శిక్షణ ఇస్తూ.. ఆటలో మేటిగా నిలుపుతోంది.

4 లేదా 8 మీటర్ల దూరంలో

జమునా రాణి టుడు

అంధ మహిళా క్రికెటర్లను బీ1(పూర్తి అంధత్వం), బీ2(పాక్షికంగా), బీ3(కొంత శాతం మాత్రమే అంధత్వం ఉంటుంది)గా విభజిస్తారు. నాలుగు, ఎనిమిది మీటర్ల దూరంలో ఉన్న బంతి కనిపిస్తుంది. దాన్ని గమనించి మ్యాచుల్లో ఆడతారు. పోటీల సమయంలో సీఏవీఐ కోచ్‌లే శిక్షణ ఇస్తారు. 2018 నుంచి రాష్ట్రంలో అంధుల క్రికెట్ ప్రారంభమైందని, అప్పటినుంచి ఇప్పటివరకు రాష్ట్ర క్రీడాకారులు వివిధ జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొంటున్నారని సీఏవీఐ అధ్యక్షుడు మహ్మద్ జాఫర్ ఇక్బాల్ తెలిపారు.

పార్వతి మరాండి

జాతీయ ఛాంపియన్ ట్రోఫీతో అంధ మహిళా క్రికెటర్లు

★ జాతీయ, అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో సత్తా చాటిన కొంతమంది ప్రపంచ అంధుల మహిళా క్రికెట్ కప్-2025 పోటీలకు భారత తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. బాలేశ్వర్‌కు చెందిన ఫుల్లో సొరెన్ (ఆల్‌రౌండర్), మయూర్‌భంజ్‌కు చెందిన జమునా రాణి టుడు(బౌలర్), బసంతి హన్స్‌దా(ఆల్‌రౌండర్), పార్వతి మరాండి (వికెట్‌కీపర్) జట్టులో చోటు దక్కించుకున్నారు. వీరిలో ఫుల్లో సొరెన్ ప్రస్తుతం ఆర్డీ మహిళా విశ్వవిద్యాలయంలో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతుండగా, బాసంతి డిగ్రీ పూర్తి చేసింది. జమునారాణి టుడుకు స్పోర్ట్స్ కోటా ద్వారా ఒడిశా స్కూల్, మాస్ ఎడ్యుకేషన్ విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం వచ్చింది. వీరంతా పాఠశాల స్థాయిలోనే క్రికెట్ ఆటపై మక్కువ చూపడంతో సీఏవీఐ వీరిని ప్రోత్సహించి శిక్షణ అందించినట్లు జాఫర్ తెలిపారు. గత రెండేళ్లలో ఇంగ్లాండ్, నేపాల్‌లలో నిర్వహించిన అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో ఆడి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. 2023లో ఫుల్లో సొరెన్ భారత జట్టుకు వైస్‌కెప్టెన్‌గా వ్యవహరించారు. బీ-1, బీ-2, బీ-3 కేటగిరీలలో 2019నుంచి 2024 వరకు దిల్లీ, బెంగళూరులలో జరిగిన జాతీయ అంధుల క్రికెట్‌లో మూడు సార్లు ఛాంపియన్ ట్రోఫీ గెలవడంతో ప్రధాన పాత్ర పోషించారు.

ఫుల్లో సొరెన్

బాసంతి హంసదా

★ రాష్ట్రంలో పురుషులు, మహిళా విభాగాల్లో అంధ క్రీడాకారుల సంఖ్య పెరుగుతోంది. మ్యాచుల సమయంలో రాష్ట్ర క్రీడాశాఖ సహకారంతో శిక్షణ శిబిరాలు నిర్వహిస్తూ జట్లను ఎంపిక చేస్తున్నాం. అంధుల కోసం రాష్ట్రంలో ప్రత్యేక క్రికెట్ మైదానం, శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో మరెందరో వెలుగులోకి వచ్చే అవకాశముంటుంది. దీనిపై ప్రభుత్వం దృష్టి సారించి సౌకర్యాలు సమకూర్చాలి' అని సీఏవీఐ అధ్యక్షుడు మహ్మద్ జాఫర్ ఇక్బాల్ తెలిపారు.

అధ్వానం.. అపరిశుభ్రం..!

కొరాపుట్ జిల్లా యంత్రాంగం పాదచారులు, ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన విశ్రాంతి భవనాలకు నిర్వహణ లేక అధ్వాన్నస్థితికి చేరుకుంటున్నాయి. జిల్లాలో డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్‌తో సుమారు 200 విశ్రాంతి భవనాలను 2022-23లో జిల్లా యంత్రాంగం నిర్మించింది. ముఖ్య కూడలిల్లో వీటిని నిర్మించగా కొద్ది రోజులకే అపరిశుభ్రంగా మారాయి. మరికొన్ని శిథిలావస్థకు చేరుకున్నాయి. సునాబెడ నుంచి కొరాపుట్ మార్గంలో విశ్రాంతి భవనాల పైకప్పు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, గాలులకు ఎగిరిపోయి, కుర్చీలు విరిగిపోయాయి. సుమారు 80 శాతం విశ్రాంతి భవనాలు ఇలాంటి పరిస్థితిలో ఉన్నాయి. ఈ సమస్యను జిల్లా పరిషత్ కార్యనిర్వాహక అధికారి వేణుధర్ సబర్ దృష్టికి తీసుకెళ్లగా విశ్రాంతి భవనాలు మరమ్మతులు జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

–న్యూస్‌టుడే, సిమిలిగుడ

మిస్సింగ్‌గుడ కూడలి వద్ద విశ్రాంతి భవనం దుస్థితి

వెయిట్‌లిఫ్టింగ్ విజేత గంజాం

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని బిజు పట్నాయక్ వెయిట్ లిఫ్టింగ్ ఇండోర్ హాల్లో మూడు రోజులు జరిగిన 72వ రాష్ట్రస్థాయి యూత్, జూనియర్, సీనియర్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు గురువారం రాత్రి ముగిశాయి. ఇందులో యూత్, జూనియర్, సీనియర్ కేటగిరీలలో గంజాం జిల్లా లిఫ్టర్లు పతకాలు గెలుచుకుని మొదటిస్థానంలో నిలిచారు. ద్వితీయ స్థానాల్లో ఢెంకనాల్, ఖుర్దా జిల్లాల జట్ల లిఫ్టర్లు ఉన్నారు. మొత్తం పోటీల్లో ఉత్తమ లిఫ్టర్లుగా పురుషుల యూత్, జూనియర్ కేటగిరీలో సుబ్రత్ నాయక్ (ఢెంకనాల్), సీనియర్ కేటగిరీలో మున్నా నాయక్ (గంజాం), మహిళా విభాగంలో యూత్, జూనియర్ కేటగిరీలో మీనాశాంత (నవరంగపూర్), సీనియర్ కేటగిరీలో స్నేహ సొరెన్ (మయూర్‌భంజ్)లు ప్రత్యేక ట్రోఫీలు అందుకున్నారు. పోటీలనంతరం జరిగిన ముగింపు కార్యక్రమంలో అతిథులుగా హాజరైన క్రీడాశాఖ సంచాలకుడు విజయ్ ఎద్దుల, అదనపు కార్యదర్శి బిజయకుమార్ స్వాయిన్, ఒడిశా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు సమీర్ మహంతిలు ఛాంపియన్, ఇతర జట్లకు బహుమతులు ప్రదానం చేశారు. ఒలింపియన్, రాష్ట్ర సీనియర్ కోచ్ కె.రవికుమార్, ఒడిశా వెయిట్ లిఫ్టింగ్ సంఘం అధ్యక్షుడు చిత్తరంజన్ స్వాయిన్, గంజాం వెయిట్‌లిఫ్టింగ్ సంఘం, ఇతర జిల్లా సంఘాల ప్రతినిధులు, కోచ్, రిఫరీలు పాల్గొన్నారు.

ఛాంపియన్ ట్రోఫీతో గంజాం లిఫ్టర్లు

దేశ సమైక్యత కోరుకున్న పటేల్

అభివాదం చేస్తున్న సీఎం మోహన్, పక్కన మంత్రి సూర్యవంశీ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: దేశ సమైక్యత, అఖండత కోరుకున్న సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ తుదిశ్వాస వరకు లక్ష్యసాధన కోసం ఉద్యమించి ఉక్కుమనిషిగా చరిత్ర పుటల్లో నిలిచారని, యువతరానికి ఆయన ఆదర్శప్రాయమని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి చెప్పారు. శుక్రవారం భువనేశ్వర్‌లో పటేల్ 150వ జయంతి పురస్కరించుకుని కళింగ స్టేడియం వేదికగా 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రధాన కేంద్రాల్లో ఆయన కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో మంత్రి సూర్యవంశీ సూరజ్, ఇతర అధికారులు, వివిధ సంస్థలు, విద్యాలయాల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఐక్యత ధ్యేయంగా ఏర్పాటైన ఐక్యతా పరుగును సీఎం జెండా ఊపి ప్రారంభించారు.

సీబీఐకి ఎస్సై రాత పరీక్షల కేసు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఎస్సై రాత పరీక్షల అవినీతి వ్యవహారం దర్యాప్తు బాధ్యతను ప్రభుత్వం సీబీఐకి అప్పగిస్తామని, ఇంతవరకు జరిగిన దర్యాప్తు వివరాలు అందజేస్తామని క్రైంబ్రాంచ్ డీజీ వినయ్‌తోష్ మిశ్ర చెప్పారు. శుక్రవారం మిశ్ర కటక్‌లో విలేకర్లతో మాట్లాడుతూ ఈ పరీక్షల్లో అవినీతికి సంబంధించి ఇతర రాష్ట్రాల ప్రమేయం ఉందన్న అనుమానాలు ఉండటంతో కేంద్ర దర్యాప్తు సంస్థ లోతుగా అధ్యయనం చేస్తుందన్నారు. కేసులో ఇంతవరకు 123 మంది అరెస్టయ్యారు. వీరిలో 114 మంది బెయిల్‌పై విడుదలయ్యారు. ప్రధాన నిందితుడు(మాస్టర్ మైండ్) శంకర్ ప్రుష్టి పరారీలో ఉన్న సంగతి తెలిసిందే. ఇంతలో ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి దర్యాప్తు బాధ్యత సీబీఐకి అప్పగించారు.

విజయం.. ఎవరిని వరిస్తుందో...!

- నువాపడ స్థానానికి సీఎం, మాజీ ముఖ్యమంత్రి ప్రచారం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఒకరు 16 నెలల సీఎం, మరొకరు 25 సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన మాజీ ముఖ్యమంత్రి. వీరిద్దరి ప్రతిష్ఠకు నువాపడ అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నిక సవాలుగా నిలిచింది. ప్రస్తుతం జనాదరణ తమకే ఉందని సీఎం మోహన్ మాఝి చెబుతుండగా, బిజద విజయకేతనం ఎగురవేస్తుందని మాజీ సీఎం నవీన్ అంటున్నారు.



నవీన్ పట్నాయక్

మోహన్‌చరణ్ మాఝి

భక్తచరణ్ దాస్

రోడ్డు షో, బహిరంగ సభ

2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో బిజద సారథి నవీన్ ప్రచారానికి దూరంగా ఉన్నారు. ఎన్నికల ముందు బిజద తీర్థం పుచ్చుకున్న పాండ్యన్ 30 జిల్లాల్లో సుడిగాలి పర్యటన చేసినా.. పార్టీని విజయతీరానికి చేర్చలేకపోయింది. దీంతో నవీన్ స్వయంగా ప్రచారానికి సన్నద్ధమవుతున్నారు. నవంబరు 3, 6 తేదీల్లో రెండు విడతల్లో నువాపడలో రోడ్ షోలు, బహిరంగ సభలు ఏర్పాటు చేయనున్నారు. నవీన్ ప్రచారం కలిసొస్తుందని, ప్రజాదరణ ఆయనకే ఉన్నందున విజయం తథ్యమని ఆ పార్టీ నేతలు పునరుద్ఘాటిస్తున్నారు.

ఏకపక్షంగా గెలుస్తాం

మరోవైపు నువాపడలో పాగా వేయాలని ఉవ్విళ్లూరుతున్న భాజపా సర్వశక్తులు ఒడ్డుతోంది. 8 మంది మంత్రులు, 20 మంది ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు ఆయాచోట్ల మకాం వేశారు. మోహన్ 16 నెలల పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందంజ వేసిందని, ఆయన 'ప్రజల సీఎం'గా నిరూపించుకుని జనాదరణ పొందారని ఆ పార్టీ నేతలు ప్రచారం చేస్తున్నారు. నవంబరు 4, 9 తేదీల్లో మోహన్ నువాపడలో ప్రచారం చేస్తారని, దీంతో సానుకూల పవనాలు వీస్తాయని ఏకపక్ష విజయం వరిస్తుందని భాజపా పెద్దలు ధీమా వ్యక్తం చేశారు. ఉప ఎన్నిక షెడ్యూల్ జారీ కాకముందే సీఎం రెండుసార్లు నువాపడ వచ్చారు. రూ.1100 కోట్ల వ్యయంతో కూడిన నిర్మాణాలు ప్రారంభించి, శంకుస్థాపనలు చేశారు. ఉప ఎన్నిక భేరి మోగిన తర్వాత మూడోసారి వచ్చారు. మళ్లీ ప్రచారానికి ఆయన చేరుకోనుండగా భాజపాలో ఉత్సాహ వాతావరణం కనిపిస్తోంది.

విజయం కేతనం ఎగుర వేస్తాం

పీసీసీ అధ్యక్షుడిగా ఈ ఏడాది ఆరంభంలో బాధ్యతలు చేపట్టిన భక్తచరణ్‌దాస్ నువాపడ ఎన్నికను స్వీయ ప్రతిష్ఠగా తీసుకున్నారు. పథకం ప్రకారం ఆదివాసీ నేత ఘసిరామ్ మాఝిని కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకొని పార్టీ టిక్కెట్ కేటాయించిన సంగతి తెలిసిందే. గతసారి ఇండిపెండెంటుగా పోటీ చేసి ద్వితీయ స్థానంలో నిలిచిన ఘసిరామ్‌కు గిరిజనం అండదండలు ఉండటంతో విజయం తథ్యమంటున్నారు భక్తచరణ్. భాజపా, బిజదలు ఓటర్ల నమ్మకం

జలవనరుల శాఖ అధికారులతో సీఎం సమీక్ష

భువనేశ్వర్, న్యూస్‌టుడే: జలవనరుల శాఖ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న సీఎం మోహన్‌చరణ్ మాఝి శుక్రవారం భువనేశ్వర్‌లోని రాజీవ్‌భవన్‌లో ఉన్నతాధికారులతో పరిస్థితి సమీక్షించారు. మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాల నేపథ్యంలో జలాశయాల్లోకి చేరిన నీటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. 2029-30 నాటికి 15 లక్షల హెక్టార్ల పంట పొలాలకు సాగునీరు అందించాలన్నది ప్రభుత్వ ధ్యేయం కాగా నదుల పరివాహకాల్లో ఆనకట్టల నిర్మాణాలకు సంబంధించి నివేదికలు(డీపీఆర్‌లు) సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. కార్యక్రమంలో జల వనరుల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి అనూగార్గ్, జలవనరుల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ చంద్రశేఖర్ పాఢి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థకు పుట్టినిల్లు భారత్

ప్రజాస్వామ్య వ్యవస్థకు భారత్ పుట్టినిల్లు ప్రముఖ రాజనీతి శాస్త్రవేత్త, గోపాల్‌పూర్ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ రామచంద్రజెనా అన్నారు. స్థానిక కళాశాలలో ఈ నెల 25 నుంచి ఏర్పాటైన 7 రోజుల రాజనీతి శాస్త్ర సదస్సు ముగింపు కార్యక్రమం శుక్రవారం జరిగింది. రాజనీతి శాస్త్ర నిపుణులు నృసింగచరణ్ మిశ్ర, సౌదామిని బెహెర, ప్రదీప్ మిశ్ర, గిరిధర్ తదితరులు స్వాతంత్ర్యానంతరం దేశ, రాష్ట్ర రాజకీయ పరిణామాలు, ప్రాంతీయ పార్టీల గురించి వివరించారు. ఈ సందర్భంగా రామచంద్ర జెనాకు కళాశాల తరఫున ప్రిన్సిపల్ డాక్టర్ రామ్‌ప్రసాద్ పండా సత్కరించారు. కార్యక్రమంలో వివిధ రంగాల ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

(c) eenadu

సొంతూళ్లకు బాధితులు

భగలటి జలాశయం అవతలివైపునున్న గ్రామస్థుల్ని పడవల్లో తరలిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

'మొంథా' తుపాను ప్రభావం గంజాం జిల్లా పాత్రపురం సమితిలో అంకులి పంచాయతీలో కొండపైనున్న గ్రామాల ప్రజల్ని జిల్లా యంత్రాంగం సురక్షితంగా కిందనున్న తడకసాహి, దానబాడలలోని ఆశ్రయ కేంద్రాలకు తరలించింది. లుహసింగి, ఎలోగొలా, సిరిసిగండ తదితర ఆదివాసీ గ్రామాలకు చెందిన 300 మందిని సురక్షితంగా వేరే చోట ఆశ్రయమిచ్చింది. తుపాను దాటిపోవడంతో వారంతా తిరిగి ఇళ్లకు చేరుకున్నారు. భగలటి జలాశయం అవతలివైపు ఉన్న ప్రజలను పడవల్లో తరలిస్తున్న చిత్రం చూడొచ్చు.

–న్యూస్‌టుడే, బ్రహ్మపుర నగరం

నేటి నుంచి సుభద్ర శక్తిమేళా

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్రప్రభుత్వం తొలిసారిగా స్వయం సహాయక సంఘాల(ఎస్‌హెచ్‌జీ) మహిళలతో భువనేశ్వర్‌లోని మైదానంలో 12 రోజుల 'సుభద్రశక్తి మేళా' ప్రదర్శన చేపడుతోంది. శనివారం రాత్రి ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి ప్రారంభించనున్నారు. ఈ మేళాలో ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, బిహార్, ఉత్తర్‌ప్రదేశ్ తదితర 11 రాష్ట్రాల మహిళలు పాల్గొననున్నారు. తమ ఉత్పత్తులు ప్రదర్శించనున్నారు. మహిళా శిశు సంక్షేమశాఖ దీన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోంది. ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిడ స్వయంగా ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. శుక్రవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ మహిళాభ్యుదయం ధ్యేయంగా తమ ప్రభుత్వం ఎస్‌హెచ్‌జీలతో సుభద్రశక్తి కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. మహిళల్ని 'లక్షపతి' దీదీలుగా తీర్చిదిద్దడం ధ్యేయం కాగా ఈ దిశగా ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు.

అంత్యక్రియలకు అవస్థలు.. ముందుకొచ్చిన మహిళలు

రాయగడ గ్రామీణం, మునిగుడ, న్యూస్‌టుడే: ఒంటరిగా జీవిస్తూ అనారోగ్యంతో మృతి చెందిన మహేంద్ర దొళాయి(35) అంత్యక్రియలు సోదరుల చేతుల మీదుగా జరిగిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కలహండి జిల్లా లంజీగుడలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. మహేంద్ర కుటుంబ సభ్యులందరూ ఇటీవల మృతి చెందారు. దీంతో ఒంటరిగా ఉంటున్న ఆయన అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న మృతుడి పెదనాన్న మోరా దొళాయి కుటుంబ సభ్యులతో అక్కడికి చేరుకుని అంతిమ యాత్ర నిర్వహించేందుకు గ్రామస్థుల సహాయం కోరారు. ఎవరూ ముందుకు రాకపోవడంతో మోరా దొళాయి కుమార్తెలు తామే అన్నయ్య అంతిమ సంస్కరణ కార్యక్రమాలు చేస్తామని ముందుకు వచ్చారు. వారే పాడె మోసుకుంటూ శ్మశాన వాటికకు తీసుకెళ్లి అంత్యక్రియలు జరిపారు.

కుర్చీలు విసురుకుని.. వాగ్వాదానికి దిగి..!

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కటక్ నగర పాలక సంస్థ(సీఎంసీ) సమావేశం శుక్రవారం రసాభాసగా మారింది. కార్పొరేటర్లు ఒకరిపై ఒకరు కుర్చీలు విసురుకున్నారు. నగరంలో అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయన్న భాజపా కార్పొరేటర్లు అవినీతి పెచ్చుమీరిందని ఆరోపణలు చేయగా, బిజద కార్పొరేటర్లు ఎదురు తిరిగారు. మేయరు సుభాష్‌సింగ్ నచ్చజెప్పే ప్రయత్నం చేసి విఫలం కాగా సమావేశం అర్ధాంతరంగా రద్దు చేశారు.

ఘనంగా సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి

భారత మాజీ ఉప ప్రధాని, ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150 జయంతి, సమైక్యత వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో ర్యాలీలు నిర్వహించారు.

– న్యూస్‌టుడే బృందం

పర్లాఖెముండిలో ర్యాలీలో పాల్గొన్న ఎస్పీ జేకే పండా, పోలీసు సిబ్బంది

రాయగడలో జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న కలెక్టర్ కులకర్ణి

నవరంగపూర్‌లో ర్యాలీలో పాల్గొన్న ఎన్‌సీసీ క్యాడెట్లు, విద్యార్థులు

సిమిలిగుడ: కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్ర, సుమిత్ర, అనిత తదితరులు

భువనేశ్వర్: ప్రతిజ్ఞ చేయిస్తున్న డీజీ వినయ్‌తోష్

కొరాపుట్ జిల్లా కేంద్రంలో మారథాన్‌లో పాల్గొన్న యువత

అంతిమయాత్రకు రూ.10వేలు అందజేత

తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న గ్రామస్థులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వ్యక్తి కుటుంబాన్ని యంత్రాంగం ఆర్థికంగా ఆదుకోవాలని నవరంగపూర్ జిల్లా నందహండి సమితి అంటసొర గ్రామస్థులు శుక్రవారం తహసీల్దార్ చంద్ర దాస్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామానికి చెందిన ముకుంద్ పొర్జా(38) బుధవారం ద్విచక్ర వాహనంపై అంటసొర నుంచి దిగిపొట్ట గ్రామానికి వెళుతుండగా రహదారిపై ముఖ్యమంత్రి ఆరజెట్టి ఉండటంతో వాహనం అదుపు తప్పి కిందపడిపోయాడు. కొరాపుట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందాడు. పేద కుటుంబానికి చెందిన ముకుంద్ అంత్యక్రియలు నిర్వహించేందుకు ఆర్థిక సహాయం కావాలని తహసీల్దార్‌ను కోరగా, రెడ్‌క్రాస్ ఫండ్ తరఫున రూ.10 వేలు అందజేశారు.

'పరబ్' విజయవంతం చేద్దాం

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే పవిత్ర

సిమిలిగుడ, న్యూస్‌టుడే: ఆదివాసీ కళ సంస్కృతి పరిరక్షణ ఉద్దేశంతో నిర్వహించే పరబ్ వేడుకలు విజయవంతం చేసేందుకు అందరూ సహకరించాలని లక్ష్మీపూర్ ఎమ్మెల్యే పవిత్ర శాంత కోరారు. లక్ష్మీపూర్ సమితి కార్యాలయంలో శుక్రవారం పరబ్ ప్రారంభోత్సవ వేడుకలకు సంబంధించి సన్నాహక సమావేశం నిర్వహించారు. సమితి అధ్యక్షుడు సుకూల్ సెక అధ్యక్షతనలో ఎమ్మెల్యే పవిత్ర, సమితి అభివృద్ధి అధికారి సవ్యసాచి బెహరా, సమితి ఉపాధ్యక్షురాలు హారతి కులదీప్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మద్దతుగా బిజద కార్యకర్తలు

రాయగడ, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు శుక్రవారం తరగతులు బహిష్కరించి ప్రధాన గేటు వద్ద నిరసన తెలిపారు. డిప్లొమా ప్రథమ సంవత్సరం విద్యార్థినిపై కళాశాల గణిత విభాగం అధ్యాపకుడు ప్రదీప్‌కుమార్ త్రిపాఠి అసభ్యకరంగా ప్రవర్తించాడని ఆరోపిస్తూ, అతనిపై చర్యలు తీసుకోవాలని ఆందోళన చేశారు. విరికి బిజద మహిళా నాయకురాలు అనసూయ మాఝి, సమితి ఉపాధ్యక్షుడు హరప్రసాద్ హెప్రిక నేతృత్వంలో కార్యకర్తలు కళాశాల వద్ద విద్యార్థులకు మద్దతుగా ఆందోళన చేపట్టారు. బాధ్యుడిపై చర్యలు తీసుకునేంత వరకు ఆందోళన చేస్తామన్నారు.

ఆందోళనలో పాల్గొన్న అనసూయ, హరప్రసాద్ తదితరులు

అవినీతిని అరికట్టాలి

ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ మధుమిత, ఎస్పీ జేకే పండా తదితరులు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: అవినీతి నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పర్లాఖెముండిలోని జిల్లా పరిషత్ సమావేశ భవనంలో జిల్లా స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మధుమిత మాట్లాడుతూ అన్నిరంగాల్లో అవినీతి పెరిగిపోతుందని, దానిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అడిగినంత లంచం ఇచ్చేవాళ్లు, తీసుకున్న వాళ్లను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్పీ జేకే పండా, విజిలెన్స్ ఎస్పీ ప్రదీప్ కుమార్ ప్రధాన్, అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.

● అనంతరం తుపాను ప్రభావంతో గుసాని సమితిలోని సరదాపురం- జంగలపాడు గ్రామ ముఖ్య రహదారి కల్వర్టుపై నుంచి నీరు పారడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకుని ఆ ప్రాంతాన్ని పరిశీలించారు.

సేవల్లో నిర్లక్ష్యం

గంజాం జిల్లా హెడ్‌క్వార్టర్ హాస్పిటల్ స్థానిక సిటీ ఆసుపత్రిలో రోగులకు సేవల్లో తీవ్ర నిర్లక్ష్యం జరుగుతోందని స్థానిక మానవ అధికార్ సురక్షా మంచ్ ఆరోపించింది. శుక్రవారం సిటీ ఆసుపత్రి, గంజాం జిల్లా ముఖ్య వైద్యం, ప్రజారోగ్య అధికారి (సీడీఎం, పీహెచ్‌ఓ) కార్యాలయాల వద్ద నిరసన తెలిపింది. అనంతరం వివిధ డిమాండ్లతో ముఖ్యమంత్రి పేరిట వినతిపత్రాన్ని వైద్యాధికారికు అందజేశారు. హిజువాలివైపు సేవల్లో నిర్లక్ష్యం, దిబ్బాలగాలను ప్రయివేటు పత్రాల జారీలో ఆలసత్వం, అల్ట్రాసౌండ్ పరీక్షలు సక్రమంగా జరగడంలేదని తెలిపారు. – న్యూస్‌టుడే, బ్రహ్మపుర నగరం

ఏబీటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం

జెండాను ఎగరవేస్తున్న సభ్యులు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని పోరాటాలు కొనసాగించి సమస్యల పరిష్కారానికి కృషిచేసిన ఘనత ఏఐటీయూసీదేనని సభ్యులు ఎం. జగన్నాథరావు అన్నారు. శుక్రవారం ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పర్లాఖెముండిలోని కొత్త బస్టాండ్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అనుసంధానకర్త రంజన్‌కుమార్ మహాపాత్ర్, సభ్యులు నర్సింగ్‌మల బిసోయి, ధనుంజయరావు, కడుక సబర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి లక్ష విరాళం

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పర్లాఖెముండి పట్టణంలోని రాజవీధి ప్రాంతంలో ఉన్న జగన్నాథ మందిర నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పట్టణానికి చెందిన భక్తులు మహాపాత్ర్, సుప్రభా పట్నాయక్ దంపతులు రూ.లక్ష విరాళం అందజేశారు. చెక్కును కమిటీ సభ్యులకు అందజేసి ఆనందం వ్యక్తం చేశారు.

కమిటీ సభ్యులకు చెక్కు అందజేస్తున్న దాత

సైబర్ నేరాలపై అవగాహన

ప్రసంగిస్తున్న సుమిత్ర జెనా

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సునాబెడ ఎస్‌డీపీఓ సుమిత్ర జెనా కోరారు. పోలీస్ విభాగం ఆధ్వర్యంలో సిమిలిగుడ ప్రభుత్వ కళాశాలలో శుక్రవారం సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చైతన్య శిబిరాన్ని నిర్వహించారు. స్థానిక ఠాణా అధికారిని అనితా కుజుర్, ప్రిన్సిపల్ ఝూన్సీ సింగ్, అధ్యాపకులు దేవ్ రాజ్ నాయక్, గీత పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

డీహెచ్‌హెచ్‌లో విశ్రాంతి భవనం ప్రారంభం

జయపురం, న్యూస్‌టుడే: రోగులతో వచ్చేవారు విశ్రాంతి పొందేందుకు జయపురం జిల్లా ప్రధానసుపత్రి ప్రాంగణంలో నిర్మించిన విశ్రాంతి గదిని శుక్రవారం ప్రారంభించారు. ఆసుపత్రిలో ఆహార కేంద్రం ఉండటంతో భోజనానికి ఎటువంటి ఇబ్బందులు ఉండటం లేదు. కానీ విశ్రాంతి గది లేక ఇబ్బందులు పడుతున్నారు. దాంతో యంత్రాంగం వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఆసుపత్రిలో 60 పడకల గల విశ్రాంతి గదిని రూ.2.93 కోట్లు వెచ్చించి నిర్మించారు.

విశ్వశాంతి కోసం నామయజ్ఞం

వంశధార నది ఒడ్డున పూజల్లో కమిటీ సభ్యులు

రాయగడ, గుణుపురం, న్యూస్‌టుడే: విశ్వశాంతి కోసం అష్ట ప్రహరీ నామ యజ్ఞం ప్రారంభించారు. గురువారం సాయంత్రం గుణుపురం జగన్నాథ మందిరం భక్తులు ర్యాలీగా వంశధార నది ఒడ్డుకు చేరుకున్నారు. అక్కడ పురాధ్యక్షురాలు మమత, ఉపాధ్యక్షుడు శివ ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే రఘునాథ్ గొమాంగో, ఆలయ కమిటీ అధ్యక్షుడు సూర్యనారాయణ పండా తదితరులు పూజలు నిర్వహించారు.

అవీ.. ఇవీ.. అన్నీ

రక్తదాన శిబిరం.. సిమిలిగుడ, జయపురం: సిమిలిగుడ సత్యనగర్‌లో శుక్రవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. దుమ్మిరిపుట్‌కు చెందిన మాజీ సైనిక అధికారి శివప్రసాద్ బిశ్వాల్ ఇటీవల మృతిచెందగా ఆయనకు సంతాపంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ● జయపురం పట్టణం రండాపల్లి ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం రక్తదాన శిబిరం జరిగింది.

వేడుకగా గృహప్రవేశాలు.. రాయగడ, గుణుపురం: గుణుపురం పురపాలక సంస్థ పరిధిలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా నిర్మించిన ఇళ్లల్లో గృహప్రవేశాలు ఘనంగా జరిగాయి. గురువారం జరిగిన ఈ వేడుకలో పురాధ్యక్షురాలు మమతగౌడ, ఉపాధ్యక్షుడు శివప్రసాద్ గౌడ, కౌన్సిలర్‌లు, అధికారులు పాల్గొన్నారు.

19 ఇళ్లు ధ్వంసం.. సిమిలిగుడ: సిమిలిగుడ సమితిలో వాయుగుండం ప్రభావంతో 19 ఇళ్లు ధ్వంసమైనట్లు సమితి అభివృద్ధి అధికారి జాస్మిన్‌కుమార్ ప్రధాన్ తెలిపారు. సమితిలో సోమ, మంగళవారాల్లో భారీ వర్షం కురిసింది. వర్షంతో పాటు గాలులకు సొరిసిపొద్రలో అధికంగా 12 ఇళ్లు, పక్కజ్వాలాలో 2, దుదారిలో 3, చరంగుల్, కంటిలో ఒక్కొక్క ఇల్లు ధ్వంసమైనట్లు ఆయన వెల్లడించారు.

న్యాయవాది, సమాజ సేవకుడు కన్నుమూత

సురేష్‌దాస్

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణానికి చెందిన సీనియర్ కళాకారుడు, సమాజ సేవకుడు, న్యాయవాది డా. సురేష్‌దాస్(79) ఆరోగ్య సమస్య కారణంగా గురువారం రాత్రి విశాఖపట్నంలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆయన మృతికి పలువురు సంతాపం తెలిపారు.

EENADU Classifieds
REAL ESTATE
PROPERTY FOR SALE
Urgent Sale Brand New 4 Star FC Hotel 27 Cr Tourism Hotspot Alleppey Kerala. ✆ 7034608000, 8848252330.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

దిఘా ఈఎంయూ రైలు పొడిగింపు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ప్రముఖ పర్యాటక కేంద్రం దిఘా పర్యాటకుల రద్దీని రైల్వే గమనించి ప్రత్యేక రైలు సేవలను రైల్వే పొడిగించినట్లు ప్రకటించింది. 08117/08118 పంచుకురా-దిఘా-పంచుకురా ప్రత్యేక రైలు సేవలను నవంబరు 15 వరకు పొడిగించింది.

అదనపు డీఆర్ఎం రైల్వేస్టేషన్ పరిశీలన

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ డివిజన్ అదనపు డీఆర్ఎం దేబిజిత్ దాస్ మిడ్నాపూర్ రైల్వేస్టేషన్‌ను పరిశీలించినట్లు డీఆర్ఎం కార్యాలయం గురువారం ఓ ప్రకటనలో తెలిపింది.

సస్పెన్షన్ ఎత్తివేత

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్‌కు చెందిన బిజద నేత సహెద్ కజాం మదానిని అనివార్య కారణాల వలన 2021, ఆగస్టు 5న పార్టీ నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఆ సస్పెన్షన్‌ను ఎత్తివేసినట్లు శుక్రవారం పార్టీ మీడియా కోఆర్డినేటర్ లెనిన్ మహంతి తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

ఐఐటీ విద్యార్థుల పర్యటన

రీసెర్చ్ టూర్‌కు బయలుదేరిన సభ్యులు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఐఐటీ ఖరగ్‌పూర్ టూర్ 2025కు గురువారం పచ్చ జెండా ఊపింది. స్ప్రేంజర్ నేచర్ ఇండియా, భారత ప్రభుత్వం కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ సహకారంతో సాగుతున్న టూర్ ఇది. ఖరగ్‌పూర్ ఐఐటీ పలు విభాగాల ప్రముఖులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు.

రహదారి సురక్ష కమిటీ సమీక్షా సమావేశం

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ పాలనాధికారి మహేశ్వర్ స్వయి అధ్యక్షతన శుక్రవారం జిల్లా రహదారి సురక్ష కమిటీ తరపున సమీక్షా సమావేశం జరిగింది. జిల్లా వైద్యాధికారి డా. సంతోష్‌కుమార్ పండా, ఆర్‌టీఓ జితేంద్రభోయి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న అధికారులు

మెరిసిన కొరాపుట్ గిరి రైతులు

కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రైతులు

కొరాపుట్, న్యూస్‌టుడే: దిల్లీలో ఇంటర్నేషనల్ రైస్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కొరాపుట్ గిరి రైతులు సేంద్రియ సాగుపై తమదైన శైలిలో వివరిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. దేశ నలుమూలల నుంచి రైతులు పాల్గొన్న సమావేశంలో కొరాపుట్ రైతులు ప్రత్యేక మన్ననలు పొందారని కొరాపుట్ కోఆర్డినేటర్ ప్రభాకర్ తెలిపారు.

మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి నివాళులు

పర్లాఖెముండి, బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా పర్లాఖెముండిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. ఎమ్మెల్యే దాశరథి గమాంగ్ పాల్గొన్నారు. ★ గంజాం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండులోని ఇందిరమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

ఇందిరాగాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దాశరథి గమాంగ్ తదితరులు

రైతు సంక్షేమమే ప్రధాన ధ్యేయం

వేదికపై అతుల్, ఈశ్వర్, సదానంద తదితరులు

రాయగడ, న్యూస్‌టుడే: రైతన్నల సంక్షేమం కోసం ఏర్పాటు చేసి 75 ఏళ్లుగా సేవలందిస్తూ అభివృద్ధి బాటలో పయనిస్తున్నామని కేసీసీ బ్యాంక్ అధ్యక్షుడు ఈశ్వరచంద్ర పాణిగ్రహి అన్నారు. శుక్రవారం జిల్లాపరిషత్ సమావేశ భవనంలో జరిగిన బ్యాంక్ 75వ సర్వసభ్య సమావేశంలో ఆయన అధ్యక్షోపన్యాసం చేశారు.

ట్రక్కు ఢీకొని హోంగార్డు దుర్మరణం

సుశాంత్ సెఠి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: బాలేశ్వర్ జిల్లాలో ట్రక్కు ఢీకొని ఓ హోంగార్డు మృతిచెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు. సొరొ పోలీసుస్టేషన్ పరిధి రూపకంద గ్రామానికి చెందిన సుశాంత్‌సెఠి హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నారు. కళాశాల కూడలి వద్ద టీ తాగి వస్తున్న సుశాంత్‌ను ఓ ట్రక్కు ఢీకొనడంతో ఆయన ఘటనా స్థలంలో మృతిచెందారు. ప్రమాదానికి కారణమైన ట్రక్కుతో పరారైన చోదకుడు, సహాయకుడిని ఎన్‌హెచ్ పెట్రోలింగ్ సిబ్బంది వెంబడించి సిమూలియా సమీపంలో పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

యువతి ఆత్మహత్య

శంకరి విశ్వాస్ (పాతచిత్రం)

మల్కాన్‌గిరి, న్యూస్‌టుడే: ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మల్కాన్‌గిరిలో ఓ ఇంటి కిటికీ నుంచి స్థానికులు చూడగా శంకరి విశ్వాస్ పంకాకు ఉరేసుకుని కనిపించింది. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మల్కాన్‌గిరి పట్టణానికి చెందిన నిర్మల్ విశ్వాస్ కొడుకు రాజేష్ విశ్వాస్ రెండు సంవత్సరాల కిందట కలిమెల ఠాణా ఎం.పి.వి. 23 గ్రామానికి చెందిన శంకరి విశ్వాస్‌ని పెళ్లి చేసుకున్నారు. శుక్రవారం ఆమె మృతదేహం ఇంట్లో ఉన్నప్పటికి ఆమె భర్త రాజేష్, అతని తల్లి పరారవ్వడంతో శంకరి కుటుంబ సభ్యులు రాజేష్, అతని తల్లి కలిసి హత్య చేసి పారిపోయారని ఆరోపిస్తున్నారు.

అత్యాచారం కేసులో పదేళ్లు జైలు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: ప్రభుత్వ న్యాయవాది రాజేష్‌కుమార్ మిశ్ర తెలిపిన వివరాల ప్రకారం... గతేడాది ఫిబ్రవరి 10న ఆర్.ఉదయగిరి ఠాణా పరిధిలోని ఓ మతిస్థిమితం లేని యువతపై టుకున దొండియా అత్యాచారానికి పాల్పడ్డాడని, బాధితురాలు ఇంట్లో విషయం వివరించగా అనంతరం 14న ఠాణాలో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కేసు విచారణ కొనసాగుతూ శుక్రవారం 19 మంది సాక్షులను విచారణ చేపట్టి నిందితుడికి రూ.10 వేలు జరిమానాతో పాటు పదేళ్ల జైలుశిక్ష విధించినట్లు తెలిపారు.

కాలువ దాటుతూ వ్యక్తి గల్లంతు

బీమా మండల్ (పాతచిత్రం)

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: కాలువ దాటుతూ వ్యక్తి గల్లంతైన ఘటన గజపతి జిల్లా రాయగడ సమితి జొల్లంగో పంచాయతీ పరిధిలోని బలియాసాహి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బీమా మండల్(46) వేరే గ్రామానికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి రావడానికి కాలువ దాటుతుండగా నీటిలో మునిగి గల్లంతైనట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గాలింపు చేపడుతున్నట్లు తెలిపారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్టు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర సమీపంలోని గోపాలపూర్ కూడలి వద్ద శుక్రవారం ఓ ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న 12 కిలోల గంజాయిని అబ్కారీ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. కొంధమాల్ జిల్లా దారింగిబాడి ప్రాంతానికి చెందిన ఇద్దరు యువకుల్ని అరెస్టు చేసి న్యాయస్థానానికి తరలించామని ఆ విభాగం ఉప సూపరింటెండెంట్ శ్రుతికాంత్ రౌత్ సాయంత్రం తెలిపారు.

అబ్కారీ అధికారుల తనిఖీలు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణంలో జాతీయ టొబాకో కంట్రోల్ శాఖ శుక్రవారం కళాశాల, ఆసుపత్రుల ప్రాంగణాల్లో ఉన్న 14 దుకాణాల్లో తనిఖీలు చేయగా రూ.3,800 విలువ చేసే పొగాకు, గుట్కాలను స్వాధీనం చేసుకొని జరిమానాలను విధించారు.

ఓఈఆర్‌సీ అధ్యక్షుడిపై హైకోర్టులో వ్యాజ్యం

ప్రదీప్ జెనా

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్(ఓఈఆర్‌సీ) అధ్యక్షుడు ప్రదీప్‌కుమార్‌జెనాపై శుక్రవారం హైకోర్టులో ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం(పిల్) దాఖలైంది. సుబ్రత్‌కుమార్ త్రిపాఠి అనే పాత్రికేయుడు దాఖలు చేసిన పిల్‌లో ఓఈఆర్‌సీ ఉన్నత పదవిలో ఉన్న జెనా భువనేశ్వర్ క్లబ్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారని, ఇది విద్యుత్తు కమిషన్ చట్టానికి విరుద్ధమని పేర్కొన్నారు. భువనేశ్వర్ క్లబ్‌లో ప్రముఖులు ఎంతో మంది సభ్యులుగా ఉన్నారని, వారు ఓఈఆర్‌సీని ప్రభావితం చేయగలుగుతారన్నారు. కమిషన్ అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తి క్లబ్ అధ్యక్ష పదవి ఎలా చేపట్టారని ప్రశ్నించారు. దీన్ని కోర్టు విచారణకు స్వీకరించింది కాగా జెనా దీనిపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు.

బ్లాక్ బిటర్న్ ప్రత్యక్షం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక గజపతినగర్ ప్రాంతంలో ఓ పక్షి గాయపడినట్లు సమాచారం అందుకున్న పక్షి ప్రేమికుడు పి.అరవింద కుమార్ దేశి బెహర గురువారం దాన్ని కాపాడారు. కాపాడిన పక్షి 'బ్లాక్ బిటర్న్' జాతికి చెందినదిగా గుర్తించారు. శుక్రవారం బ్రహ్మపుర అటవీ రేంజ్ కార్యాలయం సిబ్బందికి అందజేశారు. ఆసియా, ఆస్ట్రేలియా తదితర దేశాల్లో బ్లాక్ బిటర్న్ పక్షులు కనిపిస్తాయని, ఏకాంతంగా ఉండటాన్ని ఇష్టపడతాయని పక్షులపై పరిశోధనలు జరుపుతున్న సాగర్ కుమార్ పాత్ర్ చెప్పారు.

బిశ్వజిత్‌ను అభినందించిన పాఢి

పాలనాధికారితో ప్రతిహారి

గోపాలపూర్, న్యూస్‌టుడే: పూరీ శ్రీక్షేత్రంలో జగన్నాథుని సేవల్లో 2000 పైచిలుకు సేవాయత్‌లున్నారు. వారిలో సగం మంది యువకులు, మల్లయోధులు కాగా తరచూ సాధన చేస్తుంటారు. వీరిలో ఒకరైన బిశ్వజిత్ ప్రతిహారి ఇటీవల దుబాయ్‌లో జరిగిన ఆసియన్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచి పసిడి పతకం అందుకున్నారు. ఈ విజయంతో పూరీ చేరుకున్న బిశ్వజిత్ శుక్రవారం శ్రీక్షేత్ర పాలనాధికారి అరవిందపాఢిని కలిశారు. ఈ సందర్భంగా అతన్ని అభినందించిన పాఢి భవిష్యత్‌లో ఇంకా రాణించాలని ఆకాంక్షించారు.

(c) eenadu

కన్ను చిన్నబోతోంది..!

పాఠశాల స్థాయిలోనే నేత్ర సమస్యలు

న్యూస్‌టుడే, పొందూరు

విద్యార్థుల ఆరోగ్యంపై వివిధ అంశాలు ప్రభావం చూపుతున్నాయి. ప్రధానంగా పోషకాహార లోపం, దంత, నేత్ర సమస్యలతో బాల్యం సతమతమవుతోంది. సెల్‌ఫోన్, టీవీలకు గంటల పాటు అతుక్కుపోవడం, జీవనశైలిలో మార్పులతో చిన్న వయసులోనే చూపు మందగిస్తోంది. ఈ విషయంపై దృష్టి సారించిన కూటమి ప్రభుత్వం వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో సర్వే చేయిస్తోంది. ఇప్పటికే జిల్లాల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్నారు.

లావేరు మండలం బుడుమూరు-2 ప్రాథమికోన్నత పాఠశాలలో బాలికను పరీక్షిస్తున్న వైద్యురాలు

ఇదీ పరిస్థితి

★ జిల్లాలో జులై 21 నుంచి ఇప్పటివరకు 814 విద్యాలయాల్లో 1,03,130 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. ★ 5,297 మంది నేత్ర సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించారు. ★ అవసరమైన వారికి కళ్లద్దాలు అందజేయడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

★ 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి స్కూల్ చిల్డ్రన్ హెల్త్ స్క్రీనింగ్ ప్రోగ్రాంలో భాగంగా 18 ఏళ్లలోపు వారందరికీ కంటి పరీక్షలు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

★ ఇందులో భాగంగా 1,628 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు.

★ 18 బృందాలు సర్వే చేస్తున్నాయి.

నెలాఖరుకు పూర్తి చేస్తాం..: పాఠశాలల్లో విద్యార్థులకు నేత్ర పరీక్షలు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ నెలాఖరుకు పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నాం. ఇప్పటికే నేత్ర సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించాం. వారికి త్వరలోనే కళ్లద్దాలు పంపిణీ చేస్తాం.
- కె.అనిత, డీఎంహెచ్‌వో, శ్రీకాకుళం

పరజపాడులో గజగజ!

జియ్యమ్మవలస మండలంలో ఏనుగుల గుంపు సంచరిస్తుండడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. శుక్రవారం ఇవి పెదకుదమ, చినకుదమ, పరజపాడు గ్రామాల సమీపంలోని అరటి తోటల్లో తిష్ఠ వేశాయి. అరటి, వరి పంటలను ధ్వంసం చేస్తున్నాయని రైతులు వాపోతున్నారు. రాత్రి వేళల్లో పొలాలకు వెళ్లేందుకు రైతులు భయపడుతున్నారు. వీటి దగ్గరకు వెళ్లొద్దని ట్రాకర్లు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.
– న్యూస్‌టుడే, జియ్యమ్మవలస

ఉక్కుసంకల్పంతో దేశ నిర్మాణం

వల్లభ్‌భాయ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ ప్రభాకరరెడ్డి, ఎస్పీ మాధవరెడ్డి, జేసీ, సబ్‌కలెక్టర్లు, డీఆర్వో

పార్వతీపురం, న్యూస్‌టుడే: ఉక్కు సంకల్పంతో భారతదేశాన్ని ఒకటిగా నిలిపిన మహామనిషి సర్దార్ వల్లభ్ భాయ్‌పటేల్ అని కలెక్టర్ కె.ప్రభాకరరెడ్డి అన్నారు. శుక్రవారం పటేల్ జయంతిని కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎస్పీ మాధవరెడ్డి, జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, సబ్‌కలెక్టర్లు పవర్‌స్వప్నిల్ జగన్నాథ్, ఆర్.వైశాలి, డీఆర్వో హేమలతతో కలిసి కలెక్టరు పూలమాలవేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్యం వచ్చేనాటికి 565 స్వయంపాలక సంస్థానాలను తొలి ఉపప్రధానిగా దేశంలో విలీనం చేయించేందుకు ఆయన ఎంతో కృషి చేశారన్నారు.

పర్యాటక ప్రదర్శనకు మన్యం ముస్తాబు


హాట్ ఎయిర్ బెలూన్

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట ఐటీడీఏ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సాహస ఉద్యాన పార్కులో శనివారం సరికొత్త పర్యాటక కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ తెలిపారు. వనంతో ఉత్సవం(పార్వతీపురంలో టూరిజం సీజన్ స్టార్ట్స్) పేరుతో ఈ కార్యక్రమం చేస్తున్నట్లు తెలిపారు. ఆ రోజునే జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమం నిర్వహిస్తామని, పార్క్ వద్ద ప్రత్యేక ఆకర్షణగా హాట్ ఎయిర్ బెలూన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీంతో మన్యం అందాలు చూడవచ్చునన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ఈ కార్యక్రమం జరపనున్నట్లు తెలిపారు. అదే రోజు మెట్టుగూడ జలపాతం వద్ద వెదురుతో చేసిన ఫొటో పాయింట్ వద్ద ప్రత్యేక సెషన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం, మన్యం అందాలు తెలియజేసేలా ద్విచక్ర వాహన ర్యాలీ జరుపుతామన్నారు. జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమంలో భాగంగా గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు చాటిచెప్పేలా విద్యార్థులతో కలిసి కార్నివాల్(ర్యాలీ) ఏర్పాటు చేస్తామన్నారు. ముఖ్య అతిథులుగా మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, గుమ్మిడి సంధ్యారాణి, స్థానిక ఎమ్మెల్యే ఎన్.జయకృష్ణ, కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి తదితరులు హాజరవుతారన్నారు.

రక్తదానంతో ప్రాణదాతలుగా నిలవండి

రక్తదానం చేస్తున్న ఎస్సై ప్రయాగమూర్తి

పాలకొండ, న్యూస్‌టుడే: రక్తదానం చేసే వారు ప్రాణదాతలని డీఎస్పీ ఎం.రాంబాబు పేర్కొన్నారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రమాదాల్లో అవసరమైన రక్తం అందక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని, యువత అపోహలు వీడి రక్తదానం చేయాలన్నారు. తెదేపా అరకు పార్లమెంటు ఉపాధ్యక్షుడు పల్లా కొండలరావు పాల్గొన్నారు. శిబిరంలో యువత పాల్గొన్నారు. 104 యూనిట్ల రక్తాన్ని సేకరించారు.

కలెక్టర్‌కు 5వ తరగతి విద్యార్థి లేఖ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కేంద్రపడ జిల్లా మహాకాలపడ సమితిలోని పస్తా గ్రామానికి చెందిన ఓం సాయి అనే 5వ తరగతి విద్యార్థి ఆర్‌ఐ రాజేష్‌సెఠిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. కుల ధ్రువపత్రం ఇచ్చేందుకు ఆర్‌ఐ లంచం అడిగారని పేర్కొన్నాడు. దీని వల్ల నవోదయ స్కూల్‌లో చేరలేకపోతున్నానని పేర్కొన్నాడు. స్పందించిన ఆర్‌ఐ లంచం అడగలేదని తెలిపారు. కేంద్రపడ జిల్లా అదనపు కలెక్టర్ రవీంద్రమల్లిక్ దర్యాప్తు చేస్తున్నారు.

హత్య, అత్యాచారం కేసు..
నిందితులకు మూడుసార్లు జీవితఖైదు

గణపవరం(చిలకలూరిపేట గ్రామీణ), నరసరావుపేట లీగల్, న్యూస్‌టుడే: ఒంటరి మహిళపై అత్యాచారానికి పాల్పడి హతమార్చినట్లు నేరం రుజువు కావటంతో ఇద్దరు నిందితులకు మూడు సార్లు జీవితఖైదు, రూ.30 వేలు జరిమానా విధిస్తూ పల్నాడు జిల్లా నరసరావుపేట 13వ అదనపు జిల్లా జడ్జి ఎన్.సత్యశ్రీ శుక్రవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు నాదెండ్ల మండలం గణపవరం గ్రామానికి చెందిన మహిళ (45) భర్త మరణించడంతో గ్రామంలోని పీర్లచావిడిలో నివసించేది. ఆమె నివాసం ఉండే ప్రాంతానికి సమీపంలోని ఓ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఒడిశా రాష్ట్రం భద్రక్ జిల్లా ఫతేపూర్ మండలం లింతర్ గ్రామానికి చెందిన 28ఏళ్ల మహేశ్వర్ లిక్ నివసిస్తున్నారు. ఇతనికి అదే గ్రామానికి చెందిన మద్ది బోయిన సాంబశివరావు అలియాస్ సాయి పరిచయమయ్యాడు. వీరిద్దరూ 2024 ఆగస్టు 8న తేదీ రాత్రి మహిళ ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి ఆమెపై అత్యాచారానికి పాల్పడి కాళ్లు, చేతులు కట్టేసి చీరతో గొంతు బిగించి హతమార్చారు. మృతురాలి కుమార్తె అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న నాదెండ్ల పోలీసులు అదేనెల 27న ఇద్దరిని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. ప్రాథమిక దర్యాప్తు అనంతరం కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. విచారణలో నిందితులపై నేరం రుజువు కావటంతో ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించిన, హతమార్చిన, అత్యాచారానికి పాల్పడిన కేసుల్లో వేర్వేరుగా మూడు జీవిత ఖైదులు విధిస్తూ తీర్పు చెప్పారు. నిందితులకు శిక్షపడేలా చేసిన దర్యాప్తు అధికారి సీఐ సుబ్బానాయుడు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ గుండాల సురేష్‌బాబు కృషిని ఎస్పీ కృష్ణారావు అభినందించారు.

జర్మనీలో ఉద్యోగం..
రూ.లక్షల్లో వేతనం

ఐటీఐ అర్హతతో విదేశీ ఉద్యోగ అవకాశాలు

– న్యూస్‌టుడే, పాతబస్టాండ్

విదేశాల్లో ఉద్యోగాలు.. రూ.లక్షల్లో వేతనాలు పొందాలంటే ఉన్నత చదువులే చదవనక్కర్లేదు. ఐటీఐ, డిప్లొమా విద్యార్హతలున్నా చాలు. సామాజిక వర్గాలతో సంబంధం లేకుండా అర్హత, కనీస అనుభవం ఉన్న యువతకు ఉద్యోగాలు కల్పించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ పర్యవేక్షణలో జర్మనీలో కొలువులు కల్పించేందుకు కార్యాచరణ చేపట్టింది.

రోజుకు 8 గంటలు శిక్షణ..

ఎంపికైన అభ్యర్థులకు ముందుగా జర్మన్ భాష నేర్పిస్తారు. ఈ భాషలో ఎ-1, ఎ-2 అని రెండు విభాగాలుగా అందిస్తారు. రోజుకు 8 గంటల పాటు 12 నుంచి 14 వారాల పాటు కార్యక్రమం కొనసాగుతుంది. రాజమహేంద్రవరంలో నవంబరు నుంచి శిక్షణ ప్రారంభం కానుంది. ఎ-1లో జర్మన్ భాష నేర్పిస్తారు. ఎ-2లో భాషపై పట్టు సాధించేలా చేస్తారు. ఆహారం, వసతి, విమాన, వీసా ఛార్జీలు అభ్యర్థులే భరించాల్సి ఉంటుంది. ఉద్యోగంలో చేరిన ఆరు నెలల తర్వాత ప్రొబేషన్ పూర్తయ్యాక ఆ ఖర్చులను తిరిగి చెల్లిస్తారు.

దరఖాస్తు ప్రక్రియ ఇలా..

అర్హత, ఆసక్తి ఉన్నవారు apssdc.in వెబ్‌సైట్లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆ సమయంలో పాస్‌పోర్టు, గతంలో పని చేసిన సంస్థ నుంచి రిలీవింగ్ లెటర్, విద్యార్హత పత్రాలు పొందుపరచాలి. రూ.1.15 లక్షల శిక్షణ రుసుము మూడు వాయిదాల్లో చెల్లించాలి.

అర్హతలు.. అవకాశాలు..

★ దరఖాస్తు చేసుకునేవారి వయసు 30 ఏళ్లకు మించి ఉండకూడదు.
★ అభ్యర్థులు రెండేళ్ల ఐటీఐ ఎలక్ట్రీషియన్ ట్రేడ్, మూడేళ్ల డిప్లొమా కోర్సులో ఉత్తీర్ణతతో పాటు రెండేళ్ల కనీస పని అనుభవం ఉండాలి.
★ ఎంపికైన వారికి నెలకు భారతీయ కరెన్సీ ప్రకారం రూ.2.60 - రూ.2.70 లక్షల జీతంతో ఉద్యోగమిస్తారు.
★ రెండేళ్ల ఒప్పందం, అవసరమైతే పొడిగింపు ఉంటుంది. వేతనం, భత్యం, వసతి, వైద్య బీమా వంటి విషయాలలో సంబంధిత సంస్థ తోడ్పాటునందిస్తుంది.

నేడు అవగాహన సదస్సు

శ్రీకాకుళం నగరంలోని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ కార్యాలయంలో శుక్రవారం శిక్షణకు సంబంధించి అవగాహన సదస్సు నిర్వహించనున్నారు. ఆసక్తి ఉన్నవారు నమోదు ప్రక్రియ, అర్హతలు, శిక్షణ వివరాలపై సందేహాలుంటే దీని ద్వారా తెలుసుకోవచ్చని జిల్లా ప్రబంధకుడు ఉరిటి సాయికుమార్ తెలిపారు.

కార్మికా.. అండుకో భరోసా!

– న్యూస్‌టుడే, రాజాం

అసంఘటిత, వలస కార్మికులకు సామాజిక భద్రత కల్పించి వారికి సంక్షేమ పథకాలు వర్తింపజేసేందుకు కేంద్రం ఈ-శ్రమ్ పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఇందులో సమీప వార్డు, గ్రామ సచివాలయాలు, కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్‌సీ), కార్మికశాఖ కార్యాలయాల్లో సంప్రదించాలి. ఈ ప్రక్రియ పూర్తయ్యాక గుర్తింపు కార్డు జారీ అవుతుంది.

'ఈ-శ్రమ్'లో నమోదుతో ప్రయోజనాలు

ప్రయోజనాలివీ..

కార్మికులు ప్రమాదవశాత్తు మరణించినా, శాశ్వత వైకల్యానికి గురైనా రూ.2 లక్షలు, పాక్షికంగా గాయపడితే రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందుతుంది. వలసదారులైతే రేషన్‌కార్డు మంజూరు చేసి నిత్యావసరాలు అందిస్తారు. ప్రభుత్వం నుంచి వృత్తి నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు పొందొచ్చు. 2023 మార్చి వరకు అందిన క్లెయిమ్స్‌కు పరిహారం అందించారు.

వీరు అర్హులు

● 16- 59 ఏళ్ల మధ్య వయసు
● వీధి వ్యాపారులు, సేవా రంగ ప్రతినిధులు, భవన నిర్మాణ కూలీలు, మత్స్యకారులు, భవన నిర్మాణ, పారిశుద్ధ్య కార్మికులు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల మహిళలు, మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు, వ్యవసాయ, ఉద్యాన, పాడి పరిశ్రమ కూలీలు, కుమ్మరి, స్వర్ణకారులు, ఇతర చేతివృత్తుల వారు, వాహనదారులు అర్హులు.

నమోదవ్వాలి..

అసంఘటిత కార్మికులంతా ఈ-శ్రమ్‌లో నమోదవ్వాలి. ఇది నిరంతర ప్రక్రియ. మున్ముందు ప్రభుత్వాలు అందించే సంక్షేమ ఫలాలకు ఇది కీలకం కానుంది. ఇందులో చేరితేనే ప్రయోజనాలు పొందేందుకు వీలుంటుంది. అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలి.
– ఎస్‌డీవీ.ప్రసాదరావు, కార్మికశాఖ ఉపకమిషనర్

జిల్లాలో ఇదీ పరిస్థితి..	
ప్రస్తుతం ఉన్న కార్మికులు: 7.60 లక్షలు	ఇప్పటి వరకు నమోదు: 4,26,152
	ఇంకా చేరాల్సినవారు: 3,33,848

పారాది.. నిర్మాణానికి దారేది?

న్యూస్‌టుడే, బొబ్బిలి

ఉమ్మడి జిల్లాలో కీలకమైన వేగావతి నదిపై పారాది వంతెన పనులు గత పది రోజులుగా మందగించాయి.

వర్షాలతో వంతెన పనులకు ఆటంకం

వరుస వర్షాలతో నదిలోకి వరద ఉద్ధృతంగా ప్రవహించడంతో నిర్మాణానికి అంతరాయం ఏర్పడింది. ఇప్పటికే వంతెనకు సంబంధించిన ఏడు పిల్లర్లు, ఇరువైపులా అనుసంధాన రహదారులు పూర్తయ్యాయి. వారధి స్లాబులకు సెంట్రింగ్ వేస్తున్న సమయంలో వర్షాలు కురవడంతో పనులు తాత్కాలికంగా నిలిపివేశారు.

వారధి వద్ద ప్రస్తుతం ఇలా..

రూ.6.50 కోట్ల పనులు పూర్తి

వంతెన నిర్మాణానికి రూ.13.40 కోట్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 60 శాతం అంటే రూ.6.50 కోట్ల విలువైన పనులు పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. కీలకమైన బేస్‌మెంటు, పిల్లర్ల నిర్మాణం పూర్తి చేశారు. మొత్తం ఏడు పిల్లర్లు నిర్మించారు. బిల్లుల్లో జాప్యం ఉండదన్న ఎమ్మెల్యే బేబినాయన భరోసాతో గుత్తేదారులు వేగం పెంచారు. పని ప్రదేశంలో పాత విద్యుత్తు స్తంభాలు, నియంత్రికల తొలగింపునకు రూ.63 లక్షలు, అప్రోచ్ రోడ్డు, కాజ్‌వే నిర్మాణానికి రూ.కోటి వెచ్చించారు. మిగిలిన పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించాల్సి ఉంది.

నిర్దేశిత వ్యవధిలోగా..

పారాది వంతెన పనులను నిర్దేశిత వ్యవధిలోగా పూర్తి చేస్తాం. పిల్లర్ల నిర్మాణం పూర్తి చేశాం. వాటి మధ్య స్లాబులు ఏర్పాటు చేసేందుకు సెంట్రింగ్ చేస్తున్నాం. వర్షాలు రావడం అడ్డంకిగా మారింది. వానలు తగ్గాక తిరిగి ప్రారంభిస్తాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నాణ్యతలో రాజీ లేకుండా సకాలంలో పూర్తి చేస్తాం
– అప్పలరాజు, ఏఈ, ర.భ. శాఖ, బొబ్బిలి సెక్షన్

ఆపెను లోపం.. ఆగని విజయం

కొందరికి కళ్లు కనిపించవు.. ఇంకొందరికి చేతులు పనిచేయవు.. మరికొందరు ఇతరత్రా సమస్యలతో బాధపడుతున్నారు. అయితేనేం వారిలో ప్రతిభకు కొదవ లేదు. పేదరికాన్ని జయించారు.. లోపాన్ని ఎదిరించారు.. వివిధ పోటీల్లో పాల్గొని సత్తా చూపుతున్నారు ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు పారా క్రీడాకారులు.
– న్యూస్‌టుడే, విజయనగరం క్రీడావిభాగం

కిల్లక లలిత.. పరుగులో చిరుత

మన్యం జిల్లా గుల్లలంక గ్రామానికి చెందిన **కిల్లక లలిత**కు ఒక కన్ను దెబ్బతింది. మరోటి పాక్షికంగా కనిపిస్తుంది. పుట్టుక నుంచే ఈ సమస్య ఉన్నా వెనకడుగు వేయలేదు. ఓ వైపు చదువుతూనే పారా అథ్లెట్‌గా రాణిస్తోంది. ఆమె ప్రతిభను గుర్తించి హైదరాబాద్‌లోని చిన జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్టు నిర్వాహకులు 5వ తరగతి వరకు చదివించారు. అనంతరం కేంద్ర క్రీడా ప్రాధికార సంస్థ ప్రతినిధులు బెంగళూరు తీసుకెళ్లి, శిక్షణ ఇచ్చారు. ఈక్రమంలో 2023లో చైనాలో జరిగిన ఏషియన్ గేమ్స్‌లో 1500 మీటర్ల పరుగులో రజతం పొందింది. ప్రధాని మోదీ అభినందనలు అందుకుంది. అదే ఏడాది 5వ ఇండియన్ ఓపెన్ టోర్నమెంటులో రజతం, కాంస్యం, మరుసటి ఏడాది 6వ ఓపెన్ టోర్నీలో స్వర్ణం, రెండు రజతాలు, ఈ ఏడాది జరిగిన గ్రాండ్ ప్రిక్స్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం, కాంస్యం, ఖేలో ఇండియా మీట్‌లో స్వర్ణం, రజతం, చెన్నై టోర్నీలో రెండు స్వర్ణాలతో మెరిసింది. వచ్చే ఏడాది జపాన్‌లో జరిగే మీట్‌కు ఒకటో ర్యాంకర్‌గా బరిలోకి దిగుతోంది.

పుట్టుకతోనే అంధత్వం..

గంట్యాడ మండలం నరవ గ్రామానికి చెందిన **సుంకరి దినేష్** డిగ్రీ పూర్తి చేశాడు. పుట్టుక నుంచి అంధత్వ సమస్యతో బాధపడుతున్న దినేష్‌ను చిన జీయర్ స్వామి ట్రస్టు ఆదుకుంది. చదువుతో పాటు క్రీడల్లో ప్రోత్సహించింది. రాష్ట్రస్థాయిలో 5 సార్లు, జాతీయస్థాయిలో మూడుసార్లు ఆడాడు. 2024 బెంగళూరులో జరిగిన 6వ ఇండియన్ పారా అథ్లెటిక్స్ టోర్నీలో రెండు స్వర్ణాలు, ఇటీవల మంగళగిరిలో జరిగిన రాష్ట్రస్థాయి టోర్నీలో స్వర్ణం గెల్చుకొని చెన్నై మీట్‌కు ఎంపికయ్యాడు. క్రీడా కోటాలో ఉద్యోగమే లక్ష్యమని చెబుతున్నాడు.

చేయి దెబ్బతిన్నా..

బాడంగి మండలం వీరసాగరం గ్రామానికి చెందిన **జె.సత్యనారాయణ**కు చిన్నప్పుడే ఎడమ చేయి కాలిపోయింది. అయినప్పటికీ క్రీడల్లో ప్రతిభ చూపుతున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో మంగళగిరిలో జరిగిన రాష్ట్రస్థాయి గేమ్స్‌లో లాంగ్ జంప్‌లో రతజం గెల్చుకున్నారు. ఈనెల 12న ఏలూరులో జరిగిన రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో సీనియర్ విభాగంలో రెండు రజతాలు గెల్చుకొని హైదరాబాద్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

పార్వతీపురంలోని ఓ ప్రైవేటు గ్యారేజీలో మెకానికల్ విభాగంలో మెలకువలు నేర్చుకుంటున్న పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు

బడిలోనే ఉపాధికి బాటలు

– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

ఒకప్పుడు డిగ్రీ పూర్తయితే గానీ ఉపాధి దొరికేది కాదు. ఉద్యోగం సాధించాలన్నా మరింత కష్టపడాల్సి వచ్చేది. ఈ పరిస్థితిని సులువుగా అధిగమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా పాఠశాలల్లో వృత్తి విద్యా కోర్సులు అమలు చేస్తోంది. సంబంధిత తరగతులు నిర్వహిస్తోంది. అంతటితో ఆగిపోకుండా క్షేత్రస్థాయిలో అనుభవపూర్వక పరిజ్ఞానం పొందేలా ఇంటర్న్‌షిప్‌కు అవకాశం కల్పిస్తోంది.

బోధనకు శిక్షకులు..

మన్యం జిల్లాలోని 19 పీఎంశ్రీ పాఠశాలల్లో తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు వృత్తివిద్యా కోర్సులు అమలు చేస్తున్నారు. తరగతులు బోధించేందుకు సమగ్ర శిక్షా విభాగం ఒకేషనల్ ట్రైనర్లను నియమించింది. ఏఏ రంగాల్లో అవకాశాలున్నాయి.. సమస్యలను ఎలా అధిగమించాలో తెలియజేస్తున్నారు. ఇటీవల జిల్లాకు చెందిన పలువురు బాలలు ఆటోమేటివ్ ఇంటర్న్‌షిప్‌కు వెళ్లారు. పార్వతీపురం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు కారు షోరూంలో శిక్షణ పొందారు. వారి అనుభవాలను 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు.

ధీమా వచ్చింది

పది రోజులపాటు కారు షోరూం, షెడ్‌లో ఇంటర్న్‌షిప్ చేశాను. వాహనాలకు ఎదురయ్యే సమస్యలను తెలుసుకున్నా. మేజర్, మైనర్ మరమ్మతుల గురించి అవగాహన వచ్చింది. బాడీ పెయింటింగ్, మేజర్ డ్యామేజీ ఫాల్ట్ వస్తే ఏం చేయాలి? డిజిటల్ సిస్టం పనితీరు తదితర అంశాలను స్వయంగా చూశా. రానున్నదంతా కార్ల యుగమే. నైపుణ్యం ఉంటే ఎక్కడైనా ఉద్యోగం సంపాదించొచ్చు. స్వయంగా షెడ్డు పెట్టుకునైనా ఉపాధి పొందొచ్చన్న ధీమా వచ్చింది.
- రోహిత్, ప్రభుత్వ పాఠశాల విద్యార్థి

నైపుణ్యం సొంతం

ఇప్పటివరకు కారును చూడటమే తప్ప అది ఎలా పని చేస్తుంది? ఎందుకు ఆగిపోతుంది, ఏయే పార్టులు ఉంటాయి? ఏదైనా సమస్య ఎదురైతే ప్రాథమికంగా ఏం చేయాలన్న విషయాలు తెలియదు. ఇంటర్న్‌షిప్‌తో ఎంతో పరిజ్ఞానం సొంతమైంది. షోరూంలో పనిచేస్తున్న ఉద్యోగులతో మాట్లాడాం. పలు విషయాలను తెలియజేశారు.
- భువనేశ్వరి, విద్యార్థిని

విద్యార్థుల పరిశ్రమ పర్యటన

పర్యటనకు వెళ్తున్న విద్యార్థులు

పాలకొండ, న్యూస్‌టుడే: విద్యార్థులకు చదువుతో పాటు ఇతర రంగాలపై అవగాహన పెంచేందుకే ఇండస్ట్రియల్ టూర్ కార్యక్రమం చేపడుతున్నట్లు ప్రధానోపాధ్యాయుడు ఆర్.రమేష్‌నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం పెదకాపువీధి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇండస్ట్రియల్ టూర్‌లో భాగంగా పాలకొండ ఆర్టీసీ డిపోను సందర్శించారు. బస్సుల పనితీరు, డిపోలో కార్యకలాపాలను డిపో మేనేజర్ పి.వెంకటేశ్వరరావు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో వృత్తి విద్య ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్, గణేష్‌లు పాల్గొన్నారు.

కోటదుర్గమ్మ ఆలయ అభివృద్ధికి విరాళం

పాలకొండ, న్యూస్‌టుడే: కోటదుర్గమ్మ ఆలయ అభివృద్ధికి పట్టణానికి చెందిన కందుల బాల దంపతులు రూ.25 వేలు విరాళం అందించారు. ఆలయ ఆవరణలో కార్యనిర్వహణ అధికారి వీవీ సూర్యనారాయణకు చెక్కు రూపంలో అందించారు.

వచ్చే నీరంతా వెళ్లిపోతోంది

● ప్రాజెక్టులు పూర్తికాక సముద్రం పాలు

ఈనాడు, విజయనగరం: ఉమ్మడి జిల్లాలో కురుస్తున్న వర్షాల్లో అధిక శాతం వృథా అవుతోంది. విలువైన జీవజలం జలాశయాల నుంచి సముద్రం పాలవుతోంది. అయిదు ప్రధాన నదుల నుంచి ఏటా సుమారు 3 టీఎంసీలకు పైగా నీరు వినియోగించుకోలేని పరిస్థితి నెలకొంది. దశాబ్దాల క్రితం నిర్మించతలపెట్టిన ప్రాజెక్టులు నేటికీ అసంపూర్తిగా కొనసాగుతుండడంతో ఈ పరిస్థితి నెలకొంది. నిర్దేశిత కాలంలో పూర్తి చేయక లక్ష్యం మేరకు సాగునీరు అందించలేకపోతున్నాయి. దీంతో కళ్లెదుటే నీరు వృథాగా పోతోంది. రెండు జిల్లాల్లో అత్యధిక విస్తీర్ణం వర్షాధారంపైనే సాగవుతుండడంతో అన్నదాతలు రోదిస్తున్నారు.

రంగరాయపురం వద్ద దిగువకు వెళుతన్న నాగావళి నది నీరు

రెండు పంటలెలా?..

నాగావళి, చంపావతి, గోస్తనీ, సువర్ణముఖి, వేగావతి నదులు పారుతున్నాయి. వీటికింద నిర్మించ తలపెట్టిన పాజెక్టుల్లో ఒక్కటీ పూర్తి చేయలేకపోయారు. తోటపల్లి, జంఝావతి, మడ్డువలస, నాగావళి- వంశధార నదుల అనుసంధానం, తారకరామ తీర్థ సాగర్, ఆండ్ర తదితర ప్రాజెక్టులన్నీ ఆన్‌గోయింగ్ కిందే కొనసాగుతున్నాయి. ఇవి పూర్తయితే సుమారు మూడున్నర లక్షల ఎకరాలకు పూర్తిస్థాయిలో నీరు అందించే అవకాశం ఉంటుంది. తాగునీటికి సైతం ఇబ్బందులుండవు. చెరువులు పుష్కలంగా మారుతాయి. దాదాపు అన్నిచోట్లా రెండుసార్లు వరి పంట వేసేందుకు వీలుంటుంది.

జలాశయాల తాజా పరిస్థితి..

ప్రాజెక్టు	నీటిమట్టం గరిష్ఠ	నీటిమట్టం ప్రస్తుతం	ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	అవుట్‌ఫ్లో (క్యూసెక్కులు)
తోటపల్లి	105	104.02	9,307	9,307
మడ్డువలస	65	63.73	24,600	24,600
తాటిపూడి	90.59	89.67	6,664	8,400
ఆండ్ర	146	144.40	2,000	1,810

ఒడిశాలో పుట్టి..

అయిదు ప్రధాన నదుల్లో నాగావళి ప్రధానమైంది. ఒడిశాలో పుట్టి కొమరాడ, జియ్యమ్మవలస, గురుగుబిల్లి మండలాల మీదుగా వెళుతూ శ్రీకాకుళం జిల్లాలోని బంగాళాఖాతంలో కలుస్తోంది. గోస్తనీ విజయనగరం, విశాఖపట్నం నగరాలకు ప్రధాన తాగునీటి వనరుగా ఉంది. దీనిపై తాటిపూడి జలాశయం నిర్మించారు. సాగుకు అంతంత మాత్రమే ఊతమిస్తోంది. చంపావతి తూర్పు కనుమల నుంచి వస్తూ గజపతినగరం, నెల్లిమర్ల మండలాల మీదుగా పారుతోంది. సాలూరు కొండల్లో పుట్టిన సువర్ణముఖి నాగావళికి ఉపనది. పాచిపెంట మీదుగా వెళ్లే వేగావతి సువర్ణముఖికి ఉపనది. వరదల సమయంలో ఇవన్నీ ఉప్పొంగుతున్నాయి. ప్రాజెక్టుల నిల్వ సామర్థ్యం తక్కువ కావడంతో వేల క్యూసెక్కులను దిగువకు విడిచిపెట్టాలని పరిస్థితి.

(c) eenadu

ఈనాడు పల్నాడు
శనివారం నవంబరు 1, 2025

బక్కచిక్కిన బాల్యం

నరసరావుపేట, న్యూస్‌టుడే

ఐదేళ్లలోపు పిల్లల్లో ఎదుగుదల లోపం

ఆరేళ్లలోపు పిల్లల్లో శారీరక, మానసిక, సామాజిక ఎదుగుదలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తాజాగా విడుదలైన 'చిల్డ్రన్ ఇన్ ఇండియా 2025' నివేదిక వెల్లడించింది. జిల్లాలోని పిల్లల్లో ఎదుగుదల లోపం ఎక్కువగా ఉంది. పోషకాహార లోపం, రక్తహీనత, ఊబకాయం, టైప్-1 మధుమేహం లాంటి అనారోగ్య సమస్యలతో బాల్యం సతమతమవుతోంది. సూక్ష్మపోషకాలు అందించడం, టీకాలు వేయించడం, అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి చనుబాలు ఇవ్వడం, సమతుల ఆహారం అందించడం ద్వారా చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడాలని నిపుణులు చెబుతున్నారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అక్టోబరులో నిర్వహించిన సర్వేలో జిల్లాలోని ఐదేళ్లలోపు పిల్లల్లో గుర్తించిన సమస్యలిలా..

- 0-5 ఏళ్లలోపు పిల్లలు మొత్తం : 89,439
- వయసుకు తగ్గ ఎత్తు లేనివారు : 5,151 (మొత్తం పిల్లల్లో 5.76 శాతం)
- వయసుకు తగ్గ బరువు లేనివారు : 897 మంది (1.0 శాతం)
- ఎత్తుకు తగ్గ బరువు లేనివారు : 1,270 (1.42 శాతం)
- అధిక బరువు ఉన్నవారు : 1,968 (2.2 శాతం)
- ఊబకాయంతో బాధపడుతున్న వారు : 1,076 (1.2 శాతం)

❖ ఎన్‌సీడీ 3.0 సర్వేలో వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్నట్లు గుర్తించిన ఆరేళ్లలోపు చిన్నారులు : 18,350 మంది

❖ మంచి ఆహార అలవాట్లు, శారీరక వ్యాయామం ద్వారా పిల్లల్ని ఆరోగ్యవంతుల్ని చేయడంపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని ఆర్‌బీఎస్‌కే కార్యక్రమ జిల్లా సమన్వయకర్త రాజరాజేశ్వరి సూచించారు.

చిన్నారి ఎత్తు కొలుస్తున్న అంగన్‌వాడీ కార్యకర్త

నాగార్జునసాగర్ నుంచి నీటి విడుదల

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: నాగార్జునసాగర్ ఎనిమిది క్రస్టుగేట్ల నుంచి శుక్రవారం నీటిని విడుదల చేశారు. శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి 95,389 క్యూసెక్కులు వస్తోంది. జలాశయం నుంచి 64,632, ప్రధాన జల విద్యుత్తు కేంద్రానికి 28,704, కుడి కాలువకు 2053 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయ నీటిమట్టం 589.80 అడుగుల గరిష్ఠ స్థాయికి చేరింది.

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టుకు వరద ప్రవాహం తగ్గింది. శుక్రవారం రాత్రి 7 గంటలకు 57,770 క్యూసెక్కులు దిగువకు విడుదల అవుతున్నట్లు ఏఈఈ రాజు తెలిపారు. ఎగువనున్న సాగర్ పరీవాహక ప్రాంతం నుంచి 62,670, మూసి నుంచి 20,000 క్యూసెక్కులు వస్తోందన్నారు. ప్రాజెక్టులో 41.14 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

ఉక్కు మనిషి సర్దార్ పటేల్

నివాళులర్పిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: దేశ సమైక్యతను కాపాడేందుకు ధైర్య సాహసాలతో సంస్థానాల్ని విలీనం చేసి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఉక్కు మనిషిగా ప్రసిద్ధి పొందారని కలెక్టర్ కృతికా శుక్లా అన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం సర్దార్ పటేల్ జయంతి నిర్వహించారు. పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

పైసలిస్తేనే పని

ఈనాడు డిజిటల్, నరసరావుపేట

- ఇంక్యుబేటర్‌కు రూ.500.. వీల్‌ఛైర్‌కు రూ.300
- నరసరావుపేట ఆసుపత్రిలో ఇదీ సిబ్బంది తీరు

నరసరావుపేటలోని జిల్లా ప్రధాన ఆసుపత్రిలో కింది స్థాయి సిబ్బంది కొందరు ప్రతి పనికి రోగులను డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. నడవలేని వృద్ధులు వస్తే వారిని వీల్‌ఛైర్‌లో వార్డులకు తీసుకెళ్లాలంటే అడిగినంత ఇవ్వాల్సిందే. ఆసుపత్రిలో ఇలాంటి ఘటనలు రోజూ చోటు చేసుకుంటున్నా చర్యలు తీసుకోవడం లేదని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

❖ రొంపిచర్ల నుంచి వచ్చిన సుబ్బయ్య కాలికి దెబ్బ తగిలింది. నడిచే స్థితిలో లేడు. మూడు చక్రాల కుర్చీలో కూర్చోబెట్టి పైవార్డుకు తీసుకెళ్లడానికి ఆసుపత్రిలో వార్డు బాయ్ రూ.300 డిమాండ్ చేశాడు. డబ్బులిచ్చే స్థోమత లేకే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చానని ఆయన ప్రాధేయపడ్డా వినిపించుకోలేదు. కనీసం కుర్చీ కూడా ఇవ్వలేదు.

❖ పిడుగురాళ్ల మండలం గుత్తికొండకు చెందిన లక్ష్మి బాబుకు జన్మనిచ్చింది. కొన్ని సమస్యలు ఉండటం.. ఇంక్యుబేటర్‌లో పెట్టాలని వైద్యులు సూచించడంతో పాత ఆసుపత్రి నుంచి లింగంగుంట్ల కొత్త ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఇంక్యుబేటర్‌లో పిల్లాడిని పెట్టడానికి ఆయా రూ.500 డిమాండ్ చేసింది. ముందు పెట్టండి తర్వాత ఇస్తామని చెప్పినా వినిపించుకోలేదు. చేసేది లేక ఇచ్చారు.

❖ కొందరు వార్డుబాయ్‌లు రోగులు డబ్బులు ఇస్తేనే పని చేస్తున్నారు. చిన్న పిల్లల విభాగంలో ఆయాల తీరు మరీ ఘోరం. రూ.500కు ఒక్క రూపాయి తగ్గినా ఇంక్యుబేటర్ వార్డులో ఖాళీలు లేవని తెగేసి చెబుతున్నారు. ఇటీవల డబ్బులు డిమాండ్ చేసిన ఆయాను వాచ్‌మ్యాన్ నిలదీస్తే.. నీకెందుకు అంటూ ఎదురు ప్రశ్నించింది.

❖ 108 వాహనంలో రోగులు వస్తే వారిని స్ట్రెచర్‌లో అత్యవసర వార్డుకు తీసుకెళ్లడానికి వార్డుబాయ్‌లు రారు. బంధువులే వాహనం నుంచి దించి స్ట్రెచర్లో ఆసుపత్రి లోపలికి తీసుకెళుతున్నారు.

❖ 'పిల్లల వార్డులో డబ్బులు డిమాండ్ చేసిన మహిళను విధుల్లోంచి తొలగించాం. సిబ్బంది ఇలాంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు. ఆసుపత్రిలో ఎవరైనా డబ్బులు అడిగితే.. ఆ విషయం నా దృష్టికి తీసుకొస్తే చర్యలు తీసుకుంటా' అని ఆసుపత్రి సూపరింటెండెంట్ సురేశ్ తెలిపారు.

రోజు వారీ ఓపీ: 200 మంది

ఇన్ పేషెంట్లు: 170 మంది

రోగిని బంధువులే స్ట్రెచర్‌లో ఆసుపత్రి లోపలికి తీసుకెళ్తూ..

గడువు ముగిసింది.. లక్ష్యం మిగిలే ఉంది

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: మొంథా తుపానుతో వ్యవసాయ, ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. రైతులకు నష్టపరిహారం అందించేందుకు ఈ-పంట వివరాలే ప్రామాణికం. అక్టోబరు 30న ఈ-పంట నమోదు గడువు ముగిసింది. అయితే చాలామంది అన్నదాతలు వివరాలు నమోదు చేసుకోలేదు. జిల్లాలో గత నెల 29 వరకు 87 శాతం ఈ-పంట నమోదు పూర్తయ్యింది. బెల్లంకొండ, క్రోసూరు, వినుకొండ, పెదకూరపాడు మండలాల్లో 79 శాతంలోపే జరిగింది. తుపానుతో ఆయా మండలాల్లో వరి, పత్తి, మిరప, ఇతర పంటలు దెబ్బతిన్నాయి. నష్టపరిహారం అందుకోవడంతో పాటు భవిష్యత్తు విక్రయాలకు ఈ-పంటలో సాగు వివరాల నమోదుకు మరో అవకాశం ఇవ్వాలని కర్షకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఇంకని నీరు.. ఇంకా కన్నీరు!

మొంథా నుంచి తేరుకుంటున్న జిల్లా

ఈనాడు డిజిటల్, నరసరావుపేట, న్యూస్‌టుడే బృందం

మొంథా తుపాను ప్రభావం నుంచి జిల్లా ఇప్పుడిప్పుడే తేరుకుంటోంది. పలు లోతట్టు పొలాల్లో నీరు ఇంకా నిలిచే ఉంది. పొలాల్లోని వరదను బయటకు పంపడానికి రైతులు శ్రమిస్తున్నారు. పంటలను కాపాడుకోవడానికి మళ్లీ యూరియా కొనుగోలు చేయాల్సి వస్తోంది, డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని వ్యాపారులు ధర పెంచుతున్నారని కర్షకులు ఆవేదన చెందుతున్నారు.

❖ తుపాను ప్రభావానికి గురైన చాలా గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు పూర్తిస్థాయిలో మొదలు పెట్టలేదు. బ్లీచింగ్ చల్లలేదు. వీధుల్లో వరద నిలిచే ఉంది. అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున సత్వరం పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

❖ వ్యవసాయ, ఉద్యాన, ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ నష్టపు పూర్తిస్థాయి నివేదిక తయారు చేసే పనిలో నిమగ్నమయ్యారు.

వెల్దుర్తి : హనుమాపురం తండాలో మిరప చేలో ఇసుక మేట

❖ వెల్దుర్తి మండలం హనుమాపురం తండా, రామచంద్రాపురం తండా, శిరిగిరిపాడు గ్రామాల్లోని లోతట్టు పొలాల్లో వరద ఉండటంతో మిరప పంట దెబ్బతింది. మాచర్లలో చంద్రవంక వాగు ఉద్ధృతి శుక్రవారం తగ్గుముఖం పట్టడంతో జమ్మలమడక రాకపోకలు ప్రారంభమయ్యాయి.

నీలగంగవరంలో పొలాల గుండా వరద ప్రవాహం

యడ్లపాడు మండలం తుర్లపాడులోని పొలాల్లో నక్క వాగు వరద ఉందని గూగుల్ మ్యాప్ ద్వారా సీఎంవో కార్యాలయం వారు గుర్తించారు. వెంటనే కలెక్టర్ కృతికా శుక్లాకు ఆదేశాలు జారీ చేశారు. ఆమె తహసీల్దార్‌కు సమాచారం అందివ్వడంతో యంత్రాంగం ఘటనాస్థలానికి వెళ్లి పొలంలోని నీటిని బయటకు పంపించారు.

❖ వినుకొండ మండలం చెట్టుపల్లిలో వరదనీరు ఇంకా నిలిచే ఉంది. మురుగు కాలువలు లేక వర్షపునీరు వెళ్లే దారి లేక మూడ్రోజులుగా అలాగే ఉండటంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీలగంగవరం పంచాయతీ పరిధిలోని గణేశునిపాలెం ఇప్పటికీ బురదలోనే ఉంది. శానిటేషన్ పనులు ప్రారంభించలేదు. నీలగంగవరం చెరువు అలుగు పారుతూనే ఉంది. పొలాల్లో నీరు పారుతూనే ఉండటంతో పంటలు ఇంకా తేరుకోలేదు.

❖ నూజండ్ల మండలం త్రిపురాపురం నుంచి గొల్లపాలెం మధ్య ఆర్‌అండ్‌బీ రహదారి పూర్తిగా తెగిపోయింది. రవాణా నిలిచిపోయింది. గ్రామస్థులు వినుకొండ వెళ్లాలంటే 15 కి.మీ. దూరం ప్రయాణించాల్సి వస్తోంది. మొలకలూరు - పువ్వాడ మధ్య ఆర్‌అండ్‌బీ రోడ్డు దెబ్బతింది. ఆయా గ్రామాల ప్రజలు వినుకొండ రావాలంటే సుమారు 15 కి.మీ. దూరం ప్రయాణించాలి.

ఘాట్‌రోడ్డుపై పడిన రాళ్లు

కొండ జారుతోంది

తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు వినుకొండ 'కొండ' ఘాట్‌రోడ్డుపై కొండ రాళ్లు జారిపడటంతో రాకపోకలకు ఆటంకం కలిగింది. సుమారు మూడు కిలోమీటర్ల దారిలో దిగువ నుంచి ఎగువన కోనేరు వరకు అక్కడక్కడ కొండరాళ్లు విరిగిపడ్డాయి. త్వరలో రూ.4 కోట్లతో రహదారి పనులు చేపడతామని పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. రాళ్లను తొలగిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, వినుకొండ

ఇంటి నుంచే విద్యుత్తు సేవలు

●అందుబాటులో ఏపీఎస్పీడీసీఎల్ యాప్

విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఏపీఎస్పీడీసీఎల్ ప్రత్యేక యాప్‌ను ప్రవేశపెట్టింది. ఆండ్రాయిడ్ ఫోన్ ప్లేస్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీనిద్వారా వచ్చిన సమస్యలను విద్యుత్తు శాఖ అధికారులు పరిశీలించి సత్వరం పరిష్కరిస్తారు.

– న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట)

జిల్లా	పల్నాడు
కనెక్షన్లు	5,15,000
ప్రతినెలా బిల్లు	రూ.65 కోట్ల నుంచి రూ.80 కోట్లు



బిల్లు చెల్లించొచ్చు: విద్యుత్తు బిల్లులు చెల్లించేందుకు బీబీపీఎస్ ద్వారా సర్వీసు నంబరు, చరవాణి నంబరు పొందుపరిస్తే సంబంధించిన వివరాలు ప్రత్యక్షమవుతాయి.

నూతన కనెక్షన్: కొత్త కనెక్షన్ కోసం సమగ్ర వివరాలను యాప్‌లో పొందుపరచాల్సి ఉంటుంది. అధికారులు పరిశీలించి కనెక్షన్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటారు.

మొబైల్ లింకింగ్: విద్యుత్తు వినియోగదారుల తమ విద్యుత్తు కనెక్షన్‌కు సంబంధించి చరవాణి నంబరును అనుసంధానిస్తే విద్యుత్తు బిల్లుల సమాచారం చరవాణికి అందుతుంది.

ఎనర్జీ కాలిక్యులేటర్: ఏపీ ఉపకరణానికి ఎంత విద్యుత్తు ఖర్చవుతుందో దీని ద్వారా తెలుసుకోవచ్చు. నెలవారీ విద్యుత్తు వినియోగానికి సంబంధించిన మీటరు రీడింగ్ వివరాలు పొందుపరిస్తే బిల్లు సమాచారం కనిపిస్తుంది.

కస్టమర్ కేర్: వినియోగదారులు తమ సమస్యలను ఇందులో పొందుపరచొచ్చు. అందిన సప్లై వివరాలు, అవసరమైన అన్ని లింకులు ఇందులో పొందుపరిచి ఉంటాయి.

ఫీడ్ బ్యాక్: విద్యుత్తు శాఖ అందిస్తున్న సేవలపై అభిప్రాయాలు పంచుకోవచ్చు.

కన్‌జంప్షన్: వినియోగదారులు వాడిన యూనిట్లు.. చెల్లించాల్సిన నగదు.. బిల్ లెడ్జర్ వివరాలు అందుబాటులో ఉంటాయి.

పేమెంట్ హిస్టరీ: వినియోగదారులు నెలవారీగా చెల్లించిన విద్యుత్తు బిల్లుల సమాచారం ఇందులో ఉంటుంది.

ఎనర్జీ సేవింగ్స్ టిప్స్: విద్యుత్తు ఉపకరణాలు వాడుతున్నప్పుడు ఆచరించాల్సిన పొదుపు సూచనలు విపులంగా ఉంటాయి.

పే బిల్: సర్వీసు నంబరు నమోదు చేసుకుని నెలవారీ విద్యుత్తు బిల్లులకు సంబంధించిన నగదు చెల్లించొచ్చు.

అధికారుల వివరాలు: వినియోగదారుల పరిధిలోని అధికారుల ఫోన్ నంబర్లు లభ్యమవుతాయి. ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.

టారిఫ్: వినియోగదారులకు సంబంధించిన టారిఫ్ వివరాలు ఇందులో పొందుపరిచి ఉంటాయి.

క్విక్‌పే: సర్వీసు నంబరు, చరవాణి నంబరును నమోదు చేస్తే సంబంధిత బిల్లు వివరాలు వస్తాయి. అక్కడినుంచి బిల్లు చెల్లించొచ్చు.

ఒక ట్యాంకు.. 55 కనెక్షన్లు

దుర్గి మండలం కంచరగుంట గ్రామంలో సుమారు 100 కుటుంబాలు ఉండగా పంచాయతీ అధికారులు ఓచోట బోరు వేసి ట్యాంకు నిర్మించారు. గతంలో గ్రామస్థులు బిందెలతో నీటిని పట్టుకునేవారు. ప్రస్తుతం ట్యాంకు చుట్టూ 55 కుళాయిలు ఏర్పాటు చేసుకుని, పైపుల ద్వారా ఇళ్లకు నీటిని సరఫరా చేసుకుంటున్నారు.

- న్యూస్‌టుడే, మాచర్ల (కారంపూడి)

సహిత విద్య బోధకులకు శుభవార్త!

క్రమబద్ధీకరణ దిశగా అడుగులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాల పిల్లల భవిత మార్చేందుకు పనిచేస్తున్న సహిత విద్య బోధకులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పబోతోందనే సంకేతాలు వస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మండలానికి ఒకటి చొప్పున నడుస్తున్న భవిత కేంద్రాల్లో 1,286 మంది కాంట్రాక్టు పద్ధతిలో ఐఈఆర్‌పీ(ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్)లు 2001 నుంచి పని చేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 112 మంది పని చేస్తున్నారు. మొదట్లో విధుల్లో చేరిన చాలామంది ఉద్యోగాలు క్రమబద్ధీకరణకు నోచుకోవట్లేదని మానేశారు. కొందరు అప్పటినుంచి పనిచేస్తున్నారు. తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని 2010లో సుప్రీంకోర్టుకు వెళ్లారు. ఇటీవల కోర్టు నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఐఈఆర్‌పీలను రెగ్యులరైజ్ చేసేందుకు విద్యార్హత ధ్రువపత్రాల పరిశీలనను అన్ని జిల్లాల్లో చేపట్టారు. ఎస్జీటీలతో సమానంగా వీరికి స్కేల్ ఇవ్వాలనే ఆలోచనను కూటమి ప్రభుత్వం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పాఠశాల పని దినాల వరకే వారికి వేతనం ఇస్తున్నారు. నెలకు రూ.23 వేలు గౌరవ వేతనంగా ఇస్తున్నారు.

త్రికోటేశ్వరుడికి అరిసె నైవేద్యం

జిల్లాలో కోటప్పకొండపై శ్రీత్రికోటేశ్వరస్వామి దేవస్థానం పలు అంశాల్లో ప్రత్యేకత సంతరించుకుంది. స్వామి వారికి సమర్పించే నైవేద్యంలో అపూపం (అరిసె) ఉండటం అరుదైన విషయం. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అరిసె ప్రసాదంగా ఇవ్వడం మరెక్కడా లేదు. ఇది కోటప్పకొండకు మాత్రమే ప్రత్యేకం.

తిరుపతి లడ్డూ ప్రసాదం అంటే భక్తులకు ఎంతో ప్రీతి. అదేవిధంగా కోటప్పకొండకు కూడా ప్రత్యేకత ఉండేలా ఒక నైవేద్యం ఉండాలని ఆలోచించి.. స్వామికి అరిసెలు నైవేద్యంగా సమర్పించాలని పెద్దలు నిర్ణయించారు. 90వ దశకంలో ఆలయ జీర్ణోద్ధరణ తర్వాత నుంచి అరిసె ప్రసాదాన్ని ప్రారంభించారు. ఇందుకు వినియోగించే వస్తువుల పరిమాణాన్ని కూడా దేవాదాయశాఖ నిపుణులు నిర్దేశించారు. ప్రతి 360 అరిసెల తయారీకి 12 కిలోల బియ్యం, 8 కిలోల బెల్లం, 5 కిలోల నెయ్యి, 100 గ్రాముల యాలకులు, 5 గ్రాముల పచ్చకర్పూరం వినియోగిస్తారు. ఆలయానికి సంబంధించిన వంటశాలలోనే ప్రసాదాల తయారీ జరుగుతుంది. సాధారణ రోజుల్లో వారానికి 2 వేల అరిసెలు తయారు చేస్తారు. కార్తిక మాసం, మహాశివరాత్రి సందర్భాల్లో 50 వేల నుంచి లక్ష వరకు అందుబాటులో ఉంచుతారు. వంటశాలలో తయారైన ప్రసాదాన్ని స్వామికి నివేదన చేసిన తర్వాతే భక్తులకు అందించేందుకు విక్రయ కేంద్రానికి పంపుతారు. కార్తిక మాసం సందర్భంగా 80 వేల అరిసెలు తయారు చేయిస్తున్నామని ఆలయ ఈవో దాసరి చంద్రశేఖరరావు తెలిపారు. అవసరమైతే మరిన్ని భక్తులకు అందుబాటులో ఉంచుతామని వివరించారు.

అరిసెల తయారీలో సిబ్బంది

- న్యూస్‌టుడే, నరసరావుపేట అర్బన్

13న జాతీయ లోక్ అదాలత్

నరసరావుపేట లీగల్: రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు నవంబరు 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, 13వ అదనపు జిల్లా న్యాయాధికారి ఎన్.సత్యశ్రీ శుక్రవారం తెలిపారు. అదాలత్‌లో నరసరావుపేట కోర్టుల పరిధిలోని సివిల్, క్రిమినల్, రాజీపడదగిన, బ్యాంకు, మోటారు వాహనాలతో పాటు ఇతర కేసులను పరిష్కరిస్తామన్నారు.

మైనార్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

గుంటూరు: సబ్ ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుల్, టెట్, డీఎస్సీ పోటీ పరీక్షలకు హాజరయ్యే మైనార్టీ అభ్యర్థులకు సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనారిటీల విభాగం ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా మైనార్టీల ఫైనాన్స్ కార్పొరేషన్ ఈడీ సబీరా బేగం తెలిపారు. వివరాలకు గుంటూరులోని జిల్లా మైనార్టీల ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యాలయంతో పాటు 0866-2970567 నంబర్లో సంప్రదించవచ్చన్నారు.

జిల్లాను అగ్రగామిగా నిలపాలి : కలెక్టర్

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించి జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలపాలని, అందుకు సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ కృతికా శుక్లా సూచించారు. జిల్లా విద్యా శాఖపై కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలకొచ్చే పేద విద్యార్థులకు తల్లిదండ్రులు మార్గదర్శనం చేస్తారని భావించవద్దని, ఆ బాధ్యతను మనం తీసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. ఇప్పటికే నిర్వహించిన పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ ఆధారంగా ఏ, బీ, సీ, డీ కేటగిరీలుగా విభజించాలన్నారు. సీ, డీ కేటగిరీల విద్యార్థులకు ఉపాధ్యాయులను మెంటార్లుగా నియమించి ప్రత్యేక తరగతుల నిర్వహణ, సందేహాల నివృత్తి అంశాలపై దృష్టి సారించాలన్నారు. ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు తప్పక పర్యవేక్షించాలని ఆదేశించారు. డీఈవో చంద్రకళ మాట్లాడుతూ గత ఏడాది ఫలితాల గురించి కలెక్టర్‌కు వివరించారు. నవంబరు ఆఖరు నాటికి సిలబస్ బోధన పూర్తి చేసేలా కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు కొత్తగా 995 మంది ఉపాధ్యాయులు వచ్చారని.. సబ్జెక్టు టీచర్లు 40 మంది అవసరం ఉందని వారిని సర్దుబాటు చేశామన్నారు. ఇంటర్మీడియట్ విద్యాధికారిణి నీలావతిదేవి, డీవైఈవోలు, ఎంఈవోలు పాల్గొన్నారు.



◆ జాతీయ గుంతల రహదారి

మీరు చూస్తున్నది జాతీయ రహదారి అంటే నమ్మగలరా?.. నిజమండీ ఇది చెన్నై- కోల్‌కతా ఎన్‌హెచ్-16. చిలకలూరిపేట మండలం బొప్పూడి ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం ఎదుట ఇలా భారీ గుంతలు ఏర్పడి అధ్వానంగా తయారైంది. చిలకలూరిపేట బైపాస్ అందుబాటులోకి వచ్చాక దీని నిర్వహణను పట్టించుకోవడం లేదని, గుంతలను పూడ్చడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఈ కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారిని బాగు చేయించాలని వాహన చోదకులు కోరుతున్నారు.

- ఈనాడు డిజిటల్, నరసరావుపేట, న్యూస్‌టుడే, చిలకలూరిపేట గ్రామీణ

విస్తరణకు మోక్షం.. మాచర్లకు వరం

84,500 ఎకరాలకు నీరందేలా వరికపూడిశెల పథకం

ఈనాడు – అమరావతి : వరికపూడిశెల ఎత్తిపోతల పథకాన్ని విస్తరించి 84,500 ఎకరాలకు సాగునీరు అందించేలా ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పర్యావరణ అనుమతులు పొందడానికి కన్సల్టెన్సీ సంస్థను నియమించి నివేదిక తయారు చేయడానికి రూ.1.02 కోట్లకు అనుమతి ఇస్తూ శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చింది. పథకం పూర్తయితే మాచర్ల నియోజకవర్గం మొత్తానికి సాగునీరు అందుతుంది. తొలిదశకు రూ.340.26 కోట్లు మంజూరు చేసి 24,900 ఎకరాలకు నీరు అందించాలని గతంలో నిర్ణయించి నిధులు మంజూరు చేశారు. రెండోదశలో రూ.3543 కోట్లతో పల్నాడు జిల్లా మాచర్ల, వినుకొండ, ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గాలకు సాగునీరు అందించాలనేది ప్రణాళిక. అయితే పోలవరం- బనకచర్లలో భాగంగా బొల్లాపల్లిలో రిజర్వాయరు నిర్మిస్తున్నందున అక్కడి నీటి అవసరాలు తీరుతాయని భావించి, ఒకే విడతలో మాచర్ల నియోజకవర్గం మొత్తానికి సాగునీరందించేలా పథకం విస్తరించాలని తాజాగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కృష్ణా డెల్టా ముఖ్య ఇంజినీర్ ఆధ్వర్యంలో టెండర్లు పిలిచి కన్సల్టెన్సీ సంస్థను ఎంపిక చేసి బాధ్యతలు అప్పగించనున్నారు.

పర్యావరణ అనుమతులకు..

నాగార్జునసాగర్ జలాశయం బ్యాక్‌వాటర్ నుంచి వెల్దుర్తి మండలం గంగలకుంట సమీపంలో వరికపూడిశెల వాగు వద్ద ఎత్తిపోతల పథకం నిర్మిస్తున్నారు. ఇందుకు పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉన్నందున.. పర్యావరణ నిర్వహణ, ప్రణాళిక నివేదిక తయారీ బాధ్యతలు ప్రైవేటు సంస్థకు అప్పగిస్తారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.102.66 లక్షలు మంజూరు చేస్తూ అనుమతులు ఇచ్చింది.

(c) eenadu

పేదల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి: కలెక్టర్

గణతంత్ర వేడుకల నాటికి 5486 గృహాలు అందించాలి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల కింద పేదలకు కేటాయించిన ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాల పురోగతిపై గృహ నిర్మాణశాఖ అధికారులతో ఆమె తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సమీక్ష చేశారు. జిల్లాలో పీఎం ఆవాస్ యోజన (గ్రామీణ్), పీఎం జన్‌మన్ యోజన, పీఎం ఆవాస్ యోజన అర్బన్ పరిధిలో వివిధ దశల్లో ఉన్న 25057 ఇళ్లకు గాను 5486 గృహాలను పూర్తి చేసి గణతంత్ర వేడుకల నాటికి లబ్ధిదారులకు అందించేలా సిద్ధం చేయాలని ఆదేశించారు. పీఎం ఆవాస్ యోజన కింద 2.0 సర్వే నవంబరు ఆఖరుకు పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో మూడు కేంద్ర ప్రభుత్వ పథకాల కింద 50174 గృహాలకు 25117 ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. అలాగే చెంచుల నివాస ప్రాంతాల్లో మంజూరైన 708 ఇళ్లకు 324 పూర్తి చేశామని 384 వివిధ దశల్లో ఉన్నాయని పేర్కొన్నారు. గృహనిర్మాణశాఖ ఇన్‌ఛార్జి పీడీ శివలింగం, అధికారులు ఉన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

రైతుల సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

నరసరావుపేట అర్బన్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని తెదేపా జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. రాష్ట్రంలో తుపాను నేపథ్యంలో రైతులను అభద్రతకు గురి చేసేలా వైకాపా నేతలు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు కనీస మద్దతు ధర లభించలేదని అలాగే కొనుగోలు చేసిన పంటలకు బకాయిలు పెట్టారన్నారు. ప్రభుత్వం అన్నివిధాలా రైతులకు అవసరమైన సహకారం అందిస్తుందని పేర్కొన్నారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ జట్టుకు లింగారావుపాలెం విద్యార్థి

యడ్లపాడు, న్యూస్‌టుడే: మండలంలోని లింగారావుపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి బోడెద్దుల సుమంత్ అండర్-17 బాలుర విభాగంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ జట్టుకు ఎంపికయ్యారు. గుంటూరు జిల్లా పెదకాకాని మండలం నంబూరులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన పోటీల్లో అతను జట్టుకు ఎంపికయ్యాడు. త్వరలో తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో జరిగే పోటీల్లో రాష్ట్రస్థాయి వాలీబాల్ జట్టులో ఆడనున్నాడు. సుమంత్ రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపిక కావటంపై పాఠశాల హెచ్‌ఎం కేవీ రామిరెడ్డి, పీఈటీ మేరీ శౌరీ, తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ నాయుడు, గ్రామ సర్పంచి షేక్ కరీముల్, ఎంపీటీసీ సభ్యులు ఆలోకం వీరాంజనేయులు, గ్రామపెద్దలు నంబూరి శివరామకృష్ణ, తోకల సత్యనారాయణ, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

సుమంత్

వుషూలో రాణి.. రజత పతక వేణి

గణపవరం (చిలకలూరిపేట (గ్రామీణ), న్యూస్‌టుడే: చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరవచ్చని వ్యాయామ ఉపాధ్యాయులు చెప్పిన మాటలను స్ఫూర్తిగా తీసుకుని ఓ విద్యార్థిని స్పోర్ట్స్‌మేట్స్ ఫెడరేషన్ నిర్వహించిన వుషూ పోటీల్లో రజత పతకం సాధించింది. నాదెండ్ల మండలం గణపవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎనుముల ఎస్తేరురాణికి తండ్రి లేరు. తల్లి శేష గణపవరంలో కర్రీ పాయింట్ నిర్వహిస్తుంటారు. వ్యాయామ ఉపాధ్యాయులు అందించిన శిక్షణతో ఎస్తేరురాణి గత ఏడాది రాష్ట్ర స్థాయి వుషూ పోటీల్లో కాంస్య పతకం సాధించింది. ఇటీవల రాజమహేంద్రవరంలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్- 17 పోటీల్లో రజత పతకంతో మెరిసింది. చదువులోనూ ప్రతిభ చాటుతోంది. అమ్మ పడుతున్న కష్టం తనలో పట్టుదల పెంచిందని, వచ్చే ఏడాది పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించడమే తన లక్ష్యమని ఎస్తేరురాణి తెలిపింది. ఐఏఎస్ అధికారి కావడమే జీవితాశయమని పేర్కొంది.

ఎస్తేరురాణి

అమరుల త్యాగానికి.. రక్త సిందూరం

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), న్యూస్‌టుడే: ప్రజా సంరక్షణలో పోలీసులదే కీలక భూమిక. వారి ఉద్యోగం కత్తిమీద సాములాంటిది. పోలీసులుగా పనిచేస్తూ విధి నిర్వహణలో ప్రాణాలు వదిలిన వీరులను స్మరించుకుంటూ ఏటా అక్టోబరు 21న 'పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం' నిర్వహిస్తారు. దీనిని పురస్కరించుకుని వారోత్సవాలు నిర్వహిస్తూ ప్రస్తుత సమాజంలో జరుగుతున్న పరిణామాలపై ప్రజలు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, పోలీసు శాఖ సంయుక్తంగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పోలీసులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. విధి నిర్వహణలో తమ ప్రాణాలు సైతం లెక్క చేయని అమరవీరుల ఆత్మబలిదానం కన్నా.. తమ రక్తదానం ఎక్కువేమీ కాదని పలువురు తెలిపారు. రక్తదాతల మనోగతం వారి మాటల్లోనే..

రక్తదానం చేస్తున్న పోలీసు అధికారులు

వయసు 54.. రక్తదానం 50 సార్లు

బండ్లమోటు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సమయంలో మావోయిస్టుల మందుపాతర దాడిలో నాతో పాటు పనిచేసిన ముగ్గురు ఆత్మీయులను కోల్పోయాను. ఏటా పోలీసు అమర వీరుల సంస్మరణ సందర్భంగా రక్తదానం చేయాలని అప్పుడే నిశ్చయించుకున్నా. ఇప్పటికి పలు సందర్భాల్లో 50 సార్లు రక్తదానం చేశాను. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమర వీరులకు ఆత్మశాంతి కలగాలి. **- కేదారి సత్యనారాయణమూర్తి, ఏఆర్ ఎస్సై**

మావోయిస్టుల మెరుపు దాడి కలిచివేసింది

2008లో ఒడిశా సరిహద్దు ప్రాంతం బలిమెల వద్ద మావోయిస్టులు ఓ పడవపై చేసిన మెరుపు దాడిలో అయిదుగురు పోలీసులతో పాటు 33 మంది ప్రాణాలు విడిచారు. వారి ఆత్మబలిదానం నన్ను ఎంతో కలిచివేసింది. పోలీసు అమర వీరుల వారోత్సవాలు జరిగినప్పుడల్లా రక్తదానం చేయాలని నిర్ణయించుకున్నాను. ఇప్పటికి 15సార్లు రక్తం ఇచ్చాను. ప్రాణ త్యాగం చేసిన పోలీసు అమర వీరులను ఆదర్శంగా తీసుకుని దేశ క్షేమానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి. **- ఎం.శ్రీనివాసరావు, ఏఆర్ కానిస్టేబుల్**

నీట మునిగిన పంటలను కాపాడేందుకు కార్యాచరణ

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో తుపాను కారణంగా నీట మునిగిన పంటలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర జీఏడీ కార్యదర్శి కాటమనేని భాస్కర్ సూచించారు. తుపాను తదనంతర చర్యలపై రాష్ట్ర సచివాలయం నుంచి కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కృతికా శుక్లా హాజరయ్యారు. జిల్లాలో ఎక్కువ పొలాలు మునిగాయన్నది శాటిలైట్ చిత్రాల ఆధారంగా గుర్తించి శనివారం సాయంత్రానికి నీటిని బయటకు మళ్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే నియోజకవర్గాల వారీగా నీరు నిలిచిన ప్రాంతాల్లో డ్రెయినేజ్ వ్యవస్థను మెరుగుపరచాలని ఆదేశించారు. ఆదివారం నాటికి పొలాల్లో నీరు లేకుండా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయాధికారులు పొలాల్లో నీరు నిలిచిన ప్రాంతాల వివరాలు సేకరించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

సర్దార్ పటేల్ చిరస్మరణీయులు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: దేశసేవ, దృఢ సంకల్పం, ఐక్య భారత నిర్మాణంలో తీసుకున్న కఠిన నిర్ణయాలే సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌ను ఉక్కుమనిషిగా నిలబెట్టాయని ఎస్పీ కృష్ణారావు అన్నారు. పటేల్ జయంతి పురస్కరించుకుని జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఐక్యతే దృఢమని నమ్మిన మహనీయుడని కొనియాడారు.

ప్రాణదానంతో సమానం.. రక్తదానం ప్రాణదానంతో సమానమని నేర విభాగం అదనపు ఎస్పీ లక్ష్మీపతి అన్నారు. పోలీసు అమర వీరుల వారోత్సవాల్లో భాగంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, స్థానిక ఏరియా వైద్యశాల సిబ్బంది సహకారంతో జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా రక్షణకు అసాంఘిక శక్తుల చేతిలో ఎంతోమంది పోలీసులు అమరులయ్యారన్నారు. ఏఆర్ డీఎస్పీ మహాత్మాగాంధీరెడ్డి, ఆర్‌ఐలు కృష్ణ, యువరాజ్, రాజా, గోపినాథ్, ట్రాఫిక్ సీఐ లోకనాథం పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ.. పోలీసు అమర వీరుల వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయం నుండి నరసరావుపేట ఏరియా వైద్యశాలకు వరకు శుక్రవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఏఆర్ డీఎస్పీ మాట్లాడుతూ దేశ భద్రత, సమాజ శ్రేయస్సుకు అసువులు బాసిన పోలీసు అమర వీరుల త్యాగాలు మరువలేనివన్నారు.

సర్దార్ పటేల్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ఎస్పీ కృష్ణారావు

తక్కువ ధరకు బంగారమంటూ.. మోసం

సినీ ఫక్కీలో రూ.25 లక్షలతో ఉడాయించిన నకిలీ పోలీసులు

ఈనాడు డిజిటల్, నరసరావుపేట, న్యూస్‌టుడే, నరసరావుపేట సెంట్రల్: పది గ్రాముల బంగారం రూ.75 వేల చొప్పున ఇస్తామని చెప్పి, రూ.25 లక్షలతో ఓ ముఠా ఉడాయించిన ఉదంతమిది. పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం కోటప్పకొండ వద్ద జరిగిన ఈ మోసంపై పోలీసుల కథనం.. హైదరాబాద్‌కు చెందిన శ్రీగణేశ్, నరేశ్ గోవాలో హోటల్ వ్యాపారం చేసేవారు. ఒకే ఊరి వారైనా ఇద్దరికీ అక్కడే పరిచయం ఏర్పడింది. కొంతకాలానికి నరేశ్‌కు వ్యాపారంలో నష్టాలు రావడంతో గోవా నుంచి హైదరాబాద్ వెళ్లిపోయాడు. ఇటీవల నరేశ్.. శ్రీగణేశ్‌కు ఫోన్ చేసి 'రూ.25 లక్షల విలువైన బంగారాన్ని తక్కువ ధరకు ఇస్తామని ఓ వ్యక్తి ఫోన్ చేశాడు, కొంటావా?' అని అడిగాడు. అతను బంగారం నాణ్యత తెలిసేదెలా అని అడగ్గా.. విక్రయదారుల తరఫు వ్యక్తి గుంటూరు వచ్చి బంగారం చూపిస్తాడని, నమ్మకం కుదిరితేనే కొనుక్కో అని నమ్మబలికాడు. దీంతో రెండ్రోజుల క్రితం గోవా నుంచి గుంటూరు వచ్చిన శ్రీగణేశ్‌కు అమ్మకందారు బంగారం శాంపిల్ చూపించగా, అతను సంతృప్తి చెందాడు. నరేశ్ సూచనతో శుక్రవారం డబ్బు తీసుకుని కోటప్పకొండ సమీపంలో యూటీ వద్దకు చేరాడు. అప్పటికే అక్కడ చేరుకున్న నరేశ్.. తొలుత దైవదర్శనం చేసుకుందామంటూ శ్రీగణేశ్‌ను ఆలయానికి తీసుకెళ్లాడు. మధ్యాహ్నం ఇద్దరూ తిరిగి యూటీ వద్దకు రాగా, అప్పటికే అక్కడ పోలీసు దుస్తుల్లో 8 మంది ఉన్నారు. నరేశ్, శ్రీగణేశ్‌లను బెదిరించి వారి వద్దనున్న రూ.25 లక్షల బ్యాగ్‌తో పరారయ్యారు. దీనిపై శ్రీగణేశ్ ఫిర్యాదు మేరకు గ్రామీణ ఠాణా సీఐ రామకృష్ణ, ఎస్సై కిశోర్ అక్కడికి వచ్చి విచారణ చేపట్టారు. 'మాకు పారిపోయిన ముఠాతో పరిచయం లేదు. తక్కువ ధరకు బంగారం ఇస్తామంటే నమ్మి వచ్చాం. పోలీసు దుస్తులు, కారు ఉంటే నిజమైన పోలీసులను కొని డబ్బు చూపించాం. ఇంతలో లాక్కెళ్లిపోయార'ని శ్రీగణేశ్ వాపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసి, నరేశ్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఆ ముఠాను అక్కడికి రప్పించింది నరేశేనా.. అన్న కోణంలో విచారిస్తున్నారు. నిందితులు బాపట్ల జిల్లా వెదుళ్లపల్లికి చెందిన ముఠాగా అనుమానిస్తున్నామని, పోలీసు బృందాలను పంపించామని డీఎస్పీ హనుమంతరావు తెలిపారు.

రికవరీ నగదు చెల్లించకపోతే కేసులు

పిడుగురాళ్ల, దాచేపల్లి, న్యూస్‌టుడే: రికవరీ నగదు చెల్లించకపోతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని డ్వామా పీడీ సిద్ధ లింగమూర్తి హెచ్చరించారు. జాతీయ ఉపాధిహామీ పథకం ప్రారంభమైనప్పటి నుంచి గత ఏడాది వరకు జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందం సభ్యులు విచారణ చేసి రికవరీ రాశారు, ఆడబ్బులు చెల్లించని వారికి పిడుగురాళ్ల, మాచవరం మండలాల్లో పనిచేసే క్షేత్ర సహాయకులకు శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా పీడీ మాట్లాడుతూ సాధ్యమైనంత వరకు డబ్బులు త్వరగా చెల్లించాలని సూచించారు. ఉపాధి కూలీలకు ఈకేవైసీ కూడా చేయించాలని చెప్పారు. పిడుగురాళ్ల మండలంలో 76శాతం పూర్తి అయ్యిందని, మిగిలిన 24 శాతాన్ని త్వరగా చేయించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అసిస్టెంట్ విజిలెన్సు ఆఫీసర్ విజయలక్ష్మి, ఏపీవోలు వెంకటేశ్వర్లు, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ★ దాచేపల్లి మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వరులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డ్వామా పీడీ మాట్లాడుతూ గత అయిదేళ్లలో గుర్తించిన రికవరీ మొత్తాలను ప్రభుత్వ ఖజానాకు చెల్లించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఈ విజయ కుమారి, ఏపీవో జయచంద్ర, క్షేత్ర సహాయకులు, మండల సిబ్బంది హాజరయ్యారు.

మాట్లాడుతున్న పీడీ సిద్ధ లింగమూర్తి

రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌గా వంశీ

నరసరావుపేట అర్బన్: రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌గా నరసరావుపేటకు చెందిన జనసేన నేత వీరవల్లి వంశీ ప్రసన్నకుమార్‌ను ప్రభుత్వం నియమించింది. కార్పొరేషన్ డైరెక్టర్లుగా 16 మందిని నియమిస్తూ శుక్రవారం సీఎం కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. రెండేళ్ల పాటు వంశీ ఈ పదవిలో కొనసాగుతారు. ఈసందర్భంగా తన నియామకానికి సహకరించిన నేతలకు ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు.

టెయిల్‌పాండ్ డ్యాం నిర్వహణపై సమీక్ష

రెంటచింతల, న్యూస్‌టుడే: సత్రశాల టెయిల్‌పాండ్ డ్యాంను శుక్రవారం జెన్‌కో సీఈ విశ్వేశ్వరరావు తనిఖీ చేశారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆయన ఉదయం నాగార్జునసాగర్ జలాశయాన్ని, విద్యుదుత్పత్తి కేంద్రాన్ని పరిశీలించారు. సాయంత్రం టెయిల్‌పాండ్‌లో ఉన్నతాధికార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇటీవల వర్షాలు అధికంగా కురిసినందున విద్యుదుత్పత్తి గురించి ఆరా తీశారు. నీటి విడుదల వివరాలను ఎస్ఈ వెంకటరమణను అడిగి తెలుసుకున్నారు. ఈఈలు శ్రీనివాస్, నాగరాజు ఇతర అధికారులు ఉన్నారు.

NARASARAOPET MUNICIPALITY : NARASARAOPET
e-Procurement Tender Notice
Tender Notice No.147/2025/E1, Dt.31-10-2025

1	Total No.of works	18 Nos.of works (Nit.No.24A/2025-26 to 41A/2025-26
2	Total Estimate Value of Works	Rs.2,81,82,000/-
3	Bid Document Download Starting Date	01-11-2025 11:00AM
4	Bid Document Download End Date	15-11-2025 04:00PM
5	Last Date & Time for receipt of bids	15-11-2025 05:00PM
6	(Nit.No.24A/2025-26 and 25A/2025-26 - (Municipal General Funds) and 26A/2025-26 to 41A/2025-26-LRS Funds)	

Note: Any addendum/corrigendum/bid clarifications/time extension shall be issued on the website only. No separate press notification shall be issued.Further details can be seen @ e-Procurement market place at www.tender.apeprocurement.gov.in
Sd/- Commissioner, NARASARAOPET MUNICIPALITY : NARASARAOPET

కోళ్లపై కొండచిలువ దాడి

యడ్లపాడు, న్యూస్‌టుడే: యడ్లపాడులో శుక్రవారం ఉదయం జనావాసాల్లో కొండచిలువ ప్రత్యక్షం కావడంతో స్థానికుల్లో కలకలం రేగింది. గ్రామానికి చెందిన నూతలపాటి ప్రసాద్ హైవే పక్కన ఉన్న తన పశువుల కొష్టంలో రాత్రిళ్లు కోళ్లను ఉంచేందుకు వీలుగా గూడు ఏర్పాటు చేసుకున్నాడు. శుక్రవారం ఉదయం కోళ్లు పెద్దగా అరుస్తుండటంతో ప్రసాద్ గూడు వద్దకు వెళ్లి చూడగా కొండచిలువ కనిపించింది. ఒక కోడి, నాలుగు కోడి పిల్లలను చుట్టుకుని చంపేసింది. కోడి పిల్లలను మింగింది. వెంటనే ప్రసాద్ కొండచిలువను చంపి దూరంగా పడేశాడు. ఇటీవల తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు సమీప నక్కవాగుకు వచ్చిన వరద నీటి ద్వారా కొండచిలువ అక్కడికి వచ్చినట్లు స్థానికులు భావిస్తున్నారు.

మృతి చెందిన కొండచిలువ

కారంపూడి, ముప్పాళ్ల ఎంపీపీల ఖాళీలపై నివేదిక

జిల్లాపరిషత్తు(గుంటూరు): ఉమ్మడి గుంటూరు జిల్లాలో కారంపూడి, ముప్పాళ్ల ఎంపీపీలపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాలు ఆమోదించడంతో ఏర్పడిన ఖాళీలపై ప్రభుత్వానికి పల్నాడు జిల్లా కలెక్టరు కృతికా శుక్లా ద్వారా జిల్లాపరిషత్తు అధికారులు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శికి నివేదిక పంపినట్లు సమాచారం. అక్టోబరు 22న కారంపూడి ఎంపీపీ మేకల శారద, 28న ముప్పాళ్ల ఎంపీపీ మారూరి పద్మపై ఎంపీటీసీ సభ్యులు అవిశ్వాస తీర్మానాలు ప్రవేశపెట్టడంతో వారు పదవులను కోల్పోయారు. దాంతో రెండు మండలాల్లో ఎంపీపీ స్థానాలు ఖాళీ అయ్యాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపీపీలకు ఉప ఎన్నికలు నిర్వహించే వరకు ఇన్‌ఛార్జి ఎంపీపీలుగా ఆ రెండు మండలాలకు చెందిన వైస్ ఎంపీపీలను ఎంపిక చేయాల్సి ఉంది. వైకాపా ప్రభుత్వ హయాంలో మండల పరిషత్తులో రెండు వైస్ ఎంపీపీ పదవులను ఏర్పాటు చేసింది. దాంతో ఇద్దరిలో ఒకరిని ఇన్‌ఛార్జి ఎంపీపీగా నియమిస్తూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వ నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి ఆధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

PEOPLE CARE

OLD AGE HOME

బాలాజీ గ్రూపు VJA, వృద్ధులకు, పేషెంట్ల సేవకు, ఇంటి/ వంట, బేబీకేర్‌కు వర్కర్లను భారతదేశం అంతటా పంపగలము. ✆ 96038 53355, 9505141177.

REAL ESTATE

GENERAL

ఇల్లు, ఇళ్ళ స్థలాలు, పొలాలు, రాజధానిలో ప్లాట్స్, అపార్ట్‌మెంట్స్‌లో ఫ్లాట్స్ అమ్మాలన్నా, కొనాలన్నా సంప్రదించగలరు. పవన్ చంద్ కన్సల్టెన్సీ, గుంటూరు. 89780 56257.

HOUSE FOR SALE

GENERAL

పొన్నూరు రోడ్డు, ఓల్డ్ గుంటూరు పోలీస్ స్టేషన్‌కు 200 మీ॥ దూరంలో ఈస్ట్‌ఫేస్ 100 అ॥ రోడ్డుతో 272 గ॥ల, 2 ఫ్లోర్ ఇల్లు అమ్మకం. అద్దె 45000 వచ్చును. 63027 27534.

PLOT FOR SALE

GENERAL

చీరాల ILTD కాలనీ, 148 చ॥గ॥ ప్లాట్, కళ్యాణ మండపం రోడ్డులో అమ్మకమునకు కలదు. పూర్తి వివరాల కొరకు సంప్రదించండి. మూర్తి. ✆ 9959226383.

PROPERTY FOR SALE

GENERAL

Urgent Sale Brand New 4 Star FC Hotel 27 Cr Tourism Hotspot Alleppey Kerala. ✆ 70346 08000, 8848252330.

TO LET

3 BHK House (1st) for Office/ Family(s) for Rent. 2/8 Sivalayam, Brodiepet, Guntur. Call: Lakshmi 9000235533.

COMMERCIAL

బాపట్ల జిల్లా, నగరం నందు శ్రీకృష్ణ మందిరం దగ్గర వ్యాపార సంస్థలకు దక్షిణముఖ 229 చ॥గ॥లో 2స్టేర్ హౌస్ (1300Sft) అద్దెకు. ✆ 94908 48822.

JOBS

Immediate openings for Customer Service Executive & Branch Manager Positions in Cherukuri Group, Located in Eluru, Tanuku, Guntur & Vijayawada. Qual: Min Inter. ✆ 9885206666, E-mail: hr@cherukurigroup.org.

Wanted English Teacher to teach up to VIII Class for a reputed School at Pattabhipuram, Guntur. ✆ 99489 89979.

నిరుద్యోగ యువత సువర్ణావకాశం. కమ్యూనికేషన్, సాఫ్ట్‌స్కిల్స్, కంప్యూటర్ కోర్స్‌లో 58 రోజులు ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగం. 90638 17157.

M.S. ఆఫీస్ వర్క్ తెలిసిన ఆఫీస్ అసిస్టెంట్ (F) కావలెను. గుంటూరు లోకల్ ప్రాధాన్యత సంప్ర॥ 16/2, అరండల్‌పేట, గుంటూరు. ✆ 63038 55979.

రేపల్లె - సజ్జావారిపాలెం భారత్ పెట్రోల్ బంకులో పనిచేయుటకు 50 సంవత్సరాలవారు కావలెను. మంచి జీతం+ వసతి+ పని నేర్పించబడును. సెల్: 92461 64672.

చైతన్య సాయి పేపర్‌మిల్స్ గుంటూరు ఆఫీస్ నందు పనిచేయుటకు అనుభవమున్న సీనియర్ అకౌంటెంట్ మరియు యడవల్లి నందు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 90595 14555.

సెక్యూరిటీ గార్డులు చందోలులో పనిచేయుటకు కావలెను వ॥ 40Y, చదువు: 10th, డ్యూటీ : 12 గం॥, జీతం: 16,800/-. ✆ 95506 06916.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీ నందు PRO గా పనిచేయుటకు ఫెయిర్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన యువతులు కావలెను. ✆ 63055 13055.

ఒబెన్ ఎలక్ట్రిక్‌బైక్ షోరూమ్ గుంటూరులో పనిచేయుటకు ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ ★టెక్నీషియన్స్ కావలెను. అనుభవం గలవారు సంప్రదించండి. ✆ 99516 66619.

హైదరాబాద్ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. వర్కర్స్‌ని పంపితే ప్రతినెలా 2వేలు కమీషన్. వర్కర్స్ జీ: 18k, ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 89775 47749.

పబ్లికేషన్స్ బుక్‌వర్క్‌లో 2 సం॥ల పైబడి అనుభవం కల్గిన పేజ్‌మేకర్, ఇన్ డిజైన్ వచ్చిన "ఆపరేటర్లు" కావలెను. ఆ॥ జీతం. ✆ 74169 52459.

DRIVERS

బెంజ్ మరియు ఫార్చ్యూనర్ కార్లు నడుపుటకు అనుభవం గల డ్రైవరు కావలెను. ✆ 99489 89979.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

హత్య, అత్యాచారం కేసు..

నిందితులకు మూడుసార్లు జీవితఖైదు

గణపవరం(చిలకలూరిపేట (గ్రామీణ), నరసరావుపేట లీగల్, న్యూస్‌టుడే: ఒంటరి మహిళపై అత్యాచారానికి పాల్పడి హతమార్చినట్లు నేరం రుజువు కావటంతో ఇద్దరు నిందితులకు మూడు సార్లు జీవితఖైదు, రూ.30వేలు జరిమానా విధిస్తూ నరసరావుపేట 13వ అదనపు జిల్లా జడ్జి ఎన్.సత్యశ్రీ శుక్రవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు నాదెండ్ల మండలం గణపవరం గ్రామానికి చెందిన మహిళ (45) భర్త మరణించడంతో గ్రామంలోని పీర్లచావిడిలో నివసించేది. ఆమె నివాసం ఉండే ప్రాంతానికి సమీపంలోని ఓ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఒడిశా రాష్ట్రం భద్రక్ జిల్లా ఫతేపూర్ మండలం లెంతర్ గ్రామానికి చెందిన 28ఏళ్ల మనోజ్‌మాలిక్ నివసిస్తున్నాడు. ఇతన్ని భార్య వదిలేసింది. అతనికి అదే గ్రామానికి చెందిన మద్దిబోయిన సాంబశివరావు అలియాస్ సాయి పరిచయమయ్యాడు. వీరిద్దరూ 2024 ఆగస్టు 8వ తేదీ రాత్రి మహిళ ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి ఆమెపై అత్యాచారానికి పాల్పడి కాళ్లు, చేతులు కట్టేసి చీరతో గొంతు బిగించి హతమార్చారు. మృతురాలి కుమార్తె అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న నాదెండ్ల పోలీసులు అదేనెల 27న ఇద్దరిని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. ప్రాథమిక దర్యాప్తు అనంతరం కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. విచారణలో నిందితులపై నేరం రుజువు కావటంతో ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించిన, హతమార్చిన, అత్యాచారానికి పాల్పడిన కేసుల్లో వేర్వేరుగా మూడు జీవిత ఖైదులు విధిస్తూ తీర్పు చెప్పారు. నిందితులకు శిక్షపడేలా చేసిన దర్యాప్తు అధికారి సీఐ సుబ్బానాయుడు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ గుండాల సురేష్‌బాబు కృషిని ఎస్పీ కృష్ణారావు అభినందించారు.

మనోజ్‌మాలిక్

సాంబశివరావు

2వ జిల్లా స్థాయి ఈత జట్ల ఎంపిక

నరసరావుపేట క్రీడలు: స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాల స్విమ్మింగ్ పూల్‌లో ఈ నెల 2న సబ్ జూనియర్, థర్డ్ మాస్టర్స్ జిల్లా ఈత జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యదర్శి వైవీ సుబ్బారెడ్డి శుక్రవారం తెలిపారు. ఆసక్తిగల ఈత క్రీడాకారులు నవంబరు 1 (శనివారం) లోపు ఎస్ఎస్ఎన్ కళాశాల స్విమ్మింగ్ పూల్ వద్ద తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

రాయితో దాడి.. గొర్రెల కాపరి మృతి

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: తన పొలంలోకి గొర్రెలు వచ్చాయనే కోపంతో రైతు రాయితోదాడిచేయగా గొర్రెల కాపరి మృతి చెందిన సంఘటన మాచర్ల మండలం చింతల తండాలో శుక్రవారం జరిగింది. తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన గొర్రెల కాపరి జగ్గప్పల సాయితోపాటు మరో ఆరుగురు కొంతకాలంగా వలస వచ్చి చింతలతండా శివారులో జీవాలు మేపుతూ జీవిస్తున్నారు. పొలంలోకి గొర్రెలు వెళ్లడంతో జగ్గప్పల సాయి (26)పై రైతు రమావత్ బుడ్డానాయక్ రాయి, కర్రతో దాడి చేశాడు. దీంతో సాయి అక్కడికక్కడే మృతి చెందాడు. బుడ్డానాయక్ సాగు చేసే పొలం అటవీ భూమి కావడం గమనార్హం. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు విజయపురిసౌత్ ఎస్సై అశోక్ తెలిపారు.

విద్యుదాఘాతంతో ఒకరు..

కారంపూడి: గేదెలకు నీరు పెట్టేందుకు వెళ్లి తెగిపడి ఉన్న విద్యుత్తు వైరుపైన కాలు పెట్టి ఒకరు మృతి చెందారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని లక్ష్మీపురానికి చెందిన షేక్ సైదావలి (50) కొట్టంలోని నీళ్లతొట్టె సమీపంలో తెగిపడి ఉన్న విద్యుత్తు వైరును గుర్తించకుండా కాలు పెట్టాడు. షాక్ కొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న విద్యుత్తు అధికారులు, పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పర్యటించారు.

91.9FM Vijayawada ఈ FM 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

నాసిరకం పురుగు మందుల గుర్తింపు

నకరికల్లు, న్యూస్‌టుడే: నకరికల్లు మండలం నరిసింగపాడు గ్రామంలో తెగుళ్లు, పురుగుకు వాడే ప్రముఖ కంపెనీ పేరుతో ఉన్న నకిలీ పురుగు మందును ఆలస్యంగా గుర్తించారు. గ్రామానికి చెందిన ఒక రైతు వరి పొలంలో పురుగు మందును పిచికారీ చేశారు. ఆ సమయంలో సదరు కంపెనీకి చెందిన క్షేత్ర సహాయకుడు పొలం వద్దకు వెళ్లగా అక్కడ ఖాళీగా ఉన్న పురుగు మందు డబ్బాలు నకిలీవని గుర్తించారు. వాటిని ఎక్కడ కొన్నారని రైతుని అడిగి నరసింగపాడులోని ఒక షాపులో కొన్నట్లు తెలుసుకున్నారు. మండల వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకెళ్లారు. ఆషాపు యజమానితో అధికారులు ఒప్పందం చేసుకోవడంతో ఈ విషయం బయటకు రాకుండా చేశారని ఆరోపించారు. నకరికల్లులోని ఓ దుకాణంలో కూడా నకిలీ మందులు అమ్ముతున్నారని రైతులు అంటున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

2,72,018 మందికి పింఛన్లు

సత్తెనపల్లి: ఎన్టీఆర్ భరోసా కింద జిల్లాలో 2,72,018 మందికి నవంబరు ఒకటి నుంచి 5వ తేదీలోపు సామాజిక భద్రత పింఛన్ల నగదు పంపిణీ చేయనున్నారు. వైకల్యానికి సంబంధించి వేలాది మందికి నోటీసులు అందజేసినా ఇప్పటివరకు ఒకరి పింఛను కూడా నిలుపుదల చేయలేదు. రీఅప్పీల్ చేసుకున్న వారి వైకల్యాన్ని పరిశీలించేందుకు మరో అవకాశాన్ని కల్పించింది. ఈ నేపథ్యంలో జిల్లాలోని 527 సచివాలయాల పరిధిలో 2,72,018 మందికి రూ.119.18 కోట్ల నగదు పంపిణీ చేయనున్నారు.

అంకితభావంతో పనిచేస్తే ఉన్నత శిఖరాలు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట): విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ఎస్పీ కృష్ణారావు అన్నారు. ఉద్యోగ పదవీ విరమణ పొందిన సీఐ అల్లూరి జగన్నాథం సింగ్, హెడ్‌కానిస్టేబుల్ షేక్ ఖాసిం(ఐనవోలు)ను జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. నేర విభాగం అదనపు ఎస్పీ లక్ష్మీపతి, ఏఆర్ డీఎస్పీ మహాత్మాగాంధీ రెడ్డి, ఆర్‌ఐలు కృష్ణ, రాజా, పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు మాణిక్యాలరావు ఉన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 124, రిటైల్ ధర - 151, చికెన్ విత్‌స్కిన్ - 219, చికెన్ స్కిన్‌లెస్ - 249.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 252 చికెన్ స్కిన్‌లెస్ - 262.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 575 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.96/-.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

నరసరావుపేట
•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

ప్రతి రైతుకు రూ.25 వేల పరిహారం అందించాలి

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: భారీ వర్షాలకు పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.25 వేలు చొప్పున నష్టపరిహారం అందించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.రాధాకృష్ణ డిమాండ్ చేశారు. మండలంలోని కావూరు, లింగంగుంట్ల, కొండ్రుపాడు ప్రాంతాల్లో తుపానుకు దెబ్బతిన్న ప్రత్తి పొలాలను శుక్రవారం పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రస్తుతం ఎకరానికి 3 క్వింటాళ్లకు మించి ప్రత్తి దిగుబడి వచ్చే పరిస్థితి లేదన్నారు. పది క్వింటాళ్లు వస్తుందని ఆశపడ్డ రైతులకు తుపాను తీవ్రనష్టం మిగిల్చిందన్నారు. కాయ కుళ్లిపోయి నాణ్యత తగ్గుతుందన్నారు. కౌలు రైతులను కూడా ప్రభుత్వం గుర్తించాలన్నారు. అన్నదాత సుఖీభవ రెండోవిడత సాయం వెంటనే అందించాలన్నారు. కౌలురైతు సంఘ నాయకులు సాతులూరు బాదర్, సీపీఐ మండల కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు ఆయన వెంట ఉన్నారు.

వైభవంగా పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ఠ

నూజండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని కొత్త జడ్డావారిపాలెంలో పోలేరమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే విఘ్నేశ్వరపూజ, చతుర్వేద పారాయణం చేసి పోలేరమ్మ, పోతురాజు విగ్రహాలను ప్రతిష్ఠించారు. అనంతరం అన్నసంతర్పణ నిర్వహించారు.

నరసరావుపేట రెండో పట్టణ సీఐగా ప్రభాకరరావు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: నరసరావుపేట రెండో పట్టణ సీఐగా సీహెచ్ ప్రభాకరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు వీఆర్‌లో ఉన్న ఆయన సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడికి వచ్చారు. ఇప్పటి వరకు ఈ స్థానంలో ఉన్న సీఐ హైమారావు ఐజీ కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.

ఏపీ ఎన్జీవో కార్యవర్గం ఎన్నిక

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: చిలకలూరిపేట తాలూకా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఎన్నికల అధికారి కె.నాగేశ్వరరావు పర్యవేక్షణలో స్థానిక ఎన్జీవో అసోసియేషన్ భవనంలో శుక్రవారం 16 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బి.హనుమంతనాయక్ (వరుసగా నాలుగోసారి), కార్యదర్శిగా జి.వెంకటేశ్వర్లు, కోశాధికారిగా ఎ.నరేంద్ర, సహాధ్యక్షులుగా డాక్టర్ ఎల్.ప్రసాద్‌నాయక్, ఉపాధ్యక్షులుగా కె.శ్రీధర్‌రెడ్డి, డి.మురహరిరావు, వి.వి.సుధాకర్, సీహెచ్ కృష్ణ, ఎ.లక్ష్మీలావణ్య, సహాయ కార్యదర్శులుగా బి.నాగార్జున, జి.శ్రీనివాసరావు, డి.సాంబశివరావు, ఆర్.ఖజాబీ, మహిళా కార్యదర్శిగా వై.మేరీకుమారి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బి.వి.మారుతీలక్ష్మి, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా బి.వెంకటేశ్వర్లు ఉన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు జి.శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ నాగూర్ షరీఫ్ పాల్గొన్నారు. చిలకలూరిపేట, నాదెండ్ల, యడ్లపాడు ప్రాంతం నుంచి ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ క్యాడెట్ ప్రతిభ

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్ సార్జెంట్ కావ్యశ్రీ రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ ఇన్వెస్టిగేషన్ కార్యశాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. నవంబరు 2, 3 తేదీల్లో కాకినాడ ఎన్‌సీసీ గ్రూప్ ఆధ్వర్యంలో కార్యశాల నిర్వహిస్తారన్నారు. విద్యార్థినిని కళాశాల ఛైర్మన్ మిట్టపల్లి కోటేశ్వరరావు, ఎన్‌సీసీ అధికారి రాజేష్ అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? పట్టణంలో 27వ వార్డు తిరుపతమ్మ తల్లి గుడి వద్ద రహదారులు, కాలువలు లేక ఆ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. - **అమీర్‌బాషా** . ✔ అంచనాలు తయారుచేసి రహదారులు, కాలువలు ఏర్పాటు చేస్తాం. - **రహీం, పురపాలక సంఘ డీఈ**
- న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

కన్నీళ్లు 'కట్ట' దాటుతున్నా పట్టదా?

వరదొచ్చిన ప్రతిసారీ రైతుకు నష్టం

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే

గణపవరం వద్ద కుప్పగంజి వాగు ఉద్ధృతి

నియోజకవర్గ పరిధిలో కుప్పగంజి, ఓగేరు, నక్కవాగులు అభివృద్ధికి నోచుకోక భారీ వర్షాలు కురిసిన సమయంలో వరదలు వచ్చి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. రూ.వేలల్లో పెట్టుబడి పెట్టి వేసిన పంటలు కోల్పోతున్నారు. వాగు పరివాహక ప్రాంతాల్లో పంట పొలాల్లోకి పెద్ద ఎత్తున నీరు చేరి పంటలన్నీ మునిగిపోతున్నాయి. రహదారులు కూడా దెబ్బతింటున్నాయి. మీల పరిధిలో పూడిక తొలగించి ప్రవాహానికి అడ్డులేకుండా రెండు వైపులా కరకట్టలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. వాగుల వెడల్పులో భాగంగా పూడిక తొలగించి కట్టలుగా వేయాల్సి ఉంటుంది. ఇందుకు 1450 ఎకరాలు అవసరమని అప్పట్లో మురుగునీటి పారుదల అధికారులు గుర్తించారు. ఇందులో 600 ఎకరాలు పట్టాభూములు, 850 ఎకరాలు పోరంబోకు ఉంది.

భూసేకరణలో జాప్యంతో.. చిలకలూరిపేట ప్రాంతంలో వాగుల అభివృద్ధికి పదేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం రూ.30కోట్ల నిధులు మంజూరు చేసింది. ఇందులో 58శాతం పనులు ఏర్పాటు చేసి, మిగిలిన 42 శాతం నిధుల వాగుల అభివృద్ధికి కేటాయించారు. వంతెనల నిర్మాణం పూర్తిచేసిన అధికారులు వాగుల అభివృద్ధి విషయంలో నిర్లక్ష్యం వహించడంతో సంవత్సరాలుగా సమస్య అలాగే ఉండిపోయింది. కుప్పగంజి, ఓగేరు, నక్కవాగు, నల్లవాగు, కొండవాగు, ఉప్పువాగుల్లో మొత్తం 67 కి.

వరదలు వచ్చిన సంవత్సరం	పంట నష్టం హెక్టార్లలో
2013(మొదటిసారి)	986
2013(రెండోసారి)	1011
2016	1323
2023(మిగ్‌జామ్)	1394
2025(మొంథా)	1600(అంచనా)

కరకట్టల ఏర్పాటుకు రైతుల భూములు అవసరం ఉండటంతో రెవెన్యూ శాఖకు ప్రతిపాదనలు పంపారు. అందుకు సంబంధించి సర్వే కూడా పూర్తిచేశారు. ఏళ్లు గడుస్తున్నా సమస్య పరిష్కారం కావడం లేదు. దీంతో వాగుల అభివృద్ధి నీటిమీద రాతలుగా మిగిలిపోతున్నాయి.

శాశ్వత పరిష్కారం చూపాలి

కుప్పగంజి వాగుకు ఒక్కోసారి వరద ఉప్పెనలా వస్తుంది. సమస్య వచ్చినప్పుడు పరిష్కరిస్తామని చెప్పే అధికారులు తర్వాత కనీసం కనిపించడం లేదు. ప్రతిసారి వాగు పొంగితే పంట నీటి పాలవుతోంది. ప్రభుత్వం ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి. - **కల్లి వీరారెడ్డి, రైతు, మానుకొండవారిపాలెం**

పెట్టుబడులు కూడా దక్కడం లేదు

ప్రభుత్వం వాగుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలి. నియోజకవర్గంలో ఓగేరు, కుప్పగంజి, నక్కవాగులు తుపానుల సమయంలో ఉద్ధృతంగా ప్రవహిస్తాయి. దీంతో పరీవాహక ప్రాంతాల్లో పంటలు పూర్తిగా నష్టపోతున్నాం. కనీసం పెట్టుబడులు కూడా దక్కడం లేదు. వాగుల్లో పూడికతీసి, కంపచెట్లు తొలగించి కరకట్టలు ఏర్పాటు చేయాలి. **- కోడె హనుమంతురావు, కొమరవల్లిపాడు సొసైటీ ఛైర్మన్, కావూరు**

ఇళ్ల స్థలాలు ఇప్పించండి

కలెక్టరేట్ వద్ద బాధితులతో ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: మండలంలో కేసానుపల్లి కొండ పరిసరాల్లో నివాసం ఉంటున్న యానాదులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే అరవిందబాబు అధికారులను కోరారు. ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా 150 కుటుంబాలు తమకు నివాసం కల్పించాలని కోరారు. తుపానుకు వచ్చిన వరదల వల్ల పూరిళ్లు దెబ్బతింటున్నాయని ఎమ్మెల్యేకు తెలిపారు. దీంతో బాధితులను వెంటబెట్టుకుని కలెక్టరేట్‌కు వెళ్లి వారి సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ కృతికా శుక్లాకు వినతిపత్రం అందజేశారు. అనంతరం జేసీ సూరజ్ గనోర్, డీఆర్వో మురళిని కలిసి సమస్యను వివరించారు. తెదేపా నేత లింగాల వీరస్వామి ఉన్నారు.

ప్రభుత్వ భూములు కాపాడాలని ధర్నా

వినుకొండ, న్యూస్‌టుడే: ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ క్రిస్టియన్‌పాలెం వాసులు పురపాలక కార్యాలయం ఆవరణలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని 27వ వార్డులో రెండెకరాల ప్రభుత్వ భూమి ఉంది. కొన్నేళ్ల కిందట ప్రభుత్వం మరుగుదొడ్డి నిర్మించింది. అయిదేళ్ల క్రితం కొందరు ఈ భూమిపై కన్నేసి ఇతరులతో ఒప్పందాలు చేసుకుని మరుగుదొడ్డి, సమాధులను జేసీబీతో పడగొట్టారన్నారు. 'ఇది ప్రభుత్వ భూమి' అని అధికారులు బోర్డు ఏర్పాటు చేసినా ఆక్రమణదారులు దాన్ని తొలగించి భూమిలో పనులు చేయిస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించి భూమిని కాపాడాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం పురపాలక శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్‌కు వినతిపత్రం అందజేశారు.

భావాలకు రూపమిచ్చి.. బహుమతి పట్టి..

ఉత్సాహంగా 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

మున్సిపల్ పాఠశాలలో విజేతలతో ఉపాధ్యాయులు

బహుమతులు సాధించిన సింధూ పాఠశాల విద్యార్థినులతో పాఠశాల ఛైర్మన్ రామకృష్ణ

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: పాఠశాలల్లో 'ఈనాడు' నిర్వహిస్తున్న ప్రతిభా పాటవ పోటీలకు విద్యార్థులు ఉత్సాహంగా హాజరవుతున్నారు. నరసరావుపేటలోని మున్సిపల్ బాలుర, సింధూ ఉన్నత పాఠశాలల్లో 'మీకు ఇష్టమైన పండగ' అంశంపై శుక్రవారం చిత్రలేఖనం పోటీ నిర్వహించారు. ఆయా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు తమ మదిలోని భావాలకు రూపమిచ్చి చూపరులను అబ్బురపరిచారు. మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులు షేక్ ఇబ్రహీం (10వ తరగతి), కె.సూర్యతేజ (7వ తరగతి), జి.తిరుమలతేజ (9వ తరగతి) రాణించి వరసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు టి.రవికాంత్, ఉపాధ్యాయుడు శ్రీరాములు బహుమతులు అందించి అభినందించారు. ★ సింధూ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీలో విద్యార్థినులు సాన్విక (9వ తరగతి) షేక్ అర్ఫా, షేక్ అస్ఫా (8వ తరగతి) రాణించి తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వారికి పాఠశాల ఛైర్మన్ కేవీ రామకృష్ణ, డైరెక్టర్ సాయికృష్ణ, ప్రిన్సిపల్ నరసింహారావు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందించి అభినందించారు.

నిబంధనల పేరిట ఇబ్బంది పెట్టొద్దు

వ్యవసాయ సిబ్బందికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి సూచన

యడ్లపాడు: మిర్చి పంట పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట గ్రామీణ, పట్టణం, యడ్లపాడు, న్యూస్‌టుడే : పంట నష్టం నమోదు ప్రక్రియలో నిబంధనల పేరిట వ్యవసాయ సిబ్బంది రైతుల్ని ఇబ్బంది పెట్టొద్దని, ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావద్దని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. నాదెండ్ల, యడ్లపాడు మండలాల్లో జంగాలపల్లి, నాదెండ్ల, తిమ్మాపురం, సొలస తదితర గ్రామాల్లో తుపానుకు దెబ్బతిన్న పంట పొలాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి జరిగిన నష్టం, పెట్టుబడి వివరాలు తెలుసుకున్నారు. దెబ్బతిన్న పంటలకు సంబంధించి వ్యవసాయశాఖ జేడీతో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే పంట నమోదుపై సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. రైతులకు ప్రభుత్వం అందించే ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా సాయానికి, సీసీఐ కేంద్రాల ద్వారా జరిపే పత్తి కొనుగోళ్లకు ఎలాంటి సంబంధం లేదన్నారు.

☛ బొప్పూడి, పసుమర్రులో 167ఎ జాతీయ రహదారి విస్తరణ కోసం కోరిన వెంటనే భూములు, ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇచ్చిన వారికి పరిహారం అందించాలని ఎమ్మెల్యే పుల్లారావు జేసీని కోరారు. క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల దినోత్సవంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. నాదెండ్ల మండలం ఎండుగుంపాలెం ఎస్సీ కాలనీ వాసులు శ్మశానవాటికకు అవసరమైన భూమిని కొనుగోలు చేసి అప్పగించాలని కోరారు. ☛ పట్టణంలోని సుగాలీకాలనీలో 48 మంది నిర్వాసితులకు నగదు, నిత్యావసరాలు అందజేశారు. ఓగేరు, కుప్పగంజి వాగుల్లో అడ్డంకులు లేకుండా చేపట్టే పనులకు డిసెంబరులో టెండర్లు పిలుస్తారన్నారు. వాడరేవు - పిడుగురాళ్ల నాలుగు వరుసల రహదారి నిర్మాణంలో పసుమర్రు వద్ద ఉన్న డ్రెయినేజీ తూముల సైజు తగ్గించడం వలనే వరద నీరు పసుమర్రు ఎస్టీ కాలనీని ముంచెత్తినట్లు చెప్పారు. సమస్యను వెంటనే పరిష్కరిస్తామని 167ఎ ఎన్‌హెచ్ ఈఈ సంజీవనాయుడు తెలిపారన్నారు. కార్యక్రమాల్లో జనసేన ఇన్‌ఛార్జి తోట రాజారమేష్, పురపాలక ఛైర్మన్ రఫాని, యార్డు ఛైర్మన్ షేక్ కరీముల్లా, పురపాలక కమిషనర్ శ్రీహరిబాబు, తహసీల్దార్ మహ్మద్ హుస్సేన్, వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఖర్చు తక్కువ

వరి దుబ్బు పరిశీలిస్తున్న శిక్షకుడు, రైతులు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: ఎకరా వరి పంట సాగుకు రైతులు రూ.25 వేలు ఖర్చు చేస్తున్నారని, ప్రకృతి వ్యవసాయ విధానంలో రూ.10 వేలు మాత్రమే వ్యయం అవుతుందని ప్రతి ఒక్కరూ దీనిని ఆచరించాలని ప్రకృతి వ్యవసాయ జిల్లా శిక్షకుడు సైదయ్య అన్నారు. ఏనుగుపాలెంలో ప్రకృతి వ్యవసాయ విధానం అవలంబిస్తున్న అబ్బూరి బ్రహ్మయ్య, గుడిపూడి చిన్న అంజయ్య పొలాలను పరిశీలించారు. ఈ విధానంలో చీడపీడల ఉద్ధృతి తక్కువగా ఉంటుందన్నారు. అంతర పంటల విధానంతో భూమి సారవంతం అవుతుందని తెలిపారు. వరిలో ఉల్లికోడు, ఆకుచుట్టు పురుగు నివారణకు తక్కువ ఖర్చుతో దశపర్ణి కషాయం, పుల్లటి మజ్జిగ, ఆవు పేడ, మూత్రం, ఇంగువ ద్రావణం, ద్రవ జీవామృతం పిచికారీ చేయాలని వివరించారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్‌ఛార్జి శివలక్ష్మి పాల్గొన్నారు.

దెబ్బతిన్న రహదారులు.. చోదకులకు అవస్థలు

వినుకొండ: ధ్వంసమైన కొప్పుకొండ తండా రోడ్డు

నూజండ్ల: దాట్లవారిపాలెం వద్ద కొట్టుకు పోయిన రహదారి

నూజండ్ల, వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: నూజండ్ల మండలం దాట్లవారిపాలెం వద్ద పెద్ద వాగు ఉద్ధృతికి పొలాలకు వెళ్లే రహదారి కొట్టుకుపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముతరాసుపాలెం వెళ్లే రహదారి కోతకు గురవడంతో రవాణాకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీనిపై ఎంపీడీవో ఉమాదేవి మాట్లాడుతూ ఆ రహదారి పరిశీలించానని మరమ్మతులు చేయిస్తామన్నారు. వినుకొండ మండలంలో కొప్పుకొండ- కొప్పుకొండ తండా పంచాయతీరాజ్ రోడ్డు గుంతలతో అధ్వానంగా తయారైంది. కొప్పుకొండ నుండి తండా వరకు రెండు కిలోమీటర్ల మేర కనీసం ద్విచక్ర వాహనాలు నడపడానికి కూడా వీలులేనంతగా పాడైందని చోదకులు వాపోతున్నారు. ఈ రోడ్డు వేయాలని నెలల తరబడి అధికారుల చుట్టూ తిరుగుతున్నా కార్యరూపం దాల్చలేదని సర్పంచి బికినీబాయి అన్నారు. దీనిపై పీఆర్ ఏఈ శ్రీనివాసరావును సంప్రదించగా అటవీ ప్రాంతం నుండి రోడ్డు వేయాల్సి ఉందని దీనికి సంబంధించి అటవీశాఖకు కొంత నగదు చెల్లించాల్సి ఉన్నందున ఆలస్యం అవుతుందని, త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందన్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్లు మరమ్మతుల దృష్ట్యా నరసరావుపేట పట్టణం డీ-1, డీ-2 సెక్షన్ పరిధిలోని బరంపేట, శిశుమందిర్ రోడ్డు, పెద్ద చెరువు, మహాలక్ష్మీనగర్, వల్లప్ప చెరువు రోడ్డు, ప్రకాష్ నగర్, బాపనయ్య నగర్, గంగమ్మ గుడి ఏరియా, కోటేశ్వరనగర్, షాలేం నగర్ ప్రాంతాల్లో ఉదయం 8 నుండి సాయంత్రం 2 వరకు విద్యుత్తు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఏఈలు రఫీ, సురేంద్ర తెలిపారు.

★ చిలకలూరిపేట పట్టణం -2 పరిధిలో సుబానీనగర్, రాగన్నపాలెం ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్లు డీఈఈ ఆర్.అశోక్‌కుమార్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

వరిపై ఉప్పు ద్రావణం చల్లండి

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: ఉద్ధృతంగా ప్రవహించిన గుండ్లకమ్మ నది నీటిలో వరి పొలాలు మునిగి పైరు నేలకు కరుచుకుందని గింజలు మొలకెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఏవో వరలక్ష్మి రైతులకు సూచించారు. ఉమ్మడివరంలో నీట మునిగిన పొలాలను ఆమె పరిశీలించారు. ఐదు శాతం ఉప్పు ద్రావణం పిచికారీ చేయాలన్నారు. అగ్గి తెగులు ఆశించిన పొలాల్లో ఎకరాకు 120 గ్రాముల ట్రైసైక్లోజోల్, 250 గ్రాముల బావిస్టన్ కలిపి పిచికారీ చేయడం ద్వారా అగ్గి తెగులుతో పాటు మానిపండు నివారించవచ్చన్నారు. మూడో దశలో రైతులు 20 కిలోల యూరియా, 15 కిలోల పొటాష్ వేయాలని తెలిపారు. కార్యక్రమంలో వీఏఏలు చాందిని, దుర్గాప్రసాద్, యశ్వంత్, సర్పంచి ఆనంద్, రైతులు పాల్గొన్నారు.

జనవరిలో కళాకారుల చలో సచివాలయం

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా కళాకారులను ఏకం చేసి జనవరిలో చలో సచివాలయం కార్యక్రమం చేపట్టి కళాకారుల సమస్యలను ప్రభుత్వ పెద్దలకు వివరిద్దామని గుమ్మడి కళాపీఠం ప్రధాన కార్యదర్శి దేవరపల్లి నాగేశ్వరరావు అన్నారు. కళాపీఠం నియోజకవర్గ కమిటీ సమావేశం పురపాలక ఉద్యానవనంలో శుక్రవారం నిర్వహించారు. కళాకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వర్లు, భీమవరపు ఏడుకొండలు, వెంకట సుబ్బారావు, ఐదు మండలాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

వినుకొండలో వృద్ధురాలి మృతి

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద బల్లపై ఓ వృద్ధురాలు మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బల్లపై పడుకున్న వృద్ధురాలు మృతి చెందినట్లు స్థానికులు సమాచారం ఇవ్వగా వెళ్లి పరిశీలించారు. ఆమె వద్ద ఉన్న ఆధార్‌కార్డు ఆధారంగా గంధం రాహేలమ్మ (64) పెదకాకాని, గుంటూరు జిల్లా వాసిగా గుర్తించామన్నారు. ఆమె ఆచూకీ తెలిసిన వారు పట్టణ పోలీసులను సంప్రదించవచ్చని తెలిపారు.

తుపాను బాధితులకు ప్రభుత్వం అండ

నూజండ్ల: బాధితులకు సాయం అందిస్తున్న జీవీ, మక్కెన

నూజండ్ల, న్యూస్‌టుడే: మొంథా తుపాను బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. ఉప్పలపాడులో ఎస్టీ కాలనీ వరద బాధితులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం, నిత్యావసర సరకులు అందజేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ఆదుకున్నామన్నారు. ఇళ్లు కోల్పోయిన వారికి గృహ నిర్మాణానికి అవకాశం కల్పిస్తామని, దరఖాస్తులు చేయించాలని అధికారులకు ఆదేశించారు. జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, తహసీల్దార్ రమేష్‌కుమార్, ఎంపీడీవో ఉమాదేవి, మండల తెదేపా అధ్యక్షుడు గంగినేని బాబు తదితరులున్నారు.

బియ్యం అందజేత.. రొంపిచర్ల: మండలంలోని అచ్చయ్యపాలెం పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని తహసీల్దార్ నిర్మల, తెదేపా నేతలు శుక్రవారం సందర్శించారు. ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం, పామాయిల్, పంచదార, కూరగాయలు, కందిపప్పు, రూ.3వేలు చొప్పున నగదు అందించారు. తెదేపా నేతలు వెంకట్రావు, తురుమెళ్ల సాగునీటి సంఘం అధ్యక్షుడు గంటా హనుమప్రసాద్, ఆర్ఐ కోటేశ్వరరావు, వీఆర్వో తదితరులు పాల్గొన్నారు. ఆరేపల్లిలో స్వచ్ఛత పనులను ఎంపీడీవో కె.మాధ్యూబాబు పర్యవేక్షించారు.

పంటల సస్యరక్షణపై అన్నదాతల దృష్టి

మిర్చి మొక్కలు నిలబెట్టే పనిలో..

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో దెబ్బతిన్న మిరప, వరి తదితర పంటల రక్షణకు రైతులు చర్యలు చేపట్టారు. రెండ్రోజుల నుంచి ఎండ రావటంతో పొలాలను ముంచెత్తిన వర్షపు నీటిని బయటకు పంపటం, ఈదురు గాలులకు నేలకొరిగిన మిరప మొక్కలను నిలబెట్టడానికి నానా అవస్థలు పడుతున్నారు. తేమ అధికంగా ఉన్న పొలాల్లో మొక్కలు ఉరకెత్తకుండా యూరియా చల్లుతున్నారు. లోతట్టు ప్రాంతాల్లో వరదనీరు ముంచెత్తిన వరి పొలాలు ఇప్పుడు ముంపు నుంచి బయట పడుతున్నాయి. మరికొన్ని చోట్ల నీళ్లు ఉండటంతో పంట పొలాల్లోకి దిగే పరిస్థితి లేక రైతులు ఆందోళన చెందుతున్నారు.

దార్శనికుడు సర్దార్ పటేల్

చిలకలూరిపేట: చిత్ర పటం వద్ద నివాళి అర్పిస్తున్న భాజపా నాయకులు

నరసరావుపేట సెంట్రల్, చిలకలూరిపేట పట్టణం, వినుకొండ, శావల్యాపురం, న్యూస్‌టుడే: సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ దార్శనికుడని వక్తలు కొనియాడారు. జాతీయ ఐక్యతకు, దేశ సమగ్రతకు పునాది వేసిన మహనీయుడన్నారు. నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ నియోజకవర్గాల్లో పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పటేల్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.

పేద కుటుంబాలకు ఆసరా

వినుకొండ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఆసరా అని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని 40 మంది లబ్ధిదారులకు రూ.26.73 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను చీఫ్ విప్ కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ప్రజాదర్బార్‌లో ఫిర్యాదులు తీసుకున్నారు.

హక్కుల పరిరక్షణకు పోరాడుదాం

వినుకొండలో పతాకావిష్కరణ

నరసరావుపేట అర్బన్, చిలకలూరిపేట పట్టణం, వినుకొండ, న్యూస్‌టుడే : కార్మికులు అనుభవించే ప్రతి హక్కు ఏఐటీయూసీ పోరాట ఫలితమేనని సీపీఐ నాయకులు అన్నారు. ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పతాకాన్ని ఆవిష్కరించారు. హక్కుల పరిరక్షణకు పోరాటాలు నిరంతరంగా సాగించాలన్నారు.

ఘనంగా సమైక్యత దినోత్సవం

జేఎన్‌టీయూ విద్యార్థుల ర్యాలీ

నరసరావుపేట అర్బన్, మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: పట్టణంలోని పలు విద్యాసంస్థల్లో శుక్రవారం జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జేఎన్‌టీయూ, నరసరావుపేట ఇంజినీరింగ్, ఎంఏఎం ఫార్మసీ, ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాలల్లో ర్యాలీలు నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఐకమత్యమే మహాబలమని ఏఆర్ డీఎస్పీ మహాత్మాగాంధీరెడ్డి అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయం నుండి తపాలాశాఖ కార్యాలయం వరకు 'ఐక్యతకై పరుగు' శుక్రవారం నిర్వహించారు.

విలీన గ్రామాలపై ఏకాభిప్రాయం సాధిద్దాం

మున్సిపల్ సమావేశంలో చర్చ

మాట్లాడుతున్న ఛైర్మన్ ఎస్కే రఫాని

వైస్ ఛైర్మన్, ప్రతిపక్ష నాయకుడి మధ్య వాగ్వాదం

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : చిలకలూరిపేట పురపాలక సంఘ కౌన్సిల్ సాధారణ సమావేశం ఛైర్మన్ ఎస్కే రఫాని అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఎజెండాలోని అంశాలను చదివిన అనంతరం విలీన గ్రామాలపై చర్చ జరిగింది. వైస్ ఛైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపాలిటీలో విలీన ప్రక్రియ కోర్టులో ఉండటంతో గణపవరం అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. విలీన గ్రామాలకు విడుదలైన రూ.37 కోట్లు నిధులు గణపవరం, పసుమర్రు, మానుకొండవారిపాలెంకు రాలేదని తెలిపారు. స్పందించిన ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు వైకాపా ప్రభుత్వంలో గణపవరం అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఫిల్టర్‌బెడ్ మరమ్మతులు, పాఠశాల ప్రహరీ ఇలా రూ.1.40 కోట్లుపైగా అభివృద్ధి పనులు చేశామని చెప్పారు. ఈ విషయమై ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కౌన్సిలర్ జాలాది సుబ్బారావు మాట్లాడుతూ పసుమర్రు మున్సిపాలిటీలో కలిసి ఉంటే అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వెలిబుచ్చారు. మున్సిపాలిటీ ద్వారానే మానుకొండవారిపాలెం అభివృద్ధి జరుగుతుందని కౌన్సిలర్ మాధవి అన్నారు. దీనిపై ఛైర్మన్ మాట్లాడుతూ విలీన గ్రామాలపై చర్చించి ఏకాభిప్రాయంతో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు వినతిపత్రం అందచేద్దామని చెప్పారు. కౌన్సిల్ బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగకపోవడంతో శాంతినగర్, పురుషోత్తమపట్నం ప్రాంతాలు తుపానుకు నీట మునిగాయన్నారు. సమావేశంలో పురపాలక సంఘ అధికారులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ నరసరావుపేట 13వ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్, నరసరావుపేట
IA No.529/22 in OS No.72/2010
Between:
Koppula Narasimha Reddy ... Petitioner/Plaintiff
And
Gogula Venkatappa Reddy ... Respondents/Defendants
Botcha Sujatha W/o Appalaraju, Hindu, aged about 46 years, House wife, r/o Sai Nagar, Kottapalem, Gopala patnam Rural, Vishakapatnam, Vishakapatnam JCJC.
పై నెంబర్ పిటిషన్‌లో ఇందలి పిటిషనర్ అయిన కొప్పుల నరసింహారెడ్డి గారు గోగుల వెంకటప్పారెడ్డి మరియు చల్లా నరసమ్మ వగైరాల పై దావా దాఖలు చేయగా వారి వారసులైన బొత్స సుజాత W/o అప్పలరాజు వారికి యెన్ని పర్యాయములు నోటీస్ పంపించినను తీసుకొనందున మీ హాజరు కొరకు ది.04-11-2025 తేదికి వాయిదా వేసియున్నారు. కావున సదరు వాయిదా రోజున ఉ.10.30 గం.లకు మీరు స్వయంగా గాని మీ తరుపు వకీలు ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానము చేయబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా 04-11-2025
ఇట్లు, శ్రీగిరిరాజు అయ్యపరాజు
అడ్వొకేట్, నరసరావుపేట, పల్నాడు జిల్లా. 9849381323

(c) eenadu

సత్తెనపల్లి
• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

ప్రదర్శనలో పోలీసులు, తెదేపా నాయకులు

పోలీసుల కొవ్వొత్తుల ప్రదర్శన

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: మాచర్లలోని ప్రధాన రహదారిలో పోలీసులు, తెలుగుదేశం నాయకులు శుక్రవారం రాత్రి కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. పోలీసు అమర వీరులకు నివాళులర్పిస్తూ పట్టణంలోని బస్టాండ్ సెంటర్ నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ వెంకటరమణ, ఎస్సై అనంత కృష్ణవేణి, పోలీసు సిబ్బంది, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

మాచర్ల: మాచర్ల విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని అనుపు, కొప్పునూరు, మాచర్ల పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డు, తహసీల్దార్ కార్యాలయం, రామాటాకీస్ లైన్, నెహ్రూనగర్ ప్రాంతాలలో సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని డీఈ రామయ్య పేర్కొన్నారు. దుర్గి మండలం, నీదానంపాడు పరిధిలో వారం రోజుల పాటు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

ఇబ్బందులు ధైర్యంగా చెప్పండి

ముప్పాళ్ల, న్యూస్‌టుడే: పాఠశాల, ఇంటి వద్ద రక్షణ, భద్రతాపరమైన ఇబ్బందులుంటే ధైర్యంగా చెప్పాలని ఎస్సై సోమేశ్వరరావు సూచించారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థినులకు భద్రత, రక్షణ, రోడ్డు భద్రతా నిబంధనలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. వేధింపులు ఎదురైతే మౌనంగా ఉండవద్దని వెంటనే తల్లిదండ్రులు, పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

స్పందనకు వందనం

స్పందించారు.. కాలువ తీశారు

అమరావతి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని నరుకుళ్లపాడులో గుంటూరు రహదారి వెంబడి మురుగు వెళ్లేందుకు కాలువ లేక పోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ఈనాడులో ప్రచురితమైన చిత్ర వార్తకు అధికారులు స్పందించారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆదేశాలతో కూటమి నేతలు, అధికారులు కలిసి జేసీబీతో కాలువ తీయించి మురుగు నీరు బయటకు వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. గుంటూరు రహదారిలో ఊరి చివర వరకు కాలువ తీసి ఇళ్ల ముందు మురుగు నిల్వ ఉండకుండా చేశారు.

నీటి సమస్యకు పరిష్కారం

దుర్గి, న్యూస్‌టుడే: దుర్గిలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో నీటి ఇబ్బందులతో విద్యార్థులు రెండ్రోజులుగా స్నానాలు చేయకపోవడంపై శుక్రవారం ఈనాడులో ప్రచురితమైన కథనంపై జిల్లా అధికారులు స్పందించారు. తాత్కాలికంగా నీటిసమస్యను తీర్చారు. విద్యార్థులు స్నానాలు చేసేందుకు నీటి ఇబ్బందులు తప్పాయి. ఆర్వోప్లాంటుకు మరమ్మతులు చేయించారు. దీంతో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

కష్టం కరిగింది.. కన్నీరు మిగిలింది

★ పొట్ట, కోత దశలో దెబ్బతిన్న వరి ★ నీటిలో మిరప, పత్తి.. ఆందోళనలో రైతులు

పిడుగురాళ్ల, గురజాల, న్యూస్‌టుడే: గురజాల నియోజకవర్గంలో మొంథా తుపాను అన్నదాతను ముంచేసింది. రెండు రోజులపాటు కురిసిన వర్షాలకు పొట్ట, కోత దశలో వరి నేలవాలగా, పత్తి, మిర్చి పంట పొలాల్లో నీళ్లు నిలిచాయి. ఒక్క గురజాల మండల పరిధిలోని జంగమహేశ్వరపురం, మాడుగుల, చర్లగుడిపాడు, నాగార్జున నగర్ క్యాంపు, జనార్దనపురం, రామాపురం క్యాంపు, అంజనాపురం, గురజాలలో వరిపంటకు నష్టం వాటిల్లింది. 5వేల ఎకరాల్లో పంట నష్టం ఉంటుందని అధికారులు ప్రాథమిక అంచనా. వరిచేలో నీళ్ల ఉండటం, పంట నేలవాలి ఉండటంతో క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి లెక్కిస్తేనే వాస్తవ నష్టం తెలియనుంది. అలానే పత్తి కాయలు నలుపెక్కాయి. నీళ్లు నిలిచి మొక్కలు దెబ్బతిన్నాయి. మిరప పంట నేలవాలింది. పిందె, కాయలు నీళ్లలో పడి కుళ్లిపోతున్నాయి. పిడుగురాళ్ల వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో రైతులు 30వేల ఎకరాల్లో మిరప సాగు చేశారు. కొందరు రైతులు నర్సరీల్లో మొక్కలు పెంచి పెరిగిన తరువాత పొలాల్లో నాటారు. మరి కొందరు రైతులు సాలుతోటలు సాగు చేశారు. కొందరు రైతులు ఇప్పటికే ఒక కోత పచ్చిమిరపకాయలు కోశారు. రెండో కోత కోయటానికి సిద్ధంగా ఉన్నప్పుడు గాలీవానకు దెబ్బతింది. రెండు రోజులు వర్షం పడటం, పొలంలో నీరు నిలబడి ఉండటంతో చెట్లు కొమ్మ నేలవాలి కాయలు కుళ్లిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాలు తోటల్లో నీళ్లు నిలబడి మొక్కలు పడి పోతున్నాయి. ఆ మొక్కలు బతుకుతాయో, చనిపోతాయో తెలియని స్థితిలో అన్నదాత ఆందోళన చెందుతున్నారు. జూలకల్లు, గుత్తికొండ, పందిటివారిపాలెం, మోర్జంపాడు, గంగిరెడ్డిపాలెం, పిడుగురాళ్ల ప్రాంతాల్లో రైతులు ఆవేదన చెందుతున్నారు. ★ అచ్చంపేట, క్రోసూరు మండలాల్లో పత్తి, మిరప, మొక్కజొన్న పంటలకు నష్టం వాటిల్లింది. తీతకు వచ్చిన పత్తి కాయలు నల్లగామారి కుళ్లి రాలిపోతున్నాయి.

వాన నీటిలో పత్తి పంట

గింజుపల్లి: వర్షపునీటిలో మిరప తోట

మొక్కలు పడిపోయాయి

నాలుగు ఎకరాలు నర్సరీల్లో మొక్కలు పెంచి, మరో నాలుగు ఎకరాల్లో సాలు తోట సాగుచేశా. నర్సరీలో పెంచిన నాలుగు ఎకరాల్లో మొదటికోతలో 60 క్వింటాలు కోసి అమ్మాను. రెండో కోతలో వంద క్వింటాలు వచ్చేది. గాలివానకు ఏపుగా పెరిగిన మిరప మొక్కలు పడిపోయాయి. కాయలు కుళ్లిపోతున్నాయి. సాలుతోటలో నీళ్లు నిలిచి ఉరకెత్తింది.
-నంద్యాల శివారెడ్డి, జూలకల్లు

నల్లగా మారింది

ఏడు ఎకరాలు పత్తి సాగుచేశా. రెండు ఎకరాల్లో పత్తితీసి క్వింటా రూ.4,500 చొప్పున అమ్మా. వర్షాలకు పొలంలో ఉన్న పత్తి కాయలు పగిలాయి. కాయలు నల్లగా మారి కుళ్లిపోతున్నాయి. మొత్తం 20క్వింటాళ్ల దిగుబడి వస్తుందనుకుంటే తుపాను తీవ్రంగా నష్టం మిగిల్చింది.
-వి.రాంబాబు, దొడ్లేరు

ప్రభుత్వం ఆదుకోవాలి

నేను మూడు ఎకరాలు పత్తి, మూడు ఎకరాలు మిరప సాగు చేశా. వర్షాలకు మిరప మొక్కలు పడిపోయాయి. పొలంలో నీరు చేరి పైరు ఉరకెత్తింది. పడిపోయిన మొక్కలు నిలబెట్టేందుకు అదనపు వ్యయం ఖర్చు అవుతోంది. ఇప్పటికే పెట్టుబడి ఖర్చు ఎక్కువ అయ్యి అప్పులు చేయాల్సి వచ్చింది. ప్రభుత్వం పరిహారం అందజేసి ఆదుకోవాలి.
-ఏ.వెంకటనాగిరెడ్డి, దొడ్లేరు

నియోజకవర్గ అభివృద్ధిపై చర్చ

కలెక్టర్ కృతికా శుక్లాతో మాట్లాడుతున్న కన్నా

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: నియోజకవర్గ సమగ్రాభివృద్ధిపై జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాతో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ చర్చించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం కలెక్టర్‌కు మొక్క కానుకగా అందజేసి వివిధ అంశాలపై చర్చించారు. అలానే జిల్లా సంయుక్త కలెక్టర్ సూరజ్ గనోరేతో భూ సంబంధ అంశాలపై చర్చించారు. ★ వచ్చే పురపాలక సంఘ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని తొమ్మిదో వార్డులో పార్టీ శ్రేణులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ★ ప్రజాదర్బార్‌లో స్వీకరించిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపిస్తున్నట్లు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించి గడువులోపు సమస్యల్ని పరిష్కరిస్తామని చెప్పారు.

ఉత్తమ పౌరులుగా ఎదగాలి

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి తహసీల్దార్ నాగరాజు

అచ్చంపేట, న్యూస్‌టుడే: రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను వినియోగించుకొని ప్రతి ఒక్కరూ సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని ఇన్‌ఛార్జి తహసీల్దార్ వి.వి.నాగరాజు అన్నారు. శుక్రవారం అచ్చంపేట పాత ఎస్సీకాలనీలో జరిగిన పౌరహక్కుల దినోత్సవ సభలో మాట్లాడారు. అంటరానితనం, అసమానతలను రూపుమాపేందుకు పలు చట్టాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై వెంకటేష్ పేర్కొన్నారు. సభలో ఆర్ఐ నాగేశ్వరరావు, సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి అంకమ్మరాజు, మాజీ సర్పంచి ఎస్.వెంకయ్య, వీఆర్వో శేషయ్య పాల్గొన్నారు.

జాతీయ ఐక్యతా ర్యాలీ

ర్యాలీలో విద్యార్థులు, పోలీసులు, సీఆర్పీఎఫ్ సిబ్బంది

విజయపురిసౌత్, సత్తెనపల్లి, న్యూస్‌టుడే: జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా స్థానిక ఏపీఆర్డీసీ ప్రిన్సిపల్ నయీంబాను ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంచి డ్యాం మీదుగా, ప్రధాన వీధుల నుంచి అంబేడ్కర్ కూడలి చేరుకొని విద్యార్థులు మానవహారంగా ఏర్పడ్డారు. జాతీయ ఐక్యతను, సమగ్రతను కాపాడిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అని అన్నారు. ◆ మహనీయులను స్మరించుకుంటూ వారి మార్గంలో నడవడం అందరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త చుక్కా చంద్రపాల్ అన్నారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ, మాజీ ఉప ప్రధాని సర్దార్ పటేల్ చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. ◆ బెల్లంకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా యూనిటీ మార్చ్ నిర్వహించారు.

◆ అమరావతిలో బీఎస్సీ నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పల్లోటి కళాశాలలో విద్యార్థులకు సైబర్ క్రైమ్, మహిళల భద్రతపై అవగాహకల్పించారు.

వాలీబాల్ జట్టుకు ఎంపిక

జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులతో నిర్వాహకులు

పెదకూరపాడు, న్యూస్‌టుడే: స్కూల్‌గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పెదకాకాని మండలం నంబూరులో నిర్వహించిన వాలీబాల్ అండర్-17 బాలుర, బాలికల విభాగంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టులో స్థానం దక్కించుకున్నారు. బాలికల విభాగంలో నేహ, లక్ష్మీరేణు, దర్గాక్షర, స్వప్న, చరిత, ధరణిలు, బాలుర విభాగంలో బ్రహ్మం, వరుణ్‌కుమార్ ఈనెల 1, 2, 3న తూర్పుగోదావరి జిల్లా కోవూరులో రాష్ట్ర పోటీల్లో ఆడనున్నారు. క్రీడాకారులను స్కూల్‌గేమ్ ఫెడరేషన్ నిర్వాహకులు, పాఠశాల కరస్పాండెంట్ గుత్తా రాము అభినందించారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన

దుర్గి, న్యూస్‌టుడే: తుపాను కారణంగా మండలంలో నష్టపోయిన మిర్చి, మొక్కజొన్న పంటలను శుక్రవారం జిల్లా ఏరువాక కేంద్రం సమన్వయకర్త ఎమ్.నగేష్, ప్రధాన శాస్త్రవేత్త పీవీ సత్యగోపాల్‌తో కలసి ముటుకూరు, కోలగుట్ల గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ పొలాల్లో నిలిచిన నీటిని పూర్తిగా బయటకు వెళ్లేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆకుమచ్చ తెగుళ్లు రాకుండా సూచనలు ఇచ్చారు. ఏవో అమీర్‌రెడ్డి, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

పశువులకు ముందస్తు టీకాలు

యజమానులకు సూచనలు ఇస్తున్న డిప్యూటీ డైరెక్టర్ రామారావు

దుర్గి, న్యూస్‌టుడే: తుపాను కారణంగా పశువుల్లో ఎటువంటి అనారోగ్యం కలిగినా వెంటనే పశుసంవర్ధక శాఖ వైద్యులు, సిబ్బందిని సంప్రదించాలని ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పి.రామారావు తెలిపారు. శుక్రవారం ఆయన దుర్గిలోని పశువైద్యశాలను సందర్శించారు. మండలంలోని పాడి రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చూడాలని సూచించారు. పశువుల్లో వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా టీకాలు వేయాలన్నారు. పశువుల యజమానులకు సూచనలు ఇచ్చారు. ముందుగా మండలంలో పశువుల్లో వచ్చేవ్యాధుల వివరాలను స్థానిక వైద్యులు దిలీప్‌కుమార్ సేకరించారు.

సరఫరాకు అంతరాయం

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: పులిపాడు సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10 నుంచి 1 గంట వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ తెలిపారు.

దస్తావేజు పోయినది
నా పేర నా తాత గారైన షేక్ నబి సాహెబ్ గారి కుమార్డు హస్సాన్ సాహెబ్ గారు వ్రాయించి యిచ్చిన దఖలు దస్తావేజు నెం. 1156/2010, తే: 21-4-2010 గల ఒరిజినల్ దస్తావేజు ఫోటోస్టాట్ కొరకు ది. 20-8-2025దిన పీసపాడు నుండి క్రోసూరు వచ్చి సంచిలో చూడగా పోయినది. దొరికినవారు ఈ క్రింది అడ్రస్సుకు తెలుపగలరు.
షేక్ సైదాబి, W/o. ఇమాంషా
పీసపాడు గ్రామం క్రోసూరు మండలం
Cell No. 74163 57376

వైభవంగా కార్తిక పూజలు

రెంటచింతల, అమరావతి, గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: సత్రశాల మల్లయ్యస్వామి ఆలయంలో శుక్రవారం కార్తిక ఉత్సవాలు చేపట్టారు. శివ, అయ్యప్ప మాలధారులు ఆలయ ప్రాంగణంలోని దేవతామూర్తులకు పంచామృతాభిషేకాలు కనులపండువగా చేపట్టారు. ◆ అమరావతిలో కొలువైన రుక్మిణీ సమేత పాండురంగస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ◆ గురజాలలోని జంగమహేశ్వరంలో పల్నాటి యాదాద్రి లక్ష్మీనరసింహస్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పరిహారం ఇవ్వాలి

మాచర్ల : తుపాను నేపథ్యంలో మృతి చెందిన జీవాలకు ఒక్కో దానికి రూ.10 వేల చొప్పున పరిహారం రైతులకు ఇవ్వాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్రావ్ డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ కార్యాలయంలో సంఘ సమావేశం నిర్వహించారు. నవంబర్ 19, 20 తేదీల్లో మాచర్లలో జరిగే గొర్రెలు, మేకల పెంపకం దారుల జిల్లా సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

చెరువు భూమిలో ఆక్రమణల తొలగింపు

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని చెరువులో అనుమతులు లేకుండా నిర్మాణం చేస్తున్న ఇళ్లను శుక్రవారం మున్సిపల్ అధికారులు జేసీబీతో కూల్చివేశారు. బుగ్గవాగు పక్కన ఉన్న ప్రహరీ కూల్చివేశారు. ప్రభుత్వభూమిలో నిర్మాణాలు చేస్తే కూల్చివేస్తామన్నారు.

వ్యాసరచన పోటీలు

రెంటచింతల : స్థానిక సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం లైంగిక వేధింపుల నుంచి రక్షించడంలో విద్యార్థుల పాత్ర అంశంపై పోటీలు పెట్టారు. విజేతలకు త్వరలో ప్రోత్సాహకాలు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.

అవీ ఇవీ

సత్రశాలకు 86,597 క్యూసెక్కుల రాక

రెంటచింతల, న్యూస్‌టుడే: ఎగువనున్న నాగార్జునసాగర్ జలాశయం నుంచి నీటి రాక పెరుగుతోంది. సాగర్ నుంచి 86,597 క్యూసెక్కుల వరద నీరు రావడంతో సత్రశాల టెయిల్‌పాండ్ డ్యాం 5 గేట్లు 3 మీటర్ల మేర ఎత్తి దిగువనున్న పులిచింతల ప్రాజెక్టుకు 78,425 క్యూసెక్కులు, విద్యుదుత్పత్తి చేసే పవర్ ఛానల్ ద్వారా 4,346 క్యూసెక్కులు విడుదల చేస్తున్నట్లు జెన్‌కో ఎస్ఈ వెంకటరమణ తెలిపారు.

విద్యార్థుల క్షేత్ర పర్యటన

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం కొండమోడులో ఉన్న 132 కేవీ విద్యుత్తు సబ్‌స్టేషన్ పర్యటనకు వెళ్లారు. సమగ్ర శిక్ష అభియాన్ సహకారంతో విద్యార్థులకు విద్యుత్తు సబ్‌స్టేషన్ ఏలా పనిచేస్తుందో సిబ్బంది వివరించారు. పర్యటనలో ప్రధానోపాధ్యాయుడు కె.మల్లికార్జునరావు, ఉపాధ్యాయులు కె.డేనియల్, మోహనకుమారి, హట్టియానాయక్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం నడపాలి

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: నిబంధనల ప్రకారం పట్టణంలో లాడ్జిలు నడపాలని, అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. పోలీసు స్టేషన్‌లో లాడ్జిల నిర్వాహకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ◆ పక్కా సమాచారంతో పట్టణంలోని దోబీఘాట్‌లో పేకాట స్థావరంపై దాడిచేసి ఏడుగురు జూదర్లను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.1,150 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు.

అవినీతి రహిత సమాజానికి కృషి

అచ్చంపేట, న్యూస్‌టుడే: అవినీతిరహిత సమాజం కోసం కేంద్రప్రభుత్వం అనేక చట్టాలను రూపొందించి అమలు చేస్తోందని ఎంపీపీ స్వర్ణమ్మబాయి, మండల తెదేపా అధ్యక్షుడు ఆశీర్వాదం పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిషత్తు కార్యాలయంలో ప్రతిజ్ఞ చేశారు. కార్యాలయం ఏవో రమేష్‌బాబు, సీనియర్ అసిస్టెంట్‌శేషగిరి, నాయకులు బాపిరాజు, శ్రీనివాసరావు, పాపిరెడ్డి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వరికపూడిశెల పనులు ప్రారంభించాలి

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: పల్నాడు ప్రజలకు సాగు, తాగునీరందించే వరికపూడిశెల పనులను ప్రారంభించాలని సాధన సమితి సభ్యులు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. సీపీఎం డివిజన్ కార్యదర్శి బండ్లా మహేష్ మాట్లాడుతూ రైతుల కలైన ప్రాజెక్ట్ నిర్మాణం ఎన్నికల స్టంట్‌గా మాత్రమే దశాబ్దాలుగా మిగిలిపోయిందన్నారు. పనులు ప్రారంభించి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

బాధితులకు నిత్యావసరాల అందజేత

రాజుపాలెం: తుపాను ప్రభావంతో నిరాశ్రయులైన గణపవరం, కొత్తూరు, చౌటపాపాయపాలెం, కొండమోడు గ్రామాల్లోని మొత్తం 56 కుటుంబాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు శుక్రవారం నిత్యావసరాలు పంపిణీ చేశారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

రెంటచింతల, న్యూస్‌టుడే: పాలువాయికి చెందిన మట్టపల్లి వీరయ్య(79)ను బుధవారం విష పురుగు కుట్టింది. కుటుంబ సభ్యులు వెంటనే గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్సపొందుతూ శుక్రవారం మృతి చెందాడు. శవపంచనామ అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వలసకూలీలకు వస్తువుల పంపిణీ

రుద్రవరం(అచ్చంపేట) న్యూస్‌టుడే: తుపాను పునరావాస కేంద్రంలోని వలసకూలీలకు శుక్రవారం నిత్యావసర సరకులును పంపిణీ చేశారు. కోగంటివారిపాలెంలోని 39కుటుంబాలకు, రుద్రవరంలోని 7కుటుంబాలకు బియ్యం, 5రకాల నిత్యావసర సరకులు అందజేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

దాచేపల్లి, న్యూస్‌టుడే: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గామాలపాడుకు చెందిన దొడ్డ శ్రీనివాసరావు కుటుంబానికి దాచేపల్లి పట్టణంలోని నారాయణపురం సొసైటీ బ్యాంక్ ఛైర్మన్ తంగేళ్ల శ్రీనివాసరావు అధ్వర్యంలో బీమా నగదు రూ2 లక్షల చెక్కును శుక్రవారం బ్యాంక్ అధికారులు, కూటమి నాయకులు మృతుని భార్య సంధ్యకు అందించారు.

మహారాజశ్రీ మంగళగిరి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు వారి దివ్య సముఖము నందు
I.A. No. 446/2024 in O.S. No. 52/2017
బిట్వీన్:-
గంటా వెంకట నాగమల్లేశ్వరరావు మరియు వగైరా
...పిటీషనర్లు/వాదులు
Vs
కొరిటాల రాజమ్మ మరియు వగైరా
...రెస్పాండెంట్లు / ప్రతివాదులు
To
R5:- గంగూరి భారతి, W/o. శివయ్య, విప్పర్ల, క్రోసూరు మండలం, గుంటూరు జిల్లా, సత్తెనపల్లి DMC.
ది. 22-02-2024న డిస్మిస్ కాబడిన పై నెంబర్ దావాను రిస్టోర్ చేయవలసిందిగా I.A. No. 445/2024 రు సెక్షన్ 5 పిటిషన్‌తో పాటు I.A. No. 446/2024 రు గల U/o. 9 Rule 9 పిటిషన్ దాఖలు చేసి కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు మీరు కోర్ట్ వారి ఎదుట హాజరు కావలసిందిగా ఎన్ని పర్యాయములు నోటీసు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీరు ది. 18-11-2025 తేదిన ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని హాజరు అయి మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినదిగా లేని యెడల మీ పై ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని తీర్మానింపబడును అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియచేయడం అయినది. (కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా: 18-11-2025
ఇట్లు : లంకా శివరామ్‌ప్రసాద్, వాది తరుపు న్యాయవాది
మంగళగిరి, గుంటూరు జిల్లా, Cell NO. 98482 69818

చిట్టి చేతులు.. చక్కని చిత్రాలు

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: మాచర్లలోని ఓపీకే బ్రిడ్జి స్కూల్లో శుక్రవారం ఈనాడు ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. చిత్రలేఖనంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ చూపి విద్యార్థులు లాస్యప్రియ, సుష్మాచౌదరి, ప్రవల్లిక వరుసగా మొదటి మూడు స్థానాలు సాధించారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ దరియావలి, ఉపాధ్యాయులు రాజేశ్వరి, కృష్ణారావు, లక్ష్మీదేవిలు బహుమతులు అందజేశారు.

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, లెనిన్‌నగర్‌లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఈనాడు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. మన్నెం పుల్లారెడ్డి పాఠశాలలో టి.పేరుణ్య ఈశ్వరి, ఎస్‌కే.యాస్మిన్, డి.శివనాగదుర్గ వరుసగా మొదటి మూడు బహుమతులు సాధించారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ఎస్.హనుమంతురావు బహుమతులు అందజేశారు. లెనిన్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డి.మౌనిక, వి.మహాలక్ష్మి, టి.సాగర్‌లు మొదటి మూడు స్థానాలు సాధించారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ఎన్.రామకోటేశ్వరరావు విజేతలకు బహుమతులు అందజేశారు.

విజేతలతో మన్నెం పుల్లారెడ్డి ఉన్నత పాఠశాల సిబ్బంది

విద్యార్థులతో జడ్పీ ఉన్నత పాఠశాల సిబ్బంది

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

లోపాలు బహిర్గతం.. అప్రమత్తతే కవచం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

కర్నూలు బస్సు దుర్ఘటన నేపథ్యంలో జిల్లా మీదుగా దూరప్రాంతాలకు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను (ఏపీ, ఆన్ కాంట్రాక్ట్) రవాణాశాఖ అధికారులు నిశితంగా తనిఖీ చేస్తుండగా ఎన్నో లోపాలు బయటపడుతున్నాయి. జిల్లా పరిధిలోని జాతీయ రహదారులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన అధికారులు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, విశాఖపట్నం తదితర ప్రాంతాలకు వెళ్తున్న బస్సులను తనిఖీ చేశారు. ఇందులో 53 బస్సుల నిర్వహణలో లోపాల్ని గుర్తించి కేసులు నమోదు చేశారు. మూడు బస్సులకు అత్యవసర ద్వారాలు లేవు. మరో 11 బస్సుల్లో అత్యవసర సమయాల్లో ప్రయాణికులు బయటపడేందుకు వీలులేని పరిస్థితి. అనధికార సీట్ల మార్పును తొమ్మిది బస్సుల్లో గుర్తించారు. అయిదు బస్సుల్లో అగ్నిమాపక యంత్రాలు లేకుండానే రోడ్లపైకి వచ్చాయి. నాలుగు బస్సుల్లో ప్రథమ చికిత్స కిట్లు లేవు.

మిరుమిట్లు గొలిపే లైట్లతో రోడ్లపై ప్రయాణించే ఇతర వాహనాల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నవి 17 ఉన్నాయి. 53 బస్సులకు రూ.3.45 లక్షలు అపరాధ రుసుం విధించారు.

కండిషన్ తెలుసుకో ఇలా..

దూరప్రాంతాలకు ప్రయాణాలు చేసేవారు టికెట్ బుక్ చేసుకునే ముందు బస్సు కండిషన్ తెలుసుకునే వెసులుబాటును ప్రభుత్వం చరవాణి ద్వారా కల్పిస్తోంది. గూగుల్ సెర్చ్‌లోకి వెళ్లి వాహన్.ఎన్ఐసీ.ఇన్ వెబ్‌సైట్‌ను క్లిక్‌చేస్తే సిటిజన్ పోర్టల్ వస్తుంది. ప్రయాణం చేయాలనుకున్న వాహన నంబరును వెహికల్ డీటైల్స్‌లో క్లిక్‌చేస్తే బస్సు రిజిస్ట్రేషన్, సామర్థ్యం, బీమా, సీటింగ్, అత్యవసర ద్వారాలు, నేషనల్ పర్మిట్ ఆథరైజేషన్, పొల్యూషన్ తదితర వివరాలు ప్రత్యక్షమవుతాయి. గూగుల్ ప్లే స్టోర్‌లో ఎంపరివాహన్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకొని కూడా తెలుసుకోవచ్చు. లోపాలు గుర్తిస్తే వాటిపై రవాణాశాఖ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు. హడావుడిగా కాకుండా అన్నీ చూసుకుని ప్రయాణం చేస్తే ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చని రవాణా అధికారులు చెబుతున్నారు. తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా రవాణా అధికారి సంజీవ్‌కుమార్ చెప్పారు.

కార్మిక చట్టాలు అమలు చేయాలి

పెదకూరపాడు, సత్తెనపల్లి, క్రోసూరు, దాచేపల్లి, న్యూస్‌టుడే: కార్మిక చట్టాల అమలుకు కార్మికులు ఉద్యమించాలని పెదకూరపాడు మండల సీపీఐ కార్యదర్శి పఠాన్ నాగుల్‌మీరా అన్నారు. శుక్రవారం పెదకూరపాడులో హమాలీల గోదాము వద్ద ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించారు. ❖ కార్మిక, శ్రామికవర్గాలకు అండగా ఏఐటీయూసీ పనిచేస్తుందని ఆ సంఘ నాయకులు కంబాల శ్రీనివాస్, నరిశెటి వేణుగోపాల్ అన్నారు. పట్టణంలో వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ❖కార్మిక చట్టాలను సక్రమంగా అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కొమెర వెంకటరావు అన్నారు. దాచేపల్లిలో జెండాను ఆయన ఆవిష్కరించారు.

పంట నష్టం అంచనాకు బృందాలు

క్రోసూరు(అచ్చంపేట)మాచర్ల, న్యూస్‌టుడే: తుపాను కారణంగా దెబ్బతిన్న పంటల నష్టాలు లెక్కించడానికి సిబ్బందిని నియమించినట్లు తహసీల్దార్ వీవీ నాగరాజు తెలిపారు. 16 గ్రామసచివాలయాల పరిధిలో వీఆర్వో, వీఆర్ఏ, గ్రామవ్యవసాయశాఖ సహాయకులతో బృందాలను నియమించామన్నారు. ప్రభుత్వ మార్గదర్శాలకు అనుగుణంగా నివేదికలు అందజేయాలని కోరారు. ◆ ఉద్యాన పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి వెంకట్రావు అన్నారు. కొత్తపల్లి, కొప్పునూరు గ్రామాల్లో మిర్చి, పుచ్చ పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు.



(c) eenadu

అతివ.. ఆరోగ్య రక్ష

పార్వతీపురం ఆసుపత్రిలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు శుక్రవారం 'సఖి-సురక్ష' కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో మహిళలు తరలివచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.

– న్యూస్‌టుడే, పార్వతీపురం పురపాలిక

నేడు జిల్లాస్థాయి చదరంగం పోటీలు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని డీఈవో కార్యాలయం వద్ద శనివారం జిల్లా స్థాయి చదరంగం పోటీలు నిర్వహించనున్నట్లు స్కూల్ గేమ్స్ కార్యదర్శులు ఎస్.మురళీ, నాగమణి తెలిపారు. అండర్-14, 17 విభాగాల్లో జరిగే పోటీలకు 6వ తరగతి నుంచి ఇంటర్ విద్యార్థులు అర్హులన్నారు. బాలురు, బాలికలు నేరుగా పోటీలకు హాజరుకావచ్చన్నారు. ఉదయం 9 గంటలకు వేదిక వద్దకు స్టడీ, ఆధార్ ధ్రువపత్రాలు, చెస్ బోర్డు, పిక్కలతో రావాలన్నారు. జిల్లాస్థాయిలో ప్రతిభ చూపిన వారు 7, 8, 9 తేదీల్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవుతారన్నారు. పూర్తి వివరాలకు 89853 89767 నంబరును సంప్రదించాలన్నారు.

బాలలూ.. ఈ భత్యం మీకే ప్రత్యేకం

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాల పిల్లల విషయంలో ప్రభుత్వం శ్రద్ధ చూపుతోంది. భవిత కేంద్రాల్లో చదువు, ఫిజియోథెరపీ సేవలతోపాటు తల్లిదండ్రులకు ఎస్కార్ట్ అలవెన్స్(తోడు భత్యం), రవాణా, హోమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ అలవెన్స్ అందజేస్తోంది. 2025 ఏడాదికి గాను ప్రస్తుతం అయిదు నెలలకు సంబంధించిన ఎస్కార్ట్ అలవెన్స్ తల్లుల ఖాతాల్లో జమ చేసింది. త్వరలో మిగతా మొత్తం జమ కానున్నట్లు సమగ్ర శిక్ష ఏపీసీ ఆర్.తేజేశ్వరరావు, సహిత విద్య సమన్వయకర్త భానుమూర్తి తెలిపారు. ఒక్కో విద్యార్థికి నెలకు రూ.600 చొప్పున ఎస్కార్ట్ భత్యం అందజేశారు.

మిగిలిన వాటికి బడ్జెట్ కేటాయింపు

జిల్లాలో మిగతా అలవెన్సులకు బడ్జెట్ కేటాయింపులు జరిగాయని, అర్హులైన విద్యార్థుల నివేదికలు ఉన్నతాధికారులకు పంపామని సమగ్ర శిక్ష అధికారులు తెలిపారు. హోమ్‌బేస్డ్ ఎడ్యుకేషన్ అలవెన్సుకు ఒకటి నుంచి 8వ తరగతి వరకు 150 మంది, 9 నుంచి ఇంటర్ వరకు 150 మందికి రూ.3 వేలు చొప్పున రూ.4.50 లక్షలు మంజూరైందన్నారు. రవాణా భత్యం.. 1 నుంచి 8వ తరగతి వరకు 15 మంది, 9 నుంచి ఇంటర్ వరకు 74 మందికి నెలకు రూ.600 చొప్పున పది నెలలకు రూ.5.34 లక్షలు, గర్ల్స్ స్టైఫండ్ నెలకు రూ.200 చొప్పున పది నెలలకు ఒక్కొక్కరికి రూ.2 వేలు చొప్పున 608 మందికి రూ.12.16 లక్షలు మంజూరయ్యాయి. త్వరలో వారి ఖాతాలకు నగదు జమ కానున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

మనలోనూ జెమీమా.. లక్ష్యాలను ఛేదిద్దామా..?

కళ్లెదుట భారీ లక్ష్యం.. అయినా వెనకాడలేదు.. ఓ వైపు అలసట.. మరోవైపు ఒత్తిడి.. అన్నింటినీ అధిగమించి, సహచరుల సహకారంతో భారత జట్టును విజయ తీరానికి చేర్చింది మహిళా క్రికెటర్ జెమీమా రోడ్రిగ్స్. గురువారం ఆస్ట్రేలియాతో జరిగిన సెమీస్‌లో అలుపెరగని పోరాటం చేసి ఔరా అనిపించింది. కోట్ల మందిలో స్ఫూర్తిని నింపింది. మన జిల్లాలోనూ ఇలాంటి ప్రతిభావంతులైన అమ్మాయిలకు కొదవ లేదు. కాస్త ప్రోత్సహిస్తే సత్తా చూపేందుకు సిద్ధమంటున్నారు పలువురు క్రీడాకారిణులు.

- న్యూస్‌టుడే, విజయనగరం, క్రీడావిభాగం

విజయనగరంలోని విజ్జీ మైదానంలో సాధన

క్రికెట్‌తో అనుబంధం..

భారత క్రికెట్‌తో విజయనగరానికి ఎనలేని అనుబంధం ఉంది. పూసపాటి వంశీయుడు సర్ విజ్జీ బీసీసీఐకు సేవలందించారు. ఇతర దేశాల నుంచి ఓడల్లో క్రీడాకారులను రప్పించి స్థానిక మైదానం(విజ్జీ స్టేడియం)లో ఆడించేవారు. దీంతో అప్పటి నుంచి ఇక్కడ ఈ క్రీడకు బీజాలు పడ్డాయి. అనేక టోర్నమెంట్లు జరిగాయి.

★ చింతలవలస సమీపంలోని పీవీజీ రాజు స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో క్రికెట్ అకాడమీ ఉంది. ఇక్కడ జాతీయ, అంతర్జాతీయ టోర్నీలు సాగుతుంటాయి. గతంలో మిథాలీ రాజ్ కెప్టెన్సీలో హర్మన్‌ప్రీత్ కౌర్ తదితరులు ఇక్కడ పర్యటించారు.

★ ఉమ్మడి జిల్లాలో 35 మంది వరకు సీనియర్ ప్లేయర్లు ఉన్నారు. వీరిలో కొంత మంది జోన్, రాష్ట్రస్థాయిలో రాణిస్తున్నారు.

ఉత్సాహాన్ని నింపింది..

బొబ్బిలికి చెందిన **లాక్షణ్య శ్రుతినాయుడు** ఇంటర్ చదువుతోంది. తండ్రి వెంకటరమణ ఆర్మీ జవాన్. ఆయన ప్రోత్సాహంతో ఈ క్రీడలో అడుగు పెట్టింది. అండర్- 15, 19 ప్రాబబుల్స్‌లో ఆడింది. ఆల్‌రౌండర్‌గా రాణిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రం తరపున వివిధ టోర్నీల్లో పాల్గొంటోంది. జెమీమా ఆట తనలో ఉత్సాహాన్ని నింపిందని చెబుతోంది.

ఎప్పటికీ మరిచిపోలేం..

కొత్తవలస ప్రాంతానికి చెందిన **పుష్పిత గౌడ, హర్షిత** గౌడ అక్కాచెల్లెళ్లు. పుష్పిత పదో తరగతి చదువుతోంది. అండర్-15, అండర్-19 రాష్ట్రస్థాయిలో ఆడిన ఆమె ఆంధ్రా ప్రీమియర్ లీగ్‌లో సత్తా చాటింది. అండర్-17 స్కూల్‌గేమ్స్‌లో పాల్గొని సత్తా చూపింది. అండర్-19 జట్టుకు కెప్టెన్‌గా పనిచేసిన ఈమె ప్రస్తుతం అండర్-23 సీనియర్ విభాగంలో కొనసాగుతోంది.

★ హర్షిత అండర్-15(జోన్- కెప్టెన్), 19(స్టేట్)లో ప్రతిభ చూపుతోంది. రోడ్రిగ్స్ ఆట ఎంతో స్ఫూర్తినిచ్చిందని, ఆస్ట్రేలియాలాంటి బలమైన జట్టును ఎదుర్కొన్న తీరును మరిచిపోలేమని చెబుతున్నారు.

మరింత ప్రోత్సాహం అవసరం..

కేవలం ప్రభుత్వాలు, బోర్డులే కాదు. తల్లిదండ్రులు సైతం అండగా నిలిస్తేనే బాలికలు ముందుకొచ్చి ఆడగలరు. జెమీమా ధైర్యంతో ముందుకెళ్లింది. కసిగా ఆడింది. తానేంటో నిరూపించింది. ఇలాంటి ప్రతిభావంతులు ఇక్కడా ఉన్నారు. ప్రస్తుతం జిల్లా మహిళా క్రికెట్ జట్టులో 40 మంది శిక్షణ పొందుతున్నారు. ప్రతిఒక్కరూ రాణించేవారే. వారికి కావాల్సిందల్లా ప్రోత్సాహమే.

– డి.కృష్ణవేణి, మహిళా జట్టు కోచ్, విజయనగరం

సందర్శకుల మదిదోచేలా పర్యాటకాభివృద్ధి

పార్వతీపురం, న్యూస్‌టుడే: కేంద్రం రూపొందించిన ఆది కర్మయోగి లక్ష్యాన్ని అందుకునేలా జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని కలెక్టర్ ప్రభాకరరెడ్డి చెప్పారు. కలెక్టరేట్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. గిరిజనుల భాగస్వామ్యం.. స్థానిక వనరుల వినియోగంతో జలపాతాలను సందర్శనీయ స్థలాలుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. గిరిజన ప్రాంతంలో హోంస్టే, బెడ్ అండ్ బ్రేక్ ఫాస్ట్, ట్రెక్కింగ్ అభివృద్ధికి వీలుంటుందన్నారు. ఇందులో భాగంగా శనివారం సీతంపేటలో పర్యాటకులను ఆహ్వానించే ప్రక్రియను ప్రారంభిస్తామన్నారు. ఓ ప్రాంతం నుంచి మరో చోటుకు పర్యాటకులు వెళ్లేందుకు బైక్‌రైడర్ల సేవలు అందుబాటులోకి తెచ్చామన్నారు. కార్యక్రమానికి మంత్రులు సంధ్యారాణి, అచ్చెన్నాయుడు హాజరవుతారని చెప్పారు.

వివరాలు వెల్లడిస్తున్న కలెక్టర్

నేటి నుంచి 'ముస్తాబు'

అనంతరం ఆయన డీఈవోతో కలిసి ఎంఈవోలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలిసి దూరదృశ్య శ్రవణ సమావేశం నిర్వహించారు. విద్యార్థుల్లో అనారోగ్య సమస్యలు అధిగమించేందుకు శనివారం నుంచి పాఠశాలల్లో ముస్తాబు కార్యక్రమాన్ని అమలు చేయాలని ఆదేశించారు.

ఒకటో తేదీ వచ్చింది.. ఔషధ దుకాణానికి వెళ్తున్నారా?

న్యూస్‌టుడే, విజయనగరం వైద్య విభాగం

ఔషధ దుకాణం వద్ద ఏర్పాటు చేసిన బోర్డు

రక్తపోటు.. మధుమేహం... సమస్యలున్నవాళ్లు నెలయ్యేసరికి మందుల కోసం తక్కువలో తక్కువగా రూ.వెయ్యి కేటాయించాల్సిన పరిస్థితి. క్యాన్సర్ మందులు, ఇన్సులిన్ వాడకం వంటి రోగులు నెలకు రూ.2 వేలకు పైన ఖర్చు పెట్టాల్సిందే. ఇలాంటివారికి జీఎస్టీ తగ్గింపు కాస్తంత ఊరటనిచ్చే విషయమే. సూపర్ జీఎస్టీ అమల్లోకి వచ్చి నెల దాటినా ఇంకా కొందరు దుకాణదారులు.. పాత ధరలతోనే విక్రయాలు జరుపుతున్నారు. బిల్లు అడిగితే.. ప్రింటర్ పనిచేయడం లేదనో.. సిస్టమ్‌లో అప్‌డేట్ కాలేదనో చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రశ్నించి.. బిల్లు తీసుకోవాలని, తగ్గింపు ప్రయోజనం పొందాలని అధికారులు సూచిస్తున్నారు.

★ పెయిన్ కిల్లర్లు, యాంటీబయోటిక్స్, యాంటీ డయాబెటిక్, కార్డియాక్ డ్రగ్స్ వంటి మందుల ధరలు 12 నుంచి 5 శాతానికి తగ్గించారు.

★ ప్రాణాలు రక్షించే మందులు క్యాన్సర్, దీర్ఘకాలిక రోగాలకు సంబంధించిన వాటి ధరలు 12 శాతం నుంచి సున్నా శాతానికి తీసుకువచ్చారు.

★ డయాగ్నోస్టిక్స్‌కు సంబంధించి కొన్ని రకాల వైద్య పరికరాల ధరలు 12/18 శాతం ఉండేవి. ఇప్పుడు 5 శాతానికి తగ్గించారు.

★ సర్జికల్స్‌కు సంబంధించిన ఐవీ సెట్లు, సెలూన్ స్టాండ్లు, మాస్క్‌లు, బ్రెయిన్ సర్క్యూట్స్ వంటి పరికరాల ధరలు 12 నుంచి 5 శాతానికి తగ్గించారు.

★ ఆహార ఔషధ పౌడర్ల ధరలు 12 నుంచి 5 శాతానికి తగ్గించారు.

రకం	పాత జీఎస్టీ	కొత్తది (శాతాల్లో)
సాధారణ మందులు	12	5
ప్రాణరక్షక ఔషధాలు	12	0
టెస్టింగ్ కిట్లు	12	5
వైద్య ఆక్సిజన్	18	5

ఒక్క విజయనగరం జిల్లాలోనే అన్ని రకాల ఔషధ దుకాణాలున్నాయి 1,500 వరకు ఉన్నాయి. జిల్లా డ్రగ్ కంట్రోల్ అథారిటీ ఏడీ రజిత, ఇద్దరు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు జిల్లాలోని హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు, ప్రైవేటు ఆసుపత్రులకు అనుబంధంగా ఉన్న దుకాణదారులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి మెడికల్ షాప్ వద్ద సమాచార బోర్డులు ఏర్పాటు చేయించారు. సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసి.. కొనుగోలుదారులకు కచ్చితంగా రసీదు ఇవ్వాలని సూచించారు.

ఫిర్యాదు చేయవచ్చు

ఔషధ దుకాణాల్లో నిబంధనలకు విరుద్ధంగా విక్రయించినట్లయితే వెంటనే మా దృష్టికి తీసుకొని రావొచ్చు. 94901 53339, 73829 34399, 73829 34327 నంబర్లను సంప్రదించవచ్చు.

– రజిత, సహాయ నియంత్రికులు, ఔషధ నియంత్రణ సంస్థ

యువ కెరటం.. సంద్రమల్లే సందడి చేయండి

న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

జానపద గీతాలు ఆలపిస్తారా.. మీ స్నేహితులతో కలిసి పాటలకు చక్కగా డ్యాన్స్ చేస్తారా? బొమ్మగీస్తారా.. బాగా మాట్లాడతారా.. పోనీ కథ చెబుతారా..? ప్రతిభ ఏదైనా యువతా ఈ అవకాశం మీకే. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వం ఏటా యువజనోత్సవాలను నిర్వహిస్తోంది. జిల్లాస్థాయి పోటీలు ఈ నెల 4న జరగనున్నాయి.

వేదిక: పార్వతీపురం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల

వీరు అర్హులు: జిల్లాకు చెందిన 15 నుంచి 29 ఏళ్ల మధ్య యువతీ యువకులు

నమోదు : ఆసక్తి ఉన్నవారు పోటీల రోజున వేదిక వద్దకు ఉదయం 9 గంటలకు వెళ్లి పేరు నమోదు చేసుకోవచ్చు.

ఈ విభాగాల్లో పోటీ: జానపద నృత్యాలు, గీతాలు(బృందం), కవిత్వం, స్టోరీ రైటింగ్, పెయింటింగ్, వక్తృత్వం(వ్యక్తిగతం), సైన్సు అండ్ టెక్నాలజీ మేళా, ప్రదర్శన(బృందం).

గెలిస్తే..: జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొందినవారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తారు. అక్కడా ప్రథమ స్థానంలో నిలిస్తే జాతీయ స్థాయి పోటీలకు పంపిస్తారు. అందుకయ్యే ఖర్చు ప్రభుత్వమే భరిస్తుంది.

సందేహాలుంటే..: వివరాలకు 79898 62755 నంబరుకు సంప్రదించాలని సెట్విజ్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.విశ్వేశ్వరరావు చెప్పారు.

గిరులపై ఆకట్టుకంది!

చుట్టూ పచ్చని చెట్లు.. మధ్యలో పంట. గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీలోని ప్రధాన రహదారిపై ప్రయాణించే వారికి కేదారిపురం సమీపంలోని ఈ దృశ్యం ఆకట్టుకుంటోంది. ఎత్తైన కొండ ప్రాంతం.. నడుచుకుని వెళ్లాలంటేనే కష్టతరం. అలాంటిచోట ఇలా కంది సాగు చేపడుతున్నారు గిరిజనులు.

– న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

పరుగు.. ఐక్యతకు ముందడుగు

ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ పోరాట పటిమతో మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని ఎస్పీ మాధవ్‌రెడ్డి అన్నారు. పటేల్ జయంతి పురస్కరించుకుని పోలీసు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో 2కే రన్ నిర్వహించారు. ఏఆర్ డీఎస్పీ థామస్‌రెడ్డి, సీఐలు మురళీధర్, రంగనాథం, రమణమూర్తి, ఎస్సైలు, హెచ్‌సీ లావణ్య, సిబ్బంది పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, కలెక్టరేట్ ప్రాంగణం

మా నాయకుడున్నాడు.. మాకేం భయం!

జిల్లాలో హద్దుమీరుతున్న ఆకతాయిలు

★ పార్వతీపురం లింగం వీధిలో పది రోజుల క్రితం రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగి, అయిదుగురు గాయపడ్డారు. వీరంతా మద్యం మత్తులో ఫిర్యాదు చేసేందుకు పోలీసు స్టేషన్‌కు వెళ్లి హడావుడి చేశారు. రాజకీయ నాయకుల అండతో రిసెప్షన్ అద్దాలు పగులగొట్టారు.

★ కొన్నాళ్ల క్రితం నాటుసారా వ్యాపారం చేసే కొంతమంది ఎక్సైజ్ టాస్క్‌ఫోర్సు కార్యాలయంలోని సిబ్బందికి వార్నింగ్ ఇచ్చారు. నాటుసారా నిషేధంలో భాగంగా కేసు నమోదు చేయడంతో దాడికి పాల్పడ్డారు.

★ గతంలో జనసేన నాయకులు చెరువుల ఆక్రమణ పరిశీలించేందుకు బెలగాం ప్రాంతానికి వెళ్లగా.. ఓ వైకాపా నాయకుడు వారిపై విరుచుకుపడి చరవాణి లాక్కొని నేలకేసి కొట్టారు. పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టగా.. రాజకీయ పలుకుబడితో ఆ వ్యక్తిని కనీసం స్టేషన్‌కు కూడా పిలవలేదు.

జిల్లా కేంద్రం పార్వతీపురంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయి. అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకుల అండదండలతో రౌడీలు హద్దుమీరుతున్నారు. రాజకీయ బలానికి తోడు మద్యం, గంజాయి మత్తులో రాత్రిపూట పట్టణ ప్రధాన రహదారులు, వీధుల్లో వీరంగంతో సామాన్యులు భయాందోళన చెందుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఆకతాయిలు ప్రభుత్వ కార్యాలయాల్లోకి వెళ్లి అధికారులు, సిబ్బందికి వార్నింగ్ ఇచ్చే స్థాయికి చేరారు.

– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, పురపాలక

మనవాళ్లే.. వదిలేయండని ఫోన్లు!

గతంలో అప్పుడప్పుడు ఈవ్ టీజింగ్, చిల్లర దొంగతనాలు వంటివి చోటుచేసుకునేవి. కానీ గత వైకాపా హయాం నుంచి వ్యక్తులపై దాడులు, ఉద్యోగులకు బెదిరింపులు వంటివి ఎక్కువయ్యాయి. దీన్ని నియంత్రించి మంచీ చెడూ చెప్పాల్సిన కొందరు రాజకీయ నాయకులు సంఘ వ్యతిరేక పనులకు వత్తాసు పలుకుతున్నారు. ఇలాంటి మందుబాబులు, రౌడీ మూకలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు మెతక వైఖరి పాటిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. బాధితులు పోలీసు స్టేషన్‌కు వస్తే ఈలోపు ఏదో ఒక రాజకీయ పార్టీ నాయకుడు, ప్రజా సంఘాల ప్రతినిధుల నుంచి పోలీసులకు ఫోను వస్తోంది. 'వాళ్ల మనవాళ్లే.. కాస్త వదిలేయండి' అంటూ వత్తాసు పలకడం, వినకపోతే పెద్దలతో ఫోన్లు చేయించడం ఎక్కువైంది. దీంతో ఆకతాయిలు ఇంకా రెచ్చిపోతున్నారన్న విమర్శ సర్వత్రా వినపడుతోంది. యువత మంచి మార్గంలో నడిచేలా చూస్తామని, గీత దాటితే చర్యలు తీసుకుంటున్నామని పట్టణ సీఐ మురళీధర్ 'న్యూస్‌టుడే'తో అన్నారు.

అత్యవసరమైనా అదనంగా చెల్లించక్కర్లే

జేఎన్‌టీయూజీవీలో తత్కాల్ రుసుము రద్దు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: విద్యార్థులకు మెరుగైన సేవలు అందించేందుకు జేఎన్‌టీయూ గురజాడ విద్యాలయం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా తత్కాల్ రుసుమును రద్దు చేస్తున్నట్లు ఉపకులపతి వీవీ సుబ్బారావు ప్రకటించారు. శనివారం నుంచి కొత్త విధానం అమల్లోకి రానుందని చెప్పారు. గతంలో 24 గంటల్లో ధ్రువపత్రాలు పొందేందుకు తత్కాల్ సేవ కింద అదనంగా రూ.3 వేలు చెల్లించాల్సి వచ్చేది. ఇకపై ఈ రుసుం లేకుండా తీసుకునేందుకు వీలు కలుగుతుంది. జేఎన్‌టీయూ విద్యాలయం పరిధిలో 26 ఇంజినీరింగ్, 6 ఫార్మసీ, 2 ఎంబీఏ కళాశాలలకు వర్తించనుంది. ఏడాదికి బీటెక్, ఫార్మసీ, ఎంబీఏ కోర్సుల్లో 30 వేల మంది బయటకు వస్తున్నారు.

ఆర్టీసీ ఆదాయానికి వరద గండి

★ మూడు రోజులకు రూ.35 లక్షల నష్టం

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావం జిల్లాలో ఆర్టీసీ ఆదాయానికి గండి పడింది. పార్వతీపురం, పాలకొండ, సాలూరు డిపోల్లో 264 బస్సులు నడుస్తుండగా.. సాధారణ రోజుల్లో సగటున 80 వేల మంది వరకూ ప్రయాణిస్తుంటారు. విపత్తు కారణంగా విజయవాడ, రావులపాలెం, రాజమండ్రి తదితర దూరప్రాంతాలకు వెళ్లాల్సిన బస్సులను నిలిపివేశారు. దీంతోపాటు నదీ పరివాహక ప్రాంతాలకు వెళ్లే బస్సులనూ ఆపేశారు. 55 సర్వీసులు నిలిచిపోయాయి. దీంతో మూడు రోజుల వ్యవధిలో రూ.35 లక్షల వరకూ ఆదాయనికి గండిపడిందని డీపీటీవో వెంకటేశ్వరరావు వెల్లడించారు.

33 శాతం దాటితేనే..

నష్ట పరిహారానికి నిబంధనలు అడ్డంకి!

పాలకొండ, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు పలు చోట్ల వరి పంట దెబ్బతింది. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. నష్టపరిహార జాబితాలను సిద్ధం చేస్తున్నారు. కానీ వ్యవసాయశాఖ నిబంధనలు రైతుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. వ్యవసాయశాఖ నిబంధనలు ప్రకారం పంట దిగుబడిని అనుసరించి పరిహారం అందిస్తారు. రైతుకు ఉన్న పంట మొత్తంలో 33 శాతం దెబ్బతింటేనే నష్ట పరిహారం అందుతుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. పంట చేతికి వచ్చే సమయంలో తుపాను ప్రభావంతో రైతులు నష్టపోయారు. కొందరు కర్షకులు యంత్రాలతో కోతలు కోసి నష్టమైనా వ్యాపారులకు విక్రయించుకున్నారు. మిగిలిన రైతులు పరిహారంపై ఆశలు పెంచుకున్నారు. కానీ అందరికి పరిహారం వర్తిస్తుందన్న నమ్మకం లేకుండా పోయింది.

క్షేత్రస్థాయిలో పంట నష్టం అంచనా వేస్తున్న అధికారులు

జాబితాలో ఉంటే విక్రయానికి అవకాశం లేదు: పంట నష్ట పరిహారం జాబితాలో చేర్చితే కొనుగోలు కేంద్రాల ద్వారా ఆయా రైతులు పంటను విక్రయించుకునేందుకు అవకాశం ఉండదు. నష్టపోయిన రైతుల వివరాలను కొనుగోలు కేంద్రాల్లో జాబితాల నుంచి తొలగించనున్నారు.

ప్రాథమిక అంచనా ఇలా

పాలకొండ మండలంలో వరి 560 ఎకరాలు, భామినిలో వరి 120, పత్తి 233, వీరఘట్టంలో వరి 185, మొక్కజొన్న 3.50 ఎకరాలు నష్టపోయినట్లు ఇప్పటి వరకు గుర్తించారు.

నిబంధనల ప్రకారం

నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటాం. నష్టపోయిన పంట వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తున్నాం.

– వై.వాహిని, ఇన్‌ఛార్జి ఏడీ, వ్యవసాయశాఖ

పేలుడు బాధితులకు ప్రభుత్వ సాయం

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణంలో గత నెల 19న జరిగిన పార్సిల్ పేలుడు ఘటనలో క్షతగాత్రులకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.9.75 లక్షల ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర శుక్రవారం అందజేశారు. బాధితులు ఆర్.రమేష్‌కు రూ.5 లక్షలు, కె.రమేష్‌కు రూ.4 లక్షలు, చోదకుడు టి.రవికుమార్‌కు రూ.50 వేలు, రిక్షా కార్మికుడు సుందరరావుకు రూ.25 వేల చెక్కులను వారి ఇళ్లకు వెళ్లి అందజేశారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే విజయ్‌చంద్ర

(c) eenadu

ఇంటి నుంచే విద్యుత్తు సేవలు



● అందుబాటులో ఏపీఈపీడీసీఎల్ యాప్

విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఏపీఈపీడీసీఎల్ ప్రత్యేక యాప్‌ను ప్రవేశపెట్టింది. ఆండ్రాయిడ్ చరవాణుల్లో ప్లేస్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీనిద్వారా వచ్చిన సమస్యలను పరిశీలించి సత్వరం పరిష్కరిస్తామని ఎస్ఈ లక్ష్మణరావు తెలిపారు. – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం, పార్వతీపురం పురపాలిక

జిల్లా	మన్యం	విజయనగరం
కనెక్షన్లు	2,60,194	7,16,361
ప్రతినెలా బిల్లు (రూ. కోట్లు)	8.58	48.23

బిల్లు చెల్లించొచ్చు: విద్యుత్తు బిల్లులు చెల్లించేందుకు బిల్‌పే ద్వారా సర్వీసు నంబరు, చరవాణి నంబరు పొందుపరిస్తే సంబంధించిన వివరాలు ప్రత్యక్షమవుతాయి.

నూతన కనెక్షన్ : నూతన కనెక్షన్ కోసం సమగ్ర వివరాలను యాప్‌లో పొందుపరచాల్సి ఉంటుంది. అధికారులు పరిశీలించి కనెక్షన్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటారు.

మొబైల్ లింకింగ్ : విద్యుత్తు వినియోగదారులు తమ విద్యుత్తు కనెక్షన్‌కు సంబంధించి చరవాణి నంబరును అనుసంధానిస్తే విద్యుత్తు బిల్లుల సమాచారం చరవాణికి అందుతుంది.

ఎనర్జీ కాలిక్యులేటర్ : ఏ ఉపకరణానికి ఎంత విద్యుత్తు ఖర్చవుతుందో దీని ద్వారా తెలుసుకోవచ్చు. నెలవారీ విద్యుత్తు వినియోగానికి సంబంధించిన మీటరు రీడింగ్ వివరాలు పొందుపరిస్తే బిల్లు సమాచారం కనిపిస్తుంది.

కస్టమర్ కేర్: వినియోగదారులు తమ సమస్యలను ఇందులో పొందుపరచొచ్చు. అందిన సప్లై వివరాలు, అవసరమైన అన్ని లింకులు ఇందులో పొందుపరిచి ఉంటాయి.

ఫీడ్ బ్యాక్: విద్యుత్తు శాఖ అందిస్తున్న సేవలపై అభిప్రాయాలు పంచుకోవచ్చు.

కన్‌జంప్షన్: వినియోగదారులు వాడిన యూనిట్లు.. చెల్లించాల్సిన నగదు.. బిల్ లెడ్జర్ వివరాలు అందుబాటులో ఉంటాయి.

పేమెంట్ హిస్టరీ : వినియోగదారులు నెలవారీగా చెల్లించిన విద్యుత్తు బిల్లుల సమాచారం ఇందులో ఉంటుంది.

ఎనర్జీ సేవింగ్స్ టిప్స్ : విద్యుత్తు ఉపకరణాలు వాడుతున్నప్పుడు ఆచరించాల్సిన పొదుపు సూచనలు విపులంగా ఉంటాయి.

పే బిల్: సర్వీసు నంబరు నమోదు చేసుకుని నెలవారీ విద్యుత్తు బిల్లులకు సంబంధించిన నగదు చెల్లించొచ్చు.

అధికారుల వివరాలు : వినియోగదారుల పరిధిలోని అధికారుల ఫోన్ నంబర్లు లభ్యమవుతాయి. ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.

టారిఫ్ : వినియోగదారులకు సంబంధించిన టారిఫ్ వివరాలు ఇందులో పొందుపరిచి ఉంటాయి.

క్విక్‌పే : సర్వీసు నంబరు, చరవాణి నంబరును నమోదు చేస్తే సంబంధిత బిల్లు వివరాలు వస్తాయి. అక్కడినుంచి బిల్లు చెల్లించొచ్చు.

కోనాడలో నిత్యావసరాల పంపిణీ అడ్డగింత

నెల్లిమర్ల ఎమ్మెల్యే నాగమాధవిని నిలదీసిన స్థానికులు

ఎమ్మెల్యేను ప్రశ్నిస్తున్న మత్స్యకారులు

ఈనాడు, విజయనగరం: పూసపాటిరేగ మండలం కోనాడలో ఎమ్మెల్యే నాగమాధవిని శుక్రవారం స్థానికులు అడ్డుకున్నారు. తుపాను కారణంగా ఉపాధి కోల్పోయిన వారికి నిత్యావసరాలు అందజేసేందుకు ఆమె గ్రామానికి వెళ్లారు. మత్స్యకార భరోసా పొందుతున్న 27 మందికి సరకులు, రక్షిత భవనంలో ఆశ్రయం పొందుతున్న యాతవీధికి చెందిన 16 మందికి రూ.1000 చొప్పున ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. దీంతో పలువురు గ్రామస్థులు అడ్డుకున్నారు. చిరువ్యాపారులు, దినసరి కూలీలు సైతం నష్టపోయారని, కానీ కొందరికే ఇవ్వడం తగదని నిలదీశారు. దీంతో పంపిణీని నిలిపేసి ఆమె వెనుదిరిగారు.

పోలీసు అమరవీరులకు నివాళులు

కొవ్వొత్తుల ర్యాలీలో ఎస్పీ దామోదర్ తదితరులు

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఉమ్మడి జిల్లాకు చెందిన అయిదుగురు పోలీసులు తమ ప్రాణాలను కోల్పోయారని ఎస్పీ దామోదర్ అన్నారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి విజయనగరంలోని మూడు లాంతర్లు నుంచి కోట కూడలి వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఏఎస్పీ జి.నాగేశ్వరరావు, ఇన్‌ఛార్జి డీఎస్పీ ఆర్.గోవిందరావు, ఏఆర్ డీఎస్పీ కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ● రెండో పట్టణ పోలీసులు రూపొందించిన 'సాథీ' వెబ్‌సైట్‌తో పాటు సామాజిక మాధ్యమాల ద్వారా సేవలను విస్తృతం చేయాలని ఎస్పీ కోరారు. తన కార్యాలయంలో సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. సీఐలు టి.శ్రీనివాసరావు, ఏవీ.లీలారావు, నరసింహమూర్తి తదితరులు హాజరయ్యారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా చీపురుపల్లి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం రక్తదాన శిబిరం జరిగింది. డీఎస్పీ రాఘవులు, సీఐ శంకరరావు, ఎస్సై దామోదరరావు ప్రారంభించారు. 126 మంది రక్తదానం చేశారు. ఎస్సైలు దామోదరరావు, లోకేశ్, నారాయణరావు, లోకేష్‌కుమార్‌తో పాటు విద్యార్థులు, చోదకులు కదలి వచ్చారు. మానవీయత సంస్థ వ్యవస్థాపకుడు గోవిందరాజులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, చీపురుపల్లి

యాజమాన్య పద్ధతులే పంటకు రక్ష

ఈనాడు, విజయనగరం: మొంథా తుపాను కారణంగా ఉమ్మడి జిల్లాలో వరి, మొక్కజొన్న, పత్తి, కూరగాయలు, ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం కలిగింది. రెండు జిల్లాల్లో 2,700 హెక్టార్ల మేర పాడయ్యాయి. దీంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఈక్రమంలో సకాలంలో యాజమాన్య పద్ధతులు పాటిస్తే నష్టాన్ని తగ్గించవచ్చని గాజులరేగలోని వ్యవసాయ పరిశోధన స్థానం(ఏరువాక కేంద్రం) **ప్రధాన శాస్త్రవేత్త డా.కె.లక్ష్మణ్, ముఖ్య శాస్త్రవేత్తలు ఎంఎంవీ.శ్రీనివాసరావు, డా.తేజేశ్వరరావు** సూచించారు. శుక్రవారం 'ఈనాడు' నిర్వహించిన 'ఫోన్‌ఇన్'ను 48 మంది అన్నదాతలు సంప్రదించగా.. వారి సందేహాలను నివృత్తి చేశారు.

ఈనాడు ఫోన్ ఇన్‌లో శాస్త్రవేత్తలు

రైతులతో మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

ప్రశ్న: తుపానుతో సోనామసూరి రకం పనల కాండం కుళ్లుతోంది. సంపద రకాన్ని దోమ పీడిస్తోంది. 1121 రకానికి మానిపండు తెగులు వ్యాపిస్తోంది. పొలాల్లో ఇసుక మేట వేసింది.

– బి.అనిల్, సిరికిపాలెం, అనిల్‌కుమార్, రామ్మూర్తి, జయంతి, బొబ్బిలి, మెంటాడ, రొంపల్లి

శాస్త్రవేత్త: సోనామసూరి అయితే లీటరు నీటిలో 0.5 గ్రా. ట్రైఫ్లాక్సీస్ట్రాబిన్ టెబుకొనజోల్, మరో లీటరులో 0.6 గ్రా. మెట్రోజాయిన్ కలిపి చల్లాలి. సంపద అయితే పైమెట్రిజిమ్ 120 గ్రా., మెడవిరుపు తెగులు నివారణకు 200 లీటర్ల నీటిలో 120 గ్రా. ట్రైసైక్లోజోల్‌ను కలిపి వేస్తే దోమలు చనిపోతాయి. లీటరు నీటికి ఒక మి.లీ ప్రొపికొనజోల్ కలిపి పిచికారీ చేస్తే మానిపండు దూరమవుతుంది. ● ఇసుక మేటలుంటే తొలగించాలి. లీటరు నీటిలో ప్రొపికొనజోల్ 1 మి.లీ., ప్రొఫినోఫాస్ 2 మి.లీ, 200 లీటర్లలో 5 గ్రా. మల్టీ-కె కలిపి పిచికారీ చేయాలి.

? వరికి కుళ్లు తెగులు సోకుతోంది.? **- వేణుగోపాలరావు, నీడ్ స్వచ్ఛంద సంస్థప్రతినిధి,సాలూరు**

● పక్షంలో కోతకు వచ్చే రకాల్లో పైమెట్రిజం మందు 120 గ్రా, 200 లీటర్లలో 100 గ్రా. నేటివో మందు కలిపి చల్లాలి.

? వేరుశెనగ విత్తనాలు ఎక్కడ దొరుకుతాయి? **- బి.అప్పారావు, రైతు, రెల్లి గ్రామం**

● వ్యవసాయ పరిశోధన స్థానంలోని సమగ్ర వ్యవసాయ విభాగంలో దొరుకుతాయి. వివరాలకు 94930 84826ను సంప్రదించండి.

? నష్టం జరిగితే బీమా పరిహారం అందుతుందా? **- ఇప్పిలి నీలకంఠం, రామలింగాపురం**

● ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ఉంది. ప్రీమియం చెల్లిస్తే పరిహారం అందుతుంది. ఈమేరకు అవగాహన కల్పిస్తున్నాం.

? నీట మునిగిన వరిని ఎలా రక్షించుకోవాలి? - **ఎస్.చంద్రరావు, తానవరం, ఆదిత్యకుమార్, దేవుడుబాబు, మర్లపల్లి, ముత్యాలవలస**

● వీలైనంత తొందరగా బయటకు తోడాలి. గింజ కట్టే దశలో ఉంటే లీటరు నీటిలో 2 మి.లీ ప్రొఫినోఫాస్‌ను చల్లాలి. 1121లో గింజ పాడైతే లీటరు నీటిలో 50 గ్రా. చొప్పున గడ్డ ఉప్పు బాగా కలిపి, పనలపై చల్లాలి.

? పత్తి మొక్కలు దెబ్బతింటున్నాయి? **- కె.పరిసినాయుడు, రామభద్రపురం**

● నీరంతా తీయాలి. చివరి పదునులో ఎకరానికి 20- 25 కిలోల యూరియా, 10- 15 కిలోల పొటాష్ వేయాలి. మొక్కలు వడలిపోకుండా ఉండేందుకు లీటరు నీటిలో 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్, 200 లీటర్ల నీటిలో 1.6 మి.లీ డినటోఫ్యూరాన్ కలిపి మొదళ్ల వరకు వేయాలి.

? వంగలో మొవ్వ తొలుచు పురుగు నివారణ ఎలా? **- జి.సత్యం, జయతి**

● పురుగు ఆశించిన కొమ్మల చివర్లు తుంచి లీటరు నీటిలో 2 మి.లీ ప్రొఫినోఫాస్‌ను కలిపి వేయాలి

ఏనుగువలస పాఠశాలలో వర్షాలకు పెచ్చులూడిన పైకప్పు

బడుల్లో జర భద్రం బిడ్డా!!

వర్షాలతో పొంచిఉన్న ముప్పు

మొంథా తుపాను ప్రభావంతో నాలుగు రోజుల పాటు ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిశాయి. ఖాళీస్థలాలు, పొలాల్లోకి పెద్దఎత్తున నీరు చేరింది. దీంతో పాములు, ఇతర విష పురుగులు పాఠశాలలు, అంగన్‌వాడీల్లోకి వచ్చే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని విద్యాశాఖ కోరుతోంది.

● మన్యం జిల్లాలో 180 విద్యాలయాలకు పక్కా భవనాలు లేవు. ఇతర పాఠశాలలు, పాకలు, షెడ్లలో కొనసాగుతున్నాయి.
● 166 ప్రాంతాల్లో మరమ్మతులకు గురయ్యాయి
● 42 భవనాలు శిథిలస్థితికి చేరాయి

● చాలా విద్యాలయాల ఆవరణలు తుప్పలు, డొంకలతో నిండి ఉన్నాయి. అక్కడికి వెళ్లడం ప్రమాదకరం. తరగతి గదుల తలుపులు తీసే ముందు ఓసారి చూసుకోవడం మంచిది. శౌచాలయాలు, సరకుల గదుల్లోకి వెళితే అప్రమత్తత అవసరం ● శిథిల భవనాలు, స్లాబ్ లీకేజీ ఉంటే వాటిల్లోకి వెళ్లకపోవడం మంచిది ● భవన సముదాయాల్లో కొత్త నిర్మాణాలు జరిగితే అక్కడ తీసిన గుంతల్లో నీరు చేరే అవకాశం ఉంది. వాటికి దూరంగా ఉండాలి ● ప్రస్తుతం చెరువులు, బందలు, నేల బావులు నిండుగా కనిపిస్తున్నాయి. వాగులు, గెడ్డల్లో ఉద్ధృతంగా నీరు పారుతోంది. తరగతులకు వెళ్లే సమయంలో సాహసాలు చేయొద్దు. ● బడుల ఆవరణల్లో విద్యుత్తు నియంత్రికలు, స్తంభాలు, ఫీజు బాక్సులుంటే తాకకూడదు. ● తరగతి గదుల్లో రక్షణ లేని స్విచ్‌బోర్డులు, వేళాడుతున్న తీగలతో ముప్పు పొంచి ఉంటుంది ● వర్షాల వల్ల పరిసరాలు అధ్వానంగా మారినా, నిల్వ నీటి కారణంగా దోమల సమస్య పెరిగినా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ● ప్రస్తుతం జలవనరుల్లోకి కొత్తనీరు చేరింది. కుళాయిలు, బోరుబావుల వద్ద తాగే కంటే.. గోరు వెచ్చని నీరు తాగాలని **చిన్న పిల్లల వైద్య నిపుణులు గణేష్ చైతన్య, రాజీవ్** సూచించారు. ● ఇప్పటికే ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులను అప్రమత్తం చేశామని, ప్రమాదాలు జరగకుండా చూస్తామని మన్యం జిల్లాకు చెందిన **సమగ్ర శిక్షా ఏపీసీ తేజేశ్వరరావు** 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

కనులవిందుగా రాధాదేవి పాదదర్శనం

భామిని, న్యూస్‌టుడే: ఒడిశా సరిహద్దులో ఉన్న బత్తిలిలో వెలసిన రాధా బృందావన స్వామి మఠంలో గోపీనాథ స్వామి, రాధాదేవి విగ్రహాలు ప్రత్యేక అలంకరణలో కనువిందు చేస్తూ కనిపించాయి. శుక్రవారం అవల నవమి సందర్భంగా రాధా దేవి పాదదర్శనం జరిగింది. ఏటా అక్టోబరు 31న మాత్రమే ఈ పాదదర్శనానికి అవకాశం ఉంటుంది. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.

ఊపిరాడక ఆగిన శ్వాస

చికిత్స పొందుతూ శిశువు మృతి

మెంటాడ, న్యూస్‌టుడే: చికిత్స పొందుతూ ఓ శిశువు మృతి చెందిన ఘటన మెంటాడ మండలంలో చోటుచేసుకుంది. బాధితుల వివరాల ప్రకారం.. కొండపర్తి బాడవకు చెందిన కొండమ్మకు మూడు నెలల కిందట ఓ మగబిడ్డ జన్మించాడు. జనార్దన అనే పేరు పెట్టారు. పది రోజుల క్రితం శ్వాస సమస్య రావడంతో మెంటాడ పీహెచ్‌సీకి.. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం గజపతినగరం ప్రాంతీయాసుపత్రికి తరలించారు. ఆరోగ్యం కుదుట పడటంతో తాతగారి గ్రామమైన తోటవలసకు తీసుకెళ్లారు. గత నెల 26న పొట్ట, కాళ్లు, చేతులు పొంగడంతో గజపతినగరంలో ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం విజయనగరంలోని ఘోషాసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచనల మేరకు విశాఖ కేజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ 28న మృతి చెందాడు. దీనిపై మెంటాడ పీహెచ్‌సీ వైద్యాధికారిణి లోకప్రియను వివరణ కోరగా మృతిపై కేజీహెచ్ వైద్యులు ఇచ్చిన రిపోర్టు ప్రకారం ఇన్‌ఫెక్షన్ వల్ల ఊపిరితిత్తులు దెబ్బతిని కోమాలోకి వెళ్లినట్లు ఆమె తెలిపారు.

గోడ కూలి వృద్ధురాలి దుర్మరణం

నేరవార్తా విభాగం: కాలకృత్యాలు తీర్చుకునేందుకు నడిచి వెళ్తున్న ఓ వృద్ధురాలిపై గోడ కూలడంతో మృత్యువాత పడిన ఘటన విజయనగరంలో జరిగింది. ఒకటో పట్టణ ఎస్సై లక్ష్మునాయుడు వివరాల ప్రకారం.. గోకపేటకు చెందిన డి.లతకు చెందిన పెంకిటిల్లు కొన్ని రోజులుగా ఖాళీగా ఉంటోంది. ఇటీవల కురిసిన వర్షాలకు బాగా నానిపోయింది. దీంతో గోడలు పట్టుకోల్పోయాయి. శుక్రవారం స్థానికంగా నివాసం ఉండే ఆర్.సన్యాసమ్మ(74) అటుగా వెళ్తున్న సమయంలో ఓ గోడ ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. కింద ఇరుక్కుపోయిన వృద్ధురాలు తీవ్రగాయాలతో అక్కడికక్కడే దుర్మరణం చెందింది. ఆమెకు ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విద్యార్థుల కొట్లాట: ఎనిమిది మందిపై కేసు

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: పట్టణంలోని ఓ ప్రైవేటు డిగ్రీ కళాశాల విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై గోవింద్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. కళాశాలలో విద్యార్థుల స్వాగతోత్సవం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం భోజనాల వద్ద సీనియర్లు, జూనియర్ల మధ్య గొడవ కొట్లాటకు దారి తీసింది. ఘటనపై రెండు వర్గాలకు చెందిన ఎనిమిది మందిపై కేసు నమోదు చేశామన్నారు.

ప్రేమ.. పెళ్లి పేరిట ఉద్యోగి మోసం

సీతంపేట, న్యూస్‌టుడే: ప్రేమించి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసగించాడంటూ ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదుపై పాలకొండకు చెందిన సచివాలయం ఉద్యోగిపై సీతంపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎస్సై అమ్మనరాజు వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన సచివాలయ ఉద్యోగిని 2020లో పాలకొండలో పనిచేశారు. ఆ సమయంలో సదరు ఉద్యోగి పెళ్లి చేసుకుంటానని చెప్పి, వేరే అమ్మాయితో వివాహానికి సిద్ధమైనట్లు బాధితులు పేర్కొన్నారు. కేసు నమోదు చేశామని ఎస్సై చెప్పారు.

సమీక్ష సమావేశంలో కలెక్టరు, ఎస్పీ, జేసీ ఇతర అధికారులు

మహిళలపై నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు

పార్వతీపురం, న్యూస్‌టుడే: మహిళలపై నేరాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టరు ప్రభాకరరెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో వరకట్న నిషేధ చట్టం, మిషన్ శక్తి కార్యక్రమాలపై అధికారులతో సమీక్షించారు. జిల్లాలో మహిళలపై దాడుల కేసులు తగ్గాయని ఎస్పీ మాధవరెడ్డి వివరించారు. ఇటీవలే ఒక పోక్సో కేసు నమోదైందన్నారు. వరకట్న నిషేధచట్టం అమలుపై మహిళా సంక్షేమాధికారి టి.కనకదుర్గ వివరించారు. కార్యక్రమంలో జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, డీఎఫ్‌వో ప్రసూన, డీఎస్పీ రాంబాబు, సీఐ ఆదాం, రవాణాధికారి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	130	230	240

ఇంకా ఉన్నాయ్.. ఇబ్బంది పెడుతున్నాయ్

రాజాం పట్టణంలోని పాలకొండకు వెళ్లే ప్రధాన రహదారి దుస్థితి ఇది. ఈ దారిలో డోలపేట సమీపంలో ఉన్న జీఎంఆర్ఐటీ కళాశాల నుంచి గురవాంలోని అయ్యప్ప ఆలయం వరకు భారీ గుంతలతో దర్శనమిస్తోంది. దీంతో రాకపోకలకు వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే పలువురు ప్రమాదాల బారిన పడ్డారు. వర్షం పడితే గోతులన్నీ చెరువులను తలపిస్తూ.. ఎక్కడ రోడ్డుందో తెలియని పరిస్థితి ఏర్పడుతోంది. దీనిపై ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. అభివృద్ధి పనులు జరిగేలా చూస్తామన్నారు. – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

రాష్ట్రానికి జగనే పెద్ద విపత్తు: కళా వెంకటరావు

ఈనాడు, విజయనగరం: వైకాపా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి పెద్ద విపత్తుగా మారారని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు శుక్రవారం ఓ ప్రకటనలో విమర్శించారు. మొంథా తుపానును కూటమి ప్రభుత్వం సమర్థంగా ఎదుర్కొంటే.. లేనిపోని వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటామని చెప్పారు. ఉచిత పంటల బీమా పథకాన్ని నిస్తేజంగా మార్చిన ఘనత వైకాపాదేనని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా పట్టించుకోలేదని, ఇప్పుడు నోటికొచ్చినట్లు మాట్లాడడం సరికాదన్నారు.

స్కానింగ్ వివరాలు ఇవ్వాల్సిందే

వైద్య విభాగటం, న్యూస్‌టుడే: లింగ నిర్ధారణ నేరమని, ఎవరికైతే స్కానింగ్ చేస్తారో ఆ వివరాలను కచ్చితంగా రికార్డుల్లో నమోదు చేయాలని డీఎంహెచ్‌వో జీవనరాణి ఆదేశించారు. శుక్రవారం విజయనగరంలోని తన కార్యాలయంలో జరిగిన సమీక్షలో మాట్లాడారు. జిల్లాలో ప్రభుత్వం ఆధ్వర్యంలో 22, ప్రైవేటుగా మరో 102 స్కానింగ్ కేంద్రాలు పనిచేస్తున్నాయని, అక్కడ జరిగే కార్యకలాపాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని స్పష్టం చేశారు. స్కానింగ్ సెంటర్లు, ల్యాబ్‌లు, రేడియాలజీ యూనిట్లపై పర్యవేక్షణ పెంచాలని సంబంధిత విభాగాల అధికారులకు సూచించారు.

తోటపల్లి జలాశయంలో జలవిహారానికి చర్యలు

పార్వతీపురం: తోటపల్లి జలాశయంలో జలవిహారం(బోటు షికారు) ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని ఐటీడీఏ పీవో యశ్వంత్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. గతంలో ఐటీడీఏ పార్కుకు అనుబంధంగా దీన్ని నిర్వహించేవారు. ఇక్కడి బోట్లను పర్యాటక శాఖ అధికారులు తాటిపూడి జలాశయానికి తరలించారు. దీనిపై విశాఖలోని ఏపీ పర్యాటక బోట్ కంట్రోలింగ్ యూనిట్ అధికారులతో మాట్లాడి పునఃప్రారంభానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమ విద్యాలయాల్లో విద్యార్థులకు యోగా, క్రీడలు తప్పనిసరిగా చేయించాలన్నారు.

EENADU Classifieds

AUTO

VEHICLES WANTED

ప్రముఖ సంస్థకు VANS (TATA ACE) వ్యాన్లు లీజుకు కావలెను. Contact: 6305450460.

REAL ESTATE

FLAT FOR SALE

3BHK Flat for sale G2, 1st floor E/F, 1380sft, Bhagyalakshmi enclave easy buy showroom backside, Ring Rd. VZM. ✆9182650432.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

PLOT FOR SALE

[illegible] Call: 9993097999

WANTED

Wanted 200-400 Sq.Yt. Site development based Ayyanapeta, Kamakshi Nagar, Vizianagaram & Visakhapatnam ✆ 9052451919.

గమనిక

[illegible]

PROPERTY FOR SALE

Urgent Sale Brand New 4 Star FC Hotel 27 Cr Tourism Hotspot Alleppey Kerala. ✆ 7034608000, 8848252330.

JOBS

Wanted marketing executives degree, MBA marketing 2years experience in hospital field Chetan Gastro&Liver Centre VZM 9441430888, 08922-22872.

VZMలో [illegible] సంప్ర: 8317641940.

Restaurant Waiter Jobs [illegible] KGH [illegible] 9849581868

VZM, గరివిడి, [illegible] 6305450460.

2న జిల్లా జట్ల ఎంపికలు

విజయనగరం క్రీడా విభాగం, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లాలో ఈనెల 7 నుంచి 9 వరకు రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలికల కబడ్డీ పోటీలు జరగనున్నాయి. అందులో భాగంగా 2న విజయనగరంలోని సిటీక్లబ్ ప్రాంగణంలో జిల్లా జట్టు ఎంపికలు నిర్వహించనున్నట్లు కబడ్డీ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రంగారావు దొర, ప్రభావతి, కోశాధికారి శివ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎన్.లక్ష్మణరావు తెలిపారు. వివరాల కోసం 99497 21949ను సంప్రదించాలన్నారు. ● 7వ తేదీ నుంచి 10 వరకు విశాఖలో జరిగే రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నీలో భాగంగా ఆదివారం విజ్జీ మైదానంలో ఎంపిక పోటీలు జరగనున్నాయని బాస్కెట్‌బాల్ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మురళీ కృష్ణారావు, రవి తెలిపారు. సందేహాలుంటే 97013 98464, 99087 57677ను సంప్రదించాలన్నారు.

అండర్-17, ఓపెన్ చెస్ పోటీలు

క్రీడా విభాగం: చదరంగం అసోసియేషన్ ఆధ్వర్యంలో రోలింగ్ ట్రోఫీ పేరిట ఈనెల 2న నగరంలో అండర్-17, ఓపెన్ చదరంగం పోటీలు నిర్వహించనున్నట్లు చదరంగం సంఘం అధ్యక్షుడు జగన్నాథం తెలిపారు. ప్రతిభ చూపిన వాళ్లను రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తామని, సందేహాలుంటే 63038 67338ను సంప్రదించాలన్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి

Cell: 80085 97609

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80081 11237

వివిధ ఆలయాల నమూనాల్లో మండపాలు, శివ లింగాలు

కొలువుదీరిన జ్యోతిర్లింగాలు

ప్రముఖ జ్యోతిర్లింగాలు పాలకొండలో ఒకే చోట కొలువుదీరాయి. బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో పట్టణంలోని లోగిడివీధిలో ఉన్న ఓంశాంతి ఆశ్రమంలో శుక్రవారం వీటిని ఏర్పాటు చేశారు. ప్రముఖ శివాలయాల నమూనాల్లో చిన్నపాటి మండపాలను సిద్ధం చేశారు. వాటి విశిష్టత తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేశారు. తొలిరోజు పెద్దఎత్తున భక్తులు దర్శించుకున్నారు. రోజూ పూజలు ఉంటాయని, ప్రజల సందర్శనార్థం వారం రోజుల పాటు ఉంచుతామని బ్రహ్మకుమారీలు తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ

ట్రాఫిక్‌లో విధులు.. కోర్టులో పతకాలు

ఉదయం నుంచి రాత్రి వరకు విధులు.. రోడ్లపై గంటల తరబడి నిలబడాల్సిందే.. చోదకులకు భద్రతా నియమాలను చెప్పాలి.. ఎండైనా, వానైనా, శరీరం అలసిపోయినా విశ్రాంతి లేకుండా పనిచేయాలి.. ఈక్రమంలోనూ తనకు ఇష్టమైన క్రీడలో రాణిస్తూ పతకాలు సొంతం చేసుకుంటున్నారు విజయనగరం ట్రాఫిక్ కానిస్టేబుల్ బీఎస్ఎన్.మూర్తి. ఇటీవల జమ్మూకశ్మీర్‌లో జరిగిన 10వ ఆల్ ఇండియా పోలీసు జూడో క్లస్టర్ మీట్‌లో రజతం పతకం సాధించారు. దీంతో ఎస్పీ దామోదర్ అభినందించి, జీఎస్ఈ(గుడ్ సర్వీస్ ఎంట్రీ)కి ప్రతిపాదనలు పంపిస్తానని ప్రకటించారు. – న్యూస్‌టుడే, క్రీడావిభాగం

మూర్తిని అభినందిస్తున్న డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా

క్రీడా కోటాలో..

కణపాక ప్రాంతానికి చెందిన మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన మూర్తి 2000 సంవత్సరంలో తైక్వాండోలో చేరి అంచెలంచెలుగా ఎదిగారు. రాష్ట్రస్థాయిలో 10, జాతీయస్థాయిలో 5 టోర్నమెంట్లలో పాల్గొని సత్తా చాటారు. క్రీడా కోటాలో కానిస్టేబుల్ కొలువు సొంతం చేసుకున్నారు. ● 2009లో స్పెషల్ పార్టీ కానిస్టేబుల్‌గా విధులు ప్రారంభించి, చీపురుపల్లి, జీఆర్‌పీ, డెంకాడ తదితర స్టేషన్లలో పనిచేశారు.

జట్టులో చోటు..

ఉద్యోగం వచ్చాక కూడా రాణిస్తూనే ఉన్నారు. 2015లో పోలీసు క్రీడా జట్టులో స్థానం సంపాదించారు. 2018లో దిల్లీలో, 2019లో ఒడిశాలో, 2021, 2023లో దిల్లీలో, గతేడాది అసోంలో జరిగిన తైక్వాండో టోర్నీల్లో మెరిశారు. ఈ ఏడాదిలో ఫెన్సింగ్‌లోకి ప్రవేశించి పంజాబ్‌లో జరిగిన పోటీల్లో కాంస్యంతో సత్తా చాటారు. ఖాళీ సమయంలో సాధన చేస్తూ.. టోర్నమెంట్లలో పాల్గొంటున్నానని మూర్తి తెలిపారు.

దారి పొడవునా గుంతలే

అడుగుకోగుంతతో మక్కువ బైపాస్ రోడ్డు

వర్షాలకు పాడైన శివాజీ రోడ్డు

సాలూరు, న్యూస్‌టుడే: తుపాను కారణంగా పట్టణంలోని దారులన్నీ గుంతలుగా మారాయి. బంగారమ్మకాలనీ, బార్నాసువీధి, పోలీసు స్టేషన్ మార్గాల్లో రాళ్లుతేలాయి. కోటవీధి, మక్కువ బైపాస్ రోడ్డు, మెంటాడ వీధి, బొసుబొమ్మనుంచి శివాజీ, నాయుడువీధి కూడలి వరకు దారులు గుంతలుగా మారాయి. గుంతల్లో నీరు చేరడంతో వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. 15వ ఆర్థిక సంఘ నిధులతో బీటీ రోడ్ల నిర్మాణానికి టెండర్లు వేసి మూడునెలలు గడుస్తున్నా నేటికీ పనులు ప్రారంభం అవ్వలేదు. ఉన్నతాధికారుల నుంచి అనుమతి వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామని పుర డీఈ ప్రసాద్ తెలిపారు.

కన్నీరు పోయేలా.. ఆశలు నిలిచేలా..!

మొంథా తుపాను వెళ్లినా.. అన్నదాతలు కన్నీటి నుంచి ఇంకా తేరుకోలేదు. జిల్లాలోని చాలాచోట్ల పొలాల్లో ఇంకా నీరు నిల్వ ఉండడంతో బయటకు పంపేందుకు కాలువలు తవ్వుతున్నారు. మరికొన్ని చోట్ల వరిచేలను నిలబెట్టి కట్టేందుకు అవస్థలు పడుతున్నారు. పంట గింజకట్టే కోతకు రావడంతో కాపాడుకునేందుకు నానాపాట్లు పడుతున్నారు.
– న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

బందలుప్పి వద్ద నేలవాలిన వరిచేలను నిలబెట్టి కడుతున్న రైతులు

పుట్టూరులో పొలంలో నిలిచిన నీరు బయటకు పోయేలా పడిపోయిన వరిపనలను మధ్య తీసిన దారి

పెదకుదమలో గజగజ!

జియ్యమ్మవలస మండలంలో ఏనుగుల గుంపు సంచరిస్తుండడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. శుక్రవారం ఇవి పెదకుదమ, చినకుదమ, పరజపాడు గ్రామాల సమీపంలోని అరటి తోటల్లో తిష్ఠ వేశాయి. అరటి, వరి పంటలను ధ్వంసం చేస్తున్నాయని రైతులు వాపోతున్నారు. రాత్రి వేళల్లో పొలాలకు వెళ్లేందుకు రైతులు భయపడుతున్నారు. వీటి దగ్గరకు వెళ్లొద్దని ట్రాకర్లు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, జియ్యమ్మవలస

బొమ్మలు వేశారు.. బహుమతులు పొందారు

సాలూరులోని ప్రభుత్వోన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలను శుక్రవారం నిర్వహించారు. డి.ప్రవల్లిక (ఆరోతరగతి) ప్రథమ, వి.శేఖర్(పదోతరగతి) ద్వితీయ, ఎం.సాయిగణేష్(తొమ్మిదో తరగతి) తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు హెచ్ఎం జ్యోతి, ఉపాధ్యాయులు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందించి అభినందించారు. ❖ పాలకొండ రవీంద్ర భారతిలో జరిగిన పోటీల్లో ఎ.జాహ్నవి (8), కె.దీక్షిత(7), ఈ.జేమినా ఫోర్లా(7) తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం బహుమతులు అందించారు. డివిజన్ ఇన్‌ఛార్జి సీహెచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.
– న్యూస్‌టుడే, సాలూరు, పాలకొండ

అలంకరణతో అందం.. ఆరోగ్యం!

బడుల్లో 'ముస్తాబు'కు శ్రీకారం

జిల్లాలోనే తొలిగా అమలు

సబ్బుతో చేతులు కడుగుతున్న ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు

న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

ఓ అనుభవం నుంచి ఆలోచన ఆవిష్కృతమైంది. అది అన్నిచోట్లా అమలయ్యేలా యంత్రాంగం రంగం సిద్ధం చేసింది. సమాజానికి ఆరోగ్యమంతమైన విద్యార్థులను అందించాలన్న లక్ష్యంతో కలెక్టరు ఎన్.ప్రభాకరరెడ్డి 'ముస్తాబు' కార్యక్రమాన్ని రూపొందించారు. జిల్లాలో నేటి నుంచి బడుల్లో పక్కాగా దీని అమలుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇటీవల కురుపాం గురుకులం, ఏకలవ్య పాఠశాలల్లో పలువురు విద్యార్థులు హెపటైటిస్-ఎ బారిన పడ్డారు. ఇద్దరు చనిపోయారు. ఏటా విద్యార్థులను జ్వరాలు వేధిస్తున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా ముస్తాబుకు శ్రీకారం చుట్టారు.

జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, వసతి గృహాలు 1969 ఉన్నాయి. వీటిల్లో 1.60 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. మరోవైపు 2064 అంగన్‌వాడీ కేంద్రాల్లో 53 వేల మంది చిన్నారులు ఉన్నారు. వీరి ఆరోగ్యంపై మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి, కలెక్టరు ప్రభాకర్‌రెడ్డి దృష్టిసారించారు. ఇటీవల జిల్లాలో చిన్నారులకు వచ్చిన పచ్చకామెర్లు, జ్వరాల పరిస్థితుల నేపథ్యంలో కలెక్టర్ స్వయంగా పరిశీలించి లోపాన్ని గుర్తించి, ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఏమి చేస్తారంటే..

విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకునేందుకు ముస్తాబు కార్యక్రమం తోడ్పడుతుంది. ఇందులో భాగంగా పాఠశాలలు, వసతి గృహాల్లోని విద్యార్థులు రోజూ పరిశుభ్రత పాటించడం, చేతులు కడుక్కోవడం, గోర్లు కత్తిరించుకోవడం, ముఖం శుభ్రంగా ఉంచుకోవడం, తల దువ్వుకోవడం, మంచి దుస్తులు సక్రమంగా వేసుకొనేలా చూస్తారు. ఇందుకోసం ప్రతి తరగతి గది వద్ద దువ్వెన, అద్దం, సబ్బు, నీరు అందుబాటులో ఉంచుతారు. ప్రతి తరగతిలో రోజుకు ఇద్దరు లీడర్స్‌గా వ్యవహరిస్తారు. వారు మిగిలిన విద్యార్థులు పాటిస్తున్నదీ లేనిదీ చూస్తారు. చేయని వారు లోనికి వెళ్లకుండా అడ్డుకుంటారు.

ఉపాధ్యాయుల పాత్ర

ప్రతి తరగతిలో ముస్తాబు కార్నర్ ఏర్పాటు చేయాలి. ❖ రోజువారీ తరగతికి ఓ విద్యార్థిని లీడర్‌గా ఎంపికచేయాలి. ❖ లీడర్ పనితీరును ప్రశంసించి, మార్గనిర్దేశం చేయాలి. ❖ వారానికోసారి ఉత్తమ లీడర్లకు ముస్తాబు స్టార్స్‌గా ధ్రువపత్రాలివ్వాలి. ❖ విద్యార్థుల్లో హైజిన్‌పై చర్చలు, ఆటలు, పోస్టర్ తయారీ, పోటీలు నిర్వహించాలి.

పక్కాగా అమలు

కలెక్టరు ఆలోచనతో ముస్తాబు కార్యక్రమం రూపొందించారు. అన్నిచోట్లా పక్కాగా అమలుకు ఆదేశించి, అవగాహన కల్పించాం. పిల్లల ఆరోగ్యానికి ఇదెంతో మంచి ఆలోచన.
– రాజ్‌కుమార్, డీఈవో

రక్తదానంతో ప్రాణదాతలుకండి

పాలకొండ: రక్తదానం చేసేవారు ప్రాణదాతలని డీఎస్పీ ఎం.రాంబాబు పేర్కొన్నారు. అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. తెదేపా అరకు పార్లమెంటు ఉపాధ్యక్షుడు కొండలరావు పాల్గొన్నారు. 104 యూనిట్ల రక్తాన్ని సేకరించారు.

రక్తదానం చేస్తున్న డీఎస్పీ

టెట్ నుంచి మినహాయింపు ఇవ్వండి

పార్వతీపురం పట్టణం: ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఫ్యాప్టో జిల్లా ఛైర్మన్ కూర్మినాయుడు కోరారు. శుక్రవారం డీఈవో రాజ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లా కార్యదర్శి భాస్కరరావు, నాయకులు గోవిందరావు, నర్సింగరావు, మురళీమోహన రావు పాల్గొన్నారు.

సర్వేరాళ్లు ఇలా!

గత ప్రభుత్వం భూహద్దుల కోసం కొనుగోలు చేసిన సర్వే రాళ్లు పొలాల్లో పాతకుండా రోడ్ల పక్కన వదిలేశారు. దీంతో వాటిని కొందరు ఇతర అవసరాలకు వినియోగించుకుంటున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. మిర్తివలసలో రాళ్లను బల్లగా పేర్చి కూర్చునేందుకు వినియోగిస్తున్నారు. కొత్తవలస రైతు సేవా కేంద్రం ఆవరణలో తుప్పల మధ్య రాళ్లు దర్శనమిస్తున్నాయి. వీటిపై అధికారులు దృష్టిసారించాలని రైతులు కోరారు. – న్యూస్‌టుడే, పాచిపెంట

కోతకు గురైన రహదారి

తుపాను ప్రభావంతో ఏజెన్సీలో కురిసిన వర్షానికి కురుపాం మండలంలోని వలసబల్లేరు పంచాయతీ ఆగంగూడ గిరిజన గ్రామ రహదారి కోతకు గురైంది. ఇరువైపులా నీటి ప్రవాహానికి కాలువలు ఏర్పాటు చేయకపోవడంతో వర్షానికి వచ్చిన వరద రోడ్డుపై నుంచి ప్రవహిస్తోందని ఏపీవీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎ.గంగారావు అన్నారు. అధికారులు స్పందించి తక్షణమే రోడ్డు బాగుచేయాలన్నారు. పరిశీలించి, మరమ్మతులు చేయిస్తామని ఐటీడీఏ ఇంజినీరింగ్ అధికారి ఎస్.అప్పారావు తెలిపారు.
– న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

ప్రాంగణం.. మురుగుమయం

పాలకొండ పెదకాపువీధి ప్రాథమిక పాఠశాల ప్రాంగణం మురుగు మయంగా మారింది. తుపాను ప్రభావంతో కురిసిన వర్షానికి ఆవరణలో నీరు నిలిచిపోయింది. నీరు బయటకు పోయే మార్గం లేకపోవడమే ఈ పరిస్థితికి కారణం. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని నగర పంచాయతీ ఏఈ దేవీవరప్రసాద్ తెలిపారు.
– న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

సాలూరు మండలం దేవుబుచ్చంపేట వద్ద ఉన్న 33 కేవీ సబ్‌స్టేషన్ నుంచి సాలూరు వైపు వచ్చే లైన్‌లోని 7 విద్యుత్తు స్తంభాలు గురువారం అర్ధరాత్రి నేలకొరిగాయి. దీంతో సాలూరు, పాచిపెంట మండలాలకు విద్యుత్తుసరఫరాలో అంతరాయం కలిగింది. ఈపీడీసీఎల్ సిబ్బంది [illegible] విద్యుత్తు సరఫరా [illegible]. శుక్రవారం విద్యుత్తు స్తంభాలను పునరుద్ధరించారు. – న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

తీర్మానాలు లేకుండా పనులా?

ఏపీవోను ప్రశ్నిస్తున్న వైస్ ఎంపీపీ సురేశ్

సాలూరు గ్రామీణం: పంచాయతీ తీర్మానం లేకుండా గ్రామాల్లో పనులు ఎలా మంజూరు చేస్తున్నారంటూ వైఎస్సీపీ ఎంపీపీ రెడ్డి సురేశ్‌తోపాటు, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు ధ్వజమెత్తారు. శుక్రవారం సాలూరు మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ రాములమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఏపీవో రామకృష్ణను అభివృద్ధి పనులపై సభ్యులు ప్రశ్నించారు. ఇరువర్గాల మధ్య వాదోపవాదనలు జరిగాయి. ఏఎంసీ ఛైర్మన్ సూర్యనారాయణ నచ్చజెప్పారు. విద్యుతు సమస్యలపై సంపెంగిపాడు సర్పంచి చంద్రయ్య అడగగా ఈపీడీసీఎల్ ఏఈ నాగేశ్వరరావు సమాధానమిచ్చారు. ఎంపీడీవో పార్వతి, అధికారులు పాల్గొన్నారు.

ఉపాధిలో అవకతవకలు

ఒకరి సస్పెన్షన్, మరొకరిపై విచారణకు పీడీ ఆదేశం

చినంకలాం క్షేత్ర సహాయకుడిని ప్రశ్నిస్తున్న పీడీ రామచంద్రరావు

సీతానగరం, న్యూస్‌టుడే: సీతానగరం మండల పరిషత్తు కార్యాలయం ఆవరణలో శుక్రవారం నిర్వహించిన సామాజిక తనిఖీ బహిరంగ విచారణలో ఉపాధిలో అవకతవకలు వెలుగుచూశాయి. పీడీ రామచంద్రరావు అధ్యక్షతన గ్రామ పంచాయతీల వారీగా డీఆర్పీలు పని నివేదికలను చదివారు. ❖ చినంకలాంలో క్షేత్ర సహాయకుడి భార్య గర్భిణి కావడంతో 2024 ఏప్రిల్ 25న ప్రసవించింది. అదే నెలలో, తర్వాత నెల మొదటి రెండు వారాల్లో ఆమె ఉపాధి పనులు చేసినట్లు, వేతనం అందించినట్లు గుర్తించారు. ❖ ఒకే రేషన్ కార్డులోని ఇద్దరికి వేర్వేరుగా జాబ్ కార్డులిచ్చి, వంద రోజుల చొప్పున పని కల్పించారు. దీనిపై పూర్తిగా విచారించాలని ఏపీడీ త్రివిక్రమరావును పీడీ ఆదేశించారు. ❖ తప్పుడు మస్టర్లతో రూ.1,02,500 చెల్లించిన పాపమ్మవలస క్షేత్ర సహాయకుడిని సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ❖ వేతనదారులను బెదిరించి తెల్లకాగితాలపై సంతకాలు చేయించి గ్రామ సభలో ఫిర్యాదులు చేయించారంటూ జోగింపేటలో డీఆర్పీ నరేష్‌కుమార్‌పై ఫిర్యాదులు చేశారు. ❖ నిడగల్లు పంచాయతీలో అయిదు పంట కాలువల్లో పూడికతీత పనులకు ఎంబుక్‌లు లేనప్పటికీ చెల్లించినట్లు గుర్తించారు. తీర్మానం లేకుండా పనులు చేయడంపై ఇప్పలవలస సర్పంచి లక్ష్మణరావు అధికారులను ప్రశ్నించారు.

మాటలు బడాయి.. అభివృద్ధి లేదోయి

నిధులున్నా.. ఆరేళ్లలో పనులు శూన్యం

బురదగా పెద్ద మార్కెట్ దారి

సాలూరు, న్యూస్‌టుడే: ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని పెద్ద బజారును అభివృద్ధి చేస్తాం. ప్రాధాన్యక్రమంలో మార్కెట్ ఆధునికీకరిస్తాం. వందల దుకాణాలు నిర్మించి నిరుద్యోగ యువత, వ్యాపారంపై ఆసక్తి ఉన్నవారికి షాపులు కేటాయించి ఉపాధి కల్పించి పుర ఆదాయం పెంచుతామని పాలకవర్గ సభ్యులు బడాయి కబుర్లు చెప్పారు. అయిదేళ్ల పాలనా కాలం త్వరలో ముగియనుండగా ఇప్పటి వరకు ఒక్క అడుగు పడలేదు. దీనికితోడు ఆక్రమణలు పెరిగాయి. అద్దెల వసూలు మందగించింది. లక్ష్యం చేరుకోలేక ఆర్థిక సంఘ నిధులు రూ.3కోట్లు వరకు మంజూరు కాలేదు.

ముక్కు మూసుకోవాల్సిందే..

వర్షం పడితే బజారులో కాలుతీసి వేయలేని పరిస్థితి. రోడ్లన్నీ బురదగా మారి, దుర్వాసన వెదజల్లుతున్నాయి. కూరగాయలు, చేపలు మార్కెట్‌లో ఇప్పటికే పాకల్లో దుకాణాలు కొనసాగుతున్నాయి. మాంసం విక్రయదారులు ఆరుబయటే వ్యర్థాలు పడేస్తున్నారు. మార్కెట్‌లోకి వాహనాలు వెళ్లలేవు. 150 వరకు దుకాణాలు, గోదాములు ఉండేవి. 20 వరకు శిథిలమయ్యాయి. ఆక్రమణలతో మరో 70 దుకాణాలు వెలిశాయి.

మురిగిపోతున్నాయ్..

మార్కెట్ అభివృద్ధికి 2003లో ఐడీఎస్ఎంటీ నిధులు రూ.50లక్షలు మంజూరయ్యాయి. మూడు పాలకవర్గాలు, నలుగురు ప్రత్యేకాధికారుల పాలనలో అభివృద్ధికి ప్రతిపాదనలు చేయడమే తప్ప, పనులు జరగలేదు. బ్యాంకులో డిపాజిట్ చేసిన నిధులు మూడింతలయ్యాయి. కానీ పెద్ద బజారు రూపు మారలేదు. వినియోగదారుల అవస్థలూ తీరలేదు. ఈ ప్రభుత్వంలోనైనా దీనిపై దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రతిపాదనలు చేస్తాం..

పెద్దమార్కెట్ స్థల వివాదం కోర్టులో ఉంది. గతంలో పరిష్కారమైనా మళ్లీ కేసు వేశారు. ఇది పరిష్కరించి అభివృద్ధికి ప్రతిపాదనలు చేస్తాం.
– రత్నకుమార్, పుర కమిషనర్, సాలూరు

విద్యార్థుల పరిశ్రమ పర్యటన

పాలకొండ: విద్యార్థులకు చదువుతోపాటు అన్నింటిపై అవగాహన పెంచేందుకే ఇండస్ట్రియల్ టూర్ చేపడుతున్నట్లు ప్రధానోపాధ్యాయుడు రమేష్‌నాయుడు చెప్పారు. పెదకాపువీధి పాఠశాల విద్యార్థులను ఆర్టీసీ డిపోకు తీసుకెళ్లగా డీఎం వెంకటేశ్వరరావు అవగాహన కల్పించారు.

స్నేహపూర్వక పోలీసింగ్

కొమరాడ: పోలీసులనే భయాన్ని ప్రజలు విడనాడి స్నేహపూర్వకంగా మెలగాలని ఎస్సై నీలకంఠం అన్నారు. యండభద్రలో ఫ్రెండ్లీ పోలీసింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. యువత చదువుతోపాటు క్రీడాల్లో రాణించాలంటూ వారికి క్రికెట్ కిట్ అందజేశారు.

పరిసరాలు పరిశుభ్రత అందరి బాధ్యత

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావు అన్నారు. శుక్రవారం ఫ్రైడే డ్రైడే సందర్భంగా మండలంలో వనజ గ్రామంలో కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట ఎంపీడీవో కె.ధర్మారావు ఉన్నారు.

కోటదుర్గమ్మ ఆలయాభివృద్ధికి విరాళం

పాలకొండ: కోటదుర్గమ్మ ఆలయాభివృద్ధికి పట్టణానికి చెందిన కందుల బాల దంపతులు రూ.25 వేలు విరాళం అందించారు. ఈవో సూర్యనారాయణకు చెక్కు రూపంలో అందించారు.

పోరాటాలతో సమస్యల పరిష్కారం

సాలూరు: కార్మికులు, కర్షకుల సమస్యలపై ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు సాగిస్తుందని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి బి.రాధ అన్నారు. శుక్రవారం ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్‌లో జెండా ఆవిష్కరించారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: కొత్తవలస, గోపాల్‌దాస్‌పేట 11కేవీ ఫీడర్ నిర్వహణ పనుల్లో భాగంగా శనివారం ఉదయం 9 నుంచి 2 గంటల వరకు వీటి పరిధిలోని ప్రాంతాలకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈపీడీసీఎల్ ఈఈ కె గోపాలరావు నాయుడు తెలిపారు.

ఇంటి స్థలాల పరిశీలన

పార్వతీపురం గ్రామీణం, బెలగాం: ఇంటి స్థలాల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సబ్‌కలెక్టర్ వైశాలి శుక్రవారం పరిశీలించారు. గోపాలపురం, అడ్డాపుశీల, పిన్నింటి రామినాయుడువలస గ్రామాల్లో పర్యటించి వారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

కోరన్న, మంగన్నలే పోరాటానికి స్ఫూర్తి

పార్వతీపురం గ్రామీణం, బెలగాం: గిరిజన హక్కుల కోసం కోరన్న, మంగన్నలు ఎంతో పోరాడారని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పి.రంజిత్ అన్నారు. బొడ్డవలసలో వారి వర్ధంతి సభ నిర్వహించారు.

నగదు అప్పగింత

గుమ్మలక్ష్మీపురం: మండలంలోని తాటిసీలకు చెందిన సోమేష్ అనే వ్యక్తి గురువారం గూడూరు నుంచి జీఎల్‌పురం వచ్చాడు. దారిలో ఓ దుకాణం వద్ద ఆగిన అతను బ్యాగును మర్చిపోయి ఇంటికి వచ్చేశాడు. గమనించిన మన్మథరావు, నరేష్‌లు బ్యాగులో పరిశీలించగా రూ.1.32 లక్షలు ఉంది. వెంటనే వారు సమాచారాన్ని సర్పంచికి తెలియజేశారు. వారు వ్యక్తి సేకరించి శుక్రవారం అందజేశారు.

ఉక్కుసంకల్పంతో దేశ నిర్మాణం

పార్వతీపురం, గ్రామీణం, సీతంపేట: ఉక్కు సంకల్పంతో భారతదేశాన్ని ఒకటిగా నిలిపిన మహామనిషి సర్దార్ వల్లభ్ భాయ్‌పటేల్ అని కలెక్టర్ కె.ప్రభాకరరెడ్డి అన్నారు. శుక్రవారం పటేల్ జయంతిని కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎస్పీ మాధవరెడ్డి, జేసీ యశ్వంత్‌కుమార్ రెడ్డి, సబ్‌కలెక్టర్లు పవర్‌స్వప్నిల్ జగన్నాథ్, ఆర్.వైశాలి, డీఆర్వో హేమలతతో కలిసి కలెక్టరు పూలమాలవేసి నివాళులర్పించారు. సంస్థానాలను దేశంలో విలీనం చేయించేందుకు ఆయన ఎంతో కృషి చేశారన్నారు. ❖ తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే విజయ్‌కుమార్ వల్లభ్‌భాయ్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు.

వల్లభ్‌భాయ్ చిత్రపటం వద్ద కలెక్టర్ ప్రభాకరరెడ్డి, ఎస్పీ మాధవరెడ్డి, జేసీ, సబ్‌కలెక్టర్లు, డీఆర్వో

పాలకొండ డిగ్రీ కళాశాలలో...

పాలకొండ గ్రామీణం: సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతిని పాలకొండ, సీతంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ప్రిన్సిపాళ్లు ఎం.శ్యాంబాబు, ప్రభాకరరావు అధ్యాపకులు పూలమాల వేసి నివాళులర్పించారు.

సమర్థ నాయకత్వంతోనే రక్షణ

పార్వతీపురం పురపాలక: ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థ నాయకత్వం వల్ల విపత్తు సమయంలో ప్రజలకు నష్టం లేకుండా రక్షించుకోగలిగామని ఎమ్మెల్యే విజయ్‌చంద్ర అన్నారు. శుక్రవారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ అధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన 'సఖి-సురక్ష' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. 600 మంది మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. మెప్మా ఇన్‌ఛార్జి పీడీ కృష్ణారావు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బలిజిపేట, సీతానగరం, పార్వతీపురం మండలాల్లో 800 ఎకరాల్లో పంటకు నష్టం ఏర్పడిందని అంచనాగా తెలిపారు.

'వైకాపా తప్పుడు ప్రచారాలు తిప్పికొట్టాలి'

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వైకాపా నాయకులు గ్రామాల్లో చేస్తున్న తప్పుడు ప్రచారాలను కూటమి నాయకులు తిప్పికొట్టాలని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. గుమ్మలక్ష్మీపురం మండలం కేదారిపురంలో మండల కన్వీనర్ నరేష్ ఆధ్వర్యంలో శుక్రవారం కూటమి నాయకులతో సమావేశంలో మాట్లాడారు. సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవాలన్నారు. ఏఎంసీ ఛైర్మన్ కళావతి, ఎస్టీ కమిషన్ సభ్యుడు మల్లేశ్వరరావు, ఎస్టీసెల్ కన్వీనర్ భూషణరావు, నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఆమె ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

మాట్లాడుతున్న విప్ జగదీశ్వరి

పాలకొండ జిల్లా కోసం రిలే దీక్షలు

దీక్షలో పాల్గొన్న నాయకులు, ప్రజాప్రతినిధులు, సాధన సమితి నాయకులు

పాలకొండ, న్యూస్‌టుడే: పాలకొండ డివిజన్‌ను జిల్లా చేయాలంటూ పాలకొండ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. స్థానిక కోటదుర్గమ్మ ఆలయం కూడలి వద్ద మూడు రోజుల దీక్ష ఆరంభించారు. కార్యక్రమంలో సాధన సమితి అధ్యక్షుడు బుడితి అప్పలనాయుడు మాట్లాడుతూ పాత రెవెన్యూ డివిజన్‌ను జిల్లా చేయాలని, లేనిపక్షంలో శ్రీకాకుళం జిల్లాలో పాలకొండను కలపాలని డిమాండ్ చేశారు. సమితి గౌరవాధ్యక్షుడు కె.చౌదరినాయుడు, నానాజీ, జనార్ధనరావు, అక్కలనాయుడు, గురువునాయుడు, రమణ మద్దతు తెలిపారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పడాల భూదేవి దిల్లీలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడుకు గత నెల 28న వినతిపత్రం అందించారు.

మహిళల ఆరోగ్యమే ధ్యేయంగా సురక్ష

సాలూరు, న్యూస్‌టుడే: మహిళల ఆరోగ్యమే ధ్యేయంగా సఖి సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని గిరిజన శాఖ మంత్రి జి.సంధ్యారాణి అన్నారు. పట్టణంలోని శుక్రవారం సీతారామ ధర్మశాలలో ఈ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్, దీర్ఘకాలిక వ్యాధులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేస్తారన్నారు. మహిళా సంఘాల్లోని 35 ఏళ్లు నిండిన సభ్యులందరికీ వైద్య సేవలందిస్తారన్నారు. మహిళల ఆరోగ్యం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించి, పలు సూచనలు చేశారు. పుర కమిషనర్ రత్నకుమార్, మెప్మా సిబ్బంది, కౌన్సిలర్లు వరలక్ష్మి, వైదేహి, పట్టణ తెదేపా అధ్యక్షుడు చిట్టి, నాయకులు పాల్గొన్నారు.

వైద్యులు, సిబ్బందితో మాట్లాడుతున్న మంత్రి సంధ్యారాణి

దశాబ్దాల సమస్యకు పరిష్కారం

డంపింగ్‌యార్డు వద్ద చెత్త విభజన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయ్‌చంద్ర

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: పార్వతీపురం పట్టణ ప్రజలను దశాబ్దాలుగా వేధిస్తున్న సమస్యకు ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం పరిష్కారం చూపిందని ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర అన్నారు. శుక్రవారం రాయగడ రోడ్డు శివారులోని డంపింగ్‌యార్డు వ్యర్థాలు వేరుచేసే (రీసైక్లింగ్) యార్డును చదును చేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం దీన్ని ఉద్యానంగా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. తొలి విడతలో 12వేల టన్నుల చెత్తను వేరు చేస్తారన్నారు. కమిషనరు శ్రీనివాసరాజు కౌన్సిలర్లు నారాయణరావు, గౌరునాయుడు, నాయకులు సీతారాం, రవికుమార్, వెంకటేష్ పాల్గొన్నారు.

అమరవీరులకు నివాళి

సాలూరు, న్యూస్‌టుడే: పట్టణ ప్రధాన రహదారిలో పోలీసులు కొవ్వొత్తులతో ర్యాలీ చేసి పోలీసు అమర వీరులకు నివాళులర్పించారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాణాలు అర్పించిన అమరవీరుల స్ఫూర్తి అజరామరం అన్నారు. ఆదర్శంగా తీసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని టౌన్ సీఐ బి.అప్పలనాయుడు అన్నారు. ఎస్సై అనిల్‌కుమార్, పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పోలీసు అమరవీరుల వారోత్సవాలు సందర్భంగా పాలకొండలో పోలీసులు శుక్రవారం రాత్రి ర్యాలీ నిర్వహించారు. డీఎస్పీ ఎం.రాంబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

సాలూరులో కొవ్వొత్తుల ర్యాలీలో పోలీసులు

(c) eenadu

ఫీడర్ కాలువ

చిత్రంలో కనిపిస్తోంది కొత్తూరు సమీపంలో ఫీడర్ కాలువ కట్ట తెగడంతో దానిలోకి ప్రవహిస్తున్న తీగలేరు, దొంగలవాగుల వరద నీరు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో ప్రధానమైన ఈ ఫీడర్ కాలువ రైతులకు శాపంగా మారింది. మొంథా తుపాను ప్రభావంతో నల్లమలలో కురిసిన భారీ వర్షాలకు కాలువ కట్ట తెగిపోవడంతో దోర్నాల మండలం యడవల్లి, కటకానిపల్లి, తిమ్మాపురం, కటకానిపల్లె, చింతల అగ్రహారం, రామచంద్రకోట తదితర గ్రామాల్లోని వందలాది ఎకరాల పంట పొలాలను ముంచెత్తింది. రూ.లక్షల పెట్టుబడి నీటి పాలైందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2008లో అప్పటి ప్రభుత్వం లోపభూయిష్టంగా నిర్మించడమే ఈ పరిస్థితికి కారణమని రైతులు వాపోతున్నారు. కాలువ బలోపేతానికి కూటమి ప్రభుత్వం రూ.456 కోట్లు మంజూరు చేసింది. ఇందులో భాగంగా కాలువ అడుగు భాగంలో 23 మీటర్ల వెడల్పు, లోపలి భాగంలో ఇరువైపులా ఏడు మీటర్ల పొడవున లైనింగ్, 5.30 కిలోమీటర్ల రిటైనింగ్ వాల్ నిర్మాణాలు చేపట్టనున్నారు. వీటిని నాణ్యతగా చేపట్టాలని రైతులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, పెద్దదోర్నాల

రోగిని ఒంగోలు తరలిస్తున్న '108' వాహన సిబ్బంది

పశ్చిమాన రోగులు.. తూర్పునకు పరుగులు

మార్కాపురం ఆసుపత్రికొస్తే ఒంగోలుకు వెళ్లాల్సిందే

న్యూస్‌టుడే, మార్కాపురం

మార్కాపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాల... మార్కాపురం, గిద్దలూరు, యర్రగొండపాలెం, దర్శి నియోజకవర్గాలతోపాటు నంద్యాల జిల్లా శ్రీశైలం, సున్నిపెంట, ఆత్మకూరు తదితర ప్రాంతాల ప్రజలకు పెద్ద దిక్కు. రోజుకు అన్ని రకాల ఓపీలు కలిపి సుమారు 600 వరకు నమోదవుతున్నా... 14 మంది వైద్యులు, 200 మంది వరకు సిబ్బంది ఉన్నా రోగులకు సకాలంలో పూర్తి స్థాయిలో వైద్యసేవలందని పరిస్థితి నెలకొంది. వైద్యసేవలకు ఆసుపత్రికొస్తే ఒంగోలు నగరానికి రిఫర్ చేస్తుండడం పరిపాటిగా మారింది. ఇలా ప్రతి నెలా 150కు పైగా వరకు కేసులు తరలిస్తున్నారు. వైద్యశాల నుంచి జూన్‌లో 182, జులైలో 173, ఆగస్టులో 167, సెప్టెంబరులో 178, అక్టోబరులో 170 కేసులు ఒంగోలు రిఫర్ చేశారు. ఇక్కడ వైద్యులు సకాలంలో విధులకు హాజరు కాకపోవడం ప్రైవేటు వైద్యశాలల్లోనే ఎక్కువ సమయం ఉంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు వైద్యశాలలో రోగులకు సేవలందించే పరికరాలు, శస్త్రచికిత్సల సమయంలో ఉపయోగించే వైద్య పరికరాలు 42 వరకు ఉండగా, వీటిల్లో 23 వైద్య పరికరాలు గుంటూరు సర్వజన వైద్యశాలకు, ఆరు పరికరాలు విశాఖ వైద్యశాలకు, మరో 8 పరికరాలు కర్నూలు సర్వజన వైద్యశాలకు తరలించాలని ప్రభుత్వం ఆదేశించినట్లు సమాచారం. ఈ విషయమై వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ రామచంద్రరావు మాట్లాడుతూ ఉన్న వైద్యులతో రోగులకు వైద్యసేవలందిస్తున్నామని, రోగుల పరిస్థితిని బట్టి ఒంగోలుకు రిఫర్ చేస్తున్నట్లు తెలిపారు.

మేల్కోకుంటే కొంప కొల్లేరే!

పోతురాజు, నల్లకాలువలతో ఒంగోలు వాసులకు వణుకు

యుద్ధప్రాతిపదికన సరిచేయకుంటే నగరానికి నరకమే

ఏదైనా సమస్య ఎదురైనప్పుడు, కష్టాల్లో ఉన్నప్పుడు బయట పడలేకపోతే 'కొంప కొల్లేరే' అన్నమాట తరచూ వినిపిస్తుంటుంది. ఇది వానొచ్చిన ప్రతిసారీ ఒంగోలు నగర వాసులు గుర్తుచేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. నగరానికిరువైపులా ప్రవహిస్తున్న పోతురాజు కాలువ, నల్లకాలువలు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. అప్పట్లో ఆక్రమణల నుంచి కొల్లేరును ప్రక్షాళన చేసిన మాదిరిగా ఈ రెండు కాలువల వెంబడి ఉన్న ఆక్రమణలు తొలగిస్తేనే నగర వాసులకు ముంపు బాధ తప్పుతుంది. ఆ దిశగా అధికార యంత్రాంగం కసరత్తు చేయాల్సి ఉంది. -ఈనాడు, ఒంగోలు

పోతురాజు కాలువ

పోతురాజు కాలువ కట్టను ఆక్రమించి భారీ స్థాయిలో నిర్మాణాలు చేపట్టడంతో వరద నీరు సక్రమంగా పారకపోవడంతో నగరాన్ని ముంచెత్తుతున్న విషయాన్ని గుర్తించిన జిల్లా అధికార యంత్రాంగం సర్వేకు సిద్ధమైంది. ఒంగోలు నగర పరిధిలో కాలువ ప్రవహించే 10 కిలోమీటర్ల పరిధిలో ఎక్కడెక్కడ ఎలా ఉంది..? కాలువ కట్టలు ఎలా ఉన్నాయి..?, కంపచెట్లు, పూడికతో కాలువ ఎలా ఉంది? అనేది కలెక్టర్ రాజాబాబు అధ్యయనం చేయిస్తున్నారు. దీని కోసం హైదరాబాద్ నుంచి రెండు డ్రోన్లతోపాటు ఉపరితల సర్వే రప్పిస్తున్నారు. అసలు సమస్య ఏమిటి? పరిష్కారానికి ఏం చేయాలనే దానిపై అధ్యయనం చేస్తున్నారు. నగర పరిధిలోని కాలువ ఆక్రమణలతో ఎలా సన్నగా మారిపోయింది.. దాంతో ప్రవాహం తగ్గి ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయో గుర్తించనున్నారు. కేవలం అధ్యయనం చేసి వదిలేయకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకొంటేనే ముంపు ముప్పు తొలుగుతుంది.

నగరానికి దక్షిణాన ప్రవహించే నల్లకాలువ ఎక్కడికక్కడే ఆక్రమణలకు గురికావడంతో వరద నీరు పారక గురు, శుక్రవారాల్లో కొత్తపట్నం వైపు వెళ్లే వారికి అంతరాయం తప్పలేదు. చింతల టిడ్కో ఇళ్ల సమీపంలో ఓ వ్యక్తి కాలువను పూర్తిగా మట్టితో పూడ్చివేయడంతో వరద నీరు నిలిచిపోయింది. శుక్రవారం కలెక్టర్ రాజాబాబు, జేసీ గోపాలకృష్ణ, అధికారులు నల్లవాగు సమీపంలో ఆక్రమణకు గురైన స్థలాన్ని పరిశీలించారు. దీంతో అక్కడ పూడ్చిన స్థలాన్ని మరింత లోతుగా తవ్వించి నీరుపోయే విధంగా చర్యలు చేపట్టారు. ప్రభుత్వ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడంతో కాలువ పూర్తిగా ఆక్రమణలకు గురైంది. నల్లకాలువపై అధ్యయనం చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఆక్రమణలు తొలగించి నీరు పారేవిధంగా చూస్తే తమకు ముంపు బాధ తప్పుతుందని రైతులు కోరుతున్నారు. కాలువలతో ముంపు సమస్య ఉన్న విషయాన్ని గుర్తించి అధ్యయనం చేయిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కాలువల అభివృద్ధికి రూ.150 కోట్లతో పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు రూపొందించామన్నారు.

టిడ్కో ఇళ్ల సముదాయం వద్ద నల్లవాగు ఆక్రమణలను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజాబాబు, అధికారులు

జగదాంబకు జన నీరాజనం

కార్తీక శుక్రవారం సందర్భంగా పట్టణంలోని మార్కండేశ్వరస్వామి ఆలయంలో జగదాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా అమ్మవారిని వివిధ రకాల పూలతో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అధిక సంఖ్యలో వచ్చిన మహిళలు అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, మార్కాపురం పట్టణం

నిధుల దుర్వినియోగంపై డ్వామా పూర్వ పీడీకి తాఖీదు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథకం నిధుల దుర్వినియోగంపై డ్వామా పూర్వ పీడీ కె.శీనారెడ్డికి సంజాయిషీ తాఖీదు జారీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. సహకార శాఖకు చెందిన ఆయన పంచాయతీరాజ్‌శాఖకు డిప్యుటేషన్‌పై డ్వామా పీడీగా వచ్చారు. ఆ సమయంలో పొరుగు సేవల సిబ్బందిని ఇన్‌ఛార్జులుగా నియమించారు. డ్వామా కార్యాలయానికి చెందిన వాహన బిల్లులను ఆయన భార్య పేరిట పొందారు. రూ.1.84 కోట్ల పనులకు సంబంధించి పరిశీలన చేయకుండానే బిల్లులు జమ చేశారు. కొనకనమిట్ల మండల అప్పటి ఏపీవో రూ.40 లక్షల నిధుల దుర్వినియోగానికి పాల్పడితే రికవరీ తక్కువగానే చేసినట్లు ఫిర్యాదులందాయి. ఈయనపై వచ్చిన అభియోగాలపై 15 రోజుల్లో సంజాయిషీ ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు.

ఆయుధాలను పరిశీలిస్తున్న విద్యార్థులు

ఆకట్టుకున్న ఓపెన్‌హౌస్

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని పోలీసులు వినియోగించే ఆయుధాలపై జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఓపెన్‌హౌస్ నిర్వహించారు. కార్యక్రమాన్ని ఎస్పీ హర్షవర్ధన్ రాజు ప్రారంభించారు. పోలీసులు వినియోగించే వివిధ రకాల ఆయుధాలు, వాహనాలు, పరికరాలు, డాగ్‌స్క్వాడ్ బృందాలు, డ్రోన్ కెమెరాలు తదితర వాటిపై విద్యార్థులకు అధికారులు, సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసు జాగిలాలు ప్రదర్శించిన విన్యాసాలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డీఎస్పీలు ఆర్.శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, ఒంగోలు నేరవిభాగం

ప్రదర్శనలో పోలీసు జాగిలం విన్యాసం

కుంగిన వారధిపై ఎన్నెస్పీ సీఈ ఆరా

ఈనాడు కథనానికి స్పందన

దొనకొండ, న్యూస్‌టుడే: దొనకొండ మండలం దేశిరెడ్డిపల్లె సమీపంలోని సాగర్ కాలువపై ఉన్న వారధి కొంతమేర కూలిపోయి ప్రమాదకరంగా మారింది. స్థానిక ప్రజలు రాకపోకలకు పడుతున్న ఇబ్బందులపై 'ఈనాడు' ప్రధాన పత్రికలో శుక్రవారం 'కుంగిన వారధి.. దాటే దారేది? శీర్షికన చిత్ర కథనం ప్రచురితమైంది. దీనిపై ఎన్నెస్పీ ఉన్నతాధికారులు స్పందించారు. గుంటూరు ఎన్నెస్పీ చీఫ్ ఇంజినీర్ శ్యామ్‌ప్రసాద్ అధికారులకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నట్లు ఎన్నెస్పీ కురిచేడు డీఈ అక్బర్ బాషా తెలిపారు. రూ.1.80 కోట్లు మంజూరు చేస్తే టెండర్లు పిలిచి, కాలువకు నీటి విడుదల ఆగిన వెంటనే పనులు చేపడతామని వివరించినట్లు తెలిపారు. వంతెనపై రాకపోకలు సాగించవద్దని స్థానిక రైతులకు అవగాహన కల్పించామన్నారు. కొత్త వారధి నిర్మాణం జరిగేవరకు మరో వంతెన మీదుగా రాకపోకలు సాగించాలని ఆయన సూచించారు.

వరద.. ధరల బెడద

బహిరంగ విపణిలో పెరిగిన కూరగాయల రేట్లు

వారం వ్యవధిలో కూరగాయల ధరలు కొండెక్కాయి. తొలుత అల్పపీడనం, అనంతరం మొంథా తుపాను ప్రభావంతో కూరగాయల తోటలు దెబ్బతిన్నాయి. తుపాను కారణంగా మూడు రోజులపాటు కోతలు వీలుపడకపోవడంతో మార్కెట్లకు వచ్చే సరకు తగ్గిపోయింది. రహదారులపై వరదనీరు చేరి రవాణాకు ఇబ్బందులు రావడంతో అడపాదడపా వచ్చిన కూరగాయల ధరలు పెంచేశారు. -న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

ధరలు (కిలోకు రూ.లలో)

రకం	తుపానుకు ముందు	శుక్రవారం
దొండకాయలు	50	70
వంకాయలు	50	80
దోస	30	40
మునగ	90	130
పప్పుచిక్కుడు	100	180
క్యారెట్	55	70
పచ్చిమిర్చి	45	60
బెండకాయలు	40	55
కాలీఫ్లవర్	40	50
గోరుచిక్కుడు	40	65
టమాట	30	50
బీరకాయలు	50	70

సాధారణంగా అకుకూర కట్ట రూ.10లకు విక్రయిస్తారు. గురు, శుక్రవారాల్లో రూ.15 పలికింది. కొత్తపట్నం, సంత నూతలపాడు, యరజర్ల, కొరిశపాడు ప్రాంతాల నుంచి మార్కెట్‌కు ఆకుకూరలొస్తాయి. వర్షం మూలంగా కొన్ని ప్రాంతాల నుంచి స్వల్పంగా వస్తోంది. మార్టూరు మండలం నుంచి బీర, దొండ, కాకర, సొరకాయలు, అనంతపురం, దోన్, మదనపల్లి నుంచి టమాట, చెన్నై నుంచి క్యారెట్, బీట్‌రూట్, క్యాబేజీ, ఉర్లగడ్డలు తదితర ఉత్పత్తులొచ్చేవి. రవాణా సమస్యతో ఆలస్యంగా అందుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో కూరగాయల ధరలు సామాన్యులకు భారంగా మారాయి. రైతు బజార్లలో బయట మార్కెట్ కన్నా రూ.5 నుంచి రూ.10 తక్కువకు లభ్యమవుతుండగా, డిమాండు బట్టి ఇష్టానుసారంగా ధరలు పెంచేశారు.

గ్రానైట్ పరిశ్రమల సమస్యలపై సానుకూల స్పందన

చీమకుర్తి, న్యూస్‌టుడే: ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని గ్రానైట్ పరిశ్రమల సమస్యలపై రాష్ట్ర విద్యుత్తుశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సానుకూలంగా స్పందించారని గ్రానైట్ పరిశ్రమల యజమానుల సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ నెల 4న గనులశాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ముఖ్య కార్యదర్శి మీనా, డీఎంజీలతో సమావేశం నిర్వహించి సమస్యల పరిష్కారం దిశగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గ్రానైట్ తదితర చిన్నతరహా ఖనిజాల సీనరేజీ వసూళ్ల ఏఎంఆర్ ప్రైవేటు సంస్థ చేపట్టిన నేపథ్యంలో రాయల్టీ చెల్లింపులపై పరిశ్రమల యజమానులు, ప్రైవేటు సంస్థ మధ్య కొంతకాలంగా వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ విషయమై పరిశ్రమల యజమానులు, ఏఎంఆర్ సంస్థ ప్రతినిధుల మధ్య పలు దఫాలుగా జరిగిన చర్చలు ఫలించలేదు. మరోవైపు స్థానిక అవసరాలకు వినియోగించే మట్టి, కంకర, రాళ్లపై సీనరేజీ వసూళ్లు లేకుండా చర్యలు తీసుకోవాలని వివిధ వర్గాలు అధికార పార్టీ నాయకులతో కలిసి ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే విజయ్‌కుమార్, అధికారులకు వినతిపత్రాలిచ్చారు. శుక్రవారం మరో విడత సమావేశం ఏర్పాటుచేసి భవిష్యత్తు కార్యాచరణపై చర్చించుకోవాలని పరిశ్రమల యజమానులు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో మంత్రి గొట్టిపాటి నుంచి పిలుపు రావడంతో ఎస్ఎన్‌పాడు, పరుచూరు ఎమ్మెల్యేలు విజయ్ కుమార్, ఏలూరి సాంబశివరావులతో కలిసి పరిశ్రమల యజమానులు కలిశారు. సుమారుగా మూడు గంటలపాటు జరిగిన సమావేశంలో సీనరేజీ చెల్లింపుల విషయంలో ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రికి వివరించారు. స్లాబ్ విధానంలో ప్రైవేటు సంస్థకు అదనంగా తాము చెల్లింపులు చేయలేమని, ఎండీఎల్ మొత్తాలను మూడు నెలలపాటు చెల్లుబాటయ్యేవిధంగా వెసులుబాటు కల్పించాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి నవంబరు 4వ తేదీన సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కార దిశగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

విద్యుత్తుశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో ఎమ్మెల్యేలు విజయ్‌కుమార్, సాంబశివరావు, పరిశ్రమల యజమానులు

కనపర్తి వద్ద నీట మునిగిన రొయ్యల చెరువులు

రెండు వేల ఎకరాల్లో ఆక్వాకు దెబ్బ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: 'మొంథా' తుపాను ప్రభావంతో సంభవించిన వరదలు ఆక్వా సాగును నష్టాల్లోకి నెట్టింది. గుండ్లకమ్మ నది, నల్ల కాలువ ఉద్ధృతితో నాగులుప్పలపాడు మండలం కనపర్తి, అమ్మనబ్రోలు; ఒంగోలు మండలం చింతాయగారిపాలెం, దేవరంపాడు, గుండాయపాలెం, కొప్పోలు; కొత్తపట్నం మండలం ఈతముక్కల గ్రామాల్లో సుమారు రెండు వేల ఎకరాల్లోని రొయ్యల చెరువులు నీటి మునిగాయి. ఈ మేరకు జిల్లా మత్స్యశాఖ అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. సముద్ర తీరంలోని బకింగ్‌హాం కెనాల్ కూడా ఉద్ధృతంగా ప్రవహిస్తుండడంతో చెరువుల్లోకి నీటి ప్రవాహం పెరిగింది. ఫలితంగా రైతులకు ఎకరాకు రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల మేర నష్టం వాటిల్లింది.

విద్యుత్తు శాఖకు రూ.2.10 కోట్ల నష్టం

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో విద్యుత్తుశాఖకు రూ.2.10 కోట్ల నష్టం వాటిల్లింది. జిల్లావ్యాప్తంగా 164 విద్యుత్తు పరివర్తకాలు, 503 స్తంభాలు, 27 కిలోమీటర్ల మేర తీగలు దెబ్బతిన్నట్లు అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. వరద ముంపునకు గురైన నాగులుప్పలపాడు మండలం చదలవాడ, తిమ్మసముద్రం, ఒంగోలు మండలం త్రోవగుంట, టంగుటూరు మండలం జమ్ములపాలెం, ఒంగోలు డీ-4 సెక్షన్ పరిధిలోని విద్యుత్తు ఉపకేంద్రాలను శుక్రవారం ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు, అధికారులు పరిశీలించారు.

మొంథా గాయం... సత్వర సాయం!

న్యూస్‌టుడే, కలెక్టరేట్

జిల్లాలో 9,051 కుటుంబాలకు లబ్ధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మొంథా తుపాను సాయం కింద జిల్లాలో 9,051 కుటుంబాలకు లబ్ధి జరగనుంది. వీటిలో ఉపాధికి దూరమైన మత్స్యకార, చేనేత కుటుంబాలున్నాయి. వీరందరికీ ఉపశమనం కలిగించేందుకు సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న కుటుంబాలు 3,029 ఉండగా; మిగతా 6,022 కుటుంబాలు మత్స్యకార, చేనేతలున్నారు. వీరిలో మత్స్యకార కుటుంబాలకు 50 కిలోల బియ్యం, కిలో చొప్పున కందిపప్పు, పంచదార, ఉల్లిపాయలు, బంగాళదుంపలు, లీటరు వంటనూనె, ఇస్తుండగా, మిగిలిన వర్గాలకు నిత్యావసర సరకులతోపాటు 25 కిలోల చొప్పున బియ్యం ఇవ్వనున్నారు. జిల్లా స్థాయిలో ఒంగోలు మండలం చెరువుకొమ్ముపాలెంలో గురువారం నిత్యావసర సరకుల పంపిణీకి శ్రీకారం చుట్టారు. రెండో రోజైన శుక్రవారం సింగరాయకొండ మండలం పాకల, ఊళ్లపాలెం గ్రామాల్లోని తుపాను బాధితులకు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, జిల్లా వ్యాప్తంగా స్థానిక ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా పంపిణీ చేశారు.

బాధితులకు అందించే సరకులు

రూ.3 వేలు వరకు...

ఒంగోలు నగరంలోని లోతట్టు కాలనీ వాసులతోపాటు జిల్లాలోని 27 మండలాల్లో లోతట్టు ప్రాంతాలకు చెందిన వరద బాధితులను పునరావాస కేంద్రాల్లో నాలుగు రోజులపాటు ఆశ్రయం కల్పించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 125 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయగా; 3,029 కుటుంబాలకు చెందిన 9,335 మందికి ఆశ్రయం పొందారు. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి కుటుంబంలో సభ్యుల ఆధారంగా ఒక్కొక్కరికి కనీసం రూ.వెయ్యి, ఎందరున్నా గరిష్ఠంగా రూ.3 వేలు చొప్పున ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. తుపాను కారణంగా పునరావాసం పొందిన కుటుంబాలకు నిత్యావసర సరకులతోపాటు అదనంగా ఆర్థిక సాయం అందనుంది.

పొగాకు కిలో గరిష్ఠ ధర రూ.344

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని రెండు రీజియన్ల పరిధిలోని పొగాకు వేలం కేంద్రాల్లో శుక్రవారం 3,884 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. ఎస్‌బీఎస్ రీజియన్ పరిధిలోని కేంద్రాలకు 5,230 బేళ్లు రాగా 1,407; ఎస్ఎల్ఎస్ రీజియన్ పరిధిలోని కేంద్రాలకు 6,060 బేళ్లు రాగా 2,477 బేళ్లు తిరస్కరించారు. ఒంగోలు-2 వేలం కేంద్రంలో పొగాకు కిలో గరిష్ఠ ధర రూ.344 చొప్పున పలికింది.

పింఛన్ల పంపిణీకి రూ.125.19 కోట్ల విడుదల

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: నవంబరు పింఛన్లకు సంబంధించి జిల్లాలోని 2,83,704 మంది లబ్ధిదారులకు రూ.125.19 కోట్లు విడుదలైంది. జిల్లా వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో శనివారం ఉదయం 6 గంటల నుంచి పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు డీఆర్డీఏ అధికారులు అన్ని మండల కార్యాలయాలకు సమాచారం అందించారు.

నేడు ముఖ్యమంత్రి చేతుల మీదుగా సన్మానం

ఒంగోలు నగరం, గ్రామీణం, న్యూస్‌టుడే: మొంథా తుపానును సమర్థంగా ఎదుర్కొని ఒంగోలు నగరంలో ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకున్న ప్రజాప్రతినిధులు, అధికారులను సన్మానించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, కమిషనర్ డాక్టర్ కోడూరి వెంకటేశ్వరరావు, ఆర్డీవో లక్ష్మీప్రసన్నలకు సీఎంవో నుంచి సమాచారం అందింది. ఉండవల్లిలో శనివారం జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతులమీదుగా సన్మానంతో పాటు ప్రశంసాపత్రం ప్రదానం చేయనున్నారు.

బామ్మ కళ.. బొమ్మ భళా!

బాధ్యతల బరువు మోస్తూనే ఆమె ఉత్సాహంగా కుంచె పట్టారు. ముదిమి వయసులోనూ మనోహర చిత్రాలకు ప్రాణం పోశారు. చదివింది అయిదో తరగతే అయినా చేయి తిరిగిన చిత్రకారిణిలా మారారు. -న్యూస్‌టుడే, యర్రగొండపాలెం

తన సృజనకు పదును పెడుతున్న ఆ బామ్మ పేరు షేక్ హనీఫా. యర్రగొండపాలేనికి చెందిన ఆమె ఇప్పటికే మూడొందలకు పైగా చిత్రాలను గీసి భళా అన్పించుకున్నారు. ఇంటి పనుల్లో క్షణం తీరికలేకున్నా..ఖాళీ సమయాన్ని సృష్టించుకుని బొమ్మలు గీస్తున్నారు. ప్రకృతి సోయగాలు..పల్లె జీవనాలు..అతివల అందాలు..అరుదైన జీవాలు ఇలా ఎన్నో ఆమె చేతి నుంచి జాలు వారాయి. ఇంటికొచ్చే బంధువులు, మనుమరాళ్లకు తన కళను నేర్పిస్తూ..ఇష్టమైన చిత్రాలు గీసి బహుమతిగా అందించి ఉత్సాహం నింపుతున్నారు. సాధారణ పేపర్‌పైనే రంగులు మేళవించి అద్భుతాలు చేస్తున్న ఆ బామ్మ గారి వయస్సు 66 ఏళ్లు. చుట్టుపక్కల చిన్నారులు ఆ బామ్మగీసే చిత్రాలను ఆసక్తిగా గమనిస్తుంటారు.

చిత్రాలు గీస్తున్న హనీఫా

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

అన్ని కులాల (All Caste) అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు అన్ని కులాల (All Caste) అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' అన్ని కులాల (All Caste) అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతోపాటు సంబంధిత కుటుంబీకులు నేడు (01 నవంబర్ 2025 శనివారం), రేపు (02 నవంబర్ 2025 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.



మరిన్ని వివరాలకు
9154772006, 9154366099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

✪ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు సంబంధించిన వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన నంబర్లకు వాట్సాప్‌లో పంపవచ్చు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

(c) eenadu

శాంతించిన గుండ్లకమ్మ

నీటిని నిలిపేసిన తరువాత గుండ్లకమ్మ

తుపానుతో రెండు రోజుల పాటు ఉద్ధృతంగా ప్రవహించిన గుండ్లకమ్మ జలాశయం శుక్రవారం శాంతించింది. మంగళ, బుధ, గురువారాల్లో వారాల్లో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చిన నీటితో ఉద్ధృతంగా ప్రవహించిన గుండ్లకమ్మ శుక్రవారం నాటికి పూర్తిగా తగ్గిపోయింది. దీంతో జలాశయ గేట్లన్నీ మూసివేశారు. చిన్న చిన్న లీక్‌లతో 235 క్యూసెక్కుల నీరు మాత్రమే దిగువకు విడుదలవుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి 12 వేల క్యూసెక్కుల నీరు జలాశయంలోకి చేరుతోంది. ప్రస్తుతం జలాశయంలో 2.8టీఎంసీల నీరు నిల్వ ఉందని ఏఈ రామాంజనేయులు తెలిపారు.
–న్యూస్‌టుడే, మద్దిపాడు

తడిసిన ఉల్లి.. రైతన్న తల్లడిల్లి

- వర్షాలకు పొలాల్లోనే నానుతున్న పంట
- 500 ఎకరాల్లో పనికిరాకుండా పోయిన దిగుబడి

న్యూస్‌టుడే, యర్రగొండపాలెం:

ఎడతెరపిలేని వాన జల్లులకు తుపాను తోడవడంతో ఉల్లి పంట చేతికి అందకుండా పోయింది. వందల ఎకరాల్లోని ఉల్లిగడ్డలు కుళ్లిపోతున్నాయి. జిల్లాలోనే వై.పాలెం మండలం గురిజేపల్లె, బోయలపల్లెతోపాటు త్రిపురాంతకం మండలం నడిగడ్డలో ఉల్లిపంట సాగవుతోంది. ప్రస్తుతం పంట చేతికొచ్చేందుకు సిద్ధంగా ఉంది. పంట పీకి గట్లపై గడ్డలు ఆరబెట్టగా.. మరికొంత మంది గడ్డలు అమ్మేందుకు కల్లాల్లో ఆరబోశారు. కీలక దశలో రైతు పాలిట వర్షాలు అశనిపాతంలా మారాయి.

నీటి వసతి తక్కువ ఉన్నా..

జిల్లాలో 4.73లక్షల మంది రైతులు ఉండగా ఖరీఫ్‌లో ఈ-పంట నమోదు ప్రకారం దాదాపు 1.2లక్షల హెక్టార్లలో పంటలు సాగవుతున్నాయి. వీటిలో ప్రధానంగా వరి, కంది, పొగాకు, మిర్చి, పత్తి, అరటి ఉన్నాయి. పశ్చిమ ప్రకాశం ఉద్యాన పంటలకు పెట్టింది పేరు. నీటి వసతి తక్కువగా ఉన్నా.. అరటి, బొప్పాయి, మిర్చి పంటలు ప్రధానంగా సాగవుతాయి. జిల్లాలో ఎక్కడా లేనివిధంగా ఖరీఫ్‌లో యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఉల్లి పంట సాగవుతోంది. ఇక్కడ వై.పాలెం, త్రిపురాంతకం, పెద్దారవీడు మండలాల్లోని సుమారు 320మంది రైతులు 550ఎకరాలకు పైగా ఉల్లి పంట వేశారు.

కుళ్లిపోతున్నాయి

రెండు మండలాల్లో దాదాపు 500 ఎకరాలకు పైగా ఉల్లి పంట సాగైంది. ఇదంతా పనికిరాదని రైతులు తెలిపారు. ఉద్యానశాఖ అధికారులు పంట పరిశీలించి గడ్డ పనికి రాకుండా పోయిందని ధ్రువీకరించారు. ఈమేరకు ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు తెలిపారు.

దెబ్బతిన్న గడ్డలు

ఎకరాకు రూ.80 వేల నష్టం

ఒక్కో ఎకరాకు ఇప్పటిదాకా రూ.80వేల పెట్టుబడి పెట్టినట్లు రైతులు తెలిపారు. చేతికొచ్చిన పంట నోటిదాకా రాలేదని కన్నీరు పెడుతున్నారు. ఒక్క రూపాయి కళ్లచూడకుండా పంటంతా కుళ్లిపోయిందని గురిజేపల్లెకు చెందిన రైతులు కందుల కాశిరెడ్డి, రామిరెడ్డి తదితరులు వాపోయారు.

ఘనంగా సీతారాముల కల్యాణం

మార్కాపురం, న్యూస్‌టుడే: భగవాన్ సత్యసాయిబాబా శతవర్ష జయంతి వేడుకల్లో భాగంగా మార్కాపురంలోని సత్యసాయి సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామస్వామి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని ఎస్.ఎస్.నగర్‌లోని సత్యసాయి సేవా సమితి ట్రస్ట్ పర్యవేక్షణలో ప్రపంచ వ్యాప్తంగా సామాజిక, సేవా కార్యక్రమాల్లో భాగంగా సత్యసాయి సేవా మందిరంలో కల్యాణాన్ని ఏర్పాటు చేశారు. అర్చకులు ముందుగా ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం మందిరంలో ఏర్పాటు చేసిన కల్యాణ వేదికపై ఉత్సవ మూర్తులకు కల్యాణ క్రతువును అర్చకులు మంత్రోచ్ఛరణల మధ్య శోభాయమానంగా నిర్వహించారు. మార్కాపురం పట్టణంలోని సత్యసాయిబాబా భక్తులతో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సత్యసాయిబాబా సంఘం కన్వీనర్ శీలం రామకృష్ణారెడ్డి పర్యవేక్షించారు. కార్యక్రమంలో తాళ్లూరి వెంకట దుర్గారావు, చిత్తారి రంగనాయకులు, హరిహరరావు, డాక్టర్ చప్పల్లి కనకదుర్గ, కాళంరాజు రామకృష్ణ, వీరారావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ప్రత్యేక కాలనీ కోసం ఆందోళన

కలెక్టరేట్ వద్ద బాధితుల నిరసన

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: మద్దిపాడు మండలం రాచవారిపాలెం గ్రామంలో వరుసగా ముంపునకు గురవుతున్న మాదిగ పల్లెకు ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానిక కలెక్టరేట్ వద్ద శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము సుజన్ మాట్లాడుతూ, గుండ్లకమ్మ నది పరివాహ ప్రాంతంలోని రాచవారిపాలెం, మాదిగ పల్లె ప్రతిసారి ముంపునకు గురవడం వల్ల ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఇంటి స్థలాలు ఇచ్చి ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ పి.రాజాబాబుకు వినతిపత్రం అందజేసి సమస్యను వివరించారు. కార్యక్రమంలో ప్రతినిధులు కె.విజయకుమార్, డి.అప్పారావు, డి.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి బాధిత రైతునూ ఆదుకుంటాం

సజ్జ కంకులను పరిశీలిస్తున్న మంత్రి స్వామి, అధికారులు

మర్రిపూడి, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో పంట నష్టపోయిన ప్రతి రైతునూ కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి తెలిపారు. మండలంలోని అంకేపల్లి, రాజుపాలెం గ్రామాల్లో దెబ్బతిన్న సజ్జ పైరును శుక్రవారం అధికారులతో కలిసి పరిశీలించారు. కంకులు తడిసి రంగు మారిపోయాయని, బూజు పట్టాయని రైతులు వివరించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. జిల్లాలో 23 వేల హెక్టార్లలో సజ్జ, మొక్కజొన్న, పత్తి, వేరుశనగ, మిరప, వరి, పెసర, పొగాకు పంటలకు నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనాలు రూపొందించారని వెల్లడించారు. రంగుమారిన ధాన్యాన్ని ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ఒంగోలు నగరం జలమయమైందని, యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.

బురదజల్లే కార్యక్రమాలు మానుకోవాలి..

వర్షాలు కురుస్తున్న సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌లు రాత్రి, పగలు తేడా లేకుండా రాష్ట్రంలో పరిస్థితులను తెలుసుకుంటూ అధికారులను అప్రమత్తం చేశారన్నారు. ప్రకృతి వైపరీత్యాన్ని రాజకీయం చేయడం వైకాపా నేతలకు తగదన్నారు. చేతనైతే సహాయం చేయాలని, సూచనలు, సలహాలైనా ఇవ్వాలిగాని, విపత్కర పరిస్థితుల్లోనూ బురదజల్లే రాజకీయాలు చేయడం తగదన్నారు. మత్స్యకారులు, చేనేత కార్మికులకు నిత్యవసర సరకులు పంపిణీ చేసి ఆదుకున్నామన్నారు. ఈ సమావేశంలో కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, ఏడీఏ బాలాజీనాయక్, ఏవో వెంకటేష్, ఎంపీడీవో జగదీష్, తహసీల్దార్ జనార్దన్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

పురస్కారం అందుకుంటున్న మహబూబ్ వలీ

తుమ్మలచెరువు వాసికి అటల్ పురస్కారం

తర్లుపాడు: అటల్ భారత్ గౌరవ్ పురస్కారాన్ని మండలంలోని తుమ్మలచెరువుకు చెందిన షేక్ మహబూబ్ వలీ అందుకున్నారు. శుక్రవారం అసోం రాజధాని గౌహతిలో డిప్యూటీ స్పీకర్ నోమల్ మోమిన్, నుబుప అలీఖాన్ చేతుల మీదుగా తీసుకున్నారు. ఆయన గ్లోబల్ ప్రైమ్సస్ ఆఫ్ ఇండియా సేవా కమిటీ అధ్యక్షుడిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయన చేసిన సామాజిక సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

రంగనాయకస్వామి దర్శనాలకు అనుమతి

రాచర్ల: నల్లమల అటవీ ప్రాంతంలోని జీడి చెరువులో కొలువైన ప్రసిద్ధ నెమలిగుండ్ల రంగనాయక స్వామి దర్శనాలకు అనుమతి ఇస్తున్నట్లు ఆలయ ఈవో ఏ.నారాయణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. తుపాను కారణంగా గుండ్లకమ్మ ప్రమాదకరంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో గత వారం భక్తులను అనుమతించలేదని చెప్పారు. ప్రస్తుతం నది ప్రవాహం తగ్గడంతో శనివారం నుంచి స్వామివారి దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు.

చోరీ కేసులో నిందితులకు జైలు, జరిమానా

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: బంగారు ఆభరణాలు చోరీ చేసిన ఇద్దరు నిందితులకు సింగరాయకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు శుక్రవారం జైలు శిక్ష, జరిమానా విధించింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. 2021 జూన్‌లో టంగుటూరులోని రంగా బంగారు దుకాణంలో 596 గ్రాముల ఆభరణాలను కందుకూరు పట్టణానికి చెందిన అక్కల శివకోటయ్య, జరుగుమల్లి మండలం దావగూడూరుకు చెందిన కంకిపాటి నరేష్‌లు దోచుకెళ్లారు. బాధితుడు జలదంకి వెంకటరంగంశెట్టి ఫిర్యాదు మేరకు.. టంగుటూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. 2022 ఫిబ్రవరిలో అప్పటి ఒంగోలు డీఎస్పీ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్సై నాయబ్‌రసూల్ సిబ్బందితో వెళ్లి నిందితులను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. అనంతరం ఒంగోలు కోర్టు ఏపీపీ పాలపర్తి సుజాత, సింగరాయకొండ కోర్టు ఏపీపీ దేవరకొండ వరకుమారి న్యాయమూర్తి సమక్షంలో వాదనలు వినిపించారు. సరైన ఆధారాలను నిరూపించడంతో శివకోటయ్యకు రెండేళ్ల జైలు, రూ.3 వేలు జరిమానా, నరేష్‌కు 8 నెలలు జైలు, రూ.2 వేల జరిమానాను న్యాయమూర్తి వి.లీల శ్యాంసుదరి విధించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు మద్దిపాడు విద్యార్థులు

ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం మాల్యాద్రి, పాఠశాల సిబ్బంది

మద్దిపాడు, న్యూస్‌టుడే: మద్దిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాల్యాద్రి శుక్రవారం తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి వాలీబాల్ అండర్ 17 విభాగంలో మద్దిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న షేక్ జస్మద్దీన్ ఎంపికయ్యాడు. ఈ నెల పశ్చిమగోదావరి జిల్లాలో కొవ్వూరు జరిగే 69వ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొంటారు. అదేవిధంగా హ్యాండ్‌బాల్ విభాగంలో 10వ తరగతి చదువుతున్న జి.అభిరామ్ అండర్ 17 విభాగంలో ప్రకాశం జిల్లా టీమ్ తరపున తెనాలిలో జరిగే 69వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ వారు నిర్వహించే హ్యాండ్‌బాల్ పోటీల్లో జిల్లా తరపున ఆడతారని తెలిపారు. ఎంపికైనా వీరిని పీడీలు వనజ, సౌజన్య తదితర ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

పొగాకు పరిశ్రమలో అగ్ని ప్రమాదంపై విచారణ

పొగాకు పరిశ్రమలో నమూనాలు సేకరిస్తున్న అధికారుల బృందం

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: బీకేటీ పొగాకు పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాదంపై పూర్తి స్థాయిలో విచారణ చేపడుతున్నట్లు ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు తెలిపారు. సింగరాయకొండ మండలం కలికవాయ పరిధిలోని ఈ పరిశ్రమలో గత నెల 10వ తేదీన జరిగిన భారీ అగ్ని ప్రమాదంపై శుక్రవారం విజయవాడ ఫోరెన్సిక్ ప్రయోగశాల నిపుణుల బృందం డీఎస్పీ ఆధ్వర్యంలో నమూనాలు సేకరించింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. త్వరలో నిపుణులు పూర్తి స్థాయిలో పరీక్షలు నిర్వహిస్తారని, ప్రమాదానికి గల కారణాలు వెల్లడిస్తామన్నారు. పరిశ్రమలో విద్యుత్తు ప్రమాదమా లేక వేరే కోణంలో జరిగిందా అని దర్యాప్తులో వెల్లడవుతుందన్నారు. విచారణలో భాగంగా కాలిపోయిన విద్యుత్తు పరికరాలు, పొగాకు ఉత్పత్తుల నమూనాలను తరలించినట్లు తెలిపారు. పరీక్షల అనంతరం పూర్తి వివరాలు తెలియజేస్తామన్నారు. ఆయన వెంట ఎస్సై మహేంద్ర, సిబ్బంది, పరిశ్రమ మేనేజరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

50 శాతం రాయితీపై పశుదాణా పంపిణీ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: తుపాను సహాయక చర్యల్లో భాగంగా అర్హులైన పాడి రైతులకు 50 శాతం రాయితీపై పశు దాణా పంపిణీ చేయనున్నట్లు పశు సంవర్ధక శాఖ ఏడీ బసవ శంకరరావు తెలిపారు. ఒంగోలు మండలం యరజర్ల గ్రామంలో శుక్రవారం ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తుపాను దృష్ట్యా పశువుల్లో అంటువ్యాధులు ప్రబలకుండా అన్ని గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి మండలానికి 20 మెట్రిక్ టన్నుల సమీకృత దాణాను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

ఉప కలెక్టర్ సారూ.. కాస్త చూద్దురూ..

పేరుకే పెద్ద అధికారి కార్యాలయం అన్నట్లుగా ఉంది మార్కాపురం ఉప కలెక్టర్ కార్యాలయం పరిస్థితి. వర్షం వస్తే పైకప్పు నుంచి నీరు కారి కంప్యూటర్లు, బల్లలు తడవకుండా పట్టాలు కప్పాల్సి వస్తోంది. ఈ కార్యాలయాన్ని వందేళ్ల క్రితం తెల్లదొరలు కట్టారు. మూడేళ్ల కిందట సుమారు రూ.25 లక్షలు పెట్టి పూర్తి స్థాయిలో ఆధునికీకరించారు. అయినా వర్షాలకు పూర్తిగా కారుతోంది. చిన్న, భారీ వర్షం కురిసినా వర్షం నీరు కారి రికార్డులన్నీ తడుస్తున్నాయి. వర్షపు నీరు ఫ్లోరింగ్‌లో నిలిచిపోతోంది. దీంతో ఎత్తిపోయాల్సి వస్తోందని పలువురు తెలిపారు.
– న్యూస్‌టుడే, మార్కాపురం

తొమ్మిది మంది డిప్యూటీ ఎంపీడీవోలకు పోస్టింగులు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఖాళీగా ఉన్న తొమ్మిది మండలాలకు డిప్యూటీ ఎంపీడీవోలను నియమించారు. గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగోన్నతి ఇచ్చి పోస్టులను భర్తీ చేశారు. ఈ మేరకు కలెక్టర్ పి.రాజాబాబు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మండలాల వారీగా నియమితులైన వివరాలు ఇలా ఉన్నాయి.

పేరు	మండలం
పి.సాంబయ్య	పొన్నలూరు
సీహెచ్.వెంకటేశ్వర్లు	కనిగిరి
కె.హరిబాబు	ఒంగోలు
జి.రాఘవరావు	తర్లుపాడు
బీవీ.జనార్దన్‌రాజు	వెలిగండ్ల
యు.అరుణకుమారి	సంతనూతలపాడు
వి.శ్రీనివాసులు	పెద్దారవీడు
జి.స్వర్ణలత	మార్కాపురం
కె.శ్రీధరరావు	చీమకుర్తి

నేడు జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ జట్టు ఎంపిక

మద్దిపాడు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కారుమూడివారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా హ్యాండ్‌బాల్ జట్లను శనివారం ఎంపిక చేయనున్నట్లు జిల్లా స్కూల్‌గేమ్స్ కార్యదర్శులు డాక్టర్ చెక్క వెంకటేశ్వర్లు, ఏ శిరీషకుమారి శుక్రవారం తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా బాలికల అండర్ 17 జట్టుతో పాటు, అండర్ 14 బాలికల, బాలుర జట్లను కారుమూడివారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఎంపిక చేస్తామని తెలిపారు. శనివారం జరిగే ఈ ఎంపికకు వచ్చే ఉమ్మడి ప్రకాశం పరిధిలోని క్రీడాకారులు వారి వివరాలు, ఫోన్ నంబర్లతో పాటు ఎండీఎం అక్విటెన్స్ ఫామ్స్‌తో హాజరు కావాలని తెలిపారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

మర్రిపూడి, న్యూస్‌టుడే: పొలంలో పైరుకు నీరు పెట్టేందుకు వెళ్లిన ఓ మహిళ విద్యుదాఘాతంతో మృతి చెందిన సంఘటన మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గార్లపేట పంచాయతీ సిద్ధారెడ్డిపల్లికి చెందిన గిద్దలూరి సుబ్బులు (58), భర్త వెంకటేశ్వర్లుతో కలిసి మధ్యాహ్నం పొలానికి వెళ్లారు. భర్త పొలంలో మరో వైపు పనులు చేసుకుంటుండగా, ఆమె గడ్డి కోసి వరి పైరుకు నీరు పెట్టేందుకు మోటారు స్విచ్ వేసే క్రమంలో విద్యుదాఘాతానికి గురై కింద పడిపోయింది. గమనించిన వెంకటేశ్వర్లు దగ్గరకు వెళ్లి చూడగా.. అప్పటికే ఆమె మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు, విద్యుత్తు శాఖ ఏఈ సుబ్బారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం కనిగిరి వైద్యశాలకు తరలించినట్లు ఎస్సై రమేష్‌బాబు తెలిపారు.

పంట దెబ్బతిందని ఆత్మహత్యాయత్నం

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: మొంథా తుపానుతో సర్వం కోల్పోవడంతో ఓ యువ రైతు ఆత్మహత్యకు యత్నించారు. బాధితుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కటకానిపల్లెకు చెందిన యువ రైతు దూదేకుల రసూల్‌కు చెందిన ఏడు ఎకరాల మిర్చి పంట ఇటీవలి భారీ వర్షాలకు కొట్టుకుపోయి గులకరాళ్లు చేరాయి. దీంతో మనస్తాపానికి గురైన ఆయన శుక్రవారం పొలంలో పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించారు. అక్కడే ఉన్న బంధువులు వారించి మందు డబ్బా లాక్కున్నారు. తీవ్రంగా పంట నష్టపోయినా అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఆత్మహత్యకు యత్నించానని బాధితుడు వాపోయారు. చాలా పొలాల్లో పంటలు దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.

కారు ఢీకొని వృద్ధుడి దుర్మరణం


వెంకటరెడ్డి

ఒంగోలు నేర విభాగం, న్యూస్‌టుడే: రోడ్డు దాటుతుండగా కారు ఢీకొని వృద్ధుడు మృతిచెందిన సంఘటన ఒంగోలు త్రోవగుంట వద్ద శుక్రవారం జరిగింది. ఈ సంఘటనలో తాళ్లూరుకు చెందిన విశ్రాంత హెల్త్ ఇన్‌స్పెక్టర్ కర్నాటి వెంకటరెడ్డి(79) దుర్మరణం పాలయ్యారు. తాలూకా పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. త్రోవగుంట సమీపంలోని కల్యాణ మండపంలో జరుగుతున్న వివాహానికి వెంకటరెడ్డి హాజరయ్యారు. అనంతరం ఒంగోలు వెళ్లి మందులు తీసుకుని వెళదామని జాతీయ రహదారిని దాటుతుండగా గుంటూరు నుంచి చెన్నై వెళ్తున్న కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వెంకటరెడ్డి అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం తెలిసిన వెంటనే తాలూకా పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహాన్ని జీజీహెచ్‌కు తరలించారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

తాళ్లూరులో విషాద ఛాయలు: తాళ్లూరు, న్యూస్‌టుడే : తాళ్లూరు నివాసి, మృతుడు కర్నాటి వెంకటరెడ్డి (మలేరియా వెంకటరెడ్డి) మొదట కనిగిరి ప్రాంతానికి చెందిన వ్యక్తి. యాభై సంవత్సరాల క్రితం తాళ్లూరుకు వచ్చి ఇక్కడి పీహెచ్‌సీలో దాదాపు 30 సంవత్సరాలకుపైగా మలేరియా అధికారిగా పనిచేసి తాళ్లూరులోనే స్థిరపడ్డారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులుగా, బ్యాంకులకు వచ్చే ప్రజలకు అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తూ అందరిలో గుర్తింపు పొందారు. ఆయన మరణంతో తాళ్లూరు గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు చిలకల సుబ్బారెడ్డి, ఐ.వెంకటరెడ్డి, ఆర్యవైశ్య సంఘ నాయకుడు పి.రవికుమార్, ఇతరులు విచారం వ్యక్తం చేశారు.

దెబ్బతిన్న వాహనాలు

ట్రాక్టర్‌ను ఢీకొన్న కారు

- చోదకుడికి గాయాలు

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: త్రిపురాంతకం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ఉన్న వంతెన వద్ద శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కడప నుంచి నరసరావుపేటకు వెళుతున్న కారు..కర్నూలు వైపు వెళుతున్న ట్రాక్టర్‌ను ఎదురుగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ట్రాక్టర్ ఇంజిన్ ముందు భాగం టైర్లు విడిపోయి ఎగిరిపడ్డాయి. కారు ముందు భాగం నుజ్జు నుజ్జయింది. ఈ ఘటనలో ట్రాక్టర్ నడుపుతున్న సిద్దయ్యకు స్వల్ప గాయాలు కాగా.. కారు చోదకుడికి ఎలాంటి గాయాలు కాలేదు. విషయం తెలుసుకున్న ఎస్సై శివ బసవరాజు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం హైవే అంబులెన్స్‌లో ట్రాక్టర్ డ్రైవర్ సిద్దయ్యను ఆసుపత్రికి తరలించారు.

దూషణ కేసులో జైలుశిక్ష

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: దూషించి బెదిరించినట్లు నమోదైన కేసులో నిందితుడు ఒంగోలుకు చెందిన తన్నీరు పవన్ కుమార్‌కు ఒంగోలు ఎస్సీ, ఎస్టీ వేధింపుల విచారణ కేసుల ప్రత్యేక న్యాయస్థానం, ఏడో అదనపు జిల్లా జడ్జి టి.రాజావెంకటాద్రి జైలుశిక్ష విధించారు. కేసు వివరాల ప్రకారం.. నిందితుని కుమారుడు, ఫిర్యాది పున్నయ్య కుమారుడు పాఠశాలలో ఒకే తరగతి చదువుతున్నారు. వార్దిరూ ఆటలాడుకుంటూ గొడవ పడి కొట్టుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న పవన్‌కుమార్ ఫిర్యాది పున్నయ్య కుమారుడిని కొట్టి నిర్బంధించాడు. దీన్ని ప్రశ్నించటంతో ఆగ్రహించిన నిందితుడు ఆయనను కులం పేరుతో దూషించి బెదిరించినట్లు పోలీసులు కేసు నమోదుచేశారు. దర్యాప్తు చేసి పోలీసులు కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. విచారించిన జడ్జి నిందితునిపై నేరం రుజువైనందున మూడేళ్ల జైలుశిక్ష విధించారు. రూ.17వేలు జరిమానా వేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై.ప్రశాంతి కుమారి ప్రాసిక్యూషన్ నిర్వహించారు. కేసు నమోదు మొదలు విచారణ పూర్తయ్యేవరకు కృషి చేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు అభినందించారు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్ల ధర 100 గుడ్లకు రూ. 575 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.96/-.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 124, రిటైల్ లైవ్ - 151, చికెన్ విత్ స్కిన్ - 219, చికెన్ స్కిన్‌లెస్- 249

EENADU Classifieds

BUSINESS SERVICES
WANTED
REAL ESTATE
FLAT FOR SALE
PROPERTY FOR SALE
Urgent Sale Brand New 4 Star FC Hotel 27 Cr Tourism Hotspot Alleppey Kerala. ✆ 70346 08000, 88482 52330.
JOBS
PLOT FOR SALE
గమనిక
97011 12824 ఒంగోలు 80087 09902 మార్కాపురం 80081 11050
B&W : రూ. 500 Colour : రూ. 700
ప్రకటనలపై 5% GST వర్తించును

మార్కాపురం

•మార్కాపురం • గిద్దలూరు • యర్రగొండపాలెం

ఉత్సాహంగా చిత్రలేఖనం పోటీలు

కంభం, న్యూస్‌టుడే : స్థానిక ఆల్ఫా ఉన్నత పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీలు ఉత్సాహంగా జరిగాయి. 'మన పండగలు' అనే అంశంపై నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు అందమైన చిత్రాలు గీశారు. పి.వి.ఎల్.ఎస్. కీర్తి (10వ తరగతి), పి.లాస్య (9వ తరగతి), సీహెచ్ సంస్కృత (8వ తరగతి) మొదటి మూడు బహుమతులు గెలుపొందారు. వారికి ఉపాధ్యాయులు మస్తాన్, భాగ్యలక్ష్మి, కిరణ్, రాజశేఖర్ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

మార్కాపురం పట్టణం: బహుమతులు సాధించిన వారితో రెడ్డి జూనియర్ కళాశాల సిబ్బంది

మార్కాపురం పట్టణం: పట్టణంలోని రెడ్డి జూనియర్ కళాశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. 'ప్రకృతి అందాలు' అనే అంశంపై నిర్వహించగా, ఎం.గీతాంజలి మొదటి, బి.సాహితీ రెండో, ఎన్.లావణ్య మూడో బహుమతి గెలుచుకున్నారు. వారికి కళాశాల ప్రిన్సిపల్ ఆర్.గాయత్రి, ఇతర సిబ్బంది బహుమతులు అందజేసి అభినందించారు.

పొదిలి: పొదిలి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ' మీకు ఇష్టమైన పండుగ' అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల పండుగలకు అద్దంపట్టేలా చక్కని చిత్రాలను గీశారు. మొదటి బహుమతి తాళ్లూరి సనూతి (10వ తరగతి), రెండో బహుమతి కోమల దీప్తి (10వ తరగతి), మూడో బహుమతి సీహెచ్.శరోన్‌రాణి గెలుచుకున్నారు. వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె.రోజారాణి, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

పొదిలి : బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయిని రోజారాణి

వాగుల చిక్కు..వానొస్తే బిక్కుబిక్కు

న్యూస్‌టుడే, పొదిలి :

చిన్నపాటి వర్షమొస్తే చాలు అక్కడి గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతున్నాయి. వాగులన్నీ చప్టాలను ముంచెత్తడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోతున్నాయి. అత్యవసర వైద్యం కూడా పొందని దుస్థితి నెలకొంటోంది.

బట్టువారిపల్లి చప్టా వద్ద ఉద్ధృతంగా వాగు

పొదిలి నుంచి పశ్చిమ ప్రాంతానికి అనుసంధానంగా ఉండే రహదారుల్లోని నేల చప్టాలతో అవస్థలు తప్పడం లేదు. చిన్న వర్షం పడినా పొదిలి-మార్కాపురం మార్గంలోని బట్టువారిపల్లి వాగు రహదారిని ముంచెత్తుతోంది. మూగచింతల, సిద్ధవరంపై ప్రాంతాల్లో పడిన వర్షం నీరు ఈ వాగులో చేరి చప్టాపై నుంచి ప్రవహిస్తోంది. గతంలో ఈ వాగులో ఓ ఆటో, ద్విచక్రవాహనం కొట్టుకుపోయాయి. గతేడాది వర్షాకాలంలో ఈ వాగు వద్దే కనిగిరి ఆర్టీసీ బస్సు అదుపు తప్పింది. మూడు రోజుల క్రితం పడిన వర్షానికి ఈ మార్గంలో రోజంతా రాకపోకలు స్తంభించాయి. పొదిలి-దర్శి మార్గంలోని మల్లవరం చప్టా వద్దా ఇదే పరిస్థితి నెలకొంటోంది. సూదనగుంట, రామాపురం ప్రాంతాల్లో భారీ వర్షం పడితే చప్టా మునిగి రాకపోకలు నిలిచిపోతున్నాయి. సూదనగుంట- తుమ్మగుంట గ్రామాల మధ్య ఉన్న నేల చప్టా కూడా తరచూ జలమయమవుతోంది. కొనకనమిట్ల అడ్డరోడ్డు నుంచి దొనకొండ వెళ్లే మార్గంలో రెండుచోట్ల చప్టాలపై వంతెనలు నిర్మించాల్సి ఉంది. ఆయా మార్గాల్లో చప్టాల స్థానంలో వంతెనలు నిర్మించాలని దశాబ్దాలుగా ప్రభుత్వాలను కోరుతున్నా పట్టించుకోవడం లేదు. కూటమి ప్రభుత్వం స్పందించి చప్టాలపై వంతెనలు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

❖ దిగ్బంధంలో గ్రామాలు

పేదలకు మానవతా సంస్థ చేయూత

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి మానవతా సేవా సంస్థ ప్రతినిధులు పేదలకు నిత్యావసర సరకులు అందజేశారు. పి.నరేంద్ర, చింతగుంట్ల అయ్యన్న, ఎస్.సాల్మన్ కుటుంసభ్యులకు దాత, ఏపీఆర్ గ్రూప్స్ అధినేత ఆవుల కృష్ణారెడ్డి సరకులు పంపిణీ చేశారు. మానవతా సంస్థ ప్రతినిధులు సుబ్బారెడ్డి, యల్లమందారెడ్డి, అశోక్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు

ప్రశాంతంగా ఏపీ ఎన్జీవో ఎన్నికలు

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం తాలూకా యూనిట్ ఏపీఎన్జీవో సంఘం (గెజిటెట్, నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్) ఎన్నికలు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి. స్థానిక ఏపీఎన్జీవో సంఘం కార్యాలయంలో నామినేషన్లను స్వీకరించారు. యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులుగా బి.వి.శ్రీనివాసశాస్త్రి, జె.రవికిరణ్ ఎన్నికయ్యారు. అసోసియేట్ అధ్యక్షులుగా కె.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా సి.రామచంద్రారెడ్డి, ఆర్.వి.సుబ్బారావు, వి.బాలవిజయకుమారి, జి.వి.నాగమోహన్‌లను ఎన్నుకున్నారు. కార్యనిర్వాహక కార్యదర్శిగా సీహెచ్.వేణుగోపాల్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా ఎం.లతశ్రీ, బి.భరత్‌రాజ్, జి.సరస్వతి, బి.నాగార్జున, కోశాధికారిగా వై.రమేష్‌లను ఎన్నుకున్నారు.

గ్రామాల్లో శాస్త్రవేత్తల పర్యటన

పొదిలి, న్యూస్‌టుడే: ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు శుక్రవారం పొదిలి మండలంలోని సల్లూరు, తలమళ్ల, మూగచింతల గ్రామాల్లో పంటలను పరిశీలించారు. దెబ్బతిన్న వరి, కంది, సజ్జ, మినుము పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి శాస్త్రవేత్తలు డా.సీహెచ్.వరప్రసాద్, డా.టి.వెంకటేశ్వరరెడ్డి వివరించారు. కొనకనమిట్ల: గొట్లగట్టు, నాగంపల్లి, చినమనగుండం గ్రామాల్లో దెబ్బతిన్న బొబ్బర్లు, ఇతర పంటలకు ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం, దర్శి కృషి విజ్ఞాన్ కేంద్రం శాస్త్రవేత్తలు వరప్రసాద్, వెంకటేశ్వరరెడ్డి, ఏవో ప్రకాష్ తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా బొబ్బర్లు, మినుము పంటల సంరక్షణపై సూచనలు చేశారు.

రైతులతో మాట్లాడుతున్న ఎరిక్షన్‌బాబు

బాధిత రైతులకు అండగా ప్రభుత్వం

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని తెదేపా నియోజకవర్గ బాధ్యుడు గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. ఆయన శుక్రవారం కుటుంబలైలో పర్యటించి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి రైతులకు పరిహారం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అక్కడి నుంచే ఆయన జిల్లా కలెక్టర్ రాజాబాబుతో చరవాణిలో మాట్లాడారు. స్పందించిన కలెక్టర్ కనిగిరి దోర్నాల మండలంలో దెబ్బతిన్న పొలాలను పరిశీలిస్తానని చెప్పారని ఆయన రైతులకు వివరించారు. ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ రైతు దూదేకుల రసూల్‌ను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు షేక్ మాబు, నాయకులు కాశయ్య, సుబ్బారెడ్డి, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

భాజపా ప్రతినిధి బృందం...

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: తుపాను వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మార్కాపురం భాజపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి కృష్ణారావు కోరారు. గురువారం నికరంపల్లి, జమ్మనపల్లి, వేములకోట గ్రామాల్లో భాజపా ప్రతినిధి బృందం సందర్శించింది. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు డైరెక్టర్ ఎస్.ప్రవీణ్, శేషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని ఏకతాటిపైకి తెచ్చిన పటేల్

కంభం, న్యూస్‌టుడే : దేశ నిర్మాణంలో దివంగత సర్దార్ పటేల్ చేసిన సేవలు మరువలేనివని సీఐ మల్లికార్జున అన్నారు. జాతీయ ఏక్తా దివస్ కార్యక్రమంలో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి గురుకుల పాఠశాల వరకు శుక్రవారం పోలీసులు, విద్యార్థులు ఐక్యత పరుగు నిర్వహించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఆయన మాట్లాడుతూ దేశాన్ని ఏకతాటి పైకి తెచ్చిన మహనీయుడు పటేల్ అని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్సై నరసింహారావు, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: ఏక్తా దివస్ సందర్భంగా త్రిపురాంతకేశ్వర ఆలయ సమీపంలో విద్యార్థులు, పోలీస్ సిబ్బందితో కలిసి కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. అనంతరం సీఐ అస్సాన్ మాట్లాడుతూ ఐక్య మనిషి పటేల్ అని కొనియాడారు. అనంతరం ఐక్యత పరుగు నిర్వహించారు. ఎస్సై శివబసవరాజు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం : పరుగుతీస్తున్న విద్యార్థులు, సీఐ అస్సాన్

పరుగు తీస్తున్న సీఐ మల్లికార్జున, ఎస్సై నరసింహారావు తదితరులు

పొదిలి: పొదిలిలో శుక్రవారం పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పెద్దబస్టాండ్ కూడలిలో ఎస్సై వి.వేమన ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కొనకనమిట్ల ఎస్సై శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

యర్రగొండపాలెం పట్టణం : యర్రగొండపాలెంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఏక్తా దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపల్ శ్రీధర్‌నాయుడు, వైస్ ప్రిన్సిపల్ ప్రదీప్, రామకోటయ్య పాల్గొన్నారు.

గిద్దలూరు పట్టణం: పట్టణంలో భాజపా నాయకులు పటేల్ జయంతి వేడుకలు నిర్వహించారు. పార్టీ నాయకులు డా.జె.వి.నారాయణ, రామాంజనేయులు, పుల్లయ్య, వెంకటేశ్వర్లు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సరకులు పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు

ఆపన్నులకు సరకుల అందజేత

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: మండలంలోని పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందిన బాధితులకు శుక్రవారం రాత్రి నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు జి.ఉమ్మడివరం, లేళ్లపల్లి గ్రామాల్లో సుమారు వందమందికి బియ్యం, కందిపప్పు, నిత్యావసర సరకులను అధికారులు, స్థానిక నాయకులు అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణమోహన్, ఎంపీడీవో రాజేశ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ కిరణ్, తెదేపా మండల అధ్యక్షుడు వరరాజు, సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి, రామిరెడ్డి, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న కళాశాల అధ్యాపకులు, సిబ్బంది

వృద్ధాశ్రమంలో దుప్పట్ల పంపిణీ

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : దివంగత నేత పిడతల విజయకుమార్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఎస్వీ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది శుక్రవారం పీఆర్‌కాలనీలోని సంజీవని వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ చేశారు. నిర్వాహకులకు మిక్సీ, భోజనం, పండ్లు అందజేశారు. కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ డా.ఆర్.పోలిరెడ్డి, మురళీకృష్ణ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎట్టకేలకు ఏపీఎం నియామకం

కొమరోలు గ్రామీణం, న్యూస్‌టుడే: గత మూడు నెలలుగా ఖాళీగా ఉన్న వెలుగు ఏపీఎం పోస్టు ఎట్టకేలకు భర్తీ అయ్యింది. పామూరులో విధులు నిర్వహిస్తున్న గంటా విద్యాసాగర్ కొమరోలు వెలుగు ఏపీఎంగా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఉన్న రఘునాథ్ బాబు బేస్తవారపేటకు బదిలీపై వెళ్లడంతో ఇన్‌ఛార్జులతోనే కాలం గడుపుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తనవంతు కృషి చేయనున్నట్లు తెలిపారు.

పరవళ్ల మధ్య వేట.. మృత్యువుతో ఆట

గుండ్లకమ్మ నదిలో వారు మృత్యువుతో ఆటాడుతున్నారు. ప్రమాదకర ప్రవాహంలో ఇలా చేపల కోసం వేటాడుతున్నారు. శుక్రవారం కొందరు యువకులు యర్రబాలెం కతువ వద్ద ఈ దుస్సాహసానికి ఒడిగట్టారు. ప్రవాహంలో కొట్టుకుపోతున్న భారీ చేపలను పట్టుకునేందుకు ఇలా ముప్పుతో చెలగాటమాడుతున్నారు. – న్యూస్‌టుడే, కంభం

రహదారికి కోత.. బస్సుల్లేక కలత

రహదారి కొట్టుకుపోవడంతో ఆ మార్గంలో నడిచే బస్సులు నిలిచిపోయాయి. ఇటీవలి వర్షాలకు సంగపేట - జేబీకే పురం మధ్య రైల్వే వంతెన కింద ఉన్న రోడ్డు ధ్వంసమైంది. దీంతో బస్సులను అధికారులు నిలిపివేశారు. ఈ నేపథ్యంలో గిద్దలూరు ఆర్టీసీ డిపో మేనేజర్ మౌనిక శుక్రవారం ఆ ప్రాంతాన్ని పరిశీలించి, రోడ్డుకు మరమ్మతులు చేయిస్తే బస్సులు నడుపుతామన్నారు. ఆ మార్గంలోని 15 గ్రామాల వారు ఇబ్బందులు పడుతున్నారు. – న్యూస్‌టుడే, రాచర్ల

వరదలకు దారి తారుమారు

మండలంలోని యర్రబాలెం సమీపంలో గుండ్లకమ్మ వాగు వద్ద రహదారి కోతకు గురైంది. ఈ రోడ్డును రూ.1.5 కోట్లతో నిర్మిస్తున్నారు. ఇప్పటికే కొంతమేర పనులు పూర్తి చేశారు. తారు పోసి రోడ్డును బాగు చేయాల్సిన తరుణంలో వాగు ముంచెత్తడంతో కొట్టుకుపోయింది. అధికారులు బాగు చేయించి రాకపోకలు సాగేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కంభం

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
గిదలూరు పట్టణం : 8008574135
యర్రగొండపాలెం : 8008552658

కొనకనమిట్ల, న్యూస్‌టుడే:

?: సిద్ధవరం పంచాయతీలోని చేరెడ్డిపల్లె వీధులు బురదమయంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది.

– రామయ్య, చేరెడ్డిపల్లె

✓: పారిశుద్ధ్య పనులు వెంటనే చేయిస్తాం.

– శ్రీదేవి, ఈవోఆర్డీ

కార్మిక చట్టాలు అమలు చేయకుంటే ఉద్యమం

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: వై.పాలెంలో ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సీపీఐ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ జెండాను నాయకులు ఎగరవేశారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, చెన్నయ్య, కృష్ణగౌడ్, సాంబయ్య, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం: స్థానిక సీపీఐ కార్యాలయంలో కార్మిక నాయకులు మల్లికార్జున, సీపీఐ జిల్లా నాయకులు శ్రీనివాస్ ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మికులకు కొండంత అండగా ఏఐటీయూసీ నిలుస్తోందన్నారు. కార్మిక రక్షణ చట్టాలు అమలు చేయకుంటే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. నాయకులు ఖాశిం, పవన్ కుమార్, దాదాసాహెబ్, మరియదాసు, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం: పట్టణంలో ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి షేక్ కాశిం మాట్లాడుతూ ఒప్పంద కార్మికులను తక్షణమే క్రమబద్ధీకరించాలన్నారు. నాయకులు దుప్పట్ల కాశయ్య, శ్రీనివాసులు, తిరుపతయ్య, వెంకటేశ్వర్లు, కార్మికులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం పట్టణం : జెండా ఎగుర వేస్తున్న నాయకులు

జిల్లాస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని సాయిబాలాజీ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మస్తాన్‌వలీ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని జడ్పీబాలుర ఉన్నత పాఠశాలలో డివిజన్‌స్థాయి పోటీల్లో పాఠశాలకు చెందిన ఉదయకాంతి, లతిక, దివ్యశ్రీరెడ్డి, దీపక, అస్మ, త్రిభువనశ్రీ, అభిలాష్, ముస్తఖీమ్‌లు యోగా, చెస్, షెటిల్, బ్యాడ్మింటన్ పోటీల్లో సత్తాచాటి జిల్లాస్థాయికి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వారికి పలువురు అభినందనలు తెలిపారు.

ప్రతిభ చాటిన విద్యార్థులు

పాఠశాలల తనిఖీ

రాచర్ల, న్యూస్‌టుడే : మండలంలోని యడవల్లి జడ్పీ ఉన్నత, రంగారెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలను ఎంఈవో -1 మొయినుద్దీన్ శుక్రవారం పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. దస్త్రాలు పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బేస్తవారపేట: మండలంలోని సలకలవీడు ప్రాథమికోన్నత, సోమవారపేట ప్రాథమిక పాఠశాలలను ఎంఈవోలు మధుసూదన్‌రెడ్డి, సి.వి రమణారెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని పలు దస్త్రాలను తనిఖీ చేశారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు.

చెరువులు కళకళ.. పంటలు వెలవెల

న్యూస్‌టుడే, మార్కాపురం, యర్రగొండపాలెం, పుల్లలచెరువు :

మొంథా తుపాన్‌తో మార్కాపురం డివిజన్‌లో ఆయకట్టు చెరువులు జలకళ సంతరించుకున్నాయి. ఈ ప్రాంతంలో దాదాపు 15 ఏళ్ల నుంచి ఏ ఒక్క చెరువుకు కనీసం 20 శాతం మేర వరద నీరు రాలేదు. జలవనరుల శాఖ డివిజన్ కార్యాలయం పరిధిలో మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు, దర్శి (దొనకొండ మండలంతో కలిపి)లో 420 వరకు ఆయకట్టు చెరువులున్నాయి. ఎడతెగని వర్షాలకు సుమారు 400 చెరువుల్లోకి 70 శాతం వరకూ నీరు చేరింది. సుమారు 150 చెరువులు 90 శాతం నీటితో కళకళలాడుతున్నాయని అధికారులు చెప్పారు. మార్కాపురం చెరువుకి 80 శాతం నీరు వచ్చిందన్నారు. కోలభీమునిపాడు, బొందలపాడు, పెద్ద నాగులవరం, వేములకోట, బోడపాడు గ్రామాల్లోని చెరువులు పూర్తిగా నిండాయి. పెద్దయాచవరం, తిప్పాయపాలెం చెరువుల పరిస్థితి కూడా ఆశాజనకంగా ఉంది. తర్లుపాడు మండలంలో తుమ్మలచెరువు, పోతలపాడు, గానుగపెంట, చెన్నారెడ్డిపల్లె, గొల్లపల్లి, గండ్లోపల్లి, రాగసముద్రం, ఓబయపల్లి, బుడ్డపల్లిలోని చెరువుల పరిస్థితి కూడా ఆశాజనకంగా ఉంది.

❖ అలుగు పారుతున్న జల వనరులు

పుల్లలచెరువు: పరవళ్లు తొక్కుతున్న నరజాముల పెద్ద చెరువు

వైపాలెం పరిధిలో..

యర్రగొండపాలెం నియోజకవర్గం పరిధిలో భారీ వర్షం పడటంతో వాగులు వంకలు ఏకమయ్యాయి. వై.పాలెం ఇరిగేషన్ సబ్ డివిజన్ పరిధిలో 66 చెరువులుండగా, 30 చెరువులు నిండి అలుగు పారుతున్నాయి. మరో 20 చెరువులు సగం నిండాయి. రెండు దశాబ్దాలుగా అలుగుపారని జల వనరులు కూడా నిండుకుండల్లా మారాయి. గండిచెరువు, బొమ్మలాపురం చెరువు, నరజాముల పెద్ద చెరువు పొంగిపొర్లుతున్నాయి.

మార్కాపురం : తిప్పాయపాలెం చెరువులో వరద నీరు

(c) eenadu

కనిగిరి

• కనిగిరి • దర్శి • కొండపి

చిత్ర లేఖనం.. సృజనకు రూపం

కనిగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై ఏర్పాటు చేసిన చిత్రలేఖనం పోటీల్లో పలువురు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. డి.తేజస్విని, పి.ఆరాధ్య, షాబియా జుల్హా అనే విద్యార్థినులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వీరికి ప్రధానోపాధ్యాయురాలు కె.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, శ్రీనివాసరావు, పద్మశ్రీ, యశోద, భాగ్యలక్ష్మి, గురుపద్మలత, మనీషా తదితరులు బహుమతులు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయినులు

1,409 పొగాకు బేళ్ల కొనుగోలు

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: కొండపి వేలం కేంద్రంలో శుక్రవారం కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.343 పలికిందని నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు. బోర్డు పరిధిలోని కామేపల్లికి చెందిన రైతులు 1,149 బేళ్లను అమ్మకానికి తీసుకురాగా, అందులో 909 కొనుగోలు చేశారు. మిగిలిన 240 బేళ్లను వివిధ కారణాలతో తిరస్కరించారు. కిలో పొగాకు కనిష్ఠ ధర రూ.70 పలికిందన్నారు. ▶ టంగుటూరు: టంగుటూరు పొగాకు వేలం కేంద్రంలో కిలో గరిష్ఠ ధర రూ.342 పలికింది. తూర్పు నాయుడుపాలెం, కాకుటూరివారిపాలెం గ్రామాలకు చెందిన రైతులు 772 బేళ్లను తీసుకురాగా.. 500 బేళ్లను కొనుగోలు చేశారు. 272 బేళ్లు వివిధ కారణాలతో తిరస్కరించారు. కనిష్ఠ ధర రూ.70, సరాసరి ధర రూ.202 పలికినట్లు పొగాకు వేలం కేంద్రం ఇన్‌ఛార్జి ప్రశాంత్ తెలిపారు.

రోడ్ల పునర్నిర్మాణ వ్యయంపై సమగ్ర నివేదిక

టంగుటూరు, న్యూస్‌టుడే: తుపాను ధాటికి కొండపి నియోజకవర్గంలో దెబ్బతిన్న రోడ్ల పునర్నిర్మాణానికి అయ్యే ఖర్చుపై సమగ్ర నివేదిక రూపొందించాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అధికారులను ఆదేశించారు. తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పూర్తిగా, పాక్షికంగా దెబ్బతిన్న బీటీ, సీసీ రోడ్లు, వంతెనలు, కల్వర్టులను గుర్తించాలన్నారు. వ్యవసాయానికి అనుబంధమైన డొంకరోడ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. పూర్తిగా దెబ్బతిన్న వాటి స్థానంలో కొత్తవి నిర్మించేందుకు శరవేగంగా నివేదికలు తయారు చేయాలని సూచించారు. పంచాయతీరాజ్ ఎస్ఈ అశోక్, ఈఈ విజయ్‌కుమార్, డీఈ రవిబాబు, ఆర్అండ్‌బీ ఎస్ఈ రవి నాయక్, ఈఈ కె.గోపీనాయక్, డీఈ జాన్‌వలి, జేఈ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ అధికారులతో మాట్లాడుతున్న మంత్రి స్వామి

అన్నదాతలకే కష్టమొంథా!

☛ ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వేడుకోలు

న్యూస్‌టుడే, తాళ్లూరు

రైతులు ఎంతో శ్రమకోర్చి వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు మొంథా తుపాను ధాటికి వర్షార్పణమయ్యాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం, ఈదురు గాలులవల్ల దర్శి నియోజకవర్గంలోని అయిదు మండలాల్లో వరి, పత్తి, మొక్కజొన్న, మిర్చి, పొగాకు పంటలు సుమారు 5,100 హెక్టార్లలో దెబ్బతిన్నాయి. దీంతో నష్టాలపాలై అప్పులే మిగులుతాయని ఆయా రైతులు వాపోతున్నారు. మరో వారం రోజుల్లో కోతలు పూర్తికావచ్చిన చేలు నీట మునిగాయి. తాళ్లూరు మండలంలో మొక్కజొన్న, వరి పంటలు పడిపోయి కంకులు నీటిలో నానుతూ మొలకలు వస్తున్నాయి. పొగాకు ఉరకెత్తే ప్రమాదం ఏర్పడింది. బొప్పాయి తోటల్లోని చెట్లు నేలకొరిగాయి. దర్శి మండల పరిధిలో మిర్చి, పత్తి, కంది పంటలకు నష్టం సంభవించగా కురిచేడు, దొనకొండ మండలాల్లో పత్తి, మిర్చి, వైట్‌బర్లీ పొగాకు పంటలు దెబ్బతిన్నాయి.

దర్శి నియోజకవర్గంలో దెబ్బతిన్న పంటల వివరాలు..

మండలం పేరు	గ్రామాలు	రైతులు	విస్తీర్ణం (హెక్టార్లలో)
దర్శి	12	1,207	965
తాళ్లూరు	10	643	490
ముండ్లమూరు	23	677	731
కురిచేడు	19	1,901	934
దొనకొండ	24	1848	1960
మొత్తం	88	6276	5080

కొత్రపాటివారిపాలెంలో వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంట

ఊహించని నష్టం

ఎంతో కష్టపడి ఒక్కో ఎకరాకు రూ.35 వేలకు పైగా పెట్టుబడులు పెట్టి మొక్కజొన్న సాగు చేశా. రెండున్నర ఎకరాల్లో పంట వేసి కంటికి రెప్పలా కాపాడుకున్నాం. కోతకు వస్తున్న తరుణంలో తుపాను వెంటాడి చేనంతా నేలవాలింది. ఊహించని రీతిలో నష్టాలు వాటిల్లుతున్నాయి.

-కె.వెంకట్రావు, రైతు, కేవీపాలెం

కోతలకు సిద్ధమైన సమయంలోనే..

అయిదెకరాల్లో మొక్కజొన్న పంట సాగు చేశా. సుమారు రూ.రెండు లక్షలు పెట్టుబడులు పెట్టా. మరో నాలుగైదు రోజుల్లో కోతలు కోయించేందుకు అంతా సిద్ధం చేశా. తుపాను వస్తుందని అధికారులు చెప్పడంతో కంకుల కోతలు వాయిదా వేశా. ఇంతలో భారీ వర్షాలు సంభవించి పంటంతా పడి పోయి నీటిలో మునిగిపోయింది. కండెలు సైతం నీటిలోనే నానుతున్నాయి. ప్రభుత్వమే మమ్మల్ని ఆదుకోవాలి.

-ఎం.వెంకటరెడ్డి, కొత్తపాలెం

గృహ నిర్మాణాలకు అవకాశం

తాళ్లూరు, న్యూస్‌టుడే: పేదలు పక్కా గృహాలు నిర్మించుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవకాశాలు కల్పించాయని, త్వరితగతిన ముందుకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని గృహనిర్మాణ శాఖ ఏఈ హనుమంతరావు తెలిపారు. గుంటిగంగ వద్ద అటవీ ప్రాంతంలో పూరిపాకల్లో నివాసం ఉంటున్న పేదలకు శుక్రవారం ఆయన పీఎంఏవై గురించి అవగాహన కల్పించారు. దరఖాస్తు చేసిన తదుపరి పరిశీలించి గృహాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

వైకాపా నేతలకు నోటీసులు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: గత నెల 15న నకిలీ మద్యంపై పోరుబాట పేరుతో మాజీమంత్రి, వైకాపా కొండపి నియోజకవర్గ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్, మరో 52 మంది పార్టీ నాయకులతో కలిసి సింగరాయకొండలో బహిరంగ ర్యాలీ చేపట్టారు. ఆంక్షలు అధిగమించారని స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి శుక్రవారం వారికి నోటీసులు అందజేశారు. పరిమితికి మించి నేతలతో ప్రధాన రహదారిపై ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారని, వాహనాల రవాణాకు తీవ్ర అంతరాయం కలిగించారని అందుకే నోటీసులు ఇచ్చినట్లు ఎస్సై మహేంద్ర తెలిపారు.

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

శనగ విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, నాయకులు

కనిగిరి, న్యూస్‌టుడే: తుపాను వల్ల పంటలు నష్టపోయిన రైతులందరినీ ఆదుకుంటామని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు. మండలంలోని చాకిరాల రైతు సేవాకేంద్రంలో శుక్రవారం 25 శాతం రాయితీపై శనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాలకు సజ్జ, మినుము, కంది పంటలు దెబ్బతిన్నాయని, వారందరినీ ఆదుకుంటామన్నారు. పీసీపల్లి మండలంలో నిర్మిస్తున్న రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంటుకు రైతుల నుంచి భూములను తీసుకుని అధికంగా కౌలు దక్కేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రకాశం, ఏడీఏ షేక్ జైనులాబ్దీన్, తెదేపా మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

▶ కనిగిరి మున్సిపాలిటీలోని శంకవరంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న బాధితులకు ఎమ్మెల్యే ఒక్కొక్కరికి రూ.3 వేల నగదు, నిత్యావసర సరకులు అందజేశారు. తహసీల్దార్ జయలక్ష్మి, తెదేపా పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, నాయకులు శ్రీనివాసులు, రవి, షరీఫ్, రమణారెడ్డి, శ్రీను, మధుబాబు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. ఆసుపత్రిలో వసతులపై ఆరా తీశారు. ఆపరేషన్ థియేటర్ పరిశీలించి కాన్పులు ఇక్కడే నిర్వహించాలని వైద్యులకు సూచనలిచ్చారు. మందుల కొరతలేదని సిబ్బంది కొరత ఉందని వైద్యాధికారి సందీప్ తెలిపారు. ఆయన వెంట తెదేపా మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

దేశ సమైక్యతకు పటేల్ కృషి

దర్శి, న్యూస్‌టుడే: దేశ సమైక్యత కోసం సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చేసిన కృషి ప్రశంసనీయమని దర్శి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కె.ప్రభుదాస్ కొనియాడారు. కళాశాల్లో శుక్రవారం పటేల్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎ.నగేష్, అధ్యాపకులు రవీంద్ర, ఎం.రామచంద్రయ్య, ఎల్.రమేష్ తదితరులు పాల్గొన్నారు. ▶ కనిగిరి: జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ పి.సాయిఈశ్వర్ యశ్వంత్ మాట్లాడుతూ.. ఎన్నో రాష్ట్రాలు, సంస్థానాలను పటేల్ దేశంలో విలీనం చేశారని వివరించారు. ప్రతి ఒక్కరూ ఐక్యత, శాంతి, సోదర భావాన్ని కలిగి ఉండాలన్నారు. సీఐ షేక్ ఖాజావలి, కనిగిరి, హనుమంతునిపాడు ఎస్సైలు శ్రీరామ్, మాధవరావు, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ▶ తాళ్లూరు: స్థానిక పోలీసు స్టేషన్‌లో పటేల్ చిత్రపటానికి ఎస్సై ఎస్.మల్లికార్జునరావు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. ▶ పామూరు: సీఐ భీమా నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు పామూరులో ఐక్యతా ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమై ప్రధాన వీధుల గుండా సాగింది.

కనిగిరిలో 2కే రన్‌లో పాల్గొన్న డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, పోలీసు సిబ్బంది, విద్యార్థులు

వ్యాధులు వ్యాపించకుండా అప్రమత్తత

దర్శి, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలో తుపాను ప్రభావం వల్ల వాటిల్లిన నష్టాలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని మున్సిపల్ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య తెలిపారు. ఏయే రంగాల్లో ఎంత మేరకు నష్టం సంభవించిందన్న విషయమై ఉన్నతాధికారుల సూచనల ప్రకారం గుర్తించాల్సి ఉందన్నారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని, పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. పట్టణంలో మురుగు నిల్వకు తావులేకుండా కృషి జరపాలన్నారు. భారీ వర్షాల కారణంగా జోన్ కాలువ, కాటేరు వాగులు పొంగి ఇబ్బందులకు దారి తీశాయన్నారు. మురుగునీటి కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలని నిర్ణయించారు. 19వ వార్డు కౌన్సిలర్ దారం నాగవేణి ఏఎంసీ ఛైర్‌పర్సన్‌గా ఉన్నందు వల్ల ఆమె రాజీనామాను ఆమోదించారు. కమిషనర్ మహేశ్వరరావు, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కమిషనర్, కౌన్సిల్ సభ్యులతో చర్చిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ పిచ్చయ్య

సమావేశాల నిర్వహణతోనే అక్రమాలకు చెక్

తాళ్లూరు, న్యూస్‌టుడే: మహిళలంతా విధిగా గ్రామైక్య, స్వయం సహాయక సంఘాల్లో నెలవారీగా సమావేశాలు ఏర్పాటు చేసుకుంటే అక్రమాలు జరిగేందుకు తావుండదని ఒంగోలు వెలుగు డీపీఎం(ఎల్‌హెచ్) రజినీకాంత్ స్పష్టం చేశారు. వెలుగు కార్యాలయంలో శుక్రవారం ఎంఎంఎస్ అధ్యక్షురాలు ఎం.సుజాత అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సంఘాల నిర్వహణ తీరుపై అవగాహన కల్పించారు. ఒంగోలు ఐబీ డీపీఎం అంబేద్కర్ మాట్లాడుతూ.. ఒక్కో స్వయం సహాయక సంఘానికి రూ.ఎనిమిది లక్షల వరకూ రుణాలు ఇస్తారన్నారు. డీపీఎం సుధాకరరావు, ఏపీఎం దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

కనిగిరి : 8008574114, (10 AM TO 1 PM)
దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

?: జరుగుమల్లి మండలం బిట్రగుంట ఎస్టీ కాలనీలో చెత్త శుభ్రం చేయకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు కుళ్లిపోయి దుర్వాసన వస్తుంది. – చిన్నప్ప, స్థానికుడు

✓: త్వరలో పారిశుద్ధ్య కార్మికులను పంపించి చెత్తను తొలగిస్తాం. –షఫీ, పంచాయతీ కార్యదర్శి

?: కురిచేడు మండలం పడమర నాయుడుపాలెం పంచాయతీలోని వి.వై.కాలనీలో అన్ని వీధుల్లో సిమెంటు రహదారులు వేసినా.. పక్కా కాలువలు నిర్మించలేదు. – ముసలయ్య, స్థానికుడు

✓: కాలువలు నిర్మించాలని ప్రతిపాదనలు చేశాం. అనుమతులతోపాటు నిధులు రాగానే వాటిని నిర్మించి సమస్య పరిష్కరిస్తాం. – మహేష్, సర్పంచి

-న్యూస్‌టుడే, జరుగుమల్లి, కురిచేడు

గుంత పూడ్చివేత

స్పందనకు వందనం

తాళ్లూరు: మండలంలోని తూర్పుగంగవరం శివారున ఏర్పడిన పెద్ద గుంతను మంగళవారం రాత్రి పూడ్చించారు. తాళ్లూరువైపు రహదారిలో ఆంజనేయ స్వామి ఆలయం సమీపాన గొయ్యిలో వర్షం, మురుగునీరు నిలిచిపోయింది. దీంతో ఇటువైపుగా రాకపోకలు సాగిస్తున్న ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్న విషయమై 'ఈనాడు'లో పలు సార్లు చిత్ర కథనాలు ప్రచురితమయ్యాయి. దీంతో అధికారులు స్పందించి గ్రావెల్ తోలించారు. ప్రస్తుతం వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తొలగాయి.

విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు

ముండ్లమూరు, న్యూస్‌టుడే: ఈ నెల 26న రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల స్థాయి ప్రతిభాపాటవ పోటీలు ముండ్లమూరులోని మండల వనరుల కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. అన్ని ప్రభుత్వ ఉన్నత, ఆదర్శ, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. వక్తృత్వం, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రథమ స్థానంలో మారెళ్ల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు హేమంత్, శ్రావణసాయి, ఆదర్శ పాఠశాల విద్యార్థి శ్రీనిధి నిలిచారు. వీరంతా నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఎంఈవో కాలేషావలి తెలిపారు. విద్యార్థులను పాఠశాల ఛైర్మన్ యల్లయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

పంటల పరిశీలన

కురిచేడు: తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతును రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదురెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన కురిచేడు నుంచి పడమర గంగవరం వెళ్లే దారిలో దెబ్బతిన్న పొగాకు పంటలను పరిశీలించారు. ▶ దొనకొండ: మండలంలోని గంగదేవిపల్లిలో పత్తి, పొగాకు పంటలను ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డి పరిశీలించి రైతులతో మాట్లాడారు. వెంటనే అంచనాలు వేయించి పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

జూదరుల అరెస్టు

జరుగుమల్లి: మండలంలోని చింతలపాలెం ఎస్సీ కాలనీలో శుక్రవారం పోలీసులు జూద శిబిరంపై దాడి చేశారు. ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.19,700 నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని పోలీసు స్టేషన్‌కి తరలించి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు చేపడతామని పోలీసులు హెచ్చరించారు.

చెరువు కట్ట.. గట్టిదేనా?

ఇటీవల కురిసిన వర్షాలకు పీసీపల్లి మండలంలోని తలకొండపాడు చెరువు జలకళను సంతరించుకుంది. దీంతో రైతులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నప్పటికీ, కట్టపై ఏర్పడిన నెర్రెలు వారిని భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఈ చెరువు పరిధిలో సుమారు 200 ఎకరాలకు పైగా ఆయకట్టు ఉంది. తూములు పాడైపోయాయి. కాలువలు సరిగా లేవు. ఈ చెరువును సుమారు 50 ఏళ్ల క్రితం నిర్మించారు. అప్పటి నుంచి అలుగు మరమ్మతులు చేపట్టకపోవడంతో అదికూడా ప్రమాదకరంగా ఉంది. ఈ విషయంపై జలవనరుల శాఖ డీఈఈ కె.విజయభాస్కరరెడ్డిని వివరణ కోరగా పరిశీలించి చర్యలు చేపడతామని తెలిపారు. –న్యూస్‌టుడే, పీసీపల్లి

ఒరిగింది.. అక్కడితో ఆగింది

తాళ్లూరు మండలంలోని విఠలాపురం దోర్నపువాగు సమీపాన శుక్రవారం ఉదయం ఒక క్రేన్ ప్రమాదవశాత్తు రహదారి పక్కనున్న పొలంలోకి ఒరిగి పోయింది. విఠలాపురం వాగులో నుంచి బయటకు వచ్చి కొత్తపాలెం వైపు వెళుతుండగా రహదారి పక్కనున్న పొలంలోకి ఒరిగింది. కొందరు కూలీలు, స్థానికులు వచ్చి తాళ్ల సహాయంతో రోడ్డు మీదకు తీసిన తర్వాత తరలించారు. –న్యూస్‌టుడే, తాళ్లూరు

వరద తగ్గింది.. వాహనం కదిలింది

తాళ్లూరు మండలంలోని విఠలాపురం, రజానగరం దోర్నపువాగులపై గల కాజ్‌వేలపై ప్రస్తుతం అడుగు ఎత్తు మేరకే వరదనీరు ప్రవహిస్తుండడంతో వాహనాలు తిరుగుతున్నాయి. ఎస్సై ఎస్.మల్లికార్జునరావు, సిబ్బంది కలిసి అడ్డుగా వేసిన ముళ్లకంపను తొలగించడంతో ఇబ్బందులు తీరాయి. దీంతో అన్ని రకాల వాహనాలు సజావుగా సాగాయి. విఠలాపురం కాజ్‌వేపై వెళ్తున్న వాహనాల చిత్రమిది. –న్యూస్‌టుడే, తాళ్లూరు

ఉద్యోగులకు సమయపాలన అవసరం

తాళ్లూరు: తాళ్లూరు, కొత్తపాలెం, తోటవెంగన్నపాలెం, దోసకాయలపాడు వద్ద చెరువులు, రహదారులను ఎంపీడీవో పి.అజిత శుక్రవారం పరిశీలించారు. రహదారులు ఏ మేరకు దెబ్బతిన్నాయనే విషయమై ఆరా తీశారు. ఈ సందర్భంగా సచివాలయాలకు వచ్చి దస్త్రాలను తనిఖీ చేశారు. ఉద్యోగులందరూ విధిగా సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అలా లేనట్లయితే కఠిన చర్యలు చేపడతామన్నారు.

కార్మికుల హక్కులకు నిరంతర పోరాటం

కనిగిరిలో నినాదాలు చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

కనిగిరి, న్యూస్‌టుడే: పట్టణంలో శుక్రవారం ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ యాసిన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. తొలుత స్థానిక దర్శి చెంచయ్య భవన్ వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. సీపీఐ నాయకులు వై.రవీంద్రబాబు, మోహన్, రామారావు, బాలిరెడ్డి పాల్గొన్నారు.

▶ దర్శి: ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసే ఏఐటీయూసీ అభివృద్ధికి కృషి చేయాలని ఆ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.హనుమంతరావు కోరారు. కె.శ్రీనివాసరెడ్డి పతాకాన్ని ఆవిష్కరణ చేశారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

దర్శి, న్యూస్‌టుడే: మండలంలోని చందలూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న ఎం.ప్రేమ్‌కుమార్ రాష్ట్ర స్థాయి అండర్-17 హ్యాండ్‌బాల్ పోటీలకు అర్హత సాధించాడు. స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఒంగోలులో జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబర్చి జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. ఈ నెల మూడు నుంచి అయిదో తేదీ వరకు తెనాలిలో జరిగే పోటీల్లో జిల్లా జట్టు తరపున పాల్గొంటాడని ప్రధానోపాధ్యాయుడు జి.గురుప్రసాద్, వ్యాయామోపాధ్యాయుడు వి.ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం సాయంత్రం పాఠశాల ఆవరణలో అతడిని అభినందించారు. ▶ టంగుటూరు: రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ వాలీబాల్ పోటీలకు ఆలకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఒంగోలులో ఇటీవల జరిగిన అండర్-17 బాలబాలికల వాలీబాల్ పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ముగ్గురు ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు క్రీడాకారులను అభినందించారు.

వైభవంగా గ్రామోత్సవం

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: మండల కేంద్రం హెచ్ఎంపాడులో రెండు రోజులుగా నూతన రామాలయ ప్రారంభోత్సవ పూజలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం యాగశాలలో దేవతామూర్తుల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామోత్సవం నిర్వహించారు. భారీగా తరలివచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

▶ హెచ్ఎంపాడులో దాత గంటా వెంకటేశ్వరరెడ్డి రూ.15 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన ఆంజనేయ స్వామి విగ్రహాన్ని శుక్రవారం ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో నూతన రామాలయం, ప్రధాన ద్వారం, ఆంజనేయ స్వామి విగ్రహం ఏర్పాటుతో మండల కేంద్రం రూపురేఖలు మారిపోయాయని అన్నారు. భక్తులు, దాతలు మంచి మనసుతో గ్రామాభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంటా సుబ్బారెడ్డి, తెదేపా మండల అధ్యక్షుడు ఎస్.తిరుపతిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అభివాదం చేస్తున్న శ్రావణితో ఉపాధ్యాయులు

దిల్లీ వెళ్తున్నానోచ్!

ముండ్లమూరు, న్యూస్‌టుడే: స్థానిక ఆదర్శ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న మారం శ్రావణి సైన్స్ ఎక్స్‌పో ట్రిప్పునకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ పూర్ణచంద్రరావు తెలిపారు. శుక్రవారం పాఠశాలలో ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు ఆమెను అభినందించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. ఈ నెల 25న విజయవాడ నుంచి విమానం ద్వారా శ్రావణి దిల్లీ చేరుకుంటుందని చెప్పారు. అక్కడున్న మ్యూజియాలను సందర్శిస్తారని తెలిపారు. జిల్లా నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారని, అందులో తమ పాఠశాల నుంచి ఒకరు వెళ్తున్నట్లు తెలిపారు.

పార్టీలకతీతంగా తుపాను బాధితులకు సాయం

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో తుపాను బాధితులను పార్టీలకు అతీతంగా ఆదుకుంటామని మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి తెలిపారు. మండలంలోని పాకల, ఊళ్లపాలెం గ్రామాల పరిధిలోని తుపాను పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందినవారికి, తీరప్రాంత మత్స్యకార కుటుంబాలకు శుక్రవారం జడ్పీ సీఈవో చిరంజీవి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, నగదు సాయం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. పశువులకు 50 శాతం రాయితీతో దాణా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ జేడీ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో జయమణి, మండల తెదేపా అధ్యక్షుడు బ్రహ్మయ్య, సర్పంచి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

▶ పాకల పల్లెపాలెంలో కొందరు మత్స్యకార కుటుంబాలు అర్హుల జాబితాలో లేకపోవడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు తారతమ్యం చూపడం ఏమిటని ప్రశ్నించారు. ఈ విషయమై మండల మత్స్యశాఖ అధికారిణి వర్షిణిని వివరణ కోరగా.. తొలి విడత జాబితాలో పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందినవారు, మత్స్య శాఖ ద్వారా గుర్తింపు కార్డులు పొంది వేట సాగించని వారికి మాత్రమే నిత్యావసర సరకులు అందించామని తెలిపారు.

నిత్యావసర సరకులు, నగదు పంపిణీ...

టంగుటూరు: మండలంలోని అనంతవరం, పొందూరు గ్రామాల్లో తుపాను బాధితులకు నిత్యావసర సరకులు, నగదును తహసీల్దార్ ఆంజనేయులు, తెదేపా నాయకులు పంపిణీ చేశారు. తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు చదలవాడ చంద్రశేఖర్, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

▶ జరుగుమల్లి: వావిలేటిపాడు, పైడిపాడు గ్రామాల్లో తుపాను బాధిత కుటుంబాలకు అధికారులు శుక్రవారం నిత్యావసర వస్తువులు, నగదు పంపిణీ చేశారు. ▶ హనుమంతునిపాడు: వాలిచెర్ల, నందనవనం గ్రామాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో ఉన్న వారికి శుక్రవారం తహసీల్దారు నాగుల్‌మీరా ఆధ్వర్యంలో మండల తెదేపా అధ్యక్షుడు ఎస్.తిరుపతిరెడ్డి తదితరులు నిత్యావసర సరకులు, రూ.3 వేల నగదును పంపిణీ చేశారు.

▶ ముండ్లమూరు: ముండ్లమూరు చౌకదుకాణం వద్ద తహసీల్దారు ఎల్.లక్ష్మీనారాయణ అధ్యక్షతన వరద బాధితులకు బియ్యం, నగదును అందజేశారు. సర్పంచి నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

▶ కొండపి గ్రామీణం: తుపాను బాధితులు 145 మందికి నిత్యావసర వస్తువులు, నగదు పంపిణీ చేసినట్లు తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. డీటీ రవి కుమార్, వీఆర్వో సుశీల, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

టంగుటూరు: పొందూరులో బాధితులకు నగదు అందజేస్తున్న తహసీల్దార్ ఆంజనేయులు

ఆశలకు గండి!

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని సోమరాజుపల్లి పరిధిలోని రాజు చెరువుకు శుక్రవారం ఉదయం గండి పడి వర్షపు నీరు రైలు పట్టాల వద్దకు చేరింది. ప్రమాదం పొంచి ఉండడంతో రైల్వే సిబ్బంది ఇసుక బస్తాలతో కొంతమేర అడ్డుకట్ట వేశారు. ఎగువ ప్రాంతాల నుంచి నీరు రాకతో సుమారు 550 ఎకరాల్లో పంటలు సాగు చేసుకోవచ్చునని రైతులు ఆశపడినా.. గండి పడి వర్షపు నీరంతా వృథాగా పోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై జలవనరుల శాఖ ఏఈ రవికుమార్‌ను వివరణ కోరగా.. ఏడాది క్రితం రైల్వే మూడోలైను ఏర్పాటు కోసం గుత్తేదారు కట్టను తొలగించారని, త్వరలో కట్ట ఏర్పాటు చేసి నీటి వృథాకు అడ్డుకట్ట వేస్తామని తెలిపారు.

సోమరాజుపల్లిలో చెరువుకు గండి పడడంతో వృథా అవుతున్న నీరు

చెరువు తూముకు మరమ్మతులు..

కనిగిరి: తుపాను వల్ల భారీ వర్షం కురవడంతో కనిగిరి పెద్ద చెరువు నిండింది. తూము దెబ్బతినడంతో మూడు రోజులుగా నీరంతా వృథాగా పోతుంది. జలవనరుల శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినా స్పందన లేకపోవడంతో.. ఈ విషయాన్ని స్థానికులు ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన ఆయన అధికార్లను పిలిపించి మరమ్మతులు చేయించారు.

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు • సంతనూతలపాడు

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం: ఎమ్మెల్యే

తుపాను బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: తుపాను కారణంగా నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ హామీ ఇచ్చారు. ఒంగోలు మండలంలోని వలేటివారిపాలెం, కరవది, ఉలిచి, బొద్దులూరివారిపాలెం, దేవరంపాడు, గుండాయ పాలెం గ్రామాల్లోని వరద బాధితులను శుక్రవారం ఎమ్మెల్యే జనార్దన్ పరామర్శించారు. నీట మునిగిన పంట పొలాలు, గుండ్లకమ్మ నది ప్రభావిత ప్రాంతా లను పరిశీలించి, స్థానికుల సమస్యలు అడిగి తెలుసు కున్నారు. పొగాకు నారుమళ్లతోపాటు, వరి పంట దెబ్బ తిన్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, ఏఎంసీ మాజీ ఛైర్మన్ కామే పల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాల్లో వరదనీరు లేకుండా చూడండి

చదలవాడ ఎస్సీ కాలనీవాసులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: తుపాను ప్రభావిత ప్రాంతాల్లో వరద నీరు లేకుండా త్వరితగతిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం చదలవాడలోని ఎస్సీ కాలనీ సందర్శించి ముంపునకు గురైన రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీవాసులతో మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. పునరావాస కేంద్రంలో భోజన వసతులు, తాగు నీరు అందుతున్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. గుండ్లకమ్మ జలాశయం నీటిని విడుదల చేయడంతో ముంపుదలకు గురైందని, దీనికి శాశ్విత పరిష్కారం చూపాలని కాలనీవాసులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన రోడ్డు ఎత్తు పెంచేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చదలవాడలోని రామన్న చెరువు కట్టను పరిశీలించారు. కార్యక్రమంలో జేసీ గోపాలకృష్ణ, ఆర్డీవో లక్ష్మీప్రసన్న, మండల ప్రత్యేకాధికారి డ్వామా పీడీ జోసఫ్‌కుమార్, జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో తేళ్ల రవి కుమార్, ఆయా శాఖాధికారులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులుగా శిద్దా సుధాకర్

చీమకుర్తి, న్యూస్‌టుడే: జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులుగా చీమకుర్తికి చెందిన శిద్దా సుధాకర్ నియమితులయ్యారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొగ్గవరపు సుబ్బారావు సుధాకర్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన్ను ఘనంగా సత్కరించారు. ప్రధాన కార్యదర్శి మువ్వల శ్రీనివాసులు, నాయకులు పల్లపోతు వెంకటేశ్వర్లు, జలదంకి వెంకట కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు

భారత ఎన్నికల కమిషన్ తీరుతెన్నులపై రేపు సదస్సు

ఒంగోలు నగరం: ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివారం కర్నూలు రోడ్డులోని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ భవనంలో భారత ఎన్నికల కమిషన్ తీరుతెన్నులపై సదస్సు జరుగుతుందని కన్వీనర్ మాచినేని మాధవి పేర్కొన్నారు. సాయంత్రం 5 గంటలకు జరిగే కార్యక్రమంలో ఉపన్యాసకునిగా జేవీవీ వ్యవస్థాపకులు డాక్టర్ వెన్నపూస బ్రహ్మారెడ్డి పాల్గొంటారన్నారు.

మాట్లాడుతున్న ఏపీజీఈఏ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌రెడ్డి

ప్రభుత్వ ఉద్యోగ సమస్యలు పరిష్కరించాలి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగ సమస్యలు పరిష్కరించాలని ఏపీజీఈఏ జిల్లా అధ్యక్షుడు చిన్నపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక హైదర్‌క్లబ్ ఆవరణలోని సమావేశ మందిరంలో శుక్రవారం ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యోగులకు దీర్ఘకాల సమస్యగా ఉన్న పీఆర్సీ నియామకంతోపాటు; మూడు డీఏలు ఇవ్వాలని కోరారు. ఉద్యోగ సమస్యలను సమష్టిగా పరిష్కరించుకోవాలని సూచించారు. సమావేశంలో సంఘం రాష్ట్ర పరిశీలకులు ఎన్.లక్ష్మీపతి, సంఘం నాయకులు కె.రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఏపీజీఈఏ అనుబంధ విభాగాలను జిల్లాలో ఏర్పాటు చేయాలని తీర్మానించారు.

నేల చప్టాలను పరిశీలించిన ఎస్సై

మద్దిపాడు, న్యూస్‌టుడే: మండల పరిధిలో ఉన్న నేలచప్టాలను మద్దిపాడు ఎస్సై వెంకట సూర్య శుక్రవారం పరిశీలించారు. శుక్రవారం పెదకొత్తపల్లి గ్రామంలో తుపాన్ ఉధృతికి పూర్తిగా కొట్టుకుపోయిన చప్టాను ఆర్ అండ్ బీ ఏఈ వెంకటేశ్వరరెడ్డితో కలిసి పరిస్థితిని పరిశీలించారు.

అప్రమత్తతే ఆదుకుంది!

▶ యంత్రాంగం సమష్టి కృషితో నష్టాలకు దూరం
▶ మొంథా తుపాను నేపథ్యంలో తప్పిన ముప్పు

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

ప్రస్తుతం ఇలా...

తుపాను సమయంలో నగరాన్ని చుట్టు ముట్టిన వరదనీరు

అధికారుల అప్రమత్తత, ముందస్తు చర్యలు, ప్రజాప్రతినిధుల సహకారం, యంత్రాంగం సమష్టి కృషి మొంథా తుపాను సమయంలో ప్రాణ, ఆస్తినష్టాలను దూరం చేసింది. తుపాను ప్రభావంతో ఒంగోలు నగరంలో గతంలో ఎన్నడూ లేనంతగా వర్షం కురిసింది. 15 ఏళ్ల కిందట లైలా తుపాను సమయంలో 18.95 సెంటీమీటర్ల వర్షపాతం నమోదవ్వగా, ప్రస్తుతం 29.5 సెంటీమీటర్ల వర్షం కురిసింది. దీంతో నగరానికి చుట్టూ ఉన్న చెరువుల, దొరువులు పొంగిపొర్లి అలుగు పారాయి. ఆ నీరంతా నగరంలోని కాలనీలను చుట్టుముట్టింది.

ఈ పనులే రక్షించాయి: జులై, ఆగస్టు మాసాల్లో నగరంలో ప్రధాన కాలువల్లో పూడిక తీశారు. ప్రధాన రహదార్లలో కాలువల నిర్మాణం చేపట్టారు. పోతురాజు కాలువలో వరదనీరు పోవడానికి వీలుగా జేసీబీలతో చెత్తాచెదారం తొలగించి 12 చోట్ల నగరంలో కాలువలు అనుసంధానం చేశారు. నీరు పారుదలకు అడ్డంకిగా ఉన్న పైపుకల్వర్టులను తొలగించారు. తుపాను హెచ్చరిక రాగానే మైకు ద్వారా ప్రజల్ని అప్రమత్తం చేశారు. మున్సిపల్ కార్యాలయంలో 24 గంటలూ పనిచేసే హెల్ప్‌లైన్ సెంటర్ ఏర్పాటుచేశారు. 25 మందితో క్విక్ రెస్పాన్స్ టీమును పనిలోపెట్టారు. జేసీబీలు, జనరేటర్లు, ఇంజన్లు, టార్చిలైట్లు, ట్రాక్టర్లు, సిబ్బందికి రెయిన్ కోట్, గ్లౌజ్‌లు లాంటి రక్షణ పరికరాలు సమకూర్చారు. ప్రవాహానికి అడ్డుగా ఉన్న సెంట్రల్ డివైడర్లు తొలగించారు. వర్షం వెలిశాక వీధుల్లో చేరిన చెత్త, పేరుకుపోయిన మట్టి తొలగించడానికి ఫైర్ ఇంజన్లు వినియోగించారు. ఫలితంగా రెండో రోజుకల్లా తుపాను ఛాయలు కనుమరుగయ్యాయి.

కలిసి వచ్చిన ఉమ్మడి కార్యాచరణ : ముఖ్యమంత్రి ఇచ్చిన స్పష్టమైన ఆదేశాలు అధికార యంత్రాంగాన్ని కదిలించాయి. నగరంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్, కమిషనర్‌తో ఎప్పటికప్పుడు చర్చిస్తూ తుపాను సమయంలో నష్టనివారణతోపాటు ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణ చర్యలు తీసుకోగలిగారు.

ఏఐటీయూసీ యూనియన్ ఆవిర్భావ దినోత్సవాల్లో పాల్గొన్న సంఘం నాయకులు

ప్రైవేటీకరణ విధానాలు వీడాలి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఒంగోలు నగర మురా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక అద్దంకి బస్టాండ్ వద్ద శుక్రవారం ఏఐటీయూసీ యూనియన్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు మాట్లాడారు. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. కార్మిక రంగం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, పని గంటల పెంపు ప్రతిపాదన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సుభాన్ నాయుడు, సయ్యద్ సర్దార్, శ్రీరామ్ శ్రీనివాసరావు, సీహెచ్. వెంకటేశ్వర్లు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు ప్రభుత్వ సాయం

ఉదయం కాలనీలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న శివం ఫౌండేషన్ ప్రతినిధులు

చీమకుర్తి, న్యూస్‌టుడే: మొంథా తుపాను సమయంలో పునరావాస కేంద్రాలకు తరలించిన వరద బాధితులకు శుక్రవారం ప్రభుత్వం ద్వారా నిత్యావసర వస్తువులు, నగదు పంపిణీ చేశారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సుమారుగా 200 కుటుంబాల వారికి ఈసాయం అందజేశారు. తహసీల్దారు ఆర్.బ్రహ్మయ్య, కమిషనర్ వై.రామకృష్ణయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, సహకార సంఘం అధ్యక్షులు వెంకట్రావు, తెదేపా నాయకులు యడ్లపల్లి రామబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

▶ మద్దిపాడు, న్యూస్‌టుడే: పునరావాస కేంద్రంలో తలదాచుకున్న వెల్లంపల్లి పాముల వారికి మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది శుక్రవారం బాసటగా నిలిచారు. వైద్యులు శ్రవణ్‌కుమార్, అన్వేష్ కుమార్‌ల ఆధ్వర్యంలో సిబ్బంది పాముల వారి నివాసాలకు వెళ్లి వారి పిల్లలకు వైద్యసేవలు చేసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ బాలకోటయ్య, ఏఎన్ఎం శ్రీదేవి, ఎంఎల్‌హెచ్‌పీతో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

▶ సంతనూతలపాడు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పునరావస బాధితులకు ఒక్కొక్కరికి రూ.వెయ్యి, కుటుంబానికి రూ.3వేలను అందజేసింది. శుక్రవారం స్థానిక సేవా సంకల్ప ఛారిటబుల్ ట్రస్ట్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో తహసీల్దార్ నారాయణ రెడ్డి, ఎస్సై వేజెండ్ల అజయ్‌బాబు, నాయకులు బొడ్డు శంకర్, చిట్టెంశెట్టి శ్రీనివాసరావు నగదు అందజేశారు.

వరద బాధితులకు బియ్యం, సరకులు అందజేస్తున్న అధికారులు, నాయకులు

▶ ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: శివం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒంగోలులోని మోటూరి ఉదయం కాలనీలోని వరద బాధితులకు శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు మాలెళ్ల సుబ్బారావు, గొల్లపూడి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

▶ దోస్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒంగోలు మండలం చెరువుకొమ్ముపాలెం గ్రామంలోని 70 వరద బాధిత కుటుంబాలకు శుక్రవారం బియ్యం, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ సర్దార్‌బాషా, డి.మస్తానరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఎంఈవో వెంకారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మెయిన్ మండల ప్రాథమిక పాఠశాల్లో విద్యార్థులకు వ్యాస రచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో 10 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థుల చొప్పున ఆయా పోటీల్లో పాల్గొన్నారు. విజేతలను ప్రకటించారు. నవంబర్ 1న ఏపీ గురుకుల పాఠశాలలో నియోజక వర్గ స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంఈవో తెలిపారు. సీఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ జిల్లా డైరెక్టరీ ఆవిష్కరణ

ఒంగోలు నగరం: లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా డైరెక్టరీని శుక్రవారం డిల్లీ హైవే హోటల్లో ప్రారంభించారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ సీహెచ్ హరిప్రసాదరావు, అంబటి సుధాకర్‌రెడ్డి, గోపాలరావు, ఆర్.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా అమ్మవారి కలశ ప్రతిష్ఠ

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి సాక్షి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కనకదుర్గా భవాని అమ్మవారి కలశ ప్రతిష్ఠా మహోత్సవం శుక్రవారం వేడుకగా జరిగింది. స్థానిక బస్టాండు కూడలిలోని వేణుగోపాల స్వామి దేవస్థానం నుంచి అమ్మవారి కలశాన్ని ఊరేగింపుగా శివాలయానికి చేర్చారు. అమ్మవారికి అభిషేకం, కుంకుమ పూజ వేడుకగా జరిగింది. మేడగం మల్లికార్జున రెడ్డి సుజాత దంపతులు ఉభయ దాతలుగా వ్యవహరించారు.

దేవాలయ నిధుల దుర్వినియోగంపై గ్రామస్థుల ఆగ్రహం

సమావేశంలో పాల్గొన్న గ్రామస్థులు

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: మండలంలోని మట్టిగుంట శివాలయంలో నిధుల దుర్వినియెగంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం దేవాలయ ఈవో శ్రీనివాసరావు పర్యవేక్షణలో గ్రామస్థులు, దేవాలయ కమిటీ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షలో దేవాలయ నిధులపై పెద్ద చర్చ జరిగింది. దేవాలయానికి 41.5 ఎకరాల భూమికి ఏటా సుమారు రూ.8లక్షల వరకు కౌలు వస్తుందని, కానీ ఆ నిధులు లేకపోవడంపై ఈవోను ప్రశ్నించారు. ఆరు నెలలుగా దేవాలయ అర్చకులకు జీతభత్యాలు, ఖర్చులకు సైతం రావడం లేదని ఈవో తెలపడంతో.. గ్రామస్థులు అసలు నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఏటా రూ.లక్షల్లో వస్తున్న నిధులు ఏమవుతున్నాయని, పదేళ్ల రికార్డులు చూపాలని కోరారు. దీనిపై ఈవో 2024లో తాను బాధ్యతలు చేపట్టే సమయానికి రూ.2.90లక్షలు మాత్రమే తనకు అప్పగించారని, తరువాత రూ.2.22లక్షలు వసూళ్ల రూపంలో వచ్చాయని తెలిపారు. పదేళ్ల రికార్డులు తమ వద్ద లేవని స్పష్టం చేశారు. దీనిపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాలయంలో భారీగా నిధుల దోపిడీ జరిగిందని, విచారణ జరిపి వారిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆలయ ఛైర్మన్ చీడల హనుమంతరావు, బండారుపల్లి సురేష్, చెన్నుపాటి శరత్, ఆంజనేయులు, జాలాది ఆంజనేయులు, జాగర్లమూడి రవి, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

హమ్మయ్య.. రాకపోకలు ఆరంభం

కొత్తపట్నం నుంచి ఒంగోలు వెళ్లే ప్రధాన రహదారి బకింగ్ హాం కెనాల్ వంతెన వద్ద...

కొత్తపట్నం, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో ప్రధాన రోడ్లు సహా జలమయం అయ్యాయి. కొత్తపట్నం మండలంలో ప్రజలు రాకపోకలు ఆగిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎట్టకేలకు శుక్రవారం కొత్తపట్నం నుంచి ఒంగోలుకు వెళ్లే ప్రధాన రహదారిలో రాకపోకలు తిరిగి ప్రారంభమయ్యాయి. దీంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. కొత్తపట్నం నుంచి ఒంగోలు వెళ్లేందుకు మూడు ప్రధాన రహదారులున్నాయి. అయితే నాలుగు రోజుల నుంచి కొత్తపట్నం నుంచి, మోటుమాల నుంచి, ఈతముక్కల నుంచి ఒంగోలు ప్రధాన రహదారులపై రాకపోకలు పూర్తిగా నిలిపివేయడంతో ప్రజలు నానా అవస్థలు పడ్డారు.

రోడ్డు ప్రమాదంలో వీఆర్వోకు గాయాలు

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో వీఆర్వో రామాంజనేయులుకు గాయాలయ్యాయి. ఎండ్లూరుకు చెందిన రామాంజనేయులు గురవారెడ్డిపాలెం, పి.తక్కెళ్లపాడుకు వీఆర్వోగా పనిచేస్తున్నారు. శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనంపై సంతనూతలపాడు నుంచి ఎండ్లూరు వెళ్లే క్రమంలో స్థానిక ఏఎంసీ వద్ద చీమకుర్తి వైపు నుంచి వస్తున్న మరో వాహనం ఢీ కొంది. ఈ ప్రమాదంలో గాయపడిన ఆయనను ఒంగోలు జీజీహెచ్‌కు తరలించారు. తహసీల్దార్ నారాయణరెడ్డి, వీఆర్వోలు రామాంజనేయులును పరామర్శించారు.

ఇరు వర్గాలపై కేసుల నమోదు

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: తిమ్మసముద్రంలో వరద బాధితుల వివరాల నమోదు విషయంలో ఇరు వర్గాల మధ్య వివాదం చోటు చేసుకుంది. దీనిపై శుక్రవారం ఇరు వర్గాల వారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. దీనిపై ఎస్సై రజియా సుల్తానా కేసు నమోదు చేశారు.

▶ ఉప్పుగుండూరులో వైఎస్సార్ విగ్రహంపై గుర్తు తెలియని వ్యక్తులు వేస్ట్ ఆయిల్ చల్లారు. గమనించిన స్థానిక వైకాపా నాయకులు నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

మహిళ అదృశ్యం

కొత్తపట్నం, న్యూస్‌టుడే: కొత్తపట్నం మండలానికి చెందిన ఓ మహిళ (27) అదృశ్యమైంది. ఆమె బాపట్ల జిల్లా అద్దంకిలోని భర్త దగ్గరకు వెళ్తున్నానని చెప్పి ఆచూకీ కనిపించకుండా పోయింది. దీంతో తల్లి ఫిర్యాదు మేరకు శుక్రవారం కొత్తపట్నం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

మద్దిపాడు,న్యూస్‌టుడే

?: మద్దిపాడు మండలం వెల్లంపల్లి గ్రామ పంచాయతీలో ఎస్సీ కాలనీలో విద్యుత్ వీధి దీపాలు పగలు, రాత్రి తేడా లేకుండా వెలుగుతూనే ఉన్నాయి. దీని వల్ల విద్యుత్ వృథా అవుతోంది. దీనిని అరికట్టేందుకు వెంటనే చర్యలు తీసుకోగలరు.
– చల్లాపల్లి రమేష్, వెల్లంపల్లి

✓: మా సిబ్బందిని పంపించి తక్షణమే విద్యుత్ వీధి దీపాలు పగలు వెలగకుండా చర్యలు తీసుకుంటాం.
– చెన్నారెడ్డి, ఏఈ మద్దిపాడు విద్యుత్ శాఖ

?: మద్దిపాడు మండలం మద్దిపాడు గ్రామ పంచాయతీ ముస్లిం కాలనీలో కాలువలు మురుగుతో నిండిపోయి దుర్గంధం వెదజల్లుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలతో నీరు రహదారుల మీదకు చేరి రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోంది. దోమలు పెరిగిపోయి రాత్రి పూట నిద్రకూడా పోలేక పోతున్నాం. మురుగు కాలువల్లో పూడికలు తొలగించి దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహించాలని కోరుతున్నాం. – రహంతుల్లా, గ్రామ నివాసి

✓: మా పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి తక్షణమే మురుగు కాలువలు శుభ్రం చేయిస్తాం. మురుగు తొలగించి, దోమల నివారణకు ఫాగింగ్ చేయడానికి చర్యలు తీసుకుంటాం. – నూరుల్లా, కార్యదర్శి, మద్దిపాడు గ్రామ పంచాయతీ

పటేల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ పి.రాజాబాబు, జేసీ గోపాలకృష్ణ

కాంగ్రెస్ కార్యాలయంలో.. పాల్గొన్న పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా, పార్టీ నాయకులు

జాతీయ సమైక్యతా ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, అధికారులు

ఏకేయూలో పాల్గొన్న ఉప కులపతి డీవీఆర్ మూర్తి, రిజిస్ట్రార్ హరిబాబు, ప్రిన్సిపల్ నిర్మలామణి తదితరులు

జాతీయ సమైక్యతా వాది.. పటేల్

ఐక్యతా పరుగులో పాల్గొన్న ఎస్పీ హర్షవర్ధన్ రాజు, అధికారులు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ అని కలెక్టర్ పి.రాజాబాబు కొనియాడారు. పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని స్థానిక ప్రకాశం భవన్‌లో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. దేశాన్ని ఏకతాటిపైకి తీసుకొచ్చి జాతీయ సమైక్యతకు పునాది వేసిన వ్యక్తిగా పేర్కొన్నారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ, డీఆర్వో ఓబులేసు, స్టెప్ సీఈవో శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

▶ ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: విశాల భారతావనిని ఏకతాటిపైకి తీసుకొచ్చిన సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ జీవితం ప్రతిఒక్కరికీ ఆదర్శప్రాయమని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు అన్నారు. పటేల్ జయంతి వేడుకను రాష్ట్రీయ ఏక్తా దివస్ పేరిట ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. అధికారులు, సిబ్బందితో ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. ఒంగోలు నగరంలో నిర్వహించిన ఐక్యతా పరుగులో ఎస్పీతో పాటు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

▶ చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కుమార్, డాక్టర్ బి.జవహర్, చలువాది బదరీనారాయణ, చలువాది రమేష్, నివాళులర్పించారు.

▶ ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: క్విస్ ఇంజినీరింగ్ కళాశాలలో స్టెప్ సీఈవో శ్రీమన్నారాయణఆయన మాట్లాడారు. క్విస్ కళాశాల కార్యదర్శి సూర్య కల్యాణ చక్రవర్తి, భాజపా జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

▶ సంతనూతలపాడు, న్యూస్‌టుడే: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సురేష్‌బాబు పటేల్ సేవలను కొనియాడారు.

దారులు ఛిద్రం.. మరమ్మతులు అత్యవసరం

న్యూస్‌టుడే, చీమకుర్తి, సంతనూతలపాడు:

మొంథా తుపాను ప్రభావంతో రికార్డు స్థాయిలో కురిసిన వర్షాలతో ఒంగోలు, ఎస్.ఎన్.పాడు డివిజన్ల పరిధిలో వాగులు, వంకలు, చెరువుల అలుగులు ఉప్పొంగి ప్రవహించాయి. దీంతో పలు గ్రామాల మధ్య రహదారుల రూపురేఖలు మారిపోయాయి. నీటి ప్రవాహ వేగానికి రోడ్లు కోతకు గురికావడంతో రాక పోకలు సాగించేందుకు స్థానికులు ఇబ్బంది పడుతున్నారు.

ఏలూరివారిపాలెం - కె.వి.పాలెం మధ్య రూపురేఖలు కోల్పోయిన రహదారి

▶ రాకపోకలకు ప్రజల ఇబ్బందులు

స్వయంగా ఎమ్మెల్యే పరిశీలించారు

ఆయా మండలాల్లో దెబ్బతిన్న రహదారుల దుస్థితిని అధికార పార్టీ నాయకులు ఈపాటికే ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకు వెళ్లారు. స్వయంగా ఎమ్మెల్యే బీఎన్. విజయ్ కుమార్ ముదిగొండి వాగు చప్టాను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో దెబ్బతిన్న రహదారులకు తక్షణం మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

20కి పైగా వాగులు పొంగిపొర్లాయి

గతంలో ఎన్నడూ లేని విధంగా అక్టోబరులో సుమారు 16 రోజులపాటు ఏదో ఒక రూపంలో వర్షాలు కురిశాయి. భూములన్నీ నానిపోయాయి. ఇదే సమయంలో మొంథా తుపాను ప్రభావంతో మరింతగా కురిసిన వానలతో చీమకుర్తి, సంతనూతలపాడు మండలాల పరిధిలోని 20కి పైగా వాగులు ఉప్పొంగి ప్రవహించాయి. సంతనూతలపాడులో ఇనగలేరు వాగు ప్రవాహ ఉద్ధృతికి మాచవరం, మద్దులూరు గ్రామాల మధ్య ప్రధాన రహదారిలో తీవ్రంగా కోసుకు పోయింది.

▶ ఎనికపాడు, గుమ్మళంపాడు, ఎనికపాడు, చీమకుర్తి మండలం ఏలూరివారిపాలెం గ్రామాల మధ్య రహదారులు కోతకు గురికావడంతో ఆయా గ్రామాల మధ్య రాక పోకలు సాగడంలేదు.

▶ చీమకుర్తి మండలం ఏలూరివారిపాలెం చెరువు మీదుగా కె.వి.పాలెం వరకు ఉన్న మట్టి రోడ్డు కొన్ని ప్రాంతాల్లో పూర్తిగా కొట్టుకు పోయింది. చీమకుర్తి శివారు నూతనంగా రూపుదిద్దుకున్న కాలనీ సమీపంలో భారీ గుంత ఏర్పడడంతో ద్విచక్ర వాహనాలు ఇక్కడ పల్టీలు కొడుతున్నాయి.

ఎమ్మెల్యేను కలిసిన తెదేపా లీగల్‌సెల్ అధ్యక్షుడు ఆదిత్య

ఎమ్మెల్యే బీఎన్‌ను సన్మానిస్తున్న ఆదిత్య, తెదేపా నాయకులు

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: తెదేపా నియోజక వర్గ లీగల్ సెల్ అధ్యక్షులు మంగలపూడి ఆదిత్య ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. శుక్రవారం ఒంగోలులోని ఎమ్మెల్యే బీఎన్ కార్యాలయంలో ఆయన్ను కలిసి సన్మానించారు. కార్యక్రమంలో తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు తన్నీరు శ్రీనివాసరావు, మాజీ సర్పంచి ఆర్.అంకారావు, నాయకులు మద్దిరాల సుబ్బారావు, కుంచాల ఆంజనేయులు, పాస్టర్ ఆర్థర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి

చీమకుర్తి, న్యూస్‌టుడే: మాజీ ప్రధాన మంత్రి దివంగత ఇందిరా గాంధీ వర్ధతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం చీమకుర్తిలో ఘనంగా నిర్వహించారు. ఆమె విగ్రహాలకు పార్టీ నాయకులు తుమ్మల సుబ్బారావు, వేల్పుల వెంకటేశ్వర్లు, దుంపా యలమందారెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఒంగోలులో పోలీస్ యాక్టు అమలు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఒంగోలు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ఈ నెల ఒకటి నుంచి 30వ తేదీవరకు సెక్షన్ 30 పోలీసు యాక్టును అనుసరించి నిషేధాజ్ఞలు విధిస్తున్నట్లు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఉత్తర్వులను అనుసరించి పోలీసుల నుంచి ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ప్రదర్శనలు నిర్వహించకూడదని అన్నారు.

(c) eenadu

విత్తనానికి తెరచాటు రక్ష

వాతావరణ పరిస్థితులను తట్టుకుని అధిక దిగుబడినిచ్చే కంది, పెసర, మినుము, సజ్జ తదితర కొత్త వంగడాలను అందించేందుకు పొదలకూరు వ్యవసాయ పరిశోధన కేంద్రంలో పాలిటెక్నిక్ విద్యార్థులు పూల తొట్లలో విత్తనాలను అభివృద్ధి చేస్తున్నారు. పక్షులు, కోతుల నుంచి రక్షణగా దోమతెరలు కట్టారు. సూర్యరశ్మి నేరుగా మొక్కలపై పడకుండా తెరలు అడ్డుకుంటాయని విత్తనాలు అభివృద్ధి చేస్తున్న విద్యార్థులు తెలిపారు. -ఈనాడు, నెల్లూరు

పింఛన్ల పంపిణీ నేడు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. శనివారం ఉదయం ఏడు గంటల నుంచి సచివాలయ ఉద్యోగులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నగదును అందించనున్నారు. జిల్లాలో మొత్తం 3,04,749 మంది పింఛనుదారులకు రూ. 133,12,04,500 అందించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా 13,510 క్లస్టర్లలో 6,445 మంది సిబ్బంది సచివాలయాల వారీగా పింఛను నగదును అందించనున్నట్లు డీఆర్‌డీఏ పీడీ నాగ రాజకుమారి తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ 2025-26 సంవత్సరానికి ఎన్‌పీవైఏడీ కింద ఆర్థిక సహాయం కోసం ప్రభుత్వేతర సంస్థల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సెట్నెల్ సీఈవో నాగేశ్వరరావు ప్రకటనలో తెలిపారు. నవంబర్ 1 నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తులను ఆన్‌లైన్ జీఏపీ పోర్టల్ ద్వారా అంగీకరిస్తామన్నారు.

కలికివాయిలో కోతకు ముందే మొలకెత్తిన ధాన్యం

ఆవరించిన వేదన

1320.73 హెక్టార్లలో పంట నష్టం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే

జిల్లా వ్యాప్తంగా ఈ సీజన్‌లో 79,333 హెక్టార్లలో వరి సాగు జరగ్గా- ప్రారంభంలోనే అకాల వర్షాల కారణంగా చాలా మంది రైతులు నారుమడులు, నారు దెబ్బతిని నష్టపోయారు. శక్తియుక్తులన్నీ కూడగట్టుకుని తిరిగి సాగు చేపట్టారు. వరితో పాటు వేరుసెనగ, కందులు, మినుములు తదితర అన్ని పంటలు 83,652 హెక్టార్లలో వేశారు. ముందస్తు సాగు పనులు చేపట్టిన వారికి 90 శాతం కోతలు పూర్తయ్యాయి. ఆలస్యంగా వేసిన వారికి సంబంధించి మూడు వేల హెక్టార్ల వరకు పంట కోత దశలో ఉంది. మొంథా తుపాను ప్రభావంతో అనంతసాగరం, ఆత్మకూరు, కలువాయి తదితర 17 మండలాల పరిధిలో 1282.63 హెక్టార్లలో వరి పంటకు నష్టం వాటిల్లింది. 11.4 హెక్టార్లలో వేరుసెనగ, 21.7 హెక్టార్లలో మొక్కజొన్న, 5 హెక్టార్లలో జొన్నలు కలిపి మొత్తంగా 1320.73 హెక్టార్లలో నష్టం జరిగినట్లు అధికారులు ప్రాథమిక అంచనాలు తయారు చేశారు. పూర్తిస్థాయిలో ఎంత నష్టం వాటిల్లిందో తేల్చే పనిలో నిమగ్నమయ్యారు. ఉద్యాన పంటలకు సంబంధించి.. 13 మండలాల పరిధిలో బొప్పాయి, పచ్చిమిర్చి, వివిధ కూరగాయలు కలిపి 41.10 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనాలు తయారు చేశారు.

నాలుగు పశువుల ఆసుపత్రులకు...

మొంథా తుపాను కారణంగా జిల్లా వ్యాప్తంగా కురిసిన వర్షాలకు పాడి పరిశ్రమకూ కొంత నష్టం వాటిల్లింది. మొత్తం 32 పశువులు, 600 బాతులు మృతి చెందగా.. వీటి విలువ రూ. 9,95,500 ఉంటుందని పశుసంవర్ధకశాఖ లెక్క కట్టింది. నష్టపోయిన వారికి పరిహారం అందేలా ఇప్పటికే నివేదికలను ప్రభుత్వానికి అందించింది. రాపూరు, కోడూరు, పోకూరు, బ్రాహ్మణక్రాక పశువుల ఆసుపత్రులు దెబ్బతినగా- పాత ఆసుపత్రుల స్థానంలో నూతన భవన నిర్మాణాలకు రూ. 2.30 కోట్ల ప్రతిపాదనలను పశుసంవర్ధకశాఖ ప్రభుత్వానికి నివేదించింది.

ఆక్వాకు.. ఆటంకాలు

తోటపల్లిగూడూరు : జిల్లాలో 24,200 ఎకరాల్లో ఆక్వా సాగు జరుగుతుండగా- 2,700 మంది వరకు సాగుదారులు ఉన్నారు. ఇటీవలి వర్షాలు.. అనంతర వాతావరణ మార్పులు సాగుదారులకు ఇబ్బందిగా మారాయి. చలిగాలుల ప్రభావంతో చేపలు, రొయ్యలు తీవ్ర ఒత్తిడికి గురై మేత తీసుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాంతో 24 గంటల పాటు ఏరియేటర్లు తిప్పడంతో పాటు జనరేటర్లపై ఆధారపడాల్సి వస్తుండటంతో పెట్టుబడులు పెరుగుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. దీనిపై మత్స్య కళాశాల సహాయ ఆచార్యులు ఆనంద్ మాట్లాడుతూ... 'ఉష్ణోగ్రత 28-32 డిగ్రీల మధ్య ఉంటే చేపలు, రొయ్యల్లో జీవ క్రియలు సాధారణంగా ఉంటాయి. తుపాను కారణంగా కురుస్తున్న వర్షాలు, చలిగాలులతో 20-25 డిగ్రీలకు పడిపోతోంది. ఫలితంగా రొయ్యలు, చేపల్లో జీవ క్రియలు అదుపు తప్పి మేత తీసుకోలేవు. పైగా చెరువు ఉపరితలంపై తిరగడంతో వ్యాధుల వ్యాప్తి వేగంగా ఉంటుంది. నిపుణులను సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకోవాలి' అని సూచించారు.

ప్రతిజ్ఞ చేస్తున్న పోలీసులు

ఉక్కు మనిషి సంకల్పం మహోన్నతం

పోలీసుల ఐక్యత పరుగు

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: ఉక్కు మనిషి సంకల్పాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా అదనపు ఎస్పీ సీహెచ్ సౌజన్య అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు, సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఐక్యత పరుగు (రన్ ఫర్ యూనిటీ) నిర్వహించారు. పోలీసు కవాతు మైదానం నుంచి 400 మంది పోలీసులు పటేల్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఆ మహనీయుడికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ దేశ సమైక్యత, సమగ్రతను అంకిత భావంతో కాపాడిన ఉక్కు మనిషి సంకల్పం ఎంతో గొప్పదని కొనియాడారు. కార్యక్రమంలో డీటీసీ, మహిళా పోలీసు స్టేషన్, ఏఆర్, హోంగార్డు డీఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

అతిథిగృహం.. ఆరు ముక్కలు!



అయిన వారికి పనులు కట్టబెట్టేందుకు జడ్పీలో వింతవైఖరి

ఈనాడు, నెల్లూరు: జడ్పీ, న్యూస్‌టుడే: జడ్పీ నిధులతో చేపట్టే పనులను అయిన వారికి కట్టబెట్టేందుకు తాపత్రయపడుతున్నారు. అంచనా విలువలను పూర్తిస్థాయిలో చూపకుండా ఒకే పనిని ముక్కలుగా విభజించి నామినేషన్ పద్ధతిలో అప్పగించేందుకు యత్నిస్తున్నారు. టెండర్లు పిలిస్తే గుత్తేదారులు రావడం లేదని.. అందుకే ఇలా చేయాల్సి వస్తోందని అధికారులు సమర్థించుకుంటున్నా.. వారి వెనుక జడ్పీ నేతల ఒత్తిళ్లు ఉన్నట్లు తెలుస్తోంది. అడిగితే.. ఈ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన జడ్పీ, పంచాయతీరాజ్ అధికారులు ఒకరిపై ఒకరు చెప్పుకోవడం విమర్శలకు తావిస్తోంది.

ఇదీ పద్ధతి

సాధారణంగా రూ. 5 లక్షల్లోపు అంచనా విలువ ఉన్న పనులను నామినేషన్ పద్ధతిలో అప్పగిస్తారు. రూ. 25 లక్షల వరకు జడ్పీ సీఈవో ఆమోదించవచ్చు. ఆపై దాటితే టెండరు పిలవాలి. ఒకటి, రెండు సార్లు పిలిచినా గుత్తేదారుల నుంచి స్పందన రాకుంటే.. అప్పుడు ఉన్నతాధికారుల ఆమోదంతో నామినేషన్ పద్ధతిలో కేటాయించాలి. కానీ, జడ్పీలో అసలు టెండర్ల జోలికే పోకుండా ముందుగానే పనులను రూ. 5 లక్షలు, రూ. 25 లక్షలలోపు ఉండేలా అంచనా విలువలు నిర్ణయిస్తున్నారు. జడ్పీ అతిథిగృహ నిర్మాణం మొదలు సీసీరోడ్లు, ఇతర పనులను నాలుగు నుంచి అయిదుగా చూపించి నామినేషన్ పద్ధతిలో అప్పగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

రూ. 1.50 కోట్లు కాగా...

ఎక్కడైనా ఒక భవన నిర్మాణం మొత్తం ఒకే పనిగా చేస్తారు. జడ్పీలో ఆరు భాగాలుగా చూస్తున్నారు. పాత జడ్పీ కార్యాలయం ఆవరణలో అతిథిగృహం నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. సుమారు రూ.1.50 కోట్లు అవుతుందని అంచనా వేశారు. అంత విలువ ఉంటే టెండర్ పిలవాలి. కానీ, రూ.1.50 కోట్లను రూ. 25 లక్షల చొప్పున ఆరు ముక్కలు చేశారు. పునాది వరకు కట్టినందుకు రూ. 25 లక్షలు, స్లాబ్ స్థాయి, స్లాబ్ లెవల్ బీమ్(స్లాబ్), ప్లాస్టరింగ్, విద్యుత్తు పనులు, తలుపులు, కిటికీలు, ఫ్లోరింగ్, సీలింగ్, రంగులు, నీటి సరఫరా ఇలా పనులను ముక్కలుగా చేసి ప్రతిపాదించడంపై సంబంధిత శాఖలోనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

● దీనిపై జడ్పీ ఇన్‌ఛార్జి సీఈవో మోహన్‌రావు వివరణ కోరగా.. రూ. 25 లక్షల వరకు మాత్రమే జడ్పీకి ఇచ్చే అధికారం ఉంది. ఆ ప్రకారం పంచాయతీరాజ్ అధికారులు ఇలా ప్రతిపాదించినట్లు ఉన్నారు. దీనిపై వారు రాతపూర్వకంగా నివేదిక ఇవ్వగానే.. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతాం. అక్కడి నుంచి వచ్చిన సూచనల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని అన్నారు.

బడి సంచి.. భారం తగ్గించి

సెమిస్టర్ విధానంతో తగ్గిన పుస్తకాల సంఖ్య

న్యూస్‌టుడే, తోటపల్లి గూడూరు, ముత్తుకూరు

పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల పుస్తకాల సంచి బరువు తగ్గించాలనే ఉద్దేశంతో ప్రభుత్వాలు సెమిస్టర్ విధానాన్ని అమల్లోకి తేగా.. ఈ ఏడాది కూటమి ప్రభుత్వం మరో ముందడుకేసింది. ఏడాదికి రెండు సెమిస్టర్ల విధానానికి శ్రీకారం చుట్టింది. ఒకటి నుంచి పదోతరగతి వరకు ఈ విధానంలోనే పుస్తకాలు రూపొందించారు. మొదటి విడత పుస్తకాలు పాఠశాలలు తెరిచిన వెంటనే జూన్‌లో పంపిణీ చేశారు. అక్టోబరులో రెండో విడత చేరవేశారు.

ప్రస్తుత విధానంలో..

రెండు సెమిస్టర్ల విధానంలో ఒకే పుస్తకంలో మూడేసి పాఠ్యాంశాలు పొందుపరిచారు. 1, 2 తరగతులకు ఆంగ్లం, తెలుగు, గణితం కలిపి ఒకటి, మరో వర్క్‌బుక్ ఇచ్చారు. 3, 4, 5 తరగతులకు తెలుగు, ఆంగ్లం కలిపి ఒకటి, గణితం, పరిసరాల విజ్ఞానం కలిపి మరొకటి ఇచ్చారు. 6, 7, 8, 9 తరగతులకు తెలుగు, ఆంగ్లం, హిందీ కలిపి ఒకటి, జీవ, భౌతిక, రసాయన శాస్త్రాలు కలిపి మరొకటి, సాంఘిక శాస్త్రంలో చరిత్ర, భూగోళం, అర్థ, పౌరశాస్త్రాలు కలిపి ఒక పుస్తకం ముద్రించారు. గతంలో ఈ పుస్తకాలు నాలుగుండేవి. పదో తరగతి వారికి కూడా సెమిస్టర్ విధానాన్నే కొనసాగిస్తున్నారు.

జిల్లా పరిధిలో వివరాలు

పాఠశాలలు	సంఖ్య	విద్యార్థులు
ప్రాథమిక	2,033	64,389
ప్రాథమికోన్నత	256	25,667
ఉన్నత	295	92,183
మొత్తం	2,584	1,82,239

అన్ని మండలాలకు పంపిణీ

గతంలో చెప్పినట్లు రెండో సెమిస్టరు పుస్తకాలు అన్ని మండలాలకు పంపించాం. పుస్తకాల సంఖ్య తగ్గడంతో విద్యార్థులు బ్యాగు సులువుగా తీసుకెళ్లడానికి అవకాశం కలిగింది.

– బాలాజీరావు, డీఈవో

రైల్వే భద్రతాధికారుల తనిఖీ

బిట్రగుంట, న్యూస్‌టుడే: దక్షిణ మధ్య రైల్వే ముఖ్య భద్రతా అధికారి వెంకట రమణారెడ్డి శుక్రవారం గూడూరు నుంచి బిట్రగుంట వరకు తనిఖీలు నిర్వహించారు. ప్రత్యేక రైలులో ప్రయాణిస్తూ రైలు మార్గాల పటిష్ఠత, గేట్ల నిర్వహణను పరిశీలించారు. బిట్రగుంటలో క్రూలాబీ, ఏఆర్టీ, ఎమ్మార్వీ ప్రత్యేక రైళ్లను తనిఖీ చేశారు. భద్రతపై ఆరా తీశారు. దస్త్రాలు పరిశీలించి.. సూచనలు చేశారు. ఆయన వెంట విజయవాడ రైల్వే డివిజనల్ ఏడీఆర్ఎం, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

కదిలితేనే.. కష్టాలు తొలగేది!

భూగర్భ డ్రైనేజీ పనులు మందగమనం

భూగర్భ డ్రైనేజీ పనులు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: సింహపురిని దోమల రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులు అడుగు ముందుకు.. రెండడుగులు వెనక్కు అన్న చందంగా సాగుతున్నాయి. 2016 మే నెలలో రూ. 580.69 కోట్లతో చేపట్టిన ఈ పనులు 2019 వరకు జోరుగా సాగినా.. అనంతరం వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యంతో పడకేశాయి. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిపై ప్రత్యేక దృష్టిపెట్టి రూ. 165 కోట్లు మంజూరు చేసినా.. ఆశించిన పురోగతి కనిపించడం లేదు. వేగవంతం చేయాల్సిన ఆవశ్యకత ఉంది.

ఆరు నెలల్లో 8.600 కి.మీ.లే

నగరంలో మొత్తం 54 డివిజన్లు ఉండగా- 420 కి.మీ. మేర భూగర్భ మురుగు కాలువలు పూర్తి చేయాలన్నది లక్ష్యం. గత తెదేపా ప్రభుత్వ హయాంలోనే 390 కి.మీ. పైప్‌లైన్ వేశారు. 11,926 మ్యాన్‌హోళ్లు, 34,595 పర్యవేక్షణ ఛాంబర్లు, 70 ఎంఎల్‌డీ సామర్థ్యం కలిగిన మూడు మురుగుశుద్ధి కేంద్రాలు పూర్తయ్యాయి. పొట్టేపాళెం వద్ద ఏడేళ్ల కిందట మురుగు నీటి శుద్ధి కేంద్రం పనులు సగం చేసి ఆపేయగా... నిరుపయోగంగా ఉంది. కూటమి ప్రభుత్వం వచ్చాక. . మిగిలిన 30 కిలోమీటర్లలో ఇప్పటి వరకు 8.600 కి.మీ. మాత్రమే చేయడం గమనార్హం.

పూడిపోయిన ఛాంబర్లు

సుమారు 1.50 లక్షల ఇళ్లు, భవనాలు ఉండగా.. వీటి నుంచి వచ్చే మురుగు, మరుగుదొడ్ల నుంచి వచ్చే వ్యర్థాలు భూగర్భ కాలువకు పైప్‌లైన్ ద్వారా అనుసంధానించాల్సి ఉంది. మ్యాన్‌హోళ్లు, పర్యవేక్షణ ఛాంబర్లు పలు ప్రాంతాల్లో పూడిపోయాయి. వీటన్నింటినీ చక్కదిద్దాల్సి ఉంది.

● దీనిపై నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం ఎస్ఈ మోహన్ మాట్లాడుతూ.. భూగర్భ డ్రైనేజీ పనులు వేగంగా చేపడుతున్నాం. పనులు పూర్తయిన ప్రాంతాల్లో ఇళ్లకు అనుసంధానం చేస్తున్నాం. ప్రజలు తమవంతు సహకారం అందించాలి అని కోరారు.

సోమశిలకు పరవళ్లు

నీటి విడుదలను పెంచిన అధికారులు

ఆత్మకూరు, అనంతసాగరం, న్యూస్‌టుడే: సోమశిల జలాశయానికి వరద నీరు పోటెత్తుతుండటంతో అధికారులు పెన్నానదికి నీటి విడుదలను పెంచారు. శుక్రవారం ఉదయం 75,772 క్యూసెక్కులు వస్తుండగా.. 92,650 క్యూసెక్కులు నదిలోకి వదిలారు. మధ్యాహ్నం ప్రవాహం కాస్త 73,045 క్యూసెక్కులకు తగ్గడంతో.. విడుదలను సైతం 77,650కు తగ్గించారు. సాయంత్రం వరకు ఇదే పరిస్థితి కొనసాగింది.

ఆదినిమ్మాయపల్లి వద్ద... కడప జిల్లా ఆదినిమ్మాయపల్లి వద్ద పెన్నానదిలో 64,750 క్యూసెక్కుల ప్రవాహం ఉండగా.. అందులోకి చేయ్యేరు, సగిలేరు తదితర ఉపనదుల నీరు చేరుతోంది. దాంతో జలాశయంలోకి సాయంత్రం సుమారు 74 వేల క్యూసెక్కులు వస్తోంది. ఇక కండలేరులో 58.83 టీఎంసీలు ఉండగా.. 2285 క్యూసెక్కులు తెలుగుగంగ కాలువకు విడుదలవుతోంది. సోమశిల నుంచి కండలేరు జలాశయంలోకి 1530 క్యూసెక్కులు చేరుతోంది.

దెబ్బతిన్న షట్టర్ నుంచి వెళుతున్న నీరు

కనిగిరి జలాశయం ప్రధాన కాలువ షట్టర్ ధ్వంసం

సంగం : సంగం ఆనకట్ట అనుబంధంగా ఉన్న కనిగిరి జలాశయం ప్రధాన కాలువ రెగ్యులేటర్‌లోని షట్టరు శుక్రవారం ధ్వంసమై ప్రవాహం దిగువకు వెళుతోంది. బ్యారేజీ ప్రారంభించిన తర్వాత ఈ రెగ్యులేటర్‌ను మూసివేయగా.. నిరుపయోగంగా ఉంది. అందులోని 14వ నంబరు టాప్ షట్టరు ధ్వంసం కాగా.. అందులో నుంచి సుమారు 300 క్యూసెక్కుల చొప్పున కనిగిరి జలాశయానికి తరలుతోంది. ఇప్పటికే అక్కడ నీటిమట్టం తగ్గిస్తుండగా.. ఈ ప్రవాహం కలవడం ఇబ్బందిగా మారింది. ఈ పరిస్థితులను అరికట్టేందుకు దెబ్బతిన్న షట్టర్ స్థానంలో స్టాప్‌లాక్ గేటు ఏర్పాటు చేస్తామని జలవనరులశాఖ ఏఈ వినయ్‌కుమార్ తెలిపారు.

అధికారుల హెచ్చరికలు

లోతట్టు ప్రాంతాలు, నదికి ఇరువైపులా ఉన్న మండలాల ప్రజలు, అధికారులను ఆర్డీవో పావని అప్రమత్తం చేశారు. బొగ్గేరు, కేతామన్నేరు, బీరాపేరు తదితర వాగులు ఉప్పొంగుతుండటంతో.. ప్రవాహాల్లోకి ఎవరూ దిగవద్దని హెచ్చరికలు జారీ చేశారు.

పల్లె ప్రగతికి ఊతం

నేటి నుంచి డీడీవో వ్యవస్థ

సంగం, న్యూస్‌టుడే: గ్రామీణాభివృద్ధికి కూటమి ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా రూపొందించిన డివిజనల్ అభివృద్ధి అధికారుల వ్యవస్థను నవంబరు నుంచి అందుబాటులోకి తేవాలని ఆదేశించింది. ప్రతి కార్యాలయంలో 15 మంది అధికారుల నియామకానికి అనుమతులు జారీ చేసింది. రూ. 30 లక్షల వ్యయంతో భవనాలను ఆధునికీకరించింది.

అయిదు డివిజన్లలో...

అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ప్రతిఫలించాలంటే.. ఆ స్థాయిలోనే పర్యవేక్షణ ఉండాలి. అందుకోసం రెవెన్యూ డివిజనల్ స్థాయిలో సమానంగా డివిజనల్ అభివృద్ధి అధికారుల వ్యవస్థను తెచ్చారు. ఉమ్మడి జిల్లాలో ఆత్మకూరు, నెల్లూరు, కావలి, గూడూరు, సూళ్లూరుపేట డివిజన్లలో అధికారులను నియమించారు. వీరు కలెక్టర్ నియంత్రణలో పథకాల అమలుతోపాటు వివిధ శాఖలను సమన్వయం చేయడంతో పాటు సమీక్షిస్తారు.

20 రోజుల పాటు క్షేత్రస్థాయి పర్యటనలు

కార్యాలయాలకే పరిమితం కాకుండా.. నెలలో 20 రోజులపాటు క్షేత్రస్థాయి పర్యటనలు చేసి.. కలెక్టర్‌కు నిర్దేశిత అంశాలపై వివరాలు అందజేస్తారు. గ్రామ పంచాయతీ, సచివాలయం మొదలు మండల పరిషత్తు కార్యాలయాల వరకు తనిఖీలు చేస్తారు. ఎంపీడీవోల పనితీరుతో పాటు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ పథకాల అమలును పరిశీలించి.. అక్రమాలపై చర్యలు తీసుకుంటారు. జిల్లా స్థాయిలో ఉప ఎన్నికల అధికారిగానూ విధులు నిర్వహిస్తారు. ఆర్థిక వనరుల పెంపునకు ప్రణాళికల రూపకల్పన, అమలు.. అదే విధంగా డివిజనల్ స్థాయి పంచాయతీ అధికారి లేకుంటే.. ఆ బాధ్యతలు చేపడతారు. ఎంపికైన ప్రజాప్రతినిధుల శిక్షణ కార్యక్రమాలు చూస్తారు. నెలలో కనీసం మూడు పంచాయతీలను తనిఖీ చేసి.. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపడతారు.

● దీనిపై ఆత్మకూరు డివిజన్ అభివృద్ధి అధికారి రమణయ్య మాట్లాడుతూ.. ఈ వ్యవస్థ ఉపయోగం కానుందని, నేటి నుంచి అందుబాటులోకి వస్తుందన్నారు.

వింజమూరు ఎంపీపీపై నెగ్గిన అవిశ్వాస తీర్మానం

అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఆమోదం తెలుపుతున్న ఎంపీటీసీ సభ్యులు

వింజమూరు, న్యూస్‌టుడే: వింజమూరు ఎంపీపీ ఇనగనూరు మోహన్‌రెడ్డిపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. మండల పరిషత్తు కార్యాలయంలో కావలి ఆర్డీవో శుక్రవారం విశ్వాసంపై సమావేశం ఏర్పాటు చేశారు. 12 మంది సభ్యులకుగాను చాకలకొండ ఎంపీటీసీ సభ్యుడు డేగా వంశీ మినహా.. మిగిలిన వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. కాటేపల్లి ఎంపీటీసీ సభ్యుడు పల్లా పురుషోత్తం తనకు ఇవ్వాల్సిన డబ్బు తిరిగి ఇచ్చిన తర్వాతే ఓటు వేయాలన్నారు. తనకు అవమానం జరిగిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక దశలో కుర్చీలో కూర్చుని ఉన్న పురుషోత్తంను నెట్టారు. అనంతరం సమావేశం జరగ్గా.. తీర్మానానికి అనుకూలంగా ఎనిమిది మంది ఓటు వేశారు. దాంతో ఎంపీపీ తన మెజారిటీ నిరూపించుకోలేక పదవీచ్యుతుడయ్యారు. ఆర్డీవో మాట్లాడుతూ.. నిబంధనల ప్రకారం ఓటింగ్ నిర్వహించామన్నారు. ఎంపీపీ ఖాళీ అయిన విషయంపై ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామన్నారు.

ఎస్ఈ ఛాంబర్ ఎదుట బైఠాయించి నిరసన తెలుపుతున్న ఉద్యోగ సంఘాల నాయకులు

అధికారుల అవినీతి పట్టదా!

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: జిల్లా ర.భ కార్యాలయంలో శుక్రవారం ఉద్యోగ సంఘాల నాయకులు భోజన విరామ సమయంలో ఎస్ఈ ఛాంబర్ ఎదుట నిరసన కార్యక్రమానికి దిగారు. జేఏసీ నేత శరత్‌బాబు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఇతర జిల్లాల నుంచి వచ్చిన కొంతమంది అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని వారిపై విచారణ నిర్వహించాలని కోరుతూ కార్యక్రమం నిర్వహించారు. అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శరత్‌బాబు మాట్లాడుతూ ఎస్ఈ కార్యాలయంలో ఏ5 సీటులో ప్రధానమైన దస్త్రాలు గల్లంతవుతున్నాయని ఎస్ఈ చెబుతున్నా.. ఆ సీటుకు సిబ్బందిని కేటాయించడం లేదని ఆరోపించారు. లోకాయుక్త కేసును పథకం ప్రకారం పక్కదారి పట్టిస్తున్నారని తెలిపారు. అనంతరం ఎస్ఈకి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో వివిధ విభాగాల ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగాలిప్పిస్తామని వసూళ్లు..
నిడిగుంట అరుణకు రిమాండ్

విజయవాడలోని ఎస్ఆర్ పేట స్టేషన్‌లో కేసు నమోదు

నెల్లూరు కారాగారం నుంచి విజయవాడ కోర్టుకు తరలింపు

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, నెల్లూరు (నేరవిభాగం) : ఎస్సై, అంగన్‌వాడీ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి రూ. 24.50 లక్షలు తీసుకుని మోసం చేసిన కేసులో నెల్లూరుకు చెందిన కిలాడీ లేడీ నిడిగుంట అరుణకు విజయవాడలోని ఒకటో ఏసీఎంఎం కోర్టు రిమాండ్ విధించింది. అక్టోబరు 13న విజయవాడలోని సూర్యారావుపేట పోలీసులు అరుణతో పాటు, ఆమె అనుచరుడు బుల్లెట్ బాబు, తదితరులపై నమోదు చేసిన కేసులో ఇటీవల పీటీ వారెంట్ దాఖలు చేశారు. నెల్లూరు కేంద్ర కారాగారంలో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న అరుణ కోసం వేసిన పీటీ వారెంట్‌ను కోర్టు అనుమతించింది. దీంతో ఆమెను శుక్రవారం నెల్లూరు నుంచి తీసుకొచ్చి న్యాయస్థానంలో హాజరుపర్చారు. నిందితురాలికి నవంబరు 14 వరకు న్యాయాధికారి రిమాండ్ విధించారు. అనంతరం ఆమెను నెల్లూరు కారాగారానికి తరలించారు. ఈ కేసులో విచారణ కోసం త్వరలో కస్టడీకి తీసుకునే అవకాశం ఉంది.

డబ్బులు తీసుకుని మోసం..

విజయవాడకు చెందిన రమేష్‌బాబు అనే వృద్ధుడిని ఆయన స్వస్థలమైన ఎన్టీఆర్ జిల్లా వీరులపాడుకు చెందిన ఇద్దరు వ్యక్తులు.. 'మా వాళ్లు ఉన్నారు.. ఏవైనా ఉద్యోగాలు ఇప్పించండి' అని కోరారు. దీంతో దీనిపై రమేష్‌బాబు తనకు పరిచయం ఉన్న సురేంద్ర అనే వ్యక్తితో 2021 మార్చిలో మాట్లాడారు. తర్వాత అతని సూచన మేరకు డీజీపీ కార్యాలయంలో పనిచేసే బంగారి అనే వ్యక్తిని సంప్రదించారు. ప్రస్తుతం ఉద్యోగాలు లేవని, ఏవైనా ఉంటే చెబుతానని అతడు దీనిపై రమేష్‌బాబు ఫోన్ నంబరు తీసుకున్నారు. పది రోజుల తర్వాత ఓ వ్యక్తి రమేష్‌బాబుకు ఫోన్ చేసి మొగల్రాజపురంలోని ఒక హోటల్ వద్దకు రమ్మన్నారు. అక్కడకు బుల్లెట్‌బాబు, మరో వ్యక్తి వచ్చి పరిచయం చేసుకున్నారు. ఎస్సై పోస్టుకు రూ.18.5 లక్షలు, అంగన్‌వాడీ పోస్టుకు రూ.6 లక్షలు ఇవ్వాలని చెప్పారు. ఆ తరువాత ఫోన్ చేసి, డబ్బులు ఇవ్వాలనడంతో 2021 మార్చి 19న వారి సూచన మేరకు పీడబ్ల్యూడీ గ్రౌండ్ వద్దకు వెళ్లిన రమేష్‌బాబు అక్కడ వచ్చిన నిడిగుంట అరుణకు రూ.12 లక్షలు చెల్లించారు. మరో 10 రోజుల తరువాత బుల్లెట్ బాబు మళ్లీ వచ్చి రమేష్‌బాబు నుంచి మరో రూ.12.5 లక్షలు తీసుకున్నారు. కానీ ఉద్యోగాలు ఇప్పించకుండా రేపు, మాపు అంటూ తప్పించుకు తిరుగుతున్నాడు. ఉద్యోగాలైనా ఇప్పించండి లేదా డబ్బులైనా ఇచ్చేయమని డిమాండ్ చేసేసరికి చంపుతామంటూ బెదిరించాడు. 2021లో జరిగిన ఈ ఘటనపై రమేష్‌బాబు ఈ నెల 13న సూర్యారావుపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా ఐపీసీలోని 420, 406, 506 రెడ్ విత్ 34 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

ర.భ. ఎస్ఈగా రామకృష్ణప్రసాద్

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: జిల్లా ర.భ. ఎస్ఈ ఎం.గంగాధర శుక్రవారం సాయంత్రం ఉద్యోగ విరమణ చేశారు. ఆయన స్థానంలో డిప్యూటీ ఎస్ఈగా ఉన్న జి.రామకృష్ణప్రసాద్‌కు అదనపు ఎస్ఈగా బాధ్యతలు అప్పగించారు. పలువురు ఇంజినీర్లు, యూనియన్ నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

అధ్యయనం.. పొలం పయనం

మొంథా తుపాన్ కారణంగా వర్షాలతో పంటలకు తెగుళ్లు సోకుతున్నాయి. వాటి నివారణ చర్యలను అధ్యయనం చేసేందుకు వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థినులు శుక్రవారం పొలం బాట పట్టారు. పొదలకూరు వ్యవసాయ పరిశోధన కేంద్రంలో సాగుచేసిన మేలు జాతి అపరాల పంటకు సోకిన తెగుళ్లను పరిశీలిస్తున్న దృశ్యం ఇది. –ఈనాడు, నెల్లూరు

నిలిచిన రాకపోకలు

వర్షాల కారణంగా కనుపూరు చెరువుకు నీరు చేరింది. అక్కడి నుంచి పంటకాలువ ద్వారా వచ్చిన ప్రవాహానికి ఎర్రగుంట-చవటపాళెం రోడ్డు తెగింది. రాకపోకలు పూర్తిగా నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఏటా సమస్య తలెత్తుతున్నా అధికారులు శాశ్వత చర్యలు చేపట్టడం లేదని స్థానికులు వాపోతున్నారు.

– న్యూస్‌టుడే, వెంకటాచలం

బిల్లులు రాక.. నిర్మాణం సాగక

తెల్లపాడు ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం అసంపూర్తిగా మారింది. గత ప్రభుత్వంలో నాడు - నేడు కింద రూ. కోటి నిధులతో పనులు ప్రారంభించినా.. బిల్లులు రాకపోవడంతో మధ్యలోనే ఆగిపోయాయి. ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలను ఉన్నత పాఠశాలలో విలీనం చేశారు. గదుల కొరతతో విద్యార్థులు వరండాలో విద్యాభ్యాసం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, కలిగిరి

షాట్ కొడితే.. పతకం సొంతమే

రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపి.. జాతీయ స్థాయికి అర్హత

న్యూస్‌టుడే, నెల్లూరు (నేర విభాగం)

ప్రస్తుత కాలంలో విద్యార్థులు చదువుతూనే ఏదో ఒక అంశం ఎంచుకుని.. అందులో రాణిస్తున్నారు. చిరు ప్రాయంలోనే బ్యాడ్మింటన్‌లో శిక్షణ తీసుకుని జాతీయ స్థాయిలో మెరుస్తున్నారు.. నగరానికి చెందిన క్రీడాకారులు టి.వర్షిత్, మహిధర్ రెడ్డి, జి.లతారెడ్డి. ఇటీవల ప్రకాశం జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో వీరు ప్రతిభ చూపి బిహార్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించి ప్రశంసలు అందుకున్నారు.

ఎల్‌కేజీ నుంచి బ్యాట్ పట్టి

నగరానికి చెందిన **మహిధర్ రెడ్డి** ఆరో తరగతి చదువుతున్నాడు. ఎల్‌కేజీ నుంచి బ్యాట్ పట్టి నేటి వరకు ఎన్నో పతకాలు సాధించాడు. 2023లో జరిగిన అండర్-11 రాష్ట్రస్థాయి సింగిల్స్ పోటీల్లో తృతీయ, డబుల్స్‌లో ద్వితీయ స్థానం సాధించాడు. 2024లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో సింగిల్స్‌లో నాలుగో స్థానం, డబుల్స్‌లో ద్వితీయ స్థానంలో నిలిచాడు. ఈ ఏడాది జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో డబుల్స్‌లో ద్వితీయ స్థానం సాధించాడు.

ఏడో తరగతి.. ఎన్నో విజయాలు

నగరానికి చెందిన **జి.లతారెడ్డి** ఏడో తరగతి చదువుతోంది. బ్యాడ్మింటన్‌లో వెంకటేష్ వద్ద శిక్షణ తీసుకుంది. 2023లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో రన్నర్‌గా, 2024 రాష్ట్రస్థాయి పోటీల్లో డబుల్స్‌లో విన్నర్‌గా నిలిచింది. పోటీల్లో ప్రతిభచూపి జమ్మూ కశ్మీరులో జరిగిన సబ్ జూనియర్ జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈ ఏడాది ఆలిండియా ర్యాంకింగ్ పోటీల్లో కాంస్య పతకం సొంతం చేసుకుంది. ఇదే సంవత్సరం అండర్-13 రాష్ట్రస్థాయిలో జరిగిన పోటీల్లో సింగిల్స్‌లో తృతీయ స్థానం, ఇదే పోటీల్లో డబుల్స్‌లో విన్నర్‌గా నిలిచింది. హైదరాబాద్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో తృతీయ స్థానం సాధించింది.

ప్రతి పోటీలో ప్రతిభ

నగరానికి చెందిన **వర్షిత్** ఏడో తరగతి చదువుతున్నారు. చిన్ననాటి నుంచే ఏసీ సుబ్బారెడ్డి ఇండోర్ మైదానంలో బ్యాడ్మింటన్ శిక్షకుడు వెంకటేష్ వద్ద క్రీడలో మెలకువలు నేర్చుకున్నారు. 2023లో జరిగిన అండర్-11 రాష్ట్రస్థాయి పోటీల్లో సింగిల్స్‌లో తృతీయ స్థానం సాధించి.. ఇదే పోటీల్లో డబుల్స్‌లో రన్నర్‌గా నిలిచారు. 2024 రాష్ట్రస్థాయి అండర్-13 సింగిల్స్ పోటీల్లో తృతీయ, డబుల్స్‌లో ద్వితీయ స్థానం సాధించారు. పోటీల్లో ప్రతిభ చూపడంతో జమ్మూ కశ్మీరులో జరిగిన అండర్-13 సబ్ జూనియర్ జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించారు. ఈ ఏడాది అండర్-13 రాష్ట్రస్థాయి పోటీల్లో సింగిల్స్‌లో గెలుపొందగా, డబుల్స్‌లో ద్వితీయ స్థానం సాధించారు.

నిధులు చెల్లించనందుకు క్షేత్ర సహాయకుడికి తాఖీదు

చేజర్ల, న్యూస్‌టుడే: ఉపాధి పనుల్లో దుర్వినియోగం చేసిన నిధులు చెల్లించనందుకు నాగులవెల్లటూరు క్షేత్ర సహాయకుడికి ఎంపీడీవో అమర్ నోటీసులు జారీ చేశారు. 2008-09 సామాజిక తనిఖీలో తేల్చిన రికవరీకి సంబంధించి తిరుపతయ్య రూ.87046 బకాయి ఉన్నందున విధుల నుంచి ఎందుకు తప్పించకూడదో వివరణ ఇవ్వాలని కోరారు. గ్రామానికి సంబంధించిన ఉపాధి పనుల దస్త్రాలను స్వాధీనం చేసుకోవాలని ఏపీవోకు సూచించారు.

దీపోత్సవానికి గుంజ నాటి పూజలు చేస్తున్న దీపా వెంకట్, కమిటీ సభ్యులు

5నుంచి మహా కార్తిక దీపోత్సవం

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: ఈనెల ఆరో తేదీన అన్నవరం శ్రీ వెంకట సత్యనారాయణ దేవస్థానం వారి ఉత్సవమూర్తులతో అక్కడి ఆలయ అర్చకుల ద్వారా నెల్లూరులో సత్యదేవుని సామూహిక వ్రతం నిర్వహిస్తున్నట్లు స్వర్ణభారత్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్ తెలిపారు. నవంబరు 5 నుంచి 7వ తేదీ వరకు మహా కార్తిక దీపోత్సవం జరుగుతుందని వివరించారు. నెల్లూరు గణేశ్ ఘాట్ వద్ద కొలువు తీరిన స్వర్ణ శివలింగేశ్వర స్వామి ఆలయం వద్ద శుక్రవారం సింహపురి కార్తిక దీపోత్సవ సమితి ఆధ్వర్యంలో జరిగిన గుంజ పూజను ఆమె నిర్వహించారు. అనంతరం కార్తిక ఆకాశ దీప ఉత్సవం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 5వ తేదీ నుంచి జరిగే పలు కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమంలో దీపోత్సవ సమితి సభ్యులు భయ్యా మల్లిక, జయప్రద, సుభాషిణి, జయరాం, వ్యాస్‌ప్రసాద్, పి.సురేంద్రరెడ్డి, నాగరాజు రెడ్డి, జనార్దన్‌రాజు, మొగరాల సురేష్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

జిల్లా బాస్కెట్‌బాల్ జట్ల ఎంపికలు నేడు

నెల్లూరు(క్రీడా విభాగం), న్యూస్‌టుడే: నగరంలోని వీఆర్సీ మైదానంలో శనివారం సాయంత్రం 5 గంటలకు జిల్లా బాస్కెట్‌బాల్ జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఆ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గాదం వాసు ప్రకటనలో తెలిపారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారు నవంబరు ఏడు నుంచి 10వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారన్నారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ. 11,615
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 92,980
వెండి గ్రాము :	రూ. 159.30

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	137
లేయర్	120
బ్రాయిలర్స్	246
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	270
లేయర్ మాంసం	204

డీఎస్‌డీవోగా పాండు రంగారావు

నెల్లూరు(క్రీడా విభాగం): జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఆర్‌కే యతిరాజ్ శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. ఆయన స్థానంలో ఫుట్‌బాల్ శిక్షకులు పాండు రంగారావును నియమించారు.

తుపాను బాధితులను పరామర్శించే తీరికలేదా జగన్?

మంత్రి పార్థసారథి

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: ప్రకృతి విపత్తుల కారణంగా ఆందోళనలో ఉన్న ప్రజలను పరామర్శించేందుకు రాని జగన్ ప్రజాసేవకు పనికిరారని మంత్రి కె.పార్థసారథి విమర్శించారు. నెల్లూరులోని తెదేపా జిల్లా కార్యాలయంలో శుక్రవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తుపాన్ సమయంలోనూ జగన్ బెంగళూరు దాటి రాలేదని, బాధితులను పరామర్శించే తీరిక కూడా లేదా అని ప్రశ్నించారు. "ప్రజల బాధలు తెలుసుకోకుండా, కనీసం రైతులను పరామర్శించకుండా, నాలుగు గోడల మధ్య కూర్చొని ఇష్టానుసారంగా మాట్లాడటం సరికాదు. కూటమి ప్రభుత్వం తుపాన్‌ను సమర్థంగా ఎదుర్కొంది. బాధితులను అన్ని విధాలా ఆదుకుంటోంది' అని తెలిపారు. వివిధ రంగాలపై తుపాను ప్రభావాన్ని ప్రాథమిక లెక్కలతో వివరించారు. జగన్ హయాంలో మొదలుపెట్టిన ఇళ్లపై మాట్లాడుతూ.. "నిబంధనల ప్రకారం వాటిని పూర్తి చేస్తాం. 3 లక్షలు నిర్మించాం. జులై నాటికి మరో నాలుగైదు లక్షలు నిర్మిస్తాం. అర్బన్ ప్రాంతాల్లో ఇళ్ల మంజూరు ప్రక్రియ చేపట్టాం. రూరల్‌లో ఇళ్లు నిర్మించుకునే వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. నెల్లూరు జిల్లాలో ఇళ్ల నిర్మాణంలో అవకతవకలకు పాల్పడిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడంతోపాటు రికవరీ చేసే అంశాలను పరిశీలిస్తున్నాం" అని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

సమర్థంగా పనిచేయడంతో నష్ట నివారణ

ఇందుకూరుపేట : తుపాను నేపథ్యంలో అధికార యంత్రాంగం సమర్థంగా పనిచేసిందని జేసీ మొగిలి వెంకటేశ్వర్లు అన్నారు. కొమరికలో శుక్రవారం ప్రజలకు తహసీల్దార్ గోపికృష్ణతో కలిసి నిత్యావసరాలను పంపిణీ చేశారు. అనంతరం జేసీ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేయడంతోనే ఆస్తి, ప్రాణ నష్టం జరగలేద న్నారు.

నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న జేసీ వెంకటేశ్వర్లు

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి

ప్రాంతీయ కార్యాలయం, ఫ్లాట్ నెం. 1, ప్రశాంతినగర్, పొదలకూరు రోడ్, నెల్లూరు క్లబ్ దగ్గర, నెల్లూరు - 524003. ఫోన్ నెం. 0861-2329730 e-mail: ronlr-ee1@appcb.gov.in

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ

పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వారి ప్రకటన నెం. S.O.1533(E) తేది: 14 సెప్టెంబర్, 2006 మరియు దాని తదుపరి సవరణలో పేర్కొన్న విధముగా మెస్సర్స్ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (BPCL) వారు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, గుడ్లూరు మండలంలోని చేవూరు & రావూరు గ్రామాలు మరియు కావలి మండలంలోని చెన్నాయపాలెం & రుద్రకోట గ్రామాలు 2109.62 హెక్టార్ల స్థలములో రూ. 1,03,40,800 కోట్ల పెట్టుబడితో సంవత్సరానికి 9 మిలియన్ మెట్రిక్ టన్నుల (MMTPA) సామర్థ్యంతో గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీ మరియు పెట్రో కెమికల్ కాంప్లెక్స్ అనుబంధ మౌలిక సదుపాయాల ఏర్పాటు ప్రతిపాదనకు సంబంధించి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ జరపబడును అని ఇందుమూలముగా తెలియజేయడమైనది. ఈ ప్రతిపాదిత ప్రాజెక్ట్ వివరములు దిగువ పేర్కొనబడినవి.

1	కంపెనీ పేరు చిరునామాతో	మెస్సర్స్ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (BPCL) డిప్యూటీ జనరల్ మేనేజర్ -A.P. రిఫైనరీ A.P. రిఫైనరీ మరియు పెట్రోకెమికల్ కాంప్లెక్స్, ముంబై-400 015, మహారాష్ట్ర
2	ప్రతిపాదిత ప్రాజెక్ట్ ప్రదేశం	గుడ్లూరు మండలంలోని చేవూరు & రావూరు గ్రామాలు మరియు కావలి మండలంలోని చెన్నాయపాళెం & రుద్రకోట గ్రామాలు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
3	భూమి విస్తీర్ణం	2109.62 హెక్టార్లు
4	సంప్రదించవలసిన అధికారిక వ్యక్తి పేరు, చిరునామా & ఫోన్ నెం.	శ్రీ ముక్కా వీరప్రసాద్, టీమ్ మెంబర్ మెస్సర్స్ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (BPCL) A.P. రిఫైనరీ మరియు పెట్రోకెమికల్ కాంప్లెక్స్ ముంబై-400 015, మహారాష్ట్ర, ఫోన్ నెం. 9669980222
5	ప్రాజెక్ట్ వ్యయం	రూ. 1,03,40,800 కోట్లు
6	కార్యకలాప వివరములు మరియు సామర్థ్యం	సంవత్సరానికి 9 మిలియన్ మెట్రిక్ టన్నుల (MMTPA) సామర్థ్యంతో గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీ మరియు పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటు
7	బహిరంగ విచారణ తేదీ/ ప్రదేశం/ సమయం	తేది : 05.12.2025 సమయం : ఉదయం 11.00 గంటలకు, ప్రదేశం : రామాయపట్నం పోర్ట్ రోడ్డు, రామాయపట్నం పోర్ట్ దగ్గర, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. Latitude : N 15° 00' 38.8", Longitude : E 80° 02' 21.8"
8	ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పర్యావరణ ప్రభావ అంచనా నివేదిక మరియు తెలుగు & ఆంగ్ల సంక్షిప్త సారాంశ నివేదికలు యొక్క సాఫ్ట్ మరియు హార్డ్ కాపీలు ప్రజల పరిశీలనార్థం ఈ క్రింద పేర్కొనబడిన కార్యాలయంలో అందుబాటులో ఉంచడమైనది.	
	i. కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, నెల్లూరు, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.	
	ii. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారి కార్యాలయాలు, జిల్లా పరిషత్, నెల్లూరు మరియు ఒంగోలు	
	iii. రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వారి కార్యాలయాలు, కందుకూరు మరియు కావలి, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.	
	iv. జోనల్ మేనేజర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాలు మరియు పరిశ్రమల సంస్థ (ఏపిఐఐసి), ఎ.కె.నగర్, నెల్లూరు - 524004	
	v. జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, ఎ.కె.నగర్, నెల్లూరు.	
	vi. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పర్యావరణం, అటవీ, సైన్స్ & టెక్నాలజీ శాఖ, ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ కాంప్లెక్స్, బిల్డింగ్ నెం.4, గ్రౌండ్ ఫ్లోర్, వెలగపూడి, గుంటూరు జిల్లా	
	vii. జాయింట్ డైరెక్టర్ (ఎస్), వారి కార్యాలయం, పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, ఇంటిగ్రేటెడ్ ప్రాంతీయ కార్యాలయం, విజయవాడ, గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, విజయవాడ- 520010.	
	viii మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయం. ఆంధ్రప్రదేశ్ కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్ అథారిటీ (APCZMA), ఆంధ్రప్రదేశ్, పర్యావరణ అడవులు & వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం, పర్యావరణ్ భవన్, APIIC కాలనీ రోడ్, గురునానక్ కాలనీ, ఆటోనగర్, విజయవాడ - 520007.	
	ix. మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయం, రాష్ట్ర స్థాయి పర్యావరణ ప్రభావ అంచనా అథారిటీ (SEIAA), పర్యావరణ అడవులు & వాతారణ మార్పు మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం, 3వ అంతస్తు, AP మార్క్‌ఫెడ్ భవనం, పర్యావరణ్ భవన్, APIIC కాలనీ రోడ్, గురునానక్ కాలనీ, ఆటోనగర్, విజయవాడ - 520007.	
	x. మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ్ భవన్, APIIC కాలనీ రోడ్, గురునానక్ కాలనీ, ఆటోనగర్, విజయవాడ - 520007.	
	xi. జాయింట్ చీఫ్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ఆఫీస్, 3వ అంతస్తు, పర్యావరణ్ భవన్, N.T. రోడ్, తిరుపతి - 517501	
	xii. ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, ఫ్లాట్ నెం. 1, ప్రశాంతినగర్, పొదలకూరు రోడ్, నెల్లూరు క్లబ్ దగ్గర, నెల్లూరు - 524003.	
	xiii. తహసిల్దార్ వారి కార్యాలయాలు, గుడ్లూరు, కావలి మరియు ఉలవపాడు మండలాలు, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా	
	xiv. మండల ప్రజా పరిషత్ అభివృద్ధి ఆఫీసర్ వారి కార్యాలయాలు, గుడ్లూరు, కావలి మరియు ఉలవపాడు మండలాలు, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా	
	xv. పంచాయితీ సెక్రటరీ వారి కార్యాలయాలు, గుడ్లూరు మండలంలోని చేవూరు, రావూరు, సాలిపేట & ఏలూరుపాడు గ్రామాలు, కావలి మండలంలోని చెన్నాయపాళెం, ఆనెమడుగు & రుద్రకోట గ్రామాలు మరియు ఉలవపాడు మండలంలోని రామాయపట్నం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.	

కేంద్ర పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వారి మరియు దాని తదుపరి సవరణలో పేర్కొనబడిన విధంగా ఈ ప్రతిపాదిత కార్యకలాపాల వలన స్థానభ్రంశం చెందువారు, పర్యావరణ పరంగా ఇబ్బందులు ఎదుర్కొనువారు తమ అభిప్రాయాలు, సలహాలు, సూచనలు లేక అభ్యంతరములు ఈ ప్రకటన వెలువడిన 30 రోజుల లోపు లిఖిత పూర్వకముగా క్రింద సంతకందారునకు తెలియపరచమని కోరడమైనది మరియు పైన పేర్కొనబడిన వేదిక, తేది, సమయము నందు జరుగు ప్రజాభిప్రాయ సేకరణలో స్వయంగా పాల్గొని తమ అభిప్రాయములను తెలియజేయవచ్చును.

ప్రదేశం : నెల్లూరు
తేది : 31.10.2025

సం/- ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్,
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి,
ప్రాంతీయ కార్యాలయం, నెల్లూరు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

బ్రాహ్మణ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహంకోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (నవంబరు 1, శనివారం) రేపు (నవంబరు 2, ఆదివారం) ఉ. 9 గం. నుంచి సా. 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91547 72006 91543 66099 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు లేదా క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

క్రీడాభివృద్ధికి సేవలు

నెల్లూరు(క్రీడా విభాగం): క్రీడాభివృద్ధి అధికారిగా సేవలందించిన డీఎస్‌డీవో ఆర్‌కే యతిరాజ్ ఉద్యోగ విరమణ కార్యక్రమం శుక్రవారం ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా రంగానికి చెందిన పలువురు ప్రముఖులు హాజరై ఆయన సేవలను ప్రశంసించారు. చిత్తూరు, పల్నాడు జిల్లాల డీఎస్‌డీవోలు ఎ.బాలాజీ, పి.నరసింహారెడ్డి, విశ్రాంత డీఎస్‌డీవో జి.వెంకటేశ్వరరావు, ఏపీ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ముక్కాల ద్వారకానాథ్, జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మలిరెడ్డి కోటారెడ్డి, సీఏ పి.శ్రీనివాస్ రెడ్డి, ఏపీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అధికారి మహబూబ్ బాషా, జిల్లా ఒలింపిక్ అధ్యక్షుడు ఆనం మహేష్‌కుమార్ రెడ్డి, కార్యదర్శి జి.గురుప్రసాద్, ఏపీ జూడో అసోసియేషన్ అధ్యక్షుడు ఆనం కిషోర్‌కుమార్ రెడ్డి, కృష్ణా జిల్లా ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి ప్రసాద్, జిల్లా స్కూల్‌గేమ్ కార్యదర్శులు పి.వేణుగోపాల్ రెడ్డి, పి.రమణయ్య, ఎం.దేవిక, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పి.థామస్ పీటర్, శ్రీనివాసులు పాల్గొని సేవలను కొనియాడారు.

యతిరాజ్ దంపతులను సన్మానిస్తున్న జిల్లా క్రీడాప్రాధికార సంస్థ శిక్షకులు, సిబ్బంది

కుంగిన కల్వర్టులు.. రహదారులపై గుంతలు

నగరంలోని వేదాయపాలెం రహదారిపై గుంత

న్యూస్‌టుడే, నెల్లూరు (జడ్పీ)

మొంథా తుపాన్ ప్రభావంతో జిల్లాలోని ఆర్అండ్‌బీ రోడ్లకు భారీనష్టం వాటిల్లింది. అలాగే కల్వర్టులు దెబ్బతిన్నాయి. కలెక్టర్ ఆదేశాలతో ర.భ అధికారులు ప్రాథమిక అంచనాలు తయారు చేశారు. జిల్లావ్యాప్తంగా 450 కి.మీ మేర రోడ్లు దెబ్బతిన్నట్లు గుర్తించారు. ఇందుకు దాదాపు రూ.19కోట్లు అవసరమని తేల్చారు. ప్రధానంగా కావలి, కొండాపురం, బ్రాహ్మణక్రాక, అనంతవరం, గండవరం, రాళ్లపాడు, కలిగిరి, ఓబులపాలెం ప్రాంతాల పరిధిలో రహదారులు దెబ్బతిని ప్రయాణం కష్టంగా మారింది. పొదలకూరు, రాపూరు మధ్య ఉన్న ఎస్సీ కాలనీ సమీపంలో కల్వర్టు లోపలకు కుంగిపోయింది. తాత్కాలికంగా పైపుల ద్వారా యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని నిర్ణయించారు. సంగం- కలిగిరి సింగిల్ రోడ్డులో కల్వర్టు దెబ్బతినింది. ఇదే పరిస్థితి విడవలూరు, దగదర్తి వద్ద కూడా ఉంది.

ర.భ. శాఖకు నష్టం

16 రోడ్లు మంజూరు

జీవో నంబర్ 151 ద్వారా అదనపు ప్రణాళికకు సంబంధించి జిల్లాకు 16 రోడ్లు మంజూరయ్యాయని ర.భ ఎస్ఈ గంగాధర పేర్కొన్నారు. అందుకు రూ.64కోట్లతో 175 కి.మీ. రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. ఆత్మకూరు- సోమశిల మధ్య 12కి.మీ. డానిష్ సాంకేతిక విధానంలో రోడ్డు నిర్మిస్తామన్నారు. కోవూరు నియోజకవర్గం ఊటుకూరు- పెరుమాళ్లపాడు మార్గంలో ప్లాస్టిక్ సాంకేతికతతో రోడ్డును ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్‌డీబీ, సీఆర్ఎఫ్ కింద ఇటీవల రద్దయిన రోడ్ల పనులు తిరిగి మంజూరైనట్లు తెలిపారు.

BUCHIREDDYPALEM MUNICIPALITY-SPSR NELLORE DISTRICT

e- PROCUREMENT NOTICE

15th FC ADP 2nd Installment 2023-24 /ENG/MAE/2025-26
No of Works: 07 **Est. Contract value: 45.79 Lakhs**
Bid Document downloading start date: 02/11/2025, 11.00 AM
Bid Document downloading end date: 18/11/2025, 05:00 PM
Further details can be seen at e-procurement market place in www.eprocurement.gov.in
Officer inviting Bids Municipal Commissioner Buchireddypalem Municipality. A.P
Sd/- Commissioner
BUCHIREDDYPABEM MUNICIPALITY, SPSR Nellore District.

EENADU e Classifieds

BUILDING CONSTRUCTION

Building Contract for Structural, architectural vasthu plan, quality construction with material, renovation work and interior, any work. Contact: 94912 77325

REAL ESTATE

FLAT FOR SALE

నెల్లూరు, మూలాపేట రాగిచెట్టు సెంటర్, సింహపురి ప్రైడ్ Appartmentలో 2 బెడ్‌రూమ్ ఫ్లాట్ అమ్మబడును. ✆ 8333940904

PLOT FOR SALE

ఆత్మకూరు బస్టాండ్ Opp: అల్లీపురం కొత్తకాల్వ సెంటర్ 3వ మైలు, పొదలకూరు దగ్గర నుడా అప్రూవ్డ్ ప్లాట్స్. అం. లక్ష, స్పాట్ రిజి, బ్యాంకులోన్. ✆ 9121459131

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే వివరాలకు.. నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 600 Colour : రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

PROPERTY FOR SALE

Urgent Sale Brand New 4 Star FC Hotel 27 Cr Tourism Hotspot Alleppey Kerala. ✆ 7034608000, 8848252330.

LEASE/ SALE

వనంతోపు సెంటర్‌లో ఉన్న మా రాయల్ సూపర్ మార్కెట్‌ను ఫ్రాంచైజ్‌గా కానీ మీరుకోరిన విధంగా మీకు సేల్‌గా కానీ ఇవ్వబడును. కాంటాక్ట్ ✆ 98480 13463

TO LET

COMMERCIAL

పొగతోట సాయిబాబా గుడి దగ్గరలో (1700 sqf) హాస్పిటల్స్ కొరకు గ్రౌండ్ ఫ్లోర్, 3 కార్ల పార్కింగ్ (Open Place తో) బాడుగకు ✆ 92984 53998

నెల్లూరు మైపాడు రోడ్డు హైవే సర్వీస్ రోడ్డుకు దగ్గరలో 33&40 అం||లు ప్లాట్లలో గోడౌన్ కట్టి అద్దెకు ఇవ్వబడును, ప్లాట్లు అమ్మబడును. అం||:2,25,000. ✆ 7675815600

నెల్లూరు ధనలక్ష్మీపురంలో 2000 s.ft (2nd ఫ్లోర్) ఆఫీస్, కమర్షియల్‌కు ఫర్నిచర్‌తో సహా అద్దెకు కలదు. సంప్ర: 94254 01476

JOBS

నెల్లూరులో సంస్థకి క్రింది డిపార్టుమెంట్‌లకు 40 సం.లోపు స్టాఫ్ కావలెను. అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్, ఆపరేషన్స్, డ్రైవర్లు ✆ 8555993478, 9492193133

సురక్ష హాస్పిటల్ కందుకూరు నందు PROగా పనిచేయుటకు Degree, Any Qualification Persons కావలెను. సంప్ర. ✆ 93476 41395

ప్రముఖ కంపెనీలో స్కానింగ్ కోసం అభ్యర్థులు అవసరం, అర్హత: ఇంటర్/ ఏదైనా, డిగ్రీ, కందుకూరు Ph: 9710545012.

ఏరీస్ ఆగ్రోలిమిటెడ్ (రంగనాయక మార్కెటింగ్ ప్రై.లిమిటెడ్) కంపెనీలో పనిచేయుటకు అకౌంటెంట్స్ కావలెను. (exp 2years). అర్హత:MCom/MBA. Place: నెల్లూరు. ✆ 9248752700, 8919902617. Interview: 02.11.2025. Morning 10.00 AM.

ఏరీస్ ఆగ్రోలిమిటెడ్ (రంగనాయక మార్కెటింగ్ ప్రై.లిమిటెడ్) కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. (exp/Fresher). అర్హత: any Deg/B.Sc agri/ అగ్రి డిప్లొమా. Place: నెల్లూరు. ✆. 92487 52700, 89199 02617. Interview: 02.11.2025, 10.00 A.M.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన రిసెప్షనిస్ట్ కావలెను. Contact: 9492806925, 9491033663

ఫోర్స్ మోటార్స్ కంపెనీ షోరూంలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ & రిసెప్షనిస్ట్ కావలెను. అమృత మోటార్స్, బుజబుజనెల్లూరు ✆ 9581299916, 9492934103

SECURITY GUARDS

నెల్లూరులోని మహాలక్ష్మీపురం ఏరియాలో పనిచేయుటకు లేడీ గార్డ్స్ కావలెను. Age: 30-47, Q:10th P/F, జీతం:14,000/-, డ్యూటీ: 12గం. ✆ 8639508437

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కావలి

• కావలి • ఉదయగిరి • కందుకూరు

రూ.కోటిపైనే మాలకొండ హుండీ ఆదాయం

కానుకలను లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: పుణ్యక్షేత్రమైన మాలకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను శుక్రవారం లెక్కించారు. రూ.1,02,56,994 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఉప కమిషనర్ చంద్రశేఖర్ తెలిపారు. ఆగస్టు 1 నుంచి ఇప్పటి వరకు వచ్చిన కానుకలను దేవాదాయశాఖ జిల్లా సహాయ కమిషనర్ జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో లెక్కించారు. బంగారం 120.90గ్రాములు, వెండి 872.90గ్రాములు, 8 యుఎస్ డాలర్లు, 125 పౌండ్స్, 286 రియాస్, 110 దిర్హమ్స్ వచ్చినట్లు తెలిపారు.

సచివాలయ సిబ్బందికి మెమోలు

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: విధుల పట్ల నిర్లక్ష్యం, సమయపాలన పాటించని ముగ్గురు గ్రామ సచివాలయ సిబ్బందికి మెమోలు జారీ చేసినట్లు ఎంపీడీవో శంకర్‌రావు తెలిపారు. శుక్రవారం బడేవారిపాలెం, నేకునాంపురం సచివాలయాలను తనిఖీ చేశారు. ముగ్గురు ఉద్యోగులు విధులకు హాజరుకాకపోవడాన్ని గుర్తించారు. మెమోలు జారీ చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)
కావలి : 80080 51666, 91548 46698
కందుకూరు:70939 81624, ఉదయగిరి : 80085 73944

? **సమస్య:** జలపాలరిపాలెంలోని టీడీపీ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రం వద్ద పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. **- మహేష్, గ్రామస్థుడు**
✓ **సమాధానం:** వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. **- మాధవరావు, పంచాయతీ కార్యదర్శి, లింగసముద్రం**
? కావలి పట్టణం మద్దూరుపాడు టిడ్కో సముదాయంలో వరద సాయంగా కొందరికే మాత్రమే సరుకులు పంపిణీ చేశారు. **- రామ్మూర్తి**
✓ విచారణ జరిపి అందరికి సరుకులు వచ్చేలా చేస్తాం. **- ప్రవీణ్‌కుమార్, తహసీల్దార్,కావలి**
? కలిగిరిలోని ప్రధాన రహదారి, కలిగిరిమ్మ ఆలయం పక్క వీధిలోని మురుగు కాలువలు పూడికతో నిండి దుర్వాసన వెదజల్లుతున్నాయి. దోమలతో ఇబ్బందులు పడుతున్నాం. **- సునీల్, స్థానికుడు**
✓ పరిశీలించి పూడిక తీయిస్తాం. **- రవిచంద్ర, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, కలిగిరి**

చిత్రలేఖనంలో చిచ్చర పిడుగులు

గుడ్లూరు, న్యూస్‌టుడే: గుడ్లూరు మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల, అభ్యుదయ హైస్కూల్లో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభ పాటవ పోటీలు జరిగాయి. 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటారు.

ఉన్నత పాఠశాలలో విజేతలతో ఉపాధ్యాయులు

జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీలో టి.సంజన, డి.శ్రీలత, డి.వైష్ణవి విజేతలుగా నిలిచారు. వీరికి ఇన్‌ఛార్జి హెచ్ఎం రవీంద్రరెడ్డి బహుమతులు ప్రదానం చేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయినులు

అభ్యుదయ పాఠశాలలో పోటీ జరగగా. . పి.క్రాంతిలేఖ్య, సుభాష్, రమ్యలు విజేతలయ్యారు. వీరికి ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

చెరువులు.. జలసిరులు

కందుకూరు గ్రామీణం, పట్టణం, లింగసముద్రం, న్యూస్‌టుడే: ఇటీవల కురిసిన వర్షాలకు మొంథా తుపాను తోడవడంతో కందుకూరు నియోజకవర్గంలో చెరువులు జలకళను సంతరించుకున్నాయి. గత ఐదేళ్లుగా పూర్తిస్థాయిలో నిండని మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు సైతం నిండుకుండలా మారాయి.

రబీకి సిద్ధం

నియోజకవర్గంలో 113 చెరువులు ఉన్నాయి. వీటి పరిధిలో 36,600 ఎకరాల ఆయకట్టు అధికారికంగా ఉంది. కాగా 98 చెరువులు పూర్తిస్థాయిలో నిండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రబీ సీజన్‌లో వరి, పత్తి, సెనగ, పొగాకు పంటలు సాగు చేసేందుకు సిద్ధమయ్యారు. కందుకూరు మండలంలోని ఓగూరు చెరువు, ఉలవపాడు మండలంలో భీమవరం, బద్దిపూడి, రాజుపాలెంతో కలిపి నాలుగు, వలేటివారిపాలెం మండలంలో

నిండిన మాచవరం చెరువు

10 చెరువులు 70శాతం నిండాయి. అత్యధికంగా గుడ్లూరు మండలంలో పిలిచే మాచవరం, మోపాడు చెరువుల్లో నీరు సంవృద్ధిగా ఉంది. గడిచిన మోపాడులో పూర్తిస్థాయి నిండడంతో అలుగుపారింది. ఈఏడాది నీరు అధికంగా చేరవడంతో తలుపుల ద్వారా కిందికి వదిలారు. వీటితోపాటు కుంటలు, చెక్‌డ్యాంలు కళకళలాడుతున్నాయి. ఈ విషయమై ఇరిగేషన్ ఏఈ సీతారామయ్య మాట్లాడుతూ నవంబరులో కురిసే వర్షాలకు నీరు అధికమయ్యే అవకాశం ఉందన్నారు. చెరువుల అలుగులు పారటంతోపాటు, తలుపులు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయాల్సిన పరిస్థితి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ తరుణంలో వాటి పటిష్టతపై దృష్టి చూపుతున్నామన్నారు.

మండలం	చెరువులు	నిండినవి
కందుకూరు	9	8
గుడ్లూరు	34	34
ఉలవపాడు	18	14
లింగసముద్రం	23	23
వలేటివారిపాలెం	29	19

రాళ్లపాడుకు జలకళ

రాళ్లపాడు జలాశయం నీటిమట్టం 20.5 అడుగులకు చేరింది. జలాశయ ఇన్‌ఫ్లో ఎక్కువ కావడంతో మన్నేరుకు వదిలారు. జలాశయం పరిధిలో అధికారికంగా 16,500 ఎకరాలు, అనధికారికంగా పదివేల ఎకరాలు సాగులో ఉంది. ప్రాజెక్టు పూర్తిగా నిండి నందున ఆయకట్టు పంటల కోసం నవంబరు 9వ తేదీన కుడి, ఎడమ కాలువల ద్వారా నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, రాళ్లపాడు ప్రాజెక్టు డీఈలు వెంకటేశ్వర్లు, శేషగిరిరావు, ఆయకట్టు కమిటీ ఛైర్మన్ ఏలూరివెంకటేశ్వర్లు నిర్ణయించారు. ఈ తరుణంలో రైతులు నారుమళ్ల సాగుకు సిద్ధమవుతున్నారు.

వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ

సరకులు అందిస్తున్న తహసీల్దార్ కృష్ణ

దగదర్తి, న్యూస్‌టుడే: మండలంలోని అనంతరంలో వరద బాధితులకు తహసీల్దార్ కృష్ణ శుక్రవారం నిత్యావసర సరకులను పంపిణీ చేశారు. వీఆర్వో వేణగోపాలు, స్థానిక తెదేపా నాయకులు పాల్గొన్నారు.

పనులు సక్రమంగా చేయించాలి

ఉలవపాడు, న్యూస్‌టుడే: మండలంలో ఉపాధి హామీ పనులు సక్రమంగా చేయించాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల పరిషత్తు కార్యాలయంలో సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సమావేశానికి కొందరు అధికారులు అరకొర సమాచారంతో వస్తున్నారని ఇది ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. అసంపూర్తిగా ఉన్న పక్కా గృహాల లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణాలు పూర్తిచేసేలా చూడాలని గృహ నిర్మాణ శాఖ ఏఈ వెంకటేశ్వర్లును ఆదేశించారు. విద్యుత్తు శాఖకు సంబంధించి ఇనుప స్తంభాలు ఉన్నాయని, వాటి స్థానంలో నూతన స్తంభాలు ఏర్పాటు చేయాలని పలువురు సభ్యులు కోరారు. ఏఈ సాయి సమాధానమిస్తూ వెంటనే ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

కావలి : జెండా ఆవిష్కరణలో నాయకులు

కందుకూరు పట్టణం, కావలి, న్యూస్‌టుడే: వందేళ్లకు పైగా కార్మికుల పక్షాన ఉద్యమిస్తున్న ఏకైక సంఘం ఏఐటీయూసీ అని సీపీఐ జాతీయ నాయకుడు, అఖిల భారత రైతు సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య అన్నారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో శుక్రవారం ఆ సంఘం జెండాను ఆవిష్కరించారు. నాయకులు ఆనంద్‌మోహన్, మురళి, రవి, లక్ష్మీనారాయణ, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ◗ ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు కావలి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ వర్కర్ల నాయకులు ఆదినారాయణ ఆ సంఘం స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకంగా వ్యవహరించినట్లు గుర్తు చేశారు. నాయకులు అంకయ్య, నాగరాజు, లక్ష్మమ్మ, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

ఘాట్ రోడ్డు పూర్తి చేయాలని ఆందోళన

బిజ్జంపల్లిలో నిరసన తెలుపుతున్న ప్రజలు

ఉదయగిరి, న్యూస్‌టుడే: ఉదయగిరి- బండగాని పల్లి మార్గంలో ఘాట్ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఘాట్ రోడ్డు సాధన సమితి, రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని బిజ్జంపల్లిలో ప్రజలు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకుడు వెంకటయ్య మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు ఘాట్ రోడ్డు కోతకు గురై రాకపోకలకు ఇబ్బందిగా మారిందన్నారు. దున్నపోతుల వాగుపై కల్వర్టు ధ్వంసమై ఏళ్లు గడుస్తున్నా పట్టించుకునే వారే కరవయ్యారన్నారు. పలు కాలనీల్లో వంతెనలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు నాయబ్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగంపై మండలస్థాయి పోటీలు

విజేతలతో ఎంఈవోలు, ఉపాధ్యాయులు

సీతారామపురం, న్యూస్‌టుడే: మండలంలోని సీతారామపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండలస్థాయిలో రాజ్యాంగంపై పోటీలను నిర్వహించారు. ఉన్నత, కేజీబీవీ, ఏపీ ఆదర్శ పాఠశాలల్లో నిర్వహించిన క్విజ్, వ్యాసరచన, వక్తృత్వం పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు మండలస్థాయిలో పోటీలు జరిగాయి. ప్రతి విభాగం నుంచి ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేసి జిల్లా స్థాయి పోటీలకు పంపనున్నట్లు ఎంఈవోలు మస్తాన్‌వలి, ప్రవీణ తెలిపారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి

ఉదయగిరి : విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్(ఎస్ఐవో) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్‌హఫీజ్, ఉదయగిరి పట్టణ అధ్యక్షుడు షేక్ అజరుల్లా అన్నారు. పట్టణంలోని దిలావర్‌భాయ్ వీధిలోని మదరసాలో శుక్రవారం సంస్థ గోడ ప్రతులను ఆవిష్కరించారు. మీనింగ్, మొరాలిటీ ట్రాంక్వలిటీ అనే కార్యక్రమంలో భాగంగా నవంబరు 10వ తేదీ వరకు క్యాంపెయిన్ చేపట్టామన్నారు. యువత, విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన జీవితం అందించటమే లక్ష్యమన్నారు.

శిథిల తూము.. బాగయ్యేనా

కావలి పెద్దచెరువు వద్ద ఉన్న తూము పరిస్థితి దయనీయంగా మారింది. కింది భాగంలో షట్టర్లకు ఆనుకుని ఉండే ప్రాంతం చాలా వరకు ధ్వంసమైంది. దాంతో అధిక మొత్తంలో నీరు వృథాగా పోతోందని స్థానిక ఆయకట్టు రైతులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. బాగు చేయించాలని కోరుతున్నారు. ఈ విషయమై జలవనరులశాఖ సహాయక ఇంజినీర్ జంపాని కిరణ్ మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. **- న్యూస్‌టుడే, కావలి**

రహదారి ఇలా.. నడిచేదెలా

గుడ్లూరులోని గ్రంథాలయం ఎదురు వీధిలో మురుగు కాలువలు లేక స్థానికులు అవస్థలు పడుతున్నారు. చిన్న వర్షానికే రోడ్లు జలమయం అవుతుండటంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోంది. ఈ మార్గంలో ఎస్సీ బాలుర వసతి గృహం, ప్రైవేటు పాఠశాల ఉంది. ఎంపీడీవో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామన్నారు. **- న్యూస్‌టుడే, గుడ్లూరు**

ఉత్సాహంగా ఫెస్ట్

ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం జరిగిన కల్చరల్ ఫెస్ట్ విద్యార్థుల కేరింతల మధ్య ఉత్సాహంగా జరిగింది. తెలుగు ఇండియన్ ఐడల్ ఫైనలిస్టులు ధీరజ్, పవన్‌కల్యాణ్, బృంద, శ్రీష్టి పాల్గొని గీతాలు ఆలపించి ఉత్సాహపరిచారు. **- న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం**

వేగ నియంత్రికలే.. ప్రమాద కారకాలా!

జాతీయ రహదారి 167బిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వేగ నియంత్రణకు అధికారులు డ్రమ్ములు ఏర్పాటు చేశారు. కాగా వీటిని ఢీకొని కొందరు ప్రమాదాలకు గురవుతున్నారు. ఓగూరు వద్ద ఇటీవల ఇలానే ఢీకొని ద్విచక్రవాహనదారుడు మరణించారు. ఏడు కి.మీ పరిధిలో ఐదు చోట్ల ఏర్పాటు చేశారు. వీటికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వాహనదారులు కోరుతున్నారు **- న్యూస్‌టుడే, కందుకూరు గ్రామీణం**

బురదమయం.. రాకపోకలకు కష్టం

పట్టణంలోని ఉప్పుచెరువు నుంచి టిడ్కో ఇళ్లకు వెళ్లే దారి అధ్వానంగా ఉంది. తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు రోడ్డు మొత్తం దెబ్బతిని.. అడుగుకో గుంతగా మారింది. రాకపోకలు సాగించాలంటే ఇబ్బందికరంగా ఉంటోంది. ఆ మార్గంలో వీధి దీపాలు లేకపోవడంతో రాత్రివేళల్లో స్థానికులు అవస్థలు పడుతున్నారు. అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం

చోరీ కేసులో నిందితులకు జైలు, జరిమానా

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: బంగారు ఆభరణాలు చోరీ చేసిన ఇద్దరు నిందితులకు సింగరాయకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు శుక్రవారం జైలు శిక్ష, జరిమానా విధించింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. 2021 జూన్‌లో టంగుటూరులోని రంగా బంగారు దుకాణంలో 596 గ్రాముల ఆభరణాలను కందుకూరు పట్టణానికి చెందిన అక్కల శివకోటయ్య, జరుగుమల్లి మండలం దావగూడూరుకు చెందిన కంకిపాటి నరేష్‌లు దోచుకెళ్లారు. బాధితుడు జలదంకి వెంకటరంగంశెట్టి ఫిర్యాదు మేరకు.. టంగుటూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. 2022 ఫిబ్రవరిలో అప్పటి ఒంగోలు డీఎస్పీ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్సై నాయబ్‌రసూల్ సిబ్బందితో వెళ్లి నిందితులను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. అనంతరం ఒంగోలు కోర్టు ఏపీపీ పాలపర్తి సుజాత, సింగరాయకొండ కోర్టు ఏపీపీ దేవరకొండ వరకుమారి న్యాయమూర్తి సమక్షంలో వాదనలు వినిపించారు. సరైన ఆధారాలను నిరూపించడంతో శివకోటయ్యకు రెండేళ్ల జైలు, రూ.3 వేలు జరిమానా, నరేష్‌కు 8 నెలలు జైలు, రూ.2 వేల జరిమానాను న్యాయమూర్తి వి.లీలశ్యాంసుదరి విధించారు.

చికిత్స పొందుతూ బాలిక మృతి

జలదంకి, న్యూస్‌టుడే: స్నేహితులతో కలిసి ఆటలు ఆడుకుంటుండగా అగ్ని ప్రమాదానికి గురైన బాలిక చికిత్స పొందుతూ మృతిచెందింది. వివరాల మేరకు.. మండలంలోని రామవరప్పాడు గిరిజన కాలనీకి చెందిన తలపల రాజేష్ కుమార్తె అక్షిత (5) నెల రోజుల క్రితం అగ్ని ప్రమాదానికి గురికావడంతో కావలి, నెల్లూరు, అనంతరం చెన్నై ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. మృతదేహాన్ని గ్రామానికి తీసుకురావడంతో శవ పరీక్షలు నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లతీఫున్నీసా తెలిపారు.

దుర్భాషలాడి దాడిచేశారని ఫిర్యాదు

కొండాపురం, న్యూస్‌టుడే: కక్షపూరితంగా దుర్భాషలాడుతూ తాడిచేశారని తూర్పుపాలెం ఎస్సీ కాలనీకి చెందిన పైడి చిన్నకోటేశ్వరరావు శుక్రవారం పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశారు. ఆయన వివరాల మేరకు.. తమ కాలనీలో ఆలయం లెక్కలు చూసే క్రమంలో బండ్లమూడి బాలకృష్ణ, ముప్పాల మాలి, పైడి బాలకోటేశ్వరరావులు కలిసి ఒక్కసారిగా దాడి చేశారన్నారు. ఎస్సై జె. మాల్యాద్రి ఫిర్యాదు అందిందని విచారించి కేసు నమోదు చేస్తామని తెలిపారు.

భీమవరప్పాడులో కూలిన ఇల్లు

కొండాపురం, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని భీమవరప్పాడు గ్రామానికి చెందిన విడవలపాటి వెంకయ్య ఇల్లు శుక్రవారం కూలిపోయింది. 40 ఏళ్ల కిందట నిర్మించుకున్న పెంకుటిల్లు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు నాని ఒక వైపు మొత్తం కూలిందని ప్రభుత్వం సాయం చేయాలని బాధితుడు కోరుతున్నారు.

భక్తులకు నిత్యాన్నదానం

కలిగిరి, న్యూస్‌టుడే: కలిగిరిలోని మల్లెతోటలో శుక్రవారం మాలధారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాలలు ధరించిన వారికి కార్తిక మాసం మొత్తం నిత్యం మధ్యాహ్నం అన్నదానం చేయనున్నట్లు దాసరి నాగేశ్వరరావు తెలిపారు.

ఉక్కుమనిషికి ఘననివాళి

కందుకూరు: ప్రదర్శనలో అధ్యాపకులు, విద్యార్థులు

కందుకూరు పట్టణం, కావలి, గుడ్లూరు, న్యూస్‌టుడే: ఉక్కుమనిషి, భారతదేశ మొట్టమొదటి ఉపప్రధాని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ దేశ ఐక్యత, సమగ్రత సామరస్యాలకు చేసిన సేవలు ప్రశంసనీయమని టీఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ షేక్ నాగూర్‌వలి అన్నారు. పటేల్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఐక్యతా ర్యాలీ నిర్వహించారు. కావలిలో విట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మధుకర్ చేపట్టిన కార్యక్రమం జరిగింది. విద్యార్థులు పాల్గొన్నారు. గుడ్లూరులోని అభ్యుదయ, శ్రీచైతన్య పాఠశాలల్లో పటేల్ చిత్రపటానికి నివాళి అర్పించారు.

కావలిలో.. పటేల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బాలికలు

రాష్ట్ర జట్టుకు విద్యార్థిని ఎంపిక

ఉలవపాడు : రాష్ట్ర వాలీబాల్ జట్టుకు మండలంలోని పెదపట్టపుపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థిని తూపిలి ప్రవళ్లిక ఎంపికైందని ప్రధానోపాధ్యాయుడు సలీం బాషా శుక్రవారం తెలిపారు. అక్టోబరు 30న ఒంగోలులో జరిగిన పోటీల్లో ప్రతిభ చూపిందన్నారు. పీడీ బాలయ్య, ఉపాధ్యాయులు హరిప్రసాద్, భాస్కరరావు, విద్యార్థులు బాలికను అభినందించారు.

సత్వర చర్యలు.. అంతరాయాలకు చెక్

తెగిన తీగలను సరిచేస్తున్న సిబ్బంది

గుడ్లూరు, న్యూస్‌టుడే: మొంథా తుపాను నేపథ్యంలో గుడ్లూరు మండలంలోని విద్యుత్తు శాఖ పకడ్బందీ చర్యలు తీసుకోవడంతో దాదాపుగా మండలం అంతటా విద్యుత్తు సరఫరాలో అంతరాయంలేకుండా చేసింది. ప్రస్తుతం తీగలు తెగిన ప్రాంతాలను వేగంగా గుర్తించి సరిచేస్తోంది. మండలంలో గుడ్లూరుతో పాటు,పోట్లూరు, తెట్టు, దారకానిపాడు, చినలాటరపి, పక్కనే మాచవరంలో విద్యుత్తు ఉపకేంద్రాలున్నాయి. తుపాను ప్రభావంతో సుమారు 190 మి.మీ వర్షపాతం నమోదు అయింది. దీంతో గుడ్లూరు, బసిరెడ్డిపాలెం, చెమిడిదిపాడు, రాజుపాలెం, పోట్లూరు, మాచవరం ప్రాంతాలకు రాకపోకలు నిలిచాయి. గాలులు తీవ్రత అధికంగా ఉండటంతో పరకొండపాడు అగ్రహారం, తెట్టు, చినలాటరపి ప్రాంతాల్లో తీగలు తెగిపడ్డాయి. ఆ స్థితిలోనూ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. అంతరాయం ఏర్పడకుండా ఇతర మండలాల ద్వారా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకున్నారు. కాగా ప్రస్తుతం పలు గ్రామాల్లో స్తంభాలు పక్కకు ఒరిగాయి. సిబ్బంది సరిచేస్తున్నారు. ❖ ఈ ఉపకేంద్రాల పరిధిలో కేవలం నిమిషాల పాటు మాత్రమే విద్యుత్తుకు అంతరాయం కలిగింది. భారీ వర్షాల సమయంలో ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యలతో అప్రమత్తమై అంతరాయం కలగకుండా విద్యుత్తు సరఫరా చేశామని ఏఈ మధుబాబు తెలిపారు.

మండపాల్లో వేడుకలు.. పార్కింగ్ స్థలాలుగా రోడ్లు

కావలి, న్యూస్‌టుడే: పురపాలక పరిధిలో దాదాపుగా 35వరకు ఫంక్షన్‌హాళ్లు ఉన్నాయి. అందులో పట్టుమని నాలుగుచోట్ల కూడా సరైన పార్కింగ్ సదుపాయం లేదు. దీంతో పెళ్లిళ్ల సీజన్, ఇతర వేడుకల సమయాల్లో రోడ్లు కాస్త పార్కింగ్ స్థలాలుగా మారుతున్నాయి. గతంలో నిర్మించిన మండపాలే అనుకుంటే కొత్తగా నిర్మిస్తున్న వాటిల్లో పార్కింగ్ సదుపాయం ఉండటం లేదు. కొందరు పేరుకు మాత్రమే చోటు చూపుతున్నా. . వాహనాలు నిలిపేందుకు ఎలాంటి మార్గం లేదు. వేడుకలకు హాజరయ్యేవారు తప్పని పరిస్థితిలో రోడ్లపైనే నిలపాల్సి వస్తోంది. రామ్మూర్తిపేట, పుల్లారెడ్డినగర్, శివాలయం వద్ద, ఒంగోలు బస్టాండ్ కూడలి తదితర ప్రాంతాల్లో ఇలాంటి పరిస్థితి ఉంది. పురపాలక కమిషనర్ శ్రావణ్‌కుమార్, పట్టణ ప్రణాళికాధికారి వివేకానందలు స్పందిస్తూ కల్యాణమండపాల లోపలే వాహనాల పార్కింగ్ జరగాలన్నారు. వారికి సూచనలు చేస్తామన్నారు. ప్రజలకు సమస్యలు లేకుండా చూస్తామన్నారు.

కావలి పట్టణంలోని రామ్మూర్తిపేటలో ఓ కల్యాణ మండపంలో జరుగుతున్న వేడుకకు హాజరైన వారికార్లు ఇవి. రోడ్డుపైనే నిలిపేయడంతో ట్రంకురోడ్డు నుంచి తుమ్మలపెంట రహదారికి చేరుకునే వాహనదారులు, స్థానికులు రాకపోకలకు ఇబ్బంది పడ్డారు.

పీ4తో పేదరిక నిర్మూలన

తోపుడుబండ్లను చిరువ్యాపారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

కావలి, న్యూస్‌టుడే: పీ4 కార్యక్రమంతో పేదరిక నిర్మూలనకు బాటలు పడతాయని ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ఈ కార్యక్రమం అమలులో భాగంగా ఎక్సైజ్, ప్రొహిబిషన్ సీఐ సుంకర శ్రీనివాసులు ఎనిమిది మంది చిరువ్యాపారులకు తోపుడు బండ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఎస్సైలు షేక్ బాషావలి, వీ ప్రసన్నకుమార్‌తోపాటు సిబ్బందిని ప్రత్యేకంగా కొనియాడారు.

మ్యాజిక్ డ్రెయిన్.. మురుగు సమస్య తీరెన్

రాజువారిచింతలపాలెంలో మ్యాజిక్ డ్రెయిన్

కావలి, న్యూస్‌టుడే: పల్లెల్లో పారిశుద్ధ్య నిర్వహణ ఓ సవాలుగా మారింది. ముఖ్యంగా మురుగు కాలువల్లో పూడికతీత పనులు, వాటి నిర్మాణాలు చేపట్టడంలో జాప్యం జరుగుతోంది. ఫలితంగా ఎక్కడి మురుగు అక్కడ నిలిచిపోవడంతో దోమలు విజృంభిస్తున్నాయి. ప్రజలు రోగాలపాలవుతున్నారు. ఈ తరుణంలో కూటమి ప్రభుత్వం మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. కావలి నియోజకవర్గంలోని రాజువారిచింతలపాలెంలో తొలిగా పైలెట్ ప్రాజెక్టు కింద ఉపాధి పనుల్లో భాగంగా ఈ కాలువను నిర్మించారు. ఇది సత్ఫలితాలను ఇస్తుండడంతో సమస్యలు తీరుతున్నాయని స్థానికులు తెలిపారు.

నిర్మాణం ఇలా..

సాధారణంగా వంద మీటర్ల కాలువ నిర్మించాలంటే రూ. 4లక్షల వరకు ఖర్చవుతుంది. అదే మ్యాజిక్ డ్రెయిన్ నిర్మాణానికి రూ. లక్ష సరిపోతుంది. రాజువారిచింతలపాలెంలో 150 మీటర్ల వరకు ఈ విధానంలో నిర్మాణం జరిగింది. సీసీ డ్రెయిన్ అయితే రూ. 6లక్షలకుపైగానే ఖర్చవుతుంది. ఇప్పుడు రూ. 1.5లక్ష లోపు వ్యయంతోనే పూర్తి చేశారు. కాలువ నిర్మాణంలో 100, 40, 20 ఎంఎం మెటల్‌ను వినియోగించడంతో వ్యర్థ జలాలు భూగర్భంలోకి త్వరగా ఇంకిపోతున్నాయి. తద్వారా పరిసరాల్లో నీటి నిల్వ ఉండడం లేదు. దోమల వ్యాప్తికి అడ్డుకట్టపడినట్లయిందని గ్రామస్థులు తెలిపారు.

సహకరిస్తే విస్తృతం

గ్రామ పంచాయతీలు సహకరిస్తే మ్యాజిక్ డ్రెయిన్లను నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నాం. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, పంచాయతీ పాలకవర్గాలు దృష్టి సారించాలి. దగదర్తితోపాటు కావలి మండలంలోని మెట్ట ప్రాంత గ్రామాలకు ప్రాధాన్యమిస్తాం. ఆ తర్వాత అంతటా విస్తరించేలా చూస్తాం.
– మృదుల, ఏపీడీ, డ్వామా

పోలీసుల త్యాగాలు మరువలేనివి

రక్తదానం చేసిన ఎస్సైకు పండ్లు ఇస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి, డీఎస్పీ, సీఐ

ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కాకర్ల

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారంటే పోలీసుల త్యాగాలే కారణమని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారి సేవలను కొనియాడారు. డీఎస్పీ సీహెచ్.వి. బాలసుబ్రహ్మణ్యం, సీఐలు అన్వర్ బాషా, మంగారావు, ఎస్సైలు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో నియోజకవర్గంలోని వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, మెడికల్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. కాలానుగుణ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి రోగికి నాణ్యమైన వైద్యసేవలు అందించాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో పి. రమేష్, సీహెచ్‌వో జి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉదయగిరి: విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్నారు. స్థానిక సర్కిల్ కార్యాలయ ఆవరణలో సీఐ వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్సైలు ఇంద్రసేనారెడ్డి, శ్రీను, ఆదిలక్ష్మి, శివకృష్ణారెడ్డి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

(c) eenadu

క్రీడాపోటీల్లో విద్యార్థుల ప్రతిభ

మనుబోలు, రాపూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు మనుబోలు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న కంటే బాలాజీ ఎంపికయ్యారు. ఎస్‌జీఎఫ్ పోటీల్లో భాగంగా నెల్లూరులో జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో జట్టునుంచి ఉత్తమ ప్రదర్శన ఇవ్వడంతో రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. ప్రధానోపాధ్యాయిని అమూల్య కుమారి, వ్యాయామ ఉపాధ్యాయిని మంజువాణి, ఉపాధ్యాయులు కలిసి క్రీడాకారుడిని అభినందించారు. రాపూరు మండలం కండలేరులో ఉన్న అంబేడ్కర్ గురుకులంలో పదో తరగతి విద్యార్థిని మేఘన నియోజకవర్గ స్థాయిలో వెంకటగిరిలో జరిగిన క్విజ్ పోటీల్లో పాల్గొని సత్తా చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది.

కోవూరు

• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

విత్తన శుద్ధితో అధిక దిగుబడి

మనుబోలు, న్యూస్‌టుడే: విత్తన శుద్ధి చేసి సాగు చేస్తే మంచి దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయశాఖ ఏడీ శివనాయక్ అన్నారు. స్థానిక వ్యవసాయ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం స్థానిక అడ్డరోడ్డు కూడలి సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన గ్రోమోర్ ఎరువుల దుకాణాన్ని ఆయన ప్రారంభించారు. అధికారులు, కంపెనీ ప్రతినిధులు మోహన్‌కృష్ణ, సుధాకర్, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య : మర్రిపాడు మండలం నేర్దనంపాడులో మురుగు నీరు రోడ్లపై నిల్వ ఉంది. స్థానికులు అవస్థలు పడుతున్నారు. – రమేశ్, స్థానికుడు

సమాధానం : పారిశుద్ధ్య పనులు చేపడతాం. – వెంగళ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి

? సంగం మండలం సిద్ధీపురంలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలకు ఉత్తరం వైపు రక్షణ గోడ లేక, పొలాల్లో నుంచి సర్పాలు వస్తున్నాయి. – రమేశ్, సిద్ధీపురం.

✓ వెంటనే పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతాం. – మల్లయ్య, ఎంఈవో

? ఏఎస్‌పేట సమీపాన ఉన్న బురుజువాగు ఆనకట్టకు వర్షాలకు భారీగా వరద నీరు చేరింది. నీరు ఆనకట్ట నుంచి కిందకు వెళ్లేందుకు తూములకు షట్టర్లు మరమ్మతులకు గురై ఉండటంతో ఇళ్లలోకి నీరు వచ్చే అవకాశముంది. – ఖాసింసాహెబ్, గ్రామస్థులు

✓ ఆనకట్ట మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరవగానే పనులు చేయిస్తాం. – యాసిన్, ఇరిగేషన్ ఏఈ

? బుచ్చిరెడ్డిపాళెం పురపాలక పరిధిలోని అయిదో వార్డు మూడో వీధిలో వీధిదీపం వెలగడం లేదు. – రహంతుల్లా, స్థానికులు

✓ సమస్య పరిశీలించి వీధిదీపం వేయిస్తాం. – బాలకృష్ణ, పురపాలక కమిషనర్

? కొడవలూరు మండల పరిధిలోని రేగడిచెలిక ఎస్టీకాలనీలో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. – చెంచయ్య, స్థానికులు

✓ పరిశీలించి సహాయ చర్యలు తీసుకుంటాం. –వెంకటసుబ్బారావు, ఎంపీడీవో

? పొదలకూరు పట్టణ పరిధిలోని రాంనగర్ గేట్ వద్ద మనుబోలు మార్గంలో రోడ్డును కొందరు ఆక్రమించారు. సైడు కాలువల్లోకి వర్షపు నీరు వెళ్లే మార్గం లేక రోడ్డుపైనే ప్రవహిస్తోంది. – భాస్కరయ్య, స్థానికుడు

✓ రెవెన్యూ అధికారులతో కలిసి ఆక్రమణదారులకు నోటీసులిస్తాం. తొలగించి మురుగు నీరు సాఫీగా పోయేలా చర్యలు తీసుకుంటాం. – శ్రీనివాసులు, ఆర్ అండ్ బి శాఖ ఏఈ

? తోటపల్లిగూడూరు మండలం కృష్ణపట్నం పాలెంలో మురుగు కాలువలు శుభ్రం చేయించాలి. –రమేశ్, స్థానికుడు

✓ పూడిక తీసేలా చర్యలు తీసుకుంటాం. – లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో

? తోటపల్లిగూడూరు మండలం నరసింహపాలెం రోడ్డు గుంతలమయంగా మారింది. రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. – స్థానికుడు

✓ పరిశీలించి రోడ్డు మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. – రమేశ్, పంచాయతీరాజ్ ఏఈ

? పొదలకూరు రూరల్ పరిధిలోని రాంపురం దళిత వీధిలో పలుచోట్ల రోడ్లపై గుంతలు ఏర్పడ్డాయి. –రమణయ్య, స్థానికుడు

✓ మరమ్మతులు చేయిస్తాం. – యశ్వంత్ సింగ్, పంచాయతీ కార్యదర్శి

? అనంతసాగరం మండలం లింగంగుంటలో వీధి దీపాలు వెలగడం లేదు. – సురేశ్

✓ విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేస్తాం. – రమణరావు, పంచాయతీ కార్యదర్శి

అవినీతి రహిత సమాజం నిర్మిద్దాం

విడవలూరు డిగ్రీ కళాశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

విడవలూరు, కోవూరు, పొదలకూరు, కొడవలూరు, మనుబోలు, న్యూస్‌టుడే: అవినీతి రహిత సమాజం అందరి బాధ్యత అని విడవలూరు డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.ఎన్.మధు అన్నారు. విడవలూరులోని పీఆర్ఆర్ అండ్ వీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ విజిలెన్స్ వారోత్సవాలు, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు డా.ఏవీ ప్రసాద్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ● పొదలకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పటేల్ దేశానికి చేసిన సేవలు గురించి విద్యార్థులకు వివరించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. బుచ్చి పురపాలక పరిధిలోని రామచంద్రాపురం ప్రభుత్వ పాఠశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. కోవూరు మండలం గంగవరంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో, కొడవలూరు మండలం నార్తురాజుపాళెం శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ● అవినీతి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పవర్‌గ్రిడ్ సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ వల్లాల అశోక్ పిలుపునిచ్చారు. మనుబోలు మండలంలోని బండేపల్లిలో పవర్‌గ్రిడ్ ఆధ్వర్యంలో విజిలెన్సు అవగాహన వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కళాకారులు వీధి నాటకం ప్రదర్శించారు. ఆయన మాట్లాడుతూ అవినీతి నిర్మూలన, నిజాయితీ, పారదర్శకత, ప్రజల చురుకైన పాత్ర, ప్రాముఖ్యతను వివరించారు. పవర్‌గ్రిడ్ సంస్థ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భర్తీ కాని సీట్లు.. విద్యార్థులకు పాట్లు

నెలలు గడుస్తున్నా డిగ్రీ ప్రవేశాల్లో గందరగోళం

● విడవలూరు డిగ్రీ కళాశాలలో మొదటి ఏడాదికి 220సీట్లుంటే 90 మంది చేరారు.

● కోవూరులో వైకేఆర్ అండ్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 230 ఉండగా ఇప్పటి వరకు 114 మంది విద్యార్థులు ప్రవేశం పొందారు.

న్యూస్‌టుడే, కోవూరు

విడవలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల

ప్రస్తుత విద్యా సంవత్సరం సగం పూర్తి కావస్తున్నా డిగ్రీ కళాశాలలో సగానికి పైగా సీట్లు ఇంకా భర్తీ కాలేదు.. ఈ ఏడాది ఇంకా ప్రవేశాలు జరుగుతూనే ఉన్నాయి. ఇప్పటి వరకు రెండు విడతలు ప్రవేశాలు జరిగినా కొలిక్కి రాలేదు. ఉన్నతాధికారుల నిర్లక్ష్యం విద్యార్థులకు శాపంగా మారింది. క్రమపద్ధతిలో జరగాల్సినవి ఎందుకు జాప్యం జరుగుతుందో వారికే తెలియాలి. ఇటీవల మూడో విడత డిగ్రీ ప్రవేశాలకు ప్రభుత్వ కళాశాలలు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాయంటే పరిస్థితి ఎలా ఉందో తెలుస్తోంది. పూర్తిస్థాయిలో భర్తీ అయ్యేదెప్పుడు, పాఠ్యాంశాలు పూర్తయ్యేదెన్నడు, పరీక్షలకు సిద్ధమయ్యేదెప్పుడని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ఉన్నత విద్యామండలి నిర్లక్ష్య వైఖరిపై మండి పడుతున్నారు. ప్రస్తుతం ఎక్కువ మంది బీటెక్, సాంకేతిక కోర్సుల వైపు మొగ్గు చూపుతున్నారే తప్ప డిగ్రీలో చేరేందుకు ఆసక్తి చూపడం లేదు.

● ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆధునిక కోర్సులు, ఉద్యోగావకాశాలు మెండుగా ఉండేవి ఉంటే బాగుంటుందని విద్యార్థులు సూచిస్తున్నారు. ఎక్కడైనా ఉపాధి లభించేలా ఉంటే ఎక్కువ మంది చేరేందుకు మొగ్గు చూపుతారని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ● తుపాను కారణంగా మూడో విడత ప్రవేశాల షెడ్యూలులో ఉన్నత విద్యామండలి మార్పు చేసింది. ప్రవేశాల కౌన్సెలింగ్‌ను సవరించారు. రిజిస్ట్రేషన్‌కు గత నెల 29తో గడువు ముగిసింది. ధ్రువపత్రాల అప్‌లోడింగ్ నవంబరు 1, పత్రాల పరిశీలన, వెబ్ ఐచ్ఛికాల నమోదు 2 వరకు పొడిగించింది. వెబ్ ఐచ్ఛికాల మార్పు 3న, సీట్ల కేటాయింపు 4న చేయనున్నట్లు పేర్కొంది. సీట్లు పొందిన అభ్యర్థులు నవంబర్ 7 లోగా కళాశాలల్లో చేరాల్సి ఉంటుందని వెల్లడించింది.

సృజన వికాసం.. బహుమతులు సొంతం

కోవూరు, పొదలకూరు, మనుబోలు, ఆత్మకూరు న్యూస్‌టుడే: కోవూరు, పొదలకూరు, మనుబోలులో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. పాఠశాలల విద్యార్థులకు 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆత్మకూరు జూనియర్ కళాశాలలో 'ప్రకృతి అందాలు' అంశంపై నిర్వహించగా పలువురు ప్రతిభ చూపారు.

కోవూరు: విజేతలతో ప్రధానోపాధ్యాయుడు

కోవూరు పట్టణంలోని జేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో చరణ్ (ప్రథమ), సమీర (ద్వితీయ), నస్రీన్ (తృతీయ) బహుమతులు సాధించారు. విజేతలకు హెచ్ఎం శ్రీహరి, ఉపాధ్యాయుడు పెంచలరావు బహుమతులు అందజేశారు.

పొదలకూరు: బహుమతులు అందజేస్తున్న కరస్పాండెంట్

మనుబోలు మండలం మడమనూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో టి.సంజన(ప్రథమ), పి.సుచిత్ర(ద్వితీయ), పి.గోపాలకృష్ణ(తృతీయ) స్థానాల్లో నిలిచారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయిని రాజేశ్వరి చేతుల మీదుగా విజేతలు బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బహుమతులు ఇస్తున్న ప్రిన్సిపల్, కరస్పాండెంట్

ఆత్మకూరు పురపాలక పరిధిలోని ప్రియదర్శిని జూనియర్ కళాశాలలో జరిగిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జి. వైష్ణవి (ప్రథమ), టి. జ్యోతి (ద్వితీయ), బి. వేదిత్(తృతీయ) విజేతలుగా నిలిచారు. వారికి కళాశాల ప్రిన్సిపల్ వాసిపల్లి శ్రీనివాసులురెడ్డి, కరస్పాండెంట్ వెంకటేశ్వర్లురెడ్డి బహుమతులు అందజేశారు.

పొదలకూరు నాగార్జున హైస్కూల్‌లో జరిగిన పోటీల్లో నిహారిక (ప్రథమ), షరీనా (ద్వితీయ), హేమహాసిని (తృతీయ) స్థానాలు సాధించారు. విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మీ దుర్గ బహుమతులు అందజేశారు.

మడమనూరులో విజేతలతో ప్రధానోపాధ్యాయిని

కోతకు గురైన కాలువలకు మరమ్మతులు

మర్రిపాడు, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో మండలంలోని కోతకు గురైన చెరువులు, వరద కాలువలకు మరమ్మతులు చేపడతామని జలవనరుల శాఖ డీఈ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం మండలంలోని నందవరం, నాగినేనిగుంట, వెంటపురం, కంపసముద్రం చెరువులను ఆయన పరిశీలించారు. నందవరం, నాగినేనిగుంటలో పైనుంచి వచ్చే నీటి ఉద్ధృతికి చెరువుల వద్ద కాలువలు కోతకు గురయ్యాయని స్థానికులు ఫిర్యాదు చేయడంతో పరిశీలించేందుకు వచ్చామన్నారు. నాగినేనిగుంట చెరువు పూర్తిస్థాయిలో నిండడంతో గ్రామంలోకి వచ్చే రోడ్డు మునిగిపోవడంతో రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుకు కల్వర్టు ఏర్పాటు చేసేందుకు, చెరువుల మరమ్మతులకు రూ.8.40 కోట్లు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈ రాజేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

కోతకు గురైన కాలువను పరిశీలిస్తున్న డీఈ వెంకటేశ్వర్లు

నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు చర్యలు

సంగం, న్యూస్‌టుడే: సంగంలో విద్యుత్తు సరఫరా నాణ్యత పెంచేందుకు ఉన్నత పాఠశాల, బండారు మిట్ట సెంటర్లో రూ.20 లక్షల వ్యయంతో 160 కేవీ సామర్థ్యం గల రెండు నియంత్రికలను శుక్రవారం ప్రారంభించారు. అక్కడ ఉన్న వంద కేవీ నియంత్రికలను మరో రెండు ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తామని, ఫలితంగా సరఫరా మెరుగవుతుందని డిస్కం ఏడీ సతీశ్ తెలిపారు. **పొదలకూరు:** పొదలకూరు యాదవవీధిలో విద్యుత్తు తీగల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు డిస్కం ఏఈ శ్రీనివాసులు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కలువాయి రోడ్డుకు దిక్కెవరు..!

కలువాయి మండల కేంద్రంలోని రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. సోమశిల, నెల్లూరు ప్రధాన రహదారి రెండు కిలోమీటర్లు గుంతలమయంగా మారడంతో వాహనదారులకు నరకయాతన తప్పడం లేదు. నిత్యం అధికారులు చూస్తూ వెళుతున్నారే తప్ప సమస్య పరిష్కారం కావడం లేదు. స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, కలువాయి

పూడిక తీయక.. సాగు నీరందక

కుడిపాలెంలోని పంట కాలువ వ్యర్థాలతో నిండిపోయింది. చివరి ఆయకట్టు వరకు నీరందక రైతులు, పశుపోషకులు అవస్థలు పడుతున్నారు. కాలువ నీటితో గతంలో సుమారు వెయ్యి ఎకరాలకు సాగునీరందేది. గత ప్రభుత్వ పాలనలో పట్టించుకోలేదని కూటమి పాలనలోనైనా పూడిక తీయించాలని విన్నవిస్తున్నారు. డీఈఈ విజయ భాస్కర్ మాట్లాడుతూ పరిశీలించి పూడిక తీయిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇందుకూరుపేట

వ్యర్థాలతో రోగాలు

తోటపల్లిగూడూరు మండలం చెన్నపల్లిపాళెం వద్ద రోడ్డు పక్కనే వ్యర్థాలు పడేస్తున్నారు. వర్షాలకు ఆ ప్రాంతమంతా నీరు చేరి దుర్గంధమయంగా మారింది. చుట్టుపక్కల వారితో పాటు ఈ మార్గంలో రాకపోకలు సాగించే వారు అనారోగ్యానికి లోనవుతున్నారు. వ్యాపారులు వ్యర్థాలు వేయడంతో ఈ పరిస్థితి నెలకొందని స్థానికులు చెబుతున్నారు. – న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

రెండేళ్లుగా పట్టించుకోరా..!

పొదలకూరు మారుతీనగర్ రెండో వీధిలోని నివాసాల వద్ద ఏర్పాటు చేసిన కుళాయిలకు ట్యాప్‌లు లేకపోవడంతో నిత్యం నీరు వృథా అవుతోంది. రెండేళ్లుగా సచివాలయ సిబ్బంది, పంచాయతీ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని తెలిపారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

నేల వాలిన సరుగుడు తోట

మొంథా తుపాను గాలులకు మండలంలో పెన్నా నది తీర ప్రాంతంలోని ఇసుక నేలల్లో సాగులో ఉన్న సరుగుడు తోటలు నేలవాలాయి. సంగం, కోలగట్ల, పల్లిపాళెం, మక్తాపురం గ్రామాల్లో దెబ్బతినడంతో తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, సంగం

బాధితులకు నిత్యావసరాల అందజేత

మనుబోలు: నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న డి.టి. ప్రదీప్‌కుమార్

మనుబోలు, తోటపల్లి గూడూరు న్యూస్‌టుడే : తుపాను బాధిత కుటుంబాలకు నిత్యావసరాలు అందజేస్తున్నట్లు మనుబోలు డీటీ ప్రదీప్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని లక్ష్మీనరసింహపురం గిరిజనులకు శుక్రవారం నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. సర్పంచి సునీల్, నాయకులు చదలవాడ కృష్ణమనాయుడు, దశయ్య తదితరులు పాల్గొన్నారు. ● తోటపల్లిగూడూరు మండలంలోని వరిగొండ, నరుకూరు తదితర గ్రామాల్లో శుక్రవారం తుపాను బాధితులకు సరకులు పంపిణీ చేశారు. మాజీ సహకార సంఘం అధ్యక్షులు చినబాబిరెడ్డి, నరుకూరులో తెదేపా మండల అధ్యక్షులు కొణతం రఘుబాబు, వీఆర్వోలు పంపిణీ చేశారు. ● విడవలూరు మండలం వావిళ్ల, అలగానిపాడులో తుపాను బాధితులకు అధికారులు బియ్యం, సరకులు పంపిణీ చేశారు. వావిళ్లలో తెదేపా మండలాధ్యక్షుడు గిరిజనులకు నిత్యావసరాలు అందజేశారు.

అక్రమ తవ్వకాలపై కేసు నమోదు

సంగం : సిద్ధీపురం పంచాయతీ అనుబంధ గ్రామమైన అనసూయనగర్‌లో జరుగుతున్న అక్రమ తవ్వకాలపై శుక్రవారం సంగం పోలీసులు కేసు నమోదు చేశారు. పెంచలయ్య పొలంనుంచి మట్టిని అనుమతులు లేకుండా తవ్వి, దువ్వూరుకు తరలిస్తుండగా గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. పొక్లెయిన్‌తో పాటు, రెండు ట్రాక్టర్లను ఎస్సై స్వాధీనం చేసుకున్నారు.

చెరువులో పడి వృద్ధురాలి దుర్మరణం

వెంకటాచలం, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు చెరువులో పడి వృద్ధురాలు మృతి చెందిన ఘటన మండలంలోని పాలిచెర్లపాడులో శుక్రవారం జరిగింది. గ్రామానికి చెందిన సంపూర్ణమ్మ(66)కు మతిస్థిమితం లేదు. ఉదయం ఆరు గంటల సమయంలో బహిర్భూమికని సమీపంలోని చెరువు వద్దకు వెళ్లి జారిపడింది. స్థానికులు గుర్తించి బయటకు వెలికితీయగా... అప్పటికే మృతిచెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వెంకటాచలం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చోరీ ఘటన.. ఇరు కుటుంబాల ఘర్షణ

సంగం, న్యూస్‌టుడే: పెరమనలో బంగారం చోరీ నేపథ్యంలో శుక్రవారం ఘర్షణ జరిగింది. మహాలక్ష్మమ్మ ఇంట్లో నెల రోజుల క్రితం బంగారం చోరీకి గురైంది. అప్పటి నుంచి అనుమానంతో ఆరోపణలు చేస్తున్నారు. అంకిరెడ్డి, ఉమ దంపతులు తమను అనుమానిస్తున్నారంటూ నిలదీయడంతో వివాదం నెలకొంది. దీంతో మహాలక్ష్మమ్మ కుటుంబ సభ్యుల మధ్య జరిగిన ఘర్షణలో తులసి ఐశ్వర్య, అంజలి, శివకు గాయాలయ్యాయి. బాధితులు సంగం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నష్ట పరిహారం అందేలా చర్యలు

చేజర్ల, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించేలా ప్రభుత్వంతో చర్చిస్తామని భాజపా కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కుమారస్వామి తెలిపారు. చేజర్ల మండలంలో తుపాను కారణంగా దెబ్బతిన్న వరిపొలాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. పంట నష్టపోవటానికి దారితీసిన పరిస్థితులపై ఆయన స్థానికులతో చర్చించారు. కాలువకు నీరు రావడంలో జాప్యం, పొలాలకు వెళ్లటానికి సరైన బాటలు లేకపోవటమే పంట నష్టానికి కారణమైందని రైతులు ఆయనకు వివరించారు. ఈ సమస్యపై ఆయన జలవనరుల శాఖ అధికారులతో చర్చించారు. ఆయకట్టుకు తగినంత నీరందేలా కాలువలను విస్తరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో బాలయ్యానాయుడు, కృష్ణయ్య, విజయభాస్కర్‌రెడ్డి, పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం

సంగం: వైర్‌లెస్ సెట్ గురించి తెలుసుకుంటున్న విద్యార్థులు

పొదలకూరు, సంగం, న్యూస్‌టుడే: ఒకరిచ్చే రక్తదానం ప్రమాదం జరిగినప్పుడు ఇద్దరికి ప్రాణదానంతో సమానమని ప్రతి ఒక్కరూ గుర్తించాలని పొదలకూరు సీఐ శివరామకృష్ణారెడ్డి అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక కల్యాణ మండపంలో కళాశాల విద్యార్థులు, ఆటో, ట్యాక్సీ యూనియన్ సంఘాల ఆధ్వర్యంలో యువకులు ముందుకొచ్చి రక్తదానం చేశారు. ● సంగం బస్టాండు కూడలిలో మానవహారం ఏర్పాటు చేసి పోలీసులకు సంఘీభావం తెలిపారు. సీఐ వేమారెడ్డి, ఎస్సై రాజేశ్ పోలీసుశాఖ ప్రజలకు చేస్తున్న సేవల గురించి తెలిపారు. అనంతరం స్టేషన్‌లో జరిగిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో వైర్‌లెస్ పనితీరు, ఎఫ్ఐఆర్ నమోదు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

స్వచ్ఛ ప్రతిజ్ఞలు.. నెరవేరని లక్ష్యాలు

న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

● తోటపల్లిగూడూరు మండలం నరుకూరు, ఇస్కపాలెం, ముంగలదొరువుతో పాటు పొదలకూరు ముత్తుకూరు, కసుమూరు, మనుబోలు తదితర ప్రాంతాల్లో రోడ్లపైనే వ్యర్థాలు పడేస్తున్నారు. వెంకన్నపాలెం, రావూరివారికండ్రిక ప్రాంతాల్లో రోడ్డు పక్కనే పేడ దిబ్బలు ఏర్పాటు చేస్తున్నా పట్టించుకునే వారు లేరు.

● రాపూరు, కలువాయి, సైదాపురం మండల కేంద్రాల్లో నివాసాల వద్ద మురుగు కాలువలు అధ్వానంగా ఉన్నాయి. వ్యర్థాలతో నిండిపోయి దుర్వాసన వస్తోందని పలువురు విన్నవించినా మండల, పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు.

● కోవూరు, నార్త్‌రాజుపాళెం, కొడవలూరు, గండవరం, దామరమడుగు, ఇనమడుగు, పడుగుపాడు, రేబాల, పెనుబల్లి, పోతిరెడ్డిపాళెం గ్రామాల్లో చెత్త ఎక్కడికక్కడ పేరుకుపోతోంది. స్థానికులు సచివాలయ సిబ్బంది, పంచాయతీ అధికారులకు విన్నవించినా కొన్ని రోజులుగా కనీసం పరిశీలించిన దాఖలాలు లేవు.

ముంగలదొరువు సమీపంలో రోడ్డు పక్కనే వ్యర్థాలు

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలి. తడి, పొడి చెత్తను వేరుచేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలి. ఇంటి చుట్టు పక్కల నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. ఇవీ గ్రామాల్లో ప్రజలకు అధికారులు తరచూ చెబుతున్న మాటలివి... అయితే మరో వైపు పల్లెల్లో పారిశుద్ధ్య నిర్వహణ మాత్రం పట్టించుకోకుండా అధికారులు గాలికి వదిలేశారు.

సర్వేపల్లి, కోవూరు, ఆత్మకూరు, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలో జనాభా ఎక్కువగా ఉన్న పలు గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పక్కన, వీధుల్లో వ్యర్థాలు పడేస్తున్నారు. పేడ దిబ్బలు రాకపోకలు సాగించే వీధుల్లో ఏర్పాటు చేసుకుంటున్నారు. వర్షాలు కురిస్తే ఆప్రాంతం దుర్గంధమయంగా మారుతోంది. కాలువల్లో పూడికలు సకాలంలో తీయక వర్షాలు పడినప్పుడు రోడ్లపైకి నీరు చేరుతోంది. స్వచ్ఛ శనివారం లాంటి కార్యక్రమాలు మండలాల్లో అధికారులు నామమాత్రంగా చేస్తూ మమ అనిపిస్తున్నారు. సచివాలయ సిబ్బంది ఎక్కడా పర్యవేక్షించడం లేదు. మండల స్థాయి అధికారులు పల్లె ముఖం చూడడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

● ఎంపీడీవో **వెంకటేశ్వరరావు** మాట్లాడుతూ... పరిశీలించి గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వ్యర్థాల తొలగింపు, కాలువల పూడికతీతపై దృష్టి సారించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు.

దెబ్బతిన్న అరటి, తమలపాకు తోటల పరిశీలన

వేగూరులో పరిశీలిస్తున్న ఉద్యానశాఖ అధికారులు

కోవూరు : దెబ్బతిన్న ఉద్యాన తోటల్లో తగు జాగ్రత్తలు పాటిస్తే నష్టం తగ్గుతుందని వెంకటగిరి నిమ్మ పరిశోధన స్థానం శాస్త్రవేత్త రామయ్య అన్నారు. వేగూరు, ఇనమడుగులో తుపాను కారణంగా దెబ్బతిన్న అరటి, తమలపాకు పంటలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు.రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఉద్యానశాఖాధికారి కార్తిక్, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో యూరియా

సైదాపురం, కలువాయి, న్యూస్‌టుడే: రైతులకు ప్రస్తుత సీజన్‌లో అవసరమైన మేర యూరియాను రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచామని ఏవో హైమావతి తెలిపారు. సైదాపురం రైతు సేవాకేంద్రం పరిధిలోని పలువురు రైతులకు శుక్రవారం యూరియా పంపిణీ చేశారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ● కలువాయిలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో శుక్రవారం సొసైటీ అధ్యక్షుడు జగదల్‌నాయుడు ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఏవో కళారాణి మాట్లాడుతూ రైతులందరూ యూరియా కార్డు కలిగి ఉండాలన్నారు. నాయకులు రఘురామిరెడ్డి, వెంకటేశ్వర్లునాయుడు, విజయ్‌కుమార్‌రెడ్డి, పెంచలయ్య, మనోహర్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షలకు ముగ్గురి గైర్హాజరు

వెంకటాచలం, న్యూస్‌టుడే: వీఎస్‌యూ పరిధిలో జిల్లాలో శుక్రవారం జరిగిన డిగ్రీ పరీక్షలకు 20 మంది విద్యార్థులకు 17 మంది హాజరు కాగా ముగ్గురు గైర్హాజరైనట్లు వీఎస్‌యూ పరీక్షల నిర్వహణ అధికారి మధుమతి ఒక ప్రకటనలో తెలిపారు.

చట్టాలపై అవగాహన అవసరం

కోవూరు, సైదాపురం, న్యూస్‌టుడే: గిరిజనులు చట్టాలపై అవగాహన అవసరమని తహసీల్దారు సీహెచ్. సుబ్బయ్య తెలిపారు. కోవూరు మండలం లేగుంటపాడులో పౌరహక్కుల దినోత్సవం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులపై ఎవరైనా చులకనగా మాట్లాడినా, హేళన చేసినా సంబంధిత అధికారులకు తెలపాలని తద్వారా అవమానించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారని సూచించారు. ఎంపీడీవో శ్రీహరి, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, ఏపీఎం సుబ్బరాజు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. ● పౌరుల కోసం రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని తహసీల్దారు సుభద్ర సూచించారు. సైదాపురం మండలంలోని రాగనరామాపురంలో శుక్రవారం పౌరహక్కులపై ఆమె అవగాహన కల్పించారు. ప్రజల హక్కులకు భంగం కలిగినప్పుడు వారు చట్టరీత్యా న్యాయం పొందవచ్చని పేర్కొన్నారు.

(c) eenadu

నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

బహుమతులు సాధించిన డాక్టర్ కిషోర్స్ రత్నం థింక్ నెక్స్ట్ ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థులు

చిత్రం.. అపురూపం

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా విద్యార్థులకు ఇష్టమైన పండుగలు ప్రతిబింబించేలా శుక్రవారం వివిధ పాఠశాలల్లో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. పోటీల్లో డాక్టర్ కిషోర్స్ రత్నం థింక్ నెక్స్ట్ ఒలింపియాడ్ స్కూలు విద్యార్థులు ప్రతిభ చూపారు. జి.హారతి రెడ్డి ప్రథమ, ఎస్‌కే హఫ్సా ద్వితీయ, జి.చరిత తృతీయ స్థానాలు సాధించగా.. ప్రిన్సిపల్ పి.రేవతి, ఉపాధ్యాయులు బహుమతులు అందించారు. ● నగరంలోని వీఆర్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు పోటీల్లో ప్రతిభ చూపారు. ప్రియదర్శిని ప్రథమ, సీహెచ్ షైనీ ద్వితీయ, డి.రక్షిత తృతీయ బహుమతులు సాధించారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సి.వెంకటరావు, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

బహుమతులు అందుకున్న వీఆర్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు

ప్రభుత్వాసుపత్రికి నేత్రదానం

నెల్లూరు(మార్కెట్ సెంటర్): విడవలూరు మండలం చౌకచర్ల గ్రామానికి చెందిన ప్రసన్న అనారోగ్యంతో నెల్లూరు ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. ఆమె నేత్రాలను కుటుంబ సభ్యుల అంగీకారంతో కార్నియా రికవరీ స్పెషలిస్ట్ సునీల్ సేకరించి ప్రభుత్వ హాస్పిటల్‌కు అందజేశారు.

పొగతోటలో విద్యుత్తుకు అంతరాయం

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: నగరంలోని పొగతోటలో విద్యుత్తు కోతలు వినియోగదారులను వెంటాడుతున్నాయి. ఇక్కడ పెద్దసంఖ్యలో వైద్యశాలలు ఉన్నాయి. వైద్య సేవలు, శస్త్ర చికిత్సల కోసం జిల్లా నుంచి వేలాది మంది వస్తుంటారు. అలాంటి ప్రాంతంలో తరచూ విద్యుత్తుకు అంతరాయం ఏర్పడుతోంది. ప్రతిరోజూ రెండు మూడు సార్లు కరెంటు పోతోందని స్థానికులు తెలిపారు. దీంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న రోగులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి విద్యుత్తులో అంతరాయం లేకుండా చూడాలని కోరుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: ఫత్తేఖాన్‌పేటలో ఎఫ్‌పీ4/ఎ2/3 స్తంభానికి విద్యుద్దీపం వెలగడం లేదు. రాత్రిపూట చీకటిగా ఉంటోంది. రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నాం. – జిలానీ బాషా

సమాధానం: విద్యుద్దీపాన్ని ఏర్పాటు చేస్తాం. – ముజాహిద్దీన్, నగరపాలక సంస్థ డీఈ

? శివగిరికాలనీలో కాలువలు పూడికతో నిండిపోయాయి. వ్యర్థాలతో మురుగునీరు ముందుకు కదలడం లేదు. దుర్వాసన వస్తోంది. – ఆదిలక్ష్మి

✓ కాలువలను శుభ్రం చేయిస్తాం. – డాక్టర్ కనకాద్రి, నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి

–న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

అడ్డగోలు నిర్మాణాలు..

నగరంలో అనుమతి లేని అంతస్తు తొలగింపు

నెల్లూరు నగరంలో నిబంధనలు పాటించకుండా అడ్డగోలుగా భవన నిర్మాణాలు చేపడుతున్నారు. చోటా నాయకులు సాగించిన అక్రమాల చిట్టా ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాల్సిన సచివాలయాల ప్లానింగ్ కార్యదర్శులు ప్రేక్షక పాత్ర వహించడంతో అక్రమ అంతస్తులు భవనాలు పెరిగిపోతున్నాయి. కమిషనర్ వైవో నందన్ ప్రతి వారం సమీక్షించి హెచ్చరికలు జారీ చేస్తున్నా.. పట్టించుకోవడం లేదు.

న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

నగరంలో పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులు తీసుకుని ప్లాన్ ప్రకారం ముందుకెళ్లాల్సి ఉన్నా.. క్షేత్రస్థాయిలో ఎక్కడా కనిపించడం లేదు. కొంత మంది ప్లాన్‌తో సంబంధం లేకుండానే నిర్మాణాలు చేస్తున్నారు. అదనంగా నిర్మించిన అంతస్తును శుక్రవారం కమిషనర్ ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు తొలగించారు. గుప్తాపార్కు ప్రాంతంలోని సవరాలవీధిలో పట్టణ ప్రణాళిక విభాగం నిబంధనలు అతిక్రమించి అదనంగా అంతస్తు విరుద్ధంగా నిర్మించారు. హైకోర్టు తీర్పు మేరకు భవనంలోని అనధికార నిర్మాణాన్ని తొలగించారు.

అదనపు అంతస్తును తొలగిస్తున్న పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది

150 అక్రమ నిర్మాణాలు

నెల్లూరు నగరంలో నిబంధనలు అతిక్రమించి, తీసుకున్న ప్లానుకు విరుద్ధంగా నిర్మించిన 150 భవనాలకు నగరపాలక సంస్థ అధికారులు గుర్తించారు. నగరంలో పరిధిలో జీప్లస్ 4కు మాత్రమే అనుమతి ఇస్తారు. కొందరు ఏకంగా ఎనిమిది అంతస్తుల భవనాలు నిర్మించారు. నగరంలో ప్రభుత్వ అండదండలతో రాజకీయ నేతలు మధ్యవర్తులుగా వ్యవహరించి అనుమతులు ఇచ్చేశారు. అధికారులు అటువైపు వెళ్లకుండా చేశారు. జేమ్స్‌గార్డెన్, రామచంద్రాపురం, పొగతోట, మాగుంట లేఅవుట్, మినీబైపాస్ రోడ్డు, ఇస్కాన్‌సిటీ, ట్రంకురోడ్డు, చిన్నబజారు, ఆచారివీధి, కాపువీధి, కోటమిట్ట, పొదలకూరురోడ్డు తదితర ప్రాంతాల్లో ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపట్టారు. ప్రభుత్వం అనధికార, నిబంధనలు అతిక్రమించి నిర్మించిన భవనాలపై దృష్టి సారించడంతో అక్రమ నిర్మాణదారుల్లో ఆందోళన మొదలైంది.

● అనుమతులు లేకుండా నిర్మించిన అంతస్తులను తొలగిస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ వైవో నందన్ తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే సహించేది లేదని ఆయన అన్నారు.

కాలువను పరిశీలిస్తున్న కమిషనర్ నందన్

కాలువలు ఆక్రమిస్తే చర్యలు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: భారీ వర్షాలకు వరద రోడ్లపై చేరకుండా అవసరమైన పూడికతీత పనులను అన్ని ప్రాంతాల్లో చేపట్టాలని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ ఆదేశించారు. శుక్రవారం పారిశుద్ధ్య నిర్వహణ పనుల్లో భాగంగా ఇరుకళల పరమేశ్వరిదేవి ఆలయం పొట్టేపాలెం వైపు వెళ్లే మార్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షపు నీరు ఖాళీ స్థలాల్లో నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, జేసీబీ యంత్రాల సహాయంతో నీటిపారుదలకు అవసరమైన కాలువలను తవ్వాలని సూచించారు. అనంతరం రంగనాయకులపేటలోని పినాకిని పార్కును సందర్శించారు. పార్కుకు వెళ్లే మార్గంలో ఆక్రమణలను తొలగించి అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ట్రంకురోడ్డును పరిశీలించి కాలువలపై నిర్మాణాలు చేపట్టరాదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌ఈ రామమోహనరావు, పట్టణ ప్రణాళిక, పారిశుద్ధ్య విభాగం అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

నెల్లూరు(స్టోన్‌హౌస్ పేట), న్యూస్‌టుడే: ఎప్పుడు.. ఎటువంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే ఎమ్మెల్యేగా కాకుండా మీ కుటుంబ సభ్యునిగా.. అన్నగా.. తమ్ముడిగా అందుబాటులో ఉంటూ పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధి 30వ డివిజన్ శ్రామిక నగర్ ఎన్జీవో కాలనీలో నెల్లూరు రూరల్ ముస్లింల ఆత్మీయ సమావేశం, మొహమ్మద్ ప్రవక్త శాంతి సందేశ సదస్సు శుక్రవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రూరల్ నియోజకవర్గంలో అన్ని విధాలుగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

పోలీసులకు వైద్యశిబిరం

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక పోలీసు కవాతు మైదానంలో పోలీసు సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరాన్ని జిల్లా అదనపు ఎస్పీ సీహెచ్ సౌజన్య ప్రారంభించి ఆమె పరీక్షలు చేయించుకున్నారు. వివిధ పరీక్షలు చేశారు. శిబిరంలో పీఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్, కార్యదర్శి శేషయ్య, పోలీసు అధికారులు, వైద్యులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేయించుకుంటున్న పోలీస్ అధికారులు

మహారుద్రాభిషేకానికి భారీ ఏర్పాట్లు

జడ్పీ(న్యూస్‌టుడే), నెల్లూరు: సింహపురి ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం మహాదేవునికి రుద్రాభిషేకం నిర్వహిస్తున్నట్లు బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఉచ్చి భువనేశ్వరిప్రసాద్ ప్రకటించారు. శుక్రవారం నెల్లూరు బాలాజీనగర్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. భక్తులు, బ్రాహ్మణ సేవా సంస్థల ప్రతినిధులు సంయుక్తంగా కలసి కరపత్రాలు విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ బాలాజీనగర్‌లోని త్యాగరాజ కల్యాణ మండపంలో కార్యక్రమం జరుగుతుందని.. అక్కడ అయిదు అడుగుల శివలింగాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి సౌజన్యంతో కార్యక్రమం జరుగుతున్నట్లు చెప్పారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న భువనేశ్వరిప్రసాద్ తదితరులు

చెరువు కాదు.. ఖాళీ స్థలమే

నెల్లూరు నగరంలోని పలు ప్రాంతాల్లో ఖాళీ స్థలాలు చెరువులను తలపిస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు భారీగా నీరు చేరింది. బయటకు వెళ్లే మార్గం లేక నిల్వ ఉంటున్నాయి. అయ్యప్పగుడి ప్రాంతంలోని ఆర్టీసీ కాలనీలో ఇళ్ల చుట్టూ వర్షపునీరు నిల్వ ఉండటంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

విద్యుద్దీపాలకు మరమ్మతులు

భారీ వర్షాలకు నగరంలో కాలిపోయిన విద్యుద్దీపాలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేస్తున్నారు. నగరపాలక సంస్థ ఎలక్ట్రిక్ విభాగం అధికారులు ప్రత్యేక వాహనంతో జీఎన్టీ రోడ్డు, మినీబైపాస్ రోడ్డు, వాకర్స్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో కాలిపోయిన వాటిని తొలగించి కొత్తవి ఏర్పాటు చేయడంతోపాటు పలుచోట్ల మరమ్మతులు చేపడుతున్నారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

బీవీ నగర్‌లో మినీబైపాస్ రోడ్డును ఆనుకుని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. దీనికి ఏర్పాటు చేసిన దిమ్మె కూలే స్థితిలో ఉంది. రోడ్డు వెంబడి ఉండటంతో ఎప్పుడు కూలి ప్రమాదం సంభవిస్తుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. స్థానికంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(విద్యుత్తు)

నమ్మండి.. ఇది రహదారే!

మాగుంట లేఅవుట్ సెంట్రల్ అవెన్యూ 5వ వీధి కాలువలా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు ఈ ప్రాంతమంతా జలమయమైంది. వర్షాలు తగ్గినా రోడ్డుపై చేరిన నీరు అలాగే ఉంది. స్థానికులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి నీటిని తొలగించే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

పీడీ సేవలు అభినందనీయం

నగరంలోని డీకే ప్రభుత్వ మహిళా కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన విజయకళ సేవలు అభినందనీయమని వీఎస్‌యూ వీసీ అల్లం శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం కళాశాలలో ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో వీఎస్‌యూ రిజిస్ట్రార్ సునీత, డీకే కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.గిరి, పలువురు పీడీలు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య)

కెనరా బ్యాంకు ప్రారంభం

బ్యాంకును ప్రారంభిస్తున్న తిరుపతి సర్కిల్ ఆఫీసు జనరల్ మేనేజర్ పాండురంగ మిథాన్తాయ

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరు రూరల్ మండలంలోని ధనలక్ష్మీపురంలో కెనరా బ్యాంకు శాఖను తిరుపతి సర్కిల్ ఆఫీసు జనరల్ మేనేజర్ పాండురంగ మిథాన్తాయ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులో వినియోగదారులకు ఉత్తమ సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బ్యాంకు నెల్లూరు రీజనల్ ఆఫీసు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: విధుల్లో నిర్లక్ష్యం పనికిరాదని, క్రమశిక్షణ అవసరమని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ తెలిపారు. శుక్రవారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్‌సెంటరులో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర సేవల సమయంలో సిబ్బంది అందుబాటులో ఉండాలని, విధుల నిర్వహణలో నిబద్ధత పాటించాలని సూచించారు. అధికారుల ఆదేశాలను పాటించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో సిటీప్లానర్ హిమబిందు, డిప్యూటీ సిటీప్లానర్ రఘునాథరావు, సూపరింటెండెంట్ నరేంద్ర, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

యూరియా పంపిణీ

నెల్లూరుగ్రామీణం, న్యూస్‌టుడే: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఆమంచర్లలో రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమంలో తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొంత మంది యూరియాపై వదంతులు సృష్టిస్తున్నారని వాటిని నమ్మవద్దన్నారు.

ఎం.1 సినిమాస్.: స్క్రీన్. 1 బాహుబలి ది ఎపిక్ (తెలుగు) స్క్రీన్. 2. మాస్ జాతర (తెలుగు) స్క్రీన్. 3. కె.ర్యాంప్ (తెలుగు) **స్పైస్.సినిమాస్:** స్క్రీన్. 3. కె.ర్యాంప్ (తెలుగు) స్క్రీన్. 4. బాహుబలి ది ఎపిక్ (తెలుగు) స్క్రీన్. 5.మాస్ జాతర (తెలుగు) **రెయిన్ సినిమా:** స్క్రీన్..1. చైన్సా మ్యాన్ ది మూవీ: రెజ్ ఆర్క్ (జపనీస్), మాస్ జాతర (తెలుగు) స్క్రీన్..2. బాహుబలి ది ఎపిక్ (తెలుగు), కె.ర్యాంప్ (తెలుగు) స్క్రీన్..3. బాహుబలి ది ఎపిక్, మాస్ జాతర (తెలుగు) స్క్రీన్..4. కె.ర్యాంప్, బైసన్ (తెలుగు)

తెరపై ఈనాడు

ఐఎంఏ అధ్యక్షుడికి సన్మానం

నెల్లూరు(విద్య): ఐఎంఏ జిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన డాక్టర్ మస్తాన్‌బాషాను శుక్రవారం నూర్ బాషా జిల్లా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాదర్‌బాషా మాట్లాడుతూ జీజీహెచ్‌లో ఆయన సేవలు అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బాబర్‌జాన్, ప్రధాన కార్యదర్శి ఖాజా మస్తాన్, ఉపాధ్యక్షులు చిన్న మస్తాన్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

జడ్పీలో ఉద్యోగోన్నతులు

నెల్లూరు(జడ్పీ): జిల్లా పరిషత్‌లో సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న పలువురికి పరిపాలన అధికారులుగా ఉద్యోగోన్నతులు లభించాయి. అలాగే జడ్పీ యాజమాన్య పరిధిలో పనిచేస్తూ వివిధ కారణాలతో మరణించిన కుటుంబాల సభ్యులకు కార్యాలయ సహాయకులుగా ఉద్యోగాలు కేటాయించారు. వీరికి ఉత్తర్వులను జడ్పీ ఇన్‌ఛార్జి సీఈవో మోహన్‌రావు విడుదల చేశారు. వీరిని జడ్పీ ఛైర్‌పర్సన్ ఛాంబర్‌కు ఆహ్వానించి అక్కడ వారికి ఉత్తర్వులను అందించారు.

నగరంలో ఇందిరమ్మ వర్ధంతి

నెల్లూరు(జడ్పీ): దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని నగరంలో శుక్రవారం నిర్వహించారు. ఇందిరా కాంగ్రెస్ భవన్‌లో డీసీసీ సభ్యులు చేవూరు దేవకుమార్‌రెడ్డి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. నగర ఇన్‌ఛార్జి కిరణ్‌కుమార్‌రెడ్డి సహకారంతో పలువురు నాయకులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఏటూరి శ్రీనివాసులరెడ్డి, బాలసుధాకర్, సంజయ్

సంక్షిప్త సమాచారం

కుమార్, హనీఫ్, సుధీర్, అల్లాఉద్దీన్, మోహన్‌రెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

8న సమైక్యతా ప్రదర్శన

నెల్లూరు(విద్య): హిందూ, ముస్లింల ఐక్యతతో దేశంలో మతోన్మాదాన్ని తరిమి వేయాలని బైభారత్ జాతీయ కార్యదర్శి ఖదిజ్జాసి యోధ లోకనాథ్ పేర్కొన్నారు. నగరంలోని నెల్లూరు ఆసుపత్రిలో సమైక్యత ప్రదర్శన కరపత్రాల్ని విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ నవంబర్ 8వ తేదీన హైదరాబాద్‌లోని బైభారత్ కేంద్ర కార్యాలయం ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ భవనం నుంచి సమైక్యతా ప్రదర్శన ఉంటుందని తెలిపారు. హిందూ, ముస్లింలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

పుట్టగొడుగుల ఉత్పత్తిపై శిక్షణ

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ఆర్య పథకం కింద యువతకు నవంబర్ 3, 4 తేదీల్లో నగరంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో పుట్టగొడుగుల ఉత్పత్తిపైన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ కేంద్రం సమన్వయకర్త డాక్టర్ జీఎల్ శివజ్యోతి ప్రకటనలో తెలిపారు. పాల, ముత్యపుచిప్ప పుట్టగొడుగుల ఉత్పత్తిపై తరగతి గది, క్షేత్రస్థాయిలో శిక్షణ ఇస్తామన్నారు.

ఖతార్‌లో సూపర్‌వైజర్ పోస్టులు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ఖతార్ దేశంలోని ఆయిల్, గ్యాస్ ఇండస్ట్రీస్‌లో సూపర్‌వైజర్ స్థాయి ఉద్యోగాల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఏపీఎస్ఎస్‌డీసీ జిల్లా అధికారి అబ్దుల్ ఖయ్యూం ప్రకటనలో తెలిపారు. యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరాలకు నైపుణ్యాభివృద్ధి సంస్థ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

కనులపండువగా శివపార్వతుల ఉత్సవం

నెల్లూరు(జడ్పీ): నగరంలోని మూలాపేటలో కొలువు తీరిన శ్రీభువనేశ్వరి సమేత మూలస్థానేశ్వరస్వామి ఆలయంలో కార్తిక మాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఆదిదంపతులకు పల్లకీ ఉత్సవం వైభవంగా నిర్వహించారు.

నెల్లూరు(దర్గామిట్ట): దర్గామిట్ట శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం భక్తులు రాహుకాల పూజలు చేశారు. రాత్రికి పల్లకీ సేవ జరిగింది.

వేడుకగా పవిత్రోత్సవాలు

నెల్లూరుగ్రామీణం: నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండ శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో పవిత్రోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ఛైర్మన్ అచ్యుత శంకర్‌రెడ్డి, ఈవో వేమూరి గోపి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ములుమూడిలో అమ్మవారి తిరునాళ్ల

నెల్లూరుగ్రామీణం: నెల్లూరు రూరల్ మండలం ములుమూడిలో శ్రీశ్రీశ్రీ ములుమూడి అమ్మవారి తిరునాళ్ల శుక్రవారం జరిగింది. తెదేపా నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎద్దుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు.

వాకర్స్ సంస్థ వ్యవస్థాపకుడికి నివాళి

నెల్లూరు (క్రీడా విభాగం), న్యూస్‌టుడే: దేశంలోనే తొలి వాకర్స్ సంస్థను స్థాపించిన సుంకరి ఆళ్వార్ దాస్ జయంతి శుక్రవారం ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో ఘనంగా జరిగింది. ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోనూ జయంతి వేడుకలు నిర్వహించారు.

ఆళ్వార్ దాస్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వాకర్లు

నరసింహకొండలో వనభోజనాలు

నెల్లూరు(మార్కెట్ సెంటర్): జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నవంబరు రెండో తేదీన నరసింహకొండలో కార్తిక వన భోజనాలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు పాల్గొన్నారు.

దేశ ఐక్యతకు ప్రతీక పటేల్

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ దేశ ఐక్యతకు ప్రతీకని విక్రమ సింహపురి వర్సిటీ వీసీ శ్రీనివాసరావు అన్నారు. పటేల్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని జాతీయ ఏకతా దినోత్సవం శుక్రవారం నెల్లూరులో జరిగింది. ఈ సందర్భంగా అధికారులు, నాయకులు, విద్యార్థులు వీఆర్సీ సెంటర్ నుంచి పటేల్ విగ్రహం వరకు మహా పాదయాత్ర నిర్వహించారు. పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కమిషనర్ నందన్, యూనివర్సిటీ రిజిస్ట్రార్ సునీత, జిల్లా యువజన అధికారి మహేంద్రరెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఉదయ్‌శంకర్, సెట్నెల్ సీఈవో నాగేశ్వరరావు, ఆర్ఐఓ వరప్రసాద్, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ✦

ర్యాలీలో వీసీ శ్రీనివాసరావు తదితరులు

నెల్లూరు(విద్య): ఎన్‌సీసీ ఆధ్వర్యంలో వెంగళరావు నగర్, బీవీనగర్ కేఎన్ఆర్, ఆర్ఎస్ఆర్ మున్సిపల్ స్కూల్ ఎన్‌సీసీ విద్యార్థులు పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ✦

నెల్లూరు(ఏసీ నగర్): నగరంలోని జీవీఆర్ఆర్ జూనియర్ కళాశాలలో పటేల్ జయంతిని నిర్వహించారు. ప్రిన్సిపల్ రవికుమార్ పాల్గొన్నారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

అప్రమత్తంగా ఉండండి

నెల్లూరు(స్టోన్‌హౌస్ పేట), న్యూస్‌టుడే: సోమశిల జలాశయం, సంగం బ్యారేజ్‌ల నుంచి పెన్నాకు వరద పోటెత్తుతుండటంతో అధికారులు, తెదేపా శ్రేణులను మంత్రి నారాయణ అప్రమత్తం చేశారు. ముందస్తు చర్యలపై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తున్నారు. ఇదే క్రమంలో శుక్రవారం పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు లోతట్టు ప్రాంత ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకుంటున్నారు. జాకీర్‌హుస్సేన్‌నగర్, కిసాన్‌నగర్ లోతట్టు ప్రాంతాల్లోని నివాస ప్రాంతాలకు వరద నీరు చేరడంతో నిర్వాసితులను పునరావాస కేంద్రాలకు తరలించారు.

వినియోగదారులకు కష్టాలే

ఏసీ మార్కెట్‌లో సమస్యల తిష్ఠ

న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

నెల్లూరు ఏసీ కూరగాయల మార్కెట్‌లో సమస్యలు తిష్ఠ వేసి వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. దీనికి రాష్ట్రంలో ఎంతో పేరుంది. ఇక్కడి నుంచి పక్క జిల్లాలకు కూడా కూరగాయలు తీసుకెళుతుంటారు. కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ తదితర రాష్ట్రాల నుంచి నుంచి వివిధ రకాల కూరగాయలు దిగుమతి చేసుకుంటారు. 90 సంవత్సరాల క్రితం తొలుత అప్పటి నెల్లూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో చిన్నబజార్ ప్రాంతంలో మార్కెట్ ఉండేది. అనంతరం నెల్లూరు నడిబొడ్డున మద్రాస్ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేశారు. నాటి నుంచి వ్యవసాయ మార్కెట్ పరిధిలోకి చేరింది.

అధిక ఆదాయం

మార్కెటింగ్ శాఖకు అత్యధిక ఆదాయం వస్తోంది. దాదాపుగా 60 మంది టోకు వర్తకులు, 220 మంది చిల్లర వర్తకులు ఉన్నారు. మార్కెట్ లోపల, బయట ఉన్న మరో 140 మంది వరకు కూరగాయల క్రయవిక్రయాల్లో పాలుపంచుకుంటారు. వెయ్యి కుటుంబాలకు పైగా దీనిమీద ఆధారపడి జీవిస్తుంటారు. నిత్యం 5వేల మందికి పైగానే ఇక్కడకు వచ్చి వెళ్తుంటారు. నిత్యం సుమారుగా రూ.70లక్షల నుంచి రూ. కోటి వరకు వ్యాపారం జరుగుతుంది. ఇంతవరకు బాగానే ఉన్నా.. కనీస వసతులు లేవు.

దారికి అడ్డంగా ముందుకొచ్చిన దుకాణదారులు

చినుకు పడితే చిత్తడే : చిన్నపాటి వర్షం వచ్చినా మార్కెట్ అంతా తడచి పోతుంది. పడమర భాగం నుంచి నీరంతా అంగళ్ల ముందే ప్రవహిస్తుంది. పదేళ్ల క్రితం రేకులు వేశారు. అయినా వర్షం నీరు కారుతోంది. ఈ వారం కురిసిన వర్షాలకు నాలుగు రోజులు వినియోగదారులు బురదలోనే రాకపోకలు సాగించారు. ఎండాకాలంలో మంచినీటి వసతి ఉండదు. చల్లటి నీటి ప్లాంట్ ఏర్పాటు చేసినా పర్యవేక్షణ లేక ఏడాదికల్లా మూతపడిందని పలువురు వ్యాపారులు చెబుతున్నారు. వ్యాపారులు, వినియోగదారులు తాగు నీటిని కొనుగోలు చేయాల్సిందే. మార్కెట్‌లోని గాలికి బయటకు పంపేందుకు రేకులకు ప్రత్యేక ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. అవి పనిచేయక దుమ్ముతో వినియోగదారులు, వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ఇక్కడ పార్కింగ్ సమస్య కూడా నెలకొంది. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని వినియోగదారులు కోరుతున్నారు.

జనరల్ నోటీసు

నా క్లయింట్ **శ్రీ కొమిట్ల సత్యనారాయణ రెడ్డి, తండ్రి ఆదిరెడ్డి,** డోర్ నెం. 25-9-538, SBI కాలని, AK నగర్, నెల్లూరు అను వారు ఇచ్చిన అనుమతి మేరకు యావన్మందికి తెలియజేయడమైనది ఏమనగా! నాక్లయింట్ ఈ క్రింది షెడ్యూలు దాఖల ఆస్తిని శ్రీ పొదిలి శంకర రావు తండ్రి వీరయ్య, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు వారి నుండి కొనుగోలు చేయుటకు నిర్ణయించుకొన్నారు. సదరు శంకరరావు గారు ఈ షెడ్యూలు దాఖల ఆస్తి మరి కొంత ఆస్తిని బత్తిన సుబ్బారెడ్డి తండ్రి రమణారెడ్డి ఒంగోలు టౌన్ వారి నుండి రిజిష్టర్ విక్రయపత్రం **తేది 19-02-2003 డాక్యుమెంట్ నెం. 1786/2003** ద్వారా కొనుగోలు చేసినారనియు, సదరు బత్తిన సుబ్బారెడ్డికి ఈ షెడ్యూలు దాఖల ఆస్తి మరి కొంత ఆస్తి ఆయన అక్కగారైన గడ్డం శ్యామలమ్మ వ్రాసి రిజిష్టర్ చేసిన **డాక్యుమెంట్ నెం. 26/1970 తేది 24-02-1970** వీలునామా ద్వారా ఆమె మరణాంతరం చెందినదని అని చెప్పుచున్నారు మరియు ఈ షెడ్యూలు దాఖల ఆస్తిపై ఎటువంటి పరాధీనములు, ఆడుమానములు, వ్యవహారములు, జప్తులు, లీజులు, అగ్రిమెంట్లు లేవని చెప్పుచున్నారు. కావున ఈ షెడ్యూలు దాఖల ఆస్తిపై ఎవరికైన ఎటువంటి ఆక్షేపణలు ఉన్న ఈ పత్రిక ప్రకటన దినము నుండి 10 దినములలోగా ఈ క్రింది అడ్రస్సుకు లిఖిత పూర్వకముగా తెలుపుకొనవలసినది తదుపరి ఆక్షేపణలు నా క్లయింటుకు బద్ధగించవు.

ఆస్తి షెడ్యూలు

నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ యిలాకా, నెల్లూరు సబ్-రిజిస్ట్రార్‌లో చేరిన నెల్లూరు మున్సిపాలిటీ లిమిట్స్‌లోని నెల్లూరు బిట్-1 గ్రామం (కొండాయపాళెం డోర్ నెం.26/1/1920 రుకు సమీపం) కోరు మాగాణి సర్వే నెం. 1576/880, 1576/896 మరియు 1576/922 ర్లు య.5-14ట్లు ఇందుకు సరియగు సి.ఎ.యస్.నెం.663/1 మరియు 663/2 ర్లులో య.0.60ట్లున్నూ, సర్వే నెం. 663/2 రు య.0-50టున్నూ వెరశి య.6-24ట్లులో షుమారు య.4-44ట్లు భూమిలోని లే-అవుట్ ప్లాట్ నెం.34 విస్తీర్ణం 48 అంకణముల 45 చదరపు అడుగలలో ఉత్తర పార్శ్వం 38 అంకణాల 55 చదరపు అడుగులు స్థలమునకు హద్దులు. తూర్పు: రోడ్డు, దక్షిణం : పావుజెన్ని వెంకటరెడ్డి గారి ఈ ప్లాటులోని మిగిలిన స్థలము, పడమర : బాలచంద్రా రెడ్డి గారి లే-అవుట్‌లోని ప్లాట్లు, ఉత్తరం : ప్లాటు నెం.33 పై హద్దులలోని 38 అంకణాల 55 చదరపు అడుగుల స్థలము.

ఇట్లు : **పెనుబాక గంగాధర్ రెడ్డి,** B.Com., B.L. అడ్వకేట్, రమేష్‌రెడ్డినగర్, నెల్లూరు. సెల్ : 9849349333

(c) eenadu

ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం

తలుపుల, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దన్నవారిపల్లిలో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనకు సర్వం సిద్ధం చేశారు. హెలీప్యాడ్, వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేశారు. సభావేదికను ముస్తాబు చేస్తున్నారు.

సభా ప్రాంగణం

కదిరి డివిజన్‌లోని పది మండలాల పారిశుద్ధ్య కార్మికులను పెద్దన్నవారిపల్లికి తరలించి వీధులను శుభ్రపరిచారు. విద్యుత్తు స్తంభాలు, తీగలను మార్చారు. రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, సవిత, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, ఎస్పీ సతీష్‌కుమార్, జిల్లా తెదేపా అధ్యక్షుడు అంజినప్ప ఏర్పాట్లను పరిశీలించారు.

వేదిక వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రులు సత్యప్రసాద్, సవిత, ఎమ్మెల్యే కందికుంట, కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

షెడ్యూల్ ఇలా..

పుట్టపర్తి, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు శనివారం ఉదయం 11.15 గంటలకు ఉండవల్లి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరి 12.45 గంటలకు తలుపుల మండలం పెద్దన్నవారిపల్లికి చేరుకుంటారు. 1.15 గంటలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేస్తారు. 1.35కు ప్రజా వేదిక వద్దకు చేరుకుంటారు. 1.35 నుంచి 2 గంటల వరకు భోజన విరామం. 2 గంటల నుంచి సాయంత్రం 3.30 వరకు ప్రజావేదికలో పాల్గొని.. ప్రసంగిస్తారు. 3.30 నుంచి 5గంటల వరకు జిల్లా నాయకులు, పార్టీ శ్రేణులతో సమావేశమవుతారు. సాయంత్రం 5.10 గంటలకు హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్తారు.

రూ.కోట్లతో భవనం.. సేవలు అధమం!

● అసౌకర్యాలతో ఛాతి ఆసుపత్రి

వృథాగా రోగుల సహాయకుల షెడ్డు

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: వైకాపా పాలకుల నిర్వాకంతో ఆసుపత్రి నిర్వహించాల్సిన భవనంలో డీసీహెచ్‌ఎస్ కార్యాలయం కొనసాగుతోంది. కోట్లాది రూపాయలతో అనంతపురంలోని పాతూరులో ఛాతి వ్యాధుల వైద్యశాలను నిర్మించారు. 80శాతం పనులు పూర్తిచేసి హడావుడిగా 2023, సెప్టెంబరులో ప్రారంభించారు. సదరు భవనంలో ఎంఆర్ఐ, సిటీస్కాన్ తదితర పరీక్షలు నిర్వహించేందుకు ప్రత్యేక గదులను నిర్మించారు. ఎక్స్‌రే మినహా సిటీస్కాన్, ఎంఆర్ఐ యంత్రాలు అందుబాటులో లేని దుస్థితి. కాగా రక్త పరీక్షలు పూర్తిస్థాయిలో ఇప్పటికీ అందుబాటులో లేవు. ఆపరేషన్ థియేటర్ గది నిర్మించినా పరికరాలు కేటాయించని పరిస్థితి. తగిన సదుపాయాలు లేకపోవడంతో సగం పడకలే అందుబాటులో ఉన్నాయి.

భవన నిర్మాణ వ్యయం:	రూ.11.02 కోట్లు
పడకలు :	60
ప్రస్తుతం అందుబాటులో ఉన్నవి:	30
రోజు వారీగా ఓపీ:	300 మందికిపైగా
ఐపీ సంఖ్య :	20

★ రోగుల సహాయకులు ఉండేందుకు పెద్దషెడ్డు, యోగా భవనాన్ని నిర్మించినా ఇప్పటి వరకు ప్రారంభించలేదు. కనీసం ఆసుపత్రి అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేయకపోవడం గమనార్హం.

★ వైద్యశాల నిర్వహణకు ఎలాంటి ప్రత్యేక బడ్జెట్ లేదు.

★ ఎన్టీఆర్ వైద్యసేవ కింద రోగులకు చేసే చికిత్సకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసే నిధులతోనే నెట్టుకొస్తుండటం గమనార్హం.

★ వైద్యసామగ్రికి రూ.50 లక్షలు కేటాయించినా ఇప్పటిదాకా సరఫరా చేయని దుస్థితి.

★ రోగులకు సిటీ స్కాన్, ఎంఆర్ఐ అవసరమైతే సర్వజన వైద్యశాలకు పంపుతున్నారు.

★ ప్రస్తుతం జనరల్ మెడిసిన్, పల్మనాలజి విభాగాలు మాత్రమే నిర్వహిస్తున్నారు.

★ రెండు విభాగాల్లో మొత్తం తొమ్మిది మంది వైద్యులకుగాను ఏడుగురే ఉన్నారు.

సిటీ స్కాన్ గది

★ భవనంలోని సగ భాగం ఎలాంటి కార్యకలాపాలు సాగటం లేదు. కింది భాగంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త (డీసీహెచ్‌ఎస్) కార్యాలయం నిర్వహిస్తున్నారు. పైభాగంలోని గదులన్నీ ఖాళీగానే ఉన్నాయి.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

- డాక్టర్ నవీన్, వైద్యాధికారి

నిధుల కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. హెచ్‌డీఎస్ కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని నివేదించాం. రెండు విభాగాల ద్వారా రోగులకు సేవలు అందిస్తున్నాం.

పది శాతం పనులు చేయాల్సి ఉంది

- నవీన్, ఈఈ, ఏపీఎంఎస్ఐడీసీ

భవనానికి సంబంధిచి 90శాతం పనులు పూర్తయ్యాయి. అధికారులకు అప్పగించాం. వైద్యసామగ్రి రావాల్సి ఉంది. ప్రస్తుతం కొన్ని పనులే పెండింగ్ ఉన్నాయి.

వృద్ధులు.. కారాదు అనాథపద్దులు!

● తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే ఆస్తులొదులుకోవాల్సిందే..
● సీనియర్ సిటిజన్ యాక్టుకు రెవెన్యూ అధికారుల పదును

ఆస్తిపత్రం చూపుతున్న గుంజర లక్ష్మమ్మ

ధర్మవరం కురుబవీధికి చెందిన గుంజర లక్ష్మమ్మ వయసు 87. వృద్ధాప్యంలో ఆలనాపాలన చేసుకుంటుందన్న ఉద్దేశంతో 2012 జులై 13న తన కుమార్తెకు 59 సెంట్ల స్థలాన్ని రాసిచ్చింది. తల్లి బాగోగులు చూసుకోకుండా ప్రస్తుతం ఆమె నివసిస్తున్న ఇల్లును ఖాళీ చేయాలని ఒత్తిడి చేసింది. దీంతో లక్ష్మమ్మ ఇటీవల ధర్మవరం ఆర్డీవో కార్యాలయంలో ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. ఇరువర్గాల వాదనలను విన్న ఆర్డీవో విచారణ చేపట్టారు. భూమి రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తూ తిరిగి లక్ష్మమ్మకు చెందేలా ఈనెల 25న తీర్పు చెప్పారు. 15 రోజుల్లోగా ఆమెకు అందేలా చూడాలని తహసీల్దారును ఆదేశించారు.

ఈనాడు, పుట్టపర్తి, న్యూస్‌టుడే, ధర్మవరం: గుచ్చుకున్నాకే తెలుస్తుంది.. నవ్వే గులాబీకీ ముళ్లుంటాయని. రెక్కలు ముక్కలు చేసుకుని అహర్నిశలు కంటికి రెప్పలా కాపాడుతూ పెంచి పెద్ద చేసిన పిల్లలు జీవిత చరమాంకంలో పట్టించుకోకపోతే ఆ తల్లిదండ్రుల మనోవేదన వర్ణనాతీతం. ఉన్నత స్థితికి ఎదిగాక ఆస్తులు అనుభవిస్తూ.. తల్లిదండ్రులను పట్టించుకోనివారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. ఇలాంటివారిపై తగిన చర్యలు తీసుకునేందుకు సీనియర్ సిటిజన్ చట్టం చక్కగా ఉపయోగపడుతోంది. చట్టాన్ని అమలు చేస్తున్నది తక్కువేనని చెప్పాలి. కానీ ధర్మవరం ఆర్డీఓ మహేశ్ ఇటీవల మూడు తీర్పులు ఇచ్చారు.

చట్టం ఏం చెబుతోంది..

- వృద్ధుల హక్కులు, భద్రత, పోషణకు సంబంధించి సీనియర్ సిటిజన్ చట్టం-2007 అమలులో ఉంది.
- తల్లిదండ్రులు లేదా వృద్ధులు తమ పిల్లలు లేదంటే వారసుల ద్వారా పోషణ పొందే హక్కు కలిగి ఉండటం.
- వృద్ధులను నిర్లక్ష్యం, దౌర్జన్యం, ఆర్థిక దోపిడీ నుంచి రక్షించడం.
- ట్రైబ్యునల్ నిర్ణయించిన ప్రకారం నెలకు గరిష్ఠంగా రూ.10 వేల వరకు పోషణ కోసం అందించాల్సి ఉంటుంది.
- పిల్లలు పట్టించుకోకపోతే తల్లిదండ్రులు తమ ఆస్తిని తిరిగి తీసుకునే హక్కు.
- బాధితుల వాదన నిజమైతే బాధ్యులకు రూ.5 వేల వరకు జరిమానా, మూడు నెలల జైలు శిక్ష విధించే అవకాశం.
- 60 లేదా అంతకంటే ఎక్కువ వయసున్నవారు సీనియర్ సిటిజన్లుగా పరిగణిస్తారు.

● సాయినగర్‌కు చెందిన అహోబిలప్ప వయసు 62. కుమార్తెల విద్య, వివాహాల కోసం పొదుపు సొమ్ము, బంగారం ఖర్చు చేసినా.. పట్టించుకోవడం లేదని ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. వృద్ధాప్య పింఛనుతో బతుకుతున్న తనకు నెలకు రూ.5 వేలు చొప్పున ఇద్దరు కుమార్తెల నుంచి నిర్వహణ ఖర్చులు ఇప్పించాలని కోరారు. ఇరు వర్గాల వాదనలు, ఆధారాలు పరిశీలించిన ఆర్డీఓ రూ.5 వేలు చొప్పున నెలనెలా ఇవ్వాలని ఆదేశించారు.

అవగాహన కల్పిస్తున్నాం..

- మహేశ్, ధర్మవరం ఆర్డీఓ

తల్లిదండ్రులను పట్టించుకోనివారి సంఖ్య పెరుగుతోంది. బాధితులకు అవగాహన కల్పిస్తున్నాం. దరఖాస్తు చేసుకున్న 90 రోజుల్లోపు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. విచారణ చేసి బాధితులకు న్యాయం చేస్తున్నాం. ఇందుకోసం ప్రతి శనివారం సమయం కేటాయిస్తున్నాం.

నేడు రూ.115.26 కోట్ల పింఛన్ల పంపిణీ

పుట్టపర్తి, న్యూస్‌టుడే: జిల్లాలో ఎన్టీఆర్ సామాజిక పింఛన్లను శనివారం పంపిణీ చేయడానికి సర్వం సిద్ధం చేశామని డీఆర్‌డీఏ పీడీ నరసయ్య తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి 4,426 మంది గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది 2,63,173 మంది లబ్ధిదారులకు రూ.115.26 కోట్లు పింఛను సొమ్ము పంపిణీ చేస్తారని తెలిపారు. 1న పింఛన్ తీసుకోని వారికి 3వ తేదీ సోమవారం పంపిణీ చేస్తామని వెల్లడించారు.

ఐదు రోజులపాటు తేలికపాటి వర్షాలు

బుక్కరాయసముద్రం: ఉమ్మడి అనంతపురం జిల్లాలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని రేకులకుంట వాతావరణ కేంద్రం శాస్త్రవేత్తలు విజయ్‌శంకర్‌బాబు, నారాయణస్వామి తెలిపారు. వచ్చే ఐదు రోజులూ జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు 34.0 నుంచి 34.3 డిగ్రీలు గానూ, రాత్రి ఉష్ణోగ్రతలు 20.0 నుంచి 20.1 డిగ్రీలుగా నమోదయ్యే అవకాశం ఉందన్నారు. వాయువ్య దిశగా గాలులు గంటకు 7 కిలోమీటర్ల వేగంతో వీస్తాయన్నారు. ఉదయం పూట గాలిలో తేమ 82 శాతం, మధ్యాహ్నం 65 శాతం ఉంటుందని శాస్త్రవేత్తలు తెలిపారు.

దిశా సమావేశం వాయిదా

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పర్యటన నేపథ్యంలో శనివారం పుట్టపర్తి కలెక్టరేట్‌లో జరగాల్సిన దిశా సమీక్ష సమావేశం వాయిదా వేసినట్లు జడ్పీ ఉప సీఈవో వెంకటసుబ్బయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశం నిర్వహించే తదుపరి తేదీని త్వరలో తెలియజేస్తామని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు గమనించాలని ఆయన కోరారు.

‘భూ దురాక్రమణ ప్రజాస్వామ్యానికి ముప్పు’

ఆర్కేనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: ప్రజల భూములను ఎమ్మెల్యేలు, అధికారుల దురాక్రమణ చేయడం ప్రజాస్వామ్యానికి ముప్పు అని సీపీఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. ఆయన నగరంలోని కళ్యాణదుర్గం రోడ్డు పాపంపేట వద్ద ఐరన్‌మార్ట్ సమీపంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. రామకృష్ణ అధికార పార్టీ నేతల భూకబ్జాలపై తీవ్ర విమర్శలు చేశారు. ఇప్పటి పాలనలో అధికార పార్టీ నేతల అహంకారం, అధికారుల భయభ్రాంతులు కలిసి ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నాయన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, తమ అనుచరుల చేత ప్రజల భూములను ఆక్రమింపజేస్తున్నారు. ఈ భూకబ్జాలు కేవలం అక్రమాలు మాత్రమే కావు.. ప్రజల న్యాయహక్కులపై నేరపూరిత దాడి అన్నారు. ఇది ప్రభుత్వ పాలనలో నైతిక పతనానికి నిదర్శనమన్నారు. పాపంపేట భూకబ్జాల పోరులో తమ పార్టీ అండగా ఉంటుందన్నారు. కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, బాధ్యులైన అధికారులను విధుల నుంచి తొలగించే వరకు పోరాటం ఆగదన్నారు.

ఏకమయ్యారు.. దారి బాగు చేశారు

ట్రాక్టర్‌తో మట్టి తోలిస్తున్న గ్రామస్థులు

తనకల్లు, న్యూస్‌టుడే: మండలంలోని మల్లిరెడ్డిపల్లి పంచాయతీలోని నడిమికుంటపల్లి, రత్నగిరి, సుబ్బరాయునిపల్లి గ్రామల ప్రజలు ఏకమై మూడు కిలోమీటర్ల మేర రహదారిని బాగు చేసుకున్నారు. మల్లిరెడ్డిపల్లి, కర్ణాటక రాష్ట్రంలోని చాకివేలుకి వివిధ పనులపై నిత్యం ఆయా గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డంతా గుంతలు ఏర్పడి తీవ్ర సమస్యగా మారింది. అనేక మార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలిపినా ఫలితం లేకపోయింది. చిన్నపాటి వర్షాలకు రోడ్డంతా బురదగా మారి గోతుల్లో ఇబ్బందికరంగా ప్రయాణం సాగించాల్సి వచ్చేది. గురువారం గ్రామప్రజలు సమావేశమై చర్చించుకున్నారు. చందాలు వసూలు చేశారు. రూ.లక్ష జమ కావడంతో పొక్లెయిన్ ఏర్పాటు చేసుకొని ట్రాక్టర్లతో మట్టిని తోలి రోడ్డును బాగు చేసుకున్నారు.

పటేల్ జీవితం స్ఫూర్తిదాయకం

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: సంపూర్ణ భారత దేశ నిర్మాణం కోసం దృఢంగా నిలబడిన సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్ జీవితం ఆదర్శప్రాయమని ఎస్పీ సతీష్‌కుమార్ పేర్కొన్నారు. పుట్టపర్తిలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పోలీస్ కార్యాలయంలో పటేల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, సీఐలు శివాంజనేయులు, సురేష్, ఆర్ఐలు వలి, మహేష్, రవికుమార్, డీసీఆర్బీ సీఐ శ్రీనివాసులు, ఆర్ఎస్సైలు వీరన్న, ప్రసాద్, ఏఆర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

యూనిటీ రన్‌లో ఎస్పీ సతీష్‌కుమార్ తదితరులు

భక్తిశ్రద్ధలతో లలిత సహస్ర దీపోత్సవం

పెద్దమ్మ ఆలయంలో వెలిగించిన దీపాలు

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని సాలేవీధిలో ఉన్న పెద్దమ్మ ఆలయంలో కార్తికమాసం పురస్కరించుకొని శుక్రవారం సహస్ర దీపోత్సవం నిర్వహించారు. మహిళలు దీపాలు వెలిగించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. లలిత సహస్రనామ పారాయణం చేశారు.

ఇంటి నుంచే విద్యుత్తు సేవలు

● అందుబాటులో ఏపీఎస్పీడీసీఎల్ యాప్

విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఏపీఎస్పీడీసీఎల్ ప్రత్యేక యాప్‌ను ప్రవేశపెట్టింది. ఆండ్రాయిడ్ చరవాణుల్లో ప్లేస్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీనిద్వారా వచ్చిన సమస్యలను విద్యుత్తు శాఖ అధికారులు పరిశీలించి సత్వరం పరిష్కరిస్తారు.

- న్యూస్‌టుడే, అనంతపురం (విద్యుత్తు)

జిల్లా	అనంతపురం	శ్రీసత్యసాయి
కనెక్షన్లు	6,33,311	5,08,910
ప్రతినెలా బిల్లు (రూ.కోట్లు)	24.80	14.92

బిల్లు చెల్లించొచ్చు: విద్యుత్తు బిల్లులు చెల్లించేందుకు బిల్‌పే ద్వారా సర్వీసు నంబరు, చరవాణి నంబరు పొందుపరిస్తే సంబంధించిన వివరాలు ప్రత్యక్షమవుతాయి.

నూతన కనెక్షన్ : నూతన కనెక్షన్ కోసం సమగ్ర వివరాలను యాప్‌లో పొందుపరచాల్సి ఉంటుంది. అధికారులు పరిశీలించి కనెక్షన్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటారు.

మొబైల్ లింకింగ్ : విద్యుత్తు వినియోగదారులు తమ విద్యుత్తు కనెక్షన్‌కు సంబంధించి చరవాణి నంబరును అనుసంధానిస్తే విద్యుత్తు బిల్లుల సమాచారం చరవాణికి అందుతుంది.

ఎనర్జీ కాలిక్యులేటర్ : ఏ ఉపకరణానికి ఎంత విద్యుత్తు ఖర్చవుతుందో దీని ద్వారా తెలుసుకోవచ్చు. నెలవారీ విద్యుత్తు వినియోగానికి సంబంధించిన మీటరు రీడింగ్ వివరాలు పొందుపరిస్తే బిల్లు సమాచారం కనిపిస్తుంది.

కస్టమర్ కేర్: వినియోగదారులు తమ సమస్యలను ఇందులో పొందుపరచొచ్చు. అందిన సప్లై వివరాలు, అవసరమైన అన్ని లింకులు ఇందులో పొందుపరిచి ఉంటాయి.

ఫీడ్ బ్యాక్: విద్యుత్తు శాఖ అందిస్తున్న సేవలపై అభిప్రాయాలు పంచుకోవచ్చు.

కన్‌జంప్షన్: వినియోగదారులు వాడిన యూనిట్లు.. చెల్లించాల్సిన నగదు.. బిల్ లెడ్జర్ వివరాలు అందుబాటులో ఉంటాయి.

పేమెంట్ హిస్టరీ : వినియోగదారులు నెలవారీగా చెల్లించిన విద్యుత్తు బిల్లుల సమాచారం ఇందులో ఉంటుంది.

ఎనర్జీ సేవింగ్స్ టిప్స్ : విద్యుత్తు ఉపకరణాలు వాడుతున్నప్పుడు ఆచరించాల్సిన పొదుపు సూచనలు విపులంగా ఉంటాయి.

పే బిల్: సర్వీసు నంబరు నమోదు చేసుకుని నెలవారీ విద్యుత్తు బిల్లులకు సంబంధించిన నగదు చెల్లించొచ్చు.

అధికారుల వివరాలు : వినియోగదారుల పరిధిలోని అధికారుల ఫోన్ నంబర్లు లభ్యమవుతాయి. ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.

టారిఫ్ : వినియోగదారులకు సంబంధించిన టారిఫ్ వివరాలు ఇందులో పొందుపరిచి ఉంటాయి.

క్విక్‌పే : సర్వీసు నంబరు, చరవాణి నంబరును నమోదు చేస్తే సంబంధిత బిల్లు వివరాలు వస్తాయి. అక్కడినుంచి బిల్లు చెల్లించొచ్చు.

పంటల కోతకు వాతావరణ పరిస్థితులే కీలకం

■ అప్రమత్తతతో నష్టాన్ని నివారించుకుందాం
■ ‘ఈనాడు’ ఫోన్‌ఇన్‌లో వ్యవసాయ శాస్త్రవేత్తలు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: ఖరీఫ్‌లో సాగైన వేలాది ఎకరాల్లో కొన్ని పంటలు కోత దశల్లో ఉన్నాయి. రైతులు అప్రమత్తంగా ఉండాలి. వర్షం వస్తే పంట పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా బయటకు వెళ్లే మార్గం ఏర్పాటు చేసుకోవాలి. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా కోతలు ప్రారంభించాలి. ఇప్పటికే పత్తి, వేరుసెనగ, మొక్కజొన్న కోతలు మొదలయ్యాయి. వేరుసెనగ కట్టె, కాయలను ఆరబెట్టుకుని పట్టలు కప్పుకోవాలి. నూర్పిడి చేసుకుని పంట ఉత్పత్తులను భద్ర పరుచుకోవాలి. నేలలో తేమశాతం అధికంగా ఉంది. కాయలు, గింజలు మొలకలొచ్చే అవకాశం ఉంది. పత్తి తడిస్తే నల్లగా మారుతుందని రేకులకుంట వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త **డాక్టర్ విజయశంకర్‌బాబు** పేర్కొన్నారు. ‘ఈనాడు’ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోన్‌ఇన్ కార్యక్రమానికి చక్కటి స్పందన వచ్చింది. రైతులు ఫోన్ చేయగా శాస్త్రవేత్తలు నారాయణస్వామి, రాధాకుమారి, జాహ్నవి సమాధానాలు ఇచ్చారు. వాటిలో కొన్ని ఇలా.

❓ ఆరెకరాల్లో వేరుసెనగ సాగు చేశాం. పంట పక్వానికి వచ్చింది. ఆకులు పసుపుపచ్చగా మారి రాలిపోతున్నాయి. అక్కడక్కడ మొలకలొస్తున్నాయి. పంటకోత చేసుకోవచ్చా?

-గంగన్న(శింగనమల), గోవిందప్ప(కళ్యాణదుర్గం), నారాయణ(శెట్టూరు), శ్రీనివాసులు(బ్రహ్మసముద్రం), కుళ్లాయప్ప(నార్పల)

✅ వాతావరణ పరిస్థితులను బట్టి వేరుసెనగ తొలగించుకోవచ్చు. తొలగించిన వేరుసెనగ కట్టెను కుప్పలుగా వేయకుండా పలచగా అరబెట్టుకుంటే సరిపోతుంది.

❓ ఇటీవల కురిసిన వర్షంతో పదెకరాల్లో పప్పుసెనగ పంట ముంపునకు గురైంది. మొక్కలు వాడిపోతున్నాయి. నివారణ మార్గం ఏమిటి?

- రామకృష్ణ, నారాయణ, వెంకటేశులు (ఉరవకొండ)

✅ తక్షణమే పంట పొలం నుంచి నీటిని బయటకు పంపాలి. పంట కోలుకునేందుకు లీటరు నీటికి 19-19-19 మందును 5 గ్రాములు చొప్పున పిచికారీ చేయాలి.

❓ కంది పంట ఏపుగా పెరిగింది. వర్షానికి పూత రాలడంతో పాటు పురుగు ఉద్ధృతి ఎక్కువైంది. ఏమి చేయాలి?

-నాగప్ప(వజ్రకరూరు), వెంకటేశులు(ధర్మవరం), వీరనారప్ప(బత్తలపల్లి),పుల్లమ్మ, నారాయణ(నార్పల), సహాదేవనాయక్(తాడిపత్రి)

✅ మబ్బులొచ్చినా, తేమ అధికంగా ఉన్నా కందిలో పూత రాలుతుంది. పురుగు ఉద్ధృతి పెరుగుతోంది. లీటరు నీటికి 19-19-19 మందును 5 గ్రాములు లేదా పోటాషియం నైట్రేట్ లీటరు నీటికి 5 గ్రాములు చొప్పున పిచికారీ చేయాలి. కొంతైన పూత నిలుస్తుంది.

❓ ఆముద పంట సాగు చేశాం. పంటంతా గెలలు వేసింది. మబ్బులు కారణంగా కాయలకు బూజు, నామాలపురుగు ఆశించింది. నివారణ చర్యలేమిటి?

- రవి(ధర్మవరం), రాజప్ప(శింగనమల), నారాయణ(కళ్యాణదుర్గం)

✅ మబ్బులొచ్చినా.. వర్షం కురిసినా ఆముదం గెలలకు నామాల పురుగు ఆశిస్తుంది. నివారణకు హెక్సాకొనజోల్ లీటరు నీటికి 2 ఎంఎల్ లేదా క్లోరోపైరోపాస్ లీటరు నీటికి 2 ఎంఎల్ పిచికారీ చేసుకుంటే బూజు, పురుగు ఉద్ధృతి తగ్గుతుంది.

❓ ప్రస్తుత పరిస్థితుల్లో పప్పుసెనగ, వేరుసెనగ పంటలు వేసుకోవచ్చా?

- రాజన్న(శింగనమల), లక్ష్మీదేవి(బత్తలపల్లి), రామాంజినేయులు (పెద్దపప్పూరు)

✅ ఈనెలాఖరు వరకు పప్పుసెనగ, వేరుసెనగ, పెసర తదితర పంటలు వేసుకోవచ్చు. అయా పంటల విత్తనాలను ట్రైకోడెర్మావిరిడి పొడి మందుతో శుద్ధి చేసుకోవాలి. కిలో విత్తనానికి 10 గ్రాముల చొప్పున మందు పట్టించాలి. పంటలకు తెగుళ్ల ఆశించకుండా అరికడుతుంది.

ఉగ్రవాద సానుభూతిపరులకు ముగిసిన కస్టడీ

ధర్మవరం, న్యూస్‌టుడే: పాక్ ఉగ్రవాద సానుభూతిపరులు యూపీకి చెందిన సాజిద్‌హుసేన్, మహారాష్ట్రకు చెందిన తౌసిఫ్ షేక్ అస్లాంల మూడు రోజుల పోలీసు కస్టడీ ముగిసింది. శుక్రవారం వారిని ధర్మవరం నుంచి కడప కేంద్ర కారాగారానికి తరలించారు. అక్టోబర్ 18న ఇద్దరు పాక్ ఉగ్రవాద సానుభూతిపరులను ధర్మవరం పోలీసులు అరెస్టు చేసి కడప కారాగారానికి తరలించారు. వారిద్దరినీ విచారణ నిమిత్తం పోలీసు కస్టడీకి ఇవ్వాలని ధర్మవరం ఒకటో పట్టణ పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో మూడు రోజుల కస్టడీకి కోర్టు అనుమతించింది. మూడు రోజులపాటు వారిని వేర్వేరుగా పోలీసులు విచారించారు. యూపీకి చెందిన సాజిద్‌హుసేన్‌ను ఆ రాష్ట్రానికి చెందిన యాంటీ టెర్రరిస్ట్ బృందం అధికారులు ధర్మవరం వచ్చి విచారించారు. ఐబీ అధికారులు కూడా విచారణలో పాల్గొన్నారు. పాకిస్థాన్ ఉగ్రసంస్థలతో ఎప్పటి నుంచి సంబంధాలు కలిగి ఉన్నారు. యూపీ, మహారాష్ట్ర, ఏపీలో ఎవరితో సంబంధాలు కలిగి ఉన్నారనే విషయాలపై పోలీసు అధికారుల బృందాలు ఇద్దరు ఉగ్రవాద సానుభూతిపరులను ప్రశ్నించినట్లు సమాచారం. వాట్సాప్ గ్రూపులలో పాక్ ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ గ్రూపునకు పంపిన సందేశాలు, ఫొటోలపై కీలకంగా విచారణ చేసినట్లు తెలుస్తోంది. మూడు రోజుల పోలీసు కస్టడీ ముగియడంతో సాజిద్ హుసేన్, తౌసిఫ్ షేక్ అస్లాంకు ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యపరీక్షలు చేయించారు. ఆతర్వాత కోర్టులో హాజరుపరిచి ఇద్దరిని పోలీసు బందోబస్తు నడుమ కడప కేంద్ర కారాగారానికి తరలించారు.

2న సబ్‌జూనియర్ కబడ్డీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

ధర్మవరం పట్టణం: శ్రీసత్యసాయి జిల్లా బాలబాలికల 35వ సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక పోటీలు ఈ నెల 2వ తేదీన జరుగుతాయని ఆ క్రీడా సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటరమణ, సెక్రటరీ సుహాసిని తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ఎంపిక పట్టణంలోని తారకరామాపురంలోని ఆర్డీటీ క్రీడా మైదానంలో జరుగుతుందన్నారు. క్రీడాకారులు 2010 జనవరి 1 తరువాత జన్మించి ఉండాలని, బాలురు అయితే 60 కిలోలు, బాలికలైతే 55 కిలోల బరువు ఉండాలని తెలిపారు. ఇతర వివరాలకు 88862 30013, 99664 92540 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి
మీ ఉన్నతికై శ్రమించిన, మీ కుటుంబ సభ్యుల/ఆత్మీయుల అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి ప్రకటనలు ఈనాడులో తక్కువ ఖర్చుతో ప్రకటనలు ప్రచురణ కొరకు
పూర్తి వివరములకు:
8008709784

(c) eenadu

ఆధ్యాత్మిక సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నేడు (శనివారం) ఉదయం అరగంటలకు సుప్రభాత సేవతో భక్తులకు సాధారణ దర్శనం ఉంటుంది. 6.45 నుంచి 8.45 గంటల మధ్య అభిషేకం, స్వర్ణకవచ సేవలు ఉంటాయి. తర్వాత తొమ్మిది నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు భక్తులకు సర్వదర్శనం ఉంటుంది. భక్తుల రద్దీని బట్టి దర్శన సమయాన్ని మరింత పొడిగిస్తారు.

కుస్తీమే సవాల్

నిరుపేద కుటుంబం నుంచి.. జాతీయ స్థాయికి

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: కులవృత్తులతో జీవన సమరం సాగిస్తున్న కుటుంబాల నుంచి క్రీడా ఆణిముత్యాలు పుట్టుకొచ్చారు. వరుసగా రెండోసారి జాతీయస్థాయి కుస్తీ పోటీలకు ఎంపికయ్యారు. అటా కింగ్‌తో కుస్తీలో మెరుపులు మెరిపిస్తున్న ఇద్దరూ నిరుపేద కుటుంబం నుంచి వచ్చినవారే కావడం గమనార్హం. నవంబరు ఒకటి నుంచి హరియాణాలో జరగనున్న పోటీల్లో తమ సత్తా చాటుతామంటున్నారు.

ఆటలో దీటుగా రాణిస్తూ..

అత్యంత నిరుపేద కుటుంబంలో పుట్టిన ఆమెకు తల్లిదండ్రులు ఏం ఆశించి రాణి అని పెట్టారో గాని ఆటల్లో 'రాణి'స్తూ జాతీయ స్థాయికి ఎదిగింది. అనంతపురం నగర శివారులోని విరూపాక్షనగర్‌లో ఉంటున్న నాగన్న, అంజమ్మ దంపతుల చిన్న కుమార్తె జె.రాణి. తండ్రి పందుల కాపరిగా, తల్లి చిక్కు వెంట్రుకల వ్యాపారంతో జీవనం సాగిస్తున్నారు. ఆమె కస్తూర్బా నగరపాలక సంస్థ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది.

మూడు పసిడి పతకాలు..

53 కిలోల విభాగంలో వరుసగా మూడోసారి రాష్ట్ర స్థాయిలో పసిడి పతకం సాధించింది. విజయవాడలో ఇటీవల జరిగిన అండర్-19 విభాగం కుస్తీ పోటీల్లో మరోసారి స్వర్ణ మీనమై మెరిసింది. హరియాణాలో జరగనున్న జాతీయ పోటీలకు ఎంపికైంది. దాతలు ప్రోత్సాహం అంతర్జాతీయ స్థాయిలో 'రాణి'ంచాలనే ఆమె కల సాకారమవుతుంది.

బరిలో శాంతించని శాంతూ

అనంతపురం నగరానికి చెందిన ప్రతాప్, అనురాధలు చిన్న వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నారు. వీరి కుమారుడు బొమ్మలాట శాంతూ ప్రభుత్వ వృత్తి విద్య కళాశాలలో రెండో సంవత్సరం చదువుతున్నాడు.

రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం

గత ఏడాది ఉత్తర్‌ప్రదేశ్‌లో జరిగిన జాతీయస్థాయి అండర్-19 కుస్తీ పోటీల్లో రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించాడు. రెండేళ్ల నుంచి రాష్ట్రస్థాయి పోటీల్లో వరుసగా స్వర్ణ పతకాలు సాధించాడు. రాష్ట్రస్థాయి ప్రథముడిగా నిలవడంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. హరియాణాలో జరగనున్న జాతీయ అండర్-19 పాఠశాల క్రీడల కుస్తీ పోటీల్లో పతకం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశాడు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా...

అన్నికులాల (సాఫ్ట్‌వేర్) ఉద్యోగస్తుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు అన్ని కులాల (సాఫ్ట్‌వేర్) ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు అత్యంత వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', అన్ని కులాల (సాఫ్ట్‌వేర్) ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, నవంబరు 01న), రేపు (ఆదివారం, నవంబరు 02న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099, 91547 72006 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫోటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

కంటి సమస్యతో ఏ ఒక్కరూ బాధపడకూడదు

నీలకంఠాపురంలో ఎల్వీ ప్రసాద్ వైద్యశాల

సమావేశంలో మాట్లాడుతున్న రఘువీరారెడ్డి, పాల్గొన్న ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి అసోసియేట్ డైరెక్టర్ రాజశేఖర్ తదితరులు

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: కంటి చూపు సమస్యతో ఏ ఒక్క పేదవాడు బాధ పడకూడదనే ఉద్దేశంతో మారుమూల ప్రాంతమైన నీలకంఠాపురంలో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఏర్పాటు చేసినట్లు మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి, ఆసుపత్రి అసోసియేట్ డైరెక్టర్ రాజశేఖర్ పేర్కొన్నారు. కంటి ఆసుపత్రి నిర్మాణానికి రఘువీరారెడ్డి కుటుంబీకులు శాంత, జయరామ్ రెండెకరాల స్థలాన్ని విరాళంగా ఇవ్వడంతో రూ.6 కోట్లతో అన్ని హంగులతో ఆసుపత్రి నిర్మించారు. నవంబరు 3న ప్రారంభోత్సవం సందర్భంగా శుక్రవారం నీలకంఠాపురంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. కంటిచూపు సమస్యతో సతమతమవుతున్న పేదవారికి ఉచితంగా, ఆర్థిక స్తోమత ఉన్నవారికి తక్కువ ధరకు కంటి వైద్య చికిత్సలు అందించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే కర్ణాటక, తెలంగాణ, ఒడిశా రాష్ట్రాల్లో ఎల్వీ ప్రసాద్ సంస్థ ఆధ్వర్యంలో 24 శాఖలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మడకశిర నియోజకవర్గంతో పాటు హిందూపురం, పెనుకొండ, కళ్యాణదుర్గం, సమీపాన ఉన్న పావగడ, మధుగిరి, శిర నియోజకవర్గాలలో 5 లక్షల మందికి కంటి చూపు సమస్య పరిష్కరించే దిశగా సేవ లందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.సుధాకర్, కేటీ శ్రీధర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా నెట్టికంటయ్య రాజగోపురాల కలశ ప్రతిష్ఠోత్సవం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయ రాజగోపురాలకు శిఖర కలశాల ప్రతిష్ఠోత్సవం వైభవంగా జరిగింది. గోవిందా..గోవిందా.. జై శ్రీరామ్.. ఆంజనేయ నామస్మరణలతో కలశాలను ప్రతిష్ఠించారు. స్వామి సన్నిధిలో మూడు రోజులుగా కలశ ప్రతిష్ఠ మహోత్సవాలు, యాగాలలో విశేష పూజలు చేశారు. మూడోరోజు శుక్రవారం ఉదయం యాగాలలో హోమాలు, మహా పూర్ణాహుతి నిర్వహించారు. ఉదయం 11.11 గంటలకు వేదపండితులు, అర్చకుల సమక్షంలో ఉత్సవాలు కొనసాగాయి. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మంగళవాయిద్యాలతో యాగశాల నుంచి వెళ్లి తూర్పు రాజగోపురంపై కలశాన్ని ప్రతిష్ఠించారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూరారెడ్డి, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, మాజీ మంత్రి పల్లెరఘునాథ్‌రెడ్డి ఆలయానికి చేరుకుని కలశాల ప్రతిష్ఠాపనలో పాల్గొని స్వామికి విశేష పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు కూచిపూడి నృత్యాలతో అలరించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ విజయరాజు, అధికారులు, సిబ్బంది, ప్రముఖులు పాల్గొన్నారు.

ఊరేగింపుగా కలశాలను తీసుకెళ్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గోపురంపై కలశ పూజలు

మాజీ సైనికుడిపై వైకాపా నాయకుల దాడి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: బుక్కరాయసముద్రం మండల పరిధిలోని బొల్లో కొత్తపల్లి గ్రామంలో ఓ మాజీ సైనికుడిపై గ్రామానికి చెందిన వైకాపా నాయకులు వేటకొడవలితో దాడి చేసి కాలు విరిచేశారు. గ్రామానికి చెందిన మాజీ సైనికుడు తిరుమలరెడ్డికి గ్రామంలో వైకాపా నాయకులతో భూ తగాదాలు ఉన్నాయి. ఈక్రమంలో తాజాగా వైకాపా నాయకులు నాగిరెడ్డి, రామక్రిష్ణారెడ్డి, వివేకానందరెడ్డి శుక్రవారం రాత్రి వేట కొడవలితో దాడి చేశారు. తీవ్రగా గాయపడిన బాధితుడిని పోలీసులు చికిత్సకోసం అనంతపురం వైద్యశాలకు తరలించారు. గతంలోనే ఇలానే తరచూ దాడులు చేశారని బాధితుడు వాపోయాడు. ఈమేరకు నపై బుక్కరాయసముద్రం సీఐ పుల్లయ్య విచారణ చేపట్టారు.

అధికారులు, సిబ్బందితో ప్రమాణం చేయిస్తున్న డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా

అందరం శాంతిని కోరుకుందాం : డీఆర్ఎం

గుంతకల్లు, న్యూస్‌టుడే: హింస, అలజడి, అశాంతి లేని సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా అన్నారు. డీఆర్ఎం కార్యాలయ ఆవరణలో శుక్రవారం మాజీ ప్రధాని దివంగత ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆయన ప్రసంగించారు. దేశ ఔన్నత్యం, పేదరిక నిర్మూలన కోసం ఇందిరమ్మ ఎంతో కృషిచేశారని చెప్పారు. సమాజంలో హింసకు తావులేకుండా అందరూ శాంతిని కోరుకోవాలని పిలుపునిచ్చారు. ఏడీఆర్ఎం సుధాకర్, డిప్యూటీ చీఫ్ పర్సనల్ అధికారి బాలమురళీధర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. తామంతా శాంతియుతంగా ఉంటామంటూ అధికారులు, సిబ్బందితో డీఆర్ఎం ప్రమాణం చేయించారు.

ప్రసంగిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు

చట్టాలపై పట్టు సాధిస్తేనే న్యాయవిద్యార్థికి భవిత

ఎస్కేయూ, న్యూస్‌టుడే: ప్రతి న్యాయ విద్యార్థి చట్టాలపై పట్టు సాధించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు పేర్కొన్నారు. విజయనగర న్యాయ కళాశాలలో నూతన విద్యాసంవత్సరం ప్రారంభోత్సవం సందర్భంగా 'గేట్‌వే సెలబ్రేషన్స్ న్యూవేవ్' అనే పేరుతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ప్రసంగిస్తూ విషయ పరిజ్ఞానంతోపాటు భాషపై పట్టు ఉండాలన్నారు. ఎదుటి వ్యక్తికి అర్థమయ్యేలా ఎలా చెప్పాలో విద్యార్థులకు వివరించారు. న్యాయస్థానంలో వినియోగించే ప్రతి పదానికి అర్థాలు, నానార్థాలు తెలుసుకోవడంతోపాటు తమ జ్ఞానాన్ని ఏ సందర్భంలో వినియోగించాలో లౌక్యాన్ని తెలియజేశారు. అదనపు న్యాయమూర్తి సత్యవాణి, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుడు రామిరెడ్డి, కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ రాఘవేంద్రచార్ పాల్గొన్నారు.

'తమాషాలు చేస్తే సస్పెండ్ చేస్తా'

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: 'అంగన్‌వాడీ కేంద్రాల్లో లబ్ధిదారుల సంఖ్యలో తేడాలొస్తే తీవ్రంగా పరిగణిస్తాం. భౌతిక సంఖ్య.. ఆన్‌లైన్ సంఖ్య ఒకటే ఉండాలి. ఈ గణాంకాల నమోదులో వ్యత్యాసం ఉన్నా.. తమాషాలు చేసినా సస్పెండ్ చేస్తాం' అని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి సత్వరమే ప్రకటన ఇవ్వండి. ఒత్తిళ్లకు తలొగ్గి కొన్నింటిని ఖాళీగా చూపించకపోవడం, రోస్టర్‌ను ఇష్టానుసారం మారిస్తే తాఖీదు ఇవ్వకుండానే ఇంటికి పంపిస్తామని చెప్పారు. పోషణలోపంతో బాధపడే పిల్లల సంఖ్య 5 వేలమంది దాకా ఉండొచ్చు. వీరిని సూపర్‌వైజర్లు దత్తత తీసుకుని మూడు మాసాల్లోపు వారందరూ ఆరోగ్యంగా ఉండేలా చూడాలన్నారు. శుక్రవారం రెవెన్యూ భవన్‌లో ఐసీడీఎస్ సీడీపీఓ, సూపర్‌వైజర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఇక నుంచి కచ్చితంగా నమోదు చేయాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో 70 మంది సూపర్‌వైజర్లు ఉన్నారు. ఈ బరువు, ఎత్తు తక్కువ ఉన్న 5వేల మంది పిల్లలను వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలో ఆరు మాసాల క్రితం లబ్ధిదారులు 1.52లక్షలు ఉంటే.. ఇపుడు ఆ సంఖ్య 1.46లక్షలు ఉన్నట్లు చెబుతున్నారు. ఆరు వేల మంది తేడా కనిపిస్తోంది. ఈ సంఖ్యలో తేడా కనిపిస్తే సస్పెండ్ చేస్తామని కలెక్టర్ అన్నారు. కార్యకర్త, సహాయకులు వంటి పోస్టులు 104 ఖాళీగా ఉంటే ఎందుకు భర్తీ చేయలేదు. సత్వరమే నోటిఫికేషన్ ఇవ్వాలని ఆదేశించారు.

2 నెలల్లోనే 13 బాల్య వివాహాలా?: గడిచిన రెండు మాసాల్లోనే 13 బాల్య వివాహాలు జరిగాయా? అని కలెక్టర్ ఆనంద్ అన్నారు. ఎక్కడెక్కడ జరిగాయో వివరాలు తీసుకుని బైండోవర్ చేయించాలి. రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలు దాకా జరిమానా వసూలు చేయాలని తెలిపారు. శుక్రవారం రెవెన్యూ భవన్‌లో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సఖీ, ఛైల్డ్‌లైన్, పోలీసు, రెవెన్యూ, సచివాలయాల వ్యవస్థ.. కలిసి పని చేయాలి. ఆడ పిల్లలు పది రోజులు పాఠశాలకు రాకపోతే సత్వరమే హెచ్ఎం తగిన సమాచారం ఐసీడీఎస్‌కు పంపాలి. వెంటనే సంబంధిత సూపర్‌వైజర్, అంగన్‌వాడీ కార్యకర్త సదరు బాలిక ఇంటికివెళ్లి విచారించాలన్నారు.

49 ప్రైవేట్ ట్రావెల్ బస్సులపై కేసులు

లక్ష్మీనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: కర్నూలు వద్ద ఇటీవల జరిగిన బస్సు ప్రమాద సంఘటనలో పెద్దఎత్తున ప్రాణ నష్టం జరగటంతో రవాణాశాఖ అధికారులు ప్రైవేట్ ట్రావెల్ బస్సులపై కొరడా ఝులిపిస్తున్నారు. ఇందులో భాగంగా ఏడు రోజుల వ్యవధిలో అనంతపురం జిల్లా రవాణాశాఖ అధికారులు జిల్లావ్యాప్తంగా 114 ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేయగా వాటిలో నిబంధనలు పాటించని 49 బస్సులపై కేసులు నమోదు చేసినట్లు డీటీసీ వీర్రాజు వెల్లడించారు. రోడ్డు భద్రత నియమాకాలకు విరుద్ధంగా నడుపుతున్న రెండు బస్సులను సీజ్ చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో సీట్ ఆల్ట్రేషన్స్, ఫైర్ డిటక్షన్ అలారమ్స్, అగ్నిప్రమాద నియంత్రణ పరికరాలు, ఎమర్జెన్సీ ఎగ్జిట్ పనితీరు సక్రమంగా పనిచేస్తోందా? లేదా? అనే అంశాలను పరిశీలించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వారం రోజుల తరువాత జిల్లావ్యాప్తంగా ఉన్న 680 ప్రైవేట్ స్కూల్ బస్సులను తనిఖీ చేస్తామని తెలుపుతూ సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేసామని డీటీసీ తెలిపారు.

కడపకు వెళ్లే క్రికెట్ జట్టుతో సంఘం సభ్యులు

ఎట్టకేలకు అండర్-14 క్రికెట్ జట్టు ఎంపిక

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: సౌత్‌జోన్ అంతర్ జిల్లా అండర్-14 క్రికెట్ పోటీల్లో పాల్గొనే జిల్లా క్రికెట్ జట్టుకు ఎట్టకేలకు ఎంపిక చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ జట్టు ఎంపిక ప్రక్రియ 3 నెలలు కొనసాగించడం పట్ల విమర్శలు వెల్లువెత్తాయి. స్పందించిన జిల్లా క్రికెట్ సంఘం సభ్యులు సెలెక్షన్ కమిటీపై ఒత్తిడి తెచ్చి ఎంపిక ప్రక్రియను పూర్తిచేశారు. సాధన పోటీల్లో చూపిన ప్రతిభ ఆధారంగా ఆచితూచి జట్టును ఎంపిక చేశారు. వివిధ వర్గాల నుంచి వచ్చిన సిఫార్సులను పక్కనబెట్టి నైపుణ్యానికే పెద్దపీట వేశారు. కొందరు తల్లిదండ్రులు అసంతృప్తి చెందినా సభ్యులు ఏం చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఎంపికైన జట్టు వివరాలను జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి భీమలింగారెడ్డి ప్రకటించారు.

జట్టు వివరాలు ఇలా...

యు.బురానుద్దీన్, మన్నన్, హేమచంద్రా నాయక్, ఆహిల్‌రాజా, ఎన్.ప్రణధీర్, పంకజ్ మీనా, మోక్షనతేజ్, వై.కుశ్వంత సాయికృష్ణ, కేబీ రాహిత్ రెడ్డి, వై.కార్తీక్‌సాయి, గౌతం ఆదిత్య, దేవస్కంద, బీవీ జశ్వంతసాయి, రోహితేశ్వర్ రాజ్, టెడ్రిక్ విక్రాంత్, కె.రోహిత్. జట్టుకు శిక్షకుడిగా అహ్మద్ రఫీని నియమించారు.

సామాజిక బాధ్యతగా పర్యావరణ పరిరక్షణ

ప్రచార పత్రాలను ఆవిష్కరిస్తున్న పీసీబీ ఛైర్మన్ కృష్ణయ్య, కలెక్టర్ ఆనంద్, డీఆర్ఓ మాలోల తదితరులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఏపీ కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) ఛైర్మన్ డాక్టర్ కృష్ణయ్య, కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం రెవెన్యూ భవన్‌లో సర్క్యులర్ ఎకనామి-వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ-4.0పై ప్రత్యేక అవగాహన సమావేశం జరిగింది. పారిశ్రామికవాడలను రీసైక్లింగ్ చేసేందుకు అన్ని రకాల చర్యలకు ప్రభుత్వం ఉపక్రమించిందని వారు అన్నారు. భావితరాలకు పచ్చని వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో వాతావరణ కాలుష్య నిర్మూలనకు ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. ప్రజల్లో చైతన్యం, అవగాహన కలిగినపుడే ఇది సాధ్యమన్నారు. చెత్త, రబ్బరు, ఔషధ వ్యర్థాల వల్ల పర్యావరణ కాలుష్యానికి ప్రధాన ఆటంకాలుగా ఉన్నాయని తెలిపారు. గ్రానైట్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేసి విలువ ఆధారిత ఆదాయ వనరులుగా మార్చుకోవాల్సి ఉందన్నారు. సీఎం దూర దృష్టితో పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించారని గుర్తు చేశారు. ఆ తర్వాత ప్రచార పత్రాలను ఆవిష్కరించారు. ఇదే అంశంపై పారిశ్రామికవేత్తలు, పరిశ్రమల ప్రతినిధులతో ప్రత్యేక అవగాహన కల్పించారు. పీసీబీ అధికారి కిశోర్‌రెడ్డి, ఏఈ కృష్ణారెడ్డి, డీఆర్‌డీఏ పీడీ శైలజ, డీఐసీ జీఎం శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ స్మార్ట్ లే అవుట్లలో ఈ-వేలం

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: రాబోవు రోజుల్లో అహుడా పరిధిలోని ఎన్టీఆర్ స్మార్ట్ లే అవుట్లలో ఈ-వేలం ప్రక్రియ చేపట్టాలని నిర్ణయించామని అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్ పేర్కొన్నారు. శుక్రవారం అహుడా కార్యాలయంలో వైస్ ఛైర్మన్ శివనారాయణశర్మతో కలిసి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏ ప్రక్రియ అయినా పారదర్శకంగా నిర్వహించాలన్నారు. గతంలో ఒక కుటుంబానికి ఒక ప్లాట్ నిబంధనను తొలగిస్తామన్నారు. ఇందుకు సంబంధించిన వెబ్‌సైట్ రూపకల్పన సాగుతోందన్నారు. సెక్రటరీ రామకృష్ణారెడ్డి, ప్లానింగ్ ఆఫీసరు ఇషాక్ పాల్గొన్నారు.

సర్దార్ సేవలు అనిర్వచనీయం

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎస్పీ

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: దేశానికి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చేసిన సేవలు స్ఫూర్తిదాయకం, ప్రశంసనీయమని ఎస్పీ జగదీశ్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలోని పోలీసు అమరవీరుల స్తూపం వద్ద ప్రత్యేకంగా జాతీయ ఏకత్వ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎస్పీ సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సువిశాల భారతావనిని ఏకతాటిపై నడిపించిన సర్దార్ జీవితం మనకు ఆదర్శప్రాయమన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐక్యతా పరుగు కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఎస్పీతో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పరుగులో పాల్గొని ఉత్సాహాన్ని నింపారు. ఈనెల 21 నుంచి జిల్లాలో అమర వీరుల వారోత్సవాల్లో భాగంగా అనేక కార్యక్రమాలు చేపట్టారు. వీటిల్లో పోలీసు అధికారులు సిబ్బందికి, పోలీస్ పిల్లలకు వివిధ కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు పెట్టారు. విజేతలకు ఎస్పీ ప్రశంసాపత్రాలు, బహుమతులు ప్రదానం చేశారు.

గాలిమరల వాహనం.. సాంకేతిక లోపం

లాలేపల్లిక్రాస్(చిలమత్తూరు), న్యూస్‌టుడే: బెంగళూరు నుంచి తాడిపత్రికి వెళ్లే గాలిమరల లారీ శుక్రవారం లాలేపల్లిక్రాస్ సమీపంలోకి రాగానే ఒక వైపునకు వాలిపోయింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. విద్యుత్తు (గాలిమరలు) తయారు చేసే యంత్రాలు ఐదు లారీల్లో బెంగళూరు నుంచి తాడిపత్రికి బయలుదేరాయి. ఓ లారీలో సాంకేతిక లోపం రావడంతో ఒక్కసారిగా పక్కకు ఒరిగిపోయింది. ఇంజిన్ డివైడర్ సమీపంలో ఉంటే వెనుకవైపు భాగం రోడ్డు పక్కన ఉన్న పొలాల్లోకి వెళ్లిపోయింది. దీంతో రెండు వైపులా వాహనదారులు వెళ్లడానికి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం జరిగితే రాత్రి 8.30 గంటల వరకు తీయకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. రెండు వైపులా రావాల్సిన వాహనాలు ఒకే వైపు వదలడంతో ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో ఒక ఐచర్, కారు ఢీకొన్నాయి. బరువు ఎక్కువగా ఉండటంతో వాటిని తీయడానికి స్థానికంగా ఉన్న పెద్ద వాహనాలు వెళ్లినా సరిపోకపోలేదు. రాత్రి 8.30 వరకు కూడా ఐదు లారీలు అలాగే జాతీయ రహదారిపై ఉండిపోయాయి.

బొలెరో వాహనం బోల్తా.. కూలీ దుర్మరణం

రాజన్న

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: నిత్యం కూలీకి వెళ్తే తప్ప కుటుంబం గడవని పరిస్థితి వారిది. రోజు మాదిరిగానే కూలికి వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో శెట్టూరుకు చెందిన రాజన్న(38) దుర్మరణం చెందాడు. శుక్రవారం శెట్టూరుకు చెందిన రాజన్న, సావిత్రి, మంజు, బ్రహ్మసముద్రం మండలం ఎర్రప్పదొడ్డి గ్రామానికి చెందిన శివకృష్ణ, గీత, జయమ్మలు కూలి పనికి బయలుదేరారు. గోళ్ల వద్దకు చేరుకోగానే వాహనం టైర్ పంక్చర్ కావడంతో అదుపుతప్పి రోడ్డు పక్కన గుంతలో బోల్తాపడింది. కూలీ రాజన్న అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఐదుగురు కూలీలతోపాటు డ్రైవర్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఇందులో మంజప్ప పరిస్థితి విషమంగా ఉంది. మెరుగైన చికిత్స నిమిత్తం డ్రైవర్ శంకర్, శివకృష్ణలను చికిత్స నిమిత్తం అనంతపురం తరలించారు. గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాక్టర్ ఢీకొని మహిళ మృతి

నాగలక్ష్మి

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం పట్టణంలోని గాంధీపార్కు వద్ద ప్రధాన రహదారిపై శుక్రవారం రాత్రి ట్రాక్టర్ ఢీకొని నాగలక్ష్మి(65) అనే మహిళ మృతి చెందింది. బిల్వంపల్లికి చెందిన నాగలక్ష్మీ పని నిమిత్తం ధర్మవరం వచ్చింది. తిరిగి స్వగ్రామానికి వెళ్లేందుకు ఆటో కోసం మార్కెట్ ఆటో స్టాండ్ వద్దకు కాలినడకన వెళుతుండగా ట్రాక్టర్ వేగంగా వచ్చి ఢీకొంది. ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

గర్భం దాల్చిన బాలిక

గార్లదిన్నె, న్యూస్‌టుడే: గార్లదిన్నె మండలంలోని ఓ గ్రామంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న బాలిక గర్భం దాల్చింది. సమీప బంధువు బాలికను ప్రేమ పేరుతో మాయమాటలతో లోబర్చుకొన్నట్లు తెలిసింది. ఈవిషయం బయటకు పొక్కనీయకుండా అధికారులు గోప్యంగా ఉంచినట్లు సమాచారం. బాలిక అనంతపురంలోని ఓ కళాశాలలో చదువుతోంది. ఈవార్త శుక్రవారం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టింది. సమాచారం అందుకున్న పోలీసులు క్షేత్రస్థాయిలో దర్యాప్తు చేపట్టారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ఉరవకొండ, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలు, అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఉరవకొండ మండలంలో చోటుచేసుకుంది. నెరమెట్లకు చెందిన మంజునాథ్‌రెడ్డి(40) మూడు ఎకరాల సొంత పొలంతో పాటు మరింత కౌలుకు తీసుకుని మిరప సాగు చేశాడు. రెండు మూడేళ్లుగా వరుస నష్టాలు రావడంతో రూ.11 లక్షలు అప్పులు అయ్యాయి. దీనికితోడు ఇంట్లో కుటుంబ కలహాలు ఏర్పడ్డాయి. దీంతో మనోవేదనకు గురైన ఆయన గురువారం రాత్రి పొద్దుపోయిన తరువాత ఇంటిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం ఉదయం గుర్తించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుని తండ్రి ఆనంద్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పుట్టపర్తిలో రైల్వే ఉద్యోగి..

కొత్తచెరువు, న్యూస్‌టుడే: పుట్టపర్తి ప్రశాంతి రైల్వేస్టేషన్ క్వార్టర్స్‌లో రైల్వే ఉద్యోగి అనిల్‌కుమార్ నాయక్ (38) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పెనుకొండ మండలం మంగాపురం తండాకు చెందిన శ్రీరాములునాయక్ కుమారుడు అనిల్‌కుమార్ రైల్వే ట్రాక్‌మెన్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. స్టేషన్‌లోని క్వార్టర్‌లో భార్య అనితాబాయి, ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటున్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో భర్తతో గొడవపడిన భార్య రెండు రోజుల కిందట పుట్టింటికి వెళ్లింది. మనస్తాపం చెందిన అనిల్ రాత్రివేళ ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం ఉదయం విధుల్లోకి రాకపోవడంతో సహచర ఉద్యోగులు వెళ్లి చూడగా ఉరికి వేలాడుతూ కనిపించాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. రెండు రోజుల కిందట ఇదే క్వార్టర్స్‌లో ధనుంజయ్ అనే రైల్వే ఉద్యోగి మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రైల్వే క్వార్టర్స్‌లో వరుసగా బలవన్మరణాలకు పాల్పడటం చర్చనీయాంశంగా మారింది.

తల్లిదండ్రులు మందలించారని యువకుడు..

అనంత నేరవార్తలు: అనంతపురం గ్రామీణంలోని తాటిచెర్ల గ్రామానికి చెందిన సాయికుమార్ (22) ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతడు కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. తల్లి, తండ్రి పలుమార్లు మందలించినా తాగడం మానుకోలేదు. గురువారం కూడా మరోసారి మందలించారు. మనస్తాపానికి గురై పురుగుమందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. మృతుని శంకరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

FOR SALE

మంచి రన్నింగ్‌లో గల She Needs లేడీస్ షాప్ సామాగ్రి, ఫర్నిచర్‌తో కలిపి పాతధరకు, అనంతపురం నందు అమ్మబడును. సెల్: 9642965474

EDUCATION

DMLT 2 సంవత్సరాల కోర్సుకు అడ్మిషన్లు జరుగుచున్నవి. కొన్ని సీట్లు మాత్రమే కలవు. Q: ఇంటర్ (ఏదైనా) SEEDS కాలేజ్, కమలానగర్, ATP. 9440255034.

REAL ESTATE

PROPERTY FOR SALE

Urgent Sale Brand New 4 Star FC Hotel 27 Cr Tourism Hotspot Alleppey Kerala. ✆ 7034608000, 8848252330.

TO LET

అనంతపురం, వేణుగోపాల్ నగర్, సాయిబాబా గుడి వెనుక వీధి, పెంట్‌హౌస్ (2nd Floor, 1BHK) అద్దె కివ్వబడును. సంప్రదించండి. 9493682318.

JOBS

బెంగుళూరులోని ప్రముఖ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగాలు. జీతం: 21,000, అర్హత: ఇంటర్, డిగ్రీ, పీజీ. వివరాలకు: టీజేఆర్ ఇన్ఫో సొల్యూషన్స్, BTM లేఅవుట్ 1st స్టేజ్, బెంగుళూరు. Ph/ వాట్సప్: 97392 11135, 95136 13535. ఇంటర్వ్యూకి ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్స్, పాస్‌పోర్ట్, ఆధార్ 1 సెట్ జెరాక్స్ & 3 ఫోటోలతో రావాలి.

అకౌంటెంట్ కావలెను. అనంతపురంలో స్వచ్ఛందసేవా సంస్థలో పనిచేయుట కోసం అనుభవం కలిగిన వ్యక్తులు అకౌంటెంట్లుగా కావలెను. మూడు సంవత్సరాలు పనిచేసిన అనుభవం కలిగి ఉండాలి. అలాగే టాలీ (Tally) పరిజ్ఞానం, కంప్యూటర్ పరిజ్ఞానం మరియు ఇంగ్లీష్ పరిజ్ఞానం మరియు గ్రాడ్యుయేషన్ B.Com లేదా ఏదైనా డిగ్రీ తప్పనిసరిగా ఉండాలి. పనిచేయవలసిన స్థలము అనంతపురం. దరఖాస్తులు పై తెలిపిన పూర్తి వివరాలతో పంపవలసిన Mail Id: ngo.jobs.atp@gmail.com. Ph: 08554 242456.

ప్రముఖ కంపెనీలో స్టాఫింగ్ కోసం ఉద్యోగులు అవసరం. అర్హత: ఇంటర్/ ఏదైనా, డిగ్రీ దర్వవరం. Ph: 7639430742.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న దేవు చేసుకుంటున్న క్లెయిములతో ఈనాడుకు ఎలాంటి సంబంధం లేదు. ప్రకటనదారుల సరుకుల నాణ్యతతో ఈనాడుకు సంబంధం లేదు. ప్రకటనదారుల వ్యవహారాలకు ఈనాడు బాధ్యత వహించదు.

Eenadu Classifieds 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి. అధిక స్పందనను పొందండి. వాహనాల అమ్మకం.. ఉద్యోగాల భర్తీ.. ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు.. ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు: 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును.

వేమారెడ్డి విగ్రహ స్థాపనకు స్థలం కేటాయింపు

రెడ్డి సంఘం నాయకులకు స్థలం పత్రాలు అందజేస్తున్న మంత్రి సవిత

పెనుకొండ, న్యూస్‌టుడే: గోరంట్లలో యోగి వేమారెడ్డి విగ్రహ ప్రతిష్ఠ కోసం స్థలం కేటాయించాలని ఇటీవల రెడ్డి సంఘం నాయకులు రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవితను కోరారు. శుక్రవారం పెనుకొండలోని పార్టీ కార్యాలయంలో స్థలం మంజూరు పత్రాలను మంత్రి సంఘం నాయకులకు అందజేశారు. అలాగే పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు వివిధ సమస్యలపై మంత్రికి వినతి పత్రాలు అందజేశారు.

ఘనంగా లక్ష్మీదేవి విగ్రహ ప్రతిష్ఠాపన

గుడిబండ : సరిహద్దు కర్ణాటక ప్రాంతంలోని అరియప్పహళ్లిలో లక్ష్మీదేవత విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి విశేష పూజలు చేసి నూతన వస్త్రాలు, ఆభరణాలు, పూలతో అలంకరించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్.రంగనాథ్, నాగరాజు, ఎస్.హనుమంతరాయప్ప, అంజన్‌రాయుడు, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిష్ఠించిన లక్ష్మీదేవి విగ్రహం

ఆదర్శనీయుడు సర్దార్ పటేల్

పెనుకొండ, న్యూస్‌టుడే: దేశ మొదటి ఉపప్రధాని, హోంశాఖ మంత్రిగా పనిచేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అందరికీ ఆదర్శనీయుడని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుదర్శన్ అన్నారు. శుక్రవారం కళాశాలలో పటేల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

మడకశిర గ్రామీణం : దేశసమైక్యతకు, స్థిరత్వానికి సర్దార్ పటేల్ చేసిన కృషి అమోఘమని ప్రధానోపాధ్యాయుడు భూతన్న పేర్కొన్నారు. టీడీపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పటేల్ జయంతిని, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఆధార్ అనుసంధానం.. అవస్థల మయం

వేలల్లో అర్జీలు.. ఏర్పాటు చేసింది రెండు

ఎమ్మార్సీలో ఏర్పాటుచేసిన ఆధార్ కేంద్రంలో నిరీక్షిస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

గోరంట్ల, న్యూస్‌టుడే: విద్యార్థుల కోసం పాఠశాలల్లో ఏర్పాటుచేసిన ఆధార్ అప్‌డేట్ కేంద్రాలు గోరంట్ల మండలంలో నత్తనడకన సాగుతున్నాయి. నాలుగు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా గురువారం నాటికి రెండు మాత్రమే ప్రారంభించారు. దీంతో కేంద్రాలు కిటకిటలాడుతున్నాయి. మరోవైపు సర్వర్, నెట్‌వర్క్, ఇతరత్రా పనులు, సిబ్బంది సెలవు పెట్టడం వంటి సమస్యలతో బాధితులు అల్లాడిపోతున్నారు. రోజంతా కేంద్రాల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు సమయం వృథా కాకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం వీటిని పాఠశాలల్లోనే ఏర్పాటు చేసినప్పటికీ పరిస్థితి లక్ష్యానికి ఆమడ దూరంలోనే కనిపిస్తోంది. ఈ కేంద్రాల్లో బాగా పని జరిగితే ఒక్కో కేంద్రంలో రోజుకు 20 నుంచి 30 అర్జీలు పరిష్కరిస్తున్నట్లు చెబుతున్నారు.

గోరంట్ల మండలంలోని పాఠశాలలో 1600 మందికి పైగా విద్యార్థుల ఆధార్‌లు సరిదిద్దాల్సి ఉన్నట్లు విద్యాశాఖాధికారులు అంటున్నారు. మరోవైపు శుక్రవారం చివరిరోజు అని ప్రచారం జరగడంతో ఇంకా వేలాది మంది ఆందోళనకు గురవుతున్నారు.

ఎమ్మార్సీలోనే మరో కేంద్రం ఏర్పాటు

మండలంలో మొదట రెండు ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేశాం. ఎమ్మార్సీలో ఒకటి కొనసాగుతుండగా శుక్రవారం నుంచి మరొకటి ప్రారంభించాం. పాలసముద్రంలో ఒక కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నాం. **-కమలాబాయి, ఎంపీడీవో, గోరంట్ల**

పాలసముద్రంలో అధిక సమస్య

పాలసముద్రం పాఠశాల పరిధిలో అత్యధిక సంఖ్యలో విద్యార్థులు ఆధార్ సమస్యలు ఎదుర్కొంటున్నారు. అక్కడ ఆధార్ కేంద్రం ఏర్పాటు కావాల్సి ఉన్నా ఇంతవరకు ప్రారంభం కాలేదు. గోరంట్లలో బాలుర ఉన్నత పాఠశాల, శ్రీచైతన్య, వివేకానంద, ఎమ్మార్సీల్లో కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. అయితే ఎమ్మార్సీలో ఒకటి, పుట్టగుండ్లపల్లి సచివాలయంలో మరొకటి మాత్రం ప్రారంభించారు.

పదివేల దరఖాస్తులు వచ్చాయి

రాష్ట్రంలోనే అత్యధిక సంఖ్యలో ఆధార్‌లో మార్పుల, చేర్పుల కోసం గోరంట్ల మండలంలో 10 వేలకు పైగా అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ మారుతీప్రసాద్ తెలిపారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

లేపాక్షి, న్యూస్‌టుడే: ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని లేపాక్షిలో శుక్రవారం సహాయ కార్యదర్శి బాలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. కార్మికుల పక్షాన పోరాటాలు చేయడంలో సంఘం ఎప్పుడూ ముందుంటుందని వక్తలు పేర్కొన్నారు. సీపీఐ మండల కార్యదర్శి గౌతమ్‌కుమార్, ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి గోవింద, నాయకులు వెంకటేష్, జగదీష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షిలో జెండా ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

సోమందేపల్లి: కార్మిక హక్కుల కోసం ఏఐటీయూసీ రాజీలేని పోరాటం చేస్తోందని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు బాలరాజు, సీపీఐ మండల కార్యదర్శి రాజగోపాల్, చేనేత కార్మిక సంఘం నాయకులు నారాయణస్వామి, చాంద్‌బాషా తెలిపారు. స్థానిక వినాయక నగర్‌లో కార్మిక జెండాను ఆవిష్కరించారు.

చిలమత్తూరు: చిలమత్తూరు బస్టాండ్ ఆవరణంలో ఆటో యూనియన్ తాలూకా ఉపాధ్యక్షుడు ముబారక్‌బాషా ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. ఏఐటీయూసీ ఆటో యూనియన్ నాయకులు సయ్యద్‌బాబా, చాంద్‌బాషా, జాకీర్, జిలాన్, ఖలీమ్, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: హెచ్.ఆర్.హట్టిలో వీధి దీపాలు వెలగడం లేదు. **-మంజుల**
సమాధానం: రెండు రోజుల్లో ఏర్పాటు చేస్తాం. **-సతీష్‌బాబు, సర్పంచి, దేవరహట్టి**

సమస్య: బూదిపల్లి తండాలో తాగునీటి సమస్య నెలకొంది. **-జయరామ్‌నాయక్**
సమాధానం: సత్వరమే పరిష్కరిస్తాం. **- నరసమ్మ, సర్పంచి, జమ్మలబండ**

సమస్య: పట్టణంలోని లక్ష్మీపురం రామభజన మందిరం వెనుక భాగాన ఎక్కువ లేఅవుట్‌లో చెత్త, పిచ్చిమొక్కలు పెరిగాయి. **-నాయక్**
సమాధానం: పారిశుద్ధ్య కార్మికులను పంపి శుభ్రం చేయిస్తాం. **-శంకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, హిందూపురం.**

-న్యూస్‌టుడే, గుడిబండ, హిందూపురం అర్బన్

సమస్య: పెద్దమంతూరు పెన్నానది వంతెనపై గుంతలు పడ్డాయి. **-అంజనప్ప**
సమాధానం: నిధులు మంజూరైన వెంటనే మరమ్మతులు చేయిస్తాం. **-వెంకటేశులు, ఏఈ**

సమస్య: ఆర్.మరువపల్లి వద్ద ప్రధాన రహదారిపైకి మురుగు చేరుతోంది. **-రాము**
సమాధానం: శుభ్రతకు చర్యలు చేపడుతాం. **-గోవిందప్ప, ఉప ఎంపీడీవో, రొద్దం.**

-న్యూస్‌టుడే, రొద్దం

కాలువలు శుభ్రం చేశారు

హిందూపురం అర్బన్ : పట్టణంలోని వివిధ కాలనీల్లో నెలకొన్న సమస్యలను 'ఈనాడు'లో మేమున్నాం..మీకు తోడుగా దృష్టికి తీసుకురావడంతో సంబంధిత అధికారి స్పందించారు. పట్టణంలోని పైప్‌లైన్ రోడ్డులో బాలాజీ డిగ్రీ కళాశాల వెనుకభాగాన కాలువలను శానిటరీ ఇన్‌స్పెక్టర్ శుభ్రం చేయించారు.

తాగునీటి సమస్య పరిష్కారం

మడకశిర గ్రామీణం : టీడీపల్లి తండాలో గత నెల రోజులుగా నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించారు. ఈ నెల 20న 'టీడీపల్లి తండాలో తాగునీటి ఎద్దడి' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన ఆమిదాల గొంది పంచాయతీ కార్యదర్శి రాజేశ్ శుక్రవారం బోరుకు స్టార్టరు, మోటారు బిగించి నీటి సమస్యను పరిష్కరించారు.

చిత్రలేఖనం.. సృజనకు ప్రతిరూపం

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురంలోని దీప్తి ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో 'నీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 10వ తరగతి చదువుతున్న బి.సాయివర్షిత(ప్రథమ), 9వ తరగతి చదువుతున్న ఎస్.అఫ్రామహీన్(ద్వితీయ), 8వ తరగతికి చెందిన బీఎల్.రక్షిత(తృతీయ) స్థానాల్లో నిలిచారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షాజీఇమాన్యుయల్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ అబ్రహాంకుట్టియాంకుల్, వైస్ ప్రిన్సిపల్ లూసీఅబ్రహం, మేనేజింగ్ డైరెక్టర్ దీపుఅబ్రహం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజేతలతో ప్రధానోపాధ్యాయుడు షాజీఇమాన్యుయల్

భక్తి శ్రద్ధలతో యల్లమ్మదేవికి పూజలు

రొళ్ల, న్యూస్‌టుడే: గుడ్డగుర్కి గ్రామంలో శుక్రవారం రేణుకాయల్లమ్మదేవి విగ్రహ ప్రతిష్ఠాపన భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కమిటీ సభ్యులు అన్నదానం నిర్వహించారు. రాష్ట్ర తెదేపా ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి, జడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో రేణుకాయల్లమ్మ దేవి

సువర్ణ వాసవీమాతకు ఒడిబియ్యం

హిందూపురం అర్బన్ : ఉమ్మడి జిల్లాలోనే మొదటిసారి హిందూపురం కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రూ.2.40 కోట్లతో సువర్ణవాసవీ మాత విగ్రహాన్ని ఆవిష్కరించారు. శుక్రవారం దర్శించుకోవాలనే ఉద్దేశంతో రొద్దం మండల కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య మహిళలు హిందూపురం వచ్చి అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించారు. వారిని పురం ఆర్యవైశ్య మహిళలు సత్కరించారు.

ఒడిబియ్యం సమర్పిస్తున్న రొద్దం ఆర్యవైశ్య మహిళామండలి సభ్యులు

ఆధ్యాత్మిక చింతనతో ముందుకెళ్లండి

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: ప్రతి వ్యక్తి ఆధ్యాత్మిక చింతనతో ముందుకెళ్లినప్పుడు విజయం సిద్ధిస్తుందని మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లిలో నూతనంగా ఏర్పడిన డ్వాక్రా కాలనీలోని ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో నాగుల ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనివాసరావు, బాలాజీ, బేవనహళ్లి ఆనంద్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పూజలో పాల్గొన్న మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్

ఆర్యవైశ్యులు అన్నిరంగాల్లో ముందుండాలి

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుండి సత్తా చాటినప్పుడు సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని భాజపా రాష్ట్ర నాయకుడు పోతుల సురేష్ పేర్కొన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం రాత్రి కన్యకాపరమేశ్వరి ఆలయానికి వచ్చారు. వాసవీమాతకు ప్రత్యేక పూజలనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలు, సనాతనధర్మం ప్రాధాన్యమిచ్చే పార్టీ భాజపా అని పేర్కొన్నారు. నవంబరు 9న పుట్టపర్తిలో జరిగే ఆర్యవైశ్య సమావేశానికి ప్రతి ఒక్క ఆర్యవైశ్యుడు పాల్గొనాలని కోరారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జేపీకే రాము, కార్యదర్శి కేపీ శ్రీకాంత్, భాజపా అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శకుమార్, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పోతుల సురేష్

వైభవంగా శనీశ్వరుడి కల్యాణం, బ్రహ్మరథోత్సవం

హిందూపురం అర్బన్: పట్టణంలోని టీచర్స్‌కాలనీలో ఉన్న శనీశ్వరుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజు శుక్రవారం స్వామి వారికి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులను రథంలో ఉంచి నృత్య ప్రదర్శనలు చేస్తూ వీధుల గుండా ఊరేగించారు. ఆలయ ప్రధానఅర్చకుడు గోపిస్వామి, పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

రథం వద్ద భక్తులు

రొద్దం ఎస్సైగా వీరాంజనేయులు

రొద్దం, న్యూస్‌టుడే : రొద్దం ఎస్సైగా **వీరాంజనేయులు** శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం రొళ్ల పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఆయన ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రొద్దం స్టేషన్‌కు బదిలీ అయ్యారు.

కాలానుగుణ వ్యాధులపై అప్రమత్తత అవసరం

మడకశిర గ్రామీణం : కాలానుగుణ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డా.మంజువాణి పేర్కొన్నారు. శుక్రవారం మడకశిర అర్బన్ ఆరోగ్య కేంద్రంలో నియోజకవర్గంలోని అన్ని పీహెచ్‌సీల డాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి జ్వరాలపై సర్వే నిర్వహించాలన్నారు. డయేరియా కేసులపై నిత్యం పర్యవేక్షించి వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు తెలియజేయాలన్నారు.

23 మంది విద్యార్థులకు దృష్టి లోపం

సోమందేపల్లి : స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మొత్తం 23 మంది విద్యార్థులకు దృష్టి సమస్య ఉన్నట్లు గుర్తించినట్లు నేత్ర వైద్యుడు రామ్మోహన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సోమందేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో 908 మంది విద్యార్థులకు ఆయన కంటి పరీక్షలు నిర్వహించారు.

కబడ్డీ విజేత లేపాక్షి జట్టు

పెనుకొండ : స్థానిక ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో జరుగుతున్న ఎస్‌జీఎఫ్ (స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్)ఆధ్వర్యంలో నిర్వహించిన డివిజన్ స్థాయి పోటీల్లో అండర్ -14 బాలుర కబడ్డీలో లేపాక్షి పాఠశాల క్రీడాకారులు విజయం సాధించగా, చిలమత్తూరు క్రీడాకారులు రన్నర్స్‌గా నిలిచినట్లు ఎంఈవో రాఘవయ్య వివరించారు. శుక్రవారం నిర్వహించిన క్రీడాపోటీల్లో బాలికల వాలీబాల్ క్రీడలో అమరాపురం క్రీడాకారులు గెలుపొందగా పరిగి జట్టు రన్నర్స్‌గా నిలిచారు. ఎంఈవో సుధాకర్, ప్రధానోపాధ్యాయులు నాగార్జునుడు, డివిజనల్ సమన్వయ కర్త సి.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కులు తెలిసుండాలి

గోరంట్ల: ప్రతిఒక్కరూ పౌరహక్కుల గురించి తెలుసుకుంటే సమస్యలు ఎదురైనప్పుడు సులభంగా పరిష్కరించుకోవచ్చని తహసీల్దార్ మారుతీప్రసాద్ పేర్కొన్నారు. పాలసముద్రంలో శుక్రవారం పౌరహక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో కమలాబాయి మాట్లాడుతూ సమస్యలు ఎదురైనపుడు అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.

గోరంట్లలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయాలని వినతి

గోరంట్ల, న్యూస్‌టుడే: ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పెద్ద మండలాల్లో ఒకటైన గోరంట్లలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయాలని మండల తెదేపా నాయకుల ఆధ్వర్యంలో ప్రజలు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. జిల్లాలోని తలుపుల మండలంలో శనివారం జరగనున్న ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించేందుకు స్థానిక మంత్రి సవితతో కలిసి గోరంట్ల మీదుగా శుక్రవారం మధ్యాహ్నం వెళ్లారు. ఈక్రమంలో ఇద్దరు మంత్రులు గోరంట్లలోని పార్టీ కార్యాలయం వద్ద కొంతసేపు ఆగి తెదేపా శ్రేణులతో మాట్లాడారు. ఈసందర్భంగా స్థానికులు సబ్‌రిజిస్ట్రార్ సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం గోరంట్ల మండలం చిలమత్తూరు కార్యాలయానికి వెళ్లాల్సి ఉందని వివరించారు. అక్కడ జరిగే లావాదేవీల్లో గోరంట్ల మండలం నుంచే 80 శాతం ఉంటాయని మంత్రికి తెలిపారు. గతంలో ప్రతి సోమవారం గోరంట్లలో మొబైల్ రిజిస్ట్రేషన్ కార్యాలయం నిర్వహించే వారని, కనీసం తాత్కాలికంగా వారానికి రెండురోజులు ఇక్కడ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరోవైపు అక్కడే ఉన్న స్థానిక తహసీల్దార్ మారుతీప్రసాద్‌తో పరిస్థితిని అడిగారు. బాలకృష్ణచౌదరి, సోమశేఖర్, శ్రీధర్, గిరిధర్‌గౌడ్, సుబ్బారెడ్డి, వెంకటరెడ్డి, గోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మంత్రులు సత్యప్రసాద్, సవితలకు వినతి ఇస్తున్న స్థానిక తెదేపా నాయకులు

ఏపీ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా చంద్రమోహన్ యాదవ్

హిందూపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా హిందూపురం పట్టణం మోతుకపల్లికి చెందిన తెదేపా నేత చంద్రమోహన్‌యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి ఉత్తర్వులు సంబంధిత శాఖ అధికారులు జారీ చేశారు. మొత్తం 16 మందిలో శ్రీసత్యసాయి జిల్లా నుంచి చంద్రమోహన్, ధర్మవరానికి చెందిన కనవత్ హేమలతను డైరెక్టర్లుగా నియమించారు. వీరు రెండేళ్ల ఈ పదవిలో కొనసాగుతారు.

ఆటోలు బోల్తా.. చోదకుడికి తీవ్రగాయాలు

సోమందేపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని ఆనందపురం సమీపంలో శుక్రవారం సాయంత్రం రెండు ఆటోలు బోల్తా పడ్డాయి. సోమందేపల్లికి చెందిన పాల ఆటో చోదకుడు నవాజ్ తీవ్రంగా గాయపడ్డాడు. చాకర్లపల్లి పాల డెయిరీ కోసం రొద్దం మండలం నుంచి పాలను తీసుకొచ్చేందుకు చౌడేశ్వరి (నక్కలగుట్ట) కాలనీకి చెందిన శ్రీనివాసులు, చోదకుడు నవాజ్ ఆటోలో బయలుదేరారు. ఆనందపురం దాటాక ఎదురుగా వస్తున్న ప్రయాణికుల ఆటోను తప్పించేందుకు కంకర కుప్పను ఎక్కించడంతో బోల్తా పడి పలుమార్లు పల్టీలు కొట్టింది. చోదకుడు నవాజ్ తీవ్రంగా గాయపడ్డారు. అదే సమయంలో పాల ఆటో తమ మీదకు వస్తోందని భయపడిన మరో ఆటో చోదకుడు దాన్ని రహదారి పక్కకు తిప్పడంతో అదీ బోల్తాపడింది. అదృష్టవశాత్తు చోదకుడితో పాటు ప్రయాణికులంతా క్షేమంగా బయటపడ్డారు. ఈ ఘటనపై విచారణ చేస్తున్నట్లు ఎస్సై రమేశ్‌బాబు తెలిపారు.

పగిలిన పైపు.. వృథాగా నీరు

జక్కేపల్లి గ్రామంలో రోడ్డు పక్కన ట్యాంకు వద్ద తాగునీటి పైపు పగిలి ఐదు రోజులుగా నీరంతా వృథా అవుతోంది. పగిలిన పైపు ద్వారా బురద లోపలికి వెళ్లి నీరు కలుషితం అవుతోందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి జయంత్‌రెడ్డి మాట్లాడుతూ పైపునకు మరమ్మతు చేయిస్తామని తెలిపారు. **-న్యూస్‌టుడే, మడకశిర గ్రామీణం**

పిల్లల నడవడికను తల్లిదండ్రులు గమనించాలి

సోమందేపల్లి, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికను నిత్యం గమనిస్తూ మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని ఎస్సై రమేశ్‌బాబు సూచించారు. శుక్రవారం రాత్రి తమ సిబ్బందితో కలిసి ఆయన స్థానిక చౌడేశ్వరి కాలనీలో ప్రజలకు అనేక విషయాలపై అవగాహన కలిగించారు.

రైతులకు యూరియా పంపిణీ

గోరంట్ల : గోరంట్ల సహకార సంఘానికి సరఫరా అయిన యూరియా రైతులకు శుక్రవారం అందజేశారు. పీఏసీఎస్‌కు 280 బస్తాలు వచ్చాయని ఒక్కో రైతుకు రెండు బస్తాల ప్రకారం పంపిణీ చేస్తున్నామని అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి తెలిపారు. రైతులు ఒన్‌బీ, ఆధార్ జిరాక్స్‌లు తీసుకురావాలన్నారు. డైరెక్టర్లు నబీరసూల్, గంగాధర్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

వానొస్తే మట్టి రోడ్డుతో అవస్థలు

చిగతుర్పి, గొల్లపల్లి వెళ్లే మట్టి రోడ్డుతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వర్షం వస్తే చాలు గుంతలమయమై అవస్థలు తప్పడం లేదు. ఇప్పటికైనా ఈ రోడ్డును బీటీగా మార్చాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఉప ఎంపీడీఓ నాగరాజునాయక్ మాట్లాడుతూ పరిశీలించి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు. **-న్యూస్‌టుడే, గుడిబండ**

ఇద్దరు మహిళల ఆత్మహత్యాయత్నం

గోరంట్ల, న్యూస్‌టుడే: మండలంలోని కొండాపురం పంచాయతీ రాగిమాకులపల్లికి ఓ వివాహిత కుటుంబ సమస్యలతో విషద్రావణం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గుర్తించిన కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఇక్కడి నుంచి హిందూపురం పంపించారు. అలాగే బూదిలి పంచాయతీ గొల్లపల్లికి చెందిన మరో మహిళ కుటుంబ గొడవలతో విషపు ఆకులు తీసుకోవడంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. ప్రథమ చికిత్సలు చేసి హిందూపురం పంపించారు.

చదువుతూనే.. ఉపాధి శిక్షణ

కుట్లు, అల్లికలు, అలంకరణపై తర్ఫీదు

పెనుకొండలోని జడ్పీ బాలికల ఉన్నతపాఠశాలలో మెహెందీ (గోరింటాకు) డిజైన్లు నేర్పుతున్న శిక్షకురాలు

పెనుకొండ, న్యూస్‌టుడే: తరగతి గదిలో కేవలం పాఠ్యాంశాలు మాత్రమే కాకుండా భవిష్యత్తులో ఉపాధి పొందే విధంగా ప్రభుత్వం కుట్లు, అల్లికలు, అలంకరణపై విద్యార్థులకు వర్క్ ఎడ్యుకేషన్ ద్వారా శిక్షణ ఇస్తోంది. ఇక్కడ శిక్షణ పొందిన అంశాలపై నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే భవిష్యత్తులో ఇదే ఉపాధిగా మారుతుంది. పెనుకొండలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 497మంది విద్యార్థినులు అభ్యసిస్తున్నారు. పాఠశాలలో వర్క్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి ప్రతి రోజు ఓ పీరియడ్(45నిమిషాలు) శిక్షణ ఇస్తారు. శిక్షకురాలు కృష్ణవేణి అల్లికలు, మెహెందీ, ఎంబ్రాయిడరీ వర్క్ నేర్పుతున్నారు. పాఠశాలలో నేర్చుకున్న మెహెందీ డిజైన్లను పలువురు విద్యార్థినులు శుభకార్యాలయాల్లో వధువులను అలంకరించి చేతి ఖర్చులకు సొంతంగా సంపాదించుకుంటున్నారు. అవసరమైన ముడిసరకులు, కుట్టు యంత్రం, ఇతర సామగ్రి ప్రభుత్వం నుంచి సరఫరా చేస్తే మరింతగా మెలకువలు నేర్పి ఉపాధి అవకాశాలు కల్పించే వీలుంటుదని కృష్ణవేణి అన్నారు.

మెహెందీతో గుర్తింపు వచ్చింది

పాఠశాలలో సరదాగా మెహెందీ వేదయం నేర్చుకున్నాను. మొదట కుటుంబసభ్యులకు, చుట్టుపక్క వారికి మెహెందీ వేయడంతో మంచి గుర్తింపు వచ్చింది. ఇటీవల బ్యూటీపార్లర్ వారితో కలిసి మెహెందీ వేయడానికి వెళ్తే రూ. 300 ఇచ్చారు.
-సుహానా ఆలం, తొమ్మిదోతరగతి, పెనుకొండ

ఆలయ నిర్మాణానికి విరాళాలు

హిందూపురం అర్బన్ : పట్టణంలోని ఐదులాంతర్ల సర్కిల్‌లో నూతనంగా లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మిస్తున్నారు. శుక్రవారం స్థానిక మెయిన్‌బజార్‌కు చెందిన బంగారు వ్యాపారి ప్రమోదనాథ్ కుమారుడు కృపాల్ రూ.2,01,116లు బెంగళూరుకు చెందిన బెళగోడు అశోక్‌కుమార్ రూ.1,00,001, అంజన్‌బాబు రూ.51,116ల నగదును విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.

మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు

మడకశిర గ్రామీణం: వరి సాగులో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డా.రామసుబ్బయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కేఎస్, సీఎం, ఎస్ఎన్ తండా గ్రామాల రైతులు సాగుచేసిన వరి పొలాలను సందర్శించారు. వరి ప్రస్తుతం ఎన్ను దశలో ఉందని ఎకరాకు 50 కేజీల యూరియా, 25 కేజీల పొటాష్ వేసుకుంటే మంచి దిగుబడులు వస్తాయన్నారు. ఏఓ తిమ్మప్ప, రైతులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా
बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
హిందూపురం బ్రాంచ్, ఎమ్ఎఫ్‌రోడ్, హిందూపురం
స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి/ల కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువుకునే అనుబంధం 4 ప్రకారం)
ఇందుమూలముగా, బ్యాంక్ ఆఫ్ బరోడా, హిందూపురం బ్రాంచ్ అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 యొక్క 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 9తో చదివే సదరు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ నోటీసులో పేర్కొన్న బకాయి తేది.16-07-2025 నాటికి రూ.19,85,538.28 పై. (అక్షరాల పంతొమ్మిది లక్షల ఎనభై ఐదు వేల ఐదు వందల ...
తేదీ: 27.10.2025, ప్రదేశం : హిందూపురం
సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

ఆధ్యాత్మిక సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నేడు (శనివారం) ఉదయం ఆరుగంటల నుంచి భక్తులకు సాధారణ దర్శనం ఉంటుంది. 6.45 నుంచి 8.45 గంటల మధ్య అభిషేక, స్వర్ణకవచ సేవలు ఉంటాయి. తర్వాత తొమ్మిది నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు భక్తులకు సర్వదర్శనం ఉంటుంది. భక్తుల రద్దీని బట్టి దర్శన సమయాన్ని మరింత పొడిగిస్తారు.

కుస్తీమే సవాల్

నిరుపేద కుటుంబం నుంచి.. జాతీయ స్థాయికి

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: కులవృత్తులతో జీవన సమరం సాగిస్తున్న కుటుంబాల నుంచి క్రీడా ఆణిముత్యాలు పుట్టుకొచ్చారు. వరుసగా రెండోసారి జాతీయస్థాయి కుస్తీ పోటీలకు ఎంపికయ్యారు. ఆటా కింగ్‌తో కుస్తీలో మెరుపులు మెరిపిస్తున్న ఇద్దరూ నిరుపేద కుటుంబం నుంచి వచ్చినవారే కావడం గమనార్హం. నవంబరు ఒకటి నుంచి హరియాణాలో జరగనున్న పోటీల్లో తమ సత్తా చాటుతామంటున్నారు.

ఆటలో దీటుగా రాణిస్తూ..

అత్యంత నిరుపేద కుటుంబంలో పుట్టిన ఆమెకు తల్లిదండ్రులు ఏం ఆశించి రాణి అని పెట్టారో గాని ఆటల్లో 'రాణి'స్తూ జాతీయ స్థాయికి ఎదిగింది. అనంతపురం నగర శివారులోని విరూపాక్షనగర్‌లో ఉంటున్న నాగన్న, అంజమ్మ దంపతుల చిన్న కుమార్తె జె.రాణి. తండ్రి పండ్ల వ్యాపారం, తల్లి చిక్కు వెంట్రుకల వ్యాపారంతో జీవనం సాగిస్తున్నారు. ఆమె కస్తూర్బా నగరపాలక సంస్థ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది.

మూడు పసిడి పతకాలు..

53 కిలోల విభాగంలో వరుసగా మూడోసారి రాష్ట్రస్థాయిలో పసిడి పతకం సాధించింది. విజయవాడలో ఇటీవల జరిగిన అండర్-19 విభాగం కుస్తీ పోటీల్లో మరోసారి స్వర్ణం మెరిసింది. హరియాణాలో జరగనున్న జాతీయ పోటీలకు ఎంపికైంది. దాతలు ప్రోత్సాహం అంతర్జాతీయ స్థాయిలో 'రాణి'ంచాలనే ఆమె కల సాకారమవుతుంది.

బరిలో శాంతించని శాంతా

అనంతపురం నగరానికి చెందిన ప్రతాప్, అనురాధలు చిన్న వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నారు. వీరి కుమారుడు బొమ్మలత శాంతా ప్రభుత్వ వృత్తి విద్య కళాశాలలో రెండో సంవత్సరం చదువుతున్నాడు.

రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం

గత ఏడాది ఉత్తరప్రదేశ్‌లో జరిగిన జాతీయస్థాయి అండర్-19 కుస్తీ పోటీల్లో రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించాడు. రెండేళ్ల నుంచి రాష్ట్రస్థాయి పోటీల్లో వరుసగా స్వర్ణ పతకాలు సాధిస్తున్నాడు. రాష్ట్రస్థాయి ప్రథమస్థానంలో నిలవడంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. హరియాణాలో జరగనున్న జాతీయ అండర్-19 పాఠశాల క్రీడల కుస్తీ పోటీల్లో పతకం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశాడు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా...

అన్నికులాల (సాఫ్ట్‌వేర్) ఉద్యోగస్తుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు అన్ని కులాల (సాఫ్ట్‌వేర్) ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాల ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', అన్ని కులాల (సాఫ్ట్‌వేర్) ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (శనివారం, నవంబరు 01న), రేపు (ఆదివారం, నవంబరు 02న) ఉదయం 9 గం|| నుంచి సాయంత్రం 5.30 గం|| వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099, 91547 72006** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబరుకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

కంటి సమస్యతో ఏ ఒక్కరూ బాధపడకూడదు

నీలకంఠాపురంలో ఎల్వీ ప్రసాద్ వైద్యశాల

సమావేశంలో మాట్లాడుతున్న రఘువీరారెడ్డి, పాల్గొన్న ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి అసోసియేట్ డైరెక్టర్ రాజశేఖర్ తదితరులు

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: కంటి చూపు సమస్యతో ఏ ఒక్క పేదవాడు బాధ పడకూడదనే ఉద్దేశంతో మారుమూల ప్రాంతమైన నీలకంఠాపురంలో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఏర్పాటు చేసినట్లు మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి, ఆసుపత్రి అసోసియేట్ డైరెక్టర్ రాజశేఖర్ పేర్కొన్నారు. కంటి ఆసుపత్రి నిర్మాణానికి రఘువీరారెడ్డి కుటుంబీకులు స్థలాన్ని విరాళంగా ఇవ్వడంతో రూ.6 కోట్లతో అన్ని హంగులతో ఆసుపత్రి నిర్మించారు. నవంబరు 8న ప్రారంభోత్సవం సందర్భంగా శుక్రవారం నీలకంఠాపురంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. కంటిచూపు సమస్యతో సతమతమవుతున్న పేదవారికి ఉచితంగా, ఆర్థిక స్తోమత ఉన్నవారికి తక్కువ ధరకు కంటి వైద్య చికిత్సలు అందించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే కర్ణాటక, తెలంగాణ, ఒడిశా రాష్ట్రాల్లో ఎల్వీ ప్రసాద్ సంస్థ ఆధ్వర్యంలో 24 శాఖలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మడకశిర నియోజకవర్గంతో పాటు హిందూపురం, పెనుకొండ, కళ్యాణదుర్గం, సమీపాన ఉన్న పావగడ, మధుగిరి, శిర నియోజకవర్గాలలో 5 లక్షల మందికి కంటి చూపు సమస్య పరిష్కరించే దిశగా సేవలందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.సుధాకర్, కేటీ శ్రీధర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

కదిరి: మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: దేశ స్వాతంత్ర్యం, కార్మికుల సంక్షేమం కోసం అనేక ఉద్యమాలు చేసిన ఘనత ఏఐటీయూసీ సంఘానిదే అని ధర్మవరం సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మధు తెలిపారు. ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం పట్టణంలో ఘనంగా జరిగింది. కదిరి గేట్ వద్దనున్న చేనేత కార్మికుడి విగ్రహం వద్ద సీపీఐ నాయకులు ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు రమణ, సీపీఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, చేనేత సంఘం నాయకులు వెంకటనారాయణ, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

కదిరి పట్టణం: కార్మికుల హక్కులను సాధించడంలో ఏఐటీయూసీ విశేష కృషి ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్ అన్నారు. ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కదిరిలో జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మదనాయక్, పవన్, కదిరప్ప, ఆదెప్ప, రమణ, మహేంద్ర, ఈశ్వరయ్య, శ్రీరాములునాయుడు పాల్గొన్నారు.

ఎనిమిది మంది బైండోవర్!

రామగిరి: మండలంలోని గంతిమర్రి గ్రామంలో వాల్మీకి, శ్రీకృష్ణ విగ్రహాల ఏర్పాటుపై రెండు కులాల మధ్య నెలకొన్ని వివాదం నేపథ్యంలో ఘర్షణలు జరగకుండా ఇరువర్గాలకు చెందిన 8 మందిని బైండోవర్ చేసినట్లు రామగిరి పోలీసులు తెలిపారు. గ్రామాల్లో తలెత్తి చిన్న విషయాలను పెద్దవి చేయకుండా సామరస్యంగా పరిష్కరించుకోవాలని తహసీల్దార్ సూచనలు చేశారు.

ప్రధాన కూడలిని శుభ్రపరిచారు

మురుగు తొలగించిన తర్వాత..

తలుపుల, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దన్నవారిపల్లి ప్రధాన కూడలిలో గత కొన్నేళ్లుగా కుప్పకూడుతున్న మురుగును అధికారులు ఎట్టకేలకు తొలగించారు. 'వీధులు శుభ్రం చేయరూ..' శీర్షిక గత నెల 31వ తేదీన 'ఈనాడు'లో చిత్రకథనం ప్రచురితమైంది. అధికారులు స్పందించి శుభ్రం చేయించారు. మురుగును స్థలం విషయంలో గ్రామంలో ఫ్లెక్సీ నెలకొంది. ఆ స్థలం కోసం గతంలో రెండు హత్యలు కూడా జరిగాయి. శుక్రవారం మురుగును తొలగించే క్రమంలో రెండు వర్గాల మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. అధికారులు జోక్యంతో సద్దుమణిగింది.

దర్గా కమిటీ మేనేజరుగా మాణిక్యం బాబా నియామకం

దర్గాలో పూలు సమర్పిస్తున్న మాణిక్యం బాబా తదితరులు

కొత్తచెరువు: కొత్తచెరువు మస్తాన్‌వలి దర్గా కమిటీ మేనేజరుగా మాణిక్యం బాబాను నియమిస్తూ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. సుదీర్ఘ కాలంగా ముతవల్లి, దర్గా కమిటీ మేనేజరుగా కొనసాగిన అతా ఉర్ రహమాన్ నాలుగు నెలల క్రితం రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో కోట్ల విలువైన షాపింగ్ కాంప్లెక్స్, ఆస్తులు ఉన్న దర్గాకు ముతవల్లి, మేనేజరు స్థానానికి ఇరువర్గాల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. రాష్ట్ర వక్ఫ్ బోర్డు అధికారులు విచారించి మాణిక్యం బాబాను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం మాణిక్యం బాబా ముస్లిం జమాత్‌తో కలిసి దర్గాలో ప్రార్థనలు చేశారు. తరువాత నాలుగు రోడ్ల కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. నియామకానికి తోడ్పడిన ఎమ్మెల్యే సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా నెట్టికంటయ్య రాజగోపురాల కలశ ప్రతిష్ఠోత్సవం

ఊరేగింపుగా కలశాలను తీసుకెళ్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయ రాజగోపురాలకు శిఖర కలశాల ప్రతిష్ఠోత్సవం వైభవంగా జరిగింది. గోవిందా..గోవిందా... జై శ్రీరామ... ఆంజనేయుల నామస్మరణలతో కలశాలను ప్రతిష్ఠించారు. స్వామి సన్నిధిలో మూడు రోజులుగా కలశ ప్రతిష్ఠ మహోత్సవాలు, యాగశాలలో విశేష పూజలు చేశారు. మూడోరోజు శుక్రవారం ఉదయం యాగశాలలో హోమాలు, మహాపూర్ణాహుతి నిర్వహించారు. ఉదయం 11.11 గంటలకు వేదపండితులు, అర్చకుల సమక్షంలో ఉత్సవాలు కొనసాగాయి. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మంగళవాయిద్యాలతో యాగశాల నుంచి వెళ్లి తూర్పు రాజగోపురంపై కలశాన్ని ప్రతిష్ఠించారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూరరెడ్డి, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, మాజీ మంత్రి పల్లెరాఘునాథ్‌రెడ్డి ఆలయానికి చేరుకుని కలశాల ప్రతిష్ఠాపనలో పాల్గొని స్వామికి విశేష పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ఆలయా నిర్మాణానికి దాతలు ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు కూచిపూడి నృత్యాలతో అలరించారు. ఆలయా డిప్యూటీ కమిషనర్ విజయరాజు, అధికారులు, సిబ్బంది, ప్రముఖులు పాల్గొన్నారు.

49 ప్రైవేట్ ట్రావెల్ బస్సులపై కేసులు

లక్ష్మీనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: కర్నూలు వద్ద ఇటీవల జరిగిన బస్సు ప్రమాద సంఘటనలో పెద్దఎత్తున ప్రాణ నష్టం జరగటంతో రవాణాశాఖ అధికారులు ప్రైవేట్ ట్రావెల్ బస్సులపై కొరడా ఝులిపిస్తున్నారు. ఇందులో భాగంగా ఏడు రోజుల వ్యవధిలో అనంతపురం జిల్లా రవాణాశాఖ అధికారులు జిల్లావ్యాప్తంగా 114 ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేయగా వాటిలో నిబంధనలు పాటించని 49 బస్సులపై కేసులు నమోదు చేసినట్లు డీటీసీ వీర్రాజు వెల్లడించారు. రోడ్డు భద్రత నియామకాలకు విరుద్ధంగా నడుపుతున్న రెండు బస్సులను సీజ్ చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో సీట్ ఆల్ట్రేషన్స్, ఫైర్ డిటక్షన్ అలారమ్స్, అగ్నిప్రమాద నియంత్రణ పరికరాలు, ఎమర్జెన్సీ ఎగ్జిట్ పనితీరు సక్రమంగా పనిచేస్తోందా? లేదా? అనే అంశాలను పరిశీలించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వారం రోజుల తరువాత జిల్లావ్యాప్తంగా ఉన్న 680 ప్రైవేట్ స్కూల్ బస్సులను తనిఖీ చేస్తామని తెలుపుతూ సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేసామని డీటీసీ తెలిపారు.

ప్రసంగిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు

చట్టాలపై పట్టు సాధిస్తేనే న్యాయవిద్యార్థికి భవిత

ఎస్కేయూ, న్యూస్‌టుడే: ప్రతి న్యాయ విద్యార్థి చట్టాలపై పట్టు సాధించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు పేర్కొన్నారు. విజయనగర న్యాయ కళాశాలలో నూతన విద్యాసంవత్సరం ప్రారంభోత్సవం సందర్భంగా 'గేట్‌వే సెలబ్రేషన్స్ న్యూవేవ్' అనే పేరుతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ప్రసంగిస్తూ విషయ పరిజ్ఞానంతోపాటు భాషపై పట్టు ఉండాలన్నారు. ఎదుటి వ్యక్తికి అర్థమయ్యేలా ఎలా చెప్పాలో విద్యార్థులకు వివరించారు. న్యాయస్థానంలో వినియోగించే ప్రతి పదానికి అర్థాలు, నానార్థాలు తెలుసుకోవడంతోపాటు తమ జ్ఞానాన్ని ఏ సందర్భంలో వినియోగించాలో లౌక్యాన్ని తెలియజేశారు. అదనపు న్యాయమూర్తి సత్యవాణి, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుడు రామిరెడ్డి, కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ రాఘవేంద్రచార్ పాల్గొన్నారు.

కడపకు వెళ్లే క్రికెట్ జట్టుతో సంఘం సభ్యులు

ఎట్టకేలకు అండర్-14 క్రికెట్ జట్టు ఎంపిక

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: సౌత్‌జోన్ అంతర్ జిల్లా అండర్-14 క్రికెట్ పోటీల్లో పాల్గొనే జిల్లా క్రికెట్ జట్టుకు ఎట్టకేలకు ఎంపిక చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ జట్టు ఎంపిక ప్రక్రియ 3 నెలలు కొనసాగించడం పట్ల విమర్శలు వెల్లువెత్తాయి. స్పందించిన జిల్లా క్రికెట్ సంఘం సభ్యులు సెలెక్షన్ కమిటీపై ఒత్తిడి తెచ్చి ఎంపిక ప్రక్రియను పూర్తిచేశారు. సాధన పోటీల్లో చూపిన ప్రతిభ ఆధారంగా ఆచితూచి జట్టును ఎంపిక చేశారు. వివిధ వర్గాల నుంచి వచ్చిన సిఫార్సులను పక్కనబెట్టి నైపుణ్యానికే పెద్దపీట వేశారు. కొందరు తల్లిదండ్రులు అసంతృప్తి చెందినా సభ్యులు ఏం చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఎంపికైన జట్టు వివరాలను జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి భీమలింగారెడ్డి ప్రకటించారు.

జట్టు వివరాలు ఇలా...

యు.బురానుద్దీన్, మన్నన్, హేమచంద్రా నాయక్, ఆహిల్‌రాజా, ఎన్.ప్రణధీర్, పంకజ్ మీనా, మోక్షనతేజ్, వై.కుశ్వంత సాయికృష్ణ, కేబీ రాహిత్ రెడ్డి, వై.కార్తీక్‌సాయి, గౌతం ఆదిత్య, దేవస్కంద, బీవీ జశ్వంతసాయి, రోహితేశ్వర్ రాజ్, టెడ్రిక్ విక్రాంత్, కె.రోహిత్. జట్టుకు శిక్షకుడిగా అహ్మద్ రఫీని నియమించారు.

గాలిమరల వాహనం.. సాంకేతిక లోపం

లాలేపల్లిక్రాస్(చిలమత్తూరు), న్యూస్‌టుడే: బెంగళూరు నుంచి తాడిపత్రికి వెళ్లే గాలిమరల లారీ శుక్రవారం లాలేపల్లిక్రాస్ సమీపంలోకి రాగానే ఒక వైపునకు వాలిపోయింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. విద్యుత్తు (గాలిమరలు) తయారు చేసే యంత్రాలు ఐదు లారీల్లో బెంగళూరు నుంచి తాడిపత్రికి బయలుదేరాయి. ఓ లారీలో సాంకేతిక లోపం రావడంతో ఒక్కసారిగా పక్కకు ఒరిగిపోయింది. ఇంజిన్ డివైడర్ సమీపంలో ఉంటే వెనుకవైపు భాగం రోడ్డు పక్కన ఉన్న పొలాల్లోకి వెళ్లిపోయింది. దీంతో రెండు వైపులా వాహనదారులు వెళ్లడానికి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం జరిగితే రాత్రి 8.30 గంటల వరకు తీయకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. రెండు వైపులా రావాల్సిన వాహనాలు ఒకే వైపు వదలడంతో ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో ఒక ఐచర్, కారు ఢీకొన్నాయి. బరువు ఎక్కువగా ఉండటంతో వాటిని తీయడానికి స్థానికంగా ఉన్న పెద్ద వాహనాలు వెళ్లినా సరిపోకపోలేదు. రాత్రి 8.30 వరకు కూడా ఐదు లారీలు అలాగే జాతీయ రహదారిపై ఉండిపోయాయి.

ముగిసిన ఎస్‌జీఎఫ్ క్రీడాపోటీలు

జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో వ్యాయామ ఉపాధ్యాయులు

కదిరి గ్రామీణం: ఎంపికైన విద్యార్థులు

కదిరి: పట్టణంలో మూడు రోజులుగా జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు శుక్రవారంతో ముగిశాయి. శుక్రవారం డిగ్రీకళాశాల మైదానంలో అథ్లెటిక్స్ పోటీలు జరిపారు. ఇందులో 100, 200, 400, 800, 1500 మీటర్ల పరుగు పందెం, డిస్కస్‌త్రో, షాట్‌పుట్, జావెలిన్‌త్రో పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రథమ, ద్వితీయ స్థాయిల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు జిల్లా పోటీలకు వెళ్తారని డివిజన్ కోఆర్డినేటర్ లస్కర్‌నాయక్ తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు వెంకటాచలంను పీడీలు సన్మానించారు.

కదిరి గ్రామీణం: మండల పరిధిలోని హరీష్ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఎమ్మెస్ కిరణ్ తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా పట్టణ పరిధిలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో విద్యార్థులు సత్తా చాటారు. షటిల్‌లో నరసింహమూర్తి, మనోజ్‌కుమార్, హృతిక, వాలీబాల్‌లో నరేంద్ర యాదవ్, ఖోఖో మనోజ్, మోక్షిత, 400 మీటర్ల రిలే ప్రీతమ్ సింగ్, 400 మీటర్ల పరుగు పందెం నరేంద్ర యాదవ్, షాట్‌పుట్ మోక్షిత్ నాయక్ ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయుడు ఖాదర్ వలి, సిబ్బంది అభినందించారు.

ఓబుళదేవరచెరువు: మండలకేంద్రంలోని రెయిన్‌బో పాఠశాల విద్యార్థులు ఓడీసీలో జరిగిన మండలస్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చూపి, డివిజన్ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ జయసింహారెడ్డి తెలిపారు. బాలికల అండర్-17 ఖోఖో విభాగంలో ఐదుగురు, అండర్-14 కబడ్డీలో ఒకరు, ఖోఖో విభాగంలో ఒకరు, అథ్లెటిక్స్ అండర్-17 రన్నింగ్, జావెలిన్‌త్రో, లాంగ్‌జంప్, షార్ట్‌పుట్ పోటీల్లో ఒక్కొక్కరు చొప్పున, బాలురు అండర్-17 విభాగంలో ఖోఖో 5 మంది, బ్యాడ్మింటన్ ఇద్దరు, చెస్‌లో ఒకరు, కబడ్డీలో ఒకరు, అండర్- 17 విభాగంలో రన్నింగ్‌లో ఇద్దరు, జావెలిన్‌త్రో ఒకరు, లాంగ్‌జంప్‌లో ఒకరు ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు.

ఓవరాల్ ఛాంపియన్స్ కొత్తచెరువు, నల్లమాడ విద్యార్థులు

కొత్తచెరువు: పుట్టపర్తి డివిజన్ స్థాయి స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ బాలుర విభాగంలో కొత్తచెరువు, బాలికల విభాగంలో నల్లమాడ విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్స్‌గా నిలిచినట్లు ఫిజికల్ డైరెక్టర్లు వెంకటేష్, రామకృష్ణ, రామ్మోహన్, సూర్యనారాయణమ్మ తెలిపారు. కొత్తచెరువు బాలుర ఉన్నత పాఠశాలలో అథ్లెటిక్స్, యోగా, షటిల్ బ్యాడ్మింటన్, చెస్ డివిజన్ స్థాయి పోటీలను హెచ్ఎం గోపాల్, త్రిమూర్తి, విశ్వేశ్వరరావు ప్రారంభించారు. పుట్టపర్తి, కొత్తచెరువు, ఓడీసీ, నల్లమాడ, బుక్కపట్నం, గోరంట్ల మండలాల నుంచి 400 మంది విద్యార్థులు డివిజన్ పోటీలకు హాజరయ్యారు.

బాలుర పరుగు పోటీ

అండర్ 14, 17 విభాగాల్లో బాలురు, బాలికలకు అథ్లెటిక్స్ హైజంప్, లాంగ్ జంప్, జావెలిన్ త్రో, షార్ట్‌పుట్, 100, 200, 400 పరుగు పోటీలు హోరాహోరీగా సాగాయి. డివిజన్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు.

బొలెరో వాహనం బోల్తా.. కూలీ దుర్మరణం

రాజన్న

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: నిత్యం కూలీకి వెళ్తే తప్ప కుటుంబం గడవని పరిస్థితి వారిది. రోజు మాదిరిగానే కూలికి వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో శెట్టూరుకు చెందిన రాజన్న(38) దుర్మరణం చెందాడు. శుక్రవారం శెట్టూరుకు చెందిన రాజన్న, సావిత్రి, మంజు, బ్రహ్మసముద్రం మండలం ఎర్రప్పదొడ్డి గ్రామానికి చెందిన శివకృష్ణ, గీత, జయమ్మలు కూలి పనికి బయలుదేరారు. గోళ్ల వద్దకు చేరుకోగానే వాహనం టైర్ పంక్చర్ కావడంతో అదుపుతప్పి రోడ్డు పక్కన గుంతలో బోల్తాపడింది. కూలీ రాజన్న అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఐదుగురు కూలీలతోపాటు డ్రైవర్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఇందులో మంజప్ప పరిస్థితి విషమంగా ఉంది. మెరుగైన చికిత్స నిమిత్తం డ్రైవర్ శంకర్, శివకృష్ణలను చికిత్స నిమిత్తం అనంతపురం తరలించారు. గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాక్టర్ ఢీకొని మహిళ మృతి

నాగలక్ష్మి

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం పట్టణంలోని గాంధీపార్కు వద్ద ప్రధాన రహదారిపై శుక్రవారం రాత్రి ట్రాక్టర్ ఢీకొని నాగలక్ష్మీ(65) అనే మహిళ మృతి చెందింది. బిల్వంపల్లికి చెందిన నాగలక్ష్మీ పని నిమిత్తం ధర్మవరం వచ్చింది. తిరిగి స్వగ్రామానికి వెళ్లేందుకు ఆటో కోసం మార్కెట్ ఆటో స్టాండ్ వద్దకు కాలినడకన వెళుతుండగా ట్రాక్టర్ వేగంగా వచ్చి ఢీకొంది. ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

గర్భం దాల్చిన బాలిక

గార్లదిన్నె, న్యూస్‌టుడే: గార్లదిన్నె మండలంలోని ఓ గ్రామంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న బాలిక గర్భం దాల్చింది. సమీప బంధువు బాలికను ప్రేమ పేరుతో మాయమాటలతో లోబర్చుకొన్నట్లు తెలిసింది. ఈవిషయం బయటకు పొక్కనీయకుండా అధికారులు గోప్యంగా ఉంచినట్లు సమాచారం. బాలిక అనంతపురంలోని ఓ కళాశాలలో చదువుతోంది. ఈవార్త శుక్రవారం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టింది. సమాచారం అందుకున్న పోలీసులు క్షేత్రస్థాయిలో దర్యాప్తు చేపట్టారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ఉరవకొండ, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలు, అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఉరవకొండ మండలంలో చోటుచేసుకుంది. నెరమెట్లకు చెందిన మంజునాథ్‌రెడ్డి(40) మూడు ఎకరాల సొంత పొలంతో పాటు మరింత కౌలుకు తీసుకుని మిరప సాగు చేశాడు. రెండు మూడేళ్లుగా వరుస నష్టాలు రావడంతో రూ.11 లక్షలు అప్పులు అయ్యాయి. దీనికితోడు ఇంట్లో కుటుంబ కలహాలు ఏర్పడ్డాయి. దీంతో మనోవేదనకు గురైన ఆయన గురువారం రాత్రి పొద్దుపోయిన తరువాత ఇంటిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం ఉదయం గుర్తించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుని తండ్రి ఆనంద్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పుట్టపర్తిలో రైల్వే ఉద్యోగి..

కొత్తచెరువు, న్యూస్‌టుడే: పుట్టపర్తి ప్రశాంతి రైల్వేస్టేషన్ క్వార్టర్స్‌లో రైల్వే ఉద్యోగి అనిల్‌కుమార్ నాయక్ (38) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పెనుకొండ మండలం మంగాపురం తండాకు చెందిన శ్రీరాములునాయక్ కుమారుడు అనిల్‌కుమార్ రైల్వే ట్రాక్‌మెన్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. స్టేషన్‌లోని క్వార్టర్‌లో భార్య అనితాబాయి, ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటున్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో భర్తతో గొడవపడిన భార్య రెండు రోజుల కిందట పుట్టింటికి వెళ్లింది. మనస్తాపం చెందిన అనిల్ రాత్రివేళ ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం ఉదయం విధుల్లోకి రాకపోవడంతో సహచర ఉద్యోగులు వెళ్లి చూడగా ఉరికి వేలాడుతూ కనిపించాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. రెండు రోజుల కిందట ఇదే క్వార్టర్స్‌లో ధనుంజయ్ అనే రైల్వే ఉద్యోగి మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రైల్వే క్వార్టర్స్‌లో వరుసగా బలవన్మరణాలకు పాల్పడటం చర్చనీయాంశంగా మారింది.

తల్లిదండ్రులు మందలించారని యువకుడు..

అనంత నేరవార్తలు: అనంతపురం గ్రామీణంలోని తాటిచెర్ల గ్రామానికి చెందిన సాయికుమార్ (22) ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతడు కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. తల్లి, తండ్రి పలుమార్లు మందలించినా తాగడం మానుకోలేదు. గురువారం కూడా మరోసారి మందలించారు. మనస్తాపానికి గురై పురుగుమందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. మృతుని శంకరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

FOR SALE

మంచి రన్నింగ్‌లో గల She Needs లేడీస్‌వేర్ షాపు స్టాక్, ఫర్నిచర్‌తో కలిపి పాతవూరు, అనంతపురం నందు అమ్మకానికి కలదు. సెల్: 9642965474

EDUCATION

DMLT 2 సం|| కోర్సుకు అడ్మిషన్లు జరుగుచున్నవి. కొన్ని సీట్లు మాత్రమే కలవు. Q: ఇంటర్ (ఏగ్రూప్‌కైనా) SEEDS కాలేజ్, కమలానగర్, ATP. 9440255034.

REAL ESTATE

PROPERTY FOR SALE

Urgent Sale Brand New 4 Star FC Hotel 27 Cr Tourism Hotspot Alleppey Kerala. ✆ 7034608000, 8848252330.

TO LET

అనంతపురం, వేణుగోపాల్ నగర్, సాయిబాబాగుడి వెనుకవీధి, పెంట్‌హౌస్ (2nd Floor, 1BHK) ఈస్ట్ ఫేసింగ్ బాడుగకు కలదు. సంప్రదించండి. 9493832318.

JOBS

బెంగుళూరులోని ప్రముఖ ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు. జీతం: 21,000, అర్హత: ఇంటర్, డిగ్రీ, బీజీ, వివరాలకు: టీజీర్ ఇన్ఫో సొల్యూషన్స్, BTM లేఔట్ 1st స్టేజ్, బెంగుళూరు. Ph/ వాట్సాప్: 97392 11135, 95136 13535. ఇంటర్వ్యూకి ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్స్, పాన్‌కార్డ్, ఆధార్ 1 సెట్ జిరాక్స్ & 3 ఫోటోలతో రావాలి.

అకౌంటెంట్ కావలెను. అనంతపురము స్వచ్ఛందసేవా సంస్థలో పనిచేయటం కోసం అనుభవం కలిగిన వ్యక్తులు అకౌంటెంట్‌గా కావలెను. మూడు సంవత్సరాలు పనిచేసిన అనుభవం కలిగి ఉండాలి. అలాగే ట్యాలి (Tally) పరిజ్ఞానం, కంప్యూటర్ పరిజ్ఞానం మరియు ఇంగ్లీష్ పరిజ్ఞానం మరియు క్వాలిఫికేషన్ B.Com లేదా ఏదైన డిగ్రీ తప్పనిసరిగా ఉండాలి. పనిచేయవలసిన స్థలము అనంతపురము. దరఖాస్తులు పై తెలిపిన పూర్తి వివరాలతో పంపవలెను Mail Id: ngo.jobs.atp@gmail.com. Ph: 08554 242456.

ప్రముఖ కంపెనీలో స్కానింగ్ కోసం అభ్యర్థులు అవసరం. అర్హత: ఇంటర్/ ఏదైనా, డిగ్రీ, ధర్మవరం. Ph: 7639430742.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించే సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు: 8008709784

ప్రకటనలపై జీ.ఎస్.టి. 5% వర్తించబడును

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం • కదిరి •రాప్తాడు

కృష్ణమ్మ కరుణిస్తేనే సస్యశ్యామలం

అన్ని చెరువులు, కుంటలను నింపాలని రైతుల వేడుకోలు

తలుపుల, న్యూస్‌టుడే: తలుపుల మండలంలో 3 చిన్ననీటిపారుదల చెరువులు, 87 పంచాయతీరాజ్ చెరువులు, కుంటలు ఉన్నాయి. వీటన్నింటిని కృష్ణాజలాలతో నింపితే మండలం సస్యశ్యామలంగా మారడమే కాక, పట్టణాలకు వలస వెళ్లిన రైతులు తిరిగి చ్చే అవకాశం ఉందని స్థానికులు కోరుతున్నారు. 2008లో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హంద్రీనీవా కాలువను వంకర్లు తిప్పి నీరు ఎటు వెళ్లినా పులివెందులకు ప్రయోజనం ఉండేలా నిర్మించారు. దీంతో సగం నీరు పులివెందులకే చేరుతున్నాయి. ఇప్పటి వరకు మండలంలో రెండు చెరువులకు మాత్రమే నింపగలిగారు.

ఎర్రచెరువుకు చేరని జలాలు

హంద్రీనీవా కాలువకు కిలోమీటరు దూరంలో ఉన్న ఎర్రచెరువుకు కృష్ణాజలాలు చేరడం లేదు. చెరువులకు నీరందించే సహజ సిద్ధంగా ఉన్న వంకలు హంద్రీనీవా కాలువ కన్నా కాస్త ఎత్తులో ఉండటంతో ఆ చెరువుకు నీరు ఇవ్వడం కష్టంగా మారిందని సంబంధిత అధికారులు చెబుతున్నారు. ఇలా ఒకటి రెండు కాదు పదుల సంఖ్యలో చెరువులు ఉన్నాయి. వాటన్నిటిని గుర్తించి పంపింగ్ ద్వారా నీరందించాలని రైతులు కోరుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శనివారం తలుపుల మండలంలో పర్యటించనున్న నేపథ్యంలో ఆ దిశగా స్పందించి చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకొంటున్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

ముదిగుబ్బ: మొంథా తుపాను వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, మొక్కజొన్న కొనుగోలుకు కేంద్రాలు ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని జిల్లా రైతుసంఘం ప్రధాన కార్యదర్శి పెద్దన్న, జిల్లా అధ్యక్షుడు హరి డిమాండ్ చేశారు. శుక్రవారం ముదిగుబ్బలో వారు మాట్లాడుతూ.. ముదిగుబ్బలో ప్రధానంగా చుక్కల భూముల సమస్య ఉందని, కూటమి ప్రభుత్వం పరిష్కారం చూపాలన్నారు. హంద్రీనీవా ద్వారా అన్ని చెరువులకు నీరు నింపాలని కోరారు. అనంతరం రైతుసంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా పోతలయ్య, సహాయ కార్యదర్శిగా ఖాదర్‌వలి, ఇతర కార్యదర్శులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి వెంకటేష్, ఆవాజ్ కమిటీ సభ్యుడు బాబ్జాన్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **S.VEERAMMA** D/o SAKE BOMMAIAH, Resident of Door No. 1-78-B, Subbaraopeta Village and Post, Dharmavaram Mandal, Sri Sathyasai District - 515672. QUALIFICATION 5th class student, My name is mentioned in school record, Birth certificate is **Sake Deepika** and my name mentioned in Aadhar card no 976375958415 is **S.VEERAMMA** But my actual name is **SAKE DEEPIKA** is correct and change of my name as **Sake Deepika** for all purpose.

సీఎం పర్యటన జయప్రదం చేద్దాం

తనకల్లు, న్యూస్‌టుడే: తలుపుల మండలంలోని పెద్దన్నవారిపల్లిలో శనివారం సీఎం చంద్రబాబు పర్యటనను జయప్రదం చేయాలని తెదేపా మండల కన్వీనర్ రెడ్డిశేఖర్‌రెడ్డి, జనసేన మండల కన్వీనర్ కేవీ రమణ పిలుపునిచ్చారు. కూటమి నాయకులు, కార్యకర్తలు ఉదయం 9 గంటలకు పెద్దన్నవారిపల్లికి చేరుకోవాలని కోరారు.

పంటలకు నత్తల బెడద

ఆందోళనలో అన్నదాతలు

బీడుగా మారిన నంద్యాలచిక్కుడు పంట | పొలంలో నత్తలు

తనకల్లు, న్యూస్‌టుడే: పంటల సాగులో ఆరుగాలం శ్రమించిన రైతులకు ధరలు గిట్టుబాటు కాక నష్టాలు చవి చూస్తుండే.. మరోపక్క వాతావరణం మార్పులతో కష్టాలు తప్పడం లేదు. ఇవి చాలదన్నట్లు పంటలపై నత్తలు దాడి చేసి తినేస్తుండటం మరింత నష్టం కలిగిస్తోంది. తనకల్లు మండలంలో టమాట, మొక్కజొన్న, చిక్కుడు, వంగ, మిరప వంటి పంటలు 3,500 ఎకరాల్లో, వేరుసెనగ 700 ఎకరాల్లో సాగవుతోంది. మొక్క దశలో ఉన్న పంటలను నత్తలు ఆశించి తినేస్తున్నాయి. దీంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారు. గత్యంతరం లేక తిరిగి మొక్కలు నాటుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

అధిక భారం

నత్తలు పగలు మల్చింగ్‌షీట్, రాళ్లు, గడ్డి కింద చేరి విశ్రాంతి తీసుకుంటూ రాత్రి సమయంలో మొక్కలను తినేస్తున్నాయి. పెద్దమొక్కలను ఆశించకుండా నాటిన 20 రోజులలోపు పంటపై దాడి చేస్తుండడంతో వాటిని చంపలేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చేసేది లేక మళ్లీ మొక్కలు తెచ్చుకొని నాటుకోవాల్సి వస్తుండటంతో అధిక భారం పడుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మందు పిచికారీ చేస్తే ప్రయోజనం

ఉద్యాన పంటలపై నత్తలు ఎక్కువగా దాడి చేస్తున్నాయి. నీరు నిల్వ ఉంటూ చలటి వాతావరణం ఉన్న ప్రదేశాల్లో పంటలను ఆశించి తినేస్తున్నాయి. నివారణకు కాపర్ సల్ఫేట్ మందును 250 గ్రాములు ఎకరా విస్తీర్ణంలో పిచికారీ చేయాలి లేదా ఉప్పు కలిపిన నీటిని మొక్కలపై పడకుండా పిచికారీ చేస్తే ప్రయోజనం ఉంటుంది. గ్రామసభలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పిస్తాం. నత్తల నుంచి రక్షణ పొందేలా గ్రామసభలు నిర్వహిస్తాం. **- లావణ్య, ఉద్యానశాఖ అధికారిణి**

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda | బ్యాంక్ ఆఫ్ బరోడా | జోనల్ ఆఫీస్ హైదరాబాద్

3-6-289, మొదటి అంతస్తు, కరీం మంజిల్, ఓల్డ్ ఎంఎల్ఎ క్వార్టర్స్ రోడ్, హైదర్‌గూడ, హైదరాబాద్, తెలంగాణా-500029, ఫోన్: 040-23287211/244/262

లీజుపై ఆవరణ కొరకు ప్రకటన

బ్యాంక్ ఆఫ్ బరోడా, జోనల్ ఆఫీస్, హైదరాబాద్ వారు ఆంధ్రప్రదేశ్ లోని శ్రీ సత్య సాయి జిల్లా, పెద్దన్నవారిపల్లి నందు తమ బ్రాంచ్‌ను ఏర్పాటు చేయుటకు గ్రౌండ్ ఫ్లోర్ 1000 చ॥అ॥లు - 1330 చ॥అ॥లు కార్పెట్ ఏరియా కలిగిఉన్న యజమానులు / పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్స్ నుండి ఆఫర్లను ఆహ్వానిస్తున్నారు. ... 21-11-2025 ...

సం/-జనరల్ మేనేజర్, జోనల్ ఆఫీస్, హైదరాబాద్

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: కనగానపల్లిలో ప్రతి శుక్రవారం నిర్వహించే వారపు సంత రోడ్డుకు ఇరువైపులా నిర్వహించడం వల్ల వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. **- శ్రీనివాసులు, స్థానికుడు**

సమాధానం: రోడ్డుకు ఆనుకొని దుకాణాలు ఏర్పాటు చేయకుండా చర్యలు చేపడతాం. **- జయచంద్ర, పంచాయతీ కార్యదర్శి**

సమస్య: మండలంలోని ముత్తవకుంట్లలో నిర్మించిన సచివాలయం చుట్టు ముళ్లపొదలు, పిచ్చి మొక్కలు పెరిగి కళావిహీనంగా మారింది. **- ఆంజనేయులు, మాజీ సర్పంచి, ముత్తవకుంట్ల**

సమాధానం: ముళ్లపొదలను, పిచ్చి మొక్కలను తొలగిస్తాం. **- కరుణాకర్, పంచాయతీ, కార్యదర్శి**

– న్యూస్‌టుడే, కనగానపల్లి

ఇందిరాగాంధీ సేవలను స్మరించుకుందాం

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలను గుర్తు చేసుకుందామని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా కదిరిలో కాంగ్రెస్ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఇందాదుల్లాఖాన్, మోహన్‌గాంధీ, అష్రఫ్, బాబా, షౌకత్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

ఫారంపాండ్లు, ప్యాక్‌హౌస్‌లకు దరఖాస్తులు

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం నియోజకవర్గ రైతులు ఫారంపాండ్స్, ప్యాక్ హౌస్ పథకాలకు నవంబరు 5లోపు దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ఎస్‌కేల్లో దరఖాస్తులు అందజేయాలని పేర్కొన్నారు. ప్యాక్‌హౌస్‌కు 50 శాతం రాయితీ ఉంటుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

అమడగూరు(ఓబుళదేవరచెరువు), న్యూస్‌టుడే: మండలంలోని లోకోజుపల్లిలో అభయాంజనేయస్వామి గుడి నిర్మాణానికి శుక్రవారం గ్రామస్థుల సహకారం, దాతల సాయంతో భూమిపూజ చేశారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ హోమం నిర్వహించారు. దాతలు అందించిన సాయం రూ.2 కోట్లకుపైగా గుడి నిర్మాణానికి ఖర్చు వెచ్చించి, నిర్మాణం చేపట్టనున్నట్లు గ్రామస్థులు తెలిపారు.

అక్రమాలకు పాల్పడితే చర్యలు

బత్తలపల్లి, న్యూస్‌టుడే: ఉపాధి హామీ, తదితర పనులపై అవినీతి, అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని జడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ అధికారులకు హెచ్చరించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయాన్ని ఆమె తనిఖీ చేశారు. ఉపాధి పనులపై ఎంపీడీఓ నరసింహానాయుడుతో ఆరా తీశారు. హౌసింగ్ అధికారులతో సమీక్షించారు. ఈఓఆర్డీ క్రిష్టప్ప, అధికారులు విశ్వనాథ్, అశోక్ పాల్గొన్నారు.

రైతులకు అండగా నిలవాలి

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: బాహ్యావలయ రహదారి ప్రాంతంలో పవర్‌గ్రిడ్ విద్యుత్తు స్తంభాల ఏర్పాటు విషయంలో రైతులకు న్యాయం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం సీపీఐ కార్యాలయంలో రైతులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. పవర్‌గ్రిడ్ విద్యుత్తు స్తంభాల ఏర్పాటు విషయంలో గుత్తేదారుడు, అధికారులు రైతులను గందరగోళానికి గురి చేస్తున్నారని ఆరోపించారు. పొలాలు కోల్పోతున్న రైతులకు సీపీఐ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

అవినీతి రహిత సమాజమే ధ్యేయం

నంబూలపూలకుంట, న్యూస్‌టుడే: అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పవర్ గ్రిడ్ మేనేజర్ భానూప్రకాష్, డిప్యూటీ జనరల్ మేనేజర్ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఎన్పీకుంట మండలంలోని సోలార్ పార్క్ వద్ద ప్రదర్శన చేశారు.

ప్రభుత్వ ఆసుపత్రి కిటకిట

నల్లమాడ, న్యూస్‌టుడే: నల్లమాడలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి రోగులతో కిటకిటలాడుతోంది. ఇటీవల కురిసిన వర్షాలకు విషజ్వరాలు వ్యాప్తి చెందాయి. జ్వరపీడితులు, ఇతర రోగాలతో బాధపడుతున్న వారు ఆసుపత్రికి వైద్యసేవల కోసం వస్తున్నారు. వీరిలో 50 సంవత్సరాలు పైబడినవారే ఎక్కువగా ఉన్నారు.

దేశ సమైక్యతకు ప్రతీక సర్దార్ పటేల్

ధర్మవరంలో ఐక్యతా ర్యాలీలో పాల్గొన్న సందిరెడ్డి, శ్రీనివాసులు, జీఎం శేఖర్, హరీష్, విద్యార్థులు

ధర్మవరం, న్యూస్‌టుడే: దేశ ఐక్యతకు ప్రతీక సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అని భాజపా రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్, మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్ అన్నారు. శుక్రవారం పట్టణంలో పటేల్ జయంతి పురస్కరించుకొని ఐక్యత ర్యాలీ నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, భాజపా శ్రేణులు ర్యాలీలో పాల్గొన్నారు. పొట్టిశ్రీరాములు కూడలి వద్ద నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు పటేల్ సేవలను కొనియాడారు. జాతీయ నాయకుల వేషధారణల్లో విద్యార్థులు ఆకట్టుకున్నారు.

ధర్మవరం: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో పటేల్ చిత్రపటానికి డిప్యూటీ తహసీల్దారు ఈశ్వరయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మవరం పట్టణం: గొట్లూరు గ్రామంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాతో వీధుల్లో ర్యాలీ చేశారు. పటేల్ చిత్రపటానికి నివాళి అర్పించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి, హెచ్‌ఎం జగన్నాథ్, ఎన్ఎస్ఎస్ అధికారి గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ తాగునీరు అందాలన్నదే లక్ష్యం

ఆర్వో ప్లాంటు ప్రారంభంలో గ్రామస్థులు

రామగిరి, న్యూస్‌టుడే : గ్రామాల్లో ప్రజలందరికీ స్వచ్ఛమైన తాగునీరు అందాలన్నదే తమ లక్ష్యమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం అక్కంపల్లి గ్రామంలో పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 75 వేలు నిధులతో శుద్ధజల కేంద్రం ఏర్పాటుచేశారు. ఈ కేంద్రాన్ని శుక్రవారం గ్రామస్థులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. ప్రతి గ్రామానికి తాగునీరు అందించేందుకు తాము కృషి చేస్తున్నామని, కొన్నిచోట్ల మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారని వీటిని పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

విద్యా హక్కు చట్టం సవరణకు డిమాండ్

డీఆర్‌ఓ సూర్యనారాయణరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఫ్యాప్టో నాయకులు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించేలా చట్టంలో మార్పులు తెచ్చేలా కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేయాలని ఫ్యాప్టో నాయకులు కోరారు. శుక్రవారం కలెక్టరేట్లో డీఆర్‌ఓ సూర్యనారాయణరెడ్డికి ఫ్యాప్టో నాయకులు వినతిపత్రం అందజేశారు. ఆర్టీఈ చట్టం, ఎన్‌సీటీఈ మార్గదర్శకాలను అనుసరించి 2010 మునుపు సర్వీసులో నియామకమైన టీచర్లు కూడా టెట్ పరీక్ష పాస్ కావాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు. ఉపాధ్యాయులు సర్వీసులో కొనసాగాలన్నా, పదోన్నతులు పొందాలన్నా.. రెండేళ్లలోపు టెట్ ఉత్తీర్ణత సాధించాలన్న సుప్రీంకోర్టు నిబంధనలతో ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. కొత్తచెరువు మండలం కేశాపురం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు శ్రీనాథ్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫ్యాప్టో ఛైర్మన్ గజ్జల హరిప్రసాద్‌రెడ్డి, కార్యదర్శి గౌస్‌లాజం, యూటీఎఫ్ నాయకులు జయచంద్రారెడ్డి, చంద్ర, ఏపీటీఎఫ్ నాయకుడు హరిప్రసాద్‌రెడ్డి, ఆప్టా వెంకటనాయుడు, యూనియన్ నాయకులు రమణారెడ్డి, శివకుమార్, ప్రకాష్‌రెడ్డి, ఎర్రిస్వామి, సుబ్బారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాజగోపాల్, రాజశేఖర్, రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సేవలకు గుర్తింపుతోనే సంతృప్తి

పదవీ విరమణ ఉద్యోగులకు సన్మానం

కదిరి, న్యూస్‌టుడే: ఉద్యోగ జీవితంలో అందించిన సేవలకు గుర్తింపుతోనే సంతృప్తి లభిస్తుందని విశ్రాంత ఉద్యోగులు తెలిపారు. కదిరి ఆర్టీసీ డిపోలో శుక్రవారం రామచంద్ర, చంద్రహాస్, రామ్మోహన్‌రెడ్డిలు ఉద్యోగ విమరణ చేశారు. ఈ సందర్భంగా వారికి తోటి ఉద్యోగులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకుడు హరిమోహన్ వారిని శాలువా, పూలమాలలతో సత్కరించారు. వారి సేవలను కొనిడాయారు. కార్యక్రమంలో ఎన్ఎంయూఏ నాయకులు ఎన్వీ రమణ, బైరిశెట్టి, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, బాషా, తిరుపాల్‌నాయక్, ఎంఈవో సురేంద్రరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందనలు

వైష్ణవిని సన్మానిస్తున్న విద్యాధికారులు, ఉపాధ్యాయులు

నంబూలపూలకుంట, న్యూస్‌టుడే: నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవంలో భాగంగా నిర్వహించే మాక్ అసెంబ్లీకి ఎన్పీకుంట ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఆర్.వైష్ణవి ఎంపికైనట్లు విద్యాధికారులు గోపాల్‌నాయక్, సుబ్బిరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు మోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పాఠశాలలో కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యార్థినిని ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు శంకర్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, శివయ్య, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

ధర్మవరం, న్యూస్‌టుడే: మండలంలోని సీతారాంపల్లి వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన నాగేంద్ర(36) చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. కనగానపల్లి మండలం దాదులూరు గ్రామానికి చెందిన నాగేంద్ర రోడ్డు దాటుతుండగా ద్విచక్రవాహనదారుడు ఢీకొన్నాడు. తీవ్రంగా గాయపడిన నాగేంద్రను బెంగళూరు తరలించారు. అక్కడ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ధర్మవరం గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నారు.

దాడి ఘటనపై కేసు నమోదు

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవపురం కూడలి వద్ద గురువారం రాత్రి పెద్ద రాజశేఖర్, మహేష్‌పై షహీన్‌షా, అతడి వర్గీయులు దాడి చేశారు. గాయపడిన ఇద్దరిని స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. పెద్దరాజశేఖర్ ఫిర్యాదు మేరకు షహీన్‌షాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశామని వన్‌టౌన్ పోలీసులు తెలిపారు.

దోమల నివారణపై అవగాహన

గాండ్లపెంట, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పాయకట్టులో దోమల అంతం.. అదే మన పంతం కార్యక్రమంలో భాగంగా జిల్లా మలేరియా వైద్యాధికారి ఓబులేసు, మండల వైద్యాధికారి మహేశ్వరమారుతి దోమల నివారణపై అవగాహన కల్పించారు. ఆరోగ్యవంతమైన జీవనానికి శుభ్రత పాటించాలని గ్రామస్థులకు సూచించారు. నివాస ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా డ్రైడే పాటించాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ నగేష్, వైద్యసిబ్బంది విజయ్‌కుమార్, రామాంజనేయులు, గిరిధర్‌రెడ్డి, బాషా, ఉపేంద్రరెడ్డి, శిరీషా, భవానీ తదితరులు పాల్గొన్నారు.

కుక్క దాడిలో ఇద్దరు చిన్నారులకు గాయాలు

గాయపడిన షఫీవుల్లా, జనని

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఇందిరమ్మకాలనీలో శుక్రవారం వీధి కుక్క దాడిలో ఇద్దరు చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. ఇంటి నుంచి వీధిలోకి వెళుతున్న షఫీవుల్లా అనే బాలుడి ఎడమ కాలిపై కుక్క కరవడంతో తీవ్ర గాయమైంది. ఇదే కాలనీలో ఇంటి బయట ఆడుకుంటున్న జనని అనే బాలిక పైన కుక్క దాడి చేసి కరిచింది. ఇద్దరు చిన్నారులు ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాలనీలో వీధి కుక్కల బెడద అధికంగా ఉందని, పురపాలక అధికారులు సరైన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు పేర్కొంటున్నారు.

నిత్యం వెలుగులే..!

శ్రీకేపల్లి మండలంలోని చిన్నప్పేట గ్రామ వీధులలో ఏర్పాటు చేసిన విద్యుత్తు స్తంభాలకు ఎల్‌ఈడీ దీపాలు అమర్చారు. వాటిని పగటి పూట నియంత్రించేందుకు చర్యలు చేపట్టకపోవడంతో పగలు, రాత్రి అనే తేడా లేకుండా కాంతులీనుతున్నాయి. పంచాయతీ విద్యుత్తు బిల్లు అధికమవుతున్న పరిస్థితి. రాత్రి పూట మాత్రమే విద్యుత్తు దీపాలు వెలిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శి సుధాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా మూడో విద్యుత్ లాగి రాత్రి వేళల్లో దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, చెన్నేకొత్తపల్లి**

Andhra Pradesh State Formation Day Greetings to All



THE Raymond SHOP
G.T.Road, Srikakulam,
Ph : 08942-226539, 227539

భయపడాలా.. పాఠం వినాలా..?

నరసన్నపేట మండలం కొత్తపోలవలస ప్రాథమిక పాఠశాల శిథిల స్థితికి చేరి కూలేందుకు సిద్ధంగా ఉంది. ఈ భవనంలో 9 మంది చిన్నారులు బిక్కుబిక్కుమంటూనే చదువు సాగిస్తున్నారు. వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పాఠశాల మరింత అధ్వానంగా మారడంతో పిల్లల్ని బడికి పంపడానికి

తల్లిదండ్రులు జంకుతున్నారు. సర్పంచి పట్ట ప్రభాకరరావు స్పందించి శుక్రవారం నుంచి పంచాయతీ భవనంలో తరగతులు నిర్వహించేలా చర్యలు చేపట్టారు. ఈ విషయమై ఎంఈవో ఉప్పాడ శాంతారావును 'న్యూస్‌టుడే' సంప్రదించగా పాఠశాల పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు.– న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

గండి.. భద్రం సుమండీ..!

ఇచ్ఛాపురం మండలం తేలుకుంచి సమీపంలో తారు రోడ్డు కోతకు గురై ప్రమాదకరంగా మారింది. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రి వేళ ఈ మార్గంలో ప్రయాణించే వారు అజాగ్రత్తగా

ఉంటే ప్రమాదం తప్పదు. అదుపు తప్పితే పంట కాలువలోకి వెళ్లిపోతారు. రెండేళ్లుగా అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ జేఈ విక్రమ్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

ఎన్ఆర్ఐ ఔదార్యం

రూ. 25 లక్షల విలువైన స్థలం వితరణ

పొందూరు మండలం తాడివలసకు చెందిన తమ్మినేని అప్పలనాయుడు (ఎన్ఆర్ఐ) ఔదార్యం చూపారు. గ్రామంలో బాలుర వసతి గృహానికి, పంచాయతీ కార్యాలయం నిర్మాణానికి రూ.25 లక్షల విలువైన 7 సెంట్ల స్థలాన్ని ఉచితంగా అందజేశారు. బాలుర వసతి గృహానికి సంబంధించి అయిదున్నర సెంట్లు జిల్లా వెనకబడిన తరగతుల అధికారిణి బి.అనురాధ పేరిట రిజిస్ట్రేషన్

చేయించి పత్రాలు అందించారు. పంచాయతీ కార్యాలయం కోసం ఒకటిన్నర సెంట్ల పత్రాలను పంచాయతీ కార్యదర్శి గురుగుబెల్లి రామరాజీవ్‌కు ఇచ్చారు. తెదేపా మండల అధ్యక్షుడు సీహెచ్ రామ్మోహనరావు, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ అన్నెపు రాము తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పొందూరు, పొందూరు గ్రామీణం

అయ్యో అన్నదాత..!

మొంథా తుపాను వరి సాగు చేసిన రైతులకు తీవ్ర నష్టం మిగిల్చింది. లోతట్టు ప్రాంతాల్లో ముంపునకు గురైన పొలాల నుంచి నీరు బయటకు పంపడానికి అష్టకష్టాలు పడుతున్నారు. ఆరుగాలం కష్టం నీటిపాలైందని కన్నీరుమున్నీరవుతున్నారు. పాతపట్నం మండలం చంగుడిలో దెబ్బతిన్న పైరును చూపుతున్న అన్నదాతల్ని చిత్రంలో చూడొచ్చు. – న్యూస్‌టుడే, పాతపట్నం

ఆర్‌వీఈవోగా ప్రభాకర్

పాతశ్రీకాకుళం, న్యూస్‌టుడే: ప్రాంతీయ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి(ఆర్‌వీఈవో)గా కింజరాపు ప్రభాకర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం విశాఖపట్నం ఆర్‌వీఈవోగా కొనసాగుతున్న ఆయనకు శ్రీకాకుళం బాధ్యతలు కూడా అప్పగించారు. ఇక నుంచి ఉత్తరాంధ్రలోని ఐదు జిల్లాల విజిలెన్స్ బాధ్యతలను ఈయన పర్యవేక్షించనున్నారు.

ముగిసిన ఈ-పంట నమోదు

జి.సిగడాంలో ఈ-పంట నమోదును పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ జేడీ త్రినాధస్వామి

నరసన్నపేట, న్యూస్‌టుడే: ఖరీఫ్‌లో పంటల నమోదు ప్రక్రియ ఎట్టకేలకు పూర్తయింది. జిల్లాలో 3,90,325 ఎకరాల్లో వ్యవసాయ పంటలు, మరో 98,509 ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారు. అదనంగా మరో 31.9 వేల ఎకరాల్లో పంట నమోదు చేయడంతో లక్ష్యాన్ని మించి పూర్తయింది. ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ జేడీ త్రినాధస్వామి మాట్లాడుతూ ఈ-పంట నమోదు గడువు ముగిసింది..107శాతం లక్ష్యం సాధించినట్లు తెలిపారు.

న్యూస్‌టుడే, లావేరు

వైకాపా పాలనలో పేదల సొంతింటి కల నెరవేరుస్తామని చెప్పి సగంలోనే చేతులెత్తేశారు. సకాలంలో బిల్లులు అందక లబ్ధిదారులు నిర్మాణాలు పునాదులకే పరిమితం చేశారు. జిల్లాలో గత ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు అదనపు సాయం అందించి పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఆశించిన స్థాయిలో స్పందన కరవైంది.

● డిసెంబరు 31 లోగా నిర్మాణాలు పూర్తి చేయకపోతే రికవరీ

ఇల్లు కట్టకుంటే సాయం వెనక్కి..!

లావేరు మండలం తాళ్లవలస పంచాయతీ బొడ్డపాడు వద్ద అసంపూర్తి నిర్మాణాలు

కేటగిరీల వారీగా చేయూత

- వైకాపా పాలనలో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించి మధ్యలో నిలిచిన, శ్లాబు ఎత్తు, అక్కడి వరకు పూర్తి చేసినవి కొలిక్కి తీసుకురావాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది.
- బీసీలకు రూ.50 వేలు, ఎస్సీ, ఎస్టీలకు రూ.75 వేల చొప్పున అదనపు సాయాన్ని మార్చిలో లబ్ధిదారుల ఖాతాలకు జమ చేసింది.
- జిల్లాలో 5,709 మంది లబ్ధి పొందగా 2,591 మంది ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశారు. మిగిలిన వారు పనులు ప్రారంభించలేదు.
- త్వరితగతిన చేపట్టాలని లబ్ధిదారుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేదని అధికారులు చెబుతున్నారు.

మండలం, అదనపు సాయం పొందిన లబ్ధిదారులు	
మందస	420
శ్రీకాకుళం అర్బన్	397
సోంపేట	330
రణస్థలం	317
వజ్రపుకొత్తూరు	297
పలాస-కాశీబుగ్గ	248
కవిటి	229
ఎచ్చెర్ల	218
కంచిలి	205
కోటబొమ్మాళి	165

- ఈ నేపథ్యంలో వారికి అందించిన సాయం వెనక్కి తీసుకోవాలని ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాల అమలుకు రంగం సిద్ధమైంది.
- 3,118 మంది పనులు ప్రారంభించకపోతే ఖాతాల్లో జమ చేసిన నగదు ప్రభుత్వానికి తిరిగి ఇవ్వాలని నోటీసులు జారీ చేస్తున్నారు.

అవగాహన కల్పిస్తున్నాం.. ప్రభుత్వం అందించిన అదనపు సాయంతో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నాం. క్షేత్రస్థాయిలో సమావేశాలు నిర్వహిస్తున్నాం. పనులు ప్రారంభించని వారికి నోటీసులు జారీ చేస్తున్నాం. డిసెంబరు 31 లోపు నిర్మించకపోతే సొమ్ము రికవరీ చేస్తాం. – డి.రమాకాంతరావు, ఇన్‌ఛార్జి పీడీ, గృహ నిర్మాణ సంస్థ, శ్రీకాకుళం

ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం

బూర్జ మండలం కొల్లివలస నుంచి గుత్తావల్లి ఐదు కి.మీ. మేర రోడ్డు నిర్మాణానికి గతేడాది రూ.2.80 కోట్లకు పైగా మంజూరు చేశారు. కంకర పోసి వదిలేయడంతో వర్షాలకు రాళ్లు తేలి అడుగడుగునా గుంతలతో ప్రమాదకరంగా మారింది. ఈ మార్గంలో 30 నుంచి 40 గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తారు.

- పాతపట్నం నుంచి సరలి గ్రామానికి ఐదు కి.మీ. మేర రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరు చేశారు. ఈ దారిలో 8 గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తారు. ఏడాది గడిచినా అసంపూర్తిగా వదిలేశారు.

కొలిక్కిరాని రోడ్డు పనులు

పల్లె అడుగుతోంది.. పండగ ఎప్పుడని..?

వైకాపా పాలనలో ఐదేళ్ల పాటు గ్రామీణ రోడ్లు గుంతలు పూడ్చడానికి పైసా ఖర్చు చేయలేదు. ప్రజలు ప్రయాణ సమయంలో నరకం చూశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడగానే 'పల్లె పండగ' పేరిట రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ప్రారంభంలో వేగవంతంగా పనులు జరిగాయి. చాలావరకు పూర్తి చేసినప్పటికీ కొన్ని ఏడాది గడిచినా అసంపూర్తిగా వదిలేశారు. ఫలితంగా ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించేవారు అవస్థలు పడుతున్నారు.

రూ.106 కోట్ల మేర బకాయిలు

- చేపట్టిన పనులకు సంబంధించి రూ.300 కోట్ల వరకు బిల్లులు నమోదు చేయగా రూ.194 కోట్లకు పైగా చెల్లించారు.
- సుమారు రూ.106 కోట్ల మేర బకాయిలు ఉన్నాయి. కొందరు చదును చేసి మట్టి, కంకర పోసి వెంటనే బిల్లులు ఆశిస్తున్నారు.
- సొమ్ము వచ్చే వరకు పనులు పూర్తి చేయడం లేదు. ఏడాది పాటు అలాగే వదిలేశారు.

రాళ్లు తేలాయ్..

- జిల్లాలో రూ.488.35 కోట్ల విలువైన 1,899 రోడ్లు అసంపూర్తిగా వివిధ దశల్లో వదిలేశారు. పదుల సంఖ్యలో గ్రామాలను కలిపే అనుసంధాన మార్గాలు ఎక్కువగా ఉన్నాయి.
- గతేడాది ప్రారంభించిన పనులు పూర్తి చేయకుండా వదిలేయడంతో వర్షాలకు రాళ్లు తేలాయి. రాకపోకలకు నరకం చూడాల్సిన పరిస్థితి నెలకొంది. వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయని చోదకులు వాపోతున్నారు.

ప్రారంభం కానివి 3,908 రోడ్లు

- జిల్లాలో 8,951 రహదారుల నిర్మాణానికి ఉపాధి హామీ పథకం నుంచి రూ.1,357.25 కోట్లు మంజూరు చేశారు.
- పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ, సమగ్రశిక్షా, జలవనరులు, గిరిజన సంక్షేమ శాఖల పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు.
- రూ.237.60 కోట్లు ఖర్చు చేసి 3,087 రోడ్లు పూర్తి చేశారు.
- ఐటీడీఏ ప్రతిపాదించిన వాటిలో పనులు ప్రారంభించనివి 3,908 రోడ్లు ఉన్నాయి.

త్వరగా పూర్తి చేస్తాం.. పల్లెపండగ కింద రోడ్ల నిర్మాణానికి సంబంధించి నిధులు ఖర్చు చేయడంలో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచాం. అసంపూర్తిగా వదిలేసిన నిర్మాణాలపై దృష్టి సారించి వీలైనంత త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం. – స్వప్నిల్ దినకర్ పుండ్కర్, కలెక్టర్

పోలీసుల త్యాగం చిరస్మరణీయం

ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన పోలీసుల త్యాగం చిరస్మరణీయమని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల స్మారక వారోత్సవాల ముగింపు సందర్భంగా ఎస్పీ మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకాకుళం నగరంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన ముగింపు సభలో ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడారు. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన పోలీసులు, విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, సహాయ కలెక్టర్ పృథ్వీరాజ్‌కుమార్, ఏఎస్పీలు కె.వి.రమణ, పి.శ్రీనివాసరావు, డీఎస్పీలు సీహెచ్ వివేకానంద, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తావిభాగం

న్యూస్‌టుడే, పాతబస్టాండ్

అమ్మకు అండగా నిలవడానికి కేంద్ర ప్రభుత్వం 2018లో ప్రధాన మంత్రి మాతృ వందన యోజన (పీఎంఎంవీవై) ప్రవేశపెట్టింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచడం, పేద మహిళలకు కాన్పు సమయంలో ఖర్చులకు సాయం చేయడమే ఈ పథకం లక్ష్యం. గతంలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా ఇటీవల మహిళా, శిశు సంక్షేమ శాఖ పరిధిలోకి తీసుకొచ్చారు. త్వరగా లబ్ధి పొందే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

మాతృత్వానికి ఆర్థిక తోడు..!

అంగన్‌వాడీ కేంద్రాల్లో వివరాల నమోదు

ప్రయోజనం ఇలా..

- తెలుపు రంగు కార్డు ఉన్న గర్భిణులకు తొలి కాన్పు సమయంలో రూ.5 వేలు చొప్పున అందజేస్తారు.
- రెండో ప్రసవంలో ఆడపిల్ల పుడితే రూ.6 వేలు ఇస్తారు.
- జులై నుంచి ఐసీడీఎస్ 16 సెక్టార్ల పరిధిలోని 3,358 అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకర్తలు పోషణ్ ట్రాకర్ యాప్ ద్వారా వివరాలు నమోదు చేస్తున్నారు.
- జూన్ నుంచి ఆసుపత్రుల్లో ప్రసవాల వివరాలను ఆ పరిధిలోని కేంద్రాలకు ఆరోగ్య శాఖ ద్వారా చేరుతున్నాయి.
- జిల్లాలో ఈ పథకం కింద తొలి, రెండో కాన్పునకు అర్హులైన తల్లులు 23,464 మంది ఉన్నారని గుర్తించారు.
- జులై నుంచి అక్టోబరు 31 వరకు 1,183 మంది వివరాలు నమోదు చేశారు.
- వివిధ కారణాలతో 5,430 దరఖాస్తులు తిరస్కరించగా.. 18,034 మందికి సంబంధించిన వివరాల నమోదు చేయాల్సి ఉంది.
- ఆధార్, రేషన్ కార్డులు పరిశీలించి ఆరోగ్య శాఖ సమాచారం మేరకు వివరాలు పోల్చి అర్హత ఉండే దరఖాస్తులను ఆమోదిస్తున్నామని ఐసీడీఎస్ పీడీ ఐ.విమల తెలిపారు. తిరస్కరణకు గురైతే సంబంధిత అంగన్‌వాడీ కేంద్రాల్లో సంప్రదించాలని సూచించారు.

దార్శనికుడు సర్దార్ పటేల్

ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆయన జయంతి సందర్భంగా జిల్లావ్యాప్తంగా శుక్రవారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. సర్దార్ పటేల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. దేశ సమైక్యత కోసం దృఢంగా నిలిచిన దార్శనికుడని కీర్తించారు. శ్రీకాకుళం నగరంలో సూర్యమహల్ కూడలి నుంచి ఏడు రోడ్ల కూడలి మీదుగా అంబేడ్కర్ ఆడిటోరియం వరకు సర్దార్ ఏక్తా మార్చ్ (జాతీయ ఐక్యతా ర్యాలీ) నిర్వహించారు. జాతీయ ఐక్యతా యాత్ర ఉత్తరాంధ్ర కన్వీనర్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్. ఈశ్వరరావు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ ప్రధాని మోదీ ఆధ్వర్యంలో మేకిన్ ఇండియా, డిజిటల్ ఇండియా, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనలో అందరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఉజ్వల్ ఏక్తా, ఆత్మనిర్భర్ భారత్ ప్రతిజ్ఞలు చేయించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. డా.బి.ఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య రజని, మేరా యువ భారత్ ఉప సంచాలకుడు వెంకట్ ఉజ్వల్ తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పాతబస్టాండ్

ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యేలు ఎన్.ఈశ్వరరావు, గొండు శంకర్ తదితరులు

ఆకట్టుకున్న యువతుల నృత్య ప్రదర్శన

కుయ్యో..రొయ్యో..!

న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

ఆక్వా రంగంపై మొంథా దెబ్బ

ఆక్వా రంగానికి గడ్డు పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికే గిట్టుబాటు ధర లేక సాగుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు రొయ్యల చెరువుల్లో ఉప్పు నీటి శాతం తగ్గిపోయింది. వాతావరణంలో చోటుచేసుకున్న మార్పులతో చలి గాలులు వీస్తున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గాయి. చెరువుల్లోని పిల్లలు ఒత్తిడికి గురై మేత తీసుకోవడం లేదని..నిరంతరాయంగా ఏరియేటర్లు తిప్పాల్సి వస్తోందని రైతులు ఆవేదన చెందుతున్నారు.

ధరలు తగ్గుముఖం

- జిల్లాలో 3,592 ఎకరాల్లో రొయ్యల చెరువులు ఉన్నాయి. సుంకాల బాదుడుతో అమెరికా సహా వివిధ దేశాలకు ఎగుమతులు అంతగా లేక మార్కెట్‌లో ధరలు తగ్గాయి.
- ఇటీవల భారీ వర్షాలతో రొయ్యలు తెగుళ్ల బారిన పడుతున్నాయి. ఆ ప్రభావం పిల్లల ఎదుగుదలపైనా పడింది. నాణ్యత లేకపోవడం.. వాతావరణ మార్పులను తట్టుకోలేక సగానికి పైగా చనిపోతున్నాయి.
- వ్యాధుల కారణంగా 10 నుంచి 15 గ్రాముల మధ్యలోనే రొయ్య ఎదుగుదల ఆగిపోతోంది.
- ఎకరాకు రూ.4 లక్షల వరకు పెట్టుబడి అవుతోందని.. రాబడి రాకపోగా నష్టాలు ఎదుర్కొంటున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నిరంతరాయంగా ఏరియేటర్లు వాడాలి .. రొయ్యలు తెగుళ్ల బారిన పడకుండా ఉండాలంటే నిరంతరాయంగా ఏరియేటర్లు పని చేయాలి. భారీ వర్షాలతో చెరువుల్లో తగ్గిన ఉప్పు ద్రావణాన్ని పెంచుకోవడానికి తగిన జాగ్రత్తలు అవసరం. డీవో స్థాయి పెంచుకునేందుకు మాత్రలు వినియోగిస్తే మేలు. – వై.సత్యనారాయణ, మత్స్యశాఖ డీడీ, శ్రీకాకుళం

స్కిల్ హబ్‌లో యువతకు శిక్షణ

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎచ్చెర్ల ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో స్కిల్‌హబ్ సెంటర్‌లో నిర్వహిస్తున్న ఉపాధి శిక్షణ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రధానాచార్యులు ఎల్.సుధాకరరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, అసిస్టెంట్ మాన్యువల్ మెటల్ ఆర్క్ వెల్డింగ్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నామన్నారు. పదో తరగతి చదివి 18 నుంచి 30 ఏళ్ల మధ్య వయసు గల యువకులు అర్హులన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. నవంబరు 10 లోగా ఐటీఐలో సంబంధిత ధ్రువపత్రాలతో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 79891 77887 నంబరును సంప్రదించాలన్నారు.

మెరిసిపోనున్న ఆదిత్యుడు

● నేడు, రేపు స్వర్ణాభరణాలతో సూర్యనారాయణ స్వామి దర్శనం

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: కార్తిక శుద్ధ ఏకాదశి, ద్వాదశి పర్వదినాలను పురస్కరించుకుని అరసవల్లి క్షేత్రంలో సూర్యనారాయణ స్వామిని స్వర్ణాభరణాలతో అలంకరించనున్నారు. శని, ఆదివారాల్లో ఆదిత్యుడు స్వర్ణాభరణాలతో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఏటా ముక్కోటి ఏకాదశి, వార్షిక కల్యాణం, క్షీరాబ్ధి ద్వాదశి రోజుల్లో మాత్రమే బంగారు ఆభరణాలు అలంకరిస్తారు. ఈ ఏడాది క్షీరాబ్ధి ద్వాదశి స్వామికి ప్రీతికరమైన ఆదివారం రావడంతో రెండు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించడానికి అధికారులకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివారం సాయంత్రం ఇంద్ర పుష్కరిణిలో తెప్పోత్సవం నిర్వహించనున్నారు. 'భక్తులు ఆలయంలోకి కెమెరాలు, సెల్‌ఫోన్లు తీసుకురాకూడదని.. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటాం' అని ఈవో కేఎన్‌వీడీవీ ప్రసాద్ స్పష్టం చేశారు.

పాస్ ఉంటేనే తెప్పపైకి అనుమతి

గార, న్యూస్‌టుడే: శ్రీకూర్మంలోని కూర్మనాథ క్షేత్రంలో ఆదివారం జరిగే తెప్పోత్సవంలో పాస్ ఉన్నవారినే తెప్పపైకి అనుమతిస్తామని ఎస్సై సీహెచ్ గంగరాజు స్పష్టం చేశారు. శుక్రవారం ఆలయంలో ఈవో నరసింహనాయుడు ఆధ్వర్యంలో పాలకమండలి సభ్యులు, అర్చకులు, పోలీసులు, సిబ్బందితో తెప్పోత్సవం నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాచరణ, కల్పించాల్సిన సౌకర్యాలు, భద్రతపరమైన అంశాలపై చర్చించారు.

న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

కార్తిక మాసం సందర్భంగా వన భోజనాలకు వచ్చే వారితో తీర ప్రాంతాల్లో సందడి నెలకొంటుంది. సందర్శకులు, పుణ్యస్నానాలు ఆచరించడానికి వచ్చే భక్తులతో కిటకిటలాడతాయి. ఆదివారాల్లో విద్యార్థులు, యువత, పిల్లలు పెద్దఎత్తున తరలివస్తారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలిస్తే ఈసారి వారికి కష్టాలు తప్పేలా లేవు. ఇటీవల ఏర్పడిన అల్పపీడనాలు, మొంథా తుపాను కారణంగా భారీ వర్షాలు కురవడంతో వరద పోటెత్తింది. ఎక్కడ చూసినా చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు భారీగా పేరుకుపోయాయి. అపరిశుభ్రతతో పరిసరాలు అధ్వానంగా మారడంతో కాసేపు సేద తీరే అవకాశం లేదు.

రద్దీగా ఉండే బీచ్‌లు

వజ్రపుకొత్తూరు మండలం అక్కుపల్లి వద్ద శివసాగర తీరం, సోంపేట మండలం బారువ, సంతబొమ్మాళి మండలం భావనపాడు, గార మండలం కళింగపట్నం, మొగదాలపాడు, మందస మండలం రట్టి బీచ్‌లకు సమీపంలో ఎక్కువగా వన భోజనాలకు వస్తారు. సమీపంలోని గ్రామాలు, ఒడిశా ప్రాంతాల నుంచి వచ్చే సందర్శకులతో రద్దీగా ఉంటాయి.

బారువ బీచ్‌లో పేరుకుపోయిన చెత్త

ఆహ్లాదం.. అడుగొద్దు

● తీరంలో వన భోజనాలకు వచ్చే వారికి ఇక్కట్లే

ప్రమాద సూచికలు ఏవీ?

- సముద్ర స్నానాలకు వెళ్లే వారు లోతైన ప్రాంతాలను గుర్తించేలా సూచికలు ఏర్పాటు చేయలేదు.
- గజ ఈతగాళ్లు, రక్షణ సామగ్రి, అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన సహాయక నంబర్లతో బోర్డులు అందుబాటులో లేవు.
- నిఘా కొరవడటంతో పర్యాటకుల భద్రతకు ముప్పు పొంచి ఉంది.

ఎక్కడ చూసినా చెత్తే..

- అక్కుపల్లి శివసాగర తీరం అస్తవ్యస్తంగా తయారైంది. ఇటీవల భారీ వరద సముద్రంలో కలవడంతో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు కొట్టుకొచ్చాయి. అడుగు వేయడానికి వీలు లేకుండా ఉంది.
- గతంలో తెదేపా ప్రభుత్వం సుమారు రూ.కోటి వ్యయంతో విశ్రాంతి శాలలు, రెస్టారెంట్, మరుగుదొడ్లు, పార్కింగ్ ప్రదేశం ఏర్పాటు చేసింది. వైకాపా పాలనలో పట్టించుకోకపోవడంతో పూర్తిగా పాడయ్యాయి. వన భోజనాల సందడికి ముందే శుభ్రత చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

డీపీవో దృష్టికి తీసుకెళ్తాం.. జిల్లావ్యాప్తంగా పర్యాటకాభివృద్ధికి చర్యలు చేపట్టాం. తీర ప్రాంతాల్లో వసతుల కల్పనకు సంబంధించిన నివేదికను కలెక్టర్‌కు అందజేస్తాం. పరిసరాల అపరిశుభ్రత అంశాన్ని డీపీవో దృష్టికి తీసుకెళ్తాం. – నారాయణరావు, జిల్లా మేనేజర్, పర్యాటక శాఖ

గండం తప్పిన వేళ.. దాటొద్దు రక్షణ రేఖ..!

కరెంట్‌తో ఆటలొద్దు..

భారీ వర్షాలు, ఈదురుగాలుల ప్రభావంతో జిల్లాలోని విద్యుత్తు వ్యవస్థ అతలాకుతలమైంది. ఈపీడీసీఎల్ అధికారులు తక్షణమే స్పందించి.. సరఫరా పునరుద్ధరించారు. అయినప్పటికీ వినియోగదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పర్యవేక్షక ఇంజినీరు(ఎస్ఈ) నాగిరెడ్డి కృష్ణమూర్తి సూచించారు.

★ మహిళలు ఉతికిన దుస్తులు ఆరబెట్టేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి. విద్యుత్తు తీగలకు దూరంగా ఆరబెట్టేలా తాడు అమర్చుకోవాలి.

★ రహదారి పక్కన, పొలాల్లోని తడిసి ఉన్న విద్యుత్తు, ఇనుప స్తంభాలను తాకొద్దు. విద్యుత్తు తీగల కింద ఉన్న చెట్లనూ తాకొద్దు. విద్యుత్తు తీగలపై కొమ్మలు పడినా, చెట్లు తగులుతున్నా వెంటనే సమాచారమివ్వండి.

★ ఇంట్లోని స్విచ్ బోర్డులను తడి చేతులతో పట్టుకోవద్దు. ఫ్రిజ్, వాటర్ హీటర్, మిక్సీ గ్రైండరు వంటి విద్యుత్తు ఉపకరణాల వాడకంలో జాగ్రత్తలు అవసరం. స్విచ్ ఆపినా కొన్నిసార్లు వాటికి కరెంట్ సరఫరా అవుతుంది. అలాంటివి చూసుకోవాలి.

పొలాల్లో తెగిపడిన తీగల జోలికి పోవద్దు. సర్వీసు వైర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ పట్టుకోవద్దు. ఎక్కడైనా తీగలు పడిపోయి కనిపిస్తే వెంటనే విద్యుత్తు సిబ్బందికి తెలియజేయండి.

★ ఉరుములు, మెరుపులతో వర్షం పడుతున్నప్పుడు విద్యుత్తు ఉపకరణాలను కనెక్షన్ తీసేయాలి. లేకుంటే షార్టు సర్క్యూట్ జరిగే ప్రమాదముంది. ఒకవేళ ఎక్కడైనా సర్వీసు వైరు దెబ్బతిన్నా సమీపంలోని సిబ్బంది దృష్టికి తీసుకెళ్లండి. ఇంట్లో ఎర్త్ వైరు కచ్చితంగా ఉండేలా చూసుకోండి.

మొంథా తుపాను గండం గట్టెక్కింది. అయినప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముంది. పంట పొలాల్లో రైతులు, ఇళ్ల వద్ద మహిళలు, బడికెళ్లే పిల్లలు తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటిస్తే సురక్షితంగా ఉండొచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో తెలుసుకుందాం రండి.. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్, కలెక్టరేట్

బడి దగ్గర భద్రంగా..

పాఠశాలలు మళ్లీ పునఃప్రారంభమయ్యాయి. ఈ సమయంలో యాజమాన్యాలు తగిన జాగ్రత్తలు పాటించాలని విద్యాశాఖ ఇప్పటికే సూచనలు చేసింది.

★ వర్షాల కారణంగా తరగతి గదుల్లోని బల్లల్లో పాములు, తేళ్లు, ఇతర కీటకాలు ఉండే అవకాశం ఉంటుంది. క్షుణ్ణంగా పరిశీలించాకే విద్యార్థులను గదుల్లోకి పంపాలి. ★ బడి ఆవరణలో శిథిల నిర్మాణాలుంటే పిల్లలు అటు వైపు వెళ్లకుండా చూడాలి. ★ స్కూల్ ఆవరణలో భవన నిర్మాణాలు జరుగుతుంటే అక్కడ తవ్విన గోతుల్లో నీరు నిల్వ లేకుండా చూడాలి. పిల్లలు అటువైపు వెళ్లకుండా చూడాలి. కుదిరితే వాటిని పూడ్చేయాలి.

★ పాఠశాల ఆవరణలో విద్యుత్తు స్తంభాలు, తీగలు, ఇతర పరికరాలంటే పిల్లలు తాకకుండా జాగ్రత్తలు పాటించాలి. గదుల్లోనూ వేలాడుతున్న తీగలు, స్విచ్ బోర్డులను వెంటనే సరి చేయాలి.

★ మధ్యాహ్న భోజన సమయంలో స్కూల్లో కాచి వడబోసిన నీరందించాలి. పరిసరాల్లో స్థానిక సంస్థల సహకారంతో బ్లీచింగ్, దోమల మందు పిచికారీ చేసేలా చర్యలు తీసుకోవాలి.

★ బడికెళ్లాల్సిన మార్గంలో విద్యార్థులు నదులు, కాలువలు, చెరువులు దాటాల్సి ఉంటే ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. వారి రాకపోకలను యాజమాన్యంతో పాటు తల్లిదండ్రులు గమనిస్తుండాలి.

మీకోసం

డబ్బులు వేరే నంబరుకు పంపారా..?

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

గతంలో అన్నీ నగదు చెల్లింపులే జరిగేవి. ఏ పనికైనా జేబులో సొమ్ము పెట్టుకుని వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు అంతా డిజిటల్ చెల్లింపులే జరుగుతున్నాయి. మన దగ్గర డబ్బులు లేకపోయినా బ్యాంకు ఖాతాలో నగదు ఉంటే చాలు.. చకచకా చెల్లింపులు చేసేయొచ్చు. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్ (యూపీఐ) యాప్‌ల ద్వారా నగదు బట్వాడా జరిగిపోతోంది. ఇక్కడే చిక్కులు మొదలయ్యాయి. ★ కొన్ని సార్లు పంపాల్సిన వారికి కాకుండా, వేరేవారికి సొమ్ము పంపేస్తున్నారు. ఆ సమయంలో సొమ్ము తిరిగి ఎలా రప్పించాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. ఆ నగదు తిరిగి పొందేందుకు అవకాశం ఉంది. అది ఎలా అంటే.. ముందుగా ఏ నగదు పంపామో ఆ వివరాలు సరి చూసుకోవాలి. వాటిని నమోదు చేసుకుని, యూపీఐ యాప్ కస్టమర్ సర్వీస్ సెంటరుకు ఫోన్ చేసి, ఫిర్యాదు చేయాలి. తప్పుగా పంపిన నగదు వివరాలను ఫిర్యాదుతోపాటు అందజేయాలి. వారు నగదు ఉపసంహరణ జరిగిన బ్యాంకును సంప్రదించి, సొమ్ములు తిరిగి పొందేలా సహాయం చేస్తారు.

★ యూపీఐ యాప్ ద్వారా పరిష్కారం కాకుంటే సంబంధిత బ్యాంకు ఖాతాదారుల సేవా కేంద్రం (కస్టమర్ సర్వీస్ సెంటర్)

ఆందోళన వద్దు.. ఇలా చేద్దాం..

నంబరుకు ఫోన్ చేసి, వారికి వివరాలు అందజేయాలి. బ్యాంకు స్పందించి, తప్పుగా సొమ్ములు బదలాయించిన ఖాతాదారుడికి నోటీసు పంపిస్తుంది.

★ అన్నిటికన్నా ముఖ్యంగా సొమ్ము బదిలీ సమయంలో బట్వాడా చేయాల్సిన ఖాతా, చరవాణి నంబర్లను ఒకటికి రెండు సార్లు సరి చూసుకోవడం ముఖ్యం.

★ టోల్ ఫ్రీ నంబరు 1930తో పాటు సైబర్ సేఫ్టీ యాప్, https://www.npci.org.in వెబ్‌సైట్‌లో కూడా ఫిర్యాదు చేయొచ్చు.

భవన నిర్మాణ మేస్త్రిపై పోక్సో కేసు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: టెక్కలి పట్టణానికి చెందిన భవన నిర్మాణ మేస్త్రి జగదీశ్‌పై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. స్థానికంగా ఓ బాలికను కొంత కాలం నుంచి వెంటపడి వేధిస్తున్నాడని, గురువారం రాత్రి మాయమాటలు చెప్పి బయటకు తీసుకెళ్లాడని బాధితురాలి తల్లి శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై సీఐ విజయ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సంతబొమ్మాళిలో యువకుడిపై..

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థినిని గర్భవతిని చేసిన అదే గ్రామానికి చెందిన యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు నౌపడ ఎస్సై జి.నారాయణస్వామి శుక్రవారం తెలిపారు. విద్యార్థినిని ప్రేమ పేరుతో యువకుడు మోసగించాడని, బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

ప్రేమ పేరిట సచివాలయ ఉద్యోగి మోసం

సీతంపేట, న్యూస్‌టుడే: ప్రేమించి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసగించాడంటూ ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదుపై పాలకొండకు చెందిన ఓ వార్డు సచివాలయ ఉద్యోగిపై సీతంపేట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎస్సై అమ్మనరావు వివరాల ప్రకారం.. కొత్తూరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన సచివాలయ ఉద్యోగి పాలకొండలోని కస్పా వార్డు సచివాలయంలో 2020లో పని చేశారు. ఆ సమయంలో అక్కడే పని చేస్తున్న ఉద్యోగితో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. పెళ్లి చేసుకుంటానని చెప్పి, ఇప్పుడు వేరే అమ్మాయితో వివాహానికి సిద్ధమయ్యారు. బాధిత మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సీఐ ప్రసాదరావు దర్యాప్తు చేస్తున్నారు.

వేలం ప్రకటన

సహాయ నియంత్రకులు, లీగల్ మెట్రాలజీ శాఖ, D No.16-18-8, P.N.Colony, Srikakulam వారి కార్యాలయం నందు స్క్రాప్ నిమిత్తం బొలెరో 2005 & ఓమ్ని వ్యాన్ 2003 (ప్రభుత్వ వాహనములు) 04-11-2025న ఉ: 11.30 కు వేలం నిర్వహించబడును.

చెదిరిన గూడు.. కరిగిన కలలు..

లావేరు మండలం బుడుమూరులో కాలిబూడిదైన పూరిళ్లు

అగ్ని ప్రమాదంలో పెళ్లికి దాచిన నగదు దగ్ధం

– న్యూస్‌టుడే, లావేరు

లావేరు మండలం బుడుమూరు గ్రామంలో శుక్రవారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ముంతా శ్రీరాములు, పైడిరాజు, గోపికి చెందిన మూడు పూరిళ్లు దగ్ధమయ్యాయి. వీరంతా గీత కార్మికులు. వ్యవసాయ పనులు చేసుకునేందుకు ఎప్పటిలాగే ఉదయం ఇళ్లకు తాళాలు వేసి బయటకెళ్లిపోయారు. మధ్యాహ్న సమయంలో ప్రమాదం జరగడంతో ఇళ్లలో దుస్తులు, సామగ్రి, తిండిగింజలు, నగదు కాలిపోయాయి. గ్యాస్‌లీకై ఒక్కసారిగా పేలుడు సంభవించినట్లు అనుమానిస్తున్నారు. సమాచారం అందుకున్న రణస్థలం అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. తహసీల్దారు శ్రీనువాసరావు కాలిన ఇళ్లను పరిశీలించారు. ముంతా శ్రీరాములు తన కుమార్తె వివాహానికి దాచుకున్న రూ.5 లక్షల, మూడు తులాలు బంగారం ప్రమాదంలో కాలిబూడిదైంది. ముంతా పైడిరాజు ఇల్లు కట్టుకుందామని అప్పు చేసి తెచ్చిన రూ.3 లక్షలు కాలిపోవడంతో బోరున విలపిస్తున్నారు. సుమారు రూ.30 లక్షల వరకు ఆస్తినష్టం జరిగినట్లు బాధితులు చెబుతున్నారు. ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు బాధితులను పరామర్శించి తక్షణ సాయం కింద ఒక్కో కుటుంబానికి పదికిలోల బియ్యం, రూ.5 వేలు అందించారు. తెదేపా మండల అధ్యక్షుడు ముప్పిడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కుమార్తె పెళ్లికోసమని ఏళ్ల తరబడి దాచిన రెక్కల కష్టమంతా అగ్నికి ఆహుతైంది.. ఇల్లు కట్టుకుందామని వారం కిందట అప్పుతెచ్చి ఇంట్లో ఉంచిన నగదు బుగ్గిపాలైంది.. ఇంటికొచ్చే లోపే ఆశల గూడు చెదిరిపోయింది.. రెక్కాడితే గాని డొక్కాడని బతుకులపై అగ్నిదేవుడు కన్నెర్ర చేశాడు.. కట్టుబట్టలతో రోడ్డున పడేశాడంటూ ఆ అభాగ్యుల రోదనలు అక్కడివారిని కన్నీళ్లు పెట్టించాయి.

ఉత్తమ సేవలకు సత్కారం

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: మొంథా తుపాను సమయంలో ఉత్తమ సేవలందించిన అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సత్కరించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా నుంచి పలువురి పేర్లను జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ శుక్రవారం విపత్తుల నిర్వహణ సంస్థ ప్రత్యేక ముఖ్య కార్యదర్శికి పంపారు.

ప్రతిపాదనలు పంపిన పేర్లు..: ఎం.వెంకటేశ్వరరావు(డీఆర్వో), బి.సుధాకరరావు(డ్వామా పీడీ), ఎన్.కృష్ణమూర్తి(ఈపీడీసీఎల్ ఎస్ఈ), ఎన్.వెంకటరావు(ఇచ్ఛాపురం తహసీల్దార్), మధుసూదన పాణిగ్రహి(జలవనరులశాఖ ఏఈ), టి.జాన్ ప్రసన్నకుమార్(పీఎంయూ టీం లీడర్), పి.యుగంధర్(ఇన్నేసుపేట వీఆర్వో), ఎన్.కృష్ణారావు(వీఆర్ఏ), రంజిత్(పోలాకి ఎస్సై), బలివాడ సాయికృష్ణ(ఇచ్ఛాపురం రూరల్ కానిస్టేబుల్), రవిబాబు(డిప్యూటీ ఈఈ, సోంపేట), ఎం.పి.ఆర్.ఎ.రాజు(ఆర్అండ్‌బీ ఏఈ, రణస్థలం), ఎం.రామస్వామి(ఫైర్‌మెన్), రాము(ఎనర్జీ అసిస్టెంట్, నౌపడ ఆర్ఎస్), గోపి(లైన్ ఇన్‌స్పెక్టర్, గార), ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ.

రూ.33.3 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం

టెక్కలి, న్యూస్‌టుడే : ప్రాంగణ ఎంపికల్లో టెక్కలి ఐతమ్ కళాశాల విద్యార్థి ఎంఏవీకే రాఘవన్ అద్భుత ప్రతిభ చాటాడు. కంప్యూటర్ సైన్స్ అండ్ డేటాసైన్స్ విభాగానికి చెందిన విద్యార్థి సర్వీస్‌నౌ సంస్థకు ఎంపికయ్యాడు. ప్రారంభ వార్షిక వేతనంగా రూ.15.6 లక్షలతోపాటు రూ.17.74 లక్షల విలువైన షేర్లను పొందాడు. చివరి సెమిస్టర్‌లో ఆరు నెలలపాటు రూ.60 వేల వేతనంతో కూడిన ఇంటర్న్‌షిప్ సైతం సంస్థ అందివ్వనుంది. మొత్తంగా రాఘవన్‌కు రూ.33.3 లక్షల వార్షికవేతనం అందుతుందని కళాశాల డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని కళాశాల ప్రిన్సిపల్ ఏఎస్ శ్రీనివాసరావు, శిక్షణ విభాగం డీన్ సంతోష్‌కుమార్, శ్రీకాంత్ అభినందించారు.

విద్యార్థితో కళాశాల అధ్యాపకులు

ఎల్ఆర్ఎస్ గడువు పొడిగింపు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: పురపాలక సంఘాల్లో అనధికార లే అవుట్లు, ప్లాట్లను క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం ప్రకటించిన ఎల్ఆర్ఎస్ పథకం గడువును మరో మూడు నెలలు పెంచింది. వచ్చే ఏడాది జనవరి 23లోగా దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అవసరమైనవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని చెప్పారు. మరిన్ని వివరాలకు వార్డు సచివాలయ ప్రణాళిక కార్యదర్శులు, లైసెన్స్ ఇంజినీర్లను సంప్రదించాలని కోరారు.

వెబ్‌సైట్‌లో ప్రతిభ జాబితా

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాల, సర్వజనాసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి సంబంధించిన ప్రతిభ జాబితా ఈ నెల 4 వరకు వరకు జిల్లా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని ప్రిన్సిపల్ శుక్రవారం తెలిపారు. దానిపై ఎలాంటి అభ్యంతరాలున్నా ఆరోజు సాయంత్రంలోపు కళాశాల కార్యాలయానికి లిఖిత పూర్వకంగా తెలియజేయాలని కోరారు.

జనరల్ మేనేజర్ వారి కార్యాలయము

ఏ.పి. రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ లిమిటెడ్

ఎస్.ఎమ్.పురం గ్రామం, ఎచ్చెర్ల మండలం, శ్రీకాకుళం జిల్లా.

Andhra Pradesh Rajiv Swagruha Corporation Limited

Notification No: 06/Auction/GM/APRSCL/Srikakulam/2025 Dated: 22.10.2025

వేలం ప్రకటన

శ్రీకాకుళం జిల్లాలో గల "అనమిత్ర టౌన్ షిప్", ఎచ్చెర్ల మండలం, ఎస్.ఎమ్.పురం గ్రామంలోని, ఏ.పి. రాజీవ్ స్వగృహకు చెందిన 09 అసంపూర్తిగా ఉన్న గృహములు (Semi-Finished House) మరియు 129 ఖాళీ స్థలములను (Open Plots)ను "ఎలాగ ఉన్నవి అలాగే ఉన్నట్లుగా" అనమిత్ర టౌన్‌షిప్‌లోని జనరల్ మేనేజర్ వారి కార్యాలయము నందు ఈ క్రింద సూచించిన తేదీలలో ఉదయం 11 గంటలకు టెండర్ కమ్ బహిరంగ వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించారు. టెండర్ కమ్ బహిరంగ వేలంలో పాల్గొనదలచిన వారు ఖాళీ స్థలములను (Open Plots) మరియు అసంపూర్తిగా ఉన్న గృహములు (Semi-Finished House) రూ. 50,000/- చొప్పున ధరావత్తు సొమ్ముగా (EMD)గా GENERAL MANAGER (P), A.P. RAJIV SWAGRUHA CORPORATION LIMITED, SRIKAKULAM వారి పేరున డిమాండ్ డ్రాఫ్ట్ తీసి వేలము సమయమునకు ముందుగా వేలము ధరావత్తుతో జతచేసి ఇవ్వవలయును. నియమ నిబంధనములకు మరియు ఇతర వివరములకు "అనమిత్ర టౌన్ షిప్"లోని జనరల్ మేనేజర్ వారి కార్యాలయము నుండి గాని లేదా రాజీవ్ స్వగృహ వెబ్‌సైట్ నందు www.rajivswagruhaap.gov.in నుండి గాని లేదా క్రింద సూచించిన ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

క్ర.సం.	ప్రదేశం	వేలము నిర్వహించు తేదీలు
1	అనమిత్ర టౌన్ షిప్, ఎచ్చెర్ల, శ్రీకాకుళం జిల్లా	14.11.2025, 25.11.2025, 04.12.2025, 11.12.2025

సంప్రదించాల్సిన నెంబర్లు: GM: 99519 47770, AGM: 89196 49490, DEO. -83097 22767

సం /- జనరల్ మేనేజర్

ఏ.పి. రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ లిమిటెడ్, శ్రీకాకుళం జిల్లా.

ఖాళీ స్థలాల్లో కష్టాల తిష్ఠ..!

నగరవాసులను ఏళ్ల తరబడి వేధిస్తున్న సమస్య

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

పేరుకేమో జిల్లా కేంద్రం.. కనీస సౌకర్యాల్లేని కాలనీలు మాత్రం కోకొల్లలు.. అడుగడుగునా అవస్థలతో నగరవాసులు ఇబ్బందులు పడుతున్నారు. వారిని వేధిస్తున్న సమస్యల్లో ప్రధానమైంది ఖాళీ స్థలాలు. అటు యజమానులు పట్టించుకోక.. ఇటు అధికారులు దృష్టి సారించకపోవడంతో అవి అనేక ఇబ్బందులకు కారణమవుతున్నాయి.

డీసీసీబీ కాలనీలో నివాసాల మధ్య మురుగుతో నిండిన స్థలం

ఎక్కువ ఇబ్బంది ఇక్కడే..

పి.ఎన్.కాలనీ, బలగ, గూనపాలెం, హౌసింగ్‌బోర్డు, డీసీసీబీ, పట్నాయకుని, విశాఖ ఏ, బీ కాలనీలు, ద్వారకానగర్, గుజరాతీపేట, నాయుడు చెరువుగట్టు, తిలక్ నగర్, ఇల్లీసుపురం, ఎల్‌బీఎస్ నగర్ పరిసర ప్రాంతాలు

ఏం జరుగుతోంది...

★ నివాస సముదాయాల మధ్య ఉన్న ఖాళీ స్థలంలో నీరు నెలల తరబడి నిల్వ ఉండి పోతోంది. ★ పనికిరాని మొక్కలు పెరిగి పాములు, విషకీటకాలకు ఆవాసాలుగా మారుతున్నాయి. ★ వాన పడితే చెరువులను తలపిస్తున్నాయి. ★ వాటిల్లో నీటి నిల్వ పెరిగితే రహదారులు జలమయమవుతున్నాయి. ★ వ్యర్థాలు పేరుకుపోవడంతో దుర్వాసన వస్తోంది.

చర్యలు శూన్యం...

నగరపాలక సంస్థ అధికారులు స్థల యజమానికి నోటీసులు జారీ చేసి శుభ్రంగా ఉంచేలా చూడాలి. ★ వారు స్పందించకుంటే అధికారులే పనులు చేయించి.. ఆ మొత్తాన్ని వసూలు చేయాలి. ★ అందుకు సైతం యజమానులు తిరస్కరిస్తే స్థానిక సంస్థల చట్టం ప్రకారం స్థలాన్ని స్వాధీనం చేసుకోవచ్చు. కానీ ఇవేమీ జరగట్లేదు.

అమలయ్యేలా చూస్తాం..

నగరంలో ఖాళీ స్థలాలతో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలపై దృష్టి సారించాం. స్థల యజమానులను గుర్తించి.. నోటీసులు జారీ చేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించాం. అది అమలయ్యేలా చర్యలు తీసుకుంటాం. – పి.వి.వి.డి. ప్రసాదరావు, నగరపాలకసంస్థ కమిషనర్, శ్రీకాకుళం

నగరంలో వివరాలిలా.. డివిజన్లు: 50 | జనాభా: 1.83 లక్షలు | కుటుంబాలు: 45 వేలు | ఖాళీ స్థలాలు: 250 (సుమారుగా..)

చెట్టుకు ఉరేసుకుని బలవన్మరణం

మోహనరావు(పాత చిత్రం)

ఎత్తురాళ్లపాడు(కోటబొమ్మాళి), న్యూస్‌టుడే: మతిస్థిమితం లేని వ్యక్తి బలవన్మరణానికి పాల్పడిన ఘటన కోటబొమ్మాళి మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పెద్దబమ్మిడికి చెందిన బలివాడ మోహనరావు(46) రెండేళ్ల నుంచి మానసికంగా ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికే పలుమార్లు ఆత్మహత్యకు యత్నించారు. శుక్రవారం నిమ్మాడ కూడలి - తిలారు రహదారిలోని ఓ తోటలో చెట్టుకు ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. ఘటనపై కేసు నమోదు చేసి మృతదేహాన్ని కోటబొమ్మాళి సామాజిక ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు. మోహనరావుకు భార్య హేమలక్ష్మి, ఎనిమిదేళ్ల కుమార్తె రోజిత ఉన్నారు.

వివాహిత ఆత్మహత్య..

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: మండలంలోని కూనజమ్మన్నపేట గ్రామానికి చెందిన వివాహిత ఆత్మహత్యకు పాల్పడ్డారు. సరుబుజ్జిలి ఎస్సై బి.హైమావతి తెలిపిన వివరాల ప్రకారం. కూన నీలారాణి (21) కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతున్నారు. మనస్తాపం చెంది శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుంది. కుటుంబ సభ్యులు గుర్తించి సరుబుజ్జిలి పీహెచ్‌సీకి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈమెకు భర్త రవికుమార్, రెండేళ్ల కుమార్తె ఉన్నారు. నీలారాణి అమ్మమ్మ వెంకటలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

EENADU Classifieds

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS

మా చాగంటి ఆడపడుచు, చిరునవ్వుల బంగారు తల్లికి జన్మదిన శుభాకాంక్షలు

తాతయ్య: చాగంటి బాపయ్యపంతులు (శ్రీకాకుళం)

మామ్మ: చాగంటి మంగమ్మ

తాతయ్య: [illegible] (Guntur)

అమ్మమ్మ: రాణి భవాని

నాన్న-అమ్మ:- వంశీకృష్ణ - సమత

అక్క: చాగంటి నిత్య

పెద్దనాన్న - దొడ్డమ్మ

ప్రసాద్ - ప్రియారాణి (UK)

అన్నయ్య:- అభయ్, చెల్లెలు:- శ్రేయ (UK)

మేనత్త:- వెంకట సాయిసుధ(USA)

మామయ్య:- కర్నాటి రవీంద్రనాథ్ (USA)

వదినలు: సుచిత, మహిత(USA)

సెల్: 9550706076

REAL ESTATE

PLOT FOR SALE

హైవే ప్లాట్ అమ్మకానికి 94 చదరపు గజాలు / 846 చదరపు అడుగులు, కోష్ట గ్రామం, రణస్థలం మండలం, శ్రీకాకుళం జిల్లా. NH-16 వైజాగ్ – శ్రీకాకుళం హైవే పక్కన. Call: 9993097999

విశాఖపట్నం VMRDA అప్రూవ్డ్ ప్లాట్లు NH ఫేసింగ్ భోగాపురం& తర్లువాడ గూగుల్ డేటాసెంటర్ దగ్గర్లో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, బ్యాంక్‌లోన్‌తో. ✆ 9949135149

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బులు వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

PROPERTY FOR SALE

Urgent Sale Brand New 4 Star FC Hotel 27 Cr Tourism Hotspot Alleppey Kerala. ✆ 7034608000, 8848252330.

JOBS

Candidates with fluent English required for Data entry - US timings. B/D. Pharma, BDS, B.Com, B.Sc, BA, B.Ed can apply. Contact: 9490123845.

Restaurant Waiter Jobs కొరకు బాయ్స్&గర్ల్స్ కావలెను. ఇంటర్వ్యూ: హోటల్ విన్సర్‌పార్క్, KGH ఎదుట,వైజాగ్. బాయ్స్‌కు వసతి భోజనం. 9849581868

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

అంగన్‌వాడీ భవనం కూల్చివేత

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు మండలం కొంచాడలో దారుణం చోటుచేసుకుంది. అంగన్‌వాడీ భవనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు గురువారం అర్ధరాత్రి కూల్చివేశారు. తెల్లవారుజామున సమాచారం తెలుసుకున్న అంగన్‌వాడీ కార్యకర్త అధికారులకు ఫిర్యాదు చేశారు. సూపర్‌వైజర్ సుజాత శుక్రవారం ఘటనా స్థలాన్ని పరిశీలించారు. స్థానిక కార్యకర్త సెలవులో ఉండగా, కొంచాడ -2 కేంద్రం కార్యకర్త చూస్తున్నారు. ఈ విషయమై ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

కూల్చివేసిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న సూపర్‌వైజరు

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	145	245	265

ఈనాడు దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి Cell: 80085 97609

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి Cell: 80081 11237

యువకుడి ఔదార్యం.. దారికి మోక్షం

లావేరు మండలం చిన్నయ్యపేట గ్రామం నుంచి మురపాక వెళ్లే రహదారి అత్యంత అధ్వానంగా మారింది. చిన్నపాటి వర్షానికి విద్యార్థులు, స్థానికులు అష్టకష్టాలు పడుతున్నారు. మరమ్మతులు చేపట్టాలని ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టూ గ్రామస్థులు తిరిగినా ప్రయోజనం లేకపోయింది. దీంతో గ్రామానికి చెందిన యువకుడు లంక గోపాల్ తన సొంత నిధులు రూ.70 వేలు, స్థానిక యువత, గ్రామపెద్దలు సహకారంతో మరో రూ.50 వేలు సేకరించారు. రూ.1.20 లక్షలతో రహదారిపై ఏర్పడిన గుంతలు పూడ్చారు. – న్యూస్‌టుడే, లావేరు

డ్రైవింగ్‌లో ప్రావీణ్యం సాధించాలి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: డ్రైవింగ్‌లో పూర్తిస్థాయి ప్రావీణ్యం సాధించాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 10 మంది యువతకు హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ 40 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం బస్సుకు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 32 మంది దరఖాస్తులు చేయగా.. వారిలో 10 మందిని ఎంపిక చేశామని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ గడ్డెమ్మ వివరించారు. డీఆర్వో ఎం.వెంకటేశ్వరరావు, డీపీటీవో అప్పలనారాయణ, ఆర్టీసీ శ్రీకాకుళం ఒకటో డిపో మేనేజరు అమరసింహుడు తదితరులు పాల్గొన్నారు.

జెండా ఊపి శిక్షణ వాహనాన్ని ప్రారంభిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

2న బాస్కెట్‌బాల్ జట్ల ఎంపికలు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు జిల్లా జట్ల ఎంపికలు ఆదివారం నిర్వహించనున్నట్లు జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఛైర్మన్ ఎం.ఎస్.ఆర్.కృష్ణమూర్తి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 2న శ్రీకాకుళం నగరంలోని ఎన్టీఆర్ మున్సిపల్ మైదానంలో సాయంత్రం 4 గంటలకు పోటీలు జరుగుతాయని చెప్పారు. తుది జట్లకు ఎంపికైనవారు విశాఖపట్నంలో 10 నుంచి జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకు 99492 91288 నంబరును సంప్రదించాలని సూచించారు.

చెవి దుద్దుల చోరీ కేసులో ఇద్దరి అరెస్టు

సారవకోట, న్యూస్‌టుడే: సారవకోట మండలం బుడితి గ్రామ పెద్దవీధిలో గత నెల 28న జరిగిన దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. వృద్ధురాలు నిక్కు చెల్లమ్మ (78) ఇంట్లోకి ఓ వ్యక్తి అర్ధరాత్రి సమయంలో ముసుగు ధరించి ప్రవేశించి, ఆమె మెడపై పదునైన ఆయుధంతో గాయపరచి చెవులు, ముక్కుకు ఉన్న బంగారం తీసుకొని ఉడాయించాడు. కేసుకు సంబంధించిన వివరాలను నరసన్నపేట సీఐ ఎం.శ్రీనివాసరావు సారవకోట పోలీసుస్టేషన్‌లో శుక్రవారం వెల్లడించారు. చీడిపూడి గ్రామానికి చెందిన రావాడ దేవీప్రసాద్, జలుమూరు మండలం నామాలపేటకు చెందిన తియ్యాల గోపి స్నేహితులు. వ్యసనాలకు బానిసైన వీరు పథకం ప్రకారం ఈ దొంగతనం చేశారని, వీరిని బొంతు కూడలిలో పట్టుకొని అరెస్టు చేసి వారి నుంచి బంగారు వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. బాధితురాలు తెలియజేసిన వివరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్టు చేసి కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. త్వరితగతిన కేసును ఎస్సై బి.అనిల్‌కుమార్ ఛేదించడంపై ఎస్పీ అభినందించినట్లు సీఐ తెలిపారు.

పని ప్రదేశాల్లో మహిళల భద్రతకు కమిటీలు



మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి హరిబాబు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: పని ప్రదేశాల్లో మహిళల భద్రతకు కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కె.హరిబాబు పేర్కొన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా ఆదేశాల మేరకు శుక్రవారం నగరంలోని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది మంది మహిళా ఉద్యోగులుండే సంస్థల్లో కూడా తప్పనిసరిగా కమిటీలు ఉండాలని చెప్పారు. ఫిర్యాదుదారుల వివరాలను బహిర్గతం చేయకుండా విచారణ చేపట్టి చట్ట ప్రకారం న్యాయం చేస్తారన్నారు. అసభ్య ప్రవర్తన, లైంగిక వేధింపులు, అశ్లీల అంశాలను చూపించడం వంటి చర్యలకు పాల్పడిన వారిపై ఫిర్యాదు చేస్తే 10 రోజుల్లో శిక్షలు విధిస్తారని చెప్పారు.

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

తగ్గని ఉద్ధృతి..

మొంథా తుపాను ప్రభావం తగ్గినా పలాస మండలంలోని వాగుల ఉద్ధృతి మాత్రం తగ్గడం లేదు. కంబిరిగాం కాజ్ వే వద్ద వరహాల గెడ్డలో ఇప్పటికీ వరద ఉద్ధృతి కొనసాగుతూనే ఉంది. ఇదే ప్రదేశంలో చేపలు పడుతూ బుధవారం ఒక వ్యక్తి గల్లంతై మృతి చెందిన విషయం తెలిసిందే. - న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

కొవ్వొత్తుల ర్యాలీ

పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా కాశీబుగ్గలో శుక్రవారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి కేటీ రహదారి మీదుగా మూడు రహదారుల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి, మానవహారం చేపట్టారు. కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధి సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, కాశీబుగ్గ

చిత్రాలతో విజ్ఞానం

విద్యార్థులు చిత్రలేఖనం ద్వారా విజ్ఞానం సంపాదించుకోవచ్చని పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.రవికుమార్ అన్నారు. పాఠశాల ఆవరణలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో 'మీకు ఇష్టమైన పండగ' పై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఇందులో బి. తులసి (9వ తరగతి), వి.ప్రణీత (9వ తరగతి) కె.బిందు మాధవి (9వ తరగతి) తొలి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు. ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, ప్రధాన్, కృష్ణారావు, రాజు, అప్పలరాజు, శ్రీను పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, పలాస

మెస్ ఛార్జీలు పెంచాలి.. కాశీబుగ్గ: సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు సంబంధించిన మెస్ ఛార్జీలు పెంచాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. కాశీబుగ్గలోని పీడీఎస్‌యూ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిత్యావసర సరకుల ధరలు పెరిగినప్పటికీ మెస్ ఛార్జీలు ప్రభుత్వం పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహాల నిర్వహణకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలన్నారు. విజయ్, భరత్, ధనంజయ్ పాల్గొన్నారు.

వనవిహారం.. సామూహిక భోజనం

మొదలైన కార్తికమాస సందడి

- న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కార్తిక మాసం.. వనభోజనాల వేడుకలకు అందరూ సిద్ధమవుతున్నారు. ఇచ్ఛాపురంలో బాహుదానది తీరంలోని పాతాళ హరగౌరీ సిద్ధేశ్వరాలయం వద్ద తోటలు అందుకు అనువుగా ఉన్నాయి. బెల్లుపడ శుద్ధికొండపైనా వంటావార్పునకు సౌకర్యాలున్నాయి. ఇచ్ఛాపురం నియోజకవర్గం నుంచే కాకుండా పరిసర ప్రాంతాల నుంచి పర్యాటకులు వస్తుంటారు. కార్తికమాసం మొదలుకొని మాఘమాసం వరకు ఈ సందడి కొనసాగుతుంది.

❖ ఒకవైపు బాహుదానది గలగలలు.. మరోవైపు వృక్ష సముదాయం.. వాటి మధ్య అభివృద్ధి చెందుతున్న పురాతన శైవక్షేత్రం.. పర్యాటకులకు ఎంతో ఆనందాన్ని కలిగించే వనవిహార ప్రాంతంగా మారింది. కార్తిక మాసంలో సోమవారాలు అయితే కనీసం 60 పొయ్యిలు వెలుగుతాయి. యాత్రికులతో ఈ తీరం కిటకిటలాడుతుంటుంది. తెల్లవారుజామునే నదిలో స్నానమాచరించి, గంగతో సహా శివయ్యకు పూజలు చేసి, ఆపై అక్కడే బంధుమిత్రులతో సరదాగా గడుపుతూ భోజనాలు చేస్తారు.

చెట్లపై ఆడుతున్న పిల్లలు

❖ ఒడిశాలో పుట్టి.. ఆంధ్రాలోని ఇచ్ఛాపురం మీదుగా బంగాళాఖాతంలో కలిసే బాహుదానది ఈ క్షేత్రం వద్ద ఉత్తరముఖంగా ప్రవహించి, మళ్లీ తూర్పునకు తిరుగుతుంది. ఉత్తర ముఖంగా ప్రవహించే నది పవిత్రమని భక్తుల విశ్వాసం. అందుకే దీనిని ఉత్తరాయణ పుణ్యక్షేత్రంగా భావిస్తారు. ఇక్కడ శివపార్వతులు, రామ, గణేష, నవగ్రహ, పార్వతీ మందిరాలు ఉన్నాయి.

❖ ఆలయానికి ఆనుకునే జీడి, మామిడి, సపోట, జామ తదితర జాతివృక్షాలు ఉన్నాయి. వాటి నడుమ కాలిబాటలు, నదివద్ద మహిళల కోసం ప్రత్యేక స్నానఘట్టాన్ని నిర్మించారు. మంచినీటి సరఫరా ఏర్పాట్లు జరిగాయి. పట్టణం సంతపేట వద్ద పాత జాతీయ రహదారి నుంచి సుమారు కిలోమీటరు దూరం నడవాలి. ఆ మార్గంలో ప్రభుత్వం అండర్ పాసేజ్ నిర్మాణానికి చర్యలు చేపట్టింది. అది జరిగితే, ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుంది. మార్గశిర మాసంలో పీర్లకొండ యాత్రకు వచ్చేవారు కూడా ఇక్కడ గడుపుతుంటారు.

ఆధ్యాత్మిక క్షేత్రం ఇది

చిన్నప్పటి నుంచి ఇక్కడికి వచ్చి వనవిహారం చేస్తున్నాం. అభివృద్ధికి నోచుకోకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. తమ గ్రామం నుంచి ఆటోలు, బస్సుల్లో సంతపేట వరకు వచ్చి, అక్కడ నుంచి మూటాముల్లెతో నడిచి వస్తున్నాం. నేరుగా వచ్చే ఏర్పాట్లు చేస్తే బాగుంటుంది. రహదారులు నిర్మించి, నీడనిచ్చే షెల్టర్లు, వృక్షజాతి వృద్ధి ఉంటే ఏడాది పొడవునా పర్యాటకుల సందడి ఉంటుంది. - శారద, మాధవి, పర్యాటకులు

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

?: ఇచ్ఛాపురం పట్టణంలోని పాత జాతీయరహదారి గుంతలతో ఇబ్బందికరంగా ఉంది. బస్టాండ్, బజారు ప్రాంతాల్లో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. - కె.భాస్కర రెడ్డి, ఇచ్ఛాపురం ★ ప్రతిపాదనలు పంపించాం, పనులు చేపడతాం. - డి.విక్రమ్, ఏఈ, ర.భ.శాఖ, ఇచ్ఛాపురం - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

?: ఇచ్ఛాపురం దినవారీ బజారులో కాలువలు సక్రమంగా లేకపోవడంతో ప్రాంగణం బురదమయమవుతోంది. - పి.కరుణాకర్, ఇచ్ఛాపురం ★ కాలువలు శుభ్రం చేయించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - పి.ఉపేంద్రకుమార్, ఎంసీఏ, ఇచ్ఛాపురం - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

?: కొంగుటప్పలో శిథిల తుపాను భవనం నివాసాల నడుమ ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయంగా ఉంది. - గ్రామస్థులు ★ పరిశీలించి, శిథిల భవనాన్ని తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. - ఎం.కృష్ణమూర్తి, డిప్యూటీ తహసీల్దార్, కవిటి - న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

మురుగు దారి తప్పింది..

మంచినీళ్లపేటలో పలు వీధుల్లో కాలువలు లేకపోవడంతో ప్రధాన రహదారులపైనే మురుగునీరు ప్రవహిస్తోంది. దీంతో పరిసరాలు అధ్వానంగా మారి దోమలకు ఆవాసాలుగా మారాయి. పలు సీసీ రోడ్లు ధ్వంసమయ్యాయి. ఈ విషయమై ఎంపీడీవో రమేశ్‌నాయుడిని వివరణ కోరగా కాలువలు, రోడ్లను పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. - న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

వినియోగంలోకి వచ్చేదెప్పుడో...

డీ.జీపురం సచివాలయ పరిధిలో ఉన్న విలేజ్ క్లినిక్ భవనాన్ని ప్రారంభించినా నిరుపయోగంగానే ఉంది. గతంలో ఈ కేంద్రంలో సేవలందించారు. ప్రస్తుతం సౌకర్యాలు లేకపోవడంతో సిబ్బంది వేరే దగ్గర సేవలందిస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు. దీనిపై డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రస్వామిని వివరణ కోరగా రూ.4లక్షలకు సంబంధించిన బిల్లులు గుత్తేదారుకు జమకాలేదని, సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు. - న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

ఒరుగుతున్నా పట్టదా..?

కవిటి మండలం పుక్కళ్లపాలెం రోడ్డులో విద్యుత్తు స్తంభం కూలేందుకు సిద్ధంగా ఉంది. ఇటీవల కురిసిన వర్షాలకు మరింత ప్రమాదకరంగా మారింది. రైతులు, విద్యుత్తుశాఖ అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై విద్యుత్తు శాఖ ఏఈ శ్రీనివాసరావును వివరణ కోరగా సరిచేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. - న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

గండి పూడ్చరూ..

మందస మండలం మకరజోల పరిధిలోని సంకుజోడు చెరువు మీదుగా చానల్ ఉంది. క్యాచ్‌మెంట్ ఏరియా వర్షపు నీరు ఈ ఛానల్ ద్వారా చెరువులోకి చేరుతుంది. మొంథా తుపాను దెబ్బకు భారీ గండి పడటంతో వర్షపు నీరు చెరువులోకి చేరని పరిస్థితి నెలకొంది. దీనిపై జలవనరుల శాఖ జేఈ శ్రీనివాసరావును వివరణ కోరగా ప్రతిపాదన పంపించామని, నిధులు రాగానే తాత్కాలిక మరమ్మతులు చేపడతామని తెలిపారు. - న్యూస్‌టుడే, హరిపురం (మందస)

రోడ్డంతా బురద... ప్రమాదం జరగదా!

సున్నాడకు వెళ్లే దారి దారుణంగా ఉంది. కేటీ రోడ్డు నుంచి సున్నాడకు వెళ్లే మార్గంలో సుమారు 100 మీటర్ల మేర గుంతలమయంగా తయారైంది. చిన్నపాటి వర్షం పడినా బురదమయమవ్వడంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై పంచాయతీరాజ్ శాఖ డీఈఈ రవిబాబును వివరణ కోరగా గుత్తేదారుతో మాట్లాడామని, త్వరలోనే రోడ్డు నిర్మిస్తామని చెప్పారని తెలిపారు. - న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

సమైక్యతతోనే సమగ్రాభివృద్ధి

ఇచ్ఛాపురం: కేపీ కాలనీ ప్రాంతంలో ప్రదర్శన

సమైక్యత, సామరస్య ధోరణితో సమగ్ర ప్రగతి సాధ్యమవుతుందని, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఈ దిశగానే బాటలు వేశారని, జాతిమెచ్చిన నేతగా గుర్తింపు పొందారని పలువురు పేర్కొన్నారు. ఆయన 150వ జయంతి సందర్భంగా జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇచ్ఛాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలతోపాటు భారతి, శాంతినికేతన్, స్వర్ణభారతి, పలాస ప్రభుత్వ మండలం బాలికలు, ఆదిత్య డిగ్రీ కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో వేడుకలు నిర్వహించారు. ఇచ్ఛాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు అధ్యక్షతన విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. పలాస కళాశాల ప్రిన్సిపల్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. మందస, కవిటి కళాశాలల ప్రిన్సిపల్ ప్రవీణ్, ప్రసాద్, కె. సింహాచలం పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం, మందస, పలాస పట్టణం, కవిటి గ్రామీణం

మందస: సర్దార్ పదాకృతిలో విద్యార్థులు

ఉల్లాసంగా యువజనోత్సవం

ఇచ్ఛాపురం: జానపద నృత్యం చేస్తున్న బాలికలు

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జనవరిలో నిర్వహించనున్న జాతీయ స్థాయి యువజనోత్సవాల్లో భాగంగా మండల స్థాయి సాంస్కృతిక, జానపద, ప్రసంగ, కథారచన, కవితలు, చిత్రలేఖనం, సైన్స్‌మేళా పోటీలు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల ధరించి వివిధ పోటీల్లో పాల్గొన్నారు. ఇచ్ఛాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలు(బాలురు, బాలికలు)తోపాటు ఏపీ ఆదర్శ పాఠశాల, కేజీబీవీ, ఆదిత్య, స్వర్ణభారతి కళాశాలల్లో పోటీలు నిర్వహించారు. జానపద నృత్యంలో కస్తూర్బాగాంధీ విద్యాలయం, జానపద గేయ విభాగంలో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థినులు, చిత్రలేఖనంలో కె.అభిషేక్‌రెడ్డి, కవితా రచనలో కేజీబీవీ విద్యార్థులు, వక్తృత్వ పోటీలో సీహెచ్.సోని, కథారచనలో విష్ణుప్రియరథో విజేతలుగా నిలిచారు. కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన పోటీల్లో కవిత్వంలో కె.రేష్మ, కథా రచనలో సూరి భారతి, మండల హర్షిణి, కె.రేష్మ, చిత్రలేఖనంలో చింటు పాఢి, ఎరిపల్లి ప్రమీల, జోగి మహేంద్ర విజేతలుగా నిలిచారు. సోంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైన్సు ఫేర్‌లో భాగంగా విజ్ఞాన అంశాలు ప్రదర్శించారు. కంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనూ వేడుకలు నిర్వహించారు. - న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం, సోంపేట, కవిటి గ్రామీణం, కంచిలి

సోంపేట: సైన్సు ఫేర్‌ను పరిశీలిస్తున్న యువజన సర్వీసుల శాఖ అధికారులు

సామూహిక సత్యనారాయణ వ్రతాలు

కవిటి గ్రామీణం, ఇచ్ఛాపురం: బెజ్జిపుట్టుగలోని చక్ర పెరుమాళ్లస్వామి ఆలయ ప్రాంగణంలో కార్తిక మాసం సందర్భంగా శుక్రవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఇచ్ఛాపురంలో శనివారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తున్నామని సంస్థ అధ్యక్షుడు తెన్నేటి తేజేశ్వర శర్మ తెలిపారు. గిలాయి వీధిలోని వైభవ వెంకటేశ్వరాలయ ఆవరణలో వేకువజాము నుంచి ఐదు విడతలుగా ఈ వ్రతాలు జరుగుతాయని చెప్పారు. పూజా ద్రవ్యాలను అందిస్తామన్నారు. స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో శనివారం నిర్వహించ తలపెట్టిన సామూహిక దీపారాధన కార్యక్రమాన్ని 5వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ ఓ ప్రకటనలో తెలిపారు.

ఘనంగా రాధికా దేవి పాదదర్శనం

బారువ జగన్నాథస్వామి ఆలయంలో రాధికా దేవి పాదదర్శనం పూజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఏడాదిలో ఒక్కరోజు మాత్రమే జరిగే ఈ ప్రత్యేక పూజల్లో ఒడియా మైనార్టీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రాధాకృష్ణులకు పూజలు చేస్తారు. - న్యూస్‌టుడే, సోంపేట

విగ్రహాల ప్రతిష్ఠకు జలయాత్ర

తలతంపర గ్రామంలో మహాశివ, పార్వతుల విగ్రహాల ప్రతిష్ఠకు శుక్రవారం జలయాత్ర చేపట్టారు. భారీ ఎత్తున పాల్గొన్న మహిళలు, భక్తులు మహేంద్రతనయ నది జలాలను తీసుకొచ్చి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. - న్యూస్‌టుడే, కంచిలి

యజ్ఞాలతోనే మనశ్శాంతి

సోంపేట, న్యూస్‌టుడే: భగవంతుడి సన్నిధిలో యజ్ఞాలు చేయడం ద్వారా ప్రశాంతత కలుగుతుందని ఎంపీపీ నిమ్మన దాసు అన్నారు. సోంపేట పట్టణంలోని సిద్ధ విద్యాధర బాబా మహిమ ఆశ్రమంలో చేపడుతున్న విశ్వశాంతి యజ్ఞంలో శుక్రవారం పాల్గొన్నారు. సిద్ధ విశ్వనాథ్ బాబా, సుదర్శన్‌దాసు, త్రినాథ్‌దాసు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కన్నెస్వామి పూజలు

కంచిలి, న్యూస్‌టుడే: కార్తిక దశమి పూజల్లో భాగంగా కంచిలి రాధాకృష్ణ మందిరంలో దుర్యోధన గురుస్వామి సమక్షంలో అయ్యప్ప కన్నెస్వామి పూజలు గురువారం నిర్వహించారు. పరిసర ప్రాంతాలకు చెందిన అయ్యప్ప సన్నిధానాలకు చెందిన స్వాములు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగిస్తేనే మురుగుకు మోక్షం

సమావేశంలో మాట్లాడుతున్న పురాధ్యక్షురాలు రాజలక్ష్మి.. కమిషనర్ రమేష్

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఆక్రమణలు తొలగిస్తే మురుగు పారుదలకు మోక్షం కలుగుతుందని కౌన్సిలర్లు అభిప్రాయం వ్యక్తం చేశారు. పురాధ్యక్షురాలు పిలక రాజలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం పుర కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. తొలుత అజెండాలోని ఆరు అంశాలను ఆమోదించారు. పుర ఉపాధ్యక్షురాలు భారతీదివ్య మాట్లాడుతూ బస్టాండు నుంచి బజారు వరకు రహదారిపై ఉన్న గుంతలు ప్రమాదకరంగా మారాయని, పలు వీధుల్లో నిరుపయోగంగా ఉన్న పాత ఇనుప స్తంభాలను తొలగించాలని సూచించారు. సంతపేట వద్ద పశువుల శాల కట్టించి, రోడ్లపై సంచరిస్తున్న పశువులను అక్కడికి తరలించాలని ఉపాధ్యక్షురాలు స్వర్ణమణి అన్నారు. కోతుల సమస్యను కౌన్సిలర్ మధుమూర్తి ప్రస్తావించగా, రాష్ట్ర స్థాయి కమిటీ అనుమతి ఇస్తే, వాటిని బంధించి, అడవులకు పంపించొచ్చని కమిషనర్ నల్లి రమేష్ సమాధానమిచ్చారు. కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తులసిగాంలో ఎమ్మెల్యే అశోక్‌కు నీటమునిగిన వరిని చూపుతున్న రైతులు

రైతులను ఆదుకుంటాం..

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. తులసిగాం, ఇన్నేసుపేటలో ముంపునకు గురైన పంట పొలాలను శుక్రవారం సందర్శించారు. ఈ మేరకు రైతులతో అక్కడి సమస్యలపై మాట్లాడారు. అనంతరం తులసిగాంలో అధికారులు, రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పంట నష్టాలు వివరాలు సేకరించారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, వైద్య సేవలు అందించాలని అధికారులకు ఆదేశించారు. తహసీల్దార్ వెంకటరమణ, ఏవో అజయ్ కుమార్, ఎంపీడీవో వై.ప్రభాకరరావు, మాజీ ఎంపీపీ ఢిల్లీరావు, కామేశ్వరరావు, శంకర నారాయణ, వాసు సారథి, భైరాగి, కామరాజు తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా కురిసిన వర్షాలకు పొలాల్లో నిలిచిన నీటిని చిన్న చిన్న కాలువలు ద్వారా బయటకు పంపించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏవో పి.శ్రీదేవి అన్నారు. శుక్రవారం కపాసుకుద్ది, కరపాడు గ్రామాల్లో వరి పంటలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎకరాకు 15 కిలోల యూరియా, 15 కిలోల పొటాష్ బూస్టర్ డోస్ వేయాలని సూచించారు. వీఏఏ నిర్మల పాల్గొన్నారు.

పంటల బీమా అందించండి

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: తుపాను కారణంగా నష్టపోయిన వరి రైతులకు పరిహారంతోపాటు పంటల బీమా అందించాలని సీపీఎం నాయకుడు బి.ఆనందరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ నీటమునిగిన వరి పంటకు రూ.30 వేలు చెల్లించాలని కోరారు. కౌలు రైతులను ఆదుకోవాలన్నారు. రైతు సంఘం నాయకులు రామకృష్ణ, చంద్రయ్య, మోహనరావు పాల్గొన్నారు.

నాగేశ్వరరావు విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే శిరీష, మాజీ మంత్రి శ్యామసుందర శివాజీ

నాగేశ్వరరావు సేవలు చిరస్మరణీయం

మందస: తెదేపా ఆవిర్భావం నుంచి మాజీ ఎంపీపీ శీర నాగేశ్వరరావు పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే గౌతు శిరీష, మాజీ మంత్రి శ్యామసుందర శివాజీ అన్నారు. డిమిరియాలో శుక్రవారం జరిగిన నాగేశ్వరరావు వర్ధంతి కార్యక్రమంలో వారు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మాజీ మంత్రి పరామర్శ

పలాస గ్రామీణం: కంబిరిగాం వద్ద వరహాల గెడ్డలో గల్లంతై మృతి చెందిన సవర లోభాన కుటుంబ సభ్యులను మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు శుక్రవారం పరామర్శించారు. దానగోరలో వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు.

పారిశుద్ధ్య పనులు.. వజ్రపుకొత్తూరు గ్రామీణం: పీఎంపురం పంచాయతీ పరిధి ఎస్‌బీఐ వద్ద కాలువపై నుంచి ఓ లారీ వెళ్లడంతో పలకలు పాడై పూడికపోయింది. ఈ నేపథ్యంలో ఎక్కడి మురుగు అక్కడ నిలిచిపోవడంతో పలు చోట్ల రోడ్లపై నీరు పారుతోంది. ఈ విషయంపై సర్పంచి వసంతరావు స్పందించి పొక్లెయిన్‌తో పూడిక తొలగించి నీటిని చెరువులోకి మళ్లించారు.

వ్యాసరచన పోటీలు

విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా పలాస పవర్‌గ్రిడ్ సంస్థ ఆధ్వర్యంలో చిన్నబడాం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 'విజిలెన్స్ మనందరి సంయుక్త బాధ్యత'పై శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పవర్‌గ్రిడ్ చీఫ్ మేనేజర్ వి.వి.ఎస్.ఆర్.కె.ఎస్.శెట్టి, జేఈలు రఘుపతిరావు, అప్పలనాయుడు, ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, పలాస

నిరంతర సాధనతోనే ఉన్నత భవిత

నిరంతర సాధనతోనే ఉన్నత భవిత ముడి పడి ఉందని జాగృతి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు రాంబుడ్డి గణపతి అన్నారు. శుక్రవారం ఒడిశా భద్రక్ పట్టణంలో ఎస్‌బీడీ ఇంటర్నేషనల్ స్కూలులో పదోతరగతి, ఇంటర్ విద్యార్థులకు మనోవికాస తరగతులు నిర్వహించారు. ప్రిన్సిపల్ యుధిష్టర్ దేవాత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉత్కల్ మ్యూజిక్ డైరెక్టర్ సుబోధ్ కుమార్ నాయక్, డైరెక్టర్ ఉత్కల పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, సోంపేట

పనులు కావు.. పాట్లు తప్పవు

కాశీబుగ్గ - వజ్రపుకొత్తూరు రహదారి దుస్థితి

- న్యూస్‌టుడే, కాశీబుగ్గ

కాశీబుగ్గ నుంచి అక్కుపల్లి మీదుగా వజ్రపుకొత్తూరు వరకు రహదారి పనులు పూర్తికాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దారి పొడవునా గోతులు ఏర్పడటంతో వర్షం పడితే రాకపోకలకు అవస్థలు తప్పడం లేదు. గత ప్రభుత్వ హయాంలో పనులు ప్రారంభించి అసంపూర్తిగా వదిలేశారు. కూటమి ప్రభుత్వమైనా రహదారి పూర్తి చేసి తమకు మోక్షం కలిగిస్తుందేమోనని ఈ ప్రాంతీయులు ఎదురుచూస్తున్నారు.

కాశీబుగ్గ నుంచి తాళభద్ర వెళ్లే మార్గం

❖ ఎండ సమయాల్లో దుమ్ము ఎగురుతుందని, వర్షం పడితే గోతుల్లో నీరు నిలిచి రాకపోకలకు అవస్థలు పడుతున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమయంలో ప్రమాదాలకు గురవుతున్నామని ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా కాశీబుగ్గ నుంచి తాళభద్ర మీదుగా ధర్మపురం వరకు ఉన్న దారి పూర్తిగా పాడైంది. గోతుల్లో వర్షం నీరు నిల్వ ఉండటంతో రెండు రోజుల కిందట ఓ భారీ లారీ దిగబడి బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. ద్విచక్ర వాహనదారులు కూడా అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు.

ఐదేళ్లుగా నరకం..

కాశీబుగ్గ నుంచి వజ్రపుకొత్తూరు వరకు 16 కిలోమీటర్ల రహదారిని రెండు లైన్ల మార్గంగా మార్చేందుకు 2020లో న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు (ఎన్‌డీబీ) నిధులు రూ.18కోట్లు మంజూరయ్యాయి. పనులు ప్రారంభించి దారి పొడవునా క్రషర్, చిప్స్ వేసి పలు చోట్ల తారు వేశారు. ఎక్కువ శాతం తారు లేయర్ వేయకపోవడంతో ఆయా ప్రాంతాలు గోతులుగా తయారయ్యాయి.

చర్యలు తీసుకుంటాం

కాశీబుగ్గ-వజ్రపుకొత్తూరు రహదారి పనులు గతంలో బిల్లులు చెల్లించనందున నిలిచిపోయాయి. ఈ విషయంపై ఇప్పటికే పలాస ఎమ్మెల్యే శిరీషతో చర్చించాం. పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం.

- డి.విక్రమ్, ఇన్‌ఛార్జి జేఈ, రహదారులు, భవనాల శాఖ, పలాస

పటేల్‌కు నివాళులు

సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి, దివంగత ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా సోంపేట బాలికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు ఘనంగా నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయురాలు పుష్పాంజలి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వ్యాయామోపాధ్యాయురాలు రోజా సద్భావన్, ఏక్తా దినాల ప్రాధాన్యత వివరించారు. కవిటి మండలంలోని కల్యాణి స్కూల్, యర్ర గోవిందపుట్టుగ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు సర్దార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భాజపా నాయకుడు బీన వంశీ, తెదేపా నాయకుడు రెల్ల నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, సోంపేట, కవిటి గ్రామీణం

కోటి సంతకాల సేకరణ ముమ్మరం చేయాలి

ఇచ్ఛాపురం, కంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: వైద్యకళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ చేపడుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలని జడ్పీ అధ్యక్షురాలు పిరియా విజయ అన్నారు. ఇచ్ఛాపురం పుర కార్యాలయంలో వైకాపా నాయకులు, వైకాపా కౌన్సిలర్లతో శుక్రవారం చర్చించారు. ఉపాధ్యక్షురాలు భారతీదివ్య, కౌన్సిలర్లు ప్రదీప్, తేజేశ్వరరావు, ప్రేమ్, కో ఆప్షన్ సభ్యుడు ఢిల్లీ పాల్గొన్నారు. ❖ కంచిలి మండలం మకరాంపురంలో జడ్పీ అధ్యక్షురాలు పిరియా విజయ ఇంటింటికి వెళ్లి వినతిపత్రంపై సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా పార్టీ గ్రామ, అనుబంధ కమిటీల నియామకంపై కార్యకర్తలతో చర్చించారు. ఎంపీపీ దేవదాస్‌రెడ్డి, జడ్పీటీసీ ప్రతినిధి కృష్ణారావు, ధర్మారావు, తిరుపతి పాల్గొన్నారు.

కోటిసంతకాలపై సమీక్ష చేస్తున్న జడ్పీ అధ్యక్షురాలు విజయ

(c) eenadu

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

ఇరుకు గదిలో హోమియో సేవలు

చీడిపూడి హోమియో వైద్యకేంద్రం పాతికేళ్లుగా ఇరుకు గదుల్లోనే కొనసాగుతోంది. రోజూ 30 నుంచి 40 మంది వరకు రోగులు వచ్చి వైద్యసేవలు పొందుతుంటారు. కనీసం తాగునీరు, మరుగుదొడ్డి సదుపాయం లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలకులు స్పందించాలని కోరుతున్నారు. నూతన భవనం కోసం ప్రతిపాదనలు చేసినట్లు నోడల్ అధికారి డా.జగదీశ్ తెలిపారు. – న్యూస్‌టుడే, సారవకోట

ప్రత్యేక అలంకరణలో రామలింగేశ్వరుడు

బుడితి చౌడప్ప రామలింగేశ్వర స్వామిని శుక్రవారం కూరగాయలు, పువ్వులతో ప్రత్యేకంగా అలంకరించారు. కార్తిక మాసంలో ఒక్కొక్క రోజు ఒక్కో అలంకరణలో స్వామి భక్తులకు దర్శనమిస్తారని ఆలయ అర్చకులు తెలిపారు. శనివారం ఆలయ ప్రాంగణంలో అన్నసమారాధన జరుగుతుందని, ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6 వరకు ఏకాహ మహోత్సవ భజన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, సారవకోట

చిత్రాలు గీసి.. అబ్బురపరిచి

టెక్కలి ఆదర్శ పాఠశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో శుక్రవారం 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు జరిగాయి. ఇందులో యు.దీపక్ (9వ తరగతి), సీహెచ్.రంజిత్ (8వ తరగతి), ఎన్.కిరణ్మయి (7వ తరగతి) వరుస మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ నౌపడా సింహాచలం, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. – న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

మేజర్‌లో మురుగు వేదన

పట్టించుకోని పంచాయతీ అధికారులు

పంచాయతీ: నరసన్నపేట
జనాభా : సుమారు 38 వేలు
రెవెన్యూ గ్రామాలు: సత్యవరం, బొడ్డవలస, గొట్టిపల్లి, బొరిగివలస
ఇళ్లు : 6,215 **వీధులు:** 78

– న్యూస్‌టుడే, నరసన్నపేట

జోగంపేటలోని ఓ వీధిలో నిలిచిన వరద

నరసన్నపేట మేజర్ పంచాయతీలో నివసించేందుకు మక్కువ చూపిన వారికి సమస్యలు వెక్కిరిస్తున్నాయి. దశాబ్ద కాలంగా స్థిరాస్తి వ్యాపారంతో శివారు ప్రాంతాలు విస్తరించాయి. జనాభాతో పాటు నివాసాల సంఖ్య కూడా పెరుగుతూ వస్తోంది. దానికనుగుణంగా సదుపాయాలు కల్పించకపోవడంతో జనం అవస్థలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్య సమస్యతో అష్టకష్టాలు పడుతున్నారు.

★ పంచాయతీలోని మారుతీనగర్‌తోపాటు శ్రీదేవినగర్, సాయినగర్, శ్రీనివాసానగర్, జయలక్ష్మి నగర్ వంటి ప్రాంతాల్లో నివాసితులను మురుగు సమస్య ప్రధానంగా వేదిస్తోంది. రెండేళ్ల కిందట ఈ ప్రాంతంలో రూ.25 లక్షలతో కాలువలు నిర్మించినా, అందులో పనికిరాని మొక్కలు పేరుకుపోయాయి. పూడికతీత పనులు చేపట్టకపోవడంతో ఎగువ నుంచి వచ్చిన మురుగు ఈ ప్రాంతాల్లో నిలిచిపోయి సమస్యగా మారింది. మురుగు కాలువల నిర్మాణం లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.

★ కలివరపుపేట వీధి వెనక ఉన్న జోగంపేట వీధిలో నిత్యం మోకాలులోతు నీరు నిలిచి ఉంటోంది. చిన్నపాటి వర్షం కురిసినా రోజుల తరబడి వీధిలోకి అడుగు పెట్టలేని పరిస్థితి నెలకొంటోంది. దీంతో ఒక్కొక్కరుగా సొంత ఇళ్లను వీడి వేరే ప్రాంతాలకు తరలిపోతున్నారు.

★ నరసన్నపేట మేజర్ పంచాయతీలో భూగర్భ మురుగు వ్యవస్థ పూర్తి కాలేదు సరికదా కాలువల నిర్మాణాలు కూడా జరగడం లేదు. ప్రధాన సమస్యపై ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు మండిపడుతున్నారు.

శ్రీదేవి నగర్‌లో పనికిరాని మొక్కలతో కాలువ

సమస్య పరిష్కారానికి చర్యలు

మేజర్‌లోని ప్రాంతాల్లో మురుగు నీటి సమస్య పరిష్కరించేందుకు కాలువల నిర్మాణం అవసరం. ఇందుకోసం గ్రామ పంచాయతీ బోర్డు సమావేశంలో చర్చించాం. నిధులు అందుబాటులో ఉన్న మేరకు చర్యలు తీసుకుని సమస్యలు పరిష్కరించనున్నాం. – దాక్షాయిని, ఈవో, నరసన్నపేట

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9441426248 8374620852

?: నందిగాం మండలం మర్లపాడు గ్రామంలో మొంథా తుపానుకు సుమారు 60 ఎకరాల్లో వరి పంట నేలకొరిగి రైతులు తీవ్రంగా నష్టపోయారు. వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేయాలి. - మద్దిలి శేఖర్, స్థానికుడు

★: క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేస్తాం. - పి.శ్రీకాంత్‌వర్మ, వ్యవసాయాధికారి, నందిగాం – న్యూస్‌టుడే, నందిగాం

ఉత్తరప్రదేశ్ ఘటనలో పేట వాసులకు గాయాలు

నరసన్నపేట, న్యూస్‌టుడే: తీర్థయాత్రకు వెళ్లి ఉత్తరప్రదేశ్‌లో రోడ్డు ప్రమాదానికి గురైన వారిలో నరసన్నపేటకు చెందిన ఇద్దరు ఉన్నారు. స్థానిక శ్రీరంగనగర్‌కు చెందిన నారాయణశెట్టి రామలింగేశ్వరరావు, ఆయన భార్య జయలక్ష్మి ప్రమాదంలో గాయపడ్డారు. వీరు అయోధ్య సమీపంలో ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

నిలువ నీడ లేకపాయే..!

కళింగపట్నం - పాతపట్నం 326ఎ జాతీయ రహదారి అభివృద్ధి పనుల్లో భాగంగా తిలారు రైల్వే గేటు వద్ద పైవంతెన నిర్మించారు. దాని కిందుగా వాహనాలు నిలిపేలా చర్యలు చేపట్టారు. అక్కడ షెల్టర్ లేక ప్రయాణికులు ఎండలో పడిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకొంది. రాత్రి వేళల్లో విద్యుత్తు సౌకర్యం లేక అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై జలుమూరు రైల్వే విభాగం డీఈ సత్యభాస్కర్ వద్ద ప్రస్తావించగా స్థానిక ప్రజాప్రతినిధులు చొరవతో షెల్టర్ నిర్మించుకోవాలని, ప్రత్యేక నిధులు తమ పరిధిలో లేవన్నారు. – న్యూస్‌టుడే, జలుమూరు

ప్రమాదకరంగా వాలింది..

నందిగాం మండలం కల్లాడ పంచాయతీ భర్తుపురం కూడలి నుంచి కందులగూడేం గ్రామానికి వెళ్లే రహదారి పక్కనే కందులగూడేం సమీపంలో ఉన్న విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా వాలిపోయింది. దీంతో ప్రయాణికులు ఆ మార్గంలో రాకపోకలు చేయాలంటేనే భయాందోళన చెందుతున్నారు. స్తంభాన్ని సరి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామని విద్యుత్తు శాఖ జేఈ నేతాజీ పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, నందిగాం

భౌ.. భౌ.. భయం

కొత్తూరు మండలం కలిగాం కాలనీలో శునకాల సంచారంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులపై దాడి చేసి, వెంబడిస్తున్నాయని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్తూరు - హిరమండలం మార్గంలో రాత్రిపూట వీటి ఇబ్బంది మరింత ఎక్కువగా ఉందని, సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని పశువైద్యాధికారి తాలాడ హరికృష్ణ వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

రోడ్డా.. పిల్ల కాలువా?

పోలాకి మండల పరిధిలోని గంగివలస పంచాయతీకి వెళ్లే మార్గంలో ఆర్అండ్‌బీకి చెందిన డీవీఎస్ రోడ్డుపై ఇటీవల వర్షాలకు గుంతలుదేరి నీరు నిలిచిపోయింది. దీంతో వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు. ప్రమాదాలు జరగక ముందే పాడైన రోడ్డును బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై ఆర్అండ్‌బీ ఏఈ హరనాథ్ మాట్లాడుతూ పరిశీలించి మరమ్మతులకు ప్రతిపాదనలు పంపుతామన్నారు. – న్యూస్‌టుడే, పోలాకి

కూల్చేస్తేనే మేలు..

నందిగాం మండలం హర్షబాడ పంచాయతీ మలియాలింగుపురంలో శిథిలావస్థకు చేరుకున్న ప్రాథమిక పాఠశాల భవనాన్ని కూల్చివేయాలని స్థానికులు కోరుతున్నారు. చిన్నారులు అటువైపు వెళ్తుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు వాపోతున్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మండల ఇంజినీరింగ్ అధికారితో మాట్లాడి శిథిల భవనాన్ని తొలగిస్తామని ఎంఈవో జి.నరసింహులు పేర్కొన్నారు.

–న్యూస్‌టుడే, నందిగాం

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

బాధితులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు

పాతపట్నం, న్యూస్‌టుడే: ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి తోడ్పాటునిస్తోందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. పాతపట్నం మండలం చాకిప్పల్లి గ్రామానికి చెందిన బొమ్మాళి సుహాసినికి చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి వచ్చిన రూ.లక్ష చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో అందజేశారు. మండల పార్టీ అధ్యక్షుడు పైల బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

ముంపు పంటల పరిశీలన

నందిగాం: దిమిలాడలో పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు, అధికారులు

నందిగాం, జలుమూరు, పాతపట్నం, ఎల్ఎన్‌పేట, సారవకోట, టెక్కలి, న్యూస్‌టుడే: టెక్కలి, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల వ్యాప్తంగా పలు గ్రామాల్లో మొంథా ప్రభావంతో నేలకొరిగిన వరి పొలాలను శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు శుక్రవారం పరిశీలించారు. రైతులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. నష్టపోయిన రైతులను ఆదుకోవాలని పలు రాజకీయ నాయకులు అధికారులను కోరారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: జాడుపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్.హారిక రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు జిల్లా వాలీబాల్ బాలికల కోచ్ మేనకా పిళ్లాల్ పేర్కొన్నారు. శనివారం నుంచి ఈనెల 3వ తేదీ వరకు కొవ్వూరులోని ఎన్టీఆర్ స్టేడియంలో జరగనున్న పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.

వైద్య శిబిరానికి స్పందన

పోలాకి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని గొల్లలవలసలో నిర్వహించిన వైద్య శిబిరానికి స్పందన లభించింది. పోలాకి పీహెచ్‌సీ వైద్యుడు కాంతి సుమిత్రయ రోగులకు వైద్యసేవలు అందించారు.

తాగునీటి సరఫరా పునరుద్ధరణకు చర్యలు

పాతపట్నం: పాతపట్నం మేజరు పంచాయతీ ప్రజలకు తాగునీటి సరఫరా పునరుద్ధరణ పనులు పంచాయతీ సిబ్బంది చేపట్టారు. మహేంద్రతనయ నీటి ప్రవాహం తగ్గి సంప్‌వెల్ బయటకు రావడంతో కార్యదర్శి రామచంద్రరావు పర్యవేక్షణలో సిబ్బంది పనులు చేపట్టారు.

అసర్ల చెరువుకు గండి

ఎల్ఎన్‌పేట: కృష్ణాపురంలో అసర్ల చెరువు రక్షణ గోడకు గండి పడి సమీప పంట పొలాల్లో వరదనీరు ప్రవహిస్తోంది. చెరువుకు ఏటా గండి పడుతుందని రైతులు రక్షణ గోడ నిర్మించారు. దానికి సైతం గండి పడిన పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ఉద్యాన రైతులకు సూచన

కోటబొమ్మాళి: సౌడాం, రేగులపాడు, కురుడు, చౌదరికొత్తూరు తదితర గ్రామాల్లో కాయగూరల పంటలను ఉద్యాన శాఖ శాస్త్రవేత్త రాజశేఖర్, హెచ్‌వో సునీత తదితరులు పరిశీలించారు. వర్షాల నేపథ్యంలో టమాట, మిరప, బంతి, బెండ, దొండ, ఆనప పంటలపై పలు సూచనలు చేశారు.

అమరవీరుల త్యాగాలు మరువలేనివి

టెక్కలి పట్టణం: పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని టెక్కలి డీఎస్పీ డి.లక్ష్మణరావు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా టెక్కలిలో ఇందిరా కూడలి నుంచి అంబేడ్కర్ కూడలి వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. సీఐ విజయ్‌కుమార్, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మంత్రి పర్యటన

నందిగాం, న్యూస్‌టుడే: మండలంలో రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శనివారం పర్యటించనున్నారు. నరేంద్రపురం-వల్లభరాయపాడు, వల్లభరాయపాడు కూడలి- దొడ్లరామచంద్రాపురం రోడ్లకు శంకుస్థాపన, వల్లభరాయపాడు కూడలి నుంచి పాలూరు, మొజ్జువాడ, వల్లభరాయపాడు నుంచి వజ్రపుకొత్తూరు మండలం పాత టెక్కలి రహదారుల ప్రారంభోత్సవం చేయనున్నట్లు తెదేపా నాయకులు తెలిపారు.

జూదరులపై కేసు నమోదు

నందిగాం: మండలంలోని హరిదాసుపురం గ్రామంలోని ఓ తోటలో జూదమాడుతున్న ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై షేక్ మహమ్మద్ అలీ తెలిపారు. వారి నుంచి రూ.4,750 స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు.

ఐఎంఎఫ్ఎల్ గోదాం ప్రారంభం

గోదాంను ప్రారంభిస్తున్న ఫర్మాన్ అహ్మద్ ఖాన్

టెక్కలి, న్యూస్‌టుడే: టెక్కలి సమీపంలో ఐఎంఎఫ్ఎల్ గోదాంను జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ శుక్రవారం ప్రారంభించారు. పరిసర మండలాల్లోని మద్యం దుకాణాలకు ఈ గోదాం నుంచే మద్యం సరఫరా చేస్తామని చెప్పారు. ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి, ఆబ్కారీశాఖ డీసీ శ్రీకాంత్‌రెడ్డి, ఈఎస్ తిరుపతినాయుడు, డీఎం శైలజారాణి, కింజరాపు హరివరప్రసాద్, ఏఎంసీ ఛైర్మన్ బగాది శేషగిరిరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జగన్ ప్యాలెస్‌లో ఉంటే కష్టాలు తెలుస్తాయా?: కలమట

కొత్తూరు, న్యూస్‌టుడే: వైకాపా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చుంటే తుపాను బాధితుల కష్టాలు ఎలా తెలుస్తాయని శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు కలమట వెంకటరమణ ధ్వజమెత్తారు. స్థానిక కలమట వాణిజ్య సముదాయం ఆవరణలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జగన్ విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ప్యాలెస్ నుంచి బయటకు వచ్చి ప్రజల్లో తిరిగితే ప్రజల కష్టాలు తెలుస్తాయన్నారు.

భాజపా బలోపేతానికి పాటుపడదాం

ప్రమాణ స్వీకారం చేస్తున్న భాజపా నాయకులతో జిల్లా అధ్యక్షుడు తేజేశ్వరరావు

కొత్తూరు, న్యూస్‌టుడే: కొత్తూరు మండలంలో భాజపా బలోపేతానికి కృషి చేయాలని భాజపా జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు కోరారు. స్థానికంగా భాజపా ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. మండల భాజపా అధ్యక్షుడిగా బి.భాస్కరరావు, కార్యదర్శులుగా కె.ఇల్లంనాయుడు, సీహెచ్.ఈశ్వర్, ఇతర కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక స్థానాలు కైవసం చేసుకుని, సత్తాచాటాలని కోరారు.

పొగడవెల్లి గెడ్డకు మరమ్మతులు

తుపాను ప్రభావంతో గండి పడిన పొగడవెల్లి గెడ్డకు స్థానిక రైతులు మరమ్మతులు చేపట్టారు. పెద్దలోగిడి గ్రామానికి చెందిన రైతు ప్రసాదరావుతోపాటు పలువురు రైతులు శుక్రవారం వెదుర్లు, ఇసుక బస్తాలతో గట్టుకు మరమ్మతులు చేశారు. మూడు రోజులుగా పొగడవెల్లిగెడ్డ నుంచి వరద పంట పొలాల్లోకి చేరుతుండటంతో నష్ట నివారణకు రైతులు శ్రమదానం చేశారు. సంబంధిత శాఖల అధికారులు శాశ్వత చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. – న్యూస్‌టుడే, పాతపట్నం

ఇందిరా గాంధీ ఆశయసాధనకు కృషి

దివంగత ప్రధాని ఇందిరా గాంధీ ఆశయాలే దేశానికి మార్గదర్శకంగా నిలుస్తాయని కేంద్ర మాజీ సహాయ మంత్రి కిల్లి కృపారాణి అన్నారు. శుక్రవారం మాజీ ప్రధాని వర్ధంతి సందర్భంగా స్థానిక ఇందిరా కూడలిలోని ఆమె విగ్రహానికి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పేడాడ పరమేశ్వరరావు, కోత మధుసూధనరావు, పొట్నూరు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, టెక్కలి

విద్యార్థులకు పుస్తకాల వితరణ

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం మండలం పెద్దసీది జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్ పుస్తకాలను ఉపాధ్యాయులు పంపిణీ చేశారు. జుత్తు జగన్న మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్టు విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను వితరణ చేశారు.

దేశ సమైక్యతకు పటేల్ సేవలు ఎనలేనివి

దేశ సమైక్యతకు మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చేసిన కృషి ఎనలేదని పలువురు వక్తలన్నారు. టెక్కలి, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల వ్యాప్తంగా శుక్రవారం పటేల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన దేశం కోసం చేసిన సేవలను కొనియాడారు. పటేల్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి ఐక్యతా ర్యాలీలు చేపట్టారు. –న్యూస్‌టుడే, బృందం

నరసన్నపేట: ర్యాలీని ప్రారంభిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లత

టెక్కలి: ఐక్యతా ప్రదర్శనలో విద్యార్థులు

సందడిగా యువజనోత్సవాలు

తప్పెడగుళ్లు ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

జలుమూరు, పాతపట్నం, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేలా కృషిచేయాలని జలుమూరు జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు జామి సారిక అన్నారు. జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని జలుమూరు, కరవంజ ఆదర్శపాఠశాల, కస్తూర్బా గాంధీ, గురుకుల పాఠశాల, విజ్ఞానదుర్గ జూనియర్ కళాశాల విద్యార్థులకు శుక్రవారం మండల స్థాయి పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు నియోజకవర్గస్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలో పాల్గొంటారని, పేర్కొన్నారు. పాతపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల స్థాయిలో యువజనోత్సవాలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపల్ టి.హేమసుందరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

వైభవంగా సత్యసాయి నిలయం ప్రారంభోత్సవం

సత్యసాయి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణరావు, దాతలు

హిరమండలం, న్యూస్‌టుడే: హిరమండలంలో దాతల సహకారంతో నిర్మించిన సత్య సాయి సేవా నిలయం ప్రారంభోత్సవం శుక్రవారం జరిగింది. సేవా నిలయానికి సత్య సాయి బాబా పాలరాతి విగ్రహాన్ని దాతలు కెంగువ సోమేశ్వరరావు, ధనలక్ష్మి కుటుంబ సభ్యులు అందజేశారు. సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.లక్ష్మణరావు ఆధ్వర్యంలో విగ్రహాన్ని ఏబీ రహదారిలో రథంపై తిరువీధి నిర్వహించారు. మహిళలు కోలాటం, సంకీర్తనలు, వేద పండితుల వేద మంత్రోచ్ఛరణల నడుమ ఊరేగించారు. అనంతరం ఆవిష్కరించారు. సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు ఎస్.రామచంద్రరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

ఆరుగాలం శ్రమ ఆవిరి

– న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట, పాతపట్నం

మొంథా తుపాను రైతులను తీవ్రంగా ముంచేసింది. నాలుగు రోజులుగా కురిసిన వర్షాలకు పంట నీట మునిగి మొలకలు వచ్చే పరిస్థితి వచ్చింది. ఆరుగాలం శ్రమించి చేతికి అందివచ్చే సమయానికి తుపాను రూపంలో ఆవిరి కావడంతో రైతులు బోరున విలపిస్తున్నారు. ఎకరాకు రూ.30 వేలు వరకు ఖర్చు చేయడంతోపాటు శ్రమ అంతా వృథా అయ్యిందని వాపోతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి నష్టపోయిన అన్నదాతలకు పరిహారం అందజేయాలని కోరుతున్నారు.

ఎంబరాంలో నేలకొరిగిన వరిని కట్టలు కడుతున్న రైతులు

పాతపట్నం నియోజకవర్గ వివరాలు(ఎకరాల్లో)

మండలం	వరి	నష్టం
ఎల్ఎన్‌పేట	9,915	580
పాతపట్నం	15,350	2,000
హిరమండలం	7,515	235
మెళియాపుట్టి	15,560	470
కొత్తూరు	14,485	440

★ నియోజకవర్గంలో ఐదు మండలాల్లో ఖరీఫ్ సాగుకు 62,825 ఎకరాల్లో వరి పంటను వేశారు. మొంథా ప్రభావంతో 3,725 ఎకరాల్లో నష్టం ఏర్పడిందని వ్యవసాయ అధికారులు అంచనాలు వేశారు. కానీ అంతకంటే ఎక్కువ నష్టం జరిగిందని రైతులు చెబుతున్నారు. ఎకరా విస్తీర్ణంలో 20 నుంచి 30 సెంట్లలో వాన పడినా లెక్కించడం లేదని పేర్కొంటున్నారు.

పరిహారం ఇవ్వాలి..

నాకు ఎంబరాం రెవెన్యూ పరిధిలో రెండు ఎకరాలు పొలం ఉంది. సుమారు రూ.80 వేలు వరకు ఖర్చు చేశా. మరో వారం రోజుల్లో కోత కోసేందుకు ముహూర్తం కూడా పెట్టాం. తీరా తుపానుతో పంటంతా నేలకొరిగింది. నీళ్ల చేరి పంట కుళ్లిపోయిన వాసన వస్తుంది. చాలా నష్టపోయాం. ప్రభుత్వం స్పందించి పరిహారం ఇవ్వాలి. –పల్లి నాగభూషణరావు, రైతు, ఎంబరాం

నివేదికలు అందజేస్తున్నాం..

క్షేత్ర స్థాయిలో వ్యవసాయ, రెవెన్యూ సిబ్బంది పర్యటించి ప్రాథమికంగా పంట నష్టం అంచనా వేస్తున్నాం. వచ్చిన నివేదికలు జిల్లా అధికారులకు తెలియజేస్తున్నాం. రైతులు సమాచారం ఇస్తే పంట వద్దకు మా సిబ్బంది వచ్చి పరిశీలన చేసి ఎప్పటికప్పుడు నివేదికలు అందజేస్తున్నాం. – రాజగోపాలరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు, కొత్తూరు

AP FORMATION DAY GREETINGS

ఆంధ్రరాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారిని స్మరించుకుంటూ... గౌరవ ప్రజాప్రతినిధులకు, అధికారులకు, ప్రజలందరికీ ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...

M. డాంబికరావు, AE | G. రవీంద్రబాబు, JE

APEPDCL - పాతపట్నం

(c) eenadu

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో శుక్రవారం స్వాగత వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కళాశాల ప్రిన్సిపల్ కె. శ్రీరాములు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

తెరపై సినిమాలు

★ ఎస్‌వీసీ(రామలక్ష్మణ): బాహుబలి ★ సరస్వతి: మాస్ జాతర ★ సూర్యమహల్: తెలుసు కదా ★ సన్‌మ్యాక్స్: డ్యూడ్ ★ మారుతి: కాంతార- చాప్టర్-1 ★ కిన్నెర: కర్మణ్యే వాధికారస్తే ★ కీర్తన: కె-ర్యాంప్ ★ కీర్తి: బైసన్ – న్యూస్‌టుడే, పాతబస్టాండ్

కృష్ణమూర్తి సేవలు చిరస్మరణీయం

పాతశ్రీకాకుళం, న్యూస్‌టుడే: పాతశ్రీకాకుళంలోని ప్రశాంతి వృద్ధ జనాశ్రమం వ్యవస్థాపకుడు బి.కృష్ణమూర్తి సేవలు చిరస్మరణీయమని పలువురు కొనియాడారు. కృష్ణమూర్తి వర్ధంతి సందర్భంగా ఆశ్రమంలో శుక్రవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంస్థ అధ్యక్షుడు డా. కె.సోమేశ్వరరావు, ముఖ్య సమన్వయకర్త వి.వి.రమణ, ఆర్థిక కార్యదర్శి బి.ఎల్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటారు.. ప్రశంసలు పొందారు..!

పాతశ్రీకాకుళంలోని టీపీఎం ఉన్నత పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బి.నూకరాజు(10వ తరగతి), వి.జస్వంత్(10వ తరగతి), బి.హేమగాయత్రి(8వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయురాలు ఇందిరామణి తదితరులు బహుమతులు అందజేశారు. – న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

ఆమదాలవలసలో
ప్రధాన అవస్థల దారి..!

న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

ఆమదాలవలస పట్టణంలోని ప్రధాన రహదారి.. ఈ పేరు వింటనే అందరికీ హడల్.. అటుగా ప్రయాణం చేయాలంటే ఒక అరగంట ముందే బయలుదేరాలి. లేదంటే ట్రాఫిక్‌తో చిక్కులు పడాల్సిందే.. శ్రీకాకుళం రోడ్ రైల్వేస్టేషన్ ఉన్నందున సుదూర ప్రాంతాల నుంచి వేలాది మంది ప్రయాణికులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో ప్రధాన రహదారిలో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతోంది. సకాలంలో స్టేషన్‌కు చేరుకోలేక అనేకమంది రైళ్లు సైతం ఎక్కలేని పరిస్థితి. విద్యార్థులు, ఉద్యోగులు, రోగులతో పాటు ఇతర పనులకు వెళుతున్న వారు పోలీసుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

శ్రీకాకుళం - పాలకొండ ప్రధాన రహదారిపై రైల్వేస్టేషన్‌కు వెళ్లే కూడలి వద్ద నిలిచిన ట్రాఫిక్

ఎందుకీ సమస్య..?

● ప్రధాన రహదారికి ఆనుకుని కృష్ణాపురం నుంచి శ్రీకాకుళం పాలకొండ ప్రధాన రహదారి వరకూ సుమారు రెండు కిలోమీటర్ల పొడవున కాలిబాటలను సగానికిపైగా కొందరు ఆక్రమించి తోపుడు బండ్లు, దుకాణాలు ఏర్పాటు చేసి వ్యాపారాలు చేస్తున్నారు.

● పాదచారులు, విద్యార్థులు, మహిళలు రహదారిపై నడిచేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఏదైనా పనిమీద

● ట్రాఫిక్ సమస్యతో నిత్య నరకం

● ఇష్టానుసారంగా నిలుపుతున్న వాహనాలు

వాహనాలు నిలిపేందుకు స్థలం లేక ప్రధాన రహదారిపై నిలుపుతున్నామని, దీనివల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని పలువురు ఆరోపిస్తున్నారు.

● బస్టాండ్ వద్ద ఇష్టానుసారంగా ఆటోలు, ప్రైవేటు బస్సులు నిలపడంతో ప్రయాణికులు రహదారిపై ఎదురుచూడటంతో రద్దీ బాగా పెరుగుతోంది. దీనివల్ల కొన్ని సార్లు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి.

చర్యలు తీసుకుంటాం

పట్టణంలోని దుకాణ, ఆటో, ప్రైవేటు బస్సుల యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి సూచనలు చేశాం. స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ట్రాఫిక్ సమస్య పరిష్కారం చేస్తాం. రహదారులపై తోపుడు బళ్లు లేకుండా చర్యలు తీసుకుంటాం. – సత్యనారాయణ, సీఐ, ఆమదాలవలస

నిత్యం రాకపోకలు సాగించే వాహనాలు : 10 వేలకుపైనే
జిల్లా నలుమూలల నుంచి వచ్చే ప్రయాణికులు : సుమారు 6 వేలు
ప్రధాన కూడళ్లు : 6 ప్రధాన రహదారులు : 4

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

?: శ్రీకాకుళం నగరం బైరివానిపేట కూడలి వద్ద కాలువ ఆక్రమణకు గురికావడంతో మురుగు నిలిచిపోయి ఇబ్బంది పడుతున్నాం. – రమేష్‌కుమార్

●: ప్రాంతాన్ని పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. – పి.వి.వి.డి.ప్రసాదరావు, శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్

?: చింతాడ వారాంతపు సంతలో మరుగుదొడ్లు చుట్టూ తుప్పలు అల్లుకుని అధ్వానంగా ఉన్నాయి. – లలిత, స్థానికురాలు

●: తుప్పలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. – టి.రవి, మున్సిపల్ కమిషనర్, ఆమదాలవలస

?: పుట్టవీధిలో వర్షపునీరు చేరడంతో ఇబ్బందులు పడుతున్నాం. – హరి, స్థానికులు.

●: నీరు లేకుండా చర్యలు చేపడతాం. – జాన్సన్, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస

?: సమస్య: గూనపాలెం శాంతినికేతన్ కళాశాల ప్రాంతంలో చెత్త డబ్బాలు ఏర్పాటు చేయాలి. – వెంకట్

●: డస్ట్ బిన్‌లు ఏర్పాటు చేయిస్తాం. – పి.వి.వి.డి.ప్రసాదరావు, శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్ – న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

?: గాంధీ కూడలి వద్ద రహదారి కిరువైపులా ఆటోలు నిలుపుతున్నారు. – వరహాలు, స్థానికుడు

●: గస్తీ పెంచి వాహనాలు నిలపకుండా చూస్తాం. – బాలరాజు, ఎస్‌ఐ, ఆమదాలవలస – న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

కుంచె కదిపి.. ఆకట్టుకుని..!

శ్రీకాకుళం నగరం అరసవల్లిలోని విజ్ఞాన్ పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో శుక్రవారం ప్రతిభ పాటవ పోటీలు జరిగాయి. 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై జరిగిన చిత్రలేఖన పోటీల్లో విద్యార్థులు ప్రతిభను చాటారు. జె.లోకేశ్వరి(10వ తరగతి), ఎస్.కీర్తి(9వ తరగతి), జి.హృదయవల్లి(10వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. వారికి ప్రిన్సిపల్ అప్పారావు, కరస్పాండెంట్ చిన్నారావు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. – న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

సీసీ రహదారులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కూన రవికుమార్

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మతలబుపేట, చిన్నమతలబుపేట గ్రామాల్లో రూ.1.30 కోట్ల ఉపాధి నిధులతో నిర్మించిన సీసీ రహదారులు, కాలువలను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామాలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. నిలిచిపోయిన బిల్లులను పార్టీలకతీతంగా గుత్తేదారులకు మంజూరు చేశామన్నారు. మతలబుపేట గ్రామాన్ని స్వచ్ఛభారత్ పురస్కారానికి ప్రతిపాదనలు పంపించాలని ఎంపీడీవో ఎం.పావనిని ఆదేశించారు. వైకాపా నాయకుల నిర్లక్ష్యం వల్ల జల్‌జీవన్‌మిషన్ ద్వారా తాగునీరు అందటం లేదని మహిళలు ఫిర్యాదు చేశారు. వలసలను నివారించి 20 వేల మందికి ఉపాధి కల్పించేందుకు వెన్నెలవలస వద్ద థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి కృషి చేస్తుంటే గిరిజనులను కొందరు తప్పుదోవ పట్టిస్తూ వారితో ధర్నాలు చేయించడం ఎంతవరకు సమంజసమని కూన ప్రశ్నించారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి రామ్మోహన్, డీసీసీబీ ఛైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, తెదేపా మండల అధ్యక్షుడు అంబళ్ల రాంబాబు పాల్గొన్నారు.

తుపాను బాధితులను ఆదుకుంటాం

గార(బందరువానిపేట), శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: తుపాను బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. గార మండలం బందరువానిపేటలో మత్స్యకారులకు నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. కళింగపట్నం పంచాయతీ శిలగాంలో నేలవాలిన వరిపంటను పరిశీలించారు. రైతులకు భరోసా కల్పించారు. తహసీల్దార్ చక్రవర్తి, ఎంపీడీవో రమణ తదితరులు ఉన్నారు. ● శ్రీకాకుళం గ్రామీణ మండలం పెద్దపాడులో పలువురు దాతలు శుక్రవారం తుపాను బాధిత కుటుంబాలకు నిత్యావసర సరకులు పంపిణీ చేశారు.

శిలగాం వద్ద నేలవాలిన పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శంకర్

కార్మికుల సంక్షేమమే లక్ష్యం

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: కార్మికుల సంక్షేమమే ఏఐటీయూసీ లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు. సంఘ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం శ్రీకాకుళం నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. ప్రజాసంఘాల నాయకులు సీహెచ్.గోవిందరావు, జి.తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఆహార పదార్థాల విక్రయాల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలని, లేని పక్షంలో చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆహారభద్రత, ప్రమాణాల విభాగం శ్రీకాకుళం నగరం ఎఫ్ఎస్‌వో గరిగిపాటి శ్రీరాములు అన్నారు. కేశవరావుపేట, కుశాలపురం గ్రామాల వద్ద ఉన్న డిపార్ట్‌మెంట్ స్టోర్లు, మిఠాయి దుకాణాలు, రెస్టారెంట్లను శుక్రవారం తనిఖీ చేశారు.

తవ్వేశారు.. వదిలేశారు

శ్రీకాకుళం నగరం కళింగ రహదారిలోని ఎల్‌బీఎస్ కాలనీ సమీపంలో కొద్ది రోజుల కిందట తాగునీటి పైపులైను మరమ్మతులకు రోడ్డు తవ్వారు. పనులు పూర్తయ్యాక గుంతను సరిగ్గా పూడ్చలేదు. దీంతో రాకపోకలకు స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై నగరపాలక సంస్థ కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావును వివరణ కోరగా సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

ఎక్కడ చూసినా చెత్తే

శ్రీకాకుళం గ్రామీణ మండలం సింగుపురంలో బాలుర వసతి గృహానికి వెళ్లే మార్గంలోని పరిస్థితి ఇది. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా ఉంది. స్థానికులు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేస్తుండటం, సిబ్బంది వాటిని సకాలంలో తొలగించకపోవడంతో పరిసరాలు అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ పరిసరాలను శుభ్రం చేయిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం గ్రామీణం

కాలువకు గండి..

ఇటీవల కురిసిన వర్షాలకు గార మండలం అంబటివానిపేట సమీపంలో నారాయణపురం సాగునీటి కాలువకు గండి పడింది. దీంతో పంట పొలాలు నీటమునిగాయి. ఈ ఏడాదిలో గండి పడటం ఇది మూడోసారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి పరిష్కారం చూపాలని కోరుతున్నారు. దీనిపై నారాయణపురం ఏఈ టి.రామశివాజీ మాట్లాడుతూ ప్రస్తుతానికి తాత్కాలిక చర్యలు చేపట్టామని, సమస్యను ఉన్నతాధికారులకు తెలియజేస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, గార

కూర్మనాథా.. వెళ్లేదెలా..?

శ్రీకూర్మం గ్రామంలో ఏటా క్షీరాబ్ది ద్వాదశి రోజున పొలాల్లో నిర్వహించే వరి పంట కోత క్రతువుకు స్వామి ఉత్సవమూర్తులను తీసుకువెళ్లడం ఆనవాయితీ. ఇటీవల కురిసిన వర్షాలకు పొలాలకు వెళ్లే దారి అధ్వానంగా మారడంతో ఎలా వెళ్లాలో అర్థంకాక అంతా అయోమయంలో ఉన్నారు. ఈ విషయమై ఈవో నరసింహనాయుడు మాట్లాడుతూ దారిని శుభ్రం చేయిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, గార

అరుస్తాయ్.. కరుస్తాయ్..

జేఆర్‌పురంలోని రామతీర్థాలు రహదారిలో కుక్కలు ప్రయాణికులను భయపెడుతున్నాయి. రహదారిలో పాఠశాలలు, కళాశాలలు ఉన్నాయి. నిత్యం విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. కుక్కలు వెంటపడటంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ విషయంపై ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, రణస్థలం

తోటాడ సర్పంచిగా బెండి శ్రీనివాసరావు

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: ఆమదాలవలస మండలం తోటాడ పంచాయతీ సర్పంచిగా బెండి శ్రీనివాసరావును నియమిస్తూ జిల్లా పంచాయతీ అధికారి కె.భారతీ సౌజన్య శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. తోటాడ సర్పంచిగా కొనసాగుతున్న మెట్ట శారద ఇటీవల డీఎస్సీలో ఉపాధ్యాయురాలుగా ఎంపికయ్యారు. ఆమె సర్పంచి పదవికి రాజీనామా చేశారు. దీంతో ఉప సర్పంచిగా ఉన్న బెండి శ్రీనివాసరావును నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీవో ఆర్. వెంకటరావు తెలిపారు.

డీఆర్వో సేవలు అభినందనీయం

డీఆర్వో వెంకటేశ్వరరావును సత్కరిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: జిల్లా రెవెన్యూ అధికారిగా ఎం.వెంకటేశ్వరరావు అందించిన సేవలు అభినందనీయమని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. డీఆర్వో ఉద్యోగ విరమణ సందర్భంగా జడ్పీ సమావేశ మందిరంలో సత్కార సభ జరిగింది. కలెక్టర్, ఎమ్మెల్యే గొండు శంకర్, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తదితరులు ఆయనను సత్కరించారు. రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు ధర్మాచంద్రారెడ్డి, సహాయ కలెక్టర్ పృథ్వీరాజ్, జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాల్సిందే: ఆర్డీవో

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: స్కానింగ్ కేంద్రాలు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని ఆర్డీవో కె.సాయిప్రత్యూష స్పష్టం చేశారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో పీసీపీఎన్‌డీటీపీసీ చట్టం అమలుపై సమావేశం నిర్వహించి మాట్లాడారు. లింగనిర్ధారణ చట్టంపై గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. నిబంధనలు పాటించని స్కానింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏడీఎంహెచ్‌వో, డీటీసీవో టి.శ్రీకాంత్, వైద్యులు స్వర్ణలత, విద్యాసాగర్, రాజేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేటెంట్ పొందడంపై అవగాహన

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులు తమ సృజనాత్మక ఆలోచనలతో రూపొందించిన నూతన ఆవిష్కరణలకు పేటెంట్ హక్కు పొందటంపై ఒక్కరోజు కార్యశాల నిర్వహించారు. నోవల్ పేటెంట్ గ్రూప్ సంస్థ మేనేజర్ జి.స్వామి విద్యార్థులు కనుగొన్న ఆవిష్కరణలకు పేటెంట్ కోసం దరఖాస్తు చేయటం, ఆవిష్కరణలను చట్టపరంగా రక్షించుకోవటం, ఆలోచనలను స్టార్టప్‌లుగా అభివృద్ధి చేయటం వంటి అంశాలను వివరించారు. కళాశాల, నావల్ పేటెంట్ గ్రూపు సంస్థల మధ్య ఒప్పందం కుదుర్చుకున్నారు.

ప్రోత్సాహంతోనే మెరుగైన సాధన

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం అందిస్తేనే మెరుగైన సాధనకు అవకాశముంటుందని జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఛైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శ్రీకాకుళం నగరం శాంతినగర్ కాలనీలోని తన నివాసం వద్ద శుక్రవారం రూ.50 వేల విలువైన కిట్‌ను అసోసియేషన్ తరఫున ఆయన అందుకున్నారు. కిట్ అందజేసిన వ్యాయామ అధ్యాపకుడు పాతిన రమేష్‌ను అభినందించారు.

పాస్టర్ల సంక్షేమానికి కృషి

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పాస్టర్ల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు ఆలిండియా పాస్టర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి పి.జీవన్ కుమార్ అన్నారు. నగరంలోని సత్యానగర్ మెర్సీ చర్చిలో శుక్రవారం జిల్లా అధ్యక్షుడు బార్నబస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం రాష్ట్ర, జిల్లా నూతన కమిటీలను ప్రకటించి సత్కరించారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా సీహెచ్ జాన్సన్, ఉత్తరాంధ్ర సమన్వయకర్తగా సునంద కుమార్, ఇతర సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కూలిన గోడ

జి.సిగడాం, న్యూస్‌టుడే: జి.సిగడాం మండలం పెంట గ్రామంలో తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు యండమూరి సత్యం పూరిల్లు గోడ నాని గురువారం అర్ధరాత్రి కూలింది. ఒక్కసారిగా శబ్దం రావటంతో నిద్రలో ఉన్న కుటుంబ సభ్యులు బయటకు పరుగులు తీయడంతో ప్రమాదం తప్పింది.

ముద్దాయికి శిక్ష ఖరారు

జి.సిగడాం, న్యూస్‌టుడే: దాలెమ్మరాజువలస గ్రామంలో జులై 11న నవగ్రహ విగ్రహాలు ధ్వంసం చేసినట్లు అదే గ్రామానికి చెందిన రామకృష్ణపై ఫిర్యాదు ఇవ్వడంతో జి.సిగడాం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఆగస్టు 8న నిందితుడు రామకృష్ణను అరెస్టు చేసి పొందూరు కోర్టులో హాజరుపర్చగా కోర్టు రిమాండ్ విధించింది. పొందూరు జూనియర్ సివిల్‌కోర్టులో శుక్రవారం నిందితుడిని జడ్జి బి.జ్యోత్స్న ఎదుట హాజరుపర్చగా నేరం అంగీకరించారు. రామకృష్ణకు మూడు నెలలు జైలు శిక్ష లేదా రూ.3 వేలు జరిమానా న్యాయమూర్తి విధించినట్లు జి.సిగడాం పోలీసులు తెలిపారు.

అగ్ని ప్రమాద బాధితులకు సహాయం

లావేరు, న్యూస్‌టుడే: బుడుమూరులో శుక్రవారం జరిగిన అగ్నిప్రమాద బాధితులకు శ్రీకాకుళం రెడ్‌క్రాస్ సాయం చేసింది. ఛైర్మన్ జగన్మోహనరావు సహకారంతో బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 వేలు విలువైన నాలుగు కిట్లు పంపిణీ చేశారు. పరదాలు, దుస్తులు అందించినట్లు రెడ్‌క్రాస్ ప్రతినిధులు పి.చైతన్యకుమార్, సత్యనారాయణ, సుజాత తెలిపారు.

యువజనోత్సాహం..

సరుబుజ్జిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వివేకానంద జయంత్యుత్సవాలు పురస్కరించుకుని సెట్‌శ్రీ ఆధ్వర్యంలో యువజనోత్సవాలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కళాశాలల నుంచి హాజరైన విద్యార్థులు పలు పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచారు. విజేతలను నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. – న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

సర్దార్‌కు ఘన నివాళి

వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న డీఎస్పీ వివేకానంద తదితరులు

శ్రీకాకుళం నగరం, నేరవార్తావిభాగం, శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: నగరంలోని గాంధీ మందిరంలో శుక్రవారం మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్ జయంతి శుక్రవారం నిర్వహించారు. డీఎస్పీ సీహెచ్ వివేకానంద తదితరులు పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లయన్స్ క్లబ్ శ్రీకాకుళం, లయన్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు పాల్గొన్నారు. ● జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో ఏక్తాదివస్ నిర్వహించారు. పటేల్ చిత్రపటానికి నివాళులర్పించారు. అదనపు ఎస్పీలు కె.వి.రమణ, పి.శ్రీనివాసరావు, డీఎస్పీ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు. ● శ్రీకాకుళం గ్రామీణ మండలం మునసబుపేటలోని గురజాడ కళాశాలలో జాతీయ ఐక్యతా దినోత్సవం నిర్వహించారు. ● పొందూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, ఆర్జీయూకేటీ శ్రీకాకుళం క్యాంపస్‌లో జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో వేడుకలు జరిపి పటేల్ చిత్రపటానికి నివాళులర్పించారు.

ఎటు చూసినా కన్నీరే..

బూర్జ: నీలాదేవిపురం వద్ద నడుము లోతు నీటిలో పొలాలు

సరుబుజ్జిలి: షళంత్రి వద్ద నేలకొరిగిన దుబ్బులను కట్టలు కడుతున్న రైతు

నాగావళి నదీ తీరం తంపర పొలాల్లో ఎటుచూసినా వరదనీరే కనిపిస్తోంది. అయిదు రోజులుగా వరి కంకులు నీటిలో మునిగి ఉండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మదుపులు కోసం చేసిన అప్పులు ఎలా తీర్చాలంటూ కన్నీరు పెడుతున్నారు. బూర్జ మండలం గంగంపేట, బూర్జ, తోటవాడ, ఉప్పినివలస, కొరగాం, ఓవీపేట ఆమదాలవలస మండలంలోని రామచంద్రాపురం, పొన్నాంపేట, ఆనందపురం, కనకముడిపేట, పొన్నాం, నావనంబాడు, చెవ్వాకులపేట ప్రాంతాల్లో వరి పైర్లు పూర్తిగా పాడయ్యాయి. చేతికందిన పంట నీటి పాలైందని వాపోతున్నారు. శుక్రవారం ఆయా ప్రాంతాల్లో వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించి నష్ట తీవ్రతను అంచనా వేశారు. – న్యూస్‌టుడే, ఆమదాలవలస, గ్రామీణం, బూర్జ, సరుబుజ్జిలి

ఆమదాలవలస మండలం కనకముడి పేట వద్ద నీటిలోనే..

మీ మూలధనం.. మీ హక్కు

కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ అక్టోబరు నుంచి డిసెంబరు వరకు మీ డబ్బు- మీ హక్కు పేరిట ప్రచార కార్యక్రమం చేపట్టనుంది. దీనికి సంబంధించి గోడపత్రులను ఇన్‌ఛార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, యూనియన్ బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ పైడి రాజా శుక్రవారం వేర్వేరుగా ఆవిష్కరించారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్, బీసీ కార్పొరేషన్ ఈడీ గడ్డెమ్మ, డీఆర్వో వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కలెక్టరేట్, పాతశ్రీకాకుళం

అద్దెకు/ లీజుకు

నరసన్నపేట మెయిన్ రోడ్ రిలయన్స్ ట్రెండ్స్ ప్రక్కన RTC కాంప్లెక్స్ దగ్గర 4 అంతస్తుల కమర్షియల్ భవనం (11,000 Sft) లిఫ్ట్, పార్కింగ్ సదుపాయాలతో అద్దెకు/ లీజుకు కలదు.

సంప్రదించండి : 9000505808, 9701044489, 9478418698

(c) eenadu

ఫోర్డ్‌తో రూ.3,250 కోట్ల అవగాహన ఒప్పందం

ముఖ్యమంత్రి సమక్షంలో ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న దృశ్యం

చెన్నై, న్యూస్‌టుడే: అమెరికాకు చెందిన ఫోర్డ్ సంస్థ రూ.3250 కోట్ల పెట్టుబడితో నెక్స్ట్-జెన్ ఇంజిన్ తయారీకి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకుంది. గతేడాది ముఖ్యమంత్రి అధికారిక పర్యటనగా అమెరికా వెళ్లినప్పుడు రాష్ట్రంలో పెట్టుబడులకు ఫోర్డ్ సంస్థ ప్రతినిధులకు పిలుపునిచ్చారు. ఆ మేరకు 600 మందికి ఉద్యోగావకాశాలు కల్పించేలా ప్రాజెక్టు ప్రారంభించడానికి ముందుకొచ్చింది. చెంగల్పట్టు జిల్లా మఱైమలైనగర్‌లో ఏర్పాటు కానున్న ఈ ప్లాంట్‌కు ముఖ్యమంత్రి స్టాలిన్ సమక్షంలో శుక్రవారం సచివాలయంలో అవగాహన ఒప్పందం కుదిరింది. ముఖ్యమంత్రి ఉదయ నిధి స్టాలిన్, పరిశ్రమలశాఖ మంత్రి టీఆర్బీ రాజా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మురుగానందం, పరిశ్రమలు, వాణిజ్యశాఖ కార్యదర్శి అరుణ్‌రాయ్, గైడెన్స్ ఎండీ డాక్టర్ దారేస్ అహ్మద్, ఫోర్డ్ సంస్థ గ్లోబల్ డైరెక్టర్ మార్టిన్ ఎవరిట్, ఆ సంస్థ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఒప్పందంపై ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఆయన తన 'ఎక్స్' పేజీలో.. ఫోర్డ్ పెట్టుబడితో రాష్ట్ర ఆటోమొబైల్ విడిభాగాల వ్యవస్థ బలోపేతమవుతుందన్నారు.

తొమ్మిది బిల్లులకు గవర్నర్ ఆమోదం

చెన్నై, న్యూస్‌టుడే: శాసనసభలో నెరవేర్చిన 9 బిల్లులను గవర్నర్ ఆమోదించారు. మాజీ ఎమ్మెల్యేల పింఛను పెంపు, చిన్న నేరాలకు జైలు శిక్షకు బదులు జరిమానా విధించడం తదితర 9 బిల్లులకు గవర్నర్ ఆర్.ఎన్.రవి ఆమోదముద్ర వేశారు.

'ద్వేష రాజకీయాలు ప్రోత్సహిస్తున్న డీఎంకే'

సైదాపేట, న్యూస్‌టుడే: తమిళనాడులో డీఎంకే ద్వేష రాజకీయాలు ప్రోత్సహిస్తోందని కేంద్ర సహాయ మంత్రి ఎల్.మురుగన్ ఆరోపించారు. శుక్రవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో.. బిహార్ ప్రజలను డీఎంకే నేతలు అవమానించటాన్ని, దూషించటాన్ని ప్రధాని మోదీ ప్రస్తావించారన్నారు. ప్రధాని వాస్తవాలు చెప్పారనే ఆగ్రహంతో మోదీని తమిళులకు వ్యతిరేకంగా స్టాలిన్ చిత్రీకరిస్తున్నారన్నారు.

అన్నాడీఎంకే నుంచి సెంగొట్టయన్ తొలగింపు

ఈపీఎస్ సంచలన నిర్ణయం

సైదాపేట, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే నుంచి సీనియర్ నేత, మాజీ మంత్రి సెంగొట్టయన్‌ను తొలగిస్తూ ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఆయన విడుదల చేసిన ప్రకటనలో.. అన్నాడీఎంకే విధానాలు, లక్ష్యాలు, సిద్ధాంతాలకు వ్యతిరేకంగా సెంగొట్టయన్ వ్యవహరించారని తెలిపారు. పార్టీలో ఉండే వారు బహిష్కరణకు గురైన వారితో ఎలాంటి సంబంధాలు పెట్టుకోకూడదని తెలిసి కూడా వారి వెంట నడిచి పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించారన్నారు. సెంగొట్టయన్‌ను పార్టీ కనీస సభ్యత్వం సహా అన్ని బాధ్యతల నుంచి తొలగిస్తున్నట్లు తెలిపారు. పార్టీ నేతలు ఎవరూ అతనితో ఎలాంటి సంబంధాలు పెట్టుకోకూడదన్నారు. ఈ నేపథ్యంలో సెంగొట్టయన్ స్పందిస్తూ పార్టీ నుంచి తొలగించడం సంతోషమేనని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు శనివారం తన కార్యాలయంలో వెల్లడిస్తానన్నారు.

అభివృద్ధికి తీరకిరణం

చెన్నై పోర్టును అధునాతనంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు

చెన్నై పోర్టు

దేశంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న చెన్నై పోర్టు 144వ ఏడాదిలోకి అడుగు పెడుతోంది. అభివృద్ధికి కొత్త అధ్యాయం లిఖిస్తోంది. భవిష్యత్తులో దేశ తీర కిరణంగా మారనుంది. **- ఈనాడు-చెన్నై**

పర్యాటక క్రూయిజ్

చరిత్ర ఇదీ..

■ 1639లో వాణిజ్య ఔట్‌పోస్ట్ తరహాలో మాత్రమే ఉండేది. సెయింట్ జార్జ్ కోటకు ఎదురుగా ఈ స్థావరం ఉండేది. ■ 1881లో వాతావరణాలకు తట్టుకునే హార్బర్ ఏర్పాటు చేశారు. తుఫాన్లతో నష్టం వాటిల్లకుండా నిర్మాణాలు చేపట్టారు. ■ ఇక్కడి నుంచి ఓడరేవు రూపు మారుతూ వచ్చింది. బల్క్ కార్గో రవాణా కోసం జవహర్ డాక్, క్రూడ్ ఆయిల్ రవాణా కోసం భారతి డాక్‌యార్డులొచ్చాయి. ■ 1983లో దేశపు తొలి కంటైనర్ టెర్మినల్ ప్రారంభమైంది. ఇది ప్రాంతీయ వృద్ధి, పారిశ్రామిక పురోగతికి కీలకమైంది. క్రమంగా దక్షిణాదిన అత్యంత కీలక పోర్టుగా మారింది.

ట్రాఫిక్ సిగ్నళ్లు లేకుండా..

చెన్నై పోర్టు నుంచి మదురవోయల్ దాకా 20.93 కి.మీ పైవంతెనలతో ఎలివేటెడ్ కారిడార్ రాబోతోంది. పోర్టుకు వచ్చే ట్రాఫిక్‌కు, సాధారణ రాకపోకలకు నడుమ ఇబ్బందుల్లేకుండా ప్రత్యేక మార్గాలు ఏర్పాటుకానున్నాయి. ట్రాఫిక్ సిగ్నళ్లు లేకుండా సాఫీగా సాగిపోయేలా వసతులు 2028కి అందుబాటులోకి వస్తాయని అధికారులు చెబుతున్నారు. తద్వారా సరుకుల్ని పోర్టుకు తెచ్చేందుకు అటంకాలు తొలగనున్నాయి.

అనుబంధంగా తొలి గ్రీన్‌ఫీల్డ్ పార్క్

చెన్నై సమీపంలోని మాప్పేడులో గ్రీన్‌ఫీల్డ్ మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్క్ రాబోతోంది. ఇది దేశంలో మొదటిది. ఇక్కడ సరకు నిల్వల కోసం భారీఎత్తున వేర్‌హౌస్‌లు తెస్తున్నారు. కంటైనర్ల నిర్వాహణ వసతులతో పాటు పోర్టుకు, ఇతర రవాణాలకు అనుసంధానించే నెట్‌వర్క్‌ల్ని తెస్తున్నారు. ప్రత్యేకించి శీతలీకరణ కంటైనర్లకు ప్రాధాన్యం ఇచ్చేలా చూస్తున్నారు. దీంతో చెన్నై పోర్టుకు పెద్దఎత్తున డిమాండ్ రానుంది.

పర్యాటకానికి హబ్

పోర్టులోని క్రూయిజ్ టెర్మినల్‌ను పర్యాటకానికి అనుగుణంగా ఆధునికీరిస్తున్నారు. ఇక్కడున్న పార్కింగ్ ప్రాంతాన్ని సైతం సద్వినియోగం చేసుకునేందుకు ఐఐటీ మద్రాస్, నేషనల్ టెక్నాలజీ సెంటర్ ఫర్ పోర్ట్స్, వాటర్‌వేస్ అండ్ కోస్ట్స్ (ఎన్‌టీసీపీడబ్ల్యూసీ) పరిశోధక బృందాలు కలిసి దేశీయ ఓడల ట్రాఫిక్ నిర్వహణపై అధ్యయనం చేస్తున్నారు. పర్యాటకానికి చెన్నై పోర్టు తూర్పుతీర హబ్‌గా మార్చేలా చూస్తున్నారు.

సౌరవిద్యుత్తు వాడకం

పలు పర్యావరణహిత కార్యక్రమాల్ని పోర్టులో చేపట్టేలా ప్రణాళికలున్నాయి. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 'హరిత్ సాగర్' విధివిధానాల ప్రకారం.. 2 మెగావాట్లు, 500 కిలోవాట్ల పైకప్పు సౌరప్లాంటును తీసుకొస్తున్నారు. వాటి ద్వారా వచ్చిన విద్యుత్తును పోర్టుకు, నేవీ నౌకలకు ఇచ్చేలా చూస్తున్నారు.

అత్యాధునికంగా..

చెన్నై పోర్టులోనే అత్యాధునిక ఫిషింగ్ హార్బర్‌ను తీసుకొస్తున్నారు. ఇందుకోసం రూ.116 కోట్లను ఖర్చు చేస్తున్నారు. పడవల్ని ఉంచే ప్రాంతం, మత్స్యకారులకు ప్రత్యేక ఏర్పాట్లతో పాటు పారిశుద్ధ్య లోపాలు రాకుండా హరిత విధానాల్ని తెస్తున్నారు. ఇక్కడే ఓడల్ని లిఫ్ట్ చేయడానికి, మరమ్మతులు చేయడానికి వనరులు తీసుకొస్తున్నారు.

45 శాతం దూరం తగ్గేలా..

చెన్నై నుంచి రష్యాలోని వ్లాడివోస్టాక్ పోర్టును కలుపుతూ మధ్యలో శ్రీలంక, మలేషియా, ఫిలిప్పైన్స్, దక్షిణకొరియా మీదుగా ఈ జలమార్గం ఏర్పాటయ్యేలా ప్రణాళికలున్నాయి. ఇందుకోసం భారత్-రష్యా వ్యాపార సంబంధాల్ని ఇది బలీయం చేయనుంది. ముంబయి నుంచి ఇదివరకే ఉన్న కారిడార్‌తో పోల్చితే ఇది 45 శాతం దూరం తగ్గడంతో ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి.

ఇక మంచి రోజులు

టైమ్ విజన్ 2047లో భాగంగా చెన్నై పోర్టుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ముంబయిలో జరిగిన 'ది ఇండియా మారిటైమ్ వీక్'లో 100 దేశాలు కలిసి పోర్టుల వృద్ధికి రూ.10 లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు తీర్మానం చేశాయి. ఇందులో భారత్ నుంచి చెన్నై పోర్టు ఉండటంతో మంచి రోజులు రాబోతున్నాయని అధికారులంటున్నారు.

ఉక్కు మనిషికి ఘన నివాళి

పటేల్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న గవర్నర్

చెన్నై, న్యూస్‌టుడే: ఉక్కుమనిషిగా పేరొందిన మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ జయంతి సందర్భంగా ఆయనకు గవర్నర్ ఘననివాళి అర్పించారు. పటేల్ 150వ జయంతిని జాతీయ సమైక్యత దినోత్సవంగా గిండి రాజ్‌భవన్‌లో శుక్రవారం నిర్వహించారు. చిత్రపటానికి పటేల్ స్మారక ట్రస్టు సభ్యులతో కలిసి గవర్నర్ పుష్పాంజలి ఘటించారు. ఆయన సేవలు స్మరించుకున్నారు.

ప్రజల్లో విభేదాలు సృష్టిస్తున్న డీఎంకే

పటేల్ విగ్రహం వద్ద తమిళిసై తదితరులు

సైదాపేట, న్యూస్‌టుడే: డీఎంకే ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తోందని రాష్ట్ర భాజపా మాజీ అధ్యక్షురాలు తమిళిసై సౌందరరాజన్ ఆరోపించారు. చెన్నై రాజ్‌భవన్ ఎదురుగా ఉన్న పటేల్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. తమిళనాడులోని బిహార్ ప్రజల గురించి ప్రధాని మాట్లాడిన వ్యవహారంలో ముఖ్యమంత్రి స్టాలిన్ స్పందన ఖండించదగిందని తెలిపారు. డీఎంకేలోని ఎంపీల్లో సగం మందికిపైగా నిజమైన తమిళులు కాదన్నారు.

నిర్దోషిత్వాన్ని నిరూపించుకుంటాం: కేఎన్ నెహ్రూ

మాట్లాడుతున్న మంత్రి కేఎన్ నెహ్రూ

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: నిర్దోషిత్వాన్ని నిరూపించుకుంటామని పురపాలకశాఖ మంత్రి కేఎన్ నెహ్రూ తెలిపారు. తిరుచ్చి నార్త్ సెంట్రల్ జిల్లా డీఎంకే తరఫున పోలింగ్ బూత్ సమీక్ష సమావేశం కలైజ్ఞర్ అరివాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి విలేకరులతో మాట్లాడుతూ.. ఈడీ తనిఖీల్లో కొన్ని పత్రాలు దొరికాయని, వాటిని పరిశీలించాల్సిందిగా రాష్ట్ర పోలీసుశాఖకు లేఖ రాసిందన్నారు. ఆ పత్రాలను పరిశీలించి అవినీతి జరిగిందా లేదా అనేది పోలీసులు నిగ్గు తేల్చుతారన్నారు. తాను ఏ తప్పు చేయలేదన్నారు. డీఎంకేను బెదిరించడానికే వాళ్లు ఇలా చేస్తున్నారని ఆరోపించారు. అన్నాడీఎంకే కూటమి నుంచే ఒక్కొక్కరు బయటికెళ్లిపోతున్నారని గుర్తు చేశారు. ఈపీఎస్ అవాస్తవాలు మాట్లాడుతున్నారన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ నిజాయితీగా నిర్వహిస్తే బాగుంటుందని చెప్పారు.

మదురై ధర్మాసనానికి బాంబు బెదిరింపులు

జాగిలంతో తనిఖీ చేస్తున్న దృశ్యం

ప్యారిస్, న్యూస్‌టుడే: మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనానికి బాంబు బెదిరింపులు రావడం కలకలం సృష్టించింది. మదురై ధర్మాసనంలో దక్షిణ ప్రాంతంలోని 14 జిల్లాల కేసులు విచారిస్తుంటారు. ప్రజలు, పలు జిల్లాల లాయర్లతో ధర్మాసనం ప్రాంగణం రద్దీగా ఉంటుంది. బాంబు బెదిరింపులు రావడంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ప్రవేశమార్గాన్ని మూసేశారు. అన్నిచోట్ల బాంబు స్క్వాడ్ నిపుణులు తనిఖీ చేశారు. ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. బాంబు బెదిరింపులకు పాల్పడింది ఎవరనే విషయమై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గతనెల 26న హైకోర్టు రిజిస్ట్రార్ ఈ-మెయిల్‌కు బాంబు బెదిరింపులు రావడం గమనార్హం.

గోడలపై ఘన చరిత్ర

చెన్నై మహానగర పాలకసంస్థ ప్రధాన కార్యాలయం రిప్పన్ బిల్డింగ్ ఎదుట రైల్వే స్టేషన్ గోడపై చెన్నై చరిత్రను చాటే నిర్మాణాల చిత్రాలు గీసిన దృశ్యం

కోవైలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కోయంబత్తూరులో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం, వాణిజ్య సముదాయాన్ని నిర్మించడానికి ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించింది. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం ద్వారా 20.72 ఎకరాల్లో స్టేడియం, 10ఎకరాల్లో వాణిజ్య సముదాయం నిర్మించనున్నారు. ఆసక్తి ఉన్న సంస్థలు ఈనెల 24లోపు టెండర్లు దాఖలు చేయొచ్చని తమిళనాడు పారిశ్రామిక అభివృద్ధి సంస్థ ప్రకటించింది.

నమూనా చిత్రం

తమిళులపై విద్వేషం వెదజల్లుతున్న ప్రధాని: షణ్ముగం

చెన్నై, న్యూస్‌టుడే: తమిళులపై ప్రధాని మోదీ విద్వేషాన్ని వెదజల్లుతున్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి షణ్ముగం ఆరోపించారు. ఆయన తన ప్రకటనలో.. రాజకీయలబ్ధికి తమిళనాడు, తమిళులను ప్రేమించేలా నటించే ప్రధాని ఇతర రాష్ట్రాల్లో అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఒడిశా శాసనసభ ఎన్నికల సమయంలో ఓ తమిళుడు రాష్ట్రాన్ని పాలించవచ్చా అంటూ రెచ్చగొట్టారని, పూరి జగన్నాథ ఆలయం ఖజానా తాళం చెవులు తమిళనాడులో దాచిపెట్టారని దుష్ప్రచారం చేసి కించపరిచారని తెలిపారు. ప్రస్తుతం బిహార్ ఎన్నికల లబ్ధి కోసం బిహార్ ప్రజలను తమిళనాడులో వేధిస్తున్నారని ఆరోపించారని, ఇతర రాష్ట్రాల ప్రజల్లో తమిళనాడుపై విద్వేష భావాన్ని రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల కమిషన్ తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఈ వైఖరి మోదీకి తగదు

ఎంపీ దయానిధి మారన్

చెన్నై, న్యూస్‌టుడే: తమిళులపై విద్వేషాన్ని వెళ్లగక్కే వైఖరి ప్రధాని మోదీకి తగదని డీఎంకే ఎంపీ దయానిధి మారన్ తెలిపారు. ఆయన తన ప్రకటనలో... తమిళనాడులో బిహార్ కార్మికులను డీఎంకే చిత్రహింసలు చేసిందని ప్రధాని మోదీ ఆరోపించారని తెలిపారు. బిహార్ ప్రజలు ఉపాధి కోసం తమిళనాడుకు ఎందుకు వస్తున్నారని ప్రధాని చెప్పగలరా అని ప్రశ్నించారు. ఇక్కడ పలు సదుపాయాలతో సంతోషంగా జీవిస్తున్న విషయాన్నే స్వయంగా వారే పలు సందర్భాల్లో వెల్లడించారన్నారు. తమిళులను అవమానపరచి ఆయా రాష్ట్రాల్లో అధికార పీఠాన్ని అధిరోహించాలని చూస్తున్నారని, ఇది ప్రధానికి తగదని పేర్కొన్నారు. తమిళనాడులోని పథకాలను కాపీ కొట్టి బిహార్ ఎన్నికల మేనిఫెస్టోగా విడుదల చేశారని, డీఎంకే ప్రభుత్వ పాలన భేషుగ్గా ఉందని చెప్పడానికి ఇదే నిదర్శనమని పేర్కొన్నారు.

ప్రధాని చెప్పింది నిజం: అన్నామలై

సైదాపేట, న్యూస్‌టుడే: శ్రమ జీవులైన బిహార్ వాసులు డీఎంకే వారు ఇబ్బంది పెడుతున్నారని ప్రధాని మోదీ చెప్పింది పూర్తిగా నిజమని రాష్ట్ర భాజపా మాజీ అధ్యక్షుడు అన్నామలై తెలిపారు. శుక్రవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో.. డీఎంకే అవినీతి, ద్వేషభావం ప్రజలకు తెలిసిపోయినప్పుడల్లా దృష్టి మరల్చేందుకు ప్రజల్లో విభేదాలు సృష్టించటం స్టాలిన్‌కు అలవాటేనన్నారు. మున్సిపల్ పరిపాలనాశాఖలో కోట్లాది రూపాయల అవినీతి బయటపడటంతో కప్పిపుచ్చే యత్నాలు ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. డీఎంకే మంత్రులు, పలువురు పార్టీ నిర్వాహకులు బిహార్‌వాసులను హేళనగా మాట్లాడటం రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసన్నారు.

డీఎంకే నాటకాలు అందరికీ తెలుసు

నయినార్ నాగేంద్రన్

సైదాపేట: ఉత్తరాది ప్రజలపై డీఎంకే ద్వేషపూరితంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర భాజపా అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ తెలిపారు. శుక్రవారం ఆయన తన ఎక్స్ పేజీలో.. ఎన్నికల ప్రచార సమయంలో బతుకుదెరువకు రాష్ట్రానికి వచ్చే ఉత్తరాది ప్రజలను డీఎంకే రాష్ట్రంలోకి అనుమతించదని చెప్పినప్పుడు ముఖ్యమంత్రికి దేశ ఐక్యత గుర్తు లేదా అని ప్రశ్నించారు. బిహారీలు తమిళనాడులో మరుగుదొడ్లు శుభ్రం చేస్తున్నారని దయానిధి మారన్ హేళనగా మాట్లాడటం, పానీపూరీ అమ్ముతున్నారని మాజీ మంత్రి పొన్ముడి చెప్పడం స్టాలిన్‌కు తెలియదా అన్నారు. డీఎంకే కపట నాటకాలు ప్రజలందరికీ తెలుసన్నారు.

రాష్ట్రంలో 18,725 మందికి డెంగీ

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో 18,725 మందికి డెంగీ ఉన్నట్లు ఆరోగ్యశాఖ మంత్రి మా.సుబ్రమణియన్ తెలిపారు. ఈశాన్య రుతుపవనాలు ప్రారంభమైన నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై శుక్రవారం సమీక్ష సమావేశం తేనాంపేటలో జరిగింది. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈశాన్య రుతుపవనాల్లో 87.9 సెం.మీ వర్షం కురవాల్సి ఉండగా ఇప్పటి వరకు 24.9 సెం.మీ నమోదైందన్నారు. 15 రోజుల్లో 1,62,448 వర్షాకాల వైద్య శిబిరాలు నిర్వహించామని 6.78 లక్షల మంది లబ్ధి పొందారన్నారు. దోమల నియంత్రణకు 25వేల మంది సిబ్బందిని నియమించామని తెలిపారు. డెంగీ బాధితుల్లో 9 మంది మృతి చెందారని, వారికి ఇతర వ్యాధుల కూడా ఉన్నాయన్నారు. డెంగీ జ్వరాన్ని గుర్తించే ల్యాబ్‌లు రాష్ట్రంలో 4755 ఉన్నాయన్నారు.

మాట్లాడుతున్న మంత్రి మా.సుబ్రమణియన్

క్రియాశీలకంగా పనిచేయండి: ఈపీఎస్

ప్రసంగిస్తున్న ఎడప్పాడి పళనిసామి

సేలం, న్యూస్‌టుడే: రాబోయే ఎన్నికల్లో విజయాన్ని దృష్టిలో పెట్టుకుని బూత్ కమిటీ ఏజెంట్లు, కార్యకర్తలు చురుగ్గా పని చేయాలని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం సేలం శివారు జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం ఓమలూరు పార్టీ కార్యాలయంలో జరిగింది. బూత్ కమిటీల నియామకం పూర్తయిన నేపథ్యంలో సభ్యులందరూ క్రియాశీలకంగా పనిచేసేలా జిల్లా నాయకత్వం పర్యవేక్షించాలని సూచించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణపై పార్టీ శ్రేణులు అత్యంత జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. పార్టీ నాయకులు తమ ప్రాంతంలో ఓటరు జాబితాలో నమోదు కాని అర్హులను గుర్తించాలని సూచించారు. చనిపోయిన ఓటర్ల పేర్లు జాబితాలో ఉన్నాయేమోనని పరిశీలించాలన్నారు. అధికార పార్టీ ఎన్నికల సమయంలో అవకతవకలకు పాల్పడే అవకాశం ఉందని, ఓటరు జాబితా పరిశీలన పక్కాగా జరగాలని కోరారు. మాజీ మంత్రి సెమ్మలై, సేలం శివారు జిల్లా కార్యదర్శి ఇళంగోవన్, రాజ్యసభ మాజీ సభ్యుడు చంద్రశేఖరన్, ఎమ్మెల్యేలు రాజముత్తు, జయశంకరన్, నల్లతంబి తదితరులు పాల్గొన్నారు.

కరూర్ తొక్కిసలాట ఘటన దర్యాప్తు

ఫొటోగ్రాఫర్ల నుంచి వివరాల సేకరణ

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కరూర్ వేలుసామిపురంలో తొక్కిసలాట ఘటన సమయంలో ఫొటోలు, వీడియోలు తీసినవారి నుంచి సీబీఐ వివరాలు సేకరిస్తోంది. గతంలో కేసు నమోదు చేసిన కరూర్ ఇన్‌స్పెక్టర్ మణివణ్ణన్‌తో గురువారం మాట్లాడారు. కేసుకు ఆధారం ఏమిటి? ఏ ప్రాతిపదికన ఎఫ్ఐఆర్ నమోదు చేశారు? మొదటిదశలో ఎవరిని ప్రశ్నించారు? ఎలాంటి సమాచారం లభించింది? జనంలోకి ప్రవేశించిన మొదటి అంబులెన్స్ ఏది? ఏ సమాచారం ఆధారంగా డ్రైవర్ వెళ్లాడు లాంటి ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది. అనంతరం అంబులెన్స్ డ్రైవర్లు, ప్రైవేట్ ఆస్పత్రుల వైద్యులు, ఘటనా స్థలంలో భద్రతా విధుల్లో నిమగ్నమైన పోలీసు అధికారులు, టీవీకే నిర్వాహకులను పిలిపించనున్నట్లు తెలిసింది. మదురై సీబీఐ కార్యాలయం నుంచి ఆరుగురు అధికారులు బృందంలో చేరడంతో వారి సంఖ్య 11కు చేరింది.

వేలుసామిపురంలో వివరాలు సేకరిస్తున్న సీబీఐ అధికారులు

డిజిటల్ సర్వే.. టీవీకే ప్రచారసభ జరిగిన రోడ్డులో శుక్రవారం ఉదయం డిజిటల్ సర్వే(3డీ) నిర్వహించారు. ప్రతి చదరపు అడుగును క్షుణ్ణంగా పరిశీలించి ఆ ప్రదేశంలో ఎందరు నిల్చోవచ్చో లెక్కగడుతున్నారు. టీవీకే తరఫున ప్రచారసభకు అనుమతి కోసం పోలీసులకు అందించిన లేఖలో 10వేల మంది పాల్గొంటారని పేర్కొనడం గమనార్హం.

ప్రజా సమస్యలు పట్టించుకోరా?

కుక్కలు, పందుల బొమ్మలతో దోమతెర చుట్టుకొని వస్తున్న అన్నాడీఎంకే కార్పొరేటర్లు

అన్నాడీఎంకే వినూత్న నిరసన

మహాబలిపురం, న్యూస్‌టుడే: తాంబరం మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో అన్నాడీఎంకే సభ్యులు వినూత్న నిరసన నిర్వహించారు. మేయర్ వసంతకుమారి కమల కన్నన్ నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో డిప్యూటీ మేయర్ కామరాజ్, కమిషనర్ బాలచందర్ సహా డీఎంకే, అన్నాడీఎంకే కార్పొరేటర్లు పాల్గొన్నారు. అన్నాడీఎంకే కౌన్సిలర్ సేలయూర్ శంకర్ నేతృత్వంలో 9 మంది సభ్యులు తమ ప్రాంతాల్లో కుక్కలు, పందులు, దోమల బెడద ఎక్కువగా ఉందంటూ వాటి బొమ్మలు, దోమతెరలు చుట్టుకొని నల్లబ్యాడ్జీలతో సమావేశానికి హాజరయ్యారు. అనంతరం అన్నాడీఎంకే కార్పొరేటర్లు మాట్లాడుతూ ప్రజలు ప్రశాంతంగా లేరని, సమస్యలు మేయర్ దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. అన్నాడీఎంకే కార్పొరేటర్లను బయటికెళ్లాలని మేయర్ కోరడంతో ప్రజాసమస్యలపై మాట్లాడటానికి అవకాశం ఇవ్వలేదని నినాదాలు చేస్తూ వెళ్లిపోయారు. ఈశాన్య రుతుపవనాల సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్‌లో చేపట్టాల్సిన చర్యలపై చర్చించి 208 తీర్మానాలు ఆమోదించారు.

'ప్రవాస తమిళుల దినం-2026' వేడుకల్లో పాల్గొనేందుకు ఆసక్తి కనబరిచే ప్రవాస తమిళులు తమ వివరాలను నమోదు చేసుకునేందుకు వెబ్‌సైట్‌ను శుక్రవారం సచివాలయంలో మైనారిటీల సంక్షేమం, ప్రవాస తమిళుల సంక్షేమ శాఖ మంత్రి నాజర్ ప్రారంభించారు. పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. **-న్యూస్‌టుడే, చెన్నై**

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగస్తుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు అత్యంత వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగస్తుల అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (1 నవంబరు 2025, శనివారం), రేపు (2 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91547 72006 91543 66099** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సాప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

మెట్రో స్టేషన్లలో మరిన్ని సౌకర్యాలు

మొదటి దశలోని వాటిలో త్వరలో ఏర్పాటు

- న్యూస్‌టుడే, వడపళని

మెట్రో మొదటి దశ, మొదటి దశ పొడిగింపు మార్గంలో 54 కి.మీ. వరకు స్టేషన్లున్నాయి. పలు స్టేషన్లలో వీధి దుకాణాలు లేదా స్థలాలు అద్దెకివ్వడానికి వీలుంది. 26 స్టేషన్లలో 14,229 చదరపు మీటర్ల విస్తీర్ణంలో వాణిజ్య ప్రయోజనాల కోసం లైసెన్సింగ్ హక్కులు ఇవ్వడానికి సీఎంఆర్‌ఎల్ ప్రణాళికలు రచించింది. మెట్రో రైలు ప్రయాణికులకు మరి కొద్ది నెలల్లో వినోదం, షాపింగ్, భోజన సదుపాయాలు వంటివి అందుబాటులోకి రానున్నాయి. మెట్రో మొదటి దశ, పొడిగింపు మార్గంలో ప్రస్తుతం ఆహారం, పానీయాల దుకాణాలు మాత్రమే ఉన్నాయి. పలు స్టేషన్లలో ఖాళీ స్థలాలను వేటికీ వినియోగించకుండా ఉంచారు. మొదటి దశలోని కొన్ని స్టేషన్లలో వీధి దుకాణాలు అందుబాటులో ఉన్నప్పటికీ, చాలా స్టేషన్లలో కాన్కోర్స్ స్థాయిలో వినియోగం తక్కువగానే ఉంటోంది.

కొన్ని పనులు పూర్తి

గతంలో ప్రయాణికుల సంఖ్య తక్కువగా ఉండటంతో అన్ని స్టేషన్లలో నీరు, డ్రైనేజీ, విద్యుత్తు వంటి కొన్ని సౌకర్యాలను కాన్కోర్స్ స్థాయిలో సీఎంఆర్‌ఎల్ అందించలేకపోయింది. ఈ క్రమంలో గత ఏడాది వీటి కల్పనకు పనులు ప్రారంభించామని, ప్రస్తుతం ఆ పనులు పూర్తయ్యాయని అధికారులు పేర్కొన్నారు. తేనాంపేట, ఏజీడీఎంఎస్, ఆలందూర్, షెనాయ్‌నగర్, అన్నానగర్ టవర్, తిరుమంగళం, ఎల్ఐసీ, థౌజండ్ లైట్స్, గవర్నమెంట్ ఎస్టేట్, నందనం, ఎగ్మూరు, వడపళని, టోల్‌గేట్, కలాడిపేట్, విమ్కోనగర్ సహా 26 స్టేషన్లలో సీఎంఆర్‌ఎల్ గ్రౌండ్ ఫ్లోర్, కాన్కోర్స్ స్థాయిలో 14,229 చదరపు మీటర్ల మేరకు వాణిజ్య ప్రయోజనాలకోసం లైసెన్సింగ్ హక్కులు ఇవ్వాలని ప్రతిపాదనలు జరిగాయి.

మూడు నెలల్లో టెండర్లు

ప్రస్తుతం స్టేషన్లలోని ఖాళీ స్థలాల్లో వీధి స్థాయి, కాన్కోర్స్ లేదా స్టేషన్ టికెటింగ్ స్థాయిలో స్థలాలను అద్దెకివ్వడానికి టెండర్లు పనులు ప్రారంభించారని, మరో మూడు, నాలుగు నెలల్లో టెండర్ల ఒప్పందం జరుగుతుందని, 2026 మధ్య కాలానికి స్టేషన్లలో ఆహార, పానీయాల దుకాణాలు వెలుస్తాయని అధికారి ఒకరన్నారు. రెండో దశ మెట్రో పనులు కూడా పూర్తయ్యే ప్రారంభం కానున్నందున మొదటి దశలో కొత్త పనులకు సీఎంఆర్‌ఎల్ శ్రీకారం చుట్టడం మంచి పరిణామమని పలువురు ప్రయాణికులు పేర్కొంటున్నారు. కార్యాలయాలకు కావలసిన స్థలంతో పాటు సూపర్ మార్కెట్ వరకు ఏదైనా ఈ స్టేషన్లలో పనిచేసే వీలుంటుందని మరి కొందరు తమ అభిప్రాయాలు వెలిబుచ్చారు.

ఐఐటీఎంలో 'ఏఆర్సీ' కేంద్రం ప్రారంభం

వడపళని, న్యూస్‌టుడే: 'ఐఐటీ మద్రాస్‌లోని యాక్సెసిబిలిటీ రీసెర్చ్ సెంటర్(ఏఆర్సీ)ని భారత పూర్వ ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ అక్టోబరు 6న ప్రారంభించినట్లు ఐఐటీ శుక్రవారం ప్రకటన విడుదల చేసింది. సాంకేతికత, అంతర్గత విలువలకు ఈ కేంద్రం ప్రాముఖ్యత ఉండగలదని చంద్రచూడ్ పేర్కొన్నారు. ఈ కేంద్రానికి ఐఐటీ నుంచి అన్ని రకాల మద్దతు లభిస్తుందని ఐఐటీ డైరెక్టర్, ఆచార్యులు వి.కామకోటి తెలిపారు.

కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీవై చంద్రచూడ్

ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు.. ప్రధానోపాధ్యాయుడి సస్పెన్షన్

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై జిల్లా పోలూరు యూనియన్ కాళసముద్రం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉంది. ఇక్కడ ప్రధానోపాధ్యాయుడిగా అరుళ్ అరసన్ పనిచేస్తున్నారు. ఈయన ప్రభుత్వానికి వ్యతిరేకంగా అభిప్రాయాలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసినట్లు తెలుస్తోంది. దీని గురించి విచారించిన జిల్లా ప్రధాన విద్యాధికారి అరుళ్ అరసన్‌ను సస్పెండ్ చేశారు.

జనవరిలోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై మహానగర పాలక సంస్థ 57వ డివిజన్ వాల్‌టాక్స్ రోడ్డులోని వీవోసీ వీధిలో రూ.8.55 కోట్ల వ్యయంతో జరుగుతున్న కమ్యూనిటీ హాలు నిర్మాణ పనులను మంత్రి పి.కె.శేఖర్‌బాబు గురువారం రాత్రి పరిశీలించారు. తర్వాత రాయపురం జోన్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. రాయపురం జోన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఈశాన్య రుతుపవన వర్షాల ముందస్తు జాగ్రత్త చర్యల గురించి సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. ప్రతి రోజూ ఉపయోగించే సేవలకు సంబంధించిన అభివృద్ధి పనులకు ప్రాధాన్యత కల్పించి ఆ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్ని అభివృద్ధి పనులను సకాలంలో గుత్తేదారులు పూర్తిచేసేలా చూడాలని సూచించారు. సమావేశంలో మేయర్ ప్రియ, ఉత్తర ప్రాంతీయ డిప్యూటీ కమిషనరు కట్టా రవితేజ, జోన్ కమిటీ అధ్యక్షుడు శ్రీరాములు, జోన్ అధికారులు విజయ్‌బాబు, జీసీసీ కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న మంత్రి పీకే శేఖర్‌బాబు

ఉత్తరాది కార్మికులకు ఓట్లు కల్పించకూడదు

మంత్రి దురైమురుగన్

వేలూరు, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితాలో ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) పేరిట ఉత్తరాది రాష్ట్రాల కార్మికులను ఓటర్ల జాబితాలో చేర్చేందుకు ప్రయత్నిస్తున్నారని మంత్రి దురై మురుగన్ ఆరోపించారు. వేలూరు జిల్లాలో ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ ఈనెల 3, 4 తేదీల్లో పర్యటించనున్నారు. ఇందుకుగాను వేలూరు కోట మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను మంత్రి దురైమురుగన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో అదనపు నీరంతా సముద్రంలోకి చేరుతోందన్నారు. తమిళనాడులోని నదుల అనుసంధానానికి సంబంధించి భౌగోళిక సాధ్యాసాధ్యాలపై అధ్యయనాలు చేస్తున్నామన్నారు. అధ్యయనం తర్వాత ఆర్థిక లభ్యత ఉంటే తప్పక అమలు చేస్తామని తెలిపారు. ఉత్తరాది రాష్ట్రాల కార్మికులను ఓటర్ల జాబితాలో చేర్చడం ప్రమాదకరమన్నారు.

బ్యాడ్మింటన్ క్రీడాకారిణికి ప్రోత్సాహక నిధి

సైదాపేట, న్యూస్‌టుడే: చైనాలో జరిగిన బ్యాడ్మింటన్ ఆసియా జూనియర్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో సింగిల్స్ విభాగంలో తమిళనాడు క్రీడాకారిణి దీక్ష దేశానికి మొదటి పసిడి పతకం సాధించి పెట్టింది. ఈ నేపథ్యంలో దీక్షకు తమిళనాడు ఛాంపియన్ ట్రస్టు తరఫున రూ.5 లక్షల ప్రోత్సాహక నిధిని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర యువజన సంక్షేమం, క్రీడాభివృద్ధిశాఖ అదనపు ప్రధాన కార్యదర్శి అతుల్య మిశ్రా, క్రీడాభివృద్ధి కమిషన్ సభ్య కార్యదర్శి మేఘనాథ్‌రెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

దీక్షకు చెక్కు, షీల్డు అందజేస్తున్న ఉదయనిధి స్టాలిన్

విజయవంతంగా ముగిసిన 'మెట్రో' ప్రీకాస్టింగ్ పనులు

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై మెట్రో రైలు ప్రాజెక్టు రెండో దశ పూనమల్లి నుంచి లైట్ హౌస్ వరకున్న నాలుగో మార్గంలోని పోరూరు నుంచి కోడంబాక్కం పవర్‌హౌస్ వరకు 100 శాతం ప్రీకాస్టింగ్ పనులు పూర్తయ్యాయి. యూ, ఐ ఆకారపు గిర్డర్లు, పైర్ క్యాప్స్ లాంటి 25 రకాల ప్రీకాస్టింగ్ పనులు వోయలనల్లూర్ కాస్టింగ్ యార్డు నిర్వహించిందని సీఎంఆర్‌ఎల్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. కాస్టింగ్ పనులు ముగిసిన సందర్భంగా ఆ ప్రాంతాన్ని ప్రాజెక్ట్స్ డైరెక్టర్ టి.అర్జునన్, సీజీఎంలు అశోక్‌కుమార్, రేఖా ప్రకాశ్, లార్సన్ అండ్ టోబ్రో సెగ్మెంట్ హెడ్ మనీష్‌కుమార్ అగర్వాల్ తదితరులు సందర్శించారు.

సైట్ వద్ద సీఎంఆర్‌ఎల్ అధికారులు

ప్రజలను తప్పుదారి పట్టిస్తున్న డీఎంకే

అన్నామలై

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: ఆరోపణల నుంచి తప్పించుకోవడానికి డీఎంకే ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని భాజపా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అన్నామలై పేర్కొన్నారు. కోయంబత్తూరు విమానాశ్రయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బిహార్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ తమిళుల గురించి మాట్లాడారని డీఎంకే ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోందని తెలిపారు. తమిళనాడు ప్రభుత్వం స్థానిక సంస్థల్లో అవినీతికి పాల్పడిందని, సదరుశాఖ మంత్రి కేఎన్ నెహ్రూపై అవినీతి ఆరోపణలు వచ్చాయని చెప్పారు. ఆహారశాఖ మంత్రి చక్రపాణిపై కూడా అవినీతి ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఈ అవినీతి ఆరోపణలను కప్పిపుచ్చుకోవడానికి బిహార్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని తమిళుల గురించి మాట్లాడారని ముఖ్యమంత్రి అసత్య సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని పేర్కొన్నారు.

పొల్లాచ్చి జయరామన్ కుమారుడిపై కేసు మళ్లీ దర్యాప్తు చేయాలని పిటిషన్

ప్యారిస్, న్యూస్‌టుడే: శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ పొల్లాచ్చి జయరామన్ కుమారుడు ప్రవీణ్‌పై కేసు మళ్లీ దర్యాప్తు చేయాలన్న పిటిషన్ విచారణకు ఏ విధంగా సరైనదని మద్రాసు హైకోర్టు ప్రశ్నించింది. అన్నాడీఎంకే సమన్వయ కమిటీకి చెందిన బెంగళూరు పుళలేంది దాఖలు చేసిన పిటిషన్‌లో తిరుప్పూర్ జిల్లా అదియూర్ వద్ద 2016లో జరిగిన కారు ప్రమాదంలో వీరసురేఖ అనే మహిళ మృతిచెందినట్లు తెలిపారు. కారు నడిపిన శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ పొల్లాచ్చి జయరామన్ కుమారుడు ప్రవీణ్ జయరామన్‌కు అవినాశి కోర్టు ఏడాది జైలు శిక్ష విధించిందన్నారు. తీర్పును సవాలు చేస్తూ దాఖలైన అప్పీల్ తిరుప్పూర్ కోర్టులో పెండింగ్‌లో ఉందన్నారు. కేసును పోలీసులు సక్రమంగా దర్యాప్తు చేయలేదన్నారు. ఈ పిటిషన్ గురువారం న్యాయమూర్తి జస్టిస్ జగదీశ్ చంద్ర ముందు విచారణకు వచ్చింది.

1, 2 తేదీల్లో మెము సర్వీసుల్లో మార్పులు

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై ఎగ్మూరు-విళుపురం సెక్షనులోని ముండియంపాక్కం యార్డులో జరుగుతున్న సాంకేతిక పనుల కారణంగా పలు మెము సర్వీసులు 1, 2 తేదీల్లో తాత్కాలికంగా రద్దు చేసినట్టు దక్షిణ రైల్వే ఓ ప్రకటనలో పేర్కొంది. ● **66045** తాంబరం-విళుపురం మెము 09.45 రైలు దిండివనం వరకు నడుస్తుంది. ● **66046** విల్లుపురం-చెన్నై బీచ్ మెము 13.40 రైలు దిండివనం నుంచి బయలుదేరుతుంది. ● **ఆలస్యంగా... 22672** మదురై-చెన్నై ఎగ్మూరు తేజస్ ఎక్స్‌ప్రెస్ 1, 8, 11, 15 తేదీలు 15.30కు బయలుదేరాల్సిన రైలు 16.15 గంటలకు బయలుదేరుతుంది.

● **తాత్కాలికంగా అదనపు బోగీలు... 20681/20682** తాంబరం-సెంగోట్టై-తాంబరం సిలంబు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు తాత్కాలికంగా ఒక ఏసీ టూటైర్, రెండు ఏసీ త్రీ టైర్, స్లీపర్ బోగీలు మూడు, ఒక జనరల్ రెండో తరగతి బోగీలు జత చేస్తున్నారు. తాంబరంలో 1 నుంచి 2026 ఏప్రిల్ 29వ తేదీ వరకు, సెంగోట్టైలో నంబరు 2 నుంచి ఏప్రిల్ 30వ తేదీ వరకు నడిచే రైలుకు బోగీలు తోడవుతాయి. ● **22657/22658** నాగర్‌కోయిల్-తాంబరం రైలు ఒక ఏసీ టూ టైర్, రెండు ఏసీ త్రీటైర్, మూడు స్లీపరు, ఒక జనరల్ రెండో తరగతి బోగీలు తగిలిస్తారు. తాంబరంలో నవంబరు 2 నుంచి ఏప్రిల్ 29, నాగర్‌కోయిల్‌లో నవంబరు 3 నుంచి ఏప్రిల్ 30వ తేదీ వరకు నడిచే రైలుకు తాత్కాలికంగా అదనపు బోగీలుంటాయి. ● **12695/12696** చెన్నై సెంట్రల్-తిరువనంతపురం-చెన్నై సెంట్రల్ రైలుకు ఒక ఏసీ టూటైర్ బోగీ జత చేస్తారు. చెన్నై సెంట్రల్‌లో నవంబరు 3 నుంచి ఏప్రిల్ 29, తిరువనంతపురంలో నవంబరు 4 నుంచి ఏప్రిల్ 30వ తేదీ వరకు నడిచే రైలు అదనపు బోగీ తగిలిస్తారు. ● **22639/22640** చెన్నై సెంట్రల్-అళప్పుళా-చెన్నై సెంట్రల్ రైలుకు ఒక ఏసీ టూ టైర్ బోగీ ఉంటుంది. నవంబరు 1 నుంచి ఏప్రిల్ 27 వరకు చెన్నై సెంట్రల్‌లో, నవంబరు 2 నుంచి ఏప్రిల్ 28వ తేదీ వరకు అళప్పుళాలో బయలుదేరే రైలుకు అదనపు బోగీ తోడవుతుంది.

వైభవంగా మహా కుంభాభిషేకం

మహాబలిపురం: ఆదిపరాశక్తికి అభిషేకం చేస్తున్న లక్ష్మీ బంగారు అడిగళార్ ● తిరువణ్ణామలై: అలంకరణలో బలిపీఠం

మహాబలిపురం, న్యూస్‌టుడే: చెంగల్పట్టు జిల్లా చిన్న మేల్ మయూర్‌లోని పురాతన మేల్‌మరువత్తూర్ ఆదిపరాశక్తి సిద్ధర్ పీఠం ఆలయంలో మహా కుంభాభిషేకాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు యాగ పూజల్లో ఉంచిన పవిత్ర జలాలతో ఆదిపరాశక్తి ఆధ్యాత్మిక ఉద్యమ ఛైర్‌పర్సన్ లక్ష్మీ బంగారు అడిగళార్ అమ్మవారికి అభిషేకం చేశారు. అనంతరం గోపుర కలశాలను అభిషేకించారు. కార్యక్రమంలో ఆదిపరాశక్తి ఆధ్యాత్మిక ఉద్యమ ఉపాధ్యక్షులు సెంథిల్ కుమార్, అన్బళగన్, శ్రీదేవి రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

అరుణాచలేశ్వరాలయ బలిపీఠానికి...

తిరువణ్ణామలై: తిరువణ్ణామలై అరుణాచలేశ్వరస్వామి ఆలయ మాడ వీధిలోని అష్ట దిక్కు బలిపీఠానికి మహా కుంభాభిషేకం శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మాడ వీధుల్లో యాగశాల పూజలు జరిగాయి. తర్వాత వేదపండితులు పవిత్ర జలాలున్న కలశాలను ఊరేగింపుగా తీసుకొచ్చి బలిపీఠాన్ని అభిషేకించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చిదంబరం ఆలయంలో యాగపూజలు ప్రారంభం

వేళచ్చేరి, న్యూస్‌టుడే: కడలూర్ జిల్లా చిదంబరం నటరాజస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న తిల్లై వరదరాజ పెరుమాళ్ ఆలయ మహా కుంభాభిషేకాన్ని పురస్కరించుకొని శుక్రవారం యాగపూజలు ప్రారంభమయ్యాయి. ఆలయంలో 30ఏళ్ల తరువాత నవంబరు 3న మహా కుంభాభిషేకాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శుక్రవారం ఉదయం రుత్వికులు యాగశాల పూజలను ప్రారంభించారు. కలశాల్లో ఉంచిన కావేరి జలాలను యాగశాలలో ఉంచి కలశ స్థాపన చేశారు. విష్వక్సేన ఆరాధన, వాస్తు శాంతి, రక్షాబంధనం తదితర క్రతువులు జరిపారు. ఏర్పాట్లను భవనగిరి మారన్, గోవిందసామి కుటుంబ సభ్యులు పర్యవేక్షిస్తున్నారు.

యాగ పూజలు నిర్వహిస్తున్న రుత్వికులు

అరుణాచలేశ్వరాలయాన్ని శుభ్రం చేసిన విదేశీ భక్తులు

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 24వ తేదీ కార్తిక దీపోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకుగాను ఆలయంలో ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా చెన్నైకు చెందిన నందీశ్వరర్ సేవా మందిరం తరఫున 150 మంది భక్తులు శుక్రవారం ఆలయాన్ని శుభ్రం చేసే పనుల్లో నిమగ్నమయ్యారు. వీరితోపాటు స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా దేశాలకు చెందిన 30 మందికిపైగా భక్తులు శుభ్రతా పనుల్లో పాల్గొన్నారు.

4న ఆలయం మూసివేత

ఆలయంలో నవంబరు 4వ తేదీ మూలవర్లకు అన్నాభిషేకం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆ రోజున ఆలయాన్ని మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు మూసివేస్తామని ఆలయ అధికారులు తెలిపారు. 6 గంటల తరువాత తలుపులు తెరచి భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతిస్తామని చెప్పారు.

వీఐటీలో డిగ్రీల ప్రదానోత్సవం

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు వీఐటీ విశ్వవిద్యాలయంలో ఉపాధ్యక్షుడు శేఖర్ విశ్వనాథన్ అధ్యక్షతన ఎంఎస్సీ బయోటెక్నాలజీ పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలను కనుగొనాలని శేఖర్ విశ్వనాథన్ పిలుపునిచ్చారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంధ్యాపెండారెడ్డి, మాజీ డైరెక్టర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డిగ్రీలు అందిస్తున్న శేఖర్ విశ్వనాథన్ తదితరులు

ఇళంపరుతికి సీఎం శుభాకాంక్షలు

చెన్నై, న్యూస్‌టుడే: గ్రాండ్‌మాస్టర్‌కు అర్హత సాధించిన రాష్ట్రానికి చెందిన ఇళంపరుతికి ముఖ్యమంత్రి స్టాలిన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన తన 'ఎక్స్' పేజీలో... గ్రాండ్‌మాస్టర్‌కు అర్హత సాధించిన 35వ క్రీడాకారుడైన ఇళంపరుతి చదరంగం క్రీడలో మన దక్షతను మరింత ప్రకాశించేలా చేశారన్నారు. మేధస్సుతో పోరాడి చరిత్రను సృష్టించి గ్రాండ్‌మాస్టర్ టైటిల్‌ను పొందారని, తమిళనాడు మకుటంలో మరొక కిలికితురాయిని చేర్చారని తెలిపారు. తమిళనాడు చదరంగ రంగంపైకి సూర్యుడు ఉదయిస్తున్న తరుణంలో నమ్మకమైన అన్నింటినీ విజయాలుగా డీఎంకే ప్రభుత్వం మారుస్తుందని పేర్కొన్నారు. ఇంకా పలువురు గ్రాండ్‌మాస్టర్లు రూపొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

జనావాసాల్లో ఏనుగు సంచారం

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: కోయంబత్తూరు జిల్లా తడాకం వద్ద ఉన్న పొన్నూత్తమ్మన్ ఆలయం దిగువన ఓ అడవి ఏనుగు గురువారం రాత్రి సంచరించింది. దానిని చూసిన వీధి శునకాలు అరుస్తూ వెంటపడ్డాయి. తర్వాత ఏనుగు ఓ ఇంటి ముందు ఉన్న చెట్టు కొమ్మను వంచి ఆహారం కోసం వెతుకుతున్న దృశ్యాలు అక్కడి సీసీ కెమెరాలో నమోదై సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఏనుగును దట్టమైన అడవిలోకి తరమాలని స్థానికులు అటవీశాఖ వారిని కోరుతున్నారు.

దివ్యాంగ విద్యార్థి పరీక్ష రాసేందుకు అనుమతివ్వాలి: హైకోర్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: దివ్యాంగ విద్యార్థి ఫీజు చెల్లించకుండా సెమిస్టర్ పరీక్ష రాసేందుకు అనుమతివ్వాలని మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. తిరుప్పూర్ జిల్లాకు చెందిన గోకులకృష్ణన్ దాఖలు చేసిన పిటిషన్‌లో 10 శాతం వైకల్యం ధ్రువపత్రంతో తమిళనాడు డాక్టర్ అంబేడ్కర్ లా యూనివర్సిటీలో చేరినట్లు చెప్పారు. 40 శాతం వైకల్యం ఉన్నట్లు సర్టిఫికెట్ ఇస్తే ఫీజు, పరీక్ష ఫీజులో మినహాయింపు ఇస్తారని తెలిపారన్నారు. ఆ మేరకు సర్టిఫికెట్ ఇచ్చినా ఫీజులో రాయితీలు ఇవ్వలేదన్నారు. ఈ పిటిషన్‌ను న్యాయమూర్తి జస్టిస్ ఆనంద్ వెంకటేశ్ విచారించారు. ఫీజు చెల్లించకుండా పిటిషనరు సెమిస్టర్ పరీక్ష రాసేందుకు అనుమతివ్వాలని ఉత్తర్వులు ఇచ్చారు. విచారణ నవంబరు 17కి వాయిదా వేశారు.

పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఆందోళన చేస్తున్న మదురై కామరాజర్ విశ్వవిద్యాలయం ఆచార్యులు

- ప్యారిస్, న్యూస్‌టుడే

విద్యార్థులకు త్వరలో ల్యాప్‌టాప్‌లు అందజేత

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: కళాశాల విద్యార్థులకు ఉచితంగా ల్యాప్‌టాప్‌లు అందించేందుకు మూడు కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వ ఒప్పందం కుదుర్చుకుంది. మొదటి ఏడాది 10లక్షల ల్యాప్‌టాప్‌లు కొనుగోలు చేయనున్నారు. ఇందుకు మూడు కంపెనీలు ఖరారు చేశారు. రానున్న మార్చి నెలలోపు విద్యార్థులకు అందించనున్నారు.

మోదీ, ఈపీఎస్ దిష్టిబొమ్మలు దహనం

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: ఓ చర్చా కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల ప్రజలను అవమానించేలా మాట్లాడినందుకు అన్నాడీఎంకే అధికార ప్రతినిధి కోవై సత్యన్, బిహార్ ఎన్నికల ప్రచారంలో తమిళులను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారని ప్రధాని మోదీ తీరును ఖండిస్తూ తమిళ్ పులిగళ్ కట్చి(టీపీకే) కోవై కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. పార్టీ ప్రధాన కార్యదర్శి ఇళవేనిల్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో మోదీ, ఈపీఎస్ దిష్టిబొమ్మల దహనానికి యత్నించగా పోలీసులు మంటలు ఆర్పేశారు. 12 మందిని అరెస్టు చేశారు.

మంటలు ఆర్పుతున్న పోలీసులు

ఐదుగురికి కన్ఫర్డ్ ఐఏఎస్ హోదా

చెన్నై, న్యూస్‌టుడే: గ్రూపు-1 అధికారులు ఐదుగురికి కన్ఫర్డ్ ఐఏఎస్ హోదా లభించింది. రాష్ట్రంలో టీఎన్‌పీఎస్సీ గ్రూపు-1 పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి పలు శాఖల్లో పనిచేసే సివిల్ సర్వీసు అధికారులకు సీనియారిటీ, అర్హతల ప్రాతిపదికన కన్ఫర్డ్ ఐఏఎస్ హోదా కల్పించడం ఆనవాయితీ. ఆ మేరకు తమిళనాడు పర్యాటకాభివృద్ధి సంస్థ జనరల్ మేనేజర్ కవిత, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంయుక్త సంచాలకులు ముత్తుకుమరన్, సిప్కాట్ జనరల్ మేనేజర్ లీలా అలెక్స్, క్రమశిక్షణ చర్యల ట్రిబ్యునల్ కమిషనరు డాక్టర్ ఎం.వీరప్పన్, తిరునెల్వేలిలోని తమిళనాడు పరిశ్రమల అభివృద్ధి సంస్థ ప్రత్యేక డీఆర్వో రేవతిలకు కన్ఫర్డ్ ఐఏఎస్ హోదా లభించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం పంపింది. వారి సహా ఏడుగురిని రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం బదిలీ చేసింది. పశుసంవర్ధకశాఖ సంచాలకులు, రాష్ట్ర మానవహక్కుల కమిషన్ కార్యదర్శి (అదనపు బాధ్యతలు) కన్నన్‌ను రాష్ట్ర మానవహక్కుల కమిషన్ కార్యదర్శిగా, సహకార సంఘాల అదనపు రిజిస్ట్రార్ అమృత్‌ను పశుసంవర్ధకశాఖ సంచాలకులుగా బదిలీ చేసింది. కవితను తమిళనాడు పాల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య జాయింట్ ఎండీగా, ముత్తుకుమరన్‌ను రాష్ట్ర విపత్తు నిర్వహణ సంచాలకులుగా, లీలా అలెక్స్‌ను చెన్నై నదుల పునరుద్ధరణ ట్రస్టు సభ్యత్వ కార్యదర్శిగాను, చెన్నై రివర్ ట్రాన్స్‌ఫర్మేషన్ కంపెనీ లిమిటెడ్ ఎండీగాను, వీరప్పన్‌ను సహకార సంఘాల అదనపు రిజిస్ట్రార్‌గా, రేవతిని ఉన్నత విద్యాశాఖ అదనపు కార్యదర్శిగా బదిలీ చేసింది.

EENADU eClassifieds

REAL ESTATE

PROPERTY FOR SALE

GENERAL

Urgent Sale Brand New 4 Star FC Hotel 27 Cr Tourism Hotspot Alleppey Kerala. ✆ 7034608000, 8848252330.

ఇసుక అక్రమ రవాణా వ్యవహారంపై డీజీపీకి ఉత్తర్వులు ఎలా ఇస్తాం?: హైకోర్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: ఇసుక అక్రమ రవాణా వ్యవహారంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేయాలని డీజీపీకి ఉత్తర్వులు ఇవ్వడం ఎలా కుదురుతుందని మద్రాసు హైకోర్టు ప్రశ్నించింది. ఇసుక అక్రమ రవాణాకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టిన తూత్తుకుడి జిల్లా కోవిల్పట్టి గ్రామ నిర్వాహక అధికారి లూర్దు ఫ్రాన్సిస్ 2023లో హత్యకు గురయ్యాడు. నాలుగు కేసుల ఆధారంగా ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. సేకరించిన ఆధారాల ప్రాతిపదికన కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని డీజీపీకి 2024 జూన్, జులైలో ఈడీ లేఖ రాసింది. ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో మద్రాసు హైకోర్టులో కేసు వేసింది. 28 ఇసుక క్వారీల్లో ఉల్లంఘనలకు పాల్పడి 987 హెక్టార్ల వరకు ఇసుక తవ్వినట్లు, దాని విలువ రూ.4,730 కోట్లు అని, ప్రభుత్వానికి రూ.36.45 కోట్లు మాత్రమే ఆదాయం లభించిందని అందులో తెలిపారు. 15 సంస్థలకు చెందిన రూ.130 కోట్ల బ్యాంకు ఖాతాలను తాత్కాలికంగా స్తంభింప చేసినట్లు పేర్కొన్నారు. ఖాతాలను తాత్కాలికంగా స్తంభింప చేయడాన్ని మద్రాసు హైకోర్టు రద్దు చేసిందని, రాష్ట్ర పోలీసులు కేసు నమోదు చేయని స్థితిలో ఎలాంటి చర్యలు చేపట్టకూడదని ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. ఈ పిటిషన్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎం.శ్రీవాస్తవ, జస్టిస్ అరుళ్‌మురుగన్ ధర్మాసనంలో శుక్రవారం విచారణకు వచ్చింది. ఈడీ మరో దర్యాప్తు సంస్థ రాష్ట్ర పోలీసుశాఖకు ఉత్తర్వులు ఇవ్వాలని ఎలా పిటిషన్ దాఖలు చేయడం కుదురుతుందని ప్రశ్నించారు. అత్యంత రహస్యంగా ఈ సమాచారాన్ని పోలీసులకు పంపి కేసు నమోదు చేయాలని కోరినట్లు, ఇందుకు ఈడీకి మనీలాండరింగ్ నిరోధక చట్టం అనుమతిచ్చిందని వాదించారు. సమాచారాన్ని పంపి కేసు నమోదు చేయాలని చెబితే ఆమోదించేందుకు రాష్ట్ర పోలీసుశాఖ పోస్ట్‌మాస్టర్ కాదని ఏజీ పీఎస్ రామన్ తెలిపారు. ప్రజాప్రయోజనం కోసమే పిటిషన్ దాఖలు చేసినట్లు ఈడీ తరఫున పేర్కొన్నారు. అదే ప్రజా ప్రయోజనాన్ని పేర్కొంటూ గుజరాత్ కోర్టులో తమిళనాడు ప్రభుత్వం కేసు వేయగలదా అని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రశ్నించారు. పిటిషన్‌పై మూడు వారాల్లో జవాబు ఇవ్వాలని న్యాయమూర్తులు రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వులు ఇచ్చారు.

ప్రధాని, తమిళుల మధ్య అవినాభావ బంధాన్ని విడదీయలేరు

సైదాపేట, న్యూస్‌టుడే: ప్రధాని మోదీ, తమిళులకు మధ్య ఉండే అవినాభావ సంబంధాన్ని ఎవరూ విడదీయలేరని భాజపా అధికార ప్రతినిధి ఏఎన్ఎస్ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... ఉపాధి కోసం తమిళనాడుకు వచ్చే బిహార్ ప్రజలను డీఎంకే, దాని మద్దతు పార్టీలు హేళనగా మాట్లాడటం, వారిపై దాడికి ప్రోత్సహించటం ఇక్కడివారికి తెలుసనన్నారు. ముఖ్యమంత్రి స్టాలిన్ వ్యాఖ్యలను ఖండిస్తున్నానని తెలిపారు.

(c) eenadu

ప్రేయసిని పెళ్లాడిన అభిషన్ జీవింత్

వధువు నుదుటిన తిలకం దిద్దుతున్న అభిషన్ జీవింత్

చెన్నై: 'టూరిస్ట్ ఫ్యామిలీ' చిత్ర దర్శకుడు అభిషన్ జీవింత్ ఓ ఇంటివాడయ్యాడు. ప్రేమించిన యువతి అఖిలను పెద్దల సమ్మతితో వివాహం చేసుకున్నాడు. చెన్నై పోయెస్‌గార్డెన్‌లో శుక్రవారం జరిగిన వివాహ కార్యక్రమానికి ఇరువురి పెద్దలు, బంధువులు, మిత్రులు హాజరయ్యారు. గురువారం సాయంత్రం గ్రీన్‌పార్క్ స్టార్ హోటల్‌లో జరిగిన రిసెప్షన్‌కు నటులు శశికుమార్, శివకార్తికేయన్, ఎం.ఎస్.భాస్కర్, రమేశ్ తిలక్, సిమ్రన్, అనస్వర విజయన్, నిర్మాతలు రాజశేఖర్, కర్పూర సుందరపాండియన్, సౌందర్య రజనీకాంత్, మహేశ్ రాజ్ బసిలియాన్, అరుణ్ విశ్వ తదితరులు హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

నిర్మాణ సంస్థ ప్రారంభించిన ఆరవ్

చెన్నై, న్యూస్‌టుడే: నటుడు ఆరవ్ చిత్ర నిర్మాణ సంస్థను ప్రారంభించారు. 'ఆరవ్ స్టూడియోస్' పేరిట ఈ సంస్థను ప్రారంభించినట్లు ఆయన ప్రకటించారు. తన సినీ ప్రస్థానాన్ని మరో దశకు తీసుకెళ్లే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. కథ చెప్పే కళపై ఉన్న ఆసక్తి, గాఢమైన ప్రేమ నుంచి, విజువల్, క్రియేటివ్ ప్రపంచంలో ఇప్పటివరకు చెప్పని సహజమైన కథలను రూపొందించే ఉద్దేశంతో సంస్థ రూపుదిద్దుకుందని తెలిపారు.

'రెడ్ లేబిల్' ఫస్ట్‌లుక్ విడుదల

ఫస్ట్‌లుక్ పోస్టరును విడుదల చేస్తున్న సిమ్రన్

చెన్నై: కె.ఆర్.వినోద్ దర్శకత్వంలో లెనిన్ నిర్మించిన చిత్రం 'రెడ్ లేబిల్'. లెనిన్, అస్మిన్ హీరోహీరోయిన్లు. చిత్రంలో ఓ ముఖ్యపాత్రలో దర్శకుడు ఆర్వీ ఉదయకుమార్, అతిథి పాత్రలో మునిశ్‌కాంత్ నటించారు. కోయంబత్తూర్ నేపథ్యంతో ఓ కళాశాలలో జరిగే హత్య, దానికి కారణాలతో ఈ చిత్రం రూపొందింది. చిత్రీకరణంతా కోయంబత్తూర్ నగరంలో చేపట్టారు. ఈ నేపథ్యంలో ఫస్ట్‌లుక్ పోస్టరును నటి సిమ్రన్ విడుదల చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు.

క్రిస్టినా కతిర్‌వేలన్ ఆడియో ఆవిష్కరణ

ఆడియో ఆవిష్కరిస్తున్న దృశ్యం

చెన్నై: శ్రీలక్ష్మీ డ్రీమ్ ఫ్యాక్టరీ పతాకంపై డాక్టర్ ఆర్.ప్రభాకర్ స్తపతి నిర్మించిన చిత్రం 'క్రిస్టినా కతిర్‌వేలన్'. వర్ధమాన దర్శకుడు ఎస్.జె.ఎన్.అలెక్స్ పాండియన్ దర్శకత్వంలో కౌశిక్ శ్రీరామ్, ప్రతిభ ప్రధానపాత్రల్లో నటించారు. ఈ నెల 7న చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో ఆడియో ఆవిష్కరణ కార్యక్రమం చెన్నై నగరంలో జరిగింది. ఇందులో దర్శకులు ఎస్.ఆర్.ప్రభాకరన్, విజయ్‌శ్రీ, మైఖేల్ కె.రాజా, బిగ్‌బాస్ ఫేమ్ విష్ణు, శివి తదితరులు ప్రత్యేక అతిథులుగా పాల్గొని ఆడియోను ఆవిష్కరించారు. చిత్రనిర్మాణం సందర్భంగా చోటుచేసుకున్న ఆసక్తికరమైన విషయాలను చిత్రబృందం పంచుకుంది.

పుదుచ్చేరిలో పెరిగిన విద్యుత్ ఛార్జీలు

ర్యాలీలో పాల్గొన్న అన్నాడీఎంకే నిర్వాహకులు, కార్యకర్తలు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుచ్చేరిలో విద్యుత్ ఛార్జీలు పెరిగాయి. గృహాలకు మొదటి 100 యూనిట్ల వరకు ఒక్కో యూనిట్‌కి రూ.2.70 నుంచి రూ.2.90కి పెరిగింది. 101 నుంచి 200 యూనిట్ల వరకు రూ.3.25 నుంచి రూ.4, 201 నుంచి 300 యూనిట్ల వరకు రూ.5.40 నుంచి రూ.6, 300 యూనిట్లకుపైన రూ.6.80 నుంచి రూ.7.50కి చేరింది.

అన్నాడీఎంకే ఆందోళన

విద్యుత్ ఛార్జీల పెంపునకు నిరసనగా అన్నాడీఎంకే తరఫున రాష్ట్ర అధ్యక్షుడు అన్బళగన్ నేతృత్వంలో శుక్రవారం ఆందోళన జరిగింది. కార్యకర్తలు ఉప్పళంలోని పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా విద్యుత్‌శాఖ ప్రధాన కార్యాలయానికి చేరుకొని ఆందోళన చేశారు. వెంటనే ఛార్జీలను తగ్గించాలని నినాదాలు చేశారు. పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేసి అడ్డుకున్నారు. దీంతో కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాట జరిగింది.

ధోని పరువునష్టం దావాపై మాజీ ఐపీఎస్ అప్పీల్ కొట్టివేత

ప్యారిస్, న్యూస్‌టుడే: టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోని తనపై వేసిన పరువునష్టం దావా కొట్టివేయాలని మాజీ ఐపీఎస్ అధికారి దాఖలు చేసిన అప్పీల్‌ను మద్రాసు హైకోర్టు కొట్టివేసింది. ఐపీఎల్ బెట్టింగ్‌పై దర్యాప్తు చేసిన మాజీ ఐపీఎస్ అధికారి సంపత్‌కుమార్ టీమిండియా మాజీ కెప్టెన్ ధోని బెట్టింగ్‌కు పాల్పడినట్లు ఓ ప్రైవేటు టెలివిజన్ చానెల్ చర్చా కార్యక్రమంలో పేర్కొన్నారు. తన ప్రతిష్ఠకు భంగం కలిగినట్లు, రూ.100 కోట్ల పరిహారం ఇవ్వాలని మాజీ ఐపీఎస్ అధికారి, ప్రైవేటు టెలివిజన్ చానెల్‌పై ధోని 2014లో మద్రాసు హైకోర్టులో కేసు వేశారు. ధోనీ కేసును నిరాకరించాలని సంపత్‌కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌ను సింగిల్ జడ్జి కొట్టివేశారు. దానిని సవాలు చేస్తూ దాఖలైన అప్పీల్‌పై న్యాయమూర్తులు జస్టిస్ ఎస్ఎం సుబ్రహ్మణ్యం, జస్టిస్ జ్యోతిరామన్ ధర్మాసనం విచారణ జరిపిన నేపథ్యంలో తీర్పును తేదీ తెలపకుండా వాయిదా వేశారు. సంపత్‌కుమార్ దాఖలు చేసిన అప్పీల్‌ను కొట్టివేస్తూ న్యాయమూర్తులు శుక్రవారం తీర్పు ఇచ్చారు.

జీసీసీ కమిషనర్, చెన్నై జిల్లా ఎన్నికల అధికారి కుమరగురుభరన్ అధ్యక్షతన శుక్రవారం రిప్పన్ బిల్డింగ్ హాలులో చెన్నై జిల్లా ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణలకు సంబంధించి అధికారులకు కార్యశాలను నిర్వహించిన దృశ్యం

\- న్యూస్‌టుడే, చెన్నై

ప్రముఖ కళాకారుడు, సినీ కళా దర్శకుడు పద్మశ్రీ తోట తరణి తన కళాత్మక ప్రయాణాన్ని గుర్తు చేసుకునేలా నుంగంబాక్కం కాలేజ్ రోడ్డులోని అలయన్స్ ఫ్రాంకైస్‌లో చిత్రలేఖన ప్రదర్శన ఏర్పాటు చేశారు. శుక్రవారం సాయంత్రం ప్రారంభమైన ప్రదర్శన 14 వరకు కొనసాగనుంది. చిత్రంలో పెయింటింగ్ గురించి వివరిస్తున్న తోట తరణి.

\- న్యూస్‌టుడే, చెన్నై

కౌన్సిలర్ బహిష్కరణపై కలెక్టరు జవాబివ్వాలి: హైకోర్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: కౌన్సిలర్‌ను ఊరి నుంచి బహిష్కరించిన వ్యవహారమై చెంగల్పట్టు జిల్లా కలెక్టరు జవాబివ్వాలని మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. చెంగల్పట్టు జిల్లా ఇడక్కళినాడు పట్టణ పంచాయతీ వార్డు కౌన్సిలర్ వీరరాఘవన్ దాఖలు చేసిన పిటిషన్‌లో.. పనైయూర్ పెరియకుప్పం, చిన్నకుప్పం ప్రజల మధ్య చాలాకాలంగా కక్షలు ఉన్నాయన్నారు. పెరియకుప్పానికి చెందిన తాను కౌన్సిలర్‌గా చిన్నకుప్పంలో రహదారి పునరుద్ధరణ పనుల పరిశీలనకు వెళ్లగా పంచాయతీ పెద్దలు నాగరాజ్, ముత్తు, దినకరన్, హరిదాస్, కుమరవేల్, శేఖర్, మనోహర్ తనను దూషించారన్నారు. తనను, తన కుటుంబాన్ని ఊరి నుంచి బహిష్కరించినట్లు పేర్కొన్నారు. మరక్కాణంలోని బంధువుల ఇంట్లో ఉంటున్నానన్నారు. సెప్టెంబరు 22న బంధువు మృతిచెందడంతో వెళ్లగా గ్రామంలోకి రానివ్వలేదన్నారు. ఈ పిటిషన్ జస్టిస్ జగదీశ్‌చంద్ర ముందు విచారణకు వచ్చింది. కట్ట పంచాయితీ నిర్వహించి తామే సుప్రీంకోర్టుగా భావించి కొందరు వ్యవహరిస్తున్నారని, ఇందుకు ముగింపు పలకాలని చెప్పారు

ఈపీఎస్ నివాసంలో కీలక సమావేశం

సేలం: ఓపీఎస్, టీటీవీ, సెంగోట్టయన్ భేటీ నేపథ్యంలో అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి శుక్రవారం సేలం జిల్లా నెడుంజాలైనగర్‌లోని తన నివాసంలో పార్టీ అగ్రనేతలతో భేటీ అయ్యారు. సెంగోట్టయన్ ఈరోడ్‌లోనూ, ఎడప్పాడి పళనిస్వామి సేలంలోనూ శనివారం విలేకర్లతో మాట్లాడనున్నట్లు తెలిసింది

ఆలయ భూముల్లో ఆక్రమణలు తొలగించాల్సిందే

మదురై ధర్మాసనం

ప్యారిస్, న్యూస్‌టుడే: ఆలయ భూమి ఆక్రమణలు తొలగించేందుకు ఎవరు అడ్డుపడినా చర్యలు చేపట్టేందుకు సంకోచించమని మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం స్పష్టం చేసింది. కరూర్ వెన్నైమలై బాలసుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి చెందిన 500 ఎకరాల భూమిని ఆక్రమించుకుని భవనాలు నిర్మించారు. వాటిని తొలగించాలని కోర్టు ఉత్తర్వులు ఇచ్చినా పట్టించుకోలేదని మదురై ధర్మాసనంలో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్ న్యాయమూర్తులు జస్టిస్ వేల్‌మురుగన్, జస్టిస్ పుగళేంది ధర్మాసనం విచారణ జరిపింది. అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని, బాధితులు సివిల్ కోర్టును ఆశ్రయించేందుకు ఎలాంటి నిషేధం లేదన్నారు. ఆలయ ఆస్తులు వెంటనే స్వాధీనం చేసుకోవాలని, కరూర్ ఆలయానికి చెందిన ఆక్రమణలు తొలగించే విషయమై జిల్లా కలెక్టరు నివేదిక దాఖలు చేయాలని ఉత్తర్వులు ఇచ్చారు.

'వీఐటీ' కులపతికి పురస్కారం



దిల్లీలో శుక్రవారం జరిగిన 8వ యాన్యువల్ కాన్‌క్లేవ్ ఫెడరేషన్ ఆఫ్ వరల్డ్ అకడమిక్స్(ఎఫ్‌డబ్ల్యూఏ)లో కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ మురళీ మనోహర్ జోషి నుంచి జీవిత సాఫల్య పురస్కారం అందుకుంటున్న వీఐటీ(వేలూరు) విశ్వవిద్యాలయం కులపతి డాక్టర్ జి.విశ్వనాథన్.

\- వడపళని, న్యూస్‌టుడే

అవినీతి నిర్మూలనపై అవగాహన

అరక్కోణం, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లా ఆర్కాడు సమీపం మేల్‌విషారం వద్ద ఉన్న ఓ ప్రైవేటు కళాశాలలో శుక్రవారం అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ గణేశన్ నేతృత్వంలో అవినీతి నిర్మూలనపై అవగాహన ర్యాలీ జరిగింది. ఇందులో కళాశాల విద్యార్థులు పాల్గొని ప్రజలకు అవగాహన కరపత్రాలను పంచిపెట్టారు.

అదంతా ఒక్కరోజు హడావుడే

ఓపీఎస్, టీటీవీ, సెంగోట్టయ్యన్ భేటీపై నేతల అభిప్రాయం

టీనగర్, న్యూస్‌టుడే: ఒ.పన్నీర్‌సెల్వం, టీటీవీ దినకరన్, సెంగోట్టయ్యన్ భేటీపై వివిధ పార్టీల నేతలు స్పందించారు. అన్నాడీఎంకే రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శత్రువులు ఉండరని రాష్ట్ర భాజపా అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ తెలిపారు. ఎన్నికల సమయంలో పొత్తులు మారొచ్చన్నారు. అన్నాడీఎంకే వర్గాలన్నీ ఒకే తాటిపైకి రావాలని కోరుకుంటున్నట్లు ఆయన పరోక్షంగా తెలిపారు. అన్నాడీఎంకే మాజీ మంత్రులు ఆర్బీ ఉదయకుమార్, కడంబూరు రాజులతో కలిసి నయినార్ నాగేంద్రన్ రహస్య సమావేశం నిర్వహించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ● ఆ ముగ్గురి భేటీతో అన్నాడీఎంకేకు ఎలాంటి నష్టం జరగదని మాజీ మంత్రి ఆర్బీ ఉదయకుమార్ తెలిపారు. ఇదంతా ఒక్కరోజు హడావుడి మాత్రమేనని కొట్టిపారేశారు. అన్నాడీఎంకే బలంగా ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు.

అన్నాడీఎంకే, భాజపాలకు ఆహ్వానం లేదు

సైదాపేట, న్యూస్‌టుడే: ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలో 2న అఖిలపక్ష సమావేశం జరగనున్న సంగతి తెలిసిందే. ఇందుకు 60 పార్టీలకు ఆహ్వానం పంపారు. అయితే అన్నాడీఎంకే, భాజపాలను ఆహ్వానించలేదని సమాచారం. పీఎంకే అన్బుమణికి పంపలేదని తెలిసింది.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

వడపళని, న్యూస్‌టుడే: విద్యుత్తుశాఖ చేపడుతున్న మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తరమణి, పల్లావరం ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆటోని ఢీకొన్న ప్రభుత్వ బస్సు.. మహిళ మృతి

✦ 11 మందికి గాయాలు

ప్రమాదానికి గురైన ఆటో

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఆటోని ప్రభుత్వ బస్సు ఢీకొన్న ఘటనలో ఓ మహిళ మృతిచెందగా 11 మంది గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు... దిండుక్కల్ జిల్లా నత్తం సమీపం సముద్రపట్టిలోని ప్రభుత్వ మహోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు సముద్రపట్టి నుంచి నత్తానికి శుక్రవారం ఆటోలో బయల్దేరారు. చంద్రన్ (53) అనే వ్యక్తి డ్రైవరు. 12మంది ప్రయాణికులతో ఆటో నత్తం అమ్మన్ కొలను వద్ద వస్తుండగా వెనుక వచ్చిన ప్రభుత్వ బస్సు ఆటోను పక్కగా ఢీకొంది. దీంతో ఆటో బోల్తాపడింది. ప్రమాదంలో అందులో ఉన్న దివ్యశ్రీ, గుహన్, చారుమతి, మౌనిక, హరిణిశ్రీ, రియారాజ్, భూమిక, కోవిల అనే విద్యార్థులు, నైనమ్మాల్, సాహుల్‌హమీద్, డ్రైవర్ చంద్రన్ తీవ్రంగా గాయపడ్డారు. వారిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ నైనమ్మాల్ (43) మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రైలు ఢీకొని యువకుడు...

అరక్కోణం: రాణిపేట జిల్లా తక్కోళం రైల్వే స్టేషన్ సమీపంలో శుక్రవారం ఓ యువకుడు రైలు పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు. రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేశారు. మృతుడు తిరువళ్లూరు జిల్లా పళ్లిపట్టు సమీపం ఆర్కేపేట ప్రాంతానికి చెందిన హరీష్‌కుమార్‌గా తెలిసింది.

విద్యుదాఘాతంతో వృద్ధుడు...

వేళచ్చేరి: కడలూర్ జిల్లా విరుద్ధాచలం సమీపం కమ్మాపురం కత్తాళై గ్రామానికి చెందిన కుప్పుసామి(70) అదే ప్రాంతానికి చెందిన రాజేంద్రన్ పంట పొలాల్లో కూలీగా పనిచేస్తున్నారు. ఇదిలా ఉండగా గురువారం మధ్యాహ్నం పొలం పనిలో ఉండగా తెగి పడి ఉన్న విద్యుత్తు తీగను గమనించకుండా తొక్కడంతో విద్యుదాఘాతానికి గురై ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు జరుపుతున్నారు.

కుటుంబ కలహాలతో భర్తను చంపిన భార్య

✦ కుమార్తెలతో కలిసి మరుగుదొడ్డిలో మృతదేహం పూడ్చివేత

పళనివేల్ (పాతచిత్రం), నిందితురాలు మహాలక్ష్మి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: గొడవల కారణంగా ఓ వ్యక్తిని చంపి మృతదేహాన్ని మరుగుదొడ్డిలో పూడ్చిపెట్టిన భార్య, కుమార్తెలను పోలీసులు అరెస్టు చేశారు. వారి కథనం మేరకు.. పుదుకోట్టై జిల్లా మల్లాడికుడి గ్రామానికి చెందిన పళనివేల్ (55) పెయింటర్. ఇతనికి భార్య మహాలక్ష్మి(43), కుమార్తెలు తమిళ్‌సెల్వి(25), శారద(20) ఉన్నారు. పళనివేల్ ఆరోగ్యం దెబ్బతినడంతో పనికి వెళ్లకుండా ఇంట్లోనే ఉంటున్నాడు. ఈ క్రమంలో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో పళనివేల్ ఉన్నట్టుండి అదృశ్యమయ్యాడు. దీంతో అతని సోదరి కావేరి వదిన మహాలక్ష్మిని అడిగింది. కొవ్వు గడ్డలు ఉండటంతో కోవై ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిపింది. చాలా రోజులైనా అన్న ఇంటికి రాకపోవడంతో అనుమానించిన కావేరి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి భార్య మహాలక్ష్మిని విచారించారు. గొడవలో భర్త పళనివేల్‌పై దాడి చేయడంతో చనిపోయాడని, మృతదేహాన్ని కుమార్తెలతో కలిసి మరుగుదొడ్డిలో గుంత తవ్వి పూడ్చిపెట్టినట్లు అంగీకరించింది. దీంతో పోలీసులు తల్లి, కుమార్తెలను గురువారం అరెస్ట్ చేశారు. మృతదేహాన్ని వెలికితీసి పోస్ట్‌మార్టానికి తరలించారు

తండ్రి మందలించడంతో బాలిక ఆత్మహత్య

దేవిశ్రీ (పాతచిత్రం)

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పూందమల్లి సమీపం పారివాక్కానికి చెందిన అజిత్ కుమార్తె దేవిశ్రీ(11) స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఆరో తరగతి చదువుతోంది. బాలిక డబ్బులు ఎక్కువగా ఖర్చు చేస్తుండటంతో తండ్రి మందలించాడు. దీంతో మనస్తాపానికి గురైన దేవిశ్రీ ఇంట్లో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పూందమల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సముద్ర తీరానికి కొట్టుకొచ్చిన నలుగురు యువతుల మృతదేహాలు

క్రైం కార్నర్

రెడ్‌హిల్స్, తిరువళ్లూరు జిల్లా ఎన్నూరు సమీపం పెరియకుప్పం వద్ద సముద్ర తీరానికి నలుగురు యువతుల మృతదేహాలు కొట్టుకురావడాన్ని స్థానిక జాలర్లు శుక్రవారం మధ్యాహ్నం గమనించారు. సమాచారం మేరకు ఎన్నూరు పోలీసులు అక్కడకు చేరుకొని మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేపట్టారు. తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండిలోని శ్రీలంక శరణార్థుల శిబిరానికి చెందిన దేవకి(28), గుమ్మిడిపూండి సమీపం పాళ్యానికి చెందిన భవాని(19), తిరువళ్లి కాలనీకి చెందిన గాయత్రి(17) వస్త్ర దుకాణంలో పని చేస్తున్నారు. వీరు ముగ్గురు, గోపాలపురానికి చెందిన కళాశాల విద్యార్థిని షాలినీ(18) కలిసి ఎన్నూరు పెరియక్కుప్పం వద్ద సముద్రంలో స్నానం చేస్తుండగా అలల తాకిడికి గల్లంతై మృతి చెందినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది.

బావమరిదిని చంపిన బావ సహా ఇద్దరి అరెస్టు

టీనగర్, న్యూస్‌టుడే: తిరునెల్వేలి జిల్లా పాళయంగోట్టయ్ సమీపం పెరియపాళయానికి చెందిన వెల్లపాండి(27) భవన నిర్మాణ కార్మికుడు. ఇతని భార్య సుధా. కొద్ది రోజులుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. దీంతో సుధా మేళపాట్టం కొమ్మందనూర్ ప్రాంతంలోని పుట్టింటికి వెళ్లిపోయింది. ఇదిలా ఉండగా రెండు రోజుల క్రితం భార్య వద్దకు వెళ్లిన వెళ్లపాండి కాపురానికి రమ్మని భార్యను పిలిచాడు. ఇందులో బావమరిది పెరుమాళ్(21) జోక్యం చేసుకోవడంతో ఆగ్రహించిన వెళ్లపాండి పెరుమాళ్‌పై దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన అతన్ని గొంతు నులిమి హతమార్చాడు. పోలీసులు కేసు నమోదు చేసి వెళ్లపాండి సహా అతనికి సహకరించిన స్నేహితుడు మధుబాలను గురువారం అరెస్టు చేశారు.

మత్తుపదార్థం తరలిస్తున్న నైజీరియా వ్యక్తి...



మైఖేల్‌నంబి

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు సమీపం మనవాళనగర్‌లో పోలీసులు శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. అటుగా వచ్చిన ద్విచక్ర వాహనాన్ని ఆపి సోదా చేశారు. 35 గ్రాముల మత్తుపదార్థం స్వాధీనం చేసుకొని నైజీరియా దేశానికి చెందిన మైఖేల్‌నంబిని అరెస్టు చేశారు.

అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరు యువకులు...

మహాబలిపురం: చెంగల్పట్టు సమీపం పాలూర్ మేలచ్చేరి వద్ద చెంగల్పట్టు-కాంచీపురం రోడ్డులో గురువారం రాత్రి పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. అప్పుడు కాంచీపురం వైపు వెళ్తున్న ఓ ద్విచక్ర వాహనాన్ని ఆపి సోదా చేశారు. 95 మద్యం సీసాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి సీయామంగళానికి చెందిన ప్రకాష్ రాజ్(27), కీళ్‌ఒట్టివాక్కం గ్రామానికి చెందిన నాగదేవన్(26)ను అరెస్టు చేశారు.

మత్తుమాత్రల విక్రేతలు ఇద్దరు...

అరక్కోణం: రాణిపేట జిల్లా వాలాజాపేట సమీపం దేవదానంపట్టి ప్రాంతంలో మత్తుమాత్రలు విక్రయిస్తున్నట్లు వాలాజాపేట పోలీసులకు సమాచారం అందింది. ఆ మేరకు ఆ ప్రాంతంలో నిఘా ఉంచారు. పోలీసులను చూసి పారిపోవడానికి యత్నించిన ఇద్దరిని పట్టుకొని విచారించారు. వారు జెజె నగర్‌కు చెందిన తరుణ్(23), కుడిమల్లూరు కన్నికాపురానికి చెందిన అరుణ్(23)గా తెలిసింది. ఇద్దరు మత్తుమాత్రలు విక్రయిస్తున్నట్లు గుర్తించి అరెస్టు చేశారు.

నగదు మోసానికి పాల్పడిన నిందితుడు...

మణిగండన్

వేళచ్చేరి: అరియలూర్ జిల్లా ఆండిమఠం తిల్లైనగర్‌కు చెందిన ప్రభుశంకర్(43)కు కొన్ని నెలల క్రితం కడలూర్ జిల్లా విరుద్ధాచలానికి చెందిన మణిగండన్(36) పరిచయం అయ్యాడు. అతని మామ నైవేలి వద్ద ఉన్న నేషనల్ లిగ్నైట్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్నాడని, ఆయన ఎన్నెల్సీకి భూములు ఇచ్చారని, అందుకుగాను వచ్చే ఉద్యోగం ఇప్పిస్తానని, రూ.20 లక్షలు ఖర్చవుతుందని చెప్పాడు. నిజమని నమ్మిన ప్రభుశంకర్ ముందుగా రూ.5 లక్షలు ఇచ్చారు. తరువాత మణిగండన్ ఉద్యోగం వచ్చిందని, మిగిలిన డబ్బులు కూడా ఇవ్వాలని మణిగండన్ తెలపడంతో పలుమార్లు రూ.15 లక్షలను ప్రభుశంకర్ అతని బ్యాంకు ఖాతాలో వేశారు. డబ్బులు తీసుకున్న మణిగండన్ ముఖం చాటేయడంతో మోసపోయినట్లు గ్రహించిన ప్రభుశంకర్ విరుద్ధాచలం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి మణిగండన్‌ను గురువారం అరెస్టు చేశారు.

నొప్పి నివారణ మాత్రలతో ఉన్న ఇద్దరు...

ప్యారిస్: చెన్నై ఆర్కే నగర్ పోలీసులు గురువారం స్థానికంగా గస్తీ చేపట్టారు. అప్పుడు చట్టవిరుద్ధంగా నొప్పి నివారణ మాత్రలు విక్రయించడానికి యత్నించిన మురళీకృష్ణన్, బకిరుచిన్నలను అరెస్టు చేశారు. వారి నుంచి 80 మాత్రలు, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిని గురువారం కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కి తరలించారు.

లంచం తీసుకున్న ఎస్సై సహా ఇద్దరు...

ఊత్తుకోట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతి జిల్లా నాగలాపురానికి చెందిన షణ్ముగరాజ్ సెంట్రింగ్ కార్మికుడు. ఈయన సెప్టెంబరు 14వ తేదీ తిరువళ్లూరు జిల్లా ఊత్తుకోట సమీపం పేరండూరులో వెళ్తుండగా తారాక్షి గ్రామానికి చెందిన అజిత్‌కుమార్ నడిపిన కారు ఢీకొంది. షణ్ముగరాజ్ తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందారు. ఊత్తుకోట పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి ప్రమాదానికి కారణమైన కారును స్వాధీనం చేసుకున్నారు. కారును విడిచిపెట్టేందుకు ఎస్సై భాస్కర్ రూ.10 వేలు లంచం ఇవ్వాలని డిమాండు చేశాడు. అంత నగదు తన వద్ద లేవని అజిత్‌కుమార్ చెప్పడంతో కారును విడిచిపెట్టే ప్రసక్తేలేదని ఎస్సై తేల్చి చెప్పాడు. దీంతో అజిత్‌కుమార్ అవినీతి నిరోధకశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. వారి సూచన మేరకు అజిత్‌కుమార్ గురువారం రాత్రి పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఎస్సై భాస్కర్, డేటా ఆపరేటర్ సుకుమార్‌కు రసాయన పౌడర్ పూసిన నోట్లు ఇస్తుండగా అక్కడే పొంచి ఉన్న అనిశా అధికారులు ఇద్దరిని అరెస్టు చేశారు.

డిజిటల్ అరెస్టు పేరుతో రూ.4.15 కోట్లు మోసం

మనీష్‌కుమార్

ప్యారిస్: డిజిటల్ అరెస్టు పేరుతో రూ.4.15 కోట్లు కాజేసిన ఉత్తరప్రదేశ్‌కి చెందిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరాల మేరకు... చెన్నై మైలాపూర్‌కి చెందిన శ్రీవత్సన్(73)ను గత నెల 26వ తేదీ వాట్సప్ గ్రూప్‌లో సంప్రదించిన కొందరు వ్యక్తులు.. తాము ముంబయి క్రైం బ్రాంచ్ నుంచి మాట్లాడుతున్నామని, మీ పేరుపై తీసుకున్న సిమ్‌కార్డు చట్టవిరుద్ధమైన పనులకి ఉపయోగించారని, సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఇంటర్‌పోల్, సుప్రీంకోర్టు విడుదల చేసినట్లు నకిలీపత్రాలు చూపించి బెదిరించారు. అనంతరం రిజర్వు బ్యాంకు వెరిఫికేషన్ పేరుతో పలు బ్యాంకు ఖాతాల్లో నగదు వేయాలని చెప్పడంతో భయపడిన శ్రీవత్సవ్ విడతలవారీగా రూ.4.15 కోట్లు వారు సూచించిన బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. కొన్ని రోజుల తర్వాత మోసపోయినట్లు గ్రహించి పోలీసులకి ఫిర్యాదు చేశారు. సెంట్రల్ క్రైం బ్రాంచ్ పోలీసులు నేరగాళ్లు ఉపయోగించిన వాట్సప్ నెంబరు ఆధారంగా దర్యాప్తు చేసి ఉత్తరప్రదేశ్‌కి చెందిన మనీష్‌కుమార్‌ని అరెస్టు చేశారు. గురువారం చెన్నై తీసుకొచ్చి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కి తరలించారు.

6 కిలోల గంజాయి స్వాధీనం

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా పూందమల్లి సమీపం కరైయాన్‌చావడిలో పోలీసులు శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. అప్పుడు ఆ ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న అసోం రాష్ట్రానికి చెందిన బిపుల్‌పురగోగైన్ అనే వ్యక్తిని అరెస్టు చేసి 6 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

పంచాయతీ కార్యదర్శిపై దాడి

వేలూరు: తిరుపత్తూరు జిల్లా జోలార్‌పేట బీడీవోలు హరికుమార్, శంకర్ పుదుపేట వద్ద ఉన్న అమ్మనాంకోవిల్ పంచాయతీలో శుక్రవారం తనిఖీలు చేపట్టేందుకు వెళ్లారు. అప్పుడు పుదుపేట సమీపం అన్నాసాగరం ప్రాంతానికి చెందిన కాంట్రాక్టర్ తిరుపతి వారి వద్దకు వచ్చాడు. మల్లపల్లి పంచాయతీలో తాను చేసిన పనులకు ఇప్పటివరకు డబ్బులు రాలేదని వాపోయాడు. స్పందించిన బీడీవోలు పంచాయతీ అధ్యక్షుడు పురచ్చి చంద్రన్, కార్యదర్శి భూపతిని పిలిపించి తిరుపతికి బిల్లు మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో కార్యదర్శి భూపతి, కాంట్రాక్టర్ తిరుపతి మధ్య వాగ్వాదం జరిగింది. పరస్పరం దాడి చేసుకున్నారు. గాయపడిన భూపతిని పంచాయతీ అధ్యక్షుడు నాట్రాంపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు తిరుపతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అన్నను హత్య చేసిన తమ్ముడికి జీవిత ఖైదు

విల్లివాక్కం: ఈరోడ్ జిల్లా పెరుందురై సమీపం కరుమాండిచెల్లిపాళయం ప్రాంతానికి చెందిన రామసామి(66), షణ్ముగం(62) అన్నదమ్ములు. ఇద్దరూ పక్కపక్క ఇళ్లలో నివసిస్తున్నారు. రామసామి ఇంట్లోని మురుగునీరు షణ్ముగం ఇంటి మార్గంలో వెళ్తున్న కారణంగా రెండు కుటుంబాల మధ్య గొడవలు జరిగాయి. 2023 మార్చి 14న జరిగిన గొడవలో షణ్ముగం అన్నపై దుడ్డుకర్రతో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన రామసామి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి ఈరోడ్ మొదటి బెంచ్ కోర్టులో కేసు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో కేసు విచారణ గురువారం ముగిసింది. నేరం రుజువు కావడంతో షణ్ముగానికి జీవిత ఖైదు, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

దంపతులపై దాడిచేసి దోపిడీ

వేలూరు, న్యూస్‌టుడే: తిరుపత్తూరు జిల్లా సత్తరంపల్లి సమీపం బాచూరు రైల్వే గేటు ప్రాంతానికి చెందిన శివకుమార్(58), వాణి(53) దంపతులు. గురువారం రాత్రి వీరు ఇంట్లో నిద్రిస్తుండగా ముసుగు దొంగలు ఇంట్లోకి చొరబడి భార్యాభర్తలపై దాడి చేశారు. వాణి మెడలో ఉన్న 7 సవర్ల బంగారు గొలుసు లాక్కెళ్లారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మహిళా కానిస్టేబుల్ సహా ఐదుగురిపై కేసు నమోదు

ప్యారిస్: తూత్తుకుడి జిల్లా కోవిల్పట్టి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో సెల్వకుమార్ ఎస్సైగా పనిచేస్తున్నారు. ఇతనికి స్టేషన్‌లో పనిచేస్తున్న మహిళా కానిస్టేబుల్‌తో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఇదిలా ఉండగా ఎస్సై, ఆమెకు గొడవలు జరిగిన క్రమంలో జిల్లా ఎస్పీ ఇద్దరినీ బదిలీ చేశారు. మళ్లీ ఇద్దరూ ఫోన్లో గొడవపడసాగారు. వారి సంభాషణ ఆడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో ఇద్దరూ సస్పెండయ్యారు. ఈ క్రమంలో ఎస్సై సెల్వకుమార్ భార్య రాజ్యలక్ష్మి కోవిల్పట్టి పోలీస్ స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్‌పై ఫిర్యాదు చేశారు. తమ ఇంటికి పది మందితో వచ్చిన ఆమె గొడవపడి రూ.10 లక్షలు ఇవ్వాలని బెదిరించిందని, ఇవ్వకుంటే తన భర్త మాట్లాడిన ఆడియోలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేస్తానని బెదిరించిందని తెలిపారు. అనంతరం పోలీసులు దర్యాప్తు చేసి మహిళా కానిస్టేబుల్, మదన్, ధర్మర్, అరుణ్ తదితర ఐదుగురిపై కేసు నమోదు చేశారు.

కలప లోడుతో వెళ్తున్న లారీలో మంటలు

6 ద్విచక్ర వాహనాలు దగ్ధం

విల్లివాక్కం: తిరుచెంగోడు సమీపం చెంగోడంపాలయానికి చెందిన మహేంద్రన్‌కు సొంతమైన లారీ కలప లోడుతో కేరళ నుంచి హైదరాబాద్‌కు గురువారం బయలుదేరింది. నాగరాజ్(45) డ్రైవర్. లారీలో మహేంద్రన్ తండ్రి చిదంబరం కూడా ఉన్నారు. తిరుచెంగోడు-సంగగిరి రోడ్డులో కోర్టు సమీపంలో డీజిల్ నింపుకోవడానికి లారీని ఆపారు. నాగరాజ్, చిదంబరం కిందకు దిగారు. ఉన్నట్టుండి మధ్యలోని టైర్ల పేలి డీజిల్ ట్యాంకుకు మంటలంటుకున్నాయి. వెంటనే పక్కనున్న దుకాణానికి మంటలు వ్యాపించాయి. అందులోని వస్తువులు ధ్వంసం కావడంతో పాటు లారీ దగ్గరలో ఉన్న 6 ద్విచక్ర వాహనాలు కాలిపోయాయి.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

దోషుల వివరాలివే..

1. శ్రీరాం చంద్రశేఖర్ అలియాస్ చింటూ (55)

● చిత్తూరు నగరం, కన్నయ్య నాయుడు కాలనీ ● ముంబయి నావల్ డాక్ యార్డులో మెరైన్ ఇంజినీర్‌గా పనిచేశారు. ● కఠారి దంపతుల హత్యకు ముందు మాజీ ఎమ్మెల్యే సీకే బాబుపై జరిపిన రెండు హత్యాయత్నం కేసుల్లో నిందితుడని ఛార్జిషీట్‌లో పోలీసులు పేర్కొన్నారు. ● పోలీసు అధికారిపై దాడి చేసిన మరో కేసులో కోర్టు చింటూకు మూడు నెలల సాధారణ జైలుశిక్ష, రూ.2 వేల జరిమానా విధించింది. ● చిత్తూరు రెండో పట్టణ పోలీసుస్టేషన్‌లో 2009 నుంచి రౌడీషీట్ (316) ఉందని 2016లో దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో తెలిపారు.

2. వెంకటా చలపతి అలియాస్ రేజర్ వెంకటేష్ (61)

● కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా వెలుదూరు. నేరచరిత్ర నేపథ్యంలో కర్ణాటక ఆర్టీసీ డ్రైవర్‌గా కొన్నేళ్ల క్రితమే తొలగించారు.

3. జయప్రకాష్ రెడ్డి అలియాస్ జయారెడ్డి (28)

● చిత్తూరు నగరం గంగనపల్లి. ● చింటూ దగ్గర అటెండర్.

4. మంజునాథ్ అలియాస్ మంజు (37)

● గంగవరం మండలం మారేడుపల్లి. ● మేస్త్రీగా పని చేసిన ఈయన తర్వాత చింటూ వద్ద పనికి చేరాడు.

5. ఎం.వెంకటేష్ అలియాస్ గంగనపల్లి వెంకటేష్ (49)

● చిత్తూరు నగరం గంగనపల్లి. ● 2009 నుంచి చింటూ డ్రైవర్‌గా ఉన్నాడు.

ఉరే సరి!

■ కఠారి అనురాధ, మోహన్‌ను అంతమొందించిన ఐదుగురికి మరణశిక్ష

■ ఒకే కేసులో రెండు మరణదండనలు

■ చిత్తూరు న్యాయస్థానం చరిత్రలో ఇది ఐదో ఉరిశిక్ష

ఈనాడు- చిత్తూరు, చిత్తూరు (న్యాయవిభాగం), న్యూస్‌టుడే: పదేళ్ల కిందట చిత్తూరు మేయర్ అనురాధ, మోహన్ దంపతులను నగర పాలక సంస్థ కార్యాలయంలో ఉద్యోగులు, ప్రజలు చూస్తుండగానే తుపాకులతో కాల్చి, కత్తులతో నరికి చంపిన ఘటన రాష్ట్రంలో సంచలనమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎట్టకేలకు శుక్రవారం ఉదయం 10.50 గంటలకు కఠారి అనురాధ, మోహన్ దంపతులను చంపిన ఐదుగురిని చనిపోయేంత వరకూ ఉరి తీయాలని ఆరో అదనపు జిల్లా సెషన్సు కోర్టు న్యాయమూర్తి శ్రీనివాసరావు ఇచ్చిన తీర్పుపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. నిందితులను కడప కేంద్ర కారాగారానికి తరలించారు.

■ **దోషులను ప్రేరేపించిందిలా**

మేయర్ దంపతులను హత్య చేస్తే ఆర్థిక సాయం చేస్తానని, కార్పొరేషన్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి మిగతా నలుగురు నిందితులను చింటూ హత్యలో భాగస్వాములను చేశాడు.

తప్పుడు సాక్ష్యాలిచ్చిన వారు వీరే

సీహెచ్.సురేష్‌కుమార్, జి.మల్లికార్జున, ఆర్.బాలకృష్ణ, ఆర్.పరంధామ చెట్టి, డి.ఆదాము, ఆర్.ఆనంద నాయుడు, ఎస్.మునిరత్నం, డి.ముద్దుకృష్ణ యాదవ్, ఎస్.దొరైరాజ్, ఎంకే త్యాగరాజన్, కె.కిరణ్ కుమార్, జీకే వాసు బాబు, జి.గోపినాథ్, పి.ధనుంజయ.

హత్యకు కారణాలివే..

మేయర్ దంపతులను చింటూ అంతమొందించడానికి పోలీసులు ఛార్జ్‌షీట్‌లో పేర్కొన్న అంశాలు..
● బంగారుపాళ్యం మండలం కంతలచెరువు క్వారీ విషయంలో వివాదం. ● తక్కువ ధరకు అంటగట్టి చిత్తూరులో గేటు వసూళ్లలో నష్టం కలిగించారని.. ● ఓ స్థలం దారి వ్యవహారంలో తరచూ గొడవలు ● కార్పొరేషన్ కాంట్రాక్టులు తనకు, అనుచరులకు ఇవ్వడంలేదనే కక్ష ● పాత కేసుల్లో మాజీ ఎమ్మెల్యే సీకే బాబు, కఠారి మోహన్ రాజీ అవుతున్నారని నమ్మడం. ● రాజకీయ ఎదుగుదలకు కఠారి దంపతులు అడ్డుగా ఉన్నారని భావించడం.

పట్టుదలగా పోరాడిన కుటుంబం

మేయర్ దంపతుల హత్య కేసు వీగిపోకుండా కఠారి కుటుంబసభ్యులు పదేళ్లపాటు అలుపెరగకుండా పోరాటం చేశారు. 2022 జూన్‌లో వైకాపా హయాంలో మేయర్ హత్య కేసులో సాక్షి అయిన పూర్ణ అనే వ్యక్తి ఇంట్లో గంజాయి దొరికిందని పేర్కొంటూ పోలీసులు అరెస్టు చేశారు. సాక్ష్యం చెప్పకుండా ఒత్తిడి చేసేందుకే ఇలాంటి చర్యలకు దిగారని మాజీ మేయర్ హేమలత పోలీసుల జీపునకు అడ్డంగా కూర్చున్నారు. దాంతో ఆమె కాలిపై నుంచి వాహనాన్ని పోనిచ్చారు.

ముసుగు తీసి 'నేనేరా' అంటూ..

హత్య జరిగిన తర్వాత గంట పాటు ఎవరీ ఘాతుకానికి పాల్పడ్డారన్నది పోలీసులకు అంతుపట్టలేదు. రెండో సాక్షిగా ఉన్న కఠారి మోహన్ బావమరిది కిషోర్.. చింటూనే హత్యకు కారణమని వివరించారు. బురఖాలో వస్తున్న చింటూను తాను ఆపి ఎవరని ప్రశ్నించగా 'నేనేరా' అని ముసుగు తీసి ముఖం చూపారని వెల్లడించారు. హంతకులు తమిళనాడు, కర్ణాటకతోపాటు పుంగనూరులోని దండుపాళెంలో తలదాచుకున్నారు. చింటూ ఆచూకీ చెబితే రూ.లక్ష రివార్డును ప్రభుత్వం ప్రకటించింది. చిత్తూరులో సీసీ కెమెరాలతో పోలీసులు నిఘా పెట్టినా వాటన్నింటినీ దాటుకుని నవంబరు 30న చింటూ నేరుగా కోర్టులో లొంగిపోవడం గమనార్హం.

ఫలించని కుట్రలు

హంతకుల కోసం పోలీసులు మూడు రాష్ట్రాల్లో జల్లెడ పట్టడంతో విధిలేని పరిస్థితుల్లో న్యాయస్థానంలో లొంగిపోయారు. మరికొందరిని పోలీసులు అరెస్టు చేశారు. కోర్టులో విచారణ ప్రక్రియను జాప్యం చేసేందుకు నిందితులు అనేక మార్గాలు అన్వేషించారు. సాక్షులతో తప్పుడు వాంగ్మూలాలు ఇప్పించి కుట్రలు పన్నినా ఫలించలేదు.

నవంబరు 12లోగా తేల్చాలన్న సుప్రీంకోర్టు

352 వాయిదాలు పడిన ఈ కేసు తీవ్ర జాప్యం జరుగుతున్న నేపథ్యంలో నవంబరు 12 లోగా తీర్పు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఎట్టకేలకు ఉరిశిక్ష పడింది.

కఠారి అభిమానుల సంబరాలు

కోర్టు తీర్పుపై చిత్తూరు నగరంలో కఠారి అభిమానులు సంబరాలు చేసుకున్నారు. కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో ఉన్న అనురాధ, మోహన్ దంపతుల విగ్రహాలకు పూలమాల వేశారు. విగ్రహం వద్ద పూలమాలలు వేశారు. విజయచంద్రారెడ్డి నిందితుల తరపున వాదనలు వినిపించారు.

గతంలో ఇలా

● 1988లో తొలిసారిగా ఇద్దరిని హత్య చేసిన కేసులో నిందితుడికి ఉరిశిక్ష విధించారు. ● 1992లో ఓ హత్య ఘటనలోనూ ఉరి శిక్ష విధించారు. ● 2020 ఫిబ్రవరి 24న.. కురబలకోట మండలం అంగళ్లు వద్ద ఐదేళ్ల చిన్నారిని హత్యాచారం చేసిన మహ్మద్ రఫీని ఉరి తీయాలని తీర్పు వెలువడింది. ● 2023 ఆగస్టు 22: ఓ మహిళ, ఆమె తల్లిని దారుణంగా హత్య చేసిన కేసులో అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె మండలం గంగిరెడ్డిపల్లెకు చెందిన సయ్యద్ మౌలాలీకి ఉరిశిక్ష విధించారు. ● తాజాగా ఐదో సారి కఠారి దంపతుల హత్య కేసులో ఏకంగా ఐదుగురికి మరణ దండన పడింది.

మాజీ మేయర్ కఠారి కుటుంబ సభ్యులు చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత. చిత్రంలో కిరణ్, లావణ్య, బంధువులు

▶▶ మాకు న్యాయం చేయాలని పదేళ్లుగా పోరాటం చేస్తున్నాం. ఈ క్రమంలో మాపై అక్రమంగా కేసులు నమోదు చేశారు. కష్టకాలంలో మాకు ఎందరో అండగా ఉన్నారు. వారందరికీ కృతజ్ఞతలు. న్యాయస్థానం తీర్పుతో అత్త, మామల ఆత్మకు శాంతి కలిగింది. - **కఠారి హేమలత, అనురాధ-మోహన్ కోడలు**

▶▶ విచారణలో మాకు సహకరించిన డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ బైరా రామకోటేశ్వరరావు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ప్రకాష్, సీనియర్ అడ్వకేట్లు జయరామ్, నాగరాజు, ఎం.బాలాజీ, పోలీసు అధికారులకు హృదయపూర్వక ధన్యవాదాలు. - **శైలజ, ప్రత్యేక పీపీ**

▶▶ హంతకుల్లో పరివర్తన రాదని భావించినప్పుడు మాత్రమే మరణశిక్ష వేయాలి. జిల్లా సెషన్సు కోర్టు తీర్పుపై 90 రోజుల్లో హైకోర్టును ఆశ్రయించే వెసులుబాటు ఉంది. మాకు పూర్తి ప్రతి రాగానే హైకోర్టును ఆశ్రయిస్తాం. - **విజయ చంద్రారెడ్డి, దోషుల తరఫు న్యాయవాది**

భక్తి.. భుక్తి

● తితిదే అనుబంధ ఆలయాల్లో అన్నప్రసాద వితరణకు ప్రణాళికలు

తిరుమల, న్యూస్‌టుడే: అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దర్శనానికి తిరుమలకు వచ్చే భక్తులకు తితిదే నిరంతరాయంగా అల్పాహారాలు, అన్నప్రసాదాల వితరణ చేస్తోంది. సీఎం చంద్రబాబు తితిదే పరిధిలోని ఆలయాలన్నింటిలో ఉచిత అన్నప్రసాదాలను అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడికి సూచించారు. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన బోర్డు సమావేశంలో ఈ తీర్మానాన్ని ఆమోదించారు.

అన్నప్రసాద వితరణ ప్రారంభం: **1985**

భక్తుడు ఎల్వీ రామయ్య ఇచ్చిన రూ.10 లక్షల విరాళంతో మొదలు

సర్వభోజన పథకానికి శ్రీకారం: **2008**

అన్నప్రసాదానికి రోజుకు చేస్తున్న ఖర్చు: రూ.**44** లక్షలు

నిత్యం అన్నప్రసాదం స్వీకరిస్తున్న వారు: **80** వేల నుంచి లక్ష (మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో)

తితిదే పరిధిలోని అనుబంధ ఆలయాలు: **60**

దశల వారీగా అమలు..

తితిదే పరిధిలో 60 వరకు అనుబంధ ఆలయాలున్నాయి. ఇప్పటికే కొన్ని చోట్ల అమలవుతోంది. మరికొన్ని చోట్ల వారానికి రెండు నుంచి ఐదు రోజుల వరకు దాతల సహకారంతో చేస్తున్నారు. ప్రస్తుతం 60 ఆలయాల్లోనూ దశల వారీగా నిత్యాన్నదానం ప్రారంభించేందుకు తితిదే సిద్ధమవుతోంది.

దాతల సహకారంతో..

అనుబంధ ఆలయాల్లో కిచెన్ ఏర్పాటు, అన్నప్రసాద వితరణకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తితిదే అన్నప్రసాద, ఇంజినీరింగ్ విభాగాలతో తితిదే ఈవో వెంకయ్యచౌదరి సమావేశమైనట్లు సమాచారం. దాతల సహకారంతో వీటిని ఏర్పాటు చేయడంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.

అక్కడ శివలింగాలే నవగ్రహాలు

రేణిగుంట మండలం గురవరాజుపల్లె వద్ద రహదారి పక్కనున్న శ్రీమహదేవ శివకేశవ ఆలయం ఆవరణలో శివలింగాలే నవగ్రహాలుగా ఏర్పాటు చేశారు. నవగ్రహాలకు అధిపతి పరమేశ్వరుడు కావడంతో శివయ్య రూపంలోనే ఉండేటట్లు ప్రధానార్చకులు రవిశంకర్ స్వామి తెలిపారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం నర్మదా నది నుంచి శివలింగాలను తీసుకొచ్చినట్లు చెప్పారు. కార్తీక మాసం కావడంతో భక్తులు విశేషంగా విచ్చేసి పూజలు చేసి మొక్కులు తీర్చుకుంటున్నారు.
- **ఈనాడు, తిరుపతి**

ఈ రోజు పాఠం ప్రమాదం

ఇటీవల వర్షాలకు సోమల మండలం తుగడంవారిపల్లె వద్ద దెళవాయి చెరువు ఉధృత ప్రవాహంతో తాత్కాలిక వంతెన కొట్టుకుపోయింది. 12 రోజులుగా తుగడంవారిపల్లె, ఎం.వడ్డిపల్లె, సి.వడ్డిపల్లె, పొదలకుంటపల్లె గ్రామాల విద్యార్థులు సుమారు 60 మంది నంజంపేట ఉన్నతపాఠశాలకు రావడం లేదు. ప్రవాహం కొంత తగ్గడంతో శుక్రవారం తల్లిదండ్రుల సాయంతో ఇలా పాఠశాలకు వెళ్లారు. - **న్యూస్‌టుడే, సోమల**

వేగానికి వేద్దాం కళ్లెం

● జరిమానాలు లెక్కచేయని ట్రావెల్ బస్సుల నిర్వాహకులు

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: ప్రైవేట్ బస్సుల వేగం అనేక కుటుంబాల్లో అంధకారం నింపుతోంది. పెద్ద ఘటనలు జరిగి తీవ్ర నష్టం వాటిల్లినప్పుడు హడావుడి చేసి నెలకొన్నప్పుడు దాక్కోవడం.. తర్వాత ఉల్లంఘనలు కొనసాగించడం వాటి యాజమాన్యాలకు పరిపాటిగా మారింది. సాంకేతికత అభివృద్ధి చెందుతున్నప్పటికీ రవాణా శాఖాధికారులు నేరుగా పట్టుకుని కేసులు నమోదు చేయడంపైనే దృష్టి సారిస్తున్నారు.

పుణ్యక్షేత్రం తిరుపతి నుంచి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, విజయవాడ, మదురై, కోయంబత్తూరుకు నిత్యం 50 - 60 ప్రైవేటు బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. వాటిలో సుమారు మూడువేల మంది ప్రయాణిస్తుంటారు. శ్రీవారి దర్శనార్థం భక్తులు, పర్యాటకులు, విద్యార్థులు, వ్యాపారులు వాటిపై ఎక్కువగా ఆధారపడుతున్నారు.

ప్రమాదాలప్పుడే పరిశీలన

తిరుపతి నుంచి విజయవాడ బయలుదేరిన బస్సు మేర్లపాక టోల్‌గేట్ వద్దకు ఎన్ని గంటలకు వెళ్లింది.. ఆ తర్వాత భూదానం టోల్‌ప్లాజా వద్దకు ఎన్ని గంటలకు వెళ్లిందనే సాంకేతికత ఆధారాలతో కేసులు నమోదు ప్రక్రియ అందుబాటులోకొస్తే అతివేగాన్ని నియంత్రించవచ్చు.

ఈ మార్పులు అవసరం

● టోల్‌గేట్లను మరింత ఆధునికీకరించడం. సాంకేతికత ఆధారంగా వేగం లెక్కించడం. ఉల్లంఘించిన వాహనాలను ఎక్కడికక్కడ అనుమతించకపోవడం.
● చెక్‌పోస్టుల్లో బ్రీత్ అనలైజర్లు అందుబాటులో ఉంచడం.
● జాతీయ రహదారులపై స్పీడ్ లేజర్ గన్‌లతో నిఘా పెట్టడం. వాటిని కమాండ్ కంట్రోల్ ద్వారా అడ్డుకోవడం. ఆటోమేటిక్ ఎలక్ట్రానిక్ చెక్‌రిపోర్ట్ జనరేట్ చేసే వ్యవస్థను తీర్చిదిద్దడం.

మొక్కుబడిగా స్పీడ్ గన్‌ల వినియోగం

జిల్లాలో స్పీడ్ గన్‌ల వినియోగం సైతం మొక్కుబడిగా మారడంతో సాధారణ జరిమానాలు లెక్కచేయకుండా దూసుకెళ్తున్నారు.

కర్నూలు దుర్ఘటన తర్వాత కేసులు

బస్సుల సీజ్ : **14** జరిమానాలు : **52** జనవరి-సెప్టెంబరు వరకు : **650**

300 మందికి అదనపు వసతి

ఈనాడు కథనానికి స్పందన

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల వసతిగృహాల్లో అదనంగా మరో మూడువందల మందికి వసతి సదుపాయం కల్పించనున్నట్లు తితిదే పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి హామీ ఇచ్చారు. విద్యార్థినుల వసతి, తాగునీటి సమస్యలపై 'ఈనాడు'లో గతనెల ప్రచురితమైన కథనాలపై స్పందించిన పాలకమండలి సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి, పనబాక లక్ష్మి, తితిదే విద్యాశాఖాధికారులు, ఇంజినీరింగ్ అధికారులు శుక్రవారం తితిదే మహిళా కళాశాలలను సందర్శించి సూచనలు చేశారు. చదువుతోపాటు క్రీడలు, పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేలా శిక్షణ ఇవ్వాలన్నారు. తితిదే విద్యాశాఖాధికారి వెంకటసునీల్, ఇంజినీరింగ్ విభాగాధికారి మనోహర్, ప్రిన్సిపాళ్లు నారాయణమ్మ, భువనేశ్వరిదేవి తదితరులు పాల్గొన్నారు.

కందిపప్పు లేనట్టే

తిరుపతి (రెవెన్యూ), న్యూస్‌టుడే: ఈ నెలైనా కందిపప్పు అందకపోదా అని ఆశగా ఎదురు చూసే కార్డుదారులకు నిరాశ తప్పడం లేదు. బియ్యం కార్డుదారులకు నవంబరు కోటాలోనూ కందిపప్పు పంపిణీ లేదని అధికారులు చేతులెత్తేశారు. దీంతో కార్డుదారులు బియ్యం, చక్కెరతోనే సరిపెట్టుకోవాల్సి వస్తోంది. జిల్లాలో బియ్యం కార్డులు 5.80 లక్షలు ఉండగా వీరికి ప్రతి నెలా 80,600 టన్నుల బియ్యం, 450 టన్నుల చక్కెర, 400 టన్నుల కందిపప్పు పంపిణీ చేయాల్సి ఉంది. బహిరంగ మార్కెట్‌లో కందిపప్పు నాణ్యతను బట్టి రూ.120- 140 పలుకుతుండటంతో నిరుపేదలు కొనలేని పరిస్థితి. దీంతో చౌకదుకాణంలో రూ.67లకు రాయితీపై అందించే కిలో కందిపప్పు కోసం వారు ఎదురు చూస్తున్నారు.

సప్తగిరులు.. సంకీర్తనల హోరు

తితిదే దాససాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం శుక్రవారం అలిపిరిలోని శ్రీవారి పాదాల మండపం వద్ద వైభవంగా జరిగింది. 3,500మందికి పైగా భజన మండళ్ల సభ్యులు భజనలు చేస్తూ, కీర్తనలు పాడుతూ తిరుమలకు చేరుకున్నారు. పాలక మండలి సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, ప్రాజెక్టు ప్రత్యేకాధికారి ఆనందతీర్థాచార్యులు పాల్గొన్నారు. - **న్యూస్‌టుడే, తిరుపతి (తితిదే)**

ఇస్రోతో బీసీసీఎల్, సీఎంపీడీఎల్ ఒప్పందం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: ఉపగ్రహ ఆధారిత రిమోట్ సెన్సింగ్ పద్ధతులతో జార్ఖండ్‌లోని ఝరియా బొగ్గు క్షేత్రంలో ఉపరితల అగ్ని ప్రమాదాలు, భూమి క్షీణతను గుర్తించడంపై భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఎన్ఆర్ఎస్‌సీతో జార్ఖండ్ రాష్ట్రంలోని ధన్‌బాద్‌లో ఉన్న భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ (బీసీసీఎల్), రాంచీలోని సెంట్రల్ మైన్ ప్లానింగ్, డిజైన్ ఇన్‌స్టిట్యూట్ లిమిటెడ్ (సీఎంపీడీఎల్) మధ్య అవగాహన ఒప్పందం కుదిరినట్లు ఇస్రో పేర్కొంది. త్రైమాసిక ప్రాతిపదికన థర్మల్ ఇన్‌ఫ్రారెడ్, షార్ట్‌వేవ్ ఇన్‌ఫ్రారెడ్ రిమోట్ సెన్సింగ్ డేటాను ఉపయోగించి బొగ్గు మంటలను మ్యాప్ చేయడానికి, ఏఐ ఆధారిత పద్ధతులను ఉపయోగిస్తారు. అదనంగా నిసార్, సెంటినెల్-1 ఉపగ్రహాల నుంచి డేటాను ఉపయోగించి బొగ్గు క్షేత్రంలో భూమి క్షీణతను గుర్తించడానికి ఇంటర్ ఫెరో మెట్రిక్ సాంకేతికత వినియోగిస్తారు. ఉపగ్రహ ఆధారిత విశ్లేషణ ఫలితాలను ఉమ్మడిగా క్షేత్రస్థాయిలో ధ్రువీకరిస్తారు. తగిన నిర్వహణ కోసం బొగ్గు మంత్రిత్వ శాఖ ఝరియా మాస్టర్ ప్లాన్ అమలు, పర్యవేక్షణకు బీసీసీఎల్‌కు సహాయపడనున్నట్లు ఇస్రో పేర్కొంది.

4న యువజనోత్సవ పోటీలు

తిరుపతి(నగరపాలిక): వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఈ నెల 4న సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నట్లు సెట్విన్ సీఈవో యశ్వంత్ తెలిపారు. జానపద నృత్యాలు, గీతాలు, కవిత్వం, కథారచన, చిత్రలేఖనం పోటీలు ఉంటాయి. 3లోగా వివరాలు 83411 11687 వాట్సప్‌నకు పంపించాలి.

104FM Tirupati

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈఎఫ్ఎమ్ సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008555167, 9154991499

పర్యాటక శాఖలో శల్య సారథ్యం

● వైకాపాతో అంటకాగిన వారిదే పట్టు ● ప్రస్తుతం మళ్లీ కీలక బాధ్యతలు

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక, చారిత్రక అంశాలు ప్రకృతి రమణీయతకు చిరునామాగా మారిన ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పర్యాటక రంగం నిస్తేజంగా మారింది. అత్యధిక ఆదాయం ఆర్జిస్తున్న తిరుపతి విభాగం ఇప్పుడు పూర్తిగా కుదేలైంది. పర్యాటక శాఖకు జీవం పోసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పాలసీ తెచ్చింది. జిల్లాపై ఎన్నో ఆశలు ఉండటంతో ఇక్కడికి పెట్టుబడిదారులను ఆహ్వానించి కారవాన్ టూరిజం, హోంస్టేలను ప్రోత్సహిస్తోంది. ఇంతవరకు బాగానే ఉన్నా.. వాటిని నడిపే సారథులపైనే ఇప్పుడు అనేక విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వారంతా వైకాపాతో అంటకాగినవారు కావడంతో పర్యాటక రంగంపై ఉన్న అంచనాలు తారుమారవుతున్నాయి.

ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో మంత్రి రోజాతో పాల్గొన్న రమణ, ఇతర అధికారులు (పాతచిత్రం)

రమణప్రసాద్‌కు మరో అవకాశం

పంచాయతీరాజ్ శాఖలో డీఎల్‌డీవో హోదాలో పనిచేస్తున్న ఆర్.రమణప్రసాద్ 2022 అక్టోబర్ 14న పర్యాటక సంస్థ ఆర్డీగా డిప్యుటేషన్‌పై బాధ్యతలు చేపట్టారు. పులివెందుల కావడంతో అప్పటి ప్రభుత్వం 2023 మార్చిలో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపల్‌గానూ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. శాఖను పట్టించుకోని ఆయన 2023 డిసెంబరులో తితిదే స్థలంలో నిర్వహిస్తున్న అదే కళాశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం, నాటి మంత్రి రోజాను ఆహ్వానించడంతో విమర్శలు వెల్లువెత్తాయి. బిల్లులు, జీతాల చెల్లింపులపైనా అనేక ఆరోపణలు ఎదుర్కొన్న రమణప్రసాద్‌ను కొనసాగిస్తూ తాజాగా ఉత్తర్వులు ఇవ్వడం చర్చనీయాంశమైంది. 2017 నుంచి ఆయన మాతృశాఖలో రెండు నెలలు మాత్రమే పనిచేయడం గమనార్హం.

జనార్దన్‌రెడ్డికి జిల్లాస్థాయి అధికారి పోస్టు

తిరుచానూరు పంచాయతీలో ఈవోపీఆర్డీ హోదాలో పనిచేస్తున్న జనార్దన్‌రెడ్డిని గత ప్రభుత్వం ఉమ్మడి కడప జిల్లాలో పురపాలిక కమిషనర్‌గా నియమించింది. కూటమి ప్రభుత్వం మాతృశాఖకు పంపుతుందని అందరూ భావించగా పర్యాటకశాఖ జిల్లా అధికారిగా బాధ్యతలు అప్పగించడం గమనార్హం. ఇలా వైకాపాతో అంటకాగిన వారు కీలక పోస్టుల్లో ఉత్తర్వులు పొందుతున్నారు.

ప్రజాప్రతినిధుల సిఫార్సులకు యత్నం

మాజీ మంత్రి రోజా అనధికారిక వ్యక్తిగత కార్యదర్శిగా ఉన్న మురళీకృష్ణారెడ్డి (పూర్వ సెట్విన్ సీఈవో) సైతం తిరుపతిలో డిప్యుటేషన్ కోసం ప్రజాప్రతినిధుల లేఖలతో సంప్రదింపులు జరుపుతున్నారు. కూటమి ప్రభుత్వం స్పందించి పర్యాటక శాఖ ప్రక్షాళనపై దృష్టిసారించాలని ఇక్కడి ఉద్యోగులు, సిబ్బంది విన్నవిస్తున్నారు.

పింఛనర్లకు రూ.112.81 కోట్లు

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను శనివారం ఉదయం 6.30 గంటలకు లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని, అక్టోబర్ మాసానికి సంబంధించి జిల్లాలో 2,62,385 మంది లబ్ధిదారులకు రూ.112.81 కోట్లు విడుదల చేసినట్లు కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా డీఆర్డీఏ పీడీ శోభన్‌బాబు, ఇతర అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. పునఃపరిశీలనలో అనర్హులుగా గుర్తించిన పింఛనుదారులు, అప్పీలు చేసుకోనివారికి కూడా పింఛను మొత్తాన్ని ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు క్లాసిఫైడ్స్

లీగల్ ప్రకటనలు

వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక

పదవీ విరమణ శుభాకాంక్షలు

జన్మదిన శుభాకాంక్షలు

అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

జీఎస్‌టీ 5% అదనం

ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగస్తుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగస్తుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. తిరుపతి, దేవేంద్ర థియేటర్ రోడ్డు, వైట్స్ కాలనీలోని ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (1 నవంబరు 2025, శనివారం), రేపు (2 నవంబరు 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు

• ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబరుకు పంపవచ్చు. క్యూఆర్‌కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు 10 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. గురువారం శ్రీవారిని 56,078 మంది భక్తులు దర్శించుకున్నారు. రూ.3.48 కోట్లు హుండీ కానుకలు లభించాయి.

22 వేల టోకెన్ల జారీ: శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద శుక్రవారం 22 వేల సర్వదర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి శనివారం వేకువజాము నుంచి రాత్రి 9 గంటల వరకు దర్శనం లభించనుంది. వారాంతంలో ఇంత పెద్ద ఎత్తున టోకెన్లు ఇవ్వడంతో భక్తుల నుంచి హర్షం వ్యక్తమైంది. మెట్టు మార్గంలోని భక్తులకు మరో మూడు వేల టోకెన్లు జారీ చేశారు.

3న ఆర్టీసీ డిస్పెన్సరీ ప్రారంభోత్సవం

తిరుపతి(ఆర్టీసీ), న్యూస్‌టుడే: అలిపిరికి సమీపంలో నూతనంగా నిర్మించిన ఆర్టీసీ డిస్పెన్సరీ, అతిథిగృహం ప్రారంభోత్సవం ఈనెల 3వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రజారవాణాధికారి జగదీష్ ఓ ప్రకటనలో తెలిపారు. మంత్రులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, అనగాని సత్యప్రసాద్, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, రీజినల్ ఛైర్మన్లు, ఆర్టీసీ ఎండీ తిరుమలరావు, కలెక్టర్ డా.వెంకటేశ్వర్ తదితరులు హాజరవుతారన్నారు.

రాయిపై రాయి.. పేర్చినట్టు అమరిందోయ్

భాకరాపేట - యర్రవారిపాళెం మార్గంలో ఇల్లపాలెం గ్రామం వద్ద గుట్టపై రాయిపై రాయి ఎవరో పేర్చినట్టు బండరాళ్లు ఇలా వింతగా కన్పించాయి. ఇటుగా వెళ్లే సందర్శకులు, భక్తులు, ప్రజలు ఆసక్తిగా తిలకిస్తున్నారు.

– ఈనాడు, తిరుపతి



శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032. ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలకు పరిపాలనా కార్యాలయం: డి.నెం.3-6-478,4వ అంతస్తు, ఆనంద్ ఎస్టేట్ లిబర్టీ రోడ్డు, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029. వెబ్‌సైట్: www.shriramfinance.in.
బ్రాంచ్ కార్యాలయము : టి.కె.స్ట్రీట్, తిరుపతి -2, చిత్తూరుజిల్లా

లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022 వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది.**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002(యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (SCUF) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించ వలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.24.10.2025** న లాంఛనంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాదారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:
1) **కె.జైముని,** తండ్రి ధనంజయులు, డి.నెం.3-106, గుండ్లకండ్రిగ విటిసి, గుడిమల్లం, చిత్తూరు జిల్లా - 517526
2) **కె.గిరిజ,** భర్త కె.జైముని, డి.నెం.3-106, గుండ్లకండ్రిగ విటిసి, గుడిమల్లం, చిత్తూరు జిల్లా - 517526
3) **పి.రమేష్,** తండ్రి మోహనాచారి, బంగారమ్మ కాలనీ, పిచ్చాటూరు, తొట్టంబేడు, చిత్తూరుజిల్లా - 517640

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: **రూ.20,40,432/-** (ఇరవై లక్షల నలభై వేల నాలుగు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే)
ఋణమొత్తం: **రూ.20,00,000/-** (ఇరవై లక్షల రూపాయలుమాత్రమే)
ఋణ ఖాతా నెంబరు : TRPT2TF2108160002
డిమాండ్ నోటీసు తేది: 18.07.2025 స్వాధీనం తీసుకున్న తేది: 24.10.2025

స్థిరాస్తుల వివరములు

చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజి రిజిస్ట్రేషన్ జిల్లా, తొట్టంబేడు సబ్ జిల్లా, ఏర్పేడు మండలం, గుడిమల్లం సర్వే గ్రూపు, గుడిమల్లం గ్రామలెక్కదాఖలా గుండ్లకండ్రిగ అనే వెంకటలింగాపురం అనే కొత్తచెరువు కండ్రిగ గ్రామ నత్తం, సర్కారు మెట్ట సర్వేనెం.73/2 లోనిఎ.2.70సెంట్లలో ఎ.0.27 సెంట్లు లేదా 0.109 హెక్టార్లు లేదా 1306.8 చ.గ. లేదా 1194.93 చ.మీ స్థలం మరియు ఇందున నిర్మించిన డి.నెం.3/పి-134 అసెస్‌మెంట్ నెం.33గల రెండు ఆర్.సి.సి. బిల్డింగ్‌లు హద్దులు: తూర్పు: రోడ్డు, పడమర:రోడ్డు, ఉత్తరం: కుక్కట్ల చిన్నమునస్వామి నాయుడు, దక్షిణం అడుకూరు సుబ్బరాయుడు ఇల్లు. **ఈ హద్దుల మధ్య ఐటంనెం1కు కొలతలు:-** తూర్పు నుండి పడమర:34 అ. లేదా 10.36మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 38అ. లేదా 11.58మీ. వెరశి 1292 చ.అ. లేదా 143.55 చ.గ. లేదా 120.03 చ.మీ. ఆర్‌సిసి బిల్డింగ్ ఫిక్చర్లు మరియు అనుబంధ స్థలంతో సహా. **ఐటంనెం.2కు కొలతలు:-** తూర్పు నుండి పడమర:18 అ. లేదా 5.49మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 19అ. లేదా 5.79మీ. వెరశి 342 చ.అ. లేదా 38చ.గ. లేదా 31.77చ.మీ. ఆర్‌సిసి బిల్డింగ్ ఫిక్చర్లు మరియు అనుబంధ స్థలంతో సహా. పైన తెలిపిన షెడ్యూలు ఆస్తిలో నూతనంగా నిర్మిస్తున్న ఆర్‌సిసి బిల్డింగ్, వాటికి అమర్చియుండు ఫిక్చర్లు మరియు అనుబంధ స్థలంతో సహా.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ SFL వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: తిరుపతి
తేది: 24.10.2025
సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఇంటి నుంచే విద్యుత్తు సేవలు

● అందుబాటులో ఏపీఎస్పీడీసీఎల్ యాప్

విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఏపీఎస్పీడీసీఎల్ ప్రత్యేక యాప్‌ను ప్రవేశపెట్టింది. ఆండ్రాయిడ్ చరవాణుల్లో ప్లేస్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీనిద్వారా వచ్చిన సమస్యలను విద్యుత్తు శాఖ అధికారులు పరిశీలించి సత్వరం పరిష్కరిస్తారు.

– న్యూస్‌టుడే, తిరుపతి నగరం



జిల్లా	కనెక్షన్లు	ప్రతినెలా బిల్లు (రూ. కోట్లు)
తిరుపతి	10.02 లక్షలు	360
చిత్తూరు	8.25 లక్షలు	100

బిల్లు చెల్లించొచ్చు: విద్యుత్తు బిల్లులు చెల్లించేందుకు బిల్‌పే ద్వారా సర్వీసు నంబరు, చరవాణి నంబరు పొందుపరిస్తే సంబంధించిన వివరాలు ప్రత్యక్షమవుతాయి.

నూతన కనెక్షన్ : నూతన కనెక్షన్ కోసం సమగ్ర వివరాలను యాప్‌లో పొందుపరచాల్సి ఉంటుంది. అధికారులు పరిశీలించి కనెక్షన్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటారు.

మొబైల్ లింకింగ్ : విద్యుత్తు వినియోగదారులు తమ విద్యుత్తు కనెక్షన్‌కు సంబంధించి చరవాణి నంబరును అనుసంధానిస్తే విద్యుత్తు బిల్లుల సమాచారం చరవాణికి అందుతుంది.

ఎనర్జీ కాలిక్యులేటర్ : ఏ ఉపకరణానికి ఎంత విద్యుత్తు ఖర్చవుతుందో దీని ద్వారా తెలుసుకోవచ్చు. నెలవారీ విద్యుత్తు వినియోగానికి సంబంధించిన మీటరు రీడింగ్ వివరాలు పొందుపరిస్తే బిల్లు సమాచారం కనిపిస్తుంది.

కస్టమర్ కేర్: వినియోగదారులు తమ సమస్యలను ఇందులో పొందుపరచొచ్చు. అందిన సప్లై వివరాలు, అవసరమైన అన్ని లింకులు ఇందులో పొందుపరిచి ఉంటాయి.

ఫీడ్ బ్యాక్: విద్యుత్తు శాఖ అందిస్తున్న సేవలపై అభిప్రాయాలు పంచుకోవచ్చు.

కన్‌జంప్షన్: వినియోగదారులు వాడిన యూనిట్లు.. చెల్లించాల్సిన నగదు.. బిల్ లెడ్జర్ వివరాలు అందుబాటులో ఉంటాయి.

పేమెంట్ హిస్టరీ : వినియోగదారులు నెలవారీగా చెల్లించిన విద్యుత్తు బిల్లుల సమాచారం ఇందులో ఉంటుంది.

ఎనర్జీ సేవింగ్స్ టిప్స్ : విద్యుత్తు ఉపకరణాలు వాడుతున్నప్పుడు ఆచరించాల్సిన పొదుపు సూచనలు విపులంగా ఉంటాయి.

పే బిల్: సర్వీసు నంబరు నమోదు చేసుకుని నెలవారీ విద్యుత్తు బిల్లులకు సంబంధించిన నగదు చెల్లించొచ్చు.

అధికారుల వివరాలు : వినియోగదారుల పరిధిలోని అధికారుల ఫోన్ నంబర్లు లభ్యమవుతాయి. ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.

టారిఫ్ : వినియోగదారులకు సంబంధించిన టారిఫ్ వివరాలు ఇందులో పొందుపరిచి ఉంటాయి.

క్విక్‌పే : సర్వీసు నంబరు, చరవాణి నంబరును నమోదు చేస్తే సంబంధిత బిల్లు వివరాలు వస్తాయి. అక్కడినుంచి బిల్లు చెల్లించొచ్చు.

యువతులు.. క్రీడల్లో ముత్యాలు

నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థినులు ఓ పక్క చదువులో రాణిస్తూనే.. క్రీడల్లో తమదైన ప్రతిభ చూపుతున్నారు. పాఠశాల దశలో ఆరంభించిన క్రీడల్లో నేటికీ సత్తా చాటుతూ పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలతో పాటు దక్షిణాది అంతర్ విశ్వవిద్యాలయాల టోర్నీల్లో తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం తరఫున ప్రాతినిధ్యం వహిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు.

– న్యూస్‌టుడే, తిరుపతి (క్రీడలు)

- పలు ఆటల్లో రాణిస్తున్న విద్యార్థినులు
- దక్షిణాది టోర్నమెంట్లలో ప్రాతినిధ్యం

ఉచిత సీటు సాధించి

కవిత

ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం ఆలకూరపాడుకు చెందిన కోటేశ్వరరావు, జయలక్ష్మి దంపతుల కుమార్తె స్నేహ. ఎస్వీయూలో ఎంఏ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. రాష్ట్ర, జాతీయస్థాయి **వాలీబాల్ పోటీల్లో** సత్తాచాటింది. క్రీడా కోటాలో తిరుపతి ఎస్వీయూలో ఎంఏ ఆంగ్లం కోర్సులో ఉచిత సీటు సాధించింది. ఈ ఏడాదిలో జరగనున్న సీనియర్ నేషనల్స్‌లో ఆడాలన్నదే తన లక్ష్యమని చెబుతోంది స్నేహ.

8వ తరగతి నుంచే ప్రారంభం..

కవిత

కర్నూలు జిల్లా హెబ్బటం గ్రామానికి చెందిన ఈరన్న, సరోజమ్మ దంపతుల కుమార్తె కవిత. తిరుపతి ఎస్వీయూలో బీపీఈడీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. 8వ తరగతిలో **కబడ్డీ** ఆటను ప్రారంభించింది. నేటికీ కొనసాగిస్తూ పోటీల్లో పాల్గొంటోంది. రాష్ట్రస్థాయి పోటీలతో పాటు 2019లో జూనియర్ నేషనల్స్, ఖేలో ఇండియా, 2023లో పంజాబ్‌లో జరిగిన సీనియర్ నేషనల్స్, 2024లో చెన్నైలో జరిగిన దక్షిణాది అంతర్ విశ్వవిద్యాలయాల టోర్నీమెంట్‌లో ప్రాతినిధ్యం వహించి ప్రశంసలు అందుకుంది.

క్రీడా ప్రోత్సాహానికి అర్హత

స్వాతి

ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడుకు చెందిన స్వాతి తిరుపతి శ్రీపద్మావతి డిగ్రీ కళాశాలలో బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతోంది. **బాస్కెట్‌బాల్‌పై** ఇష్టంతో రెండేళ్లపాటు శిక్షణ తీసుకుని జాతీయ స్థాయి పోటీలకు సన్నద్ధమైంది. గతేడాది బెంగళూరు, కేరళలో జరిగిన దక్షిణాది అంతర్ విశ్వవిద్యాలయాల టోర్నీల్లో ప్రతిభ కనబరిచింది. తన ప్రతిభ ఆధారంగా ఏటా రూ.6 వేలు చొప్పున క్రీడా ప్రోత్సాహకం అందుకుంటోంది.

సైన్యంలో కొలువు సాధిస్తా..

సాయి హరిక

అన్నమయ్య జిల్లా చెర్లోపల్లికి చెందిన సాయి హరిక శ్రీపద్మావతి డిగ్రీ కళాశాలలో బీకాం చదువుతోంది. జిల్లా, రాష్ట్ర స్థాయి **ఖోఖో** పోటీల్లో సత్తా చాటింది. గతేడాది ఢిల్లీ, మహారాష్ట్ర వేదికగా జరిగిన స్కూల్ గేమ్స్ జాతీయస్థాయి ఖోఖో పోటీల్లో రాష్ట్ర జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించి ప్రశంసలు అందుకుంది. ఆర్మీలో ఉద్యోగం సాధించడమే లక్ష్యమంటోంది.

రెండేళ్ల బాలుడు.. ప్రతిభావంతుడు

తల్లిదండ్రులతో కలిసి పురస్కారం అందుకుంటున్న విష్విక్

తడకు చెందిన హరీష్, మీనా దంపతుల కుమారుడు విష్విక్(2) రెండేళ్లకే ప్రతిభ చాటాడు. ఏదైనా ఒక విషయం చెబితే అలాగే గుర్తు పెట్టుకోవడం బుడతడి గ్రాహక శక్తికి నిదర్శనం. ఒకసారి విన్న విషయాన్ని ఎప్పుడడిగినా తిరిగి చెప్పగలిగిన పరిపక్వత సాధించాడు. చిన్నారి గ్రాహక శక్తిని గమనించిన తల్లిదండ్రులు వస్తువులు, జంతువుల బొమ్మలు చూపించి వాటి పేర్లు నేర్పించి ప్రోత్సహించారు. బాలుడి ప్రతిభ గుర్తించిన చెన్నైకు చెందిన కలామ్స్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ జ్ఞాపిక పురస్కారం అందజేసింది.

పురస్కారం ఎందుకిచ్చారంటే..

21 కూరగాయలు, 26 ఆంగ్ల అక్షరాలు, 21 వన్య ప్రాణులు, 20 రకాల పండ్లు, 20 రవాణా సాధనాలు, 5 కీటకాలు, 21 పెంపుడు జంతువులు, 22 రకాల పక్షులు, 10 ఇంగ్లిష్ నెలలు, 10 రకాల ఆహార పదార్థాలు, 40 రకాల సాధారణ పరికరాలు గుర్తించడమే కాకుండా వాటి పేర్లను సైతం తడుముకోకుండా టక్కున చెప్పేశాడు. దాంతో బాలుడి జ్ఞాపకశక్తికి మెచ్చి పురస్కారం ఇచ్చి అభినందించారు. -న్యూస్‌టుడే, తడ

'వీఐటీ' కులపతికి పురస్కారం

దిల్లీలో శుక్రవారం జరిగిన 8వ యాన్యువల్ కాన్ఫరెన్స్ ఫెడరేషన్ ఆఫ్ వరల్డ్ అకడమిక్స్(ఎఫ్‌డబ్ల్యూఏ)లో కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ మురళీ మనోహర్ జోషి నుంచి జీవిత సాఫల్య పురస్కారం అందుకుంటున్న వీఐటీ(వేలూరు) విశ్వవిద్యాలయం కులపతి డాక్టర్ జి.విశ్వనాథన్. -చెన్నై(వడపళని), న్యూస్‌టుడే

నిత్యాన్నదాన సేవలకు త్వరలో అదనపు సిబ్బంది

తిరుమల, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా ఉన్న తితిదే ఆలయాల్లో నిత్యాన్నదానం చేసేందుకు తితిదే ధర్మకర్తల మండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని, తిరుమల అన్నప్రసాద కేంద్రంలో అదనపు సిబ్బందిని నియమించేందుకు ఆమోదం తెలిపినట్లు ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు. శుక్రవారం స్థానిక మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో జరిగిన ఆయుధపూజ కార్యక్రమంలో ఈవో పాల్గొన్నారు. స్వామివారి చిత్రపటాలతోపాటు అన్నప్రసాదాల తయారీకి వినియోగించే యంత్రాలు, పాత్రలకు పూజలు చేశారు. అనంతరం అన్నదాన సిబ్బందిని సన్మానించారు.

అన్నప్రసాద కేంద్రం అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికలు పరిశీలిస్తున్న తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్

ఆగమోక్తంగా పూర్ణాహుతి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వరదరాజ స్వామి ఆలయ ప్రాంగణంలో పూర్ణాహుతిని వైఖానస ఆగమోక్తంగా జరిపారు. శుక్రవారం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక యాగశాల వద్ద పూర్ణాహుతి కార్యక్రమాన్ని జరిపారు. అనంతరం బాలాలయంలో కొలువుదీరిన అత్తి వరదరాజస్వామిని పట్టువస్త్రాలతో పాటు విశేష ఆభరణాలు, బంగారు ఉడుపులతో అలంకరించారు. ధూప, దీప, నివేదనలు సమర్పించారు. ఈవో బాపిరెడ్డి, ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్ దంపతులు, ట్రస్టు బోర్డు సభ్యులు గుర్రప్పశెట్టి, లక్ష్మమ్మ, మురళీ, కౌసల్యమ్మ, రాఘవయ్య, విజయమ్మ, ప్రత్యేక ఆహ్వానితులు శైలజ, ఏఈవో హేమమాలిని, తనిఖీ అధికారి లక్ష్మయ్య పాల్గొన్నారు.

విశేష అలంకరణలో అత్తి వరదరాజస్వామి

బంగారుకాసుల దండ వితరణ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయానికి హైదరాబాద్‌కు చెందిన ఇందిర, వారి కుటుంబీకులు బంగారు కాసుల దండ, వెండి బిందెను వితరణగా ఇచ్చారు. రూ.9.32 లక్షలు విలువ చేసే వీటిని శుక్రవారం ఈవో బాపిరెడ్డికి అందజేశారు. వీరికి ఆలయం తరఫున ప్రత్యేక దర్శనంతో పాటు స్వామి, అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు.

బంగారుకాసుల దండను అందజేస్తున్న ఇందిర కుటుంబీకులు

1650 మంది మామిడి రైతుల వినతులు

చిత్తూరు (వ్యవసాయం), న్యూస్‌టుడే: తోతాపురి మామిడి రైతుల నుంచి 1650 వినతులు స్వీకరించినట్లు జిల్లా ఉద్యాన శాఖ డీడీ మధుసూదనరెడ్డి తెలిపారు. గుజ్జు పరిశ్రమలకు తోతాపురి మామిడి కాయలు తరలించిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం కిలోకు రూ.4 ప్రోత్సాహక నగదు అందజేసింది. ఉమ్మడి జిల్లాలో 31,929 మందికి రూ.146.84 కోట్లు జమచేశారు. కానీ బ్యాంకు ఖాతాల్లో తప్పులు, ఆధార్ అనుసంధానం కాకపోవడంతో పలువురికి ఖాతాల్లో జమకాలేదు. ఈ నేపథ్యంలో అలాంటి వారి నుంచి ప్రత్యేకంగా వినతులు స్వీకరించినట్లు డీడీ చెప్పారు. అర్హులకు న్యాయం చేస్తామన్నారు.

అన్నదాత సుఖీభవ దరఖాస్తులు పరిష్కరించాలి

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ డా.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం డీఆర్వో నరసింహులుతో కలిసి వ్యవసాయశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రైతుల దరఖాస్తులు తహసీల్దార్ లాగిన్‌లో పెండింగ్ లేకుండా చూడాలని, ఈకేవైసీ పెండింగ్, ఆధార్ బ్యాంకు ఖాతాలకు లింక్ కాకపోవడం వంటి సమస్యలపై వ్యవసాయశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 57,096 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, అర్హులైన లబ్ధిదారులకు పథకం వర్తింపచేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

ఎరువుల సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలి: జిల్లాలోని రైతులకు ఎరువుల సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయశాఖ అధికారులు, ఎరువుల కంపెనీ ప్రతినిధులతో ఎరువుల సరఫరాపై సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం జిల్లాలో యూరియా 7969, డీఏపీ 1086, ఎంవోపీ 527, కాంప్లెక్స్ 5877, ఎస్ఎస్‌పీ 1328 టన్నులు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. యూరియా కార్డు కలిగిన ప్రతి రైతుకు ఎకరాకు మూడు బస్తాల ఎరువులు అందజేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.

మొదటి ఘాట్‌లో గుంతలు

తిరుమల పరిధిలోని ఘాట్‌రోడ్డులో పలుచోట్ల ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు పడ్డాయి. ఇప్పటికే రెండో ఘాట్ రోడ్డులో సీసీ నిర్మాణం చేపట్టిన తితిదే ఇంజినీరింగ్ అధికారులు ఇక్కడా వర్షాలు ఆగిన తరువాత పనులు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. అయితే అప్పటి వరకు తాత్కాలికంగానైనా గుంతలు పూడ్చాలని భక్తులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, తిరుమల

వైద్య విద్యార్థి ఆత్మహత్య

కుప్పం, న్యూస్‌టుడే: కుప్పం ప్రైవేటు వైద్య కళాశాలలో వైద్య విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. నంద్యాల జిల్లా డోన్‌కు చెందిన హర్షవర్ధన్(25) స్థానిక వైద్య కళాశాలలో పీజీ అనస్థీషియా మొదటి ఏడాది చదువుతున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం హాస్టల్ గదికి వెళ్లి ఎంతకూ రాకపోవడంతో సహచరులు వెళ్లగా హర్షవర్ధన్ మత్తు మందు ఎక్కువ మోతాదులో తీసుకొని అపస్మారక స్థితికి వెళ్లాడు. సహచర పీజీ వైద్యులు కాపాడేందుకు యత్నించినా ఫలితం లేకపోయింది.

విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

చిత్తూరు (నేరవార్తలు): తరగతి బయట నిల్చోమని అధ్యాపకురాలు చెప్పడంతో విద్యార్థిని మనస్తాపానికి గురై ఆత్మహత్యకు యత్నించిన ఘటన చిత్తూరులోని ఓ ప్రైవేటు పాఠశాలలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. జీడీ నెల్లూరు మండలానికి చెందిన యువతి మురకంబట్టులోని ఓ ప్రైవేటు కళాశాలలో చదువుతోంది. ల్యాబ్ రికార్డులు తీసుకురాకపోవడంతో అధ్యాపకురాలు బయట నిల్చోవాలని చెప్పడంతో విద్యార్థిని కళాశాల మూడో అంతస్తుపైకి వెళ్లి దూకేసింది. బలమైన గాయాలు కావడంతో సీఎంసీ ఆస్పత్రికి తీసుకెళ్లారు.

ఎస్వీ జూలోని వాలబీ మృతి

తిరుపతి (జీవకోన), న్యూస్‌టుడే: శ్రీవేంకటేశ్వర జూలాజికల్ పార్కులోని ఎర్ర మెడగల మగ వాలబీ అనారోగ్య కారణంతో గురువారం అర్ధరాత్రి మృతిచెందినట్లు జూపార్కు క్యూరేటర్ సి.సెల్వం శుక్రవారం ప్రకటనలో తెలిపారు. దీంతోపాటు మరో ఆడ వాలబీని గుజరాత్‌కు చెందిన రాధేకృష్ణ టెంపుల్ ఎలిఫెంట్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆగస్టు 27న జూపార్కుకు అందజేసింది. అనారోగ్యంతో ఆహారం తీసుకోకపోవడంతో జూపార్కు వైద్యులు ఐసీయూలో నిరంతరం పర్యవేక్షిస్తూ వచ్చారని, అయినా పరిస్థితి మెరుగుపడలేదని ఆయన వెల్లడించారు. ఎస్వీ వెటర్నటీ వర్సిటీ పాథాలజీ విభాగం వైద్యులు పోస్టుమార్టం నిర్వహించి నరాల్లో రక్తం గడ్డ కట్టిన కారణంగా మృతిచెందినట్లు వెల్లడించారన్నారు. అనంతరం కలేబరాన్ని జూపార్క్‌లోని పోస్టుమార్టం కాంప్లెక్స్‌లో ఖననం చేశారు.

వాలబీ (పాతచిత్రం)

EENADU Classifieds

EDUCATION

SPOKEN ENGLISH

SPOKEN ENGLISH Classes 3 pm to 6 pm English Skills, Life Skills, Job Interview Skills. Royal Nagar, TPT. ✆ 92906 27493.

PERSONAL CLASSIFIEDS

MISSING

DOCUMENT MISSING

కె.చెంగయ్య S/o K.సుక్కమందిడి డోర్ నెం:8-9/2 శాంతినగర్, M.R.పల్లి, తిరుపతి నేను 28-10-2025 చంద్రగిరి బస్టాండ్ దగ్గర వెళుతుండగా నా ల్యాండ్ డాక్యుమెంట్ నెం: 1030/ 2006, సర్వే నెం: 754-1 To 10, No.63 దారిపోయినవి. నేను ఈ విషయము చంద్రగిరి పోలీస్‌స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగినది. దస్తావేజు దొరికినవారు ఈ క్రింది ఫోన్ నెంబర్‌ను సంప్రదించగలరు.
✆ 82474 77329

REAL ESTATE

GENERAL

సిరి కన్‌స్ట్రక్షన్ వారు తిరుపతి పరిసర ప్రాంతాలలో ప్లాట్స్ అమ్మబడును. కొనబడును. ఇల్లు కట్టి ఇవ్వబడును. ✆ 99639 86270, 88972 07066.

PLOT FOR SALE

GENERAL

INVESTMENT PLOTS/ Farm House Plots/ Villa Plots for Sale: Lucky Ventures (India's No-1 Real Estate Company). ✆ 91145 61456.

PROPERTY FOR SALE

GENERAL

Urgent Sale Brand New 4 Star FC Hotel 27 Cr Tourism Hotspot Alleppey Kerala. ✆ 7034608000, 8848252330.

JOBS

చిరంజీవ I.M.F.ప్రై||లి||లో లోన్స్, లైఫ్ ఇన్సూరెన్స్, జనరల్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్&చిట్‌ఫండ్ బిజినెస్ మార్కెటింగ్ చేయుటకు "బ్రాంచ్ మేనేజర్స్, సేల్స్ ఆఫీసర్స్, ఫ్రాంచెస్"లు మండలాల వారిగా కావలెను. ✆ 72868 74417 & 78935 61565.

బెంగుళూరులోని ప్రముఖ ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు. జీతం: 21,000, అర్హత: ఇంటర్, డిగ్రీ, పీజీ, వివరాలకు: టీజీర్ ఇన్ఫో సొల్యూషన్స్, BTM లేఔట్ 1st స్టేజ్, బెంగుళూరు. Ph/ వాట్సాప్: 97392 11135, 95136 13535. ఇంటర్వ్యూకి ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్స్, పాన్‌కార్డ్, ఆధార్ 1 సెట్ జిరాక్స్ & 3 ఫోటోలతో రావాలి.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

TELE CALLERS Female Qua: Any Degree & Basic System Knowledge. N. Sreenatha Reddy Recovery Agency, Bairagipatteda, Tirupati. ✆ 90328 01545.

DATA ENTRY Technician Required with Good Typing Speed, Computer Knowledge for a Reputed ITES Company in Tirupati. Any Graduate. ✆ 75695 10341.

ప్రముఖ మెడికల్ షాపు నందు పాకాల & మంగళం పేటలో పనిచేయుటకు అనుభవజ్ఞులైన యువతీ, యువకులు కావలెను. ✆ 91004 16121, 76708 86602.

Study Power (Education Loans)నందు పనిచేయుటకు Branch & Relationship Managers కావలెను. ✆ 9154133491.

తిరుపతి వరదరాజస్వామి గుడి వద్దనున్న IOC పెట్రోల్ బంకు నందు పనిచేయుటకు పంపు బాయ్స్/ గర్ల్స్ కావలెను. ✆ 94922 35378, 98662 33003.

MARKETING/ SALES

Hyderabad based Tissue MFG Company Needs Sales Marketing Teams 9 No.s Includes PDM/ SE/ SO. M: 7997409995, mahesh@peaceforever.in

EENADU THE WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

తిరుపతి

• తిరుపతి • చంద్రగిరి

విచారించి న్యాయం చేయండి!

కడప విద్య, న్యూస్‌టుడే: పులివెందుల మండలం నందనవనం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీనియర్ అసిస్టెంట్‌గా డిప్యుటేషన్‌పై పని చేస్తున్న మనిచంద్ర అనే ఉద్యోగి తనను రెగ్యులర్ చేయకుండిన స్థానంలో తిరుపతి ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కార్యాలయానికి పంపారంటూ శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. కడప నగరంలోని ఆర్జేడీ కార్యాలయంలో జోన్-4 పరిధిలోని ఉమ్మడి కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల బోధనేతర ఉద్యోగులు ఉద్యోగోన్నతుల కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ ప్రక్రియలో ఓ ఉద్యోగికి నిబంధనలకు విరుద్ధంగా తనకు రెగ్యులర్‌గా కేటాయించిన తిరుపతి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ స్థానాన్ని ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని మనిచంద్ర ఆరోపించారు. ఆర్జేడీ సురేష్ మాట్లాడుతూ.. నిబంధనల ప్రకారం ఉద్యోగోన్నతుల కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నామన్నారు.

విద్యార్థులతో హెచ్ఎం ఓబుల వెంకటరమణారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ ఆనంద్‌రెడ్డి, ఉపాధ్యాయులు బి.రెడ్డప్ప, జె.సుమన్

ఇష్టమైన పండుగల్లో ఎన్నెన్నో వర్ణాలు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు పోటీ పరీక్షలు ఎంతగానో దోహదపడతాయని నంద హైస్కూల్ హెచ్ఎం ఓబుల వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక అక్కారంపల్లి, కొత్తపల్లిలోని ఆ పాఠశాలల్లో 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో 'మీకు ఇష్టమైన పండుగ' పేరిట చిత్రలేఖన పోటీలు జరిగాయి. 7, 8, 9, 10 తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అందమైన చిత్రాలను తీర్చిదిద్దారు. ఇందులో బి.వసుధ, ఆర్.శివకార్తికేయన్, ఎస్.మహిత వరుస స్థానాల్లో నిలిచి 'ఈనాడు' అందించిన బహుమతులు, ప్రశంసా పత్రాలు పొందారు.

మహోన్నత వ్యక్తి ఇందిరాగాంధీ

తిరుపతి(గాంధీరోడ్డు): దేశంలో అటవీ చట్టం ద్వారా పర్యావరణాన్ని కాపాడిన మహోన్నత వ్యక్తి ఇందిరాగాంధీ అని కేంద్ర మాజీమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత డా. చింతామోహన్ కొనియాడారు. ఆమె సంస్కరణలు, బ్యాంకుల జాతీయం, పాకిస్థాన్ యుద్ధంలో తనదైన పాత్ర పోషించారన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
తిరుపతి : 80080 20003
చంద్రగిరి : 80085 74561
పాకాల : 80085 74563

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: **సమస్య:** బైరాగిపట్టెడలో అంతర్గత వీధులు శుభ్రం చేయడం లేదు. చెట్ల ఆకులు రాలి వీధులు అపరిశుభ్రంగా కనిపిస్తున్నాయి. వారంలో ఒకటి రెండుసార్లు వీధులను శుభ్రం చేస్తే పరిశుభ్రంగా ఉంటుంది. - **గణేష్‌బాబు, బైరాగిపట్టెడ**

సమాధానం: రోడ్లను నిత్యం ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తాం. - **డా.యువ అన్వేష్, వైద్యాధికారి నగరపాలిక**

సమస్య: పాత ప్రసూతి ఆసుపత్రి రోడ్డు గుంతమయంగా మారింది. ద్విచక్ర వాహనాల్లో ప్రయాణం చేయడం ఇబ్బందిగా మారింది. వర్షాలకు గుంతలు మరింత పెరిగాయి. - **ప్రభాకర్, సింగాలగుంట**

సమాధానం: గుంతలు పూడ్చేందుకు చర్యలు చేపడతాం. - **శ్యాంసుందర్, నగరపాలిక ఎస్ఈ**

చంద్రగిరి, న్యూస్‌టుడే: **సమస్య:** కొత్తపేట బ్రాహ్మణవీధిలోని మురుగునీటి కాలువ వాహనాలు వెళ్లడంతో దెబ్బతింది. మురుగునీటి నిల్వతో దోమల ఉద్ధృతి పెరిగింది. కాలువను మరమ్మతు చేయాలి. - **తులసీరామ్, స్థానికుడు**

సమాధానం: పంచాయతీ సమావేశంలో తీర్మానం చేయిస్తాం. త్వరలో ఆమోదం పొందిన తర్వాత బాగు చేయిస్తాం.- **చంద్రశేఖర్‌రెడ్డి, పంచాయతీ ఈ.వో**

సమస్య తీవ్రతను ఉటంకిస్తోంది

వర్షాలతో ఇళ్లను చుట్టుముట్టిన నీరు

తిరుపతి (గ్రామీణ), న్యూస్‌టుడే: మొంథా తుపాను వర్షాలతో పారిశుద్ధ్యం లోపిస్తోంది. చెరువు నీరు మురుగునీటిలో కలవడంతో ఇళ్ల చుట్టూ మురుగు చేరిపోయింది. ఇదేదో మారుమూల పంచాయతీలోని సమస్య కాదు తిరుపతికి సమీపంలోని పేరూరు పంచాయతీలోని హరిపురం కాలనీ, విద్యానగర్ ఎక్స్‌టెన్షన్ కాలనీల్లోని సమస్య. పేరూరు చెరువుకు స్వర్ణముఖి నది నుంచి నీటిని మళ్లించడంతో 75 శాతం నిండిపోయింది. చెరువులోని ఊటనీరు ఎన్జీఆర్ కాలనీ వద్ద శృంగం నుంచి కాలువ మీదుగా హరిపురం కాలనీలోని మురుగులో కలుస్తోంది. గతంలో సచివాలయం నిర్మాణానికి పునాదులు తీయగా అందులో చేరుతున్న నీళ్లు కాలువ మీదుగా విద్యానగర్ ఎక్స్‌టెన్షన్‌లోని ఇళ్లను చుట్టుముడుతోంది. ఈ కారణంగా స్థానికులు ఇళ్లలో నుంచి బయటికి రాలేని పరిస్థితి. మట్టి రోడ్డు బురదమయంగా మారిపోయింది. జీవకోనలోని పలు పంచాయతీలతోపాటు నగర శివారులోని పలు ప్రాంతాల్లో వరదనీరు నిల్వ ఉండి సమస్యలు ఎదురవుతున్నాయి.

దోమల కారణంగా జ్వరాలు

పేరూరు చెరువు నీళ్లు, మురుగు నీటితో కలిసి మా ఇంటి సమీపంలోని ఖాళీస్థలంలో నిండిపోయింది. దోమల బెడదతో మా ఇంట్లో అందరూ జ్వరాలతో ఇబ్బంది పడుతున్నాం. ఈ నీళ్లు ఇంట్లోకి వచ్చే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి ప్రధాన మురుగు కాలువలోకి మళ్లించాలి. - **జమున, విద్యానగర్ ఎక్స్‌టెన్షన్**

ఇళ్ల వద్ద మురుగులో కలిసిన చెరువు నీళ్లు

స్థానికులు అడ్డుపడుతున్నారు

ఇళ్ల వద్ద నీళ్లు చేరకుండా హరిపురం కాలనీ వద్ద ఉన్న ప్రధాన కాలువలోకి మళ్లించడానికి జేసీబీతో యత్నించాం. స్థానికులు అడ్డుకుంటున్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలో పరిష్కారం చూపుతాం. **-జ్యోతీశ్వర ప్రసాద్, కార్యదర్శి**

వ్యర్థాల తొలగింపు

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని పలు పంచాయతీల్లో వ్యర్థాలు తొలగించారు. ఈనాడులో 'సిబ్బంది దయ.. స్వచ్ఛ ప్రాప్తం' శీర్షికన శుక్రవారం కథనం వెలువడగా స్పందించిన డీఎల్‌పీవో సురేష్‌నాయుడు కార్యదర్శులతో సమావేశం ఏర్పాటుచేసి రెండు రోజులకు మించకుండా చెత్తను సేకరించాలని సూచించారు.

దత్తత.. సేవాతత్పరత

సామాజిక బాధ్యతలో భాగంగా మండలంలోని పేరూరు గ్రామాన్ని 11 ఏఐఆర్ ఎన్‌సీసీ కేడెట్లు దత్తత తీసుకున్నారు. శుక్రవారం గ్రామంలో పరిసరాలు శుభ్రంచేశారు. స్వచ్ఛభారత్, మొక్కల పెంపకం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. గ్రామంలోని ప్రజల్లో జీవన ప్రమాణాల నాణ్యతను పెంపొందించడంతోపాటు కేడెట్లలో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సేవాస్ఫూర్తిని పెంపొందించడం లక్ష్యంగా ఎన్‌సీసీ వీటిని నిర్వహిస్తోంది. **- న్యూస్‌టుడే, తిరుపతి (గ్రామీణం)**

మడిలోనే.. మొలక

ఇటీవల పదిరోజులపాటు కురిసిన వర్షాలకు ఆర్సీపురం మండలంలోని రాయలచెరువు, అనుపల్లి, నడవలూరు పంచాయతీలు సహా పలు గ్రామాల్లోని వరిపంట పొలాల్లోనే మొలకెత్తుతోంది. పంటనూర్పిడి దశలో నేలవాలిన వరి కంకులు పొలాల్లోనే మొలకెత్తుతున్నాయి. రాయలచెరువుకు చెందిన ధనంజయులు సాగుచేసిన వరి పొలంలో పూర్తిగా మొలకలు వచ్చి నారుమడిని తలపిస్తోంది. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, రామచంద్రాపురం**

గుండె గతుక్కుమంటోంది

తిరుపతి నుంచి రాయలచెరువుకు వెళ్లే మార్గంలో రహదారి పలు చోట్ల దెబ్బతింది. జాతీయరహదారి వద్ద ఆర్సీరోడ్డులో పెద్దఎత్తున తారు లేచిపోవడంతో వాహనదారుల గుండె గతుక్కుమంటోంది. ఇదే మార్గంలో స్వర్ణముఖినదిపై ఉన్న తాత్కాలిక వంతెన వద్ద గుంతలు సతాయిస్తున్నాయి. అధికారులు పర్యవేక్షించి మరమ్మతు చేయించాల్సి ఉంది. **-ఈనాడు, తిరుపతి**

రాత్రికి రాత్రే.. కాలువ కబ్జా

ముత్యాలరెడ్డిపల్లిలోని తితిదే ప్లాట్లలో కాలువ పోరంబోకును ఆక్రమించి ఓ వ్యక్తి రాత్రికి రాత్రే ప్రహరీ నిర్మించారు. తితిదే ప్లాట్లలో ఓ వైపు వర్షం నీరు వెళ్లడానికి అనాదిగా కాలువ ఉంది. ఈ కాలువను సిమెంట్‌తో నిర్మించి మురుగు నీటిని మళ్లించేశారు. సుమారు పది అడుగుల వెడల్పు 30 అడుగుల పొడవుతో ఉన్న కాలువ పోరంబోకును ఓ వ్యక్తి తన ఇంటి స్థలంలో కలిపేసి ప్రహరీ నిర్మించేసుకున్నారు. ఇక్కడ అంకణం విలువ రూ.3-3.5 లక్షల వరకు పలుకుతోంది. నగరపాలిక అధికారులు స్పందించి స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, ముత్యాలరెడ్డిపల్లి

ప్రాంగణ ఎంపికల్లో రాణింపు

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: థాట్ వర్క్స్ ఐటీ సంస్థ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో శ్రీపద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినులు ప్రతిభచాటి ఉద్యోగాలు సాధించినట్లు ప్రిన్సిపల్ పద్మావతమ్మ శుక్రవారం తెలిపారు. అన్ని పాలిటెక్నిక్ కళాశాలల నుంచి వందమంది విద్యార్థులు పాల్గొనగా అందులో తమ కళాశాల విద్యార్థినులు 12 మంది ఉద్యోగాలు సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ప్రిన్సిపల్ అభినందించారు.

ఉద్యోగ మేళాలో ఎంపిక

పాకాల, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్వీ రమేష్‌కుమార్ అధ్యక్షతన శుక్రవారం ఉద్యోగ మేళా నిర్వహించారు. టీవీఎస్ ఇండాన్ సంస్థ ద్వారా కళాశాలకు చెందిన పది మంది విద్యార్థులు ఎంపికై నియామక పత్రాలు అందుకున్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వాసు, గురుప్రసాద్, కిషోర్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ మాసిలామణి, అధ్యాపకులు చిట్టి, కళావతి, ఆదిశేఖర్‌రెడ్డి, ఈశ్వరబాబు, రమణమ్మ, వినోద్, మాధవి పాల్గొన్నారు.

తిరుచ్చిపై పద్మావతి అమ్మవారు

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతి అమ్మవారు శుక్రవారం రాత్రి తిరుచ్చి వాహనంపై తిరుమాడ వీధుల్లో ఊరేగారు. ఉదయం ప్రత్యేక పూజాది కార్యక్రమాలు, మధ్యాహ్నం మూడు గంటలకు ఉద్యానవనంలో స్నపన తిరుమంజనం నిర్వహించారు. రాత్రికి అలంకార శోభితురాలైన అమ్మవారు తిరుమాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, ఏవీఎస్వో రాధాకృష్ణ, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ చలపతి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE Xth ADDITIONAL DISTRICT JUDGE OF TIRUPATI

E.P.No. 98/2024
O.S.No. 7/2010

Between :
M/s Margadarsi Chit Fund Pvt. Ltd., Tirupati Branch
Rep.by its Manager/Foreman ...**Decree Holder**
AND
Mr. K.Venkataramana Naidu & Others ...**Judgement Debtors**

Rule 22 notice to jdr No.5

Jdr5). Mrs. S.Lakshmi, W/o S.Ramesh Babu, D.No.6-10-386A/5, K.B.Layout, Tirupati, Chittoor District. Now: Tirupati District. Now: D.No.18-4-75, 3rd Floor, Railway Colony, Tirupati, Chittoor District. Now: Tirupati district.

Please take Rule 22 notice that the above E P is posted to **07-11-2025** for your appearance before the above said Honourable Court, Tirupati **at 10:30 A.M.**, either in person or through an Advocate and raise your objections if any, failing which the case will be decided in your absence as exparte.

Hearing Date : 07-11-2025

Sri. K.Ramesh Babu
Advocate, Tirupati. Cell No. 9440095932

తిరుపతిలో పటేల్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న భాజపా నాయకులు

రన్ ఫర్ యూనిటీ ర్యాలీలో అదనపు ఎస్పీలు రవి మనోహరాచారి, నాగభూషణరావు, శ్రీనివాసరావు

సమైక్య సందేశం

సర్దార్ పటేల్ సేవలు చిరస్మరణీయమని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం పటేల్ జయంతి సందర్భంగా పెద్దఎత్తున ర్యాలీలు నిర్వహించారు. 2కె రన్ నిర్వహించారు. వర్సిటీలు, కళాశాలల పరిధిలో జరిగిన కార్యక్రమాల్లో ఆచార్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.
- న్యూస్‌టుడే, తిరుపతి బృందం

ఎస్వీయూ స్టేడియంలో 400 మంది ఎన్‌సీసీ కేడెట్లతో ప్రదర్శన

2న ఆర్యవైశ్యుల కార్తిక వనమహోత్సవం

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: తిరుపతి ఆర్యవైశ్యుల కార్తిక సంధ్య అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అకాడమీ గౌరవాధ్యక్షుడు దిండుకుర్తి నరసింహులు తెలిపారు. శుక్రవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. తొండవాడ శ్రీఅగస్తీశ్వరస్వామి ఆలయ సమీపంలోనున్న నారాయణి గార్డెన్స్‌లో కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పలు పోటీలు, బహుమతులు ప్రదానం ఉంటుందన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని పలువురు ప్రముఖులు శుక్రవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారి మూలమూర్తిని ఏపీ ఏసీబీ డీజీ అతుల్‌సింగ్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజా, అనంత్‌బాబు, ఎమ్మెల్యే చంద్రశేఖర్ దర్శించుకున్నారు.

బంగారు బ్రాస్‌లెట్ అందజేత

తిరుచానూరు, న్యూస్‌టుడే: తిరుచానూరులోని ప్రైవేటు రెసిడెన్సీ వద్ద ఓ మహిళకు దాదాపు 20 గ్రాముల బంగారు బ్రాస్‌లెట్ దొరకగా ఆమె దాన్ని పోలీసులకు అందించి తన నిజాయతీ చాటుకుంది. శుక్రవారం తెలంగాణ భద్రాది కొత్తగూడెంకు చెందిన వీరభద్ర బ్రహ్మదేవ్ అనే వ్యక్తి తాను బస చేసిన రెసిడెన్సీలో బ్రాస్‌లెట్ పోగొట్టుకున్నాడు. అదే సమయంలో అక్కడకు వచ్చిన బెంగళూరుకు చెందిన రేఖకు అది దొరకడంతో ఆమె తిరుచానూరు పోలీసులకు అప్పగించారు. అనంతరం వీరభద్ర తిరుచానూరు పోలీసులను సంప్రదించగా.. సీఐ సునీల్ కుమార్ ఆయనకు అందజేశారు.

వీరభద్రకు బ్రాస్‌లెట్ అందజేస్తున్న సీఐ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

భవన నిర్మాణ నిబంధనల అమలుతో విద్యుత్తు ఆదా

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: ప్రభుత్వ నిబంధనల మేరకు నగరంలో భవన నిర్మాణాలు చేయడం ద్వారా విద్యుత్ శక్తిని ఆదా చేయవచ్చని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ బృందం శుక్రవారం స్థానిక కచ్చపి ఆడిటోరియంలో 'జోనింగ్ నియమాలు - శక్తిసామర్థ్య అధ్యయనం' అనే అంశంపై నిర్వహించిన కార్యశాలకు ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే ఆరణి, నగరపాలిక కమిషనర్ ఎన్.మౌర్య హాజరయ్యారు. కమిషనర్ మాట్లాడుతూ ఏడునెలల పాటు జరిపిన సర్వేలో విద్యుత్ వినియోగం పెరగడానికి కారణాలు గుర్తించారన్నారు. ఉపకమిషనర్ అమరయ్య, తుడా సీపీవో దేవికుమారి పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు

తిరుపతి (జీవకోన), న్యూస్‌టుడే: తానూ ప్రభుత్వ బడిలో చదివి ఈ స్థాయికి చేరుకున్నానని ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షీ విద్యార్థులకు తెలిపారు. మంగళం ట్రెండ్స్ ప్లస్ పాఠశాలను శుక్రవారం సందర్శించి పీఎంశ్రీ మైదానాల అభివృద్ధిలో భాగంగా నిర్మించిన బ్యాడ్మింటన్ కోర్టును ప్రారంభించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులను అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. సీఎంవో సురేష్, ఎంఈఓ భాస్కర్‌నాయక్, హెచ్ఎం సి. కేశవులు నాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమరవీరులకు కొవ్వొత్తుల నివాళి

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: పోలీసు అమరవీరుల వారోత్సవాల ముగింపు సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీ.. నివాళులు అర్పించారు. శుక్రవారం స్థానిక కవాతు మైదానంలోని అమరవీరుల స్తూపం వద్ద కొవ్వొత్తులు వెలిగించి అంజలి ఘటించారు. 1175 మంది వద్ద రక్తం సేకరించి ప్రభుత్వ ఆస్పత్రులకు అప్పగించారు. అదనపు ఎస్పీలు నాగభూషణరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న పోలీసులు

సమస్యలు పరిష్కరించాలి

తిరుపతి (నగరం) : ఎస్పీడీసీఎల్ పరిధిలో పనిచేస్తున్న విద్యుత్తు ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని 1104 యూనియన్ డిస్కం అధ్యక్షుడు రమణ, కార్యదర్శి దేవేంద్రరెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు నజీర్‌ఖాన్ విజ్ఞప్తి చేశారు. సీఎండీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన శివశంకర్‌ను కలిసి సత్కరించారు.

ఉద్యోగం ఇప్పిస్తానని మోసం

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: మహిళకు ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తిరుపతి పడమర సీఐ మురళీమోహన్ పేర్కొన్నారు. తిరుపతి బొమ్మగుంటకు చెందిన వనజ రుయాలో సెక్యూరిటీ గార్డుగా పనిచేశారు. ఆ సమయంలో ఇతరుల ద్వారా ఐరాల మండలానికి చెందిన మంగయ్య (43) పరిచయం అయ్యారు. తితిదే విజిలెన్స్, పోలీసుశాఖలో సెక్యూరిటీ గార్డుగా ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ.1.40 లక్షలు తీసుకున్నాడు. రెండేళ్లుగా ఉద్యోగం ఇప్పించక.. డబ్బు వెనక్కు ఇవ్వక మోసం చేశారు. దీనిపై వనజ శుక్రవారం పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

మద్యం కేసుల్లో 41 మందికి జరిమానా

తిరుపతి (లీగల్): నగరంలో డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన 41 మంది వాహన చోదకులకు జరిమానా విధిస్తూ మూడో అదనపు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి సంధ్యారాణి శుక్రవారం తీర్పు వెలువరించారు. ట్రాఫిక్ డీఎస్పీ రామకృష్ణాచారి పర్యవేక్షణలో వారిని కోర్టులో ప్రవేశపెట్టగా రూ.10వేల చొప్పున, ట్రాఫిక్ అంతరాయం కేసుల్లో 12 మందికి రూ.6వేల చొప్పున జరిమానా విధించారు.

సీఎంవో స్పందన.. వృద్ధుడికి న్యాయం

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: నేరస్థుడికి ఇల్లు అద్దెకు ఇచ్చిన పాపానికి ఓ వృద్ధుడు కొన్నేళ్లుగా మదనపడ్డారు. పోలీసులు, రెవెన్యూ అధికారులను కలసి ఖాళీ చేయించమని కోరినా స్పందన లేదు. చివరకు ముఖ్యమంత్రి కార్యాలయాన్ని ఆశ్రయించడంతో న్యాయం జరిగింది. విశ్రాంత వ్యవసాయ అధికారి వెంకటముని (83) స్థానిక ఉపాధ్యాయనగర్‌లో నివాసం ఉంటున్నారు. పదేళ్ల కిందట తన ఇంట్లోని ట్రిబుల్ బెడ్‌రూమ్‌ను సునీల్‌రెడ్డికి అద్దెకు ఇచ్చారు. కొంతకాలం సక్రమంగా అద్దె చెల్లించిన అతను అనంతరం ఓ కేసులో జైలుకెళ్లి బెయిలుపై బయటకొచ్చారు. ఐదేళ్లుగా ఇల్లు ఖాళీ చేయక.. అద్దె చెల్లించక ఇబ్బంది పెడుతుండటంతో పోలీసులను ఆశ్రయించారు. వారు రెవెన్యూ సిబ్బంది సహకారంతో వస్తే చూస్తామని చెప్పడంతో కార్యాలయాల చుట్టూ తిరిగినా వారు పట్టించుకోలేదు. దీంతో వృద్ధుడు గతనెల 18న ముఖ్యమంత్రి కార్యాలయానికి లేఖ రాశారు. స్పందించిన సీఎంవో.. తిరుపతి రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో ఉపతహసీల్దారు రామచంద్రయ్య, అలిపిరి పోలీసులు బాధితుడి ఇంటి వద్దకు వెళ్లారు. సునీల్‌రెడ్డి ఉంటున్న గది తాళాలు పగులగొట్టి.. ఉన్న వస్తువులు రెండు గదుల్లో పెట్టి సీలు వేశారు. మిగిలిన ప్లాట్‌ను బాధితుడికి అప్పగించారు.

ప్రజా చైతన్యంతోనే అవినీతి కట్టడి

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: ప్రజల చైతన్యంతోనే అవినీతి కట్టడి సాధ్యమని ఏసీబీ రాయలసీమ జాయింట్ డైరెక్టర్ ఎస్.రాజశేఖర్ పేర్కొన్నారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అదనపు ఎస్పీ విమలకుమారి, అదనపు ఎస్పీలు రవి మనోహరాచారి, నాగభూషణరావు, డీఎస్పీలు భక్తవత్సలం, శ్రీలత, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్విమ్స్ ఇన్‌ఛార్జి సీవోఈగా శిల్ప

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: స్విమ్స్ ఇన్‌ఛార్జి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్‌గా డాక్టర్ శిల్ప కడియాల నియమితులయ్యారు. శుక్రవారం సంచాలకులు ఆర్వీ కుమార్ నుంచి నియామక పత్రం అందుకున్నారు. ఈమె 2013లో రేడియాలజి అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరారు. 2017లో అసోసియేట్ ప్రొఫెసర్.. 2023లో ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందారు. ఎంఎస్ రామ్, డీన్ అలోక్ సచన్, రిజిస్ట్రార్ అపర్ణ బిట్ల తదితరులు అభినందించారు.

(c) eenadu

శ్రీకాళహస్తి
•శ్రీకాళహస్తి •సత్యవేడు

గెలుపొందిన విద్యార్థులతో ప్రిన్సిపల్ మాధవీలత ● బహుమతులు అందుకున్న విద్యార్థులతో ప్రిన్సిపల్ మహేష్

చిత్రం రూపం.. బహుమతులు కైవసం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పండుగల ప్రాభవాన్ని, ప్రజల సంతోషాన్ని డాక్టర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు చిత్రరూపంతో జీవం పోశారు. 'ఈనాడు-ఈటీవీ' నేతృత్వంలో 'మీకు ఇష్టమైన పండుగలు' అన్న అంశానికి సంబంధించి కాసాగార్డెన్‌లోని పాఠశాల ఆవరణలో శుక్రవారం చిత్రలేఖన పోటీలు జరిగాయి. భవ్యశ్రీ, సింధు, ఝాన్సీమెర్రిలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. ప్రిన్సిపల్ మాధవీలత ప్రశంసా పత్రాలతో పాటు బహుమతులు అందజేశారు. భాష్యం ఇంగ్లిషు మీడియం ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన చిత్రలేఖన పోటీల్లో ధనుశ్రీ, బాలాజీ, సాకేత్‌లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. ప్రిన్సిపల్ మహేష్ బహుమతులు అందజేశారు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు వినతి

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: సత్యవేడులో రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కలెక్టర్‌కు విన్నవించారు. శుక్రవారం తిరుపతిలో కలెక్టరు వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వివిధ ప్రమాదాల్లో మృతి చెందిన కుటుంబాలకు ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని కోరారు. వరదలకు దెబ్బతిన్న రహదారులు, కల్వర్టులు, కాజ్‌వే మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. వరదయ్యపాళెం, పిచ్చాటూరులలో గతంలో ఆగిపోయిన ఇంటి పట్టాల పంపిణీని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్ స్పందించి వారం రోజుల్లో ఇంటి పట్టాల పంపిణీ ప్రక్రియ పూర్తిచేయాలని ఆర్డీవోను ఆదేశించారు. ఇళంగోవర్‌న్‌రెడ్డి, సర్పంచ్ దిలీప్, రమేష్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

పరిశోధనల బలోపేతానికి కృషి


ఒప్పంద పత్రాలు చూపుతున్న కె.ఎన్.సత్యనారాయణ, విజయనంద్, సుబ్రహ్మణ్యం

ఏర్పేడు, న్యూస్‌టుడే: ప్రజా విధాన విశ్లేషణ, పరిశోధనల బలోపేతానికి కృషిచేస్తామని తిరుపతి ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్.సత్యనారాయణ తెలిపారు. విశ్రాంత ఐఏఎస్ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పడిన సెంటర్ ఫర్ రిసర్చ్ ఇన్ స్కీమ్స్, పాలసీస్(సీఆర్ఐఎస్‌పీ) సహకారంతో ఐఐటీలో మూడురోజుల పాటు పబ్లిక్ పాలసీ ఇన్ ప్రాక్టీస్ అనే అంశంపై కార్యశాలను నిర్వహించారు. పబ్లిక్ పాలసీ విద్య, పరిశోధనకు దీర్ఘకాలిక సహకారం అందించేందుకు శుక్రవారం సీఆర్ఐఎస్‌పీ ఛైర్మన్ విశ్రాంత ఐఏఎస్ అధికారి విజయనంద్ ఆధ్వర్యంలో ఇరువురు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. కలిసికట్టుగా పాఠ్యాంశాల అభివృద్ధి, బోధనకు మద్దతు, విద్య, సామర్థ్య డేటా సైన్స్ అభివృద్ధికి పరిశోధనల బలోపేతానికి కృషి చేస్తామని వివరించారు. సీఆర్ఐఎస్‌పీ సీఈవో, విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆర్.సుబ్రహ్మణ్యం, జులాసియా, రాజీవ్ సదానందన్, కుంటే, చంద్రమౌళి పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో ఆర్థిక ప్రగతి

ఏర్పేడు, న్యూస్‌టుడే: స్వయం ఉపాధితో మహిళలు ఆర్థిక ప్రగతిని సాధించవచ్చని డీఆర్‌డీఏ అదనపు పీడీ ప్రభావతి తెలిపారు. ఏర్పేడు మహిళా సమైక్య కార్యాలయాన్ని శుక్రవారం పరిశీలించారు. బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, చేపలు, వెదురు పెంపకం వంటివాటి గురించి అవగాహన కల్పించారు. అనంతరం ఇసుక తాగేలిలో నిర్వహిస్తున్న ఆర్యవర్క్, మగ్గం, పెయింటింగ్ శిక్షణ కార్యక్రమానికి చేరుకొని మహిళల నైపుణ్యాలను పరిశీలించారు. గుడిమల్లంలో నిర్మాణంలో ఉన్న అరకు కాఫీ దుకాణాన్ని సందర్శించి అవసరమైన రుణాలను త్వరితగతిన మంజూరు చేయాలని బ్యాంకు అధికారులను కోరారు.

ఉపాధి శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న అదనపు పీడీ ప్రభావతి, అధికారులు

ఎఫ్‌పీజీతో రైతు సంఘాల అభివృద్ధి

నారాయణవనం, న్యూస్‌టుడే: సమీకృత వ్యవసాయ విధానాల(ఎఫ్‌పీజీ) ద్వారా రైతు ఉత్పత్తిదారుల సంఘాలను అభివృద్ధి చేస్తామని వెలుగు ఏపీఎం టి.ధనంజయరెడ్డి తెలిపారు. శుక్రవారం రైతు ఉత్పత్తి దారుల సంఘం నాయకులకు మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా అన్ని పంటల సాగు అంశాలపై అవగాహన కల్పించారు. ఎఫ్ఈవో అధ్యక్షులు ఎన్.సిందూరి, సీసీలు రాజేశ్వరి, నాగేంద్ర రావు, అకౌంటెంట్ మల్లిక, రైతు ఉత్పత్తి దారుల సంఘం లీడర్లు పాల్గొన్నారు.

వ్యర్థాలు పేరుకొని.. రోడ్లపై ప్రవహించి

- చిన్నపాటి వర్షానికే కాలనీలు మురుగుమయం
- పురపాలికలో అధ్వానంగా కాలువలు

ఓటేరు కాలువ నుంచి బయటపడిన ప్లాస్టిక్ వ్యర్థాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: చిన్నపాటి వర్షం కురిసినా కాలువల్లో మురుగు స్తంభించి రోడ్లపై ప్రవహిస్తోంది. ప్లాస్టిక్ వ్యర్థాల కారణంగా మురుగు కాలువల్లో వర్షపు నీరు నిలబడిపోతోంది. దీంతో పట్టణంతో పాటు శివారు ప్రాంతాల్లోని కాలువల్లో మురుగు పారడం లేదు. వైకాపా ఐదేళ్ల పాలనలో మురుగు కాలువల పరిస్థితిని పట్టించుకున్న దాఖలాలు లేవు.

కొరవడిన సహకారం

చెత్త సేకరణలో ప్రజల సహకారం ఆశించిన మేర లేకపోవడంతో పారిశుద్ధ్య కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కష్టపడి రోడ్డును శుభ్రం చేశాక మళ్లీ చెత్త వేయడం, కొంత సేపటికి రోడ్డంతా విస్తరించడంతో అవస్థలు తప్పడం లేదు. ఇప్పటికీ కొందరు గృహస్థులు, వాణిజ్య సముదాయాలు, హోటళ్లు, చిన్నపాటి దుకాణాల వద్ద చెత్తను మురుగు కాలువల్లో పడేస్తున్నారు. శీతల పానీయ బాటిళ్లు, పాలిథిన్ కవర్లు, తాగి పడేసిన కప్పులు కాలువల్లో గుట్టల్లా పేరుకుపోతున్నాయి. దీంతో చిన్నపాటి వర్షాలకు వ్యర్థాలు కాలువల్లో అడ్డుపడటంతో జలమయం అవుతున్నాయి.

త్వరలోనే ప్రారంభిస్తాం

చెత్త సేకరణ విషయంలో పారిశుద్ధ్య కార్మికులకు ప్రజలు సహకరించాలి. కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు అసలు పడేయకూడదు. కాలువల్లో పూడికతీత, అభివృద్ధికి తుడా ఇచ్చిన నిధులతో టెండర్లు పిలిచాం. త్వరలోనే పనులు ప్రారంభిస్తాం. - **భవానీప్రసాద్, కమిషనర్**

తుడాపైనే ఆశలు

మురుగు కాలువల అభివృద్ధికి తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) దాదాపు రూ.2 కోట్లు నిధులు విడుదల చేసింది. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో తుడా కాలువల అభివృద్ధికి పచ్చజెండా ఊపింది. ఏళ్లుగా వైకాపా పట్టించుకోని కారణంగా దుస్థితికి చేరిన కాలువలను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. వర్షాల దృష్ట్యా పురపాలక సంఘం అధికారులు పక్కా వ్యూహంతో చాలా వీధుల్లో ఇబ్బందులు తప్పించారు.

వివరాలిలా..

పురపాలక సంఘం: శ్రీకాళహస్తి	వార్డుల సంఖ్య: 35	పక్కా కాలువల పొడవు: 39 కి.మీ	కచ్చా కాలువల పొడవు: 20 కి.మీ
రోజువారి చెత్త నిల్వలు: 9 టన్నులు	శాశ్వత పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య: 80	తాత్కాలిక పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య: 120	

దరఖాస్తుకు ఆహ్వానం

సత్యవేడు, న్యూస్‌టుడే: స్థానిక బాలుర గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న టీజీటీ సోషల్ టీచర్ పోస్టుకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ నారాయణస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ బీఎడ్, ఎంఏ బీఎడ్ అర్హత ఉన్న అభ్యర్థులకు నవంబరు 4న డెమో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 78933 06450 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

ఆర్థికసాయం

వరదయ్యపాళెం: ఇటీవల తెలుగుగంగ కాలువలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన షరీఫ్ కుటుంబానికి మాజీ సర్పంచి, రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు బొప్పన తిలక్ శుక్రవారం రూ.25 వేలు ఆర్థికసాయం అందించారు. బొప్పన మోహన మురళీ, సిద్ధిక్ అబ్దుల్, రియాజ్ పాల్గొన్నారు.

కాళంగి విద్యార్థుల ప్రతిభ

కేవీబీపురం, న్యూస్‌టుడే: జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండల స్థాయిలో జరిగిన వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీల్లో కాళంగి ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చూపారు. మండలంలోని విద్యార్థులు స్థానిక ఉన్నత పాఠశాలలో హాజరై రాజ్యాంగం ప్రాముఖ్యత, వివిధ అంశాలపై న్యాయ నిర్ణేతలు విద్యార్థినులకు పోటీలు నిర్వహించారు. మొదటి రెండు స్థానాలను కాళంగి ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రశాంతి, తులసిలు కైవసం చేసుకోగా కేవీబీపురం ఉన్నత పాఠశాల విద్యార్థిని అన్సీమేరీ మూడో స్థానంలో నిలిచినట్లు ఎంఈవో-2 రవికుమార్ తెలిపారు.

పంచాయతీ కార్మికుల నిరసన

రేణిగుంట, న్యూస్‌టుడే: అధికారుల ఒత్తిడి కారణంగా పారిశుద్ధ్య కార్మికుడు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారని పంచాయతీ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయం వద్ద వారు నిరసన చేపట్టారు. పారిశుద్ధ్య కార్మికుల గౌరవ అధ్యక్షుడు కార్తీక్ మాట్లాడుతూ గాయపడ్డ పారిశుద్ధ్య కార్మికుడు హరికి మెరుగైన వైద్యం అందించి, నిత్యావసర సరకులు, నెల జీతం జీతం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. కార్మికుడికి న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: పిచ్చాటూరు ఉన్నత పాఠశాల విద్యార్థిని దర్శిని రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పీడీ రమాదేవి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలోని కొత్తమంచూరులో జరిగిన అండర్ 17 నెట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన దర్శిని వచ్చే నెల 8-10 తేదీలలో విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. బాలికను ప్రధానోపాధ్యాయులు గిరిప్రకాష్, పీడీ స్వర్ణలు అభినందించారు.

విద్యార్థిని దర్శినితో ప్రధానోపాధ్యాయులు గిరిప్రకాష్

యూరియా సకాలంలో అందించండి

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: వర్షాలు కురిసిన నేపథ్యంలో రైతులకు యూరియా అందించాలని భాజపా నాయకులు వ్యవసాయాధికారి గౌరీకి విన్నవించారు. శుక్రవారం రైతులతో కలిసి భాజపా మండల అధ్యక్షుడు దిలీప్‌రాయల్ ఆధ్వర్యంలో వ్యవసాయాధికారి కార్యాలయంలో ఏవో గౌరీని కలిశారు. పురుషోత్తం, రవిరెడ్డి పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి: సమస్య: పిచ్చాటూరు రోడ్డు డిగ్రీ కళాశాలకు సమీపంలో కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. **- నారాయణ, పిచ్చాటూరు రోడ్డు**
సమాధానం: వీలైనంత త్వరలో పారిశుద్ధ్య వ్యర్థాలు తొలగిస్తాం. **- తిరుమల, పారిశుద్ధ్య విభాగం**
ఏర్పేడు, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని మర్రిమంద పంచాయతీలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉండటంతో దోమల బెడద అధికంగా ఉంది. **- మునిరామయ్య, స్థానికుడు**
సమాధానం: సంబంధిత పంచాయతీ కార్యదర్శితో చర్చించి సమస్యను పరిష్కరిస్తాం. **- రమణకుమార్, ఈవోపీఆర్డీ**
సత్యవేడు, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని రాజుగుంట గ్రామానికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు పెరిగి విష పురుగులు సంచరిస్తున్నాయి. **- సుబ్రహ్మణ్యంరెడ్డి, స్థానికుడు**
సమాధానం: రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలను తొలగించి చర్యలు చేపడతాం. **- శిరీష, సర్పంచి**

నేటి నుంచి కార్తిక తెప్పోత్సవాలు.. నారాయణవనం: స్థానిక శ్రీ పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం నుంచి అయిదు రోజులపాటు కార్తిక తెప్పోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తితిదే ఆలయాధికారి నాగరాజు తెలిపారు.

కాలువ గట్టు.. మురుగు సాగేదెట్టు?

పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీ విద్యాజ్యోతి స్కూలుకు వెనుక భాగంలో మురుగు నీటి కాలువ గట్టు దుస్థితికి చేరింది. దీంతో మురుగు నీరంతా రోడ్లపై పారుతోంది. దీంతో ఆ ప్రాంతంలో దుర్గంధం వ్యాపిస్తోంది. మురుగు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

ధాన్యం కల్లంలో ఇసుక అమ్మకం!

ధాన్యం ఆరబెట్టాల్సిన కల్లంలో ఏకంగా ఇసుక నిల్వచేసి అమ్మకాలు చేపట్టేందుకు శ్రీకారం చుట్టిన వింత ఘటన ఏర్పేడు మండలంలోని పంగూరులో జరిగింది. శ్రీకాళహస్తి- పంగూరు ప్రధాన రహదారి పక్కన ఉన్న ధాన్యం కల్లంలో గురువారం ఓ టిప్పరు ఇసుక లోడును దింపి ఓ వ్యక్తి ట్రాక్టర్ ఇసుక రూ.4వేలు వంతున అమ్మకానికి పెట్టారు. సమాచారం అందుకున్న తహసీల్దార్ భార్గవి ఇసుక ట్రాక్టర్‌తోపాటు నిల్వ ఉన్న ఇసుకను సీజ్ చేసి చర్యలకు ఉపక్రమించారు. **- న్యూస్‌టుడే, ఏర్పేడు**

చెత్త కుండీ.. నిండినా తరలించరు

రేణిగుంట పంచాయతీలో చెత్తకుండీల నిర్వహణ అటకెక్కింది. చెత్తను సక్రమంగా తరలించకపోవడంతో ఎక్కడికక్కడ వ్యర్థాలు పోగై దుర్వాసన వెదజల్లుతోంది. గాలి వీచిన సమయంలో పేపర్ కాగితాలు ఇళ్లలోకి వస్తున్నాయని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్త కుండీ నిండినా పారిశుద్ధ్య సిబ్బంది తరలించడం లేదని వారు వాపోతున్నారు. **- న్యూస్‌టుడే, రేణిగుంట**

నృత్యం.. నటరాజ మోదం

కార్తిక మాస సాంస్కృతికోత్సవాల్లో భాగంగా స్థానికంగా ఉన్న కళాకారులు తమదైన నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. వేదశ్రీతో పాటు పలువురు కళాకారులు శుక్రవారం రాత్రి ఆధ్యాత్మిక కీర్తనలకు తమదైన నృత్య ప్రదర్శనతో సభికులను మంత్రముగ్ధులను చేశారు. వీరికి ఆలయం తరపున ప్రశంసాపత్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. **- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

అదుపులో మట్కా నిందితుడు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మట్కా ఆటను ఆడిస్తున్న నిందితుడిని పట్టణ పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. పట్టణంలోని అగ్రహారం క్రాస్ వద్ద శుక్రవారం ఉమ్మిటి మునీంద్ర అలియాస్ మునీంద్రయ్య (42)ను అదుపులోనికి తీసుకున్నట్లు పట్టణ సీఐ ప్రకాష్‌కుమార్ తెలిపారు. నిందితుడి నుంచి మట్కాకు సంబంధించిన కాగితాలు, 16 బీరు బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు, భారీ యంత్రం స్వాధీనం

రేణిగుంట, న్యూస్‌టుడే: అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేపడుతున్న జేసీబీ, మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు గాజుల మాండ్యం పోలీసులు తెలిపారు. వారి కథనం మేరకు పిల్లపాలెం సమీపంలో శుక్రవారం ఉదయం అనుమతులు లేకుండా స్వర్ణముఖి నదిలో జేసీబీతో ఇసుక తవ్వకాలు చేపట్టి మూడు ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడి చేసి జేసీబీ, ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు.

క్రిమినల్ కేసుల నమోదుకు సిఫార్సు

ఏర్పేడు, న్యూస్‌టుడే: ఏర్పేడు క్లస్టర్‌లో మహిళా సంఘాల నిధులు దుర్వినియోగానికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డీఆర్‌డీఏ పీడీ శోభన్‌బాబు మండలస్థాయి అధికారులకు సిఫార్సు చేసిన ఘటన ఆలస్యంగా శుక్రవారం వెలుగులోకి వచ్చింది. రూ.26,70,648 నిధులను వైకాపా పాలనలో పనిచేసిన ఏపీఎం, ఎంఎస్ కోఆర్డినేటర్, వీవోఏలు దుర్వినియోగానికి పాల్పడినట్లు ఈనాడులో గతంలో ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు విచారణ చేపట్టి అవినీతి జరిగిందని నిర్ధారించి రికవరీకి ఆదేశించారు. అయితే ఇంకా రూ.23,77,227 రికవరీ కావాల్సి ఉండటంతో సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిఫార్సు చేశారు. నివేదికలను డీఆర్‌డీఏ కార్యాలయానికి పంపాలని ఆదేశించారు.

విద్యుదాఘాతంతో ఒప్పంద ఉద్యోగి మృతి

బీఎన్ కండ్రిగ, న్యూస్‌టుడే: 'సాంబ మా కరెంట్ మీటర్ ఫ్యూజు పోయింది.. సాంబ మాకు కరెంట్ ఎప్పుడు వస్తుంది.. సాంబ మా వీధిలో లైట్ వెలగడం లేదు..' ఇలా ఆ గ్రామంలో గత 20 ఏళ్లుగా ఎవరికి విద్యుత్తు సమస్య వచ్చినా వినిపించే పేరు ఇది. నిమిషాల వ్యవధిలో వచ్చి సేవలందించే సాంబ చిన్నయ్య(41) ఇకలేడు అన్న విషయం స్థానికులను కలచివేస్తోంది. వివరాల్లోకి వెళ్తే మండలంలోని నీర్పాకోట ఎస్సీ కాలనీకి చెందిన కిన్నెర సాంబ చిన్నయ్య పడమర వరత్తూరు విద్యుత్తు ఉప కేంద్రంలో ఒప్పంద ఉద్యోగిగా ఏడేళ్ల నుంచి పనిచేస్తున్నాడు. మొంథా తుపాను ప్రభావంతో మరమ్మతుకు గురైన విద్యుత్తు తీగలను సరి చేస్తున్నాడు. శుక్రవారం ఉదయం లక్ష్మీపురం ఎస్టీ కాలనీ సమీపంలోని వెంకట సుబ్బానాయుడు పొలంలో మరమ్మతుకు గురైన విద్యుత్తు తీగలను సరి చేసేందుకు వెళ్లాడు. ఆ సమయంలో పైన ఉన్న 11 కేవీ తీగలు తలకు తగిలి విద్యుదాఘాతానికి గురై స్తంభంపై నుంచి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. సహోద్యోగి సాంబయ్య ఆచూకీ కోసం ఆరాతీస్తూ సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాన్స్‌కో ఏఈ చలపతికి సమాచారమిచ్చారు. ఏఈ ఫిర్యాదు మేరకు ఎస్సై హరిప్రసాద్ కేసు నమోదు చేసి మృతదేహాన్ని శ్రీకాళహస్తి ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రెండేళ్ల క్రితమే సాంబ చిన్నయ్య విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడి కోలుకున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో సుపరిచితుడైన సాంబ చిన్నయ్య మృతితో విషాదఛాయలు అలుముకున్నాయి.

తుపాను నష్టం అంచనాలు సిద్ధం చేయండి

తొట్టంబేడు, న్యూస్‌టుడే: తుపాను వల్ల కలిగిన నష్టం అంచనాలను అన్ని శాఖలు త్వరితగతిన సిద్ధం చేయాలని మండల ప్రత్యేకాధికారి చిన్నరెడ్డయ్య ఆదేశించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. అనంతరం వరద ప్రవాహ ఉద్ధృతికి కోతకు గురై దెబ్బతిన్న కంచనపల్లి ఆర్అండ్‌బీ రహదారిని అధికారులతో కలిసి పరిశీలించారు. ఎంపీడీవో సురేంద్రనాథ్, డిప్యూటీ ఎంపీడీవో గిరిధర్, తహసీల్దార్ భారతి పలువురు పాల్గొన్నారు.

కంచనపల్లి రోడ్డును పరిశీలిస్తున్న చిన్నరెడ్డయ్య, ఎంపీడీవో, తహసీల్దార్

తాగునీరు కలుషితం కాకుండా చూడాలి

అటవీశాఖ అధికారిణి కోమటిని సత్కరిస్తున్న ఎంపీడీవో వెంకటరత్నమ్మ

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: గ్రామాల్లో తాగునీటి ట్యాంకులు క్రమం తప్పకుండా శుభ్రం చేస్తూ తాగునీరు కలుషితం కాకుండా చూడాలని ఎంపీడీవో వెంకటరత్నమ్మ ఆదేశించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుబ్బలక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు సమస్యలు లేవనెత్తారు. ఇటీవల తెలుగుగంగ కాలువలో పడి మృతి చెందిన మృతదేహాలను వెలికి తీయడంలో సహకరించిన అటవీశాఖ అధికారిణి కోమటిని ఎంపీడీవో సత్కరించారు. తహసీల్దారు శ్రీదేవి, సహకార సంఘం ఛైర్మన్ భాస్కర్ యాదవ్, ఎంఈవో రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

అప్రమత్తత ఎంతో అవసరం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఇటీవల వర్షాలకు ముంపునకు గురైన ప్రాంతాల్లోని ప్రజలు అనారోగ్య సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని స్టెప్స్ స్వచ్ఛంద సంస్థ వైద్యులు డాక్టర్ ప్రమీలమ్మ కోరారు. పట్టణంలోని చెంచులక్ష్మి కాలనీలో శుక్రవారం ఆమె ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్య పరీక్షలు జరిపి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సంస్థ మేనేజరు భాస్కర్, ఏఎన్ఎం మౌనిక, సునీత, కళావతి, కీర్తి పాల్గొన్నారు.

నియంత్రణ లేక.. నియంత్రికల చోరీ

శ్రీకాళహస్తి(గ్రామీణ(ఏర్పేడు)): పొలాల్లోని విద్యుత్తు నియంత్రికలు పెద్దఎత్తున చోరీ కావడంతో పంటల సాగు రైతులకు శాపంగా మారుతోంది. ఆరు నెలల వ్యవధిలోనే నియోజకవర్గం వ్యాప్తంగా 50కి పైగా విద్యుత్తు నియంత్రికలను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసి రాగి తీగలను ఎత్తుకెళ్లారు. పాత వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. దీంతో రబీ సీజన్‌లో నార్లు పోసేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

వారం వ్యవధిలోనే

నెలరోజుల కిందట వరి కోతలు పూర్తి కావడంతో పొలాలన్నీ బీడు భూములుగా మారాయి. ఇదే అదనుగా భావించిన దుండగులు వారం రోజుల వ్యవధిలోనే ఏర్పేడు మండలంలో 20కిపైగా విద్యుత్తు నియంత్రికలను ధ్వంసం చేశారు. గతంలో నచ్చనేరి, మునగలపాళెం, ముసలిపేడు, మేర్లపాక, శ్రీకాళహస్తి, తొట్టంబేడు, రేణిగుంట మండలాల్లో పెద్దఎత్తున విద్యుత్తు నియంత్రికలు, మోటారు స్టార్టర్లు, కేబుళ్లు చోరీకి గురయ్యాయి.

దుండగులు ధ్వంసం చేసిన విద్యుత్తు నియంత్రికలు

ఆందోళనలో రైతులు

రబీ సీజన్‌కు ముందే వర్షాలు కురవడంతో ముందస్తుగా నార్లు పోసి పంటలు సాగు చేసుకోవచ్చని రైతులు అనుకున్నా విద్యుత్తు నియంత్రికల రూపంలో వారికి సమస్య ఎదురైంది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

నామమాత్రంగా కేసులు

విద్యుత్తు నియంత్రికలు చోరీ జరిగిన వెంటనే సంబంధిత అధికారులు, రైతులు పోలీసులకు ఫిర్యాదు చేయాల్సి ఉంది. కేసు నమోదు చేసిన వెంటనే రైతులకు నూతన విద్యుత్తు నియంత్రికలు ఏర్పాటు చేయాల్సి ఉండగా తాత్సారం జరుగుతోంది. చోరీలపై నామమాత్రంగా ఫిర్యాదులు చేయడం, నెలల తరబడి నూతన విద్యుత్తు నియంత్రికలను పొలాల్లో ఏర్పాటు చేయకపోవడంతో రైతులు అధికారులు చుట్టూ తిరగాల్సిన పరిస్థితి.

గణనాథునికి ఇత్తడి ఉడుపులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయానికి అనుబంధంగా ఉన్న ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో కొలువుదీరిన గణనాథునికి ఇత్తడి ఉడుపులను భక్తులు వితరణగా ఇచ్చారు. శుక్రవారం అంబూరు రవిబాబుతో పాటు వారి కుటుంబీకులు వీటిని ఆలయ ఈవో బాపిరెడ్డికి అందజేశారు. ఆలయ డిప్యూటీ ఈవో ఎన్.ఆర్.కృష్ణారెడ్డి, అనుబంధ ఆలయాల ఇన్‌ఛార్జి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

గుడిమల్లంలో జబర్దస్త్ నటుడు

ఏర్పేడు, న్యూస్‌టుడే: గుడిమల్లంలో వెలసిన శ్రీ పరశురామేశ్వరస్వామి ఆలయాన్ని జబర్దస్త్ నటుడు సద్దాం దర్శించుకున్నారు. ఆయనకు అభిమానులు స్వాగతం పలికారు. శ్రీ పరశురామేశ్వరస్వామి సమేత శ్రీ ఆనందవల్లీదేవి దర్శన ఏర్పాట్లుచేశారు. అనంతరం వేదపండితులు ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

అభిమానులతో జబర్దస్త్ నటుడు సద్దాం

కనులపండువగా విగ్రహ పునఃప్రతిష్ఠాపన

తొట్టంబేడు, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తి పట్టణంలోని చెన్నై రోడ్డులోని శ్రీపార్వతి, లక్ష్మి, సరస్వతి సమేత చిలక మహాలక్ష్మి అమ్మవార్ల విగ్రహ పునః ప్రతిష్ఠాపన మహోత్సవం శుక్రవారం కనులపండువగా జరిగింది. నాలుగు రోజులపాటు సాగిన పూజలను పూర్ణాహుతి, మంగళ హారతులతో ముగించారు. వేడుకల్లో శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు.

కొలువుదీరిన అమ్మవార్లు

శివయ్య సేవలో ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఏపీఎస్పీడీసీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్.శివశంకర్ దంపతులు వాయులింగేశ్వరుని దర్శించుకున్నారు. వీరికి శుక్రవారం ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆలయ ఏపీఆర్వో రవి, విద్యుత్తు శాఖ ఎస్ఈ చంద్రశేఖర్, ఈఈలు రెడ్డప్ప, గంగాధర్, వేణు, డీఈ సుబ్రహ్మణ్యం, ఏఈలు నాగరాజు, శివకుమార్, ఏఏవో నాగేశ్వరరావు పాల్గొన్నారు.


ఆలయ ఆవరణలో సీఎండీ దంపతులు

జాతీయ సమైక్యతకు నిదర్శనం

తొట్టంబేడు, రేణిగుంట, నాగలాపురం, నారాయణవనం, న్యూస్‌టుడే: జాతీయ సమైక్యతకు నిదర్శనంగా '2-కే రన్' కార్యక్రమం నిలుస్తోందని శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తి అన్నారు. జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో '2-కే రన్' నిర్వహించారు. రేణిగుంటలో ర్యాలీని డీఎస్పీ శ్రీనివాసరావు ప్రారంభించారు. నాగలాపురంలో ఐక్యతా దినోత్సవాన్ని స్థానిక బస్టాండు ఆవరణలో సీఐ మురళీనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. నారాయణవనంలో పోలీసుల ఆధ్వర్యంలో భీమునిచెరువు క్రాస్ రోడ్డు నుంచి దిగువకనకంపాలెం వరకు 2కే రన్‌ను నిర్వహించారు.

తొట్టంబేడు: జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న డీఎస్పీ నరసింహమూర్తి

(c) eenadu

గూడూరు
•గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

దీవిలో పంటల పరిశీలన

తడ, న్యూస్‌టుడే: ఇరకం దీవిలో మొంథా తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను మండల వ్యవసాయాధికారి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో బృందం శుక్రవారం పరిశీలించింది. 'తూము నిర్మాణంలో జాప్యం.. దీవిలో దెబ్బతిన్న వరి పంట' శీర్షికన 'ఈనాడు'లో శుక్రవారం కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు పరిశీలనకు దీవికి చేరుకున్నారు. పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు. రైతుల వినతి మేరకు తూము పునరుద్ధరణపై సంబంధిత జలవనరుల శాఖ డీఈ కస్తూరికి సమాచారం అందించారు.

ఉపసంఘం దృష్టికి వెంకటగిరి డివిజన్: ఎమ్మెల్యే

వెంకటగిరి గ్రామీణం(బాలాయపల్లి), న్యూస్‌టుడే: వెంకటగిరిని రెవెన్యూ డివిజన్ చేయడానికి, మిగతా మండలాలను కలపడానికి సాధ్యాసాధ్యాలను పరిగణనలోకి తీసుకోవాలని ఉపసంఘానికి నివేదిస్తున్నట్లు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు దృష్టికి కూడా తీసుకెళ్తామన్నారు. గూడూరు డివిజన్ నుంచి వెంకటగిరిని వేరు చేయడం తథ్యమైతే వెంకటగిరిని ఒక డివిజన్‌గా చేయాలని తాను ఇదివరకే మంత్రివర్గ ఉపసంఘం దృష్టికి తీసుకెళ్లానన్నారు. 'ఈనాడు'లో శుక్రవారం 'మార్పులపై గిరివాసుల ఆందోళన' శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించిన ఆయన ఫోన్ నుంచి 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు.

మా సమస్యలు పట్టించుకోండి సారూ!

మాట్లాడుతున్న ఎంపీడీవో సాయిప్రసాద్

వాకాడు, న్యూస్‌టుడే: 'మా కాలనీలో మంచినీటి కుళాయిలు లేవు. వీధి దీపాలు వెలగడం లేదు. పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. పాత పక్కా గృహాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. కొత్త ఇళ్లు మంజూరు చేయండి. మా సమస్యలను పరిష్కరించండి సారూ...!' అంటూ మండలంలోని నెల్లిపూడి గిరిజన కాలనీ వాసులు అధికారుల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కాలనీలో పౌరహక్కుల దినోత్సవాన్ని అధికారులు నిర్వహించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో సాయిప్రసాద్ హామీఇచ్చారు.

గూడూరులో నిమ్మ ధరలు

మొదటి రకం: కేజీ రూ. 20 నుంచి రూ. 30 వరకు
రెండో రకం: కిలో రూ. 30 నుంచి రూ. 40 వరకు

కోళ్ల ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

బ్రాయిలర్ (రైతు ధర)	137
లేయర్	120
బ్రాయిలర్స్	246
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	270
లేయర్ మాంసం	204

ఎరువుల దుకాణాల తనిఖీ

దక్కిలి, న్యూస్‌టుడే: దక్కిలిలోని ఎరువుల దుకాణాలను ఏవో శిరీష శుక్రవారం తనిఖీ చేశారు. యూరియా నిల్వలను అడిగి తెలుసుకున్నారు. కొనుదారులకు నిర్ణీత మోతాదులో ఇవ్వాలన్నారు.

ఏకోపాధ్యాయ పాఠశాలలు

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో ఎక్కువగా చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు తీర మండలాల్లోనే ఏకోపాధ్యాయ పాఠశాలలున్నాయి. ఉపాధ్యాయుడు సెలవు పెట్టినరోజు మరో పాఠశాల ఉపాధ్యాయుడిని విద్యాధికారులు డిప్యుటేషన్‌పై పంపుతున్నారు. మరికొన్ని చోట్ల ఎమ్మార్సీల వెళ్లాల్సి వస్తోంది. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో పనిచేస్తున్న కొందరు ఉపాధ్యాయులకు ఈ ఏడాది జూన్‌లో సాధారణ బదిలీల్లో బదిలీ వచ్చినా వారికి రిలీవర్ రాపోవడంతో అక్కడే పనిచేస్తున్నారు. కొత్తగా వచ్చిన డీఎస్సీలో కూడా తగినంత మంది ఉపాధ్యాయులు రాకపోవడంతో ఏకోపాధ్యాయుల కష్టాలు వర్ణనాతీతం. శాశ్వత ఉపాధ్యాయుడు రాని రోజున మరో పాఠశాల ఉపాధ్యాయుడు వస్తుండటం విద్యార్థుల చదువులకు ఆటంకం ఏర్పడుతోంది.

మండలం	ఏకోపాధ్యాయ పాఠశాలలు	విద్యార్థులు
గూడూరు	44	560
చిల్లకూరు	26	280
కోట	31	250
వాకాడు	20	186
చిట్టమూరు	54	400
మొత్తం	175	1676

గత ప్రభుత్వ నిర్ణయాలే కారణం

వైకాపా ప్రభుత్వంలో పాఠశాలల విలీన ప్రక్రియ చేపట్టారు. దాంతో 3, 4, 5 తరగతులను సమీప ఉన్నత పాఠశాలల్లో విలీనం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆదర్శ పాఠశాలల పేరుతో ఫౌండేషన్ పాఠశాలలను తగ్గించారు. నియోజకవర్గంలో ఒక్క వాకాడు మండలంలోనే ఏకంగా 18 ఆదర్శ పాఠశాలలను ఏర్పాటు చేయడంతో 20 ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారాయి. చిట్టమూరు మండలంలో 54 ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉండటం విశేషం.

కొడివాక పాఠశాలలో విద్యార్థులకు బోధిస్తున్న ఏకోపాధ్యాయుడు

విద్యార్థుల విముఖత

పాఠశాలల్లో ఎక్కువగా ఏకోపాధ్యాయుడు ఉండటంతో పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు విముఖత చూపుతున్నారు. ప్రైవేటు పాఠశాలలకు వెళ్తున్నారు. సముద్ర తీర మండలాల్లోనే ఈ సమస్య ఎక్కువగా ఉంటోంది. ఈ సారి ఒకటో తరగతిలో చేరిన పిల్లల సంఖ్య దారుణంగా పడిపోయింది.

తుపాను బాధితులకు నిత్యావసరాల పంపిణీ

పలుగోడులో నిత్యావసరాల పంపిణీలో ఎంపీపీ, అధికారులు

దక్కిలి, న్యూస్‌టుడే: తుపానులో పునరావాస కేంద్రాల్లో గడిపిన కుటుంబాలకు ప్రభుత్వం ఇంటికి 25 కిలోల బియ్యం, కిలో చొప్పున చక్కెర, కందిపప్పు, ఉల్లిగడ్డలు, బంగాళదుంప, వంట నూనె సరఫరా చేయడంతో శుక్రవారం బాధితులకు పంపిణీ చేశారు. చావలపల్లి, పలుగోడు, దగ్గవోలు, సూరాయపాళెం, మాటుమడుగు, నాగులపాడుకు చెందిన 95 కుటుంబాలకు ఎంపీపీ రాజశేఖర్, పీఏసీఎస్ అధ్యక్షుడు రంగినేని రాజా, డిప్యూటీ తహసీల్దారు ప్రసన్నరాణి అందించారు. ఈ కుటుంబాలకు రేషన్ కార్డులో ఉండే సభ్యుల ప్రాతిపదికన ఒకరికి వెయ్యి, ఇద్దరికి రూ. 2 వేలు, ముగ్గురు ఆపై ఎందరున్నా రూ. 3 వేలు చొప్పున నగదు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దారు శ్రీనివాసులు తెలిపారు.

పటేల్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

నాయుడుపేటలో పరుగు ప్రారంభిస్తున్న డీఎస్పీ చెంచుబాబు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: యువత ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని డీఎస్పీ పి.గీతాకుమారి అన్నారు. గూడూరు సమీపంలోని జాతీయ రహదారి కూడలి నుంచి గడియార స్తంభం కూడలి వరకు పటేల్ జయంతి, జాతీయ ఐక్యత దినోత్సవం, పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం 2కే రన్ నిర్వహించారు. సీఐలు శేఖర్‌బాబు, కిషోర్‌బాబు, శ్రీనివాస్, ఎస్సైలు తిరుపతయ్య, సుబ్రహ్మణ్యంరాజు, షాజహన్, పవన్, బలరామయ్య పాల్గొన్నారు.

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా కూడలి నుంచి 2కే రన్ పోటీలు నిర్వహించారు. డీఎస్పీ చెంచుబాబు, ఎంఆర్వో మునిరత్నం, సీఐలు బాబీ, సంగమేశ్వరరావు, కమిషనర్ ఎస్‌కే ఫజులుల్లా, ఎస్సైలు శ్రీకాంత్, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

వెంకటగిరి: ఏపీ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లో పటేల్ జయంతి నిర్వహించారు. అనంతరం 2కే రన్ ప్రారంభించారు. కమాండెంట్ సాయిప్రసాద్, సీఐ వెంకటరమణ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: కార్మికుల సమస్యలు పరిష్కరించడమే ఏఐటీయూసీ లక్ష్యమని సీపీఐ నాయకుడు శశికుమార్ తెలిపారు. పట్టణంలోని గడియార స్తంభం కూడలి వద్ద ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జమాలుల్లా, నారాయణ, రాఘవయ్య, మీరాసాహెబ్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో సీఏఎం ఉపాధ్యాయులు * బహుమతులు అందుకున్న విద్యార్థులతో స్వర్ణాంధ్రభారతి ఉపాధ్యాయులు

చిత్రాలు గీసి.. బహుమతులు సాధించి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని సీఏఎం పాఠశాలలో ఈనాడు ఆధ్వర్యంలో 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులకు శుక్రవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు బి.ఆద్యాంజలి, పి.సింధూరప్రియ, షమీరా గెలుపొందారు. హెచ్‌ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు సౌజన్య, భారతి బహుమతులు అందజేశారు. ❖ శ్రీస్వర్ణాంధ్రభారతి ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో పి.గురుశాంత్, మనోజ్ఞతేజ, శ్రీకృష్ణ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. కరస్పాండెంట్ నవకోటినాయుడు, ఉపాధ్యాయులు సింధు, శోభ, హరికృష్ణ, సునీల్ రాజ్, భాస్కర్, లక్ష్మి, భారతి, సుజాత వీరికి బహుమతులు అందజేశారు.

ప్రభుత్వ భూమిలో సాగుకు యత్నం

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: అక్రమార్కులు అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారు. ప్రభుత్వ భూములను సాగు చేసి తమ ఆధీనంలో ఉంచుకుంటున్నారు. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినా తీసి పక్కన పడేసి రాత్రికి రాత్రే సాగు చేస్తున్నారు. ఈ తంతు దొరవారిసత్రం మండలం నెలబల్లిలో సాగుతోంది. జాతీయ రహదారి పక్కన విలువైన ప్రభుత్వ భూములు సర్వే నంబర్-7లో 25 ఎకరాలున్నాయి. వీటిలో 15 ఎకరాలకు పైగా ఆక్రమణకు గురయ్యాయి. స్థానికుల ఫిర్యాదుతో రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఇది జరిగి 20 రోజులు గడవకముందే మళ్లీ ట్రాక్టర్లతో చదును చేసి సాగు చేస్తున్నారు. శుక్రవారం పలువురు ఈ భూముల్లో వరి విత్తనాలు చల్లారు. దీనిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు గట్టి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

మగ్గం గుంతల్లో నీళ్లు.. చేనేతల కన్నీళ్లు

బీసీకాలనీలో మగ్గం గుంతలో నీరు

వెంకటగిరి, న్యూస్‌టుడే: మొంథా వర్షాలకు జిల్లాలోని పలు ప్రాంతాల మగ్గం గుంతల్లోకి నీరు చేరింది. చేనేత పని స్తంభించింది. మగ్గంపై ఉన్న పట్టు, జరీ బూజు పట్టి నాణ్యత కోల్పోవడంతో కార్మికులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు స్వయంగా పట్టు, జరీ కొనుగోలు చేసి మగ్గం నేయాలంటే వీటి ధరలు విపరీతంగా పెరిగాయి. మాస్టర్ వీవర్ వద్ద కూలీకి పనిచేయాల్సి వస్తోంది. ఈ రంగంపై జీఎస్టీ ప్రభావం తీవ్రంగా ఉంది.

కార్మికులున్న ప్రాంతాలు: వెంకటగిరి, జంగాలపల్లి, మార్గగుంట, నాయుడుపేట, మన్నారుపోలూరు, శ్రీకాళహస్తి, నారాయణవనం, గొల్లపల్లి, పుత్తూరు, నగరి, చెన్నూరు

ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి	15,475 మంది
జిల్లాలో గుర్తింపు పొందిన చేనేత కుటుంబాలు:	3320
మగ్గం కలిగిన కళాకారులు	4250

పథకాల అమలెక్కడ?

చేనేతలకు రూ.25 వేల చొప్పున ఇస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటన చేసి నెలలు కావస్తున్నా పట్టించుకోలేదు. చేనేత కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇస్తామని చెప్పినా నేటికి ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో చేనేతలు ఆవేదన చెందుతున్నారు. గతంలో తెదేపా పాలనలో వర్షాకాలం సమయంలో మగ్గం గుంతలోకి నీరు చేరితే రూ.11వేలు ఆర్థిక సహాయంతో పాటు కుటుంబానికి 30 కిలోల బియ్యం, నిత్యావసర సరకులు అందించారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

వర్షాలకు మగ్గం గుంతలో నీరు చేరడం వల్ల మూడు వారాలుగా పనులు లేక జీవనానికి ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం స్పందించి చేనేతలను ఆదుకోవాలి. చేనేత కార్మికులకు ఇస్తామన్న రూ.25 వేలు తక్షణమే మంజూరు చేయాలి. - సుబ్బరాయుడు, వెంకటగిరి

నూలు, జరీ నిమ్మెక్కింది

తుపానుకి మగ్గంపై ఉన్న నేత పని దెబ్బతింది. గుంతలోకి నీరు చేరడంతో నూలు, జరీ నిమ్మెక్కింది. రంగు మారే పరిస్థితి ఉంది. మా దుస్థితిని గుర్తించి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలి. - ప్రసన్న, వెంకటగిరి

నరికేస్తున్నా పట్టదా!

మెట్టు-గునపాడు రోడ్డు పక్కనే ఉన్న ఏళ్ల నాటి పచ్చని చెట్లను విద్యుత్తు తీగలకు అడ్డంగా ఉన్నాయని నరికేస్తున్నారు. ఎంతో మందికి నీడనిస్తున్న వీటిని నరకకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని అధికారులు అంటున్నారు. -న్యూస్‌టుడే, చిట్టమూరు

రాకపోకలు ఎప్పుడో?

బాలిరెడ్డిపాలెం వంతెనపై వరద శుక్రవారం తగ్గిపోయింది. రోడ్డు దుస్థితి అధ్వానంగా ఉండడంతో ఇప్పట్లో రాకపోకలు సాగే పరిస్థితి కనిపించడం లేదు. అధికారులు ఎప్పుడు పునరుద్ధరిస్తారో వేచి చూడాల్సిందేనని పది గ్రామాల ప్రజలు అంటున్నారు. -న్యూస్‌టుడే, వాకాడు

బీచ్‌కు వెళ్లేదెలా?

పల్లమాల-తూపిలిపాలెం బీచ్ రోడ్డుకు రూ.19 కోట్లు వెచ్చించి వైకాపా పాలనలో పనులు మొదలు పెట్టినా నేటికీ పూర్తి కాలేదు. రెండేళ్లుగా పర్యాటకులు, ఆయా గ్రామాల ప్రజలు నరకం చూస్తున్నారు. ప్రస్తుత వర్షాలకు రోడ్డుపై గుంతల్లో నీరు చేరి ప్రయాణం నరకంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. -న్యూస్‌టుడే, వాకాడు

గంగపై పర్యవేక్షణేదీ?

తెలుగుగంగ కాలువ గట్టుపై ముళ్లకంపలు విపరీతంగా పెరిగాయి. గట్టుకు ఇరువైపులా చిట్టడవిని తలపిస్తోంది. సిమెంట్ లైనింగ్ కొన్ని ప్రాంతాల్లో పగుళ్లిచ్చింది. ప్రస్తుతం కాలువలో నీరు నిండుగా పారుతోంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మొక్కలు తొలగించే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, వెంకటగిరి

అడుగు పెట్టలేం

మండలంలోని ఉలస పడవ నుంచి జంగాలగుంట వెళ్లే మార్గంలో రోడ్డు బురదతో నిండింది. వర్షాలకు గుంతలు కూడా ఏర్పడడంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రయాణం సాగిస్తున్నారు. అధికారులు స్పందించి రోడ్డు బాగు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. -న్యూస్‌టుడే, సూళ్లూరుపేట గ్రామీణం

డిప్యూటీ ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ

వాకాడు, న్యూస్‌టుడే: డిప్యూటీ ఎంపీడీవోగా దేవదానం శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ఉద్యోగోన్నతిపై ప్రకాశం జిల్లా నుంచి ఇక్కడకు వచ్చారు.

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

వెంకటగిరి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతోందని శిక్షణ కలెక్టర్ రఘువాన్షీ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మోడల్ స్కూల్, కస్తూర్బాగాంధీ పాఠశాలలను తనిఖీ చేశారు. ఎంఈవోలు కొండయ్యనాయుడు, బాబయ్య, ప్రిన్సిపల్ తులసీజ్యోతి, సమగ్ర శిక్షా సీఎంవో సురేష్ శిక్షణ కలెక్టర్‌ను సత్కరించారు.

చేమపంటలో నీరు తొలగించండి

వెంకటగిరి, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో చేమ తోటలో నిలిచిన నీటిని రైతులు తక్షణమే వెలుపలకు తరలించాలని కేవీకే ప్రిన్సిపల్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్ అన్నారు. శుక్రవారం మండలంలోని మొక్కలపాడు, పాలకొండసత్రం గ్రామంలో నిమ్మ తోట, చేమ పంటను పరిశీలించారు. నీటిని తొలగించిన తరువాత కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు లీటర్ నీటిలో కలిపి చెట్ల పాదుల్లో పోయాలన్నారు. శాస్త్రవేత్తలు విజయశ్రీ, తిరుపాల్, నాగార్జునరెడ్డి, రాజీవన తదితరులు పాల్గొన్నారు.

కుమార్తె ఆధార్ అప్‌డేట్ కోసం వెళ్తుండగా

✦ కంటైనరు లారీ ఢీకొని తండ్రి మృతి

వెంకటేశ్వర్లు (పాతచిత్రం)

తడ, న్యూస్‌టుడే: చేనిగుంట వద్ద జాతీయ రహదారి కూడలిలో శుక్రవారం ద్విచక్ర వాహనాన్ని కంటైనరు లారీ ఢీకొన్న ప్రమాదంలో తడ ఎస్సీ కాలనీకి చెందిన నెల్లిపూడి వెంకటేశ్వర్లు(42) ప్రాణాలు కోల్పోయాడు. పోలీసుల కథనం మేరకు.. సూళ్లూరుపేట నుంచి ద్విచక్ర వాహనంపై కుమార్తె సంధ్యతో వెంకటేశ్వర్లు తడకు బయల్దేరాడు. చేనిగుంట కూడలి వద్దకు వచ్చేసరికి తడ నుంచి దాబా వద్దకు వెళ్లేందుకు మలుపు తిరుగుతున్న కంటైనరు లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెంకటేశ్వర్లు తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని పోలీసులు శ్రీసిటీ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం నెల్లూరు తరలిస్తుండగా మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోయాడు. మృతునికి భార్య సెల్వి, కుమార్తెలు కీర్తన, సంధ్య ఉన్నారు. సెంట్రింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కుమార్తె ఆధార్ అప్‌డేట్ చేయించాలని తీసుకొస్తుండగా ప్రమాదం జరిగింది. సంధ్య స్వల్పగాయాలతో బయటపడింది. తడ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాలికపై లైంగిక దాడికి యత్నం

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరు ప్రాంతీయ వైద్యశాలలో బాలిక(8)పై ఓ వ్యక్తి గురువారం రాత్రి లైంగిక దాడికి యత్నించిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. గూడూరుకు చెందిన ఓ వ్యక్తి అనారోగ్యంతో వారం క్రితం ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నాడు. ఆయనకి సహాయకురాలిగా కుమార్తె ఉంది. అదే వార్డులో పక్క బెడ్‌పై చికిత్స పొందుతున్న రోగికి జమీర్ బాషా అనే వ్యక్తి సహాయకుడిగా ఉన్నాడు. ఇతను లైంగిక దాడికి యత్నించగా బాలిక కేకలు వేయడంతో ఆసుపత్రి సిబ్బంది, రోగులు జమీర్‌బాషాని పట్టుకుని దేహశుద్ధి చేశారు. ఒకటో పట్టణ పోలీసులకు అప్పగించారు.

కఠిన చర్యలు తీసుకుంటాం: ఎస్పీ

నిందితుడిని కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. శుక్రవారం రాత్రి ఆయన గూడూరు ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌కి చేరుకొని విచారించారు. ఏఎస్పీ రవిమనోహరాచారి, డీఎస్పీ గీతాకుమారి ఉన్నారు.

కలెక్టర్‌కు రామ్‌కుమార్‌రెడ్డి వినతి.. వెంకటగిరి, న్యూస్‌టుడే: వెంకటగిరిని రెవెన్యూ డివిజన్‌గా చేయాలని కలెక్టర్ వెంకటేశ్వర్‌కు వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త రామ్‌కుమార్‌రెడ్డి వినతిపత్రం అందించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నేతలతో కలిసి ఆయన మర్యాపూర్వకంగా కలిశారు.

రహదారులు ఛిద్రం.. జర భద్రం

నెలబల్లి రెస్ట్ ఏరియా వద్ద దెబ్బతిన్న జాతీయ రహదారి ❖పడమటికండ్రిగ వద్ద..

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: వర్షాలకు మండలంలోని పలు రహదారులు ఛిద్రమై ప్రమాదకరంగా మారాయి. ఈ రహదారులపై రాకపోకలు సాగించే వాహనదారులు జర భద్రంగా వెళ్లకుంటే ప్రమాదాలకు గురయ్యే అవకాశముంది.

✦ నెలబల్లి రెస్ట్ ఏరియా వద్ద నెల్లూరు నుంచి చెన్నై వైపు వెళ్లే మార్గంలో జాతీయ రహదారి గుంతలు పడి ప్రమాదకరంగా ఉంది. దీంతో పాటు ఈ మార్గంలో పలుచోట్ల గుంతలు పడి ఉన్నాయి. వేగంగా వెళ్లే వాహనచోదకులు అప్రమత్తంగా వెళ్లాల్సి ఉంది.

✦ దొరవారిసత్రం పూలతోట ర.భ.శాఖ రహదారిపై వందల సంఖ్యలో గుంతలు పడి ఉన్నాయి. పడమటికండ్రిగ, ఆనేపూడి, పూలతోట ప్రాంతాల్లో రహదారి అధ్వానంగా మారింది. ఈ రహదారిపై సుమారు 15 గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగించాల్సి ఉంది. ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోల్లో వెళ్లే వాహనదారులు అప్రమత్తంగా మెలగాలి.

✦ కలగుంట జాతీయ రహదారి నుంచి రోసనూరుకు వెళ్లే ర.భ.శాఖ రహదారిపై పలు కర్మాగారాలకు వెళ్లే భారీ లోడు వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో భారీ గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ఈ మార్గంలో ప్రయాణం మరింత ప్రమాదకరంగా మారింది. దీంతో పాటు మావిళ్లపాడు మంగానెల్లూరు ర.భ.శాఖ రహదారి తనయాలి ఊరు మధ్యలో చెరువును తలపిస్తోంది. అధికారులు స్పందించి ఈ రహదారులకు కనీసం తాత్కాలిక మరమ్మతులైనా చేపట్టకపోతే వాహనదారులకు నరకయాతన తప్పని పరిస్థితి.

మద్యం మత్తు.. జీవితాలు చిత్తు

బుచ్చినాయుడుకండ్రిగ మండలం కొత్తపాళెం వాసి రెండు రోజుల క్రితం నాయుడుపేట విన్నమాల వద్ద వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. మద్యం మత్తులో వ్యక్తి రావడంతోనే ప్రమాదం చోటుచేసుకుంది. ఇంటి యజమాని మృతి చెందడంతో కుటుంబం వీధిన పడింది.

సెప్టెంబర్ నెలలో నమోదైన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

నాయుడుపేట	31
దొరవారిసత్రం	15
పెళ్లకూరు	03
ఓజిలి	08
సూళ్లూరుపేట	24
తడ	22

వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న పోలీసులు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట పక్కన జాతీయ రహదారిపై నిత్యం ఏదో ఒక ప్రమాదం జరుగుతోంది. నెలలో 100 మందికి పైగా రోడ్డు ప్రమాదాల్లో గాయపడి ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతున్నారు. కొందరు ప్రాణాలు విడుస్తున్నారు. ఇటీవల నాయుడుపేట-వెంకటగిరి మార్గంలో ద్విచక్ర వాహనంపై ఇద్దరు వెళ్తూ లారీని ఢీకొట్టి తీవ్ర గాయాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. పది రోజుల క్రితం కలిపేడు జాతీయ రహదారి మలుపులో ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపై వెళ్తూ వరికోత యంత్రాన్ని ఢీకొనడంతో ఓ యువకుడు మృతి చెందాడు. ఇటీవల ఓజిలి వద్ద ఆటో డ్రైవరు కొందరిని ఢీకొట్టడంతో గాయపడ్డారు. ఈ ప్రమాదాలకు మద్యం మత్తే కారణం.

రూ.10 వేలు జరిమానా

మద్యం తాగి ద్విచక్ర వాహనాలు నడిపిన వారికి కోర్టులో రూ.పది వేలు జరిమానా విధిస్తున్నారు. రెండోసారి పట్టుబడితే జైలుశిక్ష ఉంటుంది. నిత్యం తనిఖీలు చేసి కౌన్సిలింగ్ ఇస్తున్నాం. రాత్రి వేళల్లో టోల్ ప్లాజాల వద్ద డ్రైవర్లకు ముఖం కడుక్కోమని నీళ్లిస్తున్నాం. - చెంచుబాబు, డీఎస్పీ, నాయుడుపేట

ద్విచక్ర వాహనాల ఢీ

కోట, న్యూస్‌టుడే: కోట కెనరా బ్యాంకు సమీపంలోని రోడ్డుపై శుక్రవారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఇద్దరు గాయపడ్డారు.

'వైద్య కళాశాలలను ప్రభుత్వమే నిర్మించాలి'

పెళ్లకూరు, న్యూస్‌టుడే: వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో కాకుండా ప్రభుత్వమే నిర్మించాలని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య డిమాండ్ చేశారు. శనివారం పెళ్లకూరు గ్రామంలో పీపీపీ విధానానికి వ్యతిరేకంగా వైకాపా ఆధ్వర్యంలో జరిగిన కోటి సంతకాల సేకరణలో ఆయన పాల్గొన్నారు.

పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివి

సూళ్లూరుపేట గ్రామీణం: సమాజంలో పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. సీఐ మురళీకృష్ణతోపాటు ఎస్‌ఐలు, పోలీసులు, స్థానికులు రక్తదానం చేశారు.

నిత్యావసరాల అందజేత

చిల్లకూరు, న్యూస్‌టుడే: తమ్మినపట్నంలో మొంథా తుపాను ప్రభావంతో జీవనభృతి కోల్పోయిన గిరిజనులు, మత్స్యకారులను ఆదుకునేందుకు ప్రభుత్వం నిత్యావసర సరకులను మంజూరు చేసింది. దాదాపు 534 మందికి సాయం అందించేందుకు బియ్యం, కందిపప్పు, చక్కెర, నూనె తదితరాలను గ్రామంలోని చౌకదుకాణానికి తరలించారు. తహసీల్దార్ శ్రీనివాసులు శుక్రవారం తెదేపా నేతలు సతీష్, రామయ్యలతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

డాక్యుమెంట్ పోయినది

తిరుపతి జిల్లా, వెంకటగిరి మున్సిపాలిటి, BC కాలని బొప్పాపురంకి చెందిన కలవలపూడి నాగరాజు S/o లేట్ కలవలపూడి మునస్వామికి వెంకటగిరి రెవిన్యూకి చెందిన ఖాళీ స్థలంకి సంబంధించిన ఒరిజినల్ రిజిష్టర్ Sale Deed Document No:461/2023 తేది: 20-10-2025న బొప్పాపురం నుండి వెంకట గిరి MRO సెంటర్‌లో జిరాక్స్ తీసుకుని వస్తుండగా ఒరిజినల్ డాక్యుమెంట్ పోయింది. దొరికిన వారు ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు తెలుపగలరు.
Ph.No: 9985260190

(c) eenadu

రేపు 'ఈటీవీ' కార్తీక దీపోత్సవం

నేడు ఎంట్రీ పాసుల పంపిణీ

శివకేశవులు ఇద్దరికీ ఎంతో ప్రీతికరమైనది కార్తిక మాసం. దీంతో సమానమైన మాసం, గంగతో సమానమై తీర్థం లేదని పురాణోక్తి. విశేష పుణ్య సంపదను ప్రసాదించే ఈ మాసంలో దీపారాధనకు ఉన్న ప్రాధాన్యం అసమానమైనది. 'ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈటీవీ తెలంగాణ, ఈటీవీ లైఫ్' ఛానళ్ల ఆధ్వర్యంలో కార్తిక దీపోత్సవం నిర్వహించనున్నారు. ఈ దీపోత్సవంలో పాల్గొనే మహిళలకు పూజ సామగ్రి నిర్వాహకులే సమకూరుస్తారు. ఎంట్రీ పాసులు ఒక రోజు ముందుగా అంటే శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్యలో కళాశాల మైదానంలో పంపిణీ చేస్తారు. పరిమిత సంఖ్యలోనే పాసులు ఉంటాయి. చిన్నపిల్లలకు అనుమతిలేదు. నేలపై కూర్చోగలిగే వారు మాత్రమే హాజరు కావాలని నిర్వాహకులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, సీతంపేట

సమయం: ఈ నెల 2న (ఆదివారం) సాయంత్రం 5 గంటలకు

స్థలం: డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల మైదానం

ఈ ఛానళ్లలో ప్రత్యక్ష ప్రసారం 2న సాయంత్రం ఆరు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు.

ఈటీవీ ఆంధ్ర ప్రదేశ్ | ఈటీవీ తెలంగాణ | ఈటీవీ Life

నేడు వందేభారత్ ఆలస్యం

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : లింకు రైళ్లు అందుబాటులో లేకపోవడంతో శనివారం వందేభారత్ రైలు (విశాఖ-సికింద్రాబాద్)ను రీషెడ్యూల్ చేసి నడుపుతామని వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ఉదయం 5.45 గంటలకు బదులు 10 గంటలకు బయలుదేరుతుందన్నారు

పాము వస్తే... ఫోన్ చేయండి..!
అందుబాటులో 'జీవీఎంసీ స్నేక్‌క్యాచర్స్'

కార్పొరేషన్, న్యూస్‌టుడే : నివాస ప్రాంతాల్లోకి పాములు, కొండచిలువలు వస్తే భయపడకుండా, వెంటనే జీవీఎంసీ స్నేక్‌క్యాచర్స్(పాములు పట్టే నేర్పరులు)కు సమాచారం ఇవ్వాలని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈఎన్‌వీ.నరేష్‌కుమార్ సూచించారు. జీవీఎంసీ ఆధ్వర్యంలో వేతనాలు తీసుకుంటూ పని చేస్తున్న స్నేక్‌క్యాచర్స్ ఘటనాస్థలికి చేరుకుని, ఎలాంటి రుసుము తీసుకోకుండానే పాముల్ని పట్టి తీసుకెళ్తారన్నారు.

✦ నగరంలో ఏ ప్రాంతంలో నివాసం ఉంటున్న వారైనా.. పాము కనిపిస్తే, పాములు పట్టే వారికి సమాచారం ఇవ్వొచ్చన్నారు. ముందుగా పాము చిత్రాన్ని సెల్‌ఫోన్ ద్వారా పంపితే, సంబంధిత పామును పట్టుకునే నైపుణ్యం గల వారు 20 నిమిషాల వ్యవధిలో ఘటనాస్థలికి చేరుకుంటారన్నారు. పాముల్ని ఎట్టి పరిస్థితుల్లో చంపకూడదన్నారు. ప్రస్తుతం వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలు, కొండవాలు ప్రాంత నివాసితులు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ నరేష్‌కుమార్ సూచించారు.

స్నేక్‌క్యాచర్స్ పేరు	ఫోన్ నంబరు
రొక్కం కిరణ్‌కుమార్	88663 68899
ఎం.దివ్యకాంత్	70130 89384
ఆర్.సురేష్‌కుమార్	72073 07649
నాగమోహన్	95051 11769
ఆర్.శేషు	98495 29337
సన్యాసిరావు	98491 40500
కె.అప్పలరెడ్డి	99664 48431
జె.దానయ్య	83282 47679

విశాఖకు విశ్వ కళ!!

- భాగస్వామ్య సదస్సుకు నగరం ముస్తాబు
- జీవీఎంసీ పరిధిలో మారుతున్న రూపు రేఖలు

ఈనాడు–విశాఖపట్నం: పెట్టుబడుల సదస్సు నేపథ్యంలో సాగర నగరాన్ని అందంగా ముస్తాబు చేస్తున్నారు. నవంబరు 14, 15 తేదీల్లో సీఐఐ ఆధ్వర్యంలో జరిగే సదస్సుకు ముప్పై దేశాల నుంచి ప్రతినిధులు హాజరుకానున్నారు. ఇక్కడికి వచ్చే వివిధ రంగాల ప్రతినిధుల మనసు కట్టిపడేసేలా నగరాన్ని అందంగా తీర్చిదిద్దుతున్నారు. జీవీఎంసీ పరిధిలో రూ.42 కోట్ల అంచనాతో అభివృద్ధి పనులు చేపట్టారు. కూడళ్లలో సుందరీకరణ పనులు, డివైడర్లకు రంగులు, మధ్యలో పచ్చదనం, పలుచోట్ల గోడలపై సరికొత్తగా రంగులు వేస్తున్నారు.

నగర సుందరీకరణకు కమిటీ: ● మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ (ఎంఏ అండ్ యూడీ) ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్‌కుమార్ ఛైర్మన్‌గా విశాఖ నగర సుందరీకరణకు కమిటీ ఏర్పాటు చేశారు.

● ఇందులో ఉద్యాన శాఖ కమిషనర్ కె.శ్రీనివాసులు, జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్, వీఎంఆర్డీఏ కమిషనర్ హరేంధిర ప్రసాద్, ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్, ఆర్అండ్‌బీ సీఈలు వివేకానందరెడ్డి, మాధవీ సుకన్య, ఎన్‌హెచ్ సీఈ రామచంద్ర, ఏపీఐఐసీ ఈడీ రచన, సీఐఐ తరఫున ఇద్దరు ప్రతినిధులకు ఇందులో చోటు కల్పించారు.

● మ్యూరల్ ఆర్ట్స్‌కు రూ. 74 లక్షలు, బస్‌బేలకు రూ. 15 లక్షలు వ్యయం చేస్తున్నారు. మొత్తం 212 పనులు ఆరంభించారు.

నగరంలో చేసే కొన్ని పనుల వ్యయం (రూ.కోట్లలో)

పని	వ్యయం
తారు రోడ్లు (17 రహదారుల్లో 19 పనులు)	8.10
డివైడర్ల నిర్మాణం	4.90
ఫుట్‌పాత్‌లు	4.76
రహదారులపై సూచికలు,ఇతర	04
ట్రాఫిక్ కూడళ్ల అభివృద్ధి	2.02
ఎంఎస్ గ్రిల్స్ ఏర్పాటు	07
ఉద్యాన మొక్కలు, సుందరీకరణ	8.83
విద్యుత్	2.27

నాటేందుకు తెచ్చిన మొక్కలు

రహదారుల విస్తరణ: నగరం నుంచి భోగాపురం విమానాశ్రయానికి త్వరగా వెళ్లేందుకు కొన్ని రహదారుల విస్తరణపై దృష్టి పెట్టారు. ● భీమిలి రోడ్డును 30-40 అడుగుల నుంచి 80 అడుగులకు విస్తరించడానికి నిర్ణయించారు. ● భీమిలి పోలీస్‌స్టేషన్ నుంచి బంగ్లా మెట్ట జంక్షన్ (ఎన్‌హెచ్ 16) వరకు 5.90 కి.మీ. విస్తరించనున్నారు. దీనిని ఆర్అండ్‌బీ శాఖ చూస్తుండగా, మొదటి దశలో అంబేడ్కర్ కూడలి నుంచి జీరుపేట కూడలి వరకు 1.30 కి.మీ.లకు రూ.4కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. ● మిగిలిన 4.60 కి.మీ. పూర్తి చేయడానికి రెండో దశలో రూ.30కోట్లు అవసరమని ప్రతిపాదనలు చేశారు.

17 రహదారుల్లో... 64.64 కి.మీ. పరిధిలో

- ■ తారు రోడ్ల మరమ్మతులు, పాతవాటిపై కొత్త లేయర్
- ■ లేన్ మార్కింగ్, సూచికల ఏర్పాటు
- ■ కొత్త ఫుట్‌పాత్‌ల నిర్మాణం, టైల్స్ మార్పులు
- ■ డివైడర్లకు రంగులు, ఇనుప గ్రిల్స్ ఏర్పాటు
- ■ గోడలపై జీవం ఉట్టిపడే కళాత్మక చిత్రాలు, పెట్టుబడి సదస్సు లోగోలు

ఏయూ మైదానంలో..: విశాఖ విమానాశ్రయం నుంచి ఏయూ మైదానానికి 13 కి.మీ. ఉంటుంది. ప్రధాన మైదానం 13 ఎకరాల్లో ఉండగా, పార్కింగ్‌కు మూడు ఎకరాల వరకు కేటాయించారు. ఇక్కడ 1,100 కార్లు నిలిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 300 మీటర్ల దూరంలో మూడు హెలిప్యాడ్‌లు అందుబాటులోకి తెస్తున్నారు. సదస్సు జరిగే ప్రాంగణానికి మూడు వైపులా ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు ఏర్పాటు చేయనున్నారు.

డబుల్‌డెక్కర్ బస్సుల పునరుద్ధరణ

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా నాలుగు రోజుల పాటు నిలిపివేసిన రెండు డబుల్‌డెక్కర్ బస్సులను శుక్రవారం పునరుద్ధరించారు. దీంతో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఆర్కేబీచ్ నుంచి తొట్లకొండ వరకు బస్సులు రయ్‌మని దూసుకుపోతున్నాయి. రుషికొండ బీచ్‌లో బస్సుల టికెట్ల కౌంటర్ సైతం యథావిధిగా నడుస్తోంది. తుపాను నేపథ్యంలో సాగర్‌నగర్ ఈపీడీసీఎల్ కార్యాలయ సమీప విద్యుత్తు ఛార్జింగ్ కేంద్ర ప్రాంగణంలో డబుల్ డెక్కర్ బస్సులను నిలిపివేశారు.

అధ్యాపకురాలి వేధింపులతో డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య 8లో

MG Great Deals!
UNREGISTERED DEMO CARS

ASTOR-MT | AUTOMATIC
HECTOR DIESEL MT | PETROL AUTOMATIC
GLOSTER- AUTOMATIC
ZS EV ELECTRIC
MG VIZAG
R.K. BEACH
7702384455
7702384444

అయినోళ్ల కోసం 'పెద్ద' వ్యూహం!

- ✦ 'రాజీవ్ స్వగృహ లేఅవుట్'లో మళ్లీ మార్పులు
- ✦ 5.9 ఎకరాలతో భారీ ప్లాట్ ఏర్పాటు
- ✦ తక్కువ ధరకే అప్పగించే యత్నాలు

ఈనాడు, విశాఖపట్నం, న్యూస్‌టుడే, వన్‌టౌన్: నగరానికి నడిబొడ్డున, రుషికొండ బీచ్‌కు సమీపంలో ఎండాడలోని ఏపీ రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ లేఅవుట్‌లో మళ్లీ మార్పులు చేసేశారు. సర్వే నంబరు 16-3, 20-2లో 47 ఎకరాల లేఅవుట్‌లోని స్థలాలను ఏక మొత్తంగా విక్రయించి రూ. వెయ్యి కోట్లు సమీకరించాలని గత వైకాపా ప్రభుత్వం భావించింది. భూములను కొన్ని పెద్ద ప్లాట్లుగా విభజించి నచ్చినోళ్లకు కట్టబెట్టాలని ప్రయత్నించినట్లు అప్పట్లో ఆరోపణలొచ్చాయి. అవి నిజమే అన్నట్లు అనేకసార్లు ఆ లేఅవుట్‌లో మార్పులు, చేర్పులు జరిగాయి. అయినా అమ్ముడవ్వక చిన్నప్లాట్లుగా మార్చి కొన్ని విక్రయించింది. తాజాగా మళ్లీ ఆ లేఅవుట్‌లో మార్పులు చేస్తుండటంపై సందేహాలు రేగుతున్నాయి.

వేలం ఆపి..: గతంలో కేంద్రం ఆధ్వర్యంలోని ఎంఎస్‌టీసీ ద్వారా ఆన్‌లైన్‌లో వేలం నిర్వహించారు. 45 ప్లాట్లలో 20 వరకూ విక్రయించారు. చదరపు గజానికి రూ.60,500లు కనీస ధరగా నిర్ణయించారు. డిమాండ్ నేపథ్యంలో కొందరు గజం రూ.84 వేల వరకు వెచ్చించి కొనుగోలు చేశారు. ఇంతవరకు బాగానే ఉన్నా... ఈ ఏడాది ఆగస్టులో వేలం నిర్వహణ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని 'ఈ-కొనుగోళ్లు' విభాగానికి మార్పు చేశారు. కనీస ధర రూ.75,560గా నిర్ణయించారు. కానీ, మధ్యలోనే ప్రక్రియ ఆపేశారు. అనుకున్న వ్యక్తులకు కట్ట బెట్టడం కుదరదని ఇలా చేసినట్లు చర్చ సాగుతోంది.

లేఅవుట్‌లో ఓ భాగం

అలా కొన్ని కలిపేసి..: ఈ లేఅవుట్‌లోని ఓపెన్ స్పేస్, కొన్ని చిన్న ప్లాట్లు, రోడ్లను కలిపేసి ఏకంగా 5.9 ఎకరాలతో ఓ పెద్ద ప్లాట్‌తో లేఅవుట్‌లో మార్పులు చేశారు. కొన్ని స్థలాలనే కలిపి అకస్మాత్తుగా ఇలా చేయడంపైనా అభ్యంతరాలొస్తున్నాయి. ఇదే స్థలాన్ని చిన్న ప్లాట్లుగా విక్రయిస్తే కార్పొరేషన్‌కు రూ.250 కోట్ల వరకు ఆదాయం వస్తుంది. తక్కువ ధరకే అప్పగించాలనే ఉద్దేశంతోనే మార్పులు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. లేఅవుట్ సవరణకు జీవీఎంసీకి దరఖాస్తు చేయగా తాత్కాలిక అనుమతులు సైతం ఇచ్చేశారు. ఈ ప్రక్రియంతా చకచకా సాగిపోయింది. రాష్ట్రస్థాయిలోని కొందరు కీలక అధికారులు తెర వెనుక చక్రం తిప్పుతున్నట్లు సమాచారం.

ఆ బకాయిలు చెల్లించారా?... 2009లో రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మధ్య తరగతి ప్రజల కోసం అపార్ట్‌మెంట్ల నిర్మాణానికి ఉద్దేశించగా.. దరఖాస్తుల రూపంలో రూ.5,64,80,000 వచ్చింది. కొంతకాలం తరువాత ఈ ప్రాజెక్టును రద్దు చేశారు. దరఖాస్తు రుసుం వెనక్కి ఇస్తామనగా 5,676 మంది దరఖాస్తు చేశారు. తగిన పత్రాలు జత చేసిన 3,311 మందికే డబ్బులు తిరిగిచ్చారు. ఇంకా వేల మందికి ఇవ్వాలి. వారంతా కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు.

పెద్దల తోడ్పాటుతో బాలలు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన నగరంలో శుక్రవారం జరిగింది. చిన్నారుల సృజనాత్మకతను పలువురు ప్రశంసించారు. ప్రముఖ యాంకర్ సుమ తిలకించారు. –6లో

ఓ క్రికెట్ అకాడమీ క్రీడాకారులు విశాఖ ఆర్కేబీచ్‌లో శుక్రవారం కఠోర సాధన చేశారు. ఇసుక తిన్నెలపై వారంతా ఒకరికొకరు పోటీపడుతూ పరుగులు తీస్తుంటే...ఆ సాధనను పలువురు ఆసక్తిగా పరిశీలించారు. – ఈనాడు, విశాఖపట్నం

చుట్టూ అద్దాలు.. ఎన్నెన్నో అందాలు

ఈనాడు, విశాఖపట్నం

ఆర్కేబీచ్‌లోని టీయూ-142 యుద్ధ విమాన ప్రాంగణంలో శుక్రవారం నుంచి 'మాయా ప్రపంచం' అందుబాటులోకి వచ్చింది. ఇందులోని అద్దాల గదుల్లోకి అడుగుపెడితే సరికొత్త అనుభూతి పొందుతారని నిర్వాహకులు చెబుతున్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా
बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
హైదరాబాద్ జోనల్ ఆఫీస్, 3-6-289, 1వ అంతస్తు, కరీమ్ మంజిల్, హైదర్‌గూడ, హైదరాబాద్-500029.
లీజుపై ప్రాంగణం కొరకు ప్రకటన
బ్యాంక్ ఆఫ్ బరోడా, జోనల్ కార్యాలయము, హైదరాబాద్ వారు విశాఖపట్నంలోని గాజువాక ఏరియాలో అన్ని సౌకర్యాలతో తమ శాఖను నెలకొల్పేందుకు సుమారు 1800–2350 చదరపు అడుగుల కార్పెట్ విస్తీర్ణంతో గ్రౌండ్ ఫ్లోర్/అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్ / ఫస్ట్ ఫ్లోర్ లిఫ్ట్ సౌకర్యం కలిగిన యజమానులు/పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్స్ నుండి ఆఫర్లను ఆహ్వానిస్తున్నది.తగినంత విద్యుత్ శక్తితో ప్రాంగణం స్వాధీనముకు సిద్ధంగా ఉండాలి లేదా 3 నెలలలోపు స్వాధీనం చేసుకొనుటకు సిద్ధంగా ఉండాలి.ఈ ఉద్దేశించిన ఆఫర్‌లు పైన తెలిపిన చిరునామాకు 15.11.2025 తేదీలోగా లేదా అంతకు ముందుగా "టెక్నికల్ బిడ్" మరియు "ప్రైస్ బిడ్" రెండు వేర్వేరు సీల్డ్ కవర్‌లలో సమర్పించవలెను. పబ్లిక్ సెక్టార్ యూనిట్స్ / గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్స్‌కు చెందిన ప్రాంగణాలకు ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాల కోసం దయచేసి మా వెబ్‌సైట్: www.bankofbaroda.com లోని టెండర్ల విభాగంలో లాగిన్ అవ్వగలరు. ఎటువంటి కారణాలను చూపకుండానే ఏదైనా ఆఫర్‌ను అంగీకరించడానికి లేదా తిరస్కరించే హక్కు బ్యాంకుకు కలదు.
అప్లికేషన్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం : 15-11-2025 మ॥ 3.00 గం॥ల వరకు.
సం/- జనరల్ మేనేజర్, జోనల్ ఆఫీస్, హైదరాబాద్

ద్వితీయ వర్ధంతి
మంచికి మారుపేరుగా నిలిచి, మా అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసి, ఆకస్మికంగా మా నుండి దూరమై నేటికి (01-11-2025) 2 సం॥ గడిచినను మీ మధురస్మృతులు మరువలేకున్నాము. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...
కీ॥శే॥ డా॥ P.S. సూర్యనారాయణ గారు MBBS
Rtd. DMHO, విశాఖపట్నం జిల్లా
రవి హాస్పిటల్ - అనకాపల్లి
మరణం: 01-11-2023
తమ్ముళ్లు
పతివాడ వెంకటవేణుగోపాలరావు
పతివాడ శ్రీరామ్
పతివాడ పార్థసారథి
చెల్లి: గంటా శ్రీదేవి
మరియు కుటుంబ సభ్యులు

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి
EENADU THE WAY CLASSIFIEDS
ఈనాడు క్లాసిఫైడ్స్
పదవీ విరమణ శుభాకాంక్షలు
జన్మదిన శుభాకాంక్షలు
జయంతి, వర్ధంతి
లీగల్ ప్రకటనలు
అంత్యక్రియలు,
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

మరపురాని ఆటగా.. భావితరాలకు బాటగా!!

- ➡ ఆ పోరాటం...క్రీడాకారిణులకు ఎంతో స్ఫూర్తి
- ➡ మహిళ ప్రపంచకప్ తుదిపోరుపై అందరి దృష్టి

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : మహిళల ప్రపంచకప్ సెమీస్‌లో ఆస్ట్రేలియాను కంగు తినిపించి ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత జట్టు అమ్మాయిలు ఆదివారం జరిగే తుదిపోరులో 'దక్షిణాఫ్రికా'ను నిలువరించి, విశ్వవిజేతలుగా నిలవాలని నగర మహిళా క్రికెటర్లు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాల ప్రపంచకప్ కలను 'హర్మన్‌ప్రీత్ కౌర్' బృందం నెరవేర్చి, మహిళల క్రికెట్‌కు బంగారు బాట వేయాలని విశాఖకు చెందిన జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారిణులు కోరుతున్నారు. ఈ టోర్నీలో ఐదు మ్యాచ్‌లు విశాఖలో జరగడంతో అభిమానుల దృష్టి ఫైనల్ పోరుపై నిలిచింది.

యువ క్రికెటర్లకు అవకాశం... ప్రపంచకప్‌లో భారత జట్టు విజయం సాధిస్తే, దేశంలో ఎంతో మంది యువ క్రీడాకారిణులు క్రికెట్ వైపు మొగ్గు చూపే అవకాశం ఉంటుంది. తద్వారా క్రీడా సౌకర్యాలు మెరుగై, మహిళా క్రికెట్ స్వరూపమే మారిపోతుంది. మెరుగైన స్కోర్, పదునైన బౌలింగ్‌తో దక్షిణాఫ్రికాపై సత్తా చాటొచ్చు. –మహంతిశ్రీ, పెందుర్తి

ఒత్తిడిని జయించాలి

ఒత్తిడిని జయిస్తే, సగం మ్యాచ్ గెలిచినట్టే. సెమీస్‌లో మన జట్టు సభ్యులు అదే సూత్రం పాటించి ఆసీస్‌పై విజయం సాధించారు. ఏళ్ల నాటి కల నెరవేరే సమయం ఆసన్నమైంది. మాలాంటి యువ క్రీడాకారిణులకు ఇలాంటి విజయాలు ఎంతో స్ఫూర్తినిస్తాయి. –అయేషాసింగ్, మధురవాడ

చరిత్రలో నిలుస్తారు..!

మహిళా క్రికెట్‌లో దేశానికి తొలి ప్రపంచకప్ తీసుకొచ్చే జట్టు సభ్యులంతా చరిత్రలో నిలిచిపోతారు. క్రీడాకారిణులు అన్ని విభాగాల్లో మెరుగైన ప్రదర్శన చేస్తే కచ్చితంగా ఫలితం దక్కుతుంది. ప్రస్తుతం భారత జట్టు బలంగానే ఉంది. –షబ్నమ్, విశాఖ

ప్రత్యర్థి ఆట కట్టించాలి: ప్రస్తుతం ఆడుతున్న భారత జట్టు అమ్మాయిలు ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారు. తుది పోరులో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా, ప్రత్యర్థి జట్టు ఆట కట్టించాలి. స్మృతి మంధాన, జెమీమా, హర్మన్‌ప్రీత్ కౌర్ తదితర సభ్యులంతా పట్టుదలతో ఆడితే... కప్పు మన సొంతమవుతుంది. –తన్మయ, పీఎంపాలెం

లోపాలు సరిదిద్దుకుంటే... మూడోసారి ఫైనల్‌కు చేరిన భారత జట్టు ఈసారి కప్పు గెలుస్తుందనే నమ్మకం ఉంది. ఇప్పటి వరకు జరిగిన మ్యాచ్‌ల్లో లోపాలను సరి చేసుకుని, ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే విజయం దరి చేరుతుంది. –హేమ రోషిణి, సుజాతనగర్.

తుపాను బాధితులందరికీ పరిహారం: మంత్రి

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: మొంథా తుపాను బాధితులందరికీ పరిహారం అందిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హోంమంత్రి అనిత చెప్పారు. బంగారమ్మపాలెంలో తుపాను ప్రభావిత ప్రాంతాలను శుక్రవారం పరిశీలించారు. మత్స్యకార కుటుంబాలకు 50 కేజీల బియ్యం, నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. ప్రధాన రహదారిపై బురద నీరు ఉండిపోవడంతో రోజుల తరబడి ఇబ్బందులు పడుతున్నామని, రోడ్డు నిర్మించాలని మహిళలు కోరారు. మురుగు తొలగించి, రోడ్డు, డ్రెయిన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ అధికారులను మంత్రి ఆదేశించారు. బొంది మసేనమ్మ ఇల్లు రెండు నెలల కిందట దగ్ధమవగా పరిహారం అందలేదని, వడిపిల రాజమ్మ పూరిల్లు తుపానుకు కొంతమేర దెబ్బతినడంతో ఆదుకోవాలని మంత్రిని కోరగా.. వారిద్దరికీ ఆర్థిక సాయం అందజేశారు.

బంగారమ్మపాలెంలో దెబ్బతిన్న పూరింటిని పరిశీలిస్తున్న హోంమంత్రి అనిత

ది కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్
H.O. : అక్కయ్యపాలెం, విశాఖపట్నం
మా 37 వ బ్రాంచి ప్రారంభోత్సవ శుభ సందర్భంగా మా సాదర ఆహ్వానము
షీలానగర్ బ్రాంచి ప్రారంభం
ప్లాట్ నెం.101, డో.నెం.6-175/21, గ్రౌండ్ ఫ్లోర్, అయ్యప్ప నిలయం, అయ్యప్పస్వామి గుడి ప్రక్కన, షీలానగర్, విశాఖపట్నం-530012.
ఫోన్: 0891-2946466, మొబైల్: 87120 36137
తేది.01-11-2025 శనివారం
సమయం: ఉ॥ గం॥ 10.45 ని॥లకు
ముఖ్య అతిథి
గౌ॥ శ్రీ పల్లా శ్రీనివాసరావు గారు
శాసనసభ్యులు, గాజువాక నియోజకవర్గం మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు
విశిష్ఠ అతిథులు
గౌ॥ శ్రీ కోన తాతారావు గారు
పర్సన్-ఇన్-చార్జి, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్, విశాఖపట్నం
గౌ॥ శ్రీమతి టి. ప్రవీణ గారు
జాయింట్ రిజిస్ట్రార్ / జిల్లా సహకార అధికారి, విశాఖపట్నం
ఆత్మీయ అతిథులు
గౌ॥ శ్రీ చలసాని రాఘవేంద్రరావు గారు
డైరెక్టర్, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్స్ అండ్ క్రెడిట్ సొసైటీస్ (NAFCUB)
వైస్ చైర్మన్, ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్
గౌ॥ శ్రీ జామిశెట్టి వెంకట సత్యనారాయణమూర్తి (నాని) గారు
చైర్మన్, ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్
గౌ॥ శ్రీ యం. రామకృష్ణంరాజు గారు
చైర్మన్, ది మహారాజా కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్
అందరూ ఆహ్వానితులే
ఇట్లు
కొమ్మారెడ్డి రాంబాబు
చైర్మన్
మరియు పాలకవర్గ సభ్యులు

(c) eenadu

7న వాణిజ్య సముదాయాలకు వేలం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థ జోన్-4 పరిధిలో వాణిజ్య సముదాయాలకు 7న బహిరంగ వేలం వేయనున్నట్లు జెడ్సీ ఎం. మల్లయ్యనాయుడు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. డైక్స్‌ట్యాంక్, జగదాంబ, పాత బస్‌స్టాండు, పద్మానగర్, సూర్యాబాగ్, టీఎస్సార్, అంగడిదిబ్బ వాణిజ్య సముదాయాలు, జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో క్యాంటీన్, రెల్లివీధి అంబేడ్కర్ కల్యాణ మండపం, రెల్లివీధి మార్కెట్లను గుత్తకు ఇవ్వడానికి ఆరోజు ఉదయం 11 గంటలకు జోనల్ కార్యాలయంలో వేలం పాట నిర్వహిస్తామన్నారు.

మహా విశాఖ నగరపాలక సంస్థ

రహదారి అభివృద్ధి ప్రణాళికపై పౌరుల అభ్యంతరాలు / సూచనలు

ఆర్.సి.నెం: 1906/2015/ACP-VI/G1 Dt. 29-10-2025

మహా విశాఖ నగర పాలక సంస్థ, విశాఖపట్నం, కూర్మన్నపాలెం NH-16 జంక్షన్ నుండి దువ్వాడ ఫ్లై-ఓవర్ రోడ్డు ప్రస్తుతం 30'-0" & 60'-0" అడుగుల రహదారిని 100'-0" అడుగుల రహదారిగా సర్వే నెంబర్లు 16/పి to 19/పి, 47/పి to 50/పి, 53/పి, 55/పి to 59/పి, 61/పి, 63/పి to 69/పి, 76/పి, 115/పి to 122/పి కూర్మన్నపాలెం గ్రామము మరియు సర్వే నెంబర్లు 19/పి to 21/పి, 24/పి to 28/పి వడ్లపూడి గ్రామం (కూర్మన్నపాలెం వార్డు), గాజువాక జోన్ రహదారి అభివృద్ధి ప్రణాళిక (RDP) No.11/2015, తేది: 28.09.2015, పొడవు 2.10 కి.మీ.లతో మాస్టర్ ప్లాన్ నోటిఫికేషన్ అనుసరించి అభివృద్ధి పరచుటకు రోడ్డు డెవలప్‌మెంట్ ప్లాన్ రూపొందించుట జరిగినది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు టి.డి.ఆర్. ఆమోదం కొరకు G.O.Ms.No.4 MA&UD, Dated: 09.01.2025, Rule 169, 3(C) నందు ప్రభుత్వం వారు నూతన నిబంధనలు జారీ చేసియున్నారు. సదరు నిబంధనలు ప్రకారము రోడ్డు వెడల్పు చేయుటలో కోల్పోయిన నిర్వాసితులకు టి.డి.ఆర్. ఇచ్చుటకు జతపరిచిన లిస్టు (11 No's.) జి.వి.యం.సి. ప్రధాన కార్యాలయము నందు మరియు జోన్-6, గాజువాక జోనల్ కార్యాలయము నందు మరియు జి.వి.యం.సి. వెబ్‌సైట్ నందు పొందుపరచడం జరిగినది.

కావున ఈ క్రింద లిస్టులో చూపబడిన అభ్యర్థులపై ఏమైనా అభ్యంతరములు / సూచనలు మొదలగునవి జి.వి.యం.సి. ద్వారా ఈ నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుండి 7 రోజులలోపు జి.వి.యం.సి. వారికి తెలియజేయవలెను. అభ్యంతరములు / సూచనలు మొదలగునవి లేనియెడల ఇందుతో జతపరిచిన లిస్టులో చూపిన అభ్యర్థులకు నిబంధనల ప్రకారము టి.డి.ఆర్.లు ఆమోదము తెలుపబడునని తెలియజేయడమైనది.

క్ర. సం.	ఆస్తి పేరు	మునుపటి యజమాని పేరు	ప్రస్తుత యజమాని పేరు	సర్వే నెం	విస్తీర్ణం చదరపు మీటర్లలో	వ్యాఖ్యలు
1	L-56	పొలిమెర రమణ S/o ఆదినారాయణ	పొలిమెర రమణ S/o ఆదినారాయణ	63-21 PART కూర్మన్నపాలెం గ్రామం	30.1	విస్తీర్ణం మార్పు
2	L-56 A	శ్రీమతి మల్లా ప్రశాంతి W/o సంతోష్	శ్రీమతి మల్లా ప్రశాంతి W/o సంతోష్	63-21 PART కూర్మన్నపాలెం గ్రామం	31.77	పేరు & విస్తీర్ణం మార్పు
3	L-58	శ్రీ నల్లా శ్రీనివాసు S/o కొండలరావు	శ్రీ నల్లా శ్రీనివాసు S/o కొండలరావు	63-19 PART కూర్మన్నపాలెం గ్రామం	122.91	విస్తీర్ణం మార్పు
4	L-59	శ్రీ కుప్పల అప్పారావు S/o శ్రీరామచంద్రరావు	శ్రీ మంటా రవి S/o శ్రీరామచంద్రరావు	63-17 PART కూర్మన్నపాలెం గ్రామం	129.71	యజమాని పేరు, సర్వే నెం & విస్తీర్ణం మార్పు
5	R-45A	కర్రి శ్రీనివాసరావు	కర్రి శ్రీనివాసరావు S/o పోతురాజు	63-23 & 63-24 PART	47.3	సర్వే నెం మార్పు
6	R-45C	శ్రీమతి కర్రి పైడమ్మ	1) శ్రీమతి కర్రి పైడమ్మ W/o (లేటు) రాముడు 2) శ్రీ కర్రి దేముడు S/o రాముడు 3) శ్రీ కర్రి శ్రీరాములు S/o రాముడు 4) శ్రీ కర్రి శ్రీనివాసు S/o రాముడు 5) శ్రీ కర్రి సింహాచలం S/o రాముడు	63-23 PART కూర్మన్నపాలెం గ్రామం	88.45	పేరు, సర్వే నెం & విస్తీర్ణం మార్పు
7	R-45D	శ్రీమతి కర్రి అప్పల నరసమ్మ	1) శ్రీమతి కర్రి అప్పల నరసమ్మ W/o (లేటు) మహాలక్ష్మి 2) శ్రీ కర్రి పెంటయ్య S/o (లేటు) మహాలక్ష్మి 3) శ్రీ కర్రి అప్పారావు S/o మహాలక్ష్మి	63-23 PART కూర్మన్నపాలెం గ్రామం	24.43	పేరు & సర్వే నెం మార్పు
8	R-59	గండ్రేటి శారద	శ్రీ శిరీష్ గండ్రేటి S/o (లేటు) రామారావు	65-1B PART కూర్మన్నపాలెం గ్రామం	46.82	పేరు & సర్వే నెం మార్పు
9	L-15	శ్రీ మహమ్మద్ అనీస్ పర్వేజ్ S/o నయాముల్ హుదా	శ్రీ మహమ్మద్ అనీస్ పర్వేజ్ S/o నయాముల్ హుదా	119-8 PART కూర్మన్నపాలెం గ్రామం	99.13	
10	R-33	శ్రీ కర్రి కనకరాజు	1) శ్రీ కర్రి కనకరాజు S/o అప్పన్న 2) శ్రీ కర్రి మహాలక్ష్మి	116-3F PART కూర్మన్నపాలెం గ్రామం	76.08	పేరు, సర్వే నెం & విస్తీర్ణం మార్పు
11	R-35	శ్రీ కర్రి నూకరాజు	1) శ్రీ కర్రి సూర్యవెంకట ప్రసాద్ S/o నూకరాజు 2) శ్రీ కర్రి పరదేశి నాయుడు S/o నూకరాజు	116-3F PART కూర్మన్నపాలెం గ్రామం	73.73	పేరు & సర్వే నెం మార్పు

కమీషనర్, జి.వి.యం.సి

ఈనాడు, విశాఖపట్నం

కొంత ప్రోత్సాహం... కొండంత ఉత్సాహం

■ కళాత్మక వస్తువుల ప్రదర్శనలో భళా
■ పెద్దల తోడ్పాటుతో బాలల నిర్వహణ

పిల్లల్లో సృజనాత్మకతను ప్రోత్సహిస్తే నచ్చిన రంగాల్లో మరింతగా రాణిస్తారు. వారి కళల ప్రదర్శనకు ఒక వేదిక కల్పిస్తే అద్భుతంగా నైపుణ్యాలు ప్రదర్శిస్తారు. అలా తల్లిదండ్రుల సహకారంతో కొందరు చిన్నారులు వారి ఆలోచనలకు పదును పెట్టి విభిన్న రకాల వస్తువులు తయారు చేస్తున్నారు. వాటిని నగరంలో శుక్రవారం ప్రదర్శించగా వీక్షకులు ప్రశంసలు కురిపించారు. చిన్నారుల సృజనాత్మకతను మెచ్చుకున్నారు. 'యంగ్ ఇండియా వైజాగ్' ఆధ్వర్యంలో 'ఎంటర్‌ప్రైజింగ్ భారత్ మేళా'లో వారి ఉత్పత్తులకు చోటు కల్పించారు. ప్రముఖ వ్యాఖ్యాత సుమ పాల్గొని పలువురితో ముచ్చటించారు.

బాలలతో మాట్లాడుతున్న వ్యాఖ్యాత సుమ

పూసలు తెచ్చి.. రంగులద్ది

మా పేర్లు అర్జున్, ఆరియా. స్నేహితులం. ఆరో తరగతి చదువుతున్నాం. చేతికి ధరించే బ్రాస్‌లెట్స్, బుక్ మార్క్‌ను విభిన్నంగా తయారు చేశాం. భారత్ మేళాలో ప్రదర్శించేందుకని మూడు రోజులు ముందుగా మార్కెట్‌కు వెళ్లి పలు రకాల పూసలు, కార్డులు తీసుకొచ్చి వాటికి రంగులద్ది అందంగా తీర్చిదిద్దాం. బుక్ మార్క్స్‌ని మార్వెల్, సూపర్ హీరో చిత్రాలు, మంచి పదాలతో తయారు చేశాం. సీ బ్రీజ్, సిల్వర్ స్ట్రోమ్, డ్రీమీ స్కైస్, బ్లూ హారిజన్, పింక్ చార్మ్, సన్నీ బ్లూమ్, హ్యాపీ వైబ్స్ పేర్లతో ఆకర్షణీయంగా వాటిని ప్రదర్శించాం. మొదట్లో అందరితో మాట్లాడడానికి కాస్త ఇబ్బంది పడేవాళ్లం. ఇప్పుడు సరదాగా మాట్లాడేస్తున్నాం.

జిగేల్‌మనే త్రీడీ బొమ్మలు

'నేను రెండో తరగతి చదువుతున్నా. మా అమ్మ పేరు సౌజన్య. మేం ఇటీవల అమెరికా వెళ్లాం. అక్కడ రోడ్లపై విక్రయించే కొన్ని వస్తువుల గురించి అమ్మను అడిగితే అవి త్రీడీ ఉత్పత్తులని చెప్పగా..మనమూ ఇంట్లో చేద్దామని అడిగా. ఒక చిన్న త్రీడీ యంత్రం కొని.. అమ్మ కొన్ని తయారు చేసింది. నేను కొన్ని నేర్చుకొని తయారు చేశా. మా స్టాల్‌లో త్రీడీ ముద్రణతో చేసిన కీచైన్లు, అయస్కాంతాలు, బొమ్మలు, లోగోలు ఏర్పాటు చేశాం. అందరూ వచ్చి ఆసక్తిగా గమనిస్తుంటే భలే అనిపించింది' అని అలిస్యా సంతోషంగా చెప్పింది.

ఇదీ లక్ష్యం: నేటి బాలలు చాలామంది మార్కెట్‌కు వెళ్లి వస్తువులు కొనుగోలు చేయాలంటే తత్తరపాటుకు గురవుతారు. వస్తువులు, డబ్బుల విలువ సరిగ్గా తెలియదు. వాటి కొనుగోలుకు నిరీక్షించి విసిగిపోతుంటారు. అలాంటి పరిస్థితులనుంచి వారిని బయటకు తెచ్చి...నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు ఈ ప్రత్యేక మేళాలు దోహద పడ్డాయంటున్నారు.

నా ఆసక్తి గుర్తించి..

నా పేరు సాన్వి, అమ్మ సియా. నేను ఒకటో తరగతి చదువుతున్నా. నాకు కాగితాలతో ఆర్ట్ చేయడమంటే ఇష్టం. పడవలు, పువ్వులు చేస్తుంటా. నా ఆసక్తి గుర్తించిన అమ్మ నాతో భిన్నంగా ఏమైనా చేయిస్తే బాగుంటుందని గిఫ్ట్ బ్యాగులు, కవర్లు ఆకర్షణీయంగా చేయించారు. నేను వాటిని మడతపెట్టి ఇస్తే వాటికి పూసలు, కాగితం పువ్వులు అంటించి సహకరించారు. వాటిని అందరికీ చూపించి అమ్మడం భలే సరదా అనిపించింది. చేసిన వాటిల్లో దాదాపు అన్నీ అమ్ముడయ్యాయి. దీని కోసం నెల రోజుల నుంచి కష్టపడ్డాం.

అమ్మ చేసినవి..

నా పేరు త్రిధ. నేను ఒకటో తరగతి చదువుతున్నా. అమ్మ చేతితో అందంగా తయారు చేసిన కళాకృతులను అమ్మిపెడుతున్నా. నూలుతో పువ్వులు, బొమ్మలు ఎంతో ఆకర్షణీయంగా చేశారు. వాటి గురించి వచ్చిన వారికి వివరించి కొనాలని కోరాను.

వీసెజ్ రెండో త్రైమాసికంలో 4.34 శాతం వృద్ధి రేటు నమోదు

కూర్మన్నపాలెం(దువ్వాడ), న్యూస్‌టుడే: దువ్వాడ వీసెజ్ పరిధిలోని పరిశ్రమలు 2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 4.34 శాతం వృద్ధి రేటు సాధించినట్లు వీసెజ్ డెవలప్‌మెంట్ కమిషనర్ ముప్పాళ్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో జులై-సెప్టెంబరు (రెండో త్రైమాసికం) మధ్య రూ.58,505 కోట్ల ఎగుమతులు నమోదైనట్లు పేర్కొన్నారు. సేవా రంగంలో రూ.43,871 కోట్లు, వస్తు రంగంలో రూ.14,634 కోట్ల ఎగుమతులు జరిగాయన్నారు. రెండో త్రైమాసికంలో తెలంగాణ రాష్ట్రంలో 3, ఆంధ్రప్రదేశ్‌లో రెండు కొత్త సెజ్ యూనిట్ల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. ఇవి రూ.467.5 కోట్ల పెట్టుబడితో 1032 మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని పేర్కొన్నారు. గడచిన అర్ధ సంవత్సరం (ఏప్రిల్-సెప్టెంబరు)లో రూ.1,17,050 కోట్ల మేర ఎగుమతులు జరిగాయన్నారు. వీటిలో సేవా రంగంలో రూ.86,636 కోట్లు, వస్తు రంగంలో రూ.30,414 కోట్ల ఎగుమతులు సాధించినట్లు వివరించారు. గత ఏడాదితో పోలిస్తే 7శాతం వృద్ధి నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు.

మహారాజశ్రీ 11వ అదనపు జిల్లా జడ్జి కం స్పెషల్ జడ్జి ఫర్ ఎస్.సి. & ఎస్.టి. కేసుల న్యాయస్థానము, విశాఖపట్నం
E.P.No.733/2024 IN O.S.No.173/2017
Between:
Sri Alla Panduranga Rao ... Decree Holder
And :
Sri Medisetty Venkata Maheswara Rao ... Judgement Debtor
బహిరంగ వేలం ప్రకటన
ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించిన షెడ్యూల్ దాఖలా ఆస్తిని శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము తేది. 17.11.2025 ఉదయం గం.10.30.ని.లకు బహిరంగంగా వేలం వేయుటకు జారీ చేసినందున వేలంలో పాల్గొనదలచినవారు పై కోర్టు వారి ముందు తేది. 17.11.2025 ఉదయం గం.10.30.ని.లకు మొదలుకొని సాయంత్రం గం.5.00.ని.ల మధ్య కాలంలో వేలం జరుగును. కావున ఆసక్తిగలవారు స్వయంగా హాజరై వేలంలో పాల్గొనవచ్చునని మనవి.
క్రయాస్తి వివరము: All that house site of an extent of 295.13 sq yds together with house covered by S.No.58/2, Patta No. 130 of Jayanthivari Agraharam, Kothavalasa Village, Bheemunipatnam Mandal, Anandapuram Sub-Registry limits Visakhapatnam District and bounded as follows: EAST: Land belongs to Narasinga rao; SOUTH: Land belongs to Bora Somayya; WEST: Road; NORTH: Basement of Muddada Rambabu
కోర్టు ఫీల్డ్ అసిస్టెంట్ గారి ఉజ్జాయింపు విలువ : ₹.60,26,950/-
డిక్రీ హోల్డర్ గారి ఉజ్జాయింపు విలువ : ₹.50,00,000/-
జెడిఆర్ గారి ఉజ్జాయింపు విలువ : Nil
వేలం తేది: 17.11.2025
తదుపరి వాయిదా Hg: 01.12.2025
ఇంకను వివరములు తెలియవలసి ఉన్న క్రింద తెలిపిన డిక్రీ హోల్డర్ గారి న్యాయవాది గారిని కలిసి పూర్తి వివరములు తెలుసుకొనవచ్చును.
వేలం తేది : 17.11.2025 Hg: 01.12.2025
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
M.ARUNA SREE, ADVOCATE
Visakhapatnam. Cell: 9441356671
AP2152/95

'ఉక్కు మనిషి' సేవలు మరువలేనివి

సర్దార్ పటేల్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న జడ్పీ సిబ్బంది

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఉక్కు మనిషి, ఆధునిక భారత దేశం నిర్మాణానికి కృషి చేసిన సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ సేవలు స్ఫూర్తిదాయకమని జడ్పీ సీఈఓ పి.నారాయణ మూర్తి అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్తు కార్యాలయంలో సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సర్దార్ పటేల్ పట్టుదల, దార్శనికత అనుసరణీయమని నారాయణమూర్తి అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో జడ్పీ ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి కె.రాజ్‌కుమార్, ఏపీ పీఆర్‌ఈఎంఏ అధ్యక్షుడు సత్తిబాబు, ఏపీ ఎన్‌జీజీఓ సంయుక్త కార్యదర్శి ఎ.మన్‌మోహన్, పరిపాలనాధికారి డి.మంజువాణి, ఉద్యోగులు పీవీవీఎన్.మూర్తి, నరసింహమూర్తి, అమ్మాజీ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అవినీతి రహిత ప్రజాసేవకు ప్రాధాన్యం

మాట్లాడుతున్న అనిశా డీఎస్పీ బీవీఎస్ఎస్.రమణమూర్తి

కార్పొరేషన్, న్యూస్‌టుడే : ప్రతి ఉద్యోగి అవినీతి రహిత ప్రజాసేవకు ప్రాధాన్యం ఇవ్వాలని అ.ని.శా. డీఎస్పీ బీవీఎస్ఎస్.రమణమూర్తి సూచించారు. 'నిఘా వారోత్సవాలు-2025' నేపథ్యంలో శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రమణమూర్తి మాట్లాడుతూ... ఏ సంస్థలో అయినా, ఒక్క ఉద్యోగి చేసే తప్పు మొత్తం సంస్థపై ప్రభావం చూపుతుందన్నారు. ఉద్యోగులు అవినీతికి దూరంగా ఉంటూ, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ కార్యదర్శి బీవీ.రమణ, డీసీఆర్ సత్తారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్
ఈ క్రింది చిట్ గ్రూపులు మా అనకాపల్లి బ్రాంచి వద్ద లభించును

చిట్ గ్రూపు	వ్యవధి నెలల్లో	నెలవారీ వాయిదా	చిట్ విలువ
LT V	50	1,00,000	50,00,000
LT D	50	50,000	25,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
LT A	50	3,000	1,50,000
FT N	40	12,500	5,00,000

తదుపరి వివరాల కొరకు బ్రాంచి మేనేజర్ శ్రీ ఎం. సుధీర్ గారిని సంప్రదించగలరు.
మొబైల్ నెం.లు 80082-46969, ల్యాండ్‌లైన్: 08924-224988

టీయూ-142 మ్యూజియం మరింత ఆకర్షణగా..!

ఆవరణలో 'మాయా వరల్డ్' ప్రారంభం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఆర్కేబీచ్‌లోని టీయూ-142 మ్యూజియం మరింత ఆకర్షణగా మారింది. ఆవరణలో ఏర్పాటు చేసిన మాయా వరల్డ్‌ను శుక్రవారం వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా ఇక్కడ మాయా వరల్డ్ ఏర్పాటు చేశామన్నారు. పర్యాటకులకు ఇది అద్భుత అనుభూతిని ఇస్తుందన్నారు. ప్రసిద్ధి చెందిన ఇమాజిన్ రూమ్స్ తరహాలో వీటిని రూపొందించామన్నారు. విద్యుత్ లైట్లు, అద్దాలు, మిర్రర్ రూమ్స్, స్పేస్ గెలాక్సీ, ఫ్లవర్ గార్డెన్ థీమ్, డ్రీమ్ స్కేప్, మ్యాజికల్ ఫారెస్టు తదితర అంశాలు సందర్శకులను ఆశ్చర్యానికి గురి చేస్తాయన్నారు. ఫొటో షూట్లు, రీల్స్, సెల్ఫీలు, వీడియోలకు అనువైన ప్రాంతమన్నారు. వీఎంఆర్డీఏ జాయింట్ కమిషనర్ కె.రమేష్, ఈఈ దుర్గాప్రసాద్, డీఈ మూర్తి, మాయా వరల్డ్ నిర్వాహకులు కెప్టెన్ ఎన్.ఆర్.కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మాయా వరల్డ్‌ను ప్రారంభిస్తున్న వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్

14, 15 తేదీల్లో భాగస్వామ్య సదస్సు

★ అధికారుల సమన్వయం కీలకం ★ ఏర్పాట్లపై సమీక్షించిన కలెక్టర్

వన్‌టౌన్, న్యూస్‌టుడే : వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాల సాధనలో భాగంగా 14, 15 తేదీల్లో ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించే భాగస్వామ్య సదస్సును విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ హరేంధిరప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్‌లో జీవీఎంసీ, రెవెన్యూ, పోలీసు అధికారులతో సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించారు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు, దేశ, విదేశాలకు చెందిన వివిధ సంస్థల ప్రతినిధులు దాదాపు 3 వేల మంది హాజరవుతారని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రముఖులకు ప్రొటోకాల్ పాటించాలని, ఎయిర్‌పోర్టు, రైల్వేస్టేషన్ల వద్ద ప్రత్యేక హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేయాలన్నారు. అతిథులకు సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలకాలన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ, డెలిగేట్స్‌కు కిట్ల అందజేత, పాసుల జారీ సజావుగా సాగాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న నగర సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సమావేశంలో జేసీ మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

ఆర్టీసీలో 'పొరుగు సేవల'కు ఆహ్వానం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : ఆర్టీసీ ఉద్యోగులకు త్వరలో ఉద్యోగోన్నతి కల్పించనున్న నేపథ్యంలో భారీగా చోదకులు, శ్రామికుల పోస్టులు ఖాళీ అవుతున్నాయని ఆర్ఎం బి.అప్పలనాయుడు తెలిపారు. ఆయా ఖాళీలను పొరుగు సేవల పద్ధతిలో భర్తీ చేస్తామన్నారు. ఐటీఐ చదివి, హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వారు, ఆర్టీసీలో అప్రెంటీస్ పూర్తి చేసిన వారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	116	110
లైవ్	143	130
డ్రెస్డ్	207	230
స్కిన్‌లెస్	236	240

EENADU e Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి ఆదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

PEOPLE CARE

OLD AGE HOME

గోల్డెన్ హోమ్ & హాస్పిటల్ Ex. ఆర్మీ డాక్టర్లచే 1979 నుండి 'సీ' వ్యూ, ఏ.సి, గార్డెన్, ఫిజియో, Wifi రుషికొండ, మారికవలస. ఫోన్: 9248445591

శ్రీనిజ ఓల్డ్ ఏజ్ హోమ్: వృద్ధులకు, పేషెంట్లకు ఏసీ, నాన్ ఏసి రూములతో రిటైర్మెంట్ హోమ్స్, ఇంటి వద్దకే సేవలు. రామాటాకీస్. 8919106992, 9059595022

REAL ESTATE

FLAT FOR SALE

GAJUWAKA

Flats for Sale Sramikanagar 2&3 BHK 1400 SFt. with Car Parking East & West Facing. Gajuwaka 9948700138, 8143251873.

KURMANNAPALEM

3 BHK 1223 Sft S/W Facing with Cupboards Lift Car Parking 3 Yrs old Vadlapudi Nr. Sivalayam VEPZ Road. ✆ 9949701827.

MADDILAPALEM

3BHK 1450 Sft 2nd Flr Fully Furnished 1 Car Parking & Bike Parking Nr. Krishna Clg. HB Colony Road. Cell: 9866223374.

PENDURTHI

2 BHK 1000 Sft & 3 BHK 1260 Sft, Near Police Station, Pendurthi Centre, Zudio Backside. Contact: 8886216096, 9393108858.

SEETHAMMADHARA

Rs.6999/Sft Luxury 3BHK 2450 Sft New Flat. North East Facing. 100% Vastu, Lift, Generator, 2 Parkings. Ph: 7893126804

GENERAL

MVP కాలనీలో 3BHK ఫ్లాట్, సాగర్‌నగర్ మరియు PM పాలెంలో 2BHK ఫ్లాట్ బ్యాంక్‌లోన్ సదుపాయంతో అమ్మకం. ✆ 8686997700.

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

North East Corner House for Sale (Cellar+G+1) in 121 SqYds can get 24K Rent Excellent Property at Atpm. ✆ 9885824528.

DWARAKANAGAR

HOUSE FOR SALE
Independent 3 Floor House for Sale
at DWARAKANAGAR
1st Lane extension
80x48=426 Sqyds.
North facing. Getting Rents> 1.5 Lakhs/M.
Ph: 7981324370

MVP COLONY

Independent House for Sale – MVP Colony, Vizag Prime Area! 2 BHK x 2 (Back-to-Back), 280 Sq.Yds, North Facing, 5th House from Main Road, Near More Supermarket, Sector 11. Price Rs.1,45,000/Sq.Yd - negotiable. Ph: 99868 27897, 98801 56834

LAND FOR SALE

SIMHACHALAM

Fast appreciating Sontyam Regd layout plot 267 sqyd West facing NE corner Ex - HPCL. ✆ 9985509640

PLOT FOR SALE

ANANDAPURAM

Google Data Center @ Taruluvada (IT-HUB) Premium Plots 40 & 60ft Roads Meni-Rest & Swimming Pool Bank Loan. ✆ 8309646918.

ఆనందపురంకి అతి చేరువలో గూగుల్ డేటా సెంటర్‌కి కేవలం 5KM దూరంలో VUDA అప్రూవల్ ప్లాట్స్ బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకం. 9951611123.

ATCHYUTAPURAM

అచ్యుతాపురం, రాంబిల్లి మండలం, హరిపురం గ్రామంలో సువర్ణభూమి వెంచర్‌లో 244.44 గజముల స్థలము అమ్మకమునకు గలదు. సంప్రదించండి. K.M.G. శర్మ ✆ 9849297148.

BEACH ROAD

167, 183, 200 SqYds E/F in New Layout -VUDA Approved the Golden Beach Phase-II, Very near to Beach Road. ✆ 7989142262.

BHOGAPURAM

గోల్డ్ ఆఫర్
భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ దగ్గర్లో న్యూ వెంచర్ లాంచింగ్ సందర్భంగా VMRDA గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్‌లో 500 చ॥గ॥లు కొనుగోలుపై రూ. 2 లక్షలు మరియు 100 చ॥గ॥ కొనుగోలుపై రూ. 1 లక్ష విలువైన గోల్డ్ గిఫ్ట్‌గా పొందండి. డైరెక్ట్ కస్టమర్లు మాత్రమే సంప్ర॥
✆7330811149

VMRDA అప్రూవ్డ్ Plots భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ దగ్గర & VSP-VZM రోడ్ జనాడ జం॥ దగ్గర రెసిడెన్షియల్ ఏరియాలో స్పాట్ రిజిస్ట్రేషన్ / బ్యాంక్‌లోన్ ఫెసిలిటీతో సేల్ ✆ 7995105369.

KAPULUPPADA

Kapuluppada Chepaluppada Nr. Blue Marine Villas 400 & 534 VUDA, Nidigattu Harbrcity Layout Nr. 500 & 580 Pvt. ✆ 8822909999.

RUSHIKONDA

PLOT FOR SALE
OUT RIGHT
1280 Sq.Yards
Two side Roads, N/W,
Near SAGAR NAGAR Beach. No Mediators
✆ 9866672512 9705614488

SABBAVARAM

సబ్బవరం 'లా' యూనివర్శిటీ దగ్గర NADజం॥కు 23కి.మీ. పంచాయతీ అప్రూవ్డ్ ల్యాండ్ కన్వర్షన్ బిట్లు E&W/F స్పాట్ ర.జి॥ స్పెషల్ ఆఫర్‌తో 9550666109.

GENERAL

584 Sq. Yds Site Main Road Facing (East Facing) Padmanabham mandalam Visakhapatnam. 9440210525, 8919005758.

హైవే ఫ్లాట్ అమ్మకానికి 94 చదరపు గజాలు / 846 చదరపు అడుగులు, కోష్ట గ్రామం, రణస్థలం మండలం, శ్రీకాకుళం జిల్లా. NH-16 వైజాగ్ – శ్రీకాకుళం హైవే పక్కన. Call: 9993097999

పినగాడికి 6KM దూరంలో చంద్రయ్యపేట ఊరిలో ఇల్లు స్థలాలు అతి తక్కువ ధరలో లభించును. చ॥గ॥ 5,999/- మాత్రమే. Contact: 8465960148.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

5000 చ॥గ॥ కమర్షియల్ బిట్ అమ్మకము 200ft మెయిన్ రోడ్డు ఫేసింగ్ విజయనగరం బైపాస్ రింగ్ రోడ్డు నందు. C:9848155578.

LEASE/ RENT

GENERAL

Rent/Lease @ MVP Colony, Sec-11, VSP. 6300 Sft & 16,500 Sft Suitable for Colleges, MNC Etc. Ph: 9849120130, 9848065402

PROPERTY FOR SALE

GENERAL

Urgent Sale Brand New 4 Star FC Hotel 27 Cr Tourism Hotspot Alleppey Kerala. ✆ 7034608000, 8848252330.

TO LET

BEACH ROAD

2BHK Independent House, 24Hrs water @ East point Colony, Chinnawaltair Rent @ 13000 PM (negotiable). Contact: 9290011379, 7093311469.

Rent: 4 B/R with attached bathrooms, sea view, 3,100 sft apt with 3 car parkings at Pandurangapuram. Ph: 9246675860

JAGADAMBA

3BHK, F.No:304, VishnuSurya Prabha Paradise KGH UpRoad, Nr. Jagadamba Mosque, Vizag. Residence Purpose. 9849544287, 9908035477

SEETHAMMADHARA

1600Sft. 3BHK Flat, Lift, CP, Cupboards, asper Vastu, CCCameras. 24Hrs. Wtr. Power @ Main Rd, Sitammadara. 8897693206, 9290663125

COMMERCIAL

GENERAL

4600 sft Commercial Property for Long Lease Ground and First Floors (2300 sft Carpet Area each Floor) Opposite 3 Town PS, Peda Waltair Main Road. Con: 9849688299

SECOND SALE

మిదున్ ఏజన్సీ, కొనబడును: పాత A/Cలు, సెంట్రల్ A/Cలు, ఇన్వర్టర్, బ్యాటరీలు, ఫ్రిజ్, వాషింగ్‌మిషన్స్, ఫర్నిచర్, ఆన్‌లైన్ UPSలు కొనబడును. Cont:6309745364

JOBS

Wanted Accounts Manager(M) Having Knowledge in Tally (People who Mailed before need not apply). E-Mail: info@premcoals.in

Wanted Receptionist. Age: 35 Years below at the Advanced Dental Care Center, Lawsonsbay Colony, Beach Road, Near Waltair Depot. Ph No: 9642544334, 08912564334.

Wanted Delivery boys (Part Time) for Dental Lab Service. Contact Ph: 9490123845 Visakhapatnam.

Wanted Technicians (Field Job) Qua: 10th + ITI. Ph: 9246613966.

Walk- In Interview. A well Reputed Company required * Chief Managers: M/F, Qlf: Retd. LIC/Railway, Banking Sector Persons. Yearly Package: 20 Lakhs. * Client Supporting Managers: Only Female. Age: 35+, Any Degree. Yearly Package: 15 Lakhs. Int On: 1st & 2nd- Nov-25. Ph: 7330811149.

WANTED
BTAH, Gajuwaka, Vizag.
1. ELECTRATION DC Experience : 5 years
2. KAMANI MESTRY Experience : 5 years
3. MECHANICS Experience : 5 years for dumpers
4. MECHANICS Experience : 5 years For Wheel Loaders & Excavators
5. WORK SHOP (Incharge) For Dumpers Experience : 5 years
6. SUPERVISORS Experience : 3 years
7. OPERATION INCHARGE Experience : 5 years
8. STORE INCHARGE Experience : 5 years
9966228132

WANTED COMPUTER OPERATORS (FEMALE ONLY)
Qualification: Any Degree
Interview Date : 02-11-2025 (Sunday)
Timings: 9.30 AM to 6.00 PM
Salary : Rs.18,000/-
@ WELCARE PHARMA, D.No. 39-26-5/7, 1st Floor, Rajeev Nagar, Marripalem, Vizag.
88978 57239 96189 84239

ప్రముఖ కార్పొరేట్ సంస్థకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్. Rtd, VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. ✆ 9704480659.

ప్రముఖ కార్పొరేట్ సంస్థకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్. Rtd, VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. ✆ 9701719746.

ప్రముఖ పేరుపొందిన కంపెనీలో పనిచేయుటకు రిటైర్డ్ పర్సన్స్ / హౌస్‌వైఫ్స్ టెలీకాలర్స్ M/F కావలెను. స్త్రీలకు ప్రాధాన్యత కలదు. సంప్ర॥ 7330799416.

33KV లైసెన్స్ ఉన్న డిప్లమో, బి.టెక్ అభ్యర్థులు 2 సం॥ ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ నందు అనుభవం ఉన్నవారు HPCL నందు కావలెను. ✆ 9676618389.

వాలెట్ డ్రైవర్స్ కావలెను. డాబాగార్డెన్స్, జగదాంబ ఏరియాలకు. జీతము: 18,000/- చేతికి. 10 గం॥ డ్యూటీ. వయస్సు: 22-55. సంప్ర॥ AKFA ట్రేడింగ్ & సర్వీసెస్. Ph.: 9603216460/ 6301352727.

Restaurant Waiter Jobs కొరకు బాయ్స్&గర్ల్స్ కావలెను. ఇంటర్వ్యూ: హోటల్ విన్సర్‌పార్క్, KGH ఎదుట,వైజాగ్. బాయ్స్‌కు వసతి భోజనం. 9849581868

"MR సమోసా" కంపెనీ కంచరపాలెం నందు వర్కు చేయుటకు అకౌంటెంట్ & మార్కెటింగ్ పర్సన్స్ కావలెను ఇంటర్వ్యూ:శనివారం & ఆదివారం ఉ: 11గం to 4pm. Cont: 7989548665.

ప్లంబింగ్ వర్క్స్, RO వర్క్స్, వాటర్ సాఫ్ట్‌నర్ వర్క్స్ తెలిసిన అభ్యర్థులు కావలెను. శాలరీ up to 20K సంప్రదించండి. 7675873076.

షీలానగర్, గాజువాక, గంట్యాడలో ఉన్న టీటైమ్‌లో మిల్క్‌షేక్, జ్యూస్ మాస్టర్స్, టిఫెన్, బజ్జి మాస్టర్స్, మహిళా హెల్పర్స్ కావలెను. జీతం: 12K- 15K. ✆ 7981077332.

స్టేట్‌బ్యాంక్ లైఫ్‌లో సీతమ్మధారలో అడ్వైజర్స్ నియామకం అర్హత 10th, 30సం॥ ఆపైన రిటైర్డ్ ఎంప్లాయిస్ చిట్‌ఫండ్స్ గృహిణులు రియల్ ఎస్టేట్ ఏజెంట్స్‌కు అవకాశం. 7989349476.

ఫైనాన్స్ కంపెనీలో పనిచేయుటకు రికవరీ & ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్, సిస్టమ్ ఆపరేటర్స్ M/F కావలెను. మంచి జీతం +ఇన్సెంటివ్స్. 8019250190, 8885066228

ఫైనాన్స్ రంగంలో అనుభవం గల వైజాగ్ బ్రాంచ్ కొరకు వైజాగ్‌సిటీ, అనకాపల్లి, గాజువాక, చోడవరం, నర్సీపట్నం ఏరియాలలో పనిచేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్, ఆఫీస్ స్టాఫ్ కంప్యూటర్ నాలెడ్జ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం+ ఇన్సెంటివ్స్+TA. రాఘవ ఆటో ఫైనాన్షియర్స్, దొండపర్తి. 7680880513, 9100902198, 9100980842

MARKETING/ SALES

Wanted B2B Field Sales Person / Exp 3yrs / Must Have Own Bike / Very Good Salary / Contact - 9133444292

SECURITY GUARDS

సెక్యూరిటీగార్డ్స్:- ఆటోనగర్, మోదవలస, పెందుర్తి ఏరియాలలో అనుభవం ఉన్న గార్డ్స్ కావలెను. అర్హత: 10th, 8గం॥ డ్యూటీ. వయస్సు: 25-45 ✆ 9440387815.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ స్క్రీన్-1
మాస్ జాతర
స్క్రీన్-2
కె ర్యాంప్

పెందుర్తి

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పెందుర్తి, న్యూస్‌టుడే: చినముషిడివాడ 33/11కేవీ ఉపకేంద్రం పరిధి 11కేవీ లక్ష్మీనగర్ ఫీడర్‌పై చేపట్టే మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని జోన్-3 ఈఈ సింహాచలంనాయుడు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కిశోర్ లేఅవుట్, పీఎఫ్ కాలనీ, రిజిస్టర్ కార్యాలయం ప్రాంతం, ఎస్సీ, బీసీ కాలనీ, చాణక్య నగర్, కంపరవీధి, సావిత్రినగర్, తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు.

తుప్పల మధ్య అసంపూర్తిగా ఉన్న ఈత కొలను

ఏడేళ్లు.. పూర్తికాని పనులు

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే : జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ వుడా కాలనీలో 2018లో చేపట్టిన ఈతకొలను నిర్మాణ పనులు నేటికీ పూర్తి కాలేదు. ఏడేళ్ల కిందట రూ.2 కోట్ల వీఎంఆర్‌డీఏ నిధులతో కొలను నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ప్రాథమిక పనులు చేపట్టి, ఆ తర్వాత అసంపూర్తిగా వదిలేశారు. అనంతరం వైకాపా ప్రభుత్వం అధికారంలో రావడంతో కొలను నిర్మాణాన్ని పట్టించుకున్న నాథుడే కనిపించలేదు. ప్రస్తుతం నిర్మాణ ప్రదేశంలో తుప్పలు పెరిగిపోయి, విషపురుగులు సంచరిస్తున్నాయి.
● అయితే ఆదివారాలు, సెలవు రోజుల్లో స్థానిక పిల్లలు కొందరు అక్కడే ఆటలు ఆడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈత కొలను ప్రాంగణాన్ని క్రీడా ప్రాంగణంగా మార్చితే ప్రయోజనం ఉంటుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ సమస్యపై అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే: ?: శానాతివానిపాలెం సుందరశ్యాం కాలనీలో 1బీ/6/1/2 స్తంభం వీధి దీపం రెండు నెలలుగా వెలగడం లేదు. – విశ్వేశ్వరరావు ✓: మరమ్మతులు చేయిస్తాం. – హరిబహదూర్, ఏఈ, జోన్–8

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ గ్రామంలో బస్ షెల్టర్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. – రమణ. ✓: సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. – మురళీధర్ పట్నాయక్, పంచాయతీ కార్యదర్శి, పరవాడ.

మ్యాన్‌హోల్‌పై పలక ఏర్పాటు

స్పందనకు వందనం



పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం గొర్లెవానిపాలెం జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్ మూత శిథిలమై, స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. ఎంపీడీవో రమేశ్‌నాయుడు, పంచాయతీ కార్యదర్శి తరుణశ్రీ ఆధ్వర్యంలో మ్యాన్‌హోల్‌పై సిమెంట్ పలక ఏర్పాటు చేయించారు.

గోతుల్లో నీరు తొలగింపు

వి.జుత్తాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం వి.జుత్తాడ గ్రామ ప్రధాన రహదారిలోని గోతుల్లో వర్షం నీరు నిలిచిపోయి రాకపోకలకు ఇబ్బందులు తలెత్తిన నేపథ్యంలో శుక్రవారం ఈనాడులో 'ఈ నీళ్ల కింద గోతులున్నాయ్' శీర్షికన ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. పంచాయతీ కార్యదర్శి కూండ్రపు ప్రసాద్ చర్యలు చేపట్టారు. పారిశుద్ధ్య సిబ్బందితో కచ్చా కాలువ తవ్వించి గోతుల్లోని నీరు కాలువల్లోకి వెళ్లేలా చర్యలు చేపట్టారు.

తవ్వకాలు.. తాత్కాలిక పూడ్చివేతలు..!

అధ్వానంగా బీఆర్టీఎస్ సర్వీసు రోడ్లు
ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట నుంచి అటు పెందుర్తి, ఇటు గోపాలపట్నం వైపు వెళ్లే సర్వీసు రహదారులు పూర్తిగా ఛిద్రమయ్యాయి. భూగర్భ విద్యుత్తు లైన్ల ఏర్పాటుకు, ప్రైవేటు సంస్థల కేబుల్స్ అమరిక కోసం భారీ గోతులు తవ్వారు. పనులు పూర్తి చేసిన తర్వాత, ఆయా గోతుల్ని పూర్తిస్థాయిలో పూడ్చకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లన్నీ అధ్వానంగా మారాయి. దీంతో ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బంది పడుతున్నారు.
★ ఇప్పుడు మళ్లీ కొన్ని చోట్ల పనులు జరుగుతున్నాయి. పని ప్రదేశంలో ఒకటి, రెండు చోట్ల మినహాయిస్తే మిగిలిన చోట్ల ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ద్విచక్ర వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. రాత్రి సమయంలో పలువురు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు.

ఇటీవల వర్షాలకు ఛిద్రమైన రహదారి

ఆర్ఆర్ వెంకటాపురం సమీపంలో తవ్విన గొయ్యి వద్ద కానరాని హెచ్చరిక బోర్డు

గ్యాస్ పైపుల కోసం..

ఏడాది కిందట గ్యాస్ పైపులైన్ల నిర్మాణానికి రోడ్డుపై తవ్వకాలు జరిపారు. ఆయా చోట్ల శాశ్వత పద్ధతిలో గోతుల్ని పూడ్చకపోవడంతో.. ప్రతి చోటా రహదారి కుంగిపోయింది. మరో ప్రైవేటు కేబుల్ సంస్థ చేపట్టిన పనుల ప్రాంతంలోనూ ప్రస్తుతం గోతులు ఏర్పడ్డాయి.
★ ఈ సమస్యపై జీవీఎంసీ అధికారులు స్పందించి.. రహదారికి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

రహదారుల్లో ఏర్పడిన గోతుల్ని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తాం. గతంలో తవ్వకాలు చేపట్టిన సంస్థల యాజమాన్యాలతో మాట్లాడి, మరమ్మతులకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం విద్యుత్తు శాఖ ఆధ్వర్యంలో పనులు జరుగుతున్నాయి. ఆయా గోతుల పూడ్చివేత పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని గుత్తేదారుడికి ముందుగానే ఆదేశాలు జారీ చేస్తాం. –శంకర్రావు, జోనల్ కమిషనర్, జోన్–8

బొగ్గు లారీ బోల్తా

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం కలపాక పంచాయతీ పరిధి స్వయంభూవరం దుర్గమాంబ ఆలయ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున బొగ్గు లారీ బోల్తా పడింది. స్థానికుల వివరాల మేరకు.. గంగవరం పోర్టు నుంచి పరవాడ మీదుగా పాలవలస హిందుజా పవర్‌ప్లాంట్‌కు వెళ్తున్న లారీ... ఎదురుగా వస్తున్న మరో లారీని తప్పించబోయి బోల్తా పడింది. లారీడ్రైవర్ రంజిత్ కుమార్ సురక్షితంగా బయటపడ్డాడు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

ప్రశంసా పత్రం అందుకుంటున్న ప్రిన్సిపల్ చంద్రశేఖర్

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.చంద్రశేఖర్ సేవలకు గుర్తింపు దక్కింది. విద్యార్థుల ఉన్నతి, నైపుణ్యాభివృద్ధి సాధనలో ఆయన చేసిన కృషికి ఐబీఎం సంస్థ ప్రశంసించింది. శుక్రవారం దిల్లీలో ఐబీఎం సంస్థ నిర్వహించిన సీఎస్ఆర్ వార్షిక సమ్మిట్‌లో సంస్థ ప్రతినిధుల చేతుల మీదుగా చంద్రశేఖర్ ప్రశంసాపత్రం అందుకున్నారు. ఐబీఎం సంస్థ ద్వారా కళాశాలలో నిర్వహించిన స్కిల్‌బిల్డ్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంతో ఈ గౌరవం దక్కిందని ఆయన తెలిపారు.

సీఎం చొరవతో బాధితులకు సాయం

పెందుర్తి, న్యూస్‌టుడే: సాంకేతికత సాయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మొంథా తుపాను నష్టాన్ని తగ్గించే ప్రయత్నం చేశారని అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ పేర్కొన్నారు. పెందుర్తిలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని... తుపాను బాధితులకు ఆర్థిక సాయం, నిత్యావసరాలు అందించారు. రాష్ట్రంలో ఎంపీలంతా కలిసి కేంద్రం నుంచి తుపాను సాయాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు చొరవతో పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందిన ప్రతి కుటుంబానికి రూ.3 వేలు, ఆరు రకాల నిత్యావసర సరకులు అందజేస్తున్నామన్నారు. జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు, తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ, రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మడక పార్వతి, కార్పొరేటర్లు ముమ్మన దేముడు, బళ్ల శ్రీనివాసరావు, రాపర్తి కన్నా, పెందుర్తి తహసీల్దార్ ఐ. వెంకట అప్పారావు, ఇన్‌ఛార్జి ఎంపీడీవో కొల్లి వెంకటరావు, జోన్-8 జెడ్సీ శంకరరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం గొర్లెవానిపాలెం, గుల్లేపల్లి, మళ్లునాయుడుపాలెం, రాయపురం అగ్రహారం గ్రామాల్లో తుపాను బాధిత కుటుంబాలకు శుక్రవారం తహసీల్దార్ బి. చిన్నికృష్ణ ఆధ్వర్యంలో నిత్యావసర సరకులు అందజేశారు. ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం, కిలో చొప్పున కందిపప్పు, పంచదార, నూనె, బంగాళదుంపలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఐ రామచంద్రరావు, ఆర్ఐ వీరయ్య, వీఆర్వోలు కామరాజు, శేఖర్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందిస్తున్న ఎంపీ సీఎం రమేశ్, ప్రజాప్రతినిధులు, నాయకులు

గొర్లెవానిపాలెంలో సరకులు అందిస్తున్న తహసీల్దార్ చిన్నికృష్ణ

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నిఘా వారోత్సవాల్లో భాగంగా ఉక్కునగరం పవర్‌గ్రిడ్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పరవాడ జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాలలో 'నిఘా...అందరి బాధ్యత' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సంస్థ చీఫ్ మేనేజర్ పి.రాజు మాట్లాడుతూ.. విద్యార్థులంతా నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నతస్థాయికి చేరుకోవాలని సూచించారు. అనంతరం విజేతలుగా నిలిచిన విద్యార్థులు టి. కావ్యశ్రీ, ఎస్. దీక్షిత, బి. పూజిత, దీక్షిత ప్రియ, దుర్గ, తదితరులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని రాజశ్రీ, సంస్థ ప్రతినిధులు సుబ్రహ్మణ్యం, పైలా అప్పారావు, సిబ్బంది నాగలక్ష్మి, కుమారి పాల్గొన్నారు. పరవాడ, న్యూస్‌టుడే:

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎంఈఓ-1 లక్ష్మణరావు ఆధ్వర్యంలో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. వ్యాసరచనలో మల్లునాయుడుపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని పి. హేమశ్రీ, వక్తృత్వ పోటీల్లో సబ్బవరం జీహెచ్ఎస్‌కు చెందిన కె.స్వరూప, క్విజ్ పోటీల్లో ఏపీఎంఓడబ్ల్యూఆర్(గురుకులం)కు చెందిన జె.నిహారిక ప్రతిభ చూపారని ఎంఈఓ తెలిపారు. విజేతలు త్వరలో నియోజకవర్గస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. సబ్బవరం జీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు తిరుమలరావు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులతో పవర్‌గ్రిడ్ సంస్థ చీఫ్ మేనేజర్ పి.రాజు, తదితరులు

సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..

ఎట్టకేలకు పూడికతీత

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం టెక్కలిపాలెంలోని ఓ కల్వర్టు పూడికతో నిండిపోయింది. దీంతో మురుగు నీరు ఎక్కడికక్కడ స్తంభిస్తుంది. ఈ సమస్యపై స్థానికుల ఫిర్యాదుతో తహసీల్దార్ స్పందించారు. శుక్రవారం పారిశుద్ధ్య సిబ్బందితో పూడికతీత పనులు చేయించారు.

పాఠశాలకు సామగ్రి వితరణ

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం ఆరిపాక జడ్పీ పాఠశాలలో పని చేస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు రాళ్లపల్లి ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయుడు అబ్బాయి దొర రూ.8 వేలతో డ్రమ్స్ కొనుగోలు చేసి పాఠశాలకు వితరణగా అందించారు. శుక్రవారం వారిని మండల విద్యాశాఖాధికారి-2 ఎంజే రవీంద్రబాబు, పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మన్ మళ్ల యోగి, ఉపాధ్యాయులు అభినందించారు.

దాతలు అందించిన పరికరాలు

రాకపోకలకు ఇక్కట్లు

అసకపల్లి-సబ్బవరం ప్రధాన రహదారిలోని అసకపల్లి కొండ మలుపు వద్ద మురుగు నీరు నిలిచిపోతోంది. దీంతో నిత్యం రాకపోకలు సాగించే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక ఇరువాడ కాలనీ నుంచి మురుగు నీరు ప్రవహించేందుకు నిర్మించిన కాలువ పూడికతో నిండిపోయింది. దీంతో మురుగు ముందుకెళ్లే మార్గం లేక రహదారిపైకి చేరుతుంది. ఈ సమస్యపై అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, సబ్బవరం,

ప్రధాన కూడలిలో మురుగు ప్రవాహం

జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కూడలి వద్ద భూగర్భ మురుగు నీటి వ్యవస్థ మ్యాన్‌హోల్ నుంచి మురుగు, వర్షం నీరు బయటకు వస్తోంది. ఇటీవల కురిసిన వర్షాలకు యూజీడీ పంపులు నిండిపోయాయి. వర్షాలు తగ్గినా ఈ ప్రాంతంలో గొట్టాలు పూడుకుపోయి మురుగు, వరద నీరు పొంగుతుంది. దీంతో ఈ ప్రాంతమంతా అపరిశుభ్రంగా మారింది. నిత్యం వందలాది మంది కూడలి మీదుగా రాకపోకలు సాగిస్తుంటారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరారు. –న్యూస్‌టుడే, పెందుర్తి

గోతులైనా పూడ్చండి సారూ..

జీవీఎంసీ 96వ వార్డు పెందుర్తి జనప్రియ లేఅవుట్ కాలనీ రహదారిలోని గోతులతో నిత్యం అవస్థలు తప్పడం లేదని నివాసితులు వాపోతున్నారు. కాలనీలోని పార్కు ప్రాంతంలో రహదారి ఛిద్రమైపోయింది. వర్షాలకు గోతుల్లో నీరు చేరి చెరువును తలపిస్తోంది. పెందుర్తి నుంచి చినముషిడివాడ వెళ్లేందుకు ప్రత్యామ్నాయంగా ఈ రహదారిని పలువురు వినియోగిస్తున్నారు. గోతుల దారిలో ద్విచక్ర వాహనాలపై వెళ్లేందుకు సాహసం చేయాల్సి వస్తోందని వాపోతున్నారు. కనీసం గోతులైనా పూడ్చితే ఉపశమనంగా ఉంటుందని పేర్కొన్నారు. అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. –న్యూస్‌టుడే, పెందుర్తి

రహదారులు బాగు చేయరూ..!

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ సినిమాహాల్ కూడలిలో శిథిలమైన రహదారికి మరమ్మతులు చేయాలని సిఐటీయూ నాయకులు కోరారు. ఈ మేరకు వారు శుక్రవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. సిఐటీయూ కార్యదర్శి గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ.. పరవాడ నుంచి ఈటిగెడ్డకూడలికి వెళ్లే మార్గం, ఎన్టీపీసీ, లంకెలపాలెం రహదారులు పూర్తిగా ధ్వంసమయ్యాయని, వెంటనే బాగు చేయాలని కోరారు.

నిరసన తెలుపుతున్న సీఐటీయూ ప్రతినిధులు

శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ఈ. భోనంగి ఫార్మాసిటీ పునరావాస కాలనీ కొండపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం కార్తిక మాసోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు, నిత్య సహస్రనామార్చన జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీహరికృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి తదనంతరం నిత్య కల్యాణోత్సవాన్ని కనుల పండువగా జరిపించారు.

వేంకటాద్రిపై ముగిసిన పవిత్రోత్సవాలు

వేంకటాద్రిపై మహా పూర్ణాహుతి నిర్వహిస్తున్న అర్చకులు

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: వేంకటాద్రిపై శ్రీనివాసుడి సన్నిధిలో జరుగుతున్న వార్షిక పవిత్రోత్సవాలు శుక్రవారం సాయంత్రం మహా పూర్ణాహుతితో సంప్రదాయబద్ధంగా పరిసమాప్తమయ్యాయి. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యుల నేతృత్వంలో అర్చకులు వేకువజామున శ్రీవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు జరిపారు. నిత్యహోమం, సేవాకాలం నిర్వహించారు. ఈవో నీలిమ, భక్తులు వైదిక కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

అన్నప్రసాద పథకానికి రూ.5 లక్షల విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి నగరంలోని చినవాల్తేర్ ప్రాంతానికి చెందిన డాక్టర్ ఆర్.వి.మణవాలయ్య శుక్రవారం రూ.5 లక్షలు భారీ విరాళం సమర్పించారు. విరాళాన్ని నగదు రూపంలో అన్నప్రసాద విభాగం పర్యవేక్షకుడు పాలూరి నరసింగరావుకు అందజేశారు. అధికారులు దాతకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

దాత మణవాలయ్యకు విరాళం ధ్రువపత్రం అందిస్తున్న పర్యవేక్షకుడు నరసింగరావు

కనకదుర్గమ్మకు పూజలు

ఎస్ఆర్‌పురం(పెందుర్తి), న్యూస్‌టుడే : పెందుర్తి మండలం ఎస్ఆర్‌పురంలో కొలువైన కనకదుర్గ అమ్మవారికి శుక్రవారం విశేష పూజలు జరిగాయి. ఆలయ ధర్మకర్త కాయితి ఎర్రిబాబు ఆధ్వర్యంలో అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

ఉత్సాహంగా ఫ్రూట్ మిక్సింగ్ కార్యక్రమం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: గ్రామీణ తహసీల్దారు కార్యాలయం పక్కన గల ఫుడ్‌క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో శుక్రవారం క్రిస్మస్ కేక్ తయారీలో భాగంగా ఫ్రూట్ మిక్సింగ్ కార్యక్రమం నిర్వహించారు. పలురకాల ఎండు ఫలాలు, సుగంధ ద్రవ్యాలు కలిపిన మిశ్రమాన్ని నెల రోజులపాటు నిల్వ ఉంచి, తరువాత క్రిస్మస్ కేక్ తయారీలో ఉపయోగిస్తామని నిర్వాహకులు తెలిపారు. అలా తయారు చేసిన కేక్‌ను విద్యార్థులు, అధ్యాపకులకు పంపిణీ చేస్తామని ప్రధాన అధ్యాపకులు పార్థసారథి తెలిపారు. ముఖ్య అతిథిగా డాల్ఫిన్ హోటల్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ చెఫ్ వెంకటనాయుడు పాల్గొని కేక్ తయారీలో విద్యార్థులకు సూచనలు ఇచ్చారు

ఫ్రూట్ మిక్సింగ్‌లో పాల్గొన్న ఫుడ్‌క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులు, అధ్యాపకులు

జిల్లాలో కొత్తగా 405 పింఛన్లు మంజూరు

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: జిల్లాలో 405 కొత్త పింఛన్లు మంజూరయ్యాయి. వీటి కింద లబ్ధిదారులకు మొత్తం రూ.22,52,500 పంపిణీ చేయనున్నారు. ఆనందపురంలో 13 మందికి, భీమిలి గ్రామీణంలో-11, పద్మనాభంలో-9, పెందుర్తిలో-11, జోన్-1 భీమిలి అర్బన్‌లో 23 మందికి, జోన్-2 మధురవాడలో-65, జోన్-3 ఆశీల్‌మెట్టలో-37, జోన్-4 సూర్యాబాగ్‌లో-34, జోన్-5 జ్ఞానాపురంలో-55, జోన్-6 గాజువాకలో-103 మందికి, జోన్-8 వేపగుంటలో-44 మందికి కొత్త పింఛన్లు మంజూరయ్యాయని అధికారులు చెప్పారు. వీటిని ఆయా ప్రాంతాల ఎమ్మెల్యేల చేతులమీదుగా లబ్ధిదారులకు అందించేందుకు యంత్రాంగం ఏర్పాట్లు చేసింది.

ప్రణాళిక విభాగానికి 22 ఫిర్యాదులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మహా విశాఖ నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఓపెన్ ఫోరానికి 22 ఫిర్యాదులు వచ్చాయి. జోన్-1కు ఒకటి, జోన్-2కు రెండు, జోన్-3కు 6, జోన్-5కు 6, జోన్-6కు 1, జోన్-8కు 6 చొప్పున వినతులు అందాయి. వాటిని ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి ప్రభాకరరావు స్వీకరించి, పరిష్కార చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

వినతులు స్వీకరిస్తున్న ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి ప్రభాకరరావు

'ప్రకటన బోర్డుల ఆదాయం'పై ఆరా

కార్పొరేషన్, న్యూస్‌టుడే: నగరంలో ప్రకటనల బోర్డుల నుంచి ఎంత ఆదాయం వస్తుంది..? వాటిని గుత్త ప్రాతిపదికన ఏఏ సంస్థలకు కేటాయించారు..? తదితర అంశాలపై పూర్తిస్థాయి నివేదిక అందజేయాలని మేయర్ పీలా శ్రీనివాసరావు ఆదేశించారు. శుక్రవారం ఆయన ప్రణాళికాధికారులు, హోర్డింగ్‌ల నిర్వాహకులతో సమావేశమయ్యారు. నామినేషన్ పద్ధతిలో ప్రకటనల బోర్డుల కేటాయింపు సరికాదని, వాటిని రద్దు చేసి టెండర్ల ద్వారా ఏజెన్సీలకు అప్పగించాలన్నారు. ప్రకటన బోర్డుల నిర్వాహకుల నుంచి రావాల్సిన బకాయిలపై మేయర్ ఆరా తీశారు. సమావేశంలో ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి ప్రభాకరరావు, సహాయ ప్రణాళికాధికారి షబ్నన్‌శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

'సర్దార్ పటేల్' స్ఫూర్తి.. దేశ ఐక్యతకు నాంది

పెందుర్తి, న్యూస్‌టుడే: సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చూపిన స్ఫూర్తి, దేశ ప్రజల ఐక్యతకు నాందిగా నిలిచిందని పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ అన్నారు. సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం జాతీయ ఐక్యతా దినోత్సవంలో భాగంగా పెందుర్తి పోలీసులు వివిధ కార్యక్రమాలు చేపట్టారు. తొలుత సీఐ ఆధ్వర్యంలో సర్దార్ పటేల్ చిత్రపటానికి నివాళి అర్పించి, అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు. పోలీసులు, విశాఖ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు చినముషిడివాడ కూడలి నుంచి పెందుర్తి కూడలి వరకు ఐక్యతా పరుగు చేపట్టారు. కార్యక్రమంలో ఎస్సైలు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం అమృతపురంలో నిర్వహించిన కార్యక్రమంలో భాజపా సీనియర్ నేత గొట్టివాడ సామ్రాట్‌కుమార్ పాల్గొని సర్దార్ పటేల్ చిత్రపటానికి నివాళి అర్పించారు. పెందుర్తి మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ రెడ్డి రామునాయుడు, జిల్లా ఓబీసీ మోర్చ ప్రధాన కార్యదర్శి అచ్చింనాయుడు, నాయకులు ఆకాశ్‌కుమార్, చిన్నారావు, రమేశ్, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే : సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు శుక్రవారం జాతీయ సమైక్యతా ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ బి.శంకర్ ఆధ్వర్యంలో సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్క నాటిన సీఐ సతీశ్‌కుమార్, పోలీసులు

డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ లెక్కల గణేశ్ తదితరులు పాల్గొన్నారు. ★ సబ్బవరం అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు తహసీల్దారు బి.చిన్నికృష్ణ, సీఐ రామచంద్రరావు అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ సీహెచ్.కేశవరావు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమృతపురంలో భాజపా నాయకుల ఆధ్వర్యంలో..



ర్యాలీ పాల్గొన్న సబ్బవరం డిగ్రీ కళాశాల విద్యార్థులు

విద్యావేత్త ఆళ్వార్‌దాస్‌కు నివాళి

ఆళ్వార్‌దాస్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న భగవాన్, అధ్యాపకులు

వేపగుంట, న్యూస్‌టుడే : గోపాలపట్నం సమీప ఆర్.ఆర్. వెంకటాపురం ఆళ్వార్‌దాస్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం విద్యాసంస్థల వ్యవస్థాపకులు, విద్యావేత్త సుంకరి ఆళ్వార్‌దాస్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి కళాశాల కో-ఆర్డినేటర్ జీవీఎస్. భగవాన్, ప్రిన్సిపల్స్, అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎందరో విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు.

ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం

వేపగుంట, న్యూస్‌టుడే : ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని శుక్రవారం నాయుడుతోట, ప్రహ్లాదపురం ప్రాంతాల్లో నిర్వహించారు. ఆయా కార్యక్రమాలకు ముత్యమాంబ తోపుడుబళ్ల కార్మిక సంఘం అధ్యక్షులు వై.రాంబాబు ముఖ్యఅతిథిగా హాజరై ఏఐటీయూసీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్మిక చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. 93, 94 వార్డుల కమిటీల నాయకులు ఈశ్వరరావు, రాజు, దామోదర్, సోమేశ్వరరావు, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

పతాకాన్ని ఆవిష్కరిస్తున్న రాంబాబు, తదితరులు

(c) eenadu

ఈనాడు ప్రతిభ
https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

జీవన ప్రమాణాలకు మెరుగైన కొలమానం!

జనరల్ స్టడీస్ – ఇండియన్ ఎకానమీ

దేశ అభివృద్ధి స్థాయిని తెలియజేసే ప్రామాణిక కొలమానమే మానవ అభివృద్ధి సూచిక. ఇది ఆర్థికాభివృద్ధికి మాత్రమే కాకుండా మానవ శ్రేయస్సుకూ ప్రాధాన్యం ఇస్తుంది. ప్రజల ఆరోగ్యం, విద్యాస్థాయి, జీవన ప్రమాణాల సగటును ప్రతిబింబిస్తుంది. దేశానికి నిజమైన సంపద ప్రజలే అని స్పష్టం చేస్తున్న ఈ సూచికకు ఉన్న ప్రాధాన్యం, లెక్కించే విధానంపై పోటీ పరీక్షార్థులకు అవగాహన ఉండాలి. మానవాభివృద్ధి సూచికలో భారతదేశ స్థాయి, స్థానం, ప్రమాణాలు మెరుగయ్యేందుకు తీసుకోవాల్సిన చర్యలు, రావాల్సిన విధాన మార్పులు, ప్రస్తుతం ఉన్న సవాళ్లను తెలుసుకోవాలి.



మానవ అభివృద్ధి సూచిక

దేశ ప్రగతిని అంచనా వేయడానికి, ప్రజల జీవన నాణ్యతను తెలియజేయడానికి ఉన్న అంతర్జాతీయ ప్రామాణిక కొలమానం 'మానవ అభివృద్ధి సూచిక (హెచ్‌డీఐ)'. ప్రజల ఆయుర్దాయం, విద్య, జీవన ప్రమాణాలు తదితర మానవ వనరుల గణాంకాల మిశ్రమ సూచిక ఇది. ఒక దేశ అభివృద్ధిని గుర్తించడానికి ఆర్థిక వృద్ధి మాత్రమే సరిపోదని, అక్కడి ప్రజలు, వారి సామర్థ్యాలే అంతిమ ప్రమాణాలుగా ఉండాలనే లక్ష్యంతో ఈ సూచికను సృష్టించారు. ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం (యూఎన్‌డీపీ) నిర్వహించే మానవాభివృద్ధి కార్యాలయం రూపొందించిన నివేదికలో హెచ్‌డీఐ మూలాలు ఉన్నాయి. దీనిని 1990లో పాకిస్థాన్ ఆర్థికవేత్త మహబూబ్ ఉల్ హక్ రూపొందించారు. అభివృద్ధి, ఆర్థికాంశాల దృష్టిని జాతీయ ఆదాయం లెక్కల నుంచి ప్రజలు కీలకంగా ఉండే విధానాలకు మార్చాలనే స్పష్టమైన ఉద్దేశం ఇందులో ఉంది. ఆర్థిక పురోగతి ద్వారా మాత్రమే కాకుండా ప్రజల సంక్షేమంలో మెరుగుదల ద్వారా కూడా అభివృద్ధిని అంచనావేయవచ్చని తెలియజేస్తుంది.

హెచ్‌డీఐ గణన: 2010 నుంచి మూడు అంశాల్లో సాధించిన సగటు ఫలితాలతో హెచ్‌డీఐను లెక్కిస్తున్నారు.

1) **దీర్ఘకాల ఆరోగ్యవంతమైన జీవనం:** దీనిని ఆయుర్దాయంలో కొలుస్తారు.

2) **విద్య/విజ్ఞానం:** సగటు పాఠశాల విద్యా సంవత్సరాలు (MYSI), పాఠశాల విద్య అంచనా సంవత్సరాలు (EYSI).

3) **మెరుగైన జీవన ప్రమాణం:** దీనిని వాస్తవ తలసరి జీడీపీ ద్వారా కొలుస్తారు. (డాలర్లలో కొనుగోలు శక్తి - పర్చేజింగ్ పవర్ ఆఫ్ పారిటీ)

✿ ఆయుర్దాయం, విద్య, జీవన ప్రమాణం.. ఈ మూడింటికీ సమాన ప్రాధాన్యం ఉంటుంది.

హెచ్‌డీఐ లెక్కించే సూత్రం

$$\text{హెచ్‌డీఐ} = \frac{\text{వాస్తవ విలువ (సాధించిన విలువ) - కనిష్ఠ విలువ}}{\text{గరిష్ఠ విలువ - కనిష్ఠ విలువ}}$$

హెచ్‌డీఐ లెక్కించడానికి తీసుకున్న కనిష్ఠ, గరిష్ఠ విలువల పట్టిక.

అంశం	కనిష్ఠ విలువ	గరిష్ఠ విలువ
ఆయుర్దాయం	20 సంవత్సరాలు	85 సంవత్సరాలు
విజ్ఞానం/విద్య:		
★ ఎమ్‌వైఎస్ఐ	0	15 సంవత్సరాలు
★ ఈవైఎస్ఐ	0	18 సంవత్సరాలు
తలసరి ఆదాయం	$ 100	$ 75,000

ఈ విలువల ఆధారంగా హెచ్‌డీఐ $= \sqrt[3]{(LEI \cdot EAI \cdot SLI)}$

ఎల్ఈఐ: జనన సమయంలో ఆయుర్దాయం. **ఈఏఐ:** ఎమ్‌వైఎస్ఐ– సగటు పాఠశాల విద్యాసంవత్సరాలు అనేది 25 ఏళ్ల కంటే ఎక్కువ వయసున్న విద్యార్థి వాస్తవానికి పొందిన సగటు విద్యా సంవత్సరాలు.

ఈవైఎస్ఐ: పాఠశాల విద్య అంచనా ఏళ్లు అంటే ఒక విద్యార్థి పాఠశాల నుంచి విశ్వవిద్యాలయం వరకు ఎన్నేళ్లు హాజరుకావాలో లెక్కించడం.

ఎస్ఎల్ఐ: జీవన ప్రమాణ సూచిక.

హెచ్‌డీఐ వర్గీకరణ: ఈ సూత్రం ప్రకారం ప్రతి దేశానికి 0 నుంచి 1 మధ్య విలువ వస్తుంది. దీని ఆధారంగా ప్రపంచ దేశాలను 4 రకాలుగా వర్గీకరించారు.

అత్యంత ఉన్నత మానవాభివృద్ధి (0.800 నుంచి 1.0): ఉన్నతమైన జీవనప్రమాణాలు, అద్భుతమైన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలు, దీర్ఘాయుర్దాయం ఉన్న దేశాలను సూచిస్తుంది.

అధిక మానవాభివృద్ధి (0.700 – 0.799): ఉన్నత స్థాయి మానవాభివృద్ధి సాధించిన దేశాలు.

మధ్యస్థ మానవాభివృద్ధి (0.550 – 0.700): ఇప్పటికీ అభివృద్ధి దశలో ఉన్న దేశాలు. అయితే విద్య, ఆరోగ్య సంరక్షణ మెరుగుదలలో పురోగతి ఉంటుంది.

తక్కువ మానవాభివృద్ధి (0.550 కంటే తక్కువ): గణనీయమైన సవాళ్లు ఎదుర్కొంటున్న దేశాలు. విస్తృత పేదరికం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సంరక్షణకు పరిమిత అవకాశాలు, తక్కువ జీవనప్రమాణాలు, అల్ప ఆయుర్దాయం లాంటివి ఉంటాయి.

"ప్రజల ఎంపికలను విస్తృతం చేయడంతో పాటు ప్రజాశ్రేయస్సును పెంపొందించే క్రమమే మానవాభివృద్ధి సూచిక."

\- మహబూబ్ ఉల్ హక్, హెచ్‌డీఐ రూపకర్త

మానవాభివృద్ధి నివేదిక - 2025 భారతదేశ పురోగతి

యూఎన్‌డీపీ 'ఎ మ్యాటర్ ఆఫ్ ఛాయిస్: పీపుల్ అండ్ పాజిబిలిటీస్ ఇన్ ది ఏజ్ ఆఫ్ ఏఐ' శీర్షికతో విడుదల చేసిన 2025 మానవాభివృద్ధి నివేదికలో భారతదేశం 193 దేశాల జాబితాలో 130వ స్థానంలో నిలిచింది. 2022లో భారత్ 133వ స్థానంలో ఉండగా 2025లో 130వ స్థానానికి మెరుగైంది. హెచ్‌డీఐ విలువ 0.676 నుంచి 0.685కి పెరిగింది. దీని ప్రకారం భారత్ గణాంకపరంగా అధిక మానవాభివృద్ధి స్థాయికి చేరువవుతున్నప్పటికీ వాస్తవానికి మధ్యస్థ మానవాభివృద్ధి విభాగంలోనే ఉంది.

ఆయుర్దాయం: దేశ ప్రజల సగటు ఆయుర్దాయం 1990లో 58.6 సంవత్సరాల నుంచి ప్రస్తుతం 72 ఏళ్లకు పెరిగింది. జాతీయ ఆరోగ్య మిషన్, ఆయుష్మాన్ భారత్, జననీ సురక్ష యోజన, పోషణ్ అభియాన్ లాంటి కార్యక్రమాలు ఇందుకు దోహదపడ్డాయి.

విజ్ఞానం: భారత్‌లో సగటు పాఠశాల విద్యాసంవత్సరాలు పెరిగాయి. ప్రతి విద్యార్థి పాఠశాలలో 13 ఏళ్లకు పైగా ఉంటున్నట్లు అంచనా. 1990లో ఇది కేవలం 8.2 సంవత్సరాలే. 2009లో చేసిన విద్యాహక్కు చట్టం, జాతీయ విద్యావిధానం-2020, సమగ్ర శిక్షా అభియాన్ లాంటి విద్యాపథకాలు ఇందుకు దోహదం చేశాయి.

తలసరి స్థూల జాతీయాదాయం: 1990లో 2,167 డాలర్లు ఉండగా, 2023 నాటికి 9046.7 డాలర్లకు పెరిగింది.

ఏఐ (AI) నైపుణ్యాభివృద్ధి: భారతదేశంలో ఏఐ నైపుణ్యాల వ్యాప్తి, అభివృద్ధి వేగవంతంగా జరుగుతోంది. ప్రపంచవ్యాప్త ఏఐ పరిశోధకుల్లో 20% భారత్‌లోనే ఉన్నారు.



భారతీయ మానవాభివృద్ధి సూచీ - ప్రభావితం చేసే సవాళ్లు, పరిష్కారాలు

✿ హెచ్‌డీఐకి సంబంధించిన అన్ని అంశాల్లో భారతదేశం స్థిరమైన పురోగతి సాధించినప్పటికీ, వివిధరకాలైన అసమానతలు ఈ విజయాలను తగ్గించాయి. అసమానతల కారణంగానే భారత హెచ్‌డీఐ 30.7% తగ్గిందని నివేదిక పేర్కొంది. ✿ మహిళా శక్తి భాగస్వామ్యం, రాజకీయ ప్రాతినిధ్యంలో దేశం ఇంకా వెనుకంజలోనే ఉంది. ఫలితంగా లింగ అసమానత అధికంగా నమోదవుతోంది. ✿ లింగ సమానత్వం కోసం చట్టసభల్లో మహిళలకు 1/3వ వంతు రిజర్వేషన్లు కల్పించాలి. ✿ చట్టపరమైన సంస్కరణల్లో భాగంగా లింగ ఆధారిత హింస, బాల్యవివాహాలు, కార్యాలయాల్లో మహిళలపై వివక్ష మొదలైన వాటిపై కఠినంగా వ్యవహరించాలి. ✿ పెరుగుతున్న ఆర్థిక అసమానతల పరిష్కారానికి గ్రామీణ ఉపాధిహామీ పథకం, ప్రధానమంత్రి ఉపాధి కల్పనా కార్యక్రమం, పీఎం జన్‌ధన్ యోజన లాంటి సమ్మిళిత కార్యక్రమాలను బలోపేతం చేయాలి. ✿ ఆరోగ్యం, విద్యపై చేస్తున్న వ్యయం, పెట్టుబడులు గణనీయంగా పెంచాలి. పోషణ్ అభియాన్ 2.0 లాంటి పథకాలు, ఆరోగ్య సంరక్షణ విధానాలు, నూతన విద్యావిధానాలు, సాంకేతిక ఆధారిత విద్య విస్తృతంగా అమలుచేయాలి.

మాదిరి ప్రశ్నలు

1. 2025 ప్రపంచ మానవ అభివృద్ధి నివేదిక ప్రకారం మొదటి 3 ర్యాంకులు సాధించిన దేశాలను గుర్తించండి.
   1) నార్వే, స్విట్జర్లాండ్, ఐస్‌లాండ్
   2) ఐస్‌లాండ్, నార్వే, స్విట్జర్లాండ్
   3) డెన్మార్క్, ఐస్‌లాండ్, నార్వే
   4) జర్మనీ, స్వీడన్, డెన్మార్క్
2. 2025 మానవాభివృద్ధి సూచికలో భారతదేశం కంటే మెరుగ్గా ఉన్న దేశాలను గుర్తించండి.
   1) బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక
   2) శ్రీలంక, భూటాన్, పాకిస్థాన్
   3) చైనా, శ్రీలంక, భూటాన్
   4) నేపాల్, మయన్మార్, పాకిస్థాన్
3. లింగ అసమానత సూచిక (జీఐఐ)ను ఎప్పుడు ప్రవేశపెట్టారు?
   1) 2010 2) 2012 3) 2005 4) 1999
4. మానవ పేదరిక సూచికను ఏ సంవత్సరంలో రూపొందించారు?
   1) 1995 2) 1997 3) 2001 4) 2000

సమాధానాలు: 1-2; 2-3; 3-1; 4-2.

రచయిత: వమరవల్లి రమణయ్య

కరెంట్ అఫైర్స్

■ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)కు భారత నూతన రాయబారిగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? **జ:** డాక్టర్ దీపక్ మిత్తల్

■ మహిళా క్రికెట్‌ను ప్రోత్సహించడానికి ఐసీసీ ఇటీవల ఏ సంస్థతో భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుంది? **జ:** గూగుల్

■ 2026 బ్యాడ్మింటన్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ పోటీలను ఎక్కడ నిర్వహించనున్నారు? **జ:** న్యూదిల్లీ (ప్యారిస్‌లో జరిగిన 2025 బ్యాడ్మింటన్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ పోటీల ముగింపు వేడుకలో బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ (బీడబ్ల్యూఎఫ్) 2026 ఆతిథ్య నగరాన్ని ప్రకటించింది.)

■ జాతీయ మహిళా కమిషన్ రూపొందించిన నేషనల్ యాన్యువల్ రిపోర్ట్ అండ్ ఇండెక్స్ ఆన్ ఉమెన్స్ సేఫ్టీ (నారి–ఎన్ఏఆర్ఐ) నివేదిక ప్రకారం భారతదేశంలో మహిళలకు అత్యంత సురక్షితమైన తొలి అయిదు నగరాలు? **జ:** కోహిమా (నాగాలాండ్), విశాఖపట్టణం (ఆంధ్రప్రదేశ్), భువనేశ్వర్ (ఒడిశా), ఐజ్వాల్ (మిజోరాం), గ్యాంగ్‌టక్ (సిక్కిం).

మరింత సమాచారం

దరఖాస్తు చేశారా?

☛ ఏవీఎన్ఎల్‌లో జూనియర్ టెక్నీషియన్ పోస్టులు (98)
చివరి తేదీ: 02.11.2025

☛ నార్త్ వెస్టర్న్ రైల్వేలో యాక్ట్ అప్రెంటిస్ ఖాళీలు (2,094)
చివరి తేదీ: 02.11.2025

సందిగ్ధత వద్దు.. నచ్చిందే ఎంచుకోండి! – లైఫ్ స్కిల్స్

ఇష్టమైన సబ్జెక్టు ఒకటి, కానీ ఇంట్లోవాళ్లో లేదా ఇంకెవరో చెప్పారని చదువుతున్న గ్రూపు మరొకటి. ఎంతోమంది విద్యార్థులకు ఇలాంటి సందిగ్ధ పరిస్థితులు ఎదురవుతుంటాయి. పదోతరగతి తర్వాత ఇంటర్మీడియట్‌లో గ్రూప్ ఎంపిక విషయంలో, ఇంటర్ తర్వాత డిగ్రీ విషయంలో, ఇతర సందర్భాల్లో ఎన్నో సందేహాలు వస్తుంటాయి. అప్పుడు అభ్యర్థికి నచ్చింది, ఆసక్తి ఉన్నది కాకుండా మరొకటి ఎంచుకుంటే పొరపాటు నిర్ణయమే అవుతుంది. ఆ తర్వాత సరిదిద్దుకునే అవకాశం ఉండకపోవచ్చు. ఇలాంటి పరిస్థితి నుంచి ఎలా బయటపడాలో ముందే తెలుసుకోవాలి. సందేహం ఉన్నప్పుడు ఎలా వ్యవహరించాలో నేర్చుకోవాలంటే **క్యూఆర్ కోడ్** స్కాన్ చేయండి.

గల్లంతైన బాలిక మృతదేహం లభ్యం

పద్మనాభం, న్యూస్‌టుడే: పల్లె గెడ్డలో గల్లంతైన బాలిక శుక్రవారం ఉదయం శవమై తేలింది. మద్ది పంచాయతీ తునిపాలెం గ్రామానికి చెందిన కాళ్ల ధనుశ్రీ (12) గురువారం ప్రమాదవశాత్తు పల్లెగెడ్డలో అదుపు తప్పి పడిపోవడంతో వరద ప్రవాహ ఉద్ధృతికి కొట్టుకుపోయింది. స్థానికులు, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు రాత్రి వరకూ గాలించినా ఆచూకీ లభించలేదు. శుక్రవారం ఉదయం ప్రమాదం జరిగిన కొంత దూరంలో ఒక తాటి చెట్టుకు చిక్కుకొని ఉండటం గుర్తించి మృతదేహాన్ని వెలికి తీశారు. ఘటనా స్థలంలోనే పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ధనుశ్రీ మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తల్లిదండ్రులు శ్రీను, దుర్గలను ఓదార్చడం ఎవరితరం కాలేదు. తహసీల్దార్ కె.ఆనందరావు ఘటనా స్థలాన్ని సందర్శించి సహాయ చర్యలు పర్యవేక్షించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు సీఐ శ్రీధర్ కేసు దర్యాప్తు చేపట్టారు.

ఏపీఎస్పీ 16వ బెటాలియన్‌లో ఆయుధాల ప్రదర్శన

కొమ్మాది, న్యూస్‌టుడే: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం విశాఖ (బక్కన్నపాలెం)లో ఉన్న ఏపీఎస్పీ 16వ బెటాలియన్‌లో కమాండెంట్ సారథ్యంలో ఆయుధాల ప్రదర్శన చేపట్టారు. ఎలాంటి విద్రోహ శక్తులు ఎదురైనా అణచివేసేందుకు తమ వద్ద ఆయుధసంపత్తి ఉందని ప్రజలకు భరోసా కల్పించడంతో పాటు ఆయుధాల గురించి, వాటి పనితీరుపై అవగాహన కల్పించారు. విపత్తుల వేళ ఏ విధంగా పని చేస్తాయో తెలియజేశారు. వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలు, నేత్ర పరీక్షలు చేపట్టారు. విద్యార్థులకు క్రీడా, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో అదనపు కమాండెంట్, సహాయ కమాండెంట్స్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

ఆయుధాల పనితీరుపై అవగాహన కల్పిస్తున్న బెటాలియన్ అధికారులు

2న రాష్ట్ర స్థాయి బాడీ లిఫ్టింగ్ జట్టు ఎంపిక

గురుద్వారా, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి బాడీ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనేందుకు ఏపీ రాష్ట్ర స్థాయి జట్టు ఎంపికను నవంబర్ 2న రామాటాకీస్ దరి వాయుపుత్ర హెల్త్ క్లబ్‌లో నిర్వహించనున్నట్లు ఆంధ్రా బాడీ లిఫ్టింగ్ సంఘం అధ్యక్షుడు ఎస్.ఎస్.శివశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలు రెండు(పులప్స్, బార్‌డిప్) విభాగాల్లో ఉంటాయన్నారు. మరిన్ని వివరాలకు 8885203519 ఫోన్ నెంబరులో సంప్రదించాలని సూచించారు.

అధ్యాపకురాలి వేధింపులతో డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య

కళాశాలలో ఆందోళన చేస్తున్న విద్యార్థులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: అధ్యాపకురాలి వేధింపులతో డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం విశాఖలో సంచలనం రేకెత్తించింది. ఎంవీపీ పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖ ఎంవీపీకాలనీ సెక్టార్-4లో నివాసముంటున్న కోన సాయితేజ్ (21) సమతా కళాశాలలో డిగ్రీ కంప్యూటర్ సైన్స్ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. 5వ సెమిస్టర్ పరీక్షలు రాసిన తరువాత నుంచి అతనికి అధ్యాపకురాలి నుంచి వేధింపులు మొదలయ్యాయి. సరిగా మార్కులు వేయకపోవడంతోపాటు, రికార్డులు మళ్లీమళ్లీ రాయిస్తుండటం, సెల్‌ఫోన్‌లో వాట్సప్ మెసేజ్‌లు పెడుతూ వేధింపులకు గురి చేస్తుండటంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ విషయాన్ని శుక్రవారం మధ్యాహ్నం తల్లిదండ్రులకు చెప్పడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేయడానికి ఎంవీపీ కాలనీ స్టేషన్‌కు వెళ్లారు. అధ్యాపకురాలు పెట్టిన వాట్సప్ మెసేజ్‌లు చూపించి ఫిర్యాదు చేశారు. ఈ లోపు ఇంట్లో ఒంటరిగా ఉన్న సాయితేజ్ ఫ్యాను హుక్కుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తల్లిదండ్రులు ఇంటికి వచ్చి చూడగా కుమారుడు ఉరేసుకుని ఉండటం చూసి గుండెలవిసేలా విలపించారు. ఎంవీపీ స్టేషన్ సీఐ ప్రసాద్ మృతదేహాన్ని పరిశీలించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

సాయితేజ్ (పాతచిత్రం)

▼ మృతుడు సాయితేజ ఫోన్ స్వాధీనం చేసుకున్న పోలీసులు అధ్యాపకురాలితో జరిగిన వాట్సప్ సందేశాలను పరిశీలిస్తున్నారు. 'శైలు చనిపోయినప్పుడు వెళ్లావు కదా? నేను చనిపోయినప్పుడు వస్తావా? నేను కంప్లైయింట్ చేశానని కోపం వచ్చిందా? నువ్వు చేంజ్ అవ్వకపోతే కష్టం, ఎంత సేపు బాబాయ్ ఏం అంటారో అదే సోదా? ఈ లైఫ్‌లో మాట్లాడకూడదు. మొహం చూడకూడదు, మర్చిపోవాలి అని డిసైడ్ అయిపోయా!,' అంటూ మానసికంగా ఒత్తిడికి గురిచేసేలా ఉన్న అధ్యాపకురాలి మెసేజ్‌లు పోలీసులు గుర్తించినట్లు సమాచారం. వీటితోపాటు గతంలో జరిగిన సంభాషణలు, వాట్సప్ కాల్ డేటాను బయటకు తీసి విచారణ చేస్తున్నారు. ▼ ఈ విషయంపై సమతా కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావును వివరణ కోరగా అధ్యాపకురాలి వేధింపుల గురించి విద్యార్థి తనకు ఫిర్యాదు చేయలేదని, ముందే తన దృష్టికి తీసుకొచ్చి ఉంటే ఇంత వరకు వచ్చేది కాదని చెప్పారు. ▼ సాయితేజ్ ఆత్మహత్య చేసుకున్నాడని తెలిసిన సహచర విద్యార్థులు కళాశాలలో ఆందోళనకు దిగారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. సాయితేజ్ మంచి విద్యార్థి అని, అధ్యాపకురాలి వేధింపుల కారణంగా ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు.

గీతంలో 'ఐఆర్ఐఏ' రాష్ట్ర సదస్సు

వైద్య విధానాలను తెలియజేస్తున్న నిపుణులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం వైద్యకళాశాలలో ప్రారంభమైన ఇండియన్ రేడియాలజికల్ అండ్ ఇమేజింగ్ అసోసియేషన్ (ఐఆర్ఐఏ) ఏపీ చాప్టర్ వార్షిక సదస్సులో తొలి రోజు శుక్రవారం కార్యశాలను నిర్వహించారు. సదస్సు నిర్వాహక కార్యదర్శి, ఐఆర్ఐఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వి.సురేష్, కార్యదర్శి డాక్టర్ ఉమామహేశ్వరరెడ్డి, కేజీహెచ్ రేడియాలజీ విభాగాధిపతి డాక్టర్ బుజ్జిబాబు, ప్రొఫెసర్ ఉమామహేశ్వరరావు, డాక్టర్ వర్మ తదితర నిర్వాహక కమిటీ ప్రతినిధులు మాట్లాడారు. రేడియాలజీ, ఇమేజింగ్ రంగాల్లో అత్యాధునిక వైద్య విధానాలు వంటి ప్రాధాన్య అంశాలపై నిపుణులు ఈ నెల 2వ తేదీ వరకు జరిగే ఈ సదస్సులో చర్చిస్తారన్నారు. ప్రాక్టీషనర్లకు, పీజీలకు ఈ తరహా సదస్సులు ఎంతగానో దోహదపడతాయన్నారు. మొదటి రోజు కార్యక్రమంలో మూడు నెలల గర్భధారణ దశలో భ్రూణవ్యాధులను గుర్తించే అంశాలను డాక్టర్ కృష్ణ (బెంగళూరు) తెలియజేశారు. డాక్టర్ శిల్పాసతర్కర్ (మహారాష్ట్ర), డాక్టర్ భవాహరణ్ ఫీటల్ (తమిళనాడు) మాట్లాడుతూ ఆరునెలల గర్భిణుల స్కానింగ్ పద్ధతులు వంటి వైద్య విధానాలను వివరించారు. ఆపరేషన్ చేయకుండానే అల్ట్రాసౌండ్ మార్గదర్శకత్వంలో ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వడాన్ని వైద్యులు ప్రశంసించారు. సుమారు 100 మంది రేడియాలజిస్టులు పాల్గొన్నారు.

జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో షిప్‌యార్డు ఎంవోయూ

హిందుస్థాన్ షిప్‌యార్డు స్టాల్ వద్ద సంస్థ ప్రతినిధులు

సింధియా, న్యూస్‌టుడే: ఇండియన్ మారిటైం వీక్-25లో మినీరత్న కంపెనీ హిందుస్థాన్ షిప్‌యార్డు చేపట్టిన సామర్థ్య ప్రదర్శన విజయవంతమైందని సంస్థ వర్గాలు శుక్రవారం తెలిపాయి. 'ముంబయిలో అక్టోబరు 27 నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమం అక్టోబరు 31న ముగిసింది. మారిటైంకు సంబంధించిన అంశాలను భవిష్యత్తులో మరింత శక్తిమంతమయ్యేందుకు దోహదపడేలా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హిందుస్థాన్ షిప్‌యార్డు ప్రస్థానాన్ని తెలిసేలా ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేయడమే కాకుండా వాణిజ్య, రక్షణకు చెందిన వెసల్స్ నిర్మాణ ప్రక్రియపై ప్రదర్శన ఏర్పాటు చేశారు. దీన్ని సంస్థ సీఎండీ కమొడోర్ గిరిదీప్‌సింగ్ ప్రారంభించారు. యుద్ధ నౌకల నిర్మాణం, మరమ్మతులు, జలాంతర్గాముల రీఫిట్, గ్రీన్ టెక్నాలజీ, డిజైన్‌లతో టగ్‌ల నిర్మాణం, హైడ్రోజన్ వెసల్స్ నిర్మాణానికి పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో అవగాహన ఒప్పందాల(ఎంవోయూ)ను చేసుకున్నట్లు' సంస్థ వర్గాలు వివరించాయి.

విద్యా వ్యవస్థలో కృత్రిమ మేధ కీలకపాత్ర

విశాలాక్షినగర్, జగదాంబకూడలి, న్యూస్‌టుడే: అమెజాన్ ఫ్యూచర్ ఇంజినీర్ ప్రోగ్రాంలో భాగంగా సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో కృత్రిమ మేధపై ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. డాబాగార్డెన్స్‌లోని ఓ హోటల్‌లో జరిగిన ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్జేడీ విజయభాస్కర్ హాజరై మాట్లాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతిఒక్కరు మారాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని వ్యవస్థలతోపాటు విద్యా వ్యవస్థలో కూడా కృతిమ మేధ భవిష్యత్తులో ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు. దాన్ని అందిపుచ్చుకోకపోతే వెనుకబడిపోతామన్నారు. భవిష్యత్తులో కృతిమ మేధ ఎలాంటి ప్రభావం చూపుతుందో వివరించారు. జిల్లాలోని 76 పాఠశాలల నుంచి 156 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు. కార్యక్రమంలో డీఈఓ ప్రేమకుమార్, సమగ్ర శిక్షా ఏపీసీ జె.చంద్రశేఖర్, ఏఎంఓ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు... మాట్లాడుతున్న ఆర్జేడీ విజయభాస్కర్

ఆళ్వార్‌దాస్ సేవలు మరువలేనివి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: మాజీ మంత్రి సుంకరి ఆళ్వార్‌దాస్ వాకర్స్ ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని వాకర్స్ ఇంటర్నేషనల్ పూర్వ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.పి.రవీంద్ర అన్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్, అనుబంధ వాకర్స్ క్లబ్బులు, ఆళ్వార్‌దాస్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం ఎంవీపీకాలనీ కూడలిలో ఆళ్వార్‌దాస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రవీంద్ర మాట్లాడుతూ 'నడవండి-నడిపించండి' నినాదంతో 1986లో ఆళ్వార్‌దాస్ స్థాపించిన వాకర్స్ ఇంటర్నేషనల్ నేడు దేశవిదేశాల్లో 1600 శాఖలతో 2,00,025 మందికిపైగా సభ్యులతో విస్తరించిందన్నారు. 1978లో అప్పటి ఉమ్మడి రాష్ట్ర విద్యాశాఖమంత్రిగా పనిచేసి విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు. ఆళ్వార్‌దాస్ విద్యాసంస్థల అధినేతలు విజయరవీంద్ర, రాజేంద్ర, విజయరాజేంద్ర, కె.అరుణ కుమార్, కె.పద్మసాగరి, వాకర్స్ ఇంటర్నేషనల్ ట్రస్టీ ఎ.హెచ్.ఎన్.వెంకటరావు, ఆచార్య బాలమోహన్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆళ్వార్‌దాస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎస్.పి.రవీంద్ర తదితరులు

కస్టమ్స్, సెంట్రల్ జీఎస్టీ సిబ్బంది వాక్‌థాన్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: విజిలెన్స్ వారోత్సవాలను పురస్కరించుకొని కస్టమ్స్, సెంట్రల్ జి.ఎస్.టి. సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం బీచ్‌రోడ్డులో వాక్‌థాన్ నిర్వహించారు. 200 అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని పార్కుహోటల్ కూడలి నుంచి ఆర్.కె.బీచ్ వరకు వాక్‌థాన్ చేపట్టారు. అవినీతి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం ముఖ్యమన్నారు. కస్టమ్స్ కమిషనర్ సంజయ్ రాఠి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కస్టమ్స్ కమిషనర్ ప్రిన్సిపల్ ఎన్.సుధీర్, జి.ఎస్.టి. కమిషనర్ ఆనంద కుమార్, తదితరులు పాల్గొన్నారు.



వాక్‌థాన్‌లో పాల్గొన్న కస్టమ్స్, సెంట్రల్ జి.ఎస్.టి. ప్రతినిధులు

అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ అన్నారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాల ముగింపు, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం రాత్రి బీచ్‌రోడ్డు పాండురంగాపురం నుంచి అమరవీరుల స్థూపం వరకు పోలీసులు కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీ నిర్వహించారు. సీపీ మాట్లాడుతూ అమరవీరుల కుటుంబ సభ్యులకు మనం ఎల్లవేళలా అండగా నిలవాలని, వారు చేసిన త్యాగం మనకెంతో స్ఫూర్తిదాయమన్నారు. ఏడీసీపీలు, ఏసీపీలు, సీఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు బ్యాండ్‌తో ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

యూపీఎస్సీ పరీక్షకు పక్కా ఏర్పాట్లు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఈనెల 2న నిర్వహించే యూపీఎస్సీ పరీక్షకు పక్కా ఏర్పాట్లు చేయాలని సంయుక్త కలెక్టర్ కె.మయూర్‌అశోక్ ఆదేశించారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్‌లో వివిధ విభాగాల అధికారులతో సమావేశమయ్యారు. మొత్తం 3,268 మంది అభ్యర్థులు హాజరయ్యే పరీక్షకు ఏడు కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలన్నారు. ఆ రోజు ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకు జనరల్ ఆప్టిట్యూడ్ పరీక్ష, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు ఆయుర్వేద పరీక్ష ఉంటాయన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న జేసీ మయూర్‌అశోక్

(c) eenadu

భీమిలి

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేశ్- బైసన్ కాలమాడన్
రామయ్యా- కాంతారా
తాతా- కె-ర్యాంప్
సప్తగిరి- మాస్ జాతర

జిల్లాలో కొత్తగా 405 పింఛన్ల మంజూరు

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: జిల్లాలో 405 కొత్త పింఛన్లు మంజూరయ్యాయి. లబ్ధిదారులకు మొత్తం రూ.22,52,500 పంపిణీ చేయనున్నారు. ఆనందపురంలో 13 మందికి, భీమిలిగ్రామీణంలో-11, పద్మనాభంలో-9, పెందుర్తిలో-11, జోన్-1 భీమిలి అర్బన్‌లో 23 మందికి, జోన్-2 మధురవాడలో-65, జోన్-3 ఆశీల్‌మెట్టలో-37, జోన్-4 సూర్యబాగ్‌లో-34, జోన్-5 జ్ఞానాపురంలో-55, జోన్-6 గాజువాకలో-103 మందికి, జోన్-8 వేపగుంటలో-44 మందికి కొత్త పింఛన్లు మంజూరయ్యాయని అధికారులు చెప్పారు.

అనంతగిరిపై రెయిలింగ్ ఏర్పాటు

మెట్లమార్గంలో ఏర్పాటు చేసిన ఇనుప రెయిలింగ్

పద్మనాభం, న్యూస్‌టుడే: అనంతుని గిరిపై కొలువై ఉన్న శ్రీ అనంత పద్మనాభ స్వామివారి ఆలయం వద్దకు భక్తులు మరింత సులువుగా చేరుకునేందుకు భక్తుల సహాయంతో ఇనుప రెయిలింగ్ ఏర్పాటు చేశారు. ఘాట్ రోడ్డు నుంచి కొండపైకి 25 మెట్లు ఎక్కాల్సి ఉంది. రాతి మెట్లు, నిట్ట నిలువుగా ఉండే రాతి మెట్లు ఎక్కడానికి వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు జగదీష్‌బాబు మెట్లకు ఇరువైపులా ఇనుప రెయిలింగ్‌ను ఏర్పాటు చేయించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: వైఎస్సార్‌లేఅవుట్ (ఎండాడ)లో 196/బి/3/3, 3/4 గల విద్యుత్ స్తంభాలు వెలగడం లేదు. – లేఅవుట్ వాసులు ✓: విద్యుద్దీపాలు మరమ్మతులు చేపడతాం. – సాయిరాం, విద్యుత్ అధికారి

?: ఈనాడు లేఅవుట్ (సాగర్‌నగర్)లో విజయ అపార్ట్‌మెంట్ పరిసరాల్లో 81ఎ/1/10, 11 గల విద్యుత్ దీపాలు మరమ్మతులకు గురయ్యాయి. – అపార్ట్‌మెంట్ వాసులు ✓: విద్యుత్ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. – సాయిరాం, విద్యుత్ అధికారి

?: మిథిలాపురిలో 59-బి-11/4 స్తంభం గల విద్యుత్ దీపం వెలగడం లేదు. – లక్ష్మణరావు ✓: విద్యుత్ దీపానికి మరమ్మతులు చేస్తాం. – గాయత్రి, విద్యుత్ ఏఈ

?: వి కన్వెన్షన్(పీఎంపాలెం) వెనుక ఓ ఆశ్రమం పరిసరాల్లో పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. – స్థానికులు ✓: పిచ్చిమొక్కలు తొలగిస్తాం. – సాయికుమార్, శానిటరీ అధికారి

?: వైఎస్సార్‌లేఅవుట్ (ఎండాడ)లోని ప్రధాన దారిలో పిచ్చిమొక్కలు పెరిగి విషసర్పాలకు ఆవాసంగా మారింది. – లేఅవుట్ వాసులు ✓: పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రత చర్యలు చేపడతాం. – రవి, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: ఎండాడ ట్యాంక్‌బండ్‌లో వీధి కుక్కల సంచారం ఎక్కువగా ఉంది. – రాజు, ఎండాడ ✓: వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకుంటాం. – రాజా రవికుమార్, ఆరోగ్య అధికారి

?: 7వ వార్డు పరిధి అల్లూరి సీతారామరాజు లేఅవుట్‌లో ఉన్న పార్కులో పశువుల సంచారం ఎక్కువగా ఉంది. – నాయుడు స్వామినాయుడు ✓: పార్కులో ప్రవేశించిన పశువులను యార్డుకు తరలిస్తాం. – రాజా రవికుమార్, ఆరోగ్య అధికారి

సీహెచ్‌సీ ప్రసూతి విభాగానికి మహర్దశ

అవసరమైన పరికరాల కొనుగోలుకు చర్యలు

భీమునిపట్నం, న్యూస్‌టుడే

భీమిలిలోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ) బలోపేతానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇక్కడ కీలకమైన ప్రసూతి విభాగంలో పూర్తిస్థాయిలో సేవలు అందించేందుకు కీలక అడుగులు వేస్తోంది. రాష్ట్రంలోని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ (డీఎస్‌హెచ్) పరిధిలోకి వచ్చే సీహెచ్‌సీల ప్రసూతి విభాగాల్లో అవసరమైన పరికరాల కొనుగోలు నిమిత్తం రూ.30 కోట్లను కేటాయించింది. ఇందుకు సంబంధించి అవసరమైన పరికరాల జాబితాను కోరింది. ఈ మేరకు వైద్యాధికారులు జాబితాను రూపొందించి ప్రభుత్వానికి నివేదించారు.

★ భీమిలి సీహెచ్‌సీలో నెలకు 10 నుంచి 16 ప్రసవాలు జరుగుతుంటాయి. అలాగే 2 నుంచి 6 వరకు సిజేరియన్లు ఉంటాయి. ఇదిలా ఉండగా ఈ విభాగాన్ని పటిష్ఠ పరచాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు కొరత లేకుండా అవసరమైన పరికరాల జాబితాను రూపొందించి పంపారు. ఇందులో వ్యాక్యూమ్ ఎక్స్‌ట్రాక్టర్ పరికరం, లాప్రోస్కోపీ పరికరం అవసరమని వెల్లడించారు.



భీమిలి సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ)

లాప్రోస్కోపీ పరికరం: మహిళలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసే సమయంలో వాడతారు.

వ్యాక్యూమ్ ఎక్స్‌ట్రాక్ట్ పరికరం: ప్రసూతి విభాగంలో గర్భిణి ప్రసవించే సమయంలో బిడ్డ అడ్డం తిరిగినట్లయితే సులువుగా బయటకు రప్పించేందుకు ఈ పరికరాన్ని వినియోగిస్తారు.

ప్రసవాలు పెంచేందుకు ప్రోత్సాహం:

భీమిలి సీహెచ్‌సీలోని ప్రసూతి విభాగాన్ని మరింత పటిష్ఠం చేయడం ద్వారా పేదవర్గాలకు లబ్ధి చేకూర్చి ప్రసవాలు పెంచేందుకు అవకాశం లభిస్తుంది. ప్రసవ సమయంలో స్త్రీల వైద్య నిపుణులతో సహాయంగా మత్తు మందు వైద్యుడు, చిన్నపిల్లల వైద్యుడు సేవలందిస్తున్నారు. ఇక్కడ రెండు మినహా మిగిలిన పరికరాలన్నీ అందుబాటులో ఉన్నాయి. వీటిని సైతం సమకూర్చితే మరిన్ని సేవలను విస్తృతం చేసేందుకు అవకాశం లభిస్తుంది.

– డా.ఎం.పద్మకుమార్, వైద్యపర్యవేక్షక అధికారి, సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ), భీమునిపట్నం

పోలీసు ఆయుధాలపై అవగాహన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: పోలీసులు విధుల్లో వినియోగించే ఆయుధాలు, సాధనాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని నార్త్ సబ్ డివిజన్ ఏసీపీ ఎస్.అప్పలరాజు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పీఎంపాలెం పోలీసుస్టేషన్ ఆవరణలో 'ఓపెన్ హౌస్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు విధుల్లో వినియోగించే వివిధ రకాల ఆయుధాలు, పరికరాలు, సాధనాలను ప్రదర్శనలో ఉంచారు. సుశిక్షితులైన సిబ్బంది సమక్షంలో సందర్శనకు విచ్చేసిన విద్యార్థులు, ప్రజలకు ఆయుధాల గురించి అవగాహన కల్పించారు. ఏ సందర్భంలో ఎలాంటి ఆయుధాలను వినియోగిస్తారు, వాటి పనితీరు గురించి విద్యార్థులకు ఏసీపీ వివరించారు. వివిధ పాఠశాలల నుంచి సుమారు 150 మందికి పైగా విద్యార్థులు హాజరై ఆయుధ ప్రదర్శనను తిలకించారు. కార్యక్రమంలో సీఐ జి.బాలకృష్ణ, ఎస్సైలు డి.రాము, కె.భాస్కర్, ఎన్.సునీత, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

154 మద్యం సీసాలు స్వాధీనం

పీఎంపాలెం, న్యూస్‌టుడే: కొమ్మాది ప్రాంతంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని పీఎంపాలెం పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. సీఐ జి.బాలకృష్ణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కొమ్మాది కూడలిలోని ఓ పాన్ దుకాణంలో సియ్యాది సంతోష్‌కుమార్(37) బెల్టు మద్యం అమ్ముతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఎస్సై ఎన్.సునీత సిబ్బందితో కలిసి దుకాణం వద్ద దాడి చేసి తనిఖీలు నిర్వహించారు. 154 మద్యం సీసాలు లభించాయి. ఎలాంటి అనుమతులూ లేకపోవడంతో అక్రమ మద్యంగా నిర్ధారించారు. దీంతో సంతోష్‌కుమార్‌ను అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపర్చామని సీఐ తెలిపారు.

తరగతికి వెళ్లాలంటే.. తల వంచాల్సిందే

ఎవరైనా తప్పు చేస్తే తలవంచుకుంటారు. ఈ పాఠశాలలో చదివే విద్యార్థులు మాత్రం ప్రతి రోజూ తల వంచితేనే తరగతి గదులకు అడుగు పెడతారు. అలా గని తప్పు చేశారని కాదు. పీఎంపాలెం పరిధి లక్ష్మీవాని పాలెం ప్రాథమికోన్నత పాఠశాల ప్రహరీ, ప్రధాన గేటు మరమ్మతులకు గురై ఏడాది కావొస్తోంది. 350 మందికి పైగా విద్యార్థులు ప్రతి రోజూ పాఠశాలలోకి అడుగు పెట్టాలంటే ఈ గేటు నుంచి లోపలకు వెళ్లాలి. అది కాస్త దెబ్బతిని పూర్తిగా మూతపడింది. దీంతో మరో చిన్న గేటు ద్వారా ఇరుకు సందులోకి ప్రవేశించి తల వంచుకుని మెట్ల మార్గం దాటి ఆయా తరగతి గదుల్లోకి వెళ్తున్నారు. అలాగే తాగునీరు, వాడుక నీరు కూడా పాఠశాలలో ప్రధాన సమస్యగా మారింది. దీంతో విద్యార్థులు మౌలిక వసతుల లేమితో అవస్థలు పడుతున్నారు. సమస్య తెలిసినా విద్యాశాఖాధికారులు కనీసం పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

– న్యూస్‌టుడే, పీఎంపాలెం

మెట్ల కింద తల వంచుకుని పాఠశాలలో అడుగుపెడుతున్న విద్యార్థినులు

పొంచి ఉన్న ప్రమాదం

బీచ్‌రోడ్డు (సాగర్‌నగర్) ప్రధాన కూడలి సమీప వంతెన రక్షణ గోడ వద్ద నెలకొల్పిన వాల్ ఇనుప ట్రీగార్డ్ దెబ్బతిని ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జీవీఎంసీ ఉద్యానవన విభాగాధికారుల పర్యవేక్షణలో తీరం వైపు ప్రవహించే మురుగుకాలువ ఇటువైపు రాకపోకలు సాగించేవారికి కనిపించకుండా వంతెన ఇరువైపులా రక్షణ గోడలకు వాల్ ట్రీ గార్డులుగా రూపొందించి వివిధ రకాల మొక్కలను సంరక్షిస్తున్నారు. ఉప్పుగాలి కారణంగా రుషికొండ వైపు ట్రీగార్డు తుప్పుపట్టి ఇనుప చువ్వలు పూర్తిగా దెబ్బతినడంతో ఒరిగిపోకుండా తాళ్లతో కట్టారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఇది ఎప్పుడు రహదారిలో కూలిపోతుందో తెలియని పరిస్థితి. గతంలో వర్షాల కారణంగా ఇక్కడ అటు నగరం వైపు ట్రీగార్డు రోడ్డుపై కూలిపోయింది. అదృష్టవశాత్తు ఆ సమయంలో వాహనాలేవీ రాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్న బీచ్‌రోడ్డు ప్రాధాన్యం దృష్ట్యా ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సాగర్ నగర్ వాసులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, సాగర్‌నగర్

వాల్ ట్రీగార్డ్ ఒరిగిపోకుండా తాళ్లతో కట్టిన దృశ్యం

అన్నప్రసాద పథకానికి రూ.5 లక్షల విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి నగరంలోని చినవాల్తేర్ ప్రాంతానికి చెందిన డాక్టర్ ఆర్.వి.మణవాలయ్య శుక్రవారం రూ.5 లక్షలు భారీ విరాళం సమర్పించారు. విరాళాన్ని నగదు రూపంలో అన్నప్రసాద విభాగం పర్యవేక్షకుడు పాలూరి నరసింగరావుకు అందజేశారు. అధికారులు దాతకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

దాత మణవాలయ్యకు విరాళం ధ్రువపత్రం అందిస్తున్న పర్యవేక్షకుడు నరసింగరావు

అ వీ ఇ వీ

ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌తో గంటా రవితేజ కుటుంబ సభ్యులు

మర్యాదపూర్వక కలయిక

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు రవితేజ కుటుంబంతో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తన భార్య, నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్ శరణి, కుమారుడు ఆర్యన్‌ను మంగళగిరిలో పవన్‌కల్యాణ్ వద్దకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్‌తో కొద్దిసేపు ముచ్చటించారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

మధురవాడ, న్యూస్‌టుడే: మధురవాడ ఉప విద్యుత్తు కేంద్రం పరిధిలో రేవళ్లపాలెం రోడ్డు వెడల్పు పనుల కారణంగా శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మధురవాడ, శివశక్తినగర్, చంద్రంపాలెం, వుడా కాలనీ, నగరంపాలెం, రేవళ్లపాలెం, నవోదయ పరిసర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ బి.సింహాచలంనాయుడు తెలిపారు.

ఎండాడ, న్యూస్‌టుడే: ఎండాడ ఉప విద్యుత్ కేంద్రం పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం పలుచోట్ల విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ బి.సింహాచలం నాయుడు తెలిపారు. ఉదయం 9 నుంచి 3 గంటల వరకు ఎండాడ రామాలయం వీధి, వరహాగిరినగ్, శిరుగుడినగర్, ఎండాడ పెట్రోల్ బంక్ ప్రాంతాల్లో, లలితానగర్, సందీప్ నగర్, ఎస్సీబీసీ కాలనీల్లో, గొల్లల ఎండాడ, రాజీవ్‌నగర్, ముబారక్‌కాలనీ, శ్రీనివాస్‌నగర్, వివేకానందనగర్, ఎమ్మె. గోల్డ్, స్కైలైన్ అపార్ట్‌మెంట్‌ల్లో, ఎండాడ 100 అడుగుల రోడ్డు తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

దుర్గాలమ్మ ఆలయంలో అన్నసమారాధన

కొమ్మాది, న్యూస్‌టుడే: చంద్రంపాలెం జాతర గట్టుపై వెలిసిన శ్రీదుర్గాలమ్మ ఆలయంలో కార్తికమాసం పురస్కరించుకుని శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణనగర్ ప్రాంతానికి చెందిన జగ్గారావు, లక్ష్మి దంపతుల ఆర్థిక సహాయంతో అన్నసమారాధన చేపట్టారు. ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్, కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, అయ్యప్ప పీఠం గురుస్వామి పిళ్లా వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

మిల్లు యాజమాన్యం మొండి వైఖరి

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: కార్మికులకు చెల్లించాల్సిన బకాయిల విషయంలో చిట్టివలస జ్యూటుమిల్లు యాజమాన్యం మొండివైఖరి అవలంబిస్తోందని ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు జాయింట్ లేబరు కమిషనరు రామారావుకి శుక్రవారం లేఖ రాశారు. ఈ మేరకు ఇంటక్, కాంగ్రెస్ కార్మిక సంఘం, ఏఐటీయూసీ, టీఎన్‌టీయూసీ సంఘాల నేతలు జీరు కైలాశ్‌రెడ్డి, జీరు వెంకటరెడ్డి, నరవ రామారావు, కొండపు ఈశ్వరరావు, తదితరులు చిట్టివలసలో శుక్రవారం మీడియాతో మాట్లాడారు. మిల్లు ఆస్తులపై ఉన్న అటాచ్‌మెంట్‌ను తొలగించాలని ఉన్నతాధికారుల ద్వారా యాజమాన్యం కార్మికశాఖపై ఒత్తిడి తెస్తోందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో మిల్లు యాజమాన్యం ఒత్తిళ్లకు ప్రభుత్వం లొంగరాదని డిమాండ్ చేశారు.

పీఎంపాలెం, న్యూస్‌టుడే: దృఢమైన సంకల్పంతో దేశాన్ని ఏకతాటిపైకి తీసుకొచ్చి సమగ్రతకు మార్గదర్శకుడిగా సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నిలిచారని భాజపా రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి కె.ఎన్.పి.చక్రవర్తి అన్నారు. ఆరో వార్డు పీఎంపాలెంలోని పార్టీ కార్యాలయంలో ఎండాడ మండల అధ్యక్షుడు సీహెచ్.నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం పటేల్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.

పద్మనాభంలో సమైక్యతా ర్యాలీలో పోలీసులు

దేశ సమగ్రతకు మార్గదర్శకుడు పటేల్

భీమునిపట్నం: భీమిలి బీచ్ వద్ద శుక్రవారం భీమిలి స్టేషన్ పోలీసు విభాగం ఆధ్వర్యంలో ఐక్యత కోసం పరుగు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఐ బి.తిరుమలరావు, ఎస్.ఐ.లు భరత్‌కుమార్ రాజు, రాధాకృష్ణ, గౌరి, హెడ్ కానిస్టేబుళ్లు సన్యాసిరావు పాల్గొన్నారు. ★ భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్దార్ వల్లభ్‌భాయ్ జయంతి నిర్వహించారు.

కొమ్మాది: చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మొలుగు వెంకటరావు సారథ్యంలో ఎన్‌సీసీ నేవీ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఎన్‌సీసీ శిక్షకులు ఆర్.మధుసూదన్ రావు, పీడీ లోవరాజు, స్టాఫ్ సెక్రటరీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆనందపురం: పందలపాక 56వ ఐటీబీపీ సిబ్బంది ఐక్యతా పరుగు నిర్వహించారు. ఆనందపురం గాయత్రి డిగ్రీ కళాశాల, ఏక్యూజే డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

తగరపువలస, న్యూస్‌టుడే: తగరపువలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చిత్రపటానికి నివాళి అర్పించారు. ప్రిన్సిపల్ డా.పి.శ్రీవాణి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. భాజపా తగరపువలస శాఖ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

పద్మనాభం: సీఐ సీహెచ్.శ్రీధర్ నేతృత్వంలో 'రన్ ఫర్ యూనిటీ' పేరిట సమైక్యతా పరుగు నిర్వహించారు. ఎస్.ఐ జె.సురేష్, ఏఎస్ఐ సీతాపతి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. పద్మనాభం మండల భాజపా ఇన్‌ఛార్జి రూపాకుల రవికుమార్ నేతృత్వంలో పటేల్ జయంతి నిర్వహించారు.

తగరపువలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రిన్సిపల్ శ్రీవాణి, విద్యార్థులు

బీఎస్సీ డిగ్రీ కోర్సు తరగతుల ప్రారంభం

కార్యక్రమంలో ప్రొఫెసర్ వేణుగోపాల్, విద్యార్థులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: ప్రముఖ ఔషధ పరిశ్రమ డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్.. గీతం డీమ్డ్ వర్సిటీ స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగంతో కలిసి పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నిర్వహిస్తున్న బీఎస్సీ కెమిస్ట్రీ డిగ్రీ కోర్సు తరగతులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. గీతం సంబంధిత విభాగాధిపతి ప్రొఫెసర్ ఎన్‌వీఎస్ వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థుల ఎంపికతో పాటు వారి చదువుకయ్యే వ్యయాన్ని డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ పూర్తిగా భరించడం అభినందనీయమన్నారు. ఇదే మాదిరి రసాయనశాస్త్రంలో పీజీ కోర్సును సైతం ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మానవ వనరుల విభాగం మేనేజర్ ఎం.లక్ష్మీదుర్గ, కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక మాధ్యమ పోస్టుపై ఫిర్యాదు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: భీమిలి నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యుడు పంచకర్ల సందీప్‌ను కించపరుస్తూ ఫేక్ ఖాతా ద్వారా సామాజిక మాధ్యమం (ఇన్‌స్టాగ్రాం)లో పోస్టు పెట్టిన వారిని అరెస్టు చేయాలని పలువురు జనసేన నాయకులు నార్త్ సబ్‌డివిజన్ ఏసీపీ ఎస్.అప్పలరాజుకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. సామాజికసేవ, పార్టీ పట్ల అంకితభావంతో పని చేస్తూ అత్యంత ప్రజాదరణ కలిగిన తమ నాయకుడి ఎదుగుదలను చూసి ఓర్వలేక సామాజిక మాధ్యమ వేదికగా తప్పుడు ప్రచారం చేయడం సమంజసం కాదన్నారు. దీనికి కారణమైన వారిని గుర్తించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని ఏసీపీకి విన్నవించారు. ఏఎంసీ ఛైర్మన్ రామస్వామినాయుడు, భీమిలి మండలం జనసేన అధ్యక్షుడు నక్కా శ్రీధర్, 5, 6, 7 వార్డుల అధ్యక్షులు దేవర శివ, నాగోతి నర్సింహనాయుడు, సంతోష్‌నాయుడు, పోతిన అనూరాధ, పి.తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

ఏసీపీ అప్పలరాజుకు ఫిర్యాదు చేస్తున్న జనసేన నాయకులు

గిరిజన భాషల పరిరక్షణకు చర్యలు

మిషన్ డైరెక్టర్ ఎస్.భార్గవి తదితరులతో ఉపాధ్యాయ సిబ్బంది

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గిరిజన భాషల అభివృద్ధి, పరిరక్షణకు కేంద్రం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ అండ్ మిషన్ డైరెక్టర్ ఎస్.భార్గవి పేర్కొన్నారు. గిరిజన సాంస్కృతిక పరిశోధన అండ్ శిక్షణ మిషన్ (టీసీఆర్ అండ్ టీఎమ్), గిరిజన సంక్షేమశాఖ (విశాఖపట్నం) ఆధ్వర్యంలో ఆరు భాషల అభివృద్ధి సంబంధిత అంశాలపై రుషికొండ ఆయా కార్యాలయంలో పది రోజుల పాటు జరిగిన కార్యశాల శుక్రవారంతో ముగిసింది. సంబంధిత ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ మందా రాణి, మైసూరు సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజ్ (సీఐఐఎల్) భాషా శాస్త్రవేత్త డి.రమేష్‌భూషణ్ మాట్లాడారు. గిరిజనుల విద్యాభివృద్ధికి దోహదపడేలా ప్రాథమిక స్థాయి నుంచే సవర, కొండ, కువి, ఆదివాసి ఒరియా, కోయ, సుగాలి భాషల్లో ప్రావీణ్యత సాధించే లక్ష్యంగా ఈ కార్యశాల నిర్వహించడం అభినందనీయమన్నారు. మృత్యుంజయరావు, డాక్టర్ చిక్కాల నాగరాజు తదితర అధ్యాపకులు, రాష్ట్రంలోని పలు ఐటీడీఏల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

వీధి దీపాలు ఏర్పాటు చేయాలని వినతి

అడివివరం (సింహాచలం), న్యూస్‌టుడే: అప్పన్న స్వామి దర్శనానికి వెళ్లే మార్గంలోని సింహాచలం బీఆర్టీఎస్ రహదారిలో ఆధ్యాత్మిక ఉట్టిపడేలా వీధిదీపాలు ఏర్పాటు చేయించాలని 98వ వార్డు కార్పొరేటర్ పీవీ.నరసింహం కమిషనర్ కేతన్ గార్గ్‌ను కోరారు. శుక్రవారం ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు. తిరుమల తరహాలో వీధిదీపాలకు శంఖు చక్రాలు, తదితర ఆధ్యాత్మిక చిహ్నాలను ఏర్పాటు చేయించాలన్నారు. అలాగే గోశాల లేఅవుట్‌లో సామాజిక భవనం, సీసీ రహదారి, కుమ్మరిదిబ్బ, సంతోషిమాత గుడి, లండగరువు, ఘాట్‌రోడ్డు, కె.కన్వెన్షన్ వెనుక, శిడగంపేట ప్రాంతాల్లో సీసీ రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. వార్డు పరిధిలోని లక్ష్మీనరసింహనగర్, సాయిమాధవనగర్, సాయినగర్, సూర్యకాంతం లేఅవుట్ ప్రాంతాల్లో రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.

విద్యారంగం అభివృద్ధికి ఎనలేని కృషి

పీఎంపాలెం, న్యూస్‌టుడే: జిల్లాలో విద్యారంగం అభివృద్ధికి ఎనలేని కృషి చేయడంతో పాటు మంచి పరిపాలకుడిగా సుంకరి ఆళ్వార్‌దాస్ సేవలు చిరస్మరణీయమని అళ్వార్‌దాస్ గ్రూపు విద్యాసంస్థల కార్యదర్శి, కరస్పాండెంట్ ఎస్.వి.హెచ్. రాజేంద్ర, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాహుల్ ఆళ్వార్‌దాస్ అన్నారు. పీఎంపాలెం సాంకేతిక విద్యా సంస్థల ప్రాంగణంలో శుక్రవారం ఆళ్వార్‌దాస్ 95వ జయంతి పురస్కరించుకుని పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ రాజా రక్తదాన కేంద్రం ఏర్పాటు చేసిన శిబిరంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ముందుగా ఆయన చిత్రపటానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌తో పాటు టెక్నికల్ క్యాంపస్ ఎగ్జిక్యూటివ్ అధికారిణి మధుభట్, ప్రవేశాల నిర్వహణాధికారి ఎ.నాగేశ్వరరావు, హెచ్.ఆర్ అక్షత కొండూర్, క్రియేటివ్ డైరెక్టర్ విష్ణు కొండూర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్రీడా తదితర పోటీల విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రధానాచార్యులు ఎ.రామకృష్ణ, రాజేష్, ఎన్.ఎస్.ఎస్.సమన్వయకర్తలు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న కళాశాల సిబ్బంది, విద్యార్థులు

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT VISAKHAPATNAM

Between: **S.O.P. 27/2025**

Allipilli Vamsi Krishna, S/o. Chandra Mohana Rao, R/at Flat No.202, Bakkannapalem, Visakhapatnam-48. ...Petitioner

And

1) Smt. Nalla Bangaramma, W/o. late Rami Naidu, R/at D.No.44-29-10, Flat No. F-3, 2nd Floor, Phase-I, Kanaka Rao Nilayam, Kanaka Rao Street, Railway New Colony, Visakhapatnam-16.

2) M/s. Accenture Solutions Pvt. Ltd., rep. by HR, Accenture Pvt. Ltd., Sy No.66/1, Tower-A, Divya Sree, NSL ORION, BB Nara Hill Road, Sherlingampalli, Gachibowli, Hyderabad,Telangana-32. ...Respondents

GENERAL NOTICE

The public in general at large are hereby informed that the above named petitioner filed the above petition to issue Succession Certificate in favour of the petitioner and 1st respondent both are entitled to receive death benefits of the deceased Harika who died on 26-02-2025, from the 2nd respondent i.e. M/s. Accenture Solutions Pvt. Ltd, rep. by HR, M/s. Accenture Solutions Pvt. Ltd., Hyderabad. The above matter stands posted to **17-11-2025**. Therefore, the public in general are hereby informed that if anyone having any objections in the above matter, please appear before the above mentioned Hon'ble Court on **17-11-2025** at **10:30 A.M.** and intimate the objections, failing which the matter will be decided exparte in your absence as per law. (By Order of the Hon'ble Court)

S.S. CHALAM, Advocate
104 Area, Marripalem, VSP. **Cell: 9440615945**

వీఎంఆర్డీఏ హెచ్చరిక బోర్డులు మాయం

మధురవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ ఏడో వార్డులో వీఎంఆర్డీఏ భూములకు రక్షణ కరవవుతోంది. స్థానిక మానం ఆంజనేయులుకాలనీ సమీపంలో 3 ఎకరాల భూమిలో వీఎంఆర్డీఏ అధికారులు ఇటీవల ఏర్పాటు చేసిన హెచ్చరికబోర్డులు మాయమయ్యాయి. బహిరంగ మార్కెట్లో రూ.120 కోట్లు విలువ చేసే ఈ భూమిని ల్యాండ్ సీలింగ్‌లో కొన్నేళ్ల క్రితం రెవెన్యూశాఖ స్వాధీనం చేసుకుంది. కాలక్రమేణా లేఅవుట్ల అభివృద్ధిలో భాగంగా సంబంధిత స్థలాన్ని వీఎంఆర్డీఏకు అప్పగించింది. అనంతరం మానం అంజనేయులు నగర్ లేఅవుట్‌గా అభివృద్ధి చేసిన క్రమంలో ఈ భూముల నుంచి ప్రైవేటు లేఅవుట్లకు, ఇతర ప్రాంతాలకు మాస్టర్‌ప్లాన్ రోడ్లు, కాలువలను ప్రతిపాదించారు. ఈ భూమి తమ కుటుంబానికి చెందినదని కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో యథాస్థితి (స్టేటస్‌కో) కొనసాగించాలని ఉత్తర్వులిచ్చింది. కాని వారు నిబంధనలను పక్కన పెట్టి స్థలానికి ఓ వైపు ప్రహరీ నిర్మించి పెద్ద ఎత్తున మట్టిని తవ్వి లారీల్లో బయటకు తరలించడం చేస్తున్నారు. దీనిపై స్థానిక కాలనీ సంక్షేమసంఘం ప్రతినిధులు వీఎంఆర్డీఏకు పలుమార్లు ఫిర్యాదు చేశారు. దీంతో వీఎంఆర్డీఏ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి ఇటీవల పోలీసు బందోబస్తు మధ్య ఆయా స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసి వుడా పేరిట హెచ్చరికబోర్డులు ఏర్పాటు చేశారు. తీరా బోర్డులు పాతి నెల రోజులు గడవక ముందే సదరు కుటుంబ సభ్యులు వాటిని మాయం చేశారు. దీనిపై వీఎంఆర్డీఏ అధికారులు దృష్టి సారించి బోర్డులు పక్కాగా ఏర్పాటు చేయడంతో పాటు భూమిని పూర్తిగా స్వాధీన పర్చుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

హెచ్చరిక బోర్డు మాయమైంది ఇక్కడే..

దేవస్థానం స్థలంలో ప్రైవేటు దందా

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం దేవస్థానానికి చెందిన స్థలాల్లో ప్రైవేటు వ్యక్తుల దందాలు పెరిగిపోతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే పాత గోశాల - వేపగుంట రహదారిలో పలుచోట్ల దేవస్థానం స్థలాల్లో దుకాణాలు వెలిశాయి. తాజా పాత గోశాల కూడలిలోని దేవస్థానం స్థలంలో ఉన్న పెట్రోల్ బంకు వద్ద అమూల్ పార్లర్ కంటెయినర్‌ను ఏర్పాటు చేయడం స్థానికంగా చర్చనీయాంశమైంది. హెచ్‌పీ యాజమాన్యమే తనకు అద్దెకిచ్చినట్లు సదరు దుకాణదారుడు చెబుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. బంకును ఆనుకుని కూడలిలో ఎంతో ప్రాధాన్యమున్న ఖాళీ స్థలం ఉంది. ఇలాగే ప్రైవేటు వ్యక్తులకు హెచ్‌పీ సంస్థ అద్దెకు ఇచ్చుకుంటూ పోతే దేవస్థానానికి నష్టం వాటిల్లే అవకాశముంది. అంతేకాకుండా కీలకమైన కూడలిలో రద్దీ పెరిగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు పేర్కొన్నారు. దీనిపై దేవస్థానం భూపరిరక్షణ విభాగం ఏఈవో పిళ్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పటికే దుకాణాన్ని తొలగించాలని సంబంధిత వ్యక్తులను ఆదేశించినట్లు తెలిపారు.

పాతగోశాల కూడలి వద్ద దేవస్థానం స్థలంలో ఏర్పాటు చేసిన కంటెయినర్ పార్లర్

శ్రీ అనంత పద్మనాభ స్వామివారి దేవస్థానం

దేవాదాయ ధర్మాదాయ శాఖ

పద్మనాభం (గ్రామం & మండలం), విశాఖపట్నం జిల్లా

టెండరు కం బహిరంగ వేలం ప్రకటన

విశాఖపట్నం జిల్లా, పద్మనాభం మండలం మరియు గ్రామం, శ్రీ అనంత పద్మనాభస్వామి వారి దేవస్థానము నందు జరుగు ఉత్సవములు, కార్యక్రమములకు ఈ దిగువ తెలిపిన వివిధ అంశములకు సంబంధించి మీ వద్ద నుండి సీల్డ్ టెండర్లను కోరడమైనది. ఆసక్తిగలవారు మీయొక్క సీల్డు టెండర్లు దేవస్థానము వద్ద ఏర్పాటు చేయబడిన టెండరు బాక్సులో వేయవలెను. మీయొక్క సీల్డు టెండర్లు **తేది. 06-11-2025 గురువారం ఉదయం 10.00 గం॥లకు** స్వీకరించి తదుపరి దేవాదాయశాఖ అధికారులు మరియు టెండరు కం వేలంపాటదారుల సమక్షమున తెరవబడును.

వ. నెం.	టెండరు వివరములు	హెచ్చు పాటదారునికి దేవస్థానం నిర్ణయము	కాల పరిమితి
1	జంగిల్ క్లియరెన్స్ (సీల్డ్ టెండర్)	దేవస్థానం వారు కోరిన విధముగా చేయుటకు నిర్ణయము	దేవస్థానంవారు చెప్పిన తేది నుండి
2	దేవస్థానం మెట్లు మార్గమునకు సున్నాలు మరియు రంగులు వేయుటకు (సీల్డ్ టెండర్)	దేవస్థానం వారు కోరిన విధముగా చేయుటకు నిర్ణయము	దేవస్థానంవారు చెప్పిన తేది నుండి
3	క్యూలైన్లు ఏర్పాటు నిర్వహణ (సీల్డ్ టెండర్)	దేవస్థానం వారు కోరిన విధముగా చేయుటకు నిర్ణయము	దేవస్థానంవారు చెప్పిన తేది నుండి
4	పువ్వులు, పూలదండలు సరఫరా చేయుట (సీల్డ్ టెండర్)	దేవస్థానం వారు కోరిన విధముగా చేయుటకు నిర్ణయము	దేవస్థానంవారు చెప్పిన తేది నుండి
5	ప్రోగ్రామ్స్ (సీల్డ్ టెండర్)	దేవస్థానం వారు కోరిన విధముగా చేయుటకు నిర్ణయము	దేవస్థానంవారు చెప్పిన తేది నుండి
6	మట్టి ప్రమిదలు (సీల్డ్ టెండర్)	దేవస్థానం వారు కోరిన విధముగా చేయుటకు నిర్ణయము	దేవస్థానంవారు చెప్పిన తేది నుండి
7	ఆలయము, కళ్యాణ మండపము నందు జరుగు శుభ కార్యములకు లైటింగ్, యావత్ సప్లయిర్ సామాగ్రి సప్లయి చేయుటకు	దేవస్థానం వారు కోరిన రోజుల యందు లైటింగ్, సప్లయర్స్, యావత్ సామాగ్రిని దేవస్థానంనకు ఉచితంగా ఇచ్చుటకు నిర్ణయము	ప్రథమ ధరావతు రూ.50,000/-లు పాట కాలమునందు చెల్లించవలెను. దేవస్థానం వారు అప్పగించిన తేది నుండి 2 సం॥ కాలము

మిగిలిన పాట షరతులు దేవస్థానం వారిని అడిగి తెలుసుకోవలెను. ఫోన్: 9959889917

ఇట్లు: కార్యనిర్వాహణాధికారి

(c) eenadu

విశాఖ తూర్పు

దాత మణవాలయ్యకు విరాళ ధ్రువపత్రం అందిస్తున్న పర్యవేక్షకుడు నరసింగరావు

అన్నప్రసాద పథకానికి రూ.5 లక్షల విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి నగరంలోని చినవాల్తేర్ ప్రాంతానికి చెందిన డాక్టర్ ఆర్.వి.మణవాలయ్య శుక్రవారం రూ.5 లక్షల భారీ విరాళం సమర్పించారు. విరాళాన్ని నగదు రూపంలో అన్నప్రసాద విభాగం పర్యవేక్షకుడు పాలూరి నరసింగరావుకు అందజేశారు. అధికారులు దాతకు స్వామివారి దర్శనం కల్పించారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

సింధియా, న్యూస్‌టుడే: విశాఖపట్నం పోర్టు పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతకు 'వైజాగ్ జనరల్ కార్గోబెర్త్' ఆర్థిక సహకారంతో అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ కోర్సులో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారిటైం అండ్ షిప్‌బిల్డింగ్ (సెమ్స్) చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, కమాండర్ గోపీకృష్ణ శివం (రిటైర్డ్ నేవీ) తెలిపారు. ఐటీఐ, ఇంటర్, డిప్లొమోలో ఎలక్ట్రికల్ ఉత్తీర్ణత(18 నుంచి 27ఏళ్ల వయసు) సాధించిన అభ్యర్థులు అర్హులన్నారు. దరఖాస్తులను సింధియా దరి సెమ్స్ కార్యాలయంలో అందజేయాలన్నారు. వివరాలకు 83319 01237, 86884 11100, 0891-2704010 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769

మద్దిలపాలెం: 9912120229

ఆరిలోవ, న్యూస్‌టుడే ?: పెదగదిలి ఈశ్వరదేవీనగర్ కొండవాలు ప్రాంతంలో తుపాను గాలులకు కొన్ని వీధి దీపాలు ఆకాశం వైపునకు తిరిగి వెలుగుతున్నాయి. కొన్ని అసలు వెలగడం లేదు. **- ఐవీఆర్ శర్మ, ఈశ్వరదేవీ నగర్**
✓: సిబ్బందిని పంపించి వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. **- ఎం.రామకృష్ణ, వీధి దీపాల నిర్వాహకులు**

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ?: 20వ వార్డు బీచ్‌రోడ్డు వుడాపార్కు పరిసరాల్లో తుపాను కారణంగా కూలిన చెట్లను పోగులుగా వేసి వదిలేశారు. రెండు రోజులుగా కాలిబాటపై అడ్డంగా ఉండటంతో నడవడానికి ఇబ్బందికరంగా ఉంది. **- సాంబయ్య, స్థానికులు**
✓: వెంటనే సిబ్బంది చేత చెట్ల కొమ్మలను తొలగిస్తాం. **- ప్రకాష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

మద్దిలపాలెం, న్యూస్‌టుడే ?: 20వ వార్డు శివాజీపాలెం రామరాజునగర్ పార్కు వద్ద ఇటీవల తుపాను గాలులకు విరిగి పడిన చెట్టు కొమ్మలను తరలించడంలేదు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. **- ఎం.రాంబాబు, శివాజీపాలెం,** ✓: తక్షణమే మీ ప్రాంతంలోని చెట్ల కొమ్మలను తొలగిస్తాం. **- ప్రకాష్, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్.**

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ?: హనుమంతువాక రామాలయం వీధిలో రోజు విడిచి రోజు కుళాయిలు ఇస్తున్నారు. నీటిధార చాలా తక్కువగా వస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నాం. **- అల్లిబోయిన నాగమణి, పొదుపు సంఘం ప్రతినిధి.** ✓: కుళాయిలు పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం. **- శ్రీనివాస్ ఏఈ**

ఇందిరానగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: ?: పదోవార్డు సుందర్‌నగర్, ఆదర్శనగర్‌లలో దోమలు అధికమయ్యాయి. వ్యాధుల బారిన పడుతున్నాం. **- గంగరాజు, ఆర్టీసీ డ్రైవర్,** ✓: మీ ప్రాంతంలో దోమల నివారణకు చర్యలు తీసుకుటాం.
- మంగరాజు, మలేరియా అధికారి.

కొన్ని పనులు చకచకా.. మరికొన్ని నత్తనడక..!

'తూర్పు'లో ఇదీ పరిస్థితి

పెదవాల్తేరు, న్యూస్‌టుడే

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ 16నెలల్లో తూర్పు నియోజకవర్గంలో భారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. వాటిల్లో కొన్ని పనులు వేగంగా జరుగుతుండగా మరికొన్ని నత్తనడకన సాగుతున్నాయి. నియోజకవర్గంలోని 15 వార్డుల్లో రూ.98 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు శంకుస్థాపన చేశారు. పర్యటనల్లో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళుతున్నారు. కౌన్సిల్‌లో ప్రతిపాదనలు చేయించి నిధులు విడుదల అయ్యేలా చొరవ తీసుకుంటున్నారు.

చినవాల్తేరులో కాలువ నిర్మాణ పనులు

■ తూర్పు నియోజకవర్గం మూడు జోన్లలో విస్తరించి ఉంది. 9 నుంచి 13 వార్డులు జోన్-2లో, 15 నుంచి 23 వార్డులు జోన్-3లో, 28వ వార్డు జోన్-4లో ఉంది. జోన్-2 పరిధిలోని 5 వార్డులకు సంబంధించి 115 అభివృద్ధి పనులకు రూ.31 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఇందులో కాలువలు, రహదారులు, నీటి సరఫరాకు సంబంధించి రూ.3.54 కోట్లు, యూజీడికి చెందిన పనులకు రూ.9.24 కోట్లు, ప్రజారోగ్య విభాగానికి సంబంధించి రూ.3.88 కోట్లు వెచ్చించారు.

■ జోన్-3 పరిధిలోని 9 వార్డుల్లో 29 పనులకు రూ.6.06 కోట్ల నిధులు కేటాయించారు. రూ.1.48 కోట్లతో కొండవాలు ప్రాంతాల్లో రిటర్నింగ్ వాల్స్, రూ.2.71 కోట్లతో కాలువలు, రూ.1.46 కోట్లతో కల్వర్టులు, రూ.93 లక్షలతో తాగునీటి పైపు లైన్లు నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఆయా వార్డుల్లో కాలువలు, రహదారులు, కల్వర్టులు, కొండ ప్రాంతాల్లో రక్షణ గోడలు, నీటి సరఫరా పైపులైన్లు, యూజీడీ పనులు జరుగుతున్నాయి.

■ జోన్-4 పరిధిలోని 28వ వార్డులో సుమారు రూ.కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ప్రస్తుతం రహదారి, భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తయ్యాయి. కొన్ని ఇంకా జరగాల్సి ఉంది.

పలుచోట్ల ముందుకు సాగని తీరు..

■ శంకుస్థాపన చేసిన కొన్ని పనులు ముందుకు సాగడం లేదు. మద్దిలపాలెం, శివాజీపాలెం, పీతలవానిపాలెం, న్యారేసపువానిపాలెం, తదితర ప్రాంతాల్లో కాలువలు, యూజీడీల నిర్మాణం, ఇసుకతోట వద్ద గెడ్డ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. పలు చోట్ల రహదార్లను తవ్వేసి వదిలేయడంలో స్థానికులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, గుత్తేదారులు నిర్లక్ష్యంగా ఉండటంతో ఈ దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఎమ్మెల్యే వెలగపూడి దృష్టి సారించి పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పెండింగ్‌లో రూ.30కోట్ల పనులు

■ చినవాల్తేరు, పెదవాల్తేరు, వెంకోజీపాలెం, హెచ్‌బీకాలనీ, ఆరిలోవ, తోటగరువు, పెదజాలరిపేట, వాసవానిపాలెం, అప్పూఘర్, జాలరి ఎండాడ, మద్దిలపాలెం, రామ్‌నగర్, లాసన్స్‌బేకాలనీలో రహదారులు, కాలువలు, కల్వర్టులు, ఆరిలోవ ప్రాంతంలో మంచినీటి పైపులైన్లు, కల్వర్టులు, రక్షణ గోడలకు సంబంధించి సుమారు రూ.30కోట్ల పనులకు టెండర్లు పూర్తయినా ఇంకా ప్రారంభం కాలేదు.

సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చిరస్మరణీయులు

నివాళులర్పిస్తున్న భాజపా నాయకులు

పెదవాల్తేరు,న్యూస్‌టుడే: ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చిరస్మరణీయులని, ఆయన దేశానికి అందించిన సేవలు మరువలేమని భాజపా నాయకులు కొనియాడారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతిని శుక్రవారం ఉదయం సిరిపురం సర్క్యూట్ వద్ద నిర్వహించారు. భాజపా జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు, రాష్ట్ర కోశాధికారి ఎం.నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి సుజాతరాజ్, పార్వతీపురం ఇన్‌ఛార్జి ప్రకాశరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ధానేశ్వరరావు, తదితరులు సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయబాబు మాట్లాడుతూ దేశ సమైక్యత, సమగ్రతకు సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఎనలేని కృషి చేశారని కొనియాడారు. అనంతరం దేశ సమైక్యతకు కృషి చేస్తామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఉప ప్రిన్సిపల్ పి.జయ, అధ్యాపకులు పి.ఉమామహేశ్వరరావు, కె.రవిబాబు, జి.వి.ప్రతాప్, బి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న ప్రిన్సిపల్ విజయబాబు, అధ్యాపకులు

జిల్లాలో కొత్తగా 405 పింఛన్లు మంజూరు

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: జిల్లాలో 405 కొత్త పింఛన్లు మంజూరయ్యాయి. వీటి కింద లబ్ధిదారులకు మొత్తం రూ.22,52,500 పంపిణీ చేయనున్నారు. ఆనందపురంలో 13 మందికి, భీమిలి(గ్రామీణంలో-11, పద్మనాభంలో-9, పెందుర్తిలో-11, జోన్-1 భీమిలి అర్బన్‌లో 23 మందికి, జోన్-2 మధురవాడలో-65, జోన్-3 ఆశీల్‌మెట్టలో-37, జోన్-4 సూర్యాబాగ్‌లో-34, జోన్-5 జ్ఞానాపురంలో-55, జోన్-6 గాజువాకలో-103 మందికి, జోన్-8 వేపగుంటలో-44 మందికి కొత్త పింఛన్లు మంజూరయ్యాయని అధికారులు చెప్పారు. వీటిని ఆయా ప్రాంతాల ఎమ్మెల్యేల చేతులమీదుగా లబ్ధిదారులకు అందించేందుకు యంత్రాంగం ఏర్పాట్లు చేసింది.

ఈ బారులు టమాట కోసమే..

ఆరిలోవ, న్యూస్‌టుడే: ఆరిలోవ రైతుబజారులో శుక్రవారం ఉదయం టమాట కోసం వినియోగదారులు బారులుతీరారు. బయట మార్కెట్‌లో కిలో రూ.50 నుంచి రూ.60కు విక్రయిస్తుండగా ఇక్కడ కిలో రూ.28కు అమ్ముతున్నారు. దీంతో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు రైతుబజారుకు తరలివస్తున్నారు. ఉదయం వేళల్లో అధిక సంఖ్యలో ప్రజలు వస్తున్నారని, వాహనాల పార్కింగ్‌లో సమస్య తలెత్తుతోందని, కూరగాయలు తెచ్చే వ్యాన్‌లకు దారి ఉండటం లేదని రైతులు తెలిపారు. పక్కన చేపలబజారుకు కేటాయించిన స్థలం ఖాళీగా ఉందని, వినియోగదారులు ద్విచక్ర వాహనాలను నిలుపుకొనేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. తుపాను గాలులకు దెబ్బతినకుండా రైతుబజారు బోర్డును దించేసి జాగ్రత్త చేశామని, త్వరలో బిగిస్తామని ఎస్టేట్ మేనేజర్ టీవై నాయుడు తెలిపారు.

ఆరిలోవ రైతుబజారులో బారులుతీరిన వినియోగదారులు

వెలిగితే ఆరవు.. ఆరితే వెలగవు..!

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : పదో వార్డు పరిధిలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ దీపాల నిర్వహణ కొరవడి సరిగా వెలగడం లేదు. నిత్యం రద్దీగా ఉండే సుందర్‌నగర్, రవీంద్రనగర్, ఆదర్శనగర్, గాంధీనగర్ కూడళ్లలోని హైమాస్ట్ దీపాలు కొన్నిసార్లు రాత్రీపగలు తేడా లేకుండా వెలుగుతున్నాయి. లేదంటే వారాల పాటు వెలగడం లేదు. జీవీఎంసీ, సచివాలయ సిబ్బందికి ఫిర్యాదులు చేస్తున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. రాత్రుళ్లు చిల్లరదొంగలు, ఆకతాయిలు రెచ్చిపోతున్నారని, ప్రధాన రహదారిలో పశుసంచారం అధికంగా ఉన్నందున కూడళ్లలోని హైమాస్ట్ దీపాలు సరిగా వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సుందర్‌నగర్ కూడలిలో పగలు వెలుగుతున్న హైమాస్ట్ దీపం

వైభవంగా గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలు

హెచ్‌బీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: పాతవెంకోజీపాలెం శ్రీసీతారామసేవాసంఘం ఆధ్వర్యంలో గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలు తొమ్మిది రోజులపాటు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. మహిళలు అమ్మవారి పీఠంతో ఊరేగింపుగా భూలోకమాత ఆలయానికి వెళ్లి అక్కడ గౌరీపరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలకు పూజలు చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కె.వెంకటసూరి అప్పారావు, మాజీ డిప్యూటీ మేయర్ మళ్లఅప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవమూర్తులతో ఊరేగింపుగా వెళ్తున్న సంఘం సభ్యులు, భక్తులు

స్పందనకు వందన

కుళాయిల్లో పెరిగిన నీటిధార

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : సంజీవ్‌నగర్ కాలనీలో కుళాయిల ద్వారా నీటిధార చాలా తక్కువగా వస్తోందని, అదీ అరగంటకు మించి ఇవ్వడం లేదని శుక్రవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి మంచినీటి సరఫరా విభాగ ఏఈ శ్రీనివాస్ స్పందించారు. వాల్వులో సమస్యను తొలగించి కుళాయిల్లో ధార పెరిగేలా చర్యలు తీసుకున్నారు.

రహదారిపై వ్యర్థాల తొలగింపు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 17వ వార్డు ఉషోదయ కూడలిలో రహదారిపై వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోందని శుక్రవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ స్పందించారు. సిబ్బంది చేత వ్యర్థాలను తరలించి పరిసరాలను శుభ్రం చేయించారు.

ముడసర్లోవ పార్కును బాగు చేయించారు

ఆరిలోవ, న్యూస్‌టుడే: నిర్వహణ లేక ముడసర్లోవ పార్కు కళా విహీనంగా మారిన పరిస్థితిపై గత నెల 22న 'ఘనత కనుమరుగై.. మిగిలే శిథిలమై..' శీర్షికతో 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనికి అధికారులు స్పందించి పార్కులో పెరిగిన తుప్పలు, గడ్డి తొలగించి బాగు చేశారు. వనభోజనాలకు వచ్చే సందర్శకులకు ఇబ్బంది లేకుండా పార్కును తీర్చిదిద్దామని జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగ ఏఈ కె.శ్రీనివాసరావు తెలిపారు. పిల్లల ఆట పరికరాలు, మరుగుదొడ్లకు మరమ్మతులు చేయిస్తామన్నారు.

ఉత్సాహంగా ఫ్రూట్ మిక్సింగ్ కార్యక్రమం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: గ్రామీణ తహసీల్దారు కార్యాలయం పక్కన గల ఫుడ్‌క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో శుక్రవారం క్రిస్మస్ కేక్ తయారీలో భాగంగా ఫ్రూట్ మిక్సింగ్ కార్యక్రమం నిర్వహించారు. పలురకాల ఎండు ఫలాలు, సుగంధ ద్రవ్యాలు కలిపిన మిశ్రమాన్ని నెల రోజులపాటు నిల్వ ఉంచి, తరువాత క్రిస్మస్ కేక్ తయారీలో ఉపయోగిస్తామని నిర్వాహకులు తెలిపారు. అలా తయారు చేసిన కేక్‌ను విద్యార్థులు, అధ్యాపకులకు పంపిణీ చేస్తామని ప్రధాన అధ్యాపకులు పార్థసారథి తెలిపారు. ముఖ్య అతిథిగా డాల్ఫిన్ హోటల్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ చెఫ్ వెంకటనాయుడు పాల్గొని కేక్ తయారీలో విద్యార్థులకు సూచనలు ఇచ్చారు.

ఫ్రూట్ మిక్సింగ్‌లో పాల్గొన్న ఫుడ్‌క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులు, అధ్యాపకులు

సృజన వికాసం.. మెరిసిన చిత్రం..!

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

పోటీల్లో పాల్గొన్న అరుణోదయ పాఠశాల విద్యార్థులు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : పదోవార్డు ఆదర్శనగర్ అరుణోదయ పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండగ' అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించగా 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సృజనకు పదును పెట్టి ఆకట్టుకునేలా చిత్రాలను గీశారు. వారిలో ఎం.సాత్విక్ (8వ తరగతి) ప్రథమ, గవర జానేశ్వరి (9వ తరగతి) ద్వితీయ, కె.కిరణ్మయి (8వ తరగతి) తృతీయ స్థానంలో నిలిచారు. విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ ఏంఏ నాయుడు, ఉపాధ్యాయులు బహుమతులు అందించి అభినందించారు.

విజేతలకు బహుమతులందిస్తున్న ఉపాధ్యాయులు

వెలుగులీనిన ఆకాశ దీపం

ఆరిలోవ, న్యూస్‌టుడే: కార్తిక మాసం సందర్భంగా శుక్రవారం పెదగదిలి అన్నపూర్ణాసమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో ఆకాశదీపం వెలిగించారు. సాయంత్రం 6 గంటలకు కంచు పాత్రలో నూనె పోసి దీపం వెలిగించి ధ్వజ స్తంభానికి తాడుతో వేలాడదీశారు. అనంతరం అర్చకులు పూజలు చేసి ఆకాశదీపం వెలిగించారు. కార్తికమాసం మొత్తం ఈ కార్యక్రమం నిర్వహిస్తామని అర్చకులు తెలిపారు.

ఏయూ మైదానంలో ఏర్పాట్ల పరిశీలన

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో నవంబరు 14, 15 తేదీల్లో జరగనున్న భాగస్వామ్య సదస్సుకు చేస్తున్న ఏర్పాట్లను శుక్రవారం జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ ఆంధ్రప్రదేశ్ అర్బన్ గ్రీన్ కార్పొరేషన్ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. మైదానంలోకి వచ్చే అతిథులు, ప్రతినిధుల వాహనాలకు పార్కింగ్ సదుపాయం, వీఐపీ రూముల వద్ద భద్రత, మరుగుదొడ్ల నిర్వహణ, శుభ్రతా చర్యలు తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు.

మైదానాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ కేతన్‌గార్గ్, తదితరులు

ప్రణాళిక విభాగానికి 22 ఫిర్యాదులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఓపెన్ ఫోరానికి 22 ఫిర్యాదులు వచ్చాయి. జోన్-1కు ఒకటి, జోన్-2కు రెండు, జోన్-3కు 6, జోన్-5కు 6, జోన్-6కు 1, జోన్-8కు 6 చొప్పున వినతులు అందాయి. వాటిని ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి ప్రభాకరరావు స్వీకరించి, పరిష్కార చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

దేశ సమైక్యతకు 'పటేల్' ఎనలేని కృషి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి వేడుకలను శుక్రవారం సెనేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. రెక్టార్ మాట్లాడుతూ దేశ సమైక్యతకు సర్దార్ పటేల్ ఎనలేని కృషి చేశారని కొనియాడారు. నేటితరం ఆయన్ను ఆదర్శంగా తీసుకొని దేశ ఉన్నతికి పాటు పడాలన్నారు.

సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు

★ ఏయూ విద్యా విభాగంలో విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు, పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. విభాగ ఆచార్యులు పకాశ్, అలీ, ప్రవీణ, సాల్మన్ రాజు, రాము, మూర్తి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగంలోనూ వేడుకలు నిర్వహించారు.

క్వాంటమ్ కంప్యూటింగ్‌తో విస్తృత ఉపాధి అవకాశాలు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: క్వాంటమ్ కంప్యూటింగ్‌తో భవిష్యత్తులో విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయని, వాటిని అందిపుచ్చుకునే దిశగా యువత ముందుకు సాగాలని రెక్టార్ ఆచార్య పి.కింగ్ సూచించారు. ఏయూ గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో క్వాంటమ్ కంప్యూటింగ్‌పై జరుగుతున్న ఐదు రోజుల కార్యశాల ముగింపు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ క్వాంటమ్ కంప్యూటింగ్‌తో భవిష్యత్తులో ప్రపంచం మరింత వేగవంతమవుతుందని, మానవ జీవితం నవీకరణ చెందుతుందన్నారు. ఇటువంటి వర్తమాన అంశంపై కార్యశాల నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యశాల కన్వీనర్ ఆచార్య పి.అనురాధ, క్విన్ఫోసిస్ సంస్థ చీఫ్ సైంటిస్టు డాక్టర్ మహేష్‌రావు, ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.వి.ఆర్.రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న రెక్టార్ ఆచార్య పి.కింగ్

ఏయూ సమాచారం

వర్సిటీ గోడలకు రంగుల కళ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం గోడలకు మహర్దశ పట్టింది. కనీసం తెల్లటి సున్నానికి కూడా నోచుకోని అవి ప్రస్తుతం రంగు రంగు బొమ్మలతో ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. నవంబరు 14, 15 తేదీల్లో ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో అంతర్జాతీయ భాగస్వామ్య సదస్సు నిర్వహించనున్నారు. దీంతో ఈ మైదానానికి వచ్చే రహదారుల వెంబడి ఉన్న గోడలన్నింటికీ రంగులు వేసి తీర్చిదిద్దుతున్నారు. ప్రధానంగా సిరిపురం కూడలి నుంచి ప్రధాన వేదిక వరకు ఈ దృశ్యాలు కనిపిస్తున్నాయి.

ఏయూ నార్త్ క్యాంపస్ గోడపై రంగులు

అవినీతిని అంతమొందిస్తేనే అభివృద్ధి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంగ్లిషు విభాగంలో శనివారం విజిలెన్స్ అవేర్‌నెస్ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విభాగాధిపతి, బ్రాండింగ్ అండ్ మీడియా అసోసియేషన్ డీన్ ఆచార్య బెన్నీ పాల్గొని ఆచార్యులు, విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. పౌరులు, ప్రభుత్వ ఉద్యోగుల్లో నిజాయతీ, పారదర్శకతను పెంచేలా చేయడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ★ అవినీతి రహిత సమాజ నిర్మాణంతోనే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని ఏయూ విద్యా విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు అన్నారు. ఈ మేరకు ఆర్ట్స్ కళాశాల వద్ద విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఆచార్యులు ప్రకాష్, అలీ, ప్రవీణ్, పాల్గొన్నారు.

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఆచార్యులు

ఆకట్టుకున్న ఆయుధాల ప్రదర్శన

గన్ ఎలా పేల్చాలో చూపిస్తున్న ఏసీపీ లక్ష్మణమూర్తి

ఆయుధాలను చూస్తున్న విద్యార్థులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: మూడో పట్టణ పోలీసుస్టేషన్‌లో శుక్రవారం విద్యార్థుల కోసం ఓపెన్‌హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. తూర్పు ఏసీపీ లక్ష్మణమూర్తి కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయుధాలపై విద్యార్థులను అవగాహన కల్పించారు. తుపాకులు, బాంబ్‌లు, ఎస్ఎల్ఆర్, రివాల్వర్, పిస్టల్, గ్యాస్ గన్, తదితర ఆయుధాల పనితీరును వివరించారు. బాంబు స్క్వాడ్, క్లూస్ విధుల గురించి తెలిపారు. పెద్ద సంఖ్యలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొని ప్రదర్శనను తిలకించారు. సీఐ పైడయ్య, ఎస్ఐలు సురేష్, సంతోష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఐక్యతా పరుగు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం హిందుస్థాన్ షిప్‌యార్డ్ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ఉద్యోగులు, సిబ్బంది పెద్దఎత్తున పాల్గొని బీచ్‌రోడ్డులో పరుగు నిర్వహించారు. సంస్థ విశ్రాంత డైరెక్టర్ ఆర్.కె.ప్రసాద్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విశాఖ మ్యూజియం నుంచి ఆర్.కె.బీచ్ కాళీమాత ఆలయం వరకు పరుగు కొనసాగింది. అనంతరం ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు.

కార్యక్రమంలో పాల్గొన్న షిప్ యార్డు ప్రతినిధులు

శుభ్రంగా మారిన గెడ్డలు

ఆరిలోవ, న్యూస్‌టుడే

11వ వార్డు పరిధిలోని కైలాస్‌నగర్, డ్రైవర్స్ కాలనీ, అప్సరాకాలనీ, బాలాజీనగర్, గాంధీనగర్‌ల మీదుగా ప్రవహిస్తున్న గెడ్డలు శుభ్రంగా మారాయి. ఎప్పుడూ వ్యర్థాలతో అపరిశుభ్రంగా కనిపించే ఈ గెడ్డలు తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు వరదనీరు పోటెత్తి వ్యర్థాలు కొట్టుకుపోయాయి. గెడ్డలు ఇంత శుభ్రంగా ఉండటం ఎప్పుడూ చూడలేదని స్థానికులు తెలిపారు. అలాగే రోడ్లపై ఉన్న ఫ్లెక్సీలు తుపాను గాలులకు కనిపించకుండా పోయాయని చెబుతున్నారు.

శుభ్రంగా కనిపిస్తున్న గాంధీనగర్ గెడ్డ

(c) eenadu

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

పరిశ్రమలో పర్యటిస్తున్న డీఆర్ఎం లలిత్‌బోహ్రా, అధికారులు

హెచ్‌పీసీఎల్ రిఫైనరీ సందర్శన

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: తూ.కో.రైల్వే వాల్తేర్ డీఆర్ఎం లలిత్ బోహ్రా శుక్రవారం హెచ్‌పీసీఎల్ విశాఖ రిఫైనరీని సందర్శించారు. రైల్వేకు సంబంధించిన పలు అంశాలపై ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. అనంతరం హెచ్‌పీసీఎల్ జీఎం పరమేశ్వర్‌తో సమావేశమైన వివిధ అంశాలపై చర్చించారు. పలు రైల్వే అధికారులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ.10 నుంచి 11 గంటల మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796

విశాఖ దక్షిణం: 8008574977

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: టీపీటీకాలనీ బృందావన్ పార్కు సమీపంలోని మంచినీటి సరఫరా పైపులు తరచూ లీకవుతున్నాయి. దీనివల్ల నీరు వృథాగా పోతోంది. - సత్యనారాయణ ✓: సిబ్బందిని పంపించి లీకేజీలు అరికడతాం. - రహీం, మంచినీటి సరఫరా విభాగం ఏఈ

మురళీనగర్, న్యూస్‌టుడే: ?: సెక్టార్-9 త్వెల్ట్ఆటనగర్‌లోని 79బీ/4 స్తంభానికి ఉన్న వీధి దీపం వెలగడం లేదు. రాత్రుళ్లు అంధకారంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. - సన్నిబాబు ✓: కొత్త దీపం అమర్చి సమస్యను పరిష్కరిస్తాం. - జీవన్, వీధి దీపాల నిర్వాహకుడు

● కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: అనుదీప్ ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగ యువతకు కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ అందజేస్తున్నట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. ద్వారకానగర్‌లోని అనురత్న కమర్షియల్ కాంప్లెక్స్ భవనంలోని సంస్థ కార్యాలయంలో ఈ శిక్షణ ఉంటుందన్నారు. ఎం.ఎస్.ఆఫీస్, వెబ్ డిజైనింగ్, హార్డ్‌వేర్, నెట్‌వర్కింగ్, జావా, ఎ.డబ్ల్యు.ఎస్ తదితర కోర్సుల్లో 45 రోజుల నుంచి మూడు నెలల వరకు శిక్షణ ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 9063549323 సంప్రదించాలని పేర్కొన్నారు.

● ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

సీతంపేట, న్యూస్‌టుడే: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో పని చేస్తున్న పొరుగు సేవల ఉద్యోగి తన విధులను దుర్వినియోగం చేస్తూ తన కింద స్థాయి ఉద్యోగులు, సిబ్బందిని వేధించడం, డబ్బులు వసూలు చేయడం చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయని ఆయనపై చర్యలు తీసుకోవాలని జిల్లాకు చెందిన కొర్రెల్ ఫర్ సిటిజన్ రైట్స్(సీసీఆర్) సంస్థ ఆ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది. విజయవాడలోని రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు ప్రకటనలో తెలిపింది.

● నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

మాధవధార, న్యూస్‌టుడే: మర్రిపాలెం సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్తు మరమ్మతులు నిర్వహిస్తుండటంతో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు జోన్-2 డీఈఈ బి.కె. నాయుడు తెలియజేశారు. ఐటీఐ కూడలి, హ్యాపీ హోమ్స్ అపార్ట్‌మెంట్స్, శ్యామ్‌నగర్ కాలనీ, రాము నాయుడు కాలనీ, బాపూజీనగర్, 104 ఏరియా, భవానీగార్డెన్స్, సిద్ధార్థనగర్, గణేష్‌కుమార్, మహారాణి వీధి పరిసర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

● ప్రణాళిక విభాగానికి 22 ఫిర్యాదులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఓపెన్ ఫోరానికి 22 ఫిర్యాదులు వచ్చాయి. జోన్-1కు ఒకటి, జోన్-2కు రెండు, జోన్-3కు 6, జోన్-5కు 6, జోన్-6కు 1, జోన్-8కు 6 చొప్పున వినతులు అందాయి. వాటిని ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి ప్రభాకరరావు స్వీకరించి, పరిష్కార చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

● అనాథ పిల్లలకు భోజనం వితరణ

మురళీనగర్, న్యూస్‌టుడే: జాతీయ రహదారి సమీపంలోని జనరేషన్ యువ ఆశ్రమంలో ఉంటున్న అనాథ పిల్లలకు శుక్రవారం మధ్యాహ్న భోజనం వితరణ చేశారు. కుప్పిలి పుణ్యవతి కుటుంబ సభ్యులు ఈ చిన్నారులకు భోజనంతో పాటు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. సుమారు 50 మంది చిన్నారులు ఇందులో పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు.

● పన్నుల చెల్లింపుతో అభివృద్ధి సాధ్యం

పూర్ణమార్కెట్(అల్లిపురం), న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ సకాలంలో పన్నులు చెల్లించి, నగరాభివృద్ధికి చేయూత ఇవ్వాలని జోన్-4 జెడ్సీ ఎం.మల్లయ్యనాయుడు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన 31, 33, 35 వార్డుల్లో సచివాలయ కార్యదర్శులతో కలిసి పర్యటించి, ఆస్తి పన్నుల వసూళ్లపై ఆరా తీశారు. బకాయిలు వెంటనే చెల్లించకపోతే నోటీసులు జారీ చేసి, చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా 35వ వార్డుకు సంబంధించి రూ.15 లక్షల ఆస్తి పన్ను వసూళ్ల చెక్కును ఆర్ఐ సీతారామ్, సచివాలయ కార్యదర్శులు కలిసి జెడ్సీకి అందించారు.

ఆస్తి పన్నుల వివరాలను పరిశీలిస్తున్న జెడ్సీ

పొంచివున్న ప్రమాదం.. పట్టించుకోని అధికారులు..

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: నిత్యం వేలాది వాహనాలు తిరిగే రహదారులు గోతులు పడి ప్రమాదకరంగా ఉన్నాయి. చోదకులు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు స్థానికులు గోతుల్లో పిచ్చిమొక్కలు, చెక్కలు ఉంచి అప్రమత్తం చేస్తున్నారు. అక్కయ్యపాలెం 80 అడుగుల రోడ్డులో తాటిచెట్లపాలెం నుంచి మహారాణిపార్లర్‌కు వచ్చే దారిలో సుబ్రహ్మణ్యస్వామి ఆలయం ఎదురుగా గెడ్డ వద్ద భారీ గొయ్యి ఏర్పడింది. నెల రోజుల నుంచి అలానే ఉన్నా అధికారులు ఎవరూ పట్టించుకోలేదు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఆ గొయ్యి మరింత పెద్దదిగా మారి ప్రమాదకరంగా తయారైంది. రాత్రుళ్లు ప్రమాదాల బారిన పడుతున్నారంటూ కొంతమంది ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుర్తు తెలియని ఓ వ్యక్తి అక్కడ గొయ్యి ఉందంటూ సంకేతం ఇచ్చేలా చెక్క, పిచ్చి మొక్కను ఉంచారు.

గురుద్వారా దరి కరూర్ వైశ్యా బ్యాంకు ఎదురు మలుపులో..

అక్కయ్యపాలెం సుబ్రహ్మణ్యస్వామి ఆలయం ఎదురుగా గెడ్డ వద్ద ఉన్న గోతిలో ఉంచిన మొక్క

గురుద్వారా, న్యూస్‌టుడే: జీవీఎంసీ 24వ వార్డు పరిధి గురుద్వారా వసంతబాల దరి కరూర్ వైశ్యా బ్యాంకు ఎదురు మలుపులో భారీ గుంత పడి ప్రమాదాన్ని తలపిస్తోంది. పైపులైను కోసం ఇటీవల గోతులు తవ్వడంతో కల్వర్టు వద్ద నున్న సిమెంట్ దిమ్మెకు భారీ రంధ్రం ఏర్పడింది. వాహన చక్రాలు ఇందులో ఇరుక్కుపోతున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు ప్రమాద సూచికగా రంధ్రంలో చెక్క, సిమెంటు రేకులు పెట్టారు. రాత్రి సమయాల్లో ఏ మాత్రం ఆదమరిచినా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని జీవీఎంసీ అధికారులు స్పందించి గుంతలను పూడ్చాలని వారంతా కోరుతున్నారు.

పండగ ప్రాధాన్యాన్ని గుర్తించి.. బహుమతి సాధించి..

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభ పాటవ పోటీలు

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో రైల్వేన్యూకాలనీలోని విశ్వతేజ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై జరిగిన ఈ పోటీల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని భారతీయ సంస్కృతిలో పండగలకు ఉన్న ప్రాధాన్యతను సృజనాత్మకత చిత్రాల రూపంలో వ్యక్తపరిచారు. పోటీల్లో ప్రథమ స్థానంలో ఎం.వి.రాజహాసిని(8వ తరగతి), ద్వితీయ జి.కావ్య(8వ తరగతి), తృతీయ కె.పూజశ్రీ(8వ తరగతి) బహుమతులు సాధించారు. విజేతలకు పాఠశాల డైరెక్టర్ ఐ.భాస్కరరావు, ప్రిన్సిపల్ ఐ.సునీత చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు, విజేతలకు బహుమతులు అందిస్తున్న పాఠశాల డైరెక్టర్ ఐ.భాస్కరరావు, ప్రిన్సిపల్ సునీత

తుపాను బాధితులకు నిత్యావసరాల వితరణ

మాధవధార, న్యూస్‌టుడే: మొంథా తుపాను కారణంగా జీవీఎంసీ 51వ వార్డు పునరావాస కేంద్రాల్లో ఉన్న 31 బాధిత కుటుంబాలకు శుక్రవారం వార్డులోని పీ4 కార్యాలయంలో ఆర్థిక సహాయం, నిత్యావసర వస్తువులు అందజేశారు. ఉత్తరం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు, జేడీసీ బి.రాము, కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఉర్వర్‌వాక్టర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద నగదు, నిత్యావసర సరుకులు అందించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, తహసీల్దార్ లచ్చన్నపాత్రుడు, సీఎం ఫ్రెండ్ కుమారి శివప్రసాద్‌రెడ్డి, మాసిపోగు రాజు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు

పూర్ణమార్కెట్(అల్లిపురం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 35వ వార్డు గాజులవీధిలో అబ్దుల్ సమద్ ఖాన్, రెహమాన్ ఆధ్వర్యంలో బాధితులకు బియ్యం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, నాయకులు చిన్నరెహమాన్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

35వ వార్డులో బియ్యం పంచుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

'ప్రకటన బోర్డుల ఆదాయం'పై ఆరా

కార్పొరేషన్, న్యూస్‌టుడే: నగరంలో ప్రకటనల బోర్డుల నుంచి ఎంత ఆదాయం వస్తుంది..? వాటిని గుత్త ప్రాతిపదికన ఏఏ సంస్థలకు కేటాయించారు..? తదితర అంశాలపై పూర్తిస్థాయి నివేదిక అందజేయాలని మేయర్ పీలా శ్రీనివాసరావు ఆదేశించారు. శుక్రవారం ఆయన ప్రణాళికాధికారులు, హోర్డింగ్ నిర్వాహకులతో సమావేశమయ్యారు. నామినేషన్ పద్ధతిలో ప్రకటనల బోర్డుల కేటాయింపు సరికాదని, వాటిని రద్దు చేసి టెండర్ల ద్వారా ఏజెన్సీలకు అప్పగించాలన్నారు. ప్రకటన బోర్డుల నిర్వాహకుల నుంచి రావాల్సిన బకాయిలపై మేయర్ ఆరా తీశారు. సమావేశంలో ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి ప్రభాకరరావు, సహాయ ప్రణాళికాధికారి షబ్బీర్‌సూర్య తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాధికారులు, హోర్డింగ్ నిర్వాహకులతో సమావేశమైన మేయర్ పీలా శ్రీనివాసరావు

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న సీపీ శంఖబ్రత బాగ్చీ

పెండింగ్ కేసులు త్వరితగతిన పరిష్కరించాలి

గురుద్వారా, న్యూస్‌టుడే: పోలీస్‌స్టేషన్‌లోని పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ పోలీసులను ఆదేశించారు. ద్వారకా పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కేసుల రికార్డులను పరిశీలించి వాటి పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుదారులతో మాట్లాడి పోలీసుల ప్రవర్తన శైలిని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ భవనాన్ని, పరిసర ప్రాంతాలను పరిశీలించి వాహనాలకు ఒక క్రమ పద్ధతిలో పార్కింగ్ చేయాలని సూచించారు. ఎస్సైలు అసిరితాత, ధర్మేంద్ర పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరానికి స్పందన

కంచరపాలెం, జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ఊర్వశి కూడలి సమీపంలోని స్టీల్‌సిటీ పబ్లిక్ పాఠశాలలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. త్రీస్టార్ వాకర్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు, న్యాయవాది ఎస్.సుకుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ శిబిరంలో 80 మంది పైగా రక్తదానం చేశారు. అనంతరం నిర్వహించిన వైద్య శిబిరంలో 300 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు, వాకర్స్ డిస్ట్రిక్ 101 గవర్నర్ కె.ద్వారకానాథ్, ఆర్.ఆర్.మహేశ్వరరావు, జ్యోతికుమారి, కె.అప్పలనాయుడు, కేర్ ఆసుపత్రి, సూపర్‌స్పెషాలిటీ బ్లడ్ బ్యాంక్, వాసన్ ఐకేర్ సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న దాతలు, నిర్వాహకులు

జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఏఐటీయూసీ ప్రతినిధులు

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

గురుద్వారా, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారానికి కార్మికవర్గం పోరాటాలకు సిద్ధమవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం సీతమ్మధార అల్లూరి సీతారామరాజు కూడలిలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ అఖిల భారత కార్మిక సంఘంగా ఏఐటీయూసీ 1920 అక్టోబరులో ఆవిర్భవించిందన్నారు. శ్రమ దోపిడీ లేని శ్రామిక రాజ్యస్థాపన కోసం సంస్థ పోరాడుతోందన్నారు. ఏఐటీయూసీ ప్రతినిధులు పడాల గోవింద్, ఎన్.మధురెడ్డి, వెంకటలక్ష్మి, రావి అశోక్, బోర రమణ, ఆర్‌టీ నాయుడు, దువ్వి బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆళ్వార్ దాస్ జయంతి

మురళీనగర్: వాకర్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు సుంకరి ఆళ్వార్‌దాస్ జయంతిని శుక్రవారం మాధవస్వామి ఆలయం వద్ద ఘనంగా నిర్వహించారు. క్లబ్ జిల్లా 101 సెప్టెంబరు నెల వాక్‌టాక్ పత్రికను వాకర్స్ ఇంటర్నేషనల్ అడిషనల్ సెక్రెటరీ జనరల్ రాళ్లపల్లి సత్యనాథం చేతులమీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఈస్ట్‌పార్కులో కరాటే అభ్యసిస్తున్న విద్యార్థులకు మహిళా వాకర్స్ క్లబ్ వితరణతో ఏకరూప దుస్తులు అందజేశారు. మాధవధార కొండపై పలుచోట్ల ఔషధ మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా 101 గవర్నర్ కె.ద్వారకానాథ్, వాకర్స్ క్లబ్ పూర్వ అధ్యక్షులు ఎన్.బుచ్చయ్య, స్పోర్ట్స్ పార్కు అధ్యక్షుడు వరప్రసాద్, వివిధ క్లబ్బుల ప్రతినిధులు పాల్గొన్నారు.

వాక్‌టాక్ పత్రికను ఆవిష్కరిస్తున్న అతిథులు

ఉత్తమ సేవలకు గుర్తింపు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : నగర పోలీసు శాఖలో వివిధ హోదాల్లో విధులు నిర్వహించి, శుక్రవారం ఉద్యోగ విరమణ చేసిన వారిని సీపీ శంఖబ్రతబాగ్చీ సత్కరించారు. శుక్రవారం కమిషనరేట్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉత్తమ సేవలు అందించే వారికి ప్రజల్లో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు.

కార్పొరేషన్: జీవీఎంసీలో శుక్రవారం పలువురు ఉద్యోగ విరమణ చేశారు. వారిని అదనపు కమిషనర్ డీవీ రమణమూర్తి సత్కరించారు.

జ్ఞానాపురం: జీవీఎంసీ జోన్-5 పరిధిలో సచివాలయం ఇన్‌ఛార్జిగా విధులు నిర్వహించి, శుక్రవారం ఉద్యోగ విరమణ పొందిన నాగేశ్వరరావును సూపరింటెండెంట్లు రమణ, టీఎస్ఎన్.రాజు అభినందించారు.

జీవీఎంసీలో ఉద్యోగ విరమణ చేసిన వారితో అధికారులు, సిబ్బంది

'అభివృద్ధి పేరిట విధ్వంసం తగదు'

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి ప్రాజెక్టులతో చిన్న, మధ్య తరహా, సంప్రదాయ మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్మాల్ స్కేల్ ఫిష్ వర్కర్స్ అధ్యక్షుడు ప్రదీప్‌చటర్జీ అన్నారు. శుక్రవారం పాతనగరంలో నిర్వహించిన ఆందోళనలో ఆయన మాట్లాడారు. వివిధ రంగాలకు చెందిన ప్రాజెక్టులతో తీర ప్రాంతంలో విధ్వంసం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. సంఘం నాయకులు డి.పాల్, సెబాస్టియో రొడ్రిగస్ తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనలో పాల్గొన్న మత్స్యకారులు

పాతనగరం ప్రకృతి చికిత్సాలయంలో..

'సర్దార్ పటేల్' సేవలు మరువలేనివి

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఉక్కు మనిషి, సమైక్యవాది సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సేవలు మరువలేనివని భాజపా వైద్య విభాగం సమన్వయకర్త ఆర్.రవికుమార్ అన్నారు. శ్రీ గాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ, రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం పాతనగరంలోని ప్రకృతి చికిత్స ఆలయంలో పటేల్ జయంతి నిర్వహించారు. డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ ఎస్.శ్రీలక్ష్మి, ఇతర ప్రతినిధులు ఎస్.మహేష్, చాతుర్య, తేజ, రమణ తదితరులు పాల్గొన్నారు.

జగదాంబకూడలి: విశాఖ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆర్.మంజుల ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అధ్యాపకులు కె.ఎల్.శిరీష, బి.నాగమణి, జ్యోతి, రాజేష్ పాల్గొన్నారు. ★ రెండోపట్టణ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో సీఐ ఎర్రన్నాయుడు, సెంట్రల్ క్రైం సీఐ కోరాడ రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

జ్ఞానాపురం : జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె.మాణిక్యకుమారి ఆధ్వర్యంలో వాలంటీర్లు ఐక్యతా ర్యాలీ నిర్వహించారు. కాన్వెంట్ కూడలి నుంచి జ్ఞానాపురం వరకు నిర్వహించిన ర్యాలీలో ప్లకార్డులు ప్రదర్శించారు.

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : తూర్పు కోస్తా రైల్వే ఆధ్వర్యంలో వాల్తేర్ డీఆర్ఎం కార్యాలయం నుంచి రైల్వే కాలనీల మీదుగా రైల్వేస్టేషన్ వరకు సాగిన ఐక్యతా ర్యాలీలో డీఆర్ఎం లలిత్‌బోహ్రా, తదితరులు పాల్గొన్నారు. అనంతరం రైల్వే ఉద్యోగులతో డీఆర్ఎం ప్రతిజ్ఞ చేయించారు. ఏడీఆర్ఎంలు శాంతారామ్, రామారావు పాల్గొన్నారు.

గురుద్వారా, న్యూస్‌టుడే: ఈపీడీసీఎల్ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో వల్లభ్‌భాయ్ పటేల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సంస్థ డైరెక్టర్లు డి.చంద్రం, వనజ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో చీఫ్ విజిలెన్స్ అధికారి రామకృష్ణప్రసాద్, సీజీఎంలు డి.సుమన్‌కల్యాణి, బి.అశోక్‌కుమార్, ఎల్.మహేంద్రనాథ్, ఎల్.దైవప్రసాద్, ఎస్.విజయ్‌ప్రతాప్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

మాధవధార, న్యూస్‌టుడే: సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఎయిర్ పోర్టు పోలీస్‌స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో మాధవధారలో జాతీయ ఐక్యతా ర్యాలీ నిర్వహించారు. ఆయన చూపిన మార్గం, సందేశాన్ని అనుసరించి, ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్ ఆవరణలో ప్రతిజ్ఞ చేసి, ఆయనకు గుర్తుగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో సీఐ జి.ఉమామహేశ్వరరావు, ఎస్సైలు రామకృష్ణ, ప్రసాద్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

విగ్రహానికి నివాళి అర్పిస్తున్న డైరెక్టర్లు డి.చంద్రం, వనజ, సీజీఎంలు

ర్యాలీ నిర్వహిస్తున్న ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్ సీఐ, సిబ్బంది

విశాఖ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

కౌమార దశలో వచ్చే మార్పులపై అవగాహన

మురళీనగర్, న్యూస్‌టుడే: జీవీఎంసీ 49వ వార్డు ఎన్‌జీజీఓఎస్ కాలనీ ఎంఎస్ఎం ఆంగ్ల మాధ్యమం పాఠశాలలో చదువుతున్న 6, 7, 8 తరగతుల బాలికలకు కౌమారదశలో వచ్చే మార్పులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నర్సింగ్ విద్యార్థినుల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో 30 మంది బాలికలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ప్రశ్నావళి ఇచ్చి వారు ఎంతమేర అవగాహన కలిగిందనే విషయాన్ని తెలుసుకున్నారు.

అవగాహన కల్పిస్తున్న నర్సింగ్ విద్యార్థిని

మరియమాతకు ప్రత్యేక ప్రార్థనలు

జ్ఞానాపురం, న్యూస్‌టుడే: మరియమాత ప్రార్థన సహాయంతో సర్వం సాధ్యమవుతుందని పునీత పేతురు ప్రధాన దేవాలయం విచారణకర్త ఫాదర్ జొన్నాడ జాన్‌ప్రకాశ్ పేర్కొన్నారు. జ్ఞానాపురం దేవమాత సోడాలిటీ సంఘం ఆధ్వర్యంలో నెల రోజుల పాటు జపమాల జపించిన భక్తులు శుక్రవారం చర్చి ఆవరణలో మరియమాతను దర్శించుకున్నారు. సంఘం అధ్యక్షుడు బి.రవీంద్రశేషుబాబు పాల్గొన్నారు.

ప్రయాణికుల రద్దీకి ప్రత్యేక రైళ్లు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ★ సంబల్‌పూర్- బెంగళూరు (08335/36): ఈనెల 20న ఉదయం 6.30 గంటలకు సంబల్‌పూర్‌లో బయలుదేరి మర్నాడు ఉదయం 11.15 గంటలకు బెంగళూర్‌కు చేరుతుంది. 24న ఉదయం 5.30 గంటలకు బెంగళూర్ కంటోన్మెంట్‌లో బయలుదేరే రైలు మర్నాడు మధ్యాహ్నం 12 గంటలకు సంబల్‌పూర్‌కు చేరుతుంది. ★ కటక్- బెంగళూర్ కంటోన్మెంట్ (08445/46): 21న ఉదయం 5 గంటలకు కటక్‌లో బయలుదేరే రైలు మర్నాడు ఉదయం 10.45 గంటలకు బెంగళూర్‌కు చేరుతుంది. 25న ఉదయం 5.30 గంటలకు బెంగళూర్ కంటోన్మెంట్‌లో బయలుదేరే రైలు మర్నాడు ఉదయం 11.30 గంటలకు కటక్‌కు చేరుతుంది.

● వినతిపత్రం అందజేత

కార్పొరేషన్, న్యూస్‌టుడే : క్లాప్ (క్లీన్ ఆంధ్రప్రదేశ్) వాహనాల గుత్తేదారును తొలగించాలని 22వ వార్డు కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మేయర్ పీలా శ్రీనివాసరావు, కమిషనర్ కేతన్‌గార్గ్‌ను కలిసి వినతులు అందించారు.

ఎస్‌జీఎఫ్ పోటీల విజేతలకు అభినందన

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవలే నిర్వహించిన అండర్-17 జిల్లా స్థాయి పోటీల్లో విజయం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించిన విద్యార్థులను అభినందించారు. జీవీఎంసీ 26వ వార్డు ఎన్‌జీజీఓఎస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయంతి రాధాకుమారి ఆధ్వర్యంలో శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. వాలీబాల్ పోటీల్లో విజయం సాధించిన 9, 10వ తరగతి చదువుతున్న కె.అనూష, కె.దేవి, వై.భావన, డి.వర్షిణి, ఎస్.సిద్ధార్థ, హ్యాండ్‌బాల్‌లో ప్రతిభ సాధించిన 10వ తరగతి విద్యార్థిని కె.లక్ష్మీశ్రీప్రియను అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయులు యు.ఎన్.రత్నం, జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజయం సాధించిన విద్యార్థులతో ప్రధానోపాధ్యాయురాలు రాధాకుమారి, ఉపాధ్యాయులు

నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలి

సీతంపేట, న్యూస్‌టుడే: ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలని జోనల్ మలేరియా అధికారిణి డాక్టర్ బి.ప్రభావతి సూచించారు. జీవీఎంసీ 25వ వార్డు సీతంపేట, గణేష్‌నగర్ ప్రాంతాల్లో శుక్రవారం ఆమె పర్యటించారు. అధికారులు, సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి నీటి నిల్వలను తనిఖీ చేసి అవగాహన కల్పించారు. ఆమె వెంట సబ్ యూనిట్ అధికారి నగేశ్ పట్నాయక్, ఎంపీహెచ్ఈవో తిరుపతిరావు, హెల్త్ అసిస్టెంట్లు కె.శ్రీనివాస్‌రెడ్డి, మహేష్, కరణ్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

సీతంపేట వీధుల్లో పర్యటిస్తున్న జోనల్ మలేరియా అధికారిణి డాక్టర్ బి.ప్రభావతి

విద్యార్థులు నైపుణ్యాలు అందిపుచ్చుకోవాలి

సీతంపేట, న్యూస్‌టుడే: విద్యార్థులు తమ చదువుతో పాటు, నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల కరస్పాండెంట్ జి.మధుకుమార్ అన్నారు. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్(సీఐటీడీ), ఏపీ ఎం.ఎస్.ఎం.ఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో కళాశాలలో మూడు వారాల పాటు 'రియల్ టైమ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్ ఫర్ ఐఓటీ' వ్యాపార నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం నిర్వహిస్తోంది. ప్రిన్సిపల్ డి.దీపక్‌చౌదరి, ఈసీఈ విభాగాధిపతి జె.బాబు, కళాశాల నైపుణ్యాభివృద్ధి కేంద్రం సమన్వయకర్త డి.భుజంగరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కళాశాల కరస్పాండెంట్ జి.మధుకుమార్

అ'పూర్వ' సమ్మేళనం.. ఆనంద వేడుక

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : అనకాపల్లి మర్చంట్స్ అసోసియేషన్ లింగమూర్తి(ఏఎంఏఎల్) కళాశాలలో 1971-74లో డిగ్రీ చదువుకున్న పూర్వ విద్యార్థులు శుక్రవారం హోటల్ దసపల్లాలో కలుసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని, నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. రూ.80 లక్షల వరకు విరాళాలు సేకరించి, కళాశాల అభివృద్ధికి కృషి చేస్తామని వారు ప్రకటించారు. పూర్వవిద్యార్థులు ఎస్‌వీ.రమణ, సీహెచ్.వెంకట్రావు, చక్రపాణి, రామ్మోహన్‌రావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

డ్రగ్స్ మహమ్మారిపై అవగాహన సదస్సు

కంచరపాలెం, న్యూస్‌టుడే: డ్రగ్స్ మహమ్మారిపై ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ అదనపు డైరెక్టర్ జనరల్ ఎ.రవికిరణ్ మాట్లాడుతూ యువతలో పెరుగుతున్న మత్తుపదార్థాల వ్యసనం, వాటివల్ల కలిగే ప్రమాదాల గురించి వివరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ కె.ఆర్.ఎస్.శంకర్, అదనపు అసిస్టెంట్ డైరెక్టర్ ఎ.శ్రీకాంత్‌రెడ్డి, బాలవికాస్ ఫౌండేషన్ ప్రతినిధి నరవ ప్రకాశరావు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కస్టమ్స్ అదనపు డైరెక్టర్ జనరల్ ఎ.రవికిరణ్

(c) eenadu

గాజువాక

• గాజువాక • విశాఖ పశ్చిమం

పరిశ్రమలో పర్యటిస్తున్న డీఆర్ఎం లలిత్‌బోహ్రా, అధికారులు

హెచ్‌పీసీఎల్ రిఫైనరీ సందర్శన

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : తూ.కో.రైల్వే వాల్తేర్ డీఆర్ఎం లలిత్ బోహ్రా శుక్రవారం హెచ్‌పీసీఎల్ విశాఖ్ రిఫైనరీని సందర్శించి, రైల్వేకు సంబంధించిన పలు అంశాలపై ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. అనంతరం హెచ్‌పీసీఎల్ జీఎం పరమేశ్వర్‌తో సమావేశమైన వివిధ అంశాలపై చర్చించారు. పలు రైల్వే అధికారులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

గాజువాక: 98494 65088

పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ?: గాజువాక వుడాకాలనీ, శ్రీనగర్, దుర్గానగర్‌లలో పలుచోట్ల వీధిదీపాలు వెలగక ఇబ్బందులు పడుతున్నాం. -సుధాకర్, వుడాకాలనీ, -సత్యనారాయణ, శ్రీనగర్, -అన్నాజీరావు, దుర్గానగర్. ✔: సమాధానం: సిబ్బందిని పంపి దీపాలు పునరుద్ధరిస్తాం. -శివ, వీధి దీపాల నిర్వాహకుడు

ఎట్టకేలకు పారిశుద్ధ్య పనులు

స్పందనకు వందనం

చినగంట్యాడ (గాజువాక), న్యూస్‌టుడే: ఉక్కు నిర్వాసిత కాలనీలు, మురికివాడల్లో పారిశుద్ధ్య సమస్యపై 'ఈనాడు'లో వెలువడిన కథనాలకు జీవీఎంసీ ప్రజారోగ్య విభాగం అధికారులు స్పందించారు. చినగంట్యాడ, బీసీరోడ్డు, సీతారామ్‌నగర్, నడుపూరు కాలనీల్లో శుక్రవారం అదనపు సిబ్బందిని రప్పించి శుభ్రత పనులు చేపట్టారు.

తుపాను మిగిల్చిన నష్టమెంతో..

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే: గాజువాక పట్టణానికి మొంథా తుపాను తీరని నష్టం మిగిల్చింది. ఈదురు గాలులు, భారీ వర్షాలు, కూలిన కొండ ప్రాంత రక్షణ గోడలు, శిథిలావస్థకు చేరిన రహదారులు, కల్వర్టులు.. ఇలా ఎన్నో మాయని గాయాలుగా మిగిలాయి. వీధిరోడ్లు కోతకు గురై పాదచారులు, వాహన చోదకులకు పరీక్ష పెట్టాయి. ఈ క్రమంలో తుపాను నష్టం అంచనా వేసే పనిలో జీవీఎంసీ అధికారులు నిమగ్నమయ్యారు.

✦ తుపాను ప్రభావం బీటీరోడ్లు, సీసీ డ్రైన్లు, శ్లాబ్ కల్వర్టులపై తీవ్రంగా చూపింది. ముఖ్యంగా చినగంట్యాడ జగ్గుసెంటర్ నుంచి దుర్గానగర్‌కు వెళ్లే కణితి రోడ్డు అడుగడుగునా గోతులతో అతుకుల బొంతలా తయారైంది. సంబంధిత మార్గాన్ని రూ.8కోట్లతో అభివృద్ధి చేయడానికి ప్రతిపాదించిన సమయంలో 'మొంథా' ఆ రోడ్డును మరింత ఛిద్రం చేసింది. జాతీయ రహదారి నుంచి చైతన్యనగర్ మీదుగా చినగంట్యాడ వెళ్లే మార్గం కూడా శిథిలావస్థకు చేరింది. రాజీవ్‌మార్గ్, హైస్కూల్ రోడ్డు, వడ్లపూడి, కూర్మన్నపాలెం, అగనంపూడి, శీలానగర్, జగ్గయ్యపాలెం, నరవ, గంగవరం, గాజువాక శివార్లలోని పలు రోడ్లు, డ్రైన్లు కోతకు గురయ్యాయి.

✦ గాజువాకలో 9 కొండకాలనీలు ఉండగా 6చోట్ల రక్షణ గోడలు, మట్టి పెళ్లలు విరిగిపడి 14 కుటుంబాలకు పునరావాసం కల్పించాల్సి వచ్చింది. వీరికి డ్రైవర్స్ కాలనీ, బీసీరోడ్డు, శ్రీనగర్ తుపాను రక్షిత కేంద్రాల్లో ఆవాసం కల్పించారు. గాజువాక, పెదగంట్యాడలలో 17 వరకూ చిన్న, పెద్ద కల్వర్టులు దెబ్బతిన్నాయి.

✦ నడుపూరు, కుంచమాంబకాలనీ, బీసీరోడ్డు, చినగంట్యాడ మురికి గెడ్డల అంచులు దెబ్బతిన్నాయి. దీనివల్ల ఎగువ నుంచి వాడుక నీరు వెళ్లే మార్గం లేకుండా పోయింది. జేసీబీ సాయంతో తాత్కాలికంగా మురుగు పారే ఏర్పాట్లు చేశారు.

గాజువాక కొండపై కూలిన రక్షణ గోడ

వై.జంక్షన్ వద్ద ధ్వంసమైన రోడ్డు

స్తంభాల పునరుద్ధరణ... ఉక్కు నిర్వాసిత, శివారు కాలనీల్లో 11వరకూ విద్యుత్తు స్తంభాలు నేలకొరగడంతో వాటిని ఏపీఈపీడీసీఎల్ అధికారులు పునరుద్ధరించారు. 30 చోట్ల చెట్లు విరిగిపడినా త్రుటిలో ప్రమాదం తప్పింది. ఇలా అడుగడుగునా మొంథా ఎన్నో అవస్థలు తెచ్చి పెట్టింది. గాజువాక జోన్‌లోని 19వార్డుల్లో గల 107 సచివాలయాల పరిధిలో తుపాను నష్టం అంచనా, సర్వేల్లో జోన్-6 ఇంజినీరింగ్, వార్డు కార్యదర్శులు నిమగ్నమయ్యారు. ప్రాథమికంగా నష్టం రూ.1.50 కోట్లుగా అంచనా వేసి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు శుక్రవారం సంబంధిత అధికారులు పేర్కొన్నారు. జోనల్ కమిషనర్ బీఆర్ఎస్ శేషాద్రి, జోన్ ఇ.ఇ. రాయల్‌బాబు, డీఈలు, ఏఈలు దీనిపై ప్రత్యేకంగా సమీక్షించారు. ఆయా చోట్ల ప్రత్యేక నిధులతో పనులు చేపట్టనున్నట్లు వారు వెల్లడించారు.

ప్రతిభ చాటారు.. బహుమతి పొందారు..

'ఈనాడు-ఈటీవీ' పోటీలకు విశేష స్పందన

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక అజీమాబాద్ సాయివిద్యానికేతన్ స్కూల్‌లో శుక్రవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో 'మీకు ఇష్టమైన పండగ' అన్న అంశంపై విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు జరిగాయి. బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన ఎస్.జెస్సీ, ఆర్.జ్యోతిర్మయి, కె.ప్రవల్లికలకు పాఠశాల డైరెక్టర్లు లక్ష్మణరావు, మహేశ్వరరావు, సింహాచలం, రామకృష్ణ, ఉపాధ్యాయుడు కల్యాణ్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న పాఠశాల ప్రతినిధులు

చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న సాయివిద్యానికేతన్ విద్యార్థులు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: గాంధీనగర్ బాలవికాస్ భారతదేశం ఉన్నత పాఠశాలలోనూ ఈ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన ఎం.కమల, వైష్ణవి, గౌతమ్‌లకు పాఠశాల ఇన్‌ఛార్జి ఎం.పద్మావతి, వైస్‌ప్రిన్సిపల్ కె.అప్పలనాయుడు, ఉపాధ్యాయులు మణికంఠ, దేవి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

గాంధీనగర్ బాలవికాస్ భారతదేశం ఉన్నత పాఠశాలలో..

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

శ్రీనగర్(గాజువాక), న్యూస్‌టుడే: 71వవార్డు దుర్గానగర్‌లోని దుర్గాగిరిపై వెలసిన దుర్గాదేవి ఆలయ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గాజువాక సీఐ పార్థసారథి, భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు, కార్పొరేటర్ రామారావు, కాంట్రాక్టర్ సీహెచ్ రమేష్ తదితరులు ఈ పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులను ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు. అనంతరం ఆలయ ఛైర్మన్ అప్పలనాయుడు, తదితరుల ఆధ్వర్యంలో మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న సీఐ పార్థసారథి, భాజపా కన్వీనర్ నర్సింగరావు తదితరులు

ఖాతాదారులకు మెరుగైన సేవలు

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక పుడూరోడ్డులో కెనరా బ్యాంక్ బ్రాంచి కార్యాలయాన్ని ఆ బ్యాంకు డీజీఎం ఏపీరావు, ప్రాంతీయ మేనేజర్ మధుసూదనరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. స్థానిక నాయకులు కాతా బాలకృష్ణ, పీలా రామకృష్ణ, ఎం.కృష్ణారావు స్ట్రాంగ్ రూం, కస్టమర్ కౌంటర్ ప్రారంభించారు. బ్రాంచి హెడ్ బి.విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంకు బ్రాంచి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న డీజీఎం ఏపీరావు, రీజనల్ మేనేజర్ మధుసూదనరెడ్డి

● తుపాను ప్రభావిత ప్రాంత సమస్యలపై ఆరా..

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 68వ వార్డులోని అక్కిరెడ్డిపాలెం, మింది, రామ్‌నగర్ తదితర ప్రాంతాల్లో స్థానిక నాయకులు గుడివాడ లతీశ్ తదితరులు పర్యటించారు. జీవీఎంసీ సిబ్బందితో కలిసి వరద ప్రభావ ప్రాంతాల ప్రజలతో నేరుగా మాట్లాడారు. కాలనీల్లో సమస్యలు తెలుసుకుని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: వర్షాలకు దెబ్బతిన్న కూర్మన్నపాలెం ప్రధాన రహదారికి జీవీఎంసీ అధికారులు మరమ్మతులు చేపట్టారు. 86వ వార్డు కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు సమక్షంలో గుంతలు పూడ్చే పనులు నిర్వహించారు.

● నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే: గోపాలపట్నం టౌన్ సెక్షన్‌లో కొత్తపాలెం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో నిర్వహణ పనుల కారణంగా శనివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏపీఈపీడీసీఎల్ జోన్-3 డివిజనల్ ఇంజినీరు బి.సింహాచలంనాయుడు, స్థానిక ఏఈ శ్యామ్‌సుందర్ ఓ ప్రకటనలో తెలిపారు. దీనివల్ల సంతోష్‌నగర్, గణేశ్‌నగర్, ఖారవేళనగర్, చంద్రనగర్, ఆదర్శనగర్, భగత్‌సింగ్‌నగర్, ఎస్సీకాలనీ పరిసర ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని వారు పేర్కొన్నారు.

● పాటల పోటీలను జయప్రదం చేయండి

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: స్టీల్ క్లబ్‌లో ఆదివారం జరగనున్న రాష్ట్రస్థాయి పాటల పోటీలను జయప్రదం చేయాలని క్లబ్ కార్యదర్శి పెంటకోట రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి వై.రవికుమార్ పిలుపునిచ్చారు. స్టీల్ క్లబ్ ఆడిటోరియంలో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకూ ఈ పోటీలు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా స్టీల్ క్లబ్ ఆధ్వర్యంలో సాయంత్రం మెగా మ్యూజికల్ నైట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే కార్యక్రమంలో పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తామని, ఈ అవకాశాన్ని గాయకులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

ఇందిరమ్మకు నివాళి

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జీవితం ఎందరికో ఆదర్శప్రాయమని పీసీసీ అధికార ప్రతినిధి జెర్రిపోతుల ముత్యాలు అన్నారు. గాజువాకలో శుక్రవారం నిర్వహించిన ఇందిరమ్మ వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశానికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. వర్మ, చిన్నారావు, అప్పలనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పీసీసీ అధికార ప్రతినిధి ముత్యాలు, తదితరులు

తుపాను బాధితులకు అండ | ఎమ్మెల్యే గణబాబు

గోపాలపట్నం, న్యూస్‌టుడే: గోపాలపట్నం మండలం పరిధిలోని పునరావాస కేంద్రాల్లో 57 కుటుంబాలు తలదాచుకున్నాయి. వీరికి ప్రభుత్వం అందించిన బియ్యం, పంచదార, కందిపప్పు, తదితర నిత్యావసరాలు, రూ.1000 చొప్పున 147 మందికి అందించారు. శుక్రవారం సాయంత్రం గోపాలపట్నంలోని పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు చేతులమీదుగా తుపాన్ బాధితులకు ప్రభుత్వ సాయం అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దాడి వెంకటరమేశ్, కొత్తపాలెం పీఏసీఎస్ ఛైర్మన్ బి.విజయ్‌కుమార్, మండల ఉపతహసీల్దార్ సువర్ణబాయి, ఆర్.ఐ కోమలి, వీఆర్వో సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, ఎస్.రవి, శ్రీను, సీహెచ్ కవిత తదితరులు పాల్గొన్నారు.

సింధియా, న్యూస్‌టుడే: మొంథా తుపాను బాధిత కుటుంబాలకు శుక్రవారం ప్రభుత్వం సాయం అందజేసింది. 59వ వార్డు మాజీసైనికుల కాలనీలో జరిగిన కార్యక్రమంలో ములగాడ డిప్యూటీ తహసీల్దారు రమ పాల్గొని పునరావాస కేంద్రాల్లో ఉన్న మూడు కుటుంబాలకు రూ.3వేల చొప్పున అందజేశారు. అలాగే నిత్యావసరాలను పంపిణీ చేశారు.

సాయం అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే

కొత్త గ్రాట్యుటీ వర్తింపజేయాలని వినతి

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: ప్రభుత్వం అనుమతించిన విధంగా విశాఖ ఉక్కు కర్మాగారంలో రూ.25లక్షల గ్రాట్యుటీని యాజమాన్యం తగిన చర్యలు తీసుకోవాలని ఇంటక్ నాయకులు పి.వి.రమణమూర్తి, సిటూ నాయకులు జె.అయోధ్యరామ్ తదితరులు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఉక్కు డైరెక్టర్, సీజీఎం(వర్క్స్) రంజన్ మహంతి తదితరులకు వినతిపత్రాలు అందించారు. ఇప్పటి వరకూ ఉన్న రూ.20లక్షల గ్రాట్యుటీ సీలింగ్‌ను ప్రభుత్వం రూ.25లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నందున, విశాఖ ఉక్కులో 1.10.2025 నుంచి వర్తించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

సీజీఎం రంజన్ మహంతికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

గాజువాకలో వరాహాల బెడద

చినగంట్యాడ(గాజువాక), న్యూస్‌టుడే: గాజువాకలో పందుల బెడద అధికంగా ఉంది. పెంపకందారులు రోడ్లపై వాటిని విడిచిపెడుతుండడంతో పాదచారులు, వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. జీవీఎంసీ జోనల్ కార్యాలయ ఆవరణ, పక్కనున్న క్లాప్ వాహనాల పార్కింగ్ యార్డులోనూ ఇవి తిష్ఠ వేస్తున్నాయి. తుపాను కారణంగా ఎక్కడికక్కడ పారిశుద్ధ్య సమస్య వెంటాడుతుండగా.. పందుల సంచారంతో మరిన్ని ఇబ్బందులకు గురవుతున్నట్లు స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

జోనల్ కార్యాలయం పక్కన పందుల సంచారం

కోరాడ పబ్లిక్ పార్కులో వరదనీరు

నడుపూరు క్రీడా ప్రాంగణం దుస్థితి

ఆటలకు చోటెక్కడ...!

చెరువులను తలపిస్తున్న మైదానాలు

గాజువాక, న్యూస్‌టుడే: పట్టణంలో క్రీడా మైదానాలు, ఉద్యాన వనాలు చెరువులను తలపిస్తున్నాయి. తుపాను కారణంగా ఎగువ నుంచి ప్రవహించిన వరద నీరు గాజువాక 75వ వార్డు పెదకోరాడ, నెల్లిముక్కు క్రీడా మైదానాల్లోకి చేరుకోవడంతో ఆటలకు అవకాశం లేక విద్యార్థులు, క్రీడాకారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

✦ గాజువాక 76వవార్డు నడుపూరు ఉక్కు కళాక్షేత్రం పక్కనున్న క్రీడామైదానం, చినగంట్యాడ పార్కు ఆటస్థలం ఇంకా వరద నీటిలోనే ఉన్నాయి. షటిల్, వాలీబాల్ ఆడేందుకు వచ్చిన క్రీడాకారులు ఇక్కడి పరిస్థితిని చూసి శుక్రవారం వెనుదిరిగారు. తక్షణం ఈ మైదానాలను వినియోగంలోకి తేవాలని పలువురు కోరుతున్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: తుపాను గాలులకు హౌసింగ్‌బోర్డు కాలనీ పెంటమాంబ గుడి రోడ్డులో ఓ టెలిఫోన్ స్తంభం ప్రహరీపై ఒరిగిపోయింది. ఈ స్తంభం ఏ క్షణం పడుతుందోనని హౌసింగ్‌బోర్డు, డెయిరీకాలనీ, నీలాపువీధి వాసులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఒరిగిన స్తంభం

విద్యార్థులకు 'ఓపెన్‌హౌస్'

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని న్యూపోర్టు పోలీసుస్టేషన్ ఆవరణలో శుక్రవారం విద్యార్థులకు ఓపెన్‌హౌస్ పేరిట ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పోలీసుల విధులు, తుపాకుల వినియోగం, చట్టాలపై అవగాహన కల్పించారు. న్యూపోర్టు సీఐ కామేశ్వరరావు, పలువురు ఎస్ఐలు ఇందులో పాల్గొన్నారు. అనంతరం పెదగంట్యాడ వీధుల్లో జాతీయ సమైక్యత ర్యాలీ చేపట్టారు.

పోలీసుస్టేషన్ వద్ద విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ కామేశ్వరరావు తదితరులు

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

సింధియా, న్యూస్‌టుడే: విశాఖపట్నం పోర్టు పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతకు 'వైజాగ్ జనరల్ కార్గోబెర్త్' ఆర్థిక సహకారంతో అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ కోర్సులో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారిటైం అండ్ షిప్‌బిల్డింగ్ (సెమ్స్) చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, కమాండర్ గోపీకృష్ణ శివ్వం (రిటైర్డ్ నేవీ) తెలిపారు. ఐటీఐ, ఇంటర్, డిప్లమోలో ఎలక్ట్రికల్ ఉత్తీర్ణత(18 నుంచి 27ఏళ్ల వయసు) సాధించిన అభ్యర్థులు అర్హులన్నారు. దరఖాస్తులను సింధియా దరి సెమ్స్ కార్యాలయంలో అందజేయాలన్నారు. వివరాలకు 83319 01237, 86884 11100, 0891-2704010 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ప్రజలకు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకుంటున్నామని విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.సింహాచలంనాయుడు అన్నారు. శుక్రవారం ఆర్.ఆర్.వి.పురం ఉపకేంద్రంలో విద్యుత్ మరమ్మతు పనులను పరిశీలించారు. పాత ఏబీ స్విచ్ తొలగించి కొత్తవి ఏర్పాటు చేశారు. ప్రజలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి మరమ్మతులు చేపట్టినట్లు అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏడీ అప్పన్నబాబు, ఏఈ శ్యామ్‌సుందర్ పాల్గొన్నారు.

ఉపకేంద్రంలో మరమ్మతులు పరిశీలిస్తున్న అధికారులు

అన్నప్రసాద పథకానికి రూ.5 లక్షల విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి నగరంలోని చినవాల్తేర్ ప్రాంతానికి చెందిన డాక్టర్ ఆర్.వి.మణవాలయ్య శుక్రవారం రూ.5 లక్షలు భారీ విరాళం సమర్పించారు. విరాళాన్ని నగదు రూపంలో అన్నప్రసాద విభాగం పర్యవేక్షకుడు పాలూరి నరసింగరావుకు అందజేశారు. అధికారులు దాతకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

పటేల్ మార్గం ఆదర్శప్రాయం

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే: గాజువాక తెదేపా కార్యాలయంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బీసీసెల్ అధ్యక్షుడు శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, మార్కెటింగ్‌శాఖ డైరెక్టర్ సూరంపూడి రాంబాయి, తెలుగు మహిళ అధ్యక్షురాలు భవానీ, మాజీ కౌన్సిలర్ రఫీ తదితరులు పాల్గొన్నారు. దేశానికి ఆయన అందించిన సేవలను వక్తలు కొనియాడుతూ ఆయన అనుసరించిన మార్గం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు.

★ గాజువాక 70వవార్డు పరిధి శ్రామికనగర్‌లోని ఎంవీఆర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులు సమైక్యత ర్యాలీ నిర్వహించారు.

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: ఉక్కు క్రీడలు, విజిలెన్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం రన్ ఫర్ యూనిటీ, వాక్‌థాన్ నిర్వహించారు. ఉక్కు క్రీడా విభాగ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉక్కు డైరెక్టర్ అరుణ్ కాంతి బాగ్చీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సుమారు 3 కిలోమీటర్ల మేర చేపట్టిన ఈ ర్యాలీలో ఉక్కునగర పాఠశాలల విద్యార్థులు వివిధ అంశాలపై స్థానికులను చైతన్యపర్చారు. పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ★ ఉక్కునగరం తెలుగు తల్లి విగ్రహం వద్ద శుక్రవారం రాష్ట్రీయ ఏక్తా దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టిన 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమాన్ని సౌత్ ఏసీపీ వై.శ్రీనివాసరావు ప్రారంభించారు. సౌత్ సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

గోపాలపట్నం, న్యూస్‌టుడే: గోపాలపట్నం పోలీస్‌స్టేషన్‌లోనూ ఈ కార్యక్రమం నిర్వహించారు. సీఐ లెంక సన్యాసినాయుడు ఆధ్వర్యంలో స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఎస్సై రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

పటేల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న తెదేపా నాయకులు

సింధియా (జవహర్‌నగర్), న్యూస్‌టుడే: 60వ వార్డు జవహర్‌నగర్‌లో 'జాతీయ సమైక్యతా దినోత్సవం' ర్యాలీ చేపట్టారు. దీనిని మల్కాపురం సీఐ గొలగాని అప్పారావు ప్రారంభించి ప్రసంగించారు. స్వామి వివేకానంద స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ★ సెయింట్ ఆన్స్ కళాశాలలోనూ ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సౌత్ ఏసీపీ వై.శ్రీనివాసరావు

వాక్‌థాన్ ప్రారంభిస్తున్న ఉక్కు డైరెక్టర్ అరుణ్ కాంతి బాగ్చీ

ఏఐటీయూసీ వ్యవస్థాపక వేడుకలు

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: కార్మిక హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరు సాగిస్తోందని స్టీల్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ అన్నారు. ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఉక్కు ప్రధాన గేటు వద్ద శుక్రవారం జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రయివేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసిందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కార్మికుల హక్కులు, సదుపాయాల సాధనకు కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎ.మసేనురావు, కె.రాజబాబు, డి.దేముడు, జి.జయ తదితరులు పాల్గొన్నారు. ✦ లేబర్ గేటు వద్ద జరిగిన కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యుడు డాక్టర్ బూసి వెంకటరావు, డి.అప్పలరెడ్డి, పి.శ్రీనివాస్, పి.అప్పలరెడ్డి, తులసి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెం(బీహెచ్‌పీవీ), న్యూస్‌టుడే: ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్(ఏఐటీయూసీ) పతాకావిష్కరణ భెల్‌లో శుక్రవారం జరిగింది. సీనియర్ కార్మిక నాయకుడు ఎస్.గోవిందరావు జెండా ఆవిష్కరించారు. పీవీఎన్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బొండా బాబూరావు, ఎస్.సాహు మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం ఏఐటీయూసీ పోరాడిందన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షునిగా ఎన్.బి.ప్రశాంత్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్మిక నాయకులు కొల్లి దేముడు, టెక్కలి భాస్కరరావు, వీరబాబు, రవీంద్రబాబు, సూర్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న ఆదినారాయణ

మల్కాపురం, న్యూస్‌టుడే: కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాండ్రేగుల సత్యాంజనేయ డిమాండ్ చేశారు. జీవీఎంసీ 40వ వార్డు షిప్‌యార్డు కాలనీ కూడలిలో శుక్రవారం నిర్వహించిన ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన పాల్గొని సంస్థ జెండా ఎగురవేశారు. ఏఐటీయూసీ నాయకులు గుడాల రాంబాబు, మధుసూదన్, గండి అప్పారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: కార్మిక హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటం చేస్తోందని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి ఎ.జె.స్టాలిన్ అన్నారు. పెదగంట్యాడ పోతిన భవనం వద్ద శుక్రవారం జరిగిన ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవంలో ఆయన మాట్లాడారు. అంతకుముందు పతాకావిష్కరణ చేపట్టారు. నాయకులు యెల్లేటి శ్రీను, దుర్గారావు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పతాకావిష్కరణలో పాల్గొన్న స్టాలిన్ తదితరులు

(c) eenadu

సమైక్యతా ర్యాలీలో మంత్రి కొండపల్లి, ఎంపీ కలిశెట్టి, ఎమ్మెల్యే అదితి, ఎస్పీ దామోదర్ తదితరులు

ఐక్యతకు ముందడుగు

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా కేంద్ర యువజన వ్యవహారాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం విజయనగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పీజీలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్మన్ పాలవలస యశస్వి, ఎస్పీ దామోదర్, భాజపా జిల్లా అధ్యక్షుడు రాజేష్ వర్మ, యువజన శాఖ అధికారి ప్రేమ్ భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, విజయనగరం రింగురోడ్డు

సాంస్కృతిక కార్యక్రమాల్లో యువతి నృత్యం

ఈనాడు విజయనగరం

విజయనగరంలోని విజ్జీ మైదానంలో సాధన

మనలోనూ జెమీమా.. లక్ష్యాలను ఛేదిద్దామా..?

కళ్లెదుట భారీ లక్ష్యం.. అయినా వెనకాడలేదు.. ఓ వైపు అలసట.. మరోవైపు ఒత్తిడి.. అన్నింటినీ అధిగమించి, సహచరుల సహకారంతో భారత జట్టును విజయ తీరానికి చేర్చింది మహిళా క్రికెటర్ జెమీమా రోడ్రిగ్స్. గురువారం ఆస్ట్రేలియాతో జరిగిన సెమీస్‌లో ఆటుపోట్లను ఎదుర్కొంటూ పోరాటం చేసి ఔరా అనిపించింది. కోట్ల మందిలో స్ఫూర్తి నింపింది. మన జిల్లాలోనూ ఇలాంటి ప్రతిభావంతులైన అమ్మాయిలకు కొదవ లేదు. కాస్త ప్రోత్సహిస్తే సత్తా చూపేందుకు సిద్ధమవుతున్నారు పలువురు క్రీడాకారిణులు.
- న్యూస్‌టుడే, విజయనగరం, క్రీడావిభాగం

క్రికెట్‌తో అనుబంధం..

భారత క్రికెట్‌తో విజయనగరానికి ఎనలేని అనుబంధం ఉంది. పూసపాటి వంశీయుడు సర్ విజ్జీ బీసీసీఐకు సేవలందించారు. ఇతర దేశాల నుంచి ఓడల్లో క్రీడాకారులను రప్పించి స్థానిక మైదానం(విజ్జీ స్టేడియం)లో ఆడించేవారు. దీంతో అప్పటి నుంచి ఇక్కడ ఈ క్రీడకు బీజాలు పడ్డాయి. అనేక టోర్నమెంట్లు జరిగాయి.

★ చింతలవలస సమీపంలోని పీవీజీ రాజు స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో క్రికెట్ అకాడమీ ఉంది. ఇక్కడ జాతీయ, అంతర్జాతీయ టోర్నీలు సాగుతుంటాయి. గతంలో మిథాలీ రాజ్ కెప్టెన్సీలో హర్మన్‌ప్రీత్ కౌర్ తదితరులు ఇక్కడ పర్యటించారు.

★ ఉమ్మడి జిల్లాలో 35 మంది వరకు సీనియర్ ప్లేయర్లు ఉన్నారు. వీరిలో కొంత మంది జోన్, రాష్ట్రస్థాయిలో రాణిస్తున్నారు.

ఉత్సాహాన్ని నింపింది..

బొబ్బిలికి చెందిన **లాక్షణ్య శ్రుతినాయుడు** ఇంటర్ చదువుతోంది. తండ్రి వెంకటరమణ ఆర్మీ జవాన్. ఆయన ప్రోత్సాహంతో ఈ క్రీడలో అడుగు పెట్టింది. అండర్- 15, 19 ప్రాబబుల్స్‌లో ఆడింది. ఆల్‌రౌండర్‌గా రాణిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రం తరఫున వివిధ టోర్నీల్లో పాల్గొంటోంది. జెమీమా ఆట తనలో ఉత్సాహాన్ని నింపిందని చెబుతోంది.

ఎప్పటికీ మరిచిపోలేం..

కొత్తవలస ప్రాంతానికి చెందిన **పుష్పిత గౌడ, హర్షిత గౌడ** అక్కాచెల్లెళ్లు. పుష్పిత పీజీ తరగతి చదువుతోంది. అండర్-15, అండర్-19 రాష్ట్రస్థాయిలో ఆడిన ఆమె ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌లో సత్తా చాటింది. అండర్-17 స్కూల్‌గేమ్స్‌లో పాల్గొని సత్తా చూపింది. అండర్-19 జట్టుకు కెప్టెన్‌గా పనిచేసిన ఆమె ప్రస్తుతం అండర్-23 సీనియర్ విభాగంలో కొనసాగుతోంది.

★ హర్షిత అండర్-15(జోన్-కెప్టెన్), 19(స్టేట్)లో ప్రతిభ చూపుతోంది. రోడ్రిగ్స్ ఆట ఎంతో స్ఫూర్తినిచ్చిందని, ఆస్ట్రేలియాలాంటి బలమైన జట్టును ఎదుర్కొన్న తీరును మరిచిపోలేమని చెబుతున్నారు.

మరింత ప్రోత్సాహం అవసరం..

కేవలం ప్రభుత్వాలు, బోర్డులే కాదు. తల్లిదండ్రులు సైతం అండగా నిలిస్తేనే బాలికలు ముందుకొచ్చి ఆడగలరు. జెమీమా ధైర్యంతో ముందుకెళ్లింది. కసిగా ఆడింది. తానేంటో నిరూపించింది. ఇలాంటి ప్రతిభావంతులు ఇక్కడా ఉన్నారు. ప్రస్తుతం జిల్లా మహిళా క్రికెట్ జట్టులో 40 మంది శిక్షణ పొందుతున్నారు. ప్రతిఒక్కరూ రాణించేవారే. వారికి కావాల్సిందల్లా ప్రోత్సాహమే.
- డి.కృష్ణవేణి, మహిళా జట్టు కోచ్, విజయనగరం

శిథిలావస్థకు చేరిన భవనం

సంక్షేమానికి సమస్య

పెచ్చులూడిన స్లాబు.. ధ్వంసమైన స్తంభాలు.. బీటలు వారిన గోడలు.. నీరు కారుతున్న గదులతో ప్రమాదానికి చేరువలో బొబ్బిలి సహాయ సాంఘిక సంక్షేమాధికారి కార్యాలయం భయపెడుతోంది. ఇటీవల వర్షాలకు కార్యాలయంలోని రికార్డులు, కంప్యూటర్లు తడిసి ముద్దయ్యాయి. కంప్యూటర్ వేరే చోటికి తరలించారు. దస్త్రాలు బీరువాలో ఉన్నాయి. స్లాబు నుంచి నీరు కారి ఫైళ్లపై పడటంతో తడుస్తున్నాయి. ఉద్యోగులకు సంబంధించిన కీలకమైన సర్వీసు దస్త్రాలు అందులోనే ఉన్నాయి. గతంలో ఇక్కడ వసతిగృహం నడిచేది. దాన్ని ఎత్తేశాక ఈ కార్యాలయాన్ని రెండు గదుల్లో నిర్వహిస్తున్నారు. ఏక్షణం కూలుతుందోనని సిబ్బంది భయపడుతున్నారు. ఎమ్మెల్యే బేబినాయన దృష్టికి తీసుకెళ్లడంతో ప్రత్యామ్నాయం చూడాలని ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. ఎక్కడా వసతి లేకపోవడంతో ఇందులో విధులు నెట్టుకొస్తున్నామని సాంఘిక సంక్షేమాధికారి టి.సత్యనారాయణ తెలిపారు.
- న్యూస్‌టుడే, బొబ్బిలి

ఆన్‌లైన్‌లో దరఖాస్తుదారుల జాబితా

విజయనగరం వైద్య విభాగం, న్యూస్‌టుడే: విజయనగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎలక్ట్రికల్ హెల్పర్, స్టోర్ అటెండెంటు, ఎలక్ట్రీషియన్ గ్రేడ్-2, కార్యాలయ సబార్డినేటర్ పోస్టులకు దరఖాస్తు చేసిన వారి జాబితాను ఆన్‌లైన్‌లో ఉంచినట్లు కళాశాల ప్రధానాచార్యురాలు దేవిమాధవి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సందేహాలుంటే ఈనెల 4లోగా లిఖిత పూర్వకంగా అభ్యంతరాలు తెలియజేయాలని, వివరాల కోసం https://vizianagaram.ap.gov.in (or) https://vizianagaram.nic.in ను సంప్రదించాలన్నారు.

తత్కాల్ రుసుము శాశ్వతంగా రద్దు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: విద్యార్థులకు మెరుగైన సేవలు అందించేందుకు జేఎన్‌టీయూ గురజాడ విద్యాలయం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా తత్కాల్ రుసుమును రద్దు చేస్తున్నట్లు ఉపకులపతి వీవీ సుబ్బారావు ప్రకటించారు. శనివారం నుంచి కొత్త విధానం అమల్లోకి రానుందని చెప్పారు. గతంలో 24 గంటల్లో ధ్రువపత్రాలు పొందేందుకు తత్కాల్ సేవ కింద అదనంగా రూ.3 వేలు చెల్లించాల్సి వచ్చేది. ఇకపై ఈ రుసుం లేకుండా తీసుకునేందుకు వీలు కలుగుతుంది. జేఎన్‌టీయూ విద్యాలయం పరిధిలో 26 ఇంజినీరింగ్, 6 ఫార్మసీ, 2 ఎంబీఏ కళాశాలలకు వర్తించనుంది. ఏడాదికి బీటెక్, ఫార్మసీ, ఎంబీఏ కోర్సుల్లో 30 వేల మంది బయటకు వస్తున్నారు. బీటెక్ విద్యార్థులకు తుది సంవత్సరంలో క్యాంపస్ నియామకాలు, కంపెనీల్లో అవకాశాలు రావడంతో ముందస్తుగా ధ్రువపత్రాలు అవసరమవుతుంటాయి. వీరికి లబ్ధి కలగనుంది.

● ప్రభుత్వం అమలు చేస్తున్న వాట్సప్ గవర్నెన్స్ విధానాన్ని అనుసరించి త్వరలోనే ఈ-సేవలను అందించనున్నట్లు ఉప కులపతి చెప్పారు.

నేడు పింఛన్ల పంపిణీ

మయూరి కూడలి, కొత్తవలస: ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకం కింద శనివారం ఉదయం 7 గంటల నుంచి లబ్ధిదారులకు నగదు అందించనున్నట్లు డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్ తెలిపారు. 2,72,986 మందికి రూ.116.34 కోట్లు ఇవ్వనున్నామని చెప్పారు. స్పౌజ్ విభాగంలో కొత్తగా 626 మంది అర్హత సాధించారని, వారికి కూడా నగదు అందుతుందన్నారు.

ఒకటో తేదీ వచ్చింది.. ఔషధ దుకాణానికి వెళ్తున్నారా?

న్యూస్‌టుడే, విజయనగరం వైద్య విభాగం

ఔషధ దుకాణం వద్ద ఏర్పాటు చేసిన బోర్డు

రక్తపోటు.. మధుమేహం... సమస్యలున్నవాళ్లు నెలయ్యేసరికి మందుల కోసం తక్కువలో తక్కువగా రూ.వెయ్యి కేటాయించాల్సిన పరిస్థితి. క్యాన్సర్ మందులు, ఇన్సులిన్ వాడకం వంటి రోగులు నెలకు రూ.2 వేలకు పైన ఖర్చు పెట్టాల్సిందే. ఇలాంటివారికి జీఎస్టీ తగ్గింపు కాస్తంత ఊరటనిచ్చే విషయమే. సూపర్ జీఎస్టీ అమల్లోకి వచ్చి నెల దాటినా ఇంకా కొందరు దుకాణదారులు.. పాత ధరలతోనే విక్రయాలు జరుపుతున్నారు. బిల్లు అడిగితే.. ప్రింటర్ పనిచేయడం లేదనో.. సిస్టమ్‌లో అప్‌డేట్ కాలేదనో చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రశ్నించి.. బిల్లు తీసుకోవాలని, తగ్గింపు ప్రయోజనం పొందాలని అధికారులు సూచిస్తున్నారు.

★ పెయిన్ కిల్లర్లు, యాంటీబయోటిక్స్, యాంటీ డయాబెటిక్, కార్డియాక్ డ్రగ్స్ వంటి మందుల ధరలు 12 నుంచి 5 శాతానికి తగ్గించారు.

★ ప్రాణాలు రక్షించే మందులు క్యాన్సర్, దీర్ఘకాలిక రోగాలకు సంబంధించిన వాటి ధరలు 12 శాతం నుంచి సున్నా శాతానికి తీసుకువచ్చారు.

★ డయాగ్నోస్టిక్స్‌కు సంబంధించి కొన్ని రకాల వైద్య పరికరాల ధరలు 12/18 శాతం ఉండేవి. ఇప్పుడు 5 శాతానికి తగ్గించారు.

★ సర్జికల్స్‌కు సంబంధించిన ఐవీ సెట్లు, సెలూన్ స్టాండ్లు, మాస్క్స్, బ్రెయిన్ సర్క్యూట్స్ వంటి పరికరాల ధరలు 12 నుంచి 5 శాతానికి తగ్గించారు.

★ ఆహార ఔషధ పౌడర్ల ధరలు 12 నుంచి 5 శాతానికి తగ్గించారు.

రకం	పాత జీఎస్టీ	కొత్తది (శాతాల్లో)
సాధారణ మందులు	12	5
ప్రాణరక్షక ఔషధాలు	12	0
టెస్టింగ్ కిట్లు	12	5
వైద్య ఆక్సిజన్	18	5

ఒక్క విజయనగరం జిల్లాలోనే అన్ని రకాల ఔషధ దుకాణాలున్నాయి 1,500 వరకు ఉన్నాయి. జిల్లా డ్రగ్ కంట్రోల్ అథారిటీ ఏడీ రజిత, ఇద్దరు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు జిల్లాలోని హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు, ప్రైవేటు ఆసుపత్రులకు అనుబంధంగా ఉన్న దుకాణదారులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి మెడికల్ షాప్ వద్ద సమాచార బోర్డులు ఏర్పాటు చేయించారు. సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసి.. కొనుగోలుదారులకు కచ్చితంగా రసీదు ఇవ్వాలని సూచించారు.

ఫిర్యాదు చేయవచ్చు

ఔషధ దుకాణాల్లో నిబంధనలకు విరుద్ధంగా విక్రయించినట్లయితే వెంటనే మా దృష్టికి తీసుకొని రావొచ్చు. 94901 53339, 73829 34399, 73829 34327 నంబర్లను సంప్రదించవచ్చు.
- రజిత, సహాయ నియంత్రికులు, ఔషధ నియంత్రణ సంస్థ

> కొత్తవలస మండలం తుమ్మికాపల్లి విద్యాలయంలో ఈ ఏడాది జూన్ 24న అర్ధరాత్రి దాటాక స్టోర్ రూమ్‌లో విద్యుదాఘాతంతో అగ్ని ప్రమాదం సంభవించింది. ఆ ఘటన జరిగి 15 రోజులు గడవకముందే జులై 9న అదే కేజీబీవీలో ఇంటర్ విద్యార్థుల తరగతి, డార్మెటరీ గదుల్లోని మళ్లీ ప్రమాదం జరిగి తీవ్ర నష్టం కలిగింది.

> గుర్ల కేజీబీవీలోని డార్మెటరీలో గత నెల 28న షార్ట్‌సర్క్యూట్‌తో ప్రమాదం తలెత్తి అయిదుగురు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు.

కేజీబీవీల్లోనే ఎందుకిలా?

నాలుగు నెలల వ్యవధిలో మూడు ప్రమాదాలు

న్యూస్‌టుడే-గరివిడి, గుర్ల

గుర్ల కేజీబీవీలో కాలిపోయిన పరుపులు

ఈ ప్రమాదాలన్నింటికీ విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ కారణంగా చెబుతున్నారు. ఈ సమస్య ఒక్క కస్తూర్బా గాంధీ విద్యాలయం(కేజీబీవీ)లోనే ఎందుకు పదే పదే ఉత్పన్నమవుతోందనే ప్రశ్న రేకెత్తుతోంది. ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతోనే ఘటనలు పునరావృతం అవుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర శిక్షా రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ జిల్లా అధికారుల నుంచి నివేదిక కోరినట్లు తెలిసింది.

ప్రత్యేక ఇంజినీర్లు అవసరం..

కేజీబీవీలో విద్యుత్తు సరఫరా వ్యవస్థ పర్యవేక్షణకు ప్రత్యేక ఎలక్ట్రికల్ ఇంజినీర్ల అవసరం ఉంది. ఈ విషయాన్ని సమగ్ర శిక్షా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.
- రామారావు, ఏపీసీ, సమగ్ర శిక్షా

ఈ లోపాలే ఘటనలకు కారణాలా..?

కొత్తవలస కేజీబీవీలో విద్యుత్తు లైనింగ్ తీగలు తెగడంతో షార్ట్ సర్క్యూట్ జరిగినట్లు తేల్చారు. గుర్ల ఘటనపై విద్యుత్తు నిపుణులతో దర్యాప్తు జరిపిస్తున్నట్లు చెబుతున్నారు. సాధారణంగా నాసిరకం తీగలు వేస్తే.. అవి వేడెక్కి కాలిపోతాయి. నిర్దేశిత లోడు కంటే ఎక్కువ విద్యుత్తును వినియోగించడం, వైర్ల మధ్య జాయింట్లు ఎక్కువగా ఉండటం వల్ల కూడా జరుగుతుంటాయి. కేజీబీవీల్లో విద్యుత్తు నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థ లేదు. భవనాల నిర్మాణాల సమయంలో పనులు చేసిన గుత్తేదారులే విద్యుత్తు వైరింగ్ పనులు చేశారు. ఆ సమయంలో నాణ్యమైన కేబుళ్లు వాడలేదనే వాదన వినిపిస్తోంది. గుర్ల, కొత్తవలస రెండు కేజీబీవీలను 2009లో నిర్మించారు. దాదాపు 16 ఏళ్లు గడవడంతో విద్యుత్తు వినియోగం పెరిగినా అందుకు అనుగుణంగా అంతర్గత కేబుళ్లను మార్చకపోవడం కూడా కారణం కావచ్చంటున్నారు.

అడుగుజారితే ప్రమాదం

చంపావతినదికి వరద తాకిడి తగ్గక పోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. మర్రివలస గ్రామానికి చెందిన వర్రి రమేష్(35) శుక్రవారం జారిపడడంతో తొడ ఎముక విరిగింది. ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు కుటుంబీకులు ఇబ్బంది పడ్డారు. నదిలో వరద ఉద్ధృతి అధికంగా ఉంది. గ్రామానికి పడమర వైపు ఉన్న హరిత రహదారికి ఎంఎన్ ఛానల్ పైనుంచి తీసుకెళ్లాల్సి ఉంది. దానిపై ఒక్కొక్కరే నడిచి వెళ్లేలా తాటి చెక్కలున్నాయి. దీంతో మంచంపై బాధితుడిని పడుకోబెట్టి ఇలా ప్రమాదకరంగా కాలువ దాటించారు. అక్కడ్నుంచి 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. చంపావతినదిపై వంతెన నిర్మాణానికి మంత్రి హామీ ఇవ్వడంతో అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, గజపతినగరం

ఆదమరిస్తే అగాధం

ఇటీవల వర్షాలకు రెల్లిగెడ్డకు వరద ప్రవాహం ఉద్ధృతంగా రావడంతో సంతకవిటి మండలం సిరిపురం సమీపంలోని ఆర్ అండ్‌బీ ప్రధాన రహదారి కోతకుగురైంది. ఇది విజయనగరం జిల్లా సంతకవిటి, శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలాలను కలిపే ప్రధాన మార్గం. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. విషయాన్ని ర.భ.శాఖ ఏఈ పీటీ రాజు వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా.. మరమ్మతులు చేపడుతున్నామని తెలిపారు.
- న్యూస్‌టుడే, సంతకవిటి

వరి.. ఎకరాకు రూ.10వేల పరిహారం

న్యూస్‌టుడే- రాజాం

మొంథా తుపానుతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. పంట నష్టాలను గుర్తించి నివేదిస్తే వెంటనే పరిహారం అందించాలని నిర్ణయించింది. జిల్లాలో వేలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయశాఖ ప్రాథమిక అంచనాల్లో పేర్కొంది. వీటి నిర్ధారణకు నేరుగా క్షేత్రాలకు వెళ్లి పరిశీలిస్తున్నారు. 33 శాతానికి పైగా దెబ్బతిన్న పంటను మాత్రమే పరిహారానికి పరిగణనలోకి తీసుకుంటున్నారు. నేలవాలిన, వరదలో చిక్కుకున్న వాటిని ఇప్పటికే గుర్తించి వ్యవసాయశాఖ యాప్‌లో నమోదు చేశారు. వరి హెక్టారుకు రూ.25 వేల పరిహారం ఇచ్చేలా ప్రభుత్వం జనవరిలోనే ఉత్తర్వులు జారీ చేసింది. ఈ లెక్కనే ప్రస్తుతం ఎకరాకు రూ.10 వేలు చొప్పున రైతులకు అందుతుంది. జిల్లాలో 9,126.35 ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనా. క్షేత్రస్థాయిలో జిల్లా వ్యాప్తంగా పంట నష్టాన్ని అధికారులు లెక్కకట్టారు.

డీబీటీ పద్ధతిలో జమ

నష్టపోయిన రైతులను గుర్తించి వారి ఖాతాలకే నేరుగా పరిహారం జమ చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అక్రమాలకు తావులేకుండా ఉండేందుకు సర్వే నంబర్ల వారీగా నష్టాలను గుర్తించి వాటిని బ్లాక్ చేస్తారు. ఇలా బ్లాక్ చేసిన సర్వే నంబర్లలోని పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకునేందుకు వీలుండదు. వంగర, సంతకవిటి, రేగిడి, రాజాం, గరివిడి, జామి, మండలాల్లో అత్యధికంగా 500కు పైగా ఎకరాల్లో పంట దెబ్బతిన్నట్లు తేల్చారు. పత్తి, వేరుశనగ, చెరకుకు హెక్టారుకు రూ.25 వేలు, పెసర, మినుము, మొక్కజొన్న, ఉలవలు, పొద్దుతిరుగుడు, గోగు, నువ్వు పంటకు రూ.15 వేలు ఇస్తారు. అరటి, ఉల్లి, పసుపు తదితర వాటికి రూ.35 వేలు, కూరగాయలు, బొప్పాయికి హెక్టారుకు రూ.25 వేలు చొప్పున చెల్లిస్తారు. నష్టాలను గుర్తించి నివేదించాక ప్రభుత్వం డీబీటీ పద్ధతిలో పరిహారం జమ చేస్తుందని జిల్లా వ్యవసాయాధికారి వీటీ రామారావు తెలిపారు.

క్షేత్ర దర్శనానికి వెళ్దామా..

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: సందర్శనీయ క్షేత్రాలకు వెళ్లే భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక యాత్రా సర్వీసులను అందుబాటులోకి తెచ్చింది. భక్తుల సంఖ్యకు అనుగుణంగా ఏకంగా వాహనాన్ని బుక్ చేసుకునే సౌలభ్యం కల్పిస్తోంది. ఈ యాత్రలకు బస్సు ట్రాకింగ్ సిస్టమ్, చరవాణి ఛార్జింగ్ పాయింట్, ఆడియో సిస్టమ్ ఉన్న అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ బస్సులు మాత్రమే పంపుతున్నట్లు జిల్లా ప్రజారవాణాధికారిణి జి.వరలక్ష్మి చెప్పారు.

రాష్ట్ర పరిధిలో..

విజయనగరం నుంచి విశాఖ దర్శిని, అరకు దర్శిని, పుణ్యగిరి, లంబసింగి, అరసవిల్లి, శ్రీకూర్మం, శ్రీముఖలింగం, టెక్కలి రావివలస, తదితర క్షేత్రాలకు భక్తుల కోరిక మేరకు ప్రయాణికులు కోరుకున్న స్థలాలకు, సరైన సమయానికి బస్సులు సిద్ధం చేశారు. విహార యాత్రల కోసం సర్వీసులను అవకాశం బట్టి అద్దెకు ఇస్తున్నారు.

శబరిమలకు..

అయ్యప్ప భక్తుల కోసం విజయనగరం నుంచి 7, 11 రోజుల యాత్రలకు ప్రణాళికలను సిద్ధం చేశారు. విజయవాడ, కాణిపాకం, శ్రీపురం, పళని, గురువాయూరు, ఎరుమేలి, సన్నిధానం, శ్రీరంగం, కంచి, తిరుపతి, శ్రీకాళహస్తి, అన్నవరం, సింహాచలం తదితర పుణ్యక్షేత్రాలను ఏడు రోజుల యాత్రలో దర్శించుకోవచ్చు. ఏడు రోజుల యాత్రకు అదనంగా మహానంది, తిరువనంతపురం, కన్యాకుమారి, మధురై, రామేశ్వరం తదితర పుణ్యక్షేత్రాలను 11 యాత్రలో సందర్శించవచ్చు.

వివరాలకు..

బస్సుల బుకింగ్, ఇతర వివరాల కోసం 99592 25620, 73829 24103 నంబర్లను సంప్రదించవచ్చని ఆర్టీసీ జిల్లా ప్రజారవాణాధికారిణి చెప్పారు.

మేం సాయం చేస్తాం.. మీరు సాధించండి

మహిళల జీవోపాధులకు సర్కారు రుణాలు

న్యూస్‌టుడే, సంతకవిటి

మహిళలకు అవగాహన కల్పిస్తున్న వెలుగు సిబ్బంది

సూచిక
- ● ఎంత రుణం
- ✦ అర్హత
- ✤ ఇలా పొందాలి
- ★ ఈ యూనిట్లకు

స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు జీవనోపాధులు కల్పించేందుకు, వారిని లక్షాధికారులుగా మార్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు కార్యక్రమాలు చేపడుతున్నాయి. వివిధ రకాల రుణాలతో పేద కుటుంబాలకు చేయూతనిస్తున్నాయి. రాయితీ, తక్కువ వడ్డీ, పూర్తిగా వడ్డీలేని రుణాలు అందించి ఆదుకుంటున్నాయి. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, వెలుగు-2.0 ద్వారా సూక్ష్మ రుణ ప్రణాళికలు తయారు చేసి, సభ్యులు కోరుకున్న సమయంలో రుణాలు మంజూరు చేస్తున్నారు. ఈ విషయమై మహిళలకు ప్రతి నెలా సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పిస్తున్నామని సంతకవిటి వెలుగు ఏపీఎం దదికుమార్ చెప్పారు.

పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ

- ● రూ.లక్ష నుంచి రూ.10 లక్షలు. రూ.లక్షకు రూ.35 వేల రాయితీ ఉంటుంది. (రుణం ఆరు నెలలు సక్రమంగా చెల్లిస్తేనే రాయితీ వర్తింపు)
- ✦ లబ్ధిదారు కనీసం ఎనిమిదో తరగతి చదివి ఉండాలి. జిల్లా ఇండస్ట్రియల్ సెంటర్ వద్ద వారం పాటు ఆన్‌లైన్‌లో శిక్షణ తీసుకుని, అంతర్జాలంలో పరీక్ష రాయాలి. ధ్రువపత్రం వస్తే బ్యాంకును సంప్రదించాలి.
- ✤ అంతర్జాలంలో పీఎంఈజీపీ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి. దరఖాస్తులు కేవీఐసీ, కేవీఐబీ (కేంద్ర ఖాదీ సంస్థలు)కు వెళ్తాయి. ఈ సంస్థలే రాయితీ రుణం అందిస్తాయి.
- ★ పశువులు, గొర్రెలు, మేకల పెంపకం, జిరాక్స్ మిషన్, నెట్ సెంటర్, కోత మిషన్, తినుబండారాలు తయారీ తదితర యూనిట్లు.

48 గంటల్లో స్త్రీనిధి..

- ● ఒక్కొక్కరికి రూ.10 వేలు నుంచి రూ.లక్ష. వడ్డీ తొమ్మిది శాతం. సంఘానికైతే రూ.5 లక్షల వరకు ఇస్తారు. వడ్డీ 11 శాతం ఉంటుంది. రుణం 48 గంటల్లో మంజూరు చేస్తారు. 36 వాయిదాల్లో చెల్లించాలి.
- ✦ స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులు. కమ్యూనిటీ ఇన్వెస్టిమెంట్ ఫండ్ (సీఐఎఫ్) రుణాలను గతంలో మండల సమాఖ్య పెట్టుబడి నిధి నుంచి ఇచ్చేవారు. ప్రస్తుతం స్త్రీనిధి నుంచి ఇస్తున్నారు.
- ✤ ఈ రెండింటికీ లబ్ధిదారులు ఉన్న సంఘంతో పాటు, గ్రామ సంఘం తీర్మానం ఉండాలి. ★ తప్పనిసరిగా జీవనోపాధుల యూనిట్ ఏర్పాటు చేయాలి.

ఉన్నతి..

- ● ఒక్కొక్కరికీ రూ.10 వేల నుంచి రూ.75 వేల వరకు వడ్డీలేని రుణం ఇస్తారు. 36 నెలల్లో తిరిగి చెల్లించాలి. సక్రమంగా చెల్లించకపోతే అపరాధ రుసుము పడుతుంది.
- ✦ పేదలైన ఎస్సీ, ఎస్టీ మహిళలకు మాత్రమే
- ✤ ఈ రుణాలు పొందాలంటే గ్రామసంఘ తీర్మానంతో పాటు మండల సమాఖ్య తీర్మానం ఉండాలి. ★ సీజన్‌లో పండ్ల తోటల కొనుగోళ్లు, సీజనల్ వ్యాపారాలు చేసేవారికి ప్రాధాన్యమిస్తారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి
THE EENADU WAY CLASSIFIEDS
ఈనాడు క్లాసిఫైడ్స్
లీగల్ ప్రకటనలు
జన్మదిన శుభాకాంక్షలు
జయంతి, వర్ధంతి
అంత్యక్రియలు,
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
9000866020, 8008597609

(c) eenadu

ఇంటి నుంచే విద్యుత్తు సేవలు

● అందుబాటులో ఏపీఈపీడీసీఎల్ యాప్



విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఏపీఈపీడీసీఎల్ ప్రత్యేక యాప్‌ను ప్రవేశపెట్టింది. ఆండ్రాయిడ్ చరవాణుల్లో ప్లేస్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీనిద్వారా వచ్చిన సమస్యలను పరిశీలించి సత్వరం పరిష్కరిస్తామని ఎస్ఈ లక్ష్మణరావు తెలిపారు. – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం, పార్వతీపురం పురపాలిక

జిల్లా	మన్యం	విజయనగరం
కనెక్షన్లు	2,60,194	7,16,361
ప్రతినెలా బిల్లు (రూ. కోట్లు)	8.58	48.23

బిల్లు చెల్లించొచ్చు: విద్యుత్తు బిల్లులు చెల్లించేందుకు బిల్‌పే ద్వారా సర్వీసు నంబరు, చరవాణి నంబరు పొందుపరిస్తే సంబంధించిన వివరాలు ప్రత్యక్షమవుతాయి.

నూతన కనెక్షన్ : నూతన కనెక్షన్ కోసం సమగ్ర వివరాలను యాప్‌లో పొందుపరచాల్సి ఉంటుంది. అధికారులు పరిశీలించి కనెక్షన్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటారు.

మొబైల్ లింకింగ్ : విద్యుత్తు వినియోగదారులు తమ విద్యుత్తు కనెక్షన్‌కు సంబంధించి చరవాణి నంబరును అనుసంధానిస్తే విద్యుత్తు బిల్లుల సమాచారం చరవాణికి అందుతుంది.

ఎనర్జీ కాలిక్యులేటర్ : ఏ ఉపకరణానికి ఎంత విద్యుత్తు ఖర్చవుతుందో దీని ద్వారా తెలుసుకోవచ్చు. నెలవారీ విద్యుత్తు వినియోగానికి సంబంధించిన మీటరు రీడింగ్ వివరాలు పొందుపరిస్తే బిల్లు సమాచారం కనిపిస్తుంది.

కస్టమర్ కేర్: వినియోగదారులు తమ సమస్యలను ఇందులో పొందుపరచొచ్చు. అందిన సప్లై వివరాలు, అవసరమైన అన్ని లింకులు ఇందులో పొందుపరిచి ఉంటాయి.

ఫీడ్ బ్యాక్: విద్యుత్తు శాఖ అందిస్తున్న సేవలపై అభిప్రాయాలు పంచుకోవచ్చు.

కన్‌జంప్షన్: వినియోగదారులు వాడిన యూనిట్లు.. చెల్లించాల్సిన నగదు.. బిల్ లెడ్జర్ వివరాలు అందుబాటులో ఉంటాయి.

పేమెంట్ హిస్టరీ : వినియోగదారులు నెలవారీగా చెల్లించిన విద్యుత్తు బిల్లుల సమాచారం ఇందులో ఉంటుంది.

ఎనర్జీ సేవింగ్స్ టిప్స్ : విద్యుత్తు ఉపకరణాలు వాడుతున్నప్పుడు ఆచరించాల్సిన పొదుపు సూచనలు విపులంగా ఉంటాయి.

పే బిల్: సర్వీసు నంబరు నమోదు చేసుకుని నెలవారీ విద్యుత్తు బిల్లులకు సంబంధించిన నగదు చెల్లించొచ్చు.

అధికారుల వివరాలు : వినియోగదారుల పరిధిలోని అధికారుల ఫోన్ నంబర్లు లభ్యమవుతాయి. ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.

టారిఫ్ : వినియోగదారులకు సంబంధించిన టారిఫ్ వివరాలు ఇందులో పొందుపరిచి ఉంటాయి.

క్విక్‌పే : సర్వీసు నంబరు, చరవాణి నంబరును నమోదు చేస్తే సంబంధిత బిల్లు వివరాలు వస్తాయి. అక్కడినుంచి బిల్లు చెల్లించొచ్చు.

కోనాడలో నిత్యావసరాల పంపిణీ అడ్డగింత

నెల్లిమర్ల ఎమ్మెల్యే నాగమాధవిని నిలదీసిన స్థానికులు

ఎమ్మెల్యేను ప్రశ్నిస్తున్న మత్స్యకారులు

ఈనాడు, విజయనగరం: పూసపాటిరేగ మండలం కోనాడలో ఎమ్మెల్యే నాగమాధవిని శుక్రవారం స్థానికులు అడ్డుకున్నారు. తుపాను కారణంగా ఉపాధి కోల్పోయిన వారికి నిత్యావసరాలు అందజేసేందుకు ఆమె గ్రామానికి వెళ్లారు. మత్స్యకార భరోసా పొందుతున్న 27 మందికి సరకులు, రక్షిత భవనంలో ఆశ్రయం పొందుతున్న యాతవీధికి చెందిన 16 మందికి రూ.1000 చొప్పున ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. దీంతో పలువురు గ్రామస్థులు అడ్డుకున్నారు. చిరువ్యాపారులు, దినసరి కూలీలు సైతం నష్టపోయారని, కానీ కొందరికే ఇవ్వడం తగదని నిలదీశారు. దీంతో పంపిణీని నిలిపేసి ఆమె వెనుదిరిగారు.

పోలీసు అమరవీరులకు నివాళులు

కొవ్వొత్తుల ర్యాలీలో ఎస్పీ దామోదర్ తదితరులు

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఉమ్మడి జిల్లాకు చెందిన అయిదుగురు పోలీసులు తమ ప్రాణాలను కోల్పోయారని ఎస్పీ దామోదర్ అన్నారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి విజయనగరంలోని మూడు లాంతర్ల నుంచి కోట కూడలి వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఏఎస్పీ జి.నాగేశ్వరరావు, ఇన్‌ఛార్జి డీఎస్పీ ఆర్.గోవిందరావు, ఏఆర్ డీఎస్పీ కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ● రెండో పట్టణ పోలీసులు రూపొందించిన 'సేఫ్ వెబ్‌సైట్'తో పాటు సామాజిక మాధ్యమాల ద్వారా సేవలను విస్తృతం చేయాలని ఎస్పీ కోరారు. తన కార్యాలయంలో సంబంధిత గోడపత్రులను ఆవిష్కరించారు. సీఐలు టి.శ్రీనివాసరావు, ఏవీ.లీలారావు, నరసింహమూర్తి తదితరులు హాజరయ్యారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా చీపురుపల్లి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం రక్తదాన శిబిరం జరిగింది. డీఎస్పీ రాఘవులు, సీఐ శంకరరావు, ఎస్సై దామోదర రావు ప్రారంభించారు. 126 మంది రక్తదానం చేశారు. ఎస్సైలు దామోదరరావు, లోకేశ్, నారాయణరావు, లోకేష్‌కుమార్‌తో పాటు విద్యార్థులు, చోదకులు పాల్గొన్నారు. మానవీయత సంస్థ వ్యవస్థాపకుడు గోవిందరాజులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, చీపురుపల్లి

యాజమాన్య పద్ధతులే పంటకు రక్ష

ఈనాడు, విజయనగరం: మొంథా తుపాను కారణంగా ఉమ్మడి జిల్లాలో వరి, మొక్కజొన్న, పత్తి, కూరగాయలు, ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం కలిగింది. రెండు జిల్లాల్లో 2,700 హెక్టార్ల మేర పాడయ్యాయి. దీంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఈక్రమంలో సకాలంలో యాజమాన్య పద్ధతులు పాటిస్తే నష్టాన్ని తగ్గించవచ్చని గాజులరేగలోని వ్యవసాయ పరిశోధన స్థానం(ఏరువాక కేంద్రం) **ప్రధాన శాస్త్రవేత్త డా.కె.లక్ష్మణ్, ముఖ్య శాస్త్రవేత్తలు ఎంఎంవీ.శ్రీనివాసరావు, డా.తేజేశ్వరరావు** సూచించారు. శుక్రవారం 'ఈనాడు' నిర్వహించిన 'ఫోన్‌ఇన్'ను 48 మంది అన్నదాతలు సంప్రదించగా.. వారి సందేహాలను నివృత్తి చేశారు.

ఈనాడు ఫోన్ ఇన్

ప్రశ్న: తుపానుతో సోనామసూరి రకం పనల కాండం కుళ్లుతోంది. సంపద రకాన్ని దోమ పీడిస్తోంది. 1121 రకానికి మానిపండు తెగులు వ్యాపిస్తోంది. పొలాల్లో ఇసుక మేట వేసింది. **– వి.అనిల్, సిరిపురం, అనిల్‌కుమార్, రామన్నపేట, జయంతి, బొబ్బిలి, మెంటాడ, రెంపల్లి**

శాస్త్రవేత్త: సోనామసూరి అయితే లీటరు నీటిలో 0.5 గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ టెబుకొనజోల్, మరో లీటరులో 0.6 గ్రా. మెట్రోజియోన్ కలిపి చల్లాలి. సంపద అయితే పైమెట్రోజిన్ 120 గ్రా., మెడవిరుపు తెగులు నివారణకు 200 లీటర్ల నీటిలో 120 గ్రా. ట్రైసైక్లోజోల్‌ను కలిపి వేస్తే దోమలు చనిపోతాయి. లీటరు నీటిలో ఒక మి.లీ ప్రొపికొనజోల్ కలిపి పిచికారీ చేస్తే మానిపండు దూరమవుతుంది. ● ఇసుక మేటలుంటే తొలగించాలి. లీటరు నీటిలో ప్రొపికొనజోల్ 1 మి.లీ., ప్రొఫినోఫాస్ 2 మి.లీ, 200 లీటర్లలో 5 గ్రా. మల్టీ-కె కలిపి పిచికారీ చేయాలి.

రైతులతో మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

? వరికి కుళ్లు తెగులు సోకితే..? **– వేణుగోపాలరావు, నీడ్ స్వచ్ఛంద సంస్థప్రతినిధి,సాలూరు**
● పక్షంలో కోతకు వచ్చే రకాలో పైమెట్రిజిన్ మందు 120 గ్రా., 200 లీటర్లలో 100 గ్రా. నేటివో మందు కలిపి చల్లాలి.

? వేరుశెనగ విత్తనాలు ఎక్కడ దొరుకుతాయి? **– బి.అప్పారావు, రైతు, రెల్లి గ్రామం**
● వ్యవసాయ పరిశోధన స్థానంలోని సమగ్ర వ్యవసాయ విభాగంలో దొరుకుతాయి. వివరాలకు 94930 84826ను సంప్రదించండి.

? నష్టం జరిగితే బీమా పరిహారం అందుతుందా? **– ఇప్పిలి నీలకంఠం, రామలింగాపురం**
● ప్రధానమంత్రి పసల్ బీమా యోజన ఉంది. ప్రీమియం చెల్లిస్తే పరిహారం అందుతుంది. ఈమేరకు అవగాహన కల్పిస్తున్నాం.

? నీట మునిగిన వరిని ఎలా రక్షించుకోవాలి? **– ఎస్.చంద్రరావు, తానవరం, ఆదిత్యకుమార్, దేవుడుబాబు, మర్లపల్లి, ముత్యాలవలస**
● వీలైనంత తొందరగా బయటకు తోడాలి. గింజ కట్టే దశలో ఉంటే లీటరు నీటిలో 2 మి.లీ ప్రొపికొనాజోల్ చల్లాలి. 1121లో గింజ పాడైతే లీటరు నీటిలో 50 గ్రా. చొప్పున గడ్డ ఉప్పు బాగా కలిపి, పనలపై చల్లాలి.

? పత్తి మొక్కలు దెబ్బతింటున్నాయి? **– కె.పరసినాయుడు, రామభద్రపురం**
● నీరంతా తీయాలి. చివరి పదునులో ఎకరానికి 20- 25 కిలోల యూరియా, 10- 15 కిలోల పొటాష్ వేయాలి. మొక్కలు వడలిపోకుండా ఉండేందుకు లీటరు నీటిలో 3 గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్, 200 లీటర్ల నీటిలో 1.6 మి.లీ డీనో ఫ్యూరాన్ కలిపి మొదళ్ల వరకు వేయాలి.

? వంగలో మొవ్వ తొలుచు పురుగు నివారణ ఎలా? **– జి.సత్యం, జయతి**
● పురుగు ఆశించిన కొమ్మల చివర్లు తుంచి లీటరు నీటిలో 2 మి.లీ ప్రొఫినోఫాస్‌ను కలిపి వేయాలి

ఏనుగువలస పాఠశాలలో వర్షాలకు పెచ్చులూడిన పైకప్పు

బడుల్లో జర భద్రం బిడ్డా!!

వర్షాలతో పొంచిఉన్న ముప్పు

మొంథా తుపాను ప్రభావంతో నాలుగు రోజుల పాటు ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిశాయి. ఖాళీస్థలాలు, పొలాల్లోకి పెద్దఎత్తున నీరు చేరింది. దీంతో పాములు, ఇతర విష పురుగులు పాఠశాలలు, అంగన్‌వాడీల్లోకి వచ్చే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని విద్యాశాఖ కోరుతోంది. ● చాలా విద్యాలయాల ఆవరణలు తుప్పలు, దొంకలతో నిండి ఉన్నాయి. అక్కడికి వెళ్లడం ప్రమాదకరం. తరగతి గదుల తలుపులు తీసే ముందు ఓసారి చూసుకోవడం మంచిది. శౌచాలయాలు, సరకుల గదుల్లోకి వెళ్లే అప్రమత్తత అవసరం ● శిథిల భవనాలు, స్లాబ్ లీకేజీ ఉంటే వాటిలోకి వెళ్లకపోవడం మంచిది ● భవన సముదాయాల్లో కొత్త నిర్మాణాలు జరిగితే అక్కడ లీకేజీ గుంతల్లో నీరు చేరే అవకాశం ఉంది. వాటికి దూరంగా ఉండాలి ● ప్రస్తుతం చెరువులు, బందలు, నేల బావులు నిండుగా కనిపిస్తున్నాయి. వాగులు, గెడ్డల్లో ఉద్ధృతంగా నీరు పారుతోంది. తరగతులకు వెళ్లే సమయంలో సాహసాలు చేయొద్దు. ● బడుల ఆవరణల్లో విద్యుత్తు నియంత్రికలు, స్తంభాలు, ఫీజు బాక్సులుంటే తాకకూడదు. ● తరగతి గదుల్లో రక్షణ లేని స్విచ్‌బోర్డులు, వేలాడుతున్న తీగలతో ముప్పు పొంచి ఉంటుంది ● వర్షం వల్ల పరిసరాలు ఆహ్లాదంగా మారినా, నిల్వ నీటి కారణంగా దోమల సమస్య పెరిగినా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రస్తుతం జలుబులు కొత్తగా చేరింది. కుళాయిలు, బోరుబావుల వద్ద తాగే కంటే.. గోరు వెచ్చని నీరు తాగాలని **చిన్న పిల్లల వైద్య నిపుణులు గణేష్ చైతన్య, రాజీవ్** సూచించారు. ● ఇప్పటికే ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులను అప్రమత్తం చేశామని, ప్రమాదాలు జరగకుండా చూస్తామని మన్యం జిల్లాకు చెందిన **సమగ్ర శిక్షా ఏపీసీ తేజేశ్వర రావు** 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

● మన్యం జిల్లాలో 180 విద్యాలయాలకు పక్కా భవనాలు లేవు. ఇతర పాఠశాలలు, పాకలు, షెడ్లలో కొనసాగుతున్నాయి.
● 166 ప్రాంతాల్లో మరమ్మతులు అవసరమని గుర్తించారు
● 42 భవనాలు శిథిలస్థితికి చేరాయి

కనులవిందుగా రాధాదేవి పాదదర్శనం.. భామిని, న్యూస్‌టుడే: బత్తిలిలో వెలసిన రాధా బృందావన స్వామి మఠంలో గోపీనాథస్వామి, రాధాదేవి విగ్రహాలు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చాయి. శుక్రవారం అవల నవమి సందర్భంగా రాధాదేవి పాదదర్శనం జరిగింది. ఏటా అక్టోబరు 31న మాత్రమే ఈ కార్యక్రమం ఉంటుంది.

చికెన్ ధరలు

రకం	బ్రాయిలర్	ఫ్రెష్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	130	230	240

విద్యార్థులకు కంటి అద్దాల సరఫరాకు టెండర్ల ఆహ్వానం

విజయనగరం జిల్లా : తేది: 31.10.2025

విజయనగరం జిల్లా ప్రభుత్వ పాఠశాలలలో చదువుకుంటున్న విద్యార్థులకు అవసరమైన కంటి అద్దాల సరఫరాకు టెండర్ల స్వీకరణ ప్రక్రియ మొదలైనది. ఈ మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు జిల్లా వైస్ చైర్మన్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ డా. ఎస్. జీవన రాణి గారు మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారి డా. జి. (ప్రోగ్రాం ఆఫీసర్) గారు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 3,500 మంది విద్యార్థులకు సంబంధించిన అద్దాలు, ఫ్రేమ్ మరియు జి.యస్.టి కలిపి ఒక కంటి అద్దం రూ. 280/-కు మించకుండా సీల్డ్ కవర్ ద్వారా తేది 05/11/2025 సాయంత్రం 5 గంటల లోపు రూ. 25,000/- (తిరిగి చెల్లించబడును) వేల ధరావత్తుతో DISTRICT BLINDNESS CONTROL SOCIETY, VIZIANAGARAM పేరు మీద DDతో టెండర్ దాఖలు చేయవలెను.

నోట్: తేదీ 01/11/2025 నుండి కార్యాలయ పని వేళలలో 5,000 రూ. (నాన్ రిఫండబుల్) ధరావత్తుతో DISTRICT BLINDNESS CONTROL SOCIETY, VIZIANAGARAM పేరుమీద DD సమర్పించి అప్లికేషన్ పొందవచ్చును.

23. SPECTACLES SPECIFICATIONS

A. Frame TR-90/ Polycarbonate full frame for Boys and Girls with different colors
B. Lenses CR39 Plastic Lenses
C. Frame Sizes 32/34/36 40/42/44/46
D. Cleaning Cloth with Prescription card
E. Hard case fixed with sticker with LOGO on front side of the Box

✓ జిల్లా అంధత్వ నివారణ సంస్థ along with Logo
✓ Name of the Student along with Gender & Class
✓ Name of the School
✓ Mandalam, Village & Town
✓ Power of Lens: R/E..................., L/E...............

అడ్రస్: DBCS, O/o DMHO 2nd ఫ్లోర్
Contact Numbers: 9440120277, 7799294294

Sd/- District Medical and Health Officer
Vizianagaram

ఊపిరాడక ఆగిన శ్వాస

చికిత్స పొందుతూ శిశువు మృతి

మెంటాడ, న్యూస్‌టుడే: చికిత్స పొందుతూ ఓ శిశువు మృతి చెందిన ఘటన మెంటాడ మండలంలో చోటుచేసుకుంది. బాధితుల వివరాల ప్రకారం.. కొండపర్తి బాడవకు చెందిన కొండమ్మకు మూడు నెలల కింద ఓ మగబిడ్డ జన్మించాడు. జనార్దన అనే పేరు పెట్టారు. పది రోజుల క్రితం శ్వాస సమస్య రావడంతో మెంటాడ పీహెచ్‌సీకి.. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం గజపతినగరం ప్రాంతీయాసుపత్రికి తరలించారు. ఆరోగ్యం కుదుట పడటంతో తాతగారి గ్రామమైన తోటవలస తీసుకెళ్లారు. గత నెల 26న పొట్ట, కాళ్లు, చేతులు పొంగడంతో గజపతినగరంలో ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం విజయనగరంలోని ఘోషాసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచనల మేరకు విశాఖ కేజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ 28న మృతి చెందాడు. దీనిపై మెంటాడ పీహెచ్‌సీ వైద్యాధికారిణి లోకప్రియను వివరణ కోరగా మృతిపై కేజీహెచ్ వైద్యులు ఇచ్చిన రిపోర్టు ప్రకారం ఇన్‌ఫెక్షన్ వల్ల ఊపిరితిత్తులు దెబ్బతిని కోమాలోకి వెళ్లినట్లు ఆమె తెలిపారు.

గోడ కూలి వృద్ధురాలి దుర్మరణం

నేరవార్తా విభాగం: కాలకృత్యాలు తీర్చుకునేందుకు నడిచి వెళ్తున్న ఓ వృద్ధురాలిపై గోడ కూలడంతో మృత్యువాత పడిన ఘటన విజయనగరంలో జరిగింది. ఒకటో పట్టణ ఎస్సై లక్ష్మునాయుడు వివరాల ప్రకారం.. గోకపేటకు చెందిన డి.లతకు చెందిన పెంకుటిల్లు కొన్ని రోజులుగా ఖాళీగా ఉంటోంది. ఇటీవల కురిసిన వర్షాలకు బాగా నానిపోయింది. దీంతో గోడలు పట్టుకోల్పోయాయి. శుక్రవారం స్థానికంగా నివాసం ఉండే ఆర్.సన్యాసమ్మ(74) అటుగా వెళ్తున్న సమయంలో ఓ గోడ ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. కింద ఇరుక్కుపోయిన వృద్ధురాలు తీవ్రగాయాలతో అక్కడికక్కడే దుర్మరణం చెందింది. ఆమెకు ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విద్యార్థుల కొట్లాట: ఎనిమిది మందిపై కేసు

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: పట్టణంలోని ఓ ప్రైవేటు డిగ్రీ కళాశాల విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై గోవింద్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. కళాశాలలో విద్యార్థుల స్వాగతోత్సవం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం భోజనాల వద్ద సీనియర్లు, జూనియర్ల మధ్య గొడవ కొట్లాటకు దారి తీసింది. ఘటనపై రెండు వర్గాలకు చెందిన ఎనిమిది మందిపై కేసు నమోదు చేశామన్నారు.

ప్రేమ.. పెళ్లి పేరిట ఉద్యోగి మోసం

సీతంపేట, న్యూస్‌టుడే: ప్రేమించి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసగించాడంటూ ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదుపై పాలకొండకు చెందిన సచివాలయం ఉద్యోగిపై సీతంపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎస్సై అమ్మనరాజు వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన సచివాలయ ఉద్యోగిని 2020లో పాలకొండలో పనిచేశారు. ఆ సమయంలో సదరు ఉద్యోగి పెళ్లి చేసుకుంటానని చెప్పి, వేరే అమ్మాయితో వివాహానికి సిద్ధమైనట్లు బాధితులు పేర్కొన్నారు. కేసు నమోదు చేశామని ఎస్సై చెప్పారు.

ఇంకా ఉన్నాయ్.. ఇబ్బంది పెడుతున్నాయ్

రాజాం పట్టణంలోని పాలకొండకు వెళ్లే ప్రధాన రహదారి దుస్థితి ఇది. ఈ దారిలో డోలపేట సమీపంలో ఉన్న జీఎంఆర్ఐటీ కళాశాల నుంచి గురవాంలోని అయ్యప్ప ఆలయం వరకు భారీ గుంతలతో దర్శనమిస్తోంది. దీంతో రాకపోకలకు వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే పలువురు ప్రమాదాల బారిన పడ్డారు. వర్షం పడితే గోతులన్నీ చెరువులను తలపిస్తూ.. ఎక్కడ రోడ్డుందో తెలియని పరిస్థితి ఏర్పడుతోంది. దీనిపై ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. అభివృద్ధి పనులు జరిగేలా చూస్తామన్నారు. – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

రాష్ట్రానికి జగనే పెద్ద విపత్తు: కళా వెంకటరావు

ఈనాడు, విజయనగరం: వైకాపా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి పెద్ద విపత్తుగా మారారని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు శుక్రవారం ఓ ప్రకటనలో విమర్శించారు. మొంథా తుపానును కూటమి ప్రభుత్వం సమర్థంగా ఎదుర్కొంటే.. లేనిపోని వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటామని చెప్పారు. ఉచిత పంటల బీమా పథకాన్ని నిస్తేజంగా మార్చిన ఘనత వైకాపాదేనని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా పట్టించుకోలేదని, ఇప్పుడు నోటికొచ్చినట్లు మాట్లాడడం సరికాదన్నారు.

స్కానింగ్ వివరాలు ఇవ్వాల్సిందే

వైద్య విభాగటం, న్యూస్‌టుడే: లింగ నిర్ధారణ నేరమని, ఎవరికైతే స్కానింగ్ చేస్తారో ఆ వివరాలను కచ్చితంగా రికార్డుల్లో నమోదు చేయాలని డీఎంహెచ్‌వో జీవనరాణి ఆదేశించారు. శుక్రవారం విజయనగరంలోని తన కార్యాలయంలో జరిగిన సమీక్షలో మాట్లాడారు. జిల్లాలో ప్రభుత్వం ఆధ్వర్యంలో 22, ప్రైవేటుగా మరో 102 స్కానింగ్ కేంద్రాలు పనిచేస్తున్నాయని, అక్కడ జరిగే కార్యకలాపాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని స్పష్టం చేశారు. స్కానింగ్ సెంటర్లు, ల్యాబ్‌లు, రేడియాలజీ యూనిట్లపై పర్యవేక్షణ పెంచాలని సంబంధిత విభాగాల అధికారులకు సూచించారు.

తోటపల్లి జలాశయంలో జలవిహారానికి చర్యలు

పార్వతీపురం: తోటపల్లి జలాశయంలో జలవిహారం(బోటు షికారు) ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని ఐటీడీఏ పీవో యశ్వంత్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. గతంలో ఐటీడీఏ పార్కుకు అనుబంధంగా దీన్ని నిర్వహించేవారు. ఇక్కడి బోట్లను పర్యాటక శాఖ అధికారులు తాటిపూడి జలాశయానికి తరలించారు. దీనిపై విశాఖలోని ఏపీ పర్యాటక బోట్ కంట్రోలింగ్ యూనిట్ అధికారులతో మాట్లాడి పునఃప్రారంభానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమ విద్యాలయాల్లో విద్యార్థులకు యోగా, క్రీడలు తప్పనిసరిగా చేయించాలన్నారు.

EENADU e Classifieds

AUTO

VEHICLES WANTED

ప్రముఖ సంస్థకు VANS (TATA ACE) వ్యాన్లు లీజుకు కావలెను. Contact: 6305450460.

REAL ESTATE

FLAT FOR SALE

3BHK Flat for sale G2, 1st floor E/F, 1380sft, Bhagyalakshmi enclave easy buy showroom backside, Ring Rd. VZM. ✆9182650432.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

PLOT FOR SALE

హైవే ప్లాట్ అమ్మకానికి 94 చదరపు గజాలు / 846 చదరపు అడుగులు, కోష్ట గ్రామం, రణస్థలం మండలం, శ్రీకాకుళం జిల్లా. NH-16 వైజాగ్ – శ్రీకాకుళం హైవే పక్కన. Call: 9993097999

WANTED

Wanted 200-400 Sq.Y. Site development based Ayyanapeta, Kanakshi Nagar, Vizianagaram & Visakhapatnam ✆ 9052451919.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

PROPERTY FOR SALE

Urgent Sale Brand New 4 Star FC Hotel 27 Cr Tourism Hotspot Alleppey Kerala. ✆ 7034608000, 8848252330.

JOBS

Wanted marketing executives degree, MBA marketing 2years experience in hospital field Chetan Gastro&Liver Centre VZM 9441430888, 08922-22872.

VZMలో చికెన్ షాపులో అనుభవం కలిగిన కటింగ్ మాస్టర్ & హెల్పర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర: 8317641940.

Restaurant Waiter Jobs కొరకు బాయ్స్&గర్ల్స్ కావలెను. ఇంటర్వ్యూ: హోటల్ విన్సర్‌పార్క్, KGH ఎదుట,వైజాగ్. బాయ్స్‌కు వసతి భోజనం. 9849581868

VZM, గరివిడి, సాలూరు, కొత్తవలస ప్రముఖ సంస్థలో పనిచేయుటకు వ్యాన్ డ్రైవర్స్, హెల్పర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. ✆ 6305450460.

2న జిల్లా జట్ల ఎంపికలు

విజయనగరం క్రీడా విభాగం, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లాలో ఈనెల 7 నుంచి 9 వరకు రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలికల కబడ్డీ పోటీలు జరగనున్నాయి. అందులో భాగంగా 2న విజయనగరంలోని సిటీక్లబ్ ప్రాంగణంలో జిల్లా జట్టు ఎంపికలు నిర్వహించనున్నట్లు కబడ్డీ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రంగారావు దొర, ప్రభావతి, కోశాధికారి శివ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎన్.లక్ష్మణరావు తెలిపారు. వివరాల కోసం 99497 21949ను సంప్రదించాలన్నారు. ● 7వ తేదీ నుంచి 10 వరకు విశాఖలో జరిగే రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నీలో భాగంగా ఆదివారం విజ్జీ మైదానంలో ఎంపిక పోటీలు జరగనున్నాయని బాస్కెట్‌బాల్ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మురళీ కృష్ణారావు, రవి తెలిపారు. సందేహాలుంటే 97013 98464, 99087 57677ను సంప్రదించాలన్నారు.

అండర్-17, ఓపెన్ చెస్ పోటీలు

క్రీడా విభాగం: చదరంగం అసోసియేషన్ ఆధ్వర్యంలో రోలింగ్ ట్రోఫీ పేరిట ఈనెల 2న నగరంలో అండర్-17, ఓపెన్ చదరంగం పోటీలు నిర్వహించనున్నట్లు చదరంగం సంఘం అధ్యక్షుడు జగన్నాథం తెలిపారు. ప్రతిభ చూపిన వాళ్లను రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తామని, సందేహాలుంటే 63038 67338ను సంప్రదించాలన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

వివిధ ఆలయాల నమూనాల్లో మండపాలు, శివ లింగాలు

కొలువుదీరిన జ్యోతిర్లింగాలు

ప్రముఖ జ్యోతిర్లింగాలు పాలకొండలో ఒకే చోట కొలువుదీరాయి. బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో పట్టణంలోని లోగిడివీధిలో ఉన్న ఓంశాంతి ఆశ్రమంలో శుక్రవారం వీటిని ఏర్పాటు చేశారు. ప్రముఖ శివాలయాల నమూనాల్లో చిన్నపాటి మండపాలను సిద్ధం చేశారు. వాటి విశిష్టత తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేశారు. తొలిరోజు పెద్దఎత్తున భక్తులు దర్శించుకున్నారు. రోజూ పూజలు ఉంటాయని, ప్రజల సందర్శనార్థం వారం రోజుల పాటు ఉంచుతామని బ్రహ్మకుమారీలు తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ

ట్రాఫిక్‌లో విధులు.. కోర్టులో పతకాలు

ఉదయం నుంచి రాత్రి వరకు విధులు.. రోడ్లపై గంటల తరబడి నిలబడాల్సిందే.. చోదకులకు భద్రతా నియమాలను చెప్పాలి.. ఎండైనా, వానైనా, శరీరం అలసిపోయినా విశ్రాంతి లేకుండా పనిచేయాలి.. ఈక్రమంలోనూ తనకు ఇష్టమైన క్రీడలో రాణిస్తూ పతకాలు సొంతం చేసుకుంటున్నారు విజయనగరం ట్రాఫిక్ కానిస్టేబుల్ బీఎస్ఎన్.మూర్తి. ఇటీవల జమ్మూకశ్మీర్‌లో జరిగిన 10వ ఆల్ ఇండియా పోలీసు జూడో క్లస్టర్ మీట్‌లో రజతం పతకం సాధించారు. దీంతో ఎస్పీ దామోదర్ అభినందించి, జీఎస్ఈ(గుడ్ సర్వీస్ ఎంట్రీ)కి ప్రతిపాదనలు పంపిస్తానని ప్రకటించారు. – న్యూస్‌టుడే, క్రీడావిభాగం

మూర్తిని అభినందిస్తున్న డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా

క్రీడా కోటాలో..

కణపాక ప్రాంతానికి చెందిన మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన మూర్తి 2000 సంవత్సరంలో తైక్వాండోలో చేరి అంచెలంచెలుగా ఎదిగారు. రాష్ట్రస్థాయిలో 10, జాతీయస్థాయిలో 5 టోర్నమెంట్లలో పాల్గొని సత్తా చాటారు. క్రీడా కోటాలో కానిస్టేబుల్ కొలువు సొంతం చేసుకున్నారు. ● 2009లో స్పెషల్ పార్టీ కానిస్టేబుల్‌గా విధులు ప్రారంభించి, చీపురుపల్లి, జీఆర్‌పీ, డెంకాడ తదితర స్టేషన్లలో పనిచేశారు.

జట్టులో చోటు..

ఉద్యోగం వచ్చాక కూడా రాణిస్తూనే ఉన్నారు. 2015లో పోలీసు క్రీడా జట్టులో స్థానం సంపాదించారు. 2018లో దిల్లీలో, 2019లో ఒడిశాలో, 2021, 2023లో దిల్లీలో, గతేడాది అసోంలో జరిగిన తైక్వాండో టోర్నీల్లో మెరిశారు. ఈ ఏడాదిలో ఫెన్సింగ్‌లోకి ప్రవేశించి పంజాబ్‌లో జరిగిన పోటీల్లో కాంస్యంతో సత్తా చాటారు. ఖాళీ సమయంలో సాధన చేస్తూ.. టోర్నమెంట్లలో పాల్గొంటున్నానని మూర్తి తెలిపారు.

బొబ్బిలి
•బొబ్బిలి •రాజాం •గజపతినగరం •చీపురుపల్లి

విద్యార్థుల ఐక్యత పరుగు

మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

రాజాం, న్యూస్‌టుడే: సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా రాజాంలోని జీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు శుక్రవారం పట్టణంలో 2కే ఐక్యత పరుగు నిర్వహించారు. భిన్నత్వంలో ఏకత్వం పెంచాలనే ఉద్దేశంతో నిర్వహించినట్లు అసోసియేట్ డీన్లు ఎంవీ నాగేశ్వరరావు, వి.రాంబాబు తెలిపారు. పాలకొండ- రాజాం రహదారిలోని కేర్ ఆసుపత్రి కూడలిలో మానవహారం చేపట్టారు. విద్యార్థులంతా ప్రతిజ్ఞ చేశారు. ఎన్ఎస్ఎస్ పీవో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

రాజాం రైతుబజారులో శుక్రవారం కూరగాయల ధరలు (కిలో రూ.లలో) ● టమాటా: 45 ●వంకాయలు: 50 ●దొండ: 40 ●బీర: 40 ●బెండ: 50 ●కాకర: 45 ● చిక్కుడు: 40 ● ఆనపకాయ (ఒకటి): 25 ● అరటి (జత): 20 ●మునగ: 70 ●ఉల్లి: 30 ●బంగాళదుంపలు: 30 ●అల్లం: 55 - 80 ●వెల్లుల్లి: 80 ●పచ్చిమిర్చి: 60 ●క్యాబేజీ: 40 – న్యూస్‌టుడే, రాజాం

తెరపై ఈనాడు

★ ఎస్వీసీ సీతారామా: మాస్ జాతర ★ ఎస్వీసీ సీతారామా మినీ: కె-ర్యాంప్ ★ ఎస్వీసీ అప్సర: బాహుబలి ది ఎపిక్. – న్యూస్‌టుడే, రాజాం

బొబ్బిలిలో సినిమాలు: ★ లక్ష్మీ: బైసన్ ★ వాసవి: మాస్ జాతర ★ టీబీఆర్ స్క్రీన్-1: బాహుబలి ది ఎపిక్ ★ టీబీఆర్ స్క్రీన్-2: కె-ర్యాంప్. – న్యూస్‌టుడే, బొబ్బిలి



చక్కని చిత్రం.. బహుమతి సొంతం

బొబ్బిలి పట్టణంలోని గొల్లపల్లి పురపాలక ఉన్నత పాఠశాలలో శుక్రవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో "ప్రతిభా పాటవ పోటీలు" జరిగాయి. "మీకు ఇష్టమైన పండగ" అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో పదో తరగతి విద్యార్థులు పి.గీతానంద్, సీహెచ్ దీపక్, ఏడో తరగతి విద్యార్థి పి. వెంకటేష్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఎల్.శంకరరావు, ఉమామహేశ్వరి విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి

సహాయనిధితో పేదలకు మేలు.. బొబ్బిలి, న్యూస్‌టుడే: సీఎం సహాయనిధితో పేదలకు మేలని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. బొబ్బిలి మండలం చింతాడకు చెందిన యు.రవికి రూ.40 వేలు, రామభద్రపురం మండలం తారాపురం గ్రామానికి చెందిన కె.చరణ్‌తేజకు రూ.40 వేలు సీఎం సహాయనిధి నుంచి మంజూరయ్యాయి. సంబంధిత చెక్కులు శుక్రవారం బొబ్బిలిలో లబ్ధిదారులకు అందజేశారు.

బడి భవనం.. దినదిన గండం

న్యూస్‌టుడే – గరివిడి, గుర్ల, చీపురుపల్లి గ్రామీణం, సంతకవిటి

అయిదేళ్ల నిర్లక్ష్యానికి గురైన విద్యావ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నా.. చాలా చోట్ల సమస్యలు వేధిస్తున్నాయి. శిథిలావస్థకు చేరిన భవనాల్లో దినదిన గండంగా చదువులు సాగించాల్సిన దుస్థితి నెలకొంటోంది. దీంతో తల్లిదండ్రులు పిల్లలను ప్రైవేటు బడులకు పంపిస్తున్నారు. ఫలితంగా ప్రభుత్వ బడుల్లో చిన్నారుల సంఖ్య తగ్గిపోతోంది.

గుర్ల మండలం చింతపల్లిపేట పాఠశాలలో కారుతున్న తరగతి గది

పెచ్చు ఊడిన పైకప్పు

ఇదీ పరిస్థితి..

చీపురుపల్లి మండలం కొత్తపేట, సిర్లిపేట, చీపురుపల్లి పోలీస్‌లైన్, జి.అగ్రహారం పాఠశాలలు కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. ● సంతకవిటి మండలం బూరాడపేట, రంగరాయపురం, నారాయణపురం, రాజాం మండలం బొద్దాం, లక్ష్మీపురం, రామినాయుడువలస, గడ్డిముడిదాం, రామానుజంపేట, వంగర మండలం జగన్నాథపేట, బంగారువలస, కొట్టిశ, అరసాడ, మగ్గూరు, మరువాడ పాఠశాలల భవనాలు శిథిలమై భయం నీడలో చదువులు సాగుతున్నాయి. ● గుర్ల మండలం చింతపల్లిపేట, కొర్లానపేటలో శిథిల భవనంలోనే తరగతులు కొనసాగుతున్నాయి.

● గరివిడి మండలం ఏనుగువలస ప్రాథమిక పాఠశాల భవనంలో ఇటీవల పైకప్పు పెచ్చులూడి పడింది. భవనాన్ని వదిలేసి, గ్రామ సచివాలయంలోని ఒక గదిని పిల్లల బోధనకు కేటాయించారు. గతంలో సుమారు 120 మంది విద్యార్థులు ఉండేవారు. ప్రస్తుతం 11 మంది ఉన్నారు. కొత్తపేట, ఐతాంవలస, దుమ్మెద, కొండశంబాం, బీజే పాలెం, కొత్తపేటలో భవనాలు శిథిలమయ్యాయి.

● రేగిడి మండలం ఖండ్యాం ఉన్నత పాఠశాలలో నాలుగు తరగతి గదులు పూర్తిగా శిథిలమయ్యాయి. అద్దె భవనాన్ని తీసుకుని బడి నడుపుతున్నారు.

మండలం	పాఠశాలలు	శిథిల భవనాలు
గరివిడి	65	08
చీపురుపల్లి	64	04
గుర్ల	65	02
సంతకవిటి	74	03
రాజాం	58	05
రేగిడి	78	01
వంగర	51	06

ప్రతిపాదనలు పంపుతాం.. శిథిల పాఠశాలల స్థానంలో కొత్త భవనాల నిర్మాణ విషయంపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. అవసరమైన చోట మరమ్మతులు, పూర్తిగా శిథిలమైన చోట నూతన భవనాలకు నిధులు మంజూరు చేయాలని కోరాం. – పి.రామారావు, భానుప్రకాష్, ఎంఈవోలు, గరివిడి, గుర్ల

పురపాలికలో అభివృద్ధి పనులకు ఆమోదం

సమావేశంలో అధికారులు, కౌన్సిల్ సభ్యులు

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పురపాలిక అధ్యక్షుడు రాంబార్కి శరత్ బాబు అధ్యక్షతన శుక్రవారం అత్యవసర, సాధారణ సమావేశాలు జరిగాయి. పుర కార్యాలయంలో రూ.1.40 లక్షలతో సీసీ కెమెరాల ఏర్పాటు, రూ.2.50 లక్షలతో యుద్ధ స్తంభం వద్ద విద్యుత్తు సౌకర్యం, రూ.5 లక్షలతో కాంపాక్టర్ బిన్ల కొనుగోలుకు సభ్యులు ఆమోదం తెలిపారు. 11వ వార్డు కౌన్సిలర్ సావు వెంకట మురళీకృష్ణారావు ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో కౌన్సిల్ సమావేశాలకు గైర్హాజరయ్యారు. మూడోసారి హాజరు కాకుంటే సభ్యత్వానికి అనర్హుడు అయ్యే అవకాశం ఉండడంతో సంతకాలు చేసి వెళ్లిపోయారు. అనారోగ్యం, వ్యక్తిగత పనుల కారణంగా వెళ్లినట్లు లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. కమిషనర్ రామలక్ష్మి, ఉద్యోగులు పాల్గొన్నారు.

తెదేపాలో 63 కుటుంబాల చేరిక

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి మండలం కోమటపల్లి గ్రామానికి చెందిన 63 కుటుంబాలు శుక్రవారం వైకాపాను వీడి తెదేపాలో చేరాయి. ఎమ్మెల్యే బేబినాయన సమక్షంలో కోటలో పార్టీ కండువాలు వేసుకున్నారు. నాయకులు ఆవాల తిరుపతి, వెలమల అప్పలనాయుడు, గొట్టపు సత్యనారాయణ ఆధ్వర్యంలో వీరంతా చేరారు. బేబినాయన నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని, ఆయన సేవలు నచ్చి పార్టీలో చేరినట్లు వెల్లడించారు.

పరిహారం అందజేయాలని వినతి.. రామభద్రపురం: రామభద్రపురం మండలంలోని గిజబ గ్రామంలో పంటలు పాడైపోయాయని, నష్టపరిహారం అందజేయాలని గిజబ గ్రామ నాయకులు అధికారులను కోరారు. శుక్రవారం ఏవో అమరశివ, డిప్యూటీ తహసీల్దారు గిరిధర్‌కు వినతిపత్రాలు అందజేశారు.

పొంచివున్న ప్రమాదం

బొబ్బిలి మండలం కలవరాయిలో విద్యుత్తు స్తంభం కిందభాగం పూర్తిగా శిథిలమై కూలేందుకు సిద్ధంగా ఉంది. సిబ్బందికి పలుమార్లు చెప్పినా వినిపించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వర్షాలకు మరింత దెబ్బతిందని, ఎప్పుడు కూలుతుందోనని ప్రజలు భయపడుతున్నారు. అధికారులు పరిశీలించి వెంటనే కొత్త స్తంభం వేయాలని కోరుతున్నారు. దీనిపై ఏఈ సాంబశివరావు వద్ద ప్రస్తావించగా.. సిబ్బందిని పంపించి, స్తంభం మార్పిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

ఇదేం చెత్త నిర్వహణ..?

రాజాం పట్టణంలోని కూరాకుల వీధిలో చెత్త బిన్లు పాడై పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. ఎన్నో ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన బిన్లు కావడంతో తుప్పు పట్టి పాడయ్యాయి. ఇళ్లలోని వ్యర్థాలు దింట్లోనే వేస్తుండడంతో కిందపడుతున్నాయి. ఎప్పటికప్పుడు వ్యర్థాలు తొలగించకపోవడంతో దుర్వాసన భరించలేకున్నామని, దోమలు వ్యాపిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయం పుర కమిషనర్ శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా.. పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

దారులు దారుణం..!

తెర్లాం మండలంలోని పలు గ్రామాల దారులు వర్షాలకు తీవ్రంగా పాడయ్యాయి. నందిగాం- కుసుమూరు, గంగన్నపాడు కాలువ పక్కన, విజయరాంపురం- గొలుగువలస మార్గాలు దారుణంగా తయారయ్యాయి. చోదకులు, రైతులు నానా అవస్థలు పడుతున్నారు. విజయరాంపురం- గొలుగువలస దారిని గతంలో రూ.5 లక్షలతో నిర్మించారు. వర్షానికి కల్వర్టు దగ్గర గండి పడింది. అంచనాలు తయారుచేసి, పంపించామని మండల ఇంజినీరింగ్ అధికారి వి. సత్యంనాయుడు చెప్పారు. – న్యూస్‌టుడే, తెర్లాం

ఆదమరిస్తే.. అంతేసంగతి

చీపురుపల్లి మండలం నిమ్మలవలస- చొక్కారపాలెం ప్రధాన రహదారికి ఆనుకొని మైనింగ్ గుంత ప్రమాదకరంగా ఉంది. ఈ మార్గంలో పలు ప్రాంతాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. గతంలో ఓ సంస్థ ఇక్కడ మైనింగ్ చేపట్టి నిర్వహణ లేక వదిలేసింది. వాహనదారులు ఏమరుపాటుగా ఉంటే కిందకు పడిపోయే ప్రమాదముంది. రక్షణ గోడ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. విషయం తహసీల్దారు ధర్మరాజు వద్ద ప్రస్తావించగా.. పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. – న్యూస్‌టుడే, చీపురుపల్లి గ్రామీణం

ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
ఆంధ్రరాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారిని స్మరించుకుంటూ... ప్రజాప్రతినిధులకు, అధికారులకు, అనధికారులకు, ప్రజలందరికీ ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ...
P.V. రమణమ్మ, Principal
మహాత్మాజ్యోతి పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికలు), గుంటూరు @ నరవ గ్రామం

కళింగ వైశ్య సంఘం ప్రమాణ స్వీకారం

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి కళింగ వైశ్య సంఘం నూతన కార్యవర్గం శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షుడిగా గెంబలి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా బరాటం వెంకటగిరి, కార్యదర్శిగా కింతలి హరినాథ్, సంయుక్త కార్యదర్శిగా జి.శ్రీనివాసరావు, కోశాధికారిగా కెంగువ శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేశారు. రూ.3 కోట్లతో కల్యాణ మండపం నిర్మించేందుకు తీర్మానం చేశారు. అధ్యక్షుడు శ్రీనివాసరావు రూ.5 లక్షలు, పొట్నూరు గోపాలరావు రూ.లక్ష, కింతలి వైకుంఠరావు కుమారులు రూ.3 లక్షలు, బరాటం వెంకటగిరి రూ.3 లక్షలు, నారంశెట్టి వాసుదేవరావు రూ.లక్ష, కొత్తకోట మురళీకృష్ణ రూ.లక్ష కోరాడ ఆదినారాయణ రూ.50 వేలు చొప్పున ప్రకటించారు.

పరికరాల కొనుగోలుకు నిర్ణయం

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి సంఘ సమావేశం శుక్రవారం ఎమ్మెల్యే బేబినాయన అధ్యక్షతన జరిగింది. ఆసుపత్రిలోని సమస్యలపై ఇన్‌ఛార్జి జి.శశిభూషణరావు, వైద్యులతో సమీక్షించారు. యూపీఎస్, విద్యుత్తు పరికరాలు లేకపోవడంతో వాటి కొనుగోలుకు నిర్ణయం తీసుకున్నారు. రోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఎముకలు, కంటి వ్యాధులకు సంబంధించిన కొన్ని పరికరాల కొనుగోలుకు ఆమోదం తెలిపారు. ఖాళీ పోస్టుల భర్తీ, పెండింగ్ బిల్లుల చెల్లింపుల విషయం ఉన్నతాధికారులకు నివేదించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఆసుపత్రి స్థాయి 50 నుంచి 100 పడకలకు పెంచాలని ప్రభుత్వానికి నివేదించేందుకు చర్చించారు.

విద్యార్థినుల భద్రతపై జాగ్రత్తలు అవసరం

గదిని పరిశీలిస్తున్న కృష్ణప్రసాద్

గుర్ల, న్యూస్‌టుడే: గుర్ల కేజీబీవీలో అగ్నిప్రమాద ఘటన నేపథ్యంలో శుక్రవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎ.కృష్ణప్రసాద్ పాఠశాలను సందర్శించారు. విద్యుదాఘాతానికి గురైన గదిని పరిశీలించారు. ఘటనపై నివేదిక ఇవ్వాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. విద్యార్థినుల భద్రతపై నిర్లక్ష్యం తగదన్నారు. తహసీల్దారు ఆదిలక్ష్మి, ఎస్సై నారాయణరావు, ప్రిన్సిపల్ జానకి పాల్గొన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు మరింత ప్రాధాన్యమివ్వాలని టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకురాలు కె.విజయగౌరి, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ డిమాండు చేశారు. విద్యార్థులను పరామర్శించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

రాజాం, న్యూస్‌టుడే: రాజాంలోని జీసీఎస్ఆర్ కళాశాల విద్యార్థులు ఆర్.అశోక్, జి.భరత్ (పవర్‌లిఫ్టింగ్), జి.జగదీష్ (క్రికెట్), ఎం.చరణ్ (వాలీబాల్), బి.ఈశ్వరి (బాస్కెట్‌బాల్), కె.కార్తిక్ (స్విమ్మింగ్), ఎం.షర్మిల (అథ్లెటిక్స్) రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారని డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు ఎం.పురుషోత్తమరావు, సీహెచ్.రవీంద్రకుమార్ తెలిపారు. శుక్రవారం కళాశాలలో విద్యార్థులను అభినందించారు. చిత్తూరు జిల్లా పలమనేరు, విశాఖ, ఏలూరు, పల్నాడు, శ్రీకాకుళంలో పోటీలు త్వరలో జరుగుతాయని పీడీ చీకటి కేశవనారాయణరావు చెప్పారు.

గ్రామాలాభివృద్ధే ధ్యేయం.. రామభద్రపురం: గ్రామాలాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. శుక్రవారం రామభద్రపురంలో పర్యటించారు. సీసీ రోడ్లు, కాలువలు, రక్షిత నీటి పథకాలకు నిధుల మంజూరుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. పలువురు నాయకులు అనారోగ్యానికి గురికావడంతో పరామర్శించారు.

ఈవోపీఆర్డీ బాధ్యతల స్వీకరణ

గజపతినగరం: మండల పంచాయతీ విస్తరణాధికారి జి.జనార్దనరావును ఈవోపీఆర్డీగా నియమిస్తూ జిల్లా అధికారులు శుక్రవారం ఉత్వర్వులు జారీ చేశారు. ఇక్కడ ఈవోపీఆర్డీగా పనిచేసిన సుగుణాకరరావు ఎంపీడీవోగా పదోన్నతిపై వెళ్లడంతో ఆయన స్థానంలో జనార్దనరావును నియమించారు. బాధ్యతలు స్వీకరించారు.

రైతు ఆశలపై నీళ్లు

గరివిడి: తుపాను గాలులు, వర్షాలకు గరివిడి మండలం బొండపల్లిలో రైతు జి.సత్యనారాయణ ఎకరా విస్తీర్ణంలో సాగు చేసిన క్యాబేజీ పంట దెబ్బతింది. రూ.50 వేలు పెట్టుబడి పెట్టానని, క్యాబేజీ పువ్వులు కోత దశలో ఇలా జరిగిందని రైతు శుక్రవారం ఆవేదన చెందారు. ఆదుకోవాలని కోరారు.

ఇద్దరికి అతిసారం

రామభద్రపురం: ఇట్లామామిడిపల్లికి చెందిన గంట అప్పలనరసమ్మ, జి.గౌరి శుక్రవారం అతిసారం బారినపడ్డారు. బాడంగి సీహెచ్‌సీలో చికిత్స పొందుతున్నారు. డీఎంహెచ్‌వో జీవనరాణి, అదనపు డీఎంహెచ్‌వో కె.రాణి రాత్రి గ్రామాన్ని సందర్శించారు. వైద్య శిబిరం ఏర్పాటు చేయించారు. ఇంటింటికీ వెళ్లి సర్వేచేయాలని వైద్యులను సూచించారు. వ్యాధి తగ్గేవరకు శిబిరం కొనసాగించాలన్నారు.

వైద్యులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో

క్షేత్రసహాయకుడి మృతి

దత్తిరాజేరు: పెదకాద పంచాయతీకి చెందిన ఉపాధిహామీ క్షేత్రసహాయకుడు ఎన్.వెంకట్ (30) శుక్రవారం సాయంత్రం అనారోగ్యంతో మృతిచెందారు. ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఏపీవో కామేశ్వరరావు, తోటి సిబ్బంది సంతాపం తెలిపారు.

విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

బొండపల్లి: విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని జన విజ్ఞానవేదిక అధ్యక్షురాలు సుజాత అన్నారు. జేవీవీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ మెటీరియల్ అందించారు. ప్రధానోపాధ్యాయుడు కె.ఎల్లంనాయుడు, ఉపాధ్యాయులు రమేష్, ఈశ్వరరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని గంట్యాడ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఝాన్సీ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన డివిజన్ స్థాయి స్కూల్‌గేమ్స్ పోటీలను ప్రారంభించారు.

సుమతికి ఎంపీ అభినందన

వంగర, న్యూస్‌టుడే: వంగర మండలం తలగాం గ్రామానికి చెందిన ఆర్పీఎఫ్ కానిస్టేబుల్ కిమిడి సుమతిని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అభినందించారు. సుమతి పశ్చిబెంగాల్‌లోని మెచెదా రైల్వేస్టేషన్‌లో ఆర్పీఎఫ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తోంది. పట్టాలపై ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించిన వ్యక్తిని కాపాడి "లైఫ్ సేవింగ్" అవార్డు అందుకుంది. ఈ విషయంపై ఇటీవల 'ఈనాడు'లో వచ్చిన ప్రత్యేక కథనానికి ఎంపీ స్పందించారు. సుమతికి ఫోన్‌లో అభినందనలు తెలిపారు. పైచదువులకు వెళ్లాలనే ఆలోచన ఉంటే తనవంతు ఆర్థిక సాయం అందజేస్తానని హామీ ఇచ్చారు.

ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు గారిని స్మరించుకుంటూ ప్రజాప్రతినిధులకు, అధికారులకు, అనధికారులకు, రాజాం పురపాలక సంఘ ప్రజలందరికీ ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
రాజాం పురపాలక సంఘం
పొన్నాడ వెంకట్, AEE రాజాం పురపాలక సంఘం
CH. శాస్త్రి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, రాజాం పురపాలక సంఘం
B. శ్రీనివాసరావు, RI
T. ఈశ్వరమ్మ, RI
మరియు ఆఫీసు సిబ్బంది
కొంచాడ శ్రీనివాసరావు, కమిషనర్, రాజాం పురపాలక సంఘం

ఉద్యోగ విరమణ సత్కారం

భానుమూర్తిని సత్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

మెంటాడ, న్యూస్‌టుడే: ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఎ.భానుమూర్తి సేవలు అభినందనీయమని అధికారులు, ప్రజాప్రతినిధులు కొనియాడారు. శుక్రవారం ఆయనను సత్కరించారు. ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు, మండల ప్రత్యేకాధికారి చిట్టిరాజు, నాయకులు పాల్గొన్నారు. ●గజపతినగరం: ఎం.వెంకటాపురం వీఆర్‌వోగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన శ్రీరామమూర్తి సేవలు మరువలేనివని తహసీల్దారు రత్నకుమార్ అన్నారు. సత్కరించారు.

వల్లభ్‌భాయ్ పటేల్‌కు నివాళులు.. చీపురుపల్లి: సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సేవలు నేటి తరానికి ఆదర్శనీయమని చీపురుపల్లి శ్రీనివాస జూనియర్ కళాశాల ప్రధానాచార్యుడు ప్రసాద్ అన్నారు. కళాశాలలో ఎన్ఎస్ఎస్, రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో పటేల్ జయంతి నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మహిళలు అవకాశాలు వినియోగించుకోవాలి

మాట్లాడుతున్న డీఆర్డీఏ ఏపీడీ రత్నాకర్

వంగర, న్యూస్‌టుడే: మహిళలు జీవనోపాధుల యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా గ్రామాల్లో అవగాహన కల్పించాలని డీఆర్డీఏ ఏపీడీ డి.రత్నాకర్ అన్నారు. శుక్రవారం వంగర వెలుగు కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వార్షిక ప్రణాళిక, జీవనోపాధులపై సమీక్షించారు. మండలంలో ఇప్పటివరకు రూ.9.45 కోట్ల రుణాలు అందించినట్లు చెప్పారు. అనంతరం అరసాడ ఏపీజీవీబీ బ్యాంకును సందర్శించారు. రుణాల సద్వినియోగంపై మేనేజర్‌తో చర్చించారు. డీపీఎంలు చిరంజీవి, లక్ష్మణనాయుడు, వంగర ఏపీఎం మంగమ్మ పాల్గొన్నారు.

రూ.1.60 లక్షలతో ప్రహరీ నిర్మాణం

ప్రహరీ ప్రారంభిస్తున్న శ్రీనివాసానంద సరస్వతి, దాతలు

సంతకవిటి, న్యూస్‌టుడే: సంతకవిటి మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన కురిటి శ్రీనివాసరావు, జగన్నాథం తమ తండ్రి తమ్మయ్య జ్ఞాపకార్థం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రూ.1.60 లక్షలతో రక్షణ గోడ, గేట్లు ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి పిలుపు మేరకు పీ-4లో భాగంగా గ్రామానికి ఉపయోగపడే పనిచేయాలని ముందుకొచ్చినట్లు తెలిపారు. శుక్రవారం ఆనంద ఆశ్రమం పీఠాధిపతి శ్రీనివాసానంద సరస్వతి చేతులమీదుగా వాటిని ప్రారంభించారు. ఎంఈవో బి.శాంతికుమారి, సర్పంచి స్వామినాయుడు పాల్గొన్నారు.

దివిశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్
బొబ్బిలి బ్రాంచి, బొబ్బిలి, విజయనగరం జిల్లా. ఫోన్ : 08944-254242
(నోటీస్ అండర్ రూల్ 8(6) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, SARFAESI చట్టం 2002 క్రింద జారీ చేయబడినది)
స్థిరాస్తి అమ్మకం కొరకు ముందస్తు అమ్మకపు ప్రకటన
టు: 1) శ్రీ గొట్టాపు శ్రీనివాసరావు, S/o. జి. రామినాయుడు, డోర్ నెం. 5-68, మెయిన్ రోడ్డు, ... బొబ్బిలి మండలం, విజయనగరం జిల్లా-535558, 1) ఫ్లాట్ నెం. 203, బృందావన్ విహార్, రేవళ్లపాలెం, పోస్టాఫీస్ దగ్గర, ... [illegible]
SARFAESI యాక్ట్ రూల్ 8(6) క్రింద ... రూ. 26,08,155/- ... [illegible]
షెడ్యూల్ స్థిరాస్తి వివరములు
1) శ్రీ గొట్టాపు శ్రీనివాసరావు గారికి చెందిన ఆస్తి వివరములు ... [illegible]
2) ... 163.60 చ॥గజములు; 293.33 చ॥గజములు; మొత్తం విస్తీర్ణం 456.93 చ॥గజములు
3) శ్రీమతి గొట్టాపు రమణమ్మ గారికి చెందిన ఆస్తి వివరములు ... [illegible]
... 163.60 చ॥గజములు; 293.33 చ॥గజములు; మొత్తం విస్తీర్ణం 456.93 చ॥గజములు
మొత్తం స్థలం విస్తీర్ణం : 277.51 చ॥మీటర్లు (331.78 చ॥గజములు), ఓపెన్ స్థలం విస్తీర్ణం : 111.36 చ॥మీటర్లు
తేది : 31-10-2025, బొబ్బిలి
అధీకృత అధికారి, బొబ్బిలి బ్రాంచి

(c) eenadu

విజయనగరం

•విజయనగరం •నెల్లిమర్ల •ఎస్.కోట

కనకమహాలక్ష్మికి లక్ష కుంకుమార్చన

కార్తిక శుక్రవారం సందర్భంగా విజయనగరంలోని సిటీబస్టాండ్ సమీపంలో కొలువుదీరిన కనకమహాలక్ష్మికి లక్ష కుంకుమార్చన పూజలు భక్తిశ్రద్ధల నడుమ జరిగాయి. వేకువజామున పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం తల్లి నిజరూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. - న్యూస్‌టుడే, కంటోన్మెంట్

భక్తిశ్రద్ధలతో సహస్ర దీపాలంకరణ

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలో స్వామివారికి శుక్రవారం సహస్ర దీపాలంకరణ పూజలు నిర్వహించారు. ఉదయం ప్రాతఃకాలార్చన, బాలభోగం చేపట్టారు. సాయంత్రం రాములోరి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఊరేగింపుగా కాలక్షేప మండపానికి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, నెల్లిమర్ల

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం: 80089 02900
విజయనగరం గ్రామీణం: 80085 74317
ఎస్.కోట: 8008574326
భోగాపురం: 70959 54646

?: బాబామెట్ట, ద్వారకానగర్ ప్రాంతాల్లో వీధి పాలు వెలగడం లేదు. - దారా ఫిలిప్, స్థానికుడు ★ సిబ్బందిని పంపించి, బాగు చేయిస్తాం. - ప్రమోద్, ఏఈ

?: గాయత్రీనగర్‌లో నీరు చేరడంతో ఇబ్బంది పడుతున్నాం. - స్థానికులు ★ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - కె.సాంబమూర్తి, ప్రజారోగ్య అధికారి - న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

?: సబ్బవరం రోడ్డులో రామారావుకాలనీ ఎదుట కాలువలో మురుగు నిలిచి, దోమలు, దుర్గంధంతో అవస్థలు పడుతున్నాం. - ఆర్.రమణ ★ కాలువను శుభ్రం చేయిస్తాం. - ప్రసాద్, శానిటరీ మేస్త్రి - న్యూస్‌టుడే, కొత్తవలస

?: కొత్తవలసలోని శ్రీరామ్‌నగర్‌లో ఖాళీ స్థలంలో వర్షం నీరు నిలిచి అవస్థలు పడుతున్నాం. - షణ్ముఖ్ ★ నీరు పోయేలా చర్యలు తీసుకుంటాం. - ప్రసాద్, శానిటరీ మేస్త్రి - న్యూస్‌టుడే, కొత్తవలస

?: ఎస్‌పివ్వాల దారి అధ్వానంగా మారింది. - సతీష్ ★ పరిశీలించి, మరమ్మతులు చేయిస్తాం. - కె.సత్యనారాయణ, డీఈఈ

?: గాయత్రీనగర్‌లో మురుగునీరు రోడ్డుపై పారుతోంది. - స్థానికులు ★ చర్యలు చేపడతాం. - పి.నల్లనయ్య, కమిషనర్ - న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

?: గుంకలాం శివారు ప్రాంతాల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. - స్థానికులు ★ పారిశుద్ధ్య కార్మికులతో పనులు చేయిస్తాం. - శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ - న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

వీధి దీపాలు వెలిగాయ్..

స్పందనకు వందనం

విజయనగరం పట్టణం: నగరంలోని కామాక్షినగర్, రాజీవ్‌నగర్ కాలనీ, పేదవారి వీధిలో వీధిదీపాలు వెలగడం లేదని స్థానికులు 'మేమున్నాం... మీకు తోడుగా'కు ఫిర్యాదు చేశారు. సమస్యను ఈనాడు రత్నాకర్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించి చర్యలు తీసుకున్నారు.

లెక్కకు మించి.. క్రమబద్ధీకరణ మరిచి

★ రెండో విడతలోనూ ఎల్‌ఆర్‌ఎస్‌పై కొరవడిన స్పందన
★ వచ్చే ఏడాది జనవరి 23 వరకు గడువు పొడిగింపు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే

విజయనగరం నగరపాలికలో ఓ లేఅవుట్

లెక్కకు మించి అనధికార లేఅవుట్లు వెలుస్తున్నాయి. అనుమతులు రాక వాటిల్లో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ అక్రమాలకి అడ్డుకట్ట వేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఎల్‌ఆర్‌ఎస్ నోటిఫికేషన్ జారీ చేయగా, మొదటి రెండు విడతల్లోనూ స్పందన కరవైంది. దీంతో మరో మూడు నెలలు పెంచుతూ వచ్చే ఏడాది జనవరి 23 వరకు గడువు విధించింది.

వ్యవధిలో చెల్లిస్తే రాయితీలు..

ఎల్‌ఆర్‌ఎస్ 2020నకు సంబంధించి అనుబంధ నోటిఫికేషన్ జులై 26న జారీ చేసింది. 45 రోజుల్లోపు దరఖాస్తుదారుడు రుసుము చెల్లించినట్లయితే అపరాధ రుసుంలో 10 శాతం రాయితీ ప్రకటించింది. అదే 45 నుంచి 90 రోజుల్లోపు అయితే ఐదు శాతం రాయితీ కల్పిస్తున్నారు. నిర్దేశిత గడువులోపు క్రమబద్ధీకరించుకుంటే ప్లాట్ల యజమానులకు 14 శాతం ఓపెన్ స్పేస్ ఛార్జీల్లో 50 శాతం రాయితీ లభిస్తుంది.

వందల సంఖ్యలో ...

నగర పాలిక పరిధిలో గత ఐదేళ్ల కాలంలో వందల సంఖ్యలో అనధికార లేఅవుట్లు వెలిశాయి. కానీ క్రమబద్ధీకరణకు ముందుకు రావడం లేదు. ప్లాట్లు కొన్నవారు సైతం దాని పరిస్థితి. ఐదేళ్ల కిందటి పట్టణంలోని అనధికార లేఅవుట్‌ను అధికారులు తొలగించారు. నగరంలో విలీన పంచాయతీలు కేఎల్‌పురం, అయ్యన్నపేట, ధర్మపురి, జమ్ము, వేణుగోపాలపురం, గాజులరేగ, ప్రదీప్‌నగర్, వీటీ అగ్రహారం, పూల్‌బాగ్ ప్రాంతాల్లో ఉన్నట్లు సమాచారం. నగర పాలికలో ఇప్పటివరకు 64 వరకు గుర్తించారు. వాటిని ఎల్‌ఆర్‌ఎస్‌ప్లెయింట్ లేఅవుట్లుగా తయారు చేయాల్సి ఉంది. అక్టోబర్ 23 గడువునాటికి మొత్తం 212 ప్లాట్ల క్రమబద్ధీకరణకు దరఖాస్తులు వచ్చాయని అధికారులు పేర్కొన్నారు. 2020లో ఇన్‌స్టెంట్ లేఅవుట్ కోసం అప్పట్లో ఫీజు అద్దర్యంలో 174 దరఖాస్తులు రాగా 164 అనుమతి పొందాయి. ప్లాట్లకోసం 6938 రాగా 609 క్రమబద్ధీకరించారు. తద్వారా రూ.10.68 కోట్లు ఆదాయం లభించింది.

ముందుకు రావాలి..

అనధికార లేఅవుట్లో ప్లాట్ల నిర్మాణాలకు అనుమతులు లేవు. ఎటువంటి సదుపాయాలు కల్పించబోం. పెంచిన గడువును సద్వినియోగం చేసుకుని ఎల్‌ఆర్‌ఎస్‌కు ముందుకు రావాలి. - పి.నల్లనయ్య, కమిషనరు

చిత్రం భళా.. బహుమతి పట్టేలా!

విజయనగరంలోని రింగురోడ్డు బాష్యం పాఠశాలలో శుక్రవారం ఈనాడు- ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన కె.కల్పిత(తొమ్మిదో తరగతి), బి.మోక్షిత సాయిశ్రీ(ఏడో తరగతి), షేక్ హఫీజ్ సుహాన(ఏడో తరగతి)కు జోనల్ అధికారి ఎస్.వేణు, ప్రధానాచార్యుడు ఎ.రమణయ్య, ఉప ప్రధానాచార్యుడు ఎ.నీలకంఠరావు, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. - న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

చెత్త పేరుకుపోతోంది.. తొలగించరూ!

ఎస్.కోటలోని ఎంపీడీవో కార్యాలయం వెనుకున్న అంగన్‌వాడీ కేంద్రం ముందు చెత్త కుప్పలుగా పేరుకుపోతోంది. చెట్టపక్కల వారు రాత్రిపూట చెత్త వేస్తుండడంతో పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. చిన్నారులు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని, అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీనిపై పంచాయతీ శానిటరీ మేస్త్రి నాగిరెడ్డి కృష్ణ మాట్లాడుతూ చెత్త వేయొద్దని గతంలో స్థానికులకు చెప్పామని, మళ్లీ వారికి చెబుతున్నాం. పరిసరాలు శుభ్రం చేస్తామన్నారు. - న్యూస్‌టుడే, శృంగవరపుకోట

గజానికో మడుగు.. వేసేదెలా అడుగు

మండలంలోని బొల్లింగిపేట నుంచి నగరప్పేట, శేరీపాలెం వెళ్లే ప్రధాన రహదారి గుంతలతో అధ్వానంగా మారింది. దీనికి తోడు ఇటీవల వర్షాలకు నీరు చేరి దారుణంగా దర్శనమిస్తోంది. కాలువలైక నీరు రోడ్డుపై పారుతు తీవ్రమవుతోందని స్థానికులు చెబుతున్నారు. వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. సీసీ రోడ్లు, కాలువలు నిర్మించాలని కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ సీసీ రోడ్లు, కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని, నిధులొస్తే పనులు చేపడతామన్నారు. - న్యూస్‌టుడే, డెంకాడ

నిలిచిన నీరు.. నిత్యం అవస్థలు

ఎస్.కోట మండల పరిషత్తు, వెలుగు, ఉపాధిహామీ పథకం, ఐసీడీఎస్, గృహ నిర్మాణశాఖ కార్యాలయాలున్న మండల కాంప్లెక్సు ఆవరణలో వర్షపు నీరు నిలిచిపోయింది. దీంతో విధులకు వెళ్లన్న సిబ్బంది, అధికారులు ఇబ్బంది పడుతున్నారు. నీరు పోయేందుకు మార్గం లేక సమస్య వస్తోంది. గృహ నిర్మాణశాఖ కార్యాలయం మార్గంలోనూ ఇదే పరిస్థితి. ఎంపీడీవో సతీష్ మాట్లాడుతూ రెండువైపులా కాలువలు నిర్మించి నీరు పోయేలా చర్యలు చేపడతామన్నారు. - న్యూస్‌టుడే, శృంగవరపుకోట

జోరుగా బాలాలయం నిర్మాణ పనులు

విజయనగరం పైడితల్లి అమ్మవారి చదురుగుడి ఆలయ విస్తరణలో భాగంగా బాలాలయం నిర్మాణ పనులు జోరందుకున్నాయి. ప్రస్తుతమున్న దేవాలయం లోపల ఉత్తర, దక్షణ భాగాలను 17 అడుగుల వెడల్పునకు పెంచనున్నారు. అంతవరకు బాలాలయంలో ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈమేరకు 10 అడుగుల పొడవు, వెడల్పులతో భవనాన్ని నిర్మిస్తున్నారు. - న్యూస్‌టుడే, కంటోన్మెంట్

తుపాను బాధితులను ఆదుకుంటాం

విజయనగరం అర్బన్, గ్రామీణం, న్యూస్‌టుడే: విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలోని అశోక్‌నగర్, గోపాలరాజు కాలనీ ప్రాంతాల్లో తుపానుతో ఇబ్బందిపడ్డ ఇళ్లను శుక్రవారం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు పరిశీలించారు. అశోక్‌నగర్‌లో బాధితులతో మాట్లాడారు. అన్నివిధాలా ఆదుకుంటామని భరోసానిచ్చారు. రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పాలవలస యశస్వి తదితరులు పాల్గొన్నారు. ★ విజయనగరం మండలం కొండకరకాంలో ముంపుబారిన పడిన వరి పంటను ఎమ్మెల్యే పరిశీలించారు. ఏఎంసీ అధ్యక్షుడు కర్రోతు నర్సింగరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కోరాడ వెంకటరావు, తహసీల్దారు కూర్మనాథరావు తదితరులున్నారు.

అశోక్‌నగర్‌లో బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే అదితి తదితరులు

సమష్టి కృషితో దేశ సమైక్యత

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: ప్రపంచంలో ఎక్కడా లేనటువంటి స్వేచ్ఛా వాతావరణం మన దేశంలోనే ఉందని, దానికి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ వంటి నాయకులే కారణమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. సర్దార్ జయంతి సందర్భంగా శుక్రవారం పీటీసీ నుంచి బాలాజీ కూడలి వరకు నిర్వహించిన సమైక్యతా ర్యాలీలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పటేల్ ఆశయాల సాధనకు యువత ముందుకు రావాలన్నారు. ఈ సందర్భంగా 1000 మంది యువతీ, యువకులు నగర వీధుల్లో భారీ జాతీయ జెండాలతో ఊరేగారు.

ర్యాలీలో పాల్గొన్న యువత, అధికారులు

ఏఐతో భవిష్యత్తులో గణనీయమైన మార్పులు

డెంకాడ, న్యూస్‌టుడే: కృత్రిమ మేధతో భవిష్యత్తులో గణనీయమైన మార్పులు రానున్నాయని విజయనగరం జేఎన్‌టీయూ గురజాడ ఉపకులపతి వి.వి.సుబ్బారావు అన్నారు. జొన్నాడలోని లెండి ఇంజినీరింగ్ కళాశాలలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), కంప్యూటింగ్ టెక్నాలజీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డేటా అనలిటిక్స్‌పై నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో మాట్లాడారు. కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, విజ్ఞాన కేంద్రాలుగా మారి తరగతి గదులన్నీ గ్లోబల్ వేదికలవుతాయని పేర్కొన్నారు. సావనీర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయనను సత్కరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ వి.వి.రామారెడ్డి, సంస్థ కార్యదర్శి కె.శివరామకృష్ణ, వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ టి.హరిబాబు, అంజిరెడ్డి, ప్లేస్‌మెంట్ డీన్ ప్రకాష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ ఉపకులపతి సుబ్బారావును సత్కరిస్తున్న ప్రిన్సిపల్ తదితరులు

పటేల్ సేవలు ఎనలేనివి

చిత్రపటానికి నివాళులర్పిస్తున్న భాజపా నాయకులు

విజయనగరం కంటోన్మెంట్, ఎల్.కోట, ఎస్.కోట, కొత్తవలస, డెంకాడ: ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ దేశానికి ఎనలేని సేవలు అందించారని భాజపా జిల్లా అధ్యక్షుడు ఉప్పలపాటి రాజేష్‌వర్మ అన్నారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో పటేల్ 150వ జయంతి నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా మండలాల పరిధిలో ప్రజాప్రతినిధులు, అధికారులు నివాళులర్పించారు.

బెటాలియన్‌లో కొవ్వొత్తులతో ర్యాలీ చేస్తున్న అధికారులు

కక్ష పూరిత చర్యలు తగవు

మాట్లాడుతున్న కామేశ్వరరావు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగులపై అధికారులు కక్ష పూరిత చర్యలు తీసుకోవడం తగదని పీఏసీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు పి.కామేశ్వరరావు అన్నారు. విజయనగరంలోని అమర్‌భవన్‌లో శుక్రవారం ఉమ్మడి జిల్లాల ఉద్యోగులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏళ్ల నుంచి పనిచేస్తున్నా సౌకర్యాలు లేకుండా కొనసాగుతున్నారన్నారు. సమస్యలు పరిష్కరించాలని కోరారు.

కారేలయం.. వానొస్తే జలమయం

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: మూడు మండలాలు, వందల మంది ఉద్యోగులు, 80 పంచాయతీలకు చెల్లింపుల సేవలందిస్తున్న శృంగవరపుకోట ఉప ఖజానా కార్యాలయానికి రక్షణ కరవైంది. బ్రిటిష్ కాలం నాటి భవనం కావడంతో శిథిలావస్థకు చేరుకుంది. ఎప్పుడు పెచ్చులూడి పడతాయో తెలియదు. కనీసం మహిళా ఉద్యోగినులకు మరుగుదొడ్లు కూడా లేవు. వచ్చే ప్రజలు నిలబడడానికి కూడా చోటు లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతన భవనం నిర్మించాలని కోరుతున్నారు.

కంప్యూటర్‌పై కప్పిన పరదా, నీరు కిందపడకుండా బకెట్లు

ఇదీ పరిస్థితి..

ఈ కార్యాలయం పరిధిలో ఎస్.కోట, వేపాడ, జామి మండలాలకు చెందిన 1653 మంది ఉద్యోగులు, 1130 మంది పింఛనుదారులు ఉన్నారు. ప్రతినెలా రూ.4.7కోట్లు మేర చెల్లింపులు చేస్తారు. భవనం పాడవడంతో వర్షమొస్తే కారుతోంది. రికార్డులు, కంప్యూటర్లకు పరదాలు కప్పుతున్నారు. పైకప్పు నీరు పడుతుండడంతో బకెట్లు పెడుతున్నారు. మొంథా తుపానుకు ఇదే పరిస్థితి ఎదురైంది. పూర్తిగా తడిచి పోయింది. విధుల్లో ఉన్న ఓ ఉద్యోగి సైతం విద్యుదాఘాతానికి గురై త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. దీంతో విధులకు రావాలంటేనే భయాందోళన చెందుతున్నారు.

స్థలాభావంతో నిర్మాణానికి దూరం..

2018లో ఈ భవనానికి రూ.75లక్షలు మంజూరు చేశారు. రైల్వేగేటు దాటాక రెవెన్యూ శాఖ పది సెంట్ల స్థలం కేటాయించింది. పరిశీలించిన ఖజానాశాఖ డైరెక్టర్ ఊరికి చివరన ఉంటే ఉద్యోగులు, పింఛనుదారులు ఇబ్బంది పడతారని అభ్యంతరం తెలపడంతో నిలిచిపోయింది. గత ప్రభుత్వంలో దీని ఊసే లేదు. తాజాగా తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో పది సెంట్లు కేటాయించాలని ఆర్డీవోకు ప్రతిపాదనలు పంపారు. స్థలం కేటాయిస్తే నిధుల కోసం జిల్లా, రాష్ట్ర ఖజానాధికారులకు ప్రతిపాదనలు పంపుతామని ఎస్టీవో కె.రామారావు తెలిపారు.

పొలంలో నీరు బయటకు పంపండి

వేపాడ, న్యూస్‌టుడే: పొలాల్లో నిలిచిన నీటిని బయటకు తరలించాలని విజయనగరం వ్యవసాయ పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త కె.తేజేశ్వరరావు అన్నారు. సోంపురంలో పర్యటించి, ఒక గ్రాము కార్బెండిజం లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. ఎకరాకు 20 కిలోల యూరియా, 20 కిలోల పొటాష్ వేసుకోవాలన్నారు. ★ డెంకాడ: ప్రకృతి వైపరీత్యాలను అధిగమించి మంచి దిగుబడులు సాధించాలంటే వరిలో సన్న రకాలను సాగుచేయాలని రాష్ట్ర వ్యవసాయ పరిశోధన సంచాలకుడు పీవీ సత్యనారాయణ అన్నారు. డెంకాడలో రైతు కె.వి.సూర్యనారాయణరాజు పొలాన్ని సందర్శించారు.

సోంపురంలో వరి చేలు నిలుపుతున్న మహిళా రైతులు

రైతులను ఆదుకోవాలి

విజయనగరం పట్టణం: తుపానుతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వైకాపా జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు డిమాండు చేశారు. శుక్రవారం ధర్మపురిలోని క్యాంపు కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు.

విద్యార్థులకు పోటీలు

విజయనగరం రింగురోడ్డు: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల ముగింపు సందర్భంగా రైల్వే పోలీసు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కంటోన్మెంటు పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు జీఆర్‌పీ ఎస్సై వి.బాలాజీరావు ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఐటీ పరిశ్రమల కోసం భూముల పరిశీలన

భోగాపురం: మండలంలో ఐటీ పరిశ్రమల స్థాపనకు యాజమాన్యాలు ఎదురు చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం అమనాం, పోలిపల్లిలో జేసీ సేధుమాధవన్, ఆర్డీవో కీర్తి భూములను టాటా కంపెనీకి చెందిన డీసీ బృందంతో కలిసి పరిశీలించారు. పోలిపల్లి భూములు అనుకూలంగా ఉన్నట్లు పేర్కొన్నారు. తెదేపా మండలాధ్యక్షుడు కె.సత్యనారాయణ, ఉపతహసీల్దారు హరి పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు

వేపాడ: సోంపురం - ఆనందపురం రహదారిపై వల్లంపూడి కళ్లాల వద్ద శుక్రవారం ద్విచక్ర వాహనం ఢీకొని ఎస్.రమణ(55)కు తీవ్ర గాయాలయ్యాయి. ఆయన రోడ్డుపై నడుచుకొని వెళ్తుండగా సోంపురం నుంచి ఆనందపురం వెళ్తున్న ద్విచక్రవాహనం ఎదురుగా వస్తున్న మరో వాహనాన్ని తప్పించబోయి ఢీకొట్టింది. క్షతగాత్రుడిని ఎస్.కోట ఆసుపత్రికి, విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. దీనిపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

లంచం అడిగితే చెప్పండి

నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: లంచం అడిగితే 1064 టోల్‌ఫ్రీ నంబరుకు సమాచారం ఇవ్వాలని అనిశా డీఎస్పీ ఎన్.రమ్య పిలుపునిచ్చారు. అవినీతి నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం నగరంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సీఐ ఎం.మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

జడ్చర్ల: జిల్లాకు చెందిన తరుణ్(19) అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాలో శుక్రవారం చోటు చేసుకుంది. జడ్చర్లలో ఉంటూ పోలేపల్లి పరిశ్రమలో పని చేస్తున్నారు. ఇంట్లో ఉరేసుకున్న అతడిని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఖాదర్ చెప్పారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

విజయనగరం పట్టణం: నగరంలో సమస్యలను గుర్తించి, సకాలంలో పరిష్కరించాలని కమిషనరు పి.నల్లనయ్య సూచించారు. శుక్రవారం అయ్యన్నపేట, కామాక్షినగర్, ఉడాకాలనీ ఫేజ్-4 ప్రాంతాల్లో పర్యటించారు.

పరిసరాల శుభ్రత తప్పనిసరి

కొత్తవలస, న్యూస్‌టుడే: ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం తుమ్మికాపల్లిగేటు ప్రాంతంలో అవగాహన కల్పించారు. కుండీలు వంటివి వారానికోసారి శుభ్రం చేసుకోవాలన్నారు. వాడి పారేసిన టైర్లు, కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ డబ్బాలు లేకుండా చూడాలన్నారు. దోమలు రాకుండా తలుపులు, కిటికీలు, సెప్టిక్ ట్యాంకులకు మెస్‌లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పీహెచ్‌సీ ఆరోగ్య పర్యవేక్షకుడు ఈశ్వరరావు, ఆరోగ్య సహాయకుడు సత్యారావు, పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

లార్వాను చూపిస్తున్న మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసరావు

నగర పంచాయతీలో అభివృద్ధి ప్రణాళికలు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నగర పంచాయతీలో అభివృద్ధి పనులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఛైర్‌పర్సన్ బంగారు సరోజని అన్నారు. శుక్రవారం నెల్లిమర్లలో కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. మంజూరైన రహదారులు, కాలువల పనులు చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. కౌన్సిలర్ ఎ.సత్యనారాయణ మాట్లాడుతూ నగర పంచాయతీలో నిధులు మంజూరైనా అభివృద్ధి పనులు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. నెల్లిమర్ల, జరజాపుపేటలో పనులు చేసేందుకు చర్యలు చేపడతామని ఏఈ శివకుమార్ తెలిపారు. అనంతరం పలు అంశాలపై అజెండా రూపొందించారు. వైస్ ఛైర్మన్లు ఎస్.రామారావు, కె.కృష్ణారావు, కమిషనర్ టి.జయరాం, అధికారులు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కౌన్సిలర్ సత్యనారాయణ

బాధితుల వెన్నంటే ప్రభుత్వం

ఎల్.కోట, ఎస్.కోట, వేపాడ, న్యూస్‌టుడే: తుపాను బాధిత కుటుంబాలకు వెన్నంటే ఉంటుందని ఎమ్మెల్యే లలితకుమారి పేర్కొన్నారు. శుక్రవారం తహసీల్దారు కార్యాలయం వద్ద తుపాను బాధితులకు రూ.3000 చొప్పున నగదు అందజేశారు. తహసీల్దారు కె.శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ మల్లునాయుడు, కె.ఈశ్వరరావు, పి.శ్రీనివాసరావు, ఉప తహసీల్దారు రమేష్ పాల్గొన్నారు. ★ భోగాపురం: తుపాన్‌కు గురైన పూసపాటిరేగ, భోగాపురం మండలాల మత్స్యకార కుటుంబాలకు నిత్యావసర సరకులు ఇవ్వాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు పేర్కొన్నారు. కలెక్టర్ రాంసుందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే, తహసీల్దారు తదితరులు

(c) eenadu

ఈనాడు
పశ్చిమగోదావరి

శనివారం నవంబరు 1, 2025

మండల పరిధిలోని 21 గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన కాళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భయానక పరిస్థితి ఇదీ. భవనం శిథిలావస్థకు చేరడంతో ఎప్పుడు కూలిపోతుందోనని ఇలా కర్రలను పెట్టారు. ఇవి ఎన్నాళ్లు కాపాడగలవు. - **న్యూస్‌టుడే, కాళ్ల**

తుపాకీ గురి.. పోలీసు అవుతావా మరి

ఆయుధాల గురించి విద్యార్థులకు వివరిస్తున్న పోలీసులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం డీఎన్ఆర్ కళాశాల ప్రాంగణంలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు పోలీసు కమ్యూనికేషన్ వ్యవస్థ, డాగ్ స్క్వాడ్, తుపాకుల వినియోగం, సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించారు. జిల్లా అదనపు ఎస్పీ వి.భీమారావు, జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ డీఎస్పీ ఎంవీవీ.సత్యనారాయణ, డీఎస్పీ ఆర్.జయసూర్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ కేవీవీ.సత్యనారాయణ, మహిళా పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అహ్మదున్నీషా తదితరులు పాల్గొన్నారు. ★ పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా భీమవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని అదనపు ఎస్పీ భీమారావు ప్రారంభించారు.

134 గ్రామాల్లో 54,317 మందిపై తుపాను ప్రభావం

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: మొంథా తుపాను వల్ల జిల్లాలో వివిధ శాఖల పరిధిలో జరిగిన నష్టం అంచనాల్లో స్వల్పంగా మార్పులు చోటు చేసుకున్నాయి. ఆ వివరాలను కలెక్టర్ నాగరాణి శుక్రవారం వెల్లడించారు. మొత్తం 134 గ్రామాల్లో 54,317 మందిపై తుపాను ప్రభావం పడినట్లు వెల్లడించారు. 10,503 హెక్టార్లలో వరి పొలాలు, 299.87 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నట్లు అంచనా వేశారు. 23,700 మందికి పునరావాసం కల్పించినట్లు తెలిపారు.

కొనుగోలు కేంద్రాల వద్ద క్యూఆర్ స్కాన్

ఈనాడు డిజిటల్, భీమవరం, భీమవరం అర్బన్, న్యూస్‌టుడే

త్వరలో ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు అన్నీ సిద్ధం చేశామని పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ ఎం.డి.ఇబ్రహం తెలిపారు. రైతు భరోసా కేంద్రాల వద్ద అన్నదాతలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా టీఏలు 410 మంది, డీఈవోలు 252 మంది, 410 మంది సహాయకులను నియమించినట్లు పేర్కొన్నారు.

క్విక్ రెస్పాన్స్ టీమ్.. గతంలో తలెత్తిన సమస్యలు పునరావృతం కాకుండా రైతుల సమస్యలు తక్షణం పరిష్కరించేందుకు 'త్వరితగతిన స్పందన బృందాలను (క్విక్ రెస్పాన్స్ టీమ్) ఏర్పాటు చేశాం. ఇందులో తహసీల్దారు, మండల వ్యవసాయాధికారి (ఎంఏవో), టెక్నికల్ అసిస్టెంట్ (టీఏ) సభ్యులుగా ఉంటారు. తేమ, నాణ్యత విషయంలోనూ ఎలాంటి సమస్య ఉన్నా తక్షణం పరిష్కరిస్తారు.

నచ్చిన చోట విక్రయం.. రైతులు తమ ధాన్యాన్ని నచ్చిన కేంద్రంలో విక్రయించుకోవచ్చు. వాహనంలో ఎగుమతి చేసిన దగ్గర నుంచి రైసుమిల్లు వద్ద దిగుమతి అయ్యే వరకు జీపీఎస్‌లో ట్రాక్ చేస్తారు. రైతులే గోనె సంచులు కొనుక్కుని.. హమాలీలు పెట్టుకుని రవాణా చేసుకుంటే ప్రభుత్వం నిర్దేశించిన మేర సొమ్ము ఇస్తుంది.

దళారులను నమ్మొద్దు.. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతులకు నేరుగా సొమ్ములు జమ చేస్తుంది. కాబట్టి దళారులను నమ్మి మోసపోవద్దు. మిల్లర్లు, దళారులు ధాన్యం మద్దతు ధర కన్నా తక్కువకు కొంటే కఠిన చర్యలు తీసుకుంటాం.

అన్నదాతలకు ఇబ్బందులుంటే చెప్పవచ్చు

ఒకే కంపెనీ పరికరం.. ఏటా కొనుగోలు సమయంలో మిల్లులు, ఆర్ఎస్‌కేల వద్ద తేమశాతంలో ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమించేందుకు రెండు చోట్లా ఒకే కంపెనీ పరికరం (తేమశాతం తెలిపేది), ఒకే టెక్నీషియన్ ఉంటారు. ఆర్ఎస్‌కే కేంద్రాల వద్ద క్యూఆర్ స్కాన్ ఏర్పాటు చేశాం. ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తమ అభిప్రాయాలు చెప్పవచ్చు.

బరకాలు సిద్ధం.. ఆర్ఎస్‌కే కేంద్రాల వద్ద మూడు వేల బరకాలు అందుబాటులో ఉన్నాయి. అవసరం మేరకు మరో 2900 కొనుగోలు చేసేందుకు సన్నాహాలు చేశాం. గోనె సంచుల కొరత లేకుండా రూ.1.25 కోట్లు సిద్ధంగా ఉంచాం.

సమస్యలుంటే కంట్రోల్ రూమ్ నంబరు 8121676653 సంప్రదించాలి.

వరి సాగు	85 వేల హెక్టార్లు
దిగుబడి అంచనా	6,31,000 టన్నులు
సేకరణ అంచనా	5,00,000 టన్నులు
కొనుగోలు కేంద్రాలు	252
అవసరమైన వాహనాలు	2,500
రైతులు	1,12,000

సాధారణ రకం ధర - రూ. 2,369, ఏ-గ్రేడ్ - రూ. 2,389

కొత్తపూసలమర్రులో స్థానికులతో మాట్లాడుతున్న నాగరాణి

ఆక్రమణలను వెంటనే తొలగించాలి: కలెక్టర్

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: ఉప్పుటేరు వెంబడి ఉన్న ఆక్రమణల్ని వెంటనే తొలగించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. భీమవరం మండలంలోని ముంపు గ్రామాల్లో ఆమె శుక్రవారం పర్యటించారు. ఉప్పుటేరు నుంచి సముద్రంలోకి వెళ్లాల్సిన నీరు వెనక్కి రావడంతో సమీపంలోని దొంగపిండి, కొత్తపూసలమర్రు, గూట్లపాడు తదితర గ్రామాల్లో పరిస్థితి దారుణంగా ఉందని స్థానికులు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఉప్పుటేరులో పంటుపై లక్ష్మీపురం వరకు ప్రయాణించారు. అక్కడున్న స్లూయిస్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆక్రమణలున్నట్లు గుర్తించి ఉప్పుటేరు అసలు వెడల్పు ఎంత.. ప్రస్తుతం ఎంతుందో పక్కాగా సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. మూడు గ్రామాల్లోని స్థానికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న పలు సమస్యల్ని ఆమె దృష్టికి తీసుకెళ్లారు.

వంతెన పనుల్లో జాప్యంపై ఆగ్రహం..

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: తణుకు మండలం ఉండ్రాజవరం కూడలిలో పైవంతెన నిర్మాణ పనుల్లో జాప్యంపై కలెక్టర్ నాగరాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ అంశంపై శుక్రవారం కలెక్టరేట్‌లో ఆమె సమీక్ష నిర్వహించారు. పైవంతెన పూర్తికాకపోవడంతో సర్వీసు రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారిన విషయం మీకు తెలుసా... మీ పర్యవేక్షణ ఇదేనా... అంటూ జాతీయ రహదారుల పీడీ కృష్ణమూర్తిని ప్రశ్నించారు. గుత్తేదారు రాకుండా మీరెందుకు వచ్చారని అతడి సహాయకుడ్ని నిలదీశారు.. తక్షణం పనులు పూర్తి చేయకపోతే గుత్తేదారును బ్లాక్‌లిస్టులో పెట్టడంతో పాటు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

శిక్షణనిచ్చి.. ఉపాధి నిచ్చెనెక్కించి!

యువతలో దాగున్న సృజనను వెలికితీసి.. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ కృషి చేస్తోంది. వ్యాపార దక్షత పెంచేలా వివిధ వృత్తివిద్య కోర్సుల్లో ఉచిత శిక్షణనిస్తోంది. బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించి.. సొంతంగా యూనిట్లు స్థాపించేలా ప్రోత్సహిస్తోంది. ఏలూరు సమీప సత్రంపాడులోని సంస్థ సేవలపై కథనం.

యువతకు దిక్సూచిగా సంస్థ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే:

నేర్పించే కోర్సులివి

ఏసీ మెకానిజం, డీటీపీ, టైలరింగ్, ఎల్ఎంవీ, ఫోన్లు, సీసీ టీవీ కెమెరాల మరమ్మతు, బ్యూటీషియన్, జనపనార సంచుల తయారీలో శిక్షణనిస్తున్నారు. ఆయా కోర్సులు 10 నుంచి 45 రోజుల పాటు కొనసాగుతున్నాయి. ఒక్కో బ్యాచ్‌లో 35 మంది ఉంటారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనం, వసతి సదుపాయం కల్పిస్తారు.

అర్హులు ఎవరంటే?

ఉమ్మడి జిల్లాకు చెందిన వారై.. 19-45 ఏళ్ల వయసు ఉండాలి. పురుషులకు కనీస విద్యార్హత 7, మహిళలకు 5వ తరగతి ఉండాలి. తెలుగు రాయడం, చదవడం రావాలి. కంప్యూటర్ కోర్సులకు పదో తరగతి చదివి, తెలుగు, ఆంగ్లం టైపింగ్ తెలిసి ఉండాలి.

నమోదు ఇలా:

ఔత్సాహికులు 95330 79471, 90140 40780 నంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవచ్చు. Rabrseti.eluru@gmail.com మెయిల్ ఐడీకి అభ్యర్థుల వివరాలను పంపి పేర్లు నమోదు చేయించుకోవచ్చు.

నమ్మకం ఏర్పడింది

నా పేరు షేక్ మున్నీ. మాది ఏలూరు మండలం శనివారపుపేట. బీఈడీ పూర్తి చేశా. ఉద్యోగం రాకపోవడంతో.. సంస్థలో చేరి డీటీపీ నేర్చుకుంటున్నా. ఇక్కడికొచ్చాక నా కాళ్లపై నిలబడగలనన్న నమ్మకం ఏర్పడింది. శిక్షణ పూర్తయ్యాక సొంతంగా ఫొటోషాపీ వ్యాపారం ప్రారంభిస్తా.

మరిన్ని ప్రారంభిస్తాం

యువతకు త్వరలోనే మరిన్ని కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నాం. నవంబరు 14 నుంచి టైలరింగ్, 28 నుంచి మగ్గం వర్క్, డిసెంబరు మొదటి వారంలో ఎల్ఎంవీ, చరవాణి, సీసీ టీవీ కెమెరా మరమ్మతులో శిక్షణ ప్రారంభిస్తాం. శిక్షణ పూర్తిచేసుకునే వారికి బ్యాంకుల నుంచి 'ముద్ర' రుణ సదుపాయం కల్పించడం ద్వారా సొంతంగా యూనిట్ స్థాపించుకునేలా ప్రోత్సహిస్తాం.

- ఎం.ఫణికిశోర్, సంస్థ సంచాలకుడు

రూ.202.60 కోట్లతో.. దారిలోకి తెస్తారు!

వర్షాలు తగ్గాక మరమ్మతులు

భీమవరం నుంచి లోసరి మీదుగా మొగల్తూరు వెళ్లే మార్గం

ఈనాడు డిజిటల్, భీమవరం, న్యూస్‌టుడే బృందం: మొంథా తుపాను ప్రభావంతో జిల్లాలోని అనేక రహదారులు మరింత దెబ్బతిన్నాయి. ఉన్న గుంతలు పెద్దవి కావడంతో ప్రయాణికులు నరకం చూస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 58 రహదారులు 278 కి.మీ. మేర దెబ్బతినగా రూ.3 కోట్ల వరకు నష్టం వాటిల్లింది. వాటిపై నివేదిక తయారు చేయడంతో పాటు గతంలో దెబ్బతిన్న 207 కి.మీ రోడ్ల మరమ్మతులకు రూ.202.60 కోట్లు అవసరమని ఆర్అండ్‌బీ అధికారులు ప్రభుత్వానికి నివేదించారు.

జిల్లాలో 2022లో వచ్చిన వరదలకు 438 కి.మీ. మేర రహదారులు ఛిద్రమయ్యాయి. గతేడాది 51 ప్రధాన రహదారుల్లో 150.36 కి.మీ మేర పనులు చేపట్టారు. ప్రస్తుతం 1569 కి.మీ. పాడవనున్న రోడ్లలో రూ.46.50 కోట్లతో 544 కి.మీ. మేర గుంతలు పూడ్చేందుకు అనుమతులు వచ్చాయి. ఈ పనులు వర్షాలు తగ్గాక మొదలుకానున్నాయి. నాబార్డు నిధులు రూ.13.40 కోట్లతో 37 కి.మీ మేర 12 రహదారులు, ప్రణాళిక పనులు (ప్లాన్ వర్క్) కింద రూ.26.90 కోట్లతో 37 కి.మీ. మేర ఏడు రహదారుల పనులకు టెండర్లు పూర్తి చేశారు. ఇవి కాకుండా అదనంగా రూ.46.45 కోట్లతో 55 కి.మీ. మేర 12 పనులు చేపట్టనున్నారు. వర్షాలు తగ్గితే మరమ్మతు పనులు చేపడతామని ఆర్అండ్‌బీ ఈఈ శ్రీనివాసరావు తెలిపారు.

✪ జిల్లా కేంద్రం భీమవరం - తాడేపల్లిగూడెం, మొగల్తూరు నుంచి భీమవరం గ్రామీణ మండలం వెంప, భీమవరం నుంచి లోసరి మీదుగా మొగల్తూరు, బ్రాహ్మణచెరువు-వీరవాసరం మార్గం భారీ గుంతలు తేలాయి. బురదగా మారడంతో వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఉండి-చేబ్రోలు వెళ్లే గణపవరం రాష్ట్రీయ రహదారి ఛిద్రమైంది. గోతుల వద్ద స్థానికులే డబ్బాలు, ఎర్రని వస్త్రాలు అడ్డుగా పెట్టి ప్రయాణికులను హెచ్చరిస్తున్నారు.

పంటు రాకపోకల పునరుద్ధరణ

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణం- సఖినేటిపల్లి గ్రామాల మధ్య వశిష్ఠ గోదావరిపై ప్రజా రవాణా పంటు సేవలను శుక్రవారం పునరుద్ధరించారు. తుపాను నేపథ్యంలో తీసుకున్న ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా పంటు రాకపోకలను నిలిపివేశారు. వర్షాలు తగ్గి వాతావరణం సాధారణ స్థితికి రావడంతో పంటు ప్రయాణాన్ని పునఃప్రారంభించారు.

మొంథా తుపాను ప్రభావంతో తడిసి ముద్దయిన ప్రాంతాలు క్రమేపీ మంచు ముసుగులోకి చేరుతున్నాయి. చలిగాలులూ వీస్తున్నాయి. శుక్రవారం ఉదయం భీమవరం-తాడేపల్లిగూడెం రహదారిలో పరిస్థితి ఇదీ. **- న్యూస్‌టుడే, భీమవరం పట్టణం**

ఊపిరాడనంత పనవుతోంది

ఉండి, కాళ్ల, భీమవరం అర్బన్, న్యూస్‌టుడే

నిలకడ లేని వాతావరణంతో ఉభయ జిల్లాల్లో ఆక్వా రంగం విలవిలలాడుతోంది. నిన్నటి వరకూ కురిసిన వర్షాలతో చెరువుల్లో నీటిమట్టాలు బాగా పెరిగి నాణ్యత దెబ్బతింది. సేంద్రియ వ్యర్థాలు పేరుకుపోయిన చోట్ల చేపలు.. రొయ్యలు బ్యాక్టీరియా వ్యాధులకు గురవుతున్నాయి.

- ఆక్సిజన్ అందక తేలుతున్న రొయ్యలు
- నీటి వ్యర్థాలతో బ్యాక్టీరియా వ్యాధులు

అక్కడక్కడా తేలుతున్న ప్రాంతాల్లో హడావుడిగా పట్టుబడులు జరుపుకొంటున్నారు.

తేలిపోయిన రొయ్యలను పట్టిన రైతులు

ఉభయ జిల్లాల్లో 2,82,331 ఎకరాల్లో ఆక్వా చెరువులున్నాయి. వీటిలో సుమారు 1.10 లక్షల ఎకరాల్లో రొయ్యలు, మిగిలిన విస్తీర్ణంలో చేపల పెంపకం జరుగుతోంది. నాలుగు నెలలుగా విజృంభించిన వైరస్ వ్యాధులు అధిక చోట్ల చెరువుల్లో ఆక్వా సాగు ముందుకెళ్లకుండా చేశాయి. ట్రంప్ పెంచిన టారిఫ్‌లు తీవ్ర ప్రతిబంధకాలు సృష్టించింది. దీనికితోడు ఇటీవల వర్షాలతో పలుచోట్ల చెరువు అడుగు భాగంలో సేంద్రియ వ్యర్థ పదార్థాలు పెరిగిపోతున్నాయి. అవి ఆక్వా ఉత్పత్తులపై దాడి చేసి బ్యాక్టీరియా వ్యాధులను పెంచుతున్నాయని మత్స్య శాస్త్రవేత్త ఎన్.వీరభద్రరావు తెలిపారు. గత రెండ్రోజుల నుంచి పొడి వాతావరణం నెలకొనడంతో రైతులు నష్టనివారణ చర్యలు చేపడుతున్నారు. చెరువుల్లో వ్యవసాయ సున్నం (అగ్రికల్చర్ లైమ్) 75 కిలోలు, మినరల్ మిక్చర్ 5-10 కిలోల చొప్పున చల్లుతున్నారు. అమ్మోనియా తలెత్తిన చోట్ల జియోలైట్ 25 కిలోలు, నైట్రేట్ నివారణకు ఎకరాకు 70 కిలోల చొప్పున ఉప్పు చల్లిస్తున్నారు. వీటికి ఎకరాకు రూ.3-4 వేలు అవుతుందని రైతులు తెలిపారు.

జనరేటర్ ఖర్చు రూ.25 వేలు

అయిదెకరాల చెరువు లీజుకు తీసుకున్నా. 55 రోజుల కిందట సీడ్ వేయగా అది 120-130 కౌంట్‌కు చేరింది. రెండు రోజులుగా పెరుగుతున్న ఎండలు.. రాత్రివేళ కురుస్తోన్న మంచుతో చెరువులో నీటి ఉష్ణోగ్రతల హెచ్చుతగ్గుల సమస్య తలెత్తుతోంది. విద్యుత్తు సరఫరాకు ఆటంకం ఏర్పడిన చెరువుల్లో ఏరియేటర్లు ఆగినా రొయ్యకు ఊపిరిపోయే పరిస్థితి తలెత్తుతోంది. ఇటీవల ఈదురుగాలులతో 24 గంటలు అంతరాయం తలెత్తి జనరేటర్‌కు రూ.25 వేలకు పైగా అయింది. **- కంచి వర్ధనరాయుడు, మహదేవపట్నం**

ఒరిగిన చేలలో సస్యరక్షణే కీలకం

ఈనాడు ఫోన్‌ఇన్‌లో శాస్త్రవేత్తల సూచనలు 6 లో

టెంకాయిా భలే వచ్చావోయిా!

ఇదేంటి.. కొబ్బరి కాయలు కాలువలో కొట్టుకొస్తున్నాయి.. వారేమిటి వాటిని తీసుకుని గట్టుపైన వేసుకుంటున్నారు. మొంథా తుపానుకు ఏమైనా రాలితే తీసుకుంటున్నారా. ఇది చూసిన వారికి సందేహం కలగక మానదు. అసలు విషయం ఏమిటంటే.. కొణితివాడ పంచాయతీ పరిధిలోని కండిబోయినవారిపాలెం గ్రామానికి కిలోమీటరు దూరంలో ఉన్న వ్యవసాయ క్షేత్రంలోని ఓ రైతు శుక్రవారం కొబ్బరి కాయలు తీయించి ఇలా కాలువలో పడేశారట. అక్కడి నుంచి ఎగుమతి చేసే ప్రాంతానికి కొట్టుకొచ్చాయి. కూలీలను పెట్టి రవాణా చేయించాలంటే రూ.వేలలో ఖర్చువుతుందని.. ఇలా చేయడం వల్ల రూపాయి కాలేదని అక్కడి వారు చెప్పారు. **- న్యూస్‌టుడే, వీరవాసరం**

అడగలేం.. అడుగెట్టలేం

ఈనాడు డిజిటల్, భీమవరం, నరసాపురం, గ్రామీణం, న్యూస్‌టుడే

గత వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యం తీరప్రాంతవాసులకు శాపంగా మారింది. ఆక్వా, ఉప్పు రైతులు, మత్స్యకారులకు ఎంతో ఉపయోగపడే నల్లిక్రీక్ నిర్వహణ లేకపోవడం, పూడిక పనులు చేపట్టకపోవడంతో మొంథా తుపానుకు గండి పడింది. సముద్రపు ఆటుపోట్లతో తుపాన్లు, భారీ వర్షాలు వచ్చిన ప్రతిసారి నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేసినా పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం స్పందించి తమ ఇబ్బందులు పరిష్కరించాలని మత్స్యకారులు కోరుతున్నారు.

✪ తుపానుకు నల్లిక్రీక్ సమీపంలో ఉన్న మూడెకరాల ఆక్వా చెరువు మునిగిపోవడంతో రూ.15 లక్షల వరకు నష్టపోయామని వేములదీవికి చెందిన ఏసు ఆవేదన వ్యక్తం చేశారు. చాలామంది రైతులది ఇదే పరిస్థితి.

✪ తుపాను, వర్షాలకు నల్లిక్రీక్ పైపు కల్వర్టు గండిపడటంతో అధికారిక లెక్కల ప్రకారం 1200 ఎకరాల ఆక్వా చెరువులు మునిగిపోవడంతో సుమారు రూ.4 కోట్ల నష్టం వాటిల్లింది.

✦ బియ్యపుతిప్పలో గోదావరి ముఖద్వారం నుంచి పడమర మొళ్లపర్రు, ఉప్పుటేరు వరకు 19 కిలోమీటర్ల మేర నల్లిక్రీక్ విస్తరించింది. తీరంలో వర్షాలు కురిసినప్పుడు వరద నీటిని మళ్లించడంలో ఇదే కీలకం. కాలక్రమంలో మొళ్లపర్రు నుంచి కేపీపాలెం వరకు ఆక్రమణలకు గురై మెరక భూములుగా మారిపోయాయి. దాంతో బియ్యపుతిప్ప నుంచి కేపీపాలెం వరకు కేవలం అయిదు కిలోమీటర్లలోనే మత్స్యకారులు చేపల వేట సాగిస్తున్నారు. గత తెదేపా హయాంలో బియ్యపుతిప్ప నుంచి కేపీపాలెం బీచ్ రహదారి వరకు పదకొండున్నర కిలోమీటర్ల మేర నల్లిక్రీక్‌లో పూడిక తీసేందుకు రూ.19 కోట్ల నిధులు కేటాయించి పనులు ప్రారంభించింది. బియ్యపుతిప్ప నుంచి చినమైనవానిలంక వచ్చేసరికి ప్రభుత్వం మారడంతో పనులకు గ్రహణం పట్టింది.

నల్లిక్రీక్ పాపం గత ప్రభుత్వానిదే

మొదటికొచ్చాయి

గత వైకాపా ప్రభుత్వం ఆ పనులు నిలిపివేయడంతో మత్స్యకారుల సమస్యలు మళ్లీ మొదటికొచ్చాయి. నల్లిక్రీక్ పూడికతీతలో భాగంగా ప్రతిపాదించిన చినమైనవానిలంక వంతెన కూడా నిర్మాణానికి నోచుకోలేదు. ఎన్నో ఏళ్ల క్రితం శిథిలావస్థకు చేరుకున్న ఈ వంతెన మట్టిజారిపోయి కింద ఉన్న తూములు ధ్వంసమయ్యాయి. వాటిపైనే స్థానికులు ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నారు.

(c) eenadu

జిల్లా క్రీడల అభివృద్ధి అధికారిగా మోహన్‌దాస్

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా క్రీడల అభివృద్ధి అధికారిగా మోహన్‌దాస్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. పిల్లల్ని క్రీడల్లో బాగా ప్రోత్సహించాలని ఆమె ఆయనకు సూచించారు.

ఐసీఏఆర్ నుంచి నెక్కంటికి ఆహ్వానం



సుబ్బారావు

ఆచంట, న్యూస్‌టుడే: జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా భారత వ్యవసాయ పరిశోధన సంస్థ (ఐసీఏఆర్- దిల్లీ)లో నిర్వహించే వేడుకలకు ఆచంటకు చెందిన ఆదర్శ రైతు నెక్కంటి సుబ్బారావుకు ఆహ్వానం అందింది. వారోత్సవాల్లో భాగంగా డిసెంబరు 25, 26 తేదీల్లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొని వ్యవసాయ రంగంలో అనుభవాలు వివరించాల్సిందిగా ఐసీఏఆర్ సంయుక్త సంచాలకుడు రబీంద్ర పడారియా నుంచి ఆహ్వాన పత్రం అందినట్లు సుబ్బారావు శుక్రవారం తెలిపారు. వ్యవసాయ రంగంలో సేవలకు గుర్తింపుగా నెక్కంటి సుబ్బారావు గతంలో కృషిరత్న, కృషి సామ్రాట్, ధాన్ పండిట్ పురస్కారాలు అందుకున్నారు. ఆయన విదేశాల నుంచి మినీకిట్‌గా తీసుకుని వచ్చిన ఐఆర్- 64 వరి వంగడాన్ని అభివృద్ధి చేసి దేశమంతటా విస్తరించేలా ఆయన కృషి చేశారు.

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our BHIMAVARAM BRANCH

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
FT VV	40	2,00,000	80,00,000
FT Z	40	25,000	10,00,000
FT N	40	12,500	5,00,000
FT U	40	7,500	3,00,000
TT D	30	50,000	15,00,000
ST X	25	20,000	5,00,000

Please Contact Branch Manager **Mr. A. MADHAVA RAO, Manager** for further details.
Mobile No. 91549-87870, Landline: 08816-224967

LIC HFL — LIC HOUSING FINANCE LTD — with you, for your dream home

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఫ్లాట్ నెం.FF U3, 1వ అంతస్తు, కాశీరాజు కాంప్లెక్స్, ప్లాట్ నెం.11, 12, డి.నెం.7-222, జెపి రోడ్డు, తమ్మిరాజు నగర్, భీమవరం-534204. ఫోన్: 08816-255822

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడిన ప్రకటన

రుణగ్రహీతల పేర్లు మరియు ఆస్తుల వివరములు ఈ దిగువ ఇవ్వబడినవి. పలుమార్లు తెలియజేసినప్పటికీ దిగువ తెలిపిన విధంగా వారిచే బకాయి మొత్తాలు తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలమైనారు. తదనంతరం ఈ బకాయిలు RBI మార్గదర్శకాల ప్రకారం NPAగా వర్గీకరించబడినవి. అందువలన ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా దిగువ పేర్కొన బడిన బకాయి మొత్తంను తిరిగి చెల్లించమని రుణగ్రహీతలను కోరడమైనది. లేనిచో వారి బకాయి మొత్తాలు వసూలు చేసుకొనుటకు సంబంధిత రుణఖాతాలో తెలిపిన తనఖాపెట్టిన ఆస్తులపై SARFA&ESI చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద కార్య వ్యవహారాలు ప్రారంభించుట LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తప్పనిసరి అవుతుంది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: 1) శ్రీ వెంకట నారాయణ తుమ్మలపెంట (అప్లికెంట్ / ఋణగ్రహీత), తండ్రి: రామకోటయ్య, డి.నెం.17-3-5, 6/1, రెవెన్యూ వార్డు నెం.8, వార్డు నెం.26, బ్లాక్ నెం.17, గన్నబత్తులవారి స్ట్రీట్, మెయిన్ రోడ్డు, భీమవరం మునిసిపాలిటీ, ఆంధ్రప్రదేశ్-534203 **ఇక్కడ కూడా:** ఫ్లాట్ నెం.204, 2వ అంతస్తు, సత్యం అపార్ట్‌మెంట్స్, గన్నబత్తులవారి స్ట్రీట్, గాంధీనగర్, భీమవరం, ఆంధ్రప్రదేశ్-534201. **2) శ్రీమతి తుమ్మలపెంట కళ్యాణి (కో-అప్లికెంట్ / సహ-ఋణగ్రహీత), భర్త: టి.వి.నారాయణ,** డి.నెం.17-3-5, 6/1, రెవెన్యూ వార్డు నెం.8, వార్డు నెం.26, బ్లాక్ నెం.17, గన్నబత్తులవారి స్ట్రీట్, మెయిన్ రోడ్డు, భీమవరం మునిసిపాలిటీ, ఆంధ్రప్రదేశ్-534203 **ఇక్కడ కూడా:** ఫ్లాట్ నెం.204, 2వ అంతస్తు, సత్యం అపార్ట్‌మెంట్స్, గన్నబత్తులవారి స్ట్రీట్, గాంధీనగర్, భీమవరం, ఆంధ్రప్రదేశ్-534201. **డిమాండ్ నోటీసు తేది:** 10.10.2025; **లోన్ అకౌంట్ నెం.: 720400000154**, యన్‌పిఎ తేది: 09.01.2021; **బకాయి సొమ్ము: రూ.10,16,63,132.38 (అక్షరాల పది కోట్ల పదహారు లక్షల అరవై మూడు వేల నూట ముప్పై రెండు రూపాయలు మరియు ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే) + భవిష్య వడ్డీ + ది.11.10.2025 తేదీ నుండి చెల్లింపు రసీదు తేదీవరకు చెల్లించాల్సిన అన్ని ఇతర ఖర్చులు. ఆస్తి చిరునామా: 26-05-2012 తేదీగల విక్రయ దస్తావేజు నెం. 3397/2012 ప్రకారము ఆస్తి.** పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం సబ్ జిల్లా, భీమవరం మండలం, భీమవరం మునిసిపల్ ఏరియా, పాత వార్డు నెం.11, ప్రస్తుత వార్డు నెం.20, భీమవరం గ్రామకంఠ, ఆర్.యస్. నెం.415/1A, మునిసిపల్ అసెస్‌మెంట్ నెం. 1074003235, 1074003236, డోర్ నెం.17-3-5, 17-3-6/1 నందు 309.54 చ॥గ॥ లేదా సమానమైన 258.81 చ॥మీ॥ విస్తీర్ణముగల స్థలము రెసిడెన్షియల్ స్థిరాస్తికి సంబంధించిన యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** యస్.సర్వారాయుడు యొక్క గోడ; **దక్షిణం:** యస్.సర్వారాయుడు చేత అమ్మిన స్థలము; **పడమర:** మునిసిపల్ రోడ్డు; **ఉత్తరం:** శలా వెంకట్రావు గారు విక్రయించుకున్న గోడ కొంత, శలా వెంకటరత్నం వగైరాల మేడ స్థలం గోడ కొంత.

తేది: 31-10-2025, ప్రదేశం: భీమవరం — సం/- అధీకృత అధికారి, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

इंडियन बैंक — Indian Bank — इलाहाबाद ALLAHABAD

ఇండియన్ బ్యాంక్, భాస్కరరావుపేట బ్రాంచి
మూలలంక, భాస్కరరావుపేట, కలిదిండి మండలం, ఏలూరు జిల్లా-521344.

APPENDIX-IV-A [See Provision to rule 6(2), 8(6) & 8(9)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటిజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2), 8(6) & 8(9) తో చదువుకునే నిబంధన క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. బకాయి మొత్తము వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరచుకోబడిన బ్యాంక్ తనఖా / ఆధీనంలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా ఉంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతిపై విక్రయించబడునని ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకాన్ని మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత (లు)ను మరియు హామీదారు (లు)ను సూచించడమైనది. సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కి చెల్లించాల్సిన బకాయిలు, తదుపరి వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మరియు వాటిపై ఖర్చులతో పాటు ప్రతి ఖాతాకు చెల్లించాల్సిన మొత్తాన్ని రికవరీ చేయడానికి ఆధారం.

ఇ-వేలం తేదీ మరియు సమయం: 19-11-2025
ఉ. 11.00 గం.ల నుండి సా॥ 05.00 గం.ల వరకు

నోడల్ బ్యాంక్ అకౌంట్ నెం. మరియు అకౌంట్ పేరు : 6125500634, ఈ-ఆక్షన్ ఇ.యం.డి. అకౌంట్
బ్రాంచి పేరు మరియు ఐ.ఎఫ్.ఎస్.కోడ్ : ఇండియన్ బ్యాంక్, గాంధీనగర్, IFSC: IDIB000G001

ఆస్తులను మరియు సంబంధిత డాక్యుమెంట్స్‌ను తనిఖీ చేయు తేది మరియు సమయం:
03-11-2025 నుండి 18-11-2025 ఉ॥ 10.00 గం. నుండి సా॥ 4.00 గం. వరకు

టెండర్ ఫామ్ తో పాటు కె.వై.సి. డాక్యుమెంట్లు సమర్పించుటకు తేది మరియు సమయం:
01-11-2025 నుండి 18-11-2025 ఉ॥ 10.00 గం. నుండి రా॥ 7.00 గం. వరకు

ఇ.యం.డి. సొమ్మును గ్లోబల్ ఇ.యం.డి వాలెట్‌లో ట్రాన్స్‌ఫర్ చేయుటకు చివరి తేది: 19-11-2025

1 ఋణగ్రహీత/హామీదారు యొక్క పేరు మరియు చిరునామా: 1) శ్రీ అందె నెహ్రూ (నదుపాయాలు 1&2 లకు ఋణగ్రహీత & తనఖాదారు), తండ్రి: నరసింహమూర్తి, డి.నెం.2-34, రామాలయం దగ్గర, మూలలంక గ్రామము, కలిదిండి మండలం, ఏలూరు జిల్లా-521344. 2) శ్రీ అందె నరసింహమూర్తి (నదుపాయం 1 కి ఋణగ్రహీత), డి.నెం. 2-34, రామాలయం దగ్గర, మూలలంక గ్రామము, కలిదిండి మండలం, ఏలూరు జిల్లా-521344. 3) శ్రీమతి అందె మహాలక్ష్మి (నదుపాయం 1 కి ఋణగ్రహీత), భర్త: నరసింహమూర్తి, డి.నెం.2-34, రామాలయం దగ్గర, మూలలంక గ్రామము, కలిదిండి మండలం, ఏలూరు జిల్లా-521344. 4) శ్రీమతి అందె విజయకుమారి (నదుపాయం 1 కి ఋణగ్రహీత), భర్త: నెహ్రూ, డి.నెం.2-34, రామాలయం దగ్గర, మూలలంక గ్రామము, కలిదిండి మండలం, ఏలూరు జిల్లా-521344. 5) శ్రీ గొర్రెల లక్ష్మణరావు (నదుపాయం 1 కి హామీదారు & తనఖాదారు), తండ్రి: వెంకన్న, హెచ్.నెం.6-8, కొత్తపేట, రామాలయం దగ్గర, చిన అమిరం-534204, భీమవరం మండలం. 6) శ్రీ గద్దం దాసు (నదుపాయం 2 కి హామీదారు), తండ్రి: నరస్వతీ, డి.నెం. 3-114/1, మూల ఉప్పరగూడెం గ్రామము, కలిదిండి మండలం-521344, ఏలూరు జిల్లా. 7) శ్రీ జమాను బాలకృష్ణ (నదుపాయం 2 కి హామీదారు & తనఖాదారు), తండ్రి: అచ్చన్న, డి.నెం.8-6-18, బ్రాడీపేట, వార్డు-1, 4వ స్ట్రీట్, పాలకొల్లు-534260, పశ్చిమ గోదావరి జిల్లా.

బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తం: ది.31.10.2025 నాటికి రూ.88,31,730/- (అక్షరాల ఎనభై ఎనిమిది లక్షల ముప్పై ఒక్క వేల ఏడు వందల ముప్పై రూపాయలు) మరియు ది.01.11.2025 తేది నుండి తదుపరి వడ్డీ & ఖర్చు మరియు ఇతర ఛార్జీలు

సవివరమైన ఆస్తుల వివరాలు:

ఆస్తి నెం.1: పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, అనకోడేరు గ్రామము, సమీప డి.నెం.2-213, ఆర్.యస్.నెం.323, 326/1 నందు 375.66 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం.50 ఖాళీస్థలము స్థిరాస్తికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.55; **దక్షిణం:** ఉమ్మడి నడక మార్గము; **పడమర:** ఉమ్మడి నడక మార్గము; **ఉత్తరం:** కూరెళ్ళ పరశురామయ్య మరియు దాసరి సత్యం మరియు ఇతరుల యొక్క స్థలము.

రిజర్వు ధర:	స్వాధీనత రకం:	బిడ్ పెంపుదల:	ఆస్తి ఐడి నెం.	ఇ.యం.డి.:
రూ.10.11 లక్షలు	భౌతికంగా	రూ.10,000/-	IDIB 6487756311	రూ.1.00 లక్షలు

ఆస్తి నెం.2: పశ్చిమ గోదావరి జిల్లా, వీరవాసరం మండలం, పంజా వేమవరం గ్రామము, ఆర్.యస్.నెం.1/3 నందు య॥ 0.13 సెంట్లు లేదా 629.20 చ॥గ॥ విస్తీర్ణము గల ఖాళీస్థలము స్థిరాస్తికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** పంట బోదె; **దక్షిణం:** కౌరు రామన్న; **పడమర:** మన్నె వెంకట్రాయుడు; **ఉత్తరం:** పంట బోదె.

రిజర్వు ధర:	స్వాధీనత రకం:	బిడ్ పెంపుదల:	ఆస్తి ఐడి నెం.	ఇ.యం.డి.:
రూ.28.88 లక్షలు	భౌతికంగా	రూ.10,000/-	IDIB 6487756311A	రూ.2.89 లక్షలు

ఆస్తి నెం.3: ఏలూరు జిల్లా, కలిదిండి మండలం, మూల ఉప్పరగూడెం పంచాయతీ ఏరియా, పెదలంక గ్రామము, ఆర్.యస్.నెం.569/1 నందు య॥ 0.05 సెంట్లు లేదా 242 చ॥గ॥ విస్తీర్ణము గల ఖాళీస్థలము స్థిరాస్తికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** పంచాయతీ రోడ్డు; **దక్షిణం:** పంట బోదె; **పడమర:** బొమ్మిశెట్టి శివ పాండురంగారావు యొక్క స్థలము & ఇల్లు; **ఉత్తరం:** పోలమూరి రాఘవులు యొక్క స్థలము & ఇల్లు.

రిజర్వు ధర:	స్వాధీనత రకం:	బిడ్ పెంపుదల:	ఆస్తి ఐడి నెం.	ఇ.యం.డి.:
రూ.18.77 లక్షలు	భౌతికంగా	రూ.10,000/-	IDIB 6487756311B	రూ.1.88 లక్షలు

ఆస్తి నెం.4: పశ్చిమ గోదావరి జిల్లా, వీరవాసరం మండలం, పంజా వేమవరం గ్రామము, సమీప డి.నెం.1-170, ఆర్.యస్. నెం.1-2A-1, 1-2A-2, 1-2B నందు 266.20 చ॥గ॥ విస్తీర్ణము గల ఖాళీ ఇంటి స్థలము స్థిరాస్తికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** వట్టికూటి కోయదొర; **దక్షిణం:** 20 అ॥ ఉమ్మడి నడక మార్గము; **పడమర:** బండి జె.కేశవరావు స్థలము; **ఉత్తరం:** పంట బోదె.

రిజర్వు ధర:	స్వాధీనత రకం:	బిడ్ పెంపుదల:	ఆస్తి ఐడి నెం.	ఇ.యం.డి.:
రూ.20.37 లక్షలు	భౌతికంగా	రూ.10,000/-	IDIB 6487756311C	రూ.2.04 లక్షలు

ఆస్తి నెం.5: పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు, బ్రాడీపేట, ప్రస్తుత డి.నెం.8-6-18, అసెస్‌మెంట్ నెం. 3093, ఆర్.యస్. నెం.210 నందు 63.70 చ॥గ॥ విస్తీర్ణము గల స్థలము మరియు అందులో గ్రౌండ్, ఫస్ట్ మరియు సెకండ్ ఫ్లోర్స్ కలిగిన ఆర్‌సిసి భవనము స్థిరాస్తికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** నరసింహమూర్తి యొక్క స్థలము; **దక్షిణం:** రాజా వీధి; **పడమర:** జమాను బాలకృష్ణ యొక్క ఇల్లు; **ఉత్తరం:** జమాను బాలకృష్ణ యొక్క స్థలము.

రిజర్వు ధర:	స్వాధీనత రకం:	బిడ్ పెంపుదల:	ఆస్తి ఐడి నెం.	ఇ.యం.డి.:
రూ.41.83 లక్షలు	సింబాలిక్	రూ.10,000/-	IDIB 6487756311D	రూ.4.18 లక్షలు

బిడ్డర్లు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్** వెబ్‌సైట్ **(https://baanknet.com)** ను సదర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి **PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్** హెల్ప్‌డెస్క్ నెంబర్ 8291220220, **email ID: support.baanknet@psballiance.com** కు మరియు సర్వీస్ ప్రొవైడర్స్ హెల్ప్‌డెస్క్‌లో లభించే ఇతర హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ చేయండి **PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్‌తో** రిజిస్ట్రేషన్ స్థితి కోసం మరియు EMD స్థితి కోసం దయచేసి **support.baanknet@psballiance.com** ను సంప్రదించండి. ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతులకోసం దయచేసి **https://baanknet.com** ను సందర్శించండి. ఈ పోర్టల్‌కు సంబంధించిన స్పష్టీకరణల కోసం, దయచేసి హెల్ప్‌లైన్ నెంబర్ 8291220220ను సంప్రదించండి. **https://baanknet.com** వెబ్‌సైట్స్‌లో ఆస్తి కోసం పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు శోధించవలసినదిగా సలహా ఇవ్వడమైనది.

తేది: 31.10.2025, ప్రదేశం: భాస్కరరావుపేట — సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

? **సమస్య:** 1318 రకం సాగు చేశా. ఈనిక దశ దాటి పది రోజులైంది. తుపాను గాలులకు చేను పడిపోయింది. నష్ట నివారణ చర్యలు సూచించండి.
- ఎన్.సత్యనారాయణ, నత్తారామేశ్వరం, భూషణ్, పోడూరు

» **సమాధానం:** ఈనిక దశ దాటిన తర్వాత చేను పడిపోయినా గింజ తోడుకుంటుంది. వీలైనంత త్వరగా దుబ్బులను పైకిలేపి నిలగట్టాలి. మాగుడు, మానిపండు తెగుళ్ల వ్యాప్తి చెందే అవకాశాలు ఎక్కువ. వీటి నివారణకు లీటరు నీటికి 1.0 మి.లీ ప్రొపికొనజోల్ కలిపి పిచికారీ చేయాలి.

? వర్షాల తగ్గిన తర్వాత చేలను బాక్టీరియా ఎండాకు తెగులు ఆశించింది.
- బాబు, పశ్చిమగోదావరి, రాజు, ఏలూరు జిల్లా

» పొలం గట్లపై కలుపు, పిచ్చిమొక్కలు తొలగించాలి. ఈ తెగులు నివారణకు సరైన మందులు అందుబాటులో లేవు. కొంత మేర తగ్గించడానికి లీటరు నీటికి 1.0 గ్రాముల స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్, టెట్రాసైక్లిన్ హైడ్రోక్లోరైడ్, 2.0 గ్రాముల కాపర్ హైడ్రాక్సైడ్ 53.8 డీఎఫ్ కలిపి పిచికారీ చేయాలి.

? ఆలస్యంగా నాట్లు వేశాం. చేను పిలకలు కట్టే దశలో ఉండి ముంపునకు గురైంది. నష్ట నివారణ చర్యలు తెలియజేయండి.
- రాజు, పాలమూరు, మూర్తి, పెదపాడు

» ముంపు నీటిని బయటకు మళ్లించాక పైపాటుగా ఎకరాకు 20 కిలోల యూరియా, 20 కిలోల పోటాష్ బూస్టర్ డోస్‌గా వేయాలి. మొక్కలు కోలుకున్న తర్వాత తెగుళ్లు రాకుండా లీటరు నీటికి ఒక గ్రాము కార్బన్‌డిజం కలిపి పిచికారీ చేయాలి.

? 3626 రకం వరి సాగు చేశా. పంట పూత దశలో ఉంది. తుపాను నేపథ్యంలో ఎలాంటి చర్యలు చేపట్టాలి. **- శంకర్, భీమవరం**

» పూత దశలో వర్షం కురిస్తే మానుపండు తెగులు ఆశించే అవకాశం ఉంది. లీటరు నీటికి 1.0 మి.లీ ప్రొపికొనజోల్ కలిపి పిచికారీ చేయాలి.

? ధాన్యం నిల్వ చేసే గోదాముల్లో ఎలుకల తాకిడి ఎక్కువగా ఉంది.
- రాజారావు, అత్తిలి

» గోదాము లోపల, బయటి భాగాలను ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలి. తాత్కాలిక మెట్లను మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి. బ్రొమోడయోలిన్ ఎర మందుతో ఎలుకలను నివారించవచ్చు.

ఒరిగిన చేలలో సస్యరక్షణే కీలకం

● వీలైనంత త్వరగా చేపడితే మేలు ● 'ఈనాడు' ఫోన్ ఇన్‌లో శాస్త్రవేత్తల సూచనలు

మార్టేరు, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో నేలకొరిగిన వరి చేలలో వీలైనంత త్వరగా సస్యరక్షణ చర్యలు చేపడితే నష్టాన్ని నివారించుకోవచ్చని మార్టేరులోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. భారీ వర్షాలకు వివిధ దశల్లో ఉన్న వరి చేలు దెబ్బతిన్న నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై 'ఈనాడు' ఆధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలతో శుక్రవారం నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమానికి రైతుల నుంచి విశేష స్పందన వచ్చింది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో రైతులు పలు సమస్యలను శాస్త్రవేత్తల దృష్టికి తీసుకురాగా వారు పరిష్కార మార్గాలు చూపేలా సూచనలు, సలహాలు ఇచ్చారు. పరిశోధన స్థానం సహ సంచాలకుడు(ఏడీఆర్) టి.శ్రీనివాస్‌తో పాటు వివిధ విభాగాల శాస్త్రవేత్తలు వై.సునీత, ఎ.ఆనంద్‌కుమార్, ఎన్.శ్రీనివాసరావు, సీహెచ్ శ్రీనివాస్, దయాకర్, పీవీ రమేశ్‌బాబు, వి.రోజా, ఎంవీ కృష్ణాజీ పాల్గొన్నారు.

ఈనాడు మీతోడు

కార్యక్రమంలో ఏడీఆర్, శాస్త్రవేత్తలు

? చేను గింజ గట్టిపడే దశలో తుపాను ప్రభావంతో నేలకొరిగింది. దిగుబడిపై ప్రభావం ఉంటుందా?
- ఆనందరావు, ఏలూరు జిల్లా, రాము, పశ్చిమగోదావరి

» చేను పడిపోకపోతే నష్టం తక్కువగా ఉంటుంది. పైరు మునిగి మొలక వచ్చే అవకాశం ఉంటే 5 శాతం ఉప్పు ద్రావణం పిచికారీ చేయాలి.

? వర్షాల ప్రభావంతో 1318 రకంలో కంకులు నల్లగా మారుతున్నాయి. నివారణకు మందులు సూచించండి.
- పీవీఎస్ గోపాలకృష్ణంరాజు, యండగండి, కోట సత్యనారాయణ, యలమంచిలి

» పంట పూత, పాలు పోసుకునే, గింజ గట్టిపడే దశలో రెండు మూడు రోజుల పాటు వర్షాలు కురిస్తే వివిధ రకాల శిలీంద్రాలు ఆశించి గింజలపై మచ్చలు ఏర్పడతాయి. నివారణకు లీటరు నీటికి 1.0 మి.లీ ప్రొపికొనజోల్ కలిపి పిచికారీ చేయాలి.

పటేల్ స్ఫూర్తితో ముందుకెళ్దాం : కలెక్టర్

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: దేశ సమగ్రతకు కృషి చేసి అఖండ భారతావని నిర్మాణంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ప్రతి పౌరుడు జాతీయ సమైక్యత కోసం నిలబడాలని యువతకు పిలుపునిచ్చారు. అదేవిధంగా దేశ ఐక్యతకు సమగ్రతకు భంగం కలిగించే శక్తులను తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో విష్ణు విద్యా సంస్థల ప్రాంగణం నుంచి బైపాస్‌రోడ్డులోని డాక్టర్ బీవీరాజు విగ్రహం వరకు సమైక్యతా పరుగులో కలెక్టర్, అధికారులు, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గుజరాత్‌లోని కెవాడియాలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి ఏక్తా దివస్ కవాతులో ఆంధ్రప్రదేశ్ పోలీసు బృందానికి నరసాపురం డీఎస్పీ శ్రీవేద అరవింద నేతృత్వం వహించడం అభినందనీయమన్నారు. సమాజంలో శాంతి స్థాపనకు పోలీసులు కృషిని ప్రశంసించారు. ఎస్పీ అద్నాన్ నయిం అస్మి మాట్లాడుతూ అక్టోబరు 21 నుంచి 31వ తేదీ వరకు జరిగిన పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు గురించి వివరించారు. వ్యాసరచన, వక్తృత్వం తదితర పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అదనపు ఎస్పీ వి.భీమారావు, డీఎస్పీలు ఎం.వి.వి సత్యనారాయణ, ఆర్.జి జయసూర్య, సీఐలు తదితరులు పాల్గొన్నారు.

శివం.. జ్యోతి స్వరూపం!

ఆచంట క్షేత్రంలో ఆధ్యాత్మిక వైభవం

ఆచంట, న్యూస్‌టుడే: పశ్చిమలో ప్రసిద్ధ శైవక్షేత్రాల్లో ఒకటైన ఆచంట ఉమా రామేశ్వరస్వామి ఆలయం కార్తికమాసంలో ఆధ్యాత్మిక వైభవంతో అలరారుతోంది. కాశీ, శ్రీశైలం క్షేత్రాల తరహాలో ఇక్కడ కార్తిక పౌర్ణమి రోజున 'కృత్తిక నక్షత్ర హోమ సహిత అఖండ జ్యోతిని వెలిగిస్తారు. ఇది సంక్రాంతి వరకు నిరంతరాయంగా వెలుగుతూనే ఉంటుంది. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు తరలివచ్చి అఖండ జ్యోతిని దర్శించుకొని ఆవునెయ్యి సమర్పిస్తారు. క్షీరాబ్ది ద్వాదశి రోజున (ఈ ఏడాది నవంబరు 2వ తేదీ) ఉదయం గ్రామోత్సవం, రాత్రి రామగుండం చెరువులో తెప్పోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తారు.

ఉమారామేశ్వర స్వామి

కార్తికం.. దర్శనీయం

స్వయంభువుగా.. స్థల పురాణం ప్రకారం పూర్వం ఈ ప్రాంతాన్ని మార్కండేయపురంగా పిలిచేవారు. శాపగ్రస్తులైన ముని దంపతులు వేర్వేరు ప్రాంతాల్లో ఒడయనంబి, పరమనాచిలుగా జన్మిస్తారు. శాపవిమోచన అనంతరం వీరు తీర్థయాత్రలు చేస్తూ ఈ ప్రాంతానికి చేరుకుంటారు. మహా శివరాత్రి రోజున వీరు సుఖనిద్రకు లోనవుతారు. కొద్దిసేపటికి ఒడయనంబి హఠాత్తుగా మేల్కొని పరమనాచి స్తనాన్ని శివలింగంగా భావించి పూజించగా శివుడు ప్రత్యక్షమై వారిని అనుగ్రహిస్తారు. స్తనాగ్రభాగం నుంచి స్వామి ఉద్భవించడంతో ఈ ప్రాంతం ఆచంటేశ్వర క్షేత్రంగా మారింది.

ఇలా చేరుకోవచ్చు.. తాడేపల్లిగూడెం నుంచి ప్రతి గంటకు ఆర్టీసీ బస్సులు ఉన్నాయి. పాలకొల్లు, భీమవరం పట్టణాల నుంచి రోడ్డు మార్గం ఉంది. రాజమహేంద్రవరం వైపు నుంచి వచ్చేవారు సిద్ధాంతం మీదుగా ఇక్కడికి చేరుకోవచ్చు.

ఈత క్రీడాకారుల ఎంపికలు రేపు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: స్థానిక ఎస్ఎస్ఆర్ మైదానం సమీప బిశ్వనాథ భర్తియా ఈత కొలనులో ఆదివారం ఉమ్మడి జిల్లా జూనియర్ స్థాయి ఈత పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా స్విమ్మింగ్ సంఘ అధ్యక్ష కార్యదర్శులు ఎం.శ్రీనివాసరావు ఐ.మల్లికార్జున్ తెలిపారు. సబ్ జూనియర్, జూనియర్ విభాగాల్లో బాలబాలికల ఎంపికలుంటాయని చెప్పారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో ఎంపికైన వారు ఈ నెల 22, 23 తేదీల్లో విశాఖ వేదికగా నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఔత్సాహికులు 94403 37313 నంబరును సంప్రదించాలని వారు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అభయారణ్యంలో సిబ్బందికి సూచనలు చేస్తున్న సీసీఎఫ్

పర్యాటకుల సందర్శనకు వీలుగా రోడ్డు అభివృద్ధి

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం మండలం కొరుటూరు వద్ద నిర్మించిన కాటేజీలకు పర్యాటకులు వచ్చే విధంగా దాసన్ రోడ్డుకు మరమ్మతులు చేయించాలని రాజమహేంద్రవరం అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ బీఎన్ఎం మూర్తి సూచించారు. ఏలూరు జిల్లా అటవీశాఖాధికారి సతీష్‌రెడ్డితో కలిసి శుక్రవారం అటవీ శాఖ బోటుపై కొరుటూరు వెళ్లారు. అక్కడ నిర్మించిన కాటేజీలను, పర్యాటకుల కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. కాటేజీలకు రోడ్డు మార్గంలో వచ్చే వారి కోసం దెబ్బతిన్న రహదారిని బాగు చేయించాలన్నారు. అనంతరం పాపికొండల జాతీయ పార్కులో పర్యటించి వన్య ప్రాణుల సంరక్షణతోపాటు వాటి కోసం అధిక విస్తీర్ణంలో గడ్డి భూముల అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట సబ్ డీఎఫ్‌వో వెంకటసుబ్బయ్య, పోలవరం అటవీశాఖాధికారి ఎస్కే వలీ తదితరులు పాల్గొన్నారు.

అందెల రవం.. అదిరే అభినయం..

కూచిపూడిలో రాణిస్తున్న యువతులు

తణుకు, న్యూస్‌టుడే: పాశ్చాత్య పోకడల్లోనూ కూచిపూడి వన్నె తరగడం లేదు. చదువుకుంటూనే ఈ శాస్త్రీయ నృత్యంపై ఉన్న ఆసక్తితో గజ్జకట్టి అద్భుత ప్రదర్శనతో ఔరా అనిపిస్తున్నారు తణుకుకు చెందిన కొందరు యువతులు. పట్టణంలోని అంబికా డాన్స్ అకాడమీలో గురువులు అంబికా, శిరీషల వద్ద సాధన చేస్తూ కూచిపూడి రాణిస్తున్నారు. అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర స్థాయి ప్రదర్శనలకు హాజరవుతూ పతకాల పంట పండిస్తున్నారు. ఇటీవల కూచిపూడి డిప్లొమో ప్రథమ, ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన వారి మనసులోని మాటలపై కథనం..

ప్రఖ్యాత నృత్యకారిణి.. నృత్యంపై ఆసక్తితో పదకొండు సంవత్సరాల నుంచి కూచిపూడి నేర్చుకుంటున్నా. కళా సరస్వతి, నాట్య కళా రత్న అవార్డులతో పాటు వైజాగ్, విజయవాడ, హైదరాబాద్ భోపాల్ వంటి నగరాల్లో ప్రదర్శనలు చేశాను. టీవీ షోలతో పాటు అనేక అవార్డులు, రికార్డులు సొంతం చేసుకున్నాను. ఇంజినీరింగ్ రెండో ఏడాది చదువుతున్నా. ప్రఖ్యాత కూచిపూడి నృత్యకారిణిగా అవ్వాలనేది లక్ష్యం. **- సుదర్శిని**

ప్రొఫెషనల్ డ్యాన్సర్.. అమ్మ నాన్నల ప్రోత్సాహంతో తొమ్మిదేళ్లగా కూచిపూడి నేర్చుకుంటున్నా. దీంతో పాటు జానపద, ఫోక్ ఫ్యూజన్, రింగ్ డ్యాన్స్‌లోనూ పట్టు సాధించా. తానా బతుకమ్మ, సౌతాఫ్రికా తానా వంటి అంతర్జాతీయ వేడుకలతో పాటు దిల్లీ, కోయంబత్తూరు, గోవా, భూపాల్, హైదరాబాద్, వైజాగ్ నగరాల్లో ప్రదర్శనలు ఇచ్చాను. కళా సరస్వతి, ఏషియన్ అవార్డ్ ఆఫ్ ఎక్సలెన్సీ, నాట్య కళారత్న అవార్డులతో పాటు కల్చరల్ టాలెంట్ రికార్డు, భారత్ ఎక్సలెన్సీ బుక్ ఆఫ్ రికార్డుల్లో స్థానం సంపాదించా. బీఎస్సీ కంప్యూటర్స్ చదువుతున్నా. బ్యాంక్ ఉద్యోగిగా స్థిరపడటంతో పాటు ప్రొఫెషనల్ డ్యాన్సర్‌గా గుర్తింపు పొందాలన్నది నా కళ. **- శ్రీవైష్ణవి దేవి**

మంచి నర్తకిగా.. అమ్మ శ్రీవిద్య ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం చేస్తున్నారు. అమ్మమ్మ ప్రోత్సాహంతో పదేళ్లుగా కూచిపూడి నేర్చుకుంటున్నాను. నాట్య యశస్వి, నర్తనబాల, కళా సరస్వతి, అభినేత్రి అవార్డులతో పాటు 2018లో భారత్ బుక్ ఆఫ్ రికార్డ్స్, 2021లో టాలెంట్ ఐకాన్ అవార్డు, 2022లో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించాను. దేశ, విదేశాల్లో ప్రదర్శనలతో మంచి నర్తకిగా గుర్తింపు పొందాలి. బీఎస్సీ మైక్రోబయాలజీ రెండో ఏడాది చదువుతున్నా. **- కృష్ణ మృణాళిని దేవి**

చిట్టవరంలో విషాద ఛాయలు

సినీ గాయకుడు రాజు మృతికి ప్రముఖుల సంతాపం

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం మండలం చిట్టవరం గ్రామానికి చెందిన సినీ గాయకుడు గోగులమండ రాజు (43) శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో గుండెపోటుతో మృతి చెందారు. సామాన్య కుటుంబానికి చెందిన రాజు చిన్ననాటి నుంచి సినీ పాటలు పాడుతూ గాయకుడిగా గుర్తింపు పొందారు. తరువాత సినీ రంగ ప్రవేశం చేశారు. హీరో వెంకటేశ్ నటించిన 'లక్ష్మీ' సినిమాలో 'తార తళుకు తార' పాటతో రాజు పాపులర్ అయ్యారు. 'ఈటీవీ పాడుతా తీయగా' కార్యక్రమంలో పాల్గొని ప్రముఖ సినీ గాయకుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యంతో పాటు పలు పురస్కారాలు అందుకున్నారు. రాజుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన ఆకస్మిక మృతితో స్వగ్రామమైన చిట్టవరంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎమ్మెల్యేలు ముదునూరి ప్రసాదరాజు, బండారు మాధవనాయుడు, కొత్తపల్లి జానకీరామ్, చిట్టవరం సర్పంచి తాడి లక్ష్మణరావు, పలువురు నాయకులు ఆయన మృతికి సంతాపం తెలిపారు. శనివారం ఉదయం అంత్యక్రియలు జరుగుతాయని ఆయన సోదరుడు సురేశ్ తెలిపారు.

వ్యాధి సోకిన గొర్రెల మాంసం విక్రయాలపై కేసు

అత్తిలి (గ్రామీణ), న్యూస్‌టుడే: వ్యాధి సోకిన, మృతి చెందిన గొర్రెల మాంసం విక్రయిస్తున్నారనే ఆరోపణపై అత్తిలికి చెందిన కావలి కిశోర్ వంటుగా అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై ప్రేమరాజు శుక్రవారం తెలిపారు. అత్తిలి కోళ్లఫారాల రోడ్డులో గొర్రెలను కొస్తున్నారని గ్రామ పంచాయతీ కార్యదర్శి జి.బాపూజీ ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

మహిళలను తొంగి చూసిన ఆకతాయి

దేహశుద్ధి చేసిన ఆలయ సెక్యూరిటీ సిబ్బంది

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి క్షేత్రంలో స్నానాల గదుల్లో మహిళా భక్తులు దుస్తులు మార్చుకుంటుండగా గోడ వెంటిలేటర్ నుంచి తొంగి చూస్తున్న ఓ ఆకతాయిని దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది పట్టుకుని దేహశుద్ధి చేశారు. అనంతరం అతడిని తీసుకెళ్లి పోలీసులకు అప్పగించారు. విజయనగరం జిల్లా తెర్లాం మండలం పెరుమాలికి చెందిన మైలపల్లి పైడిరాజు గత కొన్ని రోజులుగా శ్రీవారి క్షేత్రం వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్నాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం ఆతడు ఈ దుశ్చర్యకు పాల్పడ్డాడు. దేవస్థానం చీఫ్ సెక్యూరిటీ అధికారి వైదేహీశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధీర్ తెలిపారు.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎం కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్ట్రీట్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

బాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
[illegible]

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

TO LET

COMMERCIAL
ఏలూరు R.R. పేట మెయిన్ రోడ్‌లో ... షాపు అద్దెకు కలదు. ✆ 98485 50449.

REAL ESTATE

HOUSE FOR SALE
ఏలూరు కొత్తపేట ... RCC బిల్డింగ్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 81850 62325.

LAND FOR SALE
తణుకు, ... ✆ 94403 37231, 90145 26077

PLOT FOR SALE
ఏలూరు ... 98858 97799.

PROPERTY FOR SALE
Urgent Sale Brand New 4 Star FC Hotel 27 Cr Tourism Hotspot Alleppey Kerala. ✆ 7034608000, 9848252330.

రామ్‌రాజ్ కాటన్ షోరూమ్, భీమవరం నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్, బాయ్స్ కావలెను. ... Age: 18 to 35. Ph: 99635 34374.

రామకృష్ణ గ్రూప్ Hyd. ... 16-18K ✆ 9704051122, 9010680011.

JOBS
Wanted Primary Teachers Salary 10k. High School Teachers all Subjects. Salary 15k. Q: B.Ed/P.G. ✆ 83097 09043, Veeravasaram.

Immediate openings for Customer Service Executive & Branch Manager Positions in Cherukuri Group, Located in Eluru, Tanuku, Guntur & Vijayawada. Qual: Min Inter. ✆ 9885206666, E-mail: hr@cherukurigroup.org

... ✆ 9642223242

హైదరాబాద్ హాస్టల్‌లో ... ✆ 89775 47749.

గమనిక
[illegible]

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర: ... 5.80 ... 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతిపెద్దం — CLASSIFIEDS

భీమవరం
• భీమవరం • ఉండి

సాధనతో గెలుపు బాట
సాఫ్ట్ టెన్నిస్, స్క్వాష్ క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

ఆకివీడు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు వివిధ క్రీడల్లో దూసుకెళ్తున్నారు. దీనికి నిదర్శనమే ఆకివీడు మండలం పెదకాపవరం ఉన్నత పాఠశాల విద్యార్థులు. సాఫ్ట్ టెన్నిస్, స్క్వాష్ క్రీడల్లో వివిధ స్థాయిల్లో సత్తా చాటుతున్నారు. గత నెల 21న లింగపాలెం మండలం కలరాయనగూడెం ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా పోటీల్లో పాల్గొన్న ఐదుగురు నవంబరు 11 నుంచి 13 వరకు శ్రీకాకుళం, కాకినాడ జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్ర పోటీలకు ఎంపికైన వారి అభిప్రాయాలపై కథనం..

చిన్నప్పటి నుంచి..

చిన్నప్పటి నుంచి క్రీడాకారిణి కావాలని కోరిక. ఇప్పుడు కల నెరవేరింది. రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో మెడల్ సాధించాలనేది లక్ష్యం. - నాగశ్రీ, 8వ తరగతి

ఆటలంటే ఇష్టం..

ఆటలంటే మాటలు కాదని, ఎంతో పట్టుదల, ఓర్పు ఉండాలి. మంచి శిక్షణ నన్ను రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యేలా చేసింది. ఆటలంటే ఎంతో ఇష్టం. - కీర్తన, 9వ తరగతి

ఉత్సాహంగా..

చురుకుదనం, శరీర దృఢత్వం ఆసక్తి ఉంటేనే ఆటల్లో రాణించగలం. క్రీడలపై ఉన్న ఆసక్తిని వ్యాయామోపాధ్యాయులు గుర్తించి ప్రోత్సహించారు. పతకాలు సాధిస్తా. - వెన్నెల, 8వ తరగతి

మరింత నమ్మకం..

తొలుత భయంగా ఉండేది. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో క్రమం తప్పకుండా సాధన చేయడంతో మండలం, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఎంపిక కావడంతో నమ్మకం పెరిగింది. - కృతిక, 8వ తరగతి

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం: 80085 74471	10 AM to 1 PM
భీమవరం మండలం: 80085 74533	వీరవాసరం: 80085 74475
పాలకోడేరు: 80085 74467	ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525	కాళ్ల: 94401 04042

ఉండి, న్యూస్‌టుడే: ? యనమదుర్రు డ్రెయిన్ గట్టుపై యండగండి వంతెన వద్ద వ్యర్థాలు వేస్తుండటంతో డ్రెయిన్ పరిధి తగ్గిపోతోంది. - సత్యనారాయణ
✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - ప్రసాదరాజు, జలవనరులశాఖ ఏఈ

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: ? లోసరి పంచాయతీ బ్రిడ్జిపాలెం మలుపు ప్రమాదాలకు నిలయంగా మారింది. - ముత్యాలరాజు
✔ మలుపు వద్ద ఐరన్‌పైపులు సూచికలు ఏర్పాటు చేస్తాం. - రాజశేఖర్, ర.భ.శాఖ ఏఈ

4న మండలస్థాయి చెకుముకి పోటీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల, పట్టణస్థాయి చెకుముకి పోటీలు ఈ నెల 4న జరుగుతాయని చెకుముకి జిల్లా కన్వీనర్ వెంకన్నబాబు ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల స్థాయిలో 8, 9, 10 తరగతుల్లో ప్రథమస్థానం సాధించిన విద్యార్థులు మండల, పట్టణ కేంద్రాల్లో జరిగే ఈ పోటీల్లో పాల్గొనాలన్నారు.

అభివృద్ధి పనులకు నేడు ప్రారంభోత్సవాలు

ఉండి, న్యూస్‌టుడే: చినపుల్లేరులో నూతనంగా నిర్మించిన మైక్రో ఫిల్టరు ఉపసభాపతి రఘు రామకృష్ణరాజు శనివారం ఉదయం 11:30 గంటలకు ప్రారంభిస్తారని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి. దాంతో పాటు గ్రామంలో నిర్మించిన సీసీ రహదారులు, తాడి చెరువు అభివృద్ధి, పశువుల రేవులను ప్రారంభిస్తారని వివరించారు.

ప్రజా సమస్యలు పట్టించుకోండి

ఆకివీడు, న్యూస్‌టుడే: తాగునీరు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం తదితర సమస్యలు పరిష్కరించడంలో జాప్యంపై పలువురు కౌన్సిలర్లు కమిషనర్ కృష్ణమోహన్‌ను ప్రశ్నించారు. శుక్రవారం ఛైర్‌పర్సన్ జామి హైమావతి అధ్యక్షతన పాలకవర్గ సభ్యుల సాధారణ సమావేశాన్ని నగర పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా తాగు నీరు సరఫరా చేయలేకపోతున్నామన్నారు. ఈ అంశంపై కమిషనర్, కౌన్సిలర్ నిమ్మల నాగుకు మధ్య వాగ్వాదం నెలకొంది. ప్రజాప్రతినిధులకు ఏం విలువ ఉంటుందని వైకాపా కౌన్సిలర్లు పడాల శ్రీనివాసరెడ్డి, పుప్పాల పండు, అప్పారావు తదితర పాలకవర్గ సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. మొంథా తుపాను కారణంగా వార్డులో చేపట్టిన కార్యక్రమాలకు ఆయా వార్డుల వైకాపా కౌన్సిలర్లను సమాచారం లేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీధి దీపాలు వేయడానికి ఏర్పాటు చేశామని, దశలవారీగా అన్ని సమస్యలు పరిష్కరిస్తున్నామని కమిషనర్ సభ్యులకు సమాధానం చెప్పారు. అనంతరం ఎజెండాలోని అంశాలపై చర్చించారు. సమావేశంలో మేనేజర్ వెంకటేశ్వరరావు తదితర అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కమిషనర్ కృష్ణమోహన్‌ను ప్రశ్నిస్తున్న కౌన్సిలర్ నాగు

మా దారి మాదే అంటే ఎలా?

వీరవాసరం, పాలకోడేరు, న్యూస్‌టుడే: సుదీర్ఘకాలం అభివృద్ధికి నోచుకోని కాలనీలు, వీధులు ఇప్పటికైనా అభివృద్ధి చెందుతాయని ఆశించిన ప్రజలకు నిరాశే ఎదురవుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామ పంచాయతీలకు పుష్కలంగా నిధులు సమకూరాయి. పల్లె పండగ పేరుతో ఉపాధి హామీ మెటీరియల్ కాంపొనెంట్ నిధులు, ఆర్థిక సంఘం నిధులు రెండు సార్లు జమయ్యాయి. వచ్చిన నిధులను కొందరు సర్పంచులు తమకు అనుకూల ప్రాంతాల్లో మాత్రమే ఖర్చు చేసి మిగిలిన ప్రాంతాలను విస్మరిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో నిబంధనలు తుంగలో తొక్కి సిమెంటు రహదారులపై మళ్లీ సిమెంటు రహదారులు నిర్మించేందుకు పంచాయతీల్లో తీర్మానాలు చేస్తున్నారు. ప్రశ్నించాల్సిన కార్యదర్శులు వాటిని పంచాయతీ రాజ్ శాఖ అధికారులకు పంపగా... పట్టించుకోని వారు సాంకేతిక అనుమతులు ఇస్తున్నారు.

రెండు నియోజకవర్గాల్లో
గ్రామాలు 117
జనాభా 3.45 లక్షలు

➡ ఇది వీరవాసరం 1వ వార్డులోని అంతంత మాత్రపు రహదారి. గ్రామ పంచాయతీ ఏర్పడినప్పటి నుంచి ఈ రహదారికి పంచాయతీ ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. ఇటీవల గ్రామంలోని పలు వార్డుల్లో సిమెంటు రహదారులపై మళ్లీ సిమెంటు రహదారులు నిర్మించారు. మరికొన్నిచోట్ల నిర్మాణాలకు సాంకేతిక అనుమతులిచ్చారు.

➡ ఇది నందమూరుగరువులోని అడ్డగర్లవారి వీధి. రెండు దశాబ్దాలుగా దయనీయంగా ఉంది. పంచాయతీలో నిధులున్నా దీని అభివృద్ధి చేయడానికి పాలకులు ముందుకు రావడంలేదు.

కొన్ని రోడ్ల అభివృద్ధిపై పూర్తి ఉదాసీనం

ఇదీ పరిస్థితి.. ఈ రెండు నియోజకవర్గాల్లోని మొగల్లు, వేండ్ర, గొల్లలకోడేరు, వీరవాసరం, ఉత్తరపాలెం, మత్స్యపురి తదితర గ్రామాల్లో రూ.లక్షలు ఖర్చు చేసి మళ్లీ రహదారుల నిర్మాణం చేశారు. ఆయా గ్రామాల్లోని శివారు ప్రాంతాల్లో ఇప్పటికీ ఎటువంటి అభివృద్ధికి నోచుకోని వీధులు, రహదారులు చాలానే ఉన్నాయి. వీరవాసరం ఎంపీడీవో వైభవతి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనులను నిబంధనలు అనుసరించి మాత్రమే చేయాలన్నారు. పంచాయతీ పాలకవర్గాలు చేసే తీర్మానాలను సాంకేతిక ఇబ్బందులు ఉంటే వాటిని కార్యదర్శులు తిరస్కరించవచ్చన్నారు.

భజే వాయు పుత్రం.. శ్రీఆంజనేయం

ఉండి, న్యూస్‌టుడే: ఉండి బాలాజీరావుపేటలోని 165 జాతీయ రహదారిలో అభయాంజనేయస్వామి(పెద్ద విగ్రహం) వార్షిక మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రాంగణం, రహదారికి ఇరువైపులా విద్యుత్తు దీపాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. స్వామివారికి శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఏడో తేదీ వరకూ ఉత్సవాలు జరుగుతాయని ఆలయ కమిటీ తెలిపింది. కార్తిక మాసం పురస్కరించుకుని స్వామివారికి నిర్వహించే తమలపాకు, సింధూర పూజల్లో పాల్గొనే భక్తులు తమ సభ్యులను ముందుగా సంప్రదించాలని విజ్ఞప్తి చేసింది.

సోమేశ్వరునికి మహా రుద్రాభిషేకం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పంచారామక్షేత్రం గునుపూడి సోమేశ్వరజనార్దనస్వామి ఆలయంలో కార్తిక మాసం శుక్రవారం సందర్భంగా సోమేశ్వరస్వామికి విశేష పూజలు చేశారు. ఉదయం స్వామివారికి మహా రుద్రాభిషేకం అనంతరం లక్ష బిల్వార్చన, అమ్మవారికి లక్ష కుంకుమార్చన సేవలు భక్తుల సహకారంతో నిర్వహించారు. రాత్రి ఆలయ కల్యాణ మండపంలో వివిధ రంగులతో 365 దీపాలతో జ్యోతిర్లింగార్చన, దత్త హోమం అభిషేక మండపం శ్రీనివాస్, అర్చక బృందం చేశారు.

భీమేశ్వరుడికి పూజలు

పాలకోడేరు, న్యూస్‌టుడే: కార్తిక మాసం సందర్భంగా వేండ్రలోని భద్రకాళీ సమేత భీమేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుడు నారాయణశర్మ స్వామికి అభిషేకాలు జరిపారు. అనంతరం పుష్పాలతో అలంకరించారు.

బాలాత్రిపురసుందరికి విశేషాభిషేకాలు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: కార్తిక మాస శుక్రవారం సందర్భంగా మెంటేవారితోటలోని బాలా త్రిపుర సుందరి అమ్మ వారికి విశేషాభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం పుష్పాలతో అలంకరణ, శ్రీచక్రానికి సహస్రనామ కుంకుమ పూజలు భక్తుల సహకారంతో చేసినట్లు ఆలయాభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

చిత్రలేఖనంలో అదుర్స్ 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు భీమవరంలోని ఏఆర్‌కేఆర్ పురపాలక, జేపీఎల్ బాలికోన్నత పురపాలక పాఠశాలల్లో శుక్రవారం నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండుగ' అనే అంశంపై జరిగిన చిత్రలేఖనం పోటీలో పండుగ విశేషాలు తెలియజేస్తూ విద్యార్థులు చిత్రాలు గీసి ఆకట్టుకున్నారు.

విద్యార్థినులతో జేపీఎల్ పాఠశాల ఉపాధ్యాయులు

★ యనమదుర్రు ఎంఎన్‌కే పురపాలక ఉన్నత పాఠశాలలో ఎస్‌కే వసీజ్(10వ తరగతి), జి.హారిణి(8వ తరగతి), కె.జ్యోతి(7వ తరగతి)లు బహుమతులను ప్రధానోపాధ్యాయిని కె.కృష్ణకుమారి, ఉపాధ్యాయులు అందజేశారు. ఏఆర్‌కేఆర్ పాఠశాలలో ఆర్.శ్రీకర్(8వ తరగతి), వి.తేజస్విని(10వ తరగతి), ఎండీ అఫ్నా దుర్నీసా(8వ తరగతి)లకు ప్రధానోపాధ్యాయుడు పి.బి.ఎస్ శ్రీనివాసరావు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

తుపాను బాధితులకు సాయం అందజేత

సరకులు అందజేస్తున్న రామాంజనేయులు, నాగరాణి

కొణితివాడ (వీరవాసరం), న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రజలు, రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే రామాంజనేయులు అన్నారు. శుక్రవారం కొణితివాడలో తుపాను బాధితులకు ఎమ్మెల్యే కలెక్టర్ నాగరాణి, రాష్ట్రక్షత్రియ మాజీ సభ్యులు తోట సీతారామలక్ష్మి, బియ్యం, కందిపప్పు, బంగాళదుంపలు, ఉల్లిపాయలు, పంచదార, వంట నూనె అందజేశారు. ఆర్డీవో ప్రవీణ్‌కుమార్, జడ్పీటీసీ సభ్యుడు జయప్రకాష్‌నాయుడు, ఎంపీపీ దుర్గాభవాని, సర్పంచి లక్ష్మి, తహసీల్దార్ రామాంజనేయులు, వరహాలరాజు, సుబ్రహ్మణ్యరాజు పాల్గొన్నారు.

చట్టం ముందు అందరూ సమానులే

ఉండి, న్యూస్‌టుడే: పాండువలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో ఆర్‌ఐ కార్తిక్ మాట్లాడుతూ.. చట్టం ముందు అందరు సమానులే అన్నారు. కుల వివక్ష పోరాట సమితి మండల కార్యదర్శి మాదాసు గోపి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలన్నారు. వివిధ అంశాలతో కూడిన వినతి పత్రాన్ని ఆర్‌ఐకు అందజేశారు.

దివ్యాంగులు, వృద్ధులకు సాయం

నగదు అందిస్తున్న రాజ్‌కుమార్, సుందర్‌కుమార్

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: దివ్యాంగులకు, పేద వృద్ధులకు రూ.1.50 లక్షల ఆర్థిక సాయం అందజేయడం అభినందనీయమని దళిత ప్రతినిధులు శుక్రవారం అన్నారు. గునుపూడిలో గంటా రాజ్ ట్రస్టు వ్యవస్థాపకుడు గంటా రాజ్‌కుమార్ పుట్టిన రోజు సందర్భంగా ట్రస్టు కార్యాలయంలో ఇరువురు దివ్యాంగుల కుటుంబాలకు రూ.30 వేలు, 150 మంది పేద వృద్ధులకు రూ.1.20 లక్షలు నగదు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సుందర్‌కుమార్, ట్రస్టు డైరెక్టర్ పాల్‌రోనాల్డ్, ఆనందకుమార్, రాజ్‌కుమార్, ఆనంద్‌ప్రకాష్, గొల్ల కిరణ్, దిగమర్తి ఆనంద్ పాల్గొన్నారు.

దారంతా గోతులే.. ప్రయాణమంటే చుక్కలే

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ఇది భీమవరం రెండో పట్టణం శ్రీరాంపురం పరిధిలోని రహదారి. గతంలోనే అధ్వానంగా ఉన్న ఈ రోడ్డు ఇటీవల తుపాను దెబ్బకి మరింత దారుణంగా తయారైంది. గుంతలమయమై ప్రజలకి చుక్కలు చూపుతోంది.

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం-పెనుమంట్ర ఆర్ అండ్‌బీ రహదారి ప్రయాణం ప్రాణ సంకటంగా మారింది. పొలమూరు వరకూ పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రహదారి అభివృద్ధికి ఏడాది క్రితం ప్రభుత్వం రూ.3 కోట్లు మంజూరు చేసినా గుత్తేదారు ఇంకా పనులు ప్రారంభించలేదు. కనీసం మరమ్మతులైనా చేయించాలని వాహనచోదకులు కోరుతున్నారు. ఆర్‌అండ్‌బీ ఏఈ డీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ రహదారి అభివృద్ధి పనులు ప్రారంభించేలా గుత్తేదారుతో చర్చిస్తానన్నారు.

ఇది డ్రెయినే... నిండా వ్యర్థాలే

ఉండి, న్యూస్‌టుడే: ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి గౌడపేట మీదుగా కుంట ప్రాంతానికెళ్లే మురుగు కాలువ పలు చోట్ల వ్యర్థాలతో నిండిపోతోంది. బాలాజీరావుపేట, కుంట, మార్కెట్, గౌడపేట, రాజులపేట ప్రాంతాల్లో మురుగు కాలువలోకే దిగాల్సిన పరిస్థితి నెలకొంది. డ్రెయిన్ ప్రక్షాళన కొన్నాళ్ల నుంచి చేపట్టకపోవడంతో రూపు రేఖలు కోల్పోతోందని, మరోవైపు ఆక్రమణలు పెరిగిపోతున్నాయని పలువురు వాపోతున్నారు. . దీనిపై డ్రెయినేజీ శాఖ ఏఈ జయప్రకాశ్ మాట్లాడుతూ.. పూడికతీత పనులకు ప్రతిపాదనలు పంపాయన్నారు.

తీరు మారదు.. మురుగు పోదు

గొల్లలకోడేరు(పాలకోడేరు), న్యూస్‌టుడే: గొల్లలకోడేరు బ్రాహ్మణ చెరువు నుంచి ప్రధాన రహదారి వరకు డ్రెయిన్ ఆక్రమణలకు గురి కావడంతో స్థానికులు మురుగు సమస్యతో సతమతమవుతోన్నారు. గతంలో డ్రెయినేజీ ప్రక్షాళన చేసినా అనతి కాలంలోనే మరల పరిస్థితి మొదటికొచ్చింది. వ్యర్థాలతో నిండిపోవడం, గడ్డి పెరిగిపోవడంతో ఎగువ నుంచి వస్తున్న మురుగు, వర్షం నీరు రోడ్డును ముంచేత్తుతోంది. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. మురుగు సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని కార్యదర్శి నాగేంద్రకుమార్ తెలిపారు.

బాల్య వివాహాల నిరోధానికి చర్యలు : కలెక్టర్

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: బాల్య వివాహాల నిరోధానికి అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నాగరాణి సూచించారు. స్త్రీ-శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. బాలల సంరక్షణ సంస్థలు వారికి నాణ్యమైన విద్య అందించాలన్నారు. ముఖ్యంగా బాల్య వివాహాలు జరగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. వాటి వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు, పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఉపాధి నిమిత్తం గల్ఫ్ ఇతర దేశాలకు వెళ్లినప్పుడు చాలా మంది వారి పిల్లల్ని బంధువుల వద్ద ఉంచుతున్నారని సరైన సంరక్షణ లేక ఆ పిల్లలు వ్యసనాలకు గురవుతున్నారని తెలిపారు. అటువంటి వారిపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. సంతానం లేని దంపతులు పిల్లల్ని దత్తత తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి పథకాల అమలు జిల్లాలో ఎలా ఉందో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డీఆర్వో శివన్నారాయణరెడ్డి, ఐసీడీఎస్ పీడీ శ్రీలక్ష్మి, జిల్లావైద్యఆరోగ్య శాఖాధికారిణి గీతాబాయి, కార్మికశాఖ జిల్లా అధికారిణి లక్ష్మి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ధర్మకర్తల మండలి సభ్యుల నియామకం

కటారి శ్రీనివాసరావు

గుమ్ములూరు(ఆకివీడు), న్యూస్‌టుడే: గుమ్ములూరులోని వేణుగోపాలస్వామి ఆలయం ధర్మకర్తల మండలి సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. మండలి ఛైర్మన్‌గా కటారి శ్రీనివాసరావు, సభ్యులుగా కె.వీరవెంకట సత్యనారాయణ, సీహెచ్ రామలక్ష్మి, ఎం.ఎరుకమ్మ, కె.పి.గోవర్ధన్, ఎస్.శ్రీనివాస్ శర్మ, ఎస్.నరసింహం, బి.విజయలక్ష్మి, ఎక్స్ అఫీషియో సభ్యుడిగా పి.వెంకట లక్ష్మణాచార్యులు నియమితులయ్యారు.

గట్టు పటిష్ఠానికి చర్యలు

వీరవాసరం, న్యూస్‌టుడే: బాలేపల్లి ఆర్ అండ్‌బీ రహదారి వీరవాసరం పశ్చిమ కాలువలోకి కుంగిపోకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు నీటి ప్రవాహం పెరగడంతో రహదారి కాలువలోకి కుంగడం ప్రారంభమైంది. దీనిపై 'ఈనాడు'లో 'కుంగుతున్న రహదారి' శీర్షికతో ప్రచురితమైన కథనానికి ఆర్‌అండ్‌బీ ఏఈ డీఎస్ఎన్ మూర్తి స్పందించారు. మట్టిని తొలగించి బండరాళ్లతో గట్టును పటిష్ఠం చేయించారు.

ఈనాడు కథనాలకు స్పందన

మురుగు తొలగింపు

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: కొవ్వాడలో డ్రెయినేజి సమస్య తీవ్రంగా ఉందంటూ 'మురుగు నీరు పారే మార్గమేది' శీర్షికన 'ఈనాడు'లో గత నెల 27న ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పంచాయతీ కార్యదర్శి శ్యామ్ పర్యవేక్షణలో పొక్లెయిన్ సహాయంతో నీటిని బయటికి పంపించారు.

ఆదర్శం..పటేల్ జీవితం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి సందర్భంగా భాజపా ఆధ్వర్యంలో సమైక్యతా పరుగును భీమవరంలో శుక్రవారం నిర్వహించారు. కొత్త బస్టాండు నుంచి అడ్డవంతెన వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి, పార్టీ మీడియా రాష్ట్ర ప్రతినిధి ఉన్నమట్ల కబర్డీ, జిల్లా ప్రధాన కార్యదర్శులు కలిదిండి వినోద్‌వర్మ, తోట గంగరాజు, దత్తు ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు కాయిత సురేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఆర్‌ఆర్ డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన పటేల్ జయంతి కార్యక్రమంలో ప్రిన్సిపల్ వి.కె.జె.ప్రసూన, అధ్యాపకులు పాల్గొన్నారు. సర్దార్ పటేల్ జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు.

భీమవరం : సమైక్యతా పరుగులో పాల్గొన్న భాజపా నాయకులు

దంపగడపలో విద్యార్థుల నివాళులు

దృఢ సంకల్పం అలవరచుకోండి.. దుంపగడప (ఆకివీడు), న్యూస్‌టుడే: సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి సందర్భంగా దుంపగడప వీవీగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ ఐక్యత దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపల్ సుజాత, పలువురు అధ్యాపకులు మాట్లాడారు. కుల, మత భేదాలకు అతీతంగా దేశ ప్రజలందరూ ఐక్యత భావంతో మెలగాలన్నారు. యువత పటేల్‌ను ఆదర్శంగా తీసుకుని దృఢ సంకల్పం.. ఉన్నత ఆశయాలు అలవరచుకోవాలన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు.

ఏఐటీయూసీ స్ఫూర్తితో పోరాటాలకు సమాయత్తం

వేడుకలో నాయకులు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: కార్మిక హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ స్ఫూర్తితో పోరాటాలకు కార్మికులు సమాయత్తం కావాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కిలారి మల్లేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు చెల్లబోయిన రంగారావులు పిలుపునిచ్చారు. భీమవరంలో శుక్రవారం ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. మల్లేశ్వరరావు జెండా ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. లేబర్ కోడ్లు రద్దు చేయాలని, ఎనిమిది గంటల పని అమలు చేయాలన్నారు. నాయకులు శ్రీను, సత్యనారాయణ, రాము తదితరులు పాల్గొన్నారు. * స్థానిక తిరుమల కళాశాల వద్ద జనతా బస్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ప్రైవేటు డ్రైవర్లు, క్లీనర్లకు హెల్త్ కార్డులు, ఈఎస్ఐ అమలు చేయాలని కోరారు. వెంకటేశ్వరరావు, దూది పాండు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME
I, MADDIRALA EMELIYA W/o. Devanandam, Resident of D.No. 1-94, Chigurupati Vari Street, Siddapuram, Akividu Mandal, West Godavari District. - 534 235, A.P. have changed my Name from VILLURI YEMELIYA (OLD NAME) D/o. Vasantharao to MADDIRALA EMELIYA (NEW NAME) Hence forth I am being called as MADDIRALA EMELIYA (NEW NAME) for all purposes.

పాస్‌పోర్టు పోయినది
పడమటి బాలకృష్ణ S/o. సహదేవుడు డోర్‌నెం. 1-7, మెయిన్‌రోడ్డు, కాలువ గట్టు, ఐ భీమవరం, ఆకివీడు మండలం, ప.గో.జిల్లా., నాయొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు నెం. K5112540 ది. 20.10.2025 సం॥రం తేదిన మా ఇంటి నుండి ఆకివీడు బస్టాండ్ దగ్గర జిరాక్స్ షాపుకు వెళ్ళుండగా మార్గమధ్యంలో నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు పడిపోయినది. ఎంత వెదికినను దొరకలేదు. కావున ఎవరికైననూ దొరికిన ఎడల పైన తెలిపిన చిరునామా కు అందచేయగలరు.
పడమటి బాలకృష్ణ S/o. సహదేవుడు
సెల్ : 99482 71978

నీట మునిగిన 900 ఎకరాలు

చిలుకూరులో పరిశీలిస్తున్న నాయకులు

ఆకివీడు, న్యూస్‌టుడే: తుపాను ప్రభావంతో మండల పరిధిలో 900 ఎకరాలు నీట మునిగాయని తహసీల్దారు ఫరూక్, ఏవో ప్రియదర్శిని తెలిపారు. శుక్రవారం తహసీల్దారు, ఏవో సంయుక్తంగా ఆకివీడు, మాదివాడ, దుంపగడప, సిద్ధాపురం, కళింగగూడెం, చినమిల్లిపాడు, కోళ్లపర్రు, గుమ్ములూరు గ్రామాల్లో పర్యటించి వరి చేలు పరిశీలించారు. పూర్తి స్థాయి పంట నష్టం అంచనాపై గ్రామాల వారీగా సర్వే జరుగుతుందన్నారు. ముంపునకు గురైన కుటుంబాలకు నగదు, బియ్యం, సరకులు శనివారం అందిస్తామని పేర్కొన్నారు. ఆర్ఐ ఆంజనేయులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులందరికీ న్యాయం.. చిలుకూరు (ఉండి), న్యూస్‌టుడే: తుపాన్ ప్రభావంతో పంటలు దెబ్బతిన్న రైతులందరికీ ప్రభుత్వం న్యాయం చేస్తోందని ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ జిల్లా కన్వీనర్ గాదిరాజు వెంకటేశ్వరరాజు తెలిపారు. చిలుకూరులో నేలకు వాలిన వరి చేలను భాజపా నాయకులు శుక్రవారం పరిశీలించి రైతులతో మాట్లాడారు. భాజపా మండల ఇన్‌ఛార్జి సాయిదుర్గరాజు, నియోజకవర్గ మాజీ కన్వీనర్ నాగబాబు, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ హౌస్‌పై అవగాహన

విద్యార్థులకు వివరిస్తున్న ఎస్సై

భీమవరం పట్టణం, కాళ్ల, న్యూస్‌టుడే: పోలీసు అమర వీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం కాళ్ల పోలీసు స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్‌పై అవగాహన కల్పించారు. సిబ్బంది విధులు, రికార్డుల నమోదు ప్రక్రియను ఎస్సై శ్రీనివాసరావు వివరించారు.

కొవ్వొత్తులతో ప్రదర్శన.. భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పోలీసు అమర వీరుల సంస్మరణ కార్యక్రమాల ముగింపు సందర్భంగా కొవ్వొత్తులతో ప్రదర్శనను జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఎస్పీ అద్నాన్ నయీం అస్మి పర్యవేక్షణలో అదనపు ఎస్పీ వి.భీమరావు, అధికారులు పాల్గొన్నారు. భీమవరం ప్రకాశంచౌక్ కూడలి నుంచి అంబేడ్కర్ కూడలి వరకు ప్రదర్శనగా వెళ్లారు.

బీచ్‌లోకి ప్రవేశం లేదు

మొగల్తూరు, న్యూస్‌టుడే: పేరుపాలెం సౌత్, కేపీపాలెం సౌత్‌లలో బీచ్‌లోకి ఈ నెల 1, 2 తేదీల్లో పర్యాటకులకు అనుమతి లేదని ఎస్సై జి.వాసు తెలిపారు. వాతావరణ మార్పుల ప్రభావంతో సముద్రంలో అలల ఉద్ధృతి ఎక్కువగా ఉన్నందున పర్యాటకులను బీచ్‌లోకి అనుమతించబోమని పేర్కొన్నారు. పరిస్థితి సాధారణ స్థితికి వచ్చాకే అనుమతిస్తామన్నారు.

(c) eenadu

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

బీచ్‌లోకి ప్రవేశం లేదు: ఎస్సై

మొగల్తూరు, న్యూస్‌టుడే: పేరుపాలెం సౌత్, కేపీపాలెం సౌత్‌లలో బీచ్‌లోకి ఈ నెల 1, 2 తేదీల్లో పర్యాటకులకు అనుమతి లేదని ఎస్సై జి.వాసు తెలిపారు. వాతావరణ మార్పుల ప్రభావంతో సముద్రంలో అలల ఉద్ధృతి ఎక్కువగా ఉన్నందున పర్యాటకులను బీచ్‌లోకి అనుమతించబోమని పేర్కొన్నారు.

పంట నష్టం నమోదు

పోడూరు, న్యూస్‌టుడే: మొంథా తుపాను వరి రైతులకు కన్నీరు మిగిల్చింది. పాలు పోసుకునే, చిరుపొట్ట దశల్లో ఉన్న వరి చేలు నేలనంటాయి. ఎంటీయూ 7029 స్వర్ణ, ఎంటీయూ 1318 రకాలు ఎక్కువగా నేలనంటాయి. పోడూరు మండలంలో 13,102 ఎకరాల్లో వరి సాగవుతోంది. ఈ- పంటలో నమోదై 33 శాతం నేలనంటిన చేలను నష్ట పరిహారానికి నమోదు చేస్తున్నట్లు వ్యవసాయాధికారి విశ్వేశ్వరరావు తెలిపారు.

రక్తదానం మహోన్నతం

నరసాపురం, న్యూస్‌టుడే: ఆపదలో ఉన్న వారి ప్రాణాలు నిలిపే రక్తదానం మహోన్నతమని పలువురు పోలీసు అధికారులు అన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పట్టణ, గ్రామీణ, పాలకొల్లు సీఐలు బి.యాదగిరి, దుర్గాప్రసాద్, రజనీకుమార్, ఎస్సైలు జి.వాసు, టీవీ సురేశ్, మరో 33 మంది సిబ్బంది రక్తదానం చేశారు. ఎస్సై సీహెచ్ జయలక్ష్మి పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

రుద్రాక్షల అలంకరణలో శివయ్య

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: కార్తికమాసోత్సవాల్లో భాగంగా పాలకొల్లు క్షీరారామ లింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామిని రుద్రాక్ష, పుష్పమాలలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు రేపాకవారి సత్రంలో అన్న ప్రసాద వితరణ చేశారు.

మల్లేశ్వరుడికి అభిషేకాలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురంలోని కపిల మల్లేశ్వర స్వామి ఆలయంతో పాటు పలు శివాలయాల్లో శుక్రవారం రుద్రాభిషేకాలు, సహస్ర నామార్చనలు నిర్వహించారు. వేకువ జాము నుంచి భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

అమ్మవార్లకు కుంకుమ పూజలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆదికేశవ ఎంబెరుమానార్ స్వామి ఆలయంలో అమ్మవార్లకు శుక్రవారం సహస్రనామార్చనలు, కుంకుమ పూజలు చేశారు. వేకువజాము నుంచి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.

పెనుమంట్ర, న్యూస్‌టుడే: మల్లిపూడిలో కొలువైన వారాహిమాతకు కుంకుమ పూజలు చేశారు. దాతల సహకారంతో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

నిర్వహణ మరచి...అధ్వానంగా మార్చి!

మొగల్తూరు, మార్టేరు, న్యూస్‌టుడే: వర్షాలు కురిసిన తర్వాత రహదారుల బాగోగులను చూడాల్సిన యంత్రాంగం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తోంది. వాననీరు నిలిచిపోవడంతో రహదారులపై గుంతలు రోజుల వ్యవధిలోనే పెద్దవై ప్రమాదాలకు దారి తీస్తున్నాయి. మార్టేరు- అత్తిలి రాష్ట్ర రహదారి తీరు అధికారుల అలసత్వానికి అద్దం పడుతోంది. ఈ మార్గంలో నిత్యం వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తారు. నిర్వహణ లేమి ఈ మార్గం దుర్భరంగా మారి నిత్యం ప్రమాదాలకు కేంద్రమైంది. లోతైన గుంతలు ఏర్పడటంతో వాహనచోదకులు వాటిలో పడి తీవ్రంగా గాయపడుతున్నారు. ఆచంట నియోజకవర్గంలో మార్టేరు-

మొగల్తూరు నుంచి కొత్తపాలెం మీదుగా జిల్లా కేంద్రమైన భీమవరం వెళ్లే రహదారి ఇటీవల వర్షాలకు ఇలా ధ్వంసమైంది. మండలంలో ముత్యాలపల్లి, కాళీపట్నం, పాతపాడుల నుంచి భీమవరం వెళ్లే రహదారులు కూడా అధ్వానంగా మారాయి. గుంతల్లో వాననీరు నిలిచిపోవడంతో రాత్రి వేళ వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

ధ్వంసమవుతున్న రహదారులు

తణుకు, పెనుగొండ- సిద్ధాంతం బ్రాహ్మణచెరువు-నౌడూరు, నత్తారామేశ్వరం- సోమరాజు ఇల్లింద్రపర్రు మార్గాలు మరీ దారుణంగా మారాయి.

అంచులతోనే సమస్య.. రహదారులకు సమాంతరంగా అంచులు ఉండాలి. కానీ ఆచంట, పెనుమంట్ర, మార్టేరు, ఆలమూరు, పెనుగొండ, పోడూరు ఇలా అన్ని ప్రాంతాల్లోనూ మార్జిన్లు రోడ్డుకంటే ఎత్తుగా ఉంటున్నాయి. కొన్ని చోట్ల మార్జిన్లను ఆక్రమించి నిర్మాణాలు చేయడంతో వాన నీరు రహదారులపైనే నిలిచిపోతోంది. ఇలాంటి చోట తారు పట్టు వదిలేసి కొద్ది రోజుల్లోనే రోడ్డు ఛిద్రమైపోతోంది.

● బ్రాహ్మణచెరువు- వీరవాసరం మార్గంలో పొలమూరు శివారు ప్రాంతంలో రహదారిపైకి చేరిన నీరు బయటకు పోయే మార్గం లేక బురదమయంగా మారుతోంది.

● సోమరాజు ఇల్లింద్రపర్రు ప్రాంతంలో రహదారి అంచు ఊసే లేదు. దీంతో వాహనాలు ఎదురెదురు అయినపుడు ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతోంది.

చర్యలు తీసుకుంటాం: ఈ అంశంపై ఆర్అండ్‌బీ అధికారులు కిరణ్‌కుమార్, ప్రసాద్ స్పందిస్తూ ఆయా ప్రాంతాలను పరిశీలించి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్ల పరిస్థితిపై ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.

నత్తారామేశ్వరం- మాముదూరు మార్గంలో..

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం	80085 74504	ఆచంట	90631 44737
పాలకొల్లు	80085 74510	పెనుగొండ	80085 74469
పోడూరు	90631 44741	పెనుమంట్ర	91212 29087

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ? త్సవటపల్లి వారి వీధిలో మురుగు నిలిచిపోతోంది. వర్షం వస్తే మురుగు రహదారిపైకి చేరి పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. **- అప్పాజీ, పాలకొల్లు**

✔ఆ ప్రాంతాన్ని పరిశీలించి డ్రెయిన్లను శుభ్రం చేయిస్తాం. **- లక్ష్మణ్, ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య అధికారి**

పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ? అచ్చుగట్లపాలెం పరిధి పీర్ల పంజా సమీపాన వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి వేళ రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. **- శివాజీ, పాలకొల్లు**

✔వెంటనే మరమ్మతులు చేయిస్తాం. **- రాజ్‌కుమార్, పురపాలక డీఈ**

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? రాయపేటలో సాంఘిక వసతి గృహం వద్ద రహదారిపై వేసిన చెట్టు కొమ్మలు తొలగించడం లేదు. **డి. సత్యనారాయణ, నరసాపురం**

✔ చర్యలు తీసుకుంటాం. **- అంజయ్య, పురపాలక కమిషనర్**

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ? పూలపల్లిలో ఇటీవల చెట్ల కొమ్మల తొలగించి రహదారిపై వేశారు. రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. **- రామకృష్ణ, స్థానికుడు**

✔ వ్యర్థాలు తరలిస్తాం. **శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి**

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే; ? చినమల్లం ప్రధాన రహదారి వెంబడి చెత్త వేస్తున్నారు. **- రాజేశ్వరరావు, చినమల్లం**

✔పరిశీలించి శుభ్రం చేయిస్తాం. **- రఘుపతి రావు, పంచాయతీ కార్యదర్శి**

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? కొండావారిపాలెం సమీపాన ఇందిరమ్మ కాలనీలో వీధిదీపాలు వెలగకపోవడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. **- నాగేశ్వరరావు, మొగల్తూరు**

✔ మరమ్మతులు చేయిస్తాం . **- ముచ్చర్ల చిన్న, పంచాయతీ కార్యదర్శి**

సృజన విరిసి.. కళ మెరిసి!

'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణంలోని శ్రీ సూర్య జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో శుక్రవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'ప్రకృతి అందాలు' (పర్వతాలు, నదులు, చెట్లు, జంతువులు, పక్షులు) అంశంపై నిర్వహించిన చిత్రలేఖన పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని చక్కని చిత్రాలు గీశారు. పోటీల్లో ఇంటర్ ఎంపీసీ విద్యార్థులు ఎం. దివ్య జెన్నీ, ఆర్.యోషిత సిరి, కె. మోహిని స్రవంతి వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి సంస్థ కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ, ప్రధానోపాధ్యాయుడు యు.లక్ష్మీకాంత్, అకడమిక్ అడ్వయిజర్ బి. రామచంద్రారెడ్డి, అధ్యాపకులు బహుమతులు అందజేశారు.

విజేతలతో సూర్య జూనియర్ కళాశాల అధ్యాపకులు

రుస్తుంబాద ఉన్నత పాఠశాలలో..

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: రుస్తుంబాద పురపాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖన పోటీలు నిర్వహించగా బి. తనుశ్రీ (పదో తరగతి), కె.ప్రేమశ్రీ (ఏడో తరగతి), సీహెచ్ శ్రీగాయత్రి మధుర (పదో తరగతి) వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు బి. వేణుగోపాలరావు, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

ఎంపీ పాలెంలో..

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట మండలం వల్లూరు పరిధి ఎంపీపాలెం ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీలు నిర్వహించగా జి.హితీశ్, కె.విజయదుర్గ, టి.హాసిషా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ఉపాధ్యాయులు ఆకన రామకృష్ణ, జోగి జాన్స్ కుమార్, పంపన శ్రీనివాస్ బహుమతులు అందించారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

సూర్య సత్యనారాయణ దంపతులను సత్కరిస్తున్న అధికారులు, ఉద్యోగులు

పెనుగొండ, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని యూనియన్ బ్యాంకు పెనుగొండ శాఖ మేనేజర్ ఎన్.సురేశ్ తెలిపారు. ఆ బ్యాంకు శాఖ హెడ్ క్యాషియర్ ముత్యాల సూర్య సత్యనారాయణ ఉద్యోగ విరమణ సందర్భంగా శుక్రవారం స్థానిక రెడ్డి కల్యాణ మండపంలో నిర్వహించిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. అనంతరం సూర్య సత్యనారాయణ, వరలక్ష్మి దంపతులను అధికారులు, ఉద్యోగులు, స్థానికులు ఘనంగా సత్కరించారు.

● వడలిలో అగస్త్యేశ్వర స్వామి, వెంకట్రామపురంలో పట్టాభి రామయ్య ఆలయాల ఈవో మన్నే శ్రీనివాసరావు శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు ఆయనను ఘనంగా సత్కరించారు.

మార్టేరు, న్యూస్‌టుడే: నెగ్గిపూడి పంచాయతీ కార్యదర్శి గుత్తికొండ వెంకటేశ్వర్లు ఉద్యోగ విరమణ సందర్భంగా పాలకవర్గ సభ్యులు ఘనంగా సత్కరించారు.

పరిశుభ్రతతో ఆరోగ్యం

పోడూరు, న్యూస్‌టుడే: ఇంటి పరిసరాల్లో మురుగు నిల్వలు లేకుండా చూసుకోవాలని పోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి సుప్రజ సూచించారు. పలు గ్రామాల్లో శుక్రవారం డ్రైడే కార్యక్రమాలను నిర్వహించి పరిసరాల శుభ్రత వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఎన్‌సీసీకి విద్యార్థుల ఎంపిక

రాత పరీక్ష నిర్వహిస్తున్న అధికారులు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: నరసాపురం ఎన్‌సీసీ(7ఎ) నావెల్ యూనిట్ ఆధ్వర్యంలో పాలకొల్లు ఛాంబర్స్ డిగ్రీ కళాశాలలో క్యాడెట్ల ఎంపిక ప్రక్రియను శుక్రవారం నిర్వహించారు. రాత, దేహదారుఢ్య పరీక్షల ద్వారా 11 మంది బాలికలు, 9 మంది బాలురను ఎంపిక చేసినట్లు లెఫ్టినెంట్ సంజిత్ రౌత్రే తెలిపారు. కళాశాల ఛైర్మన్ కేవీఆర్ నరసింహారావు, కార్యదర్శి కె.వి.సీతారామరాజు, ప్రిన్సిపల్ డి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

నరసాపురం, న్యూస్‌టుడే: ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహన చోదకులపై చర్యలు తప్పవని సీఐ బి.యాదగిరి పేర్కొన్నారు. నరసాపురం పట్టణంలో శుక్రవారం వాహన తనిఖీలు చేసి 19 మంది చోదకులపై కేసులు నమోదు చేసి అపరాధ రుసుము విధించినట్లు సీఐ తెలిపారు. ఎస్సైలు సీహెచ్ జయలక్ష్మి, ఎస్ఎన్ ముత్యాలరావు, సిబ్బంది తనిఖీల్లో పాల్గొన్నారు.

ఇదేనా స్వచ్ఛత!

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామాల్లో స్వచ్ఛతను మెరుగుపరచాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలు అధ్వానంగా మారాయి. నరసాపురం మండలం మల్లవరం ప్రధాన రహదారిలో ఉన్న ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం వద్ద చెత్తను ఇష్టానుసారంగా వేయడంతో అది డంపింగ్ యార్డును తలపిస్తూ దుర్వాసన వెదజల్లుతోంది. దీనిపై ఈవోపీఆర్డీ కె.నాగేంద్రకుమార్ స్పందిస్తూ సంపద కేంద్రాల వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించాల్సిందిగా గ్రామ కార్యదర్శులకు సూచిస్తామన్నారు.

స్ఫూర్తి ప్రదాత పటేల్

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: జాతి ఐక్యతను ప్రపంచానికి చాటిన సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు కేవీ సత్యనారాయణ అన్నారు. కళాశాల ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన జాతీయ ఐక్యత దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 'ఐకమత్యమే మహా బలం, కులాలు మతాలు ఎన్ని ఉన్నా మనమంతా ఒక్కటే' అంటూ విద్యార్థులు, అధ్యాపకులు ప్రతిజ్ఞ చేశారు. పటేల్ నాయకత్వం, దూరదృష్టి, దేశ ఐక్యత కోసం చేసిన ఆయన త్యాగాలను పలువురు వక్తలు కొనియాడారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఐక్యతా ర్యాలీ నిర్వహించారు.

నరసాపురం, న్యూస్‌టుడే: పటేల్ జయంతి సందర్భంగా పట్టణ సీఐ బి.యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఏక్తా దివస్ ప్రదర్శనలో ఆర్డీవో దాసి రాజు, పలు శాఖల అధికారులు, ఎస్సై సీహెచ్ జయలక్ష్మి, సూర్య కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. వైఎన్సీలో పాలకవర్గ సభ్యులు, అధ్యాపకులు ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేశారు.

స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాల వద్ద ఐక్యతా ర్యాలీ

రాజ్యాంగంపై అవగాహన అవసరం

విజేతలతో విద్యాశాఖాధికారులు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: బాల్యం నుంచే భారత రాజ్యాంగంపై అవగాహన పెంచుకోవాలని నరసాపురం మండల విద్యాశాఖాధికారులు పి.పుష్పరాజు, జె.అప్పలస్వామి అన్నారు. నవంబరు 26న భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నరసాపురం పట్టణంలోని మిషన్ హైస్కూల్‌లో విద్యార్థులకు మండల స్థాయిలో వివిధ పోటీలను నిర్వహించారు. 22 పాఠశాలల విద్యార్థులు వ్యాసరచన, వక్తృత్వం, ప్రశ్న వినోదం(క్విజ్) విభాగాల్లో పోటీల్లో పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన ఆర్ రోషిణి నాగగౌరి, ఎం.యశస్విని లక్ష్మి, కె.హర్షిణి ఫణిశ్రీలను నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఎంఈవోలు తెలిపారు.

ఐక్యతతో పనిచేస్తే అభివృద్ధి

మాట్లాడుతున్న సర్పంచి శ్యామలాసోని

పెనుగొండ, న్యూస్‌టుడే: గ్రామాభివృద్ధే ధ్యేయంగా వార్డు సభ్యులంతా ఐక్యతతో పనిచేయాలని పెనుగొండ సర్పంచి నక్కా శ్యామలాసోని సూచించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పంచాయతీ సాధారణ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. పెనుగొండ పంచాయతీ అభివృద్ధికి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్ని విధాలా సహకారం అందించడం అభినందనీయమన్నారు. అనంతరం వార్డుల్లో అభివృద్ధి పనులకు 21 తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: కార్మిక హక్కుల కోసం ఏఐటీయూసీ అనేక పోరాటాలు చేసిందని ఆ సంఘం నాయకుడు నెక్కంటి సుబ్బారావు అన్నారు. ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నరసాపురం పట్టణంలోని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తొలుత సంఘం నాయకులు పతాకాన్ని ఆవిష్కరించారు.

పతాకావిష్కరణలో పాల్గొన్న నాయకులు

దాడి చేశారంటూ ఫిర్యాదు

మొగల్తూరు, న్యూస్‌టుడే: దాడి చేసి గాయపరిచినట్లు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసినట్లు మొగల్తూరు ఎస్సై జి.వాసు తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మొగల్తూరు కెనాల్‌రోడ్డు ప్రాంతానికి చెందిన రావుల కొండలరావుపై గత నెల 30న బస్వాని దుర్గావరప్రసాద్ దాడి చేసి గాయపరినట్లు తెలిపారు.

పారదర్శకంగా జీవిత బీమా సంస్థ సేవలు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: భారతీయ జీవిత బీమా సంస్థ పారదర్శకంగా సేవలందిస్తోందని ఆ సంస్థ పాలకొల్లు శాఖ మేనేజర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. సీతారాంపురం నార్త్ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన విజిలెన్స్ అవేర్‌నెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నరసాపురం బ్రాంచి మేనేజర్ శంకర్‌బాబు, సహాయ మేనేజర్ అనిల్ కుమార్‌లు గ్రామస్థుల సందేహాలను నివృత్తి చేశారు.

చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం

దుగ్గలూరు: నిత్యావసర సరకులు అందిస్తున్న మంత్రి నిమ్మల

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: చేనేత కార్మికుల కుటుంబాల్లో కొత్త వెలుగులు తెచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు మండలం దగ్గులూరులో తుపాను ప్రభావిత ప్రాంతంలో 655 చేనేత కుటుంబాలకు ఆయన శుక్రవారం 50 కిలోల చొప్పున బియ్యం, నిత్యావసర సరకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా అయిదేళ్ల పాలనలో చేనేత పరిశ్రమ, కార్మికుల సంక్షేమాన్ని జగన్ పట్టించుకోలేదన్నారు. తుపానులు, భారీ వర్షాల సమయంలో కూడా ఒక్క రూపాయి కూడా సాయం అందించలేదన్నారు. భారీ వర్షాలకు చేనేత మగ్గాలు దెబ్బతినడంతో ఉపాధి కోల్పోయిన కుటుంబాలను ఆదుకునేలా కూటమి ప్రభుత్వం సాయం అందిస్తుందని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్, ఏఎంసీ ఛైర్మన్ కోడి విజయభాస్కర్, పాముల రజనీ కుమార్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

యలమంచిలి, న్యూస్‌టుడే: యలమంచిలి మండలం కనకాయలంక, పెదలంక గ్రామాల్లో 258 మత్స్యకార కుటుంబాలకు 50 కిలోల చొప్పున బియ్యం, నిత్యావసర సరుకులు, మరో 1250 మందికి 25 కిలోల చొప్పున బియ్యాన్ని శుక్రవారం మంత్రి నిమ్మల రామానాయుడు పంపిణీ చేశారు.

పేదల సంక్షేమమే లక్ష్యం

మొగల్తూరు, నరసాపురంగ్రామీణ, న్యూస్‌టుడే: తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అండగా నిలుస్తోందని విప్ బొమ్మిడి నాయకర్, కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు అన్నారు. నరసాపురం మండలం పీఎంలంక, మొగల్తూరు మండలంలో మోళ్లపర్రు, ఏటిమొండి, ముత్యాలపల్లి, పాతపాడు తదితర గ్రామాల్లోని తుపాను ప్రభావంతో ఉపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు 50 కిలోల చొప్పున, ఇతరులకు 25 కిలోల చొప్పున బియ్యం, అన్ని కుటుంబాలకు లీటరు పామాయిలు, కిలో చొప్పున ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, కందిపప్పు, పంచదారను వారు శుక్రవారం పంపిణీ చేశారు. ఆర్డీవో దాసి రాజు, మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు, మత్స్య సహకార సంఘాల జిల్లా అధ్యక్షుడు మైలా వసంతరావు, ఏఎంసీ ఛైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, తెలుగు మహిళ నాయకురాలు శిరిగినీడి రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సామగ్రి అందజేస్తున్న నాయకర్, కొత్తపల్లి, రామరాజు తదితరులు

CHANGE OF NAME

I, **SERU KESAVARAO** S/o. Satyanarayana Resident of D.No.5-11, Agnikulakshyartriya Nagar, Doddipatla, Yelamanchili Mandal, West Godavari District. -534 266, A.P. have changed my Name from **SERU KESARAO** (OLD NAME) to **SERU KESAVARAO** (NEW NAME) Hence forth I am being called as **SERU KESAVARAO** (NEW NAME) for all purposes.

దేవదాయ ధర్మాదాయశాఖ
రేపాకవారి సత్రం - పాలకొల్లు - ☎ 08814-222806

పశ్చిమగోదావరిజిల్లా పాలకొల్లు పట్టణములోయున్న రేపాకవారి సత్రంనకు మొగల్తూరు మండలం, రామన్నపాలెం గ్రామపంచాయితీ లక్కువారితోట మామిడిచెట్లు ఫలసాయము **ది.13-11-2025 వ తేది** దేవదాయ ధర్మాదాయశాఖ అధికారులు సమక్షములో బహిరంగ వేలం నిర్వహించబడును

వ.నెం	భూమి వున్న గ్రామము	ఆర్.ఎస్.నెం. య. సెంట్లు	తోట వివరములు	ధరావత్తు	పాట జరుగు ప్రదేశము	లీజు కాలపరిమితి
1	రామన్నపాలెం గ్రామము లక్కువారితోట	696 సుమారు య7-00 సెంట్లు	మామిడిచెట్లు ఫలసాయము అనుభవించు నిమిత్తము	20,000-00	సదరు తోటవద్ద ఉదయం గం.11-00లకు గురువారం	13-11-2025 నుండి 31-7-2026 వరకు

వేలంపాట షరతులు :- పాటలో పాల్గొనదలచినవారు పైన ఉదహరించిన ప్రకారము ధరావతు చెల్లించి పాటలో పాల్గొన నిర్ణయం. మిగిలిన పాట షరతులు ఆఫీసు పనిచేయు వేళలలో అడిగి తెలుసుకొనవలెను.

పాలకొల్లు
ది.1-11-2025

ఇట్లు : రేపాక శ్రీనివాసరావు
ఛైర్మన్ & ఫౌండర్ ఫ్యామిలి మెంబరు
సెల్ : 9390956656

దాతల చేయూత అభినందనీయం

పోడూరు, న్యూస్‌టుడే: జిన్నూరులో శాఖా గ్రంథాలయాభివృద్ధికి దాతలు విరాళాలు అందించడం అభినందనీయమని ఏఎంసీ వైస్ ఛైర్మన్ దాసరి రత్నరాజు అన్నారు. గ్రామానికి చెందిన భీమడోలు ఎంఈవో 2 అయినపర్తి భాస్కర్‌కుమార్ తన తండ్రి వెంకట హనుమంతరావు జ్ఞాపకార్థం రూ.20 వేల విలువైన ఇన్వర్టర్‌ను గ్రంథాలయానికి అందజేశారు. దీనిని రత్నరాజు శుక్రవారం ప్రారంభించారు. దాతలు, సొసైటీ అధ్యక్షుడు దేవళ్ల ప్రసాద్ సోదరులు రూ. 20 వేలు, గ్రంథాలయాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పెన్మెత్స సూర్యనారాయణరాజు రూ.10 వేలు, తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు పెన్మెత్స కాశీవిశ్వనాథరాజు, గోపాలకృష్ణంరాజు రూ.10 వేలు అందజేశారు. ఈ నగదును బ్యాంకులో డిపాజిట్ చేయనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

ఇందిరాగాంధీకి నివాళి

నరసాపురం, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతిని నరసాపురం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. కోటిపల్లివారి వీధిలో ఉన్న ఆమె విగ్రహానికి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గాదిరెడ్డి వనమయ్య, పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కలుషిత జలాలతో కలవరం

పాలకొల్లు వద్ద ప్రధాన కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలు

పాలకొల్లు గ్రామీణ, సాంస్కృతికం, పోడూరు, న్యూస్‌టుడే: నరసాపురం ప్రధాన పంట కాలువ కాలుష్య కాసారంలా మారిపోయింది. పాలకొల్లు పరిసర ప్రాంతాల్లో ఈ కాలువ పొడవునా చెట్ల కొమ్మలు, జంతు కళేబరాలు, పాలిథిన్, ఇతర వ్యర్థాలు భారీగా పేరుకుపోయాయి. పలు చోట్ల గృహాల్లో మురుగు పైపుల ద్వారా ఈ కాలువలోకి మళ్లిస్తున్నారు. ఈ కాలువలో జలాలను గ్రామాల్లో తాగునీటి చెరువులకు మళ్లిస్తుండగా.. కలుషితాల ప్రభావంతో కొద్ది రోజులకే రంగుమారి పసర్లు తేలుతున్నాయి.

ఇదీ పరిస్థితి.. ● పాలకొల్లు పట్టణంలో తోపుడు బండ్లపై వ్యాపారం చేసేవారు వ్యర్థాలను ప్రధాన కాలువలో పడేస్తున్నారు. ఇవన్నీ రేవుల సమీపాన పేరుకుపోయి దుర్వాసన వస్తుండటంతో కార్తికమాసంలో పుణ్య స్నానాలు చేసే మహిళలు, మాలధారణ భక్తులు ఇబ్బంది పడుతున్నారు.

● పోడూరు, పాలకొల్లు మండలాల్లో కవిటం, వేడంగి, మట్టపర్రు, జున్నూరు, ఉల్లంపర్రు, పెంకుళ్లపాడు, దిగమర్రు, సగంచెరువు గ్రామాలకు ఎగువ నుంచి జంతు కళేబరాలు కొట్టుకొస్తున్నాయి. కొన్ని చోట్ల కోళ్ల వ్యర్థాలు సైతం కాలువలో వేస్తున్నారు. ఇలాంటి జలాల్లో స్నానాలు చేస్తే వ్యాధులు సోకుతాయని స్థానికులు భయపడుతున్నారు. ఈ అంశంపై జలవనరుల శాఖ నరసాపురం ఏఈ ఆర్.శ్రీనివాస్ స్పందిస్తూ కాలువ వెంబడి హెచ్చరిక బోర్డులు పెట్టి ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

(c) eenadu

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

తణుకు, న్యూస్‌టుడే: పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక బుద్ధాల ఐబీ బ్యాంక్ సహకారంతో తణుకు పట్టణ, రూరల్ పోలీసులు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ ఎన్.కొండయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ, రూరల్ పోలీసులు పాల్గొన్నారు.

కేసుల రాజీతో డబ్బు, సమయం ఆదా

మాట్లాడుతున్న న్యాయమూర్తి సత్యవతి

తణుకు, న్యూస్‌టుడే: కేసుల రాజీతో డబ్బు, సమయం ఆదా చేసుకోవచ్చని తణుకు 4వ అదనపు జిల్లా న్యాయమూర్తి డి.సత్యవతి పేర్కొన్నారు. డిసెంబరు 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌కు సంబంధించి తణుకు కోర్టు పరిధిలోని పోలీసు, ఎక్సైజ్ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో మొదటి అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి పి.వి.ఎన్.రంజిత్ కుమార్, రెండో అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి కె.కృష్ణవేణి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ) పి.మంగతాయారు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తాడేపల్లిగూడెం : 99488 53114
తణుకు : 85558 50851
తణుకు గ్రామీణం : 63005 79402
అత్తిలి : 91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? తాడేపల్లిగూడెం సత్యవతినగర్ కాలువల్లో పిచ్చిమొక్కలు మొలిచి విషపురుగులకు నిలయంగా మారాయి. - కిశోర్, స్థానికుడు
✔ పిచ్చిమొక్కలు తొలగించేలా స్థల యజమానులపై చర్యలు చేపడతాం. - ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్
? సుబ్బారావుపేటలోని శశికుమార్ ఆసుపత్రి ఎదురు రోడ్డులో చెత్త పేరుకుని దుర్వాసన వస్తోంది. - సందీప్, స్థానికుడు
✔ చర్యలు చేపడతాం. - సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

పారదర్శక ఉపాధి.. ప్రగతికి పునాది

నేటి నుంచి ముఖ ఆధారిత హాజరు నమోదు

తణుకు, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథకం శ్రామికుల హాజరులో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు, వాస్తవంగా పనికి హాజరైనవారు నష్టపోకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం శనివారం నుంచి శ్రామికులకు ముఖ ఆధారిత హాజరును అమలు చేయనుంది. బోగస్ మస్తర్లు కట్టడి చేయడం అధికారులకు సవాల్‌గా మారడంతో నూతన సాంకేతిక విధానాన్ని అమలు చేయనున్నారు. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత వ్యవస్థ ద్వారా సమాచారం పక్కాగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ఈ విధానంపై జిల్లా స్థాయిలో సిబ్బందికి శిక్షణ తరగతులు సైతం నిర్వహించారు.

ఏఐ అనుసంధానంతో.. ఇప్పటి వరకు ఉపాధి పనులకు వచ్చిన వారికి హాజరు వేసేందుకు వేతనదారులను ఒక చోట ఉంచి ఫొటో తీసి అప్‌లోడ్ చేసేవారు. కొందరు క్షేత్ర సహాయకులు పనికిరానివారికీ మస్తరు వేసేవారు. ఆ మేరకు ప్రభుత్వం బిల్లులు చెల్లించేది. సామాజిక తనిఖీల్లో అవి బయటపడినా అపరాధ రుసుం విధించి వదిలేసేవారు. దీంతో యథావిధిగా వారు అక్రమాలకు పాల్పడేవారు. నూతన విధానంలో చిత్రంలో ఎంత మంది ఉంటే అంత మందికే హాజరు నమోదవుతుంది. వారికే మస్తర్లు నమోదు చేసే అవకాశం కలుగుతుంది. ఇందుకు ఎన్ఎంఎంఎస్, ఫేస్ ఆర్‌డీ యాప్‌లను ఉపయోగిస్తారు. దీనికి తోడు సమాచారాన్ని ఏఐ ఆధారిత వ్యవస్థ ద్వారా డేటా బేస్‌కు అనుసంధానం చేస్తారు.

మండపాకలో ఈకేవైసీ ప్రక్రియను పరిశీలిస్తున్న ఏపీడీ మల్లికార్జునరావు

తణుకు, తాడేపల్లిగూడెం నియోజకవర్గాల్లో..
(శుక్రవారం సాయంత్రం నాటికి)

మండలం	శ్రామికులు	ఆధార్ సీడింగ్	ఈకేవైసీ పూర్తి
తణుకు	7599	7515	5031
ఇరగవరం	14667	14667	10527
అత్తిలి	12202	12089	9365
తాడేపల్లిగూడెం	25798	25577	18066
పెంటపాడు	18612	18493	13529

వేగవంతం చేస్తాం
'ముఖ ఆధారిత హాజరు నమోదు ప్రక్రియను వేగవంతం చేస్తాం. గ్రామ సభల ద్వారా చనిపోయినవారి, గత మూడేళ్లుగా పనులకు హాజరు కానివారి జాబ్‌కార్డులు తొలగిస్తాం.' అని డ్వామా ఏపీడీ(తణుకు క్లస్టర్) జీవీకే మల్లికార్జునరావు తెలిపారు.

అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పట్టణ పురదేవత బలుసులమ్మవారిని శుక్రవారం ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం విశేష పూజలు నిర్వహించారు. ఈ క్రతువులో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ★ తాడేపల్లిగూడెం పట్టణం ఏపీఐఐసీ సమీపంలోని కొండాలమ్మవారిని విశేషంగా అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బలుసులమ్మ, కొండాలమ్మ

తుపాను బాధితులకు అండగా ప్రభుత్వం: ఆరిమిల్లి

కూరగాయలు పంపిణీ చేస్తున్న రాధాకృష్ణ

తణుకు, న్యూస్‌టుడే: తుపాను బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ భరోసా ఇచ్చారు. శుక్రవారం తణుకు పట్టణంలోని ఇరగవరం కాలనీకి చెందిన 30 మత్స్యకార కుటుంబాలకు పది కిలోల బియ్యం, నిత్యావసరాలను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. మొంథా తుపాను హెచ్చరికలు జారీ చేసిన నాటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు ప్రజలతో పాటు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా చర్యలు తీసుకున్నారని చెప్పారు. జీవీఎల్ తణుకు పట్టణంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలిన సుమారు 30 కుటుంబాలకు నిత్యావసరాలను అందజేశారు. పునరావాస కేంద్రంలో తలదాచుకున్న వారికి ప్రభుత్వం రూ.3 వేల చొప్పున సాయం ప్రకటించిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అబ్బురపరచిన చిత్రలేఖన పోటీలు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం కొబ్బరితోటలోని ఈవీఎం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. దీనిలో భాగంగా 'ఇష్టమైన పండగ' అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన జి.జ్యోతి సాయి శ్రీ, ఎ.చాందిని, జి.భార్గవిదేవిలకు ప్రధానోపాధ్యాయుడు కేవీవీఎస్ సూర్యనారాయణ, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

విజేతలతో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు

తణుకు, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండగ' అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో 7 నుంచి 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వి.జ్యోతిర్మయి హంసిని, పి.కృతి, వై.శ్యామ్ మనోహర్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయిని కె.పద్మావతి బహుమతులు అందజేశారు.

★ 'ఈనాడు' ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం సుబ్బారావుపేటలోని సత్యసాయి ఆంగ్లమాధ్యమ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 'ఇష్టమైన పండగ' అనే అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన జి.సాయి రామ్ చరణ్, సీహెచ్ మధు మతి, డి.కార్తిక్‌లకు ప్రిన్సిపల్ లవకుమారి, ఉపాధ్యాయినులు బహుమతులు అందజేశారు.

సంస్థానాల విలీనంలో ప్రముఖ పాత్ర

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, టూటౌన్, న్యూస్‌టుడే: భారతదేశంలో సంస్థానాల విలీనంలో సర్దార్ ప్రముఖ పాత్ర పోషించారని తాడేపల్లిగూడెం డీఎస్పీ విశ్వనాథ్ కొనియాడారు. సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన స్థానిక పోలీస్ బల్కాండ్ వద్ద రన్ ఫర్ యూనిటీ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో తాడేపల్లిగూడెం పట్టణ, రూరల్ సీఐలు బోనం ఆది ప్రసాద్, రవికుమార్, ఎస్సైలు బాదం శ్రీనివాస్, నాగరాజు, తహసీల్దార్ సునీల్ కుమార్ పాల్గొన్నారు. ● పటేల్ జయంతి సందర్భంగా భాజపా తాడేపల్లిగూడెం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గ్రీన్ ఏరియా కాంప్లెక్స్ వద్ద శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి దువ్వా శ్రీను అధ్యక్షత వహించారు. పటేల్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మంచు మర్తి నాగేశ్వరరావు, పొందూరు గాంధారావు, చిట్టూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ● నిట్ ప్రాంగణంలోని పరిపాలన విభాగం వద్ద వెల్ఫేర్ ఆధ్వర్యంలో రన్‌ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీ నిట్ డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ అసోసియేటివ్ డీన్ డా శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలోని సంస్థానాలన్నింటిని ఒకే తాటిపైకి తీసుకొచ్చే బాధ్యతను తీసుకుని సమర్థవంతంగా నిర్వహించారని గుర్తు చేశారు.

తాడేపల్లిగూడెం: రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో పాల్గొన్న డీఎస్పీ విశ్వనాథ్, పురపాలక, రెవెన్యూ అధికారులు

తణుకు: సత్కారం పొందిన నారాయణరావుతో నిర్వాహకులు

తణుకు, న్యూస్‌టుడే: తణుకులోని కర్ణాటక బ్యాంకు ఆవరణలో సౌహార్ద సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో … పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రముఖ సాహిత్య వేత్త ముక్కామల నారాయణరావు మాట్లాడుతూ స్వాతంత్య్ర సమరయోధుడు, రాజనీతిజ్ఞుడు, నిష్కళంక దేశభక్తుడు సర్దార్ పటేల్ అని కొనియాడారు. ఈ సందర్భంగా నారాయణరావును నిర్వాహకులు సత్కరించారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ గోపిగణేష్, అసిస్టెంట్ మేనేజర్ వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

పైడిపర్రులో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: తణుకు మండలం పైడిపర్రులో వేంచేసిన అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద శుక్రవారం 11 అడుగుల 4 అంగుళాల నూతన విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. గ్రామ పెద్దలు, గ్రామ రైతు సంఘం ఆధ్వర్యంలో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామిని దర్శించుకున్నారు.

జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

(రేలంగి)ఇరగవరం, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం తణుకులో నిర్వహించిన నరసాపురం డివిజన్ స్థాయి కబడ్డీ పోటీల్లో రేలంగి తుమ్మలపల్లి మాణిక్యం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన ఏడుగురు క్రీడాకారులు విజేతలుగా నిలిచి జిల్లా స్థాయికి అర్హత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఆర్.మణిభారతి తెలిపారు. అండర్-14 విభాగంలో పి.ప్రియాంక, ఎ.గీత, కె.సుధారాణి, అండర్-17 విభాగంలో ఐ.హేమశ్రీ, సీహెచ్.హారిక, బి.బాలు, ఎ.సూర్య కరుణ ఎంపికైనట్లు వివరించారు. వ్యాయామ ఉపాధ్యాయులు సీహెచ్. ప్రసాద్, కె.వెంకన్న బాబు క్రీడాకారులను అభినందించారు.

క్రీడాకారులతో ఉపాధ్యాయులు

బొలిశెట్టిని కలిసిన బాలరాజు

తాడేపల్లిగూడెం, న్యూస్‌టుడే: పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శుక్రవారం తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై చర్చించారు.

చెక్కు అందజేత

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, టూటౌన్, న్యూస్‌టుడే: పెంటపాడు మండలం రావిపాడుకు చెందిన గోపిశెట్టి వెంకటలక్ష్మికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.68 వేల చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు జనసేన పార్టీ యువ నాయకుడు బొలిశెట్టి రాజేశ్ శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో మునగల శివ, సురేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, టూటౌన్, న్యూస్‌టుడే : తుపాను ప్రభావంతో గ్రామాల్లో నెలకొన్న అపరిశుభ్ర వాతావరణాన్ని తరిమికొట్టేందుకు మండలంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించినట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. నవాబ్‌పాలెంలో జరుగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. డిప్యూటీ ఎంపీడీవో వెంకటేష్, ధనరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు

సత్వరమే పరిష్కరించండి

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని తహసీల్దార్ దశిక వంశీ సూచించారు. శుక్రవారం అత్తిలి మండలం స్కిన్నెరపురం సచివాలయంలో తహసీల్దార్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు.

భవనాలు శిథిలం.. ప్రాణాలకు ప్రమాదం

పెచ్చులూడుతూ.. ర.భ.శా భవనం పురాతనమైనది కావడంతో ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. దీన్ని బ్రిటిష్ హయాంలో నిర్మించారు. ప్రస్తుతం శ్లాబు పెచ్చులూడి పడుతోంది. సిబ్బంది తప్పనిసరి పరిస్థితుల్లో భయంభయంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. దీనిపై ర.భ శాఖ ఏఈ యశ్వంత్‌ను సంప్రదించగా రహదారులు భవనాల శాఖ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.3 కోట్లు అంచనా వ్యయంతో ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: తణుకు పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు శిథిలావస్థకు చేరాయి. బ్రిటిష్ కాలంలో నిర్మించిన పురాతన భవనాలు కావడంతో ప్రస్తుతం అవి జీర్ణోద్ధరణ స్థితిలోకి వెళ్లాయి. వాటిలో కార్యకలాపాలు నిర్వహించేందుకు ఉద్యోగులు, వివిధ పనులతో అక్కడికి వచ్చే వారు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు.

బిక్కుబిక్కుమంటూ.. తణుకులో జలవనరుల శాఖ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరింది. పెంకులు పగిలి, గోడల్లో పగుళ్లు ఏర్పడ్డాయి. దీంతో కొద్ది పాటి వర్షం కురిసినా లోపలికి నీరు కారడంతోపాటు ఆవరణ మొత్తం మునిగిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వర్తిస్తున్నారు.

ఆదాయం తెస్తున్నా.. తణుకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం శిథిలావస్థకు చేరడంతో ఇటీవల తాత్కాలిక ప్రాతిపదికన అద్దె భవనంలోకి తరలించారు. ఏడాదికి ఈ కార్యాలయం ద్వారా సుమారు రూ.50 కోట్ల వరకు ఆదాయం ప్రభుత్వానికి సమకూరుతుంది. నిత్యం వందల సంఖ్యలో కక్షిదారులు క్రయ, విక్రయాల రిజిస్ట్రేషన్లు చేయించుకుంటారు. దీనిపై ర.భ శాఖ ఏఈ యశ్వంత్‌ను సంప్రదించగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నూతన భవన నిర్మాణానికి రూ.2 కోట్లు అంచనాతో ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. నిధులు మంజూరుకాగానే నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు.

నీటి నాణ్యత పరీక్షలు తప్పనిసరి

తాడేపల్లిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: కొత్తూరు, నవాబ్‌పాలెం, ఆరుళ్ల, జగన్నాథపురంలో వెంకట్రామన్నగూడెం కృషి విజ్ఞాన కేంద్రం మత్స్య శాస్త్రవేత్త ఆళ్ల దేవీ వర ప్రసాద్ రెడ్డి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆక్వా, పశువుల పెంపకంపై మొంథా తుపాను ప్రభావం లేదన్నారు. చెరువుల్లో క్రమం తప్పకుండా నీటి నాణ్యత పరీక్షలు చేయించుకుని, వాటి ఫలితాల ఆధారంగా మెరుగైన యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. పశు వైద్యుడు సునీల్ కుమార్ పాల్గొన్నారు.



సంఘటిత ఉద్యమాలకు సమాయత్తం

తణుకు: నినాదాలు చేస్తున్న నాయకులు

తణుకు, తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే: ఏఐటీయూసీ నిర్విరామంగా నిర్వహించిన కార్మికోద్యమాలు, పోరాటాల ఫలితంగానే కార్మికులు హక్కులు, చట్టాలు సాధించుకోగలిగారని జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు అన్నారు. ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం తణుకులో పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏఐటీయూసీ పతాకాలను ఆవిష్కరించి వేడుకలను నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. ★ పెంటపాడు మంచినీటి ట్యాంక్ వద్ద కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు లక్ష్మి మాట్లాడుతూ ఏఐటీయూసీ భారత కార్మిక వర్గానికి అనేక హక్కులను సాధించి పెట్టిందని తెలిపారు.

తండ్రీకుమార్తెలకు గాయాలు

ఉంగుటూరు: పెంటపాడు మండలం ఉమామహేశ్వరానికి చెందిన ఓలేటి ఆనందరాజు, ఆయన కుమార్తె వరలక్ష్మి ఉంగుటూరు మండలం నీలాద్రిపురంలో ఓ వేడుకకు హాజరయ్యారు. తిరిగి ద్విచక్ర వాహనంపై ఇంటికి బయల్దేరారు. మార్గం మధ్యలోని ఉంగుటూరు ఎర్ర చెరువు వద్దకొచ్చే సరికి ట్రాక్టర్‌ను తప్పించే క్రమంలో వాహనం అదుపు తప్పింది. ప్రమాదంలో వరలక్ష్మి కాలికి తీవ్ర, ఆనందరాజుకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో తాడేపల్లిగూడెం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.

అవి ఇవి అన్నీ

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత..
తణుకు, గ్రామీణం, ఇరగవరం, న్యూస్‌టుడే: తణుకు మండలం పరిధిలోని తేతలి, పైడిపర్రు తదితర గ్రామాలతోపాటు ఇరగవరం మండలంలోని అన్ని గ్రామాల్లో విద్యుత్తు లైన్ల మరమ్మతులు, నిర్వహణ నిమిత్తం శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా నిలిపి వేస్తామని ఈఈ కె నరసింహమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

పరిసరాల శుభ్రత అవసరం..
తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లిలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారి వై.నాగబాబు పర్యవేక్షణలో నిర్వహించారు. గ్రామంలో పలుచోట్ల పరిసరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల మధ్య మురుగు నీరు నిల్వ ఉండటంతో దోమలు చేరి వాటితో మలేరియా, డెంగీ, చికెన్ గన్యా వంటి రోగాలబారిన పడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ లక్ష్మణరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేలంగిలో అధికారుల తనిఖీలు

మాంసం దుకాణ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు

రేలంగి (ఇరగవరం), న్యూస్‌టుడే: అత్తిలిలో వ్యాధులు సోకిన, మృతి చెందిన గొర్రెల మాంసాన్ని విక్రయిస్తున్న వ్యవహారం వెలుగుచూడటంతో ఇరగవరం మండలం రేలంగి పంచాయతీ అధికారులు శుక్రవారం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. గ్రామంలోని మాంసం దుకాణాలన్నింటినీ సందర్శించగా.. ముందే సమాచారం అందుకున్న వ్యాపారులు దుకాణాలను మూసివేశారు. గ్రామంలో మాంసం, కోళ్లు అమ్మే దుకాణాలు రహదారి మార్జిన్‌లో ఉన్న మురుగు బోదెల సమీపంలో అపరిశుభ్రమైన వాతావరణంలో అమ్ముతున్నారని, వీరందరిని ఒకే చోటకి చేర్చి దుకాణాలు నిర్వహించుకునేలా సదుపాయాలు కల్పిస్తామని కార్యదర్శి ఎం. యుగంధర్ శ్రీనివాస్ చెప్పారు. మాంసం, కోళ్లపై నిరంతర తనిఖీలు చేస్తామని, వాటికి పంచాయతీ ధ్రువీకరణ, సీల్ లేకుండా అమ్మకాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అవినీతికి దూరంగా ఉండాలి.. **తాడేపల్లిగూడెం టూటౌన్, న్యూస్‌టుడే:** స్థానిక గోయెంకా మహిళా కళాశాలలో జాగరూకత, అప్రమత్తత వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో 'దేశ ఆర్థిక ప్రగతిపై అవినీతి ప్రభావం' అనే అంశంపై శుక్రవారం చర్చా కార్యక్రమం నిర్వహించారు. రీడర్స్ క్లబ్ రిసోర్స్ పర్సన్ గరికపాటి బాపయ్యశర్మ మాట్లాడుతూ విద్యార్థులు అవినీతికి దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరాగాంధీకి నివాళి.. **తణుకు, న్యూస్‌టుడే:** బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి చివరి శ్వాస వరకు పోరాడిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ తణుకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి దిర్శిపో రామకృష్ణ కొనియాడారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆమె విగ్రహానికి తణుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు సీహెచ్.వరలక్ష్మి, మహిళా అధ్యక్షురాలు ఎం.లక్ష్మి, మండల అధ్యక్షుడు రామకృష్ణంరాజు, నాయకులు పాల్గొన్నారు.

చేపలు, రొయ్యల ఆరోగ్య స్థితి మెరుగుకు చర్యలు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: చేపలు, రొయ్యల పెంపకందారులు వాటి ఆరోగ్యస్థితిని మెరుగుపరచడానికి తగిన చర్యలు తీసుకోవాలని మత్స్య శాఖ శాస్త్రవేత్త డా ఎ.దేవీవర ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. వెంకటరామన్నగూడేనికి చెందిన డా వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం, శాస్త్రవేత్తలు శనివారం తాడేపల్లిగూడెం మండలంలోని కొత్తూరు, నవాబ్‌పాలెం, ఆరుళ్ల, జగన్నాథపురంలోని మత్స్య, పశు సంవర్ధక విభాగాలను పరిశీలించి మాట్లాడారు. మత్స్య, పశుసంవర్ధక శాఖలపై మొంథా ప్రభావం లేదని స్పష్టం చేశారు. చేప, రొయ్య ఆరోగ్యస్థితిని మెరుగు పరచడానికి ప్రోబయోటిక్స్, ఇమ్యూనోస్టిమ్యులెంట్లు క్రమం తప్పకుండా వాడాలన్నారు. నీటి నాణ్యత పరీక్ష ఆధారంగా మెరుగైన నిర్వహణ పద్ధతులు, జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా పశువైద్యుడు డా.సునీల్ కుమార్ నులి పురుగుల నివారణ మందులు, పాల ఉత్పత్తిని సాధించడానికి తీసుకోవాల్సి జాగ్రత్తలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాబూరావుకు అంతిమ వీడ్కోలు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, టూటౌన్, న్యూస్‌టుడే : సీపీఎం నాయకుడు, కార్మిక ఉద్యమ నేత చింతకాయల బాబూరావు అంతిమ యాత్ర తాడేపల్లిగూడెంలో శుక్రవారం సీఐటీయూ, అంగన్‌వాడీ, యూటీఎఫ్, ఉద్యోగకార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భౌతిక కాయాన్ని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ బాబూరావు మృతి తాడేపల్లిగూడెం ప్రాంతానికి, సీపీఎంకు తీరని లోటని అన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి జేఎన్‌వీ గోపాలన్ మాట్లాడులూ బాబూరావు భౌతిక కాయాన్ని కుటుంబ సభ్యులు, పార్టీ సూచనల మేరకు వైద్య విద్యార్థుల ప్రయోజనార్థం ఏలూరు ఆశ్రం ఆస్పత్రికి అందించామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరరావు, జయరామ్, దడాల సుబ్బారావు, కర్రి నాగేశ్వరరావు, బలరామ్ తదితరులు పాల్గొన్నారు.



(c) eenadu

కార్తిక సోమవారానికి ప్రత్యేక బస్సులు

కడప, చిన్నచౌకు, న్యూస్‌టుడే: కార్తిక సోమవారం సందర్భంగా కడప ఆర్టీసీ డిపో నుంచి శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పొలతల, నిత్యపూజకోనకు పాత బస్టాండ్ నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామన్నారు. పొలతలకు మూడో తేదీ ఉదయం 6.30, 9.00, 11.30, మధ్యాహ్నం 1.15, సాయంత్రం 3.45 నిమిషాలకు, నిత్యపూజకోనకు ఉదయం 6.30, 9.30, మధ్యాహ్నం 12.30, సాయంత్రం 3.30 గంటలకు బస్సులు బయలుదేరుతాయని చెప్పారు. శివభక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కాంతులు.. కార్తిక కాంతులు

గాజుల అలంకరణలో శ్రీచక్ర సహిత మహాలక్ష్మి

పులివెందుల, న్యూస్‌టుడే: కార్తిక శుక్రవారాన్ని పురస్కరించుకుని పులివెందుల శ్రీచక్ర సహిత శ్రీమహాలక్ష్మి ఆలయంలో లక్ష దీపోత్సవాన్ని దేదీప్యమానంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలు, పూజలు చేశారు. మూల విరాట్‌ను గాజులతో ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం లక్ష దీపోత్సవాన్ని వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య చేపట్టారు. అనంతరం జ్వాలా తోరణం వెలిగించారు.

రాయచోటి వాసికి దక్షత పురస్కారం

గుండాలరెడ్డి రాఘవేంద్ర, ఎస్పీ ఝార్సుగూడ

రాయచోటి, న్యూస్‌టుడే: మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్‌లో కీలకంగా వ్యవహరించిన ఒడిశా రాష్ట్రం ఝార్సుగూడ ఎస్పీ గుండాలరెడ్డి రాఘవేంద్రను ప్రతిష్ఠాత్మక 'దక్షత' అవార్డు వరించింది. రాయచోటికి చెందిన ఈయన 2019 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన అధికారి. ఒడిశాలో విధులు నిర్వహిస్తున్నారు. నౌపాడా ఎస్పీగా పనిచేస్తున్న సమయంలో భారీ ఎన్‌కౌంటర్లలో కీలకంగా వ్యవహించారు. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు రామచంద్రారెడ్డి అలియాస్ చలపతితో పాటు పలువురిని మట్టుబెట్టారు. రాఘవేంద్ర ప్రస్తుతం ఝార్సుగూడ ఎస్పీగా పనిచేస్తున్నారు. త్వరలోనే ఆయన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేతుల మీదుగా దక్షత అవార్డు అందుకోనున్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో రీ పోలింగ్‌కు అవకాశం ఇవ్వకుండా ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు కృషి చేసినందుకు కేంద్ర ఎన్నికల కమిషన్ నుంచి ఆయన గతంలో ప్రశంసలు అందుకున్నారు.

అద్దిరిపోయే దోపిడీ

బంగారు బాతులా కడప ఆర్కిటెక్చర్ వర్సిటీ

ఈనాడు, కడప: విభజిత రాష్ట్రంలోనూ ఆర్కిటెక్చర్, ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం ఉండాలంటూ 2020లో కడప కేంద్రంగా వైకాపా ప్రభుత్వం నెలకొల్పింది. ఈ విద్యాలయం విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడం కంటే ఆ పార్టీ నేతల దోపిడీకే ఎక్కువగా ఉపయోగపడింది. విశ్వవిద్యాలయం వేదికగా వైకాపా అగ్రనేతల బంధుగణానికి పదవులు పంచేశారు. భవనాల అద్దెల రూపంలో నిధులు దోచి పెట్టారు.

ఇదీ విషయం

కడప నగర సమీపంలో గ్లోబల్ ఇంజినీరింగ్ కళాశాల ఉంది. ఆ విద్యాసంస్థకు తలెత్తిన ఆర్థిక సమస్యలను ఆసరాగా చేసుకుని ఇందులోని కొంత భాగాన్ని వైకాపా నేతలు లాక్కున్నారు. ఆ తర్వాత ఆర్కిటెక్చర్ యూనివర్సిటీని ఏర్పాటు చేశారు. ప్రారంభంలో నెలకు రూ. 21,27,320 అద్దెగా ఖరారు చేసి 2021-22లో తరగతులు ప్రారంభించారు. క్రమంగా ఈ మొత్తాన్ని రూ.24.86 లక్షల వరకు పెంచారు.

నాడు పట్టించుకోని పాలక గణం

వాస్తవానికి కడప నగర సమీపంలోని యోగి వేమన విశ్వవిద్యాలయంలో ఖాళీ ప్రాంగణం ఉంది. ఇక్కడ ఆర్కిటెక్చర్ విశ్వవిద్యాలయం నిర్వహించే సౌలభ్యమూ ఉంది. అయినా అధికారులు పట్టించుకోలేదు. అప్పటి ముఖ్యమంత్రి జగన్ సమీప బంధువులకు ఆదాయం చేకూర్చడానికి అద్దె భవనాల్లో నడుపుతూ వచ్చారు.

తరలింపును అడ్డుకున్న వైనం

వర్సిటీని ప్రైవేట్ భవనాల్లో కాకుండా యోగి వేమన విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న గురుకులంలో నిర్వహించాలని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో సామగ్రి తరలించే పనులు చేపట్టగా.. ప్రస్తుతం కొనసాగుతున్న భవన యాజమానులైన వైకాపా నేతలు అడ్డుకున్నారు. అద్దె బకాయిలు రూ. 3.64 కోట్లు, రానున్న మూడు నెలలకు రూ. 74,59,644 కలిపి మొత్తం రూ. 4.39 కోట్లు చెల్లించాలని వర్సిటీని కోరారు. వీటితో పాటు 2022 ఏప్రిల్ 1 నుంచి ఇప్పటి వరకు సౌకర్యాలకు మరో రూ. 5.62 కోట్లతో కలిపి మొత్తం రూ. 10.01 కోట్ల వరకు చెల్లించిన తర్వాత ఖాళీ చేయాలంటూ వైకాపా నేతలు నోటీసులిచ్చారు.

రేకుల షెడ్లకూ అదే ధరాఘాతం

వర్సిటీ, వసతి గృహాల అద్దె ఒప్పందంలోనూ అక్రమాలు చోటు చేసుకున్నాయి. మౌలానా మైనార్టీస్ వెల్ఫేర్, ఎడ్యుకేషనల్ సొసైటీతో 2021 ఫిబ్రవరి 1న 35 వేల చదరపు అడుగులతో ఒప్పందం కుదిరింది. అద్దె మాత్రం 1,74,513 చ.అ. చెల్లిస్తూ వస్తున్నారు. చదరపు అడుగుకు రూ.10, సౌకర్యాల కల్పనకు రూ.7 చొప్పున చెల్లిస్తున్నారు. శాశ్వత భవనాలతో పాటు రేకుల షెడ్లకు కూడా ఒకే రకమైన చెల్లింపులు సాగిస్తున్నారు. అధికార యంత్రాంగం సమగ్రంగా విచారిస్తే అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

డాక్టర్లు.. అందెల రవళులు

భరతనాట్యం చేస్తున్న వైద్య విద్యార్థిని

సర్వజన ఆసుపత్రి(కడప), న్యూస్‌టుడే: 2025-26 బ్యాచ్‌కు చెందిన వైద్య విద్యార్థుల పరిచయ వేదిక కడప సర్వజన ఆసుపత్రి కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం సందడిగా సాగింది. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి కడప వైద్య కళాశాలకు మంచి పేరు తేవాలని వక్తలు ఆకాంక్షించారు.

అమరుల త్యాగాలను మరువదు సమాజం

కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న ఎస్పీ విశ్వనాథ్, పోలీసు అధికారులు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రజల కోసం ప్రాణాలర్పించిన పోలీసుల త్యాగాలను మరువలేమని ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల ముగింపు సందర్భంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కడప నగరంలోని కోటిరెడ్డి కూడలి నుంచి ఎస్పీ కార్యాలయం వరకు శుక్రవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోలీసు కార్యాలయంలోని అమరవీరుల స్తూపం వద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళి అర్పించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ప్రకాష్‌బాబు, అదనపు ఎస్పీ రమణయ్య, ఏఆర్ డీఎస్పీ నాగేశ్వరరావు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, సీఐలు, ఎస్సైలు, ఆర్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.

పార్శ్వనాథా.. తాళం తీసే వారే లేరా!

మరుగున పడుతున్న అరుదైన జైన క్షేత్రం

తాళం వేసిన గదిలో మొదటి తీర్థంకరుడు పార్శ్వనాథుడి విగ్రహం

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: రాష్ట్రకూట రాజు నిత్యవర్ష ఇంద్రుని కాలం(క్రీ.శ. 914-917)లో జమ్మలమడుగు మండలంలోని దానవులపాడు జైన క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. పెన్నా నది తీరాన ఉన్నందున తరచూ వరదల్లో చిక్కుకునేది. కాలక్రమేణా ఇసుక మేటలో పూడిపోయింది. క్రీ.శ. 1903లో చేపట్టిన తవ్వకాల్లో ఈ జైన క్షేత్రం మళ్లీ వెలుగులోకి వచ్చింది. నది ఒడ్డున సుమారు ఒకటిన్నర కిలో మీటర్ల పొడవున ఇక్కడ జైనులు రాతి కట్టడం నిర్మించారు. భక్తులు నదిలో దిగి స్నానం చేసేందుకు 18 తాపులు ఏర్పాటు చేశారు. సదరు తాపులకు ఇరువైపులా చెక్కిన ఏనుగు, సర్పాలు, నృత్యకారిణుల చిత్రాలు ఆకట్టుకునే రీతిలో ఉన్నాయి. రెండు జైన దేవాలయాలు, నాలుగు జినుల శిలలు, రెండు చౌముఖులు, ఒక తీర్థంకర పలకం, మూడు మీటర్ల ఎత్తు ఉన్న పార్శ్వనాథుని విగ్రహాలు, పద్మావతి విగ్రహం తవ్వకాల్లో వెలుగు చూశాయి. వీటిని చెన్నైలోని మ్యూజియానికి తరలించి భద్రపరిచారు.

పది అడుగుల విగ్రహం

ప్రస్తుతం ఈ జైన క్షేత్రం శిథిలావస్థకు చేరుకుంది. పది అడుగుల గంభీరమైన మొదటి తీర్థంకరుడు(మహావీరుడు) పార్శ్వనాథుని విగ్రహం ఇక్కడి ప్రత్యేకత. శిరస్సు పైన ఏడు తలలున్న పాము పడగ ఉంటుంది. పక్కనే అసంపూర్తి ఆలయం ఉంది. వీటికి ఎదురుగా జైనులు తవ్విన బావి ఉంది. చుట్టూ సర్పాలున్న రాతిపలకలు, సర్పకన్యల ప్రతిమలు అక్కడే పడి ఉన్నాయి.

దారీతెన్నూ లేదు

జమ్మలమడుగు - ప్రొద్దుటూరు ప్రధాన రహదారి నుంచి సుమారు ఒకటిన్నర కిలోమీటరు దూరంలో ఉండే ఈ క్షేత్రానికి సరైన రహదారి లేదు. తాగునీటి వసతి లేకపోవడంతో పర్యాటకులు ఇక్కడికి చేరుకోవడం కష్టంగా మారింది. పార్శ్వనాథుడి విగ్రహాన్ని ఆకతాయిలు ధ్వంసం చేయకుండా పదేళ్ల కిందట ఒక గది నిర్మించి ఇనుప కడ్డీలతో తలుపు ఏర్పాటు చేశారు. నిత్యం తాళం వేసి ఉంచుతున్నారు.

అభివృద్ధికి కృషిచేస్తాం

'దానవులపాడు వద్ద ఉన్న జైన క్షేత్రం మన రాష్ట్రంలోనే అరుదైనది. సుమారు పది అడుగుల పార్శ్వనాథుడి విగ్రహం ఇక్కడి ప్రత్యేకత. ఈ క్షేత్రం అభివృద్ధికి కృషి చేస్తాం' అని కేంద్ర పురావస్తుశాఖ జిల్లా అధికారి డాకారెడ్డి తెలిపారు. ఆర్ అండ్ బీ అధికారులతో మాట్లాడి క్షేత్రం వరకు రహదారి నిర్మాణం చేసేందుకు ప్రయత్నం చేస్తామన్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం.. ఎంపీడీవోకు తాఖీదులు

ఒంటిమిట్ట : కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలపై తప్పుడు సమాచారాన్ని ఇచ్చి విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉన్నారని ఒంటిమిట్ట ఎంపీడీవో జె.సుజాతమ్మకు జడ్పీ సీఈవో ఓబులమ్మ శుక్రవారం సంజాయిషీ తాఖీదు ఇచ్చారు. పీజీఆర్‌ఎస్‌లో మండలంలోని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై సమగ్ర నివేదిక ఇవ్వని కారణంగా ఆమె చర్యలు తీసుకున్నారు. మూడు రోజుల్లో సమాధానం ఇవ్వాలని ఆమె ఆదేశించారు.

రైతులూ.. నాణ్యత లేని విత్తనాలు తీసుకోవద్దు

పెండ్లిమర్రి, వీరపునాయునిపల్లె, న్యూస్‌టుడే: రాయితీపై అందించే శనగ విత్తనాలను రైతులు పరిశీలించాలని.. నాణ్యత లోపం ఉంటే వెనక్కి పంపుతామని జిల్లా వ్యవసాయాధికారి చంద్రనాయక్ అన్నారు. పెండ్లిమర్రి, వీరపునాయునిపల్లె మండలం ఎన్.పాలగిరి రైతు సేవా కేంద్రాల్లోని శనగ విత్తనాలను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాయితీపై అందిస్తున్న విత్తనాల్లో కొన్ని నాసిరకం, పురుగు పట్టి ఉన్నాయని కొందరు రైతులు ఆయన దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆయన పరిశీలించి నాణ్యత ఉంటేనే తీసుకెళ్లాలని సూచించారు. నాణ్యత లేని వాటిని వెనక్కి పంపి మళ్లీ తెప్పిస్తామని చెప్పారు.

పెండ్లిమర్రి: విత్తనాలు పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి చంద్రనాయక్

ఉద్యోగోన్నతులకు కౌన్సెలింగ్

కడప విద్య, న్యూస్‌టుడే: బోధనేతర సిబ్బంది ఉద్యోగోన్నతుల కౌన్సెలింగ్ ప్రక్రియను కడప నగరంలోని ఇంటర్మీడియట్ ప్రాంతీయ సంయుక్త సంచాలకుడు(ఆర్జేడీ) కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఆర్జేడీ సురేష్ ఆధ్వర్యంలో జోన్- 4 పరిధిలోని ఉమ్మడి కడప, అనంతపురం, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లోని ఉద్యోగులకు ఈ ప్రక్రియ చేపట్టారు. కడప జిల్లాలో ముగ్గురు, చిత్తూరులో 5, అనంతపురంలో 4, కర్నూలులో ఆరుగురు మొత్తంగా 18 మందికి ఉద్యోగోన్నతులు కల్పించారు. ప్రక్రియను ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారులు వెంకటేశ్వర్లు(కడప), రాజశేఖర్‌రెడ్డి(తిరుపతి), చెన్నకేశవప్రసాద్(సత్యసాయి) తదితరులు పర్యవేక్షించారు.

ఏడు రోజులు.. 59 బస్సులపై కేసులు

ప్రైవేట్ బస్సును తనిఖీ చేస్తున్న రవాణా శాఖ అధికారులు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ బస్సుల తనిఖీ ప్రక్రియ కొనసాగుతోంది. ఇన్‌ఛార్జి డీటీసీ వీర్రాజు ఆధ్వర్యంలో రవాణా శాఖ అధికారులు నాలుగు బృందాలుగా ఏర్పడి శుక్రవారం తనిఖీలు సాగించారు. గడచిన వారం రోజుల్లో మొత్తం 102 బస్సులను తనిఖీ చేయగా. 59 నిబంధనలు పాటించడం లేదని గుర్తించి కేసులు నమోదు చేశారు. మూడింటిని జప్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విద్యాసంస్థల బస్సులను కూడా తనిఖీ చేస్తామన్నారు. ఈ మేరకు విద్యాసంస్థల యాజమాన్యాలకు ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. పది రోజుల తర్వాత తనిఖీలుంటాయని, నిబంధనలు పాటించకుంటే సీజ్ చేస్తామని తెలిపారు. ప్రైవేట్ బస్సుల తనిఖీల్లో బ్రేక్ ఇన్‌స్పెక్టర్లు విజయభాస్కర్, ప్రసాద్, ఏఎంవీఐ లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

సమీక్షిస్తున్న కలెక్టర్ శ్రీధర్.. చిత్రంలో జేసీ అదితిసింగ్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ శ్రీధర్ తెలిపారు. జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ సమీక్షా సమావేశం కడప కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమలకు రూ. 67.62 లక్షలు, 24 రవాణా వాహనాలకు రూ. 2.75 కోట్ల రాయితీ మంజూరుకు ఆమోదం తెలిపారు. పరిశ్రమల శాఖ జీఎం చాంద్‌బాషా, ఏపీఐఐసీ జడ్‌ఎం శ్రీనివాసమూర్తి, ఎల్డీఎం జనార్దన్, డీసీఐఎఫ్ చిన్నారావు, సోషల్ వెల్ఫేర్ డీడీ సరస్వతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డాక్టర్ రాజ్యలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ● స్మార్ట్ కిచెన్ల నిర్మాణంపై డీఆర్‌డీఏ పీడీ డాక్టర్ రాజ్యలక్ష్మి, సీపీవో హజరత్తయ్య, డీఈవో షంషుద్దీన్, ఎస్ఎస్ఏ ఏపీసీ నిత్యానందరెడ్డి, స్మార్ట్ కిచెన్ల నోడల్ అధికారి విజయ్‌కుమార్‌లతో కలెక్టర్ శ్రీధర్, జేసీ అదితిసింగ్ సమీక్షించారు. జిల్లావ్యాప్తంగా 33 చేపట్టగా 23 వివిధ దశల్లో ఉన్నాయని.. మిగిలినవీ త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

నివాసాన్ని త్వరితగతిన మళ్లీ నిర్మిస్తాం

వీరబ్రహ్మేంద్ర స్వామి నివాస గృహాన్ని పరిశీలిస్తున్న ఇంటాక్ సంస్థ ప్రతినిధులు

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: మొంథా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు బి.మఠంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి పురాతన నివాస గృహం కూలింది. ఈ నేపథ్యంలో పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఇంటాక్(భారతీయ కళా, సాంస్కృతిక వారసత్వ ట్రస్ట్) సంస్థ ప్రతినిధులు వెంకటరెడ్డి, చిన్నపరెడ్డి, శ్రీనివాసులు, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. కలెక్టర్ శ్రీధర్ ఆదేశాల మేరకు స్వామి వారి నివాస గృహాన్ని పరిశీలించామని తెలిపారు. గతంలో ఎలా ఉండేదో అలానే స్వామి నివాస గృహాన్ని పునరుద్ధరిస్తామని చెప్పారు. నాలుగు నెలల కాలంలో పనులు పూర్తిచేస్తామన్నారు. ప్రతినిధులు, అధికారుల వెంట పూర్వపు మఠాధిపతి కుమారులు, స్థానికులు ఉన్నారు.

అయ్యయ్యో బ్రహ్మయ్య.. మొత్తంగా కాజేశారయ్యా!

ఈనాడు, కడప: తెదేపా బి.మఠం మండల అధ్యక్షుడు సుబ్బారెడ్డి తన కుటుంబ సభ్యులు, బినామీల పేరుతో ప్రభుత్వ భూమిని కాజేసి అనువంశీకం పేరిట నమోదు చేసుకున్నారు. అసైన్‌మెంట్ కమిటీ సిఫార్సు లేకుండా అనధికారికంగా డీకేటీ పట్టాలు పొందారు. మరికొందరూ ఇదే బాటలో నడిచారు. వందల ఎకరాలు హస్తగతం చేసుకున్నారు.

బి.మఠంలో చెలరేగిన భూచోళ్లు

బ్రహ్మంగారిమఠం మండలం రేకులకుంట వద్ద ఆక్రమణలో ఉన్న వాగు భూమి

◆ వైకాపా నేత పంగా నిత్యపూజారెడ్డి తన కుటుంబ పరివారం పేరిట రూ. 100 కోట్ల విలువైన భూముల్లో పాగా వేశారు. హుబ్లీ- కృష్ణపట్నం జాతీయ రహదారి పక్కన ఖరీదైన ప్రభుత్వ భూములను కాజేశారు. ◆ కానాల మల్లికార్జునరెడ్డి రేకులకుంట రెవెన్యూ గ్రామం ఎల్‌పీ నంబరు 943 కింద ఉన్న 31.71 ఎకరాల వాగు భూమిని ఆక్రమించుకుని ఏకంగా కంచె నిర్మాణం చేపట్టారు.

◆ బ్రహ్మంగారిమఠంలో అక్రమార్కులు చెలరేగిపోయారు. వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను చెరబట్టారు. ఈ విషయంలో వైకాపా, తెదేపా నేతలు కొందరు చేతులు కలిపారు. నకిలీ పట్టాదారు పాసు పుస్తకాలు, డీకేటీ పట్టాలు సృష్టించి కాజేశారు. రాజకీయ పరపతి, ఇతరత్రా పైరవీలతో రెవెన్యూ యంత్రాంగం కూడా వారికి లొంగింది. వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేసింది.

వెల్లువెత్తిన ఫిర్యాదులు

బి.మఠం మండలంలో చోటుచేసుకున్న భూ అక్రమాలపై ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్‌ఎస్)కు అధిక సంఖ్యలో ఈ మండలం నుంచే అర్జీలు అందుతున్నాయి. దీంతో కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ స్పందించారు. బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్‌ను విచారణకు ఆదేశించారు.

జల్లెడ పట్టనున్న కమిటీలు

మండలంలో చోటుచేసుకున్న భూ అక్రమాలపై విచారణకు ఇరవై కమిటీలను అధికారులు నియమించారు. వీరు ఇరవై రెవెన్యూ గ్రామాల్లోని భూములను సర్వే నంబర్ల వారీగా పరిశీలిస్తారు. పట్టా భూములు, ప్రభుత్వ, పోరంబోకు, అటవీ, దేవాదాయ, వక్ఫ్ భూముల్లో కాదో తేలుస్తారు. సంబంధిత నివేదికను కలెక్టర్‌కు మూడు వారాల్లో అందించాల్సి ఉంటుంది. అనంతరం సదరు భూముల్ని స్వాధీనం చేసుకుని పేదలకు పంచి పెట్టేలా యోచిస్తున్నారు.

సర్దార్ సమైక్యతా రాగం.. సదా స్మరణీయం

సమైక్యతా పరుగును జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎస్పీ నచికేత్ విశ్వనాథ్

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: దేశ సమగ్రత, ఐక్యతకు సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చేసిన కృషి చిరస్మరణీయమని ఎస్పీ అధికారి నచికేత్ విశ్వనాథ్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని పోలీసు శాఖ ఆధ్వర్యంలో కడపలో ఏర్పాటు చేసిన జాతీయ సమైక్యతా పరుగును ఎస్పీ శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం నగర పుర వీధుల మీదుగా పరుగు కొనసాగింది. ఏఎస్పీ ప్రకాష్‌బాబు, ఏఆర్ ఏఎస్పీ రమణయ్య, ఎస్‌బీ డీఎస్పీ సుధాకర్, ఏఆర్ డీఎస్పీ నాగేశ్వరరావు, డీటీసీ డీఎస్పీ అబ్దుల్‌కరీం, ఆర్‌ఐలు శ్రీశైలరెడ్డితో పాటు పలువురు విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

టోల్ గేటు.. సేవల రూటు

బండపల్లె వద్ద ఉన్న టోల్‌ప్లాజా

అనేక జాతీయ మార్గాలు జిల్లాలో ప్రవేశిస్తున్నాయి. వందల కిలోమీటర్లు ఈ దారులపై ప్రయాణించే సమయంలో వాహనాలు టోల్ గేట్ల వద్ద సేవా పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ప్రయాణ సమయంలో జాప్యం జరగకుండా ఫాస్ట్రాగ్ విధానం అమల్లోకి రావడంతో ఆటోమెటిక్‌గా టోల్ వసూలు జరుగుతోంది. డబ్బులు కట్టి ప్రయాణం చేసే మనకు టోల్ రుసుం వసూలు చేసే యాజమాన్యాలు కొన్ని సౌకర్యాలను కూడా కల్పించాలి. ఈ సేవలపై వాహనదారులకు అవగాహన ఉంటే అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకోవచ్చు. - న్యూస్‌టుడే, లక్కిరెడ్డిపల్లి, రాయచోటి

1033తో తక్షణ సాయం

జాతీయ రహదారులపై అకస్మాత్తుగా వాహనం ఆగితే, వాహనాన్ని లాగడం కోసం ఎక్కడి నుంచో ఎవరినో పిలవాల్సిన అవసరం ఉండదు. పెట్రోల్, డీజిల్ అయిపోయినా 1033కి కాల్ చేస్తే తక్షణ సాయం అందుతుంది. పోలీసు సేవల కోసం 112 నంబరును సంప్రదించాలి.

విశ్రాంతి సౌలభ్యం

వాహనాల పార్కింగ్‌కు, డ్రైవర్లు విశ్రాంతి తీసుకునేందుకు టోల్ గేట్ల వద్ద ప్రత్యేక స్థలాలు ఉండాలి. ఇంధన స్టేషన్లు, వాహన మరమ్మతుల దుకాణాలు సమీపంలోనే ఉండాలి. నగదు జమ, ఉపసంహరణకు ఏటీఎం యంత్రాలు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

ఎస్‌వోఎస్

జాతీయ రహదారిపై ప్రతి 2 నుంచి 3 కి.మీ మార్గంలో రోడ్డు పక్కన స్తంభాలకు ఈ ఎస్‌వోఎస్ పెట్టెలు ఉంటాయి. ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడు లేదా ఇతర అత్యవసర సమయాల్లో తక్షణ సాయం కావాలంటే ఈ పెట్టెపై ఉండే బటన్ నొక్కి మనం ఉండే ప్రదేశం గుర్తించి చెబితే వెంటనే టోల్ సిబ్బంది అక్కడికి చేరుకుని సాయం అందిస్తారు.

రివార్డులూ పొందొచ్చు



జాతీయ రహదారిపై వెళ్లే సమయంలో కనీస అవసరాలు తీర్చుకోవడానికి పురుషులు, మహిళలకు వేర్వేరుగా మరుగుదొడ్ల సౌకర్యాన్ని హైవే అధికారులు కల్పిస్తున్నారు. పైగా ఈ మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉంటే వాటిని ఫోటో తీసి రాజమార్గ యాత్ర యాప్‌లో అప్‌లోడ్ చేస్తే రివార్డులు సైతం ఇస్తున్నారు.

● ఉమ్మడి జిల్లాలోని టోల్‌గేట్ల నుంచి వెళ్లే వాహనాలు సంఖ్య : 55 వేలు (అంచనా)	ఉమ్మడి జిల్లాలో టోల్‌గేట్లు వివరాలు
	● రాయచోటి- కడప(బండపల్లె)
	● పీలేరు - కడప(దుర్గంవారిపల్లె)
	● రాయచోటి - మదనపల్లె(ముదివేడు)
	● కడప - కర్నూలు(దుంపలగుట్ట)
	● మైదుకూరు - బద్వేల్(బసాపురం)

15 నిమిషాల్లో అత్యవసర సేవలు

ప్రయాణికులకు తాగునీరు ఇతరత్రా సేవలతో పాటూ ఏదైనా అనుకోని ప్రమాదాలు జరిగితే ప్రథమ చికిత్స అందించాలి. అలాగే ఘటనా స్థలానికి అంబులెన్స్‌ను కూడా పంపించాల్సి ఉంటుంది. ఇందుకోసం 1033 టోల్‌ఫ్రీ నంబరుకు కాల్ చేస్తే సమీపంలోని టోల్ ప్లాజాకు సమాచారం వెళ్తుంది. అక్కడ ఉన్న అంబులెన్స్ 15 నిమిషాల్లో ప్రమాద స్థలానికి చేరుకుంటుంది.

వివాహ ఆహ్వాన శుభాకాంక్షలు

బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు వివాహ శుభసమయంలో వినూత్న కానుక నవీన రీతిలో అందించండి.
ఆహ్వానాలు, శుభాకాంక్షలు, ధన్యవాదాలు
ఈనాడులో వివాహ ప్రకటన ద్వారా ప్రతిష్ఠ పెంచుకోండి.
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
మరిన్ని వివరాలకు సంప్రదించండి
కడప : 99899 97626

(c) eenadu

కడప కేంద్ర కారాగారానికి హత్య కేసు నిందితులు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా 2015 నవంబరు 17న సంచలనం సృష్టించిన చిత్తూరు మేయర్ దంపతుల హత్య కేసులో నిందితులైన అయిదుగురికి చిత్తూరు కోర్టు శుక్రవారం ఉరిశిక్ష విధిస్తూ సంచలన తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో నిందితులు చింటూ, వెంకటేష్, జయారెడ్డి, మంజు, మునిరత్నం వెంకటేష్‌లను చిత్తూరు నుంచి కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తుతో కడప కేంద్ర కారాగారానికి తరలించారు. ప్రత్యేక బ్యారక్ ఏర్పాటు చేసి సీసీ కెమెరా నిఘాలో వారిని ఉంచారు. ఉరిశిక్ష నిందితులు కడప కేంద్ర కారాగారానికి రావడం ఇదే మొదటిసారి.

పరిశోధనలపై విద్యార్థులకు ప్రత్యేకాసక్తి అవసరం

మారుతీనగర్, న్యూస్‌టుడే: విద్యార్థి దశలోనే పరిశోధనల పట్ల ఆసక్తి పెంచుకోవాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ యానిమల్ బయాలజీ శాఖ ప్రొఫెసర్ బిందు మాధవరెడ్డి అన్నారు. వైవీయూలో శుక్రవారం విద్యార్థులకు డయాబెటిస్, క్యాన్సర్‌లో శక్తి సమతుల్యత అనే అంశంపై అవగాహన కల్పించారు. యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలంటే ఎలాంటి ఆలోచనా విధానాలు ఉండాలి.. ఎలాంటి లక్షణాలు అలవర్చుకోవాలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుంచి వచ్చిన మరో ప్రొఫెసర్ రాజమోహన్‌రాయ్ వివరించారు. అనంతరం వైవీయూ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్‌లను సత్కరించారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బిందుమాధవరెడ్డి

ఈకేవైసీతో ఉపాధికి భరోసా

● జిల్లాలో 3,16,011 మంది లక్ష్యం
ఇంకా 71,674 మంది దూరం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించి సొంత ఊర్లోనే చేతి నిండా పని కల్పించాలనే సదాశయంతో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. ఈ క్రమంలో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడంతో అక్రమాలు అడ్డగోలుగా జరుగుతున్నాయి. నరేగా పద్దును అందినకాడికి కొందరు మింగేస్తున్నారు. వీటికి అడ్డుకట్ట వేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంకల్పించాయి. పని పత్రం పొందిన శ్రామికుల ముఖ ఆధారిత చిత్రంతో ధ్రువీకరణ (ఈకేవైసీ) చేయాలని ఆదేశించారు.

★ జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 3,16,011 మంది ముఖ ఆధారిత చిత్రంతో ఈకేవైసీ పూర్తి చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. ఆధార్ సంఖ్యతో 3,15,906 పేర్లను అనుసంధానం చేశారు. నెల రోజులుగా ఈ ప్రక్రియను కొనసాగిస్తున్నా ఇంకా పూర్తవ్వ లేదు. ఈ నెల 29 నాటికి 2,44,278 మంది జాతీయ మస్టర్ పర్యవేక్షణ వ్యవస్థ (ఎన్ఎంఎంఎస్) యాప్‌లో నమోదు చేయాలని గ్రామీణాభివృద్ధి శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు రెండు నెలల కిందట ఆదేశించారు. ఇప్పటికీ 77.31 శాతం మంది అందుబాటులోకి వచ్చారు. ఇంకా 71,674 మంది లక్ష్యానికి దూరంగా ఉన్నారు.

★ ఉపాధి కూలీల్లో కొంత మంది మృతి చెందగా, మరికొందరు జీవనోపాధి కోసం గల్ఫ్ దేశాలకు వలస వెళ్లారు. ఇంకొందరు ఇతర రాష్ట్రాలకు జీవనోపాధి కోసం వెళ్లారు. ఈ కారణంగా ఈకేవైసీ వంద శాతం పూర్తి కాలేదు. క్షేత్ర స్థాయిలో అధికారుల పర్యవేక్షణ కొరవడింది. కొంతమంది సిబ్బంది సక్రమంగా పనిచేయడం లేదు. మొన్నటి వరకు ఇష్టారాజ్యంగా నరేగా పద్దును దుర్వినియోగం చేశారు. ప్రభుత్వ సొమ్ములు దారి మళ్లించారు. ఈ విషయం కేంద్రం దృష్టి సారించింది. ఇకపై అక్రమాలు జరగకుండా ఈకేవైసీ తప్పని సరి చేయడంతో దొంగ మస్టర్లు వేయడానికి ఇక కుదరదు.

రైల్వే కాలనీలో ఉపాధి శ్రామికుల ముఖచిత్రాన్ని యాప్‌లో నమోదు చేస్తున్న క్షేత్ర సహాయకుడు ఓబులపతి

ఈకేవైసీ వెనకబడిన కొన్ని మండలాల సమాచారం

మండలం	లక్ష్యం	ధ్రువీకరణ	నమోదు శాతం
ప్రొద్దుటూరు	9,389	6,227	66.32
పులివెందుల	3,371	2,342	69.47
వేంపల్లె	8,403	5,900	70.21
గోపవరం	6,111	4,362	71.38
బి.కోడూరు	8,614	6,332	73.51
బద్వేలు	7,569	5,561	73.47
కొండాపురం	5,028	3,810	75.76
అట్లూరు	6,827	5,200	75.72
ఒంటిమిట్ట	5,449	4,454	81.74
ఎర్రగుంట్ల	6,418	5,172	81.59

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

ఆర్యవైశ్య అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు ఆర్యవైశ్య అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' ఆర్యవైశ్య అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, నవంబర్ 01న), రేపు (ఆదివారం, నవంబర్ 02న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 9154366099 & 9154772006 ఫోన్ నెంబరును సంప్రదించవచ్చు

● వధూవరుల బయోడేటా & ఫొటోలను పైన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ పొందవచ్చు. క్యూఆర్ కోడ్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మాజీ ఉప రాష్ట్రపతి రెండు రోజుల పర్యటన ఖరారు

బిల్టప్, మారుతీనగర్, న్యూస్‌టుడే: మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు జిల్లా పర్యటన ఖరారైంది. కడప నగరంలోని సీపీ బ్రౌన్ గ్రంథాలయంలో జానుమద్ది సాహితీ పీఠం ఆధ్వర్యంలో నిర్వహించే హనుమచ్ఛాస్త్రి శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు ఆయన రెండు రోజుల పర్యటనలో భాగంగా శనివారం మధ్యాహ్నానికి కడప విమానాశ్రయానికి చేరుకుంటారు. అనంతరం యోగివేమన విశ్వవిద్యాలయాన్ని సందర్శించి నూతన పరిపాలన భవన్‌లోని తాళ్లపాక అన్నమాచార్య హాలులో విద్యార్థులతో ప్రత్యేకంగా సంభాషిస్తారు. రాత్రికి స్టేట్ గెస్ట్ హౌస్‌లో బస చేస్తారు. రెండో తేదీ ఆదివారం సీపీ బ్రౌన్ గ్రంథాలయంలో నిర్వహించనున్న హనుమచ్ఛాస్త్రి శత జయంతి ఉత్సవాలకు ఆయన హాజరవుతారు. అనంతరం కడప విమానాశ్రయం నుంచి తిరిగి హైదరాబాద్ బయలుదేరుతారని అధికారులు వెల్లడించారు.

'ఉద్యోగులను విస్మరిస్తున్న ప్రభుత్వం'

కడప విద్య, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఉద్యోగులను విస్మరిస్తోందని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా ఆరోపించారు. స్థానిక యూటీఎఫ్ భవన్‌లో శుక్రవారం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్‌బాబు అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మీరాజా మాట్లాడుతూ. తక్షణం 12వ పీఆర్సీని ప్రకటించి, పీఆర్సీ అమలయ్యే వరకూ 30 శాతం మధ్యంతరభృతిని చెల్లించాలని డిమాండ్‌చేశారు. జిల్లా కోశాధికారి నరసింహారావు, జిల్లా కార్యదర్శి ఏజాస్ అహ్మద్, నాయకులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

కడప మెయిన్-II (13190) బ్రాంచ్
సిండికేట్ బ్యాంక్ బిల్డింగ్, 7 రోడ్స్, కడప,
వైయస్ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-516001.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:

ఋణగ్రహీత : M/s సృష్టి కాంటెక్ ప్రైవేట్ లిమిటెడ్, APHB కాలనీ, కొర్రపాడు రోడ్, ప్రొద్దుటూరు-516360, YSR కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్.

ప్రాతినిధ్యం వహిస్తున్నవారు : 1) శ్రీ జంపాల మధుసూధన్ రెడ్డి (మేనేజింగ్ డైరెక్టర్), తండ్రి : జె. నారాయణ రెడ్డి, HIGH 49, APHB కాలనీ, కొర్రపాడు రోడ్, ప్రొద్దుటూరు-516360 వైఎస్ఆర్ కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్. 2) శ్రీ జంపాల రాజశేఖర్ రెడ్డి (డైరెక్టర్), తండ్రి : జంపాల నారాయణ రెడ్డి, ప్లాట్ నెం.134, ఫ్లాట్ నెం.402, శ్రీనివాసం అపార్ట్‌మెంట్స్, శ్రీ నగర్ కాలనీ, ఖైరతాబాద్, హైదరాబాద్-500073. 3) శ్రీ జంపాల ప్రసన్న లక్ష్మి (డైరెక్టర్), భర్త : మధుసూధన్ రెడ్డి, HIGH 49, హౌసింగ్ బోర్డ్ కాలనీ, గోపవరం, ప్రొద్దుటూరు-516360, ఆంధ్రప్రదేశ్. 4) శ్రీమతి జంపాల సుజాత (డైరెక్టర్), భర్త : జె. రాజ శేఖర్ రెడ్డి, నివాస ఫ్లాట్ నెం.402, శ్రీ నిలయం, HDFC లేన్ పక్కన, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ.

హామీదారులు మరియు తనఖాదారులు : 1) శ్రీ జంపాల మధుసూధన్ రెడ్డి, తండ్రి : జె. నారాయణ రెడ్డి, HIGH 49, APHB కాలనీ, కొర్రపాడు రోడ్డు, ప్రొద్దుటూరు-516360, YSR కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్. 2) శ్రీమతి జంపాల సుజాత, భర్త : జె. రాజ శేఖర్ రెడ్డి, ఫ్లాట్ నెం.402, శ్రీ నిలయం, HDFC లేన్ పక్కన, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ. 3) శ్రీమతి పగిడి శకుంతల, భర్త : పి. రఘునాథ్ రెడ్డి, నివాస డి నెం.3/1368, హోమ్స్‌పేట, ప్రొద్దుటూరు-516360, వైఎస్ఆర్ కడప జిల్లా, ఆంధ్ర ప్రదేశ్. 4) శ్రీ పగిడి రఘునాథ్ రెడ్డి, తండ్రి : పగిడి వెంకట రంగా రెడ్డి, నివాస డి నెం.3/1368, హోమ్స్‌పేట, ప్రొద్దుటూరు-516360, YSR కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్. 5) శ్రీ రామిరెడ్డి హుస్సేన్ రెడ్డి, తండ్రి : ఆర్. వెంకట నరసింహ రెడ్డి, నివాస డోర్ నెం.8/39, కొత్తపేట గ్రామం, ప్రొద్దుటూరు-516360, కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్. 6) శ్రీ నంద్యాల రవి శంకర్ రెడ్డి, తండ్రి : ఎస్. జయ రామి రెడ్డి, నివాస డి నెం.3/1368, హోమ్స్‌పేట, ప్రొద్దుటూరు-516360, YSR కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్.

హామీదారులు : 1) శ్రీ జంపాల రాజశేఖర్ రెడ్డి, తండ్రి : నారాయణ రెడ్డి, ప్లాట్ నెం.134, ఫ్లాట్ నెం.402, శ్రీనివాసం అపార్ట్‌మెంట్స్, శ్రీ నగర్ కాలనీ, ఖైరతాబాద్, హైదరాబాద్. 2) శ్రీమతి జంపాల ప్రసన్న లక్ష్మి, భర్త : మధుసూదన్ రెడ్డి, HIGH 49, APHB కాలనీ, కొర్రపాడు రోడ్, ప్రొద్దుటూరు-516360 వైఎస్ఆర్ కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్.

డియర్ సర్ / మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, కడప మెయిన్-II బ్రాంచ్ నుండి M/s సృష్టి కాంటెక్ ప్రైవేట్ లిమిటెడ్., ప్రాతినిధ్యం వహిస్తున్నవారు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జంపాల మధుసూధన్ రెడ్డి, డైరెక్టర్లు శ్రీమతి. జంపాల ప్రసన్న లక్ష్మి, శ్రీ జంపాల రాజశేఖర్ రెడ్డి, శ్రీమతి జంపాల సుజాత పొందిన లోన్ వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేదీ	ఈ తేది నాటికి వడ్డీతో కలిపి బకాయి మొత్తం	వడ్డీ రేటు (పీనల్ వడ్డీతో కలిపి)
CORPORATE OD OTHER THAN MSME అకౌంట్ నెం.31901250000067	రూ. 20,00,00,000/- తేది. 30-12-2022	తేది.17-10-2025 నాటికి రూ.20,50,08336.31/-	12,75%
GECL అకౌంట్ నెం.170002811090	రూ. 1,65,00,000/- తేది. 15-12-2021	తేది.17-10-2025 నాటికి రూ.70,82,887.79/-	10.85%

మాకు తనఖా పెట్టిన వ్యక్తి/వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో విపరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు/ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు **ఋణాన్ని తేది 23.10.2025 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది.** అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ.21,20,91,224.10/- (అక్షరాల ఇరవై ఒక్క కోట్ల ఇరవై లక్షల తొంబై ఒక్క వేల రెండు వందల ఇరవై నాలుగు రూపాయల పది పైసలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది. SARFAESI చట్టం సందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

చరాస్తి : నిల్వలు మరియు పుస్తక ఋణములు (ఇండియన్ బ్యాంక్‌తో పాటు పారి పాసు ఛార్జీ) **టైటిల్ హోల్డర్: M/s సృష్టి కాంటెక్ ప్రైవేట్ లిమిటెడ్.**

స్థిరాస్తి : 1) కడప జిల్లా, ప్రొద్దుటూరు టౌన్ & మండలం, చౌటపల్లి గ్రామ పంచాయితీ, బొల్లవరం రెవెన్యూ గ్రామం, సర్వే నెం.305/1 & 305/2A వద్ద విస్తీర్ణం ఎకరా 3.54 సెంట్లు (17,133.6 చ॥గ॥లు)లోని స్థలం మరియు ఫ్యాక్టరీ భవనం కలదు. సర్వే నెం.305/1 సందు విస్తీర్ణం ఎకరా 1.00 సెంట్లు, సర్వే నెం. 305/1 సందు విస్తీర్ణం ఎకరా 0.50 సెంట్లు, సర్వే నెం.305/2A సందు విస్తీర్ణం ఎకరా 1.00 సెంట్లు, సర్వే నెం.305/2A సందు విస్తీర్ణం ఎకరా 1.04 సెంట్లు. ఈ స్థలాలన్నీ ఒకదానికొకటి ఆనుకుని ఉండి, సాధారణ సరిహద్దులను కలిగి ఉన్న 1 పెద్ద ప్లాట్‌ను ఏర్పరుస్తుంది. హద్దులు : తూర్పు : గుటుజాల నారాయణమ్మ గారి స్థలం, దక్షిణం : గుండ్లూరు లక్ష్మీ కాంతమ్మ గారి స్థలం, పడమర : 30 లింకుల వెడల్పు రోడ్డు, ఉత్తరం : కడప నారాయణ & జయకుస గారి స్థలం. CERSAI ID: 200039480417, 200039481320, టైటిల్ హోల్డర్: శ్రీ జె. మధుసూదన్ రెడ్డి.

[illegible]

… సుప్రజ గారి భూమి, పడమర : పబ్లిక్ రాస్తా, ఉత్తరం : సి. చౌదయ్య గారి భూమి, దక్షిణం : సర్వే నెం.101/1 మరియు 101/3 సందు దరఖాస్తుదారు భూమి. CERSAI ID: 200014137758, టైటిల్ హోల్డర్: శ్రీ ఆర్. హుస్సేన్ రెడ్డి.

12) కడప జిల్లా, ప్రొద్దుటూరు రెవెన్యూ సబ్-జిల్లా, ప్రొద్దుటూరు మండలం, గోపవరం పంచాయితీ, ప్రొద్దుటూరు గ్రామ పొలాలు వద్ద భూమి సర్వే నెం.215 సందు విస్తీర్ణం ఎకరా 0.54 సెంట్లు (2613.6 చ॥గ॥లు) మరియు ఎకరా 0.219 హెక్టార్లులోని ఖాళీ స్థలం. హద్దులు : తూర్పు : బి. నాగిరెడ్డి గారి భూమి, పడమర : పొట్టిపాడుకు వెళ్ళు పబ్లిక్ రోడ్డు, ఉత్తరం : పంక, దక్షిణం: కె రమాదేవి గారి స్థలం. CERSAI ID: 200007123154, టైటిల్ హోల్డర్: శ్రీ ఎస్. రవి శంకర్ రెడ్డి.

13) కడప జిల్లా, కడప అర్బన్ సబ్-జిల్లా, కడప మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, సర్వే నెం.98,99,100/1,2,3, 102/1,2, 102/5, యెర్రముక్కపల్లి, కడప వద్ద ప్లాట్ నెం.48 సందు విస్తీర్ణం ఎకరా 0.05 సెంట్లు 534 చ॥లింకులు లేదా 268 చ॥గ॥లు లేదా 0.023 హెక్టార్లులోని భూమి. హద్దులు : తూర్పు : పి. శివ ప్రసాద్ గారి భూమి, పడమర : 30 లింకుల వెడల్పు రోడ్డు, ఉత్తరం : పి. సత్యనారాయణ గారి మిగిలిన స్థలం. దక్షిణం : తెలుగు గంగ క్వార్టర్స్‌కు వెళ్ళు రోడ్డు. CERSAI ID: 20000711539, టైటిల్ హోల్డర్: శ్రీమతి పి. శకుంతల.

క్ర.సం.	కస్టమర్ పేరు	కాంట్రాక్ట్ రిఫ్	బ్యాంక్ గ్యారంటీ రకం	బకాయి మొత్తం
1.	సృష్టి కాంటెక్ ప్రైవేట్ లిమిటెడ్	S5XBGPR203150023	పనితీరు	1,00,00,000.00 + వర్తించే వడ్డీ + ఇతర ఛార్జీలు, ఖర్చులు
2.	సృష్టి కాంటెక్ ప్రైవేట్ లిమిటెడ్	S5XBGPR203150024	పనితీరు	1,00,00,000.00 + వర్తించే వడ్డీ + ఇతర ఛార్జీలు, ఖర్చులు
3.	సృష్టి కాంటెక్ ప్రైవేట్ లిమిటెడ్	S5XBGPR202620012	పనితీరు	5,00,00,000.00 + వర్తించే వడ్డీ + ఇతర ఛార్జీలు, ఖర్చులు
4.	సృష్టి కాంటెక్ ప్రైవేట్ లిమిటెడ్	S5XGPGE243070189	పనితీరు	3,65,300.00 + వర్తించే వడ్డీ + ఇతర ఛార్జీలు, ఖర్చులు
5.	సృష్టి కాంటెక్ ప్రైవేట్ లిమిటెడ్	S5XGPCA243390003	పనితీరు	3,38,00,000.00 + వర్తించే వడ్డీ + ఇతర ఛార్జీలు, ఖర్చులు
6.	సృష్టి కాంటెక్ ప్రైవేట్ లిమిటెడ్	S5XGPCA242560002	పనితీరు	4,35,00,000.00 + వర్తించే వడ్డీ + ఇతర ఛార్జీలు, ఖర్చులు

గమనిక : "మీకు/మీ ఆస్తులకు మంజూరు చేయబడిన క్రెడిట్ సౌకర్యాలకు సంబంధించి జారీ చేయబడిన ఏవైనా బ్యాంక్ హామీదారులను అభ్యర్థించినట్లయితే, దాని కింద బదిలీ చేయబడిన మొత్తాలు కూడా బకాయి ఉన్న బాధ్యతలలో భాగంగా ఉంటాయని తెలియజేయబడింది. బ్యాంకుకు అందుబాటులో ఉన్న సెక్యూరిటీలు మరియు కొలేటరల్‌ను అమలు చేయడం ద్వారా, ప్రస్తుతం క్లెయిమ్ చేయబడిన బకాయిలకు అదనంగా, అటువంటి బదిలీ చేయబడిన మొత్తాలను మీ నుండి డిమాండ్ చేయడానికి మరియు తిరిగి పొందేందుకు బ్యాంకుకు హక్కు ఉంది".

తేది: 24.10.2025, ప్రదేశం: కడప — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

బధిరులను గౌరవించడం అందరి బాధ్యత

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: సంకేత భాష (సైన్ లాంగ్వేజ్) నేర్చుకోవడంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎన్‌సీడీ జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ప్రవీణ్ తెలిపారు. సంకేత భాష కమ్యూనికేషన్ పద్ధతి మాత్రమే కాదని సమాజంలో బధిర వ్యక్తుల భాగస్వామ్యానికి మూలాధారమన్నారు. వారిని గౌరవించడం అందరి బాధ్యతగా భావించాలన్నారు. అంతర్జాతీయ బధిర (చెవిటి) వ్యక్తుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి ఆవరణలోని జిల్లా సత్వర చికిత్స కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందికి సంకేత భాషపై శిక్షణ, ప్రాక్టికల్ డెమో అందించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీ, ఆర్‌బీఎస్‌కే, సెకండరీ హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

సంకేత భాషపై అవగాహన కల్పిస్తున్న జిల్లా ప్రోగ్రామ్ అధికారి ప్రవీణ్

ఉక్కు మనిషి జీవితం ప్రపంచానికే ఆదర్శం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జీవితం ప్రపంచానికే ఆదర్శనీయమని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరనాయుడు తెలిపారు. కడప కలెక్టరేట్‌లో శుక్రవారం పటేల్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డీఆర్వో మాట్లాడుతూ.. దేశ ఐకమత్యం, సమగ్రత భద్రతను కాపాడటానికి స్వయంగా అంకితమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సందేశాన్ని తోటి వారందరికీ విస్తరింపజేసేందుకు కృషి చేస్తానని సభకు హాజరైన వారితో ప్రతిజ్ఞ చేయించారు. దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఎస్డీసీ వెంకటపతి, స్టెప్ సీఈవో విజయ్‌కుమార్, మెప్మా పీడీ కిరణ్‌కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చిత్రపటానికి అంజలి ఘటిస్తున్న డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, అధికారులు

గోడ కూలి మహిళ మృతి

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే: కొప్పర్తి పంచాయతీ పరిధి హరీంద్రనగర్‌లో గోడ కూలడంతో కొట్టూరు శివమ్మ (52) అనే మహిళ మృతి చెందారు. ఇటీవల కురిసిన వర్షానికి మట్టి మిద్దె గోడ పూర్తిగా నానింది. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం కుటుంబ సభ్యులు ఇంట్లో ఉండగా ఒక్కసారిగా దాని పక్కనే నిల్చుని ఉన్న శివమ్మ ఆమె అత్త నారాయణమ్మలపై గోడ కూలింది. ఇద్దరినీ కడప రిమ్స్‌కు తరలించగా శివమ్మ పరిస్థితి విషమించి చికిత్స పొందుతూ మృతి చెందారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్‌జీసీ జిల్లా కోఆర్డినేటర్‌గా విజయప్రసాద్

విజయప్రసాద్

కడప విద్య, న్యూస్‌టుడే: చెన్నూరు జిల్లా పరిషత్తు బాలికల ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ (జువాలజీ) ఉపాధ్యాయుడు విజయప్రసాద్‌ను నేషనల్ గ్రీన్ కార్ప్స్ జిల్లా కోఆర్డినేటర్‌గా నియమించారు. ఆ మేరకు శుక్రవారం డీఈవో షంషుద్దీన్ కడప నగరంలోని తన కార్యాలయంలో ఆయనకు నియామక పత్రం అందజేశారు. డీఈవో మాట్లాడుతూ పాఠశాలలో నేషనల్ గ్రీన్‌కార్ప్స్ (ఎన్‌జీసీ) కార్యక్రమాలను విస్తృత పరచడం ద్వారా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ మీద అవగాహన పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో డీఈవో కార్యాలయ ఏడీ రామకృష్ణ, ఎన్‌జీసీ పూర్వ జిల్లా కోఆర్డినేటర్ రమణయ్య, జిల్లా సైన్స్ అధికారి ఎబినేజర్, సైన్స్ మ్యూజియం క్యూరేటర్ రెహమాన్, పూర్వ జిల్లా సైన్స్ అధికారి నిత్యానందరెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు గంగాధర్, కృష్ణ కిశోర్, బాలాజీ, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

డిసెంబర్ 4న విజయోత్సవ సభ

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు ఎస్సీ వర్గీకరణకు చట్టం చేసి మాదిగ, ఉపకులాలకు న్యాయం చేయడాన్ని హర్షిస్తూ డిసెంబరు 4న విజయవాడలో నిర్వహిస్తున్న విజయోత్సవ సభను విజయవంతం చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వరరావు మాదిగ పిలుపునిచ్చారు. కడపలోని హరిత హోటల్ ఆవరణలో శుక్రవారం విజయోత్సవ సభకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పొలంలోనే వీడిన ప్రాణం

● దుక్కి దున్నుతుండగా ట్రాక్టర్ బోల్తాపడి రైతు మృతి

దగ్గుల అంజిరెడ్డి (పాత చిత్రం)

అట్లూరు, న్యూస్‌టుడే : వరినాట్లకు బురద పొలంలో సేద్యం చేస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టరు బోల్తాపడింది, ఆ ట్రాక్టరు కింద డ్రైవరు దగ్గుల అంజిరెడ్డి (52) అక్కడికక్కడే మృతిచెందారు. ఈ సంఘటన అట్లూరు మండలంలోని చినరాచపల్లె సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. కుమ్మరివారిపల్లెకు చెందిన దగ్గుల అంజిరెడ్డి ట్రాక్టరు బాడుగకు వెళ్తూ, తనకున్న పొలాన్ని సాగు చేసుకుంటూ జీవిస్తున్నారు. చినరాచపల్లెలో బురద పొలంలో వరినాట్లకు ట్రాక్టర్‌తో సిద్ధం చేస్తుండగా ఇనుప చక్రాలు (టైర్లు) బురదలో ఇరుక్కుపోయాయి. ఇరుక్కున్న ట్రాక్టరును బయటకు తీసే ప్రయత్నంలో ట్రాక్టరు బోల్తా పడి ట్రాక్టరు కింద అంజిరెడ్డి పడి బురదలో కూరుకుపోవడంతో ఊపిరాడక మృతి చెందారు. స్థానికులు మరో ట్రాక్టరు సహాయంతో బోల్తాపడ్డ ట్రాక్టరును తప్పించి మృతదేహాన్ని బయటకు తీశారు. ఈ సమయంలో నలుగురు కూలీలున్నా ట్రాక్టర్‌ను కదిలించే ప్రయత్నం విఫలమైంది. ఇంటి యజమాని మృతితో కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు.

పాపఘ్ని నదిలో మునిగి బాలుడి దుర్మరణం

వీరపునాయునిపల్లె, న్యూస్‌టుడే: వీరపునాయునిపల్లె మండలం అనిమెల సంగమేశ్వర ఆలయం వద్దనున్న పాపఘ్ని నదిలో మునిగి బాలుడు మృతి చెందాడు. లింగాల మండలం అంబకపల్లెకు చెందిన కొందరు కమలాపురంలోని ఎర్రబల్లె కొత్తపల్లెలో శుక్రవారం జరిగిన వివాహ వేడుకకు హాజరయ్యారు. అనంతరం తిరిగి స్వగ్రామానికి రెండు కార్లలో బయల్దేరారు. మార్గ మధ్యలోని సంగమేశ్వర ఆలయం వద్ద కొద్దిసేపు ఆగారు. సమీపంలోని పాపఘ్ని నది వద్దకు వెళ్లి సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు. ఈ క్రమంలో వారి వెంట ఉన్న కృష్ణారెడ్డి కుమారుడు విష్ణువర్ధన్‌రెడ్డి (13) నదిలోకి దిగి గల్లంతయ్యారు. అది గుర్తించని వారంతా అక్కడి నుంచి బయల్దేరారు. మార్గ మధ్యలో బాలుడు కనిపించకపోవడాన్ని గుర్తించి వెనక్కి వచ్చి నదిలో వెతకగా బాలుడి మృతదేహం లభ్యమైంది. ఎస్సై మంజునాథ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉరేసుకుని ఆత్మహత్య

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని ముద్దనూరురోడ్డులో ఉండే రామదాసు (38) అనే వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు శుక్రవారం ఎర్రగుంట్ల పోలీసులు తెలిపారు. వారి వివరాల మేరకు.. రామదాసు లక్ష్మీకళ దంపతులకు ఇద్దరు కుమారుల సంతానం. అతను మద్యానికి బానిసై కుటుంబ కలహాలతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు.

కడప రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులపై సూచనలివ్వండి

● గుంతకల్లు సీనియర్ డీఈఎన్ సుదర్శన్‌రెడ్డి

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా రూ.30 కోట్లతో చేస్తున్న కడపలోని రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులపై స్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యులు సలహాలు, సూచనలివ్వాలని గుంతకల్లు సీనియర్ డీఈఎన్ సుదర్శన్‌రెడ్డి కోరారు. కడప రైల్వేస్టేషన్‌లోని వీఐపీ లాంచ్‌లో శుక్రవారం సాయంత్రం కడప రైల్వేస్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యులతో ఆయన సమావేశమయ్యారు. కన్సల్టేటివ్ కమిటీ సభ్యులు లక్ష్మణ్‌రావు, నాగిరెడ్డి, కృష్ణారెడ్డి, పద్మావతి, శ్రీనివాసులు, రాజాభాస్కర్‌రావు, ప్రవీణ్‌నాయుడు మాట్లాడుతూ... కడప రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయడంతో పాటు నాణ్యతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మరుగుదొడ్ల మెరుగునకు కృషి చేయాలని సూచించారు. నంద్యాల-రేణిగుంట మధ్య కడప మీదుగా నడుస్తున్న ప్యాసింజర్ రైలు నిత్యం రద్దీగా ఉంటోందని.. ఈ రైలుతో పాటు మరో ప్యాసింజరు రైలు ఈ మార్గంలో నడపాలని కోరారు. కార్యక్రమంలో కడప రైల్వేస్టేషన్ మేనేజరు శేఖర్‌కుమార్, సీనియర్ కమర్షియల్ ఇన్‌స్పెక్టరు జనార్దన్, ఏడీఈఎన్ అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గుంతకల్లు సీనియర్ డీఈఎన్ సుదర్శన్‌రెడ్డి

పులివెందులలో తెదేపా జెండా ఎగరేస్తాం

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందులలో తెదేపా జెండా ఎగుర వేసి తీరుతామని నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి బీటెక్ రవి అన్నారు. పులివెందులలోని వైఎస్ రాజారెడ్డి కాలనీకి చెందిన వైకాపా నేత సాయికుమార్‌తో పాటు మరో 30 కుటుంబాలు తెదేపా రాష్ట్ర కార్యదర్శి తూగుట్ల మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం తెదేపాలో చేరాయి. వారికి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథిరెడ్డితో కలిసి బీటెక్ రవి కండువాలు వేసి ఆహ్వానించారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌ల ఆధ్వర్యంలో రాష్ట్రం ఎన్నో విధాలుగా అభివృద్ధి చెందుతోందని ఈ కారణంగానే వైకాపా శ్రేణులు తెదేపాలో చేరుతున్నారన్నారు. రెండు పర్యాయాలు వైఎస్ కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రులుగా పనిచేసినా పులివెందులలో తాగు నీటి సమస్య తీర్చలేదన్నారు. డిసెంబరులో ముఖ్యమంత్రి పర్యటన పులివెందులలో ఉన్న నేపథ్యంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళిక రచిస్తున్నామన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పుష్పనాథరెడ్డి, అన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, భాస్కర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో బీటెక్ రవి తెదేపా నాయకులు

ఉద్యోగి వినూత్న నిరసన

కడప విద్య, న్యూస్‌టుడే: తనకు కేటాయించిన తిరుపతి ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కార్యాలయానికి పంపాలని చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం నందనవనం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీనియర్ అసిస్టెంట్‌గా డిప్యుటేషన్‌పై పని చేస్తున్న మునిచంద్ర అనే ఉద్యోగి కోరారు. ఈ మేరకు కడప నగరంలోని ఆర్జేడీ కార్యాలయం వద్ద శుక్రవారం వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. తనకు రెగ్యులర్‌గా కేటాయించిన సీనియర్ అసిస్టెంట్ స్థానాన్ని నిబంధనలకు విరుద్ధంగా ఓ ఉద్యోగికి ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని మునిచంద్ర ఆరోపించారు. ఈ అంశాలను ప్లకార్డులతో ప్రదర్శిస్తూ తనకు న్యాయం చేయాలని కోరారు.

కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న సీనియర్ అసిస్టెంట్ మునిచంద్ర

EENADU Classifieds

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

రవికిరణ్ ఎంటర్ ప్రైజెస్ పెన్నార్ మినరల్ వాటర్ బాటిల్స్ 1 లీటరు, Half లీటరు బాటిల్స్ జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేయుటకు డిస్ట్రిబ్యూటర్స్, డీలర్స్ కావలెను. సంప్ర: 94915 90112.

చిరంజీవ I.M.F. ప్రై॥లి॥లో లోన్స్, లైఫ్ ఇన్సూరెన్స్, జనరల్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్&చిట్‌ఫండ్ బిజినెస్ మార్కెటింగ్ చేయుటకు "బ్రాంచ్ మేనేజర్స్, సేల్స్ ఆఫీసర్స్, ఫ్రాంచెస్"లు మండలాల వారిగా కావలెను. ✆ 72868 74417 & 78935 61565.

బెంగుళూరులోని ప్రముఖ ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు. జీతం: 21,000, అర్హత: ఇంటర్, డిగ్రీ, పీజీ, వివరాలకు: టీజీఆర్ ఇన్ఫో సొల్యూషన్స్, BTM లేఔట్ 1st స్టేజ్, బెంగుళూరు. Ph/ వాట్సాప్: 97392 11135, 95136 13535. ఇంటర్వ్యూకి ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్స్, పాన్‌కార్డ్, ఆధార్ 1 సెట్ జిరాక్స్ & 3 ఫోటోలతో రావాలి.

EDUCATION

కడప & ప్రొద్దుటూరులో గల కళాశాలలో మెడికల్, డిప్లొమా కోర్సులు DMLT, DOA, DOM, DECG, DRGA, DMST (ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్), DMIT-(CT / MRT టెక్నీషియన్), DMPHA (M) శానిటరి ఇన్స్‌పెక్టర్ అడ్మిషన్లు జరుగుచున్నవి. అర్హత: ఇంటర్ (ఏదీ గ్రూప్). Cell : 7416623777, 7416523777. అర్హత గల వారికి స్కాలర్‌షిప్ కలదు. చివరి తేదీ: 10-11-2025.

కడప ఆర్కే ఇంగ్లీషు మీడియం స్కూల్ నందు ఫిజిక్స్, బయాలజీ ప్రైమరీ పిల్లలకు బోధించుటకు టీచర్లు & PET (మహిళ) కావలెను. సంప్ర॥ 94933 71898, 83319 51098.

FACULTY/ TEACHERS

Wanted Teachers: Nursery, L.K.G. & Hindi Lady Teachers Nur to V Class. Cell: 7989909584, 8688394447. Ramanjaneyapuram, Kadapa.

REAL ESTATE

PROPERTY FOR SALE

Urgent Sale Brand New 4 Star FC Hotel 27 Cr Tourism Hotspot Alleppey Kerala. ✆ 7034608000, 8848252330.

JOBS

Wanted Accountant in our Madanapalli Branch. Qul: Any Degree with GST Tally Experience. Email: cjnhitechmotorsho@gmail.com Con: 88855 26899.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే

Contact: KDP: 9989997626, 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

(c) eenadu

ప్రొద్దుటూరు
● ప్రొద్దుటూరు ● జమ్మలమడుగు ● బద్వేలు ● మైదుకూరు

తుపాను బాధిత రైతులను ఆదుకోవాలి

చాపాడు, న్యూస్‌టుడే: తుపానుతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే సహాయం అందించి ఆదుకోవాలని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవీ.రమణ డిమాండ్ చేశారు. శుక్రవారం రైతు సేవాసమితి నేతలు చాపాడు తహసీల్దారు రమాకుమారికి వినతిపత్రం ఇచ్చారు. పంట సాగుకు కష్టం చేసి పెట్టుబడి పెట్టిన రైతులకు వెంటనే పరిహారం అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. బసిరెడ్డిపల్లె రామాంజనేయులు, రామకృష్ణ, శేఖరయ్య, నరసింహులు, మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

తహసీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న రైతు సేవాసమితి జిల్లా అధ్యక్షుడు రమణ

సంజీవరాయుని ఆలయ ద్వార బంధాలకు పూజలు

రాజుపాళెం, న్యూస్‌టుడే: మండలంలో వెల్లాలలోని సంజీవరాయుని స్వామి ఆలయ ద్వార బంధాల నిర్మాణ పనులకు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఉత్సవ కమిటీ ఛైర్మన్ జీఎల్.నారాయణరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా గర్భ గుడి ముందుభాగంలో ద్వారబంధాలు, స్తంభాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో వెంకటరమణ, తెదేపా నాయకులు దుద్యాల సుబ్బిరెడ్డి, సుంకు రామసుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
ప్రొద్దుటూరు : 9966349431
జమ్మలమడుగు : 9494294241
మైదుకూరు : 8008573447
బద్వేలు గ్రామీణ : 8008573493

?: మైలవరం మండలం ధన్నవాడ గ్రామంలో గత నాలుగు రోజుల నుంచి తాగు నీరు రావడం లేదు. అధికారులెవరూ పట్టించుకోవడం లేదు. దీంతో ప్రజలు నీరు లేక చాలా అవస్థలు పడుతున్నారు. **-సుబ్బు, స్థానికుడు**

✓: సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తాం. **-శర్వణి, పంచాయతీ కార్యదర్శి, వద్దిరాల**

?: మైలవరం మండలం వద్దిరాల బీసీ కాలనీలో వీధి దీపం వెలగడం లేదు. అధికారులు స్పందించి వెలిగేలా చేయాలని కోరుకుంటున్నాం. **-ఓబులేసు, స్థానికుడు**

✓: మరమ్మతులు చేపట్టి దీపం వెలిగేలా చర్యలు తీసుకుంటాం. **-శర్వాణి, కార్యదర్శి, వద్దిరాల -న్యూస్‌టుడే, మైలవరం**

?: కొండాపురంలోని నూతన బైపాస్ రోడ్డు నుంచి ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లే మార్గంలో దీపాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీపాలు ఏర్పాటు చేయాలి. **-నరసింహ, కొండాపురం**

✓: ప్రజలకు ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకుంటాం. **-సుజాత, వైద్యాధికారి, కొండాపురం**

?: కొండాపురంలోని పలు వీధుల్లో కుక్కల సంచారం అధికంగా ఉంది. దీంతో ఇబ్బంది కలుగుతోంది. **-మనోహర్, కొండాపురం**

✓: కుక్కలను ఇతర ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకుంటాం. **-రాజశేఖర్‌రాజు, పశువైద్యాధికారి, కొండాపురం**

?: లావనూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాల వెళ్లే మార్గంలో మురుగునీరు ఉంది. తొలగించి, బ్లీచింగ్ పౌడర్ పిచికారీ చేయించండి. **-జగపతి, స్థానికుడు**

✓: పారిశుద్ధ్య కార్మికులతో మురుగు శుభ్రం చేయిస్తాం. వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ పిచికారీ చేయిస్తాం. **-అనిల్‌కుమార్, ఈవోపీఆర్డీ, కొండాపురం -న్యూస్‌టుడే, కొండాపురం**

పసిడిపురిలో విస్తరణ పనులు షురూ

● కొర్రపాడురోడ్డుకు మోక్షం ● 60 నుంచి 100 అడుగులకు పెంపు

-న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు పట్టణం

ప్రొద్దుటూరు పట్టణం కొర్రపాడురోడ్డు విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. రాజీవ్ సర్కిల్ నుంచి ఆర్అండ్‌బీ బంగ్లా వరకు రోడ్డు 45 నుంచి 60 అడుగుల వరకు ఉన్న రోడ్డు 100 అడుగుల మేర భవిష్యత్తు అవసరాల దృష్ట్యా పెంచనున్నారు. ఇందుకు పురపాలక, ఆర్అండ్‌బీ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ మార్గంలో వాహనాల రద్దీ అధికంగా ఉండడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటి నివారణకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజాప్రతినిధులు, నాయకులు ఆసక్తి చూపారు. తాత్కాలిక కూరగాయల మార్కెట్ నుంచి పాలిటెక్నిక్ కళాశాల వరకు ఒక బస్సు వెళితే అదే మార్గంలో మరో వాహనం కదలలేని పరిస్థితి నెలకొనడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

సాంకేతిక పద్ధతుల వినియోగం

రాజీవ్ సర్కిల్ నుంచి పురపాలక హద్దుగా ఉన్న ఆర్అండ్‌బీ అతిథి గృహం వరకు 1200 మీటర్ల పొడవు ఉన్న ఈ రహదారి విస్తరణ పనులు చేపట్టారు. 2.61 ఎకరాల భూమి సేకరించాలని టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్ణయించారు. ఈ ప్రాంతంలో ఖాళీ స్థలాలు, ప్రహరీ నిర్మాణాలే ఎక్కువగా ఉన్నాయి. ఆక్రమణల తొలగింపులో సాంకేతిక పద్ధతులతో పాతబస్టాండు ఎదురు రోడ్డులోని వాణిజ్య గదుల కట్టడాలు చెక్కుచెదరకుండా జాకీల సాయంతో పది అడుగులు వెనక్కి తగ్గారు. ఓ నిర్మాణదారుడు ప్రహరీ గోడను స్వచ్ఛందంగా తొలగించారు.

బాధితులకు బాండ్లు సిద్ధం

ఖాళీ స్థలాలు ఉన్న 26 మంది లబ్ధిదారులకు ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్ (టీడీఆర్) బాండ్లను పంపిణీ చేయాలని పురపాలక పట్టణ ప్రణాళిక విభాగాధికారులు నిర్ణయించారు. మార్కెట్ విలువను బట్టి నాలుగు రెట్ల విలువైన బాండ్లను జారీ చేయనున్నారు. గతంలో ఆరుగురికి వీటిని అందజేశారు. విస్తరణ అనంతరం నూతన రోడ్డు నిర్మాణానికి ఆర్అండ్‌బీ శాఖకు రూ.5.34 కోట్ల నిధులు మంజూరయ్యాయని టౌన్ ప్లానింగ్ ఏసీపీ నాగరాజు, టీపీవో చంద్రమోహన్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

కొర్రపాడురోడ్డులో ప్రహరీని తొలగించుకున్న యజమానులు

ప్రత్యేక అలంకరణలో కనక దుర్గమ్మ

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: బద్వేలు పట్టణంలోని పోరుమామిళ్లరోడ్డులో ఉన్న కనకదుర్గాదేవి అమ్మవారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పురోహితుడు అమ్మవారిని పూలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.

ఎస్పీడీసీఎల్ సీఎండీకి సత్కారం

మైదుకూరు, న్యూస్‌టుడే : ఎస్పీడీసీఎల్ సీఎండీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన లోతేటి శివశంకర్‌ను శుక్రవారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తిరుపతిలోని ఆయన కార్యాలయంలో కలిశారు. శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు.

సీఎండీని సత్కరిస్తున్న ఎమ్మెల్యే పుట్టా

వేతనం చెల్లించాలని పారిశుద్ధ్య కార్మికుల వినతి

ప్రొద్దుటూరు వైద్యం: ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిలో పారిశుద్ధ్య కార్మికులకు నాలుగు నెలలుగా బకాయిలు ఉన్న వేతనాలు చెల్లించాలని సీఐటీయూ గౌరవాధ్యక్షుడు రాఘవ డిమాండు చేశారు. పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ఆయన ఆసుపత్రి సూపరింటెండెంట్ సుజాతకు వినతిపత్రం అందించారు.

చిత్రలేఖనంలో ప్రతిభ

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి, పక్కన అధ్యాపకులు

ఖాజీపేట, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో 'ప్రకృతి' అనే అంశంపై నిర్వహించిన చిత్రలేఖనం ప్రతిభాపాటవ పోటీల్లో రవీంద్ర ఎడ్యుకేషన్ సొసైటీ శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. పి.వీరలక్ష్మి (మొదటి సంవత్సరం), సి.సంగీత (రెండో సంవత్సరం), ఆర్.వీరయ్య (మొదటి సంవత్సరం) విద్యార్థులు మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి, అధ్యాపకులు, రామలక్ష్మి, పార్వతీబాయి ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

కొండాపురం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమని నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం టి.కోడూరులో ఎన్డీయే కూటమి మండల ఇన్‌ఛార్జి శివనారాయణరెడ్డితో కలిసి పర్యటించారు. సేల్ సోలార్ సంస్థ ప్రతినిధులతో గ్రామస్థుల సమక్షంలో సమావేశం నిర్వహించారు. సంస్థ వారు రామాలయ నిర్మాణానికి రూ.10 లక్షలు అందజేశారు. భూములు కోల్పోయిన వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భూపేష్‌రెడ్డి, పక్కన ఎన్డీయే కూటమి నాయకుడు శివనారాయణరెడ్డి

పారిశుద్ధ్య పనులు చేపట్టకుంటే కఠిన చర్యలు

కొండాపురంలో దుకాణాల పరిసరాలను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో ఓబులమ్మ, అధికారులు

కొండాపురం, న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టకపోతే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని జడ్పీ సీఈవో ఓబులమ్మ హెచ్చరించారు. కొండాపురం గ్రామంలో పరిశుభ్రతపై శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయం సమీపంలోని 40వేల లీటర్ల నీటి ట్యాంకు పరిసరాలను పరిశీలించి, ఎన్ని రోజులకు శుభ్రం చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. శుభ్రం చేసిన తేదీలను రికార్డులను పరిశీలించారు. క్లోరినేషన్ రోజూ చేయాలని సూచించారు. ప్రధాన రహదారి వద్ద దుకాణదారులతో మాట్లాడారు. డీఎల్‌పీవో రామాంజనేయులు, ఎంపీడీవో నాగప్రసాద్, పంచాయతీ కార్యదర్శి శర్వాణి తదితరులు పాల్గొన్నారు.

దువ్వూరు జాతీయ రహదారిపై ప్రజలతో కలిసి రన్నింగ్ చేస్తున్న ఎస్సై వినోద్‌కుమార్, సిబ్బంది

ప్రొద్దుటూరులో ర్యాలీ చేస్తున్న ప్రభుత్వ పశువైద్య ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

ఉక్కు మనిషికి ఘన నివాళి

ఉక్కు మనిషి, కేంద్ర హోంశాఖ మాజీ మంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, బద్వేలు, మైదుకూరు నియోజకవర్గ పట్టణాలు, మండలాల్లోని కార్యాలయాలు, విద్యాసంస్థలు తదితర ప్రాంతాల్లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ర్యాలీ చేశారు. పటేల్ స్ఫూర్తిదాయకంపై స్థానికులకు అవగాహన కల్పించడానికి వీధుల్లో ప్రచారం చేశారు. జాతీయ ఐక్యత, సద్భావన లక్ష్యం సమష్టితో భాగస్వాములు అవుతామని నినదించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్వదేశీ సంస్థానాలను ఏకీకృత భారత్‌తో విలీనం చేసిన ఘనత పటేల్‌కే దక్కిందని, జాతీయ ఐక్యత దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. -న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు గ్రామీణ, జమ్మలమడుగు

కొండాపురంలో 3కే రన్‌లో పాల్గొన్న సీఐ రాజా, ఎస్సై ప్రతాప్‌రెడ్డి, తదితరులు

బద్వేలు శ్రీ రాచపూడి నాగభూషణం కళాశాలలో పటేల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఏవో వెంకటసాయికృష్ణ తిరుపతి బెటాలియన్ కల్నల్ అంజూవాడ్వా తదితరులు

ప్రజాసేవా పార్టీ జిల్లా అధ్యక్షుడి నియామకం

ముద్దనూరు: భారతీయ ప్రజాసేవా పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ముద్దనూరు మండలం కోనాపురం గ్రామానికి చెందిన రాయపాటి మాబును నియమించారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా ఉప్పలూరు గ్రామానికి చెందిన ముటె సంజీవరెడ్డిని ఎన్నుకున్నట్లు మాబు తెలిపారు.

పీఎం స్వానిధి రుణాల పంపిణీ

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని పురపాలక కార్యాలయంలో యూనియన్ బ్యాంకు కడప రీజనల్ హెడ్ లక్ష్మి తులసి చేతుల మీదుగా శుక్రవారం రూ.31.50 లక్షలు పీఎం స్వానిధి రుణాలను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాంకుల నుంచి లబ్ధి పొందిన రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు.

అధికారులు న్యాయం చేయాలి

ప్రొద్దుటూరు వైద్యం: హౌసింగ్ ఇసుక కుంభకోణంలో అర్బన్ గృహనిర్మాణ సంస్థ ఏఈని కావాలనే అధికారులు తమను బలి పశువులను చేశారని వర్క్ ఇన్‌స్పెక్టర్ కుమారి, ఇందిర ఆరోపించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బొల్లవరం జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణానికి బల్క్ సెండ్ వద్ద ఉన్నతి లబ్ధిదారుల నుంచి ఇసుకను రికార్డులో పోయినా గుత్తేదారుకు భారీగా ఇసుక తరలిస్తుండటంతో తాము అభ్యంతరం తెలిపామన్నారు. జేసీవా విజిలెన్స్ అధికారుల నివేదిక ప్రకారం ఏఈతో పాటు, తమను కూడా సస్పెండ్ చేశారని తెలిపారు. అధికారులు తమకు న్యాయం చేయాలని కోరారు.

నూతన రహదారికి పరిశీలన

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని రేకలకుంట పంచాయతీలోని బాలాజీనగర్-బ్రహ్మంసాగర్ కొండలమీదుగా బ్రహ్మంగారిమఠానికి నూతన రహదారి నిర్మాణానికి శుక్రవారం డీఈ హరినాథ్, ఇంజినీరింగ్ విభాగ బృందం స్థానిక తెదేపా నాయకులతో కలిసి పరిశీలించారు. నూతన రహదారి ఏర్పాటు వల్ల సుమారు 10 నుంచి 12 కిలోమీటర్ల దూరం తగ్గుతుందన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు సుబ్బారెడ్డి, మాలెపాటి సుబ్బారావు, మల్లికార్జునరెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

బార్ కార్యాలయంలో ఎన్నికల ప్రచారం

మైదుకూరు, న్యూస్‌టుడే : బార్ కౌన్సిల్ రాష్ట్ర ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రభుత్వ న్యాయవాది యలమంచిలి బాలాజీ శుక్రవారం మైదుకూరు బార్ అసోసియేషన్‌లో న్యాయవాదులను కలిశారు. బార్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మైదుకూరు న్యాయవాదులు బాలాజీని సత్కరించారు. ఈ సందర్భంగా బాలాజీ స్థానిక న్యాయవాదులను ఓట్లను అభ్యర్థించారు.

ప్రజలకు మేలు చేసేందుకే జీఎస్టీ తగ్గింపు

అవగాహన కల్పిస్తున్న పాళెంరెడ్డి కిరణ్, నాయకులు

ప్రొద్దుటూరు నేరవార్తలు: పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని వారికి మేలు చేసేందుకే దేశ ప్రధాని మోదీ అన్ని రకాల వసువులపై జీఎస్టీ ధరలు తగ్గించారని ప్రొద్దుటూరు భాజపా పట్టణ అధ్యక్షుడు-2 పాళెంరెడ్డి కిరణ్ తెలిపారు. శుక్రవారం పట్టణంలో జీఎస్టీ ధరల తగ్గింపు, స్వదేశీ వస్తువుల వినియోగంపై ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రజలకు అవగాహన కల్పించారు.

గొలుసు దొంగ అరెస్టు

పోరుమామిళ్ల: కత్తితో బెదిరించి బంగారు ఆభరణాలను తీసుకెళ్లిన కేసులో దొంగను శుక్రవారం అరెస్టు చేశామని సీఐ శ్రీనివాసులు, ఎస్సై తిమోతి తెలిపారు. సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కలసపాడు మండలం సిద్దమూర్తిపల్లెకు చెందిన మల్లీశ్వరి పొలం వద్ద నుంచి గడ్డి తీసుకువస్తుండగా ద్విచక్రవాహనంలో వచ్చిన దొంగ కత్తితో బెదిరించి ఆమె మెడలోని బంగారం గొలుసును తీసుకెళ్లడంపై ఆగస్టు 29న ఎస్సై తిమోతి కేసును నమోదు చేశారు. ఈ కేసులో ఈతముక్కల గ్రామానికి చెందిన దర్శినాల ఏడుకొండలును ఈదులపల్లి చెక్‌పోస్టు వద్ద అరెస్టు చేశామని తెలిపారు. అతని వద్ద 35 గ్రాముల బంగారం సరుడు, రెండు బైక్‌లు, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

మైదుకూరు : నినాదాలు చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలకు తూట్లు పొడిచి అన్యాయం చేస్తోందని ఏఐటీయూసీ నాయకులు అన్నారు. ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, బద్వేలు, మైదుకూరు నియోజకవర్గాల్లో కార్మిక జెండా ఆవిష్కరించి సంబరాలు చేసుకున్నారు. నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికులంతా ఏకమై పోరాట బాట పట్టాలన్నారు. -న్యూస్‌టుడే, బృందం

పోలీసుల త్యాగాలు మరువలేనివి

పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, బద్వేలు, మైదుకూరు ప్రాంతాల్లో పోలీసులు కొవ్వొత్తులతో ర్యాలీలు నిర్వహించారు. వివిధ కళాశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. పోలీసులు చేసిన సేవలను అధికారులు కొనియాడారు. పోలీసుల త్యాగాలు మరువలేనివని పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, బృందం

మైదుకూరు : కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసు అధికారులు

పోరుమామిళ్లలో కొవ్వొత్తుల ర్యాలీ చేస్తున్న సీఐ శ్రీనివాసులు, ఎస్సై కొండారెడ్డి

జమ్మలమడుగు : కొవ్వొత్తుల ర్యాలీ చేస్తున్న డీఎస్పీ వెంకటేశ్వరరావు, సీఐ నరేష్ బాబు, ఎస్ఐ రామకృష్ణ, నర్సింగ్ విద్యార్థులు

దేవస్థానం భూమి ఆక్రమణపై ఫిర్యాదు

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని తిప్పలూరు కోదండరామాలయం భూమి ఆక్రమణపై చర్యలు తీసుకోవాలని ఆలయ ఛైర్మన్ పేర్ల గంగాధర్‌రెడ్డి తహసీల్దారు శోభన్‌బాబును కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తిప్పలూరు గ్రామ రెవెన్యూ పొలంలోని సర్వే నంబర్ 250లో 1.22 సెంట్లు భూమి సానేపల్లె లక్ష్మమ్మ అనే భక్తురాలు ధూపదీప నైవేద్యాలకు ఇచ్చారని, ఆ భూమిని ఒక వ్యక్తి తన పేరుతో ఆన్‌లైన్ చేసుకున్నారన్నారు. ఈ విషయంపై తహసీల్దారు మాట్లాడుతూ రికార్డులు పరిశీలిస్తానన్నారు..

రద్దీకి తగ్గ బస్సుల్లేక పాట్లు

మైదుకూరు, న్యూస్‌టుడే : సాయంత్రపు వేళ రద్దీకి తగ్గ బస్సులు లేక మైదుకూరు ఆర్టీసీ బస్టాండులో ఆళ్లగడ్డ వైపు వెళ్లే ప్రయాణికులకు పాట్లు తప్పలేదు. బస్టాండుకు బస్సు చేరగానే అందులో ఎక్కేందుకు పోటీ పడుతున్నారు. చిన్నపిల్లలు ఉన్నవారి పరిస్థితి దయనీయంగా ఉంటోంది. ఆళ్లగడ్డ వైపునకు వెళ్లేందుకు పెద్ద సంఖ్యలో చేరుకున్న సమయంలో అందుబాటులో బస్సులు లేకపోవడం.. బస్టాండుకు చేరిన బస్సు ఎక్కేందుకు పోటీపడాల్సి వస్తోంది. ఈ విషయమై డిపో మేనేజర్ శ్రీలతను ప్రశ్నించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

భూ కేటాయింపు అంశంపై గ్రామసభ

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: మండలంలోని పలుగురాళ్లపల్లె రెవెన్యూ గ్రామంలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు నిమిత్తం 88 ఎకరాల భూమి కేటాయించే అంశంపై శుక్రవారం నిర్వహించిన గ్రామసభకు ఆర్డీవో చంద్రమోహన్ హాజరయ్యారు. ముందురోజు రెవెన్యూ గ్రామాల్లో ప్రజలకు తెలిసే విధంగా డప్పు కొట్టించలేదని, ఏ విధంగా తమకు తెలుస్తుందని గ్రామస్థులు కొందరు ప్రశ్నించారు. రైతులందరికీ న్యాయం చేస్తామని ఆర్డీవో తెలిపారు.

రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: తుపాను వల్ల పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. తుపానులో దెబ్బతిన్న పంటలను శుక్రవారం స్థానిక రజాసాహెబ్‌పేటలో సీపీఎం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పోరుమామిళ్ల చెరువులో సామర్థ్యానికి మించి నీటిని ఉంచడం వల్ల 1,200 ఎకరాల మేర పంట నష్టం జరుగుతోందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నాయకులు అన్వేష్, దస్తగిరిరెడ్డి, చాంద్‌బాషా, జకరయ్య, భైరవప్రసాదు, వీరయ్య, రఘు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీకి నివాళి

ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఇన్‌ఛార్జి రామసుధాకర్‌రెడ్డి, కార్యకర్తలు

చాపాడు, న్యూస్‌టుడే: అలీనోద్యమ నాయకురాలు, భారత రత్న, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మైదుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చాపాటి రామసుధాకర్‌రెడ్డి, కార్యకర్తలు ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదరిక నిర్మూలనకు ఆమె చేసిన కార్యక్రమాలు స్మరించుకున్నారు. తొలి మహిళా ప్రధానిగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని, కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఉక్కు మహిళగా పేరుగాంచారని కొనియాడారు.

ఆహ్లాదం ఆవిరి.. పట్టించుకునేవారేరి?

● అధికారుల ప్రతిపాదనలు బుట్టదాఖలు ● పోరుమామిళ్ల పట్టణంలో దుస్థితి

-న్యూస్‌టుడే, పోరుమామిళ్ల

అటు అమరావతికి ఇటు జిల్లా కేంద్రం కడపకు వారధి మార్గంగా ఉన్న పోరుమామిళ్ల పట్టణ, గ్రామీణ ప్రాంతాలు క్రమంగా విస్తరిస్తున్నాయి. ఒక్క పోరుమామిళ్ల, రంగసముద్రం రెండు పంచాయతీల్లోనే దాదాపుగా 35 వేల మంది జనాభా ఉన్నారు. ఇక్కడ శరవేగంగా నివాస గృహాలు, దుకాణ సముదాయాలు పెరుగుతున్నాయి. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వందలాదిగా ప్రజలు వ్యాహ్యాళికి బయటకు వస్తున్నారు. వీరికి ఆహ్లాదం కలిగించేలా ఉద్యానాలు లేకపోవడం వేధిస్తోంది. పోరుమామిళ్ల పట్టణంలో రోజు రోజుకు జనాభా పెరుగుతోంది. కలసపాడు, కాశినాయన, బి.కోడూరు మండలాల నుంచి అధికంగా ఉద్యోగులు పోరుమామిళ్లలోనే నివాసం ఉంటున్నారు. వీధికాల్వలు, మురుగునీరు వలన అపరిశుభ్రత చోటుచేసుకుంటోంది. పట్టణ జనాభాకు ఆహ్లాదాన్ని పంచే పార్కులు ఒక్కటీ లేదు. జనాభా పెరుగుతున్న దృష్ట్యా పట్టణంలో పార్కుల అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వ స్థలాల్లో పార్కులు ఏర్పాటు చేస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది. ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పార్కు ఏర్పాటు చేస్తామని గత ప్రభుత్వంలో అధికారులు పరిశీలించారు. అది ఆచరణకు నోచుకోలేదు. పల్లెవనం, విలేజ్ పార్కులు వంటివి ఏర్పాటు చేస్తే ప్రజలకు మేలు జరుగుతుంది. గత ప్రభుత్వాలు పార్కుల నిర్మాణాలపై దృష్టిసారించలేదు. విశాలమైన మైదానంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల మైదానాలు ఉన్నాయి. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్సై పెద్దఓబన్న పట్టణం ప్రజల ఇబ్బందులు చూసి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకింగ్ ట్రాక్‌ను సొంత నిధులతో వేయించారు. ఈ ట్రాక్ పాదచారులకు ఎంతో ఉపయోగపడుతోంది. కళాశాల ఆసుపత్రి ప్రహరీ వద్ద మొక్కలు నాటించారు. అధికారులు పార్కుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పార్కు ఏర్పాటుకు అనువుగా పోరుమామిళ్ల చెరువు

మానసిక ప్రశాంతత కరవు

పట్టణంలో ప్రజలు ఆహ్లాదాన్ని పంచే పార్కులు లేవు. ఏ ప్రభుత్వం కూడా పార్కులు ఏర్పాటుకు చర్యలు తీసుకోలేదు. ప్రతి రోజు వందల మంది వాకింగ్ చేసేందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానానికి వస్తున్నారు. మానసిక ఉల్లాసానికి పచ్చదనం ఎంతో దోహదపడుతుంది. మానసిక ప్రశాంతత చేకూరుతుంది. పంచాయతీలో పార్కు ఏర్పాటు చేస్తే అనేక ఉపయోగాలు ఉన్నాయి.

-శ్రీనివాసులు, ఉపాధ్యాయుడు, పోరుమామిళ్ల

కాలభైరవస్వామి ఆలయ పరిసరాలు అనుకూలం

శ్రీకృష్ణదేవరాయల కాలంలో నిర్మించిన పోరుమామిళ్ల చెరువు కట్టపై పార్కు ఏర్పాటు చేస్తే ఉపయోగకరంగా ఉంటుంది. ఇక్కడ అధికంగా ప్రభుత్వ స్థలం ఉంది. కొండపైన కాలభైరవస్వామి ఆలయం ఉంది. ఈ ప్రాంతానికి అనువుగా రహదారిని ఏర్పాటు చేశారు. పట్టణానికి అతి తక్కువ దూరంలో ఉంది. కొండ ప్రాంతం ఆహ్లాదాన్ని పంచుతుంది. ప్రభుత్వం శ్రీకృష్ణ దేవరాయల కాలంలో ఉదయగిరి రాజులు నిర్మించిన వీటికి ప్రాధాన్యం కల్పించాలి. ఎంతో చరిత్ర కలిగిన ఈ చెరువుకు ప్రాధాన్యం, గుర్తింపు ఇవ్వాలి.

-నరేష్, పోరుమామిళ్ల

పెద్దకర్మ

శ్రీమతి ముత్తేశమ్మ ... గారు
M.A., B.Ed.
Rtd. CDPO, అనంతపురం
జననం: 23-05-1955 మరణం: 21-10-2025
పాలగిరి వెంకటరామరాజు
మనుమళ్లు, మనుమరాళ్లు, మునిమనవడు

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

వైభవంగా శివపార్వతుల కల్యాణం

శివాలయంలో కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే : మండలంలోని బయనపల్లెలోని శివాలయంలో శివపార్వతుల కల్యాణం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున వేదపండితులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం శివపార్వతులను వేదికపై కొలువు దీర్చి శాస్త్రోక్తంగా కల్యాణ క్రతువును చేపట్టారు. దాత మహేష్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఇటీవల కురిసిన వర్షాలతో చేనేత ఉత్పత్తుల తయారీ పనులు తాత్కాలికంగా నిలిచిపోయిన మాట వాస్తవమేనని చేనేత, జౌళి శాఖ జిల్లా సహాయ సంచాలకులు పిచ్చేశ్వరరావు తెలిపారు. మొంథా తుపాన్ ప్రభావంతో నేతన్నలకు కష్టాలు ఎదుర్కొంటున్నారు. కార్మికులు పడుతున్న ఇబ్బందులపై శుక్రవారం 'చేనేత.. కన్నీటితో కలబోత' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీంతో ఏడీతో పాటు సహాయ అభివృద్ధి అధికారులు రవిప్రకాష్‌రెడ్డి, వనిత కొండమాచుపల్లె, సిద్దవటం మండలం పార్వతీపురంలో పర్యటించారు. కార్మికుల ఇళ్లకు వెళ్లి పరిశీలించారు. క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులపై రాష్ట్ర ఉన్నతాధికారులకు నివేదికను సమర్పిస్తామని చెప్పారు.

చేనేత మగ్గం గుంతల పరిశీలన

మగ్గాన్ని పరిశీలిస్తున్న చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు పిచ్చేశ్వరరావు

ప్రజాసేవకు అన్నివేళలా కృషి

మాట్లాడుతున్న కమాండెంట్ ఆనంద్‌రెడ్డి

సిద్దవటం, న్యూస్‌టుడే: ప్రజా సేవ పనులు చేపట్టేందుకు అన్నివేళలా సిద్ధంగా ఉంటామని బెటాలియన్ కమాండెంట్ ఆనంద్‌రెడ్డి తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం సిద్దవటం శివారులోని ఏపీఎస్పీ పదకొండో బెటాలియన్‌లో ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. పోలీసు కుటుంబ సభ్యులు, పరిసర గ్రామాల ప్రజలకు పలు విభాగాల వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. బెటాలియన్ అధికారులు, పోలీసులు రక్తదానం చేశారు. డీఎస్పీ వెంకటరెడ్డి, యూనిట్ వైద్యాధికారిణి దివ్యరాణి పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

సిద్దవటం, న్యూస్‌టుడే: మండలంలోని ఖాజీపల్లె, మాచుపల్లె గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు రూ. 1.51 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైంది. కృష్ణారెడ్డికి రూ. 1.16 లక్షలు, అమరనాథ్‌రెడ్డికి రూ. 35 వేల విలువైన చెక్కులను తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి లబ్ధిదారులకు శుక్రవారం కడపలో అందజేశారు. తెదేపా నాయకులు నాగమునిరెడ్డి, ఓబులరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొంథా.. నగర వాసులకు తెచ్చింది తంటా

నివాసాల మధ్య మురుగు నిల్వలు

అక్కాయపల్లెలో ఇళ్ల మధ్య పెరిగిన జమ్ము.. నివాసాల వద్ద వాననీటి నిల్వలు

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: నగరంలో ఖాళీ జాగాలు బెంబేలెత్తిస్తున్నాయి. పలు నివాసాల మధ్య ఖాళీ జాగాలు ఉండటంతో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి విష కీటకాలకు ఆవాసాలుగా మారాయి. మొంథా తుపాను నేపథ్యంలో నీరు కూడా నిల్వ ఉండటంతో జనాల ఇక్కట్లు అన్నీఇన్నీ కావు. ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న స్థలాల్లో పిచ్చిమొక్కలు, వ్యర్థాలు పేరుకుపోవడంతో సమీప ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ● నగరంలోని ఫక్కీరుపల్లె, బృందావనం కాలనీ, అక్కాయపల్లెలోని పలు ప్రాంతాలు ఎస్బీఐ కాలనీ తదితర కాలనీల్లో జమ్ము ఏపుగా పెరిగి మినీ అడవులను తలపిస్తున్నాయి. నగరంలోని దాదాపు అన్ని వీధుల్లో ఖాళీ జాగాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ముందు రోజులు కురిసిన వర్షాలకు వర్షపు నీరు తోడై చిన్నపాటి తటాకాలను తలపిస్తున్నాయి. దీంతో దోమల బెడద, దుర్వాసనతో స్థానికులు అవస్థలు తప్పడం లేదు. దీనిపై నగరపాలక అధికారులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేకపోయిందని స్థానికులు వాపోతున్నారు. మురుగు దోమల వ్యాప్తితో విష జ్వరాలు వస్తున్నాయి. విష పురుగులు సంచరిస్తుండటంతో విష జ్వరాల బారిన పడాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు.

విష పురుగులతో దుర్భర జీవనం : నివాసాల మధ్య ఖాళీ జాగాలుండటంతో వాననీటి నిల్వలు పేరుకుపోతున్నాయి. ఇది మురుగు నీటితో కలిసి తేలిక పాటి జల్లులు కురిసినా ఇళ్లల్లోకి వస్తున్నాయి. దుర్వాసన తప్పడం లేదు. ఇళ్లల్లో నుంచి బయటకు రాలేకున్నాం. పాములు, జర్రులు, ఎలుకలు వస్తున్నాయి. దోమలతో జ్వరాల బారిన పడుతున్నాం. అధికారులు పట్టించుకోకపోవడంతో సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాం. - సుదర్శనరాజు, బృందావనం కాలనీ, కడప

అవినీతి అధికార దుర్వినియోగాన్ని నివారించాలి

మాట్లాడుతున్న తపాలా శాఖ సూపరింటెండెంట్ రాజేష్

కడప విద్య, న్యూస్‌టుడే: లంచాలు, అక్రమాలు, అధికార దుర్వినియోగం వంటి అవినీతి రూపాలను నివారించేందుకు విజిలెన్స్ కమిషన్లు, సీసీబీ, సీఏజీ వంటి సంస్థలు పని చేస్తాయని తపాలా శాఖ సూపరింటెండెంట్ రాజేష్ అన్నారు. స్థానిక ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా కళాశాలలో శుక్రవారం వాణిజ్య విభాగం విద్యార్థినులకు 'విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్' సందర్భంగా 'పారదర్శకత, అవినీతి నిరోధం, బాధ్యత, పరిపాలన' అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ వ్యవస్థలో న్యాయం, సమానత్వం కోసం అవినీతి నిర్మూలన అవసరమని వివరించారు. ప్రిన్సిపల్ సలీం బాషా, వాణిజ్యవిభాగాధిపతి ఖాజామొహిద్దీన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కడప విద్య : ప్రతి పౌరుడు అవినీతిని నిరోధించడం తన కర్తవ్యంగా భావించి ముందడుగు వేయాలని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ యాంటీ కరప్షన్ బ్యూరో నాగరాజు అన్నారు. స్థానిక ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయం ప్రతిపత్తి) ఎన్ఎస్ఎస్ విభాగం విజిలెన్స్ అవగాహన కార్యక్రమాన్ని కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో యువత అవినీతి నిరోధక అంశాల పట్ల అవగాహన కలిగి ఉంటే దేశ ఉన్నత లక్ష్యాల సాధన సులువవుతుందని వివరించారు. అనంతరం వక్తృత్వ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. నౌషద్‌అలీ, ప్రిన్సిపల్ రవీంద్రనాథ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శివరామకృష్ణ, డాక్టర్ నాగరాజు, శ్రీనివాసులు, మహేష్ పాల్గొన్నారు.

చిత్రలేఖన పోటీల్లో సత్తా

పోటీలకు హాజరైన విద్యార్థులు

విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయిని నాగమణి, ఉపాధ్యాయిని కల్పన

కడప విద్య, న్యూస్‌టుడే: కడప నగరంలోని గాంధీనగర్ నగరపాలక ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఈనాడు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'మీకు ఇష్టమైన పండుగ' అంశంపై చిత్రలేఖనం పోటీలు ఏర్పాటు చేయగా పలువురు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో కె. శశిరేఖ (9వ తరగతి), ఎస్. ముమీన (9వ తరగతి), వి. చందు (8వ తరగతి) నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయిని నాగమణి, డ్రాయింగ్ ఉపాధ్యాయిని కల్పన బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

మాజీ ఉప రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్ల పరిశీలన

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు శని, ఆదివారాల్లో కడప పర్యటన నిమిత్తం రానున్నారు. ఈ నేపథ్యంలో సీపీ బ్రౌన్ గ్రంథాలయం వద్ద చేస్తున్న ఏర్పాట్లను ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ శుక్రవారం పరిశీలించారు. పోలీసు అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. పక్కా బందోబస్తు ఉండాలని ఆదేశించారు. తనిఖీల్లో అదనపు ఎస్పీ ప్రకాష్‌బాబు పలువురు ఉన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, చిత్రంలో పోలీసులు

పేదలకు మెరుగైన సేవలందించాలి

సర్వజన ఆసుపత్రి, న్యూస్‌టుడే: సమాజంతో పాటు తల్లిదండ్రులను మెప్పించినప్పుడే జీవితానికి నిజమైన సార్థకత ఉంటుందని వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జమున అన్నారు. వైద్య కళాశాలలోని కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం 2025-26 బ్యాచ్‌కు చెందిన వైద్య విద్యార్థుల పరిచయ వేదిక (ఫ్రెషర్స్ డే) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైద్య విద్యలో మెరుగైన ఫలితాలు సాధించి పేదలకు వైద్య సేవలు అందించాలని సూచించారు. 2006 లో ప్రారంభమైన రిమ్స్ నిర్విరామంగా సేవలందిస్తూ ఏటా అభివృద్ధిలో ఒక్కో మెట్టు ముందుకు వెళతోందన్నారు. అనంతరం వైద్య విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరావు, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ రంగస్వామి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీసుశీల, డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి, డాక్టర్ నాగశ్రీలత, అధ్యాపకులు పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న వైద్య విద్యార్థులు

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర

మారుతీనగర్, న్యూస్‌టుడే: కార్మికుల హక్కుల పరిరక్షణకు నిరంతరం పోరాటం చేసిన ఘనత ఏఐటీయూసీకి దక్కుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుంటి వేణుగోపాల్, నాగసుబ్బారెడ్డిలు అన్నారు. ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కార్యాలయంతో పాటు నగరంలోని 14 కేంద్రాల్లో పతాక ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టారు.

కడప ఏడురోడ్లు : కడప రైల్వేస్టేషన్‌లోని గూడ్స్‌షెడ్ హమాలీ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో శుక్రవారం ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు జెండా ఎగురవేశారు. అనంతరం కేకు కోసి పంచి పెట్టారు. యూనియన్ అధ్యక్షుడు బాదుల్లా, రైల్వే గూడ్స్ షెడ్ హమాలీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

పులివెందులలో సమస్యలు పరిష్కరించండి

పులివెందుల : పులివెందుల పురపాలక సంఘం పరిధిలో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించాలని పులివెందుల కౌన్సిలర్లు ముక్తకంఠంతో కోరారు. పులివెందుల పురపాలక కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం ఛైర్మన్ వరప్రసాద్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పులివెందులలో నెలకొన్న డ్రైనేజీతో పాటు వెలగని వీధి దీపాల సమస్యలపై సభ దృష్టికి తీసుకొచ్చారు. కమిషనర్ రాముడు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

ఉద్యోగులకు హెచ్‌ఆర్‌ఏ పెంచాలని వినతి

కడప విద్య, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు, పాలిటెక్నిక్ కళాశాలల్లో ఏఐసీటీఈ స్కేల్ పరిధిలోని అధ్యాపకులకు, యూజీసీ పరిధిలోని డిగ్రీ కళాశాలల అధ్యాపకులకు గృహభత్యం పెంచాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల ప్రభుత్వం ఉద్యోగులకు ప్రకటించిన డీఏ 50 శాతం చేరినందున హెచ్‌ఆర్‌ఏ కూడా పెరుగుతుందన్నారు. ప్రస్తుతం 9 శాతం ఉన్న హెచ్‌ఆర్‌ఏను పది శాతానికి పెంచాలని కోరారు.

రైతుబజారులో కూరగాయల ధరలు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: రైతుబజారులో కూరగాయల ధరలు కిలో (నిన్నటివి) ఇలా...బంగాళదుంప-40, క్యాబేజి-25, క్యారెట్-70, బీన్స్-0, బీట్‌రూట్-55, కీర-30, దోస-40, దొండకాయలు-45, ముల్లంగి-35, అల్లం-60, 80, కాలీఫ్లవర్-34, క్యాప్సికం-55, టమాట-18, 20, మిరపకాయలు-30, వంకాయలు-45, బెండకాయలు-40, బీర-50, కాకర- 50, మటిక్కాయ-50, చిక్కుడు-50, అలసందకాయలు-45, అనపకాయలు-55, ఉల్లిపాయలు-15, 20, మునగకాయలు-60.

సీకేదిన్నెలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

వేంపల్లెలో కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న సీఐ, ఎస్ఐ, ఇతర నేతలు

కడప: సైనిక కూడలి వద్ద అంజలి ఘటిస్తున్న మాజీ సైనికుల సంక్షేమ సంఘం నాయకులు

దేశానికి పటేల్ సేవలు మరువలేనివి

దేశ ఐక్యతకు కృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ అని వక్తలు అన్నారు. కడప, పులివెందుల, కమలాపురం నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో శుక్రవారం పటేల్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏక్తా దివాస్ కార్యక్రమాన్ని చేపట్టారు. పలు చోట్ల విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో పరుగు పందేలు, కొవ్వొత్తుల ర్యాలీలు చేపట్టారు. పటేల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. - న్యూస్‌టుడే, కడప క్లస్టర్ బృందం

ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం

ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు గౌస్‌పీర్, తదితరులు

ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న తులసిరెడ్డి

వేంపల్లె, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయమని మాజీ ఎంపీ, రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆమె జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి తులసిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.

కడప భాగ్యనగర్ కాలనీ: నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి ఆ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ గౌస్‌పీర్, నాయకులు అబ్దుల్‌గఫార్, రాంచంద్రారెడ్డి, అంజన్‌కుమార్, శ్రీనివాసులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాత రిమ్స్ సమీపంలోని ఆదరణ నిరాశ్రయుల వసతి గృహంలో అన్నదానం చేశారు.

వేంపల్లెలో కిచెన్ షెడ్ నిర్మాణం వద్దు

డీఈవో షంషుద్దీన్‌తో మాట్లాడుతున్న ఉపాధ్యాయ సంఘ నేతలు

వేంపల్లె, న్యూస్‌టుడే: వేంపల్లె జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో మధ్యాహ్న భోజనానికి సంబంధించి సెంట్రల్ కిచెన్ షెడ్ నిర్మాణం చేపట్టరాదని రాజకీయ పార్టీల నేతలు, ఉపాధ్యాయ సంఘాలు విన్నవించాయి. కిచెన్ షెడ్ నిర్మాణ కమిటీ సభ్యులు పీడీ విజయ్‌కుమార్, ఎంఈవో స్టాలిన్ ఐజాక్‌లతో డీఈవో షంషుద్దీన్ పాఠశాల ఆవరణలోని మైదాన ప్రాంతాన్ని కిచెన్ షెడ్ ఏర్పాటు చేసేందుకు శుక్రవారం పరిశీలించారు. విషయం తెలుసుకున్న తెదేపా మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వరరెడ్డిలు పూర్వ విద్యార్థులతో కలిసి అక్కడికి వచ్చారు. ఆట స్థలంలో నిర్మాణాలు చేపడితే స్థానిక ప్రజలకు ఇబ్బందులు ఏర్పడతాయన్నారు.

దూషించారని పోలీసులకు ఫిర్యాదు

చెన్నూరు, న్యూస్‌టుడే: తనను వ్యక్తిగతంగా దూషించారంటూ చెన్నూరు పంచాయతీలోని జూనియర్ అసిస్టెంట్ సుదర్శన్ పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. పంచాయతీ సమీపంలోని పార్కు ఆవరణలో కొందరు వ్యక్తులు మద్యం తాగుతుండగా అక్కడి నుంచి వెళ్లిపోవాలని చెప్పగా వాగ్వాదానికి దిగి తీవ్ర పదజాలంతో దూషించారని బాధితుడు వాపోయారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.

జీవో నెంబర్ 36ను ఉపసంహరించుకోవాలి

కడప విద్య, న్యూస్‌టుడే : ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్ పాస్ కావాలని సూచిస్తూ రాష్ట్ర విద్యాశాఖ చేసిన జీవోనెంబర్ 36 ను వెనక్కి తీసుకోవాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ఎస్టీయూ భవన్‌లో శుక్రవారం జిల్లా అధ్యక్షుడు ఎస్ఎండీ ఇలియాస్‌బాషా అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంగమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుపై ఎస్టీయూ తదితర సంఘాలు రివ్యూ పిటిషన్ వేసినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం కూడా రివ్యూ పిటిషన్ వేసి రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ లోని 23వ సెక్షన్ సవరణకు పార్లమెంటులో ప్రయత్నం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంభం బాలగంగిరెడ్డి, జిల్లా ఆర్థిక కార్యదర్శి రామమోహన్ పాల్గొన్నారు.

నాణ్యతను పరిశీలించి విత్తనాలు తీసుకోవాలి

కమలాపురం, న్యూస్‌టుడే: విత్తనాల నాణ్యతను పరిశీలించి రైతులు శనగ విత్తనాలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి చంద్రనాయక్ అన్నారు. మండలంలోని చిన్నచెప్పలిలో శుక్రవారం శనగ విత్తనాల పంపిణీని ఆయన పరిశీలించారు. రైతు సేవా కేంద్ర సిబ్బంది తప్పకుండా నాణ్యతా ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలన్నారు. ఏవో సరస్వతి, టీఏ నాగభూషణ్‌రెడ్డి, మార్కెట్‌యార్డు ఛైర్మన్ రాఘవరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం వైఖరితో నికర జలాలు కోల్పోయాం

మారుతీనగర్, న్యూస్‌టుడే: కమ్యూనిస్ట్ పార్టీల పోరాటాలతోనే రాయలసీమలో ప్రాజెక్టులు పురుడు పోసుకున్నాయని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అన్నారు. స్థానిక జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు వైఖరితోనే రాయసీమ నికర జలాలను కోల్పోయిందని ఆరోపించారు. తెదేపా నేత శ్రీనివాసరెడ్డి కమ్యూనిస్టులవి కాలం చెల్లిన విధానాలనడం సరైన విధానం కాదన్నారు.

చెల్లింపులు సరే.. సడలింపులు లేవా?

విద్యుత్తు బిల్లుల్లో కనిపించని క్యూఆర్ కోడ్

సక్రమంగా క్యూఆర్ కోడ్ ముద్రించని బిల్లు

కమలాపురం, న్యూస్‌టుడే: విద్యుత్తు బిల్లులు సులువుగా చెల్లించేందుకు విద్యుత్తు సంస్థ పలు మార్పులు చేసింది. జూన్ నుంచి బిల్లు చెల్లింపునకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో బిల్లులపై క్యూఆర్ కోడ్‌ను ముద్రిస్తోంది. చాలా చోట్ల బిల్లులపై ఉన్న ఈ కార్బన్ ముద్రణ నాణ్యత లేకపోవడంతో ఇబ్బందిగా ఉందని పలువురు వాపోతున్నారు. గతంలో కార్యాలయాలతో పాటు ఆన్‌లైన్ ద్వారా ఎక్కువ మంది చెల్లించే వారు. యాప్‌లు పనిచేయకపోవడం, సర్వర్ సమస్యలు తలెత్తడంతో వినియోగదారులు ఇబ్బందులు పడ్డారు. అనంతరం ఉన్నతాధికారులు ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఇందులోనూ సమస్యలు తలెత్తుతున్నాయని వినియోగదారులు వాపోతున్నారు. వీటన్నిటికీ మిన్నగా మరింత సులువుగా బిల్లుపై క్యూఆర్ కోడ్‌ను ముద్రించి ముద్రించి అందజేస్తున్నారు. కానీ ముద్రణ సరిగా లేక మళ్లీ కార్యాలయాలకు లేదా ప్రత్యామ్నాయ పద్ధతులను వెతుక్కోవాల్సిన పరిస్థితి ఎదురవుతోందని వాపోతున్నారు.

ఇదీ పరిస్థితి! : కమలాపురం నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 65,896 మంది గృహ వినియోగదారులున్నారు. వీరిలో ఎక్కువ మంది ప్రస్తుతం క్యూఆర్ కోడ్ ద్వారా కాకుండా కార్యాలయాలతో పాటు యూపీఐ పేమెంట్ ద్వారా బిల్లులు చెల్లిస్తున్నట్లు విద్యుత్తు, రెవెన్యూ కార్యాలయం అధికారులు చెబుతున్నారు. నియోజకవర్గంలో అతి తక్కువ మంది మాత్రమే బిల్లులపై ఉన్న క్యూఆర్ కోడ్‌తో బిల్లులు చెల్లిస్తున్నారు. నాలుగు నెలలుగా సమస్య ఉన్నా ఎవరూ స్పందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేపర్ ముద్రించిన కార్బన్ 10 రోజులకే చెదిరిపోతుంది. బిల్లు ప్రింట్ తీసే పరికరంలో సాఫ్ట్‌వేర్ సమస్యల కారణంగా కొన్ని చోట్ల క్యూఆర్ కోడ్ ముద్రణ సరిగా రావడం లేదు. రీడింగ్ తీసిన తర్వాత బిల్లు మడత వేయడం, నీటి తడి లాంటివి ఉన్నా స్కాన్ కావడం లేదని ఆ శాఖ అధికారులు తెలిపారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం : క్యూఆర్ కోడ్ ద్వారా విద్యుత్తు బిల్లులు చెల్లించే క్రమంలో వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలు మా దృష్టికి వచ్చాయి. రీడింగ్ తీసే సమయంలో పేపరుపై కార్బన్ ముద్రణ నాణ్యత లేకపోవడం ముఖ్య కారణంగా ఉంది. దీనిపై ఆయా ఏజెన్సీలకు సూచనలు చేశాం. త్వరలోనే సమస్యను పరిష్కరిస్తాం. - చాంద్‌బాషా, విద్యుత్తు ఏఈ, కమలాపురం మండలం

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu